జీసీసీ ఎండీగా శోభిక బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న శోభిక

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఎండీగా ఎస్.ఎస్.శోభిక గురువారం బాధ్యతలు చేపట్టారు. గత ఎండీ కల్పనాకుమారి ఈనెల 13న ప్రకాశం జిల్లా జేసీగా బదిలీ అయిన విషయం విదితమే. ఆమె స్థానంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ విభాగ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.ఎస్. శోభిక నియమితులయ్యారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజనులకు ఉపాధి కల్పించడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఉద్యోగులను కోరారు. అరకు కాఫీ మార్కెటింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం జీసీసీలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు.

హుకుంపేటలో 5.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు

చింతపల్లి: జిల్లాలో చలి తీవ్రత కొనసాగుతోంది. హుకుంపేటలో గురువారం ఉదయం 5.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి అప్పలస్వామి తెలిపారు. అరకులోయలో 5.7, చింతపల్లిలో 6.2, ముంచంగిపుట్టు 6.8, పెదబయలులో 6.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ధ్రువపత్రాల పరిశీలన నేడు

పాడేరు, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులు (తెలుగు, హిందీ, వ్యాయామ ఉపాధ్యాయులు) పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయడం చేసినట్లు ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు పరిమళ గురువారం తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తూ అర్హత ఉన్న ఉద్యోగుల ధ్రువపత్రాల పరిశీలన శుక్రవారం చేపట్టనున్నట్లు చెప్పారు. ఐటీడీఏ ఉప సంచాలకులు కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

బతుకులు రోడ్డుపాలు!

ఈనాడు డిజిటల్ పాడేరు – న్యూస్‌టుడే
చింతపల్లి, అనంతగిరి, పాడేరు, అరకులోయ

అంతవరకు బతుకుబండి సాఫీగానే సాగుతుంది.
కష్టాలు దాటుకుంటూ.. కలలను పంచుకుంటూ..
జీవన ప్రయాణం ముందుకెళ్తుంది.
మీకు నేనున్నానంటూ ఇంట్లో అందరికీ భరోసా ఇచ్చే వ్యక్తి ఓ రోజున బయటకెళ్లి..
ఇక లేడని.. ఎన్నటికీ తిరిగి రాడని తెలిస్తే..
ఆ కుటుంబం వేదన ఏమని చెప్పాలి?
కూలిపోయిన కలలను తిరిగి కూడగట్టుకోవడానికి ఆ కుటుంబానికి జీవితకాలం కావాలి.

రహదారి ప్రమాదాలతో కుటుంబాలు చిన్నాభిన్నం

జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆనందంగా ఉన్న ఎన్నెన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేశాయి. ప్రమాదాల కారణంగా అనునిత్యం క్షోభ అనుభవిస్తున్న బాధితుల గాథలు రహదారిపై వాహనం నడిపే ప్రతిక్షణం ఎంత అప్రమత్తంగా ఉండాలో రుజువుచేస్తాయి.

చేతికందిన కొడుకు దూరమై..

విజయనగరం జిల్లా శృంగవరపుకోటకు చెందిన షేక్ మదీనాకు మాంసం దుకాణంతో జీవనం సాగిస్తుండేవారు. ఈయనకు ఇద్దరు కుమారులు. వీరిలో పెద్ద కుమారుడు **ఇర్ఫాన్** డిసెంబర్ 15న అనంతగిరి మండలం కాశీపట్నం సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తండ్రితోపాటు దుకాణం వద్ద ఉండి ఇర్ఫాన్ కుటుంబ బాధ్యతల్లో పాలుపంచుకునేవాడు. అతడి హఠాన్మరణంతో ఐటీఐ చదువుతున్న చిన్నకుమారుడు చదువు పక్కన పెట్టి తండ్రికి సాయంగా ఉండాల్సిన పరిస్థితి ఎదురైంది. రోడ్డు ప్రమాదం తమ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసేసిందని మదీనా బోరుమంటున్నారు.

కుటుంబ పోషణ భారమైంది..

పాడేరు మండలానికి చెందిన గుంట దేవి, గుంట కొండబాబు దంపతులది కూలి పనులు చేస్తే పూటగడవని కుటుంబం. వీరికి ముగ్గురు మగ పిల్లలు. గతేడాది ఆగస్టు 31న వినాయక అనుపోత్సవం పైకి స్కార్పియో వాహనం దూసుకొచ్చింది. ఈ ఘటనలో కొండబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. ముగ్గురు పిల్లలతోపాటు మామయ్య పోషణ భారం దేవిపైనే పడింది. రోడ్డు ప్రమాదం జరిగి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటికీ పూర్తిసాయిలో నష్ట పరిహారం అందలేదు. సంక్రాంతి పండగకు కనీసం కడుపునిండా తినలేని దుస్థితి వీరిది.

కడచూపూ చూడలేదు »

చింతపల్లికి చెందిన చంద్రరావు, ఆయన భార్య కృష్ణవేణి కొన్నాళ్ల క్రితం లోతుగెడ్డ వెళ్లారు. తిరుగుప్రయాణంలో వర్షం పడుతుండటంతో పెద్దగెడ్డ సమీపంలోని విశ్రాంతి మందిరం వద్ద రోడ్డు పక్కన ఆగారు. అదే సమయంలో భద్రాచలం నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు అదుపు తప్పి వీరిపైకి దూసుకెళ్లింది. చంద్రరావు ఘటనాస్థలంలోనే మరణించగా, భార్య కృష్ణవేణికి తీవ్ర గాయాలై సుమారు ఆరునెలలపాటు కోమాలో ఉంది. భర్త కడచూపూ దక్కలేదంటూ బోరున విలపిస్తోంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు పూజిత, కావ్య, వీరిద్దరూ 7, 6 తరగతులు చదువుతున్నారు. తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించగా తల్లి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నేటికీ సక్రమంగా కోలుకోలేదు. ఈ ఇద్దరు ఆడపిల్లల బాగోగులూ సమీప బంధువులే చూడాల్సిన పరిస్థితి.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణవేణి

కొత్త ఏడాదిలో కొండంత శోకం

కుటుంబసభ్యులతో జుబేర్

అరకులోయ మండలం చొంపి గ్రామంలో అసిస్టెంట్ బ్రాంచి పోస్ట్‌మాస్టర్‌గా షేక్ మహ్మద్ జుబేర్ (22) పనిచేస్తుండేవారు. ఈయన స్వస్థలం ప్రకాశం జిల్లా. గతేడాది మే నుంచి ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. తల్లిదండ్రులు రోజు వారి కూలీలు. కొన్నాళ్ల క్రితమే చెల్లికి వివాహం చేశారు. ఇటీవల స్నేహితుడితో కలిసి ద్విచక్రవాహనంపై అరకులోయకు వస్తున్నారు. పొగమంచు ప్రభావంతో.. రోడ్డు సరిగా కనిపించక రోడ్డుపక్కన చెట్టుకు ఢీకొనడంతో జుబేర్ మృతి చెందారు. నూతన సంవత్సరానికి ఇంటికి వస్తానని చెప్పిన కొడుకు అంతకుముందే నిర్జీవంగా ఇంటికి చేరడంతో కన్నవారికి తీరని శోకమే మిగిలింది.

బాలికా.. బెదురే లేదిక!

నైపుణ్యాలతోపాటు ఆత్మస్థైర్యం పెంచేలా శిక్షణ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే

ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే ఆత్మస్థైర్యమే కీలకం. మన్యంలోని గిరిజన బాలికల్లో ఎంతో సత్తా ఉన్నా బిడియం కారణంగా పోటీ ప్రపంచంలో పూర్తిస్థాయిలో రాణించలేకపోతున్నారు. పీఎం ఉషా పథకం ద్వారా (ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్) వీరిలో ఆత్మస్థైరాన్ని నింపే ప్రయత్నం మొదలైంది.

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కరాటే శిక్షణలో విద్యార్థినులు

■ విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపునకు పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీఎం ఉషా పథకం కింద నిధులు మంజూరయ్యాయి. గిరిజన విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందిస్తేనే నేర్చుకున్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోగలరని అధికారులు గుర్తించారు. కరాటే శిక్షణ ఇప్పించడం ద్వారా వీరిని శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుచేసే ప్రయత్నాలకు పీఎం ఉషా పథకాన్ని అవకాశంగా మార్చుకున్నారు. పాడేరు కళాశాలకు మాత్రమే నిధులు పరిమితం చేయకుండా జిల్లాలోని ఇతర డిగ్రీ కళాశాలల్లోని విద్యార్థినులు అందరికీ ఉపయోగపడేలా ఈ నిధులను వినియోగించే ప్రణాళిక రూపొందించారు.

■ కరాటే శిక్షణకు అరకులోయ ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలతోపాటు చింతపల్లి, కొయ్యూరు, పాడేరు డిగ్రీ కళాశాలలను ఎంపిక చేశారు. మొదటి దశలో ఒక్కో కళాశాల నుంచి వందమంది విద్యార్థినులకు అవకాశం కల్పించారు. గూడెంకొత్తవీధి మండలం సంగడ పంచాయతీకి చెందిన పాండు కరాటే అకాడమీ శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. ఐదునెలల కోర్సును విద్యార్థులకు ఉపయోగపడేలా 30 రోజులకు కుదించి విద్యార్థినులకు ముఖ్య అంశాలపై తర్ఫీదు ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే తొలిదశ శిక్షణ ముగింపు దశకు చేరుకుంది.

■ తొలుత నిర్ణయించిన ప్రకారం వందమందికి మాత్రమే శిక్షణ ఇవ్వాలని నిర్ణయించుకున్నా విద్యార్థినులు ఎక్కువమంది ఆసక్తిగా ముందుకు రావడం గమనించారు. అందుకు ఆసక్తి చూపిన అందరికీ వచ్చినా శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఆత్మరక్షణతోపాటు గుండెపోటు వచ్చిన సమయాల్లో అత్యవసరంగా చేయాల్సిన సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు జిల్లాలోని పలువురు కరాటే శిక్షకులకు ప్రోత్సాహకంగానూ ఉన్నాయి.

■ **నైపుణ్యాలు పెంపొందిస్తాం:** విద్యార్థినులను అన్ని రంగాల్లో ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం. ఆత్మరక్షణ, ఆత్మస్థైర్యంతోపాటు ఇతర ఉపాధి రంగాల్లోనూ నైపుణ్యాల పెంపునకు ప్రయత్నిస్తున్నాం. ఇందుకు పీఎం ఉషా పథకం వరంగా మారింది. రానున్న రోజుల్లో ఎంబ్రాయిడరీ, డ్రోన్ పైలట్, టైలరింగ్, సాగు, ఒకేషనల్ రంగాల్లో 5 నుంచి 15 రోజుల కోర్సులను అందిస్తాం. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలు ఎదిగేలా చొరవ చూపిస్తున్నాం.
– చిట్టిబ్బాయి, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాడేరు

■ **అన్ని రంగాల్లో రాణించే అవకాశం :** గిరిజన ప్రాంతంలో అధికశాతం బాలికల్లో బిడియం ఉంటుంది. దీనివల్ల వారిలో నూతన ఆలోచనలు ఉన్నా ఆవిష్కరణ దిశగా అడుగులు పడటం లేదు. కరాటే శిక్షణతో దీనిని అధిగమించవచ్చు. దీంతో బాలికలు తాము ఎంచుకున్న ఏ రంగంలో అయినా రాణించేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. కరాటే శిక్షణతోపాటు భవిష్యత్తుపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నాం.
– పాండురాజు, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్

విద్యుదుత్పత్తిలో మాచ్‌ఖండ్ రికార్డు

రెండు నెలల ముందు లక్ష్యం పూర్తి

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల ఉమ్మడి నిర్వహణలో ఉన్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్తు కేంద్రం రెండు నెలలకు ముందే లక్ష్యాన్ని చేరుకుంది. ఏటా జలవిద్యుత్కేంద్రాలకు ఏపీ జెన్‌కో విద్యుదుత్పత్తి లక్ష్యాలను నిర్ణయిస్తుంది. మాచ్‌ఖండ్‌కు ఈ ఏడాది మార్చి నెలాఖరునాటికి 657 మిలియన్ యూనిట్ల లక్ష్యాన్ని ఇచ్చింది. ప్రస్తుతం శతశాతం ఉత్పత్తి జరుగుతున్న నేపథ్యంలో గురువారం నాటికే ఉత్పత్తి 658 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి రెండు నెలల ముందే లక్ష్యాన్ని చేరుకోవడంతో జెన్‌కో జల విద్యుత్తు సంచాలకుడు సుజయ్‌కుమార్ మాచ్‌ఖండ్ పర్యవేక్షక ఇంజినీర్ సుబ్రమణ్యేశ్వరరావు, ప్రాజెక్టు ఇంజినీర్లు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఎస్ఈ మాట్లాడుతూ.. మార్చిలోగా 830 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చలికాలం.. చిన్నారీ జరభద్రం!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఉదయం, సాయంత్రం వేళల్లో చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. ఈ కారణంగా పిల్లలు త్వరగా అనారోగ్యం బారిన పడుతున్నారు. అనకాపల్లి జిల్లా ఆసుపత్రికి చలి జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న బాలలు రోజుకు సగటున 20 నుంచి 30 మంది వచ్చేవారు. ఇటీవల కొద్దిరోజులుగా ఈ సంఖ్య 40 దాటుతోంది. అవసరమైన వారిని వార్డులో చేర్చించి చికిత్స అందిస్తున్నారు.

అనకాపల్లి ఆసుపత్రిలో శ్వాసకోశ బాధిత బాలల వివరాలివీ

తేదీ	బాలలు
19	32
20	36
21	42
22	46

● చిన్నారులకు చలికాలంలో వచ్చే వ్యాధులతోపాటు ఇతర వ్యాధులను నయం చేయడానికి అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో 20 పడకలతో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు. చలికాలంలో చిన్నారులు శ్వాసకోశ వ్యాధులతోపాటు శరీరంపై దద్దుర్లు, చెవి, కడుపునొప్పి, విరేచనాల బారిన పడుతుంటారని వైద్యులు చెబుతున్నారు. జ్వరంతో వస్తున్న వారికి రక్తపరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నారు.

● ఎన్టీఆర్ ఆసుపత్రిలో ప్రస్తుతం నలుగురు చిన్నపిల్లల వైద్యులు ఉన్నారు. ఎస్ఎన్‌సీయూలో అప్పుడే పుట్టిన చిన్నారులకు ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా చికిత్స అందిస్తున్నారు. ప్రైవేటుగా ఈ వైద్యానికి రోజూ రూ. వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తుంది. దీంతో పేదలు అప్పుల పాలైపోతున్నారు. ఈ కష్టం లేకుండా అనకాపల్లి ఆసుపత్రిలో అన్ని వసతులతో సమకూర్చి వైద్యం అందిస్తున్నామని వైద్యులు చెబుతున్నారు. శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్న వారికి వార్డుల్లో మంచాల వద్దకు నేరుగా ఆక్సిజన్ అందించేలా ఆసుపత్రిలో ఏర్పాట్లు ఉన్నాయి.

ఎన్టీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు

● **జాగ్రత్తలు అవసరం:** చలిగాలుల్లో పిల్లలను తిప్పొద్దు. శ్వాసకోస వ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రులకు వస్తున్న చిన్నారులు పెరుగుతున్నారు. వీరికి తగిన వైద్యం అందిస్తున్నాం. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు పోగొట్టుకోవద్దు. అనకాపల్లి ఆసుపత్రిలో చిన్నారుల వైద్యానికి అన్ని సదుపాయాలు ఉన్నాయి.
– డాక్టర్ నాయక్, చిన్నపిల్లల వైద్య నిపుణులు

సంస్కృతిని ప్రతిబింబించేలా అనకాపల్లి ఉత్సవ్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అనకాపల్లి ఉత్సవ్ ఈనెల 29, 30 తేదీల్లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో గురువారం ముగ్గురు ఎమ్మెల్యేలతో కలిసి ఉత్సవ్ ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కొండకర్ల ఆవ, తిక్కవానిపాలెం, అనకాపల్లిలో.. మూడుచోట్ల ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జిల్లా సంస్కృతి, సంప్రదాయం, తెలిసేలా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గాయకులు రామ్ మిరియాల, సునీత సంగీత కార్యక్రమాలు ఉంటాయన్నారు. డీఆర్వో సత్యనారాయణ పాల్గొన్నారు. ★ సమీక్ష అనంతరం ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. తొలిసారిగా అనకాపల్లి ఉత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. 29న ఉదయం 9 గంటలకు కొండకర్ల ఆవలో మంత్రులు, అతిథుల సమక్షంలో ఉత్సవాలు ప్రారంభిస్తారన్నారు. మూడు గంటలకు ముత్యాలమ్మపాలెం బీచ్‌లో, సాయంత్రం ఆరు గంటలకు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభం అవుతాయన్నారు. కొండకర్ల ఆవలో ఏటికొప్పాక లక్కబొమ్మలు, కుండలు, వలలు అల్లికలు, వెదురుతో కళాకృతులు తయారీపై స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

వేసవి విడిదిగా లంబసింగి

చింతపల్లి, న్యూస్‌టుడే: అత్యల్ప ఉష్ణోగ్రతలతో ఆంధ్రా కశ్మీర్‌గా పేరున్న లంబసింగి సందర్శనకు చలికాలంలో దూర ప్రాంతాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఇకపై వేసవిలోనూ పర్యాటకులు లంబసింగిలో విడిది చేసేలా అవసరమైన వసతులు కల్పించాలని ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బాలాజీ చెప్పారు. లంబసింగిలో గురువారం ఆయన పర్యటించారు. హరిత రిసార్ట్స్‌ను సందర్శించి స్థానికంగా ఉన్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ దశలో ఉన్న అదనపు కాటేజీలను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న మెయిన్ బ్లాక్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించేలా ల్యాండ్ స్కేప్ గ్రీనరీని అభివృద్ధి చేయాలన్నారు. పర్యాటక శాఖ డివిజనల్ మేనేజరు జగదీష్, ఇంజినీరింగ్ విభాగం ఈఈ విజయభాస్కర్, డీఈఈలు సత్యనారాయణ, సీతారాం, లంబసింగి టూరిజం మేనేజరు అప్పలనాయుడు వెంట ఉన్నారు.

పనులను పరిశీలించి సూచనలిస్తున్న ఏపీటీడీసీ ఛైర్మన్ బాలాజీ, డీఎం జగదీష్, ఈఈ విజయభాస్కర్ తదితరులు

మూడు రోజులపాటు చలి ఉత్సవాలు

పాడేరు, న్యూస్‌టుడే: అరకు చలి ఉత్సవాలను ఈ నెల 30 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. ఆయా శాఖల అధికారులతో ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా ప్రజలు, పర్యాటకుల భాగస్వామ్యంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. తొలి రోజు అడ్వెంచర్/కాంటెంపరరీ కల్చర్ సాహస క్రీడలు, ట్రెక్కింగ్, సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. పర్యాటకులను ఆకట్టుకునేలా అడ్వెంచర్ జోన్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. రెండో రోజు యూత్, స్పోర్ట్స్, ట్రైబల్ లైఫ్ స్టైల్‌పై క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. గిరిజన జీవన శైలికి అద్దం పడుతూ ప్రదర్శనలు, కళారూపాలు, సంప్రదాయ వంటకాల ప్రదర్శనలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మూడో రోజు స్థానిక కళాకారుల ప్రదర్శనలు, బహుమతుల ప్రదానోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు. చలి ఉత్సవాలకు ప్రత్యేక నోడల్ అధికారులుగా అనంతగిరి, డుంబ్రిగుడ, పాడేరు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, పర్యాటక, డీఆర్‌డీఏ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు వ్యవహరిస్తారని చెప్పారు. సహాయ కలెక్టర్ సాహిత్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

రైల్వే ప్రయాణికులకు మరో 'అమృత్‌భారత్'

విశాఖపట్నం, న్యూస్‌టుడే : దువ్వాడ మీదుగా మరో అమృత్‌భారత్ వారాంతపు రైలు అందుబాటులోకి రానుందని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ ఎస్ఎంవీటీ బెంగళూర్–అలీపుర్‌ద్వార్ జంక్షన్ (16597/98) : ఈనెల 24 నుంచి ప్రతి శనివారం ఉదయం 8.50 గంటలకు ఎస్ఎంవీటీ బెంగళూర్‌లో బయలుదేరే రైలు, మర్నాడు తెల్లవారుజామున 3.35 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ 3.57 గంటలకు బయలుదేరి సోమవారం ఉదయం 10.25 గంటలకు అలీపుర్‌ద్వార్ జంక్షన్‌కు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈనెల 26 నుంచి ప్రతి సోమవారం రాత్రి 10.25 గంటలకు అలీపుర్‌ద్వార్ జంక్షన్ నుంచి బయలుదేరే రైలు, బుధవారం ఉదయం 6.30 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 6.32 గంటలకు బయలుదేరి, మర్నాడు తెల్లవారుజామున 3 గంటలకు ఎస్ఎంవీటీ బెంగళూర్‌కు చేరుతుంది. 11 సాధారణ, 8 స్లీపర్, 2 సెకండ్ క్లాస్ కమ్ లగేజీ బోగీలు, ఓ ప్యాంట్రీ బోగీతో ప్రయాణించే రైలుకు దువ్వాడతో పాటు పెందుర్తి, కొత్తవలస, విజయనగరం స్టేషన్లలో హాల్ట్ ఉంది.

మార్కెట్‌ను ముంచెత్తిన టమాటా

ఎలమంచిలి, న్యూస్‌టుడే: మార్కెట్‌లో టమాటా ధర ఒక్కసారిగా పడిపోయింది. నిన్న, మొన్నటివరకు కేజీ రూ. 50 పలికింది. స్థానికంగా పండే పంట మార్కెట్‌కి రావడంతో ఒక్కసారిగా రూ. 15కి పడిపోయింది. ఈ ఏడాది ధర బాగుందన్న ఆశతో అధిక విస్తీర్ణంలో సాగు చేసిన రైతులు దిగజారిన ధరతో డీలా పడ్డారు. జిల్లాలో ఎలమంచిలి, చోడవరం, పాయకరావుపేట, పెందుర్తి, అనకాపల్లి నియోజకవర్గాల్లో ఎక్కువ మంది రైతులు టమాటా సాగు చేస్తున్నారు. అన్నిచోట్లా పంట ఒకేసారి మార్కెట్‌కి రావడంతో ధర ఒక్కసారిగా పతనమైంది. ఇతర రాష్ట్రాలనుంచి సరకు దిగుమతిని పూర్తిగా నిలిపివేశారు. రైతుకు కేజీ రూ. 12 మించి ధర లభించడంలేదు. కోతకూలి, ఎరువుల ఖర్చు, రవాణా ఛార్జీలు, ఆశీలు పోనూ ఏమీ మిగలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ★ మార్కెట్ అన్ని రకాల కూరగాయల ధరలు బాగా తగ్గాయి. స్థానికంగా పంటలు దిగుబడికి రావడంతో కేజీ రూ. 100కి విక్రయించే చిక్కుడు కాయలు కిలో రూ.30కి అమ్ముతున్నారు. బీర కేజీ రూ. 80 నుంచి రూ.40కి తగ్గింది. వంకాయలు, బెండకాయలు, ఉల్లిపాయలు ఇలా అన్నిరకాల ధరలు బాగా తగ్గాయి.



దారి లేక.. అంబులెన్సు రాక

ఆసుపత్రికి తరలించేలోగా బాలిక మృతి

జ్యోతి (పాత చిత్రం)

హుకుంపేట, న్యూస్‌టుడే: అస్వస్థతకు గురైన బాలికను రోడ్డు సదుపాయం లేక డోలీలో తీసుకువచ్చి అంబులెన్సులో ఆసుపత్రికి తరలించేలోగా పరిస్థితి విషమించి మృతి చెందింది. ఈ ఘటన హుకుంపేట మండలం భూర్జ పంచాయతీ సులిపకని గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిట్టం జ్యోతి (16) బుధవారం మధ్యాహ్నం కళ్లు తిరిగి పడిపోయింది. కుటుంబ సభ్యులు ఊరి నుంచి ఆరు కి.మీ. దూరంలో ఉన్న మజ్జివలసకు డోలీలో తీసుకువచ్చారు. అక్కడి నుంచి 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. రెండున్నర గంటలపాటు వేచి చూసినా అంబులెన్సు రాలేదు. ఈలోగా బాలిక ఆరోగ్యం క్షీణించి మృతి చెందింది. రహదారి సౌకర్యం ఉన్నా, 108 వాహనం సకాలంలో వచ్చినా ప్రాణాలు దక్కేవని బాలిక తల్లిదండ్రులు విలపించారు. గ్రామానికి రోడ్డు నిర్మించాలని పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని, బాలిక కుటుంబానికి పరిహారం అందించి ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘ నాయకుడు కృష్ణారావు కోరారు.

మార్కెట్ ధరలపై ప్రజాభిప్రాయ సేకరణ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్ వాల్యూ రివిజన్ - 2026 ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు తెలిపారు. జిల్లాలోని 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని ప్రాంతాల్లో మార్కెట్ విలువను హేతుబద్ధీకరిస్తామన్నారు. విశాఖ మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) పరిధిలోకి వచ్చే గ్రామాలను అర్బన్‌గా పరిగణిస్తామని చెప్పారు. జిల్లాలో గ్రోత్ పాయింట్స్, కొత్త లేఅవుట్‌లో వచ్చే ప్రాంతాలను గుర్తించి మళ్లీ ప్రతిపాదనలు తయారుచేసి జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా ఉన్న కమిటీ ముందు కన్వీనర్లు, సబ్ రిజిస్ట్రార్లు ఉంచుతారని తెలిపారు. మార్కెట్ విలువపై ఏమైనా అభ్యంతరాలుంటే సంబంధిత ప్రాంతీయులు వారి సలహాలు, సూచనలను సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 25లోగా తెలియజేయవచ్చన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి కొత్త మార్కెట్ విలువ ధరలు అమలులోకి వస్తాయని పేర్కొన్నారు.

నేడు పర్యావరణ విద్య పరీక్ష

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ ఏడాది విద్యార్థులకు శుక్రవారం పర్యావరణ విద్య పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు (ఆర్.ఐ.ఒ.) పి.మురళీధర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందన్నారు.

(c) eenadu

ఉపాధి పనుల్లో మొదటి స్థానం

డ్వామా పీడీ విద్యాసాగర్‌రావు వెల్లడి

సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

పెదబయలు, న్యూస్‌టుడే: గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి శ్రామికులకు అత్యధిక పని దినాలు కల్పించి అల్లూరి సీతారామ రాజు జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డి.వి. విద్యాసాగర్‌రావు చెప్పారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో గురువారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. పెదబయలు మండలంలోని 23 పంచాయతీల్లో రూ.43 కోట్ల పనులు చేశామని, కూలీల ఖాతాలకు రూ.26 కోట్లు జమయ్యాయని వెల్లడించారు. చిన్న చిన్న పొరపాట్లు చోటుచేసుకున్నా అవినీతి, అక్రమాలు జరగలేదన్నారు. ఆశా కార్యకర్త ఉపాధి శ్రామికురాలిగా పనులకు వచ్చారని, నెలకు రూ. పది వేలలోపు వేతనం ఉన్న వారినే ఉపాధి పనులకు అనుమతించాలని సిబ్బందికి సూచించారు. ఇటువంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖలో పనులు చేయకుండానే రూ.26 లక్షలు చెల్లించినట్లు చూపారని పీడీ దృష్టికి తీసుకువెళ్లగా.. సాంకేతిక సమస్యతో అలా జరిగిందని, ఉద్దేశపూర్వకంగా చేసినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతేడాది రికార్డు స్థాయిలో 72 వేల కుటుంబాలు పని చేశాయని, దేశ వ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాల్లో కందకాల తవ్వకం పనులు జరగ్గా, అల్లూరి జిల్లాలో అధికంగా తవ్వినట్లు చెప్పారు. పంచాయతీల వారీగా పనుల వివరాలను వెల్లడిస్తుండగా.. కొన్ని చోట్ల అక్రమాలు చోటుచేసుకున్నాయని పలువురు ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై సామాజిక తనిఖీ బృందం నివేదిక ఇస్తుందని, పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పీడీ హామీ ఇచ్చారు. ఏపీడీ వెంకటరమణ, జడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, ఉప ఎంపీపీ పాంగి సోనే, రాజుబాబు, ఎంపీడీఓ శ్యాంసుందర్‌రావు, ఏఓ పూర్ణయ్య, ఏపీవో సూరిబాబు, వీఆర్పీలు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర యువ సమ్మేళనానికి ఎంపిక

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: మైభారత్ ఆధ్వర్యంలో తమిళనాడులో ఈ నెల 27 నుంచి జరగనున్న అంతర్రాష్ట్ర యువ సమ్మేళనానికి అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి దినేష్‌కుమార్ ఎంపికయ్యారు. వివిధ రాష్ట్రాల సంప్రదాయాలు, సంస్కృతులపై అవగాహనకు యువ సమ్మేళనాలు దోహదపడతాయని ప్రిన్సిపల్ భరత్‌కుమార్ చెప్పారు. దినేష్‌కుమార్‌ను జాతీయ సేవా పథం ప్రోగ్రాం అధికారులు నాగబాబు, విజయలక్ష్మితో కలిసి గురువారం అభినందించారు.

విద్యార్థితో కళాశాల అధ్యాపక సిబ్బంది

దంత వైద్యుల జాబితా విడుదల

పాడేరు, న్యూస్‌టుడే: ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రామ్- డీఈఐసీలో భాగంగా పాడేరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ విడుదల చేసినట్లు జిల్లా వైద్యాధికారి కృష్ణమూర్తి నాయక్ గురువారం తెలిపారు. ప్రొవిజనల్ మెరిట్ లిస్టుపై అభ్యంతరాలుంటే శుక్రవారం సాయంత్రంలోగా తెలియజేయాలన్నారు. వివరాలకు అల్లూరి సీతామరాజు జిల్లా వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.

విద్యా ప్రమాణాలపై ఆరా

పాడేరు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న సహాయ కలెక్టర్ సాహిత్

పాడేరు, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సహాయ కలెక్టర్ సాహిత్ విద్యార్థినులకు సూచించారు. లగిశపల్లి కస్తూర్బా బాలికా విద్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. తొమ్మిదో తరగతి విద్యార్థినుల సామర్థ్యాలను పరిశీలించారు. వసతి గృహాన్ని శుభ్రంగా ఉంచాలని వార్డెన్‌ను ఆదేశించారు. ఉపాధ్యాయులు, వసతిగృహ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బ్యాటర్ల జోరు.. బౌలర్ల హోరు

● ఈఎస్‌ఎల్ 'నార్త్ ఆంధ్రా' స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం) జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘా స్వరూప్, జీజీయూ కులపతి సత్యనారాయణ రాజు, ప్రొ.వీసీ.రాజు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తదితరులు

శ్యామలాసెంటర్, రాజానగరం (రాజమహేంద్రవరం) న్యూస్‌టుడే: ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్‌ఎల్) నార్త్ ఆంధ్రాస్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్లు విజయభేరి మోగించాయి. మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో జరుగుతున్న ప్రాంతీయ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి (జూనియర్స్, సీనియర్స్ విభాగాలు) 8 జట్లు తలపడ్డాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ జట్టు క్రీడాకారుల ఇన్నింగ్స్ ప్రతి ఒక్కరిని ఉత్సాహపరిచింది. లోకేష్ 49, దుర్గాప్రసాద్ 42 పరుగులు చేశారు. బౌండరీలు, సిక్సర్లతో మోత మోగించారు.

సిక్కోలు జయకేతనం

జూనియర్స్ విభాగం

ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం), విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌జేయూకేటీ జట్టు 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత విశాఖ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌జేయూకేటీ జట్టు 6 వికెట్ల నష్టానికి 177 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో లోకేష్ 33 బంతుల్లో 49 చేసి, ఒక్క పరుగు దూరంలో అర్ధసెంచరీ కోల్పోయాడు. దుర్గాప్రసాద్ 22 బంతుల్లో 42 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విజయం సాధించడానికి దోహదపడ్డాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టును శ్రీకాకుళం బౌలర్లు 98 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ జట్టులో హేమసుందర్ 20, బాలభద్ర 19, నరేష్ 17 పరుగులు చేశారు. ఆర్‌జేయూకేటీ క్రీడాకారుడు దుర్గాప్రసాద్ బౌలింగ్‌లోనూ రాణించి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే దుర్గాప్రసాద్ (42 పరుగులు, 3 వికెట్లు)

ట్రోఫీ అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (విశాఖపట్నం) క్రీడాకారులు

గీతం అదరహో

సీనియర్స్ విభాగం

ఎంవీజీఆర్ (విజయనగరం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గీతం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతం జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంవీజీఆర్ జట్టు 42 పరుగులకే ఆలౌటై పరాజయం పాలయ్యారు. గీతం వర్సిటీ బౌలర్లు మణికంఠ 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ప్రద్నేష్ సాయి 3 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అతను బ్యాటింగ్‌లోనూ 12 పరుగులు చేశాడు.

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో విజేతలు గీతం డీమ్డ్ యూనివర్సిటీ(విశాఖ) జట్టు క్రీడాకారులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే ప్రద్నేష్‌సాయి (3 వికెట్లు, 12 పరుగులు)

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఎంవీజీఆర్ (విజయనగరం) జట్టు క్రీడాకారులు

సామాజిక సేవలో 'ఈనాడు'ది చెరగని ముద్ర

అటు సామాజిక సేవ.. ఇటు క్రీడాపోటీల నిర్వహణలో 'ఈనాడు' చెరగని ముద్ర వేసుకుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ పేర్కొన్నారు. ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్‌ఎల్) నార్త్ ఆంధ్రా ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి జీజీయూ కులపతి కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడారన్నారు.. ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ద్విచక్రవాహనం బహుమతిగా అందజేస్తారన్నారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొ.వీసీ. కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్. శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ETV ఆంధ్ర ప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
FM Partner: ఈ FM Mee FM
Organised by ఈనాడు

విలువ ఎక్కువ.. ఇచ్చేది తక్కువ!

భూసమీకరణ పరిహార స్థలాలపై కన్ను!

చక్రం తిప్పుతున్న మధ్యవర్తులు

ఈనాడు, విశాఖపట్నం: రోడ్లు, కాలువలు ఇతర వసతులతో అభివృద్ధి చేసిన భూసమీకరణ పరిహార స్థలాలపై కొందరి కళ్లు పడ్డాయి. మధ్యవర్తులు తమదైన శైలిలో మాటలు చెప్పి... అప్పటికప్పుడు డబ్బు ఆశ చూపి పత్రాలు రాయించేస్తున్నారు. దీంతో తక్కువ ధరకే రైతులు అమ్మేసుకుంటున్నారు. గత ప్రభుత్వంలో వైకాపా నేతలు కొందరు భూసమీకరణ పథకాన్ని పావుగా వాడుకొని వ్యూహాత్మకంగా కొన్ని స్థలాలు హస్తగతం చేసుకోవడం చర్చనీయాంశమయింది. ఇప్పుడు మిగిలిన భూములనూ లాగేస్తున్నారు. ఆనందపురం, పద్మనాభం, సబ్బవరం, పరవాడ, పెందుర్తి మండలాల్లోని ఈ పరిస్థితి ఉంది. రైతులకిచ్చిన స్థలాలన్నీ ఒకే చోట ఉండడంతో రియల్ వ్యాపారులు వాటి మీద కన్నేసి భారీ లేఅవుట్లుగా అభివృద్ధి చేయాలని వ్యూహాత్మకంగా ప్రణాళిక చేస్తున్నారు.

■ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మొత్తంగా 6 వేల ఎకరాలు గత ప్రభుత్వం సమీకరించింది. అందులో రైతులకు పరిహారంగా 1200 ఎకరాలు గుర్తించి అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే పూర్తి చేస్తున్నారు. దీంతో విలువ పెరిగిన ఆ స్థలాలను దక్కించుకునేందుకు అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారు. గతంలోనే చాలా ప్లాట్లు పేద రైతుల నుంచి కొందరు వైకాపా పెద్దలు చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఇప్పుడు మిగిలినవి రియల్ ఎస్టేట్‌తో సంబంధమున్న వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయి. చేతులు మారని స్థలాలున్న గ్రామాల్లోకి కొందరు మధ్యవర్తులను పంపి రైతులతో చర్చలు సాగిస్తున్నారు. డబ్బుల అవసరం, కుటుంబ వివాదాలున్న వారిని స్థానికుల సహకారంతో గుర్తించి వారికి డబ్బు ఎర చూపి నగరంలోని రియల్ ఎస్టేట్ కార్యాలయాలకు రప్పిస్తున్నారు. తమకు అప్పగిస్తే అప్పటికప్పుడు డబ్బులిచ్చేస్తామని, అలా చేయకుంటే ఉపయోగం ఏమీ ఉండదని హెచ్చరిస్తున్నారు.

■ ఆనందపురం మండలం తంగుడుబిల్లిలో రూ.20 లక్షలు విలువ చేసే పరిహార స్థలాన్ని రూ.7 లక్షలకు కొట్టేసేలా ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిసింది. తంగుడుబిల్లిలో రైతులకు పరిహారంగా ఇచ్చిన ప్లాట్లలో చాలా వాటిని రియల్ ఎస్టేట్‌తో సంబంధమున్న ఓ వైకాపా నేత చేజిక్కించుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. పాలవలస, కణమాం, గిడిజాలలో కొందరి రైతులతో ఒప్పందాలు చేసుకోగా వాటి రిజిస్ట్రేషన్‌కు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

■ కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి భీమిలి మండలంలో 320 మంది, ఆనందపురంలో 800, పెందుర్తి మండలంలో 150 మంది వరకు తమ ప్లాట్ల విక్రయించారు. వీటిల్లో కొన్ని రెండు, మూడుసార్లు చేతులు మారాయి.



విహంగ వీక్షణం.. విశాఖ సుందరం

విశాఖ నగరంలో రద్దీగా ఉండే ప్రాంతమిది.. సెంట్రల్ పార్కు, ఆర్టీసీ కాంప్లెక్స్, జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, తెలుగుతల్లి పైవంతెన, ఇతర అందమైన భవనాలు ఇక్కడ కొలువుదీరి ఇక్కడున్నాయి. దూరంగా పచ్చని కొండలు కనువిందు చేస్తున్నాయి. తీరంలో విమానం నుంచి చూస్తే ఆ సుందర దృశ్యం ఇలా కనిపించింది. – ఈనాడు, విశాఖపట్నం

నాకు చుట్టూ కళ్లే!!

నేను.. రోబోను! నన్నెవరకూ తప్పించుకోలేరు!

ఈనాడు, విశాఖపట్నం: 'హలో.. ఎక్స్‌క్యూజ్‌మీ.. సైడ్ ప్లీజ్! 'మీరు ఎక్కాల్సిన రైలు ఇప్పటికే చేరుకుంది, జాగ్రత్తగా వెళ్లండి!' 'హలో రైల్వే పోలీస్.. స్టేషన్‌లోని ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై ఇద్దరు గొడవ పడుతున్నారు.. అత్యవసరంగా రండి'.. అంటూ విశాఖ రైల్వే స్టేషన్‌లో 'హ్యూమనాయిడ్ రోబో' సందడి చేస్తోంది. స్టేషన్ భద్రత, ఇతర రక్షణపరమైన అంశాలను పర్యవేక్షిస్తుంది. గురువారం అధికారులు దీన్ని ప్రారంభించగా స్టేషన్‌లోని రైల్వే పోలీసులకు సహాయకారిగా పలు సేవలందిస్తుంది. అది ఎలానో 'రోబో' మాటల్లో తెలుసుకుందామా!

నా పేరు: రైల్వే పోలీసులు నాకు ఏఎస్‌సీ అర్జున్ అని నామకరణం చేశారు. కొవిడ్ సమయంలో శరీర ఉష్ణోగ్రతను గుర్తించే థర్మల్ పరికరాన్ని కనుగొన్న అర్జున్ పేరు నాకు పెట్టారు. అది నాకు ఎంతో సంతోషమనిపించింది. ఏడాది పాటు శ్రమించి అనేక రకాలుగా మార్పులు, చేర్పులు చేసి నన్ను తయారు చేశారు. ఇందుకు రూ.20 లక్షల వరకు ఖర్చయింది. భవిష్యత్తులో నన్ను మరింతగా ఆధునికీకరించనున్నారు.

★ ప్రతి స్టేషన్‌లో ఉపయోగించుకునేలా రైల్వే పోలీసులు ప్రణాళిక చేస్తున్నారు. అత్యాధునిక ఏఐ, ఐవోటీ సాంకేతికత, రియల్ టైం పర్యవేక్షణ సామర్థ్యాలతో పని చేయడం నా ప్రత్యేకత. దీంతో అనేక రకాల పనులు సులభంగా చేసేస్తా.

పుట్టింది ఇక్కడే..: నా జన్మస్థలం విశాఖే. రోబోకాప్లర్ అనే సంస్థ నన్ను తయారు చేసింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు. 'మేడిన్ ఆంధ్ర' అన్నమాట. ముఖ్యంగా ఆర్పీఎఫ్ పోలీసులకు, ప్రయాణికులకు స్మార్ట్‌గా సహాయపడతాను. ముఖ గుర్తింపుతో పరిజ్ఞానంతో.. చోరబాటుదారులను గుర్తించి వెంటనే అప్రమత్తం చేస్తా. నాకు నలు వైపులా నిఘా కళ్లు ఉన్నాయి.

అనేక రకాలుగా..

★ స్టేషన్‌లోకి వచ్చే ప్రయాణికుల సంఖ్య ఏఐ ద్వారా అంచనా వేసి రద్దీను నియంత్రించడంలో సహకరిస్తా. భద్రత సిబ్బంది అవసరం ఎక్కడైనా ఉంటే వెంటనే ఆయా ప్రాంతాలకు పంపుతా.

★ నేను హిందీ, తెలుగు, ఆంగ్ల భాషల్లో మాట్లాడుతా. ప్రజలకు అవసరమైన సమాచారం చేరవేస్తా. ప్రకటనలకు ఉపయోగపడతాను.

★ స్టేషన్‌లో అగ్నిప్రమాదాలు, పొగ రావడం వంటివి గుర్తించి తక్షణం అప్రమత్తం చేస్తా.

★ నిత్యం స్టేషన్‌లోనే ఉండి స్టేషన్‌కు వచ్చే వారి ఫొటోలు తీస్తుంటా. వీరిలో అనుమానితులు, తరచూ రైల్వే స్టేషన్‌కు వచ్చే వారి చిత్రాలు గుర్తిస్తా. వారి సమాచారం అధికారులకు పంపిస్తా.

★ ప్రస్తుతానికి ఇవీ నా ప్రత్యేకతలు. మరింతగా ముస్తాబై మరిన్ని సేవలందిస్తా.

వీఎంఆర్‌డీఏ అధికారులపై విచారణకు ఆదేశాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖలో కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా పచ్చదనం పెంపొందించడానికి వీలుగా ఎన్టీపీసీ, ఏపీఐఐసీ సంయుక్తంగా వీఎంఆర్‌డీఏకు ఇచ్చిన నిధుల వినియోగంలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై విచారణ జరిపించాలని మున్సిపల్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. విచారణ అధికారిగా ఏపీయూఎఫ్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ప్రధాన ఇంజినీర్ ఎ.సుధాకర్, ప్రజెంటింగ్ అధికారిగా విశాఖపట్నం పబ్లిక్ హెల్త్ పర్యవేక్షక ఇంజినీర్‌ను నియమిస్తూ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో వీఎంఆర్‌డీఏ ఫారెస్ట్ రేంజ్ అధికారి జె.గణేష్, మరో ఆరుగురు ఉన్నారు.

సరికొత్తగా... సమస్య ఉండదిక!

విశాఖపట్నం రైల్వేస్టేషన్ వద్ద కొత్తగా అందుబాటులోకి రానున్న వాహనాల పార్కింగ్ ప్రదేశం ఇది. ఒకటో నెంబర్ అవుట్‌గేట్ సమీపంలో విశాలంగా నిర్మించారు. త్వరలో అందుబాటులోకి రానుంది. వాహనాలు ఎండకు ఎండి, వానకు తడిచే ఇబ్బందులు ఇక ఉండవని చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

–ఈనాడు,విశాఖపట్నం

27న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 27న బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపడుతున్నారని యూనియన్ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాండ్రేగుల హరికృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని యూనియన్ బ్యాంకు వద్ద గురువారం ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. హరికృష్ణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎనిమిది లక్షల మంది వివిధ బ్యాంకుల ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటారన్నారు. 2024 మార్చిలో కుదిరిన వేతన ఒప్పందం మేరకు వారానికి అయిదు రోజుల పని దినాలు తప్పనిసరిగా కల్పించాలన్నారు. ఈ సమ్మెలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్‌కు చెందిన తొమ్మిది సంఘాల ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటారన్నారు. బ్యాంకు ఉద్యోగులు భవానీ, శిరీషా, సౌమ్య, మాలతి, ఆడారి రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room +Food. ✆: 9600597690.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు పర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

25 నుంచి ట్రాఫిక్ మళ్లింపు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులో నిర్వహించే పలు కార్యక్రమాల నేపథ్యంలో ఈనెల 25 నుంచి 31 వరకు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు సీపీ శంఖబ్రత బాగ్చీ గురువారం తెలిపారు. ఆటోల రాకపోకలపైనా నిషేధం ఉంటుందన్నారు. విశాఖ ఉత్సవ్ జరిగే రోజుల్లో భీమిలి బీచ్ రోడ్డు మీదుగా భారీ వాహనాలకు అనుమతి ఉండదన్నారు. 25న ఉదయం 9 గంటలకు ఏయూలో నిర్వహించే ముగ్గుల పోటీలకు హాజరయ్యే మహిళలు తమ వాహనాలను ఏయూ బి-గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. 29 నుంచి 31 వరకు వీఎంఆర్‌డీఏ సెంట్రల్ పార్క్‌లో నిర్వహించే ఫ్లవర్ షోకు హాజరయ్యే వారంతా వాహనాలను ఫుడ్ కోర్ట్ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు.

రుసుము కట్టించుకున్నా.. స్మార్ట్ కార్డుల్లేవ్!

విశాఖపట్నం, న్యూస్‌టుడే: డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, రీ-రిజిస్ట్రేషన్, రెన్యువల్ ఇతర రవాణా సేవలకు సంబంధించి రుసుం కట్టించుకున్నా కార్డులు మాత్రం ఇవ్వడం లేదు. గతంలో రవాణా సేవల పొందిన వారందరికీ స్మార్ట్ కార్డుల పేరిట రూ.200, పోస్టల్ ఛార్జి కింద రూ.35 చొప్పున వసూలు చేస్తూ పోస్టల్ ద్వారా నేరుగా ఇంటికి పంపించేవారు. గత వైకాపా ప్రభుత్వంలో కార్డులు పంపిణీ చేసే గుత్తేదారులకు రూ.కోట్లలో బకాయిలు చెల్లించకపోవడంతో 2022 ఏప్రిల్ నుంచి కార్డుల పంపిణీ నిలిచిపోయింది. 2023 జులై నుంచి ఆన్‌లైన్‌లో కాగిత రూపంలో ఉన్న కార్డులనే డౌన్‌లోడ్ చేసుకొని వాటినే కార్డుగా వాడుకోవాలని వైకాపా ప్రభుత్వం సూచించింది. అప్పటి నుంచి కార్డు, పోస్టల్ ఛార్జీల కోసం వసూలు చేస్తున్న రుసుంలను తొలగించారు.

కూటమి ప్రభుత్వంలో: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా శాఖకు సంబంధించి వివిధ సేవలకు స్మార్ట్ కార్డులను అందజేస్తామని వీటికి సంబంధించి టెండర్లు పిలుస్తున్నారని ప్రక్రియ పూర్తయిన వెంటనే వాహనదారులకు మళ్లీ కార్డుల పంపిణీ జరుగుతుందని అధికారులు చెప్పారు. దీంతో స్మార్ట్ కార్డుల కోసం మళ్లీ రూ.200, పోస్టల్ ఛార్జి కోసం రూ.35 చొప్పున వసూలు చేయడం ప్రారంభించారు.

★ ఇప్పటివరకు స్మార్ట్ కార్డులు మాత్రం పంపిణీ జరగడం లేదు. ఆన్‌లైన్‌లోనే కాగిత రూపంలో కార్డు నమూనాలను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు.

★ జిల్లాలో ఈ తరహా సేవల కోసం రవాణా శాఖ కార్యాలయానికి రోజుకు సుమారు 200 నుంచి 250 మంది వరకు వస్తున్నారు. స్మార్ట్ కార్డులు వచ్చే వరకు వసూలు చేస్తున్న రుసుంలను తొలగించాలని వీరంతా కోరుతున్నారు.

★ కేవలం లైసెన్స్ పొందే వారికి మాత్రమే కార్డు కావాలా వద్దా అనే ఆప్షన్ పెట్టి అవసరమైన వారి నుంచి మాత్రమే రుసుం వసూలు చేస్తున్నారు. మిగతా సేవలన్నింటికీ కార్డు, పోస్టల్ ఛార్జి కింద రూ.235 వసూలు చేస్తున్నారు.

★ దీనిపై రవాణా శాఖ అధికారుల వివరణ కోరగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానం కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెబుతున్నారు.

దూసుకొచ్చిన మృత్యువు

▮ లారీ ఢీకొని యువకుడి దుర్మరణం ▮ బీటెక్ విద్యార్థికి తీవ్ర గాయాలు



తగరపువలస, న్యూస్‌టుడే : శుభకార్యానికి హాజరై, తిరిగి ఇంటికి వెళ్తున్న ఓ యువకుడిని మృత్యువు వెంటాడింది. ఈ ఘటనపై భీమిలి సీఐ తిరుమలరావు, ఎస్ఐ సురేశ్‌కుమార్ తెలిపిన వివరాలివి. విజయనగరంలోని నాగవంశం వీధిలో నివాసం ఉంటున్న అవివాహితుడు **కె.సంజీవ్**(24) శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం పైడిభీమవరంలోని ఓ సంస్థలో పని చేస్తున్నాడు. భీమిలి మండలం లక్ష్మీపురంలోని బంధువుల ఇంట్లో బుధవారం శుభకార్యానికి హాజరయ్యాడు. ద్విచక్ర వాహనంపై గురువారం ఉదయం విజయనగరం బయలుదేరగా, లెండి కళాశాల బీటెక్ విద్యార్థి ఎం.విజయరామ్ (20) రాజపులోవ వద్ద లిఫ్ట్ అడిగి, బైక్ వెనుక సీట్లో కూర్చొన్నాడు. దాకమర్రి రఘు కళాశాల సమీపంలో ముందు వెళ్తున్న కారును బైక్ అధిగమించే క్రమంలో, వెనుక నుంచి యూరియా లోడ్‌తో వేగంగా వచ్చిన లారీ బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. సంజీవ్ తల మీద నుంచి లారీ చక్రాలు వెళ్లడంతో అతడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బీటెక్ విద్యార్థికి కాలు విరిగిపోవడంతోపాటు తలకు, ఇతర శరీర భాగాలకు గాయాలయ్యాయి. అతడిని విజయనగరం మెడికోవర్ ఆసుపత్రికి తరలించారు. ఆ విద్యార్థి స్వస్థలం భోగాపురం మండలం ముంజేరు గ్రామం. చేతికందిన కొడుకు అనంత లోకాలకు వెళ్లిపోవడంతో విజయరామ్ తల్లిదండ్రులు శ్రీను, శ్రీదేవి గుండెలవిసేలా రోదించారు. మృతదేహాన్ని భీమునిపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చేపల తిమ్మాపురం ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ రాంబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	140	135
లైవ్	167	155
డ్రెస్డ్	242	280
స్కిన్‌లెస్	276	290

(c) eenadu

సమస్యలు పరిష్కరించాలని వినతి

పాడేరు, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ, జీపీఎస్ పాఠశాలల్లో 18 ఏళ్లుగా పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని సీఆర్టీలు కోరారు. ఈ మేరకు జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఐటీడీఏ పరిధిలో 287 మంది సీఆర్టీలను క్రమబద్ధీకరించాలని విన్నవించారు.

జీసీసీ ఛైర్మన్ శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీఆర్టీలు

ఓటు విలువపై విద్యార్థులకు పోటీలు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఏర్పాటైన కార్యక్రమంలో క్విజ్, వక్తృత్వం విభాగాల్లో పోటీలు జరిగాయి. 18 ఏళ్లు నిండిన యువత ఓటర్లుగా నమోదు, ఓటు వినియోగం, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతపై ప్రిన్సిపల్ చలపతిరావు, అరకులోయ ఆర్ఐ శంకరరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విజేతలకు ఈ నెల 25న బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిపాదనలతో సరి

కలగానే వంతెనల నిర్మాణాలు

రహదారి విస్తరణకు పడని అడుగులు

కొయ్యూరు, న్యూస్‌టుడే

కొయ్యూరు మండల కేంద్రం నుంచి కాకరపాడు వెళ్లే రహదారిలో రెండుచోట్ల వంతెన నిర్మాణాలు ప్రతిపాదనలు పరిమితం అయ్యాయి. మండల ప్రజలు కొయ్యూరు నుంచి కాకరపాడు మీదుగానే మైదాన ప్రాంతానికి, నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి వెళ్లాలి. కాకరపాడు సమీపంలో బ్రిటిష్ పాలకులు నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. పోలీస్‌స్టేషన్ - ఐటీడీఏ కాలనీ మధ్య ఉన్న వట్టి వాగు వర్షాకాలంలో ఉద్ధృతంగా ప్రవహిస్తుంటుంది. ఆ సమయంలో వాహనాల రాకపోకలు నిలిచిపోతుంటాయి. అత్యవసర వైద్యం కోసం వెళ్లే రోగులకు ఇక్కట్లు తప్పడం లేదు.

ఐటీడీఏ కాలనీ సమీపంలో వాగు నీటిలోనే రాకపోకలు

★ కాకరపాడు నుంచి మండల కేంద్రానికి ఈ దారి తప్పితే మరో దారి లేదు. ఈ రెండు చోట్ల వంతెనల నిర్మాణం కోసం ఆర్ అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు పంపుతున్నా నిధులు మంజూరు కావడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కాకరపాడు సమీపంలో వంతెన నిర్మాణానికి రూ. 2 కోట్లు, వట్టి వాగుపై వంతెనకు రూ. 1.5 కోట్లు అవసరమని ప్రతిపాదించారు. కాకరపాడు మీదుగా జాతీయ రహదారి వెళ్తోంది. అక్కడి నుంచి మండల కేంద్రం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ రహదారిని విస్తరిస్తామని ఆర్ అండ్‌బీ అధికారులు చెబుతున్నా.. ఆచరణకు నోచడం లేదు. రహదారి విస్తరణ పేరుతో గతేడాది అధికారులు హడావుడి చేయడంతో రోడ్డు పక్కన దుకాణాల ముందు భాగాలను వ్యాపారులు స్వచ్ఛందంగా తొలగించారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి వంతెనల నిర్మాణంతో పాటు రహదారి విస్తరణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

డీంగుడ సమీపంలో ప్రమాదకరంగా మలుపు

మలుపులో ముప్పు

దారెల పంచాయతీ డీంగుడ వెళ్లే రహదారిలో గ్రామానికి సమీపంలోని మలుపు ప్రమాదకరంగా ఉంది. ఘాటీ మలుపులో నిత్యం వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఒకవైపు రోడ్డు ఎత్తుగా ఉండి, మరోవైపు తక్కువగా ఉండటం, రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటంతో వాహనాలు అదుపు తప్పి పడిపోతున్నాయి. గతంలో ఈ మలుపులో ద్విచక్ర వాహనం బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందారు. ఈ మార్గంలో డీంగుడ, తలింబ, రంగిలిసింగి, మురళీపుట్టు, డొక్రిపుట్టు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రవాణా సదుపాయం లేక ఎక్కువ మంది ద్విచక్ర వాహనాలపై వెళ్తుంటారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని వారంతా కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

కంకర పోసి రెండేళ్లు.. నిర్మాణం ఇంకెన్నేళ్లు?

దారెల పంచాయతీ డీంగుడ కూడలి నుంచి కోడాపుట్టు, పెదపాడు మీదుగా పెదగుడ వెళ్లే రోడ్డు నిర్మాణం ఏళ్లు గడుస్తున్నా పూర్తి కాలేదు. రెండేళ్ల కిందట కంకర పోసి వదిలేశారు. కాలినడకన రాకపోకలు సాగించేందుకూ అవకాశం లేకపోవడంతో దారెల, పెదగుడ పంచాయతీలకు చెందిన గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. కంకర రోడ్డుపై ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆటోలు తిరిగే పరిస్థితి లేకపోవడంతో రెండు పంచాయతీలకు చెందిన ప్రజలు చీకుచింత, కొత్తూరు మీదుగా ప్రయాణాలు సాగిస్తున్నారు. కోడాపుట్టు రహదారి నిర్మాణం పూర్తి చేసి దారెల మీదుగా పెదగుడ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును నడిపితే 25 గ్రామాల ప్రజలకు మేలు జరుగుతుంది.

– న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

కోడాపుట్టు మార్గంలో కంకరతో నిండిన రహదారి

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెంలో ఇంటింటికి తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. – స్థానికులు, రాజేంద్రపాలెం ✓: పంప్ ఆపరేటర్‌కు చెప్పి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. – మౌనిక కమల, పంచాయతీ కార్యదర్శి.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: బొండాపుట్టులో ప్రాథమిక పాఠశాలకు భవనం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. భవన నిర్మాణానికి పునాదులు వేసి వదిలేశారు. పునాదుల్లో ఉన్న ఇనుప చువ్వలు ప్రమాదకరంగా ఉన్నాయి. భవనం లేక పాకలో చదువులు సాగిస్తున్నారు. – నాగరాజు, స్థానికుడు ✓: బొండాపుట్టు ప్రాథమిక పాఠశాలను పరిశీలించాం. నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. – కృష్ణమూర్తి, ఎంఈవో

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై చింతపల్లి మెట్ట బంగ్లా వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పంచాయతీ అధికారులు స్పందించి తొలగించాలి. – శ్రీను, చింతపల్లి ✓: గతంలో పలు ఫ్లెక్సీలను తొలగించాం. వీటి తొలగింపునకు సిబ్బందిని పంపుతాం. – అంబేడ్కర్, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్

స్పందనకు వందనం

చింతపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై పెంటపాడు సమీపంలో పేరుకుపోయిన పాలిథిన్, ప్లాస్టిక్ వ్యర్థాలను చింతపల్లి పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది గురువారం తొలగించారు. 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షిక కింద ప్రచురితమైన వార్తకు ఎంపీడీవో సీతామహాలక్ష్మి స్పందించి పంచాయతీ కార్యదర్శి వెంకటరావుతో సమస్యను పరిష్కరించారు.

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకు సంతబయలు పంచాయతీ కేంద్రంలోని సంత షెడ్లలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. 'వ్యర్థాల గుట్ట.. తప్పని వ్యథ' శీర్షికన ఈ నెల 19న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పంచాయతీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

అభివృద్ధి మరిచారు.. అవస్థలు మిగిల్చారు

బూదరాళ్ల పంచాయతీ కునుకూరు ప్రాథమిక పాఠశాలలో నాడు - నేడులో చేపట్టిన అభివృద్ధి పనులు నేటికి పూర్తి కాలేదు. గచ్చు చేయకుండా వరండాను వదిలేశారు. గదుల్లో విద్యుత్తు వైరింగ్ పూర్తి చేయలేదు. విద్యుత్తు సదుపాయం లేకపోవడంతో పాఠశాలకు మంజూరైన టీవీని స్థానికులు గ్రామ అవసరాలకు వినియోగిస్తున్నారు. వంట గది నిర్మాణానికి పునాది తవ్వి వదిలేశారు. మరుగుదొడ్లు లేకపోవడంతో బాలికలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉన్నతాధికారులు దృష్టిసారించి అసంపూర్తి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, కొయ్యూరు

ప్రాంతీయ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యులు గురువారం రెండు శస్త్రచికిత్సలు నిర్వహించారు. డుంబ్రిగుడ మండలానికి చెందిన తాంగుల నారాయణ, అరకులోయ మండలానికి చెందిన కొర్రా కామేష్ పొత్తి కడుపులో వాపు, నొప్పితో బాధపడుతూ ప్రాంతీయ ఆసుపత్రిలో చేరారు. పరీక్షలు చేసిన వైద్యులు ఇద్దరికీ పేగు మడత పడినట్లు గుర్తించారు. వీరిద్దరికీ గురువారం విజయవంతంగా శస్త్ర చికిత్స చేశారు. గతంలో శస్త్రచికిత్స కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించే వారు. ప్రస్తుతం స్థానికంగా సేవలు అందుబాటులో ఉండటంతో రోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శస్త్రచికిత్సల్లో వైద్యులు రాము, అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

శస్త్రచికిత్స చేయించుకున్న రోగులతో వైద్యులు

హోమియో ఆసుపత్రి భవానికి నిధుల మంజూరు

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరులో హోమియోపతి ఆసుపత్రి భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.30 లక్షలు విడుదల చేసిందని వైద్యాధికారిణి సృజనారాయ్ గురువారం చెప్పారు. భవన నిర్మాణానికి అవసరమయ్యే స్థలాన్ని జెన్‌కో కేటాయించిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి నారాయణరావు మాట్లాడుతూ.. పీహెచ్‌సీ పరిధిలో రూ.35 లక్షలతో జనన నిరీక్షణ కేంద్రం నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయని చెప్పారు. పీహెచ్‌సీ పక్కనున్న స్థలంలో భవనం నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే గర్భిణులకు ఇబ్బందులు తొలగుతాయన్నారు.

చలికాలంలో వ్యాధులపై అప్రమత్తం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యంలో శీతల వాతావరణం వల్ల వ్యాప్తి చెందే వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తాజంగి పీహెచ్‌సీ వైద్యాధికారిణి భవాని సూచించారు. రోగులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. ప్రస్తుతం చలి అధికంగా ఉందని, రెండు నెలలుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు. పొగమంచు దట్టంగా కురుస్తుండటంతో శ్వాసకోశ, ఉదర సంబంధ సమస్యలతోపాటు చర్మ సంబంధ వ్యాధులు ప్రబలే ఆస్కారముందన్నారు. బయటకు వెళ్లేటప్పుడు ఉన్ని దుస్తులు ధరించాలన్నారు.

మహిళను పరీక్షిస్తున్న వైద్యాధికారిణి భవాని

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై కించుమండ సంతబయలు వద్ద గురువారం బైకు, ఆటో ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనచోదకుడితోపాటు ఆటోలో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

శిథిల భవనాలతో ఇక్కట్లు

మన్యంలో అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు శిథిలావస్థకు చేరడంతో పిల్లలకు ఇబ్బందులు తప్పడం లేదు. పోషకాహారం నిల్వ చేసేందుకూ వీలులేని పరిస్థితి నెలకొంది. పెదబయలు మండలంలో 193 కేంద్రాలున్నాయి. వీటిలో సగానికి పైగా శిథిలావస్థకు చేరడంతో పరాయి పంచన నడుస్తున్నాయి. మరికొన్ని సొంత భవనాలున్నా మరమ్మతుకు గురయ్యాయి. లక్ష్మీపేటలో భవనం శిథిలావస్థకు చేరింది. ఆవరణంతా తుప్పలతో దారుణంగా ఉంది. పక్కనే ఉన్న పాఠశాల భవనంలో కేంద్రాన్ని నడుతున్నారు. ఇక్కడ 28 మంది పిల్లలు, నలుగురు గర్భిణులు, ముగ్గురు బాలింతలున్నారు. అధికారులు స్పందించి భవన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పెదబయలు గ్రామీణం

సరిహద్దు సమస్యల పరిష్కారానికి సర్వే

సర్వే చేసేందుకు వచ్చిన రెండు మండలాల రెవెన్యూ అధికారులు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీ మర్రివలస, పసిని గ్రామాలు, విజయనగరం జిల్లా గంట్యాడ మండలం దిగువ కొండపర్తి, తాటిపూడి జలాశయాన్ని ఆనుకుని ఉన్న డీకేపర్తి, అనంతగిరి మండలం మర్రివలస గ్రామాల సరిహద్దు సమస్యలను పరిష్కరించేందుకు రెండు జిల్లాల రెవెన్యూ అధికారులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. అనంతగిరి జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం స్థానిక పెద్దల సమక్షంలో సర్వేయర్లు సర్వే చేసి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. సర్వేయర్లు తేజేశ్వరరావు, భవాని, భాస్కరరావు, రొంపల్లి వీఆర్వో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతో చిన్నారుల్లో మనోవికాసం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో విద్యాబోధన ద్వారా చిన్నారుల్లో మనోవికాసం పెంపొందుతుందని ప్రథమ జిల్లా సమన్వయకర్త తిరుపతి చెప్పారు. చింతపల్లిలో ఎంపిక చేసిన మూడు అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం సందర్శించారు. ఆయా కేంద్రాలకు ఆట వస్తువులు, టీవీలు, పుస్తకాలు అందజేశామన్నారు. ఏడాదికి రెండుసార్లు తనిఖీ చేసి నివేదిక రూపొందిస్తామన్నారు. చిన్నారులకు పోషకాహారం అందించాలని, ఎంపిక చేసిన కేంద్రాల వద్ద ఆకుకూరలు, కాయగూరలు పండించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు.

వివరాలు నమోదు చేస్తున్న సమన్వయకర్త తిరుపతి

మహిళలు ఆర్థికంగా బలోపేతమే లక్ష్యం

సీలేరు, న్యూస్‌టుడే: కుట్టుమిషన్లు సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యమని సీఆర్పీఎఫ్ 42 బెటాలియన్ సహాయ కమాండెంట్ అశోక్ చెప్పారు. సీలేరు పోలీసుస్టేషన్‌లో సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో నెల రోజులుగా జరిగిన కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఆర్పీఎఫ్ పౌర కార్యాచరణలో భాగంగా సీలేరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎంపిక చేసిన మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టుమిషన్లు ఇస్తున్నట్లు చెప్పారు. సీలేరు పీహెచ్‌సీ వైద్యాధికారి నారాయణరావు, హోమియో వైద్యాధికారిణి సృజనారాయ్, ఆరోగ్య పర్యవేక్షకుడు త్రినాథ్, ఉప సర్పంచి వల్లీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన కేజీబీవీ విద్యార్థినులు

చదువుతోపాటు నైపుణ్య శిక్షణ అవసరం

పాడేరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్య ఆధారిత శిక్షణ అవసరమని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిట్టబ్బాయి చెప్పారు. పీఎం- ఉషా పథకంలో విద్యార్థినులకు 15 రోజుల సర్టిఫికెట్ కోర్సు నిమిత్తం ఎంబ్రాయిడరీ, కుట్టు శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపల్ రసూల్, శిక్షకురాలు ఇక్రాముల్లా అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రమాద సూచీ.. పట్టదెవరికీ!

అరకులోయ - విశాఖపట్నం ఘాట్ రోడ్డులో వాహన చోదకులను అప్రమత్తం చేసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ప్రమాద సూచీలు దిక్కులు చూస్తున్నాయి. సుంకరమెట్ట నుంచి టైడా వరకు ప్రమాదకర మలుపులు, చిన్నగా ఉన్న రహదారి తదితర ప్రదేశాల వద్ద అధికారులు గతంలో ఈ సూచీలను ఏర్పాటు చేశారు. చాలా చోట్ల దెబ్బతినటం, కిందకు వంగిపోయాయి. వీటిని సరిచేయాల్సిన అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వాహన చోదకులు ప్రమాదాలకు గురికాకుండా సూచీలను సక్రమంగా ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, అరకులోయ

గంజాయితో జీవితం నాశనం చేసుకోవద్దు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం పడాల్ సూచించారు. బొయితిలి వారపు సంతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల అనర్థాలపై గురువారం యువతకు అవగాహన కల్పించారు. సంతకు వచ్చిన వివిధ గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆటోలు, జీపుల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని స్పష్టం చేశారు.

తనిఖీలు చేస్తున్న ఎస్సై యాసిన్

వాహనాలకు రికార్డులు తప్పనిసరి

సీలేరు, న్యూస్‌టుడే: దారాలమ్మ ఘాటీలో రాకపోకలు సాగించే వారంతా వాహనాలకు సంబంధించిన రికార్డులు ఉంచుకోవాలని ఎస్సై యాసిన్ స్పష్టం చేశారు. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు కూడలిలో గురువారం వాహన తనిఖీలు చేపట్టారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని సూచించారు.

విద్యుత్తు భారం మోపొద్దు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో వినియోగదారులపై భారం మోపవద్దని రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఛైర్మన్ వెంకటరామారెడ్డిని కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదిత ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై నిర్వహించిన ఆన్‌లైన్ ప్రజాభిప్రాయ సేకరణలో గురువారం ఆయన మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిలిపివేయాలని, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించుకోవాలన్నారు. ఈఈ శంభంగి రామకృష్ణ, డీఈఈ నవీన్‌కుమార్, త్రినాథరావు పాల్గొన్నారు.

మూలన పడేస్తే స్వచ్ఛత ఎలా?

ముచ్చటపడి కొనుగోలు చేసిన ద్విచక్ర వాహనాలు, కార్లు మరమ్మతుకు గురైతే రోజుల వ్యవధిలో బాగు చేయించుకుంటాం. రూ.లక్షల వ్యయంతో ప్రభుత్వం సమకూర్చిన వాహనాలు చిన్న చిన్న మరమ్మతుకు గురైతే పంచాయతీ వాటిని మూలన పెట్టేస్తోంది. గ్రామాల స్వచ్ఛత పనులకు అందజేసిన రిక్షాలను నిరుపయోగంగా వదిలేశారు. అరుకు పంచాయతీ కేంద్రంలో మరమ్మతు చేయించకపోగా కార్యాలయం ఎదురుగా రోడ్డు పక్కన ఇలా పడేశారు.

– న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

పొంచి ఉన్న ప్రమాదం

మండల కేంద్రం పెదబయలులోని సెయింటాన్స్ పాఠశాల ప్రహరీ ఆనుకుని ఉన్న విద్యుత్తు స్తంభం శిథిలావస్థకు చేరుకుంది. స్తంభానికి చుట్టుపక్కల ఇళ్లలోని వారంతా ఇది ఎప్పుడు కూలి పడుతోందనన్న ఆందోళనతో బిక్కుబిక్కుమంటూ గడుతున్నారు. స్తంభం కింది భాగం తుప్పుపట్టి ప్రమాదంగా మారింది. బలమైన గాలులు వీస్తే కూలిపోయేలా ఉంది. విద్యుత్తు ఉప కేంద్రానికి వంద అడుగుల దూరంలో ఉన్న స్తంభం దుస్థితిని అధికారులు పట్టించుకోవడంలేదని సీపీఎం మండల కార్యదర్శి బొండా సన్నిబాబు ఆరోపించారు. అధికారులు స్పందించి స్తంభాన్ని మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పెదబయలు గ్రామీణం

ఆరు దాటితే మందుబాబుల అడ్డా

చింతపల్లిలో ఆర్టీసీ కాంప్లెక్స్ అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారింది. రోజూ సాయంత్రం ఆరు దాటితే మందుబాబులు, గంజాయి బ్యాచ్ అడ్డాగా చేసుకుని వీరంగం చేస్తున్నారు. మద్యం తాగి ఖాళీ సీసాలను అక్కడే వదిలేస్తున్నారు. కొందరు మద్యం మత్తులో సీసాలను పగలకొడుతున్నారు. ప్రయాణికులతో గొడవ పడుతున్నారు. కాంప్లెక్స్ ఎదురుగా మద్యం దుకాణం ఉండటం, బస్టాండు ఆవరణలో మద్యం తాగవద్దని పలుమార్లు చెప్పినా ఫలితం లేదని ఆర్టీసీ గైడెన్స్ ఉద్యోగి గణేష్ చెబుతున్నారు. పోలీసులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, చింతపల్లి గ్రామీణం

అడవికి నిప్పు.. మానవాళికే ముప్పు

పెదబయలు, న్యూస్‌టుడే: అటవీ ప్రాంతంలో చెట్లకు నిప్పు పెడితే మానవాళికి ముప్పుగా పరిణమిస్తుందని పెదబయలు అటవీ రేంజ్ సెక్షన్ అధికారిణి సృజనశ్రీ చెప్పారు. గిన్నెలకోట, లక్ష్మీపేట పంచాయతీల్లోని పెదవంచరంగి, మెట్టబాదిపుట్టు తదితర గ్రామాల్లో స్థానికులకు గురువారం అవగాహన కల్పించారు. వేసవి రానున్న నేపథ్యంలో అటవీ ప్రాంతంలో బీడీ, సిగరెట్, చుట్ట కాల్చి ఆర్పకుండా పడేయడం, చెత్తకు నిప్పు పెట్టడం చేయవద్దని సూచించారు. అడవితోపాటు వన్యప్రాణులను సంరక్షించడం మనందరి బాధ్యతని చెప్పారు. బీట్ అధికారులు అనూష, నీలకంఠం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధులతోనే అభివృద్ధి పనులు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పోతంగి పంచాయతీలో అభివృద్ధి పనులను కొంతమంది చోటా నాయకులు రాజకీయ లబ్ధి కోసం తామే చేశామని ప్రచారం చేసుకోవడం సరికాదని సర్పంచి వెంకటరావు హితవు పలికారు. పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో గురువారం సమావేశమయ్యారు. పంచాయతీ నిధులతో బయలుగుడలో సౌర విద్యుత్తుతో తాగునీటి సదుపాయం కల్పిస్తే.. అది తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఉప సర్పంచి జగ్గునాయుడు, పాలకవర్గ సభ్యులు నాయుడు, అప్పలస్వామి, గాసి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వివాహాలకు దరఖాస్తుల స్వీకరణ

కృష్ణదేవిపేట: త్రిదండి చినజీయర్‌స్వామి ఆశీస్సులతో దాన ధర్మ ఛారిటబుల్ ట్రస్టు, వికాస తరంగిణి సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీలకు సామూహిక వివాహాలు నిర్వహించనుంది. ఇందులో భాగంగా 216 జంటలకు సామూహిక వివాహాలు జరిపించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అర్హులైన వారు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ధార్మిక సంస్థల ప్రతినిధి ప్రసాద్ గురువారం తెలిపారు. 94926 73017 నంబరుకు ఫోన్ చేసి ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఇంధనానికి వెళ్తే నీరసం

పెదబయలులో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) నిర్వహిస్తున్న హెచ్‌పీ పెట్రోలు బంకులో ఇంధనం కోసం వెళ్లే వాహన చోదకులు నిరీక్షించలేక నీరసించిపోతున్నారు. బంకులో కొన్నేళ్లుగా ఒకవైపు పంపులు పనిచేయడం లేదు. పెట్రోలు, డీజిల్ పంపులు ఒకే వైపు ఉండటంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలు ఒకేసారి వస్తే కష్టమవుతోంది. సమస్యను జీసీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని వాహన చోదకులు చెబుతున్నారు. ముంచంగిపుట్టు మండలంలో రెండు బంకులున్నా ఏ రోజు సమస్య తలెత్తలేదని, ఇక్కడ రోజూ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, పెదబయలు

పశువులకు బీమాతో పోషకులకు ధీమా

కొయ్యూరు, న్యూస్‌టుడే: పశువులకు బీమా చేయించడం ద్వారా పోషకులు ధీమాగా ఉండవచ్చని వైద్యాధికారులు రాజేశ్‌కుమార్, రాజశేఖర్ చెప్పారు. బట్టపనుకుల గ్రామంలో గురువారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సర్పంచి బాలకృష్ణ, పశువైద్య సిబ్బంది ఆశాజ్యోతి, శ్రీనివాస్, వెంకటరమణ, నగేష్, రైతులు పాల్గొన్నారు.

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పశువులు మృత్యువాత పడితే ఆర్థికంగా నష్టపోకుండా పశు బీమా పథకం ఆదుకుంటుందని కాశీపట్నం పశువైద్యాధికారి గణేశ్వరరావు చెప్పారు. బీంపోలులో గురువారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 54 పశువులకు పరీక్షలు చేశారు. 218 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేశారు. సర్పంచి బిమలమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

బీమా పత్రాలు అందజేస్తున్న వైద్యాధికారి గణేశ్వరరావు

(c) eenadu

యూహెచ్‌సీల్లో ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

నగరంపాలెం, న్యూస్‌టుడే: జిల్లాలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో వివిధ విభాగాల్లో పని చేసేందుకు అర్హులైన అభ్యర్థులు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని డీఎంహెచ్‌వో కె.విజయలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో కోరారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒప్పంద, పొరుగు సేవల పద్ధతిపై ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టు, డీఈవో, ఎల్‌జీఎస్ పోస్టులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్, ఎఫ్ఎన్‌వో, శానిటరీ అటెండెంట్ కమ్ నైట్ వాచ్‌మెన్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తును www.guntur.ap.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తి చేసిన తర్వాత రుసుం చెల్లించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఫిబ్రవరి 2వ తేదీ లోగా అందించాలన్నారు.

ఆదిత్యుని వెలుగులు

- సౌరవిద్యుత్తు యూనిట్ల ఏర్పాటు
- పీఎం-సూర్యఘర్ ద్వారా రాయితీ

ఈనాడు, అమరావతి

జిల్లాలో సౌర విద్యుత్తు యూనిట్ల ఏర్పాటుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. కేంద్రం పీఎం-సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద కిలోవాట్‌కు రూ.30వేల చొప్పున 3కిలోవాట్ల వరకు గరిష్ఠంగా రూ.78వేలు రాయితీ ఇస్తోంది. కేంద్రం రాయితీకి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా బీసీలకు రూ.20వేలు అందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగం ఉన్నవారికి 2 కిలోవాట్ల వరకు ఉచితంగా సౌర యూనిట్లు ఏర్పాటు చేస్తోంది. సౌర విద్యుత్తును వాడుకోగా మిగిలినది గ్రిడ్‌కు పంపడం ద్వారా సొమ్ము పొందే వెసులుబాటు ఉంది.

ఆదర్శ గ్రామానికి రూ.కోటి ప్రోత్సాహకం

నూరు శాతం సౌరశక్తితో విద్యుత్తు ఉత్పత్తి చేసే గ్రామాలను సౌర ఆదర్శ గ్రామాలుగా గుర్తించి జిల్లాకు ఒక గ్రామ పంచాయతీకి కేంద్రం రూ.కోటి ప్రోత్సాహకంగా అందిస్తోంది. విద్యుత్తుశాఖ కొన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి గ్రామం మొత్తం సౌర యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా చైతన్యం తీసుకొచ్చింది. జిల్లాలో విద్యుత్తు శాఖ నాలుగు గ్రామాలను ప్రాథమికంగా ఎంపిక చేసింది. వీటిలో కేంద్ర మార్గదర్శకాల ప్రకారం అన్ని పనులు పూర్తి చేసుకున్న గ్రామానికి రూ.కోటి ప్రోత్సాహం లభించనుంది.

మండలం	ప్రాథమికంగా ఎంపికైనవి
పెదకాకాని	ఉప్పలపాడు
తెనాలి	అంగలకుదురు
తుళ్లూరు	తుళ్లూరు
మంగళగిరి	బేతపూడి

జిల్లా పీఎం-సూర్యఘర్ కింద ప్రగతి ఇలా..

- దరఖాస్తుదారులు: 87,742
- ఎస్సీలు: 39,391
- ఎస్టీలు: 5,376
- ఇతరులు: 42,975
- గ్రిడ్‌తో అనుసంధాన మైనవారు: 6,167
- విద్యుత్తు సామర్థ్యం: 22,004 కిలోవాట్లు
- రాయితీ విడుదలైన యూనిట్లు: 5,929

ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా..

జిల్లాలో తొలివిడతలో 27,183 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఒక్కొక్కరికి 2కిలోవాట్ల సామర్థ్యంతో సౌరవిద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తారు. ఇందుకయ్యే వ్యయంలో కేంద్రం నుంచి వచ్చే రాయితీ పోగా మిగిలిన సొమ్ము రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వినియోగించే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు జగజ్జీవన్ జ్యోతి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తోంది. తొలిదశలో 27,183 మందికి సౌరవిద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేస్తారు. ఈ పనులను కసోల్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ దక్కించుకుంది. పనులు పూర్తయితే 51.7 మెగావాట్ల సౌరవిద్యుత్తు అందుబాటులోకి వస్తుంది.

..అలా స్నేహం కుదిరింది!

ప్రతి ఖాతాకు రూ.25 వేలు ఇచ్చేలా ఒప్పందం

ఈనాడు – అమరావతి

చట్ట విరుద్ధ కార్యకలాపాలకు వినియోగించేందుకు ప్రైవేటు బ్యాంకు మాజీ ఉద్యోగి మౌలాలి (ఏ6) పెద్ద ఎత్తున బ్యాంకు ఖాతాలు సమకూర్చాడు. ఇలా మూడేళ్లలో సూర్య (ఏ1)కు దాదాపు వందకుపైగా కరెంటు, పొదుపు ఖాతాలను ఇచ్చాడు. అద్దె ఖాతాల కేసు విచారణలో కీలక అంశాలు బయటకు వస్తున్నాయి. రెండో రోజు గురువారం కస్టడీలో సూర్య, సౌభాగ్యలక్ష్మిని పోలీసులు విచారించి వివరాలు రాబట్టారు.

ఇతర రాష్ట్రాల ఖాతాలూ ఇచ్చాడు... మ్యూల్ ఖాతాలు తెరిచే ప్రయత్నంలో ప్రధాన నిందితుడు సూర్య.. విజయవాడ ఏలూరు రోడ్డులోని ఓ ప్రైవేటు బ్యాంకుకు వెళ్లాడు. అక్కడ పనిచేసే మౌలాలి పరిచయం అయ్యాడు. కొత్తగా కరెంట్ ఖాతాలు తెరవాలని, నిబంధనలు ఏంటని ఏ1 వాకబు చేశాడు. మరిన్ని వివరాల కోసం సాయంత్రం హోటల్‌లో కలుద్దామని మౌలాలి చెప్పాడు. దీంతో ఆరోజు సాయంత్రం హోటల్‌లో కలసి మాట్లాడుకున్నారు. తనకు కమీషన్ ఇస్తే సాయం చేస్తానన్నాడు. ప్రతి ఖాతాకు రూ.40 వేలు ఇవ్వాలని మౌలాలి కోరాడు. చివరకు రూ.25 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఇలా స్థానిక ఖాతాలతోపాటు ఇతర రాష్ట్రాల వాటినీ సూర్యకు అందజేశాడు. 2022 నుంచి ఇద్దరి మధ్య బంధం బలపడింది. ఆగ్రా పోలీసులు మౌలాలిని గతంలో అరెస్టు చేయడంతో.. ఆయన పనిచేసే ప్రైవేటు బ్యాంకు విధుల నుంచి తొలగించింది. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడు. ఇతను దొరికితే ఇతర రాష్ట్రాల మూలాలు వెలుగుచూసే వీలుంది.

అంతా ఆయనే చేశాడు... అద్దె ఖాతాల విషయంలో తనకేమీ తెలియదని.. అంతా తన భర్త కృష్ణారెడ్డి (ఏ3) చూసుకునే వాడని సౌభాగ్యలక్ష్మి వెల్లడించింది. ఆమె స్వయంగా విజయవాడలోని సిటీ యూనియన్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, తదితర బ్యాంకుల్లో పొదుపు, కరెంటు ఖాతాలను తెరిచి, వాటిని దంపతులు సూర్యకు అందజేశారు. ఇంటి చుట్టుపక్కల వారితోనూ సౌభాగ్యలక్ష్మి ఖాతాలు తెరిపించింది. తన భర్త చెబితేనే ఖాతాలు తెరిపించినట్లు వెల్లడించింది. నిందితుడు కృష్ణారెడ్డి అనారోగ్యంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో కస్టడీకి తీసుకోలేదు. కోలుకున్నాక మరోసారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు తీసుకునే వీలుంది.

జీడీసీసీ బ్యాంక్ కేసు దర్యాప్తు వేగవంతం

గుంటూరు నేరవార్తలు: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(జీడీసీసీ)లో అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు ముమ్మరం చేస్తున్నామని జిల్లా పోలీసు కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. బ్యాంకు అధికారులు ఇచ్చిన రెండు ఫిర్యాదులపై నల్లపాడు పోలీసులు రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సౌత్ డీఎస్పీ భానోదయ దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే జీడీసీసీ బ్యాంక్ మేనేజర్ అరుణకుమారి, కమిటీ సభ్యులు గోవింద్ నాయక్‌లను అరెస్టు చేశామన్నారు. రెండు రోజుల కిందట రాఘవేంద్ర కోల్డు స్టోరేజ్ మేనేజింగ్ డైరెక్టర్ చల్లా శివనాగిరెడ్డి, మేనేజర్ వణుకూర వెంకటేశ్వరరెడ్డి, మిర్చి వ్యాపారి రామచంద్రరావులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. మిగిలిన నిందితులపై దర్యాప్తు కొనసాగుతుందని, ప్రధాన నిందితులను త్వరలో అరెస్టు చేయనున్నట్లు పేర్కొన్నారు.



(c) eenadu

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాక నేడు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు శుక్రవారం మంగళగిరి మండలం చినకాకాని వద్ద ఉన్న ఎన్నారై వైద్యశాలకు రానున్నారు. ఉదయం 10 గంటలకు ఆడిటోరియం, క్యాథ్‌ల్యాబ్‌కు శంకుస్థాపన చేయనున్నారు. మాజీ ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాసరావు హాజరవుతారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002. సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మరియు మా జోనల్ కార్యాలయం చిరునామా, డి నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ విజయవాడ-III వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఏ తేది 07.10.2025	డిమాండ్ నోటీసు తేది 23.12.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. VIJA3TF2408280006 1. గండికోట కనకయ్య, తండ్రి : శివ రావు @ శివయ్య, నివాస డి.నెం.1-74, చిన్న కాకాని, సాగర్ల రామాలయం దగ్గర, చిన్న కాకాని, గుంటూరు-522503. 2. గండికోట సరస్వతి, తండ్రి : రామకృష్ణ పోట్రు, నివాస డి.నెం.1-74, చిన్న కాకాని, సాగర్ల రామాలయం దగ్గర, చిన్న కాకాని, గుంటూరు-522503. 3. గండికోట మాధవరావు, తండ్రి : రామారావు, నివాస డి నెం. 1-74, సాగర్ల బజార్, చిన్న కాకాని, గుంటూరు-522503.	రుణం మొత్తం రూ. 20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.22,25,261.95/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల అరవై ఒక్క రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే) తేది 23.12.2025 నాటికి

గండికోట కనకయ్య గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:

గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రీ, మంగళగిరి మండలం, చిన్న కాకాని గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా, డోర్ నెం.1-42 దగ్గర, ఆర్ ఎస్ నెం.155/5 నందు విస్తీర్ణం 142 చ॥గ॥లు లేదా 118.72 చ॥మీ॥లులోని ఖాళీ రెసిడెన్షియల్ స్థలం. **హద్దులు : తూర్పు** : బజార్-22 అ॥లు, **దక్షిణం** : గండికోట రామ స్వామి గారి ఆస్తి-59.5 అ॥లు, **పడమర** : జలసూత్రం సాంబయ్య గారి ఆస్తి-21 అ॥లు, **ఉత్తరం** : దూపాటి నరసింహం గారి ఆస్తి-59.5 అ॥లు.

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు చార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 23.12.2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమాజ హిత ఆవిష్కరణలపై దృష్టి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు, కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ తదితరులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు రూపొందించి సామాన్యులకు అవసరమైన ఔషధాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ. కోట మధుమూర్తి అన్నారు. గుంటూరు శివారు చౌడవరంలోని చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్(చిప్స్) కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజులు జరగనున్న ఇన్నోవేట్ ఫార్మా-2026 అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఎమర్జింగ్ ఇన్నోవేషన్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ డ్రగ్ డిస్కవరీ అనే అంశంపై ఏర్పాటైన సదస్సుకు కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మధుమూర్తి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), మిషన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతను మెడిసిన్, అగ్రికల్చరల్ రంగాల్లో వినియోగించి కొత్త డ్రగ్స్ కనిపెట్టే ప్రక్రియ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. గంగాధరరావు మాట్లాడుతూ ఫార్మా రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణలు రూపొందించాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ విద్యాధర మాట్లాడుతూ సదస్సు అకడమిక్ పరిశోధన, పరిశ్రమ అవసరాల మధ్య వారధిగా నిలుస్తుందన్నారు. మలేషియా ఐఎంయూ విశ్వవిద్యాలయం డైరెక్టర్స్ డాక్టర్ మొహిద్ జుల్కెఫెలి డాక్టర్ చిన్ స్వీయా, ఈ-లెర్నింగ్ లీడ్, ఏఐ కో-ఆర్డినేటర్ డాక్టర్ వాసుదేవరావు, కళాశాల కార్యదర్శి సీఎన్ శ్రీనివాస్, కోశాధికారి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు 1500 మంది ప్రతినిధులు హాజరై ఓరల్, ఈ-పోస్టర్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.

'పది'లో మనమే టాపర్స్ కావాలి

కలెక్టరేట్(గుంటూరు): పదో తరగతి పరీక్షల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టాపర్స్ కావాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని ఎస్. ఆర్. శంకరన్ హాలులో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు 'విజయం మనదే' కార్యక్రమం గురువారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తుకు పదో తరగతి మొదటిమెట్టు అని, పరీక్షల పట్ల ఎటువంటి భయం అవసరం లేదని, ఆత్మవిశ్వాసంతో ఉండాలన్నారు. బాగా చదివితే ఉత్తీర్ణత సాధించడం తేలికన్నారు. ప్రతి మార్కు అవసరమేనని గుర్తించి చదవాలని, రోజూ రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. జీవితంలో పెద్ద లక్ష్యం ఎంచుకోవాలని, దానిని ఊహించుకుంటూ.. సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ అదృష్టవంతులని.. ఇక్కడ ఒత్తిడి లేని ఉత్తమ విద్య అందుతుందన్నారు. బాగా చదివి మంచి మార్కులు సాధించాలని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రోజూ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేందుకు ప్రయత్నించాలన్నారు. అనంతరం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు.. పరీక్షలు రాసే విధానంలో సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో డీఈవో షేక్ సలీంబాషా, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, రిటైల్ ధర - 184, చికెన్ విత్‌స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్ - 304.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 170, 179, 190 చికెన్ విత్ స్కిన్ - 330 చికెన్ స్కిన్‌లెస్ - 340.

5న ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర మహాసభలు

మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఏపీజేఏసీ అమరావతి నాలుగో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను గుంటూరు కలెక్టరేట్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో ఏపీ ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సంఘం, ఏపీ జేఏసీ అమరావతి సంఘ నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఏపీజేఏసీ అమరావతి ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.మధుబాబు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పొరుగు సేవల ఉద్యోగులంతా ఫిబ్రవరి 5న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగనున్న ఏపీ జేఏసీ అమరావతి ఆవిర్భావ దినోత్సవ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివసైదారావు, ఉపాధ్యక్షుడు కేశవ, జిల్లా నాయకులు రాయపూడి కోటిబాబు, మోదుకూరి రమేష్, దుంపల శ్రీనివాసరావు, దేశావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీబీతో యూనియన్ మ్యూచువల్ ఫండ్ ఒప్పందం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు(ఏపీజీబీ)తో యూనియన్ మ్యూచువల్ ఫండ్ భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు నగరంలోని ఓ హోటల్‌లో గురువారం ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ కె.ప్రమోద్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీజీబీ అత్యంత ఎక్కువ బ్రాంచులతో రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందన్నారు. యూనియన్ మ్యూచువల్ ఫండ్‌తో భాగస్వామ్యం ఖాతాదారులకు ఉపయోగపడుతుందన్నారు. ఏపీజీబీ గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత సేవలందిస్తుందన్నారు. ప్రజలకు మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి పరిష్కారాలను మరింత సులభతరం చేస్తుందన్నారు. యూనియన్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ మధు నాయర్ మాట్లాడుతూ ఏపీజీబీ బ్యాంకుతో ఒప్పందం రాష్ట్రవ్యాప్తంగా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల లభ్యతను విస్తరించేందుకు ఉపయోగపడుతుందన్నారు.

ఒప్పందం చేసుకుంటున్న ఏపీజీబీ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి, యూనియన్ మ్యూచువల్ ఫండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధు నాయర్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1. కొనరాజు శివ కిషోర్, తండ్రి: రామ్ మోహన్ రావు,** ఫ్లాట్ నెం. 513, సుందరం బ్లాక్, రామ రాజ నగర్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, హైదరాబాద్-500067, **2. కొనరాజు కోటేశ్వరీ, భర్త: శివ కిషోర్,** ఫ్లాట్ నెం: 401, శివం బ్లాక్, రామ్ రాజ్ నగర్ సుచిత్ర, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ 500067, **3. కొనరాజు ప్రమీలా దేవి, భర్త: లేటు కొనరాజు రామ్ మోహన్ రావు,** ఫ్లాట్ నెం. 513, సుందరం బ్లాక్, రామ రాజ నగర్, సుచిత్ర X రోడ్ దగ్గర, కుత్బుల్లాపూర్ (మండలం), జీడిమెట్ల, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500067, **4. గాలి పద్మ కుమారి,** డి.నెం: 14-9-26/బి, అన్సార్ థియేటర్ రోడ్, నేతాజీ నగర్, నిడుబ్రోలు(పో), పొన్నూరు(మండలం), పొన్నూరు, గుంటూరు **వారి లోన్ అకౌంట్ నెం. PONNRTF1603280005** క్రింద చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 1,53,04,758 /- (అక్షరాల ఒక కోటి యాభై మూడు లక్షల నాలుగు వేల ఏడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ చార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.24-01-2023 న డిమాండు నోటీసును జారీ చేశారు.**

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, వారికి ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజలకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం క్రింద వివరించబడిన ఆస్తిని స్వాధీనం తీసుకున్నారు మరియు అధీకృత అధికారియైన దిగువసంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **తేది.21.01.2026** న కార్యనిర్వాహక సిబ్బంది సహాయంతో సదరు ఆస్తిని **భౌతిక స్వాధీనం తీసుకున్నారు** ఎందుకనగా సదరు తనఖా భూమి ఖాళీ భూమి అయినందున, అధీకృత అధికారి ఆ ఆస్తిని నేరుగా **తేది.21.01.2026** న భౌతిక స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 1,53,04,758 /- (అక్షరాల ఒక కోటి యాభై మూడు లక్షల నాలుగు వేల ఏడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాంట్రాక్టువల్ ఛార్జీలు, కాస్ట్స్ మరియు ఖర్చులతో కలిపి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

గుంటూరు ఎస్ఆర్ఓ డాక్యుమెంట్ నెం.13553/2005 ప్రకారం కొనరాజు శివ కిషోర్ మరియు కొనరాజు ప్రమీలా దేవి గార్లకు చెందిన, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌కు తనఖా ఉంచబడిన షెడ్యూలు ఆస్తి వివరములు :

గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్-జిల్లా, నిడుబ్రోలు గ్రామ పంచాయతీ ఏరియా, నిడుబ్రోలు గ్రామం, డోర్ నెం: 56/7, సమీప డోర్ నెం. 13-2-19, ఎ. 0.50 సెంట్ల విస్తీర్ణంలో 408.73 చ॥గ॥ లేదా 341.75 చ॥మీ॥ల ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** 10 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, 63.3 అ॥లు, **దక్షిణం:** పాములపాటి రమణయ్య గారి ఆస్తి, 58.2 అ॥లు, **పడమర:** ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ఆస్తి, 63.3 అ॥లు, **ఉత్తరం:** కొనరాజు కృష్ణ ప్రసాద్ వగైరా వారి ఆస్తి, 58.2 అ॥లు.

పైన తెలిపిన 408.73 చ॥గ॥ లేదా 341.75 చ॥మీ॥ విస్తీర్ణంలో ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. **(గుంటూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, డాక్యుమెంట్ నెం: 13553/2005 యొక్క "ఏ" షెడ్యూల్‌కు సంబంధించిన ఆస్తి)**

తేది : 21.01.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


సీఆర్‌డీఏ జాయింట్ డైరెక్టర్ డేవిడ్‌రాజు నుంచి ఒప్పంద పత్రం అందుకుంటున్న బ్యాంకు అధికారులు

అమరావతిలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలు

ఈనాడు డిజిటల్, అమరావతి, తుళ్లూరు, న్యూస్‌టుడే : నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) పరిపాలన కార్యాలయం ఏర్పాటుతో బ్యాంకింగ్ సేవలు మెరుగుపడతాయని పీఎన్‌బీ సర్కిల్ హెడ్ పంకజ్ కుమార్ తెలిపారు. అమరావతిలో పీఎన్‌బీ బ్యాంక్ పరిపాలన కార్యాలయ నిర్మాణానికి సంబంధించి సీఆర్‌డీఏతో గురువారం లీజు ఒప్పందం కుదిరింది. ఒప్పంద పత్రాన్ని ఏపీసీఆర్‌డీఏ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్‌రాజు.. పీఎన్‌బీ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా పంకజ్‌కుమార్ మాట్లాడుతూ.. అమరావతిని ఆధునిక ఆర్థిక, పరిపాలన కేంద్రంగా అభివృద్ధి చేయడంలో పీఎన్‌బీ, ఏపీసీఆర్‌డీఏ తమ సహకారాన్ని కొనసాగిస్తాయని చెప్పారు. కార్యాలయం నిర్మాణానికి పీఎన్‌బీ రూ.15 కోట్లు వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు శ్రీకాంత్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

24న ప్రభుత్వ మహిళా కళాశాల పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: గుంటూరు సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాల పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వీఆర్ జ్యోత్స్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్వ విద్యార్థినుల సంఘం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10.30గంటల నుంచి జరగనున్న ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలకు పూర్వ విద్యార్థినులంతా హాజరై తమ కళాశాలలో అప్పటి స్మృతులు పంచుకోవాలని కోరారు. కళాశాలలో చదివి సాధించిన అభివృద్ధిని ప్రస్తుత విద్యార్థినులతో పంచుకోవచ్చని తెలిపారు.

చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఎయిమ్స్‌లో చికిత్స

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మద్యం కుంభకోణం కేసులో నిందితుడు ఏ-36, వైకాపా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గురువారం విజయవాడ జిల్లా జైలు నుంచి వైద్య పరీక్షల కోసం పోలీసు ఎస్కార్ట్‌తో మంగళగిరి ఎయిమ్స్‌కు తీసుకొచ్చారు. వెరికోజ్ వెయిన్స్ సమస్యతో బాధపడుతున్న ఆయనకు వైద్యం అందించిన అనంతరం తిరిగి జైలుకు తరలించారు.

నేటి నుంచి అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్‌కు టికెట్ల బుకింగ్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: చర్లపల్లి-తిరువనంతపురం మధ్య ప్రారంభమైన అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్‌కు శుక్రవారం నుంచి టికెట్లు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు రైల్వే శాఖ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ఉదయం 8 గంటల నుంచి బుకింగ్స్ తెరుచుకోనున్నట్లు వెల్లడించాయి.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచ్ ఆఫీస్ : కొత్తపేట, గుంటూరు - 2

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **తేది.24-02-2026**న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే"** ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు (కుమారి దీప దాసరి గారికి చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. శ్రీనివాసరావు దాసరి, తండ్రి : నాయుడమ్మ, డి.నెం.1-42-22, నజీర్‌పేట, తెనాలి, గుంటూరు - 522201. 2. దీప దాసరి, భర్త: శ్రీనివాసరావు, డి.నెం.1-42-22, నజీర్‌పేట, తెనాలి, గుంటూరు - 522201. 3. వోలేటి రవి కుమార్, కేరాఫ్ : వోలేటి ప్రసాద్, డి.నెం.10-21-7, మార్ అపార్ట్‌మెంట్ డి3, కోగంటి శివాలయం హై స్కూల్ ప్రక్కన, చెంచుపేట, తెనాలి, గుంటూరు - 522201.	చెల్లించాల్సిన మొత్తం రూ.10,89,578/- (అక్షరాల పది లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) తో పాటు రుణ ఒప్పందం నెం. TENALTF2203300004 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు	20-05-2025 ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు: లేవు	గుంటూరు జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి, సుల్తానాబాద్, తెనాలి మున్సిపల్ ఎక్స్‌టెన్షన్ ఏరియా, టౌన్ సర్వే కాని, తెనాలి డి.నెం.లు 173-2, 173-1,173-3,173-4, 173-5, 173-6, 194-2, 194-6, 194-10, 194-1, 194-3, 194-7, 194-5, 194-8, 194-9, 193-6, 194-4, 193-7, 192-4, 186-3, 165-3, 165-10, 165-4 మరియు 167-2 లోని ఒకే ప్లాట్‌గా గల ఎ.8.05 సెంట్లు మొత్తం విస్తీర్ణం, రోడ్లు కొరకు వదిలిపెట్టిన తరువాత 90 ఇంటి ప్లాట్లుగా విభజించబడినది, దీనిలో 233.33 చ॥గ॥లు లేదా 195.10 చ॥మీ॥ల ఖాళీ స్థల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.32. **హద్దులు: తూర్పు** : ప్లాట్ నెం.31, **దక్షిణం** : ప్లాట్ నెం.28 (పార్ట్), **పడమర** : ప్లాట్ నెం.33, **ఉత్తరం** : 33.0 అ॥ల రోడ్డు. పైన తెలిపిన విస్తీర్ణం 233.33 చ॥గ॥లు లేదా 195.10 చ॥మీ॥ల ఖాళీ స్థలంతో గల ప్లాట్ నెం.32 మాత్రమే. (ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం.919/2012, తెనాలి ఎస్ఆర్ఓ ప్రకారం కలదు) **రిజర్వు ధర మొత్తం : రూ.18,89,973/-, ఇఎండి మొత్తం : రూ.1,88,997/-** బిడ్ పెంపుదల : రూ.10,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. **ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 23-02-2026, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు**	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అనుకూలంగా డిడి	24 ఫిబ్రవరి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	అధీకృత అధికారి ఎమ్. కాశీ వీరాంజనేయులు 9885888929 కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 22-02-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు **తేది.24-02-2026**లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ ఎమ్. కాశీ వీరాంజనేయులు, మొబైల్ నెం.9885888929** నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **(https:// eauctions.Samil.in/home)** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : గుంటూరు, తేది : 21-01-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచ్ ఆఫీస్ : కొత్తపేట, గుంటూరు - 2

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **తేది.24-02-2026**న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే"** ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు (శ్రీ కోపనాతి శివనాగేశ్వరరావు గారికి చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. కోపనాతి శివ నాగేశ్వరరావు, తండ్రి : సత్య నారాయణ, డి.నెం.7-14/1, యాదవపాలెం, దుగ్గిరాల గ్రామం & మండలం, గుంటూరు జిల్లా - 522330. 2. కోపనాతి విజయ కుమారి, భర్త: శివ నాగేశ్వరరావు, డి.నెం.7-14/1, యాదవపాలెం, దుగ్గిరాల గ్రామం & మండలం, గుంటూరు జిల్లా - 522330. 3. గోవిందు నరేష్, తండ్రి: శ్రీనివాసరావు, డి.నెం.5-331, మెయిన్ రోడ్డు, వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా, నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా - 522303.	చెల్లించాల్సిన మొత్తం రూ.39,95,565/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) తో పాటు రుణ ఒప్పందం నెం. TENALTF2103200010 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు	11-12-2023 ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు: లేవు	గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ డిస్ట్రిక్ట్, దుగ్గిరాల గ్రామ పంచాయితీ ఏరియా, దుగ్గిరాల గ్రామం, డి.నెం.495/4 లోని ఎ.0.36 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.0.08 సెంట్లు, డి.నెం.495/5 లోని ఎ.0.21 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.0.09 సెంట్లు మరియు డి.నెం. 500/2 లోని ఎ.1.66 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.0.29 సెంట్లు, మొత్తం మూడు నెంబర్లు కలిపి ఒక భాగముతో కూడిన భూమిగా కలదు. మొత్తం విస్తీర్ణం ఎ.0.46 సెంట్లు లేదా 2226.4 చ॥గ॥లు వ్యవసాయేతర భూమి యొపత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : పి.డబ్ల్యు.డి ఇరిగేషన్ కాలువకు ఆనుకొని ఉన్న పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : కోపనాతి వెంకటేశ్వరరావు గారి భూమి, **పడమర** : మేడిబోయిన మురళీ కృష్ణ గారి భూమి, **ఉత్తరం** : కోపనాతి నాగ వరప్రసాద రావు గారి భూమి. పైన తెలిపిన విస్తీర్ణం ఎ.0.46 సెంట్లు లేదా 2226.4 చ॥గ॥ల వ్యవసాయేతర భూమి మాత్రమే (ఈ ఆస్తి దుగ్గిరాల ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం.803/2004 యొక్క ఐటమ్ నెం.3 ప్రకారం కలదు). **రిజర్వు ధర మొత్తం : రూ.50,09,000/-, ఇఎండి మొత్తం : రూ.5,00,900/-** బిడ్ పెంపుదల : రూ.10,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. **ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 23-02-2026, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు**	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అనుకూలంగా డిడి	24 ఫిబ్రవరి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	అధీకృత అధికారి ఎమ్. కాశీ వీరాంజనేయులు 9885888929 కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 22-02-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు **తేది.24-02-2026**లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ ఎమ్. కాశీ వీరాంజనేయులు, మొబైల్ నెం.9885888929** నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **(https:// eauctions.Samil.in/home)** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : గుంటూరు, తేది : 21-01-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నమీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును.(స్పాట్ క్యాష్) ✆ 87907 41166

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, సిటీ పరిధిలో 1250 చ||గ|| తూర్పు ఫేస్ ప్లాట్స్ సేల్, గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన రేట్ గజం 15000. 8790894569.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 96005 97690.

Wanted Cardiac and Neuro Cathlab Technician to work in Multy Speciality Hospital, Guntur. 92478 62689.

Wanted Phy, Chy JLs -2 Wardens -4 Computer Operator -1 Only ladies (For Hostel) & Office Staff. Contact ✆ 99496 77159.

TATA కంపెనీలో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీము లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. 99089 85109.

ప్రముఖ హాస్పటల్ గుంటూరు నందు మెడికల్ షాపులో పనిచేయుటకు ఇంటర్మీడియట్ లేదా బీఫార్మసీ క్వాలిఫికేషన్ గలవారు సంప్రదించగలరు. 92478 62689.

ప్రముఖ టోల్ ప్లాజా నందు 10th - PGగల కంప్యూటర్ ఆపరేటర్, క్యాషియర్ కావలెను. 8 గం||ల డ్యూటీ, భోజనం + వసతి ఉచితం. ✆ 90633 03539

గుంటూరు, ఆటోనగర్‌లో HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/గర్ల్స్ కావలెను. పార్ట్ టైమ్/ఫుల్ టైమ్. 77996 89889, 80745 46302.

గుంటూరులోని రియల్ బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్ (10), DDO లు (10) కావలెను. 78010 32689.

ఆఫీసు కోసం డిజిటల్ డిజైనర్ కావలెను. ఫోటోషాప్ మరియు పేజ్‌మేకర్‌లో డిజైనింగ్ అనుభవం ఉండాలి. సంప్రదించండిః 90008 73888.

ఒమెగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజినందు Acedemic In-charge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము:25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: డిగ్రీ నుండి పి.జి.వరకు. వయస్సు:30 నుండి 45 సంవత్సరాలు. సంప్ర|| ఫోన్ నెంబర్: 9248713335.

గుంటూరులోని టూవీలర్ షోరూం నందు పనిచేయుటకు 5Yrs.Exp. GM, 3Yrs Exp. మేనేజర్, అకౌంటెంట్, 2Yrs. Exp.సేల్స్/ సర్వీస్ / టెక్నీషియన్స్ (ITI) కావలెను. ✆: 83416 22655.

రిసెప్షనిస్ట్, ఆఫీస్ అడ్మిన్ (లేడీస్) కావలెను. అర్హతః ఏదైన డిగ్రీ, అనుభవం గల వారికి ప్రాధాన్యత. మందిర డెవలపర్స్, అరండల్‌పేట, 12/3, గుంటూరు. ✆: 81210 20349.

రిసెప్షనిస్ట్ కమ్ ఆఫీసు అసిస్టెంట్ కావలెను. డిగ్రీ కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నాలెడ్జ్ 3 సం||లు అనుభవం గలవారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరులోని కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారికి (M/F) సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. అనుభవమునుబట్టి మంచి జీతం ఇవ్వబడును. వెంటనే సంప్ర|| 97016 89312.

నిరుద్యోగ యువతకు Tally, MS Office, స్పోకెన్ ఇంగ్లీష్, Java, Python కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడును. భోజనం, వసతితో 78423 70066.

ప్రముఖ కాలేజీస్, స్కూల్స్, క్యాంపస్ వార్డెన్, టీచింగ్ నాన్‌టీచింగ్ హెల్పర్స్, గార్డ్స్, రిసెప్షన్, ఇంఛార్జ్, టెలికాలర్స్ కావలెను. 83411 77761/ 90632 22817.

AMR IndiaLtd. కృష్ణ జిల్లాలలో ఫీల్డ్ అసిస్టెంట్ కావలెను. శాలరీ: 21K & వసతి. అ:10th. ఇంటర్వ్యూస్: 23 to 31st, Jan. గుంటూరు. 0863 4051359, 95159 78778.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి

• తెనాలి • పొన్నూరు

వైభవంగా భద్రావతి భావనారుషి నగరోత్సవం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: భద్రావతి సమేత భావనా రుషి స్వామి కల్యాణం సందర్భంగా గురువారం స్వామి, అమ్మవార్ల నగరోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను నెమలి వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు.

అక్షర ఆంధ్రకు కార్యాచరణ

కొల్లిపర: వయోజనుల్లో అక్షరాస్యతను పెంపొందించేలా ప్రభుత్వం 'అక్షర ఆంధ్ర' చేపట్టిందని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. స్వర్ణగ్రామం, వార్డు సిబ్బందితో గురువారం కార్యాలయంలో సమావేశమయ్యారు. వెలుగు, ఉపాధి హామీ సిబ్బంది సంయుక్తంగా మండల పరిధిలో 3200 మంది నిరక్షరాస్యులను గుర్తించారని తెలిపారు. గ్రామాల్లో నిరక్షరాస్యతను తొలగించేందుకు 320 మంది వాలంటీర్లను నియమించనున్నట్టు పేర్కొన్నారు. కేంద్రం ఉల్లాస్ పథకంలో భాగంగా విద్యోపకరణాలు సమకూర్చుతుందని ఆమె వెల్లడించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)



అత్యధికం: 3700

అత్యల్పం: 2600

సగటు: 3000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

కనులపండువగా సీతారామ స్వామి కల్యాణం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అంగలకుదురు దాసకుటిలో గురువారం శ్రీసీతారామ స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. శ్రీవాసుదాస స్వామి వారి జన్మదినోత్సవం, అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకను పీఠాధిపతి సీతారామదాసు స్వామి పర్యవేక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన పలువురికి గురువారం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ చింతలపూడిలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 29 మందికి రూ. 18,74,734 విలువ గల చెక్కులను అందించారు

ఉపగ్రహాల తయారీలో భాగస్వాములు కావాలి

విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రారంభమైన ఏపీ స్పేస్ టెక్ సమిట్-2026


ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబును సన్మానిస్తున్న విజ్ఞాన్స్ అధ్యక్షుడు లావు రత్తయ్య, కులపతి పావులూరి సుబ్బారావు

పొన్నూరు, న్యూస్‌టుడే: విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులు ఉప గ్రహాల తయారీలో భాగస్వాములు కావాలని యూనివర్సిటీ కులపతి పావులూరి సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అంతరిక్ష సాంకేతికత ప్రతి సామాన్యుడికి చేరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన్స్‌లో చదువుతున్న విద్యార్థులు శాటిలైట్ రూపకల్పన చేసే ప్రక్రియను నిర్వహించే స్థాయికి ఎదగాలని కోరారు. 5జీ సేవలు మొట్టమొదటగా విజ్ఞాన్స్‌కు రావడం గర్వకారణం అని ఆయన అన్నారు. ఏపీ స్పేస్ టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.శేషగిరిరావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల చంద్రుడు, అంగారకుడు వంటి గ్రహాలపై లభించే వనరులను కూడా భవిష్యత్తులో ఉపయోగించుకునే వెసులుబాటు ఉందన్నారు. భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగా గుర్తింపు పొందినా, నేడు అంతరిక్ష రంగంలో సాధించిన పురోగతితో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తోందని పేర్కొన్నారు. యువతలో ఉన్న ప్రతిభను సరైన రీతిలో ఉపయోగించడం ద్వారా అంతరిక్ష రంగంలో అద్భుతమైన విజయాలు పొందవచ్చని తెలిపారు.

స్పేస్ రాకెట్ వద్ద విద్యార్థులు

ఆకర్షణగా ప్రదర్శనలు..: సమిట్‌లో నిర్వహించిన స్టార్టప్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాకెట్ డిజైన్, ఉపగ్రహ భాగాల తయారీ, డేటా అనలిటిక్స్, స్పేస్ కమ్యూనికేషన్ వంటి విభాగాలు ఆకట్టుకున్నాయి. స్పేస్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో వివిధ కాలేజీల విద్యార్థులు రూపొందించిన నమూనాలను ముఖ్య అతిథులు పరిశీలించి సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వర్సిటీ ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిశోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆకాశమే.. హద్దుగా..

ఈటీవీ, ఈనాడుతో అభిప్రాయాలను పంచుకున్న విద్యార్థులు

పొన్నూరు, న్యూస్‌టుడే: నేటి యువత ఆకాశమే హద్దుగా అడుగులు వేస్తున్నారు. నచ్చిన రంగంలో కష్టంతో కాకుండా ఎంతో ఇష్టంతో పట్టు సాధించడానికి బాటలు వేస్తున్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్-2026 భాగస్వాములైన విద్యార్థులు పంచుకున్న మాటలు..

ఆత్మవిశ్వాసం పెరిగింది : సమ్మిట్ చూశాక ఆత్మ విశ్వాసం పెరిగింది. విద్యార్థులు రూపకల్పన చేసిన ప్రదర్శనలు పరిశీలించి తెలియని వాటి గురించి అడిగి తెలుసుకున్నా. ఇదే స్ఫూర్తితో రాకెట్ తయారు చేసే ప్రక్రియల్లో భాగస్వామిని అవడానికి కృషి చేస్తా. **- మహిత, తిరుపతి జిల్లా**

ఆలోచనలు పంచుకుంటా.. : సమ్మిట్‌ను చూడటం సంతోషంగా ఉంది. సమ్మిట్‌ను పరిశీలించాక నాకు వచ్చిన ఆలోచనలను సహచర విద్యార్థులతో కలిసి చర్చించాను. దీని ద్వారా సాంకేతిక రంగంలో పట్టు సాధించడానికి బాధ్యతగా పని చేస్తా. **- దివ్య శ్రీ, అన్నమయ్య జిల్లా**

కమ్యూనికేషన్‌పై అవగాహన : సమ్మిట్ ద్వారా రాకెట్‌ను ఉపయోగించడంలో కమ్యూనికేషన్ ఎలా ఉపయోగిస్తున్నారనే దానిపై అవగాహన చేసుకున్నా. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను తెలుసుకుని అందుకు అనుగుణంగా అడుగులు వేసి సమాజానికి ఉపయోగపడేలా కృషి చేస్తాననే నమ్మకం వచ్చింది. **- ఎన్.జోష్, విజయవాడ**

రూ.45 లక్షలు కేటాయించారు.. : విజ్ఞాన్స్‌లో నిర్వహిస్తున్న సమ్మిట్‌ను పరిశీలించేందుకు గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన విద్యార్థులకు అవకాశం కల్పించారు. ప్రతి జిల్లా నుంచి 2,250 విద్యార్థులు వస్తున్నారు. విద్యార్థుల రాకపోకల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 45 లక్షలు కేటాయించారు. సమ్మిట్‌ను పరిశీలించడంతో అనేక విషయాలపై తెలుసుకున్నామని వారు అభిప్రాయపడ్డారు. **- కేశినేని వెంకటేశ్వరరావు, ఏపీ సైన్స్ సిటీ సీఈవో**

మురుగు కాలువల పరిశీలన

కల్వర్టును పరిశీలిస్తున్న కమిషనర్ రమేశ్ బాబు

పొన్నూరు, న్యూస్‌టుడే: దెబ్బతిన్న కల్వర్టులకు వెంటనే మరమ్మతులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ రమేశ్ బాబు అన్నారు. గురువారం పట్టణంలోని 24వ వార్డులో మురుగు కాల్వలు, రహదారులను పరిశీలన చేశారు. స్థానికులకు ఇబ్బందులు పడుతున్న కల్వర్టును పరిశీలించి వెంటనే బాగు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో సిల్వర్ పతకం

మంగళగిరి: లద్దాఖ్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న ఖేలో ఇండియా వింటర్ గేమ్స్-2026లో ఐస్ స్కేటింగ్ విభాగంలో మంగళగిరికి చెందిన బాలపురస్కార్ అవార్డు గ్రహీత అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సి రాజ్ మాత్రపు సిల్వర్ పతకం సాధించింది. సీనియర్ బాలికల ఫిగర్ స్కేటింగ్ కేటగిరిలో ఈ ప్రతిభ సాధించింది. ఐస్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అమితాబ్‌శర్మ, సెక్రటరీ జగరాజ్‌సింగ్ సహాని, ఫిగర్ స్కేటింగ్ హెడ్ నటాలి, ఏపీ ఐస్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి కాజ, అధ్యక్షుడు మురళీ, కోచ్ అబ్దుల్ హఫీజ్ సంయుక్తంగా క్రీడాకారిణి జెస్సిరాజును అభినందించారు.

మార్చిలోపు గృహ నిర్మాణాలు చేసుకోండి

లబ్ధిదారుకు మంజూరు పత్రం అందజేస్తున్న మంత్రి మనోహర్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పీఎం ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు మార్చిలోపు నిర్మించుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. గురువారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. ఒక్కో ఇంటికి రూ. 2.50 లక్షల చొప్పున మంజూరైన నిధులు నిర్ణీత గడువులోపు నిర్మాణం పూర్తి అవ్వకుంటే వెనక్కి వెళ్లే అవకాశముందని ఆయన గుర్తు చేశారు. నిర్మాణాలు మొదలు పెట్టేలోపు విద్యుత్తు కనెక్షన్, కుళాయి వంటి మౌలిక వసతుల కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తమకు ఇచ్చిన స్థలం ఎక్కడుందో చూపించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, తహసీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ జేవీఎస్ఆర్‌కేవీ ప్రసాద్, ఈఈ భాస్కరరావు, ఏఈ బాలాజీ పాల్గొన్నారు.

వృద్ధులు సచివాలయానికి ఎందుకు?

తెనాలి టౌన్: తెనాలి మండలం తేలప్రోలు గ్రామంలో రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పలకరించి. . వారితో ఫోటోలు దిగారు. సచివాలయానికి వెళ్లారు. అక్కడ ఓ వృద్ధురాలు ఉంటే ఆమె సమస్యను ఆరా తీశారు. అనంతరం అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన మంత్రి నడవలేని పెద్దలు సచివాలయం వరకు రావాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. సచివాలయాల సిబ్బంది తమ పరిధిలోని ఇంటింటికి పర్యటించి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడం లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం చేస్తే ఈ పరిస్థితి ఉండదు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఓఎన్ ఓఎస్‌పై అవగాహన సదస్సు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులకు వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ (ఓఎన్ఓఎస్)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, ఇన్‌ఫ్లిబ్ నెట్ ముఖ్య శాస్త్రవేత్త హితేష్‌కుమార్, రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్ మాట్లాడుతూ 464 విశ్వవిద్యాలయాలు ఇన్‌ఫ్లిబ్ నెట్‌లో సభ్యులుగా ఉన్నాయన్నారు. 6500లకు పైగా ఉన్న ఈ జర్నల్స్‌ను ప్రభుత్వం, కళాశాలలు, ఇతర విద్యా సంస్థలు వినియోగిస్తున్నాయన్నారు. ఐదేళ్ల క్రితం 57 లక్షలకు పైగా ఉన్న వినియోగదారులు ప్రస్తుతం కోటి 77,86వేల మంది ఇన్‌ఫ్లిబ్ నెట్‌ను వినియోగిస్తున్నారు. శాస్త్రవేత్త హితేష్‌కుమార్, రాజా మాట్లాడారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, చీఫ్ లైబ్రేరియన్ ఆచార్య వెంకట్రావు, ఓఎస్డీ ఆచార్య రవికుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సురేష్‌కుమార్, సీడీసీ డీన్ ఆచార్య రవికుమార్, ఆచార్య త్రిమూర్తిరావు తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, అధ్యాపకులు

ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలి

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగులపై పని ఒత్తిడిని తగ్గించాలని, వారంలో ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని బ్యాంకు ఉద్యోగులు డిమాండ్ చేశారు. తెనాలి ఎస్‌బీఐ ప్రాంతీయ కార్యాలయం వద్ద యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఈ మేరకు నిరసన తెలిపారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దండి

తెనాలి(కొత్తపేట): ఆర్థిక సంవత్సరంతానికి కల్లా నిర్మాణంలో ఉన్న పనులు పూర్తయ్యేలా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో పంచాయితీరాజ్, ఆర్అండ్‌బీ ఇంజినీరింగ్ అధికారులతో వేర్వేరుగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారీ పనుల్లో పురోగతి గురించి ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ గ్రాంటు, ఉపాధి హామీ పథకం, ఎన్‌హెచ్ఎం, నాబార్డు నిధుల వినియోగం ఏ మేరకు జరిగిందని తెలుసుకున్నారు. అందరూ సమన్వయంతో పని చేసి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు.

మెడికల్ కళాశాలకు అంజిరెడ్డి పార్థివ దేహం అప్పగింత

పెదకాకాని, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు, యూటీఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి తియ్యగూర అంజిరెడ్డి పార్థివదేహాన్ని గురువారం గుంటూరు మెడికల్ కళాశాలకు కుటుంబ సభ్యులు అప్పగించారు. నంబూరులోని ఆయన ఇంటి నుంచి సెంటర్ వరకు అంతిమయాత్ర సాగింది. సీపీఎం, యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బతుకుదెరువుకొచ్చి.. విగతజీవిగా మారి

వలేటివారిపాలెం: బతుకుదెరువుకొచ్చిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దరావూరుకు చెందిన భోగినేని అరవింద్(23) జీవనోపాధి నిమిత్తం ప్రకాశం జిల్లా వలేటివారిపాలెం మండలం శాఖవరానికి వెళ్లాడు. అక్కడ పొగాకు పనులు చేస్తూ.. ఖాళీ సమయంలో ట్రాక్టరు చోదకుడిగా వెళతాడు. గురువారం ద్విచక్ర వాహనంపై కందుకూరుకు వెళ్లి తిరిగి వస్తుండగా.. 167బి జాతీయ రహదారిపై బొంతవారిపాలెం సమీపంలోని మలుపు వద్ద ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. అరవింద్‌కు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కందుకూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై మరిడి నాయుడు తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని నేతాజీనగర్‌కు చెందిన షేక్ ముగ్బుల్(45) చాలాకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రోజులు గడుస్తున్న ఆరోగ్యం మెరుగుపడటం లేదని మనస్తాపానికి గురై గురువారం చింతలపూడి శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పొన్నూరు అర్బన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరనాయక్ తెలిపారు. మగ్బుల్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

దివ్యాంగుడి ఇంటికి వెళ్లి ధ్రువపత్రాలు అందించిన తహసీల్దార్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 20వ తేదీ రాత్రి తెనాలి తహసీల్దార్ కార్యాలయానికి త్రిచక్ర వాహనంపై దివ్యాంగుడైన ఉదయ్ కిరణ్ వచ్చారు. ఆయన వాహనం దిగి కార్యాలయం లోపలకు వచ్చే అవకాశం లేక పోవడంతో తహసీల్దార్ గోపాలకృష్ణ బయటకు వచ్చి ఆయనతో మాట్లాడారు. తన తల్లి మృతి చెందినందున ఆమె పింఛను తనకు రావడానికి డిపెండెంట్, అన్‌మ్యారిడ్, అన్‌ఎంప్లాయి ధ్రువపత్రాలు కావాలని ఆయన కోరారు. విచారణ చేయించి, ప్రక్రియలన్నీ పూర్తి చేసి తానే స్వయంగా గురువారం సాయంత్రం నాజరుపేటలోని దివ్యాంగుడి ఇంటికి వెళ్లి ఆయా ధ్రువపత్రాలను తహసీల్దార్ అందించారు. సంబరపడిపోయిన ఉదయ్ కిరణ్ తాను గీసిన శ్రీవెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని తహసీల్దార్‌కు బహుమతిగా అందించారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

చేబ్రోలు, న్యూస్‌టుడే: శిక్షణ పొందిన అధికారులు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటూ సేకరించిన చెత్త ద్వారా పంచాయతీలు సంపదను తయారు చేసుకునేలా చూడాలని డీపీవో సాయికుమార్ అన్నారు. స్థానిక ఘన వ్యర్థాల కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ గురువారం ముగిసింది. ఆయన మాట్లాడుతూ ఘన వ్యర్థాల కేంద్రంలో తయారైన వానపాముల ఎరువును రైతులు వినియోగించేలా, సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించేలా రైతులతో ఒప్పందం కుదుర్చుకోవాలన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి

తెనాలి టౌన్: డ్రగ్స్‌కు సంబంధిత సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేసి డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దామని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు పిలుపునిచ్చారు. తెనాలి ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన డ్రగ్స్ వాడకంపై జరిగే నష్టాలను వివరించారు. విద్యార్థులతో ఎస్సై కరిముల్లా ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై, ఏఎస్ఐ, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో నిందితుడికి జరిమానా

తెనాలి టౌన్: గంజాయి కలిగి ఉన్నందుకు 2022లో ఎక్సైజ్ విభాగం నమోదు చేసిన కేసులో నిందితుడైన భాస్కరరావుకు తెనాలి న్యాయస్థానంలో న్యాయమూర్తి పవన్‌కుమార్ రూ. 1000 జరిమానా విధించినట్లు ఎక్సైజ్ పోలీసులు గురువారం తెలిపారు. సీనియర్ ఏపీపీ పరిశపోగు సునీల్‌కుమార్ ప్రాసిక్యూషన్ తరపున వాదించినట్లు వివరించారు.

ఐఎస్‌వో ప్రతినిధుల పరిశీలన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి బుర్రిపాలెం రోడ్డులోని రైతు బజార్‌ను గురువారం ఐఎస్‌వో ప్రతినిధులు సందర్శించారు. రైతులు, విక్రయదారులు, కొనుగోలుదారులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎంపికైన రైతు బజార్లను పరిశీలించే ప్రక్రియలో భాగంగా ఇక్కడికి వచ్చినట్లు వివరించారు.

ప్రతి ఒక్కరికీ దంత సంరక్షణ అవసరం

పొన్నూరు: ప్రతి ఒక్కరికీ దంత సంరక్షణ అవసరమని వైద్యులు రవి రాకేశ్ దేవ్ అన్నారు. ప్రోస్తోడెంటిస్టు డే సందర్భంగా దంత సంరక్షణపై పట్టణంలోని వైద్యశాలలోఅవగాహన కల్పించారు. అనంతరం 11 మంది వృద్ధులకు ఉచితంగా తీసి పెట్టుకునే కట్టుడు పళ్ల ఏర్పాటుకు పరీక్షలు నిర్వహించారు.

నివేదికపై సమగ్ర దర్యాప్తు జరపాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: దాదాపు మూడేళ్ల కిందట ఏసీబీ అధికారులు తెనాలి జిల్లా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సివిల్ సర్జన్ స్పెషలిస్టు డాక్టర్ కె.ఈశ్వర ప్రసాద్‌తో పాటు మరో 8 మంది అవినీతికి పాల్పడినట్లు నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ నివేదికపై సమగ్ర దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సమర్పించాలని ప్రభుత్వ కార్యదర్శి సౌరబ్ గౌర్ జారీ చేసిన ఉత్తర్వులు గురువారం విచారణాధికారి, తూర్పు గోదావరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ ఎం.పద్మకు అందాయి.

తెనాలి పురపాలికకు మంచి పేరు తేవాలి

తెనాలి(కొత్తపేట): ఉద్యోగోన్నతిపై పలు పురపాలికలకు వెళ్తున్న ఉద్యోగులు ఇలానే సేవలందించి తెనాలి పురపాలికానికి మంచి పేరు తేవాలని మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు అన్నారు. గురువారం రాత్రి మున్సిపల్ కౌన్సిల్ హాలులో నిర్వహించిన ఉద్యోగోన్నతిపై వెళ్తున్న ఉద్యోగుల అభినందన సభలో ఆయన పాల్గొని వారిని శాలువా, పూలమాలలతో సత్కరించారు. మేనేజర్ జయకర్, ఏసీపీ వాణీశ్రీ, ఎంహెచ్‌వో ఏసుబాబు, ఆర్వో రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బుర్రిపాలెంలో ఉచిత వైద్య శిబిరం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సినీ హీరో మహేష్‌బాబు దత్తత గ్రామం బుర్రిపాలెంలో నమ్రత పుట్టిన రోజు సందర్భంగా గురువారం ఆంధ్రా హాస్పిటల్స్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 122 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి మందులు పంపిణీ చేశారు. హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ పీవీ రామారావు పర్యవేక్షించారు.

తెలుగు వాడుక భాష పితామహుడు 'గిడుగు'

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు, భాషను గ్రాంధికం నుంచి సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో సరళతరం చేసిన గిడుగు రామమూర్తి సేవలు చిరస్మరణీయమని తెనాలి చినరావూరు తోట శ్రీగీతాంజలి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ పద్మజ పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

మాట్లాడుతున్న వక్త శ్రీనివాసరావు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: భాషా వైతాళికులు గిడుగు రామ్మూర్తి పంతులు అందించిన తెలుగుపై పట్టు సాధించిన వారు తెలుగేతర భాషలు మాట్లాడటం సులభతరమని పలువురు వక్తలు అన్నారు. అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఇస్కఫ్ సమావేశ హాలులో నిర్వహించిన గిడుగు వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఇంతటి గొప్ప భాషను తెలుగు వారు కుటుంబ సభ్యులతో మాట్లాడకుండా ఉండటం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలన్నారు. రామ్మూర్తి పంతులు చిత్రపటం వద్ద వారు నివాళులర్పించారు.

తెలుగు భాష పరిరక్షణకు శ్రీకారం

పొన్నూరు: తెలుగు భాష పరిరక్షణకు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజ చైతన్యానికి శ్రీకారం చుట్టినట్లు బ్రాహ్మణ మహాసభ కార్యదర్శి ఎఆర్‌కేఎస్‌టీ సాయి, కోశాధికారి దేశిరాజు బాలగంగాధర్ తిలక్ అన్నారు. పట్టణంలోని శంకర మఠంలో గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి నెలా వాణీ దరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఓ ఆదివారం ప్రవచనం నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 25న భువన విజయం నాటిక ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

నేటితో ముగియనున్న ఎల్ఆర్ఎస్ గడువు

దరఖాస్తు చేసిన లేఅవుట్‌లో కొలతలు తీస్తున్న సీఆర్డీఏ అధికారులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం 2020ను పొడిగిస్తూ ప్రభుత్వం ఇచ్చిన గడువు నేటితో ముగియనుంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు నాన్ లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకోని సంబంధిత యజమానులపై తీసుకోనున్న చర్యలను తెలియజేస్తూ హెచ్చరికలు జారీ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు, రాయితీలను ఇచ్చింది. నేటి వరకు వచ్చిన దరఖాస్తులు 272.

పూర్తి స్థాయిలో రాలేదు..: పట్టణంలో వెలసిన అనధికార లేఅవుట్లు, ప్లాట్ల సంఖ్యకు తగ్గట్టుగా క్రమబద్ధీకరణ దరఖాస్తులు రాలేదు. మున్సిపల్ అధికారులు ఆస్తి పన్ను వసూలుపై పెట్టినంత శ్రద్ధ పెట్టకపోవడమే కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి. అనధికార లేఅవుట్లు, ప్లాట్లను గుర్తించి సంబంధిత వ్యక్తులకు ఎల్ఆర్ఎస్ గురించి తెలియజేసేందుకు ప్రభుత్వం 47 మంది ప్లానింగ్ సెక్రటరీలను వార్డు సచివాలయాల్లో నియామకం చేసింది. వీరిలో 5 గురు డిప్యుటేషన్‌పై సీఆర్డీఏ అధికారుల వద్ద విధులు నిర్వహిస్తున్నారు. 42 మందిలో 26 గురు మహిళా ఉద్యోగులు. వీరిలో 9 మంది మాత్రమే ఎల్ఆర్ఎస్‌పై పూర్తి స్థాయిలో పని చేస్తున్నారు. మిగిలిన వారిని మున్సిపల్ అధికారులు వివిధ రకాల పనులకు వినియోగించుకోవడం పరిపాటి అయింది. దీంతో దరఖాస్తులు తగ్గుముఖం పట్టాయని పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణిని సంప్రదించగా సుమారు 300 దరఖాస్తులు వచ్చాయని, శుక్రవారంతో ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగియనుందని చెప్పారు.

రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం

రికార్డులు పరిశీలిస్తున్న ఛైర్మన్ వడ్రాణం హరిబాబు

కొల్లిపర, న్యూస్‌టుడే: ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ధాన్యం కొనుగోళ్లు చేయడం ద్వారా రైతులకు మరింత చేరువయ్యామని డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అన్నారు. గురువారం అత్తోట రైతు సేవాకేంద్రంలో రికార్డులు పరిశీలించిన అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో జిల్లాలోనే మండలం తొలిస్థానంలో ఉందన్నారు. పీఏసీఎస్ అధ్యక్షులు కొఠారు ఆంజనేయులు, దాసరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు ప్రక్రియ పరిశీలన

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకానిలో రైతు సేవా కేంద్రం సిబ్బంది చేస్తున్న ఈ పంట నమోదు ప్రక్రియను గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ మన్‌జీర్ జిలాని (ఐఏఎస్) పరిశీలించారు. గ్రామంలోని ఆలా మల్లేశ్వరరావు మొక్కజొన్న పొలంలో కొత్తగా ఆధునీకరించిన ఈ-పంట వెబ్‌సైటు, మొబైల్ అప్లికేషన్ ప్రక్రియను తనిఖీ చేశారు. రైతు విశిష్ట సంఖ్య, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నగదు, సకాలంలో ఎరువుల లభ్యత, ధరల వివరాలపై ఆరా తీశారు. ఆన్‌లైన్ ద్వారా డ్రోన్ సేవలు పొందవచ్చని రైతులకు ఆయన సూచించారు. వ్యవసాయ పరికరాలు రాయితీపై అందించాలని రైతులు కోరగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఏవో రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న మన్‌జీర్ జిలాని

ఈ క్రాప్ నమోదు చేసుకోండి

తెనాలి టౌన్: రైతులు తమ పంట వివరాలను ఈ క్రాప్ ద్వారా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ జేడీ పద్మావతి సూచించారు. గురువారం ఆమె కొల్లిపర, తెనాలి మండలాల్లోని గ్రామాల్లో పర్యటించి పంటలను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది ఉన్నారు.

వేగవంతంగా రీ సర్వే

పొన్నూరు, న్యూస్‌టుడే: మండలంలో రీ సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తహసీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. రీ సర్వే పూర్తైన దండమూడి, పచ్చలతాడిపర్రు గ్రామాల్లో రైతులకు గురువారం డ్రాఫ్ట్ పాసు పుస్తకాలను అందజేశారు. రైతులు వాటిని సరి చూసుకుని ఈకేవైసీ పూర్తి చేసుకుంటే ఫిబ్రవరిలో ఈ పాసు పుస్తకాలు అందజేస్తామన్నారు.

వసంత పంచమి శుభాకాంక్షలతో..



శ్రీ రత్నాజీ బ్యూటీ జోన్

రత్నాజీ హాస్పిటల్ పైన, # 21-9-7, పాతకరెంటు ఆఫీసు రోడ్, రామలింగేశ్వరపేట, తెనాలి. ☎ 08644-226191 (స్త్రీలకు మాత్రమే)

★ జుట్టు ★ గోర్లు ★ చర్మం ★ స్పా థెరపీ ★ అవాంఛిత రోమాలు తొలగించబడును.

★ అన్ని ఫంక్షన్లకు మీ శరీర ఛాయలకు తగినట్లు మేకప్, మెహందీ, హెయిర్ సెట్టింగ్ చేయబడును.

★ సెలూన్ సదుపాయం ★ అడ్వాన్స్ ఫెషియల్స్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

ఎస్ఎమ్ఈ అరండల్‌పేట బిఆర్-63652, # 6-17-24, రామ్స్ ప్రైమ్, 2వ ఫ్లోర్, 18/1, అరండల్‌పేట, గుంటూరు-522 002 (ఆం.ప్ర)

శ్రీ బాచిన వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్, పి.ఎఫ్.నెం. 7125933

ప్రస్తుత చిరునామా: ప్లాట్‌నెం.5, 3వ ఫ్లోర్, రత్న టవర్స్, 18/1, అరండల్‌పేట, గుంటూరు-522 002. గుంటూరు జిల్లా. **శాశ్వత చిరునామా :** తండ్రి: బాచిన రామచంద్రయ్య, డి.నెం. 3-90, మాచవరం-522 615, గుంటూరు జిల్లా (ఆం.ప్ర)

అనుమతి లేకుండా విధుల గైర్హాజరు విషయమై మొదటి నోటీసు

మీరు ది. 27-06-2025 నుండి విధులకు హాజరు కావడం లేదు. పై విషయమై మీకు ది. 02-12-2025న మొదటి నోటీసు పంపియున్నాము. సదరు మొదటి నోటీసు తేది నుండి 30 రోజుల లోపు సరియైన కారణాలు తెలుపుతూ విధులకు హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

– అధీకృత అధికారి

(c) eenadu

సిరి

కేంద్ర ఆర్థిక మంత్రి పార్లమెంటులో ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దానికి ఒక రోజు ముందే ప్రభుత్వ ఆర్థిక సమీక్ష (ఎకనామిక్ సర్వే)ను విడుదల చేయడం ఆనవాయితీ. అంటే.. గతేడాది దేశం ఆర్థికంగా ఎలా ఉంది? ఎక్కడ పొరపాట్లు జరిగాయి? ఏయే రంగాలు బాగున్నాయి? అని లెక్కలు వేసుకున్నాకే.. కొత్త ఏడాది ప్రణాళికలు రచిస్తారు. దేశానికే సర్వే అవసరమా? మన ఇంటికి అవసరం లేదా? అందుకే, ఈ ఆదివారం ఓ గంట కేటాయించి.. మీ ఆర్థిక పరిస్థితిపై ఓ వ్యక్తిగత ఆర్థిక సమీక్ష చేసుకోండి.

మీ ఇంటి ఆర్థిక సర్వే సిద్ధమేనా?

ఆదాయం.. పెరిగిందా? తగ్గిందా?

దేశం తన జీడీపీ లెక్కలు వేసుకున్నట్లే.. మీరు మీ వార్షికాదాయాన్ని లెక్కించండి. గతేడాది జనవరితో పోలిస్తే ఈ జనవరిలో మీ ఆదాయం కనీసం 10 శాతం పెరిగిందా? చూడండి. ఎందుకంటే ప్రస్తుతం ద్రవ్యోల్బణం 6-7 శాతంగా ఉంది. మీ ఆదాయం అంతకంటే ఎక్కువగా పెరగకపోతే.. వాస్తవంగా మీ కొనుగోలు శక్తి తగ్గినట్లే.. కేవలం జీతం ఒక్కటే కాదు.. మీ పెట్టుబడులపై వచ్చే వడ్డీలు, డివిడెండ్లు, అద్దెలు ఇలా పాసివ్ ఆదాయమూ రావాలి. ఇవన్నీ కాలక్రమేణా పెరుగుతూ ఉంటేనే మనం ఆర్థికంగా వృద్ధి సాధించగలం.

ఖర్చులు అధికంగా ఉన్నాయా

ఆదాయాన్ని మించి ఖర్చులుంటే.. ప్రభుత్వం ద్రవ్యలోటుతో సతమతమవుతుంది. మీదీ అదే పరిస్థితా? గత ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్లు, క్రెడిట్ కార్డు బిల్లులు తీయండి. మీ ఖర్చులను తప్పనిసరి (అద్దె, ఈఎంఐ, సరకులు), విలాసాలు అని రెండుగా విభజించండి. మీ ఆదాయంలో 50 శాతానికి మించి ఖర్చులకే పోతోందా? వెంటనే మీరు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. అవసరం లేని, అత్యవసరం కాని ఖర్చులను తగ్గించేయండి. ఆటో పేమెంట్లను ఒకసారి తనిఖీ చేయండి. మొత్తం నిలిపివేయండి. వాటి పునరుద్ధరణ వేళ వచ్చినప్పుడు.. తగిన నిర్ణయం తీసుకోండి. రాయితీ ఇస్తున్నారు కదా అని ఏడాదికి ఒకేసారి చెల్లింపులు చేయడం విషయంలో కాస్త ఆలోచన అవసరం.

ఆస్తులు-అప్పులు...

ఇదే మీ అసలైన ఆర్థిక ఆరోగ్య పట్టిక. మీకున్న ఆస్తులను (బ్యాంకు నిల్వలు, పీఎఫ్, షేర్లు, బంగారం, ఇల్లు) ఒకవైపు, మరోవైపు మీకున్న అప్పులు (గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు, కార్డు బాకీలు) రాయండి. మొత్తం ఆస్తుల నుంచి అప్పులను తీసేయగా మిగిలిందే మీ నికర విలువ. పోయిన ఏడాదితో పోలిస్తే మీ నికర విలువ పెరిగితే మంచిది. తగ్గితే అప్పుల వల్ల తగ్గిందా? ఆస్తుల విలువ పడిపోవడం వల్లనా అనేది విశ్లేషించుకోండి. అప్పుల వల్ల తగ్గితే మాత్రం.. మీరు కాస్త అప్రమత్తంగా ఉండాల్సిందే.

పెట్టుబడుల పనితీరు

దేశ ఆర్థిక సర్వేలో వ్యవసాయం, పారిశ్రామిక రంగాల పనితీరును విశ్లేషించినట్లే.. మీ పెట్టుబడులను సమీక్షించుకోండి. స్టాక్ మార్కెట్ బాగా పెరిగినందున.. మీ పోర్ట్‌ఫోలియోలో ఈక్విటీ వాటా 80 శాతం దాటిందా? నష్టభయాన్ని తగ్గించుకోవడానికి కొంత లాభాన్ని స్వీకరించి, ఆ డబ్బును సురక్షితమైన డెట్ ఫండ్లు లేదా బంగారంలోకి మార్చుకోండి. ఉదాహరణకు.. అయిదేళ్లలో పిల్లల చదువుకు రూ.10లక్షలు కావాలి వంటి లక్ష్యాలకు అనుగుణంగా మీ ఫండ్ పనితీరు ఉందా లేదా అని సరిచూసుకోవాల్సిన సమయం ఇదే. ఒకసారి అన్ని పెట్టుబడుల జాబితా తీసి, మళ్లీ తాజా వివరాలను అప్‌డేట్ చేసుకోండి.

రక్షణ కవచం ఉందా?

ఆర్థిక వ్యవస్థకు అనుకోని ముప్పు వస్తే తట్టుకునే శక్తి ఉందా అనేది సర్వే చూస్తుంది. మరి, మీ కుటుంబానికి ఆ శక్తి ఉందా? ఉద్యోగం పోయినా, ఆపద వచ్చినా 6 నెలలు కుటుంబం గడవడానికి సరిపడా అత్యవసర నిధి ఉండాలి. గతేడాది దీన్ని వాడేస్తే, మళ్లీ భర్తీ చేయండి. పెరిగిన వైద్య ఖర్చుల దృష్ట్యా మీ ఆరోగ్య బీమా కవరేజీ సరిపోతుందా చూసుకోండి. కుటుంబంలో కొత్తగా చేరిన వారి పేర్లను పాలసీలో చేర్పించండి. ఆదాయానికి తగినంత బీమా పాలసీలూ ఉండాలి.

మీ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో చూసుకోకపోతే.. రేపు మీరు వేసుకునే బడ్జెట్ కేవలం కాగితాలకే పరిమితం అవుతుంది. ఈ వ్యక్తిగత ఆర్థిక సమీక్ష ద్వారా మీ బలాలేంటో, బలహీనతలేంటో తెలుసుకోండి. మీ ఇంటికి మీరే ఆర్థిక మంత్రిగా మారండి. ఆర్థిక ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి.

రాబడి హామీతో రక్షణ

మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా కచ్చితమైన రాబడి, జీవిత బీమా రక్షణ ఉండాలని కోరుకునే వారికోసం **ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్.. స్మార్ట్ ప్లాటినా అడ్వాంటేజ్** పాలసీని తీసుకొచ్చింది. ఎంచుకున్న 15, 20, 30 ఏళ్ల కాలపరిమితికి ఇప్పుడే రాబడి హామీ లభిస్తుంది. పాలసీకి 7 లేదా 10 ఏళ్లపాటు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. వార్షిక ప్రీమియం, పాలసీ కాలాన్ని బట్టి.. ఏడాది చివరన క్యుములేటివ్ ప్రీమియంపై 6 నుంచి 11 శాతం వరకూ గ్యారంటీడ్ అడిషన్స్ ఖాతాలో జమ అవుతాయి. 30 రోజుల చిన్నారి నుంచి 60 ఏళ్ల వ్యక్తుల వరకూ ఈ పాలసీని తీసుకోవచ్చు. పాలసీ వ్యవధి తీరేనాటికి 75 ఏళ్లకు మించకుండా వ్యవధిని ఎంచుకోవాలి. కనీస ప్రీమియం రూ.50,000. దురదృష్టవశాత్తూ పాలసీదారుడికి ఏదైనా జరిగితే.. పాలసీ విలువ.. చెల్లించిన ప్రీమియానికి 105 శాతం (ఏది ఎక్కువైతే అది)తో పాటు, అప్పటి వరకూ జమైన గ్యారంటీడ్ అడిషన్స్ కలిపి చెల్లిస్తారు. పిల్లల చదువులు, పెళ్లి, పదవీ విరమణ కోసం నష్టభయం లేని పాలసీని కావాలనుకునే వారికి ఇది సరిపోతుందని సంస్థ అంటోంది. పాత పన్ను విధానం ఎంచుకున్న వారికి.. చెల్లించిన ప్రీమియానికి పన్ను మినహాయింపు లభిస్తుంది. పాలసీ పూర్తయిన తర్వాత జమైన మొత్తాన్ని ఒకేసారి తీసుకోవచ్చు. ఏడేళ్ల పాటు వాయిదాల పద్ధతిలో తీసుకునే వెసులుబాటూ ఉంటుంది.

స్కాన్ చేస్తూ అప్పుల ఊబిలోకి

బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. కేవలం ఖాతాలో డబ్బు ఉన్నప్పుడే చెల్లింపులు చేసే రోజులు పోయాయి. ఇప్పుడు బ్యాంకులు నేరుగా యూపీఐ యాప్‌లలోనే ముందస్తుగా మంజూరు చేసిన రుణాన్ని అందిస్తున్నాయి. దీనివల్ల కిరాణా కొట్టులో రూ.10 దగ్గర్నుంచి.. చిన్న చిన్న ఖర్చులనూ ఈ 'యూపీఐ క్రెడిట్'ను ఉపయోగించి చెల్లించేస్తున్నారు చాలామంది. ఇది చూడ్డానికి ఎంతో సౌకర్యంగానే అనిపించినా.. సామాన్యులను రోజువారీ అప్పుల ఊబిలోకి నెట్టేసే ప్రమాదముంది.

సాధారణంగా యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)తో చెల్లించినప్పుడు బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉండాలి. ఈ చెల్లింపుల యాప్‌లలో క్రెడిట్ కార్డునూ జత చేసుకునే వీలు చాలా రోజుల క్రితమే వచ్చింది. దీంతోపాటు బ్యాంకులూ తమ ఖాతాదారులకు కార్డుల అవసరం లేకుండానే కొంత మొత్తం క్రెడిట్‌గా ఇస్తున్నాయి. నిర్ణీత తేదీ నాడు.. బ్యాంకు పొదుపు ఖాతాలో నుంచి ఆ మొత్తం డెబిట్ అవుతుంది. వెంటనే బ్యాంకు ఖాతా నుంచి డబ్బు వెళ్లదు కాబట్టి, చాలామంది దీనిపై ఆసక్తి చూపిస్తున్నారు. సులభంగా అప్పు దొరకడంతో, తమకు తెలియకుండానే ప్రజలకు రోజువారీ అప్పు అలవాటుగా మారుతుంది.

సంప్రదాయ క్రెడిట్ కార్డులు కేవలం స్వైపింగ్ యంత్రాలున్న చోట మాత్రమే పనిచేస్తాయి. కానీ, యూపీఐతో ఈ చిక్కు లేదు. చిన్న దుకాణాల మొదలు.. టీ కొట్టుల్లోనూ పనిచేస్తుంది. ఇలా రూ.10, రూ.20 వంటి చిన్న మొత్తాలకూ అప్పు చేసే అవకాశం పెరుగుతోంది. ఇలాంటి చిన్న మొత్తాలే నెల తిరిగేసరికి కొండంత భారంగా మారి, వినియోగదారుడిని ఇబ్బందుల్లోకి నెట్టే ఆస్కారం ఉంది. కాబట్టి, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి..

- డబ్బు చెల్లించేందుకు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తున్నప్పుడు.. డబ్బు పొదుపు ఖాతా నుంచి వెళ్తోందా? క్రెడిట్ నుంచా అనేది చూసుకోండి.
- మీకు నిజంగా అవసరం ఉన్నప్పుడు మాత్రమే క్రెడిట్ లైన్/ క్రెడిట్ కార్డు ద్వారా చెల్లించండి.
- కేవలం ఖర్చుల కోసం అప్పు చేస్తే, తిరిగి చెల్లించడంలో ఇబ్బందులు తప్పవు.
- క్రెడిట్ కార్డును వాడినప్పుడు నగదు వాపసు, డిస్కౌంట్లవంటి సదుపాయాలుంటాయి. యూపీఐకి అనుసంధానించిన క్రెడిట్ కార్డుతో చెల్లింపులు చేసినప్పుడు ఇలాంటివి లభించకపోవచ్చు. కాబట్టి, ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా ఆలోచించాకే యూపీఐ క్రెడిట్‌తో చెల్లింపులు చేయండి.

siri@eenadu.net

కొంతకాలంగా వెండి ధరలు భారతీయ మార్కెట్లలో 160 శాతానికి మించి పెరిగాయి. దీంతో మదుపరులందరూ ఒక్కసారిగా వెండిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కేవలం ఈ ర్యాలీని చూసి, భావోద్వేగంతో నిర్ణయాలు తీసుకోవద్దని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. వెండి, వెండి ఈటీఎఫ్‌లలో మదుపు చేసేముందు కొన్ని విషయాలపై అవగాహన తప్పనిసరి అని అంటున్నారు.

వెండి ఈటీఎఫ్‌లో మదుపు చేస్తుంటే

వెండి ధరలు ఎప్పుడూ ఒకే తరహాలో ఉండవు. చాలాకాలం పాటు స్తబ్ధతగా ఉండి, ఒక్కసారిగా దూసుకెళ్లడం దీని నైజం. 2010 నుంచి లెక్కలు వేస్తే.. వెండి వార్షిక వృద్ధి రేటు 10 శాతంగా కనిపిస్తోంది. 2025 నుంచి ఇప్పటి వరకూ ఉన్న పెరుగుదలను మినహాయిస్తే.. 2024 వరకూ దీని వృద్ధి రేటు కేవలం 4శాతం లోపే. అంటే, దీర్ఘకాలంలో ఇది పెద్దగా రాబడిని ఇవ్వకపోవచ్చు అనే విషయాన్ని మదుపరులు గుర్తించాలి.

ప్రస్తుతం వెండిలో కనిపిస్తున్న ధరల పరుగుకు కొన్ని కారణాలున్నాయి..

✦ **పారిశ్రామిక గిరాకీ:** హరిత ఇంధన సాంకేతికతలు, విద్యుత్ వాహనాలు, సౌర విద్యుత్ ప్యానెళ్ల తయారీలో వెండి వినియోగం విపరీతంగా పెరిగింది.

✦ **ఉత్పత్తి పెరగకపోవడం:** వెండికి గిరాకీ పెరిగినంత వేగంగా గనుల నుంచి ఉత్పత్తిని పెంచకపోవడం వల్ల సరఫరా తగ్గి, ధరలకు రెక్కలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో వెండిలో మదుపు చేయాలనుకునే దీర్ఘకాలిక మదుపరులకు అందుబాటులో ఉన్న మార్గం సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు (సిల్వర్ ఈటీఎఫ్).

ఇవి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ట్రేడ్ అవుతాయి. ప్రతి యూనిట్ భౌతిక వెండికి ప్రాతినిధ్యం వహిస్తుంది. డీమ్యాట్ ఖాతా ద్వారా షేర్లలాగానే సులభంగా కొనొచ్చు, అమ్మొచ్చు.

ఎలా ఎంచుకోవాలంటే

మార్కెట్లో ఎన్నో సిల్వర్ ఈటీఎఫ్‌లు అందుబాటులో ఉన్నాయి. అన్నీ ఒకే విధంగా ఉండకపోవచ్చు...

✦ మీరు అమ్మాలనుకున్నప్పుడు కొనేవారు సిద్ధంగా ఉండాలి. ఫండ్‌ను ఎంచుకునేటప్పుడు దాని 'ట్రేడెడ్ వాల్యూ' నిశితంగా పరిశీలించాలి. నిపుణుల సూచన ప్రకారం మీ పెట్టుబడికి కనీసం 50 రెట్లు ఎక్కువ ట్రేడింగ్ వాల్యూ ఉన్న ఫండ్‌ను ఎంచుకోవడం సురక్షితం.

✦ ఫండ్ నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉండాలి. వెండి అసలు ధరకూ, ఈటీఎఫ్ ధరకూ మధ్య వ్యత్యాసం (ట్రాకింగ్ ఎర్రర్) తక్కువగా ఉన్న ఫండ్‌నే ఎంచుకోవాలి. ఈ రెండింటినీ సమతుల్యం చేసుకోవడం ముఖ్యం.

చిన్న మొత్తంతోనూ..

వెండి ఈటీఎఫ్‌లలో మదుపు చేయడానికి ఒక్క యూనిట్‌నూ కొనుగోలు చేయొచ్చు. కొన్ని ఫండ్ల యూనిట్లు ఇప్పుడు రూ.290-రూ.310 మధ్యనే ఉన్నాయి. ఇటీవలే ప్రారంభం అయిన కొన్ని ఫండ్ సంస్థల సిల్వర్ ఈటీఎఫ్‌ల యూనిట్ రూ.30 దరిదాపుల్లోనే ఉంది.

నష్టభయమూ ఉంటుంది: మన దేశంలో సిల్వర్ ఈటీఎఫ్‌లు అందుబాటులోకి వచ్చి నాలుగేళ్లే అవుతోంది. ట్రేడింగ్ తక్కువగా ఉంటే.. కొనుగోలు, అమ్మకం ధరల మధ్య అంతరం పెరిగి మదుపరులు నష్టపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఫండ్ నిర్వహణ ఖర్చులు, నగదు నిల్వల కారణంగా వెండి ధర పెరిగినంత స్థాయిలో ఈటీఎఫ్‌లపై రాబడి అందకపోవచ్చు. మరోవైపు ధరలో నిలకడ ఎంత వరకూ ఉంటుందనేదీ వీటిపై వచ్చే లాభాలను ప్రభావితం చేస్తాయి. కనీసం 8-10 ఏళ్ల దీర్ఘకాలిక లక్ష్యంతోనే వీటిని ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

10 శాతమే: వెండిని ప్రధాన పెట్టుబడి వనరుగా చూడొద్దు. పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యం కోసం మాత్రమే ఎంచుకోవాలి. మీ మొత్తం పెట్టుబడిలో బంగారం, వెండి కలిపి 10 శాతానికి మించకూడదు. బంగారంతో పోలిస్తే వెండి హెచ్చుతగ్గులు ఎక్కువ. కాబట్టి, ఆ 10 శాతంలోనూ వెండి వాటా తక్కువగా ఉంటేనే మంచిది. నష్టభయం భరించగలిగిన వారే దీనివైపు చూడాలి.

దూసుకెళ్లే రాకెట్టు.. ఆవిష్కరణలతో ఆకట్టు

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పొన్నూరు : ఆలోచనలు కట్టి పడేశాయి. ఆవిష్కరణలు మనసు చూరగొన్నాయి. అడుగడుగునా అంతరిక్ష ప్రయోగాల వివరాలు, అంతకుమించి అనేక రకాల రాకెట్లు, ఉపగ్రహాల నమూనాలతో విద్యార్థులు కనిపించడం కనువిందు చేసింది. పిల్లలు తయారు చేసిన నమూనా రాకెట్ల నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులు రూపమిచ్చిన సౌండింగ్ రాకెట్ల వరకు ప్రదర్శనలో సందడిగా మారాయి. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో విజ్ఞాన్, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026' ఇందుకు వేదికైంది. 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలనూ ప్రారంభించారు. ఇందులో కళాశాల స్థాయి విద్యార్థులకు కెమికల్ రాకెట్రీ, పాఠశాల స్థాయి విద్యార్థులకు హైడ్రో రాకెట్రీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనల ప్రాంగణంలో కొందరు విద్యార్థులు నీటి ఒత్తిడితో కొన్ని రాకెట్లు ప్రయోగించి ఆకట్టుకోవడం విశేషం. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు ప్రదర్శించిన స్టార్టప్‌లు, నమూనాలను తెలుసుకుందామా.

☛ : అస్త్ర రూట్.. ఆక్సిజన్ బ్లాస్టర్

● : అహ్మద్ ఫరాజ్ (టీమ్ ఎకోవిజనరీస్)

■ : మార్స్‌పై నివాసానికి అవసరమైన పరిస్థితులు కల్పించేందుకు ఈ విధానాన్ని రూపొందించారు. ఇందులో ఆక్సిజన్ బ్లాస్టర్ ఏర్పాటు చేసి ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్‌ను వేరు చేయడం.. ప్రత్యేక పద్ధతుల్లో మొక్కలు పెంచేందుకు ఉన్న మార్గాలను వివరించారు.

☛ : రోవర్ల సౌరఫలకాల క్లీనింగ్

● : అషాంచె మిషావో (జింబాబ్వే)

■ : ఇతర గ్రహాలపై అధ్యయనం చేయడానికి రోవర్లు పంపినప్పుడు అక్కడి వాతావరణ పరిస్థితులు ప్రతిబంధకంగా ఉంటాయి. ప్రధానంగా దుమ్ము, ధూళి, మంచు.. రోవర్ల సౌరఫలకాలను కప్పేసి విద్యుత్తు ప్రసారానికి ఆటంకం కలిగిస్తాయి. దీంతో రోవర్ పనిచేసే కాలం తగ్గిపోతుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక వ్యవస్థ రూపొందించారు. ఏఐ ఆధారిత ఈ వ్యవస్థ ఎప్పటికప్పుడు సౌరఫలకాలపై పేరుకున్న ధూళి, మంచు కణాలను తొలగిస్తుంది. తద్వారా సౌరఫలకాలను పనిచేయించి, రోవర్ జీవిత కాలాన్ని పెంచవచ్చు.

☛ ప్రాజెక్టు పేరు ● రూపకర్తలు ■ ప్రత్యేకతలు

☛ : పేలోడ్‌ను మోసుకెళ్లే ఐరావత్ (టీమ్ సమ్మర్డ్)

● : వీఐటీ వెల్లూర్ రాకెట్రీ టీమ్

■ : ఐరావత్ 10వేల అడుగుల ఎత్తుకెళ్లే సామర్థ్యం కలిగిన సౌండింగ్ రాకెట్. ఇందులో అనేక ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ప్రైమరీ, సెకండరీ ప్యారాచూట్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఫ్లైట్‌కంప్యూటర్లు, జీపీఎస్ మాడ్యూల్ తదితరాలు ఉన్నాయి. ప్రొపల్షన్ సిస్టమ్ సాలిడ్ ప్రొపల్లంట్స్‌తో పనిచేస్తుంది. క్రయోజనిక్ ప్రస్తుతానికి ఇందులో వినియోగంలో లేదు. 2.2-2.5 కిలోల బరువైన పేలోడ్‌ను మోసుకెళ్లగలుగుతుంది.

☛ : కఠిన వాతావరణాన్ని తట్టుకునే అగస్త్య (మార్స్‌పైకి రోవర్)

● : వీఐటీ వెల్లూర్ విద్యార్థులు

■ : మార్స్‌పై ఉండే భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ రోవర్‌ను తయారు చేశారు. ఈ బృందంలో 5 విభాగాలకు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనికి ఉన్న చక్రాలను త్రీడీ ప్రింటింగ్ పరిజ్ఞానంతో రూపొందించారు. ల్యాండింగ్‌కు ఇబ్బందులు లేకుండా చక్రాల్లో స్ప్రింగులు ఉంచారు. చంద్రయాన్ ప్రయోగ సమయంలో మొదటిసారి రోవర్ ల్యాండింగ్ విఫలం కాగా.. దాన్ని దృష్టిలో పెట్టుకుని రూ.2.50లక్షల వ్యయంతో రూపొందించారు.

☛ : ఆక్వా సారథితో ఎరువులూ చల్లొచ్చు ● : వాయువేద ఇన్నోవేటివ్ టెక్నాలజీ

■ : వ్యవసాయంలో పురుగు మందుల పిచికారీకి డ్రోన్లు వాడడం చూస్తున్నాం. ఎరువులనూ డ్రోన్లతో చల్లేందుకు అనువుగా ఇది ఏర్పాటైంది. ప్రధానంగా ఆక్వా చెరువుల్లో మేత వేయడానికి ఇది చక్కగా ఉపయోగపడేలా రూపొందించారు. కుంటల్లో ఆక్సిజన్ స్థాయిల పరిస్థితి, ఏరియేటర్ల నిర్వహణ.. ఇలా అనేక అదనపు పనులు చేసేలా ఈ డ్రోన్ రూపొందించారు.

ఏపీ ఎస్‌ఆర్‌ఎంలో 3వ జాతీయ పుస్తక ప్రదర్శన

దేశం నలుమూలల నుంచి హాజరైన పబ్లిషర్స్

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతిలోని ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో గురువారం 3వ జాతీయ పుస్తక ప్రదర్శన ప్రారంభమైంది. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్ బుక్ ఎగ్జిబిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రదర్శన మూడు రోజులు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. వర్సిటీలో ఏటా ఈ తరహా పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది విశాఖపట్నంకు చెందిన పారామౌంట్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ ఏర్పాటు చేశారు.

అందుబాటులో ఎమర్జింగ్ టెక్నాలజీ పుస్తకాలు.. ఇంజినీరింగ్, మెడికల్ తదితర అకడమిక్ పాఠ్య పుస్తకాలతో పాటు రిఫరెన్స్, పోటీ పరీక్షలు, మోటివేషనల్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పుస్తకాలతో పాటు నవల్స్, విశేష గ్రంథాలను ప్రదర్శనలో ఉంచారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే ఎమర్జింగ్ టెక్నాలజీ పుస్తకాలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచామని పారామౌంట్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకట్ పేర్కొన్నారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్, సదాన్, మిషన్ లెర్నింగ్, డేటా స్టోరేజ్ కోర్సులకు సంబంధించిన పుస్తకాలు ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పట్టణాలకు వెళ్లి వెతికి తెచ్చుకొనే శ్రమ లేకుండా ఒకేచోట అన్ని కోర్సుల పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. కొన్ని పుస్తకాలపై డిస్కౌంట్ కూడా ఇస్తున్నామన్నారు.



పుస్తకాలు చూస్తున్న విద్యార్థులు

ప్రదర్శన ప్రారంభిస్తున్న ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ వీసీ డా.సతీష్‌కుమార్ తదితరులు

☛ పేరున్న ముద్రణా సంస్థలు, టైజర్ అండ్ ఫ్రాంచెస్, సీఆర్సీ ప్రెస్, జాన్వెలీ, ఓరియంట్ బ్లాక్ స్వాన్, సెంగ్విన్ మేక్ మిలన్, ఫింగర్ ప్రెస్ వంటి ప్రఖ్యాత పబ్లిషర్స్ తమ పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు ఎగ్జిబిషన్‌కు హాజరైనట్లు వెంకట్ వివరించారు. మొత్తం 20 పబ్లికేషన్స్ ప్రతినిధులు విచ్చేశారు. ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ లైబ్రేరియన్ డా.జానకిరామన్, ఉద్యోగులు శ్రీనివాసరావు, రామకృష్ణలు బుక్ ఎగ్జిబిషన్‌ను పర్యవేక్షిస్తున్నారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోండి

తాడేపల్లి: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయుధంలాంటి ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ కోరారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. వ్యక్తి ఆలోచనా సరళి విశాలమైతే తప్ప. వ్యవస్థలో మార్పు సాధ్యం కాదన్నారు. ప్రతి అంశానికి రాజకీయ వ్యవస్థను నిందించడం సరికాదని, వారు కూడా ప్రజల్లో భాగస్వాములేనని అన్నారు. తాయిలాలకు ఆశపడి ఓటును దుర్వినియోగం చేయడంవల్ల మనల్ని మనం మోసం చేసుకోవడమే కాదు.. మన భవిష్యత్తు తరాలను కూడా మోసం చేసినవారమవుతామన్నారు. కేఎల్‌యూ ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ కిషోర్‌బాబు, బీఏ, ఐఏఎస్ విభాగాధిపతి డాక్టర్ అనీల్ పాల్గొన్నారు.

డాక్టర్ జయప్రకాష్ నారాయణకు జ్ఞాపిక అందజేస్తున్న కేఎల్‌యూ రిజిస్ట్రార్, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ కిషోర్‌బాబు

భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బ్రహ్మయ్య



తుళ్లూరు, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తుళ్లూరుకు చెందిన కంతేటి బ్రహ్మయ్య నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పనతల సురేష్ నియామక పత్రాన్ని విడుదల చేశారు. బ్రహ్మయ్య ఇప్పటి వరకు తాడికొండ నియోజకవర్గం భాజపా కన్వీనర్‌గా పనిచేశారు. బ్రహ్మయ్య మాట్లాడుతూ భాజపా ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా మీడియా ప్యానలిస్టుగా పనిచేసిన తనను ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. భాజపా బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ బాధ్యతలు అప్పగించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, నేతలు మధుకర్‌జీ, సురేష్, చంద్రశేఖర్, వల్లూరు జయప్రకాష్ నారాయణ, చెరుకూరి తిరుపతిరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

26 నుంచి పాన్ ఇండియా ప్రచారం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని ఈ నెల 26 నుంచి మార్చి 31వ తేదీ వరకు నిర్వహించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం గురువారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాలని, రక్షించిన చిన్నారులకు వెంటనే సీడబ్ల్యూసీ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ఎదురుగా భౌతికంగా, వర్చువల్‌గా హాజరు పరచాలన్నారు. అనంతరం వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. రక్షించిన పిల్లల భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టమైన పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణలో భాగంగా చేపడుతున్న పాన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన షెడ్యూల్ తయారుచేసి, తదనుగుణంగా అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలు పని చేయాలన్నారు. సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ.గాయత్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి యు.చెన్నయ్య, ఐసీడీఎస్ పీడీ ప్రసూన, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజధాని గ్రామాల ప్రజలకు గణతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం

తుళ్లూరు, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకలను ఈ నెల 26న ప్రభుత్వం తొలిసారిగా అమరావతిలో నిర్వహిస్తున్న నేపథ్యంలో వీటిని తిలకించే అవకాశాన్ని రాజధాని 29 గ్రామాల ప్రజలకు సీఆర్డీఏ కల్పిస్తోంది. దీని కోసం రాజధాని ప్రాంతంలోని వారికి సీఆర్డీఏ కమిషనర్ కార్యాలయం నుంచి ఒక సందేశం పంపుతున్నారు. ఆ సందేశంలోని లింకుపై క్లిక్ చేసి పేరు, ఫోన్ నంబరు, గ్రామం పేరు తదితర వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. కార్యక్రమ నిబంధనల ప్రకారం 26న ఉదయం 7.30 గంటల్లోపు రాయపూడి సమీపంలో గణతంత్ర వేడుకలు జరిగే ప్రాంతంలో కేటాయించిన సీటు వద్దకు చేరుకోవాలని సందేశంలో సూచించారు.

ఏపీఐఐసీ భవన్ వద్ద పోలీసు బందోబస్తు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: తమకు రావాల్సిన రాయితీలను విడుదల చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఆందోళన చేసిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఏపీఐఐసీ భవనం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నెల 21వ తేదీన గేటు వద్ద ఆందోళనకు దిగిన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు స్పందించారు. గురువారం మంగళగిరి వచ్చి వారితో మాట్లాడి వెళ్లారు.

వచ్చే నెల 24న మంగళగిరిలో చేనేత గర్జన

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలో వచ్చే నెల 24న చేనేత గర్జన నిర్వహించనున్నట్లు ఏపీ చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రకటించింది. ఈ మేరకు చేనేత సమస్యలపై 'చలో మంగళగిరి' నిర్వహించి అనంతరం సభ నిర్వహిస్తామని ప్రకటించింది. చేనేత కార్మిక సంఘాలు, ఐక్య వేదికలు, సమన్వయ కమిటీలు, చేనేత వస్త్ర ఉత్పత్తి విక్రయదారుల సంఘాలు రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలు ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సంయుక్తంగా చేపట్టే ఈ కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 24న మంగళగిరిలోని దామర్ల నాంచారమ్మ ప్రాంగణంలో గోడప్రతులు ఆవిష్కరించనున్నట్లు ఐక్యకార్యాచరణ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

(c) eenadu

భావితరాల భవిష్యత్తుకు ఆశాజ్యోతి
యువనాయకుడు, అవిశ్రాంత పోరాట యోధుడు
రాష్ట్ర మంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా లోకేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
మీ
కనపర్తి శ్రీనివాసరావు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
మరియు అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

వైద్య శిబిరానికి స్పందన

మంగళగిరి గ్రామీణం: మంత్రి నారా లోకేశ్ సేవా స్ఫూర్తితో టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి ఆధ్వర్యంలో సన్‌ఫ్లవర్ హ్యాండ్లూమ్స్ వెనుక ప్రతి గురువారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మాధవీలత తెలిపారు. గత 43 వారాల నుంచి ప్రతి గురువారం వంద మందికి పైగా రోగులు వస్తున్నారని, వారికి ఉచితంగా మందులు అందిస్తున్నామని తెలిపారు.

ట్యాబ్‌లతో విద్యాబోధన

నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా అమలు • మంత్రి లోకేశ్ చొరవతో 900 ట్యాబ్‌లు సమకూర్చిన ఇన్ఫోసిస్

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే

విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. విద్యార్థులకు కొన్ని పాఠ్యాంశాలను ట్యాబ్‌లలో పొందుపర్చి బోధించేలా ఏర్పాట్లు చేశారు. ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు మంగళగిరి నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. మంత్రి సూచనలతో ఇన్ఫోసిస్ సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు ట్యాబ్‌లు సమకూర్చింది. ఇది విజయవంతమైతే రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని భావిస్తున్నారు.

మంగళగిరి నియోజకవర్గంలో 26 ఉన్నత, 4 యూపీ వెరసి 30 పాఠశాలలకు 900 ట్యాబ్‌లను ఇన్ఫోసిస్ సమకూర్చింది. తాడేపల్లి మండలంలో రెండు యూపీ, ఏడు ఉన్నత, మంగళగిరి మండలంలో ఒక యూపీ, 12 ఉన్నత, దుగ్గిరాల మండలంలో ఒక యూపీ, ఏడు ఉన్నత పాఠశాలలకు వీటిని అందజేసింది. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఆరు సబ్జెక్టులు విజువల్ పద్ధతిలో గణితం, ఆంగ్లం, సైన్స్, లైఫ్ స్కిల్స్‌ను ట్యాబ్‌లలో పొందుపర్చింది. వీటి నుంచి సబ్జెక్టుల వారీగా వారానికి 8 క్లాసులు నిర్వహిస్తున్నారు. మంత్రి లోకేశ్ సూచనలు మేరకు ఆయా పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు నెల రోజులుగా ట్యాబ్‌లతో విద్యా బోధన సాగుతోంది.

గత వైకాపా ప్రభుత్వంలో దుర్వినియోగం

గత వైకాపా ప్రభుత్వం విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లు అందించింది. వీటిలో బోధనాంశాలతో పాటు ఇతర యాప్‌లు అప్‌లోడ్ చేసే అవకాశం కల్పించారు. దీంతో విద్యార్థులు ఇష్టానుసారంగా ముఖపుస్తకం, ఇతర యాప్‌లు అప్‌లోడ్ చేసి వారి అలవాట్లకు తగ్గట్టుగా వినియోగించుకున్నారు. దీనివల్ల అనేకమంది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ట్యాబ్‌ల నుంచి వారి పిల్లలను రక్షించుకోలేని పరిస్థితి ఏర్పడింది. నాడు ఎనిమిదో తరగతి విద్యార్థులకు వీటిని అందజేశారు. వీటిని ఇంటికి తీసుకెళ్లి సొంత అవసరాలకు వినియోగించుకున్నారు. ఇప్పుడు ఇన్ఫోసిస్ అందజేసిన ట్యాబ్‌లలో వారిచ్చిన పాఠ్యాంశాలు మినహా ఇతర యాప్‌లు ఇందులో అప్‌లోడ్ చేసే అవకాశం లేదు. బోధనకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను ముందుగానే ఇన్ఫోసిస్ పొందుపర్చింది. విద్యార్థులు తరగతి గదుల్లో వినియోగించిన తరువాత వాటిని పాఠశాలల్లోనే అప్పగించి వెళ్లాల్సి ఉంది.

విద్యుత్తు విజిలెన్స్ అధికారుల తనిఖీలు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి, బేతపూడి, కృష్ణాయపాలెం, నవులూరు, నిడమర్రు, ఎర్రబాలెం గ్రామాల్లో విద్యుత్తు శాఖ విజిలెన్స్ అధికారులు గురువారం విద్యుత్తు మీటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 37 మంది అధికారులు 112 మంది సిబ్బంది 37 బృందాలుగా ఏర్పడి 2355 మీటర్లను తనిఖీ చేశారు. అనుమతించిన లోడుకంటే అదనంగా వాడుతున్న వారిని గుర్తించి రూ.5.77 లక్షలు అపరాధ రుసుం విధించారు. ఈఈ ఖరీమ్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంజీవరావు, డీఈఈ సురేష్‌బాబు, రవికుమార్, మల్లికార్జునప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చలపతి విద్యాసంస్థల అధినేత సేవలు అభినందనీయం

తాడికొండ, న్యూస్‌టుడే: చలపతి విద్యా సంస్థల అధినేత ఆంజనేయులు సాధారణ వ్యక్తిగా జీవనం సాగిస్తూ రాజకీయాల్లో, విద్యా సంస్థల అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. చలపతి విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ వైవీ ఆంజనేయులు పుట్టిన రోజు వేడుకలు ఆయా విద్యా సంస్థల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఆంజనేయులు, అనంతకుమారి దంపతులు.. ఎమ్మెల్యేతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. గుంటూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, గుంటూరుకు చెందిన గైనకాలజిస్టు మండల శ్రీనివాస్‌లు మాట్లాడారు. వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో భాగంగా 'ఆర్కిటెక్ ఆఫ్ అకడమిక్ ఎక్సలెన్స్ ద ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్ జర్నీ ఆఫ్ డాక్టర్ వైవీ ఆంజనేయులు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే 'కాంటెంప్రరీ అడ్వాన్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్' అనే పుస్తక అధ్యాయాన్ని ఆవిష్కరించారు.

కళాశాలలో కేక్ కోస్తున్న ఆంజనేయులు

ఓఎన్ ఓఎస్‌పై అవగాహన సదస్సు

ఏఎన్‌యూ: ఏఎన్‌యూలోని అధ్యాపకులకు వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ (ఓఎన్ఓఎస్)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, ఇన్‌ఫ్లిబ్ నెట్ ముఖ్య శాస్త్రవేత్త హితేష్‌కుమార్, రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్ మాట్లాడుతూ 464 విశ్వవిద్యాలయాలు ఇన్‌ఫ్లిబ్ నెట్‌లో సభ్యులుగా ఉన్నాయన్నారు. 6500లకు పైగా ఉన్న ఈ జర్నల్స్‌ను ప్రభుత్వం, కళాశాలలు, ఇతర విద్యా సంస్థలు వినియోగిస్తున్నాయన్నారు. ఐదేళ్ల క్రితం 57 లక్షలకు పైగా ఉన్న వినియోగదారులు ప్రస్తుతం కోటి 77,86వేల మంది ఇన్‌ఫ్లిబ్ నెట్‌ను వినియోగిస్తున్నారు.



'పది' విద్యార్థులకు అభ్యసన సామగ్రి అందజేత

దుగ్గిరాల, న్యూస్‌టుడే: సీఎస్ఆర్ ఫండ్స్ కింద జగతి పబ్లికేషన్స్ తరపున స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు అభ్యసన అందజేసినట్లు ప్రధానోపాధ్యాయిని శోభాదేవి గురువారం తెలిపారు. గణితం, ఫిజికల్ సైన్స్‌కు సంబంధించిన పుస్తకాలు అందజేశారన్నారు. పెదపాలెం హైస్కూలులోని విద్యార్థులకు ఆ స్కూలు పూర్వ విద్యార్థి బుల్లా మరియదాసు ఎస్టీయూ ఏపీ తయారు చేసిన మెటీరియల్ పంపిణీ చేసినట్లు హెచ్‌ఎం శ్రీనివాసరావు తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

మెటీరియల్ అందుకున్న బాలికలతో జగతి పబ్లికేషన్స్ ప్రతినిధులు

సేంద్రియ ఎరువులు నేలపై చల్లే విధానాన్ని వివరిస్తున్న ఏడీఏ విజయ్‌బాబు

యాజమాన్య పద్ధతులు పాటిస్తే మేలు

పెనుమూలి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మొక్కజొన్నలో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడీఏ విజయబాబు తెలిపారు. గురువారం పెనుమూలిలో పొలంబడి నిర్వహించారు. విత్తనశుద్ధి, మట్టిరేణువుల పరిమాణం ఆధారంగా నేలలో నీటిని నిలుపుకొనే సామర్థ్యం, తదితర అంశాలను ఏడీఏ ప్రయోగాత్మకంగా చేసి చూపారు. వ్యవసాయ సహాయకురాలు నాగభార్గవి, రైతులు ఉన్నారు.

'వైద్య ఉపకేంద్ర భవన నిర్మాణాన్ని నిలిపివేయాలి'

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: చిలువూరు దళితవాడలో ఆదిజాంబవ కన్వెన్షన్ హాలు కోసం గతంలో కేటాయించిన స్థలంలో ప్రభుత్వం చేపడుతున్న వైద్య ఉపకేంద్ర భవన నిర్మాణాన్ని ఆపేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-కన్వీనర్ ఉన్నం ధర్మారావు మాదిగ, చిలువూరు నాగరాజు మాదిగ, వడ్డేశ్వరపు రజనీకాంత్ తదితరులున్నారు.

రోడ్డు ఆక్రమణలపై చర్యలు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి మండలం ఆత్మకూరు జంక్షన్ వద్ద రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ గురువారం తెలిపారు. చిరువ్యాపారులకు, ఫుడ్‌కోర్టు వ్యాపారస్థులకు నిర్దేశించిన ప్రదేశాల్లో వ్యాపారాలు నిర్వహించుకోవాలని తెలిపారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు (శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మరియు మా జోనల్ కార్యాలయం చిరునామా, డి నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ విజయవాడ-III వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఏ తేది 07.09.2025	డిమాండ్ నోటీసు తేది 23.12.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. VIJA3TF2207040002 1. మండపాటి భాస్కరరావు, తండ్రి : ఆంజనేయులు, నివాస డి నెం. 3-12, కుంచనపల్లి, తాడేపల్లి, గుంటూరు జిల్లా-522501. 2. మండపాటి అన్నపూర్ణా దేవి, భర్త : భాస్కరరావు, నివాస డి.నెం.6-12, కొత్తూరు, రామాలయం, కేతనకొండ, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521456. 3. కొమ్మూరు హనుమంత రావు, తండ్రి : నారాయణరావు, నివాస డి.నెం.6-12, కేతనకొండ, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521456. 4. మోక ఏడుకొండలు, తండ్రి : పోతురాజు, నివాస డి నెం.8-247, శ్రీనివాస నగర్, తాడిగడప, విజయవాడ, కృష్ణా జిల్లా-521137.	ఋణం మొత్తం రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.33,43,566.20/- (అక్షరాల ముప్పై మూడు లక్షల నలభై మూడు వేల ఐదు వందల అరవై ఆరు రూపాయల ఇరవై పైసలు మాత్రమే) తేది 23.12.2025 నాటికి

శ్రీ కొమ్మూరు హనుమంత రావు గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం.1 : దాక్యుమెంట్ నెం.3339/2015 ప్రకారం : కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా వద్ద డోర్ నెం.6-65 దగ్గర, ఆర్ ఎస్ నెం.29/1A నందు మొత్తం విస్తీర్ణం 290.4 చ॥గ॥లులోని విస్తీర్ణం 145.2 చ॥గ॥లు లేదా 121.406 చ॥మీ॥లులోని ఖాళీ రెసిడెన్షియల్ స్థలం కలదు. **హద్దులు : తూర్పు :** కొమ్మూరు జనార్దన రావు గారి ఆస్తి, **దక్షిణం :** పడగాల దుర్గయ్య వగైరా వారి ఆస్తి, **పడమర :** కొల్లు వెంకట రావు గారి ఆస్తి, **ఉత్తరం :** పంచాయితీ బజార్.

ఐటమ్ నెం.2 : దాక్యుమెంట్ నెం.655/2016 ప్రకారం : కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా వద్ద డోర్ నెం.5-105, అసెస్‌మెంట్ నెం.905, ఆర్ ఎస్ నెం.28 నందు మొత్తం విస్తీర్ణం 242 చ॥గ॥లు లేదా 202.343 చ॥మీ॥లు స్థలంతో అందులో నిర్మించబడిన ఆర్‌సిసి భవనం. **హద్దులు : తూర్పు :** పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** అల్లూరు నాగేశ్వర రావు గారి ఆస్తి, **ఉత్తరం :** ఒర్సు సామ్రాజ్యం గారి ఆస్తి.

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 23.12.2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

భావితరాల భవిష్యత్తుకు ఆశాజ్యోతి
యువనాయకుడు, అవిశ్రాంత పోరాట యోధుడు
రాష్ట్ర మంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా లోకేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
మీ
కనపర్తి శ్రీనివాసరావు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
మరియు అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు

(c) eenadu

గుంటూరు తూర్పు

పాఠశాలల్లో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించరాదు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పాఠశాలల్లో రాజకీయాలకు సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని డీఈవో సలీంబాషా ఒక ప్రకటనలో తెలిపారు. బ్యానర్లు ఏర్పాటు చేయడం, కేక్ కటింగ్‌లు చేయరాదని పేర్కొన్నారు. రాజకీయ సంబంధిత కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. సాధారణ బోధన కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలని సూచించారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... టమాట 22, వంగ 25, బెండ 20, పచ్చిమిర్చి 37, కాకర 30, క్యారెట్ 32, క్యాబేజీ 23, బీర 38, దొండ 49, బంగాళదుంప 24, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుళ్లు 45, దోస 40, పొట్ల 20, చామ 23, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 30, క్యాప్సికం 55, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 55, సొర 10, అరటి 8. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

దూసుకెళ్లే రాకెట్లు.. ఆవిష్కరణలతో ఆకట్టు

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పొన్నూరు : ఆలోచనలు కట్టి పడేశాయి. ఆవిష్కరణలు మనసు చూరగొన్నాయి. అడుగడుగునా అంతరిక్ష ప్రయోగాల వివరాలు, అంతకుమించి అనేక రకాల రాకెట్లు, ఉపగ్రహాల నమూనాలతో విద్యార్థులు కనిపించడం కనువిందు చేసింది. పిల్లలు తయారు చేసిన నమూనా రాకెట్ల నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులు రూపమిచ్చిన సౌండింగ్ రాకెట్ల వరకు ప్రదర్శనలో సందడిగా మారాయి. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో విజ్ఞాన్, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026' ఇందుకు వేదికైంది. 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలనూ ప్రారంభించారు. ఇందులో కళాశాల స్థాయి విద్యార్థులకు కెమికల్ రాకెట్రీ, పాఠశాల స్థాయి విద్యార్థులకు హైడ్రో రాకెట్రీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనల ప్రాంగణంలో కొందరు విద్యార్థులు నీటి ఒత్తిడితో కొన్ని రాకెట్లు ప్రయోగించి ఆకట్టుకోవడం విశేషం. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు ప్రదర్శించిన స్టార్టప్‌లు, నమూనాలను తెలుసుకుందామా.

☛ ప్రాజెక్టు పేరు ● రూపకర్తలు ■ ప్రత్యేకతలు

☛ : అస్త్ర రూట్.. ఆక్సిజన్ బ్లాస్టర్
● : అహ్మద్ ఫరాజ్ (టీమ్ ఎకోవిజనరీస్)
■ : మార్స్‌పై నివాసానికి అవసరమైన పరిస్థితులు కల్పించేందుకు ఈ విధానాన్ని రూపొందించారు. ఇందులో ఆక్సిజన్ బ్లాస్టర్ ఏర్పాటు చేసి ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్‌ను వేరు చేయడం.. ప్రత్యేక పద్ధతుల్లో మొక్కలు పెంచేందుకు ఉన్న మార్గాలను వివరించారు.

☛ : రోవర్ల సౌరఫలకాల క్లీనింగ్
● : అషాంచె మిషావో (జింబాంబ్వే)
■ : ఇతర గ్రహాలపై అధ్యయనం చేయడానికి రోవర్లు పంపినప్పుడు అక్కడి వాతావరణ పరిస్థితులు ప్రతిబంధకంగా ఉంటాయి. ప్రధానంగా దుమ్ము, ధూళి, మంచు.. రోవర్ల సౌరఫలకాలను కప్పేసి విద్యుత్తు ప్రసారానికి ఆటంకం కలిగిస్తాయి. దీంతో రోవర్ పని చేసే కాలం తగ్గిపోతుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక వ్యవస్థ రూపొందించారు. ఏఐ ఆధారిత ఈ వ్యవస్థ ఎప్పటికప్పుడు సౌరఫలకాలపై పేరుకున్న ధూళి, మంచు కణాలను తొలగిస్తుంది. తద్వారా సౌరఫలకాలను పనిచేయించి, రోవర్ జీవిత కాలాన్ని పెంచవచ్చు.

☛ : పేలోడ్‌ను మోసుకెళ్లే ఐరావత్ (టీమ్ సమ్మర్డ్)
● : వీఐటీ వెల్లూర్ రాకెట్రీ టీమ్
■ : ఐరావత్ 10వేల అడుగుల ఎత్తుకెళ్లే సామర్థ్యం కలిగిన సౌండింగ్ రాకెట్. ఇందులో అనేక ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ప్రైమరీ, సెకండరీ ప్యారాచూట్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఫ్లైట్‌కంప్యూటర్లు, జీపీఎస్ మాడ్యూల్ తదితరాలు ఉన్నాయి. ప్రొపల్షన్ సిస్టమ్ సాలిడ్ ప్రొపల్లంట్స్‌తో పనిచేస్తుంది. క్రయోజనిక్ ప్రస్తుతానికి ఇందులో వినియోగంలో లేదు. 2.2-2.5 కిలోల బరువైన పేలోడ్‌ను మోసుకెళ్లగలుగుతుంది.

☛ : కఠిన వాతావరణాన్ని తట్టుకునే అగస్త్య (మార్స్‌పైకి రోవర్)
● : వీఐటీ వెల్లూర్ విద్యార్థులు
■ : మార్స్‌పై ఉండే భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ రోవర్‌ను తయారు చేశారు. ఈ బృందంలో 5 విభాగాలకు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనికి ఉన్న చక్రాలను త్రీడీ ప్రింటింగ్ పరిజ్ఞానంతో రూపొందించారు. ల్యాండింగ్‌కు ఇబ్బందులు లేకుండా చక్రాల్లో స్ప్రింగులు ఉంచారు. చంద్రయాన్ ప్రయోగ సమయంలో మొదటిసారి రోవర్ ల్యాండింగ్ విఫలం కాగా.. దాన్ని దృష్టిలో పెట్టుకుని రూ.2.50లక్షల వ్యయంతో రూపొందించారు.

☛ : ఆక్వా సారథితో ఎరువులూ చల్లొచ్చు ● : వాయువేద ఇన్నోవేటివ్ టెక్నాలజీ

■ : వ్యవసాయంలో పురుగు మందుల పిచికారీకి డ్రోన్లు వాడడం చూస్తున్నాం. ఎరువులనూ డ్రోన్లతో చల్లేందుకు అనువుగా ఇది ఏర్పాటైంది. ప్రధానంగా ఆక్వా చెరువుల్లో మేత వేయడానికి ఇది చక్కగా ఉపయోగపడేలా రూపొందించారు. కుంటల్లో ఆక్సిజన్ స్థాయిల పరిస్థితి, ఏరియేటర్ల నిర్వహణ.. ఇలా అనేక అదనపు పనులు చేసేలా ఈ డ్రోన్ రూపొందించారు.

వ్యవసాయ ఎగ్జిబిషన్ జయప్రదం చేయండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 1వ వరకు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించే వ్యవసాయ ఎగ్జిబిషన్, సెమినార్, సాంస్కృతిక కార్యక్రమాలు జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. గురువారం బ్రాడీపేటలోని రైతు సంఘం కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్‌లో వ్యవసాయ రంగానికి చెందినవి వంద దుకాణాలు ఉంటాయన్నారు. మెడికల్, ఇంజినీరింగ్ విద్యార్థుల నూతన పరిశోధనలు, నవీన వ్యవసాయ పరికరాలు, వ్యవసాయ సమస్యల పరిష్కారాలు, ప్రత్యామ్నాయాలతో కూడిన స్టాల్స్ ఉంటాయని చెప్పారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, ఈమని అప్పారావు, వీవీకే సురేష్, చిష్టి, పద్మ, సమీర్, సాంబశివరావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి

గుంటూరు నేరవార్తలు: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు దండా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలన్నారు. వారి సమస్యలు పరిష్కరించకపోతే ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములవుతామని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి ఎస్కే షమీ, కల్యాణి, కోశాధికారి దేవకుమారి, నాయకులు దాక్షావలి, సుమతి, అరుణ, రాణి, విమల పాల్గొన్నారు.

ఆరోగ్యం కోసం 10కె వాక్

25న విచ్చేయనున్న సినీ, రాజకీయ ప్రముఖులు

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: 'ఆరోగ్యం కోసం నడక.. గుంటూరు కోసం నడక..' అనే నినాదంతో ఈనెల 25న 10కె వాక్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే 17వ 10కె వాక్‌కు ఎమ్మెల్యే సుజనాచౌదరి, సినీ నటుడు రాజేంద్రప్రసాద్, హీరోయిన్ కామ్నా జెఠ్మలాని, జబర్దస్ హాస్య నటులు హాజరవుతారన్నారు. కార్యక్రమానికి సంబంధించిన టోపీలు, చెస్ట్ నంబర్లు, ఆహ్వాన పత్రాలను గుంటూరు విద్యానగర్‌లోని ఎన్నారై ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఆలపాటి మాట్లాడుతూ నడక మన జీవితంలో ముఖ్యమైన వ్యాయామం అని, ప్రతి ఒక్కరూ నడకను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. 10కె వాక్‌లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కన్వీనర్ కోయ సుబ్బారావు మాట్లాడుతూ మొత్తం అయిదు కేటగిరీలుగా మహిళలు, పురుషులకు వేర్వేరుగా నడక పోటీలు జరుగుతాయన్నారు. ఎన్నారై ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల వద్ద నడక ప్రారంభమై కొరిటెపాడు, మదర్ థెరిస్సా విగ్రహం సెంటర్, బ్రహ్మంగారి దేవాలయం రోడ్డులో నుంచి అమరావతి రోడ్డు, చిల్లీస్ సెంటర్ మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్డులోకి చేరుకుని శ్రీకన్వెన్షన్, రవాణా శాఖ కార్యాలయం, జేకేసీ కళాశాల, శుభం కన్వెన్షన్ మీదుగా ఇండియన్ స్ప్రింగ్స్ వద్దకు చేరుకుంటుందని వివరించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్‌ఛైర్మన్ వడ్లమూడి పూర్ణచంద్రరావు, కో కన్వీనర్లు టి.వి.రావు, మలినేని పెరుమాళ్లు, పిడికిటి తిలక్‌బాబు, వాకర్స్ సంఘాల అధ్యక్షుడు షేక్ లాల్‌వజీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమతో మంత్రికి..!

విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన చిరుద్యోగి శంకర్.. మంత్రి నారా లోకేశ్ చిత్రాన్ని గీచి ఆయనపై తన అభిమానాన్ని.. ప్రేమను చాటుకున్నారు. మంత్రి పుట్టిన రోజు సందర్భంగా తల పైభాగంలో నారా లోకేశ్ అని, చొక్కా భాగంలో ఐటీ విద్య టీడీపీ మంత్రి, యువ ఎమ్మెల్యే మంగళగిరి పేరు వచ్చేలా చిత్తరువును తీర్చిదిద్దారు. ఇది స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ)**

ఆర్టీసీ ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రజారవాణా అధికారి సామ్రాజ్యం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా ప్రజారవాణా అధికారి సామ్రాజ్యం అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం ఆర్టీసీ బస్టాండులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో తీవ్రంగా గాయపడిన వారికి తగిన సమయంలో రక్తదానం చేయటం వల్ల వారి ప్రాణాలు కాపాడిన వారవుతారన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె కోరారు. దీనిపై అందరూ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. డాక్టర్ రామనాయక్, డాక్టర్ శివరామకృష్ణ, ఆర్టీసీ మెడికల్ ఆఫీసర్ సి.హెచ్.విజయలక్ష్మి, డిపో మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎస్ఆర్ఎంలో జాతీయ పుస్తక ప్రదర్శన

ప్రదర్శన ప్రారంభిస్తున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ డా.సతీష్‌కుమార్ తదితరులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం 3వ జాతీయ పుస్తక ప్రదర్శన ప్రారంభమైంది. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్ బుక్ ఎగ్జిబిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రదర్శన మూడు రోజులు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. వర్సిటీలో ఏటా ఈ తరహా పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది విశాఖపట్నంకు చెందిన పారామౌంట్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ ఏర్పాటు చేశారు.

అందుబాటులో ఎమర్జింగ్ టెక్నాలజీ పుస్తకాలు.. ఇంజినీరింగ్, మెడికల్ తదితర అకడమిక్ పాఠ్య పుస్తకాలతో పాటు రిఫరెన్స్, పోటీ పరీక్షలు, మోటివేషనల్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పుస్తకాలతో పాటు నవల్స్, విశేష గ్రంథాలను ప్రదర్శనలో ఉంచారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే ఎమర్జింగ్ టెక్నాలజీ పుస్తకాలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచామని పారామౌంట్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకట్ పేర్కొన్నారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్, సదాన్, మిషన్ లెర్నింగ్, డేటా స్టోరేజ్ కోర్సులకు సంబంధించిన పుస్తకాలు ప్రదర్శనలో ఉంచినట్టు తెలిపారు. కొన్ని పుస్తకాలపై డిస్కౌంట్ కూడా ఇస్తున్నామన్నారు. ☛ పేరున్న ముద్రణా సంస్థలు, టైజర్ అండ్ ఫ్రాంచెస్, సీఆర్సీ ప్రెస్, జాన్సెలీ, ఓరియంట్ బ్లాక్ స్వాన్, సెంగ్విన్ మేక్ మిలన్, ఫింగర్ ప్రెస్ వంటి ప్రఖ్యాత పబ్లిషర్స్ తమ పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు ఎగ్జిబిషన్‌కు హాజరైనట్టు వెంకట్ వివరించారు. మొత్తం 20 పబ్లికేషన్స్ ప్రతినిధులు విచ్చేశారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లైబ్రేరియన్ డా.జానకిరామన్, ఉద్యోగులు శ్రీనివాసరావు, రామకృష్ణలు బుక్ ఎగ్జిబిషన్‌ను పర్యవేక్షిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

☛ అల్లీనగర్ ప్రధాన రోడ్డు కాల్వల్లో పూడికలు చేరి మురుగు నీరు పారుదలకాక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు సుందరరావు 'మేమున్నాం.. మీకుతోడుగా' తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో సైడుకాల్వల్లో పూడికలు తీయించారు. ☛ మల్లికార్జునపేట మూడోలైన్‌లో చెత్తకుప్పలు తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికులు మదన్ 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలపడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు. **- నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే**

☛ బొంగలరాలబీడు పీహెచ్‌సీ సమీపంలో తాగునీటి పైపు పగిలిపోయి నీరు మురుగు కాలువలోకి వృథాగా పోతోందని 'ఈనాడు'లో బుధవారం 'తాగునీరు..కాలువ పాలు!' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు వెంటనే సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. **- నెహ్రూనగర్, న్యూస్‌టుడే**

లాం చలపతి కళాశాలలో కేక్ కోస్తున్న ఆంజనేయులు

చలపతి విద్యా సంస్థల అధినేత సేవలు అభినందనీయం

తాడికొండ, న్యూస్‌టుడే: చలపతి విద్యా సంస్థల అధినేత వైవీ ఆంజనేయులు రాజకీయాల్లో, విద్యా సంస్థల అభివృద్ధిలో తనదైన ముద్రవేశారని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. వైవీ ఆంజనేయులు పుట్టిన రోజు వేడుకలు ఆయా విద్యా సంస్థల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం 'ఆర్కిటెక్ ఆఫ్ అకడమిక్ ఎక్సలెన్స్ ద ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్ జర్నీ ఆఫ్ డాక్టర్ వైవీ ఆంజనేయులు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే 'కాంటెంపరరీ అడ్వాన్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్' అనే పుస్తక అధ్యాయాన్ని ఆవిష్కరించారు. 2024-25లో నూరు శాతం అటెండెన్స్ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులు, కళాశాల విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి ఆంజనేయులు, అనంతకుమారి దంపతులు కేక్ కోశారు.

23, 24 తేదీల్లో జాతీయ సమితి సమావేశాలు

గుంటూరు నేరవార్తలు: ఈ నెల 23, 24 తేదీల్లో ఆల్ ఇండియా దళిత రైట్స్ మూమెంట్ (ఏఐడీఆర్ఎం), దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జాతీయ సమితి సమావేశాలు గుంటూరులో నిర్వహిస్తున్నట్లు డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, సుబ్బారావు తెలిపారు. గురువారం కొత్తపేటలోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ సమావేశాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ORDER 21 RULE 46 NOTICE
IN THE COURT OF THE SPL. JUDL. MAGISTRATE OF I CLASS FOR MOBILE : GUNTUR
E.P.No.58/2022 in O.S.No.171/2020
Between:
Chadarasupalli Naga Babu ...D.Hr
And
Vadapalli Abraham ....J.Dr
To,
Vadapalli Abraham, S/o. Yesu, Working as Barber in Anatomy Department, Guntur Medical College, Guntur.
పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్ అయిన మీకు పై కోర్టు వారి నుండి ఆర్డర్ 21 రూల్ 46 నోటీసు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసు నిమిత్తం ది.09-02-2026కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీపరోక్షంగా విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:09-02-2026
రెడ్డిచర్ల శ్రీనివాసరాజు
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్, కన్నావారితోట, గుంటూరు. సెల్:9912203189

భావవ్యక్తీకరణ నైపుణ్యాలపై పోటీలు

విద్యార్థులతో ప్రిన్సిపల్ గోపీచంద్ తదితరులు

నగరపాలకసంస(గుంటూరు): స్థానిక జేకేసీ కళాశాల ఆంగ్లశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి దమ్ షరాడ్ సాఫ్ట్ స్కిల్స్ పోటీలు గురువారం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. విద్యార్థులు ఆంగ్ల సామెతలు మాట్లాడకుండా ముఖ కవళికలు, శరీర భాగాలు, అభినయం ద్వారా వ్యక్తపరిచారు. ప్రిన్సిపల్ పి.గోపీచంద్ మాట్లాడుతూ.. విద్యార్థులు అభినయం, బాడీ లాంగ్వేజ్, ముఖ కవళికలు, భావవ్యక్తీకరణ, గ్రహణశక్తి పెంపునకు ఈ పోటీలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. విజేతలుగా వి.అంజలి, వై.హేమ (వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల), బీజే గాయత్రి, ఎస్వీ పద్మజ (గుంటూరు జేకేసీ కళాశాల), కేఎన్.వైష్ణవి, కె.గాయత్రి (ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల), కె.పుల్లారావు, బి.మాధురి (జేసీ న్యాయ కళాశాల) నిలిచారు. వీరికి కళాశాల కరస్పాండెంట్ జాగర్లమూడి మురళీమోహన్, పి.రఘులు బహుమతులు, నగదు పురస్కారాలు, పార్టిసిపేషన్ ధ్రువపత్రాలు అందజేశారు. ఆంగ్ల శాఖాధ్యక్షులు పి.నాగసుశీల, డాక్టర్ పాలప్రసాద్, కె.వీణ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రపంచానికి సాంకేతిక పరిజ్ఞానం అవసరం

ఏఐ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సుజిత్ మాలిక్

పట్నంబజారు, న్యూస్‌టుడే: నేటి ప్రపంచానికి సాంకేతిక పరిజ్ఞానమే వెన్నెముక అని సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సుజిత్ మాలిక్ అన్నారు. వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక పరిజ్ఞానాన్ని అభ్యసించేందుకు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో గుంటూరు కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన కృత్రిమ మేధ ల్యాబ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. అత్యాధునిక సదుపాయాలతో కూడిన ఈ ల్యాబ్‌లో 15 హైఎండ్ కంప్యూటర్లను ఏస్ట్రానిక్స్ ఎండీ దాసరి రామకృష్ణ విరాళంగా అందించారు. జీఎస్టీ కమిషనర్ మాట్లాడుతూ కంప్యూటర్ ల్యాబ్ విద్యార్థులకు అన్వేషణ, ఆవిష్కరణ, ప్రతిభను మెరుగుపర్చుకునే శక్తిని అందిస్తుందన్నారు. దాసరి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు గణితం, భౌతిక శాస్త్రం, కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌ను నిబద్ధతతో అభ్యసించాలన్నారు. జీఎస్టీ సంయుక్త కమిషనర్ దేవ్‌కుమార్, విద్యాలయ ప్రిన్సిపల్ బొంత శేఖర్, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు నాగేశ్వరరావు, ఆర్‌సీపీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి నిధులు కేటాయించండి

మంత్రి పయ్యావులను కలిసిన ఎమ్మెల్యే నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: నందివెలుగు రోడ్డులో కల్వర్టు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ కోరారు. గురువారం ఆయన సచివాలయంలో మంత్రి పయ్యావులను కలిసి వినతి పత్రం అందజేశారు. జాకీర్ హుస్సేన్‌నగర్‌లోని రోడ్డు పొడవునా ఇరువైపులా 100 అడుగుల మేర ఉందని, కల్వర్టు నిర్మాణం 30 అడుగులు మాత్రమే ఉందన్నారు. కల్వర్టు నిర్మాణానికి రూ.2.52 కోట్లు వ్యయం అవుతుందని అంచనాలు రూపొందించారన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ వార్షికోత్సవాలు

అలంకరణలో అమ్మవారు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పొన్నూరు రోడ్డులోని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో గురువారం ఆలయ ధ్వజస్తంభం వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. వేడుకల్లో సంగడిగుంట, లాంచెస్టర్ రోడ్డు, పొన్నూరు రోడ్డు చుట్టుపక్కల ప్రాంతాల్లోని భక్తులు పాల్గొని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. శుక్రవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మారెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

కన్యకా పరమేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఏటుకూరు రోడ్డులోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గురువారం అమ్మవారి ఆత్మార్పణ వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం 8 గంటలకు గణపతి పూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నిర్వహించిన కుంకుమ పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారి విగ్రహానికి గ్రామోత్సవం నిర్వహించారు. ఏపీ ఆర్యవైశ్య మహాసభ ఈసీ నంబరు కొనకళ్ల సత్యం, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, కోట శేషగిరి, చామర్తి ఆనంద్, కొత్తమాసు శ్రీనివాసరావు, కోట వర్షిణి, లక్ష్మీకుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన మేయర్

పవన్‌కల్యాణ్‌కు గులాబి పువ్వు అందిస్తున్న కోవెలమూడి రవీంద్ర

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుని గుంటూరులోని బొమ్మిడాలనగర్‌కు వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను మేయర్ కోవెలమూడి రవీంద్ర మర్యాదపూర్వకంగా కలిసి గులాబి పువ్వు అందజేసి ఆహ్వానించారు. అక్కడ ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఉపముఖ్యమంత్రిని జనసేన అధ్యక్షుడు, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి మర్యాదపూర్వకంగా కలిశారు.

కమిషనర్‌ను కలిసిన క్రెడాయ్ సభ్యులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్‌ను క్రెడాయ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. క్రెడాయ్ మాజీ ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి, గుంటూరు చాప్టర్ అధ్యక్షుడు మామిడి రాము, కార్యదర్శి ఎం.సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షుడు వినోద్‌రెడ్డి, ఈసీ సభ్యులు సుబ్బారెడ్డి, శంకర రాజగోపాల్, కల్యాణ్ చక్రవర్తి, చందు తదితరులు కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

గుంటూరులో మంత్రి నారా లోకేశ్ ముందస్తు పుట్టినరోజు వేడుకలు ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా జన్మదిన కేకు కోసి వేడుకలు నిర్వహిస్తున్న మన్నవ మోహనకృష్ణ, నక్కా ఆనందబాబు, బూర్ల రామాంజనేయులు, కోవెలమూడి రవీంద్ర, డేగల ప్రభాకర్, పిల్లి మాణిక్యరావు **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

'వెనెజువెలాపై దాడి సరికాదు'

గుంటూరు నేరవార్తలు: వెనెజువెలాపై అమెరికా చేసిన దాడికి వ్యతిరేకంగా గురువారం నగరంలో కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టాయి. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను అమెరికా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

పట్నంబజారు, న్యూస్‌టుడే: చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన బొందిలి హరి (40) కనిపించట్లేదని లాలాపేట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బొందిలి హరి ప్రైవేట్ జాబ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అవసరాల నిమిత్తం కొందరు వ్యక్తుల దగ్గర డబ్బులు అప్పుగా తీసుకున్నాడు. అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి అధికమవడంతో మానసికంగా బాధపడుతున్నాడు. ఈ నెల 22న ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతడు తిరిగి రాలేదు. అతడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లాలాపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వీడండి

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్య పనులపై వార్డు సచివాలయం పారిశుద్ధ్య కార్యదర్శి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నిర్లక్ష్యం వీడి బాధ్యతాయుతంగా పని చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించారు. గురువారం ఆయన జీటీ రోడ్డు, శ్రీనివాసరావుతోట, శాంతినగర్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరగాలన్నారు. చుట్టుగుంట కూడలి వద్ద ఉన్న అన్నక్యాంటీన్‌ను పరిశీలించారు. ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి రుచి, శుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు.

(c) eenadu

భావితరాల భవిష్యత్తుకు ఆశాజ్యోతి
యువనాయకుడు, అవిశ్రాంత పోరాట యోధుడు
రాష్ట్ర మంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా లోకేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
మీ
కనపర్తి శ్రీనివాసరావు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
మరియు అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు

(c) eenadu

పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వీడండి

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్య పనులపై వార్డు సచివాలయం పారిశుద్ధ్య కార్యదర్శి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నిర్లక్ష్యం వీడి బాధ్యతాయుతంగా పని చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించారు. గురువారం ఆయన జీటీ రోడ్డు, శ్రీనివాసరావుతోట, శాంతినగర్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరగాలన్నారు. రహదారులపై, డ్రెయిన్‌లలో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి వారికి అపరాధ రుసుం విధించాలని చెప్పారు. చుట్టుగుంట కూడలి వద్ద అన్నక్యాంటీన్‌ను పరిశీలించారు.

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 15, వంగ 23, బెండ 32, పచ్చిమిర్చి 34, కాకర 39, బీర 39, క్యాలీఫ్లవర్ 25, క్యాబేజి 23, క్యారెట్ 32, దొండ 42, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు 43, దోస 35, సొర 12, పొట్ల 24, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 35, చామదుంప 23, బీట్‌రూట్ 23, కీరదోసకాయ 29, బీన్స్ 55, క్యాప్సికమ్ 56, కొత్తిమీర 20, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 30, అల్లం 75, వెల్లుల్లి 165.

- న్యూస్‌టుడే, పట్టాభిపురం

దూసుకెళ్లే రాకెట్టు.. ఆవిష్కరణలతో ఆకట్టు

విజ్ఞాన్ యూనివర్సిటీలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పొన్నూరు : ఆలోచనలు కట్టి పడేశాయి. ఆవిష్కరణలు మనసు చూరగొన్నాయి. అడుగడుగునా అంతరిక్ష ప్రయోగాల వివరాలు, అంతకుమించి అనేక రకాల రాకెట్లు, ఉపగ్రహాల నమూనాలతో విద్యార్థులు కనిపించడం కనువిందు చేసింది. పిల్లలు తయారు చేసిన నమూనా రాకెట్ల నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులు రూపమిచ్చిన సౌండింగ్ రాకెట్ల వరకు ప్రదర్శనలో సందడిగా మారాయి. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో విజ్ఞాన్, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026' ఇందుకు వేదికైంది. 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలనూ ప్రారంభించారు. ఇందులో కళాశాల స్థాయి విద్యార్థులకు కెమికల్ రాకెట్రీ, పాఠశాల స్థాయి విద్యార్థులకు హైడ్రో రాకెట్రీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనల ప్రాంగణంలో కొందరు విద్యార్థులు నీటి ఒత్తిడితో కొన్ని రాకెట్లు ప్రయోగించి ఆకట్టుకోవడం విశేషం. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు ప్రదర్శించిన స్టార్టప్‌లు, నమూనాలను తెలుసుకుందామా.

☛ ప్రాజెక్టు పేరు ● రూపకర్తలు ■ ప్రత్యేకతలు

☛ : అస్త్ర రూట్.. ఆక్సిజన్ బ్లాస్టర్

● : అహ్మద్ ఫరాజ్ (టీమ్ ఎకోవిజనరీస్)

■ : మార్స్‌పై నివాసానికి అవసరమైన పరిస్థితులు కల్పించేందుకు ఈ విధానాన్ని రూపొందించారు. ఇందులో ఆక్సిజన్ బ్లాస్టర్ ఏర్పాటు చేసి ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్‌ను వేరు చేయడం.. ప్రత్యేక పద్ధతుల్లో మొక్కలు పెంచేందుకు ఉన్న మార్గాలను వివరించారు.

☛ : రోవర్ల సౌరఫలకాల క్లీనింగ్

● : అషాంచె మిషావో (జింబాంబ్వే)

■ : ఇతర గ్రహాలపై అధ్యయనం చేయడానికి రోవర్లు పంపినప్పుడు అక్కడి వాతావరణ పరిస్థితులు ప్రతిబంధకంగా ఉంటాయి. ప్రధానంగా దుమ్ము, ధూళి, మంచు.. రోవర్ల సౌరఫలకాలను కప్పేసి విద్యుత్తు ప్రసారానికి ఆటంకం కలిగిస్తాయి. దీంతో రోవర్ పని చేసే కాలం తగ్గిపోతుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక వ్యవస్థ రూపొందించారు. ఏఐ ఆధారిత ఈ వ్యవస్థ ఎప్పటికప్పుడు సౌరఫలకాలపై పేరుకున్న ధూళి, మంచు కణాలను తొలగిస్తుంది. తద్వారా సౌరఫలకాలను పనిచేయించి, రోవర్ జీవితకాలాన్ని పెంచవచ్చు.

☛ : పేలోడ్‌ను మోసుకెళ్లే ఐరావత్ (టీమ్ సమ్మర్డ్)

● : వీఐటీ వెల్లూర్ రాకెట్రీ టీమ్

■ : ఐరావత్ 10వేల అడుగుల ఎత్తుకెళ్లే సామర్థ్యం కలిగిన సౌండింగ్ రాకెట్. ఇందులో అనేక ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ప్రైమరీ, సెకండరీ ప్యారాచూట్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఫ్లైట్‌కంప్యూటర్లు, జీపీఎస్ మాడ్యూల్ తదితరాలు ఉన్నాయి. ప్రొపల్షన్ సిస్టమ్ సాలిడ్ ప్రొపల్లంట్స్‌తో పనిచేస్తుంది. క్రయోజనిక్ ప్రస్తుతానికి ఇందులో వినియోగంలో లేదు. 2.2-2.5 కిలోల బరువైన పేలోడ్‌ను మోసుకెళ్లగలుగుతుంది.

☛ : కఠిన వాతావరణాన్ని తట్టుకునే అగస్త్య (మార్స్‌పైకి రోవర్)

● : వీఐటీ వెల్లూర్ విద్యార్థులు



■ : మార్స్‌పై ఉండే భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ రోవర్‌ను తయారు చేశారు. ఈ బృందంలో 5 విభాగాలకు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనికి ఉన్న చక్రాలను త్రీడీ ప్రింటింగ్ పరిజ్ఞానంతో రూపొందించారు. ల్యాండింగ్‌కు ఇబ్బందులు లేకుండా చక్రాల్లో స్ప్రింగులు ఉంచారు. చంద్రయాన్ ప్రయోగ సమయంలో మొదటిసారి రోవర్ ల్యాండింగ్ విఫలం కాగా.. దాన్ని దృష్టిలో పెట్టుకుని రూ.2.50లక్షల వ్యయంతో రూపొందించారు.

☛ : ఆక్వా సారథితో ఎరువులూ చల్లొచ్చు ● : వాయువేద ఇన్నోవేటివ్ టెక్నాలజీ

■ : వ్యవసాయంలో పురుగు మందుల పిచికారీకి డ్రోన్లు వాడడం చూస్తున్నాం. ఎరువులనూ డ్రోన్లతో చల్లేందుకు అనువుగా ఇది ఏర్పాటైంది. ప్రధానంగా ఆక్వా చెరువుల్లో మేత వేయడానికి ఇది చక్కగా ఉపయోగపడేలా రూపొందించారు. కుంటల్లో ఆక్సిజన్ స్థాయిల పరిస్థితి, ఏరియేటర్ల నిర్వహణ.. ఇలా అనేక అదనపు పనులు చేసేలా ఈ డ్రోన్ రూపొందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఏపీ టైపిస్టులు, స్టెనోగ్రాఫర్ల జిల్లా సంఘం 2026 సంవత్సరం క్యాలెండర్‌ని జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు ఆవిష్కరించారు. జడ్పీ కార్యాలయంలో సంఘం నాయకులతో కలిసి గురువారం క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా టైపిస్టులు, స్టెనోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు సూరిబాబు, మాజీ అధ్యక్షుడు బి.విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దిలీప్, సంయుక్త కార్యదర్శి శంకర్, రాష్ట్ర కమిటీ మహిళా ప్రతినిధులు దీప, కోటేశ్వరమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ ఖాతాలో రోగి వివరాలు

నగరంపాలెం, న్యూస్‌టుడే: ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నెక్స్ట్‌జెన్ మాడ్యుల్, ఆసుపత్రి కాగిత రహిత సేవలు అమలుపై వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, రేడియాలజిస్టులు అవగాహన కలిగి ఉండాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ తెలిపారు. జీజీహెచ్‌లో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాల సిబ్బందికి గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సూపరింటెండెంట్ రమణ మాట్లాడుతూ ప్రతి రోగికి ప్రత్యేకంగా నెక్స్ట్‌జెన్ సాఫ్ట్‌వేర్‌తో అభ ఐడీ ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో రోగి వివరాలు జీవితకాలం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ ఖాతాలో నమోదవుతాయన్నారు. ఎన్‌ఐసీ డీడీ ఉస్మాన్ మాట్లాడుతూ ఆధునిక విధానం ద్వారా రోగులకు సత్వర సేవలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో డీఎంఈ నోడల్ అధికారిణి ప్రియాంక, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ సుధారాణి, సీఎస్ఆర్ఎంవో బీవీరావు, ఏవో ప్రవీణ్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1 గంగమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ

కమిషనర్‌ను కలిసిన క్రెడాయ్ సభ్యులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్‌ను క్రెడాయ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. క్రెడాయ్ మాజీ ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి, గుంటూరు చాప్టర్ అధ్యక్షుడు మామిడి రాము, కార్యదర్శి ఎం.సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షుడు వినోద్‌రెడ్డి, ఈసీ సభ్యులు సుబ్బారెడ్డి, శంకర రాజగోపాల్, కల్యాణ్ చక్రవర్తి, చందు తదితరులు కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

డాక్టర్ సునీత శంకర్‌కు పదోన్నతి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు ప్రభుత్వాసుపత్రి ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సునీత శంకర్‌కు ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అసోసియేట్ ప్రొఫెసర్ సునీత శంకర్‌కు స్క్రీనింగ్ కమిటీ సిఫార్సు మేరకు ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పిస్తూ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

జగన్ పాలనలో ప్రజలపై విద్యుత్తు భారం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: జగన్ పాలనలో ట్రూ అప్ ఛార్జీలు అధికంగా పెంచి ప్రజలపై విపరీతంగా విద్యుత్తు భారం మోపారని తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్‌వజీర్ విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ పెంచిన ట్రూ అప్ ఛార్జీలను సీఎం చంద్రబాబు తగ్గించారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. చంద్రబాబు పాలన చూసి పరిశ్రమలు స్థాపించేందుకు, పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపు అడుగులు వేస్తున్నారు. యువతకు మంచి భవిష్యత్తు కల్పించాలని సీఎం చంద్రబాబు ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. గూగుల్, టాటా, జిందాల్, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి'.. అని పేర్కొన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు బొబ్బిలి రామారావు, అబ్దుల్ ఖాదర్, షేక్ జాన్ సైదా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు పీకలవాగు ప్రక్షాళన

కోదండ రామయ్యనగర్ రెండోలైన్ నుంచి శ్రీనివాసరావుపేటకు వెళ్లే ప్రాంతంలో పీకలవాగులో చెత్త పేరుకుపోయింది. మురుగు నిలిచిపోయి దోమల ఉత్పత్తి కేంద్రంగా తయారై దుర్వాసనతో సతమతం అవుతున్నామని స్థానికులు వాపోయారు. దీనిపై ఈనెల 21న 'ఈనాడు'లో 'పీకలవాగు ఇలా.. మురుగు వెళ్లేదెలా..?' శీర్షికన చిత్ర వార్త ప్రచురించాం. ఈ సమస్యపై జీఎంసీ అధికారులు స్పందించి పీకలవాగులోని చెత్తను తొలగించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

ఈనాడు కథనానికి స్పందన

చెట్ల మొద్దులు తొలగించారు

ప్రధాన రహదారిలోని యాక్సిస్ బ్యాంకు ఎదుట, గార్డెన్స్ సెంటర్ తదితర ప్రాంతాల్లోని రోడ్లపై ఉన్న చెట్ల మొద్దులు, కొమ్మలను నగరపాలక సంస్థ సిబ్బంది బుధవారం తొలగించారు. ఈనెల 20న 'తవ్వేశారు.. వదిలేశారు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురించాం. దీనికి అధికారులు స్పందించి సిబ్బందిని పంపి లక్ష్మీపురం నుంచి రాజేంద్రనగర్ వరకు రోడ్డుపై ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న చెట్ల మొద్దులు, కొమ్మలు తొలగించారు. మురుగునీరు రోడ్డుపైకి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. -న్యూస్‌టుడే, గుంటూరు నగరం

గుంటూరులో మంత్రి నారా లోకేశ్ ముందస్తు పుట్టినరోజు వేడుకలు ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా జన్మదిన కేకు కోసి వేడుకలు నిర్వహిస్తున్న మన్నవ మోహనకృష్ణ, నక్కా ఆనందబాబు, బూర్ల రామాంజనేయులు, కోవెలమూడి రవీంద్ర, డేగల ప్రభాకర్, పిల్లి మాణిక్యరావు - న్యూస్‌టుడే, పట్టాభిపురం

బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

బ్యాంకు ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపు మేరకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో ఎంటీబీ కూడలి నుంచి నగరంపాలెంలోని ఎస్‌బీఐ వరకు గురువారం ప్రదర్శన నిర్వహించారు. గుంటూరు మాడ్యూల్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు జయకుమార్, ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ నాయకులు కోటిరెడ్డి, రంగసాయి, యూఎఫ్‌బీయూ సలహాదారు పి.కిశోర్, అధ్యక్షుడు రవిచంద్రారెడ్డి, కన్వీనర్ మహమ్మద్ సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

ఎస్ఎమ్ఈ అరండల్‌పేట బిఆర్-63652, # 6-17-24, రామ్స్ ప్రైమ్, 2వ ఫ్లోర్, 18/1, అరండల్‌పేట, గుంటూరు-522 002 (ఆం.ప్ర)

శ్రీ బాచిన వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్, పి.ఎఫ్.నెం. 7125933 **ప్రస్తుత చిరునామా:** ఫ్లాట్‌నెం.5, 3వ ఫ్లోర్, రత్న టవర్స్, 18/1, ఆరండల్‌పేట, గుంటూరు-522 002. గుంటూరు జిల్లా. **శాశ్వత చిరునామా :** తండ్రి: బాచిన రామచంద్రయ్య, డి.నెం.3-90, మాచవరం-522 615, గుంటూరు జిల్లా (ఆం.ప్ర)

అనుమతి లేకుండా విధుల గైర్హాజరు విషయమై మొదటి నోటీసు

మీరు ది. 27-06-2025 నుండి విధులకు హాజరు కావడం లేదు. పై విషయమై మీకు ది. 02-12-2025న మొదటి నోటీసు పంపియున్నాము. సదరు మొదటి నోటీసు తేది నుండి 30 రోజుల లోపు సరియైన కారణాలు తెలుపుతూ విధులకు హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

- అధీకృత అధికారి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

చెత్త, వ్యర్థాల తొలగింపు: గుండారావుపేట చెక్కల బజార్ ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలు తొలగించారు.

కాలువల్లో పూడికతీత: రైలుపేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తీయించారు. -న్యూస్‌టుడే, నగరంపాలెం

అధికారులపై ఫిర్యాదులు.. విచారణ

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జిల్లాలోని తెనాలి డీఎల్‌డీవో, డీఎల్‌పీవోతో పాటు వట్టిచెరుకూరు ఎంపీడీవోలపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో పలువురు చేసిన ఫిర్యాదులపై కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశాలతో జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు విచారణ నిర్వహించారు. జిల్లాపరిషత్తు కార్యాలయంలో తెనాలి డీఎల్‌డీవో శ్రీదేవి, డీఎల్‌పీవో వి.స్వరూపరాణిలను వేర్వేరుగా సీఈవో జ్యోతిబసు గురువారం విచారణ చేశారు. ● డీఎల్‌పీవో స్వరూపరాణి వినియోగించిన అద్దె వాహనానికి కాకుండా మరో వ్యక్తి వాహనానికి ప్రభుత్వం నిధులు చెల్లించడంతో పాటు టూర్ డైరీ సక్రమంగా నిర్వహించలేదని, రెండు నెలలు విధులకు గైర్హాజరైన ఉద్యోగికి జీతం చెల్లించారని, గ్రామ పంచాయతీల బడ్జెట్‌ను సకాలంలో ఆమోదించలేదని ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా.. జడ్పీ సీఈవో జ్యోతిబసును విచారణ అధికారిగా నియమించడంతో వారిని రికార్డులతో సహ హాజరుకావాలని ఆదేశించడంతో స్వరూపరాణి వచ్చారు. సీఈవో రికార్డులు పరిశీలించి డీఎల్‌పీవో నుంచి వివరణ తీసుకున్నారు. ● తెనాలి డీఎల్‌డీవో శ్రీదేవి దుగ్గిరాల మండలం ఎంపీడీవోగా విధులు నిర్వహించిన సమయంలో నిబంధనలకు విరుద్ధంగా జనరల్ ఫండ్ వినియోగించారని ఫిర్యాదు చేయడంతో ఆమె నుంచి కూడా వివరణ తీసుకున్నారు. ● వట్టిచెరుకూరు మండలం లేమల్లెపాడు గ్రామంలో 2017-18లో ఓ ఎస్‌హెచ్‌జీకి వర్క్ ఆర్డర్ ఇవ్వడంతో రోడ్డు నిర్మించారు. అయితే బిల్లు చెల్లించలేదని ఎస్‌హెచ్‌జీ మహిళలు ఫిర్యాదు చేయడంతో ఎంపీడీవో రమేష్, కార్యాలయ పరిపాలన అధికారి హేమంత్‌కుమార్ రికార్డులతో సహ హాజరయ్యారు. 2019లో ఎస్‌హెచ్‌జీకి చెల్లించేందుకు చెక్కు రాసినా అప్పటి అధికారులు వారికి ఇవ్వనట్లు గుర్తించారు. రోడ్డు నిర్మాణం చేసిన ఎస్‌హెచ్‌జీ ప్రస్తుతం లేకపోవడంతో బిల్లు చెల్లింపుపై సీఈవో.. ఎంపీడీవోకు మార్గదర్శకం చేశారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి పని చేస్తున్న సభ్యులకు రూ.2 లక్షల బిల్లు చెల్లించాలని సూచించారు. ఒకేరోజు మూడు ఫిర్యాదులపై సీఈవో విచారణ చేశారు. పూర్తి స్థాయి విచారణ చేసిన తర్వాత కలెక్టర్ తమీమ్ అన్సారియాకు నివేదిక సమర్పిస్తామని సీఈవో జ్యోతిబసు తెలిపారు.

ఆరోగ్యం కోసం 10కె వాక్

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: 'ఆరోగ్యం కోసం నడక.. గుంటూరు కోసం నడక..' అనే నినాదంతో ఈనెల 25న 10కె వాక్ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే 17వ 10కె వాక్‌కు ఎమ్మెల్యే సుజనాచౌదరి, సినీ నటుడు రాజేంద్రప్రసాద్, హీరోయిన్ కామ్నా జెఠ్మలాని, జబర్దస్ హాస్యనటులు హాజరవుతారన్నారు. కార్యక్రమానికి సంబంధించిన టోపీలు, చెస్ట్ నంబర్లు, ఆహ్వాన పత్రాలను గుంటూరు విద్యానగర్‌లోని ఎన్నారై ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఆలపాటి మాట్లాడుతూ నడక మన జీవితంలో ముఖ్యమైన వ్యాయామం అని, ప్రతి ఒక్కరూ నడకను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. 10కె వాక్‌లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కన్వీనర్ కోయ సుబ్బారావు మాట్లాడుతూ మొత్తం అయిదు కేటగిరీలుగా మహిళలు, పురుషులకు వేర్వేరుగా నడక పోటీలు జరుగుతాయన్నారు. ఎన్నారై ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల వద్ద నడక ప్రారంభమై కొరిటెపాడు, మదర్ థెరిస్సా విగ్రహం సెంటర్, బ్రహ్మంగారి దేవాలయం రోడ్డులో నుంచి అమరావతి రోడ్డు, చిల్లీస్ సెంటర్ మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్డులోకి చేరుకుని శ్రీకన్వెన్షన్, రవాణా శాఖ కార్యాలయం, జేకేసీ కళాశాల, శుభం కన్వెన్షన్ మీదుగా ఇండియన్ స్ప్రింగ్స్ వద్దకు చేరుకుంటుందని వివరించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్‌ఛైర్మన్ వడ్లమూడి పూర్ణచంద్రరావు, కో కన్వీనర్లు టి.వి.రావు, మలినేని పెరుమాళ్లు, పిడికిటి తిలక్‌బాబు, వాకర్స్ సంఘాల అధ్యక్షుడు షేక్ లాల్‌వజీర్ తదితరులు పాల్గొన్నారు.

టోపీలు, చెస్ట్ నంబర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, పూర్ణచంద్రరావు, సుబ్బారావు, లాల్‌వజీర్, తిలక్‌బాబు

26 నుంచి పాన్ ఇండియా ప్రచారం

కలెక్టరేట్: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని ఈనెల 26 నుంచి మార్చి 31వ తేదీ వరకు నిర్వహించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం గురువారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాలని, రక్షించిన చిన్నారులను సీడబ్ల్యూసీ ఎదురుగా భౌతికంగా, వర్చువల్‌గా హాజరుపరచాలన్నారు. అనంతరం వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ.గాయత్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, ఐసీడీఎస్ పీడీ ప్రసూన, సంక్షేమ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లాలో భాజపా బలోపేతానికి కృషి

నగరంపాలెం, న్యూస్‌టుడే: జిల్లా భాజపా అధ్యక్షుడిగా చెరుకూరి తిరుపతిరావు బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు పార్టీ నాయకులు గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన్ను ఘనంగా సత్కరించారు. తిరుపతిరావు మాట్లాడుతూ కూటమి పార్టీ నాయకులతో సమన్వయం చేసుకుని ముందుకెళ్లినట్లు తెలిపారు. జిల్లాలో భాజపాను బలోపేతం చేసేందుకు, కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. భాజపా రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్‌నారాయణ, సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు, పార్టీ నాయకులు కేవీ సుబ్బారావు, నేరెళ్ల మాధవరావు, భీమినేని చంద్రశేఖర్, దర్శనపు శ్రీనివాస్, వైవీ సుబ్బారావు, వెలగలేటి గంగాధర్, పాలపాటి రవికుమార్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

కిసాన్ సభ కార్డు ఇన్‌ఛార్జిగా రవిదేవరాజు

కలెక్టరేట్: ఏపీ రాష్ట్ర కిసాన్ సభ కార్డు ఇన్‌ఛార్జిగా కన్నా రవిదేవరాజు నియమితులయ్యారు. ఈమేరకు రవిదేవరాజును భాజపా రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, పలువురు నాయకులు గురువారం అభినందించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వి.గంగాధర్, నాయకులు పి.రవికుమార్, ఇ.శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

చలపతి విద్యా సంస్థల అధినేత సేవలు అభినందనీయం

తాడికొండ, న్యూస్‌టుడే: చలపతి విద్యా సంస్థల అధినేత ఆంజనేయులు రాజకీయాల్లో, విద్యా సంస్థల అభివృద్ధిలో తనదైన ముద్రవేశారని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. చలపతి విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ వైవీ ఆంజనేయులు పుట్టిన రోజు వేడుకలు ఆయా విద్యా సంస్థల్లో గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఆంజనేయులు, అనంతకుమారి దంపతులు.. ఎమ్మెల్యేతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, గైనకాలజిస్టు మండల శ్రీనివాస్‌లు.. ఆంజనేయులు సేవలను ప్రశంసించారు. వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 'ఆర్కిటెక్ ఆఫ్ అకడమిక్ ఎక్సలెన్స్ ద ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్ జర్నీ ఆఫ్ డాక్టర్ వైవీ ఆంజనేయులు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు, కళాశాల విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి ఆంజనేయులు, అనంతకుమారి దంపతులు కేక్ కోశారు.

లాం చలపతి కళాశాలలో కేకు కోస్తున్న ఆంజనేయులు

పాఠశాలల్లో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించరాదు

నగరపాలకసంస్థ: మంత్రి లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పాఠశాలల్లో రాజకీయాలకు సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని డీఈవో సలీం బాషా ఒక ప్రకటనలో తెలిపారు. బ్యానర్లు ఏర్పాటు చేయడం, కేక్ కటింగ్‌లు చేయరాదని పేర్కొన్నారు. రాజకీయ సంబంధిత కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. సాధారణ బోధన కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలని సూచించారు.

ఏపీ ఎస్ఆర్ఎంలో జాతీయ పుస్తక ప్రదర్శన

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం 3వ జాతీయ పుస్తక ప్రదర్శన ప్రారంభమైంది. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్ బుక్ ఎగ్జిబిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రదర్శన మూడు రోజులు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. వర్సిటీలో ఏటా ఈ తరహా పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది విశాఖపట్నంకు చెందిన పారామౌంట్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ ఏర్పాటు చేశారు.

ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ సతీష్‌కుమార్ తదితరులు

అందుబాటులో ఎమర్జింగ్ టెక్నాలజీ పుస్తకాలు.. ఇంజినీరింగ్, మెడికల్ తదితర అకడమిక్ పాఠ్య పుస్తకాలతో పాటు రిఫరెన్స్, పోటీ పరీక్షలు, మోటివేషనల్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పుస్తకాలతో పాటు నవల్స్, విశేష గ్రంథాలను ప్రదర్శనలో ఉంచారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే ఎమర్జింగ్ టెక్నాలజీ పుస్తకాలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచామని పారామౌంట్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకట్ పేర్కొన్నారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, సదాన్, మిషన్ లెర్నింగ్, డేటా స్టోరేజ్ కోర్సులకు సంబంధించిన పుస్తకాలు ప్రదర్శనలో ఉంచినట్టు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పట్టణాలకు వెళ్లి వెతికి తెచ్చుకొనే శ్రమ లేకుండా ఒకేచోట అన్ని కోర్సుల పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. కొన్ని పుస్తకాలపై డిస్కౌంట్ కూడా ఇస్తున్నామన్నారు.

నేటి నుంచి ఓంకార క్షేత్రం సప్తాహ మహోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బ్రాడీపేట 2/13లోని శ్రీసిద్ధేశ్వరీ పీఠపాలిత ఓంకార క్షేత్రం 92వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు, 96వ సంఘ వార్షికోత్సవాలు ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దేవాలయ పాలకమండలి కార్యదర్శి నంబూరి శ్రీమన్నారాయణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఉదయం నగర సంకీర్తనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, ఆలయ ప్రాంగణంలో కల్యాణాలు, అర్చనలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. సప్తాహాల చివరి రోజున అన్నసమారాధన, అనంతరం బ్రాడీపేట పురవీధుల్లో సీతారామ లక్ష్మణ హనుమంతుల రథయాత్ర నిర్వహిస్తామన్నారు.

అలరించిన భక్తి గీతాలాపన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నల్లచెరువు 5వ లైనులోని కోదండ రామాలయంలోని సాయినాథ మందిరం వార్షికోత్సవం గురువారం జరిగింది. ఈ సందర్భంగా స్వరరాగ సుధ ఆధ్వర్యంలో భక్తి సంకీర్తన విభావరి నిర్వహించారు. కటకరాజు వెంకట సాయిబాబుశర్మ బృందం ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. రామకృష్ణశర్మ, షణ్ముఖశర్మ వాద్య సహకారం అందించారు.

(c) eenadu

జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు
అలుపెరుగని పోరాట యోధుడు
అనితర సాధకుడు...
ఆంధ్రప్రదేశ్ పరిపాలకుడు
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లోక నాయకుడు,
మా మార్గ నిర్దేశకుడు, మా భావి నాయకుడు,
మా అభిమాన రాష్ట్ర మంత్రి వర్యులు
శ్రీ నారా లోకేష్‌బాబు గారికి
హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు
దామచర్ల సత్యనారాయణ (సత్య)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్, జోన్-I కో-ఆర్డినేటర్

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.in

కాలేజీకి బయలుదేరబోతున్న విద్యకు పూజ గదిలోంచి వాళ్లమ్మ ఆలపిస్తోన్న 'సరస్వతీ నమస్తుభ్యం' అన్న ప్రార్థనాగీతం వినిపించింది. చదువుకుంటున్న తను కదా... ఈ శ్లోకాన్ని చదవాలి, అమ్మ ఎందుకు రోజూ స్మరిస్తోందన్న సందేహం వచ్చిందా అమ్మాయికి. అదే విషయాన్ని అమ్మని అడిగింది. అప్పుడు తల్లి... ఆ అమ్మవారి సుగుణాలు ప్రతి అమ్మాయికీ ఎందుకు అవసరమో... ఆమె నుంచి ఏం నేర్చుకోవచ్చో చెప్పుకొచ్చిందిలా...

సరస్వతీ దేవిలా సంతోషంగా!

'నిశ్శేష జాడ్యాపహా' అని ఆ చదువుల తల్లిని ప్రార్థిస్తుంటాం. భ్రమ, ఆలస్యం, ఏమరుపాటు, నియంత్రణలేని మాటలు, అసూయ, భయం... వంటి జాడ్యాలన్నీ ప్రగతికి ఆటంకాలు. వీటన్నింటినీ మనసుల్లోంచి తొలగించుకునేందుకే ఈ ప్రార్థన. సరస్వతిని 'వాగ్దేవి, వాగీశ్వరి, వాక్కాంత' అంటుంటాం. వాక్కు మధురంగా ఉండాలి. అప్పుడే అందరితో సత్సంబంధాలు నెలకొంటాయి. 'నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది' అని పెద్దలన్నదీ ఇందుకే.

ఆ రూపమూ ఆదర్శమే!

స్వచ్ఛత, నిర్మలత్వం... ఆ విద్యాదేవి తత్వం. అందుకే సరస్వతీ దేవిని ధవళ రూపంలో ధ్యానిస్తాం. మల్లెలు, చంద్రకాంతి, మంచు, ముత్యాలహారం... వంటి వాటితో ఆ తల్లిని పోలుస్తాం. కపటత్వం, హిపోక్రసీ వ్యక్తిత్వానికి మాయని మచ్చలనీ, స్వచ్ఛ మనస్కులే మనశ్శాంతిగా ఉంటారనీ... కాబట్టి మనసుని ఎప్పుడూ నిర్మలంగా ఉంచుకోవాలనీ చెబుతుందామె రూపం.

ఆ శారదాదేవి వాహనమైన హంస... పాలనూ నీళ్లనూ వేరుచేస్తుందని చెబుతారు. ఆ విచక్షణ ప్రతి యువతిలో ఉండాలని తన వాహన రూపంలో సూచిస్తుంది సరస్వతీ దేవి. ఎవరు ఎలాంటివారో తెలుసుకొని అప్రమత్తంగా వ్యవహరించడం అమ్మాయిలకు ఎంత అవసరమో తెలియజేస్తుందా మరాళం. ఆ దేవి స్వరూపాన్ని అభివర్ణిస్తూ 'శాంతరూపే, నిత్యానందే, సదానందే...' అని పూజిస్తుంటాం. ఆ చదువుల తల్లి ఆరాధకులుగా మనం కూడా శాంత స్వరూపిణులమై, నిత్య సంతోషిణులుగా ఉండాలి. అమ్మవారికి 'నిరాధారే' అన్న నామం కూడా ఉంది. ఎవరిపైనా ఆధారపడకుండా ఆత్మస్థైర్యాన్ని అలవరచుకోవాలన్నది దీనర్థం.

విశాల భావాలకు నెలవైనప్పుడే...

ఆ అమ్మవారిని 'విశాలాక్షి' అనీ వర్ణిస్తాం. ఆమె విశాలమైన నయనాలు మనో వికాసానికీ విశాల భావాలకూ ప్రతీక. రోజువారీ వ్యవహారాల్లో మహిళలకు ఉండాల్సిన గొప్ప గుణం విశాల దృక్పథం. సంకుచితంగా ఆలోచిస్తే పురోగమించలేం. ఆ దేవిని 'మేధావిని, సర్వజ్ఞే' అనీ కీర్తిస్తాం. మగువకు మేధస్సు ఎంత అవసరమో స్త్రీ సర్వజ్ఞురాలు కావడం ఎంత ప్రధానమో ఆ చదువులమ్మ చెప్పకనే చెప్పింది. ప్రతిభ, శ్రద్ధ, ధారణ, స్ఫురణ... ఆ పలుకుల తల్లి ప్రధాన శక్తులు. యువతులు ఏ విభాగంలో రాణించాలన్నా అవి ముఖ్య లక్షణాలు అని నిరూపించింది. అలాగే ఆ దేవికి 'భాషా లక్ష్మి' అని కూడా పేరు. విద్యారంగంలో ముందుకెళ్లాలంటే భాషాజ్ఞానం అత్యవసరమే కదా.

కళాకాంతులు!

మన జీవితాల్ని కళలు ఎలా సుసంపన్నం చేస్తాయో చెబుతుంది ఆ లలితాదేవి చేతిలోని వీణ. చదువులు, ఉద్యోగాలు, ఇంటిపనులతో ఒత్తిడికి గురయ్యే మనకు లలిత కళలు ఉత్తేజాన్నీ ఉల్లాసాన్నీ అందిస్తాయి. బాల్యం నుంచే ఏదో ఒక కళను అభ్యసిస్తే భవిష్యత్తులో అది మానసిక ఆలంబన అవుతుంది. 'నదీమతల్లి' గానూ పూజిస్తాం. స్తబ్దతకు తావివ్వకుండా జీవితాన్ని చైతన్య స్రవంతిలా మార్చుకోవాలని తరంగిణి రూపంలో సరస్వతి సందేశమిస్తోంది. అందుకే ఈ వసంత పంచమిరోజున ఆ దేవిని స్మరించి... ఆ తల్లి తత్వాన్ని మన జీవితాలకు అన్వయించుకుందాం!

– చైతన్య

(నేడు వసంత పంచమి)

ఝాన్సీ

చేతినిండా డబ్బు.. విదేశాల్లో విలాసవంతమైన జీవితం.. ఇవేమీ తృప్తినివ్వలేదు.. 'మనం తినేదీ పిల్లలకు పెడుతున్నదీ విషం' అన్న ఆవేదన ఆమెను నిద్రపోనివ్వలేదు. అంతే... విదేశాల నుంచి విమానం దిగారు. 'సాగు చేయడం నీ వల్ల కాదు' అని భయపెట్టినచోటే.. ఎకరాకు రూ.లక్షల ఆదాయం గడిస్తూ... ఔరా అనిపిస్తున్నారు... గొంది ఝాన్సీ లక్ష్మి. తన ప్రయాణాన్ని పంచుకున్నారిలా!

సాగు కోసం స్వదేశం వచ్చా!

పుట్టి పెరిగిందంతా తిరుపతిలోనే. నాన్నకు వ్యవసాయమంటే ఇష్టం. అమ్మ చిన్నప్పటి నుంచీ ఆరోగ్యానికి ప్రాధాన్యమిచ్చేది. 2008లో పెళ్లయ్యాక అమెరికా వెళ్లాం. పదేళ్లు అక్కడే ఉన్నాం. కానీ నా మనసు ఎప్పుడూ పల్లెటూరి చుట్టూనే తిరిగేది. నా ఇద్దరు పిల్లలు క్రీడాకారులు. వాళ్లకి మంచి ఆహారం ఇవ్వలేకపోతున్నా అన్న బాధ ఉండేది. ఆ సమయంలోనే రాజీవ్ దీక్షిత్, ప్రకృతి వ్యవసాయ నిపుణులు విజయరామ్ మాటలు నా ఆలోచనలకి ఓ రూపాన్నిచ్చాయి. అల్యూమినియం పాత్రలు, రసాయన ఎరువుల వెనకున్న నిజాలు తెలుసుకున్నాక... ప్రకృతి వ్యవసాయం చేయాలనుకున్నా.

మూడెకరాల పొలంలో...

అమెరికాలో ఉన్నప్పుడే మట్టి పాత్రలు తెప్పించుకుని వంట చేయడం ప్రారంభించాను. మన ఆరోగ్యం మన వంటింట్లోనే, మన మట్టిలోనే ఉందని అర్థమైంది. 2018లో ఇండియాకు తిరిగొచ్చేశాం. వ్యవసాయం చేయాలన్న కోరిక ఉంది కానీ, భూమి దొరకడమే కష్టమైంది. ఎంతో తిరిగితే చివరికి వికారాబాద్ జిల్లా తాండూరు దగ్గర మూడెకరాలు దొరికింది. పొలం పనులకు ఎవరూ వచ్చేవారు కాదు. కొత్త ప్రదేశంలో ఒక మహిళ వ్యవసాయానికి దిగితే సమస్యలు ఎలా ఉంటాయో అర్థమైంది. మానసికంగా ఎంతో ఆవేదనకు గురయ్యా. అలాగని వెనకడుగేయలేదు. డ్రాగన్ ఫ్రూట్ వేస్తానంటే హార్టికల్చర్ అధికారులు... 'ఇక్కడ పండదు' అన్నారు. కానీ నాకు చూద్దామనిపించింది. రెండున్నర ఎకరాల్లో 'హైడెన్సిటీ' పద్ధతిలో సాగు మొదలుపెట్టాను. ఎత్తు మడులు కట్టి, దగ్గర దగ్గరగా దాదాపు 6,344 మొక్కలు నాటాను. మొక్కల మధ్యలో మెంతి, కొత్తిమీర... వంటి అంతర పంటలూ వేశా. ఎరువుల్లేకుండా పంట ఎలా వస్తుందని చాలామంది అడిగారు. సమాధానంగా 35 గిర్ జాతి ఆవుల్ని కొన్నా... జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసి ఎరువుగా వేస్తున్నా. తెగుళ్లకి పురుగు మందులు వాడకుండా వెన్న తీసిన మజ్జిగను 15-20 రోజులు పులియబెట్టి, ఇంగువ కలిపి మొక్కలకి స్ప్రే చేస్తాను. దీనివల్ల మొక్క బలంగా ఎదుగుతుంది.

శ్రమను నమ్ముకున్నా..

రసాయన ఎరువులు వేసే రైతులకు ఎకరానికి 17 టన్నుల వరకు దిగుబడి వస్తే నాకు మూడున్నర టన్నులే వచ్చింది. అయినా బాధపడలేదు. గ్రామస్థులకు సేంద్రియ పంటమీద సరైన అవగాహనలేక మొదట్లో నా దగ్గర కొనేవారు కాదు. దాంతో తాండూరు దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో 500 కిలోలు ఉచితంగా పంచాను. క్రమంగా సేంద్రియ ఉత్పత్తులపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ప్రస్తుతం మార్కెట్ రేటుకంటే ఎక్కువకు విక్రయిస్తున్నా నాణ్యత ఉండటంవల్ల కొంటున్నారు. దీంతోపాటు రోజూ 65-70 లీటర్ల స్వచ్ఛమైన దేశీ ఆవు నెయ్యినీ విక్రయిస్తున్నాను. నెలకు రూ.7 లక్షలకు పైగా ఆదాయం వస్తుంది. మొదట్లో కూలీలు దొరక్క చాలా ఇబ్బందిపడ్డా. ఆవుపాలు పితకడం, పెరుగు చిలికి నెయ్యి తీయడం వరకు అన్నీ నేనే చేసేదాన్ని. పేడ తీసి జీవామృతం కలిపేదాన్ని.. ఆ తర్వాత మెషీన్ తెచ్చుకున్నా. ప్రస్తుతం తెలంగాణ గోశాల సేవాసమితికి జాయింట్ సెక్రటరీగా పని చేస్తున్నా. నాలాంటి ఆలోచనలున్న రైతులను కలుపుకొంటున్నా.. నాలాగా మరో పదిమంది రైతులు గో ఆధారిత వ్యవసాయం వైపు రావాలనేదే నా ఆశయం...

– వేల్పూరి వీర గంగాధర శర్మ, తిరుపతి

బంగారం - వెండి

22న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,54,750	1,41,850	3,40,000
విజయవాడ	1,49,380	1,41,450	3,10,000
ప్రొద్దుటూరు	1,55,800	1,43,340	3,15,000
రాజమహేంద్రవరం	1,54,310	1,41,450	3,40,000
విశాఖపట్నం	1,54,310	1,41,450	3,13,000
తమిళనాడు	-----	1,42,000	3,40,000

3-3-3 బ్రషింగ్ తెలుసా..!

ఫ్యాషన్ నుంచి ఆరోగ్యం వరకూ ప్రతిదాంట్లోనూ వెల్‌నెస్ ట్రెండ్లు అనుసరిస్తుంటారు కొరియన్లు. వాటిల్లో ఒకటే ఈ బ్రషింగ్ ట్రెండ్. నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి 3-3-3 పద్ధతిని అనుసరిస్తారట. రోజుకి మూడుసార్లు... అంటే మూడు పూటలా తిన్న తరవాత మూడు నిమిషాలు బ్రష్ చేసుకుంటారు. దీనివల్లే అక్కడ చేసిన ఓ సర్వేలో నోటి అనారోగ్యాలు తగ్గినట్లు తేలింది. ముఖ్యంగా నిద్రకి ముందు పళ్లు తోముకోవడంవల్ల చిగుళ్ల ఇన్‌ఫెక్షన్, వాపు... వంటివి అదుపులోకి వచ్చాయట. మూడుసార్లు బ్రష్ చేయడంవల్ల పంటిపై ఉండే ఎనామిల్ పోతుందనే భయం అవసరం లేదంటున్నారు నిపుణులు. ఆహారం అవశేషాలు పళ్ల మధ్యలో ఇరుక్కుని బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతో పంటినొప్పి, నోటి అల్సర్లు వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి, ఈ పద్ధతివల్ల నోటి ఆరోగ్యం మెరుగవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

పాలు పడ్డాయి కానీ...

నాకు డెలివరీ అయ్యి వారం అవుతోంది. పాలు పడ్డాయి కానీ... చాలా తక్కువగా వస్తున్నాయి. దీంతో బాబుకి పౌడర్ పాలు సూచించారు డాక్టర్. పోతపాలు పట్టడం నాకేమో ఇష్టం లేదు. పాల ఉత్పత్తి పెరగాలంటే ఏం చేయాలి? మందులేమైనా వాడాలా? – ఓ సోదరి

పాలు ఉత్పత్తి అవ్వడానికి కొందరికి వారం నుంచి పదిహేను రోజులవరకూ పట్టొచ్చు. ప్రసవం అవ్వడం ఆలస్యం తల్లి శరీరంలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయి. వాటితోపాటే పాలను ఉత్పత్తి చేసే హార్మోన్లూ విడుదలవుతాయి. దీన్ని సరిగ్గా నిర్వహించేలా చేసేది మాత్రం తల్లీ బిడ్డల ప్రేరణే. అంటే ఇప్పుడు బిడ్డకి పాలు సరిపోవట్లేదని పోతపాలు పడుతున్నా... ముందు పాపాయికి చనుమొనని అందించాలి. ఇది తల్లికి పాలు ఉత్పత్తి అవ్వడానికి సాయపడుతుంది. దీన్ని 'బేబీ బ్రెస్ట్ బ్రెయిన్ రిఫ్లెక్స్' అంటారు. ఇలా ప్రతిసారి చేస్తే పాలు ఉత్పత్తి అవ్వడమే కాదు... నిరంతరం కొనసాగడంలోనూ సాయపడుతుంది. ఇంకా పాలు పడట్లేదు అని ఒత్తిడి తీసుకుంటే అది ఈ ప్రక్రియ మీద ప్రభావం చూపుతుంది. కాబట్టి, పాపాయిని పట్టుకునే, తాగించే విధానాలతో పాటు ఈ మధ్యలో ఒత్తిడికి గురవ్వకుండా చూసుకోవడమూ ముఖ్యమే. అలాగే ప్రసవం తరవాత తల్లికి పాలు, బ్రెడ్ లాంటివి ఇస్తుంటారు. కానీ ప్రొటీన్‌తోపాటు పోషకాహారం, తగినన్ని నీళ్లు తీసుకోవడం కూడా తప్పనిసరి. అప్పుడే పాలు బాగా పడతాయి. ముఖ్యంగా వెల్లుల్లి, ఆకుకూరలు, మునక్కాయ వంటివాటికి ఆహారంలో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి చూడండి. ఇవన్నీ తీసుకున్నా సమస్య ఉందంటే... వైద్యులను కలవండి. కొన్నిరకాల మందులు ఇస్తారు. చాలావరకూ పాలు పడకపోవడం, సరిపోకపోవడం అనేది అరుదు. మన ఒత్తిడే దీని మీద ప్రభావం చూపుతుంది. సరిగా విశ్రాంతి తీసుకుంటూ ఒత్తిడికి దూరంగా ఉండండి. తప్పక సానుకూల ప్రభావం ఉంటుంది.

డియర్ వసుంధర

డా. చీపురుపల్లి వసుంధర
గైనకాలజిస్ట్

నిజంగా ర్యాషేనా?

ఈ కాలంలో వాతావరణంలో తేమ తగ్గడంవల్ల చర్మం పొడిబారినట్లుగా ఉంటుంది. ఇంకా ఎర్రబడటం, పొలుసుల్లా రాలడం, బిగుతుగానూ అవుతుంటుంది. అయితే ఇది తాత్కాలికమే. తగిన తేమను అందించినా, వాతావరణంలో మార్పు మొదలైనా ఇవన్నీ తగ్గుతాయి. కానీ జెంటిల్ ఫేస్‌వాష్, మాయిశ్చరైజర్‌ను తరచూ వాడటం వంటివి చేస్తుండాలి. ఇంత చేసినా తగ్గకపోతే... ఎగ్జిమా అయ్యుండొచ్చు. స్కిన్ బారియర్ సరిగా పనిచేయకపోతే ఇది వస్తుంది. దీనిలోనూ దురద, ఇన్‌ఫ్లమేషన్ వంటివి ఉంటాయి. మిగతా కాలాలతో పోలిస్తే చలికాలం ఎక్కువగా కనిపిస్తుంది. దీనిలోనూ చర్మం ఎర్రబడటం, దురద, పొలుసుల్లా రావడం కనిపిస్తాయి. వాటిని గీకితే మందమైన ప్యాచ్‌లానూ మారతాయి. ముఖ్యంగా అలర్జీలు, ఆస్తమా వంటివి వచ్చేవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి, దద్దుర్లు, ఎరుపుదనం వంటి వాటిని తేలిగ్గా తీసుకోకూడదు. మొదట... ఎక్కువ వేడినీటితో స్నానం చేయకపోవడం, త్వరగా ముగించడం, మాయిశ్చరైజర్ రాయడం, హ్యూమిడిఫయర్లు వాడటం... వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వారం, రెండు వారాల్లో పరిస్థితి అదుపులోకి వస్తుంది. అయినా రాకపోతే ఎగ్జిమా అయ్యుండొచ్చు. అప్పుడు దీనికి తగిన చికిత్స తీసుకోవడం తప్పనిసరి.

(c) eenadu

లోకేశ్‌కు అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

పెదకొండూరు : పూజలకు వచ్చిన జానకీదేవి, నియోజకవర్గ మహిళా నాయకులు

ప్రదర్శనలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తదితరులు

పెదకొండూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి లోకేశ్‌కు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని తితిదే పాలకవర్గ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి ఆకాంక్ష వ్యక్తం చేశారు. మంగళగిరి పట్టణ తెదేపా మహిళా అధ్యక్షురాలు ఓట్ల దుర్గామల్లేశ్వరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని తెలుగు మహిళలు లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం పెదకొండూరు కనకపుట్లమ్మ అమ్మవారికి సారె సమర్పించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, పార్టీ దుగ్గిరాల మండల అధ్యక్షురాలు శ్రీఅనిత, దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్, వైష్ణవి, అపర్ణ, తెదేపా నాయకులు, కార్యకర్తలు అమ్మవారికి పూజలు నిర్వహించారు.

మంగళగిరి గ్రామీణం: ఎస్ఆర్ఎం యువత ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కురగల్లు గ్రామ తెదేపా కార్యాలయం నుంచి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వరకు డీజే సౌండ్స్, బైకు ర్యాలీతో యువత సంబరాలు నిర్వహించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేక్ కోసి లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మెగా రక్తదాన శిబిరం నేడు

తాడేపల్లి, మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా మంగళగిరిలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు కొండపనేని టౌన్‌షిప్ వద్ద నున్న భోగి ఎస్టేట్స్‌లోని నారా లోకేశ్ క్రీడా ప్రాంగణంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం వరకు శిబిరం కొనసాగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఇదే ప్రాంగణంలో లైవ్ మ్యూజిక్ షో నిర్వహించనున్నారు. నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి లైవ్‌షో తిలకించాల్సిందిగా నిర్వాహకులు కోరారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నాగమల్లేశ్వరావు తదితరులు

రాష్ట్రాభివృద్ధికి లోకేశ్ ఎనలేని కృషి

మేడికొండూరు, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధికి విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ ఎంతో కృషి చేస్తున్నారని తెలుగు యువత నాయకుడు నాగమల్లేశ్వరావు(మల్లి) పేర్కొన్నారు. లోకేశ్ పుట్టిన రోజు పురస్కరించుకుని మేడికొండూరు జడ్పీ పాఠశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు గురువారం రెండో రోజు ఉత్కంఠ భరితంగా జరిగాయి. ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నిర్వాహకులు నాగమల్లేశ్వరావును సన్మానించారు. గ్రామ తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమతో మంత్రికి..!

విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన చిరుద్యోగి శంకర్.. మంత్రి నారా లోకేశ్ చిత్రాన్ని గీసి ఆయనపై తన అభిమానాన్ని.. ప్రేమను చాటుకున్నారు. మంత్రి పుట్టిన రోజు సందర్భంగా తల పైభాగంలో నారా లోకేశ్ అని, చొక్కా భాగంలో ఐటీ విద్య టీడీపీ మంత్రి, యువ ఎమ్మెల్యే మంగళగిరి పేరు వచ్చేలా చిత్తరువును తీర్చిదిద్దారు. ఇది స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది.

- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ)

పోలేరమ్మ ఆదాయం రూ.5.27 లక్షలు

కొండపాటూరు(కాకుమాను), న్యూస్‌టుడే: మండలంలోని కొండపాటూరులో పోలేరమ్మ తల్లి ఆలయంలో నాలుగున్నర నెలల హుండీ ఆదాయం లెక్కించగా రూ.5,27,530 ఆదాయం వచ్చినట్లు ఈవో జక్కా శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు తిరునాళ్లకు సంబంధించి వేలం పాటలు కూడా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ ట్రస్టు ఛైర్మన్ పొన్నం వీరయ్య చౌదరి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ గోపి, పూజారి నాగేశ్వరరావు, తోట ఫణి, రాంబాబు, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధి పాపారావు, సీజీజీబీ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తితో సుబ్రహ్మణేశ్వరస్వామికి పూజలు

కొమ్మూరు(కాకుమాను),న్యూస్‌టుడే: మండలంలోని కొమ్మూరులో సుబ్రహ్మణేశ్వర స్వామి ఆలయ 19వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. వట్టికూటి హరిబాబు, శ్రీదేవి, కిరణ్‌కుమార్, నీలమ దంపతుల సహకారంతో సుబ్రహ్మణేశ్వరస్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. పలువురు దంపతులు పాల్గొని పూజలు చేశారు.

వీరభద్రస్వామి కల్యాణం నేడు

కాకుమాను, న్యూస్‌టుడే: వీరభద్రస్వామి 23వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం కాళీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణం ఉదయం 9 గంటలకు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం కళాకారులతో వీరంగ విన్యాసాలు, పళ్లెర మహోత్సవం జరుగుతుందన్నారు.

మార్చిలోపు గృహ నిర్మాణాలు చేసుకోండి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పీఎం ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు మార్చిలోపు నిర్మించుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. గురువారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. ఒక్కో ఇంటికి రూ.2.50 లక్షల చొప్పున మంజూరైన నిధులు నిర్ణీత గడువులోపు నిర్మాణం పూర్తి అవ్వకుంటే వెనక్కి వెళ్లే అవకాశముందని ఆయన గుర్తు చేశారు. నిర్మాణాలు మొదలు పెట్టేలోపు విద్యుత్తు కనెక్షన్, కుళాయి వంటి మౌలిక వసతుల కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తమకు ఇచ్చిన స్థలం ఎక్కడుందో చూపించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



(c) eenadu

పట్టాదారు పాస్‌పుస్తకాల అందజేత

పెదనందిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని కొప్పర్రులో గురువారం రైతులకు డ్రాఫ్ట్ పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేసినట్లు తహసీల్దార్ హేనాప్రియ తెలిపారు. ఇంకా 65 మందికి ఇవ్వాల్సి ఉందని వాటిని సవరణ చేసి ఇస్తామన్నారు. ఫిబ్రవరి 2న ఆ గ్రామంలో రైతులందరికి ఒరిజినల్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మార్చిలో పెదనందిపాడులోని రైతులకు పాస్ పుస్తకాలు ఇస్తారని ఏమైనా కొలతల్లో పొరపాట్లు ఉంటే ఈ లోపే తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.



అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా అధికారులు చూడాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. నగరంలోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పురోగతి, స్వయం సహాయక సంఘాల సభ్యులకు గేదెల పంపిణీ తదితర పథకాల అమలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్తు, డీఆర్‌డీఏ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రిన్సిపల్ శ్రీనివాస్

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజియేట్ సాఫ్ట్ బాల్ (మెన్) పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం, ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో క్రీడల కోటా కింద అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పోటీలు ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేస్తామని సెలక్షన్ కమిటీ సభ్యులు అన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాదు, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, ఏఎన్‌యూ సెలక్షన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఏకాదశ రుద్రాభిషేకం

ఏటుకూరు(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: ఏటుకూరు జాతీయ రహదారి వెంట ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజ్‌కుమార్ శర్మ సింధూర అలంకార సేవ చేశారు. శుక్రవారం సుందరకాండ హోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్యటన నేడు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామాంజనేయులు పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు నగరంలోని ఐడీ ఆసుపత్రి, అడవి తక్కెళ్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంటు ప్రారంభిస్తారు. అలాగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది.

చింతచెట్టుకు నిప్పు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు - గుంటూరు రహదారిలో అబ్బినేనిగుంటపాలెం చెరువు సమీపంలోనున్న చింతచెట్టుకు దుండగులు నిప్పు పెట్టారు. ప్రస్తుతం ఇది కూలేందుకు సిద్ధంగా ఉంది. ప్రమాదం జరగకముందే అధికారులు ఆ చెట్టును తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కిట్స్‌లో మెగా ఉద్యోగ మేళా

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: మండలంలోని వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 29న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.బాబు గురువారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు హాజరు అవుతారని వెల్లడించారు. పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్, బీ ఫార్మసీ, ఎంబీఏ చదువుకున్న 18 నుంచి 35 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువత హాజరు కావచ్చని అన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: స్థానిక శిరిడీ సాయి మందిర్ అన్నపూర్ణాలయ అభివృద్ధి కోసం పెదనందిపాడుకు చెందిన కోడూరి గోపాలరావు, రమాదేవి దంపతులు సాయి మందిర్ కమిటీకి గురువారం రూ. 51,116 విరాళం అందజేశారు. కాకుమాను మండలం రేటూరుకు చెందిన ప్రత్తిపాటి రామాంజనేయులు, వాణి దంపతులు రూ. 25,120 విరాళాన్ని ఇచ్చారు. కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించి శిరిడీ సాయి చిత్రపటాలను అందజేశారు. దాతలకు కమిటీ సభ్యులు కృష్ణ, శేషగిరిరావు, కె.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావులు కృతజ్ఞతలు తెలిపారు.

(c) eenadu

ప్రజానేతకు
జన్మదిన శుభాకాంక్షలు
మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న
రాష్ట్ర IT, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, మానవ వనరులు, విద్యాశాఖామాత్యులు
శ్రీ నారా లోకేష్‌బాబు గారికి
నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
మీరు నిండు నూరేళ్ళూ ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా ఆకాంక్షిస్తూ...
నందం అబద్దయ్య
ఛైర్మన్ : A.P. పద్మశాలి వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పోరేషన్
మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త

Happy Birthday
BABU
మంగళగిరి నియోజకవర్గాన్ని అభవృద్ధిపథంలో నడిపిస్తున్న
యంగ్ & డైనమిక్ లీడర్, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్,
మానవవనరుల, విద్యాశాఖా మాత్యులు
శ్రీ నారా లోకేష్ బాబు గారికి
నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
మీరు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఇలాంటి మరెన్నో
జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ..
@SUNFLOWERHANDLOOMS
శ్రీమతి తమ్మిశెట్టి జానకీదేవి
టి.టి.డి. బోర్డు మెంబర్,
తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మంగళగిరి

జన్మదిన
శుభాకాంక్షలు
Happy Birthday
మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న
యంగ్ & డైనమిక్ లీడర్, రాష్ట్ర IT, ఎలక్ట్రానిక్స్ &
కమ్యూనికేషన్స్ మంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా లోకేష్ గారికి
మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
కోడికూర పప్పుచారు
అలనాటి ఇంటి రుచులు
NH16 NEAR DMART TADEPALLI-522501
OUR PLACE
THE FOOD HUNT

జన్మదిన శుభాకాంక్షలు
మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన ప్రియతమ శాసనసభ్యులు,
యంగ్ & డైనమిక్ లీడర్, యువనేత, రాష్ట్ర IT ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, RTC మానవ వనరులు,
విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
బోగి వినోద్
మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు
కాసరనేని జస్వంత్
తెలుగుయువత నాయకులు
కాసరనేని కిషోర్‌కుమార్
తెలుగుదేశం పార్టీ యువనాయకులు
వల్లభనేని భార్గవ్
తెలుగుదేశం పార్టీ యువనాయకులు
షేక్ ఇంతియాజ్
మంగళగిరి తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు

బాలికలకు రక్షణ కల్పిద్దాం

తుళ్లూరు, న్యూస్‌టుడే: చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టులో భాగంగా గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాజధాని గ్రామం దొండపాడులోని ఎంపీపీ స్కూలులో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం ఏఎన్ఎం కె.ధరణి కుమారి మాట్లాడుతూ బాలికల హక్కులు, బాల్య వివాహాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలికలపై జరిగే లైంగిక దాడుల నుంచి ఎలా తప్పించుకోవాలి? ముందస్తు జాగ్రత్తలు, సమాజంలో ఆడపిల్లల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్త కె.శిరోమణి, మహిళా పోలీస్ యు.రాణి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఆపద సమయంలో బాలికలు ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ 1098 కాల్ చేయాలని సూచించారు. గుడ్‌షెపర్డ్ సిబ్బంది పి.అనిల్ కుమార్, ఉపాధ్యాయులు టి.భాస్కర్‌రావు, వై.లక్ష్మీకనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

హోమం చేస్తున్న భక్తులు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఫిరంగిపురం న్యూస్‌టుడే: వేమవరంలోని కోటి లింగాల మహాకాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మృత్యుంజయ హోమం నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

సందడిగా కేంద్రీయ విద్యాలయ వేడుక

గుంటూరు రూరల్: నల్లపాడులో కేంద్రీయ విద్యాలయ వార్షికోత్సవం గురువారం సందడిగా సాగింది. గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీజీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్, సీజీఎస్టీ కార్యాలయం అసిస్టెంట్ కమిషనర్ దేవకుమార్ రాజ్‌వాణి ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్ ఎండీ దాసరి రామకృష్ణ, ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. ప్రిన్సిపల్ శేఖర్, ఉపాధ్యాయులు రవీంద్రకుమార్, డేనియల్, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

వడ్డమానులో పశు ఆరోగ్య శిబిరం

తుళ్లూరు: వడ్డమానులో గురువారం పెదపరిమి పశు వైద్యాధికారి రేణుక ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసి పశుల బీమా గురించి పాడి రైతులకు అవగాహన కల్పించారు. గ్రామస్థులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశానవాటిక ప్రహరీ ధ్వంసం చేశారని ఫిర్యాదు

గుంటూరు రూరల్: అడవితక్కెళ్ళపాడులో శ్మశానవాటిక ప్రహరీని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని గ్రామ సచివాలయ కార్యదర్శి ఈశ్వర్ నాయక్ గురువారం నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వ నిధులతో శ్మశానవాటిక చుట్టూ ఈ గోడ నిర్మించారు. ఈనెల 14వ తేదీన తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు గోడను కూల్చివేశారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు సదరు స్థలంపై కోర్టును ఆశ్రయించగా సచివాలయ ఉద్యోగులు కోర్టుకు హాజరై వివరణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని వ్యక్తులు ప్రహరీని ధ్వంసం చేసి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించారని కార్యదర్శి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మహిళ ఆచూకీ లభ్యం

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణ పనుల కోసం వచ్చిన తన భార్య రేణుకాదేవి తప్పిపోయిందని ఈ నెల 20న తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూలు జిల్లా శాయనపల్లికి జి.శ్యారానంద తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన తుళ్లూరు ఎస్ఐ క్రాంతి బుధవారం రాత్రి ఆమెను భర్త శ్యారానందకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీఎస్ఆర్ కంపెనీ ల్యాబర్ క్యాంప్‌లో ఉంటూ ఆదివారం మంగళగిరి మండలం కృష్ణాయపాలెం వద్ద పొరపాటున కంపెనీ లారీ అనుకొని ఆమె వేరే లారీ ఎక్కింది. దీంతో ఆమెను లారీ డ్రైవర్ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీపట్నంలో దించేశాడు. అక్కడ కంపెనీ పేరుతో ఉన్న దుస్తులను గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఆమెను తుళ్లూరు పోలీసులకు అప్పగించారు. దీంతో ఆమె యథావిధిగా భర్తతో కలిసి రాజధాని పనులు చేయడానికి వెళుతోంది. పోలీసులతో పాటు బీఎస్ఆర్ సిబ్బంది కూడా ఆమె కోసం గాలించారు.

యువకుడి ఆత్మహత్య

గుంటూరు రూరల్: ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో మనస్తాపం చెంది ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఏటుకూరుకు చెందిన జి.శివకిషోర్(29) తన తల్లి రాణి, సోదరుడు శివప్రసాదుతో కలిసి గ్రామంలో నివాసం ఉంటున్నాడు. ఇతను మిర్చియార్డులోని ఓ కమీషన్ కొట్టులో గుమస్తాగా పనిచేస్తుంటాడు. ఆర్థిక సమస్యలతో ఇబ్బందిపడుతున్న ఇతను కొద్ది రోజులుగా ఉద్యోగ్యానికి వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉంటున్నాడు. గురువారం ఉదయం సోదరుడు, తల్లి బయటకు వెళ్లిన సమయంలో శివకిషోర్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బయట నుంచి వచ్చిన తల్లి రాణి ఇంట్లోకి వెళ్లి చూడగా శివకిషోర్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. చుట్టపక్కల వారి సాయంతో కిందకు దింపి చూడగా అప్పటికే అతడు మృతి చెందాడు. పోలీసులకు సమాచారం అందడంతో వారు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. మృతుడి సోదరుడు శివప్రసాదు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

దాడి కేసులో నిందితుడి అరెస్ట్

అనంతవరప్పాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: మండలంలోని అనంతవరప్పాడులో ఇద్దరి మధ్య జరిగిన దాడి ఘటనలో ఓ నిందితుడిని వట్టిచెరుకూరు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సీఐ రామనాయక్ కథనం ప్రకారం.. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఇద్దరు మైనర్‌లు జనవరి 9వ తేదీ రాత్రి పరస్పరం దాడి చేసుకున్నారు. దీనిపై వట్టిచెరుకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇందులో ఓ నిందితుడిని అరెస్ట్ చేసి గుంటూరు కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారు.



(c) eenadu

ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం నేడు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరిలోని లక్ష్మీ నృసింహస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఈవో సునీల్‌కుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12.20 గంటలకు ఆలయ ముఖమండపంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పాలకవర్గ సభ్యులుగా మల్లాది వేవవతి, బళ్లా ఉమామహేశ్వరరావు, భీమవరపు శేషిరెడ్డి, మాజేటి కృష్ణకుమారి, మేకల మోహన్‌రావు, పేరం లీలావతి, కొక్కెరపాటి పూర్ణచంద్రరావు, గుర్రపుశాల శ్రీలక్ష్మి, చెల్లూరి వీరవెంకట సత్యనారాయణ, దామర్ల నాగలక్ష్మి, తుదిమిల్లి రామకృష్ణ, రుద్ర త్రిశూల, దివి అనంత పద్మనాభాచార్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు.

ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో సిల్వర్ పతకం

జెస్సిరాజు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: లద్దాఖ్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న ఖేలో ఇండియా వింటర్ గేమ్స్-2026లో ఐస్ స్కేటింగ్ విభాగంలో మంగళగిరికి చెందిన బాల పురస్కార్ అవార్డు గ్రహీత అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సిరాజ్ మాత్రపు సిల్వర్ పతకం సాధించింది. సీనియర్ బాలికల ఫిగర్ స్కేటింగ్ కేటగిరిలో ఈ ప్రతిభ సాధించింది. ఐస్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అమితాబ్‌శర్మ, సెక్రటరీ జగరాజ్‌సింగ్ సహని, ఫిగర్ స్కేటింగ్ హెడ్ నటాలి, ఏపీ ఐస్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి కాజ, అధ్యక్షుడు మురళీ, కోచ్ అబ్దుల్ హఫీజ్ సంయుక్తంగా క్రీడాకారిణి జెస్సిరాజును అభినందించారు.

23న నూతక్కి విజ్ఞాన్ విహార్‌లో అక్షరాభ్యాసం

తాడేపల్లి: మంగళగిరి మండలం నూతక్కి విజ్ఞాన్ విహార్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా ఉదయం 10.36 గంటలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 8 గంటలకు విఘ్నేశ్వరపూజ, హోమం, సామూహిక సరస్వతీ పూజతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. పూజలో పాల్గొనేవారికి పలక, బలపం, సామగ్రి అందజేయనున్నట్లు తెలిపారు.

భాజపా దళితమోర్చా కోస్తా ఆంధ్రా జోనల్ ఇన్‌ఛార్జిగా లక్ష్మణ్

తాడేపల్లి: తాడేపల్లి మండలం గుండిమెడకు చెందిన భాజపా దళిత మోర్చా కోస్తా ఆంధ్రా జోనల్ ఇన్‌ఛార్జిగా మేకల లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ మేరకు దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ గురువారం నియామక పత్రం పంపారు.

31 వరకు పశువైద్య శిబిరాలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండలంలో ఈ నెల 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. కె.సుగన్యారావు చెప్పారు. గురువారం వంగిపురం, గనికపూడి గ్రామాల్లో శిబిరాలు నిర్వహించారు. 23న పాతమల్లాయపాలెం, 24 కొండేపాడు, తుమ్మలపాలెం, 26 కొత్తమల్లాయపాలెం, 27 నిమ్మగడ్డవారిపాలెం, నడింపాలెం, 28 యనమదల, 29 తిక్కిరెడ్డిపాలెం, 30 కోయవారిపాలెం, 31న ఈదులపాలెం గ్రామాల్లో నిర్వహించనున్నట్లు డా. కె. సుగన్యారావు పేర్కొన్నారు.

(c) eenadu

జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ నారా లోకేష్ బాబు గారు
ఆం.ప్ర. రాష్ట్ర I.T. ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, మానవ వనరులు, విద్యా శాఖామాత్యులు
నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న యంగ్ & డైనమిక్ లీడర్,
రాష్ట్ర IT, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ మంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా లోకేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
MPM MUSUNOORI DEVELOPERS
దాసరి కిరణ్
పార్టనర్
Cell: 97394 27777
SHESHADRI TOWERS-2 Ground floor,
Near TDP office Atmakur, MANGALAGIRI
93470 40538
ముసునూరి ప్రసాద్
మేనేజింగ్ పార్టనర్
Cell: 93470 40538

జన్మదిన శుభాకాంక్షలు
తండ్రిలోని మంచి తనాన్ని పునికిపుచ్చుకొని,
కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అడగ్గానే సాయం అందించే
మంచి మనసున్న మారాజు యంగ్ & డైనమిక్ లీడర్, యువనేత,
రాష్ట్ర IT ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, మానవ వనరుల శాఖ మంత్రివర్యులు
శ్రీ నారా లోకేష్ గారికి
నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
ఆరుద్ర భూలక్ష్మి
★ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్
★ మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు

శతమానంభవతి
ఆంధ్రప్రదేశ్ IT, ఎలక్ట్రానిక్స్ &
కమ్యూనికేషన్స్ శాఖ మంత్రివర్యులు
శ్రీ నారా లోకేష్ గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ..
మీరు నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో
ఉండాలని కోరుకుంటూ..
పెన్మెత్స శ్రీనివాసరాజు
చైర్మన్: S.L.V. గ్రూప్ ఆఫ్ కంపెనీస్
Ifs An Exclusive
Gated community 410 Flats
2, 3 & 4 BHK Project
@ MANGALAGIRI
SLV DEVELOPERS
SLV Amaravati Pride
Book Now www.slvdevelopers.in
94593 23444, 8008802254, 9859595939
SLV
AMARAVATHI GRAND-III
@ Gunadala, Vijayawada
Book Now www.slvdevelopers.in
94593 23444, 90004 11119, 9859595939


జన్మదిన శుభాకాంక్షలు
మంగళగిరి చేనేత కార్మికుల అభివృద్ధి కోసం
నిరంతరం, అంకితభావంతో కృషి చేస్తున్న
నారా లోకేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
మీ నాయకత్వంలో మంగళగిరి చేనేత రంగం
మరింత అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాము.
ఇట్లు
క్రాంతి కుమార్ మాయకుంట
TeK7
TeK7 హ్యాండ్లూమ్స్ అధినేత
మంగళగిరి
Mangalagiri Cottons.com
www.mangalagiricottons.com
+91 70367 77767

(c) eenadu

జనహృదయనేతకు జన్మదిన
శుభాకాంక్షలు
యువగళంతో మొదలై నవగలమై
జనబలంతో ముందుకు సాగుతూ..
నవతర ఆంధ్రప్రదేశ్‌కు ప్రగతిబాట వేస్తూ
యువతర భవిష్యత్తుకు ఆదర్శసారధిగా ఉన్న
రాష్ట్ర ఐ.టి, విద్యాశాఖామాత్యులు
గౌ॥ శ్రీ నారా లోకేష్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
మీ
శ్రీ కొండేపాటి గంగాప్రసాద్ గారు
ప్రముఖ పారిశ్రామికవేత్త
టి.డి.పి సీనియర్ నాయకులు, సూళ్ళూరుపేట
సూళ్ళూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల
తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

(c) eenadu

సిరి

siri@eenadu.net

కేంద్ర ఆర్థిక మంత్రి పార్లమెంటులో ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దానికి ఒక రోజు ముందే ప్రభుత్వ ఆర్థిక సమీక్ష (ఎకనామిక్ సర్వే)ను విడుదల చేయడం ఆనవాయితీ. అంటే.. గతేడాది దేశం ఆర్థికంగా ఎలా ఉంది? ఎక్కడ పొరపాట్లు జరిగాయి? ఏయే రంగాలు బాగున్నాయి? అని లెక్కలు వేసుకున్నాకే.. కొత్త ఏడాది ప్రణాళికలు రచిస్తారు. దేశానికే సర్వే అవసరమా? మన ఇంటికి అవసరం లేదా? అందుకే, ఈ ఆదివారం ఓ గంట కేటాయించి.. మీ ఆర్థిక పరిస్థితిపై ఓ వ్యక్తిగత ఆర్థిక సమీక్ష చేసుకోండి.

మీ ఇంటి ఆర్థిక సర్వే సిద్ధమేనా?

ఆదాయం.. పెరిగిందా? తగ్గిందా?

దేశం తన జీడీపీ లెక్కలు వేసుకున్నట్లే.. మీరు మీ వార్షికాదాయాన్ని లెక్కించండి. గతేడాది జనవరితో పోలిస్తే ఈ జనవరిలో మీ ఆదాయం కనీసం 10 శాతం పెరిగిందా? చూడండి. ఎందుకంటే ప్రస్తుతం ద్రవ్యోల్బణం 6-7 శాతంగా ఉంది. మీ ఆదాయం అంతకంటే ఎక్కువగా పెరగకపోతే.. వాస్తవంగా మీ కొనుగోలు శక్తి తగ్గినట్లే.. కేవలం జీతం ఒక్కటే కాదు.. మీ పెట్టుబడులపై వచ్చే వడ్డీలు, డివిడెండ్లు, అద్దెలు ఇలా పాసివ్ ఆదాయమూ రావాలి. ఇవన్నీ కాలక్రమేణా పెరుగుతూ ఉంటేనే మనం ఆర్థికంగా వృద్ధి సాధించగలం.

ఖర్చులు అధికంగా ఉన్నాయా

ఆదాయాన్ని మించి ఖర్చులుంటే.. ప్రభుత్వం ద్రవ్యలోటుతో సతమతమవుతుంది. మీదీ అదే పరిస్థితా? గత ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్లు, క్రెడిట్ కార్డు బిల్లులు తీయండి. మీ ఖర్చులను తప్పనిసరి (అద్దె, ఈఎంఐ, సరకులు), విలాసాలు అని రెండుగా విభజించండి. మీ ఆదాయంలో 50 శాతానికి మించి ఖర్చులకే పోతోందా? వెంటనే మీరు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. అవసరం లేని, అత్యవసరం కాని ఖర్చులను తగ్గించేయండి. ఆటో పేమెంట్లను ఒకసారి తనిఖీ చేయండి. మొత్తం నిలిపివేయండి. వాటి పునరుద్ధరణ వేళ వచ్చినప్పుడు.. తగిన నిర్ణయం తీసుకోండి. రాయితీ ఇస్తున్నారు కదా అని ఏడాదికి ఒకేసారి చెల్లింపులు చేయడం విషయంలో కాస్త ఆలోచన అవసరం.

ఆస్తులు-అప్పులు...

ఇదే మీ అసలైన ఆర్థిక ఆరోగ్య పట్టిక. మీకున్న ఆస్తులను (బ్యాంకు నిల్వలు, పీఎఫ్, షేర్లు, బంగారం, ఇల్లు) ఒకవైపు, మరోవైపు మీకున్న అప్పులు (గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు, కార్డు బాకీలు) రాయండి. మొత్తం ఆస్తుల నుంచి అప్పులను తీసేయగా మిగిలిందే మీ నికర విలువ. పోయిన ఏడాదితో పోలిస్తే మీ నికర విలువ పెరిగితే మంచిది. తగ్గితే అప్పుల వల్ల తగ్గిందా? ఆస్తుల విలువ పడిపోవడం వల్లనా అనేది విశ్లేషించుకోండి. అప్పుల వల్ల తగ్గితే మాత్రం.. మీరు కాస్త అప్రమత్తంగా ఉండాల్సిందే.

పెట్టుబడుల పనితీరు

దేశ ఆర్థిక సర్వేలో వ్యవసాయం, పారిశ్రామిక రంగాల పనితీరును విశ్లేషించినట్లే.. మీ పెట్టుబడులను సమీక్షించుకోండి. స్టాక్ మార్కెట్ బాగా పెరిగినందున.. మీ పోర్ట్‌ఫోలియోలో ఈక్విటీ వాటా 80 శాతం దాటిందా? నష్టభయాన్ని తగ్గించుకోవడానికి కొంత లాభాన్ని స్వీకరించి, ఆ డబ్బును సురక్షితమైన డెట్ ఫండ్లు లేదా బంగారంలోకి మార్చుకోండి. ఉదాహరణకు.. అయిదేళ్లలో పిల్లల చదువుకు రూ.10లక్షలు కావాలి వంటి లక్ష్యాలకు అనుగుణంగా మీ ఫండ్ పనితీరు ఉందా లేదా అని సరిచూసుకోవాల్సిన సమయం ఇదే. ఒకసారి అన్ని పెట్టుబడుల జాబితా తీసి, మళ్లీ తాజా వివరాలను అప్‌డేట్ చేసుకోండి.

రక్షణ కవచం ఉందా?

ఆర్థిక వ్యవస్థకు అనుకోని ముప్పు వస్తే తట్టుకునే శక్తి ఉందా అనేది సర్వే చూస్తుంది. మరి, మీ కుటుంబానికి ఆ శక్తి ఉందా? ఉద్యోగం పోయినా, ఆపద వచ్చినా 6 నెలలు కుటుంబం గడవడానికి సరిపడా అత్యవసర నిధి ఉండాలి. గతేడాది దీన్ని వాడేస్తే, మళ్లీ భర్తీ చేయండి. పెరిగిన వైద్య ఖర్చుల దృష్ట్యా మీ ఆరోగ్య బీమా కవరేజీ సరిపోతుందా చూసుకోండి. కుటుంబంలో కొత్తగా చేరిన వారి పేర్లను పాలసీలో చేర్పించండి. ఆదాయానికి తగినంత బీమా పాలసీలూ ఉండాలి.

మీ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో చూసుకోకపోతే.. రేపు మీరు వేసుకునే బడ్జెట్ కేవలం కాగితాలకే పరిమితం అవుతుంది. ఈ వ్యక్తిగత ఆర్థిక సమీక్ష ద్వారా మీ బలాలేంటో, బలహీనతలేంటో తెలుసుకోండి. మీ ఇంటికి మీరే ఆర్థిక మంత్రిగా మారండి. ఆర్థిక ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి.

రాబడి హామీతో రక్షణ

మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా కచ్చితమైన రాబడి, జీవిత బీమా రక్షణ ఉండాలని కోరుకునే వారికోసం **ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్.. స్మార్ట్ ప్లాటినా అడ్వాంటేజ్** పాలసీని తీసుకొచ్చింది. ఎంచుకున్న 15, 20, 30 ఏళ్ల కాలపరిమితికి ఇప్పుడే రాబడి హామీ లభిస్తుంది. పాలసీకి 7 లేదా 10 ఏళ్లపాటు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. వార్షిక ప్రీమియం, పాలసీ కాలాన్ని బట్టి.. ఏడాది చివరన క్యుములేటివ్ ప్రీమియంపై 6 నుంచి 11 శాతం వరకూ గ్యారంటీడ్ అడిషన్స్ ఖాతాలో జమ అవుతాయి. 30 రోజుల చిన్నారి నుంచి 60 ఏళ్ల వ్యక్తుల వరకూ ఈ పాలసీని తీసుకోవచ్చు. పాలసీ వ్యవధి తీరేనాటికి 75 ఏళ్లకు మించకుండా వ్యవధిని ఎంచుకోవాలి. కనీస ప్రీమియం రూ.50,000. దురదృష్టవశాత్తూ పాలసీదారుడికి ఏదైనా జరిగితే.. పాలసీ విలువ.. చెల్లించిన ప్రీమియానికి 105 శాతం (ఏది ఎక్కువైతే అది)తో పాటు, అప్పటి వరకూ జమైన గ్యారంటీడ్ అడిషన్స్ కలిపి చెల్లిస్తారు. పిల్లల చదువులు, పెళ్లి, పదవీ విరమణ కోసం నష్టభయం లేని పాలసీని కావాలనుకునే వారికి ఇది సరిపోతుందని సంస్థ అంటోంది. పాత పన్ను విధానం ఎంచుకున్న వారికి.. చెల్లించిన ప్రీమియానికి పన్ను మినహాయింపు లభిస్తుంది. పాలసీ పూర్తయిన తర్వాత జమైన మొత్తాన్ని ఒకేసారి తీసుకోవచ్చు. ఏడేళ్లపాటు వాయిదాల పద్ధతిలో తీసుకునే వెసులుబాటూ ఉంటుంది.

వెండి ఈటీఎఫ్‌లో మదుపు చేస్తుంటే

కొంతకాలంగా వెండి ధరలు భారతీయ మార్కెట్లలో 160 శాతానికి మించి పెరిగాయి. దీంతో మదుపరులందరూ ఒక్కసారిగా వెండిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కేవలం ఈ ర్యాలీని చూసి, భావోద్వేగంతో నిర్ణయాలు తీసుకోవద్దని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. వెండి, వెండి ఈటీఎఫ్‌లలో మదుపు చేసేముందు కొన్ని విషయాలపై అవగాహన తప్పనిసరి అని అంటున్నారు.

వెండి ధరలు ఎప్పుడూ ఒకే తరహాలో ఉండవు. చాలాకాలం పాటు స్తబ్దతగా ఉండి, ఒక్కసారిగా దూసుకెళ్లడం దీని నైజం. 2010 నుంచి లెక్కలు వేస్తే.. వెండి వార్షిక వృద్ధి రేటు 10 శాతంగా కనిపిస్తోంది. 2025 నుంచి ఇప్పటి వరకూ ఉన్న పెరుగుదలను మినహాయిస్తే.. 2024 వరకూ దీని వృద్ధి రేటు కేవలం 4శాతం లోపే. అంటే, దీర్ఘకాలంలో ఇది పెద్దగా రాబడిని ఇవ్వకపోవచ్చు అనే విషయాన్ని మదుపరులు గుర్తించాలి.

ప్రస్తుతం వెండిలో కనిపిస్తున్న ధరల పరుగుకు కొన్ని కారణాలున్నాయి..

✦ **పారిశ్రామిక గిరాకీ:** హరిత ఇంధన సాంకేతికతలు, విద్యుత్ వాహనాలు, సౌర విద్యుత్ ప్యానెళ్ల తయారీలో వెండి వినియోగం విపరీతంగా పెరిగింది.

✦ **ఉత్పత్తి పెరగకపోవడం:** వెండికి గిరాకీ పెరిగినంత వేగంగా గనుల నుంచి ఉత్పత్తిని పెంచకపోవడం వల్ల సరఫరా తగ్గి, ధరలకు రెక్కలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో వెండిలో మదుపు చేయాలనుకునే దీర్ఘకాలిక మదుపరులకు అందుబాటులో ఉన్న మార్గం సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు (సిల్వర్ ఈటీఎఫ్).

ఇవి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ట్రేడ్ అవుతాయి. ప్రతి యూనిట్ భౌతిక వెండికి ప్రాతినిధ్యం వహిస్తుంది. డీమ్యాట్ ఖాతా ద్వారా షేర్లలాగానే సులభంగా కొనొచ్చు, అమ్మొచ్చు.

ఎలా ఎంచుకోవాలంటే

మార్కెట్లో ఎన్నో సిల్వర్ ఈటీఎఫ్‌లు అందుబాటులో ఉన్నాయి. అన్నీ ఒకే విధంగా ఉండకపోవచ్చు...

✦ మీరు అమ్మాలనుకున్నప్పుడు కొనేవారు సిద్ధంగా ఉండాలి. ఫండ్‌ను ఎంచుకునేటప్పుడు దాని 'ట్రేడెడ్ వాల్యూ' నిశితంగా పరిశీలించాలి. నిపుణుల సూచన ప్రకారం మీ పెట్టుబడికి కనీసం 50 రెట్లు ఎక్కువ ట్రేడింగ్ వాల్యూ ఉన్న ఫండ్‌ను ఎంచుకోవడం సురక్షితం.

✦ ఫండ్ నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉండాలి. వెండి అసలు ధరకూ, ఈటీఎఫ్ ధరకూ మధ్య వ్యత్యాసం (ట్రాకింగ్ ఎర్రర్) తక్కువగా ఉన్న ఫండ్‌నే ఎంచుకోవాలి. ఈ రెండింటినీ సమతుల్యం చేసుకోవడం ముఖ్యం.

చిన్న మొత్తంతోనూ..

వెండి ఈటీఎఫ్‌లలో మదుపు చేయడానికి ఒక్క యూనిట్‌నూ కొనుగోలు చేయొచ్చు. కొన్ని ఫండ్ల యూనిట్లు ఇప్పుడు రూ.290-రూ.310 మధ్యనే ఉన్నాయి. ఇటీవలే ప్రారంభం అయిన కొన్ని ఫండ్ సంస్థల సిల్వర్ ఈటీఎఫ్‌ల యూనిట్ రూ.30 దరిదాపుల్లోనే ఉంది.

నష్టభయమూ ఉంటుంది: మన దేశంలో సిల్వర్ ఈటీఎఫ్‌లు అందుబాటులోకి వచ్చి నాలుగేళ్లే అవుతోంది. ట్రేడింగ్ తక్కువగా ఉంటే.. కొనుగోలు, అమ్మకం ధరల మధ్య అంతరం పెరిగి మదుపరులు నష్టపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఫండ్ నిర్వహణ ఖర్చులు, నగదు నిల్వల కారణంగా వెండి ధర పెరిగినంత స్థాయిలో ఈటీఎఫ్‌లపై రాబడి అందకపోవచ్చు. మరోవైపు ధరలో నిలకడ ఎంత వరకూ ఉంటుందనేదీ వీటిపై వచ్చే లాభాలను ప్రభావితం చేస్తాయి. కనీసం 8-10 ఏళ్ల దీర్ఘకాలిక లక్ష్యంతోనే వీటిని ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

10 శాతమే: వెండిని ప్రధాన పెట్టుబడి వనరుగా చూడొద్దు. పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యం కోసం మాత్రమే ఎంచుకోవాలి. మీ మొత్తం పెట్టుబడిలో బంగారం, వెండి కలిపి 10 శాతానికి మించకూడదు. బంగారంతో పోలిస్తే వెండి హెచ్చుతగ్గులు ఎక్కువ. కాబట్టి, ఆ 10 శాతంలోనూ వెండి వాటా తక్కువగా ఉంటేనే మంచిది. నష్టభయం భరించగలిగిన వారే దీనివైపు చూడాలి.

స్కాన్ చేస్తూ అప్పుల ఊబిలోకి

బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. కేవలం ఖాతాలో డబ్బు ఉన్నప్పుడే చెల్లింపులు చేసే రోజులు పోయాయి. ఇప్పుడు బ్యాంకులు నేరుగా యూపీఐ యాప్‌లలోనే ముందస్తుగా మంజూరు చేసిన రుణాన్ని అందిస్తున్నాయి. దీనివల్ల కిరాణా కొట్టులో రూ.10 దగ్గర్నుంచి.. చిన్న చిన్న ఖర్చులనూ ఈ 'యూపీఐ క్రెడిట్'ను ఉపయోగించి చెల్లించేస్తున్నారు చాలామంది. ఇది చూడ్డానికి ఎంతో సౌకర్యంగానే అనిపించినా.. సామాన్యులను రోజువారీ అప్పుల ఊబిలోకి నెట్టేసే ప్రమాదముంది.

సాధారణంగా యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)తో చెల్లించినప్పుడు బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉండాలి. ఈ చెల్లింపుల యాప్‌లలో క్రెడిట్ కార్డునూ జత చేసుకునే వీలు చాలా రోజుల క్రితమే వచ్చింది. దీంతోపాటు బ్యాంకులూ తమ ఖాతాదారులకు కార్డుల అవసరం లేకుండానే కొంత మొత్తం క్రెడిట్‌గా ఇస్తున్నాయి. నిర్ణీత తేదీ నాడు.. బ్యాంకు పొదుపు ఖాతాలో నుంచి ఆ మొత్తం డెబిట్ అవుతుంది. వెంటనే బ్యాంకు ఖాతా నుంచి డబ్బు వెళ్లదు కాబట్టి, చాలామంది దీనిపై ఆసక్తి చూపిస్తున్నారు. సులభంగా అప్పు దొరకడంతో, తమకు తెలియకుండానే ప్రజలకు రోజువారీ అప్పు అలవాటుగా మారుతుంది.

సంప్రదాయ క్రెడిట్ కార్డులు కేవలం స్వైపింగ్ యంత్రాలున్న చోట మాత్రమే పనిచేస్తాయి. కానీ, యూపీఐతో ఈ చిక్కు లేదు. చిన్న దుకాణాల మొదలు.. టీ కొట్టుల్లోనూ పనిచేస్తుంది. ఇలా రూ.10, రూ.20 వంటి చిన్న మొత్తాలకూ అప్పు చేసే అవకాశం పెరుగుతోంది. ఇలాంటి చిన్న మొత్తాలే నెల తిరిగేసరికి కొండంత భారంగా మారి, వినియోగదారుడిని ఇబ్బందుల్లోకి నెట్టే ఆస్కారం ఉంది. కాబట్టి, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి..

- డబ్బు చెల్లించేందుకు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తున్నప్పుడు.. డబ్బు పొదుపు ఖాతా నుంచి వెళ్తోందా? క్రెడిట్ నుంచా అనేది చూసుకోండి.
- మీకు నిజంగా అవసరం ఉన్నప్పుడు మాత్రమే క్రెడిట్ లైన్/క్రెడిట్ కార్డు ద్వారా చెల్లించండి.
- కేవలం ఖర్చుల కోసం అప్పు చేస్తే, తిరిగి చెల్లించడంలో ఇబ్బందులు తప్పవు.
- క్రెడిట్ కార్డును వాడినప్పుడు నగదు వాపసు, డిస్కౌంట్లవంటి సదుపాయాలుంటాయి. యూపీఐకి అనుసంధానించిన క్రెడిట్ కార్డుతో చెల్లింపులు చేసినప్పుడు ఇలాంటివి లభించకపోవచ్చు. కాబట్టి, ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా ఆలోచించాకే యూపీఐ క్రెడిట్‌తో చెల్లింపులు చేయండి.

దూసుకెళ్లే రాకెట్లు.. ఆవిష్కరణలతో ఆకట్టు

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పొన్నూరు : ఆలోచనలు కట్టి పడేశాయి. ఆవిష్కరణలు మనసు చూరగొన్నాయి. అడుగడుగునా అంతరిక్ష ప్రయోగాల వివరాలు, అంతకుమించి అనేక రకాల రాకెట్లు, ఉపగ్రహాల నమూనాలతో విద్యార్థులు కనిపించడం కనువిందు చేసింది. పిల్లలు తయారు చేసిన నమూనా రాకెట్ల నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులు రూపమిచ్చిన సౌండింగ్ రాకెట్ల వరకు ప్రదర్శనలో సందడిగా మారాయి. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో విజ్ఞాన్, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026' ఇందుకు వేదికైంది. 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలనూ ప్రారంభించారు. ఇందులో కళాశాల స్థాయి విద్యార్థులకు కెమికల్ రాకెట్రీ, పాఠశాల స్థాయి విద్యార్థులకు హైడ్రో రాకెట్రీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనల ప్రాంగణంలో కొందరు విద్యార్థులు నీటి ఒత్తిడితో కొన్ని రాకెట్లు ప్రయోగించి ఆకట్టుకోవడం విశేషం. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు ప్రదర్శించిన స్టార్టప్‌లు, నమూనాలను తెలుసుకుందామా.

☛ ప్రాజెక్టు పేరు ● రూపకర్తలు ■ ప్రత్యేకతలు

☛ : అస్త్ర రూట్.. ఆక్సిజన్ బ్లాస్టర్
● : అహ్మద్ ఫరాజ్ (టీమ్ ఎకోవిజనరీస్)
■ : మార్స్‌పై నివాసానికి అవసరమైన పరిస్థితులు కల్పించేందుకు ఈ విధానాన్ని రూపొందించారు. ఇందులో ఆక్సిజన్ బ్లాస్టర్ ఏర్పాటు చేసి ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్‌ను వేరు చేయడం.. ప్రత్యేక పద్ధతుల్లో మొక్కలు పెంచేందుకు ఉన్న మార్గాలను వివరించారు.

☛ : రోవర్ల సౌరఫలకాల క్లీనింగ్
● : అషాంచె మిషావో (జింబాంబ్వే)
■ : ఇతర గ్రహాలపై అధ్యయనం చేయడానికి రోవర్లు పంపినప్పుడు అక్కడి వాతావరణ పరిస్థితులు ప్రతిబంధకంగా ఉంటాయి. ప్రధానంగా దుమ్ము, ధూళి, మంచు.. రోవర్ల సౌరఫలకాలను కప్పేసి విద్యుత్తు ప్రసారానికి ఆటంకం కలిగిస్తాయి. దీంతో రోవర్ పని చేసే కాలం తగ్గిపోతుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక వ్యవస్థ రూపొందించారు. ఏఐ ఆధారిత ఈ వ్యవస్థ ఎప్పటికప్పుడు సౌరఫలకాలపై పేరుకున్న ధూళి, మంచు కణాలను తొలగిస్తుంది. తద్వారా సౌరఫలకాలను పనిచేయించి, రోవర్ జీవిత కాలాన్ని పెంచవచ్చు.

☛ : పేలోడ్‌ను మోసుకెళ్లే ఐరావత్ (టీమ్ సమ్మర్డ్)
● : వీఐటీ వెల్లూర్ రాకెట్రీ టీమ్
■ : ఐరావత్ 10వేల అడుగుల ఎత్తుకెళ్లే సామర్థ్యం కలిగిన సౌండింగ్ రాకెట్. ఇందులో అనేక ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ప్రైమరీ, సెకండరీ ప్యారాచూట్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ఫ్లైట్‌కంప్యూటర్లు, జీపీఎస్ మాడ్యూల్ తదితరాలు ఉన్నాయి. ప్రొపల్షన్ సిస్టమ్ సాలిడ్ ప్రొపెల్లంట్స్‌తో పనిచేస్తుంది. క్రయోజనిక్ ప్రస్తుతానికి ఇందులో వినియోగంలో లేదు. 2.2-2.5 కిలోల బరువైన పేలోడ్‌ను మోసుకెళ్లగలుగుతుంది.

☛ : కఠిన వాతావరణాన్ని తట్టుకునే అగస్త్య (మార్స్‌పైకి రోవర్)
● : వీఐటీ వెల్లూర్ విద్యార్థులు
■ : మార్స్‌పై ఉండే భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ రోవర్‌ను తయారు చేశారు. ఈ బృందంలో 5 విభాగాలకు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనికి ఉన్న చక్రాలను త్రీడీ ప్రింటింగ్ పరిజ్ఞానంతో రూపొందించారు. ల్యాండింగ్‌కు ఇబ్బందులు లేకుండా చక్రాల్లో స్ప్రింగులు ఉంచారు. చంద్రయాన్ ప్రయోగ సమయంలో మొదటిసారి రోవర్ ల్యాండింగ్ విఫలం కాగా.. దాన్ని దృష్టిలో పెట్టుకుని రూ.2.50లక్షల వ్యయంతో రూపొందించారు.

☛ : ఆక్వా సారథితో ఎరువులూ చల్లొచ్చు ● : వాయువేద ఇన్నోవేటివ్ టెక్నాలజీ
■ : వ్యవసాయంలో పురుగు మందుల పిచికారీకి డ్రోన్లు వాడడం చూస్తున్నాం. ఎరువులనూ డ్రోన్లతో చల్లేందుకు అనువుగా ఇది ఏర్పాటైంది. ప్రధానంగా ఆక్వా చెరువుల్లో మేత వేయడానికి ఇది చక్కగా ఉపయోగపడేలా రూపొందించారు. కుంటల్లో ఆక్సిజన్ స్థాయిల పరిస్థితి, ఏరియేటర్ల నిర్వహణ.. ఇలా అనేక అదనపు పనులు చేసేలా ఈ డ్రోన్ రూపొందించారు.

ఏపీ ఎస్ఆర్ఎంలో 3వ జాతీయ పుస్తక ప్రదర్శన

దేశం నలుమూలల నుంచి హాజరైన పబ్లిషర్స్

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం 3వ జాతీయ పుస్తక ప్రదర్శన ప్రారంభమైంది. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్ బుక్ ఎగ్జిబిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రదర్శన మూడు రోజులు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. వర్సిటీలో ఏటా ఈ తరహా పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది విశాఖపట్నంకు చెందిన పారామౌంట్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ ఏర్పాటు చేశారు.

అందుబాటులో ఎమర్జింగ్ టెక్నాలజీ పుస్తకాలు.. ఇంజినీరింగ్, మెడికల్ తదితర అకడమిక్ పాఠ్య పుస్తకాలతో పాటు రిఫరెన్స్, పోటీ పరీక్షలు, మోటివేషనల్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పుస్తకాలతో పాటు నవల్స్, విశేష గ్రంథాలను ప్రదర్శనలో ఉంచారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉపయోగపడే ఎమర్జింగ్ టెక్నాలజీ పుస్తకాలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచామని పారామౌంట్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకట్ పేర్కొన్నారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్, సదాన్, మిషన్ లెర్నింగ్, డేటా స్టోరేజ్ కోర్సులకు సంబంధించిన పుస్తకాలు ప్రదర్శనలో ఉంచినట్టు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పట్టణాలకు వెళ్లి వెతికి తెచ్చుకొనే శ్రమ లేకుండా ఒకేచోట అన్ని కోర్సుల పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. కొన్ని పుస్తకాలపై డిస్కౌంట్ కూడా ఇస్తున్నామన్నారు.


పుస్తకాలు చూస్తున్న విద్యార్థులు

ప్రదర్శన ప్రారంభిస్తున్న ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ డా.సతీష్‌కుమార్ తదితరులు

☛ పేరున్న ముద్రణా సంస్థలు, టైజర్ అండ్ ఫ్రాంచెస్, సీఆర్సీ ప్రెస్, జాన్వెలీ, ఓరియంట్ బ్లాక్ స్వాన్, సెంగ్విన్ మేక్ మిలన్, ఫింగర్ ప్రెస్ వంటి ప్రఖ్యాత పబ్లిషర్స్ తమ పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు ఎగ్జిబిషన్‌కు హాజరైనట్టు వెంకట్ వివరించారు. మొత్తం 20 పబ్లికేషన్స్ ప్రతినిధులు విచ్చేశారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లైబ్రేరియన్ డా.జానకిరామన్, ఉద్యోగులు శ్రీనివాసరావు, రామకృష్ణలు బుక్ ఎగ్జిబిషన్‌ను పర్యవేక్షిస్తున్నారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోండి

తాడేపల్లి: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయుధంలాంటి ఓటును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ కోరారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. వ్యక్తి ఆలోచనా సరళి విశాలమైతే తప్ప. వ్యవస్థలో మార్పు సాధ్యం కాదన్నారు. ప్రతి అంశానికి రాజకీయ వ్యవస్థను నిందించడం సరికాదని, వారు కూడా ప్రజల్లో భాగస్వాములేనని అన్నారు. తాయిలాలకు ఆశపడి ఓటును దుర్వినియోగం చేయడంవల్ల మనల్ని మనం మోసం చేసుకోవడమే కాదు.. మన భవిష్యత్తు తరాలను కూడా మోసం చేసినవారమవుతామన్నారు. కేఎల్‌యూ ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ కిషోర్‌బాబు, బీఏ, ఐఏఎస్ విభాగాధిపతి డాక్టర్ అనీల్ పాల్గొన్నారు.


డాక్టర్ జయప్రకాష్ నారాయణకు జ్ఞాపిక అందజేస్తున్న కేఎల్‌యూ రిజిస్ట్రార్, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ కిషోర్‌బాబు

భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బ్రహ్మయ్య



తుళ్లూరు, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తుళ్లూరుకు చెందిన కంతేటి బ్రహ్మయ్య నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పనతల సురేష్ నియామక పత్రాన్ని విడుదల చేశారు. బ్రహ్మయ్య ఇప్పటి వరకు తాడికొండ నియోజకవర్గం భాజపా కన్వీనర్‌గా పనిచేశారు. బ్రహ్మయ్య మాట్లాడుతూ భాజపా ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా మీడియా ప్యానలిస్టుగా పనిచేసిన తనను ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. భాజపా బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ బాధ్యతలు అప్పగించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, నేతలు మధుకర్‌జీ, సురేష్, చంద్రశేఖర్, వల్లూరు జయప్రకాష్ నారాయణ, చెరుకూరి తిరుపతిరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

26 నుంచి పాన్ ఇండియా ప్రచారం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని ఈ నెల 26 నుంచి మార్చి 31వ తేదీ వరకు నిర్వహించాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం గురువారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాలని, రక్షించిన చిన్నారులకు వెంటనే సీడబ్ల్యూసీ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ఎదురుగా భౌతికంగా, వర్చువల్‌గా హాజరు పరచాలన్నారు. అనంతరం వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. రక్షించిన పిల్లల భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టమైన పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణలో భాగంగా చేపడుతున్న పాన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన షెడ్యూల్ తయారుచేసి, తదనుగుణంగా అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలు పని చేయాలన్నారు. సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ.గాయత్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి యు.చెన్నయ్య, ఐసీడీఎస్ పీడీ ప్రసూన, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజధాని గ్రామాల ప్రజలకు గణతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం

తుళ్లూరు, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకలను ఈ నెల 26న ప్రభుత్వం తొలిసారిగా అమరావతిలో నిర్వహిస్తున్న నేపథ్యంలో వీటిని తిలకించే అవకాశాన్ని రాజధాని 29 గ్రామాల ప్రజలకు సీఆర్డీఏ కల్పిస్తోంది. దీని కోసం రాజధాని ప్రాంతంలోని వారికి సీఆర్డీఏ కమిషనర్ కార్యాలయం నుంచి ఒక సందేశం పంపుతున్నారు. ఆ సందేశంలోని లింకుపై క్లిక్ చేసి పేరు, ఫోన్ నంబరు, గ్రామం పేరు తదితర వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. కార్యక్రమ నిబంధనల ప్రకారం 26న ఉదయం 7.30 గంటల్లోపు రాయపూడి సమీపంలో గణతంత్ర వేడుకలు జరిగే ప్రాంతంలో కేటాయించిన సీటు వద్దకు చేరుకోవాలని సందేశంలో సూచించారు.

ఏపీఐఐసీ భవన్ వద్ద పోలీసు బందోబస్తు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: తమకు రావాల్సిన రాయితీలను విడుదల చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఆందోళన చేసిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఏపీఐఐసీ భవనం వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నెల 21వ తేదీన గేటు వద్ద ఆందోళనకు దిగిన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు స్పందించారు. గురువారం మంగళగిరి వచ్చి వారితో మాట్లాడి వెళ్లారు.

వచ్చే నెల 24న మంగళగిరిలో చేనేత గర్జన

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలో వచ్చే నెల 24న చేనేత గర్జన నిర్వహించనున్నట్లు ఏపీ చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రకటించింది. ఈ మేరకు చేనేత సమస్యలపై 'చలో మంగళగిరి' నిర్వహించి అనంతరం సభ నిర్వహిస్తామని ప్రకటించింది. చేనేత కార్మిక సంఘాలు, ఐక్య వేదికలు, సమన్వయ కమిటీలు, చేనేత వస్త్ర ఉత్పత్తి విక్రయదారుల సంఘాలు రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలు ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ సంయుక్తంగా చేపట్టే ఈ కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 24న మంగళగిరిలోని దామర్ల నాంచారమ్మ ప్రాంగణంలో గోడప్రతులు ఆవిష్కరించనున్నట్లు ఐక్యకార్యాచరణ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

(c) eenadu

Happy Birthday
మాటిచ్చి నిలబడతాడు
JOB CREATOR IN CHIEF
గౌ॥ శ్రీ నారా లోకేష్ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐ.టి., మానవ వనరుల శాఖ,
ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మంత్రివర్యులు
తెలుగుదేశం పార్టీ
చింతకాయల విజయ్
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

(c) eenadu

THE LEADER
LOKESH
సంక్షేమ సారథి...
...సంతోషాల వారధి
విద్యా, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, మానవ వనరుల అభివృద్ధి
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖామాత్యులు
శ్రీ నారా లోకేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
కొమ్మారెడ్డి కిరణ్ (నాని)
మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు

(c) eenadu

అంబేడ్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని గురుకులాల విజయవాడ సమన్వయకర్త ఎ. మురళీకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 5 నుంచి 10 తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం జనరల్, ఐఐటీ-నీట్ ప్రవేశాలకు బాల బాలికలు ప్రవేశాలు పొందవచ్చు. ఫిబ్రవరి 19వ తేదీ కల్లా https://apbragcet.apcfss.in వెబ్‌సైట్ (ఆన్‌లైన్)లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. వివరాలకు విజయవాడ ప్రభుత్వ అతిథి గృహ ఆవరణలోని సమన్వయ అధికారి కార్యాలయం లేదా ఉమ్మడి జిల్లాలోని గురుకుల పాఠశాలలు/ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లను సంప్రదించవచ్చన్నారు.

అరసవల్లికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసు

భాస్కరపురం (మచిలీపట్నం): రథ సప్తమిని పురస్కరించుకుని ఈ నెల 24న శ్రీకాకుళం జిల్లా అరసవల్లి సూర్య దేవాలయ క్షేత్రానికి ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు గురువారం తెలిపారు. 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరే బస్సు అన్నవరం దేవాలయ దర్శనం చేసుకుని 25వ తేదీ అరసవల్లి చేరుకుంటుందని చెప్పారు. శ్రీకూర్మం క్షేత్ర దర్శనం చేసుకుని బస్సు 26న మచిలీపట్నం చేరుకుంటుందన్నారు. టికెట్ ధర రూ. 1900గా నిర్ణయించామని, వివరాలకు 99632 84363, 73828 00995 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కార్తికేయుని కల్యాణం చూతము రారండి..

మోపిదేవి, న్యూస్‌టుడే : మోహినీపురంగా భాసిల్లుతున్న మోపిదేవిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందడి ప్రారంభమైంది. గురువారం స్వామిని పెండ్లి కుమారుడిగా అలంకరించారు. శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ దంపతులు, ఆయన కుమారుడు వెంకట్రామ్ దంపతులు పాల్గొని చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాలు, దేవదాయ శాఖ తరఫున పట్టువస్త్రాలను ఆలయ ప్రదక్షిణలు చేసి ప్రధానార్చకుడు బుద్ధు పవన్ కుమార్ శర్మ, వేదపండితులకు అందించారు. వాటిని స్వామికి, అమ్మవార్లకు అలంకరించారు. భక్తులు, గ్రామస్థులు, చల్లపల్లి ఎస్టేటు దేవాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రాత్రికి యాగశాల ప్రవేశం, ధ్వజపట అధిరోహణ నిర్వహించారు. శుక్రవారం రాత్రి 8 గంటలకు దివ్య కల్యాణం నిర్వహించనున్నారు. ఆలయ కార్య నిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సాయిబాబు, తహసీల్దార్ హరనాథ్, సీఐ ఈశ్వరరావు, ఎస్సైలు గౌతమ్‌కుమార్, ఆంజనేయులు, వేమన చందన, రథమిచ్చిన దాత అట్లూరి నారాయణరావు, శివమస్తు క్రియేషన్స్ బృందం, ఆలయ పర్యవేక్షకులు అచ్యుత మధుసూదనరావు పాల్గొన్నారు.

పట్టువస్త్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులు

ప్రత్యేక అలంకరణలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడు

దాటలేని వేదన.. దాచలేని రోదన!

- ప్రధాన జాతీయ రహదారుల్లో కన్పించని సర్వీస్‌రోడ్లు
- దారి దాటుతూ.. అపసవ్య ప్రయాణాలతో ప్రమాదాలు

“ ఎన్‌హెచ్ 65, 30, 216 జాతీయ రహదారుల తీరు.. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుంది. రోడ్ల నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నా సర్వీసు రోడ్లు లేక నెత్తురోడుతున్నాయి. సమీప గ్రామాలవారు, వాహనదారులు నిత్యం ప్రమాదాల్లో ప్రాణాలు వదులుతున్నారు. అయినా అధికారుల్లో, ప్రజాప్రతినిధుల్లో కదలిక లేదు. ఇప్పటికైనా మేల్కొని సర్వీస్ రోడ్లు నిర్మించాలి.

ప్రాణాలే బలి..

☛ **మూలపాడు** వాసి నరసింహారావు(41) ఇబ్రహీంపట్నం నుంచి మూలపాడుకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని అక్కడే మృతిచెందారు. సర్వీస్ రోడ్డు లేకనే దుర్ఘటన జరిగింది.

☛ **గొల్లపూడి** నుంచి గుంటుపల్లి వెళ్తున్న బడిపిల్లల ఆటోను కారు ఢీకొనగా.. ఇద్దరు పిల్లలు చనిపోయారు. అదే సర్వీస్ రోడ్డు ఉంటే ప్రమాదం జరిగేది కాదు.

☛ **విజయవాడ** నుంచి నెలల బిడ్డతో ఓ మహిళ కీసరలో బంధువుల ఇంటికెళ్తూ టోల్‌ప్లాజా దగ్గర బస్ దిగింది. గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టింది. నెలల బిడ్డ అక్కడే చనిపోగా.. ఆమె ఆసుపత్రిలో ప్రాణాలొదిలింది.

2025 జనవరి నుంచి డిసెంబరు వరకు ఇలా...

జాతీయ రహదారి	✦	★	✪
విజయవాడ–హైదరాబాద్	126	43	102
బెజవాడ–బందరు (NH 65)	144	77	147
కోల్‌కతా–చెన్నై (NH 16)	209	79	191
ఇబ్రహీంపట్నం–ఛత్తీస్‌గఢ్ (NH 30)	89	16	92
కత్తిపూడి–ఒంగోలు (NH 216)	100	22	78
మొత్తం	668	237	610

✦ ప్రమాదాలు ★ మృతులు ✪ క్షతగాత్రులు

భవానీపురం జంక్షన్‌లో గందరగోళం

NH 30 ఇబ్రహీంపట్నం నుంచి కొండపల్లి పారిశ్రామికవాడ వరకు 6 కి.మీ అత్యంత ప్రమాదకరం. వీటీపీఎస్ ఉద్యోగులు, పారిశ్రామికవాడలో వందల మంది ద్విచక్ర వాహనాలపై నిత్యం రోడ్డు దాటతారు. సర్వీస్ దారులు లేక ఏటా పదుల ప్రమాదాలు జరుగుతున్నాయి.

పరిశీలన

రాయనపాడు వద్ద రాంగ్‌రూట్‌లో..

NH 65 **దినదినగండం..**

★ కంచికచర్ల బైపాస్ పరిధిలో 6 కి.మీ మినహా సర్వీస్ రోడ్లు లేవు. పేరికలపాడు నుంచి కంచికచర్ల వచ్చిన వారు తిరిగి వెళ్లేందుకు రోడ్డు దాటాల్సిందే. ఈక్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. ★ చినఅవుటపల్లి-గొల్లపూడి వరకు పశ్చిమ బైపాస్‌పై సర్వీస్ రోడ్లు లేక గ్రామస్థులు అల్లాడుతున్నారు. ప్రయాణాలు మొదలైనప్పటి నుంచి 5 ప్రమాదాలు జరిగాయి.

★ అత్యంత రద్దీగా ఉండే విజయవాడ-హైదరాబాద్ రహదారిపై సర్వీస్ రోడ్లు లేక సమీప గ్రామాలకు ప్రయాణం కత్తిమీద సాములా మారింది. విజయవాడ నుంచి నంది గామ వరకు రహదారికి ఇరువైపులా గ్రామాలు, ఆవాసాలు, దుకాణ సముదాయాలు భారీగా ఉన్నాయి. దీంతో స్థానికంగా రాకపోకలు సాగించాలంటే రోడ్డు దాటాల్సిందే. ★ గొల్లపూడి, సూరాయపాలెం, గుంటుపల్లి, తుమ్మలపాలెం, ఇబ్రహీంపట్నం, కీలేశపురం, జూపూడి, మూలపాడు, దొనబండ, కంచికచర్ల పరిధిలో కీసర గండేపల్లి, పెండ్యాల, వేములపల్లి, పేరికలపాడు అడ్డరోడ్డు, నందిగామ పరిధిలో కంచల, ఐతవరం, అంబారుపేట, అనాసాగరం, మునగచర్ల అడ్డరోడ్డుల్లో ఏటా వందల ప్రమాదాలు జరిగి.. పదుల ప్రాణాలు పోతున్నాయి. ★ నిరుడు ప్రధాన జాతీయ రహదారుల్లో 668 ప్రమాదాలు జరిగితే వీటిలో 50 శాతంపైగా సర్వీస్ రోడ్లు లేక జరిగినవే. సర్వీస్ రోడ్లు ఉంటే ప్రమాదాలు తగ్గి.. ప్రాణనష్టమూ దాదాపు నివారించవచ్చు.

జాగ్రత్త గురూ...

- ఈనాడు, అమరావతి

జిల్లాలో 500 ఎలక్ట్రిక్ సైకిళ్ల పంపిణీ

ఒక్కో దాని విలువ రూ.23,999

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాయు, ధ్వని కాలుష్యాల నివారణలో కీలక భూమిక పోషించే ఎలక్ట్రిక్ సైకిళ్ల పంపిణీకి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఈ- సైకిళ్ల వినియోగం గురించి ఆయన చర్చించారు. ధ్వని, వాయు కాలుష్యాలను నివారించేందుకు ఈ నెల 31న ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పంలో ఈ- సైకిల్ పంపిణీని ప్రారంభిస్తారని చెప్పారు. అందుకోసం వర్చువల్ ఏర్పాట్లను చేయడంతో పాటు తొలి విడతగా జిల్లాకు కేటాయించిన 500 సైకిళ్లను ఈ నెల 27కు అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్కో సైకిల్ విలువ రూ.23,999 అవుతుందని, కావాల్సిన వారు ఆ మొత్తాన్ని 24 నెలల పాటు ఈఎంఐల ద్వారా చెల్లించ వచ్చన్నారు. జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు సైకిళ్ల కొనుగోలుకు ముందుకు వచ్చేట్టు చూడాలన్నారు. డెమో కోసం జిల్లా కేంద్రంలో రెండు సైకిళ్లను అందుబాటులో ఉంచాలని, సైకిళ్ల విడిభాగాలను అసెంబ్లీ చేయడం, వాడకంపై యువతకు శిక్షణ ఇవ్వాలని కోరారు. డీఆర్వో చంద్రశేఖరరావు, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఈమోట్‌రాడ్, పుణె కంపెనీ వ్యవస్థాపకులు కపిల్ మాండలిక్, దక్షిణ ప్రాంత ప్రతినిధి దర్శన్ పాల్గొన్నారు.



అగ్రిగోల్డ్ భూముల పరిశీలన

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రభుత్వం అటాచ్ చేసిన అగ్రిగోల్డ్ భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సేకరించిన వివరాలతో నివేదికను రూపొందించనున్నట్టు విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తెలిపారు. అగ్రిగోల్డ్ భూముల భౌతిక పరిశీలనకు ప్రత్యేక కమిటీ ఏర్పడింది. విజయవాడ ఆర్డీవో, జిల్లా రిజిస్ట్రార్‌తో పాటు రెవెన్యూ, సమాచార శాఖలు, విజయవాడ నగర పాలక సంస్థ, సీఐడీ, ఈ-ఆక్షన్ల తదితర విభాగాలతో కూడిన ఈ కమిటీ నగరంలోని వివిధ ప్రాంతాల్లో గురువారం పర్యటించింది. లోటస్ ల్యాండ్ మార్క్, పాయకాపురం, వాంబేకాలనీలోని మూడు సర్వే నంబర్లలోని భూములను పరిశీలించింది. ఆర్డీవో మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ భూములకు సంబంధించి తాజాగా మూడు ఆస్తులను భౌతిక పరిశీలన చేసినట్టు చెప్పారు. సేకరించిన ఆస్తుల సమాచారం మేరకు లిటిగేషన్ లేని భూముల వేలం ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా రీసర్వే, ప్రభుత్వ విలువ, మ్యుటేషన్ తదితర వివరాలతో నివేదికలు పంపనున్నట్టు వెల్లడించారు. జిల్లా రిజిస్ట్రార్ పి.వి.వి.దుర్గా ప్రసాద్, ఉత్తర రెవెన్యూ మండల (అజిత్‌సింగ్‌నగర్) తహసీల్దార్ సూర్యారావు పాల్గొన్నారు.

ఆగని రచ్చ.. సాగని చర్చ

- మమ అన్పించేలా జడ్పీ స్థాయీ, బడ్జెట్ సమావేశాలు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ప్రజా ప్రయోజనకరంగా, ఎంతో అర్థవంతంగా నిర్వహించాల్సిన జడ్పీ స్థాయీ సంఘాల, బడ్జెట్ సమావేశాలు యథావిధిగా రచ్చ..కొనసాగని చర్చ అన్నట్టుగానే సాగాయి. ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన గురువారం నిర్వహించిన 2025-26 సవరణ బడ్జెట్, స్థాయీ సంఘ సమావేశాలు మొక్కుబడి తంతుగా మారాయి. సమయాభావం పేరుతో ఏడు స్థాయీ సంఘాలపై సవివరమైన చర్చ లేకుండా కేవలం ప్రశ్నోత్తరాలకే పరిమితం చేశారు. తాము ఎత్తిచూపుతున్న సమస్యలపై ఏ మాత్రం దృష్టి పెట్టకుండా అధికారులు మభ్యపెట్టే సమాధానాలతో సరిపెడుతున్నారంటూ పలువురు జడ్పీటీసీ సభ్యులు ఆరోపించారు.

ప్రత్యామ్నాయం చూపకుండా.. మొవ్వలో సంక్షేమ వసతిగృహాన్ని ఏకపక్షంగా కూలగొట్టి అందులోని దాదాపు 70 మంది విద్యార్థులకు మరో ప్రత్యామ్నాయం చూడకుండా 800 మంది విద్యార్థులున్న హైస్కూల్‌లో వసతి కల్పించడంపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ అంశంపై సాంఘిక సంక్షేమశాఖాధికారిని ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఆయన తన, స్థానిక పెద్దలతోనూ మాట్లాడిన అభ్యంతరకర తీరును వివరిస్తూ అధికారిపై చర్యలు తీసుకోవాలని మొవ్వ జడ్పీటీసీ సభ్యుడు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై మరికొందరు సభ్యులు తీవ్రంగా స్పందించడంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని సీఈవో హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు. స్ఫూర్తి కిట్‌ల పంపిణీతో పాటు ఇతర అంశాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదంటూ సభ్యులు పోడియం వద్ద అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారిక కార్యక్రమాలకు తమకు ప్రాధాన్యం ఇవ్వకుండా నేరపూరిత చరిత్ర ఉన్న ప్రజాప్రతినిధులు కాని వారిని ఆహ్వానిస్తూ వారికి పిల్లలతో స్వాగతం పలికించడాన్ని రెడ్డిగూడెం సభ్యులు తప్పుపట్టారు. బాధ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోకుంటే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

పోడియం వద్ద అభ్యంతరాలు తెలుపుతున్న సభ్యులు

స్పష్టమైన సమాధానాలు లేవు: ఏడు స్థాయీ సంఘాలకు సంబంధించిన సమావేశంలో వ్యవసాయం, విద్య అంశాలపై, డ్వాక్రా లేని చోట ప్రత్యామ్నాయ పంటలు, యూరియా కొరత, ముగ్గురే విద్యార్థులున్నారన్న కారణంతో లోపూడి గ్రామంలో పాఠశాల మూసివేతపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సూటిగా, స్పష్టంగా సమాధానాలు ఇవ్వలేదు. అందుకు సంబంధించిన అనుబంధ ప్రశ్నలు మినహా ఇతర అంశాలపై చర్చకు అవకాశం లేకుండా సమావేశాలు ముగిశాయి.

రూ.136.47 కోట్ల ముగింపు నిల్వతో..

2026-27 ఏడాదికి రూ.136.47 కోట్ల ముగింపు నిల్వతో బడ్జెట్‌ను సమావేశం ఆమోదించింది. 2025-26 సవరణ బడ్జెట్‌లో రూ.120.34 కోట్ల ముగింపు నిల్వగా చూపగా, దాన్ని 2026-27 సంవత్సరపు ప్రారంభ నిల్వగా, రూ.2,140.12 కోట్లు ఆదాయం, రూ.2,123.99 కోట్లు ఖర్చుగా చూపిన బడ్జెట్‌కు సభ్యులు ఆమోదం తెలిపారు. జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో ఆనంద కుమార్, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

..అలా స్నేహం కుదిరింది

- ప్రతి ఖాతాకు రూ.25 వేలు ఇచ్చేలా ఒప్పందం
- హోటల్‌లో కలిసి మౌలాలి, సూర్య ప్రణాళిక

ఈనాడు - అమరావతి: చట్ట విరుద్ధ కార్యకలాపాలకు వినియోగించేందుకు ప్రైవేటు బ్యాంకు మాజీ ఉద్యోగి మౌలాలి (ఏ6) పెద్దఎత్తున బ్యాంకు ఖాతాలు సమకూర్చాడు. ఇలా మూడేళ్లలో సూర్య (ఏ1)కు దాదాపు వందకుపైగా కరెంటు, పొదుపు ఖాతాలను ఇచ్చాడు. అద్దె ఖాతాల కేసు విచారణలో కీలక అంశాలు బయటకు వస్తున్నాయి. రెండో రోజు గురువారం కస్టడీలో సూర్య, సౌభాగ్యలక్ష్మిని పోలీసులు విచారించి వివరాలు రాబట్టారు.

ఇతర రాష్ట్రాల ఖాతాలూ ఇచ్చాడు...

మ్యూల్ ఖాతాలు తెరిచే ప్రయత్నంలో ప్రధాన నిందితుడు సూర్య.. విజయవాడ ఏలూరు రోడ్డులోని ఓ ప్రైవేటు బ్యాంకుకు వెళ్లాడు. అక్కడ పనిచేసే మౌలాలి పరిచయం అయ్యాడు. కొత్తగా కరెంట్ ఖాతాలు తెరవాలని, నిబంధనలు ఏంటని ఏ1 వాకబు చేశాడు. మరిన్ని వివరాల కోసం సాయంత్రం హోటల్‌లో కలుద్దామని మౌలాలి చెప్పాడు. దీంతో ఆరోజు సాయంత్రం హోటల్‌లో కలిసి మాట్లాడుకున్నారు. తనకు కమీషన్ ఇస్తే సాయం చేస్తానన్నాడు. ప్రతి ఖాతాకు రూ.40 వేలు ఇవ్వాలని మౌలాలి కోరాడు. చివరకు రూ.25 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఇలా స్థానిక ఖాతాలతోపాటు ఇతర రాష్ట్రాల వాటినీ సూర్యకు అందజేశాడు. 2022 నుంచి ఇద్దరి మధ్య బంధం బలపడింది. ఆగ్రా పోలీసులు మౌలాలిని గతంలో అరెస్టు చేయడంతో.. ఆయన పనిచేసే ప్రైవేటు బ్యాంకు విధుల నుంచి తొలగించింది. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడు. ఇతను దొరికితే ఇతర రాష్ట్రాల మూలాలు వెలుగుచూసే వీలుంది.

అంతా ఆయనే చేశాడు...

అద్దె ఖాతాల విషయంలో తనకేమీ తెలియదని.. అంతా తన భర్త కృష్ణారెడ్డి (ఏ3) చూసుకునే వాడని సౌభాగ్యలక్ష్మి వెల్లడించింది. ఆమె స్వయంగా విజయవాడలోని సిటీ యూనియన్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, తదితర బ్యాంకుల్లో పొదుపు, కరెంటు ఖాతాలను తెరిచి, వాటిని దంపతులు సూర్యకు అందజేశారు. ఇంటి చుట్టుపక్కల వారితోనూ సౌభాగ్యలక్ష్మి ఖాతాలు తెరిపించింది. తన భర్త చెబితేనే ఖాతాలు తెరిపించినట్లు వెల్లడించింది. నిందితుడు కృష్ణారెడ్డి అనారోగ్యంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో కస్టడీకి తీసుకోలేదు. కోలుకున్నాక మరోసారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు తీసుకునే వీలుంది.

పరిశోధనతో విద్యకు ప్రాణం

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వీసీ వెంకటేశ్వరరావు, రిజిస్ట్రార్ రవిచంద్ తదితరులు

కానూరు, న్యూస్‌టుడే : కానూరు సిద్ధార్థ డీమ్డు విశ్వవిద్యాలయంలో 23, 24 తేదీల్లో రీసెర్చ్ కాంక్లేవ్- 2026 కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఇందుకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. విద్యకు పరిశోధన ప్రాణం వంటిదని, అటువంటివి వెలికి తీయడానికి ఇటువంటి వేదికలు దోహదపడతాయని చెప్పారు. డీన్ అకడమిక్స్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు పరిశోధనలు, హ్యాకథాన్, ప్రచురణలలో బలపడతారన్నారు. ప్రోగ్రాం కన్వీనర్ మన్నే సునీత మాట్లాడుతూ ఈ కాంక్లేవ్ ద్వారా 4 ట్రాక్‌లు ప్రోగ్రాములు ఉండగా అందులో హ్యాకథాన్, పబ్లికేషన్స్, ఇండస్ట్రీ మీట్ చాలా కీలకమన్నారు. రిజిస్ట్రార్ రవిచంద్, సీఎస్ఈ విభాగాధిపతి డి.రాజేశ్వరరావు, శ్రీరామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

25న ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ జట్ల ఎంపిక

విజయవాడ క్రీడలు: కానూరులోని అశోక్ జిమ్‌లో ఈ నెల 25న ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ జట్ల ఎంపికలు నిర్వహిస్తామని ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్, ఫిట్‌నెస్ సంఘం అధ్యక్షుడు బి.మనోహర్, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి అశోక్ తెలిపారు. ఎంపికలు జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జరుగుతాయని పేర్కొన్నారు. ఎంపికైన జూనియర్స్ క్రీడాకారులు వచ్చే నెల 7, 8 తేదీల్లో తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ బొమ్మకల్‌లో జరిగే 16వ జూనియర్స్ బాడీ బిల్డింగ్ పోటీల్లో, సీనియర్స్ క్రీడాకారులు మార్చి నెల 28, 29 తేదీల్లో మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరిగే 17వ సీనియర్స్ బాడీ బిల్డింగ్ పోటీల్లో తలపడతారని పేర్కొన్నారు. వివరాలకు 86867 71358 నంబరుపై సంప్రదించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ

ఇ ప్రొక్యూర్‌మెంట్ నోటీసు (2వ పిలుపు)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా గొడవర్రు గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా నందు గల శ్రీ సీతారామ స్వామి దేవాలయమును పునర్నిర్మించుటకు రూ.50.00 లక్షలకు టెండరు పిలుచుట జరుగుచున్నది. ఇతర వివరములకు వెబ్‌సైట్ **www.apeprocurement.gov.in** నందు చూడగలరు.

ఇట్లు: **కార్యనిర్వాహక అధికారి**

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది **9-11-2022** యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్**గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. **శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** వద్ద మరియు మా **జోనల్ కార్యాలయం** చిరునామా, **డి నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002** మరియు బ్రాంచ్ ఆఫీస్ విజయవాడ-II వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందవేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 07.09.2025	డిమాండ్ నోటీసు తేది 23.12.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. VIJA9TF2311290002 1. **యర్రా విజయ లక్ష్మి, భర్త : నాగేశ్వరరావు,** నివాస డి నెం.3-90, చెవుటూరు, జి.కొండూరు మండలం, కృష్ణా జిల్లా-521229. 2. **యర్రా శ్రీకాంత్, తండ్రి : నాగేశ్వరరావు,** నివాస డి నెం.3-90, చెవిటూరు గ్రామం, జి.కొండూరు మండలం, కృష్ణా జిల్లా-521229. 3. **కుక్కల వెంకటేశ్వరరావు, తండ్రి : కోటయ్య,** నివాస డి నెం.2-21, మెయిన్ రోడ్, చెవిటూరు గ్రామం, జి.కొండూరు మండలం, కృష్ణా జిల్లా-521229.	రుణం మొత్తం రూ. 35,00,000/- (ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.35,17,892/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) తేది 23.12.2025 నాటికి

యర్రా విజయ లక్ష్మి గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం.1 : కృష్ణా జిల్లా, మైలవరం సబ్-రిజిస్ట్రీ, జి. కొండూరు మండలం, చెవుటూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా వద్ద డోర్ నెం.1-47 దగ్గర, ప్లాట్ నెంలు.13 & 33, ఆర్ ఎస్ నెం.151/2 నందు మొత్తం ఆస్తి విస్తీర్ణం 382.8 చ॥గ॥లులోని దక్షిణం వైపున విస్తీర్ణం 195 చ॥గ॥లు లేదా 163.039 చ॥మీ॥లు గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలం కలదు. **హద్దులు : తూర్పు :** 24 అ॥ల వెడల్పు రోడ్డు - 32.5 అ॥లు, **దక్షిణం :** ప్లాట్ నెం.32 - 54 అ॥లు, **పడమర :** ప్లాట్ నెం.14 మరియు 34 - 32.5 అ॥లు, **ఉత్తరం :** 2వ ఐటమ్ ప్లాట్ నెం.13 & 33 - 54 అ॥లు.

ఐటమ్ నెం.2 : కృష్ణా జిల్లా, మైలవరం సబ్-రిజిస్ట్రీ, జి. కొండూరు మండలం, చెవుటూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా వద్ద డోర్ నెం.1-47 దగ్గర, ప్లాట్ నెంలు.13 & 33, ఆర్ ఎస్ నెం.151/2 నందు మొత్తం ఆస్తి విస్తీర్ణం 382.8 చ॥గ॥లులోని ఉత్తరం వైపున విస్తీర్ణం 187.5 చ॥గ॥లు లేదా 156.768 చ॥మీ॥లు గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలం కలదు. **హద్దులు : తూర్పు :** 24 అ॥ల వెడల్పు రోడ్డు - 31.3 అ॥లు, **దక్షిణం :** 1వ ఐటమ్ ప్లాట్ నెంలు.13 & 33 - 54 అ॥లు, **పడమర :** ప్లాట్ నెం.14 మరియు 34 - 31.3 అ॥లు, **ఉత్తరం :** 24 అ॥ల వెడల్పు రోడ్డు - 54 అ॥లు.

పై రెండు ఐటమ్ యొక్క మొత్తం విస్తీర్ణం 382.5 చ॥గ॥లు లేదా 319.77 చ॥మీ॥లులోని ఖాళీ రెసిడెన్షియల్ స్థలం మాత్రమే

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 23.12.2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది **9-11-2022** యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్**గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. **శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** వద్ద మరియు మా **జోనల్ కార్యాలయం** చిరునామా, **డి నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002** మరియు బ్రాంచ్ ఆఫీస్ విజయవాడ-III వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందవేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 07.09.2025	డిమాండ్ నోటీసు తేది 23.12.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. VIJA3TF2207040002 1. **మండపాటి భాస్కరరావు, తండ్రి : ఆంజనేయులు,** నివాస డి నెం. 3-12, కుంచనపల్లి, తాడేపల్లి, గుంటూరు జిల్లా-522501. 2. **మండపాటి అన్నపూర్ణా దేవి, భర్త : భాస్కరరావు,** నివాస డి.నెం.6-12, కొత్తూరు, రామాలయం, కేతనకొండ, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521456. 3. **కొమ్మూరు హనుమంత రావు, తండ్రి : నారాయణరావు,** నివాస డి.నెం.6-12, కేతనకొండ, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521456. 4. **మోక ఏడుకొండలు, తండ్రి : పోతురాజు,** నివాస డి నెం.8-247, శ్రీనివాస నగర్, తాడిగడప, విజయవాడ, కృష్ణా జిల్లా-521137.	రుణం మొత్తం రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.33,43,566.20/- (అక్షరాల ముప్పై మూడు లక్షల నలభై మూడు వేల ఐదు వందల అరవై ఆరు రూపాయల ఇరవై పైసలు మాత్రమే) తేది 23.12.2025 నాటికి

శ్రీ కొమ్మూరు హనుమంత రావు గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం.1 : డాక్యుమెంట్ నెం.3339/2015 ప్రకారం : కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా వద్ద డోర్ నెం.6-65 దగ్గర, ఆర్ ఎస్ నెం.29/1A నందు మొత్తం విస్తీర్ణం 290.4 చ॥గ॥లులోని విస్తీర్ణం 145.2 చ॥గ॥లు లేదా 121.406 చ॥మీ॥లులోని ఖాళీ రెసిడెన్షియల్ స్థలం కలదు. **హద్దులు : తూర్పు :** కొమ్మూరు జనార్ధన రావు గారి ఆస్తి, **దక్షిణం :** పడగాల దుర్గయ్య వగైరా వారి ఆస్తి, **పడమర :** కొల్లు వెంకట రావు గారి ఆస్తి, **ఉత్తరం :** పంచాయితీ బజార్.

ఐటమ్ నెం.2 : డాక్యుమెంట్ నెం.655/2016 ప్రకారం : కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా వద్ద డోర్ నెం.5-105, అసెస్‌మెంట్ నెం.905, ఆర్ ఎస్ నెం.28 నందు మొత్తం విస్తీర్ణం 242 చ॥గ॥లు లేదా 202.343 చ॥మీ॥లు స్థలంతో అందులో నిర్మించబడిన ఆర్‌సిసి భవనం. **హద్దులు : తూర్పు :** పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** అల్లూరు నాగేశ్వర రావు గారి ఆస్తి, **ఉత్తరం :** ఒర్సు సామ్రాజ్యం గారి ఆస్తి.

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 23.12.2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఫైనల్‌కు చేరిన హరియాణా

ఉత్కంఠగా జాతీయ కబడ్డీ పోటీలు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్

గుడివాడ, న్యూస్‌టుడే : క్రీడల్లో రాణించిన చిన్నారులకు ఉజ్వల భవిత ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి 69వ జాతీయ అండర్- 14 కబడ్డీ పోటీల్లో క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ హోరాహోరీగా సాగగా వాటిని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి గురువారం ఆయన తిలకించారు.

❖ నాకౌట్ పద్ధతిన నిర్వహిస్తున్న పోటీల్లో తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, హరియాణా, కర్ణాటక జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరాయి. వీటిలో తమిళనాడు, హరియాణా, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్ జట్లు పోరాడి సెమీ ఫైనల్‌కు చేరాయి. సెమీ ఫైనల్స్‌లో తమిళనాడు, హరియాణా మధ్య పోటీలో హరియాణా విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర మధ్య సెమీ ఫైనల్ సాగుతోంది. గుడివాడకు ఉన్న పేరును గత పాలకులు చెడగొడితే నేటి ఎమ్మెల్యే రాము ఆనాటి అన్న ఎన్టీఆర్ పేరు నిలబెట్టేలా జాతీయ క్రీడలతో పాటు పలు అభివృద్ధి పనులు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యేలు నాయకర్, బ్రహ్మానందరెడ్డి అన్నారు. కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, కస్టమ్స్ జాయింట్ కమిషనర్ శ్రీధర్, తెదేపా నేతలు పిన్నమనేని బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ జట్లతో ఎమ్మెల్యేలు బ్రహ్మానందరెడ్డి, నాయకర్, రాము

అంపైర్ నిర్ణయంపై రచ్చ

కబడ్డీ పోటీల్లో గురువారం రాత్రి హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్‌లో అంపైర్ నిర్ణయంపై స్టేడియంలో రచ్చ జరిగింది. మ్యాచ్ ముగిసే సమయానికి మహారాష్ట్రకు 28 పాయింట్లు, హిమాచల్ ప్రదేశ్‌కు 29 పాయింట్లు ఉన్నాయి. మహారాష్ట్ర రైడర్ రైడ్‌కు వెళ్లి ముగ్గురు క్రీడాకారులను ఔట్ చేసి లైన్ టచ్ చేశాడు. అయితే లైన్ ముందే ఉన్న అంపైర్ రైడర్ ఔట్‌గా ప్రకటించాడు. దీనికి మహారాష్ట్రతో పాటు ప్రేక్షకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఆటను ప్రేక్షకులు వీడియో చిత్రీకరించారు. దీన్ని మహారాష్ట్ర వారు అంపైర్‌కు చూపి.. రైడర్ వచ్చినా అంపైర్ అన్యాయంగా ఔట్ ప్రకటించడం దారుణమని, నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై అరగంట స్టేడియంలో అరుపులు, కేకలు మహారాష్ట్ర క్రీడాకారుల ఏడ్పులు కొనసాగాయి. అనంతరం అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయం అని ప్రకటించగా చాలామంది కబడ్డీ ప్రియులు అసహనం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర క్రీడాకారులు కోర్టులో బోరున విలపించారు. అంపైర్ నిర్ణయంతో హిమాచల్ ప్రదేశ్ ఫైనల్‌కు చేరింది. దీంతో శుక్రవారం హిమాచల్ ప్రదేశ్, హరియాణా ఫైనల్ ఆడనున్నాయి.

అన్యాయం చేశారంటూ రోదిస్తున్న మహారాష్ట్ర క్రీడాకారిణులు

మత్స్యకారుల అభ్యున్నతికి కేంద్ర నిధులు

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే : మత్స్య సంపద పెంపు, మత్స్యకారుల జీవనోపాదులకు గ్రీన్ క్లైమేట్ నిధులను పూర్తిగా వినియోగించాలని కలెక్టర్ బాలాజీ అధికారులకు స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. మత్స్యకారుల జీవనోపాదుల పెంపుదలకు కేంద్రం గ్రీన్ క్లైమేట్ ద్వారా 100 శాతం రాయితీతో నిధులు సమకూర్స్తోందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో ఒక్కొక్క యూనిట్ రూ.45,948ల విలువ చేసే 12 అలంకార చేపల పెంపక యూనిట్లను కోడూరు, నాగాయలంక మండలాల్లో నెలకొల్పాలన్నారు. రూ.19,404 చొప్పున విలువ చేసే 27 పీతల పెంపక యూనిట్లను ఇప్పటికే నెలకొల్పారని చెప్పారు. 2026- 27 ఆర్థిక సంవత్సరంలో మరో 500 యూనిట్ల పీతల పెంపకాన్ని, 100 యూనిట్ల సముద్ర నాచు పెంపకాలను గ్రౌండ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు తగ్గ కార్యాచరణ సిద్ధం చేసి లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయాలన్నారు. మత్స్య శాఖ జేడీ నాగరాజు, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డీఎఫ్‌వో సునీత, గ్రీన్‌క్లైమేట్ ఫండ్ రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ ఉష, జిల్లా సమన్వయకర్త ప్రభాకర్ పాల్గొన్నారు.

❖ కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోదాములను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. గోదాములకు వేసిన సీళ్లు, రికార్డులు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా ఏర్పాట్లు తదితరాలను పరిశీలించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని భద్రతా సిబ్బందికి సూచించారు.

ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించండి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించాలని కలెక్టర్ డీకే బాలాజీ స్పష్టం చేశారు. ఈ నెల 25న నిర్వహించుకోవాల్సిన జాతీయ ఓటర్ల దినోత్సవం సెలవు రోజైన ఆదివారం వచ్చిందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో 23వ తేదీనే 'నా ఇండియా.. నా ఓటు' అనే నినాదంతో ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు.

రూ.లక్షలు వెచ్చించారు.. లక్ష్యం మరిచారు

నిరుపయోగంగా గ్రామీణ వైద్యకేంద్ర భవనం

గ్రామాల్లో వైద్యం అందుబాటులో తెచ్చేందుకు గత ప్రభుత్వంలో రూ.18 లక్షలతో పమిడిముక్కలలో ప్రారంభించిన గ్రామీణ వైద్య కేంద్ర భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచింది. ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తిచేసి ప్రారంభించక పోవటంతో సౌకర్యాలు లేని గదిలో వైద్య కేంద్రం నిర్వహిస్తున్నారు. భవనం వినియోగంలో లేక రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన తలుపులు చెదలు పడుతున్నాయి. తమ గ్రామంలో అందరికీ అత్యవసర వైద్యం అందుతుందనే సదుద్దేశంతో భవన నిర్మాణానికి స్థలం ఉచితంగా ఇస్తే అధికారులు పట్టించుకోక పోవటంతో తమ దాతృత్వం నిరుపయోగమవుతోందని స్థలదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ శరాబందిరాజు మాట్లాడుతూ గతంలో మంజూరైన నిధులు చాలక గుత్తేదారులు పనులు అసంపూర్తిగా వదిలేశారన్నారు. ప్రస్తుతం అదనపు నిధులు మంజూరు కావటంతో కొద్ది రోజుల్లో పనులు పూర్తి చేసి.. త్వరలో వైద్య కేంద్రం ఆరంభించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. **- పమిడిముక్కల, న్యూస్‌టుడే**

స్వచ్ఛ భారత్.. స్వచ్ఛ ఈడుపుగల్లు



స్వచ్ఛభారత్- స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లో శుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా పరిసరాలను సైతం అందంగా తీర్చిదిద్ది ఆకర్షణీయంగా మారుస్తున్నారు. స్వచ్ఛ ఈడుపుగల్లులో భాగంగా గ్రామంలోకి ప్రవేశించే ముందు విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారి పక్కనే ఐ లవ్ ఈడుపుగల్లు అని విద్యుత్తు దీపాలతో బోర్డు ఏర్పాటు చేశారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం గోడలపై చక్కగా బొమ్మలు వేశారు. **- ఈనాడు, కృష్ణా**

'జన్మభూమి రుణం తీర్చుకోవాలి'

సూర్యనారాయణకు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

పెదపారుపూడి: జన్మభూమి కన్నతల్లి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కామినేని హాస్పిటల్, ఓసీటీఎల్ ఛైర్మన్ కామినేని సూర్యనారాయణ అన్నారు. స్వగ్రామమైన జమీదింటకుర్రులో గురువారం కామినేని హాస్పిటల్ ఎండీ కామినేని శశిధర్‌తో కలసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులు పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. తన విద్యాభ్యాసం జమీదింటకుర్రులో చేశానని, గ్రామంలో రామాలయం గుడి, రోడ్లు, మరియమ్మ గుడి వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. ఏటా గ్రామానికి వచ్చి గ్రామస్థులతో గ్రామ అభివృద్ధిపై చర్చిస్తానని తెలిపారు. అభివృద్ధి పనులను గ్రామంలోని కొల్లి పూర్ణ ప్రసాద్ ద్వారా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఎవరికైనా అనారోగ్య సమస్యలు వస్తే కామినేని హాస్పిటల్‌లో ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామ సచివాలయం సందర్శించారు. గుడిలో పూజలు చేశారు. కొల్లి పూర్ణ ప్రసాద్, సర్పంచి పునుకొల్లు శివరాం ప్రసాద్, ఎన్‌ఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ పునుకొల్లు రాజశేఖర్, శిరిపురపు శంకర్, జాస్తి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గుంత.. ఆదమరిస్తే అంతే ఇక!

కంకిపాడు మండలం ఉప్పులూరు నుంచి ఈడుపుగల్లు వెళ్లే రహదారిలో రైవస్ కాలువ పైవంతెన ప్రారంభంలో రోడ్డు ధ్వంసమై పెద్ద గొయ్యిలా ఏర్పడింది. వంతెన దిగే సమయంలో రక్షణ కూడా లేకపోవడంతో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కంకిపాడు నుంచి గన్నవరం వెళ్లే మార్గం కావడంతో నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తాయి. అలాంటి ఈ మార్గంపై అధికారులు దృష్టి సాగించి గుంతకు మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- ఈనాడు, కృష్ణా**

బాలికపై అఘాయిత్యం.. పోక్సో కేసు

గుణదల(పటమట), న్యూస్‌టుడే: ప్రేమ పేరుతో బాలికకు దగ్గరైన యువకుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడిన ఘటన మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్రీస్తురాజపురంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... క్రీస్తురాజపురానికి చెందిన 15 ఏళ్ల బాలిక 8వ తరగతి చదువుతోంది. ఇంటి సమీపంలో ఉండే వసంత్ ప్రేమిస్తున్నానని మభ్యపెడుతూ పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక పాఠశాలకు తరుచూ వెళ్లకపోవడం గమనించి గత నెలలో ఆమె తల్లి హనుమాన్‌పేటలోని చైల్డ్ హోమ్‌కు పంపారు. అక్కడ సభ్యులకు బాలిక జరిగిన విషయం తెలిపింది. దీంతో హోమ్ సభ్యులు మాచవరం పోలీసులకు సమాచారం అందించారు. మాచవరం పోలీసులు వసంత్‌పై పోక్సో కేసు నమోదు చేశారు.

'రిమ్మనపూడి అభివృద్ధికి సహకరిస్తా'


పంచాయతీ సిబ్బందికి ప్రింటర్ అందిస్తున్న నందకిషోర్

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే : పామర్రు నియోజకవర్గంలోని రిమ్మనపూడి గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తానని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఛైర్మన్ కంచర్ల నందకిషోర్ అన్నారు. గురువారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు అధ్యక్ష పదవి వచ్చిన కారణంగా గ్రామ ప్రజలు చూపిన ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. ఇప్పటికే ప్రజావసరాలు తెలుసుకున్నానని.. రోడ్లు, ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుతో పాటు వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం కోసం మెగా వైద్య శిబిరాలు నిర్వహించాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అమెరికాలో స్థిరపడిన తెలుగు ప్రజలకు సమస్య వస్తే 1888 డయల్ చేస్తే తమ సంస్థ తరఫున సహకారం అందిస్తారని చెప్పారు. అనంతరం పంచాయతీకి ప్రింటర్ బహూకరించారు. తుమ్మల శేషుబాబు, ఉప్పలపాటి సూర్యకుమార్, రాజా, కంచర్ల శేషగిరిరావు, మరీదు దుర్గా, తుమ్మల వెంకట్ పాల్గొన్నారు.

రేపటి నుంచి కృష్ణా వర్సిటీ మహిళా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు, వర్సిటీ జట్టు ఎంపిక ఈ నెల 24, 25 తేదీల్లో నందిగామలోని కేవీఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ రాయప్ప తెలిపారు. అంతర్ కళాశాలల పోటీలో తలపడే జట్లు మూడు సెట్ల అర్హతా పత్రాలతోపాటు గుర్తింపు కార్డులతో 24న ఉదయం 9 గంటలకు కళాశాలలో హాజరవ్వాలన్నారు. జట్టు లేకుండా వ్యక్తిగతంగా వర్సిటీ జట్టు ఎంపిక పోటీలో పాల్గొను క్రీడాకారిణులు అదే రోజు ఉదయం 11 గంటలకు తగు అర్హతా పత్రాలతో హాజరవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 99080 83434 నంబరులో సంప్రదించాలన్నారు.

పుస్తకాల పంపిణీ నేడు

ఈనాడు డిజిటల్, అమరావతి : వసంత పంచమిని పురస్కరించుకుని శుక్రవారం కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి డా.చంద్రశేఖర్ పెమ్మసాని ప్రేరణతో పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు విజయవాడ డివిజన్ తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ ఎం.నరసింహస్వామి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. నాలుగు, అయిదో తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు నీతి కథలు, తపాలా బిళ్లల సేకరణకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ప్రతి పుస్తకంతో పాటు మంత్రి సందేశంతో కూడిన పోస్టుకార్డును అందించనున్నట్లు తెలిపారు. జ్ఞానపోస్ట్ ద్వారా విద్య, సాంస్కృతిక, సామాజిక, ధార్మిక పుస్తకాలను తక్కువ ధరలకు పంపించవచ్చని, ఈ సేవ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

144 కిలోల గంజాయి స్వాధీనం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు పోలీసులు గురువారం అరెస్టు చేశారు. విశాఖపట్నం నుంచి బెంగళూరు, చెన్నైకు గంజాయిని లారీలో తరలిస్తున్న ముఠాను ముందస్తు సమాచారంతో జిల్లా ఈగల్‌టీంతో కలిసి పోలీసులు పట్టుకున్నారు. పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారి నుంచి 144 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తరలించేందుకు వినియోగించిన లారీని సీజ్ చేశారు. నిందితులు బషీర్, దుర్గాప్రసాద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
విజయవాడ జోనల్ ఆఫీస్:- డోర్ నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

స్వాధీనతా ప్రకటన

M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది **9-11-2022** యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్**గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు **శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** వద్ద మా రిజిస్టర్డు ఆఫీసును కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. జోనల్ కార్యాలయం చిరునామా : **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం:- 29-37-141, II అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ-520002** మరియు అధీకృత అధికారి చిరునామా, **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం:-25/300, 301, ICICI బ్యాంక్ ఎదురుగా, బుట్టాయిపేట, మచిలీపట్నం-521001, కృష్ణా జిల్లా మరియు గుడివాడ బ్రాంచ్,** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింది ఆస్తిని తేది 20 జనవరి 2026 న స్వాధీనపర్చుకున్నారు.

ఋణగ్రహీత & హామీదారుల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) **యేల్చూరి వేణు గోపాలరావు, తండ్రి: సుబ్బయ్య,** హొండా, డి.నెం. 17-542, ఫ్లాట్ నెం 302, సాయి ఉపోదయ టవర్స్, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) **యేల్చూరి సత్యవతి, భర్త: వై. వేణు గోపాల్ రావు,** డి.నెం. 17-542, ఫ్లాట్ నెం 302, సాయి ఉపోదయ టవర్స్, గుడివాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3) **ఆలమూరి రాఘవేంద్ర ప్రసాద్, తండ్రి: సుబ్రహ్మణ్యేశ్వరరావు,** డి.నెం. 9-393, ఫ్లాట్ నెం: 503, బాలాజీ టవర్స్, గుడివాడ, పిన్‌కోడ్ - 521301. 4) **ఆర్. వెంకటప్పారావు, తండ్రి: రామోహనరావు,** డి.నెం.1-99, గురివిందగుంట, పెదపరపూడి మండలం, కృష్ణా జిల్లా-521263.	రుణ ఖాతా నెం. GUDVDTF1602260004 & GUDVDTF1704150001 రిఫరెన్స్ క్రింద చెల్లించవలసిన మొత్తం బకాయి రూ. **82,50,543/-** (అక్షరాల ఎనభై రెండు లక్షల యాభై వేల ఐదు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) **డిమాండ్ నోటీసు తేది: 24.09.2025**

శ్రీ యేల్చూరి వేణు గోపాలరావు గారికి చెందిన షెడ్యూల్ ఆస్తి వివరములు :

కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ జిల్లా, గుడివాడ మున్సిపల్ ఏరియా, 2వ వార్డు, గుడివాడ గ్రామం, ఆర్.యస్.నెం. 88/2a 1a, సమీప డోర్ నెం. 2/189-1, విస్తీర్ణం 172.22 చ॥గ॥ల లేదా 144 చ॥మీ॥ల ఖాళీ ఇంటి స్థలం. **హద్దులు: తూర్పు:** 5 అ॥ల వెడల్పు దారి, **దక్షిణం:** మున్సిపల్ బజార్; **పడమర:** కందూరి ఆంజనేయులు, **ఉత్తరం:** మాటూరి విజయ లక్ష్మి యొక్క స్థలం.

పైన తెలిపిన ఆస్తి 172.22 చ॥గ॥ల లేదా 144 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. (గుడివాడ యస్.ఆర్.ఒ., డాక్యుమెంట్ నెం. 5063/2015 ప్రకారం ఆస్తి)

సాధారణ ప్రజానీకమంతటికీ ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై SFL యొక్క అధీకృత అధికారి చట్టబద్ధ లాంఛనాత్మక స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీస్ అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని ఇతరులు SFL యొక్క లిఖితపూర్వక ముందస్తు అనుమతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే ఇతర విధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవీ జరుపరాదు / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 20.01.2026, ప్రదేశం : మచిలీపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

మచిలీపట్నం

● మచిలీపట్నం ● పెడన

టమాట 18, వంగ 26, బెండ 32, పచ్చి మిర్చి 35, కాకర 40, క్యాబేజీ 20, క్యారెట్ 32, దొండ 42, బంగాళదుంప 23 ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 32, దోస 36, సొర 10, అరటికాయ 7,6, చిక్కుళ్లు 25, బీర 25, చామదుంప 26, మునగ 12/10, కంద 46, బీట్‌రూట్ 26, కీరదోస 30, బీన్స్ 60, క్యాప్సికం 60, అలసందలు 30, చిలకడదుంప 32, కొత్తిమీర 12/06, పుదీనా 15/05 శుక్రవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. **ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎస్టేట్ అధికారిని ఫోన్ 91823 61295లో సంప్రదించవచ్చు.** - **న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)**

సినిమాలు

రేవతి : భర్త మహాశయులకు విజ్ఞప్తి
మినీరేవతి : అనగనగా ఒక రాజు
సిరికృష్ణ : మన శంకరవరప్రసాద్
సిరివెంకట్ : రాజాసాబ్

ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

పెడన, పెడన గ్రామీణం : మండలంలోని కొప్పల్లి, చెన్నూరు గ్రామాల్లో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ రెండు చోట్ల 162 పశువులకు చికిత్స అందించినట్లు ఆ శాఖ పెడన ఏడీ డా.కొనకళ్ల బాబూరావు చెప్పారు. ఈనెల 31 వరకు గ్రామ స్థాయిలో వైద్య సేవలు నిర్వహిస్తామని తెలిపారు. పశుపోషకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా.బాబూరావు సూచించారు. వెటర్నరీ సర్జన్ డా.మీర్ అల్తాఫ్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ★ మచిలీపట్నంలోని మూడు స్తంభాల కూడలి నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే రహదారి పక్కన వేసిన చెత్తను తొలగించక పోవడంతో స్థానికులు, రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వారు స్పందించి సిబ్బందిని పంపి చెత్తను తీయించారు.

★ నగరంలోని చిలకలపూడి కూడలి సమీపంలో రోడ్డు పక్కనున్న పబ్లిక్ కుళాయి ట్యాప్ పాడైపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. ఈ సమస్యను స్థానికులు 'మేమున్నాం. . మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. వారు స్పందించి సిబ్బందిని పంపించి కొత్త ట్యాపు ఏర్పాటు చేయించారు. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

అన్న క్యాంటీన్ పరిశీలన

పెడన, న్యూస్‌టుడే: పెడనలోని అన్న క్యాంటీన్‌ను, పట్టణ అన్న క్యాంటీన్ సలహా కమిటీ ఛైర్‌పర్సన్ మట్టా శివపావని గురువారం సందర్శించారు. క్యాంటీన్‌లో పరిశుభ్రత, ఆహార నాణ్యత, సందర్శకులతో సిబ్బంది ప్రవర్తన తదితర అంశాలు పరిశీలించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనానికి ఎంత మంది వస్తున్నారన్న దానిపై అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్‌కు వచ్చే వారితో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. కమిటీ మెంబర్ కన్వీనర్, మున్సిపల్ ఏఈ రామాంజనేయులు, మట్టా నాని తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన రాకపోకలు.. ట్రాఫిక్ తిప్పలు

మచిలీపట్నం కార్పొరేషన్, పెడన, న్యూస్‌టుడే

బందరు: నాయర్ బడ్డీసెంటరుకు వెళ్లే దారిలో రద్దీ

గతంతో పోల్చుకుంటే బందరు నగరానికి రాకపోకలు పెరిగాయి. దీంతో రోజు రోజుకు రద్దీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సమయాలతో సంబంధం లేకుండా వాహనాలు బారులు తీరుతున్నాయి. వీటిని క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుంటున్నా సమస్య పరిష్కారం కాకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రహదారిపైనే వాహనాలు.. కోనేరు సెంటరు నుంచి పెడన వెళ్లే రోడ్డుతో పాటు రామానాయుడుపేట, రైతుబజారు, చలరాస్తా సెంటరు, కోటవారి తుళ్ల సెంటరు తదితర ప్రాంతాల్లో రహదారిపై నిలిచిన వాహనాలు కదలక పోవడంతో ట్రాఫిక్ పెరుగుతోంది. ఆయా ప్రాంతాల్లో రోడ్ల పక్కన ఆటోలు, వాహనాలు నిలపడం రద్దీకి కారణమవుతోంది. కోనేరు సెంటరు చుట్టే సమస్య ఎక్కువగా ఉంటుంది. దుకాణదారులు, వివిధ ప్రాంతాలకు వెళ్లే వారు కార్లను కూడలిలో పార్కింగ్ చేసి వెళ్తున్నారు. పోర్టు రోడ్డులో కూడా ఆటోలు, ఇతర వాహనాలు నిలిపేస్తున్నారు. పోలీసులు ఇటీవల ఆ ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేసినా సమస్య అలానే ఉంది. వివిధ దుకాణాలకు సరకుల లోడుతో వచ్చే వ్యాన్లు, లారీలను కూడా సందుల్లో నిలిపేస్తున్నారు. బస్టాండ్ కూడలి, రైతుబజారు, చలరాస్తా సెంటరు వద్ద అదే పరిస్థితి నెలకొంది. బస్టాండ్ నుంచి ఇటీవల వరకు ప్రతి రోజూ 25 వేల మంది రాకపోకలు సాగిస్తే స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చాక 30 వేలు దాటింది. ఇతర కూడళ్ల నుంచి రోజూ 7 నుంచి 8 వేల మంది ప్రయాణిస్తే ప్రస్తుతం 10 నుంచి 12 వేలకు చేరింది. ఇలా క్రమేపీ రద్దీ పెరిగిపోతోంది.

నగరంలోని డివిజన్లు	50
జనాభా	2 లక్షలు
ప్రధాన కూడళ్లు	12

పెడనలోనూ అంతే.. పెడన పట్టణంలోని బంటుమిల్లి రోడ్డు నుంచి బస్టాండ్ సెంటరు వరకు నెలకొనే ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఇరుకు రహదారి కావడంతో వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఉదయం వేళ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలతో ఆ మార్గం కిక్కిరిసిపోతోంది. పెడన నుంచి గూడూరు వెళ్లే రోడ్డు మలుపు తిరిగే ప్రాంతంలో కూడా ఇదే పరిస్థితి. అంతంతమాత్ర రహదారుల్లో వాహనాలు నిలిపేయడంతో సమస్య ఏర్పడుతోంది. ఇప్పటికైనా అధికారులు సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సజావుగా జేఈఈ మెయిన్స్

అభ్యర్థులను తనిఖీ చేస్తున్న అధికారి

పెడన, న్యూస్‌టుడే: నందమూరు వాసవీ ఇంజినీరింగ్ కళాశాల కేంద్రంలో జేఈఈ మెయిన్స్ రెండోరోజు సజావుగా జరిగాయి. రెండు షిఫ్ట్‌లో మొత్తం 358 మందికి 352 హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డా.బి.ఆర్.ఎస్.రెడ్డి చెప్పారు. ఈ ప్రాంతంలో సరైన సౌకర్యాలు లేవని అభ్యర్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభయ్యే షిఫ్ట్ అభ్యర్థులు మరింత అవస్థలు పడుతున్నారు.

యోగాతో ఏకాగ్రత సాధ్యం

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, వేదికపై అధికారులు

పెడన, న్యూస్‌టుడే : యోగాతో ఏకాగ్రత పెంపొందుతుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక జ్ఞాన కోటయ్య జడ్పీ హైస్కూల్లో గురువారం నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత దేశ వ్యాప్తంగా యోగాకు ప్రాముఖ్యం పెరుగుతోందని చెప్పారు. విద్యార్థులు ప్రతి రోజు కనీసంగా ఒక గంట యోగా సాధన చేయాలని సూచించారు. పెడన ప్రాంతంలో యోగాను విస్తృతం చేస్తోన్న మానవతా స్వచ్ఛంద సంస్థను ఎమ్మెల్యే అభినందించారు. ప్రతి గురువారం హైస్కూల్లో నిర్వహిస్తామని మానవత సంస్థ పెడన శాఖ అధ్యక్షుడు పేరిశెట్టి నాగరవి చెప్పారు. కార్యక్రమంలో డీవైఈవో శేఖర్ సింగ్, న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, ఎంఈవోలు సలోమి, హరినాథ్, హెచ్ఎం లంక ఇందిర తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల ధర్నా

సచివాలయ ఉద్యోగుల నినాదాలు

పెడన : పెడన శానిటరీ కార్యదర్శి గంటా రామకృష్ణపై మున్సిపల్ కమిషనర్ డి.కొండయ్య వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సచివాలయ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. శానిటరీ కార్యదర్శిని రాజమహేంద్రవరం ఆర్డీఎంఏకు సరెండర్ చేయాలన్న ప్రతిపాదన గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో అజెండాకు వచ్చింది. అయితే దీన్ని కౌన్సిల్ పెండింగ్‌లో ఉంచింది. దీనిపై సమాచారం అందుకున్న జేఏసీ నాయకులు పెడన వచ్చి ధర్నా చేపట్టారు. శానిటరీ కార్యదర్శిని క్లాస్-4 ఉద్యోగి అంటూ కమిషనర్ మాట్లాడడం ఏంటని ధ్వజమెత్తారు. కమిషనర్ వైఖరిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. సమాచారం అందుకున్న పోలీసులు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి పరిస్థితి సమీక్షించారు.

కుటుంబ సర్వే నుంచి మినహాయింపు ఇవ్వండి

జేసీ నవీన్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : ఏకీకృత కుటుంబ సర్వే నుంచి తాత్కాలిక మినహాయింపు ఇవ్వాలని కోరుతూ గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘ నాయకులు జేసీ ఎం.నవీన్‌ను గురువారం కలిసి వినతి పత్రం అందించారు. ప్రస్తుతం ఈ- పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని, గడువులోపు ఆ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉన్నందున అప్పటి వరకు కుటుంబ సర్వేకి మినహాయింపు ఇవ్వాలన్నారు. సంఘ నాయకులు వి.సోమశేఖర్, సత్యదేవ్, ప్రసన్న కుమార్, అలీ, వై.నాగేశ్వరరావు, తేజ, భవానీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌వోసీ.. పరిహారం చెల్లించాలని తీర్పు

మచిలీపట్నం కార్పొరేషన్ : ఎన్‌వోసీతో పాటు పరిహారం కూడా చెల్లించాలని మచిలీపట్నం వినియోగదారుల కమిషన్ గురువారం తీర్పు చెప్పింది. గుడ్లవల్లేరు మండలం విన్నకోటకు చెందిన కోటప్రోలు ఆదినారాయణ గుడివాడలోని చోడమండలం ఫైనాన్స్ కంపెనీ బ్రాంచిలో ట్రాక్టర్ కొనుగోలు నిమిత్తం రుణం తీసుకున్నారు. రుణం చెల్లించిన తర్వాత కూడా వివిధ కారణాలతో నో అబ్జెక్షన్ ధ్రువపత్రం ఇవ్వకుండా జాప్యం చేయడంతో మచిలీపట్నానికి చెందిన న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ, మద్దాల సువర్ణరాజు ద్వారా బాధితుడు వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న పిమ్మట ఫిర్యాదుదారు రుణం మొత్తం చెల్లించినందున అతనికి ఎన్‌వోసీ ఇవ్వాలని, మానసిక వేదన కలిగించినందుకు రూ.25 వేలు, ఇతర ఖర్చులకు రూ.10 వేలు కలిపి మొత్తం రూ.35 వేలు అదనంగా చెల్లించాలని కమిషన్ అధ్యక్షుడు చింతలపూడి కిషోర్ కుమార్, సభ్యురాలు శ్రీలక్ష్మి రాయల తీర్పు వెలువరించారు.

తెలుగు భాషకు వెలుగు దీపం

మచిలీపట్నం: రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేస్తూ..

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమానికి వెలుగు దీపం గిడుగు వెంకట రామ్మూర్తి అని మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజరు టి.పెద్దిరాజు అన్నారు. వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సంస్థ కార్యాలయంలో రామ్మూర్తి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యానికి వైతాళికులు అని చెప్పుకోదగ్గ వారిలో గిడుగు కూడా ఒకరన్నారు. భాషా వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు చందమామ బాబు, ప్రతినిధులు కంచనపల్లి కృష్ణమోహన్‌రావు, ఆర్వి వసంతరావు, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధి అప్పినేడి పోతురాజు తదితరులు ఆయన సేవలను కొనియాడారు.

లక్ష్మీపురం పల్లెపాలెంలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పల్లెపాలెం(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో గిడుగు వెంకట రామ్మూర్తి వర్ధంతి, మాడపాటి హనుమంతరావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సేవలను విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.వి.ప్రసాద్, ఉపాధ్యాయులు కొప్పినిడి సూర్యప్రకాష్, యేసుపాదం, విజయ్‌కుమార్, మురళీకృష్ణ, ప్రభ, రేఖ, దుర్గాజ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నియంత్రణకు ముందస్తు చర్యలు

నడుపూరులో షెడ్ పరిశీలిస్తున్న ఎంపీడీవో

పెడన, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అరుణ కుమారి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కొంకేపూడి, నడుపూరు పంచాయతీల్లో గురువారం పర్యటించిన ఆమె తాగునీటి పథకాల పనితీరు, చెరువుల్లో నీటి నిల్వలు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల పనితీరుపై సమీక్షించారు. ప్రస్తుతం కాలువల్లో నీటి ప్రవాహం ఉన్న నేపథ్యంలో మోటార్లతో చెరువులను నింపాలని సూచించారు. ఈ గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల పనితీరును ఎంపీడీవో సమీక్షించారు. పంచాయతీ కార్యదర్శి రఫీకుద్దీన్, షేక్ కరీముల్లా సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహనాలతో రాకపోకలకు ఆటంకం

స్థానిక డీమార్టు సమీపంలోని మాల్ ఎదుట రహదారి పక్కన ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసి వదిలేస్తున్నారు. బైపాస్ రోడ్డు కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. అలాంటి మార్గంలో ఇలా నిలిపేయడంతో ఆ ప్రాంతవాసులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే ప్రాంతంలో మలుపు ఉండటం, అక్కడ పలు ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

రూ.55.11 లక్షల నిధులకు కౌన్సిల్ ఆమోదం

పెడన, న్యూస్‌టుడే

సభాధ్యక్ష స్థానంలో ఛైర్‌పర్సన్, పక్కన అధికారులు

మున్సిపల్ ప్రజారోగ్య విభాగానికి ఒకేసారి రూ.55.11 లక్షలను కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానించింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఛైర్‌పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో అజెండాలోని అంశాలపై సభ్యులు చర్చించారు. పనితీరులో వెనుకంజలో ఉన్న ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ సభ్యులు పలు అంశాలను ఆమోదించారు.

✷ పుర వీధుల్లో పేరుకుంటున్న చెత్తను త్వరితగతిన కంపోస్ట్ యార్డ్‌కు తరలించేందుకు అవసరమైన ట్రాక్టర్ లోడర్ కొనుగోలుకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.23 లక్షలు కేటాయించారు. దీని ద్వారా వీధులు పరిశుభ్రత సాధ్యపడుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

✷ ట్రాక్టర్లు, ట్రయలర్ల కొరత నేపథ్యంలో కొత్తగా రెండింటి కొనుగోలుకు మరో రూ.24 లక్షలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో కొనుగోలు చేసేందుకు కౌన్సిల్ అనుమతించింది. ఇంటింటా చెత్త సేకరణకు రూ.4.90 లక్షలతో 19 పుష్కార్టులు, రూ.3.21 లక్షలతో పుష్‌కార్టులు బిన్స్ కొనుగోలుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సదుపాయాలతో పారిశుద్ధ్య వ్యవస్థ సమగ్ర ప్రక్షాళన సాధ్యపడుతుందని కౌన్సిల్ అభిప్రాయపడింది.

పెండింగ్‌లో శానిటరీ కార్యదర్శి అంశం

మున్సిపల్ 1వ సచివాలయ శానిటరీ కార్యదర్శి గంటా రామకృష్ణను రాజమహేంద్రవరం ఆర్డీఎంఏకు సరెండర్ చేయాలన్న అంశాన్ని కౌన్సిల్ పెండింగ్‌లో ఉంచింది. కమిషనర్ కొండయ్య, శానిటరీ కార్యదర్శుల మధ్య ఇటీవల వివాదం జరిగిన నేపథ్యంలో ఈ అంశం కౌన్సిల్‌కు వచ్చింది. దీనిపై వైస్ ఛైర్మన్ ఎండీ ఖాజా మాట్లాడుతూ.. శానిటరీ కార్యదర్శిపై కమిషనర్ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని.. ఈ అంశం కౌన్సిల్‌కు సంబంధం లేదన్నారు. అయితే తాను సస్పెన్షన్ మాత్రమే చేయగలనని సదరు కార్యదర్శిని సరెండర్ చేసే అధికారం లేదని కమిషనర్ వివరణిచ్చారు. దీనిపై తుది నిర్ణయం తీసుకోలేదని అంశాన్ని పెండింగ్‌లో ఉంచామని ఛైర్‌పర్సన్ తెలిపారు.

✷ సచివాలయాల్లో కంప్యూటర్లు పనిచేయక ఇబ్బందిగా ఉందని వైస్ ఛైర్మన్ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. త్వరలో నూతన కంప్యూటర్లు సమకూరుతాయని ఏఈ రామాంజనేయులు వివరణనిచ్చారు. కౌన్సిలర్లు చంద్రబాబు, జయేశ్, శివపావని, అఫ్సర్ జహా, కోఆప్షన్ సభ్యుడు మున్నా తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ పగిలింది.. సమస్య తెచ్చింది

నగరంలోని వెంకటేశ్వర థియేటర్ సమీపంలో డివైడర్ పగిలిపోయి ఇనుప చువ్వలు రోడ్డుపైకి చొచ్చుకొచ్చాయి. ఆ ప్రాంతంలో మలుపు ఉండటంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. కోనేరు సెంటరుతో పాటు గొడుగుపేట, రాజుపేట తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారితో ఆ మార్గం రద్దీగా ఉంటోంది. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా శరీరంలోకి వెళ్లే అవకాశం ఉంది. సమస్య ఎప్పటి నుంచో ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)**

ప్రతిభ పాటవ పోటీల్లో సత్తా

గెలుపొందిన వారితో ఉపాధ్యాయులు

పెడన, న్యూస్‌టుడే: ఈ నెల 26న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం పెడనలో నియోజక వర్గ స్థాయి ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. స్థానిక బంగ్లాస్కూల్లో వ్యక్తిత్వ వికాసం, వక్తృత్వం, బొమ్మలు గీయడం విభాగాల్లో పోటీలు ఏర్పాటు చేశారు. వీటిల్లో బి.మల్లిక (కళాంజలి హైస్కూలు), రమాదేవి (విజయానంద డిగ్రీ కళాశాల), జగదీశ్ వర్మ (విశ్వభారతి), ఎస్.కె ఇబ్రహీం(కళాంజలి) విజేతలుగా నిలిచారు. వీరు శుక్రవారం మచిలీపట్నం లేడి యాంప్తిల్‌లో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో సలోమి చెప్పారు.

ప్రతి పనిలో నిబంధనలు పాటించాలి

గూడూరు, న్యూస్‌టుడే: ఉపాధి పథకంలో చేపట్టే ప్రతి పని నిర్దేశించిన నిబంధనల మేరకు ఉండాలని ఎంపీపీ సంగా మధుసూదనరావు, డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహ స్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో 2024- 25లో చేపట్టిన పనులకు సంబంధించి గురువారం గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. సర్పంచి లింగం సులోచనారాణి, ఎంపీడీవో శైలజా కుమారి, ఏపీడీ రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ఉద్యమాలు

రాష్ట్ర కౌన్సిలర్లుగా ఎన్నికైన వారితో నాయకులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే : ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు అనేక ఉద్యమాలు చేసిన ఘనత ఏపీఎన్‌జీవోస్ అసోసియేషన్‌ది అని సంఘ జిల్లా అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాసరావు అన్నారు. మచిలీపట్నంలోని సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. సంఘ జిల్లా కార్యదర్శి సీతారామయ్య, కోశాధికారి శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ యూనిట్లకు చెందిన నాయకులను స్టేట్ కౌన్సిలర్లుగా ఎన్నుకున్నారు. మచిలీపట్నానికి చెందిన కె.ప్రసాదరావు, వి.సుధాకర్, కె.దినేష్ తేజ, ఎం.శ్రీహరిబాబ్జి, బీవీ కృష్ణ, ఘంటసాల కృష్ణమోహన్ (చల్లపల్లి), కె.విజయకుమారి (పామర్రు), వీవీవీ సత్యనారాయణ (ఉయ్యూరు), జి.ఓంకార్‌నాథ్ నాగేశ్వరరావు (కంకిపాడు)లను సంఘ రాష్ట్ర కౌన్సిలర్లుగా నియమించారు. అనంతరం వీరిని పలువురు నాయకులు సత్కరించి అభినందనలు తెలిపారు.

భూసారం పెంపునకు కృషి

జింక్ పంపిణీ చేస్తున్న కూటమి నేతలు, అధికారులు

చిన్నాపురం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : భూసారం పెంపునకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని అన్నారు. గురువారం చిన్నాపురంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జింక్ ఉచిత పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందులో నాని మాట్లాడుతూ జింక్ పౌడర్‌ను ఆకులపై చల్లుకునేందుకు 560 కిలోలు, ముడి జింక్ రూపంలో 1800 కిలోలు మచిలీపట్నం మండలంలోని రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ కె.నాగేంద్రరావు, సర్పంచి కాగిత గోపాలరావు, పీఏసీఎస్ ఛైర్మన్ పినిశెట్టి నిరంజనరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు అవగాహన అవసరం

మాట్లాడుతున్న ఆంజనేయులు, పక్కన నాయకులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : గ్రామీణ వైద్యులు ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహనతో ఉంటూ ప్రథమ చికిత్స సేవలందించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బీఆర్ ఆంజనేయులు అన్నారు. నగరంలోని ఓ వేడుక మందిరంలో గురువారం నిర్వహించిన సదస్సులో అక్కినేని ఆసుపత్రి వైద్యుడు అక్కినేని మణితో పాటు వివిధ విభాగాల వైద్యులు పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రథమ చికిత్స అందించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సకాలంలో సంబంధిత విభాగ ఆసుపత్రులకు పంపించడం తదితర అంశాలను వివరించారు. నాయకులు నందగోపాల్, డేవిడ్‌రాజు, పీఎస్ఐ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థానం

విద్యార్థులతో పాఠం చదివిస్తున్న రాజేంద్రప్రసాద్

గూడూరు, న్యూస్‌టుడే : విద్యతోనే వ్యక్తి ఉన్నత స్థానం సాధ్యమని డైట్ కళాశాల అధ్యాపకుడు మద్ది బాబూరాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మండల పరిధిలోని కంకటావ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులతో పాఠాలు చదివించి, వారి పఠనాసక్తి, విద్యాప్రమాణాలను పరిశీలించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెచ్ఎంలు వి.రోహిణి, కె.పోతురాజు పాల్గొన్నారు.

ఇళ్లు పూర్తి కావు.. అవస్థలు తీరవు

న్యూస్‌టుడే, బంటుమిల్లి

బురదమయంగా కాలనీ రోడ్డు

మండల కేంద్రం బంటుమిల్లిలో సుమారు 620 ప్లాట్లతో ఏర్పాటు చేసిన కాలనీలో మౌలిక వసతులు లేకపోవడంతో లబ్ధిదారులకు తిప్పలు తప్పడం లేదు. గత వైకాపా ప్రభుత్వం ఆర్భాటంగా చెరువు భూములను సేకరించి బంటుమిల్లి, రామన్నమోడి, మల్లేశ్వరం, ముల్లపర్రు, ముంజులూరు పలు గ్రామాల్లో లబ్ధిదారులకు కేటాయించింది. ఇళ్లు నిర్మించకపోతే స్థలాలు వెనక్కి తీసుకుంటామని హెచ్చరించడంతో లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించారు. 120 నివాసాలు మాత్రమే పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి.

మెరక చేయకుండా వదిలేసి.. : చెరువు భూములు కావడంతో దానికి తోడు పూర్తి స్థాయిలో మెరక చేయలేదు. కాలనీల్లో రోడ్లు మురుగు కాలువ కంటే కాలనీ దిగువ ఉండడంతో బురదమయంగా దర్శనమిస్తున్నాయి. తాగునీటి సదుపాయం లేదు. బోర్లు వేసిన నీళ్ల రాకపోవడంతో పలువురు లబ్ధిదారులు అద్దె ఇళ్లలోనే నివాసం ఉంటున్నారు. అధికారులు, పాలకులకు కాలనీ వాసులు అనేక సార్లు అర్జీలు ఇచ్చి మొర పెట్టుకున్న సమస్య పరిష్కారం కావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

నిత్యాన్నదానానికి విరాళం

దాత దుర్గాప్రసాద్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి పోరంకికి చెందిన దోనేపూడి దుర్గాప్రసాద్ రూ.లక్ష విరాళాన్ని గురువారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ మేరకు దేవస్థానం ఏఈవో వెంకటరెడ్డి వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

పేద మహిళలకు ప్రభుత్వ పథకాలు

ఈ-నారీ లక్ష్యాలు వివరిస్తున్న కృష్ణంరాజు

పెనమలూరు, న్యూస్‌టుడే : ఈ- నారీల ద్వారా గ్రామ స్థాయిలోని ప్రతి పేద మహిళకు ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల వెలుగు ఏపీఎం జి.కృష్ణంరాజు తెలిపారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం ఈ-నారీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల మహిళ సమాఖ్య కార్యదర్శి ఫర్హానా, వీఏవోలు, ఈ-నారీలు పాల్గొన్నారు.

వీరమ్మ తల్లి తిరునాళ్లు సజావుగా నిర్వహించాలి

అధికారులు, ఆలయ కమిటీతో సమీక్షిస్తున్న తహసీల్దార్ సురేష్ కుమార్

ఉయ్యూరు, ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే : ఉయ్యూరులో ఈ నెల 28 నుంచి ప్రారంభమయ్యే శ్రీవీరమ్మ తల్లి తిరునాళ్లు సజావుగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఉయ్యూరు తహసీల్దారు సురేష్ కుమార్ సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గురువారం తిరునాళ్ల ఏర్పాట్లపై వివిధ శాఖాధికారులు, ఆలయ కమిటీ ప్రతినిధులతో ఆయన సమీక్షించారు. ప్రధానంగా పారిశుద్ధ్య చర్యలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్తు సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పోలీసులు ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అలాగే పురపాలక సంఘం పట్టణంతో పాటు ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్య చర్యల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అగ్నిమాపక శాఖ సైతం తమ సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. కమిషనరు జె.రామారావు, ఎంపీడీవో శేషగిరిరావు, ఎస్సైలు కె.మల్లికాసులు, టి.లోకేశ్వరి, అగ్నిమాపకాధికారి రవితేజ, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

సౌరశక్తి వినియోగం.. బహుళ ప్రయోజనం

కంకిపాడు, పెనమలూరు, ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే

సౌరశక్తిని సద్వినియోగం చేసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు స్పందన లభిస్తోంది. వచ్చే మూడేళ్లలో ఒక్కో నియోజకవర్గంలో 10 వేల ఇళ్లకు సౌర విద్యుత్తు అందించాలనే లక్ష్యంగా ప్రజలకు దీనిపై అవగాహన కల్పిస్తున్నారు. గతంలో రాయితీ, రుణం పొందడానికి సంబంధిత కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. దీని నివారణకు ప్రభుత్వ అధీకృత 'వెండర్స్'కు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఫోన్ చేసిన 24 గంటల్లోనే ఇంటి కొచ్చి అనుకూలమైన ప్లాంట్ సామర్థ్యం, ఖర్చు, రాయితీ, బ్యాంకు రుణం, వడ్డీ రేటు, వాయిదాలు తదితర వివరాలు అందజేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన మూడ్రోజుల్లోనే ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

పునాదిపాడులోని బాలుర వసతి గృహంలో సౌరశక్తితో నడుస్తోన్న వాషింగ్ మిషన్, గీజరు

ఉపయోగాలు

- విద్యుత్తు బిల్లు కనిష్ఠ స్థాయికి చేరుతోంది.
- స్వయం ఉత్పత్తి, ట్రాన్స్‌కోపై ఆధారపడాల్సిన అవసరం లేదు.
- మిగులు విద్యుత్తు ద్వారా రాబడి.
- పన్ను రాయితీ, ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉంటాయి.
- వాయు కాలుష్య నియంత్రణ

రాయితీ ఇలా.. ఒక్కో కిలో వాట్ యూనిట్‌కు రూ.70 వేలు ఖర్చవుతోంది. 2 కిలో వాట్ ప్లాంట్‌కు 60 శాతం, అంతకు మించిన వాటికి రూ.40 శాతం రాయితీ ఉంటుంది. గరిష్ఠ రాయితీ రూ.78 వేలు. ఇక మిగతా మొత్తాన్ని బ్యాంకుల ద్వారా తనఖా లేని రుణం పొందవచ్చు. దీనికి ప్రస్తుతం 7 శాతం వడ్డీ మాత్రమే కట్టాలి. నెలకు 150 యూనిట్ల లోపు వినియోగదారులు ఒకటి/రెండు కిలోవాట్లు, 150-300 లకు రెండు/మూడు, ఆపై 3.5 సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాలని 'వెండరు' సూచిస్తున్నారు.

వెలుగులతో నిండింది : మా కాలనీలోని 75 ఇళ్లకు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలనేది లక్ష్యం కాగా ఇప్పటికే ఒక వీధి పూర్తిగా 'సౌరశక్తి' వెలుగులతో నిండింది. వేసవిలో మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంది. **- నాగప్రసాద్, విశ్రాంత ఉద్యోగి, గాయత్రీ విహార్ కార్యదర్శి**

బిల్లు తగ్గింది : పునాదిపాడులో కాకతీయ విద్యా ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తోన్న పేద విద్యార్థుల వసతి గృహానికి గతంలో నెలకు రూ.20 వేల బిల్లు వచ్చేది. దాతల సాయంతో పూర్తి స్థాయిలో సౌర విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటుతో ప్రస్తుతం బిల్లు రూ.8 వేలకు తగ్గింది. **- అనుమోలు వెంకటరత్నం, కాకతీయ బాలుర వసతి గృహం నిర్వహణ ప్రతినిధి**

ఘనంగా దివ్యబలి పూజ

ప్రార్థనలు చేస్తున్న విచారణ గురువులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్ జంక్షన్ జ్యోతినగర్‌లో అద్భుత దివ్య బాలయేసు నవదిన ప్రార్థనలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో తొలిరోజు విజయవాడ మేత్రాసన, గన్నవరం విచారణ గురువులు మువ్వల ప్రసాద్, పసల థామస్ పతాకాన్ని ఆవిష్కరించి దివ్యపూజ సమర్పించారు. మత గురువులు చేబ్రోలు జోసెఫ్ తంబి, జేఎంజే విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు. కౌన్సిల్ ప్రతినిధులు గుడిసె రాజు, వెలగపల్లి ప్రదీప్, ప్రత్తిపాటి ఏసుపాదం, సల్మాన్‌రాజు, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కృష్ణమోహన్

చల్లపల్లి, న్యూస్‌టుడే : ఏపీఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా చల్లపల్లి ఆర్ఐ ఘంటశాల కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. కృష్ణా జిల్లా కార్యవర్గ తొలి సమావేశంలో ఆయన్ను ఎన్నుకున్నారు.

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం

రిబ్బను కత్తిరిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే : పెనమలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఐడీబీఐ బ్యాంకు పోరంకి శాఖ రూ.3 లక్షల విలువైన వైద్య పరికరాలు, సామగ్రిని సమకూర్చింది. ఈ మేరకు గురువారం పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తో కలిసి బ్యాంకు ఉన్నతాధికారులు ఆయా పరికరాలను అందజేశారు. బ్యాంకు సీనియర్ జనరల్ మేనేజరు రొక్కం సాయికృష్ణ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రసాద్ మాట్లాడుతూ వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సర్పంచి లింగాల భాస్కరరావు, బ్రాంచి మేనేజరు సుజీవ్ కుమార్, సహాయ మేనేజరు ప్రకాష్, వైద్యాధికారి బిజిలి శ్రీనివాస్, ఎంపీడీవో ప్రణవి, తెదేపా నాయకులు కోయ ఆనంద్, తోటకూర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

పెనమలూరు, న్యూస్‌టుడే : చోడవరానికి చెందిన అనారోగ్య బాధితురాలు బండ్రపల్లి మరియమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.91 వేలు మంజూరైంది. ఈ మొత్తానికి చెందిన చెక్కును తెదేపా నాయకులు అనుమోలు ప్రభాకరరావు, బోడే వెంకట్రామ్ బాధితురాలి కుటుంబ సభ్యులకు పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం అందజేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మల్లవల్లి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న బిందుమాధవి రాష్ట్ర స్థాయి స్పెల్‌బీ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో శ్రీరామ్‌బాలాసింగ్ తెలిపారు. జోనల్ స్థాయిలో 3వ స్థానంలో నిలిచిన బిందుమాధవి.. తాజాగా రాష్ట్ర పోటీలకు అర్హత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సక్కుబాయి, ఉపాధ్యాయుడు కేఎస్ఎన్ కృష్ణ సూచనలతో మారుమూల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి ఈ పోటీలకు ఎంపికవడం అభినందనీయమని గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఈవో-2 కొమ్మా విజయ్ బిందుమాధవికి అభినందనలు తెలిపారు.

పోరాట యోధుడు యనమదల



వెంకయ్యరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విప్ యార్లగడ్డ వెంకట్రావు, నాయకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యలపై గళమెత్తిన నాయకుడిగా యనమదల వెంకయ్యరావు నూజివీడు, గన్నవరం నియోజకవర్గాల్లో తనదైన ముద్ర వేశారని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కొనియాడారు. మల్లవల్లి మాజీ సర్పంచిగా, ఎంపీటీసీ సభ్యునిగా, తెదేపా జిల్లా నాయకుడిగా ఆయన విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో గురువారం మల్లవల్లిలో సంస్మరణ సభ నిర్వహించారు. విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు ముఖ్య అతిథులుగా పాల్గొని వెంకయ్యరావు చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రజా సమస్యలపై తప్ప, వ్యక్తిగత పనుల కోసం ఏనాడు తన కార్యాలయానికి రాని అరుదైన నాయకుడిగా గుర్తింపు పొందారని యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, గుండపనేని ఉమాప్రసాద్, మూల్పూరి వెంకటరత్నం, వేగిరెడ్డి పాపారావు, మూల్పూరి కల్యాణి, అక్కినేని ధర్మరాజు, చింతల వెంకట శివఅప్పారావు, షేక్ జాన్‌బాషా, అక్కినేని కృష్ణాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వీరవల్లి మాజీ సర్పంచి నందమూరి కృష్ణప్రసాద్ మాతృమూర్తి ఇటీవల మరణించిన నేపథ్యంలో విప్, శాసనసభ సభ్యుడు యార్లగడ్డ వెంకట్రావు గురువారం ఆయన్ను పరామర్శించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, సహకార సంఘం ఛైర్మన్ కలపాల నాని, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రంగన్నగూడెనికి చెందిన తెదేపా నాయకుడు జ్ఞానశేఖర్ అమ్మమ్మ ఆలపాటి పుష్పావతి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో శేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు.

ఉచితంగా పళ్ల కిట్ల పంపిణీ

కిట్టు అందుకున్న వారితో నాగేశ్వరరావు, సాయి, రామోజీరావు తదితరులు

చిన్నఆవుటపల్లి(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: గన్నవరం మండలం చిన్నఆవుటపల్లి డా.సుధా, నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాలలో ప్రోస్టోడోంటిక్స్ డేను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రోస్టోడోంటిక్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ సౌజన్యంతో 40 మంది రోగులకు ఉచితంగా పళ్ల కిట్లు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డా.రామోజీరావు, కన్వీనర్ పాలడుగు సాయి, ఏవో మధుసూదనరావుతో కలిసి సిద్ధార్థ వైద్య కళాశాల డైరెక్టర్ జనరల్ డా.చదలవాడ నాగేశ్వరరావు ఆయా కిట్లను పంపిణీ చేశారు.

నిత్యం ట్రాఫిక్‌తో ఇక్కట్లు



కానూరు గాంధీ బొమ్మ సెంటర్‌లో నిలిచిన వాహనాలు

కానూరు, న్యూస్‌టుడే : కానూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి శివాలయం సెంటర్ వరకు ఉదయం, సాయంత్రం తీవ్రమైన ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. నిత్యం ఈ రోడ్డులో వేలాదిగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎంతో కీలకమైన ఈ సెంటర్‌లో ట్రాఫిక్ అంతరాయం వల్ల సమయం వృథా అవుతుందని వాహనదారులు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఆక్రమణలు కూడా ఎక్కువగా ఉండడతో సమస్య తీవ్రంగా ఉందని చెబుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించి సమస్య లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పెనమలూరు ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ స్పందిస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యర్థాలమయంగా కాలువలు..!

నీరు ముందుకు కదలక ఆందోళనలో రైతన్నలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

గూడవల్లి వద్ద పరిస్థితి

జిల్లాలోని నలుమూలలకు సాగునీరు అందించే బుడమేరు, ఏలూరు, రైవస్ కాలువలు ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోవడం లేదు. కాలువలకు ఎటువంటి మరమ్మతులు చేపట్టకుండా ఒక్కసారిగా నీటి విడుదల చేయడంలో భారీగా వ్యర్థాలు కొట్టుకొచ్చి నీరు దిగువకు పారడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ నుంచి పంట కాలువల్లోకి వస్తున్న వ్యర్థాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. మరోవైపు ముందుకు కదలని నీటితో కాలువల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఆయా కాలువల్లో భారీగా పేరుకున్న వ్యర్థాలు, గుర్రపుడెక్కతో నీరు దిగువ ప్రాంతానికి తరలివెళ్లని దుస్థితి. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల మీదుగా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు సాగునీరు తరలివెళ్తుంది. ఇంతటి ప్రాధాన్యం కలిగిన కాలువలకు మరమ్మతులను సకాలంలో చేపట్టక పోవడంతో సాగునీటి ఇబ్బందులు తప్పడం లేదని రైతులు చెబుతున్నారు.

అధికారులు సత్వరమే స్పందించాలి..

రబీ సాగు దృష్ట్యా ఏలూరు, బుడమేరు, రైవస్ కాలువలకు సాగునీరు విడుదల చేసి రోజులు గడుస్తున్నా.. కనచూపుమేర వ్యర్థాలు, భారీగా మురుగు మాత్రమే కనిపిస్తుండటం విశేషం. ప్రారంభమైన ఖరీఫ్‌ను దృష్టిలో ఉంచుకుని ఆయా కాలువలకు సత్వరమే మరమ్మతులు చేపట్టి దిగువ పొలాలకు సకాలంలో నీరందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు కాలువల్లో మురుగు కలవడంతో పంటలు నాశనం అయ్యే ప్రమాదం ఉన్నందున నగరం నుంచి వచ్చే వ్యర్థాలను ఇతర ప్రాంతాలకు తరలించాలని కర్షకులు కోరుతున్నారు.

ఆక్రమణల తొలగింపు

దావాజీగూడెం రోడ్డులో తొలగించిన ప్రాంతం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం పట్టణంలో ఆక్రమణల తొలగింపునకు అధికారులు చర్యలు చేపట్టారు. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు దావాజీగూడెం రోడ్డులోని ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. ఈ మేరకు ఆర్‌అండ్‌బీ, పంచాయతీ అధికారులు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణల తొలగింపు పనులను గురువారం ప్రారంభించారు. ఆక్రమణల తొలగింపుతో రోడ్డు మరింత విశాలంగా ఉండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్పందించారు.. పరిష్కరించారు

ప్రొద్దుటూరు(కంకిపాడు), న్యూస్‌టుడే : మండలంలోని ప్రొద్దుటూరు, బొడ్డపాడు, చినపులిపాక గ్రామస్థుల సమస్య పరిష్కారమైంది. నిత్యం వీరికి ఎదురవుతున్న అవస్థలను 'ఈనాడు'లో పలుమార్లు చిత్రవార్తల రూపంలో ప్రచురితమవ్వడం విదితమే. దీనికి స్పందించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ఎంపీపీ రాజ్యలక్ష్మి, సర్పంచి నాగలక్ష్మి చౌరవతో మండల పరిషత్, పంచాయతీ నిధులు రూ.6 లక్షల చొప్పున మొత్తం రూ.12 లక్షలు కేటాయించగా ప్రొద్దుటూరు కాల్వకట్ట రహదారి అభివృద్ధి పనులు చేపట్టారు. త్వరలోనే ఇది అందుబాటులోకి రానుంది.

ప్రకటన

నా క్లయింటు అయిన విజయవాడ, గురునానక్ నగర్, ప్లాటు నెం.23, C.T.O కాలనీ వాస్తవ్యులు అయిన శ్రీ సంతోష్‌కుమార్ గారి భార్య ఊర్మిళ దేవి బుబ్నా (URMILA DEVI BUBNA) గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా...

1) విజయవాడ, జె.ఆర్.డి. టాటా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కానూరు కాపురస్తులైన శ్రీ సూర్యనారాయణ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ప్రొప్రయిటర్ అయిన శ్రీ కొల్లా రామకృష్ణ గారి భార్య కొల్లా అమరావతి గారికి చెందిన ఆస్తిని మరియు 2) శ్రీ కొల్లా సూర్యనారాయణ గారి కుమారుడు కొల్లా రామకృష్ణ గారికి చెందిన ఆస్తిని ఏకమొత్తముగా గల గ॥లు 1199.23లు స్థలము అందులో నిర్మించియున్న కట్టడములు గల ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయుటకు నా క్లయింటు విక్రయ ఎగ్రిమెంట్ వ్రాసుకునియున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ తనఖాలు గానీ, కోర్టు జప్తులు గానీ, మరి ఏ ఇతర లావాదేవీలు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ లగాయితూ ఒక వారం రోజులలోపుగా మీయొక్క అభ్యంతరములను వ్రాతపూర్వకముగా రిజిష్టరు పోస్టు తిరుగు రశీదు ద్వారా ఈ దిగువ అడ్రసుకు తెలియజేయవలెను. సదరు గడువులోపుగా ఎటువంటి అభ్యంతరములు రాని యెడల సదరు దిగువ షెడ్యూలు ఆస్తిపైన ఉదహరించిన అమ్మకపుదారుల సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు గల ఆస్తిగా భావించి నా క్లయింటు వారి నుండి సక్రమమైన క్రయదస్తావేజు పొందుదురని తదుపరి వచ్చు క్లయిములు నా క్లయింట్‌ను బైండు చేయజాలవని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

షెడ్యూలు:- కృష్ణా జిల్లా YSR తాడిగడప మున్సిపాలిటీ, కానూరు గ్రామ R.S.No. 189/1, Sub Division No. 189/1A&189/1C, డోరు నెం. 18-617, కానూరులో గల గ॥ 1199.23లు స్థలము అందులో నిర్మించియున్న షెడ్డు మరియు ఇతర కట్టడములు గల ఆస్తి హద్దులు. **తూర్పు:** దిపక్ కుమార్ బుబ్నా గారి ఆస్తి, **దక్షిణం:** 40 అడుగులు గల రోడ్డు, **పడమర:** 40 అడుగులు గల రోడ్డు, **ఉత్తరం:** అడపా శ్రీనివాసరావు గారి ఆస్తి. ఈ హద్దుల మధ్యగల గ॥ 1199.23లు స్థలము అందులో నిర్మించియున్న షెడ్డు మరియు ఇతర కట్టడములు గల ఆస్తి యాజ్‌మెంట్ హక్కులతో సహా..

ఇట్లు: **వి.వి.యస్. సాయిబాబు,** అడ్వకేట్

డోరు నెం: 61-4-7, బాలాజీనగర్, కృష్ణలంక, విజయవాడ - 520 013.

విజయవాడ, ది.22-01-2026

కంకిపాడులో గ్రీవెన్స్‌డే నేడు

కంకిపాడు, న్యూస్‌టుడే : కంకిపాడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 'మెగా గ్రీవెన్స్ డే' నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనూష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొనే కార్యక్రమంలో వ్యక్తిగత, సామాజిక సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదుల స్వీకరిస్తారని చెప్పారు.

ఆర్థిక స్వావలంబనపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న చిరంజీవి, పక్కన నవజీవన్ సంస్థ ప్రతినిధులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరికీ ఆర్థిక స్వావలంబనపై అవగాహన ఉండాలని కంకిపాడు ఉప సర్పంచి రాచూరి చిరంజీవి అన్నారు. గ్రామంలోని బీబీఆర్ నగర్‌లో విజయవాడకు చెందిన నవజీవన్ బాలభవన్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్సీలు, ఎస్టీ సామాజిక వర్గాల ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. దీనికిగాను స్వయం ఉపాధి, సొంతంగా వ్యాపారాలు చేయడంతో ఆర్థికంగా ఎదుగుదల వస్తుందన్నారు. సంస్థ ప్రోగ్రాం మేనేజర్ వసంత కుమారి, సోమేశ్వరరావు, కృష్ణ, ఉపాధ్యాయులు మేరి, పెద్దింట్లమ్మ, హామిక తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

ఎస్సై సత్యం సురేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కొనసాగేలా సహకరించాలని వీరవల్లి ఎస్సై సత్యం సురేష్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఆయన్ను ఉమామహేశ్వరపురం, శోభనాద్రిపురం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అసాంఘిక కార్యకలాపాలను ఏమాత్రం ఉపేక్షించబోమని, రోడ్డు ప్రమాదాల నివారణకు తనవంతు కృషి చేస్తానని ఎస్సై పేర్కొన్నారు. నాయకులు ఆర్నేపల్లి సూరిబాబు, గరికపాటి వెంకటేశ్వరరావు, పూడి శివ, ఆర్నేపల్లి వెంకటేశ్వరరావు, భీమవరపు పాండురంగారావు, గండి శ్రీను, కొలుసు యేసు తదితరులు పాల్గొన్నారు.

రహదారిలో ఇలా.. రాకపోకలు ఎలా?

వణుకూరు జగనన్న కాలనీ- 1కి వెళ్లే రహదారిలో చెత్త, వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. వీటి నుంచి వెలువడే దుర్వాసన, దుర్గంధాలను భరించలేక పోతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఆహార పదార్థాల వ్యర్థాలను సైతం ఇక్కడే పడేస్తుండటంతో శునకాలు అక్కడకు చేరుతున్నాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. మట్టి కోసం తవ్వేయడంతో రహదారి చెంతనే లోతుగా గోతులు ఏర్పడటంతో ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వణుకూరు(పెనమలూరు)**

హెచ్చరిక బోర్డుల తొలగింపుపై ఫిర్యాదు

గండిగుంట(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే : ఉయ్యూరు మండలం గండిగుంట పరిధిలోని లేఔట్లలో పంచాయతీ సామాజిక స్థలాల వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించి ఎత్తుకెళ్లారని కార్యదర్శి సి.కుమారరావు పట్టణ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. పంచాయతీ పరిధిలోని పొట్లపాడు, కాటూరు రోడ్డు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆయా హెచ్చరిక బోర్డులను కాంక్రీట్ దిమ్మెల నుంచి పెకిలించి తీసుకెళ్లారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

మొక్కకు నీరు పోస్తున్న తహసీల్దార్ వెంకటశివయ్య

కొండపావులూరు (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని తహసీల్దార్ వెంకటశివయ్య పేర్కొన్నారు. గన్నవరం మండలం కొండపావులూరు, ముస్తాబాదలో ప్రముఖ కార్పొరేట్ సంస్థ ఎల్ అండ్‌టీ ఆధ్వర్యంలో సీఎస్‌ఆర్‌లో భాగంగా చేపట్టిన భారీస్థాయి వృక్షోపకరణ కార్యక్రమంలో ఆయన గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం, వెదురుపావులూరు, సావరగూడెం రెవెన్యూ పరిధిలోని కొండ ప్రాంతంలో ఎల్అండ్‌టీ ప్రతినిధుల బృందం సుమారు 5 వేల మొక్కలను నాటారు. మొక్కలు నాటడంతో పాటు వాటి నిర్వహణను తామే తీసుకుంటామన్న ఎల్అండ్‌టీ సేవలను తహసీల్దార్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎల్అండ్‌టీ ప్రాజెక్టు డైరెక్టర్ ముత్తుకుమార్ రామనాథన్, మేనేజర్లు హరిప్రసాద్, సత్యభాస్కర్, బాలాజీ, రవితేజ, సుమిత్, కార్మికులు, ఆయా గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడులో గురువారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఏడీఏ ప్రమీలారాణి ఆధ్వర్యంలో పశువులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, ఖనిజ మిశ్రమాలు పంపిణీ చేశారు. పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, సహకార సంఘం ఛైర్మన్ వడ్డి నాగేశ్వరరావు, ఉప సర్పంచి దుట్టా శివన్నారాయణ, తెదేపా నాయకులు వీరమాచనేని సత్యప్రసాద్, అట్లూరి శ్రీను, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

ఆటో బోల్తా.. ప్రయాణికుడి మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే : ఆటో బోల్తా పడిన సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న వృద్ధుడు మృతి చెందాడు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . మంచాల ప్రభాకరరావు(71) కంకిపాడు మండలం కోలవెన్ను నివాసి. ఇతను ప్రసాదంపాడులోని తన కుమారుడి వద్దకు వెళ్లడానికి గురువారం కంకిపాడులో ఆటో ఎక్కాడు. ఆటో గంగూరు కూడలి వద్దకు వచ్చేసరికి ముందు వెళ్తున్న వాహనాలను దాటే క్రమంలో బ్రేకు వేయడంతో ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనలో ప్రభాకరరావు తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు ఇతడిని అంబులెన్స్‌లో నగరంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుమారుడు సుధాకర్ పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం చోరీపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే : కారు డ్రైవర్‌కు చెందిన ద్విచక్ర వాహనం చోరీపై కేసు నమోదైంది. మూలపర్తి నాగరాజు కానూరు నివాసి. ఇతను కారు డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. వారం కిందట ఇతను తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి ముందు నిలిపి ఉదయం చూడగా వాహనం కనిపించ లేదు. ఎంత ప్రయత్నించినా వాహనం ఆచూకీ తెలియక పోవడంతో పెనమలూరు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

మిని ఆర్ఏసిపిసి, నూజివీడు, ఏలూరు జిల్లా.

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.26-02-2026

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ మరియు దానిక్రింద చేయబడిన రూల్స్ మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే చూపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం ఆస్తి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తిని దిగువ నిర్దేశించబడిన 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ https://www.baanknet.com ద్వారా విక్రయించబడును.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ పరుచూరి ధర్మతేజ, తండ్రి: రామనాథ బాబు

బకాయి మొత్తం: రూ.23,66,190/- మరియు ది.01-06-2025 నుండి వడ్డీ & డిమాండ్ నోటీసు తేది:31-05-2025, బ్రాంచి: పెదఅవుటపల్లి

స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ పరుచూరి ధర్మతేజ, తండ్రి: రామనాథ బాబు

స్థిరాస్తి వివరము: కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, చౌడవరం గ్రామం, ఆర్‌యస్ నెంబర్లు: 68/1, 68/2, 69/1, 69/2 & 70, విజిటియం యల్‌పి నెం.VJA/48/2013, ప్లాట్ నెంబర్లు: 52, 53, 64, 65, అన్నపూర్ణ గ్రీన్స్, నాల్గవ అంతస్థు, ఫ్లాట్ నెం.501, ప్లింత్ & కామన్ ఏరియా 1305 చ॥అడుగులు, పార్కింగ్ ఏరియా 80 చ॥అడుగులు (పార్కింగ్ నెం.12) తో పాటు మొత్తం విస్తీర్ణం 840 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 47.415 చ॥గ॥లు కలిగిన ఆర్‌సిసి భవనము శ్రీ పరుచూరి ధర్మతేజ, తండ్రి: రామనాథ బాబు గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.7022/2018, తేది:12-12-2018, కంకిపాడు జెయస్‌ఆర్ఒ, కృష్ణా జిల్లా.

అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు: 40 అడుగుల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెంబర్లు: 51& 66, పడమర: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెంబర్లు: 54 & 63. ఫ్లాట్ నెం.501 హద్దులు: తూర్పు: మెట్లు & ఉమ్మడి వరండా, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

రిజర్వుధర: రూ.34,03,000/- ధరావత్తు: రూ. 3,40,300/- బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 26-02-2026 ఉ॥ గం॥ 11.00 ల నుండి సా॥ గం॥4.00 ల వరకు

NEFT/RTGS సొమ్మును సమర్పించుటకు https://www.baanknet.com వెబ్‌పోర్టల్ (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://www.baanknet.com లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ పియస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్, టోల్ ఫ్రీ నెం: +91 8291220220 వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తుల తనిఖీ కొరకు ఆథరైజ్డ్ ఆఫీసర్, SBI, MINI RACPC, నూజివీడు, ఏలూరు జిల్లా, మొబైల్ నెం.9676380525, ఇ-మెయిల్ ఐడి: sbi.64515@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సీ: PRS Associates, మొబైల్ నెం:7013439314 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

ప్రదేశం: నూజివీడు
తేది : 22-01-2026

సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

రాష్ట్ర స్థాయి స్పెల్‌బీ పోటీలకు ఎంపిక

అవార్డు అందుకుంటున్న హర్షవర్ధన్

నంగేగడ్డ (నాగాయలంక), న్యూస్‌టుడే : నంగేగడ్డ జడ్పీ పాఠశాల విద్యార్థి జోనల్ స్థాయి స్పెల్‌బీ పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు తకెళ్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం కాకినాడ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి-2 (ఉమ్మడి తూర్పు గోదావరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి, ఉమ్మడి కృష్ణా) స్పెల్‌బీ పోటీల్లో హర్షవర్ధన్ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికై అవార్డు అందుకున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయిని బండారు వాణి విద్యార్థిని అభినందించారు.

రథం పనితీరు పరిశీలన

రథం లాగుతున్న గ్రామస్థులు

మోపిదేవి, న్యూస్‌టుడే : మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి తయారు చేసిన టేకు రథాన్ని గురువారం ప్రయోగాత్మకంగా నడిపించారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన సినీ నిర్మాత అట్లూరి నారాయణరావు రూ.1.20 కోట్లతో దీన్ని తయారు చేయించారు. స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి నూతన రథంపై గ్రామోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పనితీరు, నడక, లోటుపాట్లు గుర్తించేందుకు ట్రయల్ రన్ వేశారు. అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించారు. దాత, ఆలయ ఈవో శ్రీరామవరప్రసాద్, ఎస్సై గౌతమ్ కుమార్, చిరువోలు బుచ్చిరాజు, రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, భక్తులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘకాలిక ప్రయోజనాలు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే : ఆయిల్ పామ్ తోటల సాగుతో రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని సబ్ డివిజన్ ఉద్యాన అధికారి ఎన్.రమేష్ చెప్పారు. పులిగడ్డ పంచాయతీ కార్యాలయం వద్ద ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ తోటలు సాగు చేసే రైతులకు గురువారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీన్ని సర్పంచి దాసరి విజయ్‌కుమార్ ప్రారంభించారు. రైతులనుద్దేశించి ఉద్యాన అధికారి రమేష్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ మొక్కలను ఉచితంగా అందిస్తామన్నారు. మామిడి సాగులో సస్యరక్షణ చర్యలు, చీడ, పీడల నివారణకు పిచికారీ చేయాల్సిన పురుగు నివారణ మందుల వివరాలు వివరించారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ పిచ్చేశ్వరరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయకపోతే పోరాటం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : అధికార యంత్రాంగం బాధితులకు వెంటనే న్యాయం చేయకపోతే పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పసుమర్తి దినేష్ పేర్కొన్నారు. గురువారం తోట్లవల్లూరులో ఉప్పలూరు బాధితులను నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు. వారు మాట్లాడుతూ కంకిపాడు మండలం ఉప్పలూరులో కోడి పందేలు బరి వద్ద దొంగతనం చేశారనే నెపంతో కూలీలపై దాడి చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు బసవ మాదిగ, సిద్దెల జయరాజు, ఉయ్యూరు శివన్న లాం ప్రతాప్, ఎంఎస్ఎఫ్ నాయకుడు విక్రమ్ పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కృష్ణమోహన్

చల్లపల్లి, న్యూస్‌టుడే : ఏపీఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా చల్లపల్లి ఆర్ఐ ఘంటశాల కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. కృష్ణా జిల్లా కార్యవర్గ తొలి సమావేశంలో ఆయన్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను ఉద్యోగులు, యూనియన్ నేతలు అభినందించారు.

యంత్రంతో కోత.. గ్రాసానికి కటకట

★ మూగజీవాలను వేధిస్తున్న ఎండుగడ్డి కొరత ★ అధిక ధరకూ దొరకని వైనం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే

వ్యవసాయానికి అనుబంధంగా చేపట్టే పశుపోషణ రైతులకు భారంగా మారింది. వ్యవసాయ రంగంలో మార్పుల కారణంగా సాగుదారులు కూలీల కొరత అధిగమించి సమయం, ఖర్చు ఆదా చేసేందుకు వరికోతలో యంత్ర పరికరాలను వినియోగించడంతో ఎండుగడ్డి కొరత ఏర్పడింది. దీంతో గడ్డి ధర పెరిగింది. అయినా కొందామంటే దొరకని పరిస్థితి.

☛ పశువులకు దాదాపు ఎండిగడ్డే ఆధారం కాగా, సాగు రైతుల్లో ఎక్కువ శాతం సన్న, చిన్నకారు రైతులు కావడంతో వారు వ్యవసాయంతో పాటు అనుబంధంగా ఒకటి, రెండు పశువులను మేపుతుంటారు. వర్షాకాలంలో మినహాయించి దాదాపు నవంబరు వరకు వారికి పొలాల గట్లపై ఉండే తొండంగి వంటి తదితర పశుగ్రాసం అందుబాటులో ఉంటుంది. దీంతో ఎండుగడ్డికి పచ్చగడ్డి తోడవుతుంది. ఆ తదుపరి కాలం నుంచి దాదాపు జులై నెల వచ్చే వరకు వారికి పచ్చగడ్డి అంతగా దొరకదు. దీంతో ఆయా కాలంలో పశువులు ఎండుగడ్డి పైనే ఆధార పడుతుంటాయి. ఈ కారణంతో రైతులు ఖరీఫ్ వరి నుంచి వచ్చే ఎండుగడ్డిని వాములుగా వేసి భద్రపర్చి ఏడాది పొడవునా ఉపయోగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఒక్కొక్క పశువుకు రోజుకు పచ్చగడ్డి 35 నుంచి 40 కిలోలు అవసరం. ఎండుగడ్డి 6 నుంచి 8 కిలోలు అవసరం. ఈ లెక్కన సగటున జిల్లాలో ప్రస్తుతం ఉన్న పశువుల మొత్తానికి రోజుకు సగటున 22,42,336 కిలోలు ఎండుగడ్డి అవసరం కాగా, ఏడాదికి 81,84,52,640 కిలోలు అవసరం.

డివిజన్ల వారీగా పశువుల సమాచారం..

డివిజన్	తెల్లవి	నలుపు
మచిలీపట్నం	16,415	1,23,741
గుడ్లవల్లేరు	6,605	51,384
గన్నవరం	9,989	72,158

లోపించిన ముందుచూపు

ఇటీవల ముగిసిన ఖరీఫ్‌లో సాగైన వరి సాగులో దాదాపు 1,31,200 హెక్టార్లలో యంత్రాలతో కటింగ్ చేయించగా, మిగిలిన 32,800 హెక్టార్లలో మాత్రమే కుప్పలు వేశారు. యంత్రాలతో కటింగ్ చేయగా వచ్చిన గడ్డిని అతి తక్కువ మంది రైతులు ఒక్కో కట్టకు రూ.30 నుంచి రూ.35 ఖర్చు చేసి యంత్రాలతో కట్టలు కట్టించి వాటిని వాములుగా వేశారు. కొందరు భూమిలో కలిపేయగా, మరి కొందరు కాల్చివేశారు. దీంతో ప్రస్తుతం కుప్పలపై ఉన్న వరి నుంచి హెక్టారుకు 250 వరిగడ్డి కట్టలు వచ్చే అవకాశం ఉంది. ఒక్కొక్క కట్ట 20 నుంచి 25 కిలోలు ఉండే అవకాశం ఉండగా, ఈ లెక్కన ప్రస్తుతం రైతుల వద్ద సుమారు 2.05 లక్షల టన్నులు మాత్రమే ఎండిగడ్డి ఉన్నట్లు అంచనా. ఇది ఏడాదంతా సరిపోదు. రైతులు ముందుచూపుతో యంత్రాలతో కటింగ్ చేయగా మిగిలిన వరిని కట్టలు చుట్టించి భద్రపరిస్తే ఎండుగడ్డి సమస్య అధిగమించే అవకాశం ఉండేది. ప్రస్తుతం ఎండుగడ్డి గత ఏడాది ఎకరం వరి గడ్డి రూ.7 వేలు ఉంటే ఈ ఏడాది రూ.15 వేలపై మాటే చెబుతున్నారు. జిల్లాలో అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, పెడన వంటి ప్రాంతాల్లో గ్రాసం కొరత నెలకుంది.

దాతలకు సత్కారం

తాడంకి (పమిడిముక్కల), న్యూస్‌టుడే : తాడంకిలో నూతనంగా నిర్మిస్తున్న గౌడ రామాలయ కూడలిలోని సీతా రామచంద్ర స్వామి ఆలయానికి గురువారం రూ.2 లక్షల దాకా విరాళాలు ఇచ్చిన దాతలను ఆలయ కమిటీ సత్కరించింది. మాజీ సర్పంచి జక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావటం అభినందనీయం అన్నారు. సివిల్ ఇంజినీర్ రాపిరెడ్డి హరీష్, ఆలయ కమిటీ ప్రతినిధులు జంపాన రఘుబాబు దాతలు నంద్యాల వెంకటేశ్వరరావు, మారగాని సుబ్బారావును సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు అదాలత్ అవనిగడ్డలో 24న..

అవనిగడ్డ, న్యూస్‌టుడే : సీజీఆర్ఎఫ్ విజయవాడ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ రోడ్డులోని బుచ్చికోటయ్య విజ్ఞాన భవనంలో 24న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్తు వినియోగదారుల అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఉయ్యూరు విద్యుత్తు శాఖ ఈఈ సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ జస్టిస్ ఎన్.విక్టర్ ఇమాన్యుయేల్, ఫోరం సభ్యులు సూపరింటెండెంట్ ఇంజినీరు తదితర అధికారులు పాల్గొంటారని చెప్పారు. డివిజన్‌లోని వినియోగదారులు తమ ఫిర్యాదులను రాతపూర్వకంగా విద్యుత్తు సర్వీసు నంబరు, చిరునామా, ఫోన్ నంబరుతో ఇవ్వాలని చెప్పారు. విద్యుత్తు అంతరాయాలు, హెచ్చుతగ్గులు, మీటరు, బిల్లుల, సరఫరా సమస్యలు దీనిలో పరిష్కరిస్తారని చెప్పారు.

ఐటీఐ కళాశాలల యాజమాన్యాల జిల్లా నూతన కార్యవర్గ ఎంపిక

పామర్రు, న్యూస్‌టుడే : కృష్ణా జిల్లా ప్రైవేటు ఐటీఐ కళాశాలల యాజమాన్య సంఘ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నట్లు పరిశీలకుడు ఎ.పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. ఎ.వైకుంఠరెడ్డి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, ఎ.శివకోటేశ్వరరావు అధ్యక్షుడిగా, డి.భాస్కరరావు ఉపాధ్యక్షుడిగా, పి.రవికుమార్ ప్రధాన కార్యదర్శిగా, కె.శ్రీనివాసరావు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు. ఐటీఐ ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన సభ్యులు తెలిపారని పేర్కొన్నారు. స్థానిక ఏవీఆర్ఎం ఐటీఐ కళాశాలలో నిర్వహించారు.

ఘంటసాల బీఎస్పీ అధ్యక్షుడిగా మురళీమోహన్

ఘంటసాల, న్యూస్‌టుడే : చినకళ్లేపల్లికి చెందిన కంచర్ల మురళీమోహన్ బీఎస్పీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కొడాలి బీఎస్పీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గుంటూరు నాగేశ్వరరావు నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు.

మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు స్వాగతం
SCHOLARS E.M. HIGH SCHOOL
Nursery to X Class Recognised by A.P. Govt.
అడ్మిషన్లు జరుగుచున్నవి
మొట్టమొదటగా మన నాగాయలంకలో
BALVATIKA PLAY SCHOOL A/c క్యాంపస్
ప్రీ-నర్సరీ, నర్సరీ, L.K.G, U.K.G, 1వ తరగతి విద్యార్థులకు ప్లే స్కూల్
PRIYADARSINI VIDYALAYAM
NURSERY to 8th CLASS ✦ TTD Kalyana Mandapam Road, Mopidevi. ✆ 99851 87068, 99123 87079
Address : SCHOLARS E.M. HIGH SCHOOL, NAGAYALANKA, Krishna District. ✆ 81061 32392 98854 09788

అక్కడే తింటాయ్.. ఉంటాయ్

పాఠశాల వద్ద కుక్కలు

స్థానిక లంకమ్మ మాన్యంలో వీధి కుక్కల బెడద ఎక్కువైందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. అక్కడ ఉన్న సచివాలయానికి వెళ్లాలన్నా, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు పిల్లల్ని పంపించాలన్నా భయపడుతున్నారు. ఒక్కొక్క చోట నాలుగైదు కుక్కలు ఉంటున్నాయని, రాత్రివేళ రహదారి మీదుగా వెళ్లడానికి కూడా భయపడుతున్నామని చెబుతున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పిల్లలు తినగా మిగిలింది వాటికి వేయడంతో అక్కడే ఉంటున్నాయని చెప్పారు. నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- అవనిగడ్డ, న్యూస్‌టుడే**

ఇది పూర్తయ్యేదెన్నడు?

వేకనూరులోని సచివాలయం పక్కన రైతు సేవా కేంద్రం పనులు పూర్తిచేయక నిరుపయోగంగా మారింది. భవనానికి సిమెంటు ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, విద్యుత్తు సౌకర్యంతో పాటు కిటికీలకు తలుపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. గ్రామ రెవెన్యూ కార్యాలయంలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో అక్కడ ఇరుకు గదుల్లో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి.. భవనాన్ని అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

-వేకనూరు (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే

మహానటుడు అక్కినేని

నాగేశ్వరరావు చిత్రపటం వద్ద అభిమానులు

గుడివాడ, న్యూస్‌టుడే : అద్భుత నటనతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో స్థానం పొందిన మహానటుడు అక్కినేని నాగేశ్వరరావుకు మరణం లేదని ఏఎన్ఆర్ కళాశాల పాలకవర్గ కార్యదర్శి, కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు పేర్కొన్నారు. స్థానిక కళాశాలలో ఏఎన్నార్ విగ్రహానికి గురువారం పూలమాలలు

విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కళాశాల పాలకవర్గం

వేసి నివాళి అర్పించారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఎల్ఆర్‌కే ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ పీజేఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బీఎస్ఎస్ పద్మజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగాయలంక : తెలుగు చిత్రసీమలో అగ్రశ్రేణి నటుడు డా.అక్కినేని నాగేశ్వరరావు 10వ వర్ధంతి కార్యక్రమం గురువారం నాగాయలంకలో అక్కినేని ఆర్ట్స్ అసోసియేషన్ (వేకనూరు) ఆధ్వర్యంలో నిర్వహించారు. రంగస్థల నటుడు, దర్శకుడు కన్నా రాజు ముఖ్య అతిథిగా పాల్గొని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వీరాభిమాని దోవారి నాగేశ్వరరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా చేబ్రోలు బాలాజీ, శివ నాగేశ్వరరావు, బాలకృష్ణ, అభిమానులు పాల్గొన్నారు.

స్వాగతం - సుస్వాగతం
మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవములకు
విచ్చేయు భక్తులకు స్వాగతం - సుస్వాగతం
S.D.N. EVENTS
పెదకళ్లేపల్లి, మోపిదేవి మండలం. ఫోన్ : 72 73 99 22 99
ప్రొ॥ మెరకనపల్లి నరేష్

స్వాగతం.. సుస్వాగతం.. మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవములకు విచ్చేయు భక్తులకు స్వాగతం.. సుస్వాగతం
హోటల్ ఎస్ విహార్
రెస్టారెంట్, రూమ్స్, ఫంక్షన్ హాల్
నాన్‌వెజ్ & వెజ్
NH-216 ప్రక్కన, మోపిదేవి
8019 25 35 75
8019 55 35 75
97041 22 96 46
www.svihar.com

విశ్వేశ్వరరావు కుటుంబానికి కేంద్ర సహాయ మంత్రి పరామర్శ

ప్రశాంత్‌ను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి చంద్రశేఖర్

గుడివాడ, న్యూస్‌టుడే : పట్టణ ప్రముఖుడు పిన్నమనేని విశ్వేశ్వరరావు ఇటీవల మృతి చెందగా ఆయన కుమారుడు, ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) మాజీ అధ్యక్షుడు డాక్టర్ పిన్నమనేని ప్రశాంత్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం పరామర్శించారు. పిన్నమనేని విశ్వేశ్వరరావు కుటుంబ సభ్యులు ప్రశాంత్, కృష్ణ ప్రసాద్‌తో కొద్దిసేపు మాట్లాడారు. కార్యక్రమంలో ఆయన వెంట గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, స్టేడియం కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు పిన్నమనేని సాంబశివరావు, డాక్టర్ పాలడుగు వెంకట్రావు, డాక్టర్ యడ్లపల్లి శ్రీహర్ష, పిన్నమనేని బసవకుమార్, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు నిమ్మగడ్డ సత్యసాయి పాల్గొన్నారు.

బాబూరావు ఆశయ సాధనకు కృషి చేయాలి

మాట్లాడుతున్న వనజ, చిత్రంలో నాయకులు

పెదముత్తేవి (కూచిపూడి), న్యూస్‌టుడే : పెదముత్తేవి శాఖ కార్యదర్శిగా సేవలందించి కడవరకు ఎర్రజెండా నీడనే నమ్ముకున్న నర్రా బాబూరావు ఆశయ సాధనకు యువత పాటు పడాలని సీపీఐ జాతీయ కమిటీ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపుఇచ్చారు. మొవ్వ మండలం పెదముత్తేవి గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు నర్రా బాబూరావు సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. కృష్ణా జిల్లా సమితి సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో వనజ మాట్లాడుతూ దివిసీమ భూపోరాటాల్లో ఆయన సేవలను గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్, రైతు సంఘ జిల్లా నాయకుడు వెలగపూడి ఆజాద్, కృష్ణా జిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షుడు కోడాటి నారాయణరావు, సీపీఐ పామర్రు నియోజకవర్గ సమితి కార్యదర్శి చెరకు శ్రీనివాసరావు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షుడు తాతినేని పూర్ణచంద్రరావు, పామర్రు నియోజకవర్గ కమిటీ సభ్యుడు కాకర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా నర్రా బాబూరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. సర్పంచి ఉప్పలపాటి నాగలక్ష్మీ ప్రసన్న కుమారి, నాయకులు శీలం బాబూరావు, తాతా ప్రభాకరరావు, మండవ బుజ్జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

మోపిదేవి, న్యూస్‌టుడే : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు శేషవాహనంపై మోపిదేవి నుంచి రావివారిపాలెం వరకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు స్వామి ఎదురు కోల ఉత్సవం, 8 గంటలకు దివ్య కల్యాణ మహోత్సవం, అనంతరం నంది వాహనంపై గ్రామ విహారం చేస్తారు. భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని అధికారులు కోరారు.

దర్శించండి! దేవదాయ ధర్మదాయ శాఖ, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయములు తరించండి!!
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం
మోపిదేవి , మోపిదేవి మండలం. 08671-257240, 9491000723, 9154846737
శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల
వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వానము
ది. 22-1-2026 గురువారం నుండి ది. 26-01-2026 సోమవారము వరకు "వార్షిక బ్రహ్మోత్సవములు" జరుపబడును.
శ్రీ స్వామివారి దివ్య కళ్యాణం ది. 23-01-2026 శుక్రవారం రాత్రి 8.00 గంటలకు
శ్రీ స్వామి వారి రథోత్సవం ది. 24-01-2026 శనివారం రాత్రి 8.00 గంటలకు
"శ్రీ స్వామివారి తెప్పోత్సవము" ది. 26-01-2026 సోమవారం రాత్రి 7.00 గంటలకు
ఆహ్వానించువారు:
చల్లపల్లి రాజ వంశీయులు అనువంశిక ధర్మకర్తలు
దాసరి శ్రీరామవరప్రసాదరావు డిప్యూటీ కమిషనర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
వైదిక మరియు పరిపాలన సిబ్బంది

నాసో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

గుడివాడ, న్యూస్‌టుడే : ప్రతిష్టాత్మక నేషనల్ ఆస్ట్రానమీ అండ్ సైన్స్ ఒలింపియాడ్ (నాసో) పోటీలను జాతీయ స్థాయిలో నవర్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు 2025 అక్టోబరు 10న నిర్వహించారు. వీటిలో గుడివాడ డాక్టర్ కేకేఆర్ గౌతమ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ పి.లక్ష్మీప్రసాద్ గురువారం తెలిపారు. మొత్తం 74 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. విజేతలు ఫిబ్రవరి 3, 4వ తేదీల్లో నిర్వహించే రెండో స్థాయి పోటీ పరీక్షలకు అర్హత సాధించారన్నారు. విజేతలను ప్రిన్సిపాళ్లు సత్యారామ్, జ్యోతి, ప్రశాంతి అభినందించారు.

చెరుకు సాగుపై అవగాహన

యాకమూరు (తోట్లవల్లూరు), న్యూస్‌టుడే : ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తలు యాకమూరులో క్షేత్రస్థాయి చెరుకు పంటలో సమగ్ర పురుగులపై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త డా.రేవతి, రైతులు పాల్గొన్నారు.

విద్యతో సమాజంలో గుర్తింపు

బహుమతులు అందుకున్న చిన్నారులతో రంగనాథబాబు, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు

ఘంటసాల, న్యూస్‌టుడే : విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించాలని ప్రవాసాంధ్రుడు గొర్రెపాటి రంగనాథ బాబు అన్నారు. గురువారం రాత్రి ఘంటసాలలో యూవీఆర్ గొర్రెపాటి పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, చేసిన నృత్యాలు అలరించాయి. విద్య, క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి రంగనాథ బాబు, ఆయన కుటుంబ సభ్యులు, ప్రిన్సిపల్ లోయ నాగేశ్వరరావు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అతిథులను జ్ఞాపికలతో సత్కరించారు. ప్రవాసాంధ్రుడు గొర్రెపాటి ఉదయభాస్కర్, ఎస్సై వేమన చందన, సర్పంచి బి.వెంకటేశ్వరమ్మ, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామ కృష్ణ, పీఏఈఎస్ అధ్యక్షుడు బండి పరాత్పరరావు, విజయ హైస్కూల్ ప్రతినిధి జవహర్, గొర్రెపాటి విద్యాట్రస్టు ప్రతినిధి కొండపల్లి రామ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తబుట్టల ఏర్పాటు

పులిగడ్డ (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే : పులిగడ్డలో తడి, పొడి చెత్తల సేకరణకు గ్రామంలో నిర్దేశించిన ప్రాంతాల్లో బుట్టలను సర్పంచి దాసరి విజయ్‌కుమార్ గురువారం ఏర్పాటు చేయించారు. స్వచ్ఛ పులిగడ్డ కార్యక్రమం అమల్లో భాగంగా చెత్త, చెదారం గ్రామస్థులు రహదారులపై వేయకుండా పంచాయతీ నిధులు రూ.40 వేలతో వీటిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పంచాయతీ కార్యాలయం వద్ద బుట్టలు ఉంచారు. ఉప సర్పంచి మండలి వేంకటేశ్వరరావు, ఉప మండలాధ్యక్షుడు పి.పిచ్చేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పరిపాలనాధికారిగా సురేష్ కుమార్

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే : మొవ్వ మండల పరిషత్ పరిపాలన అధికారిగా వేముల సురేష్‌కుమార్ ఉద్యోగోన్నతిపై నియమితులయ్యారు. పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఆయన మచిలీపట్నంలో బుధవారం నిర్వహించిన పదోన్నతి బదిలీల్లో జడ్పీ సీఈవో కన్నమనాయుడు నుంచి ఏవోగా ఉత్తర్వులు అందుకున్నారు.

మోపిదేవి పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడి మృతికి సంతాపం

మోపిదేవి : మోపిదేవి పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు, తెదేపా నేత గద్దే బాబూరావు (78) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. 1992-95 కాలంలో మోపిదేవి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షుడిగా ఆయన పని చేశారు. ఆయనకు భార్య రమణకుమారి, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతదేహాన్ని తెదేపా మండల నాయకులు సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఆర్టీసీ కార్మికులకు దంత వైద్య శిబిరం

దంత పరీక్షలు చేస్తున్న డాక్టర్ హరిబాబు

అవనిగడ్డ : స్థానిక ఆర్టీసీ బస్ డిపోలో జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. డిపో మేనేజర్ కె.హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో ప్రముఖ దంత వైద్యుడు చేబ్రోలు హరిబాబు కార్మికులకు దంత పరీక్షలు నిర్వహించి, సూచనలు చేశారు. పేస్టులు, బ్రష్‌లు ఉచితంగా అందించారు. వంగర శేషగిరిరావు బీపీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు గరికపాటి హరిప్రసాద్, కోడూరు శ్రీనివాసరావు, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలక్ష్మి, సూపరింటెండెంట్ శ్రీధర్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాజీ వార్డు సభ్యుడి మృతికి నివాళి

కోడూరు, న్యూస్‌టుడే : కోడూరు పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు యర్రారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బండే శంకర్ కొద్దిరోజుల క్రితం మృతి చెందారు. గురువారం తెదేపా అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు ఆయన ఇంటికి వచ్చి చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. పార్టీ తెదేపా అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, నాయకులు బొబ్బా గోవర్ధన్, బి.శేషగిరిరావు తదితరులు నివాళి అర్పించారు.

రహదారులు అభివృద్ధి చేస్తాం

తాడంకి (పమిడిముక్కల) : గ్రామాల్లో అసంపూర్తిగా మిగిలిన అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తామని జడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకటరమణ కుమారి అన్నారు. తాడంకిలో రూ.10 లక్షలతో చేపట్టిన జాతీయ రహదారి నుంచి పాత పంచాయతీ భవనం వరకు గల అంతర్గత రహదారి అభివృద్ధి పనులను గురువారం ఆమె ప్రారంభించారు. సర్పంచి జంపాన ధనలక్ష్మి, స్థానిక నాయకులు వైఎస్సార్ ప్రసాద్, కోనేరు నాని, మోహనరావు పాల్గొన్నారు.

పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ

అవనిగడ్డ గ్రామీణం : అవనిగడ్డ మండల పరిషత్తు కార్యాలయం వద్ద పేదలకు చీరలు, దుప్పట్లు ఎంపీపీ తుంగల సుమతి గురువారం పంపిణీ చేశారు. ఎంపీపీ పుట్టిన రోజు పురస్కరించుకుని మండల పరిషత్తు ఉద్యోగుల బృందం, ఎంపీటీసీ సభ్యులతో కలిసి కేకు కోసి పంచారు. ఎంపీడీవో మరియాదేవి ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆహ్వానితుడిగా జాలయ్య

పామర్రు : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర విభాగానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా బొగ్గవరపు జాలయ్యను ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు నియమించారు. జాలయ్య వాసవీ క్లబ్‌కి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నియామకం చేసినట్లు జోన్ ఛైర్మన్ దోరెడ్ల కోటేశ్వరరావు గురువారం తెలిపారు. జాలయ్యకు పామర్రులో నియామక పత్రం అందించారు. ఆయన్ను పలువురు అభినందించారు. బొగ్గవరపు సాయి బాబు, సుభద్ర పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు
భావితరాల భవిష్యత్ యువనాయకుడు, తండ్రికి తగ్గ తనయుడుగా రాష్ట్రానికి దిగ్గజ కంపెనీలను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి
గౌ॥ శ్రీ నారా లోకేష్ గారు రాష్ట్ర విద్యా & IT శాఖామాత్యులు
అహర్నిశలు కృషిచేస్తున్న యువనేత, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన రాష్ట్ర విద్యా & IT శాఖామాత్యులు
శ్రీ నారా లోకేష్ గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు భవిష్యత్‌లో మరెన్నో జన్మదినోత్సవములు జరుపుకోవాలని కోరుకుంటూ...
వీరపనేని శివరామప్రసాద్ (శివరామ్)
తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు
వీరపనేని శివరామ్ యూత్

(c) eenadu

ఈనాడు ప్రతిభ

◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్

మాదిరి ప్రశ్నలు

◆ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎన్ఏఎల్ఎస్ఏ) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2025, నవంబరులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇతడిని నామినేట్ చేశారు. జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరిని సుప్రీం కోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ (ఎస్‌సీఎల్ఎస్‌సీ) ఛైర్మన్‌గా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నియమించారు.) **జ:** జస్టిస్ విక్రమ్ నాథ్

◆ దేశంలో శ్వేతవిప్లవ పితామహుడిగా పేరొందిన డాక్టర్ వర్గీస్ కురియన్ జయంతిని పురస్కరించుకుని ఏటా ఏ రోజున జాతీయ పాల దినోత్సవాన్ని నిర్వహిస్తారు? **జ:** నవంబరు 26 (ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా ఉన్న భారత్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 239.3 మిలియన్ టన్నుల పాలను ఉత్పత్తి చేసింది.)

◆ గ్లోబల్ కమిట్‌మెంట్ టు డెవలప్‌మెంట్ ఇండెక్స్ (సీడీఐ) 2025లో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది? (సెంటర్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సంస్థ రూపొందించిన ఈ సూచికలో స్వీడన్, జర్మనీ, నార్వే, ఫిన్లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్‌లు వరుసగా తొలి ఐదు స్థానాల్లో నిలిచాయి.) **జ:** 36వ

◆ హింస, వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలకు వేగవంతమైన, 24 గంటల మద్దతు కోసం జాతీయ మహిళా కమిషన్ ఇటీవల ప్రారంభించిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబరు? **జ:** 14490

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా ?

☛ హాస్పిటాలిటీ, హోటల్ అడ్మినిస్ట్రేషన్-2026 ప్రవేశాలు
చివరి తేదీ: 25.01.2026

☛ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (యూజీ)-2026
చివరి తేదీ: 30.01.2026

చిన్న పరిశ్రమలకు పెద్ద అండ!

దేశంలో ఉద్యోగ కల్పన, ప్రాంతీయ అభివృద్ధితో పాటు ఆర్థిక స్థిరత్వానికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కీలకమైనవి. భారత జీడీపీలో ముప్పై శాతం ఎగుమతుల్లో, నలభై అయిదు శాతం వాటా ఎంఎస్ఎంఈల నుంచే సమకూరుతోంది. ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాల మాదిరి పని చేస్తున్న ఎంఎస్ఎంఈల అభివృద్ధికి, విస్తరణకు ఆర్థిక సహాయం అందించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థ సిడ్బీ. చిన్నతరహా పరిశ్రమలకు ప్రత్యక్ష, పరోక్ష రుణాలతో పాటు ఆధునికీకరణ, నూతన సాంకేతికతలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఈల పాత్రను బలోపేతం చేయడంలో సిడ్బీకి ఉన్న ప్రాధాన్యాన్ని పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. ఆ సంస్థ ద్వారా చిన్న పరిశ్రమలు పొందుతున్న రుణాలు, రుణహామీ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి.

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ)

భారతదేశంలో చిన్నతరహా పరిశ్రమలకు రుణాలిచ్చే శిఖరాగ్ర సంస్థ స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ఐడీబీఐ - సిడ్బీ). ఇది ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ)కి అనుబంధ సంస్థ. 1988 పార్లమెంటు ప్రత్యేక చట్టం ప్రకారం సిడ్బీని స్థాపించింది. 1990, ఏప్రిల్ 2 నుంచి బ్యాంకు అమల్లోకి వచ్చింది. చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక చేయూత, అభివృద్ధికి ప్రోత్సాహం అందించడంలో సిడ్బీ కీలక పాత్ర పోషిస్తోంది. రుణాల రీఫైనాన్స్, మార్కెటింగ్ సహాయం, సాంకేతికత, ఆధునికీకరణ, ఉపాధి కల్పన, ఇతర ఆర్థిక సేవలు అందిస్తూ చిన్న పరిశ్రమల రంగాన్ని దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలబెడుతోంది.

సిడ్బీ ప్రధాన లక్ష్యాలు

★ దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రంగాన్ని ప్రోత్సహించడం, వాటికి ఆర్థిక సహాయం అందించి అభివృద్ధి చేయడం. ★ ఎంఎస్ఎంఈలకు సకాలంలో రుణాలు, నిర్వహణ మూలధనం అందించడం. ★ ఎంఎస్ఎంఈ రంగానికి ప్రధాన ఆర్థిక సంస్థగా వ్యవహరిస్తుంది. వివిధ ఏజెన్సీలను సమన్వయం చేస్తుంది. ★ మెరుగైన ఉత్పత్తి సామర్థ్యం, పోటీతత్వం కోసం సాంకేతికత నైపుణ్యాలు, నూతన ఆవిష్కరణలకు మద్దతు ఇస్తుంది. ★ మహిళలు, యువత వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రభుత్వ ఎంఎస్ఎంఈ పథకాలకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.

సిడ్బీ విధులు

★ దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు మార్కెటింగ్‌ను విస్తరించడంలో సహాయపడుతుంది. ★ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, పట్టణ ప్రాంత ప్రజలకు పునరావాసం కల్పించే రీతిలో సెమీ అర్బన్ ప్రాంతంలో ఉపాధి ఆధారిత పరిశ్రమల స్థాపనను ప్రోత్సహిస్తుంది. ★ చిన్నతరహా పరిశ్రమలకు బ్యాంకులు ఇచ్చే రుణాలకు సిడ్బీ రీఫైనాన్స్ చేస్తుంది. తద్వారా ఆ పరిశ్రమలకు నిధుల లభ్యత పెరుగుతుంది.
★ చిన్నతరహా పరిశ్రమలకు వర్కింగ్ క్యాపిటల్, టర్మ్ లోన్స్ అందిస్తుంది. ★ ఎంఎస్ఎంఈ రంగానికి సంబంధించిన ఇతర సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేస్తుంది.
★ గతంలో ఐడీబీఐ నిర్వహించిన చిన్న పరిశ్రమల అభివృద్ధి నిధి, జాతీయ ఈక్విటీ నిధి నిర్వహణ బాధ్యతను సిడ్బీ తీసుకుంది.

సిడ్బీ వాటా మూలధనం

భారత ప్రభుత్వంతో పాటు 22 ఇతర సంస్థలు/ప్రభుత్వ రంగ బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వ యాజమాన్యం లేదా నియంత్రణ ఉన్న బీమా కంపెనీలకు సిడ్బీలో వాటా ఉంది. ★ కేంద్ర ప్రభుత్వ వాటా-20.85% ★ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- 15.65% ★ ఎల్ఐసీ- 13.33% ★ నాబార్డ్ - 9.36% ★ ఇతర సంస్థలు- 40.81%

చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక సాయంలో సిడ్బీ పాత్ర

ప్రత్యక్ష ఆర్థిక సహాయం: కొత్త యూనిట్లు ఏర్పాటు చేయడం, విస్తరణ, ఆధునికీకరణ, సాంకేతిక నవీకరణతో సహా విభిన్న అవసరాలను తీర్చడానికి సిడ్బీ ఎంఎస్ఎంఈలకు నేరుగా రుణాలను అందిస్తుంది.

టర్మ్ లోన్లు, వర్కింగ్ క్యాపిటల్ అందించడం: ఇది స్థిర ఆస్తులు (భూమి, భవనాలు, యంత్రాలు) కొనుగోలు చేయడానికి, రోజువారీ కార్యకలాపాల నిర్వహణ, మూలధన సాయం అందించేందుకు కాలపరిమితితో కూడిన రుణాలను అందిస్తుంది.

స్మైల్ (సిడ్బీ మేక్ ఇన్ ఇండియా సాఫ్ట్ లోన్ ఫండ్ ఫర్ ఎంఎస్ఎంఈ): తయారీ, సేవా రంగంలోని నూతన సంస్థలకు, ప్రస్తుత సంస్థల విస్తరణకు సరళమైన, తిరిగి చెల్లించే నిబంధనలతో రుణాలు ఇస్తుంది. దీని కింద కనీస రుణ పరిమాణం- ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ కోసం రూ.10 లక్షలు, ఇతరాలకు కనీస పరిమాణం రూ.25 లక్షల వరకు అందిస్తుంది. ఈ రుణ కాలపరిమితి మూడేళ్లు.

స్మైల్ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ (ఎస్ఈఎఫ్): దీని కింద 72 నెలల రుణ కాలపరిమితిలో కనీస రుణ మొత్తం రూ.10 లక్షలు అందిస్తుంది.

స్పీడ్ (సిడ్బీ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్): యంత్రాలు, పరికరాల కొనుగోలు కోసం 100 శాతం రుణాలను అందిస్తుంది.

స్టార్ (సిడ్బీ టర్మ్‌లోన్ అసిస్టెన్స్ ఫర్ రూఫ్‌టాప్ సోలార్ పీవీ ప్లాంట్స్): ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు, విద్యుత్తు ఖర్చులు తగ్గించేందుకు రూఫ్ టాప్ ప్లాంట్లను స్థాపించడంలో ఎంఎస్ఎంఈలకు సహాయం చేస్తుంది. దీని కింద రూ.10 లక్షల నుంచి రూ.2.5 కోట్లు రుణంగా ఇస్తుంది.

సిడ్బీ అర్జున పథకం: భారతదేశంలోని మహిళా వ్యవస్థాపకులకు ఆర్థిక సహాయం, వ్యాపారాలను ప్రారంభించడానికి, విస్తరించడానికి సహాయపడటం లక్ష్యంగా పెట్టుకున్న పథకం.

పరోక్ష ఆర్థిక సహకారం: పరోక్ష విత్త సహాయం కోసం సిడ్బీ.. వాణిజ్య బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, రాష్ట్ర ఆర్థిక సంస్థలు, వాటి ప్రాథమిక రుణ సంస్థలు (పీఎల్ఐ) ఎంఎస్ఎంఈలకు రుణాలిచ్చే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఫలితంగా దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఈలకు పర్యావరణ వ్యవస్థలో ఎక్కువ రుణ లభ్యత, సామర్థ్యం సమకూరుతుంది.

మైక్రో ఫైనాన్స్: కొత్త వ్యవస్థాపకులు, చిన్న వ్యాపార యజమానులకు సిడ్బీ సూక్ష్మ రుణాలను అందిస్తుంది.

రచయిత: **వనమరవల్లి రమణయ్య**

SENIOR INTER Physics — Physical optics

1. Explain Doppler effect in light. Distinguish between red shift and blue shift?

4 Marks

A: **Doppler effect in light :** The change in apparent frequency or wavelength of light due to relative motion of the source is called Doppler effect.

Red shift: When light appears to him with higher wavelength this is called red shift.

Blue shift: According to doppler effect, when a star moves towards the observer on the earth, its length light appears to him with lesser wavelength. This is called Blue shift.

2. Derive the expression for the intensity at a point where interference of light occurs. Arrive at the conditions for maximum & zero intensity.

Final Exams-2026 IMPORTANT Q & A

A: Let y_1, y_2 be the displacements of the two waves having same amplitude 'a', 'ϕ' is the phase difference between them.

$y_1 = a \sin wt$ ... (1)

$y_2 = a \sin (wt + \phi)$ .....(2)

the resultant displacement $y = y_1 + y_2$

$y = a \sin wt + a \sin(wt + \phi)$

$y = a \sin wt + a \sin wt \cos \phi + a \cos wt \sin\phi$

$y = a \sin wt (1 + \cos\phi) + \cos wt (a \sin\phi)$ ......(3)

let $R \cos\theta = a (1 + \cos\phi)$ ......(4)

$R \sin\theta = a \sin \phi$ .....(5)



$y = R \sin wt. \cos\theta + R \cos wt. \sin\theta$

$y = R \sin (wt + \theta)$ ......(6)

where R is the resultant amplitude at p, squaring equation (4), (5), then adding

$R^2[\cos^2\theta + \sin^2\theta] = a^2[1 + \cos^2\phi + 2\cos\phi + \sin^2\phi]$

$R^2[1] = a^2 [1 + 1 + 2 \cos\phi], I = R^2 = 2a^2(1 + \cos\phi)$

$2a^2 \times 2\cos^2\frac{\phi}{2} \Rightarrow I = 4a^2 \cos^2\frac{\phi}{2}$ ....(7)

(i) Maximum Intensity (I_{max})

if $\cos^2\left(\frac{\phi}{2}\right) = 1$

$\phi = 2n\pi$, where n = 0, 1, 2, 3.....

$\phi = 0, 2\pi, 4\pi, 6\pi, I_{max} = 4a^2, I_{max} = 4a$

(ii) Minimum Intensity (I_{min})

if $\cos^2\left(\frac{\phi}{2}\right) = 0$

$\phi = (2n + 1)\pi$, where n = 0, 1, 2, 3.....

$\phi = \pi, 3\pi, 5\pi, 7\pi$..

$I_{min} = 0$

More Imp Q & Ans

Writer: Allu Rambabu

ప్రేమతో మంత్రికి..!

విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన చిరుద్యోగి శంకర్.. మంత్రి నారా లోకేశ్ చిత్రాన్ని గీచి ఆయనపై తన అభిమానాన్ని.. ప్రేమను చాటుకున్నారు. మంత్రి పుట్టిన రోజు సందర్భంగా తల పైభాగంలో నారా లోకేశ్ అని, చొక్కా భాగంలో ఐటీ విద్య టీడీపీ మంత్రి, యువ ఎమ్మెల్యే మంగళగిరి పేరు వచ్చేలా చిత్తరువును తీర్చిదిద్దారు. ఇది స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది.

- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ)

లాలి, జోల పాటలకు ఎనలేని ఆదరణ

ఉత్సవమూర్తుల ఎదుట పాటను గానం చేస్తున్న రమ్య బెహరా, వీక్షిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఆలయ ఈవో, భక్తులు

మోపిదేవి, న్యూస్‌టుడే : లాలి, జోల పాటలకు ఎనలేని ఆదరణ లభిస్తోందని గాయని రమ్య బెహర పేర్కొన్నారు. శివమణి క్రియేషన్స్ సమర్పణలో లక్ష్మణ్ కపర్తి నిర్మాణంలో, కార్తీక్ కొడకండ్ల సంగీత సహకారంతో మల్లవజ్జల కృష్ణవేణి సాహిత్యంతో గాయని రమ్య బెహరా శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పవళింపు సేవకు రూపొందించిన పాటను ఆలయంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సమక్షంలో, ఈవో పర్యవేక్షణలో గానం చేశారు. ఆరు నిమిషాల నిడివితో స్వామికి లాలి పాటగా స్కంద జోలాలి అంటూ పాడారు. భక్తుల, పాల్గొన్న అధికారుల హర్షధ్వానాలతో ఉత్తేజ పరిచారు. స్వామి ప్రతిరోజు జోలాలి పాటతో పవళించటం తనకు, శివమణి క్రియేషన్ బృందానికి దక్కటం పూర్వజన్మ సుకృతమన్నారు. స్వామి సన్నిధిలో సంకీర్తనగా ఈ గీతం నిత్యం వినిపిస్తారని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శివమణి క్రియేషన్స్ బృందాన్ని ఘనంగా సత్కరించి, శేషవస్త్రాలు, పట్టువస్త్రాలతో సన్మానించారు.

రెండో రోజు ప్రశాంతంగా జేఈఈ మెయిన్

కానూరు, యనమలకుదురు, న్యూస్‌టుడే : ఉమ్మడి కృష్ణా జిల్లాలో జేఈఈ మెయిన్- 2026 రెండో రోజు ప్రశాంతంగా జరిగింది. ఉదయం మొదటి షిప్టు, మధ్యాహ్నం రెండో షిప్టు కలిపి 97 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అధికారులు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి విద్యార్థులకు నగరంలో పరీక్షా కేంద్రాలు కేటాయించారు. కానీ వారితో పాటు వచ్చే తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాలు వెలుపల ఉండే కూర్చోవడానికి ఎటువంటి ఏర్పాట్లు చేయలేదు. అధికారులు స్పందించి కనీస ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమయం తీసుకునేలా ఉన్నాయి

ఉదయం సెషన్ పేపర్ క్లిష్టంగా ఉంది. సుదీర్ఘమైన ప్రశ్నలు సమయం తీసుకున్నాయి. కలన గణితం, సంభావ్యతలో ఎక్కువ ప్రశ్నలిచ్చారు. అలానే భౌతిక శాస్త్రంలో ప్రశ్నలు మధ్యస్థంగా ఉన్నాయి. వీటిలో స్కోరింగ్ చేసుకోవచ్చు. రసాయన శాస్త్రంలో సులువుగా ఇచ్చారు. సమయ పాలన చేసుకున్న వారు మంచి స్కోరు సాధించవచ్చు. **- ఆకులవర్ష, విజయవాడ**

క్లిష్టంగా అనిపించింది

భౌతిక శాస్త్రంలో ప్రశ్నలు మధ్యస్తం నుంచి క్లిష్టంగా అనిపించింది. ఫార్ములా బేసెడ్, కాన్సెప్టు బేసెడ్, ఎక్కువ సుదీర్ఘమైన ప్రశ్నలు అడిగారు. రసాయన శాస్త్రం కూడా సులువుగానే ఉంది. ఈ రెండింటి కంటే లెక్కలు కొంత మధ్యస్థంగా ఉన్నాయి. మొత్తం మీద సమయం తీసుకునేలా ప్రశ్నలున్నాయి. **- వి.నిఖిత్ చందు ప్రజ్వల్, విజయవాడ**

తొలిదశలో రూ.2 కోట్ల చెల్లింపు!

రెండో విడతలో మరో రూ.1.41 కోట్లు ● ఏప్రిల్‌కు సౌర ప్లాంట్‌కు నెట్ మీటరింగ్

ఈనాడు - అమరావతి

దుర్గగుడి, విద్యుత్తు శాఖ మధ్య వివాదం పూర్తిగా పరిష్కారమైంది. దుర్గగుడి నుంచి రూ.2 కోట్ల విద్యుత్తు బిల్లుల బకాయిలను గురువారం చెల్లించారు. మరో రూ.1.41 కోట్ల బిల్లు బకాయిలను.. 3-4 నెలల్లో చెల్లించనున్నారు. 2023 నుంచి రూ.3.90 కోట్ల విద్యుత్తు బిల్లుల బకాయిలు ఉన్నాయని.. దుర్గగుడికి విద్యుత్తుశాఖ నెల కిందట నోటీసులు ఇచ్చింది. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో.. దుర్గగుడికి విద్యుత్తు సరఫరానూ కొన్ని గంటలపాటు ఆపేయడంతో.. వివాదంగా మారింది. తమ సౌర విద్యుత్తు ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అవుతున్నది మినహాయించి కడతామని దుర్గగుడి అధికారులు, పూర్తిగా కట్టాలని విద్యుత్తుశాఖ వారు పట్టుబట్టారు. దేవాదాయ, విద్యుత్తు అధికారులతో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్.. సంయుక్త సమావేశం నిర్వహించి సమస్య సామరస్య పరిష్కారానికి సూచనలు చేశారు. దీంతో.. రూ.3.90 కోట్లలో జరిమానా రుసుము మినహాయించి.. మిగతా రూ.3.41 కోట్లను విద్యుత్తు శాఖకు రెండు దశల్లో చెల్లించేలా ఒప్పందం కుదిరింది.

అందుకే బిల్లుల భారం పెరిగింది..

దుర్గగుడికి... పాతపాడులో ఒక మెగావాట్ సామర్థ్యం ఉన్న సౌర ప్లాంట్‌కు 500 కిలోవాట్స్ చొప్పున రెండు నెట్ మీటరింగ్ వ్యవస్థల ఏర్పాటు ప్రక్రియ ఆరంభమైంది. 2023 నుంచి సౌర ప్లాంట్ ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్నా.. నెట్ మీటరింగ్ వ్యవస్థ సరిగా లేక.. దుర్గగుడికి బిల్లుల భారం పెరిగింది. దీనికి పరిష్కారంగా.. ప్రస్తుతం రెండు నెట్ మీటర్ల ఏర్పాటుకు టెండర్లను పిలిచారు. విద్యుత్తుశాఖ ఆధ్వర్యంలో వీటి ఏర్పాటుకు ఇరుశాఖలు ఒప్పందం చేసుకున్నాయి. దీనికి అవసరమైన ప్రక్రియ పూర్తిచేశారు. ఏప్రిల్‌కల్లా రెండు నెట్ మీటర్లు ఏర్పాటు చేసి.. సౌర ప్లాంట్ ద్వారా ఎంత విద్యుత్తు ఉత్పత్తి అవుతోందో లెక్కిస్తారు. తర్వాత ఉత్పత్తయ్యే విద్యుత్తును మినహాయించి.. మిగిలిన యూనిట్లకు బిల్లులను విద్యుత్తు శాఖ జారీ చేస్తుంది.

రేపటి నుంచి కృష్ణా వర్సిటీ మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు, వర్సిటీ జట్టు ఎంపిక ఈ నెల 24, 25 తేదీల్లో నందిగామలోని కేవీఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ రాయప్ప తెలిపారు. అంతర్ కళాశాలల పోటీలో తలపడే జట్లు మూడు సెట్ల అర్హతా పత్రాలతో పాటు గుర్తింపు కార్డులతో 24న ఉదయం 9 గంటలకు కళాశాలలో హాజరవ్వాలన్నారు. జట్టు లేకుండా వ్యక్తిగతంగా వర్సిటీ జట్టు ఎంపిక పోటీలో పాల్గొను క్రీడాకారిణులు అదే రోజు ఉదయం 11 గంటలకు తగు అర్హతా పత్రాలతో హాజరవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 99080 83434 నంబరులో సంప్రదించాలన్నారు.

నకిలీ మద్యం కేసులో జినేష్, శిబులకు కస్టడీ

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో ఇద్దరు నిందితులను కోర్టు మూడు రోజులపాటు కస్టడీకి ఇచ్చింది. నిందితులు జినేష్, శిబులను కస్టడీకి ఇవ్వాలని ఎక్సైజ్, సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం ఎక్సైజ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఈనెల 25 నుంచి 27 వరకు కస్టడీకి న్యాయాధికారి లెనిన్‌బాబు అనుమతించారు. వీరు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై పోలీసులు కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంది. సమయం కావాలని ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది కోరడంతో ఈనెల 27కు వాయిదా వేశారు.

త్వరలో బుడమేరు యూటీ విస్తరణ పనులు

మరికొద్ది రోజులే ఏలూరు కాల్వకు నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రకాశం బ్యారేజీ నుంచి ప్రవహించే కృష్ణా తూర్పు ప్రధాన కాలువ పరిధిలో పంట కాల్వల కట్టివేత తరుణం ఆసన్నమైంది. ఈక్రమంలో రైవస్ కాల్వకు గురువారం నీటిని నిలిపివేశారు. ఏలూరు కాల్వకు కూడా మరి కొద్ది రోజుల్లో నిలిపివేయనున్నారు. ప్రస్తుతం తాగునీటి అవసరాల కోసం నీటిని ఇస్తున్నారు. విజయవాడ గ్రామీణ మండలం ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వకు బుడమేరు అండర్ టన్నెల్ (యూటీ) ఉంది. యూటీ వద్ద బుడమేరు వరద ప్రవాహ సామర్థ్యం పెంచేలా విస్తరణ పనులను త్వరలో ప్రారంభించనున్నారు. పనులు మొదలైతే ఏలూరు కాల్వకు నీటి విడుదల సాధ్యం కాదు. ఈ కారణంగా ఏలూరు కాల్వ పరిధిలో తాగునీటి చెరువులను నింపేందుకు నీటిని విడుదల చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరుకు దీని ద్వారానే తాగునీరు అందుతుంది. ఏలూరు కాల్వకు ప్రస్తుతం 708 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణా జిల్లాలోని దివిసీమ వైపు వెళ్లే కేఈబీ కాల్వకు 403, బందరు కాల్వకు 101 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు. కేఈబీ, బందరు కాల్వలకు సాగునీటి అవసరాల దృష్ట్యా రైతుల విజ్ఞప్తులపై నీటిని ఇస్తున్నారు.

పరిశుభ్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా దుర్గగుడి



మాట్లాడుతున్న ఈవో శీనానాయక్, పక్కన ఏసీ రంగారావు, ఏఈవో రమేష్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: పరిశుభ్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా దుర్గగుడిని తీర్చిదిద్దడంలో పారిశుధ్య సిబ్బంది పాత్ర కీలకమని దుర్గగుడి ఈవో శీనానాయక్ తెలిపారు. మల్లికార్జున మహా మండపంలో ఆరో అంతస్తులో పారిశుధ్య సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశంలో ఈవో మాట్లాడారు. ఆహ్లాదకర వాతావరణంలో అమ్మవారిని భక్తులు దర్శించుకోవాలన్నారు. ఆలయ ప్రతిష్ఠ వైభవం మనం నిర్వహించే పారిశుద్ధ్య నిర్వహణ పైనే ఆధార పడుతుందన్నారు. దుర్గాఘాట్, క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, ఘాట్ రోడ్డు, కనకదుర్గా నగర్ మెట్ల మార్గంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. శ్రీపంచమి సందర్భంగా అమ్మవారి దర్శనానికి వేలాది విద్యార్థులు, భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు, సిబ్బంది అలసత్వం లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. పారిశుద్ధ్య పరికరాలు వినియోగించడం, రసాయనాల వాడకంలో సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో రమేష్, పారిశుధ్య విభాగం ఇన్‌స్పెక్టర్ రజనీప్రియ, ఏసీ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

'మహిళా రక్షణ చట్టాలు పక్కాగా అమలు చేయాల్సిందే'

మాట్లాడుతున్న సైదా సయ్యద్ హమీద్. వేదికపై దుర్గాభవానీ, డాక్టర్ కొన్నికా రాయ్, డాక్టర్ రజని, శ్యామ్‌శ్రీ తదితరులు

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాద, రాజ్యాంగ విరుద్ధ పాలనకు వ్యతిరేకంగా మరిన్ని సమరశీల పోరాటాలు అవశ్యమని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సైదా సయ్యద్ హమీద్, నిషా సిద్ధు పిలుపునిచ్చారు. గురువారం గవర్నర్‌పేటలోని ఐ.ఎం.ఎ. హాలులో రెండు రోజుల పాటు నిర్వహించే ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. దేశం నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. సైదా సయ్యద్ హమీద్ మాట్లాడుతూ.. మహిళలపై హింస భయంకర స్థాయికి చేరుకుందన్నారు. నేరస్థులు శిక్షకు బదులుగా రాజకీయ రక్షణ పొందుతున్నారని ధ్వజమెత్తారు. దేశ రాజకీయాలు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ, పౌరహక్కులను బలహీనపరిచే దశకు చేరుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెనెజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యదర్శి నిషా సిద్ధు మాట్లాడుతూ.. భాజపా ప్రభుత్వం ప్రజలను శాశ్వతంగా భయం, ఉన్మాదం, కృత్రిమ గందరగోళంలో ఉంచి.. ఎలాంటి ప్రతిఘటన లేకుండా చేస్తోందన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఏదో ఒక జాతీయ సమస్యను సృష్టిస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రైవేటీకరణ, కార్మిక హక్కులు, మహిళల భద్రత, సామాజిక న్యాయం తదితర అంశాలను దారి మళ్లించే వ్యూహమిదని పేర్కొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో పేదలు, వలస కార్మికులు, దళితులు, మైనార్టీలు, మహిళల పేర్లను ఓటరు జాబితాల నుంచి తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల సంస్కరణ కాదన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ వంటి రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సందర్భంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నాయకులు డాక్టర్ కొన్నికా రాయ్, డాక్టర్ కె.రజని, శ్యామ్‌శ్రీ భాస్, పెన్మత్స దుర్గాభవానీ, కన్వల్‌సిత్ కౌర్, శక్తిదేవి, పద్మావతి, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల, కార్యనిర్వాహక కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలోనూ మ్యాజిక్ వీవ్స్

ఎర్రబాలెంలో మ్యాజిక్ వీవ్స్ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశకు వివరిస్తున్న రేఖారాణి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఒక కుటుంబం-ఒక పారిశ్రామిక వేత్త లక్ష్య సాధనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలోనూ మ్యాజిక్ వీవ్స్‌కు శ్రీకారం చుట్టనున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఉపకరిస్తుందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఎర్రబాలెం (మంగళగిరి)లో అమలవుతున్న మ్యాజిక్ వీవ్స్ కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ కమిషనర్ జి.రేఖారాణితో మాట్లాడారు. కార్యక్రమ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు.

బలహీనవర్గాలకు చేయూత.. పర్యావరణ హితంగా సంప్రదాయ చేనేత కళకు ఆధునిక డిజైన్లను జోడించి, విలువైన ఉత్పత్తులను రూపొందించడం.. తద్వారా అనాథలు, బలహీనవర్గాల వారికి చేయూత నివ్వడం ఈ కార్యక్రమ లక్ష్యమని రేఖారాణి తెలిపారు. ప్రస్తుతం 30 మంది అనాథ పిల్లలకు వస్త్రాన్ని గ్రేడింగ్ చేసి బ్యాగులు, పౌచ్‌లు, దుస్తులు, ఫైల్ కవర్లు, ఔషధ కిట్లు వంటి విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చేందుకు అవసరమైన శిక్షణ అందిస్తున్నట్టు చెప్పారు. ప్లాస్టిక్ కాలుష్యానికి అడ్డుకట్ట వేస్తూ.. చిన్న వయసు నుంచే సృజనాత్మకత, పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని ఆమె వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. విలువ జోడింపుతో ఉపాధి అవకాశాలు విస్తృత మవుతాయన్నారు. ఆప్కో ద్వారా వస్త్రాలు, యంత్రాలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ, మార్కెట్ లింకేజీ సౌకర్యాల సహకారంతో కార్యక్రమాన్ని జిల్లాలోనూ అమలు చేస్తామన్నారు. ఈమ్యాజిక్ వీవ్స్ కార్యక్రమం చేనేత వారసత్వ సంపద పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, ఉపాధి సృష్టి, సామాజిక భాగస్వామ్యంతో సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు.

(c) eenadu

పండిస్తారు.. విక్రయిస్తారు

పసుపు సాగులో ప్రభుకుమార్ వినూత్న ఆలోచన

కంకిపాడు, న్యూస్‌టుడే

కంకిపాడు మండలం కాసరనేనివారిపాలేనికి చెందిన కాసరనేని ప్రభుకుమార్ (బాబు) సేంద్రియ సాగులో అధిక దిగుబడులు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. 'ఇండియన్ అకాడమీ ఆఫ్ హార్టికల్చరల్ సైన్సెస్' (ఐఏహెచ్ఎస్) సంస్థ గత నవంబరులో బెంగళూరులో నిర్వహించిన 11వ 'ఇండియన్ హార్టికల్చర్ కాంగ్రెస్- 2025'లో ప్రభుకుమార్‌కు ఉత్తమ ప్రగతిశీల, ఔత్సాహిక రైతు పురస్కారం లభించింది.

★ పదేళ్లుగా పసుపు సాగులో పూర్తిగా సేంద్రియ విధానాన్ని ఆయన అమలు చేస్తున్నారు. విత్తనం ఎంపిక నుంచి పసుపు పొడి విక్రయం వరకు ఆయనే చూసుకుంటారు. ఏడాదికి సరాసరిన నాలుగెకరాల్లో సాగు చేస్తారు.

సేంద్రియ సాగులో దిగుబడి తగ్గినా నాణ్యమైన పంట చేతికి వస్తుంది. పసుపు తీత, వంటకం, ఆరబోత, నునుపు చేయడం అయ్యాక

పసుపు తోటలో రైతు ప్రభుకుమార్, హెచ్‌వో హరిచంద్

కొమ్ములను పొడి చేయిస్తారు. సరాసరిన ఎకరాకు పది క్వింటాళ్ల పసుపు పొడిని అర కిలో నుంచి ఐదు కిలోల బరువుండే పొట్లాలు చేయిస్తారు. వీటిని మార్కెట్‌లో విక్రయిస్తారు. సాధారణ పసుపు పొడి ప్రస్తుతం కిలో రూ.200- 300 కాగా ప్రభుకుమార్ రూ.600 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ లెక్కన ఎకరాకు రూ.6 లక్షల మేర ఆదాయం పొందుతున్నారు. పెట్టుబడి, ఖర్చులు పోగా ఎకరాకు రూ.2.5 లక్షల వరకు లాభాన్ని ఆర్జిస్తున్నారు. పసుపు నాణ్యతకు 'కర్కుమిన్' శాతాన్ని ప్రామాణికంగా తీసుకుంటారని ఉద్యానశాఖాధికారి హరిచంద్ తెలిపారు. అది సాధారణ రకంలో 4 శాతం లోపు ఉంటే ప్రభుకుమార్ 'ప్రగతి' రకంలో 8- 9 శాతం వరకు నమోదవుతోందని చెప్పారు.

నమ్మకాన్ని పొందాను

సాగులో రెండు, మూడేళ్ల వరకు ఇబ్బందులు ఎదురయ్యాయి. కొన్నిసార్లు సాధారణ ధరకే విక్రయించా. పట్టు వీడకుండా అదే సాగు విధానం కొనసాగించగా వినియోగదారులకు, వ్యాపారులకు నమ్మకం కుదిరింది. దీన్ని వమ్ము చేయకుండా వ్యవసాయం, వ్యాపారం చేస్తున్నాను. - ప్రభుకుమార్

ప్రశ్న : క్యాబేజీలోని గుండ్రని హెడ్ రకాలు, సావాయి రకాలు, పూసా డ్రమ్ హెడ్ రకాల గురించి వివరించండి?

–కె.రత్తయ్య, రైతు, యండకుదురు

సమాధానం : (1) గుండ్రని హెడ్ రకాలు : (ఎ) గోల్డెన్ ఎకర్ : క్యాబేజీ గుండ్రంగా రుతువులో ముందుగా వేసేందుకు అనుకూలం. 60- 65 రోజుల్లో కోతకు వస్తుంది. తల లోపలి భాగం తెల్లగా నాణ్యతగా ఉంటుంది. (బి) ప్రైడ్ ఆఫ్ ఇండియా : క్యాబేజీ పెద్దగా గుండ్రంగా ఉండి 60-80 రోజుల్లో కోతకు వస్తుంది. (సి) కోపన్ హేగన్ మార్కెట్ : దృఢమైన తల కలిగి త్వరగా కోతకు వస్తుంది. **(2) సావాయి రకాలు :** ఇవి పెద్ద గడ్డ కలిగి ముడతలు గల ఆకులు గల క్యాబేజీ రకాలు. ★ డ్రమ్ హెడ్ సావాయి : ఆకులు ఆకుపచ్చగా ముడతలు కలిగి ఉంటాయి. నాణ్యత గల రకం. **(3) పూసా డ్రమ్ హెడ్ రకాలు :** ఇది జపాన్ రకం. తల గట్టిగా ఉండి మధ్యభాగం వెడల్పుగా డోలు వలె ఉంటుంది. దీర్ఘకాలిక రకం. 100- 120 రోజుల్లో కోతకు వస్తుంది.

- వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల. –ఘంటసాల, న్యూస్‌టుడే

కంద సాగు... లాభాలు బాగు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే

ఈ ఏడాది కంద సాగు రైతులకు సిరులు కురిపిస్తోంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో సుమారు 33,175 ఎకరాల్లో కంద పంట సాగు చేశారని ఉద్యానశాఖాధికారి మానస తెలిపారు. రావి శివరామకృష్ణ తోట్లవల్లూరులో మెట్ట ప్రాంతంలో 1.70 ఎకరాలు పొలం కౌలుకు తీసుకుని కంద సాగు చేశారు. ఈ ఏడాది తవ్వగా పంట దిగుబడి ఎకరాకు 80 పుట్టీల చొప్పున 1.70 ఎకరాలకు 136 పుట్టీలు రాగా, పుట్టి రూ.6,500కు అమ్మగా రూ.8.84 లక్షలు

పండిన కందను చూపుతున్న రైతు శివరామకృష్ణ

వచ్చాయి. ఖర్చులు రూ.5.10 లక్షలు పోగా, ఆదాయం రూ.3.74 లక్షలు వచ్చిందని రైతు శివరామకృష్ణ తెలిపారు. కంద పంట చాలాసార్లు సాగు చేశామని, ఎప్పుడు పంట అమ్మినా పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చేవి కావని, ఈ ఏడాది కంద రేటు ఉండటంతో కొంతమేర లాభం పొందామని రైతు వివరించారు.

సాగు ఇలా.. : ముందుగా పొలాన్ని దుక్కిదున్ని బోదులు వేశారు. కంద విత్తనం పుట్టి రూ.11,500 ఉండగా.. ఎకరంలో సాగుకు 20 పుట్టీలు పడతాయి. రైతు రూ.2.30 లక్షలు పెట్టి విత్తనం కొని నాటారు. కూలీలు, యూరియా తదితర ఖర్చులు పెట్టారు. చీడపీడలు రాకుండా జాగ్రత్తలు పాటించారు.

పుట్ట గొడుగులు.. భరోసా ఇచ్చాయ్

అవురుపూడి (కూచిపూడి), న్యూస్‌టుడే : చిన్న తరహా కుటీర పరిశ్రమల్లో ఒకటైన పాల పుట్ట గొడుగుల పెంపకంలో కృష్ణా జిల్లా మొవ్వ మండలం అవురుపూడికి చెందిన మేడిశెట్టి ప్రసన్న రాణిస్తున్నారు. చిన్న వయసులో భర్త దూరమైనా ధైర్యంగా ముందడుగు వేసి ఉపాధికి బలమైన పునాది ఆమె వేసుకున్నారు. ఏడేళ్ల కిందట స్త్రీనిధి కింద తల్లి వంగూరి రత్నకుమారితో కలసి చెరో రూ.లక్ష రుణం తీసుకున్నారు. మండల సమాఖ్య నుంచి సామాజిక పెట్టుబడి నిధిగా రూ.1.50 లక్షలు తీసుకుని పుట్ట గొడుగుల పెంపక కేంద్రం ప్రారంభించారు. మొదట్లో పెంపకంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా తట్టుకుని.. సాగులో

మెలకువలు తెలుసుకుని ఆపై జాగ్రత్తలు పాటిస్తూ... ఉత్పత్తులు సాధిస్తున్నారు. నేడు ఖర్చులు పోగా నెలకు రూ.20 వేల వరకు ఆదాయం అందుకుంటున్నారు. గత ఏడాది ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద రూ.5 లక్షల రుణం తీసుకుని సాగు విస్తరించారు. గతంలో విజయవాడ, బెంగళూరు, నరసాపురం వంటి ప్రాంతాలకు మార్కెటింగ్ చేసేవారు. ప్రస్తుతం పరిసర ప్రాంతాల నుంచి వచ్చి పుట్ట గొడుగులు తీసుకెళుతున్నారు. మచిలీపట్నం మార్కెట్‌కూ పంపుతున్నారు. ఇలా ఇంటి పట్టునే ఉండ ఆదాయం ఆర్జిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ఎవరి మీద ఆధార పడకుండా..: నేను మూడు నెలల గర్భిణిగా ఉండగా భర్త మరణించారు. బయట చాలా ప్రాంతాల్లో పని చేసి చాలా ఇబ్బందులు పడ్డాను. నా కాళ్ల మీద నేను నిలబడాలని ఆలోచించా. విజయవాడలో నాన్న సాయంతో వెళ్లి పుట్టగొడుగుల సాగుపై శిక్షణ పొందా. తర్వాత స్వయం సహాయక సంఘం అందించిన రుణంతో చిన్నపాటి షెడ్డు ఇంటిపై ఏర్పాటు చేసుకుని పాల పుట్ట గొడుగులు సాగు ప్రారంభించా. అంచెలంచెలుగా ఈ రోజు నెలకు రూ.20 వేలు వరకు ఆదాయం వస్తోంది.

- మేడిశెట్టి ప్రసన్న

ఉద్యోగుల డిమాండ్లపై జాతీయ మహాసభల్లో చర్చిస్తాం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు మహారాష్ట్రలోని శిర్డీలో జరగనున్న అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ మహాసభల్లో ఉద్యోగుల సమస్యలపై చర్చించి, తీర్మానాలు రూపొందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పిస్తామని ఆ సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎ.విద్యాసాగర్, డి.వి.రమణ నేతృత్వంలో దాదాపు 100 మంది నేతల బృందం గురువారం విజయవాడ నుంచి రైలు మార్గంలో శిర్డీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద విద్యాసాగర్ మీడియాతో మాట్లాడారు. సమాఖ్య అధ్యక్షుడు సుభాష్ లాంబా, ప్రధాన కార్యదర్శి శ్రీకుమార్ నేతృత్వంలో జాతీయ మహాసభలు జరగనున్నాయని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 1200 మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఆత్మీయ అతిథులుగా విదేశాల సమాఖ్య ప్రతినిధులు హాజరుకానున్నట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు. సీపీఎస్, ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ, వేతన సవరణలు, లేబర్ కోడ్లు, అంతర్జాతీయ పరిణామాలపై సమావేశాల్లో చర్చించి, పలు తీర్మానాలు చేస్తామన్నారు. సమాఖ్య జాతీయ కార్యవర్గానికి ఈ నెల 26న ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో జాతీయ ఉపాధ్యక్షుడిగా తిరిగి పోటీచేస్తున్నట్లు విద్యాసాగర్ వెల్లడించారు. శిర్డీకి వెళ్లినవారిలో రాష్ట్ర సంఘ ప్రతినిధులు భారతీప్రసాద్, కె.జగదీశ్వరరావు, సుబ్బారెడ్డి, రంజిత్ నాయుడు, మహిళా ప్రతినిధులు జానకి, రాజ్యలక్ష్మి, శాంతిశ్రీ, సరస్వతి, సురేఖ, శివలీల, విజయశ్రీ, లలితాంబ, క్యాపిటల్ సిటీ అధ్యక్షుడు నాగభూషణం, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, నగర శాఖ ప్రతినిధులు ఉన్నారు.

రైల్వేస్టేషన్ వద్ద విద్యాసాగర్, రమణ, ఇతర నాయకులు

'మోకాళ్లపై యాత్ర చేసినా జగన్‌ను ప్రజలు నమ్మరు'

పటమట, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో జగన్ రాష్ట్ర ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని.. ఇప్పుడు ఆయన పాదయాత్ర కాదు మోకాళ్లపై యాత్ర చేసినా ప్రజలు నమ్మబోరని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. మాజీ సీఎం జగన్ మరోసారి పాదయాత్ర చేస్తానంటూ ప్రకటించడంపై గురువారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో వెంకన్న మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన సీఎం చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్‌కు పద్మవ్యూహం ఛేదించడం తెలుసునని, అందుకే వైకాపా నేతలు లోకేశ్‌ను చూసి భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో అరాచకాలు జరిగాయన్న జగన్ చేసిన ఆరోపణలపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. జగన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని, లేదంటే రానున్న ఎన్నికల్లో వైకాపా ఒక్క సీటుకే పరిమితమవడం ఖాయమన్నారు. సమావేశంలో తెదేపా రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకన్న, పక్కన గురునాథం

మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి

రైల్వే జీఎంకు ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి విజయవాడలోని కృష్ణామిల్క్ యూనియన్ వరకు రైల్వే ట్రాక్ వెంట మురుగునీరు, వర్షపు నీరు పేరుకుపోయే సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఈ మేరకు సికింద్రాబాద్ రైల్ నిలయంలో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్, భాజపా మైలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి నూతలపాటి బాల కోటేశ్వరరావు, ఇతర నాయకులు అధికారులతో కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ.. కొండపల్లి-విజయవాడ మధ్య కీలకమైన రైల్వే కారిడార్ వెంట శాస్త్రీయ డ్రెయినేజీ వ్యవస్థ, క్రాస్ డ్రెయినేజీ నిర్మాణాలు, ఛానెల్ కనెక్టివిటీ లేకపోవడం వల్ల వర్షాకాలంలోనే కాకుండా చిన్న పాటి వర్షం కురిసినా నీరు నిలిచిపోతుందని తెలిపారు. కొండపల్లి పారిశ్రామిక ప్రాంతం నుంచి సరకు రవాణా అధికంగా ఉండడం ఈ లైన్ వ్యూహాత్మకంగా ఎంతో ప్రాముఖ్యం ఉందని చెప్పారు. విజయవాడ రైల్వే స్టేషన్‌పై పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తావించారు. భవిష్యత్తులో అమరావతి కొత్త రైల్వే లైన్‌కు దగ్గరగా ఉండటం వంటి అంశాలను వివరించారు. వీటిపై నివేదిక సిద్ధం చేసి సంబంధిత విభాగాలతో సంయుక్త తనిఖీ చేపట్టి ప్రజా సౌలభ్యం, లాజిస్టిక్స్ రవాణాను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరగా జీఎం సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సి.ఎ.వో. ఆర్.ఎస్.పి సందీప్ కుమార్ జైన్, డి.జి.ఎం ఉదయనాథ్ కోట్ల, సెక్రటరీ జి.ఎం.మల్లాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జీఎంకు వివరిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్

రహదారి ఇలా.. ప్రయాణం ఎలా?

మొవ్వ మండలం కాజలోని ఐనంపూడి బ్రిడ్జి నుంచి కాజ శివారులోని మేజర్ ఛానల్ వరకు గల ఆర్అండ్‌బీ రహదారి పూర్తిగా శిథిలమైంది. దాదాపు 2 కిలోమీటర్ల నిడివి గల ఈ దారిలో అడుగడుగునా పెద్ద గుంతలతో ఉంది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఐనంపూడి మురుగు కాల్వపై తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బెయిలి బ్రిడ్జిపై భారీ వాహనాలు వెళ్లడం లేదు. ఇక్కడ శాశ్వత వంతెన నిర్మించాలని, కాజ కూడలిలో రహదారికి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **-కాజ (కూచిపూడి), న్యూస్‌టుడే**

స్వచ్ఛత ప్రదేశాల సందర్శన

చల్లపల్లి, న్యూస్‌టుడే : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి విజయక్రాంతి డిగ్రీ కళాశాల విద్యార్థులు చల్లపల్లి- మచిలీపట్నం జాతీయ రహదారిలో స్వచ్ఛ సేవా కార్యక్రమం గురువారం నిర్వహించారు. తొలుత ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చల్లపల్లిలో స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తల ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన తరిగోపుల ప్రాంగణాన్ని, పద్మావతి ఆసుపత్రి రహదారిని, గాంధీ స్మృతివనాన్ని, గురవాభిరామం ఉద్యానాన్ని సందర్శించారు. ప్రిన్సిపల్ దుట్టా శివరామప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు అభివృద్ధి చేసిన పరిసరాల వద్ద ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు

చదువు ఇష్టం లేక ఇంటి నుంచి వెళ్లిన బాలుడు

డ్రోన్ సాయంతో కనిపెట్టి అప్పగింత

విజయవాడ(చిట్టినగర్), న్యూస్‌టుడే: చదువుపై ఇష్టం లేక ఇంట్లో నుంచి వెళ్లిపోయిన బాలుడిని డ్రోన్ సాయంతో పట్టుకొని తల్లికి అప్పగించినట్లు విజయవాడలోని కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ చిన కొండలరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమనేడి దుర్గాదేవి, శివ దంపతులు వించిపేట ఆబోతుపాకల వీధిలో ఉంటున్నారు. వారికి ఒక పాప, ఒక బాబు సంతానం. భర్త ఎలక్ట్రిషియన్‌గా చేస్తుండగా, భార్య దుస్తుల దుకాణంలో పని చేస్తుంది. వారి కుమారుడు కుషాల్ కుమార్ కంకిపాడులో అమ్మమ్మ ఇంట్లో ఉంటూ 5వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులకు వించిపేటలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. ఈనెల 21న ఆడుకునేందుకు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో బాలుడి తల్లి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ.. సిబ్బందితో పాటుగా డ్రోన్ సహాయంతో కుషాల్‌కుమార్‌ను మహంతిపురంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు ఇంజినీరింగ్ కళాశాల పక్క వీధిలో తిరుగుతున్నట్లు గుర్తించారు. బాలుడిని పట్టుకుని తల్లికి అప్పగించినట్లు సీఐ తెలిపారు.

☛ కుషాల్ కుమార్ బస్టాండ్, రైల్వేస్టేషన్, తదితర ప్రాంతాల్లో తిరుగుతూ ఆకలి తట్టుకోలేక చివరికి 22న సాయంత్రం ఇంటికి వెళ్దామని వస్తుండగా. . మహంతిపురంలో పోలీసులకు దొరికాడు. ఆ బాలుడు ఇల్లు చిరునామా తెలియక తప్పిపోవడం కాదని, చదువుపై ఆసక్తి లేక సంక్రాంతి సెలవులు పూర్తికాగానే అమ్మమ్మ ఇంటికి పంపిస్తారని మూడు రోజుల కిందట ఇంట్లో అటకెక్కి దాక్కున్నాడు. కుటుంబ సభ్యులు కంగారు పడి అన్ని చోట్ల వెతికారు. చివరికి ఇంట్లోనే గుర్తించారు. మళ్లీ 21వ తేదీన బయటకు వెళ్లిపోయాడని బాలుడికి సంబంధించిన వారు తెలిపారు.

బాలుడిని తల్లికి అప్పగిస్తున్న సీఐ చిన కొండలరావు

'ప్రమాదంలో లౌకిక విలువలు'

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : దేశంలో లౌకిక విలువలు ప్రమాదంలో ఉన్నాయని.. సెక్యులరిజం బలహీనపడితే దేశం ప్రమాదంలో పడినట్టేనని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ మహిళా హక్కుల నాయకురాలు సైదా సయ్యద్ హమీద్ హెచ్చరించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో సొసైటీ ఫర్ కమ్యునల్ హార్మోనీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సేవ్ సెక్యులరిజం' సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇది మతాల మధ్య తగాదా కాదని.. రాజ్యాంగం వర్సెస్ మతోన్మాదం అని అన్నారు. అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం మతానికి కాకుండా మానవ గౌరవానికి ప్రాధాన్యం ఇచ్చిందని చెప్పారు. కానీ నేడు మతాన్ని రాజకీయ ఆయుధంగా మార్చి దేశాన్ని విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కులమత ప్రసక్తి లేని వసుధైక కుటుంబంగా బతకాలని కోరారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. మతం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజల మధ్య ద్వేషం, విషం నింపినట్టేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుడు కొలనుకొండ శివాజీ మాట్లాడుతూ.. లౌకికత లేకుండా సమాజంలో శాంతి సాధ్యం కాదన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేడ్కర్) అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళుతూ.. సెక్యులరిజం రక్షణకు నిజమైన కాపలాదారులుగా నిలవాలన్నారు. మాజీ మేయర్ జంధ్యాల శంకర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ.. ఈ దేశం అంబేడ్కర్ రాజ్యాంగం పునాదులపై నిలబడిందని చెప్పారు. దేశ సమైక్యత, సమగ్రతను విచ్ఛిన్నం చేయడం అసాధ్యమన్నారు. కార్యక్రమంలో బ్రైట్ హారిజోన్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.కె.ఎస్.మొహిద్దీన్, సీనియర్ న్యాయవాది అబ్దుల్ మతీన్, డాక్టర్ రహ్మాన్, బాబా హుస్సేనీ, మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సైదా సయ్యద్ హమీద్. వేదికపై శోభనాద్రీశ్వరరావు, రామకృష్ణ తదితరులు

విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

కృష్ణలంక, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం తలెత్తిన ఘటన కృష్ణలంకలో సంభవించింది. అందిన వివరాల ప్రకారం ప్లైవుడ్ దుకాణంలో పనిచేసే సంగనం వెంకటరెడ్డి కుటుంబం 22వ డివిజన్‌లో గంగానమ్మ గుడి వీధిలోని భవనం రెండో అంతస్తులో అద్దెకుంటున్నారు. గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఒక్కసారిగా రిఫ్రిజిరేటర్ ఉంచిన స్విచ్ బోర్డు నుంచి పొగతో కూడిన మంట రావడాన్ని గమనించి కుటుంబ సభ్యులు ఆందోళనతో బయటకు పరుగెత్తారు. నిమిషాల వ్యవధిలో పొగ ఇంటి మొత్తాన్ని చుట్టు ముట్టి ఏసీ, వోవెన్ తదితర గృహోపకరణాలకు మంటలు వ్యాపించడాన్ని గమనించి పరుగున వెళ్లి ఫ్యూజు తీసేశారు. రెగ్యులేటర్‌ను ఊడదీసి గ్యాస్ సిలిండర్‌తో కిందకు చేరుకుని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వెంటనే సిబ్బంది వచ్చి మంటలను పూర్తిస్థాయిలో ఆర్పివేసినప్పటికీ అప్పటికే ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, దుస్తులు కాలి బూడిదయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం తలెత్తినట్లు భావిస్తున్నామని అగ్నిమాపక శాఖ అధికారులు పేర్కొన్నారు.

కాలిబూడిదైన రిఫ్రిజిరేటర్, ఏసీ

బీఎల్ సంతోష్‌కు ఘన స్వాగతం

గన్నవరం గ్రామీణం: భారతీయ జనసంఘ్ స్థాపించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలో నిర్వహించే జాతీయ మహాసభల్లో పాల్గొనేందుకు భాజపా జాతీయ సంఘటనా ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ గురువారం రాత్రి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. దిల్లీ నుంచి విమానాశ్రయం చేరుకున్న సంతోష్‌కు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి ఘన స్వాగతం పలికారు. సంతోష్‌తో పాటు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఉన్నారు. అనంతరం రోడ్డు మార్గంలో విజయవాడ వెళ్లారు.

సంతోష్‌కు స్వాగతం పలుకుతున్న మాధవ్, సుజనాచౌదరి తదితరులు

సిద్ధమైన మహాసభల వేదిక

అమరావతిలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలు

ఈనాడు డిజిటల్, అమరావతి : నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) పరిపాలన కార్యాలయం ఏర్పాటుతో బ్యాంకింగ్ సేవలు మెరుగుపడతాయని పీఎన్‌బీ సర్కిల్ హెడ్ పంకజ్‌కుమార్ తెలిపారు. అమరావతిలో పీఎన్‌బీ బ్యాంక్ పరిపాలన కార్యాలయ నిర్మాణానికి సంబంధించి సీఆర్‌డీఏతో గురువారం లీజు ఒప్పందం కుదిరింది. ఒప్పంద పత్రాన్ని ఏపీసీఆర్‌డీఏ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్ రాజు.. పీఎన్‌బీ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా పంకజ్‌కుమార్ మాట్లాడుతూ.. అమరావతిని ఆధునిక ఆర్థిక, పరిపాలన కేంద్రంగా అభివృద్ధి చేయడంలో పీఎన్‌బీ, ఏపీసీఆర్‌డీఏ తమ సహకారాన్ని కొనసాగిస్తాయని చెప్పారు. కార్యాలయం నిర్మాణానికి పీఎన్‌బీ రూ.15 కోట్లు వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు శ్రీకాంత్, నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

సీఆర్‌డీఏ జాయింట్ డైరెక్టర్ డేవిడ్‌రాజు నుంచి ఒప్పంద పత్రం అందుకుంటున్న బ్యాంకు అధికారులు

'మానవ హక్కుల కమిషన్లు నిర్వీర్యం'

ఉప్పులూరు ఘటనపై న్యాయ విచారణ జరపాలి

ఈనాడు డిజిటల్, అమరావతి : మానవ హక్కుల కమిషన్లు బలంగా ఉంటే ప్రభుత్వాలను నిలదీస్తాయని, కానీ పాలకులు వాటిని నిర్వీర్యం చేస్తున్నారని వక్తలు ఆరోపించారు. ఉప్పులూరులోని కోడి పందేల్లో దళితులపై జరిగిన దాడిపై న్యాయ విచారణ జరపాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం విజయవాడ బాలోత్సవ భవన్‌లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పౌర హక్కుల సంఘం నాయకులు, సుప్రీం కోర్టు న్యాయవాది పి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. బలహీనులకు అండగా ఉండాల్సిన హక్కుల కమిషన్లను ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ.. కూలి డబ్బులు అడిగినందుకు 11 మందిని అర్ధనగ్నంగా తాళ్లతో బంధించి, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు నష్టపరిహారం ఇవ్వడంతో పాటు రక్షణ కల్పించాలని కోరారు. ఈ నెల 27వ తేదీన దళిత, బీసీ, ప్రజాసంఘాలు తోట్లవల్లూరు వెళ్లి బాధితులను పరామర్శించనున్నాయని తెలిపారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు వై.నర్సింహారావు మాట్లాడుతూ.. ఈ ఘటనపై ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇలాంటి దాడులను ఎదుర్కోవడానికి దళిత, ప్రజాసంఘాలు సంయుక్తంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దాడి ఘటన బాధితుడు వల్లూరి సురేష్ మాట్లాడుతూ.. పనికి తీసుకెళ్లి.. డబ్బులు అడిగినందుకు మాపై దాడికి పాల్పడ్డారని వాపోయారు. కొంతమంది తీవ్రగాయాలై నడవలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి వి.సావిత్రి, ఏపీ కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, దప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెమెడ క్రాంతికుమార్, జేఏసీ అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజ్, రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

In as is where is Condition, 2024 Hyundai Exter, Reg: AP-40-DB-9763, Sundaram Finance LTD, Vijayawada. ✆ 94409 09780

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

REAL ESTATE

LAND FOR SALE

తారురోడ్డుని ఆనుకుని 4ఎకరాలు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుండి 12కి.మీ. ఇండస్ట్రియల్ జోన్ వీరపనేని గూడెంకి 1 కి.మీ. 4 ఎకరాలు రూ.5 కోట్లు. సంప్ర: ✆ 83175 28192

TO LET

COMMERCIAL

1600SFt & 1100SFt for Offices in 2nd Floor, Near Hotel Fortune Murali Park MG Road, Vijayawada. ✆ 87904 35283.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹ 1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+ Room+ Food. ✆: 96005 97690.

Kandasami Kanjivaram Required Exp. Sales Person at Kandasami Kanchipattu Saree Store Poranki, VJA. Minimum Exp: 5 Years. ✆ 99666 99995

Konac Diagnostics VZA looking for Mrkg Exe, B.Sc/ B.Com/ Fresher/ Exp, Attractive pay & incentives OT Asst. Urgently Call. # 84999 01899, 70952 20088.

Ours is a 25 Years Old ISO 9001 Certified Company Engaged in Manufacturing Lubricants, Greases and DEF Requires Male/ Female Helpers to Work in Production Department. Contact us on ✆ 98856 88624, 98856 59330

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

విజయవాడలోని ప్రముఖ విద్యా సంస్థలో వివిధ బ్రాంచ్‌ల నందు టెలీకాలర్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్, క్లాస్‌రూమ్ ఇన్‌ఛార్జ్‌లు, వార్డెన్లు కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ. జీతం. 12000- 25000. ✆ 99486 60855

రెసిడెంటల్ స్టాఫ్ క్రిస్టియన్ ఇన్‌స్టిట్యూట్ విజయవాడ నందు DTP ఆపరేటర్, ఆఫీస్ అసిస్టెంట్, డ్రైవర్స్, సెక్యూరిటీ, కిచెన్ స్టాఫ్, గార్డెనర్స్ కావలెను. ✆ 94936 94989

మ్యారేజ్ సంస్థకు కంప్యూటర్ నాలెడ్జ్ గల ఫీమేల్ ఇన్‌ఛార్జ్ జీతం 20K & లేడీ రిసెప్షనిస్ట్- 15K, డిగ్రీ. అశోక్ నగర్, VJA. ✆ 87905 99799.

విజయవాడలో ఇంటిపనులు చేయుటకు 30 నుండి 40 సం.లోపు ఆడమనిషి కావలెను. ఉచిత వసతి సౌకర్యం కలదు. సంప్ర. ✆ 99494 42255.

బ్యాంకు అనుబంధ సంస్థలో పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. అర్హత: RTD, VRS, టీచర్స్ కావలెను. ✆ 83175 95259.

ఆటోడ్రైవర్ (కారు కూడా నడిపే వారికి ప్రాధాన్యత) గోడౌన్ వర్కర్స్, ఆఫీస్ బాయ్స్ (35 సం||ల లోపు) విజయవాడలో పని చేయవలెను. సంప్రదించండి. ✆ 93900 83900.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు కంప్యూటర్ అనుభవం గల టెలీకాలర్స్ (లేడి) &కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ 2 వీలర్) కావలెను. ✆ 99495 58181, 81215 58181

AMR IndiaLtd. కృష్ణ జిల్లాలలో ఫీల్డ్‌అసిస్టెంట్ కావలెను. శాలరీ: 21K & వసతి. అ:10th. ఇంటర్వ్యూస్: 23 to 31st, Jan. గుంటూరు. 0863 4051359, 95159 78778.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

అంబేడ్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని గురుకులాల విజయవాడ సమన్వయకర్త ఎ.మురళీకృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 5 నుంచి 10 తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం జనరల్, ఐఐటీ-నీట్ ప్రవేశాలకు బాల బాలికలు ప్రవేశాలు పొందవచ్చు. ఫిబ్రవరి 19వ తేదీ కల్లా https:///apbragcet.apcfss.in వెబ్‌సైట్ (ఆన్‌లైన్)లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు విజయవాడ ప్రభుత్వ అతిథి గృహ ఆవరణలోని సమన్వయ అధికారి కార్యాలయం లేదా ఉమ్మడి జిల్లాలోని గురుకుల పాఠశాలలు/ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లను సంప్రదించవచ్చని సూచించారు.

24వ వర్ధంతి

ప్రవీణ్ బాబి (పండు)

సంస్కారం నిండిన వ్యక్తిత్వం...
సహృదయత నిండిన మనస్తత్వం...
సహనానికి హద్దులుచెరిపేసిన
అమృతమూర్తివి నీవు. నేటికి 24 సంవత్సరాలు
గడచినను నీ మధురస్మృతులు సర్వదా
మా స్మృతిపథంలో నిలిచివున్నాయి. నీ దివ్యాత్మకు
శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
అశ్రునయనాలతో...

కొల్లిపర వెంకట కోటేశ్వరరావు - జానకి
కొల్లిపర రామచంద్రరావు - శ్రీలక్ష్మి
మరియు కుటుంబసభ్యులు
కె. రామచంద్రరావు
ట్రాన్స్‌మిషన్ & ప్రాజెక్ట్స్ ప్రై.లిమిటెడ్, హైదరాబాద్
కోరా ఇండస్ట్రీస్, ఫ్యాబ్రికేటర్స్ మరియు హెవీస్టీల్ స్ట్రక్చర్స్ ఉత్పత్తిదారులు,
చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్

WALK - IN - INTERVIEW

India's leading Veterinary Healthcare Specialities Manufacturing Company is looking for Aspiring Candidates for

HR Manager for its **Mangalagiri Head Office.**

Preference for the Qualified/Experienced candidates with 5 years experience in dealing with Recruitments/PF/ESI/ and other Statutory/Liaisoning matters related to manufacturing Industry.

Experienced & Interested candidates may walk in for interview at the following address from 11.00 am to 5.00 pm on any working day between 23rd to 30th January 2026.

PVS Laboratories Limited®
Manufacturers of Poultry, Veterinary & Aqua Healthcare Products
4th Floor, PVS LANDMARK, Plot No.11,11a,11b,12&15, Industrial Park, Mangalagiri 522 503, Guntur Dist., Andhra Pradesh, Phone : 08645-2341300

కార్తికేయుని కల్యాణం చూతము రారండి..

మోపిదేవి, న్యూస్‌టుడే : మోహినీపురంగా భాసిల్లుతున్న మోపిదేవిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందడి ప్రారంభమైంది. గురువారం స్వామిని పెండ్లి కుమారుడిగా అలంకరించారు. శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ దంపతులు, ఆయన కుమారుడు వెంకట్రామ్ దంపతులు పాల్గొని చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాలు, దేవదాయ శాఖ తరఫున పట్టువస్త్రాలను ఆలయ ప్రదక్షిణలు చేసి ప్రధానార్చకుడు బుద్ధు పవన్ కుమార్ శర్మ, వేదపండితులకు అందించారు. వాటిని స్వామికి, అమ్మవార్లకు అలంకరించారు. భక్తులు, గ్రామస్థులు, చల్లపల్లి ఎస్టేటు దేవాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రాత్రికి యాగశాల ప్రవేశం, ధ్వజపట అధిరోహణ నిర్వహించారు. శుక్రవారం రాత్రి 8 గంటలకు దివ్య కల్యాణం నిర్వహించనున్నారు.

పట్టువస్త్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దంపతులు

ఆలయ కార్య నిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి

ప్రత్యేక అలంకరణలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడు

సాయిబాబు, తహసీల్దార్ హరనాథ్, సీఐ ఈశ్వరరావు, ఎస్సైలు గౌతమ్‌కుమార్, ఆంజనేయులు, వేమన చందన, రథమిచ్చిన దాత అట్లూరి నారాయణరావు, శివమస్తు క్రియేషన్స్ బృందం, ఆలయ పర్యవేక్షకులు అచ్యుత మధుసూదనరావు పాల్గొన్నారు.

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
శుక్రవారం జనవరి 23, 2026

తొలిదశలో రూ.2 కోట్ల చెల్లింపు.. వివరాలు..
దుర్గగుడి, విద్యుత్తు శాఖ మధ్య వివాదం పరిష్కారం లోపలి పేజీలో

దాటలేని వేదన.. దాచలేని రోదన!

- ప్రధాన జాతీయ రహదారుల్లో కన్పించని సర్వీస్‌రోడ్లు
- దారి దాటుతూ.. అపసవ్య ప్రయాణాలతో ప్రమాదాలు

ఎన్‌హెచ్ 65, 30, 216 జాతీయ రహదారుల తీరు.. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుంది. రోడ్ల నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నా సర్వీసు రోడ్లు లేక నెత్తురోడుతున్నాయి. సమీప గ్రామాలవారు, వాహనదారులు నిత్యం ప్రమాదాల్లో ప్రాణాలు వదులుతున్నారు. అయినా అధికారుల్లో, ప్రజాప్రతినిధుల్లో కదలిక లేదు. ఇప్పటికైనా మేల్కొని సర్వీస్ రోడ్లు నిర్మించాలి.

2025 జనవరి నుంచి డిసెంబరు వరకు ఇలా...

జాతీయ రహదారి	✦	★	✪
విజయవాడ–హైదరాబాద్	126	43	102
బెజవాడ–బందరు (NH 65)	144	77	147
కోల్‌కతా–చెన్నై (NH 16)	209	79	191
ఇబ్రహీంపట్నం–ఛత్తీస్‌గఢ్ (NH 30)	89	16	92
కత్తిపూడి–ఒంగోలు (NH 216)	100	22	78
మొత్తం	668	237	610

✦ ప్రమాదాలు ★ మృతులు ✪ క్షతగాత్రులు

భవానీపురం జంక్షన్‌లో గందరగోళం

ప్రాణాలే బలి..

మూలపాడు వాసి నరసింహారావు(41) ఇబ్రహీంపట్నం నుంచి మూలపాడుకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని అక్కడే మృతిచెందారు. సర్వీస్ రోడ్డు లేకనే దుర్ఘటన జరిగింది.

గొల్లపూడి నుంచి గుంటుపల్లి వెళ్తున్న బడిపిల్లల ఆటోను కారు ఢీకొనగా.. ఇద్దరు పిల్లలు చనిపోయారు. అదే సర్వీస్ రోడ్డు ఉంటే ప్రమాదం జరిగేది కాదు.

విజయవాడ నుంచి నెలల బిడ్డతో ఓ మహిళ కీసరలో బంధువుల ఇంటికెళ్తూ టోల్‌ప్లాజా దగ్గర బస్ దిగింది. గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టింది. నెలల బిడ్డ అక్కడే చనిపోగా.. ఆమె ఆసుపత్రిలో ప్రాణాలొదిలింది.

NH 30 ఇబ్రహీంపట్నం నుంచి కొండపల్లి పారిశ్రామికవాడ వరకు 6 కి.మీ అత్యంత ప్రమాదకరం. వీటీపీఎస్ ఉద్యోగులు, పారిశ్రామికవాడలో వందల మంది ద్విచక్ర వాహనాలపై నిత్యం రోడ్డు దాటతారు. సర్వీస్ దారులు లేక ఏటా పదుల ప్రమాదాలు జరుగుతున్నాయి.

పరిశీలన

రాయనపాడు వద్ద రాంగ్‌రూట్‌లో..

NH 65 దినదినగండం..

★ కంచికచర్ల బైపాస్ పరిధిలో 6 కి.మీ మినహా సర్వీస్ రోడ్లు లేవు. పేరికలపాడు నుంచి కంచికచర్ల వచ్చిన వారు తిరిగి వెళ్లేందుకు రోడ్డు దాటాల్సిందే. ఈక్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. ★ చినఆవుటపల్లి-గొల్లపూడి వరకు పశ్చిమ బైపాస్‌పై సర్వీస్ రోడ్లు లేక గ్రామస్థులు అల్లాడుతున్నారు. ప్రయాణాలు మొదలైనప్పటి నుంచి 5 ప్రమాదాలు జరిగాయి.

జాగ్రత్త గురూ...

★ అత్యంత రద్దీగా ఉండే విజయవాడ-హైదరాబాద్ రహదారిపై సర్వీస్ రోడ్లు లేక సమీప గ్రామాలకు ప్రయాణం కత్తిమీద సాములా మారింది. విజయవాడ నుంచి నంది గామ వరకు రహదారికి ఇరువైపులా గ్రామాలు, ఆవాసాలు, దుకాణ సముదాయాలు భారీగా ఉన్నాయి. దీంతో స్థానికంగా రాకపోకలు సాగించాలంటే రోడ్డు దాటాల్సిందే. ★ గొల్లపూడి, సూరాయపాలెం, గుంటుపల్లి, తుమ్మలపాలెం, ఇబ్రహీంపట్నం, కీలేశపురం, జూపూడి, మూలపాడు, దొనబండ, కంచికచర్ల పరిధిలో కీసర గండేపల్లి, పెండ్యాల, వేములపల్లి, పేరికలపాడు అడ్డరోడ్డు, నందిగామ పరిధిలో కంచల, ఐతవరం, అంబారుపేట, అనాసాగరం, మునగచర్ల అడ్డరోడ్డుల్లో ఏటా వందల ప్రమాదాలు జరిగి.. పదుల ప్రాణాలు పోతున్నాయి. ★ నిరుడు ప్రధాన జాతీయ రహదారుల్లో 668 ప్రమాదాలు జరిగితే వీటిలో 50 శాతంపైగా సర్వీస్ రోడ్లు లేక జరిగినవే. సర్వీస్ రోడ్లు ఉంటే ప్రమాదాలు తగ్గి.. ప్రాణనష్టమూ దాదాపు నివారించవచ్చు.

- ఈనాడు, అమరావతి

..అలా స్నేహం కుదిరింది

- ప్రతి ఖాతాకు రూ.25 వేలు ఇచ్చేలా ఒప్పందం
- హోటల్‌లో కలిసి మౌలాలి, సూర్య ప్రణాళిక

ఈనాడు - అమరావతి: చట్ట విరుద్ధ కార్యకలాపాలకు వినియోగించేందుకు ప్రైవేటు బ్యాంకు మాజీ ఉద్యోగి మౌలాలి (ఏ6) పెద్దఎత్తున బ్యాంకు ఖాతాలు సమకూర్చాడు. ఇలా మూడేళ్లలో సూర్య (ఏ1)కు దాదాపు వందకుపైగా కరెంటు, పొదుపు ఖాతాలను ఇచ్చాడు. అద్దె ఖాతాల కేసు విచారణలో కీలక అంశాలు బయటకు వస్తున్నాయి. రెండో రోజు గురువారం కస్టడీలో సూర్య, సౌభాగ్యలక్ష్మిని పోలీసులు విచారించి వివరాలు రాబట్టారు.

ఇతర రాష్ట్రాల ఖాతాలూ ఇచ్చాడు...

మ్యూల్ ఖాతాలు తెరిచే ప్రయత్నంలో ప్రధాన నిందితుడు సూర్య.. విజయవాడ ఏలూరు రోడ్డులోని ఓ ప్రైవేటు బ్యాంకుకు వెళ్లాడు. అక్కడ పనిచేసే మౌలాలి పరిచయం అయ్యాడు. కొత్తగా కరెంట్ ఖాతాలు తెరవాలని, నిబంధనలు ఏంటని ఏ1 వాకబు చేశాడు. మరిన్ని వివరాల కోసం సాయంత్రం హోటల్‌లో కలుద్దామని మౌలాలి చెప్పాడు. దీంతో ఆరోజు సాయంత్రం హోటల్‌లో కలిసి మాట్లాడుకున్నారు. తనకు కమీషన్ ఇస్తే సాయం చేస్తానన్నాడు. ప్రతి ఖాతాకు రూ.40 వేలు ఇవ్వాలని మౌలాలి కోరాడు. చివరకు రూ.25 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఇలా స్థానిక ఖాతాలతోపాటు ఇతర రాష్ట్రాల వాటినీ సూర్యకు అందజేశాడు. 2022 నుంచి ఇద్దరి మధ్య బంధం బలపడింది. ఆగ్రా పోలీసులు మౌలాలిని గతంలో అరెస్టు చేయడంతో.. ఆయన పనిచేసే ప్రైవేటు బ్యాంకు విధుల నుంచి తొలగించింది. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడు. ఇతను దొరికితే ఇతర రాష్ట్రాల మూలాలు వెలుగుచూసే వీలుంది.

అంతా ఆయనే చేశాడు...

అద్దె ఖాతాల విషయంలో తనకేమీ తెలియదని.. అంతా తన భర్త కృష్ణారెడ్డి (ఏ3) చూసుకునే వాడని సౌభాగ్యలక్ష్మి వెల్లడించింది. ఆమె స్వయంగా విజయవాడలోని సిటీ యూనియన్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, తదితర బ్యాంకుల్లో పొదుపు, కరెంటు ఖాతాలను తెరిచి, వాటిని దంపతులు సూర్యకు అందజేశారు. ఇంటి చుట్టుపక్కల వారితోనూ సౌభాగ్యలక్ష్మి ఖాతాలు తెరిపించింది. తన భర్త చెబితేనే ఖాతాలు తెరిపించినట్లు వెల్లడించింది. నిందితుడు కృష్ణారెడ్డి అనారోగ్యంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో కస్టడీకి తీసుకోలేదు. కోలుకున్నాక మరోసారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు తీసుకునే వీలుంది.

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో

డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన మరియు అమ్మకం
వివాహ సీజన్ ప్రత్యేకం
22 నుండి 26 జనవరి
ఎ-కన్వెన్షన్ సెంటర్
లబ్బీపేట, విజయవాడ
భారతదేశం నలుమూలల గల 150+ సిల్క్‌మార్క్ వీవర్స్ & బెస్ట్ డిజైనర్స్ నుండి
భారతదేశం నలుమూలలా ప్రామాణికమైన & నమ్మకమైన సిల్క్ & కాటన్ చీరలు వీవర్స్ ధరకు మాత్రమే
అన్ని లేటెస్ట్ వెరైటీలు & కొత్త డిజైన్‌లు
సిల్క్ & కాటన్ శారీ | డిజైనర్ వేర్ | ఎత్నిక్ వేర్ |
కుర్తీ & డ్రెస్సెస్ | ఫ్యాషన్ జ్యూయలరీ | హ్యాండ్ క్రాఫ్టెడ్ టెక్స్‌టైల్స్
UP TO 50% DISCOUNT BY WEAVERS
M: 9441987009 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

AVIS HOSPITALS new age surgery
విజయవాడ

భారతదేశం లో బెస్ట్
వెరికోస్ వెయిన్స్ స్పెషలిస్ట్ అవార్డు గ్రహీత
డా.రాజా వి కొప్పాల గారు అందుబాటులో ఉంటారు.

24 జనవరి 2026

డా. రాజా వి కొప్పాల
వాస్కులర్ & ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్
2001లో MD రేడియాలజీ, FRCR(UK)
30+ సంవత్సరాల అనుభవం

అవిస్ హాస్పిటల్స్ ఇండియా లిమిటెడ్,
సీతారాంపురం సిగ్నల్, ఏలూరు రోడ్, విజయవాడ 520002.
www.avisvascularcentre.com
99895 27715

(c) eenadu

ఆగని రచ్చ.. సాగని చర్చ

మమ అన్పించేలా జడ్పీ స్థాయీ, బడ్జెట్ సమావేశాలు

ప్రొటోకాల్ అంశంపై పోడియం వద్ద అభ్యంతరాలు తెలుపుతున్న సభ్యులు

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ప్రజా ప్రయోజనకరంగా, ఎంతో అర్థవంతంగా నిర్వహించాల్సిన జడ్పీ స్థాయీ సంఘాల, బడ్జెట్ సమావేశాలు యథావిధిగా రచ్చ.. కొనసాగని చర్చ అన్నట్టుగానే సాగాయి. ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన గురువారం నిర్వహించిన 2025-26 సవరణ బడ్జెట్, స్థాయీ సంఘ సమావేశాలు మొక్కుబడి తంతుగా మారాయి. సమయాభావం పేరుతో ఏడు స్థాయీ సంఘాలపై సవివరమైన చర్చ లేకుండా కేవలం ప్రశ్నోత్తరాలకే పరిమితం చేశారు. తాము ఎత్తిచూపుతున్న సమస్యలపై ఏ మాత్రం దృష్టి పెట్టకుండా అధికారులు మభ్యపెట్టే సమాధానాలతో సరిపెడుతున్నారంటూ పలువురు జడ్పీటీసీ సభ్యులు ఆరోపించారు.

ప్రత్యామ్నాయం చూపకుండా.. మొవ్వలో సంక్షేమ వసతిగృహాన్ని ఏకపక్షంగా కూలగొట్టి అందులోని దాదాపు 70 మంది విద్యార్థులకు మరో ప్రత్యామ్నాయం చూడకుండా 800 మంది విద్యార్థులున్న హైస్కూల్‌లో వసతి కల్పించడంపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ అంశంపై సాంఘిక సంక్షేమశాఖాధికారిని ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఆయన తన, స్థానిక పెద్దలతోనూ మాట్లాడిన అభ్యంతరకర తీరును వివరిస్తూ అధికారిపై చర్యలు తీసుకోవాలని మొవ్వ జడ్పీటీసీ సభ్యుడు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై మరికొందరు సభ్యులు తీవ్రంగా స్పందించడంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని సీఈవో హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు. ☛ స్ఫూర్తి కిట్ల పంపిణీతో పాటు ఇతర అంశాల్లో ప్రొటోకాల్ పాటించడం లేదంటూ సభ్యులు పోడియం వద్ద అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారిక కార్యక్రమాలకు తమకు ప్రాధాన్యం ఇవ్వకుండా నేరపూరిత చరిత్ర ఉన్న ప్రజాప్రతినిధులు కాని వారిని ఆహ్వానిస్తూ వారికి పిల్లలతో స్వాగతం పలికించడాన్ని రెడ్డిగూడెం సభ్యులు తప్పుపట్టారు. బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుంటే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

స్పష్టమైన సమాధానాలు లేవు .. ఏడు స్థాయీ సంఘాలకు సంబంధించిన సమావేశంలో వ్యవసాయం, విద్య అంశాలపై, దాళ్వా లేని చోట ప్రత్యామ్నాయ పంటలు, యూరియా కొరత, ముగ్గురే విద్యార్థులున్నారన్న కారణంతో లోపూడి గ్రామంలో పాఠశాల మూసివేతపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సూటిగా, స్పష్టంగా సమాధానాలు ఇవ్వలేదు. అందుకు సంబంధించిన అనుబంధ ప్రశ్నలు మినహా ఇతర అంశాలపై చర్చకు అవకాశం లేకుండా సమావేశాలు ముగిశాయి.

రూ.136.47 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం.. 2026-27 ఏడాదికి రూ.136.47 కోట్ల ముగింపు నిల్వతో బడ్జెట్‌ను సమావేశం ఆమోదించింది. 2025-26 సవరణ బడ్జెట్‌లో రూ.120.34 కోట్ల ముగింపు నిల్వగా చూపగా, దాన్ని 2026-27 సంవత్సరపు ప్రారంభ నిల్వగా, రూ.2,140.12 కోట్లు ఆదాయం, రూ.2,123.99 కోట్లు ఖర్చుగా చూపిన బడ్జెట్‌కు సభ్యులు ఆమోదం తెలిపారు. జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో ఆనంద కుమార్, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

25న బాడీ బిల్డింగ్ జట్ల ఎంపిక

విజయవాడ క్రీడలు: కానూరులోని అశోక్ జిమ్‌లో ఈ నెల 25న ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ జట్ల ఎంపికలు నిర్వహిస్తామని ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్, ఫిట్‌నెస్ సంఘం అధ్యక్షుడు బి.మనోహర్, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి అశోక్ తెలిపారు. ఎంపికలు జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జరుగుతాయని పేర్కొన్నారు. ఎంపికైన జూనియర్స్ క్రీడాకారులు వచ్చే నెల 7, 8 తేదీల్లో తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ బొమ్మకల్‌లో జరిగే 16వ జూనియర్స్ బాడీ బిల్డింగ్ పోటీల్లో, సీనియర్స్ క్రీడాకారులు మార్చి నెల 28, 29 తేదీల్లో మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరిగే 17వ సీనియర్స్ బాడీ బిల్డింగ్ పోటీల్లో తలపడతారని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆధార్‌కార్డు ఒరిజనల్, జిరాక్స్ కాపీతో 25వ తేదీ ఉదయం 7 గంటలకు అశోక్ జిమ్‌లో హాజరవ్వాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ 86867 71358 నంబరుపై సంప్రదించాలన్నారు.

అగ్రిగోల్డ్ భూముల పరిశీలన

లోటస్ ల్యాండ్ మార్క్ వద్ద చర్చిస్తున్న ఆర్డీవో చైతన్య, తహసీల్దార్ సూర్యారావు, రిజిస్ట్రార్ దుర్గాప్రసాద్

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రభుత్వం అటాచ్ చేసిన అగ్రిగోల్డ్ భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సేకరించిన వివరాలతో నివేదికను రూపొందించనున్నట్టు విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తెలిపారు. అగ్రిగోల్డ్ భూముల భౌతిక పరిశీలనకు ప్రత్యేక కమిటీ ఏర్పడింది. విజయవాడ ఆర్డీవో, జిల్లా రిజిస్ట్రార్‌తో పాటు రెవెన్యూ, సమాచార శాఖలు, విజయవాడ నగర పాలక సంస్థ, సీఐడీ, ఈ-ఆక్షన్లు తదితర విభాగాలతో కూడిన ఈ కమిటీ నగరంలోని వివిధ ప్రాంతాల్లో గురువారం పర్యటించింది. లోటస్ ల్యాండ్ మార్క్, పాయకాపురం, వాంబేకాలనీలోని మూడు సర్వే నంబర్లలోని భూములను పరిశీలించింది. ఆర్డీవో మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ భూములకు సంబంధించి తాజాగా మూడు ఆస్తులను భౌతిక పరిశీలన చేసినట్టు చెప్పారు. సేకరించిన ఆస్తుల సమాచారం మేరకు లిటిగేషన్ లేని భూముల వేలం ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా రీసర్వే, ప్రభుత్వ విలువ, మ్యుటేషన్ తదితర వివరాలతో నివేదికలు పంపనున్నట్టు వెల్లడించారు. జిల్లా రిజిస్ట్రార్ పి.వి.వి.దుర్గా ప్రసాద్, ఉత్తర రెవెన్యూ మండల (అజిత్‌సింగ్‌నగర్) తహసీల్దార్ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జాతీయ పట్టు వస్త్రాల ప్రదర్శన

చీరను చూపుతున్న మహిళ..

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: లబ్బీపేటలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తోంది. దేశంలోని వివిధ రాష్ట్రాల సాంస్కృతిక, సంప్రదాయాలకు ప్రతీకలైన మగ్గాల ఉత్పత్తులు, పట్టు వస్త్రాలు ప్రదర్శనలో ఉంచారు. మహారాష్ట్రకు చెందిన సొగసైన పైథానీ సిల్క్ చీరలు, బెంగళూరు సిల్క్, సాఫ్ట్ సిల్క్, కాషిడా సిల్క్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, లినెన్ చీరలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వివాహాల సందర్భంగా కుటుంబ సమేతంగా వచ్చి సంప్రదాయ వస్త్రాలు కొనుగోలు చేసేందుకు మంచి అవకాశమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈనెల 26 వరకు జరిగే వస్త్ర ప్రదర్శనలో కొనుగోళ్లపై 50 శాతం వరకు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు.

పుస్తకాల పంపిణీ నేడు

ఈనాడు డిజిటల్, అమరావతి : వసంత పంచమిని పురస్కరించుకుని శుక్రవారం కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి డా.చంద్రశేఖర్ పెమ్మసాని ప్రేరణతో పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు విజయవాడ డివిజన్ తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ ఎం.నరసింహస్వామి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. నాలుగు, అయిదో తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు నీతి కథలు, తపాలా బిళ్లల సేకరణకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ప్రతి పుస్తకంతో పాటు మంత్రి సందేశంతో కూడిన పోస్ట్‌కార్డును అందించనున్నట్లు తెలిపారు. జ్ఞాన్‌పోస్ట్ ద్వారా విద్య, సాంస్కృతిక, సామాజిక, ధార్మిక పుస్తకాలను తక్కువ ధరలకు పంపించవచ్చని, ఈ సేవ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

సీపీఐ శతాబ్ది వేడుకలు.. మరో వందేళ్లకు స్ఫూర్తి

మాట్లాడుతున్న రామకృష్ణ. చిత్రంలో ఈశ్వరయ్య తదితరులు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించిన సీపీఐ శతవార్షికోత్సవ ముగింపు సభ మరో వంద సంవత్సరాలకు స్ఫూర్తిగా నిలిచిందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. గురువారం ఆయన దాసరి భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు సభకు విచ్చేశారని చెప్పారు. ఒక రాజకీయ పార్టీ వంద సంవత్సరాల పాటు నిలబడడమే గొప్ప విషయమైతే.. వంద సంవత్సరాల ముగింపు సభ మరో వంద సంవత్సరాలకు స్ఫూర్తి నిచ్చేలా జరిగిందన్నారు. దేశంలో నెలకొన్న ప్రమాదకరమైన పరిస్థితులు, రాజకీయ పరిణామాలపై సభలో చర్చించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఒక పెద్ద జాతాను ముందుకు తీసుకువస్తున్నామని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ.. ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ పతాకాల ఆవిష్కరణలు, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి, ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థను రక్షించుకోవాలనే డిమాండ్లతో మండల కేంద్రాల్లో ప్రతిజ్ఞలు చేయనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అఘాయిత్యం.. పోక్సో కేసు

గుణదల(పటమట), న్యూస్‌టుడే: ప్రేమ పేరుతో బాలికకు దగ్గరైన యువకుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడిన ఘటన మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్రీస్తురాజపురంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... క్రీస్తురాజపురానికి చెందిన 15 ఏళ్ల బాలిక 8వ తరగతి చదువుతోంది. ఇంటి సమీపంలో ఉండే వసంత్ ప్రేమిస్తున్నానని మభ్యపెడుతూ పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక పాఠశాలకు తరుచూ వెళ్లకపోవడం గమనించి గత నెలలో ఆమె తల్లి హనుమాన్‌పేటలోని చైల్డ్ హోమ్‌కు పంపారు. అక్కడ సభ్యులకు బాలిక జరిగిన విషయం తెలిపింది. దీంతో హోమ్ సభ్యులు మాచవరం పోలీసులకు సమాచారం అందించారు. మాచవరం పోలీసులు వసంత్‌పై పోక్సో కేసు నమోదు చేశారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మరియు మా జోనల్ కార్యాలయం చిరునామా, డి నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ విజయవాడ-II వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 07.08.2025	డిమాండ్ నోటీసు తేది 23.12.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. VIJA9TF2410190005 1. ఆకుల యుగంధర్, తండ్రి : దుర్గా సత్యనారాయణ, నివాస డి నెం.3-2-35, టన్నెల్ రోడ్, రామరాజ్య నగర్, కామకోటి నగర్, విజయవాడ టౌన్, ఎన్టీఆర్ జిల్లా-520012. 2. ఆకుల సుమలత, భర్త : యుగంధర్, డి నెం.3-2-35, టన్నెల్ రోడ్, రామరాజ్య నగర్, కామకోటి నగర్, విజయవాడ టౌన్, ఎన్టీఆర్ జిల్లా-520012. 3. తోట శంకర్ బాబు, తండ్రి : కోటేశ్వరరావు, నివాస డి.నెం. 5-43, సీతారామపురం, జగ్గయ్యపేట, కమలా టాకీస్ పక్కన, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా-521175.	ఋణం మొత్తం రూ. 20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.24,27,201.92/- (అక్షరాల అరవై నాలుగు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల ఒక రూపాయి తొంభై రెండు పైసలు మాత్రమే) తేది 23.12.2025 నాటికి

శ్రీ ఆకుల యుగంధర్ గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం.1 : కృష్ణా జిల్లా, (ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా అని పిలువబడుతుంది, జగ్గయ్యపేట, జగ్గయ్యపేట మండలం మరియు సబ్ రిజిష్ట్రీ, చిల్లకల్లు గ్రామ పంచాయితీ, తొర్రగుంటపాలెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.31/ID నందు స్థలం విస్తీర్ణం ఎకరా 0.31 సెంట్లు 068 లింకులు లేదా 1503.69 చ॥గ॥లు. **హద్దులు :** (దీనిని డాక్యుమెంట్ నెం. 366/2025 ప్రకారం ఆస్తి యొక్క ఐటమ్ నెం.2 (రెండు షెడ్యూల్స్‌గా ఉంది) గా చూపబడింది. **తూర్పు :** నడకదారి కొంతవరకు మరియు పతంగి లక్ష్మీ నరసింహా రావు & ఇతరులు కొంతవరకు, **దక్షిణం :** పతంగి లక్ష్మీ నరసింహా రావు, **పడమర :** నడకదారి భూమి, **ఉత్తరం :** ఇతరులు యొక్క భూమి.

ఐటమ్ నెం.2 : కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా అని పిలువబడుతుంది, జగ్గయ్యపేట, జగ్గయ్యపేట మండలం మరియు సబ్ రిజిష్ట్రీ, చిల్లకల్లు గ్రామ పంచాయితీ, తొర్రగుంటపాలెం గ్రామం నందు స్థలం విస్తీర్ణం ఎకరా 0.02 సెంట్లు 250 చ॥లింకులు. **హద్దులు: తూర్పు :** సర్కార్ డొంక, **దక్షిణం :** నడక దారి, **పడమర :** నడకదారి, **ఉత్తరం :** పతంగి లక్ష్మీ నరసింహా రావు మరియు ఇతరులు.

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, జగ్గయ్యపేట మండలం మరియు సబ్ రిజిష్ట్రీ, చిల్లకల్లు గ్రామ పంచాయితీ, తొర్రగుంటపాలెం గ్రామం, ఆర్ ఎస్ నెం.31/ID నందు రెండు ఐటమ్స్ నందు స్థలం విస్తీర్ణం 1612.59 చ॥గ॥లు లేదా 1348.33 చ॥మీ॥లు లేదా ఎకరా 0.33.318 సెంట్లులోని భూమి ఐటమ్ నెం.1 మరియు 2 పక్కపక్కనే ఉన్న ప్లాట్లు మరియు అవి కలిపి ఒకే ప్లాట్‌గా ఏర్పడినవి. (ఈ ఆస్తి కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా అని పిలువబడుతుంది, జగ్గయ్యపేట ఎస్.ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.3667/2005 కు సంబంధించినది).

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 23.12.2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మరియు మా జోనల్ కార్యాలయం చిరునామా, డి నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ ఇబ్రహీంపట్నం వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 07.06.2025	డిమాండ్ నోటీసు తేది 23.12.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. IBPATTF2309130002 1. గంగసాని శ్రీనివాస రెడ్డి, తండ్రి : సత్యనారాయణ రెడ్డి, నివాస డి నెం. 4-19/1, రావూరి టవర్స్ వెనుక వైపున, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, గొల్లపూడి, విజయవాడ, కృష్ణా జిల్లా-521225. 2. గంగసాని వసంత కుమారి, భర్త : శ్రీనివాస రెడ్డి, నివాస డి నెం. 4-19/1, రావూరి టవర్స్ వెనుక వైపు, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, గొల్లపూడి, విజయవాడ, కృష్ణా జిల్లా-521225. 3. బోగా దేవదాన్, తండ్రి : వెంకట సుబ్బయ్య (లేటు), నివాస డి.నెం. 12-371, గాంధీ నగర్, నూజివీడు, కృష్ణా జిల్లా-521201.	ఋణం మొత్తం రూ. 25,00,000/- (ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.27,17,926.56/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల ఇరవై ఆరు రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే) తేది 23.12.2025 నాటికి

శ్రీమతి గంగసాని వసంత కుమారి గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:

కృష్ణా జిల్లా, ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లాగా పిలవబడుతుంది, ఇబ్రహీంపట్నం, జి. కొండూరు మండలం మరియు సబ్ రిజిష్ట్రీ, కట్టుబాడిపాలెం (కావులూరు) గ్రామ పంచాయితీ ఏరియా వద్ద సమీప డోర్ నెం.8-10, ఆర్ ఎస్ నెం. 76/3C, 3D, 3F, ప్లాట్ నెం.19 నందు విస్తీర్ణం 300 చ॥గ॥లులోని ఇంటి స్థలం కలదు. **హద్దులు : తూర్పు :** 33 అ॥ల వెడల్పు రోడ్డు, అ॥లు - 51-0, **దక్షిణం :** ప్లాట్ నెం.20 యొక్క ఆస్తి, అ॥లు - 53-0, **పడమర :** ప్లాట్ నెం.24 యొక్క ఆస్తి, అ॥లు - 51-0, **ఉత్తరం :** కె. పద్మజ గారి ప్లాట్ నెం.18 యొక్క ఆస్తి, అ॥లు - 53-0.

పైన చెప్పబడిన కృష్ణా జిల్లా, ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, జి. కొండూరు మండలం మరియు సబ్ రిజిష్ట్రీ, కట్టుబాడిపాలెం (కావులూరు) గ్రామ పంచాయితీ ఏరియా వద్ద సమీప డోర్ నెం. 8-10, ఆర్ ఎస్ నెం. 76/3C, 3D, 3F, ప్లాట్ నెం.19 నందు విస్తీర్ణం 300 చ॥గ॥లులోని ఇంటి స్థలం.

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 23.12.2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
జోనల్ ఆఫీస్ : డి నెం.29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టర్డై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మరియు మా జోనల్ కార్యాలయం చిరునామా, డి నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ ఇబ్రహీంపట్నం వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు రుణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 07.11.2025	డిమాండ్ నోటీసు తేది 27.12.2025
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ ఋణ ఖాతా నెం. IBPATTF2409270015 1. అరసవిల్లి వీర వెంకట లక్ష్మి, భర్త : దుర్గారావు, నివాస డి నెం. 32-26-53, SRR కళాశాలఎదురుగా, లక్ష్మీ ఫీ స్టోర్స్, ఏలూరు రోడ్, మాచవరం, విజయవాడ-520004. 2. అరసవిల్లి దుర్గారావు, తండ్రి : సన్యాసి, నివాస డి నెం. 32-26-53, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, ఏలూరు రోడ్, మాచవరం, విజయవాడ-520004. 3. అరసవిల్లి మురళీ మనోహర్ సిద్ధార్థ, తండ్రి : దుర్గారావు, నివాస డి నెం. 32-26-53, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, ఏలూరు రోడ్, మాచవరం, విజయవాడ-520004. 4. అరసవిల్లి శ్రీనివాసరావు, తండ్రి : సన్యాసి, నివాస డి నెం.26-19-2/A, 1వ అంతస్తు, కిన్నెలవారి వీధి, గాంధీ నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా-520003.	ఋణం మొత్తం రూ. 15,00,000/- (పదిహను లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ.62,61,857/- (అక్షరాల అరవై రెండు లక్షల అరవై ఒక్క వేల ఎనిమిది వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) తేది 27.12.2025 నాటికి

అరసమిల్లి @ అరసవిల్లి వీర వెంకట లక్ష్మీ గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-జిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామ పంచాయితీ ఏరియా, ఉండవల్లి గ్రామం, సర్వే నెం.213/1 నందు విస్తీర్ణం ఎకరా 0.45 సెంట్లు మరియు సర్వే నెం.213/2B నందు విస్తీర్ణం ఎకరా 2.41 సెంట్లు, మొత్తం ఎకరా 2.86 సెంట్లులోని బ్లాక్ నెం.1, డోర్ నెం.1-16 దగ్గర విస్తీర్ణం ఎకరా 1.25 ½ సెంట్లు భూమిని ప్లాట్లుగా విభజించబడినది. ప్లాట్ నెం.7 నందు దక్షిణం వైపున విస్తీర్ణం 233 చ॥గ॥లు లేదా 194.81 చ॥మీ॥లులోని ఖాళీ ఇంటి స్థలం కలదు. **హద్దులు : తూర్పు :** సిగిరిశెట్టి వెంకయ్య వగైరా వారి భూమి - 32.6 అ॥లు, **దక్షిణం :** ఐటమ్ నెం.2 స్థలం - 64.6 అ॥లు, **పడమర :** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 32.6 అ॥లు, **ఉత్తరం :** కోడూరు శ్రీనివాస రావు గారికి అమ్మిన ప్లాట్ నెం.7 (భాగం) లోని స్థలం - 64.6 అ॥లు.

పైన చెప్పబడిన విస్తీర్ణం 233 చ॥గ॥లు లేదా 194.81 చ॥మీ॥లులోని ఖాళీ ఇంటి స్థలం ప్లాట్ నెం.7 (దక్షిణం భాగం)తో కలదు. (ఈ ఆస్తి మంగళగిరి ఎస్.ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.1632/2014 ఐటమ్ నెం.1 కు సంబంధించినది).

ఐటమ్ నెం.2 : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-జిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామ పంచాయితీ ఏరియా, ఉండవల్లి గ్రామం, సర్వే నెం.213/1 నందు విస్తీర్ణం ఎకరా 0.45 సెంట్లు మరియు సర్వే నెం.213/2B నందు విస్తీర్ణం ఎకరా 2.41 సెంట్లు, మొత్తం ఎకరా 2.86 సెంట్లులోని బ్లాక్ నెం.1, డోర్ నెం.1-16 దగ్గర విస్తీర్ణం ఎకరా 1.25 ½ సెంట్లు భూమిని ప్లాట్లుగా విభజించబడినది. ఇందులో విస్తీర్ణం 120 చ॥గ॥లు లేదా 100.33 చ॥మీ॥లులోని ఖాళీ ఇంటి స్థలం కలదు. **హద్దులు : తూర్పు :** సిగిరిశెట్టి వెంకయ్య వగైరా వారి భూమి, **దక్షిణం :** విజయవాడ - అమరావతి రోడ్డు, **పడమర :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ఐటమ్ నెం.1 స్థలం 64.6 అ॥లు.

పైన చెప్పబడిన విస్తీర్ణం 120 చ॥గ॥లు లేదా 100.33 చ॥మీ॥లులోని ఖాళీ ఇంటి స్థలం మాత్రమే (ఈ ఆస్తి మంగళగిరి ఎస్.ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.1632/2014 ఐటమ్ నెం.2 కు సంబంధించినది).

ఐటమ్ నెం.3 : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-జిల్లా, మంగళగిరి మున్సిపాలిటీ యొక్క వార్డు నెం.1, మంగళగిరి వద్ద డి నెం.312 పార్టు, సమీప డోర్ నెం.1-728/C54 నందు విస్తీర్ణం 200 చ॥గ॥లు లేదా 167.23 చ॥మీ॥లులోని ఓపెన్ స్థలం ప్లాట్ నెం.321 తో కలదు. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.360 - 36.0 అ॥లు, **దక్షిణం :** ప్లాట్ నెం.322 - 50.0 అ॥లు, **పడమర :** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 36.0 అ॥లు, **ఉత్తరం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు - 50.0 అ॥లు.

పైన చెప్పబడిన విస్తీర్ణం 200 చ॥గ॥లు లేదా 167.23 చ॥మీ॥లులోని ఖాళీ ఇంటి స్థలం ప్లాట్ నెం.321 మాత్రమే. (ఈ ఆస్తి మంగళగిరి ఎస్.ఆర్.ఓ, డాక్యుమెంట్ నెం.2925/2010 కు సంబంధించినది).

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులకు (వర్తింపును బట్టి) ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద రుణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో సహా సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన తమ సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని ఇతర విధంగా ఏ ఋణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: 27.12.2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

చెవుటూరు పాఠశాలలో రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించిన రమాదేవి, కిరణ్ తదితరులు

గిడుగు రామ్మూర్తి సేవలు ఎనలేనివి

జి.కొండూరు, న్యూస్‌టుడే: తెలుగు భాషావేత్త గిడుగు రామ్మూర్తి వర్ధంతిని గురువారం చెవుటూరు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు కిరణ్, ఆంజనేయులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

ఇబ్రహీంపట్నం: చిన్న నిర్లక్ష్యం కుటుంబాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తుందని ట్రాఫిక్ ఎస్సైలు కృష్ణ, లక్ష్మణరావు పేర్కొన్నారు. శిరస్త్రాణం ధారణపై జాతీయ రహదారి(65) ఇబ్రహీంపట్నంలో అవగాహన కల్పించారు. శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారిని నిలిపి.. తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పించారు.

దక్షిణామూర్తికి విశేష పూజలు

గోసవీడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండల పరిధి గోసవీడులోని విశ్వేశ్వర స్వామి ఆలయంలో గురువారం అర్చకులు కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో మేధా దక్షిణా మూర్తి స్వామికి విశేష పూజలు నిర్వహించారు. అభిషేకం, అర్చన, అలంకారం చేశారు. భక్తులు దర్శించుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? కొండపల్లి విద్యుత్తు వినియోగదారుల సేవా కేంద్రం నుంచి ఈలప్రోలు రోడ్డుకు వెళ్లే క్రమంలో రహదారి అప్రోచ్ సరిగా లేక ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - **వెంకటేశ్వరరావు, స్థానికుడు** ✔ అక్కడ గతంలో డస్ట్‌ను పోశాం. మళ్లీ సిమెంటు వ్యర్థాలను పోయించి ఇబ్బంది లేకుండా చేస్తాం. ? కొండపల్లి ఆరు పంపుల కూడలి రెవెన్యూ స్థలంలో చెత్తను పడవేయడం వల్ల పందులు, ఆవులు అక్కడికి వచ్చి పాడు చేస్తున్నాయి. - **రాజా, స్థానికుడు** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - **పవన్, పారిశుద్ధ్య మేస్త్రీ - న్యూస్‌టుడే, కొండపల్లి** ? జి.కొండూరు బీసీ కాలనీలోని హోసన్నా చర్చి సమీపంలో కృష్ణా జలాల కుళాయిలు మరమ్మతులకు గురై నీటి కోసం అవస్థలు పడుతున్నాం. - **గోపి, గ్రామస్థుడు** ✔ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందిని పంపించి కుళాయిలకు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా పునరుద్ధరిస్తాం. - **బసవ లింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, జి.కొండూరు**

స్పందన: తిరువూరు పట్టణ 9వ వార్డులోని డ్రెయిన్లలో మురుగు నిలిచి దోమలు పెరిగి ఇబ్బందిగా ఉందని స్థానికుడు రాంబాబు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన శానిటరీ అధికారి సంతోష్ పారిశుద్ధ్య కార్మికులను పంపించి దోమల మందు ఫాగింగ్ చేయించారు. ☛ 14వ వార్డులోని డ్రెయిన్లలో పూడిక పేరుకుందని స్థానికుడు ప్రశాంత్ కుమార్ 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన శానిటరీ అధికారి పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు. - **న్యూస్‌టుడే, తిరువూరు**

ఇతరుల సమస్యకు చెక్..!

ఆన్‌లైన్‌లో భూమి 'అదర్స్' అని ఉంటే మార్చుకునే అవకాశం

మైలవరం, న్యూస్‌టుడే

మూజువాణి పంపకాలు.. ఆన్‌లైన్‌లో నమోదు కాని పేర్లు. దీర్ఘకాలంగా భూమి సాగులోనే ఉన్నా.. ఇతరులంటూ (అదర్స్) రికార్డుల్లో ఉన్న రాతలు రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఆ కష్టాలను తొలగించేందుకు ప్రభుత్వం జారీ చేసిన తాజా ఆదేశాలు రైతులకు వరంగా మారనున్నాయి. రీ సర్వే జరిగిన, జరగని గ్రామాల్లో, రికార్డుల్లో పేర్లు నమోదు కాక ఇబ్బందులు పడుతున్న వారికి ఊరట కలిగేలా మార్గదర్శకాల జారీ అయ్యాయి. తాతల కాలం నాటి ఆస్తులను పంచుకున్నా.. అనివార్య కారణాలతో చాలా మంది రైతుల పేర్లు నేటికీ ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. అలాంటి రైతులకు ప్రభుత్వ పరంగా ఎటువంటి లబ్ధి చేకూరడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నెలన్నర కిందట నుంచి అటువంటి వాటిపై సవరణలను నిలిపి, తాజాగా సులభతర మార్గదర్శకాలను విడుదల చేస్తూ మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చింది.

దరఖాస్తు ఇలా..

ఇప్పటికే చాలా గ్రామాల్లో రీ సర్వే పూర్తయింది. అలాంటి గ్రామాల్లో ఇంకా రైతుల పేర్ల స్థానంలో 'ఇతరులు' అని ఉంటే.. వారు గ్రామ సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు వారి వద్ద ఉన్న ధ్రువీకరణ పత్రాలు, ఆస్తుల రికార్డు కలిగిన ఉన్న వ్యక్తులు మరణిస్తే, వారి మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల వివరాలతో కూడిన పత్రాలను జతచేయాలి.

☛ మరోవైపు రీ సర్వే జరగని గ్రామాల్లోనూ ఇతరుల పేరిట భూములున్నాయి. వాటికి సంబంధించి అర్హత కలిగిన వారు ఆ గ్రామ వీఆర్వోను ధ్రువీకరణ పత్రాలతో కలవాల్సి ఉంటుంది. అతని లాగిన్ నుంచి వివరాల నమోదు అనంతరం ఆర్డీవో స్థాయి వరకు పరిశీలనతో రికార్డుల్లో పేర్లు నమోదు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

వెంటనే పరిష్కరిస్తాం

ఇతరుల రికార్డులకు సంబంధించి సవరణల కోసం కొన్ని రోజుల పాటు ప్రక్రియ ఆగింది. ప్రస్తుతం జీవో ఇచ్చినందున రీ సర్వే జరిగిన, జరగని గ్రామాల్లో నిబంధనల మేరకు రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నాం. అన్ని అర్హతలు కలిగిన వారి పేర్ల నమోదుకు కనీసం 30 రోజుల సమయం పడుతుంది.

- **అబ్దుల్ దరియా, తహసీల్దార్, మైలవరం**

24న పాఠశాలల సముదాయ సమావేశాలు

గంపలగూడెం, ఎ.కొండూరు: ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఈ నెల 24న శనివారం పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయని ఎ.కొండూరు ఎంఈవో-2 కేశవరావు తెలిపారు. తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల పరిధిలో మొత్తం 12 క్లస్టర్లలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించనున్నారు.

కచ్చితంగా హాజరు కావాల్సిందే.. : ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత, కేజీబీవీ, గురుకుల, ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు కచ్చితంగా సమావేశంలో పాల్గొనాల్సి ఉంది. 24న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు క్లస్టర్ల వారీగా ఎంపిక చేసిన జడ్పీ ఉన్నత పాఠశాలలో సమావేశాలు జరుగుతాయి. సబ్జెక్టు ఉపాధ్యాయులు (ఎస్‌ఏ) మండల కేంద్రంలో, ఎస్జీటీలు తమకు కేటాయించిన పాఠశాలల్లో సముదాయ సమావేశాలకు హాజరు కావాల్సి ఉంది. సమావేశంలో విద్యార్థుల హాజరు, దీర్ఘకాలిక గైర్హాజరు, ఎఫ్‌ఏ-3 పరీక్ష మార్కులు నమోదుపై సమీక్షిస్తారు. ఉపాధ్యాయుల చేతి పుస్తకాలు, జీఎఫ్ఎల్ఎన్ 75 రోజుల కార్యచరణ ప్రణాళిక, పదో తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై చర్చిస్తారు. విద్యార్థుల సామర్థ్య ఆధారిత మూల్యాంకనం, సీబీఏ ప్రాధాన్యత, ప్రశ్నల రకాలు, ఎఫ్‌ఏ-4, ప్రీ పబ్లిక్ పరీక్షలు, హెచ్‌పీసీపై చర్చ, డిజిటల్ సాధనాల వినియోగం, దీక్ష 2.0 లాగిన్ విధానం, ఎస్సీఆర్టీ ఉత్తమ ఆచరణ వీడియోలు తదితర అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఉపాధ్యాయులు సమావేశాల్లో పాల్గొనాల్సి ఉంది.

విద్యార్థికి అభినందన

గొల్లపూడి, న్యూస్‌టుడే: రాయనపాడుకు చెందిన విద్యార్థి వాసిరెడ్డి యశ్విన్ సదాశివ ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో అండర్-12 విభాగంలో వెండి పతకం సాధించాడు. ఈ సందర్భంగా అతన్ని మాస్టర్ జె.హరినాథ్ తదితరులు అభినందించారు.

25న వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠా వార్షికోత్సవం

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: గంపలగూడెం మండలం నెమలిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ నెల 25న స్వామివారి విగ్రహ ప్రతిష్ఠా వార్షికోత్సవం వైభవంగా నిర్వహించేందుకు అధికారులు, పాలకవర్గం ఏర్పాట్లు చేస్తున్నారు. ఏటా రథసప్తమి రోజు స్వామివారి విగ్రహ ప్రతిష్ఠా వార్షికోత్సవం నిర్వహిస్తారు. 69వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్వామివారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకాలు, సువర్ణాభరణాలు, నూతన వస్త్రాలు, పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తామని అధికారులు తెలిపారు. మహాయజ్ఞంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనే భక్తులు రూ.1,116 చెల్లించాలన్నారు. ఏమైనా సందేహాలుంటే 84988 18111, 73822 23252 నంబరులో సంప్రదించాలన్నారు.

డిజిటల్ అరెస్టులపై అవగాహన

ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సతీష్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: డిజిటల్ అరెస్టులు చేశామని వచ్చే సందేశాలకు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని జి.కొండూరు ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు. మండల పరిధి కోడూరులోని యూనియన్ బ్యాంకులో గురువారం ఆయన ఖాతాదారులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, చరవాణికి వచ్చే అనవసరపు లింకులపై క్లిక్ చేయకూడదని, ఓటీపీలను ఎవరితో పంచుకోవద్దని వివరించారు. చిననంది గామ సర్పంచి ధనేకుల శ్రీకాంత్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు 'నో టు డ్రగ్స్' వాకథాన్

మైలవరం, న్యూస్‌టుడే: విజయవాడలోని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఈ నెల 24న ఉదయం 7 గంటలకు మైలవరంలో 'నో టు డ్రగ్స్' పేరిట వాకథాన్ నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రుల ఎండీ పోతినేని రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రైతుబజారు మీదుగా ఎల్‌బీఆర్ ఇంజినీరింగ్ కళాశాల వరకు విద్యార్థులు, వివిధ యువజన సంఘాలు, సామాజిక సేవా సంఘాలు, ప్రజలతో కలిసి నిర్వహించే ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.

కోకిలంపాడులో పశు ఆరోగ్య శిబిరం

తిరువూరు: తిరువూరు మండలం కోకిలంపాడులో గురువారం పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు గొర్రెలు, మేకలు, ఆవులకు ఆరోగ్య పరీక్షలు చేసి టీకాలు, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏడీ కిషన్‌సింగ్, వైద్యులు అభిలాష్, శ్వేత, సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఇబ్రహీంపట్నం: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న అటెండర్స్ సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కల్యాణ్ కోరారు. సమస్యలు పరిష్కరించాలంటూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో శకుంతలకు గురువారం వినతిపత్రం అందజేశారు. వారికి కనీస వేతన చట్టం ప్రకారం రూ.26 వేలు అందించాలని పేర్కొన్నారు.

డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఉచిత శిక్షణ

మైలవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మైలవరం ప్రాంత యువతకు డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.రంగారావు తెలిపారు. పదో తరగతి ఆపైన చదివిన యువతకు రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నైపుణ్యాభివృద్ధి కేంద్ర అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 26వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వితరణతో సమకూరిన పౌష్టికాహారం

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు అయ్యేంత వరకు సాయంత్రం పూట పౌష్టికాహారం అందించేందుకు ఎన్నారై వల్లభనేని గిరిబాబు ముందుకొచ్చారు. 300 కేజీలు శనగలను అందించారు. విస్సన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో చేకు చిన్నరాట్నాలు, ఎంఈవో శంకరరావు, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి సమక్షంలో గిరిబాబు తండ్రి వల్లభనేని వెంకటేశ్వరరావు చేతులమీదుగా పాఠశాలలకు పంపిణీ చేశారు.

ముమ్మరంగా పంటల సాగు వివరాల నమోదు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గ్రామాల్లో మొక్కజొన్న, వరి తదితర పంటలు 3,580 ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం రుద్రవరం, కూనపరాజుపర్వ, కుదప, రెడ్డిగూడెం రైతు సేవాకేంద్రాలను ఆయన సందర్శించారు. పంటల సాగు వివరాలు పరిశీలించారు. మండలంలో ముమ్మరంగా పంటల సాగు వివరాలు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. పంట నమోదు చేసుకున్న వారు మాత్రమే ధాన్యం అమ్ముకోవడానికి అవకాశం ఉందన్నారు. వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించండి

శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడుతున్న రాధాకృష్ణకుమారి, అన్నపూర్ణదేవి

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: జూపూడి గ్రామపంచాయతీలో చెత్త సేకరణ, తడి పొడి చెత్త వేరుచేయడం, చెత్త నుంచి వర్మీ కంపోస్టు తయారీపై మూడు రోజులుగా ఇస్తున్న శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. డిసెంబరులో ఐవీఆర్ఎస్ ద్వారా డీపీఆర్వో ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజాభిప్రాయాలు సేకరించారు. 50 శాతం కంటే తక్కువ సంతృప్తి వ్యక్తం చేసిన 27 గ్రామాల కార్యదర్శులు, ఏడు మండలాలకు చెందిన డిప్యూటీ ఎంపీడీవోలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు చెందిన సీఆర్‌పీ రామసీత, సిబ్బంది శిక్షణ ఇచ్చారు. శిక్షణ ముగింపు సందర్భంగా సీపీఆర్ రాష్ట్ర పరిశీలకులు రాధాకృష్ణ కుమారి మాట్లాడుతూ.. తడి, పొడి చెత్తను సంపద కేంద్రాలకు తరలించి వర్మీ కంపోస్టు తయారు చేయడంతో పంచాయతీలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. డీపీఆర్‌సీ జిల్లా సమన్వయకర్త అన్నపూర్ణదేవి, జూపూడి గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మురుగు కదలదు.. దుర్వాసన వదలదు

రెడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని రాఘవాపురం వడ్డెర కాలనీ దగ్గర ఉన్న డ్రెయిన్‌లో వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, చెత్త పడేయడంతో మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడుతోంది. దీంతో నీరు నిలిచి దోమలు, ఈగలకు నిలయంగా మారుతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ క్రమంలో రోగాల బారిన పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వలో చెత్త పడేయకుండా చర్యలు తీసుకోని మురుగు పారుదల సక్రమంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

చాకుల్లా ఆకులు.. ముఖాలకు ముసుగులు

మొక్కజొన్న చేనులో శిరస్త్రాణం, ముసుగు ధరించి మందు చల్లుతున్న కూలీలు

పై చిత్రంలో కనిపించేది ముసుగు దొంగలో.. గ్రహాంతర వాసులో కాదండి. మొక్కజొన్న చేనులో ఎరువులు చల్లేందుకు వచ్చిన మహిళా కూలీలు. పొలంలో ఉంది పచ్చని ఆకులే.. కానీ పదునైన చాకుల్లా చటుక్కున శరీరాన్ని కోసేస్తాయి. మొక్కల సాళ్ల వెంబడి నడిచే క్రమంలో తీవ్రంగా గాట్లు పడుతుండటంతో.. వాటి నుంచి రక్షణ కోసమే ఇలా శరీరాన్ని పూర్తిగా కప్పుకొంటున్నారు. అందుబాటులో ఉంటే శిరస్త్రాణాలు, లేనివారు చున్నీలతో ముఖాలను ఇలా కప్పుతున్నారు. మైలవరం ప్రాంతంలో ఈ ఏడాది మొక్కజొన్న సాగు గణనీయంగా పెరగ్గా, ప్రతి చేనులో నిత్యం ఇలాంటి దృశ్యాలే కనిపిస్తున్నాయి. - **న్యూస్‌టుడే, మైలవరం**

విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

మండలంలోని వెల్వడానికి చెందిన.. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుడు పల్లపోతుల గోపాల్, పశుసంవర్ధక శాఖలో కార్యాలయ మేనేజర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన గుర్రాల వెంకట కోటేశ్వరరెడ్డిలకు గురువారం గ్రామంలో అభినందన సభ నిర్వహించి సన్మానించారు. తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు, ఎల్బీఆర్‌సీఈ మాజీ అధ్యక్షుడు వి.సచ్చిదానందం తదితరులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, మైలవరం**

స్పెల్‌'బీ'లో చిన్నారుల సత్తా

మైలవరం, న్యూస్‌టుడే: వర్డ్ పవర్ ఛాంపియన్‌షిప్ పోటీలో జాతీయ స్థాయిలో సత్తాచాటిన చిన్నారులైన అన్నాచెల్లెలు మరోసారి ప్రతిభ చాటారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం 7 జిల్లాల జోనల్ స్థాయి కాకినాడలో నిర్వహించిన స్పెల్‌బీ పోటీల్లో ప్రతిభ చాటి ప్రథమ స్థానం సాధించారు. మండలంలోని కనిమెర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాణావత్ రేవంత్‌కుమార్ 5వ తరగతి, అతని చెల్లి 3వ తరగతి చదువుతున్నారు. వారి తరగతుల విభాగంలో ఇద్దరూ ప్రథమస్థానం సాధించినట్లు ఎంఈవో ఎల్.బాలు తెలిపారు. ఈ నెల 31న నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారని వివరించారు.

పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

రెడ్డిగూడెం: పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలని ఎంఈవో పి.రమేష్‌బాబు సూచించారు. గురువారం నాగులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపిక

తిరువూరు న్యూస్‌టుడే: జైపూర్‌లో ఈ నెల 24 నుంచి 26 వరకు జరగనున్న జూనియర్ ప్రో కరాటే లీగ్‌కు తిరువూరుకు చెందిన మైనేని నాగ నిఖిల్ సాయి, మనస్వి, నిఖిల్‌పవన్, శాక్రుత్య, జెస్సి, జ్యోత్స్న ఎంపికయ్యారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ ఘనత సాధించారు.

ఉపాధి హామీ పథకం పేరు మార్పు సరికాదు

రామచంద్రాపురం(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం పేరు మార్చి.. కొత్త చట్టం అమలు చేసి కేంద్ర ప్రభుత్వం పేదల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తోందని సీపీఎం నాయకులు ఆరోపించారు. మండల కార్యదర్శి పి.ఆనందరావు ఆధ్వర్యంలో గురువారం రామచంద్రాపురంలో ఉపాధి హామీ పథకం కొనసాగించాలని, కొత్త చట్టం అమలు చేయొద్దని కోరుతూ కూలీలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

కూలీలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు

ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోండి

దాతను సత్కరిస్తున్న స్వర్ణకుమార్, రామకృష్ణనాయక్, లక్ష్మీతిరుపతమ్మ తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకుని, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీడీవో బీవీ రామకృష్ణనాయక్ సూచించారు. కోడూరులోని కొడాలి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 27 వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడుగురు విద్యార్థులకు గ్రామస్థుడు విజయ్ రూ.5000 చొప్పున, మాజీ సర్పంచి వెంకటనరసింహారావు రూ.2000, ప్రస్తుత సర్పంచి వంగూరి ప్రసాద్ రూ.2 వేల చొప్పున అందజేశారు. అనంతరం పాఠశాల నిర్మాణ దాత సావిత్రమ్మను ఘనంగా సత్కరించారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, హెచ్‌ఎం స్వర్ణకుమార్, ఎస్సై సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళల అభివృద్ధిపై దృష్టి సారించాలి

మాట్లాడుతున్న డీపీఎం సహాయరాజు, ఏపీఎం శ్యామ్యూల్

మైలవరం, న్యూస్‌టుడే: పేద మహిళల గుర్తింపు, అభివృద్ధిలో సహాయకారిగా ఉండేందుకు ఈ నారీ వ్యవస్థను తీసుకొచ్చినట్లు ఐబీ డీపీఎం సహాయరాజు, ఏపీఎం శ్యామ్యూల్ పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఎంపికైన ఈ నారీ సభ్యులకు బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నారీలకు అప్పగించిన 10 గ్రూపుల్లో పేదలను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ అధ్యక్షురాలు జ్యోతి, సీఆర్పీలు పాల్గొన్నారు.

ముళ్ల పొదల తొలగింపు

జి.కొండూరు, న్యూస్‌టుడే: వెల్లటూరు గ్రామ శివారు కోడూరుకు వెళ్లే ప్రధాన ఆర్‌అండ్‌బీ రహదారి పక్కన పిచ్చి, ముళ్ల పొదలు దట్టంగా పెరగడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో అటుగా వెళ్లిన జి.కొండూరు ఎస్సై సతీష్‌కుమార్ ప్రమాదకరంగా ఉన్న ముళ్ల పొదలను తొలగింపజేశారు. ఎస్సై చూపిన చొరవను పలువురు గ్రామస్థులు అభినందించారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించం

విస్సన్నపేట, న్యూస్‌టుడే: ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా రోడ్లపై వాహనాలు నిలిపి ఉంచడం, దుకాణాలను రహదారి అంచుల వరకు జరిపి వ్యాపారాలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని విస్సన్నపేట ఎస్సై అర్జున్ రాజు అన్నారు. మండల కేంద్రం విస్సన్నపేటలోని నూజివీడు రోడ్డు, సత్తుపల్లి రోడ్డు ప్రాంతాల్లో గురువారం ఆయన సిబ్బందితో కలిసి పర్యటించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని సంబంధిత వ్యక్తులకు అవగాహన కల్పించారు.

స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

మైలవరం, న్యూస్‌టుడే: డెమొక్రటిక్ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను గురువారం ఎంఈవో కార్యాలయంలో ఎంఈవోలు బి.రాజు, ఎల్.బాలు ఆవిష్కరించారు. వీటిని అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు అందించనున్నట్లు సంఘం నాయకులు కె.కోటేశ్వరరావు, ఆర్వీఎస్ రామకృష్ణారావు తెలిపారు.

తెదేపా నాయకుడు నాదెళ్ల సత్యనారాయణ మృతి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట పట్టణ తెదేపా సీనియర్ నాయకుడు, పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్ వీరాభిమానిగా ఉన్న నాదెళ్ల సత్యనారాయణ (75) క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్స పొందుతూ గురువారం మరణించారు. ఆయన భార్య నాగమణి జిల్లా తెలుగు మహిళా నాయకురాలిగా, పార్టీ జిల్లా కోశాధికారిగా పని చేస్తున్నారు. నాదెళ్ల మృతితో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు నాయకులు, వ్యాపారులు, ఉద్యోగులు ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

వరుస చోరీలతో గ్రామస్థుల బెంబేలు

జి.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని కుంటముక్కలలో దొంగలు పట్టపగలే హల్‌చల్ చేసి చోరీలకు పాల్పడటంతో గ్రామస్థులు బెంబేలెత్తుతున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లిన రైతుల ఇళ్లే లక్ష్యంగా గురువారం చోరీ జరిగిందని బాధితులు వెల్లడించారు. గ్రామానికి చెందిన గోళ్ల శ్రీరామ్ ఇంట్లో రూ.1.50 లక్షల నగదు చోరీ చేశారు. పక్కనే ఉన్న మరో రెండు ఇళ్లలో చోరీకి యత్నించగా ఏమి దొరక్కపోవడంతో దొంగలు అక్కడ నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న జి.కొండూరు ఎస్సై సతీష్‌కుమార్, క్లూస్ టీం ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

ఆటో బోల్తా.. కూలీలకు గాయాలు

ఇబ్రహీంపట్నం గ్రామీణం: కేతనకొండ ఏనుగు గడ్డ వాగు సమీపంలో గురువారం ఆటో బోల్తా పడింది. పోలీసుల సమాచారం మేరకు.. వ్యవసాయ పనుల నిమిత్తం కేతనకొండకు చెందిన వ్యవసాయ కూలీలు గురువారం ఆటోలో కొటికలపూడికి బయలుదేరారు. ఏనుగుగడ్డ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే సమయంలో వారు ప్రయాణిస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న సయ్యద్ మస్తాబీ, రహమాన్‌బీ, పగడాల సువర్ణ, పత్రి సరోజిని, నూర్జహాన్ గాయపడ్డారు. మరో ఐదుగురికి స్వల్పంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జూపూడి నిమ్రా ఆసుపత్రికి తరలించారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైకాపా పాలనలో రెవెన్యూ వ్యవస్థ నాశనం

గొల్లపూడి: రెవెన్యూ వ్యవస్థను వైకాపా పాలనలో నాశనం చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. రెవెన్యూ వ్యవస్థను ధ్వంసం చేసిన వైకాపాకు రాజకీయ పతనం తప్పదని పేర్కొన్నారు. వైకాపా చేసింది భూయజ్ఞం కాదని, రైతుల భూములను స్వాహా చేసిన దోపిడీ పాలన అని విమర్శించారు. బ్రిటీష్ పాలకులు కూడా చేయలేని విధంగా భూములపై ప్రయోగాలు చేసి అస్తవ్యస్తం చేశారన్నారు. భూములు కొట్టేసేందుకే పాదయాత్ర చేస్తానంటూ జగన్ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. బెంగళూరు ప్యాలెస్‌కే ఆయన పరిమితం కావాల్సి ఉంటుందని ఎద్దేవా చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

నందిగామ
• నందిగామ • జగ్గయ్యపేట

అంధకారంలో ప్రధాన రహదారి

కంచికచర్ల ప్రధాన రహదారిలో నాలుగు రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. దుకాణాలకు, ఇతర వ్యక్తిగత పనులకు వచ్చే వారితో నిత్యం రద్దీగా ఉండే రహదారిలో దీపాలు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక చెవిటికల్లు సెంటరు నుంచి కంచలమ్మ చెరువు వరకూ చీకటిమయమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కంచికచర్ల

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..

గొట్టుముక్కల జడ్పీ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ప్రాంగణంలో సైకిళ్లు పెట్టుకునేందుకు షెడ్డు లేకపోవడంతో అవి ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తరచూ పాడవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో సెలవు రోజుల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. – న్యూస్‌టుడే, గొట్టుముక్కల (కంచికచర్ల)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

? కంచికచర్ల పాత శివాలయం వీధిలో తాగు నీటి పైపు లైను పగిలి తాగు నీరు వృథాగా పోతోంది - **శేషు** ✔ చర్యలు తీసుకుంటాం. - **ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరసింహారావు**

? కంచికచర్ల - జుజ్జూరు రహదారిలో అక్షర పాఠశాల సమీపాన రోజుల తరబడి చెత్త నిల్వ ఉండడి దుర్వాసన వస్తోంది. - **ప్రభాకర్** ✔ సిబ్బందితో చెత్తను తీయిస్తాం - **పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం**

? కంచికచర్ల అరుంధతి కాలనీ కమ్యూనిటీ హాలు సమీపంలో వీధి దీపం వెలగడం లేదు. - **వసంతరావు** ✔ వీధి దీపాన్ని మార్పిస్తాం. - **విద్యుత్ శాఖ ఏఈ దిబ్బయ్య** – న్యూస్‌టుడే, కంచికచర్ల

ఎన్టీఆర్‌ను దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు

నందిగామ, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారకరామారావును దూషించిన వ్యక్తిపై నందిగామ సీఐ లచ్చునాయుడుకు అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘాల అధ్యక్షుడు వడ్డెల్లి సాంబశివరావు, నాయకులు ఫిర్యాదు చేశారు. ఎన్టీఆర్‌ను వ్యక్తిగతంగా అనుచితంగా, కులం పేరుతో దూషించిన తెలంగాణ రాష్ట్రం ఖమ్మంకు చెందిన ప్రవీణ్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు యేచూరి రామకృష్ణ, బాలకృష్ణ ఫ్యాన్స్ ప్రధాన కార్యదర్శి చావా సతీష్, భాజపా నాయకుడు కొత్త సాంబశివరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎత్తిపోయని వేదాద్రి

న్యూస్‌టుడే, నందిగామ, పెనుగంచిప్రోలు

పథకం: వేదాద్రి- కంచల ఎత్తిపోతల
ఎక్కడ: వేదాద్రిలో కృష్ణా నదిపై
ప్రారంభం: 2001- 2004 (రెండు దశలు)
ఉపయోగం: 33 గ్రామాలకు సాగునీరు (జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలు)
ఆయకట్టు: 16,500 ఎకరాలు
కావాల్సిన నిధులు: రూ.15 కోట్లు
నిలిచిపోవడానికి కారణాలు:
ఐదేళ్లుగా పనిచేయని మోటార్లు, తాజాగా ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగితీగ, ఆయిల్ చోరీ

మెట్ట ప్రాంతంలోని చివరి ఆయకట్టుకు వరంగా మారిన వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకానికి గ్రహణం పట్టింది. నాలుగు మోటార్లు మరమ్మతులకు గురవగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు కాలేదు. తాజాగా ఈ పథకానికి విద్యుత్తు సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగి తీగ, ఆయిల్ చోరీకి గురవటంతో కీలక దశలో రైతులను పథకం ఆదుకోలేకపోతోంది. దీనివల్ల రెండు నియోజకవర్గాల్లోని 16,500 ఎకరాలకు సాగు నీరందక అన్నదాతలు ఇబ్బందిపడుతున్నారు. దేవినేని వెంకటరమణ బ్రాంచి కెనాల్ చివరన ఉన్న నందిగామ, చందర్లపాడు మండలాల్లోని ఏటూరు, కంచల మేజర్ కాల్వలకు ఎన్ఎస్పీ నీరు రాక ఇబ్బందిపడ్డారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం వచ్చాక మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరిశీలించి మరమ్మతులు చేయించి ఒక మోటారు ద్వారా సాగునీరందించాలని సంకల్పించారు. మూలనపడిన పథకానికి రైతులతో కలిసి మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ★ ఎంపీ కేశినేని శివనాథ్, విప్ తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం పరిశీలించారు. ఎంపీ తన నిధుల నుంచి తక్షణావసరాలకు రూ.35 లక్షలు కేటాయించారు. తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.15 కోట్లు మంజూరు చేశారు. ★ ఈ నిధులు ఇంకా రాక ముందే ఎన్ఎస్పీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించారు. పైపులైన్‌కు పలు చోట్ల మరమ్మతులు చేయడంతోపాటు ఒక మోటారును సిద్ధం చేసి నీటిని విడుదల చేశారు. ★ ఒక మోటారు ద్వారా సాగునీరు అందబోతున్న తరుణంలో ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగితీగను, ఆయిల్‌ను దొంగలు అపహరించటంతో విద్యుత్తు సరఫరా కావట్లేదు. ఈపరిస్థితుల్లో ఆయకట్టులో మిర్చి, పసుపు, మొక్కజొన్న తదితర పైర్లకు సాగు నీరందట్లేదు.

వేదాద్రి ఎత్తిపోతల పథకం ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న డీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్

★ ఎన్ఎస్పీ కాల్వలకు వారబందీ పద్ధతిలో నీరు విడుదల చేస్తున్నారు. ఈ నీరు కంచల, ఏటూరు మేజర్ కాల్వలకు రాకపోవటం వల్ల పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేదాద్రి పథకం అందుబాటులో ఉంటే ఎన్ఎస్పీ నీటితో పనిలేకుండా దిగువకు నీరందేది. దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ వేడుకలు

రామాలయంలో పూజలు చేస్తున్న భాజపా నాయకులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ నిర్వహించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా భాజపా నాయకులు, భక్తులు నందిగామ రామాలయంలో గురువారం పూజలు నిర్వహించారు. అర్చకులు దీవి వెంకటరత్నమాచార్యులు స్వామివారికి అర్చన చేశారు. భక్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఛైర్మన్ మహంకాళి వెంకన్న, ఈవో నరసింహమూర్తి, భాజపా నాయకులు టి.సీతారామయ్య, బి.కేదార్‌నాథ్‌శర్మ, కామేశ్వరరావు, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, సత్యనారాయణగుప్తా, రామిరెడ్డి, ఆంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

నందిగామ, న్యూస్‌టుడే: బ్యాంకుల్లో ఐదు రోజులే పని దినాలు అమలుచేయాలని కోరుతూ బ్యాంకుల ఉద్యోగులు నిరసన తెలిపారు. నందిగామలో గురువారం సాయంత్రం స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియా బ్రాంచి వద్ద, గాంధీ విగ్రహం వద్ద ఎస్బీఐ ఉద్యోగుల సంఘ జోనల్ కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో అన్ని బ్యాంకుల ఉద్యోగులు సంయుక్తంగా ఆందోళన చేశారు. బ్యాంకుల్లో ఉద్యోగులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. విధి నిర్వహణలో పని ఒత్తిడి పెరుగుతుండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు

జాతీయ స్థాయి పోటీల్లో యువకుడి ప్రతిభ

వెంకటసాయి

నందిగామ గ్రామీణం: జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో చందర్లపాడు మండలం పాతబెల్లం కొండవారిపాలెం గ్రామానికి చెందిన మేకల వెంకటసాయి ప్రతిభ చాటాడు. ఈ నెల 17 నుంచి 21వరకు హరిద్వార్‌లో నిర్వహించిన పోటీల్లో 135 కిలోల బరువెత్తి తృతీయ స్థానం సాధించాడు. ఆర్కే కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్న వెంకటసాయిని గురువారం నందిగామలో ఎస్ఎఫ్ఐ నాయకులు జి.గోపీనాయక్, ఖాజు, నరసింహారావు అభినందించారు.

నేడు పల్లగిరిలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్

నందిగామ: పల్లగిరి గ్రామంలో ఈ నెల 23న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ప్రజాదర్బార్ నిర్వహిస్తారని ఆమె కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. గ్రామంలో ఉదయం పది గంటలకు జరగనున్న కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు. అధికారులతో మాట్లాడి తక్షణం సమస్యలు పరిష్కరిస్తారన్నారు. అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అయ్యదేవర, మాడపాటి సేవలు చిరస్మరణీయం

అయ్యదేవర, హనుమంతురావు విగ్రహావిష్కరణలో మాజీ మంత్రి వసంత, తులసీరెడ్డి, బాలకోటయ్య

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ ప్రాంతం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి స్పీకర్‌గా అయ్యదేవర కాళేశ్వరరావు, తొలి శాసనమండలి ఛైర్మన్‌గా మాడపాటి హనుమంతురావు ఉత్తమ సేవలందించారని మాజీ హోంమంత్రి, తెదేపా సీనియర్ నాయకుడు వసంత నాగేశ్వరరావు అన్నారు. అయ్యదేవర, మాడపాటి జయంతి సందర్భంగా నందిగామలో కాశీనాథుని నాగేశ్వరరావు తోట ట్రస్టు ప్రాంగణంలో బళ్లారి రాఘవ కళా సమితి అధ్యక్షుడు బబ్బెళ్లపాటి గోపాలకృష్ణసాయి, సీనియర్ నాయకుడు పాలేటి సతీష్ ఆధ్వర్యంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ వితరణతో ఏర్పాటు చేసిన అయ్యదేవర, హనుమంతురావు విగ్రహాలను మాజీ మంత్రి వసంత, మాజీ ఎంపీ తులసీరెడ్డి ఆవిష్కరించారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్ పోతుల బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు. వసంత మాట్లాడుతూ నందిగామలో, పొక్కునూరులో జన్మించిన వారిరువురు స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మాజీ ఎంపీ తులసీరెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి హనుమంతురావు కృషి చేశారని కొనియాడారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ ఇతరుల అవసరాలను తెలుసుకుని మరీ కాళేశ్వరరావు సహాయం చేసేవారన్నారు. విజయవాడ మున్సిపల్ ఛైర్మన్, తొలి స్పీకర్‌గా ఆదర్శంగా సేవలందించారని చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో ఆంధ్రోద్యమం బలపడటానికి, విశాలాంధ్ర ఏర్పాటుకు మాడపాటి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ఇంజినీర్ దివంగత కేఎల్‌రావు కుమారుడు విజయారావు, మాజీ ఎమ్మెల్యే బొడ్డులూరి రామారావు, పీసీసీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేపాల మోహనరావు, పీసీసీ ఉపాధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు, రాష్ట్ర నాయకుడు కొలను కొండ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం ఆధ్వర్యంలో..

నందిగామ, న్యూస్‌టుడే: అయ్యదేవర కాళేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు జయంతి సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో గురువారం వారి చిత్రపటాలకు తెదేపా సీనియర్ నాయకుడు వడ్డెల్లి సాంబశివరావు, గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వడ్డెల్లి మాట్లాడుతూ నందిగామలో జన్మించి స్వాతంత్ర్య సమరంలో, గ్రంథాలయ ఉద్యమంలో వారిరువురి సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ ఉద్దండు, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

వీబీ జీ రామ్‌జీ పథకంతో కూలీలకు మెరుగైన ఉపాధి

పాతకంచల పంటకాలువ పూడికతీతను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

పాతకంచల(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: వికసిత్ భారత్- జీ రామ్‌జీ పథకం ద్వారా కూలీలకు మెరుగైన ఉపాధి కల్పించాలని, ఒక్కో కూలీకి దినసరి వేతనం రూ.307కు తగ్గకుండా పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. గురువారం పాతకంచల గ్రామంలో వీబీ- జీ రామ్‌జీ నిధులు రూ.60 వేలతో చెరువు పంట కాలువ పూడికతీత పనులను పరిశీలించారు. కూలీల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామం వరకు మిగిలిన పంట కాలువను పూడిక తీయించాలని సూచించారు. గ్రామ శివాలయం వెనుక సిమెంటు రహదారులకు డ్రెయిన్లు లేక మురుగు ఇంటిముందు నిలుస్తోందని కనిశెట్టి దుర్గ కలెక్టర్‌కు విన్నవించగా మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించడానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వేపై పంచాయతీ కార్యదర్శి వెంకటరమేష్, గ్రామ సచివాలయ ఉద్యోగుల చరవాణులను పరిశీలించారు. సెల్ సిగ్నల్స్ లేక వివరాలు నమోదు కావడంలేదని గుర్తించారు. ఉల్లాస్ సర్వేను వేగవంతం చేయించాలని ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావును ఆదేశించారు. కొత్తకంచలలో నిర్మించిన సిమెంటు రహదారిని, నిర్మించాల్సిన రహదారిని, వీబీ-జీ రామ్‌జీ నిధులతో నిర్మించిన రెండు గోకులం షెడ్లను పరిశీలించారు. దివ్యాంగురాలు కస్తాల మరియమ్మ పింఛను మంజూరు చేయాలని కలెక్టరును వేడుకున్నారు. వీరులపాడు మండల నాయకులు కలెక్టరును కలిసి మొక్కజొన్నలు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తహసీల్దారు ఎన్.సురేష్‌బాబు, వీబీ-జీరామ్‌జీ ఏపీడీ బీఎల్ లక్ష్మీకుమారి, ఏపీవో శరత్‌బాబు, పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి డీఈఈ రమేష్, తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి పాల్గొన్నారు.

కలెక్టరును ఆకట్టుకున్న మామిడి చెట్టు.. కొత్తకంచల గ్రామంలో జరబన శివరామకృష్ణ ఇంటి ఆవరణలో మామిడి చెట్టుకు విరగబూసిన పూత కలెక్టర్ లక్ష్మీశను ఆకట్టుకుంది. మూడేళ్ల క్రితం ఇంటి ఆవరణలో మొక్కను నాటానని, తక్కువ ఎత్తులో మామిడిపండ్లు కాస్తాయని ఇంటి యజమాని వివరించారు. పెరట్లో సేంద్రియ విధానంలో సాగుచేసిన కూరగాయలను కలెక్టరుకు చూపించారు. వీబీ-జీరామ్‌జీ పథకం ద్వారా మొక్కలు అందజేస్తే ఇళ్లవద్ద పెంచుకుంటామని స్థానికులు కలెక్టరును కోరారు.

WANTED
ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఎలక్ట్రీషియన్ కావలెను.
వైభవ్ లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్
అయ్యప్ప స్వామి టెంపుల్ దగ్గర, నందిగామ
✆ 97056 16462

అపసవ్య దిశ ప్రయాణంతో అవస్థలు

న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

పాతకంచలవద్ద వ్యతిరేక దిశగా వస్తున్న ద్విచక్ర వాహనచోదకుడు

విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై పాతకంచల గ్రామం వద్ద అండర్ పాస్ లేక గ్రామస్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఏళ్లతరబడి ఈ సమస్య వేధిస్తున్నా ఎన్‌హెచ్ఏఐ, పోలీసు శాఖ, ప్రజాప్రతినిధులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పాతకంచల గ్రామం నుంచి నిత్యం గ్రామస్థులు, విద్యార్థులు నందిగామకు రాకపోకలు సాగిస్తుంటారు. నందిగామకు వెళ్లే సమయంలో ఇబ్బంది లేకున్నా తిరిగి గ్రామానికి వచ్చే సమయంలో జాతీయరహదారిని దాటేందుకు అండర్‌పాస్ లేదు. మున్నేటిపై కీసర వంతెనమీదుగా ముందుకెళ్లి తిరిగి అదే వంతెనమీదుగా రెండో వైపు దారిలో గ్రామానికి రావాల్సిన పరిస్థితి. కీసర వరకు వెళ్లి రాలేని ద్విచక్ర వాహన చోదకులు ఐతవరం శివారులో జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకుని అపసవ్య దిశలో విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలకు ఎదురుగా వెళుతున్నారు. ఈ దిశలో వెళ్లే ప్రాంతంలో జాతీయ రహదారి వంపు తిరిగి ఉంది. ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించక ప్రమాదాలకు గురవతున్నారు. అండర్‌పాస్ నిర్మించాలని గ్రామస్థులు అధికారులకు అనేక సార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఎవరూ పట్టించుకోవడం లేదని నల్లగొర్ల సోంబాబు ఆవేదన వ్యక్తంచేశారు. అండర్‌పాస్ సౌకర్యం లేక పాతకంచలతోపాటు చందర్లపాడు మండలంలోని గ్రామాల వాహన చోదకులకు అసౌకర్యంగా మారిందని పాతకంచలకు చెందిన రామిరెడ్డి లింగారావు వాపోయారు.

నాని జన్మదిన వేడుకలు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న జీవరత్నం, కరీముల్లా

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మాగల్లు కేకే వృద్ధాశ్రమంలో గురువారం విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని 60వ జన్మదినాన్ని జరిపారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ హసీనాబేగం, కరీముల్లా, సీనియర్ న్యాయవాది జీవరత్నం పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికడతాం..!

ప్రతిజ్ఞ చేస్తున్న వెంకట్రావమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: అంబారుపేట సత్యమ్మ దేవాలయ ఆవరణలో గురువారం ఐసీడీఎస్ లింగాలపాడు సెక్టారు సూపర్‌వైజరు వెంకట్రావమ్మ ఆధ్వర్యంలో గ్రామస్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు బాల్యవివాహాలను అరికడతామని ప్రతిజ్ఞ చేసి పోస్టర్లు ఆవిష్కరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పార్వతి, బేబీరాణి, నరసమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము
తిరుమలగిరి గ్రా., జగ్గయ్యపేట మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా
టెండర్/వేలంపాట ప్రకటన

ఎన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట మండలం, తిరుమలగిరి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానమునకు చెందిన బహిరంగ వేలం ది. 01-02-2026 నుండి ది. 31-12-2026 వరకు గాను ది.31-01-2026 మధ్యాహ్నం గం. 2-00లకు దేవస్థాన కార్యాలయం వద్ద టెండర్/బహిరంగ వేలము దేవాదాయశాఖ అధికారుల సమక్షమున జరుపబడును. సదరు బహిరంగ వేలము నందు పాల్గొనువారు ఈ క్రింది ఉదహరించిన విధముగా ప్రథమ ధరావత్తు ముందుగా చెల్లించి సదరు బహిరంగవేలము నందు పాల్గొనవలయును. ప్రథమ ధరావత్తు సొమ్మును డి.డి.ల రూపములో కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం, తిరుమలగిరి వారి పేరున మాత్రమే చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు.

క్ర.సం.	వేలము వేయు హక్కు వివరములు	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1.	కొండక్రింద గల షాపింగ్ కాంప్లెక్స్‌నందు గల 2 షాపులు (విడివిడిగా) టెండర్/బహిరంగ వేలం	01-02-2026 టూ 31-12-2026	షాపు 1కి రూ. 20,000/-
2	అన్న ప్రసాదమునకు అవసరమైన కూరగాయలు సప్లై చేయు టెండర్ (రైతుబజార్ రేట్లకంటే తక్కువ)	01-02-2026 టూ 31-12-2026	రూ. 5,000/-
3.	అన్నప్రసాదమునకు అవసరమైన పాలు, పెరుగు డెయిరీ ఫాం ధరలకు సప్లైచేయుటకు టెండర్	01-02-2026 టూ 31-12-2026	రూ. 5,000/-
4.	దేవస్థానమునందు భక్తులకు అందించుటకు నాన్ ఫూలెన్ క్లాత్ కవర్లు సప్లయి చేయుటకు టెండరు	01-02-2026 టూ 31-12-2026	రూ. 5,000/-
5.	దేవస్థానమునందు గల పెరుగు, నెయ్యి, నూనె డబ్బాలు ప్రోగు చేసుకొనుటకు టెండర్/వేలం	ఒక్కసారి మాత్రమే	రూ. 5,000/-

పూర్తి వివరములకు దేవస్థానం కార్యాలయమునందు సంప్రదించగలరు. టెండరు ఫారములు ది. 24-01-2026 నుండి జారీచేయబడును. సంప్రదించవలసిన సెల్ నెం. 95333 88814 నందు సంప్రదించగలరు.
ది. 22-01-2026, తిరుమలగిరి — సహాయ కమిషనరు & కార్యనిర్వహణాధికారి

చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం

జ్యోతి వెలిగిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కోరారు. గురువారం నందిగామ పల్లోటి గ్లోబల్ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమన్నారు. విద్యార్థులు ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, ఏసీపీ తిలక్, పాఠశాల అకడమిక్ హెడ్ ఆరోగ్యదాస్, ప్రిన్సిపల్ కిరణ్, తెదేపా నాయకులు రాము, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగు

రాజ్యలక్ష్మి (పాతచిత్రం)

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన వ్యాపారి వంగవీటి వెంకటేశ్వరరావు సతీమణి రాజ్యలక్ష్మి(72) అనారోగ్యంతో విజయవాడ వైద్యశాలలో గురువారం మృతి చెందారు. ఆమె నేత్రాలను దానం చేయాలని భర్త, కుమారైలు నిర్ణయించుకున్నారు. వెంటనే విజయవాడలోని అగర్వాల్ కంటి వైద్యశాలను సంప్రదించగా వైద్యులు పెనుగంచిప్రోలు వచ్చి ఆమె కార్నియాలు తీసుకెళ్లారు. ఆమె నేత్రదానం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపనున్నారు.

పశువులకు ఉచిత ఆరోగ్య శిబిరం

నందిగామ గ్రామీణం: కొణతమాత్మకూరు పాలకేంద్రం వద్ద గురువారం ఏర్పాటు చేసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని తెదేపా నాయకుడు భాస్కరరావు ప్రారంభించారు. మాగల్లు పశువైద్యశాల వైద్యాధికారి సాగరిక గేదెలకు గర్భనిర్ధారణ తదితర పరీక్షలు చేశారు.

వీరులపాడు: కొణతాలపల్లి గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచితంగా టీకాలు, మందులు పంపిణీ చేస్తున్నట్లు ఆ శాఖ ఉప సంచాలకులు డాక్టర్ మోసెస్ వెస్లీ అన్నారు. గేదెలు, దూడలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు తాగించారు. వీరులపాడు పశువైద్యురాలు రమ్య, ఇబ్రహీంపట్నం సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, అల్లూరు పశువైద్యాధికారి మోహన్ కిషోర్, విశ్రాంత ఉప సంచాలకులు శర్మ, తెదేపా నాయకుడు శ్రీహరి పాల్గొన్నారు.

నూతన చట్టంతో హక్కులకు విఘాతం

కంచికచర్ల: ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టంతో పని అవసరమైన వారందరికీ దొరకదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ ఆరోపించారు. నూతన చట్టానికి వ్యతిరేకంగా మండలంలోని పలు గ్రామాలలో కరపత్రాలను పంపిణీ చేశారు.

నందిగామ గ్రామీణం: వీబీ-జీ రామ్‌జీ వల్ల కూలీల ఉపాధికి గ్యారంటీ లేదని సీపీఎం మండల కార్యదర్శి గోపాల్ అన్నారు. గురువారం సాయంత్రం జొన్నలగడ్డలో ఈ పథకంపై ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు.

పలువురికి పురస్కారాలు

నరసింహారాజుకు పురస్కారం అందిస్తున్న అతిథులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ గాంధీనగర్‌లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో జరిగిన సాహితీ వేడుకల్లో జగ్గయ్యపేటకు చెందిన కవులకు పురస్కారాలు లభించాయి. గండ్రాయి గ్రామానికి చెందిన లింగనబోయిన హనుమంతరావుకు అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభ పురస్కారం, పట్టణానికి చెందిన ప్రముఖ కవి సరికొండ నరసింహరాజుకు అక్షర ప్రవీణ బిరుదు అందుకున్నారు. ఈయన ఇప్పటి వరకు 12 పుస్తకాలు రచించారు. ఇటీవల ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట పురస్కారం అందుకున్నారు.

ప్రయాణికుల భద్రతే ధ్యేయం

ఆటోల వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్న గ్రామీణ సీఐ చవాన్

కంచికచర్ల, న్యూస్‌టుడే: ఆటోల్లో వెళ్లే ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా 'వెహికల్ డేటా పోర్టల్ యాప్'ను ప్రభుత్వం రూపొందించిందని నందిగామ గ్రామీణ సీఐ చవాన్ అన్నారు. సీపీ రాజశేఖర్‌బాబు ఆదేశాల మేరకు కంచికచర్ల ప్రధాన రహదారిలో ఆటోవాలాల వివరాలను యాప్‌లో నమోదు చేపట్టారు. వారి ప్రవర్తనలో ఏమైనా సమస్య ఉంటే ప్రయాణికులు ఫిర్యాదు చేసేలా ప్రతి ఆటోలో క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేయించారు.

25న శాంతి కల్యాణం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: హిందూ ధర్మప్రచారంలో భాగంగా పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ, గోపయ్యస్వామిల శాంతి కల్యాణం 25న జగ్గయ్యపేటలో జరుగుతుందని ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి తెలిపారు. జగ్గయ్యపేటలో రాత్రి 7 గంటలకు అమ్మవారి గ్రామోత్సవం, శాంతి కల్యాణం జరుగుతుందన్నారు.

అమ్మవారికి సారె సమర్పణ

సారె సమర్పించేందుకు వస్తున్న ఆర్యవైశ్య మహిళలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రంగుల మండపంలో శ్రీలక్ష్మీతిరుపతమ్మకు గురువారం ఆర్యవైశ్య మహిళలు పసుపు, కుంకుమ, పట్టువస్త్రాలతో సారె సమర్పించారు.

సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేద కుటుంబాలను భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. కె.అగ్రహారం గ్రామంలోని ఐదుగురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.9.5 లక్షల విలువగల చెక్కులను అందించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఆయుర్వేద వైద్యసేవలు

పెనుగంచిప్రోలు: మండల పరిషత్తు కార్యాలయంలో కొణకంచి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో రోగులకు ఉచిత వైద్యసేవలు అందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉద్యోగులు, రోగులను వైద్యురాలు వాణి పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని ఎంపీడీవో శ్రీను పరిశీలించారు.

విత్తనశుద్ధిపై అవగాహన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తిరుమలగిరి గ్రామంలో ఏడీఏ భవాని ఆధ్వర్యంలో 'పొలంబడి కార్యక్రమం' గురువారం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ వరిలో విత్తనశుద్ధి ఆవశ్యకతను తెలియజేశారు. కేజీ విత్తనాలకు 10 గ్రాముల సూడోమోనాస్ ఉపయోగించి శుద్ధి చేసుకోవాలన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం తగ్గించి నానో యూరియా, డీఏపీ, వేపనూనె వాడాలని సూచించారు. ఏవో వరలక్ష్మి, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటున్నూ మెస్సర్స్ హరహర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్ అయిన ఎన్.టి.ఆర్ జిల్లా, నందిగామ మండలం, గోళ్ళమూడి గ్రామం, డోర్ నెం.2/8 నందు నివాసముంటున్న అల్లంనేని కోటేశ్వరరావు గారి కుమారుడైన అల్లంనేని అయ్యప్ప గారి నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

నా క్లయింటు, ఈ దిగువ ఎ-షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఎన్.టి.ఆర్.జిల్లా, వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామము, గాంధీబొమ్మ సెంటర్, డోర్ నెం. 1-45రు నందు నివాసముంటున్న బొందలపాటి అప్పయ్య గారి కుమారుడైన బొందలపాటి దేవేంద్రరావు గారి నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకుని, వారితో ఒక ఒప్పందము చేసుకునియున్నారు. సదరు ఎ-షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పైన తెల్పిన బొందలపాటి దేవేంద్రరావు గారు శ్రీ కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో నెం. 1953/2012రుగా రిజిస్టర్డ్ కాబడిన విక్రయ దస్తావేజు ద్వారా పొందియున్నారు. అట్లే నా క్లయింటు ఈ దిగువ బి-షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఎన్.టి.ఆర్.జిల్లా, వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామము, గాంధీబొమ్మ సెంటర్, డోర్ నెం. 1-45రు నందు నివాసముంటున్న బొందలపాటి అప్పయ్య గారి కుమారుడైన బొందలపాటి దేవేంద్రరావు మరియు వీరి కుమారులైన బొందలపాటి శ్రీనివాసరావు, బొందలపాటి బాలచంద్రయ్య మరియు వీరి కుమార్తె అయిన తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, చౌటుప్పల్ మండలం, బి.సి. కాలనీ, డోర్ నెం. 1-249రు నందు నివాసముంటున్న శిరివెళ్ళ రాధాకృష్ణ గారి భార్య అయిన శిరివెళ్ళ లక్ష్మి అను వారల నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకుని వారితో ఒక ఒప్పందము చేసుకునియున్నారు. సదరు బి-షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైన తెల్పిన బొందలపాటి దేవేంద్రరావు గారికి వారసత్వముగా వచ్చినది మరియు వారి పేరున పట్టాదారు పాస్ పుస్తకము కూడా పొందియున్నారు. ఈ బి-షెడ్యూలు దాఖలా ఆస్తి వారసత్వముగా వచ్చినందున సదరు బొందలపాటి దేవేంద్రరావు వారి సంతానము హక్కుదారులైయున్నారు.

కావున ఎ, బి షెడ్యూలు దాఖలా స్థిరాస్తులపై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, కోర్టు జప్తులు, హామీలు, బ్యాంకు ష్యూరిటీలు, భాగలబ్ద తగాయిదాలు, హక్కులు వగైరా ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 (పదిహేను) రోజులలోపు తగు ఆధారములతో వ్రాతపూర్వకముగా ఈ దిగువ అడ్రసుకు రిజిస్టర్డు పోస్ట్ తిరుగు రశీదు ద్వారా తెలియపరచగలరు. సదరు గడువు లోపు ఎవరినుండైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరా రాని యెడల నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఎ, బి స్థిరాస్తులు నిర్వివాద ఆస్తులుగా భావించి పైన తెలిపిన వారి నుండి రిజిస్టరు విక్రయ దస్తావేజు ద్వారా పొందగలరు. గడువు అనంతరము వచ్చే అభ్యంతరములు వగైరా పరిగణలోనికి తీసుకొనబడవు మరియు నా క్లయింటును బైండ్ చేయజాలవు.

ఎ-షెడ్యూలు: లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్.జిల్లా, వీరులపాడు మండలం, కంచికచర్ల సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా, జుజ్జూరు గ్రామము, ఆర్.యస్.నెం.427/5సి దాఖలా య.0.50సెంట్లు శేరీ మెరక భూమికి **హద్దులు: తూర్పు:** తమ్మిశెట్టి వేలాద్రి మరియు ఇతరుల భూమి, **దక్షిణం:** బొందలపాటి దేవేంద్రరావు గారి భూమి, **పడమర:** పసుపులేటి రామయ్య గారి భూమి, **ఉత్తరం:** శిరివెళ్ళ లక్ష్మి గారి భూమి. యీ నాలుగు హద్దుల మధ్య య.0.50సెంట్లు శేరీమెరకభూమి మరియు యావత్ యీజ్‌మెంట్ హక్కులతో

బి-షెడ్యూలు: లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్.జిల్లా, వీరులపాడు మండలం, కంచికచర్ల సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా, జుజ్జూరు గ్రామము, ఆర్.యస్.నెం. 427/5డి దాఖలా య.0.51సెంట్లు శేరీమెరక భూమికి **హద్దులు: తూర్పు:** తమ్మిశెట్టి వేలాద్రి గారి భూమి, **దక్షిణం:** బొందలపాటి సాంబశివరావు గారి భూమి, **పడమర:** గుదే రామారావు మరియు పసుపులేటి రామయ్య గార్ల భూమి, **ఉత్తరం:** బొందలపాటి దేవేంద్రరావు గారి భూమి. యీ నాలుగు హద్దుల మధ్య య.0.51సెంట్లు శేరీమెరకభూమి మరియు యావత్ యీజ్‌మెంట్ హక్కులతో సహా. పైన తెల్పిన ఎ మరియు బి షెడ్యూలు దాఖలా మొత్తము విస్తీర్ణము య.1.01 సెంట్లు లేక హె.0.4084ర్లు శేరీ మెరకభూమి

ఇట్లు: **గుడిపాటి కృష్ణ,** అడ్వకేట్ & నోటరీ
హెచ్.ఐ.జి. 479, న్యూ హెచ్.బి.కాలనీ, భవానీపురం
విజయవాడ – 520 012 ✆ 98662 15405

(c) eenadu

విజయవాడ తూర్పు

24న 'నో టు డ్రగ్స్' వాకథాన్

విజయవాడ క్రీడలు: మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆస్టర్ రమేష్ ఆసుపత్రి, ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్‌మెంట్(ఈఏజీఎల్ఈ) సహకారంతో ఈ నెల 24న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు 'నో టు డ్రగ్స్' వాకథాన్ నిర్వహిస్తున్నామని హాస్పిటల్ ఎండీ డాక్టర్ పోతినేని రమేష్ తెలిపారు. ప్రతి ఒక్కరిలో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యఅతిథులుగా 'ఈగల్' డైరెక్టర్, ఐజీ ఆకే రవికృష్ణ, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు హాజరవుతారని ఆయన తెలిపారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుధ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న 'హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్' మహిళా విభాగానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయవాడకు చెందిన గొర్రెపాటి సుధను నియమించినట్లు సంస్థ ఛైర్మన్ మాధవ్ ప్రకటనలో తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని సుధ తెలిపారు. కౌన్సిల్ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రేక్షకుల హృదయాల్లో అక్కినేని స్థానం సుస్థిరం

పురస్కార గ్రహీతలతో రమా సత్యనారాయణ, విజయలక్ష్మి

విజయవాడ సాంస్కృతికం: సుమారు 255 చిత్రాల్లో నటించి.. ఎన్నో పాత్రలను పోషించిన అక్కినేని నాగేశ్వరరావు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని వక్తలు కొనియాడారు. మహానటి సావిత్రి మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు పరుచూరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అక్కినేని ఆణిముత్యాల సినీ సంగీత విభావరి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. గాయకులు సత్యవర్ధన్, జోసఫ్, రాజ్ కిషోర్ తదితరులు పాటలను రమ్యంగా ఆలపించారు. విశ్వమాత ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ నిడుమోలు రమా సత్యానారాయణ మాట్లాడుతూ.. అగ్రనాయకులలో ఒకరైన అక్కినేని 'ధర్మపత్ని' సినిమాతో నటనను ప్రారంభించారని చెప్పారు. నాగేశ్వరరావు చేతుల మీదుగా స్వర్ణకంకణం అందుకున్నానని, మహానటి సావిత్రి కళాపీఠంతో అక్కినేనికి తీయని జ్ఞాపకాలు ఉన్నాయని విజయలక్ష్మి పేర్కొన్నారు.

మైదానాలున్నా.. వ్యాయామోపాధ్యాయులేరీ?

కృష్ణలంక, న్యూస్‌టుడే



విశాలమైన ఏపీఎస్సారెం పాఠశాల ముందు భాగం

విద్యార్థుల శారీరక, మానసికోల్లాసానికి క్రీడలు అత్యవసరం. కానీ పాఠశాలల్లో ఎక్కడా క్రీడల నిర్వహణ కనిపించడం లేదు. కార్పొరేట్ పాఠశాలల్లో మైదానాల కొరతతో ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం మానేయగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ అదే తీరు కనిపిస్తోంది. నగర పాలక సంస్థ పాఠశాలల్లో ఆటస్థలాలున్నా.. ఆడించేందుకు వ్యాయామోపాధ్యాయులు కనిపించరు. దీంతో యాంత్రిక శైలిలో బోధన తప్పించి విద్యార్థుల మానసిక వికాసానికి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు.

కృష్ణలంక పరిధిలోని ఏపీఎస్సారెమ్, వీఎం రంగా, ఎస్వీరెడ్డి నగరపాలక సంస్థ పాఠశాలల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు చదువుతున్నారు. ఒక్క వీఎం రంగా పాఠశాలలో తప్పించి మిగిలిన రెండు పాఠశాలల్లో పీఈటీలు లేరు. ఏపీఎస్సారెంలో పీఈటీ బదిలీపై వెళ్లడంతో సుమారు ఏడాది కాలంగా పోస్టు ఖాళీగా ఉంది. ఎస్వీరెడ్డి పాఠశాలలో ఇప్పటి వరకూ కనీసం పోస్ట్ కేటాయింపే లేదు. దీంతో పాఠశాలలో విశాలమైన మైదానం ఉన్నప్పటికీ ఉపయోగం లేకుండా పోతోంది. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసికంగా ఉల్లాసంగా ఉండటం సాధ్యపడుతుందని, పాఠ్యాంశాలపైనే దృష్టి పెట్టాల్సిరావడంతో విద్యార్థులు ఒత్తిడికి లోనవుతున్నారని తల్లిదండ్రులు అంటున్నారు. అవుట్ డోర్ గేమ్స్ కాకుండా చెస్, కారమ్స్..తదితర ఇండోర్ గేమ్స్ పరికరాలనైనా పాఠశాలలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు కొంత ఆటవిడుపుగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

నేడు స్థాయీ సంఘం ముందుకు కార్పొరేషన్ బడ్జెట్ అంచనాలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థకు సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ అంచనాలను అధికారులు శుక్రవారం స్థాయీ సంఘం సమావేశం ముందు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ అంచనాల రూపకల్పనకు డిసెంబరు నుంచి అధికారులు కసరత్తు చేశారు. కమిషనర్ సైతం అన్ని విభాగాల అధికారులతో సమీక్షించి మార్పులు, చేర్పులు సూచించారు. ఆపై మేయర్ రాయన భాగ్యలక్ష్మి కూడా ఇటీవల అధికారులతో సమీక్షించారు. పాలకపక్షంగా తగిన ప్రాధాన్యతలను పొందుపర్చారు. ఆపై తగిన మార్పులు, చేర్పులతో పూర్తిస్థాయిలో రూపొందించిన బడ్జెట్ అంచనాలను స్థాయీ సంఘం ముందుంచి చర్చించనున్నారు. స్థాయీ సంఘం సమావేశం బడ్జెట్ అంచనాలను ఆమోదించిన పక్షంలో, ఆపై ఆ కౌన్సిల్ ముందుంచి చర్చిస్తారు. సభలో బడ్జెట్ పద్దులపై విపక్షాల అభ్యంతరాలు వ్యక్తం చేసినా, పలు సవరణలు ప్రతిపాదించినా, వాటిని పరిగణనలోకి తీసుకున్న పక్షంలో బడ్జెట్ పద్దుల్లో అవసరమైన మార్పులు చేయాల్సి ఉంటుంది. ఆపై కౌన్సిల్ ఆమోదం పొందిన బడ్జెట్‌ను అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతారు. ఈప్రక్రియ మొత్తం ఫిబ్రవరిలో పూర్తిచేసేలా పాలకపక్షం చర్యలు తీసుకుంటోంది.

జనసేన నాయకులతో సమీక్ష నేడు

భవానీపురం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ బలోపేతానికి, సంస్థాగత నిర్మాణానికి సంబంధించి విజయవాడలోని తూర్పు, పశ్చిమ, మధ్య నియోజకవర్గాల నాయకులతో భవానీపురంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉదయభాను తెలిపారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం సమావేశ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ అతిథిగా హాజరు అవుతారని చెప్పారు. ఉదయం 10 గంటలకు విజయవాడ తూర్పు నియోజకవర్గం నాయకులతో, 11 గంటలకు మధ్య నియోజకవర్గం, 12 గంటలకు పశ్చిమ నియోజకవర్గం నాయకులతో సమావేశం ఉంటుందని ఆయన చెప్పారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో స్థానాన్ని పదిలం చేసుకుందాం

అధికారులతో సమీక్షిస్తున్న అర్జునరావు

విజయవాడ నగర పాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఈసారి కూడా జాతీయ స్థాయిలో ఉత్తమ స్థానాన్ని నిలుపుకొనేందుకు వీలుగా అధికారులు, సిబ్బంది ఇప్పటినుంచే ప్రత్యేక కృషి చేయాలని నగరపాలక సంస్థ ముఖ్య ఆరోగ్యాధికారి కె.అర్జునరావు సూచించారు. ప్రధాన కార్యాలయంలో గురువారం ప్రజారోగ్య విభాగం అధికారులతో ఆయన సమీక్షించారు. గడచిన ఏడాదిలో విజయవాడకు సూపర్ స్వచ్ఛలీగ్ సిటీ పురస్కారం దక్కిందని, ఈసారి కూడా అదేరీతిన ఉత్తమ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రజారోగ్య విభాగంలోని అన్ని స్థాయుల్లోని అధికారులు, సిబ్బంది మరింత కృషిచేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అంశాల ఆధారంగా నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పూర్తిస్థాయిలో సాగాలని, వ్యర్థాలను తొలగించడంలో ఎటువంటి లోపం, జాప్యం లేకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది నిరంతరం కష్టపడి పనిచేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించే వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు అన్నపూర్ణ, గోపాలనాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

యంత్రాలు మాయం.. ప్లాంట్లు నిరుపయోగం

న్యూస్‌టుడే, విజయవాడ నగరపాలక సంస్థ

మూలనపడిన షెడ్డు

నగరంలో నిత్యం ఉత్పత్తయ్యే తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చేందుకు ఉపయుక్తమైన షెడ్డింగ్ యంత్రాలు కనుమరుగయ్యాయి. పాలకపక్షం నిర్లక్ష్యం, అధికారులు అలక్ష్యం వెరసి షెడ్డులు సైతం ప్రస్తుతం పాడైపోతున్నాయి. ఫలితంగా సేంద్రియ ఎరువు తయారీ లక్ష్యాలకు గండిపడుతోంది.

నగరంలో ఉత్పత్తయ్యే వ్యర్థాల్లో 210 మెట్రిక్ టన్నుల మేర తడిచెత్తను సేకరించి సేంద్రియ ఎరువుగా మార్చేందుకు గతంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందుకు రూ.1.33 కోట్ల వ్యయంతో గుర్తించిన ప్రాంతాల్లో షెడ్డింగ్ యంత్రాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా అప్పటి స్వరాజ్య మైదానం రైతుబజారు, పటమట, కేదారేశ్వరిపేట, సింగ్‌నగర్, భవానీపురం, పాయికాపురం రైతుబజార్లతోపాటు, పాతబస్తీ కాళేశ్వరరావు జనరల్ కూరగాయల మార్కెట్, రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో అధునాతన షెడ్డింగ్ యంత్రాలను ఏర్పాటు చేశారు. ఆయా రైతుబజార్లు, కూరగాయల మార్కెట్లలో పాడైపోయిన కూరగాయలు, ఆకుకూరల వ్యర్థాలను సేకరించి చిన్నముక్కలుగా కత్తిరించి ఆపై ఆన్‌సైట్ కంపోస్టు ప్లాంట్లకు పంపి సేంద్రియ ఎరువుగా తయారు చేసేందుకు నాడు చర్యలు తీసుకున్నారు. 2018- 2020 మధ్య వాటిని వినియోగించి 200 టన్నుల సేంద్రియ ఎరువును తయారు చేసి పార్కుల్లో వినియోగించేవారు. 2020లో నూతన పాలకపక్షం ఏర్పడిన తర్వాత ఆయా షెడ్డింగ్ యంత్రాల నిర్వహణ ఏజెన్సీలను కొనసాగించేందుకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఫలితంగా షెడ్డింగ్ యంత్రాలు పూర్తిగా మూలనపడగా, నేడు కనుమరుగయ్యాయి. 2021 తర్వాత కృష్ణలంక, సాంబమూర్తి రోడ్డు, జీఎస్.రాజు రోడ్డు(జింఖానక్లబ్ ఎదురు) ప్రాంతాల్లో అదనపు రైతుబజార్లు ఏర్పాటయ్యాయి. దీంతో రోజువారీ ఉత్పత్తయ్యే తడిచెత్త మరింత పెరిగింది. ఈ స్థితిలో షెడ్డింగ్ యంత్రాలను ఉపయోగించుకునేందుకు అవకాశం ఉన్నా, పాలకులు నిర్లక్ష్యంగా వదిలేశారు.

ఇవీ అరకొరే..

సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ షెడ్డింగ్ యంత్రాలు, అక్కడి ఆన్‌సైట్ కంపోస్టు ప్లాంటు మాత్రమే అప్పుడప్పుడు కాస్తంత పనిచేస్తున్నాయి. ఏపీఐఐసీ కాలనీ, విద్యాధరపురం కబేళా ప్రాంగణం, రాజీవ్ గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, సింగ్‌నగర్ రైతుబజార్, ఇతర ప్రాంతాల్లో కంపోస్టు ప్లాంట్లు ప్రస్తుతం పనిచేయడం లేదు. రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వద్ద నిర్మించిన ఆన్‌సైట్ కంపోస్టు ప్లాంటు కొద్ది కాలం క్రితం కాల్చేయగా, ఇక నగరంలోని మరో ఏడు ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్టు ప్లాంట్లలో సింగ్‌నగర్, రామలింగేశ్వరనగర్ ప్రాంతాల్లోనివి మినహా, మిగిలినవి పనిచేయడం లేదు. పాలకులు, అధికారులు వీటిపై తగిన శ్రద్ధచూపడంతో పాటు, బాధ్యతగా వ్యవహరించిన పక్షంలోనే తిరిగి తడిచెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేసే వీలుంటుంది.

స్పష్టమైన ఉచ్చారణతో భాషకు సౌందర్యం

మాట్లాడుతున్న నరేంద్ర

చిట్టినగర్, న్యూస్‌టుడే: స్పష్టమైన ఉచ్చారణతో భాష సౌందర్యం ఇమిడి ఉందని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హెచ్.నరేంద్ర పేర్కొన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'సౌండ్ రైట్-స్పీక్ రైట్' అనే అంశంపై గురువారం కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాషా నైపుణ్యాలు వృత్తిపరమైన అవకాశాలను మెరుగుపరుస్తుందని, ఇంటర్వ్యూలు, ప్రజెంటేషన్లు వంటి విషయాల్లో అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఉచ్చారణ సక్రమంగా ఉంటే అపార్థాలు తగ్గించడంతో పాటుగా విద్యార్థులు తమ ఆలోచనలు, భావాలను మరింత సమర్థవంతంగా తెలిపేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆంగ్ల భాషపై స్పష్టమైన ఉచ్చారణతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత దుర్గాప్రసాద్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి పెనమలూరు నియోజకవర్గంలోని పోరంకికి చెందిన దోనేపూడి దుర్గాప్రసాద్ రూ.లక్ష విరాళాన్ని గురువారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఏఈవో వెంకటరెడ్డి వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

పోలీసుల ఆకస్మిక తనిఖీలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా జిల్లా పోలీసులు గురువారం జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగం అధికారులు వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా, నిషేధిత గుట్కా, అక్రమ మద్యం, నగదు అక్రమ రవాణాను నియంత్రించేందుకు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు పటిష్ఠమైన చర్యలు తీసుకున్నారు.

రైతుబజారుల్లో కూరగాయల ధరలు

వంకాయలు-26/30, టమాటా-17, బెండ-32, పచ్చిమిర్చి-35, కాకర-40, బీర-28, క్యాలీఫ్లవర్-25/20, క్యాబేజి-20, క్యారెట్-32, దొండ-42, బంగాళదుంప-22, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-32, దోస-25/35, సొర-10, పొట్ల-30, అరటికాయ-5/6, చామదుంప-24, అల్లం-72, మునగ-10/12, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-46, బీట్ రూట్-26, కీరదోస-30, బీన్స్-60, క్యాప్సికమ్-60, చింతకాయలు-60, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ

గణతంత్ర వేడుకలకు ఎంపిక

సత్యనందిని, భావన

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : జనవరి 26న దిల్లీలో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలకు విజయవాడకు చెందిన నాట్య కళాకారిణులు ఎంపికయ్యారు. దేశ వ్యాప్తంగా 2500 మంది కళాకారులు పాల్గొననున్నారు. ఎంఎం కీరవాణి స్వరకల్పనలో శంకర్ మహదేవన్ బృందం ఆలపించే వందేమాతరం గీతానికి సమూహ నృత్య ప్రదర్శన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి భవానీపురానికి చెందిన నాట్యచారిణి తైలశ్రీ కుమార్తె సత్యనందిని, శిష్యురాలు గుండు భావన ఎంపికయ్యారు.

క్షేమం కోరండి.. గుంత పూడ్చండి!

ఆటోనగర్ వందడగుల రోడ్డులో ఎగ్జిబిషన్ సొసైటీ హాల్ సమీపంలో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయాల్లో గుంత కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనదారుల క్షేమం కోరి రోడ్డు మరమ్మతులు చేయాలని వాహనదారులు అధికారులను కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఆటోనగర్**

ఆరోగ్యానికి పొగబెడుతున్నారు

ఆటోనగర్ వందడగుల రోడ్డులో సన్ లైట్ సెంటర్ సమీపంలో డివైడర్‌పై చెత్తను వేసి తగులబెడుతున్నారు. నిత్యం చెత్త సేకరణ జరగకపోవడంతో కొంతమంది షాపుల నిర్వాహకులు ఇలా చేస్తుండటంతో డివైడర్‌పై పెంచిన మొక్కలు చనిపోతున్నాయి. వాహనదారులు, పాదచారులు పొగ పీల్చుకోవడం ద్వారా శ్వాస సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఆటోనగర్**

రోడ్డే వ్యాపార కేంద్రమైనా..

కృష్ణలంక జాతీయ రహదారి దిగువ బందరు కాలువ సమీపంలో కొందరు దశాబ్ద కాలంగా రోడ్డును ఆక్రమించి ఇసుక, కంకర..తదితర భవన నిర్మాణ సామగ్రి వ్యాపారం చేస్తున్నారు. దీంతో అటువైపుగా రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారుల నిర్లిప్త వైఖరిపై ప్రజలు మండిపడుతున్నారు. **- కృష్ణలంక, న్యూస్‌టుడే**

వ్యర్థాలతో అనర్థాలు!

కృష్ణలంక 22వ డివిజన్ అన్నమ్మతల్లి గుడి వీధిలో సీపీఐ కార్యాలయానికి ఆనుకుని ఉన్న అవుట్ ఫాల్ డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారటం లేదు. దీంతో పరిసరాల్లో దుర్వాసన వ్యాపించడమే గాక దోమలకు నిలయంగా మారి స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కృష్ణలంక**

మోటారుకు మరమ్మతు లేక తగ్గిన నీటి లభ్యత

కృష్ణలంక దోబీఘాట్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న కుండీ

కృష్ణలంక, న్యూస్‌టుడే: కృష్ణలంక 22వ డివిజన్ దోబీ ఘాట్‌లో వృత్తిదారుల అవసరాల నిమిత్తం వీఎంసీ మూడు నీటి కుండీలను ఏర్పాటు చేసింది. బోర్లకు మోటార్లను అమర్చి కుండీలకు నీటి సరఫరా చేపడతారు. ఇటీవల బోర్లకు అనుసంధానించి ఉన్న మోటార్లలో ఒకటి మరమ్మతులకు లోనవడంతో నీటి లభ్యత తక్కువగా ఉందని వృత్తిదారులు చెబుతున్నారు.

కృత్రిమ మేధా రంగంలో అపార అవకాశాలు

'ఇన్నోవ్యా ఉత్సవ్ -2కె26'లో పాల్గొన్న విద్యార్థులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: కృత్రిమ మేధా రంగంలో అపారమైన అవకాశాలు లభిస్తాయని ముత్తూట్ ఫిన్‌కార్ప్ ఏపీ, తెలంగాణ జోనల్ హెచ్ఆర్ మేనేజర్ అబ్దుల్ సలీమ్ అన్నారు. గురువారం నలంద డిగ్రీ కళాశాలలో 'ఇన్నోవ్యా ఉత్సవ్ -2కె26' నిర్వహించారు. ఈ ఉత్సవ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన అబ్దుల్ సలీమ్ మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలు ప్రదర్శించటానికి 'ఇన్నోవ్యా ఉత్సవ్ -2కె26' చక్కని వేదికగా ఉంటుందన్నారు. అనంతరం నిర్వహించిన పిపిటి, క్విజ్, కోడింగ్, డీకోడింగ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఫిజిక్స్ హెచ్‌వోడీ బి.శేషపవన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తూకాల్లో మోసాలు.. పరిసరాలు అధ్వానం

చేపలు కొంటున్న వినియోగదారులు..

న్యూస్‌టుడే, పటమట: పటమటలంక చేపల మార్కెట్‌లో అవినీతి కంపు కొడుతుంది. తూకాల్లో వినియోగదారులను మోసగిస్తున్నారు. అదేమని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. ఈ మార్కెట్‌లో తూకాల్లో మోసాలు ఉంటున్నాయని తూనికల కొలతల శాఖ అధికారులు తెలిసినా తనిఖీలు చేయడంలో మీన మేషాలు లెక్కిస్తున్నారు. ఎవరైనా వినియోగదారులు ఫిర్యాదు చేస్తే తప్ప ఇటువైపు కన్నెత్తి చూడట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పరిసర ప్రాంతాల్లో ఉండలేని పరిస్థితి..

నగరంలోని అతి పెద్ద చేపల మార్కెట్లలో పటమటలంక ఒకటి. గురునానక్ కాలనీ, పటమట, బెంజిసర్కిల్, రామలింగేశ్వర్‌నగర్, యనమలకుదురు, రాణిగారి తోట తదితర ప్రాంతాల నుంచి ఈ మార్కెట్‌కు పెద్ద సంఖ్యలో జనాలు వస్తుంటారు. సాధారణ రోజుల్లో రోజుకి సుమారు టన్ను చేపలు అమ్ముడైతే, ఆదివారం 4 టన్నులు పైనే అమ్మకాలు ఉంటాయి. వీటిని కిలోకి రూ.20 తీసుకుని శుభ్రం చేసి ముక్కలుగా చేసి ఇస్తారు. చేపల మార్కెట్ పక్కనే బందరు కాలువ ఉండగా, ఈ వ్యర్థాలన్నిటినీ ఇందులో వదిలేస్తున్నారు. కొంతమంది ఏకంగా వీఎంసీ డంపర్ డబ్బాల్లో వేస్తున్నారు. బందరు వైపు చాలా గ్రామాల్లో ఈ కాలువ నీటిని సాగునీరు, తాగునీరు కింద వినియోగిస్తారు. ఇలాంటి కాలువలో చేపల వ్యర్థాలన్నీ వేయడంతో కాలువ నుంచి విపరీతమైన దుర్గంధం వెదజల్లుతుంటుంది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

CHANGE OF NAME

I, AARAV JAIN S/o VIKASH KUMAR RAMANLAL @ VIKASH RAMANLAL JAIN @ VIKASH JAIN resident of Flat No. 1207, GEV Radha Madhav, Polyclinic Road, Siddhartha Nagar, Vijayawada, NTR District-520010, A.P. My father name in my Aadhaar Card is **VIKASH KUMAR RAMANLAL** and in my Passport bearing No.N5377471 my father name mentioned as **VIKASH RAMANLAL JAIN**. In my ssc certificate my father's name as **Vikash Jain**. I hereby declare that my father names **VIKASH KUMAR RAMANLAL @ VIKASH RAMANLAL JAIN @ VIKASH JAIN** are one and same and belongs to my father only.

వైకాపా నేతలది తప్పుడు ప్రచారం

పటమట, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు సంబంధించిన రాయితీ బకాయిలు, ప్రోత్సాహకాలపై వైకాపా నేతల తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెదేపా నాయకుడు మాదిగాని గురునాథం మండిపడ్డారు. గురువారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి కూటమి ప్రభుత్వం రూ.209.6 కోట్లు, 2025-26కు రూ.269.9 కోట్ల రాయితీలను మంజూరు చేసిందని దీంతో 11,125 మంది ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం చేకూరిందన్నారు. 2022-23 సంవత్సరంలో వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.800 కోట్ల బకాయిలు ఉన్నాయని, వాటిని ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై మోపుతూ వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

దుర్గగుడి సమాచారం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గ మాలార్చన నిర్వహిస్తారు.

ఉదయం: 5 గంటల నుంచి క్యూలైన్‌లో భక్తులను అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు రుద్ర హోమం, 7.30 గంటలకు నవగ్రహ శాంతి హోమం, 8 గంటలకు మృత్యుంజయ హోమం, 8.30 గంటలకు చండీహోమం నిర్వహిస్తారు. ప్రాకార మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్ర నవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం ఆర్జిత సేవలుగా చేస్తారు.

మధ్యాహ్నం : ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పంచ భోగ నివేదన చేస్తారు. ఈ సమయంలో సాధారణ క్యూలైన్లు, వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలు ఉండవు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు.

సాయంత్రం: 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన సేవ(గురువారం మాత్రమే). 6 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచ హారతులు నిర్వహిస్తారు. ఈ సమయంలో అన్ని దర్శనాలు నిలిపివేస్తారు.

రాత్రి: 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. * ప్రతి రోజు రాహుకాలంలో నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో రాహు కేతు పూజలు నిర్వహిస్తారు. ఆర్జిత సేవలకు టికెట్ రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు. www.kanakadurgamma.com,https:/// www.aptemples.ap.gov.in వెబ్ సైట్ల ద్వారా ఆర్జిత సేవా టికెట్లు, ఇతర సమాచారం అందుబాటులో ఉంది. వాట్సాప్ నంబరు 95523 00009 ఆర్జిత సేవలు, దర్శనం టికెట్లు, విరాళాలను ఇచ్చేందుకు అవకాశం ఉంది.

❖ ఉదయం 11 నుంచి 3 గంటల వరకు మల్లికార్జున మహా మండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.

❖ దుర్గగుడి ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్లమార్గం, అర్జునవీధిలో ఆన్‌లైన్ కౌంటర్లలో దర్శనం, ఆర్జిత సేవల టికెట్లు తీసుకునేందుకు వీలుగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. దాతలు విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

25న వెంకన్నకు సప్తవాహన సేవ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీ బ్రాహ్మణ వీధిలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 25న రథసప్తమిని పురస్కరించుకొని స్వామివారికి సప్త వాహన సేవలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో సన్యాసిరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులను ఉదయం 7.30 గంటలకు సూర్యప్రభ వాహన సేవ, 9కి సింహ వాహన సేవ, 10కి కల్పవృక్ష వాహన సేవ, 11కి గరుడ వాహన సేవ, సాయంత్రం 5.30కి హనుమత్ వాహన సేవ, 6.30కి గజవాహన సేవ, రాత్రి 7.30కి చంద్రప్రభ వాహన సేవలను శాస్త్రోక్తంగా భక్తుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వామి వారి వాహన సేవకు టికెట్ రుసుమును రూ.5 వేలు నిర్ణయించినట్లు ఈవో తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు అయిన విజయవాడ, గురునానక్ నగర్, ప్లాటు నెం.23, C.T.O కాలనీ వాస్తవ్యులు అయిన శ్రీ సంతోష్‌కుమార్ గారి భార్య ఊర్మిళ దేవి బుబ్నా (URMILA DEVI BUBNA) గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా... 1) విజయవాడ, జె.ఆర్.డి. టాటా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కానూరు కాపురస్తులైన శ్రీ సూర్యనారాయణ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ప్రొప్రయిటర్ అయిన శ్రీ కొల్లా రామకృష్ణ గారి భార్య కొల్లా అమరావతి గారికి చెందిన ఆస్తిని మరియు 2) శ్రీ కొల్లా సూర్యనారాయణ గారి కుమారుడు కొల్లా రామకృష్ణ గారికి చెందిన ఆస్తిని ఏకమొత్తముగా గల గ॥లు 1199.23లు స్థలము అందులో నిర్మించియున్న కట్టడములు గల ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయుటకు నా క్లయింటు విక్రయ ఎగ్రిమెంట్ వ్రాసుకునియున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ తనఖాలు గానీ, కోర్టు జప్తులు గానీ, మరి ఏ ఇతర లావాదేవీలు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ లగాయితూ ఒక వారం రోజులలోపుగా మీయొక్క అభ్యంతరములను వ్రాతపూర్వకముగా రిజిష్టరు పోస్టు తిరుగు రశీదు ద్వారా ఈ దిగువ అడ్రసుకు తెలియజేయవలెను. సదరు గడువులోపుగా ఎటువంటి అభ్యంతరములు రాని యెడల సదరు దిగువ షెడ్యూలు ఆస్తిపైన ఉదహరించిన అమ్మకపుదారుల సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు గల ఆస్తిగా భావించి నా క్లయింటు వారి నుండి సక్రమమైన క్రయదస్తావేజు పొందుదురని తదుపరి వచ్చు క్లయిములు నా క్లయింట్‌ను బైండు చేయజాలవని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

షెడ్యూలు:- కృష్ణా జిల్లా YSR తాడిగడప మున్సిపాలిటీ, కానూరు గ్రామ R.S.No. 189/1, Sub Division No. 189/1A&189/1C, డోరు నెం. 18-617, కానూరులో గల గ॥ 1199.23లు స్థలము అందులో నిర్మించియున్న షెడ్డు మరియు ఇతర కట్టడములు గల ఆస్తి హద్దులు. **తూర్పు:** దిపక్ కుమార్ బుబ్నా గారి ఆస్తి, **దక్షిణం:** 40 అడుగులు గల రోడ్డు, **పడమర:** 40 అడుగులు గల రోడ్డు, **ఉత్తరం:** అడపా శ్రీనివాసరావు గారి ఆస్తి. ఈ హద్దుల మధ్యగల గ॥ 1199.23లు స్థలము అందులో నిర్మించియున్న షెడ్డు మరియు ఇతర కట్టడములు గల ఆస్తి యాజ్‌మెంట్ హక్కులతో సహా..

ఇట్లు: **వి.వి.యస్. సాయిబాబు,** అడ్వకేట్
డోరు నెం: 61-4-7, బాలాజీనగర్, కృష్ణలంక, విజయవాడ - 520 013.
విజయవాడ, ది.22-01-2026

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అన్నదానం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మాఘ వినాయక చతుర్థి సందర్భంగా గురువారం 4వ డివిజన్ భారతినగర్‌లో బి అండ్ బి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక నేత గల్లా రవి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 400 మందికి అన్నదానం చేశారు. కమిటీ సభ్యులు రాజు, వెంకట్, శంకరరావు, పెద్దిరాజు, వెంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేష్ బలమైన పునాదులు

పటమట, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో లోకేష్ బలమైన పునాదులు వేస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభకాంక్షలు తెలుపుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

25న వెంకన్నకు సప్తవాహన సేవ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీ బ్రాహ్మణ వీధిలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 25న రథసప్తమిని పురస్కరించుకొని స్వామివారికి సప్త వాహన సేవలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో సన్యాసిరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులను ఉదయం 7.30 గంటలకు సూర్యప్రభ వాహన సేవ, 9 గంటలకు సింహ వాహన సేవ, 10 గంటలకు కల్పవృక్ష వాహన సేవ, 11 గంటలకు గరుడ వాహన సేవ, సాయంత్రం 5.30 గంటలకు హనుమత్ వాహన సేవ, 6.30 గంటలకు గజవాహన సేవ, రాత్రి 7.30 గంటలకు చంద్రప్రభ వాహన సేవలను శాస్త్రోక్తంగా భక్తుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వామి వారి వాహన సేవకు టికెట్ రుసుమును రూ.5 వేలు నిర్ణయించినట్లు ఈవో తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం ● సుబ్రహ్మణ్యేశ్వరాలయం అడ్డరోడ్డు ప్రాంతంలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన మంచినీటి విభాగం అధికారులు ఆ ప్రాంతంలో మంచినీటి పరీక్షలను నిర్వహించారు.

●కర్మెల్ చర్చి నుంచి రైల్వే యార్డు మార్గంలో కాలువలో పూడికతీయక దుర్వాసన వస్తోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? సొరంగమార్గం గంగానమ్మ ఆలయం వద్ద పూడిక పేరుకుంది. **- రోహిత్, స్థానికుడు.** ✔ పూడిక తీసేందుకు చర్యలు తీసుకుంటాం. **- నరసింహారావు, స్థానిక శానిటరీ అధికారి.**

? అర్జునవీధిలో ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉంది. **- శ్యామ్‌కుమార్, స్థానికుడు.** ✔ వాటిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటాం. **- రామకృష్ణ, వెటర్నరీ విభాగం ఏఈ.**

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఎల్‌ఓసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారంతో ఎల్‌ఓసీ మంజూరైంది. 46వ డివిజన్ లంబాడీపేటకు చెందిన జడ శ్రీను గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని భవానీపురంలోని కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ గురువారం అందజేశారు.

ప్రజలకు మెరుగైన వైద్యం

సంచార వాహనాలు సిద్ధం

భవానీపురం, విద్యాధరపురం, న్యూస్‌టుడే

ఈ నెల 25న ప్రారంభం

ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వీలుగా సంచార వైద్యశాలలను అందుబాటులోకి తీసుకు రానున్నారు. సుజనా ఫౌండేషన్ సహకారంతో పశ్చిమ నియోజకవర్గ ప్రజలతో పాటు నగర వాసులకు ఈ సంచార వైద్యశాల ద్వారా వైద్యం అందించనున్నారు. రూ.1.35 కోట్లతో రెండు అత్యాధునిక మెడికల్ వాహనాలను సిద్ధం చేశారు. ఈనెల 25వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు రెండు వాహనాలను ప్రారంభించనున్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని కాళేశ్వరరావు మార్కెట్ వద్ద వాహనాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రాలతో సమన్వయం చేసుకుంటూ...

ఈ వాహనాలు నియోజకవర్గంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలతో సమన్వయం చేసుకోనున్నారు. వాహనం నియోజకవర్గంలోని ఒక్కో డివిజన్‌లోని ప్రజల నివాసాల వద్దకే రానున్నాయి. వాహనంలోనే వైద్యులు అనారోగ్యంతో బాధపడే వారిని పరీక్షించనున్నారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేస్తారు. పెద్ద జబ్బులతో బాధపడితే తెలిసే వారికి విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రి, మంగళగిరి ఎన్ఆర్ఐ, ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు. అక్కడ రోగులకు సాయం అందించేందుకు వీలుగా కోఆర్డినేటర్‌లను నియమించారు. గతంలో భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 45 రోజుల పాటు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆ శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. దీంతో శాశ్వతంగా ప్రజలకు వైద్యం అందించాలనే ఉద్దేశంతో సంచార వాహనాలను సిద్ధం చేశారు.

సౌకర్యాలు: మొదటి వాహనంలో: సీనియర్ వైద్యుడి ఛాంబర్, పరీక్షా గది ఉంటాయి. ల్యాబ్, ఉచిత మందులు అందించేందుకు ఫార్మసీ.

రెండో వాహనంలో: ఎక్స్‌రే, ఈసీజీ, 2డీ ఎకో వంటి అత్యాధునిక పరికరాలు ఉంటాయి.

ప్రజలకు వైద్యం అందించే సంచార వాహనం

నియోజకవర్గాన్ని ఆదర్శంగా ఉంచుతాం..

నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించటమే లక్ష్యం. ప్రజలు ఆనందమయ జీవితం గడపాలనే ఉద్దేశంతో రెండు మొబైల్ ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. వైద్య సేవల్లో పశ్చిమ నియోజకవర్గం ఉత్తమంగా నిలపడమే లక్ష్యం.

- వై. సుజనాచౌదరి (పశ్చిమ ఎమ్మెల్యే)

జనసేన నాయకులతో సమీక్ష నేడు

భవానీపురం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ బలోపేతానికి, సంస్థాగత నిర్మాణానికి సంబంధించి విజయవాడలోని తూర్పు, పశ్చిమ, మధ్య నియోజకవర్గాల నాయకులతో భవానీపురంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉదయభాను తెలిపారు. కార్యకర్తలకు దిశనిర్దేశం చేయడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం సమావేశ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ అతిథిగా హాజరు అవుతారని చెప్పారు. ఉదయం 10 గంటలకు విజయవాడ తూర్పు నియోజకవర్గం నాయకులతో, 11 గంటలకు మధ్య నియోజకవర్గం, 12 గంటలకు పశ్చిమ నియోజకవర్గం నాయకులతో సమావేశం ఉంటుందని ఆయన చెప్పారు.

24న 'నో టు డ్రగ్స్' వాకథాన్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించేందుకు ఆస్టర్ రమేష్ ఆసుపత్రి, ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్(ఈఏజీఎల్ఈ) సహకారంతో ఈ నెల 24న నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు 'నో టు డ్రగ్స్' వాకథాన్ నిర్వహిస్తున్నామని హాస్పిటల్ ఎండీ డాక్టర్ పోతినేని రమేష్ తెలిపారు. విద్యార్థులు, యువత, సామాన్య ప్రజల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, ఆరోగ్యవంతమైన డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడమే వాకథాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా 'ఈగల్' డైరెక్టర్, ఐజీ ఆకే రవికృష్ణ, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు హాజరవుతారని ఆయన తెలిపారు.

స్పష్టమైన ఉచ్చారణతో భాషకు సౌందర్యం

చిట్టినగర్, న్యూస్‌టుడే: స్పష్టమైన ఉచ్చారణతో భాషా సౌందర్యం ఇమిడి ఉందని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ హెచ్.నరేంద్ర పేర్కొన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'సౌండ్ రైట్-స్పీక్ రైట్' అనే అంశంపై కార్యశాల గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాషా నైపుణ్యాలు వృత్తిపరమైన అవకాశాలను మెరుగుపరుస్తుందని, ఇంటర్వ్యూలు, ప్రజెంటేషన్లు వంటి విషయాల్లో అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఉచ్చారణ సక్రమంగా ఉంటే అపార్థాలు తగ్గించడంతో పాటుగా విద్యార్థులు తమ ఆలోచనలు, భావాలను మరింత సమర్థవంతంగా తెలిపేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆంగ్ల భాషపై స్పష్టమైన ఉచ్చారణతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

మాట్లాడుతున్న నరేంద్ర

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి పెనమలూరు నియోజకవర్గంలోని పోరంకికి చెందిన దోనేపూడి దుర్గాప్రసాద్ రూ.లక్ష విరాళాన్ని గురువారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఏఈవో వెంకటరెడ్డి వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత దుర్గాప్రసాద్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి

నూతన ఆవిష్కరణలపై అవగాహన

మాట్లాడుతున్న సుభానీఖాన్

కార్యశాలకు హాజరైన విద్యార్థులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు తాము ఎన్నుకున్న రంగాల్లో వస్తున్న మార్పులపై పట్టు సాధించడంతో పాటుగా ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు (పీసీబీ) ఆకృతి పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్ అన్నారు. ఆ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఏ వర్క్‌షాప్ ఆన్ పీసీబీ డిజైన్' అనే అంశంపై మూడు రోజులు పాటు జరిగే కార్యశాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానుగుణంగా వస్తున్న ఆవిష్కరణలను తెలుసుకుంటూ వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. చిప్ డిజైన్, సెమీ కండక్టర్ పరిశ్రమల్లో వచ్చే అవకాశాలను గమనిస్తూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో విభాగాధిపతి రాజేష్ బాబు, అధ్యాపకులు రాజ్యలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా చదవాలని 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ పిలుపునిచ్చారు. గురువారం అన్నపూర్ణదేవి మున్సిపల్ హైస్కూల్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ పరీక్షల నిమిత్తం రూపొందించిందని తెలిపారు. అనంతరం పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరవెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు నాగ రామారావు, సోమ సుందరరావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న కార్పొరేటర్ రాజేష్ తదితరులు

ఫుట్‌పాత్‌లు ఆక్రమించి.. ప్రమాదాలను ఆహ్వానించి..

విద్యాధరపురం, న్యూస్‌టుడే: గట్టువెనక ప్రాంతంలో పాదచారులకు ఫుట్‌పాత్ ఉన్న ప్రాంతాలు తక్కువ. జాతీయ రహదారిపై వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని కుమ్మరిపాలెం సెంటరు నుంచి హెడ్ వాటర్ వర్క్స్ వరకు పాదచారుల కోసం ఫుట్‌పాత్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కొందరు వాహన చోదకులు తమ కార్లను ఫుట్‌పాత్‌పై పార్కింగ్ చేస్తున్నారు. దీంతో నడక మార్గంలో రాకపోకలు సాగిస్తున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఈ రోడ్డులో ట్రాఫిక్ పోలీసులు శిరస్త్రాణం ధరించని వారిపై కేసులు నమోదు చేసేందుకు స్పెషల్ డ్రైవ్‌లు చేస్తుంటారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తున్నారు. ఫుట్‌పాత్‌పై కార్లు పార్కింగ్ చేసే వారిని మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికే జాతీయ రహదారిలో సగం పార్కింగ్ కేంద్రాలుగా మారాయి. పోలీసు అధికారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి పార్కింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రావిచెట్టు ప్రాంత వాసులు కోరుతున్నారు.

పాదచారులు నడిచే బాటలో నిలిపిన కార్లు

CHANGE OF NAME

I, NARENDER SINGH RATHORE S/o. Shyam Singh Rathore, Resident of D.No.1-1/6-39, Louts Legend Apartments, Karkatta South, Bhavani puram, Kummaripalem Center, Kamakoti Nagar, Vijayawada, NTR Dist. A.P.. 520012. Have changed my Name from NARENDER SINGH RATHORE BALAWATH to NARENDER SINGH RATHORE (NEW NAME) Hence forth I am being called as NARENDER SINGH RATHORE (NEW NAME) for all purposes.

రాష్ట్ర అభివృద్ధికి మంత్రి లోకేశ్ బలమైన పునాదులు

పటమట, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో మంత్రి నారా లోకేశ్ బలమైన పునాదులు వేస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభకాంక్షలు తెలుపుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు.

కాలువ శుభ్రం చేశారు

చిట్టినగర్, న్యూస్‌టుడే: భీమనవారిపేట, చర్చి వీధిలో కాలువలో చెత్త, చెదారం పేరుకుపోయి దుర్వాసనతో పాటు దోమల ప్రబలి ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఈనెల 22న 'ఈనాడు'లో 'మురుగు పారేదెలా..?' అనే చిత్ర కథనం ప్రచురితమైంది. దీనికి శానిటరీ అధికారి ఆనంద్‌కృపాల్ స్పందించారు. కాలువలోని చెత్త, చెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేయించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు స్థాయీ సంఘం ముందుకు కార్పొరేషన్ బడ్జెట్ అంచనాలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థకు సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ అంచనాలను అధికారులు శుక్రవారం స్థాయీ సంఘం సమావేశం ముందు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ అంచనాల రూపకల్పనకు డిసెంబరు నుంచి అధికారులు కసరత్తు చేశారు. కమిషనర్ సైతం అన్ని విభాగాల అధికారులతో సమీక్షించి మార్పులు, చేర్పులు సూచించారు. ఆపై మేయర్ రాయన భాగ్యలక్ష్మి కూడా ఇటీవల అధికారులతో సమీక్షించారు. పాలకపక్షంగా తగిన ప్రాధాన్యతలను పొందుపర్చారు. ఆపై తగిన మార్పులు, చేర్పులతో పూర్తి స్థాయిలో రూపొందించిన బడ్జెట్ అంచనాలను స్థాయీ సంఘం ముందుంచి చర్చించనున్నారు.

ప్రమాదాలకు నిలయాలుగా కల్వర్టులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే

గట్టువెనక కామకోటినగర్‌లో కల్వర్టులపై చప్టాలు ప్రమాదకరంగా మారాయి. బస్సులు, లారీలు, లోడు వాహనాలు వెళ్తుండడంతో చప్టాలు విరిగి పోతున్నాయి. దీంతో పాదచారులు, ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కల్వర్టులు సరిగా లేకపోవడంతో చెత్త తొలగించడంలో ఇబ్బందులు కలుగుతున్నాయని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏయే ప్రాంతాల్లో..

● సంజయగాంధీ కాలనీలోని కల్వర్టరుపై చప్టాలు విరిగిపోయి మూడు నెలలు గడుస్తోంది. కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వర్షం కురిస్తే ఈ ప్రాంతంలో రోడ్లు డ్రెయిన్లు ఎక్కడ ఉన్నాయో కూడా కనిపించవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది బుడమేరు వరద వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో వరద నీరు వారం రోజుల పాటు తిష్ఠ వేసిందని గుర్తు చేస్తున్నారు.

● పార్థసారథి వీధిలో కల్వర్టుపై చప్టాలు అసంపూర్తిగా వేయడంతో పాటు డ్రెయినేజీపై ఏర్పాటు చేసిన గ్రిల్ కోసం కార్పొరేషన్ అధికారులు బోర్డులు పెట్టారు.

●కామకోటి నగర్‌లో రోడ్డు కుచించుకుపోవడంతో ప్రస్తుతం కార్లు, ద్విచక్ర వాహనాలు ప్రయాణించడానికి సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీ వాసులు చెబుతున్నారు.

●ఈ సమస్యలపై కార్పొరేషన్ ఏఈ జనార్దన్ సంప్రదించగా.. ఇటువంటి ప్రాంతాలను గుర్తించి మరమ్మతులు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. చప్టాలు విరిగిన చోట వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తామన్నారు. వాహన చోదకులు, పాదచారులకు ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితి పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సంజయ్ గాంధీ కాలనీలో ప్రమాదకరంగా..

దుర్గగుడి సమాచారం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గమాలార్చన నిర్వహిస్తారు.

ఉదయం 5 గంటల నుంచి క్యూలైన్‌లో భక్తులను అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు రుద్ర హోమం, 7.30 గంటలకు నవగ్రహ శాంతి హోమం, 8 గంటలకు మృత్యుంజయ హోమం, 8.30 గంటలకు చండీహోమం నిర్వహిస్తారు. ప్రాకార మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్ర నవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం ఆర్జిత సేవలుగా చేస్తారు.

మధ్యాహ్నం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పంచ భోగ నివేదన చేస్తారు. ఈ సమయంలో సాధారణ క్యూలైన్లు, వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలు ఉండవు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు.

◆సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన సేవ(గురువారం మాత్రమే). 6 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచ హారతులు నిర్వహిస్తారు. ఈ సమయంలో అన్ని దర్శనాలు నిలిపివేస్తారు.

రాత్రి 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

◆ప్రతి రోజు రాహుకాలంలో నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో రాహుకేతు పూజలు నిర్వహిస్తారు. ఆర్జిత సేవలకు టికెట్ రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు. www.kanakadurgamma.com,https:///www.aptemples.ap.gov.in వెబ్ సైట్ల ద్వారా ఆర్జిత సేవా టికెట్లు, ఇతర సమాచారం అందుబాటులో ఉంది. వాట్సాప్ నంబరు 9552300009 ఆర్జిత సేవలు, దర్శనం టికెట్లు, విరాళాలను ఇచ్చేందుకు అవకాశం ఉంది.

◆ ఉదయం 11 నుంచి 3 గంటల వరకు మల్లికార్జున మహా మండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.

◆దుర్గగుడి ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్ల మార్గం, అర్జునవీధిలో ఆన్‌లైన్ కౌంటర్లలో దర్శనం, ఆర్జిత సేవల టికెట్లు తీసుకునేందుకు వీలుగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. దాతలు విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

కోస్టల్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: రైతులకు, సామాన్యులకు కోస్టల్ బ్యాంక్ అనుసంధానంగా ఉంటుందని ఆ బ్యాంక్ ఛైర్మన్ ఏఎన్ అప్పయ్య, మేనేజింగ్ డైరెక్టర్ బి.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట కోమలవిలాస్ సెంటర్‌లో ఏర్పాటైన నూతన బ్రాంచిని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. త్వరలో ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 52 శాఖలతో కొనసాగుతుందని.. వచ్చే ఏడాది చివరి నాటికి 70 శాఖలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆర్‌బీఐ అనుమతితో ప్రకాశం, విజయనగరం, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలకు తమ సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. తమ బ్యాంక్ సాధారణ పనివేళలు కంటే అదనంగా సాయంత్రం ఆరుగంటల వరకు సేవలందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎండూరి కృష్ణ కిషోర్, బ్యాంక్ డైరెక్టర్ నటరాజ్, నలంద విద్యాసంస్థల ఛైర్మన్ ఏ.విజయబాబు, బ్యాంక్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్‌కేపీవీ చిల్డ్రన్స్ ట్రస్ట్ అనాథ బాలికలకు పాఠశాల బ్యాగ్‌లు, బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

నూతన బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఛైర్మన్ అప్పయ్య, తదితరులు

గణతంత్ర వేడుకలకు ఎంపిక

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : జనవరి 26న దిల్లీలో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలకు విజయవాడకు చెందిన నాట్య కళాకారిణులు ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా 2500 మంది కళాకారులు పాల్గొననున్నారు. ఎంఎం కీరవాణి స్వరకల్పనలో శంకర్ మహదేవన్ బృందం ఆలపించే వందేమాతరం గీతానికి సమూహ నృత్య ప్రదర్శన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి భవానీపురానికి చెందిన నాట్యాచారిణి గోనుగుంట శైలశ్రీ కుమార్తె సత్యనందిని, శిష్యురాలు గుండు భావన ఎంపికయ్యారు. దేశ అధినేతల సమక్షంలో నృత్య ప్రదర్శన చేయనున్నారు. ఇప్పటికే వారు దిల్లీకి చేరుకున్నారు.

సత్యనందిని, భావన

యంత్రాలు మాయం.. ప్లాంట్లు నిరుపయోగం

న్యూస్‌టుడే, విద్యాధరపురం, విజయవాడ నగరపాలక సంస్థ

నగరంలో నిత్యం ఉత్పత్తయ్యే తడిచెత్తను సేంద్రియ ఎరువుగా మార్చేందుకు ఉపయుక్తమైన షెడ్డింగ్ యంత్రాలు కనుమరుగయ్యాయి. పాలకపక్షం నిర్లక్ష్యం, అధికారులు అలక్ష్యం వెరసి షెడ్లులు సైతం ప్రస్తుతం పాడైపోతున్నాయి. ఫలితంగా సేంద్రియ ఎరువు తయారీ లక్ష్యాలకు గండిపడుతోంది.

●నగరంలో ఉత్పత్తయ్యే వ్యర్థాల్లో 210 మెట్రిక్ టన్నుల మేర తడిచెత్తను సేకరించి సేంద్రియ ఎరువుగా మార్చేందుకు గతంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందుకు రూ.1.33 కోట్ల వ్యయంతో గుర్తించిన ప్రాంతాల్లో షెడ్డింగ్ యంత్రాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా అప్పటి స్వరాజ్య మైదానం రైతుబజారు, పటమట, కేదారేశ్వరపేట, సింగ్‌నగర్, భవానీపురం, పాయికాపురం రైతుబజార్లతో పాటు, పాతబస్తీ కాళేశ్వరరావు జనరల్ కూరగాయల మార్కెట్, రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో అధునాతన షెడ్డింగ్ యంత్రాలను ఏర్పాటు చేశారు. రైతుబజార్లు, కూరగాయల మార్కెట్లలో పాడైపోయిన కూరగాయలు, ఆకుకూరల వ్యర్థాలను సేకరించి చిన్నముక్కలుగా కత్తిరించి ఆపై ఆన్‌సైట్ కంపోస్టు ప్లాంట్లకు పంపి సేంద్రియ ఎరువగా తయారు చేసేందుకు నాడు చర్యలు తీసుకున్నారు. 2018- 2020 మధ్య వాటిని వినియోగించి 200 టన్నుల సేంద్రియ ఎరువును తయారు చేసి పార్కుల్లో వినియోగించేవారు. 2020లో నూతన పాలకపక్షం ఏర్పడిన తర్వాత ఆయా షెడ్డింగ్ యంత్రాల నిర్వహణ ఏజెన్సీలను కొనసాగించేందుకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఫలితంగా షెడ్డింగ్ యంత్రాలు పూర్తిగా మూలనపడగా, నేడు కనుమరుగయ్యాయి. 2021 తర్వాత కృష్ణలంక, సాంబమూర్తి రోడ్డు, జీఎస్.రాజురోడ్డు(జింఖానక్లబ్ ఎదురు) ప్రాంతాల్లో అదనపు రైతుబజార్లు ఏర్పాటయ్యాయి. దీంతో రోజువారీ ఉత్పత్తయ్యే తడిచెత్త మరింత పెరిగింది. ఈ స్థితిలో షెడ్డింగ్ యంత్రాలను ఉపయోగించుకునేందుకు అవకాశం ఉన్నా, పాలకులు నిర్లక్ష్యంగా వదిలేశారు.

ఇవీ అరకొరే..

సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ షెడ్డింగ్ యంత్రాలు, అక్కడి ఆన్‌సైట్ కంపోస్టు ప్లాంటు మాత్రమే అప్పుడప్పుడు కాస్తంత పనిచేస్తున్నాయి. ఏపీఐఐసీ కాలనీ, విద్యాధరపురం కబేళా ప్రాంగణం, రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, సింగ్‌నగర్ రైతుబజార్, ఇతర ప్రాంతాల్లో కంపోస్టు ప్లాంట్లు ప్రస్తుతం పనిచేయడం లేదు. రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వద్ద నిర్మించిన ఆన్‌సైట్ కంపోస్టు ప్లాంటు కొద్ది కాలం క్రితం కూల్చేయగా, ఇక నగరంలోని మరో ఏడు ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్టు ప్లాంట్లలో సింగ్‌నగర్, రామలింగేశ్వరనగర్ ప్రాంతాల్లోనివి మినహా, మిగిలినవి పనిచేయడం లేదు. పాలకులు, అధికారులు వీటిపై తగిన శ్రద్ధచూపడంతోపాటు, బాధ్యతగా వ్యవహరించిన పక్షంలోనే తిరిగి తడిచెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేసే వీలుంటుంది.

మూలనపడిన షెడ్డు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ మధ్య



వంకాయలు-26/30, టమాటా-17, బెండ-32, పచ్చిమిర్చి-35, కాకర-40, బీర-28, క్యాలీ ఫ్లవర్-25/20, క్యాబేజి-20, క్యారెట్-32, దొండ-42, బంగాళదుంప-22, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-32, దోస-25/35, సొర-10, పొట్ల-30, అరటికాయ-5/6, చామదుంప-24, అల్లం-72, మునగ-10/12, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-46, బీట్ రూట్-26, కీరదోస-30, బీన్స్-60, క్యాప్సికమ్-60, చింతకాయలు-60, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **- న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

? 23వ డివిజన్, గోవిందరాజుల వీధిలో ఓ బిల్డింగ్ నిర్మాణానికి గత నాలుగు నెలలుగా మెటీరియల్స్ రోడ్డుపై ఉంచారు. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉంది. **- సుధాకర్, స్థానికులు** ✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- ఎన్.గిరి, టీపీవో, వీఎంసీ**

? భానునగర్ మొదటి వీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వెంటబడి కరుస్తున్నాయి. మహిళలు, పిల్లలు, వృద్ధులు భయపడుతున్నారు. **- హేమాద్రి, స్థానికులు** ✔ తగిన చర్యలు తీసుకుంటాం. **- డాక్టర్ సోమశేఖరరెడ్డి, వీఏఎస్, వీఎంసీ** – న్యూస్‌టుడే, సీతారాంపురం

24న 'నో టు డ్రగ్స్' వాకథాన్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించేందుకు ఆస్టర్ రమేష్ ఆసుపత్రి, ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్(ఈఏజీఎల్ఈ) సహకారంతో ఈ నెల 24న నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు 'నో టు డ్రగ్స్' వాకథాన్ నిర్వహిస్తున్నామని హాస్పిటల్ ఎండీ డాక్టర్ పోతినేని రమేష్ తెలిపారు. విద్యార్థులు, యువత, సామన్య ప్రజల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, ఆరోగ్యవంతమైన డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడమే వాకథాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా 'ఈగల్' డైరెక్టర్, ఐజీ ఆకే రవికృష్ణ, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు హాజరవుతారని ఆయన తెలిపారు.

జనసేన నాయకులతో సమీక్ష నేడు

భవానీపురం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ బలోపేతానికి, సంస్థాగత నిర్మాణానికి సంబంధించి విజయవాడలోని తూర్పు, పశ్చిమ, మధ్య నియోజకవర్గాల నాయకులతో భవానీపురంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉదయభాను తెలిపారు. కార్యకర్తలకు దిశనిర్దేశం చేయడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం సమావేశ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ అతిథిగా హాజరు అవుతారని చెప్పారు. ఉదయం 11 గంటలకు మధ్య నియోజకవర్గం, 12 గంటలకు పశ్చిమ నియోజకవర్గం నాయకులతో సమావేశం ఉంటుందని చెప్పారు.

యంత్రాలు మాయం.. ప్లాంట్లు నిరుపయోగం

విజయవాడ నగరపాలక సంస్థ, మధురానగర్, న్యూస్‌టుడే

నగరంలో నిత్యం ఉత్పత్తయ్యే తడిచెత్తను సేంద్రియ ఎరువుగా మార్చేందుకు ఉపయుక్తమైన షెడ్డింగ్ యంత్రాలు కనుమరుగయ్యాయి. పాలకపక్షం నిర్లక్ష్యం, అధికారులు అలక్ష్యం వెరసి షెడ్డులు సైతం ప్రస్తుతం పాడైపోతున్నాయి. ఫలితంగా సేంద్రియ ఎరువు తయారీ లక్ష్యాలకు గండిపడుతోంది.

నగరంలో ఉత్పత్తయ్యే వ్యర్థాల్లో 210 మెట్రిక్ టన్నుల మేర తడిచెత్తను సేకరించి సేంద్రియ ఎరువుగా మార్చేందుకు గతంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందుకు రూ.1.33 కోట్ల వ్యయంతో గుర్తించిన ప్రాంతాల్లో షెడ్డింగ్ యంత్రాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా అప్పటి స్వరాజ్య మైదానం రైతుబజారు, పటమట, కేదారేశ్వరపేట, సింగ్‌నగర్, భవానీపురం, పాయికాపురం రైతుబజార్లతోపాటు, పాతబస్తీ కాళేశ్వరరావు జనరల్ కూరగాయల మార్కెట్,

మూలనపడిన షెడ్డు

రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో అధునాతన షెడ్డింగ్ యంత్రాలను ఏర్పాటు చేశారు. ఆయా రైతుబజార్లు, కూరగాయల మార్కెట్లలో పాడైపోయిన కూరగాయలు, ఆకుకూరల వ్యర్థాలను సేకరించి చిన్నముక్కలుగా కత్తిరించి ఆపై ఆన్‌సైట్ కంపోస్టు ప్లాంట్లకు పంపి సేంద్రియ ఎరువగా తయారు చేసేందుకు నాడు చర్యలు తీసుకున్నారు. 2018- 2020 మధ్య వాటిని వినియోగించి 200 టన్నుల సేంద్రియ ఎరువును తయారు చేసి పార్కుల్లో వినియోగించేవారు. 2020లో నూతన పాలకపక్షం ఏర్పడిన తర్వాత ఆయా షెడ్డింగ్ యంత్రాల నిర్వహణ ఏజెన్సీలను కొనసాగించేందుకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఫలితంగా షెడ్డింగ్ యంత్రాలు పూర్తిగా మూలనపడగా, నేడు కనుమరుగయ్యాయి. 2021 తర్వాత కృష్ణలంక, సాంబమూర్తి రోడ్డు, జీఎస్.రాజురోడ్డు(జింఖానక్లబ్ ఎదురు) ప్రాంతాల్లో అదనపు రైతుబజార్లు ఏర్పాటయ్యాయి. దీంతో రోజువారీ ఉత్పత్తయ్యే తడిచెత్త మరింత పెరిగింది. ఈ స్థితిలో షెడ్డింగ్ యంత్రాలను ఉపయోగించుకునేందుకు అవకాశం ఉన్నా, పాలకులు నిర్లక్ష్యంగా వదిలేశారు.

ఇవీ అరకొరే.. సింగ్‌నగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ షెడ్డింగ్ యంత్రాలు, అక్కడి ఆన్‌సైట్ కంపోస్టు ప్లాంటు మాత్రమే అప్పుడప్పుడు కాస్తంత పనిచేస్తున్నాయి. ఏపీఐఐసీ కాలనీ, విద్యాధరపురం కబేళా ప్రాంగణం, రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, సింగ్‌నగర్ రైతుబజార్, ఇతర ప్రాంతాల్లో కంపోస్టు ప్లాంట్లు ప్రస్తుతం పనిచేయడం లేదు. రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వద్ద నిర్మించిన ఆన్‌సైట్ కంపోస్టు ప్లాంటు కొద్ది కాలం క్రితం కూల్చేయగా, ఇక నగరంలోని మరో ఏడు ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్టు ప్లాంట్లలో సింగ్‌నగర్, రామలింగేశ్వరనగర్ ప్రాంతాల్లోనివి మినహా, మిగిలినవి పనిచేయడం లేదు. పాలకులు, అధికారులు వీటిపై తగిన శ్రద్ధచూపడంతోపాటు, బాధ్యతగా వ్యవహరించిన పక్షంలోనే తిరిగి తడిచెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేసే వీలుంటుంది.

నేడు స్థాయీ సంఘం ముందుకు కార్పొరేషన్ బడ్జెట్ అంచనాలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థకు సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ అంచనాలను అధికారులు శుక్రవారం స్థాయీ సంఘం సమావేశం ముందు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ అంచనాల రూపకల్పనకు డిసెంబరు నుంచి అధికారులు కసరత్తు చేశారు. కమిషనర్ సైతం అన్ని విభాగాల అధికారులతో సమీక్షించి మార్పులు, చేర్పులు సూచించారు. ఆపై మేయర్ రాయన భాగ్యలక్ష్మి కూడా ఇటీవల అధికారులతో సమీక్షించారు. పాలకపక్షంగా తగిన ప్రాధాన్యతలను పొందుపర్చారు. ఆపై తగిన మార్పులు, చేర్పులతో పూర్తిస్థాయిలో రూపొందించిన బడ్జెట్ అంచనాలను స్థాయీ సంఘం ముందుంచి చర్చించనున్నారు. స్థాయీ సంఘం సమావేశం బడ్జెట్ అంచనాలను ఆమోదించిన పక్షంలో, ఆపై ఆ కౌన్సిల్ ముందుంచి చర్చిస్తారు. సభలో బడ్జెట్ పద్దులపై విపక్షాల అభ్యంతరాలు వ్యక్తం చేసినా, పలు సవరణలు ప్రతిపాదించినా, వాటిని పరిగణనలోకి తీసుకున్న పక్షంలో బడ్జెట్ పద్దుల్లో అవసరమైన మార్పులు చేయాల్సి ఉంటుంది. ఆపై కౌన్సిల్ ఆమోదం పొందిన బడ్జెట్‌ను అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతారు. ఈప్రక్రియ మొత్తం ఫిబ్రవరిలో పూర్తిచేసేలా పాలకపక్షం చర్యలు తీసుకుంటోంది.

ప్రేక్షకుల హృదయాల్లో అక్కినేని స్థానం సుస్థిరం

విజయవాడ సాంస్కృతికం: సుమారు 255 చిత్రాల్లో నటించి.. ఎన్నో పాత్రలను పోషించిన అక్కినేని నాగేశ్వరరావు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని వక్తలు కొనియాడారు. మహానటి సావిత్రి మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు పరుచూరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అక్కినేని ఆణిముత్యాల సినీ సంగీత విభావరి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. గాయకులు సత్యవర్ధన్, జోసెఫ్, రాజ్ కిషోర్ తదితరులు పాటలను రమ్యంగా ఆలపించారు. విశ్వమాత ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ నిడమోలు రమా సత్యనారాయణ మాట్లాడుతూ.. అగ్రనాయకులలో ఒకరైన అక్కినేని 'ధర్మపత్ని' సినిమాతో నటనను ప్రారంభించారని చెప్పారు. నాగేశ్వరరావు చేతుల మీదుగా స్వర్ణకంకణం అందుకున్నాని, మహానటి సావిత్రి కళాపీఠంతో అక్కినేనికి తీయని జ్ఞాపకాలు ఉన్నాయని విజయలక్ష్మి పేర్కొన్నారు. అతి చిన్న వయసు నుంచే కళారంగానికి సేవలు అందిస్తున్న రాష్ట్ర కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సుధా స్వామిలకు అక్కినేని పురస్కారాలు ప్రదానం చేశారు. ప్రసూనా రామన్, డేవిడ్ రాజు, చింతకాయల చిట్టిబాబు, వీరభద్రరావు, జోషి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.


పురస్కారాలు అందుకున్న వారితో రమా సత్యనారాయణ, విజయలక్ష్మి

గణతంత్ర వేడుకలకు ఎంపిక

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : జనవరి 26న దిల్లీలో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలకు విజయవాడకు చెందిన నాట్య కళాకారిణులు ఎంపికయ్యారు. దేశ వ్యాప్తంగా 2500 మంది కళాకారులు పాల్గొననున్నారు. ఎంఎం కీరవాణి స్వరకల్పనలో శంకర్ మహదేవన్ బృందం ఆలపించే వందేమాతరం గీతానికి సమూహ నృత్య ప్రదర్శన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి భవానీపురానికి చెందిన నాట్యచారిణి గోనుగుంట తైలశ్రీ కుమార్తె సత్యనందిని, శిష్యురాలు గుండు భావన ఎంపికయ్యారు. దేశ అధినేతల సమక్షంలో నృత్య ప్రదర్శన చేయనున్నారు. ఇప్పటికే వారు దిల్లీకి చేరుకున్నారు.

జాతీయ చెస్ పోటీల్లో విజయం

గాంధీనగర్, న్యూస్‌టుడే : చెస్‌లో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచిన మూడేళ్ల చిన్నారి రోహిత్‌ను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అభినందించారు. గురువారం బీఆర్‌టీఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో 64వ డివిజన్ కండ్రిక ప్రాంతానికి చెందిన రోహిత్ తల్లిదండ్రులు రవిరాజు, నవ్యలు ఎమ్మెల్యే ఉమాను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడేళ్ల వయసులోనే జాతీయ స్థాయిలో చెస్‌లో ప్రతిభ కనబరచడం అభినందనీయన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, 64వ డివిజన్ అధ్యక్షుడు కె.రవికుమార్ పాల్గొన్నారు.

రోహిత్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే బొండా

పొంచి ఉన్న ప్రమాదం

స్థానిక భారతమాత కాలనీ, గుండపు చలపతిరావు పదో లైనులో రహదారి నిర్మాణ పనులు చేశారు. ఈ క్రమంలో నీటి సరఫరా చేసే సంపు నిర్మాణం వదిలేశారు. సంపు నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో రహదారి అంచున అగాధంలా కనిపిస్తోంది. ఫలితంగా రాత్రి సమయంలో వాహనదారులు, పాదచారులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్**

రాష్ట్ర అభివృద్ధికి మంత్రి లోకేశ్ బలమైన పునాదులు

పటమట, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో లోకేశ్ బలమైన పునాదులు వేస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి నారా లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు.

ఎన్‌సీసీ ధ్రువపత్రాల అందజేత

సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్‌టుడే : స్థానిక కేంద్రీయ విద్యాలయంలో ఎన్‌సీసీ నావీ 'ఏ' సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రిన్సిపల్ ఎస్.ఆదిశేషశర్మ ధ్రువపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు దేశ భక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ సుజీత్‌కుమార్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

పోలీసుల ఆకస్మిక తనిఖీలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీసులు గురువారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా, నిషేధిత గుట్కా, అక్రమ మద్యం, నగదు అక్రమ రవాణాను నియంత్రించేందుకు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. శిరస్త్రాణం ధరించని వారిని, సీటు బెల్టు పెట్టని వారికి, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, పెండింగ్ చలానాలు ఉన్న వారికి కౌన్సెలింగ్ చేశారు.

వాహన రికార్డులు పరిశీలిస్తున్న సిబ్బంది

సూచనలిస్తున్న ఎస్సైలు రమ్యశ్రీ సత్య, రాధిక

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

మధురానగర్: గంజాయి వంటి మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని అజిత్‌సింగ్‌నగర్ ఎస్సైలు రమ్యశ్రీ సత్య, రాధిక సూచించారు. గురువారం సాయంత్రం అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సైలు ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. పిల్లలు, తల్లిదండ్రులు, యువకులతో మాట్లాడారు. గంజాయి విక్రయించినా, కలిగి ఉన్నా నేరమని తెలిపారు. ఎవరైనా తాగుతున్నట్లు గుర్తిస్తే.. పోలీసులకు తెలియజేయాలని కోరారు. పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

దుర్గగుడి సమాచారం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గమాలార్చన నిర్వహిస్తారు.

ఉదయం 5 గంటల నుంచి క్యూలైన్‌లో భక్తులను అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు రుద్ర హోమం, 7.30 గంటలకు నవగ్రహ శాంతి హోమం, 8 గంటలకు మృత్యుంజయ హోమం, 8.30 గంటలకు చండీహోమం నిర్వహిస్తారు. ప్రాకార మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్ర నవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం ఆర్జిత సేవలుగా చేస్తారు.

మధ్యాహ్నం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పంచ భోగ నివేదన చేస్తారు. ఈ సమయంలో సాధారణ క్యూలైన్లు, వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలు ఉండవు. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దర్శనాలకు భక్తులను అనుమతిస్తారు.

◆ సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన సేవ(గురువారం మాత్రమే). 6 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచ హారతులు నిర్వహిస్తారు. ఈ సమయంలో అన్ని దర్శనాలు నిలిపివేస్తారు.

రాత్రి 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

◆ ప్రతి రోజు రాహుకాలంలో నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో రాహుకేతు పూజలు నిర్వహిస్తారు. ఆర్జిత సేవలకు టికెట్ రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు. www.kanakadurgamma.com,https:///www.aptemples.ap.gov.in వెబ్ సైట్ల ద్వారా ఆర్జిత సేవా టికెట్లు, ఇతర సమాచారం అందుబాటులో ఉంది. వాట్సాప్ నంబరు 95523 00009 ఆర్జిత సేవలు, దర్శనం టికెట్లు, విరాళాలను ఇచ్చేందుకు అవకాశం ఉంది.

◆ ఉదయం 11 నుంచి 3 గంటల వరకు మల్లికార్జున మహా మండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.

◆ దుర్గగుడి ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్ల మార్గం, అర్జునవీధిలో ఆన్‌లైన్ కౌంటర్లలో దర్శనం, ఆర్జిత సేవల టికెట్లు తీసుకునేందుకు వీలుగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. దాతలు విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

కోస్టల్ బ్యాంక్ నూతన బ్రాంచి ప్రారంభం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: రైతులకు, సామాన్యులకు కోస్టల్ బ్యాంక్ అనుసంధానంగా ఉంటుందని ఆ బ్యాంక్ ఛైర్మన్ ఏఎన్ అప్పయ్య, మేనేజింగ్ డైరెక్టర్ బి.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట కోమలవిలాస్ సెంటర్‌లో ఏర్పాటైన నూతన బ్రాంచిని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. త్వరలో ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 52 శాఖలతో కొనసాగుతుందని.. వచ్చే ఏడాది చివరి నాటికి 70 శాఖలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆర్‌బీఐ అనుమతితో ప్రకాశం, విజయనగరం, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలకు తమ సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. తమ బ్యాంక్ సాధారణ పనివేళలు కంటే అదనంగా సాయంత్రం ఆరుగంటల వరకు సేవలందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎండూరి కృష్ణ కిషోర్, బ్యాంక్ డైరెక్టర్ నటరాజ్, నలంద విద్యాసంస్థల ఛైర్మన్ ఏ.విజయబాబు, బ్యాంక్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్‌కేసీవీ చిల్డ్రన్స్ ట్రస్ట్ అనాధ బాలికలకు పాఠశాల బ్యాగులు, బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

నూతన బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఛైర్మన్ అప్పయ్య, తదితరులు

బాల భవన్‌లో అన్నదానం

నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఆలిండియా అక్కినేని నాగార్జున యువసేన అధ్యక్షుడు ఎన్.సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నవజీవన్ బాలభవన్‌లో బాలలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టి.శేఖర్, ఎ.చిన్ని, కె.వాసు, డి.శేషుబాబు, శివమణి, శేషు, వివేక్, అశోక్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విజయవాడ(గాంధీనగర్)

ప్రకటన

నా క్లయింటు అయిన విజయవాడ, గురునానక్ నగర్, ప్లాటు నెం.23, C.T.O కాలనీ వాస్తవ్యులు అయిన శ్రీ సంతోష్‌కుమార్ గారి భార్య ఊర్మిళ దేవి బుబ్నా (URMILA DEVI BUBNA) గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా...
1) విజయవాడ, జె.ఆర్.డి. టాటా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కానూరు కాపురస్తులైన శ్రీ సూర్యనారాయణ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ప్రొప్రయిటర్ అయిన శ్రీ కొల్లా రామకృష్ణ గారి భార్య కొల్లా అమరావతి గారికి చెందిన ఆస్తిని మరియు 2) శ్రీ కొల్లా సూర్యనారాయణ గారి కుమారుడు కొల్లా రామకృష్ణ గారికి చెందిన ఆస్తిని ఏకమొత్తముగా గల గ॥లు 1199.23లు స్థలము అందులో నిర్మించియున్న కట్టడములు గల ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయుటకు నా క్లయింటు విక్రయ ఎగ్రిమెంట్ వ్రాసుకునియున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ తనఖాలు గానీ, కోర్టు జప్తులు గానీ, మరి ఏ ఇతర లావాదేవీలు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ లగాయితూ ఒక వారం రోజులలోపుగా మీయొక్క అభ్యంతరములను వ్రాతపూర్వకముగా రిజిష్టరు పోస్టు తిరుగు రశీదు ద్వారా ఈ దిగువ అడ్రసుకు తెలియజేయవలెను. సదరు గడువులోపుగా ఎటువంటి అభ్యంతరములు రాని యెడల సదరు దిగువ షెడ్యూలు ఆస్తిపైన ఉదహరించిన అమ్మకపుదారుల సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు గల ఆస్తిగా భావించి నా క్లయింటు వారి నుండి సక్రమమైన క్రయదస్తావేజు పొందుదురని తదుపరి వచ్చు క్లయిములు నా క్లయింట్‌ను బైండు చేయజాలవని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.
షెడ్యూలు:- కృష్ణా జిల్లా YSR తాడిగడప మున్సిపాలిటీ, కానూరు గ్రామ R.S.No. 189/1, Sub Division No. 189/1A&189/1C, డోరు నెం. 18-617, కానూరులో గల గ॥ 1199.23లు స్థలము అందులో నిర్మించియున్న షెడ్డు మరియు ఇతర కట్టడములు గల ఆస్తి హద్దులు. **తూర్పు:** దిపక్ కుమార్ బుబ్నా గారి ఆస్తి, **దక్షిణం:** 40 అడుగులు గల రోడ్డు, **పడమర:** 40 అడుగులు గల రోడ్డు, **ఉత్తరం:** అడపా శ్రీనివాసరావు గారి ఆస్తి. ఈ హద్దుల మధ్యగల గ॥ 1199.23లు స్థలము అందులో నిర్మించియున్న షెడ్డు మరియు ఇతర కట్టడములు గల ఆస్తి యొజ్‌మెంట్ హక్కులతో సహా..
ఇట్లు: **వి.వి.యస్. సాయిబాబు,** అడ్వకేట్
డోరు నెం: 61-4-7, బాలాజీనగర్, కృష్ణలంక, విజయవాడ - 520 013.
విజయవాడ, ది.22-01-2026

మర్యాదపూర్వక కలయిక

గాంధీనగర్, న్యూస్‌టుడే : జీఎస్టీ అప్పిలేటడ్ ట్రిబ్యునల్ బెంచ్ విజయవాడలో ఏర్పాటు చేయడం వల్ల జీఎస్టీ చెల్లింపుదార్లకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు వక్కలగడ్డ భాస్కరరావు అన్నారు. గురువారం బెంచి జడ్జి భాస్కరరెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. జీఎస్టీ వచ్చిన కొత్తలో చట్టం అర్థం కాక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా జడ్జి వి.భాస్కరరెడ్డిని సభ్యులతో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

జడ్జి భాస్కరరెడ్డిని సత్కరిస్తున్న భాస్కరరావు

సహకారానికి సత్కారం

మధురానగర్, న్యూస్‌టుడే : మధురానగర్ పసుపుతోట కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. బి.ఆర్.టి.ఎస్.రోడ్డులోని ప్రభుత్వ కార్యాలయంలో బొండా ఉమాను గురువారం కలిసి, శాలువా కప్పి సత్కరించారు. సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఉద్దగిరి ప్రసాద్, కార్యదర్శి సి.హెచ్.తిరుమలరావు, బాలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావును సన్మానిస్తున్న ప్రసాద్, తిరుమలరావు

స్వచ్ఛ సర్వేక్షణ్ స్థానాన్ని నిలుపుదాం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఈసారి కూడా జాతీయ స్థాయిలో ఉత్తమ స్థానాన్ని నిలుపుకొనేందుకు వీలుగా అధికారులు, సిబ్బంది ఇప్పటినుంచే ప్రత్యేక కృషి చేయాలని నగరపాలక సంస్థ ముఖ్య ఆరోగ్యాధికారి కె.అర్జునరావు సూచించారు. ప్రధాన కార్యాలయంలో గురువారం ప్రజారోగ్య విభాగం అధికారులతో ఆయన సమీక్షించారు. గడచిన ఏడాదిలో విజయవాడకు సూపర్ స్వచ్ఛలీగ్ సిటీ పురస్కారం దక్కిందని, ఈసారి కూడా అదేరీతిన ఉత్తమ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రజారోగ్య విభాగంలోని అన్ని స్థాయుల్లోని అధికారులు, సిబ్బంది మరింత కృషిచేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అంశాల ఆధారంగా నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పూర్తిస్థాయిలో సాగాలని, వ్యర్థాలను తొలగించడంలో ఎటువంటి లోపం, జాప్యం లేకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది నిరంతరం కష్టపడి పనిచేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించే వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు అన్నపూర్ణ, గోపాలనాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న అర్జునరావు

వృద్ధురాలి అదృశ్యంపై కేసు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : దుర్గాఅగ్రహారం తాడిచెట్టు బజారుకు చెందిన కోటమ్మ (84) ఈ నెల 20వ తేదీ నుంచి కనిపించడం లేదంటూ కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. కోటమ్మకు గుండె సంబంధ వ్యాధి ఉంది. గత పది సంవత్సరాల నుంచి మందులు వాడుతున్నారు. ఈ నెల 20న సచివాలయ సిబ్బంది ఆరోగ్యశ్రీ కార్డు తీసుకురమ్మని చెప్పగా.. కోటమ్మ తన కుమార్తె సుందరమ్మతో కలిసి బయలుదేరారు. కుమార్తె ఇంట్లో నుంచి కుర్చీ తీసుకువచ్చే లోపు ఆటో ఎక్కి వెళ్లిపోయారు. ఆమె కోసం చుట్టుపక్కల వెతికినా ఎక్కడా కనిపించకపోవడంతో సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కోటమ్మ (పాత చిత్రం)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్

◆ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎన్ఏఎల్ఎస్ఏ) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2025, నవంబరులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇతడిని నామినేట్ చేశారు. జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరిని సుప్రీం కోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ (ఎస్‌సీఎల్ఎస్‌సీ) ఛైర్మన్‌గా భారత ప్రధాన

మాదిరి ప్రశ్నలు

న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నియమించారు.) **జ:** జస్టిస్ విక్రమ్ నాథ్
◆ దేశంలో శ్వేతవిప్లవ పితామహుడిగా పేరొందిన డాక్టర్ వర్గీస్ కురియన్ జయంతిని పురస్కరించుకుని ఏటా ఏ రోజున జాతీయ పాల దినోత్సవాన్ని నిర్వహిస్తారు? **జ:** నవంబరు 26 (ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా ఉన్న భారత్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 239.3 మిలియన్ టన్నుల పాలను ఉత్పత్తి చేసింది.)
◆ గ్లోబల్ కమిట్‌మెంట్ టు డెవలప్‌మెంట్ ఇండెక్స్ (సీడీఐ) 2025లో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది? (సెంటర్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సంస్థ రూపొందించిన ఈ సూచికలో స్వీడన్, జర్మనీ, నార్వే, ఫిన్లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్‌లు వరుసగా తొలి ఐదు స్థానాల్లో నిలిచాయి.) **జ:** 36వ
◆ హింస, వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలకు వేగవంతమైన, 24 గంటల మద్దతు కోసం జాతీయ మహిళా కమిషన్ ఇటీవల ప్రారంభించిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబరు? **జ:** 14490

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ హాస్పిటాలిటీ, హోటల్ అడ్మినిస్ట్రేషన్-2026 ప్రవేశాలు
చివరి తేదీ: 25.01.2026
☛ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (యూజీ)-2026
చివరి తేదీ: 30.01.2026

చిన్న పరిశ్రమలకు పెద్ద అండ!

దేశంలో ఉద్యోగ కల్పన, ప్రాంతీయ అభివృద్ధితో పాటు ఆర్థిక స్థిరత్వానికి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కీలకమైనవి. భారత జీడీపీలో ముప్పై శాతం ఎగుమతుల్లో, నలభై అయిదు శాతం వాటా ఎంఎస్ఎంఈల నుంచే సమకూరుతోంది. ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాల మాదిరి పని చేస్తున్న ఎంఎస్ఎంఈల అభివృద్ధికి, విస్తరణకు ఆర్థిక సహాయం అందించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థ సిడ్బీ. చిన్నతరహా పరిశ్రమలకు ప్రత్యక్ష, పరోక్ష రుణాలతో పాటు ఆధునికీకరణ, నూతన సాంకేతికతలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఈల పాత్రను బలోపేతం చేయడంలో సిడ్బీకి ఉన్న ప్రాధాన్యాన్ని పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. ఆ సంస్థ ద్వారా చిన్న పరిశ్రమలు పొందుతున్న రుణాలు, రుణహామీ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి.

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ)

భారతదేశంలో చిన్నతరహా పరిశ్రమలకు రుణాలిచ్చే శిఖరాగ్ర సంస్థ స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ఐడీబీఐ - సిడ్బీ). ఇది ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడీబీఐ)కి అనుబంధ సంస్థ. 1988 పార్లమెంటు ప్రత్యేక చట్టం ప్రకారం సిడ్బీని స్థాపించింది. 1990, ఏప్రిల్ 2 నుంచి బ్యాంకు అమల్లోకి వచ్చింది. చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక చేయూత, అభివృద్ధికి ప్రోత్సాహం అందించడంలో సిడ్బీ కీలక పాత్ర పోషిస్తోంది. రుణాల రీఫైనాన్స్, మార్కెటింగ్ సహాయం, సాంకేతికత, ఆధునికీకరణ, ఉపాధి కల్పన, ఇతర ఆర్థిక సేవలు అందిస్తూ చిన్న పరిశ్రమల రంగాన్ని దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలబెడుతోంది.

సిడ్బీ ప్రధాన లక్ష్యాలు

★ దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) రంగాన్ని ప్రోత్సహించడం, వాటికి ఆర్థిక సహాయం అందించి అభివృద్ధి చేయడం. ★ ఎంఎస్ఎంఈలకు సకాలంలో రుణాలు, నిర్వహణ మూలధనం అందించడం. ★ ఎంఎస్ఎంఈ రంగానికి ప్రధాన ఆర్థిక సంస్థగా వ్యవహరిస్తుంది. వివిధ ఏజెన్సీలను సమన్వయం చేస్తుంది. ★ మెరుగైన ఉత్పత్తి సామర్థ్యం, పోటీతత్వం కోసం సాంకేతికత నైపుణ్యాలు, నూతన ఆవిష్కరణలకు మద్దతు ఇస్తుంది. ★ మహిళలు, యువత వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తుంది. అలాగే ప్రభుత్వ ఎంఎస్ఎంఈ పథకాలకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

సిడ్బీ వాటా మూలధనం

భారత ప్రభుత్వంతో పాటు 22 ఇతర సంస్థలు/ప్రభుత్వ రంగ బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వ యాజమాన్యం లేదా నియంత్రణ ఉన్న బీమా కంపెనీలకు సిడ్బీలో వాటా ఉంది. ★ కేంద్ర ప్రభుత్వ వాటా-20.85% ★ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా- 15.65% ★ ఎల్ఐసీ- 13.33% ★ నాబార్డ్ - 9.36% ★ ఇతర సంస్థలు- 40.81%

సిడ్బీ విధులు

★ దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు మార్కెటింగ్‌ను విస్తరించడంలో సహాయపడుతుంది. ★ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, పట్టణ ప్రాంత ప్రజలకు పునరావాసం కల్పించే రీతిలో సెమీ అర్బన్ ప్రాంతంలో ఉపాధి ఆధారిత పరిశ్రమల స్థాపనను ప్రోత్సహిస్తుంది. ★ చిన్నతరహా పరిశ్రమలకు బ్యాంకులు ఇచ్చే రుణాలకు సిడ్బీ రీఫైనాన్స్ చేస్తుంది. తద్వారా ఆ పరిశ్రమలకు నిధుల లభ్యత పెరుగుతుంది.
★ చిన్నతరహా పరిశ్రమలకు వర్కింగ్ క్యాపిటల్, టర్మ్ లోన్స్ అందిస్తుంది. ★ ఎంఎస్ఎంఈ రంగానికి సంబంధించిన ఇతర సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేస్తుంది.
★ గతంలో ఐడీబీఐ నిర్వహించిన చిన్న పరిశ్రమల అభివృద్ధి నిధి, జాతీయ ఈక్విటీ నిధి నిర్వహణ బాధ్యతను సిడ్బీ తీసుకుంది.

చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక సాయంలో సిడ్బీ పాత్ర

ప్రత్యక్ష ఆర్థిక సహాయం: కొత్త యూనిట్లు ఏర్పాటు చేయడం, విస్తరణ, ఆధునికీకరణ, సాంకేతిక నవీకరణతో సహా విభిన్న అవసరాలను తీర్చడానికి సిడ్బీ ఎంఎస్ఎంఈలకు నేరుగా రుణాలను అందిస్తుంది.

టర్మ్ లోన్లు, వర్కింగ్ క్యాపిటల్ అందించడం: ఇది స్థిర ఆస్తులు (భూమి, భవనాలు, యంత్రాలు) కొనుగోలు చేయడానికి, రోజువారీ కార్యకలాపాల నిర్వహణ, మూలధన సాయం అందించేందుకు కాలపరిమితితో కూడిన రుణాలను అందిస్తుంది.

స్మైల్ (సిడ్బీ మేక్ ఇన్ ఇండియా సాఫ్ట్ లోన్ ఫండ్ ఫర్ ఎంఎస్ఎంఈ): తయారీ, సేవా రంగంలోని నూతన సంస్థలకు, ప్రస్తుత సంస్థల విస్తరణకు సరళమైన, తిరిగి చెల్లించే నిబంధనలతో రుణాలు ఇస్తుంది. దీని కింద కనీస రుణ పరిమాణం- ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ కోసం రూ.10 లక్షలు, ఇతరాలకు కనీస పరిమాణం రూ.25 లక్షల వరకు అందిస్తుంది. ఈ రుణ కాలపరిమితి మూడేళ్లు.

స్మైల్ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ (ఎస్ఈఎఫ్): దీని కింద 72 నెలల రుణ కాలపరిమితిలో కనీస రుణ మొత్తం రూ.10 లక్షలు అందిస్తుంది.

స్పీడ్ (సిడ్బీ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్): యంత్రాలు, పరికరాల కొనుగోలు కోసం 100 శాతం రుణాలను అందిస్తుంది.

స్టార్ (సిడ్బీ టర్మ్‌లోన్ అసిస్టెన్స్ ఫర్ రూఫ్‌టాప్ సోలార్ పీవీ ప్లాంట్స్): ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు, విద్యుత్తు ఖర్చులు తగ్గించేందుకు రూఫ్ టాప్ ప్లాంట్లను స్థాపించడంలో ఎంఎస్ఎంఈలకు సహాయం చేస్తుంది. దీని కింద రూ.10 లక్షల నుంచి రూ.2.5 కోట్లు రుణంగా ఇస్తుంది.

సిడ్బీ అర్జున పథకం: భారతదేశంలోని మహిళా వ్యవస్థాపకులకు ఆర్థిక సహాయం, వ్యాపారాలను ప్రారంభించడానికి, విస్తరించడానికి సహాయపడటం లక్ష్యంగా పెట్టుకున్న పథకం.

పరోక్ష ఆర్థిక సహకారం: పరోక్ష విత్త సహాయం కోసం సిడ్బీ.. వాణిజ్య బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, రాష్ట్ర ఆర్థిక సంస్థలు, వాటి ప్రాథమిక రుణ సంస్థలు (పీఎల్ఐ) ఎంఎస్ఎంఈలకు రుణాలిచ్చే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఫలితంగా దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఈలకు పర్యావరణ వ్యవస్థలో ఎక్కువ రుణ లభ్యత, సామర్థ్యం సమకూరుతుంది.

మైక్రో ఫైనాన్స్: కొత్త వ్యవస్థాపకులు, చిన్న వ్యాపార యజమానులకు సిడ్బీ సూక్ష్మ రుణాలను అందిస్తుంది.

రచయిత: **వమరవల్లి రమణయ్య**

SENIOR INTER Physics — Physical optics

1. Explain Doppler effect in light. Distinguish between red shift and blue shift?

A: **Doppler effect in light :** The change in apparent frequency or wavelength of light due to relative motion of the source is called Doppler effect.

Red shift: When light appears to him with higher wavelength this is called red shift. **4 Marks**

Blue shift: According to doppler effect, when a star moves towards the observer on the earth, its length light appears to him with lesser wavelength. This is called Blue shift.

2. Derive the expression for the intensity at a point where interference of light occurs. Arrive at the conditions for maximum & zero intensity.

A: Let y_1, y_2 be the displacements of the two waves having same amplitude 'a', 'ϕ' is the phase difference between them.

Final Exams-2026 IMPORTANT Q & A

$y_1 = a \sin wt$ ... (1)

$y_2 = a \sin (wt + \phi)$ .....(2)

the resultant displacement $y = y_1 + y_2$

$y = a \sin wt + a \sin(wt + \phi)$

$y = a \sin wt + a \sin wt \cos \phi + a \cos wt \sin\phi$

$y = a \sin wt (1 + \cos\phi) + \cos wt (a \sin\phi)$ ......(3)

let $R \cos\theta = a (1 + \cos\phi)$ ......(4)

$R \sin\theta = a \sin \phi$ .....(5)



$y = R \sin wt. \cos\theta + R \cos wt. \sin\theta$

$y = R \sin (wt + \theta)$ ......(6)

where R is the resultant amplitude at p, squaring equation (4), (5), then adding

$R^2[\cos^2\theta + \sin^2\theta] = a^2[1 + \cos^2\phi + 2\cos\phi + \sin^2\phi]$

$R^2[1] = a^2 [1 + 1 + 2 \cos\phi]$, $I = R^2 = 2a^2(1 + \cos\phi)$

$2a^2 \times 2\cos^2 \frac{\phi}{2} \Rightarrow I = 4a^2 \cos^2 \frac{\phi}{2}$ ....(7)

(i) Maximum Intensity (I_{max})

if $\cos^2 \left(\frac{\phi}{2}\right) = 1$

$\phi = 2n\pi$, where n = 0, 1, 2, 3.....

$\phi = 0, 2\pi, 4\pi, 6\pi$, $I_{max} = 4a^2$, $I_{max} = 4a$

(ii) Minimum Intensity (I_{min})

if $\cos^2 \left(\frac{\phi}{2}\right) = 0$

$\phi = (2n + 1)\pi$, where n = 0, 1, 2, 3.....

$\phi = \pi, 3\pi, 5\pi, 7\pi$..

$I_{min} = 0$

More Imp Q & Ans

Writer: Allu Rambabu

ప్రేమతో మంత్రికి..!

విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన చిరుద్యోగి శంకర్.. మంత్రి నారా లోకేశ్ చిత్రాన్ని గీచి ఆయనపై తన అభిమానాన్ని.. ప్రేమను చాటుకున్నారు. మంత్రి పుట్టిన రోజు సందర్భంగా తల పైభాగంలో నారా లోకేశ్ అని, చొక్కా భాగంలో ఐటీ విద్య టీడీపీ మంత్రి, యువ ఎమ్మెల్యే మంగళగిరి పేరు వచ్చేలా చిత్తరువును తీర్చిదిద్దారు. ఇది స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది.
- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ)



లాలి, జోల పాటలకు ఎనలేని ఆదరణ

ఉత్సవమూర్తుల ఎదుట పాటను గానం చేస్తున్న రమ్య బెహరా, వీక్షిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఆలయ ఈవో, భక్తులు

మోపిదేవి, న్యూస్‌టుడే : లాలి, జోల పాటలకు ఎనలేని ఆదరణ లభిస్తోందని గాయని రమ్య బెహర పేర్కొన్నారు. శివమణి క్రియేషన్స్ సమర్పణలో లక్ష్మణ్ కపర్తి నిర్మాణంలో, కార్తీక్ కొడకండ్ల సంగీత సహకారంతో మల్లవజ్జల కృష్ణవేణి సాహిత్యంతో గాయని రమ్య బెహరా శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పవళింపు సేవకు రూపొందించిన పాటను ఆలయంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సమక్షంలో, ఈవో పర్యవేక్షణలో గానం చేశారు. ఆరు నిమిషాల నిడివితో స్వామికి లాలి పాటగా స్కంద జోలాలి అంటూ పాడారు. భక్తుల, పాల్గొన్న అధికారుల హర్షధ్వానాలతో ఉత్తేజ పరిచారు. స్వామి ప్రతిరోజు జోలాలి పాటతో పవళించటం తనకు, శివమణి క్రియేషన్ బృందానికి దక్కటం పూర్వజన్మ సుకృతమన్నారు. స్వామి సన్నిధిలో సంకీర్తనగా ఈ గీతం నిత్యం వినిపిస్తారని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శివమణి క్రియేషన్స్ బృందాన్ని ఘనంగా సత్కరించి, శేషవస్త్రాలు, పట్టువస్త్రాలతో సన్మానించారు.

రెండో రోజు ప్రశాంతంగా జేఈఈ మెయిన్

కానూరు, యనమలకుదురు, న్యూస్‌టుడే : ఉమ్మడి కృష్ణా జిల్లాలో జేఈఈ మెయిన్- 2026 రెండో రోజు ప్రశాంతంగా జరిగింది. ఉదయం మొదటి షిఫ్టు, మధ్యాహ్నం రెండో షిఫ్టు కలిపి 97 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అధికారులు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి విద్యార్థులకు నగరంలో పరీక్షా కేంద్రాలు కేటాయించారు. కానీ వారితో పాటు వచ్చే తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాలు వెలుపల ఉండే కూర్చోవడానికి ఎటువంటి ఏర్పాట్లు చేయలేదు. అధికారులు స్పందించి కనీస ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమయం తీసుకునేలా ఉన్నాయి

ఉదయం సెషన్ పేపర్ క్లిష్టంగా ఉంది. సుదీర్ఘమైన ప్రశ్నలు సమయం తీసుకున్నాయి. కలన గణితం, సంభావ్యతలో ఎక్కువ ప్రశ్నలిచ్చారు. అలానే భౌతిక శాస్త్రంలో ప్రశ్నలు మధ్యస్థంగా ఉన్నాయి. వీటిలో స్కోరింగ్ చేసుకోవచ్చు. రసాయన శాస్త్రంలో సులువుగా ఇచ్చారు. సమయ పాలన చేసుకున్న వారు మంచి స్కోరు సాధించవచ్చు. **- ఆకులవర్ష, విజయవాడ**

క్లిష్టంగా అనిపించింది

భౌతిక శాస్త్రంలో ప్రశ్నలు మధ్యస్థం నుంచి క్లిష్టంగా అనిపించింది. ఫార్ములా బేసెడ్, కాన్సెప్టు బేసెడ్, ఎక్కువ సుదీర్ఘమైన ప్రశ్నలు అడిగారు. రసాయన శాస్త్రం కూడా సులువుగానే ఉంది. ఈ రెండింటి కంటే లెక్కలు కొంత మధ్యస్థంగా ఉన్నాయి. మొత్తం మీద సమయం తీసుకునేలా ప్రశ్నలున్నాయి. **- వి.నిఖిత్ చందు ప్రజ్వల్, విజయవాడ**

తొలిదశలో రూ.2 కోట్ల చెల్లింపు!

రెండో విడతలో మరో రూ.1.41 కోట్లు ● ఏప్రిల్‌కు సౌర ప్లాంట్‌కు నెట్ మీటరింగ్

ఈనాడు - అమరావతి

దుర్గగుడి, విద్యుత్తు శాఖ మధ్య వివాదం పూర్తిగా పరిష్కారమైంది. దుర్గగుడి నుంచి రూ.2 కోట్ల విద్యుత్తు బిల్లుల బకాయిలను గురువారం చెల్లించారు. మరో రూ.1.41 కోట్ల బిల్లు బకాయిలను.. 3-4 నెలల్లో చెల్లించనున్నారు. 2023 నుంచి రూ.3.90 కోట్ల విద్యుత్తు బిల్లుల బకాయిలు ఉన్నాయని.. దుర్గగుడికి విద్యుత్తుశాఖ నెల కిందట నోటీసులు ఇచ్చింది. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో.. దుర్గగుడికి విద్యుత్తు సరఫరానూ కొన్ని గంటలపాటు ఆపేయడంతో.. వివాదంగా మారింది. తమ సౌర విద్యుత్తు ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అవుతున్నది మినహాయించి కడతామని దుర్గగుడి అధికారులు, పూర్తిగా కట్టాలని విద్యుత్తుశాఖ వారు పట్టుబట్టారు. దేవాదాయ, విద్యుత్తు అధికారులతో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్.. సంయుక్త సమావేశం నిర్వహించి సమస్య సామరస్య పరిష్కారానికి సూచనలు చేశారు. దీంతో.. రూ.3.90 కోట్లలో జరిమానా రుసుము మినహాయించి.. మిగతా రూ.3.41 కోట్లను విద్యుత్తు శాఖకు రెండు దశల్లో చెల్లించేలా ఒప్పందం కుదిరింది.

అందుకే బిల్లుల భారం పెరిగింది..

దుర్గగుడికి... పాతపాడులో ఒక మెగావాట్ సామర్థ్యం ఉన్న సౌర ప్లాంట్‌కు 500 కిలోవాట్స్ చొప్పున రెండు నెట్ మీటరింగ్ వ్యవస్థల ఏర్పాటు ప్రక్రియ ఆరంభమైంది. 2023 నుంచి సౌర ప్లాంట్ ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్నా.. నెట్ మీటరింగ్ వ్యవస్థ సరిగా లేక.. దుర్గగుడికి బిల్లుల భారం పెరిగింది. దీనికి పరిష్కారంగా.. ప్రస్తుతం రెండు నెట్ మీటర్ల ఏర్పాటుకు టెండర్లను పిలిచారు. విద్యుత్తుశాఖ ఆధ్వర్యంలో వీటి ఏర్పాటుకు ఇరుశాఖలు ఒప్పందం చేసుకున్నాయి. దీనికి అవసరమైన ప్రక్రియ పూర్తిచేశారు. ఏప్రిల్‌కల్లా రెండు నెట్ మీటర్లు ఏర్పాటు చేసి.. సౌర ప్లాంట్ ద్వారా ఎంత విద్యుత్తు ఉత్పత్తి అవుతోందో లెక్కిస్తారు. తర్వాత ఉత్పత్తయ్యే విద్యుత్తును మినహాయించి.. మిగిలిన యూనిట్లకు బిల్లులను విద్యుత్తు శాఖ జారీ చేస్తుంది.

రేపటి నుంచి కృష్ణా వర్సిటీ మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు, వర్సిటీ జట్టు ఎంపిక ఈ నెల 24, 25 తేదీల్లో నందిగామలోని కేవీఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ రాయప్ప తెలిపారు. అంతర్ కళాశాలల పోటీలో తలపడే జట్లు మూడు సెట్ల అర్హతా పత్రాలతో పాటు గుర్తింపు కార్డులతో 24న ఉదయం 9 గంటలకు కళాశాలలో హాజరవ్వాలన్నారు. జట్టు లేకుండా వ్యక్తిగతంగా వర్సిటీ జట్టు ఎంపిక పోటీలో పాల్గొను క్రీడాకారిణులు అదే రోజు ఉదయం 11 గంటలకు తగు అర్హతా పత్రాలతో హాజరవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 99080 83434 నంబరులో సంప్రదించాలన్నారు.

నకిలీ మద్యం కేసులో జినేష్, శిబులకు కస్టడీ

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో ఇద్దరు నిందితులను కోర్టు మూడు రోజులపాటు కస్టడీకి ఇచ్చింది. నిందితులు జినేష్, శిబులను కస్టడీకి ఇవ్వాలని ఎక్సైజ్, సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం ఎక్సైజ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఈనెల 25 నుంచి 27 వరకు కస్టడీకి న్యాయాధికారి లెనిన్‌బాబు అనుమతించారు. వీరు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై పోలీసులు కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంది. సమయం కావాలని ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది కోరడంతో ఈనెల 27కు వాయిదా వేశారు.

త్వరలో బుడమేరు యూటీ విస్తరణ పనులు

మరికొద్ది రోజులే ఏలూరు కాల్వకు నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రకాశం బ్యారేజీ నుంచి ప్రవహించే కృష్ణా తూర్పు ప్రధాన కాలువ పరిధిలో పంట కాల్వల కట్టివేత తరుణం ఆసన్నమైంది. ఈక్రమంలో రైవస్ కాల్వకు గురువారం నీటిని నిలిపివేశారు. ఏలూరు కాల్వకు కూడా మరి కొద్ది రోజుల్లో నిలిపివేయనున్నారు. ప్రస్తుతం తాగునీటి అవసరాల కోసం నీటిని ఇస్తున్నారు. విజయవాడ గ్రామీణ మండలం ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వకు బుడమేరు అండర్ టన్నెల్ (యూటీ) ఉంది. యూటీ వద్ద బుడమేరు వరద ప్రవాహ సామర్థ్యం పెంచేలా విస్తరణ పనులను త్వరలో ప్రారంభించనున్నారు. పనులు మొదలైతే ఏలూరు కాల్వకు నీటి విడుదల సాధ్యం కాదు. ఈ కారణంగా ఏలూరు కాల్వ పరిధిలో తాగు నీటి చెరువులను నింపేందుకు నీటిని విడుదల చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరుకు దీని ద్వారానే తాగునీరు అందుతుంది. ఏలూరు కాల్వకు ప్రస్తుతం 708 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణా జిల్లాలోని దివిసీమ వైపు వెళ్లే కేఈబీ కాల్వకు 403, బందరు కాల్వకు 101 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు. కేఈబీ, బందరు కాల్వలకు సాగునీటి అవసరాల దృష్ట్యా రైతుల విజ్ఞప్తులపై నీటిని ఇస్తున్నారు.

పరిశుభ్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా దుర్గగుడి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: పరిశుభ్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా దుర్గగుడిని తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య సిబ్బంది పాత్ర కీలకమని దుర్గగుడి ఈవో శీనానాయక్ తెలిపారు. మల్లికార్జున మహా మండపంలో ఆరో అంతస్తులో పారిశుద్ధ్య సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశంలో ఈవో మాట్లాడారు. ఆహ్లాదకర వాతావరణంలో అమ్మవారిని భక్తులు దర్శించుకోవాలన్నారు. ఆలయ ప్రతిష్ఠ వైభవం మనం నిర్వహించే పారిశుద్ధ్య నిర్వహణపైనే ఆధార పడుతుందన్నారు. దుర్గాఘాట్, క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, ఘాట్ రోడ్డు, కనకదుర్గా నగర్ మెట్ల మార్గంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. శ్రీపంచమి సందర్భంగా అమ్మవారి దర్శనానికి వేలాది విద్యార్థులు, భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు, సిబ్బంది అలసత్వం లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. పారిశుద్ధ్య పరికరాలు వినియోగించడం, రసాయనాల వాడకంలో సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో రమేష్, పారిశుద్ధ్య విభాగం ఇన్‌స్పెక్టర్ రజనీప్రియ, ఏసీ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈవో శీనానాయక్, పక్కన ఏసీ రంగారావు, ఏఈవో రమేష్

'మహిళా రక్షణ చట్టాలు పక్కాగా అమలు చేయాల్సిందే'

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, రాజ్యాంగ విరుద్ధ పాలనకు వ్యతిరేకంగా మరిన్ని సమరశీల పోరాటాలు అవశ్యమని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సైదా సయ్యద్ హమీద్, నిషా సిద్ధు పిలుపునిచ్చారు. గురువారం గవర్నర్‌పేటలోని ఐ.ఎం.ఎ. హాలులో రెండు రోజుల పాటు నిర్వహించే ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. దేశం నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. సైదా సయ్యద్ హమీద్ మాట్లాడుతూ.. మహిళలపై హింస భయంకర స్థాయికి చేరుకుందన్నారు. నేరస్థులు శిక్షకు బదులుగా రాజకీయ రక్షణ పొందుతున్నారని ధ్వజమెత్తారు. దేశ రాజకీయాలు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ, పౌరహక్కులను బలహీనపరిచే దశకు చేరుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెనెజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యదర్శి నిషా సిద్ధు మాట్లాడుతూ.. భాజపా ప్రభుత్వం ప్రజలను శాశ్వతంగా భయం, ఉన్మాదం, కృత్రిమ గందరగోళంలో ఉంచి.. ఎలాంటి ప్రతిఘటన లేకుండా చేస్తోందన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఏదో ఒక జాతీయ సమస్యను సృష్టిస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రైవేటీకరణ, కార్మిక హక్కులు, మహిళల భద్రత, సామాజిక న్యాయం తదితర అంశాలను దారి మళ్లించే వ్యూహమిదని పేర్కొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో పేదలు, వలస కార్మికులు, దళితులు, మైనార్టీలు, మహిళల పేర్లను ఓటరు జాబితాల నుంచి తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల సంస్కరణ కాదన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ వంటి రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సందర్భంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నాయకులు డాక్టర్ కొన్నికా రాయ్, డాక్టర్ కె.రజని, శ్యామ్‌శ్రీ భాస్, పెన్మత్స దుర్గాభవానీ, కన్వల్‌జిత్ కౌర్, శక్తిదేవి, పద్మావతి, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల, కార్యనిర్వాహక కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సైదా సయ్యద్ హమీద్. వేదికపై దుర్గాభవానీ, డాక్టర్ కొన్నికా రాయ్, డాక్టర్ రజని, శ్యామ్‌శ్రీ తదితరులు

ఎన్టీఆర్ జిల్లాలోనూ మ్యాజిక్ వీవ్స్

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఒక కుటుంబం-ఒక పారిశ్రామిక వేత్త లక్ష్య సాధనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలోనూ మ్యాజిక్ వీవ్స్‌కు శ్రీకారం చుట్టనున్నట్టు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఉపకరిస్తుందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఎర్రబాలెం (మంగళగిరి)లో అమలవుతున్న మ్యాజిక్ వీవ్స్ కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ కమిషనర్ జి.రేఖారాణితో మాట్లాడారు. కార్యక్రమ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు.

ఎర్రబాలెంలో మ్యాజిక్ వీవ్స్ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశకు వివరిస్తున్న రేఖారాణి

బలహీనవర్గాలకు చేయూత.. పర్యావరణ హితంగా సంప్రదాయ చేనేత కళకు ఆధునిక డిజైన్లను జోడించి, విలువైన ఉత్పత్తులను రూపొందించడం.. తద్వారా అనాథలు, బలహీనవర్గాల వారికి చేయూత నివ్వడం ఈ కార్యక్రమ లక్ష్యమని రేఖారాణి తెలిపారు. ప్రస్తుతం 30 మంది అనాథ పిల్లలకు వస్త్రాన్ని గ్రేడింగ్ చేసి బ్యాగులు, పౌచ్‌లు, దుస్తులు, ఫైల్ కవర్లు, ఔషధ కిట్లు వంటి విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చేందుకు అవసరమైన శిక్షణ అందిస్తున్నట్టు చెప్పారు. ప్లాస్టిక్ కాలుష్యానికి అడ్డుకట్ట వేస్తూ.. చిన్న వయసు నుంచే సృజనాత్మకత, పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని ఆమె వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. విలువ జోడింపుతో ఉపాధి అవకాశాలు విస్తృత మవుతాయన్నారు. ఆప్కో ద్వారా వస్త్రాలు, యంత్రాలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ, మార్కెట్ లింకేజీ సౌకర్యాల సహకారంతో కార్యక్రమాన్ని జిల్లాలోనూ అమలు చేస్తామన్నారు. ఈమ్యాజిక్ వీవ్స్ కార్యక్రమం చేనేత వారసత్వ సంపద పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, ఉపాధి సృష్టి, సామాజిక భాగస్వామ్యంతో సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు.

(c) eenadu

పండిస్తారు.. విక్రయిస్తారు

పసుపు సాగులో ప్రభుకుమార్ వినూత్న ఆలోచన

కంకిపాడు, న్యూస్‌టుడే

కంకిపాడు మండలం కాసరనేనివారిపాలేనికి చెందిన కాసరనేని ప్రభుకుమార్ (బాబు) సేంద్రియ సాగులో అధిక దిగుబడులు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. 'ఇండియన్ అకాడమీ ఆఫ్ హార్టికల్చరల్ సైన్సెస్' (ఐఏహెచ్ఎస్) సంస్థ గత నవంబరులో బెంగళూరులో నిర్వహించిన 11వ 'ఇండియన్ హార్టికల్చర్ కాంగ్రెస్- 2025'లో ప్రభుకుమార్‌కు ఉత్తమ ప్రగతిశీల, ఔత్సాహిక రైతు పురస్కారం లభించింది.

★ పదేళ్లుగా పసుపు సాగులో పూర్తిగా సేంద్రియ విధానాన్ని ఆయన అమలు చేస్తున్నారు. విత్తనం ఎంపిక నుంచి పసుపు పొడి విక్రయం వరకు ఆయనే చూసుకుంటారు. ఏడాదికి సరాసరిన నాలుగెకరాల్లో సాగు చేస్తారు.

సేంద్రియ సాగులో దిగుబడి తగ్గినా నాణ్యమైన పంట చేతికి వస్తుంది. పసుపు తీత, వంటకం, ఆరబోత, నునుపు చేయడం అయ్యాక

పసుపు తోటలో రైతు ప్రభుకుమార్, హెచ్‌వో హరిచంద్

కొమ్ములను పొడి చేయిస్తారు. సరాసరిన ఎకరాకు పది క్వింటాళ్ల పసుపు పొడిని అర కిలో నుంచి ఐదు కిలోల బరువుండే పొట్లాలు చేయిస్తారు. వీటిని మార్కెట్‌లో విక్రయిస్తారు. సాధారణ పసుపు పొడి ప్రస్తుతం కిలో రూ.200- 300 కాగా ప్రభుకుమార్ రూ.600 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ లెక్కన ఎకరాకు రూ.6 లక్షల మేర ఆదాయం పొందుతున్నారు. పెట్టుబడి, ఖర్చులు పోగా ఎకరాకు రూ.2.5 లక్షల వరకు లాభాన్ని ఆర్జిస్తున్నారు. పసుపు నాణ్యతకు 'కర్క్యుమిన్' శాతాన్ని ప్రామాణికంగా తీసుకుంటారని ఉద్యానశాఖాధికారి హరిచంద్ తెలిపారు. అది సాధారణ రకంలో 4 శాతం లోపు ఉంటే ప్రభుకుమార్ 'ప్రగతి' రకంలో 8- 9 శాతం వరకు నమోదవుతోందని చెప్పారు.

రైతేరాజు

నమ్మకాన్ని పొందాను

సాగులో రెండు, మూడేళ్ల వరకు ఇబ్బందులు ఎదురయ్యాయి. కొన్నిసార్లు సాధారణ ధరకే విక్రయించా. పట్టు వీడకుండా అదే సాగు విధానం కొనసాగించగా వినియోగదారులకు, వ్యాపారులకు నమ్మకం కుదిరింది. దీన్ని వమ్ము చేయకుండా వ్యవసాయం, వ్యాపారం చేస్తున్నాను. - ప్రభుకుమార్

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

ప్రశ్న : క్యాబేజీలోని గుండ్రని హెడ్ రకాలు, సావాయి రకాలు, పూసా డ్రమ్ హెడ్ రకాల గురించి వివరించండి? -కె.రత్తయ్య, రైతు, యండకుదురు

సమాధానం : (1) **గుండ్రని హెడ్ రకాలు :** (ఎ) గోల్డెన్ ఎకర్ : క్యాబేజీ గుండ్రంగా రుతువులో ముందుగా వేసేందుకు అనుకూలం. 60- 65 రోజుల్లో కోతకు వస్తుంది. తల లోపలి భాగం తెల్లగా నాణ్యతగా ఉంటుంది. (బి) ప్రైడ్ ఆఫ్ ఇండియా : క్యాబేజీ పెద్దగా గుండ్రంగా ఉండి 60-80 రోజుల్లో కోతకు వస్తుంది. (సి) కోపన్ హేగన్ మార్కెట్ : దృఢమైన తల కలిగి త్వరగా కోతకు వస్తుంది. (2) **సావాయి రకాలు :** ఇవి పెద్ద గడ్డ కలిగి ముడతలు గల ఆకులు గల క్యాబేజీ రకాలు. ★ డ్రమ్ హెడ్ సావాయి : ఆకులు ఆకుపచ్చగా ముడతలు కలిగి ఉంటాయి. నాణ్యత గల రకం. (3) **పూసా డ్రమ్ హెడ్ రకాలు :** ఇది జపాన్ రకం. తల గట్టిగా ఉండి మధ్యభాగం వెడల్పుగా డోలు వలె ఉంటుంది. దీర్ఘకాలిక రకం. 100- 120 రోజుల్లో కోతకు వస్తుంది.

- వి.మంజువాణి, ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల. -ఘంటసాల, న్యూస్‌టుడే

కంద సాగు... లాభాలు బాగు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే

ఈ ఏడాది కంద సాగు రైతులకు సిరులు కురిపిస్తోంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో సుమారు 33,175 ఎకరాల్లో కంద పంట సాగు చేశారని ఉద్యానశాఖాధికారి మానస తెలిపారు. రావి శివరామకృష్ణ తోట్లవల్లూరులో మెట్ట ప్రాంతంలో 1.70 ఎకరాలు పొలం కౌలుకు తీసుకుని కంద సాగు చేశారు. ఈ ఏడాది తవ్వగా పంట దిగుబడి ఎకరాకు 80 పుట్టీల చొప్పున 1.70 ఎకరాలకు 136 పుట్టీలు రాగా, పుట్టి రూ.6,500కు అమ్మగా రూ.8.84 లక్షలు

పండిన కందను చూపుతున్న రైతు శివరామకృష్ణ

వచ్చాయి. ఖర్చులు రూ.5.10 లక్షలు పోగా, ఆదాయం రూ.3.74 లక్షలు వచ్చిందని రైతు శివరామకృష్ణ తెలిపారు. కంద పంట చాలాసార్లు సాగు చేశామని, ఎప్పుడు పంట అమ్మినా పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చేవి కావని, ఈ ఏడాది కంద రేటు ఉండటంతో కొంతమేర లాభం పొందామని రైతు వివరించారు.

సాగు ఇలా.. : ముందుగా పొలాన్ని దుక్కి దున్ని బోదులు వేశారు. కంద విత్తనం పుట్టి రూ.11,500 ఉండగా.. ఎకరంలో సాగుకు 20 పుట్టీలు పడతాయి. రైతు రూ.2.30 లక్షలు పెట్టి విత్తనం కొని నాటారు. కూలీలు, యూరియా తదితర ఖర్చులు పెట్టారు. చీడపీడలు రాకుండా జాగ్రత్తలు పాటించారు.

పుట్ట గొడుగులు.. భరోసా ఇచ్చాయ్

అవురుపూడి (కూచిపూడి), న్యూస్‌టుడే : చిన్న తరహా కుటీర పరిశ్రమల్లో ఒకటైన పాల పుట్ట గొడుగుల పెంపకంలో కృష్ణా జిల్లా మొవ్వ మండలం అవురుపూడికి చెందిన మేడిశెట్టి ప్రసన్న రాణిస్తున్నారు. చిన్న వయసులో భర్త దూరమైనా ధైర్యంగా ముందడుగు వేసి ఉపాధికి బలమైన పునాది ఆమె వేసుకున్నారు. ఏడేళ్ల కిందట స్త్రీనిధి కింద తల్లి వంగూరి రత్నకుమారితో కలసి చెరో రూ.లక్ష రుణం తీసుకున్నారు. మండల సమాఖ్య నుంచి సామాజిక పెట్టుబడి నిధిగా రూ.1.50 లక్షలు తీసుకుని పుట్ట గొడుగుల పెంపక కేంద్రం ప్రారంభించారు. మొదట్లో పెంపకంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా తట్టుకుని.. సాగులో

మెలకువలు తెలుసుకుని ఆపై జాగ్రత్తలు పాటిస్తూ... ఉత్పత్తులు సాధిస్తున్నారు. నేడు ఖర్చులు పోగా నెలకు రూ.20 వేల వరకు ఆదాయం అందుకుంటున్నారు. గత ఏడాది ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద రూ.5 లక్షల రుణం తీసుకుని సాగు విస్తరించారు. గతంలో విజయవాడ, బెంగళూరు, నరసాపురం వంటి ప్రాంతాలకు మార్కెటింగ్ చేసేవారు. ప్రస్తుతం పరిసర ప్రాంతాల నుంచి వచ్చి పుట్ట గొడుగులు తీసుకెళుతున్నారు. మచిలీపట్నం మార్కెట్‌కూ పంపుతున్నారు. ఇలా ఇంటి పట్టునే ఉండ ఆదాయం ఆర్జిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ఎవరి మీద ఆధార పడకుండా..: నేను మూడు నెలల గర్భిణిగా ఉండగా భర్త మరణించారు. బయట చాలా ప్రాంతాల్లో పని చేసి చాలా ఇబ్బందులు పడ్డాను. నా కాళ్ల మీద నేను నిలబడాలని అలోచించా. విజయవాడలో నాన్న సాయంతో వెళ్లి పుట్టగొడుగుల సాగుపై శిక్షణ పొందా. తర్వాత స్వయం సహాయక సంఘం అందించిన రుణంతో చిన్నపాటి షెడ్డు ఇంటిపై ఏర్పాటు చేసుకుని పాల పుట్ట గొడుగులు సాగు ప్రారంభించా. అంచెలంచెలుగా ఈ రోజు నెలకు రూ.20 వేలు వరకు ఆదాయం వస్తోంది. **- మేడిశెట్టి ప్రసన్న**

ఉద్యోగుల డిమాండ్లపై జాతీయ మహాసభల్లో చర్చిస్తాం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు మహారాష్ట్రలోని శిర్డీలో జరగనున్న అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ మహాసభల్లో ఉద్యోగుల సమస్యలపై

రైల్వేస్టేషన్ వద్ద విద్యాసాగర్, రమణ, ఇతర నాయకులు

చర్చించి, తీర్మానాలు రూపొందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పిస్తామని ఆ సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎ.విద్యాసాగర్, డి.వి.రమణ నేతృత్వంలో దాదాపు 100 మంది నేతల బృందం గురువారం విజయవాడ నుంచి రైలు మార్గంలో శిర్డీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద విద్యాసాగర్ మీడియాతో మాట్లాడారు. సమాఖ్య అధ్యక్షుడు సుభాష్ లాంబా, ప్రధాన కార్యదర్శి శ్రీకుమార్ నేతృత్వంలో జాతీయ మహాసభలు జరగనున్నాయని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 1200 మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఆత్మీయ అతిథులుగా విదేశాల సమాఖ్య ప్రతినిధులు హాజరుకానున్నట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు. సీపీఎస్, ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ, వేతన సవరణలు, లేబర్ కోడ్లు, అంతర్జాతీయ పరిణామాలపై సమావేశాల్లో చర్చించి, పలు తీర్మానాలు చేస్తామన్నారు. సమాఖ్య జాతీయ కార్యవర్గానికి ఈ నెల 26న ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో జాతీయ ఉపాధ్యక్షుడిగా తిరిగి పోటీచేస్తున్నట్లు విద్యాసాగర్ వెల్లడించారు. శిర్డీకి వెళ్లినవారిలో రాష్ట్ర సంఘ ప్రతినిధులు భారతీప్రసాద్, కె.జగదీశ్వరరావు, సుబ్బారెడ్డి, రంజిత్ నాయుడు, మహిళా ప్రతినిధులు జానకి, రాజ్యలక్ష్మి, శాంతిశ్రీ, సరస్వతి, సురేఖ, శివలీల, విజయశ్రీ, లలితాంబ, క్యాపిటల్ సిటీ అధ్యక్షుడు నాగభూషణం, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, నగర శాఖ ప్రతినిధులు ఉన్నారు.

'మోకాళ్లపై యాత్ర చేసినా జగన్‌ను ప్రజలు నమ్మరు'

పటమట, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో జగన్ రాష్ట్ర ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని.. ఇప్పుడు ఆయన పాదయాత్ర కాదు మోకాళ్లపై యాత్ర చేసినా ప్రజలు నమ్మబోరని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. మాజీ సీఎం జగన్ మరోసారి పాదయాత్ర చేస్తానంటూ ప్రకటించడంపై గురువారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో వెంకన్న మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు.

మాట్లాడుతున్న వెంకన్న, పక్కన గురునాథం

సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన సీఎం చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. మంత్రి లోకేష్‌కు పద్మవ్యూహం ఛేదించడం తెలుసునని, అందుకే వైకాపా నేతలు లోకేష్‌ను చూసి భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో అరాచకాలు జరిగాయన్న జగన్ చేసిన ఆరోపణలపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. జగన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని, లేదంటే రానున్న ఎన్నికల్లో వైకాపా ఒక్క సీటుకే పరిమితమవడం ఖాయమన్నారు. సమావేశంలో తెదేపా రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం పాల్గొన్నారు.

మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి

రైల్వే జీఎంకు ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి విజయవాడలోని కృష్ణామిల్క్ యూనియన్ వరకు రైల్వే ట్రాక్ వెంట మురుగునీరు, వర్షపు నీరు పేరుకుపోయే సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఈ మేరకు సికింద్రాబాద్ రైల్ నిలయంలో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్, భాజపా మైలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి నూతలపాటి బాల కోటేశ్వరరావు,

జీఎంకు వివరిస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్

ఇతర నాయకులు అధికారులతో కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ.. కొండపల్లి-విజయవాడ మధ్య కీలకమైన రైల్వే కారిడార్ వెంట శాస్త్రీయ డ్రెయినేజీ వ్యవస్థ, క్రాస్ డ్రెయినేజీ నిర్మాణాలు, ఛానెల్ కనెక్టివిటీ లేకపోవడం వల్ల వర్షాకాలంలోనే కాకుండా చిన్న పాటి వర్షం కురిసినా నీరు నిలిచిపోతుందని తెలిపారు. కొండపల్లి పారిశ్రామిక ప్రాంతం నుంచి సరకు రవాణా అధికంగా ఉండడం ఈ లైన్ వ్యూహాత్మకంగా ఎంతో ప్రాముఖ్యం ఉందని చెప్పారు. విజయవాడ రైల్వే స్టేషన్‌పై పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తావించారు. భవిష్యత్తులో అమరావతి కొత్త రైల్వే లైన్‌కు దగ్గరగా ఉండటం వంటి అంశాలను వివరించారు. వీటిపై నివేదిక సిద్ధం చేసి సంబంధిత విభాగాలతో సంయుక్త తనిఖీ చేపట్టి ప్రజా సౌలభ్యం, లాజిస్టిక్స్ రవాణాను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరగా జీఎం సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సి.ఎ.వో. ఆర్.ఎస్.పి సందీప్ కుమార్ జైన్, డి.జి.ఎం ఉదయనాథ్ కోట్ల, సెక్రటరీ జి.ఎం.మల్లాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము

ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా-534426, ఫోన్: 08829 - 271427

Website: www.dwarakatirumala.org, e-mail: endow-eodtiru@gov.in

సీల్డు మరియు ఈ-టెండరు ప్రకటన

E-103664-REV65-PRSD0MISC/1/2025-G1 తేది: 21-01-2026

శ్రీ స్వామి వారి దేవస్థాన 'ప్రసాదముల తయారీ విభాగము' నందు అవసరమగు రసవర్గములు దేవస్థానము వారి నుండి తీసుకొని కమీషన్ పద్ధతిపై 'పెద్ద లడ్డు, చిన్న లడ్డు, పులిహోర, చక్కెర పొంగలి, వడ' మొదలగు ప్రసాదము శుచిగా, శుభ్రముగా తయారుచేసి కౌంటర్లకు అప్పగించుటకు గాను తేది.01-04-2026 నుండి 31-03-2028 వరకు అనగా రెండు సం॥ల కాల పరిధికి (దేవాదాయ శాఖ పరిధిలో గల సంయుక్త/డిప్యూటీ కమీషనరు క్యాడర్ ఆలయాలలో ప్రసాదముల తయారీ పని కాంట్రాక్ట్ నందు 2 సం॥ల అనుభవము కలిగియున్న కాంట్రాక్టుదారుల నుండి) ఈ-ప్రొక్యూర్‌మెంట్/సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళలో 'ప్రసాదముల విభాగము' వారిని సంప్రదించవచ్చును. www.apeprocurement.gov.in అను వెబ్‌సైట్‌లో తెలుసుకోగలరు. ఫోన్: 99593 86888, 08829 271427. ❖ బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది:23-01-2026 ఉ॥ గం॥ 10.30 ని॥ల నుండి ❖ బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది:05-02-2026 మ॥ 1.00 గం॥ వరకు ❖ టెండరు దారు బిడ్ దాఖలు చేయుటకు ముగింపు తేది:05-02-2026 సా॥ 5.00 గం॥ల లోపు.

శ్రీ యస్.వి. సుధాకరరావు, అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త — సం/- యర్రంశెట్టి భద్రాజీ, కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఎ.సి)

grand VIJAYAWADA BY GRT HOTELS — TENDER NOTICE

Sealed tenders are invited for fixed Annual Rate Contract in the following CATEGORIES to Grand Vijayawada by GRT Hotels. For the period of 12 months commencing from **01-04-2026 to 31-03-2027.**

Vegetables, Exotic Vegetables, Fruits (Indian / Imported), Fresh & Frozen Foods (Mushroom, Green Peas, Corn Items & Fries Items) Sea Food (Fresh & Frozen), IQF Prawns, Milk and Dairy Products, Chicken, Mutton, Egg, Ice Cream, Bakery Products, Charcoal, General & Printing Stationary, Disposable items, Cheese, Cold Cuts, General Cleaning Supplies, Fuel Tins (Solid).

Tender forms are available with Purchase Department

At GRAND VIJAYAWADA BY GRT HOTELS, Pitchaiah Street, Next to SS Convention Centre, DR. Y.V.Rao Hospital Road, Labbipet, Vijayawada 520010.

With a Payment of Rs. 1,000/- is per Category (Non Refundable) Tender Forms are available.

From 23.01.2026 to 31.01.2026 between 10 am to 5 pm.

All FSSAI and GST, MSME Registration copies are mandatory. Need to attach along with Tender form.

Last Date of Submission on 01-02-2026.

For More Details Contact : 91546 80923

చదువు ఇష్టం లేక ఇంటి నుంచి వెళ్లిన బాలుడు

డ్రోన్ సాయంతో కనిపెట్టి అప్పగింత

విజయవాడ(చిట్టినగర్), న్యూస్‌టుడే: చదువుపై ఇష్టం లేక ఇంట్లో నుంచి వెళ్లిపోయిన బాలుడిని డ్రోన్ సాయంతో పట్టుకొని తల్లికి అప్పగించినట్లు విజయవాడలోని కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ చిన కొండలరావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమనేడి దుర్గాదేవి, శివ దంపతులు వించిపేట ఆబోతుపాకల వీధిలో ఉంటున్నారు. వారికి ఒక పాప, ఒక బాబు సంతానం. భర్త ఎలక్ట్రిషియన్‌గా చేస్తుండగా, భార్య దుస్తుల దుకాణంలో పని చేస్తుంది. వారి కుమారుడు కుషాల్ కుమార్ కంకిపాడులో అమ్మమ్మ ఇంట్లో ఉంటూ 5వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులకు వించిపేటలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. ఈనెల 21న ఆడుకునేందుకు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో బాలుడి తల్లి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ.. సిబ్బందితో పాటుగా డ్రోన్ సహాయంతో కుషాల్‌కుమార్‌ను మహంతిపురంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల పక్క వీధిలో తిరుగుతున్నట్లు గుర్తించారు. బాలుడిని పట్టుకుని తల్లికి అప్పగించినట్లు సీఐ తెలిపారు.

బాలుడిని తల్లికి అప్పగిస్తున్న సీఐ చిన కొండలరావు

☛ కుషాల్ కుమార్ బస్టాండ్, రైల్వేస్టేషన్, తదితర ప్రాంతాల్లో తిరుగుతూ ఆకలి తట్టుకోలేక చివరికి 22న సాయంత్రం ఇంటికి వెళ్దామని వస్తుండగా. మహంతిపురంలో పోలీసులకు దొరికాడు. ఆ బాలుడు ఇల్లు చిరునామా తెలియక తప్పిపోవడం కాదని, చదువుపై ఆసక్తి లేక సంక్రాంతి సెలవులు పూర్తికాగానే అమ్మమ్మ ఇంటికి పంపిస్తారని మూడు రోజుల కిందట ఇంట్లో అటకెక్కి దాక్కున్నాడు. కుటుంబ సభ్యులు కంగారు పడి అన్ని చోట్ల వెతికారు. చివరికి ఇంట్లోనే గుర్తించారు. మళ్లీ 21వ తేదీన బయటకు వెళ్లిపోయాడని బాలుడికి సంబంధించిన వారు తెలిపారు.

'ప్రమాదంలో లౌకిక విలువలు'

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : దేశంలో లౌకిక విలువలు ప్రమాదంలో ఉన్నాయని.. సెక్యులరిజం బలహీనపడితే దేశం ప్రమాదంలో పడినట్టేనని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ మహిళా హక్కుల నాయకురాలు సైదా సయ్యద్ హమీద్ హెచ్చరించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో సొసైటీ ఫర్ కమ్యునల్ హార్మోనీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సేవ్ సెక్యులరిజం' సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇది మతాల మధ్య తగాదా కాదని.. రాజ్యాంగం వర్సెస్ మతోన్మాదం అని అన్నారు. అంబేడ్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం మతానికి కాకుండా మానవ గౌరవానికి ప్రాధాన్యం ఇచ్చిందని చెప్పారు. కానీ నేడు మతాన్ని రాజకీయ ఆయుధంగా మార్చి దేశాన్ని విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కులమత ప్రసక్తి లేని వసుధైక కుటుంబంగా బతకాలని కోరారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. మతం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజల మధ్య ద్వేషం, విషం నింపినట్టేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుడు కొలనుకొండ శివాజీ మాట్లాడుతూ.. లౌకికత లేకుండా సమాజంలో శాంతి సాధ్యం కాదన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేడ్కర్) అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళుతూ.. సెక్యులరిజం రక్షణకు నిజమైన కాపలాదారులుగా నిలవాలన్నారు. మాజీ మేయర్ జంధ్యాల శంకర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ.. ఈ దేశం అంబేడ్కర్ రాజ్యాంగం పునాదులపై నిలబడిందని చెప్పారు. దేశ సమైక్యత, సమగ్రతను విచ్ఛిన్నం చేయడం అసాధ్యమన్నారు. కార్యక్రమంలో బ్రైట్ హారిజోన్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.కె.ఎస్.మొహిద్దీన్, సీనియర్ న్యాయవాది అబ్దుల్ మతీన్, డాక్టర్ రహ్మాన్, బాబా హుస్సేనీ, మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సైదా సయ్యద్ హమీద్. వేదికపై శోభనాద్రీశ్వరరావు, రామకృష్ణ తదితరులు

విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

కృష్ణలంక, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం తలెత్తిన ఘటన కృష్ణలంకలో సంభవించింది. అందిన వివరాల ప్రకారం ప్లైవుడ్ దుకాణంలో పనిచేసే సంగనం వెంకటరెడ్డి కుటుంబం 22వ డివిజన్‌లో గంగానమ్మ గుడి వీధిలోని భవనం రెండో అంతస్తులో అద్దెకుంటున్నారు. గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఒక్కసారిగా రిఫ్రిజిరేటర్ ఉంచిన స్విచ్ బోర్డు నుంచి పొగతో కూడిన మంట రావడాన్ని గమనించి కుటుంబ సభ్యులు ఆందోళనతో బయటకు పరుగెత్తారు. నిమిషాల వ్యవధిలో పొగ ఇంటి మొత్తాన్ని చుట్టు ముట్టి ఏసీ, వోవెన్ తదితర గృహోపకరణాలకు మంటలు వ్యాపించడాన్ని గమనించి పరుగున వెళ్లి ఫ్యూజు తీసేశారు. రెగ్యులేటర్‌ను ఊడదీసి గ్యాస్ సిలిండర్‌తో కిందకు చేరుకుని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వెంటనే సిబ్బంది వచ్చి మంటలను పూర్తిస్థాయిలో ఆర్పివేసినప్పటికీ అప్పటికే ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, దుస్తులు కాలి బూడిదయ్యాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం తలెత్తినట్లు భావిస్తున్నామని అగ్నిమాపక శాఖ అధికారులు పేర్కొన్నారు.

కాలిబూడిదైన రిఫ్రిజిరేటర్, ఏసీ

బీఎల్ సంతోష్‌కు ఘన స్వాగతం

గన్నవరం గ్రామీణం: భారతీయ జనసంఘ్ స్థాపించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలో నిర్వహించే జాతీయ మహాసభల్లో పాల్గొనేందుకు భాజపా జాతీయ సంఘటనా ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ గురువారం రాత్రి విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. దిల్లీ నుంచి విమానాశ్రయం చేరుకున్న సంతోష్‌కు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి ఘన స్వాగతం పలికారు. సంతోష్‌తో పాటు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఉన్నారు. అనంతరం రోడ్డు మార్గంలో విజయవాడ వెళ్లారు.

సంతోష్‌కు స్వాగతం పలుకుతున్న మాధవ్, సుజనాచౌదరి తదితరులు

సిద్ధమైన మహాసభల వేదిక

అమరావతిలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలు

ఈనాడు డిజిటల్, అమరావతి : నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) పరిపాలన కార్యాలయం ఏర్పాటుతో బ్యాంకింగ్ సేవలు మెరుగుపడతాయని పీఎన్‌బీ సర్కిల్ హెడ్ పంకజ్‌కుమార్ తెలిపారు. అమరావతిలో పీఎన్‌బీ బ్యాంక్ పరిపాలన కార్యాలయ నిర్మాణానికి సంబంధించి సీఆర్‌డీఏతో గురువారం లీజు ఒప్పందం కుదిరింది. ఒప్పంద పత్రాన్ని ఏపీసీఆర్‌డీఏ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్ రాజు.. పీఎన్‌బీ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా పంకజ్‌కుమార్ మాట్లాడుతూ.. అమరావతిని ఆధునిక ఆర్థిక, పరిపాలన కేంద్రంగా అభివృద్ధి చేయడంలో పీఎన్‌బీ, ఏపీసీఆర్‌డీఏ తమ సహకారాన్ని కొనసాగిస్తాయని చెప్పారు. కార్యాలయం నిర్మాణానికి పీఎన్‌బీ రూ.15 కోట్లు వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు శ్రీకాంత్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

సీఆర్‌డీఏ జాయింట్ డైరెక్టర్ డేవిడ్‌రాజు నుంచి ఒప్పంద పత్రం అందుకుంటున్న బ్యాంకు అధికారులు

'మానవ హక్కుల కమిషన్లు నిర్వీర్యం'

ఉప్పులూరు ఘటనపై న్యాయ విచారణ జరపాలి

ఈనాడు డిజిటల్, అమరావతి : మానవ హక్కుల కమిషన్లు బలంగా ఉంటే ప్రభుత్వాలను నిలదీస్తాయని, కానీ పాలకులు వాటిని నిర్వీర్యం చేస్తున్నారని వక్తలు ఆరోపించారు. ఉప్పులూరులోని కోడి పందేల్లో దళితులపై జరిగిన దాడిపై న్యాయ విచారణ జరపాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం విజయవాడ బాలోత్సవ భవన్‌లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పౌర హక్కుల సంఘం నాయకులు, సుప్రీం కోర్టు న్యాయవాది పి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. బలహీనులకు అండగా ఉండాల్సిన హక్కుల కమిషన్లను ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ.. కూలి డబ్బులు అడిగినందుకు 11 మందిని అర్ధనగ్నంగా తాళ్లతో బంధించి, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు నష్టపరిహారం ఇవ్వడంతో పాటు రక్షణ కల్పించాలని కోరారు. ఈ నెల 27వ తేదీన దళిత, బీసీ, ప్రజాసంఘాలు తోట్లవల్లూరు వెళ్లి బాధితులను పరామర్శించనున్నాయని తెలిపారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు వై.నర్సింహరావు మాట్లాడుతూ.. ఈ ఘటనపై ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇలాంటి దాడులను ఎదుర్కోవడానికి దళిత, ప్రజాసంఘాలు సంయుక్తంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దాడి ఘటన బాధితుడు వల్లూరి సురేష్ మాట్లాడుతూ.. పనికి తీసుకెళ్లి.. డబ్బులు అడిగినందుకు మాపై దాడికి పాల్పడ్డారని వాపోయారు. కొంతమంది తీవ్రగాయాలై నడవలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి వి.సావిత్రి, ఏపీ కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెమెడ క్రాంతికుమార్, జేఏసీ అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజ్, రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

నెక్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

91.9 FM Vijayawada — ఈఎఫ్ఎం కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
నరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

In as is where is Condition. 2024 Hyundai Exter, Reg: AP-40-DB-9763, Sundaram Finance LTD, Vijayawada. ✆ 94409 09780

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

REAL ESTATE

LAND FOR SALE

తారురోడ్డుని ఆనుకుని 4ఎకరాలు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుండి 12కి.మీ. ఇండస్ట్రియల్ జోన్ వీరవల్లి గూడెంకి 1 కి.మీ. 4 ఎకరాలు రూ.5 కోట్లు. సంప్ర: ✆ 83175 28192

TO LET

COMMERCIAL

1600SFt & 1100SFt for Offices in 2nd Floor, Near Hotel Fortune Murali Park MG Road, Vijayawada. ✆ 87904 35283.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+ Room+ Food. ✆: 96005 97690.

Kandasami Kanjivaram Required Exp. Sales Person at Kandasami Kanchipattu Saree Store Poranki, VJA. Minimum Exp: 5 Years. ✆ 99666 99995

Konac Diagnostics VZA looking for Mrkg Exe, B.Sc/ B.Com/ Fresher/ Exp, Attractive pay & incentives OT Asst. Urgently Call. # 84999 01899, 70952 20088.

Ours is a 25 Years Old ISO 9001 Certified Company Engaged in Manufacturing Lubricants, Greases and DEF Requires Male/ Female Helpers to Work in Production Department. Contact us on ✆ 98856 88624, 98856 59330

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

విజయవాడలోని ప్రముఖ విద్యా సంస్థలో వివిధ బ్రాంచ్‌ల నందు టెలీకాలర్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్, క్లాస్‌రూమ్ ఇన్‌ఛార్జ్‌లు, వార్డెన్లు కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ. జీతం. 12000- 25000. ✆ 99486 60855

రెసిడెంటల్ స్టాఫ్ క్రిస్టియన్ ఇన్‌స్టిట్యూట్ విజయవాడ నందు DTP ఆపరేటర్, ఆఫీస్ అసిస్టెంట్, డ్రైవర్స్, సెక్యూరిటీ, కిచెన్ స్టాఫ్, గార్డెనర్స్ కావలెను. ✆ 94936 94989

మ్యారేజ్ సంస్థకు కంప్యూటర్ నాలెడ్జ్ గల ఫిమేల్ ఇన్‌ఛార్జ్ జీతం 20K & లేడీ రిసెప్షనిస్ట్- 15K, డిగ్రీ. అశోక్ నగర్, VJA. ✆ 87905 99799.

విజయవాడలో ఇంటిపనులు చేయుటకు 30 నుండి 40 సం.లోపు ఆడమనిషి కావలెను. ఉచిత వసతి సౌకర్యం కలదు. సంప్ర. ✆ 99494 42255.

బ్యాంకు అనుబంధ సంస్థలో పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. అర్హత: RTD, VRS, టీచర్స్ కావలెను. ✆ 83175 95259.

ఆటోడ్రైవర్ (కారు కూడా నడిపే వారికి ప్రాధాన్యత) గోడౌన్ వర్కర్స్, ఆఫీస్ బాయ్స్ (35 సం॥ల లోపు) విజయవాడలో పని చేయవలెను. సంప్రదించండి. ✆ 93900 83900.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు కంప్యూటర్ అనుభవం గల టెలీకాలర్స్ (లేడీ) &కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ, 2 వీలర్) కావలెను. ✆ 99495 58181, 81215 58181

AMR IndiaLtd. కృష్ణ జిల్లాలో ఫీల్డ్‌అసిస్టెంట్ కావలెను. శాలరీ: 21K & వసతి. అ:10th. ఇంటర్వ్యూ: 23 to 31st, Jan. గుంటూరు. 0863 4051359, 95159 78778.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

బతుకులు రోడ్డుపాలు!

ఈనాడు డిజిటల్, అనకాపల్లి
– న్యూస్‌టుడే, నక్కపల్లి, ఎలమంచిలి గ్రామీణం

అంతవరకు బతుకుబండి సాఫీగానే సాగుతుంది.
కష్టాలు దాటుకుంటూ.. కలలను పంచుకుంటూ..
జీవన ప్రయాణం ముందుకెళ్తుంది.
మీకు నేనున్నానంటూ ఇంట్లో అందరికీ భరోసా ఇచ్చే వ్యక్తి ఓ రోజున బయటకెళ్లి..
ఇక లేడని.. ఎన్నటికీ తిరిగి రాడని తెలిస్తే..
ఆ కుటుంబం వేదన ఏమని చెప్పాలి?
కూలిపోయిన కలలను తిరిగి కూడగట్టుకోవడానికి ఆ కుటుంబానికి జీవితకాలం కావాలి.

రహదారి ప్రమాదాలతో కుటుంబాలు చిన్నాభిన్నం

జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆనందంగా సాగిన ఎన్నెన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేశాయి. ప్రమాదాల కారణంగా అనునిత్యం క్షోభ అనుభవిస్తున్న బాధితుల గాథలు రహదారిపై వాహనం నడిపే ప్రతిక్షణం ఎంత అప్రమత్తంగా ఉండాలో రుజువుచేస్తాయి.

కుటుంబం రోడ్డున పడింది..

దుర్గబాబు చిత్రపటంతో దీనంగా కుటుంబ సభ్యులు

ఎస్.రాయవరం మండలం కోవవాని పాలేనికి చెందిన కోన దుర్గబాబు రోజు వారి కూలీ. ఈయనకు భార్య అమ్మాజీ, ఇద్దరు కుమార్తెలు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి వీరిది. కొన్నేళ్ల క్రితం దుర్గబాబు కూలిపని నిమిత్తం సైకిల్‌పై నక్కపల్లి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా నక్కపల్లి కూడలి సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ ఘటనతో వారి కుటుంబ పరిస్థితి తారుమారైంది. ఆడపిల్లల భారాన్ని అమ్మాజీ తన భుజాలపై వేసుకుని రోజువారి కూలిపనికి వెళ్తుంది. ఈ కుటుంబానికి ఇంతవరకు ఎలాంటి సాయం దక్కలేదు. పిల్లల భవిష్యత్తు కోసం నిత్యం జీవన పోరాటం సాగిస్తోంది తల్లి. ఓ ప్రమాదం.. తమను రోడ్డున పడేసిందని దుర్గబాబు భార్య అమ్మాజీ కన్నీటిపర్యంతమయ్యారు.

మంచానికే పరిమితం

లేవలేని స్థితిలో మంచంపై శామ్యూల్‌రాజు

» నక్కపల్లి మండలం ఉపమాక గ్రామానికి చెందిన గోరింట శామ్యూల్‌రాజ్ వయసు 26 ఏళ్లు. తండ్రి చిన్నతనంలో మరణించగా.. నిరుపేద కుటుంబం కావడంతో అన్నయ్య శ్రీనుతో కలిసి భవన నిర్మాణ పని చేసేవాడు. కొన్నేళ్ల కిందట పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై కాగిత నుంచి ఇంటికి వస్తుండగా, న్యాయంపూడి సమీపంలో బైకు అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు. వెన్నుముక దెబ్బతింది. కుటుంబ సభ్యులు దాదాపు రెండేళ్లపాటు అనేక ఆసుపత్రులకు తిప్పి రూ. 8 లక్షలు అప్పుచేసి వైద్యం చేయించినా పరిస్థితిలో మార్పురాలేదు. ప్రస్తుతం శామ్యూల్‌రాజుకు పింఛను రూ. 15 వేలు అందుతున్నా, మందులకే సరిపోతోంది. ఇతడు లేవలేకపోవడంతో కాలకృత్యాలు, ఇతర పనులన్నీ మంచంపైనే చేయాల్సి వస్తుంది. సోదరుడు శ్రీను, కుటుంబ సభ్యులే సేవలు చేస్తున్నారు. అందరితోపాటు ఆనందంగా గడపాల్సిన శామ్యూల్ బతికినంత కాలం మంచానికే పరిమితం కావడంతో ఇతడితోపాటు కుటుంబం తీరని మనోవేదనకు గురవుతోంది.

ఒంటరైన తల్లి

ఎస్.రాయవరం మండలం ధర్మవరానికి చెందిన గింజల పార్వతి అయిదేళ్ల క్రితం భర్తను కోల్పోయింది. కొడుకు తాతబ్బాయితో ఒక పూరింటిలో నివసిస్తోంది. టైర్ల కంపెనీలో పనిచేస్తున్న అతడి జీతమే ఇంటికి జీవనాధారం. కూతురు పెళ్లికి చేసిన అప్పులు తీర్చుకుని సొంతంగా ఇళ్లు కట్టుకుని పెళ్లి చేసుకోవాలని కొడుకు అచ్యుతాపురంలో ఉద్యోగంలో చేరాడు. రెండు రోజుల క్రితం తాతబ్బాబు విధుల నుంచి తిరుగు ప్రయాణమై.. మరో అరగంటలో ఇంటికి చేరతాడనేలోగా ఎలమంచిలి మండలం లైనుకొత్తూరు శివారు సోమన్నపాలెం ఓ బస్సు ఢీకొని మృతి చెందాడు. రోడ్డు ప్రమాదం అతడి తల్లిని ఒంటరిని చేసింది. చేతికందొచ్చిన కొడుకు తనను అనాథను చేశాడంటూ తల్లి గుండె తల్లడిల్లిపోతోంది.

నన్ను ఒంటరిని చేసింది

దేవరాపల్లి: ఈ చిన్నారి పేరు **యశ్వంత్.** దేవరాపల్లికి చెందిన అర్జున్, గౌరీల కుమారుడు. ఇతడు జన్మించిన ఎనిమిది రోజుల్లోనే తల్లి గౌరీ అనారోగ్యంతో మృతి చెందింది. తన ఆలనా పాలన అంతా తండ్రి అర్జునే చూసుకునేవారు. గ్రామంలోనే ఉంటూ.. కూలీపని చేసుకుటూ చిన్నారిని పెంచుతున్నారు. ఓ రోజూ కూలిపనికెళ్లి తిరుగొస్తుండగా దేవరాపల్లి మండలం ముషిడిపల్లి సమీపంలో రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. దీంతో ఆ చిన్నారి ఒంటరయ్యాడు. ప్రస్తుతం అమ్మమ్మ సమక్షంలో పెరుగుతున్నాడు. విశ్రాంతి తీసుకోవాల్సిన వయసులో ఈ చిన్నారి పోషణ భారం మోస్తూ అమ్మమ్మ అతడిని సాకుతోంది

మమ్మేలు గౌరమ్మ

అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన గౌరీపరమేశ్వరుల జాతరలో భాగంగా గురువారం అమ్మవారిని సారె సమర్పించారు. వివిధ రకాల పిండివంటకాలతో మహిళలు పట్టణంలో ఊరేగింపు నిర్వహించి అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో వేల్పులవీధి గౌరీ పరమేశ్వరుల ఉత్సవకమిటీ ఛైర్మన్ గరికి వెంకటరావు, కార్యదర్శి నానేపల్లి రవికుమార్, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. – **అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే**

మార్కెట్ ధరలపై ప్రజాభిప్రాయ సేకరణ

అనకాపల్లి పట్టణం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్ వాల్యూ రివిజన్ - 2026 ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు తెలిపారు. జిల్లాలోని 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని ప్రాంతాల్లో మార్కెట్ విలువను హేతుబద్ధీకరిస్తామన్నారు. విశాఖ మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) పరిధిలోకి వచ్చే గ్రామాలను అర్బన్‌గా పరిగణిస్తామని చెప్పారు. జిల్లాలో గ్రోత్ పాయింట్స్, కొత్త లేఅవుట్‌లో వచ్చే ప్రాంతాలను గుర్తించి మళ్లీ ప్రతిపాదనలు తయారుచేసి జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా ఉన్న కమిటీ ముందు ఉంచుతామని తెలిపారు. మార్కెట్ విలువపై ఏమైనా అభ్యంతరాలుంటే సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 25లోగా తెలియజేయవచ్చన్నారు.

చలికాలం.. చిన్నారీ జరభద్రం!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

ఎన్టీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు

అనకాపల్లి ఆసుపత్రిలో శ్వాసకోశ బాధిత బాలల వివరాలివీ

తేదీ	బాలలు
19	32
20	36
21	42
22	46

జిల్లాలో ఉదయం, సాయంత్రం వేళల్లో చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. ఈ కారణంగా పిల్లలు త్వరగా అనారోగ్యం బారిన పడుతున్నారు. అనకాపల్లి జిల్లా ఆసుపత్రికి చలిజ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న బాలలు రోజుకు సగటున 20 నుంచి 30 మంది వచ్చేవారు. ఇటీవల కొద్దిరోజులుగా ఈ సంఖ్య 40 దాటుతోంది. అవసరమైన వారిని వార్డులో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

★ చిన్నారులకు చలికాలంలో వచ్చే వ్యాధులతోపాటు ఇతర వ్యాధులను నయం చేయడానికి అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో 20 పడకలతో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు. చలికాలంలో చిన్నారులు శ్వాసకోశ వ్యాధులతోపాటు శరీరంపై దద్దుర్లు, చెవి, కడుపునొప్పి, విరేచనాల బారిన పడుతుంటారని వైద్యులు చెబుతున్నారు. జ్వరంతో వస్తున్న వారికి రక్తపరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నారు.

★ ఎన్టీఆర్ ఆసుపత్రిలో ప్రస్తుతం నలుగురు చిన్నపిల్లల వైద్యులు ఉన్నారు. ఎస్ఎన్‌సీయూలో అప్పుడే పుట్టిన చిన్నారులకు ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా చికిత్స అందిస్తున్నారు. ప్రైవేటుగా ఈ వైద్యానికి రోజూ రూ. వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తుంది. దీంతో పేదలు అప్పులపాలైపోతున్నారు. ఈ కష్టం లేకుండా అనకాపల్లి ఆసుపత్రిలో అన్ని వసతులతో ఆధునిక పరికరాలు సమకూర్చి వైద్యం అందిస్తున్నామని వైద్యులు చెబుతున్నారు. శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్న వారికి వార్డుల్లో మంచాల వద్దకు నేరుగా ఆక్సిజన్ అందించేలా ఆసుపత్రిలో ఏర్పాట్లు ఉన్నాయి. అయితే ఎయిర్ కంప్రెషర్ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడం వల్ల అత్యవసర సమయంలో మాత్రం కేజీహెచ్‌కు పంపాల్సి వస్తోంది.

● **జాగ్రత్తలు అవసరం:** చలిగాలుల్లో పిల్లలను తిప్పొద్దు. శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రులకు వస్తున్న చిన్నారులు పెరుగుతున్నారు. వీరికి తగిన వైద్యం అందిస్తున్నాం. అనకాపల్లి ఆసుపత్రిలో చిన్నారుల వైద్యానికి అన్ని సదుపాయాలు ఉన్నాయి.


– డాక్టర్ నాయక్, చిన్నపిల్లల వైద్య నిపుణులు

అడ్డరోడ్డుకు మరో ఆభరణం

జిల్లాలో కొత్త పోలీస్ డివిజన్!

ఈనాడు డిజిటల్, అనకాపల్లి
– ఎస్.రాయవరం, న్యూస్‌టుడే

అడ్డరోడ్డులోని సర్కిల్ కార్యాలయం

అడ్డరోడ్డు కూడలి కేంద్రంగా జిల్లాలో మరో పోలీస్ సబ్ డివిజన్ రానుంది. దీంతో ఈ శాఖ సేవలు మరింత విస్తృతం కానున్నాయి. అడ్డరోడ్డు కేంద్రంగా ఇటీవల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కాగా.. అక్కడే పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారులు సవివర ప్రణాళిక నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసి హోంశాఖకు పంపారు. అతిత్వరలో దీనికి అనుమతులు రానున్నట్లు సమాచారం.

★ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. పారిశ్రామిక అవసరాలు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలన్న ఉద్దేశంతో అడ్డరోడ్డు కేంద్రంగా నూతన రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసింది. పోలీసు శాఖకు సంబంధించి జిల్లాలో ఇప్పటికే అనకాపల్లి, పరవాడ, నర్సీపట్నం సబ్‌డివిజన్లు ఉన్నాయి. పెరుగుతున్న అవసరాల మేరకు కొత్త డివిజన్ ఏర్పాటు జరుగుతోంది. పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలోని కోటవురట్ల, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లోని పోలీస్ స్టేషన్లు కొత్త డివిజన్ పరిధిలోకి రానున్నాయి.

★ పాయకరావుపేట నియోజకవర్గంలో జాతీయ రహదారితోపాటు సమీపాన నర్సీపట్నం రోడ్డు, తుని రైల్వే స్టేషన్లు ఉన్నాయి. మరోవైపు ఇప్పటికే అడ్డరోడ్డు, పాయకరావుపేట ప్రముఖ వాణిజ్య ప్రాంతాలుగా మారాయి. దీంతో భద్రత, నేర నియంత్రణరీత్యా ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసు సిబ్బంది, బందోబస్తు అవసరం ఎక్కువగా ఉంటోంది. ఫలితంగా నర్సీపట్నం డీఎస్పీ తరచూ నక్కపల్లికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో అడ్డరోడ్డులో నూతన డీఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేస్తే నర్సీపట్నం కార్యాలయంపై ఒత్తిడి తగ్గడంతోపాటు పాయకరావుపే' నియోజకవర్గంలో పోలీసు సేవలు మెరుగుపెరిగే అవకాశం ఉంటుందని ఉన్నతాధికారులు యోచిస్తున్నారు.

ఏకీకృత సర్వేకు బాలారిష్టాలు

సర్వర్ మొరాయింపుతో అడ్డంకులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ఏకీకృత సర్వే ముందుకు సాగడంలేదు. ఆరంభం నుంచీ సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించడానికి కుటుంబ స్థితిగతులు, అవసరాలు తెలుసుకునేలా సర్వే చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామ వాలంటీర్ల ద్వారా చేపట్టిన సర్వే మ్యాపింగ్‌లో అనేక తప్పులు దొర్లడంతో అర్హత ఉన్నప్పటికీ చాలా మంది పథకాలకు దూరమయ్యారు. ఈ లోపాలను సరిదిద్ది అర్హులందరూ లబ్ధి పొందేలా తలపెట్టిన సర్వే బాలారిష్టాలను అధిగమించడం లేదు.

★ ప్రతి కుటుంబం నుంచి 20 రకాల సమాచారం సేకరించేందుకు సర్వే ప్రారంభించారు. గతేడాది డిసెంబరులోనే ముహూర్తం పెట్టినా యాప్ అందుబాటులోకి రాక కొద్ది రోజులపాటు జాప్యం జరిగింది. ప్రస్తుతం సర్వర్ సమస్యతో ఒక్కో కుటుంబం వివరాలు అప్‌లోడ్ చేసేందుకు గంట నుంచి రెండు గంటలు పడుతోంది. తొలుత నిర్ణయించిన ప్రకారం ఈ నెల 12 నాటికి పూర్తి కావాలి. సాంకేతిక ఇబ్బందుల దృష్ట్యా ఫిబ్రవరి 10 వరకు గడువు పొడిగించారు.

★ యాప్‌లో సిబ్బంది ధ్రువపత్రాలు స్కాన్ చేసి వివరాలు నమోదు చేస్తున్నారు. కుటుంబ సభ్యుల పేర్లు, ఆధార్, చరవాణి నంబరు వివరాలు తీసుకుంటున్నారు. ఆస్తుల వివరాలు, గ్యాస్, వాహనాలు, విద్యార్హత, కులం, మతం, ఉపాధి తదితర సమాచారం సేకరిస్తున్నారు.

కుటుంబ యజమాని నుంచి వివరాలు సేకరిస్తున్న సచివాలయ సిబ్బంది

★ నర్సీపట్నం మున్సిపాలిటీలో సుమారు 20 వేల కుటుంబాల వివరాలు సర్వేలో నమోదు చేయాల్సి ఉంది. సర్వర్ సమస్యతో ఇప్పటికి వెయ్యి కుటుంబాల్లోపే పూర్తయిందని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. జిల్లాలోని చాలా మండలాల్లో సర్వే ఒక శాతానికి మించి పూర్తి కాలేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎంపీడీవోలు తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

ముహూర్తం కుదిరినట్టే..

స్టీల్‌ప్లాంటు శంకుస్థాపనపై సీఎం ప్రకటనతో ఉత్సాహం

నక్కపల్లి, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంటు ఏర్పాటుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. దీని శంకుస్థాపనపై స్వయంగా ముఖ్యమంత్రే కీలక ప్రకటన చేయడంతో జిల్లా వాసుల్లో ఉత్సాహం నెలకొంది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటు కానున్న భారీ పరిశ్రమ ఈ స్టీల్‌ప్లాంటే కావడం విశేషం. దాదాపు ఏడాది కాలంగా సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేశ్ ఈ పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించారు. అవసరమైన భూముల కేటాయింపులో భాగంగా నక్కపల్లి మండలాన్ని

స్టీల్‌ప్లాంటుకు కేటాయించిన భూమి

సూచించగా, దీనికి పరిశ్రమ యాజమాన్యం అంగీకారం తెలిపింది. ఇక్కడ తొలి విడతలో 2020 ఎకరాలను కేటాయించడం, దీనికి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రస్తుతం రూ. 60వేల కోట్లతో పనులు చేపడుతుండగా, ప్లాంటును 2029నాటికి అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

› మంత్రి అనిత జిల్లా అధికారులతో సమన్వయం చేస్తూ స్థానిక రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టారు. భూములు తీసుకున్న ప్రాంతాల్లో నిర్వాసితులకు సంబంధించి ప్యాకేజీ ఖరారు చేయడంతోపాటు, ఇప్పటికే పునరావాస కాలనీని కేటాయించారు. అక్కడ మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా అధికారులు పనులు చేయిస్తున్నారు.

› మరోవైపు రెండో విడత కింద మరో 3200 ఎకరాలను సేకరించడానికి చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించిన కార్యాచరణ జరుగుతోంది. దీనిపట్ల రైతులనుంచి భిన్న స్పందన ఉంది. ఇది అందుబాటులోకి వస్తే మరో రూ. 75 వేల కోట్లతో ప్లాంటును విస్తరించనున్నారు. రెండు విడతలుగా రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ప్లాంటు ఏర్పాటు కానుంది.

ఈ క్రమంలోనే దీని ఏర్పాటుకు రాష్ట్రం తరఫున అవసరమైన అనుమతులు ఇవ్వడం, క్యాబినెట్‌లో తీర్మానం అన్నీ చకచకా జరిగిపోయాయి. మరోవైపు కేంద్రం నుంచి రావల్సిన అనుమతులను రప్పిస్తున్నారు. దీన్ని వీలైనంత వేగంగా ఏర్పాటు చేయించేందుకు అధికార యంత్రాంగానికి ప్రభుత్వం లక్ష్యాలు నిర్దేశించింది. మరోవైపు సంబంధిత ప్రతినిధులు ఇప్పటికే పలుమార్లు భూములు పరిశీలించారు. ప్లాంటు నిర్మాణం జరిగే ముఖ్య ప్రాంతాలన్నింటిలోనూ ఇటీవలే మట్టి పరీక్షలు చేయించి సంతృప్తి వ్యక్తం చేశారు.

›› తొలి విడత పనులను మొదలు పెట్టడానికి వీలుగా వచ్చే నెల రెండో వారం తర్వాత శంకుస్థాపన చేయడానికి నిర్ణయించినట్లు దావోస్‌లో సంస్థ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో సీఎం చంద్రబాబు ప్రకటించడం అన్ని వర్గాల్లోనూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కంపెనీ ఏర్పాటైతే దీని ద్వారా భారీ ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి.

మార్కెట్‌ను ముంచెత్తిన టమాటా

ఎలమంచిలి, న్యూస్‌టుడే: మార్కెట్‌లో టమాటా ధర ఒక్కసారిగా పడిపోయింది. నిన్న, మొన్నటివరకు కేజీ రూ. 50 పలికింది. స్థానికంగా పండే పంట మార్కెట్‌కి రావడంతో ఒక్కసారిగా రూ. 15కి పడిపోయింది. ఈ ఏడాది ధర బాగుందన్న ఆశతో అధిక విస్తీర్ణంలో సాగుచేసిన రైతులు దిగజారిన ధరతో డీలా పడ్డారు. జిల్లాలో ఎలమంచిలి, చోడవరం, పాయకరావుపేట, పెందుర్తి, అనకాపల్లి నియోజకవర్గాల్లో ఎక్కువ మంది రైతులు టమాటా సాగు చేస్తున్నారు. అన్నిచోట్లా పంట ఒకేసారి మార్కెట్‌కి రావడంతో ధర ఒక్కసారిగా పతనమైంది. ఇతర రాష్ట్రాలనుంచి సరకు దిగుమతిని పూర్తిగా నిలిపివేశారు. రైతుకు కేజీ రూ. 12 మించి ధర లభించడం లేదు. కోతకూలి, ఎరువుల ఖర్చు, రవాణా ఛార్జీలు, ఆశీలు పోనూ ఏమీ మిగలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ★ మార్కెట్ అన్ని రకాల కూరగాయల ధరలు బాగా తగ్గాయి. స్థానికంగా పంటలు దిగుబడికి రావడంతో కేజీ రూ. 100కి విక్రయించే చిక్కుడు కాయలు కిలో రూ. 30కి అమ్ముతున్నారు. బీర కేజీ రూ. 80 నుంచి రూ. 40కి తగ్గింది. వంకాయలు, బెండకాయలు, ఉల్లిపాయలు ఇలా అన్నిరకాల ధరలు బాగా తగ్గాయి.

25 నుంచి ట్రాఫిక్ మళ్లింపు

విశాఖపట్నం: ఈనెల 25 నుంచి 31 వరకు బీచ్‌రోడ్డులో నిర్వహించే పలు కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు సీపీ శంఖబ్రత బాగ్చీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆటోల రాకపోకలపైన నిషేధం ఉంటుందన్నారు. విశాఖ ఉత్సవ్ జరిగే రోజుల్లో భీమిలి బీచ్‌రోడ్డు మీదుగా భారీ వాహనాలకు అనుమతి ఉండదన్నారు. 25న ఉదయం 9 గంటలకు ఏయూలో నిర్వహించే ముగ్గుల పోటీలకు హాజరయ్యే మహిళల వాహనాలను ఏయూ బి-గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. 29 నుంచి 31 వరకు వీఎంఆర్‌డీఏ సెంట్రల్ పార్క్‌లో నిర్వహించే ఫ్లవర్ షోకు హాజరయ్యే వారంతా వాహనాలను ఫుడ్‌కోర్ట్ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు.

ఒక్కబస్సూ రాదే!

ఎలమంచిలి ఆర్టీసీ కాంప్లెక్స్ గురువారం జాతరను తలపించేలా ప్రయాణికులతో నిండిపోయింది. ట్రాఫిక్ రద్దీ కారణంగా బస్సు సర్వీసుల మధ్య సమయం తగ్గిపోయి ఒకేసారి అన్నీ వచ్చి వెళ్లిపోతున్నాయి. దీంతో కొన్నిసార్లు బస్సులు రావడానికి గంటల సమయం పడుతోంది. ఈ కారణంగా ప్రయాణికుల నిరీక్షణ బాగా పెరిగింది. కాంప్లెక్స్ ఆవరణతో పాటు ప్లాట్‌ఫాం ప్రదేశం అంతా నిండిపోవడంతో ఇలా బయటకు వచ్చి నిరీక్షిస్తున్నారు. **– ఎలమంచిలి, న్యూస్‌టుడే**

సంస్కృతిని ప్రతిబింబించేలా అనకాపల్లి ఉత్సవ్

29, 30 తేదీల్లో మూడుచోట్ల నిర్వహణకు ఏర్పాట్లు

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయకుమార్, పంచకర్ల రమేష్‌బాబు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అనకాపల్లి ఉత్సవ్ ఈనెల 29, 30 తేదీల్లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో గురువారం ముగ్గురు ఎమ్మెల్యేలతో కలిసి ఉత్సవ్ ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కొండకర్ల ఆవ, తిక్కవానిపాలెం, అనకాపల్లిలో.. మూడుచోట్ల ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. జిల్లా సంస్కృతి, సంప్రదాయం, తెలిసేలా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గాయకులు రామ్ మిరియాల, సునీత సంగీత కార్యక్రమాలు ఉంటాయన్నారు. డీఆర్వో సత్యనారాయణ పాల్గొన్నారు.

★ సమీక్ష అనంతరం ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. తొలిసారిగా అనకాపల్లి ఉత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. 29న ఉదయం 9 గంటలకు కొండకర్ల ఆవలో మంత్రులు, అతిథుల సమక్షంలో ఉత్సవాలు ప్రారంభిస్తారన్నారు. మూడు గంటలకు ముత్యాలమ్మపాలెం బీచ్‌లో, సాయంత్రం ఆరు గంటలకు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభం అవుతాయన్నారు. కొండకర్ల ఆవలో ఏటికొప్పాక లక్కబొమ్మలు, కుండలు, వలలు ,పెయింటింగ్, అల్లికలు, వెదురుతో కళాకృతులు తయారీపై స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు రోజులుపాటు ఆవలో పిల్లలకు ఉచిత బోట్‌రైడ్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. నూకాంబిక దేవాలయం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు కార్నివాల్‌లా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

★ గణతంత్ర దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వేడుకలు నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అధికారులు చేనేత, సంప్రదాయ వస్త్రధారణలో వేడుకలకు హాజరు కావాలని కోరారు.



(c) eenadu

మత్స్యకారులపై కేరళ విద్యార్థుల అధ్యయనం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మత్స్యకారుల జీవన విధానంపై కేరళలోని కొల్లం జిల్లాకు చెందిన అమృత విద్యాపీఠం విద్యార్థులు గురువారం నుంచి అధ్యయనం ప్రారంభించారు. వీరి జీవన స్థితిగతులపై సర్వే కూడా చేస్తున్నారు. ఫిబ్రవరి మూడో తేదీ వరకు రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో వీరి అధ్యయనం, సర్వే కొనసాగనుంది. జిల్లాలో తంతడ వాడపాలెంలో వీరు అధ్యయనం చేస్తున్నారు. విద్యాపీఠం డీన్ భవానీరావు ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులు మత్స్యకారుల జీవన విధానంతోపాటు సామాజిక స్థితిగతులు, జీవనోపాధి, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలపై పరిశీలన చేస్తున్నారు. తుపాను సమయాల్లో వీరి రక్షణకు ఉన్న అవకాశాలు, తాగునీరు, మౌలిక వసతులు తెలుసుకొనున్నారు. సముద్రంలో విలువ ఆధార ఉత్పత్తులు గుర్తించడంతోపాటు ఒక్కో గ్రామానికి 40మందిని ఎంపిక చేసి వారికి అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు. స్కూల్ ఆఫ్ సోషల్ అండ్ బిహేవియర్ సైన్స్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు చేపట్టారు. సర్వే నివేదికను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారుల తోపాటు విశ్వవిద్యాలయానికి విద్యార్థులు అందివ్వనున్నారు.

తంతడి-వాడపాలెం తీరంలో పర్యటిస్తున్న కేరళ విద్యార్థుల బృందం

మహిళా సంఘాలకు స్వల్పవడ్డీకే అధిక రుణాలు

మునగపాక, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల ద్వారా అధికంగా రుణాలు అందజేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్టు మేనేజరు రమణ కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఈ-నారీ యాప్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల సీఆర్‌పీలకు గ్రామైక్య సంఘాల అధ్యక్షులకు మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిబిరాన్ని గురువారం రమణ సందర్శించారు. డిజిటల్ లావాదేవీల నిర్వహణపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వసంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్యాంకు లింకేజి జిల్లా ప్రాజెక్టు అధికారి కుమారస్వామి, వెలుగు ఏపీఎం బాలరాజు, సీసీలు వేణు, శ్రీను, నాగమణి, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రమణ

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

హైదరాబాద్ ప్రధాన శాఖ

ఆర్‌బివిఆర్ రెడ్డి హాస్టల్ క్యాంపస్, 4-1-36, హనుమాన్ టేక్డీ, అబిడ్స్ సర్కిల్, హైదరాబాద్-500 001. టెలిఫోన్: + 91 40 23465101, 02, 03. మొబైల్: +91 7993316549 ఇ-మెయిల్: hydera@bankofbaroda.com

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 6(2) & 8(6) క్రింద విక్రయ నోటీసుకు ముందు ప్రకటన ("ముందస్తు అమ్మకం ప్రకటన")

రుణగ్రహీత/ గ్యారంటర్లు/ తనఖాదారుగ్రస్తులు	చిరునామా
మెసర్స్ వివిఆర్ఎస్ ఎంటర్‌ప్రైజెస్	ఇంటి నెం.4-13-205, హుడా సాయి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్-500070.
శ్రీ శానంపూడి వెంకటేశ్వర రెడ్డి	ఇంటి నెం.4-13-205, హుడా సాయి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్-500070.
శ్రీ శానంపూడి విజయ నిర్మల	ఇంటి నెం.4-13-205, హుడా సాయి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్-500070.

రిఫ: సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI చట్టం, 2002) యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) మరియు /లేదా రూల్ 8(6) క్రింద నోటీసు.

ఫైనాన్సింగ్ SARFAESI చట్టం, 2002 రూల్‌లోని సెక్షన్ 13(2) క్రింద మరియు రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ బ్యాంక్ ఆఫ్ బరోడ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసులో తెల్పిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(లు)/ గ్యారంటర్లు: **మెసర్స్ వివిఆర్ఎస్ ఎంటర్‌ప్రైజెస్ (యజమాని: శ్రీ శానంపూడి వెంకటేశ్వర రెడ్డి) - రుణగ్రహీత, శ్రీ శానంపూడి వెంకటేశ్వర రెడ్డి (గ్యారంటర్) మరియు శ్రీ శానంపూడి విజయ నిర్మల (గ్యారంటర్)**ను కోరుతూ 29.01.2024 తేదీనాటి డిమాండ్ నోటీసును జారీ చేశారు.

రుణగ్రహీత(లు)/ గ్యారంటర్లు/కార్పొరేట్ గ్యారంటర్లు సదరు మొత్తాన్ని చెల్లింపుటలో విఫలమైనందున, రూల్స్‌లోని రూల్ 4 మరియు/ లేదా రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తి/ ఆస్తులను (ఇక మీదట సదరు ఆస్తులుగా పేర్కొనబడును) లాంఛనప్రాయంగా **23.05.2024**న స్వాధీనపర్చుకున్నారు. SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(4)క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు సదరు ఆస్తుల అమ్మకం ద్వారా బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు ప్రతిపాదిస్తున్నారు. బ్యాంకుకు ఛార్జి చేయబడిన/ తనఖాపెట్టబడిన సెక్యూర్డు ఆస్తులు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదికన", ఇ-వేలం నోటీసు తేది నుండి 30 రోజులు** ముగిసిన తర్వాత ఏరోజైనా ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయని గమనించగలరు. ఇ-వేలం ద్వారా ఆస్తిని వేలం వేయడానికి బ్యాంక్ నిర్ణయించినప్పుడు మీకు విడిగా బహిరంగ ఇ-వేలం నోటీసు పంపబడును.

రుణగ్రహీత(లు)/గ్యారంటర్ల నుండి **08.01.2024** నాటికి బ్యాంకుకు ఉన్న బకాయి **రూ.48,29,100/- (నలభై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల ఒక వంద రూపాయలు మాత్రమే) + 25.01.2024 నుండి వడ్డీ మరియు ఛార్జీలు** సదరు ఆస్తులను విక్రయించడం ద్వారా రాబట్టుకోబడునని మీరు గమనించగలరు. మీచే నిర్వహించబడిన సెక్యూరిటీ/ ఫైనాన్షియల్/ గ్యారంటీ ఒప్పందం మేరకు ఈ నోటీసులో తెల్పిన మొత్తాలను మీరు చెల్లించవల్సిందిగా విజ్ఞప్తి.

సెక్యూర్డ్ అసెట్స్/ తనఖాపెట్టిన వివరాలు
స్థిరాస్తుల వివరం
ఆస్తి పేర్కొలు

ఐటమ్ 1: విశాఖపట్నం జిల్లా, మునగపాక మండలం, వెంకటాపురం గ్రామంలోని సర్వే నెం.లు 257/1, 6, 7, 287/2ఎ, 2బి, 2సి మరియు 288/1లో 368.33 చ.గజాల విస్తీర్ణపు ప్లాట్ నెం.82 యావత్తు యొక్క న్యాయోచిత తనఖా. ప్లాట్ నెం.82కి సరిహద్దులు: **ఉత్తరం:** 40' లేఔట్ రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం.83, **తూర్పు:** ప్లాట్ నెం.81, **పడమర:** 40' లేఔట్ రోడ్.

(వినయ్ శంకర్ ఇర్కల్)
ప్రదేశం: హైదరాబాద్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ & అధీకృత అధికారి

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

ఎస్.రాయవరం: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ధర్మవరం - అగ్రహారం ఉన్నత పాఠశాలలో గురువారం 'నా దేశం నా ఓటు', 'ప్రజాస్వామ్యంలో పౌరుల ఓటు హక్కు' అనే అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఎంఈఓ కర్రి శ్రీరామ్మూర్తి పరిశీలించారు.

బ్యాటర్ల జోరు.. బౌలర్ల హోరు

● ఈఎస్ఎల్ 'నార్త్ ఆంధ్రా' స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు

శ్యామలాసెంటర్, రాజానగరం (రాజమహేంద్రవరం) న్యూస్‌టుడే: ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రాస్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్లు విజయభేరి మోగించాయి. మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో జరుగుతున్న ప్రాంతీయ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి (జూనియర్స్, సీనియర్స్ విభాగాలు) 8 జట్లు తలపడ్డాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ జట్టు క్రీడాకారుల ఇన్నింగ్స్ ప్రతి ఒక్కరిని ఉత్సాహపరిచింది. లోకేష్ 49, దుర్గాప్రసాద్ 42 పరుగులు చేశారు. బౌండరీలు, సిక్సర్లతో మోత మోగించారు.

జూనియర్స్ విభాగంలో విజేత ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం) జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘా స్వరూప్, జీజీయూ కులపతి సత్యనారాయణ రాజు, ప్రొ.వీసీ.రాజు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తదితరులు

సిక్కోలు జయకేతనం

జూనియర్స్ విభాగం

ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం), విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌జేయూకేటీ జట్టు 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత విశాఖ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌జేయూకేటీ జట్టు 6 వికెట్ల నష్టానికి 177 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో లోకేష్ 33 బంతుల్లో 49 చేసి, ఒక్క పరుగు దూరంలో అర్ధసెంచరీ కోల్పోయాడు. దుర్గాప్రసాద్ 22 బంతుల్లో 42 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విజయం సాధించడానికి దోహదపడ్డాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టును శ్రీకాకుళం బౌలర్లు 98 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ జట్టులో హేమసుందర్ 20, బాలభద్ర 19, నరేష్ 17 పరుగులు చేశారు. ఆర్‌జేయూకేటీ క్రీడాకారుడు దుర్గాప్రసాద్ బౌలింగ్‌లోనూ రాణించి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే దుర్గాప్రసాద్ (42 పరుగులు, 3 వికెట్లు)

ట్రోఫీ అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (విశాఖపట్నం) క్రీడాకారులు

గీతం అదరహో

సీనియర్స్ విభాగం

ఎంవీజీఆర్ (విజయనగరం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గీతం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతం జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంవీజీఆర్ జట్టు 42 పరుగులకే ఆలౌటై పరాజయం పాలయ్యారు. గీతం వర్సిటీ బౌలర్లు మణికంఠ 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ప్రద్నేష్ సాయి 3 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అతను బ్యాటింగ్‌లోనూ 12 పరుగులు చేశాడు.


ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో విజేతలు గీతం డీమ్డ్ యూనివర్సిటీ(విశాఖ) జట్టు క్రీడాకారులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే ప్రద్నేష్‌సాయి (3 వికెటు, 12 పరుగులు)

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఎంవీజీఆర్ (విజయనగరం) జట్టు క్రీడాకారులు

సామాజిక సేవలో 'ఈనాడు'ది చెరగని ముద్ర

అటు సామాజిక సేవ.. ఇటు క్రీడాపోటీల నిర్వహణలో 'ఈనాడు' చెరగని ముద్ర వేసుకుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ పేర్కొన్నారు. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి జీజీయూ కులపతి కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడారన్నారు.. ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ద్విచక్రవాహనం బహుమతిగా అందజేస్తారన్నారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొ.వీసీ.కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
FM Partner: ఈ FM Mee FM
Organised by ఈనాడు

కార్మికులను తరలిస్తున్న గూడ్స్ ఆటోల స్వాధీనం

అచ్యుతాపురం: అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలిలోని పరిశ్రమలకు వలస కార్మికులను తరలిస్తున్న వాహనాలను ఎస్సై సుధాకరరావు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం తనిఖీచేశారు. పది వాహనాలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. గూడ్స్ ఆటో ప్రయాణిస్తూ జార్ఖండ్‌కు చెందిన వలస కార్మికుడు మృతిచెందిన సంఘటనపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టిపెట్టడంతో తనిఖీలు ముమ్మరమయ్యాయి. గూడ్స్ ఆటోలో ప్రయాణికులు కనిపిస్తే భారీ అపరాధ రుసుంతోపాటు కోర్టుకు వెళ్లాల్సి ఉంటుందని పోలీసులు హెచ్చరించారు.

స్వాధీనం చేసుకున్న గూడ్స్ వ్యాన్లు, ఆటోలతో ఎస్సై సుధాకరరావు

తప్పిన పెను ప్రమాదం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఎస్.రాయవరం మండలం గోకులపాడు సమీపంలో గురువారం తెల్లవారుజామున అంబులెన్స్ అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకరికి స్వల్ప గాయాలు కాగా, ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు. తమిళనాడులోని వెల్లూరు నుంచి విశాఖపట్నానికి అంబులెన్స్‌లో రోగిని తీసుకువెళ్తుండగా, గోకులపాడు వద్ద ముందు రెండు చక్రాలు ఊడిపోయి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ సమయంలో అంబులెన్స్‌లో రోగి, బంధువులు ఉన్నారు. వీరిలో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి, అంబులెన్స్‌ను అడ్డురోడ్డు సర్కిల్ కార్యాలయానికి తరలించారు.

కాలువలో బోల్తాపడిన అంబులెన్స్

వాహనం నడపడంలో అప్రమత్తతే శ్రీరామరక్ష

పాయకరావుపేట: వాహనం నడపడంలో అప్రమత్తతే శ్రీరామరక్షగా నిలుస్తుందని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు వెంకటరావు అన్నారు. శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో ఎన్‌హెచ్ఏఐ ఆధ్వర్యాన రహదారి భద్రతపై విద్యార్థులు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. రహదారిపై నిర్దేశించిన వేగంతో ప్రయాణించాలని పేర్కొన్నారు. అతివేగం అనర్థాలు తీసుకువస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎస్సై మహమ్మద్ అలీ, నాగేశ్వరరావు, సత్యరాజు, శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న ఎంవీఐ వెంకటరావు

25 నుంచి ఐద్వా జాతీయ మహాసభలు

కశింకోట, న్యూస్‌టుడే: ఐద్వా 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.డి.వరలక్ష్మి కోరారు. జాతీయ సభలను పురస్కరించుకుని కశింకోటలో గురువారం పతాకావిష్కరణ చేశారు. ఈనెల 25వ తేదీ నుంచి 28 తేదీవరకు హైదరాబాదులో నిర్వహించే సభలకు మహిళలంతా భారీగా హాజరుకావాలన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	140	135
లైవ్	167	155
డ్రెస్డ్	242	280
స్కిన్‌లెస్	276	290

27న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 27న బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపడుతున్నారని యూనియన్ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాండ్రేగుల హరికృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని యూనియన్ బ్యాంకు వద్ద గురువారం ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. హరికృష్ణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎనిమిది లక్షల మంది వివిధ బ్యాంకుల ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటారన్నారు. 2024 మార్చిలో కుదిరిన వేతన ఒప్పందం మేరకు వారానికి అయిదు రోజుల పనిదినాలు తప్పనిసరిగా కల్పించాలన్నారు. ఈ సమ్మెలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్‌కు చెందిన తొమ్మిది సంఘాల ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటారన్నారు. బ్యాంకు ఉద్యోగులు భవానీ, శిరీషా, సౌమ్య, మాలతి, ఆదారి రాము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUILDING CONSTRUCTION

Your Dream Home built with quality from Planning to Finishing. Areas: Atchuthapuram, Yellamanchili& Parawada. 9885824528.

REAL ESTATE

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

N-E Corner House for Sale (Cellar+G+1) 121 Sq.yrds. Good Residential area at Veduravada Atchuthapuram. ✆ 9885824528.

N A D

E/F 120 Sq.yds. Individual Houses for Sale in Yellapuvanipalem, Near Vimannagar, NH-5, Opp. to Airport. ✆ 7398312345.

VZM ROAD

విజయనగరం కార్పొరేషన్ పరిధిలో 150 SQYDS VMRDA అప్రూవడ్ స్థలంలో ఇండివిడ్యువల్ ఇల్లు సైట్+2BHK హౌస్ 38లక్షలు మాత్రమే 90% బ్యాంకులోన్‌తో అమ్మబడును. ✆ 8247755114.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 8 KM దూరంలో కోనాడ బీచ్‌రోడ్‌కు అనుకొని కోస్టల్ కారిడార్‌కు సమీపంలో గజం రూ॥ 12,000/- VMRDA అప్రూవుడ్. బ్యాంక్‌లోన్. ✆ 8883375999.

LEASE/ RENT

GENERAL

Chinamushidiwada VUDA Layout (BRTS 500 Meters) 1900 Sft. G-Floor Lease/ Rent. Off./ Education/ Godowns etc. 9948521798.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room +Food. ✆: 9600597690.

Wanted Branch Manager & Vice President & Sr. Vice President for a reputed Real Estate & Construction Company. Salary + Comm. Contact: 8374373299.

Req Admin & Wealth Managers only for Rtd Govt & Pvt & VRS, LIC, Navy & Army Part/Full sal: 30k. Ph: 9704923618, 7207713145.

Wanted Courier Pickup & Delivery Boys for International & Domestic Couriers in Parawada & Vizag Areas. Ph: 9966052040

Wanted Male Admin Incharges, Marketing Staff and Female Telecallers (Must be Married). Qualification Any Degree, Age Limit: 25 to 45 Years. Salary: 12000/- to 22000/-. Working Location: Master Minds College, Vizag, Contact: 8008557071, 9248722267.

Hiring Manager Automotive experience, Team Management with Customer Skills & Sales. ✆ 8790593333.

WALK IN INTERVIEW
ORA MOTORS PVT. LTD. 2-Wheeler
Balaji Nagar, Siripuram, Visakhapatnam
Branch Manager (M),
Team Ledear (M),
Inventory Incharge (M),
Front Ofc (F)
Job Locations:
✦ Vizag City, Madhurawada, Gajuwaka,
✦ Qly: Inter Above
✦ Exp: Minimum 1 Year
Age Limit: 18 to 45 Years
Contact: 92810 43702

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పురు॥ కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు / హౌస్‌వైవ్స్‌కి ప్రాధాన్యత. ఫిక్స్‌డ్ శాలరీ + కమీషన్. Ct: 8885866999.

ఇంటర్ Age 18-40 మా NGO ద్వారా నిరుద్యోగులు వైజాగ్‌లో ఫ్రీగా ప్రభుత్వ సర్టిఫికేట్ & స్టైఫండ్‌తో &15k-18k జీతంతో మెడికల్ జాబ్స్ ✆7036571263.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. స్త్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ వైజాగ్ బ్రాంచి కొరకు. ఫోన్: 9989997766.

M/F విశాఖ పరిసర ప్రాంతాలలో ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు కావలెను. జీతం: 10,000 to 25K స్త్రీలకు ప్రాధాన్యత. Ph: 8500864347.

ప్రముఖ కార్పొరేటు సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది తక్షణమే కావలెను. రిటైర్డ్/ VRS / ప్రైవేట్/ గృహిణులు /నిరుద్యోగులకు సదావకాశం. ✆ 9676595920.

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసా కల్గిన ఆడ కేర్ టేకర్ కావలెను. జీతం+ భోజనం+ ఉచిత వసతి ✆ 9246998571, 9246999571

ఫంక్షన్ హాళ్లలో సెక్యూరిటీ గార్డులు, హౌస్‌కీపింగ్ & డ్రైవర్లు పర్మినెంట్‌గా కావలెను. ఇంటర్వ్యూలు జనవరి - 23 & 24 తేదీలలో. Cont: 9281091866/ 9281091861.

SECURITY GUARDS

వైజాగ్ సిటీలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడి సెక్యూరిటీ గార్డ్స్. జీతం: 25,000/-, 32,000/-. PF, ESI. ✆ 6300071128.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా : (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ మరియు బ్రాంచి ఆఫీస్: తుని. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

శ్రీ యన్.నాగేశ్వరరావుకి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధన 9(1) & 8(6) ప్రకారం స్థిరాస్తుల విక్రయానికి ఈ-వేలం విక్రయ నోటీసు.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత మరియు హామీదారు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని, "ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో" మరియు "ఏమి ఉంటే అది" ప్రాతిపదికన **05.03.2026** నాడు ఉదయం **11.00** గంటల నుండి మధ్యాహ్నం **01.00** గంట వరకు విక్రయించబడును. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వారు రుణగ్రహీత/హామీదారు(ల)కు జారీ చేసిన **19.08.2024** తేదీనాటి డిమాండ్ నోటీసు తేదీ ప్రకారం ఉన్న బాకీ **19.08.2024** తేదీనాటికి **రూ.43,70,779/-** మరియు **20.08.2024** నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

అగ్రిమెంట్ నెం. TUNIBTF2205310001

రుణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:
1) నీలికుండి శ్రీనివాసరావు, తండ్రి: నాగేశ్వరరావు, వైష్ణవి ఎలక్ట్రికల్ & శానిటరీ బిజినెస్, డి.నెం.3-33, తిమ్మాపురం-531083, యస్.రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా.
2) M/s.వైష్ణవి ఎలక్ట్రికల్ & శానిటరీ తరపున యజమాని: నీలికుండి శ్రీనివాసరావు, తండ్రి: నాగేశ్వరరావు, బిజినెస్ చిరునామా: డి.నెం.1-143/08-26, యన్‌హెచ్-16 ప్రక్కన, పెదగుమ్ములూరు-531083, యస్.రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా. నివాస చిరునామా: డి.నెం.3-33, తిమ్మాపురం-531083, యస్.రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా.
3) నీలికుండి అశ్వనీ, భర్త: శ్రీనివాసరావు, డి.నెం.3-33, తిమ్మాపురం-531083, యస్. రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా.
4) యన్.నాగేశ్వరరావు, తండ్రి: కొండయ్య, కన్‌స్ట్రక్షన్ బిజినెస్, డి.నెం.3-33, తిమ్మాపురం-531083, యస్. రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లా.

స్థిరాస్తి వివరణ
అనకాపల్లి జిల్లా, నక్కపల్లి సబ్-జిల్లా, యస్.రాయవరం మండలం, తిమ్మాపురం గ్రామ పంచాయతీ మరియు గ్రామము, 3వ వార్డు, రేవు పోలవరం నుండి ఎడమవైపు పోవు రోడ్డు, పాత యస్.నెం.115, సమీప డి.నెం.3-45, న్యూ యస్.నెం.115/13 నందు య॥ 0.10 సెంట్లులో య॥ 0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్స్ లేదా 193.6 చ॥గ॥ లేదా 161.462 చ॥మీ॥ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** గోర్జ, **దక్షిణం:** రేవుపోలవరం నుండి పోవు రోడ్డు, **పడమర:** యన్.రాజు యొక్క స్థలము, **ఉత్తరం** : గోర్జ.
ఆస్తిపై ఉన్న రుణభారాలు: ఏమీ లేవు.

అగ్రిమెంట్ నెం.	ఆస్తి రిజర్వ్‌ధర	EMD మొత్తము:	బిడ్ పెంపుదల మొత్తం	EMD చెల్లింపు విధానం	వేలం తేదీ	EMD చెల్లించడానికి చివరి తేదీ	ఆస్తి తనిఖీ తేదీ.
TUNIBTF2205310001	రూ.52,27,200/- (అక్షరాల యాభై రెండు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల రూపాయలు మాత్రమే)	రూ.5,22,720/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ఇరవై రూపాయలు మాత్రమే)	రూ. 25,000/-	డిడి రూపంలో "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట తీయవలెను	05.03.2026	04.03.2026	03.03.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటి కోసం M/s.శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, కాంటాక్ట్ పర్సన్: **శ్రీ గౌరవ్ నంబూదిరి ఫోన్: 9833922941,** ఈమెయిల్: శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అథరైజ్డ్ ఆఫీసర్, **ఓ.కృష్ణకుమార్, ఫోన్: 7416293294** నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు.

ఎటువంటి కారణం చూపకుండా ఏవైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనల కోసం https://eauctions.Samil.in/home లేదా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లోని https://www.shriramfinance.in/auction లింక్‌ను చూడగలరు.

గమనిక: NCLT, చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడింది అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి, పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

ప్రదేశము: కాకినాడ, తేది: 22.01.2026 సం/-అధీకృత అధికారి

(c) eenadu

అనకాపల్లి
• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు
రాజా: రాజాసాబ్, వెంకటేశ్వర: భర్త మహాశయులకు విజ్ఞప్తి, సత్యనారాయణ స్క్రీన్1: అనగనగా ఒకరాజు, స్క్రీన్2, పర్తిసాయి, రామచంద్ర: మన శంకర వరప్రసాద్‌గారు, షిర్డిసాయి: నారీనారీ నడుమమురారి
అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: మన శంకర వరప్రసాద్‌గారు స్క్రీన్-2: నారీనారీ నడుమమురారి

దుకాణాల్లో పోలీసుల తనిఖీలు
పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని విద్యాసంస్థల సమీపంలోని దుకాణాల్లో గురువారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్‌లో భాగంగా ఎస్సై అలీ, అనకాపల్లి ఈగల్ బృందం ఆధ్వర్యంలో పాన్‌షాపుల్లో తనిఖీలు చేశారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని పేర్కొన్నారు. గంజాయి, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే 1972 టోల్‌ఫ్రీ నంబరుకు తెలియజేయాలని సూచించారు.

తగ్గని పండగ రద్దీ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పండగ రద్దీ ఇంకా తగ్గలేదు. తుని రైల్వేస్టేషన్ గురువారం ప్రయాణికులతో కిటకిటలాడింది. జన్మభూమి, సింహాద్రి, రత్నాచల్ రైళ్ల బోగీలు జనంతో కిక్కిరిశాయి. బోగీలు నిండిపోవడంతో రైలెక్కేందుకు వీరంతా నానాపాట్లు పడ్డారు. రత్నాచల్‌లో అడుగు పెట్టేందుకు సైతం వీలులేని విధంగా ఉంది. కొంతమంది రైలెక్కలేకపోయారు.

సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ
మునగపాక: చెరువు కాలువ ప్రాంతంలో మండల పరిషత్తు నిధులు రూ. అయిదు లక్షలతో సామాజిక భవనం నిర్మాణానికి ఎంపీటీసీ మాజీ సభ్యుడు టెక్కలి పరశురామ్ గురువారం భూమిపూజ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు సూరిశెట్టి రాము, వార్డు సభ్యుడు బొడ్డేడ అప్పలనాయుడు, ఆడారి గణేష్, బొడ్డేడ రామారావు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
Under the instructions of my client **M/s. SHRIRAM FINANCE LIMITED, ANAKAPALLI Branch, Anakapalli District,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. MINDI ATCHUTHRAMA GATI NAIDU** S/o M Someswara Rao by keeping the below mentioned schedule property as Security by way of Registered Mortgage. As such if any one has any claims, charges, mortgages, Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices, otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULES OF THE PROPERTY

(Property covered under document No.1355/2018 'B' Schedule)

Erstwhile Visakhapatnam District, presently Anakapalli District, Sabbavaram Sub-District, Anakapalli Mandalam, Golagam Gram panchayat S.No.74-15 an extent of Ac.0.09 cents, S. No.76-22 an extent of Ac.0.10 cents, S. No.76-23 an extent of Ac.0.10 cents and S. No.76-25 an extent of Ac.0.09 cents totaling Ac.0.38 cents converted for non-agriculture purpose are bounded by:

Item no.01: S. No.74-15 an extent of Ac.0.09 cents or 435.6 sq. yards or 364.216 sq. meters of vacant land is bounded by:
EAST : Passage; **SOUTH** : Gedda; **WEST** : Land of Mindi Tatalu; **NORTH** : Land of Karri Venkata Nageswara Rao

Item no.02: S. No.76-22 an extent of Ac.0.10 cents or 484 Sq. yards or 404.68 sq. meters of vacant land is bounded by:
EAST : Land of Mindi Atchuthrama Gati Naidu; **SOUTH** : Land of Mindi Atchuthrama Gati Naidu; **WEST** : Land of Pudi Kasulamma; **NORTH** : Land of Mindi Appala Naidu

Item no.03: S. No.76-23 an extent of Ac.0.10 cents or 484 Sq. yards or 404.68 sq. meters of vacant land is bounded by:
EAST: Land of Boddapu Manikyam; **SOUTH**: Land of Medisetti Ramu; **WEST**: Gedda; **NORTH**: Land of Mindi Atchuthrama Gati Naidu

Item no.04: S. No.76-25 an extent of Ac.0.09 cents or 435.6 sq. yards or 364.216 sq. meters of vacant land is bounded by:
EAST : Land of Mindi Siva Kumar; **SOUTH**: Land of Boddapu Manikyam; **WEST** : Land of Mindi Atchuthrama Gati Naidu; **NORTH** : Land of Koribilli Easwara Appa Rao

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments,
Behind Rythu Bazar, Seethammadhara,
Visakhapatnam-13.
VISAKHAPATNAM **Mobile No.9885166648**
Dt.22.01.2026. **Mail: sreenivaskoduri@gmail.com**

నత్తకు పోటీగా.. తాబేలుకు దీటుగా..

సీతారాంపురం రోడ్డు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: గ్రామస్థుల రహదారి కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం లక్షలాది రూపాయలు కేటాయించింది. అయితే పనులు చేయడంలో జాప్యం వారందరికీ శాపంలా మారింది. మండలంలోని సీతారాంపురం గ్రామానికి జాతీయ రహదారి నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు రోడ్డును తారురోడ్డుగా మార్చేందుకు రూ. 60 లక్షలు మంజూరు చేశారు. ఈ పనులకు గతేడాది అక్టోబరు 8న నాయకులు ఎంతో ఉత్సాహంగా శంకుస్థాపన చేశారు. రెండు నెలల్లో పూర్తవుతుందని అంతా ఆశించారు. అయితే నాలుగు నెలలు కావొస్తున్నా పనుల్లో ఏమాత్రం పురోగతి కనిపించడం లేదు. మొదట్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలు తొలగించి రోడ్డు చదును చేశారు. దీనికి రెండు నెలల సమయం తీసుకున్నారు. ఆ తర్వాత రోడ్డును తవ్వేశారు. నల్లపిక్క పైకి తేలింది. దీన్ని కొద్దిగా చదును చేసి వదిలేశారు. నెల దాటుతున్నా ఇంకా పనులు చేపట్టలేదు. దీంతో రాళ్లు పైకి తేలిన రోడ్డుపై నడిచేందుకు వీలుండటం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇక ఆటోలు, ద్విచక్ర వాహనచోదకుల పరిస్థితి మరీ ఘోరంగా మారింది. రోడ్డు పక్కన ఉన్న మట్టిపై నెమ్మదిగా ప్రయాణిస్తున్నారు. ఒక్కోసారి గ్రావెల్‌పై వెళుతూ అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కిలోమీటరు పొడవైన రోడ్డు పూర్తి చేసేందుకు నెలల తరబడి పనులు చేయడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దుమ్ము.. ధూళితో అవస్థలు
రాంబిల్లి, న్యూస్‌టుడే: నాబార్డు నిధులు రూ. మూడు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రాజకోడూరు, అప్పారాయుడుపాలెం రహదారులపై నీటిని పిచికారీ చేయకపోవడంతో దుమ్ము, ధూళి రేగి వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. 3.6 కిలోమీటర్లు నిడివిగల రాజకోడూరు రహదారిని రూ. రెండు కోట్లు, కిలోమీటరు దూరం ఉన్న అప్పారాయుడుపాలెం రహదారిని రూ. కోటితో అభివృద్ధి చేస్తున్నారు. ఈ రెండు రహదారులపై రెండు పొరల నల్లపిక్క, సిమెంటు, రాతి ఇసుక వేసి రోలింగ్ చేశారు. రహదారి నిర్మాణ పనుల్లో కార్మికులు సంక్రాంతికి వెళ్లిపోవటంతో పనులు జరగలేదు. ఈ రెండు మార్గాల్లో దుమ్ము, ధూళి ఎగరకుండా నీటిని పిచికారీ చేయాల్సి ఉంది. అయితే ఏదో మమ అన్నట్లు నీటిని పిచికారీ చేస్తున్నారు. పంచాయతీరాజ్ ఎలమంచిలి సబ్ డివిజన్ డీఈ వీరభద్రరావు వద్ద ప్రస్తావించగా రోజూ నీటితో తడుపుతున్నామని చెప్పారు. గుత్తేదారులు, కార్మికులు పండక్కి వెళ్లడంతో పనులు ఆగాయని చెప్పారు. కొద్ది రోజుల్లో బీటీ (తారు) నిర్మించే పనులు చేపడతామని చెప్పారు. బీటీ పూర్తయితే వాహనచోదకులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.

అప్పారాయుడుపాలెం రహదారి ఇలా..

సమస్యలపై వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే
లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలోని రింగు రోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం వివిధ వర్గాల ప్రజల నుంచి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వినతులు స్వీకరించారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఎప్పుడూ అన్ని వర్గాలకు అండగా ఉంటుందన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పనులు అడ్డగింత
నక్కపల్లి, న్యూస్‌టుడే: చందనాడ వద్ద జరుగుతున్న మట్టి పరీక్షల పనులను స్థానికులు అడ్డగించారు. ఇక్కడి ఎస్సీ కాలనీ వద్ద యంత్రాలతో మట్టిని తవ్వి పరీక్షలు చేస్తున్నారు. కాగా తమ భూములకు సంబంధించి పరిహారాలు చెల్లించలేదని, సమస్య పరిష్కరించేంత వరకు పనులు చేయొద్దని కాలనీ వాసులు స్పష్టం చేశారు. పనులు జరుగుతున్న యంత్ర వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. తమ సమస్య పరిష్కరించిన తర్వాతే పనులు చేసుకోవాలన్నారు. దీంతో పనులు నిలిచిపోయాయి.

ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం
అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి గోవింద శంకర్ తెలిపారు. తిమ్మరాజుపేటలో యూరియా కోసం రైతులు ఆందోళన చేయడంతో స్పందించిన అధికారులు గురువారం గ్రామంలో పర్యటించారు. అత్యవసరంగా 267 యూరియా బస్తాలను పంపిణీకి సిద్ధం చేయడంతోపాటు రైతులతో మాట్లాడారు. వేలిముద్రలో పడలేదని మూడు రోజులుగా యూరియా ఇవ్వకుండా తిప్పుతున్నారని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, రాము, బుద్ధ రంగారావు, నాగేశ్వరరావు, పోలార్పు నాగరాజు, తౌడుబాబు పాల్గొన్నారు.

ఎలమంచిలి గ్రామీణం: రైతులు సొంతంగానే ఈ-పంట నమోదు చేసుకోవచ్చని మండల వ్యవసాయాధికారి మోహనరావు పేర్కొన్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్‌ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. సోమలింగపాలెంలో గురువారం రైతులతో వారి చరవాణుల్లో యాప్ డౌన్‌లోడ్ చేయించారు. ప్రతి రైతు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు
పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపురం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతు పనుల కారణంగా శ్రీరాంపురం, ఎస్.నర్సాపురం, పాల్తేరు, పెదరామభద్రపురం, కేశవరం, గజపతినగరం, వెంకటనగరం, కుమారపురం తదితర గ్రామాల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు గ్రామీణ ఏఈ అప్పారావు తెలిపారు. ఉదయం ఏడు నుంచి 10 గంటల వరకు కోత ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక మండలం వెంకటాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు నిలుపుదల చేస్తున్నామని ఈపీడీసీఎల్ డీఈ మురళీకృష్ణ తెలిపారు. విద్యుత్తు తీగలపై కొమ్మలు తొలగిస్తామన్నారు. వ్యవసాయ రంగానికి సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నరేంద్రపురం పాలసంఘం అధ్యక్షుడిగా నాగేశ్వరరావు

రమాకుమారితో నాగేశ్వరరావు

అచ్యుతాపురం: మళ్లవరం శివారు నరేంద్రపురం పాల సంఘం అధ్యక్షుడిగా చందక నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. సొసైటీ సభ్యులైన పాడి రైతులంతా గురువారం సమావేశమై ఇతన్ని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నాగేశ్వరరావు విశాఖ డెయిరీ డైరెక్టర్ రమాకుమారిని కలిసి ఆమెను సత్కరించారు.

సక్రమంగా పంపిణీ పింఛను చేయాలి
పాయకరావుపేట, న్యూస్‌టుడే: పింఛను పంపిణీ సక్రమంగా నిర్వహించాలని డీఆర్‌డీఏ అధికారులు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో పింఛను పంపిణీ అధికారులకు జూమ్ సమావేశం నిర్వహించారు. ఐవీఆర్ ఎస్‌లో పంపిణీపై ఫిర్యాదులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. కొంతమంది పింఛనుదారుల నుంచి నగదు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని వివరించారు. ఎంపీడీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

WALK-IN INTERVIEW
NCL GROUP
NAGARJUNA RMC
NCL Industries Limited, a leading Building Materials Manufacturing Company is looking for suitable candidates for its Ready Mix Concrete (RMC) Division.
Sales Assistants – Ready Mix Concrete (RMC)
• Location : Tallapalem
Qualification: 10th / Intermediate with preferably Min. 2yrs. Experience in Sales / any work experience. Two wheeler is mandatory.
Interested Candidates may walk-in for interview at the below mentioned venue, along with resume, Certificates and a photograph.
Date: 23.01.2026 (Friday)
Time: 10.00 am to 5.00 pm
Venue: Nagarjuna RMC
Sy.No.208/1, Ugginapalem, Near Parawadapalem Bus Stop, Kasimkota(M), Anakapalli - 531031
Contact No. 9121709494 / 9133330238
mail bio-data to careers@nclind.com
Scan the QR code for location details.
NCL INDUSTRIES LIMITED

జన్మదిన శుభాకాంక్షలు
మా గురువర్యుల ఆశీస్సులతో
శ్రీమతి & శ్రీ కొణతాల నీలిమ భాస్కర్ గారు
GVMC స్టాండింగ్ కమిటీ మెంబర్ & 80వ వార్డు కార్పొరేటర్
గవరపాలెం, అనకాపల్లి
అభివృద్దే మీ అజెండాగా - విలువలతో కూడిన నాయకులుగా నిజమైన అభివృద్ధికి పునాదివేసి అందరి మన్ననలు అందుకున్న 80వ వార్డు కార్పొరేటర్
శ్రీమతి కొణతాల నీలిమ భాస్కర్ గార్కి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
అనకాపల్లి జీవీఎంసీ 80వ వార్డులో కార్పొరేటర్‌గా మీరు అందించిన అభివృద్ధి కార్యక్రమాలు
• హర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) పల్లపువీధి బంగ్లా వద్ద 10 పడకల హాస్పటల్ నిర్మాణం - సుమారు రూ. 1.10 కోట్లు
• సంతబైల స్మార్ట్‌సిటీ ప్రాజెక్ట్‌లో ప్రైమరీ స్కూల్ + అంగన్‌వాడి బిల్డింగ్ నిర్మాణం - సు॥ రూ. 1.20 కోట్లు
• సంతబైల సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం సు॥ రూ. 20 లక్షలు
• సంతబైల సచివాలయ బిల్డింగ్ నిర్మాణం సు॥ రూ. 50 లక్షలు
• 15వ ఫైనాన్స్‌లో 1000 కె.ఎల్ వాటర్ ట్యాంకు నిర్మాణం - సు॥ 7.50 కోట్లు
• సంతబైలలో జీవీఎంసీ స్థలంలో కాంపౌండ్‌వాల్ నిర్మాణం-సు॥ రూ. 20 లక్షలు
• నూకాంబికా అమ్మవారి టెంపుల్ వద్ద "సి.సి" రోడ్లు నిర్మాణం - సు॥ రూ. 20 లక్షలు
• ఎన్.టి.ఆర్. కాలనీలో "సి.సి" రోడ్లు నిర్మాణం - సు॥ రూ. 40 లక్షలు
• కొత్తపేట రామాలయం రోడ్ నిర్మాణం - సు॥ రూ. 20 లక్షలు
• కర్రి పైడయ్య గారి వీధి మరియు బుద్ద రామదాసు గారి వీధిలో "సి.సి" రోడ్లు నిర్మాణం - సు॥ రూ. 20 లక్షలు
• రాజుపాలెం హైవే నుండి వల్లూరు వరకు బి.టి. రోడ్ నిర్మాణం - సు॥ రూ. 2.65 కోట్లు
• అనకాపల్లి హైవే 'వై' జంక్షన్ నుండి సూర్యనారాయణ స్వామి గుడి వరకు బి.టి. రోడ్ నిర్మాణం - సు॥ రూ. 3 కోట్లు
• అనకాపల్లి హైవే 'వై' జంక్షన్ బి.టి రోడ్ డివైడర్ మరియు లైటింగ్ నిర్మాణం - సు॥ రూ. 50 లక్షలు
• బి.టి. రోడ్ల గుంతలు పూడ్చివేత దపదపాలుగా - సు॥ రూ. 40 లక్షలు
• ఎరుకువానిపాలెంలో 'సి.సి. రోడ్లు - సు॥ రూ. 20 లక్షలతో
• వల్లూరులో 70 లక్షలతో (ఎం.పి. నిధులు) మహిళా సాధికారిక భవనం మరియు జీవీఎంసీ నిధులు 20 లక్షలతో నిర్మాణం మొత్తం - సు॥ రూ. 90 లక్షలు
• వాటర్ సప్లై పైప్‌లైన్స్ నిర్మాణం - సు॥ రూ. 35 లక్షలు (గవరపాలెంలో కొన్ని వీధులకు 30 సంవత్సరాల తాగునీటి సమస్యలకు పరిష్కారం)
• వార్డులో ఎలక్ట్రికల్ రింగ్‌పోల్స్ మరియు ఎలక్ట్రికల్ లైట్స్ 100 మరియు హైమాక్స్ లైట్స్ - సు॥ రూ. 50 లక్షలు
ఈ కార్యక్రమాలు చేయడానికి సహకరించిన మీ నాయకులకు, మీ కార్యకర్తలకు మీ శ్రేయోభిలాషులకు, మీ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదములు
కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో మీరు ప్రాణాలకు తెగించి ఎంతో మందిని కాపాడి, మీ సేవా నిరతిని చాటుకున్నారు. మీరు అందించిన సేవలకు మా ప్రత్యేక ధన్యవాదములు.
మీ ఆత్మీయ కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

గ్రామాల్లో వైభవంగా తీర్థాలు

లాలంకోడూరులో మహిళలు, బాలికల కోలాటం

రాంబిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని లాలంకోడూరులో గురువారం లాలం ఎరికిరెడ్డినాయుడు తీర్థం వైభవంగా జరిగింది. జిల్లావ్యాప్తంగా తరలివచ్చిన జనంతో గ్రామంలో రహదారులన్నీ నిండిపోయాయి. మహిళల కబడ్డీ పోటీలు, కోలాటం, సాంస్కృతిక నృత్యాలు, జానపదకళల ప్రదర్శనలు జరిగాయి. దివంగత తెదేపా సీనియర్ నేత లాలం భాస్కరరావు కుటుంబం నిర్వహించే ఈ ఉత్సవంలో వేలాది మందికి అన్న సమారాధన ఏర్పాటు చేశారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, జిల్లా పరిషత్తు మాజీ ఛైర్‌పర్సన్ లాలం భవాని, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్‌కుమార్ తదితరులు ఎరికిరెడ్డి నాయుడు, ఆదమ్మ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కబడ్డీ పోటీలు ఏర్పాటు చేశారు. క్రీడాకారులను తాతయ్యబాబు, చలపతిరావు పరిచయం చేసుకున్నారు. రసవత్తరంగా సాగిన ఈ పోటీల్లో వైజాగ్ వారియర్స్, నెల్లిమర్ల, గాజువాక జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. విజేత జట్లకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు, తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్, జనసేన నియోజకవర్గ నాయకుడు లాలం చందు, మాజీ సర్పంచులు లాలం సత్యప్రసాద్, లాలం రమేశ్ పాల్గొన్నారు.

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మర్రిపాలెం, భట్లపూడి గ్రామాల్లో సీతారాముల తీర్థం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమ, అరటిగెలలతో ఆలయానికి తరలివచ్చి మొక్కులు చెల్లించారు. సీతారాములను ప్రత్యేకంగా పూలదండలతో అలంకరించారు. భజన చెట్టుకు పూజలు చేసి దీపాలు వెలిగించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. మహిళల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలెంలో బెండుపూడి సాధు తీర్థం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాధు విగ్రహానికి గ్రామస్థులు పూజలు చేయడంతోపాటు భక్తిగీతాలు ఆలపించారు. బంధుమిత్రులు, గ్రామస్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి తీర్థంలో పాల్గొన్నారు. సర్పంచి మారిశెట్టి లక్ష్మీకాంతం, సూర్యనారాయణ, ఉప సర్పంచి సీతారామ్, కూటమి నాయకులు కాండ్రేగులు సూర్యనారాయణ, జోగినాయుడు ప్రత్యేక పూజలు చేశారు.

కోటవురట్ల, న్యూస్‌టుడే: కైలాసపట్నం శివారు రాజగోపాలపురంలో గురువారం ఆంజనేయస్వామి తీర్థం ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు, నాయకులు బహుమతులు అందజేశారు. ఆంజనేయస్వామి ఆలయానికి, పుర వీధులు ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలంకరణ ఆకట్టుకుంది. ఆలయ సమీపంలో భారీగా బాణసంచా కాల్చారు.

భక్తిశ్రద్ధలతో సారె ఊరేగింపు
నక్కపల్లి, న్యూస్‌టుడే: రమణయ్యపేటలో గురువారం నిర్వహించిన గోదాదేవి సారె ఊరేగింపు భక్తిశ్రద్ధలతో సాగింది. స్థానికులు నెలరోజులపాటు గ్రామంలో మేలుకొలుపు నిర్వహించారు. భోగి రోజున గోదా కల్యాణం జరిపారు. దీనికి సంబంధించి గురువారం సారె ఊరేగించారు. వివిధ రకాల మిఠాయిలు తెచ్చి వీధుల్లో ఊరేగించి రామాలయంలో సమర్పించారు.

రమణయ్యపేటలో సారె ఊరేగింపు

జన్మదిన శుభాకాంక్షలు
మా గురువర్యుల ఆశీస్సులతో..
మానవసేవే మాధవసేవగా భావించి, కష్టంలో తనను నమ్మివచ్చిన వారికి చేయూతనందిస్తూ... అభివృద్ధే ధ్యేయంగా సేవలందిస్తున్న సౌమ్యశీలి, చిరుదరహాసి, విద్యాకుసుమం
శ్రీమతి కొణతాల నీలిమ గారు
GVMC స్టాండింగ్ కమిటీ మెంబర్ & 80వ వార్డు కార్పొరేటర్, గవరపాలెం, అనకాపల్లి
శ్రీమతి కొణతాల నీలిమ భాస్కర్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
అనకాపల్లి GVMC 80వ వార్డు అభివృద్ధి పనులు ప్రభుత్వ అనుమతి పొంది, మొదలుపెట్టడానికి సిద్ధంగా ఉన్నవి.
☛ 80వ వార్డు సాయి బృందావన కాలని రోడ్స్ & డ్రైన్స్ సు॥ ₹ 2 కోట్లు
☛ రవీంద్రభారతి స్కూలు ప్రక్కన డ్రైన్ సు॥ ₹ 50 లక్షలు
☛ వార్డులో లేబర్ ఆఫీస్ లైన్‌లో CC రోడ్లు కొరకు సు॥ ₹ 20 లక్షలు
☛ కుమారస్వామి టెంపుల్ దగ్గర నుండి కేంబ్రిడ్జి స్కూల్ వరకు డ్రైన్ సు॥ ₹1 కోటి
☛ కేంబ్రిడ్జి స్కూల్ దగ్గర మద్దాల చక్రవర్తి ఇంటి ముందున్న CC రోడ్ కొరకు సు॥ ₹ 20 లక్షలు
☛ సాయి బృందావనం కాలనీ & కేంబ్రిడ్జి కాన్వెంటు దగ్గర H.D. పైపులైన్ నిర్మాణం కొరకు సు॥ ₹ 20 లక్షలు
☛ కేంబ్రిడ్జి స్కూల్ రోడ్‌లో H.D. పైప్‌లైన్ నిర్మాణం కొరకు సు॥ ₹ 15 లక్షలు
☛ మినీ వాటర్ ట్యాంకులు రిపేర్స్ కొరకు సు॥ ₹ 12 లక్షలు
☛ తాడి ఏరియాలో న్యూ పైప్‌లైన్స్ కొరకు సు॥ ₹ 25 లక్షలు
☛ పెదబాయిగూడెంలో డ్రైన్ నిర్మాణం కొరకు సు॥ ₹ 10 లక్షలు
☛ దోబి కాలనీలో కళ్యాణ మండపం కొరకు సు॥ ₹ 1 కోటి
☛ NTR కాలనీ నుంచి కర్రివాని కాలనీకి డ్రైన్ కొరకు సు॥ ₹ 1 కోటి
☛ గౌరీ కాలనీలో B.T. రోడ్ నిర్మాణం కొరకు సు॥ ₹ 50 లక్షలు
☛ వల్లూరులో స్మశాన వాటిక & B.T. రోడ్, కాంపౌండ్‌వాల్ కలిపి సు॥ ₹ 50 లక్షలు
☛ గొర్లివానిపాలెం స్మశానవాటిక & కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు సు॥ ₹ 20 లక్షలు
☛ గొర్లివానిపాలెంలో 17 CC రోడ్లు కొరకు సు॥ ₹ 1 కోటి
☛ రాజుపాలెం సూర్యదేవాలయం గ్రౌండ్‌లో కళ్యాణ మండపం కొరకు సు॥ ₹ 50 లక్షలు
☛ రాజుపాలెంలో స్మశానవాటిక కాంపౌండ్‌వాల్, షెడ్, CC రోడ్ కలిపి సు॥ ₹ 70 లక్షలు
☛ ఎరుకువానిపాలెం స్మశానవాటికకు కాంపౌండ్‌వాల్ కొరకు సు॥ ₹ 20 లక్షలు
☛ నూకాంబికా అమ్మవారి టెంపుల్ నుండి సంతబైల వరకు డ్రైన్ నిర్మాణం కొరకు సు॥ ₹ 50 లక్షలు
☛ వార్డులో అంగన్‌వాడీలకు టాయిలెట్స్ నిర్మాణం కొరకు సు॥ ₹ 10 లక్షలు
ఇంతటి అభివృద్ధికి సహకరించిన నాయకులకు, అధికారులకు, మా వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు
GVMC 80వ వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు కుటుంబ సభ్యులు

నట్టల నివారణ మందులు వేయించండి
అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మేకలు, గొర్రెలు, పశువులకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా వేయించాలని ఎం.జగన్నాథపురం, దోసూరు పశు వైద్యశాలల వైద్యులు జగదీశ్, ఉమామహేశ్వరి కోరారు. నరేంద్రపురం, మడుతూరు గ్రామాల్లో గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరాలు నిర్వహించారు. సర్పంచి పిన్నంరాజు వాసు పాల్గొన్నారు.

కోటవురట్ల: కొడవటిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గురువారం పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశువులకు గర్భకోశ వ్యాధులకు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ పరీక్షలు చేశారు. సర్పంచి అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు యలమంచిలి ప్రకాశ్ రైతులకు మందులు అందించారు.

మునగపాక: రామగిరిలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. రైతుల కల్లాల్లోకే వెళ్లి పశువులకు పరీక్షలు చేశారు. గొర్రెలు, మేకలకు నట్టలనివారణ మందులు, టీకాలు వేశారు. గణపర్తి పశు వైద్యాధికారిణి సుమతిరాణి, సహాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా
అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

అనకాపల్లి పట్టణం, పట్టణంలోని గవరపాలెంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వాహనదారుల వెంట పడుతున్నాయి. సమస్యను పరిష్కరించగలరు. – రాజేంద్రకుమార్, అనకాపల్లి.
✓: సమస్యను పరిష్కరిస్తాం. – చక్రవర్తి, జీవీఎంసీ జోనల్ కమిషనర్, అనకాపల్లి.

పాయకరావుపేట గ్రామీణం, మంగవరం కొత్త ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాలు లేవు. దీంతో కాలనీవాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. – రమణ, కాలనీవాసి, ✓: పాలకులతో చర్చించి కాలనీలో సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం. – విజయలక్ష్మి, ఎంపీడీఓ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: చీమలాపల్లికి మరో తాగునీటి పథకం మంజూరు చేయాలి. ఉన్న పథకం ద్వారా నీటి సరఫరా సరిపడడం లేదు. – అప్పారావు, చీమలాపల్లి
✓: తాగునీటి పథకం మంజూరుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు అందిస్తాను. – చిరంజీవి, ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ, అచ్యుతాపురం

ఎలమంచిలి, పట్టణంలోని రాంనగర్‌లో కాలువలో పూడికలు తీయించాలి. ఇక్కడి పెద్ద కాలువ ప్రమాదాలకు నిలయంగా మారింది. – అప్పలరత్నం రాంనగర్ ఎలమంచిలి, ✓: కాలువల్లో పూడికలు తీయిస్తాం. సమస్యను పరిష్కరించి ప్రమాదాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటాం. – ప్రసాదరాజు, ఎలమంచిలి కమిషనర్

చప్టాలు కట్టారు
స్పందనకు వందనం

నక్కపల్లి: చేతిపంపుల వద్ద చప్టాల్లేక స్థానికులు పడుతున్న కష్టాలకు తెరపడింది. ఉపమాకలో బోర్ల వద్ద ప్లాట్‌ఫాంలు లేక పరిసరాలు మురుగులా మారుతున్న దుస్థితిపై ఇటీవల 'ఈనాడు'లో కథనం వచ్చింది. స్పందించిన తాగునీటి సరఫరా విభాగం అధికారులు మూడుచోట్ల బోరు చప్టాలు నిర్మించారు.

జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు రాష్ట్ర TDP అధ్యక్షులు
శ్రీ కొల్లు రవీంద్ర గారు అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు
శ్రీమతి వంగలపూడి అనిత గారు రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు
శ్రీ BC జనార్దన్‌రెడ్డి గారు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు
శ్రీ దామచర్ల సత్య గారు మూడు జిల్లాల తెలుగుదేశం పార్టీ పర్యవేక్షకులు
శ్రీ పప్పల చలపతిరావు గారు Ex. TTD ఛైర్మన్ Ex. MLA, MP యలమంచిలి నియోజకవర్గం
తండ్రికి తగ్గ తనయుడిగా తన ప్రస్థానం కొనసాగిస్తూ, అశేష తెలుగువాళ్ళ అభిమానాన్ని చూరగొన్న మా యువరత్నం శ్రీ నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ నారా లోకేష్ గారు
రాష్ట్ర మానవ వనరులు, IT కమ్యూనికేషన్ మంత్రివర్యులు, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
ప్రగడ నాగేశ్వరరావు
ఛైర్మన్: రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
ఇన్‌ఛార్జ్: తెలుగుదేశంపార్టీ - యలమంచిలి నియోజకవర్గం
అనకాపల్లి జిల్లా

(c) eenadu

స్టార్ 3.0 స్ప్రింట్ 1 సాంకేతికతను ప్రారంభిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

తమిళనాడులో కాగితరహిత రిజిస్ట్రేషన్ సేవలు

ప్రారంభించిన ముఖ్యమంత్రి స్టాలిన్

ఈనాడు-చెన్నై: రిజిస్ట్రేషన్ శాఖలోని ప్రజాసేవలను పూర్తిస్థాయి కాగితరహితంగా మార్చేందుకు తమిళనాడు ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది. సీఎం స్టాలిన్ 'స్టార్ 3.0 స్ప్రింట్ 1' సాంకేతిక వ్యవస్థను గురువారం ప్రారంభించారు. ఆధార్ కార్డు ఓటీపీ, బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా తొలివిడతగా 18 రకాల సేవలను పొందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమను తగ్గించడం, సమయాన్ని ఆదా చేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని తెచ్చినట్లు రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులు వెల్లడించారు. ● భూముల రిజిస్ట్రేషన్లను ఆధార్ వెరిఫికేషన్ పూర్తయ్యాక సబ్‌రిజిస్ట్రార్ డిజిటల్ సంతకంతో రిజిస్టర్ అయ్యేలా, ఆన్‌లైన్ ద్వారా ఎలక్ట్రానిక్ పత్రాన్ని పొందేలా చేస్తున్నారు. ● అనుమతి పొందిన లేఅవుట్లలో ప్లాట్ల అమ్మకందారులు, కొనుగోలుదారులు కార్యాలయాలకు రాకుండానే ఆన్‌లైన్‌లోనే పత్రాలు సమర్పించడం, ఆన్‌లైన్ పేమెంట్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ పొందే విధానాన్ని కూడా అందుబాటులోకి తెస్తున్నారు.

జులై 11, 12 తేదీల్లో తెలుగు రచయిత్రుల మహాసభలు

ఈనాడు డిజిటల్, అమరావతి: తెలుగు రచయిత్రుల మహాసభలకు విజయవాడ వేదిక కానుంది. జులై 11, 12 తేదీల్లో వీటిని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం గురువారం ప్రకటించాయి. పాతికేళ్ల సాహిత్య ప్రగతిపై సమీక్ష, రాబోయే పాతికేళ్లకు తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతుల అభ్యున్నతికి రచయిత్రులు ఎలాంటి పాత్ర పోషించాలనే దానిపై ఈ మహాసభలు జరగనున్నాయని ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కార్యదర్శి జి.వి.పూర్ణచందు వెల్లడించారు. సాహిత్య రంగంలో విశేషంగా కృషి చేస్తున్న మహిళలకు గౌరవ సత్కారాలు, ప్రతిభా పురస్కారాలను ఈ మహాసభల్లో అందిస్తామని తెలిపారు.

చిలగడ దుంపతో ప్రయోజనాలు

- ✦ రోగనిరోధక శక్తిని పెంచుతుంది.
- ✦ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.
- ✦ కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది.
- ✦ రక్తంలో చక్కెర స్థాయులను అదుపులో ఉంచుతుంది.

– క్రిస్టెన్ జకోబిట్జ్, న్యూట్రిషన్ కోచ్

అంతరిక్ష రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలి

- హైదరాబాద్ ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ ఆకాంక్ష
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏపీ స్పేస్ టెక్ సమిట్-2026
- 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ ★ ఏపీ స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్‌ను ఆవిష్కరిస్తున్న ప్రకాశ్ చౌహాన్, ఎంటీ కృష్ణబాబు, లావు రత్తయ్య, పావులూరి సుబ్బారావు తదితరులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పొన్నూరు: దేశంలో అంతరిక్ష సాంకేతిక రంగం వేగంగా పురోగమిస్తోందని, ప్రభుత్వం త్వరితగతిన అనుమతులు ఇస్తున్నందున సుమారు 300 స్టార్టప్‌లు రూపుదిద్దుకున్నాయని హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ తెలిపారు. ఈ రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలని ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026' ప్రారంభమైంది. మరో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును 'లివరేజింగ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్-2047' ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఏపీ స్పేస్ టెక్ అకాడమీ ముద్రించిన తొలి 'స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్'ను అతిథులు ఆవిష్కరించారు. అనంతరం 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలను ప్రారంభించారు. కాలేజీ స్థాయి విద్యార్థులు కెమికల్ రాకెట్రీ, స్కూల్ పిల్లలు హైడ్రో రాకెట్రీ విభాగాల్లో పోటీపడ్డారు. రాకెట్ డిజైన్, ఉపగ్రహ భాగాల తయారీపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు, స్టార్టప్‌ల ప్రదర్శన ఆకట్టుకుంది.

పల్లెల్లోకి అంతరిక్ష పరిశోధనల సేవలు

ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ మాట్లాడుతూ 'మూడేళ్ల క్రితం దేశవ్యాప్తంగా మూణ్నాలుగు స్పేస్ స్టార్టప్‌లు ఉంటే, ఇప్పుడు వాటిసంఖ్య 300కు చేరింది. ఈ స్టార్టప్‌లు ఉపగ్రహాల తయారీ, డేటా విశ్లేషణ, కమ్యూనికేషన్, నావిగేషన్ సాంకేతికతల్లో వినూత్న ఆవిష్కరణలు తీసుకొస్తున్నాయి. భవిష్యత్తులో భూ పరిశీలన, సమాచార, నావిగేషన్ ఉపగ్రహాలు దేశ అభివృద్ధిలో కీలకంగా మారనున్నాయి. దేశ అంతరిక్ష కార్యకలాపాలకు తెలుగు రాష్ట్రాల్లోని మూడు ప్రముఖ సంస్థలు వెన్నుముకలా పనిచేస్తున్నాయి. ప్రపంచ స్థాయి ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి పంపిస్తున్న సమాచార ఉపగ్రహాల ద్వారా గ్రామీణ ప్రాంతాలకూ ఇంటర్‌నెట్, టెలికాం సేవల్లో వేగం, నాణ్యత పెరిగాయి' అని వివరించారు. అంతరిక్ష రంగంలోనూ ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నందున 2040 నాటికి ప్రపంచ అంతరిక్ష ఉత్పత్తుల్లో భారత్ వాటా 10 శాతానికి చేరనుందని చౌహాన్ వివరించారు

రాకెట్ ప్రయోగాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

పరిశోధకులకు అంతర్జాతీయ అవకాశాలు

అంతరిక్ష సంబంధిత కోర్సుల్లో చేరే యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలున్నాయని రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు అన్నారు. దేశ సాంకేతిక రంగంలో ఏపీ వాటా 20% ఉండటం మన రాష్ట్ర యువత ప్రతిభకు నిదర్శనమన్నారు. విద్యార్థులు ప్రయోగాత్మక ఆవిష్కరణలపై దృష్టి పెడితే, రాష్ట్రంలో స్టార్టప్‌లకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. అంతరిక్ష పరిశోధనలు జరిగే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్న నానుడికి భారత్ మంచి ఉదాహరణ అని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. వ్యవసాయం, పర్యావరణం, జల వనరుల నిర్వహణలో అంతరిక్ష పరిజ్ఞానాన్ని వాడుతున్న తీరును ఉదహరించారు. దీనికి కృత్రిమ మేధ, క్వాంటమ్ టెక్నాలజీ తోడైతే.. శక్తిమంతమైన సమ్మేళనమవుతుందని, ఈ మూడు రంగాలకూ ఏపీలో మంచి ప్రోత్సాహం ఉందని గుర్తుచేశారు. సదస్సులో ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు, డాక్టర్ మేఘన కూరపాటి, యూనివర్సిటీ ఛాన్స్‌లర్ పావులూరి సుబ్బారావు, ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్స్‌లర్ కేవీ కృష్ణకిశోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.


తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి విరాళం డీడీ అందిస్తున్న భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ తదితరులు

తితిదేకు రూ.44 లక్షల విరాళం

లోకేశ్ పుట్టినరోజున అన్నదానానికి భాష్యం అధినేత అందజేత

తిరుమల, న్యూస్‌టుడే: తితిదేకు భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ రూ.44 లక్షల విరాళాన్ని గురువారం అందజేశారు. మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజైన శుక్రవారం (ఈ నెల 23) ఒక్క రోజు అన్నప్రసాద వితరణకు ఈ విరాళాన్ని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిసి విరాళం డీడీ అందజేశారు.

ప్రగతి శకటాలతో శుభాకాంక్షలు!

మంత్రి లోకేశ్ విద్యా రంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొస్తున్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. మంత్రి ముందస్తు జన్మదిన వేడుకలను గుంటూరులో గురువారం వినూత్నంగా నిర్వహించారు. ఆయన చేపట్టిన సంస్కరణలు వివరిస్తూ శకటాలు రూపొందించి నగరంలో భారీ ప్రదర్శన చేపట్టారు. ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, మహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, గుంటూరు (పట్టాభిపురం)

ఒడిశాలో మత మార్పిడి పేరిట వ్యక్తిపై దాడి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: మత మార్పిడికి పాల్పడుతున్నారన్న ఆరోపణలతో ఓ వ్యక్తిపై కొంతమంది అమానుషంగా దాడి చేశారు. ఈ కేసులో పోలీసులు గురువారం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాలోని ఢెంకనాల్ ఎస్పీ అభినవ్ సొంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. .. బిపిన్ నాయక్ అనే పాస్టర్ మత మార్పిడికి పాల్పడుతున్నారని ఓ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేశారు. మెడలో చెప్పుల దండతో ఊరేగిస్తూ కర్రలతో కొట్టారు. జనవరి 4న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై నాయక్ భార్య పరజంగ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు 20 మంది వరకు దాడిలో పాల్గొన్నట్లు ఆమె పేర్కొన్నారు. మురుగు కాలువలో నీటిని బాధితుడి చేత బలవంతంగా తాగించేందుకు నిందితులు ప్రయత్నించినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఎస్పీ వెల్లడించారు.

ప్రపంచ రెండో రద్దీ నగరంగా బెంగళూరు

టామ్‌టామ్ ట్రాఫిక్ సూచీలో వెల్లడి

ఈనాడు, బెంగళూరు: బెంగళూరు నగరం ప్రపంచ అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటిగా వార్తల్లోకెక్కింది. ఏటా ప్రపంచ మెట్రో నగరాల్లో ట్రాఫిక్‌ను సమీక్షించే నెదర్లాండ్స్‌కు చెందిన లొకేషన్ టెక్నాలజీ సంస్థ 'టామ్‌టామ్ ఇండెక్స్- 2025' ఈ ఏడాది వివరాలను వెల్లడించింది. ఈ సూచీలో ప్రపంచంలోనే అత్యంత ట్రాఫిక్ రద్దీ ఉండే నగరాల్లో మెక్సికో తొలి స్థానంలో ఉండగా, బెంగళూరు రెండో స్థానంలో నిలిచింది. పుణె 5వ స్థానంలో, ముంబయి 18, దిల్లీ 23, కోల్‌కతా 29, జైపుర్ 30, చెన్నై 32, హైదరాబాద్ 47వ స్థానంలో నిలిచాయి. 2024లో మూడో స్థానంలో ఉన్న బెంగళూరు.. ఏడాదిలోనే రెండో స్థానానికి వచ్చేయడం ఇక్కడ పెరుగుతున్న ట్రాఫిక్ తీవ్రతకు నిదర్శనం. టామ్‌టామ్ సూచీ ప్రకారం బెంగళూరు అత్యంత నెమ్మదిగా రాకపోకలు సాగే ఆసియా నగరాల్లో ఒకటి. ఇక్కడ రద్దీ సమయంలో గంటకు ప్రయాణించే దూరం 16.6 కి.మీ.లకు మించడం లేదు. ఉదయం ఈ దూరం గంటకు 14.6 కి.మీ. పడిపోగా సాయంత్రానికి కేవలం 13.2 కి.మీ. మాత్రమే ప్రయాణించే వీలుంది. భారత మెట్రో నగరాల సగటు ప్రయాణ వేగం గంటకు 21.9 కి.మీ. కావడం గమనార్హం.

ప్రైవేటు వాహనాలే కారణం

పెరుగుతున్న నగర జనసంఖ్యకు అనుగుణంగా రోడ్లు విస్తరించలేదు. కోటిన్నరకు చేరిన నగర జనసంఖ్యకు దాదాపు సమానంగా ప్రైవేటు వాహనాలు రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ నియంత్రణ ప్రభుత్వానికి సవాలుగా మారింది. బస్సులు, మెట్రో వ్యవస్థల ద్వారానే నగర ట్రాఫిక్ నియంత్రణ సాధ్యం.

–ఆశిష్ వర్మ, కన్వీనర్, ఐఐఎస్‌సీ సస్టైనబుల్ ట్రాన్స్‌పోర్ట్ ల్యాబ్

బెంగళూరులో వాహనాల రద్దీ

బాధ్యతాయుతమైన ప్రవర్తన అలవర్చుకోవాలి

కశింకోట, న్యూస్‌టుడే: విద్యార్థులంతా జంతువుల పట్ల దయ, బాధ్యతాయుతమైన ప్రవర్తన అలవరచుకోవాలని పశువైద్యాధికారిణి చైతన్యమణి సూచించారు. జంతు సంక్షేమ పక్షోత్సవాలను పురస్కరించుకొని వెదురుపర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులకు జంతు సంక్షేమం, సంరక్షణ, మానవ, జంతు స్నేహ సంబంధాలపై అవగాహన కల్పించారు. వారికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తాళ్లపాలెం పశు గణశాల కేంద్రం, నూతనగుంటపాలెం గ్రామాలలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ఆధ్వర్యంలో వైద్యాధికారులు దయానా, ఆల్ఫోన్సా జార్జ్ ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహించారు. 82 మంది తమ మూగజీవులను శిబిరాలకు తీసుకువచ్చారు.

వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

వేగంగా ఇళ్లను ఖాళీ చేయాలి: కలెక్టర్

నక్కపల్లి, న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటులో భాగంగా ఇళ్లను కోల్పోయిన వారంతా వాటిని త్వరితంగా ఖాళీ చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ కోరారు. నక్కపల్లి రెవెన్యూ కార్యాలయానికి గురువారం వచ్చిన ఆమె అమలాపురం, డి.ఎల్.పురం, చందనాడ తదితర గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇప్పటికే పరిహారం, ప్యాకేజీ చెల్లించామన్నారు. ఎవరైనా మిగిలిపోతే వారికి చెల్లిస్తామన్నారు. వచ్చే నెలలోనే స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన ఉంటుందని ఈలోగానే ఆయా ప్రాంతాన్ని వారికి అప్పగించాల్సి ఉంటుందన్నారు. పునరావాసం కింద అప్పగించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆ ప్రాంతంలో విద్యుత్తు, నీటి సదుపాయం లేదని వివరించగా, దీనిపై ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడారు. పునరావాస ప్రాంతాల్లోని పలువురు రైతులు కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. సమావేశంలో తహసీల్దార్ ఆర్.నరసింహమూర్తి, ఉప తహసీల్దారు నారాయణరావు, పెదపూడి శంకరరావు, కిల్లాడ కృష్ణ, తళ్ల భార్గవ్, గంటా తిరుపతిరావు, సూరకాసుల గోవింద్, పుణ్యమంతుల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో మాట్లాడేందుకు తహసీల్దారు కార్యాలయం వద్ద వేచి ఉన్న నాయకులు, రైతులు

నాకు చుట్టూ కళ్లే!!

నేను.. రోబోను! నన్నెవరూ తప్పించుకోలేరు!

ఈనాడు, విశాఖపట్నం: 'హలో.. ఎక్స్‌క్యూజ్‌మీ.. సైడ్ ప్లీజ్!' 'మీరు ఎక్కాల్సిన రైలు ఇప్పటికే చేరుకుంది, జాగ్రత్తగా వెళ్లండి!' 'హలో రైల్వే పోలీస్.. స్టేషన్‌లోని ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై ఇద్దరు గొడవ పడుతున్నారు.. అత్యవసరంగా రండి'.. అంటూ విశాఖ రైల్వే స్టేషన్‌లో 'హ్యూమనాయిడ్ రోబో' సందడి చేస్తోంది. స్టేషన్ భద్రత, ఇతర రక్షణపరమైన అంశాలను పర్యవేక్షిస్తుంది. గురువారం అధికారులు దీన్ని ప్రారంభించగా స్టేషన్‌లోని రైల్వే పోలీసులకు సహాయకారిగా పలు సేవలందిస్తుంది. అది ఎలానో 'రోబో' మాటల్లో తెలుసుకుందామా!

నా పేరు.: రైల్వే పోలీసులు నాకు ఏఎస్‌సీ అర్జున్ అని నామకరణం చేశారు. కొవిడ్ సమయంలో శరీర ఉష్ణోగ్రతను గుర్తించే థర్మల్ పరికరాన్ని కనుగొన్న అర్జున్ పేరు నాకు పెట్టారు. అది నాకు ఎంతో సంతోషమనిపించింది. ఏడాది పాటు శ్రమించి అనేక రకాలుగా మార్పులు, చేర్పులు చేసి నన్ను తయారు చేశారు. ఇందుకు రూ.20 లక్షల వరకు ఖర్చయింది. భవిష్యత్తులో నన్ను మరింతగా ఆధునికీకరించనున్నారు.

★ ప్రతిరైల్వేస్టేషన్‌లో ఉపయోగించుకునేలా రైల్వే పోలీసులు ప్రణాళిక చేస్తున్నారు. అత్యాధునిక ఏఐ, ఐవోటీ సాంకేతికత, రియల్ టైం పర్యవేక్షణ సామర్థ్యాలతో పని చేయడం నా ప్రత్యేకత. దీంతో అనేక రకాల పనులు సులభంగా చేసేస్తా.

పుట్టింది ఇక్కడే..: నా జన్మస్థలం విశాఖే. రోబోకాప్టర్ అనే సంస్థ నన్ను తయారు చేసింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు. 'మేడిన్ ఆంధ్ర' అన్నమాట. ముఖ్యంగా ఆర్పీఎఫ్ పోలీసులకు, ప్రయాణికులకు స్మార్ట్‌గా సహాయపడతాను. ముఖ గుర్తింపు పరిజ్ఞానంతో.. చోరబాటుదారులను గుర్తించి వెంటనే అప్రమత్తం చేస్తా. నాకు నలు వైపులా నిఘా కళ్లు ఉన్నాయి.

అనేక రకాలుగా..

★ స్టేషన్‌లోకి వచ్చే ప్రయాణికుల సంఖ్య ఏఐ ద్వారా అంచనా వేసి రద్దీని నియంత్రించడంలో సహకరిస్తా. భద్రతా సిబ్బంది అవసరం ఎక్కడైనా ఉంటే వెంటనే ఆయా ప్రాంతాలకు పంపుతా.

★ నేను హిందీ, తెలుగు, ఆంగ్ల భాషల్లో మాట్లాడుతా. ప్రజలకు అవసరమైన సమాచారం చేరవేస్తా. ప్రకటనలకు ఉపయోగపడతాను.

★ స్టేషన్‌లో అగ్నిప్రమాదాలు, పొగ రావడం వంటివి గుర్తించి తక్షణం అందరినీ అప్రమత్తం చేస్తా.

★ నిత్యం స్టేషన్‌లోనే ఉండి ఇక్కడికి వచ్చే వారి ఫొటోలు తీస్తుంటా. వీరిలో అనుమానితులు, తరచూ రైల్వే స్టేషన్‌కు వచ్చే వారి చిత్రాలు గుర్తిస్తా. వారి సమాచారం అధికారులకు పంపిస్తా.

★ ప్రస్తుతానికి ఇవీ నా ప్రత్యేకతలు. మరింతగా ముస్తాబై మరిన్ని సేవలందిస్తా.

చేపల వేటకు ఆటంకం కలిగించొద్దు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: వరాహానది మీదుగా సముద్రంలోకి చేపల వేటకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ నావికా స్థావరం (ఎన్ఏఓబీ) అధికారులు ఆటంకం కలిగించకుండా చర్యలు తీసుకోవాలని, వాకపాడు నుంచి బంగారమ్మపాలెంను ప్రత్యేక పంచాయతీగా విభజించి, గ్రామానికి సమీపంలో జెట్టీ నిర్మించాలని మత్స్యకారులు అధికారులను కోరారు. వాకపాడు రహదారి మూసివేస్తామని ఎన్ఏఓబీ అధికారులు చెప్పడంతో మత్స్యకారులు ఆందోళన చేపట్టారు. దీంతో గురువారం గ్రామ పెద్దలతో ఎన్ఏఓబీ ప్రత్యేక ఉప కలెక్టర్ మనోరమ, ఆర్డీవో రమణ, తహసీల్దార్ రమేష్‌బాబు, తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం చర్చించారు. ఎన్ఏఓబీ చర్యలతో నిర్వాసితులు, మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు తెలియజేశారు. ఆర్డీవో మాట్లాడుతూ వాకపాడు రెవెన్యూ పరిధిలోని గ్రామాల సమస్యల పరిష్కారానికి ఈ నెల 24న కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహిస్తామని, ఇందులో ఎన్ఏఓబీ పీడీ, కలెక్టర్ పాల్గొంటారని తెలిపారు.

మత్స్యకారులతో చర్చిస్తున్న అధికారులు

తక్షణ సాయంతో ప్రాణరక్షణ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తక్షణ సాయం ప్రాణం నిలుపుతుందని జిల్లా రవాణాశాఖాధికారి మనోహర్ తెలిపారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. మనోహర్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన సమయంలో తొలి గంట గోల్డెన్ అవర్ అన్నారు. ఈ సమయంలో ఆసుపత్రికి తీసుకొచ్చి ప్రాణాలు నిలిపేవారికి ప్రభుత్వం ప్రోత్సాహక నగదు అందిస్తుందన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ హైమావతి వైద్యాధికారులు, వాహన తనిఖీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కాలనీలకు సిమెంట్ రోడ్లు

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలోని పలు కాలనీలకు వెళ్లే ప్రధాన వీధుల్లో రహదారి సమస్యకు మోక్షం కలిగింది. ఏళ్ల తరబడి గుంతలు, గతుకులతో ఉన్న రోడ్లన్నీ ప్రస్తుతం అద్దంలా మెరిసిపోతున్నాయి. హెటెరో యాజమాన్యం ముందుకు వచ్చి కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత కింద వీటి నిర్మాణం చేయించింది. ఈ మేరకు బస్టాండు నుంచి శెట్టిపేట, శెట్టిపేట నుంచి బండారుపేట మీదుగా ఉపమాక రోడ్డు, జాతీయ రహదారి నుంచి రాజావీధి మీదుగా నూకాలమ్మ ఆలయం వరకు దాదాపు 500 మీటర్ల మేర కాంక్రీటు రోడ్డు వేశారు. ఇదంతా పూర్తి కావడంతో ఆయా మార్గాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆనందంగా రాకపోకలు సాగిస్తున్నారు. ఇందుకు దాదాపు రూ. 40 లక్షల వరకు వెచ్చించినట్లు ప్రతినిధి ఒకరు వెల్లడించారు. మరికొన్ని చోట్ల గ్రామంలో కాంక్రీటు రోడ్డు వేయాల్సి ఉందని, దీన్ని త్వరలోనే పూర్తిచేయనున్నట్లు వివరించారు.

నక్కపల్లిలో నిర్మించిన భారీ సీసీ రోడ్డు

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పిసినికాడ పంచాయతీలోని బీఆర్‌టీ కాలనీలో ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతోంది. దీనిపై స్థానికులు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో వీఆర్వో భ్రమరాంబ, రెవెన్యూ అధికారులు గురువారం భూములు పరిశీలించారు. బీఆర్‌టీ కాలనీ, జగనన్న కాలనీ సమీపంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్లాట్‌లు వేసి విక్రయిస్తున్నారని ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో సర్వే నంబరు 362/7, 371 పార్ట్‌లలో ప్రభుత్వ భూమని ఆక్రమించిన వారు శిక్షార్హులని బోర్డు పెట్టారు.

ఏర్పాటుచేసిన బోర్డు

శ్రీధర్‌ను సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

పర్యావరణ పరిరక్షణలో అందరి భాగస్వామ్యం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వాములు కావాలని రాష్ట్ర జీవవైవిధ్య సంరక్షణ అవార్డు గ్రహీత కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యాన అనకాపల్లిలో గురువారం రాత్రి 'పర్యావరణ పరిరక్షణ-ప్రజల భాగస్వామ్యం' అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మానవజాతి మనుగడ, పురోభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణకు నీరే మూలాధారం అన్నారు. పర్యావరణ స్థిరత్వాన్ని కాపాడుకోడానికి మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. రోటరీక్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు, కార్యదర్శి ప్రకాశరావు, సర్వారావు, కోరుకొండ బుచ్చిరాజు, బుద్ధ రమణాజీ, సత్యనారాయణ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం భీమవరం ప్రాథమిక పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్పెల్ బీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సునీల్ తెలిపారు. లీప్ విభాగ సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నం తోటగురువు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన జోనల్ స్థాయి స్పెల్ బీ పోటీల్లో పాఠశాల నుంచి రెండో తరగతి చదువుతున్న వడ్లమూరి గౌతమ్, నాల్గో తరగతి చదువుతున్న చిటికెల భవ్యశ్రీ మొదటి స్థానంలో నిలిచినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్జేడీ విజయభాస్కర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులను ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కర్రి ధర్మారావు తదితరులు అభినందించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని చినదొడ్డిగల్లు ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఓటు విలువ అంశంపై ఏర్పాటు చేసిన పోటీలను ఎంఈఓ రుత్తల నాగన్నదొర పర్యవేక్షించారు. ఇందులో విజేతలైన వారు అనకాపల్లిలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా మణి, ప్రసన్న వ్యవహరించారు. హెచ్.ఎం. వి.బాలాజీ, ఉపాధ్యాయులు వైవీ రమణ, గుణావతి తదితరులు పాల్గొన్నారు.

భీమవరం విద్యార్థులను అభినందిస్తున్న ఆర్జేడీ విజయభాస్కర్

ప్రతి ఇంటికీ తాగునీరు

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రతి ఇంటికీ కుళాయిలు ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ జె.అనిల్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలో జరుగుతున్న తాగునీటి సరఫరా పనుల పురోగతిపై సమావేశం నిర్వహించారు. ఈఈ మాట్లాడుతూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో రూ.28.77 కోట్లతో చేపడుతున్న 184 పనులకు సంబంధించి 106 పనులు పూర్తయ్యాయన్నారు. సమ్మర్ క్రాష్ ప్రోగ్రాం నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో డీఈ ప్రసాద్, ఏఈలు పాల్గొన్నారు.

బస్సు చోరీ చేసి.. డీజిల్ విక్రయించి..!

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన ఓ డ్రైవర్ ఏకంగా బస్సునే చోరీ చేశాడు. ఎంవీపీ స్టేషన్ నేరవిభాగ సీఐ చక్రధరరావు కథనం ప్రకారం.. మద్దిలపాలేనికి చెందిన టి.ఎ.నాయుడు ఆర్టీసీ అద్దె బస్సు నిర్వహిస్తున్నారు. ఈనెల 17న బస్సులో 192 లీటర్ల డీజిల్ నింపి మద్దిలపాలెం వద్ద పార్కింగ్ చేశారు. అనకాపల్లి జిల్లా మారేడుపూడి గ్రామానికి చెందిన ఈగల పైడిరాజు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసైన అతను డబ్బు కోసం చోరీలు చేస్తుంటాడు. ఈ క్రమంలో నిలిపి ఉంచిన బస్సును చోరీ చేసి లంకెలపాలెం తీసుకెళ్లాడు. అక్కడ బస్సులో నుంచి డీజిల్ తీసి విక్రయించాడు. ఆ డబ్బుతో మద్యం తాగాడు. బాధితుని ఫిర్యాదు మేరకు సీఐ చక్రధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనెల 19న లంకెలపాలెం వద్ద బస్సును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పైడిరాజును గురువారం రిమాండ్‌కు తరలించారు.

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** నారి నారి నడుమ మురారీ, భర్త మహాశయులకు విజ్ఞప్తి, **ఆడి2:** మన శంకర వర ప్రసాద్ గారు, **ఆడి3:** అనగా అనగా ఓ రోజు, **ఆడి4:** మన శంకర వర ప్రసాద్ గారు, **రాజు:** మన శంకర వరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, **బంగార్రాజు:** అనగా అనగా ఓ రోజు **చోడవరం:** **సాయిలక్ష్మి:** భర్త మహాశయులకు విజ్ఞప్తి, **శ్రీ సాయిలక్ష్మి:** రాజాసాబ్, అనగా అనగా ఓ రాజు, **పూర్ణా:** మన శంకర వర ప్రసాదు గారు

సామూహిక వివాహాలకు దరఖాస్తులు

కృష్ణదేవిపేట: త్రిదండి చినజీయర్‌స్వామి ఆశీస్సులతో ఎస్సీ, ఎస్టీ వర్గీయులకు సామూహిక వివాహాలు జరిపించేందుకు దానధర్మ ఛారిటబుల్ ట్రస్టు, వికాసిత రంగిణి సంయుక్తంగా సంకల్పించింది. 216 జంటలకు సామూహిక వివాహాలు జరిపించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అర్హులైనవారు ఈనెల 30వ తేదీ లోగా దరఖాస్తులు అందజేయాలని, 9492673017 నెంబర్‌కు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ధార్మిక సంస్థల ప్రతినిధి ప్రసాదు తెలిపారు.

అడిగేవారు లేరు.. ఆపేవారు రారు!

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల మండలంలోని ఇసుక తవ్వకాలు విషయంలో నిబంధనలు అమలు కావడం లేదు. వంతెనలు, మంచినీటి ఊట బావులు రక్షిత మంచినీటి పథకాలు తదితర నీటి వనరులకు 500 మీటర్లు దూరంలో వరకు ఇసుక తవ్వకాలు చేపట్టకూడదు. అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా అమలు చేయకుండా యథేచ్ఛగా యంత్రాలతో తవ్వకాలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితి మండలంలోని సత్యవరం, గొట్టివాడ అగ్రహారం, వీరణారాయణం, సాగరం వంటి గ్రామాల్లో చోటుచేసుకుంది. ఏటి నుంచి ఎడ్ల బండి సహా యంతో గుట్టలుగా పోసి ట్రాక్టర్లకు, లారీలకు విక్రయాలు చేస్తున్నారు.

సత్యవం ఏటిలో ఇసుకను లోడ్ చేస్తున్న ట్రాక్టర్లు

కందకాలు తవ్విన అదే పరిస్థితి

నది మార్గంలో కందకాలు తవ్వి వాటిని యథేచ్ఛగా కప్పుతున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఇసుక అక్రమదారులు అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు.

యూరియా కొనుగోలుదారుకు బిల్లులు

రావికమతం: యూరియాను కొనుగోలు చేసే వారందరికీ విధిగా బిల్లులు ఇచ్చి సంతకం తీసుకోవాలని అనకాపల్లి వ్యవసాయ సహాయ సంచాలకుడు సి. హెచ్. సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. వ్యవసాయ అధికారి రమేష్‌బాబుతో కలిసి ఏడీఏ గురువారం కొత్తకోట, రావికమతం, టి. అర్జాపురం, మేడివాడల్లోని ప్రైవేటు ఎరువుల దుకాణాలు, కొత్తకోట పీఏసీఎస్‌లోని యూరియా విక్రయాల గోదాములను తనిఖీ చేశారు. రావికమతంలోని ఓ దుకాణంలో సైన్‌బోర్డు, డోర్ నెంబరు లేకపోవడంపై నోటీసు జారీ చేశారు.

వేళకు రాకుంటే.. వేతనం లేనట్టే

నర్సీపట్నం, న్యూస్‌టుడే

సచివాలయాల్లోనూ సంస్కరణలు క్రమంగా చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే వీటి పేర్లను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా మార్చేందుకు నిర్ణయించారు. పాలనలోనూ మార్పుల దిశగా అడుగులు పడుతున్నాయి. ఇప్పుడు విధి నిర్వహణలో కొందరు సిబ్బంది నిర్లక్ష్యంపై వస్తున్న ఫిర్యాదులతో సచివాలయాల్లోనూ సమయపాలన పక్కాగా అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రతి ఉద్యోగి ఉదయం 10:30 గంటల లోగా ముఖ ఆధారిత హాజరు విధిగా నమోదు చేయాలి. లేనట్లయితే ఆరోజు జీతం నిలిపివేసేలా విధివిధానాలు రూపొందించారు.

✦ గ్రామ వార్డు సచివాలయాల పాలనను గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. సచివాలయాల సిబ్బంది పనితీరును మెరుగుపర్చాలని నిర్ణయించింది. వీరి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులనూ నియమించింది. కార్యాలయాల పని వేళల్లోనూ మార్పులు చేసి సిబ్బంది అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసింది.

✦ గతేడాది నవంబరు వరకు కొందరు తమ హాజరును ఇష్టం వచ్చినప్పుడు నమోదు చేసుకునేవారు. ఇప్పుడది పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా కట్టడి చేశారు. ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల మధ్య తప్పని సరిగా హాజరు కావాలనే ఆదేశాలు జారీ అయ్యాయి.

✦ జిల్లాలో నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీల్లో మొత్తం 30 సచివాలయాల్లో 250 మంది పని చేస్తున్నారు. 646 గ్రామ పంచాయతీల్లోని 522 సచివాలయాల్లో 3,313 మంది ఉన్నారు. ఇప్పుడు వీరందరూ సమయ పాలనకు పరుగులు తీస్తున్నారు. ఉదయమే కాకుండా సాయంత్రం సైతం 5గంటల నుంచి 6:30 నిముషాల మధ్య మరోమారు హాజరు నమోదు చేయాల్సి ఉంది.

హాజరు నమోదు చేసుకుంటున్న సచివాలయ ఉద్యోగి

✦ సకాలంలో ఇది ఆన్‌లైన్లో నమోదు కాకుంటే గైర్హాజరుగా భావించి ఆ రోజు జీతం నిలుపు చేసే పరిస్థితితో అందరిలోనూ హైరానా అధికమైంది. సిబ్బందిలో బాగా మార్పు వచ్చిందని ఇవి పక్కాగా అమలవుతున్నాయని డివిజన్ పంచాయతీ అధికారి మూర్తి, నర్సీపట్నం మున్సిపల్ మేనేజర్ నాగరాజు తెలిపారు.

ఏడాదైనా ఎక్కడి పనులు అక్కడే

నాతవరం, కోటనందూరు మండలాల మధ్య ప్రయాణదూరం తగ్గించే మాసయ్యపేట - కాకరాపల్లి రహదారి అభివృద్ధి పనులను ఏడాదిగా గాలికొదిలేశారు. 2024 నవంబరులో ఈ రహదారి అభివృద్ధికి రూ. కోటికి పైగా నిధులు సభాపతి అయ్యన్నపాత్రుడు మంజూరు చేయించారు. 2025 జనవరిలో పనులు ప్రారంభించి కొంత మేరకు చేసి వదిలేశారు. రహదారి నిర్మాణం పూర్తిచేసి ఈ సంక్రాంతికి పూర్తిస్థాయిలో అధికారులు చెప్పినా అది కార్యరూపం దాల్చలేదు. ఈరోడ్డు పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రయాణ కష్టాలు తొలగించాలని ఇరు మండలాల ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నాతవరం

మధ్యలో నిలిచిపోయిన రహదారి పనులు

రుణాలు సద్వినియోగం చేసుకోండి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరుకు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని రాష్ట్ర ఎస్సీసెల్ తెదేపా కార్యదర్శి మరువాడ ఈశ్వరరావు పేర్కొన్నారు. మాడుగులలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత ఏప్రిల్ 11 నుంచి ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పత్తిపాడు రాంబాబు, చెట్ల చలపతిరావు, జాతర సహదేవుడు పాల్గొన్నారు.

సినిమా చిత్రీకరణ సందడి

రావికమతం, న్యూస్‌టుడే: మత్స్యవానిపాలెంలో గురువారం సినిమా చిత్రీకరణ సందడి నెలకొంది. ఈ గ్రామంలో తొలిసారి సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో భాగంగా పలు సన్నివేశాలు చిత్రీకరించారు. విలేజ్ టాకీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమా ప్రారంభ పూజలో ఎమ్మెల్యే రాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

దేవరాపల్లి : వీఆర్వోల సమస్యల పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి సత్యప్రసాద్, హోంమంత్రి అనితను రాష్ట్ర వీఆర్వోల సంఘ ఉపాధ్యక్షుడు పోతల శంకర్రావు కోరారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్లె శ్రీరామ్మూర్తితో కలిసి మంత్రులకు స్థానిక సమస్యలను తెలిపారు. వీఆర్వోల సంఘ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు శశిధర్, డివిజన్ అధ్యక్షుడు పెదబాబు, ప్రధాన కార్యదర్శి చిన్నంనాయుడు పాల్గొన్నారు.

మంత్రి సత్యప్రసాద్‌తో వీఆర్వోల సంఘ నాయకులు

విద్యుత్తు భారం మోపొద్దు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో వినియోగదారులపై భారం మోపవద్దని రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఛైర్మన్ వెంకటరామారెడ్డిని కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదిత ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై నిర్వహించిన ఆన్‌లైన్ ప్రజాభిప్రాయ సేకరణలో గురువారం ఆయన మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిలిపి వేయాలని, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. పీపీపీ విధానాలను ఆచరించవద్దని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించుకోవాలన్నారు. ఈఈ శంభంగి రామకృష్ణ, డీఈఈ నవీన్‌కుమార్, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

తారురోడ్డుపై సిమెంటు నియంత్రికలు

చీడికాడ మండలం వీరభద్రపేట-కొండెంపూడి రహదారి ఇటీవల కొత్తగా నిర్మించారు. ఈ రహదారిలో కళ్లాల వద్ద సిమెంటుతో నియంత్రికలు ఏర్పాటు చేశారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన నియంత్రికలు ప్రమాదకరంగా ఉన్నాయి. వీటిని తొలగించి, తారుతో ఏర్పాటు చేసుకోవాలని చోదకులు కోరుతున్నారు. - చీడికాడ, న్యూస్‌టుడే

జంగం సామాజిక వర్గీయులను గుర్తించండి

చోడవరం, న్యూస్‌టుడే: వందేళ్లుగా చోడవరం శివాలయంలో సేవలందిస్తున్న జంగం సామాజిక వర్గీయులను గుర్తించాలంటూ కుల పెద్దలు ఎమ్మెల్యే రాజును గురువారం కలిశారు. తెదేపా బీసీ సాధికారికత కమిటీ రాష్ట్ర కార్యదర్శి పూతి కోటేశ్వరరావు సారథ్యంలో పలువురు వినతి పత్రం అందజేశారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే కార్యక్రమాల్లో ప్రాధాన్యత కల్పించాలని, శివాలయ ట్రస్టు బోర్డు నియామకంలో సభ్యులుగా స్థానం కల్పించాలని కోరారు. భువనగిరి గౌరీశంకరరావు, కింతాడ శ్రీనివాసరావు, గంటల అచ్చిబాబు, అత్తిలి రాము, గౌరీ, బిక్కవోలు చిట్టిబాబు ఉన్నారు.

ఎమ్మెల్యే రాజుకు వినతిపత్రం అందజేస్తున్న కుల పెద్దలు

అట్టహాసంగా కళాశాల వార్షికోత్సవం

చోడవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాల విద్యార్థుల వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కళాశాలల్లో డిగ్రీ చదివిన విద్యార్థులలో 42 మందికి వివిధ కొలువులు సాధించారు. వీరిలో డీఎస్సీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో విద్యార్థులు కొలువులు పొందారు. వీరిలో పలువురిని యాజమాన్యం, అధ్యాపకులు సన్మానించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యా సంస్థల ఛైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, కరస్పాండెంట్ కృష్ణకుమారి, డీన్ వాసు, ప్రిన్సిపల్ నాయుడు, దొరబాబు, మూర్తి పాల్గొన్నారు.

కొలువులు పొందిన పూర్వ విద్యార్థులను సత్కరిస్తున్న యాజమాన్యం

క్షణాల్లో పొదుపు సమాచారం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల్లోని మహిళలంతా తమ పొదుపు సొమ్ము, బ్యాంకు అప్పు సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకునేలా ప్రభుత్వం తీసుకొచ్చిన మన డబ్బు-మన లెక్కలు యాప్‌ను ప్రతి సభ్యురాలితో డౌన్లోడ్ చేయించి, వినియోగంపై అవగాహన కల్పించాలని వెలుగు ఏపీఎం రమణకుమారి సూచించారు. డ్వాక్రా సంఘాల నిర్వాహకులతో గురువారం ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతూ సభ్యురాలు గుర్తింపు సంఖ్య నమోదుచేసి వివరాలన్నీ తెలుసుకోవచ్చన్నారు. పది డ్వాక్రా సంఘాలకు ఒక బాధ్యురాలిని ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు.

గీతకార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఈ ఏడాది జరగనున్న బడ్జెట్‌లో గీతకార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు సహదేవుడు, శెట్టి రమణ కోరారు. మండలానికి చెందిన గీత కార్మికులతో గురువారం జరిగిన సమావేశంలో వీరు మాట్లాడుతూ గ్రామాల్లో విచ్చలవిడిగా జరుగుతున్న గొలుసు దుకాణాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కార్మికులు

కలప అక్రమ రవాణాపై ఫిర్యాదు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మారేపల్లికి దేవాదాయశాఖకు మాన్యంలో కోర్టు వివాదంలో ఉన్న భూమిలో సరుగుడు కలపను అక్రమంగా తరలిస్తున్నారంటూ శాఖాధికారులు దేవరాపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ భూమిలో సరుగుడు కలప తరలింపుపై సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి.వెంకన్న జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్‌కి గురువారం ఉదయం ఫిర్యాదు చేశారు. దీనిపై కమిషనర్ స్పందించి సరుగుడు తోట నరుకుతున్న ప్రాంతాన్ని పరిశీలించి పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.

ఆకట్టుకున్న ఎడ్ల బళ్ల పరుగు పోటీలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: గవరంపేట సీతా రాముల తీర్థం సందర్భంగా గురువారం జరిగిన ఎడ్ల బళ్ల పరుగు పోటీలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దేవతామూర్తులను దర్శించుకుని పోటీలను ప్రారంభించారు. వెలమ కార్పొరేషన్ డైరెక్టరు రొంగలి మహేశ్, జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు జూరెడ్డి రాము, కశిరెడ్డి అప్పలనాయుడు, పైడంనాయుడు, అక్కునాయుడు, నారాయణమూర్తి పాల్గొన్నారు.

గవరంపేటలో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దేవరాపల్లి: కొత్తపెంట గ్రామదేవత పైడిమాంబను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తెదేపా నాయకుడు చిరికి గోవిందదర్శించుకున్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, సర్పంచి వెంకటరావు అమ్మవారికి పూజలు చేశారు.

ప్రార్థనా మందిరం నిర్మాణంపై ఆందోళన

మాకవరపాలెం, న్యూస్‌టుడే : పెద్దిపాలెంలో ప్రభుత్వ స్థలంలో ప్రార్థనా మందిరం నిర్మించారంటూ స.హ. చట్టం కార్యకర్త పి.ఫ్రాన్సిస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. కలెక్టరు ఆదేశాల మేరకు గురువారం ప్రార్థనా మందిరాన్ని సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు వెళ్లడంతో స్థానికులు అడ్డుకున్నారు. విషయాన్ని ఉన్నతాధికారులకు తెలుపుతామని తెలుపుతామని ఆర్‌ఐ చక్రపాణి తెలిపారు.

అధికారులతో స్థానికుల వాగ్వాదం

పాల ఉత్పత్తిని పెంచాలి

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు వ్యవసాయ అనుబంధంగా పాడి పరిశ్రమపై శ్రద్ధచూపి పాల ఉత్పత్తిని పెంచాలని పశుగణాభివృద్ధి సంఘం రాష్ట్ర ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు కోరారు. నీలంపేటలో గురువారం ఏర్పాటైన పశువైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి పాడి రైతలనుద్దేశించి మాట్లాడుతూ పెయ్యలే పుట్టేలా ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న కట్టు ఇంజక్షన్లు పశువులకు చేయించాలని సూచించారు. రూ. 1180 విలువైన ఈ ఇంజక్షన్‌ను ప్రభుత్వం రూ. 150కి తగ్గించిందన్నారు. పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి రామ్మోహన్, సహాయ సంచాలకుడు డబ్ల్యు. రాంబాబు, పశుగణాభివృద్ధి సంఘం ఉమ్మడి విశాఖ మాజీ ఛైర్మన్ డి.రాఘవేంద్రరావు పాల్గొన్నారు. గోపాలమిత్ర గంగరాజుని సత్కరించారు.

సూచనలు ఇస్తున్న సీఈవో శ్రీనివాసరావు

భక్తిశ్రద్ధలతో అడివిరాజులబాబు పండగ

మాకవరపాలెం, న్యూస్‌టుడే: బుచ్చెన్నపాలెంలో గురువారం అడవిరాజులబాబు పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉపాధి నిమిత్తం వేర్వేరు ప్రాంతాలకు వలస వెళ్లిన వారంతా పండక్కి స్వగ్రామానికి చేరుకున్నారు. ఆలయానికి ఊరేగింపుగా వచ్చి మొక్కులు చెల్లించారు.

గొలుగొండ : గ్రామదేవతల పండగల ద్వారా పల్లెలకు పూర్వవైభవం తీసుకురావాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి చింతకాయల విజయ్ సూచించారు. ఏటిగైరంపేటలో వారం రోజులపాటు జరగనున్న తలుపులమ్మ తల్లి జాతరకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: కొవ్వూరు గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి జోరుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 29న వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ప్రారంభమవుతాయని మాజీ సర్పంచి ఈశ్వరరావు తెలిపారు.

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: లక్ష్మీపురంలో నందీశ్వరుని తీర్థమహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

✦ బంగారమ్మపాలెం గ్రామంలో 25న ఆదివారం గౌరీ పేరంటాలమ్మ తీర్థం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ పోటీలతోపాటు కోలాటం, పిడతలు, సైకిల్ స్లో పోటీలను ఏర్పాటుచేశారు.

నేడు పశు ఆరోగ్య శిబిరాలు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలంలోని బైలపూడి, దిబ్బపాలెం, మాడుగుల మండలంలోని ఎం.కె.వల్లాపురం, వీరనారాయణం గ్రామాల్లో శుక్రవారం పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ ఏడీఏ చిట్టినాయుడు చెప్పారు. ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నర్సీపట్నంలో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఈఈ రామకృష్ణ తెలిపారు. ఉపకేంద్రం నిర్వహణ పనుల నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు శారదానగర్, ఆర్టీసీ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు పెదబొడ్డేపల్లి, సుబ్బారాయుడు పాలెం, చెట్టుపల్లి, ధర్మసాగరం ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

చీడికాడ, న్యూస్‌టుడే: చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్తు లైన్ల మరమ్మతు నేపథ్యంలో శుక్రవారం మండలంలోని అప్పలరాజుపురం, కోనాం, ఖండివరం, తురువోలు, జైతవరం ఫీడర్ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రామకృష్ణ, ఏఈ వెంకటరావు చెప్పారు.

కె.కోటపాడు: కె.కోటపాడులో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

పేదలకు చీరలు, దుప్పట్ల పంపిణీ

చోడవరం, న్యూస్‌టుడే: మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్ జన్మదిన వేడుకలు గురువారం వైకాపా నాయకులు నిర్వహించారు. గోవాడలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో ఆలయాల్లో పూజలు చేసి పేదలకు దుప్పట్లు అందజేశారు. చోడవరంలో కేక్ కోశారు. సత్యారావు, శిమ్మినాయుడు, పందిరి శ్రీను పాల్గొన్నారు. గాంధీగ్రామంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొలిశెట్టి సురేష్ ఆధ్వర్యంలో 200 మందికి చీరలు అందజేశారు. ఎంపీపీ గాడి కాసు, సర్పంచి అప్పారావు, వేచలపు ప్రకాష్ పాల్గొన్నారు.

గాంధీగ్రామంలో పేదలకు చీరలు అందజేత

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జన్మదిన వేడుకలను గురువారం వడ్డాదిలో నిర్వహించారు. స్థానిక రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. యాదవ కాలనీలో కేక్ కోసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైకాపా అధ్యక్షుడు దొండా నారాయణమూర్తి, కోవెల జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం మండలం మరుపాక ఏపీ ఆదర్శపాఠశాల విద్యార్థి కొత్తూరు చైతన్య రాష్ట్రస్థాయి స్పెల్‌బీ పోటీలకు ఎంపికయ్యాడు. దొండపూడికి చెందిన చైతన్య మరుపాక ఏపీమోడల్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్నాడు. గురువారం విశాఖ జిల్లా చినగదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోనల్ స్థాయి స్పెల్‌బీ పోటీలు జరిగాయి. ఆరు జిల్లాల నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఆర్‌జేడీ చేతులు మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నాడని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సత్యసునీల్ తెలిపారు.

మాకవరపాలెం, న్యూస్‌టుడే: విశాఖపట్నం తోటగరువు ఉన్నత పాఠశాలలో జరిగిన జోనల్ స్థాయి స్పెల్ బీ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు సత్తాచాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎంఈవో మూర్తి చెప్పారు. కేజీబీవీ ఇంటర్ విద్యార్థిని ఎం. లక్ష్మీలావణ్య, ఎరకన్నపాలెం ప్రాథమిక పాఠశాల ఐదో తరగతి విద్యార్థిని ఎ. గంగాభవాని, బూరుగుపాలెం జడ్పీ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని కె. నేహా ఎంపికైన వారిలో ఉన్నారు.

ఆసక్తికరంగా లేగదూడల ప్రదర్శన

చీడికాడ, న్యూస్‌టుడే: లేగదూడల ప్రదర్శనలతో రైతులకు పశుపోషణపై మరింత అవగాహన కలుగుతుందని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు చిట్టినాయుడు అన్నారు. చీడికాడ మండలం తురువోలులో గురువారం పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల మిషన్ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. తురువోలుతో పాటు పరిసర ప్రాంతాల రైతులు వారి దూడలను ప్రదర్శనలో ఉంచారు. విజేతలుగా నిలిచిన ఐదుగురికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పశువైద్యులు రాఘవమ్మ, మణిలక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యుడు సభ్యుడు బీశ కోటేశ్వరరావు, ఉపసర్పంచి పైడి తల్లిబాబు, మాజీ సర్పంచి రెడ్డి సన్యాసినాయుడు పాల్గొన్నారు.

గెలుపొందిన పాడిరైతులకు బహుమతులు అందిస్తున్న ఏడీఏ చిట్టినాయుడు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

నర్సీపట్నం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ తొమ్మిదో వార్డులోని ఖాళీ స్థలాల్లో చెత్త చెదారాలు పేరుకుపోతున్నాయి. దుర్గంధంతోపాటు దోమల వ్యాప్తితో ఇబ్బంది పడుతున్నాం. - కె.సత్యవతి, గృహిణి, 9వ, వార్డు, ✓: చుట్టుపక్కల ఇళ్లలోని వారంతా ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్నారు. వ్యర్థాలను ఇంటి వద్ద ఉంచితే సిబ్బంది వచ్చి తీసుకువెళ్తారు. - చిట్టిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

గొలుగొండ, న్యూస్‌టుడే: చోద్యం - గింజర్తి మధ్య ప్రధాన రహదారిలో రహదారి ప్రమాదకరంగా ఉన్నాయి. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. - ఆదినారాయణ, చోద్యం, ✓: వాహనచోదకుల ఫిర్యాదు మేరకు గోతులను పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా గోతులను పూడ్చించి మరమ్మతు చేయిస్తాం. - ప్రసాదరావు. జేఈ, ర.భ.శా.

చోడవరం, న్యూస్‌టుడే: యడ్లవీధి శ్మశానవాటికను డంపింగ్ యార్డుగా మార్చేశారు. వ్యర్థాలు పోసి నిప్పు పెడుతున్నారు. - మెహర్, శ్రీను, చోడవరం, ✓: సమస్యను మా దృష్టికి వచ్చింది. దీనిపై వారం రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం. - సీతారామస్వామి, ఎంపీడీఓ, చోడవరం

స్పందనకు వందనం

మురుగు తొలగించారు

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట కాలనీ వీధిలో తాగునీటి బోరు వద్ద పేరుకుపోయిన మురుగును తొలగించి సమస్యను పరిష్కరించారు. 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ఈ నెల 20న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పంచాయతీ పాలకవర్గం, సచివాలయ సిబ్బంది స్పందించారు.

విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: చదువుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెల్లూరి ట్రస్టు వ్యవస్థాపకులు మీనా తెలిపారు. జుత్తాడ జడ్పీ ఉన్నత పాఠశాల, ఆదర్శ ప్రాథమిక పాఠశాల, అంబేరుపురం పాఠశాలలకు గురువారం అవసరమైన రూ. 20వేలు విలువైన విద్యాసామగ్రి ఇచ్చారు. జిల్లా యోగా పోటీల్లో సత్తాచాటిన కె.ప్రజ్ఞశ్రీకి బహుమతి అందించారు. పలువురు ప్రతిభావంతులైన 15మంది పేద విద్యార్థులకు రూ. 3వేలు చొప్పున ఉపకార వేతనం అందించారు. రూ. 50వేలు విలువ చేసే పుస్తకాలను పంపిణీ చేశారు. శిరీషా, హెచ్‌ఎం శేషగిరిరావు, మళ్ల శ్రీనివాసరావు, వీలా వెంకటగణేష్ పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న ట్రస్టు వ్యవస్థాపకురాలు మీనా, హెచ్‌ఎం శేషగిరిరావు

కమీషన్ చెల్లించాలని వినతి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రేషన్ డీలర్లంతా గురువారం తమకు రావాల్సిన కమీషన్ వెంటనే చెల్లించాలని తహసీల్దారు కె.రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ రేషన్ కమీషన్‌తో పాటు ఈ నెల పంచదార అరువు పద్ధతిపై ఇప్పించాలని కోరారు. డీలర్ల సంఘం అధ్యక్షుడు చింతా వెంకటనారాయణమూర్తి, కార్యదర్శి పెంటకోట జగన్నాథరావు, కోశాధికారి పుట్టా ప్రకాష్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న డీలర్ల సంఘం ప్రతినిధులు

24 లీటర్ల నాటుసారా స్వాధీనం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మాడుగుల స్టేషన్ సిబ్బంది, అనకాపల్లి జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ బృందం వేర్వేరు దాడుల్లో నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారి ఉపేంద్ర తెలిపారు. కూర్మనాథపురం, కొత్తవలస గ్రామాలకు చెందిన అల్లంగి రాజు, సన్యాసిరావును పట్టుకొని వారి నుంచి 24 లీటర్ల సారా, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను విచారించగా పాడేరు మండలం వంట్లమామిడికి చెందిన గోష న్నదొర, పోతురాజులు సారా సరఫరా చేస్తున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

జూదరుల అరెస్టు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: చెట్టుపల్లి శివారులో గురువారం ఏడుగురు జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 6500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు గ్రామీణ ఎస్సై రాజారావు చెప్పారు.

NCL GROUP **WALK-IN INTERVIEW** NAGARJUNA RMC

NCL Industries Limited, a leading Building Materials Manufacturing Company is looking for suitable candidates for its **Ready Mix Concrete (RMC) Division.**

Sales Assistants – Ready Mix Concrete (RMC)

• **Location : Tallapalem**

Qualification: 10th / Intermediate with preferably Min. 2yrs. Experience in **Sales / any work experience**. Two wheeler is mandatory.

Interested Candidates may **walk-in** for interview at the below mentioned venue, along with resume, Certificates and a photograph.

Date: 23.01.2026 (Friday)
Time: 10.00 am to 5.00 pm

Venue: Nagarjuna RMC

Sy.No.208/1, Ugginapalem, Near Parawadapalem Bus Stop, Kasimkota(M), Anakapalli - 531031

Contact No. 9121709494 / 9133330238
mail bio-data to **careers@nclind.com**

Scan the QR code for location details. ➡

NCL INDUSTRIES LIMITED

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **అనగనగా ఒకరాజు**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

శాకంబరిగా శ్యామా అమ్మవారు

సబ్బవరం, న్యూస్‌టుడే: దేవీపురంలో జరుగుతున్న శ్యామా అమ్మవారి నవరాత్రులను పురస్కరించుకుని గురువారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు నిర్వాహకులు ఉచిత భోజన సదుపాయం కల్పించారు.

శ్రీనివాసుడి హుండీ ఆదాయం రూ.12.45 లక్షలు

వేంకటాద్రిపై ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడి ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం గురువారం ఈవో నీలిమ ఆధ్వర్యంలో జరిగింది. భక్తులు కానుకల రూపంలో సమర్పించిన నగదు రూ.12,45,603 సమకూరినట్లు దేవాదాయశాఖ పర్యవేక్షకుడు శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మొత్తం ఆదాయం 101 రోజులకు సంబంధించినదిగా తెలియజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం పంచాయతీ కళాకారుల కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెంటాడుతోంది. -దుర్గాచారి, కళాకారుల కాలనీ, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే సమస్య పరిష్కరిస్తాం. -పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: సబ్బవరం శివారు గొల్లలపాలెం దారిలో పంచాయతీ కార్యాలయం వెనుక కొద్ది రోజులుగా చెత్త పేరుకుపోయింది. -కె.శ్రీను, గొల్లలపాలెం ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: పద్మావతినగర్ ప్రధాన మార్గంలో వీధిదీపాలకు వెలుగులకు చెట్లకొమ్మలు అడ్డుగా ఉంటున్నాయి. -నాగేశ్వరరావు ✓: చెట్లకొమ్మల తొలగింపునకు చర్యలు చేపడతాం. -పద్మనాభం, ఏపీఈపీడీసీఎల్ ఏఈ

ఎట్టకేలకు మరమ్మతులు

స్పందనకు వందనం

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్‌లో నర్సింగబిల్లమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారిలో పైపులైనుకు మంచినీటి విభాగం సిబ్బంది ఎట్టకేలకు గురువారం మరమ్మతులు చేపట్టారు. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి మంచినీటి విభాగం ఏఈ రాజశేఖర్ స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేపట్టారు.

ఆటల్లో అబ్బాయిలు అదుర్స్..

ఎన్టీపీసీ క్రీడా పోటీల్లో పతకాల సాధన

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే

పరవాడ మండలం పెదముషిడివాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. వీరంతా పేదింటి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కావడంతో కార్పొరేట్ పాఠశాలల్లో చదివే ఆర్థిక స్థోమత లేని కారణంగా సర్కారు పాఠశాలల్లో చదువుకుంటున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇస్తున్న ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడలకు సమయం కేటాయిస్తూ నైపుణ్యాలు పెంచుకుంటున్నారు. హెచ్ఎం కృష్ణ, పీడీ సాలాపు శ్రీను ప్రోత్సాహంతో క్రీడల్లో తర్ఫీదు పొందుతూ నైపుణ్యాలు పెంచుకుని పతకాలు సాధిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారుల మనోగతం వారి మాటల్లోనే..

★ అమ్మ ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకున్నా. క్రీడల్లో ఆల్‌రౌండర్ కావడమే ధ్యేయంగా కోచ్ పర్యవేక్షణలో నాలుగేళ్లుగా సాధన చేస్తున్నా. స్వగ్రామం విజయరాంపురం. గత నెలలో లంకెలపాలెం జడ్పీ హైస్కూల్లో ఎన్టీపీసీ నిర్వహించిన క్రీడల్లో వాలీబాల్ పోటీల్లో రజతం, కబడ్డీ పోటీల్లో బంగారు పతకం, షాట్‌పుట్ పోటీల్లో రజతం, రిలే పరుగు పోటీల్లో కాంస్యం సాధించా. గతంలో కబడ్డీలో రజతం సాధించా. వాలీబాల్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. తల్లి కనకమహాలక్ష్మి ఫార్మా కంపెనీలో కార్మికురాలు. ముున్ముందు జాతీయస్థాయి క్రీడాకారుడిగా గుర్తింపు తెచ్చుకుంటా.
– కోరుకొండ చరణ్, పదోతరగతి

★ చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఎంతో ఇష్టం. స్వగ్రామం పెదముషిడివాడ. క్రీడల వల్ల మంచి ఉపయోగాలు ఉన్నాయని అమ్మానాన్నలు చెప్పడంతో మూడేళ్లుగా సాధన చేస్తున్నా. పీడీ మంచి మెలకువలు నేర్పుతున్నారు. నాన్న వెంకటరమణ ఆటోడ్రైవర్. తల్లి కనకమహాలక్ష్మి గృహిణి. గత నెలలో ఎన్టీపీసీ నిర్వహించిన కబడ్డీ పోటీల్లో బంగారు పతకం సాధించడంతో పాటు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. వాలీబాల్ పోటీల్లో కాంస్యం సాధించా. గతంలో మండల స్థాయిలో వాలీబాల్, కబడ్డీ పోటీల్లో 2 కాంస్యం సాధించా. క్రీడల్లో మరింత రాణించి క్రీడాకోటాలో పీడీ అవుతా.
–సేనాపతి దినేష్‌కుమార్, పదో తరగతి

★ చదువుతో పాటు క్రీడలు అవసరమని ఉపాధ్యాయులు చెప్పడంతో ఆసక్తి పెంచుకున్నా. ఏడో తరగతి నుంచి క్రమం తప్పకుండా క్రీడాసాధన చేస్తున్నా. స్వగ్రామం పెదముషిడివాడ. తండ్రి అప్పలరాజు ఆటోడ్రైవర్. తల్లి లక్ష్మణమ్మ ఫార్మా కంపెనీలో హౌస్ కీపింగ్ పనులు చేస్తారు. స్వగ్రామం పెదముషిడివాడ. గత నెలలో జరిగిన ఎన్టీపీసీ కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం సాధించా. గతంలో మండల స్థాయి కబడ్డీ పోటీలో బంగారు, రజత పతకాలు సాధించా. క్రీడల వల్ల చురుగ్గా ఉండడంతో పాటు ఏకాగ్రత పెరిగింది. క్రీడల్లో దేశం తరపున ఆడాలన్నదే లక్ష్యంగా సాధన చేస్తున్నా. –బోయిన కిషోర్, పదో తరగతి

వార్డుల సమగ్రాభివృద్ధికి అధికారులు సహకరించాలి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలోని పెందుర్తి, అగనంపూడి జోన్ల పరిధిలో ఉన్న అన్ని వార్డుల సమగ్రాభివృద్ధికి అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు కోరారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలిసి గురువారం సుజాతనగర్‌లోని ప్రయివేటు కల్యాణ మండపంలో జీవీఎంసీతో పాటు పలు శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు.

★ పెందుర్తి, అగనంపూడి జోన్ల పరిధిలోని వార్డుల్లో ఇప్పటికే నిధులు మంజూరై, కొనసాగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ★ జీవీఎంసీ ప్రణాళిక విభాగ పని తీరులో ఇబ్బందులున్నాయని ఎమ్మెల్యే కమిషనర్ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ భూములను కాపాడటం, అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో విఫలమవుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ★ గోపాలపట్నం నుంచి పెందుర్తి వరకు ఉన్న బీఆర్టీఎస్ రహదారిని రెండు వరుసల రోడ్డుగా మార్పు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మూడు వరుసల రోడ్డు వల్ల తరచూ ప్రమాదాలు జరగడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కష్టమవుతోందన్నారు. ★ పెందుర్తి మండల పరిధిలో మూడు మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణంలో తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి పనుల్లో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ★ పంచగ్రామాల భూసమస్య కారణంగా సింహాచలం దేవస్థానం పరిధిలోని భూముల్లో కొత్త నిర్మాణాలకు అనుమతి లేకపోయినా ఇళ్ల మరమ్మతులకు అవకాశం కల్పించాలని దేవస్థానం భూ పరిరక్షణ విభాగం ఎస్‌డీసీ గీతాంజలిని కోరారు. ★ కొన్ని వార్డుల పరిధిలోని ప్రధాన సమస్యల పరిష్కారంపై మేయర్‌తో కలిసి చర్చించడానికి కమిషనర్ సమయం కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. ★ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శానాపతి వసంత, ముమ్మన దేముడు, పీవీ.నరసింహం, బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, మొల్లి ముత్యాలనాయుడు, ఇళ్లపు వరలక్ష్మీ, రౌతు శ్రీనివాసరావు, బట్టు సూర్యకుమారి, జెడ్సీలు శంకర్రావు, మనీష త్రిపాఠి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అ వి ఇ వీ

పశువులకు ఉచిత వైద్యసాయం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం భరణికం గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. పరవాడ డివిజన్ పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు కీర్తి రామకృష్ణ ప్రారంభించి ప్రసంగించారు. పశు వైద్య శిబిరాలను పాడిరైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 145 పశువులకు చికిత్స చేసి సంబంధిత రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాలదిగుబడికి ఉపయోగపడే మినరల్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొండా తాతారావు, దాట్ల గణేష్‌రాజు, సత్యారావు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం బంగారమ్మపాలెం, వంగలి గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు జరిగాయి. బంగారమ్మపాలెంలో దాడి కన్నమనాయుడు, వంగలిలో సర్పంచి ఆకుల శ్రీహేమ సంబంధిత శిబిరాలను ప్రారంభించారు. పశువులకు అవసరమైన చికిత్సలు చేసి, నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఆరిపాక, అంతకాపల్లి పశువైద్యాధికారులు డా.స్వర్ణలత, జి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనులు అడ్డగింత

గవరజగ్గయ్యపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: గవరజగ్గయ్యపాలెంలో జాతీయ రహదారి పనుల కోసం వచ్చిన సిబ్బందిని స్థానిక రైతులు గురువారం అడ్డుకున్నారు. తమ భూములకు నష్టపరిహారం అందించకుండా పనులు చేపట్టడం తగదని నిరసన వ్యక్తం చేశారు. తమకు పరిహారం అందించడంలో అధికారులు కొన్నేళ్లుగా తాత్సారం చేస్తున్నారన్నారు. ఈ సమస్యపై పలుమార్లు వినతులిచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థిని చేయూత

ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడుకు విరాళం అందిస్తున్న మాధవీసత్య

వి.జుత్తాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం వి.జుత్తాడ జెడ్పీ ఉన్నత పాఠశాల 2005-06 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, ఏపీ హైకోర్టు న్యాయవాది టి.మాధవీసత్య పాఠశాల అభివృద్ధికి రూ.50వేలు విరాళంగా సమర్పించారు. ఈ మేరకు పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గేదెల అప్పలనాయుడుకు విరాళం నగదు అందజేశారు. పాఠశాల అవసరాలకు ఈ మొత్తాన్ని వినియోగించాలని దాత కోరారు. ఈ కార్యక్రమంలో 2005-06 బ్యాచ్ ప్రధానోపాధ్యాయుడు కేవీ రామ్మోహనరావు, పాఠశాల కమిటీ ఛైర్మన్ చిన్నారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యార్థుల వీడ్కోలు వేడుక

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: చినముషిడివాడలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక గురువారం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయిని చైతన్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు సీఈవో జ్యోతి, డీన్ రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదో తరగతి పరీక్షలను బాగా రాయడమే కాక భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని అతిథులు ఆకాంక్షించారు. అనంతరం బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రమాదకర మలుపులు...తరచూ ప్రమాదాలు

ముత్యాలమ్మపాలెం మార్గంలో ఇలా..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఎన్టీపీసీ దీపాంజలినగర్ నుంచి ముత్యాలమ్మపాలెం వెళ్లే మార్గంలో మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఈమార్గంలో సుమారు ఏడు ప్రమాదకర మలుపులు ఉండడంతో అటుగా రాకపోకలు సాగించేవారు భయాందోళన చెందుతున్నారు. వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కానరాక మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ వాహనాల వేగ నియంత్రణకు సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

దువ్వపాలెంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

వి.జుత్తాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం వి.జుత్తాడ పంచాయతీ దువ్వపాలెం పరిసర ఏడు గ్రామాల ఆరాధ్య దేవత మర్లమాంబ అమ్మవారి పండగ సందర్భంగా మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గొల్లవిల్లి పైడితల్లినాయుడు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ చేపట్టారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ గురువారం దువ్వపాలెం మైదానంలో ఈ టోర్నీని ప్రారంభించారు. పెందుర్తి పీఏసీఎస్ ఛైర్మన్ సింహాచలంనాయుడు, స్థానిక నాయకులు రెడ్డి నారాయణరావు, అవగడ్డ అప్పలనాయుడు, ముదునూరి కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

క్రీడాకారులతో గండి బాబ్జీ, తదితర నాయకులు

వృద్ధాశ్రమంలో అనాథలకు అన్న సమారాధన

నిరాశ్రయులకు భోజనం వడ్డిస్తున్న నాయకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక లయోలా వృద్ధాశ్రమంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మేయర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి, ఏపీ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ అతిథులుగా పాల్గొన్నారు. తొలుత నిరాశ్రయులు, వృద్ధులతో కేకు కోయించారు. అనంతరం ఆశ్రమంలో అందరికీ అన్నదానం నిర్వహించారు. నారా లోకేశ్ పిలుపు మేరకు ఈ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు పరమేశ్వరరావు పేర్కొన్నారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ సూచనల మేరకు సబ్బవరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శుక్రవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సబ్బవరం మండల తెదేపా అధ్యక్షుడు గండి ముత్యాలునాయుడు పేర్కొన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా రజియా

మధురవాడ, న్యూస్‌టుడే: భాజపా మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా మధురవాడకు చెందిన ఎం.డి.రజియా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూర్‌బాషా తదితరుల చేతుల మీదుగా గురువారం నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి తాతపూడి ప్రదీప్‌కుమార్, మధురవాడ ప్రాంత నాయకులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి కొండడాబాలు వ్యాకులమాత యాత్రోత్సవం

కొత్తవలస, న్యూస్‌టుడే: రోమన్ కేథలిక్‌ల ఆరాధ్య దైవం కొత్తవలస మండలం గొల్లలపాలెం కొండడాబాలు వద్దగల వ్యాకులమాత పుణ్యక్షేత్ర యాత్రా మహోత్సవం శుక్రవారం ప్రారంభించనున్నట్లు పుణ్యక్షేత్ర విచారణకర్త గురుశ్రీ గొంగాడ రాజు గురువారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నవదిన పూజా ప్రార్థనలు చేపడతామన్నారు. విశాఖపట్నం ప్రొవిన్షియల్ సుపీరియర్ గురుశ్రీ సురేష్ బాబు సాయంత్రం 5 గంటలకు పతాకావిష్కరణ చేస్తారన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రార్థనలు జరుగుతాయని, అదేరోజు విశాఖలోని జ్ఞానాపురం నుంచి వ్యాకులమాత క్షేత్రానికి పాప పశ్చాత్తాప మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 1న వ్యాకులమాత క్షేత్ర యాత్రా మహోత్సవం, దివ్యబలి పూజ నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

వేపగుంట-పినగాడి రహదారి విస్తరణకు శ్రీకారం

కట్టడాలను తొలగిస్తున్న దృశ్యం

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి రహదారి విస్తరణ పనులు ఎట్టకేలకు గురువారం ప్రారంభమయ్యాయి. ముందుగా విస్తరణకు అవసరమైన మేర దుకాణాలు ఇతర కట్టడాల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. ఏసీపీ రామలింగారెడ్డి, టీపీవో గోపన్న సంబంధిత పనులను పర్యవేక్షించారు.

25న గ్రంథం ఆవిష్కరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రచయిత్రి, గాయని రూపాకుల నాగేశ్వరి రచించిన 'ఒకే రాగం- దశ సినీగీతాలు (30 రాగాలు- 300 పాటలు)' స్వరరాగ గ్రంథాన్ని 25వ తేదీన ఆవిష్కరించనున్నారు. ఆ రోజు సాయంత్రం 5.30 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయ ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తారని విశాఖ రసజ్ఞవేదిక అధ్యక్షులు డాక్టర్ జి.రఘురామారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

స్వీయ క్రమశిక్షణతోనే రహదారి భద్రత

పరవాడ, న్యూస్‌టుడే: రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణ పాటించడం ద్వారా రహదారి భద్రత సాకారమవుతుందని పరవాడ సీఐ మల్లికార్జునరావు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని గురువారం పరవాడ ఫార్మాసిటీలో సంస్థ ఉద్యోగులకు అవగాహన సదస్సు జరిగింది. ఫార్మాసిటీ డీజీఎం (హెచ్ఆర్ అండ్ అడ్మిన్) గిరిధరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు రహదారి భద్రత నిబంధనలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.

పరవాడ ఫార్మాసిటీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు

పెందుర్తి నేర విభాగం పోలీసులకు సీపీ ప్రశంస



ఎస్ఐ సూరిబాబును, సిబ్బందిని అభినందిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

పెందుర్తి, న్యూస్‌టుడే: 2025వ సంవత్సరంలో ప్రతిభ చాటిన పెందుర్తి నేర విభాగం పోలీసులకు సీపీ శంఖబ్రత బాగ్చీ నుంచి ప్రశంసలు లభించాయి. ఈ మేరకు గురువారం సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నేర విభాగం ఎస్ఐ డి.సూరిబాబు, ఏఎస్ఐ శ్రీనివాసరావు, హెచ్‌సీలు నాగరాజు, పేరయ్యనాయుడు, మహిళా హెచ్‌సీ పద్మజ, కానిస్టేబుళ్లు దేముడునాయుడు, వెంకటేశ్, తాతారావులు సీపీ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు



సీపీ చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న ఎస్ఐ లక్ష్మి

పెందుర్తి, న్యూస్‌టుడే: విశాఖ నగర పరిధిలో పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు శాంతి భద్రతల విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు లభించిందని సీఐ కె.వి.సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నగరంలోని కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో స్టేషన్ తరపున సీపీ శంఖబ్రత బాగ్చీ నుంచి ఎస్ఐ పి.లక్ష్మి అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. 2025 సంవత్సరంలో స్టేషన్ పరిధిలో సిబ్బంది అంకితభావంతో పని చేసినందున ఇంతటి ఘనత లభించినట్లు సీఐ పేర్కొన్నారు.

పీఠం అభివృద్ధికి కృషి

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. నాయుడుతోట సమీప రవినగర్‌లోని శ్రీబాలా త్రిపురేశ్వరీ పీఠాన్ని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పీఠం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. వార్డు జనసేన అధ్యక్షురాలు పిన్నింటి పార్వతి, పీఠం సేవకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జాతీయ స్థాయి పారా కబడ్డీ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: విశాఖ మెడ్‌టెక్ జోన్‌లో ఈనెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఇండియన్ పారా కబడ్డీ అసోసియేషన్, ఏఎంటీజెడ్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పారా కబడ్డీ టోర్నమెంటు జరగనుంది. ఈ మేరకు నిర్వాహకులు కబడ్డీ కోర్టులను సిద్ధం చేసి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పోటీల్లో 20 రాష్ట్రాలకు చెందిన 20 జట్లు 280 మంది క్రీడాకారులు, 60మంది కోచ్‌లు పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ నెల 26న విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని వారు వివరించారు.

పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు అందజేత

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 174 మంది విద్యార్థులకు డీఈవో ఎన్. ప్రేమకుమార్ గురువారం స్టడీమెటీరియల్ అందజేశారు. సంబంధిత పుస్తకాలను వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాలను సందర్శించి పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయిని కమలకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వ్యర్థాల సమస్యపై యంత్రాంగంలో కదలిక

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఈ.భోనంగి కొండ ప్రాంతంలో పారిశ్రామిక వ్యర్థాల సమస్యపై అధికారులు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. గత కొంతకాలంగా గుర్తు తెలియని వ్యక్తులు లారీలు, వ్యాన్‌లపై పారిశ్రామిక, రసాయన వ్యర్థాలతో పాటు బొగ్గుయాష్‌ను తీసుకొచ్చి ఇక్కడ పెద్దఎత్తున డంప్ చేస్తున్నారు. తర్వాత వాటికి నిప్పు పెట్టి వెళ్లిపోవడంతో ఈప్రాంతం కాలుష్యమయంగా మారి స్థానికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వెలువడిన కథనానికి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించారు. రాంకీ, జేఎన్‌పీసీఎం అసోసియేషన్, ఏపీఐఐసీ ప్రతినిధులతో మాట్లాడి నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కొండప్రాంతంలోకి లారీలు, వాహనాలు వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా ట్రెంచి తవ్వించారు. త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వ్యర్థాలు డంప్ చేసేవారిపై కేసులు పెట్టడంతో పాటు అపరాధ రుసుం విధిస్తామని పీసీబీ అధికారులు పేర్కొన్నారు.

ఈ.భోనంగి కొండ ప్రాంత రోడ్డుకు అడ్డంగా అధికారులు తవ్వించారిలా..

పరవాడలో ఘనంగా గుండాలమ్మ తీర్థం

అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, నాయకులు

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ సంతబయలు వద్ద రెడ్డివారి గుండాలమ్మ తీర్థ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే గుండాలమ్మను దర్శించుకుని పూజలు చేశారు. ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి, నాయకులు సిరిపురపు అప్పలనాయుడు, పైలా శ్రీనివాసరావు తదితరులతో పాటు కమిటీ ప్రతినిధులు గుండాలమ్మను దర్శించుకున్నారు. మధ్యాహ్నం సుమారు 3వేల మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం తీర్థంలో భజనలు, కోలాటం తదితర ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

వెదుళ్ల నరవలో..

ముత్యమాంబ అమ్మవారు

సబ్బవరం, న్యూస్‌టుడే: నగర పరిధిలోని వెదుళ్ల నరవ గ్రామ దేవత ముత్యమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి పూజలు చేశారు. సాయంత్రం నిర్వహించిన కోలాటం తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు, స్థానిక నాయకులు చొప్ప నాగరాజు, జోగినాయుడు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. కమిటీ ప్రతినిధులు ఉత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నేడు అక్కులమ్మ తల్లి..

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ సినిమాహాల్ కూడలిలో శుక్రవారం బాల పేరంటాలు శ్రీఅక్కులమ్మతల్లి తీర్థమహోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నసమారాధన, సాయంత్రం తీర్థంలో కోలాటం, సాముగరిడీలు, భజనలు ఉంటాయన్నారు. రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. భక్తులు విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

వైభవంగా గాదాలమ్మ పండగ

తానాం (పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాం గ్రామ రజకుల ఇలవేల్పు గాదాలమ్మ అమ్మవారి పండగ గురువారం ఘనంగా జరిగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. నూతన వస్త్రాలు, పసుపు కుంకుమలు సమర్పించారు. తానాం ఎంపీటీసీ సభ్యురాలు రొంగలి సునీత, అనకాపల్లి జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు రొంగలి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు వర్రి మంగలక్ష్మి, వార్డు సభ్యులు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

పరీక్ష కేంద్రం వద్ద ట్రాఫిక్ తిప్పలు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: చినముషిడివాడలోని ఐయాన్ డిజిటల్ పరీక్ష కేంద్రంలో జేఈఈ మెయిన్ రెండవ రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రెండు సెషన్లలో జరుగుతున్న పరీక్షలకు వేలాది మంది విద్యార్థులతో పాటు వారి బంధువులు పరీక్ష కేంద్రానికి తరలివస్తున్నారు. ఇక్కడ వాహనాల పార్కింగ్‌కు సదుపాయం లేకపోవడంతో బీఆర్టీఎస్ సేవా మార్గంలో నిలిపివేస్తున్నారు. దీంతో పలుమార్లు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. పరీక్షల ప్రారంభం, ముగింపు సమయంలో రద్దీ నెలకొంది. ట్రాఫిక్ ఎస్ఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది రద్దీ నియంత్రణకు ఎంతో శ్రమించాల్సి వచ్చింది. తప్పనిసరి పరిస్థితిలో పరీక్ష కేంద్రం వైపు ఉన్న సేవామార్గాన్ని కొంతసేపు మూసివేశారు. ఇతర మార్గాల్లో వాహనాలను అనుమతించారు.

పరీక్ష అనంతరం బీఆర్టీఎస్ రహదారిపైకి వచ్చిన విద్యార్థులు

(c) eenadu

జూనియర్స్ విభాగంలో శ్రీవిద్య జూనియర్ కళాశాల (ప్రొద్దుటూరు)

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి)

ఈనాడు అనంతపురం

శుక్రవారం జనవరి 23, 2026 5

శతక్కొట్టారు.. విజేతలయ్యారు

ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ ఫైనల్ పోటీల జూనియర్ విభాగంలో కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన శ్రీవిద్య కళాశాల జట్టు...సీనియర్ విభాగంలో తిరుపతికి చెందిన సీకాం డిగ్రీ కళాశాల జట్టు విజేతలుగా నిలిచాయి. సాయిసాకేత్, శశాంక్ శ్రీవాత్సవ్ సెంచరీలు కొట్టడంతో ఇరుజట్లు గెలుపుబాట పట్టాయి. గురువారం అనంతపురంలో జరిగిన తుదిపోరులో జయకేతనం ఎగరేసిన జట్లకు జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ఏజీఎం పాటిల్ సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్.. విన్నర్ ట్రోఫీలను అందజేశారు.

వివరాలు 6లో..

ప్రతిభ ఘనం.. శిఖరాలే గమ్యం

ఈనాడు, పుట్టపర్తి: ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ప్రస్థానం ప్రారంభించి..అత్యున్నత శిఖరాలధిరోహించిన ప్రముఖులు 'అనంత ఆణిముత్యాలు' పురస్కారానికి ఎంపికయ్యారు. సాహితి గగన్‌మహల్ ట్రస్టు ఈనెల 24న పురస్కారాలను ప్రదానం చేయనుంది. ఎంపికైన ఆణిముత్యాల్లో కొందరి గురించి తెలుసుకుందాం..!

ఆచార్య యాదాటి నరహరి (హిందూపురం)
హోదా: ప్రొఫెసర్ ఎమిరిటస్

విశిష్ట పరిశోధకులు

ఆచార్య యాదాటి నరహరి కంప్యూటర్ సైన్స్-ఆటోమేషన్‌పై బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో పరిశోధన చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'మస్తిష్క పరిశోధన కేంద్రం' డైరెక్టరుగా ఏడాది పనిచేశారు. ప్రస్తుతం ప్రొఫెసర్ ఎమిరిటస్‌గా కొనసాగుతున్నారు. ఆచార్య నరహరి బృందం 2021 నుంచి గేమ్ థియరీ, రాండమ్, ప్రాసెస్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఫర్ అగ్రికల్చర్ (గ్రామ) ప్రాజెక్టు రూపకల్పనలో తలమునకలై ఉంది. దీని ద్వారా వ్యవసాయంలో తరచూ సంభవించే సమస్యలను ఏఐ, గేమ్ థియరీ టెక్నిక్స్‌తో పరిష్కరించవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో ఈయన పలు అవార్డులు అందుకున్నారు.

విశ్వనాథ్ ఎల్లూరి (తరిమెల, శింగనమల)
హోదా: ఐఎంఐ మొబైల్స్ ఫౌండర్, సీఈఓ

అంతర్జాతీయ స్థాయికి..

విశ్వనాథ్ ఎల్లూరి చార్టెడ్ అకౌంటెంట్. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తితో ఇంజినీరింగ్ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేసి ప్రపంచ మార్కెట్‌కు నేరుగా అందించాలన్న సంకల్పం. 1988లో ఐఎంఐ సాఫ్ట్, అల్లూరి టెక్ కంపెనీలను స్థాపించారు. ట్రాన్స్‌మిషన్ లైన్, టెలికామ్ లైన్ టవర్ల డిజైన్‌లు అత్యుత్తమ శ్రేణిలో తయారు చేశారు. 1999లో ఐఎంఐ మొబైల్‌ను స్థాపించారు. 2014లో ఆయన ఐఎంఐ మొబైల్స్ కంపెనీ సీఈఓ బాధ్యతల నుంచి తప్పుకొని తాత్వికవేత్త జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్‌లో కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు.

కుటగుల్ల కళ్యాణి (అనంతపురం)
హోదా: శాస్త్రవేత్త

అంతరిక్ష పరికరాల రూపకల్పన

బెంగళూరులో ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్స్ లాబొరేటరీలో శాస్త్రవేత్తగా అంతరిక్ష ఉపగ్రహాల కోసం సెన్సార్స్, పేలోడ్స్, ఆప్టికల్ సిస్టమ్‌లు రూపకల్పన చేసి అందిస్తున్నారు. లేజర్ పరికరాలను ఆమె రూపకల్పన చేస్తున్నారు. చంద్రయాన్-1 కోసం లూనార్ లేజర్ రేంజ్ పరికరం, అంగారకుడి కక్షలోకి ప్రవేశపెట్టే ఉపగ్రహానికి ఉపయోగపడే 'లేమ్యాన్ ఆల్ఫా ఫొటోమీటర్', చంద్రయాన్-2 కోసం లేజర్ డాప్లర్ వెలోసిమీటర్, వివిధ శాటిలైట్స్ నిమిత్తం 'ఎర్త్ సెన్సార్'లను ఆమె రూపొందించారు. ప్రస్తుతం అంతరిక్ష నౌకలను నడపడంలో ఉపయోగించే 3డీ లిడ్‌లను రూపకల్పన చేస్తున్నారు.

స్పెల్ బీలో సత్తా..

నిఖిలేశ్వర్, (ఆరో తరగతి, రాప్తాడు ఆదర్శ పాఠశాల)
వెంకటలక్ష్మి (7వ తరగతి, గొడసలపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల)
నందిత (9వ తరగతి, గుంతకల్లు పురపాలక పాఠశాల)
వీణామాధురి (ఇంటర్ ప్రథమ, యల్లనూరు ఆదర్శ పాఠశాల)

అనంతపురం విద్య: ఆంగ్లభాష స్పెల్-బి పోటీల్లో అనంతకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి పోటీల్లో ఏడుగురు విద్యార్థులు విజయం సాధించి, గురువారం కడపలో జరిగిన ప్రాంతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయికి నలుగురు ఎంపికయ్యారు.

ఆశలు కల్లలై.. అనంత వేదనై

ఈనాడు, పుట్టపర్తి: ఒక్క రోడ్డు ప్రమాదం జీవితాన్ని తలకిందులు చేస్తోంది. తప్పు ఎవరిదైనా శిక్ష మాత్రం ఇరువైపులా అనుభవించాల్సి వస్తోంది. ప్రమాదంలో కుటుంబ పెద్ద మరణిస్తే భార్య, పిల్లల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తీవ్రంగా గాయపడితే.. వారితోపాటు కుటుంబ సభ్యులనూ ఇబ్బందుల్లోకి నెడుతోంది. కలలు కల్లలై.. జీవితాలు తలకిందులై నిత్యం తల్లడిల్లాల్సి వస్తోంది.

బతుకు భారం

చెన్నేకొత్తపల్లి: నాపేరు ఓబులేశు. గత ఏడాది ఆగస్టు 9న కారు ఢీకొనడంతో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాను. బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాను. రూ.11 లక్షలు వైద్య ఖర్చులైనప్పటికీ కోలుకోలేకపోయాను. నేటికీ వాకర్ సాయంతో నడవగలుగుతున్నాను. నాలుగెకరాల్లో వ్యవసాయంతో జీవనం గడిపేవాళ్లం. నా భార్యకు సైతం ఆరోగ్య సమస్యలున్నాయి. వ్యవసాయానికి దూరం కావడంతో బతుకు భారమైంది.

రెక్కలు తెగిన పక్షుల్లా..

కళ్యాణదుర్గం గ్రామీణం: కర్ణాటక జమ్మలమలికి చెందిన శివన్నతో కళ్యాణదుర్గం నియోజకవర్గం వేపులపర్తికి చెందిన సుశీలతో 11 ఏళ్ల కిందట వివాహమైంది. దీవెన, రక్షిత, కీర్తన (3) కుమార్తెలు ఉన్నారు. వేపులపర్తిలో శివన్న ఆటో నడుపుకొంటూ కుటుంబాన్ని పోషించేవారు. 2023 డిసెంబరులో బళ్లారికి బాడుగ కోసం ఆటోలో వెళ్లి తిరిగి వస్తుండగా అదుపు తప్పి బోల్తాపడి మృతి చెందాడు. ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యంతోనే సర్దుకుంటున్నారు. సొంత ఇల్లు లేదు. ఎలాంటి ఆర్థిక ఆసరా లేదు.

ముగ్గురు ఆడపిల్లలతో సుశీల

అనంతపురం జిల్లాలో వివిధ రోడ్లపై ప్రమాదాల తీరు..

సంవత్సరం	హైవేలు	రాష్ట్ర రోడ్లు	ఇతర	మొత్తం	మృతులు	క్షతగాత్రులు
2024	309	78	157	544	343	652
2025	293	59	146	498	292	553

భాగస్వామ్యం కీలకం

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే

చర్చ, ఒప్పందం: అమెరికాలోని ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం, అనంతపురం జేఎన్‌టీయూల మధ్య విద్యా భాగస్వామ్యంపై గురువారం చర్చ నిర్వహించారు.

హాజరు : జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ఆచార్య దేబాసిస్ దత్త, ఆచార్య శిఖాలకన్ పాల్ సమావేశానికి హాజరయ్యారు.

"మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల్లో విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం అవసరం. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల రూపకల్పనకు భాగస్వామ్యం తోడ్పడుతుంది.. సీఎం రాష్ట్రాన్ని క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం పెంపొందిస్తాం. ఈ భాగస్వామ్యం విద్యార్థులు, అధ్యాపకులకు మేలు జరుగుతుంది. సంవత్సరం నుంచి నూతన కోర్సులు ప్రారంభించాం." - వీసీ, రిజిస్ట్రార్

ప్రమాణాలు : అంతర్జాతీయ విద్య ప్రమాణాలు జేఎన్‌టీయూలో ఉన్నాయి. స్నేహపూరిత పారిశ్రామిక కోర్సులు రూపకల్పన చేయడానికి సహకారం అందిస్తాం

- ఆచార్య దేబాసిస్ దత్తా

చిన్నారుల పార్కు సిద్ధం

రాప్తాడులో పిల్లలు ఆడుకోవడానికి, ఆహ్లాదం, వ్యాయామం కోసం ఎలాంటి ఉద్యానాలు లేవని గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.8 లక్షలు వెచ్చించి పార్కు ఏర్పాటు చేశారు. ఆట, వ్యాయామ పరికరాలను పొందుపరిచారు.

-న్యూస్‌టుడే, రాప్తాడు

రాష్ట్ర అవార్డుకు ఇద్దరు బీఎల్వోల ఎంపిక

పనితీరు: కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపు ప్రక్రియలో మెరుగైన పనితీరుకు రాష్ట్రస్థాయి అవార్డుకు ఇద్దరు ఎంపికయ్యారు.

స్వీకరణ: 25న విజయవాడలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో వీటిని స్వీకరిస్తారు. గతేడాది ఒక్క అనంత జిల్లాకే ఐదు పురస్కారాలు లభించాయి.

- న్యూస్‌టుడే, జిల్లా సచివాలయం

ఎంపికైంది వీరే?
గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండల కేంద్రానికి చెందిన బీఎల్‌ఓ (227) ధనలక్ష్మి, సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణ బీఎల్‌ఓ(186) కళావతి

వేగం.. ఆగమాగం..

జాతీయ రహదారులపై టిప్పర్ల వేగం పరిమితి దాటిపోతోంది. అనంతపురం చెన్నై జాతీయ రహదారిపై ఇటుకలపల్లి కూడలి వద్ద టిప్పర్లు అతి వేగంతో వెళ్తున్న తీరు ప్రమాదాలకు ఆస్కారమిస్తోంది. ఓ టిప్పర్ అవతలి రోడ్డుకు వెళ్లడానికి యూ టర్న్ వద్ద మలుపు తీసుకోగా ఎదురుగా రాంగ్ రూట్‌లో మట్టి లోడుతో మరో టిప్పర్ వేగంగా దూసుకు కొచ్చింది. ఈ ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు ఉంచాల్సిన అవసరం ఉంది.

- ఈనాడు, అనంతపురం

యువకులతో కలిసిపోయి జాగ్రత్తలు చెబుతున్న పోలీసులు

పల్లెనిద్ర.. పోలీసుల ముద్ర

మమేకం: జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాల్లో బుధవారం రాత్రి ఆయా స్టేషన్లలో పోలీసులు పల్లె నిద్ర చేశారు. గ్రామాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామస్థులతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే అంశాలు, మహిళల భద్రత, శక్తి యాప్ ఉపయోగాలు, సైబర్ నేరాలపై ముందస్తు జాగ్రత్తలు, గంజాయి వాడకంతో అనర్థాలు వంటివాటిని విడమర్చి చెప్పారు. ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

విశ్వాసం : పల్లెనిద్రల ద్వారా గ్రామాల్లో పోలీస్-ప్రజల మధ్య విశ్వాసం మరింత బలపడుతుందని, జిల్లా వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

- న్యూస్‌టుడే , అనంత నేరవార్తలు

తప్పుడు బాగోతాలు నిప్పుల కాపురాలు!

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించి ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య.. ప్రియురాలితో కలిసి జీవించేందుకు భార్య ప్రాణాలు తీసిన భర్త.. ఇటీవల కాలంలో తరచుగా వినిపిస్తున్న ఘటనలు. . వివాహేతర బంధాలు కాపురాల్లో చిచ్చుపెడుతున్నాయి. జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్న హత్యా ఘటనలు ఆందోళన కల్గిస్తున్నాయి.

- 33 : రెండేళ్లలో వివాహేతర సంబంధాల కారణంగా హత్యకు గురైన వారి సంఖ్య
- 18 : 2024లో హత్యా ఘటనలు
- 15 : 2025లో హతమైనవారు..
- 2 : ఈ ఏడాదిలో మృత్యువాత పడిన వారు
- హత్యల్లో ఎక్కువ శాతం కన్ను మూసింది మహిళలే

● గతేడాది అక్టోబరులో అనంతపురం గ్రామీణం ఓ కాలనీలో వివాహిత పక్కింటి యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడనీ ప్రియుడిని ఉసిగొల్పి హత్య చేయించింది.

● డిసెంబరులో సహజీవనం చేస్తున్న వ్యక్తి హింసిస్తున్నాడని ఓ మహిళ కుమారుడితో కలిసి ఇంట్లోనే గ్యాస్ సిలిండర్‌తో మోది హత్య చేసింది.

● ఆగస్టులో భర్త స్నేహితుడితో అక్రమ సంబంధం పెట్టుకున్న ఓ మహిళ ప్రియుడితోనే కలిసి భర్తను కడతేర్చింది.

● తాజాగా బుధవారం (జనవరి 21న) పాతూరు ఎల్లమ్మ కాలనీలో వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో భార్యను భర్త గొంతుకోసి చంపాడు.

ఆకర్షణ.. అసహనం

గతంలో భార్యాభర్తల మధ్య గొడవలు వస్తే పెద్దలు కూర్చుని పరిష్కరించేవారు. ఇటీవల కాలంలో ఓర్పు, సహనం తగ్గి 'అహం' మరింత పెరగడం.. భాగస్వామితో గొడవ జరిగినపుడు సోషల్ మీడియా ద్వారానో, ఇంటి చుట్టుపక్కల పరిచయమైన పరాయి వ్యక్తుల సాన్నిహిత్యానికి ఆకర్షితులు అవుతున్నారు. ఈ వ్యామోహాలు హత్యలకు దారి తీస్తున్నాయి.

● జీవితాల్లోకి సోషల్ మీడియా భూతం ప్రవేశించాక.. ఎవరి లోకం వారిదే అన్నట్టుగా తయారైంది. మనసు విప్పి మాట్లాడుకునే సమయం లేక బయటి వ్యక్తుల 'హాయ్'లు, 'గుడ్‌మార్నింగ్'లు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో లైకులు, కామెంట్లు ప్రేమ అని భ్రమపడుతున్నారు. ఈ మాయలో నూరేళ్ల బంధాన్ని కాలరాస్తున్నారు.

అనాథలుగా సంతానం

భార్యాభర్తల్లో ఎవరో ఒకరు వేసే తప్పటడుగు వారి పిల్లల పాలిటశాపంగా మారుతోంది. రేపటి పౌరులుగా ఎదగాల్సిన పిల్లలు అనాథలుగా మారి.. పెరిగి పెద్దయ్యాక నేరగాళ్లుగా మారే ఆస్కారం ఉంది.

రైలులో అరటి ఎగుమతులకు సిద్ధం: జేసీ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే

జేఎన్‌పీటీ పోర్టు దాకా

జిల్లాలో సాగు చేస్తున్న అరటి పంటను నిర్దేశిత ప్రాంతాలకు రైలు రవాణా ద్వారా ఎగుమతి చేసే ప్రక్రియ త్వరలోనే శ్రీకారం చుడుతున్నాం తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి జేఎన్‌పీటీ పోర్టు దాకా రవాణా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సత్వరమే తగిన చర్యలకు ఉపక్రమించాలి. రీఫర్ కంటైనర్లకు రూ.10 వేలు ప్రోత్సాహకాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.- **ఉద్యాన, గుంతకల్లు రైల్వే అధికారులు, కాన్‌కార్, ఎగుమతిదారులతో ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణు చరణ్**

ప్రోత్సాహకాలివ్వండి..

ఇరాన్, ఇరాక్, యూఏఈ.. వంటి దేశాలకు ఎగుమతి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయి. కోల్డ్ స్టోరేజ్‌లకు విద్యుత్తు ఛార్జీలపై ప్రోత్సాహకాలు అవసరం. రీఫర్ కంటైనర్లను ఛార్జ్ చేయడానికి తాడిపత్రి స్టేషన్‌లో విద్యుత్తు వసతి కల్పించాలి, రవాణా ఛార్జీల్లో 50 శాతం తగ్గింపు అందించాలి - **ఎగుమతిదారులు**

ఓటర్ల చైతన్య సామగ్రి పంపిణీ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే

చేరిక : 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నేపథ్యంలో ప్రజా చైతన్య ప్రచార సామగ్రి అనంత జిల్లాకు చేరింది.

అందజేత: రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి వచ్చిన ఈ సామగ్రిని జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపిణీ చేశారు. కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దారు కనకరాజు, సీనియర్ సహాయకుడు శామ్యూల్, శివ, శ్రీనాథ్ తదితరులు ఆయా నియోజకవర్గాల ఈడీటీలకు అందజేశారు.

ఏమేం ఉన్నాయ్?: ప్రత్యేకంగా తయారు చేసిన టీ-షర్టులు, టోపీలు, చేతి బ్యాండ్లు

ర్యాలీ, సభలు : 25న అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లో అవగాహన ర్యాలీ, సభలు నిర్వహిస్తారు. జిల్లా స్థాయి కార్యక్రమం అనంత కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో జరుగుతుంది.

గురువర్యా.. హాజరేదయ్యా!

పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యం

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఓ వ్యాయామ ఉపాధ్యాయురాలిని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా నియమించారు. పాఠశాల క్రీడలు ముగిసిన అనంతరం బడికి వెళ్లాల్సి ఉంటుంది. కానీ స్కూల్ గేమ్స్ డిసెంబరులోనే ముగిశాయి. అప్పటినుంచి ఆ ఉపాధ్యాయురాలు బడికి హాజరు కావడంలేదు. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎందుకు పాఠశాలకు హాజరు కావడం లేదని ఆరా తీశారు. గతంలో కూడా ఆమె ఏడాదిన్నరపాటు ఆన్ డ్యూటీ పేరుతో బడికి హాజరు కాలేదని విమర్శలున్నాయి.

- **1799 :** అనంత జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు
- **10,029 :** ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్య
- **400 :** ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పాఠశాలలకు హాజరు కానివారి సగటు సంఖ్య

కారణం : డీడీవోలు పర్యవేక్షించక పోవడం

ఈనెలలో గైర్హాజరు తీరు ఇలా

- 7వ తేదీ - 492 మంది
- 8వ తేదీ - 245 "
- 19వ తేదీ: 403 "
- 20వ తేదీ: 249 "
- 21వ తేదీ: 334 "

నిబంధనల ప్రకారమైతే..

● గురువుల హాజరు పర్యవేక్షణపై అంతులేని నిర్లక్ష్యం నెలకొంది. చాలా మంది విధులకు డుమ్మాకొడుతున్నా పట్టించుకోవడం లేదు.

● ముఖ ఆధారిత హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. హాజరు నమోదు కాకపోతే గైర్హాజరు లేదా, సెలవుగా పరిగణించాలి.

● హాజరు, సెలవులు ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు ధ్రువీకరించాలి. వేతనాల బిల్లులు అప్‌లోడ్ చేసే అధికారం ఉన్న డీడీవోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

● హాజరు నమోదుపై విద్యాశాఖ అధికారులు డీడీవోలకు ఫోన్ చేసి ఆరా తీస్తున్నా, మార్పు రావడం లేదు. రాష్ట్ర అధికారులు వెబ్ కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులను నిలదీస్తున్నారు.

● జిల్లా నుంచి మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులను వివరణ కోరుతున్నా మార్పు రావడం లేదు.

చర్యలు తీసుకుంటాం - ప్రసాద్‌బాబు, డీఈవో, అనంతపురం

గైర్హాజరైతే చర్యలు తీసుకుంటాం. వరుసగా రాని వారికి షోకాజు నోటీసులు జారీ చేస్తాం. హాజరు నిర్ధారణపై డీడీఓలకు ఆదేశాలు జారీ చేశాం. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వివరణ ఇవ్వాల్సిందే.

కొండమీదరాయుడిని చూసొద్దాం

బుక్కరాయసముద్రం: ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే కొండమీదరాయుడి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో కేశవనాయుడు మండల అధికారులకు సూచించారు. గురువారం ఆయన దేవరకొండ దగ్గర మండల అధికారులతో ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఉత్సవాల గడువు సమీపిస్తున్నందున గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని ఎంపీడీవో సాల్మన్‌రాజుకు సూచించారు. విద్యుత్తు శాఖ, పంచాయతీ అధికారులు గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా పోలీసులు ట్రాఫిక్ చర్యలు తీసుకోవాలన్నారు.

భారీ మడుగు ఎలా అడుగు!

జిల్లాలో పెద్దదిగా పేరొందిన యాడికి సంత మార్కెట్ వీధిలో వెళ్లేందుకు రోడ్డు లేక పోవడంతో వాహనాదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. సీఎస్ఐ చర్చి నుంచి చౌడేశ్వరి దేవి ఆలయం వరకు

అడుగులకొద్దీ లోతు గుంతలు పడ్డాయి. ఇళ్లల్లో నుంచి వెలువడే మురుగు ఇక్కడే నిల్వ ఉండటంతో నడవటానికి గగనంగా మారింది. – న్యూస్‌టుడే, యాడికి

మరుభూముల్లో భూచోళ్లు!

● అధికారులతో కుమ్మక్కై పట్టాలతో లబ్ధి ● తాజాగా వెలుగులోకి...

గుత్తి శివారులోని శ్మశానంలో హద్దురాళ్లు పాతి ప్లాట్లు వేసిన అక్రమార్కులు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలో రూ.కోట్లు విలువైన శ్మశానస్థలాలను అక్రమార్కులు కబ్జా చేశారు. వీరు మరుభూములను సైతం వదలడం లేదు. రెవెన్యూ అధికారులు వారితో కుమ్మక్కై శ్మశానాల్లో ఇంటి పట్టాలు మంజూరు చేశారు. మూడేళ్ల కిందట గుత్తిలోని కర్నూలు రోడ్డులో పాతహైవే పక్కన ఉన్న శ్మశానంలో కొందరు రెవెన్యూ అధికారులకు మామూళ్లు ఇచ్చి ఇంటి పట్టాలు పొందారు. వీరంతా ఇప్పుడు ప్లాట్లు వేయటంతో దొంగ పట్టాల విషయం వెలుగులోకి వచ్చింది. సుమారు 30 సెంట్ల విస్తీర్ణంలో ప్లాట్లు వేసి రాళ్లను పాతారు. దీనిపై సీపీఐ నాయకులు, కార్యకర్తలు పోరాటం చేస్తున్నారు.

ఇటుకల బట్టీ పేరుతో కబ్జా

ఓ వ్యక్తి శ్మశానవాటికలో కొన్నేళ్ల కిందట ఇటుకల బట్టీ నిర్వహిస్తూ వచ్చారు. తర్వాత బట్టీని ఎత్తేసి ఐదుగురు పేర్లతో పట్టాలు పొందాడు. శ్మశాన వాటిక సమీపంలోనే ఆదర్శ పాఠశాల ఉంది. పక్కనే పాతహైవే రోడ్డు ఉంది. దీంతో ఇక్కడి స్థలాలకు విపణిలో మంచి డిమాండ్ ఉంది.

● మారుతీ నగర్‌కు సమీపంలో ఉన్న సర్వేనంబర్ 714లోని శ్మశానవాటిక స్థలంలోనూ 15 మందికి పట్టాలిచ్చారు. ఇక్కడ మరుభూమి కోసమని 3.57 ఎకరాల భూమిని కేటాయించారు. అయితే 2.82 శ్మశానం కాగా, మిగిలిన స్థలాన్ని కబ్జా చేశారు. కొందరు పునాదులు వేయగా, మరి కొందరు భవంతులను నిర్మించుకున్నారు.

నోటీసులకే పరిమితం

సర్వే నంబరు 714లో జారీ అయిన పట్టాలు వెలుగులోకి రావడంతో సంబంధిత వ్యక్తులకు రెవెన్యూ అధికారులు నోటీసులను ఇచ్చారు. 'మీకు జారీ చేసిన పట్టాలను ఎందుకు రద్దు చేయకూడదో సంజాయిషీ' ఇవ్వాలని కోరారు. రెండు సార్లు అనంతపురం ఆర్డీవో సైతం నోటీసులను ఇచ్చారు. పట్టాదారులతో సంజాయిషీ తీసుకున్నారు. ఇప్పటికీ ఆ పట్టాలు రద్దు చేయకపోవడం గమనార్హం.

శ్మశాన స్థలాలను పరిరక్షిస్తాం

-పుణ్యవతి, తహసీల్దారు, గుత్తి

గుత్తి శ్మశాన స్థలాలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటాం. కర్నూలు రోడ్డులో పట్టాలు పొంది హద్దురాళ్లను ఏర్పాటు చేసుకున్న వారిపై చర్యలు తీసుకుంటాం. డిప్యూటీ తహసీల్దారు సూర్యనారాయణకు వీఆర్ఏలతో కలిసి ప్లాట్లు తొలగించాలని ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

(c) eenadu

రహదారి భద్రత అందరి బాధ్యత

అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణుచరణ్

లక్ష్మీనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రోడ్డు భద్రత బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడిపై ఉందని ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణుచరణ్, శిక్షణ ఐపీఎస్ అశ్విన్‌మణిదీప్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం నగరపాలక కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ప్రదర్శనను ఇన్‌ఛార్జి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. వాహనచోదకులు కచ్చితంగా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు. 21 రోజుల్లో జిల్లావ్యాప్తంగా 96 అవగాహన సదస్సులు జరిపి విద్యార్థులు, వాహనచోదకులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులు వివరించారని గుర్తుచేశారు. జిల్లాలో 37 బ్లాక్‌స్పాట్లను గుర్తించి మరమ్మతులు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్న వారిలో 18-25 ఏళ్లలోపు వారు అధికంగా ఉండటం బాధాకరమని డీటీసీ వీర్రాజు, ఆర్టీవో సురేష్‌నాయుడు తెలిపారు. జిల్లాలో ఒక్కరూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోకూడదన్న లక్ష్యంతో పోలీసు, ఇంజినీరింగ్, వైద్య శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో కేశవనాయుడు, డీఎస్పీ మహబూబ్‌బాషా, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్‌నాయక్, ఎంవీఐలు, అధికారులు, ఉద్యోగులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో ప్రతిభ

పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి, అధ్యాపకులతో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

జేఎన్‌టీయూ: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ప్రాంగణ నియామకాలు జరిగాయి. అనంతపురం, నంద్యాల, కళ్యాణదుర్గం, హిందూపురం, గుంతకల్లు, రాయదుర్గం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 104 మంది విద్యార్థులు హాజరయ్యారు. 38 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో సివిల్ డిప్లొమా నుంచి 31 మంది, మెకానికల్ నలుగురు, ఎలక్ట్రికల్ నుంచి ముగ్గురు ఉన్నారు. కల్పతరు ప్రాజెక్ట్ అంతర్జాతీయ సంస్థ ఉద్యోగాలు కల్పించింది. ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి, సివిల్ విభాగాధిపతి ధీరేంద్రబాబు, ప్రాంగణ నియామకాల అధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఎంపికైన వారిని అభినందించారు.

ఇంజినీరింగ్ కళాశాలలో 11 మంది..: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల యాక్సెంచర్ ప్రైవేట్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 11 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఆరుగురు రూ.6.50 లక్షలు, ఐదుగురు రూ.4.50లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల వర్గాలు తెలిపాయి.

ఏపీపీగా అనంత గోపాలకృష్ణ

అనంతపురం లీగల్, న్యూస్‌టుడే: హిందూపురం కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా (ఏపీపీ) అనంత గోపాలకృష్ణ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీవో 64ను జారీ చేసింది. ఈయన రెండు దశాబ్దాలుగా హిందూపురం కోర్టులో న్యాయవాదిగా సేవలు అందిస్తున్నారు. గోపాలకృష్ణ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఏపీపీగా అవకాశం కల్పించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్లపాటు కొనసాగుతారు. ఏపీపీగా నియమితులైన గోపాలకృష్ణను అనంత జిల్లా చేనేత కులాల ఐక్య వేదిక నాయకులు బండి శ్రీనివాసులు, నాగరాజు, మహదేవ ప్రసాద్, తదితరులు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SARB-II బ్రాంచ్ (20945), ఇ.నెం.1-8-563/1, 1వ అంతస్తు, సంధ్య థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్ - 500 080.

Appendix - IV-A [See to rule 8 (6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెస్ట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) వారికి **ఋణగ్రహీత:** మెస్సర్స్ ఆదిత్య గ్లోబల్ ఇన్‌ఫ్రా వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, విల్లా నెం.40, ది ట్రయల్స్, ఓ.యు. కాలనీ దగ్గర, మణికొండ, హైదరాబాద్ - 500 089. **వేరొక చిరునామా:** డి.నెం.6-3-609/10/12, ఆనంద్ నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500004. **ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు: శ్రీ కేశనపల్లి నారాయణప్ప,** తండ్రి : కె. వెంకట స్వామి, విల్లా నెం.40, ది ట్రయల్స్, ఓ.యు కాలనీ దగ్గర, మణికొండ, హైదరాబాద్ - 500089. **వేరొక చిరునామా:** హౌస్ ప్రాపర్టీ నెం.11/958, 11/959, ప్లాట్ నెం.90, అరవింద నగర్, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, అనంతపురం - 515004. **శ్రీ కేశనపల్లి వరుణ్ చక్రవర్తి,** తండ్రి : కె. నారాయణప్ప, విల్లా నెం.40, ది ట్రయల్స్, ఓ.యు కాలనీ దగ్గర, మణికొండ, హైదరాబాద్ - 500089. **వేరొక చిరునామా:** హౌస్ ప్రాపర్టీ నెం.11/958, 11/959, ప్లాట్ నెం.90, అరవింద నగర్, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, అనంతపురం - 515004. మరియు **శ్రీ కేశనపల్లి తరుణ్ చక్రవర్తి,** తండ్రి : కె. నారాయణప్ప, విల్లా నెం.40, ది ట్రయల్స్, ఓ.యు కాలనీ దగ్గర, మణికొండ, హైదరాబాద్ - 500089. **వేరొక చిరునామా:** హౌస్ ప్రాపర్టీ నెం.11/958, 11/959, ప్లాట్ నెం.90, అరవింద నగర్, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, అనంతపురం - 515004. **హామీదారులు: శ్రీ కేశనపల్లి నారాయణప్ప,** తండ్రి : కె. వెంకట స్వామి, విల్లా నెం.40, ది ట్రయల్స్, ఓ.యు కాలనీ దగ్గర, మణికొండ, హైదరాబాద్ - 500089. **వేరొక చిరునామా:** హౌస్ ప్రాపర్టీ నెం.11/958, 11/959, ప్లాట్ నెం.90, అరవింద నగర్, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, అనంతపురం - 515004. **శ్రీ కేశనపల్లి తరుణ్ చక్రవర్తి,** తండ్రి : కె. నారాయణప్ప, విల్లా నెం.40, ది ట్రయల్స్, ఓ.యు కాలనీ దగ్గర, మణికొండ, హైదరాబాద్ - 500089. **వేరొక చిరునామా:** హౌస్ ప్రాపర్టీ నెం.11/958, 11/959, ప్లాట్ నెం.90, అరవింద నగర్, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, అనంతపురం - 515004. **శ్రీ కేశనపల్లి వరుణ్ చక్రవర్తి,** తండ్రి : కె. నారాయణప్ప, విల్లా నెం.40, ది ట్రయల్స్, ఓ.యు కాలనీ దగ్గర, మణికొండ, హైదరాబాద్ - 500089. **వేరొక చిరునామా:** హౌస్ ప్రాపర్టీ నెం.11/958, 11/959, ప్లాట్ నెం.90, అరవింద నగర్, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, అనంతపురం - 515004. **శ్రీ కేశనపల్లి సూర్యనారాయణ రావు,** తండ్రి : కె. వెంకట స్వామి, ఇ.నెం.1/797, రాయల్ ఫంక్షన్ హాల్, కాకపల్లి గ్రామ పొలం, రుద్రంపేట గ్రామ పంచాయితీ, రామ్ నగర్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515004. **శ్రీమతి కేశనపల్లి భాగ్యలక్ష్మి,** భర్త : కె. సూర్య నారాయణ రావు, ఇ.నెం.1/797, రాయల్ ఫంక్షన్ హాల్, కాకపల్లి గ్రామ పొలం, రుద్రంపేట గ్రామ పంచాయితీ, రామ్ నగర్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515004. **శ్రీమతి శమంతకమణి, (కె. సూర్యనారాయణ రావు (మరణించినారు) గారి లీగల్ వారసురాలు)** తండ్రి : కె. సూర్య నారాయణ రావు, ఇ.నెం.1/797, రాయల్ ఫంక్షన్ హాల్, కాకపల్లి గ్రామ పొలం, రుద్రంపేట గ్రామ పంచాయితీ, రామ్ నగర్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515004. **కె. వేణు గోపాల్ (కె. సూర్యనారాయణ రావు (మరణించినారు) గారి లీగల్ వారసుడు)** తండ్రి : కె. సూర్య నారాయణ రావు, ఇ.నెం.1/797, రాయల్ ఫంక్షన్ హాల్, కాకపల్లి గ్రామ పొలం, రుద్రంపేట గ్రామ పంచాయితీ, రామ్ నగర్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515004. **శ్రీ కె. సురేష్ (కె. సూర్యనారాయణ రావు (మరణించినారు) గారి లీగల్ వారసుడు)** తండ్రి : కె. సూర్య నారాయణ రావు, ఇ.నెం.1/797, రాయల్ ఫంక్షన్ హాల్, కాకపల్లి గ్రామ పొలం, రుద్రంపేట గ్రామ పంచాయితీ, రామ్ నగర్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515004. **శ్రీమతి కె. విజేత చౌదరి (కె. సూర్యనారాయణ రావు (మరణించినారు) గారి లీగల్ వారసురాలు)** తండ్రి : కె. సూర్య నారాయణ రావు, ఇ.నెం.1/797, రాయల్ ఫంక్షన్ హాల్, కాకపల్లి గ్రామ పొలం, రుద్రంపేట గ్రామ పంచాయితీ, రామ్ నగర్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515004. **శ్రీమతి కె. వీరనారమ్మ (కె. సూర్యనారాయణ రావు (మరణించినారు) గారి లీగల్ వారసురాలు)** భర్త : కె. సూర్య నారాయణ రావు, ఇ.నెం.1/797, రాయల్ ఫంక్షన్ హాల్, కాకపల్లి గ్రామ పొలం, రుద్రంపేట గ్రామ పంచాయితీ, రామ్ నగర్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515004. **కుమారి సాగరిక (కె. సూర్యనారాయణ రావు (మరణించినారు) గారి లీగల్ వారసురాలు)** తండ్రి : కె. సూర్య నారాయణ రావు, ఇ.నెం.1/797, రాయల్ ఫంక్షన్ హాల్, కాకపల్లి గ్రామ పొలం, రుద్రంపేట గ్రామ పంచాయితీ, రామ్ నగర్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 515004. వారి నుండి రావలసిన బకాయి మొత్తము **రూ.3,03,00,000/-** (అక్షరాల మూడు కోట్ల మూడు లక్షల రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/ఛార్జ్‌లో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది: 05-03-2026న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

ఇ-వేలం తేదీ : 05-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 03.30 గం॥ల వరకు వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:27-01-2026 నుండి 27-02-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

షెడ్యూలు ఆస్తి వివరములు : ఆస్తి ఐడి - **SBIN62110798274**

అనంతపురం, రుద్రంపేట గ్రామ పంచాయితీ పరిధి, కక్కలపల్లి గ్రామ పొలం, రామ్ నగర్, అనంతపురం రూరల్ ఆర్‌డి, సర్వే నెం.లు 65/1బి, 65/2బి, 65/3 లోని ఎ.0.17 సెంట్లు విస్తీర్ణంలో డి.నెం.1-797తో గల ఇంటి యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2192, తేది.09.04.2008 ప్రకారం శ్రీ కేశనపల్లి సూర్యనారాయణ, తండ్రి : కె. వెంకట స్వామి & శ్రీమతి కేశనపల్లి భాగ్యలక్ష్మి, భర్త : కె. సూర్యనారాయణ వారి పేరున కలదు. అనంతపురం రూరల్ ఆర్‌డి మరియు ఎస్‌ఆర్‌డి, కక్కలపల్లి గ్రామం, రుద్రంపేట పంచాయితీ పరిధి, సర్వే నెం.65/1బి, 65/2బి మరియు 65/3 లోని ఎ.0.17 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తికి **హద్దులు: ఉత్తరం** : ఎ. రోజి గారి భూమి, **దక్షిణం** : అనంతపురం నుండి రుద్రంపేట పోవు 100 అ॥ల రోడ్డు, **తూర్పు**: కె. భాగ్యలక్ష్మి గారి ఖాళీ ప్రదేశం, **పడమర** : కిరణ్ కుమార్ గారిచే అమ్మబడిన ఇతరుల ప్లాటు.

రిజర్వు ధర : రూ.5,19,00,000/- ధరావత్తు : రూ.51,90,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1. సెక్యూర్డ్ ఆస్తి రిజర్వు ధర కన్నా తక్కువకు విక్రయించబడదు.
2. సెక్యూర్డ్ ఆస్తి అమ్మకానికి సంబంధించి రిజర్వు ధర మరియు రిజర్వు ధరలో 10% (పది శాతం) ధరావత్తు (EMD) షెడ్యూలులో పేర్కొన్న విధంగా నిర్ణయించబడినది.
3. ఆన్‌లైన్ నగదు బదిలీ కొరకు NO LIEN ఖాతా నెంబరు / IFS కోడ్ మొ॥నవి దిగువ తెలుపబడినవి - **ఖాతా పేరు - ఎస్‌బిఐ, అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, ఖాతా నెంబరు - 52013038332, IFS Code – SBIN0020740, బ్రాంచ్ పేరు - NRI బ్రాంచ్ హిమాయత్ నగర్.**
4. నిబంధనలు మరియు షరతులతో కూడిన టెండర్ / బిడ్ ఫారమ్‌ను (**https://www.baanknet.com**) వెబ్‌సైట్ నుండి (**PSB Alliance Pvt Ltd**) ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చు. ఆసక్తి గల కొనుగోలుదారులు తమ మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడితో (**https://www.baanknet.com**) (**PSB Alliance Pvt Ltd**) పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. అనంతరం e-KYC పూర్తి చేసిన తర్వాత, ఇ-వేలం తేది మరియు సమయానికి ముందుగా, బిడ్డర్లు / కొనుగోలుదారులు తమ ఇ-వ్యాలెట్‌లో EMD మొత్తాన్ని బదిలీ చేయాలి. e-KYC నమోదు మరియు ఇ-వ్యాలెట్ లో EMD బదిలీ ప్రక్రియలు వేలమునకు ముందే పూర్తి చేయాలి. చివరి క్షణంలో బిడ్డింగ్ చేయడం నివారించవలెను. ఇంటర్నెట్ వైఫల్యం / విద్యుత్ అంతరాయం వంటి కారణాల వల్ల ఏర్పడే లోపాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గానీ, సర్వీస్ ప్రొవైడర్ గానీ బాధ్యత వహించవు. అందువల్ల, బిడ్డర్లు అవసరమైన అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు (విద్యుత్ బ్యాకప్ మొదలైనవి) ముందుగానే చేసుకొని, వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగునట్లు చూసుకొనవలెను.
5. అధీకృత అధికారి వద్ద గల సమాచారం & వివరముల ప్రకారం సదరు ఆస్తి పై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. అయినసూ ఆసక్తిగల బిడ్డర్లు స్వయంగా ఎన్‌కంబరెన్స్‌లు, వేలం వేయు ఆస్తి యొక్క టైటిల్ & క్లైమ్‌లు/ హక్కులు/ బకాయిలు/ ఆస్తికి సంబంధించిన వాటి గురించి బిడ్ సమర్పణకు ముందు తెలుసుకోవలెను.
6. ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి హామీ లేదా ప్రతినిధిత్వంగా పరిగణించబడదు మరియు అలా భావించకూడదు. ఈ ప్రకటన ప్రధాన షరతులకు లోబడి ఉంటుంది.
7. బిడ్ సమర్పించే ముందు ఆస్తి మరియు దాని వివరాలను పరిశీలించి సంతృప్తి చెందడం బిడ్డర్ల బాధ్యత. వేలమునకు ఉంచిన ఆస్తుల పరిశీలనకు, ఆస్తి వివరాల్లో పేర్కొన్న ప్రదేశాలలో, ఆసక్తి గల బిడ్డర్లకు అనుమతి ఇవ్వబడుతుంది.
8. అత్యధిక బిడ్‌ను అంగీకరించాల్సిన బాధ్యత అధీకృత అధికారికి లేదు. ఎలాంటి కారణం తెలియజేయకుండా, ఏదైనా లేదా అన్ని బిడ్లను అంగీకరించే లేదా తిరస్కరించే, అలాగే ఇ-వేలమును వాయిదా వేయు / నిలిపివేయు / రద్దు చేయు సంపూర్ణ అధికారం అధీకృత అధికారికి ఉంటుంది.
9. EMD జమ చేయవలసిన తేదీ లేదా ఇ-వేలము తేదీ సెలవు దినముగా ప్రకటించబడితే, ఆ తేదీ స్వయంచాలకంగా తదుపరి పని దినానికి పొడిగించబడుతుంది.
10. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** ప్రాతిపదికన జరుగుతుంది. ఆస్తిపై ఉన్న భారాలు, చట్టబద్ధ బాధ్యతలు మొదలైన వాటికి సంబంధించి బ్యాంక్ ఎలాంటి హామీలు ఇవ్వదు. పన్నులు, GST నమోదు ఛార్జీలు మొదలైన అన్ని చట్టబద్ధ బాకీలను విజయవంతమైన బిడ్డరు భరించాలి.
11. ఋణగ్రహీతలు / హామీదారులు ఇ-వేలం తేదీకి ముందు పైన పేర్కొన్న మొత్తాన్ని ఇప్పటి వరకు వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా దీని ద్వారా తెలియజేయబడుచున్నది. అలా చేయని పక్షంలో ఆస్తి వేలం/విక్రయం చేయబడుతుంది మరియు మిగిలిన బాకీలు ఉంటే, వాటిని వడ్డీ మరియు ఖర్చులతో సహా వసూలు చేయబడుతుంది.
12. బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో పాల్గొనుటకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ (**PSB Alliance Pvt Ltd**) వెబ్‌సైట్ (**https://www.baanknet.com**) ను సందర్శించవలసినదిగా సూచించబడుచున్నది. సాంకేతిక సహాయం కొరకు **PSB Alliance Pvt Ltd** హెల్ప్ డెస్క్ నెం.**82912 20220**కు కాల్ చేయవచ్చు. లేదా **support.baanknet@psballiance.com** కు ఇ-మెయిల్ పంపవచ్చు. నమోదు స్థితి మరియు EMD స్థితి వివరాల కోసం **support.baanknet@psballiance.com** ను సంప్రదించండి. ఆస్తి వివరాలు, ఫోటోలు మరియు వేలం నిబంధనలు తెలుసుకోవడానికి **https://www.baanknet.com** ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం హెల్ప్‌డెస్క్ నెం.**82912 20220** ను సంప్రదించవచ్చు.
13. వెబ్‌సైట్ **https://www.baanknet.com** లో ఆస్తిని వెతుకుతున్నప్పుడు, పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది.
14. **దయచేసి ఇతర వివరముల కొరకు శ్రీ ప్రదీప్ దాకే, చీఫ్ మేనేజర్, కాంటాక్ట్ నెంబర్: 88864 40097, 9959416251 & శ్రీ డి. నాగ ప్రసాద్, చీఫ్ మేనేజర్, కాంటాక్ట్ నెంబర్ : 98662 35895 ను సంప్రదించగలరు. మీరు ఇ-మెయిల్ sbi.20945@sbi.co.in ద్వారా కూడా మమ్మల్ని సంప్రదించవచ్చును.**

తేది: 17-01-2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ విజేతలు సీకాం, శ్రీవిద్య జట్లు

జూనియర్స్ విభాగంలో సీకాం జూనియర్ కళాశాల (తిరుపతి) జట్టుకు రన్నర్ ట్రోఫీని అందిస్తూ..

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టుకు రన్నర్ ట్రోఫీని ప్రదానం చేస్తూ..

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంగా మారడంతో పరుగుల వరద పారింది. సీనియర్ విభాగంలో శశాంక్ శ్రీవాత్సవ్ (138), జూనియర్ విభాగంలో సాయిసాకేత్ (135) శతకాల మోత మోగించారు. సీనియర్ విభాగంలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల ఈఎస్ఎల్-2025 ఛాంపియన్లుగా అవతరించాయి. ధనిక్ భారత్ విద్యాసంస్థల సమర్పణలో గురువారం రాయలసీమ క్రికెట్ మైదానంలో జరిగిన ఈఎస్ఎల్ క్రికెట్ ఫైనల్ పోటీలు ఏకపక్షంగా ముగిశాయి. ఉదయం జూనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు 140 పరుగుల భారీ తేడాతో తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టుపై సునాయసంగా గెలిచింది. టాస్ గెలిచిన సీకాం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు సాయిసాకేత్ (135; 62 బంతుల్లో 12×4, 8×6) శతకంతో కదం తొక్కడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 249 పరుగుల భారీ స్కోరు సాధించింది. మరో బ్యాటరు నాగకుల్లాయప్ప (34) చివర్లో చెలరేగాడు. భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టు 15.5 ఓవర్లలోనే 109 పరుగులకే కుప్పకూలింది. కిశోర్ మూడు వికెట్లు, ఎ.నాగకుల్లాయప్ప, కె.అనాస్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి జట్టు పతనాన్ని శాసించారు.

151 పరుగుల తేడాతో సీకాం (తిరుపతి) గెలుపు

మధ్యాహ్నం సీనియర్ విభాగంలో జరిగిన పోటీలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల జట్టు కలికిరి సీకాం డిగ్రీ కళాశాల జట్టును 151 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన తిరుపతి జట్టు శశాంక్ శ్రీవాత్సవ్ (138; 13×4, 10×6) శివమెత్తడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 247 పరుగుల భారీస్కోరు చేసింది. తొలి ఓవర్ నుంచే స్కోరుబోర్డు పరుగులెత్తించారు. అనంతరం భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కలికిరి జట్టు 16.3 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. అనూష్‌రెడ్డి అద్భుతమైన బౌలింగ్‌తో 4 వికెట్లు పడగొట్టాడు. మూడు రోజులుగా జరిగిన ప్రాంతీయ పోటీలు గురువారంతో ముగిశాయి. విజేతలు, రన్నర్స్‌గా నిలిచిన వారికి జేఎన్‌టీయూ ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, 'ఈనాడు' యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి), సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్లు కెప్టెన్ల మధ్యలో టాస్ వేస్తున్న హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్ జి.రాము

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

సాయిసాకేత్ (135 పరుగులు)

శశాంక్ శ్రీవాత్సవ్ (138 పరుగులు)

విద్యార్థులు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ (అనంతపురం) ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలంటే పరీక్షల్లో సాధించే మార్కులు కొలమానం కాదని అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు, యోగాకు జేఎన్‌టీయూ పరిధిలో సముచిత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రతిభ చూపిన వారికి కొన్ని మార్కులు కూడా కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభ పాటవాలు వెలికితీయడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 పర్యాయాలు క్రికెట్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ కోవిడ్‌కు ముందు ఈఎస్ఎల్ క్రికెట్ పోటీల్లో 1600 జట్లు పాల్గొనడంతో గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు చేసుకున్నాయని వెల్లడించారు. ప్రతి జట్టు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్ జి.రాము, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సీకాం కళాశాల కరస్పాండెంట్ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హర్షిత "మంచి చికిత్సకోసం ఉన్నత భరోసా" మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ 1వ క్రాస్, మారుతి నగర్, అనంతపురం.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE www.mits.ac.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

భూమి కబ్జా చేశారయ్యా!

పట్టా చూపుతున్న బాధితుడు సాకే మారెన్న

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : దండువారిపల్లి గ్రామ రెవెన్యూ అధికారి, సర్వేయరు భూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ బాధితులకు అన్యాయం చేస్తున్నారని దుర్గం గ్రామానికి చెందిన సాకే మారెన్న ఆవేదన వ్యక్తం చేశారు. దండువారిపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వేనంబరు 132-14లో 2009లో ప్రభుత్వం భూపంపిణీలో 1.5 ఎకరాల వ్యవసాయ భూమిని తన భార్య మారెక్కకు పట్టా ఇచ్చిందన్నారు. దుర్గం గ్రామానికి చెందిన మారెప్ప తమ భూమిని ఆక్రమించి దానిమ్మ మొక్కలు నాటాడన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తమను చంపుతానని బెదిరింపులకు దిగుతున్నాడని వాపోయారు. భూమికి సంబంధించి అన్ని రికార్డులు ఉన్నాయని, తమకు న్యాయం చేయాలని దండువారిపల్లి వీఆర్వో రవి, సర్వేయర్ నవీన్‌లను కోరినా ఆక్రమించిన వ్యక్తికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఈ భూమి వదులుకోవాలని సలహా ఇస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు. దీనిపై గ్రామ రెవెన్యూ అధికారి రవిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా భూమి మారెక్క పేరుతో డీ పట్టా ఉందని, తహసీల్దారుతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

భార్యను కడతేర్చిన కేసులో నిందితుడి అరెస్టు

నిందితుడిని చూపుతున్న సీఐ జయనాయక్

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: భార్యను కడతేర్చిన భర్తను 24 గంటల్లోనే అరెస్టు చేసినట్లు రాయదుర్గం యూపీఎస్ సీఐ జయనాయక్ గురువారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ముత్రాసి కాలనీకు చెందిన కుల్లాయమ్మ (45)కు అనంతపురానికి చెందిన అలువ మారెన్నతో వివాహం అయింది. మారెన్న ఇటీవల భార్యపై అనుమానం పెంచుకుని తరచూ వేధిస్తుండటంతో ఇటీవల భార్య పుట్టింటికి వచ్చింది. ఈనెల 20వ తేదీన పెద్దల సమక్షంలో పంచాయతీ చేసి సర్దుబాటు చేశారు. రాత్రికి పక్కనే ఉన్న రేకుల షెడ్డులో నిద్రించారు. అప్పటికే భార్యపై అనుమానంతో వాగ్వాదం జరిగింది. నిందితుడు ఆగ్రహానికి గురై కొడవలితో మొహం, మెడపై బలంగా నరికాడు. స్థానికుల సమాచారంతో స్థానిక ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి అనంతపురంలో మెరుగైన చికిత్స పొందుతూ ఈనెల 21న మృతి చెందింది. కేసు నమోదు చేసి నిందితుడి కోసం రెండు బృందాలుగా ఏర్పడి గాలిస్తుండగా మద్దానేశ్వరస్వామి దేవాలయం సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అనంతలో రంజీ సందడి

శతకంతో రాణించిన రాథోడ్

4 వికెట్లు తీసిన ఆంధ్ర బౌలరు రాజు

అనంతపురం క్రీడలు: ఆర్డీటీ క్రికెట్ మైదానంలో గురువారం ఏపీ, విదర్భ జట్ల మధ్య మొదలైన రంజీ మ్యాచ్ అలరించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన విదర్భ జట్టును ఉదయం పిచ్ సహకరించడంతో ఆంధ్ర బౌలర్లు వణికించారు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి 81 ఓవర్లలో 267 పరుగులు చేసిన విదర్భ జట్టులో బ్యాటర్ రాథోడ్ సెంచరీ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆంధ్ర బౌలర్ రాజు నాలుగు వికెట్లు కూల్చాడు. చాలా ఏళ్ల తర్వాత రంజీ మ్యాచ్ జరగడంతో స్టేడియానికి ప్రేక్షకులు పోటెత్తారు. ఈలలు, చప్పట్లతో సందడి చేశారు. ఆర్డీటీ పీడీ మాంచో ఫెర్రర్, జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు సి.శ్రీనాథ్, ఉపాధ్యక్షుడు నూర్‌మహమ్మద్ ఖాన్, కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎన్.సర్దార్ తదితరులు హాజరయ్యారు.

ఎమ్మెల్యే అనుచరుడు గంగరాం అరెస్టు?

ఈనాడు, అనంతపురం: ఇటీవల నగరంలో చోటుచేసుకున్న పలు దాడులు, దౌర్జన్యాల కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్న గంగారాంను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ ముఖ్య అనుచరుడిగా చలామణి అవుతున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున గోవాలో పోలీసులకు చిక్కినట్లు సమాచారం. ఈనెల 12న రుద్రంపేట బైపాస్‌లోని ఎగ్జిబిషన్ వద్ద జరిగిన గొడవకు సంబంధించిన కేసులో గంగారాంను ఏ1 నిందితుడిగా పోలీసులు చేర్చారు. నంబూరి వైన్స్‌షాపు దహనం కేసులోనూ అతని పాత్రపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే అండతో గంగారాం నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడంతోపాటు భూకబ్జాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతుండటంతో పోలీసులు ఆయనను పలు కేసుల్లో నిందితుడిగా చేర్చారు. గంగారాం ఈనెల 12 నుంచి పరారీలో ఉన్నాడు. ఆయన్ను పట్టుకునేందుకు జిల్లా ఎస్పీ జగదీశ్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నంబూరి వైన్స్ దహనం కేసులో ఇప్పటికే మోహన్, అఖిల్, ఫక్రుద్దీన్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

రెండిళ్లలో బంగారు నగల అపహరణ

చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లులోని హౌసింగ్‌బోర్డు కాలనీ సమీపంలోని ఆదర్శనగర్‌లో భారీ చోరీ జరిగింది. దొంగలు రూ.31 లక్షలు విలువ చేసే 21 తులాల బంగారు నగలు, పది తులాల వెండిని ఎత్తుకెళ్లారని బాధితుడు, రైల్వే విశ్రాంత ఉద్యోగి అబ్దుల్ ఖాదర్ జిలానీ గురువారం పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. చోరీ విషయం తెలిసిన వెంటనే డీఎస్పీ శ్రీనివాస్, ఒకటో పట్టణ సీఐ మనోహర్, రెండో పట్టణ ఎస్ఐ కొండయ్య చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. యజమాని ఇంటికి తాళంవేసి రెండు రోజుల కిందట కుటుంబ సభ్యులతో కలిసి బెంగళూరు వెళ్లారు. ఈవిషయం తెలుసుకున్న దొంగలు ఇంటి తాళాన్ని విరగ్గొట్టి లోపలికి ప్రవేశించారు. ఇంట్లోని మూడు బీరువాలను ధ్వంసం చేసి వాటిలోని దుస్తులను మంచంపై పడేశారు. బీరువాల్లో ఉన్న బంగారు నగలు, వెండిని దోచుకెళ్లారు. ఈవిషయాన్ని గుర్తించిన ఇరుగుపొరుగు వారు ఇంటి యజమానికి విషయం చెప్పారు. తర్వాత వారొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం నుంచి పోలీసు అధికారులు డాగ్‌స్క్వాడ్‌ను, వేలిముద్రల నిపుణులను రప్పించి క్షుణంగా పరిశీలించారు.

● గుంతకల్లులో దోనిముక్కల రోడ్డు ప్రాంతంలో ఉంటున్న అంజనాదేవి ఇంట్లో దొంగలు నాలుగు తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఈమె కుటుంబ సభ్యులు కలిసి మూడురోజుల క్రితం ఇంటికి తాళం వేసి అరుణాచలం వెళ్లారు. తిరిగి గురువారం గుంతకల్లుకు వచ్చారు. ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో నాలుగు తులాలు బంగారు ఆభరణాలు చోరీ జరిగినట్లు గుర్తించి గ్రామీణ పోలీసులకు సమాచారమిచ్చారు. గ్రామీణ ఎస్సై బాలముని చోరీ జరిగిన తీరును పరిశీలిస్తున్నామన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆: 7382114647.

REAL ESTATE

HOUSE FOR SALE

New House for sale @ KVR Layout, HDP 30x50 సైజు, నార్త్ ఫేసింగ్, 40ft రోడ్, ఆర్కిటెక్ట్ డిజైన్, 3Yrs వారంటీ, టెర్రస్ గార్డెన్. ✆: 7674041416

PLOT FOR SALE

అనంతపురంటౌన్‌కి ఆనుకొని కార్పస్ సిటీ పక్కన నల్లపురెడ్డి గార్డెన్స్‌లో 4.01 సెంట్ల ప్లాటు అమ్మకమునకు కలదు. పూర్తి వివరాలకు సం.ప్ర: 9014241439.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room+Food. ✆: 9600597690.

Wanted Telecallers Aditya birla Money, Saptagiri Circle, Anantapur. Vacancy Boys-2, Girls-1 Wanted. Contact: 9705710401.

మయూరిటైల్స్ & శానిటరీ షోరూంలో పనిచేయుటకు అనుభవం కల సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం: 16,000/- + ఇన్సెంటివ్స్, బళ్లారిరోడ్, సాయిబాబా గుడి దగ్గర, ATP. 9848189744.

ఎస్.ఆర్ డిఫెన్స్ అకాడమీ, బళ్లారి రోడ్, రాచానపల్లి, అనంతపురం రూరల్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. సెల్: 9780029999

M.G. Brothers Kia, అనంతపురం, కర్నూలు మరియు నంద్యాల యందు సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేయుటకు డిగ్రీ పాసైన యువకులు కావలెను. ఆటోమొబైల్ సేల్స్ రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర: 83339 29186

Wanted: **డిప్లొమా/B.Tech** అర్హత కల్గిన అభ్యర్థులు I.T.I. కాలేజ్ కదిరిలో పనిచేయడానికి అర్హత మరియు ఆసక్తిగలవారు సంప్రదించగలరు. సెల్: 94405 66143, 9440968212.

MGB Mobiles (మహీంద్రా కార్ షోరూమ్) నందు Sales Executivesగా పనిచేయుటకు డిగ్రీ పాసైనవారు, టెక్నీషియన్స్‌గా పనిచేయుటకు ITI (డీజిల్ మెకానిక్/ మోటర్ మెకానిక్) పాసైనవారు, ఎవాల్యుయేటర్‌గా పనిచేయుటకు ITI/ డిప్లొమా పాసైతోపాటు 4 వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగినవారు, సర్వీస్ అడ్వయిజర్లుగా పనిచేయుటకు డిప్లొమా/ డిగ్రీ పాసైనవారు మరియు PDI సెక్షన్‌లో మెకానిక్‌గా పనిచేయుటకు ITI Electrician పాసైనవారు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర: 8333929186

స్కూల్ నందు పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను. ఆడవారికి మాత్రమే. Cell: 9966444383. Address: విద్యుత్‌నగర్ సర్కిల్, నియర్ సిమెంట్ గోడౌన్, అనంతపురం.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆: 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

నరసింహ హీరో రాంనగర్ టూ వీలర్ షోరూం నందు జాబ్ చేయుటకు ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్, టెలికాలర్లు కావలెను. సంప్రదించండి: 9951300882.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

ఆర్టీసీ ఉద్యోగుల దీక్షలు

రాయదుర్గం: రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎన్ఎంయూఏ నాయకులు

రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ ఉద్యోగులు, ఎన్ఎంయూ నాయకులు రిలే నిరాహార దీక్షలు రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం డిపోల వద్ద నిర్వహించారు. గురువారం కండక్టర్లు, ఎన్ఎంయూఏ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత సర్క్యులర్ 1/19 అమలు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు వెంటనే పదోన్నతులు, జోన్ పరిధిలోని అన్ని కేటగిరీల ఖాళీలను భర్తీ వంటి తదితర అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

తీరిన విద్యుత్తు స్తంభాల సమస్య

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ పట్టణంలో మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు విద్యుత్తు అధికారులు అంబేడ్కర్‌నగర్‌లో అదనపు స్తంభాలను ఏర్పాటు చేశారు. ఇటీవల ఆయన ఇంటింటా మంత్రి పేరుతో ఆ కాలనీలో పర్యటించారు. స్తంభాలు దూరంగా ఉండడంతో తీగలు వేలాడుతూ ప్రమాదకర వాతావరణం నెలకొందని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే విద్యుత్తు అధికారులను రప్పించి, ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో వారు గత రెండు రోజులుగా కాలనీలో అదనంగా 20 విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేశారు. చాలా ఏళ్లుగా ఎవరూ పట్టించుకోని సమస్యను తీర్చారంటూ గురువారం స్థానికులు, తెదేపా నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

కందుల విక్రయంపై రైతులకు భరోసా

ధాన్యం పరిశీలిస్తున్న జేడీఏ రవికుమార్, యల్లప్ప, లక్ష్మీదేవి, శ్రావణ్‌కుమార్

కళ్యాణదుర్గం గ్రామీణం: రైతులు ఎవరూ దిగాలు చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించిన ధరతో, ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కంది పంటను కొనుగోలు చేస్తామని జేడీఏ ముదిగల్లు రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని దొడగట్ట రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, ఏడీఏ యల్లప్ప, ఏవో శ్రావణ్‌కుమార్, యార్డు సూపర్ వైజరు కేశవ కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. పంట బాగానే ఉన్నా ఎందుకు కొనుగోలులో జాప్యం చేస్తున్నారని రైతులు ప్రశ్నించగా నాణ్యత పరీక్షల ప్రకారం మద్దతు ధరతోనే కందులు కొనుగోలు చేస్తామన్నారు. అంతవరకు రైతులు సహకరించాలని వారు కోరారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈవో తిమ్మప్ప సందర్శించాడు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. హెచ్ఎం రజాక్‌వలి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని 1వ, 12, 31వ వార్డుల్లో రూ.20లక్షలతో చేపట్టిన పలు సిమెంటు రోడ్లకు కాలవ ఫౌండేషన్ ఛైర్మన్ కాలవ భరత్ గురువారం భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీఎస్, ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో రూ.3కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని, పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మండల వైద్యాధికారిణి చల్లా శ్రీలక్ష్మి, ఎస్‌వో కమలమ్మ అన్నారు. గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు. వంటశాల, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థినీలకు సీజిల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన చర్యలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌వో కమలమ్మ, సీఈహెచ్‌వో ఈశ్వరయ్య, మలేరియా అధికారి భీమా, సూపర్‌వైజర్, వైద్య సిబ్బంది, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తవ్వేస్తారు... వదిలేస్తారు

■ కుళాయిల ఏర్పాటుకు రహదారులు తవ్వి మరమ్మతులు చేయని వైనం

"**ఉరవకొండ, న్యూస్‌టుడే:** కుళాయిల ఏర్పాటు పేరుతో ఉరవకొండ పట్టణంలో సిమెంటు, మట్టి దారులను ఇష్టానుసారం తవ్వేస్తున్నా పంచాయతీ అధికారులు పట్టనట్లు ఉంటున్నారు. పట్టణంలో 5వేలకు పైగా తాగు నీటి కుళాయిలు ఉన్నాయి. వాటిలో గత మూడేళ్ల కాలంలో వెయ్యికి పైగా కుళాయిలను వేశారు. ఆ ప్రక్రియను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షిస్తారు. అయితే కుళాయిల ఏర్పాటులో దారులను తవ్వాల్సి వచ్చినపుడు పంచాయతీ అధికారుల అనుమతి తప్పనిసరి. మట్టి దారి అయితే అడుగుకు రూ. 150, సిమెంటు దారి అయితే అడుగుకు రూ. 300 వసూలు చేయాలి. అలా ఎన్ని అడుగులు అయితే అంత మొత్తాన్ని పంచాయతీ ఖాతాకు జమచేయించాలి. గత మూడేళ్లలో వేసిన కుళాయిల నుంచి పంచాయతీ అధికారులు ఎలాంటి పన్నును వసూలు చేసింది లేదన్న వాదన ఉంది. దీని కారణంగా పంచాయతీ ఆదాయం కోల్పోతుండగా, దారులు క్రమంగా శిథిలం అవుతున్నాయి."

ఎక్కడ పడితే అక్కడ..

కుళాయిలు పొందిన వారితోనూ, పైపులైన్లు నిర్మించిన గుత్తేదారులతో వసూలు చేసిన పన్నుతో దారులను పంచాయతీ అధికారులు మరమ్మతులు చేయించాల్సి ఉంది. కాని అలాంటి చర్యలు కనిపించడం లేదు. పాతపేట ప్రధాన వీధిలో రెండున్నరేళ్ల క్రితం సిమెంటు దారిని తవ్వారు.

వెంకటేశ్వర ఆలయ సమీపంలో సిమెంటు దారి ఇలా..

నేటికీ మరమ్మతులు చేయలేదు. ఇటీవల సీవీవీ నగర్ మీదుగా నిర్మించిన పైపులైన్‌తో మట్టి, సిమెంటు దారులు దెబ్బతిన్నాయి. తాజాగా వెంకటేశ్వర ఆలయ సమీపంలో ఏడాది క్రితం రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన సిమెంటు దారిని కుళాయిల మరమ్మతు పేరుతో తవ్వేయడంతో అక్కడ రోడ్డు వేసినా ప్రయోజనం లేకుండా పోయింది. పట్టణంలో ఇలాంటి పరిస్థితి చాలా వీధుల్లో ఉంది. దీనిపై ఎంపీడీవో రవిప్రసాద్‌ను వివరణ కోరగా దారులను తవ్వేముందు కచ్చితంగా అనుమతి తీసుకోవాలని, కొత్తగా దారులను నిర్మించే ప్రదేశంలో కుళాయిలు ఉంటే తగిన జాగ్రత్తలు తీసుకునేలా ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులకు తగిన సూచనలు ఇస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఉరవకొండలో జాతీయ రహదారి మధ్యలో ఉన్న విద్యుత్తు దీపాలు వెలగక చీకటి నెలకొంది. **-సత్యనారాయణ, ఉరవకొండ**

సమాధానం: వాటిని మరమ్మతు చేయించి, అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా చర్యలు చేపడతాం **- రవిప్రసాద్, ఎంపీడీవో, ఉరవకొండ**

– న్యూస్‌టుడే, ఉరవకొండ

సమస్య: బీసీ కాలనీలో ఉన్న సాయిబాబా వాటర్ ట్యాంకు వద్ద మురుగు, పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా ఉంది. **-స్థానికులు, చిన్నహోతూరు**

సమాదానం: సమస్యను పరిశీలించి మురుగు, అపరిశుభ్రతను తొలగించేలా చర్యలు చేపడతాం **- శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి, చిన్నహోతూరు**

– న్యూస్‌టుడే, వజ్రకరూరు

యువత కొత్త ఆలోచనలతో సాగాలి

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఆదినారాయణ

ఉరవకొండ, న్యూస్‌టుడే: కళాశాల స్థాయిలోనే విద్యార్థులు వ్యవస్థాపన నైపుణ్యాలను అలవరుచుకుంటే భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యను అధిగమించడానికి ఆస్కారం ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణ పేర్కొన్నారు. రతన్ టాటా ఇంక్యుబేషన్‌హబ్ ఆధ్వర్యంలో కళాశాలలో 'అంకురాల ఆలోచన- వ్యవస్థాపన వృద్ధి' అనే అంశంపై వాణిజ్య విభాగం పర్యవేక్షణలో విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. విద్యార్థులు కొత్తగా ఆలోచించి ప్రజా అవసరాలకు అనుగుణంగా అంకురాల ఏర్పాటులో ముందడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నకలు ఇవ్వడానికి నగదు అడుగుతున్నారు!

● రెవెన్యూ అధికారుల తీరుపై రైతు ఆవేదన

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి పనికి నగదు డిమాండు చేస్తున్నారని... ఇవ్వకపోవడంతో తనను నెలన్నర నుంచి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని నాగరాజు అనే రైతు వాపోయారు. తన భార్య పేరున ఉన్న భూమికి సంబంధించి అడంగల్ నకలు కావాల్సి ఉంది. ఈ మేరకు గత నెలలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. రెండురోజల క్రితం వెళ్లి సంప్రదించగా నకలును వాట్సప్ నంబరుకు పంపినట్లు తెలిపారు. వాటిని ప్రింట్ తీయించి.. ధ్రువీకరణ సంతకానికి వెళ్లగా.. ఒక్కో కాపీకి రూ. 100 డిమాండు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నకలు కోసం రూ. 50 చలానా తీసుకుని తహసీల్దార్ కార్యాలయంలో అందించానన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. రైతు ఆరోపణలపై వివరణ కోరేందుకు తహసీల్దార్ ఓబిలేశును చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

అంతర్జాతీయ యోగా పోటీల్లో సత్తా

ప్రశంసాపత్రం అందుకుంటున్న కీర్తన

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన గురుదేవ, శోభల కుమార్తె జి.కీర్తన అనే విద్యార్థిని అంతర్జాతీయ యోగా పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచిందని బంధువులు తెలిపారు. ఈ నెల 17 నుంచి 20 వరకూ మలేషియాలోని కౌలాలంపూర్‌లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక ఇండో-మలేషియా యోగా ఛాంపియన్‌షిప్-2026 ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. కీర్తన కుటుంబం ప్రస్తుతం బెంగళూరులో నివాసం ఉంటున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి నృత్య పోటీలకు ఎంపిక

ఎస్ఎస్ఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ చేతుల మీదుగా బహుమతి అందుకొంటున్న నాగభౌమ్యశ్రీతేజ

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కోటవీధికి చెందిన రఘునాథ్‌శర్మ, నాగరంజి కుమార్తె నాగభౌమ్యశ్రీతేజ జిల్లా స్థాయి నృత్య పోటీల్లో సత్తా చాటింది. గురువారం జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయూలో జరిగిన మానసిక దివ్యాంగుల(మాట, వినికిడి లోపం) సాంస్కృతిక, చిత్రలేఖనం జిల్లాస్థాయి పోటీల్లో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు భవిత కేంద్రం ఉపాధ్యాయులు వెంకటేశులు, జయమ్మ తెలిపారు. వీరితో పాటు బి.అవంతిక, బి.తులసీరాం (7వ తరగతి), వన్నూరుస్వామి (5వ తరగతి) పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థిని కళ్యాణదుర్గం భవిత కేంద్రంలో 6వ తరగతి చదువుతోంది.

రీసర్వే వేగవంతం చేయండి

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న నాలుగో విడత రీసర్వే పనులను అధికారులు వేగవంతం చేయాలని కళ్యాణదుర్గం ఆర్డీవో వసంతబాబు అధికారులను ఆదేశించారు. వేపరాళ్ల గ్రామంలో రాయదుర్గం తహసీల్దార్ నాగరాజుతో కలిసి గురువారం రీసర్వేను ఆర్డీవో తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఎలుగుబంటి సంచారంతో భయాందోళన

కూడేరు(ఉరవకొండ): కూడేరు మండలం మరుట్ల-2, కలగల్ల గ్రామాల మధ్య ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు స్థానికులు వెల్లడించారు. గురువారం వేకువ జామున ఆ గ్రామాల అంచుకు రాగా, అటుగా కారులో వెళ్తున్న పలువురు వీడియోలు తీశారు. రాత్రి పూట గ్రామాల్లోకి వచ్చి, దాడులకు పాల్పడుతుందేమోనని వారు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సారూ.. కంప చెట్లను తొలగించండి

ఉరవకొండలోని జాతీయ రహదారి నుంచి పట్టణంలోని హమాలీకి వచ్చే దారికి ఇరువైపుల కంప చెట్లు పెరిగిపోయాయి. రాత్రి వేళ ప్రయాణించే వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఇలా ఉంటే వెళ్లేదెలా అంటూ స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంప చెట్లలను తొలగించాలని గ్రామస్థులు, చోదకులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, ఉరవకొండ

సీసీ దారులు నిర్మించరూ..

పట్టణంలోని విద్యానగర్ కాలనీలో పలు చోట్ల సీసీ దారులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మట్టి రోడ్లలో పడిన గుంతలతో వాహనాలు నడిపేందుకు చోదకులు అవస్థలు పడుతున్నారు. అలాగే మురుగు కాలువలు లేవని కాలనీవాసులు వాపోతున్నారు. రాత్రివేళ ప్రయాణించేటప్పుడు ప్రమాదాల బారిన పడతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు సీసీ దారులు, మురుగు కాలువలు నిర్మించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

పెచ్చులూడి మీద పడుతుందేమో?

విడపనకల్లు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం పైకప్పు ప్రమాదకరంగా మారింది. సీలింగు పెచ్చులూడి కడ్డీలు తేలి ప్రమాదకరంగా ఉంది. కార్యాలయం ప్రహరీ పూర్తిగా కూలిపోయింది. నిత్యం అధికారులు, సిబ్బంది, ప్రజలు కార్యాలయానికి వచ్చే సమయంలో పెచ్చులూడి మీద పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఉన్నత అధికారులు ప్రమాదాలు జరగకముందే మరమ్మతులు చేయించాలని అక్కడికి వచ్చిన వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, విడపనకల్లు**

అదుపు తప్పితే.. అంతే!

అసలే మూడు చక్రాల ఆటో సాఫీగా ఉన్న రోడ్డుపై వెళ్లడమే కష్టంగా ఉంటుంది. అలాంటి ఆటోలో పట్టక బయట కడ్డీలు పట్టుకుని కూర్చున్న వారు గోతులున్న రోడ్లపై పొలాల వైపు ప్రయాణం సాగిస్తున్నారు. ఒక వేళ అదుపు తప్పి ఆదమరిస్తే అంతే సంగతులు. పొట్ట కూటి కోసం వెళుతున్నా వారు ప్రాణం అరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగిస్తున్నారిలా.. దీనిపై అధికారులు, పోలీసులు అవగాహన కల్పించి, తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కంబదూరు**

నాడిపట్టి నడిపించారు!

తులసి

కర్నూలు వైద్యాలయం: అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండలం హెచ్.సిద్ధాపురానికి చెందిన తులసికి ఉన్నట్టుండి కాళ్లు చచ్చుపడ్డాయి. ఈక్రమంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం గతేడాది అక్టోబరులో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి వైద్యుడు నాగరాజు ఈమె పరిస్థితిని చూసి పాస్పరస్ సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించి కర్నూలు సర్వజన వైద్యశాలలోని ఎండోక్రైనాలజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ శ్రీనివాసులుతో చరవాణితో మాట్లాడి.. ఆమెను ఇక్కడికి పంపించారు. అక్టోబరు 25న సర్వజన ఆసుపత్రిలో చేరిన తులసికి వైద్యులు పరీక్షలు చేసి పాస్ఫరస్ తక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. సర్జికల్ అంకాలజీ విభాగం వైద్యులు డాక్టర్ చైతన్యవాణి, డాక్టర్ బీసన్న, అనస్థీషియా వైద్యురాలు భారతీవాణి, రేడియాలజిస్ట్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో గతేడాది నవంబరు 10న శస్త్రచికిత్స చేశారు. మెల్లగా వాకర్ సాయంతో నడవడం ప్రారంభించారు. గురువారం సర్వజన వైద్యశాలకు ఫాలోఅప్‌కు వచ్చారు. ఈసందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాధారాణి, డాక్టర్ చైతన్యవాణి, డాక్టర్ బీసన్న, ఆర్ఎంవో డాక్టర్ వెంకటరమణతో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అరుదైన ఈ వ్యాధిని గుర్తించడం వైద్యులకు కష్టమని డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు.

రహదారి నియమాలు పాటించాలి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: చోదకులు రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా ప్రయాణాలు చేయాలని ఎంవీఐ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని బళ్లారి బస్టాండు ఆవరణలో వాహనదారులకు గురువారం అవగాహన కల్పించారు. అధిక లోడు, అతివేగంతో వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 50 మందికి పైగా డ్రైవర్లు పాల్గొన్నారు.

కాలువ పనులు ప్రారంభం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ పరిధిలోని 20, 16వార్డుల్లో మురుగు కాలువ పనులకు శంకుస్థాపన చేశారు. గురువారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమిసోమశేఖర్, మార్కెట్ యార్డు ఛైర్మన్ లక్ష్మీదేవి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.పి.రమేశ్ తదితరులు హాజరై భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కౌన్సిలర్లు బాల రాజేశ్వరి, మహాలక్ష్మీ, రాధిక, అనితా, తెదేపా నాయకులు శామీర్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి సేవలు మరువలేనివి

బొమ్మనహాళ్ : మండల కేంద్రమైన బొమ్మనహాళ్ క్యాంపులో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సూర్యకళ సేవలు మరువలేనివి అని ఎంఈవోలు ఈరన్న, మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో సంతాపసభ నిర్వహించి, నివాళులర్పించారు. ఇటీవల సంక్రాంతి సెలవుల్లో సొంత ప్రాంతం పార్వతీపురం మన్యం జిల్లాకు వెళ్లాక అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. కార్యక్రమంలో యూటీఎఫ్, ఏపీటీఎఫ్, ఎస్‌టీయూ, వైఎస్ఆర్‌టీపీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రహరీని ఢీకొన్న కారు.. దంపతులకు గాయాలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయం పక్కనే ఉన్న జూనియర్ సివిల్‌జడ్జి బంగ్లా ప్రహరీని కారు ఢీకొన్న ప్రమాదంలో భార్యాభర్తలిద్దరికి గాయాలయ్యాయి. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన సురేంద్ర, నాగజ్యోతిలు అనంతపురం నుంచి కారులో వస్తున్నారు. మలుపు వద్ద వాహనం అదుపు తప్పి బంగ్లా ప్రహరీని ఢీకొంది. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న పట్టణ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

శెట్టూరు, న్యూస్‌టుడే: రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యశాల ఏడీఏ నాగలింగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం శెట్టూరు మండలంలో పశువైద్య శిబిరాలను చెర్లోపల్లిలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 31వరకు గ్రామాల వారీగా నిర్వహిస్తామని, రైతులు తమ పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు ఏవైనా సమస్యలు ఉంటే చికిత్సలు చేయించుకోవాలని కోరారు.

మున్సిపల్ మేనేజర్‌గా శ్రీనివాసులు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ మేనేజర్‌గా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ మేనేజర్‌గా పని చేసిన అశ్వర్థనారాయణ ధర్మవరం మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. గ్రేడ్-4 సీనియర్ అసిస్టెంట్‌గా శ్రీనివాసులు గుంతకల్లు మున్సిపాలిటీ నుంచి పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

అక్రమ మద్యం విక్రయదారుల అరెస్టు

కుందుర్పి: బెస్తరపల్లిలో ప్రాథమిక పాఠశాల సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రజాక్, నవీన్‌లను అరెస్టు చేసినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. వివరాల మేరకు స్థానిక పాఠశాల సమీపంలో గత కొన్ని నెలలుగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు, పలువురు గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు. దాడులు చేయగా ఓ ఇంటి వద్ద 92 మద్యం బాటిళ్లు లభ్యమైనట్లు వివరించారు.

ఏజీపీగా పార్థసారధిచౌదరి బాధ్యతలు స్వీకరణ

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ప్రభుత్వ తరపు న్యాయవాదిగా జి.పార్థసారధిచౌదరి బాధ్యతలు స్వీకరించారు. న్యాయవాది అయిన ఆయనను ఏజీపీగా నియమిస్తూ రాష్ట్ర లా డిపార్టుమెంట్ సోమవారం ఉత్తర్వులు జారీ చేయగా ఆయన గురువారం కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బాధ్యతలు చేపట్టారు.

ఈ- నారీలకు శిక్షణ

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండల కేంద్రంలోని శ్రీసూర్యోదయ మండల సమాఖ్యలో గడేకల్లు, విడపనకల్లు క్లస్టర్ల పరిధిలో ఈ- నారీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ-నారీ సీఆర్పీ ఆవశ్యకత గురించి తెలియజేశారు. బ్యాంకు లింకేజ్, స్త్రీ నిధి, ఉన్నతి గురించి తెలియజేశారు. జీవనోపాధి, పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎంయూ రవీంద్ర, ఏపీఎం కాలానాయక్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి ఉంగరం ఎత్తుకెళ్లిన దుండగుడు

కంబదూరు: వృద్ధుడి చేతివేలికి ఉన్న ఉంగరాన్ని ఓ దుండగుడు ఎత్తుకెళ్లిన ఘటన కంబదూరులో జరిగింది. గురువారం సాయంత్రం స్థానిక ఎరువుల దుకాణం వద్ద ఉండగా ద్విచక్రవాహనంలో ఓ దుండగుడు వచ్చి మాట్లాడుతూ ఆయన చేతివేలికి ఉన్న బంగారు ఉంగరం లాక్కొని పరారయ్యాడని, రూ. 70వేలు విలువ చేస్తుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు కొత్తపల్లి గ్రామానికి చెందిన ఈరన్న అని పోలీసులు తెలిపారు. సమాచారం మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

చెత్త సేకరణపై శిక్షణ

బొమ్మనహాళ్: ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కోఆర్డినేటర్ సౌజన్య, ఎంపీడీవో విజయ భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని ఉంతకల్లు గ్రామంలోని చెత్తతో సంపద తయారీ కేంద్రం వద్ద ఉప ఎంపీడీవోలు, పీడీవోలకు పొడి, తడి చెత్త వేరు చేయుట, వర్మీ కంపోస్టు ఎరువుల తయారీ, పంచాయతీల ఆదాయ వనరుల పెంపుపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. మూడు రోజుల పాటు శిక్షణ జరగనుంది.

ప్రకటన

ఎస్.హుసేన్ S/o షేక్ ఘకూర్‌సాబ్, D.No. 9/5/635/28, JRS కాలని, రాయదుర్గం టౌన్, అనంతపురం జిల్లా. Doct. No. 1731/2010, సర్వే నం: 319, 13.43 పైకి య. 6.71. 1/2 సెంట్లు పైకి య.0.64 సెంట్లుకు **చెక్కుబంది తూర్పు:** రోడ్డు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** దబ్బిడి చెన్నవీరప్ప భూమి, **దక్షిణం:** ముత్రాసి రామక్రిష్ణ భూమి Open Site. పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

ఎల్ఆర్ఎస్ గడువు మీరితే బాదుడే!

రాయదుర్గం, న్యూస్‌టుడే: అనుమతులు తీసుకోని లేఅవుట్లలో ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవటానికి ప్రభుత్వం ప్రకటించిన గడువు నేటితో ముగియనుంది. రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలో మొత్తం72 అక్రమ లేఅవుట్‌లను అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 28 లేఅవుట్‌లకు సంబంధించి 104 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. వాటి ద్వారా రూ. 10. 40 లక్షల వరకు పురపాలికకు ఆదాయం వచ్చింది.

★ గడువులోగా క్రమబద్ధీకరించుకునే వారికి భవిష్యత్తులో ఓపెన్ స్పేస్ ఛార్జీల్లో ప్రభుత్వం 50శాతం రాయితీ ప్రకటించింది. ప్లాట్ మొత్తం విలువలో 14శాతానికి బదులుగా 7శాతం చెల్లిస్తే సరిపోతుంది.

★ గడువు ముగిశాక ప్లాట్లు క్రమబద్ధీకరించుకోవాలంటే ఓపెన్ స్పేస్ ఛార్జీలు 14శాతం కట్టాల్సిందే. ఆ రోజు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువ ఆధారంగా చెల్లించాల్సి ఉంటుంది. బెటర్‌మెంట్ ఛార్జీలు, ఇతర రుసుములు విధించనున్నారు.

★ ఎల్ఆర్ఎస్‌లో కొందరు ప్లాట్ల యజమానుల చిరునామాలు సిబ్బందికి దొరకటం లేదు. రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన సెల్‌ఫోన్ నంబర్లు పనిచేయటం లేదు. ఎల్ఆర్ఎస్‌కు ఇచ్చిన దరఖాస్తుల్లో పూర్తి సమాచారం ఉండటం లేదు.

అక్రమ లేఅవుట్‌లను క్రమబద్ధీకరించుకోవాలి

ఎల్ఆర్ఎస్ కింద పట్టణ పరిధిలోని అక్రమ లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరణకు నేడు చివరి రోజు. చేసుకోని వారికి భవిష్యత్తులో ఓపెన్ స్పేస్ ఛార్జీల్లో 7శాతం రాయితీ పొందటం, సులభంగా భవన నిర్మాణ అనుమతులు సాధ్యంకాదు.

- వి.దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, రాయదుర్గం

సమస్యల పరిష్కారానికి కృషి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో కుప్పలు తెప్పలుగా ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. గురువారం స్థానిక ప్రజావేదికలో ఈ ప్రాంతంలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక ఎంతో మంది నిరుద్యోగులుగా మిగిలిపోయారని తెలిపారు. ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని వివరించారు.

పార్టీలకు అతీతంగా బాధితులకు ఆర్థిక సాయం

కంబదూరు, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో గుద్దిళ్ల గ్రామంలో వైకాపా కార్యకర్త ట్రాక్టర్ అడ్డు పెట్టి అడ్డుకున్నా సరే ఆ కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకొని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పార్టీలకతీతంగా పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. గురువారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే వైకాపా కార్యకర్త వడ్డె రాము భార్య అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రూ. 50 వేల నగదు అందజేసి, కుమారుడు, కుమార్తె చదువు బాధ్యత తీసుకుని ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చదివిస్తామని భరోసా ఇచ్చారు. దీంతో వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తెదేపా మాజీ సింగిల్ విండో డైరెక్టర్ వేముల గంగన్న మృతి చెందిన విషయం తెలుసుకుని కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో బాధ పడుతున్న హరిజన తిమ్మరాయుడికి 10వేల ఆర్థిక సాయం అందించారు. మసీదు వద్ద నీటి కొరత ఉందని మైనార్టీలు ఆయన దృష్టికి తీసుకురాగా వెళ్లిన గంటలోపే బోరు వేయించారు. సీనియర్ నాయకులు మల్లికార్జున, రామ్మోహన్ చౌదరి, శ్రీరాములు, దండా వెంకటేశులు, తిప్పేస్వామి పాల్గొన్నారు.

వైకాపా కార్యకర్త కుటుంబానికి నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNALS (HON'BLE 1st ADDL DISTRICT JUDGE): ANANTHAPURAMU.
E.P.No: 420/2025 in MVOP.No. 52/2023

Between:
Bathnapadu Prabhakar ..**Petitioner/D.Hr.**
And
1. Petalo Shiva@Shivakumar & Another ...**Respondents/J.Dr.**

Notice to Respondent/J.Dr. No.1
Petalo Shiva@Shivakumar, J.Dr. No. 1 S/o Satyappa, Resident of Donekal Village, Vidapanakal Mandal, Ananthapuramu District. 515842.
ఇందుమూలంగా తెలియజేయడము ఏమనగా, ప్రతివాది (J.Dr. No1) హాజరు నిమిత్తం పై కోర్టునందు 30-01-2026వ తేది వాయిదా వున్నది. కావున పై తేది రోజు ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల దాఖలు చేసుకొనవలెను. లేని యెడల కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానించెదరు.
(By Court Order)
L.Prabhakar Reddy, Advocate, Anantapur.

(c) eenadu

గుంతకల్లు
•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

కలెక్టర్ సార్.. ఇంక్రిమెంట్ ఇప్పించండి

కమలానగర్, న్యూస్‌టుడే: తనకు రావాల్సిన ఇంక్రిమెంట్ ఇప్పించి న్యాయం చేయాలని గార్లదిన్నె మండలం పాత కల్లూరు గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంజీ నరసింహులు కలెక్టర్‌ను కోరారు. ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ 1995లో ఉపాధ్యాయుడిగా ఓడీసీ మండలం సీఎంపల్లిలో ఉద్యోగం చేశానన్నారు. 2011లో ప్రమోషన్‌లో భాగంగా శెట్టూరు ప్రాంతానికి బదిలీపై వెళ్లానని, నాలుగు ఇంక్రిమెంట్లకుగాను అధికారులు మూడు మాత్రమే చెల్లించి ఇబ్బందులు పెట్టారన్నారు. ఇంక్రిమెంట్ కోసం ఆందోళన చేస్తే అధికారులు జులై 21, 2025న తనను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పైఅధికారులు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ తనకు న్యాయం చేయాలని విన్నవించారు.

'భూగర్భ వంతెన నిర్మాణం ఘనత కూటమి ప్రభుత్వానిదే'

గుంతకల్లు, న్యూస్‌టుడే : వందేళ్ల నుంచి ఇబ్బంది పడుతున్న గుంతకల్లు ప్రజల సమస్యకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపుతోందని తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, అధ్యక్షుడు గుణశేఖర్ అన్నారు. పట్టణంలోని ధర్మవరం రైల్వేగేటు వద్ద నిర్మించే భూగర్భ వంతెన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే భూమిపూజ చేయనున్నారు. తెదేపా నాయకులు పెద్ద బహిరంగ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికి గాను గురువారం స్థలపరిశీలన చేశారు. అనంతరం ఆర్‌అండ్‌బీ వసతి గృహం ఆవరణలో మాట్లాడారు. వంతెన నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించడానికి గత వైకాపా ప్రభుత్వంలో ఎలాంటి కృషి చేయలేదన్నారు. యాదవ ఫెడరేషన్ డైరెక్టరు మస్తాన్‌యాదవ్, పార్టీ నాయకులు అంజి, ఫజులు, శివకుమార్, మస్తాన్, మహమ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.... మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య : గుంతకల్లులోని మున్సిపల్ మార్కెట్‌రోడ్డులో పాత క్రౌన్ టాకీస్ వెళ్లే క్రాస్‌లో కల్వర్టు వద్ద సిమెంటు పెచ్చులు లేచిపోయి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. **- వికాస్**

సమాధానం: కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం. **- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం**

సమస్య: గుంతకల్లులో నాగప్ప కాలనీలో మురుగు కాలువకు ఇరువైపులా లైనింగ్ దెబ్బతినింది. మరమ్మతుల చేయించాలి. **- రాజు**

సమాధానం: నిధులు మంజూరయ్యాయి. ఈక్రమంలో వినాయక్ ఘాట్ వరకు పెద్ద కాలువ నిర్మాణం చేపడతాం. **- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం**

– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

'ఉపాధి హామీలో మార్పులొద్దు'

గార్లదిన్నె గ్రామీణం: ఉపాధి హామీ పథకంలో మార్పులను ఉపసంహరించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాత విధానంలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈపథకంలో మార్పులను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న అఖిల భారత సమ్మెలో శ్రామికులు పాల్గొనాలన్నారు.

ఇంతులు.. స్వయం ఉపాధి కాంతులు

తాడిపత్రిలో పలువురు మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొంది పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. కుటుంబ పోషణలో పాలుపంచుకుంటూ మరి కొందరి మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు.
– న్యూస్‌టుడే, తాడిపత్రి

చిరుధాన్యాలతో పిండి వంటల తయారీ

పెద్దపొలమడకు చెందిన భవానీ 20 ఏళ్లుగా స్వయం సహాయక సంఘంలో కొనసాగుతోంది. ఇటీవల రూ.2లక్షలు రుణం తీసుకొని చిరుధాన్యాలతో పిండివంటలు చేసి వ్యాపారం నిర్వహిస్తోంది. రోజూ పట్టణంలోని పలు దుకాణాలకు, బేకరీలకు సరఫరా చేస్తోంది. నెలకు రూ.25వేల వరకు సంపాదిస్తూ, కుమారుడిని ఉన్నత చదువులు చదివించింది. నలుగురికి ఉపాధి కల్పిస్తోంది.

వ్యాపారాలు చేస్తూ..

చిన్నపొలమడకు చెందిన శోభారాణి 15 ఏళ్లుగా సంఘంలో ఉంటూ రూ.2లక్షల రుణం, రూ.75వేలు శ్రీనిధి నుంచి రుణాలు పొంది, ఇంట్లోనే చిప్స్, చక్కాలు, వంటి చిరుతిండ్లు తయారు చేస్తోంది. దీంతోపాటు చీరలు, గాజుల వ్యాపారం చేసి నెలకు రూ.25వేల వరకు సంపాదిస్తోంది. నలుగురికి ఉపాధి కల్పిస్తోంది. కుటుంబ పోషణలో భర్తకు ఆసరాగా నిలుస్తూ తన కమారునికి కార్పొరేట్ చదువు చెప్పిస్తున్నారు.

బ్యూటీ పార్లర్ నిర్వహిస్తూ..

తాడిపత్రి గన్నెవారిపల్లి కాలనీకి చెందిన అయిషా బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేశారు. పొదుపు సంఘంలో 10 ఏళ్ల నుంచి ఉంటూ రూ.2లక్షలు బ్యాంకు రుణం, రూ.50వేలు శ్రీనిధి రుణం పొంది ఆధునిక పార్లర్ నడుపుతున్నారు. టైలరింగ్, చీరల వ్యాపారం కూడా నిర్వహిస్తోంది. కుమారినికి దుస్తుల దుకాణం ఏర్పాటు చేసింది. నెలకు సుమారు రూ.25వేలు పైగానే ఆదాయం గడిస్తున్నారు.

పచ్చళ్ల వ్యాపారంతో..

గన్నెవారిపల్లి కాలనీకి చెందిన సుంకమ్మ సంఘంలో 15 ఏళ్లుగా ఉన్నారు. రూ.2లక్షల బ్యాంకు రుణం, ఉన్నతి పథకం కింద రూ.50వేలు రుణాలు పొంది పచ్చళ్లు తయారు చేసే యూనిట్ ఏర్పాటు చేసుకుంది. రోజూ పలు రకాల పచ్చళ్లు తయారు చేసి విక్రయిస్తోంది. నెలకు రూ.20వేల వరకు సంపాదిస్తూ మరో నలుగురికి ఉపాధి కల్పిస్తోంది. భర్త రాముడుతో కలిసి వ్యాపారం చేస్తూ వారికి ఉన్న కూతురు, ఇద్దరు కుమారులకు మెరుగైన విద్య అందిస్తోంది.

మెరుగుపడిన చిన్నారి ఆరోగ్యం

అనంతపురం (వైద్యం): అపస్మారకస్థితిలో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరిన చిన్నారి వైష్ణవి(9)కి 34 రోజుల పాటు వైద్యులు, స్టాఫ్‌నర్సులు చికిత్సలు అందించి బాగుచేశారు. ఆ వివరాలను గురువారం సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్ఎంవో డాక్టర్ హేమలత వెల్లడించారు. కనగానిపల్లి మండలం మద్దెలచెరువుకు చెందిన వైష్ణవికి శరీరంపై దద్దుర్లు, మూర్ఛతో అపస్మారక స్థితికి వెళ్లింది. తల్లిదండ్రులు గతేడాది డిసెంబరు 20న ఆసుపత్రికి తెచ్చారు. వైద్యులు చిన్నపిల్లల వార్డులో చేర్చుకుని పరీక్షలు చేయగా స్క్రబ్‌టైఫస్, మెదడువాపు, నిమోనియాతో బాధపడుతున్నట్లు తేల్చారు. పాపను నాలుగు రోజులు వెంటిలేటర్‌పై ఉంచి వైద్య సేవలందించడంతో కోలుకుంది. అనంతరం సాధారణ వార్డులోకి మార్చి మెరుగైన చికిత్సలు అందించడంతో బాగైందని, డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు. చిన్నారికి మెరుగైన చికిత్స అందజేసిన చిన్నపిల్లల విభాగం హెచ్‌వోడీ డాక్టర్ రవికుమార్, వైద్యుల బృందం సంజీవప్ప, ప్రవీణ్‌దీన్‌కుమార్, భాస్కర్‌నాయక్, శ్రీనివాస్, మమత, రాధిక, పీజీలు, స్టాఫ్‌నర్సులను వారు అభినందించారు.

వైష్ణవితో సూపరింటెండెంట్, ఆర్ఎంవో, వైద్యుల బృందం

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

యాడికి, న్యూస్‌టుడే: యాడికి మండలం చందన సమీపంలోని సర్వే నంబరు 728(పి)లో ఐదు హెక్టార్లల్లో డోలమైట్, స్టీటైట్ తవ్వకానికి సత్యనారాయణ చేసుకున్న దరఖాస్తు మేరకు గురువారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ మైనింగ్ వల్ల ఇబ్బందులు, సమస్యలు ఉంటే తెలపాలని ప్రజలను కోరారు. ఇక్కడి ముడి సరకును తవ్వి తీసుకెళ్తున్నందున, దీనికి బదులుగా గ్రామాభివృద్ధికి దోహదపడాలని స్థానికులు కోరారు. మైనింగ్‌కు అర కి.మీ దూరంలో ఉన్న దైవాలమడుగును దత్తత తీసుకుని, విద్య, వైద్యం తదితర మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని రామంజినేయులు, సుబ్బారెడ్డి, రామకృష్ణ కోరారు. అనంతరం డీఎంఎఫ్ నిధుల ఖర్చుకు పంచాయతీల నుంచి తీర్మానాలు ఉన్నతాధికారులకు పంపితే వినియోగించుకునే అవకాశాలు ఉన్నాయని ఆర్డీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. తహసీల్దార్ కె.ప్రతాప్‌రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి అధికారిని శశికళ తదితరులు పాల్గొన్నారు.

రంగనాథుని బ్రహ్మోత్సవాలకు వేళాయె

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ రంగనాథుని బ్రహ్మోత్సవాలు మూడు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి నెల 3వ తేదీ వరకు ఉత్సవాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించనుంది. దీంతో అధికారులు, ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు. గ్రామ సమీపంలోని శ్వేతగిరి కొండపై రంగనాథస్వామి కొన్ని వందల సంవత్సరాల కిందట వెలిశారు. రథోత్సవం రోజు కొండపై అఖండ దీపాన్ని వెలిగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ప్రతి ఏటా మాఘ మాసంలో ఉత్సవాలు ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. దాదాపు తొమ్మిది రోజులు పాటు శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి వివిధ వాహనాలపై భక్తులకు దర్శనమిస్తారు.

అలంకరణలో రంగనాథస్వామి

కార్యక్రమాలు ఇలా..

ఈనెల 26న మొదటి రోజు జక్కలచెరువు గ్రామం నుంచి శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామిని పెళ్లి కుమారుడిగా ముస్తాబు చేసి తొండపాడు గ్రామానికి పల్లకిలో తీసుకువస్తారు. అదే రోజు రాత్రి ధ్వజారోహణ, అంకురార్పణ, 27న సింహవాహనంపై ఊరేగిస్తారు. 28న శేషవాహనం, 29న హనుమత్ వాహనం, 30న గరుడ వాహనం, 31న గజవాహనం, ఫిబ్రవరి 1న తెల్లవారుజామున 4గంటలకు కల్యాణోత్సవం, సాయంత్రం 4 గంటలకు రథోత్సవం నిర్వహిస్తారు. 2న పార్వేట, అశ్వవాహనం, 3న వసంతోత్సవం, హంస వాహనంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ ఈవో శోభ తెలిపారు.

గుత్తి ఉపకారాగారం తనిఖీ

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి సబ్ జైలును గురువారం సాయంత్రం న్యాయసేవా అధికార సంస్థ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ తనిఖీ చేశారు. జైలులోని రిమాండు ఖైదీల బ్యారెక్కులను చూశారు. తర్వాత ఆహారధాన్యం పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని జైలర్ మహేశ్వరుడిని ఆయన ఆదేశించారు. సమస్యలపై ఖైదీలతో ముఖాముఖి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది గంగాధర్‌కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

గుత్తి, న్యూస్‌టుడే : రిజర్వేషన్‌ఎంప్లాయిస్ ఫెడరేషన్ క్యాలెండర్లను గురువారం గుత్తి ఎంఈవో రవినాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు నారాయణనాయక్ ఉద్యోగులకు ప్రయోజనం సమకూరే వివరాలతో ముద్రించిన క్యాలెండర్లను ఎంఈవో ఆవిష్కరించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం ఫెడరేషన్ పాటుపడుతోందని నారాయణనాయక్ పేర్కొన్నారు.

'నాయకులపై కేసులు అన్యాయం'

గుంతకల్లు, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన న్యాయవాదులు, పౌరహక్కుల సంఘం నాయకులపై ప్రభుత్వం రాజద్రోహం కేసును నమోదు చేయడం అన్యాయమని జిల్లా పౌరహక్కుల సంఘం కార్యదర్శి నాగరాజు, భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధానకార్యదర్శి సురేశ్ అన్నారు. గుంతకల్లులో గురువారం వివిధ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం పౌరహక్కుల సంఘం నాయకుడు, న్యాయవాది క్రాంతి చైతన్య, న్యాయవాదులు శ్రీమన్నారాయణ, చంద్రశేఖర్, చిట్టిబాబు, వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌తో పాటు మోహన్‌కృష్ణపై ప్రభుత్వం రాజద్రోహం కేసును ఇటీవల నమోదు చేసిందన్నారు. ప్రభుత్వం కక్షపూరితంగా కేసుపెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రాథమిక హక్కులను కాలరాస్తోందన్నారు. వివిధ ప్రజాసంఘాల నాయకులు తారకేశ్, ఆదినారాయణ, శ్రీనివాసులు, టిప్పుసుల్తాన్, ఖలీల్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పౌరహక్కుల సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు

మొక్కజొన్నకు అడవి పందుల బెడద

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని లక్షుంపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటకు అడవి పందుల బెడద తీవ్రమవుతోంది. ఒక పక్క పంటలు సరిగా పండక రైతులు నష్టాల బాట పడుతుండగా మరో వైపు అరకొరగా పండిన పంటలను సైతం అడవి పందులు నాశనం చేస్తూ రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయి. రాత్రివేళల్లో కాపలా వెళ్లడానికి కూడా రైతులు భయపడుతున్నారు. అటవీ శాఖ అధికారులు వీటిపైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

గిడుగు రామ్మూర్తి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న పెన్షనర్లు

తెలుగు భాషాభివృద్ధికి పాటుపడాలి

గుత్తి, న్యూస్‌టుడే : తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలని వక్తలు పేర్కొన్నారు. గురువారం గుత్తిలోని పెన్షనర్లు తెలుగు భాషా ఉద్యమ నేత గిడుగు రామ్మూర్తి వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు అబూబకర్, కుళ్లాయిబాబు, స్వర్ణాంబ మాట్లాడారు. తెలుగు భాషా పరిరక్షణకు ఉద్యమించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

కల్వర్టుకు రంధ్రాలు!

పాతగుంతకల్లు గుండా వెళ్లే జాతీయ రహదారిలోని పాఠశాలల సమీపంలో రోడ్డులో మురుగు కాలువకు చెందిన కల్వర్టుకు రంధ్రాలు పడ్డాయి. పిల్లలు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ప్రైవేటు పాఠశాలలకు ఈ రోడ్డు గుండానే రాకపోకలు సాగిస్తున్నారు. చిన్నపిల్లలు ఈ రంధ్రాల కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారు. పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేసి పిల్లలను కాపాడాలని వారు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, గుంతకల్లు

అనుమానాస్పద స్థితిలో గన్‌మెన్ మృతి

పుంగనూరు గ్రామీణం: గన్‌మెన్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పుంగనూరు పట్టణంలో చోటు చేసుకుంది. సీఐ సుబ్బరాయుడు వివరాల మేరకు.. బుక్కరాయ సముద్రం మండలం రేగడికొత్తూరుకు చెందిన చెన్నారెడ్డి (32) బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బి.రామచంద్రయాదవ్ గన్‌మెన్‌గా పని చేస్తున్నారు. గురువారం తాను ఉన్న గదిలో వేలాడుతూ కనిపించారు.

చీటింగ్ కేసులో ఇద్దరికి జైలు

యల్లనూరు: గొడ్డుమర్రికి చెందిన జి.నాగరాజు ఇచ్చినా ఫిర్యాదుతో తిమ్మంపల్లికి చెందిన సోమనపల్లి సోమిరెడ్డి, గౌతమ్ రెడ్డిలకు చీటింగ్ కేసులో నేరం రుజువు కావడంతో కోర్టు జైలు శిక్షణ వేసింది. వీరిద్దరూ విప్రో కంపెనీలో 40 శాతం తగ్గింపుతో టాటా సుమోలను కొనుగోలు చేయిస్తామని నమ్మబలికి నాగరాజు నుంచి డబ్బులు తీసుకున్నారు. తర్వాత వాహనాలు ఇప్పించి.. వాటిని ఫైనాన్స్ కంపెనీవాళ్లు తీసుకెళ్లేలా చేశారు. తనకు జరిగిన మోసంపై బాధితుడు 2015 ఆగస్టు 25న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసును సీఐ సత్యబాబు, ఎస్ఐ రామాంజనేయ రెడ్డి విచారించి సాక్షులతో వివరాలు సేకరించారు. ఈక్రమంలో గురువారం తాడిపత్రి కోర్టులో నేరం రుజువు కావడంతో ఇద్దరికీ ఆరు నెలలు జైలు, ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది.

అపరిశుభ్రంగా నీటిట్యాంకు

పామిడి స్టేషన్ గ్రామంలో సిస్టర్న్(నీటిట్యాంకు) అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. ట్యాంకు పరిసరాల చుట్టూ కంపచెట్లు పెరగడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ట్యాంకు లోపల, చుట్టూ పాచిపేరుకుపోయి అపరిశుభ్రంగా ఉంది. ఈ నీటిని ఇంటి అవసరాలకు వాడాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి నీటి ట్యాంకును శుద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, పామిడి

విద్యుత్తు నియంత్రిక.. ప్రమాద హెచ్చరిక

నార్పల మండలం పప్పూరు బస్టాండ్ వీధిలో చేతికి అందే ఎత్తులో విద్యుత్తు నియంత్రిక ఉంది. పప్పూరు గ్రామంలో గృహ అవసరాల నిమిత్తం అమర్చిన విద్యుత్తు నియంత్రికను అధికారులు తక్కువ ఎత్తులోనే ఏర్పాటు చేశారు. ఇదే ప్రదేశంలోనే జనం పలు అవసరాల నిమిత్తం తిరుగుతుంటారు. దీనికి తోడు పిల్లలు సైతం వస్తుంటారు. నియంత్రిక వద్దకు వెళ్తే తీగలను తాకే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. –న్యూస్‌టుడే, నార్పల

గుత్తిలో దీక్షలు చేస్తున్న కార్మికులు

ఆర్టీసీ కార్మికుల దీక్షలు

గుత్తి: గుత్తి ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండు చేస్తూ గురువారం రిలేదీక్షలు చేపట్టారు. డిపో ముందు ఎన్ఎంయూ కార్మికులు శిబిరాన్ని ఏర్పాటు చేసుకుని రిలేదీక్షలకు పూనుకున్నారన్నారు. కార్మికులు, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. గ్యారేజీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేశారు. దీక్షలను 8రోజులపాటు కొనసాగిస్తామన్నారు. నాయకులు మస్తానయ్య, శర్మస్‌వలి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు వేధించడం మానుకోవాలి

గుంతకల్లు: కడపకు చెందిన ఆర్టీసీ అధికారులు సిబ్బందిని వేధించడం మానుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డిపో నాయకులు డిమాండ్ చేశారు. అసోసియేషన్ సభ్యులు గురువారం డిపో వద్ద నిరాహార దీక్ష చేశారు. సభ్యులు వెంకటేశ్వర్లు, నరసింహులు, నటరాజ్, ముక్తర్‌బాషా, సలీమాబీ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : మాదక ద్రవ్యాల వినియోగంతో యువత జీవితం నాశనం అవుతోందని ప్రధానోపాధ్యాయుడు అబ్బుల్ ఖాదర్ మోహిద్దీన్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలనపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెద్దపప్పూరులోని బస్టాండ్ ఆవరణలో మానవహారం ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై నినాదాలు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు నాగన్న, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ధ్రువపత్రాలు అందుకున్న ఎన్‌సీసీ క్యాడెట్లతో కమాండర్ అలోక్ త్రిపాఠి తదితరులు

విద్యార్థులు దేశ సేవలో తరించాలి

తాడిపత్రి, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థి చిన్నవయసు నుంచే దేశసేవలో తరించాలని ఎన్‌సీసీ కర్నూలు గ్రూపు కమాండర్ అలోక్ త్రిపాఠి పేర్కొన్నారు. స్థానిక శ్రీవాణి పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడెట్లకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు దేశ రక్షణ కోసం తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా ఎన్‌సీసీ విద్యార్థులు సమాజ సేవతో పాటు దేశ సేవలో రాణిస్తూ ముందుకు సాగాలన్నారు. శ్రీవాణి పాఠశాలల అధినేత గంగాధర్, కరస్పాండెంట్ కార్తిక్, ఉపాధ్యాయులు సరస్వతి, ఇస్మాయిల్, బాలస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి రూ.75వేల సాయం

అనంతపురం(శ్రీనివాస్‌నగర్): నగరానికి చెందిన ఎం.ఫార్మసీ విద్యార్థి మహేశ్‌బాబు కళాశాల ఫీజు నిమిత్తం 'అమ్మ' సేవా సంస్థ అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డికి రూ.75వేలు ఆర్థిక సాయం గురువారం అందజేశారు. తండ్రి నంజుండప్ప ప్రైవేట్ జీపు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తల్లి అనురాధ గృహిణి. మహేశ్‌బాబుకు ఆచార్య నాగార్జున వర్సిటీలో ఎం.ఫార్మసీలో సీటు వచ్చింది. కాలేజీ, హాస్టల్ ఫీజు కోసం అమ్మ సంస్థను ఆశ్రయించాడు.

నిరుపయోగంగా పాల కేంద్రం

యాడికి, న్యూస్‌టుడే: యాడికిలో పదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన పాల శీతలీకరణ కేంద్రం నిరుపయోగంగా మారింది. ఇందులోని సామగ్రి తుప్పు పడుతుండటంతో కేంద్రానికి వెచ్చించిన లక్షలాది రూపాయల నిధులు వృథాగా మారాయి. ప్రైవేట్ కేంద్రాలకు పాలు పోస్తే వారిచ్చే నగదు కంటే అధిక రేటు కల్పించి ఇచ్చేందుకు దాదాపు రూ.15 లక్షలు వెచ్చించి పాల కేంద్రం ఏర్పాటు చేశారు. అయితే రెండేళ్లు సవ్యంగా సాగినా అనంతరం పాల ఉత్పత్తిదారులకు సకాలంలో నగదును చెల్లించడంలో జాప్యం చేశారు. దీని మూలంగా ఉత్పత్తిదారులు ప్రైవేట్ వ్యాపారుల వైపు మొగ్గుచూపారు. దీంతో పాల కేంద్రం మూతపడింది. అప్పటి నుంచి దీని నిర్వహణను గాలికి వదిలేశారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు దృష్టి సారించి వినియోగంలో తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కేంద్రంలో తుప్పు పట్టిన సామగ్రి

భక్తుల భద్రతే లక్ష్యంగా బందోబస్తు

ఏర్పాట్లపై సూచనలిస్తున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: భక్తుల భద్రతే లక్ష్యంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పేర్కొన్నారు. మండలంలోని అశ్వర్థ ఆలయంలో ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయా బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనాల పార్కింగ్, పెన్నానదిలో భక్తులు సురక్షితంగా పుణ్యస్నానాలు చేసేలా, దర్శన సమయంలో తోపులాటలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. సాంకేతికతను వినియోగించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలన్నారు. సీఐ రామసుబ్బయ్య, ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శివారు కాలనీలు.. సమస్యలతో బేజారు

సీసీరోడ్డుకు నోచుకోని ఆదర్శనగర్ రహదారి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : పాత గుంతకల్లులోని పలు శివారు కాలనీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ప్రధానంగా 7వ వార్డు శివారు కాలనీలు మౌలిక వసతులకు నోచుకోవటం లేదు. ఇక్కడన్నీ మట్టిరోడ్లు ఉండటంతో జనం ఇబ్బంది పడుతున్నారు. కాలనీలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా సీసీరోడ్లు, డ్రెయిన్లు లేవు. ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు.

మున్సిపాలిటీ :	గుంతకల్లు
★ వార్డు	: 7
★ కాలనీలు	: 3
★ జనాభా	: 5 వేలు

ఆర్డీటీ కాలనీలో సమస్యలు తీవ్రం

కొనకొండ్ల గేటు ఆర్డీటీ బిల్డింగ్ కాలనీలో 200 కుటుంబాలు దాకా ఉంటాయి. కాలనీ ఏర్పడి 17 ఏళ్లవుతోంది. సీసీరోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్తు స్తంభాలు పూర్తి స్థాయిలో లేవు. కాలనీ పక్కన ఉన్న ప్రధాన రహదారి మట్టిరోడ్డు కావడంతో వాహనాలు వెళ్తున్నప్పుడు దుమ్ముధూళితో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ తాగునీటి సమస్య కూడా వేధిస్తోంది.

ఆదర్శ నగర్‌లో అధ్వానంగా..

7వ వార్డు పరిధి ఆదర్శనగర్‌లో 400 కుటుంబాలు ఉంటాయి. డీపీఈపీ ప్రాథమిక స్కూల్ దగ్గర కంకర రోడ్డు ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని వీధుల్లో కచ్చా రహదారులే కనిపిస్తున్నాయి. ఇక్కడ రహదారుల ఎగుడు దిగుడుగా ఉన్నాయి. వేంకటేశ్వరస్వామి ఆలయం ఏరియా ఎగువ ప్రాంతంలో ప్రధాన రహదారి సీసీరోడ్డుకు నోచుకోవటం లేదు. స్థానికులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.

ప్రగతి పనులకు ప్రతిపాదనలు పంపాం

మౌలిక వసతుల కోసం ప్రతిపాదనలు పంపించాం. నిధులు వస్తేనే పైపులైన్లు, సీసీరోడ్లు నిర్మిస్తాం. ప్రస్తుతం తాత్కాలికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.
- హరికృష్ణ, ఏఈ, పురపాలక సంఘం, గుంతకల్లు

ఈ-పంట నమోదు తప్పనిసరి

పంటనమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ అల్తాఫ్ తదితరులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : రైతులు రబీలో సాగుచేసిన పంటల వివరాలు నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు అందుతాయని వ్యవసాయశాఖ ఏడీఏ అల్తాఫ్ తెలిపారు. గురువారం ఆయన చెన్నంపల్లి, బొమ్మలాటపల్లి, వెంకటాపురం గ్రామాల్లో ఈ-పంటనమోదు ప్రక్రియను పరిశీలించారు. ఫిబ్రవరి 20వ తేదీలోపు పంట నమోదు కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ సామగ్రి రాయితీలు, అన్నదాత సుఖీభవ పథకాలు రావాలంటే రైతులు సాగు చేసిన పంట వివరాలను నమోదు చేయాలన్నారు. ఖరీఫ్ కంది పంట దిగుబడిని ప్రభుత్వం క్వింటా రూ.8 వేల మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో శ్యాంసుందర్‌రెడ్డి, సిబ్బంది మధు, మాధవి, కావ్య, రైతులు పాల్గొన్నారు.

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

డీఏ బకాయిల జమకు విజ్ఞప్తి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: జడ్పీ పీఏఫ్ ఖాతాలకు డీఏ బకాయిలు తక్షణమే జమ చేయాలని జడ్పీ సీఈఓ జి.శివశంకర్‌కు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. గురువారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు నరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జి.మోహన్‌రెడ్డి, కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ ఓబుళేసు, ఏపీటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు సీఈఓను కలిసి సమస్య తెలిపారు. డీఏ బకాయిలు జడ్పీ పీఎఫ్ ఖాతాలకు జమచేసి పరిష్కరించాలన్నారు. స్పందించిన సీఈఓ కిందిస్థాయి అధికారులను పిలిచి ఉపాధ్యాయుల ఖాతాల్లోకి డీఏ బకాయిలు జమ చేయాలని ఆదేశించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

లక్ష్మీనగర్: 9849771687
అరవింద్‌నగర్: 8008573004
రాప్తాడు: 6304766286

సమస్య: రాంనగర్ పురపాలక ఆర్డీ కార్యాలయం దాటిన తర్వాత తారురోడ్డుపై నీరు వదులుతుండటంతో గుంతలు పడుతున్నాయి. **-నరేష్‌కుమార్, స్థానికుడు**

సమాధానం: రోడ్డుపైకి వృథా నీరు వదలకుండా గట్టి చర్యలు తీసుకుంటాం.

సమస్య: భవానీనగర్‌లో హైమాస్ట్ లైట్లు పగటిపూటా వెలుగుతున్నాయి.
-కార్తిక్, స్థానికుడు

సమాధానం: పగలు లైట్లు వెలగకుండా సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. **(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి, ప్రజారోగ్య అధికారి నరసింహా, డీఈ దాక్షాయణి సమాధానాలు ఇచ్చారు.)**
–న్యూస్‌టుడే, అశోక్‌నగర్

తాగునీటి సరఫరా పునరుద్ధరణ

అనంత నగరపాలక: వినాయకనగర్ శివారులో తాగునీటి పైపులైను లీకేజీకి గురవడంతో గుంతను తవ్వి వదిలేశారు. ప్రజలు పడుతున్న ఇక్కట్లపై 19న 'తాగునీరందక పది రోజులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కమిషనరు బాలస్వామి తక్షణమే మరమ్మతులు చేయించారు. తాగునీటి సరఫరా పునరుద్ధరించడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

తెరపై ఈనాడు

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే: గౌరి **: రాజాసాబ్,** గాయత్రి: **బోర్డర్-2,** నీలిమ: **అనగనగా ఒక రాజు,** శాంతి, త్రివేణి: **మన శంకర వరప్రసాద్,** సుధా: **భర్త మహాశయులకు విజ్ఞప్తి,** ఎస్వీ సినిమా, గౌతమి: **నారీ నారీ నడుమ మురారి**

నగరంలో నేడు

కమలానగర్, అనంత సాంస్కృతికం: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా తెదేపా అర్బన్ కార్యాలయంలో శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ. ఆసుపత్రి వద్ద అన్నదానం.

● శారదానగర్‌లోని శృంగేరి శారదా శంకరమఠంలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని మఠం మేనేజర్ సత్యప్రసాద్ తెలిపారు.

దైనందిని, కాలమానిని ఆవిష్కరణ

అనంతపురం విద్య: వైఎస్ఆర్‌టీఏ ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త సంవత్సరం కాలమానిని, దైనందినిలను డీఈఓ ప్రసాద్‌బాబు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీలు మునీర్‌ఖాన్, శ్రీనివాసులు, ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, వైఎస్ఆర్ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు అశోక్‌కుమార్‌రెడ్డి, నాగిరెడ్డి, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంతల్లో రోడ్డు వెతుక్కోవాల్సిందే

దుస్థితిలో కలెక్టరేట్ చెరువు దారి

మట్టి తేలి గతుకులతో నిండిన రోడ్డు

రహదారి పక్కనే గుట్టగా వ్యర్థాలు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: అనంత కలెక్టర్ కార్యాలయం నుంచి బుక్కరాయసముద్రం వైపు వెళ్లే కీలక రహదారి నరకానికి ఆనవాళ్లుగా ఉంది. అనంత సాగర్ చెరువు కట్టపై వేసిన ఈ రోడ్డు ఆసాంతం గుంతలతో నిండి గతుకులమయంగా మారడంతో రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. తప్పనిసరి పరిస్థితిలో వెళ్లాల్సి వస్తే ఒళ్లు హూనం కావాల్సిందే. మరోవైపు దుమ్ముధూళి, రోడ్డు పక్కనే గుట్టలుగా వేసిన వ్యర్థాలతో భరించలేని దుర్వాసన ప్రయాణాన్ని నరకంగా మారుస్తోంది. అధికారులు అప్పుడప్పుడు తూతూమంత్రంగా గుంతల్లో మట్టి నింపి చేతులు దులుపుకోవడం తప్ప, శాశ్వత మరమ్మతులు చేపట్టిన పాపానపోలేదు. పెరిగిన వాహనాలతో నగర ట్రాఫిక్‌ను కొంతమేర అదుపు చేసేందుకు వేసిన ఈ మార్గం ఎంతో కీలకం. తాడిపత్రి వైపు నుంచి బెంగళూరు, హిందూపురం, కదిరి తదితర పట్టణాలకు వెళ్లే వాహనాలకు చెరువు కట్ట రోడ్డు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్న విషయం తెలిసిందే.

శాశ్వత మరమ్మతులు అవసరం

కలెక్టర్ కార్యాలయం వైపు నుంచి పాతూరు, బీకే సముద్రం వైపు వెళ్లే ప్రతి ఒక్కరికీ ఇది సులువైన మార్గం. ఈ రోడ్డు ప్రస్తుతం జలవనరుల శాఖ సారథ్యంలో ఉంది. దీనికి మరమ్మతులు ఆ శాఖ పర్యవేక్షణలోనే జరగాలి. కీలకమైన ఈ రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. నగరంలో కొందరు చెత్తాచెదారాన్ని, భవన నిర్మాణాల వ్యర్థాలను ఈ రోడ్డు పక్కనే పడేస్తున్నారు. దీన్ని కట్టడి చేయాల్సి ఉంది. ఇప్పటికైన బీకే సముద్రం పంచాయతీ, జలవనరుల శాఖ అధికారులు సమన్వయంతో రహదారిని బాగు చేయాలని నగరవాసులు, ప్రయాణికులు, వాహనచోదకులు కోరుతున్నారు.

దళిత, గిరిజనుల పరిశ్రమలు పట్టవా?

పరిశ్రమల కార్యాలయం ఎదుట ఆందోళనకారుల ధర్నా

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: అయిదేళ్లుగా దళిత, గిరిజనుల పరిశ్రమలకు ప్రోత్సాహక రాయితీ సొమ్ము ఇవ్వకుండా ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు సాకే హరి ఆరోపించారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిశ్రమల కార్యాలయం(డీఐసీ) ఎదుట ఆందోళనకారులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ 2021 సెప్టెంబరు నుంచి గత వైకాపా ప్రభుత్వం రాయితీ సొమ్ము ఎగ్గొట్టిందన్నారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చినా దళిత, గిరిజనులను పట్టించుకోలేదని, అరకొర సొమ్ము విడుదల చేసి చేతులు దులుపుకుంటోందని విమర్శించారు. పరిశ్రమల మంత్రి టీజీ భరత్ సొంత పరిశ్రమలకు ఏకంగా రూ.300కోట్లు రాయితీ నిధులు పొందారని ఆరోపించారు. దళిత, గిరిజనులు కష్టపడి, అప్పులు చేసి పరిశ్రమలు స్థాపిస్తే ప్రోత్సాహక నిధులు ఇవ్వకపోగా, విజయవాడలోని ఏపీఐఐసీ కార్యాలయం ముందు ధర్నా చేస్తే అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఐసీ జీఎం శ్రీనివాస్ యాదవ్‌కు అందజేశారు. ధర్నాలో రిజర్వేషన్ ఉద్యోగుల సమాఖ్య నాగరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబిలేసు, బేడ బుడగ జంగం రాష్ట్ర కార్యదర్శి శిరీషాల అంజి, నవయువ సమైఖ్య విశ్వనాథ్, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు రామకృష్ణ, చింతల రాయుడు, ఆంజనేయులు, సూర్యనారాయణ, ఈశ్వరయ్య, కుళ్లాయప్ప, నారాయణస్వామి, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఉత్తర్వులిచ్చినా.. అమల్లో కొర్రీలు

అనంతపురం ఆర్టీసీ, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వం పలు ఉత్తర్వులు ఇచ్చినా అధికారులు కొర్రీలు వేస్తూ అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారని నేషనల్ మజ్దూర్ యూనియన్ జోనల్ కమిటీ మెంబరు డీఎన్ రెడ్డి ఆరోపించారు. గురువారం అనంత ఆర్టీసీ డిపో వద్ద సంఘం రిలే దీక్షలు ప్రారంభించింది. ఈ సందర్భంగా డీఎన్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు, కండక్టర్లకు వెంటనే పదోన్నతులు ఇవ్వాలన్నారు. అన్ని డిపోల్లో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెలా గ్రీవెన్సు నిర్వహించాలని ఉత్తర్వులు వచ్చినా అమలు చేయడం లేదని మండిపడ్డారు. మడకశిరలో డిపో మేనేజరు, అనంతపురంలో ఆర్ఎం కార్యాలయాలను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయుడు, జిల్లా ఛైర్మన్ సూరిబాబు, డిపో అధ్యక్షుడు నాగేశ్వరరావు, కోశాధికారి శ్రీరాములు పాల్గొన్నారు.

చెత్త సేకరణ సవ్యంగా చేయకుంటే చర్యలే

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ఇంటింటా చెత్త సేకరణ సవ్యంగా చేయకుంటే చర్యలు తప్పవని నగరపాలక కమిషనరు బాలస్వామి హెచ్చరించారు. ఆయన గురువారం ఉదయం నగరంలో పర్యటించి పారిశుద్ధ్య పనులు పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ ఐవీఆర్ఎస్ సర్వేతో ఏయే ప్రాంతాల్లో చెత్త సేకరణ సక్రమంగా సాగడం లేదో ప్రజలే చెబుతున్నారన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో ఏమేరకు చెత్త సేకరణ సాగుతుందో శానిటేషన్ అధికారులు పరిశీలించాలన్నారు. సోమనాథ్‌నగర్, బళ్లారి రోడ్డు, కళ్యాణదుర్గం రోడ్డు, ఆజాద్‌నగర్, రాంనగర్‌లో చెత్తను సక్రమంగా తీయకుండా వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటికీ వెళ్లి పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరణ సక్రమంగా చేస్తున్నారో లేదో స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

పీఎం స్వానిధి రుణాల పంపిణీ: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పీఎం స్వానిధి రుణాలు, వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు పంపిణీ చేస్తామని కమిషనరు బాలస్వామి తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు నగరపాలక కార్యాలయంలో కార్యక్రమం ఉంటుందన్నారు.

పదోన్నతులపై ఆర్డీ హామీ

రుద్రంపేట, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖలో 30 ఏళ్లుగా పనిచేస్తున్న ఎంపీహెచ్ఏ ఫిమేల్, ల్యాబ్‌టెక్నీషియన్, ఫార్మసీ అధికారులకు పదోన్నతులు కల్పించాలని ఏపీఎన్జీఓ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గురువారం కడపలోని వైద్య, ఆరోగ్య ప్రాంతీయ సంచాలకుడు డాక్టర్ రామగిడ్డయ్య దృష్టికి తెచ్చినట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల మాధవ, రవికుమార్ తెలిపారు. నెల రోజుల్లో ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా ఆర్డీ రామగిడ్డయ్యను సత్కరించినట్లు వెల్లడించారు.

భూసార పరీక్షలపై విద్యార్థులకు శిక్షణ

భూసార పరీక్షలపై ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చారు. పీఎం ఉషా పథకం కింద 50మంది విద్యార్థులకు రెండు రోజుల పాటు శిక్షణ సాగింది. ఆర్ట్స్ కళాశాల, ఏరీస్ అగ్రో లిమిటెడ్ సంస్థ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంలో భాగంగా ఈ శిక్షణ ఇచ్చారు. బొటానికల్ గార్డెన్‌లోని మట్టి నమూనాలు సేకరించి వాటిని విశ్లేషించారు. ప్రిన్సిపల్ పద్మశ్రీ మాట్లాడుతూ తమ విద్యార్థులకు డ్రోన్, భూసార పరీక్షలు, కృత్రిమ మేధ తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఏరీస్ సంస్థ ప్రతినిధులు శ్రీనివాసులునాయుడు, రామచంద్ర, నీరజ, అధ్యాపకులు సహదేవుడు, జితేంద్ర తదితరులు శిక్షణ ఇచ్చిన వారిలో ఉన్నారు. **-న్యూస్‌టుడే, అనంతపురం విద్య**

ఫులె విగ్రహం ఏర్పాటుకు వినతి

అనంత నగరపాలక: నగరంలోని సంగమేష్ కూడలి వద్ద రోడ్డు నిర్మాణంలో భాగంగా తొలగించిన పులె విగ్రహాన్ని తిరిగి అదే స్థానంలో ఏర్పాటు చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ పోతుల నాగరాజు కోరారు. ఈమేరకు గురువారం ఆయన నగరపాలిక కమిషనరు బాలస్వామికి వినతిపత్రం ఇచ్చారు.

గడ్డి వాములు దగ్ధం

రామగిరి: అన్నదమ్ములకు చెందిన గడ్డి వాములు ప్రమాదవశాత్తు దగ్ధమైన ఘటన గురువారం రామగిరి మండలం సుద్ధకుంటపల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిన్న ఆంజనేయులు, రామాంజనేయులు అన్నదమ్ములు. వీరి పొలంలో మూడుబండ్ల వేరుసెనగ కట్టి గ్రాసం, 10 బండ్ల వరి గడ్డి దగ్ధమైంది. పక్కనే ఉన్న బీడు భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు బీడీలు తాగి వేయడంతో మంటలు రేగి గడ్డి వాములు దగ్ధమైనట్లు గ్రామస్థులు తెలిపారు.

పేద విద్యార్థికి రూ.75వేలు సాయం

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: నగరానికి చెందిన పేద ఎం.ఫార్మసీ విద్యార్థి మహేశ్‌బాబు కళాశాల ఫీజు నిమిత్తం 'అమ్మ' సేవా సంస్థ అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డి రూ.75వేలు ఆర్థిక సాయం అందజేశారు. గురువారం ఆ సంస్థ కార్యాలయంలో విద్యార్థికి నగదు ఇచ్చారు. అతడి తండ్రి నంజుండప్ప ప్రైవేటు జీపు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తల్లి అనురాధ గృహిణి. మహేశ్ బాబుకు ఇటీవల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎం.ఫార్మసీలో సీటు వచ్చింది. కాలేజీ, హాస్టల్ ఫీజు కోసం అమ్మ సంస్థను ఆశ్రయించాడు.

26న సేవాలాల్ రథయాత్ర

రుద్రంపేట, న్యూస్‌టుడే: నగరంలో 26న సేవాగడ్, ఏబీఎస్ఎస్ ఆధ్వర్యంలో జరగనున్న మాతా జగదాంబ, సంత్ సేవాలాల్ రథయాత్రను బంజారాలు జయప్రదం చేయాలని సేవాగడ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి అశ్వర్థనాయక్, అఖిలభారత బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్రి నాయక్ కోరారు. గురువారం సంఘ్ కార్యాలయంలో వారు రథయాత్ర గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సేవాగడ్ ట్రస్ట్ కోశాధికారి బాలానాయక్, ట్రస్టీ రంగానాయక్, ఏబీఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి శ్రీరాములు నాయక్, కార్యదర్శి ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆపస్ నగర అధ్యక్షుడిగా చిక్కీరప్ప

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నగర అధ్యక్షుడిగా చిక్కీరప్ప ఎంపికయ్యారు. శ్రీకృష్ణదేవరాయ నగరపాలకోన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయనను గురువారం జిల్లా కార్యాలయంలో నగర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కల్యాణి, ఎర్రిస్వామి, వెంకటేశ్వరప్రసాద్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో 20న జరిగిన హత్య కేసులో నిందితుడు అల్లాబకాష్‌ను నాలుగో పట్టణ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సీఐ జగదీశ్ తెలిపిన మేరకు వివరాలు.. అశోక్‌నగర్‌కు చెందిన సయ్యద్ అల్లా బకాష్ మంగళవారం సాయంత్రం వ్యక్తిగత పనిపై మారుతినగర్‌కు వెళ్లాడు. రాత్రి 7 గంటల సమయంలో రాంనగర్ పార్క్‌లైన్ వద్ద నడుచుకుంటూ వస్తుండగా, కోవూరునగర్‌కు చెందిన అతావుల్లా ఎదురయ్యాడు. ఈక్రమంలో అతావుల్లా ఎవరినో ఉద్దేశించి తిట్టుకుంటూ వెళుతున్నాడు. తన తల్లి గురించే తిడుతున్నాడని భావించిన అల్లా బకాష్ చేతికందిన రాతిబండతో అతావుల్లా వెనుక నుంచి తలపై బలంగా మోదడంతో తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలాడు. స్పందించిన స్థానికులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. 21న చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాంనగర్ వంతెన సమీపంలోని అభయాంజనేయస్వామి ఆలయం వద్ద నిందితుడిని అరెస్టు చేశారు. జిల్లా కోర్టు ఎదుట హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించింది.

మెరుగుపడిన చిన్నారి ఆరోగ్యం

వైష్ణవితో సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్ఎంవో హేమలత, వైద్యుల బృందం

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: అపస్మారకస్థితిలో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరిన చిన్నారి వైష్ణవి(9)కి 34 రోజుల పాటు వైద్యులు, స్టాఫ్‌నర్సులు చికిత్సలు అందించి బాగుచేశారు. ఆ వివరాలను గురువారం సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్ఎంవో డాక్టర్ హేమలత వెల్లడించారు. కనగానిపల్లి మండలం మద్దెలచెరువుకు చెందిన వైష్ణవికి శరీరంపై దద్దుర్లు, మూర్ఛతో అపస్మారక స్థితికి వెళ్లింది. తల్లిదండ్రులు గతేడాది డిసెంబరు 20న ఆసుపత్రికి తెచ్చారు. వైద్యులు చిన్నపిల్లల వార్డులో చేర్చుకుని పరీక్షలు చేయగా స్క్రబ్‌టైఫస్, మెదడువాపు, నిమోనియాతో బాధపడుతున్నట్లు తేల్చారు. పాపను నాలుగు రోజులు వెంటిలేటర్‌పై ఉంచి వైద్య సేవలందించడంతో కోలుకుంది. అనంతరం సాధారణ వార్డులోకి మార్చి మెరుగైన చికిత్సలు అందించడంతో బాగైందని, డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు. చిన్నారికి మెరుగైన చికిత్స అందజేసిన చిన్నపిల్లల విభాగం హెచ్‌వోడీ డాక్టర్ రవికుమార్, వైద్యుల బృందం సంజీవప్ప, ప్రవీణ్‌దీన్‌కుమార్, భాస్కర్‌నాయక్, శ్రీనివాస్, మమత, రాధిక, పీజీలు, స్టాఫ్‌నర్సులను వారు అభినందించారు. పాప తల్లిదండ్రులు నారాయణమ్మ, నాగేంద్ర వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ జగదీశ్

హోంగార్డుల ఒకరోజు వేతనం అందజేత

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం జిల్లాలో ఇటీవల అనారోగ్యంతో వేర్వేరుగా మృతి చెందిన ఇద్దరు హోంగార్డులకు ఎస్పీ జగదీశ్ ఆర్థిక సాయం అందజేశారు. జిల్లాలో పనిచేసిన ఎం.పెద్దన్న, బాబాఫక్రుద్దీన్ ఇటీవల చనిపోయిన విషయం తెలిసిందే. ఇద్దరి కుటుంబ సభ్యులకు చెరో రూ.5,06,940 చొప్పున రూ.10,13,880 చెక్కులు ఎస్పీ ఇచ్చారు. డబ్బును వృథా చేసుకోకుండా పిల్లలు, కుటుంబ వృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి జిల్లా హోంగార్డులు ఒకరోజు వేతనాన్ని సహచరుల కుటుంబాలకు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్‌బాషా, డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించండి

జేసీ విష్ణు చరణ్‌ను సత్కరిస్తున్న చేనేత ఐక్య వేదిక నాయకులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అనంత జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక నాయకులు కోరారు. వారు గురువారం నూతన బాధ్యతలు తీసుకున్న జేసీ విష్ణు చరణ్‌ను కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. చేనేతలు పడుతున్న కష్టాలు, వారి వ్యథలను తెలిపారు. పింఛన్, చేతి మగ్గాలు, రాయితీలు తదితరాల గురించి వివరించారు. జేసీని కలిసిన వారిలో చేనేత ఐక్య వేదిక ప్రధాన సలహాదారు ఏవీ రమణ, ప్రతినిధులు బండి శ్రీనివాసులు, మహదేవ్ ప్రసాద్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీ నరసింహులు, అదనపు పీపీ అనంత గోపాలకృష్ణ, ట్రస్టు అధ్యక్షుడు నాగరాజు, మాజీ కార్పొరేటర్ ఉమామహేశ్వర్, గొంటుముక్కుల సాయిప్రసాద్, పూజారి రామ్మోహన్, గట్టు చౌడప్ప, బీజేపీ నాగరాజు, న్యాయవాదులు ఎన్‌పీ శ్రీనివాసులు, రఘురామ్ తదితరులున్నారు.

● సంయుక్త కలెక్టర్ విష్ణుచరణ్‌ను జిల్లా చౌకధాన్యపు డీలర్ల సంఘం నాయకులు కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న బాధల గురించి చెప్పారు. స్పందించిన జేసీ ప్రత్యేక సమావేశం జరిపి చర్చిద్దామని అన్నారు. ఆయనను కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు జి.బండయ్య, కార్యదర్శి బోయ రాము, నగర అధ్యక్షుడు బోయ శ్రీనివాసులు తదితరులున్నారు.

అహుడా అభివృద్ధికి పని చేయండి

అనంత నగరపాలక అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడా) అభివృద్ధికి అన్ని స్థాయిల్లోని అధికారులు అంకితభావంతో పని చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టరు, అహుడా వైస్‌ఛైర్మన్ విష్ణుచరణ్ అన్నారు. ఆయన గురువారం అహుడా కార్యాలయానికి రాగా ఛైర్మన్ టీసీ వరుణ్ స్వాగతం పలికారు. అనంతరం జేసీ వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి అధికారులతో సమీక్ష జరిపారు.

ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ తనిఖీ

ఎస్కేయూ, న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అనిత హెచ్చరించారు. ఆమె గురువారం ఎస్కేయూలోని పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొందరు బోధనేతర సిబ్బంది సీట్లలో లేకపోవడం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు పట్టికలో సంతకం చేసి, పనివేళల్లో బయట తిరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఎప్పటి పనులు అప్పుడే పూర్తి చేయాలని ఆదేశించారు.

తాగునీరందింది..దాహార్తి తీరింది

ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో పి.యాలేరు గ్రామంలో తాగునీటి సమస్య తీరింది. గ్రామంలోని పలు ఇళ్లకు కొన్నేళ్లుగా తాగునీటి సరఫరా జరగడం లేదు. గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తేగా ఆమె సంబంధిత అధికారులతో చర్చించి ప్రత్యేకంగా పైప్‌లైను వేయించి నీటిని విడుదల చేయించారు. సమస్య తీరడంతో స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి ఆరోగ్యంరెడ్డి, తెదేపా బూత్ ఇన్‌ఛార్జి జయశీల, సత్యసాయి తాగునీటి సంస్థ సూపర్‌వైజర్ ఆంథోని రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, ఆత్మకూరు**

వైకల్యంపై విజయం

వివిధ పోటీల్లో దివ్యాంగుల రాణింపు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: వారంతా విభిన్న ప్రతిభావంతులు. కొందరు మానసిక వైకల్యం, మరికొందరు అవయవ లోపం, ఇంకొందరు మూగచెవుడుతో జన్మించారు. వైకల్యం వారిలోని సృజన, క్రీడాసక్తి సంకల్పానికి అడ్డుకట్ట వేయలేదు. తమలోని ప్రతిభను సమగ్రశిక్షా పథకం ఆధ్వర్యంలో స్థానిక జేఎన్‌టీయూలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లో నిర్వహించిన పోటీల్లో సత్తాచాటారు. నృత్యాలు, పాటలు, చిత్రలేఖనం, కళారూపాల తయారీ తదితరాల్లో రాణించిన కొందరి విజయాలను తెలుసుకుందాం రండి..

ఆ గాత్రం అద్భుతం



కంబదూరు మండలం మర్రిమాకులపల్లి గ్రామానికి చెందిన **రిజ్వాన** దివ్యాంగురాలు. అద్భుతంగా పాటలు పాడుతుంది. 9వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయిని ప్రోత్సాహంతో పాటలు పాడటం నేర్చుకొంది. చరవాణి చూస్తూ సంగీతపై ఆసక్తి పెంచుకున్నట్లు చెప్పింది. పాఠశాలలో జరిగిన పలు పోటీల్లో బహుమతులు గెలుచుకుంది. తగిన శిక్షణ ఇస్తే మంచి గాయనిగా రాణించే అవకాశముంది.

పాదం కదిపితే.. నాట్యమే



కంబదూరు మండలానికి చెందిన **వర్ష** అనే విద్యార్థిని జడ్పీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. మానసిక దివ్యాంగురాలు. అయితేనేం తన చిట్టి పాదాలు, చేతులను కదుపుతూ చక్కగా నృత్యం చేస్తుంది. వివిధ సినిమా పాటలకు స్టెప్పులేస్తూ అందరినీ ఆకట్టుకుంటోంది. చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై మక్కువ ఉండటంతో తన అభిరుచిని కొనసాగిస్తూ అందరినీ అలరిస్తోంది.

తన చిత్రాలే మాట్లాడుతాయి

గుంతకల్లుకు చెందిన విద్యార్థిని **జె.స్పందన** ఎస్ఎస్ఎం ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. తనకు పుట్టుకతోనే మాటలు రావు. గొంతు మూగబోయినా చిత్రలేఖనంతో తనలోని సృజనాత్మక భావాలు పంచుతోంది. మహాత్మగాంధీ, నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్ తదితర దేశనాయకులు, పచ్చటి ప్రకృతి, దేవుళ్లు, మతప్రవక్తలు చిత్రాలు గీసి శభాష్ అనిపించుకుంటోంది.

(c) eenadu

సర్వ దర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ. 300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 74,056 మంది భక్తులు దర్శించుకోగా రూ. 3.98 కోట్ల హుండీ కానుకలు లభించాయి. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద 10 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శుక్రవారం మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండు వేల టోకెన్లు జారీ చేశారు.

పాత టీవీలు పేలుతున్నాయ్!

రామాపురం, న్యూస్‌టుడే: రామాపురం మండలంలోని గువ్వలచెరువులో పాత టీవీలు పేలుతుండటంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు.. బుధవారం రాత్రి చిన్న ఓబులేషు ఇంట్లో టీవీ చూస్తున్నారు. ఇంతలో అందులో నుంచి ఒక్కసారిగా వింత శబ్దాలు రావడంతో ఇంటి నుంచి బయటికి పరుగులు తీశారు. కొద్ది సేపటికే టీవీ భారీ శబ్దంతో పేలిపోవడంతో ఇల్లంతా పొగ కమ్ముకుంది. డిసెంబరులో కూడా ఇదే ఊరిలోని మహబూబ్ బేగం ఇంట్లో పాత టీవీ పేలిపోవడంతో ఆమె తీవ్ర గాయాల పాలవ్వగా ఇంట్లో తలుపులు, కిటికీలు ముక్కలయ్యాయి. బీరువాలు, ఇతర సామగ్రి అగ్ని కీలల్లో కాలిపోయాయి. రెండోసారి ఇలాంటి ఘటన జరగడంతో పోలీసులు, విద్యుత్తుశాఖ అధికారులు గ్రామానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. పాత టీవీలు పేలిపోతున్నాయని తొలగించాలని ఎస్సై శివకుమార్ చెప్పారు.

జేఈఈ మెయిన్ పరీక్షలకు 2,068 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్ సెషన్ వన్ పరీక్షలు గురువారం రెండోరోజు కొనసాగాయి. జూపార్కు రోడ్డులోని అయాన్ డిజిటల్ కేంద్రం, రేణిగుంట రోడ్డులోని చదలవాడ ఇంజినీరింగ్ కళాశాలలోని కేంద్రాల్లో 2,108 మంది విద్యార్థులకుగాను 2,068 మంది విద్యార్థులు హాజరైనట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తిరుపతి సమన్వయకర్త టి.కైలాసనాథ్ తెలిపారు.

హనుమంతుడిపై శ్రీమంతుడు

కల్పవృక్ష వాహనంపై వెంకన్న

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలం, కోసువారిపల్లిలో వెలసిన ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం వెంకటరమణ స్వామిని ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి హనుమంత వాహనంపై ఊరేగించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేకువజామునే స్వామి వారిని వేద పండితులు సుప్రభాత సేవతో మేల్కొలిపి ధూప దీప నైవేద్యాలతో నిత్య కైంకర్యాలు పూర్తి చేశారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామిని కల్పవృక్ష, హనుమంత వాహనాలపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళా బృందాల ప్రదర్శనలు, భక్తుల గోవింద నామస్మరణలు, సంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. కార్యక్రమంలో ఈవో వరలక్ష్మీ, కృష్ణప్రసాద్ భట్టర్, రమేష్, నరసింహులు, తితిదే సిబ్బంది నగేష్, కృష్ణమూర్తి, మురళీ పాల్గొన్నారు.

దళారుల దందా.. ఆపే దమ్ముందా!

■ దస్తావేజు లేఖర్లదే పెత్తనమంతా ■ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దోపిడీ

పీలేరు గ్రామీణ, బి.కొత్తకోట, న్యూస్‌టుడే: స్థిరాస్తి, భూములు, మార్టిగేజ్, వీలునామాలు, ఆస్తుల తాకట్టు, పేర్ల మార్పు పని ఏదైనా సరే చేయి తడిపితేనే అక్కడ దస్త్రం కదిలేది.. అవినీతికి మారుపేరుగా మారిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏమాత్రం మార్పు రావడం లేదు. ప్రభుత్వం ఎన్ని రకాలుగా సంస్కరణలు తీసుకు వచ్చినా దళారులు అందుకు అనుగుణంగా రూపాంతరం చెందుతూ అక్రమాలు కొనసాగిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటూ జలగల్లా జనాన్ని పీడిస్తున్నారు. ఎక్కడ చూసినా ఇదే దందా.

అవినీతి, అక్రమాలపై ఫిర్యాదు చేయాల్సిన చరవాణి నంబర్లు

టోల్ ఫ్రీ : 1064

వాట్సప్ : 8333995858

ఏసీబీ డీఎస్పీ : 9440446191

సీఐ : 9490611024

రెండు వైపులా బాదుడు

రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో అమ్మకం, కొనుగోలుదారులు రెండు వైపుల నుంచి 2 శాతం దళారులకు ముట్టజెప్పాల్సిందే. ఈ విషయంలో ఏమాత్రం వెనుకాడటం లేదు. తేడాలొస్తే క్రయ విక్రయాలపై ప్రభావం చూపి ఆగిపోయేలా చేస్తున్నారు. దీంతో విక్రయదారులు అడిగినంత ముట్టజెబుతూ తమ పనులు చేసుకుంటున్నారు.

● రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దస్తావేజు లేఖరులదే పెత్తనమంతా. కార్యాలయాలు వారి కనుసన్నల్లోనే నడుస్తున్నాయి. తమ మాట వినే అధికారులకు కావాల్సినవన్నీ చక్కబెడుతున్నారు. క్రయవిక్రయాల్లో దస్తావేజు లేఖరులదే కీలక పాత్ర కావడంతో సబ్ రిజిస్ట్రార్‌లు వారి ఉచ్చులో చిక్కుతున్నారు.

● ఆస్తులకు సంబంధించి చలానా మొదలుకుని స్టాంపుల ఖర్చు వరకు, పత్రాలు రాసినందుకు, ఆస్తి విలువను బట్టి క్రయ విక్రయాల్లో కమీషన్ ఇతర ఖర్చులు, కొనుగోలు దారుడిపై పడుతున్నాయి. ఆస్తుల మార్టిగేజ్, కుదువ పెట్టడం విషయంలో మొహమాటం లేకుండా వసూలు చేస్తుంటారు. వీరి ఆగడాలకు అడ్డు చెప్పేవారు లేకపోవడంతో కార్యాలయాల్లో అంతా తామే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

రెట్టింపు ధరలకు స్టాంపుల విక్రయం

లక్కిరెడ్డిపల్లెలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

● స్టాంపుల విక్రయాల్లోనూ దస్తావేజు లేఖర్ల దందా కొనసాగుతోంది. రూ. 10 స్టాంపు రూ. 20కి, రూ. 20వి రూ. 30కి రూ. 50 స్టాంపు అవసరాన్ని బట్టి రూ. 80లకు, రూ. 100 పత్రాలను రూ. 150కి అమ్ముతున్నారు. కృత్రిమ కొరత సృష్టించి రెండు, మూడింతలు వసూలు చేస్తున్నారు.

● స్టాంపుల విక్రయాలకు అనుమతి పొందిన వారు కూడా బాహాటంగానే ఇదే ధరలు అమలు చేస్తున్నారు. అదేమని అడిగితే అధికారులకు ముడుపులు ఇవ్వాల్సి ఉంటుందని వారు చెబుతున్నారు.

● ఆస్తులు రిజిస్ట్రేషన్ పూర్తి చేయడానికి రూ. వెయ్యి నుంచి రూ. 3 వేల వరకు దస్తావేజు లేఖర్లు అధికారుల పేరు చెప్పి వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం టైమ్‌స్లాట్ విధానం ఉండటంతో ఒక్కో కార్యాలయంలో రోజుకు 30 నుంచి 40 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఈ లెక్కన సాయంత్రానికి అధికారులకు ముడుపుల రూపం లోనే రూ. 40 వేల నుంచి రూ. 1.20 లక్షలు అందుతోంది.

● రిజిస్ట్రేషన్ పత్రాల్లో చిన్న లోటుపాట్లుంటే దీనినే అస్త్రంగా మార్చుకుని స్టాంపు వేసే అటెండరు నుంచి సబ్ రిజిస్ట్రార్ వరకు వారి వారి స్థాయిని బట్టి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు

సీఎం పేషీకి ఫిర్యాదు: బి.కొత్తకోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు లేఖర్లు వినియోగదారుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారని సీఎం కార్యాలయానికి ఫిర్యాదులు వెళ్లాయి. వీటిపై రెండు నెలల క్రితం ఉన్నతాధికారులు సైతం విచారణ చేపట్టారు.

ఎక్కడెక్కడంటే...

పాత జిల్లాలో మదనపల్లె, పీలేరు, రాయచోటి, కలికిరి, వాల్మీకిపురం, బి.కొత్తకోట, లక్కిరెడ్డిపల్లి, తంబళ్లపల్లె, చిట్వేలి, పుల్లంపేట, రాజంపేట, టి.సుండుపల్లిల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుండేవి. కొత్త జిల్లా ఏర్పాటు అనంతరం రాజంపేట, రైల్వేకోడూరులలో ఉండే కార్యాలయాలు నాలుగు విడిపోగా పుంగనూరు వచ్చి కలిసింది. దీంతో ప్రస్తుతం తొమ్మిది కార్యాలయాలు ఉన్నాయి.

గణతంత్ర వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు

మాట్లాడుతున్న జేసీ శివ నారాయణశర్మ

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: బీటీ కళాశాల మైదానంలో ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర వేడుకలు పండగ వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు జేసీ శివనారాయణ శర్మ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో డీఆర్వో మధుసూదన్‌రావు, సబ్ కలెక్టర్ కల్యాణి, అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. సమన్వయంతో విధులు చేపట్టాలని, ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆహ్వానం పలకాలన్నారు. పరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు కనుల పండవగా సాగాలన్నారు. ఏర్పాట్లను పర్యవేక్షించాలని తహసీల్దారు, కమిషనర్‌కు సూచించారు. డీఎస్పీ మహేంద్ర, పలు శాఖల అధికారులు భరత్‌కుమార్, వెంకటరత్నం, నాగేశ్వరరావు, లక్ష్మీనరసయ్య, హైమావతి, శివన్నారాయణ, రమేశ్‌రెడ్డి, నాగేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో డిసెంబరులో నిర్వహించిన బీపీఈడీ, ఎంపీఈడీ మూడో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల కార్యాలయ అధికారులు గురువారం తెలిపారు. విద్యార్థినులు ఫలితాల కోసం వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

పొలమే ఏటీఎం.. కట్టలు.. బుట్టలే ఆదాయం

చిన్నమండెం, న్యూస్‌టుడే: పొలమే ఏటీఎంగా మారింది. కట్టలుగా ఆకుకూరలు, బుట్టల నిండా కూరగాయలతో ఏడాది పొడవునా ఆదాయం లభిస్తోంది. ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం జిల్లాలో విస్తారంగా సాగు చేస్తున్నారు. జిల్లాలో రబీ సీజనులో 182 క్లస్టర్లలో 57,055 మంది రైతులు 91,985 ఎకరాలు సాగు చేయాలని లక్ష్యంతో పనిచేయగా ఇప్పటి వరకు 52 వేల మంది రైతులు 85 వేల ఎకరాలు సాగు చేశారు. జిల్లాలోని 137 క్లస్టర్లలో 17 వేల ఎకరాల్లో సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

నెలకు రూ.10 వేలు ఆదాయం

■ ఈ చిత్రంలో ముల్లంగిని చూపుతున్న మహిళా రైతు చిన్నమండెంకు చెందిన ఎం. వినీత. ఈమె ఏటీఎం పద్ధతిలో 20 సెంట్లలో గడ్డ, తీగజాతితో పాటు ఆకుకూరలు, కాయగూరలను 2025 నవంబరు రెండో వారంలో సాగు చేశారు. మొదట ఆకుకూరలు, తర్వాత కాయగూరలు, ముల్లంగి, క్యారెట్, బీర, కాకర, సొర తదితరాలన్నీ వరుసగా దిగుబడులు వస్తున్నాయి. సాగు ఖర్చు రూ. 2,500 రాగా ఇప్పటి వరకు ఇంటి అవసరాలు పోనూ అమ్మడం ద్వారా రూ. 15 వేలు ఆదాయం లభించింది. ఇంకా దిగుబడులు వస్తున్నాయి. నెలకు రూ. 10 వేల ఆదాయం ఉంటుందని వినీత చెబుతోంది.

చిన్నమండెంలో ప్రకృతి వ్యవసాయ దిగుబడులు అమ్ముతున్న మహిళా రైతులు

● నవధాన్యాల సాగు, ఏటీఎం, ఏ గ్రేడు, ఘనజీవామృతం, కషాయాల తయారీ వంటి వాటిల్లో ప్రతిభ చాటుతున్నారు. ఎక్కువగా కూరగాయలు, ఏడు రకాల ఆకు కూరలు, క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి, అలసంద, అనప, బీర, కాకర, సొరతో పాటు సరిహద్దు పంటలుగా జొన్న, సజ్జలు సాగు చేస్తున్నారు.

● ఏడాది పొడవునా పంటలు సాగులో ఉండేటట్లుగా రైతులు దృష్టి పెట్టడంతో ప్రతి నెలా రూ. 10 వేల వరకు ఆదాయం లభిస్తోంది. వీరికి సిబ్బంది దగ్గరుండి సూచనలు, సలహాలు ఇస్తూ ముందుకు తీసుకెళుతున్నారు.

● తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తూ కుటుంబాలకు తమ వంతు సాయపడుతున్నారు. పండించిన దిగుబడులను చిన్నమండెంలో సోమ, బుధ, గురువారాల్లో పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రజలకు అందుబాటులో పెట్టి విక్రయాలు చేస్తున్నారు.

20 సెంట్లలో సాగు

■ ఈ చిత్రంలో క్యారెట్‌తో ఉన్న మహిళా రైతు దేవగుడిపల్లెకు చెందిన వసుంధర. మూడు నెలల కిందట 20 సెంట్లలో ఏటీఎం, ఎకరా విస్తీర్ణంలో ఏ-గ్రేడు పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ పంటలు సాగు చేశారు. రెండు పంటలకు రూ. 5 వేలు ఖర్చు అయింది. భర్త చలపతినాయుడు ప్రకృతి వ్యవసాయ శాఖలో పనిచేస్తుండటంతో ఏడాది పొడవునా పంటలు సాగు చేస్తున్నట్లు వివరించారు. దిగుబడులను చిన్నమండెంలోని హోటళ్లకు పంపుతున్నారు. దిగుబడులకు రూ. 50 వేల వరకు ఆదాయం వచ్చిందని పెట్టుబడి పోనూ రూ. 45 వేలు మిగిలినట్లు తెలిపారు.

గురుకులం పిలుస్తోంది

● 5వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం

● ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాలు పేద విద్యార్థుల పాలిట ఆశా కిరణాలు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకోవడానికి ఆర్థిక స్తోమత, సౌకర్యాలు లేని నిరుపేదలు గురుకులాల వైపు మొగ్గు చూపుతారు. ఇక్కడ సీటు సాధిస్తే భవిష్యత్తు బంగారంగా మారుతుందని వారి అభిప్రాయం. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నత ప్రమాణాలతో ఇక్కడ విద్యాబోధన అందిస్తుంటారు. విద్యార్థులకు బోధనతో పాటు ఉచితంగా పుస్తకాలు, ఏకరూప దుస్తులు, వసతి, పౌష్టికాహారంతో పాటు అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. మెరుగైన విద్య, పూర్తిస్థాయి వసతులు ఉండటంతో ఏటా వీటిల్లో ప్రవేశాలకు పోటీ ఉంటుంది.

- న్యూస్‌టుడే, కంభంవారిపల్లి

● అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, విద్యా ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నంబరుతో వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు సంబంధిత గురుకుల పాఠశాలల అధ్యాపకులను సంప్రదించాలి.

సీట్ల భర్తీ ఇలా..

● ఈ ఏడాది (2026-27) విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో నూతన ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఫిబ్రవరి 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెపుతున్నారు. కొన్నింటిలో 6, 7, 8, 9 తరగతుల్లో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయి. అర్హులైన విద్యార్థులు ఆ సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు.

● జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఎంపీసీ 40, బైపీసీలో 40 సీట్లు ఉన్నాయి. 5వ తరగతిలో ఒక్కో పాఠశాలలో 80 సీట్లు ఉన్నాయి. జిల్లాలో రాయచోటి, సంబేపల్లె, పీలేరు, వాల్మీకిపురం, మదనపల్లె, బి.కొత్తకోట, బురకాయలకోట, లక్కిరెడ్డిపల్లెలో 9 చోట్ల గురుకులాలున్నాయి.

వయసు

5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు పదకొండు సంవత్సరాల లోపుండాలి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం నాటికి 17 సంవత్సరాలు మించకూడదు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. లక్షకు మించరాదు.

విద్యార్హతలు

5వ తరగతిలో ప్రవేశాలకు ప్రభుత్వ, ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో 4వ తరగతి పూర్తి చేసి ఉండాలి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

జేఎన్‌టీయూఏ క్రికెట్ జట్టు ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూఏ అంతర్ కళాశాలల క్రికెట్ జట్టును గురువారం ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ టి.నారాయణరెడ్డి తెలిపారు. అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలోని 50 కళాశాలల నుంచి 80 మంది క్రీడాకారులు వచ్చినట్లు చెప్పారు. 16 మంది ప్రధాన క్రీడాకారులు, ఆరుగురు స్టాండ్‌బైలను ఎంపిక చేశారు. ఈ నెల 23 నుంచి 27 వరకు ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో జరిగే ప్రత్యేక శిబిరంలో వీరు పాల్గొంటారు. వీరు మైసూరులో జరగనున్న దక్షిణ భారతదేశ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. కుప్పం ఇంజినీరింగ్ కళాశాల స్పోర్ట్స్ కౌన్సిల్ బోర్డు సభ్యుడు డాక్టర్ సి.సతీష్‌కుమార్, ఆదిత్య కరస్పాండెంట్ రాంమోహన్‌రెడ్డి, అధ్యక్షుడు నాగమల్లారెడ్డి, డైరెక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ పి.రాయుడు పాల్గొన్నారు.

పోలీసులపైనే హత్యాయత్నం

నిందితులను జైలుకు తరలిస్తున్న పోలీసులు

☛ నిందితులకు జైలు శిక్ష ఖరారు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: దోపిడీ కేసులో నిందితులను అరెస్టు చేసేందుకు వెళ్లిన పోలీసులపై దాడి చేసి, హత్యాయత్నానికి ప్రయత్నించిన ఘటనలో అయిదుగురికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ మదనపల్లె ఏడో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీలత గురువారం తీర్పు ఇచ్చారు. ఏపీపీ శైలజ వివరాల మేరకు.. ములకలచెరువు మండలం పెద్దపాళ్యం వద్ద 2017 మార్చి 5న దోపిడీ జరిగింది. నిందితులను పట్టుకునేందుకు అప్పటి ములకలచెరువు సీఐ రుషికేశవ బృందం వెళ్లగా పలువురు రాళ్లతో దాడులు చేసి విధులకు ఆటంకం కలిగించారు. ఈ ఘటనపై అప్పట్లో హత్యాయత్నం కేసు నమోదు చేసిన 9 మందిని అరెస్టు చేశారు. ముగ్గురు బెయిల్‌పై బయటకు వచ్చి పరారయ్యారు. ఒకరు మృత్యువాత పడ్డారు. మిగిలిన వారిలో కర్ణాటక రాష్ట్రం బాగేపల్లె మండలంలోని కొత్తఊడుముకు చెందిన జయప్ప మల్లికార్జున అలియాస్ మల్లి, నేతాజీనగర్‌కు చెందిన వేమనారాయణ సుబ్రహ్మణి అలియాస్ సుబ్బు, పాతపాలెం గ్రామస్థుడు షేక్ హసీనా (35), కొండ్రెడ్డిపల్లెకు చెందిన ఎన్.గంగాధర్, ఎ.నరేష్ అలియాస్ బుడతపై నేరం రుజువు కావడంతో అయిదేసి సంవత్సరాల జైలు శిక్ష, రూ. 1000 చొప్పున జరిమానా విధించారు.

వ్యవసాయం.. అరచేతిలో సమాచారం

పుంగనూరు గ్రామీణ: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నిరకాల సేవలు మెరుగ్గా అందించేందుకు ఏపీఏఐఎం 2.0 యాప్‌ను వ్యవసాయశాఖ సమాచారంతో రూపొందించింది. అన్నదాతలు తమ చరవాణిలోని గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీఏఐఎం 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా పూర్తి సమాచారం పొందవచ్చు.

ప్రయోజనాలివి : ఈ యాప్‌లో రైతు తన భూమి వివరాలను సర్వే నంబరు, పంట బుకింగ్ వివరాలను చూడవచ్చు. ఈ-రైతు యాప్‌లో రైతులు తాము విత్తిన పంటలను కూడా నమోదు చేయవచ్చు. రైతులకు ఉపయోపడే అన్ని వ్యవసాయ శాఖ నోటిఫికేషన్లు అందుబాటులో ఉంటాయి. చీడ పీడల ముందస్తు సమాచారం అందుబాటులో ఉంటుంది.

వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు



పి.ఎం. స్వనిధి నమూనా

నెలకు రూ. 25 వేలు ఆపై జీతం పొందుతున్న ఉద్యోగులు, పన్ను చెల్లింపుదారులకే పరిమితమైన క్రెడిట్ కార్డులు పొందేందుకు వీధి వ్యాపారులను సైతం అర్హులను చేసింది ప్రభుత్వం. వ్యాపారాభివృద్ధి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే రూ. 30 వేల వరకు రుణ పరిమితి కలిగిన క్రెడిట్ కార్డులను సమకూర్చుతోంది. పురపాలిక, నగరపాలిక కమిషనర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, బ్యాంకర్ల చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయనున్నారు.

- న్యూస్‌టుడే, మదనపల్లె పట్టణం, తిరుపతి

పీఎం స్వనిధి 1.0లో...

వీధి వ్యాపారుల ఆర్థిక సాధికారత కోసం వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకం (పీఎం స్వనిధి), ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సంయుక్తంగా పలు ప్రయోజనాలు కల్పిస్తున్నాయి. ఎలాంటి పూచీకత్తు లేకుండా మొదటి విడతతో రూ. 10 వేల రుణం, సక్రమంగా చెల్లిస్తే రెండోవిడతలో రూ. 20 వేలు, మూడో విడతలో రూ. 50 వేల వరకు రుణం అందిస్తారు. సకాలంలో చెల్లించిన చిరు వ్యాపారులకు 7 శాతం మాత్రమే వడ్డీ ఉంటుంది. డిజిటల్ లావాదేవీలు చేసిన వారికి నెలకు రూ. 120 క్యాష్‌బ్యాక్ లభిస్తుంది.

2.0లో.. ఇలా..

మొదటి విడతలో రూ. 15 వేలు, రెండో విడతలో రూ. 25 వేలు, మూడో విడతలో రూ. 50 వేల రుణం పొందవచ్చు. సక్రమంగా చెల్లించిన వారికి 7 శాతంవడ్డీ రాయితీతో పాటు అదనంగా క్రెడిట్ కార్డు సదుపాయం కల్పిస్తున్నారు. క్రెడిట్ కార్డును పొందిన చిరు వ్యాపారులు తొలుత రూ. 10 వేలు నుంచి రూ. 30 వేల వరకు రుణ పరిమితి ఉంటుంది. ఐదు సంవత్సరాలు చెల్లుబాటయ్యే కార్డు ద్వారా 20 నుంచి 50 రోజుల వడ్డీ లేని కాలపరిమితి ఉంటుంది.

అశ్రునివాళి

జననం: 04.01.1943

కీ॥శే॥ రాయ శాంతమ్మ గారు

మరణం: 22.01.2026

(W/o. రాయ వాసుదేవనాయుడు, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈ.ఓ (టిటిడి))

మంచి మనసుకు ప్రతిరూపం... మమతానురాగాల మణిదీపం... మరువలేము నీ రూపం...
ఆత్మీయతను పంచిన అమృతమూర్తి... మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటిదీపం
శ్రీమతి రాయ శాంతమ్మ గారు 22.01.2026 గురువారం స్వర్గస్తులైనారు.

అంత్యక్రియలు: 23.01.2026వ తేది శుక్రవారం మ.2.00గం॥లకు
తిరుపతి జిల్లా, పాకాల మండలంలోని మా స్వగ్రామం స్వర్ణ చినగోర్పాడు నందు జరుగును.

శోకతప్త హృదయాలతో...
కుమారుడు: డా॥ రాయ చంద్రశేఖర్‌నాయుడు
కుమార్తె: బొబ్బా వనజ మరియు కుటుంబసభ్యులు

(c) eenadu

రేపు జిల్లా టీ20 క్రికెట్ జట్ల ఎంపిక

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు- చిత్తూరు మార్గంలోని భావన పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి అండర్ -16, అండర్-19 టీ20 క్రికెట్ జట్ల ఎంపిక ఉంటుందని టీ20 క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అద్వైత్ గురువారం తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులు సంబంధిత పత్రాలతో హాజరు కావాలని వివరించారు. వివరాలకు 96760 80040 నంబరును సంప్రదించాలన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : పీలేరు

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు సమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: పీలేరు**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్), పీలేరు శాఖ యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) **ఎస్.ఇర్షాద్ హఫీజ్** తండ్రి ఎస్.మహమ్మద్ బాషా, డి.నెం.2-73-బి, మెయిన్‌రోడ్డు, గుర్రంకొండ, చిత్తూరు జిల్లా - 517299
2) **ఎస్.ఇక్బాల్ ఖాసిం** తండ్రి ఎస్.మహమ్మద్ బాషా, డి.నెం.1-50-3, కొత్తపేట, గుర్రంకొండ, చిత్తూరు జిల్లా - 517299
3) **ఎస్.మైమున్నిసా,** భర్త, ఎస్.మహమ్మద్ బాషా, డి.నెం.1-50-3, కొత్తపేట, గుర్రంకొండ, చిత్తూరు జిల్లా - 517299
4) **ఎం.షబ్బార్ అహ్మద్** తండ్రి ఎం.రాంసీ సాహెబ్, డి.నెం.1-54, పెద్దఉప్పరపల్లి, సోమల చిత్తూరు జిల్లా - 517299

ఎన్‌పిఏ తేది: 30.11.2013 డిమాండ్ నోటీసు తేది: 15.10.2025
ఋణ మొత్తం రూ.7,00,000 (ఏడు లక్షల రూపాయలు మాత్రమే)
రుణఅగ్రిమెంట్ నెం. PILERTF1305310001
బకాయి అమౌంట్: రూ.27,95,497/- (ఇరవై ఏడు లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల తొంభైఏడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు
శ్రీమతి ఎస్.మైమున్నిసా భర్త సయ్యద్ మహబూబ్ బాషా మరియు ఎస్.ఇక్బాల్ ఖాసిం తండ్రి ఎస్.మహమ్మద్ బాషా మరియు ఎస్.ఇర్షాద్ హఫీజ్ తండ్రి ఎస్.మహబూబ్ బాషా పేరున పత్రంనెం.913/2013 ప్రకారం స్థిరాస్తి వివరములు:- చిత్తూరు జిల్లా వాయల్పాడు సబ్ జిల్లా, చిత్తూరు జిల్లా పరిషత్, గుర్రంకొండ మండల పరిషత్, గుర్రంకొండ గ్రామ పంచాయతీ వార్డునెం.1, కొత్తపేట, పోలేరమ్మ గుడి దగ్గర, సర్వేనెం.169/3, తూర్పు-పడమర:61 1/2అ. ఉత్తరం- దక్షిణం: తూర్పు వైపు: 19అ. పడమర వైపు: 29 1/2అ. వెరశి 166 చ.గ. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: హెచ్.ఎం.మసూద్ ఖాన్, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఎన్.సిద్ధయ్య తదితరుల చింతపండు తోట.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేమనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించపలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీన పరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13)ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

ప్రదేశం: గుర్రంకొండ
తేది: 22.01.2026
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము :పీలేరు

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెస్ట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడ మైనది. బ్రాంచ్ కార్యాలయము: పీలేరు**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్), **పీలేరు శాఖ** యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) **సి.లక్ష్మీపతిరెడ్డి,** తండ్రి సి.సుబ్బారెడ్డి, డి.నెం.187-1బి, మిట్టపల్లి, సోమల, కందూరు, కలికిరి, చిత్తూరు జిల్లా - 517234
2) **సి.లక్ష్మి** భర్త సి.లక్ష్మీపతిరెడ్డి, డి.నెం.187-1బి, మిట్టపల్లి, సోమల, కందూరు, కలికిరి, చిత్తూరు జిల్లా - 517234
3) **ఎస్.ఈశ్వరయ్య,** తండ్రి ఎస్.సుబ్రమణ్యం, డి.నెం. 5-9, పాలెం వీధి, కందూరు, సోమల, చిత్తూరు జిల్లా - 517234

ఎన్‌పిఏ తేది: 07.08.2022 డిమాండ్ నోటీసు తేది: 23.09.2025
ఋణ మొత్తం రూ.12,00,000 (పన్నెండు లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: PILERTF2102240003
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 22,40,580/- (ఇరవై రెండు లక్షల నలభై వేల ఐదు వందల ఎనభై రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు
షెడ్యూలు-1:- చిత్తూరు జిల్లా, కలికిరి సబ్‌జిల్లా, సోమల మండలం, కందూరు గ్రామ పంచాయతీ, వార్డునెం.4, కోనేటి వీధి, సర్వేనెం.296-1 పైకి, తూర్పునుండి పడమర: 8.50 అ. లేదా 2.440మీ,.. ఉత్తరం నుండి దక్షిణం: 14.50అ. లేదా తూర్పు: 4.422 మీ. వెరశి 123.25 చ.అ. లేదా 13.69 చ.గ.ల భూమి. హద్దులు: జి.వెంకటలక్ష్మమ్మ భూమి, పడమర: లక్ష్మీపతికి విక్రయించిన భూమి మరియు అన్ని షెడ్యూల్డు ఆస్తులు, ఉత్తరం: జి.సుబ్రమణ్యం ఇల్లు, దక్షిణం టి.సిద్దమ్మ మరియు రత్నమ్మల భూమి
షెడ్యూలు-2:- చిత్తూరు జిల్లా, కలకిరి సబ్ జిల్లా, సోమల మండలం, కందూరు గ్రామ పంచాయతీ, వార్డునెం.4, కోనేటి వీధి, సర్వేనెం.296-1 పైకి.
1వ అయిటం:- తూర్పు నుండి పడమర:47అ. లేదా 15 2/3 చ.గ. లేదా 14.335మీ. ఉత్తరం నుండి దక్షిణం: 47అ లేదా 15 2/3 గజాలు లేదా 14.335 మీ. వెరశి 2209 చ.అ. లేదా 245.44 చ.గ.ల భూమి **2వ అయిటం:-** తూర్పు నుండి పడమర:39అ. లేదా 13 గ. లేదా 11.895మీ. ఉత్తరం నుండి దక్షిణం: 25అ లేదా 8 1/3 గజాలు లేదా 7.625 మీ. వెరశి 975 చ.అ. లేదా 108.33 చ.గ.ల భూమి. పై రెండు అయిటంల యొక్క పూర్తి విస్తీర్ణం 353.77 చ.గ. హద్దులు: తూర్పు: గుబాలిగారి వెంకటప్ప, రమణ, నారాయణస్వామి భూమి, పడమర: రాజా వీధి, ఉత్తరం: గుబాలిగారి సుబ్రమణ్యం ఇంటి మెట్లు, దక్షిణం: రాజా వీధి.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేమనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించ వలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియ జేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

స్థలం:పీలేరు
తేది: 22.01.2026
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ విజేతలు సీకాం, శ్రీవిద్య జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత శ్రీవిద్య జూనియర్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ఏజీఎం పాటిల్ సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంగా మారడంతో పరుగుల వరద పారింది. సీనియర్ విభాగంలో శశాంక్ శ్రీవాత్సవ్ (138), జూనియర్ విభాగంలో సాయిసాకేత్ (135) శతకాల మోత మోగించారు. సీనియర్ విభాగంలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల ఈఎస్ఎల్-2025 ఛాంపియన్లుగా అవతరించాయి. ధనిక్ భారత్ విద్యాసంస్థల సమర్పణలో గురువారం రాయలసీమ క్రికెట్ మైదానంలో జరిగిన ఈఎస్ఎల్ క్రికెట్ ఫైనల్ పోటీలు ఏకపక్షంగా ముగిశాయి. ఉదయం జూనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు 140 పరుగుల భారీ తేడాతో తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టుపై సునాయసంగా గెలిచింది. టాస్ గెలిచిన సీకాం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు సాయిసాకేత్ (135; 62 బంతుల్లో 12×4, 8×6) శతకంతో కదంతొక్కడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 249 పరుగుల భారీస్కోరు సాధించింది. మరో బ్యాటరు నాగకుల్లాయప్ప (34) చివర్లో చెలరేగాడు. భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టు 15.5 ఓవర్లలోనే 109 పరుగులకే కుప్పకూలింది. కిశోర్ మూడు వికెట్లు, ఎ.నాగకుల్లాయప్ప, కె.అనాస్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి జట్టు పతనాన్ని శాసించారు.

151 పరుగుల తేడాతో సీకాం (తిరుపతి) గెలుపు

మధ్యాహ్నం సీనియర్ విభాగంలో జరిగిన పోటీలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల జట్టు కలికిరి సీకాం డిగ్రీ కళాశాల జట్టును 151 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన తిరుపతి జట్టు శశాంక్ శ్రీవాత్సవ్ (138; 13×4, 10×6) శివమెత్తడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 247 పరుగుల భారీ స్కోరు చేసింది. తొలి ఓవర్ నుంచే స్కోరుబోర్డు పరుగులెత్తించారు. అనంతరం భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కలికిరి జట్టు 16.3 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. అనూష్‌రెడ్డి అద్భుతమైన బౌలింగ్‌తో 4 వికెట్లు పడగొట్టాడు. మూడు రోజులుగా జరిగిన ప్రాంతీయ పోటీలు గురువారంతో ముగిశాయి. విజేతలు, రన్నర్స్‌గా నిలిచిన వారికి జేఎన్‌టీయూ ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, 'ఈనాడు' యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

విద్యార్థులు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ (అనంతపురం) ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలంటే పరీక్షల్లో సాధించే మార్కులు కొలమానం కాదని అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు, యోగాకు జేఎన్‌టీయూ పరిధిలో సముచిత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రతిభ చూపిన వారికి కొన్ని మార్కులు కూడా కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభ పాటవాలు వెలికితీయడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 పర్యాయాలు క్రికెట్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ కరోనాకు ముందు ఈఎస్ఎల్ క్రికెట్ పోటీల్లో 1600 జట్లు పాల్గొనడంతో గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు చేసుకున్నాయని వెల్లడించారు. ప్రతి జట్టు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్ జి.రాము, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సీకాం కళాశాల కరస్పాండెంట్ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్స్ విభాగంలో విజేత సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి) జట్టుకు ట్రోఫీని బహూకరిస్తూ..



జూనియర్స్ విభాగంలో సీకాం జూనియర్ కళాశాల (తిరుపతి) జట్టుకు రన్నర్ ట్రోఫీని అందిస్తూ..

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

సాయిసాకేత్ (135 పరుగులు)

శశాంక్ శ్రీవాత్సవ్ (138 పరుగులు)

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టుకు రన్నర్ ట్రోఫీని ప్రదానం చేస్తూ..

ప్రమాద రహిత ప్రయాణమే ధ్యేయం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ప్రమాద రహిత ప్రయాణమే ధ్యేయమని డీఎస్పీ మహేంద్ర, రవాణాధికారి ప్రసాద్ పేర్కొన్నారు. వాహన చోదకులు రహదారి సూత్రాలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో గురువారం మదనపల్లెలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. శిరస్త్రాణం విధిగా ధరించాలని, యువత నియమాలను విస్మరించొద్దని అధికారులు తెలిపారు. శ్రీజ్ఞానాంబిక, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఆర్టీవో అశోక్‌ప్రతాప్ రావు, సీఐ రాజారెడ్డి, ఎంవీఐలు దినేశ్‌చంద్ర, శివలింగయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎస్పీ మహేంద్ర, రవాణాధికారి ప్రసాద్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : పీలేరు

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: పీలేరు**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్), పీలేరు శాఖ యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) **కరీముల్లా వై.** తండ్రి హుస్సేన్‌సాహెబ్, డి.నెం.2-77, జాండ్ర వీధి, రొంపిచెర్ల, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 517192
2) **వై.సిరాజున్నీసా,** భర్త వై.కరీముల్లా, డి.నెం.2-77, జాండ్ర వీధి, రొంపిచెర్ల, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 517192
3) **ఎస్.సలీం బాషా** తండ్రి ఎస్.బాషా సాహెబ్, డి.నెం.19-3-1బి-7ఎ, రేణిగుంట రోడ్డు, పోస్టల్ కాలనీ, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517501

ఎన్‌పిఏ తేది: 31.01.2020 డిమాండ్ నోటీసు తేది: 11.09.2025
ఋణ మొత్తం రూ.8,00,000 (ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)
రుణఅగ్రిమెంట్ నెం. PILERTF1812310002;
బకాయి అమౌంట్: రూ.26,14,603/- (ఇరవై ఆరు లక్షల పద్నాలుగు వేల ఆరు వందల మూడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు
షెడ్యూలు-1:- చిత్తూరు జిల్లా, చిన్నగొట్టిగల్లు సబ్ జిల్లా, రొంపిచెర్ల మండలం, రొంపిచెర్ల గ్రామం, గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా వార్డునెం.2, జాండ్రపేట, రెసిడెన్షియల్ ఏరియా, సర్వేనెం.983/1 లోని డి.నెం.2-122 గల ఇంటిని కూల్చివేయడమైనది. ప్రస్తుతం ఖాళీస్థలం.
ఐటంనెం.1 హద్దులు & కొలతలు:- తూర్పు దరఖాస్తుదారు సిరాజున్నీసా ఖాళీ స్థలం, పడమర: గుండ్లూరు ఫాతిమాబీ ఇల్లు మరియు ఎస్.మస్తాన్ ఖాళీ స్థలం, ఉత్తరం: జాండ్ర వీధి, దక్షిణం: దరఖాస్తుదారు సిరాజున్నీసా యొక్క ఖాళీ స్థలం, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 19అ. లేదా 5.795మీ. ఉత్తరం వైపు: 19 1/2అ. లేదా 5.947 మీ. ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపుం 24 1/2 అ. లేదా 7.472మీ. పడమర వైపు: 24అ. లేదా 7.320మీ. వెరశి 466.8125చ.అ. లేదా 52 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే
ఐటంనెం.2 హద్దులు & కొలతలు:- తూర్పు: ఐటంనెం.1లోని ఆస్తి, పడమర: జాండ్ర వీధి, ఉత్తరం ఎస్.మస్తాన్ స్థలం, దక్షిణం: దరఖాస్తుదారు సిరాజున్నీసా ఖాళీ స్థలం, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 43 1/2అ. అ. లేదా 13.2675మీ. ఉత్తరం నుండి దక్షిణం: 1 అ. లేదా 0.305మీ. వెరశి 43 1/2 అ. లేదా 4.833 చ.గ ఖాళీ స్థలం మాత్రమే
పై 1 & 2 ఐటం యొక్క పూర్తి విస్తీర్ణం 56.833 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేమనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీన పరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13)ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

ప్రదేశం: రొంపిచెర్ల
తేది: 22.01.2026
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంక్షేమానికే కూటమి ప్రాధాన్యం: మంత్రి మండిపల్లి

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. రాయచోటిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేర్చే బాధ్యత క్షేత్ర స్థాయి ఉద్యోగులదేనన్నారు. ప్రజల సమస్యలలో 80 శాతం రెవెన్యూ పరమైనవి ఉన్నాయన్నారు. సమన్వయం చేసుకొని పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఆయన తెలియజేశారు. రికార్డుల పరమైన సమస్యలకు రెండు రోజుల్లోనే పరిష్కారం చూపగా, ఆర్థిక, ఇతర సమస్యలను వీలైనంత తక్కువ సమయంలోనే పరిష్కరిస్తామన్నారు. మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకొంటున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

నేడు మెగా రక్తదాన శిబిరం: యువ నేత, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 23న రాయచోటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గురువారం పిలుపునిచ్చారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, మండల, క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జులు, యువత పాల్గొనాలని కోరారు.

పేదరిక నిర్మూలనకే 'ఈ నారీ'

రామసముద్రం, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనలో 'ఈ నారీ' పాత్ర కీలకమని జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు మేనేజరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. రామసముద్రంలో గురువారం 'ఈ నారీ'ల విధులు, బాధ్యతలపై శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని మహిళా సంఘాల నుంచి 3 వేల మందిని 'ఈ నారీ'లుగా నియమించినట్లు చెప్పారు. సభ్యులకు 'మన డబ్బులు- మన లెక్కలు' యాప్‌పై అవగాహన కల్పించారు.

కారు ఢీకొని ఒకరి మృతి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: నిమ్మనపల్లె- మదనపల్లె రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. కురబలకోట మండలం ముదివేడు క్రాస్‌కు చెందిన కదిరప్ప (56), వెంకట రమణ సొంత పనిమీద ద్విచక్ర వాహనంపై సోమల వెళ్లారు. తిరిగి వస్తుండగా మాచిరెడ్డిగారిపల్లె సమీపంలో మదనపల్లె వైపు నుంచి వచ్చిన కారు వీరి వాహనాన్ని ఢీకొంది. కదిరప్ప ఘటనా స్థలంలోనే మృతి చెందారు. వెంకట రమణకు గాయాలవగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

అనుమానాస్పద స్థితిలో గన్‌మ్యాన్..

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గన్‌మ్యాన్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పుంగనూరు పట్టణంలో చోటు చేసుకుంది. సీఐ సుబ్బరాయుడు వివరాల మేరకు.. అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలం రేగడ కొత్తూరుకు చెందిన **చెన్నారెడ్డి** (32) బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బి.రామచంద్ర యాదవ్ గన్‌మ్యాన్‌గా పని చేస్తున్నారు. పది రోజుల క్రితం పుంగనూరు పట్టణంలోని కొత్త ఇండ్లు ప్రాంతానికి వచ్చారు. గురువారం తాను ఉన్న గదిలో ఫ్యానుకు వేలాడుతూ కనిపించగా కొందరు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. చెన్నారెడ్డి మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని సీఐ చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

హత్యకేసులో తల్లీకుమారులకు జీవిత ఖైదు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆస్తి విషయంలో మహిళను దారుణంగా హత్య చేసిన కేసులో తల్లీ కుమారులకు జీవితఖైదు విధిస్తూ మదనపల్లె రెండో అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి పీవీఎస్ సూర్యనారాయణ మూర్తి గురువారం తీర్పు ఇచ్చారు. ఏపీపీ శైలజ వివరాల మేరకు.. సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ ఎర్రమిట్ట గ్రామానికి చెందిన కమలమ్మ (47) భర్త రఘుపతినాయుడు కొన్నాళ్ల క్రితం మృతి చెందారు. ఆయన పేరున ఉన్న ఆస్తి అత్తింటివారు ఇవ్వకపోవడంతో ఆమె పుంగనూరు కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం కమలమ్మకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఆమె ఇద్దరు కుమార్తెలు లోహిత, శరణ్యతో కలిసి తమ భూమి చదును పనులు చేపట్టారు. 2016 జనవరి 25న రఘుపతినాయుడు సోదరుడి కుమారుడు శ్రీనివాసులునాయుడు, ఆయన తల్లి గంగులమ్మ పొలానికి వెళ్లి గొడవకు దిగారు. కమలమ్మ కంట్లో గంగులమ్మ కారం పొడి చల్లగా, శ్రీనివాసులునాయుడు కత్తితో విచక్షణారహితంగా పొడిచి హత్య చేశారు. కమలమ్మ కుమార్తె లోహిత ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ రవీంద్ర కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితులకు జీవితఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.6 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

EENADU e Classifieds

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+ Room+ Food. ✆: 9600597690.

WANTED PRO's for a Reputed Schools in Mangalam & Tirupati. Contact: 81794 67247.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

ప్రముఖ బ్యాంక్ నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత గల CSO క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంట్‌గా కావలెను (M/F). ✆ 63095 36439

తిరుపతి, చిత్తూరు, కుప్పం, మదనపల్లిలలో ఆయుర్వేద ప్రొడక్ట్ డెలివరీ చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. జీతం: 12 వేలు + ఇన్సెంటివ్స్ సం. ✆ 9281447727

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

PRIMARY TEACHERS all Subjects, ఆయాలు, వాచ్‌మెన్ కావలెను. శ్రీ మాతృశ్రీ హైస్కూల్, రైల్వేకాలనీ, తిరుపతి. ✆ 9440729853.

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసా కల్గిన ఆడ కేర్ టేకర్ కావలెను. జీతం+ భోజనం+ ఉచిత వసతి ✆ 9246998571, 9246999571

తిరుపతిలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. Q: DMLT, B.Sc, MLT+ పారా మెడికల్ బోర్డ్ రిజిస్ట్రేషన్. 9030967624, 9492693382.

DRIVERS

కరెంటు స్థంబాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు/క్లీనర్లు కావలెను. Ph: 9849047522

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • పీలేరు

దుకాణంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

మండలాభివృద్ధికి కృషి

గాలివీడు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా చేస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక రాయచోటి రోడ్డులో గురువారం ఓ పశువుల మందుల దుకాణం ప్రారంభించి స్థానికులతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై అధికారులు శ్రద్ధ చూపాలన్నారు. అర్హులందరికీ ఇంటి స్థలాలు, పక్కాగృహాలు, సామాజిక ఫించన్లు మంజూరు చేస్తున్నామన్నారు. జనం ఇచ్చిన వినతులు స్వీకరించారు. రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు రవీంద్రబాబు, పార్టీ మండలాధ్యక్షుడు కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచి మహమ్మద్‌రియాజ్, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

నియామకం

పీలేరు గ్రామీణ: భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కంభంవారిపల్లె మండలం తీతవగుంటపల్లెకు చెందిన **నిమ్మనపల్లె పురుషోత్తం** నియమితులయ్యారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
రాయచోటి : 9703622242
పీలేరు : 8008574958
చిన్నమండెం: 9440170752

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: మార్కెట్ ప్రాంతంలోని వ్యాపారులు వ్యర్థాలను కాలువల్లో పడేస్తున్నారు. దీంతో అవి పూడుకుపోయి మురుగు రోడ్డుపైకి వస్తుంది. అధికారులు చర్యలు తీసుకోవాలి. – మన్సూర్, స్థానికుడు

సమాధానం: వ్యాపారులకు అవగాహన కల్పిస్తాం. కాలువలు శుభ్రం చేయిస్తాం.

– రవి, పుర కమిషనర్, రాయచోటి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని పాత రాయచోటి ప్రాంతంలో మట్టిదారులే దిక్కు. వర్షమొస్తే బురదమయంగా మారుతున్నాయి. సీసీ రోడ్లు నిర్మించాలి. – శ్రీను, ఉపాధ్యాయుడు

సమాధానం: ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు చేస్తాం. – రవి, పుర కమిషనర్, రాయచోటి

గాలివీడు, న్యూస్‌టుడే: సమస్య: మండల పరిధి నాలుగురోడ్లకూడలిలో దుకాణాల వ్యర్థాలను రోడ్డుపై పడేస్తున్నారు. ప్రయాణికులకు ఇబ్బందిగా ఉంది.

– శ్రీనివాసులు, స్థానికుడు

సమాధానం: పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేస్తాం.

– చంద్రమౌళీశ్వర్, ఎంపీడీవో

ఓఆర్, ఈపీకేలో పీలేరు ప్రథమం

పీలేరు, న్యూస్‌టుడే: జిల్లాలోని పీలేరు ఆర్టీసీ డిపో సీట్ల ఆక్యుపెన్సీ రేటు (ఓఆర్) కిలోమీటరుకు వచ్చిన ఆదాయం (ఈపీకే)లో ప్రథమస్థానంలో నిలిచింది. ఈ మేరకు ఆర్టీసీ అధికారులు గురువారం తెలిపారు. ఓఆర్‌లో పీలేరు 102.83శాతం, మదనపల్లె-1 87.78, మదనపల్లె-2 88.28, పుంగనూరు 86.65, రాయచోటి 93.54 సాధించాయి. ఈపీకేలో పీలేరు రూ.55.51 ఉండగా మదనపల్లె-1 రూ.48.09, మదనపల్లె-2 రూ. 49.46, పుంగనూరు 51.81, రాయచోటి రూ.48.66 సాధించింది. బస్సులు నడపడంలో మదనపల్లె-1 115 బస్సులతో 48 వేల కిలోమీటర్లు, మదనపల్లె-2 83తో 34వేలు, పీలేరు 93తో 38వేలు, పుంగనూరు 77తో 33 వేలు, రాయచోటి 125తో 50 వేల కిలోమీటర్లు తిరిగి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాయి.

విద్యాసామగ్రి అందజేత

రామాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పది విద్యార్థులకు ఎస్టీయూ తరుపున స్టడీ మెటీరియల్ అందజేస్తున్నామని ఆ సంఘ మండలాధ్యక్షుడు గోపికృష్ణ తెలిపారు. గురువారం ఆయన పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. గోపగుడిపల్లె, నీలకంఠరావుపేట, కుమ్మరిపల్లె, కొండవాండ్లపల్లె విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. సంఘ నాయకులు శ్రీనివాసులు, వెంకటరామిరెడ్డి, సునీల్, బాబా, ఇంతియాజ్ పాల్గొన్నారు.

రాయచోటిలో నిలుపు దోపిడీ..!

❖ పాత జిల్లా కేంద్రంలో అవస్థలు ❖ చలాన్లతో పోలీసుల వేధింపులు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి జిల్లా కేంద్రంగా మారిన తర్వాత వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. పట్టణీకరణలో భాగంగా సమీప గ్రామాల నుంచి ప్రజలు ఉపాధి కోసం పట్టణానికి చేరుకున్నారు. వివిధ పనులతో పాటు అద్దె వాహనాలు కొనుగోలు చేసి నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. కార్లు, సరకు రవాణా వాహనాలతో పాటు ఆటోలు గతం కంటే.. రెట్టింపు స్థాయికి చేరుకున్నాయి. అయితే వాటిని నిలిపేందుకు పార్కింగ్ స్థలాలు లేక అవస్థలు పడుతున్నారు. ప్రైవేట్ స్థలాలు, రహదారుల పక్కన నిలిపితే పోలీసులు అపరాధ రుసుములు విధిస్తున్నారని వాపోతున్నారు.

ఉపాధికి అద్దె వాహనాలే దిక్కు

నిరుద్యోగులు ఎక్కువగా వాహనాలు కొనుగోలు చేసి అద్దెకు నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. పట్టణ పరిధిలో కార్లు, ఆటోలు, లారీలు, జేసీబీ యంత్రాలు అధికమయ్యాయి. ఆటోలు సైతం రెట్టింపు శాతం పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రజలు సైతం ద్విచక్రవాహనాలు, కార్లు కొనుగోలు చేసి తిరుగుతున్నారు. పట్టణంలో 5 వేలకు పైగా ప్రైవేట్ వాహనాలున్నట్లు రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. వాటిని నిలిపేందుకు సరిపడా పార్కింగ్ స్థలాలు మాత్రం ఉండటం లేదు.

ఎస్ఎన్‌కాలనీలోని పార్కు స్థలంలో పార్కింగ్ చేసిన ప్రైవేట్ వాహనాలు

పార్కు, కళాశాల స్థలాల్లోనే..

పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీలోని గడ్డిమేత (పార్కు) స్థలం పదేళ్లుగా నిరుపయోగంగా మారింది. పురపాలక అధికారులు నిధులున్నా అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ఆ పార్కును ప్రైవేట్ వాహనాల పార్కింగ్‌కు వాడుకుంటున్నారు. చుట్టూ నివాసాలు ఉండడంతో స్థానికులకు ఇబ్బందిగా మారింది. పట్టణ నడిబొడ్డున వివాదాస్పదంగా మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలోనూ వాహనాలు నిలుపుతున్నారు. అధికారులు తరచూ ఈ వాహనాలను ఖాళీ చేయాలని చెబుతున్నారు. దీంతో ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు. ఆయా సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు స్థలం చూపాలంటూ వినతి చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఈ ప్రాంతాల్లో మరీ ఇబ్బంది

పట్టణంలోని మాసాపేట, కూరగాయల మార్కెట్, ప్రభుత్వ ఆసుపత్రి, పాతబస్టాండు, మదనపల్లె రోడ్డు, ఠాణా, రవిహాల్ రోడ్డు, బ్రాహ్మణవీధి ప్రాంతాల్లో ఎక్కువగా రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దాంతో రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందిగా మారుతోంది. పండగలు, సెలవు రోజుల్లో ఇతర రాష్ట్రాల నుంచి వీరభద్రస్వామి, వెంకటేశ్వరస్వామి ఆలయాలకు వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ స్థలాలు లేక సుదూర ప్రాంతాలలో నిలిపి ఆటోలను ఆశ్రయించి ఆలయాలకు చేరుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

సమస్య మా దృష్టికి వచ్చింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపుతాం. స్థానిక వాహనాలకు స్థలం చూపే విషయంపై ఉన్నతాధికారులకు నివేదించాం. **- రవి, పుర కమిషనర్, రాయచోటి**

బాలంవారిపల్లె: మామిడి పూతపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

సమగ్ర యాజమాన్యంతో మేలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: మామిడిలో సమగ్ర యాజమాన్య పద్ధతులతో నాణ్యమైన పూత, పిందె నిలుస్తుందని కలికిరి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. కోకో-కోలా ఇండియా సంస్థ సహకారంతో బాలంవారిపల్లెలో గురువారం రైతులకు క్షేత్ర స్థాయిలో మామిడిలో సస్యరక్షణ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పూత ఒకే సారి రావడానికి మల్టీ-కే 10 గ్రాములు, లీటరు క్లోరిఫైరిఫాస్ 50ఇసి, వేప నూనె 3 మి.లీటర్లు, 2 గ్రాముల సాఫ్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకుంటే ఆశించిన ఫలితాలుంటాయని ఆయన తెలిపారు. ఉద్యానవన అధికారి సుకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఛైర్మన్‌కు సత్కారం

సంబేపల్లె, న్యూస్‌టుడే: దేవర రాయి నల్ల గంగమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ సుబ్బరాజు యాదవ్‌ను భవన నిర్మాణ కార్మికులు సన్మానించారు. గురువారం గంగమ్మ ఆలయం వద్ద ముదినేని వడ్డేపల్లెకు చెందిన మేస్త్రీ రవి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఆలయ నిర్మాణ పనులను తక్కువ ధరలతో చేస్తామని తెలిపారు. ఈట కొండారెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగుల గదులకు వసతులు కల్పించాలి

రిలేనిరాహార దీక్షలో కూర్చున్న ఉద్యోగులు

పీలేరు, న్యూస్‌టుడే: ప్రజా రవాణా శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు కేటాయించిన విశ్రాంతి గదుల్లో వసతులు కల్పించాలని, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు సత్వరమే ఉద్యోగోన్నతులు కల్పించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా కార్యదర్శి పీఎస్ఎం రాజు డిమాండ్ చేశారు. గురువారం పీలేరు డిపో కార్యాలయం ఎదుట ఉద్యోగుల సమస్యలపై డ్రైవర్లు, కండక్టర్లతో కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. పీఎస్ఎం రాజు మాట్లాడుతూ తిరుపతి, కడప జిల్లాల్లోని సిబ్బంది సమస్యలు తక్షణం పరిష్కరించాలని, జోన్‌లో అన్ని గ్యారేజీల్లో అసిస్టెంట్ మెకానిక్, డిప్యూటీ మెకానిక్, ఆర్టిజాన్స్, లీడింగ్ హ్యాండ్ పదోన్నతులను చేపట్టాలని కోరారు. డిపో అధ్యక్షులు సీవీ రమణ, కార్యదర్శి ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

రామాపురం, న్యూస్‌టుడే: మండలంలోని కల్పనాయునిచెరువు పంచాయతీ మూగిరెడ్డిగారిపల్లెలోని గ్రామ కంఠం స్థలాన్ని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకుని ఇల్లు నిర్మిస్తున్నారని గ్రామస్థులు తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు గురువారం ఫిర్యాదు చేశారు. మూగిరెడ్డిగారిపల్లె పరిధిలోని 14 సెంట్ల బండపై గతంలో గ్రామస్థులు పండించిన ధాన్యం గింజలు ఆరబెట్టేవారు. ఆ బండ మొత్తాన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకుని ఇంటి నిర్మాణం చేస్తున్నాడని వెంటనే తొలగించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అంగన్‌వాడీ.. శిథిలబడి

మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయం పక్కనే అంగన్వాడీ కేంద్రం శిథిలమైంది. ఇక్కడి కేంద్రం పక్కనే ఉన్న బీసీ కాలనీలోని అద్దె గదిలో నడిపిస్తున్నారు. 2021లో కురిసిన భారీ వర్షాలకు సందుకాల్వ వంక ఉద్ధృతంగా ప్రవహించడంతో కేంద్రంలోకి నీరు చేరింది. కేంద్రంలోని సామగ్రి, ఇతర వస్తువులు నీటిపాలయ్యాయి. కేంద్రం ఎదుట భాగంతో పాటు ప్రహరీ కూలిపోయింది. నాటి వైకాపా ప్రభుత్వం దీని బాగుకు పైసా ఖర్చు పెట్టలేదు. ప్రభుత్వమైనా పట్టించుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిన్నమండెం**

నిధుల్లేక.. భవనం పూర్తికాక

కొత్తపేట పోలేరమ్మ ఆలయానికి ఎదురుగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనం ఏళ్లుగా అసంపూర్తిగా దర్శనమిస్తుంది. 2017లో తెదేపా ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించారు. నిధులు వచ్చిన వరకు పనులు పూర్తి చేసిన గుత్తేదారు.. తర్వాత నిలిపేశాడు. తర్వాత వైకాపా ప్రభుత్వం ఆ భవనాన్ని పూర్తి చేసేందుకు నిధులు ఇవ్వలేదు. దీంతో పనులు పూర్తికాకుండానే నిర్మాణాలు శిథిలమవుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతుంది. అదనపు నిధులు కేటాయించాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గుర్రంకొండ**

అడవి కాదు.. బురుజుపల్లె చెరువు

మండలంలోని టి.రాసుపల్లె పంచాయతీ బురుజుపల్లె చెరువులో నల్ల తుమ్మకంప చెట్లు పెరిగి అడవిని తలపిస్తుంది. చెరువు నిండా కంపచెట్లు మొలిచి పెరిగిపోయాయి. గతంలో చెరువు ఎండిన సమయంలో పశువులు మేపుకోవడానికి వీలుగా గడ్డి పెరిగేది. కంపచెట్లతో ఆ అవకాశం లేకుండా పోయిందని పశుకాపరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 20 ఎకరాల విస్తీర్ణంలోని ఈ చెరువులో చుక్క నీరు లేకపోవడంతో ఈ పరిస్థితి ఉందని, ఇరిగేషన్ అధికారులు చెరువును శుభ్రం చేయించాలని కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, గుర్రంకొండ**

అంచుల్లో చేరి.. అవస్థలు తెచ్చి

మండల పరిధిలోని చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారి ఎర్రయ్యగారిపల్లె వద్ద ప్రమాదకరంగా మారింది. గ్రామంలోని రహదారికి ఇరువైపులా అంచుల్లో మట్టి చేరింది. దీంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు మార్జిన్ దిగాలంటే వాహనదారులు వణుకుతున్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనాలు జారిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల పలువురు అలాగే జారిపడి గాయపడ్డారు. మట్టి ఎక్కువగా తారురోడ్డుపై ఉండటంతో భారీ వాహనాలు తిరుగుతున్నప్పుడు దుమ్ము లేచి కళ్లల్లో పడుతుంది. ఎన్‌హెచ్ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, కలకడ**

అండర్ పాస్ అసంపూర్తి.. గ్రామస్థులకు తిప్పలు

పీలేరు ఔటర్ రింగ్ రోడ్డు తరహాలో తిరుపతి మార్గం నుంచి గూడరేవుపల్లె, పట్టావారిపల్లె, మద్రిమాకులపల్లె గ్రామాలు కలుపుతూ బస్సు మార్గం ఉండేది. ప్రస్తుతం బళ్లారి- నాయుడుపేట నాలుగు వరసల జాతీయ రహదారి నిర్మించారు. ఇదే ప్రాంతంలో రాకపోకలకు అనుకూలంగా రహదారిపై అండర్ పాస్ వంతెన ఏర్పాటు చేశారు. స్థానికంగా రాకపోకలు సాగించడానికి ఉన్న అండర్ పాస్ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దాన్ని సర్వీస్ రోడ్డుకు అనుసంధానం చేయకుండా అలాగే వదిలేశారు. దీంతో చుట్టుపక్కల గ్రామస్థులు పట్టణానికి రావాలంటే ఊరు చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొంది. పనులు చేపట్టాలని మూడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ**

తెదేపాతోనే కృష్ణా జలాల అనుసంధానం

గాలివీడు, న్యూస్‌టుడే: వెలిగల్లు జలాశయానికి కృష్ణా జలాలను అనుసంధానం చేయడం తెదేపాతోనే సాధ్యమైందని ఆ పార్టీ నాయకులు శ్రీనివాసరాజు, దాసరి రెడ్డిప్రసాద్‌రెడ్డి, రెడ్డెప్ప తెలిపారు. గురువారం మండలంలోని వెలిగల్లు జలాశయం, హంద్రీ- నీవా కాలువ రెగ్యులేటర్ ప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడారు. దిగువ ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగాయన్నారు. అంజన్‌రెడ్డి, విశ్వనాథ్‌నాయ్, మల్లికార్జుననాయుడు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

మంచూరు(వాల్మీకిపురం), న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని చింతపర్తి పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ అన్నారు. గురువారం మండలంలోని ప్రభుత్వాసుపత్రిలో సీజనల్ వ్యాధులపట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్యసిబ్బంది వనిత, వాణి, వలిసాబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ పేపర్స్ అందజేత

కంభంవారిపల్లి (న్యూస్‌టుడే) : మండలంలోని గ్యారంపల్లి కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు 2025 - 26 యూటీఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్స్ గురువారం పంపిణీ చేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే ఈ మోడల్ పేపర్స్‌ను తయారు చేశామని అన్నారు. జిల్లా కౌన్సిలర్ వెంకట్రమణారెడ్డి, హెచ్ఎం సరస్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గండికోట నుంచి తాగునీరు అందిస్తాం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: గండికోట రిజర్వాయర్ నుంచి రూ.1800 కోట్లతో పైపులైన్ నిర్మించి నియోజకవర్గానికి తాగునీరు అందిస్తామని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చింతపర్తి, జమ్మల్లపల్లె, వాల్మీకిపురంలో రూ.35 లక్షలతో నిర్మించిన మూడు సీసీరోడ్లను గురువారం ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. వాల్మీకిపురంలో అగ్నిమాపక కేంద్రానికి నూతన భవనం అందుబాటులోకి తెస్తామన్నారు. నాయకుడు తంబూరి వెంకట్రమణను పరామర్శించారు. కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకట్రమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోసూరి చంద్రమౌళి, దాము రెడ్డి, కంభం నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. * గండబోయనపల్లె సత్యమ్మతల్లి కోట ప్రాంగణంలో 16 అడుగుల సత్యమ్మతల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. **కలికిరి, (న్యూస్‌టుడే):** నియోజకవర్గ పరిధిలోని 63 మందికి రూ. 91.12 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

రాత పుస్తకాలు పంపిణీ చేయాలి

రాయచోటి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాత పుస్తకాలు అందజేయాలని రాజంపేట పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు గురువారం పిలుపునిచ్చారు. పాఠశాలల్లో కండువాలు ధరించకుండా, హంగు ఆర్భాటం లేకుండా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. క్షీరాభిషేకాలు, కేకులు, టపాసులు కాల్చడం లాంటి వేడుకలు వద్దన్నారు. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ, అన్నదానం, పేదలకు వస్త్రదానం చేయాలన్నారు.

పాసుపోర్టు దారిపోయినది

బొమ్మక వెంకట్రమణారెడ్డి, తండ్రి లేట్ బొమ్మక ఈశ్వర్‌రెడ్డి, సింగనదొడ్డుపల్లి, H/o నవాబ్‌పేట, కలకడ (మం.), అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్ నాకు సంబంధించిన పాస్‌పోర్ట్ నెం. **X1069763 26.12.2025**వ తారీఖున వాయల్పాడు బస్టాండ్‌లో ఉండగా పొరపాటుగా దారిపోయినది. ఎవ్వరికైనా దొరికిన యెడల క్రింద తెలిపిన నంబరుకు తెలుపగలరు.

సెల్ నెం. 8106777665

పాసుపోర్టు పోయినది

పాస్‌పోర్ట్ నెం. **T3252375** సుంకేసుల రహమత్ బీ, భర్త ఎస్.రఫిక్, డి.నెం. 8/88-I, వాటర్ ట్యాంక్ వీధి, మాసాపేట, రాయచోటి టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా, A.P., INDIA, అను నేను 05.01.2026వ తేదీ రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ నందు బస్సుకోసం వేచి వుండగా నా పాసుపోర్ట్ **(No.T3252375)** పోయినది. కావున దొరికిన వారు క్రింద తెలిపిన సెల్ నెంబర్‌కు తెలియజేసి తగిన పారితోషికం పొందగలరని మనవి.

సెల్: 9618778748

ఆసుపత్రిలో బీభత్సం సృష్టించిన వానరాలు

మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో కోతులు బీభత్సం సృష్టించాయి. కొత్త భవనాల్లో పీవోపీని ధ్వంసం చేశాయి. ప్రభుత్వాసపత్రిలో వైద్య కళాశాల నిర్వహణకు రూ.9 కోట్లతో అదనపు గదులు నిర్మించారు. ప్రస్తుతం ఓపీ విభాగం నిర్వహిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం కోతులు ఆసుపత్రిలోని పీవోపీ పలకలను లాగేశాయి. కంటి విభాగం, రోగులు కూర్చొనే ప్రాంతాల్లోనూ నష్టం కలిగించాయి. దీంతో వైద్యులు, సిబ్బంది పరుగులు తీశారు. సెక్యూరిటీ సిబ్బంది గంట పాటు కష్టపడి కోతులను బయటకు పంపించారు. ఇక్కడ ఆసుపత్రి గోడకు, రేకులకు ఉన్న ఖాళీ స్థలం నుంచి కోతులు సులభంగా వస్తున్నాయి. గతంలోనూ ఇదే తరహాలో పలుమార్లు ధ్వంసం చేశాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. **- న్యూస్‌టుడే, మదనపల్లె వైద్యం**

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

హెచ్చరిక బోర్డు వద్ద తహసీల్దారు సుబ్రహ్మణ్యం రెడ్డి, రెవెన్యూ సిబ్బంది

సంబేపల్లె, న్యూస్‌టుడే: కర్నూలు- చిత్తూరు జాతీయ రహదారి పక్కనే రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని గురువారం స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దారు సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. మోటకట్ల గ్రామం సర్వేసంఖ్య 811లోని 1.90 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రకాష్ నగర్ కాలనీ గ్రామ సచివాలయ నిర్మాణానికి కొంత స్థలాన్ని కేటాయిస్తామన్నారు. డీటీ స్రవంతి, సర్వేయర్ హరికృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీఎం పురుషోత్తంరెడ్డి

ఈ-నారీతో సంఘాలు బలోపేతం

కలకడ, న్యూస్‌టుడే: ఈ-నారీతో స్వయం సహాయక సంఘాలు బలోపేతమవుతాయని ఏపీఎం పురుషోత్తంరెడ్డి అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఈ-నారీమణులు, వీవోఏలు, పీఆర్‌పీలకు శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ-నారీ వ్యవస్థ ఆవశ్యకత, వారి విధులు వివరించారు. రికార్డుల నిర్వహణపై అవగాహన కల్పించారు.

కుప్పకూలి కూలీ దుర్మరణం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: కూలి పనులు చేసేందుకు వచ్చిన వ్యక్తి కుప్పకూలిపోయి మృత్యువాత పడిన ఘటన మదనపల్లె మండలంలో గురువారం రాత్రి జరిగింది. పులివెందుల మండలం భూమయ్యగారిపల్లెకు చెందిన రామచంద్ర (50) రోజు కూలీ. పులివెందుల నుంచి మదనపల్లెకు అరటి పండ్లలోడు దించేందుకు వచ్చారు. పని పూర్తయిన తర్వాత టమాట లోడు కోసం పుంగనూరు మండలం ఈడిగపల్లె వెళ్లారు. లారీ శుభ్రం చేస్తూ ఒక్కసారిగా పడిపోయారు. ఆయనను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

పాతభవనానికి రక్షణగా రేకుల పైకప్పు

పాత భవనంపై ఏర్పాటు చేసిన ఇనుప షీట్లు

పీలేరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో 1865లో నిర్మించిన పాత భవనంలో న్యాయస్థానం ఏర్పాటు చేశారు. ఆ ప్రాంగణంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం, జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం, సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం, 11వ అదనపు జిల్లా జడ్జి న్యాయస్థానం ఏర్పాటు చేశారు. వీటికి అదనంగా ప్రైవేటు భవనంలో స్పెషల్ కోర్టు ఏర్పాటు చేశారు. అన్ని న్యాయస్థానాలకు కలిపి మదనపల్లె మార్గంలో రూ.2.60 కోట్లు వెచ్చించి దేవాదాయశాఖ స్థలాన్ని సేకరించారు. ఆస్థలంలో నూతనంగా భవనాలు నిర్మించేందుకు న్యాయశాఖ రూ.32 కోట్లు మంజూరు చేసినా ఇంకా నిధులు రాలేదు. కొత్త భవనాల నిర్మాణాలు జరిగే వరకు పాతభవనం వర్షాలకు దెబ్బతినకుండా పెంకుల భవనంపై రూ.8.85లక్షలతో రేకుల పైకప్పు ఏర్పాటు చేశారు. పాత భవనం ఏమాత్రం కనిపించకుండా రేకులు ఏర్పాటు చేసినందున న్యాయస్థానానికి కొత్త కళ వచ్చినట్లు ఉంది.

మొరవ దారికి తాత్కాలిక మరమ్మతులు

పీలేరు, న్యూస్‌టుడే: చిత్తూరు- సదుం ఆర్‌అండ్‌బీ దారిలో దెబ్బతిన్న అగ్రహారం చెరువు మొరవ దారికి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఆ శాఖ డీఈ సురేష్‌నాయక్ ఇటీవల సిమెంట్ వేయించి పనులు చేయించారు. గతేడాది నవంబరులో వర్షాలు పుష్కలంగా కురిశాయి. దీంతో పింఛానది ఉద్ధృతంగా ప్రవహించి అగ్రహారం చెరువు నిండి మరవ పారింది. దీంతో చప్టా దెబ్బతిని వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కొన్ని రోజులు సదుంకు బస్సులు నడపలేదు. సమస్యపై 'ఈనాడు'లో 'మరవ దారి.. ప్రమాదకరంగా మారి' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి ఇటీవల తాత్కాలిక మరమ్మతులు చేయించడంతో బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి.

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) మదనపల్లె పట్టణం: 80085 74611 పీలేరు గ్రామీణం: 80085 74958 పుంగనూరు: 80085 74622

? కాప్పల్లె గ్రామ సచివాలయం పక్కన పశువుల దాహార్తి తీర్చేందుకు రూ.33 వేలతో తొట్టె నిర్మించారు. వినియోగించకుండా వదిలేశారు. - **గ్రామస్థులు** ● తొట్టెను నీటితో నింపి పశువుల దాహార్తి తీరుస్తాం.
- **లతీఫ్‌ఖాన్, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, రామసముద్రం

బోరు పైపుల మార్పు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని కుమ్మరపల్లె, పగడాల ఇండ్లు గ్రామాలకు తాగునీరు అందించే బోరుబావి పైపులు తుప్పు పట్టాయని ఈ నెల 20న 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమైంది. ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ భుజంగం, కార్యదర్శి శివశంకర్‌రెడ్డి స్పందించి కొత్త పైపులు ఏర్పాటు చేశారు.

కౌన్సిల్ సమావేశంలో గందరగోళం

చైర్‌పర్సన్ పోడియం ఎదుట బైఠాయించిన కౌన్సిలర్లు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లె పురపాలిక సాధారణ, అత్యవసర సమావేశాల్లో గందరగోళం నెలకొంది. సమావేశానికి ముందే ఛైర్‌పర్సన్ వి.మనూజ పోడియం ఎదుట వైకాపా కౌన్సిలర్లు బైఠాయించి నిరసన తెలిపారు. ఉపాధ్యక్షుడు జి.వెంకటచలపతి మాట్లాడుతూ.. పురపాలిక ప్రజలు పన్ను రూపంలో చెల్లించిన రూ.40 కోట్లను ప్రభుత్వం నుంచి తీసుకురావాలని 8 నెలల క్రితం సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు విన్నవిస్తే.. ఇప్పటి వరకు రూపాయి కూడా తీసుకురాలేదన్నారు. దీనిపై 20, 27 వార్డుల తెదేపా కౌన్సిలర్లు తులసి, కరీముల్లా అభ్యంతరం తెలిపారు. వైకాపా కౌన్సిలర్లు డ్రామాలు ఆపాలని నినాదాలు చేశారు. ఈ సమయంలో రెండు పార్టీల కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం జరిగింది.

చర్చించకుండా ఆమోదం... : కౌన్సిల్ సమావేశాల్లో చర్చించకుండానే అజెండాలోని 22 అంశాలు ఆమోదం పొందినట్లు ఛైర్‌పర్సన్ వి.మనూజ ప్రకటించారు. అనంతరం వైకాపా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారిందన్నారు. వంద మంది అదనపు కార్మికులను నియమించినా పనులు చేయడం లేదన్నారు. కమిషనర్ ప్రమీల సమాధానమిస్తూ.. అదనపు కార్మికులు విధులకు రావడం లేదన్నారు. సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చూపుతామన్నారు. అనుమతి లేకుండా టిప్పుసుల్తాన్ మైదానం పక్కన కాలువ నిర్మిస్తున్నారని కౌన్సిలర్లు ప్రశ్నించగా.. ప్రత్యేక అంశాల్లో తీర్మానం రద్దు చేసే అధికారం కలెక్టర్‌కు ఉంటుందని కమిషనర్ సమాధానమిచ్చారు.

ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యలు

మాట్లాడుతున్న ఛైర్మన్ శివరామ్, చిత్రంలో అధికారులు పవన్‌కుమార్‌సాహు, శరత్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: టమాట వ్యాపారంలో సమస్యలను రైతులు, వ్యాపారుల నుంచి తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని ప్రభుత్వ కన్సెల్టెన్సీ అధికారులు పవన్‌కుమార్ సాహు, శరత్ తెలిపారు. గురువారం మదనపల్లె యార్డులో ఛైర్మన్ జంగాల శివరామ్ ఆధ్వర్యంలో ముఖాముఖి నిర్వహించారు. జాక్‌పాట్ రద్దు, గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరారు. స్థానికంగా ఉన్న వాహనాలను రవాణాకు వినియోగించాలని వ్యాపారులు కోరారు. అనంతరం మార్కెట్‌లోకి వెళ్లి సమస్యలు ఆరా తీశారు. యార్డు ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ఉద్యానాధికారులు ఎస్.ఎస్.వి.సుభాషిణి, ఈశ్వరప్రసాద్‌రెడ్డి, మార్కెటింగ్ శాఖ ఏడీ త్యాగరాజు తదితరులున్నారు.

అవే తప్పులు.. రైతులకు తిప్పలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో మూడు విడతల్లో జరిగిన సర్వేలో అనేక లోపాలు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం నాలుగో విడత ప్రారంభించారు. జిల్లాలోని 113 రెవెన్యూ గ్రామాల్లో 64,562 పాసు పుస్తకాలు మంజూరవగా 56,816 పంపిణీ చేశారు. వాటిల్లో పాత తప్పులే పునరావృతం అయ్యాయి. చాలా మందికి పొరపాట్లు సరిదిద్దకుండా పుస్తకాలు ఇచ్చినట్లు విమర్శలు వస్తున్నాయి.

నాలుగో విడతలో 58 రెవెన్యూ గ్రామాల్లోని 2,15,110 ఎకరాల్లో సర్వే చేయనున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఇటీవల అందజేసిన పాసు పుస్తకాల్లో తప్పులు పునరావృతం కావడంతో వాటిపై అధికారులు దృష్టి సారించనున్నారు. మ్యుటేషన్లు సక్రమంగా జరగకపోవడం, చనిపోయిన వారి పేర్లు, తప్పులు, సర్వే నంబర్లలో అదనంగా విస్తీర్ణం నమోదు తదితరాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నింటిలో ఫొటోలు లేకపోవడం, మరికొన్ని చోట్ల ఇతరుల పేర్లు వచ్చినట్లు చెబుతున్నారు.

పెంచుపాడులో అధికారులకు అర్జీ ఇస్తున్న రైతులు

తక్కువగా నమోదు..

నాకు గ్రామంలో నాలుగు సర్వే నంబర్లలో 1.21 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రీ సర్వే పూర్తి చేసిన అధికారులు రెండు సర్వే నంబర్లలో కేవలం 98 సెంట్లు ఉన్నట్లు నమోదుచేసి పాసు పుస్తకం ఇచ్చారు. దస్త్రాలు మరోసారి పరిశీలించి సరిచేసి ఇవ్వాలని కోరాం. **- నరసింహులు, అంకిశెట్టిపల్లె**

9 ఎకరాలు పెంచేశారు..

పిత్రార్జితంగా వచ్చిన ఆస్తిని సర్వే చేసి నా పేరు మీద దస్త్రాల్లో మార్చేందుకు రూ.60 వేలు ఖర్చు చేశా. నాకు 7 సర్వే నంబర్లలో 3.5 ఎకరాల భూమి ఉంది. రీసర్వే అనంతరం 22 సర్వే నంబర్లలో 12 ఎకరాలు ఉన్నట్లు మార్చి 1బీ, పాసు పుస్తకాల్లో ఎక్కించారు. పుస్తకంలో వివరాలు మార్చాలని అర్జీ ఇచ్చాను.
- ఆనంద్, ఊటపల్లె

విడతలు	రెవెన్యూ గ్రామాలు	విస్తీర్ణం (ఎకరాల్లో)
మొదటి	138	2.37 లక్షలు
రెండు	14	66,864.5
మూడు	14	68,542.58

ప్రమాదాలు నివారించాలని ధర్నా

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు మండల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని గురువారం ర.భ.శాఖ డీఈ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల నాయకులు ధర్నా చేశారు. సంఘ నాయకుడు రాజా మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నా స్పందన కరవవుతోందని ఆరోపించారు. కనుమ ప్రాంతంలో, యూఎన్ఆర్ కూడలి, లక్కుంట క్రాస్‌లో వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు కుమార్, మంజునాథ్, సుబ్రహ్మణ్యం, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇది ఏ కార్యాలయమో!

రామసముద్రం చెక్‌పోస్టు కూడలిలో పశువైద్య కేంద్ర భవనం నిర్మించి పేరు రాయలేదు. దీంతో పశువులను తీసుకువస్తున్న రైతులు తికమక పడుతున్నారు. కార్యాలయం కోసం వెతుకులాడుతున్నారు. కేంద్రాన్ని గుర్తించేలా పేరు రాయాలని కోరారు. బోర్డు ఏర్పాటు చేస్తామని పశు వైద్యాధికారిణి పావని తెలిపారు. – రామసముద్రం

కుప్పలుగా.. మీటర్ల పెట్టెలు

మదనపల్లె విద్యుత్తుశాఖ జిల్లా కార్యాలయం ఆవరణలో మీటర్ల ఖాళీ పెట్టెలు రోడ్డు పక్కన వేశారు. కుప్పగా ఉండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఏడాదిగా ఉన్నా తొలగించలేదు. సమస్యను ఎస్ఈ సోమశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వాటిని అక్కడి నుంచి తొలగిస్తామని తెలిపారు.
– న్యూస్‌టుడే, మదనపల్లె అర్బన్

అధ్వాన దారిలో వెళ్లేదెలా..?

మదనపల్లె మండలంలోని నవోదయ కాలనీలో రోడ్లు, కాలువలు సక్రమంగా లేవు. కొత్తపల్లె పంచాయతీలో 15 ఏళ్ల క్రితం లేఅవుట్ ఏర్పాటుచేసి 200 మందికి స్థలాలు ఇచ్చారు. వారంతా ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. కానీ ఇప్పటికీ అంతర్గత రోడ్లు, కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన, దోమలతో అవస్థలు తప్పడం లేదని, పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

రెండేళ్లుగా మొండి గోడలే

పుంగనూరు మండలంలోని బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాడు- నేడులో భాగంగా ఆరు తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. గోడల పనులు పూర్తయి రెండేళ్లు అవుతున్నాయి. తర్వాత అడుగులు ముందుకు పడకపోవడంతో మొండి గోడలు మిగిలాయి. ఎంఈవో నటరాజరెడ్డి వద్ద ప్రస్తావించగా.. నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. త్వరలో పనులు చేస్తామన్నారు.
– న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం

కాలువల్లేక కష్టాలు

మదనపల్లె సరిహద్దు ప్రాంతం ఎన్వీఆర్ విస్తరణ, తాళ్లసుబ్బన్న కాలనీలో రోడ్లపై మురుగు నిలిచిపోతోంది. అనుసంధాన కాలువలు లేకపోవడంతో తాళ్లసుబ్బన్న కాలనీ నుంచి వచ్చే నీరు ఎన్వీఆర్ వీధిలో నిల్వ ఉంటోంది. దీంతో సరిహద్దు కాలనీల్లో దోమలు తాండవం చేస్తున్నాయి. ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, కాలువలు నిర్మించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

పాడి సంపద వృద్ధికి కృషి

కురబలకోట, ములకలచెరువు, న్యూస్‌టుడే: పాడి సంపదను వృద్ధి చేసేందుకు పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రసూల్ సాహెబ్, ఏడీ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఆర్వీ కురవపల్లి, రామిగానిపల్లిలో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. పాడి రైతులు, మేకలు, గొర్రెల పెంపకందారులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏడీ శ్రీధర్, పశు వైద్యులు సుజనశ్రీ, నవ్యశ్రీ ఉన్నారు.

భారీ వాహనాలకు అనుమతి నిరాకరణ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లెలో ట్రాఫిక్ సమస్య నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం నుంచి పగటి వేళల్లో భారీ వాహనాలకు పట్టణంలోకి అనుమతి లేదని ట్రాఫిక్ సీఐ గురునాథ్ తెలిపారు. ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు లారీలు, భారీ వాహనాలు పట్టణంలోకి తీసుకురావొద్దన్నారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలతో పాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డివారిపల్లె, రాచవేటివారిపల్లె, ముష్టూరు, వెంగంవారిపల్లె, తవలం గ్రామాల్లో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. 16 మందికి రూ.14.70 లక్షల విలువైన చెక్కులు ఇచ్చారు. సీఎం సహాయనిధి పేదలకు అండగా నిలుస్తుందన్నారు.

చిన్నారుల హక్కుల రక్షణకు కృషి

పుంగనూరు, న్యూస్‌టుడే: పిల్లలపై లైంగిక దాడులు, వేధింపుల నివారణకు అందరూ కృషి చేయాలని సీడీపీవో రాజేశ్వరి సూచించారు. కొత్తపేట అర్బన్ పీహెచ్‌సీలో అవగాహన కల్పించారు. చిన్నారులకు సురక్షితమైన వాతావరణం కల్పించి, హక్కులు పరిరక్షించాలన్నారు. ఎస్సై రమణ, ఎంఈవో రెడ్డెన్న శెట్టి, వైద్యాధికారులు సృజన, కిరణ్మయి, రంజిత, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

సదుం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ద్వారకనాథరెడ్డి అన్నారు. గురువారం సదుం మండలంలోని ఎర్రాతివారిపల్లెలో వెలసిన శ్రీఎల్లమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వారు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజలు వారికి అర్జీలు సమర్పించారు.

సామాజిక మాధ్యమాలతో అప్రమత్తం

ములకలచెరువు: విద్యార్థి దశ నుంచి సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని మదనపల్లి శక్తి బృందం సిబ్బంది మునికుమార్ నాయక్, మణికంఠ, వీణకుమారి అన్నారు. గురువారం ములకలచెరువు జడ్పీ పాఠశాలలో అవగాహన కల్పించారు. టీనేజ్‌లో ఎదురయ్యే ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో సమస్యలు ఎదురవుతాయన్నారు. హెచ్‌ఎం కృష్ణారెడ్డి ఉన్నారు.

విమర్శలకు తావులేకుండా పింఛన్ల పంపిణీ

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందచేసే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వశాఖల అధికారులు భాగస్వాములు కావాలని డీపీఎం ధర్మరాజు సూచించారు. గురువారం తహసీల్దారు కార్యాలయంలో సచివాలయ అధికారులకు అవగాహన కల్పించారు. ఆరోపణలకు అవకాశం లేకుండా నిర్ణీత సమయంలోనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను అందజేయాలన్నారు. ఎంపీడీవో తాజ్‌మస్రూర్, డీఎల్‌డీవో అమరనాథరెడ్డి ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల రిలే దీక్షలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీలో సమస్యలను పరిష్కరించకపోతే నేషనల్ మజ్దూర్ యూనియన్ ఉద్యమిస్తుందని సీసీఎస్ రాష్ట్ర డైరెక్టర్ పి.వినోద్ బాబు అన్నారు. మదనపల్లె బస్టాండు ఆవరణలో రిలే దీక్షను గురువారం ప్రారంభించారు. కార్యదర్శులు పీఎస్‌రాజు, మునికృష్ణ, నాయకులు వి.వి.రమణ, సి.పద్మనాభం, శ్రీనివాసులు, వైఎస్‌వాసులు, పీవీ స్వామి తదితరులు పాల్గొన్నారు. ●

రిలే దీక్షలో పాల్గొన్న నాయకులు

పుంగనూరు: పుంగనూరు ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయూ నాయకులు రిలే దీక్ష చేపట్టారు. చంద్ర, మునికృష్ణ, గిరిప్రసాద్, ఇర్ఫాన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

అధ్యక్షుడు, డైరెక్టర్లను అభినందిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. గురువారం నిమ్మనపల్లె సింగిల్ విండో అధ్యక్షుడు పి.వెంకటరమణ, డైరెక్టర్లు చెంగ్రాయుడు, చినబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎరువులు, వ్యవసాయ రుణాలను రైతులకు సక్రమంగా చేరవేయాలని సూచించారు. నియోజకవర్గంలో 19 నెలల్లో రూ.70 కోట్లతో సీసీ రోడ్లు, కాలువలను నిర్మించినట్లు చెప్పారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజన్న, నాయకులు రెడ్డెప్పరెడ్డి, మునిరత్నం, వెంకటేశ్, సుధాకర్, మల్లికార్జున, సుధాకర్ రావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ సభ

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని 2024-25 వరకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన అభివృద్ధి పనులపై గత నవంబరు నెల 21వ తేదీ నుంచి జనవరి 7వ తేదీ సామాజిక తనిఖీ నిర్వహించారు. శుక్రవారం పులిచెర్ల స్త్రీశక్తి - ఉపాధి హామీ కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహిస్తునట్లు ఎంపీడీవో రాజశేఖర్‌బాబు తెలిపారు. అందరూ హాజరు కావాలని కోరారు.

ఏనుగు దాడి

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని దేవళంపేట పంచాయతీలోని పంట పొలాలపై ఒంటరి ఏనుగు బుధవారం రాత్రి దాడి చేసింది. చిన్ననగరికి చెందిన శివరామ్, దేవళంపేటకు చెందిన సుధాకర్, దిగువమూర్తివారిపల్లెకు చెందిన శివయ్య, తిరుమలేష్ పొలాల్లోని మామిడి చెట్ల కొమ్మలను ధ్వంసం చేసింది.

కృష్ణా జలం.. చెరువులకు బలం

నీటితో నిండిన సీటీఎం చెరువు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. మదనపల్లె జలవనరుల శాఖ పరిధిలోని పీలేరు, మదనపల్లె, వాల్మీకిపురం, తంబళ్లపల్లె సబ్ డివిజన్ పరిధిలో 2,411 చెరువులున్నాయి. ఈ సారి వర్షాలు సక్రమంగా కురవక చాలా తటాకాల్లో నీరు చేరలేదు. ఈ సమయంలో హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా కృష్ణా జలాలు విడుదల చేయడంతో జలాలతో కళకళలాడుతున్నాయి.

ఇబ్బందులు లేకుండా..

రబీలో పంటలకు ఇబ్బందులు ఎదురవకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముందుగా నిర్ణయించిన చెరువుల్లోకి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా కృష్ణా జలాలు విడిచిపెట్టారు. ప్రస్తుతం భూగర్భ జలాలు వృద్ధి చెంది బోర్ల నుంచి పుష్కలంగా నీరు వచ్చే అవకాశం ఉంది. పుంగనూరు ఉపకాలువలో 55 చెరువులకు నీరు నింపాలని లక్ష్యం నిర్ణయించగా.. 44 చెరువుల్లోకి 728.16 జలాలను మళ్లించారు. ఫిబ్రవరిలోపు అన్ని తటాకాలను నింపనున్నారు.

గండం గట్టెక్కినట్లే

మదనపల్లె మండలంలోని సీటీఎం పెద్ద చెరువుకు 2 టీఎంసీల నీరు పంపించారు. దీంతో పాటు ఓబులునాయుని, వలసపల్లె, జన్నెవారిపల్లె, సద్దల, ఒడ్డి, రెడ్డి, పాముల, తాటి, బసినికొండ పెద్ద చెరువులు వంద శాతం నీటితో నిండాయి. వీటి కింద వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. పుంగనూరు నియోజకవర్గంలో పుంగమ్మ, మంగళం చెరువుల్లోకి నీరు విడిచిపెట్టారు. మదనపల్లె పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు చిప్పిలి వద్ద 0.08 టీఎంసీ సామర్థ్యంతో జలాశయం నిర్మించారు. ప్రస్తుతం దీనిలోకి నీరు చేరడంతో పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కోతులు వచ్చాయి.. తన్నుకు పోయాయి

మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో కోతులు బీభత్సం సృష్టించాయి. కొత్త భవనాల్లో పీవోపీని ధ్వంసం చేశాయి. ప్రభుత్వాసుపత్రిలో వైద్య కళాశాల నిర్వహణకు రూ.9 కోట్లతో అదనపు గదులు నిర్మించారు. ప్రస్తుతం ఓపీ విభాగం నిర్వహిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం కోతులు ఆసుపత్రిలోని పీవోపీ పలకలను లాగేశాయి. కంటి విభాగం, రోగులు కూర్చొనే ప్రాంతాల్లోనూ నష్టం కలిగించాయి. దీంతో వైద్యులు, సిబ్బంది పరుగులు తీశారు. సెక్యూరిటీ సిబ్బంది గంట పాటు కష్టపడి కోతులను బయటకు పంపించారు. ఇక్కడ ఆసుపత్రి గోడకు, రేకులకు ఉన్న ఖాళీ స్థలం నుంచి కోతులు సులభంగా వస్తున్నాయి. గతంలోనూ ఇదే తరహాలో పలుమార్లు ధ్వంసం చేశాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. **- న్యూస్‌టుడే, మదనపల్లె వైద్యం**

కుప్పకూలి కూలీ మృత్యువాత

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: కూలి పనులు చేసేందుకు వచ్చిన వ్యక్తి కుప్పకూలిపోయి మృత్యువాత పడిన ఘటన మదనపల్లె మండలంలో గురువారం రాత్రి జరిగింది. పులివెందుల మండలం భూమయ్యగారిపల్లెకు చెందిన రామచంద్ర (50) రోజు కూలీ. పులివెందుల నుంచి మదనపల్లెకు అరటి పండ్లలోడు దించేందుకు వచ్చారు. పని పూర్తయిన తర్వాత టమాట లోడు కోసం పుంగనూరు మండలం ఈడిగపల్లె వెళ్లారు. లారీ శుభ్రం చేస్తూ ఒక్కసారిగా పడిపోయారు. ఆయనను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు ఈ నెల 31 వరకు నిర్వహించనున్నట్లు పశుసంవర్ధకశాఖ ఏడీ మనోహర్ తెలిపారు. గురువారం పుంగనూరు, చౌడేపల్లె మండలాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. ఈగల నివారణకు బ్యూటెక్స్ మందు పిచికారి చేశారు. గర్భకోశ వ్యాధుల నివారణకు చికిత్సలు చేసి గొర్రెలకు పశువులకు నట్టల నివారణమందు చేశారు. వైద్యులు క్రిష్ణకాంత్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టరు ఢీకొని వృద్ధుడికి గాయాలు

పెద్దతిప్పసముద్రం: ట్రాక్టర్ ఢీకొనడంతో వృద్ధుడికి తీవ్రగాయాలయ్యాయి. బూచిపల్లెకు చెందిన నారాయణరెడ్డి (70) పీటీఎంకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ట్రాక్టర్ ఢీకొంది. క్షతగాత్రుడిని బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

సదుం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని సదుం ఎస్సై విష్ణునారాయణ సూచించారు. గురువారం స్థానిక వినాయక జూనియర్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ క్రైమ్, పోక్సో కేసులు, హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ తదితర అంశాలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను ఎస్సై విష్ణునారాయణ అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, శక్తి బృందం సభ్యులు సుధాకర్, శోభ, పోలీసు సిబ్బంది, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, VENKAT REDDYGARI VINODH KUMAR, S/o YARRAMA REDDY VENKAT REDDY, Residing at Door No. 15-5-B-6-2, Reddeppa Naidu Street, H/o BK Palle, Madanapalle Town & Mandal, Annamayya District, Andhra Pradesh. Hereby declare that my name has been changed from VENKAT REDDYGARI VINOD KUMAR (Old Name) to VENKAT REDDYGARI VINODH KUMAR (New Name)

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడి నియామకం

మనోజ్‌కుమార్

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎస్సీ, ఎస్టీ మహిళా వ్యవస్థ అధ్యక్షుడిగా రొంపిచెర్లకు చెందిన మనోజ్‌కుమార్‌ను నియమిస్తూ జాతీయ సంయుక్త కార్యదర్శి కిరణ్ ఉత్తర్వులు జారీచేశారు. మనోజ్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకటేశులు, అధికారులు

ములకలచెరువు : వాహనదారులు రహదారి నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు చేపడతామని సీఐ వెంకటేశులు, ఎన్‌హెచ్ఏఐ ఈఈ శ్రీనివాసులు, డీఈఈ మధుసూదన్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. అతివేగం, చరవాణి మాట్లాడుతూ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం మానుకోవాలన్నారు.

రాకెట్ సాంకేతికతపై అవగాహన అవసరం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: రాకెట్ సాంకేతికతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఇస్రో మాజీ శాస్త్రవేత్త, భారత అంతరిక్ష సంస్థ ఇన్‌స్పేస్ సాంకేతిక సలహాదారుడు డాక్టర్ బి.వి.సుబ్బారావు అన్నారు. గురువారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో అంతరిక్ష కేంద్రంలోని రాకెట్ లాంచ్ బేస్ స్టేషన్ రేంజ్ సిస్టమ్స్ అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. రాకెట్ ప్రయోగ సమయంలో దూరం, దిశ, కదలికలను గుర్తించే రేంజ్ సిస్టమ్స్ పనితీరును వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ బి.వి.సుబ్బారావు

(c) eenadu

'ఉపాధి'లో సమస్యలుంటే ఫిర్యాదు చేయొచ్చు

టోల్‌ఫ్రీ నంబరుతో సేవలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం వీబీ-జీ రామ్‌జీ చట్టం-2025ను ఇటీవలే అమల్లోకి తెచ్చింది. గ్రామీణులకు ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడంతోపాటు పని కల్పించలేని పక్షంలో నిరుద్యోగ భృతి ఇవ్వనుంది. శ్రామికులకు మెరుగైన సేవలందించడం.. వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపించేందుకు కేంద్రం టోల్‌ఫ్రీ సేవలను అందుబాటులోకి తెచ్చింది. నూతన జాబ్‌కార్డుల జారీ, వేతన బకాయిలు, చేసిన పనులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, పని ప్రదేశంలో వసతులు కల్పించకపోవడం వంటి సమస్యలుంటే టోల్‌ఫ్రీ నంబరు 1800 200 1001కి ఫిర్యాదు చేయొచ్చు. ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. ఫిర్యాదును రికార్డు చేసి సంబంధిత అధికారులకు పంపిస్తారు. నిర్దేశిత గడువులోపు సమస్యల్ని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని డ్వామా అధికారులు తెలిపారు.

వసతిగృహాల్లో అపరిశుభ్రతపై
కలెక్టర్ ఆగ్రహం

వసతిగృహంలో మెనూ పరిశీలిస్తున్న వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్టీ, ఎస్సీ ప్రభుత్వ బాలికల సంక్షేమ వసతి గృహాల్లో అపరిశుభ్ర వాతావరణం ఉండటం చూసి కలెక్టర్ వినోద్‌కుమార్ వార్డెన్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వసతి గృహాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్సీ బాలికల వసతి గృహంలో వంద మందికి 78 మంది. . ఎస్టీ బాలికల వసతి గృహంలో 108 మందికి 60 మంది విద్యార్థినులే ఉండటంపై వారిని ప్రశ్నించారు. బియ్యం, కందిపప్పు, నూనె, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. మంచాలు, గదుల కిటికీలు తుప్పు పట్టి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. కిటికీలకు దోమల మెష్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్టీ బాలికల వసతిగృహానికి ప్రహరీ నిర్మించాలన్నారు. ఆర్డీవో గ్లోరియా, ఎస్సీ సంక్షేమ సాధికారత జిల్లా ఇన్‌ఛార్జి అధికారి సత్యనారాయణ, డీటీవో అబ్బులు, తహసీల్దారు సలీమా, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాటిచ్చి.. నెరవేర్చి

అభిమానులకు అభివాదం చేస్తూ..

నూతన రహదారిని ప్రారంభించిన పవన్ కల్యాణ్

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, నరసరావుపేటసెంట్రల్, నరసరావుపేట వ్యవసాయం, మల్లమ్మసెంటర్: ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మొదటిసారి కోటప్పకొండ పర్యటన విజయవంతమైంది. ఇచ్చిన హామీని నెరవేర్చిన సందర్భంగా కోటప్పకొండ, కొత్తపాలెం గ్రామస్థులు జేజేలు పలికారు. జనసేన, తెదేపా, భాజపా శ్రేణులు భారీగా తరలి వచ్చారు. గురువారం ఉదయం ఉప ముఖ్యమంత్రి కోటప్పకొండలో పర్యటించారు. కోటప్పకొండ చెక్‌పోస్టు నుంచి శిలాఫలకం వరకు అభిమానులకు అభివాదం చేసుకుంటూ వచ్చారు. శివుడి కుటుంబం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకం ఆవిష్కరించి రూ.3.90 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో కోటప్పకొండ - కొత్తపాలెం మధ్య ఎనిమిది కిలోమీటర్ల మేర నూతనంగా నిర్మించిన కోటప్పకొండ-కొత్తపాలెం రోడ్డును ప్రారంభించారు.

హెలిప్యాడ్ వద్ద ఘనస్వాగతం

పవన్‌కల్యాణ్ ఉదయం 11 గంటలకు హెలికాప్టర్‌లో కోటప్పకొండ దిగువ భాగంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు వచ్చారు. కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ బి.కృష్ణారావు, జేసీ సంజనా సింహా, జిల్లా అటవీ శాఖాధికారి కృష్ణప్రియ, ఎమ్మెల్యే అరవిందబాబు తదితరులు ఘనస్వాగతం పలికారు. ఆయన ఎక్కడా మాట్లాడకుండా అభివాదాలతో ముందుకు సాగారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ శివ శ్రీనివాస్, తెదేపా జిల్లా అధ్యక్షుడు షేక్ జానీసైదా, మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ఛైర్మన్ మంజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తూ..

త్రికోటేశ్వరస్వామికి పూజలు

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తొలుత త్రికోటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. అర్చకులు, దేవాదాయ శాఖ ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన వివిధ పూజల్లో పాల్గొన్నారు. స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు స్వామి చిత్రపటాన్ని బహూకరించారు. ఆ తర్వాత పవన్ కల్యాణ్ కొండ చుట్టూ ప్రదక్షిణ మార్గం నిర్మాణానికి సంబంధించిన లేఅవుట్‌ను పరిశీలించారు.

త్రికోటేశ్వరస్వామి చిత్రపటాన్ని పవన్ కల్యాణ్‌కు అందజేస్తున్న ఆలయ అధికారులు, కలెక్టర్ కృతికా శుక్లా

వన విహారి పార్కు సందర్శన

కోటప్పకొండ ఘాట్ రోడ్డులో అటవీశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన విహారి జింకల పార్కును పవన్ కల్యాణ్ సందర్శించారు. పార్కులోకి వెళ్లి జింకలకు ఆహారం అందించారు. ఇక్కడ మచ్చల జింకలు ఉన్నాయని, వాటి సంరక్షణకు ఇబ్బందులు కలగకుండా పర్యాటకుల సందర్శనకు అనుమతిస్తున్నామని ఎఫ్ఆర్వో మాధవరావు వివరించారు. వివిధ రకాల పక్షి జాతులు, వృక్షాలు, వాటివల్ల కలుగుతున్న ప్రయోజనాల్ని డీఎఫ్‌వో తెలియజేశారు. పార్కు సందర్శన నిమిత్తం నడుపుతున్న రైలును పరిశీలించి, దాని నిర్వహణ వివరాలను సిబ్బందిని అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

ఆధునికీకరణ.. ఆమోదంతో సరి!

ఇదీ నల్లమడ వాగు అభివృద్ధి పనుల తీరు

బాపట్ల, న్యూస్‌టుడే

నల్లమడ వాగు ఆధునికీకరణకు జిల్లా రైతులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. వాగుకు వస్తున్న వరదలతో జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటలు ముంపు బారినపడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత ప్రభుత్వం పనులు రద్దు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కూటమి ప్రభుత్వం దాదాపు రూ.480 కోట్లతో పనులు చేపట్టడానికి గత జూన్లో పచ్చజెండా ఊపింది. అయితే నిధులు మంజూరు కానందున భూసేకరణలో జాప్యం జరుగుతోంది.

2023 డిసెంబరు 4న మిగ్‌జాం, 2025 అక్టోబరు 28న వచ్చిన మొంథా తుపానుల ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని నల్లమడ, పర్చూరు సహా ఇతర వాగుల కట్టలకు గండ్లుపడి వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. జిల్లెళ్లమూడి వద్ద నల్లమడ వాగు కట్ట పైభాగం కోతకు గురై చిన్న గండ్లుపడి వరద పంట పొలాల్ని ముంచెత్తింది. ఇసుక బస్తాలు వేసి తాత్కాలికంగా గండ్లు పూడ్చారు. వాగులో 43 వేల క్యూసెక్కుల వరద ప్రవహించింది. వాగు గరిష్ఠ వరద నీటి ప్రవాహ సామర్థ్యం 24 వేల క్యూసెక్కులు మాత్రమే. తుపానుల సమయంలో రెట్టింపు వరద వస్తోంది.

నల్లమడ వాగు

వాగు ఆధునికీకరణకు గత తెదేపా ప్రభుత్వం 2018లో రూ.360 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. వాగును 350 సీవాల్యూ నుంచి 500 సీవాల్యూ వరకు విస్తరించి పనులు చేపడితేనే వరద నీటి ప్రవాహ సామర్థ్యం 42 వేల క్యూసెక్కులకు చేరి ముంపు సమస్యకు పరిష్కారం లభిస్తుంది. తొలివిడతలో వెయ్యి ఎకరాల భూసేకరణకు రూ.180 కోట్లు మంజూరుచేస్తూ జీవో జారీ చేశారు. భూసేకరణ ప్రక్రియ చేపట్టాల్సిన సమయంలో వైకాపా అధికారంలోకి వచ్చింది. ఆధునికీకరణ పనుల్ని రద్దు చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ ఆధునికీకరణ పనులపై దృష్టి పెట్టింది.

నిధులు మంజూరు కాక..

నల్లమడ వాగు ఆధునికీకరణకు బాపట్ల, గుంటూరు జిల్లాల్లో కలిపి 436.47 ఎకరాల భూములు సేకరించాల్సి ఉంది. ఇందులో ప్రభుత్వ భూములు 113.58, పట్టా భూములు 322.89 ఎకరాలున్నాయి. భూసేకరణకు అంచనాలు రూపొందించారు. అయితే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో భూసేకరణ ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఆధునికీకరణ పనులకు రాష్ట్ర మంత్రివర్గం ఆరు నెలల కిందటే ఆమోదం తెలిపింది. మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు నిధులు మంజూరు చేయించి భూసేకరణ వెంటనే ప్రారంభం అయ్యేలా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

ఈ విషయమై ఆర్డీవో గ్లోరియాను సంప్రదించగా.. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే భూసేకరణ ప్రక్రియ చేపడతామని తెలిపారు.

కొత్త ఉప్పు వచ్చిందోచ్

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం రైతులు కొఠారుల్లో కొత్తగా ఉప్పును తీశారు. నలభై రోజుల కిందట కొఠారుల్లో పనులు చేపట్టినవారు ఎండ కాయడంతో గురువారం తొలి నాబు (తొలిసారి ఉప్పు తీయడమే తొలినాబు) తీశారు. ఎకరానికి అయిదు క్వింటాళ్ల మేర వచ్చింది. ప్రస్తుతం క్వింటా బస్తా ధర రూ.500 పలుకుతోంది. మరికొందరు రెండు నాబులు తీశారు. చినగంజాం మండలంలో సుమారు 5 వేల ఎకరాల్లో ఉప్పు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం 500 ఎకరాల్లో తీతలు చేపట్టడంతో కొఠారుల్లో కూలీల సందడి నెలకొంది. తాను 40 రోజుల కిందట పనులు చేపట్టానని.. గురువారం అయిదెకరాల నుంచి 20 క్వింటాళ్ల ఉప్పు తీసినట్లు రైతు రాజు పోలిరెడ్డి తెలిపారు.

చీరాలలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌కు హాల్టింగ్

బాపట్ల, చీరాల, న్యూస్‌టుడే: చీరాల రైల్వే స్టేషన్లో అమృత్ భారత్ తాంబరం - సత్రాగచ్చి ఎక్స్‌ప్రెస్(వీక్లీ)కు హాల్టింగ్ ఇస్తూ రైల్వే ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. తాంబరం నుంచి సత్రాగచ్చి వెళ్లే రైలు ప్రతి శుక్రవారం రాత్రి 9.43 గంటలకు చీరాల వస్తుంది. సత్రాగచ్చి నుంచి వచ్చే రైలు సోమవారం అర్ధరాత్రి 12.23 గంటలకు చీరాల చేరుకుంటుంది. అదేవిధంగా బెంగళూరు నుంచి విజయవాడ వైపు వెళ్లే మరో రైలు శనివారం రాత్రి 7.03 గంటలకు.. బెంగళూరు వెళ్లే రైలు బుధవారం మధ్యాహ్నం 1.43 గంటలకు చీరాల స్టేషన్‌లో ఆగనుంది.

పెరిగిన బీమా.. గంగపుత్రులకు ధీమా

చీరాల అర్బన్, న్యూస్‌టుడే

మత్స్యకారులకు పెరిగిన ప్రమాద బీమా పరిహారం వారి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ఒకప్పుడు రూ.5 లక్షలుగా ఉన్న దీన్ని రూ.10 లక్షలకు పెంచారు. మొన్నటి వరకు ప్రమాదవశాత్తు మృతిచెందిన వారికి బీమా అందడంలో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దరఖాస్తు చేసిన 45 రోజుల్లోనే బీమా సొమ్ము వారి బ్యాంకు ఖాతాలకు జమయ్యేలా చర్యలు చేపట్టింది.

జిల్లాలో తీర ప్రాంతం:	74 కి.మీ.
మత్స్యకార గ్రామాలు:	63
మత్స్యశాఖ సొసైటీలు:	116
అన్ని రకాల పడవలు (రిజిస్ట్రేషన్ చేసినవి):	2,852

ఎలా పొందాలంటే..

సముద్రం, నదులు, రిజర్వాయర్లలో వేట సాగించేవారు మత్స్య, సహకార సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఆ వివరాలు మత్స్యశాఖ వద్ద నమోదు చేయించుకోవాలి. చేపల వేటకు అనుమతి పొంది ఉండాలి. మృతుడి ఆధార్, మరణ ధ్రువీకరణ పత్రం, సంఘాలు ఇచ్చే పత్రాలు, రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాసు పుస్తకం నకళ్లను మత్స్యశాఖ కార్యాలయంలో కాని, సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో కానీ అందజేయాలి. చీరాల మండలంలో ఇటీవల ఒకరు వేటకు వెళ్లి చనిపోగా.. బీమా పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదించినట్లు చీరాల మత్స్యశాఖ సహాయ సంచాలకులు కృష్ణకిషోర్ తెలిపారు. పరిహారం త్వరలో వారి బ్యాంకు ఖాతాకు జమవుతుందని తెలిపారు.



(c) eenadu

ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

నీట్ యూజీ-2026కు పరీక్ష కేంద్రాల ఎంపిక

బాపట్ల, న్యూస్‌టుడే: మేలో నిర్వహించే నీట్ యూజీ-2026 పరీక్షలకు జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలు గుర్తించాలని అధికారులను కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. నీట్ యూజీ పరీక్ష నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టరేట్లో గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించి కేంద్రానికి నివేదిక పంపాలన్నారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, డీఈవో శ్రీనివాస్, డీఎస్పీ రామాంజనేయులు, నీట్ సమన్వయకర్త సుబ్బారావు పాల్గొన్నారు.

✦ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వైద్యశాలలు, సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్‌సైట్‌ను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. అమరావతి సచివాలయంలో సీఎస్ విజయానంద్ నిర్వహించిన వీసీలో కలెక్టరేట్ నుంచి పాల్గొన్న వినోద్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యమైన కూడళ్లు, ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ✦ దివ్యాంగులు, గిరిజనుల సమస్యలపై కలెక్టరేట్లో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

(రూల్ 8(1) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో <u>ఋణగ్రహీతలు :</u> **1. అనసూయ గంటా, భర్త: శ్రీనివాసరావు,** డి.నెం. 7-129, పీటేరు, బాపట్ల జిల్లా-522265, **2. గంటా శ్రీనివాసరావు, తండ్రి: నాగేశ్వరరావు,** డి.నెం. 7-129, పీటేరు, బాపట్ల జిల్లా-522265, **3. గంటా ఫణి కుమార్, తండ్రి: శ్రీనివాసరావు,** డి.నెం. 7-129, పీటేరు, బాపట్ల జిల్లా-522265, **4. సోబుల సాయి కృష్ణ, తండ్రి: రాంబాబు,** డి.నెం. 10-13-11/33, జోస్ రోడ్, వార్డు 13, రేపల్లె, బాపట్ల జిల్లా-522265 వారి లోన్ అకౌంట్ నెం. RPLL1TF2205290002 క్రింద చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. **11,79,925/- (అక్షరాల పదకొండు లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్చువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.20.03.2024న డిమాండు నోటీసును జారీ చేశారు.**

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, వారికి ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజలకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం క్రింద వివరించబడిన ఆస్తిని స్వాధీనం తీసుకున్నారు మరియు అధీకృత అధికారియైన దిగువసంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **తేది.21.01.2026** న కార్యనిర్వాహక సిబ్బంది సహాయంతో సదరు ఆస్తిని **భౌతిక స్వాధీనం తీసుకున్నారు** ఎందుకనగా సదరు తనఖా భూమి ఖాళీ భూమి అయినందున, అధీకృత అధికారి ఆ ఆస్తిని నేరుగా **తేది.21.01.2026** న భౌతిక స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 11,79,925/- (అక్షరాల పదకొండు లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాంట్రాక్చువల్ ఛార్జీలు, కాస్ట్స్ మరియు ఖర్చులతో కలిపి **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

<u>రేపల్లె ఎస్ఆర్ఓ డాక్యుమెంట్ నెం.4140/2020 మరియు 2928/2022 ప్రకారం గంటా ఫణి కుమార్ గారికి చెందిన, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌కు తనఖా ఉంచబడిన షెడ్యూలు ఆస్తి వివరములు :</u>

బాపట్ల జిల్లా, రేపల్లె సబ్-జిల్లా, రేపల్లె మున్సిపల్ ఏరియా, 14వ వార్డు, బ్లాక్ నెం. 24, రేపల్లె గ్రామం, సమీప డోర్ నెం. 14-24-50, డి.నెం. 302/11సి నందు విస్తీర్ణం ఎ. 0.16 సెంట్లు మరియు డి.నెం. 302/11డి, విస్తీర్ణం ఎ. 0.16 సెంట్లు, మొత్తం ఎ. 0.32 సెంట్లు భూమిలో ఎ. 0.26 సెంట్ల విస్తీర్ణం, ఇందులో తూర్పు వైపున ఎ. 0.10 సెంట్లు లేదా 484 చ॥గ॥ లేదా 406.56 చ॥మీ॥ల ఖాళీ ఇంటి స్థలం. <u>**హద్దులు:**</u> **తూర్పు:** ఆర్&బి రోడ్డును ఆనుకుని ఉన్న సాగునీటి కాలువ, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు (స్మశానవాటిక రోడ్డు), **పడమర:** ఘంటా శ్రీనివాసరావు యొక్క స్థలం, **ఉత్తరం:** నల్లూరు వేణుగోపాల్ వగైరా వారి స్థలం.

పైన తెలిపిన విస్తీర్ణం ఎ. 0.10 సెంట్లు లేదా 484 చ॥గ॥ లేదా 406.56 చ॥మీ॥ల ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. **(రేపల్లె సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, డాక్యుమెంట్ నెం.4140/2020 మరియు 2928/2022 కు సంబంధించిన ఆస్తి).**

తేది : 21.01.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బాగా రాయడం అనేది ఓ కళ.. అంటున్నారు ఉపాధ్యాయులు. పెద్దలు, పిల్లలకు చిన్నతనం నుంచి చెప్పేది ఒకటే.. 'చేతి రాత బాగుంటే తలరాత బాగుంటుంది' అని. నేడు జాతీయ చేతి రాత దినోత్సవం.. పరీక్షల్లో విద్యార్థులు గుండ్రని అక్షరాలతో చక్కగా రాస్తే మంచి మార్కులు సాధించేందుకు అవకాశం ఉంది. ఇంటర్, పదో తరగతి పరీక్షల సమయం ఇంకా ఉన్నందున రోజూ కొంత సమయాన్ని చేతిరాతపై సాధన చేస్తే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

చేతి రాత.. మార్చేను భవిత

కనగాల, గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), వైకుంఠపురం (చీరాల అర్బన్), న్యూస్‌టుడే

ఉమ్మడి గుంటూరు జిల్లాలో తొలిసారిగా 2019లో కాలీగ్రావీ మూవ్‌మెంట్‌ను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామ్మోహనరావు తన స్నేహితులతో కలిసి మొదలు పెట్టారు. చేతి దస్తూరి బాగుండాలంటే ఏం చేయాలనే దానిపై ఆయన బృందం విస్తృతంగా పని చేసింది. అందుకు వారు ప్రత్యేంగా నాలుగురూళ్ల పుస్తకాలు తయారు చేయించి, అందులో అందంగా అక్షరాలు వచ్చేలా వాటిని కొన్ని చిన్న, పెద్ద, కుడి, ఎడమ, పైకి, కిందకు అనే స్ట్రోక్స్‌ను రూపొందించారు. దీంతో అక్షరాలను అందంగా రాసే వీలు కలుగుతుంది. ఇక్కడ వీరు తొలుత ఉపాధ్యాయలకు దీనిపై శిక్షణ ఇస్తున్నారు. అనంతరం వారు తమ పాఠశాలలో విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారు. తద్వారా వారు చిన్నప్పుడే మంచి దస్తూరిని సొంత చేసుకుంటున్నారు. మంచి చేతి రాతపై ఏటా జనవరి 23న పోటీలు జరుగుతున్నాయి. ఈ ఏడాది 25న గుంటూరు ఏసీ కళాశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు చేతిరాతపై శిక్షణ, పోటీలు జరుగుతున్నాయి. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని పాతూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఉప్పాల రామ్మోహనరావు తెలిపారు.

> జిల్లాలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు: **1150** మంది
>
> తర్ఫీదు అందుకున్న విద్యార్థులు: **10,500** మంది

పరీక్షల్లో ఈ జాగ్రత్తలు పాటించాలి

❖ పరీక్ష పేపరులో మొదటి జవాబులో అక్షరాలు గుండ్రంగా రాయాలి. దీనివల్ల సమయం మించిపోతుందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవద్దు. ❖ పదాలకు పదాలకు మధ్య ఖాళీ వదలాలి ❖ ప్రతి అక్షరం ఒకే సైజులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి ❖ పై వరుసలో ఉన్న లైనుకు కింద రాసే దానికి ఖాళీ ఉండాలి ❖ పెన్ను గట్టిగా పట్టుకుని రాయకపోవడమే మంచిది ❖ జవాబు పత్రంలో కొట్టివేయడం, దిద్దడం లాంటివి చేయకూడదు ❖ చిత్రపటాలు ఉంటే వాటిని ఆకట్టుకునేలా వేయాలి ❖ గణితంలో సూత్రాలు, సమీకరణాలు స్పష్టంగా కనిపించేలా చేసుకోవాలి.

సమావేశమైన అతివలు

ఎస్సీ మహిళల అభ్యున్నతికి పీఎం అజయ్

జిల్లాకు 183 యూనిట్ల మంజూరు

చీరాల అర్బన్, బాపట్ల, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల్లో ఎస్సీ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీరికి స్వయం ఉపాధి కల్పనే ధ్యేయంగా దీన్ని తీసుకొచ్చింది. దీనికి ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన (పీఎం అజయ్)గా నామకరణం చేశారు. డీఆర్డీఏ, ఎస్సీ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అర్హులైన ఎస్సీ మహిళలను గుర్తించి, వారికి రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు అందించనున్నారు. ఆటోలు, ఐస్‌క్రీమ్, మిల్క్‌షేక్స్, ద్విచక్ర, త్రిచక్రవాహనాల కొనుగోలుకు ఈ పథకం కింద ప్రాధాన్యం కల్పించనున్నారు. ఇందులో లబ్ధిదారుడి వాటా పదిశాతం చెల్లించాలి. రాయితీ రూ.50 వేలు ఉంటుంది. మిగిలిన రుణాన్ని ఉన్నతి పథకం కింద ఇవ్వనున్నారు. తీసుకున్న రుణాన్ని 36 నుంచి 48 నెలల్లో తిరిగి చెల్లించాలి. మహిళ వయసు 20 నుంచి 35 సంవత్సరాలలోపు ఉండాలి. గతంలో ఆ సంఘంలో ఎటువంటి బకాయిలు ఉండకూడదు.

కార్యాలయాల్లో సంప్రదించాలి: బి.సింగయ్య, డీఆర్డీఏ పీడీ, బాపట్ల

ఈనెల 24లోపు లబ్ధిదారులను ఎంపిక చేయాలి. ఆసక్తి ఉన్న ఎస్సీ మహిళలు తమ పరిధిలోని డీఆర్డీఏ కార్యాలయాల్లో సంప్రదించి, దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. రాయితీ కింద జిల్లాకు రూ.91,50,000 ఇవ్వనున్నారు. దీనిపై ఏపీఎంలకు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసి, విధి విధానాలు సైతం వెల్లడించాం.

సాగర్ కాలువల్లో జలకళ

ఏబీసీలో పరుగులెడుతున్న జలాలు

వలపర్ల, పూనూరు, (మార్టూరు, యద్దనపూడి), న్యూస్‌టుడే: ఏబీసీ పరిధిలోని సాగర్ కాల్వల్లో పూర్తి స్థాయిలో నీటి సరఫరా జరగడంతో జలకళ ఉట్టిపడుతోంది. గతేడాది ఆగస్టులో కుడి కాలువ కింద ప్రభుత్వం నీటిని విడుదల చేసింది. ఈ పరివాహకంలో 1.75 లక్షల ఎకరాలకు సమృద్ధిగా నీరు విడుదల కావడంతో మాగాణి సాగుకు రైతులు ముమ్మరంగా నాట్లు వేశారు. సుమారు 45 వేల ఎకరాల్లో వరి సాగైంది. మిగిలిన భూముల్లో మొక్కజొన్న, మిరప, కంది, పత్తి, శనగ, కూరగాయల సాగుకు దిగారు. కాలువ శివారు ప్రాంతంలోని వలపర్ల, పూనూరు, నూతలపాడు, ఇంకొల్లు, ద్రోణాదుల తదితర గ్రామాల రైతులకు సాగర్ కాల్వల ద్వారా సాగునీరు ఇబ్బంది లేకుండా సరఫరా జరుగుతోంది. వారబందీ అమలుచేస్తున్నా అద్దంకి బ్రాంచి కాలువకు పూర్తిస్థాయిలో నీరువచ్చి చేరడంతో రైతులు రబీలోనూ పంటలు సాగు చేస్తున్నారు. జిల్లా ఆరంభంలో 1100 క్యూసెక్కుల ప్రవాహం ఉండేలా చర్యలు చేపడుతున్నారు. అలాగే మార్టూరు, యద్దనపూడి మండలాల రైతులకు అందుబాటులో ఉండే కోలలపూడి, ద్రోణాదుల, కోటపాడు, పమిడిపాడు, నూతలపాడు, రాజుపాలెం మేజర్లు, మైనర్లకు సాగు, తాగు నీటిని సమృద్ధిగా విడుదల చేయడంతో సాగర్ పరివాహకంలో పచ్చదనం వెల్లివిరుస్తోంది.

బిర్యానీ తింటుంటే నగలు ఎత్తుకెళ్లారు!

రూ.65 లక్షల చోరీ కేసు ఛేదించిన పోలీసులు

కారంపూడి, న్యూస్‌టుడే: రోడ్డుపక్క బైకులు ఆపి బిర్యానీ తింటుంటే దొంగలొచ్చి దాడిచేసి రూ.30లక్షల నగదు, 13 కిలోల వెండి ఉన్న సంచి ఎత్తుకెళ్లారని బంగారు దుకాణం గుమస్తాలు ఆడిన నాటకాన్ని పోలీసులు రట్టు చేశారు. మాచర్ల నియోజకవర్గంలో సంచలనం రేపిన చోరీ కేసు వివరాలు గురువారం కారంపూడి సర్కిల్ కార్యాలయంలో సీఐ శరత్‌బాబు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. దుర్గి గ్రామానికి చెందిన కపలవాయి నాగ సాంబశివరావు బంగారు దుకాణం నడుపుతున్నాడు. ఈనెల 17న తన దగ్గర పనిచేసే పిడుగురాళ్లకు చెందిన కోటేశ్వరరావు కుమారుడు అనుమలశెట్టి సాయి వెంకటేష్‌కు రూ.30 లక్షల నగదు, 13 కిలోల వెండి ఇచ్చి పిడుగురాళ్లలోని చందుకు ఇవ్వాలని సూచించాడు. అతను స్నేహితులతో కలిసి కాజేసేందుకు నాటకమాడారు. ఆమేరకు మిరియాల మేజరు వద్ద బిర్యానీ తింటుండగా పిడుగురాళ్లకే చెందిన బొమ్మినీడి శ్రీను నేతృత్వంలో కందుకూరి నాని, పెళ్లూరి ఆంజనేయులు, మొగిలి అఖిల్‌లు ద్విచక్రవాహనాలపై వచ్చి దాడి చేసి నగదు, వెండిని అపహరించుకుపోయినట్లు సాయి వెంకటేష్ కారంపూడి పోలీసుకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను గురజాల కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. దర్యాప్తులో పోలీసులు సురేష్, రమణమూర్తి, మరియదాసు, రామకృష్ణ, శ్రీను, ప్రదీప్, కృష్ణానాయక్, రామభద్రరాజు, గోవిందనాయక్‌లు పాల్గొన్నారు.

జిల్లా అదనపు ఎస్పీగా రామాంజనేయులు

బాపట్ల, న్యూస్‌టుడే: బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయులు పదోన్నతిపై జిల్లా అదనపు ఎస్పీగా నియమితులయ్యారు. ఆయనకు తొలుత విజయవాడ ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీగా పోస్టింగు ఇచ్చారు. తాజాగా దాన్ని మార్చి జిల్లా అదనపు ఎస్పీగా నియమిస్తూ డీజీపీ కార్యాలయం గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. రామాంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేయనున్నారు.

రహదారి భద్రతపై వాకథాన్ నేడు

బాపట్ల, న్యూస్‌టుడే: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ పురపాలక ఉన్నత పాఠశాల నుంచి వాక్‌థాన్ శుక్రవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు డీటీవో పరంధామరెడ్డి తెలిపారు.

జాతీయ స్థాయి ప్రదర్శనకు ప్రాజెక్టు ఎంపిక

విద్యార్థి తయారుచేసిన ప్రాజెక్టుతో పాఠశాల డైరెక్టర్ విష్ణుప్రసాద్

కొల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని చిలుమూరు లోని శ్రీరామ సైనిక్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి పిల్లి నాగచైతన్య రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైందని పాఠశాల డైరెక్టర్ తులసి విష్ణుప్రసాద్ తెలిపారు. బెంగళూరులో జరగనున్న స్పార్క్ నేషనల్ ఇన్నోవేషన్ ఈవెంట్‌లో ప్రాజెక్టును ప్రదర్శించనున్నారు. విద్యార్థి తయారు చేసిన టూగు టుయ్యాల పవర్ జనరేషన్ సిస్టమ్ అనే ప్రాజెక్టు ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసి చరవాణి ఛార్జింగ్, ఎల్ఈడీ లైట్లు, పవర్ బ్యాంక్‌లు వంటి వాటికి ఈ ప్రాజెక్టును వినియోగించుకోవచ్చని వివరించారు. దేశమంతటా వచ్చిన వెయ్యి ప్రాజెక్టుల్లో 30 ప్రాజెక్టులు మాత్రమే ఎంపిక చేయగా, వీటిలో తమ పాఠశాల ప్రాజెక్టు ఉండటం విశేషమని పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ కె.శ్రీకాంత్, ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థిని అభినందించారు.

అభయాంజనేయ ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షలు అందజేత

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: పర్చూరులోని వై.జంక్షన్ వద్ద గల శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి దాతలు రూ.5 లక్షలు విరాళంగా అందించారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావుతో పాటు వారి కుమారుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్‌ను ఇటీవల సంక్రాంతి పండగ సందర్భంగా కలిసి దేవాలయ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోట హరిప్రసాద్, గౌరవాధ్యక్షుడు కఠారి సురేంద్రబాబుతో పాటు సభ్యులు కోరారు. దీంతో తమవంతు సాయంగా దగ్గుబాటి కుటుంబ సభ్యులు రూ.5 లక్షలను గురువారం నగదు రూపంలో అందించారని కమిటీ సభ్యులు తెలిపారు. దాతలకు సభ్యులు జి.శ్రీనివాసరావు, టి.శివనాగేశ్వరరావు, ఆర్.ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నమీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును.(స్పాట్ క్యాష్) ✆ 87907 41166

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, సిటీ పరిధిలో 1250 చ॥గ॥ తూర్పు ఫేస్ ప్లాట్స్ సేల్. గోరంట్ల, ఆదిత్రి యెల్లోరా ప్రక్కన రేట్ గజం 15000. 8790894569.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 96005 97690.

Wanted Cardiac and Neuro Cathlab Technician to work in Multy Speciality Hospital, Guntur. 92478 62689.

Wanted Phy, Chy JLs -2 Wardens -4 Computer Operator -1 Only ladies (For Hostel) & Office Staff. Contact ✆ 99496 77159.

TATA కంపెనీలో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. 99089 85109.

ప్రముఖ హాస్పటల్ గుంటూరు నందు మెడికల్ షాపులో పనిచేయుటకు ఇంటర్మీడియట్ లేదా బీఫార్మసి క్వాలిఫికేషన్ గలవారు సంప్రదించగలరు. 92478 62689.

ప్రముఖ టోల్ ప్లాజా నందు 10th - PGగల కంప్యూటర్ ఆపరేటర్, క్యాషియర్ కావలెను. 8 గం॥ల డ్యూటీ, భోజనం + వసతి ఉచితం. ✆ 90633 03539

గుంటూరు, ఆటోనగర్‌లో HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/గర్ల్స్ కావలెను. పార్ట్ టైమ్/ఫుల్ టైమ్. 77996 89889, 80745 46302.

గుంటూరులోని రియల్ బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్ (10), DDO లు (10) కావలెను. 78010 32689.

ఆఫీసు కోసం డిజిటల్ డిజైనర్ కావలెను. ఫోటోషాప్ మరియు పేజ్‌మేకర్‌లో డిజైనింగ్ అనుభవం ఉండాలి. సంప్రదించండి: 90008 73888.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజినందు Acedemic Incharge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము:25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: డిగ్రీ నుండి పి.జి.వరకు. వయస్సు:30 నుండి 45 సంవత్సరాలు. సంప్ర॥ ఫోన్ నెంబర్: 9248713335.

గుంటూరులోని టూవీలర్ షోరూం నందు పనిచేయుటకు 5Yrs.Exp. GM, 3Yrs Exp. మేనేజర్, అకౌంటెంట్, 2Yrs. Exp.సేల్స్/ సర్వీస్ / టెక్నీషియన్స్ (ITI) కావలెను. ✆: 83416 22655.

రిసెప్షనిస్ట్, ఆఫీస్ అడ్మిన్ (లేడీస్) కావలెను. అర్హత: ఏదైన డిగ్రీ, అనుభవం గల వారికి ప్రాధాన్యత. మందిర డెవలపర్స్, అరండల్‌పేట, 12/3, గుంటూరు. ✆: 81210 20349.

రిసెప్షనిస్ట్ కమ్ ఆఫీసు అసిస్టెంట్ కావలెను. డిగ్రీ కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నాలెడ్జ్ 3 సం॥లు అనుభవం గలవారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరులోని కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారికి (M/F) సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. అనుభవమునుబట్టి మంచి జీతం ఇవ్వబడును. వెంటనే సంప్ర॥ 97016 89312.

నిరుద్యోగ యువతకు Tally, MS Office, స్పోకెన్ ఇంగ్లీష్, Java, Python కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడును. భోజనం, వసతితో 78423 70066.

ప్రముఖ కాలేజీస్, స్కూల్స్, క్యాంపస్ వార్డెన్, టీచింగ్ నాన్‌టీచింగ్ హెల్పర్స్, గార్డ్స్, రిసెప్షన్, ఇంఛార్జ్, టెలీకాలర్స్ కావలెను. 83411 77761/ 90632 22817.

AMR IndiaLtd. కృష్ణ జిల్లాలలో ఫీల్డ్ అసిస్టెంట్ కావలెను. శాలరీ: 21K & వసతి. అ:10th. ఇంటర్వ్యూస్: 23 to 31st, Jan. గుంటూరు. 0863 4051359, 95159 78778.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

కూర్మం.. కాపాడుకుందాం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే

కాలువల ద్వారా సముద్రానికి భారీ స్థాయిలో వ్యర్థాలు చేరుకుని అడుగు భాగంలో పేరుకుపోతున్నాయి. దీంతో మత్స్య సంపదకు నష్టం వాటిల్లుతోంది. కొన్ని రకాల చేపలు కనిపించడం లేదు. ఇటువంటి తరుణంలో సంద్రంలో అశుద్ధాన్ని, వ్యర్థాలను తొలగించే సహజ పారిశుద్ధ్య కార్మికులుగా తాబేళ్లు పని చేస్తున్నాయి. తద్వారా మత్స్య సంపద పెరగడానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

కష్టకాలం.. ఎంతో మేలు చేస్తున్న తాబేళ్లకు కష్టకాలం వచ్చింది. క్రమంగా ఇవి మృత్యువాత పడుతున్నాయి. తాబేళ్లు గంటకో సారి ఉపరితలానికి వచ్చి ఊపిరి తీసుకుని మళ్లీ లోపలకి వెళుతుంటాయి. ఈ సమయంలో ఇవి మెకనైజ్డ్ బోట్ల బారిన పడుతున్నాయి. ప్రస్తుతం అధిక మంది వినియోగిస్తున్న వలల్లో ఇవి చిక్కుకుని గాయపడి చనిపోతున్నాయి.

తీరానికి కొట్టుకువచ్చిన తాబేలు కళేబరం

> **స**ముద్రాన్ని శుభ్రపరిచి మత్స్య సంపద వృద్ధికి దోహదపడే తాబేళ్లు మృత్యువాత పడుతున్నాయి. లోపల భారీ పడవల పెద్ద వలల్లో చిక్కి గాయపడి, ప్రాణాలు కోల్పోయి తీరానికి కొట్టుకువస్తున్నాయి. ఇటీవల చీరాల మండలం వాడరేవు, రామాపురం తీరాల వద్ద వీటి కళేబరాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే సముద్రంలో మత్స్య సంపద గణనీయంగా తగ్గిపోతోంది. సముద్ర తాబేళ్ల సంఖ్య పడిపోతే రానున్న రోజులలో మరింత ప్రభావం చూపుతుందని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు.

సంరక్షిస్తున్న స్వచ్ఛంద సంస్థలు.. సముద్ర తాబేళ్ల సంరక్షణకు పలు సంస్థలు కృషి చేస్తున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రొటెక్ట్ స్వచ్ఛంద సంస్థ పనిచేస్తోంది. ఏటా తీరానికి వచ్చి తాబేళ్లు గుడ్లు పెట్టి మట్టి కప్పి వెళుతుంటాయి. వీటిని సంరక్షించి పిల్లలుగా మారిన తరవాత తిరిగి సముద్రంలోకి పంపేలా ఆ సంస్థ చురుగ్గా పని చేస్తోంది. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో అటవీ శాఖతో కలిసి ట్రీ ఫౌండేషన్ సంస్థ కృషి చేస్తోంది. దీనికి తోడు అటవీ శాఖ ఐటీసీ సహకారంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా హేచరీలు నిర్వహిస్తోంది. ఇంత వరకు బాగానే ఉన్నా.. లోపల గుడ్లు పెట్టే తల్లి తాబేళ్లు మెకనైజ్డ్ బోట్ల ధాటికి చనిపోతున్నాయి. ఈ బోట్ల యజమానులు, అందులో పనిచేసే కళాసీలకు ప్రత్యేక సదస్సులు పెట్టి అవగాహన పెంచాల్సి ఉంది. దీంతో పాటు వీరు వినియోగించే వలలు మార్చాలి. కొందరు ఈ పాటికే కొత్త రకాల వలలు వినియోగిస్తూ.. తాబేళ్లను కాపాడుతుండగా.. చాలా మంది పట్టించుకోవడం లేదు. పెద్ద బోట్లతో పోలిస్తే..చిన్న బోట్ల వారు వీటికి అండగా ఉంటున్నారు. తమ వలలో చిక్కిన వాటిని వెంటనే గుర్తించి తిరిగి సురక్షితంగా సముద్రంలో జారవిడుస్తున్నారు.

రక్షణకు చర్యలు తీసుకుంటాం

మత్స్యకారుల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతాం. పెద్ద బోట్ల వారు సురక్షిత వలలు వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. **- జీవన్‌కుమార్, అటవీ శాఖ రేంజి అధికారి, చీరాల**

ఫ్లెక్సీ ఏర్పాటు చేయిస్తున్న డీటీవో పరంధామరెడ్డి, ఎంవీఐ రంగారావు

రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తే సురక్షిత ప్రయాణం

బాపట్ల, న్యూస్‌టుడే: వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని డీటీవో పరంధామరెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ జీబీసీ రోడ్డులో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. మంచు కురుస్తున్న సమయంలో వాహనాలు చాలా జాగ్రత్తగా నడపాలని సూచించారు. ఎంవీఐ రంగారావు, ఏఎంవీఐ కిషోర్ పాల్గొన్నారు.

వివాహిత ముక్కు కోసిన ప్రియుడు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఇంట్లో నిద్రపోతున్న మహిళ ముక్కు కోసిన ఘటన గురువారం పిడుగురాళ్లలో చోటు చేసుకుంది. పట్టణంలోని లెనిన్‌నగర్‌కు చెందిన ఓ మహిళ పాత ఇనుప సామగ్రి దుకాణంలో పనిచేస్తోంది. ఆమె చాలాకాలంగా భర్తకు దూరంగా ఉంటోంది. ఆమెతో బ్రహ్మానందరెడ్డి కాలనీకి చెందిన కంపా వెంకట్రావుకు పరిచయం ఏర్పడింది. ఇతను భార్యకు దూరంగా ఉంటూ ఆమెతో సహజీవనం చేస్తున్నాడు. కొన్ని రోజులుగా ఆమె దూరం పెట్టిందని అతడు కోపంతో ఉన్నాడు. ఈ క్రమంలో ఇంట్లో నిద్రపోతున్న సమయంలో కత్తి తీసుకొని వెళ్లి ఆమె ముక్కు కోసి పరారయ్యాడు. ఆమె కేకలు వేయటంతో చుట్టుపక్కల వారు వచ్చి 108కు సమాచారం ఇచ్చారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు.

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ప్రమాదవశాత్తూ కాలువలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

కారంచేడు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ కాలువలోకి వెళ్లడంతో ఓ వ్యక్తి గాయాలపాలైన ఘటన మండల పరిధి కుంకలమర్రులో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కుంకలమర్రు గ్రామం మీదుగా ప్రవహించే కొమ్మమూరు కాలువలో గ్రామానికి చెందిన డ్రైవర్ పి.వెంకటేశ్వర్లు ట్రాక్టర్‌ను శుభ్రం చేసుకుంటున్నారు. ఈక్రమంలో వాహనం ఎక్కగా ప్రమాదవశాత్తూ లుంగీ తాకి గేర్ పడటంతో ఒక్కసారిగా కాలువలోకి దూసుకువెళ్లింది. అప్రమత్తమైన వెంకటేశ్వర్లు కిందకు దూకడంతో పక్కటెముకులు, మెడ వద్ద గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం చీరాలలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. కాలువలోకి వెళ్లిన ట్రాక్టర్‌ను గ్రామస్థులు బయటకు తీశారు. ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని కారంచేడు పోలీసులు తెలిపారు.

ఎరువులు అమ్మి.. నగదు వాడుకొని

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: ఎరువులు విక్రయించి నగదు సహకార సంఘానికి జమచేయకుండా సొంతానికి వాడుకున్న గిడ్డంగి గుమస్తాపై చర్యలు తీసుకోవాలని ధూళిపాళ్ల ఆంధ్రాబ్యాంకు రైతు సేవా సహకార సంఘం ఛైర్‌పర్సన్ కంచేటి సుబ్బారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుమస్తా అల్లూరి మల్లినాగశర్మ రూ.34.58 లక్షల విలువచేసే ఎరువుల నగదు సొంతానికి వినియోగించుకున్నాడు. నగదు తిరిగి చెల్లించాలని కోరినా స్పందించకపోవడంతో ఛైర్‌పర్సన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, రిటైల్ ధర - 184, చికెన్ విత్‌స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్ - 304. కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 170, 179, 190 చికెన్ విత్ స్కిన్ - 330 చికెన్ స్కిన్‌లెస్ - 340.

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

పర్చూరు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ ఆటో బోల్తా కొట్టిన ఘటన మండలంలోని తిమ్మరాజుపాలెంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. చీరాల నుంచి నరసరావుపేటకు ఓ కొరియర్ బ్యాగులతో వెళ్తున్న ఆటోను అదే మార్గంలో వెళ్తున్న కారు ఆటోను అధిగమించే క్రమంలో అడ్డుగా వచ్చిందని స్థానికులు తెలిపారు. దీంతో ఆటో నడుపుతున్న నరసరావుపేటకు చెందిన డ్రైవర్ రమేష్ ఒక్కసారిగా బ్రేకులు వేయడంతో బోల్తా కొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ తలకు గాయాలయ్యాయన్నారు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది చికిత్స నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని పర్చూరు పోలీసులు పరిశీలించి, వివరాలు నమోదు చేసుకున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

జాతీయ జట్టుకు ఎంపిక కావాలి

అబ్దుల్ సాద్ ఉనైస్‌ను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

బాపట్ల, న్యూస్‌టుడే: అండర్-14 రాష్ట్ర క్రికెట్ జట్టుకు పట్టణంలోని ఇస్లాంపేటకు చెందిన అబ్దుల్ సాద్ ఉనైస్ ఎంపిక కావడం అభినందనీయమని అంజుమన్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రహీం జానీ అన్నారు. అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మసీదులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో యువ క్రికెట్ క్రీడాకారుడు అబ్దుల్ సాద్ ఉనైస్‌ను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆల్‌రౌండర్‌గా ప్రతిభ చూపి జాతీయ జట్టుకు ఎంపికై బాపట్లకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. కోచ్ సయ్యద్ అమీర్‌ను అభినందించారు.

భాజపా ఎస్సీ వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణచైతన్య

అల్లూరు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: భాజపా ఎస్సీ వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామానికి చెందిన బొడ్డు కృష్ణ చైతన్యను నియమించారు. గురువారం భాజపా ఆంధ్రప్రదేశ్ శాఖకు సంబంధించి ఎస్సీ వింగ్ రాష్ట్ర కమిటీని ఎస్సీ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సమక్షంలో రాష్ట్ర కార్యాలయంలో ప్రకటించారు. బొడ్డు కృష్ణచైతన్య నియామకంపై పలువురు భాజపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? చినమట్లపూడి శివారు చిలకమ్మవారిపాలెంలో వీధి దీపాలు వెలగడం లేదు. - **స్థానికుడు, చిలకమ్మవారిపాలెం** ✔ వెలగని దీపాలను గుర్తించి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయిస్తాం. - **కల్యాణి, కార్యదర్శి, చినమట్లపూడి** – న్యూస్‌టుడే, నగరం ? రేపల్లె మండలం పేటేరు గ్రామం మధ్య నుంచి వెళ్లే పంట డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుని పారుదలకు అవరోధంగా మారింది. - **కోటేశ్వరరావు, స్థానికుడు** ✔ మురుగు కాలువలో పేరుకున్న వ్యర్థాలను తొలగించేలా కృషి చేస్తాం. - **బొర్రా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, పేటేరు** ? రేపల్లె 28వ వార్డు శివారులో రెండు చేతిపంపులు పనిచేయడంలేదు. - **దుర్గారావు, స్థానికుడు** ✔ వెంటనే చేతి పంపులు బాగుచేసేలా చర్యలు తీసుకుంటాం. - **శామ్యూల్, మున్సిపల్ ఏఈ, రేపల్లె** – న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్ ? అల్లూరు రక్షిత మంచినీటి పథకం చెరువుకు వెళ్లే దారిలో చెత్త వ్యర్థాలు వేయటంతో ఇబ్బందిగా ఉంది. - **శ్రీనివాస్, అల్లూరు** ✔ పరిశీలించి చెత్త వ్యర్థాలను తొలగించి, సమస్య లేకుండా చేస్తాం. - **ప్రసాదరావు, కార్యదర్శి, అల్లూరు**
– న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

చేతిపంపులకు మరమ్మతులు

స్పందనకు వందనం: రేపల్లె మండలం బేతపూడి పంచాయతీ తురకపాలెంలో రెండు చేతిపంపులు పనిచేయడం లేదు. సమస్యను మేమున్నాం..మీకు తోడుగా శీర్షికన ఈనెల 21న ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు గురువారం కార్మికులను పంపి చేతిపంపులకు మరమ్మతులు చేయించారు.– న్యూస్‌టుడే, **రేపల్లె అర్బన్**

చోవడాయి చేప.. జాలర్లకు మంచి ధర



నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం హార్బర్ నుంచి వేటకు వెళ్తున్న జాలర్లకు ఇటీవల వేటలో వారికి అరుదుగా లభించే చోవడాయి చేపలు లభిస్తున్నాయి. వీటికి డిమాండ్ ఎక్కువగా ఉండటమేకాక ధర కూడా సంతృప్తికరంగా ఉండటంతో వారి శ్రమకు తగ్గ ఫలితం దక్కుతున్నట్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక్కో బోటుకు ఈ రకం చేపలు క్వింటా లభించటం కూడా గగనంగా ఉండేది. ప్రస్తుతం రెండు క్వింటాళ్లకు పైగా పడటంతో పాటు రూ.150 నుంచి రూ. 200 వరకు ధర పలకడం గిట్టుబాటుగా ఉంది. ఈ ప్రాంతం నుంచి రోజూ ఈ రకం చేపలను 2 టన్నులకు పైగా చెన్నై, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలకు తరలిస్తున్నారు.

బాలిక చదువుకు ఆర్థిక సాయం

పర్చూరు: రోటరీక్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీభవన్‌లో దేవరపల్లికి చెందిన విద్యార్థిని డి.అర్చన చదువుకు ఫీజు నిమిత్తం రూ.22 వేల నగదును గురువారం అందజేశారు. చిలకలూరిపేట నివాసి అలా ప్రవీణ్ సాయం చేసినట్లు రోటరీక్లబ్ అధ్యక్షుడు కృష్ణమోహన్ తెలిపారు.

సకాలంలో పింఛన్లు అందజేయాలి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీ చేయాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానీ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం ఆయన పింఛను పంపిణీ చేస్తున్న ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తూ సకాలంలో పింఛను పంపిణీ చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కేజేఏ శ్రీనివాసన్, పంపిణీ సిబ్బంది పాల్గొన్నారు.

పశు బీమాతో మేలు

బాపట్ల టౌన్, బాపట్లవెస్ట్, న్యూస్‌టుడే: రైతులకు పశుబీమాతో ఎంతో మేలు జరుగుతుందని డాక్టర్ సాహిత్య అన్నారు. మండలంలోని నందిరాజుతోటలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరంలో ఆమె పశుపోషకులకు పలు సూచనలు చేశారు.

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: ఖాజీపాలెం పంచాయతీ పరిధిలోని రామ్‌నగర్‌లో ఉచిత పశువైద్య శిబిరం గురువారం నిర్వహించారు. 140 పశువులకు నట్టల నివారణ మందు, 31 గేదెలకు గర్భకోశ వ్యాధి పరీక్షలు చేసినట్లు ఖాజీపాలెం పశువైద్యశాల వైద్యాధికారిణి వనజలక్ష్మి తెలిపారు.

ఆరోగ్య కేంద్రం ప్రారంభం

గూడవల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని గూడవల్లి ఎల్వీ ప్రసాద్ నేత్రవైద్యశాల వద్ద శ్రీమధు సుదనసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, రిసెర్చి ఆధ్వర్యంలో సాయి స్వస్థ్య ఆరోగ్య కేంద్రాన్ని గురువారం తెదేపా సీనియర్ నేత అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. కంటి వైద్యశాలకు వచ్చే వారికి, ముఖ్యంగా మహిళలు, వృద్ధులకు ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో మేలు చేస్తుందన్నారు.

పారితేనే నీరు.. పండుతుంది పైరు

ఆరుతడి పంటల రైతుల కష్టాలు

అప్పికట్ల, కంకటపాలెం, (బాపట్ల టౌన్) న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌లో రైతులు తుపానులు, వాయుగుండాలను ఎదుర్కొని పంటలు సాగు చేశారు. రబీలో ఆ పరిస్థితి లేనప్పటికీ నీటి కష్టాలతో రైతులు సతమతమవుతున్నారు. నియోజకవర్గంలో ఈ సీజన్‌లో రైతులు ఎక్కువగా మినుము, వేరుసెనగ సాగుచేశారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో మినుము సుమారు 20వేల ఎకరాల్లో సాగులో ఉంది. వేరుసెనగ 8వేల ఎకరాలకు పైగా ఉంది. ఈ పంటలకు సాగు ప్రారంభ దశలో నీటి అవసరం లేనప్పటికీ తర్వాత పైరుకు కావాలి. ప్రస్తుతం కాలువల్లో నీరు అంతగా లేకపోవడంతో తడి పెట్టేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

అప్పికట్లలో మినుము పైరుకు నీరు పెడుతున్న రైతులు

మినుము, వేరుసెనగ.. మినుము, వేరుసెనగ పంటలు 3 నెలలకు చేతి కొస్తుంది. పొలంలో విత్తనం చల్లిన తర్వాత 25 నుంచి 30 రోజుల మధ్యలో రెండు పైర్లకు ఒకసారి నీరు పెట్టాలి. తర్వాత 60 రోజులు దాటాకా పైరుకు బెట్ట వస్తే మళ్లీ రెండోసారి నీరు అందించాలి. ఇలా సమయానికి తడి అందించి మందులు చల్లుకుంటే పంట ఆశించిన మేర దిగుబడి వస్తుంది. వేరు సెనగకు విత్తనం చల్లిన రోజే బలానికి మందులు వేస్తారు. కొందరు రైతులు ఆర్థిక ఇబ్బందుల వల్ల అప్పుడు కాకుండా నెల రోజుల్లోపు నీరు పెట్టి పెట్టి మందులు చల్లుతారు.

అదనపు ఖర్చు

ఆరుతడి పంటలకు నీరు అందించాలంటే ఎకరాకు రూ.2 నుంచి రూ.3 వేలు ఖర్చు అవుతోంది. ఎంత దూరమైనా ఆయిల్ ఇంజిన్లు వినియోగించి ట్యూబుల ద్వారా నీరు అందిస్తున్నారు. రోజుకు 100 అడుగుల ట్యూబ్‌కు రూ.60 చొప్పున రైతులు చెల్లిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో కాలువలకు సుదూర ప్రాంతంలో పొలాలు ఉండటం వల్ల వారికి ఇంకా ఖర్చు ఎక్కువగా ఉంటోంది. ఇలా వేరుశనగ, మినుము పంటలకు పరిస్థితిని బట్టి రెండు నుంచి మూడు సార్లు తడి అందించాల్సి ఉంది. ఈ విషయమై జలవనరుల శాఖ ఏఈ వెంకట రమణ మాట్లాడుతూ ప్రస్తుతం తిమ్మరాజు కాలువలో 80 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని, రైతుల అవసరం రీత్యా ఇంకా క్యూసెక్కులు పెంచే అవకాశం ఉందని తెలిపారు. చివరి పొలాలకు నీరందేలా చూస్తామని చెప్పారు. నీరు పుష్కలంగా ఉన్న గ్రామాల రైతులు తూములు కట్టేసుకుంటే నీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు నీరు అందుతుందని వివరించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి

మాట్లాడుతున్న ప్రసన్న కుమారి

బాపట్ల టౌన్, బాపట్లవెస్ట్, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్నకుమారి అన్నారు. కర్లపాలెం మండలం యాజలి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఈతరంలో మేము ప్రత్యేకం అనే సమావేశం నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తల్లి దండ్రులు, గురువుల మాటకు కట్టుబడి చదువుకుని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం పాఠశాల అభివృద్ధికి పాటుపడటం గొప్పవిషయం అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుగుణమణి, అబ్జర్వేషన్ సైకాలజిస్టు పి.శ్రీమన్నారాయణ, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పి.రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృక్షో రక్షతి..రక్షితః

చెట్టు తొలగించకుండా కొమ్మలు కొట్టేశారిలా..

నగరం, న్యూస్‌టుడే: చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని విద్యుత్తుశాఖ అధికారులు రుజువు చేశారు. పెదపల్లి రహదారిలో ఇటీవల విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసే క్రమంలో అడ్డొచ్చిన చెట్టును తొలగించకుండా స్తంభాలను ఏర్పాటు చేశారు. విద్యుత్తు తీగలను ఏర్పాటు చేసే సందర్భంలో పెద్ద వృక్షం అడ్డుగా ఉంది. దానికి ఉన్న రెండు పెద్ద కొమ్మల మధ్య ఖాళీ స్థలం ఎక్కువగా ఉందని గ్రహించిన అధికారులు చిన్న కొమ్మలు తొలగించి వాటి మధ్యలో నుంచి తీగలు వేశారు. రహదారి పక్కన ఎప్పటి నుంచో ప్రయాణికులకు నీడనిస్తున్న వృక్షాన్ని నరకకుండా వదిలేయడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రయాణం సాఫీగా సాగేలా

దశాబ్ద కాల అవస్థలకు తెర

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు-పొన్నూరు రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. గత వైకాపా పాలనలో గుంతలు కూడా పూడ్చని రోడ్డుకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. బాపట్ల, పొన్నూరు నియోజకవర్గాల పరిధిలో రహదారి ఉండటంతో ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, ధూళిపాళ్ల నరేంద్ర చొరవతో నాబార్డు కింద రూ.9 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో రహదారి పనులు సాగుతున్నాయి. 8 కిలో మీటర్ల పొడవు ఉన్న రహదారి ప్రమాదభరితంగా గోతులు ఉన్న ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. దీంతో రేపల్లె, నిజాంపట్నం, పొన్నూరు నుంచి 216 జాతీయ రహదారి పైకి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చెరుకుపల్లి, నగరం, భట్టిప్రోలు వెళ్లే వాహనచోదకులు నాలుగు కిలో మీటర్లు దూరమైన ఇంటూరు మీదగా వెళ్లే వారు. దీంతో ఆ రహదారిపై తరుచుగా ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఎట్టకేలకు రహదారి నిర్మాణం జోరుగా సాగుతోంది. పనులు పూర్తయితే దశాబ్దాలుగా పడుతున్న అవస్థలు తీరతాయని ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెలాఖారుకు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.

రక్తదాన శిబిరం ఏర్పాట్ల పరిశీలన

వేమూరు, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం వేమూరులో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరం ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆనందబాబు గురువారం పరిశీలించారు. శిబిరంలో రక్తదాతలకు తగిన ఏర్పాట్లను చేయాలని నాయకులను కోరారు. అందుకు సంబంధించి అవసరమైన మంచాలు, రక్త సేకరణ పరికరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.

రేపల్లె మండలానికి 27 రిక్షాలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలానికి స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 27 రిక్షాలను ప్రభుత్వం అందజేసింది. గ్రామాల్లోని అన్ని వీధుల్లోకి పారిశుద్ధ్య కార్మికులు రిక్షాలను తీసుకెళ్లి ఇంటింటా చెత్తసేకరణ చేసేందుకు సులభంగా ఉంటుంది. తద్వారా పల్లెలు స్వచ్ఛతకు నిలయంగా మార్చేలా దృష్టి సారించామని ఎంపీడీవో రవిబాబు తెలిపారు. త్వరలో నిర్దేశించిన పంచాతీయతీలకు అందజేసేలా సన్నాహాలు చేస్తున్నామన్నారు. ప్రజలు చెత్తాచెదారం రోడ్లపై వేయకుండా అధికారులకు సహకరించాలని కోరారు.

గిడుగు వెంకట రామ్మూర్తి వర్ధంతి

రైలుపేట (బాపట్ల టౌన్), న్యూస్‌టుడే: పాఠ్య పుస్తకాలను వ్యవహారిక భాషలో ప్రచురించేందుకు ముఖ్య కారకులు గిడుగు వెంకట రామ్మూర్తి అని సాహితీ భారతి అధ్యక్షుడు ఆర్. నరసింహవర్మ అన్నారు. జమేదారుపేటలోని సాహితీ భారతీ కార్యాలయంలో గురువారం గిడుగు వర్ధంతి నిర్వహించారు. నరసింహవర్మ మాట్లాడుతూ లిపి లేని సవర భాషకు రామ్మూర్తి లిపిని కనుగొన్నారన్నారు. సవర, తెలుగు నిఘంటువులను రూపొందించారన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

సామూహిక అక్షరాభ్యాసం నేడు

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: చందోలు బండ్లమ్మ దేవస్థానంలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఘంటసాల నరసింహమూర్తి తెలిపారు. పరిసర గ్రామస్థులు తమ చిన్నారులను తీసుకుని వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

సకాలంలో రుణాల చెల్లింపు

జి.ఎన్.పాలెం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: రుణాలు సకాలంలో చెల్లించాలని వెలుగు ఏపీఎం చిన్నయ్య అన్నారు. మండలంలోని గోకరాజు నల్లిబోయినవారిపాలెంలో గురువారం సీసీలు, వీవోఏలతో సమావేశం నిర్వహించారు. రుణాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదన్నారు. నిర్ణీత గడువులోపు చెల్లించని పక్షంలో నోటీసులు జారీ చేస్తామన్నారు.

దెబ్బతిన్న రోడ్డుతో వెతలు

బూతుమల్లి రైల్వే లెవల్ క్రాసింగ్ నుంచి గ్రామంలోకి వెళ్లేందుకు పదేళ్ల క్రితం సిమెంటు రోడ్డు వేశారు. అయితే అది ప్రస్తుతం కుంగిపోయింది. ఒక్కొక్క చోట అడుగు లోతులో గుంతలు పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. చాలా కాలం నుంచి పరిస్థితి ఇలా ఉన్నా పట్టించుకున్న నాథుడు లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పంచాయతీరాజ్ శాఖ డీఈ శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, వేమూరు**

సాగునీరు అందేదెలా..?

పిట్టలవానిపాలెం, నగరం, నిజాంపట్నం మండలాల్లోని సుమారు 800 ఎకరాలకు సాగు నీరు అందించే తూర్పు కాలువ తూటికాడ, వ్యర్థాలతో పేరుకుపోయింది. కొంతకాలంగా కాలువలో పూడికలు తొలగించకపోవడంతో పూర్తిస్థాయిలో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రబీలో మినుము, వేరు సెనగ పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై ఏఈ విజయ్‌బాబు మాట్లాడుతూ పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

పందుల బెడద తీర్చరూ..

రేపల్లె పట్టణ రోడ్లు, గృహాల పరిసరాల్లో పందుల సంచారంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. రహదారుల పక్కన పడేసిన వ్యర్థాలను పెకళించి చిందరవందర చేస్తున్నాయి. పరిసరాల్లో దుర్వాసన వస్తోందని వాపోతున్నారు. ఆహార పదార్థాలు తింటూ ఆకస్మికంగా రోడ్లపైకి రావడంతో ఆ సమయాల్లో రాకపోకలు సాగించే వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని ప్రజాసంఘాల ప్రతినిధులు విమర్శిస్తున్నారు. వరాహాలు బహిరంగ ప్రదేశాల్లో తిరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

ఏళ్లుగా.. నిర్లక్ష్యంగా..!

పిట్టలవానిపాలెం సామాజిక ఆసుపత్రి ఆవరణలో కాలం చెల్లిన వాహనాలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. 104, 108 పాత వాహనాలను కొన్నేళ్లుగా అలాగే వదిలేశారు. దీంతో స్థలాభావ సమస్య నెలకొందని, వైద్యశాలకు వచ్చే వారి వాహనాలకు, కొత్త వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానిక ఉద్యోగులు, వైద్యం కోసం వచ్చినవారు చెబుతున్నారు. సంబంధిత అధికారులు, వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.**- న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

మాజీ గవర్నర్ రోశయ్య భార్యకు నివాళి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్‌గా పనిచేసిన దివంగత డాక్టర్ కొణిజేటి రోశయ్య భార్య శివలక్ష్మి ఇటీవల మృతిచెందారు. హైదరాబాద్‌లోని నివాసంలో ఆమె చిత్రపటం వద్ద తెదేపా రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘాల సమైక్య మాజీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిరక్షరాస్యులు లేని సమాజానికి కృషి చేయాలి

వేమూరు, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులు లేని సమాజం కోసం అందరూ కృషి చేయాలని ఉపాధి హామీ పథకం ఏపీవో సత్యకృష్ణ తెలిపారు. ఉల్లాస్‌పై వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి వేమూరు ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవోలు కోటేశ్వరరావు, సుభాష్‌చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్యా యత్నం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: మహిళను ఓ యువకుడు నిత్యం వేధిస్తుండటంతో తట్టుకోలేక పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకొన్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ఓ లంక గ్రామానికి చెందిన మహిళను అదే గ్రామంలో ఉంటున్న ఆలూరి ఆకాష్ చరవాణి ద్వారా అశ్లీల పోస్టులు పెట్టి వేధిస్తున్నాడు. ఈ విషయంపై నాలుగు నెలల క్రితం స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఇరువర్గాలను పిలిచి కేసు బైండోవర్ చేశారు. కొంతకాలంగా మళ్లీ వేధింపులు ప్రారంభం కావడంతో మనస్తాపానికి గురై పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. కుటుంబ సభ్యులు వెంటనే రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయంపై శివయ్య మాట్లాడుతూ ఈనెల 17న కేసు నమోదు చేశామని తెలిపారు.

వేధింపులపై రెండు ఫిర్యాదులు

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు మండల సమాఖ్యలోని జెండర్ రిసోర్స్ సెంటరుకు రెండు ఫిర్యాదులు అందినట్లు కమిటీ సభ్యులు దీప, అంజిమ్మ తెలిపారు. నిజాంపట్నం మండలం కూచినపూడి, చుండూరు మండలం యడ్లపల్లి నుంచి బాధిత మహిళలు తమకు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించినట్లు వారు తెలిపారు. బాధిత మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తమకు వినతులు అందజేస్తే ఉచితంగా పరిష్కారం చేస్తామని వారు చెప్పారు.

ప్రతిజ్ఞ చేయించారు.. పనులు మరిచారు!

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే

సినిమా హాలు కూడలి వద్ద వ్యర్థాలు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. తడి, పొడి చెత్తను వేరు చేసి కార్మికులకు అందించాలి. నివాసాల చుట్టుపక్కల నీరు నిల్వకుండా చూసుకోవాలి.. ఇవీ గ్రామాల్లో తరచూ అధికారులు చెబుతున్న మాటలు. అంతేకాకుండా ప్రజలతో ఆయా అంశాలపై ప్రతిజ్ఞలు సైతం చేయిస్తున్నారు. కానీ పల్లెల్లో స్వచ్ఛత గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. మండలంలో నెలకొన్న పరిస్థితులే అందుకు నిదర్శనం.

దోమలకు ఆవాసాలుగా..: మండలంలోని మేజర్ పంచాయతీ చందోలులో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. ప్రధాన రహదారులు, వీధుల వెంబడి చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. మురుగు కాలువల్లో సకాలంలో పూడికలు తీయక వర్షాలు కురిసినప్పుడు నీరు రోడ్డుపైకి చేరుతోంది. మరోవైపు తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. వారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో పనులు చేపట్టకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ప్రాంతాల్లో దారుణంగా..: రసూల్‌పేట, మదీనా, సైదా వీధుల్లో, బండ్లమ్మ దేవస్థానం ఎదురు ప్రధాన రహదారి పక్కన, సినిమా హాలు కూడలి తదితర ప్రాంతాల్లో నివాసాలు, రహదారుల వెంబడి వ్యర్థాలు వేస్తున్నారు. సంతబజారులోని చేపల మార్కెట్ వద్ద పరిస్థితి దారుణంగా మారింది. ఆ ప్రాంతంలో కుక్కలు చేరి అపరిశుభ్ర వాతావరణం సృష్టిస్తున్నాయి. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చేస్తున్న ప్రతిజ్ఞలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి సుజాత మాట్లాడుతూ పరిశీలించి వెంటనే శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లిస్తామని తెలిపారు.

డొంక బాట... వెళ్లేందుకు అవస్థ

కంకటపాలెంలో బురద డొంక ఎండిపోయాక ఇలా..

కంకటపాలెం, అప్పికట్ల (బాపట్ల టౌన్), న్యూస్‌టుడే: పొలాల్లోకి వెళ్లే డొంక బాటలు సరిగా లేక రైతులు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే డొంకలు బురదమయం కావడం, వాహనాలు అటుగా వెళ్తే ఇరుక్కుపోతున్నాయి. రైతులు, కూలీలు బురదలో కాలు తీసి కాలు వేయలేని పరిస్థితి నెలకొంది.

ఆ గ్రామాలు ఇవే..: మండల పరిధిలోని కంకటపాలెం, నరసాయపాలెం, గోపాపురం, పూండ్ల, అప్పికట్ల, మర్రిపూడి, గుడిపూడి, భర్తిపూడి, బేతపూడి జమ్ములపాలెం, మూలపాలెం, చెరువు, మురకుండపాడు, చుండూరుపల్లి, ఈతేరు గ్రామాల్లో రైతులు బురద బాటలతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఆయా గ్రామాల్లో సుమారు లక్ష ఎకరాలకు పైగా వరిసాగు ఉంది. అన్ని గ్రామాల్లో నల్లరేగడి భూములు కావడంతో చిన్న వర్షానికే రైతులు పొలాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇంక వాయుగుండం, తుపానులైతే పొలం ఏ పరిస్థితిలో ఉన్నా అటు వైపు వెళ్లలేరు.

మందు బస్తా పొలం వద్దకు చేర్చేందుకు రూ.200 ఇవ్వాలి: వర్షాలు కురిసిన సమయంలో పొలాల్లో చల్లే 50 కిలోల మందు బస్తా రూ.300 అయితే దానిని ట్రాక్టరుపై పొలం వద్దకు చేర్చేందుకు రూ.200, కూలీలు దానిని పొలంలో చల్లేందుకు రూ.300 ఇవ్వాలి. డొంకలు బురదమయం కావడంతో కూలీలకు ఎంత ధరైనా ఇస్తామన్నా నాట్లు సమయంలో రావడం లేదు. బురద డొంకలను కనీసం రోడ్లు చేయకపోయినా మెటల్‌తోనైనా చదును చేయాలి. **-బాలిన నాగేశ్వరరావు, కంకటపాలెం**

25న వైద్య శిబిరం

బాపట్ల, న్యూస్‌టుడే: భావపురి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని సూర్యలంక కోడ్డు బ్రాహ్మణ సదన్‌లో ఈ నెల 25న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సమాఖ్య అధ్యక్షుడు ఎన్.శ్రీహరిప్రకాష్ తెలిపారు. ఆయన బుధవారం మాట్లాడుతూ అన్ని రకాల అనారోగ్య సమస్యలకు వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి ఔషధాలు ఇస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాలువలో గల్లంతైన యువకుడి మృతి

బాపట్ల, న్యూస్‌టుడే: కొమ్మమూరు కాలువలో రెండ్రోజుల క్రితం గల్లంతైన మండల పరిధిలోని నరసాయపాలేనికి చెందిన యువకుడు మిక్కిలి శరత్‌బాబు(30) మృతి చెందాడు. అగ్నిమాపక సిబ్బంది పడవ ద్వారా కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. ఫైలబాట సమీపంలోని మురుకొండపాడు స్లూయిజ్ వద్ద కాలువలో యువకుడి మృతదేహాన్ని గురువారం మధ్యాహ్నం గుర్తించారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. బాపట్ల గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, ఓ కుమారుడు ఉన్నారు.

కోతులతో బెంబేలు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని విజయలక్ష్మీపురం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉంది. ఆ ప్రాంతంలో 30 నుంచి 40 కోతులు గుంపులుగా తిరుగుతూ ఇళ్లలోకి చొరబడుతున్నాయి. గృహాల్లోని ఆహార పదార్థాలు, కూరగాయలను నాశనం చేస్తున్నాయి. వానర సైన్యం వచ్చిందంటే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పాఠశాలల విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని పురవాసులు కోరుతున్నారు.



మురుగు పారక.. దుర్వాసన వీడక

పట్టణంలోని విలియం బూత్ కళాశాల సమీపంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ పక్కన జాతీయ రహదారిపై మురుగు నిలిచింది. కొన్ని రోజుల నుంచి మురుగు పారక అలాగే ఉంటోంది. మురుగు ప్రవహించక ఉండటంతో దోమలకు ఆవాసంగా మారింది. మురుగు పచ్చగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. ఈ విషయమై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ మాట్లాడుతూ మురుగు నిలిచిన స్థలాన్ని పరిశీలించి తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే బాపట్ల టౌన్**

26న సీఐటీయూ సదస్సు

మార్టూరు, న్యూస్‌టుడే: ఈనెల 26న మార్టూరు విశ్రాంత ఉద్యోగుల భవనంలో సీఐటీయూ సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నట్లు సీటూ నాయకుడు బత్తుల హనుమంతరావు తెలిపారు. ఫిబ్రవరి 12న కేంద్రం విధానాలకు నిరసనగా చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వివిధ రంగాల ప్రతినిధులతో ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు సదస్సు జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి నాయకులు హాజరయ్యే దీనికి అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, మునా కార్మికులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, ఉద్యోగులు, రైతులు పాల్గొనాలని కోరారు.

పంట మార్పిడితో తెగుళ్ల నివారణ

మార్టూరు, న్యూస్‌టుడే: రైతులు పంట మార్పిడి విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా తెగుళ్ల నివారణతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చని ఏరువాక కేంద్రం, ఉప్పునీటి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు కె.అచ్యుతరాజు, మృదుల సూచించారు. గురువారం మండల పరిధిలోని బొల్లాపల్లి, మార్టూరు గ్రామాల్లో శనగ, మొక్కజొన్న పంటలను ఏడీఏ సుదర్శనరాజు, ఏవో లావణ్యతో కలిసి వారు పరిశీలించారు. శనగలో కేపీకే-2 ఎండుతెగులు గుర్తించామని, నివారణకు బావిస్టిన్ 500 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు.

బాపట్ల ఆర్టీసీ డీఎంగా రాంబాబు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: బాపట్ల ఆర్టీసీ డిపోనకు నూతన మేనేజర్‌గా రాంబాబు నియమితులయ్యారు. ఈయన చిలకలూరిపేట డిపో మేనేజరుగా సేవలందిస్తూ బదిలీపై బాపట్లకు రానున్నారు. చిలకలూరిపేట ఆర్టీసీ డిపోనకు నూతన మేనేజర్‌గా యద్దనపూడి వేణు నియమితులైన నేపథ్యంలో వారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, అద్దంకి వరప్రసాద్, పావులూరి వెంకటేశ్వర్లు, మువ్వా సుబ్బారావు, థామస్, నక్కా శ్రీను, రమేష్, శ్రీను నాయక్, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

(c) eenadu

చీరాల

• చీరాల • పర్చూరు

భాజపా ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణచైతన్య

అల్లూరు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: భాజపా ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామానికి చెందిన బొడ్డు కృష్ణ చైతన్యను నియమించారు. గురువారం భాజపా ఆంధ్రప్రదేశ్ శాఖకు సంబంధించి ఎస్సీ వింగ్ రాష్ట్ర కమిటీని ఎస్సీ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సమక్షంలో రాష్ట్ర కార్యాలయంలో ప్రకటించారు. బొడ్డు కృష్ణచైతన్య నియామకంపై పలువురు భాజపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఆదమరిచారో అంతే సంగతులు

పేరాల న్యూస్‌టుడే: చీరాల పట్టణంలోని ముంతావారి సెంటర్ కూడలి నుంచి మున్సిపల్ హైస్కూల్‌కు వెళ్లేదారిలో స్థానిక ఎన్‌వీఎస్ అండ్ ఎస్‌జేఆర్ కల్యాణ మండపం సమీపంలోని ప్రధాన రహదారిలో మురుగు కాలువపై ఏర్పాటు చేసిన చిన్నపాటి చప్టా కల్వర్టు ప్రమాదకర స్థాయిలో పగిలిపోయింది. ఇది పూర్తిగా దెబ్బతినడంతో అటువైపు వెళ్లాలంటేనే వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన మార్గం కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఇటుగానే ప్రయాణించాల్సి ఉంది. ఈ క్రమంలో కల్వర్టు పూర్తిగా ధ్వంసం కావడంతో ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని వాహన చోదకులు, ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కల్వర్టు మరమ్మతులు చేపట్టి, రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారి మధ్యలో పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టు

మురుగుతో దోమల స్వైరవిహారం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చిత్రంలో మీరు చూస్తున్న దృశ్యం పట్టణంలోని విజలీపేటలో నెలకొంది. కారంచేడు రైల్వే గేటు వద్ద నుంచి ఎఫ్‌సీఐ గోదాముల వరకు రహదారి వెంట దాదాపు వందకుపైగా గృహాలున్నాయి. ఇక్కడ మురుగు కాలువ సగం వరకే ఉంది. మిగిలిన చోట లేకపోవడంతో గృహాల్లో వినియోగించిన మురుగు రోడ్డు వెంట పారుతోంది. నిత్యం ఇలాగే ఉండటంతో మురుగుపై పాచి పేరుకుపోయింది. దీంతో రాత్రి వేళ దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, ఫలితంగా రోగాలు బారిన పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మురుగు కాలువ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గుంత చుట్టూ రాళ్లు.. ఆగేనా ప్రమాదాలు

వేటపాలెం, న్యూస్‌టుడే: చీరాల-ఒంగోలు రహదారిలో స్థానిక కూడలిలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న మురుగుకాలువపై మూత పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. దీని చుట్టూ ముందస్తుగా సిమెంటు రాళ్లు పెట్టారు. అలాగే వదిలేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇకనైనా పంచాయతీ అధికారులు స్పందించి ప్రమాదం జరగక ముందే దానిపై శాశ్వతంగా మూత ఏర్పాటు చేయాలని ప్రయాణికులతో పాటు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సుబాబుల్‌కు మంచి రోజులు

ధర ఆశాజనకంగా ఉండటంతో సాగుకు ఉత్సుకత

పూనూరు(యద్దనపూడి), న్యూస్‌టుడే: సుబాబుల్ కర్రకు మార్కెట్‌లో డిమాండ్ పెరగడంతో అమ్మకాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వం టన్ను మద్దతు ధర రూ.5,500 నిర్ణయించడంతో రైతులు ఈ సాగుకు మొగ్గు చూపుతున్నారు. ధర ఆశించినంత పలకడంతో పొలాల్లో ఏపుగా పెరిగిన పంటను విక్రయిస్తున్నారు.

బొల్లాపల్లి జాతీయ రహదారి వెంట లారీల్లో లోడు చేస్తున్న సుబాబుల్ కర్ర

నాలుగేళ్ల క్రితం సుబాబుల్ కర్రకు డిమాండ్ పూర్తిగా పడిపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ సాగుకు మళ్లారు. పర్చూరు ఏఎంసీ పరిధిలోని మార్టూరు సరిహద్దు ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో సుబాబుల్ సాగైంది. అప్పట్లో చెట్టు కొట్టుడు కూలీ దక్కకపోవడంతో రైతులు నిరాశ చెందారు. ఏళ్ల తరబడి సాగుచేసిన చెట్లను ఉచితంగా తొలగించుకోమన్నా ఎవరూ అప్పట్లో ముందుకు రాలేదు. కాగిత పరిశ్రమకు సుబాబుల్ కర్ర వినియోగం పెరగడంతో మార్కెట్‌లో డిమాండ్ వచ్చింది. దీంతో పలువురు రైతులు తమ భూముల్లో ఈ సాగుకు ఉత్సుకత చూపుతున్నారు.

మూడేళ్లకు 30 టన్నుల దిగుబడి

సుబాబుల్ మొక్కలు సాగుచేసిన వారు మూడేళ్లపాటు పంటను సంరక్షించుకుంటే ఎకరాకు సరాసరిన 30 టన్నుల కర్ర దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. పంటకు అదునులో సాగునీరు అందిస్తే కర్ర బాగా ఊరి, టన్నేజి పెరుగుతుంది. మద్దతు ధర రూ.5,500 కావడంతో 30 టన్నులకు రూ.1.65 లక్షల వరకు రైతులకు రాబడి చేకూరుతుంది. ఖర్చులు రూ.40 వేలు తీసేస్తే ఎకరాకు రూ.లక్షకు పైగా నికర ఆదాయం సమకూరుతుంది.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం

చీరాల, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే కొండయ్య సహకారంతో పట్టణాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని పురపాలక సంఘం ఛైర్మన్ ఎం.సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం 14,15,19 వార్డుల్లో రహదారి, కాలువ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లో మురుగు కాలువలు నిర్మించడానికి కృషిచేస్తున్నామన్నారు. ఇరుకు ప్రాంతాలు కావడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని అధిగమించి కాలువలు నిర్మిస్తామని తెలిపారు. ఎప్పటి నుంచో అపరిశుభ్రంగా ఉన్న శాంతినగర్, రామనగర్ ప్రధాన కాలువ నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగించామని చెప్పారు. ఈ నిర్మాణం పూర్తయితే పేరాల ప్రాంతంలో మురుగు సమస్య పరిష్కారం అవుతుందన్నారు. డీఈ రఘురాం, ఏఈ రవికుమార్, కౌన్సిలర్లు నాగలక్ష్మి, దాసరి రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఛైర్మన్, అధికారులు

పశు ఆరోగ్యంపై అవగాహన అవసరం

విజయ్‌నగర్ కాలనీ (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: పశు ఆరోగ్యంపై పోషకులు అవగాహన పెంచుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. చీరాల మండలం విజయ్‌నగర్ కాలనీ, సాల్మన్‌సెంటర్ పంచాయతీల్లో గురువారం పశు ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. చీరాల ఏడీ డాక్టర్ చిట్టిబాబు మాట్లాడుతూ.. సకాలంలో వైద్యం అందించడం ద్వారా పోషకులు నష్టాలు నివారించవచ్చన్నారు. పశువులకు పరీక్షలు నిర్వహించి రైతులకు నట్టల మందులు అందజేశారు. వైద్యులు పావని, పుష్పలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతుకు నట్టల మందు అందజేస్తున్న అధికారులు

డంపింగ్ యార్డులేక రోడ్ల పక్కనే చెత్త

ఇంకొల్లు, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ ఇంకొల్లుకు డంపింగ్ యార్డు లేకపోవడంతో గ్రామంలో సేకరిస్తున్న ఊడ్పు చెత్తను గ్రామం వెలుపల ప్రధాన రహదారుల పక్కన పోస్తున్నారు. గ్రామం రెండు కిలో మీటర్ల మేర విస్తరించి ఉంది. వ్యాపార సంస్థలు, హోటళ్ల నుంచి నిత్యం టన్నుల కొద్దీ వ్యర్థాలు గ్రామ రహదారులపైకి చేరుతున్నాయి. వీటిని పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ల సాయంతో గ్రామం బయటకు తరలిస్తున్నారు. ప్రత్యేకించి డంపింగ్‌యార్డు లేనందున కడవకుదురు రహదారి, ఒంగోలు, పర్చూరు, పావులూరు మార్గాల్లో వేస్తున్నారు. స్థానిక వస్త్ర పరిశ్రమ నుంచి వచ్చే పెద్దమొత్తంలో వ్యర్థాలను పావులూరు రహదారి పక్కన పడేసి కాలుస్తున్నారు. పొలిమేర వీరాంజనేయస్వామి క్షేత్రానికి వెళ్లే రహదారి కావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కడవకుదురు రహదారిలో కోళ్లఫారాల నుంచి వచ్చే వ్యర్థాలు ఎక్కువగా ఉండటంతో కుక్కలు, పందులు సంచరిస్తూ ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిపై దాడిచేసి గాయపరుస్తున్నాయి. కాలిన వ్యర్థాల నుంచి వచ్చే పొగ వేడిగాలులతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అప్పటి ప్రకాశం జిల్లా కలెక్టర్ డంపింగ్ యార్డుకు స్థలం సేకరించాలని రెవెన్యూ శాఖను ఆదేశించినా వారిలో కదలికలేదు. గ్రామంలో వారం రోజులకోసారి చెత్తసేకరణ జరగక వ్యర్థాలు పేరుకుపోతున్నాయి.

కడవకుదురు మార్గంలో వ్యర్థాలు

ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి

వేటపాలెం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు బండి నడిపే సమయంలో తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని జిల్లా రవాణా శాఖాధికారి టి.పరంధామరెడ్డి పేర్కొన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో చేసే చిన్న తప్పుతో ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సదస్సుకు ప్రధానాచార్యుడు డాక్టరు కె.జగదీష్‌బాబు అధ్యక్షత వహించారు. చీరాల ఎంవీఐ బి.రామకృష్ణారెడ్డి, షాడోస్ సేవా సంస్థకు చెందిన రాజాసాల్మన్, డాక్టరు నరేంద్ర మాట్లాడారు. కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజరు ఆర్‌వీ రమణమూర్తి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటరు డాక్టరు డి.జ్యోతి స్వరూప్ ఉన్నారు.

మాట్లాడుతున్న డీటీవో పరంధామరెడ్డి

26న సీఐటీయూ సదస్సు

మార్టూరు, న్యూస్‌టుడే: ఈనెల 26న మార్టూరు విశ్రాంత ఉద్యోగుల భవనంలో సీఐటీయూ సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నట్లు సీటూ నాయకుడు బత్తుల హనుమంతరావు తెలిపారు. ఫిబ్రవరి 12న కేంద్రం విధానాలకు నిరసనగా చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వివిధ రంగాల ప్రతినిధులతో ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు సదస్సు జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి నాయకులు హాజరయ్యే దీనికి అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, ముఠా కార్మికులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, ఉద్యోగులు, రైతులు పాల్గొనాలని కోరారు.

నాణ్యతతో కూడిన విద్యనందించాలి

యద్దనపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నాణ్యతతో కూడిన విద్యనందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిపై ఉందని ఎంఈవో చిలుకూరి గోపి చెప్పారు. గురువారం మండల పరిధి చింతపల్లిపాడు ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు రావి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పు కొఠారులకు వెళ్లేదెలా?

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాంలోని ఉప్పు కొఠారుల వద్ద గ్రావెల్ రోడ్డు గుంతలమయంగా ఉంది. కొత్తపాలెం సాల్ట్ శాఖ కార్యాలయానికి తూర్పుగా ఉన్న రహదారిలో గుంతలు పడ్డాయి. వీటి కారణంగా వాహనాలు, ప్రజలు, కూలీల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ప్రస్తుతం ఉప్పు సీజన్ మొదలైంది. పండించిన ఉప్పును లారీలతో ఎగుమతి చేస్తారు. దీంతో రోజుకు పదుల సంఖ్యలో వెళ్లాల్సి ఉంటుందని రైతులు తెలిపారు. సంబంధిత శాఖ వారు ఆ రోడ్డు మరమ్మతులు చేసి, లారీల రాకపోకలు సక్రమంగా జరిగేలా చూడాలని కోరుతున్నారు.

రెండ్రోజులపాటు అన్నదానం

మార్టూరు, న్యూస్‌టుడే: పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా గురువారం అన్నదానం చేసినట్లు అమ్మ ఆశ్రమం అధ్యక్షుడు జి.చందు తెలిపారు. అక్కినేని అభిమానులు చలమయ్య, ఏడుకొండలు, నాగేశ్వరరావుతో పాటు పలువురి సహకారంతో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇది శుక్రవారం కొనసాగుతుందని చెప్పారు.

విద్యార్థినులకు టీకాలు

మార్టూరు, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ మార్టూరు సంయుక్త ఆధ్వర్యంలో గురువారం శ్రీసాయిబాలాజీ కల్యాణ మండపంలో విద్యార్థినులకు టీకాలు చేశారు. బాలికల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గర్భాశయం ముఖద్వార క్యాన్సర్ రాకుండా 513 మందికి టీకాలు వేసినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్షుడు ఎం.సాంబశివరావు, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు జాష్టి అనురాధ తెలిపారు. రోటరీ జిల్లా 3150, 3011లు సంయుక్త ప్రాజెక్టుగా శక్తి అనే పేరుతో ఈ వ్యాక్సిన్లు వేసినట్లు చెప్పారు. జాష్టి వెంకట మోహనరావు, కె.సుబ్రహ్మణ్యం, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

టీకాల వేస్తున్న వైద్యసిబ్బంది

పంట మార్పిడితో తెగుళ్ల నివారణ

మార్టూరు, న్యూస్‌టుడే: రైతులు పంట మార్పిడి విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా తెగుళ్ల నివారణతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చని ఏరువాక కేంద్రం, ఉప్పునీటి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు కె.అచ్యుతరాజు, మృదుల సూచించారు. గురువారం మండల పరిధిలోని బొల్లాపల్లి, మార్టూరు గ్రామాల్లో శనగ, మొక్కజొన్న పంటలను ఏడీఏ సుదర్శన రాజు, ఏవో లావణ్యతో కలిసి వారు పరిశీలించారు. శనగలో కేఏకే-2 ఎండుతెగులు గుర్తించామని, నివారణకు బావిస్టిన్ 500 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు.

శనగ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సిబ్బంది

వరి పైరులో అగ్గి తెగులు

చినగంజాం, న్యూస్‌టుడే: కడవకుదురులోని వరి పొలాలను బాపట్ల వ్యవసాయ పరిశోధన స్థానం, ఉప్పు నీటి పరిశోధన స్థానానికి చెందిన శాస్త్రవేత్తలు మధువాణి, కామాక్షి, హరిత, చినగంజాం ఏవో చంద్రశేఖర్‌లు గురువారం పరిశీలించారు. వరి పైరులో అగ్గి తెగులును గుర్తించారు. దీని నివారణకు ట్రైసైక్లాజోల్ 75 శాతం మందు లేదా కసుగామైసిన్ 3 శాతం మందును పిచికారీ చేయాలని సూచించారు.

పనులు ఎప్పటికి పూర్తవుతాయో?

చీరాల, న్యూస్‌టుడే: చీరాల రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు ఏళ్ల తరబడి కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల స్టేషన్ పరిశీలనకు వచ్చిన ఎంపీ కృష్ణప్రసాద్ ఎక్కడి సామగ్రి అక్కడే ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. పనులు త్వరగా పూర్తిచేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అయినా పరిస్థితిలో మార్పు లేదు.

చీరాల రైల్వేస్టేషన్ జిల్లాలోనే పెద్దది. ఇక్కడ నిత్యం దాదాపు 70పైగా రైళ్లు ఆగుతాయి. వేలసంఖ్యలో ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు. చీరాల పరిసర ప్రాంతాల నుంచే కాదు పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల ప్రజలు ఇక్కడ నుంచే రైళ్లలో రాకపోకలు కొనసాగిస్తుంటారు. వస్త్ర, ఇతర వ్యాపారులు ఉత్తర భారతదేశం వెళ్లేవారు పెద్దసంఖ్యలో ఉంటారు. మూడో రైల్వేట్రాక్ నిర్మాణంలో భాగంగా స్టేషన్‌లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. దాదాపుగా మూడేళ్ల క్రితం ఇవి ప్రారంభమయ్యాయి. గత ఎన్నికలకు ఐదు నెలల ముందు మరిన్ని అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. దీనిలో భాగంగా పరిపాలన భవనాలను ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంలోకి తీసుకొచ్చారు. ప్రయాణికులు వేచి ఉండే గదులు కార్పొరేట్‌ను తలదన్నేలా నిర్మించారు. మొత్తం ఆరు ప్లాట్‌ఫాంలు నిర్మించారు. ఎక్సలేటర్ నిర్మాణం పూర్తయింది. పలు భవనాలు నిర్మించారు. ప్రస్తుతం ప్రయాణికులు వేచి ఉండేందుకు అదనపు షెడ్‌లు నిర్మిస్తున్నారు. వీటితోపాటు మరికొన్ని పనులు జరుగుతున్నాయి. ఇవన్నీ పూర్తయితే స్టేషన్ సర్వాంగ సుందరంగా తయారవుతుంది. ఈ పనులు అతి నెమ్మదిగా సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాట్‌ఫాంపై పనులదీ ఇదే పరిస్థితి. దీంతో పలుచోట్ల నేల ఇబ్బందికరంగా ఉంది. నిర్మాణ సామగ్రి ఎక్కడంటే అక్కడే పెడుతున్నారు. దీనివల్ల ముఖ్యంగా వృద్ధులు, మహిళలు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో రైళ్లు ఎక్కేందుకు సమస్యలు ఎదురవుతున్నాయి. బోగీలు ఎక్కడ ఉన్నాయో గుర్తించి, హడావిడిగా రైలు ఎక్కే క్రమంలో ఇబ్బందులు చెప్పలేనివి. ఇప్పటికైన అధికారులు స్పందించి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్లాట్‌ఫాంపై ఇలా..

శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ

యాప్ పోస్టర్లు ప్రదర్శిస్తున్న అధికారులు, విద్యార్థులు

నాగండ్ల (ఇంకొల్లు), న్యూస్‌టుడే: శక్తి యాప్ మహిళలకు రక్షణ కల్పిస్తోందని చీరాల సబ్ డివిజన్ శక్తి యాప్ బృందం ఎస్సై హరిబాబు పేర్కొన్నారు. గురువారం నాగండ్ల జడ్పీ, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. హరిబాబు మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, బాల్యవివాహాల నివారణకు శక్తి యాప్ ఉపయోగపడుతుందన్నారు. గుడ్ టచ్ బ్యాడ్‌టచ్ గురించి తెలిపారు. సీఐ రమణయ్య మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు ఇబ్బందుల్లో ఉన్న సమయాల్లో 100, 112 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోనుచేస్తే తక్షణ సాయం అందుతుందన్నారు. పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా శక్తి యాప్ పోస్టర్లను ప్రదర్శించారు. ఎస్సై సురేష్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ సర్వేకు నోటీసులు

వేటపాలెం, న్యూస్‌టుడే: కొత్తపేటకు చెందిన చుండూరి వెంకటరత్నానికి సర్వే నంబరు 126/6లో 4.5 సెంట్ల భూమి ఉందని, దానికి దారి లేకుండా చేశారని బాధితురాలు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై మండల సర్వేయరు శ్రీనివాసరావు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా సర్వే చేసి 4.5 సెంట్ల భూమి చూపించాం. మా స్థలం దక్షిణంవైపు ఉండాలని చెబుతున్నారు. అవతల ఇతరుల స్థలాలున్నాయి. అంతేకాకుండా ఈమెకున్న మొత్తం స్థలాన్ని గతంలోనే విక్రయించినట్లు స్థానికులు చెబుతున్నారు. సమస్యను డిప్యూటీ సర్వేయర్ ఆఫ్ ఇన్‌స్పెక్టరు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగా మళ్లీ సర్వే చేయడానికి ఇరువర్గాలకు నోటీసులు అందజేయనున్నట్లు ఆయన చెప్పారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చినగంజాం, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గురువారం చినగంజాంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాల అవగాహన ర్యాలీ, మానవహారం గురువారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ యువత నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల మత్తులో జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ మానవహారం

సీఎం సహాయనిధితో సాంత్వన

ఇసుకదర్శి (మార్టూరు), న్యూస్‌టుడే: ఓ పేద రోగికి ప్రభుత్వం మెరుగైన వైద్యఖర్చులకు సీఎం సహాయనిధి ద్వారా చేయూతనందించింది. మండలంలోని కోనంకికి చెందిన యు.పూర్ణయ్యకు ఎల్వోసీ ద్వారా రూ.71 వేలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు వెల్లడించారు. అత్యవసర చికిత్స కోసం మంజూరైన పత్రాన్ని లబ్ధిదారుకు గురువారం క్యాంపు కార్యాలయంలో తెదేపా సీనియర్ నేత కామేపల్లి హరిబాబు అందజేశారు.



ఏలూరి క్యాంపు కార్యాలయంలో మంజూరైన పత్రం అందజేస్తున్న కామేపల్లి

రోగులకు మందులు అందజేత

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం ప్రభుత్వ ఆసుపత్రికి గాయాలపాలై వచ్చే రోగులకు అవసరమైన రూ.1,200 విలువ చేసే సర్జికల్ బ్లేడ్లు, హైడ్రోజన్ పెరాక్సైడ్‌లను భాజపా నాయకుడు శిఖరం కోటయ్య గురువారం ఎంఎన్‌వో సుబ్బారావుకు అందజేశారు. సీహెచ్‌వో ఝాన్సీరాణి, హెచ్ఎస్ ఎం.చిరంజీవి, హెచ్‌వీ ఉల్దారాణి, ఎన్.మురళి పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోండి

పర్చూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పాడి రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్యశిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నంబొట్లవారిపాలెం పశువైద్యశాల డాక్టర్ అరుణ సూచించారు. గురువారం జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో గ్రామంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. పశుబీమా పథకాన్ని రైతులకు వివరించారు. పశువులకు, జీవాలకు వైద్యపరీక్షలు చేసి నట్టల నివారణ మందులు తాగించారు. సర్పంచి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు నరేంద్ర పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వైద్య సిబ్బంది, నాయకులు

జాతీయ జట్టుకు ఎంపిక కావాలి

బాపట్ల, న్యూస్‌టుడే: అండర్-14 రాష్ట్ర క్రికెట్ జట్టుకు పట్టణంలోని ఇస్లాంపేటకు చెందిన అబ్దుల్ సాద్ ఉనైస్ ఎంపిక కావడం అభినందనీయమని అంజుమన్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రహీం జానీ అన్నారు. అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మసీదులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో యువ క్రికెట్ క్రీడాకారుడు అబ్దుల్ సాద్ ఉనైస్‌ను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆల్‌రౌండర్‌గా ప్రతిభ చూపి జాతీయ జట్టుకు ఎంపికై బాపట్లకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. కోచ్ సయ్యద్ అమీర్‌ను అభినందించారు.

చోవడాయి చేప.. జాలర్లకు మంచి ధర

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం హార్బర్ నుంచి వేటకు వెళ్తున్న జాలర్లకు ఇటీవల వేటలో వారికి అరుదుగా లభించే చోవడాయి చేపలు లభిస్తున్నాయి. వీటికి డిమాండ్ ఎక్కువగా ఉండటమేకాక ధర కూడా సంతృప్తికరంగా ఉండటంలో వారి శ్రమకు తగ్గ ఫలితం దక్కుతున్నట్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక్కో బోటుకు ఈ రకం చేపలు క్వింటా లభించటం కూడా గగనంగా ఉండేది. ప్రస్తుతం రెండు క్వింటాళ్లకు పైగా పడటంతో పాటు రూ.150 నుంచి రూ. 200 వరకు ధర పలకడం గిట్టుబాటుగా ఉంది. ఈ ప్రాంతం నుంచి రోజూ ఈ రకం చేపలను 2 టన్నులకు పైగా చెన్నై, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలకు తరలిస్తున్నారు.

విద్యార్థుల చదువుకు ఆప్తా చేయూత

చినగంజాం, న్యూస్‌టుడే: సోపిరాలకు చెందిన నరహరి శ్రీవెంకటేష్, పల్లపోలు శ్రీకాంత్‌లు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. వీరు ఆప్తా (అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్)లో సభ్యులుగా ఉన్నారు. తమ సొంతూరు సోపిరాలలోని ఆరుగురు ఇంటర్, ఇంజినీరింగ్ చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించారు. వారికి సాయం అందేలా ఆప్తా దృష్టికి తీసుకెళ్లగా రూ.76 వేల ఉపకార వేతనాలు మంజూరు చేశారు. ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న చెరుకూరి నాగవెంకటహరిణి, గంటా నాగహర్షితలు ఒక్కొక్కరికి రూ.18 వేలు, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పల్లపోలు శివకృష్ణ, తోటకూర అశ్వని, తుమ్మలపెంట సాయిలక్ష్మి, అళహరి హిమాల ఈశ్వరీలకు రూ.10 వేల చొప్పున చెక్కులను శ్రీవెంకటేష్ తల్లిదండ్రులు నరహరి శ్రీనివాసరావు, వెంకటేశ్వరమ్మలు గురువారం విద్యార్థులకు అందజేశారు. ఈ ఆరుగురికి డిగ్రీ, పీజీ వరకు ఉపకార వేతనాలు ఆప్తా తరపున అందజేస్తామని శ్రీవెంకటేష్, శ్రీకాంత్ తెలిపారు.



విద్యార్థులకు చెక్కులు అందజేస్తున్న శ్రీవెంకటేష్ తల్లిదండ్రులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరమ్మ

బాలికకు ఆర్థిక సాయం

పర్చూరు, న్యూస్‌టుడే: రోటరీక్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీభవన్‌లో దేవరపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని డి.అర్చన చదువుకు ఫీజు నిమిత్తం రూ.22 వేల నగదును గురువారం అందజేశారు. చిలకలూరిపేట నివాసి అలా ప్రవీణ్ తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఇది అందించినట్లు రోటరీక్లబ్ అధ్యక్షుడు టి.కృష్ణమోహన్ తెలిపారు.

అగ్నిప్రమాదంలో ఆస్తి నష్టం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఇంకొల్లులోని ఒక గృహంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలోని షేక్ ఇబ్రహీం కుటుంబం మూడో అంతస్తులో నివాసం ఉంటుంది. రాత్రి 8 గంటల సమయంలో కుటుంబ సభ్యులు కింది అంతస్తుకు వచ్చిన సమయంలో వారి గృహంలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. పరిసర గృహాలవారు వెళ్లి మంటలు అదుపు చేశారు. అప్పటికే గృహోపకరణాలు, దుస్తులు రూ.2 లక్షల నగదు అగ్నికి ఆహుతైనట్లు బాధితుడు ఇబ్రహీం తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

మార్టూరు, న్యూస్‌టుడే: మండలంలోని ద్రోణాదుల - నాగండ్ల రహదారిలో ఆటో మోపెడ్ ఢీకొన్న ప్రమాదంలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందినట్లు మార్టూరు పోలీసులు గురువారం తెలిపారు. ఇంకొల్లు మండలం గొల్లపాలేనికి చెందిన వీర్ల నాగేశ్వరరావు(73) టీవీఎస్ ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం ద్రోణాదుల వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టిందన్నారు. తీవ్ర గాయాలైన క్షతగాత్రుడిని గుంటూరు ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Ltd., Chirala branch issued the following notice to the general public.

My client intends to grant the loan to the applicant **(i) Ganta Venkatesh S/o. Sriramaiah (borrower) (2) Kotra Sambragjyam @ Ganta Sambrajyam W/o. Ganta-Venkatesh, R/o. Sopirala Village, Chinnaganjam Mandal, Bapatla District, A.P.** offered the following notice schedule property as a security of the Business Loan granted to the above said person and after scrutinasation of the documents pertaining to the notice schedule property by the way of registered mortgage as such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, disputes etc., shall be informed to my client or to me within 5 days from the date of notice otherwise later objections will not bind my client in this regards.

Schedule: Narasaraopet Registration District - Bapatla District -Bapatla Sub District - Bapatla Municipality - Old ward No. 2 - New Ward No. 2 - Locality No. 1 -Ramakrishnapuram - Nearest door no. 1-1-30 - West Bapatla Village Revenue Sy. No. 522/9 - an extent of Ac. 0-03 cents - 145.2 sq. yards = 121.96 sq. mts. - vacant house site out of Ac. 0-08 cents out of Ac. 1-02 cents bounded by:- **East :** Compound wall of Gera David Livingston **South :** 2 yards width road **West :** Remaining site and house of donors property **North :** 2 yards width road

Place : Chirala
Date : 22-01-2026

Sd/- G. Srinivasulu
Advocate, Chirala.

(c) eenadu

జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు
అలుపెరుగని పోరాట యోధుడు
అనితర సాధకుడు...
ఆంధ్రప్రదేశ్ పరిపాలకుడు
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లోక నాయకుడు,
మా మార్గ నిర్దేశకుడు, మా భావి నాయకుడు,
మా అభిమాన రాష్ట్ర మంత్రి వర్యులు
శ్రీ నారా లోకేష్‌బాబు గారికి
హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు
దామచర్ల సత్యనారాయణ (సత్య)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్, జోన్-I కో-ఆర్డినేటర్

(c) eenadu

ఈనాడు చిత్తూరు
శుక్రవారం జనవరి 23, 2026

వంతెన మూసి.. ప్రమాదాలకు దారి తెరిచి

చిత్తూరు నగర శివారులోని దొడ్డిపల్లి పైవంతెన వద్ద అండర్‌పాస్ నిర్మించారు. వర్షాకాలంలో ఇందులోకి నీరు చేరడంతో ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా మూసేశారు. విద్యార్థులతోపాటు దొడ్డిపల్లి, మురకంబట్టు ప్రాంతాల వాసులు ప్రమాదకరంగా పట్టాలు దాటుతూ.. లేదంటే జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారు.
– ఈనాడు, చిత్తూరు

వంతెనకు అడ్డుగా ముళ్లకంపలు

జాతీయ రహదారిపై విద్యార్థినులు

విద్యాశాఖలో డెప్యుటేషన్లు

నిబంధనలకు విరుద్ధంగా నియామకం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: మార్గదర్శకాలను పక్కనపెట్టి, పాలనాపరంగా ఉన్న వెసులుబాటును ఉపయోగించుకుని ఉమ్మడి జిల్లాలో విద్యాశాఖ, సమగ్ర శిక్షా కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎనిమిది మందిని డెప్యుటేషన్‌పై గురువారం రాత్రి నియమించారు. జిల్లా కార్యాలయాలకు పనిభారం అధికంగా ఉన్న సమయంలో ఇతర ప్రాంతాల నుంచి డెప్యుటేషన్‌పై ఒకరిద్దరిని నియమించేవారు. ఈసారి ఏకంగా జిల్లా కార్యాలయాల్లో పనిచేసే వారికి.. వారు కోరుకున్న ప్రాంతాల్లో నియమించడం సర్వత్రా విమర్శలకు దారితీసింది.

పనిభారంతో తీసుకున్నాం..
కార్యాలయాల్లో పని భారం అధికంగా ఉండటం వల్ల డెప్యుటేషన్‌పై సిబ్బందిని తీసుకున్నాం. ఇదంతా అంతర్గత సర్దుబాటు. ఇది తాత్కాలికం.
–రాజేంద్రప్రసాద్, డీఈవో

ఉమ్మడి జిల్లాలో ఎనిమిది మంది ఉద్యోగుల్లో ఎగువశ్రేణి సహాయకుల్లో నలుగురు, రికార్డు సహాయకులు ఇద్దరు, ముద్ర లేఖికులు, కార్యాలయ సహాయకుల్లో ఒకరికి డెప్యుటేషన్ ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం. వీరందరూ దీర్ఘకాలం ఒకేచోట పనిచేస్తున్నారని పూర్వ డీఈవో వరలక్ష్మి గతేడాది జులైలో బదిలీ చేశారు. వీరు అక్కడ విధులు చేపట్టి ఏడు నెలలు పూర్తికాకుండానే వారు కోరుకున్న ప్రాంతాలకు వెళ్లేందుకు భారీ మొత్తంలో నగదు ముట్టజెప్పారనే ప్రచారం జోరుగా సాగుతోంది. సమగ్ర శిక్షా, కార్వేటినగరం డైట్ కళాశాల, సత్యవేడు తదితర ప్రాంతాల నుంచి ఒకరు చొప్పున డెప్యుటేషన్‌పై తిరుపతి, చిత్తూరు తదితర ప్రాంతాలకు బదిలీ కావడం చర్చనీయాంశమైంది.

రంకెలేసిన కోడెగిత్తలు

రామకుప్పం, న్యూస్‌టుడే: రామకుప్పం మండలం వీర్ణమలలో గురువారం ఎద్దుల పండగ అట్టహాసంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ దేవరెద్దుతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి తీసుకొచ్చిన ఎద్దులను బరిలో పరుగులు పెట్టించారు. వాటిని నిలువరించేందుకు యువకులు యత్నించారు. ఈ క్రమంలో పలువురు యువకులకు స్వల్పంగా గాయపడ్డారు.

కోడెలను నిలువరిస్తున్న యువకులు

ఇదీ వరుస..

పూతలపట్టు మండలం బండపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద రైతులు ఉదయమే ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాత జిరాక్సులను ఇలా వరుసలో పెట్టారు. ఉన్నవారు తీసుకుంటుండగా మిగిలిన వారు పనులకు వెళ్లి వచ్చి సాయంత్రం వేళ ఆ పేపర్ల వరుస క్రమంలోనే నిలబడి యూరియా తీసుకెళ్తున్నారు.
– ఈనాడు, చిత్తూరు

జాతీయ రహదారులు 12.. ట్రామా కేర్ కేంద్రాలు 0

ప్రమాదం జరిగితే ప్రాణాలు వదులుకోవాల్సిందే

ఈనాడు– చిత్తూరు, తిరుపతి: ఉమ్మడి జిల్లాలో 12 జాతీయ రహదారులున్నాయి. నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. అయినా ఒక్క ట్రామా కేర్ కేంద్రం లేకపోవడం గమనార్హం. ప్రమాదం జరిగిన వెంటనే ఈ కేంద్రానికి తీసుకెళ్తే ప్రాణాలు కాపాడొచ్చు. అయినా వీటి ఏర్పాటుపై చొరవ చూపకపోవడం విమర్శలకు తావిస్తోంది.

గతంలో బంగారుపాళ్యం మండలం మొగిలిఘాట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు

ఉంటే ఉపయోగమేంటంటే?
జాతీయ రహదారుల పక్కన ఉన్న ఆసుపత్రుల్లో లేదా సమీపంలో ట్రామా కేర్ కేంద్రాలు ఉండాలని గతంలోనే కేంద్రం స్పష్టం చేసింది. భవన నిర్మాణం, వైద్య పరికరాల కొనుగోలుకు అవసరమైన నిధులను కేంద్రం కొంతవరకు ఇస్తుంది. ఇవి అందుబాటులోకి వస్తే ఆర్థో, ఎనస్థీషియా, జనరల్ సర్జన్, న్యూరో సర్జన్, ప్లాస్టిక్ సర్జన్, రేడియాలజిస్ట్ వంటి వైద్య నిపుణులు ఉంటారు. సీటీ స్కాన్, అల్ట్రా సౌండ్ స్కాన్, బ్లడ్ బ్యాంకు తదితర సదుపాయాలు ఉంటాయి.

దైవ దర్శనానికి వచ్చి దివ్యాంగులుగా
దైవ దర్శనానికి వస్తూ ప్రమాదాల బారిన పడుతున్న వారిలో కర్ణాటక, తమిళనాడుకు చెందిన వారూ ఉంటున్నారు. నిద్ర మత్తులో వాహనం డివైడర్ దాటడం, ఓవర్‌టేక్‌లో అధిక వేగంతో మరో వాహనాన్ని ఢీ కొడుతోన్న సందర్భంలో ఐదుగురు ఉంటే కనీసం ముగ్గురు గాయాలపాలవుతున్నారు. వీరికి నామమాత్రంగా చికిత్స అందించి కుటుంబసభ్యులు వచ్చిన తర్వాత మెరుగైన చికిత్సకు సొంత రాష్ట్రాలకు తీసుకెళుతున్నారు. ట్రామా కేర్ కేంద్రాల్లోని నిపుణులైన వైద్యులకు వీటిపై సంపూర్ణ అవగాహన ఉంటుంది. ఫలితంగా

ఏటా 1,560 మంది మరణిస్తున్నా
- తిరుపతి జిల్లాలో ఏడు, చిత్తూరు జిల్లాలో ఐదు జాతీయ రహదారులున్నాయి.
- నెలలో పాదచారులు, వాహనదారులు కలిపి సరాసరిన 55 మంది వరకు మరణిస్తున్నారు. ఈ లెక్కన ఏడాదిలో సుమారు 660 మంది ప్రాణాలు విడుస్తున్నారు.
- క్షతగాత్రుల సంఖ్య 1,480 వరకు ఉంటోంది. ఇందులో శాశ్వత వైకల్యం బారిన పడే వారి శాతం 8- 10 శాతం.

ప్రతిపాదనలతో సరి
గతంలో చిత్తూరు జిల్లా వైద్యశాలకు ట్రామా కేర్ కేంద్రం మంజూరైనా నెల్లూరులోని ప్రజాప్రతినిధులు అక్కడికి మళ్లించుకున్నారు. నగరి, పలమనేరు, కుప్పం ప్రాంతీయ ఆసుపత్రుల్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినా ఆమోదం లభించలేదు. కొంతకాలం క్రితం బంగారుపాళ్యంలో పరిశీలించినా దానికీ మోక్షం కలగలేదు. తిరుపతి జిల్లాలో అసలు ప్రతిపాదనలే చేయకపోవడం గమనార్హం. రెండు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు చొరవ తీసుకుంటేనే ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటు సాధ్యమవుతుంది.

ఒక్కరోజులో చుట్టేద్దాం..

తిరుపతిలో పర్యాటకశాఖ ప్రత్యేక ప్యాకేజీలు

వివిధ ప్రాంతాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులు చుట్టుపక్కల ప్రాంతాలను ఒక్క రోజులో చుట్టిరావడానికి ఎక్కువగా ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తుంటారు. కొందరికి ఏయే ప్రదేశాలు చుట్టిరావాలో అవగాహన ఉండదు. అందుకే ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, తితిదే సంయుక్తంగా పలు స్థానికాలయాలను సందర్శనకు ప్రత్యేక పర్యాటకశాఖ ప్యాకేజీ టూర్‌లు అమలు చేస్తోంది. తిరుపతి పరిసర ప్రాంతాల్లోని ప్రముఖ ఆలయాలను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తోంది.
– న్యూస్‌టుడే, తిరుపతి(నగరపాలిక).

ప్రయోజనాలు..
- ఆలయాల దర్శన వేళల్లో స్పష్టత. వేచిచూడాల్సిన అవసరం లేకుండా నేరుగా దర్శనం.
- ఆలయాల చరిత్రను తెలిపేందుకు బస్సుల్లో గైడ్ ఉంటారు.
- తక్కువ ఖర్చుతో అన్ని ప్రముఖ ఆలయాల సందర్శన.
- ఎక్కువ మంది వెళ్లాలనుకుంటే ప్రత్యేక వాహనాలు, కోరుకున్న ప్రాంతం నుంచి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటారు.

స్థానికేతర కోవెలలు..
కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, నాగలాపురం శ్రీ వేదనారాయణస్వామి ఆలయం, నారాయణవనంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, నగరిలోని శ్రీ కరియ మాణిక్య స్వామి ఆలయం, బుగ్గలోని అన్నపూర్ణసమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, సురుటుపల్లెలోని శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయం సందర్శించి తిరుపతికి చేరుకోవచ్చు.

టూరిజం బస్సులో బయలుదేరుతున్న యాత్రికులు

సమయం: ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు బస్సులు ఉంటాయి. **టికెట్ ధర:** రూ. 550

స్థానిక ఆలయాలు
తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, తొండవాడ అగస్త్యేశ్వర స్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం, తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయం, వకుళా మాత ఆలయం, గోవిందరాజస్వామి ఆలయం వద్ద బస్సు నుంచి దింపుతారు.

సమయం: ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 వరకు బస్సులు ఉంటాయి.
టికెట్ ధర: రూ. 250.

- స్థానికాలయాల ప్యాకేజీతో పాటు శ్రీకాళహస్తికి రూ. 450, కాణిపాకం సందర్శనకు రూ. 550 వసూలు చేస్తారు.
- తిరువణ్ణామలై, వేలూరు గోల్డెన్ టెంపుల్, కాణిపాకం ఆలయాల సందర్శనకు ఏసీ బస్సుకు రూ. 1200 వసూలు చేస్తారు.

శ్రీకాళహస్తి టూర్
తిరుపతిలో ఉదయం 9 గంటలకు బయలుదేరి తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, వికృతమాలలోని సంతాన సంపద వేంకటేశ్వర స్వామి ఆలయం, గుడిమల్లంలోని శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయం, తొండమనాడులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుపతిలోని కపిలేశ్వర స్వామి ఆలయం సందర్శించవచ్చు.
టికెట్ ధర: నాన్ ఏసీ బస్‌లో ఒకరికి రూ. 450.

బస్సులు ఎక్కడుంటాయి..?
బస్సులు తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం యాత్రికుల వసతి సముదాయాలలో అందుబాటులో ఉంటాయి. అక్కడి పర్యాటకశాఖ సమాచార, రిజర్వేషన్ కార్యాలయాల్లో ప్యాకేజీల సమాచారం పొందవచ్చు.
వివరాలకు: 9848007033, 0877- 2289123

శైశవాలు

తల్లిపొత్తిళ్లలో ఆరోగ్యంగా ఒదిగి.. ఎదగాల్సిన చిన్నారులు పురిటిలోనే కన్నుమూస్తున్నారు. వీటిపై నెలనెలా యంత్రాంగం సమీక్షలు చేస్తున్నా ప్రయోజనం ఉండటం లేదు. గతేడాది 127 మంది శిశువులు మృతి చెందారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

జిల్లాలో ఆందోళనకరంగా శిశు మరణాలు

పోషకాహారలోపమూ కారణమే
గర్భిణుల్లో పోషకాహార లోపమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. చాలా మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది హై-రిస్కు కేసులను గుర్తించకపోవడంతో నెలలు నిండని శిశువుల జననం, పుట్టిన వెంటనే బిడ్డ వివిధ అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి కనిపిస్తోంది. నిజానికి మహిళ గర్భం దాల్చిన నుంచి ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సి ఉన్నా.. చాలామంది ఒకటి, రెండుసార్లు ఆసుపత్రులకు వస్తున్నారు.

మహిళ గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవించేంత వరకు అనేక వ్యవస్థల పర్యవేక్షణ ఉంటుంది. వైద్య సేవల నుంచి పౌష్టికాహారం వరకూ ప్రభుత్వమే అందిస్తోంది. అయినా జిల్లాలో శిశు మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి.
– న్యూస్‌టుడే, చిత్తూరు (వైద్యవిభాగం):

గతేడాది జిల్లాలో మరణాలు ఇలా

ఏప్రిల్	మే	జూన్	జులై	ఆగస్టు	సెప్టెంబరు	అక్టోబరు	నవంబరు	డిసెంబరు
13	12	4	16	10	19	20	21	12

అంతటా.. నిర్లక్ష్యం
ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించి మాతాశిశు మరణాలను తగ్గించడానికి అధికారులు కృషి చేయాల్సి ఉంది. వీటిపై ఏఎన్‌ఎంలు, ఆశా సిబ్బంది క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం లేదు. మారుమూల గ్రామాల్లో ఇప్పటికీ ఇళ్లలో ప్రసవాలు జరుగుతున్నాయి. పీహెచ్‌సీల్లో ప్రసవాలు చేయాల్సి ఉన్నా ఆ దిశగా వైద్యులు, సదుపాయాలు సమకూర్చడంలో విఫలమవుతున్నారు. కొన్ని సందర్భాల్లో పుట్టిన 24 గంటల్లో బిడ్డకు అందించాల్సిన వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వక మరణాలు సంభవిస్తున్నాయి.

సమీక్షిస్తున్నాం..
శిశు మరణాలు తగ్గించడానికి ప్రతి నెలా సమీక్షలు నిర్వహించి లోటుపాట్లను గుర్తిస్తున్నాం. అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. – సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి

రూ.6.26 కోట్లు మంజూరు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం పురపాలిక పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి కడాకు రూ. 6,26,41,784 నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పీయూష్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కుప్పం పుర పరిధిలో 9 పనులకు రూ. 92. 20 కోట్లు మంజూరు కాగా ఇందులో.. కుప్పం సుందరీకరణకు రూ. 55,71,366, ఎన్టీఆర్ క్రీడా మైదానానికి రూ. 5,70,70,418లను మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జిల్లాకు 560 టన్నుల యూరియా

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: రబీ అవసరాలకు గురువారం జిల్లాకు 560 టన్నుల యూరియా చేరిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు. ప్రస్తుతం సుమారు 2,010 టన్నుల యూరియా నిల్వ ఉందని, రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉంచామని చెప్పారు.

రుయాలో కాగిత రహిత వైద్యసేవలు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రుయాలో రోగి ఆస్పత్రికి వచ్చినప్పటి నుంచి డిశ్చార్జ్ అయ్యేవరకు ఏఐ ఆధారిత సాంకేతిక సహకారంతో కాగిత రహిత వైద్య సేవలు అందించనున్నట్లు ఎన్‌ఐసీ ఐటీ విభాగం డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం ఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియంలో ఏవో జయకృష్ణ, డేటా అనలిస్టు శేషుబాబుతో కలసి నెక్స్ట్‌జెన్‌పై అవగాహన కల్పించారు.

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా‌నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

జేఈఈ మెయిన్‌కు 2,068 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్ సెషన్ వన్ పరీక్షలు గురువారం రెండోరోజు కొనసాగాయి. జూపార్కు రోడ్డులోని అయాన్ డిజిటల్ కేంద్రం, రేణిగుంట రోడ్డులోని చదలవాడ ఇంజినీరింగ్ కళాశాలలోని కేంద్రాల్లో 2,108 మంది విద్యార్థులకుగాను 2,068 మంది విద్యార్థులు హాజరైనట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తిరుపతి సమన్వయకర్త టి.కైలాసనాథ్ తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జీఎస్‌టీ 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

గురుకులం పిలుస్తోంది

- 5వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాలు పేద విద్యార్థుల పాలిట ఆశా కిరణాలు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకోవడానికి ఆర్థిక స్తోమత, సౌకర్యాలు లేని నిరుపేదలు గురుకులాల వైపు మొగ్గు చూపుతారు. ఇక్కడ సీటు సాధిస్తే భవిష్యత్తు బంగారంగా మారుతుందని వారి అభిప్రాయం. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నత ప్రమాణాలతో ఇక్కడ విద్యాబోధన అందిస్తుంటారు. విద్యార్థులకు బోధనతో పాటు ఉచితంగా పుస్తకాలు, ఏకరూప దుస్తులు, వసతి, పౌష్టికాహారంతో పాటు అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. మెరుగైన విద్య, పూర్తిస్థాయి వసతులు ఉండటంతో ఏటా వీటిల్లో ప్రవేశాలకు పోటీ ఉంటుంది.
- న్యూస్‌టుడే, చిత్తూరు (జిల్లా పంచాయతీ) కంభంవారిపల్లి

- అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, విద్యా ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నంబరుతో వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు సంబంధిత గురుకుల పాఠశాలల అధ్యాపకులను సంప్రదించాలి.

సీట్ల భర్తీ ఇలా..
- ఈ ఏడాది (2026-27) విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో నూతన ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఫిబ్రవరి 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెపుతున్నారు. కొన్నింటిలో 6, 7, 8, 9 తరగతుల్లో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయి. అర్హులైన విద్యార్థులు ఆ సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఎంపీసీ 40, బైపీసీలో 40 సీట్లు ఉన్నాయి. 5వ తరగతిలో ఒక్కో పాఠశాలలో 80 సీట్లు ఉన్నాయి. జిల్లాలో బాలికల కోసం చిత్తూరు, పలమనేరు, కుప్పం, జి.డి.నెల్లూరు, బాలుర కోసం రామకుప్పం, పూతలపట్టు, విజలాపురంలో గురుకులాలు ఉన్నాయి.

వయసు
5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు పదకొండు సంవత్సరాల లోపుండాలి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం నాటికి 17 సంవత్సరాలు మించకూడదు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. లక్షకు మించరాదు.

విద్యార్హతలు
5వ తరగతిలో ప్రవేశాలకు ప్రభుత్వ, ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో 4వ తరగతి పూర్తి చేసి ఉండాలి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

అశ్రునివాళి

జననం: 04.01.1943
కీ॥శే॥ రాయ శాంతమ్మ గారు
మరణం: 22.01.2026
(W/o.రాయ వాసుదేవనాయుడు, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈ.ఓ (టిటిడి))
మంచి మనసుకు ప్రతిరూపం... మమతానురాగాల మణిదీపం... మరువలేము నీ రూపం...
ఆత్మీయతను పంచిన అమృతమూర్తి... మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటిదీపం
శ్రీమతి రాయ శాంతమ్మ గారు 22.01.2026 గురువారం స్వర్గస్తులైనారు.
అంత్యక్రియలు: 23.01.2026వ తేది శుక్రవారం మ.2.00గం॥లకు
తిరుపతి జిల్లా, పాకాల మండలంలోని మా స్వగ్రామం స్వర్ణ చినగోర్పాడు నందు జరుగును.
శోకతప్త హృదయాలతో...
కుమారుడు: డా॥ రాయ చంద్రశేఖర్‌నాయుడు
కుమార్తె: బొబ్బా వనజ మరియు కుటుంబసభ్యులు

(c) eenadu

ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ విజేతలు సీకాం, శ్రీవిద్య జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత శ్రీవిద్య జూనియర్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ఏజీఎం పాటిల్ సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్

EENADU SPORTS LEAGUE 2025

151 పరుగుల తేడాతో సీకాం (తిరుపతి) గెలుపు

అనంతపురం (క్రీడలు), న్యూస్‌టుడే: పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంగా మారడంతో పరుగుల వరద పారింది. సీనియర్ విభాగంలో శశాంక్ శ్రీవాత్సవ్ (138), జూనియర్ విభాగంలో సాయిసాకేత్ (135) శతకాల మోత మోగించారు. సీనియర్ విభాగంలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల ఈఎస్ఎల్-2025 ఛాంపియన్లుగా అవతరించాయి. ధనిక్ భారత్ విద్యాసంస్థల సమర్పణలో గురువారం రాయలసీమ క్రికెట్ మైదానంలో జరిగిన ఈఎస్ఎల్ క్రికెట్ ప్రాంతీయస్థాయి ఫైనల్ పోటీలు ఏకపక్షంగా ముగిశాయి. ఉదయం జూనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు 140 పరుగుల భారీ తేడాతో తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టుపై సునాయసంగా గెలిచింది. టాస్ గెలిచిన సీకాం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు సాయిసాకేత్ (135; 62 బంతుల్లో 12×4, 8×6) శతకంతో కదంతొక్కడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 249 పరుగుల భారీస్కోరు సాధించింది. మరో బ్యాటరు నాగ కుళ్లాయప్ప (34) చివర్లో చెలరేగాడు. భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టు 15.5 ఓవర్లలోనే 109 పరుగులకే కుప్పకూలింది. కిశోర్ మూడు వికెట్లు, ఎ.నాగకుళ్లాయప్ప, కె.అనాస్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి జట్టు పతనాన్ని శాసించారు.

మధ్యాహ్నం సీనియర్ విభాగంలో జరిగిన పోటీలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల జట్టు కలికిరి సీకాం డిగ్రీ కళాశాల జట్టును 151 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన తిరుపతి జట్టు శశాంక్ శ్రీవాత్సవ్ (138; 13×4, 10×6) శివమెత్తడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 247 పరుగుల భారీస్కోరు చేసింది. తొలి ఓవర్ నుంచే స్కోరుబోర్డు పరుగులెత్తించారు. అనంతరం భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కలికిరి జట్టు 16.3 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. అనూష్‌రెడ్డి అద్భుతమైన బౌలింగ్‌తో 4 వికెట్లు పడగొట్టాడు. మూడు రోజులుగా జరిగిన ప్రాంతీయ పోటీలు గురువారంతో ముగిశాయి. విజేతలు, రన్నర్స్‌గా నిలిచిన వారికి జేఎన్‌టీయూ ఉపకులపతి హెచ్.సుదర్శన్ రావు, ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథ రెడ్డి, 'ఈనాడు' యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

విద్యార్థులు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ (అనంతపురం) ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలంటే పరీక్షల్లో సాధించే మార్కులు కొలమానం కాదని అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు, యోగాకు జేఎన్‌టీయూ పరిధిలో సముచిత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రతిభ చూపిన వారికి కొన్ని మార్కులు కూడా కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభ పాటవాలు వెలికితీయడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 పర్యాయాలు క్రికెట్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ కొవిడ్‌కు ముందు ఈఎస్ఎల్ క్రికెట్ పోటీల్లో 1600 జట్లు పాల్గొనడంతో గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు చేసుకున్నాయని వెల్లడించారు. ప్రతి జట్టు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్ జి.రాము, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సీకాం కళాశాల కరస్పాండెంట్ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్స్ విభాగంలో విజేత సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి) జట్టుకు ట్రోఫీని బహూకరిస్తూ..

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE www.mits.ac.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు ఛాంపియన్ క్లబ్

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

సాయిసాకేత్ (135 పరుగులు)

శశాంక్ శ్రీవాత్సవ్ (138 పరుగులు)

జూనియర్స్ విభాగంలో సీకాం జూనియర్ కళాశాల (తిరుపతి) జట్టుకు రన్నర్ ట్రోఫీని అందిస్తూ..

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టుకు రన్నర్ ట్రోఫీని ప్రదానం చేస్తూ..

స్వచ్ఛ కుప్పం.. లక్ష్యంలో అలసత్వం..!

గుడుపల్లె, న్యూస్‌టుడే: అధికారుల అలసత్వం కారణంగా 'స్వచ్ఛ కుప్పం' లక్ష్యం కుంటుపడుతోంది. పల్లెల్లో మురుగు నీటి నిల్వలు లేకుండా స్వచ్ఛ గ్రామాలుగా చూడాలనే సీఎం చంద్రబాబు ఆశయం ఆచరణలో తీవ్రజాప్యం కొనసాగుతోంది. నియోజకవర్గంలోని గ్రామాల్లో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.110 కోట్లు మంజూరు చేసి ఏడాది కావస్తున్నా పనులు ఇంకా ప్రారంభం కాకపోవడం గమనార్హం.

వీధుల్లో మురుగు కన్పించకుండా.. : నియోజకవర్గంలోని గ్రామాల్లోని వీధుల్లో ఎక్కడా మురుగు నీరు కన్పించకుండా అండర్ డ్రైనేజీ కాలువల నిర్మాణానికి అధికారులు పనులు చేపట్టేందుకు నిధులు కోరుతూ ఏడాదిన్నర కిందట ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతో రూ.110 కోట్లు మంజూరు చేశారు. అయితే నేటికీ పనులు ప్రారంభించకపోవడంతో గ్రామాల్లో వీధులు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పురుషోత్తంను వివరణ కోరగా... టెండర్ల ప్రక్రియ పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

గుడుపల్లె మండలం పెద్దగొల్లపల్లెలో కాలువ పరిస్థితి

మహా సరస్వతి యాగం ఏర్పాట్ల పరిశీలన

కాణిపాకం, న్యూస్‌టుడే: వసంత పంచమిని పురస్కరించుకుని పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధించేందుకు శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో శుక్రవారం ఆస్థాన మండపంలో నిర్వహించే 'శ్రీ మహా సరస్వతి యాగం' ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈవో పెంచల కిశోర్ గురువారం పరిశీలించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వచ్చే విద్యార్థులు, భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న ఈవో పెంచల కిశోర్, ఛైర్మన్ మణినాయుడు

పుత్తూరు వైద్యుడికి అరుదైన గౌరవం

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన చిన్నపిల్లల వైద్యుడు ఆర్ముగానికి అరుదైన గౌరవం దక్కింది. కోల్‌కతాలో జరిగిన కార్యక్రమంలో ఈనెల 17న ఐఏపీ (ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్) సోషల్ అచీవ్‌మెంట్ అవార్డును ఆ సంఘం అధ్యక్షుడు నీలం మోహన్, ప్రధాన కార్యదర్శి రుచిరా మహేశ్వరి నుంచి అందుకున్నారు. చిన్నపిల్లల్లో వచ్చే అరుదైన వ్యాధులకు చికిత్స అందించడం, వైద్య కళాశాలల్లో దీనిపై లెక్చర్ ఇవ్వడం, సామాజిక బాధ్యతగా వైద్యశిబిరాల్లో పాల్గొనడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డులు అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా పుత్తూరు నడక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, సంఘం సభ్యులు, కేకేసీ విద్యా సంస్థల ఛైర్మన్ కుప్పయ్యశెట్టి, ఉపాధ్యక్షుడు నరసింహారావు డాక్టర్ ఆర్ముగానికి అభినందనలు తెలియజేశారు.

అవార్డు అందుకుంటున్న ఆర్ముగం

ప్రకృతి సేద్యాన్ని విస్తరించండి

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: ప్రకృతి సేద్యం విస్తరణకు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి ఆదేశించారు. స్థానిక జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో రెండో రోజు గురువారం ఐసీఆర్‌పీలకు శిక్షణ జరిగింది. క్లస్టర్ స్థాయిలో ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన కల్పించి విస్తరించాలన్నారు. డీపీఎం శివశంకర్, ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

ద్రవిడలో నేటి నుంచి జాతీయ సదస్సు

కుప్పం (గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో వికసిత్ భారత్-2047 సాకారం చేయడంలో విశ్వవిద్యాలయ గ్రంథాలయాల పాత్ర అనే అంశంపై శుక్ర, శనివారాల్లో రెండు రోజులపాటు జాతీయ సదస్సు జరుగుతుందని పీఆర్వో గణేష్‌మూర్తి గురువారం తెలిపారు.

'దళితుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు'

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: దళితులపై దాడులు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ అన్నారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పల్నాడు జిల్లా పిన్నెల్లిలో పోలీసుల నిర్లక్ష్యంతోనే సాల్మన్ హత్య జరిగిందని, సీఎం చంద్రబాబు కుట్రతోనే ఆయన్ను చంపారని వైకాపా నాయకులు విమర్శలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యపై రాజకీయం చేస్తూ దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. వైకాపా పాలనలో దళితులపై జరిగిన అరాచకాలు, నరమేధాన్ని ప్రజలు మరిచిపోలేదని, 220 మంది దళితులను దారుణంగా చంపి, 637 మంది దళిత మహిళలపై అత్యాచారాలు చేశారని, 11 వేల ఎకరాల సాగు భూములు లాక్కున్నారన్నారు.

'పొర్లు దండాలు పెట్టినా జగన్‌ను ప్రజలు నమ్మరు'

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా జగన్‌ను.. ప్రజలు నమ్మరని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాదయాత్ర పేరుతో గ్రామాల్లోకి వెళ్తే ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఉందని, కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అన్న క్యాంటీన్లు, ఉద్యోగాల జాతర, పెట్టుబడుల వెల్లువ, పింఛన్లతో ప్రజలు ఆనందంగా ఉంటే.. పాదయాత్ర చేస్తా, తీర్థయాత్ర చేస్తానంటూ ప్రజలను మభ్యపెట్టడానికి జగన్ కొత్త డ్రామాకు తెర తీశాడని విమర్శించారు. తెదేపా జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, జిల్లా కార్యదర్శి ధరణీప్రకాష్ పాల్గొన్నారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : పుత్తూరు

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిస్టరు కాబడి వారి **రిజిస్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు సమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: పుత్తూరు**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్), పుత్తూరు శాఖ యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరించబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) ఎం.చిన్ని భర్త ఎన్.మోహన్‌రాం, నివాసం: డి.నెం.4-37, పచ్చికాపల్లం రోడ్డు, కార్వేటినగరం, చిత్తూరు జిల్లా - 517582
2) ఎన్.మోహన్‌రాం, తండ్రి కందప్పరెడ్డి నివాసం: డి.నెం.2-31, బౌండ్ వీధి, కార్వేటినగరం, చిత్తూరు జిల్లా - 517582
3) పి.సుబ్రమణ్యం, తండ్రి మాయాండి రెడ్డి, నివాసం: డి.నెం.1-18, శివాలయం వీధి, కార్వేటినగరం, చిత్తూరు జిల్లా - 517582

ఎన్‌పిఏ తేది: 31.03.2017 డిమాండ్ నోటీసు తేది: 01.10.20252
ఋణ మొత్తం రూ.10,00,000 (పది లక్షల రూపాయలు మాత్రమే)
రుణఅగ్రిమెంట్ నెం. PUTTRTF1508280002;
బకాయి అమౌంట్: రూ.34,09,098/- (ముప్పై నాలుగు లక్షల తొమ్మిది వేల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు
చిత్తూరు జిల్లా శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటినగరం సబ్ జిల్లా, కార్వేటినగరం మండలం, నెం.74, కార్వేటినగరం గ్రూపు, కార్వేటినగరం టౌన్, వార్డునెం.2 బౌండ్ వీధి, సర్వేనెం.312/2లోని డి.నెం.2/85 గల ఇల్లు. హద్దులు: తూర్పు: రామయ్య ఖాళీ స్థలం మరియు ఇల్లు, పడమర: బౌండ్ వీధి, ఉత్తరం: రామయ్య ఇల్లు మరియు బావి, దక్షిణం: ఎన్.నాగయ్య ఇంటికి వెళ్ళు భూమి, ఈహద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 20గజాలు లేదా 18.288 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 12గజాలు లేదా 10.972 మీ. వెరశి 240 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల బిల్డింగ్‌కు కొలతలు తూర్పు నుండి పడమర: 10 1/2 అ. లేదా 3.200 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 36అ. లేదా 10.972 మీ. వెరశి 378 చ.అ.ల ఇల్లు వాటికి అపర్చియుండు ఫిక్చర్లు మరియు అ సుబంధ స్థలంతో సహా.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)సు అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీన పరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13)ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

ప్రదేశం: పుత్తూరు
తేది: 22.01.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చిత్తూరు కలెక్టరేట్ : ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎస్ఎంఈ ఏడీ వీరయ్య కోరారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో గురువారం పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకం ద్వారా 18 రకాల చేతివృత్తిదారులకు రుణ సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. డీఐసీ ఏడీ వెంకటరెడ్డి, పీఎంవీకే జిల్లా సమన్వయకర్త గాంధీరెడ్డి, సీఎస్‌సీ జిల్లా మేనేజర్ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీ వీరయ్య

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం గోపీనాథరెడ్డి గురువారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హాకీ అండర్-17 బాలుర, బాలికల రాష్ట్ర జట్టుకు పదో తరగతికి చెందిన ఓ.మోషిత్, జి.నీలిమ ఎంపికయ్యారన్నారు. ఝార్ఖండ్ రాష్ట్రం రాంచిలో ఈ నెల 27 నుంచి 31 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని చెప్పారు. ఫెన్సింగ్ గేమ్ అండర్-19కు పదో తరగతికి చెందిన పి.లిఖిత ఎంపికయ్యారన్నారు. మణిపూర్‌లో ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఓ.మోషిత్

జి.నీలిమ

పి.లిఖిత

బాలికలను వేధించిన యువకులపై కేసు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: ఎస్ఎస్‌కొండ సమీప మార్గంలో బుధవారం రాత్రి వెళ్తున్న పాఠశాల బాలికలను వేధించి, ఓ వ్యక్తిపై దాడిచేసిన ఆరుగురు యువకులపై కేసు నమోదు చేశామని సీఐ నిత్యబాబు గురువారం తెలిపారు. తుషార్‌యాదవ్, నాగేంద్రబాబు, కార్తీక్, ఢిల్లీరెడ్డి, తారక్, హరీష్‌ను నిందితులుగా గుర్తించామన్నారు. ఘటన సమయంలో వీరు మద్యం మత్తులో ఉన్నందున, వైద్య పరీక్షల నిమిత్తం చిత్తూరు ఆస్పత్రికి తరలించామని పేర్కొన్నారు.

నగరిలో ట్రాఫిక్ మళ్లింపు: డీఎస్పీ

నగరి: పట్టణంలో ఈ నెల 24 శనివారం సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ట్రాఫిక్ మళ్లించనున్నామని డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ గురువారం రాత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరుత్తణి నుంచి తిరుపతి వెళ్లే భారీ వాహనాలను నాగలాపురం జంక్షన్ నుంచి నగరి దేశమ్మ గుడి మీదుగా నిండ్ర షుగర్ ఫ్యాక్టరీ వద్ద పుత్తూరు హైవే రోడ్డుకు మళ్లించామని చెప్పారు. తిరుపతి నుంచి తిరుత్తణి వెళ్లే భారీ వాహనాలను పుత్తూరు, నారాయణవనం, నిండ్ర షుగర్ ఫ్యాక్టరీ మీదుగా నగరి నుంచి తిరుత్తణి వైపు వెళ్లేలా చర్యలు చేపట్టామని, వాహనదారులు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ కోరారు.

చారిత్రక మండపాన్ని కాపాడుకుందాం

నగరి, న్యూస్‌టుడే: చారిత్రక మండపాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యతని మాజీ మంత్రి రోజా పేర్కొన్నారు. నగరిలోని కొండచుట్టు మండపం కూల్చరాదని, మాజీమంత్రి రోజా.. చెంగమ నాయనం ట్రస్టు ద్వారా హైకోర్టులో రిట్ పిటిషన్ వేయించి స్టే తెచ్చారు. ఈ సందర్భంగా ఆమెను గురువారం మండప నిర్వాహకులు, వైకాపా నాయకులు సత్కరించారు.

సీఎం పర్యటనకు పక్కా ఏర్పాట్లు

పుత్తూరు, నగరి, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు పర్యటించే ప్రదేశాల్లో పక్కాగా భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. సీఎం పర్యటన ఏర్పాట్లు.. తీసుకున్న చర్యలు.. తదితర అంశాలపై నగరి తహసీల్దార్ కార్యాలయంలో. . జిల్లా అధికారులతో గురువారం సమావేశమయ్యారు. బహిరంగ సభ వద్ద వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో సీఎం ప్రత్యక్షంగా మాట్లాడతారని, జిల్లాలో వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి జిల్లా అభివృద్ధిపై సమగ్ర వివరాలతో ఛాయా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఎస్పీ తుషార్ డూడి భద్రతా చార్యలపై దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త వెంకటేశ్వర్లు, శిక్షణ కలెక్టర్ నరేంద్ర పాడల్, ఆర్డీవో అనుపమ, డీఎస్పీ అజీజ్‌తో కలిసి అన్ని ప్రాంతాలను పరిశీలించారు. వారి వెంట తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య ఉన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లుతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరెండర్

వడమాలపేట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజిత్ నాయక్‌ను బుధవారం డీఐఈవో రంజిత్ బాషా.. కడప ఆర్జేడీకి సరెండర్ చేశారు. బాధ్యతలు చేపట్టిన తొలిరోజే అధ్యాపకులతో దురుసుగా వ్యవహరించడంతో తాము విధులు నిర్వర్తించలేమని అధ్యాపకులు డీఐఈవోకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన్ను ఆర్జేడీకి సరెండర్ చేశారు.

ఇస్తేమాకు నిధులు ఇవ్వడం హర్షణీయం

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కడపలో మూడ్రోజులపాటు నిర్వహించనున్న ఇస్తేమాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.25 కోట్లు ఇవ్వడం హర్షణీయమని ముస్లిం మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయ ప్రజాదర్బార్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు, మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే జగన్మోహన్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అత్తు, కాలేషా, అబుల్, జిలానీ, రఫీ, మూస, సిరాజ్ పాల్గొన్నారు.

17,035 పశువులకు వైద్య సేవలు

చిత్తూరు(వ్యవసాయం): జిల్లాలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు మంచి స్పందన లభిస్తోందని పశుసంవర్ధక శాఖ జేడీ ఉమా మహేశ్వరి తెలిపారు. గురువారం 78 గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 3,872 పశువులకు వైద్యచికిత్స అందించామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 17,035 పశువులకు సేవలందించి 11,381 మంది పాడి రైతులకు లబ్ధి చేకూర్చామని చెప్పారు. ప్రోత్సాహక పథకాలు, నూతన పశుపోషణ పద్ధతులపై పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

పనిరోజులు తగ్గించాలని ఉద్యోగుల నిరసన

చిత్తూరు నగరం : బ్యాంకుల పనిరోజులు తగ్గించాలని కోరుతూ స్థానిక గాంధీ విగ్రహ కూడలిలో వివిధ బ్యాంకుల ఉద్యోగులు గురువారం నిరసన తెలియజేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ నేతలు మాట్లాడుతూ బ్యాంకులు వారంలో ఐదురోజులు పనిచేసేలా ఆర్‌బీఐ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. నేతలు శ్రీహరి, హరీష్, శేఖర్, వినోద్, మురళీకృష్ణ, విగ్నేష్ బాబు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: శాంతిపురం మండలం తిమ్మరాజుపల్లికి చెందిన చంద్రయ్య(28) హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు గ్రామీణ సర్కిల్ సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో గురువారం నిందితుడి అరెస్టు చూపారు. వివరాలిలా.. శాంతిపురం మండలం బీరనకుప్పంకు చెందిన ఉదయ కిరణ్ కుటుంబ సభ్యులను.. చంద్రయ్య అవమానకరంగా మాట్లాడారు. ఆగ్రహించిన ఉదయ్ బీరు సీసా, బండరాయితో చంద్రయ్యపై దాడి చేసి హతమార్చాడు. ఘటన జరిగిన వెంటనే నిందితుడు పరారయ్యాడని గురువారం చిన్నారిదొడ్డి గ్రామ సమీపంలో పట్టుకున్నట్లు వివరించారు. రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితుడి అరెస్టు చూపుతున్న గ్రామీణ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై నరేష్

EENADU Classifieds

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+ Room+ Food. ✆: 9600597690.

WANTED PRO's for a Reputed Schools in Mangalam & Tirupati. Contact: 81794 67247.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

ప్రముఖ బ్యాంక్ నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత గల CSO క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంట్‌గా కావలెను (M/F). ✆ 63095 36439

తిరుపతి, చిత్తూరు, కుప్పం, మదనపల్లిలలో ఆయుర్వేద ప్రొడక్ట్ డెలివరీ చేయుటకు డెలివరి బాయ్స్ కావలెను. జీతం: 12 వేలు + ఇన్సెంటివ్స్ సం. ✆ 9281447727

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

PRIMARY TEACHERS all Subjects, ఆయాలు, వాచ్‌మెన్ కావలెను. శ్రీ మాతృశ్రీ హైస్కూల్, రైల్వేకాలనీ, తిరుపతి. ✆ 9440729853.

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసా కల్గిన ఆడ కేర్ టేకర్ కావలెను. జీతం+ భోజనం+ ఉచిత వసతి ✆ 9246998571, 9246999571

తిరుపతిలో మెడికల్ ల్యాబ్ టెక్నీషన్స్ కావలెను. Q: DMLT, B.Sc, MLT+ పారా మెడికల్ బోర్డ్ రిజిస్ట్రేషన్. 9030967624, 9492693382.

DRIVERS

కరెంటు స్తంభాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు/క్లీనర్లు కావలెను. Ph: 9849047522

(c) eenadu

చిత్తూరు

●చిత్తూరు ● పూతలపట్టు ●గంగాధరనెల్లూరు ●నగరి

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కడప జోనల్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ముగం డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసీ డిపోలో గురువారం నిర్వహించిన నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. నిత్యం కింది స్థాయి సిబ్బందిని ఎలా ఇబ్బంది పెట్టాలి.. ఏం చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. 1.1.2020 నుంచి ఇప్పటి వరకు అలవెన్సుల పేరుతో ప్రతి నెలా ఒక్కో డీఎం రూ.30 వేలు డ్రా చేసి సంస్థ సొమ్ము స్వాహా చేసినా వారిపై ఎలాంటి చర్యల్లేవన్నారు. డిపో అధ్యక్షుడు సుందరం, డిపో కార్యదర్శి శివకుమార్, డిపో ముఖ్య సలహాదారులు సెల్వం, రాయులు, సంయుక్త కార్యదర్శులు వినోద్‌కుమార్, రాము, శివయ్య, దొరబాబు పాల్గొన్నారు.

భవనం తొలగింపు

చిత్తూరు నగరం: స్థానిక పలమనేరు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఓ భవనాన్ని నగర పాలక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు గురువారం తొలగించారు. రోడ్డు విస్తరణకు భవన యజమాని స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. పట్టణ ప్రణాళిక విభాగం సహాయ సిటీ ప్లానర్ నాగేంద్ర, భవన ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఛార్మికి బహుమతి అందజేస్తున్న హెచ్‌ఎం మురళీకృష్ణరాజు, ఉపాధ్యాయులు

టీఆర్‌పురం విద్యార్థినికి జిల్లాస్థాయి ప్రశంస

పాలసముద్రం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీల్లో తిరుమలరాజుపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఛార్మి తృతీయ స్థానం సాధించిందని పాఠశాల హెచ్‌ఎం మురళీకృష్ణరాజు గురువారం తెలిపారు. డైట్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీల్లో చేతిరాత పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి డీఈవో రాజేంద్రప్రసాద్ నుంచి బహుమతిని ఈ విద్యార్థిని అందుకుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని అభినందించారు. ఉపాధ్యాయులు విజయకుమార్, దాసు తదితరులు పాల్గొన్నారు.

వంట సరకుల వితరణ

చిత్తూరు(సంతపేట): సత్యసాయి సేవా సమితి సభ్యులు గురువారం సద్గురు సేవాశ్రమానికి వంట సరకుల్ని వితరణ చేశారు. ఆశ్రమంలోని నిర్వాసితులకు మధ్యాహ్న భోజనం అందజేశారు. సభ్యులు శివప్రకాష్, గజేంద్ర, శేషనారాయణ, మధుసూదనం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

సమన్వయంతో విజయవంతం చేద్దాం

పుత్తూరు: సమన్వయంతో పనిచేసి సీఎం చంద్రబాబు.. నగరి పర్యటన విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని కార్తీక్ ఫంక్షన్ హాల్‌లో గురువారం తెదేపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నగరిలో 2024లో తెదేపా జెండా ఎగురవేశారని, ఇకపై ఏ ఎన్నిక జరిగినా నగరిలో తెదేపా జెండా రెపరెపలాడించాల్సిన బాధ్యత తనదేనన్నారు. తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, మాజీ ఎంపీపీ ఏలుమలై, మార్కెట్‌యార్డు ఛైర్మన్ గణేష్, పట్టణ, మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాలి జీవరత్నం, బాలాజీ, ధనపాల్, హేమంత్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యుగంధర్, జనసేన నాయకుడు మహేష్ పాల్గొన్నారు.

విశ్వనాథనాయుడి మృతి తీరనిలోటు

విశ్వనాథనాయుడి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అమరనాథరెడ్డి

పెనుమూరు, న్యూస్‌టుడే: మండలంలోని రాచరంగయ్యపల్లెకు చెందిన తెదేపా సీనియర్ నాయకుడు ఎంపరాల విశ్వనాథనాయుడి మృతి పార్టీకి తీరని లోటని పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమరనాథరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే థామస్ పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విశ్వనాథనాయుడి కర్మక్రియలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు వేర్వేరుగా పాల్గొని నివాళులర్పించారు. అనంతరం ఆయన సోదరుడు రాష్ట్ర టీఎన్‌టీయూసీ కార్యనిర్వాహక కార్యదర్శి లోకనాథనాయుడిని, కుటుంబసభ్యులను పరామర్శించారు.

నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారిద్దాం

మాట్లాడుతున్న ఎంవీఐ కుసుమ

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని మోటారు వాహనాల తనిఖీ అధికారిణి కుసుమ తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం నగరంలోని బృందావన పాఠశాలలో రవాణాశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం తప్పక ధరించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు రహదారి నియమావళిపై చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంవీఐలు రాజేశ్వరరావు, నరసింహులు, పాఠశాల కరస్పాండెంట్ శైలజాకుమారి, డైరెక్టర్ ప్రియతేజ పాల్గొన్నారు.

అనుప్పల్లి విద్యుత్తు ఉప కేంద్రం

వినియోగించుకుని.. సక్రమం చేసుకుని

- అదనపు లోడు క్రమబద్ధీకరణ
- చిత్తూరు అర్బన్‌కు రూ.91.88 లక్షల ఆదాయం

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు)

అదనపు లోడు క్రమబద్ధీకరణకు విశేష స్పందన లభించింది.. 50 శాతం రాయితీతో కూడిన అదనపు లోడు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం 2025 మార్చిలో శ్రీకారం చుట్టింది.. ఇందుకు గతేడాది మార్చి ఒకటో తేదీ నుంచి డిసెంబరు 31 వరకు ఇచ్చిన అవకాశాన్ని చిత్తూరు అర్బన్ డివిజన్ పరిధిలోని 6,078 మంది వినియోగదారులు సద్వినియోగం చేసుకున్నారు.. ఇందుకు సంస్థకు రూ.91.88 లక్షల ఆదాయం సమకూరింది.

రూ.1,250 చెల్లించి..

ఇంటి విద్యుత్తు కనెక్షన్ తీసుకునే సమయంలో వినియోగదారులు వినియోగించే దీపాలు, ఇతర విద్యుత్తు ఉపకరణాలకు ఎంత విద్యుత్తు వినియోగం అవుతుందో అంచనా వేసి కిలోవాట్లలో లెక్కిస్తారు. ఆ మేరకు డెవలప్‌మెంట్ ఛార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ వసూలు చేస్తారు. ఉదాహరణకు ఒక కిలోవాట్ లోడుతో కనెక్షన్ తీసుకుంటే సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, డెవలప్‌మెంట్ రుసుం రూ.2 వేలు, దరఖాస్తుకు రూ.50, ఇతర ఛార్జీలు రూ.250 కలిపి రూ.2,500 చెల్లించాలి. ప్రస్తుతం ప్రకటించిన రాయితీతో రూ.1,250 చెల్లించి అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవడంతో వారిపై విధించే అదనపు భారాన్ని తప్పించుకున్నారు.

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు..

పెరిగిన విద్యుత్తు లోడుకు అనుగుణంగా చిత్తూరు నగరంలో 25 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. అదనపు లోడును గుర్తించి ప్రాంతాల వారీగా అదనపు సామర్థ్యం కలిగిన నియంత్రికలు అమర్చారు. కట్టమంచి-దొడ్డిపల్లె వరకు, గిరింపేట నుంచి ఎంఎస్‌ఆర్ వద్ద ఉన్న ఇన్‌డోర్ ఉప-కేంద్రం వరకు సుమారు రూ.3 కోట్లతో విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు నగరంలో రూ.2 కోట్లతో నూతన ఉప-కేంద్రం(సబ్‌స్టేషన్) మంజూరైంది. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు.

సెక్షన్	క్రమబద్ధీకరణ సర్వీసులు	సమకూరిన ఆదాయం(లక్షల్లో..)
చిత్తూరు	2800	41.-16-
రెడ్డిగుంట	1569	19.-55-
బంగారుపాళ్యం	267	37.-70
పైపల్లె	1442	20.-87

స్పందన బాగుంది..

అదనపు లోడును క్రమబద్ధీకరించుకునేందుకు వినియోగదారుల నుంచి విశేష స్పందన లభించింది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా కొత్త విద్యుత్తు లైన్లు, ఉప-కేంద్రాలు నిర్మిస్తున్నాం.

-మునిచంద్ర, ఈఈ, చిత్తూరు అర్బన్ డివిజన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే థామస్

పాడిరైతుల సంక్షేమానికి కృషి

పెనుమూరు: పాడిరైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే థామస్ అన్నారు. గురువారం స్థానిక పశువైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక చేనేత భవనంలో చేనేత కాలమానిని ఆవిష్కరించారు. మండల పశువైద్యాధికారి సుబ్రహ్మణ్యం, మండల తెదేపా అధ్యక్షుడు రుద్రయ్యనాయుడు, మాజీ సర్పంచి కృష్ణమూర్తి, చేనేత కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముగవర్మ, జిల్లా అధ్యక్షుడు బాలాజీ, ఏఎంసీ అధ్యక్షుడు కృష్ణమనాయుడు, ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

భద్రత కల్పించండి.. పాఠశాలకు వెళ్లి వచ్చే తమ పిల్లలకు భద్రత కల్పించాలని జీడీనెల్లూరు మండలం ఆవలాపురం ముస్లిం మహిళలు ఎమ్మెల్యే థామస్‌కు విన్నవించారు. పిల్లలు క్షేమంగా వెళ్లొచ్చేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని గ్రామస్థులు తెలిపారు.

జోనల్‌స్థాయి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: మండలంలోని కేఎం పురం ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి స్పెల్‌బీ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు చలపతిరావు గురువారం తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు మోహన, లుషితశ్రీ, యాసిని ఇటీవల కడపలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. వీరిని ఎంఈవోలు విజయ్‌కుమార్, మనోజ్‌కుమార్ అభినందించారు.

మొక్కుబడిగా మండల సమావేశం

యాదమరి: ప్రజా సమస్యల పరిష్కారానికి చర్చించాల్సిన మండల సమావేశాన్ని మమ అనిపించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సురేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు శాఖల అధికారులు, సిబ్బంది గైర్హాజరయ్యారు. యూరియా రైతులందరికీ సరిపడా సరఫరా చేయాలని సర్పంచులు కోరారు. ఎంపీడీవో పెంచల వీరేంద్ర, తహసీల్దార్ పార్థసారథి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

విశేష పూజలు.. పుత్తూరు: ముత్తరాశి కండ్రిగలో ఓంశక్తి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించారు. అన్నదానం చేశారు.

ప్రిన్సిపల్ సబ్ జడ్జిగారి సమక్షంలో, కాంచీపురం వద్ద
ఎల్ఏఓపి నెం. 76/2009

స్పెషల్ తహశీల్దార్ (ఎల్ఏ) భూసేకరణాధికారి. ... రిఫరింగ్ ఆఫీసర్

వర్సెస్

పంచాయత్ యూనియన్ కమిషనర్ మరియు 29 మంది ఇతరులు ... క్లెయిమెంట్లు

టు:
సి-27, శ్రీమతి పంగమ్మాళ్, భర్త కలతూర్ కృష్ణమాచారి, ప్లాట్ నెం.131ఎ, 131బి, నెం.17, జి.ఎన్.వీధి, తిరుపతి, చిత్తూరు తాలూకా, ఆంధ్రప్రదేశ్.

మీకు తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన రిఫరింగ్ ఆఫీసర్లు భూ సేకరణ చట్టం 1894లోని నిబంధనలననుసరించి ప్రిన్సిపల్ సబ్ జడ్జి, కాంచీపురంవారి సమక్షంలో పై ఎల్ఏఓపి నెం.76/2009ని దాఖలు చేశారు మరియు సర్వహక్కులుగల యజమానులుగా ప్రకటించుటకు పై న్యాయస్థానంలో పై కేసుకు సంబంధించిన పైళ్ళు దాఖలు చేయబడినవి. మీరు పై కేసులో 27వ క్లెయిమెంట్‌గా చేర్చబడినారు. పై కేసు గురించి మీకు తెలియపరచుటకు పలు రూపాల్లో మీకు నోటీసులు పంపబడగా మీరు వాటిని ఖాతరు చేయలేదు. ఈ కేసు 18-02-2026కు వాయిదా వేయబడినది మరియు గౌరవనీయ న్యాయస్థానం సమక్షంలో సదరు తేదీన ఉ.10.30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా మీ అధీకృత న్యాయవాది ద్వారాగానీ హాజరయ్యేలా చూసుకోగలరు. లేనియెడల విషయం మీ పరోక్షంలో నిర్ణయించబడును.

బి.ఎస్. రమేష్, బి.ఎ., బి.ఎల్.,
స్పెషల్ గవర్నమెంట్ ప్లీడర్ (ఎల్.ఎ), కాంచీపురం జిల్లా.

ఓంశక్తి భక్తులకు ఉచిత బస్సులు.. గుడిపాల: ఓంశక్తి భక్తులు మేల్‌మరువత్తూరు యాత్రకు వెళ్లి రావడానికి జీజేఎం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అధ్యక్షుడు చెన్నకేశవులు నాయుడు ఐదు ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు. మండలంలోని 190.రామాపురం, వసంతాపురం, ఏఎల్‌పురం తదితర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి మొక్కులు తీర్చుకునేందుకు గురువారం వేకువజామున బయల్దేరి వెళ్లారు. స్థానిక కూటమి నాయకులు ప్రత్యేక పూజలు చేసి ఆయా బస్సులను ప్రారంభించారు.

రాజసింహులుకు సత్కారం.. చిత్తూరు(జిల్లా పంచాయతీ): మాజీ ఎమ్మెల్సీ రాజసింహులును.. యాదమరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్‌పర్సన్ చిత్రా నాయుడు, ఐరాల జడ్పీటీసీ మాజీ సభ్యురాలు లతాబాబునాయుడు సత్కరించారు. బుధవారం రాజసింహులు పుట్టినరోజు కాగా, ఆయన స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో గురువారం జిల్లా తెదేపా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు మహిళలు ఉషారాణి, చంద్రకళ, మంజు తదితరులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత.. గంగాధరనెల్లూరు: పాడిపరిశ్రమకు సీఎం చంద్రబాబు చేయూతనిస్తున్నారని పెనుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణమనాయుడు అన్నారు. ప్రాంతీయ పశువైద్యశాఖ కార్యాలయ ఆవరణలో గురువారం ఏడీ మురళీమోహన్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్‌మిషన్, డీఎల్‌డీఏ పేయదూడల ప్రదర్శన, ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పాలసముద్రం: ఏఎంసీ వైస్ ఛైర్మన్ అరుల్‌నాథన్.. ఆముదాలలో రైతులకు యూరియా అందజేశారు.

సీఎం పర్యటనకు ఏర్పాట్లు.. పుత్తూరు, నగరి: ఈ నెల 24న సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. బహిరంగ సభ, ప్రజావేదిక, వివిధ శాఖల స్టాళ్లకు సంబంధించి ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. శుక్రవారం సాయంత్రానికి పూర్తిచేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.

అప్రమత్తత అవసరం.. పూతలపట్టు: పశువులకు వ్యాధి సోకినపుడు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాధికారి దీపని తెలిపారు. పి.కొత్తకోట పశువైద్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం గురువారం నిర్వహించగా సర్పంచి పద్మజరాణి, తెదేపా నేత బాబురావు పశువుల సంరక్షణపై రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

గంగాధరనెల్లూరు: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తయారు చేయాలని డీఈవో రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం ఆయన నెల్లేపల్లె హైస్కూలును ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. నెల్లేపల్లె ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో ఆంజనేయులుశెట్టితో కలిసి సందర్శించారు.

టోల్‌ప్లాజా వద్ద వైద్య శిబిరం

బంగారుపాళ్యం: మహాసముద్రం టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బెంగళూరు వైదేహి ఆస్పత్రి వైద్యులు లోకేష్, శ్రీరెడ్డి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు. టోల్‌ప్లాజా మేనేజర్ శ్రీచైతన్య, కిరణ్‌కుమార్, సేఫ్టీ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

మొగిలి ఘాట్‌రోడ్డులో ప్రమాద నివారణ చర్యలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలి ఘాట్‌రోడ్డులోని స్పీడ్ బ్రేకర్ల వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ విషయమై గురువారం సీఐ శ్రీనివాసులు, ఎస్సై ప్రసాద్, హైవే సేఫ్టీ మేనేజర్ రవికుమార్ పరిశీలించారు. ప్రమాదాల నివారణకు డ్రైవర్లను అప్రమత్తం చేసేందుకు ఆరు సోలార్ బ్లింకర్స్‌ను శుక్రవారం లోగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

అవగాహన సదస్సు

తవణంపల్లె: ఐరాలక్రాస్‌లోని జీఎఫ్ఐ చర్చిలో గురువారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పిల్లల సంరక్షణ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమాన్ని నవంబరు 27 నుంచి మార్చి 8 వరకు వివిధ అవగాహన కార్యక్రమాల రూపంలో నిర్వహిస్తున్నామన్నారు. లీగల్ అధికారి వెంకటేష్, చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

పెనుమూరు: జెట్టిగుండ్లపల్లెకు చెందిన చిన్నబ్బనాయుడు మటంపల్లెలో బంధువుల మహిళ మృతి చెందడంతో అక్కడికి వెళ్లి తన ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తున్నాడు. వెదురుకుప్పం మండల జక్కదొన గ్రామానికి చెందిన వ్యక్తి కారులో వచ్చి ఢీకొన్నాడు. చిన్నబ్బనాయుడికి తీవ్రగాయాలవడంతో తమిళనాడులోని రాణిపేట సీఎంసీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉంది.



(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం

వార్షికోత్సవం.. చిన్నారుల నృత్య సంబరం

స్థానిక పరమహంస యోగానంద విద్యాలయం వార్షికోత్సవాలను ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ గురువారం ప్రారంభించారు. చెన్నైలోని దయానంద ఆంగ్లో వేదిక్ పాఠశాల డీన్ రవి, మేనేజరు హారతి, పరమహంస విద్యాలయం వైస్ ప్రిన్సిపల్ పార్థివులు, ఉపాధ్యాయులు, స్థానికులు హాజరయ్యారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. - **న్యూస్‌టుడే, శాంతిపురం**

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

శాంతిపురం, న్యూస్‌టుడే: రాళ్లబూదుగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు అశోక్, సహోపాధ్యాయులు రవికుమార్, కృష్ణగిరిరెడ్డి, ఆనంద్ పేర్కొన్నారు. గ్రామ పర్యటనలో భాగంగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి.. రాత్రి వేళ చదువులను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. గురువారం రాత్రి రాళ్లబూదుగూరు, కేటీపల్లెలోని విద్యార్థుల ఇళ్లకు చేరుకొని.. తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా ప్రోత్సహించాలని కోరారు.

అసంపూర్తి పనులు.. ప్రజలకు తిప్పలు

పెద్దపంజాణి నుంచి ఇటుకనెల్లూరుకు వెళ్లే దారి గుంతలు పడి అధ్వానంగా మారింది. ఇటీవల రోడ్డుపై పడిన గుంతలను పూడ్చే పనులు చేపట్టారు. అయితే కొంత దూరం పనులు చేసి మరికొంత అలాగే వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పెద్దపంజాణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద రోడ్డు కోతకు గురైంది. అక్కడ ఎలాంటి మరమ్మతు పనులు చేయలేదు. అలాగే పెద్దపంజాణిలో మసీదు వద్ద రోడ్డు అధ్వానంగా ఉంది. దాన్ని అలాగే వదిలేయడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, పెద్దపంజాణి

నీటి వృథా.. కన్నీటి వ్యధ



గంగవరం మండలం ఒంటిండ్లులోని మంచి నీటి ట్యాంకు నుంచి తాగునీరు వృథాగా పోతోంది. ట్యాంకుకు అమర్చిన పైపులు దెబ్బతినడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి నీటి పైపులు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.
- **న్యూస్‌టుడే, గంగవరం**

ప్రమాదస్థితిలో రోడ్డు

మండలంలోని కన్నమాకులపల్లె సమీపంలో కౌండిన్య నదిపై నిర్మించిన కల్వర్టు ధ్వంసమైంది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు కుచించుకుపోయింది. అప్పట్లో తాత్కాలికంగా రాళ్లతో మట్టి కప్పి దెబ్బతిన్న చోట మరమ్మతులు చేశారు. ఆ తరువాత దానికి శాశ్వత పరిష్కారం చూపలేదు. దాంతో నీటి ప్రవాహానికి రోడ్డు అంచున ఉన్న రాళ్లు నీటిలోకి పడుతున్నాయి. ఈ రోడ్డు తెగితే మండలంలోని కురప్పల్లె, వెంకటేశపురం కాలనీ, జిల్లాపేట, కల్లాడు, శ్రీరంగరాజపురానికి దారి సౌకర్యం ఉండదు. అధికారులు అప్రమత్తమై దెబ్బతిన్న రోడ్డును సరి చేయాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, పలమనేరు

కూలేందుకు సిద్ధం

కుప్పం పట్టణంలోని చెరువు కట్ట సమీపంలో ఏర్పాటు చేసిన కి.మీ. బోర్డు తుప్పు పట్టి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఓ వైపు పూర్తిగా విరిగి పక్కకు ఒరిగింది. ఎప్పుడు పడిపోతుందో తెలియక పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు.
– న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

కట్ట బలహీనంగా మారుతోంది సారూ...!

పలమనేరు-అప్పినపల్లె మార్గంలో ఏడూరు సమీపంలోని ఓటికుంట చెరువు కట్ట బలహీనంగా మారింది. కట్టపై వేసిన తారురోడ్డు దెబ్బతింది. రోడ్డు కూడా కుచించుకుపోవడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఎదురుగా పెద్ద వాహనాలు వస్తే తొలగేందుకు వీలుకాని పరిస్థితి ఉంది. ఇక్కడ పలు ప్రమాదాలు జరిగి వాహనాలు చెరువులోకి, పొలాలవైపు పడిపోయిన ఘటనలున్నాయి. అధికారులు స్పందించి కట్టను వెడల్పు చేసి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

ఆలస్యం.. అభివృద్ధికి ఆటంకం

కేటాయించిన స్థలం

పలమనేరు, న్యూస్‌టుడే: ఒక చిన్న సర్వే నంబరు సమస్య పలమనేరు మార్కెట్ కమిటీ నిర్మాణానికి అడ్డుగా మారింది. వైకాపా ప్రభుత్వం ఈ సమస్యను పట్టనట్టు వ్యవహరించడం జాప్యానికి కారణమవుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పొరపాట్లను సరి చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. పలమనేరు మార్కెట్ కమిటీ పరిధిలో జాతీయ స్థాయి మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయడానికి గతంలో తెదేపా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2019లో ఎన్నికల కారణంగా అప్పట్లో పనులు ఆగిపోయాయి. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం అసలు దాని ఊసే ఎత్తలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి పనులు ప్రారంభించేందుకు చొరవ చూపగా.. సర్వే నంబరు సమస్య తలెత్తింది.

సమస్య ఏంటంటే..

పలమనేరు అటవీశాఖ పరిధిలో 1959లో పత్తికొండ రిజర్వుడ్ ఫారెస్టు నుంచి 884 ఎకరాలను అప్పటి అటవీ శాఖ అధికారులు ఇక్కడి పశు పరిశోధనా కేంద్రానికి అప్పగించారు. రిజర్వు ఫారెస్టు కావడంతో దానికి సర్వే నంబరు లేదు. అయితే అప్పట్లో అధికారులు రెండూ ప్రభుత్వ శాఖలే కావడంతో పెద్దగా ఆ విషయానికి ప్రాధాన్యం ఇవ్వలేదు. ఆ తర్వాత 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం అందులోంచి 33 ఎకరాలను మార్కెట్ కమిటీకి అప్పగించింది. అందుకు రూ.1.4 కోట్ల పరిహారం చెల్లించాలని అధికారులు నిర్ణయించడంతో ఆ మేరకు చెల్లించారు. రిజిస్ట్రేషన్ చేయడానికి కచ్చితంగా సర్వే నంబరు కావాల్సి వచ్చింది.

పనులు ప్రారంభించాం

కూటమి చొరవతో సర్వే నంబరు సమస్య తీరిపోయింది. పనులు ప్రారంభించేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం.
- **సంజీవ్‌కుమార్, మార్కెట్ కమిటీ కార్యదర్శి**

అధికారులు, నాయకులతో సమీక్ష

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా నాయకులు, అధికారులు సమష్టిగా పని చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అధికారులు, నాయకులతో సమీక్షించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, తహసీల్దారు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన శాఖ కార్యాలయం ప్రారంభం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని ఆర్అండ్‌బీ పాత భవనంలో ఉద్యాన శాఖ సహాయ సంచాలకుల కార్యాలయాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గురువారం పూజలు నిర్వహించి ప్రారంభించారు.

ఓటు వజ్రాయుధం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: మంచి నాయకులను ఎన్నుకునే హక్కును రాజ్యాంగం ప్రతి ఒక్కరికి కల్పించిందని.. ఓటు వజ్రాయుధం లాంటిదని మండల విద్యాశాఖాధికారులు కుమారి, రాజారామ్ అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఓటు హక్కు ఆవశ్యకతపై వక్తృత్వ, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

గ్రామాల్లో పశువైద్య శిబిరాలు.. పుంగనూరు గ్రామీణ, **న్యూస్‌టుడే:** గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు ఈ నెల 31 వరకు నిర్వహించనున్నట్లు పశుసంవర్ధకశాఖ ఏడీ మనోహర్ తెలిపారు. గురువారం పుంగనూరు, చౌడేపల్లె మండలాల్లో పశువైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఈగల నివారణకు బ్యూటెక్స్ మందు పిచికారి చేశారు.

చిన్నారుల హక్కుల రక్షణకు కృషి.. పుంగనూరు, **న్యూస్‌టుడే:** పిల్లలపై లైంగిక దాడులు, వేధింపుల నివారణకు అందరూ కృషి చేయాలని సీడీపీవో రాజేశ్వరి సూచించారు. కొత్తపేట అర్బన్ పీహెచ్‌సీలో అవగాహన కల్పించారు. చిన్నారులకు సురక్షితమైన వాతావరణం కల్పించి, హక్కులు పరిరక్షించాలన్నారు. ఎస్సై రమణ, ఎంఈవో రెడ్డెన్న శెట్టి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

పశువులకు బీమా..
పాడి రైతుకు ధీమా..!

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పశు బీమా పథకాన్ని అమలు చేస్తోంది. పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా పాడి పరిశ్రమపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కుటుంబ జీవనానికి స్థిరమైన ఆదాయం లభిస్తుందని పాడి పెంపకంపై రైతులు దృష్టి సారిస్తున్నారు. పాడి పశువుల్లో అనారోగ్య సమస్యలు, ప్రమాదవశాత్తు జరిగే మరణాలతో రైతులకు కోలుకోని నష్టం వాటిల్లుతోంది. ఇలాంటి సమయంలో రైతుకు భరోసా కల్పించడానికి ప్రభుత్వం తక్కువ ప్రీమియంతో ఎక్కువ లబ్ధి చేకూర్చడానికి బీమా పథకం ప్రవేశపెట్టింది. రైతులు పశువులకు ఒకసారి బీమా చేయిస్తే మూడేళ్లు కాలపరిమితి ఉంటుంది. నాటు రకం పశువులకు రూ. 816, మేలుజాతి పశువులకు రూ. 1,632 చొప్పున ప్రభుత్వం బీమా చెల్లింపునకు రాయితీ సదుపాయం కల్పిస్తోంది.

ప్రభుత్వం నిర్దేశించిన బీమా చెల్లింపు వివరాలిలా (రూ.లలో)..

పశువుల బీమా	చెల్లించాల్సిన ప్రీమియం	ప్రభుత్వ రాయితీ	రైతు వాటా
30,000	1,920	1,632	298
35,000	2,240	1,632	630
40,000	2,560	1,632	961
45,000	2,880	1,632	1,292
50,000	3,200	1,632	1,624
55,000	3,520	1,632	1,955
60,000	3,840	1,632	2,286

సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వం అమలు చేస్తున్న పశుబీమా పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి. స్థానిక రైతు సేవా కేంద్రాలు, పశువైద్య సిబ్బందిని సంప్రదించి పశువులకు బీమా ప్రీమియం చెల్లించి పశువులకు చెవి పోగు వేయించుకోవాలి. బీమా చేయించుకున్న పశువులు అనారోగ్యం, ప్రమాదవశాత్తు మరణిస్తే బీమా సొమ్ము రైతుల ఖాతాల్లో జమ అవుతుంది. - **వెంకటసాయి, పశుసంవర్ధకశాఖాధికారి**

ప్రయాణికులకు వైద్య పరీక్షలు

పలమనేరు, న్యూస్‌టుడే: పలమనేరు-చిత్తూరు రహదారిలో మహాసముద్రం టోల్ ప్లాజా వద్ద ప్రజలకు, టోల్‌ప్లాజా సిబ్బందికి, ప్రయాణికులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో బెంగళూరు వైదేహి ఆసుపత్రి వైద్య సిబ్బంది వైద్యులు సేవలు నిర్వహించారు. వైద్యులు లోకేశ్, శ్రీరెడ్డి, ప్లాజా మేనేజరు చైతన్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య చర్యలు

స్పందనకు వందనం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పైబాటకు వెళ్లే మార్గంలో ఉన్న సుజల శుద్ధ జల పంపిణీ కేంద్రం వద్ద పిచ్చిమొక్కలు పెరగడంతో సమస్యపై 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకుతోడుగా..'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: విద్యానగర్‌లో రోడ్లపై చెత్త ఎక్కడ పడితే అక్కడ కనిపిస్తోంది. వీధుల్లో చెత్తను కొందరు కాలువల్లో పడేస్తున్నారు. పరిసరాల అపరిశుభ్రతతో దోమలు విజృంభిస్తున్నాయి. - **స్థానికులు**

సమాధానం: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. దోమల నివారణకు వీధుల్లో ఫాగింగ్ చేయిస్తాం. - **ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్**

ఎన్ఎంయూ ఆధ్వర్యంలో రిలే దీక్ష

దీక్షలో ఎన్ఎంయూ నాయకులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టాండు కూడలిలో ఎన్ఎంయూ ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కడప జోనల్ కమిటీ ఆదేశాలతో రిలే దీక్ష చేపడుతున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు మునెప్ప, జయపాల్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. కడప జోన్‌లో 1/2019 ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని, ఉద్యోగులకు రావాల్సిన పదోన్నతులు వెంటనే కల్పించడంతో పాటు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు చిట్టెమ్మ, నవీన్, శరవణ, జనార్దన్, మాధవి, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

శేష వాహనంపై శ్రీధ్యానాభిరామస్వామి విహారం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: దాసార్లపల్లె సమీపంలోని కార్వేటికొండపై వెలసిన శ్రీధ్యానాభిరామస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం శేష వాహనంపై స్వామివారి ఊరేగింపు వేడుకగా జరిగింది. ఆలయంలో ఉదయం అర్చకులు శ్రీపతాచార్యులు స్వామివారి మూల విగ్రహాలకు పంచామృతాభిషేకం, సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించి అర్చనలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను శేష వాహనంపై కొలువుదీర్చి ప్రాకారోత్సవం జరిపారు. మూగనపల్లె, కవ్వంపల్లె గ్రామస్థులు ఉభయదారులుగా స్వామివారి సేవలో పాల్గొన్నారు.

25న స్మారక పురస్కారాలు

పలమనేరు, న్యూస్‌టుడే: స్థానిక కళా మందిరంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో స్మారక పురస్కారాలు ఇవ్వనున్నట్లు సంస్థ నిర్వాహకులు తులసినాథంనాయుడు గురువారం తెలిపారు. ఈ నెల 25న మైనేని మునెమ్మ ఛారిటబుల్ ట్రస్టు సహకారంతో ఈ పురస్కారాలు ఇవ్వనున్నట్లు వివరించారు.

వేలం ద్వారా ఆదాయం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్‌లోని మోటారు సైకిళ్లు, ఇతర వాహనాలకు వేలం నిర్వహించగా.. రూ.3.68 లక్షల ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ కృష్ణకిషోర్ రెడ్డి గురువారం తెలిపారు.

బకాయిలు వెంటనే చెల్లించండి

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పలమనేరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికులకు వివిధ అంశాలకు సంబంధించి బకాయిలు చెల్లించాలని కోరుతూ ఎన్ఎంయూ కార్మిక సంఘం నాయకులు పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట గురువారం ధర్నా చేశారు. నాయకులు మోహన్, రమణ, కిషోర్, శ్రీనివాస్, బాబు, ఎల్లయ్య, రాజేష్ పాల్గొన్నారు.

కేఈసీ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు జ్ఞాపిక అందిస్తున్న నిర్వాహకులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థులు ఉదయ్ కిరణ్, ఏలుమలై, ముఖేష్ కృష్ణ, మదన్ కుమార్ ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోబల్ జూనికార్న్ సమిట్-2026 దుబాయ్‌లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచినట్లు బీసీఎన్ విద్యా సంస్థల అధినేత బీసీ నాగరాజ్ గురువారం తెలిపారు. కేఈసీకి చెందిన విద్యార్థులు రెజువే స్పార్క్ ప్రాజెక్టును అంతర్జాతీయ వేదికలో ప్రదర్శించినట్లు చెప్పారు. ప్రాజెక్టుకు మంచి స్పందన లభించిందన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కేఈసీ వైస్ ఛైర్మన్ సునీల్‌రాజ్, కార్యదర్శి సాగర్‌రాజ్, ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు, మెంటర్ సంతోష్ బి పంజగల్ తదితరులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గంగవరం: పలమనేరు-మదనపల్లె జాతీయ రహదారిలో కూర్నిపల్లె క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో మేలుమాయికు చెందిన రాజారెడ్డికి తీవ్రగాయాలు, పలమనేరుకు చెందిన బద్రి, జశ్వంత్ అనే విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.

పాఠశాలలో చోరీ

రామకుప్పం, న్యూస్‌టుడే: మండలంలోని రాజుపేట వద్ద ఉన్న గ్రీన్‌వ్యాలీ పబ్లిక్ ప్రైవేటు పాఠశాలలో బుధవారం రాత్రి పలు వస్తువులు చోరీకి గురయ్యాయి. పాఠశాలలోని టీవీ, హోమ్ థియేటర్, రూ.50వేలు విలువ చేసే వస్తువులు చోరీకి గురైనట్లు పాఠశాల యజమాని శ్రీనివాసులు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్వచ్ఛాంధ్ర సాకారానికి కృషి

ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో కిశోర్‌గౌడు, అధికారులు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర సాకారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం చెత్త సేకరణ ట్రైసైకిళ్లను ఆయన పంపిణీ చేశారు. మండల పరిధిలోని 15 పంచాయతీలకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రైసైకిళ్లను గ్రామ పంచాయతీ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగార్జునరెడ్డి, ఏవో ఆనందబాబు, పీఏసీఎస్ ఛైర్మన్ నాగరాజనాయుడు, తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి రఘుచంద్ర గుప్తా తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

గీతం, ఎంవీజీఆర్ జట్ల మధ్య పోరు

ఆద్యంతం రసవత్తరం

ఈనాడు స్పోర్ట్స్ లీగ్ నార్త్ ఆంధ్రా స్థాయి క్రికెట్ పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) విజేతలుగా నిలిచాయి. ముగింపు వేడుకల్లో తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్, జీజీయూ కులపతి కేవీవీ సత్యనారాయణరాజు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన

ఈ నెల 27 నుంచి 29 వరకు ఇక్కడే ఉండే అవకాశం

పిఠాపురం: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిఠాపురంలో పర్యటించనున్నట్లు పోలీసు వర్గాలకు సమాచారం అందింది. ఈ నెల 27 నుంచి 29 వరకు తన సొంత నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలుస్తోంది. మూడు రోజులపాటు సాగే పర్యటనలో భాగంగా స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో జనవాణి నిర్వహణ, మూడు మండలాలు, రెండు పట్టణాల పరిధిలో అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీలు చేసే అవకాశం ఉంది. ఈ నెల 9, 10వ తేదీల్లో సంక్రాంతి సంబరాలకు హాజరైన పవన్‌కల్యాణ్ 15 రోజుల వ్యవధిలో మళ్లీ పర్యటనకు రావడంపై నాయకుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సౌకర్యాల మెరుగుకు అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం రాత్రి మంగళగిరిలో జనసేన ఫైవ్‌మెన్ కమిటీ నాయకుల సమావేశం జరిగింది.

ఫోన్లో మాటలు.. ప్రాణాలతో ఆటలు

- పెరుగుతున్న ప్రమాదాలు
- జరిమానాలు విధించినా మారని తీరు

☛ అల్లవరానికి చెందిన ఓ యువకుడు పని నిమిత్తం మరో గ్రామానికి వెళ్లి వస్తుండగా ఫోన్ మాట్లాడుతూ బండి వేగంగా నడిపి ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించబోయి ప్రమాదానికి గురై గాయపడ్డాడు.

☛ హైదరాబాద్ నుంచి ఓ కుటుంబం గూగుల్ మ్యాప్ ఆధారంగా కోనసీమకు వస్తున్న క్రమంలో మ్యాప్‌ను చూస్తూ రహదారిని గమనించకపోవడంతో ముక్తేశ్వరం వద్ద పంట కాలువలోకి కారు దూసుకుపోయింది. స్థానికుల సాయంతో ప్రాణాలతో బయటపడ్డారు.

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

ఏడాది	కేసులు
2024	1020
2025	3500

పొరపాటు జరిగితే ప్రాణం పోతుందని తెలిసినా భయం లేదు. వెనుక వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారనే ఆలోచన ఉండదు. కళ్లన్నీ ఫోన్ మీదే. డ్రైవింగ్‌లో ఫోన్ మాట్లాడుతూ ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. జిల్లాలో సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. పోలీసులు చలానాలు విధిస్తున్నా మార్పు రావడం లేదు. 2024 కంటే 2025లో విధించిన జరిమానాల సంఖ్య సుమారు మూడు రెట్లకు పైగా పెరిగింది.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ, అపసవ్య దిశలో ప్రమాదకరంగా వాహనం నడుతున్న మహిళ

☛ వాహనం నడుపుతూ స్నేహితులు, బంధువులతో సరదాగా మాట్లాడటం చాలా మందికి అలవాటుగా మారింది. మరికొందరు చరవాణిలోనే గొడవలు పడటం, కేకలు వేయడం చేస్తున్నారు. దీనివల్ల ఏకాగ్రత ఉండటం లేదు. ☛ సెల్ ఫోన్ వినియోగిస్తూ ఒక చేత్తో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అకస్మాత్తుగా స్పీడ్ బ్రేకర్లు, ఎదురుగా ఏదైనా వస్తే వాహనం మీద నియంత్రణ కోల్పోయి బోల్తాపడుతున్నారు. ☛ ఒక చేత్తో వాహనం హ్యాండిల్, ఇంకో చేత్తో చెవి దగ్గర ఫోన్ పెట్టుకుని మెడ వంచుకుని వేగంగా వెళుతుంటారు. ఫోన్ జారిపోతుంటే పట్టుకోబోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. ☛ వాహనాలు నడిపే వారిలో బ్లూటూత్, ఇయర్ ఫోన్లు, వంటి పరికరాల వినియోగం పెరిగింది.

నష్టాలు ఇలా..

యువతే ఎక్కువగా..

వాహనాలు నడిపే సమయంలో చరవాణి వినియోగిస్తున్న వారిలో ఎక్కువ మంది యువతే ఉంటున్నారు. కొందరు రీల్స్ చేస్తూ వాహనంపై పట్టు కోల్పోతున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఛాటింగ్ చేస్తూనే వాహనాలు నడుపుతున్నారు.

రెండు చేతులూ వాహనం హ్యాండిల్‌పై ఉండటంతో పోలీసులు గమనించడం లేదు. ఇదే అదునుగా కొంత మంది పాటలు, వింటూ వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడుతున్నారు.

వాహనం సీజ్ చేసే అవకాశం

ఒకసారి జరిమానా విధిస్తే రూ.1,035 వసూలు చేస్తారు. మూడు జరిమానాలు ఉంటే వాహనం సీజ్ చేస్తారు. నిత్యం రోడ్డు మీదకు వచ్చే వాహనదారుల్లో 25 నుంచి 30 శాతం మంది సెల్‌ఫోన్ వినియోగిస్తూ వాహనం నడుపుతున్నారు. బ్లూటూత్ వంటివి వినియోగించే వారు మరో 10 నుంచి 15 శాతం మంది ఉంటారని అంచనా.

వైభవంగా సప్తనదీ జలాభిషేకం

చదువుల పండగ కార్యక్రమంలో భాగంగా అయినవిల్లి సిద్ధి వినాయకస్వామికి గురువారం సప్తనదీ జలాభిషేకం వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకుడు వినాయకరావు ఆధ్వర్యంలో 25 మంది రుత్వికులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యము, గణపతికల్పం, మహాన్యాసం, లక్ష్మీగణపతి హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణరాజు, భక్తులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, అయినవిల్లి**

హోప్ ఐలాండ్‌లో జాతీయ పతాకం రెపరెపలు

గణతంత్ర దినోత్సవానికి ముందే ఆ దీవిలో వేడుకలు

ఈనాడు, కాకినాడ: గణతంత్ర దినోత్సవానికి నాలుగు రోజుల ముందే కాకినాడ తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హోప్ ఐలాండ్‌లో జాతీయ పతాకం రెపరెపలాడింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా దీవుల్లో జాతీయ జెండాలను ఆవిష్కరిస్తున్నారు. హోప్ ఐలాండ్‌లో గురువారం ఉత్తర తీర ప్రాంత భద్రతా విభాగం ఇన్‌స్పెక్టర్ జనరల్ గోపీనాథ్ జట్టి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దేశ సార్వభౌమత్వం, సమగ్రత, తీర భద్రత పరిరక్షణలో భాగంగా దీవులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 23 వరకు దీవులుండగా జనసంచారం ఉన్న మూడింటిలో హోప్ ఐలాండ్ ఒకటన్నారు. 80 కుటుంబాలు చేపల వేటపై జీవనం సాగిస్తున్నాయన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్, అటవీశాఖ అధికారి రామచంద్రరావు, ఎస్‌డీపీవో దేవరాజ్ పాటిల్, ఇండియన్ కోస్ట్‌గార్డ్ కమాండెంట్ ఏవీ రామం, కస్టమ్స్ సూపరింటెండెంట్ ఎంవీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జెండావందనం చేస్తున్న ఐజీ గోపీనాథ్ జట్టి, ఎస్పీ బిందుమాధవ్, డీఎఫ్‌వో

జడ్పీ తీరు.. నవ్విపోదురు

- వంద ఎకరాల భూములున్నా రూ.2.2 లక్షలే ఆదాయం
- వాణిజ్య సముదాయాల అద్దె సైతం రాని దైన్యం

ఈనాడు, కాకినాడ: ఒకప్పుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకే కీలకంగా ఉన్న జిల్లాపరిషత్తు తీరు ప్రస్తుతం ఆందోళనకర రీతిలో ఉంది. చెప్పుకోవడానికి రూ.వేల కోట్ల విలువైన ఆస్తులున్నా వాటి నుంచి నయాపైసా రావడం లేదు. ఇప్పటికే చాలావరకు అన్యాక్రాంతమైపోయాయి. మరికొన్ని స్థలాలు, భూములు ఆక్రమణదారుల చెరలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను సైతం వసూలు చేయకుండా మిన్నకుండిపోయారు.

జిల్లా పరిషత్తు కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న ఈ దుకాణాల నుంచి లీజులు సక్రమంగా వసూలు కావడం లేదు

ఎకరాకు రూ.2వేలే

జిల్లా పరిషత్తుకు ఉమ్మడి జిల్లాలో 108 ఎకరాలకు పైగా సేద్యపు భూములున్నాయి. వాటిలో వరి, ఆక్వా చెరువులు, కొబ్బరి తోటలు, మెట్ట పంటలున్నాయి. సాధారణంగా ఇతరుల భూములకు కౌలు రైతులు ఎకరాకు కనిష్ఠంగా రూ.20 వేలు చెల్లిస్తున్నారు. జడ్పీ భూములకు ఏడాదికి రూ.21 లక్షల ఆదాయమైనా రావాలి. అధికారులు తాజా బడ్జెట్‌లో ఈ రాబడిని రూ.2.2 లక్షలుగానే చూపించారు. అంటే ఎకరాకు రూ.2 వేలు మాత్రమే లీజు నిర్ణయించినట్లు స్పష్టమవుతోంది. గతంలో లీజుకు తీసుకున్నవారు పాతుకుపోయారు. కొత్తగా వేలం లేదు. దీంతో భారీగా ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తోంది.

బకాయిల వసూలుపై బాధ్యత లేదా..

❖ జడ్పీ భూములు లీజుకు ఇచ్చి బకాయిలు వసూలు చేయక రూ.32.29 లక్షల ఆదాయాన్ని కోల్పోయింది. ఇందులో కాట్రేనికోన మండలం అడవిపేట పరిధిలో 50.42 ఎకరాల భూములున్నాయి. ❖ 68 ప్రాంతాల్లో కొబ్బరి చెట్లున్నాయి. స్థానిక నేతలు, వారి అనుచరులే లీజుదారులు. రూ.33.56 లక్షల వరకు వారు చెల్లించలేదు. ❖ కల్యాణమండపానికి ఏడాదికి రూ.10 లక్షలు చూపారు. నిత్యం శుభకార్యాలు జరుగుతున్నా అంత తక్కువ రాబడి చూపడం విశేషం. ❖ కాకినాడలోని వాణిజ్య సముదాయం నుంచి గత నాలుగేళ్లలో రూ.13.94 లక్షల లీజు బకాయిలు పేరుకుపోయాయి. రెండు దుకాణాలను లీజుకు తీసుకున్న ఓ వ్యక్తి రూ.9.20 లక్షలు చెల్లించలేదు. ❖ కడియం జడ్పీ పాఠశాల, మండపేట జడ్పీ కాంప్లెక్స్ నుంచీ లీజు సొమ్ము రాలేదు.

ఆదాయం పెంపు దిశగా చర్యలు..

జిల్లా పరిషత్తు ఆస్తులను ఆదాయ వనరులుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కార్యాలయం ఎదుట ఖాళీ స్థలంలో మరో నిర్మాణం చేపట్టి బ్యాంకుకు అద్దెకు ఇవ్వబోతున్నాం. కల్యాణ మండపాల ధరలను పెంచాల్సి ఉంది. ఆక్రమణల్లో ఉన్న భూములను గుర్తించి స్వాధీనం చేసుకుంటాం.

-లక్ష్మణరావు, జడ్పీ సీఈవో

తుది దశకు.. పుష్కర నివేదిక!

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రత్యేక అధికారి పాండ్యన్ నేతృత్వంలోని బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం అధికార యంత్రాంగం అమరావతి బయలుదేరి వెళ్లనుంది. దీంతో పుష్కర పనులు కొలిక్కి వస్తాయని యంత్రాంగం భావిస్తోంది. వచ్చే ఏడాది జూలై నెలాఖరున ప్రారంభమయ్యే పుష్కరాలకు సంబంధించి నిధులు కేటాయించాల్సి ఉంది. పనులు చేపట్టేందుకు ఇంకా ఏడాదిన్నర మాత్రమే మిగిలి ఉంది. దీనిపై అధికార యంత్రాంగం జిల్లాలో మూడుసార్లు సమీక్షించింది. పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తాజాగా ఈ ప్రతిపాదనలు అమరావతిలో పురపాలిక విభాగానికి అందజేశారు. ముఖ్యమంత్రి సమీక్ష తర్వాత పూర్తి స్థాయిలో చేపట్టాల్సిన విధి విధానాలపై నిర్ధారణకు రానున్నారు.

పర్యాటకంగా అభివృద్ధి చేయాలని..

● మరోవైపు గోదావరి తీరాన్ని పూర్తి స్థాయిలో పర్యాటకంగా తీర్చిదిద్దాలని ఇప్పటికే నిర్ణయించారు. ఈ మేరకు పుష్కరఘాట్ వద్ద పనులు చేపట్టారు. వీటి కోసం నిధులు భారీగానే ఖర్చు చేస్తున్నారు.

● గోదావరి తీరం అనుబంధంగా ఉన్న నియోజకవర్గాల్లో కూడా పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేదిక అందించారు.

● ఆలయాల అభివృద్ధి, గట్ల పటిష్ఠంపై దృష్టి సారించారు. ఆయా శాఖల పరిధిలో జలవనరుల శాఖ, విద్యుత్తు, అగ్నిమాపక, పోలీసు, మత్స్యశాఖల ద్వారా చేపట్టే పనుల వివరాలు నివేదికలో పొందుపర్చారు.

● పుష్కరాలకు వచ్చే భక్తులకు అప్పటికప్పుడు ఏర్పాటు చేయాల్సిన పుష్కర నగరాలు, రద్దీ నియంత్రణ, వసతి సౌకర్యాలు, రవాణా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొంటారు.

నేడు సీఎం సమీక్షించే అవకాశం



ఘాట్‌ల విస్తరణపై దృష్టి

పుష్కరాలకు ఆతిథ్య నగరం రాజమహేంద్రవరంతోపాటు కొవ్వూరు, నిడదవోలులో ఏర్పాట్లు చేయనున్నారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని నగరంతోపాటు గోదావరి ఆనుకొని ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ ఘాట్‌లను విస్తరించనున్నారు. వీటి సామర్థ్యాన్ని శాశ్వత ప్రాతిపదికన మెరుగుపర్చనున్నారు. ఇటు ధవళేశ్వరం నుంచి కాతేరు వరకు, అటు తొర్రేడు, సీతానగరం వరకూ ఘాట్‌లను పటిష్ఠం చేసి పుష్కర స్నానాలకు అనుకూలంగా తీర్చిదిద్దనున్నారు. వేమగిరి నుంచి విజ్జేశ్వరం వరకూ కూడా గట్లు బలోపేతం చేయనున్నారు.

నంబరు 1 కంత్రీలు

- ❖ ఫోన్లు హ్యాక్ చేసి ఆ నంబర్లతో సందేశాలు
- ❖ ఇటీవల ఆర్టీవో చలానా పేరిట మోసాలు



ఆర్టీవో చలానా పేరుతో వచ్చిన ఏపీకే ఫైల్

✦ సైబర్ నేరగాళ్లు రాజమహేంద్రవరానికి చెందిన ఓ వ్యక్తి ఫోన్ హ్యాక్‌చేసి అతని ఖాతాల్లోని రూ.లక్ష వరకు కొట్టేశారు. ఆ నంబరు నుంచే బంధువులు, స్నేహితుల సెల్‌ఫోన్లకు ఓ సందేశం వెళ్లింది. 'నాకు ట్రాఫిక్ చలానా వచ్చింది. మీ పేరు కూడా ఉంది. దయచేసి దాన్ని తనిఖీ చేయండి..' అని దాని సారాంశం. కొందరు అనుమానించి వదిలేయగా.. మరికొందరు తెలిసిన వ్యక్తేకదా.. అని ఓపెన్ చేశారు.

✦ ఓ వ్యక్తి చరవాణికి అతడి స్నేహితుడి నుంచి వాట్సాప్ సందేశం వచ్చింది. అర్జెంట్‌గా రూ.10వేలు పంపించాలని అందులో ఉంది. తెలిసిన వ్యక్తి కావడంతో మాట్లాడి నిర్ధారించుకోకుండానే డబ్బులు వేశాడు. తర్వాత అది సైబర్ నేరగాళ్ల పన్నాగమని తెలిసి లబోదిబోమన్నాడు.

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

సైబర్ నేరగాళ్లు రోజుకోలా మోసాలకు పాల్పడుతున్నారు. ఒక నేరం గురించి తెలుసుకుని అప్రమత్తం అయ్యేసరికి.. కొత్తమార్గాలు కనుక్కొని నిండా ముంచుతున్నారు. దీంతో అవగాహన ఉన్నవాళ్లు సైతం వీరి బారినపడి నష్టపోతున్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వస్తున్న సందేశాలతో చాలా మంది స్పందించడం లేదని.. ఇప్పుడు కొత్త పాచిక వేస్తున్నారు. ఏపీకే ఫైల్స్ ద్వారా కొందరి ఫోన్లను హ్యాక్ చేసి తర్వాత వారి నంబర్ల నుంచి అందులోని నంబర్లకు వాట్సాప్ సందేశాలు పంపిస్తున్నారు. తెలిసిన వ్యక్తులకే కదా.. అని వాటిని తెరిచిన వెంటనే ఫోన్ హ్యాక్ అయి.. వారి చేతిలోకి వెళ్లిపోతోంది. అందులోని బ్యాంకుల సమాచారం చోరీ చేసి డబ్బులు లాగేస్తున్నారు.

ఫిర్యాదులకు 1930 నంబరు

సైబర్ మోసాలపై ఫిర్యాదుకు 1930ను అందుబాటులోకి తెచ్చారు. నేరం జరిగిన గంటలోపు ఫిర్యాదు చేస్తే సొమ్ము నేరగాళ్లు తీసుకోకుండా అడ్డుకునే వీలు ఉంటుంది. అప్పటికే వేరే ఖాతాలకు బదిలీ అయినా వాటినీ స్తంభింపజేస్తారు. తాజాగా బెంగళూరు పోలీసులు రూ.2.16 కోట్ల మోసాన్ని నిలువరించి నిందితుడి ఖాతా నుంచి నగదు స్వాధీనం చేసుకోవడం గమనార్హం.

గతేడాది 975 ఫిర్యాదులు

జిల్లా వ్యాప్తంగా గతేడాది 1930 టోల్‌ఫ్రీ నంబరుకు 975 ఫిర్యాదులు అందాయి. బాధితులు నష్టపోయిన సుమారు రూ.10.39 కోట్ల నగదును వివిధ బ్యాంకుల ద్వారా ఖాతాల్లో స్తంభింపజేశారు. సైబర్ నేరాలకు సంబంధించి జిల్లాలో గతేడాది 42 కేసులు నమోదయ్యాయి.

అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఏపీకే ఫైల్స్‌ను చాలా మంది తెరవడం లేదు. తెలిసిన వ్యక్తుల నుంచి వచ్చే అలాంటి వాటి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఏ వ్యక్తి నుంచి ఏపీకే ఫైల్ వచ్చిందో చూశాకా.. దాన్ని తెరవకుండా నిజంగా ఆ వ్యక్తి పంపించారా..? అందులో ఏముందో

నిర్ధారించుకోవాల్సిందే..!

అతడు, అమెకు తెలుసా.. అనే విషయాలు నిర్ధారించుకోవాలి. వీలైనంతవరకు ఏపీకే ఫైల్‌ను తెరకపోవడమే మంచిది. ఒకవేళ పొరపాటున తెరిచినా, ఖాతాల్లో డబ్బులు నష్టపోయినా గంటలోపు పోలీసులను ఆశ్రయించాలి.

రూ.80వేల చిలుక ఎగిరిపోయింది..!

కాట్రేనికోన, న్యూస్‌టుడే: అపురూపంగా పెంచుకున్న చిలుక ఎగిరిపోవడంతో ఓ పక్షి ప్రేమికుడు లబోదిబోమంటున్నాడు. కొత్తపాలేనికి చెందిన యువకుడు బండారు దొరబాబు కాట్రేనికోనలో వస్త్రదుకాణం నిర్వహిస్తున్నాడు. పక్షి ప్రేమికుడైన అతడు మూడేళ్ల క్రితం రూ.80 వేలు వెచ్చించి హైదరాబాద్‌లో ఓ చిలుకను కొనుగోలు చేశాడు. అది మనుషుల మాటలను అనుకరించి అలాగే పలకడంతో చార్లి అని పేరు పెట్టి కంటికిరెప్పలా కాపాడుకుంటున్నాడు. సంక్రాంతి రోజున పంజరం నుంచి బయటకు వచ్చి ఎగిరిపోయిన ఆ పక్షి తిరిగి రాలేదు. ఎంత గాలించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నాడు.

చిలుక (చార్లి)

నాణ్యమైన సేవలు అందించాలి

అమలాపురం కలెక్టరేట్: ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకునేందుకు పలు రకాలుగా సమాచార సేకరణ జరుగుతోందన్నారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని సూచించారు. మహిళల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు, పెట్రోలింగ్, షీ-టీమ్స్ కార్యకలాపాలను పెంచాలని సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జ్యోతిలక్ష్మీ దేవి, పురపాలిక కమిషనర్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ: మంత్రి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనకు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందనడానికి రామచంద్రపురంలో తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్న వలసల పరంపరే నిదర్శనమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణ 13వ వార్డు బ్రాడీపేటలో లంక శ్రీనివాస్‌తో పాటు మరో 50 మంది వైకాపా కార్యకర్తలు, మహిళలు కలిసి గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి మంత్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, తెదేపా పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, కంచుమర్తి బాబూరావు, కవల నానాజీ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి
ప్రేమానురాగాలు, ఆత్మీయత కలబోసిన మీరు లేకపోవడం మాకు తీరని లోటు. మీ రూపం మా మదిలో ఎల్లప్పుడూ పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ...
భార్య: వోదూరి సీతారత్నం
జననం: 16-04-1952
మరణం: 13-01-2026
కుమార్తె: సాయి సుమలత
అల్లుడు: వరహాలబాబు
తమ్ముళ్లు: రామారావు, చిన్నరామారావు
మనుమలు: రుత్విక్ విధు, తస్విక్ విధు, నైతిక్ విధు
మరియు కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు
కీ. శే. శ్రీ వోదూరి ప్రసాదరావు గారు
Retd. Superintendent of Police (NC)
Commandant APSP
పెద్దకర్మ: తేది 24-01-2026 న శనివారం డోర్‌నెం. 8-44-11/5 ఆయుష్మాన్ భవన్ Old CBI Down చినవాల్తేర్ మా స్వగృహమందు జరుపబడును. 9908786808.

ఇక మిగిలింది రెండు పునాదులే..

చురుగ్గా జి.పెదపూడిలంక వంతెన నిర్మాణం

ఈనాడు మీ తోడు

న్యూస్‌టుడే, పి.గన్నవరం

బాహ్య ప్రపంచానికి దూరంగా వశిష్ఠ గోదావరి నదీపాయ మధ్యలో ఉన్న బూరుగులంక, జి. పెదపూడిలంక, ఊడుమూడిలంక, అరిగెలవారి పేట గ్రామాల కోసం రూ.71.42 కోట్లతో ప్రారంభించిన వంతెన నిర్మాణం కీలక దశకు చేరుకుంది. ఇంకా రెండు పునాదుల పనులు మాత్రమే చేపట్టాల్సి ఉంది. జి. పెదపూడిలంక సమీపంలో నిర్మిస్తున్న వంతెన ఎ-1, ఎ-2 అబెట్‌మెంట్‌లతో పాటు 1 నుంచి 9 వరకు పునాదులు కలిపి మొత్తం 11 పునాదులు నిర్మించనున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఎ-1(అబెట్‌మెంట్-1), ఒకటి నుంచి ఆరు వెరసి ఏడు పునాదులు పెడస్టల్ వరకు పూర్తయ్యాయి. ప్రస్తుతం 7, 8 నంబర్ల పునాదుల పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇక నదీపాయకు అవతలవైపున 9వ నంబరు పునాదితో పాటు ఎ-2 (అబెట్‌మెంట్-2) పనులు మొదలు పెట్టాల్సి ఉంది.

యుద్ధప్రాతిపదికన గడ్డర్ల నిర్మాణం

మరోవైపు కీలకమైన పీఎస్సీ గడ్డర్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. వంతెన పునాదులపై మొత్తం 30 గడ్డర్లు వస్తాయి. ఇప్పటికే ఎ-1, ఒకటో నంబరు పునాదిపై ఒక గడ్డర్‌ను ఉంచారు. మరో నాలుగు గడ్డర్లు సిద్ధంగా ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చి 31 వరకు వంతెన పూర్తి చేసేందుకు గడువు ఉంది. దాని కంటే ముందుగానే పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగించాలని గుత్తేదారు సంస్థ ఎ.ఇ.ఇ. నిర్ణయించింది. కుడివైపు అప్రోచ్‌కు సుమారు 25 వేల క్యూబిక్‌మీటర్ల మట్టి అవసరం. మిగిలిన రెండు పునాదుల పనులు కూడా మొదలుపెట్టే దిశగా గుత్తేదారు సంస్థ కార్యాచరణ చేస్తోందని పంచాయతీరాజ్‌శాఖ డీఈఈ అన్నం రాంబాబు తెలిపారు.

చురుగ్గా 7, 8 పునాదుల పనులు

రైతులకు అందని పరిహారం

ఈ వంతెన నిర్మాణం కోసం రైతుల నుంచి భూసేకరణ చేశారు. ఇది జరిగి రెండేళ్లు దాటిపోయింది. నేటికీ డబ్బులు చెల్లించలేదని వారంతా మదనపడుతున్నారు. సుమారు రూ.2.30 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది.

ఆయా లంక గ్రామాల ప్రజలకు వంతెన నిర్మాణ ఆవశ్యకతపై 'ఈనాడు' పలు కథనాల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చింది. అధికారుల్లో కదలిక ఏర్పడి పనులు వేగవంతమయ్యాయి.

15 రోజుల్లో చెల్లింపులు..

భూసేకరణ చేసిన రైతులకు డబ్బులు చెల్లించేందుకు సీఎఫ్‌ఎంఎస్ విధానంలో బిల్లులు అప్‌లోడ్ అయ్యాయి. ఈ ప్రక్రియ జరుగుతోంది. మరో 10 నుంచి 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమవుతాయి.

- పి.శ్రీకర్, ఆర్డీవో, కొత్తపేట

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రతి ఎకరాకు సాగునీరు అందాలి

అల్లవరం: రబీలో శివారు ప్రాంతాలకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ సూచించారు. గురువారం కొమరగిరిపట్నంలో అమలాపురం డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. పలు గ్రామాల నీటి సంఘం అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు పాల్గొన్నారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల్లో తూడు, గుర్రపు డెక్క, ఇతర వ్యర్థాలను పూర్తి స్థాయిలో తొలగించాలని సూచించారు. డీసీ ఛైర్మన్లు దాట్ల గోపీరాజు, రాజులపూడి వెంకటేశ్వరరావు, డ్రెయిన్స్ ఈఈ కిశోర్, నీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

మధురమే... మధురమే... మధురమే...
ఈ క్షణములు ఇంకా మధురమే...
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
80085 97607

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

FORD ECO Sport Car for sale year of Manufacturing 2016, Rajamahendravaram, Contact Cell: 85006 52624

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఇతర ప్రైవేట్‌సంస్థల్లో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

REAL ESTATE

HOUSE FOR SALE

KAKINADA CITY

House for Sale near Ashok Nagar, Meeseva Road, Kakinada, 370 Sq. Yards (52x65). Contact: R.S.Rao ✆ 9492770388.

LAND FOR SALE

GENERAL

పెద్దాపురం జగ్గంపేట రోడ్డు దగ్గర, కాట్రావులపల్లి గ్రామం, 2.5 ఎకరాల హౌస్ సైట్లకు అనుకూలం. ఫోన్: 9620474470

PLOT FOR SALE

KAKINADA CITY

Open Plot for Sale near Gokulam Temple, Gokulam Road, Kakinada. (45x67) 337 Sq.Yards. Contact: R.S.Rao ✆ 9492770388.

RAJANAGARAM

RJY, దివాన్‌చెరువు DTCP 100 గII స్థలం 7,50,000 మాత్రమే, 100% బ్యాంక్ లోన్. IT రిటర్న్స్, శాలరీ స్లిప్స్ అక్కర్లేదు. ✆ 7981281359, 9885028899

EENADU for Advertisement Contact: 8008597607

LEASE

GENERAL

గోకవరం లేదా కల్వచర్ల East-Godavari నందు సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం 15ఎకరాల భూమి 25సం.ల లీజుకు కావాలి. ఎకరానికి సం॥కు రూ.45వేలు ✆ 97036 01111, 95537 73444, 99854 68468

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 9600597690.

WANTED Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Contact: 79898 79447.

Wanted Experienced Social Teacher for High School, Primary Teachers Akshara School, Razole. Ph: 08862-295566, 7672020375

కార్ డ్రైవర్ కావలెను. రాజమండ్రిలో లోకల్‌గా తిరుగుటకు మంచి వాతావరణంలో అన్నివసతులతో డాబాకలదు. వయస్సు: 30-40 సం॥ వరకు. 2 వీలర్ & సెల్ ఉండవలెను. ✆ 99890 41637.

రాజమండ్రి, కోరుకొండ రోడ్డులో మా ఇంటివద్ద 2 సంవత్సరాల పిల్లల ఆలన పాలన చూసుకొనుటకు ★ కేర్‌టేకర్స్ కావలెను. Cont. Cell: 77999 88168

హౌస్‌కీపింగ్ సిబ్బంది అవసరం, శుభ్రపరచడం మరియు నిర్వహణ పని. ఉచిత ఆహారం మరియు వసతి. ✆ 9381635350

ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్ కాకినాడ నందు పనిచేయుటకు Duty Medical Officer (MBBS), Nursing GNM/B.Sc., (Experienced), Pharmacist -Male కావలెను. ✆ 93611 95340.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

10వ తరగతి చదివి సొంత మోటార్‌సైకిల్ కలిగిన 30 సం॥లోపు యువకులు లైన్ సూపర్‌వైజర్స్ గా కాకినాడలో చేయుటకు కావలెను. 9493814555, 9440836296.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం 18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం 14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం 16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నీచర్ షోరూం హోమ్ కంఫర్ట్స్ నందు పనిచేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ టెలీకాలర్ కావలెను. ✆ 93470 23002.

RJY, దేవిచౌక్ శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 9989876799

TATA ACE డ్రైవర్స్ (Q: ఇంటర్/ డిగ్రీ, 2 వీలర్ ఉడాలి) మరియు షాపునందు పనిచేయుటకు ★ ఆఫీస్ స్టాఫ్ కావలెను. జాంపేట, రాజమండ్రి ✆ 92466 57116

WANTED
లైఫ్ మెడికల్ స్టోర్స్
రాజమండ్రి నందు పనిచేయుటకు
- క్యాషియర్లు
- కంప్యూటర్ ఆపరేటర్లు
- ఫార్మాసిస్టులు
- ఫార్మసీ అసిస్టెంట్లు
- పార్ట్ టైమ్ స్టాఫ్
- కార్ డ్రైవర్స్
- డెలివరీ బాయ్స్ కావలెను

మా బ్రాంచులు: ప్రకాశ్‌నగర్, మెయిన్‌రోడ్, దేవిచౌక్, **99667 44450**

ACCOUNTING

ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీకి TDS, GST నందు అనుభవజ్ఞులైన అకౌంటెంట్ పెద్దాపురం, సామర్లకోట లోకల్ వారు కావలెను. MOB: 9492307699

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-75** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బ్యాటర్ల జోరు.. బౌలర్ల హోరు

- ఈఎస్ఎల్ 'నార్త్ ఆంధ్రా' స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం) జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘా స్వరూప్, జీజీయూ కులపతి సత్యనారాయణ రాజు, ప్రొ.వీసీ.రాజు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తదితరులు

శ్యామలాసెంటర్, రాజానగరం (రాజమహేంద్రవరం) న్యూస్‌టుడే: ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రాస్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్లు విజయభేరి మోగించాయి. మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో జరుగుతున్న ప్రాంతీయ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి (జూనియర్స్, సీనియర్స్ విభాగాలు) 8 జట్లు తలపడ్డాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ జట్టు క్రీడాకారుల ఇన్నింగ్స్ ప్రతి ఒక్కరిని ఉత్సాహపరిచింది. లోకేష్ 49, దుర్గాప్రసాద్ 42 పరుగులు చేశారు. బౌండరీలు, సిక్సర్లతో మోత మోగించారు.

సిక్కోలు జయకేతనం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే దుర్గాప్రసాద్ (42 పరుగులు, 3 వికెట్లు)

జూనియర్స్ విభాగం

ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం), విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌జేయూకేటీ జట్టు 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత విశాఖ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌జేయూకేటీ జట్టు 6 వికెట్ల నష్టానికి 177 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో లోకేష్ 33 బంతుల్లో 49 చేసి, ఒక్క పరుగు దూరంలో అర్ధసెంచరీ కోల్పోయాడు. దుర్గాప్రసాద్ 22 బంతుల్లో 42 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విజయం సాధించడానికి దోహదపడ్డాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టును శ్రీకాకుళం బౌలర్లు 98 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ జట్టులో హేమసుందర్ 20, బాలభద్ర 19, నరేష్ 17 పరుగులు చేశారు. ఆర్‌జేయూకేటీ క్రీడాకారుడు దుర్గాప్రసాద్ బౌలింగ్‌లోనూ రాణించి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

ట్రోఫీ అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (విశాఖపట్నం) క్రీడాకారులు

సామాజిక సేవలో 'ఈనాడు'ది చెరగని ముద్ర

అటు సామాజిక సేవ.. ఇటు క్రీడాపోటీల నిర్వహణలో 'ఈనాడు' చెరగని ముద్ర వేసుకుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ పేర్కొన్నారు. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి జీజీయూ కులపతి కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడారన్నారు.. ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ద్విచక్రవాహనం బహుమతిగా అందజేస్తారన్నారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొ.వీసీ. కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గీతం అదరహో

సీనియర్స్ విభాగం

ఎంవీజీఆర్ (విజయనగరం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గీతం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతం జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంవీజీఆర్ జట్టు 42 పరుగులకే ఆలౌటై పరాజయం పాలయ్యారు. గీతం వర్సిటీ బౌలర్లు మణికంఠ 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ప్రద్నేష్ సాయి 3 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అతను బ్యాటింగ్‌లోనూ 12 పరుగులు చేశాడు.

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో విజేతలు గీతం డీమ్డ్ యూనివర్సిటీ(విశాఖ) జట్టు క్రీడాకారులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే ప్రద్నేష్‌సాయి (3 వికెట్లు, 12 పరుగులు)

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఎంవీజీఆర్ (విజయనగరం) జట్టు క్రీడాకారులు

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Medical Partner: GSL
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT
FM Partner: Mee FM
Organised by: ఈనాడు

నిరంతర సేవా యాత్రికునికి శుభాభినందనలు

హిమశిఖరోజ్వల సేవామూర్తిగా నాలుగు దశాబ్దాలుగా నిరంతర సేవలందిస్తున్న శ్రీ వై.డి.రామారావు గారికి హార్దిక శుభాకాంక్షలు.

ఒక వ్యక్తి ఒక రంగంలో విజయం సాధించి పేరొందడం సాధారణమే కానీ, ఒకేసారి విభిన్న సేవారంగాల్లో నిబద్ధతతో కృషి చేసి, చేపట్టిన ప్రతి బాధ్యతలోనూ తమ ప్రత్యేకముద్ర వేయడం అతి కొద్దిమందికి మాత్రమే సాధ్యం. అటువంటి ప్రతిభాన్విత వ్యక్తి నిరంతర సేవా దీప్తి, నిత్యచైతన్యమూర్తి, రాష్ట్రపతి స్వర్ణపతక గ్రహీత శ్రీ వై.డి.రామారావు గారు. స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద జయంతి రోజు 1986 జనవరి 12వ తేదీన కాకినాడ సూపర్‌బజార్ ఛైర్మన్‌గా ఎన్నికై గత నాలుగు దశాబ్దాలుగా సహకార రంగంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగానే కాకుండా, క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్, టెన్నికాయిట్ సంఘాల అధ్యక్షునిగా, ఒలింపిక్ అసోసియేషన్ తూ.గో.జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్రసంఘ ఉపాధ్యక్షునిగా, ప్రజోపయోగమైన 25 భవనాల నిర్మాణ సారథిగా ప్రముఖపాత్ర పోషించి, ప్రస్తుతం కాకినాడలో రెడ్‌క్రాస్ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో రెడ్ క్రాస్ భవంతులు నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాతగా అవిరళమైన మీ కృషి అద్వితీయం, హర్షణీయం. కాలనీ సంక్షేమసంఘాల నిర్వహణలో జాతీయస్థాయి అవార్డు పొంది, రేట్ పేయర్, వినియోగదారుల, ప్రయాణీకుల సంఘాల అధ్యక్షునిగా, 7 సార్లు ZRUCC సభ్యుడిగా, కళా సాంస్కృతిక సాహితీ సామాజిక రంగాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన అనితరసాధ్యమైన మీ విశిష్ట సేవలు అమోఘం.. అమేయం. ప్రస్తుతం రెడ్ క్రాస్ జిల్లా, రాష్ట్రశాఖల ఛైర్మన్‌గా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా దేశంలో రెడ్‌క్రాస్ అత్యున్నత పురస్కారం రాష్ట్రపతి బంగారు పతకాన్ని పొంది, నిరంతరం విశిష్ట సేవా కార్యక్రమాలతో ఆదర్శ జీవనం కొనసాగిస్తున్న మీకు "రామకృష్ణ సేవాసమితి-అనపర్తి" వారి ప్రతిష్ఠాత్మక "వివేకానంద జీవన సాఫల్య పురస్కారం" మరియు ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో "సేవా రంగం"లో "జీవన సాఫల్య పురస్కారం" అందుకున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

డా॥ పరుచూరి కృష్ణారావు, ఛైర్మన్ / మేకా వెంకట హరినాధ బాబు, డైరెక్టర్ / ప్రగతి ఇంజినీరింగ్ కాలేజి సూరంపాలెం

చందలాడ పద్మరాజు / సామర్లకోట

తోట సుబ్రహ్మణ్యం / మేనేజింగ్ డైరెక్టర్ / ఎలైట్ నేచురల్ ఆయిల్స్ & ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ / ఎలైట్ ప్రోసెస్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ మరియు / కాకినాడ సిద్దార్థ నగర్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

డా॥ ఆలూరి విజయలక్ష్మి / విజయలక్ష్మి హాస్పిటల్ / కాకినాడ

నెక్కంటి శ్రీనివాస్ ఇంద్రప్రస్థ కన్‌స్ట్రక్షన్స్ / కాకినాడ • హైదరాబాద్

నేమాని VVRK ప్రసాద్‌బాబు / రిటైర్డ్ ఇంజినీర్ / కాకినాడ

హిమశిఖరోజ్వల సేవామూర్తిగా.. నాలుగు దశాబ్దాలుగా నిరంతర సేవలందిస్తున్న శ్రీ వై.డి.రామారావు గారికి హార్దిక శుభాకాంక్షలు.

ఒక వ్యక్తి ఒక రంగంలో విజయం సాధించి పేరొందడం సాధారణమే కానీ, ఒకేసారి విభిన్న సేవారంగాల్లో నిబద్ధతతో కృషి చేసి, చేపట్టిన ప్రతి బాధ్యతలోనూ తమ ప్రత్యేక ముద్ర వేయడం అతి కొద్దిమందికి మాత్రమే సాధ్యం. అటువంటి ప్రతిభాన్విత వ్యక్తి నిరంతర సేవాదీప్తి, నిత్యచైతన్యమూర్తి, రాష్ట్రపతి స్వర్ణపతక గ్రహీత శ్రీ వై.డి.రామారావు గారు.

స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద జయంతి రోజు 1986 జనవరి 12వ తేదీన కాకినాడ సూపర్‌బజార్ ఛైర్మన్‌గా ఎన్నికై గత నాలుగు దశాబ్దాలుగా సహకార రంగంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగానే కాకుండా, క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్, టెన్నికాయిట్ సంఘాల అధ్యక్షునిగా, ఒలింపిక్ అసోసియేషన్ తూ.గో. జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్రసంఘ ఉపాధ్యక్షునిగా, ప్రజోపయోగమైన 25 భవనాల నిర్మాణ సారథిగా ప్రముఖపాత్ర పోషించి, ప్రస్తుతం కాకినాడలో రెడ్‌క్రాస్ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో రెడ్ క్రాస్ భవంతులు నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాతగా అవిరళమైన మీ కృషి అద్వితీయం, హర్షణీయం. కాలనీ సంక్షేమసంఘాల నిర్వహణలో జాతీయస్థాయి అవార్డు పొంది, రేట్ పేయర్, వినియోగదారుల, ప్రయాణీకుల సంఘాల అధ్యక్షునిగా, 7 సార్లు ZRUCC సభ్యుడిగా, కళా సాంస్కృతిక సాహితీ సామాజిక రంగాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన అనితరసాధ్యమైన మీ విశిష్ట సేవలు అమోఘం.. అమేయం. ప్రస్తుతం రెడ్ క్రాస్ జిల్లా, రాష్ట్రశాఖల ఛైర్మన్‌గా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా దేశంలో రెడ్‌క్రాస్ అత్యున్నత పురస్కారం రాష్ట్రపతి బంగారు పతకాన్ని పొంది, నిరంతరం విశిష్ట సేవా కార్యక్రమాలతో ఆదర్శ జీవనం కొనసాగిస్తున్న మీకు "రామకృష్ణ సేవాసమితి-అనపర్తి" వారి ప్రతిష్ఠాత్మక "వివేకానంద జీవన సాఫల్య పురస్కారం" మరియు ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో "సేవా రంగం"లో "జీవన సాఫల్య పురస్కారం" అందుకున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

నూతలపాటి పూర్ణచంద్రరావు, ఛైర్మన్ / ప్రగతి విద్యాసంస్థలు / ✦ కాకినాడ ✦ పెదాపురం ✦ జగపతినగరం ✦ రాజమండ్రి ✦ రావులపాలెం

కృష్ణ కుమారి అప్పసాని / డైరెక్టర్: ఛార్మ్స్ గ్రూప్ ఆఫ్ బ్యూటీ క్లినిక్స్, కాకినాడ & IBHS Beauty Institute

ఈలప్రోలు విష్ణువర్ధనరావు / మేనేజింగ్ డైరెక్టర్ / AVR జింక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, యానాం / సుధార ష్రిమ్స్ హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ / విష్ణు ఫిల్లింగ్ స్టేషన్

కోరమాండల్ షిప్పింగ్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ / కాకినాడ

అసోసియేటెడ్ సైంటిఫిక్ కంపెని / కాకినాడ

పాలడుగు సుబ్రహ్మణ్యం / కాకినాడ

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యా

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్

అంతర్వేది ఉత్సవాలు విజయవంతం చేద్దాం

ణోత్సవాలను వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో విజయవంతం చేద్దామని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పేర్కొన్నారు. ఏర్పాట్లపై గురువారం సమీక్షించారు. తొమ్మిది రోజుల ఉత్సవాల్లో భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి చేయాల్సిన పనులు, సౌకర్యాలపై చర్చించారు. సేవాకమిటీ సభ్యులను పలు బృందాలుగా విభజించి క్యాలెన్లు వద్ద, తాగునీటి పంపిణీ, పారిశుద్ధ్యం తదితర విభాగాలకు కేటాయించారు. అనంతరం ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. దేవాదాయశాఖ జిల్లా ఏసీ సత్యనారాయణ, ఏసీ నాగవరప్రసాద్, కమిటీ ఛైర్మన్ రమేష్‌రాజు, సీఐ నరేష్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్డ్	257-00
స్కిన్‌లెస్	292-00

చొప్పెల్లలో 'టార్టాయిస్' చిత్రబృందం సందడి

చిత్రీకరణలో నటుడు రాజ్‌తరుణ్

ఆలమూరు, న్యూస్‌టుడే: చొప్పెల్ల లాకుల వద్ద గురువారం సినీ నటుడు రాజ్‌తరుణ్, నూతన నటి అమృతా చౌదరి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న టార్టాయిస్ చిత్రబృందం సందడి చేసింది. ప్రత్యేకంగా వర్షం సెట్‌ను రూపొందించి లాకులపై పలు సన్నివేశాలను చిత్రీకరించారు. నర్సిపూడికి చెందిన సుమారు 50మంది పిల్లలు పాల్గొన్నారు. సినీ దర్శకుడు కె.రిత్విక్‌కుమార్ మాట్లాడుతూ అవసరాల శ్రీనివాస్, ధన్యబాలకృష్ణ, రవి కాలే వంటి తారాగణం ఈ సినిమాలో ఉందన్నారు. చంద్రబోస్ ఈ సినిమాకు పాటలు, మాటలు రాయగా అనూప్ రూబెన్స్ సంగీతాన్ని శబరి కెమెరామెన్‌గా ఉన్నారన్నారు. మూడు రోజులుగా రావులపాలెం పరిసరాల్లో చిత్రీకరణ జరుగుతోందన్నారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ కార్యాలయం : డి.నెం.6-12-5/1, 2వ ఫ్లోర్, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురు, రాజమహేంద్రవరం-533101. మరియు
బ్రాంచ్ ఆఫీస్ : రావులపాలెం
వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

శ్రీ ముత్యాల శ్రీనివాసరావు కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 9(1) తో కలిపి చదువబడే, స్థిరాస్తుల విక్రయం కొరకు తేదీ **24.04.2025 నాటి ఇంటెండింగ్ సేల్ నోటీసు** యొక్క 30 రోజుల గడువు ముగిసిన తరువాత ఇప్పుడు జారీ చేయబడిన ఈ-వేలం విక్రయ నోటీసు. చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8(6) ప్రకారం నిర్దేశించిన విధంగా మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఈ ఇ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడిందని రుణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు / కో-అప్లికెంట్స్‌కు / సహ-రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు / కో-అప్లికెంట్స్ / సహ-రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని, "ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో" మరియు "ఏమి ఉంటే అది" ప్రాతిపదికన **28.02.2026 తేదీన ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విక్రయించబడును.** SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వారు రుణగ్రహీత/హామీదారు(ల)కు జారీ చేసిన **29.07.2023 తేదీనాటి డిమాండ్ నోటీసు** తేదీ ప్రకారం ఉన్న బాకీ **29.07.2023 తేదీనాటికి రూ.71,25,594/-** మరియు 30.07.2023 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు ఇతర ఛార్జీలు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

అగ్రిమెంట్ నెం. RVPLMTF1905300001

రుణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:
1. **ముత్యాల శ్రీనివాసరావు, తండ్రి: కొండయ్య నాయుడు, ఆక్వా & కోకోనట్ బిజినెస్,** డి.నెం.3-118, తోట మెరక, గోగన్నమఠం-533248, రాజోలు, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతము డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా **(ఋణగ్రహీత).**
2. **ముత్యాల రమాదేవి, భర్త: శ్రీనివాసరావు, గృహిణి,** డి.నెం.3-118, తోట మెరక, గోగన్నమఠం-533248, రాజోలు, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతము డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా **(హామీదారు).**
3. **ఆకుల వెంకట మురళీ కృష్ణ మోహన్, తండ్రి: సత్యనారాయణ, కోకోనట్ బిజినెస్,** డి.నెం.1-101, రామాలయం దగ్గర, ఎవి గ్రూప్, మోరిపోడు, సఖినేటిపల్లి-533250, తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతము డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా **(హామీదారు).**

మామిడికుదురు సబ్-రిజిస్ట్రార్ వారి దస్తావేజు నెం. 1123/2019 ప్రకారం తనఖావుంచిన ఆస్తి:

ఐటమ్ నెం.1: (దస్తావేజు నెం. 1112/2006 పరిధిలోని ఆస్తి). తూర్పు గోదావరి జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు సబ్-డిస్ట్రిక్ట్, గోగన్నమఠం గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలకు చెందిన ఆర్.యస్.నెం.195/4 లోని జిరాయితీ మాగాణి భూమి, తదుపరి ఉప-విభజన చేయబడిన ఆర్.యస్.నెం.195/4-A లోని విస్తీర్ణం ఎ. 0.38 సెంట్లు లేదా 0.153 హెక్టార్ల భూమికి **సరిహద్దులు: తూర్పు:** వర్రే అనంత లక్ష్మి మరియు అల్లు రమేష్ గార్ల భూమి, **దక్షిణం:** సర్కార్ చెరువు భూమి, **పడమర:** పెద్దేటి దుర్గా శ్రీ లక్ష్మి గారి భూమి, **ఉత్తరం:** ముత్యాల సత్యనారాయణ సోదరుల భూమి.

ఐటమ్ నెం.2: (దస్తావేజు నెం. 2082/2015 పరిధిలోని ఆస్తి). తూర్పు గోదావరి జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు సబ్-డిస్ట్రిక్ట్, గోగన్నమఠం గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలకు చెందిన ఆర్.యస్.నె. 195/3 లోని మొత్తం విస్తీర్ణం ఎ. 0.54 సెంట్ల జిరాయితీ మెట్ట భూమిలో, తదుపరి ఉప-విభజన చేయబడిన ఆర్.యస్.నెం.195/3-B లో ఎ. 0.44 సెంట్ల విస్తీర్ణంలో గల ఎ. 0.02 సెంట్లు లేదా 96.8 చ.గ.ల స్థలానికి **సరిహద్దులు: తూర్పు:** పంచాయతీ రోడ్డు, **దక్షిణం:** చేట్ల పెద్దిరాజు గారి భూమి, **పడమర:** ముత్యాల శ్రీనివాస రావు గారి భూమి, **ఉత్తరం:** అల్లు ఏసు బాబు గారి భూమి.

ఆస్తిపై ఉన్న రుణభారాలు: ఏమీ లేవు.

అగ్రిమెంట్ నెం.	ఆస్తి రిజర్వ్‌ధర	EMD మొత్తము:	EMD చెల్లింపు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేదీ	EMD చెల్లించడానికి చివరి తేదీ	ఆస్తి తనిఖీ తేదీ.
RVPLMTF1905300001	రూ.77,44,000/- (అక్షరాల డెబ్బై ఏడు లక్షల నలభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)	రూ.7,74,400/- (అక్షరాల ఏడు లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)	డిడి రూపంలో "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట తీయవలెను	రూ. 25,000/-	28.02.2026	27.02.2026	26.02.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటి కోసం M/s.**శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, కాంటాక్ట్ పర్సన్: శ్రీ గౌరవ్ నంబూదిరి ఫోన్: 9833922941,** ఈమెయిల్: శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆథరైజ్డ్ ఆఫీసర్, **శ్రీ డి.రామమోహన్, ఫోన్: 9849824075** నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు.

ఎటువంటి కారణం చూపకుండా ఏవైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనల కోసం **https://eauctions.Samil.in/home** లేదా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లోని **https://www.shriramfinance.in/auction** లింక్‌ను చూడగలరు.

గమనిక: NCLT, చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడింది అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి, పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

ప్రదేశము: రాజమండ్రి, తేది: 22.01.2026 — సం/-అధీకృత అధికారి

(c) eenadu

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి

పి.గన్నవరం: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు. కె.ఏనుగుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన తోలేటి హరిప్రసాద్ రూ.60 వేలు విలువైన కంప్యూటర్‌ను బహూకరించారు. దీనిని ఎమ్మెల్యే సమక్షంలో గురువారం పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత తండ్రి తోలేటి వెంకటనాయుడు అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు పుచ్చకాయల సత్యనారాయణ పదోతరగతి విద్యార్థులకు రాత పుస్తకాలు అందించారు. గ్రామంలో రూ.6 లక్షలతో ఏర్పాటు చేసే సిమెంటు రహదారి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. సర్పంచి తోలేటి బంగారునాయుడు, ప్రధానోపాధ్యాయిని ఎలిజబెత్, సహకార సంఘ అధ్యక్షుడు బొరుసు సత్యనారాయణ, సత్తిబాబు, శ్రీనుబాబు పాల్గొన్నారు.

లంక భూముల ఆక్రమణపై నిరసన

బొబ్బర్లంక(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: జిల్లా మొత్తానికి తాగునీరు సరఫరా చేయాలనే పేరుతో ఒక సంస్థ బొబ్బర్లంక శివారులో సాగు చేసుకుంటున్న లంక భూములను ఆక్రమించే ప్రయత్నం చేస్తోందని వెంటనే ఈ ప్రక్రియ నిలుపుదల చేయాలని గ్రామానికి చెందిన వశిష్ఠ ఫార్మింగ్ అండ్ కల్టివేటింగ్ సొసైటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇందులో భాగంగా గురువారం సొసైటీ ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. ప్రతినిధులు మాట్లాడుతూ ప్రాజెక్టు పేరుతో గ్రామంలోని సాగులో ఉన్న లంక భూములను ఆక్రమించడం ప్రజల జీవనాధారంపై ప్రత్యక్ష దాడిచేయడమేనన్నారు. ఈ భూములు లేకపోతే అనేక కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884
ఉ. 10 - మ. 1

పంటబోదెలో పూడికతీత

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: దేవరపల్లి పంటబోదెలో పూడిక పేరుకుపోవడంతో పంటచేలకు సాగునీరు అందడం లేదు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శర్మ దృష్టికి తీసుకుని వెళ్లగా కూలీలతో తీయించారు. ● గోపాలపురం డ్రెయిన్‌లో పూడిక పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. కార్యదర్శి సాయిపట్టాభిరామయ్య దృష్టికి తీసుకువెళ్లగా పూడిక తీయించారు.

స్పందనకు వందనం

చెత్తాచెదారం శుభ్రం

రావులపాలెం పట్టణం: రావులపాలెం కొత్తకాలనీలో రోడ్డుచెంత చెత్తాచెదారం పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందితో శుభ్రం చేయించారు.

అయినవిల్లి, న్యూస్‌టుడే: తొత్తరమూడి పంచాయతీ పరిధిలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి అన్వర్ వద్ద ప్రస్తావించగా పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు.

పిచ్చిమొక్కల తొలగింపు

మలికిపురం, న్యూస్‌టుడే: పడమటిపాలెంలో రోడ్ల పక్కన తుప్పలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సర్పంచి ఆకుల మాధవీనాగలక్ష్మి స్పందించి స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయం రోడ్డు నుంచి నీటికన్నం రోడ్డు వరకు శుభ్రం చేయించారు.

శిథిల భవనాలు..
పాడైపోయిన రసాయనాలు
• ఇంటర్ ప్రయోగ పరీక్షలకు ఇబ్బందులు

పరిశీలన

అరకొర పరికరాలు.. పాడైపోయిన రసాయనాలు.. శిథిల భవనాలు.. ఇవీ ఇంటర్మీడియట్ విద్యార్థులను వేధిస్తోన్న సమస్యలు. ఈ నెల 27 నుంచి ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పరిస్థితిని 'న్యూస్‌టుడే' పరిశీలించగా పలు లోపాలు వెలుగుచూశాయి. ఈ ఏడాది కూడా అసౌకర్యాల నడుమే పరీక్షలకు సన్నద్ధం అవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.

– మలికిపురం, మామిడికుదురు, రాజోలు, అయినవిల్లి

వేరే చోట సాధన

మలికిపురం మండలం కేశనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎటువంటి ప్రయోగశాల సౌకర్యం లేదు. బట్టేలంక ప్లస్-2 జూనియర్ కళాశాలలో భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం ప్రయోగశాలలు మాత్రమే ఉన్నాయి. ఇక్కడి విద్యార్థులు మలికిపురంలోని ఏఎఫ్‌డీటీ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో సాధన చేస్తున్నారు. మొత్తం 24 మంది అక్కడే ప్రయోగ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు వై.లక్ష్మణరావు, ఎన్.వి.వి.హనుమంతరావు తెలిపారు. ఏఎఫ్‌డీటీ కళాశాల నుంచి 117 మంది కూడా అక్కడే పరీక్షలకు హాజరవుతారు. ఆయా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు సౌకర్యాలు ఉన్నాయి.

తలుపులు ఊడిపోయి..

రాజోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగశాల శిథిల స్థితికి చేరింది. 1968లో నిర్మించిన భవనాల్లోనే మూడు ప్రయోగశాలలు నిర్వహిస్తున్నారు. గోడలకు చెద పట్టడంతో తరచూ తొలగిస్తున్నారు. కొన్ని కిటికీల తలుపులు ఊడిపోయాయి. గోడలు బీటలు తీయడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీటి స్థానంలో పక్కా భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై ప్రిన్సిపల్ శాంతి కుమారిని వివరణ కోరగా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టిలో పెట్టానన్నారు.

రాజోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గోడలు బీటలుతీసి కిటికీ తలుపులు ఊడిపోయిన గది

అవస్థల నడుమే..

అయినవిల్లి ఎస్ఎన్‌వీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడికి నేదునూరు హైస్కూల్ ప్లస్, ముక్తేశ్వరం, ఎస్.మూలపొలం గ్రామాల్లో ఉన్న ప్రయివేట్ కళాశాలల నుంచి 330 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇక్కడ ప్రయోగ పరీక్షలకు కావాల్సిన పరికరాలు అరకొరగా ఉన్నాయి. సుమారు 20 ఏళ్ల కిందటి పరికరాలనే వినియోగిస్తున్నారు. కావాల్సిన రసాయనాల కోసం ప్రతిపాదనలు పంపామని, అవి రావాల్సి ఉందని ప్రిన్సిపల్ స్వర్ణకుమారి తెలిపారు. విద్యుత్తు, తాగునీరు, సీసీ కెమెరాలు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఉన్నాయి.

అయినవిల్లి ఎస్ఎన్‌వీఆర్ కళాశాలలో భౌతిక శాస్త్రం ల్యాబ్‌లో కాలం చెల్లిన పరికరాలు

● మామిడికుదురు జూనియర్ కళాశాలలో 25 మంది ప్రయోగ పరీక్షలకు హాజరుకానున్నారు. ఇక్కడ ప్రాక్టికల్ పరీక్షలకు నాలుగు గదులు సహా అవసరమైన పరికరాలు, రసాయనాలు ఉన్నాయి. 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తాగునీటి సౌకర్యాలను సిద్ధం చేశారు.

నేడు అక్షరాభ్యాస కార్యక్రమం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెంలోని శ్రీసత్యసాయి సేవా మందిరంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ కన్వీనర్ మన్యం పర్వతవర్ధనరావు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. పూజా సామగ్రి ఉచితంగా ఇస్తామన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకువచ్చి పూజల్లో పాల్గొనాలని కోరారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

మామిడికుదురు, న్యూస్‌టుడే: నగరం ఉపకేంద్రంలో ఆర్‌డీఎస్ఎస్ పనులకు గాను శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు సంబంధిత ఈఈ కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ సరఫరా ఉండదన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత తనిఖీ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి, తాడిపూడి, కట్టుంగ, లొల్ల, మెర్లపాలెం గ్రామాల్లో రూ.1.5 కోట్లతో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేసిన వివిధ అభివృద్ధి పనులను గురువారం జిల్లా విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ (ఇంజినీరింగ్) అధికారులు నిశితంగా పరిశీలించారు. సిమెంటు రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాల నాణ్యత ఎలా ఉన్నాయనేది పరిశీలించి వేసిన కాంక్రీట్ నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా డీఈ అహ్మద్ మాట్లాడుతూ నమూనాలను ప్రయోగశాలకు పంపి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక పంచాయతీరాజ్ జేఈ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధం.. తులాభారం

శాసనసభ ఎన్నికల్లో గిడ్డి సత్యనారాయణ పి.గన్నవరం ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే సమ్మక్క-సారమ్మ సన్నిధిలో తులాభారం నిర్వహిస్తానని అంబాజీపేట మండలం నందంపూడికి చెందిన అభిమాని పితాని వెంకటేశ్వరరావు మొక్కుకున్నారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యేని ఇంటికి ఆహ్వానించి సంప్రదాయబద్ధంగా బెల్లంతో తులాభారం వేశారు.

– న్యూస్‌టుడే, అంబాజీపేట

ఆక్వా రైతులకు అవగాహన

మలికిపురం: ఫిష్‌వైజ్, మోంటెరే బే ఆక్వేరియంల సంయుక్త ఆధ్వర్యంలో దిండి క్లబ్ మహీంద్రా రిసార్ట్స్‌లో ఆక్వా సాగుపై చేపట్టిన సదస్సులో భాగంగా రెండో రోజైన గురువారం 'సహకారంతో పరిష్కారం' అనే అంశంపై రైతుల సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు. రొయ్యల పెంపకంలో అనుభవం, వారు అనుసరిస్తున్న విధానాలతో మరిన్ని ఆచరణాత్మక పరిష్కారాలు కనుగొనవచ్చన్నారు. ప్రస్తుతం ప్రభావితం చేస్తున్న పోకడలు, కీలక సవాళ్లను వివరించారు. ఫిష్‌వైజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జెన్నీ బార్కర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కాటే ఒ రూర్కే పాల్గొన్నారు.

విద్యార్థులను గంజాయి బారినుంచి కాపాడుకుందాం

కొత్తపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు గంజాయి బారిన పడకుండా కాపాడుకోవాలని కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర అన్నారు. గురువారం కొత్తపేటలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో చేపట్టనున్న విస్తృత అవగాహనా కార్యక్రమం కరపత్రాలను కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర, ఏఎస్సై వెంకటేశ్వరరావు చేతులమీదుగా ఆవిష్కరించారు. యువతను సరైన దారిలో నడిపించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో మత్తు పదార్థాలపై నిరోధక దృక్పథం పెంపొందిస్తే భవిష్యత్తు తరాలు సుస్థిరంగా ఎదుగుతాయని అన్నారు. టి.శివకుమార్, జి.రాంకుమార్, వై.మురళి, టి.విజయ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్సై సురేంద్ర, యూటీఎఫ్ సభ్యులు

న్యాయం చేయాలని హమాలీల వినతి

మామిడికుదురు, న్యూస్‌టుడే: నగరం కేంద్రంగా రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని అయిదు మండలాలకు చెందిన చౌకధర దుకాణాలకు సరకులు ఎగుమతి, దిగుమతి చేసే ఎం.ఎల్.ఎస్. కేంద్రంలో పనిచేసే తమకు న్యాయం చేయాలని కోరుతూ హమాలీలు(జట్టు కార్మికులు) జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావుకు మామిడికుదురులో గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కేంద్రంలోని మూడు మండలాలను సఖినేటిపల్లిలో నిర్మించనున్న కొత్త గోదాముకు కలపనుండటంతో తమ ఉపాధి అగమ్యగోచరంగా మారనుందన్నారు. పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని మండలాలను నగరంలోని ఎం.ఎల్.ఎస్.కు అనుసంధానించాలని కోరారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు

పదోతరగతి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సర్వేశ్వరశర్మ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా వాటిని సవాలుగా తీసుకుంటే చక్కటి ఫలితాలు వస్తాయని సైన్సుపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సీవీ సర్వేశ్వర శర్మ సూచించారు. కోనసీమ సైన్సుపరిషత్ ఆధ్వర్యంలో 2,930వ అవగాహన సభ గురువారం నరేంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీపీ త్సల్లా బిందు మాధవరావు అధ్యక్షతన జరిగింది. సర్వేశ్వరశర్మ పాల్గొని పదోతరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడి లేకుండా రాస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రధానోపాధ్యాయుడు వీరభద్రం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురస్కారాల ప్రదానం

నిర్వాహకులతో ఉపాధ్యాయులు

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: సఖినేటిపల్లి మండలంలోని వివిధ పాఠశాలల్లో(ఎంపీపీ, జడ్పీ) పనిచేస్తున్న 50 మంది ఉపాధ్యాయులకు వరిమ పురస్కారాలను ఎంపీపీ మల్లిబాబు, ఎంఈవోలు కిషోర్‌కుమార్, వెంకటేశ్వరరావు గురువారం ప్రదానం చేశారు. సెలవులు తక్కువ పెట్టడం, ఎక్కువ విద్యార్థులను చేర్చడం, పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన, పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన వారికి 'వరిమ అవార్డు-2026'లు ఇవ్వడం జరిగిందని ఎంఈవో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వీరాస్వామి, జగదీప్, కనకలింగేశ్వరరావు పాల్గొన్నారు.

నిధుల్లేక.. నిర్మాణం పూర్తికాక..

రాజోలు పంచాయతీరాజ్ సబ్‌డివిజన్ కార్యాలయం పైఅంతస్తు ఐదేళ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయింది. గత ప్రభుత్వం దీని నిర్మాణానికి మండల పరిషత్ నుంచి రూ.6 లక్షలకు ప్రతిపాదనలు పంపగా రూ.2 లక్షలు మాత్రమే మంజూరయ్యాయి. పిల్లర్లు వేసి గోడల వరకు కట్టి వదిలేశారు. డీఈఈ కృష్ణంరాజును వివరణ కోరగా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, రాజోలు

ఏటిగట్టును శుభ్రం చేయరూ..

కట్టుంగ గ్రామ ఏటిగట్టు పొడవునా పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగిపోయాయి. దీంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. గోదావరి స్నానాలు చేసేందుకు, లంకల్లోకి వెళ్లాలన్నా మార్గం లేదు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించగా ఉపాధిహామీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి శుభ్రం చేయించేందుకు కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ఇసుక పేరుకుపోయి.. జారిపడి

మామిడికుదురులోని 216 జాతీయ రహదారి(బైపాస్) నుంచి అప్రోచ్ రోడ్డు వేయకపోవడంతో వాసంశెట్టివారిపాలెం, జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే స్థానికులు, విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం అక్కడ ఇసుక పేరుకుపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏఈఈ వెంకటరమణ మాట్లాడుతూ ఇబ్బంది లేకుండాచూస్తామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

తుప్పలతో నిండి.. మురుగు నిలిచి

కొమరాడ చిన్నతరహా మురుగునీటి కాలువ తుప్పలతో దుర్భరంగా మారింది. గట్లు కుంగిపోవడంతో సమస్య జటిలమైంది. సుమారు 120 ఎకరాల చేలు, కొబ్బరి తోటల నుంచి మురుగు నీటిని మళ్లించడంలో అడ్డంకులను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు. తుప్పలు, తూడు తొలగిస్తామని ఏఈఈ ఆనంద్‌కిరణ్ తెలిపారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

అపరిశుభ్రంగా మంచినీటి ట్యాంకు

రామరాజులంక శివారు పెదతిప్పలోని ఆర్‌డబ్ల్యూఎస్‌కు చెందిన మంచినీటి ట్యాంకు అపరిశుభ్ర వాతావరణంలో ఉంది. చుట్టూ తుప్పలు, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. దీనివల్ల పాములు, విష పురుగులు సంచరించే అవకాశం ఉంది. పైగా దీన్ని ఆనుకునే పాఠశాల ఉంది. విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ కార్యదర్శి టి.ఏసుబాబును వివరణ కోరగా శుభ్రం చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

వాహనం ఢీకొని చిరువ్యాపారి దుర్మరణం

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు మండలం పాలగుమ్మి బైపాస్‌పై జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ వివరాలను ఎస్సై బి.రాజేష్‌కుమార్ వెల్లడించారు. పాలకొల్లుకు చెందిన షేక్ మస్తాన్(45) గ్రామాల్లో తిరుగుతూ గ్యాస్ పొయ్యిలు బాగు చేయడంతో పాటు అమ్మవారి తీర్థాల్లో బుడగలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటాడు. బుధవారం రాత్రి సైకిల్‌పై పాలగుమ్మి బైపాస్ రోడ్‌లో నగరం వైపు వెళుతుండగా ద్విచక్రవాహనం ఢీకొట్టింది. తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

న్యాయం చేయాలని ఆందోళన

రాజోలు, న్యూస్‌టుడే: గంటిలో దాడికి గురైన దళిత యువకుల కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరిగిందని దళిత చైతన్యవేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తహసీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. దాడిలో గాయపడిన యువకులకు చికిత్స అందించకుండా ఇబ్బందులకు గురిచేసి అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యాలయం వద్ద నిరసన వ్యక్తంచేశారు. బత్తుల మురళీకృష్ణ, చిలకపాటి శ్రీధర్, లిఖితపూడి బుజ్జి, బొడ్డపల్లి ప్రసాద్, మందపాటి మధు, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

రాజోలు, మామిడికుదురు: రాజోలు ఇసుక ర్యాంపుపై గనులశాఖ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఈ నెల 9న 'ఆగని దందా.. మారని పంథా' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించారు. గురువారం రెండు ట్రాక్టర్లు, రెండు బోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఏడీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఇక్కడ ఇసుక తవ్వేందుకు అనుమతులు లేవన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లి అక్కడ ప్రమాదానికి గురై మూడు నెలల పాటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థికంగా ఆసరా కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. సఖినేటిపల్లికి చెందిన గొల్లమండల శామ్యూల్(29) సౌదీ అరేబియాలోని ఓ పరిశ్రమలో విధులు నిర్వహించేవారు. గత ఏడాది జనవరిలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరి మూడు నెలల తర్వాత మృతి చెందారు. ఈ నేపథ్యంలో అతనికి సంబంధిత పరిశ్రమ ద్వారా అందాల్సిన బీమా, ఇతర పరిహారాన్ని విదేశీవ్యవహారాల రెవెన్యూ చట్టం ద్వారా రాబట్టినట్లు తెలిపారు. సఖినేటిపల్లి తహసీల్దార్ ద్వారా శామ్యూల్ వారసులను గుర్తించి వారికి రూ.13.98 లక్షల చెక్కును గురువారం కలెక్టర్ అందించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విశ్వేశ్వరరావు, గొల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శామ్యూల్ కుటుంబ సభ్యులకు చెక్కు అందిస్తున్న కలెక్టర్

రాజోలులో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

బ్యాంకు ఉద్యోగుల నిరసన

రాజోలు, న్యూస్‌టుడే: తమ డిమాండ్ల సాధన కోసం బ్యాంక్ ఉద్యోగులు రాజోలులో గురువారం నిరసన వ్యక్తం చేశారు. వారానికి ఐదు రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలన్నారు. గత కొంతకాలంగా అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని నినాదాలు చేశారు. ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 27న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారుల సంఘం జోనల్ సెక్రటరీలు కె.సురేష్‌కుమార్, ఎ.గణేశ్వరరావు, కె.రామారావు, సత్యసాగర్, విజయ్, సూర్య, వర్మ, స్వరూప్, రమణ, కృష్ణప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితుడికి మిత్రుల చేయూత

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: ఇటీవల పిడుగుపడి సఖినేటిపల్లి మండలం గొంది గ్రామానికి చెందిన గెడ్డం జాన్సన్ ఇల్లు కాలిపోయింది. దీంతో ఆయన స్నేహితులైన లూథరన్ ఉన్నత పాఠశాల 1992 పదోతరగతి పూర్వ విద్యార్థులు రూ.లక్ష సమకూర్చి గురువారం రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు. నల్లి రాజేష్, యెహోవా ఈరే ప్రార్థన గ్రూపు సమకూర్చిన రూ.35 వేలను సైతం అందించారు.

బాధితుడికి నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్

దాహార్తి ఎప్పటికి తీరునో..!

– న్యూస్‌టుడే, అంతర్వేది

పుణ్యక్షేత్రంగా వర్ధిల్లుతున్న అంతర్వేది దేవస్థానం గ్రామంలో నిర్మించిన ఆర్‌డబ్ల్యూఎస్ తాగునీటి ప్రాజెక్టు తమకు ఎప్పటికి దాహార్తి తీర్చునోనని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. సఖినేటిపల్లి మండలంలోని తీర గ్రామాలైన అంతర్వేది దేవస్థానం, పల్లిపాలెం, అంతర్వేదికర, గొంది ప్రజలు తాగునీటి సమస్యతో గత 30 ఏళ్ల నుంచి తహతహలాడేవారు. గుడిమెళ్లంక, అంతర్వేదిపాలెం ప్రాజెక్టుల నుంచి వచ్చే తాగునీరు సక్రమంగా రాకపోవడంతో రోజుల తరబడి నానా అవస్థలు పడేవారు. ప్రైవేట్‌గా డబ్బా రూ.25కు కొనుగోలు చేసుకుని తాగేవారు. ఇందుకోసం ఒక్కో కుటుంబం నెలకు సుమారు రూ.వెయ్యి వరకు వెచ్చించాల్సి వచ్చేది. దీనిని గమనించిన గత తెదేపా ప్రభుత్వం(2016-18) ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు చేసి పంపించింది. నిర్మాణానికి ఉన్నతాధికారులు పాత చెరువును పరిశీలించారు. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం రూ.17.88 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించి గుత్తేదారుకి నిధులు ఇవ్వకపోవడంతో మధ్యలో ఆపేశారు.

ఎమ్మెల్యే చొరవతో..

ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ శ్రద్ధ పెట్టి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించారు. గుత్తేదారుతో ప్రాజెక్టును పూర్తి చేయించారు. ఈ నాలుగు గ్రామాల్లో 30 వేలకు పైగా ప్రజల తాగునీటి సమస్యను తీర్చడానికి నిర్మించిన ఈ ప్రాజెక్టును ట్రయల్‌రన్ కూడా వేశారు.

కల్యాణోత్సవాల నేపథ్యంలో..

ఈ నెల 25 నుంచి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో వారికి తాగునీరు అవస్థలు తీర్చడానికి ఈ ప్రాజెక్టు ప్రారంభించడం చాలా అవసరమని స్థానికులు కోరుతున్నారు.

ప్రారంభానికి సిద్ధంగా తాగునీటి ప్రాజెక్టు

త్వరలోనే ప్రారంభిస్తాం

తీరప్రాంత వాసుల తాగునీటి సమస్యను తీర్చడానికి అంతర్వేది దేవస్థానంలో నిర్మించిన తాగునీటి ప్రాజెక్టు పనులు పూర్తిచేశాం. ట్రయల్‌రన్ కూడా వేశాం. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో వర్చువల్‌గా ప్రారంభించడానికి ఎమ్మెల్యే వరప్రసాద్ కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఓఎస్‌డీకి విన్నవించాం. అనుమతి ఇచ్చిన వెంటనే వర్చువల్‌గా ప్రారంభిస్తాం.

– శిరీష, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ, సఖినేటిపల్లి

వృద్ధులకు అన్నదానం

పి.గన్నవరం: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు పురస్కరించుకుని గురువారం నాగుల్లంక వృద్ధాశ్రమంలో మండల తెదేపా కార్యదర్శి గుత్తుల రామకృష్ణ అన్నదానం ఏర్పాటు చేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు చెల్లుబోయిన గంగాదేవి, నాయకులు పితాని ఏడుకొండలు, నూకల విశ్వేశ్వరరావు, కముజు దుర్గారావు పాల్గొన్నారు.

అవీ ఇవీ అన్నీ

ఓటర్ల దినోత్సవ సామగ్రి అందజేత:

ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తహసీల్దార్ పి.శ్రీపల్లవి అన్నారు. ఇందుకు సంబంధించిన సామగ్రిని ఆమె బీఎల్వోలకు అందజేశారు.

స్వయం సహాయక సంఘాల్లో చైతన్యం

మామిడికుదురు: 'ఈ-నారీ' కార్యక్రమంలో భాగంగా సీఆర్‌పీలు, వీవోఏలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్‌డీఏ వెలుగు డీపీఎం అడబాల గణేశ్ అవగాహన కల్పించారు. ఏపీఎం వి.వెంకటరమణ పాల్గొన్నారు.

వీఆర్వోల వినతి

సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పి.గన్నవరం మండలంలోని వీఆర్వోలు తహసీల్దార్ పి.శ్రీపల్లవికి వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ పరమైన విధులు మాత్రమే నిర్వహిస్తామని, సచివాలయ విధులు అప్పగించడం ద్వారా పని భారం అవుతుందన్నారు. పి.నరసింహారావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలోని పూర్వ విద్యార్థుల ట్రస్టు ఆధ్వర్యంలో మండల, పాఠశాల స్థాయిల్లో అన్ని తరగతులకు చెందిన విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి నగదు బహుమతులు అందజేస్తామని కార్యదర్శి మైలవరపు రవీంద్రనాథ్ తెలిపారు.

రాజోలు, సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
CR.I.P No: 10/2025
బిట్వీన్:
నయినాల తమ్మారావు ...పిటీషనర్
మరియు
1) సిరిగినీడి వెంకటేశ్వరరావు, S/o. రామమూర్తి, పెదపట్నంలంక, మామిడికుదురు
2) సిరిగినీడి కృష్ణమూర్తి, S/o. పెద్దయ్య నాయుడు, పెదపట్నంలంక, మామిడికుదురు
3) సబ్ రిజిస్ట్రార్, మామిడికుదురు మండలం
4) ఆఫీషియల్ రిసీవర్, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా
పై నంబరులో 1వ రెస్పాండెంటుకు, పిటిషనరుకు నోటు బాకీ దావా O.S. No.156 /2023 రాజోలు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పెండింగ్ ఉన్నప్పటికీ, పిటిషనరు గారి బాకీ ఎగవేయు నిమిత్తము 2వ రెస్పాండెంటు పేరున లాలూచీగా క్రయ దస్తావేజు సృష్టించినారు. కావున ఆది చెల్లనేరదని పై నంబరు పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు వారు జనరల్ నోటీసు ఆర్డరు చేసినారు కావున ది.28-01-2026 ఉ.10.30గం.ల లగాయతు తెన్యూర్ బాకీ దారులు ఎవరైనా ఉంటే హాజరు అయి అక్షేపణలు స్వయంగా కాని లాయరు గారి ద్వారా గాని తెలియపరచవలెను.
Y.S.S.అయ్యప్ప నాయుడు, అడ్వకేటు రాజోలు, Ph: 9398668639

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

పండగ ఆదాయం రూ.9 లక్షలు

యానాం, న్యూస్‌టుడే: గౌతమి గోదావరిలో నదీ విహారానికి వచ్చిన పర్యాటకుల ద్వారా యానాం టూరిజంశాఖ బోటు హౌస్‌కు పండగ సీజన్లో రూ.9.03 లక్షల ఆదాయం లభించింది. యానాం రాజీవ్‌బీచ్‌ను సందర్శించేందుకు సుదూర ప్రాంతాల నుంచి సైతం పర్యాటకులు వస్తుంటారు. ఈ నెల 13 నుంచి 18 వరకు వేల సంఖ్యలో పర్యాటకులు యానాం రాగా ఏడు టూరిజం బోట్ల ద్వారా ఈ మేరకు ఆదాయం వచ్చినట్లు సీగల్స్ విభాగం ఇన్‌ఛార్జి మురళీధరన్ తెలిపారు. చెన్నై, పుదుచ్చేరి తరహాలో యానాంలోనూ పారా సైలింగ్, వాటర్ స్కూటర్లు, కొత్త స్పీడు బోట్లు ఇక్కడ ఏర్పాటు చేస్తే ఆదాయం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాట- 22, వంకాయలు నలుపు - 32, తెలుపు - 28, బెండకాయలు - 40, పచ్చిమిర్చి - 46, కాకరకాయ - 46, బీరకాయలు - 40, కాలీ ఫ్లవర్ - 26, క్యాబేజీ - 32, క్యారెట్ - 38, దొండకాయలు - 48, బంగాళదుంపలు - 20, ఉల్లిపాయలు - 20, 30, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 26, చిక్కుడుకాయలు - 30, చేమదుంపలు - 43, కంద - 45, బీట్‌రూట్ - 28, కీరదోసకాయలు -32, అల్లం - 75, క్యాప్సికం - 75, చిలకడదుంపలు - 40, 50, గుమ్మడి -34, ఉసిరి - 80, ముల్లంగి - 45, కరివేపాకు -55, నిమ్మకాయలు - 30, మామిడికాయ - 70. ● ఆనబకాయ - 28, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -20, ఆకుకూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 25, కొబ్బరికాయ - 25.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

శామ్యూల్ కుటుంబ సభ్యులకు చెక్కు అందిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లి అక్కడ ప్రమాదానికి గురై మూడు నెలల పాటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థికంగా ఆసరా కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. సఖినేటిపల్లికి చెందిన గొల్లమండల శామ్యూల్(29) సౌదీ అరేబియాలోని ఓ పరిశ్రమలో విధులు నిర్వహించేవారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అతనికి సంబంధిత పరిశ్రమ ద్వారా అందాల్సిన బీమా, ఇతర పరిహారాన్ని విదేశీవ్యవహారాల రెవెన్యూ చట్టం ద్వారా రాబట్టినట్లు తెలిపారు. సఖినేటిపల్లి తహసీల్దార్ ద్వారా శామ్యూల్ వారసులను గుర్తించి వారికి రూ.13.98 లక్షల చెక్కును గురువారం కలెక్టర్ అందించారు.

పీఎఫ్ ఖాతాలు ఏర్పాటు చేయాలి

ఎస్టీయూ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి శ్రీనివాస్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ ఖాతాలు ఏర్పాటు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఫ్యాప్టో ఛైర్మన్ లంకలపల్లి సాయి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామచంద్రపురం పట్టణ పాఠశాలలో గురువారం ఆయన పర్యటించారు. ఉపాధ్యాయులు ఒత్తిడికి గురి చేస్తున్న బోధనేతర కార్యక్రమాలు విద్యాశక్తి కార్యక్రమాలను రద్దు చేయాలన్నారు. జిల్లా ఎస్టీయూ అధ్యక్ష ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు పోతంశెట్టి దొరబాబు, కారుపల్లి కళ్యాణబాబు, కుడుపూడి హేమంత శివకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు చేశారా..?

సకాలంలో పూర్తి చేయకుంటే ఇబ్బందులే

– న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఇ–క్రాప్ బుకింగ్ అంటే.. సాగు చేసిన పంటల వివరాల నమోదు ప్రక్రియ. సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎవరెవరు ఏయే పంటలు సాగు చేశారో పరిశీలించి వ్యవసాయ శాఖ పోర్టల్‌లో నమోదు చేస్తారు. పంటలు అమ్ముకోవాలన్నా.. విపత్తుల సమయంలో ఇన్‌పుట్ రాయితీ, పంటల బీమా పొందాలన్నా 'ఈ క్రాప్' నమోదు తప్పనిసరి. ప్రస్తుతం రబీ సీజన్‌లో వరినాట్లు దాదాపు చివరి దశకు వచ్చాయి. ఓ వైపు ఈ పంట నమోదు జరుగుతోంది. నమోదు ప్రక్రియకు వచ్చే నెల 25 వరకు గడువు ఉంది.

రెండు నియోజకవర్గాల్లో..

ముమ్మిడివరం, అమలాపురం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ముమ్మిడివవరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, అమలాపురం, ఉప్పలగుప్తం, అల్లవరం మండలాల్లో 45,800 ఎకరాల్లో రబీ సాగు జరుగుతోంది. ఇప్పటి వరకు ఎకరాల్లో 18 వేల ఎకరాల్లో పంటలను రైతులు నమోదు చేసుకున్నారు. రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సహాయకులు ఈ ప్రక్రియను చేపట్టారు. పంట సాగు చేసేవారిలో 90 శాతం మంది కౌలు రైతులే కావడం.. వీరిలో చాలా మందికి పంట సాగు హక్కు పత్రాలు లేవు. ఈ పరిస్థితుల్లో పంటల నమోదుకు రైతులు ముందుకు రాని పరిస్థితి గతంలో ఉండేది. ప్రస్తుతం సడలించిన నిబంధనల ప్రకారం క్షేత్ర స్థాయిలో వాస్తవ సాగుదారుడి పేరున ఈ క్రాప్ నమోదుకు అవకాశం కల్పించారు. రైతులు సీసీఆర్‌సీ కార్డు లేకున్నా.. పంట నమోదు తమ పేరున చేయించుకోవచ్చు. పంట నమోదు చేయించుకుంటేనే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది.

పొలం వద్ద ఇ-పంట నమోదు

రైతుసేవా కేంద్రాల్లో..

రైతులు తాము వేసిన పంటను నమోదు చేసుకోవడానికి రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సహాయకులను సంప్రదించాలి. సాగు భూమి విస్తీర్ణం.. సర్వే నంబరు ఆధారాలను తీసుకెళ్తే క్షేత్ర స్థాయికి వచ్చి పంట నమోదు చేస్తారు.

చేయకుంటే కష్టమే..!

రైతులు పండించే పంటలను నమోదు చేసుకోకపోతే.. పంట చేతికొచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకునే అవకాశం ఉండదు. ● విపత్తులు సంభవించినపుడు పంట నష్టపోతే ప్రభుత్వం అందించే నష్ట పరిహారానికి అవకాశం ఉండదు.

వేగవంతం చేస్తున్నాం

రబీ సాగుకు సంబంధించి పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేశాం. పంట నమోదు చేసుకుంటేనే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునే అవకాశం ఉంటుంది. ఈ పంట నమోదుతో పాటు ఈ కేవైసీ చేయించుకోవాలి.

–ప్రశాంత్‌కుమార్, ఏవో, ముమ్మిడివరం

అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఆరోపణలు

ఎమ్మెల్సీ ఆరోపణలను ఖండించిన కూటమి నేతలు

ఉప్పలగుప్తం, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూటమి, దళితనేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎస్.యానాం బీచ్‌లో సంక్రాంతి సంబరాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. లంకే భీమరాజు, పలచోళ్ల పద్మనాభం, అయితాబత్తుల రాజశేఖర్, రేవు తిరుపతిరావు, పలచోళ్ల బుజ్జి, పినిశెట్టి నరసింహారావు, చిలుకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం: ఎమ్మెల్సీ అసత్య ఆరోపణలు చేస్తున్నారని జనసేన నాయకుడు గుర్రం కృష్ణ అన్నారు. బెండమూర్లంకలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఓడలరేవులో కొన్నేళ్లుగా నిలిచిన రహదారి పనులను ఎమ్మెల్యే తిరిగి ప్రారంభించి పూర్తి చేశారన్నారు.

అమలాపురం పట్టణం: ఇజ్రాయిల్ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని జనసేన ఎస్సీ సెల్ నాయకుడు రఘుబాబు ప్రశ్నించారు. కాటన్ అతిథిగృహంలో ఆయన ఆధ్వర్యంలో జనసేన ఎస్సీ సంఘ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సమావేశమయ్యారు. ● వ్యాపారుల వద్ద ఎమ్మెల్యే ఆనందరావు డబ్బులు తీసుకున్నట్లు ఎమ్మెల్సీ నిరూపించగలరా..? అని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బోణం సత్యప్రసాద్ ప్రశ్నించారు. అమలాపురం పట్టణంలో సత్యప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ● ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అసత్య ప్రచారం మానుకోవాలని అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు హితవుపలికారు. అమలాపురంలో తెదేపా, జనసేన, భాజపా నాయకుల సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ తిరుమల తిరపతి టికెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. రికార్డింగ్ డ్యాన్సుల్లో పాల్గొన్నారని అన్నారు. పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయవెంకటలక్ష్మి, మోకా సుబ్బారావు, ఆకుల బుజ్జి, మానస పాల్గొన్నారు.

వరిలో కలుపు యాజమాన్యం ముఖ్యం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే : వరిలో కలుపు యాజమాన్యం ముఖ్యమని మండల వ్యవసాయాధికారి మణిదీప్ అన్నారు. గురువారం రామచంద్రపురం మండలం జగన్నాయకులపాలెం, తొగరువారి సావరం గ్రామాల్లో నిర్వహించిన గ్యాప్ పొలంబడి కార్యక్రమాల్లో రైతులకు పలు సూచనలు చేశారు.

ఆధ్యాత్మిక వాడ 'సత్యవాడ'

సత్తెమ్మను దర్శించుకుంటున్న మంత్రి సుభాష్

పామర్రు, న్యూస్‌టుడే: రామచంద్రపురం నియోజకవర్గంలో సత్యవాడ గ్రామం ఆధ్యాత్మికవాడగా పేరొందిందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రశంసించారు. సత్యవాడలో గురువారం తోటవారి సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాలు మొదలయ్యాయి. ఈ మేరకు మంత్రి అమ్మవారిని దర్శించుకున్నారు. అందరూ ఐక్యంగా హిందూ పండగలు ఎంతో సంప్రదాయంగా, శాస్త్రోక్తంగా నిర్వహిస్తుంటారని ప్రజలను కొనియాడారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, నిర్వాహక ప్రముఖుడు, గ్రామ పెద్ద తోట వెంకన్నబాబు, గ్రామ సర్పంచి సలాది శ్రీనివాసు, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర డైరెక్టర్ సలాది రమేష్, ఎంపీటీసీ సభ్యులు సలాది వెర్రిబాబు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై చైతన్య ర్యాలీ

యానాం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా యానాం ప్రాంతంలో వాహన చోదకులకు సురక్షిత ప్రయాణంపై చైతన్యం కల్పించేందుకు ఆటో డ్రైవర్లతో గురువారం ర్యాలీ నిర్వహించారు. రవాణాశాఖ మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అరుళలగన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ర్యాలీని పరిపాలనాధికారి అంకిత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఆటో డ్రైవర్లు పట్టణ వీధుల్లో ర్యాలీ చేశారు. ప్రసాద్, మహమ్మద్ ఇబ్రహీం హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయానికి పాదయాత్ర

ఆలయం నుంచి బయలుదేరుతున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వవిప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు కాలినడకన మట్లపాలెంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి కాలినడకన వెళ్లి మొక్కు చెల్లించుకున్నారు. గురువారం తెల్లవారుజామున మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాత్ర ప్రారంభించి మధ్యాహ్నం అక్కడికి చేరుకున్నారు. ఎన్నికల్లో విజయం సాధించడంతో కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి మొక్కు చెల్లించుకున్నారు. ఆయనకు పార్టీ జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, మండల పార్టీ అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబు, నియోజకవర్గ కూటమి శ్రేణులు ఆయన పాదయాత్రకు స్వాగతం పలికారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ఉప్పూడిలో స్వామివారికి నమస్కరిస్తున్న భక్తులు

కాట్రేనికోన : ఉప్పూడిలోని అభయాంజనేయస్వామి 11వ ప్రతిష్ఠాపన దినోత్సవాన్ని విగ్రహదాత రంబాల పరమేశ్వర శరత్‌చంద్ర మూలాస్వామి(చిట్టిబాబు), గంగాభవానీ దంపతుల పర్యవేక్షణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆకొండి పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, జి.సాయి, రంబాల రమేష్, బండారు ఏసుబాబు, తాడి నరసింహరావు, వి.బుజ్జి, సుధీర్, పాల్గొన్నారు.

అయోధ్య రామాలయ వార్షికోత్సవం

ఊరేగింపులో భక్తులు, సీతారామ లక్ష్మణ వేషధారులు

కాట్రేనికోన, న్యూస్‌టుడే : అయోధ్యలో నిర్మించిన రామాలయ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కాట్రేనికోనలో గురువారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్దనపల్లి నుంచి ఉప్పూడి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పలు రామాలయాల్లో పూజలు చేశారు. చిన్నారుల సీతారామ లక్ష్మణ వేషధారణలు ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల స్వచ్ఛభారత్

కనకాలపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న విద్యార్థులు

యానాం, న్యూస్‌టుడే: కనకాలపేటలోని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం పరిసరాలను, ప్రాంగణాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం శుభ్రం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రత్యేక శిబిరంలో భాగంగా దత్తత గ్రామం కనకాలపేటలో ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే నష్టాలు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. కామిశెట్టి పరశురామ వరప్రసాదరావు నాయుడు హైస్కూల్ వద్ద ర్యాలీని ప్రిన్సిపల్ బాలరాజుస్వామి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చింతపల్లి కృష్ణసుధాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రోగ్రాం ఆఫీసర్ కనకాల తాతారావు కార్యక్రమాల్ని నిర్వహించారు.

ఒత్తిడికి గురికావొద్దు

ధ్యానం చేస్తున్న జేసీ నిశాంతి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఒత్తిడిని కొనితెచ్చుకోవద్దని రాజయోగి బీకే సచిన్ భాయ్ సూచించారు. స్థానిక రవణంవీధిలోని ఓం శాంతి కేంద్రంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జి బీకే రజిని ఆధ్వర్యంలో జ్ఞాన యోగ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, బ్రహ్మకుమారీలు ధ్యానం చేశారు.

ఈ నారీ.. మహిళా సంఘాలకు ఊపిరి

పామర్రు, న్యూస్‌టుడే: గ్రామీణ మహిళలకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాల్సి బాధ్యత ఈ నారీలు, సీఆర్పీలు తీసుకోవాలని ఏపీఎం శామ్యూల్ అన్నారు. మండల గ్రామ మహిళా సమాఖ్య ప్రతినిధులకు మూడు రోజుల పాటు జరిగే శిక్షణ తరగతులను ఆయన గురువారం ప్రారంభించారు. సుమారు 70 మంది వరకూ ఇందులో పాల్గొన్నారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జి.దుర్గాదేవి పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకుంటే చలో విజయవాడ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న 11వ పీఆర్సీ, డీఏ, సరెండరు లీవు బకాయిలు చెల్లించడానికి రోడ్ మ్యాప్ ఇవ్వాలని లేకుంటే ఈ నెల 25న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఫ్యాప్టో ఛైర్మన్ లంకలపల్లి సాయి శ్రీనివాస్ ప్రకటించారు. గురువారం ద్రాక్షారామ జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఎస్టీయూ కోనసీమ జిల్లా అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు పోతంశెట్టి దొరబాబు, కారుపల్లి కల్యాణబాబు, కుడుపూడి హేమంత శివకుమార్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి శివప్రసాద్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తూరులో ఉచిత పశువైద్య శిబిరం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణ 1వ వార్డు కొత్తూరులో గురువారం మెగా ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. రామచంద్రపురం ఏరియా వెటర్నరీ ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఓ.రామకృష్ణ ఆధ్వర్యంలో 43 పశువులకు వైద్యం అందించారు. శిబిరాన్ని మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొండపల్లి విశ్వతేజ, వైట్ల రామకృష్ణ, డాక్టర్లు పి.అనిల్ విల్సన్, డా.ఎం.కృష్ణార్జున పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: పాడిరైతులు పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అమలాపురం డీడీ కర్నీడి మూర్తి సూచించారు. కూనవరంలో సర్పంచి వాకపల్లి ఈశ్వరీ ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, అరిగెల నానాజీ, పండు వెంకటేశ్వరరావు, వాకపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ నిర్వహించాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమలాపురంలో నిర్వహిస్తున్న ప్రత్యేక విభిన్న బాలికల వసతి గృహంలో ఉద్యోగాల ఎంపికలో జరిగిన అవకతవకలపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ, డీబీఎంఎస్ నాయకులు గురువారం ఐసీడీఎస్ పీడీ కె.నాగమణికి వినతిపత్రం అందజేశారు. వసతి గృహంలో 8 మంది బలికలు ఉండగా.. ఎక్కువ మందిని రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారన్నారు. వసతి గృహ నిర్వహణను ఓ స్వచ్ఛంద సంస్థకు అప్పగించారని. ఇక్కడ ఉద్యోగ నియామకాలు రహస్యంగా జరిగాయని ఆరోపించారు. రేవు తిరుపతిరావు, కొంకి రాజామణి, ముత్తాబత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన

కాట్రేనికోన, న్యూస్‌టుడే : కాట్రేనికోన మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఈ-నారీ సీఆర్పీలకు ఏపీఎం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు అనేక సంక్షేమ, ఆర్థిక పథకాలు చేపడుతోందన్నారు. వీటిని ప్రతిఒక్కరికి చేరువయ్యేలా యానిమేటర్లు, సీఆర్పీలు కృషి చేయాలన్నారు.

పాఠ్యాంశాలను ఆకళింపు చేసుకుంటే మార్కులు

పామర్రులో ప్రయోగాలు చేసి చూపుతున్న పరిశీలకుడు కృష్ణసాయి

పామర్రు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు చెప్పినవి ఆకళింపు చేసుకొని చదివితే పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించవచ్చని రాజమహేంద్రవరం డైట్ సీనియర్ అధ్యాపకుడు కె.వి.కృష్ణ సాయి అన్నారు. గురువారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు జరిగిన ప్రత్యేక తరగతిలో విద్యార్థులు రాస్తున్న పరీక్షను పరిశీలించారు. వారిని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఆయన భౌతిక, రసాయన శాస్త్రాల్లోని పలు ప్రయోగాలను చేసి విజ్ఞానశాస్త్రం పట్ల ఆసక్తిని పెంచారు. హెచ్ఎం యర్రా ఈశ్వరుడు, ఉపాధ్యాయులు చంద్ర చౌదరి, సిహెచ్.గోపాలకృష్ణ, కోడూరి పద్మజ పాల్గొన్నారు.

సగం తెగిన చేతిని అతికించిన వైద్యులు

శస్త్ర చికిత్స అనంతరం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స చేసిన డాక్టర్లకు సామాజిక మాధ్యమాల్లో పలువురు ప్రశంసలు తెలుపుతున్నారు. కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందిన యాళ్ల సూరిబాబు తాను చేసే కార్మిక పనిలో భాగంగా చెక్క కోస్తున్న సమయంలో ఎడమ చేయికి బ్లేడ్ తగిలింది. దీంతో సగం చేయి కోసుకుపోవడంతో మొత్తం రక్తనాళాలు తెగిపోయాయి. ఈ మేరకు ఏరియా ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసి రక్తనాళాలన్నీ అతికించామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ప్రవీణ్ పేర్కొన్నారు.

28న భీమేశ్వరుని కల్యాణోత్సవం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే : ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి దుర్గాభవాని వెల్లడించారు. ఈ నెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 3 వరకు పాంచాహ్నిక ధ్వజారోహణ దివ్యకల్యాణ మహోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

కళాశాలకు వితరణ

అమలాపురం గ్రామీణం: అమలాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పేరూరు మెరకవీధికి చెందిన పేరి పార్వతీశ్వరశాస్త్రి రూ.40వేలు విలువచేసే ఇన్వర్టర్‌ను గురువారం ప్రిన్సిపల్ డాక్టర్ వి.నరసింహస్వామికి అందజేశారు. మంథా పణికుమార్, అమ్ము మూర్తి, అమ్ము వెంకటేష్, అధ్యాపకులు కరుణశ్రీ, బాలాస్వామి, ఆశిష్‌బాబు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి మూడు చక్రాల సైకిల్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: తామరపల్లికి చెందిన దివ్యాంగురాలికి తెదేపా నేత వాసంశెట్టి సత్యం గురువారం రామచంద్రపురంలో మూడు చక్రాల సైకిల్‌ను అందజేశారు. ప్రతీ ఒక్కరు దివ్యాంగుల పట్ల సేవా భావంతో ఉండాలన్నారు.

101వ రోజు రిలే దీక్షలు

దరియాలతిప్ప దీవి వద్ద నిరసన తెలుపుతున్న ప్రజలు

యానాం, న్యూస్‌టుడే: ఓఎన్జీసీ గ్యాస్ పైపులైన్ ప్రమాదం వల్ల జరిగిన నష్టానికి పరిహారం ఇవ్వాలంటూ దరియాలతిప్ప పరిసర గ్రామాల ప్రజలు చేపట్టిన ఆందోళన గురువారానికి 101వ రోజుకు చేరింది. ఐలాండ్‌కు వెళ్లే మార్గంలోని నూకాలమ్మ గుడి వద్ద దరియాలతిప్ప, బాలయోగి కాలనీ, దొమ్మేటిపేట, సీతారాంనగర్ గ్రామస్థులు ఏర్పాటుచేసిన శిబిరం వద్ద వంట వార్పు నిర్వహించారు. పుదుచ్చేరి ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ కాకినాడ, పుదుచ్చేరి కలెక్టర్లతో కమిటీ ఏర్పాటుచేసి వారిచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఓఎన్జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గుప్తా చెప్పారన్నారు. బాధితులకు పరిహారం ఇవ్వాలని కాకినాడ విభాగం ఈడీ గుప్తాను కలిసి మాట్లాడినట్లు యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మీడియాకు తెలిపారు. బాధితుల డిమాండ్లు నెరవేర్చకపోతే తానే నిరహారదీక్షకు దిగుతానన్నారు.

బాలయోగీశ్వరుల ఆశ్రమంలో విదేశీ భక్తులు

ఆశ్రమంలో విదేశీ భక్తులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలోని భగవాన్ బాలయోగీశ్వరుల ఆశ్రమాన్ని గురువారం విదేశీ భక్తులు దర్శించుకున్నారు. ఫ్రాన్స్‌కు చెందిన ప్యాట్రిక్ డాకే, స్విట్జర్లాండ్‌కు చెందిన లినీఫ్రాన్స్ స్టర్నీలు ఆశ్రమంలో పూజలు చేశారు. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్‌ల నుంచి త్వరలో రాబోయే బృందాల పర్యటనకు ముందుగా ఇక్కడి పరిస్థితుల పరిశీలనకు వచ్చామని విదేశీ భక్తులు తెలిపారు. వీరికి కటికదల చంద్రరావు, చిన సుబ్బారావు, బాల వివేకానంద, బాలకృష్ణలు భోజన, వసతి ఏర్పాట్లు చేశారు.

జవాబుదారీగా పనిచేయాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఈ-నారీ, సీఆర్పీలు గ్రామ సంఘాలకు జవాబుదారీగా పనిచేయాలని ముమ్మిడివరం ఏపీఎం పీవీవీ రమణ సూచించారు. ఈ-నారీ, సీఆర్పీలకు స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఈ-నారీ, సీఆర్పీలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. డ్వాక్రా మహిళా సంఘాలకు వివిధ అంశాలపై గురువారం అవగాహన కల్పించారు. 180 మంది ఈ-నారీచ, సీఆర్పీలకు శిక్షణ ఇచ్చారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రోచర్ల శ్యామల నాగమణి, హెచ్‌డీ డీపీఎం డీవీఎల్ అన్నపూర్ణ, ఐబీ ఏపీఎం విజయ, సీసీ ఎం.లక్ష్మి, అకౌంటెంట్ భవాని పాల్గొన్నారు.

అలవెన్సులు ఇవ్వాలి

ద్రాక్షారామ: పంచాయతీల్లో మినిమమ్ టైంస్కేల్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు వివిధ శాఖల్లో పని చేస్తున్న టైంస్కేలు ఉద్యోగుల మాదిరిగా డీఏ వంటి అలవెన్సులు ఇవ్వాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన టైంస్కేలు ఉద్యోగుల సంఘ నాయకులు కోరారు. గురువారం ద్రాక్షారామ పంచాయతీ కార్యాలయంలో వీరంతా సమావేశమయ్యారు. సంఘ నాయకులు సీహెచ్ సత్యనారాయణమూర్తి, నాగబాబు, కె.శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, బ్రహ్మారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉద్యోగిపై ఫిర్యాదు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక కోనసీమ కేర్ ఆసుపత్రిలోని ఫార్మసీ విభాగంలో ఉద్యోగం చేస్తున్న కాగిత శివశంకర ప్రసాద్ రూ.3.91 లక్షలకు లెక్కలు చెప్పలేదని ఆసుపత్రి మేనేజర్ జంగా ప్రసాద్ గురువారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పట్టణ ఎస్సై జోషి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

అల్లవరం, న్యూస్‌టుడే: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా డ్వాక్రా మహిళలకు గురువారం అల్లవరం మండలం మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలువురు మహిళలకు పలు రకాల రంగవల్లులను వేశారు. అనంతరం విజేతలకు తహసీల్దార్ నరసింహారావు బహుమతులను అందించారు. ఏపీఎం ఎం.శ్రీనివాసరావు, అకౌంటెంట్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్‌లో కొమరగిరిపట్నం మహిళ మృతి

అల్లవరం, న్యూస్‌టుడే: ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లి అక్కడ అనారోగ్య కారణంగా కొమరగిరిపట్నానికి చెందిన రొక్కాల పద్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొన్నాళ్లుగా ఆమె అక్కడ ఉపాధి పొందుతున్నారు. ఇటీవల అనారోగ్యం కారణంగా చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరగా ఈ నెల 19 మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు అక్కడే ఉండటంతో మృత దేహాన్ని ఆదివారం స్వగ్రామానికి తీసుకువచ్చే అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు.

బ్యాంకు ఉద్యోగుల సమస్యలు తీర్చాలి

అమలాపురం పట్టణం: వారంలో అయిదు రోజులు పనిదినాలు ఉండాలని ఈ నెల 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె నిర్వహిస్తున్నట్లు యూనియన్ ఫోరం ఆఫ్ బ్యాంకు సంఘం జిల్లా కార్యదర్శి వై.గణేష్ తెలిపారు. అమలాపురం పట్టణం బ్యాంకువీధిలో యూఎఫ్‌బీయూ పిలుపు మేరకు జిల్లా బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది శాంతి యుత ర్యాలీ గురువారం రాత్రి నిర్వహించారు. బ్యాంకుల నుంచి గడియారస్తంభం వరకు ర్యాలీ చేపట్టారు. జిల్లాలో తొమ్మిది సంఘ సభ్యులు సమ్మెలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు.

కాలువల్లో కదలని చెత్త

వెంకటనగర్ కాలనీ వెనుక మురుగుకాలువ పక్కన చెత్త

యానాం పట్టణంలోని పలు ప్రాంతాల్లో రహదారులపై వేసిన చెత్తను రోజుల తరబడి తొలగించడం లేదు. మురుగు కాలువల్లో చెత్తను నెలల తరబడి తీయకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. స్థానిక కొత్తబస్టాండ్ వెంకటనగర్ వెనుక శివుడుమాన్యం డ్రెయిన్ కాలువలో చెత్త, పూడిక తీసి చాలా కాలమైందని స్థానికులు చెబుతున్నారు. రహదారులపై చెత్త రోజుల తరబడి ఉంటోంది. చెత్త సమస్య గురించి కమిషనర్ రాఘవన్ దృష్టికి తీసుకెళ్లగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి పరిశుభ్రత చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, యానాం

పీఎం సూర్యఘర్‌ను వినియోగించుకోవాలి

కాట్రేనికోన: కేంద్ర ప్రభుత్వం రాయితీతో ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకం విద్యుత్తు వినియోగదారులు ఉపయోగించుకోవాలని ఆ శాఖ ఏడిఈ శ్రీనివాస్ పేర్కొన్నారు. కాట్రేనికోన పంచాయతీ ఆవరణలో సర్పంచి గంటి సుధాకర్ అధ్యక్షతన విద్యుత్తు సిబ్బంది మీ కోసం మీ ఊరిలో కార్యక్రమం నిర్వహించారు. ఏఈ శ్రీనివాస్ , సత్యనారాయణ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

భవనం పూర్తయ్యేదెన్నడో..!

అమలాపురం మండలం తాండవపల్లిలోని ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ కేంద్రం భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. ఈ భవన నిర్మాణ పనులు ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా.. పూర్తికాలేదు. దీంతో అరకొర వసతుల మధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ భవనాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పాస్‌పోర్ట్ పోయినది

కాళ్ళకూరి సత్య రామారావు గుప్త, S/o సూర్యనారాయణ, D.No: 17-141, చిప్పలపాలెం, బొండాయికోడు తూము గ్రామం, ముమ్మిడివరం మండలం, Dr.B.R.అంబేడ్కర్ కోనసీమ జిల్లా. పాస్‌పోర్ట్ నెం. S6413444, ది.06-12-2018, విశాఖపట్నం, పాస్‌పోర్ట్ కార్యాలయం వారు జారీచేసియున్నారు. నా పాస్‌పోర్ట్ జిరాక్స్ కొరకు ది.12-01-2026 తేదీన ఇంటి నుండి ముమ్మిడివరం వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికినవారు తెలియపరచగలరు.

కాళ్ళకూరి సత్యరామారావుగుప్త
S/o సూర్యనారాయణ
ముమ్మిడివరం మండలం, Cell: 94404 97465

(c) eenadu

ఆద్యంతం ఉత్కంఠభరితం

గీతం, ఎంవీజీఆర్ జట్ల మధ్య పోరు

ఈనాడు స్పోర్ట్స్ లీగ్ నార్త్ ఆంధ్రా స్థాయి క్రికెట్ పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) విజేతలుగా నిలిచాయి. ముగింపు పోటీల్లో తూర్పు గోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్, జీజీయూ కులపతి కేవీవీ సత్యనారాయణరాజు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

-న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్, రాజానగరం

జిల్లా పోలీసుశాఖలోకి నాలుగు స్టేషన్లు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లాల పునర్విభజన నేపథ్యంలో మండపేట నియోజకవర్గాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి తూర్పుగోదావరి జిల్లాలో ఇటీవల విలీనం చేశారు. దీనిలో భాగంగా ఆ నియోజకవర్గంలోని పోలీసుస్టేషన్లను తూర్పుగోదావరిలోని ఈస్ట్ జోన్‌లో కలుపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం సబ్ డివిజన్‌లో ఉన్న మండపేట టౌన్, రూరల్, అంగర, రాయవరం పోలీసుస్టేషన్లను తూర్పుగోదావరిలోని ఈస్ట్‌జోన్‌లో కలిపారు. ఇప్పటి వరకు ఈస్ట్‌జోన్‌లో ఉన్న బొమ్మూరు పోలీసుస్టేషన్‌ను సౌత్ జోన్‌లోకి మార్చుతూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

వాహనాలపై రోడ్డు భద్రత సెస్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను చట్టాన్ని సవరించి రోడ్డు భద్రత సెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా రవాణాశాఖ అధికారి ఆర్. సురేష్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణ, మౌలిక వసతులు, ప్రమాదకర ప్రాంతాల అభివృద్ధి తదితర ప్రమాణాల కోసం ప్రత్యేక ఆర్థిక వనరులు అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం వాహనాలపై 28 శాతం ఉన్న జీఎస్టీని 18 శాతానికి తగ్గించడంతో వాహన ధరలు గణనీయంగా తగ్గాయన్నారు. ఈ నేపథ్యంలో నామమాత్రపు అదనపు పన్ను విధించినా వాహనదారులపై భారం ఉండదని ప్రభుత్వం భావించిందన్నారు. రోడ్డు భద్రత సెస్ అనేది జీవితకాల పన్ను చెల్లించాల్సిన వాహనాలపై రిజిస్ట్రేషన్ సమయంలో వసూలు చేస్తారన్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, మోటార్ క్యాబ్‌లు, 3 వేల కిలోల కంటే తక్కువ బరువు ఉన్న నాలుగు చక్రాల గూడ్స్ వాహనాలు, నిర్మాణ సామగ్రి వాహనాలు, జీవిత పన్ను వర్తించే ఇతర వాహనాలపై 10 శాతం రోడ్డు భద్రత సెస్ ఉంటుందన్నారు. ఈ నెల 13 తరువాత కొనుగోలు చేసిన వాహనాలపై ఇది వర్తిస్తుందని వివరించారు.

తుది దశకు.. పుష్కర నివేదిక..!

నేడు సీఎం సమీక్షించే అవకాశం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రత్యేక అధికారి పాండ్యన్ నేతృత్వంలోని బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం అధికార యంత్రాంగం అమరావతి బయలుదేరి వెళ్లనుంది. దీంతో పుష్కర పనులు కొలిక్కి వస్తాయని యంత్రాంగం భావిస్తోంది. వచ్చే ఏడాది జులై నెలాఖరున ప్రారంభమయ్యే పుష్కరాలకు సంబంధించి నిధులు కేటాయించాల్సి ఉంది. పనులు చేపట్టేందుకు ఇంకా ఏడాదిన్నర మాత్రమే మిగిలి ఉంది. దీనిపై అధికార యంత్రాంగం జిల్లాలో మూడుసార్లు సమీక్షించింది. పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తాజాగా ఈ ప్రతిపాదనలు అమరావతిలో పురపాలిక విభాగానికి అందజేశారు. ముఖ్యమంత్రి సమీక్ష తర్వాత పూర్తి స్థాయిలో చేపట్టాల్సిన విధి విధానాలపై నిర్ధారణకు రానున్నారు.

ఘాట్‌ల విస్తరణపై దృష్టి

పుష్కరాలకు ఆతిథ్య నగరం రాజమహేంద్రవరంతోపాటు కొవ్వూరు, నిడదవోలులో ఏర్పాట్లు చేయనున్నారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని నగరంతోపాటు గోదావరి ఆనుకొని ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ ఘాట్‌లను విస్తరించనున్నారు. వీటి సామర్థ్యాన్ని శాశ్వత ప్రాతిపదికన మెరుగుపర్చనున్నారు. ఇటు ధవళేశ్వరం నుంచి కాతేరు వరకూ, అటు తొర్రేడు, సీతానగరం వరకూ కూడా ఘాట్‌లను పటిష్ఠం చేసి పుష్కర స్నానాలకు అనుకూలంగా తీర్చిదిద్దనున్నారు. వేమగిరి నుంచి విజ్జేశ్వరం వరకూ కూడా గట్లు బలోపేతం చేయనున్నారు.

పర్యాటకంగా అభివృద్ధి చేయాలని..

● మరోవైపు గోదావరి తీరాన్ని పూర్తి స్థాయిలో పర్యాటకంగా తీర్చిదిద్దాలని ఇప్పటికే నిర్ణయించారు. ఈ మేరకు పుష్కరఘాట్ వద్ద పనులు చేపట్టారు. వీటి కోసం నిధులు భారీగానే ఖర్చు చేస్తున్నారు. ● గోదావరి తీరం అనుబంధంగా ఉన్న నియోజకవర్గాల్లో కూడా పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేదిక అందించారు. ● ఆలయాల అభివృద్ధి, గట్ల పటిష్ఠంపై దృష్టి సారించారు. ఆయా శాఖల పరిధిలో జలవనరులశాఖ, విద్యుత్తు, అగ్నిమాపక, పోలీసు, మత్స్యశాఖల ద్వారా చేపట్టే పనుల వివరాలు నివేదికలో పొందుపర్చారు. పుష్కర నగరాలు, రద్దీ నియంత్రణ, వసతి సౌకర్యాలు, రవాణా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొంటారు.

ఆర్టీసీకి కాసుల పండగ

ప్రత్యేక, అదనపు సర్వీసులతో రూ.62.65 లక్షల అదనపు రాబడి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ అనంతరం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తదితర దూరప్రాంతాలకు వెళ్లే తిరుగు ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నడిపిన ప్రత్యేక, అదనపు సర్వీసుల ద్వారా జిల్లా ఆర్టీసీకి మరో రూ.20.23 లక్షల అదనపు రాబడి సమకూరింది. పండగ ముందు దూరప్రాంతాల ప్రయాణికులకు ఈ నెల 8 నుంచి 14 వరకు జిల్లాలోని నాలుగు డిపోల నుంచి సాధారణ టికెట్ ఛార్జీలతో 181 ప్రత్యేక, అదనపు సర్వీసులు నడిపారు. పండగ అనంతరం 15 నుంచి 20 వరకు మరో 81 అదనపు, ప్రత్యేక బస్సులు తిప్పారు. వీటి ద్వారా మొత్తం రూ. 62.65 లక్షల అదనపు రాబడి వచ్చినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి వై.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. మొత్తం 11 రోజుల పాటు 262 ప్రత్యేక, అదనపు సర్వీసులను 1,49,632 కి.మీ మేర నడపగా, 36,821 మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారని వివరించారు.

ఆర్టీసీ దూరప్రాంత సర్వీసుల వద్ద ప్రయాణికులు

రూ.80వేల చిలుక ఎగిరిపోయింది..!

కాట్రేనికోన: అపురూపంగా పెంచుకున్న చిలుక ఎగిరిపోవడంతో ఓ పక్షి ప్రేమికుడు లబోదిబోమంటున్నాడు. కొత్తపాలేనికి చెందిన బండారు దొరబాబు కాట్రేనికోనలో వస్త్ర దుకాణం నిర్వహిస్తున్నాడు. అతడు మూడేళ్ల కిందట రూ.80 వేలు పెట్టి హైదరాబాద్‌లో ఓ చిలుకను కొనుగోలు చేశాడు. సంక్రాంతి రోజున పంజరం నుంచి బయటకు వచ్చి ఎగిరిపోయింది.

జడ్పీ తీరు.. నవ్విపోదురు

ఈనాడు, కాకినాడ: ఒకప్పుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకే కీలకంగా ఉన్న జిల్లాపరిషత్తు తీరు ప్రస్తుతం ఆందోళనకర రీతిలో ఉంది. రూ.వేల కోట్ల విలువైన ఆస్తులున్నా వాటి నుంచి నయాపైసా రావడం లేదు. ఇప్పటికే చాలావరకు అన్యాక్రాంతమైపోయాయి. మరికొన్ని స్థలాలు, భూములు ఆక్రమణదారుల చెరలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను సైతం వసూలు చేయకుండా మిన్నకుండిపోయారు.

జిల్లా పరిషత్తు కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న ఈ దుకాణాల నుంచి లీజులు సక్రమంగా వసూలు కావడం లేదు

వంద ఎకరాలకు.. రూ.2.2 లక్షలే ఆదాయమట..

జిల్లా పరిషత్తుకు ఉమ్మడి జిల్లాలో 108 ఎకరాలకు పైగా సేద్యపు భూములున్నాయి. వాటిలో వరి, ఆక్వా చెరువులు, కొబ్బరి తోటలు, మెట్ట పంటలున్నాయి. సాధారణంగా ఇతరుల భూములకు కౌలు రైతులు ఎకరాకు కనిష్ఠంగా రూ.20 వేలు చెల్లిస్తున్నారు. జడ్పీ భూములకు ఏడాదికి రూ.21 లక్షల ఆదాయమైనా రావాలి. అధికారులు తాజా బడ్జెట్‌లో ఈ రాబడిని రూ.2.2 లక్షలుగానే చూపించారు. అంటే ఎకరాకు రూ.2 వేలు మాత్రమే లీజు నిర్ణయించినట్లు స్పష్టమవుతోంది.

పేరుకున్న బకాయిలు

జడ్పీ భూములు లీజుకు ఇచ్చి దశాబ్దాల తరబడి బకాయిలు వసూలు చేయకపోవడంతో సుమారు రూ.32.29 లక్షల ఆదాయాన్ని కోల్పోయింది. ఉమ్మడి జిల్లాలో ఈ సంస్థకు చెందిన 68 ప్రాంతాల్లో కొబ్బరి చెట్లున్నాయి. కాకినాడ నగరం నడిబొడ్డునున్న వాణిజ్య సముదాయం నుంచి గత నాలుగేళ్లలో రూ.13.94 లక్షల లీజు బకాయిలు పేరుకుపోయాయి. కడియం జడ్పీ పాఠశాల, మండపేట జడ్పీ కాంప్లెక్స్ దుకాణాల నుంచీ లీజు సొమ్ము రాలేదు.

(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

FORD ECO Sport Car for sale year of Manufacturing 2016, Rajamahendravaram, Contact Cell: 85006 52624

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఇతర ప్రైవేట్‌సంస్థల్లో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

REAL ESTATE

HOUSE FOR SALE

KAKINADA CITY

House for Sale near Ashok Nagar, Meeseva Road, Kakinada, 370 Sq. Yards (52x65). Contact: R.S.Rao ✆ 9492770388.

LAND FOR SALE

GENERAL

పెద్దాపురం జగ్గంపేట రోడ్డు దగ్గర, కాట్రావులపల్లి గ్రామం, 2.5 ఎకరాల హౌస్ సైట్లకు అనుకూలం. ఫోన్: 9620474470

PLOT FOR SALE

KAKINADA CITY

Open Plot for Sale near Gokulam Temple, Gokulam Road, Kakinada. (45x67) 337 Sq.Yards. Contact: R.S.Rao ✆ 9492770388.

RAJANAGARAM

RJY, దివాన్‌చెరువు DTCP 100 గ|| స్థలం 7,50,000 మాత్రమే, 100% బ్యాంక్ లోన్. IT రిటర్న్స్, శాలరీ స్లిప్స్ అక్కర్లేదు. ✆ 7981281359, 9885028899

EENADU for Advertisement Contact: 8008597607

EENADU Classifieds

LEASE

GENERAL

గోకవరం లేదా కల్వచర్ల East Godavari నందు సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం 15ఎకరాల భూమి 25సం.ల లీజుకు కావాలి. ఎకరానికి సం||కు రూ.45వేలు ✆ 97036 01111, 95537 73444, 99854 68468

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 9600597690.

WANTED Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Contact: 79898 79447.

Wanted Experienced Social Teacher for High School, Primary Teachers Akshara School, Razole. Ph: 08862-295566, 7672020375

కార్ డ్రైవర్ కావలెను. రాజమండ్రిలో లోకల్‌గా తిరుగుటకు మంచి వాతావరణంలో అన్నివసతులతో డాబాకలదు. వయస్సు: 30-40 సం|| వరకు. 2 వీలర్ & సెల్ ఉండవలెను. ✆ 99890 41637.

రాజమండ్రి, కోరుకొండ రోడ్డులో మా ఇంటివద్ద 2 సంవత్సరాల పిల్లల ఆలన పాలన చూసుకొనుటకు ★ కేర్‌టేకర్స్ కావలెను. Cont. Cell: 77999 88168

హౌస్‌కీపింగ్ సిబ్బంది అవసరం, శుభ్రపరచడం మరియు నిర్వహణ పని, ఉచిత ఆహారం మరియు వసతి. ✆ 9381635350

ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్ కాకినాడ నందు పనిచేయుటకు Duty Medical Officer (MBBS), Nursing GNM/B.Sc., (Experienced), Pharmacist -Male కావలెను. ✆ 93611 95340.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

10వ తరగతి చదివి సొంత మోటార్‌సైకిల్ కలిగిన 30 సం||లోపు యువకులు లైన్ సూపర్‌వైజర్స్ గా కాకినాడలో చేయుటకు కావలెను. 9493814555, 9440836296.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం 18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం 14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం 16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నీచర్ షోరూం హోమ్ కంపర్ట్స్ నందు పనిచేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ టెలీకాలర్ కావలెను. ✆ 93470 23002.

RJY, దేవిచౌక్ శ్రీవెంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 9989876799

TATA ACE డ్రైవర్స్ (Q: ఇంటర్/ డిగ్రీ, 2 వీలర్ ఉడాలి) మరియు షాపునందు పనిచేయుటకు ★ ఆఫీస్ స్టాఫ్ కావలెను. జాంపేట, రాజమండ్రి ✆ 92466 57116

WANTED
లైఫ్ మెడికల్ స్టోర్స్
రాజమండ్రి నందు పనిచేయుటకు
☛ క్యాషియర్లు
☛ కంప్యూటర్ ఆపరేటర్లు
☛ ఫార్మాసిస్టులు
☛ ఫార్మసీ అసిస్టెంట్లు
☛ పార్ట్ టైమ్ స్టాఫ్
☛ కార్ డ్రైవర్స్
☛ డెలివరీ బాయ్స్ కావలెను
మా బ్రాంచులు: ప్రకాశ్‌నగర్, మెయిన్‌రోడ్, దేవిచౌక్,
99667 44450

ACCOUNTING

ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీకి TDS, GST నందు అనుభవజ్ఞులైన అకౌంటెంట్ పెద్దాపురం, సామర్లకోట లోకల్ వారు కావలెను. MOB: 9492307699

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-75 పై||
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఖండాంతరాల నుంచి కడియంకు మొక్కలు

ఎన్.మల్లికార్జునరావు, జిల్లా ఉద్యానశాఖ అధికారి

ముఖాముఖి

కడియం, న్యూస్‌టుడే: కడియం పరిధిలో సుమారు 5వేల ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 2,500 వరకు నర్సరీలు పచ్చని హరిత వనాలుగా విరాజిల్లుతున్నాయి. ఇతర ప్రాంతాలు, వేరే రాష్ట్రాల నుంచి వచ్చి దేశ, విదేశాలకు చెందిన వివిధ రకాల మొక్కలు కొనుగోలు చేస్తున్నారు. విదేశాల మొక్కల ఎగుమతి, దిగుమతిలో కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. దీనికి సంబంధించి జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్.మల్లికార్జునరావు 'న్యూస్‌టుడే'తో పలు విషయాలు వివరించారు.

15 రోజులు క్వారంటైన్‌లో..

విదేశాల నుంచి దిగుమతులు చేసుకునే భారీ లేదా ప్రత్యేక ఆకర్షణ కలిగిన మొక్కలను రవాణా జరిగే పోర్టు వద్ద తనిఖీ చేస్తారు. అక్కడ 15 రోజులు క్వారంటైన్ కేంద్రంలో ఉంచుతారు. పరిశీలించిన తర్వాత ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లొచ్చు. ప్రస్తుతం చైనా, థాయేలాండ్, స్పెయిన్, యూరప్ దేశాల నుంచి ఇక్కడకు మొక్కలకు తీసుకొస్తున్నారు. మన దగ్గర నుంచి దుబాయ్‌కు మాత్రమే ఎక్కువగా పంపిస్తున్నాం.

విదేశాలకు పంపాలంటే..

భారత్ నుంచి విదేశాలకు మొక్కలు తరలించాలంటే కచ్చితంగా కోకోపిట్ మాత్రమే వినియోగించాలి. మట్టిని వాడకూడదు. మట్టిలో నెమటోడ్స్ వంటి చీడపీడలు ఉంటాయి. వాటితో తెగుళ్లు వంటివి సోకుతాయి. మట్టి వినియోగంతో బరువు పెరిగి, ఛార్జీల భారం కూడా ఎక్కువగా ఉంటుంది.

వీటికి అనుమతి లేదు..

నర్సరీస్ రిజిస్ట్రేషన్ చట్టం-2010 తో రిజిస్టర్ అయిన నర్సరీలు మాత్రమే ఎగుమతి చేసేందుకు అవకాశం. డిమాండ్ దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా టారిఫ్‌ల్లో ప్రత్యేక వెసులుబాట్లు కల్పిస్తున్నాయి. కడియంలో రిజిస్టర్ కాని నర్సరీలు చాలానే ఉన్నాయి. అటవీ ప్రాంతంలో పెంచే మొక్కలతో పాటు కొన్ని రకాల ఔషధ గుణాల మొక్కలను ఇతర దేశాలకు రవాణా చేసేందుకు అనుమతులు లేవు. అలాంటి వాటిలో ఎర్రచందనం, సర్పగంధ, పలు రకాల ఆర్కిడ్స్ మొక్కలు ఉన్నాయి.

పుష్కరాలకు ప్రత్యేక స్టాల్స్

ప్రస్తుతం కడియం నర్సరీలను రోజూ దాదాపు 1,000 మంది సందర్శిస్తున్నారు. పుష్కరాల సమయంలో ఈ సంఖ్య 20వేల నుంచి 30వేలు ఉండొచ్చు. ఆ తర్వాత కూడా సందర్శకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. పర్యాటక ప్రణాళికలకు ఇటీవలే బీజం పడింది. అవసరమైన చర్యలకు ఇప్పటికే నివేదికలు సిద్ధం చేశాం. పొట్టిలంక నుంచి వేమగిరి వరకు గోదావరి సమీపంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటుకు రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నాం.

డచ్ అండ్ జర్మన్ పోటీలకు గోదావరి అమ్మాయి ఎంపిక

కంద్రపు దుర్గఈష

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: జూనియర్ ఇండియా బ్యాడ్మింటన్ జట్టుకు తూర్పు గోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరానికి చెందిన కంద్రపు దుర్గ ఈష ఎంపికైంది. న్యూ దిల్లీలోని కర్ణయిల్ స్టేడియంలో ఈ నెల 19నుంచి 22 వరకు జరిగిన డచ్ అండ్ జర్మన్ పోటీల ఎంపికల్లో ఈమె ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 8 వరకు నెదర్లాండ్, జర్మనీలో జరిగే అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో జూనియర్ ఇండియా జట్టు తరపున ఈమె పాల్గొంటుంది.

యువతకు దిశానిర్దేశం.. వివేకానందుని సందేశం

● మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

పురస్కార గ్రహీతలతో సమితి సభ్యులు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద బోధనలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజమహేంద్రవరం రామకృష్ణమఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని అనపర్తిలో శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంత్యుత్సవం-2026 గురువారం నిర్వహించారు. తొలుత అనపర్తి వివేకానంద సెంటర్‌లోని స్వామివివేకానంద విగ్రహానికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. అనంతరం దుప్పలపూడి ఆర్‌వీఆర్ కన్వెన్షన్ హాల్లో సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ధర్మాన్ని, దేశాన్ని, జాతిని మరిస్తే అస్తిత్వాన్ని మరిచినట్టే నని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. యువతే దేశ భవిష్యత్తు అన్నారు. భారతీయులంతా ఐక్యమత్యంగా ఉండాలన్నారు.

జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం..

బండారు దత్తాత్రేయ, ద్వారపూడి అయ్యప్పస్వామి దేవస్థానం వ్యవస్థాపకుడు కనకరాజ్‌గురుస్వామి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఛైర్మన్ వై.డి.రామారావులకు స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలను, అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకుడు ఆదిత్య పరాశ్రీ స్వామీజీ మహారాజ్‌కు స్వామి వివేకానంద ఎక్సలెన్స్ పురస్కారాన్ని స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ అందజేశారు. పురస్కారం పేరిట రూ.25 వేలు, జ్ఞాపిక, ప్రసంశా పత్రం అందజేశారు. ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత సామాజిక సమరసత కళావిభాగం సంయోజకుడు అప్పాల ప్రసాద్‌ను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, పారిశ్రామికవేత్తలు తేతలి ఉపేంద్రరెడ్డి, మేడపాటి రామలింగారెడ్డి, సత్తి లక్ష్మణరెడ్డి, సబ్బెళ్ల అమ్మిరెడ్డి, సమితి ఉపాధ్యక్షుడు సత్తి వెంకటరెడ్డి, తేతలి సుందరరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ.లలో)
కొత్తకొబ్బరి కురిడి (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ.లలో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్	257-00
స్కిన్‌లెస్	292-00

సకాలంలో రీ సర్వే పూర్తి చేయాలి

టి.నగర్, న్యూస్‌టుడే: జిల్లాలో నాలుగో విడత ఎంపికైన గ్రామాల్లో రీ సర్వే సకాలంలో పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి సీతారామమూర్తి తెలిపారు. ఈ మేరకు ఆనంకళాకేంద్రంలో నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం 223 రోజుల్లో 140 పని దినాల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి డివిజన్ స్థాయిలో సర్వేలో అవగాహన పెంచుకోవాల్సి ఉందన్నారు. ఆర్డీవో కృష్ణ నాయక్ మాట్లాడుతూ భూయజమానుల అభ్యంతరాలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ భూమి స్వభావం, వర్గీకరణ, సర్వే వివరణ లాగిన్ ద్వారా అదనపు ధ్రువీకరణ సౌకర్యాలు పరిశీలించాల్సి ఉందన్నారు. జిల్లా సర్వే అధికారి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా సర్వే పూర్తి చేయాలన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదం.. ఇలా స్పందిద్దాం..

అగ్నిప్రమాదం నివారణపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

సీతానగరం, కోరుకొండ, న్యూస్‌టుడే: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్), హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) సంయుక్త ఆధ్వర్యంలో, ఐఓసీఎల్ పారదీప్ - హైదరాబాద్ పైప్‌లైన్ (పీహెచ్‌పీఎల్), హెచ్‌పీసీఎల్ విశాఖపట్నం - విజయవాడ - సికింద్రాబాద్‌ల పైప్‌లైన్ పరిధిలో రాజమహేంద్రవరం యూనిట్ ఆధ్వర్యంలో లెవల్ - 3 ఆఫ్‌సైల్ ఎమర్జెన్సీ అత్యవసర విపత్తు నిర్వహణ మాక్‌డ్రిల్‌ను సీతానగరంలో గురువారం విజయవంతంగా నిర్వహించారు. సీతానగరం మండలం సీతానగరం గ్రామ పరిధిలోని పీహెచ్‌పీఎల్ ఛైనేజ్ నం.834.9 కి.మీ, హెచ్‌పీసీఎల్ ఛైనేజ్ నం.200 కి.మీ వద్ద ఈ మాక్‌డ్రిల్‌ను ఉదయం చేపట్టారు. పైప్‌లైన్ భద్రత, అత్యవసర పరిస్థితులకు సిద్ధత, విభాగాల మధ్య సమన్వయం, ప్రజల భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ మాక్‌డ్రిల్ ప్రధాన లక్ష్యమని ఆగ్నేయప్రాంత పైప్‌లైన్స్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ మిథున్‌కుమార్ శీలం తెలిపారు. జిల్లా డీసీఎఫ్ కె.కృష్ణమూర్తి, డీఎస్పీ (ఏఆర్) టి.వి.ఆర్.కె.కుమార్, సీతానగరం మండల ఆర్‌ఐ ఎ.శ్రీనివాస్, కోరుకొండ సీఐ, హెచ్‌పీసీఎల్ ఇన్‌ఛార్జి పంకజ్‌కుమార్ సిన్హా కూడా పాల్గొన్నారు. మాక్‌డ్రిల్‌లో పైప్‌లైన్ వ్యవస్థలో అత్యవసర పరిస్థితి గుర్తింపు, అత్యవసర సమాచార వ్యవస్థ అమలు, ప్రజల సురక్షిత తరలింపు, గాయపడిన వారికి వైద్యసాయం, అగ్నిమాపక చర్యలు, విభాగాల మధ్య సమన్వయం వంటి కీలక అంశాలను ప్రదర్శించారు.

సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక పర్యవేక్షణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలపై ప్రత్యేక పర్యవేక్షణ, మౌలిక సదుపాయాల మెరుగుకు చర్యలు చేపడుతున్నామని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్(ఎఫ్‌ఏసీ) వై.మేఘాస్వరూప్ తెలిపారు. గురువారం సాయంత్రం అమరావతిలోని ఏపీ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేఘాస్వరూప్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత దృష్ట్యా జిల్లాలో ఏర్పాటు చేసిన సీసీటీవీలు, సీసీకెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూడాల్సి ఉందన్నారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అనపర్తి బీసీ సంక్షేమ వసతిగృహానికి శుద్ధమైన తాగునీరు అందించే అంశంపై రాష్ట్ర అధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. డీఆర్వో సీతారామమూర్తి, సీపీవో అప్పలకొండ, జిల్లా గిరిజన, బీసీ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు జ్యోతి, శశాంక, ఘయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్టీసీకి ద్వితీయ స్థానం

వి.ఎల్.పురం: ఆర్టీసీ కార్గో పార్సిల్ డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాల్లో భాగంగా గత నెల 20 నుంచి ఈ నెల 19 వరకు లక్ష్యానికి మించి డోర్ డెలివరీ బుకింగ్‌లు చేయడం ద్వారా జిల్లా ఆర్టీసీ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిందని గురువారం డీపీటీవో వై.ఎస్.ఎన్.మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజుల వ్యవధిలో జిల్లాలో 4,822 డోర్ డెలివరీ బుకింగ్ చేయాలనేది లక్ష్యం కాగా 9,260 బుకింగ్స్ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్గో సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. త్వరలో పార్సిల్ డోర్ పికప్ సేవలు సేవలను కూడా ప్రారంభించనున్నట్లు డీపీటీవో వెల్లడించారు.

నిరంతర సేవా యాత్రికునికి శుభాభినందనలు

హిమశిఖరోజ్వల సేవామూర్తిగా నాలుగు దశాబ్దాలుగా నిరంతర సేవలందిస్తున్న శ్రీ వై.డి.రామారావు గారికి హార్దిక శుభాకాంక్షలు.

ఒక వ్యక్తి ఒక రంగంలో విజయం సాధించి పేరొందడం సాధారణమే కానీ, ఒకేసారి విభిన్న సేవారంగాల్లో నిబద్ధతతో కృషి చేసి, చేపట్టిన ప్రతి బాధ్యతలోనూ తమ ప్రత్యేకముద్ర వేయడం అతి కొద్దిమందికి మాత్రమే సాధ్యం. అటువంటి ప్రతిభాన్విత వ్యక్తి నిరంతర సేవా దీప్తి, నిత్యచైతన్యమూర్తి, రాష్ట్రపతి స్వర్ణపతక గ్రహీత శ్రీ వై.డి.రామారావు గారు. స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద జయంతి రోజు 1986 జనవరి 12వ తేదీన కాకినాడ సూపర్‌బజార్ ఛైర్మన్‌గా ఎన్నికై గత నాలుగు దశాబ్దాలుగా సహకార రంగంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగానే కాకుండా, క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్, టెన్నికాయిట్ సంఘాల అధ్యక్షునిగా, ఒలింపిక్ అసోసియేషన్ తూ.గో.జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్రసంఘ ఉపాధ్యక్షునిగా, ప్రజోపయోగమైన 25 భవనాల నిర్మాణ సారథిగా ప్రముఖపాత్ర పోషించి, ప్రస్తుతం కాకినాడలో రెడ్‌క్రాస్ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో రెడ్ క్రాస్ భవంతులు నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాతగా అవిరళమైన మీ కృషి అద్వితీయం, హర్షణీయం. కాలనీ సంక్షేమసంఘాల నిర్వహణలో జాతీయస్థాయి అవార్డు పొంది, రేట్ పేయర్, వినియోగదారుల, ప్రయాణికుల సంఘాల అధ్యక్షునిగా, 7 సార్లు ZRUCC సభ్యుడిగా, కళా సాంస్కృతిక సాహితీ సామాజిక రంగాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన అనితరసాధ్యమైన మీ విశిష్ట సేవలు అమోఘం.. అమేయం. ప్రస్తుతం రెడ్ క్రాస్ జిల్లా, రాష్ట్రశాఖల ఛైర్మన్‌గా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా దేశంలో రెడ్‌క్రాస్ అత్యున్నత పురస్కారం రాష్ట్రపతి బంగారు పతకాన్ని పొంది, నిరంతరం విశిష్ట సేవా కార్యక్రమాలతో ఆదర్శ జీవనం కొనసాగిస్తున్న మీకు "రామకృష్ణ సేవాసమితి-అనపర్తి" వారి ప్రతిష్ఠాత్మక "వివేకానంద జీవన సాఫల్య పురస్కారం" మరియు ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో "సేవా రంగం"లో "జీవన సాఫల్య పురస్కారం" అందుకున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

డా|| పరుచూరి కృష్ణారావు, చైర్మన్
మేకా వెంకట హరినాథ బాబు, డైరెక్టర్
ప్రగతి ఇంజనీరింగ్ కాలేజి
సూరంపాలెం

చందలాడ పద్మరాజు
సామర్లకోట

తోట సుబ్రహ్మణ్యం
మేనేజింగ్ డైరెక్టర్
ఎలైట్ నేచురల్ ఆయిల్స్ & ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఎలైట్ ప్రోసెస్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ మరియు
కాకినాడ సిద్ధార్థ నగర్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

డా|| ఆలూరి విజయలక్ష్మి
విజయలక్ష్మి హాస్పిటల్
కాకినాడ

నెక్కంటి శ్రీనివాస్
ఇంద్రప్రస్థ కన్‌స్ట్రక్షన్స్
కాకినాడ ● హైదరాబాద్

నేమాని VVRK ప్రసాద్‌బాబు
రిటైర్డ్ ఇంజినీర్
కాకినాడ

హిమశిఖరోజ్వల సేవామూర్తిగా నాలుగు దశాబ్దాలుగా నిరంతర సేవలందిస్తున్న శ్రీ వై.డి.రామారావు గారికి హార్దిక శుభాకాంక్షలు.

ఒక వ్యక్తి ఒక రంగంలో విజయం సాధించి పేరొందడం సాధారణమే కానీ, ఒకేసారి విభిన్న సేవారంగాల్లో నిబద్ధతతో కృషి చేసి, చేపట్టిన ప్రతి బాధ్యతలోనూ తమ ప్రత్యేక ముద్ర వేయడం అతి కొద్దిమందికి మాత్రమే సాధ్యం. అటువంటి ప్రతిభాన్విత వ్యక్తి నిరంతర సేవాదీప్తి, నిత్యచైతన్యమూర్తి, రాష్ట్రపతి స్వర్ణపతక గ్రహీత శ్రీ వై.డి.రామారావు గారు.
స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద జయంతి రోజు 1986 జనవరి 12వ తేదీన కాకినాడ సూపర్‌బజార్ ఛైర్మన్‌గా ఎన్నికై గత నాలుగు దశాబ్దాలుగా సహకార రంగంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగానే కాకుండా, క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్, టెన్నికాయిట్ సంఘాల అధ్యక్షునిగా, ఒలింపిక్ అసోసియేషన్ తూ.గో. జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్రసంఘ ఉపాధ్యక్షునిగా, ప్రజోపయోగమైన 25 భవనాల నిర్మాణ సారథిగా ప్రముఖపాత్ర పోషించి, ప్రస్తుతం కాకినాడలో రెడ్‌క్రాస్ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో రెడ్ క్రాస్ భవంతులు నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాతగా అవిరళమైన మీ కృషి అద్వితీయం, హర్షణీయం. కాలనీ సంక్షేమసంఘాల నిర్వహణలో జాతీయస్థాయి అవార్డు పొంది, రేట్ పేయర్, వినియోగదారుల, ప్రయాణికుల సంఘాల అధ్యక్షునిగా, 7 సార్లు ZRUCC సభ్యుడిగా, కళా సాంస్కృతిక సాహితీ సామాజిక రంగాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన అనితరసాధ్యమైన మీ విశిష్ట సేవలు అమోఘం.. అమేయం. ప్రస్తుతం రెడ్ క్రాస్ జిల్లా, రాష్ట్రశాఖల ఛైర్మన్‌గా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా దేశంలో రెడ్‌క్రాస్ అత్యున్నత పురస్కారం రాష్ట్రపతి బంగారు పతకాన్ని పొంది, నిరంతరం విశిష్ట సేవా కార్యక్రమాలతో ఆదర్శ జీవనం కొనసాగిస్తున్న మీకు "రామకృష్ణ సేవాసమితి-అనపర్తి" వారి ప్రతిష్ఠాత్మక "వివేకానంద జీవన సాఫల్య పురస్కారం" మరియు ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో "సేవా రంగం"లో "జీవన సాఫల్య పురస్కారం" అందుకున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

నూతలపాటి పూర్ణచంద్రరావు, చైర్మన్
ప్రగతి విద్యాసంస్థలు
✦ కాకినాడ ✦ పెద్దాపురం ✦ జగపతినగరం ✦ రాజమండ్రి ✦ రావులపాలెం

కృష్ణ కుమారి అప్పసాని
డైరెక్టర్: ఛార్మ్స్ గ్రూప్ ఆఫ్ బ్యూటీ క్లినిక్స్, కాకినాడ &
IBHS Beauty Institute

ఈలప్రోలు విష్ణువర్ధనరావు
మేనేజింగ్ డైరెక్టర్
AVR జింక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, యానాం
సుధార ఫ్రిమ్స్ హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్
విష్ణు ఫిల్లింగ్ స్టేషన్

కోరమాండల్ షిప్పింగ్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్
కాకినాడ

అసోసియేటెడ్ సైంటిఫిక్ కంపెని
కాకినాడ

పాలడుగు సుబ్రహ్మణ్యం
కాకినాడ

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
అనపర్తి బ్రాంచ్, పాత పోస్టాఫీస్ బిల్డింగ్, అనపర్తి గ్రామం & మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533342. ఫోన్ : 08857-227282

సెక్యూరిటైజేషన్ చట్టం నెం. 54/2002 ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 (6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనపర్తి బ్రాంచ్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.32,01,832.35 పై. (అక్షరాల ముప్పై రెండు లక్షల ఒక వెయ్యి ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) + నెలవారీ వడ్డీ సాలీనా 10.85% మరియు ఖర్చులు కలిపి మొత్తము రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనాత్మక/నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న బ్యాంకుకు తనఖాపెట్టిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికపై తేది.25.02.2026 న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి ముఖ్యంగా శ్రీ వినుకొండ ఫణీంద్ర, తండ్రి : వెంకటేశ్వరరావు, 5-218/ఏ, సత్య టవర్ రోడ్, రాముడమ్మ పేట, అనపర్తి, పిన్-533342, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర. (ఋణగ్రహీత-తనఖాదారు), మరొక చిరునామా : శ్రీ వినుకొండ ఫణీంద్ర, తండ్రి : వెంకటేశ్వరరావు, సమీప డోర్ నెం.13-265, ఫ్లాట్ నెం.4, కళ్యాణ్ రెడ్డి నగర్, కొత్తూరు, బాయ్స్ హై స్కూల్ దగ్గర, అనపర్తి, పిన్-533342 మరియు శ్రీమతి వినుకొండ స్వాతి, భర్త : ఫణీంద్ర, చిరునామా : 5-218/ఏ, సత్య టవర్ రోడ్, రాముడమ్మ పేట, అనపర్తి, పిన్-533342, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర. (సహ-ఋణగ్రహీత-తనఖాదారు), మరొక చిరునామా : శ్రీమతి వినుకొండ స్వాతి, భర్త : శ్రీ ఫణీంద్ర, డోర్ నెం.13-265 దగ్గర, ఫ్లాట్ నెం.4, కళ్యాణ్ రెడ్డి నగర్, కొత్తూరు, బాయ్స్ హై స్కూల్ దగ్గర, అనపర్తి, పిన్-533342 గార్లకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపులు ఉంటే మినహాయించబడును.

రిజర్వు ధర, ధరావత్తు మరియు ఆస్తి వివరములు దిగువ తెలుపబడినవి.

ఇ-వేలం తేది & సమయం : 25-02-2026, ఉ|| 11.00 గం||ల నుండి సా|| 05.00 గం||ల వరకు (ప్రతి 10 ని||ల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఆన్‌లైన్ బిడ్స్‌ను సమర్పించుటకు ఆఖరి తేది.24-02-2026, సా|| 5.00 గం. లోపు

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ : తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, శ్రీఅనపర్తి సబ్-రిజిస్ట్రారులో చేరిన, అనపర్తి గ్రామపంచాయితీ యేరియాలోని, అనపర్తి గ్రామం తాలూకు 1) జిరాయితీ పల్లం రివిజన్ సర్వే నెం.317రు పూరా య 5-92 ట్లులో పడమరలో దక్షిణం వైపు య 2-94ట్లు దర్శిలా నోషనల్ సబ్ డివిజన్ కాబడిన స.నెం.317/1బిరు పూరాయ 0-82 ట్లున్ను మరియు స.నెం.317/1సిరు పూరాయ 0-81 ట్లున్ను మరియు స.నెం.317/2రు పూరాయ 1-31 ట్లుకు వెరశి య 2-94 ట్లుకు దర్శిలా రివైజ్డ్ సర్వే నెం.317-4రు పూరా య 2-94 ట్లున్ను, 2) జిరాయితీ పల్లం రివిజన్ సర్వే నెం. 317రు పూరా య 5-92 ట్లులో పడమరలో దక్షిణం వైపు య 2-44 ట్లులో పుత్తరం వైపు య 0-81 ట్లు దర్శిలా సబ్ డివిజన్ కాబడిన స.నెం. 317/1డిరు పూరా య 0-81 ట్లుకు దర్శిలా రివైజ్డ్ సర్వే నెం.317-2రు పూరా య 0-81 ట్లున్ను, 3) జిరాయితీ పల్లం రివిజన్ సర్వే నెం.317రు పూరా య 5-92 ట్లులో పడమరలో దక్షిణం వైపు య 2-44 ట్లులో పుత్తరం వైపు య 0-68 ట్లు భూమి దర్శిలా సబ్ డివిజన్ కాబడిన స.నెం.317/1ఎరు పూరా య 0-68 ట్లుకు దర్శిలా రివైజ్డ్ సర్వే నెం.317-3రు పూరా య 0-68 ట్లున్ను వెరశి య 4-43 ట్లులో భూమిలో య 4-321/2 ట్లు భూమిని "కళ్యాణిరెడ్డి నగర్" అను పేరుతో ఇండ్ల స్థలములుగా విభజించి Godavari Urban Development Authority PROCEEDINGS File No : 1104/0048/LP/GUDA/2020 L.P.No.52/2020/1104/GUDA/DPMS రుగా Approved కాబడిన లే-అవుట్ ప్లాను దాఖలా ప్లాటులలో ప్లాటు నెం.4రు దాఖలా 155.56 చ.గ.లు 130.06 చ.మీ.లు గల 13వ బ్లాకు. డోరు నెం.13-265రుకు సమీపములో గల ఖాళీనివేశ్న స్థలమున్నూ, యిందులో కట్టిఉన్న డోరు నెంబరు లేని ఆర్.సి.సి బిల్డింగు వగైరాలుకు కొల్లలు, హద్దులు : తూర్పు : అ. 35-00 లుకు మీ. 10.67 ల్లు ప్లాను దాఖలా అ 40-00 లు వెడల్పు గల రోడ్డు. పడమర : అ. 35-00 లుకు మీ. 10.67 ల్లు ప్లాను దాఖలా ప్లాట్ నెం.5 రు స్థలం. ఉత్తరం : అ. 40-00 లుకు మీ. 12.19 ల్లు ప్లాను దాఖలా ప్లాట్ నెం. 7రు స్థలం, దక్షిణం : అ.40-00 లుకు మీ.12.19 ల్లు ప్లాను దాఖలా ప్లాటు నెం.3,2 ల్లు స్థలం. సదరు హద్దులు మధ్యస్థమైన 155.56 చ.గ.లు 130.06 చ.మీ.లు గల ఖాళీనివేశ్న స్థలమున్నూ, యిందులో కట్టిఉన్న 905 చ.అ.లు గల ఆర్.సి.సి బిల్డింగు వగైరాలున్నూ యిందలి తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, అలమార్లు, కరంటు మీటరు, కరంటు సామాన్లు సహ యావత్తున్నూ, యిందలి పూర్వపు రివాజు నీటి నడక దారి వాహన మార్గములు యావత్తు యాజిమెంటు హక్కులు సహాయున్నూ యిందలి సమస్తమున్నూ.

రిజర్వు ధర : రూ.28,81,000/- ధరావత్తు : రూ.2,88,100/- బిడ్ పెంపుదల : 20,000/-

అధీకృత అధికారి వద్ద అందుబాటులో ఉన్న అత్యుత్తమ విషయ సమాచారానికి పైన సూచించిన ఆస్తి పై ఎటువంటి భారం లేదు. ఏది ఏమైనప్పటికీ బిడ్డర్లను ఉద్దేశించిన వారు ఆస్తి యొక్క భారాలు, టైటిల్ మరియు వాటిని తనిఖీ చేసి సంతృప్తి చెందడానికి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయాలి. వేలం ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం / బిడ్డింగ్ ద్వారా వెబ్‌సైట్ : https://baanknet.com ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ విధానంలో నిర్వహించబడుతుంది. అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు https://www.bankofindia.co.in/ tenders లో ఏర్పాటు చేయబడిన లింకను చేదగలరు.

తేది : 22.01.2026, ప్రదేశం : అనపర్తి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
అనపర్తి బ్రాంచ్, పాత పోస్టాఫీస్ బిల్డింగ్, అనపర్తి గ్రామం & మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533342. ఫోన్ : 08857-227282

సెక్యూరిటైజేషన్ చట్టం నెం. 54/2002 ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 (6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనపర్తి బ్రాంచ్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.21,71,696.92 పై + నెలవారీ వడ్డీ సాలీనా 9.00% మరియు ఖర్చులు కలిపి మొత్తము రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనాత్మక/నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న బ్యాంకుకు తనఖాపెట్టిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికపై తేది.25.02.2026 న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి ముఖ్యంగా శ్రీ నల్లమిల్లి వెంకట రెడ్డి, తండ్రి : గోపాల్ రెడ్డి, 8-51/1, తూర్పు పేట, రామవరం గ్రామం, కుటుకులూరు వయా, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర. (ఋణగ్రహీత-తనఖాదారు) మరియు శ్రీమతి నల్లమిల్లి సీతా మహాలక్ష్మి, భర్త : నల్లమిల్లి వెంకట రెడ్డి, 8-51/1, తూర్పు పేట, రామవరం గ్రామం, కుటుకులూరు వయా, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర. (సహ-ఋణగ్రహీత-తనఖాదారు) గార్లకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపులు ఉంటే మినహాయించబడును.

రిజర్వు ధర, ధరావత్తు మరియు ఆస్తి వివరములు దిగువ తెలుపబడినవి.

ఇ-వేలం తేది & సమయం : 25-02-2026, ఉ|| 11.00 గం||ల నుండి సా|| 05.00 గం||ల వరకు (ప్రతి 10 ని||ల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఆన్‌లైన్ బిడ్స్‌ను సమర్పించుటకు ఆఖరి తేది.24-02-2026, సా|| 5.00 గం. లోపు

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు 'ఏ' : తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి సబ్-రిజిస్ట్రారులో చేరిన, అనపర్తి మండలం, అనపర్తి గ్రామ పంచాయితీ బోర్డు యేరియాలోవున్న, అనపర్తి గ్రామం తాలూకు జి.మె.రి.స.నెం. 295/4రు దర్శిలా సబ్-డివిజన్ కాబడిన సర్వే నెం.295/4ఎరులో య 0-07 1/2 ట్లు 363 చ.గ.లు 303.50 చ.మీలు గల 3వ బ్లాకు డోరు నెం. 3-241-24/1రున్ను సమీపంలో గల ఖాళీనివేశ్నస్థలంకు కొల్లలు, హద్దులు : తూర్పు: అ.66-00 లు కొవ్వూరి వరలక్ష్మిగారి డాబా గోడ, పడమర: అ. 66-00 లు రాజవీధి, పుత్తరం: అ.49-06 లు బాలాజీ పౌల్ట్రీ ఫారం వారి స్థలం. దక్షిణం: అ.49-06 లు రాజవీధి. సదరు హద్దులు మధ్యస్థమైన 363 చ.గ.లు 303.50 చ.మీ.లు గల ఖాళీనివేశ స్థలములో అవిభాజ్య అనమాన అనిర్దిష్టపు జాయింటు హక్కు 36.3 చ.గ.లు 30.35 చ.మీలు గల స్థలమున్నూ యిందలి పూర్వపు రివాజు నీటి, నడక, దారి వాహనమార్గములు సహాయావత్తు యాజిమెంటు హక్కులు సహాయున్నూ, యిందలి సమస్తమున్నూ.

షెడ్యూలు 'బి' : 1) పై 'ఏ' షెడ్యూలు దాఖలా మొత్తం స్థలములో "శ్రీ విజయక్రిష్ణ ఎలైట్" అనుపేరుతో నిర్మించబడిన బిల్డింగులో గ్రౌండు ఫ్లోరులో ఫ్లాటు నెం.జి-2 దాఖలా 790 చ.అ.లు విస్తీర్ణము (ఫ్లింత్ మరియు కామన్ ఏరియా) తో నిర్మించబడిన ఫ్లాటుకు హద్దులు : తూర్పు : కామన్ కారిడార్ మరియు మెట్లు, పడమర : రోడ్డు, పుత్తరం : బాలాజీ పౌల్ట్రీ ఫారం వారి స్థలం, దక్షిణం : జి -1 ఫ్లాటు.

సదరు హద్దులు మధ్యస్థమైన జి-2 దాఖలా ఆస్థి మరియు పుమ్మడిమెట్లు, పుమ్మడి కారిడార్స్ పుమ్మడి దారిమార్గపు రాకపోకల హక్కులున్నూ, యాజిమెంట్ హక్కులతో సహాయున్నూ

2) 'ఏ' షెడ్యూలు దాఖలా మొత్తం స్థలములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్లో 1,452 చ. అ. లు ఫ్లింత్ ఏరియాలో ద్విచక్ర బైకు పార్కింగు నిమిత్తం ఆస్తికి హద్దులు : తూర్పు : కొవ్వూరి వరలక్ష్మిగారి డాబా ఇంటి గోడ (అ 66-00లు), పడమర :-బ్లింగు సంబంధించిన కామన్ కారిడార్ (66-00 లు), పుత్తరం : బాలాజీ పౌల్ట్రీ ఫారం వారి స్థలం. (అ 22-00 లు), దక్షిణం : రాజవీధి (అ 22-00 లు)

సదరు హద్దులు మధ్యస్థమైన 1,452 చ.అ.లు కామన్ మరియు పార్కింగ్ ఏరియాలో 25 చ.అ.లు (5x5 బైక్ పార్కింగ్) గల పార్కింగ్ ఏరియా స్థలమున్నూ యాజిమెంటు హక్కులతో జి-2 ఫ్లాటు సహాయున్నూ.

రిజర్వు ధర : రూ.18,00,000/- ధరావత్తు : రూ.1,80,000/- బిడ్ పెంపుదల : 20,000/-

అధీకృత అధికారి వద్ద అందుబాటులో ఉన్న అత్యుత్తమ విషయ సమాచారానికి పైన సూచించిన ఆస్తి పై ఎటువంటి భారం లేదు. ఏది ఏమైనప్పటికీ బిడ్డర్లను ఉద్దేశించిన వారు ఆస్తి యొక్క భారాలు, టైటిల్ మరియు వాటిని తనిఖీ చేసి సంతృప్తి చెందడానికి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయాలి.
వేలం ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం / బిడ్డింగ్ ద్వారా వెబ్‌సైట్ : https://baanknet.com ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ విధానంలో నిర్వహించబడుతుంది. అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు https://www.bankofindia.co.in/ tenders లో ఏర్పాటు చేయబడిన లింకను చేదగలరు.

తేది : 22.01.2026, ప్రదేశం : అనపర్తి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

రాజమహేంద్రవరం

28న రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ ఈ నెల 28న రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ మేఘాస్వరూప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరిస్తారని, అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు.

చెడు స్నేహాలకు దూరంగా ఉండాలి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: చెడు స్నేహాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని కోటగుమ్మంలో ఉన్న ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించి వసతులు పరిశీలించారు. బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఎలాంటి సమస్యలున్నా డీఎల్ఎస్ఏకు తెలియజేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: **83282 39927, 80089 02897**

సమస్య: స్థానిక క్వారీ మార్కెట్ వద్ద వీరమహాలక్ష్మి మెడికల్ షాపు ఎదురుగా ప్రధాన రహదారి వెంబడి ఉన్న మేజర్ డ్రెయిన్‌పై ఇనుప గ్రిల్ పాడైపోయి ప్రమాదకరంగా ఉంది.

- అప్పాజీ, స్థానికుడు

సమస్య: తారకరామానగర్‌లో డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు. పూడికతో నిండిపోయి ఉండటంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది.

- నాగేశ్వరరావు, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- వినూత్న, ఎంహెచ్‌వో

న్యూస్‌టుడే, టి.నగర్

సమస్య: బర్మా కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు.

- సురేష్‌కుమార్

సమాధానం: సిబ్బంది పరిశీలించి మరమ్మతులు చేపడతారు.

- విమల, ఎలక్ట్రికల్ ఏఈ

సమస్య: ఆర్యాపురం కాలువల్లో పూడికలు సక్రమంగా తొలగించడం లేదు. **- వినోద్**

సమస్య : వీఎల్‌పురంలో కాలువల్లో పూడిక పేరుకుపోతుంది. సకాలంలో తొలగించడం లేదు.

- శారద

సమాధానం: సిబ్బంది పరిశీలించి పూడిక తొలగిస్తారు.

- ఎంహెచ్ఓ, వినూత్న

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

గూడు కట్టుకున్న వెతలు..!

పరిశీలన

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: నివాసాల ముందు చెల్లాచెదురుగా చెత్త.. సక్రమంగా లేని పారిశుద్ధ్య నిర్వహణ.. సరఫరా కాని తాగునీరు.. . పైపులైన్ల లీకులు.. తుప్పుపట్టి పాడైన చెత్త డబ్బాలు(డస్ట్‌బిన్‌లు).. పెరిగిన పిచ్చిమొక్కలు, తుప్పలతో విషకీటకాల సంచారం. మురుగు కూపాలతో దోమలబెడద.. పందులు, కుక్కల స్వైరవిహారం... ఇదీ కలెక్టరేట్ సమీపంలోని టిడ్కో గృహసముదాయల వద్ద దుస్థితి. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలోని లబ్ధిదారులకు ఫేజ్-1 కింద 2022 జులైలో టిడ్కో గృహసముదాయాల్లోని 2,528 ప్లాట్లు కేటాయించారు.

ఇక్కడ నివాసించేవారిలో ఎక్కువ మంది ప్రతిరోజూ నగరానికి వెళ్లి వివిధ పనులు చేసుకుని వచ్చి జీవనం సాగించేవారే. ఏళ్లు గడుస్తున్నా టిడ్కో గృహసముదాయాల వద్ద పూర్తిస్థాయి సౌకర్యాలు సమకూరకపోవడం.. అనేక సమస్యలు ఉండటంతో చాలా మంది లబ్ధిదారులు ఇక్కడకు రావడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం ఇక్కడ 900 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.

టిడ్కో గృహ సముదాయాల వద్ద చెత్త ఇలా..

గత సర్కారు నిర్వాకంతో..

లబ్ధిదారులకు ఇక్కడ గృహాలు కేటాయించే ముందు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి గత వైకాపా ప్రభుత్వంలో అధికారులు తమను తరలించి ఆ తర్వాత పట్టించుకోవడం మానేశారని వారు వాపోతున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. చెత్త డబ్బాలు కూడా పాడై నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. అపరిశుభ్ర వాతావరణంతో ఇక్కడ ఉండలేని పరిస్థితి నెలకొంది. ఒక పక్క గృహ సముదాయాల చెంత పిచ్చి మొక్కలు, తుప్పలు పెరిగి విషకీటకాలు సంచరిస్తున్నాయంటూ భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓవర్‌హెడ్ ట్యాంకు ఉన్నా.. ప్రయోజనం లేదు. బోరు నీటినే నేరుగా ఓవర్‌హెడ్ ట్యాంకుకు ఎక్కించి ప్లాట్లకు సరఫరా చేస్తున్నారు. ఈ నీరు కలుషితమవ్వడంతో నగరపాలక సంస్థ నుంచి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే తాగునీటి కోసం ఎదురు చూడాల్సి వస్తుందని, స్థానికులు వాపోతున్నారు.

దెబ్బతిన్న పైపులైను

టిడ్కో గృహసముదాయాల వద్ద పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగడం లేదు. 'బి' బ్లాక్ వద్ద నీటి పైపులైను రెండు నెలల కిందట దెబ్బతిని నీరు వృథాగా పోతున్నా ఇప్పటి వరకు మరమ్మతులు కూడా చేయడం లేదు.

- కళావతి, నివాసితురాలు

తాగునీటికి ఇబ్బందులే..

ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి సరఫరా అయ్యే నీళ్లు వాడకానికితప్ప తాగడానికి ఉపయోగపడం లేదు. నగరపాలక సంస్థ ట్యాంకర్ల ద్వారా అందించే నీళ్లు కూడా సక్రమంగా అందటంలేదు.

- ఇస్సాక్, స్థానిక నివాసి

పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ నరసింహకిషోర్

సాంకేతిక ఆధారాలతో కేసుల దర్యాప్తు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుని ఆధారాలను సేకరించడం ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్పీ డి.నరసింహకిషోర్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు బహిరంగంగా మద్యం తాగడాన్ని అరికట్టాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్లలో డ్రోన్ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి సమయాల్లో అన్ని పోలీసుస్టేషన్లలో గస్తీ ముమ్మరం చేయాలని సూచించారు.

మూత ఏర్పాటు

నగరంలో నిత్యం రద్దీగా ఉండే ఆర్.టి.సి కాంప్లెక్స్ రోడ్డులో దుస్తుల మార్కెట్ తూర్పు గేటు మార్గం మలుపులో ఉన్న మ్యాన్‌హోల్‌పై మూత లేకుండా ప్రమాదకరంగా ఉంది. దీనిపై గత నెల 18న 'ఈనాడు'లో ప్రచురించిన చిత్ర కథనానికి సంబంధిత అధికారులు స్పందించి నూతన మూత ఏర్పాటు చేశారు. **-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు**

వైభవంగా వెంకన్న పరిణయం

రాజానగరం, న్యూస్‌టుడే: దివాన్‌చెరువులో శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండోరోజైన గురువారం రాత్రి స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం పంచామృత ద్రవ్యాలతో స్వామివారికి మహాపూర్ణాభిషేక ఘట్టం నిర్వహించారు. అనంతరం స్వామివారిని పెళ్లి కొడుకుగా అలంకరించారు. రాత్రి స్వామివారి కల్యాణం జరిగింది. దాట్ల సీతారామచంద్రరాజు దంపతులు, ఆచార్య ఖండవిల్లి రాధాకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో జరిగింది.

రేపు ఉద్యోగ మేళా

వి.ఎల్.పురం: వికాస ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఈ నెల 24న ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. వాసన్ ఐ కేర్ ఆసుపత్రి, డెక్కన్ కెమికల్స్, అపోలో టైర్స్ లిమిటెడ్, హ్యుందాయ్ మోబిస్, ఇండోమిమ్ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆయా సంస్థల్లో ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారని గురువారం వికాస పీడీ లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో, బీటెక్, ఎంటెక్ విద్యార్హతలు కలిగి 35 ఏళ్లలోపు వయసున్న వారు అర్హులన్నారు. ఆయా ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు జీతంతోపాటు ఇతర సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 76608 23903 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

తలపడుతున్న క్రీడాకారులు

ఘనంగా ముగిసిన ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

శ్యామలాసెంటర్, రాజానగరం: ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా స్థాయి క్రికెట్ పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. మూడు రోజులుగా రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో ప్రాంతీయ పోటీలు ఉత్సాహంగా జరిగాయి.

చక్కటి వేదిక

'ఈనాడు' క్రికెట్ టోర్నమెంట్ ఏటా నిర్వహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకొస్తోంది. ఇలాంటి ఈవెంట్ మాలాంటి క్రీడాకారులకు ఎంతో ఉపయోగం. క్రీడాదుస్తులు, రవాణాఖర్చులు కూడా ఇచ్చి, ఎంతో ప్రోత్సహించారు. **- జామి ప్రవీణ్‌కుమార్, శ్రీకాకుళం**

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: వచ్చే మార్చి 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో గురువారం వివిధ బీమా సంస్థల ప్రతినిధులు, ఆయా సంస్థల న్యాయవాదులతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మితో కలిసి సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఆయా ఇన్సూరెన్సు సంస్థలకు సంబంధించిన సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసుల జాబితాను డీఎల్ఎస్ఏకు అందజేయాలని సూచించారు. రాజీ పడదగిన అన్ని ఇతర కేసులను గుర్తించి జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

రథసప్తమి వేడుకలకు ముస్తాబు

బొమ్మూరు : బొమ్మూరులోని వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రంలోని సూర్యదేవాలయంలో 25న రథసప్తమి వేడుకలకు దేవాలయం ముస్తాబవుతుంది. రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గంలో ఏకైక సూర్యదేవాలయంగా దీనికి పేరు ఉంది. రథసప్తమి రోజున అధిక సంఖ్యలో భక్తులు సౌరహోమం, సూర్యనమస్కారాలు చూడటంతోపాటు ఆరోగ్యప్రదాత భాస్కరుడి దర్శనానికి భక్తులు వస్తారు.

చురుగ్గా రహదారుల విస్తరణ: ఎమ్మెల్యే ఆదిరెడ్డి

టీనగర్: నగరంలో రోడ్ల విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గురువారం జేఎన్ రోడ్డులో రోడ్డు మరమ్మతును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికబద్ధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ పార్కు సందర్శించి అక్కడ సమస్యలను తెలుసుకున్నారు. బర్మా కాలనీలో మున్సిపల్ పాఠశాలలో రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సీఎస్ఆర్ నిధులు రూ 12 లక్షలతో సమకూర్చిన కంప్యూటర్లు, ప్రింటర్లు, టీవీలు, కుర్చీలతో పాటు నూతనంగా నిర్మించి సర్వేపల్లి రాధాకృష్ణ కళా వేదిక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ఎస్సీ మోర్చా గోదావరి జోన్-2 బాధ్యుడిగా సుమన్‌బాబు

దేవీచౌక్: భాజపా ఎస్సీ మోర్చా గోదావరి జోన్-2 బాధ్యుడిగా దున్న సుమన్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతాల సురేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని సుమన్‌బాబు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముందుకెళ్లని మురుగు

ఆనాల వెంకట అప్పారావు రోడ్డు సమీపంలో మురుగు నిలిచి, ముందుకెళ్లడం లదేఉ. ఎగువ దుకాణాల నుంచే మురుగు నీరు పెద్ద ఎత్తున రహదారిపైకి చేరుతోంది. దీంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. రాత్రి సమయంలో వాహనదారులు ఎవరైనా ఏమరపాటుగా ఉంటే నాచుపట్టిన మార్గంలో అదుపుతప్పి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది.

–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

పట్టింపులేని పారిశుద్ధ్యం

నగర శివారులోని చాలా ప్రాంతాల్లో కాలువల్లో చెత్త, పూడిక పేరుకుపోయి మురుగు ముందుకెళ్లడం లేదు. నగర శివారు ప్రాంతాలైన స్వరూప్‌నగర్, తారకరామనగర్ వంటి ప్రాంతాల నుంచి శ్రీరాంపురం వెళ్లే రోడ్డులో రహదారి వెంబడి భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. చెత్త సేకరణ వాహనాలు తిరుగుతున్నా.. ఉపయోగం లేని పరిస్థితి.

-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మార్గం.. అధ్వానం

రాజమహేంద్రవరంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకటి గాంధీపురం రోడ్డు. ఈ మార్గంలో రామాలయం సెంటరు వద్ద ఉన్న స్టోర్‌కి ఆనుకుని ఉన్న వీధిలో రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. రోడ్డు చాలా చోట్ల ధ్వంసమై ప్రయాణం ప్రమాద భరితంగా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు**

చోదకా.. ఇదేం తీరు

మోరంపూడి పై వంతెన సమీపంలో కొంతమంది ద్విచక్రవాహనదారులు రహదారికి అడ్డంగా దాటుతున్నారు. వేమగిరి వైపు వచ్చే వాహనాలు పై వంతెన దగ్గరకు వచ్చేసరికి వేగంగా వస్తాయి. ఆ క్రమంలో మోరంపూడిలో పలు కాలనీలకు చెందిన వారు లాలాచెరువు వెళ్లడానికి జాతీయ రహదారి వద్ద చిన్న మార్గం నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. జాతీయ రహదారి నిర్వహణ సిబ్బంది రోడ్డు దాటకుండా రక్షణ ఏర్పాటు చేసినా పక్కనే ఉన్న సిమెంటు రక్షణ గోడ నుంచి వెళ్తున్నారు. ప్రమాదాలు జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బొమ్మూరు**

సామగ్రి అందజేత

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గౌతమఘాట్ వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ ఉచిత సేవల్లో భాగంగా ఆనంద్ నగర్ నగరపాలకసంస్థ హైస్కూల్‌కు రూ.53వేల విలువైన వస్తువులను అందజేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో 8 సీసీ కెమేరాలు, మెగాఫోన్, 20కుర్చీలను పాఠశాల స్టాఫ్ సీహెచ్.సత్యనారాయణ, పి.సుధాకర్‌లకు ట్రస్ట్ ప్రతినిధులు యియ్యపు మురళీధర్, మద్దుల మురళీకృష్ణ, బాలనాగు బలేష్‌గుప్తా, లక్కోజు వీరభద్రరావు, మండవిల్లి వెంకటరాజు, సీతారామాంజనేయులు చేతుల మీదుగా అందించారు.

ఆనంద్ నగర్ పాఠశాల సిబ్బందికి వస్తువులు అందిస్తున్న ఛాంబర్ ట్రస్ట్ ప్రతినిధులు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్: అత్యవసర మరమ్మతుల నిమిత్తం శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమయం: ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు. ప్రాంతాలు: మున్సిపల్‌కాలనీ, వాంబే గృహాలు, రత్నంపేట, బ్రదరన్ చర్చి ప్రాంతం, ఆశ్రమం ప్రాంతం, జయకృష్ణపురం, బిజిలీ ఐస్ ఫ్యాక్టరీ ప్రాంతం, ఆర్ట్స్ కళాశాల వెనుకభాగం, మార్కెట్ యార్డు ప్రాంతం, జడ్జిగారి బంగ్లా ప్రాంతం, లలితానగర్, హరిపురం, వీరభద్రపురం, ఆదాయ పన్ను కార్యాలయం ప్రాంతం, గణేష్‌నగర్, సుబ్బరాయపురం, ఆదెమ్మదిబ్బ, కంబాలపార్కు ప్రాంతం సమయం: ఉదయం 7 నుంచి 10 గంటల వరకు. ప్రాంతాలు: స్టేడియం రోడ్డు, కొబ్బరికాయల మార్కెట్, చెగిడి వీధి, టి.నగర్, అనుశ్రీ థియేటర్ రోడ్డు.

అనధికార లే అవుట్లపై సమీక్ష

టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ (రుడా) పరిధిలో అనధికార లే అవుట్లపై సర్వే నిర్వహించాలని రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి తెలిపారు. గురువారం రుడా కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ప్రభుత్వం విధించిన గడువు ముగియనున్నదంతో దరఖాస్తు చేసుకోలేని లే అవుట్లకు సంబంధించి నోటీసులు జారీ చేయాలన్నారు. సరిహద్దు రాళ్ళు తొలగించడం, అనధికార రోడ్లు, హెచ్చరికల బోర్డులు తొలగించాలన్నారు. ముఖ్యకూడళ్లలో అక్రమ లే అవుట్ల వివరాలు ప్రదర్శించాలన్నారు. ప్రత్యేక బృందాలతో తనిఖీ చేసి, నిర్లక్ష్యం చేసిన పంచాయతీ కార్యదర్శులపై కూడా క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తామన్నారు. రుడా చీఫ్ ప్లానింగ్ అధికారి జీవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఇప్పటికే గుర్తించి లే-అవుట్లపై తక్షణం క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయకూడదన్నారు. జిల్లాలో ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి

బ్యాంకు అభివృద్ధికి కృషి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఆ బ్యాంకు పాలకవర్గ ఛైర్మన్ చల్లా శంకరరావు పేర్కొన్నారు. నగరంలోని గోకవరం బస్టాండు వద్ద గురువారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పాలకవర్గం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో రూ. 134.28 కోట్ల రుణాలు మంజూరు చేశామన్నారు. సీడీ శాతం 77.15కు చేర్చి బ్యాంకుకు లాభాలు చేకూర్చామన్నారు. రూ.18.16 కోట్లు డిపాజిట్లు సేకరించామన్నారు. రూ.100 కోట్లకు పైబడి ఎన్‌పీఏ రుణాలు రికవరీ చేశామన్నారు. నగరంలోని కోటగుమ్మం శాఖను నూతన భవనంలోకి మార్చి లాకర్ల హబ్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. పాలకవర్గ సభ్యులు యెనుముల రంగబాబు, పడాల శ్రీను, బి.రవి, వై.ధర్మరాజు, పి.శ్యామ్‌సుందర్, టి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్యాంకు పాలకవర్గ ఛైర్మన్ శంకరరావు

అయిదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): అయిదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని యూఎఫ్‌బీయూ నాయకులు లక్ష్మీపతిరావు, శేషుకుమార్ డిమాండ్ చేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బ్యాంకు ఉద్యోగులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. నగరంలోని కంబాలచెరువు ఎస్బీఐ నుంచి కోటిపల్లి బస్టాండు వద్ద యూనియన్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం వద్ద ర్యాలీ చేపట్టారు. వారానికి అయిదు రోజుల పని దినాల విధానం అమలైతే ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గి సేవల్లో నాణ్యత పెరుగుతుందన్నారు. బ్యాంకింగ్ రంగ సమస్యలపై నినాదాలు చేశారు. శ్రీనివాస్, రాజు, మురళీధర్, ప్రసాద్, స్వాతి, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో ర్యాలీ



బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఆర్‌జేడీ నాగమణి తదితరులు

స్పెల్ బి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: సిటీ మున్సిపల్ కార్పొరేషన్ స్కూలు విద్యార్థి కె.సామ్యూల్ కాకినాడలో జరిగిన జోనల్‌స్థాయి స్పెల్‌బి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు గౌరిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏడో తరగతి విద్యార్థి కుష్ భక్త్ వల్లి, ఆరో తరగతి విద్యార్థి కావ్యశ్రీ జోనల్ స్థాయి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను జోన్-2 ఆర్‌జేడీ నాగమణి అభినందించారు.

మాట్లాడుతున్న పరిశ్రమల జనరల్ మేనేజర్ వాణిధర్ రామన్

పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ప్రతి విద్యార్థి వినూత్నంగా ఆలోచించి పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని పరిశ్రమల జనరల్ మేనేజర్ వాణిధర్ రామన్ అన్నారు. ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ పరిశ్రమల స్థాపన ప్రభుత్వ లక్ష్యమన్నారు. రతన్‌టాటా నోడల్ అధికారి సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయం, ఆరోగ్యం, పరిపాలన, సాంఘిక రంగాల్లో ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకుని ఆ దిశగా అడుగులేయాలన్నారు.

అక్కినేని చిత్రపటానికి నివాళి అర్పించిన జిత్‌మోహన్ తదితరులు

అక్కినేని వర్ధంతి సభ

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి కార్యక్రమం గురువారం సాయంత్రం జిత్‌మోహన్‌మిత్రా కళావేదికపై జరిగింది. నటుడు, గాయకుడు శ్రీపాద జిత్‌మోహన్‌మిత్రా మాట్లాడుతూ వెండితెరపై విభిన్న పాత్రలు పోషించి మహానటుడిగా ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారన్నారు. బి.సీతారామారావు, పిచ్చుక మహేష్, ఎన్.కోటేశ్వరరావు, వి.మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

WALK-IN-INTERVIEW
● IIT/NEET Foundation: Maths, Phy, Che, Bio
● High School: All subjects
● Primary: All subject
● Spo-Eng ● PET ● Experienced / Freshers
● School Bus available from : Rjy (10 km)
Salary: No limit for the deserving
SRI MAHATHI HIGH SCHOOL
Katavaram, Near Rajahmundry
Ph: 63031 06674, Whatsapp: 91770 72770

WANTED
HOUSEKEEPING & BELL BOY
SALARY - 15,000/- +
HOTEL
JETTY GRAND
T.NAGAR, KUMARI TALKIES ROAD, RAJAHMUNDRY.
70753 18917

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

సాంకేతిక ఆధారాలతో కేసుల దర్యాప్తు : ఎస్పీ నరసింహకిషోర్

కంబాలచెరువు : అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుని ఆధారాలను సేకరించడం ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్పీ డి.నరసింహకిషోర్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహిరంగంగా మద్యం తాగడాన్ని అరికట్టాలన్నారు. రౌడీషీటర్ల కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్లలో డ్రోన్ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అనుమానితుల వేలిముద్రలు ఎంఎస్‌డీ డివైజ్ ద్వారా చెక్ చేయాలన్నారు.

రేపు ఉద్యోగ మేళా

వి.ఎల్.పురం: వికాస ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఈ నెల 24న ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. వాసన్ ఐ కేర్ ఆసుపత్రి, డెక్కన్ కెమికల్స్, అపోలో టైర్స్ లిమిటెడ్, హ్యుందాయ్ మోబిస్, ఇండోమిమ్ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆయా సంస్థల్లో ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారని గురువారం వికాస పీడీ లచ్చారావు ప్రకటనలో తెలిపారు. ఎస్‌ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో, బీటెక్, ఎంటెక్ విద్యార్హతలు కలిగి 35 ఏళ్లలోపు వయసున్న వారు అర్హులన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు జీతంతోపాటు ఇతర సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు తమ సర్టిఫికెట్లతో ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో హాజరుకావాలని తెలిపారు.

27న వేంకటేశ్వరస్వామి తిరు కల్యాణం

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరు వెంకటగిరికొండపై వేంచేసిన లక్ష్మి పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవం 27న నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త కామిని వెంకటరామ ప్రసాద్ చౌదరి గురువారం తెలిపారు. ఆరోజు మూలమూర్తికి విశేష అభిషేకం, అర్చనలు, మధ్యాహ్నం లక్ష తులసీ పూజ నిర్వహిస్తామన్నారు. ఉదయం 9.45 నిమిషాలకు కల్యాణ క్రతువు బ్రహ్మశ్రీ కాళ్లకూరి సూర్యశ్రీ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

వైభవంగా వెంకన్న పరిణయం

రాజానగరం, న్యూస్‌టుడే: దివాన్‌చెరువులో శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండోరోజైన గురువారం రాత్రి స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం పంచామృత ద్రవ్యాలతో స్వామివారికి మహాపూర్ణాభిషేక ఘట్టం నిర్వహించారు. అనంతరం స్వామివారిని పెళ్లి కొడుకుగా అలంకరించారు. రాత్రి స్వామివారి కల్యాణం జరిగింది. దాట్ల సీతారామచంద్రరాజు దంపతులు, ఆచార్య ఖండవిల్లి రాధాకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో జరిగింది.

నేడు రక్తదాన శిబిరం

కోరుకొండ, న్యూస్‌టుడే: బూరుగుపూడి గేటు వద్ద శుక్రవారం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా తెదేపా జిల్లా అధ్యక్షుడు, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి కోరారు. పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ పుట్టినరోజు పురస్కరించుకుని జరిగే రక్తదాన శిబిరానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని గురువారం ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: వచ్చే మార్చి 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో గురువారం వివిధ బీమా సంస్థల ప్రతినిధులు, ఆయా సంస్థల న్యాయవాదులతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మితో కలిసి సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఆయా ఇన్సూరెన్సు సంస్థలకు సంబంధించిన సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసుల జాబితాను డీఎల్‌ఎస్‌ఏకు అందజేయాలని సూచించారు. రాజీ పడదగిన అన్ని ఇతర కేసులను గుర్తించి జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

సమస్యలు అధికం.. పరిష్కారం అవశ్యం

మోరంపూడి, కొంతమూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణ ప్రాంతాల్లోని పలు గ్రామాలు, కాలనీల్లో ప్రజలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని పలు కాలనీల్లో అనేక సమస్యలు తాండవిస్తున్నాయి. ప్రతిసారీ ప్రతిపాదనలు పంపుతున్నాం, పరిష్కరిస్తామని చెప్పి తప్పించుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారాలు అధికారులు చేపట్టడం లేదు.

ముఖ్యంగా ఇక్కడే..

● రాజమహేంద్రవరం గ్రామీణంలోని శాటిలైట్ సిటీ ఏ, బీ, సీ బ్లాకులు, కొంతమూరు, కాతేరు, తొర్రేడు, తదితర ప్రాంతాల్లోని ప్రజలు నిత్యం చెత్త, మురుగు సమస్యలతో సతమతమవుతున్నారు. ● కొంతమూరు అఫీషియల్ కాలనీలో ఇళ్ల మధ్య మురుగు పేరుకుంది. ● శాటిలైట్‌సిటీ మూడు వార్డుల్లో చెత్త సమస్య పీడిస్తుంది. ● తొర్రేడు, కాతేరు రహదారుల్లో చెత్త, రహదారుల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ● బొమ్మూరు చెరువుగట్టు వద్ద చెత్త, దుకాణాల్లో కూరగాయల, హోటళ్ల వ్యర్థాలు వేస్తున్నారు. ● బొమ్మూరు జాతీయరహదారి రాఘవేంద్రనగర్ కాలనీ సమీపంలో పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నా చెత్తపోగులు నిత్యం దర్శనమిస్తున్నాయి. ● బొమ్మూరు నేతాజీనగర్ మొదటివీధిలో ప్రధాన మురుగుకాలువ పక్కనే నిత్యం దుర్గంధం. ● హుకుంపేట జాతీయ రహదారి పక్కన కొబ్బరిబొండాలు, జంతుకళేబరాలు అధ్వానంగా ఉంటున్నాయి. పంచాయతీలో చెప్పినా చర్యలు శూన్యం. ● ధవళేశ్వరం కేతావారి వీధిలో మురుగునీరు గత 5నెలలుగా రహదారిపై ప్రయాణిస్తుంది. ● ధవళేశ్వరం లక్ష్మీజనార్దనాస్వామి కాలనీలో ఇళ్ల మధ్య ఖాళీస్థలంలో చెత్తపేరుకుపోయి డంపింగ్ యార్డ్‌ని తలపిస్తుంది. ● రథం వీధిలో మూడు చోట్ల రెండురోజులుగా చెత్త తొలగించకపోవడంతో స్థానికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.

కొంతమూరు గ్రామంలో ఇళ్ల మధ్య మురుగు

చర్యలు చేపడతాం..

కొంతమూరులో అత్యవసర మురుగు కాలువల నిర్మాణానికి రూ.30 లక్షల నిధులను ఉన్నతాధికారులు విడుదల చేశారు. గుత్తేదారులు ముందుకొస్తే పనులు ప్రారంభిస్తాం. మిగిలిన ప్రదేశాల్లో పారిశుధ్య కార్మికులను పంపించి చెత్తను తొలగించే చర్యలు చేపడతాం.

- డి. శ్రీనివాసరావు, కోలమూరు పంచాయతీ కార్యదర్శి, టి.కృష్ణ, శాటిలైట్ సిటీ పంచాయతీ కార్యదర్శి

దివ్యాంగురాలికి చేయూత

రాజానగరం, న్యూస్‌టుడే: దివాన్‌చెరువులోని మానవ సేవే మాధవసేవ స్వచ్ఛంద సంస్థ గురువారం రాజానగరానికి చెందిన దివ్యాంగురాలు సంగెళ సత్యవతికి రెండు నెలలకు సరిపడా నిత్యావసరాలు అందజేశారు. స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు యర్రంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సభ్యులు అందజేశారు.

చెడు స్నేహాలకు దూరంగా ఉండాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: చెడు స్నేహాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని కోటగుమ్మంలో ఉన్న ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించి వసతులు పరిశీలించారు. బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఎలాంటి సమస్యలున్నా డీఎల్‌ఎస్‌ఏకు తెలియజేయాలన్నారు.

28న రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ ఈ నెల 28న రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ మేఘాస్వరూప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరిస్తారని, అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతుల నిమిత్తం శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమయం: ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు. **ప్రాంతాలు:** మున్సిపల్‌కాలనీ, వాంబే గృహాలు, రత్నంపేట, బ్రదరన్ చర్చి ప్రాంతం, ఆశ్రమం ప్రాంతం, జయకృష్ణపురం, బిజిలీ ఐస్ ఫ్యాక్టరీ ప్రాంతం, ఆర్ట్స్ కళాశాల వెనుకభాగం, మార్కెట్‌యార్డు ప్రాంతం, జడ్జిగారి బంగ్లా ప్రాంతం, లలితానగర్, హరిపురం, వీరభద్రపురం, ఆదాయపన్ను కార్యాలయం ప్రాంతం, గణేష్‌నగర్, సుబ్బరాయపురం, ఆదెమ్మదిబ్బ, కంబాలపార్కు ప్రాంతం

సమయం: ఉదయం 7 నుంచి 10 గంటల వరకు. ప్రాంతాలు: స్టేడియం రోడ్డు, కొబ్బరికాయల మార్కెట్, చెగిడి వీధి, టి.నగర్, అనుశ్రీ థియేటర్ రోడ్డు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

రాజానగరం, కోరుకొండ, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రుడా ఛైర్మన్, జిల్లా తెదేపా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణచౌదరి గురువారం అందజేశారు. నందరాడలో వి.వెంకటదుర్గ సత్యానంద్‌కు రూ.29,883, రాధేయపాలెంలో వి.రత్నమాలకు రూ.41,365, సీతారాంపురంలో కె.రమణకు రూ.1,08,188, అదే గ్రామంలో ఎన్.మమతకు రూ.25,574, సంపత్‌నగరంలో పి.సత్యవేణికి రూ.20,000, నరేంద్రపురంలో సి.హెచ్.సుబ్బారావుకు రూ.55,306, నామవరంలో వి.వీర్రాజుకు రూ.18,732, భూపాలపట్నంలో పి.విష్ణుచక్రంకు రూ.62,376, పాలచర్లలో ఎం.శివపార్వతికి రూ.25,655, అదే గ్రామంలోని ప్రభావతికి రూ.27,655, శ్రీకృష్ణపట్నంలో కె.బాపిరాజు రూ.30,000, ఎం.సూర్యుడుకు రూ.21,084 విలువైన చెక్కులను అందజేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గంగిశెట్టి చంటిబాబు, నాయకులు నూనె వెంకన్న, సత్తిబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో బీవీఆర్ చౌదరి తదితరులు

అనధికార లే అవుట్లపై సమీక్ష

టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ (రుడా) పరిధిలో అనధికార లే అవుట్లపై సర్వే నిర్వహించాలని రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి తెలిపారు. గురువారం రుడా కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు ప్రభుత్వం విధించిన గడువు ముగియనున్నందంతో దరఖాస్తు చేసుకోలేని లే అవుట్లకు సంబంధించి నోటీసులు జారీ చేయాలన్నారు. సరిహద్దు రాళ్లు తొలగించడం, అనధికార రోడ్లు, హెచ్చరికల బోర్డులు తొలగించాలన్నారు. ముఖ్య కూడళ్లలో అక్రమ లే అవుట్ల వివరాలు ప్రదర్శించాలన్నారు. ప్రత్యేక బృందాలతో తనిఖీ చేసి, నిర్లక్ష్యం చేసిన పంచాయతీ కార్యదర్శులపై కూడా క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తామన్నారు. రుడా చీఫ్ ప్లానింగ్ అధికారి జీవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఇప్పటికే గుర్తించి లే-అవుట్లపై తక్షణం క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.

రథసప్తమి వేడుకలకు ముస్తాబు

25న బొమ్మూరు సూర్యదేవాలయంలో ఉత్సవాలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రంలోని సూర్యదేవాలయంలో 25న రథసప్తమి వేడుకలకు దేవాలయం ముస్తాబవుతుంది. రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గంలో ఏకైక సూర్య దేవాలయంగా దీనికి పేరు ఉంది. రథసప్తమి రోజున అధిక సంఖ్యలో భక్తులు సౌరహోమం, సూర్యనమస్కారాలు చూడటంతోపాటు ఆరోగ్యప్రదాత భాస్కరుడి దర్శనానికి భక్తులు వస్తారు. ప్రతీ ఆదివారం రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చి ప్రత్యేక పూజలు చేస్తారు.

సూర్యనారాయణుడు

ఆ రోజు కార్యక్రమాలు

ఆదివారం రథసప్తమి రోజున ఉదయం గణపతి పూజ, నవగ్రహ పూజ, సౌర హోమం, సూర్యనమస్కారాలు నిర్వహిస్తారు. అనంతరం కల్యాణం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం జ్యోతిర్లింగాచర్చన ఉంటాయన్నారు.

భక్తుల కోసం ఏర్పాట్లు

సుమారు 30 గ్రామాల నుంచి దర్శనానికి 30 వేలమంది వచ్చే అవకాశం ఉంది. భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లను ఆరోగ్య కేంద్రం నిర్వాహకులు ఏర్పాటుచేస్తున్నారు. చంటి పిల్లలకు ప్రత్యేకంగా పాలు ఇవ్వడానికి కౌంటర్ సిద్ధం చేస్తున్నారు. వృద్ధులు, ఆరోగ్య సమస్య ఉన్నవారికి సేవకులు దర్శనం చేయిస్తారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకోవడం, సౌరహోమం తిలకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రాత్రయితే అంధకారం..

దివాన్‌చెరువులోని కోలావారి వీధి, బాలవికాస్ విద్యా మందిర్ వీధుల్లో రాత్రిపూట దీపాలు వెలగక చీకటిమయంగా మారాయి. నెలరోజులుగా వెలగట్లేదని స్థానికులు వాపోతున్నారు. రాత్రివేళ తిరగాలంటే భయంగా ఉంటుందని వాపోతున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రాజానగరం

చోదకా.. ఇదేం తీరు

మోరంపూడి పై వంతెన సమీపంలో కొంతమంది ద్విచక్రవాహనదారులు రహదారికి అడ్డంగా దాటుతున్నారు. వేమగిరి వైపు వచ్చే వాహనాలు పై వంతెన దగ్గరకు వచ్చేసరికి వేగంగా వస్తాయి. ఆ క్రమంలో మోరంపూడిలో పలు కాలనీలకు చెందిన వారు లాలాచెరువు వెళ్లడానికి జాతీయ రహదారి వద్ద చిన్న మార్గం నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. జాతీయ రహదారి నిర్వహణ సిబ్బంది రోడ్డు దాటకుండా రక్షణ ఏర్పాటు చేసినా పక్కనే ఉన్న సిమెంటు రక్షణ గోడ నుంచి వెళ్తున్నారు. ప్రమాదాలు జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, బొమ్మూరు

పూడికలు తీయండి సారూ..!

బొమ్మూరు నుంచి బాలాజీపేట వెళ్లే మార్గంలో రోడ్డుకు ఇరుపక్కలా ఉన్న కాలువ పూడికలతో నిండిపోయింది. ఆ కారణంగా రాఘవేంద్రనగర్, టీచర్స్‌కాలనీ కాలనీల్లో మురుగు పారే అవకాశం తక్కువగా ఉంటుంది. కాలువ సమీపంలో దుకాణాలు ఉండటం వల్ల ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు అందులో వేస్తున్నారు. దీంతో పూడికలు పెరిగి దుర్వాసన వస్తున్నాయని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శి కాశీని వివరణ కోరగా ఆ ప్రాంతంలో పూడికలు తీయమని సిబ్బందిని ఆదేశిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, బొమ్మూరు

చూడకపోతే గుంతలో పడతారు

మోరంపూడి పై వంతెన సమీపంలో జాతీయ రహదారి పక్కన మురుగు గుంత వాహనచోదకులకు ఇబ్బంది కలగజేస్తుంది. రహదారి పక్కనే నివాసాల నుంచి వస్తున్న మురుగు మొత్తం జాతీయ రహదారి పక్కన గుంతలోకి చేరుతుంది. నీరు వెళ్లే మార్గంలేక అక్కడే నిలిచిపోతుంది. దీంతో ఆప్రాంతం కలుషితంగా మారుతుంది. సర్వీస్ రోడ్డు లేకపోవడంతో ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు ఆగుంతను చూడకపోతే వాహనాలు అదుపుతప్పుతున్నాయని వాపోతున్నారు. సమస్యపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, బొమ్మూరు

పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థి వినూత్నంగా ఆలోచించి పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ వాణిధర్ రామన్ అన్నారు. గురువారం ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ పరిశ్రమల స్థాపన రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. రతన్‌టాటా నోడల్ అధికారి టీవీ సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయం, ఆరోగ్యం, పరిపాలన, సాంఘిక రంగాల్లో ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకుని ఆ దిశగా అడుగులేయాలన్నారు. ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం, కో ఆర్డినేటర్ శివప్రసాద్, డి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పరిశ్రమల జనరల్ మేనేజర్ వాణిధర్ రామన్

నలుగురికి రిమాండ్

గోకవరం, న్యూస్‌టుడే: గోకవరం గ్రామశివారున మురళీనగర్‌లో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై పోలీసులు దాడి చేశారు. ఎస్సై పవన్‌కుమార్ తెలిపిన వివరాలివీ.. గోకవరం, రంపయర్రంపాలెం గ్రామాలకు చెందిన ఇద్దరు నిర్వాహకులు వివిధ ప్రాంతాల నుంచి యువతులను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి పోలీసులు దాడి చేసి ఇద్దరు తాళ్లపూడి, పెద్దాపురానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరితోపాటు నిర్వాహకులపైన మహిళల అక్రమ రవాణా చట్టం కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ముగ్గురు బాధిత యువతులను వసతిగృహానికి తరలించామన్నారు.

అపహరణ కేసులో ముగ్గురి అరెస్టు

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని తోకాడలో బుధవారం జరిగిన కిడ్నాప్ కేసుకు సంబంధించి ముగ్గురిని అరెస్టు చేశామని రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ గురువారం తెలిపారు. కిడ్నాప్ కేసుకు సంబంధించి బాధితుడు ఎత్తరి ఈశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ అరెస్టులు చేశామన్నారు. అరెస్టయినవారిలో అనపర్తి కి చెందిన సబ్బెళ్ళ మురళీకృష్ణారెడ్డి, షేక్ అబ్దుల్లా, కె.ధర్మారెడ్డి ఉన్నారన్నారు. వారితో పాటు కారును సైతం స్వాధీనం చేసుకున్నామన్నారు.

ముగిసిన ఈఎస్ఎల్ క్రికెట్ పోటీలు

శ్యామలాసెంటర్, రాజానగరం, న్యూస్‌టుడే: ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా స్థాయి క్రికెట్ పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. మూడు రోజులుగా రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో ప్రాంతీయ పోటీలు ఉత్సాహంగా జరిగాయి.

తలపడుతున్న క్రీడాకారులు

చక్కటి వేదిక

'ఈనాడు' క్రికెట్ టోర్నమెంట్ ఏటా నిర్వహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకొస్తోంది. ఇలాంటి ఈవెంట్‌మాలాంటి క్రీడాకారులకు ఎంతో ఉపయోగం. జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఆడేందుకు అవకాశం పొందడానికి ఇది వేదికగా నిలుస్తుంది. ప్రాంతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి క్రీడాదుస్తులు, రవాణాఖర్చులు కూడా ఇచ్చి, ఎంతో ప్రోత్సహించారు. **- జామి ప్రవీణ్‌కుమార్, ఆర్‌జేయూకేటీ, శ్రీకాకుళం**

చురుగ్గా రహదారుల విస్తరణ

టి.నగర్ : నగరంలో రోడ్ల విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గురువారం జేఎన్ రోడ్డులో రోడ్డు మరమ్మతును ఆయన పరిశీలించారు. పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికబద్ధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ పార్కు సందర్శించి అక్కడ సమస్యలను తెలుసుకున్నారు. బర్మా కాలనీలో సీఎస్ఆర్ నిధులు రూ 12 లక్షలతో సమకూర్చిన కంప్యూటర్లు, ప్రింటర్లు, టీవీలు, కుర్చీలతో పాటు నూతనంగా నిర్మించి సర్వేపల్లి రాధాకృష్ణ కళా వేదిక ప్రారంభించారు.

స్పెల్ బి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఆర్‌జేడీ నాగమణి తదితరులు

శ్యామలాసెంటర్ : సిటీ మున్సిపల్ కార్పొరేషన్ స్కూలు విద్యార్థి కె.సామ్యూల్ కాకినాడలో జరిగిన జోనల్ స్థాయి స్పెల్‌బి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు గౌరిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏడో తరగతి విద్యార్థి కుష్ భక్ వల్లి, ఆరో తరగతి విద్యార్థి కావ్యశ్రీ జోనల్ స్థాయి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను జోన్-2 ఆర్‌జేడీ నాగమణి అభినందించారు.

అయిదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని అమలుచేయాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం) : అయిదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని యూఎఫ్‌బీయూ నాయకులు లక్ష్మీపతిరావు, శేషుకుమార్ డిమాండ్ చేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బ్యాంకు ఉద్యోగులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. నగరంలోని కంబాలచెరువు ఎస్బీఐ నుంచి కోటిపల్లి బస్టాండు వద్ద యూనియన్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం వద్ద ర్యాలీ చేపట్టారు. వారానికి అయిదు రోజుల పని దినాల విధానం అమలైతే ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గి సేవల్లో నాణ్యత పెరుగుతుందన్నారు. బ్యాంకింగ్ రంగ సమస్యలపై నినాదాలు చేశారు. శ్రీనివాస్, రాజు, మురళీధర్, ప్రసాద్, స్వాతి, రమేష్, రాంబాబు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా గోదావరి జోన్-2 బాధ్యుడిగా సుమన్‌బాబు

దేవీచౌక్ : భాజపా ఎస్సీ మోర్చా గోదావరి జోన్-2 బాధ్యుడిగా దున్న సుమన్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతాల సురేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని సుమన్‌బాబు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన భాజపా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

WALK-IN-INTERVIEW
● IIT/NEET Foundation: Maths, Phy, Che, Bio
● High School: All subjects
● Primary: All subject
● Spo-Eng ● PET ● Experienced / Freshers
● School Bus available from : Rjy (10 km)
Salary: No limit for the deserving
SRI MAHATHI HIGH SCHOOL
Katavaram, Near Rajahmundry
Ph: 63031 06674, Whatsapp: 91770 72770

WANTED
HOUSEKEEPING & BELL BOY
SALARY - 15,000/- +
HOTEL JETTY GRAND
T.NAGAR, KUMARI TALKIES ROAD, RAJAHMUNDRY.
70753 18917

రంగోత్సవ్‌లో.. యువోత్సాహం

బొమ్మూరు, రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరులో గల జిల్లా విద్యాశిక్షణా కేంద్రంలో రంగోత్సవ్ - 2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివాన్‌చెరువు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, రంగోలి, దస్తూరి తదితర పోటీల్లో పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరాడ శ్రీనివాస్ తెలిపారు. జానపద నృత్యం, రంగోలి పోటీల్లో సైతం తృతీయబహుమతి వారికి లభించాయని ఆయన తెలిపారు.

తృతీయ బహుమతి పొందిన రంగోలి

ఇంటికే పరిమితం అనుకున్నాను..

పాఠశాల తరపున చిత్రలేఖనం పోటీలో పాల్గొన్నాను. దేశానికి సేవలు చేసిన భగత్ సింగ్ చిత్రాన్ని వేశాను. బొమ్మలు వేయడం సరదాగా నేర్చుకున్నాను. ఇంటికే పరిమితం అనుకున్నాను. అనుకోకుండా రంగోత్సవ్ పోటీల్లో పాల్గొన్నాను. ఇకపై ప్రతీ పోటీలో పాల్గొని బహుమతులు పొందాలని అనుకుంటున్నాను. **- కె.సమీక్ష, పందలపాక, పాఠశాల విద్యార్థిని**

జానపద నృత్యం ఇష్టం

పాఠశాల తరపున పాల్గొనడం ఆనందంగా ఉంది. పల్లెల్లో జరిగే విషయాలను సంప్రదాయ నృత్యం ద్వారా చెప్పవచ్చు. పాశ్చాత్య నృత్యాలు కంటే జానపదంలో అభినయం, కట్టు, బొట్టు అందరిని ఆకట్టుకుంటాయి. పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహంతో పోటీల్లో పాల్గొన్నాం. అందరితో మమేకం కావడంతో చక్కని విషయాలు నేర్చుకున్నాం. ఇలాంటి పోటీలకు రావడంతో మన ఆచారాలు నేటి యువతరానికి తెలియజేయవచ్చు. **- ఎస్‌డిఎస్‌ఎం, పాఠశాల విద్యార్థులు దివాన్‌చెరువు**

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

అగ్నిమాపక అధికారిగా కిరణ్‌కుమార్‌రెడ్డి

నిడదవోలు : నిడదవోలు అగ్నిమాపక అధికారి, జిల్లా సహాయ అగ్నిమాపక అధికారిగా ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. చిలకలూరిపేట అగ్నిమాపకాధికారిగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు.

ఆర్ఎస్ఎస్ సభ్యుల శ్రమదానం

తాళ్లపూడి: ప్రక్కిలంకలో గోదావరి గట్టున ఉన్న గౌతమ మహర్షి విగ్రహం పరిసరాలు చెత్తచెదారం, వ్యర్థాలతో అధ్వానంగా తయారయ్యాయి. ఈ పరిస్థితిని గమనించిన తాళ్లపూడికి చెందిన ఆర్ఎస్ఎస్ సభ్యులు గురువారం శ్రమదానంతో శుభ్రం చేశారు. కార్యక్రమంలో బోర్రా శ్రీరామమూర్తి, అడ్డా మోహన్, వై.కనకం, పార్థసారధి, రాజేశ్, సాయి, కార్తిక్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

హేమంత్

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దేవం జడ్పీ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి దేశాల హేమంత్ జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర తెలిపారు. ఏలూరు జిల్లా మెండూరులో గురువారం జరిగిన రాష్ట్రస్థాయి పోటీలు సబ్ జూనియర్ విభాగంలో ప్రతిభ చూపడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. ఈ నెల 31, వచ్చేనెల 1, 2 తేదీల్లో హరియాణా రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలల్లో పాల్గొంటాడన్నారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయిని మనోజ్ఞ, హేమంత్‌ను గ్రామస్థులు అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

డ్రెయినేజీ శుభ్రం..

తాళ్లపూడి: మండలంలోని మలకపల్లి పంచాయతీ కార్యాలయం సమీపంలోని డ్రెయిన్ వ్యర్థాలతో నిండిపోయి మురుగు పారక దుర్వాసన వెల్లువెత్తుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి కామేశ్వరి, సర్పంచి రాపాక రాజేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

రాకపోకలకు అవస్థలు..

సమస్య: ప్రధాన రహదారిని ఆనుకుని జైన మందిరం పక్క వీధి ప్రారంభంలో ఉన్న కల్వర్టు నిర్మాణం పేరుతో పలకలను తీసి పక్కన పడేశారు. మూడు నెలలు కావస్తున్నా పనులు మొదలుపెట్టలేదు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

– ఎస్కే మీరా, కొవ్వూరు

సమాధానం: కల్వర్టు నిర్మాణం టెండరు దశకు వచ్చింది, ప్రస్తుతం రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

– సీహెచ్ వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్

– న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

మురుగు పారక..

సమస్య: ఉండ్రాజవరం మండలం సూర్యారావుపాలెంలోని డ్రెయిన్లలో మురుగు పారక దుర్వాసన వస్తోంది. దోమల బెడద ఎక్కువైంది. చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయిన్లు శుభ్రం చేసేలా చర్యలు తీసుకువాలి.

– స్థానికుడు

సమాధానం: పలు ప్రాంతాల్లోని డ్రెయిన్లలో పూడిక తీయించాం. ఇంకా కొన్ని డ్రెయిన్లలో పూడిక తీయాల్సి ఉంది. వాటిలోనూ పూడిక తీయించి సమస్య పరిష్కరిస్తాం.

– వి.పవన్, కార్యదర్శి

– న్యూస్‌టుడే, నిడదవోలు

మూత లేక..

సమస్య: ఆవపాడు జగనన్న కాలనీ వద్ద ఉన్న ప్రధాన రహదారి మధ్యలో భూగర్భ డ్రెయిన్‌పై మూత లేకపోవడంతో చోదకులు, పాదచారులు అందులోపడి గాయాలపాలవుతున్నారు.

– స్థానికుడు

సమాధానం: డ్రెయిన్‌పై మూత ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

– అనురాధ, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, నల్లజర్ల

ఒకటి నుంచి.. భూముల మార్కెట్ విలువ పెంపు

నిడదవోలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో 20 - 25 శాతం పెరిగే అవకాశం

న్యూస్‌టుడే, నిడదవోలు, చాగల్లు

భూముల మార్కెట్ విలువ పెంపునకు రిజిస్ట్రేషన్‌శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా నిడదవోలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో సుమారు 20 నుంచి 25 శాతం పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కార్యాలయ పరిధిలో ఆరు మండలాలకు సంబంధించిన 46 గ్రామాలున్నాయి. వాటిలో నిడదవోలు పట్టణం, మండలంలోని 28 రెవెన్యూ గ్రామాలు, చాగల్లు మండలంలో బ్రాహ్మణగూడెం, చిక్కాల, కలవలపల్లి, దారవరం, మార్కొండపాడు, నందిగంపాడు, నెలటూరు, ఎస్.ముప్పవరం, ఊనగట్ల, కొవ్వూరు మండలంలో చిగురులంక, మద్దూరు, మద్దూరు లంక, పెరవలి మండలంలో కానూరు, నడిపల్లి, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, ఉండ్రాజవరం మండలంలో కాల్దారి, పసలపూడి, వేలివెన్ను, దమ్మెన్నుతోపాటు తాడేపల్లిగూడెం మండలంలో ఆరుళ్ల ఉన్నాయి. నూతనంగా సవరించనున్న మార్కెట్ విలువల ప్రకారం నిడదవోలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో రూ.5 కోట్ల వరకు అదనంగా ఆదాయం పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

నిడదవోలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

ప్రతిపాదన ఇలా..

ప్రస్తుతం గజానికి రూ.2,500 ఉండగా మరో రూ.500 వరకు పెరిగే అవకాశం ఉంది. ఎకరం రూ.17 లక్షలు ఉన్న వ్యవసాయ భూమి విలువ మరో రూ.3.40 లక్షల వరకు పెరుగుతుంది.

సవరణ పనులిలా...

ఈనెల 23న మార్కెట్ విలువల సవరణ పనులు, 24న సంబంధిత కమిటీల ద్వారా తాత్కాలిక అనుమతులు, 25న నోటీస్ బోర్డు, వెబ్‌సైట్‌లో డేటా ప్రదర్శించి 29 వరకు ప్రజలనుంచి అభ్యంతరాలు, సూచనలు కోరడం, 27న డేటా ఎంట్రీ పూర్తి, చెక్ లిస్ట్ జనరేషన్, ఫారం 1 అండ్ 4 పరిశీలన, 30న అభ్యంతరాల పరిష్కారం, 31న మార్కెట్ విలువల సవరణ కమిటీల ద్వారా తుది అనుమతులు, ఫిబ్రవరి 1న పెరిగిన విలువ అమల్లోకి తేవడం.

ప్రణాళిక సిద్ధం..

భూముల మార్కెట్ విలువలను సవరించి వచ్చే నెల ఒకటి నుంచి అమలు చేస్తారు. దీనిపై ఇప్పటికే సవరణకు సంబంధించి ప్రక్రియ చేపట్టాం. మా కార్యాలయ పరిధిలోని నిడదవోలు పట్టణంతో పాటు, 46 గ్రామాలు రుడా పరిధిలో ఉన్న దృష్ట్యా అక్కడ కూడా భూముల మార్కెట్ విలువలు పెరుగుతాయి. దీన్ని ప్రతి ఒక్కరు గమనించాలి. దీనికి సంబంధించి ప్రణాళిక సిద్ధం చేశాం.

– ఎం.రాజబాబు, సబ్‌రిజిస్ట్రార్, నిడదవోలు

సాయినాథుని ప్రతిష్ఠ వార్షికోత్సవాలు

కొవ్వూరు పట్టణం : గోష్పద క్షేత్రంలోని శ్రీసుందర సాయినాథ్ మందిరం 31వ ప్రతిష్ఠ వార్షికోత్సవాలు గురువారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. శిర్డీ సాయినాథ్ ఆధ్యాత్మిక కేంద్రం ఆధ్వర్యంలో ఉదయం కలశస్థాపన, పుణ్యాహవచనం, సామూహిక శ్రీసాయి సచ్చరిత్ర పారాయణ, శ్రీమహాగణపతి యాగం, హోమం చేపట్టారు. ఆంధ్రాసుగర్స్ కర్మాగారం ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల నరేంద్రనాథ్‌చౌదరి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి

గోపాలపురం : స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఏపీఎం రోజ్‌మాణిక్యం తెలిపారు. గోపాలపురంలోని మండల సమాఖ్య భవనంలో ఈ-నారీ, సీఆర్పీలకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని సంఘానికి సంబంధించిన ఆర్థిక పరమైన లావాదేవీల దస్త్రాల నిర్వహణపై ప్రతి సభ్యురాలికి అవగాహన ఉండాలన్నారు. ఇతరులపై ఆధారపడకుండా బృంద సభ్యులే అన్ని చూసుకున్నప్పుడే సంఘం సక్రమంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్ష

నిడదవోలు : వాహనదారులకు శిరస్త్రాణం బరువు కాదని.. దానిని ధరించడం వల్ల ప్రాణానికి ఎంతో భద్రత ఉంటుందని సీఐ పీవీజీ తిలక్ అన్నారు. స్థానిక గణపతి కూడలిలో గురువారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సైలు జగన్మోహనరావు, జయరాజు పాల్గొన్నారు.

మార్కొండపాడులో పశు ఆరోగ్య శిబిరం

చాగల్లు : మండలంలోని మార్కొండపాడులో గురువారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశువులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, సర్పంచి కె.లక్ష్మి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ఆళ్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అయ్యదేవర, మాడపాటికి నివాళి

చాగల్లు: చంద్రవరం శాఖా గ్రంథాలయంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధులు అయ్యదేవర కాళేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు జయంతిని నిర్వహించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎ.సుబ్బారావు, ఉపాధ్యాయిని వి.వెంకటలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన అవసరం

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శివప్రసాద్

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : రహదారి భద్రత నిబంధనలపై అవగాహన అవసరమని ఎంవీఐ కేవీ శివప్రసాద్ అన్నారు. రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా కొవ్వూరు పట్టణంలోని పీఎంఎంఎం ఉన్నత పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత.. ప్రాణ రక్షణ నినాదంతో ప్రజాచైతన్య కార్యాచరణ చేపడుతున్నట్లు ఎంవీఐ తెలిపారు. డ్రైవింగ్‌లో ఎంత నైపుణ్యం ఉన్నా మార్గదర్శకాల ప్రకారం 18 సంవత్సరాలు నిండని పిల్లలకు తల్లితండ్రులు వాహనం ఇవ్వకూడదని, ఒక్క సెకనులో జరిగే ప్రమాదం జీవితమంతా వేదన చెందే పరిస్థితికి కారణమవుతుందన్నారు. లైసెన్సులు పొందడంతో పాటు శారీరక మానసిక స్థితి ఆధారంగానే వాహనం నడపాలన్నారు. రహదారి భద్రత నిబంధనలు, చిహ్నాలను చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఎంవీఐ వీఎల్ ప్రవీణ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిపై అవగాహన కల్పించాలి

కొవ్వూరు పట్టణం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. పార్టీ పటిష్ఠత, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈనెల 23న మంత్రి లోకేష్ జన్మదినం సందర్భంగా తాళ్లపూడి మండలం మలకపల్లిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు ఆళ్ల హరిబాబు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

బీసీల అభ్యున్నతికి కృషి..

తెదేపా ఆవిర్భావం నుంచి బీసీల సంక్షేమానికి పాటుపడిందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడిగా నియమితులైన జొన్నా బాలకృష్ణను పార్టీ కార్యాలయంలో గురువారం నాయకులతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, బేతిన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గోపాలపురం : వార్షిక మరమ్మతులు చేపడుతున్నందున కోమటికుంట విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. జగన్నాథపురం, కరిచర్లగూడెం, కోమటికుంట, సంజీవపురం గ్రామాల్లో సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

నిడదవోలు : పురుషోత్తపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని మునిపల్లి, జీడిగుంట, పురుషోత్తపల్లి, సమిశ్రగూడెం, మద్దూరు, బసివిరెడ్డి పేట విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో పరిధిలోని కేవీసీ, వార్ఫ్ రోడ్డు, శెట్టిపేట రూరల్ ఫీడర్ల పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ తెలిపారు.

చిన్నారి వైద్యానికి సాయం

గోపాలపురం : గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఇంటి మోనిక అనే చిన్నారి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్‌వోసీ ద్వారా రూ.2,44,885 విడుదల చేయించినట్లు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం తెలిపారు. గోపాలపురం మండలం పెద్దగూడేనికి చెందిన ఇంటి సురిబాబు, రూప్సీ దంపతులు కూలి పనులు చేస్తు జీవనం సాగించేవారు. వారికి మూడో సంతానం అయిన మోనిక గుండె వ్యాధితో గత కొంతకాలంగా బాధ పడుతోంది. ఇటీవల విజయవాడలోని ఆంధ్ర ఆసుపత్రికి తీసుకెళ్లగా చాలా ఖర్చు అవుతుందని చెప్పడంతో ఎమ్మెల్యే సంప్రదించగా స్పందించిన ఆయన ఎల్‌వోసీ ద్వారా సొమ్ము ఇప్పించినట్లు చిన్నారి తండ్రి తెలిపారు.

విజ్జేశ్వరంలో...

నిడదవోలు : నిడదవోలు మండలం విజ్జేశ్వరానికి చెందిన రాజశేఖర్ అనే చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన మై విలేజ్ మై రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు గురువారం రూ.16 వేలు ఆర్థికసాయం, బియ్యం బస్తా అందించారు. చిన్నారికి 24 గంటల కడుపునొప్పి రావడంతో శస్త్రచికిత్స చేయాలని వైద్యులు చెప్పడంతో ఈ టీం సభ్యులు సేకరించి ఆ మొత్తాన్ని అందించారు.

డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

నిడదవోలు: సమానత్వం, సామాజిక న్యాయం కోసం కేవీపీఎస్ చేసే పోరాటం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో గురువారం కేవీపీఎస్ ముద్రించిన డైరీని దుర్గేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు, ఏపీ ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకురాలు దిద్దే జయమణి, తహసీల్దారు వెంకటరమణ్ నాయక్, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్, నాయకులు పాల్గొన్నారు.

స్పెల్‌బి రాష్ట్రస్థాయి పోటీలకు అన్న, చెల్లెలు ఎంపిక

నిడదవోలు, న్యూస్‌టుడే: జోనల్ స్థాయి స్పెల్‌బి పోటీల్లో నిడదవోలు మండలం కోరుమామిడి ఎంపీపీ నంబరు-1 పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థి షేక్ బి.మోక్షిత్ ద్వితీయ, 2వ తరగతి విద్యార్థిని బి.నవనీత శ్రీసత్య తృతీయ స్థానాలు సాధించారు. వీరిద్దరు అన్న, చెల్లెల్లు. కాకినాడలో గురువారం జరిగిన ప్రాథమిక పాఠశాలల సంబంధించి జోనల్‌స్థాయి స్పెల్‌బి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో పూర్వపు ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్జేడీ నాగమణి చేతుల మీదుగా ధ్రువపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. వీరిని జిల్లా, నిడదవోలు మండల పీఆర్‌టీయూ సభ్యులు అభినందించారు.



మోక్షిత్, శ్రీసత్యలను అభినందిస్తున్న ఆర్జేడీ నాగమణి

కోత.. ప్రమాదాల వాత

ఉండ్రాజవరం పరిధిలో ప్రధాన రహదారి మురుగు కాలువ సమీపంలో కోతకు గురైంది. తణుకు నుంచి ఉండ్రాజవరం మీదుగా పెరవలి మండలం వైపు ఈ రోడ్డు మీదుగా పెద్ద సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. లోడు వాహనాలను తప్పించే క్రమంలో రోడ్డు దిగినపుడు ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి బోల్తాపడుతున్నాయి. రోడ్డు కోతకు గురైన ప్రాంతాల్లో మరమ్మతులు చేయించాలని వాహనచోదకులు, పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రోడ్డును పరిశీలించి అభివృద్ధి పనులు చేయిస్తామని ర.భ. శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

– న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

శ్రీరామ శోభాయాత్ర

పాల్గొన్న గ్రామస్థులు

నల్లజర్ల, న్యూస్‌టుడే: మండలంలోని జగన్నాథపురంలో గురువారం శ్రీరామ శోభాయాత్ర నిర్వహించారు. భజన మండలి సభ్యులు, హిందూ ధర్మ ప్రచారకులు, విశ్వ హిందూ పరిషత్తు, సమరసత ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్‌పై ఊరేగించారు. అయోధ్యలో శ్రీరాముని ఆలయం వార్షికోత్సవం సందర్భంగా ఈ శోభాయాత్ర ఏర్పాటు చేసినట్టు విశ్వహిందూ పరిషత్తు జిల్లా అధ్యక్షుడు వంగూరి కిశోర్ పేర్కొన్నారు. కోరా కన్నయ్య దంపతులు ఈ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రావూరి వెంకటరమణ, మాయలేడి తాతారావు, సవలం రామకృష్ణ, బేతిన లక్ష్మణరావు, బలుసు సుధీర్ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నిడదవోలు మండలం, అట్లపాడు గ్రామ కాపురస్తులు అచ్యుత ఉమామహేశ్వరరావు, S/o పోతురాజు డాక్యుమెంట్ నెంబర్ 1051/1989 ది.2-1-2026న జిరాక్స్ కొరకు నిడదవోలు వెళ్తుంటే మధ్యలో ఎక్కడో పడిపోయాయి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు.

అచ్యుత ఉమామహేశ్వరరావు
అట్లపాడు గ్రామం, నిడదవోలు మండలం
E.G.Dt., Ph: 73374 93178

వెంకట్రావు మృతి తీరని లోటు

నిడదవోలు, న్యూస్‌టుడే: ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ తండ్రి వెంకట్రావు మృతి తీరనిలోటని ఏపీఎస్ఎస్‌డీసీ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. కోరుమామిడిలోని స్వగృహంలో వెంకట్రావు చిత్రపటానికి గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. నిడదవోలు పట్టణ, మండల తెదేపా అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, వెలగన సూర్యారావు, సొసైటీ అధ్యక్షుడు ఎం.చంద్రరావు తదితరులు ఉన్నారు.

స్లాబ్ మారి.. భారం పెరిగి

సకాలంలో మీటర్ రీడింగ్ తీయక విద్యుత్తు వినియోగదారుల అవస్థలు

న్యూస్‌టుడే, నిడదవోలు

సకాలంలో విద్యుత్తు మీటర్ రీడింగ్ తీయకపోవడంతో స్లాబ్ మారి వినియోగదారులపై భారం పడుతుండడంతో ఏపీఈపీడీసీఎల్ స్పాట్ బిల్లింగ్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. అయినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. ఈ నెల ముగుస్తున్నా నిడదవోలు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు బిల్లుల రీడింగ్ ఇంకా తీయలేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల వినియోగం పెరిగి స్లాబ్ ధర మారిపోయి బిల్లు భారమవుతుందని వాపోతున్నారు.

21వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉండగా..

స్పాట్ బిల్లింగ్ విధానంలో విద్యుత్తు బిల్లుల రీడింగ్ నెలలో రెండు విడతలుగా తీస్తారు. కొన్ని ప్రాంతాల్లో నెలలో మొదటి వారం నుంచి ప్రారంభించి రెండో వారం వరకు, మిగిలిన ప్రాంతాల్లో రెండో వారం నుంచి మూడో వారంలోగా పూర్తి చేసి వినియోగదారులకు ఇంటి వద్దే బిల్లులు అందిస్తారు. అయితే నిడదవోలు డివిజన్‌లోని నిడదవోలు, ఉండ్రాజవరాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఇంత వరకు మీటర్ రీడింగ్ తీయడమే ప్రారంభం కాలేదు. కారణం ఈనెల నుంచి స్పాట్ బిల్లింగ్ కాంట్రాక్టు నూతన ఏజెన్సీకి దక్కడమే. గతంలో రీడింగ్ తీసిన వ్యక్తులతో నూతన ఏజెన్సీ నిర్వాహకులకు వేతన ఒప్పందం విషయంలో ఒక అవగాహనకు రాకపోవడంతో ప్రస్తుతం సందిగ్ధత నెలకుంది. దీనివల్ల యూనిట్లు పెరిగి స్లాబ్ మారి అదనంగా బిల్లు వస్తుందని, అది ఎవరు భరిస్తారని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు, వినియోగదారుల ఒత్తిడితో వేరే ప్రాంతాల్లో రీడింగ్ తీసే వారిని రప్పించి ఇక్కడ పనులు ప్రారంభించారు. నిడదవోలు పట్టణంలో వివిధ కేటగిరీల కింద సుమారు 18 వేల సర్వీసులు ఉన్నాయి. వాటిలో ఇంకా 3,500 నుంచి 4 వేల పైనే సర్వీసులు రీడింగ్ తీయాల్సి ఉందని సమాచారం.

ఇబ్బంది వాస్తవమే

జనవరి నెలలో విద్యుత్తు బిల్లుల రీడింగ్ తీయడంలో కొంత జాప్యం జరిగింది. ఏజెన్సీ మారడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. రీడింగ్‌లు సకాలంలో తీయాలని ఏజెన్సీ నిర్వాహకులకు పలు సందర్భాల్లో సూచించాం. ప్రస్తుతం రీడింగ్ తీస్తున్నారు. సమస్య పరిష్కారమవుతుంది.

- ఎన్.నారాయణ అప్పారావు, ఈఈ, నిడదవోలు డివిజన్

రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు

ఉండ్రాజవరం : ధనుర్మాసం ముగింపు ఉత్సవాల్లో భాగంగా వేలివెన్నులోని రాధాకృష్ణుల ఆలయంలో గురువారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడికి గాయాలు

నల్లజర్ల, న్యూస్‌టుడే: అచ్చన్నపాలెం ఫ్లైఓవర్ వంతెన సమీపంలో నల్లజర్లకు చెందిన ఒక ప్రైవేటు పాఠశాల బస్సు వెనుక నుంచి ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఘటనలో దేవరపల్లి మండలం చిన్నాయిగూడేనికి చెందిన దాసరి సత్యనారాయణ ఎడమ కాలుకు తీవ్ర గాయమైంది. ఈ ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. నల్లజర్లలోని ఒక ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సత్యనారాయణ విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడిని హైవే పోలీసులు అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం తరలించారు. ఈ ఘటనపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని నల్లజర్ల పోలీసులు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నల్లజర్ల ఏసిబి శాఖ-02763, నల్లజర్ల, తూర్పు గోదావరి జిల్లా.

అధీకృత అధికారి వివరములు : శ్రీ వి.రామకృష్ణ ప్రసాద్, మొబైల్ నెం.: 99893 83538, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.: 8919864167, ఆస్తి తనిఖీ కొరకు : 99129 54666, 9493692262

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు: 1) మెస్సర్స్. MPR TILES, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ ముంద్రు హనుమతేజ, తండ్రి : ప్రసాదరావు, డి.నెం.5-99, మెయిన్ రోడ్, దూబచర్ల, నల్లజర్ల మండలం, తూ.గో.జిల్లా.
2) శ్రీ ముంద్రు ప్రసాదరావు, తండ్రి : సంపత్‌రావు, డి.నెం.5-99, మెయిన్ రోడ్, దూబచర్ల, నల్లజర్ల మండలం, తూ.గో.జిల్లా.

డిమాండు నోటీసు తేది: తేది.05.10.2020, బకాయి మొత్తం: తేది.20.01.2026 నాటికి రూ.15,48,330/- (అక్షరాలా పదిహేను లక్షల నలభై ఎనిమిది వేల మూడు వందల ముప్పై రూపాయలు మాత్రమే) + కాంట్రాక్టు రేటు ప్రకారం తేది.21.01.2026 నుండి పైన తెలిపిన సొమ్ము మీద కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, చార్జీలు మొ॥నవి.

స్థిరాస్తి వివరములు

శ్రీ ముంద్రు ప్రసాదరావు గారి పేరున తేది.18.04.2016 నాటి అమ్మకపు దస్తావేజు డాక్యుమెంట్ నెం.1707/2016 ప్రకారం షెడ్యూలు : పశ్చిమ గోదావరి జిల్లా (ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా), నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామంలోని సర్వే నెం.948/3లో గల 0.18 సెంట్ల విస్తీర్ణంలో 104 చ॥గ॥ల విస్తీర్ణంలో గల స్థలం నందు ఉన్న డి.నెం.12-188తో ఆర్‌సిసి క్రింది మరియు మొదటి అంతస్తుతో గల భవనం

హద్దులు: తూర్పు: దూబచర్ల నుండి చేబ్రోలు వెళ్ళే రోడ్డు, పడమర: పుంత, దక్షిణం: : ఓగిరాల సుప్ప ప్రసన్న లక్ష్మి ఆస్తి మరియు స్థలం, ఉత్తరం: కార్నర్,

రిజర్వు ధర : రూ.20,66,000/- (ఇరవై లక్షల అరవై ఆరు వేలు రూపాయలు మాత్రమే)

ధరావతు : రూ.2,06,600/- (రెండు లక్షల ఆరు వేల ఆరు వందలు రూపాయలు మాత్రమే)

బిడ్ పెంపుదల మొత్తం : రూ.5,000/- (ఐదు వేలు రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది : 23-02-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.23-01-2026 నుండి 22-02-2026 వరకు ఉ॥11.00 గం॥ నుండి సా॥05.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్ ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, EMD, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s.PSB Alliance యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://baanknet.com టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 82912 20220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించవచ్చు.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ చార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
3) ఆస్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించిన తదుపరి వివరములకు అధీకృత అధికారి వివరముల పేరు : శ్రీ వి.రామకృష్ణ ప్రసాద్, ఈ-మెయిల్ ఐడి cmcrnpar5@sbi.co.in, ఆర్‌బిఓ-తాడేపల్లిగూడెం, సత్యవతినగర్, తాడేపల్లిగూడెం మొబైల్ నెం.: 99893 83538 & శ్రీ డి.లక్ష్మీనారాయణ (బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్స్), మొబైల్ నెం : 99129 54666, మరియు శ్రీ ఎమ్.సింహాద్రి, మొబైల్ నెం: 9493692262 వారిని కార్యాలయ పనివేళలో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు

ఈ నోటీసు ప్రకటనపై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 20-01-2026, ప్రదేశం: తాడేపల్లిగూడెం సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

(c) eenadu

మండపేట

• మండపేట • అనపర్తి

రేపు ఉద్యోగ మేళా

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: వికాస ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఈ నెల 24న ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. వాసన్ ఐ కేర్ ఆసుపత్రి, డెక్కన్ కెమికల్స్, అపోలో టైర్స్ లిమిటెడ్, హ్యుందాయ్ మోబిస్, ఇండోమిమ్ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆయా సంస్థల్లో ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారని గురువారం వికాస పీడీ లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో, బీటెక్, ఎంటెక్ విద్యార్హతలు కలిగి 35 ఏళ్లలోపు వయసున్న వారు అర్హులన్నారు. ఆయా ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు జీతంతోపాటు ఇతర సౌకర్యాలు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న వారు తమ సర్టిఫికెట్లతో ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 76608 23903 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

25న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమావేశం

మండపేట, న్యూస్‌టుడే: ఈనెల 25న ఒంగోలులో నిర్వహించే గ్రామీణ తపాలా ఉద్యోగుల కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని గ్రామీణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.స్వర్జన్ రాజు అన్నారు. గురువారం మండపేటలోని ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న టార్గెట్‌లపై వేధింపులు, 8వ వేతన సంఘంలో చేర్చడం తదితర అంశాలపై సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గం ఏర్పడిన తరువాత మొదటిసారిగా ఒంగోలులో నిర్వహించే ఈ కార్యక్రమానికి డివిజన్, బ్రాంచ్ కార్యదర్శులు, ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

వ్యర్థాలు తొలగించారు..

స్పందనకు వందనం

సమస్య: మండపేట మండలం పాలతోడులోని ధ్వజస్తంభం వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో దుర్వాసన రావడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- శివనారాయణ, పాలతోడు**

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి కె.వరప్రసాద్‌కు తెలియజేయగా స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించేశారు. **- న్యూస్‌టుడే, ద్వారపూడి**

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183

అనపర్తి: 95333 66637

ద్వారపూడి: 98490 93850

ఈ-నారీ.. పొదుపు భేరి

బిక్కవోలు, న్యూస్‌టుడే: స్వయం శక్తి సంఘాల్లో చాలా మంది మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నారు. వారిని వివిధ కార్యక్రమాల ద్వారా అక్షరాస్యులుగా చేసి సాంకేతికతను అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. సాంకేతికత గురించి తెలియకపోవటంతో అక్షరాస్యులైన స్త్రీలు సైతం పొదుపు, రుణాలు పొందటం, తిరిగి చెల్లించడంలో మోసపోతున్నారు. వీటిని అరికట్టేందుకు మహిళలకు సాంకేతికతను అందజేయాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఈ-నారీ శిక్షణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే వీవోఏలకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రతి స్వయం సహాయక సంఘంలోని మహిళ సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నదే ప్రభుత్వ ధ్యేయం.

మండలం	సంఘాలు	సభ్యులు
అనపర్తి	1585	15,754
బిక్కవోలు	1850	18,326
రంగంపేట	1478	14,578

శిక్షణ ఎందుకంటే?

పదిమంది సభ్యులతో స్వయం శక్తి సంఘం, 30 స్వయం శక్తి సంఘాలతో కలిసి గ్రామైక్య సంఘం ఏర్పడుతుంది. గ్రామ జనాభా ఆధారంగా ఒక్కో గ్రామంలో రెండు నుంచి పది వరకు గ్రామైక్య సంఘాలు ఉంటాయి. వీటన్నింటితో మండల మహిళా సమాఖ్య ఏర్పడుతుంది. వీరందరికీ ఒకేసారి శిక్షణ ఇవ్వడం వీలుకాదు. ప్రస్తుతం వీవోఏలు, సీఆర్‌పీలు, గ్రామాల్లో అక్షరాస్యత ఉండి సాంకేతికతపై ఆసక్తి గల వారికి శిక్షణ ఇస్తున్నారు. మన డబ్బు, మన లెక్క యాప్ వినియోగం, వృత్తి నైపుణ్యత వంటి అవసరమైన శిక్షణలను ఈనారీలో ఇస్తున్నారు.

అవగాహన సమావేశంలో సంఘాల సభ్యులు

చేయూత అందిస్తాం..

మన లెక్కలు-మన డబ్బులు యాప్‌ను పూర్తిగా వినియోగించడం లేదు. కొంతమంది మాత్రమే వాడుతున్నారు. మార్చి చివరినాటికి అందరికీ శిక్షణ పూర్తి చేసి ప్రతి సంఘానికి చేరువ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దీని ద్వారా ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉండదు. నెలలో చెల్లించిన మొత్తం రుణం, చేసిన పొదుపు వాయిస్ రూపంలో వస్తుంది. దీన్ని ఎలా ఉపయోగించాలో వీవోఏలు, సీఆర్‌పీలు, ప్రస్తుతం శిక్షణ పొందుతున్న వారు ప్రతి మహిళకు చేరవేస్తారు. వీటితో పాటు డ్వాక్రా సంఘాలకు అవసరమైన చేయూత ఇస్తారు. **- సుప్రియ, ఏపీఎం, బిక్కవోలు**

దివ్యాంగులకు కృత్రిమ అవయవాల అమరిక శిబిరం

రాయవరం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాల అమరిక శిబిరాన్ని ఈ నెల 25న లొల్ల మానవతా ఆశ్రమంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్‌చౌదరి గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ..పుట్టుకతో లేదా ప్రమాదవశాత్తూ గాయపడి అవయవాలు కోల్పోయి నిస్సహాయులైన పేదలకు కృత్రిమ కాళ్లు అమర్చేందుకు శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్యుల పర్యవేక్షణలో కృత్రిమ కాళ్లను అమర్చనున్నామన్నారు. మరిన్ని వివరాలకు 99666 73111 చరవాణిలో లేదా health@manavata.org వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

స్వామి వివేకానంద ప్రేరణ దినోత్సవం

ఆదివారం ఉదయం 7 గంటల నుంచి రథసప్తమిని పురస్కరించుకుని విద్యార్థులకు, ఔత్సాహిక యువతకు 108 సూర్యనమస్కారాల పోటీలు, స్వామి వివేకానంద ప్రేరణ ఉపన్యాసాలు, మానవత సంస్కార విద్య పుస్తకావిష్కరణ, ఈ-గురుకుల్ ప్రారంభోత్సవం, చిన్నారులకు అక్షరాభ్యాసం, వినికిడి పరీక్షలు, ప్రత్యేక హోమియో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని శ్రీనివాస్ చౌదరి చెప్పారు. సమావేశంలో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లను 99666 73283, 480 చరవాణిలో లేదా www.manavata.org వెబ్‌సైట్‌లో నమోదు చేయించుకోవాలన్నారు.

అనంత పద్మనాభస్వామి ఆలయ వార్షికోత్సవం

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం అంగరలో కొలువైన అనంత పద్మనాభ స్వామి ఆలయ వార్షికోత్సవం ఈ నెల 25న నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సంపర శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఆదివారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామికి తులసి దళార్చనలు, పంచామృతాభిషేకాలు చేస్తామన్నారు. ఉదయం 9 గంటలకు విశ్వక్షేన పూజ, పుణ్యాహవచనం, వార్షిక కల్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకోవాలని కోరారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగారావు

ఓటరు దినోత్సవ పోటీలకు సన్నాహం

మండపేట, న్యూస్‌టుడే: ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల రంగవల్లులు, వ్యాసరచన పోటీలను అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ టి.వి రంగారావు అన్నారు. గురువారం ఆయన ఛాంబర్‌లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల సమీపంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. వీటిలో భాగంగా 18 సంవత్సరాలు వయసు నిండిన అందరూ ఓటరుగా నమోదు చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో టీపీవో కడియాల శ్రీరమ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలోని వెదురుపాకలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 185 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువారం స్థానిక పశువైద్యశాల వద్ద తెదేపా నాయకులు కొవ్వూరి సత్యనారాయణరెడ్డి(చంటిరెడ్డి) వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. రాయవరం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.అనిత కుమారి ఆధ్వర్యంలో మాచవరం, వెదురుపాక వైద్యులు ఎం.బిందు, వి.లక్ష్మీ చౌదరి పాడి పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిరోధక టీకాలు వేశారు. పశుపోషకులకు పోషకాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సత్తి శ్రీనివాసరెడ్డి, వడ్డాది చినకృష్ణంరాజు, సిబ్బంది ఆర్.కీర్తన, టి.నాగదుర్గ పాల్గొన్నారు.

రైతుకు పోషకాల ప్యాకెట్లు అందజేస్తున్న నాయకులు

అంగర: కపిలేశ్వరపురం మండలంలోని కాలేరు, అచ్యుతాపురం గ్రామాల్లో గురువారం పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. కాలేరులో సర్పంచ్ దాయం కావేరి, అచ్యుతాపురంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ రెడ్డి ప్రసాద్ శిబిరాలను ప్రారంభించారు. మండల పశువైద్యాధికారి డా.వీవీ రమణమూర్తి ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో కలిపి 136 పశువులకు గర్భకోశ, ఆరోగ్య పరీక్షలతో పాటు గొర్రెలు, మేకలు, లేగదూడలలో నట్టల నివారణకు ఉచితంగా మందులు అందజేశారు.

రహదారి పనులు ప్రారంభం

రంగంపేట: వడిశలేరు ప్రధాన రహదారి పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. రూ. కోటి అంచనాతో ఏడీబీ రోడ్డు నుంచి గ్రామంలోకి వెళ్లేందుకు చేపట్టిన రోడ్డు పనులను గురువారం పంచాయతీరాజ్ డీఈ అచ్యుతరామారెడ్డి, జిల్లా తెదేపా మాజీ ప్రధానకార్యదర్శి ఆళ్ల గోవింద పరిశీలించారు. ఈ రోడ్డు పనులకు మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శ్రీకారం చుట్టారు. రోడ్డు వెడల్పు 5 మీటర్లు కాకుండా 7.5 మీటర్లు కావాలని ఆళ్ల గోవింద కోరడంతో ఉన్నత స్థాయికి ప్రతిపాదనలు పంపించారు. దాదాపు నాలుగు నెలల తర్వాత రోడ్డు వెడల్పుకు అనుమతులు రావడంతో ఎట్టకేలకు పనులు ప్రారంభమయ్యాయి.

రాయవరం: ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చొరవతో వెదురుపాక గ్రామానికి మంజూరైన రూ.53 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రహదారులు, డ్రైనేజీలకు సర్పంచి మల్లిడి అబ్బాయిరెడ్డి, నాగిరెడ్డి, చంటిరెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి, చినకృష్ణంరాజు భూమిపూజ నిర్వహించారు.

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

పందలపాకలో క్రీడా పోటీలు

బిక్కవోలు: పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఇంట్రాముర‌ల్ క్రీడా పోటీలను అభివృద్ధి కమిటీ ఛైర్మన్ సత్తిరాజు ప్రారంభించారు. ఈ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, చెస్, స్కిప్పింగ్ వంటి క్రీడలు నిర్వహిస్తారు. హెచ్.ఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏటా ఇంట్రాముర‌ల్ క్రీడలు పాఠశాలలో నిర్వహిస్తామని వెల్లడించారు. గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందిస్తామని వెల్లడించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు యువరాజారెడ్డి సారథ్యంలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

మండపేట గ్రామీణం: మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మండపేట మండలం ద్వారపూడికి చెందిన సామాజిక కార్యకర్త పుట్టపూడి కిరణ్ అన్నారు. గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా జడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి కొబ్బరి మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం బత్తిన రాజరాజేశ్వరి, విద్యాకమిటీ ఛైర్మన్ కె.మురళీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పుష్పాలంకరణలో కాశీ విశ్వేశ్వరస్వామి

ఘనంగా విశ్వేశ్వరస్వామి వార్షికోత్సవ పూజలు

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం తుల్య భాగనదీ తీరంలోని అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ వార్షిక వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేదపండితులు విలపర్తి సూర్యనారాయణశర్మ, బాదంపూడి వెంకట శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య త్రిశూలపూజ, రుద్రాభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మల్లిడి సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి, సత్తి ఆంజనేయరెడ్డి, పడాల వెంకటరామారెడ్డి, గంగాభవానీ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

27న శ్రీవారి తిరు కల్యాణం

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరు వెంకటగిరికొండపై వేంచేసిన శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవం 27న నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త కామిని వెంకటరామ ప్రసాద్ చౌదరి ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. ఆరోజు మూలమూర్తికి విశేష అభిషేకం, అర్చనలు, మధ్యాహ్నం లక్ష తులసీ పూజ నిర్వహిస్తామన్నారు. ఉదయం 9.45 నిమిషాలకు కల్యాణ క్రతువు ప్రారంభమవుతుందన్నారు. బ్రహ్మశ్రీ కాళ్లకూరి సూర్యశ్రీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో కల్యాణకర్తలుగా సలాది వెంకటేశ్వరావు, సురేఖ దంపతులు వ్యవహరిస్తారని తెలిపారు.

నేడు నేతాజీ జయంతి వేడుకలు

మండపేట, న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 130వ జయంతి వేడుకలు శుక్రవారం స్థానిక ధర్మగుండం చెరువు సమీపంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి జరగనున్నట్లు చంద్రబోస్ సేవా సమితి నిర్వాహకులు బళ్ల నాగు, తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు, దేశభక్తి గేయాలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నారు.

నివాళి అర్పిస్తున్న అభిమానులు

రంగంపేటలో అక్కినేని వర్ధంతి

రంగంపేట, న్యూస్‌టుడే : దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతిని గురువారం రంగంపేటలో అభిమానులు నిర్వహించారు. విద్యావేత్తగా, నటుడిగా ఆయన సాధించిన విజయాలను అభిమాన సంఘం నాయకుడు అడబాల మరిడయ్య గుర్తు చేశారు. సబ్బుపై సైకత శిల్పి దేవిన శ్రీనివాస్ ఆయన రూపాన్ని రూపొందించారని, దానిని అక్కినేని కుటుంబ సభ్యులకు త్వరలో అందజేస్తామని అన్నారు. అభిమానులు గోలి దొరబాబు, గారపాటి జగన్ తదితరులు అక్కినేని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

28న రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

వి.ఎల్.పురం: రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ ఈ నెల 28న రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ మేఘాస్వరూప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరిస్తారని, అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు.

చెడు స్నేహాలకు దూరంగా ఉండాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): చెడు స్నేహాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని కోటగుమ్మంలో ఉన్న ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించి వసతులు పరిశీలించారు. బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఎలాంటి సమస్యలున్నా డీఎల్ఎస్ఏకు తెలియజేయాలన్నారు.

పంటకాలువ ప్రక్షాళన ఎప్పుడు?

మండపేట, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలో గల రామచంద్రుడు పంటకాలువ దుస్థితి అధ్వానంగా మారింది. తాపేశ్వరం లాకుల నుంచి బైపాస్ రోడ్డు దాటుకుని 28, 27, 26, 25, 24, 22, 21, 19, 20 వార్డుల మీదుగా గొల్ల పుంతలోని పంటపొలాలకు చేరుతుంది. మధ్యలో అది పట్టణ వ్యర్థాలతో సాగునీరు కలుషితమవుతోంది. గుర్రపు డెక్క పెరగడంతోపాటు ఆయా వార్డుల్లోని నివాస ప్రాంతాల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా పంట పొలాల్లోకి చేరుతున్నాయి. మున్సిపాలిటీ సిబ్బంది అప్పుడప్పుడు డ్రెయిన్లతోపాటు పంటకాలువను శుభ్రం చేస్తుంటారు. అయితే ఈ కాలువ ఎన్నిసార్లు శుభ్రం చేసినా వ్యర్థాలతో నిండిపోతోందని రైతులు వాపోతున్నారు. ఈ కాలువ కింద సుమారు 1000 ఎకరాలకు పైగా వరి సాగవుతోంది. ఎక్కువగా చిన్న, సన్నకారు రైతులు వీటిని సాగు చేస్తున్నారు. సొంతంగా బోరు వేసుకునే పరిస్థితి లేక కలుషిత నీటిపైనే ఆధారపడుతున్నారు. ఆకుమడి సైతం మురుగు నీటితోనే వేస్తున్నారు. దమ్ము చేసే సమయానికి పంట కాలువలో నీరు విడుదల చేసినప్పటికి ఆ నీరు కలుషితంగా మారుతోంది. ముఖ్యంగా గొల్ల పుంత ప్రాంతంలో టిడ్కో గృహాలతో పాటు, ఇందిరమ్మ కాలనీ ఉండగా ప్రైవేటు వ్యక్తులు పంట పొలాలను ఇళ్ల స్థలాలుగా మారుస్తున్నారు. దీని వల్ల సాగుభూమి తగ్గుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సక్రమంగా నీరు అందక

ఏటా వేసవి చివరి నాటికి పూడిక పనులు చేపట్టి ఖరీఫ్ పంటకు సిద్ధం చేస్తారు. ఒక్కోసారి నిధులు అందకపోతే ఆ పనులు కూడా నిలిచిపోతున్నాయి. రబీ పంట సమయంలో సాధారణంగా పూడిక పనులు చేపట్టకపోవడం వల్ల వేసవిలో వరి చిరుపొట్ట దశకు చేరుకుని నీటి అవసరం ఎక్కువగా ఉంటోంది. అయితే ఆ సమయంలో శివారు ప్రాంతాల వారికి సక్రమంగా నీరు అందక వరి చేలు ఎండి నీటి ఎద్దడి ఏర్పడుతోంది.

గొల్లపుంత సమీపంలో పంటకాలువ దుస్థితి

చర్యలు తీసుకుంటాం

సాగునీటి సంఘాల ద్వారా పూడిక తొలగించే పనులు చేపడుతున్నాము. నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటాము. **- అజీజ్, జేఈఈ, నీటిపారుదలశాఖ, మండపేట**

సింగంపల్లిలో నినాదాలు చేస్తున్న రైతుకూలీ సంఘం ప్రతినిధులు

సింగంపల్లిలో అమరవీరులకు నివాళి

రంగంపేట, న్యూస్‌టుడే : అమరవీరులు బంద్రు నరసింహులు, నరసింహయ్యల వర్ధంతిని గురువారం రంగంపేట మండలం సింగంపల్లిలో జరిపారు. వారి చిత్రపటాలకు నాయకులు వల్లూరి రాజబాబు, మడికి సత్యం, దుర్గాదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత కొద్దిసేపు మౌనం పాటించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం సంపత్‌కుమార్

శిక్షణతో మహిళలకు మేలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: ఈ-నారీ శిక్షణ ద్వారా మహిళలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, మన డబ్బు-మన లెక్క యాప్‌ను వినియోగించుకోవచ్చని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్(డీపీఎం) సంపత్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన బిక్కవోలులో జరుగుతున్న ఈ-నారీ శిక్షణకు హాజరై శిక్షణ పొందుతున్న గ్రామ సమాఖ్య మహిళలకు వివరించారు. ఈ శిక్షణ ద్వారా వీవోఏలతో కలిసి పనిచేసి, కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఏపీఎం సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

అనపర్తి గ్రామీణం: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలని డీపీఎం సంపత్‌కుమార్ అన్నారు. అనపర్తి మహిళా సమాఖ్య కార్యాలయంలో జరుగుతున్న ఈ-నారీ శిక్షణ కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలకు సంఘ కార్యకలాపాలు, బ్యాంకు లింకేజీ, రుణాలు ఇవ్వడం, జీవనోపాధి కల్పన, ప్రభుత్వ పథకాలు సభ్యులకు త్వరితగతిన అందించడం, మొబైల్ యాప్ వినియోగం, సంఘాల పుస్తక నిర్వహణ, మానవ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడి బోధనలే పరిష్కార మార్గాలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తిలో గురువారం స్వామి వివేకానంద జీవనసాఫల్య పురస్కారాలను ప్రదానం చేశారు. స్వామి వివేకానంద విగ్రహానికి పలువురు ప్రముఖులు పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు. బుడగలను గాలిలోకి ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ మాట్లాడుతూ సమాజంలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులకు వారుచేసే సేవలకు కృతజ్ఞతే సమితి ఇచ్చే పురస్కారాలన్నారు. నేటితరం ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిళ్లకు వివేకానందుని సందేశాలే పరిష్కార మార్గమన్నారు. ఆర్ఎస్ఎస్ అఖిల భారత సామాజిక సమరసత కళావిభాగం సంయోజకుడు అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలను యువత ఆచరణలో పెట్టి దేశప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్‌శాఖ ఛైర్మన్ వైడీ.రామారావు మాట్లాడుతూ లక్ష్యాన్ని పెట్టుకుంటే నిత్యం దాని గురించే ఆలోచించాలన్నారు. అనపర్తి రామకృష్ణసేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.

బుడగలు ఎగురవేసి వేడుకలు ప్రారంభిస్తున్న ప్రముఖులు

అనధికార లేఅవుట్లపై సమీక్ష

టి.నగర్: రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ (రుడా) పరిధిలో అనధికార లే అవుట్లపై సర్వే నిర్వహించాలని రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి తెలిపారు. గురువారం రుడా కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ప్రభుత్వం విధించిన గడువు ముగియనున్నడంతో దరఖాస్తు చేసుకోలేని లే అవుట్లకు సంబంధించి నోటీసులు జారీ చేయాలన్నారు. సరిహద్దు రాళ్లు తొలగించడం, అనధికార రోడ్లు, హెచ్చరికల బోర్డులు తొలగించాలన్నారు. ముఖ్య కూడళ్లలో అక్రమ లే అవుట్ల వివరాలు ప్రదర్శించాలన్నారు. ప్రత్యేక బృందాలతో తనిఖీ చేసి, నిర్లక్ష్యం చేసిన పంచాయతీ కార్యదర్శులపై కూడా క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తామన్నారు. జిల్లాలో ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

కోరుకొండ, న్యూస్‌టుడే: బూరుగుపూడి గేటు వద్ద శుక్రవారం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా తెదేపా జిల్లా అధ్యక్షుడు, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి కోరారు. పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ పుట్టిన రోజు పురస్కరించుకుని జరిగే రక్తదాన శిబిరానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని గురువారం ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

వివాహిత అదృశ్యం

రంగంపేట: రంగంపేటకు చెందిన వివాహిత ఈ నెల 20 నుంచి అదృశ్యమవడంతో గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. పెద్దాపురం మండలం కట్టమూరుకి చెందిన సూర్యతో గత ఏడాది ఆమెకు వివాహమైంది. ఇటీవల సంక్రాంతి నిమిత్తం పుట్టింటికి వచ్చింది. మంగళవారం నుంచి కనిపించకపోవడంతో తండ్రి వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు.

కిడ్నాప్ కేసులో ముగ్గురి అరెస్టు

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని తోకాడలో బుధవారం జరిగిన కిడ్నాప్ కేసుకు సంబంధించి ముగ్గురిని అరెస్టు చేశామని రాజానగరం సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ గురువారం తెలిపారు. కిడ్నాప్ కేసుకు సంబంధించి బాధితుడు ఎత్తరి ఈశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ అరెస్టు చేశామన్నారు. అరెస్టైయిన వారిలో అనపర్తి కి చెందిన సబ్బెళ్ల మురళీకృష్ణారెడ్డి, షేక్ అబ్దుల్లా, కె.ధర్మారెడ్డి ఉన్నారన్నారు. వారితో పాటు కారును సైతం స్వాధీనం చేసుకున్నామన్నారు.

విరాళం అందిస్తున్న దాత

నిత్యాన్నదానానికి విరాళం

బిక్కవోలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీలక్ష్మీ గణపతి ఆలయ నిత్యాన్నదానానికి గురువారం రూ. 58,400 విరాళం అందింది. రాజమహేంద్రవరం పట్టణానికి చెందిన జి.ఎన్.వి. రంగారావు దంపతులు ఆయన కుమార్తె నాగ వెంకటసాయి శ్రియ పేరు మీదుగా ఆలయ అధికారులకు విరాళం అందించారని ఈవో భాస్కర్ తెలిపారు.

వాట్సాప్ గవర్నెన్స్‌లో పోలీస్ సేవలు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలు అందించాలనే యోచనతో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనిలో పోలీస్ శాఖకు సంబంధించిన పలు సేవలు జత చేయడం జరిగింది. అందులో ముఖ్యంగా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించి ప్రాథమిక సమాచార నివేదిక(ఎఫ్ఐఆర్) నకలు, ట్రాఫిక్ చలానాల వివరాలు ఉన్నాయి. ఎఫ్ఐఆర్ కాపీ కోసం గతంలో బాధితులు రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. ఇకపై వాట్సాప్ ద్వారా కొద్ది క్షణాల్లోనే ఆ కాపీని పొందే వెసులుబాటు కల్పించింది. ఈ సేవల ద్వారా ఈ-చలానాలు, కేసుల ప్రస్తుత స్థితిని త్వరితగతిన తెలుసుకోవచ్చు.

నిబంధనలు ఇలా..

ఎఫ్ఐఆర్ కాపీ పొందేందుకు కొన్ని నిబంధనలు ఉన్నాయి. ఫిర్యాదుదారు కేసులో పేర్కొన్న బాధితులు లేదా చట్టబద్ధ హక్కు ఉన్న వ్యక్తులు మాత్రమే దీనిని పొందేందుకు అర్హులు. దర్యాప్తులో గోప్యత దృష్ట్యా అన్ని ఎఫ్ఐఆర్‌లు అందుబాటులో ఉండవు. అత్యాచారం, లైంగిక వేధింపులు, పిల్లలపై నేరాలు(పోక్సో), జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, కోర్టు ఆదేశాల మేరకు గోప్యంగా ఉంచాల్సిన కేసుల వివరాలు దీని పరిధిలోకి రావు.

● సంక్షిప్త సందేశం ద్వారా..: ప్రభుత్వం 95523 00009 నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీన్ని చరవాణిలో సేవ్ చేసుకొని వాట్సాప్‌లో హాయ్ అని సందేశం పంపాలి. ఆపై కనిపించే ఆప్షన్స్‌లో పోలీస్ సర్వీసులను ఎంపిక చేసుకోవాలి. ఎఫ్ఐఆర్ నంబరు, జిల్లా, పోలీస్ స్టేషన్ వివరాల నమోదుకు సూచనలు వస్తాయి. నమోదు పూర్తయ్యాక సంబంధిత చరవాణికి ఓటీపీ వస్తుంది. అది ధ్రువీకరణ అయిన వెంటనే పీడీఎఫ్ రూపంలో ఎఫ్ఐఆర్ వాట్సాప్‌కు వస్తుంది. ఈ-చలాన్ అయితే మీ వాహనం వివరాలు నమోదు చేస్తే ఆ రిజిస్ట్రేషన్‌పై ఎన్ని చలానాలు ఉన్నాయో కనిపిస్తాయి. చలానాలు ఉంటే ఆన్‌లైన్ చెల్లింపులు కూడా చేసుకోవచ్చు.

ఎంతో వెసులుబాటు

వాట్సాప్ గవర్నెన్స్‌లో పోలీస్ సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలు తమ చరవాణి ద్వారా కేసుల వివరాలు, ఈ-చలాన్‌లు చూసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. మీసేవ కేంద్రాల ద్వారా కాకుండా నేరుగా తమ ఫోన్‌ల ద్వారా డిజిటల్ చెల్లింపులు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. బయటకు వెళ్లకుండా ఇంటి నుంచే ఈ సేవలు ఉపయోగించుకోవచ్చు. **- పి.దొరరాజు, గ్రామీణ సీఐ, మండపేట**

ప్రకటన

నా క్లయింట్ తూర్పుగోదావరి జిల్లా, మండపేట మండలం, ఇప్పనపాడు గ్రామం, నంది రామాలయం వీధి, డోర్ నెం.7-81రు, కాపురస్తురాలు పిల్లా శ్రీనివాసరావు గారి భార్య పిల్లా వెంకటరమణాంజలి గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా!

నా క్లయింట్ ది.18-01-2026 సం.రం. తేదిని ఇప్పనపాడులో వారి ఇంటి నుండి మెయిన్‌రోడ్డుకు వెళ్తుండగా వారి ఆస్తి తాలూకు లింక్ దస్తావేజు అయిన ది. 25-08-2003 తేదీ గల ఒరిజినల్ రిజిస్టర్డ్ క్రియ దస్తావేజు (దస్తావేజు నెం.1857/2003 ఆఫ్ యస్.ఆర్.ఓ., మండపేట) పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సునందు అందచేయగలరు. సదరు దస్తావేజుపై ఎవరికైనా ఎట్టి క్లెయిములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేదీ లగాయితు 10 రోజులలో ఈ క్రింది అడ్రసుకు వ్రాతపూర్వకముగా తెలుపవలెను. దర్మిలా ఎట్టి క్లెయిములు చెల్లనేరవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

దేవేంద్ర కుమార్ (జైన్), అడ్వకేట్ & నోటరి పబ్లిక్
మెయిన్‌రోడ్డు, పెద్దాపురం, సెల్: 9848481071

(c) eenadu

స్టార్ 3.0 స్ప్రింట్ 1 సాంకేతికతను ప్రారంభిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

తమిళనాడులో కాగితరహిత రిజిస్ట్రేషన్ సేవలు

ప్రారంభించిన ముఖ్యమంత్రి స్టాలిన్

ఈనాడు-చెన్నై: రిజిస్ట్రేషన్ శాఖలోని ప్రజాసేవలను పూర్తిస్థాయి కాగితరహితంగా మార్చేందుకు తమిళనాడు ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది. సీఎం స్టాలిన్ 'స్టార్ 3.0 స్ప్రింట్ 1' సాంకేతిక వ్యవస్థను గురువారం ప్రారంభించారు. ఆధార్ కార్డు ఓటీపీ, బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా తొలివిడతగా 18 రకాల సేవలను పొందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమను తగ్గించడం, సమయాన్ని ఆదా చేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని తెచ్చినట్లు రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులు వెల్లడించారు. ● భూముల రిజిస్ట్రేషన్లను ఆధార్ వెరిఫికేషన్ పూర్తయ్యాక సబ్‌రిజిస్ట్రార్ డిజిటల్ సంతకంతో రిజిస్టర్ అయ్యేలా, ఆన్‌లైన్ ద్వారా ఎలక్ట్రానిక్ పత్రాన్ని పొందేలా చేస్తున్నారు. ● అనుమతి పొందిన లేఅవుట్లలో ప్లాట్ల అమ్మకందారులు, కొనుగోలుదారులు కార్యాలయాలకు రాకుండానే ఆన్‌లైన్‌లోనే పత్రాలు సమర్పించడం, ఆన్‌లైన్ పేమెంట్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ పొందే విధానాన్ని కూడా అందుబాటులోకి తెస్తున్నారు.

జులై 11, 12 తేదీల్లో తెలుగు రచయిత్రుల మహాసభలు

ఈనాడు డిజిటల్, అమరావతి: తెలుగు రచయిత్రుల మహాసభలకు విజయవాడ వేదిక కానుంది. జులై 11, 12 తేదీల్లో వీటిని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం గురువారం ప్రకటించాయి. పాతికేళ్ల సాహిత్య ప్రగతిపై సమీక్ష, రాబోయే పాతికేళ్లకు తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతుల అభ్యున్నతికి రచయిత్రులు ఎలాంటి పాత్ర పోషించాలనే దానిపై ఈ మహాసభలు జరగనున్నాయని ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కార్యదర్శి జి.వి.పూర్ణచందు వెల్లడించారు. సాహిత్య రంగంలో విశేషంగా కృషి చేస్తున్న మహిళలకు గౌరవ సత్కారాలు, ప్రతిభా పురస్కారాలను ఈ మహాసభల్లో అందిస్తామని తెలిపారు.

చిలగడ దుంపతో ప్రయోజనాలు

- ✦ రోగనిరోధక శక్తిని పెంచుతుంది.
- ✦ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.
- ✦ కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది.
- ✦ రక్తంలో చక్కెర స్థాయులను అదుపులో ఉంచుతుంది.

– క్రిస్టైన్ జకోబిట్జ్, న్యూట్రిషన్ కోచ్

అంతరిక్ష రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలి

- హైదరాబాద్ ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ ఆకాంక్ష
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏపీ స్పేస్ టెక్ సమిట్-2026
- 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ ★ ఏపీ స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్‌ను ఆవిష్కరిస్తున్న ప్రకాశ్ చౌహాన్, ఎంటీ కృష్ణబాబు, లావు రత్తయ్య, పావులూరి సుబ్బారావు తదితరులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పొన్నూరు: దేశంలో అంతరిక్ష సాంకేతిక రంగం వేగంగా పురోగమిస్తోందని, ప్రభుత్వం త్వరితగతిన అనుమతులు ఇస్తున్నందున సుమారు 300 స్టార్టప్‌లు రూపుదిద్దుకున్నాయని హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ తెలిపారు. ఈ రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలని ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026' ప్రారంభమైంది. మరో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును 'లివరేజింగ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్-2047' ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఏపీ స్పేస్ టెక్ అకాడమీ ముద్రించిన తొలి 'స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్'ను అతిథులు ఆవిష్కరించారు. అనంతరం 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలను ప్రారంభించారు. కాలేజీ స్థాయి విద్యార్థులు కెమికల్ రాకెట్రీ, స్కూల్ పిల్లలు హైడ్రో రాకెట్రీ విభాగాల్లో పోటీపడ్డారు. రాకెట్ డిజైన్, ఉపగ్రహ భాగాల తయారీపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు, స్టార్టప్‌ల ప్రదర్శన ఆకట్టుకుంది.

పల్లెల్లోకి అంతరిక్ష పరిశోధనల సేవలు

ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ మాట్లాడుతూ 'మూడేళ్ల క్రితం దేశవ్యాప్తంగా మూణ్నాలుగు స్పేస్ స్టార్టప్‌లు ఉంటే, ఇప్పుడు వాటిసంఖ్య 300కు చేరింది. ఈ స్టార్టప్‌లు ఉపగ్రహాల తయారీ, డేటా విశ్లేషణ, కమ్యూనికేషన్, నావిగేషన్ సాంకేతికతల్లో వినూత్న ఆవిష్కరణలు తీసుకొస్తున్నాయి. భవిష్యత్తులో భూ పరిశీలన, సమాచార, నావిగేషన్ ఉపగ్రహాలు దేశ అభివృద్ధిలో కీలకంగా మారనున్నాయి. దేశ అంతరిక్ష కార్యకలాపాలకు తెలుగు రాష్ట్రాల్లోని మూడు ప్రముఖ సంస్థలు వెన్నుముకలా పనిచేస్తున్నాయి. ప్రపంచ స్థాయి ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి పంపిస్తున్న సమాచార ఉపగ్రహాల ద్వారా గ్రామీణ ప్రాంతాలకూ ఇంటర్‌నెట్, టెలికాం సేవల్లో వేగం, నాణ్యత పెరిగాయి' అని వివరించారు. అంతరిక్ష రంగంలోనూ ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నందున 2040 నాటికి ప్రపంచ అంతరిక్ష ఉత్పత్తుల్లో భారత్ వాటా 10 శాతానికి చేరనుందని చౌహాన్ వివరించారు

రాకెట్ ప్రయోగాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

పరిశోధకులకు అంతర్జాతీయ అవకాశాలు

అంతరిక్ష సంబంధిత కోర్సుల్లో చేరే యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలున్నాయని రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు అన్నారు. దేశ సాంకేతిక రంగంలో ఏపీ వాటా 20% ఉండటం మన రాష్ట్ర యువత ప్రతిభకు నిదర్శనమన్నారు. విద్యార్థులు ప్రయోగాత్మక ఆవిష్కరణలపై దృష్టి పెడితే, రాష్ట్రంలో స్టార్టప్‌లకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. అంతరిక్ష పరిశోధనలు జరిగే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్న నానుడికి భారత్ మంచి ఉదాహరణ అని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. వ్యవసాయం, పర్యావరణం, జల వనరుల నిర్వహణలో అంతరిక్ష పరిజ్ఞానాన్ని వాడుతున్న తీరును ఉదహరించారు. దీనికి కృత్రిమ మేధ, క్వాంటమ్ టెక్నాలజీ తోడైతే.. శక్తిమంతమైన సమ్మేళనమవుతుందని, ఈ మూడు రంగాలకూ ఏపీలో మంచి ప్రోత్సాహం ఉందని గుర్తుచేశారు. సదస్సులో ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు, డాక్టర్ మేఘన కూరపాటి, యూనివర్సిటీ ఛాన్స్‌లర్ పావులూరి సుబ్బారావు, ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్స్‌లర్ కేవీ కృష్ణకిశోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.


తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి విరాళం డీడీ అందిస్తున్న భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ తదితరులు

తితిదేకు రూ.44 లక్షల విరాళం

లోకేశ్ పుట్టినరోజున అన్నదానానికి భాష్యం అధినేత అందజేత

తిరుమల, న్యూస్‌టుడే: తితిదేకు భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ రూ.44 లక్షల విరాళాన్ని గురువారం అందజేశారు. మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజైన శుక్రవారం (ఈ నెల 23) ఒక్క రోజు అన్నప్రసాద వితరణకు ఈ విరాళాన్ని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిసి విరాళం డీడీ అందజేశారు.

ప్రగతి శకటాలతో శుభాకాంక్షలు!

మంత్రి లోకేశ్ విద్యా రంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొస్తున్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. మంత్రి ముందస్తు జన్మదిన వేడుకలను గుంటూరులో గురువారం వినూత్నంగా నిర్వహించారు. ఆయన చేపట్టిన సంస్కరణలు వివరిస్తూ శకటాలు రూపొందించి నగరంలో భారీ ప్రదర్శన చేపట్టారు. ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, మహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, గుంటూరు (పట్టాభిపురం)

ఒడిశాలో మత మార్పిడి పేరిట వ్యక్తిపై దాడి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: మత మార్పిడికి పాల్పడుతున్నారన్న ఆరోపణలతో ఓ వ్యక్తిపై కొంతమంది అమానుషంగా దాడి చేశారు. ఈ కేసులో పోలీసులు గురువారం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాలోని ఢెంకనాల్ ఎస్పీ అభినవ్ సొంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బిపిన్ నాయక్ అనే పాస్టర్ మత మార్పిడికి పాల్పడుతున్నారని ఓ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేశారు. మెడలో చెప్పుల దండతో ఊరేగిస్తూ కర్రలతో కొట్టారు. జనవరి 4న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై నాయక్ భార్య పరజంగ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు 20 మంది వరకు దాడిలో పాల్గొన్నట్లు ఆమె పేర్కొన్నారు. మురుగు కాలువలో నీటిని బాధితుడి చేత బలవంతంగా తాగించేందుకు నిందితులు ప్రయత్నించినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఎస్పీ వెల్లడించారు.

ప్రపంచ రెండో రద్దీ నగరంగా బెంగళూరు

టామ్‌టామ్ ట్రాఫిక్ సూచీలో వెల్లడి

ఈనాడు, బెంగళూరు: బెంగళూరు నగరం ప్రపంచ అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటిగా వార్తల్లోకెక్కింది. ఏటా ప్రపంచ మెట్రో నగరాల్లో ట్రాఫిక్‌ను సమీక్షించే నెదర్లాండ్స్‌కు చెందిన లొకేషన్ టెక్నాలజీ సంస్థ 'టామ్‌టామ్ ఇండెక్స్- 2025' ఈ ఏడాది వివరాలను వెల్లడించింది. ఈ సూచీలో ప్రపంచంలోనే అత్యంత ట్రాఫిక్ రద్దీ ఉండే నగరాల్లో మెక్సికో తొలి స్థానంలో ఉండగా, బెంగళూరు రెండో స్థానంలో నిలిచింది. పుణె 5వ స్థానంలో, ముంబయి 18, దిల్లీ 23, కోల్‌కతా 29, జైపుర్ 30, చెన్నై 32, హైదరాబాద్ 47వ స్థానంలో నిలిచాయి. 2024లో మూడో స్థానంలో ఉన్న బెంగళూరు.. ఏడాదిలోనే రెండో స్థానానికి వచ్చేయడం ఇక్కడ పెరుగుతున్న ట్రాఫిక్ తీవ్రతకు నిదర్శనం. టామ్‌టామ్ సూచీ ప్రకారం బెంగళూరు అత్యంత నెమ్మదిగా రాకపోకలు సాగే ఆసియా నగరాల్లో ఒకటి. ఇక్కడ రద్దీ సమయంలో గంటకు ప్రయాణించే దూరం 16.6 కి.మీ.లకు మించడం లేదు. ఉదయం ఈ దూరం గంటకు 14.6 కి.మీ. పడిపోగా సాయంత్రానికి కేవలం 13.2 కి.మీ. మాత్రమే ప్రయాణించే వీలుంది. భారత మెట్రో నగరాల సగటు ప్రయాణ వేగం గంటకు 21.9 కి.మీ. కావడం గమనార్హం.

ప్రైవేటు వాహనాలే కారణం

పెరుగుతున్న నగర జనసంఖ్యకు అనుగుణంగా రోడ్లు విస్తరించలేదు. కోటిన్నరకు చేరిన నగర జనసంఖ్యకు దాదాపు సమానంగా ప్రైవేటు వాహనాలు రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ నియంత్రణ ప్రభుత్వానికి సవాలుగా మారింది. బస్సులు, మెట్రో వ్యవస్థల ద్వారానే నగర ట్రాఫిక్ నియంత్రణ సాధ్యం.

–ఆశిష్ వర్మ, కన్వీనర్, ఐఐఎస్‌సీ సస్టైనబుల్ ట్రాన్స్‌పోర్ట్ ల్యాబ్

బెంగళూరులో వాహనాల రద్దీ

జూనియర్స్ విభాగంలో విజేత ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం) జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘా స్వరూప్, జీజీయూ కులపతి సత్యనారాయణ రాజు, ప్రొ.వీసీ.రాజు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తదితరులు

బ్యాటర్ల జోష్.. బౌలర్లు అదుర్స్

- ● ఈఎస్ఎల్ 'నార్త్ ఆంధ్రా' స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు

శ్యామలాసెంటర్, రాజానగరం (రాజమహేంద్రవరం) న్యూస్‌టుడే: *ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రాస్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్లు విజయభేరి మోగించాయి. మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో జరుగుతున్న ప్రాంతీయ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి (జూనియర్స్, సీనియర్స్ విభాగాలు) 8 జట్లు తలపడ్డాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ జట్టు క్రీడాకారుల ఇన్నింగ్స్ ప్రతి ఒక్కరిని ఉత్సాహపరిచింది. లోకేష్ 49, దుర్గాప్రసాద్ 42 పరుగులు చేశారు. బౌండరీలు, సిక్సర్లతో మోత మోగించారు.*

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే దుర్గాప్రసాద్ (42 పరుగులు, 3 వికెట్లు)

సిక్కోలు జయకేతనం

జూనియర్స్ విభాగం ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం), విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌జేయూకేటీ జట్టు 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత విశాఖ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌జేయూకేటీ జట్టు 6 వికెట్ల నష్టానికి 177 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో లోకేష్ 33 బంతుల్లో 49 చేసి, ఒక్క పరుగు దూరంలో అర్ధసెంచరీ కోల్పోయాడు. దుర్గాప్రసాద్ 22 బంతుల్లో 42 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విజయం సాధించడానికి దోహదపడ్డాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టును శ్రీకాకుళం బౌలర్లు 98 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ జట్టులో హేమసుందర్ 20, బాలభద్ర 19, నరేష్ 17 పరుగులు చేశారు. ఆర్‌జేయూకేటీ క్రీడాకారుడు దుర్గాప్రసాద్ బౌలింగ్‌లోనూ రాణించి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

గీతం అదరహో

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో విజేతలు గీతం డీమ్డ్ యూనివర్సిటీ(విశాఖ) జట్టు క్రీడాకారులు

సీనియర్స్ విభాగం *ఎంవీజీఆర్ (విజయనగరం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గీతం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతం జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంవీజీఆర్ జట్టు 42 పరుగులకే ఆలౌటై పరాజయం పాలయ్యారు. గీతం వర్సిటీ బౌలర్లు మణికంఠ 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ప్రదేష్ సాయి 3 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అతను బ్యాటింగ్‌లోనూ 12 పరుగులు చేశాడు.*

ట్రోఫీ అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (విశాఖపట్నం) క్రీడాకారులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే ప్రదేష్‌సాయి (3 వికెట్లు, 12 పరుగులు)

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఎంవీజీఆర్ (విజయనగరం) జట్టు క్రీడాకారులు

సామాజిక సేవలో 'ఈనాడు'ది చెరగని ముద్ర

అటు సామాజిక సేవ.. ఇటు క్రీడాపోటీల నిర్వహణలో 'ఈనాడు' చెరగని ముద్ర వేసుకుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ పేర్కొన్నారు. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి జీజీయూ కులపతి కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడారన్నారు.. ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ద్విచక్రవాహనం బహుమతిగా అందజేస్తారన్నారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొ.వీసీ.కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Medical Partner: GSL
TV Partner: ఈటీవీ ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్, ఈటీవీ BHARAT
FM Partner: ఈ FM Mee FM
Organised by ఈనాడు

పెంచిన జీఎస్టీని తగ్గించాలి

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతి అందిస్తున్న పొగాకు రైతులు

గోపాలపురం, దేవీచౌక్, న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తులపై పెంచిన జీఎస్టీని తగ్గించాలని సంబంధిత రైతులు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను గురువారం దిల్లీలో కలిసి వినతిపత్రం అందించారు. రాజమహేంద్రవరం ఎంపీ డి.పురందేశ్వరి, పొగాకు బోర్డు ఛైర్మన్ యశ్వంత్‌కుమార్ నేతృత్వంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన రైతుల బృందం దిల్లీ వెళ్లి కేంద్ర మంత్రిని కలిశారు. ఇటీవల సిగరెట్లపై పెంచిన పన్ను పొగాకు వ్యవస్థపై ప్రభావం చూపి రైతుల జీవనోపాధిపై దెబ్బ పడుతుందని వివరించారు. ప్రస్తుతం ఉన్న ధర కంటే 18 శాతం వరకు పన్ను అధికంగా విధించడంతో అక్రమ వ్యాపారం జరిగే అవకాశం ఉందని, తద్వారా ప్రభుత్వాదాయానికి గండి పడుతుందని మంత్రికి తెలిపారు. ఈ పన్ను భారం కంపెనీల మీద కంటే పొగాకు రైతులపై అధికంగా పడుతుందని, పెంచిన జీఎస్టీని తగ్గించాలని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి దిల్లీ వెళ్లిన ఎస్ఎల్ఎస్ పొగాకు రైతులు గద్దే శేషగిరిరావు, పరిమి రాంబాబు తెలిపారు.

రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనులకు చర్యలు

వి.ఎల్.పురం: రానున్న గోదావరి పుష్కరాల దృష్ట్యా రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి(రీ-డెవలప్‌మెంట్) పనులు త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) మోహిత్ సోనాకియా అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌కు వచ్చారు. ఇక్కడి పశ్చిమ, తూర్పు రైల్వేస్టేషన్ ప్రాంగణాలు ప్లాట్‌ఫామ్‌లను పరిశీలించారు. పునరాభివృద్ధి పనుల్లో భాగంగా ఇక్కడ కొత్తగా ఎఫ్‌వోబీలు, స్టేషన్ భవనాలు నిర్మించే ప్రదేశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరలో రైల్వే జీఎం పర్యటన ఉన్న నేపథ్యంలో స్టేషన్‌లోని ఆయా విభాగాలను డీఆర్ఎం తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కడియం రైల్వే స్టేషన్‌కు వెళ్లి అక్కడ చేపట్టనున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఆయా విభాగాల రైల్వే అధికారులు ఉన్నారు.

రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫామ్‌లను పరిశీలిస్తున్న డీఆర్ఎం మోహిత్‌సోనాకియా తదితరులు

గణతంత్ర వేడుకలకు ఎంపిక

వినయ్‌కుమార్

దేవీచౌక్, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం ఈ ఏడాది జిల్లా నుంచి ఒక్కరికే అవకాశం లభించింది. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థి ఐ.వినయ్‌కుమార్ ఆర్డీసీకి ఎంపికయ్యాడు. పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం సుబ్బయనాయుడు పేటకు చెందిన వినయ్‌కుమార్ ఎన్‌సీసీలో కాకినాడ, అనంతపురం, సికింద్రాబాద్‌లో జరిగిన ఎనిమిది కఠినతరమైన శిబిరాల్లో ప్రతిభ కనబరచడం ద్వారా ఆర్డీసీలో పాల్గొనే అవకాశం దక్కించుకున్నాడు. చదువులోనూ చురుగ్గా ఉండే అతనికి వాలీబాల్, కబడ్డీ, బాక్సింగ్, రెజ్లింగ్‌లో కూడా ప్రావీణ్యం ఉందని కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్ట్‌నెంట్ డాక్టర్ ఈసూబ్ బాషాషేక్ తెలిపారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి దిల్లీలో శిక్షణ పొందుతున్న వినయ్‌కుమార్ 26న జరిగే పీఎం ర్యాలీలో స్వార్డ్ ఆఫ్ గార్డ్‌కు ఎంపికయ్యాడని వెల్లడించారు.

92.7FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

ఉపాధి హామీపథక రూపురేఖలు మార్చడాన్ని సిద్ధరామయ్య ప్రభుత్వం ఏమాత్రం ఇష్టపడటం లేదు. కేంద్రాన్ని ఎలాగైనా ఇరుకున పడేయాలనే ఎత్తుగడకు సిద్ధమయ్యారు. ఫలితంగా.. గురువారం ప్రారంభమైన విధానసభ వేదికగా గవర్నర్ ప్రసంగంలో.. కేంద్రంపై దాడికి కర్ణాటక సర్కారు సిద్ధమైంది. రాజ్యాంగ వ్యవహారాల్లో నిపుణుడైన గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ 'నిశ్శబ్దం'గా ఆ ఎత్తుగడను ఛేదించి సిద్ధరామయ్య సర్కారుకు పెను సవాలే విసిరారు. 'ఇది రాజ్యాంగ విరుద్ధం..' అంటూ ముఖ్యమంత్రి ఎంత స్వరం పెంచినా.. విపక్ష భాజపా ఎదురుదాడిని ఎదుర్కోక తప్పలేదు. ముచ్చటగా మూడు మాటలతో గవర్నర్ ప్రసంగం ముగిసినా.. వేనవేల వివాదాలు, చర్చలు, వాదనలకు తెరలేపారు!

ఆహ్వానం: సిద్ధరామయ్య నుంచి పుష్పగుచ్ఛం అందుకుంటున్న గహ్లోత్

వందనం : సభ్యులకు నమస్కరిస్తున్న గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్

ప్రసంగం.. ప్రకోపం

- సౌధ వాకిట రాజ్యాంగ సంకటం
- తొలిరోజే వివాదాల సభాపర్వం
- వ్యూహాత్మకంగా గవర్నర్ నడక

ఈనాడు, బెంగళూరు : ఊహించినట్లే విధానసభ సమావేశాల్లో తొలిరోజున వివాదాలు రాజ్యమేలాయి. ఈ సమావేశాల నిర్వహణపైనే ఆక్షేపణ వ్యక్తం చేసిన విపక్షం.. ప్రసంగంలో సవరణలు అనివార్యమన్న గవర్నర్ సభలో ఎలా వ్యవహరిస్తారన్న ఆసక్తి నడుమ గురువారం సమావేశాలు ప్రారంభమయ్యాయి. రారనుకున్న గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ సభకు రానే వచ్చారు. చదవరనుకున్న ప్రసంగాన్ని మొదలుపెట్టారు. సభలో ఉన్న ఆ కాసేపు రాష్ట్ర విధానసభ చరిత్రలో నిలిచిపోయే ఘట్టానికి తెరలేపి చకచకా వెళ్లిపోయారు. ముక్కుబడిగా సంతాప తీర్మానాన్ని ముగించిన స్పీకర్ సభను వాయిదా వేసినా.. నేటి నుంచే అసలైన నాటకీయత మొదలు కానుంది. గురువారం సభ లోపల, బయటా అధికార, విపక్ష నేతల మాటల తూటాలు రానున్న రోజుల్లో సమావేశాలు ఎలాంటి అలజడి సృష్టించనున్నాయో సంకేతాలిచ్చేశాయి.

విలేకరులతో మాట్లాడుతున్న సిద్ధరామయ్య

పకడ్బందీగా ఎత్తుగడ..

గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ బుధవారమే తన వద్దకు వచ్చిన ప్రసంగంపై అభ్యంతరం చెప్పిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వాన్ని నేరుగా విమర్శించే అంశాలను తొలగించాలని (ప్రసంగ ప్రతుల్లోని 11వ పేరా ప్రకారం) సూచించారు. కానీ ప్రభుత్వం ప్రసంగాన్ని సవరించేందుకు ఇష్టపడలేదు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించిన శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్‌కే పాటిల్ యథాతథ ప్రసంగాన్ని గవర్నర్‌కు పంపారు. ఇదే సమయంలో గవర్నర్ తీరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆయన గురువారం విధానసౌధకు చేరుకోవటంతో సభ సవ్యంగా సాగుతుందనే భావించారు. సభలో ప్రవేశించిన తర్వాత అసలైన నాటకీయత ప్రారంభమైంది. స్పీకర్ పీఠానికి చేరుకున్న గవర్నర్ ప్రసంగాన్ని ప్రారంభించేందుకు సిద్ధమై.. ముఖ్యమంత్రి, ఉభయసభల స్పీకర్లు, విపక్ష నేత, ఇతర సభ్యులను స్వాగతించిన తర్వాత తన ప్రభుత్వం పనితీరును ఒక్క మాటలో చెప్పి వాకౌట్ చేశారు. మంత్రివర్గాన్ని, ఉభయసభలను రాజ్యాంగబద్ధంగా పర్యవేక్షించే హోదాలో ఉన్న ఆయన.. సభకు గైర్హాజరు కాకుండా రావటం, వచ్చినా తన వ్యక్తిగత అభిప్రాయాలకు భంగం కలగకుండా చదవకూడదనుకున్న అంశాలను చదవకుండా తరలి వెళ్లటం వ్యూహ చతురతకు నిదర్శనం.

అందరికీ భిన్నంగా

ప్రసంగాన్ని కుదించి చదివిన గవర్నర్లలో థావర్‌చంద్ గహ్లోత్ ఒక్కరే కాదు గతంలో 2012లో యడియూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గవర్నర్ హెచ్.ఆర్.భరద్వాజ్ ఉభయ సభల ప్రసంగాన్ని రెండు నిమిషాలకే పరిమితం చేసి అంతా చదివినట్లు భావించాలని చెప్పారు. అంతకు ముందు 1997లో జేహెచ్ పటేల్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గవర్నర్ ఖుర్షీద్ ఆలం ఖాన్ ఇలానే.. ప్రసంగం తొలి పేరా, చివరి పేరాను చదివి అంతా చదివినట్లు ప్రకటించారు. ఇక పొరుగు రాష్ట్రాల విషయానికొస్తే ఇటీవల తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి అక్కడి ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగంలో ఇష్టం లేని పదాలు(ద్రావిడ మాదిరి), అంబేద్కర్, పెరియార్ పేర్లను చదవకపోవటం, తాజాగా అసలు ప్రసంగాన్నే చదవకుండా బయటకు వెళ్లారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కేవలం 1-2 నిమిషాల్లోనే ఇటీవల తన ప్రసంగాన్ని ముగించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ధర్మవీర 1969లో అప్పటి ప్రభుత్వం కేంద్రాన్ని విమర్శించే పదాలను చదవకుండా ప్రసంగాన్ని ముగించారు. థావర్‌చంద్ గహ్లోత్ తన ప్రసంగాన్ని మొత్తం చదివినట్లు ప్రకటించకుండా తెచ్చుకున్న ప్రతిలోని ఓ పేరాను మాత్రమే చదివి వెళ్లటంతో ఈ ప్రసంగం సభలో ప్రవేశపెట్టినట్టా? లేదా? అన్నదే సందిగ్ధత. చివరకు విధానసభ స్పీకర్. ఈ ప్రసంగాన్ని సభలో ప్రవేశపెట్టారు.

ఆద్యంతం గందరగోళం

సభ నుంచి బయటకు వెళ్తున్న వేళ గవర్నర్‌ను చుట్టూ అధికార పక్ష సభ్యులు చేరి నినాదాలు చేశారు. విధానసపరిషత్తు విపక్ష నేత బీకే హరిప్రసాద్ ఈ ప్రసంగాన్ని తప్పకుండా చదవాలని గవర్నర్‌ను నిలదీసే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ రవి కూడా గవర్నర్‌తో వాగ్వాదానికి దిగారు. ఈ సమయంలో మార్షల్స్ వారిని అడ్డుకుని గవర్నర్‌ను సురక్షితంగా బయటకు పంపే ఏర్పాటు చేశారు. ఈ సమయంలో ఉభయసభల స్పీకర్లు గవర్నర్‌తో కలిసి బయటకు వచ్చి ఆయనకు వీడ్కోలు పలికారు. ఈ సమయంలో ముఖ్యమంత్రి, మంత్రి హెచ్‌కే పాటిల్ కూడా ఉన్నారు.

నిష్క్రమణం: ప్రసంగం ఆపేసి.. వెనుదిరిగి వెళుతున్న గవర్నర్

తొలిరోజు మాటల తూటాలే..

ఉదయం : 11:01 : గవర్నర్ విధానసౌధ ప్రధాన ద్వారం నుంచి ప్రవేశం
11-03 : ముఖ్యమంత్రి, విధానసభ, పరిషత్తు స్పీకర్లు, శాసనసభ వ్యవహారాల మంత్రితో కలిసి గవర్నర్‌కు స్వాగతం
11-06 : స్పీకర్ పీఠాన్ని చేరుకున్న గవర్నర్
11-07 : జాతీయగీతం ఆలాపన
11-08 : ప్రసంగాన్ని ప్రారంభించిన గహ్లోత్
11-09 : నిమిషం లోపే.. ప్రసంగం ముగించి.. స్పీకర్ పీఠం ఖాళీ
11-11 : గవర్నర్‌కు విధానసౌధ నుంచి వీడ్కోలు
12-13 : స్పీకర్ ఆధ్వర్యంలో సభ పునఃప్రారంభం
2-09 : సభా కార్యక్రమాల తర్వాత వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటన

గవర్నర్ ప్రసంగం : 'ముఖ్యమంత్రి, విపక్ష నేత, మంత్రివర్గ సభ్యులు, ఉభయసభల స్పీకర్లు, సభ్యులకు నమస్కారాలు (కన్నడంలో). రాష్ట్ర విధానసభ ఉభయ సభల సభ్యులందరికీ స్వాగతం. మరోసారి విధానసభను ఉద్దేశించి ప్రసగించటం హర్షదాయకం. నా ప్రభుత్వం ఆర్థిక, సామాజిక, భౌతిక ప్రగతిని ద్విగుణీకృతం చేసేందుకు కట్టుబడి ఉంది. జైహింద్.. జై కర్ణాటక'

కాంగ్రెస్‌పై అశోక్, విజయేంద్ర నిప్పులు

ప్రభుత్వ ఆక్షేపణ

ఈనాడు, బెంగళూరు: రాజ్యాంగ సంరక్షకుడిగా గవర్నర్ మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్ని పూర్తిగా చదవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య డిమాండు చేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్‌కే పాటిల్ గవర్నర్ తీరును తీవ్రంగా ఖండించారు. సభకు వచ్చిన గవర్నర్ జాతీయ గీతం పూర్తి కాకముందే బయటకు వెళ్లటం సభా నియమావళిని ధిక్కరించారని ఆరోపించారు. రాష్ట్ర విధాన సభ చరిత్రలో ఇదో చీకటి రోజుగా ఆయన ఆరోపించారు. మంత్రివర్గం ఆమోదించిన తీర్మానాన్ని గవర్నర్ చదవాల్సిందే. ఆయన తన వ్యక్తిగత కారణాలతో ప్రసంగాన్ని ఉపసంహరించటం సరికాదన్నారు. ఈ విషయంపై తాము సుప్రీం కోర్టులోనూ సవాలు చేసేందుకు సిద్ధమన్నారు. విపక్ష నేత ఆర్.అశోక్ సభలో మాట్లాడుతూ గతంలో ఎంతో మంది గవర్నర్‌లు ప్రసంగాన్ని పరిమితం చేస్తూ మాట్లాడారు. ఇప్పుడు కూడా గవర్నర్ హాజరై, ప్రసంగించినట్లే భావించాలన్నారు.

ప్రసంగంలో ఏముందంటే: గవర్నర్ ప్రసంగించాల్సిన ప్రతుల్లో.. వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టనుంది. కేంద్రం పేదలు, కార్మికులు, దళితులు, మహిళలతో పాటు పంచాయతీల ఆర్థిక స్వేచ్ఛను హరించేందుకు ఈ పథకాన్ని తెచ్చింది. గుత్తేదార్ల కేంద్రీకృత చట్టంగా జీ రామ్ జీని రూపొందించారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సులను నిర్లక్ష్యం చేసిన కేంద్రం రాష్ట్ర ఆర్థిక స్థితిని మరింత దయనీయంగా మార్చిందనేది ప్రసంగ సారాంశం.

మఠాధిపతికి యువతి బెదిరింపులు?

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఒక ప్రముఖ మఠానికి చెందిన మఠాధిపతిని నగదు కోసం బెదిరించిన ఆరోపణలపై చిక్కమగళూరుకు చెందిన స్ఫూర్తి అనే యువతిని సీసీబీ పోలీసులు అరెస్టు చేశారు. ఐదు నెలల కిందట స్వామీజీకి ఫోన్ చేసి తాను విద్యార్థినిని అని పరిచయం చేసుకుంది. కొద్ది రోజులు ఆయనతో వీడియోకాల్స్ చేసింది. తనకు రూ.కోటి ఇవ్వకపోతే వీడియోలను సామాజిక మాధ్యమంలో ఉంచుతానని బెదిరించి, రూ.4.5 లక్షలు తీసుకుంది. మళ్లీ బెదిరింపులు తీవ్రం కావడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితురాలిని అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

తహసీల్దారు ఎదుటే ఆత్మహత్యాయత్నం

హాసన, న్యూస్‌టుడే : తహసీల్దారు శ్రీధర్ కంకనవాడి తనను వేధిస్తున్నారని ఆరోపిస్తూ తన్వీర్‌అహ్మద్ అనే శిరస్తేదారు ఆత్మహత్యకు ప్రయత్నించారు. బేలూరు తాలూకా కార్యాలయం వెలుపల నిద్రమాత్రలు పెద్ద మోతాదులో మింగిన అతన్ని స్థానికులతో కలిసి, సిబ్బంది చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. బాధితునికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. తహసీల్దారు నిత్యం తనను లక్ష్యంగా చేసుకుని అనుచితంగా వ్యవహరిస్తున్నారని, పని ఒత్తిడి ఎక్కువ పెడుతున్నారని ఆరోపిస్తూ కార్యాలయం బయటకు వచ్చి నిద్రమాత్రలు తీసుకున్నాడు. తన్వీర్ ఫిర్యాదుతో బేలూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కోర్టు ప్రాంగణంలో..

దక్షిణ కన్నడ జిల్లా పుత్తూరు ఐదో అదనపు న్యాయస్థానం పరిధిలో రవి (35) అనే వ్యక్తి విషం తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. కావు మణియడ్కకు చెందిన రవి తన భార్య విద్యాశ్రీ గొంతు నులిమి హత్య చేసేందుకు ప్రయత్నించిన ఆరోపణలపై పోలీసులు అరెస్టు చేసి, న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. ఈ సమయంలో తనతో తెచ్చుకున్న విషం తాగి వాంతులు చేసుకున్నాడు. చికిత్స కోసం మంగళూరు ఆసుపత్రికి తరలించారు.

భార్యకు నరకం చూపి.. దారుణహత్య

బెళగావి, న్యూస్‌టుడే : భార్యను వివస్త్రగా చేసి, కరెంటు షాక్ కొట్టించి, హత్య చేసిన అవినాశ్ (36) అనే వ్యక్తిని ఖానాపుర గ్రామీణ ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కిరణతో అతనికి 12 ఏళ్ల కిందట వివాహమైంది. కొద్ది రోజుల నుంచి భార్య ప్రవర్తనను అనుమానిస్తూ వచ్చాడు. అడవి అంచున ఉన్న కాపోలి గ్రామంలో అవినాశ్ చిన్న కిరాణా దుకాణాన్ని నిర్వహించేవాడు. దుకాణానికి వస్తున్న వారిలో కొందరితో తన భార్య సన్నిహితంగా ఉంటోందని అనుమానించేవాడు. బుధవారం రాత్రి ఆమెపై పప్పుగుత్తితో దాడి చేశాడు. కింద పడిన ఆమెను వివస్త్రగా చేసి కరెంటు షాక్ కొట్టించి హత్య చేశాడు. హంతకుడ్ని అరెస్టు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

కొరియా మహిళపై అనుచిత ప్రవర్తన

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దక్షిణ కొరియాకు చెందిన పర్యాటకురాలు కిమ్ సంగ్ క్యుంగ్‌తో అనుచితంగా ప్రవర్తించిన భద్రత సిబ్బంది అఫాన్ అహ్మద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తనిఖీల సమయంలో మీ బ్యాగ్ నుంచి చప్పుడు వస్తున్నట్లు చెప్పి అతను మరుగుదొడ్డి వద్దకు తీసుకువెళ్లి అనుచితంగా ప్రవర్తించాడు. ఆమె కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి వచ్చేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతన్ని అదుపులోనికి తీసుకున్నారు. విచారణలో అతను తప్పు చేసినట్లు తేలడంతో విధుల నుంచి తప్పిస్తున్నామని విమానాశ్రయం అధికారులు గురువారం ప్రకటించారు. ఘటన వివరాలను బాధితురాలు విలేకరుల ముందుకు వచ్చి స్వయంగా చెప్పారు. ఫిర్యాదుకు భద్రత, పోలీసు సిబ్బంది వేగంగా స్పందించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.

చలానా పేరిట వంచన

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ట్రాఫిక్ చలానా చెల్లించాలని వచ్చిన లింకును తెరచిన ఒక మహిళ రూ.5 లక్షలు కోల్పోయింది. వారు పంపించిన లింకులో తన క్రెడిట్ కార్డు వివరాలు భర్తీ చేసిన అనంతరం దశల వారీగా రూ.5 లక్షల నిందితుల ఖాతాలోకి వెళ్లాయని ఆమె గుర్తించి, తూర్పు విభాగం సైబర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

దృష్టిలోప బాధితులకు కొత్తదారి

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : దృష్టిలోప సమస్యలు ఎదుర్కొంటున్న వారి కోసం నారాయణ నేత్రాలయ, ఎస్‌హెచ్‌జీ టెక్నాలజీస్‌తో కలిసి 'స్మార్ట్ విజన్ గ్లాసెస్ అల్ట్రా' పేరిట నాజూకు కళ్లజోళ్లను తయారు చేసింది. పదేళ్ల అధ్యయనం, పరిశోధన అనంతరం వీటిని తయారు చేశామని ఆసుపత్రి సీఈఓ కెప్టెన్ ఎస్‌కే మిత్తల్, ఎస్‌హెచ్‌జీ టెక్నాలజీస్ సహ వ్యవస్థాపకుడు సీతారామ్ ముత్తంగి వెల్లడించారు. ఆసుపత్రిలో బాలల రెటీనా విభాగం ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ వీణేకర్‌తో కలిసి ఈ కళ్లజోళ్లను విడుదల చేశారు. ఈ కళ్లజోళ్లను ధరించిన దివ్యాంగులు తాము నడిచి వెళ్లే మార్గంలో అడ్డంకులు, వాహన రద్దీ, ఇతర అంశాలను గుర్తించి, వాటిని ధరించిన వ్యక్తికి వినిపిస్తుంది. పలు భాషల్లో రాసి ఉన్న వాటిని చదవడం, కరెన్సీ నోట్లను గుర్తించడం, ముఖాలను గుర్తించడం చేస్తుంది. కృత్రిమ మేధస్సును వినియోగించుకుని పని చేసే ఈ కళ్లజోళ్లు చూసేందుకు సాధారణ కళ్లజోడు తరహాలోనే ఉంటుంది. పాక్షిక, పూర్తి అంధత్వం ఉన్నవారికి ఇవి ఉపయుక్తంగా ఉంటాయని సీతారామ్ వివరించారు. దృష్టిలోపం ఉన్న కొందరు వీటిని ధరించి, కరెన్సీ నోట్లు, దినపత్రికల్లోని అంశాలను పరిశీలించి, వాటి వివరాలను కళ్లజోడుకు ఉన్న మైక్రోఫోన్ ద్వారా తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారు. భారత్‌లో సుమారు 70 లక్షల మంది దృష్టిలోప సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారందరికీ ఇది ఉపయుక్తంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇది పూర్తిగా భారత్‌లో తయారీ ఉత్పత్తిని ఎస్‌కే మిత్తల్ తెలిపారు.

కళ్లజోళ్లు.. ధరించిన దివ్యాంగులతో వైద్యులు, ఇతర ప్రతినిధులు

ధరలేక.. గేదెలకు టమేత

టమోటా ధర ఒక్కసారి పడిపోవడంతో ఓ రైతు బళ్లారి ఏపీఎంసీ మార్కెట్‌లో గేదెలకు మేతగా వేశాడు. రెండు నెలల నుంచి టమోటా ధర ఆశించిన స్థాయిలో ఉండేది. ఒక్కసారి పతనమైంది. టమోటా రెండో కటింగ్ చేసి బళ్లారి మార్కెట్‌కు తీసుకొని వచ్చిన రైతు నుంచి వ్యాపారులు బాక్సు రూ.100లకు (24 కిలోలు) అడిగారు. కొన్ని బాక్సులు విక్రయించిన, మిగిలిన టమోటా బాక్సులు నిలబడిపోవడంతో అక్కడే ఉన్న గేదెలైనా తింటే పుణ్యం వస్తుందని పడేసినట్లు రైతు వాపోయారు. **-బళ్లారి, న్యూస్‌టుడే**

పడేసిన టమోటాలను తింటున్న గేదెలు

కాంగ్రెస్.. ఓ అబద్ధాల కర్మాగారం

ధ్వజమెత్తిన శివరాజ్ సింగ్ చౌహాన్


శివరాజ్ సింగ్ చౌహాన్‌ను సత్కరిస్తున్న కుమారస్వామి, విజయేంద్ర తదితరులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కాంగ్రెస్ ఓ అబద్ధాల కర్మాగారమని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విమర్శించారు. కర్ణాటక అసెంబ్లీలో ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం పాతరేసిందని ధ్వజమెత్తారు. అసత్యాలతో కూడిన ప్రసంగ పాఠాన్ని చదివేందుకు గవర్నర్ నిరాకరించి మంచి పని చేశారని చెప్పారు. నరేగా పథకంలో అక్రమాలు చోటు చేసుకోవడంతో వీబీ జీ రామ్ జీగా పేరు మార్చి, కొత్త నిబంధనలను కేంద్రం అమలులోకి తీసుకువచ్చిందన్నారు. బెంగళూరులోని భాజపా ప్రధాన కార్యాలయం 'జగన్నాథ భవన్'లో కేంద్ర మంత్రి కుమారస్వామి, భాజపా రాష్ట్రాధ్యక్షుడు విజయేంద్ర, దళ్, భాజపా నాయకుల నుంచి సత్కారం అందుకున్నారు. అనంతరం ఇరు పార్టీ నేతలు, విలేకరులను ఉద్దేశించి మాట్లాడారు. యాదగిరి, కలబురగిలో పురుషులు చీరలు ధరించి పని చేసినట్లు తప్పుడు దాఖలాలతో నగదు మళ్లించారని కొన్ని చిత్రాలను ప్రదర్శించారు. కర్ణాటకలో ఈ తరహా 3551 వంచనల ద్వారా రూ.107.78 కోట్లు వంచించారని గుర్తించి, ఫిర్యాదు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదన్నారు. ఆ మొత్తంలో రూ.2.47 కోట్లను మాత్రమే వసూలు చేసి, తమ పని పూర్తయినట్లు ప్రభుత్వం భావించిందన్నారు. నరేగా పథకానికి యూపీఏ ప్రభుత్వం రూ.2.13 లక్షల కోట్లు విడుదల చేస్తే తమ ప్రభుత్వం రూ.8.48 లక్షల కోట్లు విడుదల చేసిందని వివరించారు. ప్రభుత్వ వైఫల్యాలపై, రానున్న జీబీఏ ఎన్నికల్లో జనతాదళ్‌తో కలిసి తాము పని చేస్తామని పేర్కొన్నారు.

తవ్వే కొద్దీ.. శిల్పాలు

గదగ, న్యూస్‌టుడే : లక్కుండి గ్రామంలో నిధి కోసం తవ్వకాలను ప్రభుత్వం, పురావస్తు శాఖ అధికారులు బుధవారం రాత్రింబగళ్లూ కొనసాగించారు. భారీ బండ, ఎముకలు, చరిత్ర ప్రసిద్ధ పాణి పీఠం, దానిపై కూర్చుని నమస్కరిస్తున్న శిల్పం, ఆకుపచ్చ రంగు శిలపై చెక్కిన నాగదేవత శిల్పం లభించాయి. వీరభద్రేశ్వర ఆలయం సమీపంలో చేపట్టిన తవ్వకాలు బుధవారానికి ఆరో రోజుకు చేరుకుంది. బయట పడిన శిలలు, శిల్పాలు, ఎముకలు ఇతర వస్తువులను పురావస్తు శాఖ అధికారులు సంరక్షణ కోసం అక్కడి నుంచి తరలించారు. పురాతన కొడవలి, గంట, శివలింగం పాణిపట్టం తదితరాలు ఇప్పటి వరకు ఇక్కడ లభించాయి. వీటిని చాళుక్యుల పాలన నాటి శిలలు, శిల్పాలు, వస్తువులుగా అంచనాకు వచ్చారు. వీటి కార్బన్ డేటింగ్, అధ్యయనం ఆధారంగా మరికొన్ని విషయాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని అధికారులు తెలిపారు. చౌకిమఠ ఇంటి ఆవరణలో కనిపించిన ఆలయంలో విగ్రహాన్ని అక్కడే ఉంచి, సంరక్షిస్తున్నారు. తవ్వకాలను వీక్షించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల్లోని విద్యాసంస్థల నుంచి విద్యార్థులు, ఔత్సాహికులు వచ్చి వెళుతున్నారు. ఒక గుంతలో ఐదు చిన్న ఎముకలు లభించాయి. వాటిని ప్లాస్టిక్ సంచుల్లో సీల్ చేశారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు తవ్వకాలు జరుగుతుండగా, 35 మంది కార్మికులు తవ్వకాల్లో పాల్గొన్నారు. పనులను పురావస్తు శాఖ ఉన్నతాధికారులు, లక్కుండి అభివృద్ధి ప్రాధికార ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు. లక్కుండికి చేరువలో ఉన్న గ్రామాల్లో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. నివేశనాలు, పొలాల్లో తవ్వకాలు చేపడితే పురాతన వస్తువులు, నిధులు, మట్టిపాత్రలు, శిల్పాలు దొరుకుతాయని, వాటిని జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో ఎక్కువ ధర లభిస్తుందని ప్రచారం జరుగుతోంది. అలా ఏమైనా లభిస్తే అవన్నీ ప్రభుత్వానికే చెందుతాయని పర్యాటక శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ ఇప్పటికే స్పష్టం చేశారు. లక్కుండి సమీపంలోని జాతీయ రహదారి పక్కన 2023లో ఎకరం భూమి రూ.50 లక్షలు ఉండగా, ఇప్పుడు రెట్టింపు ధర పలుకుతున్నాయి. తవ్వకాలు జరుగుతున్న చోటుకు కుఖ్యాత చోరుడు శిగ్గి బస్యా వచ్చాడు. లక్కుండి భూముల్లో పెద్ద మొత్తంలో బంగారం ఉందని తనకు వాసన రావడంతోనే వచ్చానని తనను ప్రశ్నించిన వారికి చెప్పడం ప్రస్తావనార్హం.

లక్కుండిలో కొనసాగుతున్న తవ్వకాలు

పాణిపీఠం వద్ద కనిపించిన విగ్రహం

హాసన సభకు సన్నాహాలు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వైఫల్యాలను ఎండగడుతూ హాసనలో శనివారం (జనవరి 24) భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పార్టీ జాతీయ అధ్యక్షుడు హెచ్‌డీ దేవేగౌడ ప్రకటించారు. జనతాదళ్ (ఎస్)ను నెలకొల్పి పాతికేళ్లయిన నేపథ్యంలో కనీసం ఐదు లక్షల మంది కార్యకర్తలతో సభ నిర్వహించాలని తీర్మానించామని చెప్పారు. మహారాష్ట్ర సోల్లాపుర జిల్లా భీమా నది తీరంలోని పండరీపురంలో విఠల, రుక్మిణి మాత దర్శనం చేసుకున్నారు. పండరీపురలో చంద్రభాగ (భీమా) నదిలో పూజా విధి విధానాలను ఆయన నిర్వహించుకున్నారు. ఆలయం వెలుపల తనను కలుసుకున్న విలేకరులకు హాసన సమావేశం వివరాలను తెలిపారు.

విఠల ఆలయంలో దేవేగౌడ

రాజీవ్‌గౌడకు సంకటం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : శిడ్లఘట్ట నగర సభ కమిషనర్ అమృతా గౌడకు ఫోన్ చేసి అనుచితంగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకుడు రాజీవ్‌గౌడ వేసుకున్న రెండు అర్జీలను ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఇప్పటికే విచారణను పూర్తి చేసిన జస్టిస్ ఎం.నాగప్రసన్న గురువారం తీర్పు వెలువరించారు. రాజీవ్ గౌడను అరెస్టు చేసేందుకు పోలీసులకు మార్గం మరింత సరళమైంది. తన ఫొటోతో శుభాకాంక్షలు చెబుతున్న సినిమా కటౌట్‌ను తొలగించేందుకు అమృతగౌడ కారణమని బెదిరించిన అనంతరం జనతాదళ్ ఎమ్మెల్యే బీఎన్ రవికుమార్‌కు కూడా ఫోన్ చేసి రాజీవ్‌గౌడ ప్రాణహాని తలపెడతానని బెదిరించాడనేది అభియోగం. దళ్ కార్యకర్త ఎన్‌సీ శ్రీనివాసగౌడ, అమృతగౌడ వేర్వేరుగా శిడ్లఘట్ట ఠాణాలో ఫిర్యాదు చేశారు. నిందితుడ్ని అరెస్టు చేసి, విచారణ చేపట్టాలని న్యాయమూర్తి పోలీసులను ఆదేశించారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో చింతామణి న్యాయస్థానం కూడా ముందస్తు బెయిలు అర్జీని తోసిపుచ్చింది. మరో వైపు అమృతాగౌడకు బెదిరింపు లేఖ వచ్చింది. మీకు ప్రాణాపాయం పొంచి ఉంది. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ వచ్చిన లేఖను ఆమె శిడ్లఘట్ట ఠాణాలో గురువారం అందించి ఫిర్యాదు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

జలమార్గాల్లో పర్యాటకాభివృద్ధి

బెంగళూరు (రాజాజీనగర): కర్ణాటకలో కబిని, శరావతి నదుల్లో క్రూయిస్ పర్యాటకం, నదుల ద్వారా సరకుల రవాణాకు జలవనరుల, పర్యాటక శాఖలు సంయుక్తంగా చర్చలు చేపట్టాయి. ఇన్‌ల్యాండ్ వాటర్‌వే డెవలప్‌మెంట్ బోర్డు కేరళలోని కొచ్చిలో శుక్రవారం నిర్వహిస్తున్న సమావేశంలో కేంద్ర మంత్రులు సర్బానంద సోనోవాల్, శంతను ఠాకూర్‌తో పాటు కర్ణాటకతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పలువురు అధికారులు, మంత్రులు పాల్గొంటున్నారని జలవరుల శాఖ అధికారులు తెలిపారు. కృష్ణ, శరావతి, కాళి, నేత్రావతి, కబిని నదుల్లో క్రూయిస్ ప్రయాణం, నదుల కోసం ప్రత్యేకంగా జెట్టీలు, నావిగేషన్ పరికరాలను వినియోగించే అంశాన్ని కర్ణాటక ప్రభుత్వ ప్రతినిధులు తమ నివేదికలను సదస్సుకు అందించనున్నారు. అనుమతులను పొందితే, పనులు ప్రారంభిస్తామని పర్యాటక, జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

విద్యుత్తు కుట్టు మిషన్ల పంపిణీకి దరఖాస్తులు

హొసపేటె, న్యూస్‌టుడే: విద్యుత్తుతో నడిచే కుట్టు మిషన్ల వితరణకు అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గ్రామీణ పరిశ్రమలు, వాణిజ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏటా 279 మిషన్లను పంపిణీ చేసే లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. ఫిబ్రవరి 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలని అధికారి అందులో కోరారు.

లోన కుక్కేసి.. బయట కిక్కిరిసి..!

ఆటో నిండుగా వెళ్తున్న విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: రస్తా సురక్షిత జాగృతి కార్యక్రమం ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నా.. నగరంలో ఆటో చోదకులు నిబంధనలు పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రయాణికులను తీసుకుని వెళ్లే ఆటోలో 1+3 ప్రయాణికులు.. పాఠశాల, కళాశాల విద్యార్థులను 1+5 మందిని తీసుకుని వెళ్లడానికి అవకాశం కల్పించారు.. అయినా.. ఆటో చోదకులు ఒక్కొక్క ఆటోలో 12 మంది నుంచి 21 మందికి పైగా విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. ఆటోలో డ్రైవర్ ఇరువైపులా నలుగురు విద్యార్థులు, డ్రైవర్ వెనుక ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కర్రపలకపై ఐదుగురు, వెనుక ప్రయాణికులు కూర్చొనే సీటులో ఏడుగురు విద్యార్థులు, ఆటోకు ఇరువైపులా ఉండే కడ్డీపై ఇద్దరు లేకుంటే నలుగురు కూర్చొని వెళ్తున్నారు. మొత్తం ఆటోలో 12 నుంచి 21 మంది వరకు కూర్చుని ప్రయాణిస్తున్నారు. దీనిపై గతంలో ఉప లోకాయుక్త ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీవోలు హెచ్చరించినా మార్పు రావడంలేదు. ఏమాత్రం ప్రమాదం జరిగినా భావిభారత పౌరుల పరిస్థితి ఏమిటని చూసినవాళ్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆర్టీవో నిజాముద్దీన్‌ను వివరణ కోరగా దీనిపై పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించినా వారిలో మార్పు రాలేదన్నారు. శుక్రవారం వారితో సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తామని వివరణ ఇచ్చారు.

మోతాదుకు మించి విద్యార్థులతో వెళ్తున్న ఆటో

డ్రైవర్ పక్కన కూర్చుని వెళ్తున్న విద్యార్థిని

ఉల్లాసంగా న్యాయవాదుల ఇండోర్ క్రీడలు

చదరంగం ఆడి న్యాయవాదుల క్రీడల్ని ప్రారంభించిన న్యాయమూర్తులు

సింధనూరు, న్యూస్‌టుడే: ఎప్పుడూ కక్షిదారులు.. కేసులూ.. వాదనలేనా..! అనుకున్నారో ఏమో స్థానిక బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులు గురువారం ఉన్నపళంగా క్రీడల్లోకి దిగారు. అందరూ ఉల్లాసంగా ఆటల్లో పాల్గొన్నారు. వీరి ఆనందంలో న్యాయమూర్తులు కూడా పాలుపంచుకుని ఆటలకు మరింత వన్నె తెచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో చదరంగం, క్యారమ్స్ వంటి ఇండోర్ ఆటల పోటీల్ని ఏర్పాటు చేసినట్లు స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమనగౌడ తెలిపారు. ఆటల్ని స్థానిక న్యాయమూర్తులు జకాతి, రూపా చెస్ ఆడటం ద్వారా ప్రారంభించారు. బార్ మాజీ అధ్యక్షులు రామనగౌడ, ఎం.అమరేగౌడ తదితరులంతా కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాయకమిత్ర ఉద్యోగుల ఆందోళన

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : నరేగా పథకం పేరును, పాత నిబంధనలను కొనసాగించాలని గ్రామ 'కాయక మిత్ర' ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించడం, ప్రతి ఏటా నవీకరణ చేయడం నిలిపి, ప్రతి గ్రామ పంచాయతీకి ఏడాదికి 20 వేల పని రోజులను కేటాయించాలని కోరుతూ బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో గురువారం ధర్నాకు దిగారు. ధర్నాకు సీఐటీయూ, ఇతర కార్మిక సంఘాలు మద్దతు పలికాయి. తమకు ప్రతి నెలా ఐదో తేదీలోగా వేతనాలు చెల్లించాలని, గౌరవ వేతనం పెంచాలని ఆందోళనకారులు నినదించారు. తక్షణమే డిమాండ్లు పరిష్కరించాలని 'కాయకమిత్ర' సంఘం రాష్ట్రాధ్యక్షుడు ఎంబీ నాడగౌడ, ప్రధాన కార్యదర్శి శిల్ప ఎం.హాదిమని సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం తమ వినతులను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

నినాదాలు చేస్తున్న ఆందోళనకారులు

పొలాలకు రహదారి ఏర్పాటు చేయాలి

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని కొట్నేకల్ గ్రామంలో పేద వ్యవసాయ కార్మికులకు స్థలాలని పంపిణీ చేశారని, పొలాలకు దారి లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం ఆరోపించింది. వాల్మీకి అభివృద్ధి మండలి నిగమం భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అధికారులు స్పందించి పేదలు పొలాలకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు హనుమేష్‌నాయక్, దాహుద్, వెంకటేశ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

హొళల్కెర తాలూకాలో 17 సబ్‌స్టేషన్లు నిర్మిస్తాం

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: హొళల్కెర తాలూకాలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను మెరుగుపరచడానికి 17 చోట్ల విద్యుత్తు ఉప కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే ఎం.చంద్రప్ప పేర్కొన్నారు. హొళల్కెర తాలూకా శివగంగ వద్ద ఉన్న బెస్కాం ఉప కేంద్రం ఆవరణలో రూ.1.20 కోట్లతో నిర్మించనున్న కార్యాలయం భవనం నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడారు. నూతన కేంద్రాల నిర్మాణంతో విద్యుత్తు సరఫరా మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

బెస్కాం కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చంద్రప్ప

విపత్తుల నివారణపై అవగాహన అవసరం

బళ్లారి, న్యూస్‌టుడే: విపత్తు నిర్వహణలో ప్రజలు భాగస్వామ్యమూ అవసరం. విపత్తు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై సమాజంలో అవగాహన కల్పించాలని జిల్లా పాలనాధికారి నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. నూతన జిల్లా పాలనాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీ మాట్లాడారు. వరదలతో పాటు జిల్లాలోని ఇతర విపత్తులపై అవగాహన కల్పించడం అవసరమన్నారు. జిల్లాలో సంభవించే ప్రమాదాల గురించి అధికారులు, సిబ్బంది ప్రజలకు వివరించాలన్నారు. వాటి కలిగే నష్టాలు, విపత్తుల నివారణపై కూడా తెలియజేయాలన్నారు. ఎన్‌డీపీఎస్ బృందం సాయంతో మాక్ శిక్షణ నిర్వహిస్తున్న సమయంలో సహకరించాలని కోరారు. జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి మహమ్మద్ హ్యారీస్ సుమైర్ మాట్లాడుతూ విపత్తు నిర్వహణలో ప్రజలు భాగస్వామ్యం ముఖ్యమన్నారు. అవగాహన కల్పించడానికి శిక్షణ సామాన్య ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఏడీసీ మహమ్మద్ ఝుబేర మాట్లాడుతూ జిల్లాలో వరదల బారిన పడే అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించామన్నారు. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ బెటాలియన్-10 అధికారి అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్‌డీఆర్ఎఫ్ బృంద సభ్యులు వరద, భూకంపం, పిడుగులు, తుపానులు, కరవులు వంటి విపత్తులపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. సమావేశంలో వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్, చిత్రంలో జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, ఏడీసీ మహమ్మద్ ఝుబేర తదితరులు

ఈ వాహన రొద.. ప్రపంచ బాధ

ట్రాఫిక్ రద్దీ తీవ్రతలో బెంగళూరు రెండో స్థానం

నగర శివార్లలోనూ ప్రధాన రహదారులన్నీ కిటకిట

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే నగరాల్లో బెంగళూరు రెండో స్థానంలో నిలిచిందనే చేదువార్త ప్రజలను భయపెడుతోంది. ఇక్కడి ప్రయాణికులు ఏడాదిలో ఏకంగా ఏడు రోజులు రోడ్డుపైనే తమ సమయాన్ని కోల్పోతున్నారు. బెంగళూరు నగరంలో పదికిలోమీటర్ల దూరం సంచరించేందుకు సగటున 36 నిమిషాల తొమ్మిది సెకన్లు పడుతోంది. 2024తో పోలిస్తే 2025లో ఆ సమయం నాలుగు నిమిషాల ఏడు సెకన్లు పెరిగినట్లు 'టామ్‌టామ్ ట్రాఫిక్ ఇన్‌డెక్స్-2025' సంస్థ ప్రకటించింది. ఏడాది సమయంలో ఒక్కో నగర ప్రయాణికుడు 168 గంటల 40 నిమిషాల పాటు రహదారిపై పడిగాపులు కాస్తున్నట్లు ఆ నివేదికలో వెల్లడించారు. సంచార రద్దీలో మెక్సికో నగరం మొదటి స్థానంలో ఉండగా.. రెండో స్థానం భాగ్యం బెంగళూరు దక్కించుకోవడం విషాదమే.

● ఇందిరానగర నుంచి మాన్యతా టెక్ పార్కుకు చేరుకోవాలంటే రెండున్నర గంటల సమయం పడుతోంది. రాత్రి 11 గంటల తరువాత కూడా ఈ పరిస్థితిలో మార్పేమీ ఉండదని ఓ టెకీ తన చేదు అనుభవాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడం ప్రస్తావనార్హం. ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ప్రయాణించే టిన్ ఫ్యాక్టరీ- హెబ్బాళ మార్గాన్ని అధిగమించాలంటే మరో రెండు గంటలు అవసరం. హెబ్బాళ- విధానసౌధ మధ్య కనీసం గంట ప్రయాణ సమయం పడుతోందని సాధారణ ఉద్యోగుల బాధ. ఈ సంచార వ్యవస్థ ప్రజలను ముప్పతిప్పలు పెడుతోంది. కొన్నిసార్లు ఎంత ముందుగా ఇంటి నుంచి బయలుదేరినా సకాలంలో కార్యాలయాలకు చేరుకోలేరు. ఈ ఇక్కట్లలో చిక్కి కొన్ని కార్పొరేట్ సంస్థలు తమ సమావేశాలనూ రద్దు చేసుకున్న సందర్భాలు కోకొల్లలు. రద్దీ నియంత్రించేందుకు ప్రజారవాణా వ్యవస్థ విస్తరణే ఏకైక మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.

● వారాంతాల్లోనూ కష్టాలు పెరుగుతున్నాయి. ఉదయ వేళల్లో పది కిలోమీటర్ల దూరాన్ని చేరుకోవడానికి 50 నిమిషాలు, సాయంత్రం 58 నిమిషాల సమయం అవసరమని 'టామ్‌టామ్' అధ్యయనం తేల్చింది. ప్రస్తుతం నగరంలో 1.38 కోట్ల వాహనాలుండగా.. అందులో ద్విచక్రవాహనాలే 82 లక్షలకు పైగా నమోదయ్యాయి. రోజుకు ఐదువందల కొత్త వాహనాలను ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. సమస్య పరిష్కార చర్యల్లో భాగంగా మొదలు పెట్టిన సొరంగ దారులు, సబర్బన్ రైలు మార్గం, మెట్రో విస్తరణ.. కొలిక్కి వస్తే ఎంతో మేలు చేకూరినట్లే.



చీకటిపడితే వలయ వర్తుల మార్గాన్ని ముంచెత్తే వాహనాలు

రాజధాని నగర వీధుల్లో వాహనాల రణగొణధ్వనులు

ప్రధాన రహదారులపై నిత్యం స్తంభించే సంచారం

లెక్కాధికారిపై చర్యలు తీసుకోవాలి

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని బ్యాగవాట్ గ్రామం పంచాయతీలో గ్రామలెక్కాధికారిగా విధులు నిర్వహిస్తున్న చిదానందపై చర్యలు తీసుకోవాలని కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. సంఘం జిల్లాధ్యక్షుడు కె.వై. బసవరాజ్ సభ్యులతో కలిసి స్థానిక పత్రికా భవనంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు 5 ఏళ్లకు మించి ఒకే చోట పనిచేయరాదన్న నిబంధన ఉన్నప్పటికీ ఇక్కడి గ్రామ లెక్కాధికారికి మాత్రం ఆ నిబంధన వర్తించదా అని నిలదీశారు. 25 ఏళ్లుగా ఇదే పంచాయతీలో ఆయన విధులు నిర్వహిస్తూ స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కై నియంతలా మాదిరి వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు వీరేశ్‌నాయక్, హొళయప్ప, ఉరుకుందనాయక్, శివప్ప, చంద్రు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బసవరాజ్

రైతుల జీవనాడి వాణివిలాస్ సాగర్

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: హిరియూరు వద్ద వేదావతి నదికి అడ్డంగా శతాబ్దం కిందట నిర్మించిన వాణివిలాస్ జలాశయం చిత్రదుర్గం జిల్లా ప్రజలకు జీవనాడి లాంటిదని రాష్ట్ర రైతు సంఘం గౌరవాధ్యక్షుడు బసవరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా నలమూలల నుంచి వాణివిలాస్ సాగర్ చేరుకొన్న రైతు సంఘం ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ జలాశయం నాలుగోసారి నిండటంతో పంటల సాగుకు నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎగువ భద్ర సాగునీటి పథకంలో నదీ జలాల నిల్వకు ఈ జలాశయం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఎగువ భద్ర సాగునీటి పారుదల పథకాన్ని ప్రభుత్వం త్వరితగతిన పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. అక్కడి కణివే మారమ్మ దేవాలయంలో పూజలను నిర్వహించారు. తర్వాత జలాశయానికి గంగపూజలు నిర్వహించి వాయనం సమర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెడ్డిహళ్లి వీరణ్ణ, జిల్లా అధ్యక్షుడు తిప్పేస్వామి, 6 తాలూకాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

జలాశయానికి వాయనం సమర్పించిన రైతు సంఘం ప్రతినిధులు

EENADU Classifieds

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary +Room+Food. ✆ : 9600597690.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ : 89776 39662, 89776 39663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: హొళల్కెర తాలూకా గొల్లహళ్లి వద్ద వేగంగా ప్రయాణిస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొన్న ఘటన గురువారం సాయంత్రం జరిగిందని పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు. . ఉప్పరిగేనహళ్లి గ్రామానికి చెందిన యువకులు వక్కతోటలో పని ముగించుకొని వెనుదిరిగి గ్రామానికి ద్విచక్ర వాహనాలపై వస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకొందన్నారు. ఈ ప్రమాదంలో అభిలాష్ (19) అనే యువకుడు ప్రమాద స్థలంలోనే మృతి చెందగా, మనోహర్, నరసింహ, మనోజ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చిత్రదుర్గం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు. చిత్రహళ్లి గేటు పోలీసు ఠాణాలో కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

డీసీసీ అధ్యక్షుడి ఫాంహౌస్‌లో దొంగతనం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం అనంతపురం - బెంగళూరు బైపాస్ రహదారిలో ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్ ఫాంహౌస్‌లో రూ.58,600 విలువైన వస్తువులు చోరీ అయ్యాయి. దీనిపై బళ్లారి ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. జనవరి 18న రాత్రి 10 గంటల నుంచి 19న ఉదయం 8.30 గంటల సమయంలో ఫాంహౌస్‌లో ఉన్న సినిమా ప్రొజెక్టర్, రెండు స్పీకర్లు, 250 కిలోల బరువున్న రెండు ఇనుప గేట్లు, మూడు కిటికీలు, 50 కిలోల బరువున్న రెండు ఇనుప పెట్టెలు, కేబుల్ గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని ఫాంహౌస్ నిర్వాహకుడు వి.హనుమంతప్ప ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అభినందన

కన్నడనాట ఓ ఛానల్ ఇటీవల నిర్వహించిన 'బిగ్‌బాస్' సీజన్-12 విజేత గిల్లి నటరాజ్‌ను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం బెంగళూరులో అభినందించారు. జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని దీవించారు. మంత్రి భైరతి సురేష్ తదితరులూ అభినందనలతో ముంచెత్తారు.

- న్యూస్‌టుడే, యశ్వంతపుర

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతాం

ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న బళ్లారి ఎస్పీ సుమన్ డి పన్నేకర్

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సిరుగుప్ప తాలూకా వ్యాప్తంగా విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ మద్యం, మట్కా, బియ్యం, ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవాలని ప్రజలు బళ్లారి ఎస్పీ సుమన్ డి.పన్నేకర్‌కు విన్నవించారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో కమ్మవారి కల్యాణ మండపంలో గురువారం ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సంబంధాల సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకుడు తిప్పయ్య మాట్లాడుతూ సిరుగుప్ప బళ్లారి ప్రధాన రహదారి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి, రహదారి నిర్మాణ పనులు సాగే చోట ఎలాంటి బోర్డులు పెట్టడం లేదు. నాలుగేళ్లుగా సాగుతున్న రహదారి పనులు పూర్తిచేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. బాగేవాడి సణ్ణరామణ్ణ, హెచ్.బి.గంగప్ప, తెక్కలకోట కుమారి, హనుమంత తదితరులు మాట్లాడుతూ గ్రామాల్లో డబ్బా దుకణాలు ఎక్కడ పడితే అక్కడ అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నారు. దీంతో సామాన్యులు వాటికి బానిసలై ఆర్థికంగా, ఆరోగ్యం పరంగా నష్టపోతున్నారన్నారు. హాళేకోటలో ప్రభుత్వ మద్యం అంగడిని ఊరి బయటకు తరలించాలని కోరారు. బగ్గూరు గ్రామానికి చెందిన ఎర్రప్ప, హులుగప్ప మాట్లాడుతూ సిరుగుప్ప, ఆదోని రహదారిలో 80 వరకు బియ్యం మిల్లులు, ఆయిల్ మిల్లులు ఉన్నాయి వీటి నుంచి విడుదలయ్యే దుమ్ము, దూళి, వాయు కాలుష్యం అధికమై చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, రహదారిలో ప్రయాణించే వారు వాహన చోదకుల కళ్లలో దుమ్ము, దూళి ఊక పడి ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మల్లయ్య మాట్లాడుతూ ట్రాక్టర్లలో పట్ట పగలే వరి ఊక తరలిస్తున్నారని చెప్పారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఉప్పార వెంకోబ మాట్లాడుతూ సిరుగుప్ప- బళ్లారి రహదారిలో పోలీసు స్టేషన్‌ల సరిహద్దులు గుర్తించే నామఫలకాలు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రధాన కూడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే మేలని చెప్పారు. ఎస్పీ సుమన్ పన్నేకర్ మాట్లాడుతూ అన్ని సమస్యలు ఒకే రోజు పరిష్కారం కావు, ప్రజలు చెప్పిన విషయాలను అన్నింటిని నమోదు చేసుకున్నాను. ఇక్కడ ప్రజల నుంచి వచ్చే సమస్యలను కొంత వరకు ముందుగానే తెలుసుకున్నాను. మద్యం, మట్కా, బియ్యం, ఇసుక అక్రమ రవాణాలు తదితర అన్ని ప్రాంతాల్లో సమస్యలుగా ఉన్నాయి. తమ దృష్టికి వచ్చిన వాటిని వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దు, ఇస్తే వారి తండ్రులకు రూ. 25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. డీవైఎస్పీ మాలతేశ్ కొనబేవు, సీఐలు హనుమంతప్ప, చందన్‌గోపాల్, సిరుగుప్ప, తెక్కలకోట, హచ్చొళ్లి, సిరిగేరి పోలీసుఠాణాల ఎస్ఐలు పరుశురామ్, కుమారస్వామి, సద్దాం హుసేన్, శశిధర నాయక్, ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలను వివరిస్తున్న తిప్పయ్య

సిద్ధరమానందపురి స్వామి పలువురికి ఆదర్శం

బళ్లారి, న్యూస్‌టుడే: హిందూ సముదాయం ప్రజలను ఏకతాటిపై తీసుకుని రావడానికి శ్రమించిన సిద్ధరమానందపురి స్వామీజీ ప్రతి ఒక్కరికి ఆదర్శమని దమ్మూరు బసశంకరి మఠం గోవర్దన్ స్వామీజీ తెలిపారు. పట్టణంలోని కల్లుగుడేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన తింథిణి కాగినెలె మఠం పీఠాధిపతి సిద్ధరమానందపురి స్వామీజీ శ్రద్ధాంజలి సభలో చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబీసీ విభాగం అధ్యక్షుడు మల్లికార్జున, కామేశ్, తహసీల్దార్ నరసప్ప, వీరేశ్, బసవరాజ్, వాగీశ, భీమణ్ణ, విరుపాక్షి, సణ్ణబసప్ప, బసవరాజ్, వద్దట్టి ఎర్రిస్వామి, గురుబసవరాజ్, దేవేంద్రప్ప పాల్గొన్నారు.

సిద్ధరమానందపురి స్వామీజీ మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న గోవర్దన్ స్వామీజీ తదితరులు

నిఖిల్‌కు శుభాకాంక్షల వెల్లువ

బెంగళూరు (యశ్వంతపుర): జనతాదళ్ (ఎస్) యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి పుట్టిన రోజు వేడుకలు గురువారం బెంగళూరులో ఘనంగా నిర్వహించారు. ఆయన ఉదయమే జేపీనగరలోని తిరుమలగిరి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. పద్మనాభనగరలో ఉన్న తాత, మాజీ ప్రధాన మంత్రి హెచ్.డి.దేవేగౌడను కలిసి ఆశీర్వాదం పొందారు. పారిశుద్ధ్య కార్మికుల నుంచి శుభాకాంక్షలు అందుకున్నారు. కార్యకర్తలు సిద్ధం చేసిన కేకు కోసి పంచిపెట్టారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బి.వై.విజయేంద్ర, ప్రతిపక్ష నేతలు ఆర్.అశోక్, చలవాది నారాయణస్వామి, ఎమ్మెల్సీ శరవణ తదితరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నిఖిల్‌ను ఆశీర్వదిస్తున్న దేవేగౌడ

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

31న మధ్యవర్తిత్వ కేంద్ర భవనం ప్రారంభం

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ మధ్యవర్తిత్వం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఎదురుగా పాత జిల్లా పాలనాధికారి కార్యాలయంలో నిర్మించిన కొత్త భవనం ఈ నెల 31న ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఛైర్మన్ జస్టిస్ టి.జి శివశంకర్‌గౌడ హాజరై ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.జి.శాంతి, జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్, రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ రిజిస్ట్రార్ పరిపాలనాధికారి మల్లికార్జున ఈశ్వరప్ప కామటిగి, జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రామబ్రహ్మం, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు కె.కోటేశ్వరరావు, జె.ఎం.అనిల్‌కుమార్, .జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఛైర్మన్ ఎన్.తిప్పేస్వామి, సభ్యురాలు మార్ల శశికళ హాజరవుతారని వివరించారు.

ఉపకార వేతనాలకు బళ్లారి విద్యార్థుల ఎంపిక

బళ్లారి: బెంగళూరు యాట్రీయా సాంకేతిక విశ్వవిద్యాలయం నిర్వహించిన ఉపకార వేతనాల ఎంపిక పరీక్షల్లో బళ్లారి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బళ్లారి ఐడీపీఎస్ పదవీ పూర్వ కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయం నిర్వహించిన అర్హత పరీక్ష రాయగా కళాశాలకు చెందిన విద్యార్థులు నవ్యశ్రీ, గణేష్, ప్రణీత టాపర్‌గా నిలిచారు. వీరికి విశ్వవిద్యాలయం ఏజీఎం అనిల్ కుమార్, ఈశ్వర్‌రెడ్డి, మేఘన శాస్త్రి ఒక్కొక్క విద్యార్థికి రూ.30వేలు ఉపకార వేతనం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ జయచంద్రరెడ్డి, ప్రధాన ఆచార్యులు తిప్పారెడ్డి, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో కళాశాల ఛైర్మన్, ప్రధాన ఆచార్యులు తదితరులు

25న జాతీయ ఓటర్ల దినోత్సవం

బళ్లారి, న్యూస్‌టుడే: భారత ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల కమిషన్, జిల్లా స్వీప్ కమిటీ సంయుక్తంగా ఈ నెల 25న ఉదయం 10.30 గంటలకు జిల్లా పంచాయతీ నజీర్ సభాభవనంలో అబ్దుల్ నజీర్ సాబ్ సభాభవనంలో నా భారతదేశం-నా ఓటు అనే నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.జి.శాంతి పాల్గొని ప్రారంభిస్తారన్నారు. జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్, న్యాయమూర్తి రాజేష్ ఎన్.హోసమని, జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, జిల్లా పోలీస్ అధికారి డా.డి.సుమన్ పెన్నేకర్, ఏడీసీ మహమ్మద్ ఝుబేర, ఏసీ రాజేష్ హాజరవుతారని పేర్కొన్నారు.

మత్స్యకారుల కిట్ల వితరణకు చర్యలు

బళ్లారి, న్యూస్‌టుడే: మత్స్యశాఖ 2025-26 ఏడాది దళిత, గిరిజనలు మత్స్యకారులకు ఉచితంగా కిట్లు వితరణకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానిస్తున్నట్లు అధికారి శివన్న తెలిపారు. మత్స్యకారులు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ లోపు పంపాలన్నారు. మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలన్నారు.

24న విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర జెస్కాం ఉపవిభాగం-2 వ్యాప్తిలోని 110/11 కె.వి.లో లైన్ మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 24, ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర పరిధిలోని తాళూరు రహదారి, స్నేహకాలనీ, శ్రీనగర, రేణుకానగర, భగత్‌సింగ్ నగర, కన్నడ నగర, మహానంది కొట్టం, పార్వతినగర, వాల్మీకి కూడలి, శాస్త్రినగర, బ్యాంకు కాలనీ, బసవనకుంటె, సిరుగుప్ప కాలనీ, రామ నగర, హవంబావి, జిల్లా న్యాయస్థానం ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని చెప్పారు.

హంపీ ఉత్సవాల్లో వస్తుప్రదర్శనకు దరఖాస్తుల ఆహ్వానం

హొసపేటె, న్యూస్‌టుడే: వచ్చే నెల 13 నుంచి మూడు రోజులపాటు కొనసాగే హంపీ ఉత్సవాల్లో వస్తు ప్రదర్శన ఏర్పాటు చేసేవారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు సమర్పించినవారికి పది చదరపు అడుగుల మేర స్థలావకాశం కల్పించి, గుడారం నిర్మించి ఇస్తారు. ఆసక్తి గల వారు ఉత్సవ సమితి ఖరారు చేసిన రుసుము చెల్లించి ఈ నెల 31లోగా దరఖాస్తులు సమర్పించాలని అధికారి కోరారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

హొసపేటె, న్యూస్‌టుడే: హొసపేటె తాలూకా కమలాపుర నుంచి అక్కమ్మ(24) అనే మహిళ అదృశ్యమైనట్లు కమలాపుర పోలీస్ ఠాణాలో కేసు నమోదైంది. ఇంటి నుంచి వెళ్లిన ఆమె మళ్లీ తిరిగిరాలేదు. ఆచూకీ తెలిసినవారు కమలాపుర ఠాణా స్థిరవాణి సంఖ్య: 08394 241240లో సమాచారం అందివ్వాలని పోలీసులు కోరారు.

బళ్లారిలో పిస్తా హౌస్ ప్రారంభం

బళ్లారి, న్యూస్‌టుడే: నాణ్యమైన ఆహారానికి పేరుగాంచిన పిస్తా హౌస్ బళ్లారిలో ప్రారంభమైంది. స్థానిక హొసపేటె రహదారిలో కామినేని ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన పిస్తా హౌస్‌ను ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి, హోటల్ ఎం.డి.సందీప్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఇక్కడ శాకాహారం, మాంసాహారం లభిస్తుందన్నారు. బిర్యానీ, ప్రత్యేక కబాబ్‌లు, కూరలు, చైనీస్ ఆహారం, తదితరాలు నగర వాసులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. భోజనం, డిన్నర్‌తో పాటు ఉదయం అల్పాహారం ఉంటాయని చెప్పారు.

పిస్తా హౌస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తదితరులు

చంద్రు మైలార్‌కు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్ష పదవి

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు జేడీఎస్ నాయకుడు, సిట్టింగ్ కౌన్సిలర్ చంద్రు మైలార్‌కు కేఎస్‌సీఏ (కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్) రాయచూరు జోన్ అధ్యక్ష పదవి దక్కింది. ఈ మేరకు కేఎస్‌సీఏ నుంచి ఆయనకు గురువారం అభినందన పత్రం అందింది. ఈయన ఈ పదవిలో మూడేళ్ల పాటు సేవలందిస్తారు. ఇంత కాలం రాయచూరు జోన్ క్రికెట్ సంఘానికి రాయచూరు వారే అధ్యక్షులు అవుతుండేవారు. ఈసారి రాష్ట్ర క్రికెట్ సంఘం చంద్రు సేవలను గుర్తించి ఈయనకే పట్టం కట్టింది. ఇంతకాలం చంద్రు మైలార్ జిల్లా సంఘం సభ్యునిగా ఉంటూ..వివిధ వయసులు గల యువ క్రికెటర్ల ఎంపికల్లో కీలక పాత్ర పోషించేవారు. ఎంపికలు కూడా కేవలం ఒకేచోట జరగకుండా రాయచూరు జోన్ పరిధిలోని అన్ని జిల్లాల్లో జరిగేలా ప్రయత్నం చేసేవారు. కేఎస్‌సీఏ రాయచూరు జోన్ అధ్యక్ష పదవి దక్కిన సందర్భంగా చంద్రును స్థానిక జేడీఎస్ నాయకులు అభినందించారు.

చంద్రుమైలార్‌ను అభినందిస్తున్న జేడీఎస్ నాయకులు

రైల్వే పనులను వేగవంతం చేయండి

మాన్వి, న్యూస్‌టుడే : గిణగేరా-రాయచూరు రైల్వే పనులను వేగవంతం చేయాలని రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్ కోరారు. ఆయన హుబ్బళ్లిలో నైరుతి రైల్వే ప్రతినిధి ముకుల్ సరన్ (ఐఆర్‌టీఎస్), ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై పనులపై చర్చించారు. మాన్వి తాలూకాలోని కురిడిని క్రాసింగ్ స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని, రాయచూరు తాలూకా మమదాపూర్‌ను గ్రేటర్ రాయచూరు స్టేషన్ చేయాలని సూచించారు. గూడ్స్ సైడింగ్, వై.జంక్షన్ ద్వారా రాయచూరుకు రైల్వే బైపాస్ చేయాలని విజ్ఞప్తి చేశారు. గిణిగేరా రాయచూరు రైలు మార్గం విషయమై చర్చించినట్లు ఎంపీ తెలిపారు. సమావేశంలో రైల్వే అధికారులు సత్యప్రకాష్‌శాస్త్రి, బి.ప్రశాంత్‌కుమార్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


రైల్వే అధికారులతో ఎంపీ కుమార్‌నాయక్

గనినాడుకు.. సిటీబస్సుల షోకు

బీఎంటీసీ తరహాలో సర్వీసులు

కొత్తగా బస్సు సర్వీసు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె రోజు రోజుకు విస్తరించడంతో రవాణా వ్యవస్థ కష్టమైంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు మరింత చౌకైన ప్రయాణాన్ని అందుబాటులోకి తేవడానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు కల్యాణ కర్ణాటక రోడ్డు రవాణా సంస్థ బళ్లారి నగరానికి 10 బస్సు సర్వీసులు అందజేసింది. ఈ బస్సులను నగరంలోని దూర ప్రాంతాల్లో ఉంటున్న వారు నగరంతో పాటు ఆసుపత్రులు, కళాశాల, పాఠశాల విద్యార్థుల కోసం నడపనున్నారు.

అధునాతన వాహనాలు

బళ్లారి నగరానికి వచ్చిన 10 బస్సులు అధునాతన సాంకేతిక వ్యవస్థ కలిగినవి. గతంలో సిటీ సర్వీసుల్లో 32 ఆసనాల సామర్థ్యం ఉండగా, కొత్తగా వచ్చిన బస్సులో 39 ఆసనాల సామర్థ్యం ఉండేలా రూపొందించారు. బస్సులో ప్రత్యేకంగా వెనుక, ముందు వైపు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. బస్సులో ప్రయాణికుల సంరక్షత కోసం బస్సు లోపల రెండు సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. బస్సులో ప్రయాణికులపై దౌర్జన్యం, వేధింపులతో పాటు చోదకుడు, కండక్టర్లపై దౌర్జన్యం జరిగినా..రికార్డ్ చేసే విధంగా ఏర్పాటు చేశారు. చోదకుడి పక్కనే బస్సు వెనుక, లోపల ఎలాంటి ఘటనలు జరిగినా కెమెరాల్లో దృశ్యాలను చూసే విధంగా స్క్రీన్‌ను సిద్ధం చేశారు. ప్రయాణికులు తలుపు వద్ద నిలబడకుండా వాటిని మూసివేసే విధంగా ప్రత్యేక విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు.

బస్సులో కూర్చున్న ప్రయాణికులు

ఎక్కడెక్కడంటే...

బళ్లారి నగర ప్రజలకు ఇబ్బంది లేకుండా సిటీ సర్వీసులను నడుపుతారు. మూడు బస్సులు బీసీహళ్లి నుంచి ఎంజీ, ఇందిరా కూడలి, గడిగి చెన్నప్ప కూడలి, దుర్గమ్మ గుడి, వాల్మీకి కూడలి నుంచి కనకదాస కూడలి, సుధాక్రాస్ నుంచి బళ్లారి వైద్య కళాశాలకు(బీఎంసీఆర్‌సీ) సంచరిస్తాయి. రెండు బస్సులు వాల్మీకి కూడలి, దుర్గమ్మ గుడి, గడిగి చెన్నప్ప కూడలి, హెచ్.ఆర్.కూడలి, రంగ మందిరం, కౌల్‌బజార్ మొదటి రైల్వే గేటు, కౌల్‌బజార్ నుంచి బండిహట్టి వరకు వెళ్తున్నాయి. వాల్మీకి కూడలి నుంచి దుర్గమ్మ గుడి, గడిగి చెన్నప్ప కూడలి, హెచ్.ఆర్.గవియప్ప, కౌల్‌బజార్ మీదగా, వినాయకనగర, అల్లీపురం, బి.ఐ.టి.ఎం కళాశాల, బళ్లారి ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ నుంచి హెచ్.ఆర్.గవియప్ప కూడలి, దుర్గమ్మ గుడి, గాంధీనగర్ మీదుగా సంగనకల్లు వరకు మరో రెండు బస్సులు నడుస్తున్నాయి. ప్రస్తుతం రెండు బస్సులను బళ్లారి నగరం నుంచి కుంటనాళ్‌కు నడుపుతున్నారు. మరో రెండు రోజుల్లో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ట్రామా ఆసుపత్రికి వెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించారు.

బస్సు వెనక వైపు ఉన్న సీసీకెమెరా

సమస్యలపై సంఘటిత పోరాటం

కంప్లి, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోసం బోవి సముదాయ ప్రజలు సంఘటితంగా ముందుకు సాగాలని చిత్రదుర్గ గురుపీఠ ఇమ్మడి సిద్ధరామేశ్వర స్వామీజీ సూచించారు. కంప్లి సాంగత్రయ సంస్కృత పాఠశాలలో బుధవారం సాయంత్రం జరిగిన కాయకయోగి సిద్ధ రామేశ్వర స్వామీజీ జయంతి, జన జాగృతి కార్యక్రమానికి ఆయన సాన్నిధ్యం వహించి మాట్లాడారు. వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అంతకుముందు శివయోగి సిద్ధరామేశ్వర చిత్రపటం ఊరేగింపును ఎమ్మెల్యే గణేశ్ ప్రారంభించారు. కంప్లి, కురుగోడు తాలూకాల బోవి సముదాయం, శ్రీరామ సేవా సమితి బోవి సముదాయం సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాయి. వీరశైవ లింగాయత మహా వేదిక జిల్లా అధ్యక్షుడు హసకోటె జగదీశ్, భాజపా మండల అధ్యక్షుడు సి.డి.మహదేవ, బోవి సముదాయ నాయకులు వి.టి.రాజు, మహేశ్, విశ్వనాథ, వి.బి.నాగరాజ్, ఎల్లప్ప, నాగేంద్ర పాల్గొన్నారు.

కార్యక్రమంలో స్వామీజీతో పాటు బోవి సముదాయ నాయకులు తదితరులు

ఇటిగిలో మద్యం జాగృతి జాతా

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి తాలూకాలోని ఇటిగి గ్రామంలో కర్ణాటక రాష్ట్ర సమితి గురువారం మద్యం జాగృతి జాతా నిర్వహించింది. పార్టీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రవి కృష్ణారెడ్డి జాతాను ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం అక్రమ విక్రయాలు జోరుగా సాగుతున్నా యి. ప్రతి చిన్న గ్రామంలోనూ విచ్చలవిడిగా మద్యం దొరుకుతుంది. దీంతో యువత మద్యానికి బానిసవుతున్నారు. కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. రాష్ట్రంలో సంపూర్ణ మద్యనిషేధం కోసం కేఆర్ఎస్ పోరాడుతుందన్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో జాతా జరిగింది. ఆబ్కారీ, గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. పార్టీ మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు ఆశా వీరేశ్, నాయకులు రఘు, వి.యుగంధర్, ప్రకాశ్ రెడ్డి, గణేశ్, ఎం.టి.శంకర్, రహమాన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆబ్కారీ అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న మహిళలు

న్యాయవాదుల సంఘం కార్యదర్శికి సన్మానం

హొసపేటె, న్యూస్‌టుడే: కొత్తగా ఎన్నికైన జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి బన్నేల శ్రీకృష్ణదేవరాయలును గురువారం కురుబ సంఘం ప్రముఖులు న్యాయస్థానం ఆవరణలో ఘనంగా సన్మానించారు. జిల్లాలోని న్యాయవాదులు తనకి ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి సేవలకు అంకితమవుతానని సన్మానం అందుకున్న శ్రీకృష్ణదేవ రాయలు పేర్కొన్నారు. సంఘం ప్రముఖులు రవికుమార్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బన్నేల శ్రీకృష్ణదేవరాయలును సన్మానిస్తున్న కురుబ సంఘం ప్రముఖులు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

బళ్లారి, న్యూస్‌టుడే: అయోధ్య రామమందిరం నిర్మాణానికి రెండేళ్లు పూర్తవడంతో మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, మాజీ మేయర్ గుర్రం వెంకటరమణ , రామ భక్తులు నేతృత్వంలో ప్రజలకు అన్నదానం నిర్వహించారు. స్థానిక గడిగి చెన్నప్ప కూడలి సమీపంలోని సినిమా థియేటర్ల ఎదురుగా వాణిజ్య దుకాణాల ముందు అన్నం సిద్ధం చేశారు. తరలివచ్చిన వారికి అన్నదానం చేసి మాట్లాడారు. అయోధ్య రామమందిరం నిర్మాణం భారతీయుల కల.. ఇలాంటి కలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో పూర్తి చేశారు. రామమందిరం నిర్మించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అన్నదానం చేసినట్లు వారు పేర్కొన్నారు.

పెద్దఎత్తున పూజలు

సింధనూరు, న్యూస్‌టుడే: అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ జరిగి రెండేళ్లు పూర్తయినా దీని వెనుక 500 ఏళ్ల పోరాటం దాగి ఉంది. ఆ పోరాటం ఫలితమే ఈ పుణ్య కార్యానికి నాంది పలికినట్లయిందని మాజీ ఎంపీ కె.విరుపాక్షప్ప పేర్కొన్నారు. స్థానిక ప్రయాణ ప్రాంగణం ఎదురుగా ఉన్న మైదానంలో శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అయోధ్య రామ మందిరం రెండో ఏడాది వార్షికోత్సవాన్ని ఘనంగా ఆచరించారు. వేద పండితులతో బాల రాముడికి పూజలు చేయించారు. అనంతరం రామ ప్రసాదం పేరిట పెద్దఎత్తున అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కేవీ మాట్లాడుతూ.. అయోధ్య రామ మందిరం సాధించడం వెనుక ఎంతోమంది కర సేవకుల ప్రాణత్యాగం ఉందన్నారు. నేడు మనం అయోధ్య వెళ్లి బాల రామున్ని దర్శనం చేసుకోవడం ఆ వీరుల త్యాగ ఫలితం.. వారికి ధన్యవాదాలు అని అన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు విశ్వనాథ్ చౌదరి, ఉమేశ్‌రావు, శశిధర్, మహావీర్ జైన్, దేవరాజ్ పాటిల్, కిశోర్, నాగేశ్ పవార్, జగదీశ్, గిరీశ్,ర రవికుమార్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, మాజీ మేయర్ గుర్రం వెంకటరమణ తదితర భక్తులు

అన్నం కోసం బారులు తీరిన ప్రజలు

సింధనూరులో బాల రామునికి పూజలు చేస్తున్న కార్యకర్తలు

దేవలాపుర సంఘం అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని దేవలాపుర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా గౌరవర హనుమంతప్ప, ఉపాధ్యక్షుడిగా వి.ముక్కణ్ణ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు వీరిద్దరే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సహకార సంఘం జిల్లా సీనియర్ నిర్దేశకుడు రమేశ్ ప్రకటించారు. గతంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఉన్న గౌడ్రు సిద్ధప్ప, గుబాజి శిల్పమ్మ రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక జరిగింది. అపెక్స్ బ్యాంకు నిర్దేశకుడు మూకయ్య స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.శ్రీనివాస రావు, సంఘం నిర్దేశకులు, నాయకులు, రైతులు అధ్యక్ష, ఉపాధ్యక్షులను అభినందించారు.

అధ్యక్షుడు గౌరవర హనుమంతప్ప

ఉపాధ్యక్షుడు వి.ముక్కణ్ణ

గౌనహళ్లి.. దాహార్తితో తల్లడిల్లి

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: జిల్లా మంత్రి డి.సుధాకర్ నియోజకవర్గం హిరియూరు పరిధిలోని గౌనహళ్లి గ్రామంలో ప్రజలు తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నామని, అధికారులు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రజలు ఖాళీ బిందెలను పట్టుకొని గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించి అధికారులు, ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా గట్టిగా నినాదాలు చేశారు. గ్రామానికి తాగునీరు అందిస్తున్న గొట్టపు బావి చెడిపోవడంతో పక్షం రోజుల నుంచి ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని గ్రామ నివాసి ఆనంద్ తెలిపారు. నీటి కొరతతో వారం రోజుల నుంచి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీని నిలిపివేశారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి తాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే అధికారుల స్పందించి ట్యాంకర్ల ద్వారా గ్రామ ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.


ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయం వద్ద గౌనహళ్లి గ్రామ ప్రజల నిరసన

నాయకా.. ఇదేనా సువర్ణ బళ్లారి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికెలో రహదారులపై పడిన గుంతలను పూడ్చివేయాలని కోరుతూ కర్ణాటక రక్షణ వేదిక (ప్రవీణ శెట్టి) నేతృత్వంలో గురువారం నగరంలో ఆందోళన నిర్వహించారు. అద్దిగేరి రామణ్ణ, వెంకటేశ్, రామయ్య, వెంకటేశులు తదితరులు నేతృత్వంలో స్థానిక డా.రాజ్‌కుమార్ రహదారిలోని నారాయణరావు ఉద్యానవనం నుంచి గడిగి చెన్నప్ప కూడలికి చేరుకుని రోడ్డుపై బైఠాయించారు. అక్కడ పడిన గుంతల్లో మొక్కలు నాటి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అక్కడి నుంచి నగర పాలికె కార్యాలయానికి చేరుకుని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పాలికె మేనేజర్‌కు అందజేశారు. సువర్ణ బళ్లారి చేస్తామని ప్రకటిస్తున్నారని. కనీసం పడిన గుంతలను పూడ్చివేయడం లేదని వారు మండిపడ్డారు. బళ్లారి నగర, గ్రామీణ ఎమ్మెల్యేలు, మేయర్ సంచరించే రహదారులపై పడిన గుంతలు కనిపించడంలేదాని ప్రశ్నించారు. నగరంలో విమానాశ్రయ రహదారి, కె.సి.రహదారి, కాళమ్మ వీధి, కణేకల్లు రహదారి, రూపనగుడి రహదారి, బెంగళూరు రహదారి, తేరువీధి, రేడియోపార్క్ మార్గాలు గుంతలతో దర్శనం ఇస్తున్నాయి. బళ్లారి నగర పాలికె సమావేశంలో రహదారులపై పడిన గుంతలను పూడ్చడానికి రూ.40లక్షలు కేటాయించినట్లు ప్రకటించారు. ఈ నిధులతో ఏమయ్యాయని నిలదీశారు. నిధులు ఖర్చు చేసి ఉంటే కనీసం రహదారులు పూడ్చివేయాలని ప్రశ్నించారు. బళ్లారి ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులు నగర సమస్యలను పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు.

గడిగి చెన్నప్ప కూడలిలో పడిన గుంతల్లో మొక్కలు నాటి నిరసన తెలుపుతున్న ఆందోళనకారులు

ప్రమాదమని తెలుసు.. పొట్టకూటికి తప్పదు బాసు!

లగేజి ఆటోలు, తదితర వాహనాల్లో పరిమితికి మించి వెళ్లడం ప్రమాదమని తెలిసినా..తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్తున్నారు. బళ్లారి తాలూకా కొళగల్లు నుంచి కృష్ణానగర క్యాంపు వైపు వ్యవసాయ పనులకు మహిళా వ్యవసాయ కూలీలు లగేజి ఆటో మోతాదుకు మించి నిలబడి వెళ్తున్న దృశ్యం కనిపించింది. ఇలాంటి వాహనాలకు ప్రమాదం జరిగినా..బాధితులకు ఎలాంటి పరిహారం అందడం లేదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై ఏమాత్రం పట్టించుకోకుండా లగేజి ఆటోలో వెళ్తున్నారు. నియంత్రణ చేసే పోలీసులు, ఆర్టీవో అధికారులు సైతం పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. -బళ్లారి, న్యూస్‌టుడే

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

22-01-2026 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1604.16	1620.28
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	513	11,243
నీటి నిల్వ (టి.ఎం.సి)	27.392	62.117

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

చాంబరు .. ఢీకొడితే జీవితం తారుమారు!

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికెలో పలు వార్డుల్లోని కాలనీల్లో రహదారుల కంటే మురుగు కాలువ చాంబర్లు ఎత్తులో ఉండటంతో తరచూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. దీనిపై నగర పాలికె అధికారులు, మేయర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. బళ్లారి నగర పాలికె 17వ వార్డులోని దత్తసాయి నగర్‌లోని బ్లాసోమ్ స్కూల్ రహదారిలోని పలు అడ్డ రహదారుల్లో భూగర్భ మురుగు కాలువ గొట్టాలు వేసి పూడ్చివేశారు. అనంతరం దారులు కూడా వేయకపోవడంతో ఇబ్బందిగా మారింది. చాంబర్లు దారి కంటే అడుగు, రెండు అడుగుల ఎత్తులో ఉండటంతో ద్విచక్రవాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో వీధి దీపాలు సరిగ్గా లేకపోవడంతో స్థానిక ప్రజలకు మరింత ఇబ్బందిగా మారింది. కార్లు ఈ రహదారిలో రావడానికి ఇబ్బందిగా మారింది. స్థానిక కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు 'న్యూస్‌టుడే' వద్ద వాపోయారు. ఇప్పటికే నగర పాలికె అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భూగర్భ మురుగు కాలువ చాంబర్లు రహదారిని సమానంగా నిర్మించాలని కోరుతున్నారు.

రోడ్డు కంటే రెండు అడుగుల ఎత్తులో మురుగు కాలువ చాంబరు

ద్విచక్రవాహనదారులు వెళ్లాలంటే ఎంత కష్టం

(c) eenadu

ఇలా వచ్చి.. అలా వెళ్లారు

ముఖ్యమంత్రి, స్పీకర్, విధానపరిషత్తు అధ్యక్షుడితో కలిసి వస్తున్న గవర్నర్

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ప్రత్యేక శాసనసభ సమావేశాల్లో ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి ప్రసంగించేందుకు గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ సభకు విచ్చేసిన వేళ కొనసాగిన ఆసక్తికర ఘట్టాలపై కన్నడిగులతో పాటు దేశవ్యాప్తంగా జనం దృష్టిసారించడం ప్రత్యేకం. గురువారం ఉదయమే విధానసౌధ తూర్పు ద్వారం మెట్ల నుంచి స్పీకర్ పీఠం వరకు వచ్చేందుకు పాతిక నిమిషాలు పట్టగా.. పాతిక క్షణాల్లోనే తన ప్రసంగాన్ని ముగించిన తీరుపై నెటిజన్లు ప్రతిస్పందించారు. ప్రసంగాన్ని పూర్తిగా చదవాలని పట్టుబడుతూ, ఆయనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన తీరును రాజకీయ పండితులూ ఆసక్తిగా గమనించి విశ్లేషించడం ప్రస్తావనార్హం. ఉభయ సభలు శుక్రవారానికి వాయిదాపడ్డాయి.

దిగువ సభలో సభ్యులకు నమస్కరిస్తున్న థావర్‌చంద్ గహ్లోత్

పెద్దల సభలో ప్రముఖులకు నివాళులు..

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : విధానపరిషత్ సమావేశాలు గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి. తొలుత. . ఇటీవల మృతి చెందిన మాజీ మంత్రి భీమణ్ణ ఖండ్రే, పర్యావరణ శాస్త్రజ్ఞుడు ఆచార్య మాధవ గాడ్గిల్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణ్ తదితరులకు నివాళులర్పించింది. సంబంధిత సంతాప తీర్మానాన్ని సభాధ్యక్షుడు బసవరాజ హొరట్టి సభలో ప్రవేశపెట్టి ప్రసంగించారు. స్థానిక సంస్థల పాలనా బాధ్యతల నుంచి మంత్రి స్థాయి వరకు భీమణ్ణ ఖండ్రే ఎదిగిన తీరు వివరించారు. సామాజిక న్యాయ సాధనకు ఆయన నిరంతరం పోరాడారని నివాళులర్పించారు. వీరశైవ లింగాయత సమాజాభివృద్ధికి కడవరకు శ్రమించారని గుర్తు చేశారు. పడమటి కనుమల సంరక్షణ కోసం ఆచార్య మాధవ గాడ్గిల్ జీవితాన్ని ధార పోసినట్లు నివాళులర్పించారు. ఈ తీర్మానంపై ప్రతిపక్ష నేత చలవాది నారాయణస్వామి, సభా నాయకుడు- మంత్రి బోసురాజు తదితరులు మాట్లాడారు. సభ్యులు రెండు నిమిషాల మౌనం అనంతరం సభ వాయిదా వేశారు.

ఈ వాహన రొద.. ప్రపంచ బాధ

ట్రాఫిక్ రద్దీ తీవ్రతలో బెంగళూరు రెండో స్థానం

నగర శివార్లలోనూ ప్రధాన రహదారులన్నీ కిటకిట

రాజధాని నగర వీధుల్లో వాహనాల రణగొణధ్వనులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే నగరాల్లో బెంగళూరు రెండో స్థానంలో నిలిచిందనే చేదువార్త ప్రజలను భయపెడుతోంది. ఇక్కడి ప్రయాణికులు ఏడాదిలో ఏకంగా ఏడు రోజులు రోడ్డుపైనే తమ సమయాన్ని కోల్పోతున్నారు. బెంగళూరు నగరంలో పదికిలోమీటర్ల దూరం సంచరించేందుకు సగటున 36 నిమిషాల తొమ్మిది సెకన్లు పడుతోంది. 2024తో పోలిస్తే 2025లో ఆ సమయం నాలుగు నిమిషాల ఏడు సెకన్లు పెరిగినట్లు 'టామ్‌టామ్ ట్రాఫిక్ ఇన్‌డెక్స్-2025' సంస్థ ప్రకటించింది. ఏడాది సమయంలో ఒక్కో నగర ప్రయాణికుడు 168 గంటల 40 నిమిషాల పాటు రహదారిపై పడిగాపులు కాస్తున్నట్లు ఆ నివేదికలో వెల్లడించారు. సంచార రద్దీలో మెక్సికో నగరం మొదటి స్థానంలో ఉండగా.. రెండో స్థానం భాగ్యం బెంగళూరు దక్కించుకోవడం విషాదమే.

● ఇందిరానగర నుంచి మాన్యతా టెక్ పార్కుకు చేరుకోవాలంటే రెండున్నర గంటల సమయం పడుతోంది. రాత్రి 11 గంటల తరువాత కూడా ఈ పరిస్థితిలో మార్పేమీ ఉండదని ఓ టెకీ తన చేదు అనుభవాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడం ప్రస్తావనార్హం. ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ప్రయాణించే టిన్ ఫ్యాక్టరీ- హెబ్బాళ మార్గాన్ని అధిగమించాలంటే మరో రెండు గంటలు అవసరం. హెబ్బాళ- విధానసౌధ మధ్య కనీసం గంట ప్రయాణ సమయం పడుతోందని సాధారణ ఉద్యోగుల బాధ. ఈ సంచార వ్యవస్థ ప్రజలను ముప్పతిప్పలు పెడుతోంది. కొన్నిసార్లు ఎంత ముందుగా ఇంటి నుంచి బయలుదేరినా సకాలంలో కార్యాలయాలకు చేరుకోలేరు. ఈ ఇక్కట్లలో చిక్కి కొన్ని కార్పొరేట్ సంస్థలు తమ సమావేశాలనూ రద్దు చేసుకున్న సందర్భాలు కోకొల్లలు. రద్దీ నియంత్రించేందుకు ప్రజారవాణా వ్యవస్థ విస్తరణే ఏకైక మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.

● వారాంతాల్లోనూ కష్టాలు పెరుగుతున్నాయి. ఉదయ వేళల్లో పది కిలోమీటర్ల దూరాన్ని చేరుకోవడానికి 50 నిమిషాలు, సాయంత్రం 58 నిమిషాల సమయం అవసరమని 'టామ్‌టామ్' అధ్యయనం తేల్చింది. ప్రస్తుతం నగరంలో 1.38 కోట్ల వాహనాలుండగా.. అందులో ద్విచక్రవాహనాలే 82 లక్షలకు పైగా నమోదయ్యాయి. రోజుకు ఐదువందల కొత్త వాహనాలను ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. సమస్య పరిష్కార చర్యల్లో భాగంగా మొదలు పెట్టిన సొరంగ దారులు, సబర్బన్ రైలు మార్గం, మెట్రో విస్తరణ.. కొలిక్కి వస్తే ఎంతో మేలు చేకూరినట్లే.



చీకటిపడితే వలయ వర్తుల మార్గాన్ని ముంచెత్తే వాహనాలు

ప్రధాన రహదారులపై నిత్యం స్తంభించే సంచారం

జలమార్గాల్లో పర్యాటకాభివృద్ధి

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : కర్ణాటకలో కబిని, శరావతి నదుల్లో క్రూయిస్ పర్యాటకం, నదుల ద్వారా సరకుల రవాణాకు జలవనరుల, పర్యాటక శాఖలు సంయుక్తంగా చర్చలు చేపట్టాయి. ఇన్‌ల్యాండ్ వాటర్‌వే డెవలప్‌మెంట్ బోర్డు కేరళలోని కొచ్చిలో శుక్రవారం (జనవరి 23) నిర్వహిస్తున్న సమావేశంలో కేంద్ర మంత్రులు సర్బానంద సోనోవాల్, శంతను ఠాకూర్‌తో పాటు కర్ణాటకతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పలువురు అధికారులు, మంత్రులు పాల్గొంటున్నారని జలవరుల శాఖ అధికారులు తెలిపారు. కృష్ణ, శరావతి, కాళి, నేత్రావతి, కబిని నదుల్లో క్రూయిస్ ప్రయాణం, నదుల కోసం ప్రత్యేకంగా తయారు జెట్టీలు, నావిగేషన్ పరికరాలను వినియోగించే అంశాన్ని కర్ణాటక ప్రభుత్వ ప్రతినిధులు తమ నివేదికలను సదస్సుకు అందించనున్నారు. ప్రారంభిక అనుమతులను కేంద్ర మంత్రుల నుంచి పొందితే, టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుందని పర్యాటక, జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

ఉద్యాననగరిలో కళా కేరళీయం!

విస్మయం గొలిపే తయ్యుం ప్రదర్శన

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : ప్రతి రెండేళ్లకు ఒకసారి సంస్కృతి, చరిత్ర, పర్యాటకాల సంగమంగా నిర్వహిస్తున్న 'కొచ్చి- ముజిరిస్' ద్వైవార్షిక ఉత్సవాలు దక్షిణ ఆసియాలో అతి పెద్ద కళా ఉత్సవంగా నిలిచిందని కేరళ పర్యాటక శాఖ మంత్రి పీఏ మహ్మద్ రియాస్ తెలిపారు. మార్చి 31 వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని చెప్పారు. అనంతరం వేసవిలో కేరళలో చూడదగిన ప్రదేశాల వివరాలను పర్యాటకులకు తెలియజేసేందుకు దేశ వ్యాప్తంగా రోడ్‌షోలను నిర్వహిస్తున్నామని ప్రకటించారు. కేరళ నుంచి బెంగళూరుకు వచ్చిన కళాకారులు గురువారం ఇక్కడ వివిధ సంప్రదాయక ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దిల్లీలో ఇప్పటికే నిర్వహించిన లెన్స్‌స్కేప్ కేరళ ఛాయాచిత్ర ప్రదర్శనకు చక్కని స్పందన లభిస్తోందన్నారు. ఫిబ్రవరిలో ఒడిస్సీ, కథాకళి, భరతనాట్యం, ఇతర నృత్య రీతులకు పెద్ద పీట వేస్తూ నిర్వహించే నిశాగంధి ఉత్సవాలకు దేశ, విదేశాల నుంచి కళాకారులు వస్తారని తెలిపారు. కాసరగోడు నుంచి కొల్లం వరకు 33 హెరిటేజ్ ప్రాంతాల్లో ట్రెక్కింగ్, హైకింగ్‌లకు అవకాశం కల్పించామని వివరించారు.

కేరళ కళా ప్రదర్శనలో కళాకారులు

కలారి పయట్టు ప్రదర్శనలో నిపుణులు

ఓటమి విజయానికి తొలిమెట్టు : గవర్నర్

బాలికల సాహస విన్యాసాలు

తుమకూరు, న్యూస్‌టుడే : క్రీడల్లో గెలుపోటములు ముఖ్యం కాదని, స్నేహపూర్వక వాతావరణంలో జరిగే పోటీల్లో ఆనందం ఉంటుందని గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ అభిప్రాయపడ్డారు. నిరంతర అభ్యసనంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విజయం సాధించవచ్చని, ఓటమిని విజయానికి తొలిమెట్టుగా మలచుకోవాలని సూచించారు. తుమకూరులో వారం రోజులుగా జరిగిన కర్ణాటక ఒలింపిక్ క్రీడోత్సవాలకు గురువారం తెరపడింది. ముగింపు కార్యక్రమంలో గవర్నర్ పాల్గొని ప్రసంగించారు. క్రీడాకారులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలనే పట్టుదలతో కృషి చేయాలన్నారు. శారీరక సంరక్షణ, మేధాశక్తిని పెంచడానికి కఠోర శ్రమ ఉండాలన్నారు. ఐటీ రాజధానిగా ఉన్న బెంగళూరు క్రీడా రాజధానిగా మారుతోందన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు గవర్నర్ గుర్తు చేశారు. అనంతరం విజేతలు, అధికారులు, నిర్వాహకులకు బహుమతులు, జ్ఞాపికలతో సత్కరించారు. హోంమంత్రి పరమేశ్వర్, రాష్ట్ర ఒలింపిక్స్ సంఘం అధ్యక్షుడు గోవిందరాజు, మంత్రి పరమేశ్వర్ సతీమణి కన్నికా పరమేశ్వర్, జిల్లాధికారి శుభాకల్యాణ్, రాష్ట్ర క్రీడాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఆఖరి రోజు పోటీల్లో క్రీడాకారులు పలు బహుమతులు గెలుపొందారు. పురుషుల ఫుట్‌బాల్ పోటీలో బెళగావి జట్టు బంగారు పతకం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. ఎం.జి. స్టేడియంలో 200 మీటర్ల రన్నింగ్ పోటీలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖోఖో పోటీలు జరిగాయి. మహిళల ఖోఖోలో మైసూరు జట్టు ప్రథమ స్థానం సాధించింది.

ముగింపు వేడుకల్లో గవర్నర్, హోంమంత్రి, జిల్లాధికారి తదితరులు

పరుగు పందెం ఫైనల్ పోటీలో క్రీడాకారులు

ఫుట్‌బాల్‌ను గోల్ చేయడానికి ప్రయత్నిస్తున్న క్రీడాకారులు

'కాయకమిత్ర' ఉద్యోగుల ఆందోళన

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : నరేగా పథకం పేరును, పాత నిబంధనలను కొనసాగించాలని గ్రామ 'కాయక మిత్ర' ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించడం, ప్రతి ఏటా నవీకరణ చేయడం నిలిపి, ప్రతి గ్రామ పంచాయతీకి ఏడాదికి 20 వేల పని రోజులను కేటాయించాలని కోరుతూ బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో గురువారం ధర్నాకు దిగారు. ధర్నాకు సీఐటీయూ, ఇతర కార్మిక సంఘాలు మద్దతు పలికాయి. తమకు ప్రతి నెలా ఐదో తేదీలోగా వేతనాలు చెల్లించాలని, గౌరవ వేతనం పెంచాలని ఆందోళనకారులు నినదించారు. తక్షణమే డిమాండ్లు పరిష్కరించాలని 'కాయకమిత్ర' సంఘం రాష్ట్రాధ్యక్షుడు ఎంబీ నాడగౌడ, ప్రధాన కార్యదర్శి శిల్ప ఎం.హొదిమని సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం తమ వినతులను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

నినాదాలు చేస్తున్న ఆందోళనకారులు

EENADU Classifieds

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary +Room+Food. ✆ : 9600597690.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ : 89776 39662, 89776 39663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

అభినందన

కన్నడనాట ఓ ఛానల్ ఇటీవల నిర్వహించిన 'బిగ్‌బాస్' సీజన్-12 విజేత గిల్లి నటరాజ్‌ను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం బెంగళూరులో అభినందించారు. జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని దీవించారు. మంత్రి భైరతి సురేష్ తదితరులూ అభినందనలతో ముంచెత్తారు.

- న్యూస్‌టుడే, యశ్వంతపుర

వెంటాడిన హరియాణా నివాసి

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : సామాజిక మాధ్యమంలో పరిచయమైన ఫిట్నెస్ శిక్షణ ఇస్తున్న మహిళ (34)ను వేధిస్తున్న హరియాణాకు చెందిన సుధీర్‌కుమార్ (35) అనే వ్యక్తిని దక్షిణ విభాగం మహిళా ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. హరియాణాలోని రేవారికి చెందిన ఆ మహిళ గత 15 ఏళ్ల నుంచి బెంగళూరులో ఉంటోంది. సామాజిక మాధ్యమాల్లో పరిచయమైన అనంతరం ఇద్దరూ ఫోను నంబర్లను మార్చుకున్నారు. ఇటీవల అతని తీరు అనుచితంగా ఉండడంతో అన్ని చోట్లా అతన్ని బ్లాక్ చేసింది. ఆమెను భేటీ అయ్యేందుకు ఈ నెల 12న నగరానికి వచ్చిన నిందితుడు గాలింపు చేపట్టాడు. బనశంకరి మూడో స్టేజ్‌లోని జిమ్ వద్దకు వెళ్లి పలకరించేందుకు ప్రయత్నించాడు. మహిళ ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ చేపట్టి నిందితుడ్ని అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

'అక్కను వెంటాడనే ఆగ్రహించాడు'

బెళగావి, న్యూస్‌టుడే : తన అక్కను ప్రేమించాలని వెంటపడుతుండటంతో కోపం పట్టలేకే రాజాపుర గ్రామంలోని ఆలయం అర్చకుడు మంజునాథ్ సుభాష్ ఎణ్ణి (23)ని హత్య చేసినట్లు ఓ బాలుడు (15) నేరం ఒప్పుకోవడంతో బుధవారం బాలల సంస్కరణల కేంద్రానికి (రిమాండ్‌హోం)కు తరలించారు. మంజునాథ్‌పై ఇనుప గొట్టంతో దాడి చేశాక ఆ బాలుడు గ్రామం విడిచి పరారయ్యాడు. నిందితుని సోదరి కూడా బాలికే. మంజునాథ్ తీరు మారని క్రమంలోనే బాలుడు ఆగ్రహించినట్లు గుర్తించామని బెలగావి ఎస్పీ కె.రామరాజన్ తెలిపారు.

నిఖిల్‌కు శుభాకాంక్షల వెల్లువ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : జనతాదళ్ (ఎస్) యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి పుట్టిన రోజు వేడుకలు గురువారం బెంగళూరులో ఘనంగా నిర్వహించారు. ఆయన ఉదయమే జేపీనగరలోని తిరుమలగిరి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. పద్మనాభనగరలో ఉన్న తాత, మాజీ ప్రధాన మంత్రి హెచ్.డి.దేవేగౌడను కలిసి ఆశీర్వాదం పొందారు. పారిశుద్ధ్య కార్మికుల నుంచి శుభాకాంక్షలు అందుకున్నారు. కార్యకర్తలు సిద్ధం చేసిన కేకు కోసి పంచిపెట్టారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బి.వై.విజయేంద్ర, ప్రతిపక్ష నేతలు ఆర్.అశోక్, చలవాది నారాయణస్వామి, ఎమ్మెల్సీ శరవణ తదితరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నిఖిల్‌ను ఆశీర్వదిస్తున్న దేవేగౌడ

రాజీవ్‌గౌడపై కాంగ్రెస్ వేటు?

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : శిడ్లఘట్ట నగర సభ కమిషనర్ అమృతగౌడను దూషించిన సీనియర్ నేత రాజీవ్ గౌడను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని సిఫార్సులు అందాయి. పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ సూచనలతో పార్టీ క్రమశిక్షణ విభాగం ప్రతినిధులు దీనిపై సమీక్షించారు. ఎనిమిది రోజులుగా తన రెండు చరవాణులను స్విచ్‌ఆఫ్ చేసుకుని రాజీవ్‌గౌడ పరారీలో ఉన్నాడని శిడ్లఘట్ట ఠాణా పోలీసులు తెలిపారు. అమృతగౌడను దూషించిన కేసులో చింతామణిలోని న్యాయస్థానం ముందస్తు బెయిలు ఇచ్చినా, మిగిలిన కేసుల్లో తనను అరెస్టు చేస్తారన్న భయంతోనే రాజీవ్‌గౌడ పరారీలో ఉన్నాడని అనుమానిస్తున్నారు.

శ్రమజీవనం: విధానసౌధలో ఓ వైపు గవర్నర్ ప్రసంగవేళ రాజకీయ నాయకులు మాటలకు పదునుపెడుతుంటే.. అదే ప్రాంగణంలో ఉద్యానవన శుభ్రత పనుల్లో కూలీల మమేకం. విధానవీధిలో విధ్యుక్త ధర్మానికి నిదర్శనం (న్యూస్‌టుడే, బెంగళూరు)

వికృత కాముకుడికి కటకటాలు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : ఇళ్ల ఆవరణలో దండెంపై మహిళలు ఆరవేసుకున్న లోదుస్తులను దొంగిలిస్తున్న ఆరోపణల నేపథ్యంలో అమల్ (23) అనే వ్యక్తిని అరెస్టు చేశామని హెబ్బగోడి ఠాణా పోలీసులు గురువారం ధ్రువీకరించారు. కేరళకు చెందిన నిందితుడు డిప్లొమా ఇంజినీరింగ్ పూర్తి చేసి, స్నేహితుల గదిలో ఆరునెలలుగా ఉంటున్నాడు. మహిళల లోదుస్తులు దొంగిలించి, వాటి ఫొటోలు తీసి, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం అతనికి అలవాటుగా మారింది. పోలీసులు స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకుని అతన్ని బుధవారం బంధించారు. నిందితుడ్ని న్యాయస్థానం ముందు హాజరు పరచగా, రెండు వారాలు న్యాయనిర్బంధానికి పంపిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. నిందితుడు ఆ దుస్తులను ధరించి పలు ఫొటోలను తన సామాజిక మాధ్యమం ఖాతాలో పోస్టు చేశాడని గుర్తించారు.

ఆసుపత్రి వద్ద ధర్నా

బీదర్, న్యూస్‌టుడే : ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెల అనంతరం కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకునేందుకు వచ్చిన మీనాక్షి (30) అనే గృహిణి చికిత్స పొందుతూ మరణించడంతో ఆమె బంధువులు ఆగ్రహించారు. బీదర్‌లోని జనవాడ రోడ్డులోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయం ముందు ఆమె మృతదేహాన్ని ఉంచి కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. చిమకోడ్ గ్రామానికి చెందిన ఆమె ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్లక్ష్యంగా చేయడంతోనే మరణించిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆమె మరణానికి కారకులను శిక్షపడేలా చూస్తామని అధికారులు భరోసా ఇవ్వడంతో అంత్యక్రియలను నిర్వహించేందుకు మృతదేహాన్ని తీసుకువెళ్లారు.

హుబ్బళ్లిలో చిరుత భయం

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి విమానాశ్రయం సమీపంలో డిసెంబరు 17న ఒక చిరుత కనిపించింది. స్థానిక సీసీ కెమెరా ఫుటేజ్‌లోనూ దాన్ని గుర్తించారు. చిరుతను బంధించేందుకు మైసూరు నుంచి వచ్చిన అటవీశాఖ అధికారులు, సిబ్బంది మూడు చోట్ల బోనులు ఏర్పాటు చేశారు. విమానాశ్రయం చుట్టుపక్కల 11 ట్రాప్ కెమెరాలు అమర్చారు. బన్నేరుఘట్ట జాతీయ ఉద్యానవనం నుంచి రెండు థర్మల్ డ్రోన్ కెమెరాలను తెప్పించారు. గదగ జిల్లా బింకదకట్టి జూ, ధార్వాడ పశుసంవర్ధక శాఖ అధికారులు, పశు వైద్యులతో కలిసి సీసీఎఫ్ వసంతరెడ్డి, డీసీఎఫ్ అలీం, ఏసీఎఫ్ పరిమళ నేతృత్వంలో గాలింపు చేపట్టినా చిరుత ఆచూకీ లభించలేదు. ప్రజలు భయపడకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ వారాంతం వరకు చిరుత కోసం గాలింపు కొనసాగించాలని అధికారులు తీర్మానించారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	50
క్యారెట్-	55
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	70
కాకర కాయలు-	55
టమాటా(సాధారణ)-	45
టమాటా-	35
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	40
ఉల్లి(సాధారణ)-	35
వెల్లుల్లి-	180
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	255
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	115
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

నృత్యాభినయంలో గాయత్రీ శిష్యులు

సుజయీంద్రతీర్థ ఆరాధనోత్సవాలు

బెంగళూరు (కెంగేరి) : జయనగర ఐదో బ్లాక్ నంజనగూడు రాఘవేంద్రస్వామి ఆలయంలో గురువారం సుజయీంద్ర తీర్థ ఆరాధన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు ఆర్.కె.వాదీంద్రచార్ రథోత్సవం, ఉయ్యాలసేవ నిర్వహించారు. తమోహా ఆర్ట్ ఫౌండేషన్ విదుషి గాయత్రీ శిష్యులు నృత్యసేవలో పాల్గొన్నట్లు ఆలయం ప్రతినిధి నందకిశోరాచార్ తెలిపారు.

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

బాగలూరు, (బేరికె), న్యూస్‌టుడే : బాగలూరు తేరుపేటలో సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ దేవతామూర్తులకు భక్తులు విశేషపూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా బాగలూరు హిందూ ధర్మ సేవాసంఘం అధ్యక్షుడు నంజుండేశ్వరగౌడ నేతృత్వంలో విగ్రహాలను ఊరేగించారు. భాజపా జిల్లా కార్యదర్శి నారాయణ ప్రముఖుల కోట లక్ష్మణ్, మునిరెడ్డి, కల్యాణ్‌రాజు, మోహన్, నాగరాజు, మురళి కుమార్‌బాబు, సత్యనారాయణప్ప, భర్తేశ్‌రెడ్డి, ప్రదీప్, గోపాల్, అబ్బయ్యనాయుడు, జగన్, కోదండరాం, కిరణ్ భక్తులు పాల్గొన్నారు.

హోసూరు కబుర్లు

జాతీయ రహదారిపై టెంపో దగ్ధం

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు జాతీయ రహదారిపై మినీ టెంపో నిప్పంటుకొని దగ్ధమైంది. సిట్‌కాట్‌లో ఒక కంపెనీ కోసం తయారు చేసిన విడి భాగాలను దించి హోసూరు-శూలగిరి రహదారి సీతారాం దిన్న నుంచి హోసూరుకు వస్తుండగా మూకుండపల్లి సమీపంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఎదుట దగ్ధమైంది. డ్రైవర్ పార్థిబన్ నటరాజన్ అప్రమత్తమై కిందికి దూకేశాడు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

స్థలం వివాదంలో గొడవ : వ్యక్తి దుర్మరణం

మునిమారప్ప

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం శివారు ఊడేదుర్గం పంచాయతీ కోణేగానపల్లి గ్రామానికి చెందిన ముత్తప్ప కొడుకు మునిమారప్ప (41), భైరాజప్ప కొడుకు మునికృష్ణన్ (42) ఇద్దరూ బుధవారం రాత్రి గొడవపడి కొట్టుకున్నారు. పక్కపక్కనే నివసిస్తున్న వీరు స్థలం విషయంలో తరచూ గొడవపడేవాళ్లు. మునిమారప్పకు తీవ్ర గాయలై అక్కడే చనిపోయాడు. గాయపడిన మునికృష్ణప్పను కృష్ణగిరి ఆసుపత్రికి తరలించారు. కెలమంగలం ఇన్‌స్పెక్టర శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

సుస్మిత

కెలమంగలం, డెంకణీకోట, న్యూస్‌టుడే : కెలమంగలం శివారు యు.పురం గ్రామానికి చెందిన రైతు సంపంగి కుమార్తె సుస్మిత (15) రాయరకోట శివారు ఉళ్లగురుక్కె పాఠశాలలో పదో తరగతి చదువుతుండేది. అనారోగ్యం కారణంతో పది రోజులుగా పాఠశాలకు వెళ్లలేదు. ఇంట్లో తల్లిదండ్రులు మందలించారు. మనస్థాపం చెందిన సుస్మిత గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. కెలమంగలం ఇన్‌స్పెక్టర్ శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కగ్గదాసపుర చెరువుకు జలకళ

నిండుకుండలా మారిన చెరువు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : మొన్నటి వరకు మురుగుగుంతగా ఉన్న నగరంలోని కగ్గదాసపుర చెరువుకు జలకళ సంతరించుకుంది. 47 ఎకరాల విస్తీర్ణం కలిగిన చెరువు ప్రస్తుతం నీటితో నిండి చుట్టు పక్కల వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఐదు కిలోమీటర్ల మేరకు భూగర్భజలాల మట్టం పెరిగినట్లు అధికారులు గుర్తించారు. బోరుబావుల్లో నీటి నిల్వలు పెరిగాయి. చెరువులోకి వాననీరు ప్రవహించే రాజకాలువల ఆక్రమణలను తొలగించారు. నేరుగా నీరు చెరువులోకి ప్రవేశించకుండా చర్యలు చేపట్టారు. చుట్టు గట్టుపై నడక దారి నిర్మించారు. ఇరువైపులా పూల మొక్కలతో కూడిన చిన్నపాటి ఉద్యానవనాన్ని అభివృద్ధి చేశారు. నడకదారి పొడవునా వీధి దీపాలు, అసనాలను ఏర్పాటు చేశారు. చెరువు పునర్మిణానికి రూ.10.50 కోట్లు వ్యయం చేశారు. మురుగు, పూడికతో నిండిన చెరువును పూర్తిగా శుభ్రం చేశారు. అనంతరం వాననీరు విడిచి పెట్టారు. అక్కడే మురుగునీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నట్లు జీబీఏ అధికారులు తెలిపారు. చెరువు పూర్తి స్థాయిలో బాగు పడటంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొన్నట్లు స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

విక్టోరియా లేఅవుట్‌లో కూల్చివేస్తున్న సిబ్బంది

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగరంలోని వివిధ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కట్టడాలను కూల్చివేత పనులను గ్రేటర్ బెంగళూరు ప్రాధికార చేపట్టింది. గురువారం ఇక్కడ మహదేవపుర ప్రాంతంలోని విక్టోరియా లేఅవుట్‌లో అనుమతులు లేకుండా తలెత్తిన కట్టడాన్ని సిబ్బంది, బెంగళూరు తూర్పు నగర పాలికె సంయుక్త కమిషనర్ డాక్టర్ దాక్షాయణి సమక్షంలో కూల్చివేయడం మొదలు పెట్టారు. అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలపై సర్వే నిర్వహించిన తరువాత తొలగించడానికి యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. సంబంధిత వ్యక్తులు స్పందించకపోవడంతో ప్రత్యక్ష కార్యాచరణ చేపట్టి కూల్చివేతలను ప్రారంభించినట్లు వివరించారు. అక్రమ కట్టడాలను గురించి సర్వే కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

'కెంపేగౌడ అధ్యయన కేంద్రం' పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న స్వామీజీ, జయకర తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : బెంగళూరు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్మిస్తున్న కెంపేగౌడ అధ్యయన కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదిచుంచనగిరి మఠం పీఠాధ్యక్షుడు నిర్మలానందనాథస్వామీజీ సూచించారు. బుధవారం స్వామీజీ పనులను పరిశీలించి మాట్లాడారు. 2017లో ఈ పనులకు తాను భూమిపూజ చేశానని, రాష్ట్ర ప్రభుత్వం జీబీఏ నిధులు రూ.50 కోట్లతో మూడు ఏకరాల్లో పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే సగం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులను త్వరగా ముగించాలన్నారు. అధ్యయన కేంద్రంలో కెంపేగౌడ పారంపర్యాన్ని ప్రతిబింబించే భవనం, సభాప్రాంగణం, పాలనా కార్యాలయం, వస్తు సంగ్రహాలయాల ఏర్పాట్లు ఉంటాయన్నారు. కెంపేగౌడ జీవిత చరిత్ర పాలనా విధానం, నగర నిర్మాణం, గుడి గోపురం, చెరువుల నిర్మాణాల వంటి సమాచారాలను తెలియచేసేలా నిర్మితమవుతుందన్నారు. 25 అడుగుల ఎత్తులో కెంపేగౌడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్వామీజీ వివరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎస్.ఎం.జయకర, రిజిస్ట్రార్ కె.టి.శాంతల, పరిక్షా విభాగం రిజిస్ట్రార్ సి.ఎస్.కరిగార్, కెంపేగౌడ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఎస్.పుట్టస్వామయ్య పాల్గొన్నారు.

ప్రముఖులకు 'సందేశ' పురస్కారాలు

అవార్డు గ్రహీతలతో నిర్వాహకులు, అతిథులు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : సందేశ సంస్కృతి శిక్షణ ప్రతిష్టాన ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన ఏడుగురు ప్రముఖులకు సందేశ అవార్డులతో బుధవారం సత్కరించారు. సత్కారం పొందిన ప్రముఖులు.. ఎన్.మొగసాలె (సాహిత్యం), ప్యాట్రిక్ కామిల్ మోరస్ (కొంకిణి సాహిత్యం), ఇందిరా హెగడే (తుళు సాహిత్యం), తుంగరేణుక (మాధ్యమం), సైమన్‌పాయి (కొంకిణి సంగీతం), శ్రీనివాస కప్పణ్ణ (కళ), దత్తాత్రేయ అరళీకట్టే (శిక్షణ), నవజీవన వికలాంగ పునర్వసతి కేంద్రం (సేవాసంస్థ). వీరికి ఈ అవార్డుతో పాటు రూ.25 వేల నగదు అందజేశారు. ముఖ్య అతిథిగా చలనచిత్ర నిర్మాత, రచయిత నాగతిహళ్లి చంద్రశేకర్, డి.వేదవ్యాస్ కామత్, ఐవన్ డిసోజా పాల్గొన్నారు. హెన్రీ డిసోజా అధ్యక్షత వహించారు. ప్రముఖ రచయిత్రి పాత్రి కేయురాలు (ఆకాశవాణి) కాన్సెప్టా పెర్నాండజ్, రూపకళా ఆళ్వా, మహమ్మద్ హనీఫ్ తదితరులు హాజరయ్యారు.

గణతంత్ర వేడుకలకు.. మైసూరు మహిళ

కుట్టుమిషన్‌పై పనిచేస్తున్న సరస్వతి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ పథకం ముద్రా కింద రుణం పొంది తనతో పాటు పదిమందికి ఉపాధి చూపుతూ ఆర్థిక స్వావలంబనలకు పాటుపడుతున్న సరస్వతి ఢిల్లీ గణతంత్రదినోత్సవం వేడుకలకు ఆహ్వానం అందింది. మైసూరు రామకృష్ణ నగర్‌కు చెందిన ఈమె 2018లో ముద్రా పథకం కింద రూ.10 లక్షల రుణం పొందారు. ఈ నిధులతో టైలరింగ్ వృత్తిని ప్రారంభించి తనతో పాటు మరో పది మందికి శిక్షణ ఇస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారు. ఇప్పటి వరకు ఈ పథకం కింద మూడు సార్లు రుణం పొందినట్లు తెలిపారు. నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీలో శిక్షణ ఇస్తున్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకలకు తనను ఆహ్వానించడం ఆనందంగా ఉందని సరస్వతి ఆనందం వ్యక్తం చేశారు.

ఆహార అదాలత్ సమస్యల పరిష్కారానికే


మహిళకు కార్డు అందచేస్తున్న అధికారులు

పావగడ, న్యూస్‌టుడే : వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో ఆహార అదాలత్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని గ్రేడ్-2 తహశీల్దారు ప్రసాద్ వెల్లడించారు. తాలూకాలోని వెంకటాపురం గ్రామంలో గురువారం ఆహార అదాలత్‌లో ఆయన మాట్లాడారు. రేషన్ తిరస్కరణ, తూనికల్లో మోసం, నాణ్యత సమస్యలు, సరసమైన ధరలలో ధాన్యాలను ఇవ్వకపోవడం వంటి ఫిర్యాదు చేయడానికి ఇది మంచి వేదిక అవుతుందన్నారు. ఫిర్యాదులను త్వరగా పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆహార శాఖ అధికారి శశికళ, వీఎస్ఎస్ అధ్యక్షుడు శంకరప్ప, ఉపాధ్యక్షురాలు సుధామణి, నాగభూషన్, డైరెక్టర్లు ఈశ్వరప్ప, వెంకట్, నాగేష్, కృష్ణప్ప, తిమ్మారెడ్డి, మల్లికార్జున, పాపన్న, నాగరాజు, కవితమ్మ, డి.ఎస్.కృష్ణప్ప, సత్యప్ప, రామచంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో గవర్నర్, శరణప్పహల్సే తదితరులు

'సార్వత్రిక విశ్వవిద్యాలయాల నిలయం'

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : భారతదేశంలో 18 సార్వత్రిక విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, ఇది గర్వించదగ్గ అంశమని గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ పేర్కొన్నారు. నేటి యుగం జ్ఞానంతో పాటు కౌశాల్యాల యుగంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు రోజుల పాటు జరుగుతున్న ఉప కులపతుల సదస్సు గురువారం ముగిసింది. సార్వత్రిక విశ్వవిద్యాలయాలు, దూర విద్య అంశంపై చర్చలు సాగాయి. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల దృష్టి స్పష్టంగా ఉండాలని, పాఠ్య ప్రణాళికలు రూపొందించేందుకు ఇంటర్న్‌షిప్‌ను బలపరచాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు గణేశన్ కణ్ణబీరన్, వి.శరణప్ప వి.హాల్సే తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత జీవితానికి ఆధ్యాత్మిక జ్ఞానం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ ఉన్నతమైన జీవితాన్ని గడిపేందుకు ఆధ్యాత్మిక జ్ఞానం సహకరిస్తుందని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం రాజయోగిని బీకే లలిత పేర్కొన్నారు. కృష్ణ టాకీస్ రోడ్డులోని విశ్వవిద్యాలయం శివప్రేరణ భవన్‌లో నిర్వహించిన బ్రహ్మా బాబా సంస్మరణ, ప్రపంచ శాంతి దినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. బాబా శాంతి సందేశాలు, ప్రజలపై చూపించిన ప్రేమను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. బ్రహ్మకుమారీలు చిన్నమ్మ, సుజాత, చిక్కలక్ష్మి, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ ఆటగాడు ఇలియాస్‌పాషా కన్నుమూత

బెంగళూరు (క్రీడలు): కర్ణాటక మాజీ అంతర్జాతయ ఫుట్‌బాల్ ఆటగాడు ఇలియాస్‌పాషా (61) గురువారం గుట్టహళ్లిలోని తన నివాసంలో మృతిచెందారు. థెన్‌రాజా మిల్ జట్టు తరపున ఫుట్‌బాల్ కెరియర్‌ను ప్రారంభించిన ఇలియాస్‌పాషా వైయ్యాలికావల్‌లోని వినాయక ఫుట్‌బాల్ క్లబ్ తరపున పాల్గొన్నాడు. భారత ఫుట్‌బాల్ జట్టు కెప్టెన్‌గా అంతర్జాతీయ పోటీల్లో భుటియాతో కలిసి పాల్గొన్నాడు. ఆసియా యూత్, నెహ్రూ కప్ వంటి ప్రతిష్టాత్మకమైన పోటీల్లో భారత జట్టు తరపున పాల్గొన్నాడు. ఈయన మృతి పట్ల కర్ణాటక ఫుట్‌బాల్, బెంగళూరు జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధికారులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, తదితరులు

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : దాసరహళ్లి నియోజకవర్గం మల్లసంద్ర వార్డులో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి దాసరహళ్లి ఎమ్మెల్యే ఎస్.మునిరాజు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యతగా చేపట్టాలని గుత్తేదారుడు మాధవరెడ్డి, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో భాజపా నాయకుడు శివకుమార్, మహిళలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై కొడవలితో దాడి

పావగడ: ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న వృద్ధ మహిళ జయమ్మ (65)పై మనుమడు కొడవలితో దాడిచేసిన సంఘటన తాలూకాలోని బొమ్మతనహళ్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. వరుసకు మనువడు అయిన కొండంపల్లి పవన్‌కుమార్ బేల్దారి పనికోసం హిందూపురం నుంచి వచ్చి ఇక్కడే ఉంటున్నారు. నిద్రిస్తున్న జయమ్మపై దాడి చేసి నగలు దోచుకోవడానికి ప్రయత్నించాడు. జయమ్మ గట్టిగా అరవడంతో పవన్‌కుమార్ అక్కడి నుంచి పరారయ్యాడు. గాయపడిన జయమ్మను పావగడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి సీఐ ఎం.ఆర్.సురేశ్ తన సిబ్బందితో చేరుకొని స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

ఊదా రంగులో మెరిసిన ఆరోగ్య సౌధ

జాతీయ ఆడబిడ్డల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఆరోగ్య సౌధ చుట్టూ ఊదా రంగు దీపాలను అమర్చారు. గురువారం రాత్రి ఆ దీపాలను వెలిగించడంతో ఆరోగ్య సౌధ ఊదా (గులాబీ వర్ణం) రంగులో మెరిసిపోయింది. ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు, ప్రధాన కార్యదర్శి హర్షగుప్త తదితరులు ఈ దీపాలను వెలిగించేందుకు మీట నొక్కారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు (శివాజీనగర)

బంగారుపేటలో ఘర్షణ

ముళబాగిలు, న్యూస్‌టుడే : కోలారు జిల్లా బంగారుపేట దర్గా మైదానంలో జరుగుతున్న ఉరుసు చూడ్డానికి వచ్చిన కొందరిపై ముగ్గురు యువకులు దాడిచేయడంతో బుధవారం సాయంత్రం పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఒక యువతిని ఆధార్ కార్డు చూపించమని ఆమెపై దాడి చేశారు. దీంతో ఇరు వర్గాల యువకులు గొడవపడ్డారు. ఈ వార్త పట్టణంలో దావానలంలా వ్యాపించింది వేలాది మంది గుమిగూడారు. హిందూ జాగరణ్ వేదిక, బజరంగదళ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. పరిస్థితి చేయిదాటిపోయే సమయానికి కేజీఎఫ్ ఎస్పీ శివాన్ష రాజ్‌పుత్, పోలీస్ అధికారులు అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు నూర్‌అహ్మద్, మహ్మద్ నైద్ సహ పది మందిని అరెస్టు చేశారు

ఆదిశక్తి దేవాలయం ప్రారంభం

వేదికపై రామలింగారెడ్డి, అమృత్‌రాజ్, తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు ప్రాధికార, పాలికెల అధికారులు, నౌకరుల క్షేమాభివృద్ధి సంఘం సహకారంతో జీబీఏ కేంద్ర కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఆదిశక్తి దేవాలయాన్ని గురువారం మంత్రి రామలింగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1983లో తాను పాలికె సభ్యుడిగా ఉన్నపుడు ఈ ఆలయం చిన్నగా ఉండేదని, జీబీఏ అధికారులు, నౌకరుల సంఘం రూ.2 కోట్లు విరాళంగా ఇవ్వడంతో ఆలయం జీర్ణోద్ధరణ పూర్తి అయినట్లు వెల్లడించారు. సంఘం అధ్యక్షుడు అమృత్‌రాజ్ మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనులు పూర్తి చేయించినట్లు వివరించారు. ఆగమశాస్త్ర పండితుడు భానుప్రకాశ్‌శర్మతో సహా నలభై మంది పండితుల నుంచి అష్టవారణ పూజ, నవగ్రహ శాంతిహోమం, శనేశ్వరుడి హోమం, దుర్గాదీప నమస్కారం తదితర పూజలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జయనగర గ్యారంటి పథకాల సమితి అధ్యక్షుడు ఎన్.నాగరాజు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రారంభ వైదికపై రాజ్‌కుమార్, తరుణ్ మెహతా, జమ్షెడ్ గోద్రెజ్ తదితరులు

ఇంటెక్స్ ఫార్మింగ్ ప్రదర్శన ప్రారంభం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : మిషన్ టూల్స్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి ఇంటెక్స్ పార్మింగ్ ప్రదర్శన ఉత్తమ వేదికగా ఉంటుందని ఎంజిన్ కాంపోనెంట్ డివిజన్ రాణె (మద్రాసు) లిమిటెడ్ అధ్యక్షుడు ఎస్.రాజ్‌కుమార్ తెలిపారు. తుమకూరు రహదారిలోని బెంగళూరు అంతర్జాతీయ ప్రదర్శనశాలలో భారతీయ మిషన్ టూల్ ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసిన ఇంటెక్స్ పార్మింగ్ తొమ్మిదో ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జీఎస్‌టీ తక్కువ కావడంతో ఆటోమొబైల్ రంగానికి డిమాండ్ పెరిగిందన్నారు. ఈరంగం పెరుగుదలకు అనుకూలమైందన్నారు. ఏథర్ ఎనర్జీ సహాయ సంస్థాపకుడు తరుణ్ మెహతా మాట్లాడుతూ పరిశోధన, అభివృద్ధి వల్ల దేశంలో ఉత్పాదన రంగం మరింత అభివృద్ధి పథంలో సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐఎంటీఎంఏ ఇంటెక్స్ ప్రదర్శన అధ్యక్షుడు జమ్షెడ్ గోద్రెజ్, మోహినీఖుల్కర్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

హాసన సభకు సన్నాహాలు

విఠల ఆలయంలో దేవేగౌడ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వైఫల్యాలను ఎండగడుతూ హాసనలో శనివారం (జనవరి 24) భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పార్టీ జాతీయ అధ్యక్షుడు హెచ్‌డీ దేవేగౌడ ప్రకటించారు. జనతాదళ్ (ఎస్)ను నెలకొల్పి పాతికేళ్లయిన నేపథ్యంలో కనీసం ఐదు లక్షల మంది కార్యకర్తలతో సభ నిర్వహించాలని తీర్మానించామని చెప్పారు. మహారాష్ట్ర సొల్లాపుర జిల్లా భీమా నది తీరంలోని పండరీపురంలో విఠల, రుక్మిణి మాత దర్శనం చేసుకున్నారు. పండరీపురలో చంద్రభాగ (భీమా) నదిలో పూజా విధి విధానాలను ఆయన నిర్వహించుకున్నారు. ఆలయం వెలుపల తనను కలుసుకున్న విలేకరులకు హాసన సమావేశం వివరాలను తెలిపారు.

కలబురగి సరడిగిలో రథసప్తమి వేడుకలు

శ్రీనివాసుడు

రాయచూరు : కర్ణాటక తిరుపతిగా భక్తులు కొలిచే కలబురగి తాలూకా సరడగి గ్రామంలోని శ్రీనివాసుడి దేవాలయంలో ఈ నెల 24 నుంచి 26 వరకు రథసప్తమి వేడుకలను నిర్వహిస్తారు. తొలి రోజు పూర్ణానందస్వామి ఆరాధన జరుగుతుంది. ఉదయం విగ్రహానికి అభిషేకం, గురువులకు పూజ నిర్వహిస్తారు. రథసప్తమిని పురస్కరించుకుని ఆదివారం రాఘవేంద్రస్వామికి అష్టోత్తర సేవ, విష్ణు సహస్రనామ పారాయణం, రథోత్సవం, హోమం, సాయంత్రం దీపోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరి రోజు పల్లకీసేవ, మధ్యాహ్నం భరతనాట్య ప్రదర్శన, మధ్యాహ్నం సత్యనారాయణ పూజ, దాసవాణి కార్యక్రమాలు కొనసాగుతాయి. భక్తులు వైకుంఠవాసుడి కృపకు పాత్రులు కావాలని ఆలయ సమితి అధ్యక్షుడు ప్రాణేశ్ కులకర్ణి, ఉపాధ్యక్షుడు వినయజోషి, కార్యదర్శి ప్రవీణ్ పూజారి, కోశాధికారి ప్రహ్లాద కులకర్ణి విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యేను బెదిరించిన ఇసుక మాఫియా

విలేకరులతో మాట్లాడుతున్న విరూపాక్షి

రాయచూరు, న్యూస్‌టుడే: 'దేవదుర్గ ఎమ్మెల్యే కరెమ్మ నాయక్‌ను ఇటీవల ఇసుక మాఫియా బెదిరించింది. ఎమ్మెల్యేను భయపెట్టిన ఇసుకాసురులను వెంటనే బంధించాలి. అలా జరగని పక్షంలో రాయచూరు ఉత్సవ్ జరిగే మూడు రోజులు నల్లజెండాలతో నిరసన తెలుపుతామని' దళ్ (ఎస్) జిల్లా అధ్యక్షుడు విరూపాక్షి స్పష్టం చేశారు. ఆయన గురువారం పత్రికా భవన్‌లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. మాఫియాకు కొందరు పోలీసులు సహకరిస్తున్నందునే దేవదుర్గ తాలూకా కృష్ణానదిలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి లారీ, టిప్పర్, ట్రాక్టర్ నుంచి వసూలు చేస్తున్న లంచాలను కింద నుంచి పై వరకు పంచుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్యేకు హెచ్చరిక చేయటాన్ని గమనిస్తే అక్రమార్కులకు ఏ మాత్రం పోలీసుల భయం లేదని అవగతమవుతోందన్నారు. ఇసుకాసురులు గతంలో జిల్లాలోని మాన్వి తాలూకాలో ఒక విలేజీ అకౌంటెంట్‌ను బలి తీసుకున్నారని, కానిస్టేబుల్‌పై వాహనాన్ని నడిపి హత్య చేసేందుకు ప్రయత్నించారని గుర్తు చేశారు. నిజంగా పోలీసులు అనుకుంటే ఒక రోజులోనే మాఫియా కార్యకలాపాలను అడ్డుకోవచ్చన్నారు. కరెమ్మ కుమారుడు నియమాలను ఉల్లంఘించి రవాణా చేస్తుంటే చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో దళపతులు సణ్ణ నరసింహానాయక్, నాగరాజ నాయక్, రామకృష్ణ, నరసప్ప ఆశాపూరు, అమరేశ్ పాటిల్, విజయకుమార్, రాజు సంగటి పాల్గొన్నారు.

ప్రసంగం.. ప్రకోపం

● సౌధ వాకిట రాజ్యాంగ సంకటం ● తొలిరోజే వివాదాల సభాపర్వం

విలేకరులతో మాట్లాడుతున్న సిద్ధరామయ్య

సభ్యులకు నమస్కరిస్తున్న గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్

సిద్ధరామయ్య నుంచి పుష్పగుచ్ఛం అందుకుంటున్న గహ్లోత్

ఈనాడు, బెంగళూరు : ఊహించినట్లే విధాన సభ సమావేశాల్లో తొలిరోజున వివాదాలు రాజ్యమేలాయి. ఈ సమావేశాల నిర్వహణపైనే ఆక్షేపణ వ్యక్తం చేసిన విపక్షం.. ప్రసంగంలో సవరణలు అనివార్యమన్న గవర్నర్ సభలో ఎలా వ్యవహరిస్తారన్న ఆసక్తి నడుమ గురువారం సమావేశాలు ప్రారంభమయ్యాయి. రారనుకున్న గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ సభకు రానే వచ్చారు. చదవరనుకున్న ప్రసంగాన్ని మొదలుపెట్టారు. సభలో ఉన్న ఆ కాసేపు రాష్ట్ర విధానసభ చరిత్రలో నిలిచిపోయే ఘట్టానికి తెరలేపి చకచకా వెళ్లిపోయారు. మొక్కుబడిగా సంతాప తీర్మానాన్ని ముగించిన స్పీకర్ సభను వాయిదా వేసినా.. నేటి నుంచే అసలైన నాటకీయత మొదలు కానుంది.

గవర్నర్ ప్రసంగం

'ముఖ్యమంత్రి, విపక్ష నేత, మంత్రివర్గ సభ్యులు, ఉభయసభల స్పీకర్లు, సభ్యులకు నమస్కారాలు (కన్నడంలో). రాష్ట్ర విధానసభ ఉభయ సభల సభ్యులందరికీ స్వాగతం. మరోసారి విధానసభను ఉద్దేశించి ప్రసంగించటం హర్షదాయకం. నా ప్రభుత్వం ఆర్థిక, సామాజిక, భౌతిక ప్రగతిని ద్విగుణీకృతం చేసేందుకు కట్టుబడి ఉంది. జైహింద్.. జై కర్ణాటక

గురువారం సభ లోపల, బయటా అధికార, విపక్ష నేతల మాటల తూటాలు రానున్న రోజుల్లో సమావేశాలు ఎలాంటి అలజడి సృష్టించనున్నాయో సంకేతాలిచ్చేశాయి.

తీరు వ్యూహాత్మకం..

గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ బుధవారమే తన వద్దకు వచ్చిన ప్రసంగంపై అభ్యంతరం చెప్పిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వాన్ని నేరుగా విమర్శించే అంశాలను తొలగించాలని(ప్రసంగ ప్రతుల్లోని 11వ పేరా ప్రకారం) సూచించారు. కానీ ప్రభుత్వం ప్రసంగాన్ని సవరించేందుకు ఇష్టపడలేదు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించిన శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్‌కే పాటిల్ యథాతథ ప్రసంగాన్ని గవర్నర్‌కు పంపారు. ఇదే సమయంలో గవర్నర్ తీరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆయన గురువారం విధాన సౌధకు చేరుకోవటంతో సభ సవ్యంగా సాగుతుందనే భావించారు. సభలో ప్రవేశించిన తర్వాత అసలైన నాటకీయత ప్రారంభమైంది. స్పీకర్ పీఠానికి చేరుకున్న గవర్నర్ ప్రసంగాన్ని ప్రారంభించేందుకు సిద్ధమై.. ముఖ్యమంత్రి, ఉభయసభల స్పీకర్లు, విపక్ష నేత, ఇతర సభ్యులను స్వాగతించిన తర్వాత తన ప్రభుత్వం పనితీరును ఒక్క మాటలో చెప్పి వాకౌట్ చేశారు. మంత్రివర్గాన్ని, ఉభయసభలను రాజ్యాంగబద్ధంగా పర్యవేక్షించే హోదాలో ఉన్న ఆయన.. సభకు గైర్హాజరు కాకుండా రావటం, వచ్చినా తన వ్యక్తిగత అభిప్రాయాలకు భంగం కలగకుండా చదవకూడదనుకున్న అంశాలను చదవకుండా తరలి వెళ్లటం వ్యూహ చతురతకు నిదర్శనం.

అందరికీ భిన్నంగా

ప్రసంగాన్ని కుదించి చదివిన గవర్నర్లలో థావర్‌చంద్ గెహ్లోత్ ఒక్కరే కాదు గతంలో 2012లో యడియూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గవర్నర్ హెచ్.ఆర్.భరద్వాజ్ ఉభయ సభల ప్రసంగాన్ని రెండు నిమిషాలకే పరిమితం చేసి అంతా చదివినట్లు భావించాలని చెప్పారు. అంతకు ముందు 1997లో జేహెచ్ పటేల్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గవర్నర్ ఖుర్షీద్ ఆలం ఖాన్ ఇలానే.. ప్రసంగం తొలి పేరా, చివరి పేరాను చదివి అంతా చదివినట్లు ప్రకటించారు. ఇక పొరుగు రాష్ట్రాల విషయానికొస్తే ఇటీవల తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి అక్కడి ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగంలో ఇష్టం లేని పదాలు(ద్రావిడ మాదిరి), అంబేడ్కర్, పెరియార్ పేర్లను చదవకపోవటం, తాజాగా అసలు ప్రసంగాన్నే చదవకుండా బయటకు వెళ్లారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కేవలం 1-2 నిమిషాల్లోనే ఇటీవల తన ప్రసంగాన్ని ముగించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ధర్మవీర 1969లో అప్పటి ప్రభుత్వం కేంద్రాన్ని విమర్శించే పదాలను చదవకుండా ప్రసంగాన్ని ముగించారు. థావర్‌చంద్ గహ్లోత్ తన ప్రసంగాన్ని మొత్తం చదివినట్లు ప్రకటించకుండా తెచ్చుకున్న ప్రతిలోని ఓ పేరాను మాత్రమే చదివి వెళ్లటంతో ఈ ప్రసంగం సభలో ప్రవేశపెట్టినట్టా? లేదా? అన్నదే సందిగ్ధత. చివరకు విధాన సభ స్పీకర్.. ఈ ప్రసంగాన్ని సభలో ప్రవేశపెట్టారు.

విమానాశ్రయ పనుల వీక్షణ

నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న నితీశ్

రాయచూరు: విమానాశ్రయ నిర్మాణం పనుల్లో వేగాన్ని పెంచి, సకాలంలో పూర్తి చేయించాలని జిల్లా పాలనాధికారి నితీశ్ సంబంధిత అధికారులకు నిర్దేశించారు. ఆయన బుధవారం సాయంత్రం రాయచూరు విభాగ సహాయ కమిషనర్ పంపణ్ణ సజ్జన్, తహసీల్దార్ సురేశ్‌వర్మ, ప్రజాపనుల శాఖ ఇంజినీర్ మహేశ్‌తో కలిసి నగర సమీపంలోని యరమరాస్‌కు దగ్గర్లో జరుగుతున్న ఎయిర్‌పోర్టు పనులను వీక్షించారు. తొలుత నిర్మాణంలోని రన్‌వే పరిశీలించారు. 1.7 కిలోమీటర్ల పొడవు రన్‌వేను నిర్మించాలని.. ఇంత వరకూ 800 మీటర్లు పూర్తయ్యిందని, ప్యాసింజర్ టర్మినల్‌కు సంబంధించి కాలమ్, పైకప్పు వేసినట్లు అధికారి వివరించారు. ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ బిల్డింగ్ 1, బిల్డింగ్ 2 కట్టడాలకు ప్లాస్టింగ్ చేస్తున్నారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ బిల్డింగ్ స్లాబ్ వేశామని, ప్రహరీ పనులు ప్రగతి దశలో ఉన్నాయని వెల్లడించారు. 12 సెక్యూరిటీ వాచ్ టవర్లను కట్టాల్సి ఉండగా..వీటిలో ఆరింటిలో అభివృద్ధి జరుగుతోందని, అంతర్గత రహదారుల పనులు ప్రగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు.

రైల్వే పనులను వేగవంతం చేయండి

రైల్వే అధికారులతో ఎంపీ కుమార్‌నాయక్

మాన్వి, న్యూస్‌టుడే : గిణగేరా-రాయచూరు రైల్వే పనులను వేగవంతం చేయాలని రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్ కోరారు. ఆయన హుబ్బళ్లిలో నైరుతి రైల్వే ప్రతినిధి ముకుల్ సరన్ (ఐఆర్‌టీఎస్), ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై పనులపై చర్చించారు. మాన్వి తాలూకాలోని కురిడిని క్రాసింగ్ స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని, రాయచూరు తాలూకా మమదాపూర్‌ను గ్రేటర్ రాయచూరు స్టేషన్ చేయాలని సూచించారు. గూడ్స్ సైడింగ్, వై.జంక్షన్ ద్వారా రాయచూరుకు రైల్వే బైపాస్ చేయాలని విజ్ఞప్తి చేశారు. గిణిగేరా రాయచూరు రైలు మార్గం విషయమై చర్చించినట్లు ఎంపీ తెలిపారు. సమావేశంలో రైల్వే అధికారులు సత్యప్రకాశ్‌శాస్త్రి, బి.ప్రశాంత్‌కుమార్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దల సభలో ప్రముఖులకు నివాళులు..

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : విధానపరిషత్ సమావేశాలు గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి. తొలుత.. ఇటీవల మృతి చెందిన మాజీ మంత్రి భీమణ్ణ ఖండ్రే, పర్యావరణ శాస్త్రజ్ఞుడు ఆచార్య మాధవ గాడ్గిల్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణ్ తదితరులకు నివాళులర్పించింది. సంబంధిత సంతాప తీర్మానాన్ని సభాధ్యక్షుడు బసవరాజ హొరట్టి సభలో ప్రవేశపెట్టి ప్రసంగించారు. స్థానిక సంస్థల పాలనా బాధ్యతల నుంచి మంత్రి స్థాయి వరకు భీమణ్ణ ఖండ్రే ఎదిగిన తీరు వివరించారు. సామాజిక న్యాయ సాధనకు ఆయన నిరంతరం పోరాడారని నివాళులర్పించారు. వీరశైవ లింగాయత సమాజాభివృద్ధికి కడవరకు శ్రమించారని గుర్తు చేశారు. పడమటి కనుమల సంరక్షణ కోసం ఆచార్య మాధవ గాడ్గిల్ జీవితాన్ని ధారపోసినట్లు నివాళులర్పించారు. ఈ తీర్మానంపై ప్రతిపక్ష నేత చలవాది నారాయణస్వామి, సభానాయకుడు- మంత్రి బోసురాజు తదితరులు మాట్లాడారు. సభ్యులు రెండు నిమిషాల మౌనం అనంతరం సభ వాయిదా వేశారు.

ఉద్యోగాల భర్తీకి సంతకాల అభియాన్

సంతకం చేస్తున్న యువకుడు

రాయచూరు, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని 'ఏఐడీవైవో' సంతకాల సేకరణ అభియాన్ చేపట్టింది. జిల్లా కార్యదర్శి వినోదకుమార్ నాయకత్వంలో సభ్యులు శివప్ప, సుదీప్, మంజునాథ్, సణ్ణ బసవ, నరేష్ గురువారం స్థానిక కేంద్ర గ్రంథాలయం ఆవరణలో యువతతో సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రం పరిధిలోని 78 శాఖల్లో 9.79 లక్షలు, కర్ణాటకలోని 43 శాఖల వ్యాప్తిలో 2.85 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. చాలా ఏళ్లుగా భర్తీ చేయనందున ఉద్యోగ వయో పరిమితిని ఐదేళ్లకు పెంచాలని, పరీక్ష రుసుం రద్దు చేయాలని, పరీక్ష రాసే అభ్యర్థులకు ఉచిత రవాణా వ్యవస్థ కల్పించాలని కోరారు. చిత్రకళ, సంగీత, వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువరించాలని ఒత్తిడి తెచ్చారు. నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, నిర్ణీత వ్యవధిలో ఫలితాలు వెల్లడించాలని, ఎంపికైన అభ్యర్థులతో ముఖాముఖి నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

పొలాలకు రహదారి ఏర్పాటు చేయాలి

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని కొట్నేకల్ గ్రామంలో పేద వ్యవసాయ కార్మికులకు స్థలాలను పంపిణీ చేశారని, పొలాలకు దారి లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం ఆరోపించింది. వాల్మీకి అభివృద్ధి మండళి నిగమం భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అధికారులు స్పందించి పేదలు పొలాలకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు హనుమేశ్ నాయక్, దాహుద్, వెంకటేశ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మఠాధిపతికి యువతి బెదిరింపులు?

బెంగళూరు (రాజాజీనగర: ఒక ప్రముఖ మఠానికి చెందిన మఠాధిపతిని నగదు కోసం బెదిరించిన ఆరోపణలపై చిక్కమగళూరుకు చెందిన స్ఫూర్తి అనే యువతిని సీసీబీ పోలీసులు అరెస్టు చేశారు. ఐదు నెలల కిందదట స్వామీజీకి ఫోన్ చేసి తాను విద్యార్థినిని అని పరిచయం చేసుకుంది. కొద్ది రోజులు ఆయనతో వీడియోకాల్స్ చేసింది. తనకు రూ.కోటి ఇవ్వకపోతే వీడియోలను సామాజిక మాధ్యమంలో ఉంచుతానని బెదిరించి, రూ.4.5 లక్షలు తీసుకుంది.

భార్యకు నరకం చూపి.. దారుణహత్య

బెళగావి, న్యూస్‌టుడే : భార్యను వివస్త్రగా చేసి, కరెంటు షాక్ కొట్టించి, హత్య చేసిన అవినాశ్ (36) అనే వ్యక్తిని ఖానాపుర గ్రామీణ ఠాణా పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కిరణతో అతనికి 12 ఏళ్ల కిందట వివాహమైంది. కొద్ది రోజుల నుంచి భార్య ప్రవర్తనను అనుమానిస్తూ వచ్చాడు. అడవి అంచున ఉన్న కాపోలి గ్రామంలో అవినాశ్ చిన్న కిరాణా దుకాణాన్ని నిర్వహించేవాడు. దుకాణానికి వస్తున్న వారిలో కొందరితో తన భార్య సన్నిహితంగా ఉంటోందని అనుమానించేవాడు. బుధవారం రాత్రి ఆమెపై పప్పు గుత్తితో దాడి చేశాడు. కిందపడిన ఆమెను వివస్త్రగా చేసి కరెంటు షాక్ కొట్టించి హత్య చేశాడు. హంతకుడ్ని అరెస్టు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


సింధనూరులో బాల రామునికి పూజలు చేస్తున్న కార్యకర్తలు

సింధనూరు: అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ జరిగి రెండేళ్లు పూర్తయినా దీని వెనుక 500 ఏళ్ల పోరాటం దాగి ఉంది. ఆ పోరాటం ఫలితమే ఈ పుణ్య కార్యానికి నాంది పలికినట్లయిందని మాజీ ఎంపీ కె. విరుపాక్షప్ప పేర్కొన్నారు. స్థానిక ప్రయాణ ప్రాంగణం ఎదురుగా ఉన్న మైదానంలో శ్రీఛత్రపతి శివాజీ మహరాజ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అయోధ్య రామ మందిరం రెండో ఏడాది వార్షికోత్సవాన్ని ఘనంగా ఆచరించారు. వేద పండితులతో బాల రాముడికి పూజలు చేయించారు. అనంతరం రామ ప్రసాదం పేరిట పెద్దఎత్తున అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కేవీ మాట్లాడుతూ..అయోధ్య రామ మందిరం సాధించడం వెనుక ఎంతో మంది కర సేవకుల ప్రాణత్యాగం ఉందన్నారు. నేడు మనం అయోధ్య వెళ్లి బాల రామున్ని దర్శనం చేసుకోవడం ఆ వీరుల త్యాగ ఫలితం..వారికి ధన్యవాదాలు అని అన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు విశ్వనాథ్ చౌదరి, ఉమేశ్‌రావు, శశిధర్, మహావీర్ జైన్, దేవరాజ్ పాటిల్, కిశోర్, నాగేశ్ పవార్, జగదీశ్, గిరీశ్,ర రవికుమార్ పాల్గొన్నారు.

తహసీల్దారు ఎదుటే ఆత్మహత్యాయత్నం

హాసన : తహసీల్దారు శ్రీధర్ కంకనవాడి తనను వేధిస్తున్నారని ఆరోపిస్తూ తన్వీర్‌అహ్మద్ అనే శిరస్తేదారు ఆత్మహత్యకు ప్రయత్నించారు. బేలూరు తాలూకా కార్యాలయం వెలుపల నిద్రమాత్రలు పెద్ద మోతాదులో మింగిన అతన్ని స్థానికులతో కలిసి, సిబ్బంది చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. బాధితునికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. తహసీల్దారు నిత్యం తనను లక్ష్యంగా చేసుకుని అనుచితంగా వ్యవహరిస్తున్నారని, పని ఒత్తిడి ఎక్కువ పెడుతున్నారని ఆరోపిస్తూ కార్యాలయం బయటకు వచ్చి నిద్రమాత్రలు తీసుకున్నాడు. తన్వీర్ ఫిర్యాదుతో బేలూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

భూమి మంజూరులో జాప్యం తగదు

పాత్రికేయులకు వివరిస్తున్న విజయరాణి, హనుమంతప్ప

రాయచూరు, న్యూస్‌టుడే : భూసంబంధ పథకంలో పేద రైతులకు భూమిని మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని మహిళా మహాశక్తి సబలీకరణ సంఘటన రాష్ట్రాధ్యక్షురాలు విజయరాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె గురువారం పత్రికా భవన్‌లో దళిత, మహిళా పర సంఘటనల ఒక్కూట జిల్లా సంచాలకుడు హనుమంతప్పతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికైనా స్పందించి వారం రోజుల్లో దరఖాస్తులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ హెచ్చరికలను పట్టించుకోకపోతే ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. మంజూరు కోసం దరఖాస్తుదారులు వివిధ కార్పొరేషన్ల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా అధికారులు కరుణించకపోవం బాధాకరమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 2023 అక్టోబరు 4న దేవదుర్గకు విచ్చేసినప్పుడు ఆలస్యంపై ఫిర్యాదు చేశామన్నారు. జిల్లా పాలనాధికారి అధ్యక్షతన సమితిని నియమించి భూమిని మంజూరు చేయాలని సీఎం ఆదేశించి రెండేళ్లు దాటినా అతీగతీ లేదని వాపోయారు. సమావేశంలో ప్రతినిధులు కరియప్ప, హనుమేశ్, తిమ్మప్ప, వెంకటేష్ పాల్గొన్నారు.

యశస్విని పథకం.. ఆరోగ్య కవచం

రాయచూరు, న్యూస్‌టుడే : కర్ణాటక సహకార శాఖ అమలు చేస్తున్న యశస్విని ఆరోగ్య బీమా పథకంలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో నవీకరణ నమోదు ప్రక్రియ మొదలైంది. నమోదు కార్యక్రమం మార్చి 31 వరకు కొనసాగుతుంది. గ్రామీణ రైతులు, సహకార సంఘాల సభ్యుల ఆరోగ్య రక్షణ కోసం 2003న జూన్ 1న అప్పటి సీఎం ఎస్.ఎం.కృష్ణ ..యశస్విని ప్రవేశపెట్టారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ పత్తిన, గ్రామీణ సహకార సంఘాలు, స్వ సహాయ గుంపుల, పీఎల్ బ్యాంకులు, పాల ఉత్పాదన సహకార సంఘాల్లో సభ్యులైన వారు అర్హులు. కుటుంబంలో నలుగురు ఉంటే ఏడాదికి మొత్తం రూ.500 చెల్లించాలి. ఎక్కువ మంది ఉంటే ఒక్కో సభ్యుడికి రూ.100 అదనంగా చెల్లించాలి. దళితులు, గిరిజనులకు ఎస్‌సీఎస్పీ, టీఎస్పీ యోజనల్లో నగదును ప్రభుత్వం భరిస్తుంది. నగర, పట్టణ వాసులు నలుగురికి రూ.వెయ్యి, అదనంగా సభ్యులను చేర్చాలంటే ఒక్కొరికి రూ.200 చెల్లించాలి. పథకంలో తల్లి చేరి ఉంటే పుట్టిన శిశువుకు వర్తిస్తుంది. ఏడాది తర్వాత బిడ్డకు సభ్యత్వం తీసుకోవాలి. నవీకరణ చేసే వారు యశస్విని పాత కార్డును తీసుకెళ్లాలి. ఆధార్ కార్డులను దగ్గర ఉంచుకోవాలి. కొత్తగా చేరాలంటే ముందుగా సంఘంలో చేరాలి. పథకం లబ్ధి పొందాలంటే మూడు మాసాలు వేచి ఉండాలి. కర్ణాటక ఆధార్ కార్డు కల్గి ఉంటేనే సభ్యతానికి అర్హులు. ప్రభుత్వ, ప్రైవేటు బీమా పథకంలో చేరిన వారు, పన్నులు చెల్లించే వారు మినహా ఎవరైనా తీసుకోవచ్చు. ప్రైవేటు ఉద్యోగులు చేరవచ్చు. ఈ యోజన మధ్యలో ఆగిపోయింది. 2022లో బొమ్మై సర్కార్ పునరుద్ధరించింది.

రూ.5 లక్షల బీమా

కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా యశస్విని నెట్‌వర్క్ పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం పొందవచ్చు. సుమారు 1650 రోగాలకు చికిత్స అందిస్తారు. 478 ఐసీయూ చికిత్సలు ఉన్నాయి. అదనపు సమాచారం కోసం జిల్లాలోని ఏడు తాలూకాల సహకార శాఖలు, సహకార సంఘాల కార్యాలయాలను సంప్రదించాలని జిల్లా సహకార సంఘాల సబ్ రిజిస్ట్రార్ సూచించారు.

కొరియా మహిళపై అనుచిత ప్రవర్తన

బెంగళూరు (గ్రామీణం) : కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దక్షిణ కొరియాకు చెందిన పర్యాటకురాలు కిమ్ సంగ్ క్యుంగ్‌తో అనుచితంగా ప్రవర్తించిన భద్రత సిబ్బంది అఫాన్ అహ్మద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తనిఖీల సమయంలో మీ బ్యాగ్ నుంచి చప్పుడు వస్తున్నట్లు చెప్పి అతను మరుగుదొడ్డి వద్దకు తీసుకువెళ్లి అనుచితంగా ప్రవర్తించాడు. ఆమె కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి వచ్చేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతన్ని అదుపులోనికి తీసుకున్నారు. విచారణలో అతను తప్పు చేసినట్లు తేలడంతో విధుల నుంచి తప్పిస్తున్నామని విమానాశ్రయం అధికారులు ప్రకటించారు. ఘటన వివరాలను బాధితురాలు విలేకరుల ముందుకు వచ్చి స్వయంగా చెప్పారు. ఫిర్యాదుకు భద్రత, పోలీసు సిబ్బంది వేగంగా స్పందించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.

చంద్రు మైలార్‌కు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్ష పదవి

చంద్రుమైలార్‌ను అభినందిస్తున్న జేడీఎస్ నాయకులు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు జేడీఎస్ నాయకుడు, సిట్టింగ్ కౌన్సిలర్ చంద్రు మైలార్‌కు కేఎస్‌సీఏ (కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్) రాయచూరు జోన్ అధ్యక్ష పదవి దక్కింది. ఈ మేరకు కేఎస్‌సీఏ నుంచి ఆయనకు గురువారం అభినందన పత్రం అందింది. ఈయన ఈ పదవిలో మూడేళ్ల పాటు సేవలందిస్తారు. ఇంతకాలం రాయచూరు జోన్ క్రికెట్ సంఘానికి రాయచూరు వారే అధ్యక్షులు అవుతుండేవారు. ఈసారి రాష్ట్ర క్రికెట్ సంఘం చంద్రు సేవలను గుర్తించి ఈయనకే పట్టం కట్టింది. ఇంత కాలం చంద్రు మైలార్ జిల్లా సంఘం సభ్యునిగా ఉంటూ..వివిధ వయసులు గల యువ క్రికెటర్ల ఎంపికల్లో కీలక పాత్ర పోషించేవారు. ఎంపికలు కూడా కేవలం ఒకేచోట జరగకుండా రాయచూరు జోన్ పరిధిలోని అన్ని జిల్లాల్లో జరిగేలా ప్రయత్నం చేసేవారు. కేఎస్‌సీఏ రాయచూరు జోన్ అధ్యక్ష పదవి దక్కిన సందర్భంగా చంద్రును స్థానిక జేడీఎస్ నాయకులు అభినందించారు.

లెక్కాధికారిపై చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న బసవరాజ్

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని బ్యాగవాట్ గ్రామం పంచాయతీలో గ్రామలెక్కాధికారిగా విధులు నిర్వహిస్తున్న చిదానందపై చర్యలు తీసుకోవాలని కర్ణాటక రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. సంఘం జిల్లాధ్యక్షుడు కె.వై.బసవరాజ్ సభ్యులతో కలిసి స్థానిక పత్రికా భవనంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు 5 ఏళ్లకు మించి ఒకే చోట పనిచేయరాదన్న నిబంధన ఉన్నప్పటికీ ఇక్కడి గ్రామ లెక్కాధికారికి మాత్రం ఆ నిబంధన వర్తించదా అని నిలదీశారు. 25 ఏళ్లుగా ఇదే పంచాయతీలో ఆయన విధులు నిర్వహిస్తూ స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కై నియంత మాదరి వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు వీరేశ్‌నాయక్, హొళెయప్ప, ఉరుకుందనాయక్, శివప్ప, చంద్రు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా న్యాయవాదుల ఇండోర్ క్రీడలు

చదరంగం ఆడి న్యాయవాదుల క్రీడల్ని ప్రారంభించిన న్యాయమూర్తులు

సింధనూరు, న్యూస్‌టుడే: ఎప్పుడూ కక్షిదారులు.. కేసులూ.. వాదనలేనా..! అనుకున్నారో ఏమో స్థానిక బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులు గురువారం ఉన్నపళంగా క్రీడల్లోకి దిగారు. అందరూ ఉల్లాసంగా ఆటల్లో పాల్గొన్నారు. వీరి ఆనందంలో న్యాయమూర్తులు కూడా పాలుపంచుకుని ఆటలకు మరింత వన్నె తెచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో చదరంగం, క్యారమ్స్ వంటి ఇండోర్ ఆటల పోటీల్ని ఏర్పాటు చేసినట్లు స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమనగౌడ తెలిపారు. ఆటల్ని స్థానిక న్యాయమూర్తులు జకాతి, రూపా చెస్ ఆడటం ద్వారా ప్రారంభించారు. బార్ మాజీ అధ్యక్షులు రామనగౌడ, ఎం.అమరేగౌడ తదితరులంతా కార్యక్రమంలో పాల్గొన్నారు.

అగ్గికి వాహనాలు బుగ్గి

బెంగళూరు (కృష్ణరాజపురం) :కేఆర్‌పురంలోని ప్రవీణ్ మోటార్స్ బజాజ్ షోరూమ్‌లో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదంలో 200కు పైగా బైకులు, పీఠోపకరణాలు, కంప్యూటర్ పరికరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకుని అగ్నిమాపకదళ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. కాలిపోయిన వాటిలో కొత్త బైకులతో పాటు, సర్వీసింగ్‌కు వచ్చిన వాహనాలు కూడా ఉన్నాయని కేఆర్‌పురం ఠాణా పోలీసులు గుర్తించారు.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

రాయచూరు: 'జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందుకు పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా పని చేస్తోంది. అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని, వీరికి పరోక్షంగా మద్దతు ఇచ్చే పోలీసులను ఉపేక్షించమని' బళ్లారి వలయ ఐజీపీ పి.ఎస్.హర్షా స్పష్టం చేశారు. ఆయన గురువారం ఎస్పీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఇసుక రవాణాకు సంబంధించి కొందరు దేవదుర్గ ఎమ్మెల్యే కరెమ్మ నాయక్‌ను బెదిరించిన విషయమై కేసు నమోదైందని, నిందితులకు ఇది వరకే నోటీసు ఇచ్చారని తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేయాలని సర్కారుకు ప్రతిపాదనలు పంపామని ఐజీపీ వెల్లడించారు. విధుల్లోని పోలీసులను బెదరించినా, దాడి చేసేందుకు ప్రయత్నించినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సైబర్ క్రైమ్ విభాగం అధికారులు శక్తి మీరి శ్రమిస్తున్నారని కితాబిచ్చారు. సైబర్ నేరాలను నిలువరించేందుకు ఆధునిక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. నేరగాళ్ల మాయలో పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలను చైతన్య పరుస్తున్నామని వివరించారు.

దొరికితే.. లైసెన్సు రద్దు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ఇకపై ఏకముఖ సంచార మార్గంలో వెళుతూ దొరికితే డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేస్తామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. వన్‌వే డ్రైవింగ్‌తో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు గుర్తించారు. వన్‌వేలో డ్రైవింగ్, మోటారు వాహన చట్టాలను ఉల్లంఘించడం ద్వారా ఎదురయ్యే సమస్యలను వివరిస్తూ కామాక్షిపాళ్య ట్రాఫిక్ ఠాణా పోలీసులు ఒక జాగృతి వీడియోను రూపొందించి, సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

22-01-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1604.16	1620.28
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	513	11,243
నీటి నిల్వ (టి.ఎం.సి)	27.392	63.117

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

(c) eenadu

ఈనాడు ఒడిశా

శుక్రవారం జనవరి 23, 2026 5

పొగాకు ఉత్పత్తుల నిషేధం

దుకాణాల్లో కనిపించే హానికారక ఉత్పత్తులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పొగాకు, నికోటిన్ సామగ్రి, పాన్, గుట్కా, ఖైనీ ఉత్పత్తుల ప్యాకింగ్ ఎగుమతులు నిషేధించింది. కేన్సర్, గుండె, దంత వ్యాధులకు కారణమవుతున్న పాన్, గుట్కాలను రాష్ట్ర ప్రభుత్వం 2013 లోనే నిషేధించింది. అమలుపై చిత్తశుద్ధి చూపలేదు. దీంతో ప్యాకింగులు మార్చిన విక్రయ సంస్థలు రకరకాల హానికారక సామగ్రి విక్రయిస్తున్నాయి. రాష్ట్రంలో 42 శాతం మంది పాన్, గుట్కా, నస (పొడుము), ఖైనీ, తంబాకు వాడుతున్నారు. ప్రజారోగ్యానికి హానికరంగా నిలుస్తున్న ఈ సామగ్రిని నిషేధించాలని సుప్రీంకోర్టు ఇటీవల అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆరోగ్యశాఖ యంత్రాంగం రాష్ట్రంలో ఉత్పత్తి, విక్రయాలు, దిగుమతులు, ఎగుమతులపై నిషేధం విధిస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఈసారైనా ఇది సక్రమంగా అమలవుతుందా? అన్నది వేచి చూడాలి.

నాలుగో స్థానం.. ఆసక్తికరం

- రాజ్యసభలో ఖాళీ అవుతున్న నాలుగు స్థానాలు
- రిటర్నింగ్ అధికారిని నియమించాలని ఆదేశం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాజ్యసభలో రాష్ట్రానికి సంబంధించి నాలుగు స్థానాలు ఏప్రిల్ 2న ఖాళీ అవుతున్నాయి. 10 రాష్ట్రాల్లో 37 సీట్లకు త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. రిటర్నింగ్ అధికారి నియామకం, బ్యాలెట్ బాక్సులు, ఇతర వివరాలు వెంటనే పంపించాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (ఎస్ఈసీ)కి లేఖ రాసింది.

మమతా మొహంత

సుజిత్‌కుమార్

పదవీ కాలం ముగియనున్న సభ్యులు

భాజపాకు చెందిన మమతామొహంత, సుజిత్‌కుమార్, బిజద ఎంపీలు మున్నాఖాన్, నిరంజన్ బిశి ఆరేళ్ల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగుస్తుంది.

క్రాస్ ఓటింగ్‌కు అవకాశం

శాసనసభలో సంఖ్యాబలం ప్రకారం... భాజపాకు రెండు స్థానాలు, బిజదకు ఒక సీటు ఖాయం కాగా నాలుగోస్థానం సాధించడానికి అవసరమైన సంఖ్యాబలం ఎవరికీ లేదు. భాజపా, బిజదల మధ్య ఇదివరకు అంతర్గత ఒప్పందం ఉండేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ రెండు పార్టీలు ఏకమై అభ్యర్థిని బరిలోకి దించే అవకాశం లేదు. బిజదలో ఇంటిపోరు తీవ్ర రూపం దాల్చింది. పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్న కారణంతో బిజద అధినేత నవీన్ పట్నాయక్ తమ ఎమ్మెల్యేలు సనాతన్ మహాంకుడో, అరవింద మహాపాత్రలను సస్పెండు చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితిలో రాజ్యసభ ఎన్నికల్లో నాలుగో స్థానం ఎవర్ని వరిస్తుందన్న ఉత్కంఠ అందరిలో ఉంది. క్రాస్ ఓటింగ్ కచ్చితంగా జరుగుతుందని పరిశీలకులంటున్నారు. లోపాయికారీ బేరసారాలు తథ్యమంటున్నారు.

మున్నాఖాన్

నిరంజన్ బిశి

అసెంబ్లీలో సంఖ్యాబలాలు: ● రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాలు: **147** ● భాజపా సభ్యులు: **79** మంది ● బిజద బలం: **48** ● కాంగ్రెస్ ఎమ్మెల్యేలు: **14** మంది ● సస్పెండైన బిజద సభ్యులు: **ఇద్దరు** ● సీపీఎం సభ్యుడు: **ఒకరు** ● ఇండిపెండెంట్లు: **ముగ్గురు**

ఫిబ్రవరి 2న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాక

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 2న అయిదు రోజుల పర్యటనకు రాష్ట్రానికి వస్తున్నారు. గురువారం అధికార వర్గాలు తెలిపిన వివరాల మేరకు 2న భువనేశ్వర్ చేరుకోనున్న ఆమె లోక్‌భవన్‌లో రాత్రి ఉంటారు. 3న బాలేశ్వర్ వెళ్లి ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొంటారు. 4న జాజ్‌పూర్ సందర్శిస్తారు. ఇక్కడ బిరజా శక్తి పీఠంలో పూజలు చేస్తారు. అనంతరం ఆమె సొంత జిల్లా మయూర్‌భంజ్ వెళతారు. 5, 6 తేదీల్లో ఏర్పాటయ్యే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి హస్తిన వెళతారు.

అంధకారంలో గిర్లిగూడ గ్రామం

బకాయి విద్యుత్తు బిల్లు చెల్లించకపోవడంతో నవరంగపూర్ జిల్లా డాబుగావ్ సమితి గిర్లిగూడ గ్రామంలో విద్యుత్తు సరఫరాను శాఖ నిలిపివేసింది. దాంతో గత ఆరు రోజులుగా గ్రామం అంధకారంలో మగ్గిపోతోంది. వివరాల్లోకి వెళితే... డాబుగావ్ సెక్టర్ పరిధిలో దాదాపు రూ.5.86 కోట్ల బిల్లు బకాయి ఉంది. బకాయి బిల్లును వసూలు చేసేందుకు సిబ్బంది ఆరు రోజుల క్రితం గ్రామానికి వెళ్లారు. గ్రామస్థులు బిల్లు కట్టేందుకు తిరస్కరించడంతో సరఫరాను నిలిపివేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నవరంగపూర్

బీడీవో కార్యాలయం ముట్టడి

బీడీవోను నిలదీస్తున్న సర్పంచులు, పీఆర్ఐ సభ్యులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ సమితి అభివృద్ధి అధికారి (బీడీవో) కార్యాలయాన్ని గురువారం సర్పంచులు, పీఆర్ఐ సభ్యులు ముట్టడించారు. సమితి అధ్యక్షురాలు టుని హుయిక, ఉపాధ్యక్షుడు హరప్రసాద్ హెప్రిక వీరికి మద్దతు తెలిపారు. సమితి పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజా ప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని మండిపడ్డారు. గ్రామసభలు నిర్వహించకుండానే పనులకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. దీనికి మీరు సమాధానం చెప్పాలంటూ బీడీవో సుజిత్ కుమార్ మిశ్రను నిలదీశారు. ఈ విషయమై మిశ్ర మీడియాతో మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. అయినప్పటికీ వారి ఆరోపణలను దృష్టిలో పెట్టుకొని పరిశీలిస్తామన్నారు.

24 ఎన్ఏసీలకు జూన్‌లో ఎన్నికలు

మధుసూదన్ పాఢి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్తగా ఏర్పడిన 24 ఎన్ఏసీలకు ఈ ఏడాది జూన్‌లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించి సన్నాహాలు ప్రారంభించింది. దీనికి సంబంధించి సంఘం బుధవారం పట్టణాభివృద్ధిశాఖ యంత్రాంగానికి లిఖిత పూర్వకంగా తెలియజేసింది. 2025 డిసెంబరు 31న రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎన్ఏసీల ఏర్పాటుకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. నిబంధనల ప్రకారం... 6 నెలల్లోగా ఎన్నికలు చేపట్టాల్సి ఉండగా, వార్డుల పునర్విభజన, రిజర్వేషన్లు జరగాల్సి ఉంది. ఈ ప్రక్రియ మూడు నెలల్లోగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం పట్టణాభివృద్ధిశాఖకు తెలియజేసింది. బుధవారం భువనేశ్వర్‌లో ఎన్నికల కమిషనర్ మధుసూదన్ పాఢి విలేకరులతో మాట్లాడుతూ... కొత్తగా ఏర్పడిన ఎన్ఏసీలకు ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జ్ఞ 2027 జనవరి, ఫిబ్రవరి నెలల్లో అయిదు విడతల్లో మూడంచెల పంచాయితీరాజ్ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మున్సిపోల్ జరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని కొత్త ఓటర్ల నమోదుకు శ్రీకారం చుట్టామని తెలిపారు.

కొండపైకి ఎక్కారు.. కిందకు రాలేకపోయారు

- దేవగఢ్‌లో తప్పిపోయిన నలుగురు చిన్నారులు

బాధిత చిన్నారులతో కుటుంబీకులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కొండపైకి ఎక్కిన నలుగురు చిన్నారులు దారితప్పి కిందకు దిగలేకపోయారు. గ్రామస్థుల సహకారంతో రాత్రంతా గాలించి పోలీసులు వారిని కాపాడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు, గ్రామస్థుల కథనం మేరకు దేవగఢ్ జిల్లా టింకాబీర్ గ్రామానికి చెందిన 11 ఏళ్ల నలుగురు చిన్నారులు బుధవారం గ్రామంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ చూసేందుకు వెళ్లారు. ఆ తర్వాత ట్యూషన్‌కు వెళుతున్నట్లు ఇంట్లో వాళ్లకు చెప్పి గ్రామ సమీపంలో ఉన్న కొండపైకి ఎక్కారు. అనంతరం దారితప్పి కిందకు దిగలేకపోయారు. చీకటి పడినప్పటికీ చిన్నారులు ఇళ్లకు తిరిగి రాకపోవడంతో ఆరా తీయగా ట్యూషన్‌కు వెళ్లలేదని తెలిసింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎస్పీ అనిల్ కుమార్ మిశ్ర దర్యాప్తునకు ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థుల సహకారంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఓ సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా చిన్నారులు కొండవైపు వెళ్లినట్లు గుర్తించి వెతికి వారిని కాపాడారు.

కారును ఢీకొన్న లారీ: ముగ్గురి దుర్మరణం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖుర్దా జిల్లా కేంద్రానికి చేరువలో 16వ నెంబరు జాతీయ రహదారి పితాతవి కూడలి వద్ద బుధవారం రాత్రి కారును లారీ ముందు నుంచి ఢీకొంది. కారులో ఉన్న ఇద్దరు ఘటనా స్థలంలో మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరోవ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించారు. గురువారం ఉదయం ఆయన కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఖుర్దా పోలీసులు చెప్పారు.

72 మంది హెచ్.ఎం.ల జీతాలు నిలిపివేత

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రాథమిక విద్యాలయాలకు చెందిన 72 మంది ప్రధానోపాధ్యాయుల (హెచ్.ఎం.) జీతాలు నిలిపివేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. పాముకాట్లు, విపత్తులకు సంబంధించి పాఠశాలల్లో అవగాహన శిబిరాలు చేపట్టాలని ఇదివరకు హెచ్.ఎం.లకు ఆదేశాలు జారీ అయ్యాయి. శిబిరాల నిర్వహణకు రూ.4,500లు చొప్పున అందజేశారు. 72 మంది ప్రధానోపాధ్యాయులు ఈ ఆదేశాలను పట్టించుకోలేదు. దీంతో యంత్రాంగం చర్యలు చేపట్టింది.

మావోయిస్టుల డంపు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న మావోయిస్టు సామగ్రిని పరిశీలిస్తున్న జవానులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కొంధమాల్ జిల్లా బలిగుడ పోలీసు స్టేషన్ పరిధిలోని గంగేరి అడవుల్లో జిల్లా స్వచ్ఛంద ఫోర్స్ (డీవీఎఫ్), సీఆర్పీఎఫ్‌లు సంయుక్తంగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌ను చేపట్టాయి. అడవుల్లో గాలిస్తున్న బలగాలు గురువారం ఓ మావోయిస్టుల డంప్‌ను గుర్తించాయి. అందులో తుపాకులు, పెద్దమొత్తంలో తూటాలు, వాకీటాకీలు, మ్యాగజిన్‌లు, ఏకరూప దుస్తులు, సౌరశక్తి ప్లేట్లు, తీగలు తదితరాలు భారీగా లభ్యమయ్యాయి. అడవుల్లో తప్పించుకున్న మావోయిస్టుల కోసం సంయుక్త బలగాలు గాలింపు ముమ్మరం చేశాయి.

అత్యాచార బాధితురాలికి హైకోర్టులో ఊరట

- గర్భాన్ని తొలగించేందుకు అనుమతిస్తూ, పిండం డీఎన్ఏ పరీక్షలకు ఆదేశాలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: అత్యాచార బాధితురాలికి హైకోర్టులో ఊరట లభించింది. 21 వారాల గర్భాన్ని తొలగించేందుకు ఆమెకు అనుమతించింది. కేసు వివరాల ప్రకారం... బాధిత మహిళ తనపై అత్యాచారం జరిగిందంటూ రవుర్కెలా మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆ తరువాత కేసును బింబార్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. నవంబర్ 24న వైద్య పరీక్షలు నిర్వహించగా మహిళ 13 వారాల గర్భం దాల్చినట్లు తేలింది. దీంతో ఆమె గర్భాన్ని తొలగించేందుకు అనుమతి కోరుతూ హైకోర్టును ఆశ్రయించింది. దీనిని పరిశీలించిన హైకోర్టు బాధిత మహిళ గర్భాన్ని కొనసాగించేందుకు శారీరకంగా, మానసికంగా సిద్ధంగా లేదని గుర్తించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతానికి ఉన్న ఆమె 21 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతిచ్చింది. తదుపరి కేసు విచారణను దృష్టిలో ఉంచుకొని తొలగించిన పిండానికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి, వాటిని భద్రపరచాలని ఆదేశించింది.

పద్మావతార దర్శనానికి బారులు తీరిన భక్తులు

దివ్యరూపాల్లో ముగ్గురు మూర్తులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: పద్మావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడ్ని తిలకించడానికి ఊరీ శ్రీక్షేత్రం వద్ద గురువారం తెల్లవారుజాము 4 గంటల నుంచే బొడొదండో బ్యారికేడ్ లైన్లలో భక్తులు బారులు దీరారు. పురుషోత్తమ నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. స్వామికి అరుణ స్తంభం వద్ద సాష్టాంగ ప్రణామాలు చేశారు. శ్రీక్షేత్రంలో బుధవారం రాత్రి పవళింపుసేవ ముందుగా ముగ్గురు మూర్తుల పద్మావతార అలంకరణ జరిగిన సంగతి తెలిసిందే. గురువారం ఉదయం 10 గంటల వరకే ఈ దర్శన భాగ్యం కావడంతో భక్తులు వేచి చూశారు.

కేంద్రం లేఖలకు స్పందించండి: సీఎస్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వశాఖల కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులకు పంపిస్తున్న లేఖలు వెంటనే పరిశీలించి 7 రోజుల్లోగా సమాధానాలు పంపించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అనూగార్గ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఎమ్మెల్యే హిరణ్మై రెండో వివాహం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: భాజపా నాయకుడు ఖరగ్‌పూర్ సదర్ ఎమ్మెల్యే హిరణ్మై చటోపాధ్యాయ్ పట్టణ దేవలమ్మెంట్‌కు చెందిన రితికా గిరిని బెనారస్‌లో మంగళవారం రెండో వివాహం చేసుకోవడం పట్టణంలో చర్చనీయాంశమైంది. ఈయన మొదటి భార్య అనిందితా చటోపాధ్యాయ్. వీరికొక అమ్మాయి ఉంది. హిరణ్మై రెండో వివాహం చేసుకోవడంతో అనిందితా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండో వివాహ వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో చక్కెర్లు కొడుతోంది..

పాడి సంపదకు ప్రాధాన్యం: సీఎం

గోమాతలను తరలించేవారికి కారాగార శిక్ష

ప్రతిభ చూపిన మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న సీఎం మోహన్, మంత్రులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పాడి సంపదకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చిందని, సీఎం కామధేను పథకం ప్రారంభించి రూ.1,400 కోట్లు కేటాయించినట్లు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. భువనేశ్వర్‌లోని జనతా మైదానంలో మూడు రోజుల పశుసంవర్ధక శాఖ సమ్మేళనం-2026' జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం రాత్రి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం ప్రదర్శన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో 18 నెలల్లో 1.35 లక్షల లీటర్ల క్షీర ఉత్పత్తులు పెరిగాయన్నారు. ఈ వ్యవధిలో రైతులకు రూ.262 కోట్లు ఆర్థిక సాయం చేశామని, ఓంఫెడ్ సంస్థ పాల లీటరుపై రూ.2 ధర పెంచిందని చెప్పారు. రాష్ట్రం నుంచి గోమాతలను అడ్డగోలుగా సరిహద్దులు దాటిస్తున్న మాఫియా ఆట కట్టించడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గడిచిన 6 రోజుల్లో కేంఝర్, బాలేశ్వర్, భద్రక్, జాజ్‌పూర్ జిల్లాల్లో మాఫియా స్థావరాలపై జరిగిన పోలీసు దాడుల్లో రూ.2 కోట్ల నగదు, కిలో పసిడి, 3 కిలోల వెండి స్వాధీనం కాగా, 14 మంది అరెస్టయ్యారని, వారిప్పుడు కారాగారంలో ఉన్నారని తెలిపారు. ఎవరు ఆవులను తరలించినా ఇదే గతి పడుతుందని మోహన్ హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్న మత్స్య, పశుసంవర్ధకశాఖల మంత్రి గోకులానంద మల్లిక్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని 30 జిల్లా కేంద్రాలు, 314 సమితుల్లో పశు సంపద మేళాలు చేపట్టి రైతులకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పశుపాలనలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆరుగురు రైతులను సీఎం సత్కరించారు. కార్యక్రమంలో మత్స్య, పశు ప్రాణిశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సురేష్ కుమార్ వశిష్ట, ఇతర అధికారులు పాల్గొన్నారు. రెవెన్యూ మంత్రి సురేష్‌పూజారి కూడా హాజరయ్యారు.

ఆకర్షిస్తున్న దున్న

ఈ సమ్మేళనంలో ఏర్పాటైన ప్రదర్శనలో హరియాణాకు చెందిన దున్నపోతు అందరి దృష్టి ఆకర్షిస్తోంది. దీని పేరు 'సురబీర్' కాగా బరువు 15 క్వింటాళ్లకుపైగా ఉంటుంది. రోజుకు ఆహారం కింద రూ.4 వేలు ఖర్చు చేస్తున్నారు. దీని వెల రూ.5 కోట్లు. దీని వీర్యానికి డిమాండు ఉంది. ముఖ్యమంత్రి మోహన్, ఇతర ప్రముఖులు దీనిని ఆసక్తిగా తిలకించారు.

బాలిక ఆత్మహత్య

జయపురం, న్యూస్‌టుడే: పురుగుల మందు తాగి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన నవరంగపూర్ జిల్లా రాయ్‌ఘర్ రాణా పరిధిలోని కుములిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన దియాసర్కార్(14) రాయ్‌ఘర్ ఆదర్శ విద్యాలయంలో 9వ తరగతి చదువుతోంది. ఆమె శరీరమంతా తెల్ల మచ్చలు కావటంతో స్నేహితులు ఆమెతో సరిగా కలవడం లేదని, ఆ మానసిక వేదనతో బాధపడుతూ దియా బుధవారం రాత్రి ఇంట్లో అందరూ నిద్రపోయిన తర్వాత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గురువారం పరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నదిలో మునిగిన ఇద్దరు బాలురు: కాపాడిన స్థానికులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా చికిటి సమితిలోని నువాపడ వంతెన వద్ద బాహుదా నదిలో గురువారం సాయంత్రం నలుగురైదుగురు బాలురు స్నానాలకు దిగారు. వీరిలో ఇద్దరు బాలురు ప్రమాదవశాత్తూ నదిలోని ఓ గోతిలో చిక్కుకున్నారు. తోటి స్నేహితులు ఇది గమనించి కేకలు వేయడంతో సమీపంలో ఉన్న గ్రామస్థులు అక్కడికి చేరుకుని ఇద్దరు బాలుర్ని కాపాడారు. సమాచారం అందుకుని అక్కడికి చేరుకున్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది తమ వాహనంలో బాలురిద్దర్నీ బొమకెయిలోని ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుంచి ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు.

5,050 దగ్గు మందు సీసాల స్వాధీనం

పోలీసుల అదుపులో నిందితులు, చిత్రంలో స్వాధీనం చేసుకున్న సరకు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బరగఢ్ పోలీసులు బుధవారం సాయంత్రం 5వేలకుపైగా దగ్గుమందు సీసాలను స్వాధీనం చేసుకొని, ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్పీ ప్రహ్లాద్ సహాయ్ మీనా వెల్లడించిన వివరాల ప్రకారం... బరగఢ్ - కతపాలి రహదారిలోని నిర్మాణంలో ఉన్న ఓ ఇంట్లో దగ్గుమందు సీసాలు ఉన్నట్లు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని దాడులు నిర్వహించగా 5,050 దగ్గుమందు సీసాలను గుర్తించారు. దీనికి సంబంధించి ఎనిమిది మంది నిందితులను అదుపులోకి తీసుకోగా, వారిలో ఇద్దరు మైనర్లు ఉన్నారు. నిందితుల నుంచి రూ.76,700 నగదు, ఓ ఆటో, నాలుగు మోటార్ సైకిళ్లు, రెండు స్కూటీలను స్వాధీనం చేసుకున్నారు.

మార్చుకున్న రూపం.. విస్మరించని లక్ష్యం

ఉత్కళ వర్సిటీలో పీహెచ్‌డీ చేయనున్న దీప్తి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: హిజ్రాలపై సమాజంలో ఉన్న చిన్నచూపు తుడిచేయాలి, వారి గౌరవం పెంచాలన్న ధ్యేయంతో ఇబ్బందులన్నీ అధిగమించి భువనేశ్వర్‌లోని ఉత్కళ విశ్వవిద్యాలయం (వాణివిహార్)లో పీహెచ్‌డీ చేయడానికి అర్హత సాధించింది దీప్తి మహాపాత్ర.

అబ్బాయి నుంచి ట్రాన్స్‌జెండర్ వరకు ప్రస్థానం

ఒడిశాలోని ఢేన్‌కనల్ అనే చిన్నపట్టణంలో దీప్తి రంజన్ మహాపాత్ర ఒక అబ్బాయిగా జన్మించాడు. అమ్మాయిలా ఉండాలని బాల్యం నుంచే దీప్తికి అనిపిస్తుండేది. టీనేజీకి చేరగానే, ఈ ఆలోచన మరింత ముదిరిపోయింది. ఇంట్లో ఎవ్వరూ లేనప్పుడు బాలికల డ్రెస్సులు వేసుకొని, చేతులకు గాజులు తొడుగుకొని, పెదవులకు లిప్‌స్టిక్ పెట్టుకొని దీప్తి రంజన్ తనలో తానే మురిసిపోయేవాడు. ఇంకాస్త వయసు పెరిగాక, ఇకపై తాను అమ్మాయిలాగే జీవించాలని నిర్ణయించుకున్నాడు. ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పాడు. తొలుత వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత అందుకు ఓకే చెప్పారు. దీంతో ట్రాన్స్‌జెండర్‌గా మారిపోయే సర్జరీని దీప్తి రంజన్ మహాపాత్ర చేయించుకున్నాడు. ట్రాన్స్‌జెండర్‌గా మారినా చదువుపై తన ఆసక్తిని ఆమె వదులుకోలేదు

ఇబ్బందులు అధిగమించి

ఢేన్‌కనల్‌కు చెందిన దీప్తి బాల్యంలో ఇబ్బందులు ఎదుర్కొంది. ఆమె రూపం చూసినవారు హేళన చేసేవారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్న ధ్యేయంతో చదువుపై దృష్టి సారించింది. ఢెంకనాల్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసింది. తాను చదివిన విద్యాసంస్థకు చెందిన తోటి విద్యార్థుల ఎగతాళినీ భరించింది. తల్లిదండ్రుల అండదండలతో దీప్తి స్నాతకోత్తర (పీజీ) కోర్సు అభ్యసించడానికి వాణివిహార్ (భువనేశ్వర్)లో చేరింది. ఒడియా భాషా సాహిత్యంలో పీజీ చేసిన ఆమె టాపర్‌గా నిలిచింది. తర్వాత డాక్టరేట్ చేయాలన్న ధ్యేయంతో నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) రాసి ఉత్తీర్ణత సాధించి పీహెచ్‌డీ చేయడానికి ఎంపికైంది.

దీప్తి చేయబోతున్న రీసెర్చ్ ఏమిటి?

'నేను పీహెచ్‌డీ రీసెర్చ్‌లో ట్రాన్స్‌జెండర్లు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై ఫోకస్ చేస్తాను. సమాజంలో స్త్రీ, పురుషుల లాగే ట్రాన్స్‌జెండర్లను కూడా చూడాలి. విద్య, ఉద్యోగ రంగాల్లో ట్రాన్స్‌జెండర్లను కలుపుకొని పోవాలి. ఇతరుల్లాగే వారికీ సమాన హక్కులు కావాలి. ఇవే అంశాలపై ఫోకస్ చేస్తూ నా రీసెర్చ్ జరుగుతుంది. నేను జీవితంలో ఎదుర్కొన్న సవాళ్ల నుంచే ఈ ఆలోచనలు వచ్చాయి. ఒక ట్రాన్స్‌జెండర్‌గా నేను కాలేజీకి వస్తుంటే చిన్నచూపు చూసేవారు. కొందరు ఆటపట్టించేవారు. అయినా నేను పట్టుదలతో చదువులు పూర్తి చేశాను. ట్రాన్స్‌జెండర్లు అందరినీ ఒకేలా చూడకూడదు. మాలో చాలామంది గౌరవంగా జీవించాలని కోరుకుంటున్నారు' అని దీప్తి తెలిపారు.

అధ్యాపకురాలినవుతా..

డాక్టరేట్ సాధించిన అధ్యాపకురాలిగా విద్యార్థులకు బోధన చేయడం తన జీవితాశయం అంటున్న దీప్తి హిజ్రాలకు (థర్డ్‌జెండర్) సమాజంలో గుర్తింపు కోసం ఉద్యమిస్తానంటున్నారు. హిజ్రాలు చదువుల్లో రాణిస్తే గౌరవం పెరుగుతుందని, ఈ దిశగా తాను శ్రమిస్తానన్నారు. అన్నివర్గాల వారికి చదువులు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తున్న ప్రభుత్వం హిజ్రాలకూ అవకాశాలివ్వాలని కోరుతున్నట్లు చెప్పారు. తాను వాణివిహార్‌లో పీహెచ్‌డీ చేయడానికి చేరిన తర్వాత అధ్యాపకురాలు హర్షం వ్యక్తం చేశారని, ఇది తనలో ఆత్మవిశ్వాసం పెంచిందని విలేకర్లకు చెప్పారు.

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి, అభినందన చందనాలు. వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ, ఈనాడు ద్వారా వారికి అందించండి, పదవీ విరమణ శుభాకాంక్షలు.

మరిన్ని వివరాలకు : 8008597609

(c) eenadu

మహిళా సాధికారత ప్రభుత్వ ధ్యేయం

● సుభద్ర సొమ్ము విడుదల చేసిన సీఎం మోహన్

సుభద్ర సొమ్ము డీబీటీ మాధ్యమంలో విడుదల చేస్తున్న సీఎం మోహన్, పక్కన ఉపముఖ్యమంత్రి ప్రభాతి తదితరులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మహిళా సాధికారత తమ ప్రభుత్వ ధ్యేయమని, అన్ని రంగాల్లో అతివలు ముందంజ వేయాలన్న ఆశయంతో కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. గురువారం మధ్యాహ్నం భువనేశ్వర్‌లోని ఓయూఏటీ సమావేశ మందిరంలో సుభద్ర సొమ్ము పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం డీబీటీ మాధ్యమంలో రూ. 315 కోట్ల సొమ్మును 4,57,681 మంది మహిళల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-కేవైసీ, ఆధారకార్డుల్లో తప్పిదాల మూలంగా ఇది వరకు మూడు వాయిదాల్లో సొమ్ము పొందలేకపోయిన వారికిప్పుడు న్యాయం చేశామన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ, ఏకామ్ర ఎమ్మెల్యే బాబూ సింగ్, మహిళా శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శోభాశర్మ తదితర అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

మహానదికి పర్యాటక శింగారం

రూ.150 కోట్లు కేటాయింపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మహానది పర్యాటక శింగారం సంతరించుకోనుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు కేటాయించింది. ఇటీవల ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి మహానది రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పనులు చేపట్టి సందర్శనీయ స్థలంగా చేస్తామన్న సంగతి తెలిసిందే. సీఎం ఆదేశాలతో ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమైంది. 426 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి పనులు జరుగుతాయి. కటక్ అభివృద్ధి సంస్థ (సీడీఏ) నోడల్ ఏజెన్సీ కాగా నిర్మాణ బాధ్యతలు పర్యవేక్షిస్తుంది.

మూడు దశల్లో పనులు

బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర్ అధ్యక్షతన రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు సంబంధించి ఆధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. మూడుదశల్లో నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయమైంది. ఫేజ్-1లో 3.2 కిలోమీటర్ల పరిధిలోని బలిజత్రా ఆవరణలో అభివృద్ధి పనులు జరుగుతాయి. మ్యూజియం, నడక మార్గాలు నిర్మాణమవుతాయి. ఫేజ్-2లో సాంస్కృతిక పీఠాలు, పర్యాటకులను ఆకర్షించే కట్టడాలు ఏర్పాటవుతాయి. ఫేజ్-3లో క్రీడా మైదానం, వాహనాల పార్కింగ్, హెరిటేజ్ విలేజ్, యోగా, వ్యాయామకేంద్రాలు నిర్మాణమవుతాయి. సమావేశానంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ... రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పనులు రెండేళ్లలో పూర్తి చేయాలని ధ్యేయంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

రివర్ ప్రాజెక్టు నమూనా (డీపీఆర్)

కళింగ మైదానాన్ని పరిశీలించిన ప్రపంచ అథ్లెటిక్స్, ఏఎఫ్ఐ బృందం

సమావేశంలో మంత్రి సూర్యవంశీ, ఏఎఫ్ఐ ప్రతినిధులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: ప్రపంచ అథ్లెటిక్స్, భారత అథ్లెటిక్స్ సంఘం (ఏఎఫ్ఐ) నిపుణుల బృందం భువనేశ్వర్‌లోని కళింగ మైదానాన్ని సందర్శించింది. బుధవారం రాష్ట్ర క్రీడల మంత్రి సూర్యవంశీ సూరజ్‌తో కలిసి ఆ బృంద ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఇందులో ఈ ఏడాది ప్రపంచ అథ్లెటిక్స్ భువనేశ్వర్‌లోని ఇండోర్ అథ్లెటిక్స్ స్టేడియంలో జరిపేందుకు సన్నాహాలపై వారు చర్చించారు. క్రీడాశాఖ కార్యదర్శి సచిన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రపంచ అథ్లెటిక్స్ సంఘం ఉపాధ్యక్షుడు అదిత్ సుమరివాల, పోటీల నిర్వాహక సంచాలకుడు మార్టన్ గుల్లై, ఏఎఫ్ఐ సాంకేతిక నిపుణుడు రబీంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్య రాజీ

రెండు గ్రామాల మధ్య చర్చలు జరుపుతున్న పోలీసులు

జయపురం, న్యూస్‌టుడే: దాదాపు మూడేళ్లుగా అడవిలో కలప కు సంబంధించి రెండు గ్రామాల మధ్య గొడవలకు పోలీసులు ఫుల్‌స్టాప్ పెట్టారు. ఈ సంఘటన నవరంగపూర్ జిల్లాలో చర్చనీయాంశమయింది. కుందెయి ఠాణాధికారి దుర్గా ప్రసాద్ బ్రహ్మ తెలిపిన వివరాల ప్రకారం... రాయ్‌ఘర్ సమితి పారచిపరా పంచాయతీలోని తుముడా, హట్పద గ్రామాల్లో కొన్ని కుటుంబాలు అడవిలో కలప విక్రయాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా రెండు గ్రామాల మధ్య ఘర్షణ జరిగింది. గురువారం పోలీసులు గ్రామానికి చేరుకొని ఇరు వర్గాల మధ్య రాజీ కుదిర్చారు.

జిల్లాలో సమస్యలపై ఎమ్మెల్యేలతో నవీన్ చర్చ

ఎమ్మెల్యేలతో మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని నవీన్ నివాస్‌లో పర్లాఖెముండి నియోజకవర్గ ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహితో పాటు మరో 9 మంది ఎమ్మెల్యేలతో మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బుధవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉన్న సమస్యలపై మాట్లాడారు. ఎమ్మెల్యేలతో మాజీ ముఖ్యమంత్రి నవీన్ మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందేందుకు వ్యూహాలు చేపట్టాలన్నారు. బిజద ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు ఎన్నో రకాల పథకాలు అందజేశామని వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని తెలిపినట్లు రూపేష్ 'న్యూస్‌టుడే' కి తెలిపారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కూచిపూడి కళాకారుల నృత్య అభినయం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని గజపతి క్రీడా మైదానంలో జరుగుతున్న గజపతి ఉత్సవాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి అతిథులుగా ఎమ్మెల్యే దాశరథి గమాంగ్, జిల్లా అటవీ శాఖ అధికారి కె.నాగరాజు, జడ్పీ సభ్యుడు సునీల్ బిసోయి తదితరులు పాల్గొన్నారు. కూచిపూడి నాట్యం, ఆదివాసీ నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఒడియా గాయని సుగ్యని మహాపాత్ర్ పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.

గవర్నరుకు ఆర్థిక నివేదిక అందజేత

హరిబాబుకు సంచిక అందజేస్తున్న డాక్టర్ అరుణ్, ఇతర సభ్యులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర 6వ ఆర్థిక కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ అరుణ్‌కుమార్ పండా, కమిషన్ సభ్యులు బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌భవన్‌కు వచ్చారు. గవర్నరు కంభంపాటి హరిబాబును కలిశారు. 2025లో ప్రభుత్వ శాఖల వ్యయనివేదికలు, కీలక సమావేశాలు, తీసుకున్న నిర్ణయాలు, వివిధ జిల్లాల్లో జరిగిన ప్రగతికి సంబంధించి సమగ్ర నివేదిక (సంచిక) గవర్నరుకు సమర్పించారు.

హిందూ సమాజ్ బహిరంగ సమావేశం

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, చిన్నారులు, యువతులు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం సమితి జాముండా పంచాయతీ బడపడ గ్రామంలోని జడేశ్వర్ శివాలయం ప్రాంగణంలో గురువారం పంచాయతీ స్థాయిలో హిందూ సమాజ్ తరఫున బహిరంగ సమావేశం జరిగింది. సంఘం అధ్యక్షుడు అర్జున్ గద్బ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

సైకత యానిమేషన్‌తో శుభాకాంక్షలు

సైకత యానిమేషన్‌ను తీర్చిదిద్దుతున్న సత్యనారాయణ మహారణా

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: చదువుల తల్లి సరస్వతీ దేవి పూజ సందర్భంగా బ్రహ్మపురకు చెందిన కళాకారుడు సత్యనారాయణ మహారణా గురువారం సాయంత్రం యానిమేషన్‌ను తీర్చిదిద్ది, అందరికీ శుభాకాంక్షలు తెలిపాడు. శుక్రవారం ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్‌చంద్ర బోస్, వీర సురేంద్ర సాయిల జయంత్యుత్సవాలను పురస్కరించుకుని అదే యానిమేషన్‌లో ఆ ఇద్దరు యోధుల ఆకృతుల్ని తీర్చిదిద్దాడు.

అలరించిన కళా ప్రదర్శనలు..విద్యార్థుల ప్రతిభా పాటవాలు

ముగిసిన ప్రాంతీయ పాలిఫెస్ట్ పోటీలు

శివ తాండవం నృత్య భంగిమలో విద్యార్థినులు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: విద్యార్థినివిద్యార్థుల క్రీడా పోటీలు, వివిధ జానపద, శాస్త్రీయ, ఆధ్యాత్మిక, సంప్రదాయ నృతాలు, పాటలు తదితరాలతో ఆ వేదికలు కళకళలాడాయి. ఇవన్నీ ప్రాంతీయ పాలిఫెస్ట్ - 2026 (జోన్-3) వేడుకల్లో ముఖ్య దృశ్యాలు. స్థానిక ఉమాచరణ్ పట్నాయక్ ఇంజినీరింగ్ స్కూల్ తరఫున మూడు రోజులు నిర్వహించి ఈ ఉత్సవాలు గురువారం ముగిశాయి. స్కూల్ క్రీడా మైదానం, పాలిటెక్నిక్ కళాశాల ఆడిటోరియంలలో జరిగిన ఇందులో 18 ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ విద్యార్థుల బృందాలు ఉత్సాహంగా పోటీపడ్డాయి. అథ్లెటిక్స్ క్రీడలు, కళా సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థులు ఎంతో స్ఫూర్తితో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన ఎస్ఎంఐటీ విద్యా సంస్థల అధ్యక్షుడు భగవాన్ గంతాయత్, ఓంసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సంచాలకుడు బాలకృష్ణ పండా విజేతలకు బహుమతులందజేశారు. మొత్తం పోటీల్లో బృంద జానపద, శాస్త్రీయ నృత్యం, సంగీతంలో యూసీపీ (బ్రహ్మపుర), బృంద గానంలో కలాం ఇన్‌స్టిట్యూట్ (బ్రహ్మపుర), సంగీతంలో కిట్, శాస్త్రీయ గానంలో హెచ్ఐటీ తదితర పాలిటెక్నిక్ జట్లు మొదటిస్థానాల్లో నిలిచాయి. ఫుట్‌బాల్‌లో విన్నర్‌గా నవరంగపూర్, రన్నర్‌గా యూసీపీ జట్లు బహుమతులందుకున్నాయి.

జెండా ఆవిష్కరించనున్న నిత్యానంద

రాయగడ, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి గణతంత్ర వేడుకలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నిత్యానంద గొండ్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. 26న జీసీడీ క్రీడా మైదానంలో జరిగే కార్యక్రమంలో జాతీయ పతాకం ఆవిష్కరణ చేసి ప్రసంగించనున్నారు.

'పోష్' చట్టంపై అవగాహన శిబిరం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో గురువారం 'పోష్' చట్టంపై అవగాహనా శిబిరం జరిగింది. స్థానిక లింగరాజ న్యాయ కళాశాల ఆవరణలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి వ్యోమకేష్ నాయక్ అధ్యక్షతన ఇది ఏర్పాటైంది. ఇందులో మొదటి అదనపు జిల్లా జడ్జి నరేష్ మహంతి, ఫ్యామిలీ కోర్టు జడ్జి జానకి బిశ్వాళ్, పోక్సో న్యాయస్థానం జడ్జి ప్రణతి పట్నాయక్, కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ ఎన్.సి. పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కవాతు సాధన


క్రీడా మైదానంలో కవాతు చేస్తున్న బృందాలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీకృష్ణ చంద్ర గజపతి స్వయం ప్రతిపత్తి కళాశాల క్రీడా మైదానంలో గణతంత్ర దినోత్సవంలో భాగంగా గురువారం కవాతు సాధన చేశారు. పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలల పోలీసు బృందాలు పాల్గొని కవాతు చేపట్టాయి.

భద్రతా నియమాలు పాటించాలి

అవగాహన ర్యాలీ లో పాల్గొన్న విద్యార్థులు

రాయగడ, న్యూస్‌టుడే: జాతీయ భద్రతా మాసోత్సవాల సందర్భంగా జేకే పేపర్ మిల్లు వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పరిశ్రమ ఉపాధ్యక్షుడు బిశ్వజిత్ ద్వివేది ముఖ్యఅతిథిగా పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

విజేతగా నిలిచిన 3వ బెటాలియన్ జట్టు

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న లక్ష్మీపురం ఎమ్మెల్యే

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రానికి దగ్గరలో స్థానిక మైదానంలో గత 20 రోజులుగా హోరాహోరీగా సాగిన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లోని ఫైనల్ మ్యాచ్‌లో 3వ బెటాలియన్ జట్టు విజేతగా నిలిచింది. ముఖ్యఅతిథిగా లక్ష్మీపురం ఎమ్మెల్యే పవిత్ర పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి వందేమాతరం


వందేమాతర గీతం నృత్య రూపకంలో విద్యార్థులు

రాయగడ, గుణుపురం: రాయగడ జిల్లా గుడారి ఎంఏసీ వారు కల్యాణ మండపంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన వందేమాతరం ఉత్సవాలు అందరినీ అలరించాయి. వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి వందేమాతరం గీతమని పురాధ్యక్షురాలు నిర్మల శెఠి అన్నారు. పట్టణంలోని పురపాలక కార్యాలయంలో వందేమాతరం గీతాలాపాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పెరిగిన గ్రామరక్షకుల గౌరవ వేతనం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పోలీసు ఠాణాల్లో గ్రామ రక్షకులుగా తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న గ్రామరక్షకుల గౌరవ వేతనం పెరిగింది. గురువారం ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి నెలకు రూ.1,800లుగా ఉన్న వారి గౌరవ వేతనాన్ని రూ.2,500లకు పెంచారు. సీఎంవో దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది.

మా స్థలాలు ఇప్పించండి

జయపురం, న్యూస్‌టుడే: సహీద్ లక్ష్మణ్ నాయక్ ఆదివాసీ సంఘం ఆధీనంలో ఉన్న స్థలానికి సంబంధించి పట్టాలు తమ పేరు మీద ఇప్పించాలని కోరుతూ గురువారం కుంద్ర సమితికి చెందిన సంఘ సభ్యులు జయపురం సబ్ కలెక్టర్ సస్య రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. సంఘ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... సాగరగూడ ప్రాంతంలో ఉన్న 20 ఎకరాలకు పైగా స్థలాన్ని 35 ఏళ్లుగా కొందరు ఆక్రమించారు. ఆ స్థలాలు సంఘ సభ్యులకు చెందినవి కాబట్టి సంబంధిత పట్టాలు వారి పేరు మీద అందజేయాలని కోరారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదివాసీలు

మద్యం విక్రయాలు నిలిపివేయాలంటూ ఆందోళన

ఆబ్కారీ స్టేషన్ వద్ద మహిళలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా టెంటులిఖుంటి సమితి కంగ్రా, జానిగూడ గ్రామాల్లో మద్యం విక్రయాలు నిలిపివేసేందుకు మహిళలు నడుం బిగించారు. గురువారం కొంతమంది మహిళలు ఆబ్కారీ ఠాణా వరకు పాదయాత్ర చేసి మద్యం విక్రయాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ శాఖ అధికారి దిలీప్ రథ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

మొక్కజొన్న మండీలు ప్రారంభించండి...!!

జయపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం మొక్కజొన్న మండీలు ప్రారంభించాలని రైతులు ఆందోళన చేస్తున్నారు. నవరంగపూర్ జిల్లా జోరిగావ్, ఉమ్మర్‌కోట్, రాయ్‌ఘర్‌లలో 2,060 టన్నుల మొక్కజొన్న విక్రయించామని, మిగిలిన చోట్ల ఒక్క కిలో కూడా అమ్ముడు పోలేదని వాపోతున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' అదనపు పాలనాధికారి తపన్ కుమార్ ఖుంటియాను అడగ్గా 158 మంది వ్యాపారులు రైతుల నుంచి 11,57,418 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మండీ వద్ద మొక్కజొన్న చూపిస్తున్న రైతులు

పక్కా రహదారి నిర్మించాలి

అధ్వానంగా రహదారి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితి చాటువా గ్రామ పంచాయతీకి చెందిన తోలోకొండపల్లి- కిరాంబో గ్రామాలకు పక్కా రహదారి నిర్మించాలని ఆ ప్రాంతాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరు కిలోమీటర్ల పొడవైన మట్టి రహదారి అధ్వాన స్థితిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు పడే అవస్థలు వర్ణనాతీతం.

'స్మార్ట్'దోపిడీ

రాయగడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యుత్తు వినియోగదారులను టాటా పవర్ సంస్థ స్మార్ట్ మీటర్ల పేరిట దోచుకోబోతోందని విద్యుత్ ఉద్యోగుల, కర్మచారి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ మహాపాత్రో అన్నారు. గురువారం పురపాలక సంస్థ టౌన్ హాల్‌లో జరిగిన సంఘం 63వ వార్షికోత్సవం ముగింపు సభలో పాల్గొని ప్రసంగించారు. స్మార్ట్ మీటర్ల వల్ల వినియోగ దారులకు ఒరిగేదేమీ లేదన్నారు.

ప్రసంగిస్తున్న మహాపాత్రో, వేదికపై అతిథులు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే పవిత్ర

సిమిలిగుడ, న్యూస్‌టుడే: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత అన్నారు. దశమంత్‌పూర్ సమితి పొడఘడ్ కన్యాశ్రమం వార్షికోత్సవం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పవిత్ర పాల్గొని ప్రసంగించారు.

ముగిసిన వార్షిక క్రీడలు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే; రాయగడ జిల్లా కొలనార సమితి కైలాస్‌పూర్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న వార్షిక క్రీడలు ముగిశాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్రమ కేసరి బాగ్ అధ్యక్షతన ఈ వేడుకలు జరిగాయి.

నాణ్యమైన పనులు చేయాలి


అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న అధ్యక్షులు రాజేంద్ర

సిమిలిగుడ, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండాలని సునాబెడ పురపాలక సంస్థ అధ్యక్షులు రాజేంద్ర కుమార్ పాత్ర్‌కాంట్రాక్టర్లకు సూచించారు. సునాబెడలో వివిధ వార్డులలో జరుగుతున్న పనులును అధ్యక్షుడు రాజేంద్ర గురువారం పరిశీలించారు.

సునాబెడలో హిందూ సమ్మేళనం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ హాల్ టౌన్‌షిప్‌లో బుధవారం రాత్రి హిందూ సమ్మేళనం ఏర్పాటు చేశారు. హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో జగన్నాథ్ మందిరం లక్ష్మీ మండపంలో కార్యక్రమం జరిగింది.

ట్రక్కు బోల్తా - ఇద్దరికి గాయాలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: వాహనం అదుపు తప్పి బోల్తా పడి ఇద్దరు గాయపడిన ఘటన నవరంగపూర్ జిల్లా పపదహండి సమితి మైదల్‌పూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మైదల్‌పూర్ నుంచి కొరాపుట్ జిల్లా బొరిగుమ్మకు ట్రక్కులో ఊకను తరలిస్తుండగా, మైదల్‌పూర్ సమీపంలో ప్రమాదం జరిగింది. చోదకుడు రామ్‌నాథ్‌శాంతా, సహాయకుడు శ్రీరామ్ బొత్ర తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు పపదహండి ఆసుపత్రికి తరలించగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

ఇంట్లోకి చొరబడి దంపతులపై దాడి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా సన్నొఖెముండి సమితిలో ఛణమెరి పంచాయతీలోని పెండురాఖాళి గ్రామంలో సింహాచల గౌడ అనే వ్యక్తి ఇంట్లోకి గురువారం ఇద్దరు యువకులు బలవంతంగా ప్రవేశించారు. గౌడ, ఆయన భార్యతో వాగ్వాదానికి దిగిన అనంతరం వారిపై దాడి చేసి పరారయ్యారు. తలపై తీవ్ర గాయాలైన ఇద్దరినీ గ్రామస్థులు దిగపొహండిలోని ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. వారి ఆరోగ్యం విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. దిగపొహండి ఠాణా పోలీసులు ఇద్దరు యువకుల్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దాడికి గల కారణలింకా తెలియలేదు.

విజిలెన్స్‌కు చిక్కిన ఆర్.ఐ.


జానకిరంజన్ మల్లిక్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ జిల్లా కఖాడి ప్రాంత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్.ఐ.) జానకిరంజన్ మల్లిక్ గురువారం భూవివాదం పరిష్కరించడానికి ఒక వ్యక్తి నుంచి రూ.10 వేలు లంచం అడిగారు. దీంతో ఆయన విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. నిఘా ఉంచిన అధికారులు ఆర్.ఐ. లంచం సొమ్ము తీసుకుంటున్న సమయంలో అదుపులోకి తీసుకున్నారు. మల్లిక ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారన్న అభియోగాల మేరకు కటక్ జిల్లాలో మూడు చోట్ల ఆయన ఆస్తులపై సోదాలు ప్రారంభించారు. పూర్తి వివరాలు అధికారులు తెలియజేయాల్సి ఉంది.

అటవీ శాఖాధికారి వాహనానికి నిప్పు

నవరంగపూర్, న్యూస్‌టుడే: అటవీ శాఖాధికారి వాహనానికి నిప్పంటించిన ఘటన నవరంగపూర్ జిల్లా డాబుగావ్ సమితిలో చర్చనీయాంశమయింది. మైదల్‌పూర్ సెక్షన్‌థ కెందుగూడ అటవీ ప్రాంతంలో అధికారులకు సంబంధించిన మూడు ద్విచక్రవాహనాలు ఉంచారు. గురువారం అధికారి మధుసూదన్ పాత్ర్ వాహనానికి నిప్పంటించిన విషయం తెలుసుకున్న అధికారి ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

గంజాయి సాగు ధ్వంసం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగూడ సమితి గొడబెడ అటవీ ప్రాంతంలో గురువారం పోలీసు, అటవీ, ఆబ్కారీ శాఖాధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. 49 ఎకరాల్లో సాగు చేస్తున్న గంజాయి సాగును ఠాణాధికారి డంబరుధొర నేతృత్వంలో ధ్వంసం చేశారు.

బెదిరించిన యువకుడి అరెస్టు

గోపాలపూర్, న్యూస్‌టుడే: శ్రీక్షేత్రంలో బాంబు పెడతామని, రాజ్యసభ ఎంపీ శుభాసిస్ ఖుంటియాను కాల్చేస్తామని ఫేస్‌బుక్ ద్వారా బెదిరించిన యువకుడు ప్రతీక్ మిశ్రను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. జులిరాణి పండా పేరిట ఫేక్ అకౌంట్ తయారు చేసి బెదిరింపు పోస్టులు పెట్టడంతో మిశ్రను పూరీ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ ప్రతీక్ సింగ్ విలేకరులకు చెప్పారు.

గూడారి ఐఐసీగా బిశ్వనందిని

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే; రాయగడ జిల్లా టికిరి ఐఐసీ బిశ్వనందిని బాగ్‌ను గుణుపురం సబ్‌డివిజన్ గూడారి పోలీసుస్టేషన్ ఐఐసీగా నియమించారు. టికిరి పోలీసు స్టేషన్‌కు నూతన ఐఐసీగా దీనకృష్ణ మిత్రను నియమించారు.

నందపూర్ ఠాణా అధికారిగా త్రినాథ్ తోట పొడియా

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ ఠాణా అధికారిగా త్రినాథ్ తోట పొడియా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన జిల్లా కేంద్రం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

38కి చేరిన నిందితుల సంఖ్య

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ముర్షిదాబాద్ జిల్లా బేల్డంగాలో మహిళా జర్నలిస్టు సోమా మైతీపై దాడి కేసులో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అరెస్టులు మొదలయ్యాయి. బుధవారం మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. దీంతో అరెస్టుల సంఖ్య 38కి చేరిందని పోలీసులు తెలిపారు.

ఐఐటీలో భారీ కార్యక్రమాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ ప్లాటినం జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని భారీ కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఐఐటీ ఒక ప్రకటనలో తెలిపింది.

సరస్వతీ పూజలకు సన్నాహాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: బెంగాల్లో పెద్ద ఎత్తున సరస్వతి పూజలు జరుగుతాయి. పలు బెంగాలీ పాఠశాలలతో పాటు ఆంధ్ర భవన్ పాఠశాలలో ఈ పూజలు నిర్వహిస్తారు.

దొరికిన చరవాణి అందజేత

రాయగడ, న్యూస్‌టుడే: స్థానిక తేజస్వి హోటల్ సమీపంలో కొరాపుట్ పార్లమెంట్ సభ్యుడు సప్తగిరి ఉలక పీఏ బప్పి పట్నాయక్‌కు బుధవారం ఓ విలువైన చరవాణి దొరికింది. పోగొట్టుకున్న వ్యక్తి దేవాశిస్ పరిడాగా గుర్తించి పట్నాయక్ ఆయనకు చరవాణి అందించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుంది


ప్రసంగిస్తున్న కుసుమ్ కుమార్, వేదికపై దుర్గాప్రసాద్, అప్పలస్వామి

రాయగడ, న్యూస్‌టుడే: రానున్న 2029లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర పరిశీలకుడు, ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ్ కుమార్ అన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన బుధవారం స్థానిక తేజస్వి సమావేశ భవనంలో విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. రాయగడ ఎమ్మెల్యే అప్పలస్వామి కడ్రక తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి కార్యాలయం ప్రాంగణంలో సమితి స్థాయి భీమ్‌భోయి శిబిరం గురువారం జరిగింది. ఇందులో 20 పంచాయతీలకు చెందిన 276 మంది దివ్యాంగులకు సామాజిక సురక్ష అధికారి కార్తీక్‌చంద్ర పాడి నేతృత్వంలో వైద్య పరీక్షలు చేశారు.

ఏకంబ పాఠశాల వార్షికోత్సవం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం సమితి ఏకంబ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు డా. జ్యోత్స్న మిశ్ర నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఈవో చందన్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సహకారంతో 'వికసిత్ భారత్'


విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న అతిథులు

జయపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల సహకారంతోనే వికసిత్ భారత్ సాధ్యమని ఎంపీ బలభద్ర మాఝి అన్నారు. నవరంగపూర్ ఆర్‌సీడీ మైదానంలో గురువారం జరిగిన పీఎంశ్రీ ఉత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాలనాధికారి డా.మహేశ్వర్ స్వాయి తదితరులు పాల్గొని వివిధ కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

బొరిగుమ్మ ఠాణాధికారి బాధ్యతల స్వీకరణ

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ ఠాణాధికారిగా రామానంద్ సాహు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బిజయ్ నారాయణ సాహు నేతృత్వంలో సభ్యులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆయనకు స్వాగతం పలికారు.

ఠాణాధికారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

EENADU Classifieds
JOBS
Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room+Food. ✆: 9600597690.
ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

ఇలాగైతే రోగాలు రావా!

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో పట్టణ శివారులోని డేకురుకొండ వద్ద చెత్త నిల్వలు పేరుకుపోయాయి. డేకురుకొండ ఉత్సవాల తర్వాత పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఆ వ్యర్థాలను ఆవులు, కుక్కలు తినడంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. పారిశుద్ధ్య పనులు చేపట్టి, చెత్త తరలించే పనులు చేపడుతున్నామని పారిశుద్ధ్య విభాగ ఇన్‌ఛార్జి వెంకటేశ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

కొత్త భవనం.. ప్రారంభానికి దూరం

మందసలో రూ.3 కోట్లతో కొత్తగా నిర్మించిన మోడల్ పోలీసు స్టేషన్ భవనమిది. నిర్మాణం పూర్తయి మూడేళ్లు కావస్తున్నా నేటికీ ప్రారంభించలేదు. దీంతో పరిసరాలు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. దీనిపై ఎస్సై కె.కృష్ణప్రసాద్‌ను వివరణ కోరగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ముహూర్తం చూసి ప్రారంభించడానికి ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం(మందస)

పుణ్యస్త్రీ గెడ్డ బాగు చేయరూ..

నింబాషిణీ దేవి ఆలయం పక్కనే ఉన్న పుణ్యస్త్రీ గెడ్డలో నీటిని శ్రీశయన, బనిశెట్టి, కోమటి, దగ్గచెరువుగట్టు, అల్లుళ్లపేట, సూర్యవాస, పొందర తదితర వీధులకు చెందిన ప్రజలు వినియోగిస్తుంటారు. వ్యర్థాలు ఇందులో వేస్తుండటంతో ఈ నీరు కలుషితమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారి వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

కంపు.. కంపు

మందస మండలం బాలిగాం పంచాయతీ వీరభద్ర కూడలి ప్రాంతంలో నివాసాల ముందు మురుగు నిలిచిపోతోంది. దీంతో దుర్వాసన, దోమల బెడద భరించలేకపోతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువ కప్పేయడంతో మురుగు ముందుకు సాగడం లేదు. అందులో ప్లాస్టిక్ వ్యర్థాలు చేరి పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. పరిశీలించి చర్యలు తీసుకుంటామని సర్పంచి చంద్రశేఖర్ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

మూసేశారు.. అలానే ఉంచేశారు

కవిటి మండలం కొరికానపుట్టుగ గ్రామంలో గతంలో ఎస్ఎస్ఏ నిధులతో నిర్మించిన పాఠశాల భవనం వృథాగా మారింది. అక్కడ విద్యార్థులు తగ్గిపోవడంతో దాన్ని మూసేశారు. దీంతో పరిసరాలు పనికిరాని మొక్కలు, ముళ్ల పొదలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. భవనం వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఎంఈవో ధనంజయ మజ్జిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

వరుస చోరీలతో ప్రజల్లో భయం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా పట్టపూర్ ఠాణా పరిధిలోని వివిధ గ్రామాల్లో వరుస చోరీలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వరుసగా మూడు రోజుల్లో తొమ్మిది ఇళ్లల్లో చొరబడ్డ దొంగలు సినీ ఫక్కీలో ఇంట్లో పడుకుని ఉన్న కుటుంబ సభ్యులపై మత్తు మందు చల్లి చోరీలకు పాల్పడుతున్నారు. తాజాగా బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 2.30 గంటల సమయంలో ఖొలాడి గ్రామంలోని ఓ ఇంటి పెరటివైపు కర్ర తలుపులు బలవంతంగా తెరిచి లోపలికి ప్రవేశించిన దుండగులు ఇంట్లో పడుకుని ఉన్న దంపతుల ముఖాలపై మత్తు మందు చల్లి భార్య మెడలోని సుమారు రెండు తులాలకుపైగా బంగారం గొలుసు, లాకెట్‌లు చోరీ చేసి పారిపోయారు. ఇదే గ్రామంలోని మరో ఇద్దరి ఇంట్లో చోరీలు జరిగాయి. గురువారం ఉదయం సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని సీసీటీవీ కెమెరాలను పరిశీలించి, దర్యాప్తు చేపట్టారు. అంతకుముందు సోమవారం, మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఖజురిపడ, సింఫిపూర్ గ్రామాల్లో ఆరు ఇళ్లల్లో ఇదే తరహాలో జరిగిన చోరీల్లో విలువైన బంగారం ఆభరణాలు, నగదు తదితరాలు మాయమైనట్లు బాధితులు ఠాణాలో ఫిర్యాదులు చేశారు.

అందాల లోగిలి.. హనుమగిరి

గుమ్మలక్ష్మీపురంలోని సాయి హనుమగిరి అందాలతో చూపరులను ఆకట్టుకుంటోంది. కొండపైన సాయిబాబా ఆలయంతో పాటు రామాలయం, అతి పెద్ద ఆంజనేయ విగ్రహం ఉన్నాయి. ఇటీవల దాతలు కింతలి పాండు రంగారావు, కింతలి వెంకటరావు సుమారు రూ.5 లక్షలతో చిన్నారులు ఆటలాడేందుకు పలు రకాల వస్తువులు ఏర్పాటు చేసి, ఉద్యానాన్ని అందంగా తయారు చేయడంతో పర్యాటకులను ఆకర్షిస్తోంది. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఈ హనుమగిరిని సందర్శించి సందడి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

ఉద్యానంలో ఏర్పాటు చేసిన ఊయలలు

కొండపై ఆకట్టుకుంటున్న వేంకటేశ్వరస్వామి రూపం

పతకాలు సాధిస్తూ.. క్రీడాకీర్తి చాటుతూ..

– న్యూస్‌టుడే, పలాస క్రీడలు

పలాస ఆటగాళ్లు ఖో.. అంటూ జిల్లా, రాష్ట్ర సరిహద్దులు దాటుతున్నారు.. పతకాలను సాధిస్తూ.. పలాస క్రీడాకీర్తిని చాటుతున్నారు. కొందరు కొలువు సాధిస్తూ ఉన్నత స్థాయిలో ఉన్నారు. ఇటీవల గుడివాడ రాష్ట్ర పోటీల్లో సిక్కోలు జట్టు కాంస్య పతకాన్ని సాధించగా.. అందులో 9 మంది పలాస వాళ్లే ఉండటం మరో విశేషం. ప్రస్తుతం పలాస క్రీడాకారుడు ప్రవీణ్ ఇండియన్ రైల్వేస్ జట్టు తరఫున కాజీపేటలో జరుగుతున్న నేషనల్ టోర్నమెంట్‌లో ఆడాడు. ఈయన ఆడిన అన్ని రాష్ట్ర పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు సారథిగా వ్యవహరించాడు.

కొలువు ఇచ్చిన క్రీడ

కోగాన ప్రవీణ్.. ఈ పలాస కుర్రాడికి ఖోఖోలో ఉన్న విశేష ప్రావీణ్యతే కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ప్రతిష్ఠాత్మక జాతీయ క్రీడాపోటీల్లో పతకధారిగా రైల్వే ఉద్యోగం సొంతం చేసింది. గతేడాది గోవాలో జరిగిన జాతీయ పోటీల్లో కాంస్య పతకాన్ని సాధించడంతో 40 మందికి జరిగిన జాబ్ ట్రైల్స్‌లో ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం నాందేడ్ (మహారాష్ట్ర)లో వృత్తి నిర్వహణలో ఉన్నాడు. అంతకుముందు 14 సార్లు నేషనల్స్ ఆడిన ప్రవీణ్ కాకినాడ సౌత్‌జోన్ నేషనల్స్‌లో బంగారం, కర్ణాటకలో కాంస్యం సాధించిన జట్టులో సభ్యుడు. సుమారు 20 రాష్ట్ర పోటీలు ఆడిన ఈయన ఒక స్వర్ణం, రజత, మూడు కాంస్య పతకాలు సాధించిన జట్టులో సభ్యుడు. ఈనెల 11నుంచి 15 వరకు కాజీపేట (వరంగల్)లో జరుగుతున్న నేషనల్ టోర్నమెంట్‌లో ఇండియన్ రైల్వేస్ జట్టు స్వర్ణం సాధించగా.. అందులో ఈయన ఆల్‌రౌండర్ పాత్ర పోషించాడు.

ఖో.. అంటూ దేశ రాజధానికి..

జెన్ని ప్రవీణ్‌కుమార్.. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ ఇంటర్ చదువుతున్నాడు. విజయనగరం స్టేట్‌మీట్‌లో అర్హత సాధించి గత నెలలో జబల్‌పూర్ (మధ్యప్రదేశ్)లో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొన్నాడు. గతేడాది పుత్తూరు (చిత్తూరు) స్టేట్‌మీట్‌లో ప్రతిభతో దిల్లీ నేషనల్స్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. తొమ్మిదో తరగతిలో తొలిసారి కుతుకులూరు (తూ.గో.) రాష్ట్ర పోటీల్లో ఆడి కాంస్యం గెలవగా, ఆ తర్వాత చిత్తూరు, కాకినాడ, కాణిపాకం తదితర చోట్ల రాష్ట్ర పోటీల్లో ప్రాతినిధ్యం వహించాడు. తండ్రి రవి స్థానికంగా ప్రైవేటు ఎలక్ట్రికల్ షాపులో పనిచేస్తుండగా.. తల్లి లక్ష్మి జీడిపరిశ్రమలో కార్మికురాలు.

★ ఇటీవలే గుడివాడలో జరిగిన రాష్ట్ర పోటీల్లో కాంస్య పతకాన్ని సాధించిన సిక్కోలు జట్టులోని 15 మంది క్రీడాకారుల్లో 9 మంది పలాస ఆటగాళ్లే. గతేడాది కాకినాడ రాష్ట్ర పోటీల్లోనూ కాంస్యం గెలుచుకున్నారు. కర్నూలు స్టేట్‌మీట్‌లో బంగారు విజయం సొంతం కాగా.. కిర్లంపూడి (తూ.గో), ఒంగోలు, అనంతపురం పోటీల్లో కాంస్య పతకాలు సొంతమయ్యాయి. డి.దిలీప్, రోహిత్, బి.తిరుమల తదితరులు జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించారు. సహజంగా ఇక్కడి క్రీడాకారుల కుటుంబాలు జీడి పరిశ్రమ నేపథ్యమున్నవారు. అలాంటివారికి ఆర్థికంగా అండగా ఉంటే వారి ఆట మరింత ముందుకు సాగే అవకాశం ఉంటుందని శిక్షకుడు బి.తిరుమల పేర్కొన్నారు.

ఛాంపియన్ బిహార్.. ఒడిశాకు రజతం

రజత పతకం, బహుమతితో ఒడిశా జట్టు క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని కళింగ మైదానంలో ఈనెల 16 నుంచి 21వరకు జరిగిన పదో సబ్‌జూనియర్ జాతీయ రగ్బీ 7 ఎస్ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. అండర్-15 బాలుర కేటగిరీలో నిర్వహించిన ఇందులో తుదిపోరులో బిహార్ జట్టు బాలురు 25-5 గోళ్ల తేడాతో ఒడిశా జట్టు బాలురపై గెలుపొంది ఛాంపియన్ టైటిల్ సాధించారు. దీంతో రాష్ట్ర జట్టు ద్వితీయస్థానం పొందింది. మూడవ స్థానానికి జరిగిన మ్యాచులో రాజస్థాన్ జట్టు 38-7 గోలులతో మహారాష్ట్ర జట్టును ఓడించింది. పోటీలనంతరం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర క్రీడా శాఖ కార్యదర్శి సచిన్ యాదవ్ విన్నర్, రన్నర్, రెండో రన్నర్ విజేత జట్లకు ట్రోఫీలు, పతకాలు, నగదు పురస్కారాలు ప్రదానం చేసి అభినందించారు. భారత రగ్బీ, ఒడిశా రగ్బీ ఫుట్‌బాల్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. రెండురోజులు నిర్వహించిన పోటీల్లో 24 రాష్ట్రాలకు చెందిన జట్లు తలపడిన సంగతి తెలిసిందే.

కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు చూస్తూ అతని బంధువులు, గ్రామస్థులు కొప్పెర్లలో గురువారం ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రంలోని పపడాహండి సమితిలోని భామినిలో ఉన్న విజయనగర్ బయోటెక్ సంస్థలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న జిల్లాలోని పూసపాటిరేగ మండలం కొప్పెర్ల గ్రామానికి చెందిన రామలింగాచారి(45) ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో అతన్ని విజయనగరం కేంద్రాసుపత్రికి తీసుకురాగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పరిశ్రమలో కాలుష్యం కారణంగానే రామలింగాచారి మృతి చెందారని, యాజమాన్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. కొప్పెర్లలో ఉన్న ఆ పరిశ్రమ అనుబంధ యూనిట్ వద్ద వారు మృతదేహంతో ఆందోళనకు దిగారు.

తేలుస్తారా.. తేల్చేస్తారా..?

★ ప్రస్తుతం చెరువు స్థలంలోని 2.10 ఎకరాల్లో 30 దుకాణాలు, గృహాలు వెలిశాయి.

★ 41 మందికి సంబంధించిన 3.53 ఎకరాల ఖాళీ స్థలం ఉంది.

★ సుమారు ఎకరా భూమిలో కొబ్బరి మొక్కలు, 7 ఎకరాలకుపైగా వ్యవసాయ భూములు, 1.48 ఎకరాల్లో పాఠశాల ఉన్నాయి.

★ సమీపంలోని నారాయణపురం కుడి ప్రధాన కాలువ భూమి సైతం 4.58 ఎకరాల వరకు కబ్జాకు గురైనట్లుగా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

వైకాపా హయాంలో అనేక ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. పంట కాలువలు, చెరువులు, కొండలు, గెడ్డలు దేన్నీ వదల్లేదు. ఆ భూములను కొందరు వ్యవసాయ క్షేత్రాలుగా మార్చేస్తే.. ఇంకొందరు నకిలీ పత్రాలు సృష్టించి భవంతులు కట్టేసుకున్నారు. ఎచ్చెర్ల మండలంలో అలాంటి అక్రమమే తాజాగా వెలుగులోకి వచ్చింది. రూ.కోట్ల విలువైన పెయ్యలవాని చెరువు ఆక్రమణపై ముఖ్యమంత్రి కార్యాలయానికే ఫిర్యాదు వెళ్లింది. ఈ విషయమై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ప్రభుత్వం జిల్లా అధికారులను ఆదేశించింది.

దుప్పలవలస రెవెన్యూ పరిధి సర్వే నంబరు 97లో 26 ఎకరాల విస్తీర్ణంలో పెయ్యలవాని చెరువు ఉంది. అక్కడ గతంలో కొందరి సాగుపట్టాలు ఇచ్చారని చెబుతున్నారు. మరికొందరు నకిలీ పత్రాలు సృష్టించుకుని నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టారు. చెరువు జాతీయ రహదారికి ఆనుకొని ఉండటంతో ఇక్కడ సెంటు భూమి రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు పలుకుతుండటంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.

చర్చనీయాంశంగా పెయ్యలవానిచెరువు ఆక్రమణ

2016లో ఖాళీగా చెరువు స్థలం

భవన నిర్మాణాలతో ప్రస్తుతం ఇలా..

ఆయన కనుసన్నల్లోనే..

ఎచ్చెర్ల మండలానికి చెందిన ఓ వైకాపా నేత కనుసన్నల్లోనే ఇదంతా జరిగిందని, కొన్నేళ్ల కిందట ఓ తహసీల్దారు సంతకాలతో నకిలీ పట్టాలు తయారుచేసి రూ.లక్షల్లో దోచుకొన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడే కాకుండా అలా నకిలీ పట్టాలతో మండలంలో పలు చోట్ల ప్రభుత్వ జాగాలను కబ్జా చేశారని, అందుకు అప్పట్లో వివిధశాఖల అధికారులు సహకరించినట్లు తెలుస్తోంది. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు రావడంతో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి 20 ఎకరాలకుపైగా ఆక్రమణలో ఉన్నట్లుగా ప్రాథమికంగా గుర్తించారు.

చర్యలు తీసుకుంటాం..

పెయ్యలవాని చెరువు ఆక్రమణపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే నోటీసులు జారీ చేస్తాం. పూర్తిస్థాయి నివేదిక రావాల్సి ఉంది. వచ్చాక ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, జేసీ

ఆయన నేత్రాలు సజీవం



విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: సర్వేంద్రియాల్లో నయనం ప్రధానం అన్నారు పెద్దలు.. కుటుంబ పెద్ద తమ మధ్య లేకపోయినా.. ఆయన నేత్రాలు మాత్రం సజీవంగా ఉండాలని భావించారు ఆ కుటుంబ సభ్యులు.. నేత్రదానానికి ముందుకొచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. విజయనగరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న కొత్తగవరవీధికి చెందిన **ఓం ప్రకాష్ ముందర(70)** బుధవారం గుండెపోటుతో మరణించారు. ఆయన కళ్లు వేరొకరికి ఉపయోగపడాలని సతీమణి, కుటుంబీకులు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి సమాచారం అందించారు. తరుణ్‌కుమార్ జహ్వార్ మార్వారి యువమంచ్ ప్రోత్సాహంతో రెడ్‌క్రాస్ ఆప్తమాలజీ టెక్నీషియన్ ఎ.రమణ మృతుడి కార్నియాలు సేకరించి, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు పంపించారు.

పర్యాటకానికి ఇదిగో దారి



సీతంపేటలోని సాహస ఉద్యానాన్ని చాలామంది చూసే ఉంటారు.. అంతకుమించి అందాలు దానికి సమీపంలోనే ఉన్నా.. దారులు తెలియకపోవడంతో వెళ్లడం లేదు. దీనిని గుర్తించిన అధికారులు పార్కులోనే ఇలా భారీ మ్యాప్ వేశారు. మెట్టుగూడ జలపాతం, జగతిపల్లి హిల్స్, పొల్ల వ్యూపాయింట్, వంశధార జలాశయంతో పాటు పలు పర్యాటక ప్రదేశాల మార్గాలను అందులో పొందుపరిచారు. – న్యూస్‌టుడే, సీతంపేట

సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు సురక్షితంగా ఉండేందుకు అన్ని సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రభాకరరెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల నిర్వాహకులకు తాగునీటి శుద్ధి పరికరాలు అందజేశారు. జిల్లాలోని 13 వసతి గృహాలకు వీటిని అందిస్తున్నామని, జాగ్రత్తగా ఉపయోగించాలని సూచించారు. వంట మనుషులకు ప్రత్యేకంగా రూపొందించిన ఏకరూప దుస్తులు, తొడుగులను అందజేయనున్నట్లు చెప్పారు. రుచికరంగా వంటలు చేసేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డీఆర్వో కె.హేమలత, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

రైతు యాప్‌పై అవగాహన

కూటమి ప్రభుత్వం రైతుల కోసం అందించిన ఏపీ ఏఐఎంఎస్ రైతు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఏవో అజయ్‌కుమార్ అన్నారు. కొళిగాం, లొద్దపుట్టి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఈ-పంట, పంట వివరాల నమోదు ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు సోనియా, జీవన, రైతులు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఘన జీవామృతంతో పంటలకు మేలు

ఘన జీవామృతం వినియోగంతో మెరుగైన దిగుబడులు వస్తాయని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనీ సీర కామరాజు తెలిపారు. బుధవారం కంచిలి మండలం గోకర్ణపురం యూనిట్ బూరగాంలో బయో రీసెర్చ్ సెంటర్ యజమాని కప్ప గోపీనాథ్ సమక్షంలో ఘన జీవామృతాన్ని తయారు చేసి దాని ప్రయోజనాలను రైతులకు వివరించారు. లోహిదాసు, డిల్లేశ్వరి, తేజావతి, రాము ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని తెదేపా మండలాధ్యక్షుడు మాదిన రామారావు అన్నారు. ఈ మేరకు బుధవారం రూ.2.30 కోట్లతో నిర్మించనున్న ఒడియా నారాయణపురం రహదారి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ చొరవతో మండలంలో అనేక గ్రామాల్లో రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కిశోర్ పాడి, పూర్ణ, జ్ఞానారావు, అశోక్ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

క్రీడలతో మానసిక ఉల్లాసం...

క్రీడలతో యువతలో స్నేహభావం, మానసిక స్థైర్యం పెరుగుతాయని వక్తలు పేర్కొన్నారు. మకరాంపురంలో మాజీ సర్పంచి వజ్జ మృత్యుంజయరావు అధ్యక్షతన ఎంపీఎల్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఐపీఎల్ తరహాలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ చేశారు. దేవదాస్‌రెడ్డి, ఇప్పిలి కృష్ణారావు, కడియాల ప్రకాష్, ఎస్.శివరాంప్రసాద్, శోభన్ బాబు, మాదిన రామారావు, రమణ, భోగేశ్వరరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

బొడొ కుశస్థలి, సనొ కుశస్థలి విలీనం చేయాలి

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) చుట్టు పక్క ప్రాంతాల్లోని పలు పంచాయతీలు, గ్రామాలు బీఈఎంసీలో విలీనం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సహరొతొలా అంచల క్రియానుస్థాన్ కమిటీ ప్రతినిధులు గురువారం బీఈఎంసీ ఉపకమిషనర్ కల్యాణి సంఘమిత్రను కలిసి ఓ వినతి పత్రం అందజేశారు. బీఈఎంసీలో మొత్తం 14 పంచాయతీలు, 32 గ్రామాలను విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, వాటిలో బొడొ కుశస్థలి, సనొ కుశస్థలి గ్రామాల పేర్లు లేవని వారు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఆ రెండు గ్రామాలను కూడా విలీనం చేయాలని వారు కోరారు. స్పందించిన ఆమె మాట్లాడుతూ మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని తరువాత లేఖలో పేర్కొన్నట్లు, అందులో ఆ రెండు గ్రామాల పేర్లున్నాయని అవి కూడా విలీనమవుతాయని ఉపకమిషనర్ సంఘమిత్ర చెప్పారు.

18 ఏళ్ల పోరాటంలో గెలుపు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఉద్యోగాలు పోయిన రైల్వే క్యాటరింగ్ వెండర్స్ తమకు న్యాయం చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. 172 మంది కార్మికులు ఐఎన్‌టీయూసీ నాయకుడు అరవింద్ పాండే నేతృత్వంలో పోరాటం చేశారు. ఇటీవల హైకోర్టు 172 మందికి రూ.4 లక్షలు జరిమానాగా చెల్లించమని ఆదేశించింది. దీంతో వాళ్ల ఆనందానికి అవధులు లేవు

పూటకో వేషం.. మాటలతో మోసం..!

షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే దండిగా లాభాలొస్తాయని... ఉద్యోగాలిప్పిస్తామని.. లింక్ పంపిస్తే చాలు మీ ఖాతాలో రూ.5 వేలు జమవుతాయని.. ఇలా ఎన్నో రకాలుగా ఆశపెట్టి సైబర్ నేరగాళ్లు అమాయకులను దోచుకుంటున్నారు. జిల్లాలో సైబర్ మోసాలకు అడ్డుకట్ట పడట్లేదు. మాయమాటలు నమ్మి అత్యాశతో గతేడాది 79 మంది రూ.4.57 కోట్లు పోగొట్టుకున్నారు. అందులో రూ.36 లక్షలు మాత్రమే రికవరీ జరిగింది. జిల్లాల్లో పెట్టుబడులు, ఆన్‌లైన్ లావాదేవీలు, ఉద్యోగాల పేరుతోనే ఎక్కువ సైబర్ మోసాలు జరుగుతున్నాయి. నకిలీ యాప్‌ల్లో ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వంటి వివరాలు నమోదు చేయగానే నేరగాళ్లు బ్యాంకు ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. చరవాణి నంబర్లు సేకరించి మాయ మాటలు చెప్పి బోల్తా కొట్టిస్తున్నారు. డిజిటల్ అరెస్టుల పేరుతో భయపెడుతుండటంతో కొందరు రూ.లక్షల్లో ముట్టజెప్పేస్తున్నారు. మోసపోతున్న వారిలో ఎక్కువ మంది పోలీసు స్టేషన్ వరకు రావట్లేదు. బాధితుల్లో ఎక్కువ మంది విశ్రాంత ఉద్యోగులు, విద్యావంతులే ఉంటున్నారని పోలీసులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

సైబర్ నేరగాళ్ల వలలో జిల్లావాసులు

ఏడాదిలో రూ.4.57 కోట్లు కొల్లగొట్టేశారు

అప్రమత్తతతోనే మేలు..

★ ఆదాయపుపన్ను, సీబీఐ, సీఐడీ, ఈడీ తదితర సంస్థల పేర్లు చెప్పి ఎవరైనా బెదిరిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దు.

★ ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తులు సందేశాలు పంపినా.. ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలి.

★ పరిచయం లేని వ్యక్తులకు బ్యాంకు ఖాతాల వివరాలు, చరవాణి నంబర్లు చెప్పొద్దు. యాప్‌ల్లోనూ నమోదు చేయొద్దు.

జాగ్రత్తలు పాటించాలి..

సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా మోసాలకు పాల్పడుతున్నారు. డిజిటల్ అరెస్టుల పేరుతో బెదిరింపులకు పాల్పడటం వంటి ఘటనలు పెరిగిపోతున్నాయి. అత్యాశకు పోతే ఉన్న డబ్బును పోగొట్టుకోవాల్సి వస్తుంది. ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలి. సైబర్ మోసానికి గురైనా, ఏదైనా అనుమానం వచ్చినా తక్షణమే 1930 నంబరుకు ఫోన్ చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం తెలియజేయండి.

– పి.శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ(క్రైం)

జిల్లాలో గతేడాది సైబర్ నేరాలు..

మోసం రకం	కేసులు	పోగొట్టుకున్న మొత్తం (రూ.లక్షల్లో..)
షేర్లు, పెట్టుబడులు, వ్యాపారం	6	197
క్రెడిట్ కార్డు	4	6
యూపీఐ, ఆన్‌లైన్ లావాదేవీలు	12	9.20
పార్ట్‌టైం ఉద్యోగాలు	11	0.26
డిజిటల్ అరెస్టులు	6	76
ఏపీకే ఫైల్స్	5	2.18
కేవైసీ, లింక్	8	1.29
ఫోన్‌కాల్, వాయిస్, కమ్యూనికేషన్	6	140
ఓటీపీ	4	2.4
మ్యాట్రిమోనీ	3	2.6
ఏటీఎం	11	12.2
ఉద్యోగం పేరుతో..	2	2.12
మోసపూరిత ఈ మెయిల్స్	1	0.80

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ వాళ్లలో పోటీతత్వం పెరగాలని కలెక్టర్ మనోజ్ సత్యవాన్ అన్నారు. జిల్లాలో 14 సమితుల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ 10వ తరగతి పరీక్షలకు తయారవుతున్న ప్రతిభావంతులైన 150 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి 5 రోజుల శిక్షణా తరగతులు నిర్వహించి, మరింత మెరుగైన ఫలితాలను పొందేలా సూచనలు, సలహాలు అందజేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న మనోజ్ సత్యవాన్ మహాజన్

(c) eenadu

ఏఆర్ రెహమాన్‌పై భాజపాకు కోపం లేదు: అన్నామలై

సైదాపేట, న్యూస్‌టుడే: ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్‌పై భాజపాకు ఎలాంటి కోపమూ లేదని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. చెన్నైలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాటలను న్యాయమూర్తి ఖండించిన సంగతి అందరికీ తెలిసిందేనని, హైకోర్టు మందలించినప్పుడే పదవికి రాజీనామా చేసుండాలని చెప్పారు. డీఎంకేకు వంత పాడే పార్టీగా కమ్యూనిస్టులు మారారని విమర్శించారు. ఏఆర్ రెహమాన్ ప్రసంగం తానూ విన్నానని, ఏ వేదికపైనయినా తమిళంలో మాట్లాడి మన మాతృభాషకు వన్నె తెచ్చే వ్యక్తి రెహమాన్ అని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యల్లో కొన్నింటిని ఏదేదో చేసి కొంతమంది అనవసర సమస్యలు సృష్టిస్తున్నారని తెలిపారు. భాజపాకు, రెహమాన్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఆయనపై భాజపాకు ఎలాంటి కోపమూ లేదని పేర్కొన్నారు.

27న బ్యాంకు ఉద్యోగుల సమ్మె

సైదాపేట: దేశ వ్యాప్తంగా ఈనెల 27వ తేదీ బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేయనున్నారు. దీని గురించి అఖిల భారత బ్యాంకు అధికారుల సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్.నాగరాజన్ విడుదల చేసిన ప్రకటనలో... జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ)లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్రం అనుమతి ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని తెలిపారు. బ్యాంకు ఉద్యోగులకు ఐదు పనిదినాలు కల్పించాలని, పింఛను పెంచాలన్న తదితర డిమాండ్లు చాలా కాలంగా ఉన్నాయని చెప్పారు. ఈ డిమాండ్లను 6 నెలల్లో నెరవేరుస్తామని 2024లో భారత బ్యాంకుల సంఘం హామీ ఇచ్చిందన్నారు. అయితే ఇంతవరకు నెరవేర్చలేదని, ఈ నేపథ్యంలో 27న దేశవ్యాప్తంగా సమ్మె చేసేందుకు నిర్ణయించామని తెలిపారు.

నేడు ప్రధాని మోదీ రాక

మధురాంతకంలో బహిరంగ సభ

మామల్లపురం: చెంగల్పట్టు జిల్లా మధురాంతకం సమీపాన శుక్రవారం(నేడు) సాయంత్రం నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. జాతీయ రహదారి పక్కనే సభకు ఏర్పాట్లు చేశారు. 15 వేల మంది పోలీసులను భద్రత కోసం మోహరిస్తున్నారు. బుధవారం ఉదయం దిల్లీ నుంచి చెన్నై చేరుకున్న కేంద్ర భద్రతాదళం పోలీసులు వేదిక ప్రాంగణాన్ని ఆధీనంలోకి తీసుకొని మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ప్రధాని పర్యటన దృష్ట్యా మధురాంతకం, పరిసర ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం జాతీయ రహదారిలో రాకపోకలను నిషేధించారు. వాహనాలను మామండూర్, మామల్లపురం మీదుగా మళ్లిస్తారు.

ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చుతాం

☛ శాసనసభలో సీఎం స్టాలిన్ భరోసా ☛ అన్నాడీఎంకే సభ్యుల వాకౌట్

చెన్నై, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను సాధ్యమైనంత వరకు తప్పకుండా నెరవేర్చుతామని శాసనసభలో ముఖ్యమంత్రి స్టాలిన్ భరోసా ఇచ్చారు. శాసనసభ రెండోరోజు సమావేశం గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైంది. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యుల ప్రశ్నలకు సంబంధిత శాఖల మంత్రులు సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళనలు, డిమాండ్ల గురించి అన్నాడీఎంకే సభ్యుడు తంగమణి లేవనెత్తిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులపై ప్రస్తుతం చూపిస్తున్న ఇదే శ్రద్ధ అన్నాడీఎంకే హయాంలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. డిమాండ్ల కోసం పోరాడటం ఉద్యోగుల హక్కు అని, వాటిని పరిష్కరించడానికి మంత్రులు ఎన్నోసార్లు చర్చలు జరిపారని తెలిపారు. డిమాండ్లలో 95-98శాతం పరిష్కరించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలోలా టెస్మా, ఎస్మా వంటి చట్టాలను తీసుకురాలేదని, ఉద్యోగులను రాత్రికి రాత్రే అరెస్టు చేయలేదని, జైళ్లలో పెట్టలేదని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల 23ఏళ్ల సమస్యను తమ ప్రభుత్వం పరిష్కరించిందని, దానిని సహించలేక తాము ఏమీ చేయలేదని పదేపదే ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. పౌష్టికాహార, అంగన్‌వాడీ ఆర్గనైజర్లలతో చర్చలు జరుపుతున్నామన్నారు. మరోవైపు పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులూ పోరాడుతూనే ఉన్నారని తెలిపారు. సాధ్యమైనంత వరకు వారి డిమాండ్లను కచ్చితంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

రూ.1,831 కోట్లు సరైన లెక్కే: తంగమణి మాట్లాడుతూ.. పుదుమై పెణ్, తమిళ్ పుదల్వన్ పథకాల లబ్ధిదారుల వివరాలను గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం సక్రమంగా వెల్లడించలేదన్నారు. ఇందుకు ఉన్నత విద్యాశాఖ మంత్రి గోవి.చెళియన్ సమాధానమిచ్చారు. ఈ పథకాల కింద అర్హులకు మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు ప్రతినెలా రూ.వెయ్యి అందిస్తున్నట్లు తెలిపారు. సభ్యుడు రూ.720 కోట్లు ఖర్చుగా చెప్పిన లెక్క సరికాదని, రూ.1,831 కోట్లు అనేది సరైన లెక్కే అవుతోందని ఉద్ఘాటించారు.

విద్యార్థుల ఓట్ల కోసమే ల్యాప్‌టాప్‌లు: శాసనసభ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో ఎడప్పాడి పళనిసామి మాట్లాడారు.. 5లక్షల మంది కోళ్లఫారం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కోళ్ల పెంపకందారులకు కిలోకు రూ.6.50 కూలీగా ఇస్తున్నారని, పెంచాలని డిమాండ్ చేశారు. 6 నెలలుగా రైతులు పోరాడుతున్నారని, 5లక్షల కార్మికుల జీవనాధారం ప్రశ్నార్థకంగా ఉందని పేర్కొన్నారు. ఉచిత ల్యాప్‌టాప్ అందజేత పథకాన్ని నిలిపిన డీఎంకే ప్రభుత్వం ప్రస్తుతం విద్యార్థుల ఓట్లను ఆకర్షించేందుకే మళ్లీ ప్రారంభించిందన్నారు.

మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న ఎడప్పాడి పళనిసామి

రైతు సమస్యలపై..

రైతులకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను మాట్లాడేందుకు అనుమతించాలని ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిసామి కోరారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ... వాటిపై శుక్రవారం సభలో మాట్లాడొచ్చని, ఈ సందర్భంగా లేవనెత్తే ప్రశ్నకు సంబంధితశాఖ మంత్రి సమాధానం ఇస్తారని తెలిపారు. ఏకీభవించని అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలంటూ మూకుమ్మడిగా గళం విప్పడంతో సభలో గందరగోళం చోటుచేసుకుంది. సభాపతి సూచనలను బేఖాతరు చేస్తూ తమ వైఖరిని కొనసాగించడంతోపాటు సభ నుంచి వాకౌట్ చేశారు.

శాసనసభకు ఆదివాసీ మహిళల రాక: శాసనసభ కార్యక్రమాలను ఇప్పటివరకు పాఠశాల, కళాశాల విద్యార్థులు, ప్రజలు, ప్రముఖులు పలువురు వీక్షించిన నేపథ్యంలో తొలిసారిగా నీలగిరి జిల్లా గూడలూర్‌కు చెందిన ఆదివాసీ మహిళలు తిలకించారు. వారు తమ సంప్రదాయ దుస్తుల్లో శాసనసభకు వచ్చారు. వారికి సిఫారసు లేఖను గూడలూర్ ఎమ్మెల్యే(అన్నాడీఎంకే) పొన్ జయశీలన్ అందించారు.

శాసనసభ కార్యక్రమాలను తిలకించడానికి వచ్చిన ఆదివాసీ మహిళలు

రోడ్ల పునరుద్ధరణకు రూ.1,503.78 కోట్లు

చెన్నై, న్యూస్‌టుడే: దిత్వా, భారీవర్షాలకు దెబ్బతిన్న రోడ్లను రూ.1,503.78 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టడానికి ముఖ్యమంత్రి స్టాలిన్ అనుమతించారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కార్పొరేషన్, మున్సిపాలిటీ, పట్టణ పంచాయతీల్లో దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించే చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అర్బన్ రోడ్ల అభివృద్ధికి 2025-26వ ఏడాదిలో ఇప్పటివరకు రూ.5,257.78 కోట్లను ప్రభుత్వం అందించినట్లు పేర్కొంది.

ఏఎంఎంకే ఎన్డీయేలో చేరడం సంతోషకరం: అమిత్‌షా

సైదాపేట, న్యూస్‌టుడే: టీటీవీ దినకరన్ నేతృత్వంలోని ఏఎంఎంకే.. ఎన్డీయేలో చేరడం సంతోషంగా ఉందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తన ఎక్స్ వేదికగా తెలిపారు. డీఎంకే వారసత్వ, అవినీతి ప్రభుత్వంతో ప్రజలు నీరసించి పోయారని విమర్శించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే తమిళనాడును అభివృద్ధి, సంక్షేమంలో కొత్త శిఖరాలకు తీసుకెళ్లనుందని పేర్కొన్నారు.

ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుంది

☛ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

సైదాపేట, న్యూస్‌టుడే: రాబోయే శాసనసభ ఎన్నికల్లో తమిళనాట ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని కేంద్రమంత్రి, తమిళనాడు భాజపా ఎన్నికల ఇన్‌ఛార్జి పీయూష్ గోయల్ తెలిపారు. పీయూష్ గోయల్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్, ఎమ్మెల్యే వానతీ శీనివాసన్ తదితర భాజపా నేతలకు అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి గురువారం ఆయన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి మరింత బలోపేతం చేయటం, మధురాంతకంలో మోదీ సభ విషయమై చర్చించారు. అనంతరం పీయూష్ గోయల్ విలేకర్లతో మాట్లాడుతూ.. డీఎంకే కుటుంబ పాలనలో రైతులు, మహిళలు, యువకులు తదితర అన్నివర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. అన్ని రంగాల్లో అవినీతికి పాల్పడటమే డీఎంకే సాధన అని పేర్కొన్నారు. ఉదయనిధి స్టాలిన్ దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన్ను వెంటనే ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఉదయనిధి వ్యాఖ్యలను న్యాయస్థానమే ఖండించిందని తెలిపారు. ఎడప్పాడి పళనిసామి తన పాత స్నేహితుడన్నారు.

పీయూష్ గోయల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఈపీఎస్

మేనిఫెస్టో కాపీ కొట్టాల్సిన అవసరం లేదు.

. ఎడప్పాడి పళనిసామి విలేకర్లతో మాట్లాడుతూ... ఇతరుల ఎన్నికల మేనిఫెస్టో కాపీ కొట్టాల్సిన అవసరం అన్నాడీఎంకేకు లేదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ సభ రాష్ట్రంలో మార్పు తెస్తుందన్నారు. అన్ని రంగాల్లో డీఎంకే విఫలమైందని ఆరోపించారు.

ఆలస్యంగా నడిచిన ఎయిరిండియా విమానాలు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై నుంచి వెళ్లాల్సిన ఎయిరిండియా విమానాలు గురువారం ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు ఇబ్బందులెదుర్కొన్నారు. అర్ధరాత్రి ఒంటి గంటలకు సింగపూర్ వెళ్లాల్సిన విమానం తెల్లవారుజామున 3.10కి, 5.40కి వెళ్లాల్సిన మరో విమానం ఉదయం 7.40కి బయలుదేరింది. చెన్నై నుంచి దిల్లీకి ఉదయం 6.50కి వెళ్లాల్సిన విమానం 9.15కి, 9.50 విమానం 10.55కి బయల్దేరింది. 7.15కి ముంబై వెళ్లాల్సిన విమానం 10కి, 11.40కి వెళ్లాల్సిన విమానం మధ్యాహ్నం 1.15కి బయలుదేరాయి.

3 నెలలుగా అగ్రస్థానంలో చెన్నై

◗ విమానాశ్రయ సేవల్లో కీలక మార్పులు
◗ 2045 వరకు ఇబ్బందిలేకుండా వసతుల పెంపు
◗ 'ఈనాడు'తో డైరెక్టర్ ఎం.రాజకిషోర్

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధికారి ఎం.రాజకిషోర్ చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయానికి డైరెక్టర్‌గా వచ్చారు. సెప్టెంబరులో బాధ్యతలు స్వీకరించి పలు కీలక మార్పులు తీసుకొచ్చే దిశగా వెళ్తున్నారు. తద్వారా వివిధ సేవల ర్యాంకింగ్ మెరుగుపడింది. ఈ నేపథ్యంలో ఆయన 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.. **- ఈనాడు-చెన్నై**

ఎం.రాజకిషోర్

టెర్మినల్‌లోకే కారు

ఆవరణలోని మల్టీలెవెల్ కార్ పార్కింగ్ నుంచి విమానాశ్రయ టెర్మినళ్ల మధ్య నడుచుకుంటూ వెళ్లడం, రావడంలో ప్రయాణికుల నుంచి విమర్శలు వచ్చేవి. దీన్ని గుర్తించి నిబంధనలకు విరుద్ధంగా వెళ్లకుండా ఓ ఆలోచన చేశాం. ఇదివరకైతే 'పసుపు' బోర్డు కార్లు టెర్మినల్‌కు వచ్చే అవకాశం లేదు. ఇప్పుడు కార్ పార్కింగ్ కాంట్రాక్టర్‌కు నష్టం కలగకుండా ప్రత్యేక లైన్లు ఏర్పాటుచేసి టెర్మినల్‌కే ఆ కార్లు ప్రయాణికుల కోసం వచ్చి తీసుకెళ్లేలా ప్రత్యేక ప్లాజా కట్టాం. ఇదెంతో వెసులుబాటు కలిగిస్తోంది.

విమానాశ్రయంలోని అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుని ముందుకెళ్లడం మంచి ఫలితాలు ఇస్తోంది. ఇటీవలికాలంలో వచ్చిన మార్పుల్లో ఇక్కడి అధికారులు, సిబ్బంది సహకారం ప్రశంసనీయం. ప్రయాణికుల వసతి, వారి అభిప్రాయాల మేరకు వెల్లడించే విమానాశ్రయ సేవల నాణ్యత(ఏఎస్‌క్యూ)కు సంబంధించి అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో చెన్నై విమానాశ్రయం ముందుంది. 5కు 4.93 స్కోర్ సాధించింది. విమానాశ్రయ ఆవరణలోకి వచ్చినప్పటి నుంచి విమానంలో ఎగిరే వరకు అన్నిరకాల సేవలపై సంతృప్తి వ్యక్తం చేయడంతో ఈ వృద్ధి కనిపించింది. ఎవరూ ఇబ్బందిపడనంతగా ఇక్కడ సేవలు అందుతున్నాయి.

ఇండిగో సంక్షోభం తలెత్తినప్పుడు..

ఇండిగో విమానాలు పదుల సంఖ్యలో ఆకస్మికంగా రద్దయిన పరిస్థితుల్లో గందరగోళం నెలకొంది. విమానాలు రద్దై, ఆ సమాచారం లేక, ప్రయాణికులు గొడవలు పడిన దాఖలాలు కనిపించాయి. విమానాశ్రయం సామర్థ్యానికి మించి ప్రయాణికులు గుమికూడిన పరిస్థితులు మాకు పెద్ద సవాలుగా మారాయి. ఇండిగో కాల్ సెంటర్ సైతం స్తంభించింది. ప్రమాదాన్ని గుర్తించి మేం వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు మొదలుపెట్టి రెండో రోజే పరిస్థితుల్ని అదుపులోకి తెచ్చాం. అత్యవసర సేవలతో పాటు భోజన ఏర్పాట్లు, పిల్లలకు పాలు, ఉండేందుకు వసతి అందుబాటులోకి తెచ్చాం. ట్రాఫిక్ రద్దీని అప్పటికప్పుడు నియంత్రించేందుకు ప్రత్యేక మార్షల్స్‌ను, అదనపు పోలీసు బలగాల్ని నియమించాం.

● 24×7 కాల్‌సెంటర్‌ను విమానాశ్రయంలో ఏర్పాటు చేశాం. రోజుకు 200-300 కాల్స్ వచ్చేవి. వారికి కావాల్సిన సమాచారం, ప్రత్యామ్నాయ ప్రయాణాలపై ఎయిర్‌లైన్స్‌తో మాట్లాడేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించాం. దీంతో క్రమంగా టెర్మినల్‌పై ప్రయాణికుల ఒత్తిడి తగ్గింది. బస్సు, రైలు ప్రయాణాల సమాచారం కోసం హెల్ప్‌డెస్క్‌లను ఉంచడం మేలైంది. ఇది మాకు కొత్త అనుభవం.

సమయపాలనకు కొలమానం

ప్రయాణికులు టెర్మినల్ భవనంలోకి వచ్చినప్పటి నుంచి విమానం బయలుదేరే వరకు, అలాగే ఒక విమానం నిర్ణీత సమయానికి వచ్చినప్పటి నుంచి లగేజీ ప్రయాణికులకు అందే దాకా, అదే విమానం తిరిగి టేకాఫ్ అయ్యే దాకా.. మధ్యలోని వ్యవస్థలన్నీ సాఫీగా ప్రయాణికులకు అందుతున్నాయో లేదో తేల్చేది ఆన్‌టైమ్ పర్ఫార్మెన్స్ (ఓటీపీ) ర్యాంకింగ్. ఈ కేటగిరిలో చెన్నై చాలా మెరుగ్గా ఉంది. గత 3నెలలుగా దేశంలోనే తొలిస్థానంలోనే కొనసాగుతోంది. ఇది ప్రతి విభాగం పనితీరుకు, సమయపాలనకు కొలమానంగా చెప్పుకోవచ్చు.

అభివృద్ధిపై ప్రణాళికలు

ఈ ఏడాది జులైకి టెర్మినళ్ల విస్తరణ పనులు పూర్తవుతాయని అనుకునా కొన్ని కారణాలతో ఆగస్టు, సెప్టెంబరులోపు ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కార్గో విస్తరణ కూడా చేస్తున్నాం. భవిష్యత్తులో 2045 దాకా ఎలాంటి ఇబ్బంది రాకుండా విమాన, ప్రయాణికుల వసతుల్ని సిద్ధం చేస్తున్నాం. వాణిజ్య వనరులను కూడా పెంచుతున్నాం.

ఆరు నెలలకోసారి మిత్రులను కలుస్తా

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఎంత బిజీగా ఉన్నా ఆరు నెలలకోసారి స్నేహితులతో కలుస్తానని నటుడు రజనీకాంత్ తెలిపారు. కోయంబత్తూర్‌లోని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం 1975-79 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం మంగళవారం జరిగింది. విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వంద మందికి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. నటుడు రజనీకాంత్ అభినందనలు తెలిపిన వీడియో కార్యక్రమంలో ప్రదర్శించారు. అందులో మాట్లాడిన ఆయన... ఈ విశ్వవిద్యాలయంలో చదువుకున్న చాలామంది గొప్పస్థాయికి ఎదిగారన్నారు. బంధువులు ఉన్నా, స్నేహితులను కలవడం మరింత ఆనందకరంగా ఉంటుందన్నారు. శివాజీ పేరు తాను మర్చిపోయినా, స్నేహితులు అదే పేరుతో పిలుస్తున్నందుకు సంతోషంగా ఉంటుందన్నారు.


రజనీకాంత్

రాష్ట్రంలో పెరుగుతున్న గన్యా కేసులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గన్యా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో నియంత్రించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అన్ని జిల్లా, మున్సిపల్ ఆరోగ్య అధికారులను ఆదేశించింది. చెన్నై, విళుపురం, తెన్‌కాశీ, తేని, కడలూర్, చెంగల్పట్టు, కాంచీపురం, అరియలూర్ జిల్లాల్లో గన్యా కేసులు పెరుగుతున్నాయి. చికిత్సకు సంబంధించిన మార్గదర్శకాలు https.///ncbdc.mohfw.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు. ఆస్పత్రుల్లో డెంగీ, గన్యా బాధితులు కోసం ప్రత్యేకవార్డులు ఏర్పాటు చేయాలని, దోమతెరలతో కూడిన బెడ్ సౌకర్యాలు సిద్ధం చేయాలన్నారు. ఏడిస్ దోమల వృద్ధి అడ్డుకోవడానికి ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. క్రిమినాశిని పిచికారీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు నిద్రించేటప్పుడు దోమతెరలు ఉపయోగించాలని సూచించారు.

26 నుంచి టీవీకే ఎన్నికల ప్రచార కమిటీ పర్యటన

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో టీవీకే ఎన్నికల ప్రచార కమిటీ ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్త పర్యటన చేపట్టనుంది. ఆ మేరకు పార్టీ అధిష్ఠానం విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎన్నికల ప్రచార కమిటీ వరుసగా 10 రోజులు పర్యటించనుందని తెలిపింది. తొలిరోజు చెన్నైలో 14 శాసనసభ నియోజకవర్గాలు, తిరువళ్లూర్, రాణిపేట్టై, వేలూర్, ఆంబూర్, రెండో రోజు కృష్ణగిరి, ధర్మపురి, తిరువణ్ణామలై, కళ్లకురిచ్చి, మూడో రోజు సేలం, నామక్కల్, కరూర్, తిరుప్పూర్, 4వ రోజు ఈరోడు, మేట్టుపాళెయం, కోయంబత్తూర్, 5వ రోజు దిండుగల్, తేని, విరుదునగర్, తెన్‌కాశి, 6వ రోజు తిరునెల్వేలి, నాగర్‌కోవిల్, తూత్తుకుడి, రామనాథపురం, 7వ రోజు మదురై, శివగంగై, పుదుకోట్టై, తిరుచ్చి, 8వ రోజు తంజావూర్, తిరువారూర్, నాగపట్టినం, మయిలాడుతురై, 9వ రోజు అరియలూర్, పెరంబలూర్, విళుప్పురం, కడలూర్, 10వ రోజు పుదుచ్చేరి, చెంగల్పట్టు, కాంచీపురం నియోజకవర్గాల్లో పర్యటించనుంది.

మల్టీ ట్రాన్స్‌పోర్ట్ కమర్షియల్ హబ్‌కు శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

మల్టీ ట్రాన్స్‌పోర్ట్ కమర్షియల్ హబ్‌కు శంకుస్థాపన

చెన్నై: మందవెళిలో నిర్మించనున్న సమీకృత మల్టీ ట్రాన్స్‌పోర్ట్, కమర్షియల్ హబ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. చెన్నై మెట్రో అస్సెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్(సీఎంఏఎంఎల్) తరఫున మందవెళి బస్ డిపో, టెర్మినస్‌లో రూ.167.09 కోట్లతో సమీకృత మల్టీ ట్రాన్స్‌పోర్ట్, కమర్షియల్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్మాణ పనులకు సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం ముఖ్యమంత్రి స్టాలిన్ శంకుస్థాపన చేశారు. చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) తరఫున రూ.60 కోట్లతో రాజీవ్‌గాంధీ రోడ్డు ఒక్కియంమడువులో నిర్మించిన 4వరుసల రోడ్డు వంతెనను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

సామాజిక మాధ్యమాల ప్రకటనలు నమ్మొద్దు

☛ ఆయుష్ ఔషధ నియంత్రణ విభాగం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన ఆధారాల్లేని సంప్రదాయ వైద్య సలహాలను అనుసరించొద్దని ఆయుష్ ఔషధ నియంత్రణ విభాగం సూచించింది. మదురైకు చెందిన ఓ యువతి బరువు తగ్గాలని 'వెన్కారం' అనే నాటుమందు తీసుకోవడంతో మృతి చెందిన ఘటన తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆయుష్ ఔషధ నియంత్రణ విభాగం అధికారులు వివరణ ఇచ్చారు. ఆయుష్ మందులపై అనవసర ప్రకటనలు టెలివిజన్‌లో తగ్గించినా సామాజికమాధ్యమాల్లో నియంత్రించడం సవాలుగా మారిందన్నారు. చాలా ప్రకటనలు మొబైల్‌ఫోన్ నంబర్‌కు మాత్రమే వస్తాయన్నారు. ఆ నెంబర్‌కు ఫోన్ చేసి చిరునామా అడిగితే వివరాలు ఇవ్వడం లేదన్నారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఆయుష్ వైద్యం సలహాలను పాటించకూడదన్నారు. సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో సిద్ధ వైద్యులను సంప్రదించి మందులు తీసుకోవచ్చని పేర్కొన్నారు.

పొంగల్ కానుక ప్రభుత్వానికి వాపస్

టీనగర్, న్యూస్‌టుడే: పొంగల్ నగదు కానుకను ఓ సామాజిక కార్యకర్త ప్రభుత్వానికే వెనక్కి పంపారు. ప్రభుత్వం పొంగల్ పండుగ సందర్భంగా రేషన్‌కార్డు దారులకు అందజేసిన రూ.3 వేలు నగదును తిరునెల్వేలి జిల్లా కరుత్తపిళ్లైయూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త క్రిస్టోఫర్ రేషన్‌షాపు ద్వారా అందుకున్నారు. అనంతరం కొద్దిసేపటికే ఆ నగదును పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా చెన్నైలోని సచివాలయానికి పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, తనవంతుగా ఏదైనా చేయాలనిపించి నగదు వెనక్కి పంపినట్లు పేర్కొన్నారు. గతంలోనూ ఇలాంటి నగదు బహుమతులు తీసుకోకుండా వదిలేసేవాడినని, ఆ డబ్బు తిరిగి ఖజానాకు చేరుతుందో లేదోనే సందేహం ఉండేదని, అందుకే ఈసారి స్వయంగా మనీ ఆర్డర్ చేశానని వివరించారు.


మనీ ఆర్డర్‌ను చూపుతున్న క్రిస్టోఫర్

పుస్తకాలు జీవితాన్ని ఉన్నతంగా మారుస్తాయి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుస్తకాలు జీవితాన్ని ఉన్నతంగా మారుస్తాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.మహదేవన్ తెలిపారు. దక్షిణ భారత పుస్తక విక్రేతలు, ప్రచురణకర్తల సంఘం తరఫున నిర్వహించిన 49వ చెన్నై పుస్తక ప్రదర్శన బుధవారంతో ముగిసింది. సుమారు వెయ్యి స్టాళ్లను ఏర్పాటు చేయగా 13లక్షల మంది తిలకించారు. ప్రచురణ విభాగంలో 25 ఏళ్ల సేవలు పూర్తిచేసుకున్న ఉద్యోగులకు అవార్డులను అందించి సత్కరించారు. అనంతరం న్యాయమూర్తి జస్టిస్ ఆర్.మహదేవన్ మాట్లాడుతూ... తమిళం 3వేల సంవత్సరాల పురాతన భాష అని, ఇది జ్ఞానాన్ని అందించిందన్నారు. నిరంతర పఠనంతో జ్ఞానం విస్తృతమవుతుందన్నారు.


అవార్డు గ్రహీతలతో న్యాయమూర్తి జస్టిస్ ఆర్.మహదేవన్

పాఠాలు చెబుతారు.. పతకాలూ సాధిస్తారు

☛ అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న ప్రధానోపాధ్యాయిని

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సత్యమంగళానికి చెందిన విజయలక్ష్మి ఒకవైపు ఉపాధ్యాయ వృత్తి నిర్వర్తిస్తూనే మరోవైపు తనకు ఆసక్తి ఉన్న అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నారు.

గతేడాది డిసెంబరులో చెన్నై నెహ్రూ స్టేడియంలో జరిగిన సీనియర్ ఆసియా అథ్లెటిక్స్ పోటీల్లో హ్యామర్ త్రోలో స్వర్ణం, షాట్‌పుట్, డిస్కస్ త్రోలో రజత పతకాలు సాధించారు. ఆమె క్రీడ ప్రయాణాన్ని వివరించారిలా..

ఉపాధ్యాయ ఉద్యోగం నాకు రెండో ఛాయిస్ మాత్రమే. క్రీడలు నా మొదటి ఎంపిక. సొంతూరు కూత్తంబపూండి. నాన్న అయ్యాసామి, అమ్మ జ్ఞానమ్మాల్. ముగ్గురు సోదరులు ఉన్నారు. చిన్నప్పటి నుంచి క్రీడలంటే చాలా ఇష్టం. ఆరో తరగతి చదువుతున్నప్పుడు తొలిసారిగా పరుగు పందెం, షాట్‌పుట్‌వంటి పోటీల్లో పాల్గొన్నారు. జిల్లాస్థాయిలోనూ గెలుపొందాను. ఆ తర్వాత ఫుట్‌బాల్ టీంలో చేరి జాతీయస్థాయిలో ఆడాను. పోలీస్ కావాలనే లక్ష్యం ఉండగా నాన్న నన్ను ఉపాధ్యాయినిగా చూడాలని ఆశపడటంతో ప్లస్‌టూ ముగించగానే టీచర్ ట్రైనింగ్‌కు వెళ్లాను. నాకు కుమారుడు పుట్టి పాఠశాలకు వెళ్లడం ప్రారంభించినప్పుడు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగం దొరికింది. స్కూల్లో పిల్లలతో పాటు ఆటలు ఆడేదాన్ని. ఆ విషయం నా భర్త రాజగోపాల్‌కు చెప్పడంతో క్రీడల్లో వెళ్లేందుకు ప్రోత్సహించారు.

పతకాలతో విజయలక్ష్మి

కృషి చేస్తే అందరూ సాధించవచ్చు

భవానిసాగర్ ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి ప్రారంభించి సత్యమంగళం, పుంజై పులియంబట్టి పాఠశాలల్లో పనిచేశాను. ప్రస్తుతం నల్లూర్ ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయినిగా చేస్తున్నాను. బీఏ, ఎంఏ, ఎంఫిల్ ముగించాను. 15ఏళ్లుగా హిస్టరీ టీచర్‌గా పనిచేస్తున్నాను. తమిళనాడు సీఎం ట్రోఫీలో భాగంగా ఫుట్‌బాల్ పోటీలో గెలవడం చాలా ఆనందాన్నిచ్చింది. ఇటీవల జిల్లాస్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం గెలిచాను. పట్టుదలతో కృషి చేస్తే వయసుతో తేడాలేకుండా క్రీడల్లోనే కాదు అన్ని రంగాల్లో విజయం సాధించవచ్చు.

దక్షిణకొరియా వెళ్లనున్నా..

సీనియర్ అథ్లెటిక్స్ ఈవెంట్‌లో 35ఏళ్లకు పైబడినవారు మాత్రమే పాల్గొంటారు. 2010లో మలేషియాలో జరిగిన ఆసియా పోటీల్లో జావెలిన్ త్రోలో బంగారు పతకం, హామర్ త్రోలో రజత పతకం గెలిచాను. ఉపాధ్యాయినిగా ఉంటూ విదేశీ ప్రయాణం కుదరకపోవడంతో పోటీలకు వెళ్లలేదు. తాజాగా చెన్నైలో జరిగిన పోటీల్లో మూడు పతకాలు సాధించాను. ఈ ఏడాది ఫిబ్రవరిలో దక్షిణ కొరియాలో జరగనున్న ప్రపంచ సీనియర్ అథ్లెటిక్స్ పోటీలో పాల్గొననున్నాను. నిత్యం ఉదయం 4.30కు లేచి మైదానానికి వెళ్లి వ్యాయామం మొదలుపెడతాను. కఠిన శిక్షణతో ఒక్కోసారి అనారోగ్య సమస్యలు తలెత్తుతుంటాయి. విజయం సాధించినపుడు ఆ శ్రమ మరిచిపోతాను.

తరగతిలో పాఠాలు బోధిస్తూ..

(c) eenadu

చెన్నైలో కుప్పై తిరువిళా ప్రారంభం

పుళల్ జీఎన్‌టీ రోడ్డులో సేకరించిన చెత్త

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలక సంస్థ పరిధిలో మెగా చెత్త సేకరణ ఉద్యమంగా 'కుప్పై తిరువిళా(చెత్త వేడుక)'ను ప్రారంభించారు. కార్పొరేషన్ పరిధిలో పోగయ్యే చెత్త డంపింగ్ యార్డులకు తరలించకుండా వాటిని పునర్వినియోగ వనరుగా మార్చేలా మెగా చెత్త సేకరణ ఉద్యమంగా 'కుప్పై తిరువిళా'ను 200 డివిజన్లలోనూ ప్రారంభించారు. శుక్రవారం వరకు జరగనున్న ఈ ఉద్యమంలో పాత కాగితాలు, ప్లాస్టిక్, విరిగిన చెక్క సామగ్రి, పాత ఎలక్ట్రానిక్స్ పరికరాలు, నిరుపయోగ అద్దాల వస్తువులు, అట్టపెట్టెలు వంటి వాటిని వేర్వేరుగా విభజించి సేకరించనున్నారు. తర్వాత వాటిని పునర్వినియోగ వనరుగా మార్చేందుకు చర్యలు చేపట్టనున్నారు. నగరంలో పోగయ్యే చెత్తను డంపింగ్ యార్డులకు వెళ్లని పరిస్థితిని ధ్రువీకరించి వాటిని పునర్వినియోగ వనరుగా మార్చడమే ఈ వేడుక ప్రధానోద్దేశం.

సిద్ధులు తపస్సు చేసిన క్షేత్రం

మహాలింగం

ప్యారిస్, న్యూస్‌టుడే: సిద్ధులు తపస్సు చేసిన క్షేత్రంగా చదూరగిరి సుందర మహాలింగస్వామి ఆలయం భాసిల్లుతోంది. శ్రీవిల్లిపుత్తూర్-మేఘమలై టైగర్ రిజర్వ్‌కి చెందిన సాప్టూర్ ఫారెస్ట్ రేంజ్‌లో సముద్రమట్టానికి 4,500 అడుగుల ఎత్తులో శివగిరి, విష్ణుగిరి, బ్రహ్మగిరి, సిద్ధగిరి తదితర నాలుగు కొండల మధ్య సంజీవగిరి అనే చదూరగిరి కొండ ఉంది. దీనిని పంచభూత లింగస్థలంగా పిలుస్తారు. కొండపై సుందర మహాలింగం, చందన మహాలింగం, సుందరమూర్తి, ద్వంద లింగం, కాట్టులింగం, 18 మంది సిద్ధులు తదితర సన్నిధులున్నాయి. అగస్తియార్, ఇతర సిద్ధులు తపస్సు చేసినట్లు, ఇంకా కొండపై సిద్ధులు తపస్సు చేస్తున్నట్లు భక్తుల నమ్మకం. ఆడి, తై అమావాస్య, నవరాత్రి, మహాశివరాత్రి తదితర రోజుల్లో వేలమంది భక్తులు కొండపైకి వెళ్లి స్వామి దర్శనం చేసుకుంటారు. దేశంలో ప్రసిద్ధి చెందిన శివ క్షేత్రాలైన కేథర్‌నాథ్, అమర్‌నాథ్ లాంటి ఆలయాలకు వెళ్లలేని వారు తమిళనాడులోని వెళ్లియంగిరి, చదూరగిరి సుందర మహాలింగం ఆలయాలకు వస్తుంటారు.

చదూరగిరి సుందర మహాలింగస్వామి ఆలయానికి వెళ్తున్న భక్తులు ✦ శివ, విష్ణు లింగాలు

మహాలింగం పక్కకు వాలిన స్థితిలో కనిపిస్తుంది. కొండనే శివుడిగా భావిస్తుండటంతో భక్తులు కాళ్లకు చెప్పుల్లేకుండా వెళ్తుంటారు. కొండపైకి వెళ్లే మార్గంలోశివలింగం, విష్ణు లింగం ఉన్నాయి. సుందరమహాలింగం సన్నిధికి వెనుకవైపు అంబిక అమ్మవారి సన్నిధి ఉంది. 'ఆనందవల్లి' అనే తిరునామంతో లింగాకారంలో దర్శనమిస్తారు. విజయదశమి రోజు మహిషాసురమర్ధని అలంకారం చేస్తారు.

డీఎంకేలో చేరట్లేదు: వెల్లమండి నటరాజన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తాను డీఎంకేలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని అన్నాడీఎంకే మాజీ మంత్రి వెల్లమండి నటరాజన్ స్పష్టం చేశారు. తిరుచ్చికి చెందిన ఆయన 2021 శాసనసభ ఎన్నికల్లో తిరుచ్చి నుంచి పోటీ చేసి గెలిచారు. ఈపీఎస్ ప్రభుత్వంలో పర్యాటకశాఖ మంత్రిగా పనిచేశారు. అన్నాడీఎంకే చీలిపోవడంతో ఓపీఎస్‌కు దగ్గరయ్యారు. ఇదిలా ఉండగా పన్నీర్‌సెల్వం వర్గంలో ఉన్న వైద్యలింగం ఇటీవల డీఎంకేలో చేరారు. దీంతో వెల్లమండి నటరాజన్ కూడా డీఎంకేలో చేరుతారని ప్రచారం జరిగింది. దీని గురించి నటరాజన్ విలేకరులతో మాట్లాడుతూ.. తాను తిరుచ్చిలోనే ఉన్నానని, ఎక్కడికి వెళ్లలేదన్నారు. తనకు డీఎంకేలో చేరే ఆలోచన లేదన్నారు. పన్నీర్‌సెల్వంతో కలిసి ప్రయాణం కొనసాగిస్తానని చెప్పారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్న దృఢంగా, శాశ్వతంగా ఉంటుందని తాను నమ్ముతున్నట్లు పేర్కొన్నారు. పొత్తు గురించి తాను మాట్లాడే స్థితిలో లేనని చెప్పారు. వైద్యలింగంతో తాను మాట్లాడలేదన్నారు. ఎన్డీయేలో చేరడంపై బదులివ్వలేనని చెప్పారు.

తోగైమలై ఆలయంలో నకిలీ మురుగన్ విగ్రహానికి పూజలు

పాతది దాచిన అర్చకుడు ■ అధికారుల విచారణలో అసలు విషయం వెల్లడి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కుళిత్తలై సమీపంలోని తోగైమలై కొండపై పురాతన మీనాక్షి సుందరేశ్వరర్, బాలదండాయుధపాణి ఆలయం ఉంది. ఇక్కడ పాత మురుగన్ విగ్రహాన్ని తొలగించి అధికారులకు, ఉత్సవ నిర్వహణ కమిటీకి తెలియకుండా కొత్త విగ్రహానికి కుంభాభిషేకం జరిపిన శివాచార్యులు, సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆలయ కుంభాభిషేకం గతేడాది నవంబరు 27వ తేదీ జరగ్గా ఈ నెల 8వ తేదీ మండలాభిషేకం నిర్వహించారు. పాండ్య రాజులు నిర్మించిన ఆలయంలో బాలదండాయుధపాణి ఆలయ గర్భగుడిలోని విగ్రహాన్ని మార్చి కొత్త ఉత్సవమూర్తిని ఉంచినట్టు భక్తులు ఆరోపించారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త సంగిలిముత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి, హిందూ దేవాదాయశాఖ మంత్రి, శాఖ కమిషనర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కుళిత్తలై కడంబర్ కోవిల్ దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ మాణిక్కవాసగం, మూర్తి, మణి, కాళియప్పన్, శేఖర్, సతీష్ తదితరులు విచారణ జరిపారు. ఆలయ అర్చకుడు కృష్ణమూర్తి సమాచారం మేరకు కొండపై ఉన్న సహజ పర్వత జలపాతం అడుగు భాగంలో ఉన్న బాలదండాయుధపాణి విగ్రహం స్వాధీనం చేసుకొని భద్రపరిచారు. దీని గురించి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పాత విగ్రహం వల్ల తమ కుటుంబం అనేక సమస్యలు ఎదుర్కొందని, ప్రశాంతంగా ఉండలేకపోయామని చెప్పారు. అందరికీ మంచి జరిగే విధంగా పాత విగ్రహాన్ని తొలగించి రాజు ఆకారంలో ఉన్న మురుగన్ విగ్రహాన్ని కొలువుదీర్చాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఆ ప్రకారం పుదుక్కోట్టై జిల్లా నార్తాంపాలయం నుంచి కొత్త విగ్రహాన్ని తీసుకొచ్చి పూజలు జరిపినట్టు రాత పూర్వకంగా వాంగ్మూలం ఇచ్చారు.

పాత మురుగన్ విగ్రహం. పక్కన అర్చకుడు పెట్టిన నకిలీ విగ్రహం

విజయానికి విరుదునగర్ సమావేశం నాంది కావాలి

ఉదయనిధి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: విరుదునగర్‌లో జరగనున్న డీఎంకే యువజన విభాగం దక్షిణ ప్రాంతీయ నిర్వాహకుల సమావేశం 2026 శాసనసభ ఎన్నికల్లో విజయానికి నాంది కావాలని పార్టీ యువజన విభాగ కార్యదర్శి, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పిలుపునిచ్చారు. విరుదునగర్‌లో ఫిబ్రవరి 7న జరుగనున్న డీఎంకే యువజన విభాగ దక్షిణ ప్రాంతీయ నిర్వాహకుల సమావేశం గురించి చెన్నై అన్నగంలో సమాలోచన బుధవారం రాత్రి జరిగింది. ఉదయనిధి స్టాలిన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికల పనులకు నిర్వాహకులను సిద్ధం చేయడమే ఈ సమాలోచన ఉద్దేశమన్నారు. విరుదునగర్‌లో జరగనున్న సమావేశంలో ఎన్నికల పనులపై స్టాలిన్ పలు సూచనలు అందించనున్నారని తెలిపారు. సమావేశానికి 87వేల మంది నిర్వాహకులు వస్తారని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. అక్కడ ఎలాంటి చిన్న తప్పు జరగకూడదని, చిన్నపాటి విమర్శకు చోటివ్వకూడదని పేర్కొన్నారు. సమావేశంలో దక్షిణ ప్రాంతీయంలోని 58 శాసనసభ నియోజకవర్గాలకు చెందిన మంత్రులు, పార్టీ జిల్లా కార్యదర్శులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, యువజన విభాగం జోన్ ఇన్‌ఛార్జులు, జిల్లా, నగర ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఉదయనిధి స్టాలిన్

27 వరకు వన్యప్రాణుల గణన

విల్లివాక్కం, న్యూస్‌టుడే: పెన్నాగరం, హొగినేకల్ అటవీ సర్కిళ్లలో బుధవారం ప్రారంభమైన వన్యప్రాణుల గణన పనులు ఈ నెల 27వ తేదీ వరకు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ధర్మపురి జిల్లాలో ధర్మపురి, పాలక్కోడు, హొగినేకల్, పెన్నాగరం, అరూర్, తీర్థమలై, కొట్టప్పట్టి, మొరప్పూర్ అటవీ సర్కిళ్లున్నాయి. ఏటా జనవరిలో వన్యప్రాణుల గణన చేపడుతున్నారు. ఈ క్రమంలో అటవీ సంరక్షణ అధికారిణి సీహెచ్ పద్మ ఉత్తర్వుల ప్రకారం ధర్మపురి జిల్లా అటవీ సంరక్షణాధికారి రాజాంగం నేతృత్వంలో పెన్నాగరం, హొగినేకల్, పాలక్కోడు తదితర అటవీ సర్కిళ్లలో సంబంధిత అధికారులు, సంరక్షకులు, గార్డులతో కూడిన బృందం వన్యప్రాణుల గణన పనులలో నిమగ్నమైంది. ధర్మపురి జిల్లాలోని 8 సర్కిళ్లలో మొదటిసారిగా ఈ గణన జరగడం గమనార్హం.

ఫ్రెంచ్ రెండో భాషగా చదివిన విద్యార్థి

చేర్చుకున్న ప్రైవేటు పాఠశాలకు రూ.10వేల జరిమానా

చెన్నై, న్యూస్‌టుడే: ఫ్రెంచ్ రెండో భాషగా చదివిన విద్యార్థిని పొరపాటుగా చేర్చుకున్న వేలూర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలకు మద్రాసు హైకోర్టు రూ.10వేల జరిమానా విధించింది. విద్యార్థి రెండో భాషగా ఫ్రెంచ్ రాసేందుకు ప్రత్యేక ఆదేశాలూ జారీ చేసింది. వేలూర్‌లోని ఓ ప్రైవేటు మెట్రిక్ పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థి తండ్రి యేసుపాదం మద్రాసు హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. అందులో.. తన కుమారుడికి తమిళం తెలియదని, 9వ తరగతి వరకు సీబీఎస్‌ఈ పాఠ్య ప్రణాళికలో చదివిన అతడు ఫ్రెంచ్‌ను రెండో భాషగా ఎంపిక చేసి చదివాడని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో తమిళ భాష తప్పనిసరిగా చెప్పారని, అందువల్ల తన కుమారుడు ఈ ఏడాది మెట్రిక్ పరీక్షలను రాసేటప్పుడు ఫ్రెంచ్‌ను రెండో భాషగా ఎంపిక చేసి రాసేందుకు అనుమతించాలంటూ ఆదేశించాలని కోరారు. న్యాయమూర్తి జస్టిస్ భరత చక్రవర్తి బుధవారం పిటిషన్‌ను విచారించారు. పాఠశాల యంత్రాంగం పిటిషన్‌దారుని కుమారుడికి పొరపాటున అడ్మిషన్ ఇచ్చిందంటూ ప్రభుత్వ తరపు న్యాయవాది వెల్లడించారు. ఇరు తరపు వాదనలు విన్న న్యాయమూర్తి.. తల్లిదండ్రులు, పాఠశాల యంత్రాంగం చేసిన తప్పుకు విద్యార్థి చదువు దెబ్బతినకూడదని, ఈ విద్యా సంవత్సరం మాత్రం రెండో భాషగా ఫ్రెంచ్ రాయవచ్చని, దీనిని ప్రత్యేక ఆదేశాలుగా జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి ఈ పరిస్థితికి కారణమైన ప్రైవేటు పాఠశాలకు రూ.10వేల జరిమానాను ప్రైవేటు పాఠశాల డైరెక్టరేట్‌కు 3 వారాల్లోపు చెల్లించాలని, విద్యార్థి ప్లస్‌వన్, ప్లస్‌టూ తరగతుల్లో ఫ్రెంచ్ రెండో భాషగా ఉన్న విద్యా ప్రణాళికలో కొనసాగే పాఠశాలలో చేరి చదివేందుకు అనుమతిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

'క్రాష్ ఇన్వెస్టిగేషన్'పై ప్రత్యేక శిక్షణ, కార్యశాల

కార్యశాలలో పీయూష్ తివారీ

వడపళని, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలను నియంత్రణకు కృషి చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సాయం అందిస్తున్న 'సేవ్ లైఫ్ ఫౌండేషన్'.. 'పార్లే బిస్కట్స్ ప్రయివేట్ లిమిటెడ్'తో కలిసి ఇటీవల కోయంబత్తూరులో హైవేస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలకు 'క్రాష్ ఇన్వెస్టిగేషన్'పై ప్రత్యేక శిక్షణ, కార్యశాలను నిర్వహించింది. కోయంబత్తూరు ట్రాఫిక్ విభాగ డిప్యూటీ కమిషనర్ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీసు, ప్రాంతీయ రవాణా కార్యాలయం, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ), రాష్ట్ర హైవేస్, రోడ్డు భద్రతా విభాగం, ఈడీఏఆర్ డాటా ఎంట్రీ విభాగాల నుంచి 70 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ నిర్వహిస్తున్న శిక్షణ, కార్యశాల ప్రమాదాలను పరిశోధించేందుకు, మూలకారణాలను గుర్తించేందుకు, నివారణ చర్యలు తీసుకోవడానికి ఉపయోగకరంగా ఉండగలదని పేర్కొన్నారు. సేవ్ లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సీఈఓ పీయుష్ తివారీ మాట్లాడుతూ.. శిక్షణ, కార్యశాల ద్వారా దేశంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలన్నదే తమ లక్ష్యమన్నారు.

మెరినాలో దుకాణాల క్రమబద్ధీకరణకు పర్యవేక్షక కమిటీ

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మెరినా తీరంలో దుకాణాల క్రమబద్ధీకరణ పనులు పర్యవేక్షించడానికి మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ మద్రాసు హైకోర్టు ఆదేశించింది. చెన్నై మెరినా తీరంలో తనకూ ఓ దుకాణం కేటాయించాలని కోరుతూ దేవి అనే మహిళ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. మెరినాలోని 1,417 దుకాణాలను తొలగించి నిర్ణీత ఆహారశాలలు, బొమ్మలు, ఫ్యాన్సీ వస్తువులు మాత్రమే విక్రయించే 300 దుకాణాలకు అనుమతి ఇవ్వాలంటూ గతంలో హైకోర్టు ఆదేశించింది. ఆ పిటిషన్ న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.సురేశ్‌కుమార్, జస్టిస్ జగదీశ్ చంద్రలతో కూడిన ధర్మాసనం సమక్షంలో బుధవారం మళ్లీ విచారణకు వచ్చింది. విచారించిన ధర్మాసనం... దుకాణాల ఏర్పాటుకు సంబంధించి కార్పొరేషన్ కమిషనరు నేతృత్వంలో అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని, ఏ ప్రాంతంలో దుకాణాలు ఏర్పాటు చేయాలి, ఎవరికి కేటాయించాలనే విషయమై ఆ కమిటీ అధ్యయనం చేయాలని ఆదేశించింది. మద్రాసు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పాల్ వసంతకుమార్ నేతృత్వంలో విశ్రాంత జిల్లా జడ్జి మోహన్‌రాజ్, కోర్టు విశ్రాంత రిజిస్ట్రార్ రంగనాథన్‌లతో కూడిన మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదేశించింది. దుకాణాల కేటాయింపునకు డ్రా నిర్వహించే తేదీ, స్థలం, సమయాన్ని మానిటరింగ్ కమిటీ ప్రకటించాలని, దానికి అవసరమైన చర్యలను కార్పొరేషన్ యంత్రాంగం చేపట్టాలని, డ్రా ముగిసిన తర్వాత దుకాణాల ఏర్పాటు చర్యలను మానిటరింగ్ కమిటీతో కలిసి కార్పొరేషన్ యంత్రాంగం వెంటనే చేపట్టాలని, అన్ని పనులు ముగిసిన తర్వాత కోర్టుకు నివేదిక సమర్పించాలంటూ కార్పొరేషన్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 4కు వాయిదా వేసింది.

కల్యాణ మండపం పనుల పరిశీలన

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై పెరంబూర్‌లోని చంద్రయోగి సమాధి రోడ్డులో సీఎండీఏ తరపున రూ. 21.50 కోట్ల వ్యయంతో అంబేడ్కర్ కల్యాణ మండపం నిర్మితమవుతోంది. దీనిని ఈ నెల 29న ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడ జరుగుతున్న తుది పనులను మంత్రి పి.కె.శేఖర్‌బాబు గురువారం పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని అధికారులకు, గుత్తేదారునికి సూచించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ... జనవరిలోగా మొత్తం 8 కల్యాణ మండపాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. వెంట మేయర్ ప్రియ, సీఎండీఏ సభ్యత్వ కార్యదర్శి ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న మంత్రి పి.కె.శేఖర్‌బాబు

24 నుంచి బ్రాడ్‌వే బస్టాండ్ సేవలు నిలిపివేత

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పునరుద్ధరణ పనుల కారణంగా చెన్నై బ్రాడ్వే బస్టాండ్ నుంచి బస్సుల సేవలు ఈనెల 24వ తేదీ నుంచి నిలిచిపోనున్నట్లు ఎంటీసీ ప్రకటించింది. గత 7వ తేదీ నుంచి ఇక్కడి నుంచి నడిచే బస్సులు రాయపురం, ఐలాండ్ గ్రౌండ్‌లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్టాండ్ల నుంచి నడుస్తాయని మొదట ప్రకటించగా వాయిదా పడిందని తెలిపింది. ఈ నేపథ్యంలో 24వ తేదీ నుంచి బ్రాడ్వే బస్టాండ్ నుంచి సేవలు నిలిపేస్తున్నట్లు పేర్కొంది.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాధవరం, తిరుముడివాక్కం, జీఎస్టీ రోడ్డు ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్తు శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

చెన్నైలో 38 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

గిండి, న్యూస్‌టుడే: చెన్నై నగరంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 38 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లను ఒకేసారి బదిలీ చేశారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ ఎ.అరుణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎక్కువ మంది శాంతిభద్రతల పరిధిలో ఉన్నవారే బదిలీ అయ్యారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు.

'ఏఐ ఫర్ ఆల్'ను ప్రారంభించిన ఐఐటీఎం

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్‌లోని డిజిటల్ కేంద్రం 'స్వయం ప్లస్' హిందీలో 'ఏఐ ఫర్ ఆల్'ను ప్రారంభించింది. ఐఐటీ ప్రవేశపెట్టిన ఆరు ఉచిత ఆన్‌లైన్ కోర్సుల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న అభ్యాసకులు తమకు నచ్చిన భాషలో అవసరమైన ఏఐ నైపుణ్యాలను పొందే వీలుంది. అన్ని కోర్సులు ఐఐటీలోని నిపుణులతో నిర్వహిస్తారు. https:///swayam-plus.swayam2.ac.in/ai-for-all-courses లింకు ద్వారా ఈ నెల 26వ తేదీలోగా రిజిస్టర్ చేసుకోవాలి. మరిన్ని వివరాలకు pmu-sp@swayam2.ac.in మెయిల్ ఐడీని సంప్రదించాలి.

ఎగ్మూరు-కన్నియాకుమరి ప్రత్యేక రైలు

వడపళని, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవ రద్దీకి అనుగుణంగా ఎగ్మూరు-కన్నియాకుమరి-ఎగ్మూరు ప్రత్యేక రైలు నడుపుతున్నట్టు దక్షిణ రైల్వే గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ● 06135 చెన్నై ఎగ్మూరులో 23వ తేదీ 23.45కు బయలుదేరి మరుసటి రోజు 13.00 గంటలకు కన్నియాకుమరి చేరుతుంది. ● 06136 కన్నియాకుమరిలో 26న 21.35కు బయలుదేరి చెన్నై బీచ్‌కు మరుసటి రోజు 10.15కి వస్తుంది. రిజర్వేషన్లు అందుబాటులో ఉన్నాయి.

తిరుపోరూర్ ఎమ్మెల్యేపై సభాపతికి ఫిర్యాదు?

చెన్నై, న్యూస్‌టుడే: తిరుపోరూర్ వీసీకే ఎమ్మెల్యేపై సభాపతికి ఎయిరో డాన్ సంస్థ ఫిర్యాదు చేసినట్లు వార్తలు గుప్పుమన్నాయి. నగర శివారు కోవళంలో ఎయిరో డాన్ చాపర్ ప్రైవేట్ లిమిటెడ్ పర్యాటక హెలికాప్టర్ సేవలు ప్రారంభించింది. ఈ సంస్థ అధికారుల వద్ద డబ్బులు డిమాండ్ చేసి ఇబ్బంది పెడుతున్నట్లు తిరుపోరూర్ ఎమ్మెల్యే(వీసీకే) ఎస్.ఎస్. బాలాజీపై ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ సీఈవో నిషా సభాపతి అప్పావును సచివాలయంలో కలిసి మాట్లాడారు.

అధికారిణి నేతృత్వంలో పరేడ్

టీనగర్: గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని సేలం జిల్లాలోనే తొలిసారిగా శిక్షణ ఐపీఎస్ అధికారిణి పరేడ్‌కు నేతృత్వం వహించనున్నారు. గురువారం సేలం కుమారస్వామి పట్టిలోని జిల్లా సాయుధ దళ మైదానంలో పూర్వాభినయం జరిగింది. శిక్షణ ఐపీఎస్ అధికారిణి ప్రియాంక భార్గవ్ నేతృత్వంలో జరిగిన రిహార్సల్స్‌లో సుమారు వంద మంది పోలీసు సిబ్బందితో పాటు అగ్నిమాపక, హోంగార్డులు, ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

EENADU Classifieds JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+ Room+ Food. ✆: 9600597690.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. స్త్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

చెత్తకుండీలో రెండు సంచుల నోట్ల కట్టలు

సినిమా కోసం వాడే నకిలీవిగా గుర్తింపు

చెత్తకుండీలో దొరికిన నోట్లు

గిండి, న్యూస్‌టుడే: రెండు సంచుల నిండా రూ. 2000, రూ. 500 నోట్ల కట్టలు చెన్నై వేళచ్చేరి నెహ్రూనగర్ అన్నావీధిలోని చెత్తకుండీలో కనిపించాయి. ఉదయాన్నే వచ్చిన పారిశుద్ధ్య కార్మికుడు వాటిని తెరచి చూడగా ప్రస్తుతం చెల్లని రూ. 2వేలు, రూ. 500 నోట్ల కట్టలు ఉండటంతో పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న వేళచ్చేరి పోలీసులు దర్యాప్తు చేయగా.. అవి సినిమా షూటింగ్ కోసం వాడిన డమ్మీ నోట్లుగా తేలింది. వాటిని చెత్తకుండీలో ఎందుకు వేశారు? ఎవరు వేశారు? అనే విషయాన్ని తెలుసుకోవడానికి అక్కడి సీసీ కెమెరాల పుటేజీల్ని పరిశీలిస్తున్నారు.

కవిన్ హత్య కేసులో సీసీ టీవీ ఆధారాలను సమర్పించాలి

రహదారులశాఖకు మదురై ధర్మాసనం ఆదేశం

చెన్నై, న్యూస్‌టుడే: కవిన్ హత్య జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పించాలంటూ రహదారులశాఖ అధికారులను మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఆదేశించింది. 2025 జులై 27న తిరునెల్వేలిలోని కేటీసీ నగర్‌లో తూత్తుకుడి జిల్లా ఆరుముగమంగళానికి చెందిన కవిన్ సెల్వగణేశ్ పరువు హత్యకు గురయ్యాడు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఘటనలోని నిందితులు సుర్జిత్ తండ్రి శరవణన్, జయపాల్ తమపై దాఖలు చేసిన అభియోగపత్రాన్ని రద్దు చేయాలని కోరుతూ మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేశారు. అది బుధవారం న్యాయమూర్తి జస్టిస్ విక్టోరియా గౌరి సమక్షంలో విచారణకు రాగా.. పిటిషన్‌పై ప్రతివాది సమాధానం ఇవ్వాలంటూ నోటీసు పంపాలని ఆదేశించారు. ఈ కేసులో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను ప్రతివాదిగా చేర్చుతున్నట్లు, హత్య జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరా రికార్డులను సేకరించి కోర్టుకు సమర్పించాలంటూ రహదారులశాఖ అధికారులను ఆదేశిస్తూ తదుపరి విచారణను ఫిబ్రవరి 3కి వాయిదా వేశారు.

ఎన్నికల్లో పోటీపై అధిష్ఠానానిదే నిర్ణయం

మాట్లాడుతున్న హెచ్.రాజా

మామల్లపురం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయడాన్ని పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని భాజపా సీనియర్ నాయకుడు హెచ్. రాజా పేర్కొన్నారు. గురువారం తాంబరం, పల్లావరం నియోజకవర్గాల్లో నిర్వహించిన పార్టీ సమావేశాల్లో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తన చిరకాల మిత్రుడు టీటీవీ దినకరన్ ఎన్డీయేలో చేరడం సంతోషంగా ఉందన్నారు. డీఎంకే వైఖరి 1962 ముందు ఉన్నట్లే ఉందన్నారు. రాష్ట్ర గవర్నర్ అసెంబ్లీలో మాట్లాడకుండా మైక్రో ఫోన్‌ను ఆఫ్ చేయడం అమర్యాదకు పరాకాష్ఠగా పేర్కొన్నారు. టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై ఐదు పార్టీల్లో కొనసాగి కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం దయతో కాంగ్రెస్‌లో చేరారని, మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. తాను ఎన్నికల్లో పోటీ చేయడాన్ని పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపారు.

తిరుపతి జిల్లా వాసికి బంగారు పతకం

తమిళనాడు గవర్నర్ నుంచి అందుకున్న ధనుష్

గవర్నర్ ఆర్.ఎన్.రవి నుంచి బంగారు పతకం అందుకుంటున్న ధనుష్

అన్నానగర్, న్యూస్‌టుడే: చెన్నైలోని మద్రాస్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో తెలుగు విద్యార్థికి గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రేణిగుంటకు చెందిన పి. ధనుష్‌కు తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి గురువారం బంగారు పతకం అందించారు. చెన్నై సమీపంలోని డీఆర్‌బీసీసీ హిందూ కళాశాలలో బీఏ తెలుగు (2022-25) చేసిన ధనుష్ యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించడంతో ఈ ఘనత సాధించారు.

చదువుకోసం నగరానికి వచ్చి..

పతకం అందుకున్న తర్వాత 'న్యూస్‌టుడే'తో ధనుష్ మాట్లాడారు. చదువు కోసం చిన్నప్పుడే చెన్నైకి వచ్చానని, 7వ తరగతి నుంచి వసతిగృహంలో ఉంటూ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో చదువుకున్నానని తెలిపారు. తండ్రి నాగేశ్వరరావు తిరిదేలో ప్రైవేట్ గైడ్‌గా పనిచేశారని, తల్లి వెంకటలక్ష్మి గృహిణి అన్నారు. తనను బాగా చదివించాలనేది వారి కల అని అదేస్థాయిలో చదివానన్నారు. గవర్నర్ చేతుల మీదుగా పతకం అందుకోవడం గర్వంగా ఉందని, ప్రస్తుతం బెంగళూరులోని ఓ ప్రైవేటు సంస్థలో ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్ స్టాఫ్‌గా శిక్షణ పొందుతున్నానని వివరించారు.

ఎఫ్‌ఐసీసీఐ ఛైర్మన్‌గా డాక్టర్ జీఎస్‌కే వేలు

వడపళని, న్యూస్‌టుడే: ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌ఐసీసీఐ) 2025-26 సంవత్సరానికి ఛైర్మన్‌గా డాక్టర్ జీఎస్‌కే వేలు నియమితులయ్యారని సంస్థ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈయన ట్రివిట్రాన్ గ్రూప్ సంస్థలు, న్యూబర్గ్ డయాగ్నస్టిక్స్, మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులకు ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా కావేరి గ్రూపు ఆసుపత్రులు, అపోలో డెంటల్, అపోలో డయాలసిస్ తదితర పలు సంస్థలతో ఆయనకు సంబంధాలున్నాయి.

చెన్నైలో 25న పింగళి సినీ సాహిత్య సౌరభం

టీనగర్, న్యూస్‌టుడే: తెలుగు చలనచిత్ర సాహిత్యంలో అగ్రగణ్యులు, అపురూప పదసంపదతో పాటలకు ప్రాణం పోసిన దిగ్గజ రచయిత పింగళి నాగేంద్రరావు సాహిత్య వైభవాన్ని స్మరించుకుంటూ చెన్నైలోని వేద విజ్ఞాన వేదిక సంస్థ విశిష్ట కార్యక్రమం నిర్వహించనుంది. 'పింగళి సినీ సాహిత్య సౌరభం' పేరిట జరుగనున్న కార్యక్రమంలో ప్రముఖ రచయిత, గాయకులు, ఆకాశవాణి వ్యాఖ్యాత డా॥వి.వి.రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి పింగళి సాహిత్య గొప్పతనాన్ని వివరించనున్నారు. టీనగర్ విజయరాఘవరోడ్‌లో ఆంధ్రాక్లబ్‌లోని కృష్ణాహాల్ వేదికగా ఆదివారం రాత్రి 6.30కు జరుగనున్న కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని సంస్థ కార్యదర్శి కందనూరు మధు, అధ్యక్షుడు జేకే రెడ్డి తెలిపారు.

రాజకీయాల నుంచి వైదొలుగుతున్నా

మాజీ ఎమ్మెల్యే కున్నం రామచంద్రన్

వేళచ్చేరి,న్యూస్‌టుడే: ఆరోగ్య సమస్యల కారణంగా కుటుంబ సభ్యుల సూచనల మేరకు తాను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు పెరంబలూర్ జిల్లా కున్నం అసెంబ్లీ నియోజకవర్గం అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే, ఓపీఎస్ మద్దతుదారుడైన కున్నం రామచంద్రన్ గురువారం ప్రకటించారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తాను ఈ నెల 26న తంజావూర్‌లో ముఖ్యమంత్రి సమక్షంలో వైద్యలింగంతో కలిసి డీఎంకేలో చేరుతున్నట్లు ప్రకటించానని గుర్తు చేశారు. కానీ ఆరోగ్య కారణాలు, కుటుంబ సభ్యుల సూచనల మేరకు తాను ఇకపై ఏ పార్టీలోనూ కొనసాగనని, రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలుగుతున్నట్లు స్పష్టం చేశారు.

ఎన్డీయేకు ప్రజల మద్దతు లేదు

సెల్వ పెరుంతగై

చెన్నై, న్యూస్‌టుడే: ఎన్డీయేను రాష్ట్ర ప్రజలు నిరాకరిస్తారని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై తెలిపారు. చెన్నై నందనంలోని వైఎంసీఏ గ్రౌండ్‌లో జరుగుతున్న 49వ చెన్నై పుస్తక ప్రదర్శనను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... ఎన్డీయేలో ఏఎంఎంకే చేరడం ప్రకృతి విరుద్ధమని, ఇది రాష్ట్ర ప్రజలు నిరాకరించిన కూటమి అని తెలిపారు. కూటమిలో చేరకముందు వరకు ఈపీఎస్‌ను ద్రోహిగా ఆరోపించిన టీటీవీ దినకరన్ ఇకపై ఆయనతో కలిసి ఎలా ఓటర్ల మద్దతు కోరుతారని, ఎలా ప్రజల ముందుకు వెళ్తారని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్ర పాఠశాల విద్యాశాఖకు కేంద్రం రూ.3,400 కోట్ల వరకు నిధుల బాకాయిలు ఉంచిందన్నారు. ఎన్నికల్లో ఈ కూటమిని రాష్ట్ర ప్రజలు నిరాకరిస్తారని తెలిపారు.

కరూర్ ఘటనలో అంబులెన్స్ డ్రైవర్ల దర్యాప్తు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి కరూర్, తిరుప్పూర్, ఈరోడ్ జిల్లాలకు చెందిన 108 అంబులెన్స్‌ల డ్రైవర్లను బుధవారం సీబీఐ అధికారులు దర్యాప్తు చేశారు. తొక్కిసలాట సమయంలో స్పృహకోల్పోయిన వారిని రక్షించి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించిన ఆరుగురిని దర్యాప్తు చేశారు.

నిరీక్షణ జాబితాకు ఇన్‌స్పెక్టర్

కరూర్ నగర పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మణివణ్ణన్‌పై టీవీకే తరపున పలు ఆరోపణలు చేశారు. దీంతో మణివణ్ణన్‌ని సీబీఐ అధికారులు ఐదుసార్లు దర్యాప్తు చేశారు. ఎప్పుడు పిలిచినా రావాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఆయన్ను వెయిటింగ్ లిస్టుకు మార్చారు. ఆయనతోపాటు 58 మంది ఇన్‌స్పెక్టర్లను పుదుక్కోట్టై, కరూర్, అరియలూర్ తదితర జిల్లాలకు బదిలీ చేస్తూ సెంట్రల్ జోన్ ఐజీ బాలకృష్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.

వైరముత్తుపై చెప్పు విసిరిన ఘటన కలకలం

వీడియోలోని దృశ్యం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సినీ గేయరచయిత వైరముత్తుపై చెప్పు విసిరిన ఘటన కలకలం సృష్టించింది. తిరుప్పూర్‌లో కొంగు కళ, సాహిత్య, సంస్కృతి మండలి ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఇందులో పాల్గొనేందుకు వైరముత్తు తిరుప్పూర్ కలెక్టరేట్‌కు వచ్చినప్పుడు ఎవరో చెప్పు విసిరారు. ఆయనపైకాక మరోవైపు పడింది. ఓ మహిళ దానిని విసిరినట్లు, ఆమెకు మతిస్థిమితం సరిగాలేదని తెలిసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాల అధ్యాపకులు, సిబ్బందికి బదిలీ ఉత్తర్వులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: బదిలీలు పొందిన 164 మంది కళాశాల అధ్యాపకులు, 91 మంది బోధనేతర సిబ్బందికి మంత్రి కోవి చెళియన్ బుధవారం ఉత్తర్వులు అందించారు. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది బదిలీకి ఆన్‌లైన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 340మంది అధ్యాపకులు, 256 మంది బోధనేతర సిబ్బంది నుంచి దరఖాస్తులు అందాయి. ఇందులో అర్హులైనవారిని బదిలీ చేశారు.

మళ్లీ వివాదంలోకి ప్రవీణ్ చక్రవర్తి

చెన్నై, న్యూస్‌టుడే: విజయ్‌తో భేటీ, ఆయనకు మద్దతుగా వ్యాఖ్యలు అంటూ ఇప్పటికే వివాదాల్లో చిక్కుకున్న ప్రొఫెషనల్స్ కాంగ్రెస్, డేటా అనలిటిక్స్ ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి మరోమారు వివాదంలో చిక్కారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో.. 'తమిళనాడు 2026 ఎన్నికలకు విజిల్‌ను ఊదారు. ఇప్పుడు అన్ని పార్టీలూ ఎన్నికల పరుగు పందేనికి సిద్ధమయ్యాయి' అంటూ ఆంగ్లంలో ట్వీట్ చేశారు. ప్రస్తుతం టీవీకేకు కేటాయించిన విజిల్ చిహ్నాన్ని ఉదహరిస్తూ ఆయన ట్వీట్ చేయడం మళ్లీ చర్చనీయాంశమైంది.

మాది రాజకీయ పార్టీ కాదు: ఓపీఎస్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఒ.పన్నీర్‌సెల్వం మద్దతుదారుడిగా ఉన్న వైద్యలింగం డీఎంకేలో చేరిన నేపథ్యంలో తమది రాజకీయ పార్టీ కాదని ఓపీఎస్ తెలిపారు. చెన్నై విమానాశ్రయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్నాడీఎంకే నుంచి చాలామంది వస్తారని వైద్యలింగం ప్రస్తావించడంపై ఓపీఎస్‌ను ప్రశ్నించగా ఆయన్నే అడగాలని సమాధానమిచ్చారు. తై మాసంలో ఇంకా చాలా రోజులు ఉన్నాయని, వేచి చూడాలన్నారు. రాజకీయంగా సరైన నిర్ణయం తీసుకోని కారణంగానే మద్దతుదారులు బయటికెళ్లి వేరే పార్టీలో చేరుతున్నారని ప్రశ్నించగా తమది రాజకీయ పార్టీ కాదని బదులిచ్చారు.

(c) eenadu

శాంతి టాకీస్ 4వ సినిమా చిత్రీకరణ ప్రారంభం

పూజ కార్యక్రమంలో చిత్రబృందం

చెన్నై, న్యూస్‌టుడే: మావీరన్, 3బీహెచ్‌కే చిత్రాలను నిర్మించి 'చియాన్ 63'ని నిర్మిస్తున్న శాంతి టాకీస్ అరుణ్ విశ్వ తన 4వ చిత్రానికి శ్రీకారం చుట్టారు. 'ప్రొడక్షన్ నంబర్ 4'గా తాత్కాలిక టైటిల్‌ను ఇచ్చిన ఈ చిత్రానికి హరిహరసుతన్ అళగిరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో యువ నటుడు భరత్ కథానాయకుడిగా, శాన్వీ మేఘన నాయికగా, బాలశరవణన్ ఓ ముఖ్యమైన కథాపాత్రలో నటిస్తున్నారు. చిత్రీకరణ పనులను బుధవారం పూజ కార్యక్రమంతో ప్రారంభించారు. పట్టుకోట్టై, దాని పరిసర ప్రాంతాల్లో 40-45 రోజుల్లోపు ఒకే షెడ్యూల్‌గా పూర్తి చేయాలని నిర్ణయించారు.

నటి ఊర్వశి సోదరుడి కన్నుమూత


కమల్ రాయ్ (పాతచిత్రం)

చెన్నై, న్యూస్‌టుడే: సీనియర్ నటి ఊర్వశి సోదరుడైన మలయాళ నటుడు కమల్ రాయ్(54) గుండెపోటుతో బుధవారం చెన్నైలో తుదిశ్వాస విడిచారు. మలయాళంలో పలు చిత్రాల్లో, బుల్లితెర ధారావాహికల్లో నటించిన ఆయన 'పుదుసా పటిక్కిరేన్ పాట్టు' చిత్రం ద్వారా తమిళంలో కథానాయకుడిగా పరిచయమయ్యారు. ఆయనకు భార్య, ఓ కుమారుడు ఉన్నారు.

ప్రేక్షకులను కట్టిపడేసే చిత్రం 'ద్రౌపతి-2'

రిచ్చర్డ్ రిషి


చిత్రంలోని ఓ సన్నివేశంలో రిచ్చర్డ్ రిషి

చెన్నై: మోహన్ జి దర్శకత్వంలోని 'ద్రౌపతి-2' శుక్రవారం విడుదల కానున్న నేపథ్యంలో ఆ చిత్రంలో నటించడం గురించి తమ అనుభవాలను నటీనటులు పంచుకున్నారు. కథానాయకుడు రిచ్చర్డ్ రిషి మాట్లాడుతూ... రాజు వీరసిమ్మ కడవలయన్ పాత్రలో నటించడం తన జీవితంలో కీలక మలుపు అన్నారు. ఇది నటన మాత్రమే కాదని, రాష్ట్రంలో రక్తం చిందించిన వీరత్వం, త్యాగం నిండిన చరిత్రకు జీవమిచ్చే అనుభవమని తెలిపారు. ఆద్యంతం ప్రేక్షకులను కట్టిపడేసే అన్ని అంశాలూ చిత్రంలో ఉంటాయని పేర్కొన్నారు. నటి రక్షణ మాట్లాడుతూ... ద్రౌపది కథాపాత్రలో నటించడం తన సినిమా కెరియర్‌లో మరచిపోలేని అనుభవమన్నారు. లోతైన భావోద్వేగాలను, దృఢత్వాన్ని ప్రదర్శించడం తనకు అతిపెద్ద సవాల్‌గా ఉందని తెలిపారు. దేవయాని శర్మ మాట్లాడుతూ... ఆయిషా కథాపాత్ర ద్వారా తమిళ సినిమాలో పరిచయం కావడం తనకు గర్వకారణమని తెలిపారు. తెలివి, ప్రశాంతత, మనోస్థైర్యం కలిగిన వ్యక్తి ఆయిషా అన్నారు. దివి వైద్యన్ మాట్లాడుతూ... గోద్దై కథాపాత్ర దృఢమైన, నిజమైన భావోద్వేగాలను ప్రతిబింబిస్తోందన్నారు. అలాంటి పాత్రను తనకు ఇచ్చిన దర్శకుడికి కృతజ్ఞతలని తెలిపారు.

మద్రాసు విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన 167వ స్నాతకోత్సవంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి పాల్గొని విద్యార్థులకు పట్టాలు, పతకాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి శంకర్, శాస్త్రవేత్త శివథాణు పాల్గొన్నారు. ఉన్నత విద్యాశాఖ మంత్రి గోవి.చెళియన్ గైర్హాజరయ్యారు. గవర్నర్‌కు పట్టా ప్రదానం చేసే అర్హత లేదని, అందువల్లే కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

\- న్యూస్‌టుడే, చెన్నై

అన్నాడీఎంకేకు పలు పార్టీల మద్దతు

సైదాపేట, న్యూస్‌టుడే: పలు పార్టీలు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేకు మద్దతు ప్రకటించాయి. జననాయగ వెట్రి కళగం వ్యవస్థాపకులు ముత్తుసామి, వళరుమ్ తమిళగం కట్చి రాష్ట్ర అధ్యక్షుడు పాలై పట్టాభిరామన్, అఖిల ఇండియా ముక్కులత్తోర్ పాసరై వ్యవస్థాపకులు చిత్రరసులు వారి మద్దతుదారులతో కలిసి చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి నివాసంలో ఆయన్ను కలిసి మద్దతు ప్రకటించారు. అన్నాడీఎంకే సీనియర్ నేతలు కేపీ మునుసామి, ఎస్పీ వేలుమణి, మాజీ మంత్రి కామరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఈపీఎస్‌తో తమిళగ జననాయగ వెట్రి కళగం నేతలు

విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేత

ఉపకారవేతనం అందిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: బీసీ, ఎంబీసీ, మైనారిటీల సంక్షేమశాఖ తరఫున విదేశాల్లో డిగ్రీ చదివేందుకు 10 మంది మైనారిటీ విద్యార్థులకు రూ.36 లక్షలు చొప్పున ఉపకారవేతనాల ఉత్తర్వులను సచివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ అందించారు. తిరువారూర్ జిల్లా పెరుంపణ్ణైయూర్‌లోని సెయింట్ సూసైయప్పర్, రామనాథపురం జిల్లా మూక్కైయూర్‌లోని సెయింట్ యాకోబు చర్చిల పునరుద్ధరణకు తొలి విడతగా రూ.1,71,26,635, తిరుచ్చిరాపల్లి జిల్లా జియోన్ ఏపీఏ చర్చి, నాగపట్టిణం జిల్లా కాడంపాడిలోని ఈసీఐ చర్చి పునరుద్ధరణ పనులకు తొలి విడతగా రూ.10,70,765 బ్యాంకు చెక్కులను చర్చిల నిర్వాహకులకు ముఖ్యమంత్రి అందించారు.

పశుసంవర్ధక శాఖ తరఫున..

చెన్నై: పశుసంవర్ధకశాఖ తరఫున రూ.16.88 కోట్లతో నిర్మించిన పలు భవనాలను ముఖ్యమంత్రి స్టాలిన్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. కృష్ణగిరి జిల్లా హోసూర్‌లోని జిల్లా పశువుల ఫారంలో రూ.6.06 కోట్లతో నిర్మించిన ప్రోజెన్ సెమెన్ ల్యాబ్, తంజావూరులో నిర్మించిన పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుల కార్యాలయం, మయిలాడుతురై జిల్లా సీర్గాళిలో నిర్మించిన పశువైద్యశాల, నీలగిరి జిల్లా తలైకుందా, అతికరపట్టి, తిరువారూర్ జిల్లా నీడామంగళం, తూత్తుకుడి జిల్లా ఓసన్‌లో నిర్మించిన పశు ఔషధశాలలు, తూత్తుకుడి, పెరంబలూర్‌లో నిర్మించిన పశువృద్ధి, దాణా అభివృద్ధి కేంద్రాలు, తిరువారూర్ జిల్లా పండికావనూర్, సేలం జిల్లా వాళైపాడిలో నిర్మించిన సమీకృత ఫారాలు, రాణిపేట జిల్లా కనియనూర్‌లో నిర్మించిన ప్రత్యేక పశువైద్య ప్రాంగణ భవనాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లో రూ.88.42 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 31 సమీకృత పశు ఫారాలకు కూడా శంకుస్థాపన చేశారు. టీఎన్‌పీఎస్సీ ద్వారా 126 జూనియర్ అసిస్టెంట్, 96 టైపిస్ట్ ఉద్యోగ ఖాళీలకు ఎంపిక చేసిన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను అందించారు.

వీరరాఘవస్వామికి తిరుమంజనం

అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్‌లోని ప్రసిద్ధ వీరరాఘవ పెరుమాల్ ఆలయంలో తై మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం స్వామివారికి తిరుమంజనం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 5 గంటలకు పల్లకీ ఉత్సవం, 11 గంటలకు తీర్థవారి, సాయంత్రం 6 గంటలకు విజయకోటి వాహనంపై ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

జైన మందిరంలో ప్రత్యేక పూజలు

జైన తీర్థంకరులకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా ఆరణి సమీపం ఇరుంబేడు పంచాయతీ పూండి గ్రామంలో పొన్ ఎళిల్‌నాథర్ జైన మందిరంలో 108 కలశాల జలాభిషేక ఉత్సవాలు జరుగుతున్నాయి. గురువారం పొన్ ఎళిల్‌నాథర్, పారుసువనాథర్, బాహుబలి, సర్వనెచ్చన్ తదితర తీర్థంకరుల విగ్రహాలకు ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తర్వాత 108 సుమంగళులు జలాభిషేకం నిర్వహించారు. ఉత్సవానికి తవళకీర్తిస్వాములు, చిత్తామూర్ లక్ష్మీసేన పట్టరాగ స్వాములు నేతృత్వం వహించారు.

అపోలోలో విజయవంతంగా ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలు

చికిత్స అందుకున్న వారితో వైద్యులు

వడపళని, న్యూస్‌టుడే: అపోలో ఆసుపత్రులు గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారికి అధునాతన చికిత్సలందిస్తూ ప్రత్యేకత చాటుకుంటున్నాయి. ఆసుపత్రుల్లోని ట్రాన్స్‌ప్లాంట్ వైద్య బృందం 600 పైచిలుకు గుండె, ఊపిరితిత్తుల మార్పిడి, 1,000 పైచిలుకు మందికి ఎక్మోతో చికిత్సలు, 250 మందికి లెఫ్ట్ వెంట్రిక్యులర్ అసిస్ట్ డివైసెస్(ఎల్‌వీఏడీ), 250 పైచిలుకు మందికి క్రానిక్ థ్రాంబోఎంబోలిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్ (సీటీఈపీహెచ్) చికిత్సలు అందించినట్లు గురువారం పాత్రికేయుల సమావేశంలో ఆసుపత్రి వైద్యులు వివరించారు. ఆసుపత్రిలో వివిధ వయసులున్న వారు ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలు చేయించుకుని ఆరోగ్యంగా ఉన్నారన్నారు. పల్మనాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీనివాస రాజగోపాల్, హార్ట్, లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ డాక్టర్ కుముద్ కుమార్ ధితల్, చెన్నై ప్రాంత సీఈఓ డాక్టర్ ఇలన్‌కుమరన్ కలియమూర్తి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

దిల్లీలో గణతంత్ర దిన వేడుకలకు తిరువారూర్ పాఠశాల విద్యార్థినికి ఆహ్వానం


వైగయోషణను అభినందిస్తున్న సహచరులు, ఉపాధ్యాయులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగే గణతంత్ర దిన వేడుకల్లో పాల్గొనేందుకు తిరువారూర్ పాఠశాల విద్యార్థినికి ఆహ్వానం అందింది. దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో కేంద్ర రక్షణమంత్రిత్వశాఖ, కేంద్ర విద్యాశాఖ సంయుక్తంగా పాఠశాల విద్యార్థుల కోసం ఆన్‌లైన్ పెయింటింగ్, వ్యాసరచన పోటీ నిర్వహించాయి. తిరువారూర్ బాలికల మహోన్నత పాఠశాల 11వ తరగతి విద్యార్థి వైగయోషణ వ్యాసరచన పోటీలో పాల్గొంది. స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్‌చంద్రబోస్ సైన్యంలో పనిచేసిన నీరా ఆర్య అనే మహిళ గురించి వ్యాసం రాసింది. ఉత్తమవ్యాసంగా ఎంపికవడంతో వైగయోషణకు 26న దిల్లీలో జరిగే గణతంత్ర దిన వేడుకల్లో పాల్గొనేందుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఆహ్వానలేఖను పంపింది. విద్యార్థినికి పతకం, రూ.10వేలు ఇవ్వనున్నారు. వైగయోషణను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు అభినందించారు.

పీయూష్ గోయల్‌ను కలిసిన కూటమి పార్టీల నేతలు

సైదాపేట, న్యూస్‌టుడే: కేంద్రమంత్రి, తమిళనాడు భాజపా ఎన్నికల ఇన్‌ఛార్జి పీయూష్ గోయల్‌ను కూటమి పార్టీల నేతలు కలిశారు. చెన్నై నుంగంబాక్కంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్, పుదియ నీతి కట్చి అధ్యక్షుడు ఏసీ షణ్ముగం కలిసి మాట్లాడారు. ఇటీవల ఎన్డీయే కూటమిలో చేరిన పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి కూడా పీయూష్ గోయల్‌ను కలిశారు. కూటమి పార్టీల నేతలు ప్రధాని సభలో పాల్గొనాలని పీయూష్ గోయల్ ఆహ్వానించారు.

ప్రత్యేక గుర్తుతో టీఎంసీ పోటీ..

పీయూష్ గోయల్‌తో భేటీ అనంతరం టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్ విలేకర్లతో మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ప్రత్యేక గుర్తుతో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.

జీకే వాసన్‌కు శాలువా కప్పుతున్న పీయూష్ గోయల్ ● అభివాదం చేస్తున్న పీయూష్ గోయల్, అన్బుమణి

సెల్‌ఫోన్ పేలుతుందన్న ఆడియో అవాస్తవం

తూత్తుకుడి పోలీసులు

అన్నానగర్, న్యూస్‌టుడే: కస్టమర్ కేర్ నుంచి ఆరంకెలు గల నంబరుతో ఫోన్ వస్తుందని, ఆ ఫోన్‌కాల్ తీస్తే సెల్‌ఫోన్ పేలిపోతుందని, ఇలా 27 మంది చనిపోయారని తూత్తుకుడి ప్రాంతంలో వాట్సప్ గ్రూపుల్లో ఓ ఆడియో వైరలవుతోంది. అది తప్పుడు సమాచారమని, ఎవరూ భయపడొద్దని పోలీసులు స్పష్టం చేశారు. ఆ ఆడియో పాతదని, ఇప్పుడు మళ్లీ ప్రచారంలోకి వచ్చిందని చెప్పారు. ఇలాంటి ఆడియో సందేశాలు వచ్చినా ఎవరికీ షేర్ చేయొద్దని కోరారు.

చిరుత సంచారం

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా పున్‌సెయ్‌పులియంపట్టి సమీపం మారాయిపాళయం గ్రామంలోని కొండపై గత నెలలో రెండు చిరుతలు సంచరించడాన్ని చూసిన ప్రజలు అటవీశాఖ వారికి సమాచారం ఇచ్చారు. వారు మూడు బోన్లు, ఆటోమేటిక్ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. కానీ, ఇప్పటివరకు పట్టుబడలేదు. ఈ నేపథ్యంలో కొండపై బుధవారం ఓ చిరుత సంచరిస్తుండటాన్ని చూసిన గ్రామస్థులు భయాందోళన చెందారు.

రాజ్యాంగంలో సవరణలకు డీఎంకే పోరాడుతుంది: ఎం.కె.స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: ప్రజలతో ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కించపరిచేలా వ్యవహరిస్తున్న గవర్నర్ల వైఖరికి పరిష్కారంగా రాజ్యాంగంలో సవరణలకు డీఎంకే పోరాడుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... 'మొదట తమిళనాడు, తర్వాత కేరళ, ఇప్పుడు కర్ణాటకలో' అంటూ కర్ణాటక శాసనసభ గవర్నర్ వైఖరిని ఉటంకించారు. దీని ఉద్దేశం స్పష్టమని, ఉద్దేశపూరిత చర్య అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధం చేసే ప్రసంగ ప్రతులను గవర్నర్లు చదవడానికి నిరాకరించి, నిర్దిష్ట పార్టీ ఏజెంట్లుగా వ్యవహరించడమనేది ప్రజలతో ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కించపరిచే చర్యగా పేర్కొన్నారు. గతంలో చెప్పినట్లు శాసనసభలో ఏడాది తొలి సమావేశాన్ని గవర్నర్ ప్రసంగంతో ప్రారంభించే విధానానికి ముగింపు పలకడమే దీనికి పరిష్కారమన్నారు. దేశవ్యాప్తంగా ఇదే అభిప్రాయం కలిగిన అన్ని ప్రతిపక్షాలు చర్చించి రానున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ నిరుపయోగ, వాడుకకు నప్పని విధానాన్ని నిర్మూలించడానికి రాజ్యాంగంలో సవరణలు తీసుకురావడానికి డీఎంకే పోరాడుతుందని తెలిపారు.

25న ఓటర్ల దినోత్సవ అవగాహన మారథాన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్‌లో ఈ నెల 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన మారథాన్ నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటలకు నామక్కల్ పార్కు రోడ్డులో మారథాన్ ప్రారంభం కానుంది. అక్కడి నుంచి కోట్టై సాలై గుండా రైతు బజార్, నరసింహర్ కోయిల్, పాత బస్టాండ్ మార్గంలో మళ్లీ పార్కుకి చేరుకుంటుంది. జిల్లాలో 100 శాతం పోలింగ్ నిర్ధారించే విధంగా నిర్వహిస్తున్న మారథాన్‌లో అందరూ పాల్గొనాలని, ముందు వచ్చే 500 మందికి ధ్రువపత్రాలు అందజేస్తామని జిల్లా కలెక్టర్ దుర్గామూర్తి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

లారీ ఢీకొని ప్రభుత్వ బస్సు డ్రైవరు మృతి

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ జిల్లా పూండికి చెందిన దేవరాజ్(55) ఊత్తుకోటలోని ప్రభుత్వ బస్సు డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఈయన గురువారం ఉదయం విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై పూండికి బయలుదేరారు. మైలాపూర్‌లో మినీ లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పెన్నాలూర్‌పేట పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ట్యాక్సీ ఢీకొని చిరు వ్యాపారి...

విల్లివాక్కం: ఈరోడ్ మున్సిపల్ కాలనీకి చెందిన అర్జునన్(80) తోపుడు బండిపై కూరగాయలు అమ్ముతుంటారు. ఈయన బుధవారం స్థానికంగా కూరగాయలు విక్రయిస్తుండగా కాల్ ట్యాక్సీ ఢీకొని ఆగకుండా వెళ్లిపోయింది. తీవ్రంగా గాయపడిన అర్జునన్‌ని స్థానికులు ఈరోడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు ఈరోడ్ బస్టాండ్ సమీపంలో ట్యాక్సీని అడ్డుకుని మోళగౌండంపాళయానికి చెందిన డ్రైవర్ ప్రసాద్(20)ని అరెస్టు చేశారు.

మంజువిరట్టు పోటీలో ఎద్దు పొడిచి ప్రేక్షకుడు...

వేలూరు: వేలూరు జిల్లా వేలూరు పట్టణం సమీపం పేర్ణాంపట్టు ఎరికుట్టి గ్రామంలో బుధవారం మంజువిరట్టు పోటీ జరిగింది. కళ్లిచ్చేరి ప్రాంతానికి చెందిన అరుణ్‌కుమార్(34) పోటీ తిలకిస్తుండగా ఓ ఎద్దు పొడిచింది. తీవ్రంగా గాయపడిన అతన్ని పేర్ణాంపట్టు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం వేలూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వైద్యం వికటించి పండ్ల వ్యాపారి...

వేలూరు: వేలూరు జిల్లా వేలూరు సమీపం ఒడుకత్తూరు పంచాయతీ రాజాపాళయం ప్రాంతానికి చెందిన సెల్వమణి, శాంతి దంపతుల కుమారుడు శ్రీనివాసన్(27) పండ్ల వ్యాపారి. ఇతనికి పెళ్లి కాలేదు. ఇదిలా ఉండగా ఈనెల 16వ తేదీ అనారోగ్యానికి గురికావడంతో ఒడుకత్తూరులోని ఓ ప్రైవేటు క్లినిక్‌కు వెళ్లాడు. ఆ సమయంలో డాక్టర్ లేకపోవడంతో క్లినిక్‌లో పనిచేస్తున్న ఓ వ్యక్తి రెండు ఇంజక్షన్లు చేసి, కొన్ని మాత్రలు ఇచ్చి ఇంటికి పంపించాడు. తర్వాత శ్రీనివాసన్ ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబీకులు అడుకంపారై ప్రభుత్వ ఆస్పత్రి, రాణిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి, చెన్నైలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ శ్రీనివాసన్ ఈనెల 20వ తేదీ రాత్రి మృతి చెందాడు. తప్పుడు చికిత్స కారణంగా శ్రీనివాసన్ మృతిచెందాడని ఆరోపిస్తూ ఆయన కుటుంబీకులు, బంధువులు ఒడుకత్తూరులోని ప్రైవేటు క్లినిక్‌ను బుధవారం ముట్టడించారు. మృతదేహంతో రాస్తారోకో చేశారు. వెప్పనగుప్పం పోలీసులు వారితో చర్చించారు. తప్పుడు వైద్యం చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దర్యాప్తు జరిపి చర్యలు చేపడతామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

నీటి తొట్టెలో పడి బాలుడు...


సంజీవ్ మిత్రాన్ (పాతచిత్రం)

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై జిల్లా ఆరణి సమీపం రాట్నమంగళం గ్రామానికి చెందిన ఇలవరసన్, భవాని దంపతుల కుమారుడు సంజీవ్ మిత్రాన్(3) బుధవారం రాత్రి ఇంటి ముందు ఆడుకుంటూ అదృశ్యమయ్యాడు. వెంటనే తల్లిదండ్రులు పలుచోట్ల గాలించారు. ఇంటి వద్ద ఉన్న నీటితొట్టెలో బాలుడు తేలుతుండటాన్ని గమనించారు. వెంటనే ఆరణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్టు నిర్ధారించారు.

నీళ్ల ట్యాంకులో పడి మహిళ...

కోయంబత్తూరు: కోయంబత్తూరు కన్నప్పనగర్‌కి చెందిన మహిళ జ్యోతి(43) గురువారం ఉదయం పబ్లిక్ టాయిలెట్‌లో నీళ్లు రాలేదని పక్కనే ఉన్న నీళ్ల ట్యాంకులో నీళ్లు తీసుకురావడానికి వెళ్లింది. ఎంతసేపటికీ రాకపోవడంతో స్థానికులు అక్కడికెళ్లి చూడగా జ్యోతి నీళ్ల ట్యాంకులో విగతజీవిగా తేలుతూ కనిపించింది. సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్య


ప్రియాంక (పాతచిత్రం)

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుప్పురం జిల్లా కందమంగళం సమీపం పకిరిపాళ్యం గ్రామానికి చెందిన నారాయణ మూర్తి కుమార్తె ప్రియాంక(30) ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయిని. ఈమెకు పుదుచ్చేరి విల్లియనూర్ ప్రాంతానికి చెందిన యువకుడితో గత ఏడాది అక్టోబరులో వివాహమైంది. అప్పటినుంచి అత్తింటివారు అదనపు కట్నం కోసం ప్రియాంకను వేధిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆమె పుట్టింటికి వచ్చేసింది. ఇదిలా ఉండగా తనతో సన్నిహితంగా ఉన్న ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానని భర్త బెదిరించడంతో బుధవారం పాఠశాల నుంచి ఇంటికి చేరుకున్న ఆమె ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పెళ్లై రెండు నెలలే కావడంతో ఘటనపై ఆర్డీవో దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోను బస్సు ఢీకొని ఆరుగురికి తీవ్రగాయాలు

పెరియపాళ్యం: తిరువళ్లూర్ జిల్లా పెరియపాళ్యానికి చెందిన ఇషాంత్ ఆటో డ్రైవర్. ఈయన బుధవారం రాత్రి తన ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకుని అరియపాక్కానికి బయలుదేరాడు. అరియపాక్కం పెట్రోల్ బంక్ వద్ద ప్రభుత్వ బస్సు ఢీకొనడంతో ఆటో నుజ్జునుజ్జయింది. అందులోని అరియపాక్కానికి చెందిన కోమల, విమల, శాంతి, విజయ, ధనలక్ష్మి, ఇషాంత్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు పెరియపాళ్యం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై పెరియపాళ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారిని ఎమ్మెల్యే గోవిందరాజన్ గురువారం పరామర్శించారు.

ప్రేమించాలని యువతిపై కత్తితో దాడి

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా శరవణంపట్టిలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న 17ఏళ్ల యువతిని ఆర్‌ఎస్‌పురానికి చెందిన తోటి విద్యార్థి ప్రేమిస్తున్నట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం కళాశాలకు వచ్చిన యువతిని ప్రేమించమని వేధించాడు. ఆమె నిరాకరించడంతో కత్తితో దాడి చేసి పారిపోయాడు. గాయపడిన యువతిని ప్రొఫెసర్లు ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం రేస్‌కోర్స్‌లోని ఆస్పత్రికి తరలించారు. సమాచారం మేరకు శరవణంపట్టి పోలీసులు కేసు నమోదు చేసుకుని పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.

మద్యం మత్తులో యువకుల ఘర్షణ

ఒకరికి తీవ్రగాయాలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా గణపతిలోని భారతీ నగర్‌లో మంగళవారం రాత్రి మద్యం మత్తులో కొందరు యువకులు ఘర్షణకు దిగారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ రాళ్లు విసురుకున్నారు. ఇందులో వెట్రి అనే యువకుడికి తలకు గాయమై కిందపడిపోయాడు. అయినా మిగిలినవారు పెద్ద రాయి తీసుకుని వెట్రి తలపై వేసి హత్యకు యత్నించారు. స్థానికులు వారిని తరిమికొట్టి వెట్రిని కోయంబత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. ఘటనపై శరవణంపట్టి పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం గాలిస్తున్నారు. ఓ వ్యక్తి సెల్‌ఫోన్‌లో తీసిన ఘర్షణ దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

పుళల్ జైల్లో ఖైదీలు...

రెడ్‌హిల్స్: చెన్నై మేడవాక్కానికి చెందిన మణికంఠన్‌ను పళ్లికరణై పోలీసులు ఓ కేసుకు సంబంధించి ఇటీవల అరెస్టు చేసి తిరువళ్లూర్ జిల్లా పుళల్ కేంద్ర కారాగారంలో ఉంచారు. అదేవిధంగా ఎన్నూరుకు చెందిన దీపన్, ధరణి, రమేష్, అరుణ్ కుమార్, కార్తిక్‌ను దాడి, గంజాయి కేసుల్లో అరెస్టు చేసి ఇక్కడి జైల్లోనే ఉంచారు. ఒకే సెల్‌లో ఉంటున్న వీరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఘర్షణకు దిగారు. పుళల్ పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు కండక్టర్‌పై యువకుల దాడి


ఫుట్‌బోర్డుపై వేలాడుతూ రీల్స్ చేస్తున్న విద్యార్థులు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుప్పురం నుంచి బుధవారం సాయంత్రం బన్రుట్టికి ఓ ప్రభుత్వ బస్సు బయలుదేరింది. అందులో ఉన్న కొంత మంది విద్యార్థులు ఫుట్‌బోర్డుపై వేలాడుతూ ప్రమాదకరంగా రీల్స్ చేస్తుండటంతో కండక్టర్ మదన్ మందలించారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు తమ స్నేహితులకు ఫోన్ చేసి బన్రుట్టికి రమ్మని చెప్పారు. బస్సు బన్రుట్టి బస్టాండుకు చేరుకోగానే మద్యం మత్తులో అప్పటికే అక్కడున్న యువకులు కండక్టర్ మదన్‌పై దాడికి పాల్పడ్డారు. గాయపడిన మదన్‌ను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

హత్య కేసులో తండ్రి, కుమారుడి అరెస్టు


వేలు (పాతచిత్రం), నిందితుడు రేణు

శోళింగర్, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా శోళింగర్ తాలూకా చెక్కడికుప్పం గ్రామానికి చెందిన వేలు(44) వెల్డర్. ఇతనికి భార్య విద్య(32), ఇద్దరు కుమారులున్నారు. ఇదిలా ఉండగా వేలుకు అదే ప్రాంతానికి చెందిన మీనాతో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం మీనా భర్త రేణు(44)కు తెలిసింది. దీంతో వేలుని హత్య చేయాలని రేణు, అతని కుమారుడు మణికంఠన్ నిర్ణయించుకున్నారు. ఆ మేరకు పని నుంచి బుధవారం రాత్రి అటవీ ప్రాంతం గుండా ఇంటికి వెళ్తున్న వేలును హత్యచేసి పారిపోయారు. ఘటనపై సిప్‌కాట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. గురువారం మల్లాడి కూడలి రోడ్డులో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా రేణు, మణికంఠన్‌ను పట్టుకుని అరెస్టు చేశారు. హత్య చేసింది తామేనని ఇద్దరూ ఒప్పుకున్నారు. వారికి సాయపడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పార్తిబన్ కోసం గాలిస్తున్నారు.

బాలికను గర్భవతిని చేసిన నిందితుడు...

గుమ్మిడిపూండి: తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపంలోని ఓ గ్రామానికి చెందిన 16ఏళ్ల బాలికకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా చెన్నైకి చెందిన ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ తరచూ కలుసుకునేవారు. ఈ క్రమంలో ఇటీవల బాలికకు కడుపునొప్పి రావడంతో తల్లిదండ్రులు చెన్నై ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించగా 3 నెలల గర్భంతో ఉన్నట్లు తేలింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు గుమ్మిడిపూండి పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని పోక్సో చట్టం కింద గురువారం అరెస్టు చేశారు.

బాలికను లైంగికంగా వేధించిన యువకుడు...

గిండి: విరుదునగర్ ప్రాంతానికి చెందిన 15ఏళ్ల బాలిక స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఆమె ప్రత్యేక తరగతి ముగించుకుని ఇంటికొస్తుండగా మార్గంమధ్యలో మారీశ్వరన్(24) అనే యువకుడు లైంగికంగా వేధించాడు. విషయం ఆమె తల్లిదండ్రులకు చెప్పడంతో వారు విరుదునగర్ ఆల్ ఉమెన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి పోక్సో చట్టం కింద మారీశ్వరన్‌ను అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు.

క్రైం కార్నర్

కళాశాల విద్యార్థులపై కత్తులతో దాడి చేసిన ముగ్గురు...

తిరుత్తణి: తిరువళ్లూర్ జిల్లా తిరువాలంగాడు సమీపం పాకసాలై గ్రామానికి చెందిన అన్బరసన్(18), హనీష్(18) అనే కళాశాల విద్యార్థులు బుధవారం రాత్రి ద్విచక్రవాహనంపై మణవూరు సమీపంలోని విలాసపురం వద్ద వెళ్తున్నారు. ఎదురుగా అతివేగంగా బైక్‌పై వచ్చిన యువకులను మెల్లగా వెళ్లాలని సూచించారు. దీంతో ఆగ్రహించిన బైక్‌పై ఉన్న ముగ్గురు కలిసి అన్బరసన్, హనీష్‌పై కత్తులతో దాడి చేసి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థులు తిరువళ్లూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనపై తిరువాలంగాడు పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులు రాహుల్(19), మరో ఇద్దరు బాలురను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మామపై కొడవలితో దాడి చేసిన అల్లుడు...

ట్రిప్లికేన్: తిరునెల్వేలి జిల్లా గంగైకొండాన్‌కి చెందిన ఉలగనాథన్ ముంబయిలో ఇడ్లీ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈయన కుమార్తె సెల్వికి, పాప్పాపట్టికి చెందిన కరుప్పసామితో ఎనిమిది నెలల క్రితం వివాహమైంది. నూతన దంపతులు ఉలగనాథన్‌తో కలిసి ముంబయి వెళ్లి దుకాణంలో సాయంగా ఉన్నారు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో సెల్వి నాలుగు నెలల క్రితం గంగైకొండాన్‌కి వచ్చింది. కరుప్పసామి కూడా వచ్చి కాపురానికి రమ్మని పిలిచాడు. ఆమె నిరాకరించినట్లు తెలుస్తోంది. తర్వాత కయత్తారులోని తిరునీలకంఠేశ్వరర్ ఆలయం వద్ద ఉలగనాథన్, సెల్వి వెళ్తుండగా కరుప్పసామి అడ్డుకుని గొడవపడ్డాడు. ఆగ్రహంతో వెంట తెచ్చిన కొడవలితో ఉలగనాథన్‌పై దాడిచేసి పారిపోయాడు. స్థానికులు కరుప్పసామిని వెంబడించి పట్టుకుని కయత్తారు పోలీసులకు అప్పగించారు. గాయపడిన ఉలగనాథన్‌ను తిరునెల్వేలి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. కేసు దర్యాప్తులో ఉంది.

వ్యభిచార గృహం నడుపుతున్న ఇద్దరు కేరళవాసులు...


షంషుద్దీన్, ఎండీ సయ్యద్

గిండి: చెన్నై జాఫర్‌ఖాన్‌పేట కాశీ ఎస్టేట్‌లో వ్యభిచార గృహం నడుపుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆ గృహంపై దాడిచేశారు. నిర్వాహకులు కేరళలోని మలప్పురానికి చెందిన షంషుద్దీన్, త్రిశూరుకు చెందిన ఎండీ సయ్యద్‌లను అరెస్టు చేసి వారినుంచి 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై ఇదివరకే కేసులున్నట్లు పోలీసులు గుర్తించారు. కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. ఇద్దరు మహిళలను కాపాడి హోంకు తరలించారు.

హత్య కేసులో దోషికి జీవిత ఖైదు

సతీష్‌కుమార్

గిండి, న్యూస్‌టుడే: చెన్నై కాశిమేడు ఎన్-2 పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన సురేష్(26), సతీష్‌కుమార్(20) జాలర్లు. వీరిద్దరూ వేటకు ఒకే పడవను వినియోగించేవారు. డబ్బు విషయంలో 2015 ఫిబ్రవరిలో జరిగిన గొడవలో సురేష్‌ను కత్తితో కొట్టి సతీష్‌కుమార్ హతమార్చాడు. ఆ నెలలోనే పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ మద్రాస్ హైకోర్టు 3వ బెంచ్‌లో ఉండగా పోలీసులు పూర్తి ఆధారాలు సమర్పించారు. దీంతో సతీష్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.5వేల జరిమానాను ధర్మాసనం విధించింది. జరిమానా కట్టకుంటే మరో ఏడాది అదనంగా శిక్ష విధించేలా తీర్పునిచ్చింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu



Happy Birthday to You Lokesh Sir

హృదయపూర్వక

శుభాకాంక్షలు

ప్రజానాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, IT శాఖామాత్యులు,
తెలుగుదేశం పార్టీ భవిష్యత్ రథసారథి,
డేరింగ్ & డాషింగ్ లీడర్, యువనేత

శ్రీ నారా లోకేష్ గార్కి

మా హార్దిక జన్మదిన శుభాకాంక్షలు.

ఏలూరు జిల్లా TDP అధ్యక్షులు,
ఏలూరు MLA

శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) గార్కి

జిల్లా TDP అధ్యక్షులుగా
పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్న
శుభసందర్భంగా
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

Congratulations MLA Sir

ప్రమాణ స్వీకార మహోత్సవ వేదిక:
ది. 23–01–2026 శుక్రవారం ఏలూరు
మినీ బైపాస్ రోడ్‌లో క్రాంతి కళ్యాణ వేదికలో
ఉ॥ 10 గం॥ల నుండి జరుగును

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సత్రము రి.నెం. 852/96
అధ్యక్షులు: దివ్వెల జయప్రకాష్ (జయబాబు), ప్రధాన కార్యదర్శి: పూర రామకృష్ణరావు,
గౌ॥ అధ్యక్షులు: గుర్రం సత్యనారాయణ, కోశాధికారి: దేసు నరసింహరావు

ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
రి.నెం: 147/20-22

నిమ్మకాయల వర్తక సంఘం మార్కెట్ యార్డ్, ఏలూరు
అధ్యక్షులు: ఉప్పలపాటి చక్రపాణి & సభ్యులు

ది ఏలూరు క్లబ్ - ఏలూరు

నాయుడు సోము శారద
37వ డివిజన్ కార్పొరేటర్
వందనాల దుర్గాభవాని శ్రీనివాస్
డిప్యూటీ మేయర్, ఏలూరు

యర్రంశెట్టి సుమన్
విక్రాంత్ ఫర్నీచర్స్, పవరుపేట

వీరమాచనేని చందు
ఛైర్మన్: శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం, పడమరవీధి

పేటేటి రామకృష్ణప్రసాద్
& EUDA, LTP
శ్రీ లక్ష్మీగణపతి ఆలయ సేవకులు, సత్రంపాడు, ఏలూరు

ద్వారకాతిరుమల కన్‌స్ట్రక్షన్స్
BRC కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్స్, ఏలూరు

PNR రియల్ ఎస్టేట్స్ ప్రై॥ లిమిటెడ్
P.లక్ష్మీనారాయణ, ఏలూరు

గుండాల దుర్గారావు
వీరపనేని రాజా (జంక్షన్ రాజా)
ఏలూరు

క్రియేటివ్ కన్‌స్ట్రక్షన్స్
B.శంకర్, ఏలూరు

శ్రీ భక్తాంజనేయ ఫిష్ ఎక్స్‌పోర్టర్స్ &
సీడ్ సప్లయర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
రి.నెం. 7/2020, న్యూ ఫిష్ మార్కెట్, బెనర్జీపేట, ఏలూరు

ఏలూరు రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం (రి)
ఏలూరు, ఏలూరు జిల్లా

Y. భానుప్రకాష్
ప్రొ॥ కళ్యాణి యాడ్స్ & కళ్యాణి హైట్స్, ఏలూరు

సత్యవాడ దుర్గాప్రసాద్ (టక్ ప్రసాద్)
AP బ్రాహ్మణ సంఘం సేవా సమైఖ్య ఛైర్మన్

గుత్తా సాయి సత్య వర ప్రసాద్ (పెదబాబు)
అన్నపనేని రవికుమార్ (శ్రీభారతి)
హోటల్ అతిథి ఇంటర్నేషనల్
R.R.పేట, ఏలూరు

గంటా కోటేశ్వరరావు
శ్రీ మణికంఠ కన్‌స్ట్రక్షన్స్, ఏలూరు

ఘంటా బాజ్జి
కందుకూరి రవికుమార్ శర్మ, ఏలూరు

డా॥ M.B.S. శర్మ
ఛైర్మన్: శ్రీశ్రీ విద్యాసంస్థలు

ఏలూరు జిల్లా ప్రైవేట్ ల్యాబ్స్ &
ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్
ఏలూరు, ఏలూరు జిల్లా

ది ఏలూరు జ్యూయలర్స్ & బులియన్
మర్చంట్స్ అసోసియేషన్ (రి) నెం. 7/47
ఏలూరు

(c) eenadu

సహకారానికా.. స్వాహాకార్యానికా..

వైకాపా హయాంలో లాడ్జి నిర్మాణంలో అవినీతి బాగోతం!

ఈనాడు-ఏలూరు: వైకాపా హయాంలో ఆ పార్టీ నేతలు సహకార సంఘాలు, బ్యాంకులను ఆర్థికంగా దెబ్బతీసిన సంగతి తెలిసిందే. చివరకు జిల్లా మార్కెటింగ్ సొసైటీనీ (డీసీఎంఎస్) వదల్లేదు. ఎరువులు, సూపర్‌బజార్, షాపింగ్ కాంప్లెక్సుల ఆదాయాన్ని పప్పుబెల్లాల్లా ఖర్చు పెట్టేసి అందినకాడికి దండుకున్నారు.

ఉమ్మడి జిల్లాకు ఏలూరులో ప్రధాన కార్యాలయం ఉంది. ఆ ప్రాంగణంలో ఉన్న ఓ పాత భవనంలో 15 గదులతో మూడేళ్ల క్రితం లాడ్జి నిర్మాణానికి తెరదీశారు. రూ.25 లక్షలకు పైగా ఖర్చు చేశారని చెబుతున్నా పనులు ఆ స్థాయిలో లేవు. పైగా అవి అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయి. నిర్మాణ సామగ్రి ముందుగానే కొనుగోలు చేసి వదిలేయడంతో దుమ్ము, ధూళి పేరుకుపోయి పాడైపోతోంది.

కారిడార్‌లో దుమ్ము పట్టిన టైల్స్, మార్బుల్స్

ఎలా అనుమతించారు?.. అక్కడ పని చేసే ఉద్యోగులకే లాడ్జి నిర్మిస్తున్నారనే విషయం తెలియని పరిస్థితి. ఒకవైపు ఆ ప్రాంగణంలో సూపర్‌బజార్, ఎరువుల గోదాము, జనరిక్ ఫార్మసీ ఇలా అనేకం ఉండటంతో నిత్యం జనం, రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఏరికోరి అక్కడే లాడ్జి ప్రతిపాదించడం ఏమిటి? అసలు డీసీఎంఎస్ చేయాల్సిన పని ఇది కాదని రైతులకు ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ సామగ్రి వంటివి అందజేసి వారికి సహాయపడాలని ఉద్యోగులే అంటున్నారు. మరి లాడ్జి ఎందుకోసం నిర్మిస్తున్నారో అర్థం కాలేదు. దీనిపై విజిలెన్స్ విచారణ కోరతామని నాయకులు తెలిపారు

చేయాల్సిన పనులు బోలెడు.. మూడేళ్ల క్రితం ప్రారంభించినా ఇప్పటికీ పూర్తి కాలేదు. గదుల్లో మార్బుల్స్, టైల్స్ వంటివి అతికించాలి. విద్యుత్తు సౌకర్యం, ఇంటీరియర్ పనులు చేయాలి. గదులకు తలుపులు బిగించలేదు. కొంతమేర సున్నాలు వేశారు. నిర్మాణ పనులు కాకుండా సీలింగ్ చేయడం, వైరింగ్ కనెక్షన్ ఇవ్వడం గమనార్హం. ఇదిలా ఉంటే టైల్స్, విద్యుత్తు సామగ్రి, సిమెంట్, ఇటుకలు తదితర సామగ్రి మూలనపడి ఉన్నాయి. దీనిపై విజిలెన్స్ విచారణ చేస్తేనే ప్రభుత్వ ఆదాయానికి ఎంత నష్టం వాటిల్లిందో వెలుగులోకి వస్తుంది. డీసీఎంఎస్ ఇన్‌ఛార్జి బిజినెస్ మేనేజర్ కృష్ణమోహన్‌ను వివరణ కోరగా మూడేళ్ల క్రితం రూ.40 లక్షలతో చేపట్టామని, ఇప్పటికే రూ.25 లక్షలు ఖర్చు పెట్టామన్నారు. మరో ఆర్నెళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు.

పడతాను.. మీపైనో.. నేలపైనో

కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ నుంచి నూజివీడు వెళ్లే రైలు మార్గంలోని పెదపాడు మండలం ఏపూరు వద్ద రైల్వే పైవంతెనకు ఇరువైపులా మెట్లు శిథిల స్థితికి చేరాయి. రెండింట్లో ఒకటి మూసివేయగా.. మరో వైపున్న మెట్లపైనే రాకపోకలు సాగిస్తున్నారు. ఏపూరు వాసులూ బీటలు వారి, ఊచలు తేలి, పెచ్చులూడుతున్న మెట్లపైనే ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. అధికారులు స్పందించి శిథిల మెట్లను తొలగించి, పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. **- ఈనాడు, ఏలూరు**

తూర్పువీధి గంగానమ్మ మేడలో భక్తులు సమర్పించిన పసుపు, కుంకుమను రాశిగా పోశారిలా..

హేలాపురి.. ఆధ్యాత్మిక సిరి!

గంగానమ్మ జాతరతో ఏలూరు నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. లక్ష్మీవారపుపేట, ఆదివారపుపేట, దక్షిణపు వీధి, తూర్పు వీధి, పడమర వీధి తదితర ప్రాంతాల్లోని మేడల్లో కొలువైన అమ్మవార్లకు నిత్య పూజలు, ప్రత్యేక అలంకరణలు చేస్తున్నారు. దక్షిణపు వీధిలోని గంగానమ్మను మేయర్ షేక్ నూర్జహాన్ దంపతులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం**

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కామినేని

18 నుంచి పెద్దింట్లమ్మ జాతర

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేటికోట పెద్దింట్లమ్మ వార్షిక జాతర ఫిబ్రవరి 18 నుంచి మార్చి 3 వరకు జరగనున్న తరుణంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం పెద్దింట్లమ్మ దేవస్థాన ప్రాంగణంలో ఈవో కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. తాగునీరు, విద్యుత్తు, వైద్యం, పారిశుద్ధ్య నిర్వహణలో లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. ఫిబ్రవరి 28న జల దుర్గా సమేత గోకర్ణేశ్వరస్వామి కల్యాణ మహోత్సవానికి మంత్రి కందుల దుర్గేశ్ హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారన్నారు.

హెలికాప్టర్ రైడ్ ఏర్పాటు?.. జాతరకు వచ్చే భక్తులకు కొల్లేరు గురించి తెలిసేలా హెలికాప్టర్ రైడ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నిర్దేశిత రుసుము చెల్లించి కొన్ని నిమిషాల పాటు సరస్సును చుట్టి రావచ్చన్నారు. సామాన్యులు ఇందులో విహరించేలా ఎయిర్‌పోర్ట్ అథారిటీతో చర్చిస్తామని పేర్కొన్నారు.

కొనసాగిన జేఈఈ మెయిన్స్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు కేంద్రాల్లో రెండో రోజు గురువారం జేఈఈ మెయిన్స్ పరీక్షలు కొనసాగాయి. ఏలూరులోని సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయం 150కి 145 మంది, మధ్యాహ్నం 149కి 145 మంది హాజరయ్యారు. సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాలలో ఉదయం 150కి 148 మంది, మధ్యాహ్నం 150కి 148 మంది పరీక్ష రాశారు. మొత్తం మీద 13 మంది గైర్హాజరయ్యారు.

నేడు జిల్లాకు మంత్రి గొట్టిపాటి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం జిల్లాకు రానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు లింగపాలెం మండలం ధర్మాజీగూడెం చేరుకొని ఉప కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. సాయంత్రం 5 గంటలకు అమరావతి బయల్దేరి వెళ్లనున్నారు.



నా పేరు గుడ్ల వీర్రాజు. మాది ఉంగుటూరు మండలం చేబ్రోలు. 3.85 ఎకరాల్లో వరి సాగు చేశా. మొంథా తుపానుతో పంటంతా దెబ్బతింది. 1.25 ఎకరాలకు నష్ట పరిహారం రాశారు. ఇంకా అందలేదు.

నా పేరు ఆరేటి రాజు. మాది కొయ్యలగూడెం మండలం పరింపూడి. తుపానుతో పంట నీట మునిగింది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సైతం పొలాన్ని పరిశీలించారు. రెండెకరాలకు నష్ట పరిహారం నమోదు చేశారు. డబ్బులు కోసం ఎదురు చూస్తున్నా.

చివరికి ముంచేసి.. నష్టాల్లో ఉంచేసి

నేటికీ అందని పరిహారంతో రైతుల దిగాలు

ఉంగుటూరు, కొయ్యలగూడెం గ్రామీణ- న్యూస్‌టుడే: కష్టమైనా.. నష్టమైనా మరోసారి పంట వేస్తే లాభం రాకపోతుందా అన్న ఆశతో కర్షకులు సాగుబాట పడుతున్నారు. ప్రకృతి కన్నెర్ర చేసినా.. అధైర్యపడకుండా ముందుకు సాగుతారు. చేతిలో డబ్బు లేకున్నా.. అప్పులు చేసి పెట్టుబడి పెడుతున్నారు. కానీ, చివరికి నిరాశే ఎదురవుతోంది. జిల్లాలో మొంథా తుపాన్‌తో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. పెట్టుబడి చేతికందని దుస్థితి. అధికారులు పంట నష్టం లెక్కించినా, నేటికీ పరిహారం అందకపోవడంతో ఎదురుచూపులు తప్పడం లేదు.

జిల్లా వివరాలిలా (హెక్టార్లలో)..

పంట	నష్టం
వరి	4,807.4
మినుము	859.2
పత్తి	33.1
పెసర	2.2
వేరుశనగ	1.6
అరటి	10.98
బొప్పాయి	3

కోతకొచ్చిన పంటపై.. జిల్లాలో గత ఖరీఫ్‌లో వరి 82,924.9 ఎకరాలు, మినుము 3,176.1, పత్తి 863.5, వేరుశనగ 1,224.4, పెసలు 49.3, మరో 1,55,490.5 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగయ్యాయి. అక్టోబరు చివరి వారంలో కోతకొచ్చిన వరి పంటపై మొంథా తుపాన్ విరుచుకుపడింది. ఈదురు గాలులకు నేలకొరిగింది. చేలల్లోకి వర్షపు నీరు నిలిచి వరి దుబ్బులు కుళ్లిపోయాయి. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడింది. ముదినేపల్లి, దెందులూరు, ఉంగుటూరు, పోలవరం మండలాల్లో ఎక్కువ నష్టం వాటిల్లింది. వరి తర్వాత మినుము, అరటి అధికంగా దెబ్బతిన్నాయి. పంట నష్టం గణనలో 33 శాతం నిబంధన ప్రతిబంధకంగా మారింది. దీంతో చాలా మంది రైతులు పరిహారానికి అనర్హులయ్యారు.

రెండు నెలలైనా.. నవంబరు 10న జిల్లాలో కేంద్ర బృందం పర్యటించింది. పెట్టుబడి ఖర్చులు కూడా రావని రైతులు బృందానికి మొర పెట్టుకున్నారు. ఇక్కడ వరకు బాగానే ఉంది. కేంద్ర బృందం వచ్చి రెండు నెలలు దాటినా పరిహారం చెల్లించలేదు. 'పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించాం. త్వరలో నిధులు మంజూరవుతాయి' అని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా తెలిపారు.

దేనికి ఎంత? వరి, వేరుశనగ, పత్తి హెక్టారుకు రూ.25 వేలు, మినుము, పెసరకు రూ.15 వేలు, అరటికి రూ.35 వేలు, బొప్పాయి, పువ్వులు, కూరగాయ పంటలకు రూ.25 వేలు చొప్పున పరిహారం అందిస్తారు.

రూ.500 కోట్లతో గేట్ల నిర్మాణం

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై కొట్టుకుపోవడానికి సిద్ధంగా ఉన్న రాష్ట్రంలోని పలు ఆనకట్ల గేట్ల నిర్మాణానికి సుమారు రూ.500 కోట్లు వెచ్చిస్తున్నామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. యలమంచిలి మండలం వై.వి.లంకలో కాజ డ్రెయిన్‌పై పునర్నిర్మించనున్న అవుట్‌ఫాల్ స్లూయిజ్‌కు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం ఆనకట్ట గేట్లకు రూ.250 కోట్లు, శ్రీశైలం గేట్లకు రూ.150 కోట్లు కేటాయించగా.. కర్ణాటకలోని తుంగభద్ర గేట్లకు సైతం మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోతే వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 42 మంది చనిపోతే పట్టించుకున్న నాథుడు లేకపోయాడని వైకాపా విధ్వంసాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం జల వనరులను గాడిలో పెడుతూ.. రైతు పక్షపాతిగా పనిచేస్తోందని తెలిపారు.

అధికార కాంక్షతోనే పాదయాత్ర ప్రకటనలు.. అధికారం మాటున దోపిడీలు, లూటీలకు పాల్పడేందుకే జగన్ పాదయాత్ర చేస్తానని ప్రకటించారని, అంతేకాని ప్రజలపై ప్రేమతో కాదని నిమ్మల ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నంతసేపు తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమైన జగన్‌కు అధికారం కోల్పోయాక ప్రజలు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నారని అన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి రారనే గ్యారంటీ ఇస్తారా అని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారంటే జగన్ చేసిన విధ్వంసం గురించి అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర చరిత్రలో వైకాపా అంకం ఇక ముగిసినట్లేనని నిమ్మల జోస్యం చెప్పారు.

అక్కడక్కడా సిబ్బంది.. మందుల్లేక ఇబ్బంది

మండవల్లి, కైకలూరు, ముదినేపల్లి, ఆగిరిపల్లి, న్యూస్‌టుడే

గతంలో గ్రామీణ పశు వైద్యశాలలు, గోపాలమిత్రల ద్వారా పశువులకు వైద్య సేవలందేవి. వైకాపా ప్రభుత్వం ఆర్‌బీకే (ప్రస్తుత ఆర్ఎస్‌కే)లను ఏర్పాటు చేసి తగినంత మంది అనుభవజ్ఞులైన సిబ్బందిని నియమించకపోవడం.. మందుల సరఫరా అరకొరగా సరఫరా చేయడంతో మూగజీవాల వైద్యం దైవాధీనంగా మారింది.

రైతు సేవా కేంద్రాల్లో గత ప్రభుత్వం నుంచే మందుల సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. కొన్ని కేంద్రాలకు 4 ఏళ్లు, మరికొన్నింటికి రెండేళ్లుగా ఇవ్వలేదు. సిబ్బంది మొక్కుబడిగా పరీక్షలు నిర్వహించి మందుల కోసం మండల కేంద్రాల్లోని పశు వైద్యశాలలకు వెళ్లమని పోషకులకు సూచిస్తున్నారు. అత్యవసరమైతే ప్రైవేటు దుకాణాల్లో కొనుగోలు చేయాల్సిందిగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తప్పని సమస్యలు

వ్యాధుల సీజన్ కావడంతో పశువుల్లో అనారోగ్య సమస్యలు, జ్వరాలు, నట్టలు, పొదుగు, అలర్జీ సమస్యలు తలెత్తుతున్నాయి. వాటికి అవసరమైన యాంటీబయోటిక్స్ రైతు సేవా కేంద్రాల్లో లేవు. కొన్ని సెంటర్లలో పోస్టులు ఖాళీగా ఉండటంతో రెండు, మూడు కేంద్రాలకు ఒకే వీఏఏ విధులు నిర్వహించడంతో రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారు.

- పెనుమల్లిలో రైతు సేవా కేంద్రం లేకపోవడంతో వీహెచ్ఏ సచివాలయంలో కూర్చుంటున్నారు. పశువులకు సేవలందించే గ్రిల్ కూడా లేదు. మందులు ముదినేపల్లి పశు వైద్యశాల నుంచి తీసుకుని రైతులకు అందిస్తున్నారు.

అయ్యవారి రుద్రవరంలో సరిగా లేని గ్రిల్

జిల్లాలో ఇలా..
రైతు సేవా కేంద్రాలు: 331
వీఎఫ్ఏలు: 312

- మండవల్లిలో ఐదు రైతు సేవా కేంద్రాల్లో మాత్రమే సిబ్బంది ఉన్నారు. ఎక్కడా మందుల జాడే లేదు. పశువులకు జబ్బు చేస్తే డిస్పెన్సరీలకు కాని, మండల వైద్యశాలలకు కానీ వెళ్లాల్సి వస్తోంది.
- ఆగిరిపల్లి మండలంలో 19, ముసునూరులో 16 రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది ఉన్నా.. అనుభవం.. మందులు లేక నాలుగైదు కిలోమీటర్ల దూరంలోని వైద్యశాలలకు పశువులను తీసుకెళ్లాలి.
- కైకలూరు మండలంలోని 22 రైతు సేవా కేంద్రాల్లో ఎక్కడా మందులు లేవు. నాలుగు చోట్ల సిబ్బంది లేరు. సీతనపల్లి, కైకలూరు ప్రభుత్వ పశు వైద్యశాలల నుంచే అవసరమైన మందులను తీసుకుంటున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం..

మందుల కొరత గురించి ప్రభుత్వానికి నివేదించాం. పశు సేవా వాహనాల కోసం 1962కు ఫోన్‌చేసి అత్యవసర సేవలను సద్వినియోగం చేసుకోవచ్చు. - **ప్రసాదరావు, జేడీ, పశు సంవర్ధక శాఖ**

మహమ్మారికి టీకా

క్యాన్సర్ నిరోధకానికి హెచ్‌పీవీ వ్యాక్సిన్

భీమవరం పట్టణం, ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: క్యాన్సర్.. ఇప్పుడు ఎక్కడ విన్నా ఇదే మాట. వయసుతో సంబంధం లేకుండా అందరిలో వెలుగుచూస్తుంది. ఈ మహమ్మారిని ఆదిలోనే అదుపు చేసేందుకు ప్రభుత్వాలు చర్యలు ముమ్మరం చేశాయి. అందులో భాగంగానే 9 నుంచి 16 ఏళ్ల లోపు బాలికలకు వేయనున్న 'హెచ్‌పీవీ' టీకాపై అవగాహన కల్పించనున్నారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉందని వైద్యాధికారులు చెబుతున్నారు.

బాలికల సంఖ్య ఇలా..
ఏలూరు- 40,485
పశ్చిమ - 62,328

ఉమ్మడి జిల్లాలో ఎన్‌సీడీతో పాటు క్యాన్సర్ గుర్తింపు సర్వేల్లో రొమ్ము (బ్రెస్ట్), గర్భాశయ (సర్వైకల్) వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే 16 ఏళ్ల లోపు వయసు గల బాలికలు వివరాలు సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

క్యాన్సర్ నిరోధకానికి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకాలు వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. 16 ఏళ్ల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ మహమ్మారి బారిన పడే అవకాశాలు తక్కువ.

ఎన్‌సీడీ 4.0లో ఇలా..
18 ఏళ్ల పైబడిన వారు- 15,12,082
ఇప్పటి వరకు స్క్రీనింగ్- 4,85,202
రొమ్ము క్యాన్సర్ అనుమానితులు-3857
సర్వైకల్ అనుమానితులు- 4814

అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అసాంక్రమిక వ్యాధుల (ఎన్‌సీడీ) విభాగ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో 18 ఏళ్ల పైబడిన వారి నుంచి వివరాలు సేకరిస్తోంది. మరో వైపు తాజాగా ఎన్‌సీడీ 4.0 సర్వేలో మహిళల్లో క్యాన్సర్ అనుమానితులను గుర్తిస్తున్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల విభాగం ద్వారా బాధితులకు చికిత్సలు అందిస్తున్నారు.

ఆర్వోబీలతో ప్రమాదాలు తగ్గుదల

మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి, చిత్రంలో జేసీ అభిషేక్ గౌడ, ఎమ్మెల్యే ప్రభాకర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఆర్వోబీల నిర్మాణం వేగవంతం చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, కైకలూరు నియోజకవర్గాల్లో 27 ఆర్వోబీల ప్రగతిపై సమీక్షించారు. ఏలూరు పవరుపేట, దెందులూరు మండలం సీతంపేట, శ్రీరామవరం, భీమడోలు, పూళ్ల, కైకరం, చేబ్రోలు, ఉంగుటూరు రైల్వే గేట్ల వద్ద ఆర్వోబీల నిర్మాణానికి భూ సేకరణ నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇవి పూర్తయితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు.

నిర్దేశిత గడువులోపు.. పవరుపేట రైల్వే స్టేషన్ వద్ద పైవంతెన లేదా అండర్ పాస్ ఏది అనుకూలమైతే దానికి తగిన సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించాలని ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. కొత్తగూడెం వంతెన మంజూరు చేశారు కానీ, కొన్నిచోట్ల జాతీయ రహదారిని విస్తరించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ పేర్కొన్నారు. ఆశ్రం కళాశాల వద్ద రైల్వే పైవంతెనను వెడల్పు చేయాలన్నారు. వట్లూరు వద్ద నిర్మించిన ఆర్వోబీకి ఇరువైపులా సర్వీసు రోడ్లు నిర్మించాలని ఆయన కోరారు.

మన్యంలో పులి

అయిదు ఆవుల హతం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం పందిరిమామిడిగూడెం, కామవరం, గుబ్బల మంగమ్మ గుడికి వెళ్లే మార్గం, అంతర్వేదిగూడెం, నాగులగూడెం గ్రామాల పరిసరాల్లో పెద్దపులి సంచరిస్తోంది. దీంతో రెండు రోజులుగా మన్యంలో భయాందోళనలు నెలకొన్నాయి. అంతర్వేదిగూడెం, నాగులగూడెం గ్రామాల సమీప పొలాల్లోని పశువుల కొట్టాల్లో కట్టేసి ఉన్న పశువులపై బుధవారం రాత్రి పెద్దపులి దాడి చేసి కొవ్వాసి దూలయ్య, మల్లం కాంతమ్మలకు చెందిన మూడు ఆవులను హతమార్చింది. గురువారం రాత్రి కాంతమ్మకు చెందిన మరో రెండు ఆవులను చంపేసింది. కొట్టాల వద్దకు మళ్లీ పెద్దపులి వచ్చే అవకాశం ఉండటంతో అటవీ శాఖ ములగలంపల్లి సెక్షన్ అధికారి కె.రాంబాబు ఆధ్వర్యంలో సిబ్బంది ట్రాప్ కెమెరాలను అమర్చారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అప్రమత్తంగా ఉండాలి.. పెద్దపులి దాడిలో ఆవులు చనిపోయిన కొట్టాలు, పులి సంచరించిన ప్రదేశాలు, పాదముద్రలను జిల్లా అటవీశాఖ అధికారి సందీప్‌రెడ్డి గురువారం పరిశీలించారు. బాధితులతో మాట్లాడి పరిహారం చెల్లించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుంపులుగా తిరగాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ పలు గ్రామాల్లో మైక్‌తో ప్రచారం చేస్తున్నారు.

కళ్లకు ఇంపు.. నిర్లక్ష్యం రెట్టింపు!

కనుచూపు మేర పచ్చగా కనిపిస్తోందంతా మైదానం అనుకున్నట్టే పొరపడినట్లే. ఏలూరు తంగెళ్లమూడి సమీప తమ్మిలేరులో గుర్రపుడెక్క పెరిగిపోవడంతో ఇలా కనిపిస్తోంది. మురుగు ముందుకెళ్లక గుర్రపుడెక్క అడ్డంకిగా మారిందని, ఫలితంగా దుర్వాసన వస్తోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉంది.- **ఈనాడు, ఏలూరు**

నడవలేని వారింటికి నడిచొచ్చేలా!

దివ్యాంగుల ముంగిటకే రేషన్ సరకులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ఇళ్ల వద్దే రేషన్ సరకులు పంపిణీ చేసేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పంపిణీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వయో వృద్ధులకు అయిదు రోజుల ముందుగానే ఇంటి వద్దే సరకులు అందజేస్తోంది. ఈ తరహాలో జిల్లా వ్యాప్తంగా సుమారు 73 వేల మంది లబ్ధి పొందుతున్నారు.

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా.. ఒంటరిగా జీవిస్తున్న దివ్యాంగులకూ ఇకపై అయిదు రోజుల ముందుగానే ఇళ్ల వద్దే నిత్యావసరాలు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మన జిల్లాలోనే సరికొత్త కార్యక్రమం అమలుకు అధికారులు అడుగులేస్తున్నారు. ఇప్పటికే ఒంటరిగా ఉన్న దివ్యాంగుల వివరాలు సేకరిస్తున్నారు. జిల్లాలో సామాజిక పింఛన్లు పొందే దివ్యాంగులు 32,722 మంది ఉండగా.. వీరిలో 70 శాతానికి పైగా వైకల్యమున్న వారి ఇళ్లకు డీలర్లు వెళ్లి సరకులు పంపిణీ చేయనున్నారు. 'జిల్లాలో ఒంటరిగా జీవించే దివ్యాంగుల వివరాలను తహసీల్దార్ల సహకారంతో సేకరిస్తున్నాం. త్వరలోనే సర్వే పూర్తి కానుంది. వయో వృద్ధుల తరహాలో దివ్యాంగులకూ ఇళ్ల వద్దే నిత్యావసరాలు పంపిణీ చేస్తాం' అని జిల్లా పౌరసరఫరాల అధికారి విలియమ్స్ తెలిపారు.

శ్రీనివాసరావును అభినందిస్తున్న ఎమ్మెల్యే చంటి, మేయర్ నూర్జహాన్

ఏలూరు నగర డిప్యూటీ మేయర్‌గా కర్రి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు నగర ఉప మేయర్‌గా కర్రి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో గురువారం ఆయన్ను ఉప మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రక్రియను త్వరలోనే అధికారికంగా పూర్తి చేయాలని కమిషనర్ భానుప్రతాప్‌కు ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్ సూచించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ.. ముందస్తు ఒప్పందం మేరకు ఉప మేయర్ పదవికి పప్పు ఉమామహేశ్వరావు రాజీనామా చేశారని, ఆ స్థానాన్ని శ్రీనివాసరావుతో భర్తీ చేస్తున్నారని వివరించారు. కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



(c) eenadu

ప్రతిభ వెంట.. పతకాల పంట

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే : పెదవేగిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాలల్లో చదువుతున్న బాలురు ఆటల్లో చిచ్చర పిడుగుల్లా దూసుకెళ్తున్నారు. ఆట ఏదైనా గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగి పతకాల పంట పండిస్తున్నారు. ఈ ఏడాది జాతీయ, రాష్ట్రస్థాయిలో జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో రాణించి సత్తా చాటారు. ఈ పాఠశాలలో అయిదో తరగతి నుంచి ఇంటర్మీడియేట్ వరకు చదువుకుంటున్న పలువురు విద్యార్థులు ఎస్‌జీఎఫ్ అండర్-14, 17, 19 విభాగాల్లో పాల్గొని రాణించారు.

ఖోఖోలో దిట్ట.. పాఠశాలలో బైపీసీ గ్రూప్‌లో ఇంటర్ చదువుతున్న మాధవాస్ ఈ ఏడాది కర్నూలు జరిగిన జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో దూకుడు ప్రదర్శించి రాణించి పతకం సాధించాడు. అంతకు ముందు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. తల్లిదండ్రులు ప్రోత్సాహంతో మరింతగా రాణించేందుకు కృషి చేస్తున్నాడు. డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని చెబుతున్నాడు.

అన్నింటిలో రాణిస్తూ.. పాఠశాలలో బైపీసీ గ్రూప్‌లో ఇంటర్ చదువుతున్న అఖిలేశ్ ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని దూకుడు కొనసాగిస్తున్నాడు. ఈ ఏడాది పెదవేగిలో జరిగిన జాతీయ స్థాయి రిలే పరుగు పందెం అండర్-19 విభాగంలో విజేతగా నిలిచాడు. చదువుతోపాటు క్రీడల్లో మరింత రాణించి డాక్టర్ కావాలనే తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకుంటానన్నాడు.

వాలీబాల్‌లో సత్తా.. పాఠశాలలో బైపీసీ గ్రూప్‌లో ఇంటర్ చదువుతున్న యశ్వంత్ రామ్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో జట్టు విజయం సాధించడంలో కీలకంగా నిలిచాడు. అంతే కాకుండా బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీల్లో రాణిస్తూ పథకాలు సాధించి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. క్రీడాకోటాలో ఐపీఎస్ కావాలనే లక్ష్యంతో ఉన్నానని చెబుతున్నాడు.

ద్విచక్ర వాహన ప్రదర్శనలో దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్

నిబంధనలపై అవగాహన తప్పనిసరి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: వాహనదారులు రహదారి నిబంధనలపై తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా శాంతినగర్‌లో గురువారం ద్విచక్ర వాహన ప్రదర్శన చేపట్టారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని.. శిరస్త్రాణం ధరించి పోలీసు అధికారులతో కలిసి ద్విచక్ర వాహనం నడిపారు. అంతకుముందు కలెక్టర్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం, కారులో ప్రయాణిస్తున్న వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. రహదారి భద్రతపై పాఠశాల, కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి డీటీసీ కృష్ణారావు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లేరు సమస్య పరిష్కారానికి కృషి : కామినేని

అటవీ అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకు సహకారం అందిస్తున్నాయని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. గడిచిన మూడు రోజులుగా కొల్లేరులంక గ్రామాల్లో ఆక్రమిత చెరువులను ధ్వంసం చేసేందుకు అటవీ అధికారులు సర్వే నిర్వహిస్తున్న తరుణంలో గురువారం మండలంలోని కొల్లేటికోటలో ఎమ్మెల్యేతో కొల్లేరు వాసులు సమావేశమయ్యారు. ప్రస్తుత సమస్యలను రాష్ట్ర వడ్డి సాధికారిక కన్వీనర్ బలే ఏసురాజు, జనసేన నేత కొల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో కొల్లేరు వాసులు ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు.

ఉపాధి కోల్పోతాం.. పాదయాత్రతో పవన్ చెంతకు..

ఆపరేషన్ కొల్లేరులో 77 వేల ఎకరాల చెరువులు ధ్వంసం చేయగా చిన్నపాటి గట్లుగా ఉన్న కొల్లేరు భూముల్లో కేవలం 2 వేల ఎకరాల్లో సంప్రదాయ పద్ధతిలో సాగు చేసుకుంటున్నామని తెలిపారు. వీటిని ధ్వంసం చేస్తే ఉపాధిని కోల్పోయి వలసల పాలవుతామన్నారు. అటవీ అధికారుల తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని, చెరువుల ధ్వంసం కోసం అర్ధరాత్రులు గ్రామాల్లో అలజడి సృష్టిస్తున్నారని ఆరోపించారు. అటవీశాఖ మంత్రిగా ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తమగోడు తెలిసేలా లంక గ్రామస్థులంతా పాదయాత్రగా వెళ్లేందుకు సహకరించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నా గతంలో కొల్లేరులో జీరో పాయింట్ చేపల సాగుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుమతులు ఇచ్చారన్నారు. ఇదే తరహాలో అటవీ అధికారుల చర్యలుండాలని అధికారులతో కొందరు మత్స్యకారులు వాగ్వాదం చేయడంతో కొంతసమయం గందరగోళం నెలకొంది.

25 ఏళ్ల అనంతరం సుప్రీం దృష్టికి..

కొల్లేరులో ప్రజలు ముఖ్యమనే అంశాన్ని 25 ఏళ్ల తరువాత సుప్రీంకోర్టు దృష్టికి తీసుకు వెళ్లామని ఎమ్మెల్యే కామినేని పేర్కొన్నారు. సమస్యలు తెలిపేందుకు పాదయాత్రలు అవసరం లేదని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రితో చర్చించి న్యాయం చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. పలు గ్రామాల పెద్దలు, పోలీసు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జాతర సజావుగా సాగనిద్దాం: ఎస్పీ

ఏర్పాట్లపై ఆరా తీస్తున్న ప్రతాప్ శివకిశోర్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: తూర్పువీధి గంగానమ్మ జాతర సజావుగా సాగనిద్దామని.. తదనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశించారు. జాతర జరగనున్న ప్రాంతాలను గురువారం ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. ఈ నెల 25, 26 తేదీల్లో తూర్పువీధి గంగానమ్మ జాతర నిర్వహిస్తున్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎస్పీ వెంట డీఎస్పీ శ్రావణ్‌కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు తదితరులున్నారు.

అభ్యంతరాలుంటే చెప్పండి: డీఎంహెచ్‌వో

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వైద్యారోగ్య శాఖలో ఫార్మాసిస్ట్ పోస్టుకు రూపొందించిన మెరిట్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలుంటే చెప్పాలని డీఎంహెచ్‌వో అమృతం కోరారు. http:///eluru.ap.gov.in, http:///westgodavari.ap.gov.in వెబ్‌సైట్‌లో జాబితాను అందుబాటులో ఉంచామన్నారు. ఏవైనా అభ్యంతరాలుంటే 24లోపు డీఎంహెచ్‌వో కార్యాలయంలో రాతపూర్వకంగా అందజేయాలని ఆమె గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన కేంద్ర బృందం

గుండుగొలనుకుంటలో 9 సూత్రాలపై లైవ్ డెమో మోడల్ గురించి తెలుసుకుంటున్న కేంద్ర కమిటీ సభ్యులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ ప్రణాళిక విభాగం, వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖకు చెందిన పది మందితో కూడిన కేంద్ర కమిటీ ప్రతినిధుల బృందం రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం అమలు తీరుపై అధ్యయనం చేపట్టింది. ఇందులో భాగంగా ద్వారకాతిరుమల మండలంలోని సూర్యచంద్రరావుపేటలో రైతు భాస్కర్ రాజుకు చెందిన 11 ఎకరాల కోకో, కొబ్బరి ఉద్యాన పంటల్లో గత 7సంవత్సరాలుగా ద్రవ జీవామృతం, సహజ వృద్ధి ప్రోత్సాహకాలతో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం గుండుగొలనుకుంటలో ఒబిలిశెట్టి గోపాలకృష్ణమూర్తి నిర్వహిస్తున్న బయో రిసోర్స్ సెంటర్‌ను సందర్శించారు. ప్రకృతి వ్యవసాయంలోని 9సూత్రాలపై లైవ్ డెమో మోడల్ గురించి తెలుసుకున్నారు. అదనంగా ఏటీఎం మోడల్ ద్వారా 28కు పైగా రకాల పండ్లు, కూరగాయల సాగు విధానాన్ని పరిశీలించారు. కషాయాలు, ద్రావణాల తయారీని తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి.వెంకటేశ్, సీనియర్ కన్సల్టెంట్ కె.వర ప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.కె.హబీబ్ బాషా, డీహెచ్‌వో సజానాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా జిల్లా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం నేడు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్యే బడేటి చంటి ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం నిర్వహించనున్నారు. స్థానిక క్రాంతి కల్యాణ మండపంలో ఉదయం 11.30 గంటలకు కార్యక్రమ నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. ముందుగా పార్టీ శ్రేణులతో నగరంలో ప్రదర్శన చేపట్టనున్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజును సైతం నిర్వహించనున్నారు. ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, తెదేపా ముఖ్య నాయకులు హాజరు కానున్నారు.

ప్రజల సంతృప్తి స్థాయి పెంచుదాం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పింఛన్లు, రేషన్ పంపిణీ, అన్న క్యాంటీన్ల నిర్వహణ తదితర సేవల్లో ప్రజల సంతృప్తి స్థాయి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం దూర దృశ్య సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి వెట్రిసెల్వి, డీఆర్వో విశ్వేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, డీఎంహెచ్‌వో అమృతం తదితరులు హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక పింఛన్లను సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నారన్నారు. రేషన్ సరకుల పంపిణీ, ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.

తాబేళ్ల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని తీర ప్రాంత గ్రామాల్లో సముద్ర పర్యావరణ పరిరక్షణకు దోహదపడే తాబేళ్లను సంరక్షించేందుకు, వాటి సంతతిని పెంచేందుకు అటవీ శాఖా పరంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా అటవీశాఖ అధికారి డీపీ కిరణ్, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం.కరుణాకర్ తెలిపారు. పెదమైనవానిలంక, కేపీపాలెం సముద్ర తీరంలో తాబేళ్ల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని సముద్ర తీరంలో తాబేళ్ల గుడ్లు పెట్టేందుకు.. వాటిని సంరక్షించేందుకు రక్షణ వలయాలను ఏర్పాటు చేశామన్నారు. వాటిని రేయింబవళ్లు కనిపెట్టి సంరక్షించేందుకు స్థానికంగా ఉండే మత్స్యకారులకు ప్రత్యేక రక్షణ సిబ్బందిగా వినియోగిస్తున్నామన్నారు. వారికి నిర్దేశించిన వేతనం చెల్లిస్తామన్నారు. సముద్రంలో వాతావరణ సమతుల్యాన్ని పెంచేందుకు దోహదపడే తాబేళ్లను సంరక్షించేందుకు అటవీశాఖ తీరంలో ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
22న రాత్రి 10గంటల సమయానికి	23న	24న
ధర్మప్పారాయ నిలయం	108	110
తితిదే సత్రం	12	16
రాణి చిన్నమ్మారావు సత్రం	27	29
కాటేజీలు	28	26
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు:

90375 69891, 90375 67892

ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in



మాట్లాడుతున్న సందీప్‌రెడ్డి

పెద్దపులి సంచారంపై అప్రమత్తంగా ఉండండి

జంగారెడ్డిగూడెం పట్టణం, ఏలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారంపై అటవీశాఖ సిబ్బంది అప్రమత్తమై పనిచేస్తోందని జిల్లా అటవీశాఖాధికారి వీపీ సందీప్ రెడ్డి అన్నారు. జంగారెడ్డిగూడెం అటవీ క్షేత్రాధికారి, ఏలూరు అటవీ శాఖాధికారి కార్యాలయాల్లో గురువారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ...బుధవారం సాయంత్రం కామవరం సమీపంలో ఓ వ్యక్తి పెద్దపులిని చూసినట్లు తమకు సమాచారం అందిందన్నారు. తాము బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నామని చెప్పారు. పులి కదలికలను పసిగట్టేందుకు 20 ట్రాప్ కెమెరాలను అమర్చామని, పులి పాదముద్రల ఆధారంగా సుమారు 5 సంవత్సరాల వయసు గల మగ పులిగా భావిస్తున్నామన్నారు. రెండు రోజుల కిందట తెలంగాణ సరిహద్దు ప్రాంతం నుంచి పెద్దపులి వచ్చిందని, తిరిగి అదే దిశలో ప్రయాణించి వెనక్కు వెళ్లే అవకాశాలున్నాయని చెప్పారు.

అక్కసు పెంచుకొని.. చనిపోయేలా చేసి

డయాలసిస్ టెక్నీషియన్ మృతికి కారకులైన వారిలో ఇద్దరి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవిచంద్ర

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అక్రమ సంబంధాన్ని మందలించాడనే అక్కసుతో లేనిపోని ఫిర్యాదులు చేసి యువకుడి మృతికి కారకులైన ఇద్దరిని జంగారెడ్డిగూడెం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి డీఎస్పీ యు.రవిచంద్ర గురువారం మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరాలు వెల్లడించారు. జంగారెడ్డిగూడెంలో నివాసముంటున్న ముప్పిడి సుధాకర్ స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో సీనియర్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే 2023లో డయాలసిస్ చికిత్సకు వచ్చిన రోగి కుమారుడు కొమ్ము అజయ్‌బాబుకు.. డయాలసిస్ కేంద్రంలో ఆయాగా పనిచేస్తోన్న యరమాల కరుణకుమారితో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సుధాకర్.. అజయ్‌బాబు, కరుణకుమారీలను రోగుల ఎదుట మందలించాడు. దీంతో నిందితులు ఇద్దరూ కక్షపెంచుకుని సుధాకర్‌పై 2023లో కేసు పెట్టి, సాక్ష్యాలు చెప్పారు. దీంతో అధికారులు సుధాకర్‌ను అవనిగడ్డకు బదిలీ చేశారు. తిరిగి గతేడాది సెప్టెంబర్‌లో సుధాకర్ జంగారెడ్డిగూడెం డయాలసిస్ కేంద్రానికి బదిలీపై వచ్చాడు. అప్పటి నుంచి అజయ్‌బాబు, కరుణకుమారీలు పట్టణానికి చెందిన అలుగు ఆనందశేఖర్, మరో డయాలసిస్ రోగి ములకాల వీరరాఘవులు సహకారంతో సుధాకర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ పీజీఆర్ఎస్‌లో తరచూ ఫిర్యాదులు చేయడం ప్రారంభించారు. అదే క్రమంలో 2023లో పెట్టిన కేసు రాజీ పేరుతో డబ్బులు డిమాండ్ చేయడంతోపాటు, పలుమార్లు తప్పుడు ఫిర్యాదులు పెడుతూనే ఉంటామని వారు సుధాకర్‌ను బెదిరించారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన సుధాకర్ ఈ నెల 18న అతడు పనిచేసే ఆసుపత్రి ప్రాంగణంలోని వాటర్ ప్లాంట్ షెడ్డులో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని డీఎస్పీ తెలిపారు. ఘటనా ప్రదేశంలో 'తన చావుకు కొమ్ము అజయ్‌బాబు, ములకాల వీరరాఘవులు, అలుగు ఆనందశేఖర్, యరమాల కరుణకుమారి కారణమంటూ' రాసిన లేఖ బయటపడిందని..దీనిపై సుధాకర్ భార్య మణిబాల సరస్వతి ఫిర్యాదు మేరకు నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని చెప్పారు. గురువారం అజయ్‌బాబు, కరుణకుమారీలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, మిగిలిన వీరరాఘవులు, ఆనందశేఖర్‌లు పరారీలో ఉన్నట్లు చెప్పారు. వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ వివరించారు. కార్యక్రమంలో సీఐ సుభాశ్, ఎస్సై వీరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

భూ వివాదంలో దంపతుల ఆత్మహత్యాయత్నం

చాట్రాయి, న్యూస్‌టుడే: అన్నదమ్ముల నడుమ భూ వివాదం చినికిచినికి గాలివానగా మారి దంపతులు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కృష్ణారావుపాలెంలో గురువారం చోటు చేసుకుంది. భార్యాభర్తలైన పందు తిరుపతి దాసు, దేవిలు నూజివీడు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఎస్సై డి.రామకృష్ణ కథనం మేరకు పందు రామచంద్రయ్య, తిరుపతి దాసులు సోదరులు. వీరి నడుమ భూ వివాదం చాలా ఏళ్లుగా ఉంది. తమకు జరిగిన అన్యాయంపై తిరుపతి దాసు దంపతులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు చేశారు. కొన్నేళ్లుగా వీరు తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలో ఉంటున్నారు. రామచంద్రయ్య ఇటీవల చాట్రాయిలో పోలీసులను ఆశ్రయించారు. దీనిపై ఇద్దరినీ పిలిపించాలని నిర్ణయించగా.. బుధవారం తిరుపతి దాసు తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి స్టేషన్‌కు రాలేదు. గురువారం రామచంద్రయ్య వివాదాస్పద భూమిలోకి వెళ్లి జీడిమామిడి మొక్కలను తొలగిస్తున్నట్లు తెలుసుకున్న తిరుపతి దాసు దంపతులు అడ్డుకునే యత్నంలో ఘర్షణ చోటు చేసుకుంది. తమపై అన్యాయంగా దాడి చేశారని ఆ దంపతులు పక్కనే ఉన్న మొక్కజొన్న చేలో ఉన్న పురుగుమందు తాగి అపస్మారక స్థితికి చేరారు. స్థానికులు వారిని ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ నుంచి నూజివీడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా కోలుకుంటున్నారు. ఇరువురూ తమకు భూములపై హక్కులున్నాయని పత్రాలు చూపుతున్నారని, వివాదాన్ని న్యాయ స్థానంలో తేల్చుకోవాలని తాము చెప్పాలని ప్రయత్నిస్తున్నా కలిసి రాలేదని ఎస్సై రామకృష్ణ తెలిపారు. 112 ద్వారా తమకు సమాచారం రాగా వివరాలు సేకరిస్తున్నామన్నారు. బాధితుల వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

పార్వతీపురం పట్టణం, పాచిపెంట, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ మాధవరెడ్డి గురువారం తెలిపారు. ఆయన వివరాల మేరకు.. పాచిపెంటకు చెందిన బాధితురాలిని ఏలూరు జిల్లా దెందులూరు మండలం సోమవరప్పాడుకు చెందిన కె.సీతంనాయుడు ప్రేమ పేరుతో నమ్మించి దగ్గరయ్యాడు. తర్వాత పెళ్లికి నిరాకరించినట్లు బాధితురాలు 2024 ఏప్రిల్‌లో చేసిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై నారాయణరావు కేసు నమోదు చేశారు. విజయనగరం స్పెషల్ పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.నాగమణి కేసు పూర్వపరాలు పరిశీలించి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 వేల అపరాధ రుసుం విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న కె.పాపయ్య(ఏ2), మహాలక్ష్మి(ఏ3)లకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.వేయి చొప్పున జరిమానా విధించినట్లు ఎస్పీ చెప్పారు.

పకడ్బందీగా వరకట్న నిషేధ చట్టం అమలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వరకట్న నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో వన్‌స్టాప్ సెంటర్, వరకట్న నిషేధ చట్టంపై త్రైమాసిక సమావేశం గురువారం నిర్వహించి మాట్లాడారు. గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు తదితర బాధిత మహిళలకు ఆశ్రయం కల్పించాలన్నారు. వారి సమస్య పరిష్కారమయ్యే వరకు సహాయం అందించడం వన్‌స్టాప్ సెంటర్ బాధ్యతన్నారు. బాధిత మహిళలు 112, 181, 14416 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోను చేసి ఉచిత సాయం పొందవచ్చన్నారు. జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఆధారం లేని మహిళలు, పిల్లలను పునరావాస గృహాలకు తరలించాలని ఆమె దిశానిర్దేశం చేశారు. జేసీ అభిషేక్ గౌడ, ఏఎస్పీ సూర్యచంద్రరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

త్వరలో బుడమేరు యూటీ విస్తరణ పనులు

మరికొద్ది రోజులే ఏలూరు కాల్వకు నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రకాశం బ్యారేజీ నుంచి ప్రవహించే కృష్ణా తూర్పు ప్రధాన కాలువ పరిధిలో పంట కాల్వల కట్టివేత తరుణం ఆసన్నమైంది. ఈ క్రమంలో రైవస్ కాల్వకు గురువారం నీటిని నిలిపివేశారు. ఏలూరు కాల్వకు కూడా మరి కొద్ది రోజుల్లో నిలిపివేయనున్నారు. ప్రస్తుతం తాగునీటి అవసరాల కోసం నీటిని ఇస్తున్నారు. విజయవాడ గ్రామీణ మండలం ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వకు బుడమేరు అండర్ టన్నెల్(యూటీ) ఉంది. యూటీ వద్ద బుడమేరు వరద ప్రవాహ సామర్థ్యం పెంచేలా విస్తరణ పనులను త్వరలో ప్రారంభించనున్నారు. పనులు మొదలైతే ఏలూరు కాల్వకు నీటి విడుదల సాధ్యం కాదు. ఈ కారణంగా ఏలూరు కాల్వ పరిధిలో తాగునీటి చెరువులను నింపేందుకు నీటిని విడుదల చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరుకు దీని ద్వారానే తాగునీరు అందుతుంది. ఏలూరు కాల్వకు ప్రస్తుతం 708 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

కవితా రచనల పోటీ విజేతలు వీరే

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో 'సర్వోదమయే గాంధేయం'పై నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కవితా రచనల పోటీల్లో విజేతల వివరాలను సంస్థ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాద రాజు వెల్లడించారు. నిడమర్రు మండలం పెదనింద్రకొలనులోని గాంధీ భవనంలో ఈ నెల 30న విజేతలకు కవితా పురస్కారాలు, బహుమతులు అందజేయనున్నట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వివరాలిలా.. వీఎస్‌వీ ప్రసాద్(తణుకు), పి.నాగరాజు(జీలకర్రగూడెం), టి.లక్ష్మీనరసింహమూర్తి(పాలకోడేరు), ఎం.సూర్యనారాయణ(పెనుమదం), వై.పాండురంగాచార్యులు(గణపవరం), కె.గోపాలశర్మ(భీమవరం), బి.జ్ఞానప్రసాద్(తాడేపల్లిగూడెం), జీఆర్‌కే రాజువంశీ(భీమవరం), కె.రాంప్రసాద్(పాలంగి), డీవీ బాలసుబ్రహ్మణ్యం(ఉండి), కె.సుబ్రహ్మణ్యశర్మ(గునుపూడి), ఎల్ఎన్ శశికళ(అజ్జమూరు), కె.కుషాలి వెంకట్(బొర్రంపాలెం), సీహెచ్ లక్ష్మీనారాయణ(భీమవరం), జి.శేషేంద్రరావు(అత్తిలి), డి.శ్రీరామకృష్ణంరాజు(తాడేపల్లిగూడెం), వి.శ్రీనివాస్(పెదతాడేపల్లి).

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా-534426, ఫోన్: 08829 - 271427
Website: www.dwarakatirumala.org, e-mail: endow-eodtiru@gov.in
సీల్డు మరియు ఈ-టెండరు ప్రకటన
E-103664-REV65-PRSD0MISC/1/2025-G1 తేది: 21-01-2026
శ్రీ స్వామి వారి దేవస్థాన 'ప్రసాదముల తయారీ విభాగము' నందు అవసరమగు రసవర్గములు దేవస్థానము వారి నుండి తీసుకొని కమీషన్ పద్ధతిపై 'పెద్ద లడ్డు, చిన్న లడ్డు, పులిహోర, చక్కెర పొంగలి, వడ' మొదలగు ప్రసాదము శుచిగా, శుభ్రముగా తయారుచేసి కాంట్రక్టరుకు అప్పగించుటకు గాను తేది.01-04-2026 నుండి 31-03-2028 వరకు అనగా రెండు సం॥ల కాల పరిధికి దేవాదాయ శాఖ పరిధిలో గల సంయుక్త/డిప్యూటీ కమీషనరు క్యాడర్ ఆలయాలలో ప్రసాదముల తయారీ పని కాంట్రాక్ట్ నందు 2 సం॥ల అనుభవము కలిగియున్న కాంట్రాక్టుదారుల నుండి ఈ-ప్రొక్యూర్‌మెంట్/సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళలో 'ప్రసాదముల విభాగము' వారిని సంప్రదించవచ్చును. www.apeprocurement.gov.in అను వెబ్‌సైట్‌లో తెలుసుకోగలరు. ఫోన్: 99593 86888, 08829 271427. ❖ బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది:23-01-2026 ఉ॥ గం॥ 10.30 ని॥ల నుండి ❖ బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది:05-02-2026 మ॥ 1.00 గం॥ వరకు ❖ టెండరు దారు బిడ్ దాఖలు చేయుటకు ముగింపు తేది:05-02-2026 సా॥ 5.00 గం॥ల లోపు.
శ్రీ యస్.వి. సుధాకరరావు, అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త
సం/- యర్రంశెట్టి భద్రాజీ, కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఎ.సి)

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ - ధర్మాదాయ శాఖ
ఇ ప్రొక్యూర్ మెంట్ నోటీసు
ఇ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా కలిదిండి గ్రామం మరియు మండలం, ఏలూరు జిల్లా నందు గల శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి దేవాలయము నకు 2026 శివరాత్రి సందర్భముగా (1) చలువ పందిళ్ళు వేయుట, (2) Q లైన్లు ఏర్పాటు చేయుట. (3) ఐరన్ షెడ్, VIP షెల్టర్ షెడ్, స్టేజి, టెంట్లు, (4) టెంపరరీ లైటింగ్ ఏర్పాటు చేయుట (5) జనరేటర్స్ ఏర్పాటు చేయుట మొదలైన పనులకు టెండర్లు పిలుచుట జరుగుచున్నది. ఇతర వివరములకు వెబ్ సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.
సం/- కార్యనిర్వాహణాధికారి

జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ
ఆర్.ఓ.సి.నెం.20/2025/ఇ1 తేది: 22.01.2026
జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఈ దిగువ తెలిపిన పనులు చేపట్టుటకు ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా టెండరులు పిలువబడుచున్నది.

వ. నెం.	పని వివరము	పనుల సంఖ్య	ECV (రూ.లక్షలలో)
1	జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల నందు సీసీ రోడ్లు & డ్రైన్లు నిర్మాణం (సాధారణ నిధుల)	04	70.00

సంబంధిత వివరములు https://tender.apeprocurement.gov.in వెబ్ సైటు నందు ది. 23-01-2026వ తేదీ ఉదయం గం. 10.00ల నుండి చూడవచ్చును. ఇతర వివరములకు మున్సిపాలిటీ కార్యాలయము, ఇంజినీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.
సం/- కమిషనర్, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం. 22/1223/ఎ-I, 1వ అంతస్తు, జిటి రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003.
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-I, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగలస్సన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708. నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006.
స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ ఛార్జ్‌చేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువపేర్కొనబడిన స్థిరాస్తి రుణ నెం.916030023654535 మరియు 916030023654548లో శ్రీ కొరిపల్లి సురేష్ మరియు శ్రీమతి కొరిపల్లి అనంతలక్ష్మి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు 18.10.2022 నాటికి రావలసిన బకాయిలు రూ. 18,51,299/- (పద్దెనిమిది లక్షల యాభై ఒక్క వేల రెండు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) (18.10.2022 వరకు వర్తించిన వడ్డీ ఈ మొత్తంలో కలిసి ఉంటుంది)లతో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టు కొనుటకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదిక" 26.02.2026న విక్రయించబడుతుంది. అవసరమైన వివరాలను ఇతపరిచిన వేలం షెడ్యూలులో చూడండి.

తెల్సిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవేని ఉంటే)	లేవు.
రిజర్వు ధర (రూ.లలో)	రూ. 11,13,750/- (పదకొండు లక్షల పదమూడు వేల ఏడు వందల యాభై రూపాయలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	రూ. 1,11,375/- (ఒక లక్ష పదకొండు వేల మూడు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) నెల్లూరు వద్ద చెల్లింపవలెను 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరిట డిడి/ పిఒ ద్వారా.
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో బిడ్స్/ టెండరు దాఖలుకు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం	25.02.2026 సా.5.00 గం.లోగా. శ్రీ పాలూరు రెడ్డిని ఉద్దేశించి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.22/1223/ఎ-1, 1వ అంతస్తు, జిటి రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524003 వద్ద.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	26.02.2026 ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం.మధ్య ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com వద్ద. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ వగైరా గల ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన విధంగా సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్‌లో లభించును.

తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు (స్థిరాస్తి షెడ్యూలు)
ఎస్‌ఆర్‌ఓ జంగారెడ్డి గూడెం, డాక్యుమెంట్ నెం.694/2014, తేది: 20.02.2014 ప్రకారం శ్రీమతి కె.అనంతలక్ష్మి పేరున ఉన్న, పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామంలో ఆర్.ఎస్ నెం.455, డి.నెం.10-04-78/1 మరియు అసిస్మెంట్ నెం.11220తో 74.25 చ.గజాల విస్తీర్ణపు నివాస ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** దొడ్డి రమణ 40.6 చ.అడుగుల స్థలం, **దక్షిణం:** పిచేటి గాంధీరాజు యొక్క 16.6 చ.అడుగుల స్థలం, **పడమర:** పెన్మత్స రామచంద్రరాజుకు చెందిన 40.6 చ.అడుగుల గోడ, **ఉత్తరం:** 2 గజాల వెడల్పులో 16.6 చ.అడుగుల మార్గం. అన్ని అనుభోగ హక్కులతో మొత్తం స్థాట్ విస్తీర్ణం 258 మరియు మొత్తం నిర్మిత విస్తీర్ణం 253 చ.అడుగులతో ఆర్‌సిసి నిర్మాణాలతో 74.25 చ.గజాల విస్తీర్ణం పై సరిహద్దులలో ఉంది.
అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retail నందు ఇవ్వబడిన లింక్‌ను మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.comను చూడండి.
వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో జరుగును.
ఏదేని ఇతర సహాయం కొరకు, ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ పాలూరు రెడ్డి, మొబైల్ నెం.9491923422 మరియు శ్రీ కార్తిక్ 9080589635 వారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం.నుండి సా. 4.00 గం.మధ్య సంప్రదించవచ్చును.
ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) క్రింద రుణగ్రహీతలకు 30 రోజుల నోటీసుగా పరిగణించవలెను.
తేది: 23.01.2026, ప్రదేశం: పశ్చిమ గోదావరి — సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE

PLOT FOR SALE

తణుకు పట్టణానికి అతిసమీపంలో తేతలి (గ్రాం)లో 270 చ॥గ॥ సుమారుగా దక్షిణం ఫేసింగ్‌గల స్థలం అమ్మకంనకు కలదు. (నోబ్రోకర్స్) ✆ 93979 12589.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 9600597690.

ఏలూరు జ్ఞాపికా TVS షోరూమ్ పాతబస్టాండ్, సత్రంపాడులో వర్క్‌చేయుటకు కావలెను. సేల్స్‌మేనేజర్స్ 12-18 వేలు, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ 10-14 వేలు డేటా ఆపరేటర్స్ 9-14 వేలు, టెలికాలర్స్ 9- 14 వేలు, సేల్స్ ఆపరేటర్స్ 9-14 వేలు, వర్క్‌షాప్ మేనేజర్స్ 14-25 వేలు, ట్రైనీ టెక్నీషియన్స్ 12-25 వేలు, హెల్పర్స్ 9-12 వేలు, ✆ 94922 25959, 70957 05959.

ఎలైట్ సెక్యూరిటీ సంస్థలో పాలకొల్లు, నరసాపురం ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, PF & ESI కలవు. ✆ 9493785599, 7416712755, 8309650572

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476

ఏలూరులో ప్రముఖ విద్యా సంస్థకు PRO's కావలెను. అర్హత: డిగ్రీతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి. సంప్ర: 88977 30230, 96422 24490.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.75 పైసలు
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

'రంగోత్సవ్'లో విద్యార్థుల ప్రతిభ

ఉంగుటూరు, న్యూస్‌టుడే: తూర్పు గోదావరి జిల్లా దూబచర్లలోని డైట్‌లో ఈ నెల 21న నిర్వహించిన ఉమ్మడి జిల్లా రంగోత్సవ్‌లో కైకరం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. చిత్రలేఖనంలో కె.నాయక్, చేతి రాతలో కె.వర్షిత ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జానపద నృత్యంలో అన్షి బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. విద్యార్థులతో పాటు తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయిని కె.రాజకుమారిని ప్రధానోపాధ్యాయుడు చేబ్రోలు శ్రీనివాసరావు గురువారం అభినందించారు.

యథాతథంగా ఉపాధి హామీని అమలు చేయండి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధిహామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని వ్యకాసం నాయకులు పి.రామకృష్ణ, జీవరత్నం డిమాండ్ చేశారు. స్థానిక డ్వామా కార్యాలయంలో గురువారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. 2005లో మహాత్మాగాంధీ పేరిట వచ్చిన గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి.. ఆ స్థానంలో వీబీజీ రాంజీ చట్టాన్ని తేవడం సరికాదన్నారు. ఈ విషయమై మోదీ సర్కారు పునరాలోచించాలని వారు కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

గణపవరం, న్యూస్‌టుడే: ? గణపవరం బాలయ్య చెరువు నుంచి మంచినీటిని సక్రమంగా సరఫరా చేయడం లేదు. సమయపాలన పాటించకపోవడంతో కుళాయిల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోంది. **- రమాదేవి, స్థానికురాలు**

✔ ఇటీవల వాల్వ్‌లు దెబ్బతిన్నాయి. ఇకపై సమయానికి కుళాయిల ద్వారా నీరందిస్తాం. **- డీఎస్ఆర్ ప్రసాద్, ఈవో**

? గణపవరం తాగునీటి శుద్ధి కేంద్రం ఆవరణలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. పొద్దుపోతే అక్కడ అంధకారం అలముకుంటోంది. విష పురుగులు, సర్పాలు తిరుగుతుండటంతో.. నీరు తెచ్చుకునేందుకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. **- బాలబాలాజీ**

✔ సత్వరమే విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేస్తాం. స్థానికులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. **- మూర అలంకారం, సర్పంచి**

సామర్థ్యాలు పెంచేలా.. ఉన్నతి సాధించేలా!

ప్రాథమిక పాఠశాలల్లో జీఎఫ్ఎల్ఎన్ సర్వే

ఏలూరు ఆర్ఆర్ పేట, న్యూస్‌టుడే

పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక.. ఇంటర్మీడియట్‌కు సంకల్ప్ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రాథమిక పాఠశాలల పిల్లలూ చదువులో వెనుకంజ వేయకుండా ప్రత్యేక బోధన తరగతులు నిర్వహిస్తోంది. పాఠశాలల విలీనం పేరిట వైకాపా ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేసింది. అయిదో తరగతి విద్యార్థులు చదవడం, రాయడం, గణితంలో తడబాటు, అక్షరాలు గుర్తించలేకపోతున్నారు.

75 రోజుల ప్రణాళికతో..

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు 75 రోజుల ప్రణాళికతో ప్రాథమిక సాక్షరత- సంఖ్యా జ్ఞాన హామీ(గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)ని విద్యాశాఖ ద్వారా శ్రీకారం చుట్టింది. ఉంగుటూరు, ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల్లో 33 క్లస్టర్ల పరిధిలో 419 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కార్యక్రమం అమలు చేస్తోంది. వీటిలో 14,945 మంది విద్యార్థులుండగా.. వారందరికీ ప్రాథమిక అక్షరాస్యత(చదవడం, రాయడం), సంఖ్యా జ్ఞానం(లెక్కలు) నేర్పించడం జీఎఫ్ఎల్ఎన్ సర్వే ముఖ్య ఉద్దేశం.

బాదంపూడిలో పాఠం బోధిస్తున్న ఉపాధ్యాయుడు

కృత్యాధార బోధన..

ఒకటి నుంచి అయిదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1 నుంచి 1.40 గంటల వరకు తెలుగు, 1.50- 2.30 గంటల మధ్య గణితం, 2.40- 3.20 వరకు ఆంగ్లం బోధిస్తారు. తెలుగు, ఆంగ్ల అక్షరాలు, పదాలు గుర్తించడం, చదివించడం, అంకెలు గుర్తించడం, కృత్యాధార బోధన, చతుర్విధ ప్రక్రియ నేర్పుతున్నారు. 3.20 నుంచి 3.30 వరకు పునశ్చరణ చేయిస్తున్నారు. 1, 2 తరగతులకు ఒకలా.. 3, 4, 5 తరగతులకు మరోలా బోధన ఉంటుంది. తెలుగు, ఆంగ్లం, గణితంలో విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా బాగా చదివితే ఆకాశం(స్కై), మధ్యస్తంగా చదివితే పర్వతం(మౌంటెయిన్), వెనకబడిన విద్యార్థులు (అక్షరాలు రాకపోవడం, సులువైన పదాలు పలకలేకపోవడం) ప్రవాహం(స్ట్రీమ్)గా విభజించారు. ఇటీవల నిర్వహించిన బేస్‌లైన్ పరీక్ష ఫలితాలను పరిశీలిస్తే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగయ్యాయి.

నేత్రపర్వంగా గంగానమ్మ జాతర

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: స్థానిక దక్షిణపు వీధిలో గంగానమ్మ జాతర నేత్రపర్వంగా కొనసాగుతోంది. అమ్మవారిని తెదేపా జిల్లా అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటి, ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వారికి కొలుపుల కమిటీ సభ్యులు స్వాగతం పలికి.. దర్శన ఏర్పాట్లు చేశారు. ● తూర్పువీధి గంగానమ్మ జాతరలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సతీసమేతంగా పాల్గొన్నారు. నగర సంచారంలో భాగంగా కొలువైన అమ్మవార్లు, పోతురాజుబాబుల ఘటాలకు పూజలు చేశారు.

ఘటాలకు పూజలు చేస్తున్న చింతమనేని దంపతులు

అమ్మవారిని దర్శించుకున్న చంటి, శ్రీనివాస్, అప్పలనాయుడు

కొనసాగుతున్న శిక్షణ తరగతులు

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: నారాయణపురం శ్రీఅరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం-ఉష(ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్) సాఫ్ట్ కాంపోనెంట్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. డిగ్రీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వివిధాంశాలపై ప్రత్యేక శిక్షణనిచ్చారు. బీకాం(కంప్యూటర్ అప్లికేషన్స్), బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్) విద్యార్థులకు 'పైథాన్ ఎస్‌క్యూఎల్', బీఎస్సీ (జంతుశాస్త్రం), బీఏ విద్యార్థులకు డ్రోన్ వినియోగం(పైలెట్), భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు శిక్షణ తరగతులు దోహదపడతాయని ప్రధానాచార్యురాలు కె.వసుధ తెలిపారు.

శిరస్త్రాణ ధారణలో నిర్లక్ష్యం వద్దు

భీమడోలు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణ ధారణలో నిర్లక్ష్యం వహించవద్దని సీఐ యు.జె.విల్సన్ అన్నారు. భీమడోలు రైల్వే గేటు వద్ద 216ఏ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారులకు గురువారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. చోదకులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాద రహితంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవచ్చన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్సై మదీనాబాషా, ఏఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చోదకులకు సూచనలిస్తున్న పోలీసు అధికారులు

వేగంగా ఏకీకృత కుటుంబ సర్వే

దెందులూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీవో వీరప్రతాప్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో గురువారం సమావేశమయ్యారు. సర్వే ప్రక్రియపై గ్రామాలవారీగా సమీక్షించి మాట్లాడారు.

నిడమర్రు గ్రామీణం: మండల వ్యాప్తంగా ఏకీకృత కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయకుమారి తెలిపారు. పలు గ్రామాల్లో చేపడుతున్న సర్వేను గురువారం ఆమె పరిశీలించి సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు.

'పది' విద్యార్థినులకు అల్పాహారం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థినులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి నిర్మల నేతృత్వంలో గురువారం అల్పాహారం పంపిణీ చేశారు. డీవైఈవో రవీంద్రభారతి, ప్రధానోపాధ్యాయిని త్రిపురసుందరీదేవి ఉన్నారు.

డీఈఎల్ఈడీ పరీక్షకు ఒకరు గైర్హాజరు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక బీజీటీవో నగరపాలకోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన డీఈఎల్ఈడీ మూడో సెమిస్టర్ పరీక్షకు ఒకరు గైర్హాజరయ్యారు. మొత్తం 89కి 88 మంది హాజరయ్యారు. చూచిరాత కేసు నమోదు కాలేదని డీఈవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు.

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.in

కాలేజీకి బయలుదేరబోతున్న విద్యకు పూజ గదిలోంచి వాళ్లమ్మ ఆలపిస్తోన్న 'సరస్వతీ నమస్తుభ్యం' అన్న ప్రార్థనాగీతం వినిపించింది. చదువుకుంటున్న తను కదా... ఈ శ్లోకాన్ని చదవాలి, అమ్మ ఎందుకు రోజూ స్మరిస్తోందన్న సందేహం వచ్చిందా అమ్మాయికి. అదే విషయాన్ని అమ్మని అడిగింది. అప్పుడు తల్లి... ఆ అమ్మవారి సుగుణాలు ప్రతి అమ్మాయికీ ఎందుకు అవసరమో... ఆమె నుంచి ఏం నేర్చుకోవచ్చో చెప్పుకొచ్చిందిలా...

సరస్వతీ దేవిలా సంతోషంగా!

'నిశ్శేష జాడ్యాపహా' అని ఆ చదువుల తల్లిని ప్రార్థిస్తుంటాం. భ్రమ, ఆలస్యం, ఏమరుపాటు, నియంత్రణలేని మాటలు, అసూయ, భయం... వంటి జాడ్యాలన్నీ ప్రగతికి ఆటంకాలు. వీటన్నింటినీ మనస్సులోంచి తొలగించుకునేందుకే ఈ ప్రార్థన. సరస్వతిని 'వాగ్దేవి, వాగీశ్వరి, వాక్కాంత' అంటుంటాం. వాక్కు మధురంగా ఉండాలి. అప్పుడే అందరితో సత్సంబంధాలు నెలకొంటాయి. 'నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది' అని పెద్దలన్నదీ ఇందుకే.

ఆ రూపమూ ఆదర్శమే!

స్వచ్ఛత, నిర్మలత్వం... ఆ విద్యాదేవి తత్వం. అందుకే సరస్వతీ దేవిని ధవళ రూపంలో ధ్యానిస్తాం. మల్లెలు, చంద్రకాంతి, మంచు, ముత్యాలహారం... వంటి వాటితో ఆ తల్లిని పోలుస్తాం. కపటత్వం, హిపోక్రసీ వ్యక్తిత్వానికి మాయని మచ్చలనీ, స్వచ్ఛ మనస్కులే మనశ్శాంతిగా ఉంటారనీ... కాబట్టి మనసుని ఎప్పుడూ నిర్మలంగా ఉంచుకోవాలనీ చెబుతుందామె రూపం.

ఆ శారదాదేవి వాహనమైన హంస... పాలనూ నీళ్లనూ వేరుచేస్తుందని చెబుతారు. ఆ విచక్షణ ప్రతి యువతిలో ఉండాలని తన వాహన రూపంలో సూచిస్తుంది సరస్వతీ దేవి. ఎవరు ఎలాంటివారో తెలుసుకొని అప్రమత్తంగా వ్యవహరించడం అమ్మాయిలకు ఎంత అవసరమో తెలియజేస్తుందా మరాళం. ఆ దేవి స్వరూపాన్ని అభివర్ణిస్తూ 'శాంతరూపే, నిత్యానందే, సదానందే...' అని పూజిస్తుంటాం. ఆ చదువుల తల్లి ఆరాధకులుగా మనం కూడా శాంత స్వరూపిణులమై, నిత్య సంతోషిణులుగా ఉండాలి. అమ్మవారికి 'నిరాధారే' అన్న నామం కూడా ఉంది. ఎవరిపైనా ఆధారపడకుండా ఆత్మస్థైర్యాన్ని అలవరచుకోవాలన్నది దీనర్థం.

విశాల భావాలకు నెలవైనప్పుడే...

ఆ అమ్మవారిని 'విశాలాక్షి' అనీ వర్ణిస్తాం. ఆమె విశాలమైన నయనాలు మనో వికాసానికీ విశాల భావాలకూ ప్రతీక. రోజువారీ వ్యవహారాల్లో మహిళలకు ఉండాల్సిన గొప్ప గుణం విశాల దృక్పథం. సంకుచితంగా ఆలోచిస్తే పురోగమించలేం. ఆ దేవిని 'మేధావిని, సర్వజ్ఞే' అనీ కీర్తిస్తాం. మగువకు మేధస్సు ఎంత అవసరమో స్త్రీ సర్వజ్ఞురాలు కావడం ఎంత ప్రధానమో ఆ చదువులమ్మ చెప్పకనే చెప్పింది. ప్రతిభ, శ్రద్ధ, ధారణ, స్ఫురణ... ఆ పలుకుల తల్లి ప్రధాన శక్తులు. యువతులు ఏ విభాగంలో రాణించాలన్నా అవి ముఖ్య లక్షణాలు అని నిరూపించింది. అలాగే ఆ దేవికి 'భాషా లక్ష్మి' అని కూడా పేరు. విద్యారంగంలో ముందుకెళ్లాలంటే భాషాజ్ఞానం అత్యవసరమే కదా.

కళాకాంతులు!

మన జీవితాల్ని కళలు ఎలా సుసంపన్నం చేస్తాయో చెబుతుంది ఆ లలితాదేవి చేతిలోని వీణ. చదువులు, ఉద్యోగాలు, ఇంటిపనులతో ఒత్తిడికి గురయ్యే మనకు లలిత కళలు ఉత్తేజాన్నీ ఉల్లాసాన్నీ అందిస్తాయి. బాల్యం నుంచే ఏదో ఒక కళను అభ్యసిస్తే భవిష్యత్తులో అది మానసిక ఆలంబన అవుతుంది. 'నదీమతల్లి' గానూ పూజిస్తాం. స్తబ్దతకు తావివ్వకుండా జీవితాన్ని చైతన్య స్రవంతిలా మార్చుకోవాలని తరంగిణి రూపంలో సరస్వతి సందేశమిస్తోంది. అందుకే ఈ వసంత పంచమిరోజున ఆ దేవిని స్మరించి... ఆ తల్లి తత్వాన్ని మన జీవితాలకు అన్వయించుకుందాం!

– చైతన్య

(నేడు వసంత పంచమి)

ఝాన్సీ

చేతినిండా డబ్బు.. విదేశాల్లో విలాసవంతమైన జీవితం.. ఇవేమీ తృప్తినివ్వలేదు.. 'మనం తినేదీ పిల్లలకు పెడుతున్నదీ విషం' అన్న ఆవేదన ఆమెను నిద్రపోనివ్వలేదు. అంతే... విదేశాల నుంచి విమానం దిగారు. 'సాగు చేయడం నీ వల్ల కాదు' అని భయపెట్టినచోటే.. ఎకరాకు రూ.లక్షల ఆదాయం గడిస్తూ... ఔరా అనిపిస్తున్నారు... గొంది ఝాన్సీ లక్ష్మి. తన ప్రయాణాన్ని పంచుకున్నారిలా!

సాగు కోసం స్వదేశం వచ్చా!

పుట్టి పెరిగిందంతా తిరుపతిలోనే. నాన్నకు వ్యవసాయమంటే ఇష్టం. అమ్మ చిన్నప్పటి నుంచీ ఆరోగ్యానికి ప్రాధాన్యమిచ్చేది. 2008లో పెళ్లయ్యాక అమెరికా వెళ్లాం. పదేళ్లు అక్కడే ఉన్నాం. కానీ నా మనసు ఎప్పుడూ పల్లెటూరి చుట్టూనే తిరిగేది. నా ఇద్దరు పిల్లలు క్రీడాకారులు. వాళ్లకి మంచి ఆహారం ఇవ్వలేకపోతున్నా అన్న బాధ ఉండేది. ఆ సమయంలోనే రాజీవ్ దీక్షిత్, ప్రకృతి వ్యవసాయ నిపుణులు విజయరామ్ మాటలు నా ఆలోచనలకి ఓ రూపాన్నిచ్చాయి. అల్యూమినియం పాత్రలు, రసాయన ఎరువుల వెనకున్న నిజాలు తెలుసుకున్నాక... ప్రకృతి వ్యవసాయం చేయాలనుకున్నా.

మూడెకరాల పొలంలో...

అమెరికాలో ఉన్నప్పుడే మట్టి పాత్రలు తెప్పించుకుని వంట చేయడం ప్రారంభించాను. మన ఆరోగ్యం మన వంటింట్లోనే, మన మట్టిలోనే ఉందని అర్థమైంది. 2018లో ఇండియాకు తిరిగొచ్చేశాం. వ్యవసాయం చేయాలన్న కోరిక ఉంది కానీ, భూమి దొరకడమే కష్టమైంది. ఎంతో తిరిగితే చివరికి వికారాబాద్ జిల్లా తాండూరు దగ్గర మూడెకరాలు దొరికింది. పొలం పనులకు ఎవరూ వచ్చేవారు కాదు. కొత్త ప్రదేశంలో ఒక మహిళ వ్యవసాయానికి దిగితే సమస్యలు ఎలా ఉంటాయో అర్థమైంది. మానసికంగా ఎంతో ఆవేదనకు గురయ్యా. అలాగని వెనకడుగేయలేదు. డ్రాగన్ ఫ్రూట్ వేస్తానంటే హార్టీకల్చర్ అధికారులు... 'ఇక్కడ పండదు' వద్దన్నారు. కానీ నాకు చూద్దామనిపించింది. రెండున్నర ఎకరాల్లో 'హైడెన్సిటీ' పద్ధతిలో సాగు మొదలుపెట్టాను. ఎత్తు మడులు కట్టి, దగ్గర దగ్గరగా దాదాపు 6,344 మొక్కలు నాటాను. మొక్కల మధ్యలో మెంతి, కొత్తిమీర... వంటి అంతర పంటలూ వేశా. ఎరువుల్లేకుండా పంట ఎలా వస్తుందని చాలామంది అడిగారు. సమాధానంగా 35 గిర్ జాతి ఆవుల్ని కొన్నా... జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసి ఎరువుగా వేస్తున్నా. తెగుళ్లకి పురుగు మందులు వాడకుండా వెన్న తీసిన మజ్జిగను 15-20 రోజులు పులియబెట్టి, ఇంగువ కలిపి మొక్కలకి స్ప్రే చేస్తాను. దీనివల్ల మొక్క బలంగా ఎదుగుతుంది.

శ్రమను నమ్ముకున్నా..

రసాయన ఎరువులు వేసే రైతులకు ఎకరానికి 17 టన్నుల వరకు దిగుబడి వస్తే నాకు మూడున్నర టన్నులే వచ్చింది. అయినా బాధపడలేదు. గ్రామస్థులకు సేంద్రియ పంటమీద సరైన అవగాహనలేక మొదట్లో నా దగ్గర కొనేవారు కాదు. దాంతో తాండూరు దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో 500 కిలోలు ఉచితంగా పంచాను. క్రమంగా సేంద్రియ ఉత్పత్తులపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ప్రస్తుతం మార్కెట్ రేటుకంటే ఎక్కువకు విక్రయిస్తున్నా నాణ్యత ఉండటంవల్ల కొంటున్నారు. దీంతోపాటు రోజూ 65-70 లీటర్ల స్వచ్ఛమైన దేశీ ఆవు నెయ్యినీ విక్రయిస్తున్నాను. నెలకు రూ.7 లక్షలకు పైగా ఆదాయం వస్తుంది. మొదట్లో కూలీలు దొరక్క చాలా ఇబ్బందిపడ్డా. ఆవుపాలు పితకడం, పెరుగు చిలికి నెయ్యి తీయడం వరకు అన్నీ నేనే చేసేదాన్ని. పేడ తీసి జీవామృతం కలిపేదాన్ని.. ఆ తర్వాత మెషీన్ తెచ్చుకున్నా. ప్రస్తుతం తెలంగాణ గోశాల సేవాసమితికి జాయింట్ సెక్రటరీగా పని చేస్తున్నా. నాలాంటి ఆలోచనలున్న రైతులను కలుపుకొంటున్నా.. నాలాగా మరో పదిమంది రైతులు గో ఆధారిత వ్యవసాయం వైపు రావాలనేదే నా ఆశయం...

– వేల్పూరి వీర గంగాధర శర్మ, తిరుపతి

పాలు పడ్డాయి కానీ...

నాకు డెలివరీ అయ్యి వారం అవుతోంది. పాలు పడ్డాయి కానీ... చాలా తక్కువగా వస్తున్నాయి. దీంతో బాబుకి పౌడర్ పాలు సూచించారు డాక్టర్. పోతపాలు పట్టడం నాకేమో ఇష్టం లేదు. పాల ఉత్పత్తి పెరగాలంటే ఏం చేయాలి? మందులేమైనా వాడాలా? – ఓ సోదరి

డియర్ వసుంధర

డా. చీపురుపల్లి వసుంధర
గైనకాలజిస్ట్

పాలు ఉత్పత్తి అవ్వడానికి కొందరికి వారం నుంచి పదిహేను రోజులవరకూ పట్టొచ్చు. ప్రసవం అవ్వడం ఆలస్యం తల్లి శరీరంలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయి. వాటితోపాటే పాలను ఉత్పత్తి చేసే హార్మోన్లూ విడుదలవుతాయి. దీన్ని సరిగ్గా నిర్వహించేలా చేసేది మాత్రం తల్లీ బిడ్డల ప్రేరణే. అంటే ఇప్పుడు బిడ్డకి పాలు సరిపోవట్లేదని పోతపాలు పడుతున్నా... ముందు పాపాయికి చనుమొనని అందించాలి. ఇది తల్లికి పాలు ఉత్పత్తి అవ్వడానికి సాయపడుతుంది. దీన్ని 'బేబీ బ్రెస్ట్ బ్రెయిన్ రిఫ్లెక్స్' అంటారు. ఇలా ప్రతిసారి చేస్తే పాలు ఉత్పత్తి అవ్వడమే కాదు... నిరంతరం కొనసాగడంలోనూ సాయపడుతుంది. ఇంకా పాలు పడట్లేదు అని ఒత్తిడి తీసుకుంటే అది ఈ ప్రక్రియ మీద ప్రభావం చూపుతుంది. కాబట్టి, పాపాయిని పట్టుకునే, తాగించే విధానాలతో పాటు ఈ మధ్యలో ఒత్తిడికి గురవ్వకుండా చూసుకోవడమూ ముఖ్యమే. అలాగే ప్రసవం తరవాత తల్లికి పాలు, బ్రెడ్ లాంటివి ఇస్తుంటారు. కానీ ప్రొటీన్‌తోపాటు పోషకాహారం, తగినన్ని నీళ్లు తీసుకోవడం కూడా తప్పనిసరి. అప్పుడే పాలు బాగా పడతాయి. ముఖ్యంగా వెల్లుల్లి, ఆకుకూరలు, మునక్కాయ వంటివాటికి ఆహారంలో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి చూడండి. ఇవన్నీ తీసుకున్నా సమస్య ఉందంటే... వైద్యులను కలవండి. కొన్నిరకాల మందులు ఇస్తారు. చాలావరకూ పాలు పడకపోవడం, సరిపోకపోవడం అనేది అరుదు. మన ఒత్తిడే దీని మీద ప్రభావం చూపుతుంది. సరిగా విశ్రాంతి తీసుకుంటూ ఒత్తిడికి దూరంగా ఉండండి. తప్పక సానుకూల ప్రభావం ఉంటుంది.

నిజంగా ర్యాషేనా?

ఈ కాలంలో వాతావరణంలో తేమ తగ్గడంవల్ల చర్మం పొడిబారినట్లుగా ఉంటుంది. ఇంకా ఎర్రబడటం, పొలుసుల్లా రాలడం, బిగుతుగానూ అవుతుంటుంది. అయితే ఇది తాత్కాలికమే. తగిన తేమను అందించినా, వాతావరణంలో మార్పు మొదలైనా ఇవన్నీ తగ్గుతాయి. కానీ జెంటిల్ ఫేస్‌వాష్, మాయిశ్చరైజర్‌ను తరచూ వాడటం వంటివి చేస్తుండాలి. ఇంత చేసినా తగ్గకపోతే... ఎగ్జిమా అయ్యుండొచ్చు. స్కిన్ బారియర్ సరిగా పనిచేయకపోతే ఇది వస్తుంది. దీనిలోనూ దురద, ఇన్‌ఫ్లమేషన్ వంటివి ఉంటాయి. మిగతా కాలాలతో పోలిస్తే చలికాలం ఎక్కువగా కనిపిస్తుంది. దీనిలోనూ చర్మం ఎర్రబడటం, దురద, పొలుసుల్లా రావడం కనిపిస్తాయి. వాటిని గీకితే మందమైన ప్యాచ్‌ల్లానూ మారతాయి. ముఖ్యంగా అలర్జీలు, ఆస్తమా వంటివి వచ్చేవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి, దద్దుర్లు, ఎరుపుదనం వంటి వాటిని తేలిగ్గా తీసుకోకూడదు. మొదట... ఎక్కువ వేడినీటితో స్నానం చేయకపోవడం, త్వరగా ముగించడం, మాయిశ్చరైజర్ రాయడం, హ్యూమిడిఫయర్లు వాడటం... వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వారం, రెండు వారాల్లో పరిస్థితి అదుపులోకి వస్తుంది. అయినా రాకపోతే ఎగ్జిమా అయ్యుండొచ్చు. అప్పుడు దీనికి తగిన చికిత్స తీసుకోవడం తప్పనిసరి.

బంగారం - వెండి

22న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,54,750	1,41,850	3,40,000
విజయవాడ	1,49,380	1,41,450	3,10,000
ప్రొద్దుటూరు	1,55,800	1,43,340	3,15,000
రాజమహేంద్రవరం	1,54,310	1,41,450	3,40,000
విశాఖపట్నం	1,54,310	1,41,450	3,13,000
తమిళనాడు	-----	1,42,000	3,40,000

3-3-3 బ్రషింగ్ తెలుసా..!

ఫ్యాషన్ నుంచి ఆరోగ్యం వరకూ ప్రతిదాంట్లోనూ వెల్‌నెస్ ట్రెండ్లు అనుసరిస్తుంటారు కొరియన్లు. వాటిల్లో ఒకటే ఈ బ్రషింగ్ ట్రెండ్. నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి 3-3-3 పద్ధతిని అనుసరిస్తారట. రోజుకి మూడుసార్లు... అంటే మూడు పూటలా తిన్న తరవాత మూడు నిమిషాలు బ్రష్ చేసుకుంటారు. దీనివల్లే అక్కడ చేసిన ఓ సర్వేలో నోటి అనారోగ్యాలు తగ్గినట్లు తేలింది. ముఖ్యంగా నిద్రకి ముందు పళ్లు తోముకోవడంవల్ల చిగుళ్ల ఇన్‌ఫెక్షన్, వాపు... వంటివి అదుపులోకి వచ్చాయట. మూడుసార్లు బ్రష్ చేయడంవల్ల పంటిపై ఉండే ఎనామిల్ పోతుందనే భయం అవసరం లేదంటున్నారు నిపుణులు. ఆహారం అవశేషాలు పళ్ల మధ్యలో ఇరుక్కుని బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతో పంటినొప్పి, నోటి అల్సర్లు వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి, ఈ పద్ధతివల్ల నోటి ఆరోగ్యం మెరుగవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

కనులపండువగా గ్రామోత్సవం

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: నారాయణపురంలోని శ్రీభూ సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. గురువారం స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవాన్ని గురువారం నేత్రపర్వంగా నిర్వహించారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం ఆంజనేయస్వామికి విశేష అభిషేకాలు, విష్ణు సహస్ర నామపారాయణం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఆదాయం జాస్తి.. ప్రగతి నాస్తి

సదుపాయాల్లేక ప్రజల ఇబ్బందులు

పెదపాడు మండలం వసంతవాడ మంచినీటి చెరువు నీటిపై పసర్లు తేలింది. రంగు సైతం మారడంతో.. దుర్వాసన వస్తోంది. విధిలేని పరిస్థితుల్లో గ్రామస్థులు ఆ నీటినే తాగుతున్నారు.

వసంతవాడ(పెదపాడు), న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతి పడకేసింది. ఎక్కడికక్కడ సమస్యలు పేరుకుపోయాయి. గ్రామాల్లో కనీస వసతుల కల్పించకపోవడంతో.. గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెదపాడు మండలంలోని మేజర్ పంచాయతీ వసంతవాడలో ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదు. పలు కాలనీల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా కనిపిస్తున్నాయి. ఆంగ్లేయుల హయాంలో నిర్మించిన గ్రామ రెవెన్యూ అధికారి కార్యాలయం పూర్తిగా శిథిలమైంది. సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు.

చెరువు ప్రక్షాళన చేయక.. గ్రామస్థులకు సురక్షిత నీరందించేందుకు మంచినీటి చెరువే ఆధారం. దీన్ని ఏళ్లుగా ప్రక్షాళన చేయకపోవడంతో.. పసర్లు తేలి, మురికినీరుగా తయారైంది. గ్రామంలో అయిదేళ్లుగా గ్రామ సచివాలయ భవన నిర్మాణం నత్తనడకన సాగుతోంది. శ్లాబు పోసి వదిలేశారు. నిధుల కొరతతో పనులు ముందుకెళ్లడం లేదు. 'గ్రామంలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం. ప్రజలకు మంచినీటి బోరు ద్వారా మంచినీరు అందిస్తున్నాం. అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాం. మంచినీటి చెరువును శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకుంటాం' అని పంచాయతీ కార్యదర్శి వినోద్‌కుమార్ తెలిపారు.

గ్రామంలోని గ్రామ రెవెన్యూ అధికారి కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరిన దృశ్యమిది. ఇందులో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు.

నెలాఖరులోపు పనుల పూర్తి: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి.. నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ వెట్రి సెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో కేంద్రం ద్వారా నిధులు మంజూరైన 30 పథకాల అమలుపై అధికారులతో గురువారం సమీక్షించి మాట్లాడారు. ఆయా పనులను సకాలంలో పూర్తి చేయకుంటే వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధులు తక్కువగా మంజూరయ్యే ప్రమాదముందన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఈ రమేశ్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ విశ్వమోహన్‌రెడ్డి, జడ్పీ సీఈవో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో జయంతి వేడుకలు

భీమడోలు, న్యూస్‌టుడే: స్థానిక శాఖా గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు అయ్యదేవర కాళేశ్వరరావు, ఆంధ్ర పితామహుడు మాడపాటి హనుమంతరావు జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. వారి చిత్రపటాలకు గ్రంథపాలకుడు కె.శ్రీనివాసు, మండే సుధాకర్ తదితరులు పుష్పాంజలి ఘటించారు. సమాజ హితానికి పాటుపడిన ప్రముఖులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

నేడు అన్నసమారాధన

నిడమర్రు: పెదనింద్రకొలను కొల్లేరు రోడ్డులోని పెద్దింట్లమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా. . శుక్రవారం అఖండ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, RAVI JUVVALAKANTI S/o. Subrahmanyachari, Resident of D.No. 4-36/4,Health Center Road, Raavi Chettu Center, Revenue, Ward No.28, Chodimella Village, Eluru Mandal, Eluru Dist. A.P. I have changed My wife Name from VIJAYA NANDINI ADIMULAM (OLD NAME) to ADIMULAM VIJAYA NANDHINI (NEW NAME) Hence forth my wife name called as ADIMULAM VIJAYA NANDHINI (NEW NAME) for all purposes.

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు
O.S.No.39/2023

Between:
శ్రీమతి నార్ల సత్యవతి
మరియు వగైరా ... వాదులు
శ్రీ గొర్రెపాటి ప్రకాశరావు ... ప్రతివాది
టూ.

గొర్రెపాటి ప్రకాశరావు, తండ్రి వీర్రాజు, పురుషుడు, వయస్సు 65 సం॥రాలు వ్యాపారం, ఫ్లాట్‌నెం.204, ఈస్ట్ బ్లాక్, ఎలైట్ కాస్ట్లి అపార్ట్‌మెంట్ డోర్‌నెం.23బి-1-381, పత్తెబాధ, ఏలూరు, ప॥గో॥జిల్లా.

పైనెంబరు గ్రంధములో గౌరవనీయులైన శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈనాడు పేపరుకు పత్రికా ముఖంగా తమరికి సమన్లు జారీ నిమిత్తం ఆర్డరు వేసినారు.

కావున యిందలి ప్రతివాది ది.04.02.2026వ తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గానిలేదా ప్లీడరు ద్వారాగా గాని హాజరై మీ సంజాయిషీపై కోర్టు వారి ఎదుట తెలుపుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానింబడును.

(పై కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
కూరపాటి పృధ్వీరాజ్, అడ్వకేట్
ఏలూరు,
సెల్ : 8019826216

ముగిసిన మూడ్రోజుల శిక్షణ

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఈ-నారీ, సీఆర్పీలకు డీఆర్డీఏ ఆధ్వర్యాన మూడ్రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. చివరి రోజు డ్వాక్రా మహిళలకు సంఘ కార్యకలాపాలు, బ్యాంకు అనుసంధాన రుణాలు, జీవనోపాధి, ప్రభుత్వ పథకాలు తదితరాలపై ఏపీఎం రత్నకుమార్ అవగాహన కల్పించారు. సంఘాల పుస్తక నిర్వహణ, మొబైల్ యాప్ ద్వారా మన డబ్బులు-మన లెక్కలపైనా సూచనలిచ్చారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

గోపాలపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిడమర్రు సీఐ రజనీ కుమార్ తెలిపారు. గోపాలపురం పంచాయతీ పంది రెడ్డిగూడెంలో బుధవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. లాటరీలు, డిజిటల్ అరెస్టుల పేరిట ఎవరైనా ఫోన్లు చేస్తే స్పందించవద్దన్నారు. గ్రామాల్లో ప్రజలు ఐక్యంగా ఉంటే నేరాలు అదుపులో ఉంటాయని వివరించారు. చేబ్రోలు ఎస్సై మామిడాల సూర్యభగవాన్, సిబ్బంది పాల్గొన్నారు.

బోధనాభ్యసన సామగ్రి అందజేత

నిడమర్రు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు ఏ అవసరం వచ్చినా తమ సంఘం ఉండగా ఉంటుందని ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కేవీఎన్ నాగ మల్లేశ్వరరావు అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు గురువారం బోధనాభ్యసన సామగ్రి పంపిణీ చేశారు. ఎస్టీయూ మండలాధ్యక్షుడు కొట్టు రామాంజనేయులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సంకు ఏసుబాబు, మండల ప్రధాన కార్యదర్శి గంధం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త కోర్సు ప్రారంభం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రసాయన, జంతు, గణితశాస్త్రాల విభాగాల ఆధ్వర్యాన 'వాషింగ్ పౌడర్, పెయిన్ బామ్'లపై సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించారు. కోర్సు బ్రోచర్‌ను ప్రధానాచార్యుడు గిరిబాబు, సమన్వయకర్త రమేశ్ విడుదల చేశారు.

పెదవేగి మండలం లక్ష్మీపురం వద్ద పోలవరం కుడి కాలువ వైవంతెనపై ఇసుక పేరుకుపోయిన దృశ్యమిది. రాత్రివేళ అంచుల్లో ఇసుకను గమనించక ద్విచక్ర వాహనదారులు వేగంగా వెళ్తూ అదుపు తప్పి గాయాల పాలవుతున్నారు.

దారంతా మేటలు.. దాటలేక బాధలు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: సాధారణంగా నదులు, వాగుల్లో ఇసుక లభిస్తుంది. పెదవేగి మండలంలో మాత్రం వైవంతెన వద్దకెళ్తే చాలు.. ట్రాక్టర్లలో నింపుకొనేంత మేటలేసిన ఇసుక కనిపిస్తుంది. ఈ రహదారుల నిర్వహణ అధ్వానంగా ఉండటంతో.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. రహదారులపై అధిక లోడుతో వెళ్లే ఇసుక ట్రాక్టర్లు, లారీలకు పరదాలు కట్టకుండా వెళ్తుండటమే.

పట్టించుకునే వారేరీ?.. రాత్రివేళ వంతెనలపై ఇసుక మేటలు కనిపించకపోవడంతో.. ఎదురొచ్చే వాహనాలను తప్పించే క్రమంలో చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా.. తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని కొందరు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ.. తరచూ ఇసుక ట్రాక్టర్లు, లారీలను తనిఖీ చేస్తామన్నారు. అధిక లోడుతో వెళ్తే జరిమానా విధిస్తామని ఆయన పేర్కొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: ఆర్డీఎస్ఎస్ పథకం పనుల్లో భాగంగా పెదవేగి మండలం రామసింగవరం విద్యుత్తు ఉపకేంద్రం తాళ్లగోకవరం ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, బాదరాల ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కేఎం అంబేడ్కర్ తెలిపారు. రైతులు, వినియోగదారులు గమనించి, సహకరించాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పెదవేగి(పెదపాడు): పెదవేగి మండలం బాపిరాజుగూడెం, జానంపేట విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కేఎం అంబేడ్కర్ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: పెదవేగి మండలం కొండలరావుపాలెనికి చెందిన కిలారి కూర్మినాయుడు(30) ఈ నెల 17న మద్యం తాగి ఇంటికొచ్చారు. కడుపు నొప్పి రావడంతో.. దాన్ని భరించలేక ఇంట్లోని ఎలుకల మందు తిన్నారు. కుటుంబ సభ్యులు గమనించి ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై నూలు లక్ష్మీనారాయణ తెలిపారు.

బంగారు ఆభరణాలు చోరీ

ఏలూరు గ్రామీణ: చొదిమెళ్ల శివారు పేదల కాలనీలో నివాసముంటున్న శంకర్ శనివారపుపేట శ్రీరామ్‌నగర్‌లోని ఓ అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నారు. ఈ నెల 20న ఇంటికి తాళం వేసి.. కుటుంబ సభ్యులతో కలిసి ఏలూరులోని సోదరి ఇంటికెళ్లారు. మరుసటి రోజు ఇంటికి తిరిగొచ్చే సరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. లోపలికెళ్లి చూడగా.. రెండు కాసులు బంగారు ఆభరణాలు, నగదు చోరీకి గురైనట్లు నిర్ధారించుకొని గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జూద స్థావరంపై దాడి

దెందులూరు: దెందులూరు శివారులోని జూద స్థావరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.61 వేలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కోళ్ల వ్యర్థాల లారీ స్వాధీనం

పెదపాడు: విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి కోళ్ల వ్యర్థాలను లారీలో పెదపాడు మండలంలోని చేపల చెరువులకు తరలిస్తున్నారు. మార్గం మధ్యలోని వెంకటాపురం వద్ద పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై గజపతిరావు తెలిపారు.

34 మంది సారా నేరస్థుల బైండోవర్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా 34 మంది సారా నేరస్థులను బైండోవర్ చేసినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ. ఆవులయ్య తెలిపారు. గడిచిన నాలుగు రోజుల్లో చింతలపూడిలో 22, భీమడోలులో 5, నూజివీడులో 7గురిని బైండోవర్ చేశామన్నారు. సారా, మద్యం అక్రమ అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని ఆయన గురువారం పేర్కొన్నారు.

బాలుడి అదృశ్యం

నరసాపురం, న్యూస్‌టుడే: పెదవేగి మండలం న్యాయంపల్లి పంచాయతీ కూచింపూడికి చెందిన దేవరపల్లి అఖిల్‌సాత్విక్ ఎల్‌బీచర్లలోని బాలుర గురుకులంలో ఇంటర్ మొదటి ఏడాది చదువుతున్నారు. ఈ నెల 9న సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లి.. తిరిగి 20న విద్యాలయానికి వచ్చారు. నరసాపురం బస్టాండులో బ్యాగు మరిచిపోయానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. విద్యార్థి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు.

అచ్చమ్మా.. రక్షించమ్మా!

రేపట్నుంచి పేరంటాలమ్మ మహోత్సవాలు

విద్యుద్దీప కాంతులతో విరాజిల్లుతోన్న ఆలయ ప్రాంగణం

దెందులూరు, న్యూస్‌టుడే: గాలాయగూడెంలో అత్యంత వైభవంగా నిర్వహించే అచ్చమ్మ పేరంటాలమ్మ మహోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆలయ ప్రాంగణంతో పాటు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన విద్యుద్దీప స్వాగత ద్వారాలు జిగేల్‌మంటున్నాయి. అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేయనున్నారు.

1న అగ్నిగుండ ప్రవేశం.. 1న భక్తులు అచ్చమ్మ పేరంటాలమ్మ అగ్నిగుండ ప్రవేశం చేయనున్నారు. 2న అన్నసమారాధన నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు నాటకాలు, సినీ మ్యూజికల్ నైట్లు, ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పకడ్బందీగా బందోబస్తు అమ్మవారి మహోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు నూజివీడు డీఎస్పీ ప్రసాద్ తెలిపారు. గ్రామంలో బందోబస్తు ఏర్పాట్లను గురువారం ఆయన పర్యవేక్షించారు. అంతకుముందు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా బందోబస్తు నిర్వహించాలని సీఐ రాజశేఖర్, ఎస్సై శివాజీకి సూచించారు.

(c) eenadu

పోలవరం

•పోలవరం • చింతలపూడి

స్పెల్‌బీ లో మెరిసిన బాలిక

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరు మండలం పెదరావిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని రిషిక స్పెల్‌బీ లో మెరిసింది. ఏడు జిల్లాల స్థాయిలో జరిగిన పోటీల్లో తన ప్రతిభ చూపింది. ఇటీవల కాకినాడలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి చేతులు మీదుగా ప్రశంసాపత్రం, బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో రిషికకు తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయురాలు అక్కమ్మను గ్రామస్థులు అభినందించారు.

ప్రతిభ కనబరచిన విద్యార్థిని రిషికను అభినందిస్తున్న ఉపాధ్యాయినులు

కలుపు మందు పడి మొక్కజొన్న చేలకు నష్టం

పోలవరం, న్యూస్‌టుడే: రెండు రోజుల కిందట కొత్తూరు చెరువు సమీపంలోని ఖాళీ భూమిలో రైతు తోట శ్రీనివాస్ డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారీ చేయించడంతో మొక్కజొన్న చేలపై పడి నష్టం వాటిల్లినట్లు రైతులు చెప్పారు. జరిగిన నష్టంపై గురువారం వ్యవసాయాధికారికి ఫిర్యాదు చేశారు. ఆకులు తెల్లబడి సుమారు రెండున్నర ఎకరాల్లో నష్టం వాటిల్లిందని రైతులు చాపర్ల వెంకటాచలం, కొమ్ము రెడ్డి సత్యనారాయణ, పంతాల రాధాకృష్ణలు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారి కె.రాంబాబు మాట్లాడుతూ మొక్కజొన్న రైతులు వెంటనే నానో యూరియా నీటిలో కలిపి పిచికారీ చేస్తే కొంత వరకు నష్టం తగ్గుతుందని చెప్పారు.

మహిళా సమస్యల పరిష్కారానికి కృషి: చిర్రి

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), టి.నరసాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బర్రింకలపాడులోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం 'స్త్రీ మూర్తికి పాదాభివందనం' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలతో ముఖాముఖీ మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి సత్వర కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించే విధంగా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు

● బర్రింకలపాడులో నిర్వహించిన 'స్త్రీ మూర్తికి పాదాభి వందనం' కార్యక్రమానికి టి.నరసాపురం మండలం నుంచి మహిళలు తరలి వెళ్లినట్లు జనసేన నాయకులు కంపసాటి రమేశ్ తెలిపారు.

వదలని నిర్లక్ష్యం జబ్బు!

సీహెచ్‌సీలో పనిచేయని ఆధునిక యంత్ర పరికరాలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాల ప్రజలకు ఆధారమైన బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలకు వినియోగించాల్సిన విలువైన యంత్ర పరికరాలు అలంకార ప్రాయంగా మారుతున్నాయి. అత్యాధునికమైన డిజిటల్ ఎక్స్‌రే యంత్ర పరికరాలు కట్లు కట్టే విభాగంలో పేరుకే అన్నట్లుగా ఉన్నాయి. ఆరు నెలల కిందట దీనిని ఇక్కడ అమర్చారు. ప్రత్యేక గది, పరిజ్ఞానం కలిగిన టెక్నీషియన్, రేడియోగ్రాఫర్ లేక వినియోగించడం లేదు. ఛాతీ, గుండె, ఊపిరితిత్తులు, శ్వాస, రక్తనాళాలు, వెన్నుముక, ఛాతీ గోడల ఎముకల పనితీరు తదితరాలను వైద్యులు గుర్తించేందుకు ఇది ఎంతో అవసరం.

కట్లు కట్టే విభాగంలో నిరుపయోగంగా ఉన్న డిజిటల్ ఎక్స్‌రే యంత్రం

మూలకు చేరిన ఈఎస్ఆర్ ఎనలైజర్లు

ఆసుపత్రికి సమకూర్చిన మరో రెండు ఈఎస్ఆర్ ఎన్‌లైజర్ యంత్రాలు కూడా నిరుపయోగంగా ఉన్నాయి. ఒక్కో యంత్రం ఖరీదు సుమారు రూ.లక్ష పైగా ఉంటుంది. శరీరంలో వాపు, ఇన్‌ఫెక్షన్లు, ఆటో ఇమ్యూన్ వ్యాధులైన రుమటాయిడ్ ఆర్థరైటిస్, లూపస్ వంటి వాటిని నిర్ధారించేందుకు పరీక్షలు చేయడానికి, కొన్ని రకాల క్యాన్సర్ వంటి వాటిని గుర్తించడం, చికిత్స ప్రభావాన్ని పర్యవేక్షించేందుకు వైద్యులకు ఈఎస్ఆర్ ఎనలైజర్ ద్వారా చేసిన పరీక్షలు సహాయపడతాయి. దీనిని గతేడాది జనవరిలో అమర్చారు. కొన్ని రోజులు మాత్రమే దీనిని వినియోగించారు. పరీక్షలకు అవసరమైన రీఛార్జి చేసిన చిప్ పరికరాలు లేక వినియోగించడం లేదు.

✧ ఎక్స్‌రే, ఈఎస్ఆర్ ఎనలైజర్ పరీక్షలు బయట చేయించుకునేందుకు రోగులకు వ్యయప్రయాసలు తప్పడం లేదు. 'ఎక్స్‌రే విభాగానికి టెక్నీషియన్ నియామకం కోరుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఈఎస్ఆర్ ఎనలైజర్లకు చిప్‌ల కోసం ఇండెంట్ పెట్టాం' అని ఆసుపత్రి సూపరింటెండెంట్ వసుంధర తెలిపారు.

వాహనంపై నుంచి పడి తల్లీ కొడుకులకు గాయాలు

పోలవరం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా మల్లవరం నుంచి గురువారం ద్విచక్ర వాహనంపై తల్లి, కుమారుడు మండలంలోని గూటాల బయలుదేరారు. గూటాల కొండ్రువీధి సమీపంలోకి వచ్చే సరికి డిస్క్ బ్రేకులు పట్టేయడంతో వాహనం పడిపోయింది. ఇద్దరికీ దెబ్బలు తగలడంతో స్థానికులు 108 వాహనంలో పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యులు పరీక్షించి కుమారుడు జె.సతీశ్ తలకు దెబ్బతగిలి వాపు రావడంతో ప్రథమ చికిత్స చేసి రాజమహేంద్రవరం ఆసుపత్రికి రిఫర్ చేశారు. తల్లికి స్వల్పగాయాలు కావడంతో ప్రథమ చికిత్స చేశారు. బంధువుల ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.

ఘనంగా అయోధ్య రామప్రతిష్ఠ వార్షికోత్సవం

కొయ్యలగూడెం గ్రామీణ, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అయోధ్య రామమందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ములగలంపల్లి రామాలయంలో విశ్వహిందూ పరిషత్తు, ఆర్ఎస్ఎస్‌ల ఆధ్వర్యంలో గురువారం రాత్రి దీపారాధన, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ✦ కన్నాపురంలో హిందూ ధర్మప్రచార పరిషత్తు, ఎంపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని సీతారామచంద్రస్వామి, వరసిద్ధి వినాయక ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం రామాలయంలో జై శ్రీరామ్ అక్షరాకృతిలో దీపాలంకరణ చేశారు.

కన్నాపురంలో రామాలయంలో దీపాలంకరణ

గణతంత్ర వేడుకలకు ఆహ్వానం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: దిల్లీలో 26న జరగనున్న గణతంత్ర వేడుకలకు హాజరై తిలకించేందుకు ఏలూరు జిల్లా నుంచి కొయ్యలగూడెం వెలుగు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తోట కృపామణికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రభుత్వ ఎక్స్‌అఫీషియో కార్యదర్శి వాకాటి అరుణ లిఖితపూర్వక సమాచారం అందజేశారని కృపామణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆమె రాష్ట్ర స్త్రీనిధి బ్యాంకు డైరెక్టరుగా, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

తోట కృపామణి

వైభవంగా వీరభద్ర పళ్లెం

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోటలోని పురాతన వీరభద్రస్వామి ఆలయంలో గురువారం వీరభద్ర పళ్లెం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. నాగేశ్వరరాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో రుత్విక బృందం భద్రకాళీ సమేత వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వీరత్వ ప్రదర్శన, నారసాల నృత్యాలు, ఖడ్గ పతనం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

రామలింగేశ్వరుని గ్రామోత్సవం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని బైనేరు వాగు ఒడ్డున కొలువుదీరిన ఉమా సహిత రామలింగేశ్వరస్వామి గ్రామోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, మహిళల కోలాట నృత్యాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామి అమ్మవార్లు కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు.

శిక్షణతో నాణ్యమైన ఉత్పత్తులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రత్యక్షంగా పరిశీలించి శిక్షణ పొందడం ద్వారా ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన నాణ్యమైన కషాయాల తయారీకి వీలుందని ఏపీ రైతు సాధికార సంస్థ కన్సల్టెంట్ జానకి అన్నారు. బయ్యనగూడెంలో సుంకర సత్తిరాజు గోశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను గురువారం ఆమె పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కుంతలగూడెంలో కొబ్బరి ప్రధాన పంటగా కలిగిన ఆరెకరాల విస్తీర్ణంలో మామిడి, జీడిమామిడి, బాదం, కూరగాయలు, ఆకుకూరలు, సరిహద్దుల వెంబడి అరటి, సీతాఫలం, బొప్పాయి సాగు చేస్తున్న ఏ-గ్రేడ్ అయిదంచెల సాగుక్షేత్రాన్ని శిక్షకులు సందర్శించారు. ఏటీఎం పద్ధతిలో 10-20రకాల కూరగాయలు, ఆకుకూరల సాగును పరిశీలించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రిసోర్సు పర్సన్లు శివచక్రం నాగలక్ష్మి, బుజ్జిబాబు, ఏడు జిల్లాల నుంచి పలువురు ఔత్సాహికులు హాజరయ్యారు.

అగ్నాస్త్రం తయారీపై వివరిస్తున్న రిసోర్సు పర్సన్లు

'రంగోత్సవ్'లో విద్యార్థుల ప్రతిభ

కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: తూర్పు గోదావరి జిల్లా దూబచర్లలోని డైట్‌లో ఈ నెల 21న నిర్వహించిన ఉమ్మడి జిల్లా రంగోత్సవ్‌లో కైకరం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. చిత్రలేఖనంలో కె.నాయక్, చేతి రాతలో కె.వర్షిత ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జానపద నృత్యంలో అన్షి బృందం ద్వితీయ స్థానంలో నిలిచిందని చెప్పారు. విద్యార్థులతో పాటు తర్ఫీదునిచ్చిన తెలుగు ఉపాధ్యాయిని కె.రాజకుమారిని ప్రధానోపాధ్యాయుడు చేబ్రోలు శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు గురువారం అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

కంటి సమస్యపై అప్రమత్తత అవసరం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కంటి సమస్యలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కొయ్యలగూడెం రోటరీక్లబ్ అధ్యక్షుడు మాదేటి సత్యనారాయణ తెలిపారు. గతంలో కంటి పరీక్షలు నిర్వహించి సమస్యలు గుర్తించిన సిద్ధార్థ పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు.

ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

కుక్కునూరు, న్యూస్‌టుడే: విబీజీ రామ్ జి 2025 కార్పొరేట్ చట్టాన్ని రద్దు చేసి, 2005 ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రరావు కోరారు. ఆ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ గోడపత్రాలను విడుదల చేశారు. అనంతరం కుక్కునూరులో ఇంటింటికీ ప్రచారం ప్రారంభించారు.



రహదారులపైనే మురుగు పరుగు..!

పోలవరం, న్యూస్‌టుడే: గూటాల గ్రామంలోని పలు వీధుల్లో సీసీ రోడ్లపైనే మురుగు పారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో అయితే మురుగు నీటిలోనే రాకపోకలు సాగించాల్సి వస్తోందని చెబుతున్నారు. మురుగు నీటిలోనే పిల్లలు ఎంపీయూపీ పాఠశాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ పరిస్థితిపై పంచాయతీ కార్యదర్శి కె.పద్మకుమారిని సంప్రదించగా గ్రామంలో కచ్చా డ్రెయిన్ల తవ్వకం పనులు ప్రారంభించామని, నిధులు వస్తే అవసరమైన చోట్ల పక్కా డ్రెయిన్లు కట్టిస్తామని చెప్పారు.

KVB Karur Vysya Bank Smart way to bank — ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

డి.నెం: 47-10-15, మొదటి అంతస్తు, ఎ.జి.ఎవెన్యూ, పొలాక్స్ స్కూల్ ఎదురుగా, రెండవ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం-16

1) మెస్సర్స్ శ్రీ మద్ది ఆంజనేయ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, ప్రొప్రయిట్రిక్స్ శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ, షాప్ నెం.117 & 217, మెడ్‌ప్లస్ ఎదురుగా, కంటోన్మెంట్, విజయనగరం 535003.
2) శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ, భర్త : లేటు రుక్మయ్య, కొత్త డి.నెం. 11-2-189, పాత డి.నెం.8-3-84, ఏలూరు వారి వీధి, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447. ...ఋణగ్రహీత/లు
3) శ్రీ మహంకాళి రూపేష్ గుప్తా, తండ్రి : లేటు రుక్మయ్య, కొత్త డి.నెం.11-2-189, పాత డి.నెం.8-3-84, ఏలూరు వారి వీధి, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447.
4) శ్రీ ప్రగడ సోంప్రకాష్, తండ్రి: పి.ఆంజనేయులు, డి.నెం.4-80, దేవులపల్లి గ్రామం, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447 ...హామీదారు/లు

అయ్యా / అమ్మా,

విషయం: మెస్సర్స్ శ్రీ మద్ది ఆంజనేయ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, ప్రొప్రయిట్రిక్స్ శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ (ఖాతా నెం. 1436280000000706 + ఖాతా నెం.1436809000000290) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) క్రింద బ్యాంకు వద్ద ఉన్న స్థిరాస్తుల అమ్మకం కొరకు నోటీసు - సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల రిడంప్షన్ హక్కు గురించి ముందస్తు అమ్మకం ప్రకటన

క్రింది సంతకందారుడు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, విజయనగరం బ్రాంచ్, విజయనగరం అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) లోని సెక్షన్ 13 (12) క్రింద లభించిన అధికారాలు వినియోగించుకొని తేదీ.18.09.2025న పై ఋణగ్రస్తులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. సదరు ఋణగ్రహీతలు తీసుకున్న ఋణ బకాయిలు నిమిత్తం నోటీసులో వివరించిన బకాయి రూ.1,66,44,536.25 పై (అక్షరాల ఒక కోటి అరవై ఆరు లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల ముప్పై ఆరు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) (ఖాతా నెం.1436280000000706 రూ.1,57,79,134.87 పై. + ఖాతా నెం.1436809000000290 రూ.8,65,401.38 పై.) తో వర్తించే వడ్డీ మరియు దానిపై అయిన సంబంధిత ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్స్ మొత్తాన్ని మీరు సదరు నోటీసు చేరిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా, సెక్షన్ 13 (2) (నిబంధనలు) క్రింద కోరడమైనది. పైన వివరించిన బకాయి మొత్తాలను మీరు చెల్లించనందున క్రింది సంతకందారుడు సర్ఫేసి చట్టం 2002 నందు సెక్షన్ 13(4) లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్ 6/8 నిబంధనల క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని షెడ్యూలులో ఆస్తిని తేది.29.12.2025న దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకొని మరియు తేది.31.12.2025న ఈనాడు మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించడం జరిగింది.

సెక్యూర్డ్ స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత దిగువ సంతకందారుడు వాటిని విక్రయించుటకు నిర్ణయించారు. తదనుగుణంగా 2002 సర్ఫేసి చట్టంలోని నిబంధనలు 6(1) మరియు 8(5) ప్రకారం దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని, దిగువ వివరించిన ఏ ఒక్క పద్ధతినైనా పాటిస్తూ విక్రయించుటకు నిర్ణయించడమైనది.
(ఎ) సెక్యూర్డ్ ఆస్తులు లావాదేవీలు చేయు పార్టీలు లేదా ఆస్తులు కొనుగోలులో ఆసక్తి గల వారి నుంచి కొటేషన్లు కోరడం లేదా
(బి) ప్రజల నుంచి టెండర్లు కోరడం లేదా
(సి) బహిరంగ వేలం / ఇ-వేలం నిర్వహించడం లేదా
(డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా

స్థిరాస్తిని తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టం 2002 లోని సెక్షన్ 13 నందు సెక్షన్ (8) నిబంధనల ప్రకారం దిగువ సంతకందారుడు మీకు రూల్ 6(2) మరియు 8(6) క్రింద 30 రోజుల నోటీసును పంపబడుతుంది. ఈ సెక్షన్ యొక్క నిబంధన మీ తక్షణ సూచన కొరకు క్రింద జతచేయబడినది.

సెక్షన్ 13 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్
8) సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క మొత్తం బకాయితో పాటు కాస్ట్స్, చార్జీలు మరియు ఖర్చులు, బహిరంగ వేలం నోటీసును ప్రచురించే తేదీకి ముందు, సెక్యూర్డ్ అస్తులను లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయడానికి లేదా పబ్లిక్ లేదా ప్రైవేట్ ఒప్పందం నుండి కొటేషన్లు ఆహ్వానించడానికి ముందు చెల్లించినచో.
(i) సెక్యూర్డ్ అస్తులను సెక్యూర్డ్ ఋణదాత లీజు కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయకూడదు ; మరియు
(ii) ఈ సబ్ సెక్షన్ క్రింద అటువంటి మొత్తాన్ని టెండర్ చేయడానికి ముందు, లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా చర్య తీసుకున్నట్లయితే, అటువంటి సెక్యూర్డ్ ఆస్తులను లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా తదుపరి చర్య తీసుకోరాదు.

పైన పేర్కొన్న వాటి దృష్ట్యా, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు భవిష్యత్ వడ్డీ, అన్ని ఖర్చులు మరియు ఛార్జీలతో పాటు క్రింద పేర్కొన్న మొత్తం బకాయిలను చెల్లించవలెను. అటుల చెల్లించుటలో విఫలమైనచో దిగువ సంతకందారు సదరు చరాస్తులు/స్థిరాస్తులను పైన తెలిపిన ఏదైనా పద్ధతి ద్వారా విక్రయించుటకు చర్యలు తీసుకొనగలరు. అన్ని సంబంధిత పక్షాల ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన పద్ధతులను అనుసరించవచ్చు.

చెల్లించాల్సిన బకాయిల వివరాలు :

క్ర.సం.	ఋణ సౌకర్యం	అకౌంట్ నెంబర్	తేది.31.12.2025 నాటికి బకాయి మొత్తం
1	SOD - Real Estate	1436280000000706	రూ.1,59,38,724.87 పై
2	Working Capital Term Loan - GECL	1436809000000290	రూ.8,96,463.38 పై
		మొత్తం	రూ.1,68,35,188.25 పై

షెడ్యూల్ ఆస్తి వివరములు

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం గ్రామం మరియు మండలం, సుబ్బారెడ్డి కాలనీ, ఏలూరివారి వీధి, కొత్త డి.నెం.11-2-189, పాత డి.నెం.8-3-84, అసెస్మెంట్ నెం.1142003519, ఆర్.ఎస్.నం. 298/2 మరియు 3 రెవెన్యూ వార్డ్ నెం.11 పద్ద ఉన్న 496.37 చ.గ.లలో (342.19 చ.గ.లలో ఐటమ్-1, 135.62 చ.గ.లలో ఐటమ్-2 మరియు 18.56 చ.గ.లలో ఐటమ్-3) స్థలము అందుగల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ మరియు మొదటి అంతస్తు నివాస భవనం శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ, భర్త : లేటు రొక్మయ్య గారి పేరున రిజిస్టర్డు పార్టేషన్ డీడ్ నెం.7998/2010, తేది.18.11.2010 & రెక్టిఫికేషన్ డీడ్ నెం.624/2018, తేది.03.03.2018 ప్రకారం కలదు. మరియు మా బ్యాంకు వారికి ఎమ్.ఓ.డి నెం.5663/2018, తేది.07.09.2018 ప్రకారం తనఖా చేయబడినది దీనికి హద్దులు :

ఐటమ్ నెం.1 : 342.19 చ.గ.లు విస్తీర్ణం ఆస్తికకు హద్దులు : ఉత్తరం : 68 అడుగులు కొండూరి కృష్ణారావు గారి స్థలము మరియు భవనము, తూర్పు : 44.6 అడుగులు దిగువ ఐటమ్ నెం.2 లో తెలిపిన స్థలము, పడమర : 45.9 అడుగులు పంచాయితీ రోడ్డు, దక్షిణం : 68.6 అడుగులు మహంకాళి రామం గారి స్థలము.

ఐటమ్ నెం.2 : 135.62 చ.గ.లు విస్తీర్ణం ఆస్తికకు హద్దులు : ఉత్తరం : 31.9 అడుగులు కొండూరి కృష్ణారావు గారి స్థలము మరియు భవనము మరియు దిగువ తెలిపిన ఐటమ్ నెం.3 స్థలము, తూర్పు : 45.6 అడుగులు మహంకాళి గంగరాజు గారి ప్రహరీగోడ, పడమర : 44.6 అడుగులు పైన ఐటమ్ నెం.1 లో తెలిపిన స్థలము, దక్షిణం : 22.6 అడుగులు మహంకాళి రామం గారి స్థలము మరియు భవనము.

ఐటమ్ నెం.3 : 18.56 చ.గ.లు విస్తీర్ణం ఆస్తికకు హద్దులు : ఉత్తరం : 18.9 అడుగులు చిత్తపూడి రామకృష్ణ గారి స్థలము, తూర్పు : 6 అడుగులు మహంకాళి గంగరాజు గారి ప్రహరీగోడ, పడమర : 17.3 అడుగులు కొండూరి కృష్ణారావు గారి స్థలము మరియు ఇల్లు, దక్షిణం : 10 అడుగులు ఐటమ్ నెం.2 లో తెలిపిన స్థలము.

ఈ పై హద్దుల మధ్య 496.37 చ.గ.లు (ఐటమ్-1-342.19 చ.గ.లు, ఐటమ్-2- 135.62 చ.గ.లు మరియు ఐటమ్-3-18.56 చ.గ.లు) అన్ని ఉపయోగ యాజిమెంట్ హక్కులు మొదలగు వాటితో కలదు.

దయచేసి ఈ నోటీసును సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) ప్రకారం నోటీసుగా పరిగణించగలరు.

గమనిక : ఒకవేళ మీరు ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు మొత్తం బకాయిలను అన్ని ఖర్చులు మరియు ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి భవిష్యత్ వడ్డీని చెల్లించుటలో విఫలమైనచో, ఆస్తి రిజర్వు ధర, వేలం తేది మొ॥ పూర్తి వివరాలతో కూడిన ప్రత్యేకమైన వేలం/అమ్మకం ప్రకటించబడును.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 19.01.2026

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
విజయనగరం బ్రాంచ్, విజయనగరం

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.in

కాలేజీకి బయలుదేరబోతున్న విద్యకు పూజ గదిలోంచి వాళ్లమ్మ ఆలపిస్తోన్న 'సరస్వతీ నమస్తుభ్యం' అన్న ప్రార్థనాగీతం వినిపించింది. చదువుకుంటున్న తను కదా... ఈ శ్లోకాన్ని చదవాలి, అమ్మ ఎందుకు రోజూ స్మరిస్తోందన్న సందేహం వచ్చిందా అమ్మాయికి. అదే విషయాన్ని అమ్మని అడిగింది. అప్పుడు తల్లి... ఆ అమ్మవారి సుగుణాలు ప్రతి అమ్మాయికీ ఎందుకు అవసరమో... ఆమె నుంచి ఏం నేర్చుకోవచ్చో చెప్పుకొచ్చిందిలా...

సరస్వతీ దేవిలా సంతోషంగా!

'నిశ్శేష జాడ్యాపహా' అని ఆ చదువుల తల్లిని ప్రార్థిస్తుంటాం. భ్రమ, ఆలస్యం, ఏమరుపాటు, నియంత్రణలేని మాటలు, అసూయ, భయం... వంటి జాడ్యాలన్నీ ప్రగతికి ఆటంకాలు. వీటన్నింటినీ మనసులోంచి తొలగించుకునేందుకే ఈ ప్రార్థన. సరస్వతిని 'వాగ్దేవి, వాగీశ్వరి, వాక్కాంత' అంటుంటాం. వాక్కు మధురంగా ఉండాలి. అప్పుడే అందరితో సత్సంబంధాలు నెలకొంటాయి. 'నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది' అని పెద్దలన్నదీ ఇందుకే.

ఆ రూపమూ ఆదర్శమే!

స్వచ్ఛత, నిర్మలత్వం... ఆ విద్యాదేవి తత్వం. అందుకే సరస్వతీ దేవిని ధవళ రూపంలో ధ్యానిస్తాం. మల్లెలు, చంద్రకాంతి, మంచు, ముత్యాలహారం... వంటి వాటితో ఆ తల్లిని పోలుస్తాం. కపటత్వం, హిపోక్రసీ వ్యక్తిత్వానికి మాయని మచ్చలనీ, స్వచ్ఛ మనస్కులే మనశ్శాంతిగా ఉంటారనీ... కాబట్టి మనసుని ఎప్పుడూ నిర్మలంగా ఉంచుకోవాలనీ చెబుతుందామె రూపం.

ఆ శారదాదేవి వాహనమైన హంస... పాలనూ నీళ్లనూ వేరుచేస్తుందని చెబుతారు. ఆ విచక్షణ ప్రతి యువతిలో ఉండాలని తన వాహన రూపంలో సూచిస్తుంది సరస్వతీ దేవి. ఎవరు ఎలాంటివారో తెలుసుకొని అప్రమత్తంగా వ్యవహరించడం అమ్మాయిలకు ఎంత అవసరమో తెలియజేస్తుందా మరాళం. ఆ దేవి స్వరూపాన్ని అభివర్ణిస్తూ 'శాంతరూపే, నిత్యానందే, సదానందే...' అని పూజిస్తుంటాం. ఆ చదువుల తల్లి ఆరాధకులుగా మనం కూడా శాంత స్వరూపిణులమై, నిత్య సంతోషిణులుగా ఉండాలి. అమ్మవారికి 'నిరాధారే' అన్న నామం కూడా ఉంది. ఎవరిపైనా ఆధారపడకుండా ఆత్మస్థైర్యాన్ని అలవరచుకోవాలన్నది దీనర్థం.

విశాల భావాలకు నెలవైనప్పుడే...

ఆ అమ్మవారిని 'విశాలాక్షి' అనీ వర్ణిస్తాం. ఆమె విశాలమైన నయనాలు మనో వికాసానికీ విశాల భావాలకూ ప్రతీక. రోజువారీ వ్యవహారాల్లో మహిళలకు ఉండాల్సిన గొప్ప గుణం విశాల దృక్పథం. సంకుచితంగా ఆలోచిస్తే పురోగమించలేం. ఆ దేవిని 'మేధావిని, సర్వజ్ఞే' అనీ కీర్తిస్తాం. మగువకు మేధస్సు ఎంత అవసరమో స్త్రీ సర్వజ్ఞురాలు కావడం ఎంత ప్రధానమో ఆ చదువులమ్మ చెప్పకనే చెప్పింది. ప్రతిభ, శ్రద్ధ, ధారణ, స్ఫురణ... ఆ పలుకుల తల్లి ప్రధాన శక్తులు. యువతులు ఏ విభాగంలో రాణించాలన్నా అవి ముఖ్య లక్షణాలు అని నిరూపించింది. అలాగే ఆ దేవికి 'భాషా లక్ష్మి' అని కూడా పేరు. విద్యారంగంలో ముందుకెళ్లాలంటే భాషాజ్ఞానం అత్యవసరమే కదా.

కళాకాంతులు!

మన జీవితాల్ని కళలు ఎలా సుసంపన్నం చేస్తాయో చెబుతుంది ఆ లలితాదేవి చేతిలోని వీణ. చదువులు, ఉద్యోగాలు, ఇంటిపనులతో ఒత్తిడికి గురయ్యే మనకు లలిత కళలు ఉత్తేజాన్నీ ఉల్లాసాన్నీ అందిస్తాయి. బాల్యం నుంచే ఏదో ఒక కళను అభ్యసిస్తే భవిష్యత్తులో అది మానసిక ఆలంబన అవుతుంది. 'నదీమతల్లి' గానూ పూజిస్తాం. స్తబ్దతకు తావివ్వకుండా జీవితాన్ని చైతన్య స్రవంతిలా మార్చుకోవాలని తరంగిణి రూపంలో సరస్వతి సందేశమిస్తోంది. అందుకే ఈ వసంత పంచమిరోజున ఆ దేవిని స్మరించి... ఆ తల్లి తత్వాన్ని మన జీవితాలకు అన్వయించుకుందాం!

– చైతన్య

(నేడు వసంత పంచమి)

రూన్సీ

చేతినిండా డబ్బు.. విదేశాల్లో విలాసవంతమైన జీవితం.. ఇవేమీ తృప్తినివ్వలేదు.. 'మనం తినేదీ పిల్లలకు పెడుతున్నదీ విషం' అన్న ఆవేదన ఆమెను నిద్రపోనివ్వలేదు. అంతే... విదేశాల నుంచి విమానం దిగారు. 'సాగు చేయడం నీ వల్ల కాదు' అని భయపెట్టినచోటే.. ఎకరాకు రూ.లక్షల ఆదాయం గడిస్తూ... ఔరా అనిపిస్తున్నారు... గొంది ఝాన్సీ లక్ష్మి. తన ప్రయాణాన్ని పంచుకున్నారిలా!

సాగు కోసం స్వదేశం వచ్చా!

పుట్టి పెరిగిందంతా తిరుపతిలోనే. నాన్నకు వ్యవసాయమంటే ఇష్టం. అమ్మ చిన్నప్పటి నుంచీ ఆరోగ్యానికి ప్రాధాన్యమిచ్చేది. 2008లో పెళ్లయ్యాక అమెరికా వెళ్లాం. పదేళ్లు అక్కడే ఉన్నాం. కానీ నా మనసు ఎప్పుడూ పల్లెటూరి చుట్టూనే తిరిగేది. నా ఇద్దరు పిల్లలు క్రీడాకారులు. వాళ్లకి మంచి ఆహారం ఇవ్వలేకపోతున్నా అన్న బాధ ఉండేది. ఆ సమయంలోనే రాజీవ్ దీక్షిత్, ప్రకృతి వ్యవసాయ నిపుణులు విజయరామ్ మాటలు నా ఆలోచనలకి ఓ రూపాన్నిచ్చాయి. అల్యూమినియం పాత్రలు, రసాయన ఎరువుల వెనకున్న నిజాలు తెలుసుకున్నాక... ప్రకృతి వ్యవసాయం చేయాలనుకున్నా.

మూడెకరాల పొలంలో...

అమెరికాలో ఉన్నప్పుడే మట్టి పాత్రలు తెప్పించుకుని వంట చేయడం ప్రారంభించాను. మన ఆరోగ్యం మన వంటింట్లోనే, మన మట్టిలోనే ఉందని అర్థమైంది. 2018లో ఇండియాకు తిరిగొచ్చేశాం. వ్యవసాయం చేయాలన్న కోరిక ఉంది కానీ, భూమి దొరకడమే కష్టమైంది. ఎంతో తిరిగితే చివరికి వికారాబాద్ జిల్లా తాండూరు దగ్గర మూడెకరాలు దొరికింది. పొలం పనులకు ఎవరూ వచ్చేవారు కాదు. కొత్త ప్రదేశంలో ఒక మహిళ వ్యవసాయానికి దిగితే సమస్యలు ఎలా ఉంటాయో అర్థమైంది. మానసికంగా ఎంతో ఆవేదనకు గురయ్యా. అలాగని వెనకడుగేయలేదు. డ్రాగన్ ఫ్రూట్ వేస్తానంటే హార్టీకల్చర్ అధికారులు... 'ఇక్కడ పండదు' వద్దన్నారు. కానీ నాకు చూద్దామనిపించింది. రెండున్నర ఎకరాల్లో 'హైడెన్సిటీ' పద్ధతిలో సాగు మొదలుపెట్టాను. ఎత్తు మడులు కట్టి, దగ్గర దగ్గరగా దాదాపు 6,344 మొక్కలు నాటాను. మొక్కల మధ్యలో మెంతి, కొత్తిమీర... వంటి అంతర పంటలూ వేశా. ఎరువుల్లేకుండా పంట ఎలా వస్తుందని చాలామంది అడిగారు. సమాధానంగా 35 గిర్ జాతి ఆవుల్ని కొన్నా... జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసి ఎరువుగా వేస్తున్నా. తెగుళ్లకి పురుగు మందులు వాడకుండా వెన్న తీసిన మజ్జిగను 15-20 రోజులు పులియబెట్టి, ఇంగువ కలిపి మొక్కలకి స్ప్రే చేస్తాను. దీనివల్ల మొక్క బలంగా ఎదుగుతుంది.

శ్రమను నమ్ముకున్నా..

రసాయన ఎరువులు వేసే రైతులకు ఎకరానికి 17 టన్నుల వరకు దిగుబడి వస్తే నాకు మూడున్నర టన్నులే వచ్చింది. అయినా బాధపడలేదు. గ్రామస్థులకు సేంద్రియ పంటమీద సరైన అవగాహనలేక మొదట్లో నా దగ్గర కొనేవారు కాదు. దాంతో తాండూరు దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో 500 కిలోలు ఉచితంగా పంచాను. క్రమంగా సేంద్రియ ఉత్పత్తులపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ప్రస్తుతం మార్కెట్ రేటుకంటే ఎక్కువకు విక్రయిస్తున్నా నాణ్యత ఉండటంవల్ల కొంటున్నారు. దీంతోపాటు రోజూ 65-70 లీటర్ల స్వచ్ఛమైన దేశీ ఆవు నెయ్యినీ విక్రయిస్తున్నాను. నెలకు రూ.7 లక్షలకు పైగా ఆదాయం వస్తుంది. మొదట్లో కూలీలు దొరక్క చాలా ఇబ్బందిపడ్డా. ఆవుపాలు పితకడం, పెరుగు చిలికి నెయ్యి తీయడం వరకు అన్నీ నేనే చేసేదాన్ని. పేడ తీసి జీవామృతం కలిపేదాన్ని.. ఆ తర్వాత మెషీన్ తెచ్చుకున్నా. ప్రస్తుతం తెలంగాణ గోశాల సేవాసమితికి జాయింట్ సెక్రటరీగా పని చేస్తున్నా. నాలాంటి ఆలోచనలున్న రైతులను కలుపుకొంటున్నా.. నాలాగా మరో పదిమంది రైతులు గో ఆధారిత వ్యవసాయం వైపు రావాలనేదే నా ఆశయం...

– వేల్పూరి వీర గంగాధర శర్మ, తిరుపతి

పాలు పడ్డాయి కానీ...

నాకు డెలివరీ అయ్యి వారం అవుతోంది. పాలు పడ్డాయి కానీ... చాలా తక్కువగా వస్తున్నాయి. దీంతో బాబుకి పౌడర్ పాలు సూచించారు డాక్టర్. పోతపాలు పట్టడం నాకేమో ఇష్టం లేదు. పాల ఉత్పత్తి పెరగాలంటే ఏం చేయాలి? మందులేమైనా వాడాలా? – ఓ సోదరి

పాలు ఉత్పత్తి అవ్వడానికి కొందరికి వారం నుంచి పదిహేను రోజులవరకూ పట్టొచ్చు. ప్రసవం అవ్వడం ఆలస్యం తల్లి శరీరంలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయి. వాటితోపాటే పాలను ఉత్పత్తి చేసే హార్మోన్లూ విడుదలవుతాయి. దీన్ని సరిగ్గా నిర్వహించేలా చేసేది మాత్రం తల్లీ బిడ్డల ప్రేరణే. అంటే ఇప్పుడు బిడ్డకి పాలు సరిపోవట్లేదని పోతపాలు పడుతున్నా... ముందు పాపాయికి చనుమొనని అందించాలి. ఇది తల్లికి పాలు ఉత్పత్తి అవ్వడానికి సాయపడుతుంది. దీన్ని 'బేబీ బ్రెస్ట్ బ్రెయిన్ రిఫ్లెక్స్' అంటారు. ఇలా ప్రతిసారి చేస్తే పాలు ఉత్పత్తి అవ్వడమే కాదు... నిరంతరం కొనసాగడంలోనూ సాయపడుతుంది. ఇంకా పాలు పడట్లేదు అని ఒత్తిడి తీసుకుంటే అది ఈ ప్రక్రియ మీద ప్రభావం చూపుతుంది. కాబట్టి, పాపాయిని పట్టుకునే, తాగించే విధానాలతోపాటు ఈ మధ్యలో ఒత్తిడికి గురవ్వకుండా చూసుకోవడమూ ముఖ్యమే. అలాగే ప్రసవం తరవాత తల్లికి పాలు, బ్రెడ్ లాంటివి ఇస్తుంటారు. కానీ ప్రొటీన్‌తోపాటు పోషకాహారం, తగినన్ని నీళ్లు తీసుకోవడం కూడా తప్పనిసరి. అప్పుడే పాలు బాగా పడతాయి. ముఖ్యంగా వెల్లుల్లి, ఆకుకూరలు, మునక్కాయ వంటివాటికి ఆహారంలో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి చూడండి. ఇవన్నీ తీసుకున్నా సమస్య ఉందంటే... వైద్యులను కలవండి. కొన్నిరకాల మందులు ఇస్తారు. చాలావరకూ పాలు పడకపోవడం, సరిపోకపోవడం అనేది అరుదు. మన ఒత్తిడే దీని మీద ప్రభావం చూపుతుంది. సరిగా విశ్రాంతి తీసుకుంటూ ఒత్తిడికి దూరంగా ఉండండి. తప్పక సానుకూల ప్రభావం ఉంటుంది.

డియర్ వసుంధర

డా. చీపురుపల్లి వసుంధర
గైనకాలజిస్ట్

నిజంగా ర్యాషేనా?

ఈ కాలంలో వాతావరణంలో తేమ తగ్గడంవల్ల చర్మం పొడిబారినట్లుగా ఉంటుంది. ఇంకా ఎర్రబడటం, పొలుసుల్లా రాలడం, బిగుతుగానూ అవుతుంటుంది. అయితే ఇది తాత్కాలికమే. తగిన తేమను అందించినా, వాతావరణంలో మార్పు మొదలైనా ఇవన్నీ తగ్గుతాయి. కానీ జెంటిల్ ఫేస్‌వాష్, మాయిశ్చరైజర్‌ను తరచూ వాడటం వంటివి చేస్తుండాలి. ఇంత చేసినా తగ్గకపోతే... ఎగ్జిమా అయ్యుండొచ్చు. స్కిన్ బారియర్ సరిగా పనిచేయకపోతే ఇది వస్తుంది. దీనిలోనూ దురద, ఇన్‌ఫ్లమేషన్ వంటివి ఉంటాయి. మిగతా కాలాలతో పోలిస్తే చలికాలం ఎక్కువగా కనిపిస్తుంది. దీనిలోనూ చర్మం ఎర్రబడటం, దురద, పొలుసుల్లా రావడం కనిపిస్తాయి. వాటిని గీకితే మందమైన ప్యాచ్‌ల్లానూ మారతాయి. ముఖ్యంగా అలర్జీలు, ఆస్తమా వంటివి వచ్చేవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి, దద్దుర్లు, ఎరుపుదనం వంటి వాటిని తేలిగ్గా తీసుకోకూడదు. మొదట... ఎక్కువ వేడినీటితో స్నానం చేయకపోవడం, త్వరగా ముగించడం, మాయిశ్చరైజర్ రాయడం, హ్యూమిడిఫయర్లు వాడటం... వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వారం, రెండు వారాల్లో పరిస్థితి అదుపులోకి వస్తుంది. అయినా రాకపోతే ఎగ్జిమా అయ్యుండొచ్చు. అప్పుడు దీనికి తగిన చికిత్స తీసుకోవడం తప్పనిసరి.

బంగారం - వెండి

22న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,54,750	1,41,850	3,40,000
విజయవాడ	1,49,380	1,41,450	3,10,000
ప్రొద్దుటూరు	1,55,800	1,43,340	3,15,000
రాజమహేంద్రవరం	1,54,310	1,41,450	3,40,000
విశాఖపట్నం	1,54,310	1,41,450	3,13,000
తమిళనాడు	-----	1,42,000	3,40,000

3-3-3 బ్రషింగ్ తెలుసా..!

ఫ్యాషన్ నుంచి ఆరోగ్యం వరకూ ప్రతిదాంట్లోనూ వెల్‌నెస్ ట్రెండ్లు అనుసరిస్తుంటారు కొరియన్లు. వాటిల్లో ఒకటే ఈ బ్రషింగ్ ట్రెండ్. నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి 3-3-3 పద్ధతిని అనుసరిస్తారట. రోజుకి మూడుసార్లు... అంటే మూడు పూటలా తిన్న తరవాత మూడు నిమిషాలు బ్రష్ చేసుకుంటారు. దీనివల్లే అక్కడ చేసిన ఓ సర్వేలో నోటి అనారోగ్యాలు తగ్గినట్లు తేలింది. ముఖ్యంగా నిద్రకి ముందు పళ్లు తోముకోవడంవల్ల చిగుళ్ల ఇన్‌ఫెక్షన్, వాపు... వంటివి అదుపులోకి వచ్చాయట. మూడుసార్లు బ్రష్ చేయడంవల్ల పంటిపై ఉండే ఎనామిల్ పోతుందనే భయం అవసరం లేదంటున్నారు నిపుణులు. ఆహారం అవశేషాలు పళ్ల మధ్యలో ఇరుక్కుని బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతో పంటినొప్పి, నోటి అల్సర్లు వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి, ఈ పద్ధతివల్ల నోటి ఆరోగ్యం మెరుగవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఆరుగురి బైండోవర్.. **చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే:** చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ అశోక్ గురువారం తెలిపారు. ఈ దాడుల్లో లింగపాలెం మండలానికి చెందిన ఐదుగురు, చింతలపూడి మండలానికి చెందిన ఒక మహిళను ఆయా మండలాల తహసీల్దార్ల ఎదుట హాజరుపరచగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి

జంగారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న బ్యూలా

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: చిన్ననాటి నుంచే పౌష్టికాహారంపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లులపై ఉందని ఐసీడీఎస్ సీడీపీవో బ్యూలా అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో 'ఆడపిల్లను రక్షిద్దాం-ఆడపిల్లను చదివిద్దాం' కార్యక్రమంలో భాగంగా గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాన్ని తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వెలుగు ఏపీఎం రామారావు మాట్లాడారు.

శ్మశానవాటికలకు భూముల అప్పగింత

తూటికుంటలో సరిహద్దులు చూపుతున్న తహసీల్దారు, సిబ్బంది

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం రెడ్డిగూడెం శివారు ములకలగూడెం, పల్లపూరు, తూటికుంట, తెల్లవరం గ్రామాల పునరావాస కాలనీలకు శ్మశానవాటికల కోసం సేకరించిన భూమిని రెవెన్యూ అధికారులు గురువారం అప్పగించారు. పల్లపూరుకు 1.25, తూటికుంటకు 4, తెల్లవరానికి 1.96, ములకలగూడేనికి 1.50 ఎకరాల భూమిని అప్పగించినట్లు తహసీల్దారు పీవీ చలపతిరావు తెలిపారు. వాటిల్లో అవసరమైన సదుపాయాల కల్పన, నిర్మాణాలు చేపట్టేందుకు భూమి సరిహద్దులను ఏపీఈడబ్ల్యూఐడీసీ డీఈ ఎ.కోటేశ్వరరావుకు చూపించారు.

ఉత్సవ సమావేశం వాయిదా

పోలవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై ఈ నెల 24న పట్టిసీమ ఆలయంలో జరగాల్సిన రెండో సమావేశం వచ్చే నెల 3వ తేదీకి వాయిదా వేసినట్లు తహసీల్దార్ సాయి రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అవసరం మేరకే యూరియా వినియోగించండి

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు, రైతులు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: యూరియాను అవసరం మేరకే వినియోగించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ హబీబ్‌బాషా తెలిపారు. చింతలపూడి మండలం ప్రగడవరం, పొనుకుమాడు, శంఖుచక్రపురం గ్రామాల్లో మొక్కజొన్న పంటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

కామవరపుకోట, న్యూస్‌టుడే: రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్‌బాషా తెలిపారు. గుంటుపల్లిలో మొక్కజొన్న, వరి పంటలు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు.

కాలమానిని ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఏపీ ఎన్జీవో జిల్లా కాలమానినితోపాటు జంగారెడ్డిగూడెం తాలూకా యూనిట్ కాలమానినితో కూడిన గోడ పత్రాన్ని ఆర్డీవో ఎంవీ రమణ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

పశువులకు వైద్య పరీక్షలు తప్పనిసరి

పోలవరం, న్యూస్‌టుడే: పశువులు ఏ మాత్రం అనారోగ్యంగా కనిపించినా వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని పశుసంవర్ధకశాఖ పోలవరం ఏడీ రమణయ్య అన్నారు. మండలంలోని గూటాల, చేగొండపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన పశువైద్య శిబిరాల్లో పాల్గొని అవగాహన మాట్లాడారు.

పైపులైన్లకు మరమ్మతులు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: 'కుళాయినీరు కంపుకొడుతుంది' అనే శీర్షికతో గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నాగిరెడ్డిగూడెంలో పైపులైన్లు మరమ్మతులు చేసి తాగునీటి సమస్య పరిష్కరించినట్లు నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు తెలిపారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం.. ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవం సందర్భంగా ద్వారకాతిరుమలలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు మొగతడకల ఓం ప్రకాశ్ చౌదరి తెలిపారు. స్థానిక వి.కన్వెన్షన్ హాల్లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అధ్యక్షతన జీఎస్ఎల్ ఆసుపత్రి సౌజన్యంతో 30మంది ప్రముఖ వైద్యులతో ఈ శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జంగారెడ్డిగూడెం బ్రాంచ్ (02733)
మెయిన్ రోడ్డు, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (5) మరియు (6) ప్రకారం జారీ చేయడమైనది.

ఋణగ్రహీత : M/s VALEEMA BIOMASS BREQUETT INDUSTRIES, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీమతి షేక్ షకీలా, భర్త : షేక్ గాలిబ్, డి నెం. 6-22, అయ్యనగూడెం, జంగారెడ్డిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా (ఆం.ప్ర)-534312. హామీదారు : శ్రీమతి షేక్ షకీలా, భర్త : షేక్ గాలిబ్, డి నెం. 6-22, అయ్యనగూడెం, జంగారెడ్డిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా (ఆం.ప్ర)-534312. మరియొక చిరునామా : శ్రీమతి షేక్ షకీలా, భర్త : షేక్ గాలిబ్, డి నెం. 2-11, వాటర్ ట్యాంక్ రోడ్డు, వేదాంతపురం, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534312.

సార్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగారెడ్డిగూడెం బ్రాంచ్ (02733), జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447 యొక్క అధీకృత అధికారి తేది.07-08-2025 న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.07.08.2025 నాటికి క్యాష్ క్రెడిట్ లోన్ సిసి అకౌంట్ నెం.42820802410 కొరకు రూ.51,07,932/- (అక్షరాల యాభై ఒక్క లక్షల ఏడు వేల తొమ్మిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) మరియు టెర్మ్ లోన్ అకౌంట్ నెం.42655531536 కొరకు రూ.40,96,769/- (అక్షరాల నలభై లక్షల తొంభై ఆరు వేల ఏడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) కలిపి మొత్తం బకాయి రూ.92,04,701/- (అక్షరాల తొంభై రెండు లక్షల నాలుగు వేల ఏడు వందల ఒక రూపాయి మాత్రమే) + భవిష్య వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులులతో కలిపి (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైనా చెల్లింపులు ఉన్నచో తీసివేసి) 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.14.10.2025 న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.20.10.2025 న సాక్షి తెలుగు దినపత్రిక & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

చరాస్తుల వివరములు:

HYPOTHECATION OF PLANT AND MACHINERY STOCKS AND ALL RECEIVBLES ETCET-ERA.

1). Biomass Briquetting Press Jumbo 90 with accessories, 2). Dryer, 3). LTIIIP5W, Load 110 Hp Service connection from APEPDCL.

తేది : 07.01.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : జంగారెడ్డిగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

మే 8, 9 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు, క్వాంటం టెక్నాలజీ, సమగ్ర సాంకేతికతల్లో తాజా పురోగతులు అనే అంశంపై ఈ ఏడాది మే 8, 9 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు తెలిపారు. ఈ సదస్సు అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మేరకు గురువారం గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సదస్సుకు పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, విద్యార్థుల పత్రాల సమర్పణకు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. పత్రాలను ఏప్రిల్ 5లోగా సమర్పించాలని, పూర్తి వివరాలకు కళాశాల వెబ్‌సైట్‌ను చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.సి.నాగభాస్కర్, సీఈవో తేజసాయి, డైరెక్టర్ జి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

గజ వాహనంపై నరసింహుడి దర్శనం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: మాఘ మాస రథ సప్తమి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన గురువారం ఆగిరిపల్లి శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం రజక సంఘం ఆధ్వర్యంలో స్వామికి శాంతి కల్యాణం, రాత్రికి నిత్యకల్యాణ మహోత్సవానికి మడుపల్లి లక్ష్మీనరసింహమూర్తి, మానేపల్లి జగదీశ్వరరావు, తవ్వా మురళీధర్, జూలూరు చంద్రమౌళీశ్వర రావు, కల్లూరు ముక్తేశ్వరరావులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆలయ ఈవో సీహెచ్ సాయి కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థిని

ఆర్జేడీ నుంచి అవార్డు తీసుకుంటున్న సుగుణ కుమారి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: స్పెల్ బీ జోనల్ రౌండ్ పోటీలు గురువారం కాకినాడలో జరిగాయి. నూజివీడు బాలికోన్నత పాఠశాలలో ప్లస్ టూ చదువుతున్న జూట్రు సుగుణకుమారి జోన్ పరిధిలో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయిని అనూరాధ తెలిపారు. ఆర్జేడీ నాగమణి ఈ విద్యార్థినికి ధ్రువ పత్రం, బహుమతి అందించినట్లు పేర్కొన్నారు.

దొరకని బాలుడి ఆచూకీ

● మూడో రోజూ కొనసాగిన గాలింపు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: శ్రీహరిపురం బీసీ కాలనీలో ఆడుకుంటూ అదృశ్యమైన రెండున్నరేళ్ల ఆకేటి మోక్షిత్ ఆచూకీ మూడో రోజు గురువారం సైతం దొరకలేదు. కైకలూరు అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది, పోలీసులు గాలింపు కొనసాగించారు. క్యాంప్‌బెల్ కాలువలో గుర్రపు డెక్క, మేటలు వేయడం వల్ల గాలింపు పూర్తి స్థాయిలో జరగడం లేదు. గట్ల వెంబడి చూసుకుంటూ వెళ్తున్నారు. అల్లూరు వరకు పరిశీలించారు. మరో కోణంలో ఎవరైనా అపహరించారనే అనుమానంతో ఎస్సై వీరభద్రరావు ఆధ్వర్యంలో సిబ్బంది గుడివాడ, ముదినేపల్లి ఆర్టీసీ బస్సు స్టాండ్లలోని సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నారు. పిల్లాడి ఆచూకీ దొరకక పోవడంతో తల్లి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: అల్లూరుకు చెందిన బోయిన దుర్గా రోహిత్ కుమార్(24) ఇంటిలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు యత్నించి, విజయవాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గా రోహిత్ కుమార్ స్థానిక సెంటరులో మెకానిక్ షెడ్డు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఏడాది క్రితం గ్రామానికి చెందిన యువతినే ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. షెడ్డు సమీపంలోనే అద్దె ఇంటిలో కాపురం పెట్టారు. ఈ నెల 16న రాత్రి ఇంటికి వచ్చి చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించారు. భార్య కేకలతో చుట్టు పక్కలవారు వచ్చి రోహిత్‌ను గుడివాడ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడ నుంచి విజయవాడకు తరలించారు. చికిత్స పొందుతూ అక్కడ గురువారం మృతి చెందారు. మృతుడు తండ్రి చంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ పెద్దిరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలను సేకరిస్తున్నారు.

దొంగల అరెస్టు.. మండవల్లి, న్యూస్‌టుడే: పసలపూడికి చెందిన గన్నమనేని సుధాకర్ తన చెరువు వద్ద పెంచుకుంటున్న 12 కోడి పుంజులను కొన్ని రోజుల కిందట రాత్రి సమయంలో దొంగల ఎత్తుకుపోయారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై రామచంద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం కొందరు వ్యక్తులు మండవల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో కోడి పుంజులు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్సై వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలకు చెందిన ఎం.ఏసుబాబు, వీరులపాడు మండలం గోసరాజుపల్లి గ్రామస్థుడు జి.విష్ణులుగా గుర్తించి కోడి పుంజులను దొంగతనానికి పాల్పడింది వీరేనని నిర్ధారించారు. వీరి నుంచి 8 పుంజులను స్వాధీనం చేసుకుని.. కేసు నమోదు చేసి కైకలూరు న్యాయ స్థానంలో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

ఆక్రమణదారుల చెరలో వెంకన్న చెరువు

నీరు ఉండగానే ట్రాక్టరుతో దున్నుతూ..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: గ్రామీణ జీవనాధారమైన చెరువు ఒకవైపు ఆక్రమణకు గురవుతుంటే.. కాపాడాల్సిన అధికార యంత్రాంగం మౌనం వహించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. నూజివీడు మండలం మీర్జాపురంలోని వెంకన్న చెరువు ఆక్రమణదారుల చెరలో పడి కనుమరుగవుతోంది. జలవనరులు, పంచాయతీ, సాగు నీటి సంఘం సభ్యులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో 270 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ చెరువు విస్తీర్ణం 145 ఎకరాలకు తగ్గిపోయింది. గతంలో చెరువు చుట్టూ ట్రెంచ్ వేసి విడగొట్టినా అప్పటి అధికారులు మారిపోవడంతో ప్రస్తుతం ఉన్న అధికారులను ఆక్రమణదారులు మస్కా కొట్టిస్తున్నారు. ట్రెంచ్‌ను తమ భూముల ఖాతాలో కలిపేసుకున్నారు. వీఆర్వోలు ఇతోధికంగా వీరికి తోడ్పాటు అందిస్తున్నారు. గత ఏడాది కురిసిన వర్షాలకు చెరువులో నీరు పుష్కలంగా ఉంది. దీంతో రైతులు చెరువు అంతర్భాగంలో ట్రాక్టరుతో దుక్కులు దున్ని పంటల సాగుకు సమాయత్తమవుతున్నారు. గతంలో ఈ చెరువును రిజర్వాయరుగా మార్చాలని ఆయకట్టు రైతులు గత ప్రభుత్వాలకు అనేక విజ్ఞప్తులు చేశారు. ఈ చెరువులో నీరు ఉంటే 20 గ్రామాలకు భూగర్భ జలాలు పెంపొందుతాయి. అయినప్పటికి ఏ ప్రభుత్వమూ నిధులు మంజూరు చేయకపోవడంతో అడుగు ముందుకు పడలేదు. ఆక్రమణలపై ఫిర్యాదులు లేవన్న సాకుతో అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఇటీవల పొరుగు గ్రామాల రైతులు మంత్రి కొలుసు పార్థసారథిని కలిసి ఈ చెరువును రిజర్వాయరుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఆయన సానుకూలంగా స్పందించారు.

చర్యలు తీసుకుంటాం..

ఆక్రమణలు ఉంటే తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. భూమి ఎన్ని ఎకరాలో ఉందో మా వద్ద రికార్డుల్లో లేదు. కేవలం చెరువు బండ్, లోతట్టు వివరాలు మాత్రమే ఉన్నాయి.

- సలీమ్, జలవనరుల శాఖ ఏఈ

సాయిబాబాకు విశేష పూజలు

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం సాయి బాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు దీపక్ పాండ్యే బాబాను వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అభిషేకాలు, హారతులు, అర్చనలు, పూజలు నిర్వహించారు. దీప ధూప నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు, అభిషేకాలు చేశారు. ఛైర్మన్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

నేడు స్నేహశీలి ఎంవీఎల్ పుస్తకావిష్కరణ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పాతపేట సూరి సీతారామ మందిరంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు స్నేహశీలి, ముత్యాలముగ్గు సినిమా కథ రచయిత మద్దాలి వెంకట లక్ష్మీనర్సింహారావు(ఎంవీఎల్) పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు ఎస్‌టీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. విశ్రాంత అధ్యాపకుడు, కవి అత్తిలి వెంకటరమణ ఈ పుస్తకం రచించినట్లు చెప్పారు. ఎంవీఎల్ శిష్యులు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

నేడు సామూహిక అక్షరాభ్యాసాలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సరస్వతీ దేవాలయంలో శుక్రవారం అమ్మవారి జన్మదినం పురస్కరించుకుని వసంత పంచమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేకువజామున 3.30 గంటల నుంచి అభిషేకం, విశేష అలంకరణ, 7 గంటలకు సామూహిక అక్షరాభ్యాసాలు, 9 గంటలకు లక్ష్మీ గణపతి హోమం, జ్ఞాన సరస్వతి హోమం, 11.30 నుంచి అన్నదానం, సాయంత్రం 6 గంటలకు రథోత్సవం నిర్వహిస్తారన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

రైతుల శ్రేయస్సుకు పాటుపడాలి

మూలలంక (కలిదిండి), న్యూస్‌టుడే: సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు రైతుల శ్రేయస్సుకు పాటుపడాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. మూలలంక సొసైటీ కమిటీ అధ్యక్షుడిగా మామిడిశెట్టి సత్య నరసింహ నారాయణ, సభ్యులు మజ్జి తాతారావు, మల్లుల సతీశ్ గురువారం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. దీనిలో పాల్గొన్న ఎమ్మెల్యే రైతులనుద్దేశించి ప్రసంగించారు. తెదేపా మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు, కూటమి నేతలు వల్లభనేని నాని, బండి లక్ష్మీ తులసీరావు, సారిక వెంకటేశ్వరరావు, అంద్రాజు శ్రీనివాసరావు, ముద్దం భోగేశ్వరరావు పాల్గొన్నారు.

సాంకేతిక సమస్యలు పరిష్కరించండి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 2018, 2019 సంవత్సరాల డీఏ, డీఆర్ బకాయిలు చెల్లింపులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొక్కెరగడ్డ సత్యం ఉన్నతాధికారులను కోరారు. సంక్రాంతికి మంజూరైన డీఏ బకాయిలు ఇప్పటికీ అనేక మందికి అందని పరిస్థితి ఉందన్నారు. కొందరికి 6 విడతలు, మరి కొందరికి 3, ఇంకొందరికి రెండు లేదా ఒక విడత విడుదల చేయడం సరికాదన్నారు. సాంకేతిక కారణాల వల్ల డీడీవోలు అందించినా ట్రెజరీలో కొంత మంది బిల్లులను తిరస్కరించారన్నారు. మరి కొందరు బిల్లులు అందించడంలో జాప్యం కారణంగా బిల్లులు రాలేదని పేర్కొన్నారు. బకాయిల చెల్లింపులో అసమానతలు, సాంకేతిక ఇబ్బందులు తొలగించి రావాల్సిన బకాయిలు అందరికి విడుదల చేయాలన్నారు. సీఎఫ్ఎంఎస్ పోర్టల్లో బిల్లులను తిరిగి సమర్పించడానికి అవకాశం కల్పించాలన్నారు.

'పథకాన్ని నీరస పరచొద్దు'

కలిదిండి, న్యూస్‌టుడే : పేదలకు పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నీరస పరచొద్దని సీపీఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి శేషపు మహంకాళిరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై మూలలంక, భాస్కరరావుపేటలో గురువారం కార్మికులు నిరసన వ్యక్తం చేసి, కరపత్రాలు పంపిణీ చేశారు. వీరవల్లి భాస్కరరావు, డీవీ సత్యనారాయణ, బి.రామనాగేంద్రరావు, జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలల మానసిక ఆరోగ్యమే లక్ష్యం

అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కిశోర బాలల మానసిక ఆరోగ్యం మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ పరిధిలోని నివాస పాఠశాలల స్టాఫ్ నర్సుల కోసం రాష్ట్ర స్థాయి గేట్ కీపర్ శిక్షణకు శ్రీకారం చుట్టినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకుడు డా.అనిల్ కుమార్, సామాజిక సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి కె.సునీల్ రాజ్‌కుమార్ తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, సామాజిక సంక్షేమ శాఖలు సంయుక్తంగా, యునిసెఫ్, టెలీ-మానస్, ఎయిమ్స్ మంగళగిరి, తదితర భాగస్వామ్య సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కార్యశాలను తోటపల్లిలోని హీల్ పాఠశాలలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ శిక్షణ సామాజిక సంక్షేమ, నివాస సంస్థల్లో ఉన్న కిశోర చిన్నారులకు సమయోచిత మానసిక ఆరోగ్య సహాయాన్ని అందించేందుకు కీలక అడుగుగా నిలుస్తుందని తెలిపారు.

టోల్‌ఫ్రీ నంబర్ 14416పై అవగాహన

కిశోర బాలల ఆత్మహత్యల నివారణ, విద్యార్థుల మానసిక సమస్యలు, ఒత్తిడి నిర్వహణ, ప్రమాదకర, రక్షణాత్మక అంశాలు, రిఫరల్ విధానాలు, ప్రయోగిత నైపుణ్యాలు, లక్షణాలు గుర్తించాలని అనిల్‌కుమార్ అన్నారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీ 14416 సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యశాల ద్వారా 'లక్షణాలను గుర్తించండి.. ఒక ప్రాణాన్ని కాపాడండి' అనే సందేశాన్ని ఆచరణలోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి డా.సలీమా బాటియా, ఎస్‌సీడీ ఉప సంచాలకులు శ్యామల, మానసిక ఆరోగ్యం రాష్ట్ర నోడల్ అధికారి డా.నర్సింగరావు, మంగళగిరి ఎయిమ్స్ సైకియాట్రిక్ విభాగాధిపతి డా.విజయ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

మీలో షైనింగ్.. రైజింగ్ స్టార్‌లు ఎంతమంది ..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల్లో షైనింగ్, రైజింగ్ స్టార్‌లు ఎంత మంది ఉన్నారని నూజివీడు ఎంఈవో-1 మండా దేవ వరప్రసాదరావు విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రశ్నించారు. గురువారం నూజివీడు మండలంలోని అన్నవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పబ్లిక్ పరీక్షలకు తక్కువ సమయం ఉన్న దృష్ట్యా విద్యార్థులు నిరంతరం కష్ట పడాలన్నారు. రైజింగ్ స్టార్స్ షైనింగ్ స్టార్స్‌గాను, షైనింగ్ స్టార్స్ సూపర్ షైనింగ్ స్టార్స్‌గా మారాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయ కుమారి, పీఈటీ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెదపాలపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్తు సహకారంతో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ స్ఫూర్తి స్టడీ మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత డీవైఈవో జి.వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. సర్పంచి గంటా రాకేశ్, హెచ్ఎం ఎన్ఎల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామానికి మంచి పేరు తీసుకురండి..

కైకలూరు, న్యూస్‌టుడే: ఉన్నత విద్య అభ్యసించి సమాజం గర్వించే స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, జన్మనిచ్చిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు విద్యార్థులకు సూచించారు. జిల్లా పరిషత్తు యంత్రాంగం తయారు చేసిన స్ఫూర్తి పుస్తకాలను గురువారం మండలంలోని దొడ్డిపట్ల జడ్పీ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. అంతకు ముందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉప సర్పంచి నాగబోయిన సురేశ్, హెచ్ఎం సమత, విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ మల్లీశ్వరి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి నెబ్యులైజర్ల వితరణ.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దాతల సాయం అభినందనీయమని ప్రభుత్వ వైద్యాధికారి డా.జె.జగన్మోహనరావు తెలిపారు. ఆగిరిపల్లి పీహెచ్‌సీకి నెబ్యులైజర్ల కొరత ఉంది. అవి అందుబాటులో లేక రోగులు అవస్థలు పడుతున్నారు. దాంతో ఆగిరిపల్లికి చెందిన భాగ్యలక్ష్మీ ఇండేన్ గ్యాస్ యజమాని పాలడుగు వెంకట శ్రీనివాసరావు స్పందించి మూడు నెబ్యులైజర్లను గురువారం పీహెచ్‌సీకి అందజేశారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం.. ముసునూరు, న్యూస్‌టుడే: ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీడీవో ఏసుబాబు అన్నారు. గురువారం ముసునూరు మండలం వలసపల్లిలో కమ్యూనిటీ హెల్త్‌కేర్, అర్బన్ డెంటల్ స్క్వేర్, పీఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎంపీడీవో, తెదేపా మండల అధ్యక్షుడు గద్దె రఘు, సర్పంచి చలసాని దామోదరరావు, సురేంద్ర చేతుల మీదుగా ప్రారంభించారు. 150 మంది రోగులను వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. 20 మందికి కళ్లజోళ్లు అందించారు. నిర్వాహకురాలు రోజ్‌లీలా పాల్గొన్నారు.

(c) eenadu

ఆద్యంతం రసవత్తరం

గీతం, ఎంవీజీఆర్ జట్ల మధ్య పోరు

ఈనాడు స్పోర్ట్స్ లీగ్ నార్త్ ఆంధ్రా స్థాయి క్రికెట్ పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) విజేతలుగా నిలిచాయి. ముగింపు వేడుకల్లో తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్, జీజీయూ కులపతి కేవీవీ సత్యనారాయణరాజు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన

ఈ నెల 27 నుంచి 29 వరకు ఇక్కడే ఉండే అవకాశం

పిఠాపురం, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిఠాపురంలో పర్యటించనున్నట్లు పోలీసు వర్గాలకు సమాచారం అందింది. ఈ నెల 27 నుంచి 29 తన నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలుస్తోంది. మూడు రోజులపాటు సాగే పర్యటనలో భాగంగా స్థానిక ర.భ.శాఖ అతిథిగృహంలో జనవాణి నిర్వహణ, మూడు మండలాలు, రెండు పట్టణాల పరిధిలో అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీలు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఈ నెల 9, 10వ తేదీల్లో సంక్రాంతి సంబరాలకు హాజరైన పవన్‌కల్యాణ్ 15 రోజుల వ్యవధిలో మళ్లీ పర్యటనకు రావడంపై నాయకుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో ర.భ.శాఖ అతిథి గృహంలో సౌకర్యాల మెరుగుకు అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం రాత్రి మంగళగిరిలో జనసేన ఫైవ్‌మెన్ కమిటీ నాయకుల సమావేశం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రైవేటు బస్సుల్లో ప్రయాణం భయం.. భయం

తరచూ ప్రమాదాలు
ఫిట్‌నెస్ లోపాలు, డ్రైవర్ల తప్పిదాలతో ఘటనలు

గొల్లప్రోలులో ప్రయాణికులతో అదుపుతప్పి బోల్తాపడిన ట్రావెల్ బస్సు

గండేపల్లి, న్యూస్‌టుడే: ఇటీవల దక్షిణాది రాష్ట్రాల్లో బస్సు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. దూర ప్రాంతాల నుంచి పండగకి వచ్చి మళ్లీ తిరిగి వెళ్లే ప్రయాణికులతో ట్రావెల్ బస్సులు ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తున్నాయి. దూర ప్రాంతాలకు నడిచే బస్సులకు ఫిట్‌నెస్ లేకపోవడం, సాంకేతిక లోపాలున్నా పర్వాలేదులే అనే నిర్లిప్తత నిర్వాహకుల్లో కనిపిస్తోంది. ఫలితంగా ట్రావెల్ బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయి. గతంలో ప్రమాదాలు సంభవించినప్పటికి సంబంధిత శాఖ అధికారులు మొక్కుబడిగా కొద్ది రోజులు హడావుడి చేయడం. ఆ తరవాత దృష్టి సారించకపోవడంతో ఏటా ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

గడిచిన రెండు రోజుల్లో ఇలా

- ఆదివారం రాత్రి విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు జగ్గంపేట వంతెన పైకి వచ్చేసరికి ఇంజిన్ నుంచి పొగలు వచ్చాయి. డ్రైవర్ అప్రమత్తమై బస్సులో ఉన్న సుమారు 30మందిని కిందకి దింపడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.
- గండేపల్లి మండలం తాళ్లూరుకి చెందిన తలారి రవికుమార్ సోమవారం ప్రత్తిపాడులోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రత్తిపాడు సమీపంలో ట్రావెల్ బస్సు ఢీ కొట్టింది. అతను అక్కడికక్కడే మృతి చెందాడు.
- శ్రీకాకుళం నుంచి భీమవరం వైపునకు వెళ్తున్న ట్రావెల్ బస్సు గొల్లప్రోలు మండలం చేబ్రోలు వచ్చేసరికి డ్రైవర్ నిద్రమత్తు వలన అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో బస్సులోని సుమారు 10 మందికి గాయాలయ్యాయి. ఆ సమయానికి అందులో 24 మంది ఉన్నారు. వారు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.

ప్రయాణికులకు సూచనలివీ..

డ్రైవర్ మద్యం తాగి ఉన్నా, నిద్రమత్తుతో ఊగుతున్నట్లు అనిపిస్తే మొహమాటం లేకుండా నిలదీయాలి. అవసరమైతే డ్రైవర్ లైసెన్స్ ఉందా లేదా, సీనియరా కాదా అనేవి కూడా తెలుసుకోవాలి. కుటుంబసభ్యులతో మీరు ఎక్కడున్నది లైవ్ లొకేషన్‌ను షేర్ చేస్తూ ఉండాలి. బస్సులో అత్యవసర ద్వారాలు ఉన్నాయో లేవో తనిఖీ చేసి వాటిని ఎలా తెరవాలో ముందుగానే తెలుసుకోవాలి. ప్రయాణికుల సామగ్రి అత్యవసర ద్వారానికి అడ్డుపడేలా ఉంచకూడదు.

డ్రైవర్లు మారుతూ ఉండాలి

నాలుగు గంటలకోసారి డ్రైవర్లు మారుతూ ఉండాలి. ప్రతి ట్రావెల్ బస్సు ఫిట్‌నెస్ ఉండేలా చూసుకోవాలి. మంచి రేటింగ్ ఉన్న ట్రావెల్ బస్సుల్లో దూర ప్రయాణానికి మొగ్గు చూపాలి. వీలైనంత వరకు కిటికీ పక్క సీటును ఎంచుకోవాలి. సాంకేతిక లోపం సంభవిస్తే వెంటనే ప్రయాణికులు బస్సు దిగి బయటకు రావాలి. డ్రైవర్లు ఓవర్ కాన్ఫిడెన్స్‌తో అతి వేగంగా వెళ్లరాదు. - కె.ప్రసాద్, ఎంవీఐ, పెద్దాపురం

జడ్పీ తీరు.. నవ్విపోదురు!

- వంద ఎకరాల భూములున్నా రూ.2.2 లక్షలే ఆదాయం
- వాణిజ్య సముదాయాల నుంచి అద్దె రాని దైన్యం

ఈనాడు, కాకినాడ: ఒకప్పుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకే కీలకంగా ఉన్న జిల్లా పరిషత్తు తీరు ప్రస్తుతం ఆందోళనకర రీతిలో ఉంది. చెప్పుకోవడానికి రూ.వేల కోట్ల విలువైన ఆస్తులున్నా వాటి నుంచి నయాపైసా రావడం లేదు. ఇప్పటికే చాలావరకు అన్యాక్రాంతమైపోయాయి. మరి కొన్ని స్థలాలు, భూములు ఆక్రమణదారుల చెరలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను సైతం వసూలు చేయకుండా మిన్నకుండిపోయారు.

జిల్లా పరిషత్తుకు ఉమ్మడి జిల్లాలో 108 ఎకరాలకు పైగా సేద్యపు భూములున్నాయి. వాటిలో వరి, ఆక్వా చెరువులు, కొబ్బరి తోటలు, మెట్ట పంటలున్నాయి. సాధారణంగా ఇతరుల భూములకు కౌలు రైతులు ఎకరాకు కనిష్ఠంగా రూ.20 వేలు చెల్లిస్తున్నారు. జడ్పీ భూములకు ఏడాదికి రూ.21 లక్షల ఆదాయమైనా రావాలి. అధికారులు తాజా బడ్జెట్‌లో ఈ రాబడిని రూ.2.2 లక్షలుగానే చూపించారు. అంటే ఎకరాకు రూ.2 వేలు మాత్రమే లీజు నిర్ణయించినట్లు స్పష్టమవుతోంది. గతంలో లీజుకు తీసుకున్న వారు పాతుకుపోయారు. కొత్తగా వేలం లేదు. దీంతో భారీగా ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తోంది.

జిల్లా పరిషత్తు కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న ఈ దుకాణాల నుంచి లీజులు సక్రమంగా వసూలు కావడం లేదు

బకాయిల వసూలుపై బాధ్యత లేదా..

- జడ్పీ భూములు లీజుకు ఇచ్చి దశాబ్దాల తరబడి బకాయిలు వసూలు చేయకపోవడంతో సుమారు రూ.32.29 లక్షల ఆదాయాన్ని కోల్పోయింది. ఇందులో కాట్రేనికోన మండలం అడవిపేట పరిధిలో 50.42 ఎకరాల భూములున్నాయి.
- ఉమ్మడి జిల్లాలో ఈ సంస్థకు చెందిన 68 ప్రాంతాల్లో కొబ్బరి చెట్లున్నాయి. స్థానిక నేతలు, వారి అనుచరులే లీజుదారు కావడంతో చెల్లించడం లేదు. ఇలా రూ.33.56 లక్షలు పోయినట్లే.
- కల్యాణమండపానికి ఏడాదికి రూ.10 లక్షల ఆదాయం చూపారు. నిత్యం శుభకార్యాలు జరుగుతున్నా అంత తక్కువ రాబడి చూపడం విశేషం.
- కాకినాడ నగరం నడిబొడ్డునున్న వాణిజ్య సముదాయం నుంచి గత నాలుగేళ్లలో రూ.13.94 లక్షల లీజు బకాయిలు పేరుకుపోయాయి. ఇందులో రెండు దుకాణాలను ఒకరే లీజుకు తీసుకున్నారు. అతను రూ.9.20 లక్షలు చెల్లించకుండా వ్యాపారం చేసుకుంటున్నాడు.
- కడియం జడ్పీ పాఠశాల, మండపేట జడ్పీ కాంప్లెక్స్ దుకాణాల నుంచీ లీజు సొమ్ము రాలేదు.

ఆదాయం పెంపు దిశగా చర్యలు..

జిల్లా పరిషత్తు ఆస్తులను ఆదాయ వనరులుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కార్యాలయం ఎదుట ఖాళీ స్థలంలో మరో నిర్మాణం చేపట్టి బ్యాంకుకు అద్దెకు ఇవ్వబోతున్నాం. కల్యాణ మండపాల ధరలను పెంచాల్సి ఉంది. ఆక్రమణల్లో ఉన్న భూములను గుర్తించి స్వాధీనం చేసుకుంటాం. - లక్ష్మణరావు, జడ్పీ సీఈవో

సర్దుకుపోదాం.. రండి!

దంపతులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్

న్యూస్‌టుడే, సాంబమూర్తి నగర్ (కాకినాడ)

నా భర్త ఎక్కువ సమయం ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. అందువల్లే మా ఇద్దరి మధ్య గొడవలు అంటూ ఓ భార్య ఫిర్యాదు.. మా ఆవిడ పుట్టింటి వాళ్లకే ప్రాధాన్యమిస్తూ మావాళ్లను పట్టించుకోవడం లేదు అని ఓ భర్త ఆవేదన.. ఇలాంటి చిన్నచిన్న కారణాలతో గొడవలు పడుతూ.. మనస్పర్థలతో కొంతమంది విడిపోవాలని యోచిస్తున్నారు. వీరిలో యువ జంటలు కూడా ఉంటున్నాయి. ఈ తరహా కేసులు కాకినాడలోని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని గృహహింస నివారణ విభాగానికి వస్తున్నాయి. ఇక్కడ నిపుణులు వారికి కౌన్సెలింగ్ చేసి, దంపతుల మధ్య సర్దుబాటు చేసి పంపిస్తున్నారు.

గృహహింస నివారణ విభాగాన్ని ఆశ్రయిస్తున్న భార్యాభర్తలు చెబుతున్న సమస్యలు సర్దుకుపోదగినవనే కౌన్సెలర్లు, సైకాలజిస్టులు అభిప్రాయపడుతున్నారు.

భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇస్తున్న పీడీ లక్ష్మి

ఇవీ కారణాలు..

- చాలామంది అహంకారాలకు పోయి గొడవలు పడుతున్నారు.
- మద్యం మత్తుకు బానిస కావడం, కొన్ని కుటుంబాల్లో వివాహేతర సంబంధాలు కారణమవుతున్నాయి.
- యువతీ యువకుల ఇష్టాయిష్టాలు తెలుసుకోకుండా తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేయడం కూడా ఇబ్బందులు తెస్తోంది.
- ఆర్థిక సమస్యలు, ఒకరిపై ఒకరు అనుమానం పెంచుకోవడం వంటి కారణాలు కూడా ఉంటున్నాయి.
- ఉమ్మడి కుటుంబాల్లో జీవించేందుకు కొంతమంది సుముఖత చూపడం లేదు.

ఉమ్మడి జిల్లాలో 2007 నుంచి ఇప్పటివరకు..	
నమోదైన కేసులు:	5879
ఉపసంహరించుకున్నవి:	2134
కౌన్సెలింగ్‌లో రాజీ కుదిరినవి:	1083
న్యాయస్థానాలకు వెళ్లినవి:	2528
రక్షణాధికారి పరిశీలనలో ఉన్నవి:	134

చిన్న సమస్యలే పెద్దవిగా..

సంసారంలో చిన్న సమస్యలు సాధారణమే. నేటి యువతీ యువకులు వాటిని పెద్దగా ఊహించుకుని అధిగమించడంలో విఫలమవుతున్నారు. దీంతో కలహాలు ఏర్పడి విడిపోవడానికి సిద్ధపడుతున్నారు. ముఖ్యంగా ఒకరిపై ఒకరికి అనుమానం పెంచుకోవడం మానేస్తే జీవితం సుఖంగా ఉంటుంది. ఇలాంటి వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. మార్పు వస్తోంది. మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నాం. - సీహెచ్ తులసి, కౌన్సెలర్

పరిష్కారానికి యత్నం

భార్యాభర్తల మధ్య గొడవను సాధ్యమైనంత వరకు ఇక్కడే సర్దుబాటు చేసేలా ప్రయత్నిస్తున్నాం. వీరికి మూడుసార్లు కౌన్సెలింగ్ ఇస్తున్నాం. కార్యాలయంలో ప్రత్యేకమైన సెల్ అందుబాటులో ఉంది. ఇందులో లీగల్, సోషల్ కౌన్సెలర్లు ఉంటారు. ఎక్కువగా వరకట్నం, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాలకు సంబంధించి సమస్యలు వస్తున్నాయి. - సీహెచ్ లక్ష్మి, పీడీ, ఐసీడీఎస్

ఎల్‌ఆర్‌ఎస్‌కు నేటితో గడువు పూర్తి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ ఒక ప్రకటనలో సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్‌ను ప్రవేశపెట్టిందన్నారు. దీని గడువు శుక్రవారం సాయంత్రంతో ముగుస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమబద్ధీకరించుకోని స్థలాల్లో ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరని చెప్పారు.

KIET
GROUP OF INSTITUTIONS | KAKINADA
NOTIFICATION FOR FACULTY RECRUITMENT
PROFESSORS
ASSOCIATE PROFESSOR &
ASSISTANT PROFESSORS
Eligibility : M. Tech & PhD
Computer Science with relevant specialization
Artificial Intelligence | Data Science
Machine learning | Cyber Security
Apply before : 30th Jan 2026
Mail: Principal@kietgroup.com
Cc Mail : Chairman@kietgroup.com
Also whatsapp application to:
9090887777 | 9090337777
KAKINADA INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
KAKINADA INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY - II
KAKINADA INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY for Women
Approved by AICTE, New Delhi
Affiliated to JNTUK KAKINADA
Korangi | Kakinada District | Andhra Pradesh - 533461

హోప్ ఐలాండ్‌లో జాతీయ పతాకం రెపరెపలు

గణతంత్ర దినోత్సవానికి ముందే ఆ దీవిలో వేడుకలు

జెండావందనం చేస్తున్న ఐజీ గోపీనాథ్ జట్టి, పక్కన ఎస్పీ బిందుమాధవ్, డీఎఫ్‌వో రామచంద్రరావు, కోస్ట్‌గార్డ్ కమాండెంట్ ఏవీ రామం, ఎస్‌డీపీవో దేవరాజ్ పాటిల్

ఈనాడు, కాకినాడ: గణతంత్ర దినోత్సవానికి నాలుగు రోజుల ముందే కాకినాడ తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హోప్ ఐలాండ్‌లో జాతీయ పతాకం రెపరెపలాడింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా దీవుల్లో జాతీయ జెండాలను ఆవిష్కరిస్తున్నారు. ఈ సందర్భంగా హోప్ ఐలాండ్‌లో గురువారం ఉత్తర తీరప్రాంత భద్రతా విభాగం ఇన్‌స్పెక్టర్ జనరల్ గోపీనాథ్ జట్టి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. దేశ సార్వభౌమత్వం, సమగ్రత, తీర భద్రత పరిరక్షణలో భాగంగా దీవులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 23 వరకు దీవులుండగా జనసంచారం ఉన్న మూడింటిలో హోప్ ఐలాండ్ ఒకటన్నారు. 80 కుటుంబాలు నివసిస్తూ చేపల వేటను వృత్తిగా చేసుకుని ఇక్కడ జీవనం సాగిస్తున్నాయన్నారు. కాకినాడ తీర భద్రత పటిష్ఠంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బిందుమాధవ్, జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు, ఎస్‌డీపీవో దేవరాజ్ పాటిల్, ఇండియన్ కోస్ట్‌గార్డ్ కమాండెంట్ ఏవీ రామం, కస్టమ్స్ సూపరింటెండెంట్ ఎంవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదులో తప్పులుంటే ఫిర్యాదుకు అవకాశం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న రబీ ఈ-పంట నమోదులో తప్పులుంటే ఫిర్యాదుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. https:///www.karshsk.ap.gov.in, https:///www.agriculture.ap.gov.in లింకు ద్వారా ఆధార్ సంఖ్యతో లాగిన్ అయ్యి ఈ-పంట నమోదు వివరాలు తెలుసుకోవచ్చునని సూచించారు. తప్పులు గుర్తిస్తే ఫిర్యాదు చేయవచ్చునని, సక్రమంగా ఉంటే ధ్రువీకరణ వెసులుబాటు కల్పించారని పేర్కొన్నారు. ఈ-పంట నమోదు తేదీలను రెండు రోజుల ముందుగా రైతులకు వ్యవసాయ సహాయకులు, ఆర్‌ఎస్‌కే సిబ్బంది ద్వారా సమాచారం ఇస్తామని చెప్పారు. రైతులు పొలంలో ఉండి వివరాలు పరిశీలించుకుని ధ్రువీకరించడం, తిరస్కరించడం చేయవచ్చన్నారు. ఫిబ్రవరి 20 వరకు ఈ-పంట నమోదు జరుగుతుందని తెలిపారు.

జల్‌జీవన్ పనులు వేగవంతం చేయండి

సమీక్షిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో జల్‌జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లా తాగునీరు, పారిశుద్ధ్యం కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనుల పురోగతి, స్వచ్ఛ భారత్ కింద చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణంపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన నిర్దేశించిన ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. జిల్లాలోని ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో చేపట్టిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో వాటర్ గ్రిడ్ కింద నాబార్డు నిధులు రూ.1,650 కోట్లతో నిర్మిస్తున్న తాగునీటి సరఫరా ప్రాజెక్టుపై సమీక్షించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండీ అబ్దుల్ మతీన్, జడ్పీసీఈవో లక్ష్మణరావు, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇదీ జల్‌జీవన్ మిషన్ పరిస్థితి	
మండలాలు	20
నివాసిత ప్రాంతాలు	667
ప్రాజెక్టు విలువ(రూ.కోట్లలో)	498.59
ప్రతిపాదించిన పనులు	1,007
పూర్తయిన పనులు	581
కుళాయి కనెక్షన్ల లక్ష్యం	2,02,084
ఇప్పటికి వేసినవి	1,12,858

రూ.80 వేల చిలుక ఎగిరిపోయింది..!

కాట్రేనికోన, న్యూస్‌టుడే: అపురూపంగా పెంచుకున్న చిలుక ఎగిరిపోవడంతో ఓ పక్షి ప్రేమికుడు లబోదిబోమంటున్నాడు. కొత్తపాలేనికి చెందిన బండారు దొరబాబు కాట్రేనికోనలో వస్త్రదుకాణం నిర్వహిస్తున్నాడు. అతడు మూడేళ్ల కిందట రూ.80 వేలు పెట్టి హైదరాబాద్‌లో ఓ చిలుకను కొనుగోలు చేశాడు. అది మనుషుల మాటలను అనుకరించి పలకడంతో చార్లి అని పేరుపెట్టి పెంచాడు. సంక్రాంతి రోజున పంజరం నుంచి బయటకు వచ్చి ఎగిరిపోయింది. ఎంత గాలించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నాడు.



EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

FORD ECO Sport Car for sale year of Manufacturing 2016, Rajamahendravaram, Contact Cell: 85006 52624

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఇతర ప్రైవేటుసంస్థల్లో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

REAL ESTATE

HOUSE FOR SALE

KAKINADA CITY

House for Sale near Ashok Nagar, Meeseva Road, Kakinada, 370 Sq. Yards (52x65). Contact: R.S.Rao ✆ 9492770388.

LAND FOR SALE

GENERAL

పెద్దాపురం జగ్గంపేట రోడ్డు దగ్గర, కాట్రావులపల్లి గ్రామం, 2.5 ఎకరాల హౌస్ సైట్లకు అనుకూలం. ఫోన్: 9620474470

PLOT FOR SALE

KAKINADA CITY

Open Plot for Sale near Gokulam Temple, Gokulam Road, Kakinada. (45x67) 337 Sq.Yards. Contact: R.S.Rao ✆ 9492770388.

RAJANAGARAM

RJY, **దివాన్‌చెరువు** DTCP 100 గ|| స్థలం 7,50,000 మాత్రమే, 100% బ్యాంక్ లోన్. IT రిటర్న్స్, శాలరీ స్లిప్స్ అక్కర్లేదు. ✆ 7981281359, 9885028899

EENADU for Advertisement Contact: 8008597607

LEASE

GENERAL

గోకవరం లేదా కల్వచర్ల East Godavari నందు సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం 15ఎకరాల భూమి 25సం.ల లీజుకు కావాలి. ఎకరానికి సం||కు రూ.45వేలు ✆ 97036 01111, 95537 73444, 99854 68468

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 9600597690.

WANTED Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Contact: 79898 79447.

Wanted Experienced Social Teacher for High School, Primary Teachers Akshara School, Razole. Ph: 08862-295566, 7672020375

కార్ డ్రైవర్ కావలెను. రాజమండ్రిలో లోకల్‌గా తిరుగుటకు మంచి వాతావరణంలో అన్నివసతులతో డాబాకలదు. వయస్సు: 30-40 సం|| వరకు. 2 వీలర్ & సెల్ ఉండవలెను. ✆ 99890 41637.

రాజమండ్రి, కోరుకొండ రోడ్డులో మా ఇంటివద్ద 2 సంవత్సరాల పిల్లల ఆలన పాలన చూసుకొనుటకు ★ కేర్‌టేకర్స్ కావలెను. Cont. Cell: 77999 88168

హౌస్‌కీపింగ్ సిబ్బంది అవసరం, శుభ్రపరచడం మరియు నిర్వహణ పని, ఉచిత ఆహారం మరియు వసతి. ✆ 9381635350

ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్ కాకినాడ నందు పనిచేయుటకు Duty Medical Officer (MBBS), Nursing GNM/B.Sc., (Experienced), Pharmacist -Male కావలెను. ✆ 93611 95340.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

10వ తరగతి చదివి సొంత మోటార్‌సైకిల్ కలిగిన 30 సం||లోపు యువకులు లైన్ సూపర్‌వైజర్స్ గా కాకినాడలో చేయుటకు కావలెను. 9493814555, 9440836296.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం 18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం 14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం 16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నీచర్ షోరూం హోమ్ కంఫర్ట్స్ నందు పనిచేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ టెలికాలర్ కావలెను. ✆ 93470 23002.

RJY, దేవిచౌక్ శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 9989876799

TATA ACE డ్రైవర్స్ (Q: ఇంటర్/డిగ్రీ, 2 వీలర్ ఉడాలి) మరియు షాపునందు పనిచేయుటకు ★ ఆఫీస్ స్టాఫ్ కావలెను. జాంపేట, రాజమండ్రి ✆ 92466 57116

WANTED
లైఫ్ మెడికల్ స్టోర్స్
రాజమండ్రి నందు పనిచేయుటకు
☛ క్యాషియర్లు
☛ కంప్యూటర్ ఆపరేటర్లు
☛ ఫార్మాసిస్టులు
☛ ఫార్మసీ అసిస్టెంట్లు
☛ పార్ట్ టైమ్ స్టాఫ్
☛ కార్ డ్రైవర్స్
☛ డెలివరీ బాయ్స్ కావలెను
మా బ్రాంచులు: ప్రకాశ్‌నగర్, మెయిన్‌రోడ్, దేవిచౌక్,
99667 44450

ACCOUNTING

ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీకి TDS, GST నందు అనుభవజ్ఞులైన అకౌంటెంట్ పెద్దాపురం, సామర్లకోట లోకల్ వారు కావలెను. MOB: 9492307699

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-75** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బ్యాటర్ల జోష్.. బౌలర్లు అదుర్స్

- ఈఎస్ఎల్ 'నార్త్ ఆంధ్రా' స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం) జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘా స్వరూప్, జీజీయూ కులపతి సత్యనారాయణ రాజు, ప్రొ.వీసీ.రాజు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తదితరులు

శ్యామలాసెంటర్, రాజానగరం (రాజమహేంద్రవరం) న్యూస్‌టుడే: ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రాస్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్లు విజయభేరి మోగించాయి. మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో జరుగుతున్న ప్రాంతీయ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి (జూనియర్స్, సీనియర్స్ విభాగాలు) 8 జట్లు తలపడ్డాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ జట్టు క్రీడాకారుల ఇన్నింగ్స్ ప్రతి ఒక్కరిని ఉత్సాహపరిచింది. లోకేష్ 49, దుర్గాప్రసాద్ 42 పరుగులు చేశారు. బౌండరీలు, సిక్సర్లతో మోత మోగించారు.

సిక్కోలు జయకేతనం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే దుర్గాప్రసాద్ (42 పరుగులు, 3 వికెట్లు)

జూనియర్స్ విభాగం ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం), విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌జేయూకేటీ జట్టు 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత విశాఖ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌జేయూకేటీ జట్టు 6 వికెట్ల నష్టానికి 177 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో లోకేష్ 33 బంతుల్లో 49 చేసి, ఒక్క పరుగు దూరంలో అర్ధసెంచరీ కోల్పోయాడు. దుర్గాప్రసాద్ 22 బంతుల్లో 42 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విజయం సాధించడానికి దోహదపడ్డాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టును శ్రీకాకుళం బౌలర్లు 98 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ జట్టులో హేమసుందర్ 20, బాలభద్ర 19, నరేష్ 17 పరుగులు చేశారు. ఆర్‌జేయూకేటీ క్రీడాకారుడు దుర్గాప్రసాద్ బౌలింగ్‌లోనూ రాణించి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

ట్రోఫీ అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (విశాఖపట్నం) క్రీడాకారులు

గీతం అదరహో

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో విజేతలు గీతం డీమ్డ్ యూనివర్సిటీ(విశాఖ) జట్టు క్రీడాకారులు

సీనియర్స్ విభాగం ఎంవీజీఆర్ (విజయనగరం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గీతం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతం జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంవీజీఆర్ జట్టు 42 పరుగులకే ఆలౌటై పరాజయం పాలయ్యారు. గీతం వర్సిటీ బౌలర్లు మణికంఠ 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ప్రద్నేష్ సాయి 3 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అతను బ్యాటింగ్‌లోనూ 12 పరుగులు చేశాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే ప్రద్నేష్‌సాయి (3 వికెట్లు, 12 పరుగులు)

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఎంవీజీఆర్ (విజయనగరం) జట్టు క్రీడాకారులు

సామాజిక సేవలో 'ఈనాడు'ది చెరగని ముద్ర

అటు సామాజిక సేవ.. ఇటు క్రీడాపోటీల నిర్వహణలో 'ఈనాడు' చెరగని ముద్ర వేసుకుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ పేర్కొన్నారు. ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి జీజీయూ కులపతి కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడారన్నారు.. ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ద్విచక్రవాహనం బహుమతిగా అందజేస్తారన్నారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొ.వీసీ.కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Medical Partner: GSL
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
FM Partner: ఈ FM Mee FM
Organised by: ఈనాడు ఉత్సాహం క్లబ్

నిరంతర సేవా యాత్రికునికి శుభాభినందనలు

హిమశిఖరోజ్వల సేవామూర్తిగా నాలుగు దశాబ్దాలుగా నిరంతర సేవలందిస్తున్న శ్రీ వై.డి.రామారావు గారికి హార్దిక శుభాకాంక్షలు.

ఒక వ్యక్తి ఒక రంగంలో విజయం సాధించి పేరొందడం సాధారణమే కానీ, ఒకేసారి విభిన్న సేవారంగాల్లో నిబద్ధతతో కృషి చేసి, చేపట్టిన ప్రతి బాధ్యతలోనూ తమ ప్రత్యేకముద్ర వేయడం అతి కొద్దిమందికి మాత్రమే సాధ్యం. అటువంటి ప్రతిభాన్విత వ్యక్తి నిరంతర సేవా దీప్తి, నిత్యచైతన్యమూర్తి, రాష్ట్రపతి స్వర్ణపతక గ్రహీత శ్రీ వై.డి.రామారావు గారు. స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద జయంతి రోజు 1986 జనవరి 12వ తేదీన కాకినాడ సూపర్‌బజార్ చైర్మన్‌గా ఎన్నికై గత నాలుగు దశాబ్దాలుగా సహకార రంగంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగానే కాకుండా, క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్, టెన్నికాయిట్ సంఘాల అధ్యక్షునిగా, ఒలింపిక్ అసోసియేషన్ తూ.గో.జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్రసంఘ ఉపాధ్యక్షునిగా, ప్రజోపయోగమైన 25 భవనాల నిర్మాణ సారథిగా ప్రముఖపాత్ర పోషించి, ప్రస్తుతం కాకినాడలో రెడ్‌క్రాస్ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో రెడ్ క్రాస్ భవంతులు నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాతగా అవిరళమైన మీ కృషి అద్వితీయం, హర్షణీయం. కాలనీ సంక్షేమసంఘాల నిర్వహణలో జాతీయస్థాయి అవార్డు పొంది, రేట్ పేయర్, వినియోగదారుల, ప్రయాణికుల సంఘాల అధ్యక్షునిగా, 7 సార్లు ZRUCC సభ్యుడిగా, కళా సాంస్కృతిక సాహితీ సామాజిక రంగాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన అనితరసాధ్యమైన మీ విశిష్ట సేవలు అమోఘం.. అమేయం. ప్రస్తుతం రెడ్ క్రాస్ జిల్లా, రాష్ట్రశాఖల చైర్మన్‌గా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా దేశంలో రెడ్‌క్రాస్ అత్యున్నత పురస్కారం రాష్ట్రపతి బంగారు పతకాన్ని పొంది, నిరంతరం విశిష్ట సేవా కార్యక్రమాలతో ఆదర్శ జీవనం కొనసాగిస్తున్న మీకు "రామకృష్ణ సేవాసమితి-అనపర్తి" వారి ప్రతిష్ఠాత్మక "వివేకానంద జీవన సాఫల్య పురస్కారం" మరియు ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో "సేవా రంగం"లో "జీవన సాఫల్య పురస్కారం" అందుకున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

డా|| పరుచూరి కృష్ణారావు, చైర్మన్
మేకా వెంకట హరనాధ బాబు, డైరెక్టర్
ప్రగతి ఇంజినీరింగ్ కాలేజి
సూరంపాలెం

చందలాడ పద్మరాజు
సామర్లకోట

తోట సుబ్రహ్మణ్యం
మేనేజింగ్ డైరెక్టర్
ఎలైట్ నేచురల్ ఆయిల్స్ & ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఎలైట్ ప్రోసెస్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ మరియు
కాకినాడ సిద్దార్ధ నగర్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

డా|| ఆలూరి విజయలక్ష్మి
విజయలక్ష్మి హాస్పిటల్
కాకినాడ

నెక్కంటి శ్రీనివాస్
ఇంద్రప్రస్థ కన్‌స్ట్రక్షన్స్
కాకినాడ ● హైదరాబాద్

నేమాని VVRK ప్రసాద్‌బాబు
రిటైర్డ్ ఇంజినీర్
కాకినాడ

హిమశిఖరోజ్వల సేవామూర్తిగా నాలుగు దశాబ్దాలుగా నిరంతర సేవలందిస్తున్న శ్రీ వై.డి.రామారావు గారికి హార్దిక శుభాకాంక్షలు.

శ్రీ Y.D.రామారావు గారు

ఒక వ్యక్తి ఒక రంగంలో విజయం సాధించి పేరొందడం సాధారణమే కానీ, ఒకేసారి విభిన్న సేవారంగాల్లో నిబద్ధతతో కృషి చేసి, చేపట్టిన ప్రతి బాధ్యతలోనూ తమ ప్రత్యేక ముద్ర వేయడం అతి కొద్దిమందికి మాత్రమే సాధ్యం. అటువంటి ప్రతిభాన్విత వ్యక్తి నిరంతర సేవాదీప్తి, నిత్యచైతన్యమూర్తి, రాష్ట్రపతి స్వర్ణపతక గ్రహీత శ్రీ వై.డి.రామారావు గారు.

స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద జయంతి రోజు 1986 జనవరి 12వ తేదీన కాకినాడ సూపర్‌బజార్ చైర్మన్‌గా ఎన్నికై గత నాలుగు దశాబ్దాలుగా సహకార రంగంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగానే కాకుండా, క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్, టెన్నికాయిట్ సంఘాల అధ్యక్షునిగా, ఒలింపిక్ అసోసియేషన్ తూ.గో. జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్రసంఘ ఉపాధ్యక్షునిగా, ప్రజోపయోగమైన 25 భవనాల నిర్మాణ సారథిగా ప్రముఖపాత్ర పోషించి, ప్రస్తుతం కాకినాడలో రెడ్‌క్రాస్ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో రెడ్ క్రాస్ భవంతులు నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాతగా అవిరళమైన మీ కృషి అద్వితీయం, హర్షణీయం. కాలనీ సంక్షేమసంఘాల నిర్వహణలో జాతీయస్థాయి అవార్డు పొంది, రేట్ పేయర్, వినియోగదారుల, ప్రయాణికుల సంఘాల అధ్యక్షునిగా, 7 సార్లు ZRUCC సభ్యుడిగా, కళా సాంస్కృతిక సాహితీ సామాజిక రంగాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన అనితరసాధ్యమైన మీ విశిష్ట సేవలు అమోఘం.. అమేయం. ప్రస్తుతం రెడ్ క్రాస్ జిల్లా, రాష్ట్రశాఖల చైర్మన్‌గా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా దేశంలో రెడ్‌క్రాస్ అత్యున్నత పురస్కారం రాష్ట్రపతి బంగారు పతకాన్ని పొంది, నిరంతరం విశిష్ట సేవా కార్యక్రమాలతో ఆదర్శ జీవనం కొనసాగిస్తున్న మీకు "రామకృష్ణ సేవాసమితి-అనపర్తి" వారి ప్రతిష్ఠాత్మక "వివేకానంద జీవన సాఫల్య పురస్కారం" మరియు ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో "సేవా రంగం"లో "జీవన సాఫల్య పురస్కారం" అందుకున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

నూతలపాటి పూర్ణచంద్రరావు, చైర్మన్
ప్రగతి విద్యాసంస్థలు
✦ కాకినాడ ✦ పెదాపురం ✦ జగపతినగరం ✦ రాజమండ్రి ✦ రావులపాలెం

కృష్ణ కుమారి అప్పసాని
డైరెక్టర్: ఛార్మ్స్ గ్రూప్ ఆఫ్ బ్యూటీ క్లినిక్స్, కాకినాడ & IBHS Beauty Institute

ఈలప్రోలు విష్ణువర్ధనరావు
మేనేజింగ్ డైరెక్టర్
AVR జింక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, యానాం
సుధార ఫ్రిమ్స్ హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్
విష్ణు ఫిల్లింగ్ స్టేషన్

కోరమాండల్ షిప్పింగ్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్
కాకినాడ

అసోసియేటెడ్ సైంటిఫిక్ కంపెనీ
కాకినాడ

పాలడుగు సుబ్రహ్మణ్యం
కాకినాడ

అ'పూర్వ' సమ్మేళనం.. స్వర్ణోత్సవ సంబరం

జేఎన్‌టీయూకే ఇంజినీరింగ్ కళాశాల మొదటిబ్యాచ్ విద్యార్థులు

గాంధీనగర్(కాకినాడ): వారంతా కుర్రాళ్లుగా కలిసి చదువుకున్నారు.. 50 ఏళ్ల తర్వాత మళ్లీ కలిశారు. కాకినాడలో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ కింద ప్రారంభమైన ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి బ్యాచ్ 1971-76 పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలను గురువారం జేఎన్‌టీయూకే అలూమ్ని ఆడిటోరియంలో నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలతో పాటు అమెరికా, ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ఆనాటి పూర్వ విద్యార్థులు 60 మంది, వారి కుటుంబ సభ్యులతో ఈ వేడుకలకు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ ఆనాటి పూర్వ విద్యార్థుల అనుభవాలు నేటి విద్యార్థులకు పంచాలన్నారు. రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, యూసీఈకే ప్రిన్సిపల్ ఎన్.మోహనరావు మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి నిరంతర మద్దతు కోరారు. బీహెచ్‌ఈఎల్ సీఎండీగా సేవలందించిన బొంతా ప్రసాద రావు, రక్షణ, నీటిపారుదల, భారీ పరిశ్రమలు, ఐటీ, విద్య వంటి రంగాల్లో సేవలందించిన ఎరమూరి ప్రసాద్, ఎస్వీ రమణమూర్తి, ఎస్.రాధాకృష్ణ, జాన్‌పాల్, డాక్టర్ వీవీవీ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళా రేపు

కాకినాడ నగరం: జిల్లా ఉపాధి కార్యాలయంలో శనివారం ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఈ మేళా ప్రారంభమవుతుందన్నారు. డిగ్రీ, హోటల్ మేనేజ్‌మెంట్, ఐటీఐ, డిప్లొమో డిజిల్ మెకానిక్, పది, ఇంటర్ విద్యార్హతలు గల వారు హాజరుకావచ్చన్నారు. వివరాలకు 8639846568 నంబరులో సంప్రదించాలన్నారు.

పెద్దాపురప్పాడు విద్యార్థులకు 'ఎట్ హోమ్' ఆహ్వానం



పల్లవిలాస్య, శన్మంతాల

కరప: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ సెక్రటేరియట్‌లో జరిగే 'ఎట్ హోమ్' ఫంక్షన్‌కు తమ విద్యార్థులు కె.పల్లవిలాస్య, శన్మంతాలకు పిలుపు అందిందని పెద్దాపురప్పాడు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్ గురువారం పేర్కొన్నారు.

ఎకో ఫ్రెండ్లీ ప్రాజెక్టు మెచ్చి...: ఈ విద్యార్థులు గత నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో గైడ్‌టీచర్ నాగరాజేశ్వరి ఆధ్వర్యంలో తయారుచేసిన ఎకో ఫ్రెండ్లీ రివర్ క్లీనింగ్ బోట్ ప్రాజెక్టు జాతీయస్థాయి రాష్ట్రీయ బాలవైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైందని, దాంతో రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడ లోక్‌భవన్‌లో జరిగే వేడుకకు హాజరుకానున్నారన్నారు. పాఠశాలలో సర్పంచి సరస్వతి, విద్యాకమిటీ ఛైర్మన్ నాగమణి, ఎంపీటీసీసభ్యురాలు పద్మావతి, హెచ్‌ఎం చంద్రశేఖర్ వారిని అభినందించారు.

జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం

అనపర్తి గ్రామీణం: వివిధ రంగాల్లో నిపుణులకు శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలు అందజేశారు. అనపర్తిలో గురువారం జరిగిన కార్యక్రమంలో వీటిని ఇచ్చారు. బందారు దత్తాత్రేయ, ద్వారపూడి అయ్యప్పస్వామి దేవస్థానం వ్యవస్థాపకుడు కనకరాజ్‌గురుస్వామి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఛైర్మన్ వై.డి.రామారావులకు ఇచ్చారు. అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకుడు ఆదిత్య పరాశ్రీ స్వామీజీ మహారాజ్‌కు స్వామి వివేకానంద ఎక్సలెన్స్ పురస్కారాన్ని స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ అందజేశారు. పురస్కారం పేరిట రూ.25 వేలు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు.

10 గంటలు.. 26 కిలోమీటర్లు

- కాలినడకన వెళ్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

సుంకటరేవులో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, గుత్తుల సాయి

తాళ్లరేవు: ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు 10 గంటలు పాదయాత్ర చేసి కొత్తూరు మహాలక్ష్మమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్లలోని తన నివాసం నుంచి గురువారం తెల్లవారుజామున 4 గంటలకు ఆయన పాదయాత్ర ప్రారంభించారు. తాళ్లరేవు మండలం పటవల పంచాయతీ పరిధిలోని ఆలయానికి మధ్యాహ్నం 2 గంటలకు చేరుకున్నారు. సుమారు 26 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యే సతీమణి పార్వతి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తెదేపా అధ్యక్షుడు గుత్తుల సాయి, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, తెదేపా మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, జక్కల ప్రసాదబాబుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీతారామపురంలో మాజీ ఎంపీపీ టేకుమూడి అనంత లక్ష్మి, గుడివానితూము కూడలిలో గాడిమొగ పంచాయతీ అగ్నికుల క్షత్రియులు స్వాగతం పలికారు. ఎన్నికల్లో విజయం సాధిస్తే కాలినడకన వస్తానని మొక్కుకున్నట్లు ఆయన చెప్పారు.

అన్నవరంలో పక్కదారి పట్టిన పారితోషికం రికవరీ

అన్నవరం: అన్నవరం దేవస్థానంలోని వ్రత విభాగంలో జరిగిన అక్రమాల్లో దుర్వినియోగం అయిన పారితోషికం రికవరీ చేశారు. పురోహితుల పారితోషికం రూ.58.39 లక్షలు ఓ పురోహితుడు కొన్నాళ్లుగా దారి మళ్లించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయన మృతిచెందారు. మృతిచెందక ముందే రూ.28.54 లక్షలు పురోహితుడి నుంచి రికవరీ చేయగా పక్కదారి పట్టిన మిగిలిన రూ.29.85 లక్షలు సైతం జమైన వారి నుంచి దాదాపు రికవరీ చేసి ఆ మొత్తాన్ని వ్రత పురోహితుల సంక్షేమ నిధికి జమ చేయించారు. మరోవైపు పలు కారణాలతో ఆలస్యమైన పురోహితులకు చెల్లించాల్సిన ఈనెల పారితోషికాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం, తామరం గ్రామ కాపురస్తులు **లేటు తోలేటి సోమేశ్వరరావు గారి కుమారుడు తోలేటి వెంకట అప్పాజీ** గారు మాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ ఉదహరించిన ఆస్తులలో నాలుగు వాటాలు నా క్లయింటు కు చెందినవి. నా క్లయింటు చిన్నాన్న గారైన తోలేటి చిన సోమేశ్వరరావు గారి భార్య మరియు నా క్లయింటు కు పిన్ని గారైన తోలేటి రాజ్యలక్ష్మి గారు ది.23-02-2021వ సం॥రం తేదీన వ్రాయించిన వీలునామా ద్వారా సదరు ఆస్తులు నా క్లయింటుకు సంక్రమించినవి. గతంలో తోలేటి రాజ్యలక్ష్మి గారు ది.29-09-2020వ సం॥రం తేదీన వ్రాయించి కాకినాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రీ చేయించిన వీలునామా నెం.330/2020రు ను యీ వీలునామా రద్దు చేయుట జరిగినది. నా క్లయింటు పిన్ని గారైన తోలేటి రాజ్యలక్ష్మి గారు ది.23-02-2021వ తేదీన వ్రాయించిన వీలునామా ద్వారా యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తులలో నా క్లయింటు కు నాలుగు వాటాలు కలవు. నా క్లయింటు పిన్ని గారైన తోలేటి రాజ్యలక్ష్మి గారు ది.27-08-2022వ సం॥రం తేదీన కాలం చేసినారు.

'A' షెడ్యూలు: రంగారెడ్డి జిల్లా బాలనగర్ మండలం కూకట్‌పల్లి మున్సిపాలిటి పరిధి జలవాయు విహార్ కాలనీ హౌస్ నెంబర్ '86'.

'B' షెడ్యూలు: తిమ్మాపురం గ్రామం తాలూకు రి.స.నెం.71/1 రు లేఅవుట్ ప్లాట్ నెంబర్.21 మరియు 22కు సంబంధించిన చ॥గ 630లు ఖాళీ నివేశన స్థలము.

'C' షెడ్యూలు: పామర్రు మండలం కోటిపల్లి గ్రామం స.నెం.153/2రు దాఖలా య.4.32ట్లు జిరాయితీ భూమి.

'D' షెడ్యూలు: కాకినాడ పట్టణం, రామయ్యకుంజ్ అపార్టుమెంటు 2వ అంతస్తు ఫ్లాటు నెం.యస్.యఫ్ 02, డోర్ నెం.2-54-6రు.

'E' షెడ్యూలు: నల్గొండ జిల్లా యం.పి.పి. బీబీ నగర్ గ్రామం పంచాయతీ రిస్ట్ సిటీ స.నెం.583రు L.P.నెం.40, ప్లాట్ నెం.19&20ట్లు తాలూకా 'L' బ్లాక్, 500 చదరపు గజాల నివేశన స్థలం.

భాగవతుల గోపాలకృష్ణమూర్తి మరియు అతని కుటుంబసభ్యులు పైన ఉదహరించిన స్థిరాస్తులు అన్నీ మొత్తం తమవే అని అసత్య ప్రచారములు చేస్తూ విక్రయించడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసినది. పై స్థిరాస్తుల్లో భాగవతుల గోపాలకృష్ణమూర్తి గార్కి ఒక వాటా మాత్రమే కలదు. పై స్థిరాస్తులలో నాలుగు వాటాలు నా క్లయింటుకు చెందినవి. ది.23-02-2021వ సం॥రం తేదీన నా క్లయింటు పిన్ని గారైన తోలేటి రాజ్యలక్ష్మి గారు వ్రాయించిన వీలునామాను మరుగు పరుస్తూ అసత్య ప్రచారాలు చేస్తూ పై స్థిరాస్తులు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారు. ఎవరైనా కొనుగోలు చేసినచో నష్టపోవుదురు. అందువలన యిందుమూలముగా యావన్మందికి తెలియచేయడమైనది.

వై. వీరభద్రరావు, న్యాయవాది,
డోర్.నెం.7-30-28, రాజమండ్రి, సెల్: 9701624122

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	18,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్ట్	257-00
స్కిన్‌లెస్	292-00

(c) eenadu

కాకినాడ

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జగన్నాథపురం ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల నిమిత్తం శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎన్.ఉదయ్‌భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ముత్తానగర్, గోళీలపేట, వలందపేట, తుపాను బిల్డింగ్, పోర్టు కాలనీ, జె.రామారావుపేట, కోమలివారివీధి, జమ్మిచెట్టు సెంటర్, చిన్నమార్కెట్, యేసువారి వీధి, పాత జగన్నాథపురం బ్రిడ్జి, మునసబు కూడలి, ఎంఎస్ఎన్ చారిటీస్, పురంవారివీధి, తూరంగి, మహాలక్ష్మీనగర్, డ్రైవర్స్ కాలనీలో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

మసీదు సెంటర్ (కాకినాడ): ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారి వివరాలు తెలియజేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్-1 సీఐ రమేష్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కాకినాడ సాంబమూర్తినగర్‌లోని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సీఐ రమేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రెడ్ లైట్ పడిన తర్వాత జీబ్రాలైన్స్ వద్ద మాత్రమే రోడ్డు దాటాలన్నారు. ట్రాఫిక్ గుర్తుల ఉపయోగాలను వివరించారు. విద్యార్థులు పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణించరాదన్నారు. ట్రాఫిక్ ఎస్సై కిషోర్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

స్పందనకు వందనం

పూడిక తొలగించారు..

మసీదుసెంటర్: కాకినాడ వైఎస్ఆర్ వంతెన కింద నుంచి రేచర్లపేట రైల్వేగేటుకు వెళ్లే రహదారి పక్కన కాలువ అధ్వానంగా ఉందని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి పూడిక తీయించారు.

విద్యుత్తు వృథా అరికట్టారు..

మసీదుసెంటర్: నగరంలో పలు వీధుల్లో పట్టపగలు వీధిదీపాలు వెలుగుతూ విద్యుత్తు వృథా అవుతుందని ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వెంకట్‌నగర్‌లో దీపాలు పగలు వెలగకుండా చర్యలు తీసుకున్నారు.

ఆత్మరక్షణ క్రీడలో అదుర్స్

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ): చదువుతో పాటు ఆత్మరక్షణ క్రీడల్లో అదుర్స్ అనిపిస్తున్నారు జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు. ఏ ప్రాంతానికి వెళ్లినా పోటీల్లో పతకాలు సాధిస్తూ దూసుకెళ్తున్నారు. అనేక రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ చాటి ప్రతిభ కనబరిచి పతకాలు గెలుచుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో రాణించి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



తైక్వాండోపై మక్కువతో..

బీఏ చివరి ఏడాది చదువుతున్నా. తైక్వాండోపై మక్కువతో గత 6 ఏళ్ల నుంచి కోచింగ్ తీసుకుంటున్నా. ప్రతిరోజు రెండుపూటలా కలిపి నాలుగు గంటల పాటు సాధన చేస్తా. ఇప్పటివరకూ రాష్ట్రస్థాయిలో 10, జాతీయ స్థాయిలో 2 పతకాలు సాధించా. మరిన్ని పోటీల్లో రాణించడానికి ప్రత్యేకంగా తర్ఫీదు పొందుతున్నా. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలనేది నా ధ్యేయం.

.- వెంకన్నదొర, అన్నవరం

రోజూ 4 గంటల సాధన

కాకినాడ ఐడియల్ కళాశాల్లో డిగ్రీ చివరి ఏడాది చదువుతున్నా. క్రీడలతో భవిష్యత్తు బాగుంటుందని తోటి వారిని చూసి, గత 9 ఏళ్ల నుంచి శిక్షణ పొందుతున్నా. ప్రతిరోజూ నాలుగు గంటల పాటు సాధన చేస్తా. ఇప్పటివరకూ రాష్ట్రస్థాయిలో 15, జాతీయస్థాయిలో 2 పతకాలు సాధించా. ఇటీవల జాతీయస్థాయి పోటీల్లో రజత పతకంతో సత్తా చాటా. సైనికుడిగా దేశానికి సేవచేయాలనేది నా కోరిక.

-హరికిరణ్, అన్నవరం

ఆటగాడిగా.. రిఫరీగా..

నేను డిగ్రీ పూర్తి చేశా. గత పదేళ్ల నుంచి తైక్వాండో శిక్షణ పొందుతున్నా. ఇప్పటివరకూ 5 రాష్ట్రస్థాయి పతకాలు, మూడుసార్లు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. ప్రతిరోజూ కాకినాడ వచ్చి కోచింగ్ తీసుకుంటా. మూడు గంటల పాటు సాధన చేస్తా. తైక్వాండో పోటీల్లో రిఫరీగా కూడా వ్యవహరిస్తాను. ఇటీవల జరిగిన జాతీయస్థాయి పోటీల్లోనూ కాంస్య పతకం సాధించా. ఆర్మీ అధికారి అవ్వాలనేది నా లక్ష్యం.

- హర్షవర్ధన్, పెద్దాపురం

వెబ్ డెవలపర్ శిక్షణకు దరఖాస్తులు

గాంధీనగర్: కాకినాడ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రాంగణంలోని స్కిల్‌హబ్‌లో వెబ్ డెవలపర్ శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోపీకృష్ణ తెలియజేశారు. ఇంటర్, డిప్లొమా, డిగ్రీ విద్యార్హత కలిగి, 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఆసక్తి గల యువత దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఉచిత శిక్షణ పూర్తయిన తరువాత ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ శివరామకృష్ణను 90107 37998 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

30న నిరుద్యోగ రణభేరి

గాంధీనగర్: ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో 30న హలో యువత.. చలో విజయవాడ పేరుతో నిర్వహిస్తున్న నిరుద్యోగ రణభేరిని జయప్రదం చేయాలని సహాయ కార్యదర్శి వై.బాబి పిలుపునిచ్చారు. గురువారం ఆర్టీవో కార్యాలయం సమీపంలో గోడపత్రాలు ఆవిష్కరించారు.

పవర్‌లిఫ్టింగ్ విజేతకు అభినందన

కాకినాడ ఆర్టీసీ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ మందపల్లి శ్రీనివాసరావు ఇటీవల హరియాణాలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మూడు స్వర్ణ పతకాలు సాధించారు. ఈసందర్భంగా ఆయనను గురువారం ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు అభినందించారు. అసిస్టెంట్ మేనేజర్ మాలిమ్ బాషా తదితరులున్నారు.

- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

తూర్పుకాపులకు ఓబీసీ ధ్రువీకరణ పత్రాలు

కాకినాడ కలెక్టరేట్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని తూర్పుకాపు సామాజికవర్గీయులకు ఓబీసీ ధ్రువపత్రాలు జారీ చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ తహసీల్దార్లకు ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై తూర్పు కాపు విద్య, విజ్ఞాన, అభివృద్ధి సంఘం ప్రతినిధులు ఎల్.చిరంజీవి, పైలా సుభాష్ చంద్రబోస్ తదితరులు గురువారం ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మైగ్రేషన్ సర్టిఫికెట్ తెచ్చుకున్న వారికి ఓబీసీ, లేనివారికి ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రాలు జారీ చేయడానికి ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. సంఘ ప్రతినిధులు కె.రాంబాబు, అలమండ చలమయ్య, పి.మహేశ్, మీసాల నాని, మీసాల దుర్గారావు, కె.హేమకుమారి, గేదెల దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్‌ను ధన్యవాదాలు తెలుపుతున్న సంఘ ప్రతినిధులు

అనంతరం వారు స్థానిక శాంతిభవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఉత్తర్వులపై తూర్పు కాపు సంఘ గ్రామ కమిటీలు అవగాహన కల్పించాలన్నారు.

తీరంలో భద్రతను పటిష్ఠం చేయండి

సాంబమూర్తినగర్(కాకినాడ): నార్త్ కోస్టల్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(విశాఖపట్నం) గోపినాథ్ జట్టి, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ గురువారం కాకినాడ కుంభాభిషేకం రేవు సమీపంలోని మెరైన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. గణతంత్ర దిన వారోత్సవాల్లో భాగంగా హోప్‌ఐలాండ్‌లో జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న ఐజీ అనంతరం మెరైన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న 58 మత్స్యకార గ్రామాలు, 19 ఫిష్ లాండింగ్ పాయింట్లు, ఒక ఫిషింగ్ హార్బర్, పోర్టులు, ఇతర 19 కీలక ఇన్‌స్టాలేషన్ల భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమైన బీచ్ పాయింట్లలో భద్రతను మరింత పటిష్ఠం చేయాలని, మునక ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కోస్టల్ సెక్యూరిటీ డీఎస్పీ బాలిరెడ్డి, సీఐలు రామ్మోహన్‌రెడ్డి, సునీల్, ఎస్ఐలు మావుళ్ల, సురేష్, సిబ్బంది ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఐజీ గోపినాథ్ జట్టి. చిత్రంలో ఎస్పీ బిందు మాధవ్

సమస్యల పరిష్కారానికే డివిజన్ పర్యటనలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులతో కలిసి డివిజన్ పర్యటన చేస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన ఒకటో డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. రమణయ్యపేటలో స్థానికులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఓ వీధిలో కాలువపై అనధికారికంగా బల్లలు కప్పడాన్ని గుర్తించి, తక్షణం వాటిని తొలగించాలని ఆదేశించారు. అనంతరం అన్నక్యాంటీన్‌ను సందర్శించి రుచి, శుభ్రతపై ఆరా తీశారు. ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, డీఈలు లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌చంద్, ఏఈ అర్జున్, శానిటరీ ఎస్ఐ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈనెల 26న స్థానిక జిల్లా పోలీసు కవాతు మైదానంలో నిర్వహించనున్న భారత గణతంత్ర వేడుకకు గురువారం నుంచి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. వేదిక, గ్యాలరీ, స్టాల్స్, శకటాల తయారీ, బారికేడింగ్ పనులను మొదలుపెట్టారు. వీటిని డీఆర్వో జె.వెంకటరావు.. ఆర్డీవో ఎస్.మల్లిబాబుతో కలిసి పరిశీలించారు. హాజరయ్యే అతిథులు, సాధారణ ప్రజలకు ఇబ్బంది లేకుంటా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దారు ఎస్ఎల్ఎన్ కుమారి, డీఆర్‌డీఏ ఏపీడీ జిలాని తదితరులు పాల్గొన్నారు.

గాత్ర కచేరి చేస్తున్న కశ్యప్ మహేష్

అలరించిన సంగీత కచేరీ

గాంధీనగర్: సంగీత విద్వత్సభ సంక్రాంతి గానసభలను సూర్యకళామందిరంలో నాలుగోరోజు గురువారం ఎం.వి.భారతలక్ష్మి, రాయవరపు సంజీవరావు ప్రారంభించారు. అనంతరం తిరుచ్చికి చెందిన కశ్యప్ మహేష్ గాత్ర కచేరి ఆకట్టుకుంది. సంస్థ ప్రతినిధులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు.

భాషా నైపుణ్యాభివృద్ధికి 'స్పెల్ బి' పోటీలు ఉపయుక్తం

గాంధీనగర్, కాకినాడ నగరం: స్పెల్ బి వంటి పోటీలతో విద్యార్థుల్లో భాషా ప్రావీణ్యంతోపాటు, ధైర్యం, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.నాగమణి అన్నారు. గురువారం గాంధీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కాకినాడ జోన్ 2 పరిధిలోని ఏడు జిల్లాలకు చెందిన రెండో తరగతి నుంచి ఇంటర్ వరకూ చదివే 162 మంది విద్యార్థులు స్పెల్ బీ పోటీల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు తమ మేధస్సు, భాష పట్ల వారికున్న పట్టు, స్పెల్లింగ్ నైపుణ్యాలను ప్రదర్శించారు. విజేతలకు ఆర్జేడీ నాగమణి, జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్, ఉప విద్యాశాఖాధికారులు కేవీవీ సత్యనారాయణ, ఈ.ప్రభాకరశర్మలు ధ్రువపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. సమగ్రశిక్షా బాలికాభివృద్ధి అధికారిణి పి.ఉమామహేశ్వరి, ఎంఈవోలు గణపతి సుబ్బారావు, సిహెచ్.రవి, హెచ్ఎం పి.వి.సత్యనారాయణ, విభా సభ్యుడు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలతో ఆర్జేడీ నాగమణి, డీఈవో రమేష్ తదితరులు

సురేష్‌నగర్‌లో పోలీసుల గస్తీ

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ మూడో డివిజన్ పరిధిలోని సురేష్‌నగర్ నగరపాలక ఉద్యానం ఆకతాయిలకు అడ్డాగా మారింది. చీకటి పడితే ఇక్కడ పలువురు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు వాపోయారు. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బ్లూ కోర్టు సిబ్బంది దొరబాబు, పోలీసులు సురేష్‌నగర్ కాలనీతోపాటు ఉద్యానంలో గస్తీ నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులతో చర్చించి రాత్రి పూట నిరంతరం గస్తీ చేపడతామని, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అల్లుకున్న నిర్లక్ష్యం

అచ్యుతాపురం రైల్వేగేటు వద్ద వేణుగోపాలస్వామి ఎదురుగా గల రోడ్డులో విద్యుత్తు స్తంభాలకు పొదలు ఇలా అల్లుకుపోయాయి. నెలల తరబడి ఇలా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తీగలను తొలగించాలని స్థానికులు, నగర వాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గాంధీనగర్

తవ్వి వదిలేశారిలా..!

కాకినాడ మూడో డివిజన్ పరిధిలోని గొడారిగుంట మూడు గుళ్ల వద్ద భూగర్భ కేబుళ్ల నిమిత్తం తవ్వకాలు చేపట్టారు. పనులు పూర్తయిన తరువాత రాళ్లను, మట్టిని తొలగించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో రాత్రి రాకపోకల సమయంలో ప్రమాదాలకు గురవుతున్నామని వాహన చోదకులు, పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

పొగతో ఉక్కిరిబిక్కిరి..

కాకినాడ రేచర్లపేటలోని ఓ వీధిలో రహదారి పక్కన చెత్తకు నిప్పంటించడంతో దట్టమైన పొగ వ్యాపించింది. దాంతో ఆ ప్రాంతవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చెత్తలో ఉండే ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్స్ వ్యర్థాల దహనంతో వచ్చే పొగతో తీవ్ర అనారోగ్య సమస్యల పాలవుతున్నామని వారు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, మసీదుసెంటర్

తాకితే.. ప్రమాదమే!

కాకినాడ వెంకట్‌నగర్‌లోని భాస్కర్ స్కూల్ రహదారిలో నాలుగు రోడ్ల కూడలి వద్ద ఓ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ కింద చెత్తాచెదారంతోపాటు ఎండుకొమ్మలు, ఆకులు పేరుకుపోయాయి. పొరపాటున ఏ మాత్రం నిప్పురవ్వ పడినా పెనుప్రమాదానికి ఆస్కారం ఉంది. రోజులు గడుస్తున్నా సిబ్బంది ఎవరూ చెత్తను తరలించడం లేదని, ఎండు ఆకులు ఎగిరి ఇళ్ల ముందు పడుతున్నాయని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు విజ్ఞప్తిచేస్తున్నారు.

- న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

లబ్ధిదారుల్లో సంతృప్తిస్థాయి పెంచాలి

కాకినాడ కలెక్టరేట్: ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారుల్లో సంతృప్తిస్థాయిని పెంచాలని సెర్ప్ సీఈవో వాకాటి అరుణ సూచించారు. గురువారం ఆమె అమరావతి నుంచి పెన్షన్ డైరెక్టర్ సుధాకర్‌తో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, డీఆర్‌డీఏ-సెర్ప్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీఆర్‌డీఏ కార్యాలయం నుంచి పీడీ జి.శ్రీనివాసరావు, డీపీఎం ఐ.రాయ్, సిబ్బంది , మండలాల నుంచి ఎంపీడీవోలు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు మంజూరు చేయాలి

సాంబమూర్తినగర్: కాకినాడ కార్పొరేషన్ పరిధిలో వృద్ధాప్య పింఛన్లు అందని వారు చాలామంది ఉన్నారని, కొత్త పింఛన్లు మంజూరు చేయాల్సిన ఆవశ్యకత కూటమి ప్రభుత్వంపై ఉందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, మాజీ కౌన్సిలర్ దూసర్లపూడి రమణరాజు కోరారు. సర్వే చేసి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

కార్పొరేషన్ స్థలాన్ని కాపాడాలని వినతి

బాలాజీచెరువు: స్థానిక 41వ డివిజన్, గాంధీనగర్, రెడ్‌క్రాస్ వీధిలో ఖాళీగా ఉన్న కార్పొరేషన్ స్థలాన్ని కాపాడాలని మల్లయ్య అగ్రహారానికి చెందిన కంచి సుబ్బారావు అధికారులను కోరారు. స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, దీనిని అడ్డుకుని చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈవీఎంల భద్రతకు చర్యలు

కాకినాడ కలెక్టరేట్: ఈవీఎంలు, వీవీ పాట్స్ భద్రతకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వభరత్ తెలిపారు. గురువారం ఆయన అధికారులతో కలిసి కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాం పరిశీలించారు. ఇక్కడ భద్రతా చర్యలపై ఆరా తీశారు. ఈ గోదాముకు అన్నివైపులా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తహసీల్దారు వి.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం ఉన్నారు.

ఓటుహక్కుపై అవగాహన

సాంబమూర్తినగర్(కాకినాడ): జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపీజే) సంస్థ ఆధ్వర్యంలో గురువారం పైడా డిగ్రీ కళాశాలలో 'ఓటు-ప్రాధాన్యం, ఓటర్ల హక్కులు-దేశ ప్రగతి' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు మొహమ్మద్ హలీమ్, న్యాయవాది సయ్యద్ సాలార్, పైడా కళాశాల ప్రిన్సిపల్ ఎస్పీ రాజు, వైస్ ప్రిన్సిపల్ విశ్వనాథం, అబ్దుల్ అజీజ్ పాల్గొని అవగాహన కల్పించారు.

ప్రగతి చక్రం.. పెరిగిన పండగ ఆదాయం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ)కి సంక్రాంతి పండగ పెద్దఎత్తున ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందుగానే జనవరి 8 నుంచి 19 వరకు కాకినాడ జిల్లా నుంచి పలు రూట్లలో ప్రత్యేక బస్సులు నడపడం ద్వారా మొత్తం రూ.56.70 లక్షల వరకు ఆదాయం సమకూరింది. ఈ ప్రత్యేక బస్సులు 1,34,756 కిలోమీటర్ల మేర తిరిగాయి. కాకినాడ డిపో నుంచి హైదరాబాదుకు ఇంద్ర ఏసీ బస్సులు 6, లగ్జరీ బస్సులు 7 చొప్పున ఏర్పాటు చేశారు. తుని, ఏలేశ్వరం డిపోల నుంచి మూడేసి సర్వీసులు తిరిగాయి. ఇవే కాకుండా ఇతర ప్రాంతాలకు రోజువారీ ప్రత్యేక బస్సులు నడిపారు.

కాకినాడ ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల రద్దీ

డిపో	ప్రత్యేక బస్సులు	ఆదాయం (రూ.లలో)
కాకినాడ	84	24.97 లక్షలు
తుని	48	16.84 లక్షలు
ఏలేశ్వరం	56	14.45 లక్షలు

గతేడాది కంటే అధికం..

సంక్రాంతి పండగ రోజుల్లో మొత్తం 186 ప్రత్యేక బస్సులు నడపగా రూ.56.70 లక్షల ఆదాయం సమకూరింది. గత ఏడాది పండగ సీజన్‌లో మొత్తం 177 బస్సుల ద్వారా రూ.49.25 లక్షల ఆదాయం సమకూరింది. గత ఏడాది కంటే రూ.7 లక్షల అదనపు ఆదాయం వచ్చిందని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు చెప్పారు. మరోవైపు కార్గో పార్సిళ్ల ద్వారా పండగ సీజన్‌లో ఆదాయం పెరిగిందని వివరించారు.

శిశు మరణాల నిరోధమే లక్ష్యం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లాలో శిశు మరణాలను తగ్గించడమే లక్ష్యంగా వైద్య సిబ్బంది వివిధ శాఖల సమన్వయంతో పనిచేయాలని డీఐవో డా.కేవీ సుబ్బరాజు అన్నారు. గురువారం కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా సబ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో గత డిసెంబరులో చోటుచేసుకున్న 31 శిశు మరణాలకు కారణాలు విశ్లేషించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో శిశు మరణాలు జరగకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. జనన సమయంలో ఊపిరాడకపోవడం, తల్లి పాలు ఇచ్చే ప్రక్రియ సరిగా లేకపోవడం వల్ల పాలు బిడ్డ ఊపిరితిత్తుల్లోకి చేరి శ్వాస ఆడకపోవడం, నెలలు నిండకుండా జన్మించడం తదితర కారణాలను గుర్తించామన్నారు. కమిటీ సభ్యులు రాంబాబు, లక్ష్మీకిరణ్, విల్సన్, జ్యోతి, బాలాంజలి, నీలవేణి, జెస్సికా ఫ్లోరా, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వైద్యాధికారులు

కావలెను
1) OT Technician / Asst (Male)
2) Receptionist (Female)
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత.
ఆకర్షణీయమైన జీతం.
సృజన హాస్పిటల్
శ్రీనగర్, కాకినాడ.
94414-16666

అశ్రునివాళి



చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిరస్థానం పొందిన మీ అకాల మరణం మాకు తీరనిలోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... మీ కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము

కీ॥శే॥ కారుమూరి పవన్‌కుమార్ గారు
హిందీ మాస్టర్ గారి అబ్బాయి, పెట్రోల్ బంక్ పవన్ గారు

ఓలేటి మారుతి ఆదిత్య (కాకినాడ)
పల్లెల రమేష్ బాబు
ఒబిలిశెట్టి రాధాకృష్ణ
లంక వరాహాలబాబు
లంక చందు
గోడి శ్రీకాంత్
శ్రీకాంత్ పార్ట్‌నర్ చిన్ని
లంక సతీష్
షేక్ సన్నని
చేకూరి శివ
భోగర్త రాజేంద్ర
రాజు (యానాం)

క్రికెట్ టోర్నమెంట్‌కు మహిళా న్యాయవాదుల పయనం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఈ నెల 25న హిమాచల్ ప్రదేశ్‌లో జరిగే మహిళా న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్‌కు కాకినాడ బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాదులు గురువారం పయనమయ్యారని జట్టు కోచ్, సీనియర్ న్యాయవాది జి.సునీల్‌కాంత్ తెలిపారు. జట్టు కెప్టెన్ వేమూరి బిందుశ్రీ, వైస్‌కెప్టెన్ ఉద్దండి ఉమాగౌరి ఆధ్వర్యంలో న్యాయవాదులు కె.నాగజ్యోతి, రోజారాణి, శైలజ, ప్రియదర్శిని, ఇందుకూరి దేవి, జ్యోతి, సునీత, దుర్గ, శ్రీవాణి జట్టులో ఉన్నారని చెప్పారు.

నలుగురికి జైలు

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా నలుగురికి రెండు రోజుల జైలు, ఇద్దరికి రూ.10వేల చొప్పున జరిమానా విధించారని కాకినాడ వన్‌టౌన్ సీఐ ఎం.నాగదుర్గారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

13 మంది రౌడీషీటర్ల బైండోవర్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని 13 మంది రౌడీషీటర్లను స్థానిక ఎంఆర్వో ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేయించినట్లు సీఐ ఎం.నాగదుర్గారావు గురువారం తెలిపారు. ఇకపై సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

సురక్షిత ప్రయాణ వాతావరణం కల్పించాలి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: ప్రజా రవాణా వ్యవస్థలో మహిళలకు, ఇతర ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించడం సామాజిక బాధ్యత మాత్రమే కాకుండా చట్టబద్ధమైన కర్తవ్యమని కాకినాడ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ కమిషనర్ ఎంయూవీ మనోహర్ అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ డిపో గ్యారేజీ వద్ద ఆర్టీసీ డ్రైవర్లు, సీసీ బస్సులు, మ్యాక్సీ క్యాబ్ యజమానులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంవీఐలు ఎం.హరినాథ్‌రెడ్డి, డి.శ్రీకాంత్‌బాబు పాల్గొని డ్రైవర్లు విధి నిర్వహణలో పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఐ ఎం.హరినాథ్‌రెడ్డి

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ వైద్య నిపుణులచే ఇప్పుడు కాకినాడ లో
Apollo HOSPITALS HYDERABAD
ఆర్థోపెడిక్ క్లినిక్

డా సోమశేఖర్ రెడ్డి
MBBS, MS (Orthopaedic), MCh (Liverpool, UK)
కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ సర్జన్
25 జనవరి 2026 | 9 am - 12 pm
డా ఎం.వి. రమణారావు హాస్పిటల్, రామారావు పేట.
25 జనవరి 2026 | 2:30 pm - 6 pm
సన్ రైజ్ హాస్పిటల్, గోకుల్ స్ట్రీట్, భానుగుడి జంక్షన్.
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
• తుంటి, మోకాలు, భుజం మొదలైన కీళ్ల మార్పిడి
• మోకాళ్ళ సమస్యలు
• మోకాలు, భుజం యొక్క ఆర్థోస్కోపీ ఆపరేషన్లు అవసరమైనవారు.
• అత్యాధునిక రోబోటిక్ సర్జరీ ద్వారా మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స చేయబడును.
అపాయింట్మెంట్ కొరకు: +91 8074 936 811

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

గౌరీదేవికి వెండి ఆభరణాలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీగౌరీసమేత మార్కండేయస్వామి ఆలయానికి వెండి అభయ హస్తాలను ఎన్నేటి చక్రసూర్యనారాయణ దంపతులు గురువారం అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఆభరణాలను గౌరీదేవికి అలంకరించారు. రూ.1.20 లక్షల విలువైన 350 గ్రాముల వెండితో చేయించామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భీమేశ్వరుడికి నారా భువనేశ్వరి పూజలు

సామర్లకోట: కుమారారామా భీమేశ్వరాలయంలో స్వామి వారిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి దర్శించుకున్నారు. గురువారం ఆలయానికి వచ్చిన ఆమెకు ఈవో నీలకంఠం, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కంటే జగదీష్ మోహన్, వేదపండితులు స్వాగతం పలికారు. ఆలయ నంది మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం పలికారు. స్వామి, అమ్మవార్ల చిత్రపటం, ప్రసాదాలను వారికి అందజేశారు. తెదేపా నాయకులు, అధికారులు వెంట ఉన్నారు.

భీమేశ్వరుడిని దర్శించుకుంటున్న భువనేశ్వరి

హెచ్‌సీలకు సత్కారం

పెద్దాపురం: పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుళ్లుగా పని చేస్తున్న షేక్ మౌలానా, జి.సూర్యలకు ఏఎస్సైలుగా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు వీరిని గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ విజయ్‌శంకర్, ఎస్సై మౌనిక, సిబ్బంది సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

దర్గా ఆవరణలో అన్నదానం

పెద్దాపురం: పాతపెద్దాపురంలోని షేక్ హజరత్ మదీనా పాచ్చాఔలియా(తొమ్మిది మూర్ల సాయిబు) ఉరుసు ముగింపు సందర్భంగా గురువారం అన్నదానాన్ని ఎస్సై మౌనిక చేతుల మీదుగా ప్రారంభించారు. దర్గాకమిటీ అధ్యక్షుడు ఎంఎల్ అలీ, ఆషిక్ అలీ, ఆరిఫ్ అలీ, రిజ్వాన్, మున్నీ, స్వర్ణతేజ, శేఖర్, రాజేష్, దుర్గా తదితరులు పాల్గొన్నారు. సహకరించిన ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ శేషారెడ్డి తదితరులకు అలీ కృతజ్ఞతలు తెలిపారు.

శిరస్త్రాణం ధరించండి

పెద్దాపురం: శిరస్త్రాణం ధరించడం వల్ల ప్రమాద సమయంలో ప్రాణాలు నిలుపుకోవచ్చని సీఐ విజయ్‌శంకర్ తెలిపారు. గురువారం పెద్దాపురంలో శిరస్త్రాణం ధరించి ప్రజలను చైతన్యం చేసేలా పోలీసులు ప్రదర్శన నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమై పురవీధుల గుండా సాగింది. ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయం తెలుసుకోండి

పిఠాపురం: విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన అవసరమని, పరిశోధనలు చేయాలని ఏడీఏ స్వాతి అన్నారు. గురువారం పిఠాపురం జగ్గయ్యచెరువులోని గురుకుల పాఠశాలలో భూసార పరీక్షలు, ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మట్టి స్వరూపం తెలుసుకోవడం నేర్పారు. మల్లాంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏవో గంగాధర్, ప్రిన్సిపల్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

అతివల పంట.. ఆరోగ్యమే ఇంట..!

– న్యూస్‌టుడే, సర్పవరం, పిఠాపురం

కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలోని కాకినాడ అర్బన్ ప్రాంతాలు, పిఠాపురంలోని మహిళలు మిద్దె తోటల పెంపకం చేపడుతున్నారు. ఎలాంటి రసాయనాలు వాడకుండా వంటింటి వర్థాలే ఎరువుగా సేంద్రియ పద్ధతిలో కుటుంబానికి అవసరమైన ఆకు కూరలు, కూరగాయలు, పూలు పండిస్తున్నారు. దాంతో నిత్యం శారీరక వ్యాయామంతోపాటు ఆరోగ్యం, ఆహ్లాదం పొందుతున్నామని సంతోషంగా చెబుతున్నారు.. కాకినాడ అర్బన్‌కు చెందిన వాసంశెట్టి గౌరి, బోగుల రంగవల్లి, పిఠాపురానికి చెందిన సావిత్రి.

ఆరేళ్లుగా ఆసక్తితో..

కాకినాడ అర్బన్ మూడో డివిజన్‌లో చెట్లకు నీరుపోస్తున్న వాసంశెట్టి గౌరి

కాకినాడ అర్బన్ పరిధి శాస్త్రినగర్‌కు చెందిన వాసంశెట్టి గౌరి ఇంటి మిద్దెపై ఆరేళ్లుగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పూలు పండిస్తున్నారు. ఉల్లిపాయలు, దుంపలు వంటివి కాకుండా బెండ, బీర, ఆనప, గోరుచిక్కుడు, బీర, దొండ, టమాటా, చిక్కుడు తదితర కూరగాయలు, తోటకూర, గోంగూర, మెంతికూర తదితరాలు, బంతి, చేమంతి, వివిధ రకాల మందారాలు, గులాబీలు, చామంతి మొక్కలు పెంచుతున్నారు. మార్కెట్‌కు వెళ్లకుండానే సొంతంగా పండించిన కూరగాయలు, ఆకుకూరలతోనే వంట పూర్తి చేసుకుంటున్నారు. ఇంటి ఖర్చులు కూడా ఆదా చేసుకుంటున్నారు.

ఎంచక్కా సేంద్రియ పంటలు..

కాకినాడ అర్బన్ గొడారిగుంటకు చెందిన బోగుల రంగవల్లి పదేళ్లుగా ఇంటి ఆవరణ, మిద్దెపైన తోటలు పెంచుతున్నారు. రసాయనాలతో పండించిన పంటలు తింటే వచ్చే అనారోగ్యాల బారినపడకుండా సొంతంగా ఇంటిలో తయారు చేసుకునే ఎరువులు, కషాయాలతో కూరగాయలు, పండ్లు పండించుకుని తింటున్నారు. డ్రాగన్ ఫ్రూట్, అవకాడో చెట్లు పెంచుతున్నారు. చుట్టుపక్కల వారికీ పంచుతున్నారు. మొక్కల పెంపకంతో ఇంటి ఆవరణ పచ్చగా, చల్లగా ఉంటుందని చెబుతున్నారు.

కాకినాడ అర్బన్‌లో మిద్దె తోటలో బోగుల రంగవల్లి

మొక్కలు పెంచుతున్న సావిత్రి

భవనమే భూమిగా..

పిఠాపురంలోని కోటగుమ్మం సెంటర్ సమీపంలో రామోజీ సావిత్రి కుటుంబం 60 గజాల స్థలంలో ఇల్లు నిర్మించుకుంది. పరిసరాలన్నీ నిర్మాణాలే కావడంతో ఇంటిపై మొక్కల పెంపకం చేపట్టారు. పదేళ్లుగా పూలు పూయించి పూజకు వాడుకుంటున్నారు. పండ్లు కాయించి హాయిగా తింటున్నారు. కూరగాయలు సొంతంగానే పండించుకుంటూ ఉండడంతో వంటింటి ఖర్చు తగ్గింది. మొక్కలన్నింటికీ సేంద్రియ ఎరువే వేస్తున్నామని తెలిపారు.

ఎమ్మెల్యే అర్జీలు స్వీకరిస్తారు.. నేడు

పెద్దాపురం: పెద్దాపురంలో శుక్రవారం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజాసూరిబాబురాజు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పార్టీ పట్టణ అధ్యక్షుడు రంధి సత్యనారాయణ తెలిపారు. అంతకుముందు మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తామన్నారు.

మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు

పిఠాపురం: మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో శుక్రవారం పిఠాపురంలో మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు తెదేపా కార్యాలయం నుంచి ఉప్పాడ బస్టాండ్ సెంటర్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీ ఉంటుందన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు

పెద్దాపురం: సిరివాడ, కాండ్రకోట, చదలాడ, కొండపల్లి గ్రామాల్లో గురువారం పశుసంవర్థకశాఖ ఆధ్వర్యంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఏడీ డాక్టర్ రామస్వామి, డాక్టర్ రాకేష్, గంగాభవానీ, మస్తాన్‌బీ సేవలందించారు.

ఎంపికైన కరాటే జట్టుతో ఎమ్మెల్సీ పద్మశ్రీ తదితరులు

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

సర్పవరం: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, ఇతర రంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ పద్మశ్రీ తెలిపారు. తిమ్మాపురం అక్నూ పీజీ క్యాంపస్‌లో గురువారం ప్రిన్సిపల్ ప్రశాంతిశ్రీ అధ్యక్షతన ఎమ్మెల్సీ పద్మశ్రీ ముఖ్యఅతిథిగా అక్నూ విశ్వవిద్యాలయ, అంతర్ కళాశాలల కరాటే మహిళలు, పురుషుల జట్ల ఎంపికలు జరిగాయి. వివిధ కళాశాలల నుంచి హాజరైన వారి నుంచి మహిళల జట్టుకు నలుగురు, పురుషుల జట్టుకు నలుగురు చొప్పున ఎంపికయ్యారు. పీడీ రాంగోపాల్, వెంకటరమణ, నాగు, శ్రీను, నారాయణ, ఇబ్రహీంబేగ్, సయ్యద్‌సుభాన్, శ్రీనివాసకల్యాణ్, రాధ, ఆసిఫ్‌ఆలీ, రమణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాజులూరు: గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. గురువారం కాజులూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

ఆలయాల్లో పూజలు.. వ్రతాలు

పెదపూడి: పుట్టకొండ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు గోపాలాచార్యులు అభిషేకాలు చేసి ఉత్సవ విగ్రహానికి పల్లకిసేవ చేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అనంతాచార్యులు పర్యవేక్షణలో స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ✦ **పెదపూడి:** పెదపూడి శ్రీశిర్డీ సాయిబాబా సప్తాహ మహోత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ✦ **పిఠాపురం:** పిఠాపురం శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో అర్చకులు గురువారం సత్యదత్త వ్రతమును వైభవంగా నిర్వహించారు. ఈవో సౌజన్య ఏర్పాట్లు పర్యవేక్షించారు.

దాళ్వా రైతులకు 23,600 మెట్రిక్ టన్నుల యూరియా

గొల్లప్రోలులో దస్త్రాలు తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయశాఖాధికారి విజయ్‌కుమార్

గొల్లప్రోలు: జిల్లాలో దాళ్వా సాగుకు ఇంత వరకు 23,600 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ తెలిపారు. యూరియా పంపిణీ, ఈ-పంట నమోదు తీరును గొల్లప్రోలులో గురువారం పరిశీలించారు. దస్త్రాలు తనిఖీ చేసి అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. చేబ్రోలులో ఈ-పంట నమోదును ప్రత్యక్షంగా పరిశీలించి రైతులతో ముచ్చటించారు. ఏడీఏ స్వాతి, ఏవో సత్యనారాయణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

సామర్లకోట: సామర్లకోట పట్టణంలో శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ప్రభాకర్ గురువారం తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భీమవరంపేట, బళ్లమార్కెట్, చిన్నవీధి, సంగీతరావుపేట, గోలివారివీధి, వీరరాఘవపురం, అయోధ్యరామపురం, యలంపేట, మఠంసెంటర్, నిమ్మతోట, సత్యనారాయణపురం, కొత్తూరు ప్రాంతాల్లో విద్యుత్తును నిలిపివేస్తామన్నారు. ● **గొల్లప్రోలు:** లైన్లలో త్రీఫేజ్ సరఫరా పనుల నేపథ్యంలో తాటిపర్తి, చినజగ్గంపేటకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు. ● **రేపు.. పిఠాపురం:** మల్లాం ఉపకేంద్రం పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మల్లాం, మంగితుర్తి, విరవ గ్రామాల్లో ఉండదన్నారు. ● **పెద్దాపురం:** పాండవులమెట్ట వద్దనున్న ఉపకేంద్రంలో వార్షిక మరమ్మతులతో ఈ నెల 24న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ప్రభాకర్ తెలిపారు. కట్టమూరు, జె.తిమ్మాపురం గ్రామాల్లోని వ్యవసాయ సర్వీసులకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

పిఠాపురం(కొత్తపల్లి): కొత్తపల్లి మండలం రమణక్కపేట ఎంపీఎస్ నంబర్-1 పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేందుకు వీలుగా ప్లేట్లు, గ్లాసులను జనసేన నేత, సురక్ష మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి అధినేత జ్యోతుల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. గురువారం పాఠశాలకు వెళ్లి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును ఆయన పరిశీలించారు. మరో దాత పల్ల సుజన్‌రాజ్‌కుమార్ క్రీడా సామగ్రి అందించారు. ఎంఈవో వేణుగోపాల్, హెచ్‌ఎం పెద్దబ్బాయి, పాఠశాల ఛైర్మన్ అప్పారావు, మాజీ సర్పంచి అమ్మాజీ పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస్

నా క్లయింటు అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్, పిఠాపురం వారు ఇచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిస్టరు తనఖాగా ఉంచుకొని ఋణమును మంజూరు చేయబోతున్నారు. సదరు ఆస్తి ముమ్మిడి వీరబాబు గారి భార్య పుణ్యమంతుల విజయ గారి స్వార్జితపు ఆస్తి అనియూ, అనగా ది.24.04.2025న ఫక్రుద్దీన్‌పాలెం గ్రామ కాపురస్తులు ముమ్మిడి గవర్రాజు గారి నుండి క్రియమును పొంది శ్రీ సామర్లకోట సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.3969/2025రుగా రిజిష్టరు కాబడిన క్రియ దస్తావేజు రీత్యా దఖలు పడి తడావిగా సదరు ఆస్తి పుణ్యమంతుల విజయ గారి స్వాధీన హక్కుభుక్తములలో ఉన్నదనియూ, సదరు ఆస్తికి లింకు డాక్యుమెంట్ అనగా ముమ్మిడి గవర్రాజు గారు ది. 28.08.1997న సత్తి నారయ్య గారి నుండి క్రియం పొంది శ్రీ సామర్లకోట సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.3251/1997రుగా రిజిష్టరు కాబడిన క్రియ దస్తావేజు చెదలు తినివేసిన కారణముగా పోయినదనియూ, అందువల్ల సదరు లింకు డాక్యుమెంట్ సర్టిఫైడ్ కాపీ మాత్రమే కలదనియు నా క్లయింటుకు నమ్మబలికియున్నారు. కావున సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల నేటినుండి 7 రోజులలోగా వ్రాతపూర్వకముగా క్రింది చిరునామా వారికి తెలియజేయవలెను. గడువులోగా ఎట్టి అభ్యంతరములు రానియెడల షెడ్యూలు ఆస్తి నిర్వివాద, నిష్పేచి ఆస్తి అని భావించి నా క్లయింటు ఋణ మంజూరు ప్రక్రియలో ముందుకు పోగలరు. గడువు తరువాత వచ్చిన అభ్యంతరములు నా క్లయింటు బ్యాంక్‌ను బైండ్ చేయజాలవు.

షెడ్యూలు: కాకినాడ జిల్లా, సామర్లకోట సబుడి, పిఠాపురం మండలం ఫక్రుద్దీన్‌పాలెం గ్రామపంచాయితీకి చెందిన, ఫక్రుద్దీన్‌పాలెం గ్రామం తాలూకు సర్వే నెం. 12రు, రి.సర్వే నెం.12/1రు, డోరు నెం.2-130రు ఇంటికి సమీపంలో గల చ.గ. 194లు = 161.02 చ.మీ లు స్థలమునకు హద్దులు, కొలతలు. **తూర్పు:** ముమ్మిడి సత్యనారాయణ గారి స్థలం-అ.33అం 04లు **దక్షిణం:** ముమ్మిడి నాగేశ్వరరావు గారి యిల్లు కొంత, దారి మార్గం కొంత- అ.51 అం.06లు. **పడమర:** రంగనాథం తాతారావు గారి యిల్లు-అ.34 లు. **ఉత్తరం:** మల్లిరెడ్డి భూషణం గారి స్థలం-అ.52 లు. సదరు హద్దుల మధ్యస్థమైన చ.గ.194లు = 161.02 చ.మీ లు ఖాళీ నివేశన స్థలము సమస్త హక్కులతో.

పచ్చాల రంగనాయకులు, న్యాయవాది,
డో.నెం.4-31A, చిత్రాడ- 533450, సెల్ నెం: 99088 56425

గ్రంథాలయంలో తనిఖీ

పిఠాపురం: పిఠాపురం శాఖాగ్రంథాలయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠకుల సంఖ్య ఎలాఉందనే అంశాలపై ఆరా తీశారు. పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను చేరువచేయాలన్నారు. గ్రంథాలయ అధికారి వెంకటరాము సొంత భవనం కావాలని కోరారు.

చెత్త ఎత్తడం లేదు..

గొల్లప్రోలు కమ్మరశాలవీధిలో రోడ్డుపక్కన చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. రోజుల తరబడి తొలగించకపోవడంతో డంపింగ్‌యార్డ్‌లా మారి దుర్వాసన, దోమల ఉద్ధృతితో రోగాలు ప్రబలుతున్నాయి. చెత్తను తొలగించే పనులు నిర్వహిస్తామని పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

అసంపూర్తిగా వదిలేశారు..

పిఠాపురం మండలం పి.దొంతమూరు గ్రామంలోని సచివాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా ఉండిపోయింది. దాదాపు అయిదేళ్ల క్రితం దీని పనులు మొదలయ్యాయి. అప్పట్లో వైకాపా ప్రభుత్వం గుత్తేదారుకు బిల్లుల నిధులు చెల్లించక పనులు పూర్తి చేయలేదు. ఏఈ నూకరాజును అడగ్గా త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

కుక్కలు భయపెడుతున్నాయ్..

కరపలో కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో చిన్నారులు, వృద్ధులు బయటకు రావడానికే భయాందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో వీధుల్లో గుంపులుగా తిరుగుతూ పిల్లలు, వృద్ధులపై దాడి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావుకు సమస్య చెప్పగా వీధి కుక్కలకు కు.ని.శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, కరప

ప్రధాన కాలువ శుభ్రపడింది..

ఈనాడు కథనాలకు స్పందన

గొల్లప్రోలు: గొల్లప్రోలు ప్రధాన రహదారి పక్కనున్న కాలువల్లో పూడిక తొలగింపు పనులను గురువారం చేపట్టారు. ఈ నెల 20న 'ఈనాడు'లో సమస్యపై వచ్చిన కథనానికి నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు స్పందించారు. పూడిక తొలగింపు పనులు చేయించారు.

చెత్త తొలగింది..

సామర్లకోట: గణేష్‌కాలనీ రోడ్డులో పేరుకుపోయిన చెత్తతో ప్రజలు ఇబ్బందిపడుతున్న సమస్యపై 'ఈనాడు'లో వచ్చి చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. గురువారం పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగింపజేశారు.

సత్వరం గుంత పూడ్చారు..

గొల్లప్రోలు: చెందుర్తి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చే పనులు అధికారులు సత్వరం చేపట్టారు. సమస్యను స్థానికుల సమాచారంతో ఏఈ లోవరాజుకు చెప్పగా గుంత పూడ్పించే పనులు గురువారం నిర్వహించారు.

కావలెను
1) OT Technician / Asst (Male)
2) Receptionist (Female)
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత.
ఆకర్షణీయమైన జీతం.
స్వజన హాస్పిటల్
శ్రీనగర్, కాకినాడ.
✆ 94414-16666

అశ్రునివాళి

చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలలో సుస్థిరస్థానం పొందిన మీ అకాల మరణం మాకు తీరనిలోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... మీ కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము

కీ॥శే॥ కారుమూరి పవన్‌కుమార్ గారు
హిందీ మాస్టర్ గారి అబ్బాయి, పెట్రోల్ బంక్ పవన్ గారు

ఓలేటి మారుతి ఆదిత్య (కాకినాడ) | శ్రీకాంత్ పార్ట్‌నర్ చిన్ని
పల్లెల రమేష్ బాబు | లంక సతీష్
ఒబిలిశెట్టి రాధాకృష్ణ | షేక్ సన్ననీ
లంక వరాహాలబాబు | చేకూరి శివ
లంక చందు | భోగర్త రాజేంద్ర
గోడి శ్రీకాంత్ | రాజు (యానాం)

భార్యాభర్తల బలవన్మరణ యత్నం

పిఠాపురం: మల్లాంలో భార్యాభర్తలు ఆత్మహత్యాయత్నం చేశారు. గ్రామీణ ఎస్సై జాన్ బాషా తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వివాహిత సంక్రాంతికి పుట్టింటికి వెళ్తూ.. భర్తకు డ్వాక్రా రుణం చెల్లించాల్సిన డబ్బు దాచమని ఇచ్చింది. బుధవారం వచ్చి అడగ్గా ఖర్చయిపోయాయని భర్త చెప్పడంతో అతన్ని బెదిరించేందుకు గురువారం క్రిమిసంహారక మందు తాగింది. భర్త కూడా రసాయనం తాగాడు. ఇద్దరూ ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

అనుమానాస్పద మృతిగా కేసు

సర్పవరం: వాకలపూడికి చెందిన చెరుకు అమ్మోరియ్య(35) ఏపీఐఐసీ పారిశ్రామిక వాడలోని ఓ బయో డీజిల్ పరిశ్రమలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి డ్యూటీకి వెళ్లాడు. గురువారం ఉదయం అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. యాజమాన్యం వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించి చికిత్స నిమిత్తం కాకినాడ పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య అప్పాయమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని సర్పవరం స్టేషన్ హెచ్‌సీ అరుణ్‌కుమార్ తెలిపారు.

స్పెల్ బీలో రాష్ట్రస్థాయికి ఎంపిక



లోకేశ్‌ను అభినందిస్తున్న ఆర్జేడీ నాగమణి

పెద్దాపురం: ఆర్బీ కొత్తూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థి బొనగాల లోకేశ్ కాకినాడలో ప్రాంతీయ స్థాయిలో గురువారం నిర్వహించిన స్పెల్‌బీ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవాణి తెలిపారు. లోకేశ్‌ను విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకురాలు జి. నాగమణి అభినందించారన్నారు.

మహిళల ఉపాధికి ఊతం

ఎంబ్రాయిడింగ్ వర్కులో శిక్షణ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: మహిళలు ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుని చేతివృత్తుల్లో శిక్షణ పొంది ఉపాధికి బాటలు వేసుకుంటున్నారు. బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో తాళ్లరేవు మండలంలో కోరింగ, సీతారామపురం, జార్జిపేట, తాళ్లరేవు, కాజులూరు మండలంలో కాజులూరు, గొల్లపాలెం, అర్యవటం, జగన్నాథగిరి గ్రామాల్లో మగ్గం (ఎంబ్రాయిడింగ్) వర్కుపై శిక్షణ ఇచ్చారు. 30 నుంచి 40 మంది చొప్పున గ్రూపులుగా ఏర్పడి మూడు నెలల పాటు వర్కుపై శిక్షణ పొందారు. వీరిలో ఏడు నుంచి డిగ్రీ వరకు చదివిన మహిళలున్నారు.

జార్జిపేటలో మగ్గం వర్కు నేర్చుకున్న మహిళలు

పల్లెల్లోనూ గిరాకీ..

మగ్గం(ఎంబ్రాయిడింగ్) డిజైన్లతో మహిళలు ఉపాధి పొందుతున్నారు. బ్లౌజ్, చీరలపై మగ్గం వర్కు డిజైన్ల ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని శిక్షకురాలు పొనుగుమట్ల ప్రమీల అన్నారు. దుస్తులకు అదనపు హంగులు అద్దం ద్వారా ఒక్కోదానిపై రూ.1500 నుంచి రూ.10 వేల వరకు తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉపాధి లభిస్తోందని మహిళలు చెబుతున్నారు. ప్రతి మహిళ స్వయంగా ఎదగాలని, ఆర్థికంగా బలోపేతం కావాలని చేతివృత్తులపై మహిళలకు శిక్షణ ఇస్తున్నామని బీమా బాయి మహిళా మండలి అధ్యక్షురాలు వాసంశెట్టి నందివర్ధిని పేర్కొన్నారు.

26 నుంచి నాటికల పోటీలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు ఉభయ తెలుగురాష్ట్రాల నాటికల పోటీలు నిర్వహిస్తామని నాటక కళాపరిషత్ అధ్యక్షుడు పడాల రవి తెలిపారు. శ్రీమార్కండేయ కల్యాణ మహోత్సవాల్లో భాగంగా స్థానిక అపర్ణా కళాతోరణం, బత్తుల మురళీకృష్ణ కళావేదికపై నాటికల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ నెల 26న రాత్రి తాడేపల్లి అరవింద ఆర్ట్స్ కళాకారులు 'దేవుణ్ణి చూశా', వెలగనేరుకు చెందిన కళాకారులు 'రాత' నాటికలు ప్రదర్శిస్తారన్నారు. 27న రాత్రి విశాఖపట్నం చైతన్య కళాస్రవంతి సభ్యులు 'అ.. సత్యం', కట్టపాడు ఉషోదయ కళానికేతన్ కళాకారులు 'కిడ్నాప్' నాటికలతో ఆకట్టుకుంటారన్నారు. ఈ నెల 28న గుంటూరు అభినయ ఆర్ట్స్, 30న రాత్రి హైదరాబాద్ గోవాడ క్రియేషన్స్ కళాకారులు నాటికలతో అలరిస్తారన్నారు.

శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం
కాండ్రకోట గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా, దేవదాయ ధర్మదాయశాఖ
టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన (3వ పిలుపు)

కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామం నందు వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈ క్రింది వివరించిన లైసెన్స్ హక్కులు అన్నింటికీ ఒక సంవత్సరం కాలపరిమితికి ది.05-02-2026 గురువారం ఉ॥ 11.00 గంటల నుండి శ్రీ తనిఖీదారు, దేవదాయ ధర్మదాయ శాఖ, కాకినాడ వారి సమక్షమున టెండర్-కమ్-బహిరంగవేలం జరుపబడును.

వ.నెం.	వివరం	01-03-2026 తేదీ నుండి	28-02-2027 తేదీ వరకు	ప్రథమ ధరావతు చెల్లించవల్సింది	టెండర్ షెడ్యూల్ ఖరీదు
1.	చీరలు, వాయిలు చీరలు, ఎర్రచీరలు, ఎర్రముక్కలు, రవికలు, గాజులు ప్రోగుచేసుకొనే హక్కునకు మరియు గండ దీపములు, గరగలు విక్రయించుకునే హక్కునకు	01-03-2026	28-02-2027	10,00,000/-	1,000/-
2.	కేశఖండన తలనీలాలు ప్రోగుచేసుకొనే హక్కునకు	01-03-2026	28-02-2027	4,00,000/-	1,000/-
3.	తాళ్లు, రక్షరేకులు అమ్ముకొనే హక్కునకు	01-03-2026	28-02-2027	3,00,000/-	1,000/-
4.	కోళ్లు, మేకలు, ఎనుపోతులు సమర్పణ హక్కునకు మరియు ప్రోగుచేసుకొనే హక్కునకు	01-03-2026	28-02-2027	10,00,000/-	1,000/-

షరతులు: 1 ఈ బహిరంగ వేలంపాట హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల ఉత్తర్వులకు లోబడి జరుపబడును.
▲ ఈ పాటలో పాల్గొనువారు బహిరంగ వేలమునకు ముందు అనగా ఈరోజు నుండి 04-02-2026 మధ్యాహ్నం 2.00 గంటలలోపు వచ్చి దేవస్థానం కార్యాలయంలో రూ.1,000/- లు చెల్లించి టెండర్లు తీసుకుని పాటకాలమందు అనగా ది.05-02-2026 ఉ॥ 10.00 గంటలకు టెండర్ బాక్సులో వేయవలెను.
▲ షరతులు కార్యాలయ పనివేళల్లో సంప్రదించి తెలుసుకొనగలరు. కార్యనిర్వహణాధికారి గ్రేడ్-1, సెల్: 89850 71835

(c) eenadu

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

రోడ్డు నిబంధనలపై అవగాహన

కృష్ణవరం టోల్‌ప్లాజా వద్ద అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కిర్లంపూడి: వాహనచోదకులు తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తూ ప్రాణాలకు ముప్పులేకుండా చూసుకోవాలని సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ తెలిపారు. రహదారి భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని కృష్ణవరం టోల్‌ప్లాజా వద్ద వాహనదారులకు ప్లకార్డులతో అవగాహన కల్పించారు. శిరస్త్రాణం వాడాలని, అతివేగంగా వెళ్లవద్దన్నారు. ఎస్సై జి.సతీష్, టోల్‌ప్లాజా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రాజుపేటలో ప్రజాదర్బార్

తుని గ్రామీణం, న్యూస్‌టుడే : తుని మండలంలోని రాజుపేట గ్రామంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే యనమల దివ్య ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు చింతంనీడి నాగసోమరాజు తెలిపారు.

వెబ్ డెవలపర్ శిక్షణకు దరఖాస్తులు

గాంధీనగర్: కాకినాడ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రాంగణంలోని స్కిల్‌హబ్‌లో వెబ్ డెవలపర్ శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోపీకృష్ణ తెలియజేశారు. ఇంటర్, డిప్లొమా, డిగ్రీ విద్యార్హత కలిగి, 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఆసక్తి గల యువత దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ శివరామకృష్ణను 90107 37998 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

కరుణించమ్మా.. రావులమ్మ..

రావులమ్మ అమ్మవారు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేట ప్రజల ఆరాధ్యదైవం.. రావులమ్మ సంబరాలు నేటినుంచి ప్రారంభం కానున్నాయి. ఏటా సంక్రాంతి తర్వాత కనుమ రోజున ఆలయం వద్ద జాతర నిర్వహించాక నెల రోజుల పాటు వీధుల వారీగా నిర్వహించడం ఆనవాయితీ. గురువారం గెద్దపేట ప్రజలతో మొదలైన సంబరాలు గొల్లపేట, శెట్టిబలిజ, పద్మనాభనగర్, మర్రిమొక్క వీధి, సంఘంపు వీధి, శాలిపేట, నెహ్రూ కాలనీ ప్రజలు వైభవంగా సంబరాలు నిర్వహిస్తుంటారు. సంఘాలు, పేట పేరుతో పోటాపోటీగా ఈ వేడుకలు నిర్వహిస్తుంటారు. దేవతామూర్తులు, రాక్షసులు, పౌరాణిక వేషాలతో వాహనాలపై గ్రామమంతటా తిరిగి చూపరులకు కనువిందు చేస్తుంటారు. ఈ సంబరాల్లో పులివేషాలు, కర్రసాము, మహంకాళి, శక్తివేషాలు, గరగలు, కోలాటం, సాంస్కృతిక నృత్యాలను కూడళ్లలో ప్రదర్శిస్తుంటారు. సంబరాలు జరిగే వీధిలో గ్రామదేవతకు మొక్కులు చెల్లించి పండగ చేసుకుంటారు.

బాలరాముని వార్షికోత్సవ శోభాయాత్ర

కిర్లంపూడి : అయోధ్యలో బాలరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని గ్రామాల్లో గురువారం రథయాత్రను శోభాయమానంగా నిర్వహించారు. మండల హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ, భాజపా కమిటీల నాయకులు నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో సీతారాముల ఉత్సవమూర్తులను ఉంచి మోటార్ సైకిళ్లతో నిర్వహించిన ర్యాలీ సోమవరం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి వారి ఆలయం సన్నిధిలో ప్రారంభించారు. శోభాయాత్రలో తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ పాల్గొన్నారు. నాయకులు శరకణం రాజబాబు, యడాల రాంబాబు, అల్లు శివరామకృష్ణ, దొడ్డా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడిలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

హైవేపై మలుపులు.. జర జాగ్రత్త..!

గండేపల్లి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ప్రయాణం వేగవంతం, సులభతరం. అయితే కొన్ని ప్రమాదకర మలుపుల్లో అప్రమత్తత లేకుంటే భారీ ప్రమాదాలకు ఆస్కారముంది. పండగ, సెలవు దినాల్లో రోజుకి 12 నుంచి 15 వేల వాహనాలు టోల్‌ప్లాజను దాటుతుంటాయి. ఇటీవల ఈ సంఖ్య రెట్టింపు అయ్యిందని అధికారులు పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు మలుపులు గమనిస్తూ వెళ్లాలి.

ప్రమాదాలు జరుగుతున్న తాళ్లూరు హైవే మార్గం

జిల్లాలో ఎన్‌హెచ్‌పై ప్రమాదకరంగా..

ఎన్‌హెచ్-16 దివాన్‌చెరువు నుంచి అనకాపల్లి వరకు 161 కి.మీ మేర విస్తరించి ఉంది. కాకినాడ జిల్లాలో దివాన్‌చెరువు నుంచి తుని వరకూ ఎన్‌హెచ్-16 ఉంది. రాజానగరం, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, కత్తిపూడి, అన్నవరం, తుని తదితర మండలాల మీదుగా రహదారి వెళుతుంది. గండేపల్లి మండలం మురారి, గండేపల్లి, తాళ్లూరులోనూ, జగ్గంపేట మండలం రామవరంలో, ఏలేశ్వరం మండలం యర్రవరం, ప్రత్తిపాడు, కత్తిపూడి, అన్నవరంల్లోనూ ప్రమాదకర మలుపులు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో వాహనదారులు తెలియక వేగాన్ని నియంత్రించలేక గతంలో చాలా ప్రమాదాలు సంభవించాయి. ప్రస్తుత తరుణంలో జాగ్రత్తలు వహించకుంటే భారీ ప్రమాదాలు తప్పవు.

జిల్లాలో రహదారిపై పరిస్థితి ఇలా..
దివాన్‌చెరువు- తుని వరకు కి.మీ.: 92
బ్లాక్‌స్పాట్లు: 58 సీసీ కెమెరాలు: 112

పొగ మంచు.. అప్రమత్తత అవసరం:

కొన్ని రోజులుగా హైవేపై పొగ మంచు వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్రస్తుతం వారం రోజులుగా ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. దూర ప్రయాణికులు, రోడ్డు అవగాహన లేని ఇతర ప్రాంతాల వారు ఈ ప్రమాదకర మలుపుల్లో, మంచు పట్టిన సమయాల్లో అప్రమత్తంగా వెళ్లాలి. లేదంటే భారీ ప్రమాదాలకు గురవుతారు.

రంబల్ స్ట్రిప్స్, సోలార్ బ్లింకర్ల ఏర్పాటు

దివాన్ చెరువు నుంచి తుని వరకు ప్రమాదకర మలుపులు పది వరకు ఉన్నాయి. వీటి వద్ద రంబల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు, సోలార్ బ్లింకర్లు ఏర్పాటు చేశాం. అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్, రోడ్డు నిర్వహణ

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

• రహదారి నిర్మించాలంటూ రోజంతా నిరసన

అడ్డతీగల, రాజవొమ్మంగి, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: అడ్డతీగల మండలం గొంటువానిపాలెం నుంచి ఏలేశ్వరం వెళ్లే ప్రధాన రహదారి ఏళ్ల తరబడి గోతులు, రాళ్లుతేలి ప్రయాణికులు నరకయాతన పడుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదంటూ గిరిజన సంఘం నాయకులు గురువారం ఏలేశ్వరం మండలం లక్ష్మీపురం వద్ద రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఏజెన్సీకి వెళ్లే రమణయ్యపేట-జె.అన్నవరం రహదారిని పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తూ రహదారి సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుంచి చేపట్టిన నిరసన పొద్దుపోయేవరకూ కొనసాగింది. రోడ్డు పనులు ప్రారంభించే వరకు ఇంటికి వెళ్లబోమని భీష్మించారు. ఆదివాసీ, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఏలేశ్వరం నుంచి ఏజెన్సీ ముఖద్వారమైన అడ్డతీగల వెళ్లే రహదారి పూర్తిగా గోతులమయంగా మారడంతో ప్రయాణికులు ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిపై పలుమార్లు గిరిజన సంఘాలు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ అధికారుల్లో స్పందన కొరవడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణం చేపట్టే వరకు నిరసన కార్యక్రమం ఆపేది లేదన్నారు. పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తుగా ఆందోళనకారులను నిలువరించారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూర్యఅప్పారావు ఆధ్వర్యంలో పోలీసులు ఆందోళన జరిగిన ప్రాంతంలో మోహరించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూశారు. రాజవొమ్మంగి ఎంపీపీ వెంకటలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు మురళీకృష్ణ, గిరిజన సంఘం నాయకులు జగన్నాథం, సూరిబాబు, అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

గొంటువానిపాలెం రహదారిపై బైఠాయించి గిరిజన సంఘం నాయకుల నిరసన

పాడి రైతులకు రాయితీలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పాడి రైతులకు ప్రభుత్వం అందించే తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.కృష్ణమూర్తి తెలిపారు. పోతులూరులో గురువారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరం పరిశీలించారు. పాడి రైతులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతు పశువులకు బీమా చేయించాలన్నారు. పెయ్య దూడలు పుట్టించే లింగ నిర్ధారిత వీర్యాన్ని రూ.500 లు నుంచి రూ.150లకు తగ్గించారన్నారు. విజయవాడ సంచాలక కార్యాలయ జేడీ డా.సుధాకర్, డీడీ కాంతారావు, ప్రత్తిపాడు ఏడీ యోగీశ్వర్, పశువైద్యులు సతీష్, మంజూష, సాయికృష్ణ తదితరులు శిబిరంలో 400 పశువులకు వైద్యం చేశారు.

పోతులూరులో పశువులకు చికిత్స చేస్తున్న జేడీ కృష్ణమూర్తి

తుని గ్రామీణం: తిమ్మాపురంలో తేటగుంట పశువైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యాధికారి ఎన్.గోపీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. 150కి పైగా గొర్రెలు, మేకలకు టీకాలు వేశారు.

కోటనందూరు: పశు సంరక్షణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని స్థానిక నేత వెలగా కృష్ణారావు అన్నారు. కోటనందూరులో పశు వైద్యాధికారి రత్నతేజ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పశువులకు అందించే బీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఎల్.డి.పేటలో వైద్యుడు ప్రదీప్ పశు వైద్యశిబిరం నిర్వహించారు.

ఈకేవైసీ నమోదుచేస్తేనే పాసుపుస్తకం

తుని గ్రామీణం, తొండంగి, శంఖవరం: పట్టాదారు పాసుపుస్తకాలు పొందగోరువారు ముందుగా ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. డి.పోలవరం, గండి, అటికివానిపాలెం గ్రామాల్లో గురువారం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ! రైతులు అందరికీ విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. అరెంపూడిలో గురువారం రైతులకు పలు సూచనలు చేశారు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలకు అర్హత ఉంటుందన్నారు.

రౌతులపూడి, తొండంగి: ఎం.చామవరం, బెండపూడి గ్రామాల్లో పామాయిల్, వెదురు సాగుకు ఉద్యానశాఖ అందించే రాయితీలపై ఉద్యానశాఖాధికారిణులు కె.దివ్యశ్రీ, సుజాత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. పూర్తి రాయితీతో ప్రభుత్వం పామాయిల్ మొక్కలను అందిస్తుందన్నారు. ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త చల్లా వెంకట నరసింహరావు వెదురులో అంతర పంటల సాగు, సస్య రక్షణలను వివరించారు. మామిడి, జీడి మామిడి తోటల్లో మేలైన ఎరువులు వాడాలన్నారు.

చామవరం రోడ్డుకు మహర్దశ

చామవరంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

తుని గ్రామీణం: గత తెదేపా పాలనలో చేపట్టాన వి.కొత్తూరు పెద్దగేటు నుంచి తొండంగి మండలం వరకు నిర్మించిన బీటీ రోడ్డు పనుల్లో నిలిచిపోయిన చామవరం గ్రామ ప్రధాన రహదారి రోడ్డు పనులకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. గ్రామ పరిధిలోని సుమారు 668 మీటర్ల పొడవునా రూ.60 లక్షల వ్యయంతో పనులు చేపట్టినట్లు ర.భశాఖ డీఈ ప్రకాశరావు తెలిపారు. రోడ్డు వెడల్పును 3.75 మీటర్ల నుంచి ఏడు మీటర్లుగా వేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉపకార వేతనాలు అందజేత

ఉపకార వేతనాలు అందిస్తున్న డా.విజయ్‌బాబు

ఏలేశ్వరం : ప్రవాస భారతీయుడు చెక్కపల్లి రమేష్ నిర్వహిస్తున్న ప్రతిభా స్కాలర్‌షిప్ ట్రస్ట్ ద్వారా ఏలేశ్వరంలోని వైద్య, ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ ఏలేశ్వరంలో జరిగింది. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీంఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు వరుపుల చిట్టిబాబు, డా.విజయ్‌బాబు, తాళ్లూరి గొల్లాజీ తదితరులు రూ.3.04 లక్షల ఉపకార వేతనాలను ఏడుగురు వైద్య విద్యార్థులతో సహా పలువురికి అందజేశారు.

సైకిళ్లకు షెడ్డు నిర్మించరూ..!

కొమ్మనాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న మట్టి కుప్పలను సర్దుబాటు చేసి విద్యార్థులు ఆడుకునేలా చదును చేయాలి. విద్యార్థులకు చెందిన సైకిళ్లు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఉన్నాయి. సైకిల్ షెడ్డు నిర్మించాల్సి ఉంది. పాఠశాల యాజమాన్యం స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, తొండంగి**

రైలింగ్ ధ్వంసం.. ప్రమాదాలకు ఆస్కారం

ఎస్.తిమ్మాపురం, భూపాలపట్నం గ్రామాల ఏలేరు కాలువపై ఉన్న వంతెన రైలింగ్ ధ్వంసమైంది. ఇరుకైన వంతెనపై వాహనదారులు, పాదచారులకు రక్షణ కరవైంది. ఎదురెదురు వాహనాలు తప్పుకునే పరిస్థితి లేదు. భూపాలపట్నం వైపు వంతెన అప్రోచ్ మలుపు తిరిగి ఉంది. దీనివల్ల రైలింగ్ లేని ప్రదేశంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ర.భ.రోడ్డు పరిధిలో ఉన్న రోడ్డులో ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు, వాహనదారులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, కిర్లంపూడి**

పాడుబడ్డ ఇల్లు కాదిదీ.. ప్రభుత్వ కార్యాలయం..!

కోటనందూరులో గృహ నిర్మాణ శాఖ కార్యాలయం ఇదీ. ప్రాంగణం మొత్తం పొదలు, చెత్తతో నిండి ఉంది. ఇక్కడ సేవలు కొనసాగించకపోవటంతో అపరిశుభ్రంగా తయారైంది. రాత్రయితే ఇది మందుబాబులకు అడ్డాగా మారింది. దీనిపై డీఈ శ్రీనివాస్ స్పందిస్తూ.. కార్యాలయ ఆవరణను శుభ్రం చేయించి సేవలు కొనసాగిస్తామన్నారు. **– న్యూస్‌టుడే, కోటనందూరు**

భీమేశ్వరుడికి నారా భువనేశ్వరి పూజలు

సామర్లకోట: కుమారారామ భీమేశ్వరాలయంలో స్వామివారిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి దర్శించుకున్నారు. గురువారం ఆలయానికి వచ్చిన ఆమెకు ఈవో నీలకంఠం, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, వేదపండితులు స్వాగతం పలికారు. ఆలయ నంది మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం పలికారు. స్వామి, అమ్మవార్ల చిత్రపటం, ప్రసాదాలను వారికి అందజేశారు. తెదేపా నాయకులు, అధికారులు వెంట ఉన్నారు.

సీతారాముల కల్యాణం

తొండంగి: ఎ.కొత్తపల్లి కదంబ క్షేత్రంలో శుక్రవారం సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు అచ్చా గంగాధర్ తెలిపారు.

IN THE COURT OF THE 12th ADDL. DISTRICT JUDGE COURT AT PITHAPURAM

E.P. No.108 / 2017 IN ARC NO. 448/2014

Between:
M/s Shiram City Union Finance Ltd TUNI, Rep. by Authorized Divisional Manager and GPA Holder GVSK Phani Kumar, Rajahmahendravaram Zone ... Decred Holder

And
1.N. Venkata Ramanarao
2. N. Lakshmi
3.N. Sridevi
4.N. Ganga Laksgmi
.....Judgement Debtors

JDR3: N. Sridevi, D/o Ramanarao, Hindu, D.No.1-69-16A, Kankipativari Garuvu, Tuni, E.G.Dist

పై నెంబరు అమలు గ్రంధములో 3వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 30.01.2026 తేదీకి వాయిదా వేసియున్నారు. కావునా మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥**లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Gurram Srimannarayana Swami
Gurram Atchyutha Satya Sai Jyothi
Advocates, Kakinada
Cell No. 9866191397

IN THE COURT OF THE 12th ADDL. DISTRICT JUDGE COURT AT PITHAPURAM

E.P. No.109 / 2017 IN ARC NO. 167/2014

Between:
M/s Shiram City Union Finance Ltd TUNI, Rep. by Authorized Divisional Manager and GPA Holder GVSK Phani Kumar, Rajahmahendravaram Zone ... Decred Holder

And
1.N. Venkata Ramanarao
2. N. Lakshmi
3.N. Sridevi
4.N. Ganga Laksgmi
.....Judgement Debtors

JDR3: N. Sridevi, D/o Ramanarao, Hindu, D.No.1-69-16A, Kankipativari Garuvu, Tuni, E.G.Dist

పై నెంబరు అమలు గ్రంధములో 3వ JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 30.01.2026 తేదీకి వాయిదా వేసియున్నారు. కావునా మీరు ఆరోజు **ఉదయం 10.30 ని॥**లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Gurram Srimannarayana Swami
Gurram Atchyutha Satya Sai Jyothi
Advocates, Kakinada
Cell No. 9866191397

విజేతలకు బహుమతి ఇస్తున్న రాజేష్

షటిల్ బ్యాడ్మింటన్ పోటీల విజేతగా తుని జట్టు

తొండంగి, న్యూస్‌టుడే: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తెదేపా నేత యనమల రాజేష్ పేర్కొన్నారు. తొండంగి ప్రగతి యూత్ ఆధ్వర్యంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో 14 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌కు చేరిన తుని, తొండంగి జట్ల మధ్య జరిగిన పోరులో తుని మొదటి, తొండంగి ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. బహుమతులను రాజేష్ అందజేశారు. నాయకులు బంటుపల్లి అన్వేష్, దూలం మురళి, కందా మురళి, నూకరాజు, గంపల శ్రీను, ప్రగతి యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కిసాన్‌మోర్చా కార్యదర్శిగా లోవరాజు

శంఖవరం : కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శిగా మండలంలోని కత్తిపూడి గ్రామానికి చెందిన **బొమ్మిడి లోవరాజు** నియమితులయ్యారు. భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు నియామకపత్రం అందజేశారు.

పరీక్షల భయాన్ని వీడాలి

అవగాహన కల్పిస్తున్న రవికుమార్

తొండంగి: పబ్లిక్ పరీక్షలు అంటే ఉండే భయాన్ని వీడాలని హైదరాబాద్ బంగారుతల్లి ప్రేరణ సంస్థ ప్రతినిధి రవికుమార్ అన్నారు. త్వరలో 'పది' పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థుల్లో ఉండే అపోహలను తొలగించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలనే ఉద్దేశంతో హెచ్‌ఎం సత్యన్నారాయణ ఆధ్వర్యంలో అవగాహన తరగతులు గురువారం కేపీపురం పాఠశాలలో నిర్వహించారు.

గ్రంథాలయాల్లో వసతులు మెరుగుపరుస్తాం

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న శాఖాగ్రంథాలయాన్ని ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ గురువారం పరిశీలించారు. వివిధ విభాగాలు, పుస్తకాలు పరిశీలించిన ఆయన పాఠకులతో ముచ్చటించారు. గ్రంథాలయం తెరిచి ఉంచే సమయం పెంచాలని, పోటీ పరీక్షలకు మరిన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచాలని పాఠకులు కోరారు. సిబ్బంది కొరత, ఫర్నీచర్ ఇతర వసతుల గురించి గ్రంథాలయాధికారి జి.రంగనాథరావును అడిగి తెలుసుకున్నారు.

గ్యాస్ గోదాములో అవకతవకలు

తుని పట్టణం: పెంటకోట రోడ్డులో ఉన్న ఎల్‌పీజీ గ్యాస్ గోదాములో పనిచేస్తున్న గుమస్తా అవకతవకలకు పాల్పడినట్లు యజమాని ఫిర్యాదు చేశారని సీఐ ఎం.గీతా రామకృష్ణ తెలిపారు. కొన్నేళ్లుగా గోదాము గుమస్తాగా పనిచేస్తున్న రామకృష్ణాకాలనీకి చెందిన రాజ్‌కుమార్ రూ.7 లక్షలు విలువైన గ్యాస్, సిలిండర్లు సొంతానికి అమ్ముకుని లెక్క చూపలేదని యజమాని పార్థసారధి ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

కిర్లంపూడి: పాలెం గ్రామంలో క్రాంతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, ఎస్సై జి.సతీష్ అన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు భద్రం, ట్రస్ట్ ఛైర్మన్ బొడ్డేటి అప్పారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వినతి

శంఖవరం: వైష్ణవమాణ్యం కాలనీకి చెందిన స్థానికులు తమ ఇళ్ల స్థలాలు అన్యాయంగా అమ్మకాలు జరుపుతున్నారని న్యాయం చేయాలంటూ జిల్లా అధికారులు వినతులు అందజేశారు. 1987లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో చాలా మంది ఇళ్లు కట్టుకుని నివసిస్తున్నారు. న్యాయం కోరుతూ కలెక్టర్, ఆర్డీవోకు గురువారం స్థానికులు వినతులు సమర్పించారు.

అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్

గండేపల్లి: అర్హులైన లబ్ధిదారులు అందరికి ఉచిత గ్యాస్ ఇవ్వనున్నట్లు తెదేపా నాయకులు శీలమంతుల వీరబాబు అన్నారు. తాళ్లూరు గ్రామంలో 39 మందికి గురువారం ఇండియన్ గ్యాస్ సిలెండర్లు, పొయ్యిలు అందజేశారు. పైణ్ణి వెంకటేశ్వరరావు, దాపర్తి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఏలేశ్వరం: తూర్పు కాపుల ఆకాంక్షను నెరవేరుస్తూ ఓబీసీ అమలు దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో పాట ఈడబ్ల్యూఎస్ వర్తించేలా ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం జరిగింది. రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరక్టరు మూది నారాయణ స్వామి, తూర్పుకాపు సంఘ నాయకులు కరోతు గాంధీ, వీరబాబు, కిశోర్, బాలు, రామచంద్రరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఏలేశ్వరం: కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

బావి ఉండాలి.. భద్రంగా చూడాలి

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు

మెట్టలో వ్యవసాయానికి బావులే ఆధారమే. ఎత్తిపోతలు వచ్చినా ఇప్పటికీ అనేకచోట్ల బావి నీరే సాగుకు అక్కరకు వస్తోంది. చుట్టూ ఉన్న నేలను సాగు చేయడానికి, తోటల పెంపకానికి బావి నీటిని వాడుతున్న పరిస్థితి ఇప్పటికీ ఉంది. నీరు ఉన్న బావులకు మోటార్లు వేసుకుని పండిస్తున్న తీరు కొనసాగుతోతంది. నియోజకవర్గంలో రెండెకరాల్లో వివిధ పంటలు ఇప్పటికీ బావుల కింద భరోసాగా పండుతున్నాయి. చేలల్లో బావులే అయినా నిర్వహణ లేకపోవడం ప్రమాదకరంగానూ ఉంటాయి. బావి చుట్టూ ఉండే గోడలు పడిపోతే చాలా చోట్ల అలాగే వదిలేశారు. వీటి గురించి అక్కడ జనానికి తెలిసినా గట్లు లేని నూతులు ఇబ్బందే. పశువులు పడిన ఘటనలూ ఉన్నాయి. గతంలో పెద్దిపాలెంలో నేలబారు బావిలోకి ఓ బండి దూసుకెళ్లగా ఎడ్లను వెలుపలకు తీయడం ప్రయాసే అయింది. ఇలాంటి బావులు ప్రత్తిపాడు మండలంలో 30కి పైగా ఉన్నాయి. పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలి.

శాంతిఆశ్రమంలో బావిపై ఛత్రమిలా..

'జాతీయ గ్రామీణ ఉపాధి' పథకంలో చేర్చరూ..!

ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రం శాంతిఆశ్రమంలో అక్కడ తోటలకు, నీటి అవసరాలను నుయ్యి నెరవేరుస్తోంది. కోతులు పడిపోకుండా, చెత్త చేరకుండా, సందర్శకులకు రక్షణ ఉండేలా ఆశ్రమంలోని ధ్యానమందిరం సమీపంలోని బావిపై ఇనుప ఛత్రం వేశారు. వాకపల్లిలోని ఒక రైతు చేలో బావి సమష్టి వ్యవసాయంగా కూరగాయలు పండిస్తోంది. ధర్మవరంలోని రామభద్రరాజు చెరువులో నీరు ఇంకిపోతే గర్భంలోని బావులే పశువుల దాహర్తి తీరుస్తాయి. భూగర్భజలాల పెంపుదల కోసం పొలాల్లో నీటి కుంటలు తవ్విస్తుండగా గ్రామానికి నీటి ఆస్తిగా ఉన్న బావులను ఉపాధి పథకంలో నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

26 నుంచి నాటికల పోటీలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు ఉభయ తెలుగురాష్ట్రాల నాటికల పోటీలు నిర్వహిస్తామని నాటక కళాపరిషత్ అధ్యక్షుడు పడాల రవి తెలిపారు. శ్రీమార్కండేయ కల్యాణ మహోత్సవాల్లో భాగంగా స్థానిక అపర్ణా కళాతోరణం, బత్తుల మురళీకృష్ణ కళావేదికపై నాటికల ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ నెల 26న రాత్రి తాడేపల్లి అరవింద ఆర్ట్స్ కళాకారులు 'దేవుణ్ణి చూశా', వెలగనేరుకు చెందిన కళాకారులు 'రాత' నాటికలు ప్రదర్శిస్తారన్నారు. 27న రాత్రి విశాఖపట్నం చైతన్య కళాస్రవంతి సభ్యులు 'అ.. సత్యం', కట్టపాడు ఉషోదయ కళానికేతన్ కళాకారులు 'కిడ్నాప్' నాటికలతో ఆకట్టుకుంటారన్నారు. ఈ నెల 28న గుంటూరు అభినయ ఆర్ట్స్, 30న రాత్రి హైదరాబాద్ గోవాడ క్రియేషన్స్ కళాకారులు నాటికలతో అలరిస్తారన్నారు.

రైతు ఉద్యమ యోధులకు నివాళి

జగ్గంపేట గ్రామీణం: భారత రైతు విప్లవ ఉద్యమానికి పరితపించిన కామ్రేడ్ బంద్రు నర్సింహులు, నంబి నర్సింహయ్యలకు రైతుకూలీ సంఘం, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రంగవల్లినగర్ కాలనీలో గురువారం ఇరువురి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. పీడీయస్‌యూ(విజృంభణ) రాష్ట్రకార్యదర్శి కడితి సతీష్, రైతుకూలీ సంఘం నాయకులు డాన్ శ్రీను, సోమరాజు, నాగు, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

అర్ధరాత్రి ఆర్తనాదాలు

■ ఎన్‌హెచ్ 40పై బస్సు, కంటెయినర్ ఢీ

మంటల్లో కాలిపోతున్న బస్సు, కంటెయినర్

నంద్యాల నేరవిభాగం, శిరివెళ్ల, న్యూస్‌టుడే: కర్నూలు-కడప జాతీయ రహదారి(40)పై ఘోర ప్రమాదం జరిగింది. నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు ఏఆర్ బీసీవీఆర్ ట్రావెల్స్ బస్సు వెళ్తోంది. నంద్యాల జిల్లా శిరివెళ్లమెట్టకు రాగానే శబ్దం రావడంతో అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏమైందో తెలుసుకునే లోగా డివైడర్ దాటి పక్కన వైపు వెళ్లే దారిలో ఉన్న కంటెయినర్‌ను ఢీకొట్టింది. దీంతో పొగ అలముకుంది. వెంటనే కింద ఉన్న వాళ్లు బస్సు అద్దాలను పగలగొట్టారు. ఏమి చేయాలో తెలియక కిటికీ అద్దాల నుంచి బయటకు దూకి ప్రయాణికులు ప్రాణాలను రక్షించుకున్నారు. అర్ధరాత్రి ప్రయాణికుల ఆర్తనాదాలతో హైవే మార్మోగింది. ఈ ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందారు.

అద్దాలు పగలగొట్టడంతో

– వైభవ్, ప్రయాణికుడు

నలుగురం కలిసి శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నుంచి హైదరాబాద్‌కు టికెట్ బుక్ చేశాం. బుధవారం రాత్రి 9.45 నిమిషాలకు బస్సు ఎక్కాం. 1.05 నిమిషాలకు పెద్ద శబ్దం వచ్చింది. అప్పటికే బస్సు డివైడర్ దాటి ఎదురుగా ఉన్న కంటెయినర్‌ను ఢీకొట్టింది. దీంతో పొగలు వ్యాపించాయి. ఎవరో బయటి నుంచి అత్యవసర అద్దం పగలగొట్టారు. దీంతో అందరం బస్సు నుంచి కిందికి దూకాం. మాతో పాటు ఉన్న కొంత మందిని బయటకు తీశాం.

కంకర పరిచి.. ప్రమాదాలు మరిచి

కోడుమూరు మండలం కొత్తపల్లి నుంచి గోరంట్ల హంద్రీ తీరం వరకు సుమారు 5 కి.మీ మేర రహదారి నిర్మాణం చేపట్టారు. దారి పొడవునా కంకర పరిచి పనులు ఆపేశారు. ఎనిమిది నెలలుగా దీని గురించి పట్టించుకునే వారు కరవయ్యారు. దీంతో ఈ మార్గంలోని గ్రామాల ప్రజలు గత్యంతరం లేక కంకర మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తరచూ జారిపడి గాయాలపాలవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారి నిర్మాణం పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

- ఈనాడు, కర్నూలు

ఉరుకుందలో నిలువు దోపిడీ

■ భక్తుల నుంచి అందినకాడికి వసూళ్లు ■ ప్రేక్షక పాత్ర పోషిస్తున్న ఆలయ అధికారులు

నిఘా విభాగం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద శ్రీనరసింహ ఈరన్న స్వామి ఆలయ క్షేత్రంలో భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆలయానికి ఆదివారం, సోమవారం, బుధవారం, గురువారం భక్తులు సుమారు 20వేలకు పైగా, అమావాస్య రోజున సుమారు 50వేల నుంచి లక్ష మంది వరకు ఉంటారు. రద్దీ సమయంలో భక్తులు కౌంటర్ల వద్ద నిలబడలేక క్యూలైన్ ప్రవేశం వద్దకు వెళ్లి లోపలికి పంపించమని సిబ్బందిని వేడుకుంటారు. ఇదే అదనుగా సిబ్బంది డబ్బుల వసూళ్లకు పాల్పడతారు. టికెట్ కౌంటర్లలో భక్తులకు ఆన్‌లైన్ సర్వర్ రావడం లేదని చెప్పి తెల్ల కాగితాలపై నాలుగు రాతలు రాసి డబ్బులు వసూలు చేస్తున్నారు.

కల్యాణ కట్టల ధరల బోర్డులను ఉంచినా.. ఆలయ అధికారులు పదేపదే కౌన్సిలింగ్, హెచ్చరికలు చేసినా అక్కడి వారిలో మాత్రం మార్పు కానరావడం లేదు

వసతి గదుల కేటాయింపులోనూ సిబ్బంది భక్తులు పడిగాపులు కాసేలా చేస్తారు. చివరకు భక్తులు గది దొరికితే చాలు అనే పరిస్థితికి తీసుకొస్తారు. విసుగు చెందిన భక్తులు అదనంగా కొంత డబ్బులు చెల్లించి గదులు తీసుకుంటారు. అంతేకాకుండా ఉదయం వచ్చి మధ్యాహ్నానికి వెళ్లే భక్తులకు ఆన్‌లైన్ టికెట్ కాకుండా తెల్లకాగితం రసీదు ఇచ్చి అద్దె వసూలు చేసుకుంటారు.

దర్శనం, తలనీలాల కౌంటర్లలో చిల్లర లేదనే సాకుతో టికెట్‌కు రూ.5 నుంచి రూ.10 వరకు వసూలు చేస్తున్నారు.

కల్యాణ కట్టలో తలనీలాల కోసం భక్తులు రూ.40 చెల్లించి టికెట్ తీసుకున్నా.. గుండు తీసే సమయంలో అదనంగా రూ.50 నుంచి రూ.100 వరకు వసూలు చేస్తున్నారు.

ఆలయ ఆవరణలో రెండు టెంకాయలను రూ.40లకు విక్రయించాలి. కానీ రూ.80 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారు

గర్భగుడిలో భక్తులు హారతిలో వేసిన నగదు, కానుకలను అర్చకులు గుట్టుచప్పుడు కాకుండా తీసుకుంటున్నారు. నెలకు రూ.వేల జీతాలు చెల్లిస్తున్నా.. వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

"దోపిడీ పర్వంపై గతంలో పలుమార్లు హెచ్చరించినా, కౌన్సిలింగ్ నిర్వహించినా వారిలో మార్పు రావడం లేదు. భక్తుల నుంచి వసూళ్లకు పాల్పడే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని" ఆలయ డిప్యూటీ కమిషనర్ వాణి తెలిపారు.

నాడిపట్టి నడిపించారు

■ మంచానికే పరిమితమైన మహిళకు కొత్త జీవితం

■ కర్నూలు సర్వజన ఆసుపత్రి వైద్యుల ఘనత

నడుస్తున్న తులసి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : అనంతపురం జిల్లా డి.హీరెహాల్ మండలం హెచ్.సిద్ధాపురం గ్రామానికి చెందిన తులసికి ఉన్నఫళంగా కాళ్లు సచ్చుపడ్డాయి. నడవలేని స్థితిలో.. ఆరేళ్లుగా ఈమె మంచానికే పరిమితం అయ్యారు. జీవనాధారం కోసం దివ్యాంగుల పింఛనుకు దరఖాస్తు చేసుకున్న ఈమె.. సదరం ధ్రువీకరణ పత్రం కోసం గతేడాది అక్టోబరులో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి వైద్యుడు నాగరాజు ఈమె పరిస్థితిని చూసి పాస్పరస్ సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించి కర్నూలు సర్వజన వైద్యశాలలోని ఎండోక్రైనాలజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ శ్రీనివాసులుతో చరవాణిలో మాట్లాడి.. ఆమెను ఇక్కడికి పంపించారు. అక్టోబరు 25న సర్వజన ఆసుపత్రిలో చేరిన తులసికి ఎండోక్రైనాలజీ విభాగం వైద్యులు పరీక్షలు చేసి పాస్పరస్ తక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. తర్వాత పెట్ స్కాన్ చేయగా తుంటి ఎముక వద్ద కణితి ఉన్నట్లు వెల్లడైంది. సర్జికల్ అంకాలజీ విభాగం వైద్యులు డాక్టర్ చైతన్యవాణి, డాక్టర్ బీసన్న, అనస్థీషియా వైద్యురాలు భారతివాణి, రేడియాలజిస్ట్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో గతేడాది నవంబరు 10న శస్త్రచికిత్స చేసి కణితిని తొలగించారు. ఆరోగ్యం బాగుపడటంతో ఇంటికి పంపించారు. ఇంటి దగ్గర మందులు వాడిన తులసి ఆరోగ్యం క్రమంగా మెరుగైంది. మెల్లగా వాకర్ సాయంతో నడవడం ప్రారంభించారు. ప్రస్తుతం ఎలాంటి ఊతం లేకుండా నడవగలుగుతున్నారు. గురువారం సర్వజన వైద్యశాలకు ఫాలోఅప్‌కు వచ్చారు. ఈసందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాధారాణి, డాక్టర్ చైతన్యవాణి, డాక్టర్ బీసన్న, ఆర్ఎంవో డాక్టర్ వెంకటరమణతో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అరుదైన ఈ వ్యాధిని గుర్తించడం వైద్యులకు కష్టమని డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సర్వజన వైద్యశాలలో మొదటిసారి ఇలాంటి కేసులో విజయవంతంగా చికిత్స చేశామని వివరించారు. ఎన్నో ఆసుపత్రులకు తిరిగాం.. రూ.లక్షలు ఖర్చు చేశాం. ఎవరూ సమస్యను గుర్తించలేకపోయారు. ఇకపై నేను నడవగలనని కలలో కూడా అనుకోలేదు.. సర్వజన ఆసుపత్రి వైద్యులు నా జబ్బును గుర్తించి శస్త్రచికిత్స చేసి ఆరేళ్లుగా మంచానికే పరిమితమైన నన్ను నడిపిస్తున్నారని తులసి సంతోషం వ్యక్తం చేశారు.

హారతి ఇస్తున్న పీఠాధిపతి

మంత్రాలయంలో మహా రథోత్సవం

మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి మఠంలో సుజయీంద్ర తీర్థుల ఆరాధన ఉత్సవాలను గురువారం నిర్వహించారు. ముందుగా సుజయీంద్ర తీర్థుల దివ్య సన్నిధిలో మూల బృందావనానికి పంచామృతాభిషేకం నిర్వహించారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు హారతినిచ్చి రథోత్సవం ప్రారంభించారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలొచ్చారు.

– న్యూస్‌టుడే, మంత్రాలయం గ్రామీణం

పర్యావరణ విద్య పరీక్ష నేడు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈనెల 23వ తేదీ పర్యావరణ విద్య పరీక్ష ఉంటుందని ఆర్ఐవో లాలెప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 26,465 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. ఇన్విజిలేటర్లు పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

పుర వీధుల్లో తారుణం

■ గుంతల్లో కలుస్తున్న నిధులు ■ మళ్లీ రూ.1.33 కోట్లు

ఆదోని, నంద్యాల పురపాలకం, కర్నూలు నగరపాలకం న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పురపాలక సంఘాల్లో గుంతలు పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక, పరిపాలనాపరమైన అనుమతులిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణాల్లోని ముఖ్యమైన రహదారుల్లో ఏర్పడిన గుంతలతో వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై ప్రజారోగ్య విభాగం నివేదిక తెప్పించుకుంది. అందుకు అనుగుణంగా రూ.16.83 కోట్లతో సుమారు నాలుగు వేల గుంతలు పూడ్చాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతో పాటు పది పురపాలికల్లో 893 గుంతల పూడ్చివేతకు రూ.1.33 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇందులో కర్నూలు నగరానికి అత్యధికంగా నిధులు కేటాయించారు.

పట్టణం	గుర్తించిన గుంతలు	మంజూరైన నిధులు(రూ.లక్షలు)
కర్నూలు	431	87.66
ఆదోని	113	17.00
ఎమ్మిగనూరు	48	5.00
గూడూరు	12	0.98

నాసిరకంతో కాసుల వర్షం

● పురపాలికల్లో గుంతల పూడ్చివేత పనులంటే గుత్తేదారులు, అధికారులకు కాసుల వర్షమే. గుర్తించిన గుంతలు.. పనులు చేపట్టిన వాటికి ఏమాత్రం పొంతన ఉండటం లేదు. ఎలాగూ కొద్ది రోజుల్లో చెదిరిపోతాయని పై..పై పనులు చేపట్టి నిధులు పక్క'దారి' పట్టిస్తున్నారు.

● కర్నూలు నగరపాలక సంస్థలో గత నాలుగేళ్లలో 1,500 గుంతలు పూడ్చి, రూ.3-4 కోట్లు ఖర్చు చేశారు. ఆదోనిలో గతేడాది రూ.20 లక్షలు, 2024లో రూ.18 లక్షలు, 2023లో రూ.15 లక్షలు, 2022లో రూ.13 లక్షలు, నంద్యాలలో గతేడాది రూ.20 లక్షలు. ఇలా ఏటా వందకు పైగా గుంతలు పూడ్చుతున్నారు. అయినా 'మార్గం' సుగమం కావడం లేదు.



ఆదోని పట్టణ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని ఈ రహదారిపై నిత్యం రెండు వేల వరకు వాహనాలు వెళ్తుంటారు. దీనిపై నెలకొన్న గుంతలు ఇప్పటి వరకు మూడుసార్లు పూడ్చారు. ప్యాచ్ వర్క్ నెలరోజులు కూడా నిలవడం లేదు. ప్రస్తుతం తారు తొలగి.. గులక రాళ్లు తేలాయి. దీనిపై వెళ్లే వాహనదారులకు వెన్నులో వణుకుపుడుతోంది.

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే

● గుంత పూడ్చాలంటే.. ముందు నాలుగు మూలలు(చతురస్రం)గా తొలగించాలి.. గుంత చిన్నదా, పెద్దదా..? లెక్క ప్రకారం తడిచేసి డస్ట్ వేసి తొక్కిస్తారు. ఆ తర్వాత దానిపై 2.3, 6, 12, 25 ఎం.ఎం పరిమాణంలో బీటీ ప్యాచ్ వేసి రోలింగ్ చేస్తారు. కనీసం మూడు ఇంచుల లోతులో పనులు చేపట్టాలి. అప్పుడే అవి నిలుస్తాయి.

● ప్రస్తుతం చేస్తున్న పనులు గుంత ఎలా ఉంటే.. అలాగే డస్ట్ వేయడం, దానిపై బీటీ ప్యాచ్ వేసి చేతులు దులిపేసుకొంటున్నారు. దీని వల్ల రూ.లక్షల ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది.

ఉత్కంఠ రేపుతున్న నామినేషన్ ప్రక్రియ

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: విజయ డెయిరీలో ఖాళీ అయిన 3 డైరెక్టర్ల స్థానాలకు శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ జరగనుంది. ఈ నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ముగ్గురు డైరెక్టర్ల పదవీ కాలం జనవరి 31వ తేదీతో ముగియనుంది. ఈ స్థానాల ఎన్నికకు ఈనెల 19వ తేదీన నోటిఫికేషన్ విడుదలైంది. కొత్తగా ఎన్నికయ్యే డైరెక్టర్లే ఛైర్మన్ ఎన్నికలో కీలక పాత్ర పోషించనున్నట్లు చర్చ సాగుతోంది. డెయిరీలో కీలకంగా వ్యవహరిస్తున్న ముగ్గురు డైరెక్టర్ల పదవులు ముగియనుండటంతో దీన్ని రెండు వర్గాలు సవాల్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన వ్యక్తులు లేకపోతే ఛైర్మన్ ఎంపికలో ప్రభావం పడనుండటంతో ఈ ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి.

చేతికందిన దిగుబడి.. సేకరుణ కొరవడి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో మద్దతు ధరతో కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ, మార్క్‌ఫెడ్ అధికారులు 19 రోజుల కిందట ప్రకటించారు. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో కొనుగోలు ప్రారంభం కాలేదు. పది మండల కేంద్రాల్లోనే సేకరణ చేపట్టారు. గ్రామస్థాయి నుంచి కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో మద్దతు ధరకు కందులు సేకరిస్తున్న విషయం చాలామంది రైతులకు తెలియడం లేదు. దీంతో చాలామంది వ్యవసాయ మార్కెట్లు, గ్రామాల్లోనే దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోతున్నారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు

తేమశాతం 12 ఉంటేనే..

కంది దిగుబడుల్లో తేమ శాతం 12 ఉంటేనే కొనుగోలు కేంద్రాల్లో క్వింటా రూ.8 వేల మద్దతు ధరతో సేకరిస్తున్నారు. ఈ-పంట నమోదు తప్పనిసరి. రైతులు నూర్పిడి చేసుకొని.. నేరుగా విక్రయించేందుకు తీసుకొస్తున్నారు. దీంతో 14 నుంచి 18 శాతం వరకు తేమ ఉంటోంది.

కొన్నది కొసరే..

▶ ఎన్‌సీసీఎఫ్ ద్వారా కర్నూలు జిల్లాలో 14,788, నంద్యాల జిల్లాలో 25,800 టన్నుల కందులను రూ.8 వేల మద్దతు ధరతో సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాలో 40,588 మెట్రిక్ టన్నుల కందుల సేకరణ లక్ష్యం కాగా 20 రోజుల్లో 3,505 టన్నులు మాత్రమే సేకరించారు.

▶ కర్నూలు జిల్లాలోని హాలహర్వి, చిప్పగిరి, ఆస్పరి, మద్దికెర, కోడుమూరు, దేవనకొండ, గూడూరు మండలాల్లో 541 మంది రైతుల నుంచి 1,125.10 టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు.

▶ నంద్యాల జిల్లాలో డోన్, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల్లోని కొనుగోలు కేంద్రాల ద్వారా 1,488 మంది రైతుల నుంచి 2,380.30 టన్నుల కందులను సేకరించారు. ఇప్పటి వరకు ఒక్క రైతుకు కూడా నగదు చెల్లించకపోవడం గమనార్హం. నందికొట్కూరు మండలంలో గురువారం నుంచి కొనుగోలు కేంద్రం ప్రారంభం కానుంది.

44 మండలాల్లో కనిపించని కేంద్రాలు

▶ కర్నూలు జిల్లాలో 2025 ఖరీఫ్‌లో సాధారణ సాగు 33,296 హెక్టార్లు కాగా 68,975 హెక్టార్లలో కంది వేశారు. నంద్యాల జిల్లాలో సాధారణ సాగు 47,935 హెక్టార్లు కాగా.. 70,552 హెక్టార్లలో పంటను రైతులు సాగు చేశారు.

▶ ఉమ్మడి జిల్లాలో 54 మండలాల పరిధిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నా.. ఇప్పటి వరకు కర్నూలులో 7, నంద్యాల జిల్లాలో 3 మండలాల్లోనే ఎన్‌సీసీఎఫ్ సంస్థ నోడల్ ఏజెన్సీ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఈనెల 2 నుంచి కందుల సేకరణ చేపట్టింది. మిగిలిన 44 మండలాల్లో కందుల కొనుగోలు ఊసే లేకుండాపోయింది.

సిబ్బంది తప్పిదంతో నష్టపోయా

– నరసప్ప, పెద్దహుల్తి, పత్తికొండ మండలం

నేను గత ఖరీఫ్‌లో రెండెకరాల్లో పత్తి, మరో రెండెకరాల్లో కంది సాగు చేశా. వ్యవసాయ సిబ్బంది మొత్తం నాలుగెకరాల్లోనూ పత్తి సాగు చేసినట్లు పంట నమోదు చేశారు. దీంతో కందులను మద్దతు ధరకు అమ్ముకోలేకపోయా.

పంట నమోదులో తప్పిదాలతో..

మద్దతు ధరతో కందుల కొనుగోలుకు ఈ-పంట నమోదును తప్పనిసరి చేశారు. గత ఖరీఫ్‌లో ఉల్లి పంటకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇస్తున్నట్లు ప్రకటించింది. దీంతో కందిపంట సాగుచేసిన కొందరు పంటనష్ట పరిహారం కోసమని ఉల్లిపంట సాగు చేసినట్లు ఈ-క్రాప్‌లో నమోదు చేయించారు. వారంతా ఇప్పుడు కందులను అమ్ముకోలేని పరిస్థితి తలెత్తింది. మరోవైపు గత ఖరీఫ్‌లో వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లకుండానే పంట నమోదు చేశారు. చాలామంది రైతులు తమకున్న పొలంలో సగం పత్తి, మరో సగంలో కంది సాగుచేశారు. సిబ్బంది మాత్రం మొత్తం పత్తి సాగు చేసినట్లు పంట నమోదు చేశారు. వారి తప్పిదాల వల్ల కంది పంట సాగుచేసిన రైతులు మద్దతు ధరకు అమ్ముకోలేని దుస్థితి నెలకొంది.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : 2026- 27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఆంగ్ల మాధ్యమం)లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయకర్త శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు /Rhttps://apbragcet.apcfss.in/ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 19వ తేదీ వరకు దరఖాస్తుకు గడువు ఉందని వివరించారు.



పాదయాత్రకు 8 రోజులే అనుమతి

■ ఫిబ్రవరి 8 నుంచి ప్రారంభం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి.. ఉగాది పర్వదినాల్లో భక్తులు శ్రీశైలానికి నల్లమల అటవీ మార్గంలో పాదయాత్రగా వెళ్తుంటారు.. వేల మంది వస్తుంటారు.. ప్రస్తుతం పులుల గణన జరుగుతోంది.. ఈ నేపథ్యంలో పకడ్బందీ జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆత్మకూరు డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అపోవ తెలిపారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో పలు అంశాలు వెల్లడించారు. మహాశివరాత్రికి ఫిబ్రవరి 8 నుంచి 15వ తేదీ వరకు వెంకటాపురం నుంచి హఠకేశ్వరం మీదుగా పాదయాత్రగా వెళ్లడానికి అవకాశం కల్పిస్తామన్నారు. వన్య ప్రాణులకు ఇబ్బంది కలగకుండా. . అటవీ పరిరక్షణకు భక్తులు సహకరించాలని.. చట్టాలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విఘ్నేష్ అపోవ

40 కి.మీ మార్గంసుగమం

వెంకటాపురం నుంచి హఠకేశ్వరం వరకు 40 కి.మీ. మేర 'మార్గం' సుగమం చేశాం. దారిలో మధ్యలో అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేసే వారితో సమావేశం నిర్వహించి సూచనలిచ్చాం.. నాగలూటి, పెచ్చెర్వు, భీముని కొలను, హఠకేశ్వరం వద్ద అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. మంచినీటి ఏర్పాట్లపై శ్రీశైలం దేవస్థానం ఈవోతో మాట్లాడాం. మార్గ మధ్యలో చెంచులు చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులిస్తాం. ఇందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చెంచు గూడేల్లో సమావేశాలు నిర్వహించి సూచనలిచ్చాం.

వీటికి అనుమతి ఇవ్వం

అడవిలోకి ప్లాస్టిక్ వస్తువులు, సిగరెట్, పాన్, గుట్కా, మద్యపానం వంటివి తీసుకెళ్లడం పూర్తిగా నిషేధం. అడవికి నిప్పు పెట్టడం, చెత్తను తగలబెట్టడం చట్టరీత్యా నేరం. నిప్పు అంటుకోకుండా ఫైర్ ట్రాక్‌లు ఏర్పాటు చేయించాం. చెక్‌పోస్టుల్లో తనిఖీ చేసిన తర్వాతే భక్తులను అడవిలోకి పంపిస్తాం. భక్తులు గాజు, స్టీలు సీసాల్లోనే నీటిని తీసుకెళ్లాలి.

(c) eenadu

ఈఎస్‌ఎల్-2025 ప్రాంతీయ విజేతలు సీకాం, శ్రీవిద్య జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత శ్రీవిద్య జూనియర్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ఏజీఎం పాటిల్ సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్

151 పరుగుల తేడాతో సీకాం (తిరుపతి) గెలుపు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంగా మారడంతో పరుగుల వరద పారింది. సీనియర్ విభాగంలో శశాంక్ శ్రీవాత్సవ్ (138), జూనియర్ విభాగంలో సాయిసాకేత్ (135) శతకాల మోత మోగించారు. సీనియర్ విభాగంలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల ఈఎస్‌ఎల్-2025 ఛాంపియన్లుగా అవతరించాయి. ధనిక్ భారత్ విద్యాసంస్థల సమర్పణలో గురువారం రాయలసీమ క్రికెట్ మైదానంలో జరిగిన ఈఎస్‌ఎల్ క్రికెట్ ఫైనల్ పోటీలు ఏకపక్షంగా ముగిశాయి. ఉదయం జూనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు 140 పరుగుల భారీ తేడాతో తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టుపై సునాయసంగా గెలిచింది. టాస్ గెలిచిన సీకాం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు సాయిసాకేత్ (135; 62 బంతుల్లో 12×4, 8×6) శతకంతో కదం తొక్కడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 249 పరుగుల భారీస్కోరు సాధించింది. మరో బ్యాటరు నాగకుల్లాయప్ప (34) చివర్లో చెలరేగాడు. భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టు 15.5 ఓవర్లలోనే 109 పరుగులకే కుప్పకూలింది. కిశోర్ మూడు వికెట్లు, ఎ.నాగకుల్లాయప్ప, కె.అనాస్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి జట్టు పతనాన్ని శాసించారు.

మధ్యాహ్నం సీనియర్ విభాగంలో జరిగిన పోటీలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల జట్టు కలికిరి సీకాం డిగ్రీ కళాశాల జట్టును 151 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన తిరుపతి జట్టు శశాంక్ శ్రీవాత్సవ్ (138; 13×4, 10×6) శివమెత్తడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 247 పరుగుల భారీస్కోరు చేసింది. తొలి ఓవర్ నుంచే స్కోరుబోర్డు పరుగులెత్తించారు. అనంతరం భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కలికిరి జట్టు 16.3 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. అనుష్‌రెడ్డి అద్భుతమైన బౌలింగ్‌తో 4 వికెట్లు పడగొట్టాడు. మూడు రోజులుగా జరిగిన ప్రాంతీయ పోటీలు గురువారంతో ముగిశాయి. విజేతలు, రన్నర్స్‌గా నిలిచిన వారికి జేఎన్‌టీయూ ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, 'ఈనాడు' యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

విద్యార్థులు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ (అనంతపురం) ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలంటే పరీక్షల్లో సాధించే మార్కులు కొలమానం కాదని అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈఎస్‌ఎల్-2025 ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు, యోగాకు జేఎన్‌టీయూ పరిధిలో సముచిత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రతిభ చూపిన వారికి కొన్ని మార్కులు కూడా కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభ పాటవాలు వెలికితీయడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 పర్యాయాలు క్రికెట్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ కోవిడ్‌కు ముందు ఈఎస్‌ఎల్ క్రికెట్ పోటీల్లో 1600 జట్లు పాల్గొనడంతో గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు చేసుకున్నాయని వెల్లడించారు. ప్రతి జట్టు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్ జి.రాము, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సీకాం కళాశాల కరస్పాండెంట్ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్స్ విభాగంలో విజేత సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి) జట్టుకు ట్రోఫీని బహూకరిస్తూ..

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

సాయిసాకేత్ (135 పరుగులు)

శశాంక్ శ్రీవాత్సవ్ (138 పరుగులు)

జూనియర్స్ విభాగంలో సీకాం జూనియర్ కళాశాల (తిరుపతి) జట్టుకు రన్నర్ ట్రోఫీని అందిస్తూ..

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టుకు రన్నర్ ట్రోఫీని ప్రదానం చేస్తూ..

పనుల వేట.. వలస బాట

గోనెగండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో చేతినిండా పనులు లేకపోవడంతో కూలీలు సుగ్గిబాట పట్టారు. గోనెగండ్లలోని ఎస్సీ కాలనీ నుంచి మూడు రోజులుగా వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం గుంటూరు, తెలంగాణ తదితర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ఉపాధి హామీ పనులు కల్పిస్తే ఊరటగా ఉంటుందని కూలీలు చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గోనెగండ్ల

క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఏపీఎంఎస్ఐడీసీ, ఏపీఈడబ్ల్యూఐడీసీ వంటి సంక్షేమ శాఖలు చేపడుతున్న సివిల్ పనులను క్వాలిటీ కంట్రోల్ విభాగం అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని కలెక్టర్ డా.సిరి ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్అండ్‌బీ, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఏపీఎంఎస్ఐడీసీ, ఏపీఈడబ్ల్యూఐడీసీ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న సివిల్ పనుల్లో పురోగతిపై గురువారం ఆమె ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కర్నూలు- ఆదోని రహదారిపై చేపట్టిన ప్యాచ్‌వర్క్ పనుల నాణ్యతను పరిశీలన చేయాలని ఆర్అండ్‌బీ ఎస్ఈకి సూచించారు. జల్ జీవన్ మిషన్ కింద వచ్చే మార్చి 31 నాటికి ప్రతి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. ఉర్దూ యూనివర్సిటీ భవనానికి పరిశ్రమలశాఖ మంత్రి మంజూరు చేసిన రూ.కోటితో పనులు ప్రారంభించాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజినీర్లను ఆదేశించారు. కర్నూలు సర్వజన ఆసుపత్రి క్రిటికల్ కేర్ బ్లాక్‌కు రూ.19 కోట్లతో ఆక్సిజన్ పైప్‌లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

ప్రైవేటు ఉద్యోగులకు ఈఎస్ఐ ప్రయోజనాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో అర్హులైన కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులకు వారి యాజమాన్యాలు ఈఎస్ఐ, ఈపీఎఫ్ ప్రయోజనాలు అందించాలని కలెక్టర్ డా.ఎ.సిరి కోరారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకం కింద కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులను చేర్చుకొని వారికి ఈపీఎఫ్ ప్రయోజనాలు కల్పించాలన్నారు. ఈఎస్ఐ, ఈపీఎఫ్, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకాల కింద కార్మికులు, ప్రైవేటు ఉద్యోగుల నమోదు అంశంపై కర్నూలు కలెక్టరేట్‌లో గురువారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పథకాల ద్వారా కార్మికులు పొందే ప్రయోజనాలపై సంస్థల ప్రతినిధులకు విస్తృత అవగాహన కల్పించాలని, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఉపాధి కల్పనాధికారిణి పి.దీప్తి, డీఈవో సుధాకర్, ఈపీఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ మధుసూదన్‌రావు, ఈఎస్ఐ అధికారి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

1,61,914 మందిని అక్షరాస్యులుగా మార్చండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో గుర్తించిన 1,61,914 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహణ, ఏకీకృత కుటుంబ సర్వే అంశాలపై కలెక్టర్ గురువారం టెలీ కాన్ఫరెన్సు ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా డీఆర్డీఏ, మెప్మా, డ్వామా ద్వారా విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసి, గుర్తించిన నిరక్షరాస్యులకు చదువు నేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు సుమారు 45 వేల మంది అభ్యాసకుల డేటా మ్యాపింగ్ పూర్తయ్యిందన్నారు. పెండింగ్‌లో ఉన్న వారి డేటాను త్వరగా మ్యాపింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కర్నూలు మున్సిపాలిటీ, ఆలూరు, గూడూరు, ఎమ్మిగనూరు మండలాలు మ్యాపింగ్ ప్రక్రియలో వెనుకబడి ఉన్నాయన్నారు. ఏకీకృత కుటుంబ సర్వేలో భాగంగా జిల్లాలో 7,37,221 కుటుంబాల వివరాలే సేకరించాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,15,768 ఫ్యామిలీలనే సర్వే చేశారని చెప్పారు. మిగిలిన కుటుంబాల సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు. మంత్రాలయం, పత్తికొండ, గూడూరు, హాలహర్వి, పెద్దకడుబూరు, మద్దికెర, ఆలూరు మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆర్‌యూ అసోసియేషన్‌లో వర్గపోరు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఉన్న ఆర్‌యూ నాన్ టీచింగ్ టైమ్ స్కేల్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌లో వర్గపోరు నెలకొంది. ఉద్యోగులు తమ సమస్యలు తెలిపేందుకు నాయకులతో కలిసి ఈనెల 21వ తేదీన వీసీ వెంకటబసవరావును కలిశారు. ఆ సందర్భంలో ఏడాది కిందట మృతి చెందిన ఉద్యోగి స్థానంలో ఆయన భార్యకు ఉద్యోగం ఇవ్వాలని ఒక వర్గం వారు ప్రతిపాదించారు. ఇందుకు మరోవర్గం ఉద్యోగులు ఒప్పుకోలేదు. దీంతో పాటు ఓ వర్గం ఉద్యోగులను మరోవర్గం వారు అణచివేస్తున్నట్లు చర్చ జరిగింది. వీసీ జోక్యం చేసుకుని సమస్యలుంటే లిఖితపూర్వకంగా తమకు సమర్పిస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పి పంపివేసినట్లు సమాచారం.

ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమావేశం 24న

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ఈనెల 24న సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్ఐవో లాలెప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో సమావేశం ఉంటుందన్నారు. ఈ సమీక్షకు ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలున్న ఎయిడెడ్ కళాశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్‌తో పాటు ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలల సైన్సు అధ్యాపకులు హాజరుకావాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి వృత్తి విద్య ప్రాక్టికల్ పరీక్షపై చీఫ్ సూపరింటెండెంట్లు, ఎగ్జామినర్లకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సంబంధిత అధికారుల తప్పకుండా హాజరుకావాలని కోరారు.

తెదేపాను మరింత బలోపేతం చేద్దాం

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుడిసె కృష్ణమ్మ, పూల నాగరాజుయాదవ్ తదితరులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేద్దామని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శి పూల నాగరాజుయాదవ్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో గుడిసె కృష్ణమ్మ అధ్యక్షతన గురువారం కర్నూలు పార్లమెంటరీ నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా తెదేపా వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు, మద్దతుదారులను గెలిపించుకునేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సహకారంతో కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సోమిశెట్టి శ్రీకాంత్, చంద్రశేఖర్, సాంబశివారెడ్డి, బసవరాజు, రంగన్న, అశోక్‌కుమార్‌యాదవ్, జకియా అక్సారి, అక్షయకుమారి, కురువ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఆదోని మార్కెట్లో తగ్గిన పత్తి ధర

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం జరిగిన వ్యాపారంలో పత్తి ధరలు తగ్గుముఖం పట్టాయి. 2,131 క్వింటాళ్ల పత్తి అమ్మకానికి వచ్చింది. క్వింటాలు కనిష్ఠంగా రూ.4,541, గరిష్ఠంగా రూ.8,529, మధ్య ధర రూ.7,979 పలికాయి. రెండు రోజుల కిందట గరిష్ఠ ధర రూ.8,789 పలికి ధరలపై ఆశలు పెంచేలా చేసింది. ప్రస్తుతం పత్తి నాణ్యత సరిగా లేకపోవడం వల్లే ధర తగ్గిందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. మేలైన పత్తికి, మంచి ధరలందుతాయన్నారు.

ఆదోని మార్కెట్ యార్డులో పత్తి దిగుబడులు

60 రోజుల్లో అభియోగపత్రం వేయకుంటే చర్యలు

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎస్పీ, డీఐజీ విక్రాంత్‌పాటిల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : పోక్సో కేసుల్లో దర్యాప్తు త్వరగా పూర్తిచేసి 60 రోజుల్లో కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయకపోతే చర్యలు తప్పవని ఇన్‌ఛార్జి ఎస్పీ, డీఐజీ విక్రాంత్‌పాటిల్ పోలీసు అధికారులను హెచ్చరించారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఆయన జిల్లా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు అధికారులు ప్రతిరోజు రెండు గ్రామాలను సందర్శించి సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని చెప్పారు. దోపిడీలు, దొంగతనాల కేసుల్లో రికవరీ శాతం పెంచాలన్నారు. గత నెలలో పలు కేసుల ఛేదనలో ప్రతిభ చూపిన పోలీసులకు ఎస్పీ ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా, న్యాయ సలహాదారు మల్లికార్జునరావు, డీఎస్పీలు బాబూప్రసాద్, వెంకట్రామయ్య, దుర్గాప్రసాద్, హేమలత, భార్గవి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఆదోని జిల్లా సాధనకు కలిసికట్టుగా ఉద్యమించాలి

ఆదోనిలో రిలే నిరహారదీక్షలు చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు ప్రతిఒక్కరు ఉద్యమించాలని ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, నూర్‌అహ్మద్, దస్తగిరినాయుడు, కుంకునూరు వీరేశ్, టి.వీరేశ్, అశోకానందరెడ్డి తదితరులు పిలుపునిచ్చారు. ఆదోని జిల్లా సాధన కోసం ఆదోని పట్టణంలో ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారం 68వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కూర్చొని మద్దతు తెలిపారు. ఆదోని డివిజన్ పరిధిలోని ఐదు నియోజకవర్గాల్లో ఈ నెల 24న చేపట్టనున్న సంపూర్ణ బందు కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు.

◆ ఈ నెల 24న చేపట్టనున్న ఆదోని డివిజన్ సంపూర్ణ బంద్ కార్యక్రమానికి ఆదోని విద్యార్థి జిల్లా సాధన సమితి ఐకాస మద్దతు తెలుపుతున్నట్లు గౌరవ సలహాదారుడు సాబీర్‌బాషా, కన్వీనరు తిరుమలేశు, రమేశ్, ఉదయ్, దస్తగిరి, రఘు, బాలు పేర్కొన్నారు.

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు ఈ నెల 24న చేపట్టనున్న డివిజన్ బంద్‌కు తమ పార్టీ సంపూర్ణ మద్దతిస్తోందని వైకాపా పట్టణ అధ్యక్షుడు దేవా, ప్రధాన కార్యదర్శి గంగాధర్ తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడారు. జిల్లా సాధనే ధ్యేయంగా రెండు నెలలుగా ఐకాస ఆధ్వర్యంలో దీక్షలు, ఆందోళనలు చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణ, బాబు, రామదాసు, నాగరాజ్, హరి, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మృతి

మన్నెకుంట(కృష్ణగిరి), న్యూస్‌టుడే: కృష్ణగిరి మండలంలోని మన్నెకుంట గ్రామ పరిధిలో కోడుమూరు మండలం గోరంట్ల గ్రామానికి చెందిన రైతుకూలీ బి.చిన్నగిడ్డయ్య(39) పొలంలో విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు ఎస్సై కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు తెలిపారు. గోరంట్ల గ్రామానికి చెందిన కున్నూరు చంద్రశేఖర్ పొలం కృష్ణగిరి మండలం మన్నెకుంట గ్రామ పరిధిలో ఉంది. చిన్నగిడ్డయ్య అక్కడ పైరుకు నీరు పారబెట్టేందుకు వెళ్లారు. మోటర్ ఆన్ చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురైనట్లు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు వెల్దుర్తి ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జోగులాంబ నిజరూప దర్శనం నేడు



చలువ పందిళ్లు

అలంపూర్, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా జోగులాంబ అమ్మవారు శుక్రవారం నిజరూపంలో దర్శనమివ్వనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిజరూప దర్శనం ఉంటుంది. అంతకు ముందు యాగశాలలో మహా పూర్ణాహుతి కార్యక్రమాలు కొనసాగుతాయి. సాయంత్రం నాలుగు గంటలకు జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. వేల సంఖ్యలో నిజరూప దర్శనంకు తరలి వచ్చే భక్తులకు ఆలయ ఆవరణలో క్యూలైన్లు, చలువ పందిళ్లు, మంచి నీటి వసతి ఏర్పాటు చేసినట్లు ఈవో దీప్తి తెలిపారు. భక్తుల కోసం 25 వేల లడ్డూలు, 5 వేల వడలు సిద్ధం చేశామన్నారు. పార్కింగ్ కోసం కోర్టు సమీపం, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేశారు. స్వచ్ఛంద సేవకులు, అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు ఈవో వెల్లడించారు. ప్రసాదాల కోసం ప్రత్యేకంగా రెండు కౌంటర్లు ఏర్పాటు చేయబోతున్నట్లు ఈవో వెల్లడించారు. ఒక సీఐ, 9 మంది ఎస్సైలు, 20 మంది మహిళలు సహా 60 మంది కానిస్టేబుళ్లు బందోబస్తులో ఉంటారని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

ప్రతి రైతూ భూసార పరీక్షలు చేయించుకోవాలి

దూదేకొండ(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: భూమి సాగు చేసే ప్రతి రైతూ భూసార పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి రంగారెడ్డి సూచించారు. పత్తికొండ రైతు సేవాకేంద్రం, దూదేకొండ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో గురువారం నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు వీలైనంత వరకు రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలన్నారు. రబీలో సాగు చేసిన పంటల వివరాలు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు తెలిపారు. కార్యక్రమంలో దూదేకొండ గ్రామ సర్పంచి రహిమాన్, ఎంపీటీసీ సభ్యుడు పెద్దఈరన్న, ఆయా రైతు సేవా కేంద్రాల సిబ్బంది శివలింగ, ప్రఖ్యాతి, మానస, రాజేశ్వరి, సేవాలాల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఛైర్మన్ కృష్ణానాయక్, రైతులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి రంగారెడ్డి

కారు ప్రమాదంలో.. యువకుడి దుర్మరణం

మృతుడు రాజశేఖర్

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు రైల్వే వంతెనపై బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడిని పోలీసులు గుర్తించారు. ఎస్సై అంబరి తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం పీయర్‌పల్లికి చెందిన శ్రీరాములు, ఆదిలక్ష్మి దంపతులకు శ్రీకాంత్, రాజశేఖర్ కుమారులు. వారు తాండూరు- కోకట్ మార్గంలోని కాలనీలో నివాసం ఉంటున్నారు. అన్నాదమ్ములిద్దరూ ప్లంబర్, టైల్స్ వేసే పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి తాండూరు నుంచి ఇంటికి ద్విచక్రవాహనంపై రాజశేఖర్ వస్తున్నాడు. ఇదే సమయంలో కొడంగల్ మార్గం నుంచి తాండూరు వైపునకు కారులో ఎండీ ఖలీద్ వస్తున్నాడు. రైల్వే వంతెనపైకి రాగానే ఓవర్ టేక్ చేస్తూ.. వేగంగా వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న రాజశేఖర్‌ను స్థానికులు తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

REAL ESTATE

మణికంఠ హోమ్స్ వారి లక్ష్మీగ్రీన్ వ్యాలి పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్ నందు ప్లాట్లు & ఇండ్లు కట్టించి బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఇవ్వబడును. శ్రీరామ్: 99853 43829.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 96005 97690.

WANTED
TV Reporters (3 no.s) required for KURNOOL town for LocalAI Media Network Pvt Ltd - Salary - Rs 15,000 - 18,000/- Per Month
Call: 9160146588
LocalAI Media Network Pvt Ltd

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

M.G. Brothers Kia, అనంతపురం, కర్నూలు మరియు నంద్యాల యందు సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేయుటకు డిగ్రీ పాసైన యువకులు కావలెను. ఆటోమొబైల్ సేల్స్ రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర: 83339 29186

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

EENADU THE Ee WAY CLASSIFIEDS
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు:
99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

గ్రామాల్లో భాజపా బలోపేతానికి కృషి

హాలహర్వి, న్యూస్‌టుడే: గ్రామాల్లో భాజపా బలోపేతానికి కృషి చేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అక్కమ్మతోట రామకృష్ణ, ఉపాధ్యక్షుడు వెంకటరాముడు, నాయకులు గుమ్మనూరు నారాయణ, కమలమ్మ తెలిపారు. నిట్రవట్టి గ్రామంలో గురువారం కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బసవరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో భాజపా పోటీ చేస్తుందన్నారు. ఫిబ్రవరి నుంచి గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గ్రామంలో కొంతమంది యువత భాజపాలో చేరారు.

సచివాలయ అధికారులపై చర్యలకు వినతి

ఆస్పరి, న్యూస్‌టుడే: ఆస్పరి పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, నాయకులు రంగన్న, రవి డిమాండు చేశారు. తహసీల్దారు రామేశ్వరరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ.. సచివాలయంలో పనిచేసే అధికారులకు సక్రమంగా విధులకు హాజరుకావడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు మహానంది, యుగంధర్, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

కర్నూలులో రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: కర్నూలులోని ప్రజా వైద్యశాలలో ఫిబ్రవరి 21న జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్షుడు హరి సింహానాయుడు తెలిపారు. వెల్దుర్తి బాలుర, బాలికల, కస్తూర్బా, అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆయన అందించారు.

విద్యార్థులు ఐక్యతగా ఉండాలి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: మతాలకు అతీతంగా విద్యార్థులను ఐక్యతగా ఉండాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్‌బాషా, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శశిధర్ సూచించారు. ఆదోని ఆర్ట్స్ కళాశాలలో గురువారం వారు సమావేశం నిర్వహించారు. సమావేశంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అఖండ, శ్రీకాంత్, దస్తగిరి, మోహన్, ఉమాకాంత్, నాగరాజు, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

బగళాంబేశ్వరిదేవి రథోత్సవం నేడు

పెద్దహరివాణం(ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో బగళాంబేశ్వరిదేవి రథోత్సవం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు దేవి సేవాసమితి నిర్వాహకులు తెలిపారు. అమ్మవారికి పంచామృతాభిషేకం, లలిత హోమం, కుంభోత్సవం, గణారాధన, రథోత్సవం, మహామంగళహారతి ఉంటుందన్నారు.

ఘనంగా లాలుస్వామి ఉరుసు

పందికోన(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని పందికోనలో వెలసిన లాలుస్వామి ఉరుసు ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం గంధం, శుక్రవారం ఉరుసు, శనివారం జియారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

బండలాగుడు పోటీలు 26న

బొమ్మిరెడ్డిపల్లి (వెల్దుర్తి), న్యూస్‌టుడే: మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో పాపయ్య తాత తిరుణాల సందర్భంగా ఈనెల 26న బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల తెదేపా నాయకులు సుబ్బరాయుడు తెలిపారు. వీటికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.

శ్మశాన వాటికను మార్చాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెద్దహుల్తి గ్రామంలో ఊరి మధ్యలో ఉన్న శ్మశానవాటికను మరోచోటికి మార్చాలని సీపీఐ మండల కార్యదర్శి యు. కారుమంచి, నాయకులు కారన్న విజ్ఞప్తిచేశారు. గురువారం తహసీల్దారు హుస్సేన్ సాహెబ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పెద్ద ఈరన్న, రంగన్న, సిద్దు, రాజప్ప, ఉచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఆహార నాణ్యత ఎలా ఉంది?

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ప్రభుత్వ మాతా, శిశు ఆస్పత్రి ప్రాంతంలోని అన్న క్యాంటీన్‌ను పురపాలక సంఘం కమిషనర్ కృష్ణ గురువారం పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడి, సేవల తీరుపై అభిప్రాయ సేకరణ చేశారు. క్యాంటీన్లలో స్వచ్ఛత నియమాలు పాటించి, శుద్ధి చేసిన నీరు అందించాలని, ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించి, మన్ననలు పొందాలని అక్కడి సిబ్బందికి సూచించారు.

బాధ్యతల స్వీకరణ

ప్రశాంత్‌కుమార్

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని అగ్నిమాపక శాఖ అధికారిగా జిల్లా సహాయ అధికారి ప్రశాంత్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నంకు చెందిన ఈయన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం అగ్నిమాపక శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తూ జిల్లా సహాయ అధికారిగా పదోన్నతి పొంది ఆదోనికి వచ్చారు.

మండలంలో 3373 మంది నిరక్షరాస్యులు

తుగ్గలి, న్యూస్‌టుడే: మండలంలో 3373 మంది నిరక్షరాస్యులను గుర్తించినట్లు ఎంపీడీవో విశ్వమోహన్ ప్రకటించారు. వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీనిపై మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం డిజిటల్ సహాయకులకు, బుక్ కీపర్లకు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

బాలరాముడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో గణేష్ కూడలిలో బాలరాముడి పూజల్లో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గురువారం పాల్గొన్నారు. అయోధ్యలో బాలరాముడు ప్రతిష్ఠించి మూడో వార్షికోత్సవం పురస్కరించుకుని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. కోట అశ్వర్థనగర్‌లోని భాజపా సీనియర్ మహిళా నాయకురాలు సుశీలమ్మ నివాసంలో ఛాయ్ పే చర్చా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఐబీపీఎస్-2025 ఫలితాల్లో సహాయ మేనేజరుగా ఎంపికైన సత్యనారాయణ, రాజేశ్వరి దంపతుల కుమారుడు వినోద్‌కుమార్ ఇంటికి వెళ్లి అభినందించారు. పద్మశాలీ సంఘం నాయకులు నరసింహులు, లక్ష్మణ, వీరసేన, జక్కా వీరేశ్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

గౌళిపేట(ఆదోని పాతపట్టణం), న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని గౌళిపేట అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో గురువారం అయోధ్య రాముడి ప్రతిష్ఠాపన పూజలు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి, ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఈరన్న, శివరాజు, బ్రహ్మేంద్ర, పవన్, శివ, మణికంఠ, చిన్న, విశ్వనాథ్, గణేష్, అశోక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని గణేష్ కూడలిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి..
పరిష్కరిస్తాం

◆ ఈనాడు - ఈటీవీ ఆధ్వర్యంలో వాక్‌విత్ పురపాలక కమిషనర్

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో నిత్యం వార్డుల్లో పర్యటిస్తున్నాం.. ప్రజా సమస్యలు గుర్తించి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని పురపాలక కమిషనర్ కృష్ణ అన్నారు. ప్రధానంగా ఆర్థిక భారం ఎక్కువగా లేనివి సత్వరం పరిష్కరిస్తున్నామని, పురవాసులు తమ సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకురావొచ్చన్నారు. ప్రజలతో మమేకమై పని చేయాలని ప్రభుత్వం సూచిస్తోందన్నారు. ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో మహావీర్ కాలనీలోని అమృత్ పార్కులో వాక్ విత్ పురపాలక కమిషనర్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీవాసులు ప్రస్తావించిన సమస్యలకు సమాధానాలు చెప్పారు.

? ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. పారిశుద్ధ్యం లోపించి, రోగాల బారిన పడుతున్నాం. మీరు సహకరిస్తే.. ఆ ప్రాంతంలో మొక్కలు పెంచేందుకు ముందుకొస్తాం. **- శ్రీపాల్, మహావీర్ కాలనీ**

కమిషనర్: ఆ ప్రాంతంలో పర్యటించి, సమస్యకు పరిష్కారం చూపుతాం. స్వచ్ఛత కల్పించేలా ఏర్పాట్లు చేయిస్తాం.

? మైనారిటీ కాలనీ నుంచి బోయగేరి వెళ్లే రహదారిలో కొలిమి ఉంది. యంత్రాల వినియోగం వల్ల భారీ శబ్దాలు వస్తున్నాయి. నివాస గృహాల మధ్యలో ఇలాంటివి ఉండటం ఇబ్బందిగా ఉంది. **- సాయిప్రసాద్, మైనారిటీ కాలనీ రహదారి**

కమిషనర్: వారితో మాట్లాడి.. ప్రత్యామ్నాయంగా పనులు చేసుకొనే అవకాశం ఉంటే సూచనలు చేస్తాం.

కాలనీవాసులతో మాట్లాడుతున్న పురపాలక కమిషనర్ కృష్ణ

? ఆదోని పట్టణంలోని టీజీకే. నగర్ పాఠశాల కుడివైపు ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిపూట మహిళలు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. **- ప్రతిమ**

కమిషనర్: పురపాలక విద్యుత్తు విభాగం సిబ్బందికి సూచించి, వెలిగేలా చూస్తాం.

? ఆదోని పట్టణంలోని తి.తి.దే కల్యాణ మండపం ప్రాంతంలో నివాసాల మధ్య బహిరంగంగా మలమూత్ర విసర్జన చేస్తున్నారు. ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారుతోంది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. **- ఉమాదేవి**

కమిషనర్: ప్రజారోగ్య సిబ్బందికి సూచించి, సమస్య పరిష్కరిస్తాం.

? పట్టణంలోని తి.తి.దే కల్యాణ మండపం పక్కనే పురపాలక పార్కు స్థలం వృథాగా ఉంది. మొక్కలు పెంచి, వినియోగంలోకి తీసుకురావాలి. **- మంజుల**

కమిషనర్: ప్రస్తుతం కంచె వేసి కాపాడుతున్నాం. త్వరలో సదుపాయాలు కల్పించి వినియోగంలోకి తెస్తాం.

? పట్టణంలోని మహావీర్ కాలనీ నుంచి బీరప్ప నగర్ వెళ్లే రహదారిలో రాత్రిళ్లు మద్యం తాగడం, అల్లరి చేయడం వంటివి చేస్తున్నారు. దీని వల్ల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. **- జయశ్రీ**

కమిషనర్: పోలీసు శాఖ వారితో చర్చించి, ఇబ్బందులు లేకుండా చూస్తాం.

? ఆదోని పట్టణం మేదరవీధి కొత్త ఆకాశవంతెన నుంచి టీజీకే. నగర్ వైపు వెళ్లే రహదారిలో బహిరంగంగా మాంసం విక్రయాలు జరుపుతున్నారు. అపరిశుభ్ర వాతావరణం ఉండటంతో పాటు ఆహారంపై దుమ్ముధూళి పడుతోంది. కుక్కల బెడదతో విసిగిపోతున్నాం. **- దీపక్**

సమాధానం: మాంసం దుకాణాలు ఉన్న చోట వ్యాపారాలు చేసుకొనేలా, నిబంధనలు పాటించేలా చూస్తాం.

? అమృత్ పార్కులో వెనుక భాగంలో గడ్డి ఎండిపోయింది. ఆ స్థలంలో షెడ్డు ఏర్పాటు చేయిస్తే, యోగా, ధ్యానం చేసేందుకు వీలుంటుంది. ఆ దిశగా పురపాలక సంఘం నుంచి సహకరించాలి. **- విజయ్‌కుమార్** గాంధీ, మహావీర్ కాలనీ

కమిషనర్: పార్కును వినియోగించుకుంటున్నారు. కాలనీలో కొంత మంది దాతలు ముందుకొస్తే, తాము కొంత మేర సహకరించి.. షెడ్డు ఏర్పాటు చేయిస్తాం.

? మహావీర్ కాలనీలోని పార్కులో సాయంత్రం వేళ చీకటిగా ఉంటోంది. పార్కులో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేస్తే, సాయంత్రం వేళ సేదతీరే అవకాశం ఉంటుంది. **- స్నేహ**

కమిషనర్: విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయిస్తాం.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపిక

విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న ప్రిన్సిపల్ నాగభూషణరెడ్డి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల బైపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థి సుప్రియ రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణరెడ్డి తెలిపారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థి ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు.

చిత్రలేఖనంలో అరికెర గురుకుల విద్యార్థి ప్రతిభ

బహుమతి అందుకుంటున్న విద్యార్థి రిషికుమార్

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలు, నంద్యాల జిల్లాలకు నిర్వహించిన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలు గీసే పోటీల్లో ఆలూరు మండలం అరికెర గురుకుల విద్యార్థి రిషికుమార్ ద్వితీయ బహుమతి అందుకున్నాడని ప్రిన్సిపల్ మనోరాజ్, ఆర్ట్ మాస్టర్ అచ్చయ్య తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల గురుకుల సమన్వయకర్త డాక్టర్ శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం విద్యార్థి రిషికుమార్‌ను అభినందించారన్నారు.

శిథిల పైకప్పు.. తలపై ముప్పు

హొళగుంద మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్‌షెల్టర్ శిథిలావస్థకు చేరింది. మండల కేంద్రానికి వివిధ పనులపై చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వస్తుంటారు. ఆదోని, గుంతకల్లు, ఆలూరు, బళ్లారి, శిరుగుప్ప వివిధ పట్టణాలకు వెళ్లేందుకు వచ్చే ప్రయాణికుల సంఖ్యా అధికంగానే ఉంటుంది. బస్ షెల్టర్ భవనం పైకప్పు పెచ్చులూడిపోయి కడ్డీలు తేలాయి. ప్రయాణికులు కూర్చునప్పుడు తలపై పడితే ప్రమాదం తప్పదని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హొళగుంద

ఆటంకాల దారి.. గమ్యం చేరేదెలా మరి

హాలహర్వి మండల పరిధిలో జాతీయ రహదారి పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. చింతకుంట గ్రామ శివారులో వంతెన నిర్మాణం నత్తతో పోటీ పడుతోంది. ప్రస్తుతం ఎలాంటి నీటి ప్రవాహం, వర్షాలు లేవు. ఇప్పటి నుంచి పనులు ముమ్మరంగా చేస్తే.. వేసవి ముగిసేలోపు పనులు ముగుస్తాయని, లేదంటే మరో ఏడాది గడిచినా పూర్తికావని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక వంతెనతో వాహనాలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా మారింది. – న్యూస్‌టుడే, హాలహర్వి

నివాసాల మధ్య రోగాల కుంపటి

పత్తికొండ పట్టణంలోని వరిమళ్ల కాలనీలో మురుగు కాల్వలు లేక ఖాళీ స్థలాల్లోకి వదులుతున్నారు. మురుగంతా ఇళ్ల మధ్య చేరి, దుర్వాసన వస్తోంది. పగలు, రాత్రి తేడా లేకుండా దోమల బెడద ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగటి పూట పందులు ఇళ్లలోకి చొరబడుతున్నాయన్నారు. మురుగు నిల్వ ఉండకుండా చూడాలని కోరుతున్నారు. అధికారులు దృష్టిసారించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

మురుగు కుంట కాదు... నీటి తొట్టి

ఇదేదో మురుగు అనుకుంటే పొంబాటే. మద్దికెర మండం పెరవలి ఎస్సీ కాలనీ సమీపంలో ఈ తొట్టిని గతంలో నిర్మించారు. పశువులకు తాగునీరు అందించే లక్ష్యంతో గతంలో నిర్మించిన పశువుల తొట్టి ఇది. పంచాయతీ వారి నిర్వహణ లోపం వల్ల నీరు నిల్వచేరి, మురుగును తలపిస్తోంది. చుట్టూ అపరిశుభ్రతగా ఉండడంతో పశువులకు నీరు తాపేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. నీరు సమృద్ధిగా ఉన్నా శుభ్రం చేయడం లేదు. దీనిపై దృష్టిసారించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మద్దికెర

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ.. ఆదోని ఆర్టీసీ డిపో ఎదుట నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. దీక్షల్లో అసోసియేషన్ సభ్యులు అబ్దుల్లా, బసయ్య, మల్లికార్జున, హనుమంతు, మహేశ్వరప్ప, రామన్న, సతీశ్‌కుమార్, మౌనేషన్‌కుమార్, గోవిందు కూర్చొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి. లక్ష్మన్న, డిపో అధ్యక్షుడు బసవరాజు, కార్యదర్శి టి. రామలింగప్ప, గ్యారేజీ కార్యదర్శి ఎం. షరీఫ్, కోశాధికారి కె. నాగరాజు, ఉపాధ్యక్షుడు కతల్‌సాహెబ్, సహాయ కార్యదరశి వీరేశ్, బాలకృష్ణ, ఎర్రిస్వామి, యల్లప్ప, శివయ్య, మాబుసాబ్ పాల్గొన్నారు.

ఆదోని డిపో ఎదుట రిలే దీక్షల్లో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం రిలే దీక్షలు చేపట్టారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాట్లాడుతూ..

పత్తికొండలో పాల్గొన్న నాయకులు

అన్ని విభాగాల్లోని సిబ్బందికి పదోన్నతి కల్పించాలని, అధికారుల వద్ద ఉన్న వినతులు పరిష్కరించాలన్నారు. డిమాండ్ల పరిష్కారం కోరుతూ కార్మికులు లాలూసింగ్, బీఎం బాషా, రాయప్ప దీక్షలో కూర్చున్నారు. సంఘం నాయకులు హారుణ్‌బాషా, పెద్దయ్య, నాగరాజు, దేవేంద్ర, ఈశ్వరయ్య, గోపి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం ఛైర్మన్‌గా పల్లెదొడ్డి రాజశేఖర్

దేవనకొండ, న్యూస్‌టుడే: సహకార సంఘం ఛైర్మన్‌గా పల్లెదొడ్డి రాజశేఖర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. స్థానిక సహకార పరపతి సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకారానికి ఆలూరు తెదేపా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బొజ్జమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జనసేన, భాజపా నాయకులు హాజరయ్యారు. తెదేపా నాయకులు మాట్లాడుతూ.. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తెదేపా అండగా ఉంటుందన్నారు. అనంతరం రాజశేఖర్‌ను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఆలూరు జనసేన ఇన్‌ఛార్జి వెంకప్ప, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ వెంకటేశ్, వైస్ ఛైర్మన్ రంగడు, తెదేపా మండల కన్వీనర్ విజయ్, మాజీ సర్పంచి ఉచ్చీరప్ప, శ్రీరాములు, మల్లయ్య, రామారావు, నియోజకవర్గంలోని సహకార సంఘం ఛైర్మన్లు, డైరెక్టర్లు, కన్వీనర్లు పాల్గొన్నారు.

రాజశేఖర్‌ను సన్మానిస్తున్న వైకుంఠం ప్రసాద్, వెంకప్ప తదితరులు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

తెర్నేకల్ (దేవనకొండ) న్యూస్‌టుడే: తెర్నేకల్ గ్రామానికి చెందిన వలి (42) ఇటీవల రహదారి ప్రమాదంలో మృతి చెందారు. 1998-99 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు కలిసి రూ. లక్ష పోగుచేసి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆ సొమ్మును బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని స్నేహితుడి కుటుంబ సభ్యులు సూచించారు. మృతుడి వలికి భార్య ఖాజాబీ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వలి కుటుంబసభ్యులకు నగదు అందజేస్తున్న స్నేహితులు

గ్రామ సర్పంచి మృతికి సంతాపం

తుగ్గలి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మిట్టతండా గ్రామ పంచాయతీ సర్పంచి బాలమ్మ(78) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతిపట్ల వివిధ పార్టీల నాయకులు నాగేష్, రాముడు నాయక్ సంతాపం తెలిపారు. బాటతండాలో గురువారం అంత్యక్రియలు పూర్తి చేసినట్లు మృతురాలి కుమారుడు రామునాయక్ తెలిపారు.

గడ్డివాములు దగ్ధం

నలకదొడ్డి (పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని నలకదొడ్డిలో గురువారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో అక్బర్, దస్తగిరి రైతులకు చెందిన గడ్డివాములు కాలిపోయాయి. సమాచారం అందుకున్న పత్తికొండ అగ్నిమాపక సిబ్బంది అక్కడ చేరుకొని మంటలను అదుపు చేశారు. దాదాపు రూ. 40 వేల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు.

క్రికెట్ విజేత శంకరాస్ డిగ్రీ కళాశాల జట్టు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరుగుతున్న రాయలసీమ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కర్నూలుకు చెందిన శంకరాస్ డిగ్రీ కళాశాల జట్టు నిలిచింది. గురువారం జరిగిన తుది పోరులో కర్నూలుకు చెందిన శంకరాస్ డిగ్రీ కళాశాల జట్టు, సాయి కృష్ణ డిగ్రీ కళాశాల జట్టుపై విజయం సాధించింది. కళాశాల ఛైర్మన్ విట్టా సతీశ్, కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి మాట్లాడుతూ.. క్రీడాస్ఫూర్తిని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులు సనత్‌కుమార్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, పీడీ డాక్టరు కంబిరెడ్డి, సెలక్షన్ సభ్యులు డాక్టరు కల్యాణ్‌కుమార్, డాక్టరు మూర్తి తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయం జట్టును ఖరారు చేసేందుకు ప్రాబబుల్స్ నిర్వహిస్తారని తెలిపారు.

విజేత జట్టుకు కప్పు ప్రదానం చేస్తున్న అతిథులు

పల్లె వించనున్న ప్రగతి రాగం

◆ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాం నుంచి రూ.కోటి మంజూరు
◆ కీలక సమస్యలకు పరిష్కారం

పత్తికొండ, మద్దికెర, న్యూస్‌టుడే: పల్లెల్లో ప్రగతి రాగం వినిపించనుంది.. జీవన పరిస్థితులు మెరుగయ్యేలా వసతులు కల్పించనున్నారు.. వెనుకబడిన మండలాలు, గ్రామాల దశ మారనుంది. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ కింద కొన్ని మండలాలను గుర్తించింది. సమస్యలు గుర్తించి సంబంధిత అధికారులకు ప్రతిపాదిస్తే.. అవసరమైన నిధులు సమకూరుస్తారు. ఇందులో భాగంగానే కర్నూలు జిల్లాలోని మద్దికెర, చిప్పగిరి, హొళగుంద మండలాలను గుర్తించి అభివృద్ధి పనుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేశారు.

మొదటి విడత మద్దికెర, చిప్పగిరి

జిల్లాలో మొదటి విడత మద్దికెర మండలానికి రూ. కోటి, చిప్పగిరికి రూ. 1.50 కోట్లు కేటాయిస్తూ నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ ఎ. సిరి వివరించిన సంగతి తెలిసిందే. ఈ మండలాల్లోని ఆయా గ్రామాల్లో గతంలోనే ప్రతిపాదించిన పనులు ఇప్పుడు చేపట్టనున్నారు.

గ్రామీణ నీటిపారుదలకు రూ.45 లక్షలు

మద్దికెర మండలంలో గ్రామీణ నీటిసరఫరా శాఖకు రూ. 45 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో సగం నిధులు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు కేటాయించారు. ఇందులో మండలంలోని మదనంతపురం, అగ్రహారం, యడవలి, బురుజుల గ్రామాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు రూ. 20 లక్షలు కేటాయించారు. హంపలో తాగునీటి ఎద్దడి నివారణకు రూ. 8 లక్షలు, బసినేపల్లిలో నీటి పథకం ఏర్పాటుకు రూ. 3 లక్షలు, బురుజుల గ్రామాల్లో వెల్‌నెస్ సెంటర్ వద్ద నీటి సౌకర్యం కల్పించేందుకు రూ. 5 లక్షలు వెచ్చించనున్నారు. మద్దికెరలోని మద్దమ్మ కుంట వద్ద ఉన్న చిప్పగిరి నీటి పథకం వద్ద నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటుకు రూ. 10 లక్షలు కేటాయించినట్లు ఆ శాఖ ఏఈ మయాంక్ తెలిపారు. రెండో పథకం ఏర్పాటుకు రూ. 30 లక్షలు అవసరం కాగా, ఈ విడతలో రూ. 10 లక్షలు మాత్రమే మంజూరు చేశారు. అందులో రూ. 8 లక్షలు ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకే సరిపోతాయని అధికారులు చెబుతున్నారు.


మద్దికెరలో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్న స్థలం ఇదే

పంచాయతీరాజ్ శాఖకు రూ.30.80 లక్షలు

పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టే పనులకు రూ. 30.80 లక్షలు మంజూరయ్యాయి. మండలంలోని బొమ్మనపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ నిర్మాణం కోసం రూ. 6 లక్షలు, యడవలి ప్రాథమిక పాఠశాలలో వంట గది నిర్మాణానికి రూ. 5 లక్షలు, పెరవలి అంగన్‌వాడీ కేంద్రం- 2లో ప్రహరీ నిర్మాణానికి రూ. 5.70 లక్షలు, ఏడో కేంద్రానికి రూ. 2.5 లక్షలు, అగ్రహారంలో అంగన్‌వాడీ కేంద్రానికి రూ. 3 లక్షలు, పెరవలి వెల్‌నెస్ సెంటర్‌కి రూ. 1.80 లక్షలు, బసినేపల్లి వెల్‌నెస్ కేంద్రానికి రూ. 1.80 లక్షలు, హంప వెల్‌నెస్ సెంటర్‌కి రూ. 5 లక్షలు కేటాయించారు. మిగిలిన నిధులతో గుర్తించిన ఇతర పనులు చేపట్టనున్నట్లు ఎంపీడీవో కొండయ్య తెలిపారు.

క్షయ నుంచి విముక్తి చేద్దాం

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: వచ్చే రెండేళ్లలో టీబీ ముక్త్ భారత్‌గా మార్చుదామని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెదేపా ఎమ్మెల్సీ బీటీ. నాయుడు అన్నారు. ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ కార్యాలయంలో క్షయ నివారణకు దాతల సహకారంతో బాధిత వ్యక్తులకు ఉచితంగా నిత్యావసర సరకులు అందించిన దాతలను జిల్లా ఉపవైద్యాధికారిణి డాక్టర్ సత్యవతితో కలిసి ప్రశంసా పత్రాలు అందించి సన్మానించి మాట్లాడారు. ఓ వైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ.. మరోవైపు సామాజిక సేవలు చేస్తున్న ఉద్యోగులను అభినందించారు. ఉద్యోగుల సమస్యలపై సంఘం అధ్యక్షురాలు ఉషారాణి ఎమ్మెల్సీకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఉద్యోగులు విజయలక్ష్మి, కార్యదర్శి బజారీ, మంజునాథ్, న్యాయవాది నాగేంద్ర, టీబీ వైద్యాధికారిణి షేకున్‌భాను, చైతన్య, లక్ష్మి, థామస్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న దాతలతో ఎమ్మెల్సీ బీటీ. నాయుడు, జిల్లా ఉపవైద్యాధికారిణి డాక్టర్ సత్యవతి

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

ఎన్జీవోల సంఘానికి స్థలం కేటాయించండి

ఎమ్మెల్యే దస్తగిరికి వినతిపత్రం అందజేస్తున్న ఎన్జీవో సభ్యులు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కోడుమూరు పట్టణంలో ఎన్జీవో ఉద్యోగుల సంఘం భవన కోసం స్థలం కేటాయించాలని కోడుమూరు తాలూకా ఎన్జీవో అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యులు ఎమ్మెల్యే దస్తగిరిని కోరారు. గురువారం వారు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి.. తహసీల్దార్‌కు తెలిపి సహాయం అందిస్తామన్నారు. అనంతరం ఎన్జీవో కాలమానిని, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్, కృష్ణ మోహన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేరుసెనగ క్వింటా ధర రూ.7,640

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో గురువారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ, మధ్యస్థ ధర రూ.7,640 (రెండు ఒకే ధర) కనిష్ఠ ధర రూ.7,510లకు వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ, మధ్యస్థ ధర రూ.6,011, కనిష్ఠ ధర రూ.5,941 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

నందవరం, న్యూస్‌టుడే: ?: నందవరం బీరప్ప స్వామి దేవాలయం ఎదుట మురుగు కాల్వ చెత్త, చెదారంలో ప్లాస్టిక్ వ్యర్థాలు నిండి మురుగు ముందుకు పారడం లేదు. స్థానికులు పంచాయతీ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదు. **-కురువ భీమశేఖర్, నందవరం**
✔: విషయం సంబంధిత అధికారులకు తెలియజేసి, కాల్వను శుభ్రం చేయిస్తాం. **-సందీప్, ఈవోఆర్డీ నందవరం**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రంలోని దళితవాడలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం. **-మేరమ్మ, పెద్దకడబూరు** ✔: అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతాం. **-ప్రభావతిదేవి, ఎంపీడీవో**

పంటలకు పులికనుమ నీరు ఇవ్వండి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: చేతికొచ్చిన పంటలు దెబ్బతినకుండా పులి కనుమ ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేసి ఆదుకోవాలని గోనెగండ్ల సెక్షన్ పరిధిలోని ఎల్లెల్సీ ఆయకట్టు రైతులు ఎమ్మిగనూరు డీఈ విద్యాసాగర్‌కు గురువారం వినతి పత్రం ఇచ్చారు. పులి కనుమ ప్రాజెక్టు నీరు విడుదల చేయించాలని టీబీపీ సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు టమోటఉస్సేన్, సభ్యులు రంగముని, శ్రీనివాసులతో పాటు గోనెగండ్ల, చిన్నమర్రివీడు, పెద్దమర్రివీడు, కులుమాల, అల్వాల తదితర గ్రామాల ఆయకట్టు రైతులు కోరారు. రెండు

కార్యాలయం వద్ద ఆయకట్టు రైతులు

తడులు ఇచ్చినా పంటలు చేతికొస్తుందని మొర పెట్టుకున్నారు. అలాగే గోనెగండ్ల సెక్షన్ పరిధిలోని డీపీ-86, పీడీ, ఎంఎల్ఎస్పీ డిస్ట్రిబ్యూటర్ల పరిధిలోని పంట కాల్వలకు సాగునీటి కొరత లేకుండా గాజులదిన్నె జలాశయం నుంచి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయాలని డీఈ దృష్టికి తీసుకొచ్చారు. డీఈ మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం కోసం రూ.4కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. సాగునీటి విడుదలపై కచ్చితమైన మాట ఇవ్వలేవని రైతులకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ పరమేశ్, సిబ్బంది అర్జున్, మహదేవా, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్తంభాలు సరిచేసి.. సమస్యలు తీరుస్తాం

◆ 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో ఏఈ ప్రసన్నాంజనేయ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి ప్రమాదకరంగా మారి, తీగలు వాలి, కొత్త విద్యుత్తు స్తంభాల ఏర్పాటు తదితర సమస్యలపై ప్రజలు నేరుగా అధికారులకు సమస్యలు వివరించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. కార్యక్రమానికి ఏఈ ప్రసన్నాంజనేయ హాజరై ప్రజలు వివరించిన సమస్యలకు సమాధానాలు ఇచ్చారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాల పరిధిలో ఉన్న విద్యుత్తు సమస్యలను ప్రజలు ఫోన్ ద్వారా వివరించగా సమాధానాలు ఇచ్చారు.

?: పొలంలో విద్యుత్తు స్తంభాలు విరిగిపోయి పడిపోయే ప్రమాదం ఉంది. సరి చేయండి. **-క్రిష్ణయ, పెద్దనెలటూరు**

?: విద్యుత్తు తీగలు వాలి గాలి వస్తే నిప్పు రవ్వలు వస్తున్నాయి. మరమ్మతులు చేయండి. **-వీరేష్ యాదవ్, బురాన్‌దొడ్డి**

✔: కొత్త స్తంభాలు వేయించి సమస్య తీరుస్తాం

?: బీసీ కాలనీలో విద్యుత్తు నియంత్రిక రక్షణ గోడ లేక ప్రమాదకరంగా ఉంది. **- ఉసేని, గువ్వలదొడ్డి**

?: కంబళదిన్నెలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. **-మారెప్ప, కంబళదిన్నె**

సమస్యలకు సమాధానం ఇస్తున్న ఏఈ

?: మునెప్ప నగర్ రోడ్డుపై ఉన్న విద్యుత్తు స్తంభాలు, నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. **-అనంతకుమార్, మునెప్పనగర్**

✔: రక్షణ కంచె ఏర్పాటు చేయిస్తాం.

?: కాలనీలో విద్యుత్తు తీగలు కిందకు వాలడంతో ప్రమాదాలు పొంచి ఉంది. వీటిని సరి చేయండి. **- రంగన్న, ఎన్టీఆర్ కాలనీ**

✔: సిబ్బందిని పంపి తీగలను సరి చేస్తాం.

?: శివన్ననగర్ కాలనీలో విద్యుత్తు స్తంభం పైన విరిగిపోయింది. **-బాషా, శివన్ననగర్**

✔: స్తంభం పూర్తిగా మార్పి వేస్తాం.

?: సాయినగర్ కాలనీలో విద్యుత్తు లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉంది. **-గోవిందు**

✔: కొత్త నియంత్రిక ఏర్పాటు చేసి సమస్య తీరుస్తాం.

?: విద్యుత్తు నియంత్రిక ఫ్యూజులు కాలిపోతున్నాయి. వీటిని సరి చేయండి. **-నరసింహులు పల్లెపాడు**

✔: సిబ్బందిని పంపించి సమస్య తీరుస్తాం.

?: ఇంటిపై విద్యుత్తు తీగలు వాలాయి. వీటిని సరి చేయండి. **-ఇజ్రాయల్, పల్లెపాడు**

?: విద్యుత్తు హైటెన్షన్ తీగలు వాలడంతో వర్షాకాలం వస్తే విద్యుదాఘాతానికి గురవుతున్నాం. **-లక్ష్మన్న సోమప్ప నగర్, ఎమ్మిగనూరు**

✔: సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

?: విద్యుత్తు స్తంభాలు లేక కర్రలకు తీగలు వేసుకున్నాం. **-బాషా, మహబూబ్‌నగర్ కాలనీ.**

?: స్తంభాలు లేకపోవడంతో కర్రలకు సర్వీసు వైర్లు లాగాం. గాలి వస్తే తెగిపోతున్నాయి. సమస్యను శాశ్వతంగా పరిష్కరించండి. **- ప్రభాకర్, కొత్త ఎస్సీ కాలనీ ఎమ్మిగనూరు పట్టణం**

✔: కొత్త విద్యుత్తు స్తంభాలు వేయిస్తాం.

?: నాగలదిన్నె వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి ప్రమాదకరంగా మారాయి. **-లక్ష్మన్న, నందవరం**

✔: స్తంభాలకు మరమ్మతులు చేస్తాం.

?: కాలనీలో నిత్యం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. సమస్య పరిష్కరించండి **-వీరేష్, మునెప్పనగర్**

✔: సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం

పీఠాధిపతికి నాణేలతో తులాభారం

పీఠాధిపతి మరిస్వామికి నాణేలతో తులాభారం వేస్తున్న చెన్నబస్సప్ప

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: కౌతాళంలోని కృష్ణావధూత ఆశ్రమం, మఠంలో గురువారం ఆర్లబండ పీఠాధిపతి మరిస్వాములకు ఉరుకుంద ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ చెన్నబస్సప్ప నాణేలతో తులాభారం వేశారు. ఏటా పీఠాధిపతులకు తులాభారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో తెదేపా మాజీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తనయుడు దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదోని జిల్లా సాధనకు తరలిరండి

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు ప్రజలు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు, కులసంఘాల నేతలు తరలివచ్చి ఈనెల 24న చేపట్టే బంద్‌ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా సాధన జేఏసీ నాయకులు రఘురామయ్య, క్రిష్ణమూర్తి, శేసిరెడ్డి, లక్ష్మణాచారి, మారుతీమోహన్, మాజీ సర్పంచ్ అవతారం తదితరులు పాల్గొన్నారు.

మురుగు కదలదు.. దుర్వాసన వదలదు

పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్) ప్రహరీ పక్కన నిర్మించిన కాల్వ నిండా వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మురుగు పారేందుకు వీల్లేకుండా పోయింది. పాఠశాల పరిసరాల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో పందులు, కుక్కలు సంచరిస్తున్నాయి. దీనికి తోడు ప్రజలు పాఠశాల ప్రహరీ దగ్గరే మూత్రవిసర్జన చేయడంతో దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం**

నియంత్రణ.. ఊక దంపుడేనా?

ఎమ్మిగనూరు-కర్నూలు ప్రధాన రహదారిలో ఓవర్ లోడుతో లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. భారీ లోడుతో వెళ్లే వాహనాలు రోడ్డంతా కమ్మేస్తుండటంతో ముందు వెళ్లే వాహనదారులకు ఏమీ కనిపించక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గోనెగండ్ల మీదుగా భారీ లోడుతో వెళ్తున్న ఊక లారీని ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టింది. దీంతో ఊక రాలి పడటంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. ఇరుకు రోడ్డులోనే కూలీలు ప్రమాదకరంగా మరమ్మతులు చేశారు. **-న్యూస్‌టుడే, గోనెగండ్ల**

రక్షణ లేక.. ప్రమాదం పొంచి

కోడుమూరు పట్టణంలోని కొత్త బస్టాండు సమీపంలో ఉన్న విద్యుత్తు నియంత్రిక చుట్టూ రక్షణ గోడ లేక ప్రమాదకరంగా ఉంది. బస్టాండు సమీపంలో ఉండడంతో ఈ ప్రాంతం ఎప్పుడు రద్దీగా ఉంటుంది. విద్యుత్తు నియంత్రిక చుట్టు పక్కల పలు దుకాణాలు, హోటళ్లు ఉండటంతో ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తుంటారు. నియంత్రిక చుట్టూ రక్షణ గోడలు లేకపోవడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రక్షణ గోడలను ఏర్పాటు ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం**

అజాగ్రత్తగా వెళ్తే ఆసుపత్రికే

నందవరం మండలంలోని నాగలదిన్నెకు వెళ్లే ప్రధాన రహదారిలో మురుగు కాల్వపై ఏర్పాటు చేసిన పైపులైన్ ధ్వంసమై గుంత ఏర్పడింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై పెద్ద గుంత పడి రెండేళ్లు గడిచినా ఎవరూ పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు కూడా వాహనదారులు, పాదచారుల రాకపోకలు అధికంగా ఉంటాయి. వేగంగా వచ్చే వాహనదారులు కల్వర్టుపై గుంతను గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలను అరికట్టాలని అధికారులను కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, నందవరం**

కె.శింగవరంలో పశు వైద్య శిబిరం

కె.శింగవరం(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కె.శింగవరం గ్రామంలో గురువారం ఇన్‌ఛార్జి పశువైద్యాధికారి రిచర్డు ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. గేదెలు, గోవులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు జరిపారు. పశువులకు బీమా చేయిస్తే ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. వీఏ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

తెదేపా నేత వెంకటప్పకు నివాళి

పల్దొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని పల్దొడ్డి గ్రామంలో గురువారం తెదేపా నాయకుడు పి.వెంకటప్ప(96) మృతి చెందాడు. ఆయన భౌతికకాయానికి సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మప్ప, డైరెక్టరు పౌల్, నేతలు హరి, జగదీశ్వరరెడ్డి, శంకరమాణిక్య రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

గాయత్రి దేవికి కుంకుమార్చన

ప్రత్యేక అలంకరణలో గాయత్రిదేవి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో హెచ్‌బీఎస్ కాలనీలో వెలసిన గాయత్రి దేవికి వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. శ్యామల నవరాత్రి దినోత్సవాల్లో భాగంగా గురువారం నాల్గో రోజున అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. ఉదయం కుంకుమార్చన, దీపారాధన నిర్వహించారు. నిత్యారాధన, పంచోపచార పూజలు, శ్యామ యంత్ర పూజ, కుంకుమార్చన, సహస్రనామ పారాయణం, మాతంగి మంత్ర జపం నిర్వహించారు. అలాగే శ్యామల దేవి హోమాలు జరిపారు.

మార్కెట్‌కు వంద టార్పాలిన్లు కేటాయింపు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌కు రూ.1.90లక్షల విలువైన వంద టార్పాలిన్లు కేటాయించినట్లు గురువారం ప్రత్యేక శ్రేణి కార్యదర్శి చంద్రమౌళి తెలిపారు. మార్కెట్‌కు పంట దిగుబడులు అమ్మకానికి తెచ్చినపుడు టెండర్ సమయంలో వర్షాలకు తడిసి రైతులు తీవ్రంగా నష్టపోవడంపై 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. మార్కెట్ అధికారులు ఆ శాఖ ఉన్నతాధికారులకు నివేదించడంతో టార్పాలిన్లు ఇచ్చారు. వాతావరణ పరిస్థితుల సమయంలో పంట ఉత్పత్తులకు టార్పాలిన్లు రక్షణగా మారనున్నాయి.

వృద్ధాశ్రమం సందర్శించిన విద్యార్థులు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: వృద్ధాశ్రమం సందర్శన విద్యార్థుల్లో మానవీయ విలువలను పెంపొందిస్తుందని క్రిసెంట్ ప్రైవేటు ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఖాజా అన్నారు. పాఠశాల ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పట్టణంలోని స్నేహన వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధుల బాధలను విని పిల్లలు భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో రవి, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో నేతలు భూకబ్జాలు చేస్తున్నారని సీపీఐ రంగన్న ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని చేనేత కుటుంబానికి చెందిన వ్యక్తి స్థలాన్ని అధికార, ప్రతిపక్ష పార్టీకి చెందిన ముఖ్య అనుచరులు ఆక్రమించి, బెదిరించడం దారుణమన్నారు. అధికార పార్టీ నాయకులు స్థలంపై కన్నేసి కబ్జాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు చేశారు. డబుల్ రిజిస్ట్రేషన్లు చేసి పేదల కడుపు కొడుతున్నారని విమర్శించారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

సాంకేతిక నైపుణ్యంతో ఉద్యోగ భద్రత

పత్రాలు అందజేసిన ప్రిన్సిపల్, తదితరులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సాంకేతిక నైపుణ్యాలతో రాణిస్తే ఉద్యోగాలు సులభంగా వస్తాయని మహాయోగి లక్ష్మమ్మ అవ్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. కళాశాలలో గురువారం విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించి కష్టపడితే ఉద్యోగాలు సులభంగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుశీలమ్మ, పాల్‌దేవదానం, క్రాంతికుమార్, బలరాముడు, ఖమర్, తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు జాతరలో క్రీడలు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోడుమూరు శ్రీచౌడేశ్వరీ దేవి తిరుణాల సందర్భంగా ఆట, పాటలతో అలరించనున్నట్లు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల స్టీరింగ్ కమిటీ పేర్కొంది. ఈ మేరకు తేరుబజార్‌లో గురువారం కార్యక్రమాల కరపత్రాలను విడుదల చేశారు. ఈనెల 31వ తేదీ నుంచి 4 రోజులపాటు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణయ్య, ప్రభాకర్, స్వామి, బాలకృష్ణ, షాకీర్‌బాషా, జయన్న, ప్రతాప్‌రెడ్డి, కిరణ్, రాజు, రంగస్వామి, లక్ష్మయ్య, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

గూడూరు గ్రామీణం, కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అండగా నిలుస్తోందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కోడుమూరు నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు రూ.2,73,086 విలువైన చెక్కులను గురువారం అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడు, కేడీసీసీబీ ఛైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే దస్తగిరికి ధన్యవాదాలు తెలిపారు.

పాత బస్సులతో నిత్యం ఇబ్బందులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం స్త్రీశక్తి పథకం అమలుతో ప్రయాణికుల సంఖ్య పెరిగాయని, కానీ పాత బస్సులతో తిప్పలు తప్పడం లేదని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇస్మాయిల్ ఆరోపించారు. ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో గురువారం రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ బస్సులో దాదాపు 100 మందికి పైగానే ప్రయాణిస్తున్నారని వాపోయారు. పాత బస్సులు కావడంతో మరమ్మతులకు గురవుతున్నాయని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సమస్యలపై నిలదీస్తే

దీక్ష చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

ఉద్యోగులను వేధిస్తున్నారని ఆరోపించారు. సంఘం నాయకులు రఫీక్, ముస్తాక్ అహ్మద్, వలి, సాహెబ్, రెడ్డి, వీరేష్, ఖాసీం, మల్లికార్జునరావు, నవాజ్, ఈరన్న, శ్రీనివాసులు, కృష్ణుడు, , వెంకటేశప్ప తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో పకడ్బందీగా చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు మెరుగుపరచాలని ఐవీఆర్ఎస్ కాల్స్ రాష్ట్ర పరిశీలకులు ఎస్.అన్వర్ ఉల్‌హక్ అన్నారు. గురువారం గోనెగండ్లలోని చెత్త సంపద కేంద్రం వద్ద డీఎల్‌పీవో తిమ్మక్క ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, క్రియాశీల కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ తరగతులకు ఆదోని, మంత్రాలయం, నందవరం, కర్నూలు, కోసిగి, గోనెగండ్ల, కౌతాళం మండలాల అధికారులు పాల్గొన్నారు. శిక్షణా తరగతులను రాష్ట్ర పరిశీలకులు ప్రారంభించి మాట్లాడారు. ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు

సూచనలిస్తున్న ఐవీఆర్ఎస్ కాల్స్ రాష్ట్ర పరిశీలకుడు అన్వర్

చెప్పారు. చెత్త సేకరణ, తడి..పొడి చెత్తను వేరు చేయడం, చెత్త సంపద కేంద్రాల నిర్వహణ, ప్రజలలో సానుకూల అభిప్రాయాన్ని పెంపొందించడం తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు అష్రాఫ్, హసీనా, నాగరాజు, ఎంపీడీవో మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.

ఆదోని జిల్లా సాధనకు సంపూర్ణ మద్దతు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తెలిపారు. గురువారం జేఏసీ నాయకులు రాంపురం గ్రామంలో ఎమ్మెల్యేను కలిసి మద్దతు కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 24వ తేదీన బంద్, ధర్నా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రగురామయ్య, క్రిష్ణమూర్తి, అశోక్‌నందారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మసీదుల అభివృద్ధికి సాయం అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. మంత్రాలయం మండలం తుంగభద్ర గ్రామంలో నూతనంగా నిర్మించిన జామియా మసీదు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్రం మల్‌ఖేడ్ దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా ముస్తఫాఖాద్రి ఆధ్వర్యంలో ప్రత్యేక ఫతేహా నిర్వహించారు.

ఇస్తేమాకు తరలివెళ్లిన ముస్లిం సోదరులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కడప శివారులోని కొప్పర్తి వద్ద ఈ నెల 23, 24, 25వ తేదీల్లో జరిగే ఇస్తేమాకు గూడూరు మండలంలోని గ్రామాలు, ఇతర గ్రామాల నుంచి పెద్దఎత్తున ముస్లిం సోదరులు వాహనాల్లో తరలివెళ్లారు. అంతకు ముందు పట్టణంలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రికకు నిధులు మంజూరు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యుత్తు సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి స్పందించారు. సర్వశిక్షణ అభియాన్ పథకంలో భాగంగా విద్యుత్తు నియంత్రికకు అవసరమైన రూ.3.54లక్షలు మంజూరు చేయించి చెక్కును విద్యుత్తు అధికారులకు ఉపాధ్యాయుల ద్వారా గురువారం పంపిణీ చేశారు. ఏళ్ల తరబడి విద్యుత్తు సమస్యతో పాఠశాలలో టీవీలు, ఫ్యాన్లు కాలిపోవడంతో వాటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కృషి చేశారని ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ, ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేదంటే దశల వారీగా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని ఎస్టీయూ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు జనార్దన్

జిల్లా అధ్యక్షుడు జనార్దన్ పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్టీయూ కార్యవర్గ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 11వ పీఆర్సీ కమిషన్ గడువు పూర్తయి 30 నెలలు కావస్తున్నా ప్రభుత్వం 12వ పీఆర్సీ ఏర్పాటు చేయలేదన్నారు. 30% ఐఆర్ ఇవ్వాలని డిమాండు చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు ఉద్యమాలు ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో బాబయ్య, అడివన్న, వెంకటేశ్వర్లు, ప్రసన్నరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పిచికారీ యంత్రాలు పంపిణీ

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అక్షిత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 60మంది రైతులకు పిచికారీ యంత్రాలను అందచేసినట్లు సొసైటీ సంచాలకుడు జయరాముడు, పట్టె మధులు తెలిపారు. లద్దగిరిలో గురువారం కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిల ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కొండాపురం, రామాపురం, అల్లినగరం తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తీర్ణతకు కృషి చేయాలి

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల తహసీల్దారు వెంకటేష్ నాయక్ అన్నారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాసీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు భాస్కర్, రాజశేఖరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వే పరిశీలన

కొత్తకోట(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని ముడుమాల, ఈర్లదిన్నె, కె.శింగవరం, కొత్తకోట గ్రామాల్లో గురువారం సచివాలయం సిబ్బంది పర్యటించి కుటుంబ ఏకీకృత సర్వే నమోదు కార్యక్రమం కొనసాగించారు. సచివాలయం అధికారి షాషావలి సర్వే పనితీరును పరిశీలించారు. ఈర్లదిన్నె, కొత్తకోటలో వీఆర్వోలు శంకర్, శ్రీనివాసులు సచివాలయానికి వెళ్లడంలేదని, హాజరు పట్టికలో సంతకాలు లేనట్లు తెలిపారు. మధ్యాహ్నం వరకు సర్వర్ పనిచేయక పోవడంతో సర్వే నత్తనడకన కొనసాగిందన్నారు. ఈర్లదిన్నె, కె.శింగవరంలో సచివాలయం సిబ్బంది ముగ్గురే సర్వే చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మద్దిలేటి, బేగ్‌లు తదితరులు పాల్గొన్నారు.

1645 బస్తాల వరి సీడ్ విత్తనం దిగుబడి

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని ముగతి ప్రాజెక్టు అభివృద్ధి ప్రదర్శన క్షేత్రంలో ఈ ఏడాది వరి సీడ్ విత్తనం 1645 బస్తాలు దిగుబడి వచ్చినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. ఫారంలో 57ఎకరాల్లో సీడ్ వరి విత్తనం సాగు చేసినట్లు వెల్లడించారు. ఈ ఏడాది వర్షాలు అధికమైనా.. గత ఏడాది కంటే 50బస్తాల దిగుబడి తగ్గింది. ఇక్కడ పండించిన విత్తనాన్ని ఏపీ సీడ్స్‌కు అందించామన్నారు. ఏపీ సీడ్స్ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రాయితీపై పంపిణీ చేస్తారని తెలియజేశారు. ఈసారి వరి బీపీటీ-5204, బీపీటీ-2595 రకాలను సాగు చేసినట్లు చెప్పారు.

ఎర్రమట్టి.. కొల్లగొట్టి

■ రాత్రివేళ యథేచ్ఛగా తరలింపు

గూడూరు, సి.బెళగల్ న్యూస్‌టుడే: అధికార పార్టీ నేతల పేర్లు చెప్పి ఎర్రమట్టి అక్రమంగా రాత్రి సమయంలో తరలిస్తున్నా.. ఏ కన్ను చూడదు.. ఏ చెయ్యి ఆపడం లేదు. సి.బెళగల్ మండల పరిధిలోని పోలకల్లు గ్రామంలో మూడు రోజులుగా దాదాపు 20 ట్రాక్టర్ల వందల ట్రిప్పుల ఎర్రమట్టిని తరలించినా అధికారులు కనీసం కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. కార్యాలయాలకు వెళ్లే అధికారులకు దారి వెంట ఎర్రమట్టి కుప్పలు కనిపించినా.. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో బ్రాహ్మణదొడ్డి, మారందొడ్డి, పోలకల్లు గ్రామాల మధ్యలో ఉన్న ఎర్రమట్టి కొండలు కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

పోలకల్లులో ఎర్రమట్టి నిల్వలు

గోప్యంగా విచారణ

పోలకల్లులో గురువారం స్పెషల్ బ్రాంచి పోలీసులు పర్యటించి గోప్యంగా ఎర్రమట్టి నిల్వల వివరాలు తెలుసుకున్నారు. ఎన్ని ట్రాక్టర్లు ఎక్కడి నుంచి తరలించారు. మట్టిని తవ్వి ట్రాక్టర్లకు నింపే జేసీబీ ఎవరిది. ట్రిప్పునకు ఎంత తీసుకుంటున్నారనే విషయాలను గ్రామస్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. నిల్వలను చిత్రాలు తీసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పినట్లు సమాచారం. ఎర్రమట్టిని గుట్టుగా రాత్రి వేళలో అక్రమంగా తరలించే ట్రాక్టర్లు రహదారిపై మితిమీరిన వేగంతో నడుపుతున్నారు. ఆ సమయంలో దారిపై ప్రయాణించే వాహనదారులు ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. వాహనాల శబ్దాలకు రాత్రి నిద్రకు ఆటంకం కలుగుతుందని ప్రజలు వాపోయారు.

ముడుపులివ్వాలి.. అందుకే ఎక్కువ

మైనింగ్‌శాఖ నుంచి అనుమతులు తీసుకుని కొంత మంది ఎర్రమట్టిని తరలించుకుంటారు. వారు ట్రాక్టరు ట్రిప్పునకు రూ.1000 చెల్లించారు. ఈ మూడు రోజులు ట్రిప్పునకు రూ.1300 తీసుకున్నారు. ఎక్కువ ఎందుకని ట్రాక్టరు డ్రైవర్లు అడిగితే ముడుపులు ఇవ్వాలి. లేకుంటే ఎర్రమట్టి లోడింగ్ చేయడం కుదరదని జేసీబీ యజమాని అన్నట్లు సమాచారం. రాత్రంతా తరలించిన మట్టిని పగలు చదును చేసుకుంటున్నారు. వీటిపై మైనింగ్ అధికారులు విచారించి చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆస్తులను కాపాడి ఆదాయం సమకూర్చుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

ఎమ్మిగనూరు-కర్నూలు రహదారి వెంట పోలకల్లు బస్టాండు నుంచి ముడుమాల క్రాస్ రోడ్డు వరకు నాలుగు చోట్ల, ముడుమాల దారి వెంట రెండో సచివాలయం సమీపంలో గోపాలకృష్ణ ఆలయం సమీపంలో పదుల సంఖ్యలో నిల్వలు ఉన్నాయి. ఇలా సుమారు వందల ట్రిప్పుల ఎర్రమట్టి మూడు రోజుల్లో తరలించారు. సి.బెళగల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, పోలీసు స్టేషన్‌కు వెళ్లే దారిలో ఎర్రమట్టిని వేసి వాహనాలు వెళ్లేందుకు చదును చేశారు.

కలకలం రేపిన ఆర్ఎంపీ వైద్యుడి కిడ్నాప్

◆ డయల్ 100కు ఫోన్ చేయడంతో పట్టుకున్న పోలీసులు



ఆర్ఎంపీ వైద్యుడు కృష్ణ

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు కృష్ణను గురువారం కొందరు కిడ్నాప్ చేయడం కలకలం రేపింది. పట్టణంలో ఇంటి నుంచి కృష్ణ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అడ్డగించి వీరేంద్ర, లోకేశ్, కృష్ణమూర్తి, జీవన్ రెడ్డి కిడ్నాప్ చేసి ఆటోలో బళ్లారి వైపు తీసుకెళ్లారు. విషయం తెలిసి కృష్ణ కుటుంబసభ్యులు డయల్ 100 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. పోలీసులు అప్రమత్తమై ఆలూరు వద్ద ఆటోను, కిడ్నాపర్లను పట్టుకొని ఎమ్మిగనూరుకు తీసుకొచ్చారు. కిడ్నాపర్ల దాడితో గాయపడిన కృష్ణ.. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుడు మాట్లాడుతూ.. కిడ్నాపర్లకు అప్పు ఉన్నానని.. రూ.కోటిన్నర విలువ చేసే ఆస్తిని మార్టిగేజ్ చేస్తానని చెబితే పూర్తి రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి చేశారన్నారు. ఒప్పుకోకపోతే లాయర్ ద్వారా నోటీసు పంపితే బదులిచ్చానన్నారు. ఇదంతా మనసులో పెట్టుకొని కిడ్నాప్ చేసినట్లు చెప్పారు. కిడ్నాప్ చేసిన వీరేంద్ర, లోకేశ్, కృష్ణమూర్తిది పెద్దకడబూరు కంబదహాలు.. జీవన్‌రెడ్డిది ఎమ్మిగనూరు మండలంలోని ఎర్రకోటని చెప్పారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

(c) eenadu

కర్నూలు
•కర్నూలు •పాణ్యం

తిప్పాయిపల్లెలో కందుల నాణ్యత పరిశీలిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తోందని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. ఓర్వకల్లు మండలంలోని తిప్పాయిపల్లెలో గురువారం ఆయన కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఏవో మధుమతిని అడిగి కందుల కొనుగోలు వివరాలు తెలుసుకున్నారు. రైతులు పలు సమస్యలను జేసీ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఓర్వకల్లు సహకార సంఘం అధ్యక్షుడు సుధాకరరావు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో వివాదాల పరిష్కారం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : వివాదాలకు సంబంధించిన కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి, మధ్యవర్తిత్వం రిసోర్స్‌పర్సన్లు శశీదేవి, రత్నాతార వివరించారు. కర్నూలులోని న్యాయ సేవా సదన్‌లో న్యాయవాదులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు గురువారం నాలుగో రోజూ కొనసాగాయి.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: ఎ.క్యాంపులో మురుగు కాలువలు పూడిపోయాయి.– **రాజేష్**

?: జొహరాపురంలో దోమల బెడద తీవ్రంగా ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. – **స్థానికులు**

సమాధానం : కాలువలు శుభ్రం చేయిస్తాం. జొహరాపురంలో ఫాగింగ్ చేస్తాం. – నగరపాలక అధికారులు

విశ్రాంత ఉద్యోగులకు న్యాయం చేయాలి

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, న్యాయం చేయాలని రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సి.అజయ్‌కుమార్, సయ్యద్ రోషన్‌అలీ, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మురారి శంకరప్ప కోరారు. స్థానిక కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో గురువారం ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం, రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో 2007 నుంచి ఉద్యోగ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను సన్మానించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో ఆర్థిక ప్రయోజనాలు అందేలా చూడాలని డీఆర్వో వెంకటనారాయణమ్మకు విన్నవించారు. అనంతరం విశ్రాంత ఉప కలెక్టర్ శశీదేవి, వివిధ క్యాడర్లలోని రెవెన్యూ ఉద్యోగులను డీఆర్వో సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉప కలెక్టర్లు సత్యనారాయణ, వెంకటకృష్ణుడు, రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ కమిటీ నాయకులు జయన్న, కిష్టన్న, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

శశీదేవిని సన్మానిస్తున్న డీఆర్వో వెంకటనారాయణమ్మ, విశ్రాంత ఉద్యోగుల సంఘం, రెవెన్యూ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ కమిటీ నాయకులు

శునకాలకు ఆశ్రయం.. జనాలకు అభయం

■ నగరంలో వీధికుక్కల నియంత్రణకు చర్యలు ■ రెండుచోట్ల డాగ్ షెల్టర్ల ఏర్పాటు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలో వీధికుక్కల బెడద తీవ్రమైంది. వీధుల్లో గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక కాలనీలో శునకాల దాడి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో వీటి బారినపడి గాయాలతో ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. వీటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని నగరపాలక అధికారులకు పెద్దఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ఎట్టకేలకు స్పందించి.. డాగ్ షెల్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. నగరంలో సంచరించే శునకాలను వీటిలోకి తరలించి.. ప్రజలకు రక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టారు.

గార్గేయపురం డంపింగ్ యార్డు వద్ద షెడ్డు నిర్మాణ పనులు

కొనసాగుతున్న షెడ్ల నిర్మాణం

నగరంలో వీధికుక్కల నియంత్రణలో భాగంగా డాగ్ షెల్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. మొదట గార్గేయపురం డంపింగ్ యార్డులో షెడ్డు నిర్మిస్తున్నారు. బస్తిపాడు గ్రామ సమీపంలో మరో షెడ్డును నిర్మిస్తారు. ప్రస్తుతం గార్గేయపురం డంపింగ్‌యార్డులో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇది పూర్తికాగానే బస్తిపాడు గ్రామంలో పనులు చేపడతారు. పాఠశాలలు, రైల్వేస్టేషన్, బస్టాండు, ప్రధాన కూడళ్లలో సంచరించే కుక్కలను ఈ షెల్టర్లకు తరలిస్తారు.

నాలుగుచోట్ల ఆహార పాయింట్లు

షెల్టర్ల నిర్మాణం పూర్తికాగానే.. మొదటి విడతలో 500 కుక్కలను తరలించేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారు. ఆ తర్వాత మరో 500 కుక్కలను షెల్టర్లకు తరలిస్తారు.

● డాగ్ షెల్టర్లకు తరలించిన శునకాలకు ఆహారం, ఇతర సేవలను నగరపాలక సంస్థే అందిస్తుంది. దీంతో పాటు నగరంలో నాలుగుచోట్ల ఆహారం కోసం పాయింట్లను ఏర్పాటు చేయనున్నారు. జంతు ప్రేమికులు ఎవరైనా ఈ నాలుగు కేంద్రాల్లో ఆహారం అందించవచ్చు. ఇలా సేకరించిన ఆహారాన్ని సిబ్బంది డాగ్ షెల్టర్లకు తీసుకెళ్లి అక్కడి శునకాలను అందిస్తారు.

త్వరలో తరలింపు

- పి.విశ్వనాథ్, నగరపాలక సంస్థ కమిషనర్

కర్నూలు నగరంలోని పాఠశాలలు, బస్టాండ్, రైల్వేస్టేషన్ తదితర పరిసర రద్దీ ప్రాంతాల్లో సంచరించే వీధికుక్కలను డాగ్ షెల్టర్లకు తరలిస్తాం. షెల్టర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పూర్తవగానే తరలిస్తాం. వీధి కుక్కల నియంత్రణకు నగరపాలక చర్యలు తీసుకుంటోంది.

పెరిగిపోతున్న సంతతి

నగరంలోని 52 వార్డుల్లో 30 వేల వరకు వీధికుక్కలు ఉన్నట్లు అంచనా. వీటి సంతతిని నియంత్రించేందుకు గార్గేయపురం డంపింగ్ యార్డులోని శస్త్రచికిత్స కేంద్రంలో వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు. అక్కడికి రోజూ 20 కుక్కలను తీసుకెళ్లి శస్త్రచికిత్సలు చేస్తున్నారు. తర్వాత వాటిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారో అక్కడే వదిలేస్తున్నారు. నగరంలో 12 వేలకు పైగా శునకాలకు శస్త్రచికిత్సలు చేసినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రక్రియ మొక్కుబడిగా సాగుతుండటంతో శునకాల సంతతి పెరిగిపోతోందని ప్రజలు పేర్కొంటున్నారు.

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా, కర్నూలు గ్రామము, సి.సురేష్ అడ్వకేట్ కర్నూలు గారి ఆఫీసు నుండి.

మా కక్షిదారురాలైన నంద్యాల జిల్లా, బనగానపల్లె గ్రామము, మండలం, H.No:10-7, లేటు మహమ్మద్ షబీర్‌షాష భార్య మస్తాన్ జహాన్ బేగం గారి వలన సరియైన ఇన్‌స్ట్రక్షన్స్ పొంది తెలియజేయు జనరల్ నోటీసు ఏమనగా!

మా కక్షిదారురాలు షెడ్యూలు దాఖల ఆస్తి పైన పర్మినెంటు ఇంజంక్షన్ ఉత్తర్వు కోరి షెడ్యూలు ఆస్తిలో ఎవ్వరును ప్రవేశించకుండా మరియు ఎలాంటి అన్యాక్రాంతములు జరగకుండా తన హక్కుకు భంగం కలిగించకుండా ఉత్తర్వు ఇప్పించమని కర్నూలు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో O.S.No: 1366/2025 గా దావా దాఖలు చేసినది. కావున ఇందుమూలముగా కల్లూరు గ్రామము యావన్మందికి తెలియజేయడము ఏమనగా ఈ ఆస్తిపైన ఏమైన అన్యాక్రాంతములు జరిపిన మా కక్షిదారురాలు జవాబుదారి కాదు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: కర్నూలు జిల్లా, కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు (మం) కల్లూరు గ్రామములోని ఆస్తి వివరాలు. Sy.No-330, AC-11.87 Cents **తూర్పు:** కూసపాటి సంజన్న మరియు అబ్బాసుమియా భూమి, **పడమర:** ఎల్లయ్య మరియు నాగమ్మ భూమి, **ఉత్తరం:** చౌడేశ్వరి ఇనాం భూమి, **దక్షిణం:** రుక్మిణమ్మ భూమి. ఈ లోనైన AC-11.87 Cents భూమి మాత్రము.

సి.సురేష్, అడ్వకేటు
కర్నూలు. Cell: 99855 26667

రేడియో స్టేషన్‌ను అభివృద్ధి చేయాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు రేడియో స్టేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, నాగరాజు, మహమ్మద్‌యూనుస్ డిమాండ్ చేశారు. స్థానిక బళ్లారి రోడ్డులో ఉన్న రేడియో స్టేషన్ ప్రాంగణాన్ని గురువారం వారు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 30 ఏళ్ల కిందట ఏర్పాటైన రేడియో స్టేషన్‌లో ఉద్యోగుల నివాసం కోసం నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇక్కడ రూ.కోట్ల విలువ చేసే భూములు, భవనాలు వృథాగా మారాయన్నారు. ఈ ప్రాంగణంలో ముళ్లపొదలు తొలగించి నివాస భవనాలకు మరమ్మతులు చేయించాలని కోరారు. అనంతరం రేడియో స్టేషన్ ప్రాంతీయ అధికారి చంద్రశేఖర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రతినిధులు శ్రీనివాసులు, అనంతయ్య, సుబ్బయ్య, వర్మ, లక్ష్మణ్‌గౌడ్, దశరథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళాక్షేత్రం భవనానికి నిధులు కేటాయిస్తా

కర్నూలు సచివాలయం, కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : లాస్య కూచిపూడి కళాక్షేత్రం సొంత భవనం నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయిస్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి

కళాకారిణులను అభినందిస్తున్న కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తదితరులు

నాగరాజు హామీ ఇచ్చారు. స్థానిక కృష్ణానగర్‌లో ఉన్న లాస్య కళాక్షేత్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గిన్నిస్ రికార్డ్ సాధించిన కూచిపూడి మహాబృందం ప్రదర్శనలో పాల్గొన్న లాస్య కళాక్షేత్రానికి చెందిన చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో లాస్య కళాక్షేత్రం నిర్వాహకులు, ప్రభుత్వ శారద సంగీత కళాశాల అధ్యాపకుడు నాగసాయి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : సంక్షేమ వసతిగృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్ డా.సిరి సంక్షేమశాఖ అధికారులను ఆదేశిం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి

చారు. సంక్షేమ వసతిగృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇరిగేషన్ శాఖలపై ప్రజల్లో సంతృప్త స్థాయిపై సంబంధిత అధికారులతో గురువారతామె టెలీ కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. వార్డెన్లపై ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని చెప్పారు. ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, హంద్రీనీవా ఎస్ఈ పాండురంగయ్య, ఐసీడీఎస్ పీడీ విజయ, సాంఘిక సంక్షేమశాఖ డీడీ రాధిక, బీసీ సంక్షేమశాఖ అధికారిణి ప్రసూన, మైనారిటీ సంక్షేమశాఖ అధికారి సబిహా పర్వీన్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి రూ.21,25,752 ఆదాయం

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు మండల పరిధిలోని వెంకాయపల్లిలో ఉన్న రేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పీఎస్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఓర్వకల్లు కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు చేపట్టారు. రూ.21,25,752 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

రామాయణంపై వ్యాసరచన పోటీలు

పరీక్షలు రాస్తున్న విద్యార్థినులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : అయోధ్య రామాలయంలో బాల రాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన రోజును పురస్కరించుకుని గురువారం జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు రామాయణంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు వీహెచ్‌పీ నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా నగరంలోని క్రెడో, బి.క్యాంపులోని కేశవరెడ్డి పాఠశాల, ఆదిత్య, ఐజీఎంఎం, భవిత పాఠశాల, పందిపాడు జీఎస్ఎన్ఆర్ పాఠశాల, భాష్యం పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించామన్నారు. వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు, రాష్ట్ర కోశాధికారి మహేశ్వర్, బజరంగ్‌దళ్ ప్రముఖ్ జయప్రకాశ్‌సింగ్, దుర్గా వాహిని జిల్లా కన్వీనర్ పావని, మాళిగి భానుప్రకాశ్, మాతృశక్తి విభాగ్, సామాజిక సమరసత ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం సహాయనిధి వరంలా మారిందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కులను గురువారం ఆయన మండల పరిధిలోని తన నివాసంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే దస్తగిరి

In The Court of The Prl. Dt.Judge, Kurnool
G.O.P. No. 4/2026

Pujari Rama Subbaiah ...Petitioner
-Vs-
Nil ...Respondents

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా, కల్లూరు గ్రామ ప్రజలకు తెలియజేయడము ఏమనగా పై నెంబరు G.O.P.లో పూజారి ఉదయ్‌సాయి మైనర్‌గా ఉన్నాడని మైనర్ గార్డియన్‌గా పూజారి రామసుబ్బయ్య S/o. లేటు బాలయ్య H.No.77-155-25-1, ముజఫర్‌నగర్, కర్నూలు అనుసతడు తనను గార్డియన్‌గా నియమించమని మరియు షెడ్యూలులో కనపరచిన ఆస్తిని మైనర్ సంరక్షణ కోసం విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించమని కోరుతూ అర్జీ దాఖలు చేసినాడు. ఇందు పైన ఎవరికైనా ఆక్షేపణ ఉన్న 09-02-2026వ తేదీన పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు: A Open Site situated in Kurnool District with in Kurnool Registration District and Sub-Registration District of Kallur with in the Municipal Corporation in Sy.No. 230/1A & 525/1A wide Plot bearing No. 68 (Northern Side) with an extent of 2341.4 Sq.Feets or 260.15 Sq.Yds with the following boundaries: **East:** Others Plot, **West:** 30 Feet widen Road, **North:** 30 Feet widen Road, **South:** Remaining Site in same Plot.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
యస్.లక్ష్మన్న, అర్జీదారుపరం అడ్వకేటు
కర్నూలు. సెల్: 83412 87107.

పరుగులో వీరికి తిరుగులేదు

☛ అథ్లెటిక్స్‌లో కర్నూలు యువతుల ప్రతిభ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు నగరానికి చెందిన పలువురు విద్యార్థినులు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. అథ్లెటిక్స్‌లో భాగమైన క్రాస్ కంట్రీ లేజర్ పరుగులో వెంకటేశ్వరి, మౌనిక ప్రతిభ చూపుతున్నారు. పరుగులో తమకు తిరుగులేదని నిరూపిస్తున్నారు. ల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచి ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణ పతకాలు అందించాలన్న పట్టుదలతో సాధన చేస్తున్నట్లు వీరు చెబుతున్నారు.

వెంకటేశ్వరి.. విజయభేరి

కల్లూరు చెన్నమ్మ సర్కిల్ ప్రాంతానికి చెందిన తల్లిదండ్రులు సరస్వతి, మద్దిలేటి దంపతుల కుమార్తె వెంకటేశ్వరి. బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న ఈమె అథ్లెటిక్స్‌లో శిక్షణ పొంది పోటీల్లో ప్రతిభ చూపుతున్నారు. ● 2023 సెప్టెంబరులో గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన ఏపీ సీనియర్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పది కి.మీ పరుగులో కాంస్య పతకం సాధించింది. ● 2025 జనవరి 5న తనుకులో జరిగిన రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో పది కి.మీ పరుగులో కాంస్యం అందుకుంది. ● 2025 జనవరి 12న మీరట్‌లో, ఫిబ్రవరి 7 నుంచి 14వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో జరిగిన జాతీయస్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించింది. ● 2025 జులై 13 నుంచి 14వ తేదీ వరకు కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి లేజర్ రన్‌లో వ్యక్తిగత, మిక్స్‌డ్ విభాగాల్లో స్వర్ణ పతకాలు అందుకుంది. ● 2025 సెప్టెంబరు 25న కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి బయాథలాన్ (ఈత, పరుగు) పోటీల్లో మిక్స్‌డ్ ఈవెంట్ బంగారు పతకం గెలుపొందింది. ● 2025 డిసెంబరు 24న సామర్లకోటలో జరిగిన రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో ఆరో స్థానంలో నిలిచింది. ● ఈనెల 24న ఝార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపికైంది.

మౌనిక.. గెలుపు కేక

రాయలసీమ విశ్వవిద్యాలయంలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న మౌనిక అథ్లెటిక్స్‌లో సత్తా చాటుతున్నారు. ● 2023 అక్టోబరు 16న రాయలసీమ విశ్వవిద్యాలయం మైదానంలో జరిగిన ఆర్‌యూ అనుబంధ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో 200 మీటర్ల పరుగులో రజతం, లాంగ్‌జంప్‌లో స్వర్ణ పతకం సాధించింది. ● 2025 డిసెంబరు 28న నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఆర్‌యూ అనుబంధ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో 200 మీటర్ల పరుగులో కాంస్యం, 4100 రిలేలో రజతం అందుకున్నారు. ● 2025 నవంబరు 13 నుంచి 14వ తేదీ వరకు నగరంలోని సాయికృష్ణ డిగ్రీ కళాశాలలో జరిగిన ఆర్‌యూ అనుబంధ కళాశాలల వాలీబాల్ పోటీల్లో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి బంగారు పతకం అందుకుంది. ● త్వరలో జరుగనున్న దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయాల అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నట్లు మౌనిక చెబుతోంది.

ఆబ్కారీశాఖ ఉద్యోగుల క్రీడలు ప్రారంభం

కర్నూలు నేరవిభాగం, క్రీడలు న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లా ఆబ్కారీశాఖ అధికారుల, ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో గురువారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి పోటీలను ప్రారంభించారు. మూడురోజుల పాటు పోటీలు జరుగుతాయని అధికారులు తెలిపారు.

పోటీలు ప్రారంభిస్తున్న డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి

మొదటి రోజు పరుగు పందెం, క్రికెట్, షాట్‌పుట్, టెన్నికాయిట్ పోటీలు నిర్వహించారు. సీఐలు కెప్టెన్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, జిల్లా అధికారి సుధీర్‌బాబు, సహాయ పర్యవేక్షణాధికారులు రాజశేఖర్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, సీఐలు, ఎస్సైలు, పరిపాలనా విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కర్నూలు ఆరవ అదనపు డిస్ట్రిక్ట్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No.54/2024

షేక్ మహమ్మద్ సాజిద్ అహమ్మద్ ...వాది
V/s
యం.కాంతమ్మ మరియు వగైరా ..ప్రతివాదులు.

6th ప్రతివాదికి దావా సమన్లు

(6వ ప్రతివాది) మాధవరం సతీష్, తండ్రి లేట్ ఆరోగ్యస్వామి, R/o H.No.5-37, మిలిటరి కాలనీ, నందనపల్లి విలేజ్, కర్నూలు మండలం, కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాదులు అయిన మీ నుండి దావా ఆస్తిపై మీ నుండి రిజిష్టర్ చేసుకొనుటకు వాది కోర్టులో దావా దాఖలు చేసినారు. ఇందులో 6వ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు ఉన్న యెడల తేది 10.03.2026 ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరపు న్యాయవాది కానీ హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొవలయును. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు
తేది: 10.03.2026
జి.మధుసూధన రెడ్డి
వాదిపరం న్యాయవాది,
కర్నూలు. సెల్: 94402 91373

రైతులను చైతన్యవంతుల్ని చేయాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేలా రైతులను చైతన్యవంతుల్ని చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, సహాయ కార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక సీఆర్ భవన్‌లో గురువారం రైతన్న డైరీని డా.కె.తిరుపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, చింతల మహేశ్, రాముడు, కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం పాదయాత్ర గడువు పొడిగించండి

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : నల్లమల అటవీ మార్గంలో శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లేందుకు గడువు పొడిగించాలని కోరుతూ రాష్ట్ర వీరశైవ జంగమ మహేశ్వర సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు వీర నాగేశ్వరయ్య, కోశాధికారి చంద్రశేఖర్ కోరారు. ఈమేరకు స్థానిక అటవీశాఖ కార్యాలయంలో గురువారం వారు అటవీ కన్జర్వేటర్ విజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసారి ఆరురోజులు మాత్రమే గడువు ఇవ్వడంతో భక్తులు ఇబ్బంది పడతారని వివరించారు. 15 రోజుల గడువు ఇవ్వాలని, ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పాదయాత్రకు అనుమతించాలని విన్నవించారు. భాజపా ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్ వీరికి మద్దతు తెలిపారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని ఏపీఎస్పీ రెండో పటాలంలో గురువారం 630 మంది శిక్షణ కానిస్టేబుళ్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పటాలం సహాయ దళాధిపతి డి.వెంకటరమణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు కారణాలను వివరించారు. వాహనచోదకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రవీంద్రకుమార్, మధుసూదన్, నాగరాజనాయక్, సుధాకర్‌రెడ్డి మోటారు వాహన చట్టం- 2019పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు బాబూకిషోర్, గణేష్‌బాబు, కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, పటాలం ఏఎంటీవో నాగేంద్ర పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్సిటీ రిజిస్ట్రార్‌కు అభినందన

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా నియమితులైన డాక్టర్ సాయిసుధీర్‌ను మైనారిటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు సయ్యద్ అల్తాఫ్‌హుస్సేన్, డీఎస్పీ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో సన్మానించారు. సర్వజన ఆసుపత్రిలోని ఫోరెన్సిక్ విభాగంలో పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యూనస్‌అలీ, సమీల్లాఖాన్, సమద్, మగ్బుల్‌బాషా, ఎజాజ్‌బాషా, డాక్టర్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్ వాసిపై దాడి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని శ్రీరామ్‌నగర్‌కు చెందిన నాగార్జునపై దాడి జరిగినట్లు తెలిసింది. ఓ ముఖ్యనేతకు ప్రధాన అనుచరుడిగా చెలామణి అవుతున్న ఓ వ్యక్తి బుధవారం స్థానిక కోట్ల కూడలి వద్ద ఇతనిపై దాడి చేసి గాయపరచగా బాధితుడు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. దాడికి ఆర్థిక వ్యవహారమే కారణమని తెలిసింది. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదవుతుందన్న ఉద్దేశంతో దాడి చేసిన వ్యక్తి పలువురి ద్వారా రాజీ ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

వెనెజువెలా అధ్యక్షుడి విడుదలకు డిమాండ్

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : వెనెజువెలా దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నగరంలోని కలెక్టరేట్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం చెంత గురువారం వారు నిరసన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, నగర కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ వెనెజువెలా దేశాధ్యక్షుడు, ఆయన భార్యను అమెరికా బంధించడాన్ని భారత కార్మిక సమాఖ్య ఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. నాయకులు మనోహర్, మాణిక్యం, కృష్ణయ్య, వెంకటేష్, కృష్ణారెడ్డి, టి.రామాంజనేయులు, లెనిన్‌బాబు, రాజు, ఈశ్వర్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్లూరు (బ్రాంచి (22141)
మెయిన్ రోడ్డు, కల్లూరు గ్రామము, కర్నూలు-518003.
email: ubin0822141@unionbankofindia.bank.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 8(1) యొక్క రూల్స్ 2002 క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కల్లూరు శాఖ (22141)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **శ్రీమతి సిపాయి సోమేశ్వరి (ఋణగ్రహీత), భర్త: సిపాయి గంగాధర గౌడ్,** డి.నెం.6-7, గూలపేట వీధి, ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర, కర్నూలు-518401. **శ్రీ సిపాయి గంగాధర గౌడ్, (సహ-ఋణగ్రహీత), తండ్రి: యస్.సాయిబాబ గౌడ్,** హెచ్.నెం. 86/362-5, కిసాన్ నగర్, డాక్టర్స్ కాలనీ, బి క్యాంప్, కర్నూలు-518002 వారు చెల్లించవలసిన బకాయిమొత్తం బకాయి మొత్తం **రూ.19,80,684.61 (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై వేల ఆరు వందల ఎనభై నాలుగు రూపాయలు మరియు అరవై ఒకటి పైసలు మాత్రమే)** మరియు వడ్డీ సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.03-11-2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరురూల్స్ నందలి రూలు 8 ప్రకారము **19-01-2026** న దిగువ పేర్కొన్న **ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ.19,80,684.61 (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై వేల ఆరు వందల ఎనభై నాలుగు రూపాయలు మరియు అరవై ఒకటి పైసలు మాత్రమే)** మరియు వడ్డీ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. సెక్షన్ 13(8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికిఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరు.

స్థిరాస్తి వివరములు

కల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రేషన్, కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, కల్లూరు, డాక్టర్స్ కాలనీ, 86వ వార్డు, సర్వే నెం.620/B నందు 272 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 31 స్థలము మరియు అందులో 1487.8125 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని నిర్మించిన డి.నెం. 86/362-5 కలిగిన రెసిడెన్షియల్ ఇంటికి సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ **హద్దులలో: తూర్పు:** కె.ప్రదీప్ రెడ్డి ప్లాట్; **పడమర:** పలిశెక్క అపర్ణ, పెనుమాడ శ్రీనాథ్ రెడ్డి సేమ్ ప్లాట్; **ఉత్తరం:** Exe.కె. ప్రదీప్ రెడ్డి, పలిశెక్క అపర్ణ, పెనుమాడ శ్రీనాథ్ రెడ్డి యొక్క రాస్తా స్థలము; **దక్షిణం:** వై.భాస్కర రెడ్డి ప్లాట్ నెం.32.

తేది: 19-01-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: కర్నూలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

వేడుకలకు హాజరైన జనం

మౌనిక, ధనుంజయ్ పాటలకు నృత్యం చేస్తున్న యాంకర్ రవి, హైపర్ ఆది

ఉర్రూతలూగారు... కేరింతలు కొట్టారు!

ఈనాడు @50 ఈటీవీ @30 వసంతాల వేడుకలు

- ఘనంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

- న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

కారుణ్య

పాట పాడుతున్న కార్తిక్

యాంకర్ రవి

గాయకులు రోహిత్, మాళవిక, దామినీల గీతాలాపన

యువత, పిల్లల కేరింతలు, తుళ్లింతలతో ఒంగోలు నగరంలోని ఆనంద్ మినీ స్టేడియం హోరెత్తిపోయింది. మహిళల చప్పట్లతో మార్మోగిపోయింది. మినీ స్టేడియం గురువారం రాత్రి అద్భుతమైన సంగీత, నృత్య కార్యక్రమాలకు వేదికైంది. ఈనాడు 50, ఈటీవీ 30 ఏళ్ల సంబరాల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో సినీ గీతాలు, నృత్యాలతోపాటు ఉర్రూతలూరించే కార్యక్రమాలు అంబరాన్నంటాయి. ప్రముఖ సినీ నేపథ్య గాయకులు కార్తిక్, కారుణ్య, మాళవిక, ధనుంజయ్, దామిని, రోహిత్‌లు తమ పాటలతో హుషారెత్తించారు. ఈటీవీ ఢీ షో ఫేం చిట్టి మాస్టర్ బృందం నృత్యరూపకాలతో అలరించారు. సినీ నటుడు, జబర్దస్త్ ఫేం హైపర్ ఆది తన హాస్యచతురోక్తులతో కడుపుబ్బ నవ్వించారు. బుల్లితెర ప్రయోక్త రవి యాంకర్‌గా వ్యవహరించారు. ఆద్యంతం వినోదభరితంగా సాగిన ఈ కార్యక్రమాన్ని ప్రేక్షకులు చివరి వరకు వీక్షించి ఆనందపరవశులయ్యారు. కార్తిక్ పాటలకు విద్యార్థులు నృత్యాలు చేయడమే కాకుండా స్వరం కలిపి ఆనందతాండవం చేశారు.

ప్రత్యేక అతిథులు... : వేడుకలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ రాజాబాబు తదితరులు హాజరయ్యారు. హైపర్ ఆది, యాంకర్ రవి అతిథులకు ఇష్టమైన పాటలు అడిగి తెలుసుకుని వారితో కలిసి ఆలపించారు. క్విస్ విద్యాసంస్థల అధినేత, భాజపా నేత నిడమానూరి సూర్యకళ్యాణ చక్రవర్తి, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే చేతులమీదుగా స్పాన్సర్లు, ఎంఎస్‌వోలకు జ్ఞాపికలు బహూకరించారు.

ఒంగోలుతో విడదీయలేని అనుబంధం

ఒంగోలు నగరంతో నాకు విడదీయలేని అనుబంధం ఉంది. మాది ఒంగోలు పక్కన చీమకుర్తి మండలం. ఒంగోలు నగరంలో నాకు ఎంతో మంది స్నేహితులు న్నారు. **- హైపర్ ఆది, సినీ నటుడు, జబర్దస్త్ ఫేం**

ఈనాడు, ఈటీవీతో ఏవీ సాటిరావు

ఈనాడుతో నాకు ఎన్నో ఏళ్ల అనుబంధం ఉంది. మా కుటుంబ సభ్యులందరం రోజూ ఈనాడు దినపత్రిక చదువుతాం. ఈటీవీలో వార్తలు, కార్యక్రమాలు చూస్తుంటాం. రామోజీరావు వేసిన బీజం వటవృక్షమై ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందింది. విజ్ఞానం, వినోదం పంచడంలో ఈనాడు, ఈటీవీకి ఏవీ సాటిరావు.

- డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి

మీడియా రంగంలో ప్రత్యేక గుర్తింపు

మీడియా రంగంలో ఈనాడు, ఈటీవీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతమవుతుంది. ఎప్పుడూ ప్రజల పక్షాన ఉండే పత్రిక, ఈటీవీ ద్వారా ఎంతో మంది గాయకులను పరిచయం చేసి వారికి గుర్తింపు తీసుకొచ్చింది.

- మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎంపీ

నగరానికి పండగ వచ్చింది

ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఒంగోలు నగరంలో పండగ వాతావరణం నెలకొంది. గత 50 ఏళ్లుగా పత్రికా రంగంలో నంబర్ వన్‌గా నిలవడం, ఈటీవీ ద్వారా ప్రజలకు వినోదం పంచడం అభినందనీయం. ఒంగోలు నగరంలో ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించినందుకు యాజమన్యానికి కృతజ్ఞతలు. **- దామచర్ల జనార్దన్, ఎమ్మెల్యే, ఒంగోలు**

కేరింతలు కొడుతూ నృత్యం చేస్తున్న యువత

రామాయణంలో హనుమంతుని ఘట్టంపై నృత్యరూపకం

మీసాల పిల్లా.. పాట పాడుతున్న ఎంపీ మాగుంట

గ్రానైట్ మాయాజాలం

- బిల్లులు లేకుండానే దర్జాగా తరలింపు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

భూమిలో నుంచి ఎంత విలువైన గ్రానైట్ బండలు వెలికితీశారు... వాటిని ఎంతమేర స్లాబులుగా మార్చి మార్కెట్‌లో విక్రయించారు... ఈ లెక్కలు చూసే బాధ్యత భూగర్భ గనులశాఖ (మైన్స్) అధికారులు పర్యవేక్షించాలి. జిల్లాలో మాత్రం ఎలాంటి బిల్లుల్లేకుండానే గ్రానైట్ రవాణా యథేచ్ఛగా సాగిపోతోంది. గ్రానైట్ లావాదేవీలు ఏమాత్రం దస్త్రాల్లోకి ఎక్కడం లేదు. జిల్లాలో గ్రానైట్ ఏమి దొరకలేదనే విధంగా దొడ్డిదారిన జీరో వ్యాపారం సాగిస్తున్నా గనులశాఖ అధికారులు కిమ్మనడంలేదు.

- ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, చీమకుర్తి

క్వారీ నుంచి తవ్వి తీసిన గ్రానైట్ బండలకు నిబంధనల ప్రకారం సీనరేజీ చెల్లిస్తారు. బండలను కొని వాటిని స్లాబులుగా మార్చిన కర్మాగారం నిర్వాహకులకు క్వారీ యజమానులు అనుమతి పత్రాలు మంజూరు చేస్తారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి స్లాబ్ సిస్టం ప్రకారం నెలకు రూ.70 వేలు చెల్లించిన నిర్వాహకులకు 44 మీటర్ల మేర అంటే దాదాపు 15 వేల చదరపు అడుగుల గ్రానైట్ స్లాబులను విక్రయించుకునేందుకు అవకాశం ఉంటుంది. మూడు కంటైనర్ల సరకు ఇతర ప్రాంతాలకు రవాణా చేసుకోవచ్చు. ఈ అనుమతుల జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. తాము స్లాబులు విక్రయించలేదని తమ వద్ద ఇప్పటికే లక్ష చదరపు అడుగుల వరకు గ్రానైట్ స్లాబులు రవాణా చేసేందుకు అనుమతి పత్రాలున్నాయని కర్మాగారాల నిర్వాహకులు చూపుతున్నారు. ప్రస్తుతం రోజూ లావాదేవీలు సాగుతున్నా ఆన్‌లైన్‌లో ఎలాంటి పత్రాల తీసుకోకుండా తెల్ల కాగితంపై నంబర్లు రాసుకుని దర్జాగా రవాణా చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కు ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తున్న రెండు కంటైనర్లను జీఎస్టీ అధికారులు యర్రగొండపాలెం వద్ద స్వాధీనం చేసుకున్నారు. దీంతో అక్రమ రవాణా వ్యవహారం ఎలా సాగుతుందో వెల్లడైంది.

భారీగా జీఎస్టీ ఆదాయానికి గండి

ఇటీవల హైదరాబాద్‌లో గ్రానైట్ తరలించిన కంటైనర్లను అక్కడి అధికారులు స్వాధీనం చేసుకోగా, ఓ ప్రైవేటు గుత్తేదారు సంస్థ జారీ చేసిన రసీదులను చూపించారు. అనుమతి పత్రాలు లేకుండానే తరలించినందుకు భారీ జరిమానా విధించారు. గనుల నుంచి వచ్చే ముడిరాయికి, పాలిష్ చేసిన బండలకు జీఎస్టీ చెల్లించాలి. ఇవేమి ప్రభుత్వ దస్త్రాల్లోకి ఎక్కకుండా అంతా తెల్ల కాగితంపై లెక్కలు రాసుకుని పనులు చక్కబెడుతున్నారు. వాస్తవానికి ఒక కంటైనర్ స్లాబులు రవాణా చేయాలంటే రూ.45 వేలు చెల్లించి రవాణా చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ఓ ప్రైవేటు సంస్థ రూ.35 వేలు వసూలు చేసి తరలింపు వ్యవహారం చూసుకుంటామని అక్రమ రవాణాకు తెరలేపింది. తమకు కలిసి వస్తుందని చెప్పి మరికొంత మంది కర్మాగారం యజమానులు ఈ బాటలోనే వెళ్తున్నారు. ఫలితంగా గ్రానైట్ లావాదేవీలు రికార్డుల్లోకి ఎక్కకపోగా, జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. అనధికార వ్యాపారంతో చివరకు గ్రానైట్ పరిశ్రమకు గడ్డుకాలం ఎదురవుతుందని నిజాయతీగా లావాదేవీలు జరిపే కొంతమంది గ్రానైట్ పరిశ్రమల యజమానులు వాపోతున్నారు.

అక్రమాలు సాగనివ్వం

హైదరాబాద్‌కు బిల్లులు లేకుండా గ్రానైట్ రవాణా చేస్తున్న వ్యవహారం మా దృష్టికి వచ్చింది. దీనిపై నివేదిక ఇవ్వాల్సిందిగా మార్కాపురం గనులశాఖ అధికారులను ఆదేశించాం. జిల్లాలో ఎక్కడైనా అనుమతి పత్రాలు తీసుకునే గ్రానైట్ రవాణా సాగించాలి. లేకుంటే భారీ జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తాం.

- రాజశేఖర్, జిల్లా గనులశాఖ అధికారి

ప్రమాదపుటంచున ప్రయాణం

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు గుండ్లకమ్మ నది ఉద్ధృతంగా ప్రవహించడంతో రాచర్ల మండలం జేపీ చెరువు సమీపంలోని నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయ ప్రాంగణంలో పలు చోట్ల భూమి కోతకు గురైంది. లక్ష్మమ్మవనం వద్ద బలిజ సేవా సంఘం సత్రం వద్ద సిమెంటు రహదారి దెబ్బతింది. వాహనదారులు ఏ మాత్రం అదుపు తప్పినా గుంతలో పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. లక్ష్మమ్మవనం నుంచి ఆలయానికి వెళ్లే రహదారి అంచులు దెబ్బతినడంతో రాకపోకలు సాగించేందుకు భక్తులు నానా అవస్థలు పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి బాగు చేయించాలని భక్తులు కోరుతున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల నాటికి దెబ్బతిన్న రహదారులను బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని ఆలయ ఈవో నాగయ్య తెలిపారు. **- న్యూస్‌టుడే, రాచర్ల**

రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు

మార్కాపురం పట్టణంలో ఈ నెల 25న జరగనున్న శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సూర్య ప్రభ, శేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, చంద్ర ప్రభ, వెండి రథోత్సవంతో కలిపి మొత్తం ఏడు వాహనాలపై స్వామివారు ఒకే రోజు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. వెండి రథోత్సవం చూసేందుకు భక్తులు భారీగా తరలిరానున్న నేపథ్యంలో అధికారులతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వేడుకలను తిలకించేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నారు. **-న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం**

ట్రిపుల్‌ఐటీ నిర్మాణానికి అడుగులు

కనిగిరి, న్యూస్‌టుడే: గత తెదేపా హయాంలో మంజూరు చేసిన ట్రిపుల్‌ఐటీని అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పూర్తిగా వదిలేసింది. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అడుగులు పడుతున్నాయి. కనిగిరి మండలం బల్లిపల్లి వద్ద 257 ఎకరాలు కేటాయించగా, ఆ ప్రాంతాన్ని బుధవారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆర్‌జీయూకేటీ ఛాన్సలర్ కె.మధుమూర్తితో పరిశీలించారు. తొలుత విద్యార్థులుండేందుకు తరగతి గదులు, వసతి గృహం, ప్రహరీ నిర్మించాలని, ఇందుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై స్పందించిన ఛాన్సలర్ మంజూరుకు కృషి చేస్తామన్నారు. ట్రిపుల్ ఐటీ నిర్మిత ప్రాంతంలో గురువారం జంగిల్ క్లియరెన్స్ చేసి చదును పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిధులు మంజూరైతే త్వరలోనే భవనాల నిర్మాణం చేపడతామన్నారు.

బల్లిపల్లి వద్ద సిద్ధం చేసిన ప్రభుత్వ భూమి

నష్టగాయాల నుంచి కూరగాయల వైపు...

ఏళ్లుగా వాణిజ్య పంటలు సాగు చేస్తున్నా అప్పులే మిగులుతుండడంతో ఆ మూడు గ్రామాల రైతులు ఆలోచనలో పడ్డారు. అందరూ కలిసి కష్టనష్టాల నుంచి బయట పడే మార్గాన్ని అన్వేషించారు. అందరూ కూరగాయల సాగు వైపు మళ్లాలని నిర్ణయించుకున్నారు. ఒకరికి మరొకరు తోడుగా నిలిచి కాలానుగుణంగా కాయగూరలు, ఆకుకూరలు పండిస్తూ లాభాల బాట పట్టారు. కరవు పరిస్థితుల్లోనూ సిరులు పండిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. వారే కొనకనమిట్ల మండలం వింజవర్తిపాడు, సలనూత, నాగం పల్లి గ్రామాల రైతులు. ఆ మూడు గ్రామాల్లో సుమారు 400 ఎకరాల విస్తీర్ణంలో 300 మంది రైతులు వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు. దోస, పచ్చి మిరప, టమాట, గోరు చిక్కుడ, బెండ, దొండ, ఆకుకూరలు పండిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పదేళ్ల కిందట ఆయా గ్రామాల్లో అధికంగా పొగాకు, మిరప తదితర వాణిజ్య పంటల సాగుతో నష్టాలు రావడంతో రైతులు ప్రయోగాత్మకంగా గోరు చిక్కుడు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేశారు. కూరగాయల సాగుతో అధిక లాభాలు రావడంతో 180కుపైగా కుటుంబాలు ఉద్యావన పంటల సాగుపై అవగాహన పెంచుకున్నారు. వీరు పండించే పంటలను రాజమహేంద్రవరం, గుంటూరు, విజయ వాడ, ఒంగోలు మార్కెట్లకు తరలిస్తుంటారు. **- న్యూస్‌టుడే, కొనకనమిట్ల**

వింజవర్తిపాడు సాగులో గోరు చిక్కుడు పంట

జనంతో మమేకమైన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

- ఉత్సాహంగా ఎన్టీఆర్ కళాపరిషత్తు నాటకోత్సవాలు

మాట్లాడుతున్న మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: జనంతో మమేకమైన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. స్థానిక పీవీఆర్ మున్సిపల్ మైదానంలో జరుగుతున్న ఎన్టీఆర్ కళాపరిషత్తు నాటకోత్సవాలకు గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధిని కలిపి పరిపాలించిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రాజకీయాల్లో రాష్ట్రానికే కాకుండా దేశానికే ప్రత్యామ్నాయం చూపిన నేతని కొనియాడారు. ఒక మనిషి గొప్పతనం ఆయన సంపాదించిన డబ్బు పట్టి రాదని, ఆయన చేసిన పనులు, మంచితనంతో దీర్ఘకాలంలో ఎంతమందిని ప్రభావితం చేశరనే దానిబట్టి వస్తుందన్నారు. ప్రస్తుత రాజకీయాలను ఎన్టీఆర్ కాలంనాటి రాజకీయాలతో పోల్చుతూ ఎన్టీఆర్ గొప్పతనం వివరించారు. అంతకముందు ఏల్చూరి హనుమంతరావు, శ్రీ భారతి నాదస్వరం ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. జానపద, భక్తిరస పాటలకు మారెళ్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థుల కోలాట ప్రదర్శన అలరించింది. అనంతరం విజయవాడ న్యూస్టార్ మోడ్రన్ థియేటర్ ఆర్ట్స్ వెల్ఫేర్ యువనాటిక 'కపిరాజు', సహృదయ, ద్రోణాదుల వారి వర్క్ ఫ్రం హోం సాంఘిక నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి.

కపిరాజు నాటికలోని ఓ సన్నివేశం

కనిగిరి.. ఏదీ జలసిరి?

- వెలిగొండ ప్రాజెక్టు పూర్తితోనే ఫ్లోరైడ్ సమస్యకు స్వస్తి
- సాగు, తాగునీటికి గంపెడాశతో ప్రజల ఎదురుచూపులు

కనిగిరి ప్రాంత ప్రజల ఆశాజ్యోతి... రైతాంగానికి వర ప్రదాయని వెలిగొండ ప్రాజెక్టును నిర్మించి కరువు సీమలో సిరులు పండించాలన్న కోరికకు అడగడుగునా అవాంతరాలు తప్పడం లేదు. రైతుల కడుపు నింపేందుకు స్వాతంత్ర్యం రాక ముందు నుంచే ఇక్కడ ప్రాజెక్టు నిర్మించాలని ఆనాటి నుంచి ఈనాటి వరకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఎన్నో వ్యవప్రయాసల కోర్చి చివరకు ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైనా పనుల్లో జాప్యం జరుగు తుండడం, అంచనా వ్యయం తడిసిమోపెడు కావడంతో అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. గత తెదేపా ప్రభుత్వ హయాంలో నిధులు కేటాయించగా, అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నిధుల బూచి చూపి పూర్తిగా వెచ్చించక గాలికొదిలేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు నిత్యం పర్యవేక్షిస్తుండడంతో కనిగిరి ప్రాంత రైతాంగం, ప్రజలు గంపెడాశతో ఎదురు చూస్తున్నారు. **-న్యూస్‌టుడే, కనిగిరి**

పదేళ్ల కిందట...

జిల్లా కేంద్రం మార్కాపురం ప్రాంతంలోని కాకర్ల సమీపంలో నిర్మిస్తున్న వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి కనిగిరి నియోజకవర్గం పరిధిలోని హనుమంతునిపాడు మండలంలో సుమారు పదేళ్ల కిందట 50 కిలోమీటర్లకు పైగా కాలువల నిర్మాణ పనులు చేపట్టారు. లక్ష ఎకరాలకు పైగా నీరందించే తూర్పు ప్రధాన కాలువ కనిగిరి, పామూరు, హనుమంతునిపాడు, వెలిగండ్ల, సీఎస్‌పురం మండలాల మీదుగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని పెద్దిరెడ్డిపల్లి మీదుగా వెళ్తుంది. నిధుల లేమితో కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, .జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు పర్యటించి నిధులు వెచ్చిస్తుండడంతో పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది జూన్, జులై నాటికి వెలుగొండకు నీటిని తరలిస్తామని అధికారులు తెలపడంతో కనిగిరి ప్రజలకు ఫ్లోరైడ్ బాధలు తప్పడంతోపాటు సాగు, తాగునీరు వచ్చే అవకాశం ఉంది. దీంతోపాటు వలసలకు అడ్డుకట్ట పడుతుంది.

రామాయపల్లి సమీపంలో కొండను తవ్వి నిర్మించిన కాలువ

శిథిలావస్థలో కాలువలు...

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వెలుగొండ ప్రాజెక్టు కాలువల నిర్మాణ పనులు గత పదేళ్లుగా నిలిచిపోయాయి. దీంతో కాలువల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోయి పూడుకుపోవడంతో శిథిలావస్థకు చేరాయి. మేజరు కాలువతోపాటు మైనరు కాలువలు సైతం దెబ్బతిన్నాయి. కాలువల తవ్వకాలతో భూములు కోల్పోయిన రైతులకు ఇంత వరకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం అందలేదు. వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి పీసీపల్లి మండలాన్ని కూడా చేర్చాలని రైతులు, ప్రజల నుంచి డిమాండు ఉంది. ప్రాజెక్టు నుంచి పూర్తిస్థాయిలో నీరందిస్తే సస్యశ్యామలం కావడంతోపాటు పరిశ్రమలకు సైతం నీరందించేందుకు అవకాశం ఉంటుంది.

వెలిగండ్ల మండలంలో నిర్మించిన తూర్పు ప్రధాన కాలువ

కలెక్టరేట్ పనులు సత్వరం పూర్తి చేయండి

◆ అధికారులకు ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు ఆదేశం

మార్కాపురం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం మార్కాపురంలో కలెక్టరేట్ నిర్మాణ పనులను సత్వరం పూర్తి చేయాలని అధికారులను ఇన్‌ఛార్జి కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరుగుతున్న పనులను గురువారం ఆయన జేసీ శ్రీనివాసులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ నెలాఖరు నాటికి కలెక్టరేట్ సిద్ధం కావాలన్నారు. గణతంత్ర దినోత్సవం పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మార్కాపురం పట్టణ శివారులోని ఎస్వీకేపీ కళాశాల మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. జిల్లా ఆవిర్భావం అనంతరం జరుగుతున్న వేడుకలు చరిత్రలో నిలిచిపోయేవిధంగా ఉండాలన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించి 26వ తేదీన జరిగే తేనీటి విందు నిర్వహణపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, తెదేపా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు కలిసి నియోజకవర్గాల్లోని పలు సమస్యలపై చర్చించారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఇన్‌ఛార్జి ఉపకలెక్టర్ వెంకటశివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు, తహసీల్దారు చిరంజీవి, డీపీవో రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం ఎస్వీకేపీ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ రాజాబాబు, జేసీ శ్రీనివాసులు, అధికారులు

(c) eenadu

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ స్టోర్ మేనేజర్ నూతలపాటి వీరాంజనేయులుకు జ్ఞాపిక అందిస్తున్న మంత్రి స్వామి, క్విస్ విద్యా సంస్థల అధినేత కల్యాణచక్రవర్తి

ఫ్రీడం హెల్తీ కుకింగ్ ఆయిల్స్ ఒంగోలు డిస్ట్రిబ్యూటర్లు శ్రీదేవి, హర్ష

తెనాలి డబుల్ హార్స్ గ్రూపు ఒంగోలు డిస్ట్రిబ్యూటరు రాధాకృష్ణ

క్విస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రిన్సిపల్ హనుమంతరావు

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వెంకటస్వామి

శ్రీలలిత రైస్ సేల్స్ హెడ్ ఎస్‌కే బాషా, సర్‌తాజ్ పాషా



దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ రీజనల్ మేనేజర్ కేశవ్

హర్షిణి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ ఛైర్మన్ రవికుమార్

మలినేని లక్ష్మయ్య గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సింగరాయకొండ, గుంటూరు ఛైర్మన్ పెరుమాలు

కెనరాబ్యాంకు ఒంగోలు రీజియన్ హెడ్ భీమ రాఘవేందర్

ఆర్టోస్ కూల్ డ్రింక్స్ ఒంగోలు డిస్ట్రిబ్యూటర్ మండవ వెంకట మురళి

అల్లూరయ్య స్వీట్స్ ప్రొపయిటర్ సొల్లేటి వెంకట్, అల్లూరయ్య

శ్రీభ్రమర ది సిటీ లైవ్ ఐకానిక్ ఒంగోలు సాయి శంకర్

వెంకటరమణ నర్సింగ్‌హోం ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య

మన వీవీఐటీ యూనివర్సిటీ, గుంటూరు డీన్ ఉదయ్‌కుమార్

అంబిక దర్బార్‌బత్తి ఛైర్మన్ అంబికా కృష్ణ

వెంకటరమణ బ్రాడ్ కాస్టింగ్, ఒంగోలు ఎండీ సీతారామయ్య, వెంకటరమణ

నవ్య కేబుల్ నెట్‌వర్క్స్, చీరాల శ్రీహరి

శ్రీఉదయ్ శాట్ విజన్ మార్కాపురం పరమేశ్వరరెడ్డి

స్పాన్సర్లకు సత్కారం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాలు నిండిన సందర్భంగా నగరంలోని మినీస్టే డియంలో నిర్వహించిన వేడుక విజయవంతం కావడానికి సహకరించిన స్పాన్సర్లకు ఈనాడు, ఈటీవీ యాజమాన్యం తరపున జ్ఞాపికలు అందజేశారు. క్విస్ విద్యాసంస్థల అధి నేత నిడమానూరి సూర్యకళ్యాణచక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీని వాసులరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ల చేతుల మీదుగా మెమెంటోలు అందజేశారు. జ్ఞాపికలు అందుకున్న వారిలో శ్రీవెంకటరమణ బ్రాడ్ కాస్టింగ్ ఒంగోలు ఎండీ డాక్టర్ కె.సీతారామయ్య, నవ్యా కేబుల్ నెట్‌వర్క్ చీరాల ప్రతినిధి జి.శ్రీహరి, శ్రీఉదయ్ శాట్‌విజన్ ప్రతినిధి ఎస్. పరమేశ్వరరెడ్డి మార్కాపురం తదితరులను పురస్కారాలతో అభినందించారు. సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ స్టోర్ మేనేజర్ నూతలపాటి వీరాంజనేయులు, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్ ఒంగోలు డిస్ట్రిబ్యూటర్ టి.శ్రీదేవి, శ్రీహర్ష, తెనాలి డబుల్ హార్స్ గ్రూపు డిస్ట్రిబ్యూటర్ రాధాకృష్ణ, క్విస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వైవీ.హనుమంతరావు, మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎస్.వెంక టస్వామి, శ్రీలలితా రైస్ సేల్స్ హెడ్ ఎస్‌కే బాషా, దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ కేశవ్, శ్రీహర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, మలినేని లక్ష్మయ్య విద్యాసంస్థలు సింగరా యకొండ ఛైర్మన్ పెరుమాలు, ఒంగోలు కెనరాబ్యాంకు రీజనల్ హెడ్ భీమరాఘవేందర్, ఆర్టోస్ కూల్ డ్రింక్స్ పంపిణీదారు మండవ వెంకటమురళి, అల్లూరయ్య స్వీట్స్ యాజమానులు సొల్లేటి వెంకట్, అల్లూరయ్య, శ్రీభ్రమర సిటీ లైవ్ ఐకానిక్ డైరెక్టర్ సాయిశంకర్, వెంకటరమణ నర్సింగ్ హోం ప్రైవేటు లిమిటెడ్ ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, మన వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు డీన్ డాక్టర్ సీహెచ్ ఉదయ్‌కుమార్, అంబికా దర్బార్ బత్తి ఛైర్మన్ అంబికాకృష్ణలను అభినందించి జ్ఞాపికలు అందజేశారు.

చిన్నారులతో కలెక్టర్ రాజాబాబు, జోనాధన్, వైద్యులు

చిన్నారులకు వీల్‌ఛైర్ల పంపిణీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: బాల భవిత కేంద్రం ద్వారా అంగవైకల్యం కలి గిన చిన్నారులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని బాల భవిత కేంద్రంలో గురువారం పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. 25 మంది చిన్నారులకు వీల్‌ఛైర్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. అంగవైకల్యంతో పుట్టిన చిన్నారులకు ఆదిలోనే వైద్యం అందిస్తే మంచి ఫలితాలు ఉంటాయ న్నారు. ఈ సందర్భంగా పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి జోనాధ న్‌ను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా బాల భవిత కేంద్రం అధికారి డాక్టర్ భగీ రథిదేవి, వైద్యులు తిరుపతిరెడ్డి, సునీత, రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపల్, ఆర్ ఎంవో మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలి పారు. ఒంగోలు నగరం లోని ప్రభుత్వ ఎస్టీ బాలికల వసతి గృహంలో లీగల్ లిటరసీ క్లబ్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనలతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో లీగల్ లిటరసీ క్లబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మల్బరీ తెగుళ్ల నివారణపై అవగాహన

మల్బరీ తోటల్లో శాస్త్రవేత్త డాక్టర్ రమ్య, అధికారులు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వై.పాలెం నియోజకవర్గం లోని వై.పాలెం, పుల్లలచె రువు, త్రిపురాంతకం, దోర్నాల మండలాల్లో రైతులు సాగు చేస్తున్న మల్బరీ తోటలను గురు వారం కేంద్ర సిల్క్ బోర్డు శాస్త్రవేత్త డాక్టర్ రమ్య పరిశీలించారు. వై.పాలెంలోని పందివానిపల్లె, మొగళ్లపల్లె, కాశీకుంట తండా లలో తోటలు పరిశీలించి రైతులకు యాజమాన్య పద్ధతులను, ప్రభుత్వం రైతులకు రాయితీపై ఇచ్చే పథకాల గురించి తెలియపర్చారు. తోటల్లో వచ్చే తెగుళ్ల చీడపీడల గురించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ అధికారి సుజయ్‌కుమార్, టెక్నికల్ అధికారి సుబ్బారెడ్డి, అసిస్టెంట్ టెక్నికల్ అధికారి శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

గవర్నర్ 'ఎట్‌హోమ్'కు అద్దంకి యువకుడు



అద్దంకి, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకల్లో భాగంగా గవ ర్నర్ ఆధ్వర్యంలో జరిగే 'ఎట్ హోమ్' కార్యక్రమానికి అద్దంకి యువకుడు **బండారు కుమార్** ఎంపికయ్యారు. పెయింట ర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పట్టణంలోని మొండి తోకపాలెంలో నివాసముంటున్నాడు. గత ఏడాది మొంథా తుపాను కారణంగా గుండ్లకమ్మ నది నీటిలో చిక్కుకున్న పురపాలక సిబ్బంది ముగ్గురు, వారిని కాపాడేందుకు వెళ్లిన మరో ముగ్గురిని యువకుడు కుమార్ రక్షించాడు. దీనికి గాను గణతంత్ర వేడుకల్లో ఆయన గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు తహసీల్దార్ జీ.శ్రీచరణ్ తెలిపారు.

శనగ పంట సాగు చేసిన రైతులు ఈ సంవత్సరం ఇబ్బందులు పడుతున్నారు. దిగుబడి ఏటికేడు తగ్గిపో తోంది. గిట్టుబాటు ధరలు ఉండడం లేదు. వర్షాలు, వాతావరణ మార్పులు, చీడపీడలు కర్షకులను నట్టేట ముంచుతున్నాయి. ఎంతో శ్రమించి వేల రూపాయలు పెట్టిబడి పెట్టిన వారికి నష్టాలు వస్తున్నాయి. దాంతో జిల్లాలో ఈ ఏడాది సాగు విస్తీర్ణం చాలా వరకూ తగ్గి పోయింది.చీ – న్యూస్‌టుడే, కంభం

శనగ.. గిట్టుబాటు అయ్యేనా..!

❖ జిల్లాలో శనగ సాధారణ సాగు విస్తీర్ణం 1.10 లక్షల ఎకరాలు

❖ ఈ ఏడాది: సుమారు 50,000 ఎకరాలు

సాగులో ఉన్న శనగ పంట

❖ దెబ్బతీస్తున్న చీడపీడలు, తెగుళ్లు

మెగ్నీషియం లోపంతో ఎండుముఖం..

మార్కాపురం డివిజన్‌లో సాగు చేసిన పైరులో మెగ్నీషియం లోపంతో మొక్కలు ఎండిపోతున్నాయి. పంట సాగు చేసిన తర్వాత ఒక్కసారి కూడా సరైన వర్షం లేకపోవడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది అయిదారు క్వింటాళ్లలోపుగా వచ్చే అవకాశం ఉందని రైతులు చెబు తున్నారు. బాగా పండితే 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. భూమిలో అధిక తేమ ఉన్నప్పుడు విత్తడం, నల్లరేగడి నేలల్లో పగుళ్లు ఏర్ప డడం, విత్తన శుద్ధి చేయకపోవడం వంటి తదితర కారణాలతో మొక్కలు చని పోయాయి. ఎకరానికి సుమారు విత్తనాలు, ఎరువులు, కూలీలు, పురుగుమం దులు, కలుపులు తదితర ఖర్చులు రూ. 20 వేల వరకూ పెట్టుబడి పెట్టారు. గతేడాది కూడా 5 నుంచి 6 క్వింటాళ్ల లోపుగానే దిగుబడి వచ్చింది.

మార్కెట్లో కనిపించని గిట్టుబాటు ధరలు

శనగలకు ప్రస్తుతం మార్కెట్ లోనూ గిట్టుబాటు ధరలు లేవు. గత రెండేళ్లలో పండించిన శనగలు ఇప్పటికీ శీతల గిడ్డంగుల్లో నిల్వ లుగా పేరుకుని ఉన్నాయి. గిట్టు బాటు ధరలు లేకపోవడంతో ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం తగ్గిపో యింది. ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర క్వింటాళ్లకు 5,650గా ఉంది. మద్దతు ధర పెంచాలని, నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వం మద్దతు ధరకు రైతుల వద్ద ఉన్న శనగలన్నీ కొనుగోలు చేయాలని కర్షకులు కోరుతున్నారు.

సకాలంలో ఉపాధి పనులు పూర్తి చేయాలి

ఒంగోలు గ్రామీణం: ఎంసీసీ పరి ధిలోని అన్ని పనులకు సంబంధిం చిన మెటీరియల్ బిల్లులను ఫిబ్రవరి 28 లోపు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసెఫ్‌కుమార్ ఆదేశించారు. ఒంగోలులోని జిల్లా నీటి యాజ మాన్య సంస్థ కార్యాలయంలో కొండపి, దర్శి సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాల ఎంపీడీ వోలు, ఏపీడీలు, ఏపీవోలతో గురు వారం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం పరిధిలో అమలవు తున్న మెటీరియల్ పనుల ప్రగతి, సంబంధించిన బిల్లుల స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. రానున్న నెల రోజులకు గోకులం షెడ్లు, హార్టీ కల్చర్, మ్యాజిక్ డ్రైన్ తదితర పను లకు సంబంధించి వారం వారీగా చేయవలసిన బిల్లుల చెల్లింపులపై మండలాల వారీగా లక్ష్యాలను నిర్ణ యించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించి కూలీ లందరికీ ఉపాధి కల్పించడంతో పాటు అన్నింటినీ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

జిల్లా రెవెన్యూ అధికారులకు కొత్త ఫోన్ నంబర్లు

మార్కాపురం: మార్కాపురం జిల్లా రెవెన్యూ శాఖకు సంబంధించి కొత్త చరవాణి నంబర్లను కేటాయించారు. జియో కంపెనీ సిమ్ కార్డులను జిల్లా కలెక్టర్ నుంచి జేసీ, డీఆర్వో, ఆర్డీవోలు, తహసీల్దార్లకు నంబర్లను కేటాయిం చారు. ఈ నంబర్లు అన్నీ గురువారం నుంచే అందుబాటులోకి వస్తున్నట్లు కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి రవీంద్రారెడ్డి తెలిపారు.

వివరాలు: కలెక్టర్ 9248702501, జేసీ 9248702502, డీఆర్వో 9248702503 జిల్లాలోని 21 మండలాల తహసీల్దార్లకు కూడా కొత్త నంబ ర్లను అందజేశారు.

ఆర్టీసీ సిబ్బందికి వైద్య పరీక్షలు

ఒంగోలు అంజయ్యరోడ్డు: రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఒంగోలు ఆర్టీసీ డిపో సిబ్బందికి గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. తహ సీల్దార్ మదుసూధన్‌రావు దీనిని ప్రారంభించారు. జిల్లా ప్రజారవాణాధికారి సత్య నారాయణ మాట్లాడుతూ.. డీఎంహెచ్‌వో సహకారంతో రెండు జిల్లాల్లోని 7 డిపోల్లో రెండు రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుమారు 150 మంది సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. ఒంగోలు డిపో మేనేజర్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాశక్తితో బాలికలకు ఎంతో లాభం

మాట్లాడుతున్న జిల్లా బాలిక విద్యా అభివృద్ధి అధికారిణి హేమలత

వెలిగండ్ల, న్యూస్‌టుడే: చదు వుల్లో వెనుకబడి బాలికలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యా శక్తి కార్యక్రమం ఎంతో ఉప యోగ పడుతుందని జిల్లా బాలిక విద్యా అభివృద్ధి అధికారిణి హేమ లత పేర్కొన్నారు. గురువారం మండలం కేంద్రమైన వెలిగండ్ల కస్తూర్బా పాఠశాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 8, 9 తరగతుల బాలికలకు కోసం ఏర్పాటు చేసిన విద్యాశక్తి కార్యక్రమాన్ని ప్రతి రోజు తిల కించాలన్నారు. అదే విధంగా త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థినులు ఉత్తీర్ణతా శాతం పెంచా లన్నారు. ఉపాధ్యాయులు బాలికల చేతిరాతపై దృష్టి సారించాలన్నారు. అనంతరం మధ్యాహ్నభోజనాన్ని పరి శీలించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవోల రామిరెడ్డి, ఎస్‌వో సుశీల, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

విద్యకు కొలమానం నైపుణ్యం



మాట్లాడుతున్న జయప్రకాష్ నారాయణ, వేదికపై అతిథులు

దైవాలరావూరు (మేదరమెట్ల): విద్యకు కొలమానం నైపుణ్యం అని, ర్యాంకులు కాదని పూర్వ ఐఏఎస్ అధి కారి డాక్టర్ నాగభైరవ జయప్రకాష్‌నారాయణ సూచిం చారు. కొరిశపాడు మండలం దైవాలరావూరులో కిరణ్ జ్యోతి రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన 'యువతా మేలుకో' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫౌండేషన్ ట్రస్టీ కందేపు రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ.. సమాజంలో గొప్పవారిని ఆరాధించవద్దని..వారి నుంచి స్ఫూర్తిని మాత్రమే పొందాలని విద్యార్థులకు సూచిం చారు. మనిషి మస్తిష్కంలో మంచి ఆలోచనను నాటి దానికి సరైన మార్గాన్ని ఇవ్వగలిగితే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. సమాజహితం అంటే మనల్ని మనం కాపాడుకోవడమేనని తెలిపారు. ప్రతి ఒక్కరికీ దీర్ఘకాలిక దృక్పథం ఉండాలని సూచించారు. ఆలోచన లను పంచుకోవాలని, ప్రశ్నించేతత్వం పెరగాలని విద్యా ర్థులకు సూచించారు. ప్రతి ఒక్కరిలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, నిరంతర అధ్యయనం, పరిశోధనతోనే ఉత్తమ పౌరులుగా ఎదగవచ్చని వివరించారు. స్వగ్రా మంలో విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న రాజశేఖర్‌ను అభినందించారు. విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీ ఆయుర్వేద కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ పరాశరం మురళీకృష్ణ, డాక్టర్ ఈదుప్ గంటి హృదయనాథ్, జి.ఉమారావు, పి.వి.శ్రీనివాసులు, సర్పంచి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: గ్రామానికి ఒక ఎంఎస్‌ఎంఈ యూనిట్, పీఎంఎఫ్‌ఎంఈ యూనిట్ లేదా పీఎంఈజీపీ యూనిట్ ఏర్పాటు లక్ష్యంగా పనిచేయాలని ఏపీ ఎంఎపీ ప్రాజెక్టు డైరెక్టర్ పీఎంఎఫ్‌ఎంఈ నోడల్ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసులు సూచించారు. గురువారం నాగులుప్పలపాడులోని వెలుగు కార్యాలయంలో నిరుద్యోగులు, ఉన్నత చదువులు చదివిన స్వయం సహాయక సంఘాల మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతీ యువ కులు సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రాయితీపై రుణాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏంపీడీవో తేళ్ల రవికుమార్, ఇండస్ట్రీ యల్ ప్రమోషన్ ఆఫీసర్ సరస్వతి, వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ డి.నరేంద్ర, డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్ కిరణ్‌కుమార్, ఏపీఎం నరంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 157, రిటైల్ లైవ్ - 184, చికెన్ విత్ స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్- 304

ఎల్ఐసీ నిధుల గోల్‌మాల్.. అధికారిపై వేటు!

కందుకూరు పట్టణం: నిధుల అవకతవకలకు సంబంధించి ఎల్ఐసీ డెవల ప్‌మెంట్ అధికారి ఒకరు సస్పెన్షన్‌కు గురయ్యారు. సదరు వ్యక్తి ఏజెంట్‌గా ఉన్న సమయంలో కొందరు ఖాతాదారులు చనిపోయినట్లు నకిలీ మరణ ధ్రువీ కరణ పత్రాలు సృష్టించి భారీగా నిధులు స్వాహా చేసినట్లు ప్రచారం జరుగు తోంది. వివరాల్లోకి వెళితే.. కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గతంలో కందుకూరు ఎల్ఐసీ కార్యాలయ పరిధిలో ఏజెంట్‌గా వ్యవ హరించారు. 2022 తరువాత డెవలప్‌మెంట్ అధికారిగా నియమితులయ్యారు. ప్రస్తుతం మార్కాపురంలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా 2019-20లో ఏజెం ట్‌గా ఉన్న సమయంలో కొందరు ఖాతాదారులు చనిపోకుండానే.. వారి పేరిట నకిలీ పత్రాలు సృష్టించి పాలసీలను క్లైయిమ్ చేసుకున్నారు. ఈ వ్యవహారం ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీనిపై వారం రోజులుగా ఉన్నతాధికారులు విచా రణ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండ్రోజుల కిందట అతడిని సస్పెండ్ చేశారు. విచారణ చేసి పూర్తి నివేదిక ఇవ్వాలని కందుకూరు శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఆ మేరకు ఎల్ఐసీ అధికారులు బుధవారం రాత్రి పట్టణ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

పొగాకు బ్యారన్ దగ్ధం

అగ్నిప్రమాదం సంభవించిన పొగాకు బ్యారన్

నాగులుప్పలపాడు: పొగాకు బ్యారన్‌లో క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి బ్యారన్ దగ్ధమైన సంఘటన నిడమానూరులో గురువారం చోటుచేసుకొంది. బాధితులు స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన డాకా శైలజ లక్ష్మీకు చెందిన పొగాకు బ్యార న్‌లో ప్రమాదవశాత్తు కర్రలు గొట్టాలపై జారిపడి ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. అది గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరు కొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో బ్యారన్ గోడ కూలి పోయింది. అప్పటికే అందులోని పొగాకు మొత్తం కాలిపోయింది.

GIDDALUR MUNICIPALITY

E-Procurement tender notice Roc.No.433/2025/E1, Dt:22.01.2026

Nits No: 71 to 90 (20 Works)

(SCSP Grant 10 Works, 15th FC 2023-4 2 nd Installment - United Grant 5 Works, 15th FC 2023-24 Tied Grant - 2nd Installment - 1 Work, 15th FC 2023-24 Ist Installment Tied Grant - 1 Work, ONUDA Grant 2 Works BPS 2019 & LRS 2020 Grant 1 Work)= Total Rs 187.02 lakhs

Further details can be seen at 'e' procurement Market place in **https://tender.apeprocurement.gov.in** officer inviting bids Commissioner, Giddalur Municipality, Giddalur, Andhra Pradesh.

Ph: 89783 82340

Sd/- Commissioner, Giddalur Municipality

జగదాంబ అమ్మకు ప్రత్యేక అలంకరణ

మార్కాపురం పట్టణం: శ్యామల నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని జగదాంబ అమ్మవారు గురువారం హసంతి శ్యామలాదేవి అలంకరణలో భక్తు లకు దర్శనమిచ్చారు.

మంత్రి నిమ్మల నేడు వెలిగొండ పనుల పరిశీలన

పెద్దదోర్నాల: రాష్ట్ర జలవన రుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు శుక్రవారం వెలిగొండ నిర్మాణ పనులను పరిశీలించను న్నారు. ఆయన గురువారం రాత్రి పెద్దదోర్నాల వెలిగొండ అతిథి గృహానికి చేరుకుంటారు. శుక్ర వారం ఉదయం 8.30 గంటలకు కొత్తూరు సమీపంలో జరుగుతున్న ఫీడర్ కెనాల్ రిటర్నింగ్ వాల్ పనులను పరిశీలిస్తారు. అనం తరం సొరంగాల సమీపంలో అధి కారులు, గుత్తేదారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తారు.

నేడు మజాన్‌వలీ సాహెబ్ గంధ మహోత్సవం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పాతూరులోని హజరత్ మజాన్ వలీ సాహెబ్ గంధమహోత్సవం శుక్రవారం జరుగుతుందని నిర్వా హకులు తెలిపారు. జెండా ఊరే గింపు, స్వామివారికి పూలచద్దర్ సమర్పణ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయ న్నారు. భక్తులు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరి దుర్మరణం

లింగసముద్రం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు ఎదురెదు రుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలైన సంఘటన లింగసముద్రం మండలం ఆర్‌ఆర్‌పాలెం సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై నారాయణ కథనం మేరకు. . మొగిలిచర్ల గ్రామానికి చెందిన పల్లాల రామ్మూర్తిరెడ్డి(65) అనే వృద్ధుడు ద్విచక్ర వాహనంపై లింగసముద్రం వస్తున్నాడు. ఆర్‌ఆర్‌పాలేనికి చెందిన చింతగుంపల మాల్యాద్రి(60) ద్విచక్ర వాహనంపై పొలానికి వెళ్లి తిరిగి గ్రామానికి వస్తుండగా.. ప్రమాదవశాత్తు రెండు వాహనాలు ఢీకొన్నాయి. దీంతో రామ్మూర్తిరెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా.. తీవ్ర గాయాలైన మాల్యాద్రిని 108 వాహనంలో చికిత్స కోసం కందుకూరు తరలి స్తుండగా మార్గంమధ్యలో మృతిచెందాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదే హాలను పరీక్ష కోసం కందుకూరు ప్రాంతీయ వైద్యశాలకు తర లించినట్లు పేర్కొన్నారు.

మెట్లపైనుంచి జారిపడి వ్యక్తి మృతి...

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు మెట్లపై నుంచి కిందకు దిగుతూ జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వై.పాలెం పట్టణంలోని రవీంద్ర వైద్యశాల సమీప బజారులో గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరక ఎ.నర్సయ్య (44) తన ఇంటిపై రెండో అంతస్తు నుంచి కిందకు దిగుతూ ప్రమాదవశాత్తు జారి పడ్డాడు. దీంతో తలకు దెబ్బతగిలి మృతి చెందాడు. ఇతనికి భార్య అన్నపూర్ణ, కుమా రుడు (బ్యాంకులో అటెండర్), కుమార్తె (ఇంటర్ చదువుతోంది) భార్య అన్నపూర్ణ ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై చౌడయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో పొలంలో యువకుడు..

యర్రగొండపాలెం పట్టణం: పొలంలో బోరుకు సంబంధిం చిన మోటారు పైపులు పైకి లాగుతుండగా పైన విద్యుత్తు తీగలు తగిలి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన వై.పాలెం మండలం గురిజేపల్లె లో గురువారం జరిగింది. పోలీ సుల కథనం మేరకు గ్రామానికి చెందిన కందుల శ్రీనివాసరెడ్డి అతని కుమారుడు కందుల పిచ్చిరెడ్డి పొలాల్లో బోరు, మోటార్ చెడిపోతే తమ వద్ద ఉన్న క్రేన్ ట్రాక్టర్ ద్వారా మరమ్మతులు చేస్తుంటారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో బోరు మోటారు చెడిపోగా తండ్రి, కొడుకు ఇద్దరు పొలంలోని బోరు మోటారు పైపులు పైకి తీస్తున్నారు. ఆ సమ యంలో పైన స్తంభానికి ఉన్న విద్యుత్తు తీగెలు పైపునకు తగి లాయి. దీంతో విద్యుదాఘాత ఏర్పడి కుమారుడు పిచ్చిరెడ్డి(22) అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి శ్రీనివాసరెడ్డికి గాయాల య్యాయి. మృతుని తండ్రి శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్సై చౌడయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రానైట్ కార్మికుడు..

చీమకుర్తి: చీమకుర్తి పురపాలక సంఘం పరిధిలోని ఓ గ్రానైట్ ఫ్యాక్టరీలో చోటు చేసుకున్న ప్రమాదంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన శంకర్ రామ్ (22) అనే కార్మికుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...ఆ రాష్ట్రంలోని చురు జిల్లా నామ్‌సార్ గ్రామానికి చెందిన అతడు చీమకుర్తి సమీపంలోని సనా గ్రానైట్ ఫ్యాక్టరీలో రాయి కోసే కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి యంత్రంపై రాయిని సరిచే స్తున్న సమయంలో రాయి విరిగి తలపై పడడంతో బలమైన గాయాలు అయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్ప టికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

❖ గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

పట్టుబడిన నిందితుడితో సీఐ, ఎస్సైలు

పామూరు, న్యూస్‌టుడే: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 36 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ యమ్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేక రుల సమావేశంలో సీఐ కేసు వివరా లను వెల్లడించారు. పామూరులోని నానాసాహెబ్ వీధికి చెందిన ముజ్జా సాయి కేశవ్ చెడు వ్యసనాలకు అలవా టుపడి కొంత కాలంగా హైదరాబాద్‌లోని గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయి కొనుక్కుని వచ్చి దానిని చిన్నచిన్న ప్యాకెట్లు చేసి ఒక్కో ప్యాకెట్ 200 రూపా యలకు విక్రయించి వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నాడు. 20వ తేదీన సాయి కేశవ్ హైదరాబాద్ వెళ్లి 36 గ్రాముల గంజాయిని 4 వేలకు కొనుగోలు చేసి 22వ తేదీన పామూరుకు వచ్చి కందుకూరు రోడ్డులోని కోటిరెడ్డి ఫ్లాట్స్ జంక్ష న్‌లో ఉన్నట్లు పోలీసులకు సమా చారం వచ్చింది. వెంటనే సదరు ప్రాంతానికి వెళ్లి అక్కడ సాయిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకు న్నట్లు సీఐ మాకినేని శ్రీనివాసరావు తెలి పారు. కార్యక్రమంలో ఎస్సై కట్టా అనూక్, సిబ్బంది పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ కాలేజీస్, స్కూల్స్, క్యాంపస్ వార్డెన్, టీచింగ్ నాన్‌టీచింగ్ హెల్పర్స్, గార్డ్స్, రిసెప్షన్, ఇంఛార్జ్, టెలికాలర్స్ కావలెను. 8341177761/ 9063222817.

TO LET

COMMERCIAL

ఒంగోలు TDP ఆఫీసు కర్నూల్ రోడ్డుకు దగ్గరలో సత్యనారాయణపురం 2nd లైన్ 40x60 కొలతలులోగల గోడౌను అద్దెకు ఇవ్వబడును. Cell: 98661 36752

ఇంటర్, డిగ్రీ ఆపై చదువుకున్న యువతీ, యువకులకు, గృహిణులకు, గొప్ప అవకాశం. ఇంటి వద్ద చేస్తూ నెలకు వేలలో సంపాదన. ✆ 89193 30411

ITC కంపెనీ ఒంగోలులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. అ-10th పైన Age: 20/30, జీతం+ఇన్సెంటీవ్. ఇంటర్వ్యూ: 23,24,25. సెల్: 62811 98937.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room+Food. ✆: 9600597690.

WANTED Female Telecallers to work for reputed Universities Good Salary and Incentives ✆ 98842 77766

WANTED VSM TRADERS Ongole Marketing Maneger Contact Cell: 8500084544. BASE-LUBRICANTS.

Wanted Exp. Female Telecallers for EduConsultancy in Ongole,VIP Road, near Alluraiah Sweets, Sal.15k 20k, Q:Degree.7675998704.

గుళ్ళాపల్లి ఒంగోలులో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, S.Oలు కావలెను. జీతం:11వేలు to 15వేలు. డ్యూటీ: 12గం||లు ✆ 81796 95848, 96766 49517.

SECURITY GUARDS

Secur Security Services టంగుటూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ SOలు, సెక్యూరిటీ ASOలు కావలెను. ✆ 99595 98279

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రక టనదారు చెబుతున్న లేదా చేసుకుం టున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

మెరుగైన వైద్య సేవలు అందించాలి

పట్టణ ఆరోగ్య కేంద్రంలో దస్త్రాలు పరిశీలిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ రామనాథం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.రామనాథం సిబ్బందికి సూచించారు. గురువారం నంద్యాల జిల్లాకు వెళుతూ గిద్దలూరులోని పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రయోగశాలను పరిశీలించారు. ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వ్యాధులపై అప్రమత్తం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సూర్యచంద్ర, పి.భార్గవ్‌రెడ్డి, గిద్దలూరు, మార్కాపురం మలేరియా సబ్ యూనిట్ అధికారులు రమేష్, వెంకటేశ్వర్లు, నాగేంద్రారెడ్డి, ఇశ్రాయేల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్‌తో మంచి మార్కులకు అవకాశం

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎంఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు రామిరెడ్డి తదితరులు

కనిగిరి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకు స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగ పడుతుందని జిల్లా ఎంఈవోల సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ, మండలంలోని 12 జడ్పీ ఉన్నత పాఠశాలల్లోని 250 మంది విద్యార్థులకు ఎస్టీయూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఎస్ఎస్‌సీ బుల్లెట్ క్యూ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎంఈవో యు.నారాయణరెడ్డి, ఎస్టీయు మండల శాఖ అధ్యక్షులు తుమ్మా వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు ప్రసన్నాంజనేయులు, శ్రీనివాసులరెడ్డి, వెంకటేశ్వర్లు, దస్తగిరి, రమణారెడ్డి, చెంచురామిరెడ్డి, మురళీమోహన్, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి అక్షయ్ చికిత్సకు ఆర్థిక సాయం

ఈనాడు కథనానికి స్పందన

కనిగిరి, న్యూస్‌టుడే: కరెంట్ తీగలు తగిలి రెండు చేతులు కోల్పోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న కనిగిరి పట్టణం పాతూరుకు చెందిన చిన్నారి అక్షయ్‌ను రక్షించుకునేందుకు ఆపరేషన్‌కు ఆర్థిక సాయం కోసం తల్లి దండ్రులు శ్రీనివాసులు, లక్ష్మీప్రసన్నలు వేడుకుంటున్న వైనంపై 'ఈనాడు'లో గురువారం.. 'మా బిడ్డకు ప్రాణ బిక్ష పెట్టరూ'...అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించడం జరిగింది. అందుకు స్పందించిన కనిగిరి బీసీ సంక్షేమ సంఘం, శాలివాహన సంఘం నాయకులు కనిగిరి తహసీల్దార్, జయలక్ష్మి, రెవెన్యూ ఉద్యోగులు, ఒంగోలు తదితర ప్రాంతాలకు చెందిన దాతలు సుమారు రూ. 50,000 వరకు ఫోన్‌పే ద్వారా, బ్యాంకు అకౌంట్ ద్వారా తల్లి దండ్రులకు పంపారు.

ట్రాక్టర్ డ్రైవర్‌కు జరిమానా

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మద్యం సేవించి ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్‌కు గిద్దలూరు న్యాయమూర్తి జరిమానా విధించినట్లు ఎస్సై జె.నాగరాజు తెలిపారు. ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో భాగంగా తనిఖీలు చేస్తుండగా, మద్యం సేవించి ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్‌కు న్యాయమూర్తి భరత్ చంద్ర రూ.15000 జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

మధురో దంపతులను విడుదల చేయాలి

పామూరు, న్యూస్‌టుడే : వెనెజువెలా పరిమాణాలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పామూరులోని పద్మావతి గెస్ట్ హౌస్‌లో గురువారం సదస్సు నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు మాట్లాడుతూ, వెనెజువెలా అధ్యక్షుడు మధురో దంపతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

◗ సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మధురో, ఆయన భార్యను వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా అధ్యక్షుడు షేక్ మాబు అన్నారు. అమెరికా దాడిని నిరసిస్తూ ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక పార్టీ నూతన కార్యాలయం ఆవరణలో గురువారం సీపీఎం మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి అధ్యక్షతన సదస్సు నిర్వహించి మాట్లాడారు.

అవగాహన కల్పించక.. లక్ష్యం చేరుకోక!

ఇంకుడు గుంత

రాచర్ల, కంభం, న్యూస్‌టుడే: ఇళ్లలోని వృథా నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలు పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఒక్కోదానికి రూ. 6వేలు అందజేస్తోంది. అయితే దీనిపై ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడంతో నిర్మాణానికి పెద్దగా ముందుకు రావడం లేదు. గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు తర్లుపాడు మండలంలో 3914 గుంతలు నిర్మించాలని లక్ష్యం కాగా, ఇప్పటికి 1132 మాత్రమే పూర్తిచేశారు.

ఇంకుడు గుంతల వివరాలు..

మండలం	మంజూరైనవి	నిర్మాణంలో ఉన్నవి	పూర్తయినవి
అర్థవీడు	672	150	120
బేస్తవారపేట	1024	524	429
కంభం	455	188	115
గిద్దలూరు	463	300	129
కొమరోలు	462	198	107
రాచర్ల	395	235	116
తర్లుపాడు	443	141	116

ఫిబ్రవరి 15లోగా పూర్తి చేసేందుకు చర్యలు

లక్ష్యం మేరకు ఇంకుడు గుంతల నిర్మాణాలను ఫిబ్రవరి 15లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వాటికి సంబంధించిన బిల్లులు సైతం అందించేందుకు కృషి చేస్తున్నాం. నిర్మాణాలు పూర్తి చేయలేని వారికి మళ్లీ ఏప్రిల్‌లో అనుమతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.

–భాస్కర్‌రావు, ఏపీడీ, బేస్తవారపేట

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పీసీపల్లి, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని చివరిమడుగు గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు వీరపనేని చెన్నకేశవులు కుటుంబాన్ని ఒంగోలు పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలు గురువారం పరామర్శించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను మరిచిపోలేమని కొనియాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

అర్థవీడు, న్యూస్‌టుడే

?: మాగుటూరు సుగాలి తండాలో కాలువలు లేకపోవడంతో మురుగు సీసీ రోడ్డుపై పారుతోంది. దీంతో రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నాం. –శ్రీనునాయక్

✓: కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం.–నరేష్, పంచాయతీ కార్యదర్శి, మాగుటూరు

?: అర్థవీడు ఎన్టీఆర్ కాలనీలో కంపచెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. రాత్రుల్లో గృహాల్లోకి విష పురుగులు వస్తున్నాయి. –రజాక్, అర్థవీడు

✓: పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.–ఖాసింపీరా, ఎంపీడీవో

కంభం, న్యూస్‌టుడే

?: తురిమెళ్లలో మదార్‌పల్లి అడ్డరోడ్డు వద్ద ప్రధాన రహదారి గోతులమయంగా మారింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేయించాలి.–ప్రసాద్, తురిమెళ్ల

✓: రహదారికి మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం.–రాంబాబు, ఆర్అండ్‌బీ డీఈ, గిద్దలూరు

క్యాలెండర్, దైనందిని ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జేవీవీ సభ్యులు

కంభం, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానిని, దైనందినిని గురువారం పట్టణంలోని సంగా వీధిలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్, అధ్యక్షుడు వరికుంట్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎన్.రమణారెడ్డి, సభ్యులు దేవిరెడ్డి నాగేంద్రుడు, మస్తాన్, తిరుమలనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనికల్పించాలి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉపాధి కూలీలకు పనికల్పించాలని ఎంపీడీవో రంగనాయకులు, ఏపీవో గురువరకుమార్ అన్నారు. బేస్తవారపేట మండల పరిషత్తు కార్యాలయంలో టీఏలు, క్షేత్ర సహాయకులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనదారుల బకాయిలను వెంటనే చెల్లించాలని, పశువుల షెడ్లను వచ్చే నెల 20లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల టీఏలు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలూ అవసరం

కనిగిరి, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని ఎంఈవో సుబ్బారావు తెలిపారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీలోని మోడల్ స్కూల్‌లో స్పోర్ట్‌మీట్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు విద్యార్థులు అధిక సమయం సెల్‌ఫోన్‌లో గడుపుతున్నారన్నారు. అయితే సెల్ ఫోన్‌తో మంచి కంటే చెడు ఎక్కువగా ఉంటుందన్నారు. అందుకే విద్యార్థులు వీటిని పక్కన పెట్టి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఆరోగ్యం, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. అనంతరం వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, త్రోబాల్, కోకో ఖోఖోవంటి విభాగాల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో -2 యు.నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు తులసి పద్మావతి, తల్లి దండ్రుల కమిటీ ఛైర్మన్ పి.మోహన్, వ్యాయామ ఉపాధ్యాయుడు జాన్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

రేగిచెట్లపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభం

పామూరు, న్యూస్‌టుడే : పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద మండలంలోని రేగిచెట్లపల్లిలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. తెదేపా మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పొదుపు రుణాల లెక్కలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: స్వయం సహాయక పొదుపు సంఘాల రుణాలకు సంబంధించి లెక్కలను పారదర్శకంగా నిర్వహించేలా, సభ్యులందరికీ తెలియపరిచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెలుగు ఏపీఎం లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం ఈ-నారి, సీఆర్‌పీలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. పది పొదుపు సంఘాలకు ఒక ఈ-నారి, 25 సంఘాలు దాటితే ఇద్దరు సీఆర్‌పీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. జీవనోపాధులు జరిగేలా సీఆర్‌పీలు రుణాలు ఇప్పించడం తదితర వాటిపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సీసీలు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న వెలుగు అధికారులు, వీవోఏ ప్రతినిధులు

దుకాణం కాదు..తెరుచుకోని గ్రంథాలయం

కొనకనమిట్ల మండలంలోని గ్రంథాలయాలు ఉన్నా ఉపయోగం లేకుండా పోయాయి. మండల కేంద్రం కొనకనమిట్లలో తెలుగు విజ్ఞాన సమాచారం కేంద్రం గ్రంథాలయం రెండు సంవత్సరాలుగా మూతపడింది. ఇక్కడ పనిచేస్తున్న గ్రంథపాలకుడు పదవీ విరమణ చేయడంతో కొత్తగా ఎవరినీ నియమించలేదు. దీంతో 26 పంచాయతీల నుంచి వచ్చే పాఠకులకు ఉపయోగం లేకుండా పోయింది. పరీక్షలు దగ్గర పడటంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, నిరుద్యోగులకు లైబ్రరీ సేవలు సద్వినియోగం చేసుకునే వీలు లేకుండా పోయింది. ఇన్‌ఛార్జి గ్రంథ పాలకుడు ఉన్నా విధులకు రావడంలేదు. ప్రైవేట్ భవనం అద్దె మాత్రం చెల్లిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గ్రంథాలయం ఉపయోగంలోకి తెచ్చేలా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

చెత్త నిల్వలు.. సిబ్బంది నిర్లక్ష్యంతో అవస్థలు

గిద్దలూరు-నంద్యాల రహదారిలోని ఉద్యాన శాఖకు చెందిన స్థలంలో జగనన్న కాలనీ పేరుతో పేదలకు స్థలాలు ఇచ్చారు. వాటిలో ఇప్పటికే సుమారు 120కి పైగా ఇళ్లు నిర్మించారు. 100 గృహాల్లో నివాసం ఉంటున్నారు. మౌలిక వసతుల కోసం కేటాయించిన స్థలంలో నిత్యం చెత్త, ఇతర వ్యర్థాలు వేస్తున్నారు. పురపాలక సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో గాలులు వీచిన సమయంలో అవి గృహాల్లోకి వచ్చి చేరుతున్నాయి. సమస్యను పలుమార్లు పురపాలక అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా చొరవ తీసుకొని ఖాళీ స్థలంలో ఉన్న చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే:

డయాలసిస్ సెంటర్.. ప్రారంభానికి సిద్ధం

కనిగిరి కమ్యూనిటీ వైద్యశాల పై అంతస్తులో రూ. 40 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన డయాలసిస్ సెంటర్ నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం కమ్యూనిటీ వైద్యశాలలో పాత గదుల్లో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్‌లో వసతులు సరిగ్గా లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా నాలుగు షిఫ్టుల ద్వారా రోగులకు డయాలసిస్ చేస్తున్నా రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుగుతుండటంతో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి చొరవతో ఎంపీ నిధుల ద్వారా నూతన కేంద్రం నిర్మించారు. దీంతో అదనంగా రోగులకు సైతం డయాలసిస్ చేయించుకునేందుకు ఉపయోగపడుతుందని త్వరలో ప్రారంభిస్తారని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డా. వి. సుబ్బయ్య తెలిపారు.

కండక్టర్లకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

డ్రైవర్లు, కండక్టర్లు ఆరోగ్యంగా ఉండాలి

కనిగిరి, న్యూస్‌టుడే: డ్రైవర్లు, కండక్టర్లు ఆరోగ్యంగా ఉంటేనే ప్రయాణం సాగుతుందని డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.ఆరణి సుజన తెలిపారు. గురువారం కనిగిరి ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారి భద్రత అనేది వాహనాల నిర్వహణతో మాత్రమే కాకుండా డ్రైవర్ల శారీరక, మానసిక, ఆరోగ్యంతో ముడిపడి ఉంటుందన్నారు. ఆరోగ్యంగా ఉన్న డ్రైవర్ల ద్వారానే సురక్షిత ప్రయాణం జరుగుతుందన్నారు. డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ వైద్యాధికార్లు డా. ఫణికుమార్, డా. ప్రియర్షనంద రక్తపోటు, షుగర్, పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న సుమారు 60 మంది సిబ్బందికి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మధుమేహం, రక్తపోటు తదితర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. విధి నిర్వహణలో డ్రైవర్లు, కండక్టర్లు ఒత్తిడి గురికాకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజరు ఎస్కే. మౌనిక, వైద్యాధికారులు సూర్యచంద్ర, పి.భార్గవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో రంగసుబ్బారాయుడు అన్నారు. గురువారం మండలంలోని హాజీపురం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీచేసి సిబ్బందికి సూచనలిచ్చారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి పరిసరాలు అపరిశుభ్రం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మాధవరావు హెచ్చరించారు. గురువారం హెచ్ఎంపాడులో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో ఉన్న మద్యంసీసాలు తొలగించి శుభ్రం చేసి మాట్లాడారు.

విద్యార్థులకు అభ్యసన సామగ్రి పంపిణీ

పుస్తకాలతో విద్యార్థినులు

రాచర్ల, న్యూస్‌టుడే: చిన్ని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గురువారం అభ్యసన సామగ్రి అందజేశారు. సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్, ప్రిన్సిపల్ మాలకొండమ్మ చేతుల మీదుగా వాటిని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కంభం, న్యూస్‌టుడే: విద్యార్థులకు మెరుగైన బోధన చేయాలని ఎంఈవో అబ్దుల్ సత్తార్ అన్నారు. పట్టణంలోని పార్కు వీధి ప్రాథమిక పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. గ్యారెంటెడ్ ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ కార్యాచరణ ప్రణాళిక అమలును పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సి.ఎస్.పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయిలో వక్తృత్వం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు క్లస్టర్ ప్రధానోపాధ్యాయిని షేక్ ఖాదరున్నీసా బేగం పర్యవేక్షణలో జరిగాయి. వ్యాసరచన పోటీల్లో బి.పుష్ప (సి.ఎస్.పురం జడ్పీ హెచ్ఎస్), బి.శ్రవంతి (అరివేముల జడ్పీ హెచ్ఎస్), కె.పూజ(సి.ఎస్.పురం కేజీబీవీ), వక్తృత్వ పోటీల్లో ఎం.రాహేలు(సి.ఎస్.పురం జడ్పీ హెచ్ఎస్), ఇ.మల్లేశ్వరి (అరివేముల జడ్పీ హెచ్ఎస్), జి.హిమామహేశ్వరి (సి.ఎస్.పురం కేజీబీవీ) వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

రాచర్ల, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎంఈవో గిరిధరశర్మ పేర్కొన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యార్థుల స్టడీ అవర్స్‌ను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్

కంభం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలో బుధవారం రాత్రి మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్ చేశాడు. కర్ర చేతిలో పట్టుకొని ఇళ్లలోకి చొరబడబోగా.. అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై దాడికి యత్నించాడు. దీంతో ఆ ప్రాంత వాసులు భయాందోళనకు గురై పోలీసులకు ఫోన్ చేయడంతో వారు వచ్చి ధైర్యం చెప్పారు. ఎస్సై శివకృష్ణారెడ్డి.. మతిస్థిమితం లేని వ్యక్తి వివరాలు సేకరిస్తుండగా.. ఓ మహిళ ఫోన్ చేసి సదరు వ్యక్తి తన భర్త అని చెప్పింది. ఆయనది కృష్ణా జిల్లా కంకిపాడని, విజయవాడ నుంచి గోవా వెళ్లే క్రమంలో కంభంలో రైలు దిగినట్లు చెప్పింది. రాత్రి తప్పించుకొని వెళ్లిన వ్యక్తిని గురువారం గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

తారు దారి.. కష్టాలు తీరి..

• పామూరు, సీఎస్‌పురం, వెంకటాపురం వాసులకు ప్రయోజనం

న్యూస్‌టుడే, సి.ఎస్.పురం:

గ్రామాల మధ్య రాకపోకలు సజావుగా సాగేందుకు రహదారులు బాగుండాలి. లేకపోతే ప్రజలకు, వాహనదారులకు ఇక్కట్లు తప్పవు. ఇలాంటి పరిస్థితి సీఎస్ పురం తదితర ప్రాంతాల్లో ఉండగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో తారు దారులు ఏర్పడ్డాయి. ఫలితంగా రాకపోకలకు కష్టాలు తీరాయి.

ఏళ్ల తరబడి అధ్వానం

సి.ఎస్.పురంలోని డీజీపేట, పామూరు రహదారులు, పామూరులోని సి.ఎస్.పురం రహదారి నుంచి వెంకటాపురం వెళ్లే రోడ్డు, 565 జాతీయ రహదారి నుంచి నుచ్చుపొద వరకు తారు రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. నిత్యం వాహనదారులతో రద్దీగా ఉండే ఈ రహదారులు ఎక్కడికక్కడే ఛిద్రమయ్యాయి.

◗ ఏళ్లతరబడి రహదారులు అధ్వానంగా ఉన్నా గత వైకాపా ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని పట్టించుకోలేదు. ప్రభుత్వం ఇటీవల ఈ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో రోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టారు.

167బి బైపాస్‌నుంచి రెండు వరుసలు

పామూరులోని అనుమునికొండకు సమీపంలో ఉన్న మైదుకూరు-సింగరాయకొండ 167బి జాతీయ రహదారి బైపాస్ నుంచి పామూరులోని సి.ఎస్.పురం రోడ్డువరకు రెండు వరుసల తారు రహదారిని కొత్తగా నిర్మించారు.

◗ సి.ఎస్.పురంలోని పామూరు రహదారిలో సిమెంట్ రహదారి, ఇరువైపులా డ్రైనేజీ కాలువల నిర్మాణం, తారు రహదారి నిర్మాణం ఎన్‌హెచ్ అధికారులు గుత్తేదారుతో చేపట్టి పూర్తిచేయించారు.

అనుములకొండ బైపాస్ వద్ద నూతనంగా నిర్మించిన తారు రహదారి

రూ.కోట్ల నిధుల మంజూరు

◗ 167బి జాతీయ రహదారి అనుములకొండ బైపాస్ నుంచి నుచ్చుపొద బైపాస్ వరకు 6.8 కిలోమీటర్లు మేర తారు, సీసీ రహదారుల నిర్మాణం, పోలీస్ స్టేషన్ ముందు మురుగు కాలువల నిర్మాణానికి రూ. 4.73 కోట్లు నిధులు, సి.ఎస్.పురంలో 3.4 కిలోమీటర్లు తారు, సీసీ రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి 1.2 కోట్లు కేటాయించారు. వీటితో రహదారుల, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు గుత్తేదార్లుతో నాణ్యతగా చేయించినట్లు ఎన్‌హెచ్ ఏఈఈ ఎన్.సుమన్ తెలిపారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేయించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd.. Ongole - 11 Branch. Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant **Uppuluri Sudhakar Reddy, S/o. Kota Reddy.** D.No. 10-90, Pandillapalle Village. Besthavaripeta Mandal, Prakasam District. Andhra Pradesh submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents.I have submitted my legal opinion as follows for the property as security by way of Registered mortgage. As such if anyone have any claims, charges. mortgages, sale agreements, court attachments, court disputes. etc., shall be informed to the below address within 5 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE OF IMMOVABLE PROPERTIES

Prakasam District, Markapuram Registration District, Cumbum Sub-Registration, Besthavaripeta Mandal, Besthavaripeta- Grama Panchayat and Village in Sy.No. 14 out of an extent of Ac.1.28 cents, within boundaries East to West 20.75 fts.. North to South 51 fts. covering an extent of 117.58 Sq.yds or 98.76 Sq.mtrs of site bounded by:- **North :** 20 ft. wide Road **South :** 20 ft. wide Road, Near Door No.9/165 **East :** Property of 1/3rd share sold to Karnati Mohan Reddy **West :** Plot No. 16

Sd/- M.S.S.PRASAD
Advocate & Legal Advisor,AP/3706/2023,Ongole

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd.. Ongole-II, Branch, Prakasam District issue the followine notice to the general Public.

My client intends to grant loan to the applicant **Palepu Ratna Kumari, W/o Srinivasarao.** Gadiparthivaripalem Village. Chimakurthy Mandal. Prakasam District. Andhra Pradesh submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered moreteage. As such if an one have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes. etc.. shall be informed to the below address within 5 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE OF IMMOVABLE PROPERTIES

Item No.: 1 :- Prakasam District, Chimakurthi Sub Registration, Chimakurthi Mandal, Gadiparthivaripalem Grama Panchayat, Ilapavuluru Village area in Sy.No. 360/11 an extent of Ac.0.21 cents and Sy.No. 361/18 an extent of Ac. 0.16 cents. Total extent of Ac. 0.37 cents Bounded on :-
East : Land of Thata Subba Rao
South : Land of Thata Subba Rao
West : Road
North : Land of Kallepalli Ramadevi
Item No. 2 :- Prakasam District, Chimakurthi Sub Registration, Chimakurthi Mandal, Ilapavuluru Village Panchayat Area, Gadiparthivaripalem Village, Ilapavuluru Village Sy.No. 390/10 an extent of Ac.0.37 cents, Patta No. 1476 Bounded on :-
East : Road
South : Land of Gangineni Krishnaiah
West : Land of Gali Rama Rao
North : Land sold to Gali Rama Rao

Sd/- M.S.S.PRASAD
Advocate & Legal Advisor, AP/3706/2023



(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం • యర్రగొండపాలెం

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

పెద్దారవీడు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యమని తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని తంగిరాలపల్లిలో గోకులం షెడ్, రెండు నీళ్ల ట్యాంకులు, నూతనంగా ఏర్పాటు చేసిన బోరును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీను, కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గోకులం షెడ్‌ను ప్రారంభిస్తున్న ఎరిక్షన్ బాబు

స్త్రీశక్తి పథకం విజయవంతానికి కొత్త బస్సులు అవసరం

మార్కాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకం మరింత విజయవంతం కావాలంటే కొత్త బస్సులు కొనుగోలు చేయాలని రాష్ట్ర ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.దామోదరరావు, జి.వి.నరసయ్యలు అన్నారు. గురువారం మార్కాపురంలో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ మార్కాపురం జిల్లా మొదటి మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ తనిఖీ అధికారులు రాస్తున్న కేసులపై వాస్తవ పరిస్థితులను గమనించకుండా డిపో మేనేజర్లు చేస్తున్న విధానాలను మానుకోవాలని హితవుపలికారు. ఈ సమావేశంలో జోనల్ సంయుక్త కార్యదర్శి ఎస్.వి.ఎస్.శాస్త్రి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు, ఉపాధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, నాయకులు నారాయణరావు, రమేష్, దాసరి బాబు, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దామోదరరావు

'ఉజ్వల'తో మహిళలకు వంట కష్టాలు దూరం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పేద మహిళల వంట కష్టాలను తొలగించేందుకే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ప్రవేశపెట్టిందని భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి తంగిరాల అశోక్ రెడ్డి అన్నారు. గురువారం వై.పాలెం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో ఉజ్వల యోజన పథకం కింద లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సిలిండర్లు ప్రజా జీవితంలో చాలా మార్పులు తీసుకొచ్చాయన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడు రామేశ్వర్‌రెడ్డి, జిల్లా కిసాన్‌మోర్చా నాయకుడు పోసాని శ్రీరాములు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్న భాజపా ఇన్‌ఛార్జి అశోక్‌రెడ్డి

గృహ నిర్మాణ సంఘాన్ని బలోపేతం చేయండి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలో ఉన్న మార్కాపురం పబ్లిక్ సర్వెంట్స్ సహకార గృహ నిర్మాణ సంఘాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్యేక అధికారి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రమాదేవి అన్నారు. మార్కాపురం నెహ్రూబజారులోని మార్కాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కాపురం పట్టణ శివారులోని సుందరయ్యకాలనీకి సమీపంలో 1982లో సహకార గృహ నిర్మాణ సంఘం ద్వారా ప్రభుత్వం ఉద్యోగులకు భూమిని కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్పు చేసి విక్రయం చేసిందన్నారు. సంఘంలోని ప్లాట్ ఉన్న వారు అందరూ సంప్రదించాలని ఆమె కోరారు.

సభ్యులతో మాట్లాడుతున్న జూనియర్ ఇన్‌స్పెక్టర్ రమాదేవి

మరమ్మతులు మరిచారు.. ముళ్లకంప పెంచారు

☛ పెద్దచెరువు కట్టకు పొంచి ఉన్న ముప్పు

న్యూస్‌టుడే పొదిలి:

పొదిలి పెద్దచెరువుకట్టకు ఏళ్లుగా మరమ్మతులు చేయకపోవడంతో కట్టపైనే కాదు, గర్భంలోనూ విపరీతంగా చిల్లచెట్లు పెరిగాయి. చెట్లు పెద్దవైతే కట్టకు నెర్రెలు పడి బలహీనపడే ప్రమాదం ఉంది.

బలహీనపడే పరిస్థితి

సుమారు రెండు కిలోమీటర్ల పొడవైన కట్ట బాగోగుల గురించి ఏళ్లుగా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో దట్టంగా చిల్లచెట్లు పెరగడంతో కట్టబలహీనపడే పరిస్థితి నెలకొంది. పలుచోట్ల కట్ట కుంగిపోయింది. పూర్తిస్థాయిలో నీరు చేరితే కట్ట నిలువరించే పరిస్థితి కనిపించడం లేదు. తూములు, పంట కాలువలు, తూము షట్టర్లు చెడిపోయాయి, కాలువలు ఆనవాళ్లుగా మిగిలాయి.

● ఆయా చెరువుల కింద వందలాది ఎకరాల్లో సాగయ్యే మాగాణి భూములు నేడు బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. అక్కడక్కడ బోర్లపై ఆధారపడి పంటలు వేయాల్సిన పరిస్థితి నెలకొంది.

మొత్తం విస్తీర్ణం 700 ఎకరాలు

పొదిలి పెద్దచెరువు విస్తీర్ణం 700 ఎకరాలు. చిన్నచెరువు విస్తీర్ణం 101 ఎకరాలు. ప్రస్తుతం చెరువులకు నీరు చేరే ప్రధాన వాగు కాలువలు, చెరువులో నుంచి నీరు పొలాలకు వెళ్లే తూములను సరిచేయాల్సి ఉంది. సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోక పోవడంతో పొలాలకు సకాలంలో నీరు చేరే పరిస్థితి లేక దీనిపై ఆధారపడిన రైతులు ఇక్కట్లు పడుతున్నారు. పలుచోట్ల కట్టలు దెబ్బతిని నెర్రెలిచ్చాయి. వాగుల్లో భారీగా గ్రావెల్ తీయడం వల్ల పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రెండు నెలల క్రితం పడిన వర్షాలకు రెండు చెరువులకు ఓ మోస్తరు నీరు చేరింది. ఎక్కువ కాలం నిల్వ చేసుకోగలిగితే రైతులకు సాగు నీటికి ఇబ్బంది ఉండదు.

● వచ్చేది వేసవి. మరమ్మతులకు అనువైన సమయం. అధికారులు స్పందించి చెరువుకట్టపై పెరిగిన జంగిల్‌ను తొలగించి మరమ్మతులపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

కట్టపై ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లు

పొదిలి డిపో.. రూ.21 లక్షల ఆదాయం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ఆర్టీసి డిపోనకు సంక్రాంతి సందర్భంగా బాగా కలిసి వచ్చింది. మొత్తంగా రూ.21 లక్షల ఆదాయం వచ్చింది. ఈనెల 19న ఒక్కరోజే 80 బస్సులు 37 వేల కిలోమీటర్లు తిరిగినట్లు డీఎం శంకరరావు తెలిపారు. సంక్రాంతికి పండుగకు వచ్చిన ప్రయాణికులు తిరుగు ప్రయాణానికి పోటెత్తడంతో ఆరోజు రద్దీ ఎక్కువగా ఉందన్నారు. ప్రయాణికుల అవసరాలను గుర్తించి పొదిలి నుంచి హైదరాబాదు, విజయవాడ, ఒంగోలు, బెంగుళూరు తదితర ప్రాంతాలకు అదనపు సర్వీసులు తిప్పామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కాంపౌండ్ వాల్ వద్ద పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. చుట్టపక్కల ప్రాంతాల వారు అక్కడ చెత్త వేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని వెంటనే చెత్తను తొలగించాలి.
– ఐ.రాంబాబు, పట్టణవాసి

✓: సమస్య మా దృష్టికి రాలేదు. వెంటనే సిబ్బంది అక్కడకు పంపించి చెత్త తీయించి సమస్యను పరిష్కరిస్తాం.
– డీవీఎస్.నారాయణరావు, మున్సిపల్ కమిషనర్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే:

?: అయినముక్కలలోని కొండారెడ్డి కాలనీ నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారి గుంతలతో అధ్వానంగా తయారైంది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వెంటనే చర్యలు తీసుకోగలరు.
– వెంకటరెడ్డి, అయినముక్కల

✓: తారు రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం.
– ప్రసూనదేవి, ఎంపీడీవో, దోర్నాల.

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని పడమటి బజారులో కొన్ని చోట్ల వీధిదీపాలు పనిచేయడంలేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే చర్యలు తీసుకోండి. – నారాయణరెడ్డి, స్థానికుడు

✓: మరమ్మతులు చేయించి అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేస్తాం.
రామసుబ్బయ్య, స్థానికుడు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే:

?: మండలంలోని బోడపాడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చుట్టుపక్కల ప్రాంతంలో మురుగు నీరు నిలిచి దుర్గంధం వ్యాపిస్తోంది. పాఠశాలలో చదువుకునే పిల్లలు, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు నిలవకుండా చర్యలు చేపట్టాలి.
– తిరుపాలు, గ్రామస్థుడు

✓: పాఠశాల ప్రదేశంలో వరదనీరు వెళ్లే దారి లేక ఆ ప్రాంతంలో నీరు నిలబడుతున్నాయి. వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపడతాం.
– విజయలక్ష్మి, ఇన్‌ఛార్జి పీడీవో, బోడపాడు సచివాలయం.

మాట్లాడుతున్న ఎంపీడీవో బాలచెన్నయ్య

ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలకు తగ్గట్టు సేవలందించేందుకు సిబ్బంది పనితీరు కనబరచాలని ఎంపీడీవో బాలచెన్నయ్య అన్నారు. మండలంలోని వివిధ శాఖల సచివాలయ సిబ్బంది విధులపై గురువారం మార్కాపురం మండల పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ సర్వీసులను ప్రజలకు అందుబాటులో ఉంచి గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. నూతన జిల్లాలో జరిగే మొట్టమొదటి గణతంత్ర దినోత్సవంలో ప్రత్యేక శ్రద్ధతో పాలుపంచుకోవాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు గరీబ్‌కాజా, స్వర్ణలత, మండలంలోని పీడీవోలు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాముఖ్యంపై విద్యార్థులకు పోటీలు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యంపై విద్యార్థులకు గురువారం పోటీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ సీహెచ్ అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ ఎన్.మల్లికార్జునరావు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యం గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నాంజలి, వీఆర్వో ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పోటీలు నిర్వహిస్తున్న డీటీ మల్లికార్జునరావు

చెరువు నీటి వృథా అరికట్టాలి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బోడపాడు చెరువులోని నీరు కొందరి స్వార్థ ప్రయోజనం కోసం బయటకు వృథాగా వదులుతున్నారని, నీటి వృథాను ఆపాలని ఏపీ రైతుసంఘం నాయకుడు డి.సోమయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ వినోద్‌ను వివరణ కోరగా బోడపాడు చెరువు నిండి దానికి ఉన్న అలుగులోనుండే నీరు బయటకు పారుతోందని అన్నారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని బీ కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు.

ఏడాదిగా గుంత.. పూడ్చివేయక చింత

మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామ శివారులో జాతీయ రహదారి 565కు పక్కన ఏడాది నుంచి మురుగు నీటి గుంత అలానే ఉండిపోయినా నేటికీ పట్టించుకున్న వారు లేరు. దరిమడుగు గ్రామ ఎస్సీ పాలెంలోని మురుగు కాలువల్లోని నీరంతా వచ్చి దరిమడుగు గ్రామానికి వెళ్లే దారిలో ఉండిపోతోంది. దీంతో మురుగు నీటి గుంతకు సమీపంలో అద్దెకు నివాసం ఉంటున్న ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, స్థానికులు ఏడాది నుంచి పగలు, రాత్రి తేడా లేకుండా దుర్వాసనతో పాటు దోమలతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. **మార్కాపురం, న్యూస్‌టుడే:**

కంకర తేలి..ఇబ్బందులు మిగిలి..

కర్నూలు-గుంటూరు రహదారి నుంచి అసానాబాద్ వెళ్లే రహదారి కంకర రాళ్లు పైకి తేలడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. తెదేపా హయాంలో నాబార్డ్ నిధులతో రహదారి నిర్మాణం చేపట్టారు. వైకాపా అధికారంలోకి రాగానే ఆ పనులను విస్మరించింది. దీంతో నిధులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. రహదారిపై వేసిన కంకర రాళ్లు బయటపడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం దానిపై దృష్టి సారించి తారు రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. **పెద్దదోర్నాల, న్యూస్‌టుడే:**

పైపులైను పగిలి తాగునీరు వృథా

పొదిలి రథం రోడ్డులో తాగునీటి పైపులైను దెబ్బతింది. ఉదయం నీరు వదిలినప్పుడు ఆ ప్రాంతమంత బురదమయంగా మారింది. సుమారు వారం రోజులుగా నీళ్లువదిలినప్పుడే ఇదే పరిస్థితి ఉందని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. ఎన్ఏపీ సంపు నుంచి కొత్తూరు ఓవర్ హెడ్ ట్యాంకులకు నీరు ఎక్కించే ప్రధాన పైపులైను కావడంతో ఎప్పుడూ పంపింగ్ జరుగుతుంటుంది. పట్టణంలోని పైపులైను పురాతమైనది కావడంతో తరచూ దెబ్బతిని నీరు వృథా అవుతోంది. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. **పొదిలి, న్యూస్‌టుడే:**

గిరిజనులకు సరకులు, దుప్పట్ల పంపిణీ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని నల్లమల అటవీ ప్రాంతం చెన్నుపల్లె గిరిజన గూడెంలో గురువారం కుడుముల చినఅంకన్నకు చెందిన పూరి గుడిసె వంట చేస్తుండగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న సార్డ్స్ సంస్థ డైరెక్టర్ సునీల్, స్థానిక తహసీల్దార్ మంజునాథ్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవోలు ఆంజనేయులు, మల్లునాయక్‌లు తమసొంత డబ్బులతో వారికి తక్షణ సహాయంగా నిత్యవసరాలు, దుస్తులు, దుప్పట్లు, గుడిసెలపై కప్పేందుకు పట్టాలు అందజేయగా సార్డ్స్ సిబ్బంది వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎం.ఎం.బాబు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని కొనసాగించండి

పెద్దారవీడు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య గురువారం మండల కేంద్రం పెద్దారవీడులో నిరసన వ్యక్తం చేశారు. నూతన చట్టాన్ని తెచ్చి కూలీలకు అన్యాయం చేస్తున్నారని పాత విధానాన్ని కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో వెన్నా కాశిరెడ్డి, సుబ్బయ్య, అల్లు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

కటకానిపల్లెలో ఈ-పంట నమోదు చేయిస్తున్న ఏవో జవహర్‌లాల్‌నాయక్

ఈ-పంట నమోదు తప్పనిసరి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: రబీలో సాగు చేసిన పంటలపై ఫిబ్రవరి 20 లోపు ఈ-పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్‌నాయక్ రైతులకు సూచించారు. కటకానిపల్లె పంట పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూమి ఉన్న ప్రతి ఒక్కరు రైతు యాప్‌ను డౌన్ లోడు చేసుకోవాలన్నారు. దాని ద్వారా పంటను ఆశించే చీడపురుగుల నివారణ, మార్కెట్‌లో పంట ధరల గురించి తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వీఏఏ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

మార్కాపురం: పామూరు మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో ఆటో డ్రైవర్ అయిన రజక సామాజిక వర్గానికి చెందిన మహర్షిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కనిగిరి బాల వెంకట రమణ, మార్కాపురం రజక సంఘం అధ్యక్షుడు తుంబేటి సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. గురువారం మార్కాపురం రజక సంఘం ఆధ్వర్యంలో పీసీపల్లె మండలంలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మహర్షిని స్తంభానికి కట్టేసి కొట్టిన దానికి నిరసనగా జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఆయా కార్యాలయాల్లో డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పగడాల నారాయణ, చెరుకుపల్లి శివయ్య, పేరూరి వెంకటేశ్వర్లు, పోలిశెట్టి తిరుపతయ్య, సురభి లక్ష్మయ్య పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రజక సంఘం నాయకులు, రజకులు

ఏపీ ఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లాకు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏపీ ఎన్జీవో తరుపున నేతలు గురువారం మొదటిసారి అందరూ వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్‌ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాలూకా యూనిట్ అధ్యక్షుడు, ఏజేసీ ఛైర్మన్ బి.వి.ఎస్.శాస్త్రి, కార్యదర్శి జె.రవికిరణ్, నాయకులు అంజయ్య, రామచంద్రారెడ్డి, శ్రీనివాసరావు, బాల విజయకుమారి, సరస్వతి, సత్యవతి, సుజాత, ఉద్యోగులు పాల్గొన్నారు.

కుక్కల దాడులు.. ప్రజలు బెంబేలు

న్యూస్‌టుడే, త్రిపురాంతకం:

మార్కాపురం, వై.పాలెం., త్రిపురాంతకం తదితర ప్రాంతాల్లో కుక్కల దాడులతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మార్కాపురం, వై.పాలెం, పొదిలి వంటి పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామాల్లోనూ వీటి కారణంగా ప్రజలకు కంటిమీద కునుకు కరవవుతోంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా ఒక్క త్రిపురాంతకం మండలంలో ఇటీవల జరిగిన సంఘటనలనే ఉదాహరణగా తీసుకోవచ్చు.

పగలూ, రాత్రీ తేడా లేదు..

త్రిపురాంతకం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పగలూ, రాత్రీ తేడా లేకుండా పెద్ద సంఖ్యలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లాలన్న, ఒంటరిగా వెళ్లాలన్న ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మరీ రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాల వెంట కుక్కలు పడుతున్నాయి. ఇలాంటి సమయంలో హడలిపోయి పలువురు కిందపడి గాయాల పాలైన సంఘటనలున్నాయి.

ఒంటరిగా వెళ్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని..

గొల్లపల్లి, దూపాడు గ్రామాల్లో రోడ్ల వెంట తిరుగుతున్న శునకాలు, కోతులు ఒంటరిగా వెళుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని పగటి పూటే దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. కుక్కలు, కోతుల దాడుల్లో దూపాడు, గొల్లపల్లి రెండు గ్రామాల్లోనే ఒక నెల లోపు 20 మందికి పైగా గాయపడ్డారు. అందులో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా వారికి మెరుగైన వైద్యం కోసం యర్రగొండపాలెం తరలించి చికిత్స అందించారు. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా అధికారులు మొక్కుబడి చర్యలతో సరిపెడుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

దూపాడులో రోడ్ల వెంట తిరుగుతూ..

అధికారులు చర్యలు తీసుకోవాలి...

గ్రామాల్లో ఒంటరిగా వెళుతున్న వారినే లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. దీంతో ఇంటి నుంచి బయటకు వచ్చి ఒంటరిగా తిరగలేక పోతున్నాం. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని కుక్కల దాడుల నుంచి ప్రజలను రక్షించాలి.
– డేవిడ్, గొల్లపల్లి, త్రిపురాంతకం.

(c) eenadu

రాఘవ మఠం జనసంద్రం

మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి మఠంలో సుజయీంద్ర తీర్థుల ఆరాధన ఉత్సవాలను గురువారం నిర్వహించారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు హారతినిచ్చి రథోత్సవం ప్రారంభించారు. - న్యూస్‌టుడే, మంత్రాలయం గ్రామీణం

ఆళ్లగడ్డలో ఉద్యోగ మేళా నేడు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్ జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం ఆళ్లగడ్డలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నారు. శ్రీరామాకల్యాణ మండపంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పర్యవేక్షణలో జరిగే ఈ ఉద్యోగ మేళాలో ప్రముఖ సంస్థలు టాటా ఎలక్ట్రానిక్స్, స్కైలైన్ వర్క్స్ ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. పదోతరగతి, ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన వారు కూడా శుక్రవారం జరిగే మౌఖిక పరీక్షలకు హాజరు కావచ్చని నిర్వాహకులు తెలిపారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని డా. బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఏపీఎస్ఆర్ఈ జిల్లా సమన్వయకర్త డా. ఐ.శ్రీదేవి తెలిపారు. ఆసక్తి గల వారు ఫిబ్రవరి 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదో తరగతి ప్రవేశాలకు 11 ఏళ్లలోపు వారు, ఇంటర్ ప్రవేశాలకు 17 ఏళ్లలోపు వయసు ఉన్న వారు అర్హులన్నారు. ఇతర వివరాల కోసం 9441192673, 9014372809 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

జాతీయ మృత్యు మార్గం

☛ ఎన్‌హెచ్-40 లోపాలమయం ☛ బ్లాక్‌స్పాట్ల వద్ద కానరాని చర్యలు

శిరివెళ్ల మెట్ట సమీపంలో హైవేపై బుధవారం అర్ధరాత్రిదాటాక బస్సు, కంటెయినర్ ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన ప్రమాద స్థలం ఇదే..

కర్నూలు-కడప జాతీయ రహదారి(40) మార్గం రక్తమోడుతోంది.. నిత్యం 11 వేల వాహనాలు వెళ్తుంటాయి.. వందల సంఖ్యలో ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ దారిలో నెలకొన్న లోపాలు సరిదిద్దకపోవడంతో ప్రమాదాల వేగం పెరుగుతోంది. ప్రమాదాల నివారణకు ప్రతినెలా సమావేశాలు నిర్వహించుకుని కొన్ని తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నారుగానీ శాశ్వత పరిష్కారాలు చూపించకపోవడంతో పలువురి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.

– న్యూస్‌టుడే, ఈనాడు, కర్నూలు, ఆళ్లగడ్డ, శిరివెళ్ల, నంద్యాల నేరవిభాగం

మృత్యుకూడలి

నంద్యాల నుంచి ఆళ్లగడ్డ వైపు వెళ్లే మార్గంలో పలుచోట్ల సర్వీసు రహదారులు ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన ఉన్నా కార్యరూపం దాల్చలేదు. ఎర్రగుంట్ల సబ్‌స్టేషన్ దగ్గర ఎస్సీ కాలనీ రోడ్డు నేరుగా జాతీయ రహదారికి కలుస్తోంది. సర్వీసు రహదారి లేకపోవడం.. అక్కడే మలుపు ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో అక్కడ జరిగిన ఒక ప్రమాదంలో ఏకంగా ఐదుగురు మృత్యువాతపడ్డారు.

సూచికలకు మసక

■ వెంకటాపురం దగ్గర జాతీయరహదారి నుంచి పూలతోట కొట్టాల గ్రామం వైపు వెళ్లేవారు విభాగిని దాటుతున్నారు. ఇక్కడ విద్యుత్తుదీపాలు, సోలార్ బ్లింకర్లు లేవు.

■ ఎర్రగుంట్ల ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల దగ్గర నిత్యం విద్యార్థులు రహదారిని దాటుతుంటారు. ఇక్కడ ట్రాఫిక్ సిబ్బందిని అందుబాటులో ఉంచడం లేదు.

■ ఎర్రగుంట్ల ఉషోదయ స్కూల్‌కు సమీపంలో రహదారిని పలువురు దాటుతున్నారు. ఇక్కడే పెట్రోల్‌బంక్ ఉండడంతో పలువురు పెట్రోలు కోసం అపసవ్య దిశలో వస్తున్నారు.

ఏడాది	ప్రమాదాలు
2024	70
2025	106

దారితప్పిన పనులు

■ ఎన్‌హెచ్-40పై కర్నూలు జిల్లా పరిధిలో రెండు, నంద్యాల జిల్లా పరిధిలో ఏకంగా 15 బ్లాక్ స్పాట్లు ఉన్నాయి. వాటి దగ్గర లోపాలను గుర్తించినా హైవే అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు.

■ చాబోలు శివారులో వాహనాల వేగాన్ని గంటకు 40 కి.మీ.లకు పరిమితమయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఇప్పటికీ అమలుకావడం లేదు. ఎర్రగుంట్ల దగ్గర స్పీడ్ డిస్‌ప్లే బోర్డులు మూడు నెలలుగా పనిచేయడం లేదు.

■ ఆళ్లగడ్డ ఏపీ గోదాములు దగ్గర, ఆళ్లగడ్డ పట్టణానికి ముందు అహోబిలం వెళ్లే మార్గం దగ్గర, టిడ్కో గృహాల దగ్గర అత్యంత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ విద్యుత్తు దీపాలు, రేడియం స్టిక్కర్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఇప్పటికీ పనులు పూర్తికాలేదు.

అలుముకున్న అంధకారం

■ నంద్యాల-ఆళ్లగడ్డ మార్గంలో పలు గ్రామాల పరిధిలో రహదారి దాటే ప్రాంతంలో విద్యుత్తు దీపాలు ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన అటకెక్కింది.

■ చాగలమర్రి కూలూరు కూడలి, మద్దూరుమెట్ట, పెద్దబోధనం మెట్ట దగ్గర విద్యుత్తుదీపాలు, పవర్ బ్లింకర్లు, సూచిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్‌లు తగిన సంఖ్యలో లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఉత్కంఠ రేపుతున్న నామినేషన్ ప్రక్రియ

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: నంద్యాలలోని విజయ డెయిరీలో ఖాళీ అయిన 3 డైరెక్టర్ల స్థానాలకు శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ జరగనుంది. ఈ నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. గత కొన్ని రోజులుగా డెయిరీలో నెలకొన్న వివాదాల నేపథ్యంలో ఈ ప్రక్రియ సక్రమంగా సాగుతుందా? లేదా? అని చర్చించుకుంటున్నారు. కొద్ది కాలంగా ఛైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి మధ్య వివాదం నెలకొనడంతో ఎప్పుడు ఎలాంటి ఘటనలు చోటు చేసుకుంటాయోనని ఆందోళన వ్యక్తమవుతోంది. ముగ్గురు డైరెక్టర్ల పదవీ కాలం జనవరి 31వ తేదీతో ముగియనుంది. ఈ స్థానాల ఎన్నికకు ఈనెల 19వ తేదీన నోటిఫికేషన్ విడుదలైంది.

ఛైర్మన్ ఎన్నికలో ఈ ముగ్గురే కీలకం!

కొత్తగా ఎన్నికయ్యే డైరెక్టర్లే ఛైర్మన్ ఎన్నికలో కీలక పాత్ర పోషించనున్నట్లు చర్చ సాగుతోంది. డెయిరీలో కీలకంగా వ్యవహరిస్తున్న ముగ్గురు డైరెక్టర్ల పదవులు ముగియనుండటంతో దీన్ని రెండు వర్గాలు సవాల్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన వ్యక్తులు లేకపోతే ఛైర్మన్ ఎంపికలో ప్రభావం పడనుండటంతో ఈ ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఈ నెలాఖరుతో ముగ్గురి పదవులు ముగియనున్నా.. వారి పేర్లను అధికారులు బయటకు చెప్పకుండా దాటవేస్తుండటంతో వారెవరన్నది ఆసక్తికరంగా మారింది.

పాదయాత్రకు 8 రోజులే అనుమతి

☛ ఫిబ్రవరి 8 నుంచి ప్రారంభం

☛ పులుల గణన నేపథ్యంలో జాగ్రత్తలు

విఘ్నేష్ అపోవ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి.. ఉగాది పర్వదినాల్లో భక్తులు శ్రీశైలానికి నల్లమల అటవీ మార్గంలో పాదయాత్రగా వెళ్తుంటారు.. వేల మంది వస్తుంటారు.. ప్రస్తుతం పులుల గణన జరుగుతోంది.. ఈ నేపథ్యంలో పకడ్బందీ జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆత్మకూరు డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అపోవ తెలిపారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో పలు అంశాలు వెల్లడించారు. మహాశివరాత్రికి ఫిబ్రవరి 8 నుంచి 15వ తేదీ వరకు వెంకటాపురం నుంచి హాఠకేశ్వరం మీదుగా పాదయాత్రగా వెళ్లడానికి అవకాశం కల్పిస్తామన్నారు. వన్యప్రాణులకు ఇబ్బంది కలగకుండా.. అటవీ పరిరక్షణకు భక్తులు సహకరించాలని.. చట్టాలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

40 కి.మీ మార్గం సుగమం

వెంకటాపురం నుంచి హాఠకేశ్వరం వరకు 40 కి.మీ. మేర 'మార్గం' సుగమం చేశాం. దారిలో మధ్యలో అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేసే వారితో సమావేశం నిర్వహించి సూచనలిచ్చాం.. నాగలూటి, పెచ్చెర్వు, భీముని కొలను, హాఠకేశ్వరం వద్ద అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. మంచినీటి ఏర్పాట్లపై శ్రీశైలం దేవస్థానం ఈవోతో మాట్లాడాం. మార్గమధ్యలో చెంచులు చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులిస్తాం. ఇందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చెంచు గూడేల్లో సమావేశాలు నిర్వహించి సూచనలిచ్చాం.

వీటికి అనుమతి ఇవ్వం

అడవిలోకి ప్లాస్టిక్ వస్తువులు, సిగరెట్, పాన్, గుట్కా, మద్యపానం వంటికి తీసుకెళ్లడం పూర్తిగా నిషేధం. అడవికి నిప్పు పెట్టడం, చెత్తను తగలబెట్టడం చట్టరీత్యా నేరం. నిప్పు అంటుకోకుండా ఫైర్ ట్రాక్‌లు ఏర్పాటు చేయించాం. చెక్‌పోస్టుల్లో తనిఖీ చేసిన తర్వాతే భక్తులను అడవిలోకి పంపిస్తాం. భక్తులు గాజు, స్టీలు సీసాల్లోనే నీటిని తీసుకెళ్లాలి.

ప్రమాదస్థలిని పరిశీలిస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్

ప్రమాదంపై మంత్రుల ఆరా

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే అఖిలప్రియలు తెలిపారు. శిరివెళ్లమెట్ట వద్ద బుధవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఘటనాస్థలిని మంత్రి, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ప్రమాద ఘటనకు దారి తీసిన అంశాలను పోలీసులు, రవాణాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతులకు నివాళి అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థికసాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

● శిరివెళ్ల మెట్ట వద్ద జరిగిన ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం బాధాకరమని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఫోన్‌లో వైద్యులను ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

అర్ధరాత్రి ఆర్తనాదాలు

▶▶ ఎన్‌హెచ్ 40పై బస్సు, కంటెయినర్ ఢీ

▶▶ కాలిబూడిదైన రెండు వాహనాలు

మంటల్లో కాలిపోతున్న బస్సు, కంటెయినర్

నంద్యాల నేరవిభాగం, శిరివెళ్ల, న్యూస్‌టుడే: కర్నూలు-కడప జాతీయ రహదారి(40)పై బుధవారం రాత్రి ప్రమాదం జరిగింది. నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు ఏఆర్ బీసీవీఆర్ ట్రావెల్స్ బస్సు వెళ్తోంది. శిరువెళ్లకు రాగానే పెద్ద శబ్దం రావడంతో అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏమైందో తెలుసుకునే లోగా డివైడర్ దాటి పక్కన వైపు వెళ్లే దారిలో ఉన్న కంటెయినర్‌ను ఢీకొట్టింది. దీంతో పొగ అలుముకుంది. వెంటనే కింద ఉన్న వాళ్లు బస్సు అద్దాలను పగలగొట్టారు. ఏమి చేయాలో తెలియక కిటికీ అద్దాల నుంచి బయటకు దూకి ప్రయాణికులు ప్రాణాలను రక్షించుకున్నారు. అర్ధరాత్రి ప్రయాణికుల ఆర్తనాదాలతో హైవే మార్మోగింది. ఈ ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందారు.

స్పందించిన 108 సిబ్బంది, స్థానికులు

సంఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకొన్న స్థానికులు బస్సు అద్దాలు పగలగొట్టడంతో పాటు ప్రయాణికులను బయటకు తీశారు. 108కు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది మూడు వాహనాల్లో 12 మంది క్షతగాత్రులను నంద్యాల సర్వజన ఆసుపత్రికి చేర్చారు. అందులో వినిత, హరీష్, శ్రీనివాసరెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. మిగిలిన వారికి స్వల్పగాయాలు కావడంతో ఏఆర్ బీసీవీఆర్ ట్రావెల్స్ వారే ఆసుపత్రి వద్దకు ప్రైవేట్ వాహనాలు పంపించారు. కొందరిని నెల్లూరుకు, మరికొందరిని హైదరాబాద్‌కు తరలించారు.

అద్దాలు పగలగొట్టడంతో

- వైభవ్, నెల్లూరు పాలెం, ప్రయాణికుడు

నలుగురం కలిసి శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని నెల్లూరు పాలెం నుంచి హైదరాబాద్‌కు టికెట్ బుక్ చేశాం. బుధవారం రాత్రి 9.45 నిమిషాలకు బస్సు ఎక్కాం. 1.05 నిమిషాలకు పెద్ద శబ్దం వచ్చింది. అప్పటికే బస్సు డివైడర్ దాటి ఎదురుగా ఉన్న కంటెయినర్‌ను ఢీకొట్టింది. దీంతో పొగలు వ్యాపించాయి. ఎవరో బయటి నుంచి అత్యవసర అద్దం పగలగొట్టారు. దీంతో అందరం బస్సు నుంచి కిందికి దూకాం. మాతో పాటు ఉన్న కొంత మందిని బయటకు తీశాం.

చివరిగా వచ్చింది మా అక్కే

- చంద్రమౌళి, ఆత్మకూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మా అక్క మంజువాణి, యూఎస్ నుంచి నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు వచ్చారు. తిరిగి అక్క తన కూతురుతో కలిసి ట్రావెల్ బస్సులో ఎక్కాం. అందరూ గాఢనిద్రలో ఉన్నాం. శబ్దం రావడంతో లేచి చూడగానే అందరూ కిటికీ అద్దాలు పగలగొట్టుకొని బయటకు దూకుతున్నారు. నేనూ దూకడంతో గాజు పెంకులు గుచ్చుకున్నాయి. మా అక్క కన్పించకపోవంతో గట్టిగా అరిచాం. తోటి ప్రయాణికులు, స్థానికుల సాయంతో మా అక్క బయట పడింది.

ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు

- సునీల్ షొరాణ్, ఎస్పీ, నంద్యాల

బస్సులో ప్రయాణిస్తున్న 36 మంది సురక్షితంగా బయటకు వచ్చారు. ఇందుకు స్థానికులు, 108 సిబ్బంది సహాయం అందించారు. అందులో నలుగురికి గాయాలయ్యాయి. వారికి ప్రాణహాని లేదని వైద్యులు తెలిపారు. మరి కొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రైవేట్ వాహనాల్లో పంపించాం. లారీ డ్రైవర్, క్లీనర్, బస్సు డ్రైవర్ ప్రమాదం జరిగిన వెంటనే మృతి చెందారు. బస్సు డ్రైవర్ ఇరుక్కుపోవడంతో దహనమయ్యారు.

శ్రీశైలంలో మహా ఏర్పాట్లు

☛ ఉన్నతాధికారులకు బాధ్యతలు కేటాయించిన కలెక్టర్

భక్తుల కోసం అదనంగా ఏర్పాటు చేసిన క్యూ కంపార్ట్‌మెంట్లు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రధానంగా ఆలయం వద్ద అదనపు క్యూలైన్ల నిర్మాణం, తాత్కాలిక వసతి, పార్కింగ్ ప్రదేశాల పనులు వేగంగా చేపడుతున్నారు. ఆలయ క్యూ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో రెండు పెద్ద జర్మన్ షెడ్లు ఏర్పాటు చేసి, వాటిని తాత్కాలిక క్యూ కంపార్టుమెంట్లుగా మార్చారు. ఉచిత క్యూలైన్ పక్కన అదనంగా ఒక శాశ్వత కంపార్టుమెంట్‌ను నిర్మించారు. క్షేత్ర పరిధిలో షామియానాలు, జర్మన్ షెడ్లను నిర్మిస్తున్నారు. గణేష్ సదన్ ఎదురుగా బస్సు, కారు పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులకు కలెక్టర్ జి. రాజకుమారి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా శ్రీశైల క్షేత్రాన్ని 13 జోన్లుగా విభజించి జిల్లా స్థాయి అధికారులతో ఆయా ప్రదేశాల్లోని సెక్టార్ల వారీగా బాధ్యతలు కేటాయించారు.

● బందోబస్తు, శాంతి-భద్రతలు, ప్రజాభద్రత చర్యలను జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ చేపడతారు. కమాండ్ కంట్రోల్‌రూం నుంచి సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల పర్యవేక్షణ చేస్తారు. సాఫీగా వాహనాల రాకపోకలు సాగే విధంగా ప్రకాశం, మార్కాపురం ఎస్పీలు, తెలంగాణ పోలీసు అధికారుల సమన్వయంతో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ చర్యలు చేపడతారు. క్యూలైన్లు, స్నానఘట్టాల వద్ద పర్యవేక్షణ, వీఐపీలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోనున్నారు.

● క్యూలైన్లలో అల్పాహారం, మంచినీరు, మరుగుదొడ్ల సదుపాయాలు, బందోబస్తు, ప్రత్యేక విధుల సిబ్బందికి భోజనం, శుద్ధజలం ఏర్పాట్లు, భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడం, వీఐపీలకు దర్శన ఏర్పాట్ల బాధ్యతలు పర్యవేక్షిస్తారు. క్షేత్ర పరిధిలోని రహదారులపై తోపుడుబండ్ల వ్యాపారులు, హాకర్ల వల్ల ఇబ్బందులు లేకుండా చూడడం, స్నానఘట్ల వద్ద బారికేడింగ్, రద్దీకి తగ్గట్లు క్లాక్ రూంల ఏర్పాట్లు, అదనపు లడ్డు విక్రయకేంద్రాలు, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లులు, గర్భిణులకు ప్రత్యేక క్యూలైన్ల ఏర్పాట్లను ఆలయ ఈవో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు.

పుర వీధుల్లో తారుణం

☛ గుంతల్లో కలుస్తున్న నిధులు ☛ మళ్లీ రూ.1.33 కోట్లు

ఆదోని, నంద్యాల పురపాలకం, కర్నూలు నగరపాలకం న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పురపాలక సంఘాల్లో గుంతల పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక, పరిపాలనాపరమైన అనుమతులిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణాల్లోని ముఖ్యమైన రహదారుల్లో ఏర్పడిన గుంతలతో వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై ప్రజారోగ్య విభాగం నివేదిక తెప్పించుకుంది. అందుకు అనుగుణంగా రూ.16.83 కోట్లతో సుమారు నాలుగు వేల గుంతలు పూడ్చాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతో పాటు పది పురపాలికల్లో 893 గుంతల పూడ్చివేతకు రూ.1.33 కోట్లు ఖర్చు చేయనున్నారు.

పట్టణం	గుర్తించిన గుంతలు	మంజూరైన నిధులు (రూ.లక్షలు)
నంద్యాల	200	13.82
నందికొట్కూరు	13	1.98
ఆళ్లగడ్డ	10	0.99
డోన్	24	2.00
బేతంచెర్ల	30	2.96
ఆత్మకూరు	12	0.80

నంద్యాల పట్టణంలోని బాలాజీ సముదాయం ప్రాంతంలోని రహదారి దుస్థితి ఇది. ఇక్కడ పలు విద్యా సంస్థలతో పాటు వ్యాపార కేంద్రంగా ఉంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఇంత రద్దీ ఉండే రహదారిలో గుంత ఏర్పడటంతో జనం నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలాంటి గుంతలు పట్టణంలో చాలా చోట్ల ఉన్నాయి. వీటిలో నాణ్యతలేమి పనుల కారణంగా, గుంతలకు వేస్తున్న ప్యాచ్‌లు ఎక్కువ కాలం ఉండటం లేదు.

నాసిరకంతో కాసుల వర్షం

■ పురపాలికల్లో గుంతల పూడ్చివేత పనులంటే గుత్తేదారులు, అధికారులకు కాసుల వర్షమే. గుర్తించిన గుంతలు.. పనులు చేపట్టిన వాటికి ఏమాత్రం పొంతన ఉండటం లేదు. ఎలాగూ కొద్ది రోజుల్లో చెదిరిపోతాయని పై.. పై పనులు చేపట్టి నిధులు పక్క'దారి' పట్టిస్తున్నారు.

■ ఆదోనిలో గతేడాది రూ.20 లక్షలు, 2024లో రూ.18 లక్షలు, 2023లో రూ.15 లక్షలు, 2022లో రూ.13 లక్షలు, నంద్యాలలో గతేడాది రూ.20 లక్షలు వెచ్చించారు.

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే

■ గుంత పూడ్చాలంటే.. ముందు నాలుగు మూలలు(చతురస్రం)గా తొలగించాలి.. గుంత చిన్నదా, పెద్దదా..? లెక్క ప్రకారం తడిచేసి డస్ట్ వేసి తొక్కిస్తారు. ఆ తర్వాత దానిపై 2. 3, 6, 12, 25 ఎం.ఎం పరిమాణంలో బీటీ ప్యాచ్ వేసి రోలింగ్ చేస్తారు. కనీసం మూడు ఇంచుల లోతులో పనులు చేపట్టాలి. అప్పుడే అవి నిలుస్తాయి.

■ ప్రస్తుతం చేస్తున్న పనులు గుంత ఎలా ఉంటే.. అలాగే డస్ట్ వేయడం, దానిపై బీటీ ప్యాచ్ వేసి చేతులు దులిపేసుకొంటున్నారు. దీనివల్ల రూ.లక్షల ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది.



నాడిపట్టి నడిపించారు

■ మంచానికే పరిమితమైన మహిళకు కొత్త జీవితం

■ కర్నూలు సర్వజన ఆసుపత్రి వైద్యుల ఘనత

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండలం హెచ్.సిద్ధాపురం గ్రామానికి చెందిన తులసికి ఉన్నఫళంగా కాళ్లు సచ్చుపడ్డాయి. నడవలేని స్థితిలో.. ఆరేళ్లుగా ఈమె మంచానికే పరిమితం అయ్యారు. జీవనాధారం కోసం దివ్యాంగుల పింఛనుకు దరఖాస్తు చేసుకున్న ఈమె.. సదరం ధ్రువీకరణ పత్రం కోసం గతేడాది అక్టోబరులో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి వైద్యుడు నాగరాజు ఈమె పరిస్థితిని చూసి పాస్పరస్ సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించి కర్నూలు సర్వజన వైద్యశాలలోని ఎండోక్రైనాలజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ శ్రీనివాసులుతో చరవాణిలో మాట్లాడి.. ఆమెను ఇక్కడికి పంపించారు. అక్టోబరు 25న సర్వజన ఆసుపత్రిలో చేరిన తులసికి ఎండోక్రైనాలజీ విభాగం వైద్యులు పరీక్షలు చేసి పాస్పరస్ తక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. తర్వాత పెట్ స్కాన్ చేయగా తుంటి ఎముక వద్ద కణితి ఉన్నట్లు వెల్లడైంది. సర్జికల్ అంకాలజీ విభాగం వైద్యులు డాక్టర్ చైతన్యవాణి, డాక్టర్ బీసన్న, అనస్థీషియా వైద్యురాలు భారతివాణి, రేడియాలజిస్ట్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో గతేడాది నవంబరు 10న శస్త్ర చికిత్స చేసి కణితిని తొలగించారు. ఆరోగ్యం బాగుపడటంతో ఇంటికి పంపించారు.

ఇంటి దగ్గర మందులు వాడిన తులసి ఆరోగ్యం క్రమంగా మెరుగైంది. మెల్లగా వాకర్ సాయంతో నడవడం ప్రారంభించారు. ప్రస్తుతం ఎలాంటి ఊతం లేకుండా నడవగలుగుతున్నారు. గురువారం సర్వజన వైద్యశాలకు ఫాలోఅప్‌కు వచ్చారు. ఈసందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాధారాణి, డాక్టర్ చైతన్యవాణి, డాక్టర్ బీసన్న, ఆర్ఎంవో డాక్టర్ వెంకటరమణతో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అరుదైన ఈ వ్యాధిని గుర్తించడం వైద్యులకు కష్టమని డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సర్వజన వైద్యశాలలో మొదటిసారి ఇలాంటి కేసులో విజయవంతంగా చికిత్స చేశామని వివరించారు. ఎన్నో ఆసుపత్రులకు తిరిగాం.. రూ.లక్షలు ఖర్చు చేశాం. ఎవరూ సమస్యను గుర్తించలేకపోయారు. ఇకపై నేను నడవగలనని కలలో కూడా అనుకోలేదు.. సర్వజన ఆసుపత్రి వైద్యులు నా జబ్బును గుర్తించి శస్త్ర చికిత్స చేసి ఆరేళ్లుగా మంచానికే పరిమితమైన నన్ను నడిపిస్తున్నారని తులసి సంతోషం వ్యక్తం చేశారు.

నడుస్తున్న తులసి

(c) eenadu

ఈఎస్‌ఎల్‌-2025 ప్రాంతీయ విజేతలు సీకాం, శ్రీవిద్య జట్లు

జూనియర్స్‌ విభాగంలో విజేత శ్రీవిద్య జూనియర్‌ కళాశాల (ప్రొద్దుటూరు) జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శన్‌రావు, ధనిక్‌ భారత్‌ విద్యాసంస్థల ఏజీఎం పాటిల్‌ సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్‌ మేనేజర్‌ చంద్రశేఖర ప్రసాద్‌

EENADU SPORTS LEAGUE 2025

151 పరుగుల తేడాతో సీకాం (తిరుపతి) గెలుపు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పిచ్‌ బ్యాటర్లకు స్వర్గధామంగా మారడంతో పరుగుల వరద పారింది. సీనియర్‌ విభాగంలో శశాంక్‌ శ్రీవాత్సవ్‌ (138), జూనియర్‌ విభాగంలో సాయిసాకేత్‌ (135) శతకాల మోత మోగించారు. సీనియర్‌ విభాగంలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల, జూనియర్‌ విభాగంలో ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్‌ కళాశాల ఈఎస్‌ఎల్‌-2025 ఛాంపియన్లుగా అవతరించాయి. ధనిక్‌ భారత్‌ విద్యాసంస్థల సమర్పణలో గురువారం రాయలసీమ క్రికెట్‌ మైదానంలో జరిగిన ఈఎస్‌ఎల్‌ క్రికెట్‌ ఫైనల్‌ పోటీలు ఏకపక్షంగా ముగిశాయి. ఉదయం జూనియర్‌ విభాగంలో జరిగిన ఫైనల్‌ పోటీలో కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్‌ కళాశాల జట్టు 140 పరుగుల భారీ తేడాతో తిరుపతి సీకాం జూనియర్‌ కళాశాల జట్టుపై సునాయసంగా గెలిచింది. టాస్‌ గెలిచిన సీకాం జట్టు ఫీల్డింగ్‌ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌ చేసిన శ్రీవిద్య జూనియర్‌ కళాశాల జట్టు సాయిసాకేత్‌ (135; 62 బంతుల్లో 12×4, 8×6) శతకంతో కదం తొక్కడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 249 పరుగుల భారీస్కోరు సాధించింది. మరో బ్యాటరు నాగకుల్లాయప్ప (34) చివర్లో చెలరేగాడు. భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌ ఆరంభించిన తిరుపతి సీకాం జూనియర్‌ కళాశాల జట్టు 15.5 ఓవర్లలోనే 109 పరుగులకే కుప్పకూలింది. కిశోర్‌ మూడు వికెట్లు, ఎ.నాగకుల్లాయప్ప, కె.అనాస్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి జట్టు పతనాన్ని శాసించారు.

మధ్యాహ్నం సీనియర్‌ విభాగంలో జరిగిన పోటీలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల జట్టు కలికిరి సీకాం డిగ్రీ కళాశాల జట్టును 151 పరుగుల తేడాతో ఓడించింది. టాస్‌ ఓడి తొలుత బ్యాటింగ్‌ చేసిన తిరుపతి జట్టు శశాంక్‌ శ్రీవాత్సవ్‌ (138; 13×4, 10×6) శివమెత్తడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 247 పరుగుల భారీస్కోరు చేసింది. తొలి ఓవర్‌ నుంచే స్కోరుబోర్డు పరుగులెత్తించారు. అనంతరం భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్‌ ప్రారంభించిన కలికిరి జట్టు 16.3 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. అనూష్‌రెడ్డి అద్భుతమైన బౌలింగ్‌తో 4 వికెట్లు పడగొట్టాడు. మూడు రోజులుగా జరిగిన ప్రాంతీయ పోటీలు గురువారంతో ముగిశాయి. విజేతలు, రన్నర్స్‌గా నిలిచిన వారికి జేఎన్‌టీయూ ఉపకులపతి హెచ్‌.సుదర్శన్‌రావు, ధనిక్‌ భారత్‌ ఏజీఎం సాయినాథరెడ్డి, 'ఈనాడు' యూనిట్‌ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్‌ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

విద్యార్థులు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ (అనంతపురం) ఉపకులపతి హెచ్‌.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలంటే పరీక్షల్లో సాధించే మార్కులు కొలమానం కాదని అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈఎస్‌ఎల్‌-2025 ప్రాంతీయ స్థాయి క్రికెట్‌ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు, యోగాకు జేఎన్‌టీయూ పరిధిలో సముచిత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రతిభ చూపిన వారికి కొన్ని మార్కులు కూడా కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభ పాటవాలు వెలికితీయడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 పర్యాయాలు క్రికెట్‌ పోటీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్‌ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్‌ మాట్లాడుతూ కోవిడ్‌కు ముందు ఈఎస్‌ఎల్‌ క్రికెట్‌ పోటీల్లో 1600 జట్లు పాల్గొనడంతో గిన్నిస్‌ బుక్‌ రికార్డులో నమోదు చేసుకున్నాయని వెల్లడించారు. ప్రతి జట్టు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ధనిక్‌ భారత్‌ ఏజీఎం సాయినాథరెడ్డి, హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్‌ జి.రాము, జిల్లా క్రికెట్‌ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సీకాం కళాశాల కరస్పాండెంట్‌ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్స్‌ విభాగంలో విజేత సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి) జట్టుకు ట్రోఫీని బహూకరిస్తూ..

Title Sponsor
ధనిక్‌ భారత్‌ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్‌ ఎగ్‌ కో-ఆర్డినేషన్‌ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner ఈనాడు.నెట్
TV Partner ఈటీవీ భారత్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జూనియర్స్‌ విభాగంలో సీకాం జూనియర్‌ కళాశాల (తిరుపతి) జట్టుకు రన్నర్‌ ట్రోఫీని అందిస్తూ..

ధనిక్‌ భారత్‌ ఎడ్యుకేషనల్‌ ఇన్‌స్టిట్యూషన్స్‌ స్టార్‌ క్రికెటర్‌ ఆఫ్‌ ద మ్యాచ్‌ వీరే..

సాయిసాకేత్‌ (135 పరుగులు)

శశాంక్‌ శ్రీవాత్సవ్‌ (138 పరుగులు)

సీనియర్స్‌ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టుకు రన్నర్‌ ట్రోఫీని ప్రదానం చేస్తూ..

ఆలమూరులో అహోబిలేశుడు

ఆలమూరు(రుద్రవరం), న్యూస్‌టుడే: అహోబిల నృసింహ స్వామి పార్వేటోత్సవాల్లో భాగంగా ఉత్సవ పల్లకి వివిధ గ్రామాల్లో పూజలందుకుని ఆళ్లగడ్డ మండల యాదవాడ నుంచి బుధవారం రాత్రి రుద్రవరం మండలం ఆలమూరు గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామస్థులు పల్లకికి మేళతాళాలతో ఎదురేగి స్వాగతం పలికారు. అనంతరం పల్లకిలో కొలువైన ఉత్సవ మూర్తులకు దర్శించుకుని పూజలు నిర్వహించారు. స్వామి రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

పూజలు అందుకుంటున్న స్వామి వార్లు

గోవిందపల్లెలో రైతుల ఆందోళన

గోవిందపల్లె(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని గోవిందపల్లె కొనసాగుతున్న సౌర విద్యుత్తు నిర్మాణ పనులను రైతులు చామా చంద్రశేఖరరెడ్డి, మల్కిరెడ్డి దస్తగిరిరెడ్డి, నారాయణరెడ్డి, ఎం.వెంకటేశ్వరరెడ్డి, సి.వెంకటకొండారెడ్డి తదితరులు అడ్డుకొన్నారు. గోవిందపల్లెలోని వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గురువారం ఎస్‌ఏఈఎల్‌ ప్రతినిధులు బట్టి, సెక్యూరిటీ అధికారి మాధవరెడ్డితో రైతులు సమావేశమయ్యారు. రైతులకు ఇవ్వాల్సిన కౌలు రెండేళ్లుగా చెల్లించలేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన కుటుంబాల్లోని 300 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 30 మందికి కూడా ఇవ్వలేదన్నారు. ప్లాంట్‌కు రిజిస్ట్రేషన్‌ చేయని పొలాల్లో పనులు సాగించటం ఎంత వరకు సమంజసమని రైతులు ప్రశ్నించారు. కంపెనీ ప్రతినిధులకు, రైతుల మధ్య సమస్య పరిష్కారం కాకపోవటంతో రేపటికి వాయిదా వేశారు. సౌర విద్యుత్తు ప్లాంట్‌లో ఉద్యోగాలు ఇచ్చి నెల గడవక ముందే తొలగించారని గ్రామానికి చెందిన ఉసేన్‌బాబు, మౌలాలి, మబూసా ఆవేదన వ్యక్తం చేశారు.

సోలార్‌ సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న రైతులు

భర్తకు అనారోగ్యం.. భార్య బతుకు పోరాటం

కష్టపడితేనే పూట గడిచే ఆ కుటుంబంలో ఊహించని ఆపద వచ్చి పడింది. ఇంటి యజమానికి పక్షవాతం వచ్చింది. ఒక చేయి, కాలు పనిచేయకున్నాయి. దీంతో పనికి వెళ్లలేని పరిస్థితి. ముగ్గురు చిన్నారులతో కుటుంబ పోషణ కష్టమైంది. దీంతో భార్య కుటుంబ బాధ్యత మీద వేసుకున్నారు. భర్త బాగోగులు చూస్తూనే కూలీ పనులకు వెళ్తున్నారు. భర్తకు తోడుగా కుటుంబానికి నీడగా నిలిచి బతుకు పోరాటం సాగిస్తున్నారు. ఆళ్లగడ్డ మండలంలోని యాదవాడ గ్రామానికి చెందిన మహబూబ్‌బాషా, రసూల్‌బీ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు సంతానం. పెద్దమ్మాయి ముంతాజ్‌కు వివాహం చేశారు. కుమారుడు యాసిన్‌ ఏడో తరగతి, కుమార్తెలు సమీర నాలుగు, అమీన మూడో తరగతి చదువుతున్నారు. మహబూబ్‌బాషా వ్యవసాయ కూలీగా ఉపాధి పొందేవారు. 2023లో పొలం పనులు చేస్తుండగా ఎడమ చేయి, కాలు పని చేయకుండా చచ్చుపడ్డాయి. వైద్య పరీక్షల్లో మెదడులో గడ్డలు ఉన్నాయని బయటపడింది. కర్నూలులో ఆరోగ్యశ్రీ కింద శస్త్రచికిత్స చేశారు. చేతిలో పైసా లేకపోవడంతో గ్రామస్థులు చందాలు సేకరించి రూ.80 వేల విరాళం అందించారు. శస్త్రచికిత్స జరిగినప్పటికీ కాలు, చేయి పని చేయకపోవడంతో మంచానికే పరిమితమయ్యారు. కుటుంబం గడవటం కష్టంగా మారడంతో రసూల్‌బీ కూలీ పనులకు పయనమయ్యారు. భర్త ఆలనాపాలనా చూస్తూ, చిన్నారులను చూసుకుంటూ పొలానికి వెళ్తున్నారు. రోజు కూలీ రూ.300 వస్తుండటంతో దాంతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వం పింఛను అందిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటుందని మహబూబ్‌బాషా కోరుతున్నారు.

మహబూబ్‌బాషాకు అన్నం తినిపిస్తున్న భార్య రసూల్‌బీ

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

ప్రయోగ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: ఇంటర్‌ ప్రయోగ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్‌ విద్యాధికారి శంకర్‌నాయక్‌ అధికారులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్‌ కళాశాలలో గురువారం అధికారులు, జూనియర్‌ కళాశాల ప్రిన్సిపల్‌లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని మౌలిక వసతులు సమకూర్చాలన్నారు. పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు సునీత, సుంకన్న, మద్దిలేటిస్వామి, రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంటర్మీడియట్‌ విద్యాధికారి శంకర్‌నాయక్‌

పురపాలికల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్‌ రాజకుమారి ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్‌తో పారిశుద్ధ్యం, అన్న క్యాంటీన్లు, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్‌ ద్వారా సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ మాట్లాడుతూ.. జిల్లాలోని పురపాలికల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్వహణలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. అన్న క్యాంటీన్లను పటిష్టంగా నిర్వహించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం ప్రజలకు అందేటట్లు చూడాలన్నారు. గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాల నియంత్రించేందుకు పోలీసులతో పాటు సంబంధిత అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్‌

వాహనాల నిర్వహణలో జాగ్రత్తలు అవసరం

డోన్‌, డోన్‌ నేరవిభాగం, న్యూస్‌టుడే: వాహనాల నిర్వహణలో జాగ్రత్తలు అవసరమని రీజియన్‌ ఫైర్‌ అధికారి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం డోన్‌ అగ్నిమాపక కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసిన అనంతరం సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన పద్ధతులను ఆయన పరిశీలించారు. ఇటీవల కాలంలో బస్సులతో పాటు ఇతర వాహనాల్లో మంటలు, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్న విషయంపై ఆయన మాట్లాడుతూ సరైన జాగ్రత్తలు, రక్షణ చర్యలు చేపడితే ప్రమాదాలు తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. బస్సు ప్రమాదాలు జరిగినప్పుడు బయటికి వచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉండాలన్నారు. రాయలసీమ రీజియన్‌ పరిధిలో 58 ఫైర్‌స్టేషన్‌లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డీఎఫ్‌ఓ శంకరప్రసాద్‌, డోన్‌ ఫైర్‌ ఆఫీసర్‌ రంగస్వామిగౌడ్‌, ఎల్‌ఎఫ్‌లు రంగస్వామి, కేశ శ్రీరాములు, ప్రభాకర్‌, సిబ్బంది రాజు, రంగస్వామి, రాజశేఖర్‌, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సిబ్బంది పనితీరును పరిశీలిస్తున్న భూపాల్‌రెడ్డి తదితరులు

నృత్య ప్రదర్శనలో కళాకారులు

శ్రీగిరి.. మువ్వల సిరి

శ్రీశైలం, నంది సర్కిల్‌, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో దేవస్థానం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక సంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా గురువారం జరిగిన నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. హైదరాబాద్‌కు చెందిన కళానిధి అకాడమి ఆఫ్‌ డ్యాన్స్‌ బృందం సభ్యులు ఆధ్యాత్మిక గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. కళాకారులను దేవస్థానం అధికారులు సత్కరించారు.

ఉద్యోగ మేళా కరపత్రాల విడుదల

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ కళాశాలలో ఈనెల 24న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు రాయలసీమ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్‌ వెంకట బసవరావు తెలిపారు. కళాశాలలో గురువారం ఉద్యోగ మేళా కరపత్రాలను విడుదల చేశారు. ఇందులో 20కు పైగా మల్టీ నేషనల్‌ కంపెనీలు పాల్గొంటాయని, 1800 మందికి పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కంట్రోలర్‌ ఆఫ్‌ ఎగ్జామినేషన్స్‌ వెంకటేశ్వర్లు, బసిరెడ్డి కళాశాల డైరెక్టర్‌ రమేష్‌రెడ్డి, ప్రధానాచార్యులు మన్సూర్‌ అహమ్మద్‌, ఏపీఎస్‌ఎస్‌డీసీ కోఆర్డినేటర్‌ కృష్ణచైతన్య, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న కళాశాల, రాయలసీమ యూనివర్సిటీ అధికారులు

అక్షర ఉత్సవానికి వేళాయె

వసంత పంచమికి ముస్తాబైన కొలనుభారతి

కొత్తపల్లి, న్యూస్‌టుడే: కొలనుభారతి క్షేత్రంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఉత్సవ అధికారి ఫణీంద్ర ప్రసాద్‌ను శ్రీశైలం ఈవో శ్రీనివాసరావు నియమించారు. రాష్ట్రంలో ఏకైక సరస్వతి క్షేత్రం, శ్రీశైలం దత్తత తీసుకున్న తర్వాత తొలి వేడుక కావడంతో కొలనుభారతి క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలొచ్చే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. గతేడాది దర్శనానికి రూ.5 టికెట్‌ ఉండేది. ఈ ఏడాది ప్రభుత్వం ఉచిత దర్శనానికి అవకాశం కల్పించింది. అక్షరాభ్యాసానికి కేవలం రూ.300 టికెట్‌ ధర నిర్ణయించారు. ఆకులు, పూలు, పండ్లు తెచ్చుకుంటే అక్షరాభ్యాసానికి కావాల్సిన పూజా సామగ్రి క్షేత్ర ప్రాంగణంలోని దుకాణంలో రూ.520 లభిస్తుంది.

ఏర్పాటు చేసిన క్యూలైన్లు, కొలనుభారతి అమ్మవారు

అమ్మవారి పూజా కార్యక్రమాలు

తెల్లవారుజామున 4 గంటలకు ఆలయ ప్రధాన ద్వారాలను తెరిచి, 4.15 గంటలకు మంగళవాయిద్యాలతో చారుఘోషిణి నది జలాలతో ప్రవేశం ఉంటుంది. 4.25కు గణపతి పూజ, అమ్మవారికి విశేష అభిషేకం, షోడశోపూజ, 5.20కు శ్రీశైలం నుంచి తెచ్చిన పట్టువస్త్రాల సమర్పణ, వస్త్రాలంకరణ, కుంకుమార్చన, పుష్పార్చన, బాలభోగ నివేదన, మంగళహారతితో అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ప్రారంభం అవుతాయి. ఉదయం 6 గంటల నుంచి అమ్మవారి ఉచిత దర్శనం, సామూహిక అక్షరాభ్యాసాలు ప్రారంభమవుతాయి. 11.15కు మధ్యాహ్న కాలపు పూజలు, తిరిగి 11.45కు దర్శనాలు పునఃప్రారంభవుతాయి. సాయంత్రం 6.00 గంటలకు ప్రదోషకాలపు పూజ, నివేదన, మహా మంగళహారతి, రాత్రి 7 గంటలకు ఆలయం తలుపు మూసివేస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు.

దాతల సహకారంతో భోజన వసతి

దాదాపు 60 మంది ఒకేసారి సామూహిక అక్షరాభ్యాసం చేయించుకునేలా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. తాగునీరు, కాశిరెడ్డినాయన, దాతల సహకారంతో భోజన వసతి, మొబైల్‌ మరుగుదొడ్లు, ఉచిత వైద్య శిబిరాలు, సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో, ఆహ్వాన ఆర్చీతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆత్మకూరు, నందికొట్కూరు డిపోల నుంచి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశారు.

70 మంది పోలీసులతో బందోబస్తు

డీఎస్పీ, ఇద్దరు సీఐలు, ఐదుగురు ఎస్సైలు, 70 మంది కానిస్టేబుళ్లతో కొలను భారతిలో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై జయశేఖర్‌ తెలిపారు.

అటవీ శాఖ అధికారుల సూచనలు

కొలనుభారతి క్షేత్రంలో కవర్లు, ప్లాస్టిక్‌ ప్లేట్లు, వాటర్‌ బాటిళ్లు పూర్తిగా నిషిద్ధమని డీఎఫ్‌వో నజీర్‌ దెహా పేర్కొన్నారు. జంక్‌ఫుడ్‌, కూల్‌డ్రింక్స్‌ పంపిణీ చేయరాదన్నారు. వంట కోసం కట్టెలు వాడరాదని సురక్షితమైన గ్యాస్‌బండలను వాడాలన్నారు. శివపురం చెంచుగూడెంలో వాహనాలు పార్కింగ్‌ చేయాలన్నారు. చీకటి పడేలోగా అటవీ ప్రాంతం వదిలి వెళ్లాలన్నారు. సూచనలు పాటించి వన్యప్రాణులు, అటవీ సంరక్షణ సహకరించాలని ఆయన కోరారు.

ప్రముఖులు రాక

నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే జయసూర్య, శ్రీశైలం ఆలయ ఛైర్మన్‌ రమేశ్‌నాయుడుతో పాటు అనేక మంది వసంత పంచమిని పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకోనున్నారు.

కారు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు రైల్వే వంతెనపై బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడిని పోలీసులు గుర్తించారు. ఎస్సై అంబరి తెలిపిన వివరాల ప్రకారం.. నంద్యాల జిల్లా డోన్‌ నియోజకవర్గం పీయర్‌పల్లికి చెందిన శ్రీరాములు, ఆదిలక్ష్మి దంపతులకు శ్రీకాంత్‌, రాజశేఖర్‌ కుమారులు. వారు తాండూరు- కోకట్‌ మార్గంలోని కాలనీలో నివాసం ఉంటున్నారు. అన్నాదమ్ములిద్దరూ ప్లంబర్‌, టైల్స్‌ వేసే పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి తాండూరు నుంచి ఇంటికి ద్విచక్రవాహనంపై రాజశేఖర్‌ వస్తున్నాడు. ఇదే సమయంలో కొడంగల్‌ మార్గం నుంచి తాండూరు వైపునకు కారులో ఎండీ ఖలీద్‌ వస్తున్నాడు. రైల్వే వంతెనపైకి రాగానే ఓవర్‌ టేక్‌ చేస్తూ.. వేగంగా వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న రాజశేఖర్‌ను స్థానికులు తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.



మృతుడు రాజశేఖర్‌

రైలు కింద పడి ఆత్మహత్య

సిమెంట్‌నగర్‌(బేతంచెర్ల), న్యూస్‌టుడే: మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌ గ్రామానికి చెందిన ఓ యువకుడు విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించి విఫలం కావడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. నంద్యాల రైల్వే హెడ్‌కానిస్టేబుల్‌ ఖలీల్‌ తెలిపిన వివరాల మేరకు.. సిమెంట్‌నగర్‌ గ్రామానికి చెందిన ఆర్మీ మద్దిలేటి, సుజాత దంపతుల కుమారుడు మధు(27) బనగానపల్లి ఆర్టీసీ డిపోలో ఒప్పంద ప్రాతిపదికన మెకానిక్‌గా పనిచేస్తున్నారు. కొన్ని రోజుల కిందట నుంచి విదేశాలకు వెళ్లేందుకు వైద్య పరీక్షలకు వెళ్లగా అనారోగ్య కారణాలతో విఫలమయ్యాడు. ఈ కారణంగా మనస్తాపానికి గురై గురువారం తెల్లవారుజామున గుంటూరు వెళ్లే రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్‌ ఖలీల్‌ తెలిపారు.

వృద్ధుడి అనుమానాస్పద మృతి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పట్టణం నీలిశికారీ కాలనీ సమీపాన ఓ వృద్ధుడు అనుమానాస్పదంగా మృతి చెందారు. జూపాడుబంగ్లా మండలం తర్తూరు గ్రామానికి చెందిన నడిపన్న(65) పని నిమిత్తం నందికొట్కూరుకు వచ్చారు. గురువారం రాత్రి రోడ్డు పక్కన ఆయన చలనం లేకుండా పడి ఉండటాన్ని చూసి స్థానికుడు పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు స్థానిక వైద్యులకు చూపించగా.. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి శరీరంపై గాయాలు ఉండటంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్‌ బ్యాంక్స్‌/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్‌ క్యాష్‌/షిఫ్టింగ్‌ గోల్డెన్‌ ట్రేడింగ్‌ కం॥ ✆ 73821 14647.

M.G. Brothers Kia, అనంతపురం, కర్నూలు మరియు నంద్యాల యందు సేల్స్‌ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేయుటకు డిగ్రీ పాసైన యువకులు కావలెను. ఆటోమొబైల్‌ సేల్స్‌ రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర: 83339 29186

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్‌ ఎగ్జిక్యూటివ్స్‌ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

REAL ESTATE

మణికంఠ హోమ్స్‌ వారి లక్ష్మీగ్రీన్‌ వ్యాలీ పసుపుల గ్రామ పరిధిలో నూతన వెంచర్‌ నందు ప్లాట్లు & ఇండ్లు కట్టించి బ్యాంక్‌ లోన్‌ సౌకర్యంతో ఇవ్వబడును. శ్రీరామ్‌: 99853 43829.

అన్నిరకాల బిజినెస్‌ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్‌ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 96005 97690.

WANTED
TV Reporters (3 no.s) required for KURNOOL town for LocalAI Media Network Pvt Ltd - Salary - Rs 15,000 - 18,000/- Per Month
Call: 9160146588
LocalAI Media Network Pvt Ltd

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్‌/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

గమనిక
క్లాసిఫైడ్‌ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్‌-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎన్ఎండీ ఫిరోజ్

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా లభిస్తోందని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పేర్కొన్నారు. నంద్యాల నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు రూ.1,21,696 విలువజేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన గురువారం స్థానిక మంత్రి ఫరూక్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సర్వే నంబర్లకు అనుమతులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని దేవనగర్‌లోని సర్వే నంబరు 631 నుంచి 675 వరకు ఉన్న ప్లాట్లకు ముసాయిదా డ్రాఫ్ట్‌ను అనుసరించి అనుమతులు ఇచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శేషన్న తెలిపారు. వీటిపై అభ్యంతరాలు ఉంటే ఏడు రోజుల్లోపు పురపాలక కార్యాలయానికి రాతపూర్వకంగా గానీ ఈ-మెయిల్ ద్వారా గానీ తెలపవచ్చని ఆయన గురువారం పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

మిడుతూరు : ?: మండలంలోని కడుమూరులో మైనారిటీ కాలనీలో వీధిదీపాలు వెలగక రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నాం. **- రహమత్, కాలనీవాసి** ✔: కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేస్తాం. **- కల్యాణ్‌సింగ్, గ్రామ కార్యదర్శి, కడుమూరు** ?:చౌట్కూరు మజరా గ్రామమైన గుడిపాడులో నీటి ట్యాంకు వద్ద చెత్తను తొలగించాలి. **- శ్రీనివాసులు, గుడిపాడు** ✔: నీటి ట్యాంకు వద్ద పరిసరాలను పరిశుభ్రం చేయిస్తాం. **- వినయ్, గ్రామ కార్యదర్శి, గుడిపాడు**

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?:పట్టణంలోని సలీంనగర్‌లో కాల్వలు శుభ్రం చేయడం లేదు. **- మంజు, స్థానికులు** ?:ఎంహెచ్ పాఠశాల రోడ్డులో కాల్వల్లో మురుగు పేరుకుపోయింది. **- సాయి, స్థానికుడు**

?: నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలో వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. **- అఖిల్, స్థానికుడు**

✔: సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. త్వరలోనే కుక్కల పట్టించి సమస్యను పరిష్కరిస్తాం.

- లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆత్మకూరు పట్టణం:?: గౌడుకేంద్రంలో బటర్‌ఫ్లై స్తంభానికి ఒకవైపున ఉన్న వీధిదీపం వెలగటం లేదు. **- మాలిక్, స్థానికుడు** ✔: వీధిదీపానికి మరమ్మతులు చేయిస్తాం. **- షాహీర్‌బాషా, పురపాలక ఏఈ** ?: సిద్ధపల్లెలో రోడ్డు పక్కన చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. **- ప్రభాకర్, స్థానికుడు** ✔:సిబ్బందితో చెత్తను తొలగిస్తాం. **- జీవన్‌కుమార్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు**

పాసుపుస్తకాల పంపిణీలో సమస్యలు రాకూడదు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పాసు పుస్తకాల పంపిణీలో రైతుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఆర్డీవో, తహసీల్దార్లు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. స్థానిక కలెక్టరేట్ నుంచి బుధవారం రెవెన్యూ క్లినిక్, పట్టాదారు పాసుపుస్తకాలు, రీ సర్వే స్టేటస్, పీజీఆర్ఎస్ దరఖాస్తులు, జాయింట్ ఎల్పీఎంలు తదితర అంశాలపై నంద్యాల డివిజన్ ఆర్డీవో, తహసీల్దార్లు, వీఆర్వోలతో

సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. డీఆర్వో రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు, అధికారులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని గురువారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, కర్నూలు సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఛైర్మన్ నాగేశ్వరయాదవ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నదాతలను ఆర్థికంగా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రసాదరెడ్డి, సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ ఎండీ హరినాథ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పుర ఆదాయంతో వేళాకోలం

★ పోటీ లేదన్న సాకుతో వేలాలు నిర్వహించని పాలకవర్గం

★ రెండేళ్లలో రూ.1.2 కోట్లకు పైగా నష్టం

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పురపాలక సంఘంలో మార్కెట్ గేట్లకు వేలాలు వాయిదా పడుతూ వస్తున్నాయి. రెండేళ్లుగా వేలాలు జరగక ఆదాయానికి గండిపడుతోంది. గత వైకాపా ప్రభుత్వంలో వేలాలకు పోటీ లేదన్న కారణంతో వాయిదా వేస్తూ వచ్చారు. 2024 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు బహిరంగ వేలాలు జరగక పోవడానికి కారణాలు అర్థం కావడం లేదు.

నంద్యాల కూరగాయల మార్కెట్

ఏటా ఆదాయం పెరగాల్సి ఉండగా నంద్యాల పురపాలికలో మాత్రం తగ్గుతూ వస్తోంది. దీనిని పట్టించుకునే వారే లేక అభివృద్ధి కుంటుపడుతోంది.

గతేడాది పురపాలక కమిషనర్ 6 నెలల కాలానికి వేలాలు నిర్వహించినప్పటికీ కౌన్సిల్ దానిని ఆమోదించలేదు. దీంతో వేలాలు మొదటికి వచ్చాయి. అధికారులే గేట్లను వసూలు చేయడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గేట్ల వసూళ్లలో రాజకీయ జోక్యం చేసుకోవడంతో పెద్ద ఎత్తున నిధులు దారి మళ్లుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి.

తగ్గిన ఆదాయం

2021-22 ఏడాదిలో దాదాపు రూ.72 లక్షలు, 2022-23, 2023-24లో ఏటా దాదాపు రూ.83 లక్షలు, 2024-25లో దాదాపు రూ.22 లక్షలు వసూలైనట్లు అధికారులు చెబుతున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏప్రిల్ నుంచి జనవరి 18వ తేదీ వరకు రూ.26,18,040 వసూలైనట్లు అధికారులు తేల్చారు. దాదాపు గత రెండేళ్ల నుంచి ఏడాదికి రూ.60 లక్షలకు పైగా నష్టం వస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. అయితే పురపాలక సిబ్బంది వసూళ్లు చేయడంలో అలసత్వం, చేతివాటం ప్రదర్శించడంతోనే నష్టం వస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

ఆదాయ మార్గాలు అభివృద్ధి చేస్తాం

- బండి శేషన్న, పురపాలక కమిషనర్

2026-27 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్ గేట్లకు సంబంధించి తప్పకుండా వేలాలు నిర్వహిస్తాం. పురపాలికకు ఆదాయం వచ్చే మార్గాలను అభివృద్ధి చేస్తాం. మార్కెట్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం.

కానాల చెరువులో పర్యటిస్తున్న కలెక్టర్ రాజకుమారి

కానాల చెరువు సందర్శన

కానాల (నంద్యాల గ్రామీణం): మండలంలోని కానాల నాగమ్మ చెరువు నాలుగో తూము ప్రాంతాన్ని గురువారం కలెక్టరు రాజకుమారి నీటిపారుదల శాఖ ఇంజినీర్లతో కలిసి పరిశీలించారు. చెరువు విస్తీర్ణం, ఆయకట్టు వివరాలను కేసీ కాలువ ఈఈ ప్రతాప్‌ను అడిగి తెలుసుకున్నారు. నాలుగో తూమును పునరుద్ధరించాలని రైతులు కలెక్టరుకు అందజేసిన వినతి మేరకు ఆమె క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించారు.

ట్యాంకు శిథిలం.. చర్యలు శూన్యం

మండల కేంద్రమైన పగిడ్యాలలో రక్షిత మంచినీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. నలభై ఏళ్ల కిందట ఈ ట్యాంకు నిర్మించారు. అప్పటి నుంచి నీటి సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీరుస్తోంది. అధికారులు కొత్త ట్యాంకు నిర్మిస్తామని హామీ ఇచ్చినప్పటికి ఇంతవరకు చర్యలు చేపట్టలేదని స్థానికులు తెలిపారు. – న్యూస్‌టుడే, పగిడ్యాల

మురుగులో తాగునీటి కుళాయి

మండలంలోని మేజర్ పంచాయతీ యాళ్లూరులో మురుగు కాల్వలు పూడికతో నిండి దోమలు పెరిగిపోతున్నాయి. సొసైటీ వీధిలో కాల్వల్లోనే తాగునీటి కుళాయిలు ఉండటంతో, అందులోనే నీళ్లు పట్టుకుంటూ స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రోగాలు వ్యాపిస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, యాళ్లూరు(గోస్పాడు)

నేటి వృథా.. రేపటికి వ్యథ

సున్నిపెంటలో కుళాయిలకు ట్యాపులు లేక తాగునీరు వృథాగా పారుతోంది. స్థానిక చేపల మార్కెట్ నుంచి బండ్ల బజార్‌కు వెళ్లే రోడ్డు వరకు కుళాయిలకు ట్యాపులు లేవు. దీంతో ప్రజలు కుళాయిలకు బాటిళ్లను పెట్టారు. వారానికి ఒకసారి తాగునీరు వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు కుళాయిలు బిగించి నిత్యం నీరందించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సున్నిపెంట సర్కిల్

ఫర్నీచర్ దుకాణంలో మంటలు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం శ్రీనివాససెంటర్‌లోని ఓ ఫర్నీచర్ దుకాణంలో గురువారం రాత్రి విద్యుదాఘాతంతో మంటలు వ్యాపించాయి. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా యంత్రాల సహాయంతో మంటలను అదుపు చేశారు. దుకాణంలోని ఫర్నీచరు, టేకు ఉడ్ సుమారు రూ.30 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు తాజుద్దీన్ తెలిపారు. అగ్నిమాపక అధికారులు ఘటన స్థలానికి చేరుకుని నష్టాన్ని అంచనా వేశారు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

నియంత్రిక దిమ్మెకు మరమ్మతులు

స్పందనకు వందనం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: పట్టణంలోని వైఎస్సార్‌నగర్, విశ్వనగర్‌లలో నియంత్రిక దిమ్మెలకు పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ఈ సమస్యపై ఈ నెల 17న 'ఈనాడు'లో 'పొంచిన ప్రమాదం' అనే శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై డీ3 సెక్షన్ ఏఈ రవికుమార్ స్పందించి వైఎస్సార్ నగర్‌లో పగుళ్లు ఏర్పడిన నియంత్రిక దిమ్మెకు రూ.35 వేలతో ఎత్తు పెంచి సమస్యను పరిష్కరించారు.

22వ వార్డు సమస్యలపై మంత్రికి వినతి

నంద్యాల పట్టణం: పట్టణంలోని 22వ వార్డు రైతునగరంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో స్థానికులు మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను కోరారు. గురువారం మంత్రిని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

మంత్రికి సమస్యలు వివరిస్తున్న రైతునగరం వాసులు

సంక్షిప్త సమాచారం

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్‌చంద్రారెడ్డి తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

నంద్యాల రైతునగరం: డోన్ మండలం తిమ్మాపురంలో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. డ్వామా పీడీ సూర్యనారాయణను ఆ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.

ఆత్మకూరు: ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ రత్నరాధిక కోరారు. ఆదివారం జరిగే ఈ కార్యక్రమానికి బీఎల్‌వోలు, సిబ్బంది తప్పకుండా హాజరుకావాలన్నారు.

నందికొట్కూరు: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి డిమాండు చేశారు. నందికొట్కూరు వైకాపా బాధ్యుడు సుధీర్ స్వగృహంలో గురువారం సమావేశం నిర్వహించారు.

నంద్యాల రైతునగరం: శిరువెళ్లలో బస్సు ప్రమాద ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్డీపీఐ జిల్లా అధ్యక్షుడు హనీఫ్ ఒక ప్రకటనలో కోరారు.

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసకుంటామని రెండో పట్టణ సీఐ జి.సుబ్బారావు హెచ్చరించారు. లింగాలగట్టు ప్రాంతంలోని మత్స్యకారులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు.

ఆత్మకూరు: రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డికరివేన ఎంవీఐ కార్యాలయంలో గురువారం స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

తిమ్మాపురం, (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండల కేంద్రం ఎం.తిమ్మాపురంలోని ఆదర్శ, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలల్లో ఏపీ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను సంబంధిత ఇంజినీరింగ్ విభాగం డీఈఈ విజయ్‌కుమార్, ఏఈఈ శంకరయ్య, మండల తెదేపా మాజీ అధ్యక్షుడు ఉల్లి మధు గురువారం పరిశీలించారు.

దేవస్థానానికి రూ.50 వేల విరాళం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలోని ప్రమద నందీశ్వరస్వామి దేవస్థానానికి దాత చింతల నాగకుమార్ రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సమక్షంలో గురువారం ఆలయ ఛైర్మన్ చలంబాబుకు అందజేశారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గాను మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడు జ్ఞాపకార్థం ఆయన ఈ మొత్తాన్ని అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

సున్నిపెంట సర్కిల్: సున్నిపెంటలో హమాలీ పని చేసుకుంటూ అనారోగ్యంతో మృతి చెందిన ఆంజనేయులు కుటుంబానికి శ్రీశైలం మండల తహసీల్దార్ శ్రీనివాసులు 20 వేల ఆర్థికసాయం అందజేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు చిన్నమారెన్న, మండల అధ్యక్షుడు డి.నాగరాజు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు ఆదర్శ పాఠశాల

తమ్మడపల్లె, (మహానంది): పిల్లల ఉజ్వల భవితకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ప్రధానోపాధ్యాయుడు వై.రామపక్కీరరెడ్డి తెలిపారు. మండలంలోని తమ్మడపల్లె దళిత కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో గురువారం పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ సుబ్బారావు, మహిళా సభ్యులు 2026-27 విద్యా సంవత్సరానికి పిల్లల ముందస్తు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎరువుల అమ్మకాల నిలిపివేత

రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నందికొట్కూరు: పట్టణంలోని ఓ దుకాణంలో ఎరువుల అమ్మకాలను నిలిపివేసినట్లు నందికొట్కూరు ఏడీ గిరీష్ తెలిపారు. గురువారం దుకాణంలో రికార్డులను పరిశీలించారు. రికార్డులు సరిగా లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ ఎరువుల విలువ రూ.2,68,750 ఉన్నట్లు తెలిపారు.

కేసీ కాలువకు నీటిని విడుదల చేయాలి

పగిడ్యాల, న్యూస్‌టుడే: కేసీ కాలువకు నీటిని విడుదల చేయాలని పగిడ్యాల, బీరవోలు, ప్రాతకోట లక్ష్మాపురం గ్రామాల్లోని రైతులు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు విజ్ఞప్తి చేశారు. సాగు చేసిన వరి, మొక్కజొన్న, మినుము, కంది, పంటలు చేతికొచ్చే సమయంలో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు ఎల్లయ్య, హనుమన్న తదితరులు పాల్గొన్నారు

రేబిస్ వ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కుక్కకాటు ద్వారా సంక్రమించే రేబిస్ వ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పవన్‌కుమార్ సూచించారు. బైర్లూటిలో రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ రవణమ్మ, సిబ్బంది నరేష తులసి, పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ తనిఖీ

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణంలో అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని పురపాలక కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. ఆయన గురువారం అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. భోజనం వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పురపాలక అధికారులు శివప్రసాద్‌రెడ్డి, శబరీష్, విక్రమ్, సిబ్బంది ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ శేషన్న

జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపిక

పాణ్యం (గ్రామీణం), న్యూస్‌టుడే: జాతీయ స్థాయి వైద్య విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలకు శాంతిరాం వైద్యకళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చౌహాన్, పీడీ మనోహర్ తెలిపారు. ఎంపికైన వైద్య విద్యార్థులు హర్షిత్, జయవర్ధన్‌నాయక్‌లను వైద్య కళాశాల సిబ్బంది, విద్యార్థులు గురువారం అభినందించారు. ఈ నెల 21న విజయవాడలో నిర్వహించిన ఎన్టీఆర్ హెల్త్ సైన్స్ విశ్వ విద్యాలయం పురుషుల క్రికెట్ జట్టు ఎంపిక పోటీల్లో శాంతిరాం విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారన్నారు.

పోటీలకు ఎంపికైన వైద్య విద్యార్థులతో పీడీ మనోహర్

వైకాపా సమావేశాల్లో పురపాలక సిబ్బంది

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణంలోని పురపాలక కార్యాలయంలో పని చేసే ఒప్పంద కార్మికుడు నిజాముద్దీన్ వైకాపా పార్టీ సమావేశాల్లో పాల్గొంటుండటంపై పలువురు విమర్శిస్తున్నారు. పట్టణంలో నిర్వహించిన వైకాపా నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సమావేశంలో బుధవారం పురపాలక ఉద్యోగి నిజాముద్దీన్ పాల్గొనడం స్థానికంగా చర్చనీయాంశమైంది. గతంలో ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి వెంట వైకాపా ప్రచారాల్లో పాల్గొనడంతో గుర్తించిన అధికారులు ఆయనకు షోకాజు నోటీసులు ఇచ్చి పక్కన పెట్టారు. తిరిగి ఉద్యోగంలోకి చేరినా ఆయన తీరు మారలేదని పలువురు

వైకాపా సమావేశంలో పాల్గొన్న పురపాలక ఒప్పంద కార్మికుడు (వృత్తంలో వ్యక్తి)

విమర్శిస్తున్నారు. దీనిపై పురపాలక కమిషనర్ బండి శేషన్నను వివరణ కోరగా.. ఈ విషయం తమ దృష్టికి రాలేదన్నారు. అధికారులు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉత్తర్వుల అమలుకు డిమాండ్

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కడప జోన్ పరిధిలోని అన్ని ఆర్టీసీ డిపోల్లో ఉద్యోగ భద్రత సర్క్యులర్‌ను అమలు చేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్ఎంయూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీకాంత్, నంద్యాల డిపో కార్యదర్శి సుబ్బరాజు డిమాండు చేశారు. నంద్యాల ఆర్టీసీ డిపోలో గురువారం ఎన్ఎంయూ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల న్యాయ పరమైన అడ్డంకులు తొలగించి పదోన్నతులు కల్పించాలని కోరారు.

ఆర్టీసీ డిపోలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎన్ఎంయూ నాయకులు

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

నంద్యాల గాంధీచౌక్: పట్టణంలోని ఓ పంక్షన్ హాల్‌లో అరబిక్ పాఠశాల, మదర్సా తజీయకతూల్ బనాత్ ప్రిన్సిపల్ రహీనా పర్వీన్ ఆధ్వర్యంలో 'విద్య అవశ్యకత' అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఉర్దూ ఆంగ్ల, అరబిక్, తెలుగు భాషల్లో ఈ పోటీలను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు.

ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం ప్రజా వేదికను నిర్వహించారు. పీడీ సూర్యనారాయణరావు ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ పంచాయతీల్లో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి 31 వరకు చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించి నివేదికలను డీఆర్పీలు చదివి వినిపించారు. మండలంలో రూ.8,32,000 పనులకు గాను రూ.15వేలు రికవరీ చేసినట్లు తెలిపారు. ఏపీవో మద్దిలేటి, ఎంపీడీవో సుమిత్రమ్మ క్షేత్ర సహాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో చేయండి

గడివేముల, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులు నాణ్యతతో చేయాలని పంచాయతీరాజ్ డీఈ మోహన్‌రావు ఆదేశించారు. మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన గురువారం పరిశీలించారు. కొర్రపోలూరు నుంచి సోమాపురానికి రూ.68 లక్షలతో బీటీ రహదారి, గడివేముల, తిరుపాడు గ్రామాల్లో సీసీ రహదారులు, కొరటమద్దిలో మురుగుకాల్వ నిర్మాణం పనులను పరిశీలించారు. మంచాలకట్టలో రూ.20 లక్షలతో చేపడుతున్న కాల్వ పనులను ప్రారంభించారు.

మంచాలకట్టలో కాల్వ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న డీఈ మోహన్‌రావు

స్వయం ఉపాధితో ఆర్థిక క్రాంతి

నైటీలను తయారు చేస్తున్న లక్ష్మీదేవి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: కుటుంబాన్ని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించాలన్న తపనతో కొందరు మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేశారు. స్వయం సహాయక సంఘాల్లో చేరి రుణ సదుపాయం పొందారు. యంత్రాలు కొని తమకు వచ్చిన కుట్టు, ఎంబ్రాయిడింగ్, మగ్గం వర్క్, నైటీల తయారీ వంటి పనులను ప్రారంభించారు. నేటి అతివల ఆసక్తికి అనుగుణంగా డిజైన్లతో దుస్తులు కుడుతూ మంచి ఆదాయాన్ని పొందడమే గాకుండా పలువురికి ఉపాధి కల్పిస్తున్నారు.

● నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్‌కు చెందిన లక్ష్మీదేవి నైటీల తయారు చేసే చిన్నపాటి పరిశ్రమను ఏర్పాటు చేసుకుని తాను ఆదాయం పొందడంతో పాటు మరో ఐదుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. పొదుపు సంఘం సభ్యురాలిగా ఉంటూ మొదట రూ.20 వేల పెట్టుబడితో వ్యాపారం ప్రారంభించగా.. ప్రస్తుతం రూ.8 లక్షల వరకు పెరిగింది. ఇక్కడ తయారు చేసిన దుస్తులను నంద్యాల జిల్లాతో పాటు కర్నూలు, మార్కాపురం, గిద్దలూరు తదితర ప్రాంతాలకు పంపుతున్నారు. హైదరాబాద్, జైపూర్ ప్రాంతాల నుంచి ముడిసరుకును తీసుకుని వచ్చి డిజైన్లతో నైటీలను తయారు చేస్తున్నారు. దాదాపు 5 మందికి రూ.50 వేల వరకు జీతాలు ఇస్తున్నారు.

ప్రభుత్వం సహకరిస్తే మరికొందరికి ఉపాధి కల్పిస్తా - లక్ష్మీదేవి

ప్రభుత్వం సహకరించి రుణాలు మంజూరు చేయిస్తే చిన్న పరిశ్రమ ద్వారా మరి కొంతమందికి ఉపాధి కల్పించేలా వ్యాపారాన్ని విస్తరింపజేస్తాను. పలువురికి శిక్షణ ఇచ్చి వారు కూడా ఎదిగేందుకు కృషి చేస్తా.

ఇండియన్ బ్యాంక్

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

పద్మావతీ నగర్ బ్రాంచి, నంద్యాల. ఫోన్: 8331873236

APPENDIX-IV-A

[See Provision to rule 8(6) / 9(1)]*(*Retain whichever is applicable)

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/9(1)* (*ఏది వర్తిస్తుందో అది)తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, పద్మావతీ నగర్ బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, ది.22.01.2026 తేదీ నాటికి చెల్లించవలసిన బకాయి రూ.28,28,117/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల నూట పదిహేడు రూపాయలు మాత్రమే) ను మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ|| వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) పద్మావతీ నగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని ఫిజికల్/నిర్మాణాత్మక (ఏది వర్తిస్తుందో అది) స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు ఆస్తిని ది.04.03.2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని **శ్రీమతి మల్లే ప్రభావతి (మరణించినారు), భర్త: హరి ప్రసాద్ (ఋణగ్రహీత కమ్ తనఖాదారు)**, డి.నెం.17-144B-4C, చిన్నచెరువు కట్ట, నంద్యాల, ఎపి-518501. **శ్రీ యమ్.రంజిత్‌కుమార్, తండ్రి: హరి ప్రసాద్ (సహ-ఋణగ్రహీత కమ్ తనఖాదారు)**, డి.నెం.17-144B-4C, చిన్నచెరువు కట్ట, నంద్యాల, ఎపి-518501 కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:

ఆస్తి యొక్క వివరములు

సంద్యాల మండలం & జిల్లా, జగజ్జనని నగర్, హెచ్.నెం.17-144-2-41-A-C, సర్వే నెం. 1833/2 నందు ప్లాట్ నెం.14 (నార్త్ పార్ట్)లో 70 చ||గ||. విస్తీర్ణములోని రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: **తూర్పు:** 30 అ|| వెడల్పుగల రాస్తా; **దక్షిణం:** పఠాన్ అసదుల్లా ఖాన్ యొక్క ప్లాట్; **పడమర:** ప్లాట్ నెం.13; **ఉత్తరం:** ప్లాట్ నెం.15.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవీలేవు
రిజర్వుధర (రూ.)	రూ.31,76,000/-
బయానా మొత్తం	రూ.3,17,600/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.25,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తేది: 04.03.2026, సమయం: ఉ|| 10.00 గం||ల నుండి మ|| 04.00 గం||ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB603684389

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సదర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220, email ID: support.baanknet@psballiance.com కు మరియు సర్వీస్ ప్రొవైడర్స్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

తేది: 22-01-2026, ప్రదేశం: నంద్యాల సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

వేళకు బస్సులు రావడం లేదా?

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి ఆర్టీసీ పరిధిలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు వేళకు రాకపోయినా, సర్వీసులు అవసరమైనా, ఇతర సమస్యలు ఉన్నా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డీఎం శశిభూషణ్‌కు ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు. సమస్యలను ఈ కింది నెంబర్లకు ఫోన్ చేసి చెప్పవచ్చు. వచ్చిన సమస్యలను ఉన్నత స్థాయి అధికారులకు తెలిపి అవసరమైన చర్యలు తీసుకుంటారు.

తేదీ: 23.01.2026
ఫోన్ నం: 9959225802, 8008573763
సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య

పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని కాలనీల్లో సైతం నేడు అభివృద్ధికి బాటలు పడుతున్నాయని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో 15వ వార్డులో సుందరయ్య కాలనీలో రూ.25 లక్షలతో

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల

నిర్మించనున్న సీసీ రోడ్డు, బోరు ఏర్పాటుకు కమిషనర్ హరిప్రసాద్, యూనిట్ ఇన్‌ఛార్జి మేకల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కోట్ల భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మౌలిక సౌకర్యాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తామని, ఎవ్వరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రాంగోపాల్, అంజి, తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, భాజపా జిల్లా కార్యదర్శి నాగమోహన్, బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, భీమేష్ రెడ్డి, భీమారెడ్డి పాల్గొన్నారు.

ముంబయికి అరటి ఎగుమతులు

డోన్, న్యూస్‌టుడే: డోన్ నియోజకవర్గంలోనే ఓ ప్రాంతంలో నోవాప్రెస్కో కార్యాలయం ఏర్పాటు చేసి ఇక్కడి నుంచి నేరుగా ముంబయికి అరటి ఎగుమతులు చేసేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం నోవాప్రెస్కో కంపెనీ ప్రతినిధులు ఎమ్మెల్యే కోట్లను కలిసి అరటి ఉత్పత్తుల ఎగుమతులపై చర్చించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పలు అంశాలను అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

సాంకేతికత అందిపుచ్చుకుంటేనే భవిత

బనగానపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని ముందుకు పోవాలని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మహమ్మద్ గౌస్, రీసోర్స్ పర్సన్ మధుబాబు పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్లాక్‌చైన్, వెబ్ 3.0 టెక్నాలజీలు అనే అంశంపై విద్యార్థులు, అధ్యాపకులకు అర్థశాస్త్ర అధ్యాపకుడు ఎం.రామన్న అధ్యక్షతన ఒక్కరోజు వర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బడేసాహెబ్, వసుందరమ్మ, ఉమామహేశ్వరరెడ్డి, రామక్రిష్ణ, సుధాకర్‌రెడ్డి, కౌశల్యాదేవి, నీతమ్మ పాల్గొన్నారు.

గదుల కొరత.. విద్యార్థుల అవస్థ

నల్లగట్ల (ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో గదుల కొరత వేధిస్తోంది. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు 146 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారికి సరిపడా తరగతి గదులు లేవు. కొత్త భవనంలో ఐదు గదులు ఉండగా, శిథిల దశలో రెండు పాత గదులు ఉన్నాయి. దీంతో విద్యార్థులకు గదులు సరిపోకపోవడంతో వరండాలో కూర్చోబెట్టి చదువు చెప్పాల్సిన దుస్థితి నెలకొంది.

పరిశీలన

వరండానే తరగతి గది

★ ప్రధానోపాధ్యాయుడు ఐజయ్య రూ.1.25 లక్షలు ఖర్చు చేసి శిథిల గదులకు మరమ్మతులు చేయిస్తున్నారు. వరండాకు గోడ నిర్మించి తరగతి గదిగా మార్పు చేశారు. మరో శిథిల గదికి పైకప్పు వేసి నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి రానుండటంతో అదనపు తరగతి గదులు అవసరం కానుంది. దీంతో పాటు మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది.

నల్లగట్ల: పాఠశాల వరండాలో అభ్యసిస్తున్న విద్యార్థులు

★ కోటకందుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 133 మంది విద్యార్థులు చదువుతున్నారు. బడిలో ఎనిమిది గదులు ఉన్నాయి. విద్యార్థులకు సరిపోకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు గదిలో, వరండాలో కూర్చోబెట్టి చదువు చెబుతున్నారు. నాడు-నేడు కింద అదనపు తరగతి గది నిర్మాణాలు ప్రారంభించి నప్పటికీ నిధుల కొరతతో నిలిచిపోయింది.

★ చింతకొమ్మదిన్నె గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనం జాతీయ రహదారి విస్తరణలో తొలగించాల్సి ఉంది. బడిలో రెండు గదులు మాత్రమే ఉండటంతో విద్యార్థులను వరండాలో చదువుకుంటున్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి మండలంలో 2015 నుంచి 2017 మధ్య కాలంలో నిధులు మంజూరై నిర్మాణ వ్యయం పెరగడంతో ఉన్న నిధులకే పనులు చేసి ఆపేశారు గుత్తేదారులు. నిర్మాణాలు పూర్తికాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మద్దూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు రెండో విడతలో ఎనిమిది అదనపు గదులు మంజూరయ్యాయి. అప్పట్లోనే వాటి సంఖ్యను కుదించి ఐదు గదులకు మార్చారు. అరకొరగా నిధులతో కేవలం స్లాబు వరకే పనులు జరిగాయి. ఉన్న అరకొర గదులతోనే 125 మంది విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు.

నిధుల్లేక నిలిచిన నిర్మాణాలు

★ గొడిగనూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల అప్‌గ్రేడ్ అయ్యి ఉన్నత పాఠశాలగా మారింది. నాడు-నేడు రెండో విడతలో రెండు అదనపు గదులు మంజూరయ్యాయి. అయితే మొదటి అంతస్థు భవన నిర్మాణం పూరై, రెండో అంతస్థు పనులు పిల్లర్లకే పరిమితమైంది. నిధుల కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకొంది.

చెత్త తరలింపు బండ్ల మంజూరు

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి మండలంలోని పలు పంచాయతీలకు ప్రభుత్వం చెత్త బుట్టలు, చెత్త తరలింపు బండ్లు మంజూరయ్యాయి. ఈవోఆర్డీ బాలాంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు గురువారం పంపిణీ చేశారు. మండలానికి 36 తోపుడు బండ్లతో పాటు చెత్తబుట్టలు వచ్చినట్లు ఈవోఆర్డీ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: శిరివెళ్లలోని రాముని మాన్యం కాలనీలో నూతన వీధిదీపాలు ఏర్పాటు చేయాలి. - **పుల్లమ్మ.** ✔: వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. -**శ్రీనివాసశర్మ, డిప్యూటీ ఎంపీడీవో, శిరివెళ్ల.**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: బలపాలపల్లె గ్రామానికి వెళ్లే దారిలో రఘురామిరెడ్డి తోట వద్ద గోరుకల్లు పైపు లీకేజీకి గురైంది. - **బలపాలపల్లె గ్రామస్థులు.**
✔: మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తాం.
- **మల్లికార్జున, డిప్యూటీ ఎంపీడీవో.**

?: ఆర్ఎస్ రంగాపురం నుంచి గూటుపల్లె వెళ్లే దారిలో పెద్ద కాల్వలో వ్యర్థాలు నిండిపోయాయి. - **గూటుపల్లె గ్రామస్థులు.**✔: వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - **మల్లికార్జున, డిప్యూటీ ఎంపీడీవో.**

మర్రిపల్లె (ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: ఆళ్లగడ్డ మండలంలోని మర్రిపల్లె గ్రామంలో తిరునాళ్ల ఏర్పాటుతో అపరిశుభ్రత నెలకొంది. - **నవీన్, మర్రిపల్లె.**
✔: పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. -**నూర్జహాన్, ఎంపీడీవో.**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే:?: బిజనవేముల నుంచి అమడాలకు వెళ్లే దారిలో మురుగు కాల్వలపై పిచ్చిమొక్కలు పెరిగాయి. -**బాషా, స్థానికుడు.**✔: సిబ్బందితో పిచ్చిమొక్కలు తొలగిస్తాం. -**సలీంబాషా, పంచాయతీ కార్యదర్శి.**

అవుకు, న్యూస్‌టుడే: ?: అవుకులోని ముస్లిం వీధిలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. -**హుసేన్.** ✔: పరిశీలించి పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటాం. -**హరిప్రసాద్, కార్యదర్శి అవుకు.**

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఆలయ సిబ్బందికి విరాళం అందజేస్తున్న దాతలు

యాగంటి (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి మాంచాలకట్ట గ్రామానికి చెందిన శ్రీరాములుశెట్టి కుటుంబ సభ్యులు రూ.50 వేల నగదు విరాళాన్ని ఆలయ సిబ్బందికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలు ఆలయంలో పూజలు చేశారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయినాథ మందిరంలో ప్రత్యేక హారతుల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పల్లకి ఉత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సాయిసేవా సమాజం సభ్యులు పాల్గొన్నారు.

రహదారి మలుపు.. రక్షణ కరవు

ఆళ్లగడ్డ మండలంలోని పాతకందుకూరు గ్రామం ప్రధాన రహదారిలో కేసీ ఉప కాల్వ ప్రమాదకరంగా మారింది. గ్రామ సమీపంలోని మలుపు వద్ద చింతకొమ్మదిన్నె ఉప కాల్వ వెళ్తోంది. ఇటీవల కాల్వలో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. ఈ క్రమంలో కాల్వ రక్షణ గోడను ధ్వంసం చేశారు. మలుపులో కాల్వ ఉండటంతో వాహనదారులు గుర్తించలేకపోతున్నారు. ఒక వరుస దారి కావడంతో వాహనాలు అధిగమించే సమయంలో మలుపు వద్ద అదుపు తప్పి కాల్వలో పడే ప్రమాదముంది. అధికారులు కాల్వకు రక్షణ గోడ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

గుంత తీశారు.. వదిలేశారు

డోన్ పట్టణంలోని నెహ్రూనగర్‌లో గ్రామీణ బ్యాంకు సమీపంలో రహదారి పక్కన నీటి వాల్వ్ లీకేజీకి గురవుతుండటంతో మున్సిపల్ సిబ్బంది మరమ్మతుల కోసం గుంత తీశారు. మరమ్మతులు చేపట్టి గుంతను పూడ్చకుండా విస్మరించారు. దారి పక్కనే గుంత ఉండటంతో ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో పిల్లలు, వృద్ధులు ఆదమరిచి గుంతలో పడే ప్రమాదముంది. అధికారులు స్పందించి గుంతను పూడ్చితే ప్రమాదాలు జరగకుండా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

పంట దారి.. అధ్వానంగా మారి

బనగానపల్లి మండలంలో పంట పొలాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారి పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సార్బీసీ కాల్వ కింద మండలంలో సుమారు 20వేల ఎకరాలకు పైగా పంటలు సాగు చేస్తున్నారు. ఇక వ్యవసాయ బోర్ల కింద మరో 10వేల ఎకరాల వరకు వరి పంటలు సాగు చేస్తున్నారు. రహదారులు గుంతలమయంగా మారిపోవడంతో నిత్యం రైతులకు అవస్థలు తప్పడం లేదు. అధికారులు స్పందించి రహదారులను బాగు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బనగానపల్లి

వంతెన కష్టాలు తీర్చరూ..

సంజామల మండలంలోని గిద్దలూరులో బస్టాండు ప్రాంతం నుంచి గ్రామంలోకి చేరుకునే రహదారి మధ్యలో లోతట్టు వంతెన ఉంది. ఈ వంతెన పైకెక్కి సాగునీరు ప్రవహిస్తుండటంతో పాచి పేరుకుపోయింది. పాచిలో రాకపోకలు సాగించే సమయంలో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి బోల్తాపడటంతో వాహనదారులు గాయాల పాలవుతున్నారు. పాదచారులు జారి కిందపడుతున్నారు. అధికారులు స్పందించి లోతట్టు ప్రాంతంలో పైవంతెన నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సంజామల

నాణ్యమైన విద్యుత్తు అందించేలా చర్యలు

డోన్, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్తుశాఖ ఈఈ కమలాకర్‌రావు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో సమావేశ భవనంలో రాష్ట్ర విద్యుత్తుశాఖ అధికారులు చేపట్టిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది విద్యుత్తు సరఫరా, విద్యుత్తు బిల్లులు తదితర వాటిపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలు, సలహాలన్నింటిని తీసుకుని ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించేలా కృషి చేస్తారన్నారు. విద్యుత్తు అంతరాయాలు లేకుండా చూస్తారన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఈఈ కమలాకర్‌రావు, అధికారులు

సస్యరక్షణతో అధిక దిగుబడులు

డోన్, ప్యాపిలి, న్యూస్‌టుడే: మామిడిలో పూత, పిందె రాలకుండా సరైన జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చని యాగంటిపల్లె కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త

మామిడి పూతను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త, అధికారులు

డా.ఆదినారాయణ సూచించారు. గురువారం యు.కొత్తపల్లె గ్రామంలో రైతులకు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే తెగుళ్లు, పురుగుతో నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబరు నెలల్లో వర్షాలు కురవటంతో తోటలు బెట్టకు రాక పూతలు ఆలస్యం అయ్యాయన్నారు.

పశువైద్య శిబిరంతో ప్రయోజనం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని బేతంచెర్ల పశు వైద్య సహాయ సంచాలకురాలు డాక్టర్ జి.మాధవి పేర్కొన్నారు. హెచ్‌కొట్టాల, రహిమాన్‌పురం గ్రామాల్లో గురువారం ఏడీ మాధవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

డోన్, న్యూస్‌టుడే: పాడి రైతులు పశువులకు వచ్చే పశువ్యాధుల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని డోన్ పశువైద్యశాల ఏడీ డా.నాగరాజు అన్నారు. గురువారం సీసంగుంతల, దేవరబండ గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు.

జాతీయ రహదారి.. ప్రమాదకరంగా మారి

శిరివెళ్ల, ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: కడప- కర్నూలు 40వ జాతీయ రహదారిలో బుధవారం అర్ధరాత్రి దాటాక ప్రైవేటు ట్రావెల్ బస్సు టైరు పేలి డివైడర్ ఎక్కి రహదారి అవతల వస్తున్న కంటెయినర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో ప్రమాదాన్ని తక్షణమే గుర్తించిన ట్రావెల్ బస్సు క్లీనర్, ఇతర వాహనదారులు ఇనుక రాడ్ల సహాయంతో బస్సులోని అత్యవసర ద్వారాలను ధ్వంసం చేశారు. దాంతో బస్సులో ఉన్న ప్రయాణికులు బయటికి వచ్చేందుకు వీలు ఏర్పడిందని పలువురు ప్రమాద బాధితులు తెలిపారు. పోలీసులు, అగ్నిమాపక, వైద్యసిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో ప్రమాదతీవ్రతస్థాయి చాలా వరకు తగ్గినట్లయింది. హైవే నిర్వహణ ఏజెన్సీ సైతం ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ క్రేన్ల ద్వారా ట్రావెల్ బస్సు, కంటెయినర్‌ను రహదారి పక్కకు తరలించారు.

పూర్తిగా కాలిపోయిన బస్సు టైర్లు

ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

శిరివెళ్ల మెట్ట సమీపంలో ప్రమాదం జరిగిన ప్రాంతంలో చూడడానికి వచ్చి ప్రజలు

హామీ అమలు చేయకపోతే ఉద్యమం

డోన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఉద్యమిస్తామని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్‌యాదవ్ అన్నారు. గురువావరం స్థానిక కార్యాలయంలో చలో విజయవాడ రణభేరీ కార్యక్రమ గోడపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వశాఖల్లో ఉన్న ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. విద్యా సంస్థల్లో ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

డోన్, న్యూస్‌టుడే: యు.కొత్తపల్లె సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్తు కోత ఉంటుందని డీఈఈ నాగేంద్ర తెలిపారు. యు.కొత్తపల్లె, ఉంగరానిగుండ్ల గ్రామాల్లో శుక్రవారం ఉదయం 10 గం. నుంచి మధ్యాహ్నం 2 గం. వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లకు ఇచ్చిన హామీల సాధన కోసం దశలవారీగా పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్టీయూ మండలశాఖ అధ్యక్షుడు రామమోహన్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో మండలశాఖ ప్రధానకార్యదర్శి ఎ.విశ్వనాథ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర నాయకుడు జి.వి.రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీ ఉద్యమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు టి.శ్రీనివాసులు, భాస్కర్, కిరణ్, శ్రీనివాసకుమార్, మునీంద్ర పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించండి

బనగానపల్లి, న్యూస్‌టుడే: విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.మాధవస్వామి డిమాండు చేశారు. గురువారం బనగానపల్లి మండలంలో ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యంతర భృతి ప్రకటించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు జి.లింగమయ్య, మండల ప్రధాన కార్యదర్శి కె.రమేష్, బాలరాజు, బలరాముడు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

చిన్నారులు.. చిచ్చర పిడుగులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఆ విద్యార్థులు కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాలేదు. తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహంతో వారికి ఇష్టమైన యంగ్ మూడో ఆటలో నైపుణ్యాన్ని పెంచుకొని పోటీల్లో ప్రతిభను చాటి పతకాలు సాధిస్తున్నారు. చిన్నతనం నుంచే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు అందుకొని ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూ ఉన్నత లక్ష్యాల కోసం ముందుకు సాగుతున్నారు.

మరిన్ని పతకాలు సాధిస్తా
-శ్రీకృష్ణదేవరాయలు, ఆరో తరగతి

కోవెలకుంట్లలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ఈ విద్యార్థి పేరు శ్రీకృష్ణదేవరాయలు. వెలుగు కార్యాలయంలో బుక్ కీపర్‌లుగా పనిచేస్తున్న బాబు, ప్రమీల తల్లిదండ్రులు. ఈ విద్యార్థికి చదువుతోపాటు యంగ్‌మూడో ఆటపై ఆసక్తి ఉండటంతో తల్లిదండ్రులు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారు. 2022లో ఏడాది నవంబర్‌లో ఆదోనిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలోనూ బంగారు పతకం సాధించాడు. డిసెంబరులో నాసిక్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని వెండి బహుమతి గెలుచుకున్నాడు. 2023లో తిరుపతిలో జరిగిన అంతరాష్ట్ర తైక్వాండో పోటీల్లో బంగారు పతకం, 2024లో గోవాలో జరిగిన జాతీయస్థాయిలో బంగారు పతకం, 2025లో ముంబయిలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో వెండి పతకం సాధించాడు. అంతర్జాతీయ పోటీల్లో పతకం సాధించడమే లక్ష్యమంటున్నాడు విద్యార్థి.

ఆటలపై మక్కువ
- దర్శన్, ఆరో తరగతి

లైన్‌మెన్‌గా పనిచేస్తున్న నాగన్న, హుస్సేన్‌బీల కుమారుడు దర్శన్. సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థికి ఆటలపై మక్కువ ఎక్కువ ఉండటంతో తైక్వాండో, యంగ్‌మూడోలో శిక్షణ ఇప్పించడంతో పలు పోటీల్లో పాల్గొంటూ విజయాలు సొంతం చేసుకుంటున్నాడు. 2023లో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి యంగ్‌మూడో పోటీల్లో బంగారు పతకం, అదే ఏడాది తిరుపతిలో జరిగిన అంతరాష్ట్ర తైక్వాండో పోటీలో వెండి పతకం గెలిచాడు. అనంతరం నాసిక్‌లో జరిగిన జాతీయస్థాయి యంగ్‌మూడోలో వెండి పతకం, 2024లో ముంబయిలో జరిగిన పోటీల్లో వెండి పతకం, 2025లో పుణెలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించాడు.

సంక్షిప్త సమాచారం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని భారతీ విద్యామందిరంలో ప్రజ్ఞ డిగ్రీ కళాశాల విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, నిర్మల, సత్యప్రసాదు పాల్గొన్నారు.

డోన్, ప్యాపిలి, న్యూస్‌టుడే: రైతులు కందుల అమ్మకాల కోసం దిగుబడులను మార్కెట్‌కు తీసుకువస్తే అక్కడ సరైన సౌకర్యాలు కల్పించటంలో అధికారులు విఫలం అయ్యారని సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్ ఆరోపించారు. ఎక్కడా లేని విధంగా తూకం వేసేందుకు క్వింటాకు అదనంగా రూ.100 వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: సిమెంట్‌నగర్ గ్రామంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రానికి బండికారి వెంకటయ్య, దొనపాటి మద్దిలేటిరెడ్డిల సహకారంతో బెంచీలను అందజేశారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: కడప నగరంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న ఇస్తిమాలో పాల్గొనే వారికి ఆళ్లగడ్డ ముస్లింలు సేవలు అందిస్తున్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని వాసవీ డిగ్రీ కళాశాలలో చాగలమర్రి టోల్‌ప్లాజా రూట్ మేనేజరు కుతుబుద్దీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుఖప్రసవాల సంఖ్యను పెంచాలని వైద్యాధికారిణి డా.భవ్యశ్రీ పేర్కొన్నారు. పీహెచ్‌సీలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు గురువారం సమావేశం నిర్వహించారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: పోతుదొడ్డి గ్రామంలో జరగనున్న మౌలాలి స్వామి ఉరుసు ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై నాగార్జున సూచించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ గురువారం తెలిపారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణ సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఎస్సై రాజారెడ్డి నిర్వహించారు. స్థానిక ప్లాజా వద్ద ఎస్సై, హైవే పెట్రోలింగ్, పారా మెడికల్ సిబ్బంది సమన్వయంతో ఫేస్‌వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

శెట్టివీడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: గ్రామాల్లో పాడి రైతులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధకశాఖ ఏడీ డా.వరప్రసాదు తెలియజేశారు. శెట్టివీడు గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: ఉమ్మడి కర్నూలు జిల్లా బీసీల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని నియోజకవర్గం అధ్యక్షుడు వెంకటరమణ గౌడు కోరారు. ఈ నెల 25న కర్నూలులోని బీసీ భవన్‌లో సమావేశం ఉంటుందని తెలిపారు. గురువారం ఇందుకు సంబంధించిన గోడ పత్రాలను విడుదల చేశారు.

అవుకు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ ఎంతో అవసరమని, ప్రణాళికాబద్ధంగా చదివే వ్యక్తి ఉన్నత స్థాయికి చేరతారని స్థానిక ఎస్సై అశోక్ అన్నారు. సైబర్‌నేరాలపై గురువారం బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పలు విషయాలు చెప్పారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఎం.ఉప్పలూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఐదో తరగతి విద్యార్థి ఉపేంద్ర జోనల్‌స్థాయి పోటీల్లో బహుమతి సాధించాడు.

బీమాతో ఆర్థిక భరోసా

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై) పేదలకు అండగా నిలుస్తోందని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజనేయులు పేర్కొన్నారు. అహోబిలం గ్రామంలో గుండెపోటుతో కొమ్మి రమాదేవి మరణించడంతో, ఆమె కుమారుడు గోపిచంద్‌కు బీమా సొమ్ము రూ.2లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. గురువారం అహోబిలం యూనియన్ బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు బాధితుడికి బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌టీసీఎఫ్ఎల్ ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్‌కుమార్, కౌన్సిలర్లు అనిల్‌కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

డోన్ పట్టణాభివృద్ధికి కృషి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ పురపాలక సంఘం అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా అభివృద్ధి చేపడతామని మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలోని ఛైర్మన్ చాంబర్‌లో అధికారులు, వ్యాపారులతో సమావేశమయ్యారు. పట్టణంలో ఉపరితల వంతెన కింద సుందరీకరణ కోసం రూ.కోటి సీఎస్ఆర్ కింద మంజూరైందన్నారు. రెండు వారాల్లో పనులు పూర్తి చేయనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ రఘు, టీపీవో శబరీష్, ఆర్వో వేదవతి, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్

ఆర్టీసీ కార్మికుల ఆందోళన

ఆళ్లగడ్డ, డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఎన్ఎంయూ రాష్ట్ర కార్యదర్శి కె.రాజశేఖర్ అన్నారు. గురువారం ఎన్ఎంయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులు, గ్యారేజీ కార్మికులు డిపో ఎదుట ఒక రోజు నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత అమలు చేయాలన్నారు. అన్ని విభాగాల్లో పనిచేసే వారికి పదోన్నతులు ఇవ్వాలన్నారు. అందరికీ మెరుగైన వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు. కడప, తిరుపతి ఆర్టీసీ డీపీటీవోల నిరంకుశత్వాన్ని విడనాడాలని ఎన్ఎంయూఏ నంద్యాల జిల్లా ఛైర్మన్ సుదర్శన్‌రావు, డిపో కార్యదర్శి బాలమద్దయ్యలు డిమాండు చేశారు. గురువారం డోన్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఎన్ఎంయూఏ నాయకులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు.

ఆళ్లగడ్డ: నినాదాలు చేస్తున్న నాయకులు

(c) eenadu

వాసవీ మాత పాదాలు తాకిన భానుడి కిరణాలు

రొంపిచర్లలోని వాసవీ అమ్మవారి దేవస్థానంలో గురువారం అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. అమ్మవారి పాదాలను సూర్యకిరణాలు తాకాయి. ఈ దృశ్యాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారని పూజారి పి.వేమల శర్మ చెప్పారు.

- న్యూస్‌టుడే, రొంపిచర్ల

ఉపాధిలో సమస్యలుంటే ఫిర్యాదు చేయొచ్చు

టోల్‌ఫ్రీ నంబరుతో సేవలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం వీబీ-జీ రామ్‌జీ చట్టం-2025ను ఇటీవలే అమల్లోకి తెచ్చింది. గ్రామీణులకు ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడంతోపాటు పని కల్పించలేని పక్షంలో నిరుద్యోగ భృతి ఇవ్వనుంది. శ్రామికులకు మెరుగైన సేవలందించడం.. వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపించేందుకు కేంద్రం టోల్‌ఫ్రీ సేవలను అందుబాటులోకి తెచ్చింది. నూతన జాబ్‌కార్డుల జారీ, వేతన బకాయిలు, చేసిన పనులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, పని ప్రదేశంలో వసతులు కల్పించకపోవడం వంటి సమస్యలుంటే టోల్‌ఫ్రీ నంబరు 1800 200 1001కి ఫిర్యాదు చేయొచ్చు. ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. ఫిర్యాదును రికార్డు చేసి సంబంధిత అధికారులకు పంపిస్తారు. నిర్దేశిత గడువులోపు సమస్యల్ని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని డ్వామా అధికారులు తెలిపారు.

అయిదో రోజూ అదే ఉత్సాహం

చిలకలూరిపేటలో జాతీయ స్థాయి ఎడ్ల పోటీలు అయిదో రోజు గురువారం ఉత్సాహంగా సాగాయి. పోటీలను తిలకించేందుకు ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల నుంచి రైతులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ప్రాంగణం కిక్కిరిసింది. కలెక్టర్ కృతికా శుక్లా, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ కృష్ణారావు పోటీలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు.

– న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం

మాటిచ్చి.. నెరవేర్చి

నూతన రహదారిని ప్రారంభించిన పవన్ కల్యాణ్

అభిమానులకు అభివాదం చేస్తూ..

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్, నరసరావుపేట వ్యవసాయం, మల్లమ్మసెంటర్: ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మొదటిసారి కోటప్పకొండ పర్యటన విజయవంతమైంది. ఇచ్చిన హామీని నెరవేర్చిన సందర్భంగా కోటప్పకొండ, కొత్తపాలెం గ్రామస్థులు జేజేలు పలికారు. జనసేన, తెదేపా, భాజపా శ్రేణులు భారీగా తరలి వచ్చారు. గురువారం ఉదయం ఉప ముఖ్యమంత్రి కోటప్పకొండలో పర్యటించారు. కోటప్పకొండ చెక్‌పోస్టు నుంచి శిలాఫలకం వరకు అభిమానులకు అభివాదం చేసుకుంటూ వచ్చారు. శివుడి కుటుంబం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకం ఆవిష్కరించి రూ.3.90 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో కోటప్పకొండ - కొత్తపాలెం మధ్య ఎనిమిది కిలోమీటర్ల మేర నూతనంగా నిర్మించిన కోటప్పకొండ-కొత్తపాలెం రోడ్డును ప్రారంభించారు.

త్రికోటేశ్వరస్వామికి పూజలు

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తొలుత త్రికోటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. అర్చకులు, దేవాదాయ శాఖ ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన వివిధ పూజల్లో పాల్గొన్నారు. స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు స్వామి చిత్రపటాన్ని బహూకరించారు. ఆ తర్వాత పవన్ కల్యాణ్ కొండ చుట్టూ ప్రదక్షిణ మార్గం నిర్మాణానికి సంబంధించిన లేఅవుట్‌ను పరిశీలించారు.

త్రికోటేశ్వరస్వామి చిత్రపటాన్ని పవన్ కల్యాణ్‌కు అందజేస్తున్న ఆలయ అధికారులు, కలెక్టర్ కృతికా శుక్లా

హెలిప్యాడ్ వద్ద ఘనస్వాగతం

పవన్‌కల్యాణ్ ఉదయం 11 గంటలకు హెలికాప్టర్‌లో కోటప్పకొండ దిగువ భాగంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు వచ్చారు. కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ బి.కృష్ణారావు, జేసీ సంజనా సింహా, జిల్లా అటవీ శాఖాధికారి కృష్ణప్రియ, ఎమ్మెల్యే అరవిందబాబు తదితరులు ఘనస్వాగతం పలికారు. ఆయన ఎక్కడా మాట్లాడకుండా అభివాదాలతో ముందుకు సాగారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ శివశ్రీనివాస్, తెదేపా జిల్లా అధ్యక్షుడు షేక్ జానీసైదా, మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, చరణ్‌తేజ, ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ఛైర్మన్ మంజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తూ..

వన విహారి పార్కు సందర్శన

కోటప్పకొండ ఘాట్ రోడ్డులో అటవీశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన విహారి జింకల పార్కును పవన్ కల్యాణ్ సందర్శించారు. పార్కులోకి వెళ్లి జింకలకు ఆహారం అందించారు. ఇక్కడ మచ్చల జింకలు ఉన్నాయని, వాటి సంరక్షణకు ఇబ్బందులు కలగకుండా పర్యాటకుల సందర్శనకు అనుమతిస్తున్నామని ఎఫ్‌ఆర్‌వో మాధవరావు వివరించారు. వివిధ రకాల పక్షి జాతులు, వృక్షాలు, వాటివల్ల కలుగుతున్న ప్రయోజనాల్ని డీఎఫ్‌వో తెలియజేశారు. పార్కు సందర్శన నిమిత్తం నడుపుతున్న రైలును పరిశీలించి, దాని నిర్వహణ వివరాలను సిబ్బందిని అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

తీరిక లేదు.. నీటి తీరువా పట్టదు!

నరసరావుపేట, న్యూస్‌టుడే

రూ.24.10 కోట్ల మేర బకాయిలు

నీటి తీరువా వసూళ్లలో మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తున్నారు. తీరిక లేనట్లు.. ఆ పని తమది కాదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా జిల్లాలో రూ.కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఉద్యోగులు రైతుల వద్దకు వెళ్లకపోవడమే వసూళ్లలో ప్రగతి లేకపోవడానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

గతంలో వీఆర్‌వోలు, ఆర్‌ఐలు, తహసీల్దార్లు రైతుల వద్దకు వెళ్లి నీటి తీరువా వసూలు చేసేవారు. పల్లెల్లో దండోరా ద్వారా శత శాతం వసూళ్లు చేపట్టేవారు. మూడేళ్ల కిందట నీటి తీరువా బకాయిల వసూళ్ల ప్రక్రియను ఆన్‌లైన్ చేశారు. సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లకు ఆధార్, ఖాతా నంబరు చెబితే బకాయి ఎంతుందో తెలియజేసి కట్టించుకుంటున్నారు. కర్షకులే సచివాలయాలకు వెళ్లి నీటి తీరువా చెల్లించాలనే విధానంలోనే లోపం ఉందనే చర్చ నడుస్తోంది.

అవగాహన కల్పన ఏదీ?

ఏడాదికి మాగాణికి ఎకరాకు రూ.200, మెట్టకు రూ.100 చెల్లించడం రైతుకు ఏమంత కష్టం కాదు. పైగా తాము చెల్లించే పన్ను తిరిగి తమ పంటల సాగుకు ఉపయోగపడే సాగునీటి కాలువల మరమ్మతులకే ఉపయోగించే ఆలోచనను వారు స్వాగతించే పరిస్థితి ఉంటుంది. అయితే దీనిపై రైతులకు అవగాహన కల్పించట్లేదు.

❖ జిల్లాలో పత్తి కొనుగోళ్లు దాదాపు పూర్తయ్యాయి. ధాన్యం అమ్మకాలు ముమ్మరమయ్యాయి. మిరపతో పాటు ఇతర పంటల ఉత్పత్తుల అమ్మకాలు ప్రారంభం అవుతున్నాయి. ఇలాంటి తరుణంలో రైతుల వద్దకు వెళ్లి నీటితీరువా చెల్లించాలని కోరితే వారు స్వచ్ఛందంగా ముందుకొచ్చే అవకాశాలున్నాయి.

❖ 1434 ఫసలితో పాటు పాత బకాయిలను ప్రస్తుతం వసూలు చేస్తున్నారు. ఒక ఏడాది నీటి తీరువా చెల్లించకుంటే 6 శాతం వడ్డీ పడుతుంది. బకాయిలు పేరుకుపోతే వడ్డీ మోత బరువవుతుంది. ఈ విషయం కూడా చాలా మంది రైతులకు తెలియదు. ఇప్పటివరకు చూస్తే నీటి తీరువా వసూళ్ల ప్రగతి జిల్లాలో 12 శాతం లోపే ఉంది. బకాయిల వసూలుపై రెవెన్యూ శాఖాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

జిల్లాలో ఇలా.. అంశం	మొత్తం గ్రామాలు	ఖాతాల సంఖ్య	విస్తీర్ణం (ఎకరాల్లో)	బకాయిలు (రూ.లలో)
సర్వే నంబరు ప్రాతిపదికన	293	4,79,668	11,74,267	21,61,73,336
ఎల్‌పీఎం(ల్యాండ్ పార్శిల్ మ్యాప్)	124	95,197	2,26,819	2,49,02,383

పల్లెల్ని శుభ్రంగా మార్చేలా.. వ్యర్థాలకు అర్థం చెప్పేలా..

సత్తెనపల్లి, వినుకొండ, న్యూస్‌టుడే: పల్లెలను పరిశుభ్రంగా మార్చేలా, ఘన వ్యర్థాలకు కొత్త అర్థం చెప్పేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటోంది. ప్రతినెలా పారిశుద్ధ్య నిర్వహణపై ఐవీఆర్ సర్వే ద్వారా ప్రజల అభిప్రాయాలు సేకరించి సేవల్ని మెరుగుపరుస్తోంది. ఆ అభిప్రాయాలకు అనుగుణంగా పారిశుద్ధ్య నిర్వహణలో వెనుకబడిన జిల్లాలోని 50 పంచాయతీలను గుర్తించి వాటి బాధ్యులకు సత్తెనపల్లి మండలంలోని నందిగామ ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రంలో శిక్షణ ఇస్తోంది. రెండు బ్యాచ్‌లుగా 100 మందికి (పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవోలు) పల్నాడు, ప్రకాశం, కోనసీమ జిల్లాలకు చెందిన రిసోర్సు పర్సన్లు స్వచ్ఛతలో ఎలా మెరుగవ్వాలనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఒక్కో బ్యాచ్‌కు మూడ్రోజుల పాటు శిక్షణ కొనసాగుతోంది.

❖ గతంతో పోల్చుకుంటే పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులతో పాటు వివిధ ప్రోత్సాహకాలను కూటమి ప్రభుత్వం మెరుగ్గా అందజేస్తోంది. అయినా వందల పంచాయతీలు ఇంటింటా చెత్త సేకరణ, ఘనవ్యర్థాల నిర్వహణలో వెనుకబడేందుకు నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేమి కారణాలుగా తెలుస్తోంది. శిక్షణతో పంచాయతీల్లో వ్యర్థాల నిర్వహణ మెరుగుపడనుందని రిసోర్సు పర్సన్లు నరసింహనాయక్, చంద్రమోహన్, మధుమహేష్ తెలిపారు.

ఐవీఆర్‌ఎస్‌లో ప్రజల అభిప్రాయాలిలా (శాతాల్లో)..	అవును	లేదు
మీ ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతుందా?	66.1	33.9
వారానికి రెండుసార్లయినా చెత్త సేకరిస్తున్నారా?	63.2	36.8

- పారిశుద్ధ్య నిర్వహణపరంగా ప్రజల సంతృప్తిలో జిల్లా స్థానం : రాష్ట్రంలో 8
- జిల్లాలో గ్రామ పంచాయతీల సంఖ్య : 530
- ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాలున్నవి : 425
- వర్మీకంపోస్టు తయారు చేస్తున్నవి : 50లోపే
- పొడిచెత్తతో ఆదాయం పొందేవి : సగం వరకు

నందిగామలో కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీవోలకు అవగాహన కల్పిస్తూ..

...అలా స్నేహం కుదిరింది!

ప్రతి ఖాతాకు రూ.25 వేలు ఇచ్చేలా ఒప్పందం

హోటల్‌లో కలిసి మౌలాలి, సూర్య ప్రణాళిక

ఈనాడు – అమరావతి: చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వినియోగించేందుకు ప్రైవేటు బ్యాంకు మాజీ ఉద్యోగి మౌలాలి (ఏ6) పెద్దఎత్తున బ్యాంకు ఖాతాలు సమకూర్చాడు. ఇలా మూడేళ్లలో సూర్య(ఏ1)కు దాదాపు వందకుపైగా కరెంటు, పొదుపు ఖాతాలను ఇచ్చాడు. అద్దె ఖాతాల కేసు విచారణలో కీలక అంశాలు బయటకు వస్తున్నాయి. రెండో రోజు గురువారం కస్టడీలో సూర్య, సౌభాగ్యలక్ష్మిని పోలీసులు విచారించి వివరాలు రాబట్టారు.

ఇతర రాష్ట్రాల ఖాతాలూ ఇచ్చాడు

మ్యూల్ ఖాతాలు తెరిచే ప్రయత్నంలో ప్రధాన నిందితుడు సూర్య.. విజయవాడ ఏలూరు రోడ్డులోని ఓ ప్రైవేటు బ్యాంకుకు వెళ్లాడు. అక్కడ పనిచేసే మౌలాలి పరిచయం అయ్యాడు. కొత్తగా కరెంట్ ఖాతాలు తెరవాలని, నిబంధనలు ఏంటని ఏ1 వాకబు చేశాడు. మరిన్ని వివరాల కోసం సాయంత్రం హోటల్‌లో కలుద్దామని మౌలాలి చెప్పాడు. దీంతో ఆ రోజు సాయంత్రం హోటల్‌లో కలిసి మాట్లాడుకున్నారు. తనకు కమీషన్ ఇస్తే సాయం చేస్తానన్నాడు. ప్రతి ఖాతాకు రూ.40 వేలు ఇవ్వాలని మౌలాలి కోరాడు. చివరకు రూ.25 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఇలా స్థానిక ఖాతాలతోపాటు ఇతర రాష్ట్రాల వాటినీ సూర్యకు అందజేశాడు. 2022 నుంచి ఇద్దరి మధ్య బంధం బలపడింది. ఆగ్రా పోలీసులు మౌలాలిని గతంలో అరెస్టు చేయడంతో.. ఆయన పనిచేసే ప్రైవేటు బ్యాంకు విధుల నుంచి తొలగించింది. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడు. ఇతను దొరికితే ఇతర రాష్ట్రాల మూలాలు వెలుగుచూసే వీలుంది.

అంతా ఆయనే చేశాడు... అద్దె ఖాతాల విషయంలో తనకేమీ తెలియదని.. అంతా తన భర్త కృష్ణారెడ్డి (ఏ3) చూసుకునే వాడని సౌభాగ్యలక్ష్మి వెల్లడించింది. ఆమె స్వయంగా విజయవాడలోని సిటీ యూనియన్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, తదితర బ్యాంకుల్లో పొదుపు, కరెంటు ఖాతాలను తెరిచి, వాటిని దంపతులు సూర్యకు అందజేశారు. ఇంటి చుట్టుపక్కల వారితోనూ సౌభాగ్యలక్ష్మి ఖాతాలు తెరిపించింది. తన భర్త చెబితేనే ఖాతాలు తెరిపించినట్లు వెల్లడించింది. నిందితుడు కృష్ణారెడ్డి అనారోగ్యంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో కస్టడీకి తీసుకోలేదు. కోలుకున్నాక మరోసారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు తీసుకునే వీలుంది.



(c) eenadu

జిల్లాలో 190 క్లస్టర్లలో ప్రకృతి సాగు

మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు మేనేజరు అమలకుమారి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాను 190 క్లస్టర్లుగా విభజించి ప్రతి క్లస్టర్‌లో 125 ఎకరాల చొప్పున మొత్తం 23,750 ఎకరాల్లో రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించకుండా ఈ ఏడాది ప్రకృతి వ్యవసాయం అమలు చేస్తున్నట్లు ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు కె.అమలకుమారి తెలిపారు. నరసరావుపేటలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో జాతీయ సమీకృత సహజ వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌ల శిక్షణ తరగతుల్లో గురువారం ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగు చేసే రైతులకు ట్రేసబిలిటీ క్యూఆర్ కోడ్‌తో కూడిన సర్టిఫికేషన్ అందిస్తామన్నారు. ఈ విధానంలో భూమిలో కర్బన శాతం పెరిగి పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. నీటి కాలుష్యం తగ్గడంతో పాటు బోరు ఆధారిత వ్యవసాయంలో విద్యుత్తు వినియోగం కూడా తగ్గుతుందన్నారు. జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

అరాచకవాదుల్ని అధికారంలోకి రానివ్వం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి లాంటి అరాచకవాదుల్ని తిరిగి అధికారంలోకి రానిచ్చే సమస్యేలేదని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం విడుదల చేసిన ఓ వీడియోలో ఆయన మాట్లాడుతూ 2019-24 మధ్య రాష్ట్రంలో అరాచకాలు, హత్యలు, దమనకాండలు జరిగాయన్నారు. తల్లీచెల్లెని పార్టీ నుంచి బయటకు పంపి, బాబాయి హత్యతో పిన్ని నుదట తిలకం చెరిపివేశారన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే తెదేపా వారిని నరుకుతాం, చంపుతామని అంటూ వైకాపా నాయకులు నోరుపారేసుకోవడం సరి కాదని హితవు పలికారు. పిన్నెల్లిలో ఐదేళ్ల వైపాకా పాలనలో అరాచకం జరిగిందని, ఇద్దరిని హత్య చేసి 50మందిపై దాడులు చేశారన్నారు. కూటమి పాలనలో గురజాల నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, చంద్రబాబునాయుడు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు.

పాఠశాలల్లో వేడుకలు నిర్వహిస్తే చర్యలు

పెదకూరపాడు, సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పాఠశాలలను రాజకీయాలకు దూరంగా పెడుతోంది. రాజకీయ నాయకులు బడుల్లోకి ముందస్తు అనుమతులు లేకుండా ప్రవేశించరాదని ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు పాఠశాలల్లో నిర్వహించరాదని స్పష్టమైన ఆదేశాలను ఉన్నత స్థాయి నుంచి ఇచ్చారు. నిర్వహిస్తే ఎంఈవో-1, ఎంఈవో-2, హెచ్ఎంలను బాధ్యులు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఏర్పాట్లు చేసుకున్న తెదేపా నేతలకు ఉపాధ్యాయులు ఫోన్‌లు చేసి వేరే ప్రదేశాల్లో వేడుకలు నిర్వహించాలని కోరుతున్నారు. అడంబరాలు వద్దని, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు.

శరవేగంగా బైపాస్ నిర్మాణ పనులు

మిల్లుల వద్ద పనులు

పిడుగురాళ్ల, కొండమోడు, న్యూస్‌టుడే: నిధులు మంజూరు కావడంతో కొండమోడు- పేరేచర్ల నాలుగు వరసల రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొండమోడు నుంచి పిడుగురాళ్ల బైపాస్‌రోడ్డు వరకు 2.72 కిలోమీటర్ల దూరం రోడ్డు నిర్మాణం చేయనున్నారు. బైపాస్ నిర్మాణానికి రెండేళ్ల క్రితమే భూసేకరణ పూర్తి చేసి పరిహారం చెల్లించారు. ఆరు నెలల క్రితం పనులు ప్రారంభం కాగా కోటనెమలిపురి బస్టాప్ నుంచి బైపాస్‌రోడ్డు కిలోమీటరు పైనే మట్టితో నిర్మాణం చేశారు. మరోవైపు కోతల వాగులో వంతెన నిర్మాణ పనులు చేస్తున్నారు. కొండమోడు నుంచి సీతారామపురం వైపు వెళ్లే రోడ్డులో అండర్ పాస్ వంతెనకు దిమ్మెలు నిర్మాణం చేస్తున్నారు. కోనంకి మేజరుపై వంతెన నిర్మాణానికి మట్టితీశారు. కోనంకి మేజరుకు రెండు వైపుల పొలాల్లో చెట్లను తొలగించి పొలాన్ని చదును చేశారు. కొండమోడు ఎఫ్‌సీఐ గోదాము పక్కన మట్టి పోస్తున్నారు. బైపాస్ నిర్మాణ పనులు పూర్తి అయితే క్వారీ ట్రాక్టర్లు, లారీలు కొండమోడు గ్రామంలోకి వెళ్లకుండా నేరుగా ముగ్గు మిల్లులకు వెళ్లవచ్చు. దూరం తగ్గడంతోపాటు గ్రామస్థులకు వాహనాల మోత తగ్గనుంది.

మీ రాతే.. మీ భవిత

నేడు జాతీయ చేతిరాత దినోత్సవం

చేతిరాత సాధన చేస్తున్న విద్యార్థులు

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, దాచేపల్లి, ఈపూరు, న్యూస్‌టుడే: రాత బాగుంటే రీతి బాగుంటుందనేది నానుడి. మీ రాతే.. మీ భవిత. ఇది ప్రతి ఒక్కరికీ వర్తించే విషయం. మంచి దస్తూరి నేర్చుకోవడం కూడా విద్యాభ్యాసంలో ఒక భాగం అని జాతిపిత మహాత్మాగాంధీ ఎప్పుడో చెప్పారు. అందంగా రాయడం ఓ కళ. సాధనతో చేతిరాతను మార్చుకోవడం సులువే. ఉమ్మడి గుంటూరు జిల్లాలో చేతిరాత ఒక ఉద్యమంలా ముందుకు సాగుతోంది. పబ్లిక్ పరీక్షల కాలంలో విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారిస్తే మార్కుల్ని మెరుగుపర్చుకోవచ్చు. శుక్రవారం జాతీయ చేతిరాత దినోత్సవం. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

ఉద్యమంలా.. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామమోహనరావు యడ్లపాడు మండలంలో పనిచేస్తూ చేతి రాత ఉద్యమాన్ని చేపట్టారు. గత ఆరేళ్లుగా ఆయన అందమైన చేతిరాతను అందరికీ నేర్పిస్తున్నారు. గుంటూరుకే పరిమితమైన ఈ ఉద్యమం క్రమంగా రాష్ట్రమంతటా విస్తరించింది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆయన సొంత ఖర్చులతో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. మెటీరియల్ కూడా అందజేస్తున్నారు. ఇప్పటివరకు 6,300 మంది ఉపాధ్యాయులు, 80 వేల మందికి పైబడి విద్యార్థులకు అందమైన చేతిరాతను నేర్పించారు. రాతే.. మన భవిత పేరుతో క్యూఆర్ కోడ్ పుస్తకాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఉపాధ్యాయులు తొరటి శ్రీనివాసరావు, లాల్ అహమ్మద్, సీహెచ్ రమేష్ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.

అందంగా.. ఆకట్టుకునేలా..

- ❖ రాసేటప్పుడు పెన్సిల్ లేదా పెన్నును గట్టిగా పట్టుకోకూడదు. ❖ కాగితంపై నొక్కి పెట్టి రాయకూడదు. ❖ సరైన భంగిమలో కూర్చోవాలి. భుజాలు నిటారుగా ఉండేలా చూడాలి. కాలిపై కాలు వేసుకుని రాయకూడదు.
- ❖ పదాల మధ్య అవసరమైన ఖాళీని ఉంచాలి. కొట్టివేతలు లేకుండా జాగ్రత్తగా రాయాలి.
- ❖ తెల్ల కాగితంపై రాసేటప్పుడు లైన్ కిందకి.. పైకి అక్షరాలు వెళ్లకుండా చూడాలి.

25న రాష్ట్రస్థాయి పోటీలు

కాలిగ్రఫీ టీమ్ ఆఫ్ ఏపీ, గుంటూరు ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరులోని ఏసీ కళాశాలలో రాష్ట్రస్థాయి చేతిరాత పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో 1 నుంచి 10వ తరగతుల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనే అవకాశాన్ని కల్పించారు. విజేతలకు ప్రోత్సాహక నగదు, బహుమతులు అందించనున్నట్లు రామమోహనరావు తెలిపారు.

అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు జీతాలెందుకు?

చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, న్యూస్‌టుడే: ఎన్నికలకు ఏడాదిన్నర ముందు పాదయాత్ర చేసి అధికారంలోకి రావాలని జగన్ పగటి కలలుకంటున్నాడని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు విమర్శించారు. స్థానిక షాదీఖానాలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత శాసనసభలో సభ్యులుగా ఉన్న వైకాపా ఎమ్మెల్యేలు సమావేశాలకు హాజరుకాకుండా జీతాలు ఎందుకు తీసుకుంటున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వారికి జీతభత్యాలు చెల్లించొద్దని తాను స్పీకర్‌ను కోరుతున్నట్లు చెప్పారు. వైకాపా తరపున గెలిచిన ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతూ జగన్ ఓదార్పుయాత్ర చేస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి 20లక్షల కోట్ల పెట్టుబడి 25 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గుంటూరు-1 నియోజకవర్గ శాసనసభ్యుడు మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు జగన్ పరదాల చాటున తిరిగి ఇప్పుడు పాదయాత్ర చేస్తానని చెప్పడం వింతగా ఉందన్నారు. ముందు ప్రజలను క్షమాపణ కోరుతూ యాత్ర చేయాలని డిమాండ్ చేశారు.

జగన్ చేయాల్సింది తీర్థయాత్ర : మంత్రి నిమ్మల

పోటీలు తిలకిస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ కృష్ణారావు తదితర నాయకులు

చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే: జగన్ చేయాల్సింది పాదయాత్ర కాదని.. తీర్థయాత్ర అని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. చిలకలూరిపేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలను గురువారం రాత్రి మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్యకుమార్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనందబాబు, లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు తదితరులు తిలకించారు. ఎడ్ల యజమానులను ప్రోత్సహించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకోవడం, ప్రాంతీయ, కుల, మత, విద్వేషాలు రెచ్చగొట్టడమే జగన్ లక్ష్యమన్నారు. అయిదేళ్లలో రాష్ట్ర నీటిపారుదల రంగాన్ని వైకాపా ప్రభుత్వం విధ్వంసం చేసిందన్నారు. 8 లక్షల ఎకరాలకు సాగు నీరందించే రాష్ట్రంలోని 1050 ఎత్తిపోతల పథకాలను త్వరలోనే ఆధునికీకరించనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ జగన్ వైఖరితో సొంత పార్టీ నేతలే పారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రైతులకు ఆనందాన్ని కలిగించే విధంగా జాతీయ స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్న ప్రత్తిపాటి కృషి అభినందనీయమన్నారు.

ఎడ్ల యజమానులకు నగదు బహుమతి అందజేస్తున్న మంత్రులు రామానాయుడు, సత్యకుమార్, పక్కన ఎమ్మెల్యే ప్రత్తిపాటి తదితరులు

పోటీలు తిలకించిన కలెక్టర్, ఐజీ, ఎస్పీ

ఎడ్ల బలప్రదర్శన పోటీలను కలెక్టర్ కృతికా శుక్లా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ కృష్ణారావు గురువారం తిలకించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి వారికి స్వాగతం పలికారు. సబ్ జూనియర్స్ విభాగంలో గెలుపొందిన ఎడ్ల యజమానులకు కలెక్టర్, ఐజీ, ఎస్పీ బహుమతులు అందజేశారు. నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అధికారులను సత్కరించారు.

ఎరువులు అమ్మి.. నగదు వాడుకొని

ముప్పాళ్ల: ఎరువులు విక్రయించి నగదు సహకార సంఘానికి జమచేయకుండా సొంతానికి వాడుకున్న గిడ్డంగి గుమస్తాపై చర్యలు తీసుకోవాలని ధూళిపాళ్ల ఆంధ్రాబ్యాంకు రైతు సేవా సహకార సంఘం ఛైర్‌పర్సన్ కంచేటి సుబ్బారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుమస్తా అల్లూరి మల్లినాగశర్మ రూ.34.58 లక్షల విలువచేసే ఎరువుల నగదు సొంతానికి వినియోగించుకున్నాడు. ఛైర్‌పర్సన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తామని ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

ఈ-పంట నమోదు వేగవంతం చేయాలి

ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు

యడ్లపాడు, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ-పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుంచి అన్ని రకాల పథకాలు వర్తిస్తాయని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు అన్నారు. యడ్లపాడు మండలం మైదవోలు, నాదెండ్ల మండలం చందవరంలో నిర్వహిస్తున్న ఈ-పంట నమోదు ప్రక్రియను ఆయన గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ-పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. అగ్రిస్టాక్ పోర్టల్‌లో ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్, పంట కోత ప్రయోగాలు గడువులోగా పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. రైతులు కూడా స్వచ్ఛందంగా రైతు సేవా కేంద్రాలకు వచ్చి వివరాలు తెలియజేసి పంట నమోదు ప్రక్రియకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో హరిప్రసాద్, వీఏఏ గోపి, రైతులు కల్లూరి రామారావు, ఉప్పలపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వేంకన్నకు విశేష అలంకరణ

జిల్లా కేంద్రం నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ 12వ వార్షికోత్సవం పురస్కరించుకొని స్వామికి విశేష అలంకరణ చేశారు. ఆలయం వద్ద గురువారం అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట వ్యవసాయం

APS RTC
టెండరు ప్రకటన పల్లె వెలుగు

పల్నాడు జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్లు/ గ్యారేజీల క్లీనింగ్, స్వీపింగ్, మెయింటెనెన్స్ చేయుటకు మరియు ఏ.సి. బస్సులలో అటెండర్లను సరఫరా చేయుటకు, బస్ స్టేషన్లు నందలి టాయిలెట్స్ నిర్వహణకు & గ్యారేజీలలో వివిధ రకాల పనులు జాబ్ వర్కింగ్ ప్రాతిపదికన నిర్వహించుటకు అనుభవము, అనుభవం కలిగిన కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ వారి కార్యాలయములలో తేది.23-01-2026 నుండి తేది.04-02-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.05-02-2026న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, నరసరావుపేట నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఏదేని కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.E3/797(01)/2026-DPTO/P, తేది:22-01-2026 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

APS RTC
TENDER NOTICE పల్లె వెలుగు

Tenders are invited for **"Replacement of damaged main switches by providing cubical panel board in Bus Depot at Narasaraopeta, Palnadu District"**. Last date of receipt of application is **05-02-2026**. Tender schedules issued between **10.30 AM to 5.00 PM on 11-02-2026 and 10.30 AM to 12.00 Hours on 12-02-2026.** Filled and sealed tenders will be received up to **14.00 Hours on 12-02-2026** at Executive Engineer (Civil), APSRTC, Nellore. Tenders will be opened at 15.00 Hours at EE/NLR office. For full tender notice details, visit website. **http://www.apsrtc.ap.gov.in.** APSRTC reserves the write to cancel / postpone / reject any or all tenders in part or full with out assigning any reason at any stage. If any enquiry please contact in EE / APSRTC / NLR office during office Hours.

NO.33/EE-NLR/2025-26, Dt.19-01-2026 Executive Engineer, NELLORE

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
గుమ్మనంపాడు బ్రాంచ్, గుమ్మనంపాడు గ్రామం, పల్నాడు జిల్లా
నరసరావుపేట, సెల్: 97048 40030, 90529 64403

అద్దెకు/లీజుకు భవనము కావలెను

మా బ్యాంకు యొక్క గుమ్మనంపాడు శాఖ బదిలీ కొరకు గుమ్మనంపాడు మెయిన్ రోడ్ పరిధిలో అద్దె/లీజు కొరకు 2000 చ॥అ॥ల నుండి 2500 చ॥అ॥లు గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ కావలయును. గుమ్మనంపాడు ప్రాంతంలో ఆసక్తి వున్నవారు ఇతర వివరముల కొరకు పైన తెలిపిన బ్యాంకు చిరునామా నందు సంప్రదించగలరు.

తేది: 22-01-2026 రీజనల్ మేనేజర్, ఆర్.బి.ఓ.-IV నరసరావుపేట

వివాహిత ముక్కు కోసిన ప్రియుడు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఇంట్లో నిద్రపోతున్న మహిళ ముక్కు కోసిన ఘటన గురువారం పిడుగురాళ్లలో చోటు చేసుకుంది. పట్టణంలోని లెనిన్‌నగర్‌కు చెందిన ఓ మహిళ పాత ఇనుప సామగ్రి దుకాణంలో పనిచేస్తోంది. ఆమె చాలాకాలంగా భర్తకు దూరంగా ఉంటోంది. ఆమెతో బ్రహ్మానందరెడ్డి కాలనీకి చెందిన కంపా వెంకట్రావుకు పరిచయం ఏర్పడింది. ఇతను భార్యకు దూరంగా ఉంటూ ఆమెతో సహజీవనం చేస్తున్నాడు. కొన్ని రోజులుగా ఆమె దూరం పెట్టిందని అతడు కోపంతో ఉన్నాడు. ఈ క్రమంలో ఇంట్లో నిద్రపోతున్న సమయంలో కత్తి తీసుకొని వెళ్లి ఆమె ముక్కు కోసి పరారయ్యాడు. ఆమె కేకలు వేయటంతో చుట్టుపక్కల వారు వచ్చి 108కు సమాచారం ఇచ్చారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు.

20 లక్షల ఉద్యోగాల కల్పన కూటమి ప్రభుత్వ లక్ష్యం

మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు జానీసైదా తదితరులు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు జానీ సైదా అన్నారు. జిల్లా తెదేపా కార్యాలయంలో గురువారం పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో 2029 నాటికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పర్యటన సాగుతుందన్నారు. కేవలం 18 నెలల కాలంలోనే 15 లక్షల ఉద్యోగాలు సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సమంగా పరుగులు పెట్టిస్తుంటే మరోవైపు తల్లిని, చెల్లిని రోడ్డుపై నిలబెట్టిన వ్యక్తి కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పార్టీ కార్యాలయం కార్యదర్శి గొట్టిపాటి జనార్దన్, ఖలీల్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పేటలో నేటి నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చిలకలూరిపేటలోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలను శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ, ఆర్యవైశ్య కల్యాణ మండలం కమిటీ సభ్యులు తెలిపారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. మొదటిరోజు సుప్రభాతం, అభిషేకం, స్వామివారిని పెండ్లి కుమారుడిని చేయుట, సాయంత్రం అంకురార్పణ, గరుడ ప్రతిష్ఠ, హారతి ఉంటాయన్నారు. శనివారం ధ్వజారోహణం, నిత్యహోమం, శేషవాహన, సింహవాహన సేవ ఉంటాయన్నారు. ఆదివారం సూర్యప్రభ, చంద్రప్రభ వాహన సేవలు, సోమవారం స్వామివారికి కల్యాణ మహోత్సవం, గజవాహన సేవ, మంగళవారం హనుమత్, గరుడ వాహన సేవలు జరుగుతాయన్నారు. ప్రతిరోజు గ్రామోత్సవాలు, కోలాట ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఆలయ అర్చకుడు రామకృష్ణ, ఆలయ, కల్యాణ మండప కమిటీ సభ్యులు ఆలపాటి కాలేషా, చిలకల రామలింగేశ్వరరావు, చేవూరి కృష్ణప్రసాద్, కొత్త కోటేశ్వరరావు, ఆర్.సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నమీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును.(స్పాట్ క్యాష్) ✆ 87907 41166

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, సిటీ పరిధిలో 1250 చ॥గ॥ తూర్పు ఫేస్ ప్లాట్స్ సేల్, గోరంట్ల, ఆదిత్రీ యెల్లోరా ప్రక్కన రేట్ గజం 15000. 8790894569.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 96005 97690.

Wanted Cardiac and Neuro Cathlab Technician to work in Multy Speciality Hospital, Guntur. 92478 62689.

Wanted Phy, Chy JLs -2 Wardens -4 Computer Operator -1 Only ladies (For Hostel) & Office Staff. Contact ✆ 99496 77159.

TATA కంపెనీలో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీము లీడర్లు కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. 99089 85109.

ప్రముఖ హస్పటల్ గుంటూరు నందు మెడికల్ షాపులో పనిచేయుటకు ఇంటర్మీడియట్ లేదా బీఫార్మసి క్వాలిఫికేషన్ గలవారు సంప్రదించగలరు. 92478 62689.

ప్రముఖ టోల్ ప్లాజా నందు 10th - PGగల కంప్యూటర్ ఆపరేటర్, క్యాషియర్ కావలెను. 8 గం॥ల డ్యూటీ, భోజనం + వసతి ఉచితం. ✆ 90633 03539

గుంటూరు, ఆటోనగర్‌లో HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/గర్ల్స్ కావలెను. పార్ట్ టైమ్/ఫుల్ టైమ్. 77996 89889, 80745 46302.

గుంటూరులోని రియల్ బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్ (10), DDO లు (10) కావలెను. 78010 32689.

ఆఫీసు కోసం డిజిటల్ డిజైనర్ కావలెను. ఫోటోషాప్ మరియు పేజ్‌మేకర్‌లో డిజైనింగ్ అనుభవం ఉండాలి. సంప్రదించండి: 90008 73888.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజినందు Acedemic Incharge గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము:25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: డిగ్రీ నుండి పి.జి.వరకు. వయస్సు:30 నుండి 45 సంవత్సరాలు. సంప్ర॥ ఫోన్ నెంబర్: 9248713335.

గుంటూరులోని టూవీలర్ షోరూం నందు పనిచేయుటకు 5Yrs.Exp. GM, 3Yrs Exp. మేనేజర్, అకౌంటెంట్, 2Yrs. Exp.సేల్స్/ సర్వీస్ / టెక్నీషియన్స్ (ITI) కావలెను. ✆: 83416 22655.

రిసెప్షనిస్ట్, ఆఫీస్ అడ్మిన్ (లేడీస్) కావలెను. అర్హతః ఏదైన డిగ్రీ, అనుభవం గల వారికి ప్రాధాన్యత. మందిర డెవలపర్స్, అరండల్‌పేట, 12/3, గుంటూరు. ✆: 81210 20349.

రిసెప్షనిస్ట్ కమ్ ఆఫీసు అసిస్టెంట్ కావలెను. డిగ్రీ కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నాలెడ్జ్ 3 సం॥లు అనుభవం గలవారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

గుంటూరులోని కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారికి (M/F) సైట్ సూపర్‌వైజర్స్ కావలెను. అనుభవమునుబట్టి మంచి జీతం ఇవ్వబడును. వెంటనే సంప్ర॥ 97016 89312.

నిరుద్యోగ యువతకు Tally, MS Office, స్పోకెన్ ఇంగ్లీష్, Java, Python కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడును. భోజనం, వసతితో 78423 70066.

ప్రముఖ కాలేజీస్, స్కూల్స్, క్యాంపస్ వార్డెన్, టీచింగ్ నాన్‌టీచింగ్ హెల్పర్స్, గార్డ్స్, రిసెప్షన్, ఇంఛార్జ్, టెలికాలర్స్ కావలెను. 83411 77761/ 90632 22817.

AMR IndiaLtd. కృష్ణ జిల్లాలలో ఫీల్డ్ అసిస్టెంట్ కావలెను. శాలరీ: 21K & వసతి. అ:10th. ఇంటర్వ్యూ: 23 to 31st, Jan. గుంటూరు. 0863 4051359, 95159 78778.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్ట్‌లో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

ఏడు కిలోల గంజాయి పట్టివేత

గణపవరం (చిలకలూరిపేట గ్రామీణ): నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని చవిటిపాలెం రోడ్డులో గంజాయి విక్రయిస్తున్న అయిదుగురు యువకులను నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 7.130 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. చావపాటి అహ్మద్, జొన్నగడ్డ కమల్, షేక్ కరీం, పిసుక బస్వనాథ్ రాజు, షేక్ హారూఫ్ హుస్సేన్ అరెస్టయిన వారిలో ఉన్నారు.

పంట రుణాలు వసూలు చేయాలి

వినుకొండ రూరల్: రైతులకు పంటలు చేతికొస్తున్నందున రుణాలు సకాలంలో వసూలు చేయాలని జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు సిబ్బందికి సూచించారు. వినుకొండ సహకార సొసైటీ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వసూలు చేసిన మొత్తాన్ని నిర్ణీత కాలంలో బ్యాంకుకు జమ చేయాలన్నారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

వేల్పూరులో నేత్రదానం

కృష్ణవేణమ్మ

వేల్పూరు (శావల్యాపురం), న్యూస్‌టుడే : వేల్పూరు గ్రామానికి చెందిన బండారు కృష్ణవేణమ్మ (74) బుధవారం రాత్రి మృతిచెందారు. కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలు దానం చేయాలని నిర్ణయించుకుని జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి సంద్రపాటి చలపతిరావును సంప్రదించారు. ఆయన పెదకాకాని శంకర నేత్రాలయం వైద్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వైద్య సిబ్బంది గ్రామానికి చేరుకుని మృతురాలి కళ్ల నుంచి కార్నియా సేకరించారు. ఆమె కుటుంబ సభ్యులను గ్రామపెద్దలు అభినందించారు.

ఎస్సీ మహిళలకు వడ్డీ లేని రుణం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: జిల్లాలో షెడ్యూల్డ్ కులాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇంటి వద్దనే స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందుకోసం ప్రత్యేకంగా ఉన్నతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దీనిలో భాగంగా రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు ప్రధాన మంత్రి అనుసూచిత జాతీయ అభ్యుదయ యోజన పథకం కింద రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. 20 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు కలిగిన ఎస్సీ మహిళలకు రుణాలు అందిస్తామని, రుణాలు పొందిన వారు జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. రవాణా విభాగంలో ఆటోలు కొనుగోలు, వ్యవసాయ విభాగంలో ఆర్గానిక్ ఉత్పత్తుల తయారీ, బిస్కెట్లు, పేపర్ ప్లేట్లు, అగరబత్తీలు, చేపలు, ప్లాస్టిక్ వ్యాపారం తదితర వ్యాపారాలు నిర్వహించుకునేందుకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. అర్హులైన వారు ఆయా మండలాల్లోని వెలుగు కార్యాలయాల్లో సంప్రదించాలని ఆమె సూచించారు.

జీవనోపాధికి వెళ్లి మృత్యుఒడికి..

దిలీప్ (పాత చిత్రం)

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలో ములకలూరుకు చెందిన యువకుడు సోమెపల్లి దిలీప్ (22) హైదరాబాద్‌లోని సాగర్ రింగ్ రోడ్డు వద్ద టిప్పర్ ఢీకొని బుధవారం మృతి చెందాడు. అవివాహితుడైన ఇతను జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో ఉంటున్నాడు. వృథా సీసాలు ఆటోలో తరలిస్తుండగా టైర్ పంక్చర్ కావడంతో రోడ్డు పక్కన ఆటో ఆపి టైరు మార్చుతున్నాడు. ఆ సమయంలో వేగంగా వచ్చిన టిప్పర్ ఆటోను ఢీకొంది. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఒక్కగానొక్క కుమారుడి మృతితో తండ్రి కొండలు, తల్లి లక్ష్మీ తీవ్ర వేదనకు గురయ్యారు. గడిచిన నెల రోజుల్లో వేర్వేరు ఘటనల్లో గ్రామానికి చెందిన నలుగురు యువకులు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

కాలువలో గుర్తుతెలియని మహిళ మృతదేహం

నరసరావుపేట సెంట్రల్: రావిపాడు సమీపంలోని చిలకలూరిపేట మేజరు కాలువలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. గ్రామీణ ఎస్సై కిషోర్ వివరాల మేరకు నాలుగైదు రోజుల క్రితం మృతి చెంది ఉంటుందని, మేజరు కాలువ ఎగువ ప్రాంతం నుంచి మృతదేహం కొట్టుకొచ్చిందని, గుర్తించలేని విధంగా ఉందని చెప్పారు. సుమారు 35 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 157, రిటైల్ ధర - 184, చికెన్ విత్‌స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్ - 304.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 170, 179, 190 చికెన్ విత్ స్కిన్ - 330 చికెన్ స్కిన్‌లెస్ - 340.

బిర్యానీ తింటుంటే నగలు ఎత్తుకెళ్లారు

రూ.65 లక్షల చోరీ కేసు ఛేదించిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శరత్‌బాబు, ఎస్సై వాసు

కారంపూడి, న్యూస్‌టుడే: రోడ్డు పక్క బైకులు ఆపి బిర్యానీ తింటుంటే దొంగలొచ్చి దాడిచేసి రూ.30లక్షల నగదు, 13 కిలోల వెండి ఉన్న సంచి ఎత్తుకెళ్లారని బంగారు దుకాణం గుమస్తాలు ఆడిన నాటకాన్ని పోలీసులు రట్టు చేశారు. మాచర్ల నియోజకవర్గంలో సంచలనం రేపిన చోరీ కేసు వివరాలు గురువారం కారంపూడి సర్కిల్ కార్యాలయంలో సీఐ శరత్‌బాబు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. దుర్గి గ్రామానికి చెందిన కపలవాయి నాగ సాంబశివరావు బంగారు దుకాణం నడుపుతున్నాడు. ఈనెల 17న తన దగ్గర పనిచేసే పిడుగురాళ్లకు చెందిన కోటేశ్వరరావు కుమారుడు అనుమలశెట్టి సాయి వెంకటేష్‌కు రూ.30 లక్షల నగదు, 13 కిలోల వెండి ఇచ్చి పిడుగురాళ్లలోని చందుకు ఇవ్వాలని సూచించాడు. అతను స్నేహితులతో కలిసి కాజేసేందుకు నాటకమాడారు. ఆమేరకు మిరియాల మేజరు వద్ద బిర్యానీ తింటుండగా పిడుగురాళ్లకే చెందిన బొమ్మినీడి శ్రీను నేతృత్వంలో కందుకూరి నాని, పెళ్లూరి ఆంజనేయులు, మొగిలి అఖిల్‌లు ద్విచక్రవాహనాలపై వచ్చి దాడి చేసి నగదు, వెండిని అపహరించుకుపోయినట్లు సాయి వెంకటేష్ కారంపూడి పోలీసుకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను గురజాల కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. దర్యాప్తులో పోలీసులు సురేష్, రమణమూర్తి, మరియదాసు, రామకృష్ణ, శ్రీను, ప్రదీప్, కృష్ణానాయక్, రామభద్రరాజు, గోవిందనాయక్‌లు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ప్రజలతో మర్యాదగా మెలగండి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న ఈకేవైసీని త్వరగా పూర్తి చేస్తూనే సచివాలయ విధులను కూడా సక్రమంగా నిర్వహించాలని డిప్యూటీ ఎంపీడీవో బాల కోటేశ్వరరావు సిబ్బందికి సూచించారు. మండలంలో పిట్టంబండ, ఏనుగుపాలెం, నాగులవరం, గోకనకొండ సచివాలయాలను గురువారం తనిఖీ చేశారు. సచివాలయంలో హాజరు, రికార్డులు పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిర్ణీత సమయానికి సేవలు అందేలా చూడాలన్నారు. సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు రారనే పేరు లేకుండా చేయాలన్నారు. ప్రజలతో మర్యాదగా మెలుగుతూ వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని సూచించారు. గ్రామాల్లో ఏకీకృత కుటుంబ సర్వే చేస్తున్న సిబ్బందితో కలిసి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వీ ప్రభాకరరావు, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళలు విద్యావంతులు కావాలి

బాలికకు ఉపకార వేతనం అందిస్తున్న ఎమ్మెల్యేలు ఆంజనేయులు, నజీర్ అహ్మద్

వినుకొండ, న్యూస్‌టుడే: మహిళలు చదువుకోవాలని ఇస్లాం ధర్మం చెబుతోందని ఎమ్మెల్యే అహ్మద్ అన్నారు. కళాశాలలో చదువుకుంటున్న ముస్లిం బాలికలు 74 మందికి శివశక్తిలీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3లక్షల ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమాన్ని వినుకొండ షాదీఖానాలో గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తన సంస్థ ద్వారా ముస్లిం బాలికలకు ఆర్థిక ప్రోత్సాహం అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో మర్కస్ మసీదుకు ప్రభుత్వం ద్వారా సాయం అందిస్తామన్నారు. ఎన్నెస్పీలో షాదీఖానా కట్టిస్తానని ఈద్గా అభివృద్ధికి రూ.11లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి షమీమ్‌ఖాన్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ సంద్రపాటి సైదా, మున్సిపల్ కౌన్సిలర్ షకీల, తెదేపా పట్టణ అధ్యక్షుడు రోశయ్య, మాజీ అధ్యక్షుడు సౌదాగర్ జాని తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని నిర్మాణం అడ్డగింత

నరసరావుపేట సెంట్రల్, వ్యవసాయం, న్యూస్‌టుడే: మండలంలోని లింగంగుంట్లలో జిల్లా పోలీసు కార్యాలయం ఎదురు బజారులో వైకాపా నాయకులు చేపట్టిన ఆర్చి నిర్మాణాన్ని తెదేపా నాయకులు గురువారం అడ్డుకున్నారు. వివరాలు ఇలా.. గతంలో వైకాపా హయాంలో ఆ ప్రాంతంలో పార్టీ కార్యాలయాన్ని నిర్మించారు. ఈ కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఆర్చి నిర్మాణానికి రాత్రికి రాత్రే గుంతలు తవ్వి పిల్లర్లు పోసేందుకు వారు సిద్ధమయ్యారు. సమాచారం తెలుసుకున్న గ్రామ తెదేపా నాయకుడు గంగుల పెద్దిరెడ్డి మరికొందరు ఆర్చి నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాన్ని నిలిపివేయాలని డీఆర్వో మురళికి వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన ఆయన నిర్మాణ పనులను నిలిపివేయించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తెదేపా నాయకులు మాట్లాడుతూ అత్యంత కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ప్రాంతంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధమన్నారు. ఆర్చి నిర్మాణం చేస్తే రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో 60 అడుగుల రోడ్డు నుంచి రిక్షా సెంటర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న వాటర్‌ప్లాంట్ నుంచి వచ్చే వృథా నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్డు పాడవుతోంది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **- కుంచాల శ్రీనివాసరావు**
✔: ఆ ప్రాంతాన్ని పరిశీలించి వృథా నీరు కాలువలోకి వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. మరోసారి రోడ్డుపైకి నీరు రాకుండా చూడాలని ప్లాంట్ యజమానికి సూచిస్తాం. **- రఫీ, మున్సిపల్‌డీఈ** – న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

? నరసరావుపేటలోని అరండల్‌పేటలో కోతుల బెడద ఎక్కువగా ఉంటోంది. కోతుల గుంపు ఇళ్లపైకి చేరి సామాన్లు చిందరవందర చేస్తున్నాయి. **- కృష్ణమూర్తి** ✔ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనల మేరకు తగిన చర్యలు చేపడతాం. **- జ్యోతి, మున్సిపల్ ఏఈ** – న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

? చిలకలూరిపేట మార్కండేయనగర్ మొదటి లైన్‌లో రోడ్డు, మురుగు కాలువ లేకపోవడంతో వర్షాలు పడినప్పుడు నీరు నిలబడి చుట్టుపక్కల వారికి అసౌకర్యంగా మారింది. వ్యర్థాలు కూడా రోడ్డుపైనే ఉంటున్నాయి. **- ప్రసాద్** ✔ పరిశీలించి త్వరలో ఆ ప్రాంతంలో రోడ్డు, కాలువలు ఏర్పాటు చేస్తాం. స్థానికులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. **- అల్తాఫ్, పురపాలక సంఘ ఏఈ** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? ఏనుగుపాలెంలో వినుకొండ-అద్దంకి ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన వ్యర్థాలు పారబోస్తున్నారు. గాలి వీచినప్పుడు చెత్తంతా సమీప ఇళ్లు, రోడ్డుపై రాకపోకలు సాగించే వాహన దారులపై పడుతున్నాయి. **- గ్రామస్థులు, ఏనుగుపాలెం** ✔ చెత్తను సంపద కేంద్రానికి తరలించేలా చూస్తాం. **- శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, ఏనుగుపాలెం** – న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

? తలార్లపల్లెలో మురుగునీరు ప్రధాన రోడ్డు రహదారిపై ప్రవహిస్తోంది. సైడు కాలువలు పూర్తిగా పూడిపోయాయి. **- సత్యనారాయణ, తలార్లపల్లె** ✔ కాలువల్లో పూడిక తీయించి మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకుంటాం. బ్లీచింగ్ చల్లిస్తాం. **- ప్రభాకర్, కార్యదర్శి** ? ఐనవోలులో సైడు కాలువలపై దుకాణాలు ఏర్పాటు చేయడంతో కాలువలు పూడికతో నిండి సాగర్ కాలువల నుంచి వస్తున్న నీరు రోడ్డుపైకి చేరుతోంది. ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. **- లక్ష్మీనారాయణ, ఐనవోలు** ✔ కాలువ నీరు రోడ్డుపైకి రాకుండా తగిన చర్యలు తీసుకుంటాం. కాలువలపై ఏర్పాటు చేసిన దుకాణాలు తొలగిస్తాం. **- వెంకట్రావు, కార్యదర్శి, ఐనవోలు** – న్యూస్‌టుడే, నూజండ్ల

నూతనోత్తేజం నింపిన ఉప ముఖ్యమంత్రి పర్యటన

పవన్‌కల్యాణ్‌కి మిరపకాయలు అందిస్తున్న గోనేపూడి రైతు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: కోటప్పకొండపై త్రికోటేశ్వరస్వామి దర్శనానికి, కోటప్పకొండ-కొత్తపాలెం మధ్య నిర్మించిన నూతన రహదారి ప్రారంభించటానికి తొలిసారి నరసరావుపేట నియోజకవర్గానికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాక కూటమి నేతలు, జనసేన పార్టీలో నూతనోత్సాహం నింపింది. పవన్ కల్యాణ్ పర్యటనకు జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన జిలానీతో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పార్టీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని అడ్డుకోవడంలో స్థానిక నేతలు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు జిలానీ పేర్కొన్నారు.

వసతులు కల్పించాలని వినతి.. గోనేపూడి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేశారు. పాఠశాలలో 244 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఉన్నత పాఠశాలగా మార్చిన తరువాత తరగతి గదుల కొరత ఉందని, కనీసం 5 తరగతి గదులు కేటాయించాలని, పదో తరగతి విద్యార్థులకు కంప్యూటర్ విద్య కోసం ల్యాబ్, ఆట స్థలం, క్రీడా పరికరాలు సమకూర్చాలని గోనేపూడి గ్రామస్థులు, విద్యార్థులు డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేశారు.

'ధన్యవాదాలు.. డిప్యూటీ సీఎం సార్'..

కోటప్పకొండ- కొత్తపాలెం మధ్య నిర్మించిన ఈ రహదారితో శివరాత్రి ఉత్సవాలకు వచ్చే సుమారు లక్షన్నర మంది భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయని, కొత్తపాలెం గ్రామ పరిసరాల్లో రైతులు గోనెపూడి ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తొలగనున్నాయని నూతన రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా గోనేపూడి విద్యార్థులు, రైతులు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ని కలిసి తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. రహదారి సౌకర్యం కల్పించినందుకు 'ధన్యవాదాలు డిప్యూటీ సీఎం సార్' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వారి వద్దకు వెళ్లిన డిప్యూటీ సీఎం వారిని పలకరించి వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. రైతులు ఆయనకు మిరప కాయలను అందించారు.

సందడిగా కనపర్రు

నేడు

నాదెండ్ల (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే: నాదండ్ల మండలం కనపర్రులోని పునీత జోజప్ప దేవాలయంలో మరియ యోసేపుల కల్యాణ నిశ్చితార్థ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నారు. దీన్ని ఏటా జనవరి 23న గ్రామ పండగలా నిర్వహించడం ఆనవాయితీ. గ్రామంలో చర్చి నిర్మాణానికి స్థల వితరణ చేసిన బ్రాహ్మణ మహిళ పేరిట తొలి పూజ నిర్వహిస్తారు. పండగ సందర్భంగా నిర్వహించే దివ్య పూజాబలికి ముఖ్య అతిథిగా గుంటూరు మేత్రాసన పీఠాధిపతి బిషప్ చిన్నాబత్తిన భాగయ్య, పలువురు మత గురువులు హాజరవుతారని స్థానిక విచారణ గురువు ఫాదర్ లూర్దురాజు బందనాథం తెలిపారు. మధ్యాహ్నం కానుకలు, కొవ్వొత్తుల సమర్పణ, గ్రామంలో తేరు ప్రదక్షిణ నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వడియరాజులు నిర్మించిన విద్యుత్తు ప్రభ ఆకట్టుకుంది. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

కోటప్పకొండపై సామూహిక అక్షరాభ్యాసాలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: వసంత పంచమి పురస్కరించుకొని కోటప్పకొండపై త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో డి.చంద్రశేఖరరావు ఓ ప్రకటనలో తెలిపారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: కోటప్పకొండ తిరునాళ్లకు ప్రభలు వెళ్లేందుకు ఆటంకం కలగకుండా విద్యుత్తు లైన్ల మార్పిడి పనులు చేపడుతున్నామని డీఈఈ ఆర్.అశోక్‌కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా పట్టణంలో పలు ప్రాంతాలలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. అడ్డరోడ్డు కూడలి, పురుషోత్తమపట్నం, శాంతినిలయం, తండ్రి సన్నిధి, మార్కండేయనగర్, భావనారుషినగర్, సుగాలీకాలనీ, శాంతినగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కళాశాల కరస్పాండెంట్‌గా నల్లపాటి

నరసరావుపేట వ్యవసాయం: పట్టణంలో నందమూరి బసవతారకం అండ్ నల్లపాటి వెంకటేశ్వర్లు చౌదరి కళాశాలను ఇటీవల హైకోర్టు ఉత్తర్వుల మేరకు శ్రీ త్రికోటేశ్వరస్వామి ఎడ్యుకేషనల్ సొసైటీకి స్వాధీనం చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా నల్లపాటి రామచంద్రప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన విద్య అందించటంతో పాటు కళాశాలకు పూర్వ వైభవం తెస్తామన్నారు.

పాత కోటయ్య ఆలయానికి మెట్ల మార్గం!

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: కోటప్పకొండపై పాత కోటయ్య స్వామి ఆలయం వరకు మెట్ల మార్గ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు. గురువారం త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ కోటప్పకొండ-కొత్తపాలెం రోడ్డు నిర్మాణాన్ని గత వైకాపా నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉప ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయించి ఆయన చేతుల మీదుగా ప్రారంభించుకోవటం ఆనందంగా ఉందన్నారు. ప్రసాదం స్కీం కింద రోప్‌వే పనులు త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

చిలకలూరిపేట ఆర్టీసీ డీఎంగా వేణు

చిలకలూరిపేట : చిలకలూరిపేట ఆర్టీసీ డిపోనకు నూతన మేనేజర్‌గా యద్దనపూడి వేణు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈనెల 26న ఆయన విధుల్లో చేరనున్నట్లు ప్రస్తుత డిపో మేనేజర్ రాంబాబు తెలిపారు. ఈయన బాపట్ల ఆర్టీసీ డిపోనకు బదిలీపై వెళ్లనున్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, అద్దంకి వరప్రసాద్, పావులూరి వెంకటేశ్వర్లు, మువ్వా సుబ్బారావు, థామస్, నక్కా శ్రీను, రమేష్, శ్రీను నాయక్, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాలలో వార్షిక తనిఖీ

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా ఉపవిద్యాశాఖాధికారి సుభాని గురువారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఆరుగురు ప్రధానోపాధ్యాయులతో కూడిన ప్యానల్ సభ్యులతో కలిసి ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. తరగతి రికార్డులు చూసి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేశారు. పది విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక అమలుపై ఆరా తీశారు.

రీసర్వే పూర్తికి రైతులు సహకరించాలి

నూజండ్ల, న్యూస్‌టుడే: రీసర్వే త్వరితగతిన పూర్తి చేయడానికి రైతులు సిబ్బందికి సహకారం అందించాలని తహసీల్దార్ రమేష్‌కుమార్ కోరారు. నూజండ్లలో జరుగుతున్న రీసర్వేను ఆయన గురువారం పరిశీలించారు. ఏ రోజు సర్వే చేయనున్నామో ముందస్తుగా రైతులకు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు అందుబాటులో ఉంటే సర్వే త్వరగా పూర్తవుతుందని తెలిపారు. సందేహాలు ఉంటే సర్వే బృందాన్ని సంప్రదించాలన్నారు. సర్వే పూర్తయితే భూసమస్యలు పరిష్కారం కావడంతో పాటు కొత్త పాసుపుస్తకాలు వస్తాయని వివరించారు. సర్వేయర్ చండీరాణి, రైతులు సిబ్బంది ఉన్నారు.

మహిళాభ్యున్నతికి ఒయాసిస్ సేవలు అభినందనీయం

కుట్టుమిషన్లు అందుకున్న మహిళలతో కలెక్టర్ కృతికాశుక్లా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి, సంస్థ అధ్యక్షురాలు జయమ్మ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: మహిళల అభ్యున్నతికి ఒయాసిస్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ కృతికా శుక్లా కొనియాడారు. పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్ భవనంలో సంస్థ 19వ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, సంస్థ అధ్యక్షురాలు కందిమళ్ల జయమ్మతో కలిసి మహిళలకు కుట్టుమిషన్లు, దివ్యాంగులకు ట్రై-సైకిళ్లు, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త తోట రాజరమేష్, కమిషనర్ శ్రీహరిబాబు, సంస్థ కార్యదర్శి కరణం విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఎం.డి కరీమ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

అమ్మవారి సేవలో ఎస్సీ కమిషన్ సభ్యుడు

దుర్గి, న్యూస్‌టుడే: పల్నాడులో ప్రసిద్ధి చెందిన అడిగొప్పుల శ్రీనిదానంపాటి అమ్మవారిని గురువారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు మేకల భిక్షం (అలియాస్ దాసు) కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చంపేట ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా శ్రీనివాసరావు

అచ్చంపేట, న్యూస్‌టుడే: అచ్చంపేట ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా క్రోసూరు కార్యాలయంలో డీటీగా పని చేస్తున్న సీహెచ్ శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఆమేరకు కలెక్టర్ కృతికా శుక్లా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జిగా క్రోసూరు తహసీల్దార్ వీవీ నాగరాజు ఉన్నారు. నాలుగు నెలల నుంచి తహసీల్దార్ నియామకం జరగకపోవడంతో మండలంలో రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయి.

కమనీయం.. శ్రీవారి కల్యాణం

కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

అమరావతి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని మల్లాదిలో కొలువై ఉన్న వేంకటేశ్వరస్వామి 49వ వార్షిక తిరునాళ్ల మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు వినుకొండ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి కల్యాణం నిర్వహించారు. ఆలయ ట్రస్టీ ఏలూరి నారాయణమూర్తి ఏర్పాట్లను పర్యవేక్షించారు. బొబ్బిలి యుద్ధం నాటకం, కోలాటం, భజనలు అలరించాయి. గ్రామపెద్దలు భవిరిశెట్టి వెంకట్రామయ్య, తులసి కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, డీలర్ వెంకయ్య, సదాశివరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాత అంబాపురంలో వీధికుక్కలు వృద్ధులు, పిల్లలపై దాడులు చేస్తున్నాయి. అధికారులు స్పందించి కుక్కల బెడదలేకుండా చర్యలు తీసుకోవాలి. **- రామిరెడ్డి, పాత అంబాపురం** ✔ కుక్కలను పట్టి దూర ప్రాంతాలకు తరలిస్తాం. **- రామ్‌సైదులు, పంచాయతీ కార్యదర్శి, పాత అంబాపురం**

అందుబాటులోకి మరుగుదొడ్డి

స్పందన: అమరావతి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని జూపూడి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మరుగు దొడ్డి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మరుగుదొడ్డికి విరిగి పోయిన తలుపు తీసేసి కొత్తది ఏర్పాటు చేశారు. మరమ్మతులు చేయించి చిన్నారులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

మద్యం మత్తు.. యువత చిత్తు!

ముప్పాళ్లలో బ్రీత్ ఎనలైజర్ పరీక్ష

సత్తెనపల్లి, రఘురామ్‌నగర్, ముప్పాళ్ల, న్యూస్‌టుడే: సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకుంటున్న వారిలో యువకులే ఎక్కువగా ఉంటున్నారు. తాగి వాహనాలు నడుపుతూ తమకు హాని చేసుకుంటున్న వారు అవతలి వ్యక్తుల ప్రాణాలు సైతం తీస్తున్నారు. చాలా మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. తాగి వాహనాలు నడిపే వారిని నిలువరించేందుకు పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటున్నా.. స్వీయ జాగ్రత్తలు పాటించక పోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ❖ సత్తెనపల్లిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి కుమారుడు మద్యం మత్తులో ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డుపై పడిపోయి మృతి చెందాడు.

❖ సత్తెనపల్లి- నరసరావుపేట రహదారిపై మద్యం మత్తులో ద్విచక్ర వాహనాన్ని ఓ యువకుడు వేగంగా నడుపుతూ ఎదురొచ్చిన ఆటోను ఢీకొని అతడితోపాటు మరొకరు చనిపోయారు.

❖ ధూళిపాళ్ల, క్రోసూరులో జరిగిన ప్రమాదాల్లోనూ యువకులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రాణాలు పోగొట్టుకున్నారు. ప్రమాదాల నివారణలో భాగంగా పోలీసులు చర్యలు చేపడుతున్నా స్వీయ నియంత్రణ లేమితో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మద్యం తాగి వాహనాలు నడిపే వారికి బ్రీత్ ఎనలైజర్స్‌తో పోలీసులు పరీక్షలు చేసి కేసులు నమోదు చేసి కోర్టుల్లో హాజరు పరుస్తున్నారు. బ్రీత్ ఎనలైజర్‌లో నమోదయ్యే పాయింట్లను బట్టి మత్తు తీవ్రత ఎక్కువగా ఉంటే రూ.10 వేలకు పైగా కోర్టులు జరిమానాలు విధిస్తున్నాయి. కొందరికి జైలుశిక్ష కూడా విధిస్తున్నారు.

ఏడాదిలో 888 కేసులు

2025 జనవరి నుంచి డిసెంబరు వరకు సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లోని 10 పోలీసు స్టేషన్లలో మొత్తం 888 కేసులు నమోదయ్యాయి. అత్యధికంగా ఆగస్టులో 369, జులైలో 221 కేసులు నమోదయ్యాయి. సత్తెనపల్లి పట్టణ పరిధిలో 116, మండలంలో 99, ముప్పాళ్ల 83, రాజుపాలెం 101, నకరికల్లు 115, అమరావతి 47, అచ్చంపేట 31, పెదకూరపాడు 90, క్రోసూరు 117, బెల్లంకొండ మండలంలో 89 మందిపై కేసులు నమోదయ్యాయి. ❖ ఈ ఏడాది తనిఖీలు విస్తృతం చేశామని డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపకూడదని, యువకులు స్వీయజాగ్రత్తలు పాటించాలని కోరారు.

వ్యర్థాలు కుళ్లబెడితే భూమికి రక్ష

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం కేసానుపల్లి గ్రామ సచివాలయంలో గురువారం రైతులకు భూమి ఆరోగ్యం, భూసారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వ్యవసాయ పరిశోధన కేంద్రం, జంగమహేశ్వరపురం శాస్త్రవేత సైదా నాయక్, జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఎం.అరుణ పాల్గొన్నారు. రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి అరుణ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతుల్లో భూసారాన్ని పెంచుకోవాలంటే పచ్చి రొట్ట పైర్లు సాగు చేయాలని, పంట వ్యర్థాలు కాల్చకుండా కుళ్లబెడితే భూమి సారవంతంగా మారి దిగుబడి బాగుంటుందన్నారు.

పని ఒత్తిడి తగ్గించాలి

మాచర్ల: గ్రామ రెవెన్యూ అధికారులపై పని ఒత్తిడి పెరగడంతో గుండెపోటుకు గురై పలువురు మరణిస్తున్నారని, పని ఒత్తిడి తగ్గించాలని గురువారం మాచర్ల తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు రెవెన్యూ అధికారులు వినతిపత్రం అందించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఉపముఖ్యమంత్రితో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి

నకరికల్లు, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా కోటప్పకొండకు వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను తెదేపా రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీచౌదరి గురువారం కలిసి నకరికల్లు మండలంలో సమస్యల గురించి వివరించారు. చేజర్ల గ్రామంలో బేతరాజు చెరువు, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని, కుంకలగుంట ప్రధాన రహదారి పూర్తి చేయాలని విన్నవించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేజర్ల ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. కుంకలగుంట గ్రామంలో కాపులను బీసీ(వాడబలిజ) లుగా గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు బాజీ చౌదరి తెలిపారు.

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు

వేల్పూరు(అచ్చంపేట) న్యూస్‌టుడే: గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వేల్పూరు సిమ్స్ పాఠశాలలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమస్థానంలో నిలిచిన గుజరాత్‌టైటాన్స్ జట్టుకు ట్రోఫీని పాఠశాల డైరెక్టర్ పద్మావతి అందజేశారు. బెంగళూరు రాయల్‌ఛాలెంజ్ జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. బెస్ట్‌బౌలర్‌గా సూర్య, బ్యాట్స్‌మెన్‌గా చింటు, కీపర్‌గా మణిదీప్ నిలిచారని ప్రిన్సిపాల్ కొండవీటి కిషోర్ తెలిపారు.

పెట్టుబడులకు స్వర్గధామంగా రాష్ట్రం

అమరావతి, న్యూస్‌టుడే : అంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని, అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషితోనే సాధ్యమైందని మండల తెదేపా అధ్యక్షుడు మంచినేని రాజ అన్నారు. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని రక్షించి పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించి యువత భవిష్యత్తు కోసం పరిశ్రమలను తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలకు నమ్మకం, భరోసా ఉందన్నారు.

వ్యాధులు ప్రబలేలా పరిసరాలు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : మండలంలోని గోళ్లపాడు కేజీబీవీలో పరిసరాలు, డ్రైనేజీ వ్యవస్థ విద్యార్థినులకు వ్యాధులు ప్రబలేలా ఉన్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ అమూల్య ఆందోళన వ్యక్తం చేశారు. మురుగు నీరు బయటకు వెళ్లక దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. ఈ సమస్యపై తక్షణమే దృష్టి సారించాలన్నారు.

పశువుల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

దొడ్లేరు(అచ్చంపేట): పశువుల ఆరోగ్యసంరక్షణ కూటమిప్రభుత్వ ధ్యేయమని మండల తెదేపా అధ్యక్షుడు మొగల్‌జాన్ పేర్కొన్నారు. గురువారం ఆయన క్రోసూరు మండలం దొడ్లేరులో పశుసంవర్ధకశాఖ నిర్వహించిన పశుఆరోగ్యశిబిరంలో మాట్లాడారు. దొడ్లేరు వైద్యులు కె.రవికిరణ్, పశుసంవర్ధకశాఖ సిబ్బంది సేవలందించారు.

పాఠశాల బస్సులు జాగ్రత్తగా నడపాలి

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న సంజీవ్‌కుమార్, అధికారులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పాఠశాల బస్సులను డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని జిల్లా రవాణాశాఖ అధికారి జి.సంజీవ్‌కుమార్ చెప్పారు. గురువారం పట్టణంలోని బాలాజీ కల్యాణ మండపంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పాఠశాలల బస్సు డ్రైవర్లు, క్లీనర్లకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సుల్లో విద్యార్థులు గొడవ చేస్తున్నారని డ్రైవర్లు వెనక్కి తిరిగి మాట్లాడవద్దని సూచించారు. ప్రతి బస్సుకు క్లీనర్లు కచ్చితంగా ఉండాలన్నారు. బస్సుల్లో నుంచి పిల్లలను జాగ్రత్తగా దించాలని చెప్పారు. డ్రైవింగ్ చేసే సమయంలో ఫోన్ మాట్లాడవద్దని చెప్పారు. మాక్స్ విజన్ ఆసుపత్రి, లైఫ్ ఆసుపత్రి వైద్యులు 220మంది డ్రైవర్లు, క్లీనర్లకు కంటి పరీక్షలు, బీపీ, మధుమేహం పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు సీహెచ్ రాంబాబు, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు దిక్సూచి

పెదకూరపాడు, దుర్గి, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు దిక్సూచి అని, సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి ఓటు వజ్రాయుధంలా పనిచేస్తుందని ఎంఈవోలు ఏకుల ప్రసాదరావు, సత్యనారాయణ అన్నారు. గురువారం పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మై ఇండియా మై ఓట్ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. దేశ భవిష్యత్తును మార్చే ఆయుధాన్ని అమ్ముకోకుడదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా, ఫారం-6 ద్వారా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. ❖ మండలంలోని బూత్‌లెవల్ అధికారులు ఈనెల 25న వారికి సంబంధించిన పోలింగ్ బూత్‌లలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ వరకుమార్ సూచించారు. గురువారం ఆయన బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

భావనారుషి స్వామికి ప్రత్యేక పూజలు

మాచవరం, అచ్చంపేట, న్యూస్‌టుడే : శ్రీభద్రావతి సమేత భావనారుషి స్వామి కల్యాణ మహోత్సవం గురువారం మాచవరంలో ఘనంగా ప్రారంభమైంది. స్థానిక పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈవేడుకల్లో, తొలిరోజు స్వామి దంపతులకు మంగళ స్నానాలు, అలంకరణ నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ❖ అచ్చంపేటలోని సత్తెమ్మ తల్లి ఆలయ వార్షిక కల్యాణమహోత్సవం ఈనెల 25న జరుగుతుందని ఆలయ ఈవో కోటేశ్వరరావు తెలిపారు. కల్యాణం, ఉత్సవ మూర్తుల గ్రామోత్సవం ఉంటుందని, ఎమ్మెల్యే ప్రవీణ్ పాల్గొంటారని తెలిపారు.

స్పెల్‌బీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రశంసాపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

విజయపురిసౌత్: స్పెల్‌బీ పోటీల్లో మాచర్ల మండలం కొప్పునూరు, కంభంపాడు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కొప్పునూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థి జె.నేహాశరణ్య, కంభంపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి.వెంకటదీప్తి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు మండల, జిల్లా స్థాయిల్లో ప్రతిభ కనబరిచారు. ఈ నెల 31న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

అమరావతి రహదారికి మోక్షం

అమరావతి, లేమల్లె, న్యూస్‌టుడే: అమరావతి ప్రధాన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. పదేళ్ల క్రితం వేసిన రహదారి ధ్వంసమై గోతులు మయంగా మారింది. గత ప్రభుత్వంలో పాలకులకు స్థానికులు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోలేదు. దీనిపై ఈనాడులో కొన్ని నెలలుగా వరుస కథనాలు ప్రచురితం కావడంతో ప్రభుత్వం స్పందించింది. గుంటూరు రహదారిలోని అమరావతి శివారు నుంచి అమరేశ్వరాలయం వరకు ఉన్న ప్రధాన రహదారికి రూ. 2.7 కోట్లు మంజూరు చేశారు. రెండు రోజులుగా పనులు చేస్తున్నారు. వచ్చే నెలలో మహాశివరాత్రి ఉత్సవాలు ఉన్న నేపథ్యంలో ప్రధాన రహదారి బీటీ రోడ్డు వేయడంపై స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి డివైడర్‌ను కూడా రంగులతో ముస్తాబు చేస్తామని ఆర్‌అండ్‌బీ సత్తెనపల్లి డివిజన్ డీఈ కృష్ణారెడ్డి తెలిపారు. రహదారి నిర్మాణ పనులను ఆయన గురువారం పరిశీలించారు.

మురుగు పారక అవస్థలు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : ముప్పాళ్ల గ్రామం నుంచి తురకపాలెం రోడ్డులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(ఉర్దూ)తోపాటు శివాలయం ఎదుట మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. శుభ్రంచేసి చాలా రోజులు కావడంతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. ప్లాస్టిక్, చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి కాలువల్లో మురుగు ముందుకు కదలట్లేదు. బడికి వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, శివాలయానికి వచ్చే భక్తులు, పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బంది పడుతున్నారు. మురుగు కాలువల శుభ్రతకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం గామాలపాడులో కృష్ణా నది నుంచి సరఫరా అవుతున్న తాగునీరు కొన్ని రోజులుగా కలుషితం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేశారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చొరవతో గురువారం గ్రామంలో పలు చోట్ల బోర్లు వేయించారు. ప్రత్యామ్నాయంగా నీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్థులు ఊరట పొందారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, అధికారులు, స్థానిక నాయకులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

చెత్తకు నిప్పు.. పర్యావరణానికి ముప్పు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అంజనాపురంలో సేకరించిన వ్యర్థాలను రహదారి పక్కన పడేసి నిప్పుపెడుతున్నారు. పొగతో అటువైపు రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు చెత్తను అక్కడే పడేయడంతో కుక్కలు అక్కడకు చేరి వ్యర్థాలు రహదారులపై పడేయడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి చెత్త తొలగించి సంపద కేంద్రానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

అవీ ఇవీ

క్రీడాకారుడికి అభినందన

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా సీనియర్ వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో మాచర్ల పట్టణ యువకుడు విజయం సాధించడం అభినందనీయమని మండవ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మండవ రవి అన్నారు. మాచర్లకు చెందిన మంజుల అశోక్ దేశ స్థాయిలో కేల్ ఇండియా పోటీలో తృతీయ స్థానం సాధించారని అభినందించారు. రూ.10 వేలు అందజేశారు.

ఈ-పంటతో బహుళ ప్రయోజనాలు

క్రోసూరు(అచ్చంపేట): క్రోసూరు మండలం 88త్యాళ్లూరు, అందుకూరు గ్రామాల్లో గురువారం ఈ పంట నమోదును మండల వ్యవసాయాధికారి వి.వేణుగోపాల్ పరిశీలించారు. ఈ-పంట నమోదుతో బహుళప్రయోజనాలున్నాయని రైతులకు వివరించారు. *క్రోసూరు మండలం దొడ్లేరులోని గ్రామసచివాలయాన్ని గురువారం తహసీల్దార్ నాగరాజు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

బెల్లంకొండ: బెల్లంకొండ గ్రామంలో విద్యుత్తు నియంత్రికలో మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఇన్‌ఛార్జి అధికారి డి.పవన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పట్టణంలోని సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి బాధ్యుడు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ తెలిపారు.

అన్నదాతల సంక్షేమానికి రాయితీలు

రెంటచింతల,: పాల ఉత్పత్తి పెరిగి అన్నదాతలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు రాయితీలు ఇస్తున్నట్లు పశువైద్యులు నాగార్జున తెలిపారు.

క్రైం కార్నర్

కాలువలో పడి వ్యక్తి మృతి

గురజాల, న్యూస్‌టుడే : మాడుగుల శివారులోని జనార్దనపురం వద్ద దైద మేజరు కాలువలో పడి దుర్గి మండలం అడిగొప్పుల గ్రామానికి చెందిన ఆరికట్ల వెంకట్రామయ్య గురువారం మృతిచెందాడు. అడిగొప్పుల నుంచి గురజాల వస్తూ మేజర్ వద్ద పొలాన్ని పరిశీలించడానికి కాలువ దాటుతుండగా ప్రమాదవశాత్తు పడిపోయాడు. రైతులు గుర్తించి గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేసరికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గురజాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాళం వేసిన ఇంట్లో నగలు చోరీ

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి పట్టణ పరిధిలోని ఓ ఇంట్లో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. పట్టణానికి చెందిన మునగ ఏడుకొండలు భట్రుపాలెం గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. గురువారం తెల్లవారుజామున ఇంటికి వచ్చారు. 15 గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండిని దుండగులు అపహరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భాస్కర్ తెలిపారు.

అర్ధరాత్రి స్కూటీ అపహరణ

వెల్దుర్తి, న్యూస్‌టుడే: రాత్రి ఇంటి ముందు నిలిపిన స్కూటీ ఉదయానికి మాయమైంది. మండాది గ్రామంలోని ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపల్ సరికొండ శ్రీనివాసరాజు బుధవారం రాత్రి ఇంటి ముందు ద్విచక్ర వాహనాన్ని ఉంచాడు. చోరీకి గురైందని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పరస్పర కేసులు నమోదు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం రామాపురం గ్రామంలో బుధవారం తెదేపా, వైకాపా వర్గాల మధ్య జరిగిన పరస్పర దాడుల ఘటనకు సంబంధించి కేసులు నమోదు చేసినట్లు సీఐ పి.భాస్కర్ తెలిపారు. ఘటనలో తెదేపాకు చెందిన ఆరుగురు, వైకాపాకు చెందిన ఏడుగురిపై వేర్వేరుగా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. గ్రామంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

బ్యాంకు సిబ్బంది నిరసన

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: బ్యాంకు పనిదినాలు వారానికి 5 రోజులు మాత్రమే ఉండాలని కోరుతూ బ్యాంకు సిబ్బంది గురువారం నిరసన తెలిపారు. మాచర్ల పట్టణంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాచర్ల శాఖ, బజార్ బ్రాంచ్, సాగర్‌రోడ్ బ్రాంచ్, యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు కలిసి యూఎఫ్‌బీయూ (యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్) పిలుపు మేరకు మాచర్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బ్యాంకు ముందు నిరసన తెలిపారు.

108లో సుఖప్రసవం

అచ్చంపేట: మండలంలోని కోనూరుకు చెందిన లక్ష్మీ గురువారం పురిటినొప్పులతో బాధపడుతుండగా 108 వాహనంలో తరలించారు. మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో వాహనంలోనే 108 సిబ్బంది విజయ్‌కుమార్, పైలెట్ సాంబశివరావు ప్రసవం చేశారు.

మందుబాబులకు జరిమానా

సత్తెనపల్లి: పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో మద్యం తాగుతూ పట్టుబడిన నలుగురిని గురువారం స్థానిక కోర్టులో హాజరుపర్చారు. రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) జె.సుజన్‌కుమార్ రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

శిక్షణ నిలయం.. నిత్య ఆదాయం..!

ఆదర్శంగా నందిగామ చెత్త సంపద కేంద్రం

నందిగామ, రెంటపాళ్ల, కొమెరపుడి, న్యూస్‌టుడే: సత్తెనపల్లి మండలం నందిగామ స్థానిక సంస్థల పాలకులు, ప్రభుత్వ యంత్రాంగానికి శిక్షణ నిలయంగా మారింది. తెదేపా గత పాలనలో కోడెల శివప్రసాదరావు చొరవతో స్వచ్ఛ గ్రామంగా రూపుదిద్దుకోవడానికి పదేళ్ల కిందట బీజం పడింది. సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు సంపద సృష్టి కేంద్రం ఏర్పడింది. గ్రామంలో ప్రతి రోజు క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరుగుతోంది. ఐటీసీ, సెర్ప్ సంస్థల నేతృత్వంలో ఘనవ్యర్థాల యాజమాన్యంలో భాగంగా హరిత రాయబారులు తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారు. కాగితాలు, అట్టలు, కవర్లు, ప్లాస్టిక్, ఇనుప వస్తువులు వేరు చేయడం నిత్యకృత్యంగా జరుగుతోంది. నిల్వ చేసిన వ్యర్థ వస్తువులను విక్రయించి ఆదాయాన్ని పంచాయతీకి జమ చేయడాన్ని ప్రభుత్వ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడి చర్యల ఫలితంగా స్వచ్ఛత గ్రామ పంచాయతీ అవార్డులు, ప్రశంసలు కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిలో అందుకుని ఆదర్శంగా నిలుస్తోంది. ❖ గత సర్పంచి చెంబేటి నాగమల్లేశ్వరి, ఆమె భర్త బొల్లయ్య ప్రత్యేక దృష్టి సారించడంతో శిక్షణ కేంద్రం ఏర్పడింది. ఇక్కడ దశాబ్ద కాలంగా పరిసరాల పరిశుభ్రత, ఘనవ్యర్థాల నిర్వహణపై నిరంతరం శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లోని వివిధ మండలాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాలు, హరిత రాయబారులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గురువారం శిక్షణకు వచ్చిన వారితో సంపద కేంద్రం సందడిగా కనిపించింది.

(c) eenadu

జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు
అలుపెరుగని పోరాట యోధుడు
అనితర సాధకుడు...
ఆంధ్రప్రదేశ్ పరిపాలకుడు
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లోక నాయకుడు,
మా మార్గ నిర్దేశకుడు, మా భావి నాయకుడు,
మా అభిమాన రాష్ట్ర మంత్రి వర్యులు
శ్రీ నారా లోకేష్‌బాబు గారికి
హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు
దామచర్ల సత్యనారాయణ (సత్య)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డ్ ఛైర్మన్, జోన్-I కో-ఆర్డినేటర్

(c) eenadu

నారసింహునికి ముడుపుల పూజ

పుష్పాలంకరణలో స్వామివారు

సీతానగరంలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణం కొలువుదీరిన లక్ష్మీనరసింహుడికి 50 వేల మంది ముడుపులు సమర్పించిన సందర్భంగా ఏప్రిల్ నెలలో 'నవ నరసింహ యాగం' నిర్వహించనున్నట్లు అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు ప్రకటించారు. గురువారం ముడుపుల పూజలు చేపట్టి, మూల విరాట్‌ను తులసి, పూలమాలలతో అలంకరించారు. దర్శనాలకు భక్తులు పోటెత్తారు.

– న్యూస్‌టుడే, సీతానగరం

పొలం మురిసేలా.. గొంతు తడిసేలా

పైపులైన్ల ద్వారా పెద్దగెడ్డ నీరు

వేల మందికి ఉపయోగం

– న్యూస్‌టుడే, పాచిపెంట, పార్వతీపురం, సాలూరు

ఉమ్మడి జిల్లాలోని కీలకమైన ప్రాజెక్టుల్లో ఒకటైన తోటపల్లి నుంచి పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదు. దీనికి ప్రత్యామ్నాయంగా పెద్దగెడ్డను తీర్చిదిద్దనున్నారు. ఏళ్ల నాటి ఈ జలాశయం నుంచి సాలూరు, పాచిపెంట, రామభద్రపురం మండలాల్లోని వేల ఎకరాలకు సాగు, వందలాది ఇళ్లకు తాగు నీరు అందించేందుకు ప్రణాళిక వేశారు. అందులో భాగంగా భారీ పైపులైన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎం.క్యాడ్(ఆయకట్టు ప్రాంత అభివృద్ధి ఆధునికీకరణ పథకం) కింద రూ.78.20 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

ప్రతిపాదనలు ఇలా..

★ మోడర్నైజేషన్ ఆఫ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ కింద జలాశయాన్ని ఆధునికీకరించనున్నారు.

★ పథకం పరిధిలో ప్రస్తుతమున్న కాలువల స్థానంలో పైపులు ఏర్పాటు చేస్తారు. వాటి ద్వారా సాగునీరు అందిస్తారు.

★ ఈ వ్యవస్థతో నీటి వృథాకు అడ్డుకట్ట పడమే కాకుండా శివారుకు సైతం చేరుతుంది. గండ్లు పడేందుకు అవకాశం ఉండదు. తుపాన్ల సమయంలో కోతలను నివారించవచ్చు.

★ నీటి నిల్వలపై అవగాహన కలుగుతంది

★ ఆయా అంశాలపై సర్వే చేసేందుకు ఓ గుత్తేదారు సంస్థకు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు రూ.18 లక్షలు వెచ్చించనున్నారు.


పైపులైన్ల ఏర్పాటుకు సంబంధించిన ఊహాచిత్రం(పైన ప్రాజెక్టు)

సాలూరుకు తాగునీరు..: పెద్దగెడ్డ నుంచి సాలూరు పట్టణ ప్రజలకు తాగునీరు అందించనున్నారు. అమృత్ పథకం కింద రూ.100 కోట్లు మంజూరు చేశారు. 24 కిలోమీటర్ల మేర పైపులైన్, మరో 60 కి.మీ పొడవున సబ్‌లైన్(అనుసంధానం) వేసి కుళాయిలకు కనెక్షన్లు ఇవ్వనున్నారు.

ప్రస్తుతం ఇలా.. ఆయకట్టు: **7500** ఎకరాలు నిల్వ సామర్థ్యం: **1** టీఎంసీ కాలువల పొడవు: **18** కి.మీలు

నిపుణుల తనిఖీ..

★ ఇటీవల కేంద్ర జల సంఘం నుంచి నిపుణులు వచ్చి ప్రాజెక్టును సందర్శించారు.

★ ఇక్కడి నీటి లభ్యతను పరిశీలించారు. ఒకవేళ అభివృద్ధి పనులు చేపడితే రెండు పంట కాలాల్లో నీరు ఇవ్వాల్సి ఉంటుంది.

★ ఆ స్థాయిలో నీరు ఉందా? లేదా? అనే అంశాలను తెలుసుకున్నారు.

★ ఖరీఫ్‌లో నీటి లభ్యత? తర్వాత ప్రవాహ స్థితిని అంచనా వేశారు. అన్నీ సంతృప్తికరంగా ఉన్నట్లు తేల్చారు

★ అనుమతులు లభిస్తే ఆధునికీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది.

పరిశీలన పూర్తి..

'ఆధునికీకరణ పనులకు సంబంధించి ఇప్పటికే పరిశీలన పూర్తయింది. నీటి లభ్యత, నిల్వ సామర్థ్యాన్ని అంచనా వేశారు. గొట్టాల అమరికతో ఖరీఫ్, రబీ సీజన్లలో 60 క్యూసెక్కుల నీరు సరఫరా అవుతుంది. మరో 19 క్యూసెక్కులు ప్రాజెక్టులో ఉంటుంది. తాగునీటికి సైతం ఇబ్బంది ఉండదు' అని **జలవనరుల శాఖ ఈఈ ప్రదీప్** తెలిపారు. సకాలంలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని **ప్రాజెక్టు డీఈ శ్రీనివాసరావు, అభివృద్ధి పనుల ఇన్‌ఛార్జి డీఈ సురేష్** తెలిపారు.

పర్యాటక హబ్‌గా కుశలోయ జలపాతం

ఆకట్టుకున్న గిరిజన బాలికల థింసా నృత్యం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ప్రకృతి అందాలనడుమ ఆకట్టుకుంటున్న జలపాతాలను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం కుశలోయ జలపాతం వద్ద స్వయంభూగా వెలసిన శివలింగానికి గురువారం పూజలు చేసి, జలపాతాన్ని ప్రారంభించారు. విప్ మాట్లాడుతూ.. గిరిజనుల శ్రమదానంతో మట్టితో మెట్లు, వాటికి అనుసంధానంగా కర్రలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పర్యాటకుల సందడి పెరిగితే శని, ఆదివారాల్లో ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనుందని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జలపాతానికి చేరుకోవడానికి అవసరమైన పూర్తి సమాచారం కోసం క్యూఆర్ కోడ్‌తో కూడిన బోర్డులను ఏర్పాటు చేయిస్తామన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

జలపాతం వద్ద విప్ జగదీశ్వరి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి, జేసీ, సబ్ కలెక్టర్లు

కరి.. ఇక రా మరి

నెలాఖరుకు సంరక్షణ కేంద్రం సిద్ధం?

ప్రస్తుత పరిస్థితి ఇదీ..

★ దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయి

★ సోలార్ కంచె కింద మూడు పిల్లర్లు వేయాలి

★ షెడ్లు దాదాపు అందుబాటులోకి వచ్చాయి. రంగులు వేయడం వంటి తుది పనులు చేయాలి

గుచ్చిమిలో ఏర్పాటు చేసిన క్రాల్స్

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో ఏనుగుల సమస్యను అధిగమించేందుకు.. వాటిని సురక్షిత ప్రాంతానికి తరలించడమే సరైన మార్గమని అధికారులు నిర్ణయించారు. దీని కోసం 2017-18లోనే మక్కువలోని జంతికొండ ప్రాంతాన్ని అటవీశాఖ గుర్తించి, అక్కడికి తరలించే ఏర్పాట్లు చేయాలని ప్రతిపాదించింది. అయితే అప్పట్లో స్థానికంగా ఎదురైన అవాంతరాలను అధిగమించలేక మిన్నకుండిపోయారు. తాజాగా సీతానగరం మండలం గుచ్చిమి దగ్గరకు తరలించి, సంరక్షించే దిశగా చర్యలు చేపట్టారు. దీనికోసం రూ.3 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నెలాఖరుకు ప్రారంభించాలని భావిస్తున్నారు.

ఏ పనులు చేయాలంటే..

● కరిరాజులు బయటకు రాకుండా ఉండేందుకు 'ఎలిఫెంట్ ప్రూఫ్ ట్రెంచ్'ను గుచ్చిమి రిజర్వు అటవీ ప్రాంతం చుట్టూ తవ్వాలి. సుమారు అయిదు కిలోమీటర్ల పొడవున కందకాల ఏర్పాటుకు రూ.24.18 లక్షలతో ప్రతిపాదించారు.

గజరాజులను అదుపులోకి తీసుకొచ్చేందుకు వీలుగా 'క్రాల్'లో ఉంచాలి. వాటిని ముందుగానే ఇక్కడకు తీసుకురావాలి. ఈమేరకు ప్రత్యేక మార్గం అవసరం. ఎంతమేరకు అక్కడకు చేరుతాయో చూడాల్సిందే.

● బోరు బావులు, సోలార్ పంపు సెట్, పైపులైను, ట్యాంకు, ఇనుప స్టాండు నిర్మాణానికి రూ.15 లక్షలు

● క్రాల్ కమ్ షెడ్ల నిర్మాణానికి రూ.7.97 లక్షలు

● సంరక్షణ ప్రాంతాన్ని బాగు చేయడానికి రూ.1.40 లక్షలు

● మూడు పెర్క్యులేషను ట్యాంకుల తవ్వకానికి రూ.2.86 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించారు

స్థలం కోసం ప్రతిపాదన

ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని సిద్ధం చేశాం. చిన్న చిన్న పనులే మిగిలి ఉన్నాయి. అప్రోచ్ రోడ్డు వేయాలి. దీనిపై రెవెన్యూ శాఖకు స్థలం కోసం ప్రతిపాదనలు పంపించాం. గజరాజులను తీసుకువచ్చి, ఇక్కడ ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. – జీఏపీ.ప్రసూన, డీఎఫ్‌వో

ఇవెప్పుడు చేస్తారో?

★ సంరక్షణ కేంద్రంలో విద్యుత్తు శాఖ అయిదు స్తంభాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. డబ్బులు కూడా చెల్లించేశారు.

★ ఈ కేంద్రానికి చేరుకునేందుకు చిలకపాలెం- రాయగడ రోడ్డు (అప్పయ్యపేట) నుంచి గుచ్చిమి రిజర్వు అటవీ ప్రాంతానికి కిలోమీటరు పొడవున అప్రోచ్ రోడ్డు వేయాల్సి ఉంది.

వృత్తే కాదు.. మనసూ బంగారమే

కళాశాలల అభివృద్ధికి రూ.11 లక్షల వితరణ

'ఇదే కళాశాలలో చదివి, మంచి ఉద్యోగంలో స్థిరపడ్డా. నా వంతుగా విద్యాలయం అభివృద్ధికి సాయం చేస్తున్నా. మీరూ(ప్రస్తుత విద్యార్థులు) ఉన్నత స్థానాలకు చేరుకుని మంచి పేరు తీసుకురావాలి'

– పార్వతి, బంగారు ఆభరణాల డిజైనర్

ప్రిన్సిపల్‌కు చెక్కు అందిస్తున్న పూర్వ విద్యార్థిని పార్వతి

పాచిపెంట, న్యూస్‌టుడే: విద్యార్థినిగా గురువులు చెప్పే పాఠాలు గుర్తుంచుకుని ప్రతిభతో ఉన్నత స్థానానికి చేరిన ఆమె.. విద్యాబుద్ధులు నేర్పిన చదువుల గుడినీ మర్చిపోలేదు. పూర్వ విద్యార్థిగా ఆ కళాశాలకు అపూర్వ సాయం అందించారు. ఒకటి, రెండు కాదు.. రూ.11 లక్షల సాయానికి ముందుకొచ్చారు.

పాచిపెంట మండలం పి.కోనవలస గిరిజన బాలికల గురుకులంలో చదువుకున్న కోస్టువలస గ్రామానికి చెందిన కె.పార్వతి కళాశాలల అభివృద్ధికి రూ.11 లక్షలు ఇస్తానని ప్రకటించారు. బాలికల కళాశాలకు రూ.10 లక్షలు, బాలుర కళాశాలకు రూ.లక్ష చొప్పున ఇచ్చేందుకు ముందుకు రాగా.. తొలి విడతగా రూ.2 లక్షలు, రూ.లక్ష చెక్కులను అందించారు. పార్వతి 2013-15 సంవత్సరంలో ఇక్కడ ఇంటర్ చదువుకున్నారు. ప్రస్తుతం బెంగళూరులో బంగారు ఆభరణాల డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పార్వతి, ఆమె తల్లి రోజాను అధ్యాపకులు సన్మానించారు. ఐటీడీఏ డీడీ విజయశాంతి, ఏటీడబ్ల్యూ కృష్ణవేణి, ప్రిన్సిపాళ్లు దాక్షాయిని, వి.మహేశ్వరరావు ఉన్నారు.

శంబర జాతరకు 222 బస్సులు

సాలూరు, న్యూస్‌టుడే: మక్కువ మండలం శంబరలో ఈనెల 26, 27, 28వ తేదీల్లో జరిగే జాతరకు 222 ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని సాలూరు డిపో ప్రబంధకుడు కె.ఆచారి తెలిపారు. గురువారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. 26న సాలూరు, పార్వతీపురం డిపోల నుంచి 30, 27న మంగళవారం పార్వతీపురం, సాలూరు, విజయనగరం, బొబ్బిలి, రాజాం, విశాఖపట్నం నుంచి 167, 28న సాలూరు, పార్వతీపురం మార్గాల్లో 25 సర్వీసులు తిరుగుతాయని చెప్పారు. సాలూరుకు వెళ్లే వాహనాలు వనంగుడి వద్ద, మక్కువ, బొబ్బిలి, పార్వతీపురం వైపు వచ్చే బస్సులు శంబర హైస్కూల్ వద్ద నిలుపుతారన్నారు.

మరమ్మతులకు మార్గం సుగమం

సాలూరు గ్రామీణం, పాచిపెంట న్యూస్‌టుడే: రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో పలు మార్గాల మరమ్మతులకు ఏటా అందించే నిధులతో పనులు చేపడుతున్నారు. సాలూరు నుంచి దళాయివలస, పాచిపెంట మండలం పి.కోనవలస నుంచి పాచిపెంట, గురువినాయుడుపేట నుంచి పూడి, కోడికాళ్లవలస- ఆలూరు మార్గాల్లో ప్యాచ్‌వర్క్‌లు, జంగిల్ క్లియరెన్స్ వంటి నిర్వహణ పనులు రూ.4 లక్షలతో జరుగుతున్నాయి. 39 కి.మీ మేర బాగు చేస్తున్నట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ విజయ్‌కుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

సాలూరు రోడ్డులో పనులు చేస్తున్న కూలీలు

తీసుకో శిక్షణ.. అందుకో ఉపాధి

న్యూస్‌టుడే, పార్వతీపురం

గిరిజన యువతీ యువకులకు నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు వీలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్వతీపురం ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏయే అంశాల్లో అంటే..

★ అగరబత్తి, ఫినాయిల్ వంటి గృహ వినియోగ వస్తువుల తయారీపై శిక్షణ

★ ఎంత మందికి: **240**

★ అర్హులు ఎవరు: గిరిజన మహిళలు

4 చక్రాల వాహనాల చోదకం

★ ఎంత మందికి: **180**

★ అర్హులు: **గిరిజన యువకులు**

ద్విచక్ర వాహనాల మెకానిక్

★ తర్ఫీదు ఎంత మందికి: **60**

★ అర్హులు: గిరిజన యువకులు

★ శిక్షణాకాలం: **45 రోజులు**

★ కేంద్రాలు: గుమ్మలక్ష్మీపురం, సాలూరులోని వైటీసీలు

★ విద్యార్హత: 8వ తరగతి.. ఆపైన చదివి ఉండాలి

★ ఎప్పటి నుంచి: **ఈనెల 26 నుంచి ప్రారంభం**

దరఖాస్తు చేసేదెలా?

ఆసక్తిగల అభ్యర్థులు తమ పేరు, తండ్రి/భర్త పేరు, లింగం, కులం, చిరునామా, విద్యార్హతలు, ఆధార్ నంబరు, చిరునామా, ఏ శిక్షణ కోరుతున్నారు? ఎక్కడ? వంటి అంశాలతో 'పథక నిర్వహణాధికారి, పార్వతీపురం ఐటీడీఏ'కు దరఖాస్తు చేసుకోవాలి. ఈనెల 25 లోగా కార్యాలయానికి దరఖాస్తులు చేరాలని పీవో తెలిపారు.

నెడితే నే నడుస్తా..

కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులు ఎక్కడ పడితే అక్కడ నిలిచిపోతూ ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. సాలూరు మండలంలోని పురోహితునివలస ఆదర్శ పాఠశాల విద్యార్థులతో పాటు పలువురు ఉద్యోగులు, తదితరులు పట్టణానికి వెళ్తుండగా గురువారం సాయంత్రం కోటవీధి కూడలిలో బస్సు ఆగిపోయింది. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి ప్రజలు అవస్థలు పడ్డారు. బస్సును నెట్టడంతో ఇంజిన్ స్టార్ట్ అయ్యింది. – న్యూస్‌టుడే, సాలూరు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీ మాధవరెడ్డి ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన నేర సమీక్ష సమావేశంలో స్టేషన్ల వారీగా సమాచారాన్ని అడిగి సూచనలు చేశారు. అపరిష్కృతంగా ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులు, హత్యలు, పోక్సో, ఆస్తి తగాదాలు, అదృశ్యం, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు, ఎన్‌ఫోర్సుమెంటు కేసులపై చర్చించారు. రోడ్డు భద్రతపై వినూత్నంగా అవగాహన కల్పించి, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. అన్నిచోట్లా 'నో హెల్మెట్.. నో పెట్రోల్' బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదనపు ఎస్పీలు వెంకటేశ్వరరావు, మనీషారెడ్డి, పాలకొండ డీఎస్పీ రాంబాబు, ఎస్బీ సీఐ రమణమూర్తి, డీసీఆర్బీ సీఐ ఆదాం, సీసీఎస్ సీఐ అప్పారావు, ఎస్బీ సీఐ రమేష్, జిల్లాలోని వివిధ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి, చిత్రంలో ఏఎస్పీలు

గర్భం దాల్చిన ఇంటర్ విద్యార్థిని

అయినా రోజూ కళాశాలకు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: కురుపాం మండలంలోని ఓ పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ ఏడాది చదువుతున్న 17 ఏళ్ల గిరిజన విద్యార్థిని గర్భం దాల్చిన ఘటన కలకలం రేపింది. విషయం వెలుగులోకి రావడంతో విద్యాశాఖ, జిల్లా యంత్రాంగం దర్యాప్తు చేపట్టింది. పార్వతీపురం ఐటీడీఏ డీడీ విజయశాంతి గురువారం పాఠశాలకు చేరుకుని, వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సదరు విద్యార్థినికి నెలసరి వచ్చినట్లు రెడ్ రిజిస్టర్‌లో సంతకాలు చేసి, న్యాప్‌కిన్లు తీసుకునేదని. దానివల్ల ఎవరికీ అనుమానం రాలేదన్నారు. ఇటీవల విద్యార్థిని సంక్రాంతి నేపథ్యంలో ఇంటికి వెళ్లగా అనారోగ్యానికి గురికావడంతో తల్లిదండ్రులు గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అక్కడ వైద్య పరీక్షల్లో ఎనిమిది నెలల గర్భిణి అని వైద్యులు నిర్ధారించారు. దీనికి కారణం సమీప బంధువేనని చెప్పడంతో కన్నవారు అతని ఇంటికి పంపేశారు. ప్రస్తుతం వసతి గృహం వార్డెన్ పోస్టు ఖాళీగా ఉంది. ఉపాధ్యాయులే విద్యార్థినులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. దీనిపై సదరు ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా.. ఇదంతా పాఠశాల బయట జరిగిందని పేర్కొన్నారు. ఎనిమిది నెలలు వచ్చినా సిబ్బంది గుర్తించకపోవడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి.

తేదీలే మారుతున్నాయ్.. తాళాలు మాత్రం అందట్లే..!

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ఉమ్మడి జిల్లాలో టిడ్కో లబ్ధిదారుల సొంతింటి కల నిజం కావడం లేదు. ఏళ్లుగా ఎదురు చూస్తున్నా.. తాళం చేతికి వస్తున్నా గృహాల్లోకి వెళ్లలేని పరిస్థితి. ఇదిగో అదిగో అంటున్నారే తప్ప.. అధికారులు సైతం చర్యలకు వెనకాడుతున్నారు. గతేడాది అయిదారుసార్లు వాయిదా వేశారు. మొన్నటికి మొన్న సంక్రాంతి నాటికి అందిస్తామని చెప్పినా.. మాట తప్పారు. తాజాగా మార్చినాటికని ప్రకటించారు.

విజయనగరం సోనియానగర్‌లో రోడ్డు నిర్మాణ పనులు

టిడ్కోకు మళ్లీ గడువు పెంపు

ఎనిమిదేళ్లుగా..

పుర, నగరపాలక, నగర పంచాయతీల్లో పేద, మధ్య తరగతి కుటుంబాల సొంతింటి కల నెరవేర్చేందుకు 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం టిడ్కో గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. మూడు కేటగిరీల్లో లబ్ధిదారులను ఎంపిక చేశారు. పనులు పూర్తవుతున్న సమయంలో వైకాపా అధికారంలోకి వచ్చింది. 2022 నాటికి అందిస్తామని జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. కొన్నిచోట్ల రివర్స్ టెండరింగ్‌కు వెళ్లారు. గుత్తేదారులకు బిల్లులు ఇవ్వలేదు. ఈక్రమంలో పనులన్నీ ఆగిపోయాయి. విజయనగరం సమీపంలోని సారిపల్లి, సోనియానగర్‌లో కొందరికి ఇళ్లు అప్పగించినా, మౌలిక సదుపాయాలు కల్పించలేదు.

రూ.90 కోట్లు అవసరం..:

వివిధ దశల్లో నిలిచిపోయిన 1536 ఇళ్ల నిర్మాణాలు, పలుచోట్ల మౌలిక సదుపాయాల కల్పనకు రూ.90 కోట్లు అవసరమని భావిస్తున్నారు. ఇందులో వసతి కోసమే రూ.20 కోట్లు కావాలి. సాలూరులో 192, బొబ్బిలిలో 432, రాజాంలో 336, నెల్లిమర్లలో 576 గృహాలను పూర్తి చేసేందుకు మరో రూ.70 కోట్లు అవసరం.

తాగునీరు ఇంకెప్పుడో

★ సోనియానగర్‌లో 250 కిలోలీటర్ల నీళ్ల ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభించారు. ★ సారిపల్లిలో చంపావతి నది నుంచి 1800 మీటర్ల పైపులైను ఏర్పాటు పనులు చేయాలి ★ నెల్లిమర్లలో 200 కిలోలీటర్ల సంప్‌ను ఏర్పాటు చేశారు ★ బొబ్బిలి, పార్వతీపురం, సాలూరులో ప్రారంభ దశలోనే ఉన్నాయి. రాజాంలో ఇంకా మొదలు పెట్టలేదు.

పట్టణాల వారీగా ప్రస్తుత ప్రగతి ఇదీ..

ప్రాంతం	ఇళ్లు	పూర్తి	వసతులు
సారిపల్లి	2880	2656	60 శాతం
సోనియానగర్	1280	1120	75
నెల్లిమర్ల	2252	576(స్లాబ్)	25
రాజాం	1125	336(స్లాబ్)	–
బొబ్బిలి	2481	1248	15
పార్వతీపురం	1504	768	30
సాలూరు	1440	1056	75

త్వరలోనే పూర్తి..

గృహ నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఇటీవల కొంతమేర నిధులిచ్చింది. మరో రూ.2 కోట్లు మాత్రమే రావాలి. అదనంగా రూ.90 కోట్లు అవసరం. సాలూరు, సోనియానగర్‌లో మార్చి నాటికి పనులు పూర్తవుతాయి. త్వరలోనే మిగిలిన ప్రాంతాల్లో అందుబాటులోకి తెస్తాం.

– పి.శ్రీరామ్మూర్తి, టిడ్కో ఈఈ, ఉమ్మడి జిల్లా

విద్యార్థులతో కలిసి పుస్తకాలు ఆవిష్కరిస్తున్న దువ్వూరి, డీఈవో తదితరులు

దేశాభివృద్ధిలో రిజర్వ్ బ్యాంకు పాత్ర కీలకం

దువ్వూరి సుబ్బారావు

రాజాం, బొబ్బిలి, రామభద్రపురం, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో రిజర్వ్ బ్యాంకు పాత్ర అత్యంత కీలకమని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. బొబ్బిలి కస్తూర్బా బాలికల విద్యాలయం, రామభద్రపురం మేజర్ పంచాయతీలో ప్రాథమిక పాఠశాల, రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించిన ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. కరెన్సీ ముద్రణ-పంపిణీ, ధరల నియంత్రణ, బ్యాంకులు దివాలా తీయకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవడంలో ఆర్‌బీఐది ప్రధాన భూమిక అన్నారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా క్రమశిక్షణతో చదివి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్బోధించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. బొబ్బిలిలో పదో తరగతి విద్యార్థుల కోసం యూటీఎఫ్ రూపొందించిన ప్రశ్నాపత్రాల పుస్తకాలను ఆవిష్కరించారు. డీఈవో మాణిక్యంనాయుడు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు విజయగౌరి, పీవో జ్యోతి, రామభద్రపురంలో డీసీసీబీ ఛైర్మన్ సన్యాసిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల విజన్ తెలుసుకునేందుకు..

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో రెండు రోజుల పర్యటనలో పిల్లలను మోటివేట్ చేయడానికే దువ్వూరి సుబ్బారావు ఎక్కువ ప్రయత్నించారు. మీ విజన్ ఏమిటి? పెద్దయితే ఏమవ్వాలనుకుంటున్నారు? విద్యార్థులను ప్రధానంగా అడిగి తెలుసుకున్నారు. మీలో ఎవరు ఐఏఎస్, ఐపీఎస్‌లు అవుతారు అని అడిగారు. ఈ క్రమంలో వారిలో మంచి విజన్ ఉండడాన్ని అభినందించారు. తనను జడ్పీ అతిథిగృహంలో కలిసేందుకు గురువారం వెళ్లిన కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డితో ఈ విషయాలు పంచుకున్నారు.

సేవ చేసే ఉద్యోగం సాధించినందుకు గర్వపడాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రజలకు నేరుగా సేవ చేసే ఉద్యోగం సాధించినందుకు శిక్షణా కానిస్టేబుళ్లు గర్వంగా భావించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. సారిపల్లి జిల్లా పోలీసు కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిక్షణలో ప్రతిఒక్కరూ శారీరక పటుత్వంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. వసతి, తరగతి గదులను పరిశీలించి, శిక్షణార్థులతో కలిసి భోజనం చేశారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డీపీటీసీ డీఎస్పీ పి.నారాయణరావు, ఎస్బీ సీఐ ఏవీ లీలారావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్పీ

తప్పుల్లేకుండా కుటుంబ సర్వే చేయాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: తప్పులు లేని విధంగా యూనిఫైడ్ కుటుంబ సర్వేను పూర్తి చేయాలని జడ్పీ సీఈవో బి.సత్యనారాయణ సచివాలయ సిబ్బందికి సూచించారు. నిర్దేశించిన గడువు ప్రకారం ఫిబ్రవరి 10 నాటికి ఈ సర్వే పూర్తి చేయాలని చెప్పారు. వియ్యంపేటలో సర్వే తీరును ఎంపీడీవో ఎస్.రమణయ్యతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు.

సర్వేను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో సత్యనారాయణ

బ్యాటర్ల జోరు.. బౌలర్ల హోరు

● ఈఎస్ఎల్ 'నార్త్ ఆంధ్రా' స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జీయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు

శ్యామలాసెంటర్, రాజానగరం (రాజమహేంద్రవరం) న్యూస్‌టుడే: ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రాస్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఆర్‌జీయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్లు విజయభేరి మోగించాయి. మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో జరుగుతున్న ప్రాంతీయ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి (జూనియర్స్, సీనియర్స్ విభాగాలు) 8 జట్లు తలపడ్డాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జూనియర్స్ విభాగంలో ఆర్‌జీయూకేటీ జట్టు క్రీడాకారుల ఇన్నింగ్స్ ప్రతి ఒక్కరిని ఉత్సాహపరిచింది. లోకేష్ 49, దుర్గాప్రసాద్ 42 పరుగులు చేశారు. బౌండరీలు, సిక్సర్లతో మోత మోగించారు.

జూనియర్స్ విభాగంలో విజేత ఆర్‌జీయూకేటీ(శ్రీకాకుళం) జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘా స్వరూప్, జీజీయూ కులపతి సత్యనారాయణ రాజు, ప్రొ.వీసీ.రాజు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తదితరులు

సిక్కోలు జయకేతనం

జూనియర్స్ విభాగం

ఆర్‌జీయూకేటీ(శ్రీకాకుళం), విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌జీయూకేటీ జట్టు 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత విశాఖ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌జీయూకేటీ జట్టు 6 వికెట్ల నష్టానికి 177 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో లోకేష్ 33 బంతుల్లో 49 చేసి, ఒక్క పరుగు దూరంలో అర్ధసెంచరీ కోల్పోయాడు. దుర్గాప్రసాద్ 22 బంతుల్లో 42 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విజయం సాధించడానికి దోహదపడ్డాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టును శ్రీకాకుళం బౌలర్లు 98 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ జట్టులో హేమసుందర్ 20, బాలభద్ర 19, నరేష్ 17 పరుగులు చేశారు. ఆర్‌జీయూకేటీ క్రీడాకారుడు దుర్గాప్రసాద్ బౌలింగ్‌లోనూ రాణించి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే దుర్గాప్రసాద్ (42 పరుగులు, 3 వికెట్లు)

ట్రోఫీ అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (విశాఖపట్నం) క్రీడాకారులు

గీతం అదరహో

సీనియర్స్ విభాగం

ఎంవీజీఆర్ (విజయనగరం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గీతం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతం జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంవీజీఆర్ జట్టు 42 పరుగులకే ఆలౌటై పరాజయం పాలయ్యారు. గీతం వర్సిటీ బౌలర్లు మణికంఠ 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ప్రద్నేష్ సాయి 3 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అతను బ్యాటింగ్‌లోనూ 12 పరుగులు చేశాడు.

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో విజేతలు గీతం డీమ్డ్ యూనివర్సిటీ(విశాఖ) జట్టు క్రీడాకారులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే ప్రద్నేష్‌సాయి (3 వికెట్లు, 12 పరుగులు)

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఎంవీజీఆర్ (విజయనగరం) జట్టు క్రీడాకారులు

సామాజిక సేవలో 'ఈనాడు'ది చెరగని ముద్ర

అటు సామాజిక సేవ.. ఇటు క్రీడాపోటీల నిర్వహణలో 'ఈనాడు' చెరగని ముద్ర వేసుకుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ పేర్కొన్నారు. ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి జీజీయూ కులపతి కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడారన్నారు.. ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ద్విచక్రవాహనం బహుమతిగా అందజేస్తారన్నారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొ.వీసీ.కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner ETV ఆంధ్ర ప్రదేశ్
Digital Partner ఈనాడు.నెట్ ETV BHARAT
FM Partner Mee FM
Organised by ఈనాడు

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

తొలిదశలో గుర్తిస్తే క్యాన్సర్ నయం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: తొలిదశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను నయం చేయొచ్చని డీఎంహెచ్‌వో భాస్కరరావు అన్నారు. గురువారం కార్యాలయంలో వైద్యాధికారులు, స్టాఫ్‌నర్సులకు క్యాన్సర్ నియంత్రణ చర్యలపై శిక్షణ ఇచ్చారు. ముందస్తు పరీక్షలు నిర్వహించి ప్రారంభ దశలోనే గుర్తించాలని సూచించారు. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ ఎక్కువగా వస్తోందని, అనుమానిత లక్షణాలున్న వారిని గుర్తించాలని చెప్పారు. వివిధ రకాల క్యాన్సర్లపై వైద్య నిపుణులు శోభారాణి, శ్యామల పీపీపీ ఇచ్చారు. డీఐవో విజయ్‌మోహన్, ఎన్‌సీడీ అధికారి జగన్మోహనరావు, డీపీఎంవో రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మక్కువలో రెండుచోట్ల చోరీలు

మక్కువ, న్యూస్‌టుడే: మండలంలో పలుచోట్ల బుధవారం అర్ధరాత్రి చోరీలు జరిగాయి. దీనికి సంబంధించి ఎస్సై ఎం.వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం.. మక్కువ జిల్లా పరిషత్తు పాఠశాల సమీపంలో ఉంటున్న పాలవలస ఇందిర ఇంట్లో అయిదు తులాల బంగారం, 220 గ్రాముల వెండి అపహరించారు. నాయుడు వీధిలో ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి వెండి కిరీటం, హుండీలో నగదు చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

శంబర జాతరకు పది క్యూలైన్లు

'న్యూస్‌టుడే' ముఖాముఖిలో అధికారులు

మక్కువ, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, గిరిజన ప్రజల ఆరాధ్య దైవం శంబర పోలమాంబ అమ్మవారి జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయశాఖ ఏసీ సీసాన రాజారావు, ఈవో బండ్లమూడి శ్రీనివాస్, ట్రస్టుబోర్డ్ ఛైర్మన్ నైదాన తిరుపతిరావు పేర్కొన్నారు. ఈ నెల 26 నుంచి పోలమాంబ జాతర జరగనున్న నేపథ్యంలో గురువారం 'న్యూస్‌టుడే'తో పలు విషయాలు వెల్లడించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏసీ, ఈవో, ఛైర్మన్

మూడు విధానాల్లో దర్శనం..

ఇప్పటికే వనంగుడి, చదురుగుడి ఆలయాల వద్ద క్యూలైన్ బారికేడ్లు సిద్ధం చేశాం. ఉచిత దర్శనానికి ఏడు లైన్లు, ప్రత్యేకం రూ.20, శీఘ్ర (రూ.100) వేర్వేరుగా లైన్లు వేశామన్నారు. కేశఖండనకు రూ.40లు ధర నిర్ణయించాం. అమ్మవారి దర్శనం అనంతరం బయటకు వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదం అందించే ఏర్పాటు చేశాం. ఇది కాకుండా పులిహోర 150 గ్రాములు రూ.10, లడ్డూ 80 గ్రా. రూ.15లు. మొదటి వారానికి సుమారు 20 వేల వరకు లడ్డూలు సిద్ధం చేస్తున్నాం.

రాష్ట్ర పండగగా..

పోలమాంబ ఉత్సవం ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి ప్రత్యేక దృష్టిసారించారు. 2023లో రాష్ట్ర పండగగా గుర్తించినప్పటికీ గతంలో నిధులు సమకూర్చలేదు. దేవాదాయశాఖ ఈసారి రూ.20 లక్షలు నిధులు మంజూరు చేసింది. దీంతో తాత్కాలిక పనులు, జాతర ఏర్పాట్లు గతం కంటే మెరుగ్గా చేపడుతున్నాం. రద్దీ ప్రాంతాల్లో సుమారు 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. సిరిమానోత్సవం రోజున సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

ప్రత్యేక సేవాదళాలు..

వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆలయాల వద్ద ప్రత్యేక సేవాదళాలను ఉంచుతున్నాం. వీరికి ప్రత్యేక దర్శనం ఉంటుంది. దేవాదాయశాఖ ద్వారా సుమారు 80 మంది సిబ్బంది విధుల్లో ఉంటారు. స్వచ్ఛంద సేవకులు క్యూలైన్లలో తాగునీరు, చిన్నారులకు పాలు అందించేలా చేస్తున్నాం. బాలింతల కోసం ఫీడింగ్ గదులు పెడుతున్నాం. రెండు ఆలయాల వద్ద మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయి.

రూ.240 కోట్లతో అభివృద్ధి..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శంబర పోలమాంబ వనంగుడి, చదురుగుడి ఆలయాల రూపురేఖలు మారాయి. రూ.2.40 కోట్ల నిధులు వచ్చాయి. వీటితో సీసీ రోడ్లు, కాలువలు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశాం. త్వరలో శాశ్వత క్యూలైన్ల కోసం, భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు షెడ్ల నిర్మాణం చేపడతాం.

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

అయిదు రోజుల పనిదినాల అమలుకు డిమాండ్

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: వారంలో అయిదు రోజుల పని దినాలు అమలు చేయాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్(యూఎఫ్‌బీఐ)ఆధ్వర్యంలో గురువారం ఎస్‌బీఐ ప్రధానశాఖ వద్ద ఉద్యోగులు నిరసన తెలిపారు. ముందుగా గంటస్తంభం నుంచి ర్యాలీగా తరలివచ్చారు. నినాదాలు చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.ప్రసాద్, మురళీ శ్రీనివాస్, ఎస్‌బీఐ ఉద్యోగుల సంఘం నాయకులు ఐ.రమేష్, రాజశేఖర గుప్తా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు సామూహిక అక్షరాభ్యాసాలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరం రింగురోడ్డు ఎస్వీయన్ నగర్ శ్రీజ్ఞానసరస్వతీ ఆలయంలో శుక్రవారం వసంత పంచమి(సరస్వతీ అమ్మవారి జన్మదినం) వేడుకలు జరగనున్నాయని శారదా సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శి శివకుమార్, చెరుకూరి శ్రీధర్ తెలిపారు. వేకువజామున 5 నుంచి సాయంత్రం 8 గంటల వరకు చిన్నారులకు అక్షరాభ్యాసాలు జరుగుతాయన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వేపాడ, న్యూస్‌టుడే: అంబేడ్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల సమన్వయాధికారిణి ఎం.మాణిక్యం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అయిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఫిబ్రవరి 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మార్చి ఒకటి నుంచి ప్రవేశ పరీక్షలు జరుగుతాయని చెప్పారు.

జగన్‌ది భూముల స్వాహా యజ్ఞం: ఎంపీ

విజయనగరం అర్బన్: రాష్ట్రంలో నెలకున్న భూ సమస్యలకు ఆజ్యం పోసింది మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఒక ప్రకటనలో విమర్శించారు. సమగ్ర సర్వే పేరుతో తాత, ముత్తాతల కాలం నాటి హక్కులను కాలరాశారన్నారు. ఆయన చేపట్టిన భూయజ్ఞం.. రైతుల భూములు స్వాహా చేసే యజ్ఞమని ఎద్దేవా చేశారు. రీ సర్వేతో కొత్త సమస్యలు సృష్టించారన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	155	280	290

పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

పార్వతీపురం పట్టణం, పాచిపెంట, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ మాధవరెడ్డి గురువారం తెలిపారు. ఆయన వివరాల మేరకు.. పాచిపెంటకు చెందిన బాధితురాలిని ఏలూరు జిల్లా దెందులూరు మండలం సోమవరప్పాడుకు చెందిన కె.సీతంనాయుడు ప్రేమ పేరుతో నమ్మించి దగ్గరయ్యాడు. తర్వాత పెళ్లికి నిరాకరించినట్లు బాధితురాలు 2024 ఏప్రిల్‌లో చేసిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై నారాయణరావు కేసు నమోదు చేశారు. విజయనగరం స్పెషల్ పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.నాగమణి కేసు పూర్వపరాలు పరిశీలించి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 వేల అపరాధ రుసుం విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న కె.పాపయ్య(ఏ2), మహాలక్ష్మి(ఏ3)లకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.వేయి చొప్పున జరిమానా విధించినట్లు ఎస్పీ చెప్పారు.

మంటల్లోనే ముగిసిన జీవితం

● అయ్యన్నపేటలో వివాహిత దుర్మరణం

● ఘటనపై అన్నీ అనుమానాలే

ఊరుకాని ఊరొచ్చిన ఆ వివాహిత కలలన్నీ కల్లలయ్యాయి.. ఆశలన్నీ అగ్ని కీలల్లో కలిసిపోయాయి.. నిండు కుటుంబంతో ఎంతో సంతోషంగా జీవిస్తున్న ఆమె జీవితంలోకి బడబాగ్నిలా ప్రమాదం ముంచుకొచ్చింది.. ఏం జరిగిందో తెలియదు గానీ.. క్షణాల్లో మంటల్లో చిక్కుకుని కాలిపోయింది.. ఈ విషాదకర ఘటన విజయనగరం నగరపాలిక పరిధిలో చోటుచేసుకుంది.

జయ కృష్ణవేణి (పాతచిత్రం)

పోలీసులు, బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. పార్వతీపురం ప్రాంతానికి చెందిన డొంకాడ చేతన్ ఆదిత్య సుమారు పదిహేనేళ్ల క్రితం నగరానికి వచ్చేశారు. స్థానికంగా బెంచ్ క్లర్క్‌గా పనిచేస్తున్నారు. ఆరున్నరేళ్ల క్రితం విశాఖ జిల్లా శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన జయ కృష్ణవేణి(30)తో వివాహమైంది. ఇద్దరు పిల్లలున్నారు. స్థానిక అయ్యన్నపేటలో నివాసం ఉంటున్నారు. గురువారం ఉదయం జయ కృష్ణవేణి తల్లిదండ్రులతో చరవాణిలో మాట్లాడారు. కాసేపు పనిమనిషితో ముచ్చటించారు. ఇంతలోనే మృత్యువు వెంటాడింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంట్లో నుంచి పొగలు వచ్చాయి. చుట్టుపక్కల వారు వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. సిబ్బంది చేరుకునేలోపే ఆమె కాలిపోయారు. తల్లిదండ్రులు చేరుకుని బోరున విలపించారు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకున్నాయా..? ఎవరైనా నిప్పు పెట్టారా అన్నది తెలియాల్సి ఉంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలావతి తెలిపారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

దూసుకొచ్చిన మృత్యువు

● లారీ ఢీకొని యువకుడి దుర్మరణం

● బీటెక్ విద్యార్థికి తీవ్ర గాయాలు

దాకమర్రి(తగరపువలస), న్యూస్‌టుడే : శుభకార్యానికి హాజరై, తిరిగి ఇంటికి వెళ్తున్న ఓ యువకుడిని మృత్యువు వెంటాడింది. ఈ ఘటనపై భీమిలి సీఐ తిరుమలరావు, ఎస్సై సురేశ్‌కుమార్ తెలిపిన వివరాలివి. విజయనగరంలోని నాగవంశం వీధిలో నివాసం ఉంటున్న కె.సంజీవ్(24) శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరంలోని ఓ సంస్థలో పనిచేస్తున్నాడు. బుధవారం భీమిలి మండలం లక్ష్మీపురంలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి హాజరయ్యాడు. గురువారం ఉదయం ద్విచక్ర వాహనంపై విజయనగరం బయలుదేరగా, ఓ కళాశాల బీటెక్ విద్యార్థి ఎం.విజయరామ్(20) రాజుపులోవ వద్ద లిఫ్ట్ అడిగి, వెనుక సీట్లో కూర్చొన్నాడు. దాకమర్రి సమీపంలో ముందు వెళ్తున్న కారును అధిగమించే క్రమంలో, వెనుక నుంచి యూరియా లోడ్‌తో వేగంగా వచ్చిన లారీ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. సంజీవ్ తల మీద నుంచి లారీ చక్రాలు వెళ్లడంతో అతడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బీటెక్ విద్యార్థికి కాలు విరిగిపోవడంతో పాటు తలకు, ఇతర శరీర భాగాలకు గాయాలయ్యాయి. అతడిని విజయనగరం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి స్వస్థలం భోగాపురం మండలం ముంజేరు గ్రామం.

● చేతికందిన కొడుకు అనంతలోకాలకు వెళ్లిపోవడంతో సంజీవ్ తల్లిదండ్రులు శ్రీను, శ్రీదేవి గుండెలవిసేలా రోదించారు. మృతదేహాన్ని భీమునిపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చేపల తిమ్మాపురం ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ రాంబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

సంజీవ్ (పాత చిత్రం)

చికిత్స పొందుతున్న విజయరామ్

EENADU eClassifieds

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room+Food. ✆: 9600597690.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

మా టైలరింగ్ షాపులో పనిచేయడానికి కటింగ్ మాస్టారు, టైలర్స్ కావలెను. (VZM) ✆ 9603534643.

విజయనగరంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నూతన బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం ఉన్న మార్కెటింగ్ లీడర్లు యువతీ, యువకులు, టెలికాలర్లు & అకౌంటెంట్, కారు డ్రైవర్, వంట మనిషి కావలెను. ✆8688796746

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకులు అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బులు వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

అమ్మో.. మక్కువ రహదారా..

మక్కువ-బొబ్బిలి మార్గంలో గుంతలు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రుల్లో వేగంగా వెళ్లే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నాయి. శంబర పోలమాంబ జాతరకు ఈ మార్గంలోనే అధిక సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారు. కనీసం గుంతలైనా పూడ్చకుండా వదిలేశారని స్థానికులు వాపోతున్నారు. సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఏఈ విజయకుమార్ 'న్యూస్‌టుడే'తో అన్నారు. - న్యూస్‌టుడే, మక్కువ

ఎలా గుర్తించాలి సార్..

వార్డు సచివాలయ భవనాలపై కనీసం బోర్డులు కన్పించడం లేదు. దీంతో కొత్తవారు చిరునామా కనుక్కోవడం కష్టసాధ్యంగా మారుతోంది. బయట ఉన్న నోటీసు బోర్డు చూసి వార్డు సచివాలయాలుగా గుర్తిస్తున్నామని పలువురు అంటున్నారు. పట్టణంలోని గారమ్మ కాలనీ, యాత వీధుల్లో ఉన్న కార్యాలయాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఎన్‌కేరాజపురం కూడలిలో బోర్డు పూర్తిగా కనిపించడం లేదు. బోర్డులు ఏర్పాటు చేయిస్తామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

పాడైపోతున్నా.. పట్టదా?

జియ్యమ్మవలస మండల పరిషత్తు కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంటోంది. భవనం గోడలపై పనికిరాని మొక్కలు పెరుగుతున్నాయి. మర్రి మొక్క వేర్లు నిర్మాణాన్ని దెబ్బతీస్తున్నా.. వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృథా అవుతోందని చూసిన వారు విమర్శిస్తున్నారు. పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. - న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

శిథిల భవనంతో ఆందోళన

సీతానగరం ఉన్నత పాఠశాల ఆవరణలోని శిథిల భవనాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. తరగతులు నిర్వహిస్తున్న రెండు భవనాల మధ్యలో ఈ శిథిల భవనం ఉండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు కూలుతుందోనని, పక్కనే తాగునీటి కుళాయిలు కూడా ఉన్నాయని భయపడుతున్నారు. విరామ సమయంలో విద్యార్థుల ఆటపాటలు అక్కడే సాగుతున్నాయని చెబుతున్నారు. కూల్చివేతపై అధికారులకు నివేదించనున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, సీతానగరం

తాగునీటికి ఇక్కట్లు

దెబ్బతిన్న పైపుల వద్ద పనులు

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ నగర పంచాయతీ పరిధిలోని వడమ, ఎన్‌కే రాజపురం గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. నీరందిస్తున్న పైపులైన్లు వడమ గ్రామ సమీపంలో ధ్వంసమయ్యాయి. ఆర్‌అండ్‌బీ పనులు జరుగుతున్న సమయంలో పగిలిపోయాయి. దీంతో 3, 4, 5, 6, 7, 8 వార్డుల్లో సరఫరాకు అంతరాయం కలిగింది. మరమ్మతులకు 4 రోజులు పడుతుందని అధికారులు చెబుతున్నారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవు. త్వరలో సరఫరా పునరుద్ధరిస్తామని కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: కిచ్చాడ పంచాయతీ కేంద్రంలో ఉన్న వీధి కాలువలు పూడికతో నిండిపోయాయి. దీంతో దుర్వాసన వ్యాపించి, దోమల బెడద ఎక్కువగా ఉంది. **- శివ, స్థానికుడు** ★ పూడిక తొలగించి, దోమల మందు పిచికారీ చేయిస్తాం. **- రమేష్‌బాబు, ఈవోపీఆర్డీ - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం**

?: చినంకలాం గ్రామ రక్షిత పథకం ఓవర్ హెడ్ ట్యాంకు నుంచి కలుషిత నీరు సరఫరా అవుతోంది. **- రామకృష్ణ** ★ ట్యాంకు శుభ్రం చేయిస్తాం. **- పవన్‌కుమార్, ఏఈ - న్యూస్‌టుడే, సీతానగరం**

?: అడ్డాపుశీల పాఠశాలకు వెళ్లే రోడ్డుపై మేకలను కడుతున్నారు. సకాలంలో వ్యర్థాలను తొలగించక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. **- రాము** ★ చర్యలు తీసుకుంటాం. **- పాపారావు, ఉప ఎంపీడీవో - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం**

?: పాలకొండ పట్టణం నాగవంశం వీధి కూడలి సమీప కాలువలు పూడికతో నిండి ఉన్నాయి. **-మల్లేశ్వరరావు** ★ పూడిక తొలగిస్తాం. **- రత్నరాజ్, కమిషనర్ - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం**

వెలిగిన దీపాలు

స్పందనకు వందనం

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: బడ్డుకొండవారి వీధిలో అంధకార సమస్య ఎట్టకేలకు తొలగింది. వీధి దీపాలు వెలగకపోవడంపై 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వచ్చిన వార్తకు కమిషనర్ రత్నరాజ్ స్పందించి, సిబ్బందితో బాగు చేయించారు.

హలో మేడం.. మా మొర వినండి

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

పుర కమిషనరుకు పట్టణవాసుల అభ్యర్థన

- న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పుర కమిషనరు డి.పావని పేర్కొన్నారు. గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్‌లో సుమారు 50 మంది వివిధ సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ప్రాధాన్యత క్రమంలో అన్నింటినీ పరిష్కరిస్తామని, పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా కమిషనరు అన్నారు. పుర డీఈ జి.శ్రీనివాసరాజు, ఆర్వో డి.రూబిన్, పారిశుద్ధ్య అధికారి కె.పకీరురాజు, ఇతర ఉద్యోగులకు సూచనలు చేశారు.

ప్రజల ఫిర్యాదులు వింటున్న కమిషనరు పావని, అధికారులు

ప్రశ్న: పట్టణ శివారు డంపింగ్‌యార్డు వల్ల పక్కనే ఉన్న గోపసాగరం కలుషితమవుతోంది. ఇప్పటికే రెండు ఎకరాలు డంపింగ్‌యార్డులో కలిసిపోయింది. జిల్లా ఉన్నతాధికారులకు వినతులు అందజేశాం. **- సీహెచ్ చంద్రరావు**

★**కమిషనరు:** డంపింగ్‌యార్డులో చెత్త విభజన జరుగుతోంది. తగిన చర్యలు తీసుకుంటాం.

? గోపాలపురం రోడ్డులోని జగనన్న 'జి' లేఅవుట్‌లో సాధారణ అవసరాలకు ఉంచిన స్థలం ఆక్రమణలపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదు. **- కె.నారాయణరావు, సంతోష్, దిలీప్, కొత్తవలస**

★ వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం.

? వేమకోటివారి వీధి కాలువల్లోని మురుగు నీరు సమీప బోరు బావుల్లోకి చేరుతోంది. చెడు వాసనతో నీరు వాడలేకపోతున్నాం. **- ఎస్. మురళీ** ★ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

? మేదర వీధి కూడలి వద్ద పైపులైను లీకుతో నీరు వృథాగా పోతోంది. గ్యాస్ గోదాం నుంచి బైపాస్‌కి వెళ్లే దారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. **- షఫీ**

★ లీకులు అరికడతాం. వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

? కొత్తవలస సమీపంలో సంగం నాయుడు చెరువు ఆక్రమణలకు గురవుతోంది. ఆయకట్టు రైతులు ఇబ్బంది పడుతున్నారు. **- కె.శైలజ** ★ ఆక్రమణల నివారణకు చర్యలు తీసుకుంటాం.

? పార్వతీనగర్‌కి వెళ్లే దారిలో చెత్త వేస్తున్నారు. రోజూ కార్మికులు తీస్తున్నా మళ్లీ పడేస్తున్నారు. శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. సినిమా థియేటర్ల వద్ద వినోద రుసుము వసూలు చేస్తున్నప్పటికీ మళ్లీ పార్కింగ్ పేరిట నగదు తీసుకుంటున్నారు. **- ఎస్.శ్రవణ్‌కుమార్**

★ చెత్త వేయకుండా చూస్తాం. థియేటర్ల వద్ద పార్కింగ్ వసూళ్లపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

? నిత్యం రెండు వేలకుపైగా వాహనాలు తిరిగే పాత బస్టాండు రహదారి బాగా పాడైంది. **- చిన్న**

★ నిధుల లభ్యతని బట్టి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

? కొత్తవలస మొండి వీధి, విజయరామరాజు కాలనీ, జలగల, మెహర్, పోలీస్ స్టేషన్ వీధులు, రామాపురం, జనశక్తి, వివేకానంద కాలనీల్లోని మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. పూడిక తీయడం లేదు. కొన్ని శిథిలమై మురుగు రోడ్డుపైకి వస్తోంది. రామాపురం కాలనీలో ఉదయం వీధి దీపాలు ఆపడం లేదు. **- సందీప్‌కుమార్, ఒ.గోవిందరావు, పి.లింగరాజు, ప్రభావతి, ఢిల్లీశ్వరరావు, ఐ.సుధాకర్, బి.పార్వతీశం, జి.వెంకటరావు, పి.కుమార్**

★ పూడిక తీయించి కాలువలను శుభ్రం చేయిస్తాం. పగలు దీపాలు ఆర్పేలా చూస్తాం.

చిత్తశుద్ధితో సమస్యలను పరిష్కరించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే, జేసీ

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అధికారులకు హితవు పలికారు. కురుపాం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జగదీశ్వరితో కలిసి 68 వినతులను స్వీకరించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పింఛను ఇవ్వండి.. రోడ్డు నిర్మించండి

వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పీజీఆర్ఎస్‌కు విశేష స్పందన లభించింది. పలు గ్రామాల నుంచి 83 మంది వినతులు అందించారు. పింఛన్ల కోసం 28, భూ సమస్యల పరిష్కారానికి 15, రహదారులు, భవనాల కోసం 13, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి 5 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్‌కేపాడు ఉద్యాన కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని గిరిజన సంఘ నాయకుడు రమణ కోరారు. మండలంలో సెల్ టవర్ నిర్మించాలని సర్పంచి హైమావతి వినతి అందించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దిలీప్ చక్రవర్తి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

పూరిల్లు దగ్ధం

సీతంపేట: సవర గొయిది గ్రామానికి చెందిన ఎస్.చంద్రమ్మ పూరిల్లు బుధవారం అర్ధరాత్రి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. మంటలు ఆర్పేలోపే కాలి బూడిదైంది.. మొండి గోడలు మిగిలాయి. రూ.1.50 లక్షల నగదు కాలిపోయిందని, కట్టుబట్టలే మిగిలాయని బాధితురాలు విలపిస్తున్నారు. సుమారు రూ.2.50 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని తహసీల్దార్ డి.శ్రీకన్య, వీఆర్వో వినోద్ అంచనా వేశారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి బాధితుల్ని పరామర్శించారు. కూటమి నాయకులు సరకులు, ఆర్థిక సాయం అందించారు.

నాటుసారా ధ్వంసం

కురుపాం గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కురుపాం పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన 46 లీటర్ల నాటుసారా, 8 లీటర్ల మద్యాన్ని గురువారం జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్ సమక్షంలో ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు. అనంతరం గుమ్మలక్ష్మీపురం మండలం ఒత్తాడ, ఒప్పంగి, లక్కగూడ, గోపాలపురం గ్రామాల్లో 60 లీటర్ల జీలుగుకల్లును ధ్వంసం చేశారు. కురుపాం ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాసరావు, ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

పార్వతీపురం పురపాలిక, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఓ బాలిక అదృశ్యమైనట్లు ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.గోవింద్ తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లిన కుమార్తె తిరిగి ఇంటికి రాలేదని గురువారం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ★ అదేవిధంగా పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రి మందుల దుకాణం వద్ద చరవాణి పోయినట్లు ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మందుబాబులకు జైలు శిక్ష

పాలకొండ, గ్రామీణం, వీరఘట్టం, సీతంపేట, న్యూస్‌టుడే: పాలకొండ సర్కిల్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురు వ్యక్తులకు స్థానిక న్యాయమూర్తి హరిప్రియ జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పినట్లు సీఐ ఎ.ప్రసాదరావు తెలిపారు. పాలకొండ స్టేషన్ పరిధిలో ముగ్గురికి, సీతంపేట పరిధిలో ఒకరికి 3 రోజులపాటు జైలు, మరో ఏడుగురికి రూ.2,500, ఒకరికి రూ.10 వేల చొప్పున జరిమానాలు విధించినట్లు పేర్కొన్నారు.

భక్తితో హోమాలు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: గరుగుబిల్లి మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా గుడిలో అర్చకుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 500 మందికి అన్నప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం బాబాకు హారతులు ఇచ్చారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

ప్రసంగిస్తున్న మంత్రి సంధ్యారాణి

పాచిపెంట, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. మండలంలోని పి.కోనవలస గ్రామ సమీపంలోని తోటలో గురువారం తెదేపా మండలాధ్యక్షుడు గూడేపు యుగంధర్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం జరిగింది. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆమె అన్నారు. కార్యకర్తలే పార్టీకి పునాదులని, వారి రక్షణ మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని నాయకులకు సూచించారు. ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణ, బలరాము తదితరులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయం.. ఆరోగ్యదాయకం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యదాయకమని, చక్కని ఆదాయానికి మార్గమని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకుడు శ్రావణ్‌కుమార్ నాయుడు, సీతంపేట ఐటీడీఏ ప్రకృతి వ్యవసాయ ప్రబంధకురాలు స్వర్ణలత అన్నారు. గురువారం శిక్షణ కార్యక్రమంలో భాగంగా బందలుప్పిలో క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఘన, ద్రవ జీవామృతం, కషాయాలు స్వయంగా తయారు చేసి చూపించారు. డీపీఎంటీ ప్రవీణ్‌కుమార్, శిక్షకులు, ఎన్ఎఫ్ఏలు, ఎనిమిది మండలాల ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

క్రీడా దుస్తుల వితరణ

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గుమ్మలక్ష్మీపురం మండలం రసాబడి గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు రౌతు వెంకటరమణ సమకూర్చిన క్రీడా దుస్తులను ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి చేతులమీదుగా విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడు అందించిన ప్రోత్సాహంతో క్రీడల్లో రాణించాలని సూచించారు. డీఈవో బ్రహ్మాజీ, ఎంఈవో చంద్రశేఖర్ ఉన్నారు.

వంద కుటుంబాల చేరిక

పాచిపెంట, న్యూస్‌టుడే: మూటకూడు పంచాయతీలో పలు గ్రామాలకు చెందిన వంద గిరిజన కుటుంబాలు తెదేపా మండలాధ్యక్షుడు జి.యుగంధర్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరాయి. పి.కోనవలస గ్రామ సమీప తోటలో గురువారం జరిగిన కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలో పాచిపెంట, గురివినాయుడుపేట విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో అన్ని గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహణ పనుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ గోపాలరావు, జేఈ సింహాచలం తెలిపారు.

ఉచితంగా దుప్పట్ల పంపిణీ

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: దాతల సహకారంతో 'ఈనాడు' ఆధ్వర్యంలో శివ్వాం పంచాయతీ సీమలవానివలస ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. పార్వతీపురం పట్టణానికి చెందిన కంచుమోజు రామ్మోహనరావు రూ.5 వేలు విలువైన 25 దుప్పట్లను అందజేశారు. హెచ్ఎం జి.గౌరునాయుడు, హేమసుందరం ఆచార్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ గాయత్రీ నగర్‌లో కాలువలు, రహదారుల నిర్మాణాలకు తెదేపా అరకు పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పల్లా కొండలరావు గురువారం శంకుస్థాపన చేశారు. కౌన్సిలర్లు వి.మన్మథరావు, కె.మోహన్, బి.కాంతారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో సమయం ఆదా

పాచిపెంట, న్యూస్‌టుడే: వ్యవసాయంలో డ్రోన్ వినియోగించడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతాయని ఏవో తిరుపతిరావు తెలిపారు. మండలంలో పాంచాలి గ్రామ రైతులు గంగరాజు, వీరం నాయుడుకు చెందిన 12 ఎకరాల్లో సాగవుతున్న మొక్కజొన్న పంటకు గురువారం డ్రోన్‌తో పురుగు మందును పిచికారీ చేయించారు.

సంకేతాలు లేక అవస్థలు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండల కేంద్రం జియ్యమ్మవలస పరిధిలో రెండు రోజులుగా ఎయిర్‌టెల్ సంకేతాలు రాక వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. అంతర్జాలం, చరవాణి సంకేతాలు లేకపోవడంతో పలు కార్యాలయాల్లో ఇబ్బందులు ఎదురయ్యాయి. సమస్యను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

మాజీ ఎంపీపీ మరణం

సత్యంనాయుడు

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మాజీ ఎంపీపీ శంబాన సత్యంనాయుడు (86) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన భార్య, మాజీ ఎంపీపీ వెంకటమ్మ రెండు నెలల క్రితం మృతిచెందారు. పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

ఉపాధ్యాయుడి మృతి

వీరఘట్టం, న్యూస్‌టుడే: సీతంపేట మండలం వెలగాపురంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న విక్రమపురం గ్రామవాసి ఎన్.రామకృష్ణ(43) అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి మృతిచెందారు. ఆయనకు భార్య సుగుణమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ఏళ్లుగా.. తాత్కాలిక పనులతోనే అభివృద్ధి

శంబరను వేధిస్తున్న సమస్యలు

మక్కువ, న్యూస్‌టుడే

కాలనీలో రోడ్డుపై నిలిచిపోయిన మురుగు

శంబర పోలమాంబ అమ్మవారు కొలువైన గ్రామాన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. మంత్రి సంధ్యారాణి చొరవతో ఆలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లు నిర్మించారు. కానీ తాగు, మురుగు నీటి వ్యవస్థ, చెత్త నిర్వహణ అధ్వానంగా ఉన్నాయి. ఈనెల 26 నుంచి మూడు రోజులపాటు పోలమాంబ జాతర నేపథ్యంలో తల్లి దర్శనంతోపాటు సిరిమానోత్సవం తిలకించేందుకు ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి సౌకర్యాలు లేక ఏటా ఇబ్బందులకు గురవుతున్నారు.

ఇదీ పరిస్థితి

శంబర నుంచి సీబిల్లిపెద్దవలస గ్రామానికి వెళ్లే మార్గంలో 7 ఏళ్ల కిందట చెత్త సంపద కేంద్రం నిర్మాణ పనులు చేపట్టి మధ్యలోనే వదిలేశారు. సేకరించిన చెత్త తగలబెడుతున్నారు.

కాలువలు పూర్తిస్థాయిలో శుభ్రం చేయకపోవడంతో మురుగు, వ్యర్థాలు నిలిచి అధ్వానంగా ఉన్నాయి.

రక్షిత మంచినీటి పథకం ద్వారా పూర్తిస్థాయిలో నీరు అందడం లేదు. పనకువీధి, ఎస్సీ కాలనీ వాసులు నిత్యం తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాతర సమీపిస్తుండడంతో హుటాహుటిన కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఇదే విధంగా చేయగా వీధుల్లోకి నీరు అందని పరిస్థితి ఏర్పడింది.

గతంలో పనకువీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా కార్యాచరణ లేక వెనక్కి వెళ్లిపోయాయి.

రక్షిత మంచినీటి పథకం సమీపంలో ఒక వైపు కాలువ లేక బోరు బావి, కుళాయిల ద్వారా వచ్చిన నీరు రోడ్డుపై నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది.

ఏటా తాత్కాలిక పనులు మాత్రమే చేస్తున్నారని, శాశ్వత పనులు చేపట్టడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో ఎన్.అర్జునరావు తెలిపారు.

స్థల పరిశీలన.. సీతానగరం: సీతానగరం హనుమాన్ కూడలి వద్ద బస్టాండు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు బస్టాండు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దాత ఇచ్చిన స్థలాన్ని గురువారం ఆర్టీసీ, ర.భ శాఖల అధికారులు పరిశీలించారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు

అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.మోహన్ అన్నారు. గురువారం అడ్డాపుశీలలో అంబేడ్కర్ విగ్రహం వద్ద వేతనదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. కూలీల వేతనం పెంచాలని, పథకం పేరు మార్చి పూర్తిగా.. ఆపేయొద్దని నినదించారు. నాయకులు రవికుమార్, గౌరీశంకర్, దాలిబాబు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయించం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయ పరిసరాల్లో బాల్య వివాహాలు చేయించమని అర్చకులు పేర్కొన్నారు. గురువారం అడ్డాపుశీల దేవాలయంలో ఈవో నర్సింహమూర్తి ఆధ్వర్యంలో బాల్య వివాహాలను అడ్డుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ప్రధాన అర్చకులు శ్రీనివాస పాడి, కృష్ణ, చంద్ర పాడి, శివశంకర్, కమిటీ ప్రతినిధి సుందరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాణం చేస్తున్న అర్చకులు, ప్రతినిధులు

ఈ-నారీలతో మరింత బలోపేతం



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సాలూరు గ్రామీణం, జియ్యమ్మవలస, సీతంపేట, న్యూస్‌టుడే: ఈ-నారి, సీఆర్‌పీ వ్యవస్థల ద్వారా స్వయం సహాయక సంఘాలు మరింత బలోపేతం అవుతాయని డీఆర్‌డీఏ ఎల్‌హెచ్ డీపీఎం శ్రీనివాసరావు అన్నారు. సాలూరు వెలుగు కార్యాలయంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడారు. పది సంఘాలకు ఒక ఈ-నారి పని చేయాలని, ఆర్థిక లావాదేవీలు పుస్తకాల్లో నమోదు చేయాలని వివరించారు. ఎంపీడీవో పార్వతి పాల్గొన్నారు. జియ్యమ్మవలస వెలుగు కార్యాలయంలో డీపీఎం ధర్మారావు, స్త్రీనిధి ఏజీఎం పి.కామరాజు, సీతంపేటలో వెలుగు ఏపీఎం కమలకుమారి సభ్యులకు శిక్షణ ఇచ్చారు.

నైపుణ్యం మెరుగుపర్చుకోవాలి

సీతంపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకొని, నైపుణ్యం మెరుగుపర్చుకుంటే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ముంబయికి చెందిన ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ షిప్పింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కెప్టెన్ సరోజ్ పాత్రో అన్నారు. సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విషయాలపై సూచనలు చేశారు. ప్రిన్సిపల్ సుశాంత్, మమత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సరోజ్ పాత్రోకు జ్ఞాపిక అందజేస్తున్న ప్రిన్సిపల్

ఉత్సాహంగా పాటల పోటీలు

విజేతలతో ఎంఈవోలు గౌరునాయుడు, ఆనందరావు, ఉపాధ్యాయులు

వీరఘట్టం, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకల్లో భాగంగా మండల వనరుల కేంద్రంలో విద్యార్థులకు గురువారం పాటల పోటీలు నిర్వహించారు. నడిమికెల్ల, వీరఘట్టం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల విద్యార్థులు సీహెచ్ ఆరాధ్య, ఎ.హైమావతి ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని శుక్రవారం జరగనున్న జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తున్నామని ఎంఈవోలు గౌరునాయుడు, ఆనందరావు తెలిపారు. నోడల్ ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ రత్నాకరరావు, నడిమికెల్ల ప్రధానోపాధ్యాయుడు ఎం.మురళీ పాల్గొన్నారు.

బాధ్యతతో వ్యవహరించండి

పాలకొండ, న్యూస్‌టుడే: నేటి విద్యార్థులే రేపటి పౌరులని, ఎంతో బాధ్యతతో వ్యవహరించాలని శక్తిటీం ఏఎస్సై ఝాన్సీబాయి పేర్కొన్నారు. గురువారం పాలకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రకృతాంబ, గణపతి, రాము, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శక్తి టీం ఏఎస్సై

ఉచిత పశు వైద్య శిబిరాలు



పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ మండలం వెలగవాడ, బెజ్జి, ఎం.సింగుపురం గ్రామాల్లో గురువారం ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించారు. 77 గర్భకోశ వ్యాధి చికిత్సలు, 135 దూడలు, 260 పశువులు, 250 గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. 64 పశువులకు వివిధ వ్యాధులకు సంబంధించి చికిత్సలు అందించారు. పశువైద్య సహాయ ఏడీ ప్రభా మాణిక్యాలరావు, మండల పశువైద్యాధికారి చైతన్యశంకర్ తదితరులు సేవలందించారు. ★ జియ్యమ్మవలస: ప్రభుత్వ పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి మునికుమార్ అన్నారు. పరజపాడు పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో గోడపత్రికలను ఆవిష్కరించి, మాట్లాడారు. సిబ్బంది, పాడి రైతులు ఉన్నారు.

(c) eenadu

ఆద్యంతం రసవత్తరం

గీతం, ఎంవీజీఆర్ జట్ల మధ్య పోరు

ఈనాడు స్పోర్ట్స్ లీగ్ నార్త్ ఆంధ్రా స్థాయి క్రికెట్ పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) విజేతలుగా నిలిచాయి. ముగింపు వేడుకల్లో తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్, జీజీయూ కులపతి కేవీవీ సత్యనారాయణరాజు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రూ.80వేల చిలుక ఎగిరిపోయింది..!

కాట్రేనికోన, న్యూస్‌టుడే: అపురూపంగా పెంచుకున్న చిలుక ఎగిరిపోవడంతో ఓ పక్షి ప్రేమికుడు లబోదిబోమంటున్నాడు. కొత్తపాలేనికి చెందిన యువకుడు బండారు దొరబాబు కాట్రేనికోనలో వస్త్రదుకాణం నిర్వహిస్తున్నాడు. పక్షి ప్రేమికుడైన అతడు మూడేళ్ల క్రితం రూ.80 వేలు వెచ్చించి హైదరాబాద్‌లో ఓ చిలుకను కొనుగోలు చేశాడు. అది మనుషుల మాటలను అనుకరించి అలాగే పలకడంతో చార్లి అని పేరు పెట్టి కంటికిరెప్పలా కాపాడుకుంటున్నాడు. సంక్రాంతి రోజున పంజరం నుంచి బయటకు వచ్చి ఎగిరిపోయిన ఆ పక్షి తిరిగి రాలేదు. ఎంత గాలించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నాడు.

జీసీసీ ఎండీగా సోబిక బాధ్యతల స్వీకరణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఎండీగా ఎస్.ఎస్.సోబిక గురువారం బాధ్యతలు చేపట్టారు. గత ఎండీ కల్పనాకుమారి ఈనెల 13న ప్రకాశం జిల్లా జేసీగా బదిలీ అయిన విషయం విదితమే. ఆమె స్థానంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ విభాగ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.ఎస్. సోబిక నియమితులయ్యారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజనులకు ఉపాధి కల్పించడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఉద్యోగులను కోరారు. అరకు కాఫీ మార్కెటింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

బాలుడి గుండె శస్త్రచికిత్సకు సీఎం సహాయనిధి మంజూరు

బాలుడి తండ్రికి చెక్కు, మంజూరు లేఖను అందిస్తున్న తెదేపా నాయకులు

మారేడుమిల్లి: రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషదేవి చొరవతో గిరిజన బాలుడి గుండె శస్త్రచికిత్సకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2,55,950 మంజూరయ్యాయి. మారేడుమిల్లి మండలం మూసూరు గ్రామానికి చెందిన కుండ్ల సూర్యనారాయణరెడ్డి, వెంకటలక్ష్మి దంపతుల ఏడు నెలల వయసున్న అశ్విక్‌రెడ్డి కొద్దిరోజుల క్రితం తీవ్రఅస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు పరీక్షించి బాలుడి గుండెలో రెండు రంధ్రాలు ఉన్నాయని, శస్త్రచికిత్స చేయాల్సి ఉందని తెలిపారు. చిన్నారికి విజయవాడలోని ఆసుపత్రిలో వైద్య సేవలు అందించారు. కూలి పనులతో జీవనం సాగిస్తున్న గిరిజన కుటుంబం శస్త్రచికిత్స చేయించడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వైనంపై 'చిన్ని గుండెకు పెద్ద కష్టం' శీర్షికన గత నెల 31న 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో ఎమ్మెల్యే శిరీషదేవి స్పందించారు. ఆమె చొరవతో కొద్ది రోజుల్లోనే సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం మంజూరయింది. దీనికి సంబంధించిన చెక్కు, మంజూరు పత్రాలను రంపచోడవరంలో బాలుడి తండ్రికి తెదేపా నాయకులు గురువారం అందచేశారు. ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి గిరిజన కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

పదహారేళ్లుగా ఎదురుచూపులే..!

■ మినీ జలవిద్యుత్కేంద్రం ఏర్పాటుకు గ్రహణం

■ భారీగా పెరిగిన అంచనా వ్యయం

న్యూస్‌టుడే – మోతుగూడెం

దిగువ సీలేరు ప్రాజెక్టు పొల్లూరు జలవిద్యుత్తు కేంద్రంలో 460 మెగావాట్ల విద్యుదుత్పత్తి అనంతరం విడుదలైన 4,500 క్యూసెక్కుల నీటితో మినీ జలవిద్యుత్కేంద్రం నిర్మించడం ద్వారా గ్రామ సమాఖ్యలకు లబ్ధి చేకూర్చాలనే లక్ష్యం సాకారం కావడం లేదు. 2008లో ప్రారంభం కావలసిన ఈ ప్రాజెక్టు పనులు శంకుస్థాపనకే పరిమితమయ్యాయి. అప్పటి ఉమ్మడి రాష్ట్రంలోని భద్రాచలం ఐటీడీఏ, ఏపీ ట్రైప్‌కో (ఆంధ్రప్రదేశ్ గిరిజన విద్యుత్తు సంస్థ) ఆధ్వర్యంలో విద్యుత్తు కేంద్రం నిర్మించాలని ప్రతిపాదించారు. దీనిపై గిరిజన గ్రామ సమాఖ్యలకు యాజమాన్య హక్కులు కల్పించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు నిర్మిస్తే ముంపునకు గురయ్యే 16 ఇళ్లలో నివాసితులకు మరోచోట పునరావాసం కల్పించేందుకు అంగీకారం కుదిరింది.

అంచనా వ్యయం రూ.14 కోట్లు

మూడు మెగావాట్ల జలవిద్యుత్కేంద్రం నిర్మాణానికి రూ.14 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. దీనిలో రూ.10 కోట్లను నాబార్డు, ఎంఎన్‌ఆర్‌ఐ బ్యాంకుల నుంచి ఐటీడీఏ హామీతో రుణంగా తీసుకునేందుకు, మిగతా రూ.4 కోట్లను రాయితీగా ఇచ్చేందుకు ఐటీడీఏ అధికారులు అంగీకరించారు. ఇప్పుడు దీని నిర్మాణానికి సుమారు రూ.75 కోట్లు అవసరమని అంచనా వేస్తున్నారు.

మూడు మెగావాట్ల జలవిద్యుత్కేంద్రం నిర్మించటానికి ఎంపిక చేసిన సీలేరు నది ప్రాంతం

గ్రామ సమాఖ్యలకే బాధ్యతలు

ప్రాజెక్టు నిర్వహణ, విద్యుత్తు అమ్మకాలపై యాజమాన్య హక్కులు, బాధ్యతలను మోతుగూడెంతోపాటు పరిసర గ్రామాలకు చెందిన 20 మంది గిరిజన మహిళలతో కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో 15 మంది మహిళలతోపాటు అయిదుగురు పురుషులు ఉన్నారు. ప్రాజెక్టు నిర్మాణం అనంతరం కమిటీ యాజమాన్య బాధ్యతలు చేపడుతుందని, ప్రతి రెండేళ్లకోసారి కమిటీలను మార్చు చేయాలని ప్రతిపాదించారు. విద్యుదుత్పత్తిని యూనిట్ రూ.2.40కు విక్రయించడం ద్వారా ఏడాదికి సుమారు రూ.3 కోట్ల ఆదాయం వస్తుందని, పెట్టుబడి అయిదేళ్లలో తిరిగివస్తుందని అధికారులు అంచనా వేశారు.

ఏళ్లు గడుస్తున్నా అతీగతీ లేదు

యాజమాన్య హక్కుల కోసం నియమించిన కమిటీ కాలపరిమితి తీరిపోయి ఏళ్లు గడుస్తోంది. ప్రాజెక్టు నిర్మాణానికి ఐటీడీఏ ముందుకు వస్తే ఎంతోమందికి జీవనోపాధి లభిస్తుంది. – ఆకేటి సీత, సర్పంచి, మోతుగూడెం పంచాయతీ

ఇళ్లు ఖాళీ చేస్తామని చెప్పాం..

మా ఇళ్లు ముంపునకు గురవుతాయనడంతో వేరే ప్రాంతానికి వెళ్లేందుకు కూడా సిద్ధపడ్డాం. ప్రాజెక్టు కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నాం. కూటమి ప్రభుత్వంలోనైనా పనులు ప్రారంభిస్తే మా ఆశలు నెరవేరతాయి.

– మడకం సుశీల, పెసా కమిటీ కార్యదర్శి, మోతుగూడెం

జడ్పీ తీరు.. నవ్విపోదురు

● వంద ఎకరాల భూములున్నా రూ.2.2లక్షలే ఆదాయం

● వాణిజ్య సముదాయాల నుంచి అద్దె రాని దైన్యం

ఈనాడు, కాకినాడ: ఒకప్పుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకే కీలకంగా ఉన్న జిల్లాపరిషత్తు తీరు ప్రస్తుతం ఆందోళనకర రీతిలో ఉంది. చెప్పుకోవడానికి రూ.వేల కోట్ల విలువైన ఆస్తులున్నా వాటి నుంచి నయాపైసా రావడం లేదు. ఇప్పటికే చాలావరకు అన్యాక్రాంతమైపోయాయి. మరికొన్ని స్థలాలు, భూములు ఆక్రమణదారుల చెరలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను సైతం వసూలు చేయకుండా మిన్నకుండిపోయారు.

వంద ఎకరాలకు.. రూ.2.2 లక్షలే ఆదాయమట..

జిల్లా పరిషత్తుకు ఉమ్మడి జిల్లాలో 108 ఎకరాలకు పైగా సేద్యపు భూములున్నాయి. వాటిలో వరి, ఆక్వా చెరువులు, కొబ్బరి తోటలు, మెట్ట పంటలున్నాయి. సాధారణంగా ఇతరుల భూములకు కౌలు రైతులు ఎకరాకు కనిష్ఠంగా రూ.20 వేలు చెల్లిస్తున్నారు. జడ్పీ భూములకు ఏడాదికి రూ.21 లక్షల ఆదాయమైనా రావాలి. అధికారులు తాజా బడ్జెట్‌లో ఈ రాబడిని రూ.2.2 లక్షలుగానే చూపించారు. అంటే ఎకరాకు రూ.2 వేలు మాత్రమే లీజు నిర్ణయించినట్లు స్పష్టమవుతోంది. గతంలో లీజుకు తీసుకున్నవారు పాతుకుపోయారు. కొత్తగా వేలం లేదు. దీంతో భారీగా ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తోంది.

బకాయిల వసూలుపై బాధ్యత లేదా..

❖ జడ్పీ భూములు లీజుకు ఇచ్చి దశాబ్దాల తరబడి బకాయిలు వసూలు చేయకపోవడంతో సుమారు రూ.32.29 లక్షల ఆదాయాన్ని కోల్పోయింది. ఇందులో కాట్రేనికోన మండలం అడవిపేట పరిధిలో 50.42 ఎకరాల భూములున్నాయి. ❖ ఉమ్మడి జిల్లాలో ఈ సంస్థకు చెందిన 68 ప్రాంతాల్లో కొబ్బరి చెట్లున్నాయి. స్థానిక నేతలు, వారి అనుచరులే లీజుదారు కావడంతో చెల్లించడం లేదు. ఇలా రూ.33.56 లక్షలు పోయినట్లే. ❖ కల్యాణమండపానికి ఏడాదికి రూ.10 లక్షల ఆదాయం చూపారు. నిత్యం శుభకార్యాలు జరుగుతున్నా అంత తక్కువ రాబడి చూపడం విశేషం. ❖ కాకినాడ నగరం నడిబొడ్డునున్న వాణిజ్య సముదాయం నుంచి గత నాలుగేళ్లలో రూ.13.94 లక్షల లీజు బకాయిలు పేరుకుపోయాయి. ఇందులో రెండు దుకాణాలను ఒకరే లీజుకు తీసుకున్నారు. అతను రూ.9.20 లక్షలు చెల్లించకుండా వ్యాపారం చేసుకుంటున్నాడు. ❖ కడియం జడ్పీ పాఠశాల, మండపేట జడ్పీ కాంప్లెక్స్ దుకాణాల నుంచీ లీజు సొమ్ము రాలేదు.

జిల్లా పరిషత్తు కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న ఈ దుకాణాల నుంచి లీజులు సక్రమంగా వసూలు కావడం లేదు

ఆదాయం పెంపు దిశగా చర్యలు..

జిల్లా పరిషత్తు ఆస్తులను ఆదాయ వనరులుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కార్యాలయం ఎదుట ఖాళీ స్థలంలో మరో నిర్మాణం చేపట్టి బ్యాంకుకు అద్దెకు ఇవ్వబోతున్నాం. కల్యాణ మండపాల ధరలను పెంచాల్సి ఉంది. ఆక్రమణల్లో ఉన్న భూములను గుర్తించి స్వాధీనం చేసుకుంటాం. -లక్ష్మణరావు, జడ్పీ సీఈవో

డొంకరాయి ఆనకట్ట నీటి విడుదల తగ్గింపు

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టులోని డొంకరాయి ప్రధాన ఆనకట్ట నుంచి నీటి విడుదలను వెయ్యి క్యూసెక్కులు తగ్గించినట్లు డ్యామ్ ఏడీఈ కాళ్ల శివశంకర్ గురువారం తెలిపారు. దీని గరిష్ఠ నీటిమట్టం 1037 అడుగులు కాగా వారం రోజుల కిందట 1036.40 అడుగులకు చేరుకోవడంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 5, 6, 7 గేట్లను కొంతమేర ఎత్తి ఇప్పటి వరకు మూడు వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గురువారం సాయంత్రం 2 గంటలకు నీటిమట్టం 1035.60 అడుగులకు చేరుకోవడంతో నీటి విడుదలను 3 వేల నుంచి రెండు వేల క్యూసెక్కులకు తగ్గించినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు 6, 7 గేట్ల ద్వారా రెండు వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందన్నారు.

ప్రధాన ఆనకట్ట 6, 7 గేట్ల నుంచి దిగువకు విడుదలవుతున్న నీరు

జలవిద్యుత్ కేంద్రంలో సమగ్ర పునరుద్ధరణ పనులు

మోతుగూడెం, న్యూస్‌టుడే: దిగువ సీలేరు ప్రాజెక్టులోని డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో 25 మెగావాట్ల యూనిట్‌కు రూ.30 లక్షలతో సమగ్ర పునరుద్ధరణ (క్యాపిటల్ ఓవర్‌హాలింగ్) పనులు నిర్వహిస్తున్నట్లు జెన్‌కో ఉన్నతాధికారులు తెలిపారు. ఈ కేంద్రంలో యూనిట్‌కు 2012లో ఓవర్ హాలింగ్ పనులు చేసిన తరువాత కొన్నేళ్లపాటు ఏ ఆటంకాలు లేకుండా విద్యుదుత్పత్తి సాగింది. ఈ మధ్య కాలంలో తరచూ సాంకేతిక లోపాలు తలెత్తి ఉత్పత్తికి ఆటంకాలు రావడంతో యూనిట్ సమగ్ర మరమ్మతు పనులకు ప్రతిపాదనలు పంపగా ఉన్నతాధికారులు ఆమోదించారు. రూ.30 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు అభిరామ ఇంజినీరింగ్ కంపెనీ టెండరు దక్కించుకుంది. ఆ కంపెనీ ఇంజినీరింగ్ అధికారులు 15 రోజులుగా యూనిట్‌లో ఉన్న యంత్ర భాగాలను బయటకు తీస్తుండగా ఈ ప్రక్రియ గురువారంతో ముగిసింది. లోపాలను గుర్తించి ఓవర్‌హాలింగ్ పనులు పూర్తి చేయడానికి మరో 45 రోజులు పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ పనులను జెన్‌కో ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

క్లిక్ చేస్తే.. సొమ్ములు ఖాళీ

కొత్త తరహా సైబర్ మోసాలు

న్యూస్‌టుడే – చింతూరు

ఉద్యోగాలున్నాయని, విలువైన బహుమతి పంపామని, ఎస్బీఐ పాయింట్లు పేరిట, లాటరీ తగిలిందని, కేవైసీ చేయించుకోవాలని, డిజిటల్ అరెస్టుకు గురయ్యారని.. ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు దోచుకోగా, ఇప్పుడు కొత్తరకం మోసాలు వెలుగుచూస్తున్నాయి.

● చింతూరులో ఒక వ్యక్తి ఫోన్‌కు తెలిసిన నంబరు నుంచి సందేశం వచ్చింది. ఆపదలో ఉన్నానని తన ఖాతాకు డబ్బులు పంపాలన్నది సారాంశం. దీంతోపాటు వచ్చిన ఏపీకే ఫైలును తెరవగానే ఆ ఫోన్ నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతోంది. చరవాణి పనిచేయకపోవడంతో ఏం జరిగిందో తెలుసుకునేలోగా బ్యాంకు ఖాతాల్లోని నగదు మొత్తం ఊడ్చేస్తున్నారు. అదే చరవాణిలో సేవ్ చేసి ఉన్న నంబర్లకు కూడా సందేశాలు పంపిస్తూ ఖాతాల్లో సొమ్ములు లాగేస్తున్నారు.

● మారేడుమిల్లికి చెందిన వాహనదారుడికి ఆర్టీవో చలానా పేరిట ఏపీకే ఫైలు వచ్చింది. దాని కింద 'నా ట్రాఫిక్ చలానా వచ్చింది. మీ పేరు కూడా ఉంది. దయజేసి తనిఖీ చేయండి' అనే సందేశం ఉంది. తెలిసిన ఫోన్ నంబరు నుంచి



రావడంతో ఏపీకే ఫైలు తెరవగానే ఫోన్ హ్యాక్ అయి బ్యాంకు ఖాతాల్లో సొమ్ము మాయమయింది.

ఏపీకే ఫైలును తెరిస్తే..

సైబర్ నేరగాళ్లు మోసాలకు అనుకూలంగా ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్ (ఏపీకే)ను రూపొందించి ఫోన్లకు పంపిస్తున్నారు. దీన్ని తెరవగానే యాప్ కోడ్, రిసోర్సెస్, సమాచారం అనుమతులు దానికదే తీసుకుంటుంది. చరవాణిపై నియంత్రణ మొత్తం నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతుంది.

ఫైల్‌ను డిలీట్ చేయాలంటే..

చరవాణికి వచ్చిన ఏపీకే ఫైల్‌ను పొరపాటున డౌన్‌లోడ్ చేస్తే.. వెంటనే ఫోన్‌లో ఏరోప్లేన్ మోడ్ ఆన్ చేయాలి. సెట్టింగ్స్‌లో యాప్ మేనేజ్‌మెంటులోకి వెళ్లి అనుమానిత యాప్‌లను తొలగించాలి. చరవాణికి వచ్చిన ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేస్తే ఫైల్ మేనేజర్, డౌన్‌లోడ్‌లో నిక్షిప్తమవుతాయి. వాటిని డిలీట్ చేయాలి.

1930 నంబరుకు ఫిర్యాదు చేయాలి..

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే తక్షణమే టోల్‌ఫ్రీ నంబరు 1930కి ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలి. లేదంటే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కి వస్తే సైబర్ క్రైం పోర్టల్‌లో హెల్ప్ డెస్క్ ద్వారా స్వయంగా ఫిర్యాదు చేస్తాం. ఎవరైనా వ్యక్తులు ఫోన్ చేసి అరెస్టు చేస్తామని బెదిరిస్తే భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరగాళ్ల మోసం చేసే వ్యవహారాలను సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని, చర్చించుకుని అప్రమత్తంగా ఉండాలి.

– బొడ్డు హేమంత్, ఏఎస్పీ, చింతూరు

నల్లరాయి క్వారీతో ఇళ్లకు బీటలు

రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌కు ఫిర్యాదు

బొజ్జిరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న బాధితులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: నల్లరాయి క్వారీ వల్ల తమకు నష్టం జరుగుతోందంటూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డికి బాధితులు మొరపెట్టుకున్నారు. గురువారం నరసాపురంలో గ్రామస్థులతో అధికారులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. నల్లరాయి క్వారీ వల్ల తమ ఇళ్లు బీటలు వారుతున్నాయని, పంట పొలాలు పాడైపోతున్నాయని నరసాపురం, దిరిసనపల్లి గ్రామాలకు చెందిన బాధితులు ఆయనకు మొరపెట్టుకున్నారు. ఎటువంటి హెచ్చరికలు లేకుండా విచ్చలవిడిగా బ్లాస్టింగ్‌లు చేయడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. బ్లాస్టింగ్ సమయంలో విపరీతమైన దుర్వాసన వస్తోందని, ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. గిరిజనుల పేరుతో బినామీలుగా గిరిజనేతరులే క్వారీలు నడిపిస్తున్నారని, ఆదాయంలో అవకతవకలు జరుగుతున్నాయని, వీటిపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. పొడియం అరుణకుమారి, కోటం పండమ్మ, చిట్టిబాబు, దుర్గ భవాని, గంగాభవాని, దేవిశ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

● రహదారి నిర్మించాలంటూ నిరసన ● మోహరించిన పోలీసులు

అడ్డతీగల, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: అడ్డతీగల మండలం గొంటువానిపాలెం నుంచి ఏలేశ్వరం వెళ్లే ప్రధాన రహదారి ఏళ్ల తరబడి గోతులు, రాళ్లుదేలి ప్రయాణికులు నరకయాతన పడుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదంటూ గిరిజన సంఘం నాయకులు గురువారం ఏలేశ్వరం మండలం లక్ష్మీపురం వద్ద రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఏజెన్సీకి వెళ్లే రమణయ్యపేట-జె.అన్నవరం రహదారిని పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తూ రహదారి సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 11 నుంచి చేపట్టిన నిరసన రాత్రి 11 గంటలు దాటినా కొనసాగింది. రోడ్డు పనులు ప్రారంభించే వరకు ఇంటికి వెళ్లబోమని భీష్మించారు. ఆదివాసీ, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఏలేశ్వరం నుంచి ఏజెన్సీ ముఖద్వారమైన అడ్డతీగల వెళ్లే రహదారి పూర్తిగా గోతులమయంగా మారడంతో ప్రయాణికులు ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీనిపై పలుమార్లు గిరిజన సంఘాలు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ అధికారుల్లో స్పందన కొరవడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చేపట్టిన నిరసన కార్యక్రమం సందర్భంగా రోడ్డు నిర్మాణం చేస్తామని అధికారులు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరలేదన్నారు. రహదారి నిర్మాణం చేపట్టే వరకు నిరసన కార్యక్రమం ఆపేది లేదన్నారు. పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తుగా ఆందోళనకారులను నిలువరించారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు ఆధ్వర్యంలో పోలీసులు ఆందోళన జరిగిన ప్రాంతంలో మోహరించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూశారు. రాజవొమ్మంగి ఎంపీపీ వెంకటలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు మురళీకృష్ణ, గిరిజన సంఘం నాయకులు జగన్నాథం, సూరిబాబు, అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

గొంటువానిపాలెం రహదారిపై బైఠాయించిన గిరిజన సంఘం నాయకులు

వేసవి విడిదిగా లంబసింగి

చింతపల్లి, న్యూస్‌టుడే: అత్యల్ప ఉష్ణోగ్రతలతో ఆంధ్రా కశ్మీర్‌గా పేరున్న లంబసింగిలో వేసవిలోనూ పర్యాటకులు విడిది చేసేలా అవసరమైన వసతులు కల్పించాలని ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బాలాజీ అన్నారు. లంబసింగిలో గురువారం ఆయన పర్యటించారు. హరిత రిసార్ట్స్‌ను సందర్శించి స్థానికంగా ఉన్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ దశలో ఉన్న అదనపు కాటేజీలను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న మెయిన్ బ్లాక్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించేలా ల్యాండ్ స్కేప్ గ్రీనరీని అభివృద్ధి చేయాలన్నారు. పర్యాటక శాఖ డివిజనల్ మేనేజరు జగదీష్, లంబసింగి టూరిజం మేనేజరు అప్పలనాయుడు పాల్గొన్నారు.

మూడు రోజులపాటు చలి ఉత్సవాలు

పాడేరు, న్యూస్‌టుడే: అరకు చలి ఉత్సవాలను ఈ నెల 30 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. ఆయా శాఖల అధికారులతో ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా ప్రజలు, పర్యాటకుల భాగస్వామ్యంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. తొలి రోజు అడ్వెంచర్/కాంటెంపరరీ కల్చర్ సాహస క్రీడలు, ట్రెక్కింగ్, సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. పర్యాటకులను ఆకట్టుకునేలా అడ్వెంచర్ జోన్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. రెండో రోజు యూత్, స్పోర్ట్స్, ట్రైబల్ లైఫ్ స్టైల్‌పై క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. గిరిజన జీవన శైలికి అద్దం పడుతూ ప్రదర్శనలు, కళారూపాలు, సంప్రదాయ వంటకాల ప్రదర్శనలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మూడో రోజు స్థానిక కళాకారుల ప్రదర్శనలు, బహుమతులు ప్రదానోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు.

తుది దశకు.. పుష్కర నివేదిక..!

నేడు సీఎం సమీక్షించే అవకాశం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రత్యేక అధికారి పాండ్యన్ నేతృత్వంలోని బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం అధికార యంత్రాంగం అమరావతి బయలుదేరి వెళ్లనుంది. దీంతో పుష్కర పనులు కొలిక్కి వస్తాయని యంత్రాంగం భావిస్తోంది. వచ్చే ఏడాది జులై నెలాఖరున ప్రారంభమయ్యే పుష్కరాలకు సంబంధించి నిధులు కేటాయించాల్సి ఉంది. పనులు చేపట్టేందుకు ఇంకా ఏడాదిన్నర మాత్రమే మిగిలి ఉంది. దీనిపై అధికార యంత్రాంగం జిల్లాలో మూడుసార్లు సమీక్షించింది. పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. తాజాగా ఈ ప్రతిపాదనలు అమరావతిలో పురపాలిక విభాగానికి అందజేశారు. ముఖ్యమంత్రి సమీక్ష తర్వాత పూర్తి స్థాయిలో చేపట్టాల్సిన విధివిధానాలపై నిర్ధారణకు రానున్నారు.

ఘాట్‌ల విస్తరణపై దృష్టి

పుష్కరాలకు ఆతిథ్య నగరం రాజమహేంద్రవరంతోపాటు కొవ్వూరు, నిడదవోలులో ఏర్పాట్లు చేయనున్నారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని నగరంతోపాటు గోదావరి ఆనుకొని ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ ఘాట్‌లను విస్తరించనున్నారు. వీటి సామర్థ్యాన్ని శాశ్వత ప్రాతిపదికన మెరుగుపర్చనున్నారు. ఇటు ధవళేశ్వరం నుంచి కాతేరు వరకు, అటు తొర్రేడు, సీతానగరం వరకూ ఘాట్‌లను పటిష్ఠం చేసి

పుష్కర స్నానాలకు అనుకూలంగా తీర్చిదిద్దనున్నారు. వేమగిరి నుంచి విజ్జేశ్వరం వరకూ కూడా గట్లు బలోపేతం చేయనున్నారు.

పర్యాటకంగా అభివృద్ధి చేయాలని..

● మరోవైపు గోదావరి తీరాన్ని పూర్తి స్థాయిలో పర్యాటకంగా తీర్చిదిద్దాలని ఇప్పటికే నిర్ణయించారు. ఈ మేరకు పుష్కరఘాట్ వద్ద పనులు చేపట్టారు. వీటి కోసం నిధులు భారీగానే ఖర్చు చేస్తున్నారు. ● గోదావరి తీరం అనుబంధంగా ఉన్న నియోజకవర్గాల్లో కూడా పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేదిక అందించారు. ● ఆలయాల అభివృద్ధి, గట్ల పటిష్ఠంపై దృష్టి సారించారు. ఆయా శాఖల పరిధిలో జలవనరులశాఖ, విద్యుత్తు, అగ్నిమాపక, పోలీసు, మత్స్యశాఖల ద్వారా చేపట్టే పనుల వివరాలు నివేదికలో పొందుపర్చారు. ● పుష్కరాలకు వచ్చే భక్తులకు అప్పటికప్పుడు ఏర్పాటు చేయాల్సిన పుష్కర నగరాలు, రద్దీ నియంత్రణ, వసతి సౌకర్యాలు, రవాణా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొంటారు.

(c) eenadu

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

FORD ECO Sport Car for sale year of Manufacturing 2016, Rajamahendravaram, Contact Cell: 85006 52624

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఇతర ప్రైవేటుసంస్థల్లో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్‌ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్ ✆ 9849138626

REAL ESTATE

HOUSE FOR SALE

KAKINADA CITY

House for Sale near Ashok Nagar, Meeseva Road, Kakinada, 370 Sq. Yards (52x65). Contact: R.S.Rao ✆ 9492770388.

LAND FOR SALE

GENERAL

పెద్దాపురం జగ్గంపేట రోడ్డు దగ్గర, కాట్రావులపల్లి గ్రామం, 2.5 ఎకరాల హౌస్ సైట్లకు అనుకూలం. ఫోన్: 9620474470

PLOT FOR SALE

KAKINADA CITY

Open Plot for Sale near Gokulam Temple, Gokulam Road, Kakinada. (45x67) 337 Sq.Yards. Contact: R.S.Rao ✆ 9492770388.

RAJANAGARAM

RJY, **దివాన్‌చెరువు** DTCP 100 గ|| స్థలం 7,50,000 మాత్రమే, 100% బ్యాంక్ లోన్. IT రిటర్న్స్, శాలరీ స్లిప్స్ అక్కర్లేదు. ✆ 7981281359, 9885028899

EENADU for Advertisement Contact: 8008597607

LEASE

GENERAL

గోకవరం లేదా కల్వచర్ల East Godavari నందు సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం 15ఎకరాల భూమి 25సం.ల లీజుకు కావాలి. ఎకరానికి సం||కు రూ.45వేలు ✆ 97036 01111, 95537 73444, 99854 68468

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 9600597690.

WANTED Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Contact: 79898 79447.

Wanted Experienced Social Teacher for High School, Primary Teachers Akshara School, Razole. Ph: 08862-295566, 7672020375

కార్ డ్రైవర్ కావలెను. రాజమండ్రిలో లోకల్‌గా తిరుగుటకు మంచి వాతావరణంలో అన్నివసతులతో డాబాకలదు. వయస్సు: 30-40 సం|| వరకు. 2 వీలర్ & సెల్ ఉండవలెను. ✆ 99890 41637.

రాజమండ్రి కోరుకొండ రోడ్డులో మా ఇంటివద్ద 2 సంవత్సరాల పిల్లల ఆలన పాలన చూసుకొనుటకు ★ కేర్‌టేకర్స్ కావలెను. Cont. Cell: 77999 88168

హౌస్‌కీపింగ్ సిబ్బంది అవసరం, శుభ్రపరచడం మరియు నిర్వహణ పని, ఉచిత ఆహారం మరియు వసతి. ✆ 9381635350

ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్ కాకినాడ నందు పనిచేయుటకు Duty Medical Officer (MBBS), Nursing GNM/B.Sc., (Experienced), Pharmacist -Male కావలెను. ✆ 93611 95340.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

10వ తరగతి చదివి సొంత మోటార్‌సైకిల్ కలిగిన 30 సం||లోపు యువకులు లైన్ సూపర్‌వైజర్స్ గా కాకినాడలో చేయుటకు కావలెను. 9493814555, 9440836296.

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం 18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం 14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం 16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476

రాజమండ్రిలో ప్రముఖ పర్నిచర్ షోరూం హోమ్ కంఫర్ట్స్ నందు పనిచేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ టెలీకాలర్ కావలెను. ✆ 93470 23002.

RJY, **దేవిచౌక్** శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు Tally, అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. ✆ 9989876799

TATA ACE డ్రైవర్స్ (Q: ఇంటర్/ డిగ్రీ, 2 వీలర్ ఉదాలి) మరియు పొపునందు పనిచేయుటకు ★ ఆఫీస్ స్టాఫ్ కావలెను. జాంపేట, రాజమండ్రి ✆ 92466 57116

WANTED
లైఫ్ మెడికల్ స్టోర్స్
రాజమండ్రి నందు పనిచేయుటకు
☛ క్యాషియర్లు
☛ కంప్యూటర్ ఆపరేటర్లు
☛ ఫార్మాసిస్టులు
☛ ఫార్మసీ అసిస్టెంట్లు
☛ పార్ట్ టైమ్ స్టాఫ్
☛ కార్ డ్రైవర్స్
☛ డెలివరీ బాయ్స్ కావలెను
మా బ్రాంచులు: ప్రకాశ్‌నగర్, మెయిన్‌రోడ్, దేవిచౌక్,
99667 44450

ACCOUNTING

ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీకి TDS, GST నందు అనుభవజ్ఞులైన అకౌంటెంట్ పెద్దాపురం, సామర్లకోట లోకల్ వారు కావలెను. MOB: 9492307699

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-75** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బ్యాటర్ల జోష్.. బౌలర్లు అదుర్స్

● ఈఎస్ఎల్ 'నార్త్ ఆంధ్రా' స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం) జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘా స్వరూప్, జీజీయూ కులపతి సత్యనారాయణ రాజు, ప్రొ.వీసీ.రాజు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తదితరులు

శ్యామలాసెంటర్, రాజానగరం (రాజమహేంద్రవరం) న్యూస్‌టుడే: ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రాస్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్లు విజయభేరి మోగించాయి. మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో జరుగుతున్న ప్రాంతీయ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి (జూనియర్స్, సీనియర్స్ విభాగాలు) 8 జట్లు తలపడ్డాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ జట్టు క్రీడాకారుల ఇన్నింగ్స్ ప్రతి ఒక్కరిని ఉత్సాహపరిచింది. లోకేష్ 49, దుర్గాప్రసాద్ 42 పరుగులు చేశారు. బౌండరీలు, సిక్సర్లతో మోత మోగించారు.

EENADU SPORTS LEAGUE 2025

సిక్కోలు జయకేతనం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే దుర్గాప్రసాద్ (42 పరుగులు, 3 వికెట్లు)

జూనియర్స్ విభాగం ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం), విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌జేయూకేటీ జట్టు 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత విశాఖ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌జేయూకేటీ జట్టు 6 వికెట్ల నష్టానికి 177 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో లోకేష్ 33 బంతుల్లో 49 చేసి, ఒక్క పరుగు దూరంలో అర్ధసెంచరీ కోల్పోయాడు. దుర్గాప్రసాద్ 22 బంతుల్లో 42 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విజయం సాధించడానికి దోహదపడ్డాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టును శ్రీకాకుళం బౌలర్లు 98 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ జట్టులో హేమసుందర్ 20, బాలభద్ర 19, నరేష్ 17 పరుగులు చేశారు. ఆర్‌జేయూకేటీ క్రీడాకారుడు దుర్గాప్రసాద్ బౌలింగ్‌లోనూ రాణించి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

ట్రోఫీ అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (విశాఖపట్నం) క్రీడాకారులు

గీతం అదరహో

సీనియర్స్ విభాగం ఎంవీజీఆర్ (విజయనగరం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గీతం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతం జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంవీజీఆర్ జట్టు 42 పరుగులకే ఆలౌటై పరాజయం పాలయ్యారు. గీతం వర్సిటీ బౌలర్లు మణికంఠ 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ప్రద్నేష్ సాయి 3 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అతను బ్యాటింగ్‌లోనూ 12 పరుగులు చేశాడు.

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో విజేతలు గీతం డీమ్డ్ యూనివర్సిటీ(విశాఖ) జట్టు క్రీడాకారులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే ప్రద్నేష్‌సాయి (3 వికెట్లు, 12 పరుగులు)

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఎంవీజీఆర్ (విజయనగరం) జట్టు క్రీడాకారులు

సామాజిక సేవలో 'ఈనాడు'ది చెరగని ముద్ర

అటు సామాజిక సేవ.. ఇటు క్రీడాపోటీల నిర్వహణలో 'ఈనాడు' చెరగని ముద్ర వేసుకుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ పేర్కొన్నారు. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి జీజీయూ కులపతి కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడారన్నారు.. ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ద్విచక్రవాహనం బహుమతిగా అందజేస్తారన్నారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొ.వీసీ.కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Medical Partner: GSL
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
FM Partner: ఈ FM Mee FM
Organised by: ఈనాడు క్రీడా క్లబ్

నిరంతర సేవా యాత్రికునికి శుభాభినందనలు

హిమశిఖరోజ్వల సేవామూర్తిగా నాలుగు దశాబ్దాలుగా నిరంతర సేవలందిస్తున్న శ్రీ వై.డి.రామారావు గారికి హార్దిక శుభాకాంక్షలు.

ఒక వ్యక్తి ఒక రంగంలో విజయం సాధించి పేరొందడం సాధారణమే కానీ, ఒకేసారి విభిన్న సేవారంగాల్లో నిబద్ధతతో కృషి చేసి, చేపట్టిన ప్రతి బాధ్యతలోనూ తమ ప్రత్యేకముద్ర వేయడం అతి కొద్దిమందికి మాత్రమే సాధ్యం. అటువంటి ప్రతిభాన్విత వ్యక్తి నిరంతర సేవా దీప్తి, నిత్యచైతన్యమూర్తి, రాష్ట్రపతి స్వర్ణపతక గ్రహీత శ్రీ వై.డి.రామారావు గారు. స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద జయంతి రోజు 1986 జనవరి 12వ తేదీన కాకినాడ సూపర్‌బజార్ ఛైర్మన్‌గా ఎన్నికై గత నాలుగు దశాబ్దాలుగా సహకార రంగంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగానే కాకుండా, క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్, టెన్నికాయట్ సంఘాల అధ్యక్షునిగా, ఒలింపిక్ అసోసియేషన్ తూ.గో.జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్రసంఘ ఉపాధ్యక్షునిగా, ప్రజోపయోగమైన 25 భవనాల నిర్మాణ సారథిగా ప్రముఖపాత్ర పోషించి, ప్రస్తుతం కాకినాడలో రెడ్‌క్రాస్ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో రెడ్ క్రాస్ భవంతులు నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాతగా అవిరళమైన మీ కృషి అద్వితీయం, హర్షణీయం. కాలనీ సంక్షేమసంఘాల నిర్వహణలో జాతీయస్థాయి అవార్డు పొంది, రేట్ పేయర్, వినియోగదారుల, ప్రయాణికుల సంఘాల అధ్యక్షునిగా, 7 సార్లు ZRUCC సభ్యుడిగా, కళా సాంస్కృతిక సాహితీ సామాజిక రంగాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన అనితరసాధ్యమైన మీ విశిష్ట సేవలు అమోఘం.. అమేయం. ప్రస్తుతం రెడ్ క్రాస్ జిల్లా, రాష్ట్రశాఖల ఛైర్మన్‌గా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా దేశంలో రెడ్‌క్రాస్ అత్యున్నత పురస్కారం రాష్ట్రపతి బంగారు పతకాన్ని పొంది, నిరంతరం విశిష్ట సేవా కార్యక్రమాలతో ఆదర్శ జీవనం కొనసాగిస్తున్న మీకు "రామకృష్ణ సేవాసమితి-అనపర్తి" వారి ప్రతిష్ఠాత్మక "వివేకానంద జీవన సాఫల్య పురస్కారం" మరియు ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో "సేవా రంగం"లో "జీవన సాఫల్య పురస్కారం" అందుకున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

డా॥ పరుచూరి కృష్ణారావు, ఛైర్మన్; మేకా వెంకట హరనాథ బాబు, డైరెక్టర్; ప్రగతి ఇంజినీరింగ్ కాలేజి సూరంపాలెం

చందలాడ పద్మరాజు సామర్లకోట

తోట సుబ్రహ్మణ్యం మేనేజింగ్ డైరెక్టర్ ఎలైట్ నేచురల్ ఆయిల్స్ & ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎలైట్ ప్రోసెస్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ మరియు కాకినాడ సిద్దార్థ నగర్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

డా॥ ఆలూరి విజయలక్ష్మి విజయలక్ష్మి హాస్పిటల్ కాకినాడ

నెక్కంటి శ్రీనివాస్ ఇంద్రప్రస్థ కన్‌స్ట్రక్షన్స్ కాకినాడ ● హైదరాబాద్

నేమాని VVRK ప్రసాద్‌బాబు రిటైర్డ్ ఇంజినీర్ కాకినాడ

హిమశిఖరోజ్వల సేవామూర్తిగా నాలుగు దశాబ్దాలుగా నిరంతర సేవలందిస్తున్న శ్రీ వై.డి.రామారావు గారికి హార్దిక శుభాకాంక్షలు.

ఒక వ్యక్తి ఒక రంగంలో విజయం సాధించి పేరొందడం సాధారణమే కానీ, ఒకేసారి విభిన్న సేవారంగాల్లో నిబద్ధతతో కృషి చేసి, చేపట్టిన ప్రతి బాధ్యతలోనూ తమ ప్రత్యేక ముద్ర వేయడం అతి కొద్దిమందికి మాత్రమే సాధ్యం. అటువంటి ప్రతిభాన్విత వ్యక్తి నిరంతర సేవాదీప్తి, నిత్యచైతన్యమూర్తి, రాష్ట్రపతి స్వర్ణపతక గ్రహీత శ్రీ వై.డి.రామారావు గారు.

స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద జయంతి రోజు 1986 జనవరి 12వ తేదీన కాకినాడ సూపర్‌బజార్ ఛైర్మన్‌గా ఎన్నికై గత నాలుగు దశాబ్దాలుగా సహకార రంగంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తిగానే కాకుండా, క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్, టెన్నికాయట్ సంఘాల అధ్యక్షునిగా, ఒలింపిక్ అసోసియేషన్ తూ.గో. జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్రసంఘ ఉపాధ్యక్షునిగా, ప్రజోపయోగమైన 25 భవనాల నిర్మాణ సారథిగా ప్రముఖపాత్ర పోషించి, ప్రస్తుతం కాకినాడలో రెడ్‌క్రాస్ క్యాన్సర్ సెంటర్, విజయవాడలో రెడ్ క్రాస్ భవంతులు నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాతగా అవిరళమైన మీ కృషి అద్వితీయం, హర్షణీయం. కాలనీ సంక్షేమసంఘాల నిర్వహణలో జాతీయస్థాయి అవార్డు పొంది, రేట్ పేయర్, వినియోగదారుల, ప్రయాణికుల సంఘాల అధ్యక్షునిగా, 7 సార్లు ZRUCC సభ్యుడిగా, కళా సాంస్కృతిక సాహితీ సామాజిక రంగాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించిన అనితరసాధ్యమైన మీ విశిష్ట సేవలు అమోఘం.. అమేయం. ప్రస్తుతం రెడ్ క్రాస్ జిల్లా, రాష్ట్రశాఖల ఛైర్మన్‌గా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా దేశంలో రెడ్‌క్రాస్ అత్యున్నత పురస్కారం రాష్ట్రపతి బంగారు పతకాన్ని పొంది, నిరంతరం విశిష్ట సేవా కార్యక్రమాలతో ఆదర్శ జీవనం కొనసాగిస్తున్న మీకు "రామకృష్ణ సేవాసమితి-అనపర్తి" వారి ప్రతిష్ఠాత్మక "వివేకానంద జీవన సాఫల్య పురస్కారం" మరియు ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో "సేవా రంగం"లో "జీవన సాఫల్య పురస్కారం" అందుకున్న సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

నూతలపాటి పూర్ణచంద్రరావు, ఛైర్మన్ ప్రగతి విద్యాసంస్థలు ✦ కాకినాడ ✦ పెదాపురం ✦ జగపతినగరం ✦ రాజమండ్రి ✦ రావులపాలెం

కృష్ణ కుమారి అప్పసాని డైరెక్టర్: ఛార్మ్స్ గ్రూప్ ఆఫ్ బ్యూటీ క్లినిక్స్, కాకినాడ & IBHS Beauty Institute

ఈలప్రోలు విష్ణువర్ధనరావు మేనేజింగ్ డైరెక్టర్ AVR జింక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, యానాం సుధార ప్రిమ్స్ హేచరీస్ ప్రైవేట్ లిమిటెడ్ విష్ణు ఫిల్లింగ్ స్టేషన్

కోరమాండల్ షిప్పింగ్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ కాకినాడ

అసోసియేటెడ్ సైంటిఫిక్ కంపెనీ కాకినాడ

పాలడుగు సుబ్రహ్మణ్యం కాకినాడ

అ'పూర్వ' సమ్మేళనం.. స్వర్ణోత్సవ సంబరం

జేఎన్‌టీయూకే ఇంజినీరింగ్ కళాశాల మొదటిబ్యాచ్ విద్యార్థులు

గాంధీనగర్(కాకినాడ): వారంతా కుర్రాళ్లుగా కలిసి చదువుకున్నారు.. 50 ఏళ్ల తర్వాత మళ్లీ కలిశారు. కాకినాడలో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ కింద ప్రారంభమైన ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి బ్యాచ్ 1971-76 పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలను గురువారం జేఎన్‌టీయూకే అలూమ్ని ఆడిటోరియంలో నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలతో పాటు అమెరికా, ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ఆనాటి పూర్వ విద్యార్థులు 60 మంది, వారి కుటుంబ సభ్యులతో ఈ వేడుకలకు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ ఆనాటి పూర్వ విద్యార్థుల అనుభవాలు నేటి విద్యార్థులకు పంచాలన్నారు. రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, యూసీఈకే ప్రిన్సిపల్ ఎన్.మోహనరావు మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి నిరంతర మద్దతు కోరారు. బీహెచ్‌ఈఎల్ సీఎండీగా సేవలందించిన బొంతా ప్రసాదరావు, రక్షణ, నీటిపారుదల, భారీ పరిశ్రమలు, ఐటీ, విద్య వంటి రంగాల్లో సేవలందించిన ఎరచూరి ప్రసాద్, ఎన్వీ రమణమూర్తి, ఎస్.రాధాకృష్ణ, జాన్‌పాల్, డాక్టర్ వీవీవీ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళా రేపు

కాకినాడ నగరం: జిల్లా ఉపాధి కార్యాలయంలో శనివారం ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి జి.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఈ మేళా ప్రారంభమవుతుందన్నారు. డిగ్రీ, హోటల్ మేనేజ్‌మెంట్, ఐటీఐ, డిప్లొమో డిజిల్ మెకానిక్, పది, ఇంటర్ విద్యార్హతలు గల వారు హాజరుకావచ్చన్నారు. వివరాలకు 86398 46568 నంబరులో సంప్రదించాలన్నారు.

పెద్దాపురప్పాడు విద్యార్థులకు 'ఎట్ హోమ్' ఆహ్వానం

పల్లవిలాస్య, శన్మంతాల

కరప: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ సెక్రటేరియట్‌లో జరిగే 'ఎట్ హోమ్' ఫంక్షన్‌కు తమ విద్యార్థులు కె.పల్లవిలాస్య, శన్మంతాలకు పిలుపు అందిందని పెద్దాపురప్పాడు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్ గురువారం పేర్కొన్నారు.

ఎకో ఫ్రెండ్లీ ప్రాజెక్టు మెచ్చి..: ఈ విద్యార్థులు గత నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలవైజ్ఞానిక ప్రదర్శనలో గైడ్‌టీచర్ నాగరాజేశ్వరి ఆధ్వర్యంలో తయారుచేసిన ఎకో ఫ్రెండ్లీ రివర్ క్లీనింగ్ బోట్ ప్రాజెక్టు జాతీయస్థాయి రాష్ట్రీయ బాలవైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైందని, దాంతో రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడ లోక్‌భవన్‌లో జరిగే వేడుకకు హాజరుకానున్నారన్నారు.

జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం

అనపర్తి గ్రామీణం: వివిధ రంగాల్లో నిపుణులకు శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలు అందజేశారు. అనపర్తిలో గురువారం జరిగిన కార్యక్రమంలో వీటిని ఇచ్చారు. బండారు దత్తాత్రేయ, ద్వారపూడి అయ్యప్పస్వామి దేవస్థానం వ్యవస్థాపకుడు కనకరాజ్‌గురుస్వామి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఛైర్మన్ వై.డి.రామారావులకు ఇచ్చారు. అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకుడు ఆదిత్య పరాశ్రీ స్వామీజీ మహారాజ్‌కు స్వామి వివేకానంద ఎక్స్‌లెన్స్ పురస్కారాన్ని స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ అందజేశారు. పురస్కారం పేరిట రూ.25 వేలు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు.

10 గంటలు.. 26 కిలోమీటర్లు

● కాలినడకన వెళ్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

సుంకటరేవులో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, గుత్తుల సాయి

తాళ్లరేవు: ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు 10 గంటలు పాదయాత్ర చేసి కొత్తూరు మహాలక్ష్మమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్లలోని తన నివాసం నుంచి గురువారం తెల్లవారుజామున 4 గంటలకు ఆయన పాదయాత్ర ప్రారంభించారు. తాళ్లరేవు మండలం పటవల పంచాయతీ పరిధిలోని ఆలయానికి మధ్యాహ్నం 2 గంటలకు చేరుకున్నారు. సుమారు 26 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యే సతీమణి పార్వతి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తెదేపా అధ్యక్షుడు గుత్తుల సాయి, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, తెదేపా మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, జక్కల ప్రసాదబాబుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీతారామపురంలో మాజీ ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి, గుడివానితూము కూడలిలో గాడిమొగ పంచాయతీ అగ్నికుల క్షత్రియులు స్వాగతం పలికారు. ఎన్నికల్లో విజయం సాధిస్తే కాలినడకన వస్తానని మొక్కుకున్నట్లు ఆయన చెప్పారు.

ఆ బాధ్యత అధికారులదే: హైకోర్టు

ఈనాడు, అమరావతి: 'తాను ఫలానా కులానికి చెందిన వాడినని ఓ వ్యక్తి వాదిస్తున్నప్పుడు.. ఆ వాదనతో అధికారులు విభేదిస్తే సరిపోదని, అతను ఆ కులానికి చెందిన వ్యక్తి ఏవిధంగా కాదో రుజువు చేసే బాధ్యత అధికారులు, ఫిర్యాదు చేసిన వ్యక్తిపై ఉంటుందని' హైకోర్టు స్పష్టంచేసింది. 1938నాటి భూరికార్డుల్లోని ఇంటిపేరును ఆధారం చేసుకొని పిటిషనర్‌ను కాపు(ఓసీ) అని అధికారులు పేర్కొనడాన్ని తప్పుపట్టింది. 'శ్యామల రామ రాజు' కేసులో.. తండ్రి సామాజిక హోదా పిల్లలకు వర్తిస్తుందని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేసింది. పిటిషనర్ అట్లపాకల రామకృష్ణ అనే వ్యక్తి సమర్పించిన ఆధారాల ప్రకారం ఆయన కొండ కాపు(ఎస్టీ) అని పేర్కొంది. ఆయన తండ్రి, నాయనమ్మ సైతం కొండ కాపు అని తెలిపింది. రామకృష్ణ సమర్పించిన ఆధారాలను అధికారులు పరిగణనలోకి తీసుకోలేదంది. రామకృష్ణ ఎస్టీ కాదంటూ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ 2005లో జారీ చేసిన ఉత్తర్వులు, దానిని ఖరారు చేస్తూ సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి 2009లో ఇచ్చిన జీవోను రద్దు చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చారు. ● తాను కొండ కాపు(ఎస్టీ) కాదని, కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేస్తూ అధికారులు జారీచేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ రాజవొమ్మంగి మండలం లాగరాయ్ గ్రామానికి చెందిన రామకృష్ణ 2009లో హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల హైకోర్టు తుది విచారణ జరిపింది.

అన్నవరంలో పక్కదారి పట్టిన పారితోషికం రికవరీ

అన్నవరం: అన్నవరం దేవస్థానంలోని వ్రత విభాగంలో జరిగిన అక్రమాల్లో దుర్వినియోగం అయిన పారితోషికం రికవరీ చేశారు. పురోహితుల పారితోషికం రూ.58.39 లక్షలు ఓ పురోహితుడు కొన్నాళ్లుగా దారి మళ్లించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయన మృతిచెందారు. మృతిచెందక ముందే రూ.28.54 లక్షలు పురోహితుడి నుంచి రికవరీ చేయగా పక్కదారి పట్టిన మిగిలిన రూ.29.85 లక్షలు సైతం జమైన వారి నుంచి దాదాపు రికవరీ చేసి ఆ మొత్తాన్ని వ్రత పురోహితుల సంక్షేమ నిధికి జమ చేయించారు. మరోవైపు పలు కారణాలతో ఆలస్యమైన పురోహితులకు చెల్లించాల్సిన ఈనెల పారితోషికాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	27,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్డ్	257-00
స్కిన్‌లెస్	292-00

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1
రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మారేడుమిల్లిలోని బస్టాండు పోలీసుల అదుపులో ఉండిపోవడంతో ప్రయాణికులకు వసతి లేక రహదారిపైనే ఉండాల్సి వస్తోంది. నిర్మాణానికి చర్యలు చేపట్టాలి. – శ్రీను, మారేడుపల్లి

సమాధానం: బస్టాండు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతాం. – బాలాజీ, తహసీల్దార్
– న్యూస్‌టుడే, మారేడుమిల్లి

సమస్య: రవీంద్రగనర్ నుంచి చినరేలంగిపాడు వెళ్లే మార్గం గుంతలతో అధ్వానంగా ఉంది. మరమ్మతులు చేపట్టాలి. – రాజా చినరేలంగిపాడు

సమాధానం: అధికారులతో చర్చిస్తాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. – యాదగిరీశ్వరరావు, ఎంపీడీవో
– న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

సచివాలయాలు.. అసౌకర్యాల నడుమ సేవలు

పరిశీలన

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: మండలంలోని పలు ప్రాంతాల్లో సచివాలయ భవనాలు పూర్తికాకపోవడం. . మరికొన్ని అర్ధాంతరంగా వదిలేయడం వల్ల విధులు నిర్వర్తించే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న భవనాల్లోనే సేవలు అందించాల్సి రావడంతో.. రోజూ పెద్ద సంఖ్యలో వచ్చే ప్రజల వల్ల గాలి ఆడని పరిస్థితి నెలకొంటుంది. దీంతో అటు ఉద్యోగులు.. ఇటు ప్రజలు అసౌకర్యాల నడుమ తమ పనులు ముగించుకోవాల్సి వస్తోందంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అర్ధంతరంగా నిలిచిన వడ్డిగూడెం సచివాలయం

గత ప్రభుత్వ నిర్లక్ష్యమే..

నాలుగేళ్ల క్రితం మండలంలో సచివాలయాల నిర్మాణానికి అప్పటి పాలకులు శంకుస్థాపన చేశారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన ఈ నిర్మాణాలపైన గత ప్రభుత్వం నుంచే పర్యవేక్షణ లోపం, రాజకీయ ఒత్తిడి ఉండడంతో ఇప్పటికీ చిన్నమట్టపలి, పెద్దమట్టపల్లి నిర్మాణాలు పునాదులు దాటలేదు. నిర్మించిన వాటికి సక్రమంగా నిధులు విడుదలకాక వడ్డిగూడెం సచివాలయం నిర్మాణాలు అర్ధంతరంగా నిలిచిపోయాయి. అంతా సజావుగా పూర్తయిన రామవరం భవనం మాత్రం ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఈనేపథ్యంలో చిన్నమట్టపల్లి, పెద్దమట్టపల్లి, రామవరం, వడ్డిగూడెం సచివాలయాల సిబ్బంది పాత పంచాయతీ కార్యాలయాల్లో ఇరుకు గదుల్లో విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది.

పెద్ద సంఖ్యలో ప్రజలు రావడంతో..

ప్రధానంగా పోలవరం ముంపు సర్వే జాబితాల్లో పేర్లు, భూముల నమోదు వంటి సమస్యలపై నిర్వాసితులు గ్రామాల నుంచి భారీసంఖ్యలో సచివాలయాలకు వస్తుంటారు. ఉన్న సిబ్బందికే సరిపోని గదుల్లో. . వచ్చే ప్రజలతో మరింత ఇరుకుగా తయారవుతున్నాయి. దీంతో అటు సిబ్బంది ఇటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఇమ్మానూయాల్‌ని వివరణ కోరగా.. పూర్తయిన భవనాలు ప్రారంభానికి, అసంపూర్తిగా నిలిచిన వాటిని పూర్తి చేయడానికి ఉన్నతాధికారుల ఆదేశాలతో త్వరలో కార్యచరణ చేపడతామన్నారు.

చిన్నమట్టపల్లిలో పునాదిలోనే నిలిచిన నిర్మాణం

25 నుంచి ఐద్వా మహాసభలు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఈనెల 25 నుంచి హైదరాబాద్‌లో జరిగే ఐద్వా జాతీయ మహాసభలకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల ఐద్వా కమిటీ సభ్యులు సున్నం భద్రమ్మ పిలుపునిచ్చారు. చిన్నమట్టపల్లిలో గురువారం ఆసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పనికి సరిపడ వేతనం, మహిళలు పనిచేసేచోట భద్రత తదితర అంశాలపైన సభలో నాయకులు చర్చించి, భవిష్యత్తు ప్రణాళిక చేస్తారన్నారు.

చిన్నమట్టపల్లిలో ఇంటింటి ప్రచారంలో మహిళలు

ఓటుహక్కు వజ్రాయుధం

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఓటుహక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం వంటిదని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని రంపచోడవరం డిప్యూటీ తహసీల్దార్ సునీత పిలుపునిచ్చారు. గురువారం స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు విశేషమైన శక్తి ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన సదస్సు నిర్వహిస్తూ..

విద్యార్థులకు పోటీలు

రాజవొమ్మంగి, అడ్డతీగల, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల స్థాయిలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలను నిర్వహించారు. క్విజ్, వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, పాటలు, నృత్య ప్రదర్శన తదితర విభాగాల్లో పోటీలను ఏర్పాటుచేశారు. ఎంఈవో సూరయ్యరెడ్డి, హెచ్ఎం ఆదిలక్ష్మి, ప్రిన్సిపల్ సత్యవేణి పర్యవేక్షించారు. సీఆర్పీలు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ● గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ఎంఈవో శ్రీనివాసరావు అన్నారు. అడ్డతీగల గురుకుల పాఠశాలలో గురువారం 14పాఠశాలల విద్యార్థులకు మండలస్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రంపచోడవరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందిస్తామని తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యం చేస్తున్న బాలికలు

అడ్డతీగలలో క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

కష్టపడితేనే.. ఉత్తమ ఫలితాలు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని ఎంఈవో-2 బాబూరావు విద్యార్థులకు సూచించారు. సోములగూడెం బాలికల ఆశ్రమ పాఠశాల్లో గురువారం పదో తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. పరీక్షలకు తక్కువ సమయం ఉందని ఇప్పటినుంచే కష్టపడాలన్నారు. ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే మంచి మార్కులు సాధిస్తారన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో-2 బాబూరావు

ఎస్టీ కమిషన్ డైరెక్టర్ సునీతకు వినతిపత్రాన్ని అందజేస్తున్న యూనియన్ ప్రతినిధులు

ఉద్యోగ భద్రత కల్పించండి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏళ్లతరబడి ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రతను కల్పించాలని ఏపీటీడబ్ల్యూ కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ స్టేట్ యూనియన్ ప్రతినిధులు ఆర్.శైలజ, పద్మావతి తదితరులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లె సునీతకు విన్నవించారు. గురువారం స్థానిక నివాసంలో సునీతను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. త్వరలో ప్రభుత్వం విడుదల చేయబోయే డీఎస్సీ-2026లో ప్రస్తుతం తాము పనిచేస్తున్న పోస్టులను మినహాయించాలని వేడుకొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్తానని సునీత వారికి హామీ ఇచ్చారు.

నేడు ప్రజాదర్బార్

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎమ్మెల్యే మిరియాల శిరిషాదేవి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఇమ్మానూయాల్ గురువారం తెలిపారు. మండల ప్రజాసమస్యలు తీర్చడానికి ఇదో మంచి వేదికన్నారు. మంత్రి నారాలోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే రేఖపల్లిలో కేకు కట్ చేస్తారన్నారు. సాయంత్రం తెదేపా, కూటమి నాయకులతో సమావేశం ఉంటుందని తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు బొర్రా నరేశ్, పాయం రామారావు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తతే ఆయుధం

చింతూరు, న్యూస్‌టుడే: ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్న నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేశ్ పేర్కొన్నారు. గురువారం నర్సింహపురం ఆశ్రమ పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్లు, లింక్‌లను ఓపెన్ చేయకుండా ఉండాలన్నారు. సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీలను చెప్పకుండా జాగ్రత్తపడేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి తీసుకోవాలన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై రమేశ్

బస్సులు లేక ఇబ్బందులు

వై.రామవరం, న్యూస్‌టుడే; గొంటువానిపాలెం నుంచి రమణయ్యపేట వరకు రోడ్డు అధ్వానంగా ఉండడంతో గురువారం నుంచి సమ్మె, ధర్నా చేపడతామని సీపీఎం రాష్ట్ర నాయకులు లోతా రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు అధికారులు ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ఉదయం నుంచి బస్సులు రాకపోవడంతో గిరిజనులు ఇబ్బందులు పడ్డారు.

సూపరింటెండెంట్‌ను మార్చాలంటూ లేఖ

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ఏరియా ఆసుపత్రిలో సీనియర్ డాక్టర్లు ఉండగా జూనియర్ డాక్టరైన సూర్యప్రకాశరావును సూపరింటెండెంటుగా నియమించడం దారుణమని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోసు లచ్చన్నదొర(అచ్చిబాబు) పేర్కొన్నారు. ఈ అవకాశం సీనియర్ డాక్టర్లకు కల్పించాలని ఆయన గురువారం ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్‌కు లేఖను అందజేశారు.

ఐఎన్‌టీయూసీ క్యాలెండర్లు, డైరీ అందజేత

మోతుగూడెం, న్యూస్‌టుడే: ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి విజయవాడలో ఆవిష్కరించిన ఐఎన్‌టీయూసీ యూనియన్ 2026 డైరీ, క్యాలెండర్లను సీలేరు రీజియన్ నాయకులు, సభ్యులు లోయరు సీలేరు ప్రాజెక్టులోని జెన్‌కో ఉన్నతాధికారులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఆర్‌వీ రమణ, బ్రాంచ్ సెక్రటరీ దుర్గా ప్రసాద్, బ్రాంచ్ ప్రెసిడెంట్ పి.శ్రీను, శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీర్ రాజారావుకు క్యాలెండర్ అందజేస్తున్న యూనియన్ నాయకులు

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

రంపచోడవరం, వై.రామవరం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలను నడుపుతున్న వారంతా 'యూడీవైఏఎం' యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో 'యూడీవై ఏఎం' రిజిస్ట్రేషన్ నమోదు ప్రయోజనంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధార్‌కార్డుతో పాటు ఫోన్ నంబరుతో స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ● ఎమ్‌పీడీవో బాపన్నదొర ఆధ్వర్యంలో గురువారం వై. రామవరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో యుదయమ్ రిజిస్ట్రేషన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సమావేశంలో పాల్గొన్న సభ్యులు

24న మెగా నైపుణ్య పరీక్ష

రంపచోడవరం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో అంబుజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న 'మెగా నైపుణ్య పరీక్ష' నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. రంపచోడవరంలోని సంస్థ శిక్షణ కేంద్రంలో పరీక్షను నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన యువత అర్హులన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి టెక్ మహేంద్ర, డబ్ల్యూఎన్ఎస్, డైకిన్స్, డాజిల్ స్పోర్ట్సు వేర్, బ్లూస్టార్, కోజెంట్, బ్లూవోషన్ వంటి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముంపు గ్రామాలకు పరిహారాలు అందిస్తాం: ఎమ్మెల్యే

కూనవరం, న్యూస్‌టుడే: పోలవరం ముంపులోని ప్రతి గ్రామానికి పరిహారాలు అందిస్తామని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి భరోసా ఇచ్చారు. కూనవరం మండలంలోని పెదార్కూరు, కూటూరు, కొండ్రాజుపేట, చినార్కూరు, కూనవరంలో సచివాలయాలను ఆమె గురువారం ప్రారంభించారు. అనంతరం కూనవరంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముంపు గ్రామాల్లో చివరి నిర్వాసితుల వరకు న్యాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కటాఫ్ తేదీ వల్ల యువతకు జరుగుతున్న నష్టాన్ని ఉన్నతాధికారులతో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి

గత వైకాపా ప్రభుత్వం పంచాయతీల నిధులు కాజేయడం వల్లే అభివృద్ధి నిలిచిపోయిందని మండిపడ్డారు. జగన్‌తో సహా ఆ పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి పంచాయతీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు గెలిపించుకుని ప్రజలకు అన్యాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాతే ఏజెన్సీలో అభివృద్ధి మొదలైందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపించడంతో పల్లెల్లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు.

పార్టీలోకి చేరికలు: మర్రిగూడేనికి చెందిన శ్రీమంతుల సతీశ్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలను ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భద్రతా కారణాల వల్లే ఇప్పటి వరకు విలీన మండలాలకు సరిగా రాలేకపోయానని ఇకపై ఇక్కడ ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉంటానన్నారు. ● ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ వైద్యఆరోగ్య శాఖ ఉద్యోగులు వినతిపత్రం అందించారు. తెదేపా నియోజకవర్గ పరిశీలకులు కొల్లు శ్రీనివాసయాదవ్, మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్‌రావు, భాజపా, జనసేన నాయకులు, తహసీల్దార్ ధర్మేంద్ర, ఎంపీడీవో, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

సేవలకు సత్కారం

ఎటపాక, న్యూస్‌టుడే: విద్యార్థికి గురువే నిఘంటువని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే మహోన్నత వ్యక్తులు ఉపాధ్యాయులని పీఎంసీ ఛైర్మన్ సారంగి సాయిసుధాకర్ అన్నారు. మండలంలోని గన్నేరుకొయ్యపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత ఐదేళ్లుగా ఉపాధ్యాయుడిగా పనిచేసి ఇటీవల బదిలీ అయిన నవీన్‌ను పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థులు, గ్రామస్థులు గురువారం ప్రత్యేక ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పీఎంసీ కమిటీ, గ్రామస్థులు

అనధికార లేఅవుట్లపై సమీక్ష

టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ (రుడా) పరిధిలో అనధికార లే అవుట్లపై సర్వే నిర్వహించాలని రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి తెలిపారు. గురువారం రుడా కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ప్రభుత్వం విధించిన గడువు ముగియనున్నడంతో దరఖాస్తు చేసుకోలేని లే అవుట్లకు సంబంధించి నోటీసులు జారీ చేయాలన్నారు. సరిహద్దు రాళ్లు తొలగించడం, అనధికార రోడ్లు, హెచ్చరికల బోర్డులు తొలగించాలన్నారు. ముఖ్య కూడళ్లలో అక్రమ లే అవుట్ల వివరాలు ప్రదర్శించాలన్నారు.

సాంకేతిక ఆధారాలతో కేసుల దర్యాప్తు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుని ఆధారాలను సేకరించడం ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్పీ డి.నరసింహకిశోర్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహిరంగంగా మద్యం తాగడాన్ని అరికట్టాలన్నారు. రౌడీషీటర్ల కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్లలో డ్రోన్ నిఘా ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి సమయాల్లో అన్ని పోలీసుస్టేషన్లలో గస్తీ ముమ్మరం చేయాలని సూచించారు. అనుమానితుల వేలిముద్రలు ఎంఎస్‌డీ డివైజ్ ద్వారా చెక్ చేయాలన్నారు.

పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ నరసింహకిషోర్

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: వచ్చే మార్చి 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో గురువారం వివిధ బీమా సంస్థల ప్రతినిధులు, ఆయా సంస్థల న్యాయవాదులతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మితో కలిసి సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఆయా ఇన్సూరెన్సు సంస్థలకు సంబంధించిన సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్ కేసుల జాబితాను డీఎల్ఎస్ఏకు అందజేయాలని సూచించారు. రాజీ పడదగిన అన్ని ఇతర కేసులను గుర్తించి జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

విద్యుదుత్పత్తిలో మాచ్‌ఖండ్ రికార్డు

రెండు నెలల ముందు లక్ష్యం పూర్తి

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల ఉమ్మడి నిర్వహణలో ఉన్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్తు కేంద్రం రెండు నెలలకు ముందే లక్ష్యాన్ని చేరుకుంది. ఏటా జలవిద్యుత్కేంద్రాలకు ఏపీ జెన్‌కో విద్యుదుత్పత్తి లక్ష్యాలను నిర్ణయిస్తుంది. మాచ్‌ఖండ్‌కు ఈ ఏడాది మార్చి నెలాఖరునాటికి 657 మిలియన్ యూనిట్ల లక్ష్యాన్ని ఇచ్చింది. ప్రస్తుతం శతశాతం ఉత్పత్తి జరుగుతున్న నేపథ్యంలో గురువారం నాటికే ఉత్పత్తి 658 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి రెండు నెలల ముందే లక్ష్యాన్ని చేరుకోవడంతో జెన్‌కో జల విద్యుత్తు సంచాలకుడు సుజయ్‌కుమార్ మాచ్‌ఖండ్ పర్యవేక్షక ఇంజినీర్ సుబ్రమణ్యేశ్వరరావు, ప్రాజెక్టు ఇంజినీర్లు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఎస్ఈ మాట్లాడుతూ.. మార్చిలోగా 830 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రెండు బైకులు ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలు

ఎటపాక, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని నలుగురు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని చోడవరం సమీపంలో విజయవాడ-కుంట 30వ జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ అప్పలరాజు తెలిపిన వివరాల ప్రకారం ఎటపాక మండలం గౌరిదేవిపేట పంచాయతీ బాడిశవారిగుంపు గ్రామానికి చెందిన పొడియం కన్నయ్య తన కుమార్తెను భద్రాచలం సమీపంలో హాస్టల్‌లో వదిలి తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. ఒడిశా రాష్ట్రం బలిమెల గ్రామంలో రాళ్లు కొట్టే పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా బయ్యారానికి చెందిన గోవుల వీరభద్రు, భార్య శారద, ఇద్దరు పిల్లలు అభి, విజయ్‌తో ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళ్తున్నారు. భద్రాచలం నుంచి వేగంగా వస్తున్న కన్నయ్య వాహనాన్ని అకస్మాత్తుగా కుడివైపు తిప్పటంతో భద్రాచలం వైపు వేగంగా వెళ్తున్న వీరభద్రు బైక్ పరస్పరం ఢీకొన్నాయి. అందరూ కిందపడి తీవ్ర గాయాలపాలయ్యారు. వీరభద్రు, ఇద్దరు కుమారులకు కుడి కాళ్లు విరిగిపోయి తలలకు తీవ్ర గాయాలుకాగా, శారద తల, ఛాతీపై బలమైన దెబ్బలు తగిలాయి. కన్నయ్యకు కాలు విరిగి, తలకి తీవ్రగాయమైంది. కొందరు ప్రయాణికులు వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి క్షతగాత్రులను భద్రాచలం ఏరియా అసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వసతి గృహాలపై పర్యవేక్షణ

కలెక్టరేట్: ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలపై ప్రత్యేక పర్యవేక్షణ, మౌలిక సదుపాయాల మెరుగుకు చర్యలు చేపడుతున్నామని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్(ఎఫ్ఏసీ) వై.మేఘాస్వరూప్ తెలిపారు. గురువారం సాయంత్రం అమరావతిలోని ఏపీ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేఘాస్వరూప్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత దృష్ట్యా జిల్లాలో ఏర్పాటు చేసిన సీసీటీవీలు, సీసీకెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూడాల్సి ఉందన్నారు.

28న రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ ఈ నెల 28న రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ మేఘాస్వరూప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరిస్తారని, అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు.

ఆఖరి మజిలీకీ అవస్థలే...

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఆ పునరావాస కాలనీలో ఎవరైనా మృతి చెందితే కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు ముందుగా శ్మశాన వాటికకు వెళ్లి అంతా శుభ్రం చేస్తేనే వారికి ఆఖరి మజిలీ కార్యక్రమం పూర్తవుతుంది. ఇది ఆర్అండ్ఆర్ పునరావాస కాలనీ-1లోని డి.రావిలంక, బోడిగూడెం, పరగసానిపాడు గ్రామాల పరిస్థితి.

అధికారులు చర్యలు తీసుకోవాలి..

ఈ కాలనీలో దాదాపు రెండు వందల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వారందరికీ సమీపంలో శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించడానికి భవనం నిర్మించారు. అయితే చుట్టూ ముళ్ల పొదలు పేరుకుపోవడంతో అంత్యక్రియలు నిర్వహించే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం విష సర్పాలు సైతం తిరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పోలవరం ప్రాజెక్టుకు ముందు మా పాత గ్రామాల్లో ఎవరైనా మృతి చెందితే ప్రశాంతమైన వాతావరణంలో గోదావరి ఒడ్డున అంత్యక్రియలు నిర్వహించేవారిమని.. ఇప్పటికైనా అధికారులు శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ నిర్మించి.. ముళ్ల పొదలను తొలగించాలని కోరుతున్నారు.

ముళ్లపొదల్లో శ్మశానవాటిక ఇలా..

పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ప్రతి విద్యార్థి వినూత్నంగా ఆలోచించి పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ వాణిధర్ రామన్ అన్నారు. గురువారం ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ పరిశ్రమల స్థాపన రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. రతన్‌టాటా నోడల్ అధికారి టీవీ సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయం, ఆరోగ్యం, పరిపాలన, సాంఘిక రంగాల్లో ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకుని ఆ దిశగా అడుగులేయాలన్నారు. ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం, కో ఆర్డినేటర్ శివప్రసాద్, డి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పరిశ్రమల జనరల్ మేనేజర్ వాణిధర్ రామన్

ఉద్యోగ మేళా రేపు

వి.ఎల్.పురం: వికాస ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఈ నెల 24న ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. వాసన్ ఐ కేర్ ఆసుపత్రి, డెక్కన్ కెమికల్స్, అపోలో టైర్స్ లిమిటెడ్, హ్యుందాయ్ మోబిస్, ఇండోమిమ్ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆయా సంస్థల్లో ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారని గురువారం వికాస పీడీ లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో, బీటెక్, ఎంటెక్ విద్యార్హతలు కలిగి 35 ఏళ్లలోపు వయసున్న వారు అర్హులన్నారు. ఆయా ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు జీతంతోపాటు ఇతర సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు తమ సర్టిఫికెట్లతో ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 76608 23903 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

శిబిరాల గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఏడీ వెంకటేశ్వరావు, సిబ్బంది

పశువైద్య ఆరోగ్య శిబిరం

ఎటపాక, న్యూస్‌టుడే: గౌరిదేవిపేట పశువైద్య శిబిరాన్ని సహాయ సంచాలకులు(ఏడీ) వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది గురువారం ఏర్పాటు చేశారు. ఈ నెల19 నుండి 31 వరకు చేపట్టబోయే పశు ఆరోగ్య శిబిరాల గోడపత్రికలను ఆవిష్కరించారు. గొర్రెలు, మేకలు, ఆవులు, ఎద్దులు, గేదెలను పరీక్షించి వాటి వ్యాధుల నివారణకు మందులు అందించారు. వీఎల్వో కె.పి.రత్నం, ఏహెచ్ఏలు పి.ధర్మయ్య, దుర్గాప్రసాద్, ఎం.వెంకన్నబాబు, కె.సత్యనారాయణ, పి.వెంకన్నబాబు, కె.రాజులు పాల్గొన్నారు.

(c) eenadu

వేడుకలకు హాజరైన జనం

మౌనిక, ధనుంజయ్ పాటలకు నృత్యం చేస్తున్న యాంకర్ రవి, హైపర్ ఆది

ఉర్రూతలూగారు... కేరింతలు కొట్టారు!

ఈనాడు @50 ఈటీవీ @30 వసంతాల వేడుకలు

● ఘనంగా ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

- న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

పాట పాడుతున్న కార్తిక్

కారుణ్య

యాంకర్ రవి

గాయకులు రోహిత్, మాళవిక, దామినీల గీతాలాపన

యువత, పిల్లల కేరింతలు, తుళ్లింతలతో ఒంగోలు నగరంలోని ఆనంద్ మినీ స్టేడియం హోరెత్తిపోయింది. మహిళల చప్పట్లతో మార్మోగిపోయింది. మినీ స్టేడియం గురువారం రాత్రి అద్భుతమైన సంగీత, నృత్య కార్యక్రమాలకు వేదికైంది. ఈనాడు 50, ఈటీవీ 30 ఏళ్ల సంబరాల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో సినీ గీతాలు, నృత్యాలతోపాటు ఉర్రూతలూరించే కార్యక్రమాలు అంబరాన్నంటాయి. ప్రముఖ సినీ నేపథ్య గాయకులు కార్తిక్, కారుణ్య, మాళవిక, ధనుంజయ్, దామిని, రోహిత్‌లు తమ పాటలతో హుషారెత్తించారు. ఈటీవీ ఢీ షో ఫేం చిట్టి మాస్టర్ బృందం నృత్యరూపకాలతో అలరించారు. సినీ నటుడు, జబర్దస్త్ ఫేం హైపర్ ఆది తన హాస్యచతురోక్తులతో కడుపుబ్బ నవ్వించారు. బుల్లితెర ప్రయోక్త రవి యాంకర్‌గా వ్యవహరించారు. ఆద్యంతం వినోదభరితంగా సాగిన ఈ కార్యక్రమాన్ని ప్రేక్షకులు చివరి వరకు వీక్షించి ఆనందపరవశులయ్యారు. కార్తిక్ పాటలకు విద్యార్థులు నృత్యాలు చేయడమే కాకుండా స్వరం కలిపి ఆనందతాండవం చేశారు.

ప్రత్యేక అతిథులు... : వేడుకలకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ రాజాబాబు తదితరులు హాజరయ్యారు. హైపర్ ఆది, యాంకర్ రవి అతిథులకు ఇష్టమైన పాటలు అడిగి తెలుసుకుని వారితో కలిసి ఆలపించారు. క్విస్ విద్యాసంస్థల అధినేత, భాజపా నేత నిడమానూరి సూర్యకళ్యాణ చక్రవర్తి, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే చేతులమీదుగా స్పాన్సర్లు, ఎంఎస్‌వోలకు జ్ఞాపికలు బహూకరించారు.

ఒంగోలుతో విడదీయలేని అనుబంధం

ఒంగోలు నగరంతో నాకు విడదీయలేని అనుబంధం ఉంది. మాది ఒంగోలు పక్కన చీమకుర్తి మండలం. ఒంగోలు నగరంలో నాకు ఎంతో మంది స్నేహితులున్నారు. **- హైపర్ ఆది, సినీ నటుడు, జబర్దస్త్ ఫేం**

ఈనాడు, ఈటీవీతో ఏవీ సాటిరావు

ఈనాడుతో నాకు ఎన్నో ఏళ్ల అనుబంధం ఉంది. మా కుటుంబ సభ్యులందరం రోజూ ఈనాడు దినపత్రిక చదువుతాం. ఈటీవీలో వార్తలు, కార్యక్రమాలు చూస్తుంటాం. రామోజీరావు వేసిన బీజం వటవృక్షమై ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందింది. విజ్ఞానం, వినోదం పంచడంలో ఈనాడు, ఈటీవీకి ఏవీ సాటిరావు.

- డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి

మీడియా రంగంలో ప్రత్యేక గుర్తింపు

మీడియా రంగంలో ఈనాడు, ఈటీవీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతమవుతుంది. ఎప్పుడూ ప్రజల పక్షాన ఉండే పత్రిక, ఈటీవీ ద్వారా ఎంతో మంది గాయకులను పరిచయం చేసి వారికి గుర్తింపు తీసుకొచ్చింది.

- మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎంపీ

నగరానికి పండగ వచ్చింది

ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఒంగోలు నగరంలో పండగ వాతావరణం నెలకొంది. గత 50 ఏళ్లుగా పత్రికా రంగంలో నంబర్ వన్‌గా నిలవడం, ఈటీవీ ద్వారా ప్రజలకు వినోదం పంచడం అభినందనీయం. ఒంగోలు నగరంలో ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించినందుకు యాజమన్యానికి కృతజ్ఞతలు. **- దామచర్ల జనార్దన్, ఎమ్మెల్యే, ఒంగోలు**

కేరింతలు కొడుతూ నృత్యం చేస్తున్న యువత

రామాయణంలో హనుమంతుని ఘట్టంపై నృత్యరూపకం

మీసాల పిల్లా.. పాట పాడుతున్న ఎంపీ మాగుంట

గ్రానైట్ మాయాజాలం

● బిల్లులు లేకుండానే దర్జాగా తరలింపు

● చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

భూమిలో నుంచి ఎంత విలువైన గ్రానైట్ బండలు వెలికితీశారు... వాటిని ఎంతమేర స్లాబులుగా మార్చి మార్కెట్‌లో విక్రయించారు... ఈ లెక్కలు చూసే బాధ్యత భూగర్భ గనులశాఖ (మైన్స్) అధికారులు పర్యవేక్షించాలి. జిల్లాలో మాత్రం ఎలాంటి బిల్లుల్లేకుండానే గ్రానైట్ రవాణా యథేచ్ఛగా సాగిపోతోంది. గ్రానైట్ లావాదేవీలు ఏమాత్రం దస్త్రాల్లోకి ఎక్కడం లేదు. జిల్లాలో గ్రానైట్ ఏమి దొరకలేదనే విధంగా దొడ్డిదారిన జీరో వ్యాపారం సాగిస్తున్నా గనులశాఖ అధికారులు కిమ్మనడంలేదు.

- ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, చీమకుర్తి

క్వారీ నుంచి తవ్వి తీసిన గ్రానైట్ బండలకు నిబంధనల ప్రకారం సీనరేజీ చెల్లిస్తారు. బండలను కొని వాటిని స్లాబులుగా మార్చిన కర్మాగారం నిర్వాహకులకు క్వారీ యజమానులు అనుమతి పత్రాలు మంజూరు చేస్తారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి స్లాబ్ సిస్టం ప్రకారం నెలకు రూ.70 వేలు చెల్లించిన నిర్వాహకులకు 44 మీటర్ల మేర అంటే దాదాపు 15 వేల చదరపు అడుగుల గ్రానైట్ స్లాబులను విక్రయించుకునేందుకు అవకాశం ఉంటుంది. మూడు కంటైనర్ల సరకు ఇతర ప్రాంతాలకు రవాణా చేసుకోవచ్చు. ఈ అనుమతుల జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. తాము స్లాబులు విక్రయించలేదని తమ వద్ద ఇప్పటికే లక్ష చదరపు అడుగుల వరకు గ్రానైట్ స్లాబులు రవాణా చేసేందుకు అనుమతి పత్రాలున్నాయని కర్మాగారాల నిర్వాహకులు చూపుతున్నారు. ప్రస్తుతం రోజూ లావాదేవీలు సాగుతున్నా ఆన్‌లైన్‌లో ఎలాంటి పత్రాల తీసుకోకుండా తెల్ల కాగితంపై నంబర్లు రాసుకుని దర్జాగా రవాణా చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కు ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తున్న రెండు కంటైనర్లను జీఎస్టీ అధికారులు యర్ర గొండపాలెం వద్ద స్వాధీనం చేసుకున్నారు. దీంతో అక్రమ రవాణా వ్యవహారం ఎలా సాగుతుందో వెల్లడైంది.

భారీగా జీఎస్టీ ఆదాయానికి గండి

ఇటీవల హైదరాబాద్‌లో గ్రానైట్ తరలించిన కంటైనర్లను అక్కడి అధికారులు స్వాధీనం చేసుకోగా, ఓ ప్రైవేటు గుత్తేదారు సంస్థ జారీ చేసిన రసీదులను చూపించారు. అనుమతి పత్రాలు లేకుండానే తరలించినందుకు భారీ జరిమానా విధించారు. గనుల నుంచి వచ్చే ముడిరాయికి, పాలిష్ చేసిన బండలకు జీఎస్టీ చెల్లించాలి. ఇవేమి ప్రభుత్వ దస్త్రాల్లోకి ఎక్కకుండా అంతా తెల్ల కాగితంపై లెక్కలు రాసుకుని పనులు చక్కబెడుతున్నారు. వాస్తవానికి ఒక కంటైనర్ స్లాబులు రవాణా చేయాలంటే రూ.45 వేలు చెల్లించి రవాణా చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు ఓ ప్రైవేటు సంస్థ రూ.35 వేలు వసూలు చేసి తరలింపు వ్యవహారం చూసుకుంటామని అక్రమ రవాణాకు తెరలేపింది. తమకు కలిసి వస్తుందని చెప్పి మరికొంత మంది కర్మాగారం యజమానులు ఈ బాటలోనే వెళ్తున్నారు. ఫలితంగా గ్రానైట్ లావాదేవీలు రికార్డుల్లోకి ఎక్కకపోగా, జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. అనధికార వ్యాపారంతో చివరకు గ్రానైట్ పరిశ్రమకు గడ్డుకాలం ఎదురవుతుందని నిజాయతీగా లావాదేవీలు జరిపే కొంతమంది గ్రానైట్ పరిశ్రమల యజమానులు వాపోతున్నారు.

అక్రమాలు సాగనివ్వం

హైదరాబాద్‌కు బిల్లులు లేకుండా గ్రానైట్ రవాణా చేస్తున్న వ్యవహారం మా దృష్టికి వచ్చింది. దీనిపై నివేదిక ఇవ్వాల్సిందిగా మార్కాపురం గనులశాఖ అధికారులను ఆదేశించాం. జిల్లాలో ఎక్కడైనా అనుమతి పత్రాలు తీసుకునే గ్రానైట్ రవాణా సాగించాలి. లేకుంటే భారీ జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తాం.

- రాజశేఖర్, జిల్లా గనులశాఖ అధికారి

అయిదు రోజుల పనిదినాల అమలుకు డిమాండు

ఒంగోలు నగరంలో గురువారం బ్యాంకు యూనియన్ల ఉమ్మడి వేదిక యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. స్థానిక చర్చి సెంటర్ నుంచి, ఆర్టీసి బస్టాండు తదతర ప్రాంతాల మీదుగా నెల్లూరు బస్టాండు సమీపంలోని యూనియన్ బ్యాంక్ వరకు ర్యాలీ జరిగింది. అయిదు రోజుల పనిదినాలను అమలు చేయాలని డిమాండు చేస్తూ ఉద్యోగులు ప్లకార్డులు ప్రదర్శించారు. ర్యాలీలో యూఎఫ్‌బీయూ కన్వీనరు రాజీవ్ రతన్ దేవ్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పెద్దసంఖ్యలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, కర్నూలు రోడ్డు (ఒంగోలు)

రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు

మార్కాపురం పట్టణంలో ఈ నెల 25న జరగనున్న శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సూర్య ప్రభ, శేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, చంద్ర ప్రభ, వెండి రథోత్సవంతో కలిపి మొత్తం ఏడు వాహనాలపై స్వామివారు ఒకే రోజు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. వెండి రథోత్సవం చూసేందుకు భక్తులు భారీగా తరలిరానున్న నేపథ్యంలో అధికారులతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వేడుకలను తిలకించేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నారు. **- న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం**

ట్రిపుల్‌ఐటీ నిర్మాణానికి అడుగులు

కనిగిరి, న్యూస్‌టుడే: గత తెదేపా హయాంలో మంజూరు చేసిన ట్రిపుల్‌ఐటీని అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పూర్తిగా వదిలేసింది. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అడుగులు పడుతున్నాయి. కనిగిరి మండలం బల్లిపల్లి వద్ద 257 ఎకరాలు కేటాయించగా, ఆ ప్రాంతాన్ని బుధవారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆర్‌జీయూకేటీ ఛాన్సలర్ కె.మధుమూర్తితో పరిశీలించారు. తొలుత విద్యార్థులుండేందుకు తరగతి గదులు, వసతి గృహం, ప్రహరీ నిర్మించాలని, ఇందుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై స్పందించిన ఛాన్సలర్ మంజూరుకు కృషి చేస్తామన్నారు. ట్రిపుల్ ఐటీ నిర్మిత ప్రాంతంలో గురువారం జంగిల్ క్లియరెన్స్ చేసి చదును పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిధులు మంజూరైతే త్వరలోనే భవనాల నిర్మాణం చేపడతామన్నారు.

బల్లిపల్లి వద్ద సిద్ధం చేసిన ప్రభుత్వ భూమి

నష్టగాయాల నుంచి కూరగాయల వైపు...

ఏళ్లుగా వాణిజ్య పంటలు సాగు చేస్తున్నా అప్పులే మిగులుతుండడంతో ఆ మూడు గ్రామాల రైతులు ఆలోచనలో పడ్డారు. అందరూ కలిసి కష్టనష్టాల నుంచి బయట పడే మార్గాన్ని అన్వేషించారు. అందరూ కూరగాయల సాగు వైపు మళ్లాలని నిర్ణయించుకున్నారు. ఒకరికి మరొకరు తోడుగా నిలిచి కాలానుగుణంగా కాయగూరలు, ఆకుకూరలు పండిస్తూ లాభాల బాట పట్టారు. కరవు పరిస్థితుల్లోనూ సిరులు పండిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. వారే కొనకనమిట్ల మండలం వింజవర్తిపాడు, సలనూత, నాగం పల్లి గ్రామాల రైతులు. ఆ మూడు గ్రామాల్లో సుమారు 400 ఎకరాల విస్తీర్ణంలో 300 మంది రైతులు వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు. దోస, పచ్చి మిరప, టమాట, గోరు చిక్కుడ, బెండ, దొండ, ఆకుకూరలు పండిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పదేళ్ల కిందట ఆయా గ్రామాల్లో అధికంగా పొగాకు, మిరప తదితర వాణిజ్య పంటల సాగుతో నష్టాలు రావడంతో రైతులు ప్రయోగాత్మకంగా గోరు చిక్కుడు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేశారు. కూరగాయల సాగుతో అధిక లాభాలు రావడంతో 180కుపైగా కుటుంబాలు ఉద్యావన పంటల సాగుపై అవగాహన పెంచుకున్నారు. వీరు పండించే పంటలను రాజమహేంద్రవరం, గుంటూరు, విజయ వాడ, ఒంగోలు మార్కెట్లకు తరలిస్తుంటారు. **- న్యూస్‌టుడే, కొనకనమిట్ల**

వింజవర్తిపాడు సాగులో గోరు చిక్కుడు పంట

జనంతో మమేకమైన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

● ఉత్సాహంగా ఎన్టీఆర్ కళాపరిషత్తు నాటకోత్సవాలు

మాట్లాడుతున్న మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: జనంతో మమేకమైన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. స్థానిక పీవీఆర్ మున్సిపల్ మైదానంలో జరుగుతున్న ఎన్టీఆర్ కళాపరిషత్తు నాటకోత్సవాలకు గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధిని కలిపి పరిపాలించిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రాజకీయాల్లో రాష్ట్రానికే కాకుండా దేశానికే ప్రత్యామ్నాయం చూపిన నేతని కొనియాడారు. ఒక మనిషి గొప్పతనం ఆయన సంపాదించిన డబ్బుపట్టి రాదని, ఆయన చేసిన పనులు, మంచితనంతో దీర్ఘకాలంలో ఎంతమందిని ప్రభావితం చేశరనే దానిబట్టి వస్తుందన్నారు. ప్రస్తుత రాజకీయాలను ఎన్టీఆర్ కాలంనాటి రాజకీయాలతో పోల్చుతూ ఎన్టీఆర్ గొప్పతనం వివరించారు. అంతకముందు ఏల్చూరి హనుమంతరావు, శ్రీ భారతి నాదస్వరం ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. జానపద, భక్తిరస పాటలకు మారెళ్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థుల కోలాట ప్రదర్శన అలరించింది. అనంతరం విజయవాడ న్యూస్టార్ మోడ్రన్ థియేటర్ ఆర్ట్స్ వెల్ఫేర్ యువనాటిక 'కపిరాజు', సహృదయ, ద్రోణాదుల వారి వర్క్ ఫ్రం హోం సాంఘిక నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి.



కపిరాజు నాటికలోని ఓ సన్నివేశం

అమ్మో... ఆ రోడ్డా!

● గుంతలమయంగా ఒంగోలు-కర్నూలు ప్రధాన రహదారి

● వాహనచోదకులు, ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

ఒంగోలు-కర్నూలు ప్రధాన రహదారి.. వాహనచోదకులు, ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తోంది. నిమిషానికొక వాహనం తిరిగే ఈ రహదారి పూర్తిగా దెబ్బతినడంతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధానంగా రాత్రివేళల్లో గోతులు కనిపించకపోవడంతో వాహన చోదకులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం రహదారి నిర్వహణను గాలికొదిలేసింది. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మరమ్మతులకు కొంతమేర నిధులు కేటాయించినప్పటికీ పెద్దగా ఫలితం లేకుండాపోయింది.

-న్యూస్‌టుడే, సంతనూతలపాడు

దెబ్బతింది ఇలా...

ఒంగోలు-కర్నూలు రహదారిలో సంతనూతలపాడు వైపు వచ్చే మార్గంలో పైవంతెన కింద రహదారి పగుళ్లుదేరింది. ప్రధానంగా వేగ నిరోధకాల వద్ద రహదారి పూర్తిగా దెబ్బతింది. సుజాతనగర్ సమీపంలో నిర్మించిన సీసీ రోడ్డు పగుళ్లిచ్చింది. జిల్లా డెయిరీ సమీపంలో గతంలో మరమ్మతులు చేపట్టినప్పటికీ మళ్లీ మొదటికొచ్చింది. ఎండ్లూరుడొంక వద్ద వేగనిరోధకాల వద్ద రహదారి గుంతలమయంగా తయారైంది. చీమకుర్తి ప్రాంతంలో మొత్తం కంకర తేలింది. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు, ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారు.

ఒంగోలు నగరంలోని పైవంతెన వద్ద దెబ్బతిందిలా.

ఎండ్లూరుడొంక వద్ద ఛిద్రమైన ఒంగోలు- కర్నూలు రోడ్డు

జాతీయ రహదారి ఎప్పుడో?

ఒంగోలు-కర్నూలు రహదారిని జాతీయ రహదారిగా మార్చేందుకు గతంలో పరిశీలనలు సైతం జరిగాయి. రోజుకు ఎన్ని వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి? ఎక్కడ ఎక్కువ రద్దీ ఉంటుంది తదితర అంశాలపై ప్రత్యేకంగా పరిశీలించారు. ఒంగోలు నుంచి బేస్తవార పేట వరకున్న కర్నూలు రహదారిని జాతీయ రహదారిగా మార్చి నాలుగు వరసలుగా నిర్మించాలని ప్రతిపాదనలు చేసినప్పటికీ ఆ దిశగా ఇంతవరకు చర్యల్లేవు.

రహదారి నిర్మాణ పనులు అడ్డుకున్న కొటికలపూడి రైతులు

బీకేవీ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణ పనుల అడ్డగింత

కొటికలపూడి (అద్దంకి), న్యూస్‌టుడే: బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారి నిర్మాణ పనులను గురువారం కొటికలపూడి రైతులు అడ్డుకున్నారు. పాత కొటికలపూడి సమీపంలో బీకేవీ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రైతులు రాకపోకలు సాగించేందుకు వంతెన నిర్మిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు అనుగుణంగా వంతెన వెడల్పు ఐదు మీటర్ల వరకు పెంచాలంటూ రైతులు గతంలోనూ పనులు నిలుపుదల చేశారు. అప్పట్లో రైతుల డిమాండును అంగీకరించిన అధికారులు ప్రస్తుతం పాత పద్ధతిలో నాలుగు మీటర్ల వెడల్పుతో వంతెన నిర్మాణం చేపట్టారు. సర్పంచి పూనాటి విక్రమ్ ఆధ్వర్యంలో రైతులు ప్రశ్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో చేసేది లేక నిర్మాణ పనులను అడ్డుకున్నారు. తమకు ఇచ్చిన హామీని నెరవేర్చే వరకు నిర్మాణ పనులు జరగనివ్వమని వారంతా భీష్మించారు. కొంత మంది రైతులకు నష్టపరిహారం కూడా అందలేదన్నారు. కార్యక్రమంలో రైతులు కోట శివరామయ్య, ఆంజనేయులు, సుబ్బారావు, చప్పిడి వీరాంజనేయులు, చిలుకూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ స్టోర్ మేనేజర్ నూతలపాటి వీరాంజనేయులుకు జ్ఞాపిక అందిస్తున్న మంత్రి స్వామి, క్విస్ విద్యా సంస్థల అధినేత కల్యాణచక్రవర్తి

ఫ్రీడం హెల్తీ కుకింగ్ ఆయిల్స్ ఒంగోలు డిస్ట్రిబ్యూటర్లు శ్రీదేవి, హర్ష

తెనాలి డబుల్ హార్స్ గ్రూపు ఒంగోలు డిస్ట్రిబ్యూటరు రాధాకృష్ణ

క్విస్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రిన్సిపల్ హనుమంతరావు

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వెంకటస్వామి

శ్రీలలిత రైస్ సేల్స్ హెడ్ ఎస్‌కే బాషా, సర్‌తాజ్ పాషా



దీపక్ నెక్స్‌జెన్ ఫీడ్స్ రీజనల్ మేనేజర్ కేశవ్

హర్షిణి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ ఛైర్మన్ రవికుమార్

మలినేని లక్ష్మయ్య గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సింగరాయకొండ, గుంటూరు ఛైర్మన్ పెరుమాలు

కెనరాబ్యాంకు ఒంగోలు రీజియన్ హెడ్ భీమ రాఘవేందర్

ఆర్టోస్ కూల్ డ్రింక్స్ ఒంగోలు డిస్ట్రిబ్యూటర్ మండవ వెంకట మురళి

అల్లూరయ్య స్వీట్స్ ప్రొపయిటర్ సొల్లేటి వెంకట్, అల్లూరయ్య

శ్రీభ్రమర ది సిటీ లైవ్ ఐకానిక్ ఒంగోలు సాయి శంకర్

వెంకటరమణ నర్సింగ్‌హోం ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య

మన వీవీఐటీ యూనివర్సిటీ, గుంటూరు డీన్ ఉదయ్‌కుమార్

అంబిక దర్బార్‌బత్తి ఛైర్మన్ అంబికా కృష్ణ

వెంకటరమణ బ్రాడ్ కాస్టింగ్, ఒంగోలు ఎండీ సీతారామయ్య, వెంకటరమణ

నవ్య కేబుల్ నెట్‌వర్క్స్ చీరాల శ్రీహరి

శ్రీఉదయ్ శాట్ విజన్ మార్కాపురం పరమేశ్వరరెడ్డి

స్పాన్సర్లకు సత్కారం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాలు నిండిన సందర్భంగా నగరంలోని మినీస్టేడియంలో నిర్వహించిన వేడుక విజయవంతం కావడానికి సహకరించిన స్పాన్సర్లకు ఈనాడు, ఈటీవీ యాజమాన్యం తరఫున జ్ఞాపికలు అందజేశారు. క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్యకళ్యాణచక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ల చేతుల మీదుగా మెమెంటోలు అందజేశారు. జ్ఞాపికలు అందుకున్న వారిలో శ్రీవెంకటరమణ బ్రాడ్ కాస్టింగ్ ఒంగోలు ఎండీ డాక్టర్ కె.సీతారామయ్య, నవ్యా కేబుల్ నెట్‌వర్క్ చీరాల ప్రతినిధి జి.శ్రీహరి, శ్రీఉదయ్ శాట్‌విజన్ ప్రతినిధి ఎస్. పరమేశ్వరరెడ్డి మార్కాపురం తదితరులను పురస్కారాలతో అభినందించారు. సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ స్టోర్ మేనేజర్ నూతలపాటి వీరాంజనేయులు, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్ ఒంగోలు డిస్ట్రిబ్యూటర్ టి.శ్రీదేవి, శ్రీహర్ష, తెనాలి డబుల్ హార్స్ గ్రూపు డిస్ట్రిబ్యూటర్ రాధాకృష్ణ, క్విస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వైవీ.హనుమంతరావు, మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎస్.వెంకటస్వామి, శ్రీలలితా రైస్ సేల్స్ హెడ్ ఎస్‌కే బాషా, డీపక్ నెక్స్‌జన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ కేశవ్, శ్రీహర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, మలినేని లక్ష్మయ్య విద్యాసంస్థలు సింగరాయకొండ ఛైర్మన్ పెరుమాలు, ఒంగోలు కెనరాబ్యాంకు రీజనల్ హెడ్ భీమరాఘవేందర్, ఆర్టోస్ కూల్ డ్రింక్స్ పంపిణీదారు మండవ వెంకటమురళి, అల్లూరయ్య స్వీట్స్ యాజమానులు సొల్లేటి వెంకట్, అల్లూరయ్య, శ్రీభ్రమర సిటీ లైవ్ ఐకానిక్ డైరెక్టర్ సాయిశంకర్, వెంకటరమణ నర్సింగ్ హోం ప్రైవేటు లిమిటెడ్ ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, మన వీవీఐటీ యూనివర్శిటీ గుంటూరు డీన్ డాక్టర్ సీహెచ్ ఉదయ్‌కుమార్, అంబికా దర్బార్ బత్తి ఛైర్మన్ అంబికాకృష్ణలను అభినందించి జ్ఞాపికలు అందజేశారు.

చిన్నారులతో కలెక్టర్ రాజాబాబు, జోనాధన్, వైద్యులు

చిన్నారులకు వీల్‌ఛైర్ల పంపిణీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: బాల భవిత కేంద్రం ద్వారా అంగవైకల్యం కలిగిన చిన్నారులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని బాల భవిత కేంద్రంలో గురువారం పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. 25 మంది చిన్నారులకు వీల్‌ఛైర్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. అంగవైకల్యంతో పుట్టిన చిన్నారులకు ఆదిలోనే వైద్యం అందిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి జోనాధన్‌ను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా బాల భవిత కేంద్రం అధికారి డాక్టర్ భగీరథిదేవి, వైద్యులు తిరుపతిరెడ్డి, సునీత, రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపల్, ఆర్‌ఎంవో మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలిపారు. ఒంగోలు నగరంలోని ప్రభుత్వ ఎస్టీ బాలికల వసతి గృహంలో లీగల్ లిటరసీ క్లబ్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనలతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో లీగల్ లిటరసీ క్లబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

గవర్నర్ 'ఎట్‌హోమ్'కు అద్దంకి యువకుడు

అద్దంకి, న్యూస్‌టుడే: గణతంత్ర వేడుకల్లో భాగంగా గవర్నర్ ఆధ్వర్యంలో జరిగే 'ఎట్ హోమ్' కార్యక్రమానికి అద్దంకి యువకుడు **బండారు కుమార్** ఎంపికయ్యారు. పెయింటర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పట్టణంలోని మొండితోకపాలెంలో నివాసముంటున్నాడు. గత ఏడాది మొంథా తుపాను కారణంగా గుండ్లకమ్మ నది నీటిలో చిక్కుకున్న పురపాలక సిబ్బంది ముగ్గురు, వారిని కాపాడేందుకు వెళ్లిన మరో ముగ్గురిని యువకుడు కుమార్ రక్షించాడు. దీనికి గాను గణతంత్ర వేడుకల్లో ఆయన గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు తహసీల్దార్ జీ.శ్రీచరణ్ తెలిపారు.

ఎల్ఐసీ నిధుల గోల్‌మాల్.. అధికారిపై వేటు!

కందుకూరు పట్టణం: నిధుల అవకతవకలకు సంబంధించి ఎల్ఐసీ డెవలప్‌మెంట్ అధికారి ఒకరు సస్పెన్షన్‌కు గురయ్యారు. సదరు వ్యక్తి ఏజెంట్‌గా ఉన్న సమయంలో కొందరు ఖాతాదారులు చనిపోయినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి భారీగా నిధులు స్వాహా చేసినట్లు ప్రచారం జరుగుతోంది. వివరాల్లోకి వెళితే.. కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గతంలో కందుకూరు ఎల్ఐసీ కార్యాలయ పరిధిలో ఏజెంట్‌గా వ్యవహరించారు. 2022 తరువాత డెవలప్‌మెంట్ అధికారిగా నియమితులయ్యారు. ప్రస్తుతం మార్కాపురంలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా 2019-20లో ఏజెంట్‌గా ఉన్న సమయంలో కొందరు ఖాతాదారులు చనిపోకుండానే.. వారి పేరిట నకిలీ పత్రాలు సృష్టించి పాలసీలను క్లెయిమ్ చేసుకున్నారు. ఈ వ్యవహారం ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీనిపై వారం రోజులుగా ఉన్నతాధికారులు విచారణ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండ్రోజుల కిందట అతడిని సస్పెండ్ చేశారు. విచారణ చేసి పూర్తి నివేదిక ఇవ్వాలని కందుకూరు శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఆ మేరకు ఎల్ఐసీ అధికారులు బుధవారం రాత్రి పట్టణ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

శనగ పంట సాగు చేసిన రైతులు ఈ సంవత్సరం ఇబ్బందులు పడుతున్నారు. దిగుబడి ఏటికేడు తగ్గిపోతోంది. గిట్టుబాటు ధరలు ఉండడం లేదు. వర్షాలు, వాతావరణ మార్పులు, చీడపీడలు కర్షకులను నట్టేట ముంచుతున్నాయి. ఎంతో శ్రమించి వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన వారికి నష్టాలు వస్తున్నాయి. దాంతో జిల్లాలో ఈ ఏడాది సాగు విస్తీర్ణం చాలా వరకూ తగ్గిపోయింది. చీ – న్యూస్‌టుడే, కంభం

శనగ.. గిట్టుబాటు అయ్యేనా..!

❖ జిల్లాలో శనగ సాధారణ సాగు విస్తీర్ణం 1.10 లక్షల ఎకరాలు

❖ ఈ ఏడాది: సుమారు 50,000 ఎకరాలు

సాగులో ఉన్న శనగ పంట

❖ దెబ్బతీస్తున్న చీడపీడలు, తెగుళ్లు

మెగ్నీషియం లోపంతో ఎండుముఖం..

మార్కాపురం డివిజన్‌లో సాగు చేసిన పైరులో మెగ్నీషియం లోపంతో మొక్కలు ఎండిపోతున్నాయి. పంట సాగు చేసిన తర్వాత ఒక్కసారి కూడా సరైన వర్షం లేకపోవడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది అయిదారు క్వింటాళ్లలోపుగా వచ్చే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. బాగా పండితే 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. భూమిలో అధిక తేమ ఉన్నప్పుడు విత్తడం, నల్లరేగడి నేలల్లో పగుళ్లు ఏర్పడడం, విత్తన శుద్ధి చేయకపోవడం వంటి తదితర కారణాలతో మొక్కలు చనిపోయాయి. ఎకరానికి సుమారు విత్తనాలు, ఎరువులు, కూలీలు, పురుగుమందులు, కలుపులు తదితర ఖర్చులు రూ. 20 వేల వరకూ పెట్టుబడి పెట్టారు. గతేడాది కూడా 5 నుంచి 6 క్వింటాళ్ల లోపుగానే దిగుబడి వచ్చింది.

మార్కెట్లో కనిపించని గిట్టుబాటు ధరలు

శనగలకు ప్రస్తుతం మార్కెట్‌లోనూ గిట్టుబాటు ధరలు లేవు. గత రెండేళ్లలో పండించిన శనగలు ఇప్పటికీ శీతల గిడ్డంగుల్లో నిల్వలుగా పేరుకుని ఉన్నాయి. గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర క్వింటాళ్లకు 5,650గా ఉంది. మద్దతు ధర పెంచాలని, నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వం మద్దతు ధరకు రైతుల వద్ద ఉన్న శనగలన్నీ కొనుగోలు చేయాలని కర్షకులు కోరుతున్నారు.

సకాలంలో ఉపాధి పనులు పూర్తి చేయాలి

ఒంగోలు గ్రామీణం: ఎంసీసీ పరిధిలోని అన్ని పనులకు సంబంధించిన మెటీరియల్ బిల్లులను ఫిబ్రవరి 28 లోపు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసెఫ్‌కుమార్ ఆదేశించారు. ఒంగోలులోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో కొండపి, దర్శి, సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాల ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీవోలతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం పరిధిలో అమలవుతున్న మెటీరియల్ పనుల ప్రగతి, సంబంధించిన బిల్లుల స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. రానున్న నెల రోజులకు గోకులం షెడ్లు, హార్టీకల్చర్, మ్యాజిక్ డ్రైన్ తదితర పనులకు సంబంధించి వారం వారీగా చేయవలసిన బిల్లుల చెల్లింపులపై మండలాల వారీగా లక్ష్యాలను నిర్ణయించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించి కూలీలందరికీ ఉపాధి కల్పించడంతో పాటు అన్నింటినీ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

సీనరేజీ వసూళ్లపై అవగాహన కల్పిస్తాం

చీమకుర్తి, న్యూస్‌టుడే: కంకర, మట్టి, గ్రానైట్ రాళ్ల రవాణాకు సంబంధించి సీనరేజీ ఫీజుల గురించి అవగాహన కల్పించేందుకు త్వరలో రామతీర్థం, గుండ్లాపల్లిలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తామని జిల్లా గనుల శాఖాధికారి రాజశేఖర్ చెప్పారు. ఒంగోలులోని గనుల శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులు హాజరు కాక పోవడంపై పలువురు ప్రశ్నించారు. దీనిపై గనులశాఖాధికారి స్పందిస్తూ ఏఏ ఖనిజాలకు ఎంత మేర రాయల్టీ కట్టించుకోవాలనే దానిపై ఏఎంఆర్ సంస్థ వారికి తెలియజేస్తామన్నారు. 500 అడుగుల లోపు గృహాలు నిర్మించుకునేవారు కంకర, మట్టి, రాళ్లను ఉచితంగా తోలుకోవచ్చన్నారు. ఆయా అంశాల గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. భాజపా జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, సీఐటీయూ అధ్యక్షుడు కె.సుబ్బారావు తదితరులు ప్రైవేటు సంస్థ వారి వల్ల పడుతున్న ఇబ్బందులను సమావేశంలో ప్రస్తావించారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: గ్రామానికి ఒక ఎంఎస్ఎంఈ యూనిట్, పీఎంఎఫ్ఎంఈ యూనిట్ లేదా పీఎంఈజీపీ యూనిట్ ఏర్పాటు లక్ష్యంగా పనిచేయాలని ఏపీ ఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ పీఎంఎఫ్ఎంఈ నోడల్ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసులు సూచించారు. గురువారం నాగులుప్పలపాడులోని వెలుగు కార్యాలయంలో నిరుద్యోగులు, ఉన్నత చదువులు చదివిన స్వయం సహాయక సంఘాల మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతీ యువకులు సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రాయితీపై రుణాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంపీడీవో తేళ్ల రవికుమార్, ఇండస్ట్రీయల్ ప్రమోషన్ ఆఫీసర్ సరస్వతి, వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ డి.నరేంద్ర, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ కిరణ్‌కుమార్, ఏపీఎం నరంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 157, రిటైల్ లైవ్ - 184, చికెన్ విత్ స్కిన్ - 267, చికెన్ స్కిన్‌లెస్- 304

GIDDALUR MUNICIPALITY

E-Procurement tender notice Roc.No.433/2025/E1, Dt:22.01.2026

Nits No: 71 to 90 (20 Works)

(SCSP Grant 10 Works, 15th FC 2023-4 2 nd Installment - United Grant 5 Works, 15th FC 2023-24 Tied Grant - 2nd Installment - 1 Work, 15th FC 2023-24 Ist Installment Tied Grant - 1 Work, ONUDA Grant 2 Works BPS 2019 & LRS 2020 Grant 1 Work)= Total Rs 187.02 lakhs

Further details can be seen at 'e' procurement Market place in https://tender.apeprocurement.gov.in officer inviting bids Commissioner, Giddalur Municipality, Giddalur, Andhra Pradesh.
Ph: 89783 82340

Sd/- Commissioner, Giddalur Municipality

ఆర్టీసీ సిబ్బందికి వైద్య పరీక్షలు

ఒంగోలు అంజయ్యరోడ్డు: రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఒంగోలు ఆర్టీసీ డిపో సిబ్బందికి గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. తహసీల్దార్ మదుసూదన్‌రావు దీనిని ప్రారంభించారు. జిల్లా ప్రజారవాణాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ.. డీఎంహెచ్‌వో సహకారంతో రెండు జిల్లాల్లోని 7 డిపోల్లో రెండు రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుమారు 150 మంది సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. ఒంగోలు డిపో మేనేజర్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యకు కొలమానం నైపుణ్యం

దైవాలరావూరు (మేదరమెట్ల): విద్యకు కొలమానం నైపుణ్యం అని, ర్యాంకులు కాదని పూర్వ ఐఏఎస్ అధికారి డాక్టర్ నాగభైరవ జయప్రకాష్‌నారాయణ సూచించారు. కొరిశపాడు మండలం దైవాలరావూరులో కిరణ్ జ్యోతి రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన 'యువతా మేలుకో' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫౌండేషన్ ట్రస్టీ కందేపు రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ.. సమాజంలో గొప్పవారిని ఆరాధించవద్దని..వారి నుంచి స్ఫూర్తిని మాత్రమే పొందాలని విద్యార్థులకు సూచించారు. మనిషి మస్తిష్కంలో మంచి ఆలోచనను నాటి దానికి సరైన మార్గాన్ని ఇవ్వగలిగితే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. సమాజహితం అంటే మనల్ని మనం కాపాడుకోవడమేనని తెలిపారు. ప్రతి ఒక్కరికీ దీర్ఘకాలిక దృక్పథం ఉండాలని సూచించారు. ఆలోచనలను పంచుకోవాలని, ప్రశ్నించేతత్వం పెరగాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరిలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, నిరంతర అధ్యయనం, పరిశోధనతోనే ఉత్తమ పౌరులుగా ఎదగవచ్చని వివరించారు. స్వగ్రామంలో విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న రాజశేఖర్‌ను అభినందించారు. విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఆయుర్వేద కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ పరాశరం మురళీకృష్ణ, డాక్టర్ ఈదుపుగంటి హృదయనాథ్, జి.ఉమారావు, పి.వి.శ్రీనివాసులు, సర్పంచి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జయప్రకాష్ నారాయణ, వేదికపై అతిథులు

యూకో బ్యాంక్

ఒంగోలు బ్రాంచ్, డి నెం.7-330(12A), గ్రౌండ్ ఫ్లోర్, ఆంజనేయ స్వామి బొమ్మ ఎదురుగా, మంగమూరు జంక్షన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523002.
ఫోన్ : 92305 02274, ఇ-మెయిల్ : ongole@uco.bank.in

స్థిరాస్తి కొరకు ఇ-వేలం అమ్మకం యొక్క బహిరంగ ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కొరకు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క చట్టం 2002 లోని రూల్ 9(1) క్రింద 15 రోజుల ప్రకటన

బ్యాంక్ యొక్క అధీకృత అధికారి SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ఒక డిమాండ్ నోటీసును జారీచేశారు మరియు ఆ తరువాత SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద యూకో బ్యాంక్ నకు తనఖా పెట్టబడిన ఆస్తులను SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ స్వాధీనపర్చుకున్నారు మరియు యూకో బ్యాంకు వారు "ఎక్కడ ఉన్నది అక్కడ" మరియు "ఏది ఎక్కడ ఉంటే అలానే ప్రాతిపదికన" ఆస్తులను ఇ-వేలం విక్రయించాలని అధీకృత అధికారి హోదాలో దిగువ సంతకందారు నిర్ణయించినారు.

ఋణగ్రహీతలు/హామీదారుల పేర్లు	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తం	ఇ-వేలం వివరములు
ఋణగ్రహీతలు : 1) శ్రీ షేక్ సుబేదార్ హుజ్రత్ వలీ, తండ్రి: షేక్ ఖలీషా, డి నెం.40-1-7A, తంగెళ్ల ఖసీం వీధి, నల్లూరి నర్సింగ్ హోమ్ దగ్గర, ఒంగోలు, ప్రకాశం- 523001, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీమతి షేక్ సోఫియా, భర్త: షేక్ సుబేదార్ హుజ్రత్ వలీ, డి నెం. 40-1-7A, తంగెళ్ల ఖసీం వీధి, నల్లూరి నర్సింగ్ హోమ్ దగ్గర, ఒంగోలు, ప్రకాశం-523001, ఆంధ్రప్రదేశ్. హామీదారు : శ్రీ షేక్ సైదా, తండ్రి : షేక్ జిలాని, హెచ్ నెం.1-108(ఎ), గోపాల్ నగర్, 3వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001, ఆంధ్రప్రదేశ్	ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్ఆర్ఓ, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఒంగోలు టౌన్, వార్డు నెం.5, బ్లాక్ నెం.12, టిఎస్ నెం.730, డోర్ నెం.40-1-7, అసెస్‌మెంట్ నెం.1035026225 నందు విస్తీర్ణం 88.8/9 చ॥గ॥ల స్థలం మరియు 350 చ॥అ॥ల టైల్డ్ ఇల్లు శ్రీమతి షేక్ సోఫియా, భర్త : షేక్ సుబేదార్ హుజ్రత్ వలీ గారి పేరున ఉన్న ఆస్తి. హద్దులు : తూర్పు : రోడ్డు ప్రయోజనం కొరకు వంకదారి తులసి గారికి విక్రయించిన స్థలం, దక్షిణం : షేక్ మస్తాన్ గారికి చెందిన ఆస్తి, పడమర: ఈ ఆస్తికి మరియు పసుపులేటి ఆదిశేషు గారికి చెందిన ఆస్తికి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ, ఉత్తరం : బజార్.	డిమాండ్ నోటీసు తేది.14.02.2025 నోటీసు ప్రకారం బకాయి: రూ.6,09,260.92/- ప్లస్ వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥వి. స్వాధీనత నోటీసు తేది.03.10.2025 ప్రస్తుత బకాయి : రూ.5,60,784.92/- ప్లస్ తేది.30.09.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి	రిజర్వు ధర రూ.20,25,000/- ధరావత్తు రూ.2,02,500/- బిడ్ పెంపుదల మొత్తం రూ.15,000/-
ఋణగ్రహీతలు : 1) M/s శ్రీ మంజునాథ్ పేపర్ ప్లేట్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు శ్రీమతి పోతకమూరి విజయ లక్ష్మి, సర్వే నెం.307, సంతనూతలపాడు, రెడ్డిగారి బజార్, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523225. 2) శ్రీమతి పోతకమూరి విజయలక్ష్మి, ఫ్లాట్ నెం.S2, 2వ అంతస్తు, సాయి చైతన్య ద్వారకామయి అపార్ట్‌మెంట్ VIP రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. హామీదారు : శ్రీమతి పోతకమూరి బాలసుబ్రహ్మణ్యం, తండ్రి: బ్రహ్మయ్య, ఫ్లాట్ నెం.S2, 2వ అంతస్తు, సాయి చైతన్య ద్వారకామయి అపార్ట్‌మెంట్ VIP రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.	ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు ఎస్ఆర్ఓ, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పేర్నమిట్ట గ్రామం, విరాట్ నగర్, డోర్ నెం.12-1241 దగ్గర, సర్వే నెం. 115/1B నందు విస్తీర్ణం 2172.17 చ॥అ॥లు లేదా 241.35 చ॥గ॥లు లేదా 200.32 చ॥మీ॥లు లేదా 30¼ గదులు స్థలం శ్రీ పోతకమూరి బాల సుబ్రహ్మణ్యం గారి పేరున గల ఆస్తి. హద్దులు : తూర్పు : పటాన్ ఖలీషా గారికి చెందిన ఆస్తి, దక్షిణం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ఇతరుల ఆస్తి, ఉత్తరం : మలసాని వెంకటేశ్వర్లు గారికి చెందిన ఆస్తి.	డిమాండ్ నోటీసు తేది.29.05.2025 నోటీసు ప్రకారం బకాయి: రూ.28,62,273/- ప్లస్ వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥వి. స్వాధీనత నోటీసు తేది.03.10.2025 ప్రస్తుత బకాయి : రూ.29,23,791.85/- ప్లస్ తేది.01.01.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి	రిజర్వు ధర రూ.41,27,000/- ధరావత్తు రూ.4,12,700/- బిడ్ పెంపుదల మొత్తం రూ.15,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 24.02.2026 ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల వరకు
బిడ్లు సమర్పించడానికి చివరి తేది: BAANKNET మార్గదర్శకాల ప్రకారం
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం : 23.02.2026 న ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల వరకు (అన్ని పనిదినములలో)
ప్రతి 10 నిముషముల అపరిమిత పొడిగింపుతో విక్రయం ముగిసేవరకు
తదుపరి వివరముల కొరకు సంప్రదించుటకు : 08592-282827

విక్రయ నియమ నిబంధనల కొరకు దయచేసి బ్యాంక్ వెబ్ సైట్ http://BAANKNET.com/education-psb/home లేదా https://BAANKNET.com లను దర్శించగలరు. మరియు ఆసక్తి గల బిడ్డర్లు ఒంగోలు బ్రాంచ్, డి నెం.7-330(12A), గ్రౌండ్ ఫ్లోర్, ఆంజనేయ స్వామి బొమ్మ ఎదురుగా, మంగమూరు జంక్షన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523002. ఆఫీస్ పనివేళలలో ముందస్తు అనుమతితో సంప్రదించగలరు. ఫోన్ నెం.: 08592-282827 సంప్రదించగలరు.

తేది : 22.01.2026, ప్రదేశం : ఒంగోలు
సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరి దుర్మరణం

లింగసముద్రం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వృద్ధులు దుర్మరణం పాలైన సంఘటన లింగసముద్రం మండలం ఆర్‌ఆర్‌పాలెం సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై నారాయణ కథనం మేరకు. మొగిలిచర్ల గ్రామానికి చెందిన పల్లాల రామ్మూర్తి రెడ్డి(65) అనే వృద్ధుడు ద్విచక్ర వాహనంపై లింగసముద్రం వస్తున్నాడు. ఆర్‌ఆర్‌పాలేనికి చెందిన చింతగుంపల మాల్యాద్రి(60) ద్విచక్ర వాహనంపై పొలానికి వెళ్లి తిరిగి గ్రామానికి వస్తుండగా.. ప్రమాదవశాత్తు రెండు వాహనాలు ఢీకొన్నాయి. దీంతో రామ్మూర్తిరెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా.. తీవ్ర గాయాలైన మాల్యాద్రిని 108 వాహనంలో చికిత్స కోసం కందుకూరు తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతిచెందాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాలను పరీక్ష కోసం కందుకూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.

మెట్లపైనుంచి జారిపడి వ్యక్తి మృతి...

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు మెట్లపై నుంచి కిందకు దిగుతూ జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వై.పాలెం పట్టణంలోని రవీంద్ర వైద్యశాల సమీప బజారులో గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరక ఎ.నర్సయ్య (44) తన ఇంటిపై రెండో అంతస్తు నుంచి కిందకు దిగుతూ ప్రమాదవశాత్తు జారి పడ్డాడు. దీంతో తలకు దెబ్బతగిలి మృతి చెందాడు. ఇతనికి భార్య అన్నపూర్ణ, కుమారుడు (బ్యాంకులో అటెండర్), కుమార్తె (ఇంటర్ చదువుతోంది) భార్య అన్నపూర్ణ ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై చౌడయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో పొలంలో యువకుడు..

యర్రగొండపాలెం పట్టణం: పొలంలో బోరుకు సంబంధించిన మోటారు పైపులు పైకి లాగుతుండగా పైన విద్యుత్తు తీగలు తగిలి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన వై.పాలెం మండలం గురిజేపల్లె లో గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన కందుల శ్రీనివాసరెడ్డి అతని కుమారుడు కందుల పిచ్చిరెడ్డి పొలాల్లో బోరు, మోటార్ చెడిపోతే తమ వద్ద ఉన్న క్రేన్ ట్రాక్టర్ ద్వారా మరమ్మతులు చేస్తుంటారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో బోరు మోటారు చెడిపోగా తండ్రి, కొడుకు ఇద్దరు పొలంలోని బోరు మోటారు పైపులు పైకి తీస్తున్నారు. ఆ సమయంలో పైన స్తంభానికి ఉన్న విద్యుత్తు తీగెలు పైపునకు తగిలాయి. దీంతో విద్యుదాఘాత ఏర్పడి కుమారుడు పిచ్చిరెడ్డి(22) అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి శ్రీనివాసరెడ్డికి గాయాలయ్యాయి. మృతుని తండ్రి శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్సై చౌడయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రానైట్ కార్మికుడు..

చీమకుర్తి: చీమకుర్తి పురపాలక సంఘం పరిధిలోని ఓ గ్రానైట్ ఫ్యాక్టరీలో చోటు చేసుకున్న ప్రమాదంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన శంకర్ రామ్ (22) అనే కార్మికుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...ఆ రాష్ట్రంలోని చురు జిల్లా నామ్‌సార్ గ్రామానికి చెందిన అతడు చీమకుర్తి సమీపంలోని సనా గ్రానైట్ ఫ్యాక్టరీలో రాయి కోసే కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి యంత్రంపై రాయిని సరిచేస్తున్న సమయంలో రాయి విరిగి తలపై పడడంతో బలమైన గాయాలు అయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ డి.ప్రసాద్ తెలిపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

❖ గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

పట్టుబడిన నిందితుడితో సీఐ, ఎస్సైలు

పామూరు, న్యూస్‌టుడే: గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 36 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ యమ్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీఐ కేసు వివరాలను వెల్లడించారు. పామూరులోని నానాసాహెబ్ వీధికి చెందిన ముజ్జా సాయి కేశవ్ చెడు వ్యసనాలకు అలవాటుపడి కొంత కాలంగా హైదరాబాద్‌లోని గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయి కొనుక్కుని వచ్చి దానిని చిన్నచిన్న ప్యాకెట్లు చేసి ఒక్కో ప్యాకెట్ 200 రూపాయలకు విక్రయించి వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నాడు. 20వ తేదీన సాయి కేశవ్ హైదరాబాద్ వెళ్లి 36 గ్రాముల గంజాయిని 4 వేలకు కొనుగోలు చేసి 22వ తేదీన పామూరుకు వచ్చి కందుకూరు రోడ్డులోని కోటిరెడ్డి ఫ్లాట్స్ జంక్షన్‌లో ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే సదరు ప్రాంతానికి వెళ్లి అక్కడ సాయిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మాకినేని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై కట్టా అనూక్, సిబ్బంది పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

TO LET

COMMERCIAL

ఒంగోలు TDP ఆఫీసు కర్నూల్ రోడ్డుకు దగ్గరలో సత్యనారాయణపురం 2nd లైన్ 40x60 కొలతలులోగల గోడౌను అద్దెకు ఇవ్వబడును. Cell: 98661 36752

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room+Food. ✆: 9600597690.

WANTED Female Telecallers to work for reputed Universities Good Salary and Incentives ✆ 98842 77766

WANTED VSM TRADERS Ongole Marketing Maneger Contact Cell: 8500084544. BASE-LUBRICANTS.

Wanted Exp. Female Telecallers for EduConsultancy in Ongole,VIP Road, near Alluraiah Sweets, Sal.15k 20k, Q:Degree.7675998704.

గుళ్ళాపల్లి ఒంగోలులో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, S.Oలు కావలెను. జీతం:11వేలు to 15వేలు. డ్యూటీ: 12గం॥లు ✆ 81796 95848, 96766 49517.

ఒమేగా హాస్పిటల్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ కాలేజీన్, స్కూల్స్, క్యాంపస్ వార్డెన్, టీచింగ్ నాన్‌టీచింగ్ హెల్పర్స్, గార్డ్స్, రిసెప్షన్, ఇంఛార్జ్, టెలికాలర్స్ కావలెను. 8341177761/ 9063222817.

ఇంటర్, డిగ్రీ ఆపై చదువుకున్న యువతీ, యువకులకు, గృహిణులకు, గొప్ప అవకాశం. ఇంటి వద్ద చేస్తూ నెలకు వేలలో సంపాదన. ✆ 89193 30411

ITC కంపెనీ ఒంగోలులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & సూపర్‌వైజర్లు కావలెను. ఆ-10th పైన Age: 20/30, జీతం+ఇన్సెంటివ్. ఇంటర్వ్యూ: 23,24,25. సెల్: 62811 98937.

SECURITY GUARDS

Secur Security Services టంగుటూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ SOలు, సెక్యూరిటీ ASOలు కావలెను. ✆ 99595 98279

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పేదలు కాలనీలు.. అవస్థల లోగిళ్లు!

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

వార్డులు: 12
కాలనీలు:
ముదిరాజ్‌పాలెం
ఎర్రగుంటపాలెం,
పోతురాజుమిట్ట
నివాసాలు: 450
జనాభా: 1600

కాలనీ కష్టాలు

పట్టణానికి దక్షిణ ప్రాంతంలో పేదలు, బలహీన వర్గాలు అధికంగా నివసించే కాలనీల్లో దశాబ్దాలుగా మౌలిక వసతుల సమస్య నెలకొంది. గతంలో ఎస్సీ ఉపప్రణాళిక నిధులు భారీగా మంజూరైనా అవి సక్రమంగా వినియోగం కాకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ఠ వేశాయి. ముదిరాజ్‌పాలెం, డంపింగ్‌యార్డు రోడ్డులోని ప్రజలకు ఏళ్ల తరబడి తాగునీరు సక్రమంగా అందడం లేదు. మహిళలు రోజూ ఉదయాన్నే కుళాయిల వద్ద గుంతల్లో దిగి నీళ్లు పట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రెండు చోట్ల అంతర్గత రహదారులు లేవు. ✧ ఎర్రగుంటపాలెంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించేందుకు సరైన వసతులు లేవు. గతంలో ఉన్న శ్మశాన స్థలం కొన్నేళ్లుగా కోర్టు పరిధిలో ఉండటంతో.. ఆ స్థలానికి బయటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్కనే డంపింగ్ యార్డు ఉండటంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఎండాకాలంలో చెత్త తగలబడితే కాలనీ మొత్తం పొగ కమ్ముకుని రోగాల బారిన పడుతున్నామని చెబుతున్నారు. ✧ పోతురాజుమిట్ట నుంచి రైస్‌మిల్లుకు వెళ్లే రోడ్డులో పెద్ద కాలువపై చప్టా శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు చేయడం లేదా కొత్తది నిర్మించాలని అధికారులను విన్నవిస్తున్నా ప్రయోజనం లేదని స్థానికులు వాపోతున్నారు. విద్యుత్తు దీపాల సమస్య తీవ్రంగా ఉంది. కొన్ని స్తంభాలకు అసలు ఏర్పాటే చేయలేదు. తీగలు సైతం కిందకు వేలాడుతున్నాయి. పోతురాజుమిట్టకు దక్షిణం వైపున ముస్లిం బజారులో వీధి దీపాల సమస్య ఉంది.

అధ్వానంగా శ్మశాన స్థలం

కందుకూరు

•కందుకూరు •కొండపి

సంపద తయారీ కేంద్రానికి స్థల పరిశీలన

గుడ్లూరు: మండల కేంద్రం గుడ్లూరులో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఏర్పాటుకు తహసీల్దార్ బాలకిశోర్ గురువారం స్థల పరిశీలన చేశారు. తెట్టుమార్గంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమి అనుకూలంగా ఉంటుందని పంచాయతీ కార్యదర్శి నరేశ్ వివరించారు. పూర్తి స్థాయిలో దస్త్రాలు తనిఖీ చేసి స్థలాన్ని కేటాయిస్తామని తహసీల్దారు చెప్పారు. వారి వెంట సర్పంచి శంకర్, ఆర్ఐ అశోక్‌రెడ్డి, వీఆర్వో చలమారెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జరుగుమల్లి, న్యూస్‌టుడే

?: తుమాడులో కాలువల్లో పూడిక తొలగించకపోవడంతో మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు బెడద కూడా నెలకొంది.
–శ్రీహరి, స్థానికుడు

✓: కాలువల్లో పూడిక తీయించి, దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం.
–మౌనిక, పంచాయతీ కార్యదర్శి

గుడ్లూరు, న్యూస్‌టుడే

?: మండలంలోని చెమిడిదిపాడు ఎస్సీ కాలనీ మొదటి వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు.
–హరేరామ్, స్థానికుడు

✓: పరిశీలించి, వెలిగేలా చర్యలు తీసుకుంటాం. –చిన్నయ్య, పంచాయతీ కార్యదర్శి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే

?: సింగరాయకొండ గోపాలనగర్‌లో వారం రోజులుగా వీధి దీపాలు వెలగక అంధకారం నెలకొంది. రాత్రి సమయంలో పాములు, విషపు పురుగులు సంచరిస్తున్నాయి.
–వెంకటసుబ్బయ్య, స్థానికుడు

✓: వెంటనే మరమ్మతులు చేయించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపడతాం.
–రమేష్‌బాబు, ఈవోపీఆర్డీ

?: సింగరాయకొండ రాములమ్మ కాలనీ సమీపంలో మురుగు కాలువలో ప్లాస్టిక్ సంచులు, వ్యర్థాలు పేరుకుపోయి.. నీరు నిలుస్తోంది. దీంతో దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. –నారాయణ, స్థానికుడు.

✓: కాలువలో వ్యర్థాలు తొలగించి సమస్య పరిష్కరిస్తాం. –సతీష్, శానిటరీ మేస్త్రి.

మర్రిపూడి, న్యూస్‌టుడే

?:గుండ్లసముద్రం బీసీ కాలనీలో బోరు పనిచేయకపోవడంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. –గురుబ్రహ్మం, స్థానికుడు

✓: వెంటనే మరమ్మతులు చేయిస్తాం.
–దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి

నిలువెత్తు నిర్లక్ష్యం.. సమస్యలకు ఊతం!

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘ ఇంజినీరింగ్ అధికారుల పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న చిన్న సమస్యలనూ సైతం వారు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు కింది స్థాయి సిబ్బంది అవగాహన రాహిత్యంతో చేస్తున్న వ్యవహారాలతో సామాన్య ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని కోటారెడ్డినగర్ కూడలిలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండగా.. అక్కడ సూచికలు ఏర్పాటు చేయలేదు. ఆ ప్రాంతంలో సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో కానిస్టేబుల్ సాజిద్ మృతిచెందాడు.

◗ పట్టణంలోని పామూరురోడ్డు కూడలి నుంచి గుర్రంవారిపాలెం వెళ్లే మార్గంలో కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీతో తీయించారు. ఈ క్రమంలో తాగునీటి పైపులైన్ పగిలింది. దీంతో రెండ్రోజుల పాటు కొన్ని కాలనీలకు నీటి సరఫరా నిలిచిపోయింది. పైపులైన్ మరమ్మతులు ఈ నెల 10వ తేదీకి పూర్తయ్యాయి. నేటికీ ఆ గోతులను పూడ్చలేదు. కూడలి కావడంతో ట్రాఫిక్ సమస్యతో పాటు గోతులు ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

◗ ఓవీ రోడ్డులో విస్తరణ పనులు జరుగుతున్నాయి. విద్యుత్తు స్తంభాలు తొలగించకుండానే సీసీ రోడ్లు వేస్తున్నారు.

◗ సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రధాన రోడ్డుపై నాలుగు చోట్ల అర అడుగు ఎత్తున సిమెంట్ దిమ్మెలు, ఎయిర్ వాల్వులు, కేబుళ్లకు సంబంధించి ఇనుప దిమ్మెలు ఉన్నాయి. వాటిని సరిచేయాల్సి ఉన్నా.. పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం అవి రోడ్డుపై అడ్డంగా, ప్రమాదకారకాలుగా ఉన్నాయి.

స్తంభం తొలగించకుండానే వేసిన సీసీ రోడ్డు

తాగునీటి విషయంలో..

రామతీర్థం ప్రాజెక్టు నుంచి ఉప్పుచెరువు ప్రాంతంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు పైపులైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. మార్గం మధ్యలో కొందరు పైపులైన్లను ధ్వంసం చేసి నీటి చౌర్యానికి పాల్పడుతున్నారు. ఈ విషయం బయటకు చెప్తే మీ సంగతి చూస్తామంటూ ఓ అధికారి కింది స్థాయి సిబ్బందిని బెదిరించినట్లు సమాచారం. పట్టణంలో ప్రస్తుతం ఎక్కువగా పైపులైన్లు పగులుతున్నాయి. దీనికి ప్రధాన కారణాలను గుర్తించడంలో, నివారణ చర్యలు చేపట్టడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

అంతర పంటల సాగుతో తెగుళ్ల నివారణ

టంగుటూరు, న్యూస్‌టుడే: శనగలో అంతర పంటలుగా ఆవాలు, పొద్దుతిరుగుడు సాగు చేయడం ద్వారా తెగుళ్లను నివారించవచ్చని ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజరు సుభాషిణి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఐసీఆర్పీలకు అయిదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గురువారం టంగుటూరు మండలం ఎం.నిడమానూరు గ్రామంలో క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట మార్పిడి ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో మండల ఏవో యుగంధర్‌రెడ్డి, భరత్, బ్రహ్మయ్య, మహేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు, ఐసీఆర్పీలు

అజాగ్రత్తగా ఉంటే కాలువలోకే..!

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే కందుకూరు-విక్కిరాలపేట రోడ్డులో లుంబినీవనం సమీపంలో కల్వర్టు అంచుల్లో ఎటువంటి రక్షణ గోడలు లేవు. ఇటీవల ఈ రహదారిని విస్తరించారు. అంచుల్లో కాలువ మాత్రమే ఉంది. మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనదారులు పక్కకు జరిగితే ప్రమాదం పొంచి ఉంది. రాత్రి సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. కాలువలో పడిపోవాల్సి వస్తుందని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

కల్వర్టు అంచులు ఇలా..

మహిళాభ్యున్నతికి తోడ్పాటు

గుడ్లూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించాలని వెలుగు ఏపీఎం చిన్నబాబు అన్నారు. ఈ-నారీలుగా ఎంపికైన వారికి గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ సంఘాల ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహించేలా ఈ-నారీలు సహకరించాలన్నారు. మహిళల అభివృద్ధి, చైతన్యానికి తోడ్పాటునందించాలని సూచించారు. ప్రభుత్వం కార్యక్రమాలపై అవగాహన పెంచుకొని, వాటిని సంఘాల్లోని సభ్యులకు వివరించాలన్నారు. మండలంలో 127 మంది ఈ-నారీలు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో సీసీలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. ● జరుగుమల్లి: స్థానిక వెలుగు కార్యాలయంలో ఈ-నారీ, సీఆర్పీలకు గురువారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రూపు సమావేశాలు, పుస్తక నిర్వహణ, మన డబ్బు, మన దస్త్రం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. జీవనోపాధికి సంబంధించిన అంశాలను సభ్యులకు వివరించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు కామేశ్వరమ్మ, ఏపీఎం జయరాజు, శ్రీనిధి మేనేజరు పద్మావతి, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

గుడ్లూరులో మాట్లాడుతున్న ఏపీఎం చిన్నబాబు

ఈకేవైసీ నమోదు వేగవంతం చేయండి

ప్రక్రియను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ హిమవంశీ

లింగసముద్రం, న్యూస్‌టుడే: కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల మంజూరుకు సంబంధించి ఈకేవైసీని వేగంగా పూర్తి చేయాలని కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ ఆదేశించారు. గురువారం లింగసముద్రం రెవెన్యూ పరిధిలోని జంపాలవారిపాలెంలో జరుగుతున్న ఈకేవైసీ నమోదును ఆయన పరిశీలించారు. అభ్యంతరాలను త్వరితగతిన విచారించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు శ్మశాన స్థలం ఆక్రమణపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే సర్వేచేసి హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ హనుమాయమ్మ, ఆర్ఐ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంటలో కీలక మార్పులు

మర్రిపూడి, న్యూస్‌టుడే: రబీ సీజన్‌కు సంబంధించి ఈ-పంట నమోదులో ప్రభుత్వం కీలక మార్పులు చేసిందని ఏవో వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలోని కాకర్లలో సాగులో ఉన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటల వివరాల్లో తప్పులుంటే ఫిర్యాదు చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఫిబ్రవరి 20 లోపు ఈ-పంట నమోదు చేయించుకోవాలన్నారు.

బీమాతో పశుపోషకులకు ధీమా!

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పాడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పశువులకు రాయితీతో కూడిన బీమా సౌకర్యం కల్పిస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న లోపాలను సరిచేసి, ఈ నెల 19 నుంచి నూతన విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. పశుపోషకులు చెల్లించాల్సిన ప్రీమియంలో 85 శాతంను ప్రభుత్వం రాయితీగా చెల్లిస్తుంది. కేవలం 15 శాతం చెల్లింపుతో ఆవు, గేదె, గొర్రె, మేకలు అకస్మాత్తుగా చనిపోతే వచ్చే బీమా పరిహారాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమచేస్తుంది. ఒక కుటుంబం లేదా ఒక రేషన్ కార్డుకు 10 పశువులు, 100 సన్నజాతి జీవాలకు బీమా చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈనెల 31 వరకు జరుగుతున్న పశుఆరోగ్య శిబిరాల్లో నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది.

బీమా ఇలా.. ☛ మేలుజాతి ఆవులు, గేదెలు ఒక్కో దానికి మూడేళ్ల కాలానికి రూ. 1920 చెల్లించాలి. ఇందులో ప్రభుత్వం రాయితీ కింద రూ. 1632, రైతు రూ. 288 చెల్లించాలి.

☛ నాటు జాతి ఆవులు, గేదెలకు ఒక్కో దానికి మూడేళ్ల కాలానికి రూ. 960కి గాను ప్రభుత్వం రూ. 816, రైతు రూ. 144 చెల్లించాలి.

☛ గొర్రెలు, మేకలకు ఒక్కో దానికి మూడేళ్ల కాలానికి రూ. 375లకు ప్రభుత్వ రూ. 319, రైతు రూ. 56 చెల్లించాలి.

☛ నియోజకవర్గంలోని అయిదు మండలాల పరిధిలో 80వేల గేదెలు, 3380 ఆవులు, 1.60లక్షల గొర్రెలు, 48వేల మేకలు ఉన్నాయి.

పాడి రైతులకు ఎంతో ఉపయోగం

పశుపోషకులకు ఆర్థికంగా భరోసా కల్పించడంతో పాటు వారిపై ఆర్థిక భారం పడకుండా ప్రీమియం చెల్లింపులో ప్రభుత్వం రాయితీ కల్పించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
–డాక్టర్ జి.శ్రీధర్‌రావు, పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు, కందుకూరు

కూలిన కల్వర్టు.. పట్టించుకోని అధికారులు!

మండలంలోని కేపీఎన్ రహదారిలో కాకుపాలెం-శింగమనేనిపల్లె మధ్య కల్వర్టు గత వర్షాలకు సగం కూలింది. మిగతా భాగంలోనే ప్రజలు రాకపోకలు చేస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయ ఉత్పత్తులు తరలించాలంటే ఇబ్బందిగా ఉందని చెబుతున్నారు. ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి.. కల్వర్టుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.- న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి ప్రభుత్వ వైద్యశాలలో చేపట్టిన నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడొద్దని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం కొండపి ప్రభుత్వ వైద్యశాలను ఆయన సందర్శించారు. వీలైనంత త్వరగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వసంత రాయుడు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండపి సీహెచ్‌సీలో నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి స్వామి

బతుకుదెరువుకొచ్చి.. విగతజీవిగా మారి

వలేటివారిపాలెం: బతుకుదెరువుకొచ్చిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా తెనాలి మండలం పెద్దరావూరుకు చెందిన భోగినేని అరవింద్(23) జీవనోపాధి నిమిత్తం వలేటివారిపాలెం మండలం శాఖవరానికి వచ్చాడు. అక్కడ పొగాకు పనులు చేసే ముఠాలో సభ్యుడిగా ఉన్నారు. ఖాళీ సమయంలో ట్రాక్టరు చోదకుడిగా వెళతాడు. గురువారం ద్విచక్ర వాహనంపై కందుకూరుకు వెళ్లి తిరిగి వస్తుండగా.. 167బి జాతీయ రహదారిపై బొంతవారిపాలెం సమీపంలోని మలుపు వద్ద ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని వాహనం అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అరవింద్‌కు తీవ్ర గాయాలై.. సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని కందుకూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై మరిడి నాయుడు చెప్పారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

విద్యార్థులకు గీతిక ఆదర్శం

గీతికను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు పఠాన్ మహబూబ్ ఖాన్, ఉపాధ్యాయులు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: పుస్తక రచన ద్వారా మండలంలోని పెద్దకండ్లగుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన పదో తరగతి విద్యార్థిని చింతగుంట్ల గీతికను గురువారం ప్రధానోపాధ్యాయుడు పఠాన్ మహబూబ్ ఖాన్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతిక 8వ తరగతి చదువుతున్నప్పుడు ఉపాధ్యాయుల సూచనలు, సలహాలతో వేదన అనే పుస్తకం రచించిందన్నారు. ఆ పుస్తకం ఇటీవల రాష్ట్రస్థాయిలో ఉత్తమ బాల సాహిత్యంగా గుర్తింపు పొందింది. దాన్ని ప్రతి పాఠశాల గ్రంథాలయానికి పంపించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమన్నారు. ప్రతి విద్యార్థి గీతికను ఆదర్శంగా తీసుకొని చిన్నప్పటి నుంచే పుస్తకాలు చదవడం, రాయడం అలవాటు చేసుకొని, ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. గీతిక మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యంపై కేసు

ఉలవపాడు: ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ మందబైటసంఘానికి చెందిన బాలుడు(15) జె.పంగులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. కనుమ పండగ రోజు సింగరాయకొండకు వెళుతున్నానని చెప్పి.. బయటకు వెళ్లి తిరిగిరాలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతకగా ఆచూకీ లేకపోవడంతో బాలుడి తండ్రి ఉలవపాడు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్బారావు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

టంగుటూరు, న్యూస్‌టుడే: ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సింగరాయకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్, సభ్యులకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి సూచించారు. ఇటీవల నియమితులైన ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసరావు, సభ్యులు గురువారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని వారు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఈవో కృష్ణవేణి, కుంచాల రమణయ్య, పెద్దిశెట్టి ప్రమీలాదేవి, మసనం లక్ష్మయ్య, పర్ణశాల సిద్ధార్థ, వాసిపల్లి శ్రీనివాసులు, అంబటి కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

టంగుటూరు, న్యూస్‌టుడే: పొగాకు బ్యారన్ దగ్ధమైన సంఘటన టంగుటూరు మండలం ఎం.నిడమానూరు గ్రామంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధిత రైతు బంధువులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కాకుమాని కోటమ్మకు చెందిన బ్యారన్‌లో పొగాకు క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కర్ర జారి గొట్టాలపై పడింది. దీంతో పొగాకుకు మంటలు వ్యాపించాయి. సంఘటనా స్థలానికి స్థానికులు చేరుకొని తొలుత టంగుటూరు, అనంతరం కొండపి అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయగా. .వాహనం అందుబాటులో లేదని చెప్పారు. చివరికి ఒంగోలు సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే బ్యారన్‌లో ఉన్న సుమారు 10 క్వింటాళ్ల నాణ్యమైన పొగాకు, టైర్లు, కర్రలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.7 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు సిబ్బంది తెలిపారు.

పూర్తిగా కాలిపోయిన పొగాకు

కొండపిలో డయాలసిస్ సెంటర్

కొండపి గ్రామీణం: కొండపిలో ప్రభుత్వం త్వరలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు వసంత రాయుడు అన్నారు. గురువారం కొండపి అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అయిదు చోట్ల కొత్తగా డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల ప్రకటించారన్నారు. అందులో కొండపి కూడా ఉందన్నారు. ఈ విషయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి చొరవ ఉందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు మంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు.

ఏఎంసీ చెక్‌పోస్టుల తనిఖీ

అద్దంకి, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నిర్దేశించిన రుసుము వసూలు లక్ష్యాలను సాధించాలని మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకురాలు ఎం.వరలక్ష్మి అన్నారు. గురువారం సాయంత్రం భవానీకూడలి వద్ద ఏఎంసీ చెక్‌పోస్టును విజిలెన్స్ బృందం తనిఖీ చేశారు. ఎం.వరలక్ష్మి మాట్లాడుతూ.. జిల్లాలోని అద్దంకి, ఒంగోలు, మద్దిపాడు, కొండపి, దర్శి, కందుకూరు, సంతమాగులూరు వ్యవసాయమార్కెట్ కమిటీలన్నింటికీ కలిపి ఈ ఏడాది రుసుము వసూలు రూ. 29 కోట్లు నిర్దేశించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ. 17 కోట్లు వసూలు చేసినట్లు చెప్పారు. అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ. 4.33 కోట్లు లక్ష్యాలను నిర్దేశించగా ఇప్పటి వరకు రూ. 3.37 కోట్లు వసూలు చేసినట్లు ప్రత్యేకశ్రేణి కార్యదర్శి సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. మార్కెటింగ్ శాఖ లోని అధికారులే విజిలెన్స్ బృందంగా ఏర్పడి మూడు వారాల నుంచి జిల్లా వ్యాప్తంగా పర్యటనలు చేస్తున్నామన్నారు.

భూ ఆక్రమణపై ఫిర్యాదు

కందుకూరు: తమ పొలాన్ని గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించారంటూ గుడ్లూరు మండలం ఆర్కేఅగ్రహారానికి చెందిన కె.గోవిందమ్మ గుడ్లూరు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంకట్రావు కథనం మేరకు.. గోవిందమ్మకు అగ్రహారంలో 3.2 ఎకరాల డీకే పట్టా భూమి ఉంది. ఇందులో రెండు ఎకరాలను గ్రామానికి చెందిన కొండయ్య, రమణయ్య, విజయమ్మ, లక్ష్మీనారాయణలు ఆక్రమించగా, మిగిలిన భూమిని ఫిర్యాది బంధువులు ఆక్రమించారన్నారు. ఈ విషయమై ప్రశ్నించగా.. దూషించారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు.

తెలుగు భాషాభివృద్ధికి

గిడుగు విశేష కృషి

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు భాష వికాసానికి గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశారని నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలోని నరసం కార్యాలయంలో గిడుగు వర్ధంతి సభను నిర్వహించారు. కళామిత్ర మండలి, నరసం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సభకు అధ్యక్షత వహించిన నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ వ్యవహారిక భాషలో పాఠ్య పుస్తకాల ప్రచురణతో ప్రతి ఒక్కరికి విద్య సులభతరమైందన్నారు. కళామిత్రమండలి అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ లిపిలేని సవర భాషకు కూడా రామమూర్తి లిపిని కనుగొన్నారని తెలిపారు. అనంతరం తెలుగు పండితులు గాదంశెట్టి శ్రీనివాసులు, సావిత్రి దంపతులకు గిడుగు రామమూర్తి పంతులు పేరిట తెలుగు భాష ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, కుర్రా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఆహ్వానం

టంగుటూరు, న్యూస్‌టుడే: ఒంగోలులోని జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర వేడుకలకు రావాలంటూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని అధికారులు ఆహ్వానించారు. ఆ మేరకు తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి గురువారం ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డీఆర్వో ఓబులేసు వెళ్లి ఆహ్వానించారు. వారి వెంట టంగుటూరు, కొండపి, జరుగుమల్లి తహసీల్దార్లు ఆంజనేయులు, శ్రీనివాసరావు, మురళి తదితరులు ఉన్నారు.

మహిళలు, బాలికల భద్రతపై అవగాహన

పొన్నలూరు, న్యూస్‌టుడే: మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలపై మండలంలోని రాజోలుపాడు గ్రామంలో ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. చిన్నారులపై అఘాయిత్యాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

మహిళల భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై సత్యనారాయణ

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

లింగసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని అంగిరేకులపాడుకు చెందిన తెదేపా కార్యకర్త డి. వెంకటకృష్ణయ్య అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని మాజీ సర్పంచి ముప్పరాజు వెంకటేశ్వర్లు పరామర్శించి రూ. 5వేలు సాయం అందజేశారు.

(c) eenadu

అద్దంకి

•అద్దంకి • దర్శి

ఏఎంసీ చెక్‌పోస్టుల తనిఖీ

అద్దంకి, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నిర్దేశించిన రుసుము వసూలు లక్ష్యాలను సాధించాలని మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకురాలు ఎం.వరలక్ష్మి అన్నారు. గురువారం సాయంత్రం భవానీకూడలి వద్ద ఏఎంసీ చెక్‌పోస్టును విజిలెన్స్ బృందం తనిఖీ చేశారు. ఎం.వరలక్ష్మి మాట్లాడుతూ.. జిల్లాలోని అద్దంకి, ఒంగోలు, మద్దిపాడు, కొండపి, దర్శి, కందుకూరు, సంతమాగులూరు వ్యవసాయమార్కెట్ కమిటీలన్నింటికీ కలిపి ఈ ఏడాది రుసుము వసూలు రూ.29 కోట్లు నిర్దేశించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.17 కోట్లు వసూలు చేసినట్లు చెప్పారు. అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ.4.33 కోట్లు లక్ష్యాలను నిర్దేశించగా ఇప్పటి వరకు రూ.3.37 కోట్లు వసూలు చేసినట్లు ప్రత్యేకశ్రేణి కార్యదర్శి సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. మార్కెటింగ్ శాఖ లోని అధికారులే విజిలెన్స్ బృందంగా ఏర్పడి మూడు వారాల నుంచి జిల్లా వ్యాప్తంగా పర్యటనలు చేస్తున్నామన్నారు.

సీఎం సహాయ నిధి మంజూరు

జె.పంగులూరు: మండలంలోని కొండమూరుకు చెందిన కొణతం అంజిరెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ తెదేపా నాయకుడు కాటా అంజయ్య విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.7 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి ఆదేశాలతో గురువారం బాధితుని ఇంటికెళ్లి ఎల్‌వోసీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధితుని కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్కెన అంజనేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704, దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

అడవిపాలెం(సంతమాగులూరు), న్యూస్‌టుడే:

?: వెల్లలచెరువు నుంచి అడవిపాలెం వెళ్లే ర.భ. శాఖ తారు రహదారి గుంతల మయంగా ఉంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. – గ్రామస్థులు

✓: రోడ్డు మరమ్మతులకు రూ.15 లక్షల నిధుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు విడుదల కాగానే పనులు చేపడతాం.
–ర.భ.శా ఏఈ బాబ్జి, సంతమాగులూరు

కురిచేడు, న్యూస్‌టుడే:

?: కురిచేడు మండలంలోని గంగదొనకొండ గ్రామంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. – శివ, స్థానికుడు

✓: గ్రామంలో వీధి దీపాలు ఎక్కడెక్కడ లేవో పరిశీలించి, రెండు రోజుల్లో ఏర్పాటు చేయిస్తా.
– కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించాలి

మాట్లాడుతున్న వైద్యురాలు మౌనిక

తాళ్లూరు, న్యూస్‌టుడే: మహిళలు, పిల్లలకు సకాలంలో సక్రమంగా టీకాలు వేయాలని తూర్పు గంగవరం పీహెచ్‌సీ వైద్యురాలు కె.మౌనిక స్పష్టం చేశారు. అక్కడి పీహెచ్‌సీ ఆవరణలో గురువారం వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏయే సమయాల్లో ఏవేం టీకాలు వేయాలన్న విషయమై వివరించి తెలియజేశారు. వాటిని ఉపయోగించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వైద్యుడు సీహెచ్.శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి.. నీటి శుద్ధి ప్లాంటుకు ఏమిటి అడ్డంకి?

న్యూస్‌టుడే, అద్దంకి

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అద్దంకి పురపాలక సంఘంలో నిర్మించ తలపెట్టిన మురుగునీటి శుద్ధి కేంద్రం మందకొడిగా సాగుతోంది. మూడు సంవత్సరాల క్రితం పురపాలక సంఘానికి రెండు కేంద్రాలు మంజూరయ్యాయి. రోజుకు 50 లక్షల లీటర్ల నీటిని శుద్ధిచేసి పంట పొలాలకు సాగునీరుగా ఉపయోగించుకునేలా చేయడం దీని లక్ష్యం. ఇందులో భాగంగా పట్టణంలోని గుంజివారిపాలెం వద్ద సుమారు రూ.15 కోట్లు, ముజావారిపాలెం వద్ద రూ.5 కోట్లతో కేంద్రాలు నిర్మించేందుకు ప్రతిపాదించారు. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి 1.88 ఎకరాల భూమిని సేకరించి, అందులో బావులు నిర్మించాల్సి ఉంది. ఆర్భాటంగా ఎస్టీపీ ప్లాంట్లను మంజూరు చేసినా వైకాపా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోడంతో తీవ్ర జాప్యం నెలకొంది. కూటమి ప్రభుత్వమైనా దీనిపై దృష్టి సారిస్తే పట్టణంలో మురుగు సమస్య తొలగనుంది.

గుంజివారిపాలెం వద్ద పారుతున్న మురుగునీరు

భూ సేకరణకు నిధులు లేక..

అద్దంకి పురపాలక సంఘంలో సుమారు 55 వేల మంది జనాభా ఉన్నారు. 2021 జనాభా లెక్కల ప్రకారం 70 లక్షల లీటర్ల మంచి నీటిని పట్టణ ప్రజలకు సరఫరా చేస్తున్నారు. మురుగు కాలువల్లో మాత్రం 50 లక్షల లీటర్లు ప్రవహిస్తూ గుండ్లకమ్మనదిలో కలుస్తుంది. ఇలా కలిసే నీటిని శుద్ధి చేసి వినియోగంలోకి తేవాలనేదే స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సంకల్పం. గుంజివారిపాలెం వద్ద 70 లక్షలు, ముజావారిపాలెం వద్ద 24 లక్షల లీటర్ల నీటిని శుద్ధి చేసేలా ప్లాంట్లను నిర్మించనున్నారు. దీని కోసం రెండు చోట్ల కలిపి 1.88 ఎకరాల భూమిని రైతుల నుంచి కొనుగోలు చేయాల్సి ఉంది. వైకాపా ప్రభుత్వంలో మంజూరైనా నిధుల లేమి కారణంగా అడుగులు ముందుకు పడలేదు. ఈ విషయమై పురపాలక కమిషనర్ డి.రవీంద్రను వివరణ కోరగా.. ఇటీవల స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు స్థల పరిశీలన చేశారని, టెండరు ప్రక్రియకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

వయోజనులంతా ఓటుహక్కు పొందండి

అద్దంకి, న్యూస్‌టుడే: ఓటరు దినోత్సవం ప్రాధాన్యతను వయోజనులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ జి.శ్రీచరణ్ సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి వయోజనుడు ఓటరుగా నమోదు కావాలని, ప్రతి ఓటరు ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపతహసీల్దార్ లక్ష్మీనారాయణ, ప్రధానాచార్యురాలు యు.కోటేశ్వరమ్మ, అధ్యాపకులు కె.రాజేశ్వరమ్మ, బుజ్జిబాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు ఈ నెల 25న ఇదే కళాశాల వద్ద బహుమతులు అందించనున్నట్లు తహసీల్దార్ వెల్లడించారు.

పాఠశాలల తనిఖీ

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని వెలుగువారిపాలెం (ఏపీ), రెడ్డిసాగర్‌లోని ప్రాథమిక పాఠశాలల్లో గురువారం ఎంఈవో జి.సుబ్బయ్య తనిఖీలు చేశారు. ఆయా పాఠశాలల్లో వివిధ రకాల దస్త్రాలతోపాటు పిల్లల హాజరు పట్టీలను పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును గమనించారు. చిన్నారులందరికీ పూర్తిస్థాయిలో రుచిగా, శుచికరమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలన్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, వజ్జా అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన విద్యుత్తు బిల్లుల భారం

అద్దంకి, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖాపరంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా, ప్రజలపై భారం పడకుండా ఉండేందుకు రాష్ట్రప్రభుత్వం, ఏపీసీపీడీసీఎల్ సంస్థలు పని చేస్తున్నాయని ఈఈ నల్లూరి మస్తాన్‌రావు తెలిపారు. విద్యుత్తు ఛార్జీల టారిఫ్‌పై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20, 22, 23, 27 తేదీల్లో ఛార్జీల టారిఫ్‌పై ప్రజల నుంచి అభిప్రాయసేకరణ జరుగుతుందన్నారు. గతంలో యూనిట్ విద్యుత్తుకు రూ.0.40 పైసల ట్రూఅప్ ఛార్జీలను వసూలు చేయగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ట్రూడౌన్ ఛార్జీల పేరిట రూ.0.13 పైసలు తగ్గించిందన్నారు.

పంట నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఏడీఏ బాలాజీనాయక్, ఏవో తిరుమలరావు

నేడు రెవిన్యూ డివిజన్ తొలి సమావేశం

అద్దంకి: అద్దంకిలో శుక్రవారం రెవిన్యూ డివిజన్ తొలి సమావేశం వాసవి కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపం వద్ద జరుగుతుందని తహసీల్దార్ శ్రీచరణ్ తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ సమావేశం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రకాల అధికారాలను వివిధ స్థాయిల్లోని అధికారులకు బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చారు. తదనుగుణంగా అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లోని పది మండలాల్లో పనిచేస్తున్న తహసీల్దార్‌లు, ఉపతహసీల్దార్‌లు వీఆర్‌వోలు, ఇతర రెవిన్యూ సిబ్బంది ఈ సమావేశానికి హాజరవుతారని చెప్పారు. అద్దంకి ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న అధ్యక్షతన సమావేశం జరుగుతుందని వెల్లడించారు.

స్పెల్‌బీ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రశంసాపత్రం అందుకుంటున్న గౌస్

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని వి.కొప్పెరపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పలు పోటీల్లో ప్రతిభను కనబరుస్తున్నారు. ఇటీవల జరిగిన స్పెల్‌బీ పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన షేక్.గౌస్ జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెమొంటోను అందుకున్నారు. ఉపాధ్యాయులు గౌస్‌ను అభినందించారు.

◗ **అద్దంకి, న్యూస్‌టుడే:** బాపట్లలో బుధవారం నిర్వహించిన జిల్లాస్థాయి స్పెల్‌బీ పోటీల్లో అద్దంకి విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వారికి గురువారం బహుమతులు అందజేశారు. మండలంలోని చక్రాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న సింగరకొండ అఖిల్ ద్వితీయ స్థానం, అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని పురాలశెట్టి సాద్విక ద్వితీయస్థానంలో నిలిచారు. వీరిని డిప్యూటీ డీఈవో గంగాధరరావు, హెచ్‌ఎంలు కేవీ శ్రీనివాసరావు, కే.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావులు ఉపాధ్యాయులు అభినందించారు.

జీవనోపాధిపై అవగాహన కల్పించాలి

యాప్ డౌన్‌లోడ్ చేసిన చరవాణులను చూపుతున్న మహిళలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు కొత్తగా నియమితులైన ఈ నారీమణులు, సీఆర్పీలు బాధ్యతగా పని చేయాలని, ముందుగా నిర్వహించాల్సిన బాధ్యతలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని వెలుగు ఏపీఎం దేవరాజ్ స్పష్టం చేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం వారికి నిర్వహించిన ఒకరోజు శిక్షణా కార్యక్రమాల్లో మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలతో పొదుపు చేయించడమే కాకుండా సమాజపరంగా ఉపయోగపడే పలు రకాల అంశాలపై తెలియజేసి చైతన్యపర్చాలన్నారు. మహిళలకు జీవనోపాధిని పెంపొందించడం, యాప్‌లపై అవగాహన కల్పించాలని సూచించారు. రుణాలు కూడా సకాలంలో మంజూరు చేయించాల్సి ఉందన్నారు. ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఎం.సుజాత, సీసీ మోహన్‌రావు, కోటేశ్వరరావు, సీవో కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ఈ-పంట నమోదు తప్పని సరిగా రైతులు చేయించుకోవాలని దర్శి ఏడీఏ బాలాజీనాయక్ సూచించారు. మండలంలోని పసుపుగల్లు, ముండ్లమూరు గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ 2025-26లో సాగు చేసిన రైతులందరు గ్రామ వ్యవసాయసహాయకులు, ఉద్యాన శాఖ సహాయకుల ద్వారా నమోదు చేయించకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులవుతారని సూచించారు. కార్యక్రమంలో ఏవో తిరుమలరావు, వీఏఏ వీరాంజనేయులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సోలార్ ప్లాంటులో తీగల చోరీ

ముండ్లమూరు, న్యూస్‌టుడే: మండలంలోని మారెళ్ల సమీపంలో ఉన్న సోలార్ ప్లాంట్‌లో బుధవారం రాత్రి చోరీ జరిగింది. గురువారం ఉదయం సిబ్బంది చూడగా తీగలు చోరీకి గురైనట్లు పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 6 వేల మీటర్ల తీగ చోరీకి గురైనట్లు వెల్లడిస్తున్నారు. సంఘటన ప్రాంతాన్ని ఎస్సై కమలాకర్ సందర్శించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కేజీబీవీలో దుప్పట్ల పంపిణీ

విద్యార్థినికి దుప్పటి అందజేస్తున్న న్యాయవాది నాగేశ్వరరావు

ఏల్చూరు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: ఏల్చూరు కేజీబీవీ విద్యార్థినులకు గురిజేపల్లికి చెందిన న్యాయవాది గిరిరాజు నాగేశ్వరరావు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యాలయంలో ఉన్న 250 మంది బాలికలు ప్రస్తుత శీతాకాలంలో ఇబ్బంది పడకుండా వీటిని అందజేశారు. క్రమశిక్షణ, పట్టుదల, సామాజిక అవగాహనతో బాలికలు అన్నిరంగాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. గతంలో కేజీబీవీ ప్రవేశ మార్గానికి ఇనుప గేటు అందించడం, విద్యాపరంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు దాత అందిస్తున్న ప్రోత్సాహన్ని సద్వినియోగం చేసుకోవాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు వేమవరపు కోటేశ్వరరావు, డి.దినేష్‌కుమార్, విద్యా ప్రోత్సాహకులు జోసఫ్‌రెడ్డి, కొలిశెట్టి శ్రీనివాసరావు, ప్రత్యేకాధికారిణి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

మంచినీరివ్వని ఆర్వోప్లాంటు!

నాడు-నేడులో భాగంగా పాఠశాల విద్యార్థులకు మంచి నీటి సదుపాయం కల్పించేందుకు ఏర్పాటుచేసిన శుద్ధజల కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. పట్టుమని పదిరోజులు కూడా పని చేయకుండానే మూలకు చేరాయి. రూ.లక్షల నిధులు వెచ్చించి గత పాలకులు నాడు-నేడు పథకంలో పాఠశాలకు మౌలిక సదుపాయాల కల్పించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా విద్యార్థులు నేరుగా కుళాయి ద్వారా మంచినీటి సరఫరా జరిగేవిధంగా పరికరాలను బిగించారు. ఈ చిత్రంలోని గొరకాయపాలెం ఉన్నత పాఠశాలలో సుమారు రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు. ప్రస్తుతం ఇది పనిచేయడం లేదు. ఈ విషయమై అద్దంకి ఎంఈవో-2 కేవీ.శ్రీనివాసరావును వివరణ కోరగా.. మరమ్మతులకు గురైన మంచినీటి ప్లాంట్లపై జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు.

-న్యూస్‌టుడే, అద్దంకి

బాబాకు ఘనంగా పూజలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని నాగంబొట్లపాలెం, కొత్తపాలెంలలో కొలువుదీరిన షిర్డీ సాయిబాబా ఆలయాల్లో గురువారం బాబాకు విశేషంగా పూజలు నిర్వహించారు. గురువార ప్రాధాన్యత పురస్కరించుకొని ప్రత్యేక పూజలతోపాటు అభిషేకాలు, హారతులిచ్చారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి బాబాకు కీర్తనలు ఆలపిస్తూ భజనలు చేశారు. భక్తులందరికీ తీర్థ, ప్రసాదాలతోపాటు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.

ఎన్‌బీపాలెంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

ఉపాధిహామీ పథకం పునరుద్ధరణకు డిమాండు

అభ్యుదయనగర్(అద్దంకి), న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలని సీపీఎం అద్దంకి కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు డిమాండు చేశారు. స్థానిక అభ్యుదయనగర్‌లోని సుందరయ్యభవన్ వద్ద గురువారం ప్రచార గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని చెరువుకొమ్ముపాలెం వద్ద కూలీలతో మాట్లాడారు. వామపక్షాల డిమాండ్ ఫలితంగా 2005లో యూపీఏ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కాగా ఇటీవల మోదీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేస్తూ నూతన చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. దీనివల్ల 71 లక్షల మంది కూలీలకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పొనకా రామాంజనేయులు, ఎస్‌కే.కరీం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

◗ **జె.పంగులూరు:** ఉపాధిహామీ పథకంలో మార్పులు చేర్పులు పేదల పాలిట శాపంగా మారనున్నాయని తక్షణం పాత విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎం నాయకుడు పుసపాటి సుబ్బరాజు తెలిపారు. మండలంలోని బైటమంజులూరులో గురువారం ఉపాధి హామీ పథకంలో మార్పులకు వ్యతిరేకంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలరాజు, సరికొండ సుబ్బరాజు, లక్ష్మి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మంచినీరు

ముండ్లమూరు: ఆన్‌లైన్ క్లోరినేషన్ సిస్టమ్ ద్వారా ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన నీరు అందించనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమాన్ తెలిపారు. మండలంలోని బృందావనం తండాలో వాటర్ ట్యాంక్ వద్ద పంచాయతీ ద్వారా క్లోరినేషన్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. గురువారం వాటిని పరిశీలించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వినోద్‌బాబు హెచ్చరించారు. మండల పరిధిలోని గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న ప్రాంతాలను గురువారం గుర్తించి అక్కడ ఉన్న మద్యం సీసాలను మందుబాబులతోనే సేకరించి వాటికి నిప్పు పెట్టించారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ◗ **దర్శి:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై మురళి సూచించారు. గురువారం దర్శి మున్సిపాలిటీ పరిధిలో బహిరంగంగా మద్యం తాగే ప్రదేశాలను గుర్తించి, స్థానికులు, సిబ్బందితో ఆ ప్రదేశాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా స్థానికులకు బహిరంగ మద్యం తాగితే చట్ట ప్రకారం తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. మద్యం తాగే వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో లారీ దగ్ధం

మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

దర్శి, న్యూస్‌టుడే: మండలంలోని తూర్పుచౌటపాలెంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో లారీ పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల మేరకు.. వరి కోత యంత్రాన్ని తెచ్చి, పొలంలో వదిలిన అనంతరం సమీపంలో లారీ నిలిపి ఉంచారు. చోదకుడు గ్రామంలోకి వెళ్లాడు. కొంత సమయానికి పెద్దగా మంటల రావడంతో స్థానికంగా పొలంలో ఉన్నవారు, గ్రామస్థులు లారీ వద్దకు వచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే లారీ పూర్తిగా కాలిపోయింది. లారీ నిలిపిన చోట మొక్కజొన్న చెత్త కుప్ప ఉండటంతో ఏదో కారణంతో అది అంటుకుని మంటలు వ్యాపించాయా? లేదా ఇతర కారణంతో ప్రమాదం జరిగిందో తెలియాల్సి ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవటంతో కారణాలు తెలియలేదు.

బాల్య వివాహాలు నేరం

కొరిశపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని కొరిశపాడు సెక్టార్ ఐసీడీఎస్ సీడీపీవో ఎం.ఎలిజిబెత్‌రాణి తెలిపారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కొరిశపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె గురువారం పాల్గొన్నారు. కార్యక్రమానికి డీబీఆర్‌సీ జిల్లా సమన్వయకర్త దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ. .బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. బాల్య వివాహానికి పాల్పడిన తల్లిదండ్రులు, మధ్యవర్తులు, పూజారులపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను తెలియజేసే గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, పద్మజ, ఇందిర, సునీత, లక్ష్మణ్, వర్మ పాల్గొన్నారు.

దుకాణాలపై కేసుల నమోదు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకిలో తూనికలు, కొలతల శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. తూకాల్లో తేడాలు, అమ్మకం ధరల్లో వ్యత్యాసాలున్న దుకాణాలను తనిఖీ చేసి కేసులు నమోదు చేశారు. నిర్దేశించిన ధర కంటే అదనపు వసూలు చేస్తున్న దుకాణ యజమానులపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుము విధించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, భవానీకూడలి, పాతబస్టాండ్, గాంధీబొమ్మకూడలి వద్ద పలు దుకాణాలను తనిఖీ చేశారు. కాటాలకు ముద్రలు లేనివి మూడు, అధిక ధరకు విక్రయిస్తున్న, ఎమ్మార్పీ ధర వివరాలు లేని దుకాణాలు ఒక్కొక్కటి చొప్పున మొత్తం అయిదు దుకాణాలపై కేసులు నమోదు చేశారు. వారికి రూ.20 వేలు అపరాధ రుసుము విధించి వసూలు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.

మాదకద్రవ్యాలకు బానిసైతే జీవితం అస్తవ్యస్తం

బల్లికురవ, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో మాదకద్రవ్యాలకు బానిసలైతే జీవితాలు చిన్నాభిన్నమవుతాయని అద్దంకి ప్రజా వైద్యశాల వైద్యుడు హనుమంతరావు వివరించారు. మండలంలోని వీ.కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మాదకద్రవ్యల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన అవశ్యకత అందరిపైనా ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ప్రసంగించారు.

బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ ఫిర్యాదు

అద్దంకి, న్యూస్‌టుడే: విడాకులకు దరఖాస్తు చేసుకున్న కేసు రాజీ చేసుకోవాలంటూ బెదిరించిన విషయమై అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. ఏఎస్సై జేవీవీ.నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువ దంపతులు వివాహానంతరం కెనడాలో నివాసముంటున్నారు. మనస్పర్థల కారణంగా వారిద్దరూ ఆ దేశంలోనే విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. కేసు రాజీ చేసుకోవాలంటూ యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బెదిరిస్తున్నారంటూ యువకుడి తండ్రి వెంకట్రామయ్య అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

లావాదేవీలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న ఏపీఎం రాజారావు

బల్లికురవ, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల లావాదేవీలపై సంఘంలోని మహిళలందరికీ అవగాహన అవసరమని ఏపీఎం రాజారావు పేర్కొన్నారు. మండలం మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం ఈ-నారీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకుంటూ పొదుపు సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని, పొదుపు సంఘాల్లో జరిగే ప్రతి లావాదేవీలు గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పొదుపు సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు

తాళ్లూరు: గొర్రెలకు నట్టల నివారణ మందు తాగిస్తున్న సొసైటీ అధ్యక్షుడు రమణారెడ్డి

తాళ్లూరు, న్యూస్‌టుడే: దారంవారిపాలెంలో గురువారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో తాళ్లూరు పశు వైద్యాధికారి డాక్టరు వి.ప్రతాపరెడ్డి పలువురు సిబ్బందితో కలిసి 772 గేదెలు, దూడలు, గొర్రెలు, మేకలకు వివిధ రకాల వైద్య చికిత్సలు చేశారు. ముందుగా శిబిరాన్ని సొసైటీ అధ్యక్షుడు జి.రమణారెడ్డి ప్రారంభించి దూడలు, గొర్రెలకు నట్టల నివారణా మందులు తాగించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏహెచ్‌ఏ బ్రహ్మయ్య, గోపాలమిత్రలు ఆదినారాయణరెడ్డి, రోశిరెడ్డి పాల్గొన్నారు. ◗ **జె.పంగులూరు:** పశు వైద్య శిబిరాలను పోషకులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు మురళీకృష్ణ, అనూష సూచించారు. మండలంలోని కోటపాడు, తూర్పు తక్కెళ్లపాడు గ్రామాల్లో గురువారం శిబిరాలు నిర్వహించారు. గొర్రెలు, మేకలు మొత్తం 300 జీవాలకు నట్టల నివారణ మందు అందించారు. 107 కోళ్లకు టీకాలు, 20 పశువులకు గర్భ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించినట్లు వైద్యులు తెలిపారు.

సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలి

కొమ్మాలపాడు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: మండలంలో వినియోగంలో లేని సంపద కేంద్రాలను ఉపయోగించుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు ఎంపీడీవో జ్యోతిర్మయి తెలిపారు. కొమ్మాలపాడులోని సంపద కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. తక్షణం ఈ కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. మండలంలో నిర్మాణం పూర్తయి వినియోగంలోకి రాని కేంద్రాలన్నింటినీ సత్వరం వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ అద్దంకి బ్రాంచ్, ప్రకాశం జిల్లా Ph: 08593-224445

బంగారు నగల వేలము ప్రకటన

ఈ దిగువ తెలియపరచినవారు తమ బంగారు ఆభరణములు హామీపై తాకట్టుపెట్టి మా బ్యాంకు నుండి ఋణములు పొంది సకాలంలో చెల్లించనందున వారి యొక్క ఆభరణములను ది. 07/02/2026 శనివారం మధ్యాహ్నం 3గంలకు బంగారు నగలను వేలము నిర్వహించబడును. వేలంలో పాల్గొనదలచినవారు దరావత్తు రూ.10,000/- ము॥2గం॥లోపు చెల్లించి వేలములో పాల్గొనవలెను. వేలమును ఏ విధమైన ముందస్తు ప్రకటన చేయకుండా వేలము పాక్షికంగా వాయిదా వేయుట, రద్దు చేయుట బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.

వ.నెం.	అకౌంట్ నెం	ఖాతాదారుని పేరు, చిరునామా	బంగారం గ్రాములలో
1.	7469420772	గుడిపూడి ప్రసాద్ బాబు S/o వీరరాఘవులు, కొంగపాడు, అద్దంకి (మం)	54 గ్రాములు

పైన తెలిపిన ఋణగ్రహీతకు ఎన్నిసార్లు గతంలో నోటీసు పంపినను, అవి ఏకారణము చేతనైనను తిరిగి వచ్చినను, దీనినే ఆఖరి నోటీసుగా పరిగణించబడును. ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. వేలంలో పాల్గొను వారు వేలం తేది.సా॥4గం॥లోగా దరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలు స్వంత బాధ్యత వహించి పొందవలెను. ఇతర పూర్తి నియమనిబంధనలు కొరకు మా బ్రాంచి నందు సంప్రదించగలరు.

తేది: 22-01-2026, అద్దంకి సం/- బ్రాంచి మేనేజర్

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: మద్దిపాడు మండలం రాచవారిపాలెం పంచాయతీలో పలుచోట్ల విద్యుద్దీపాలు రాత్రి సమయంలో వెలగడం లేదు. చీకటి పడితే బయటకు రావాలంటే ఇబ్బందిగా ఉంది.
–జి.లక్ష్మీనారాయణ, గ్రామస్థుడు

✓: సిబ్బందిని పంపించి తక్షణమే వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం.
–చెన్నారెడ్డి, ఏఈ

?: మద్దిపాడు పంచాయతీలోని పడమర కాలనీలో మురుగు కాలువపై బండలు తొలగించారు. ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం.
– పి.సుబ్బారావు, స్థానికుడు

✓: పరిశీలించి కాలువపై బండలు వేయించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.
–నూరుల్లా, పంచాయతీ కార్యదర్శి

?: నగరంలోని ఘడియారం వారి వీధిలో విద్యుద్దీపం వెలగడం లేదు. రాత్రి సమయంలో చీకటిగా ఉంటుంది. దీపం వెలిగేలా చేయాలి.
–శ్రీనివాస్, స్థానికుడు

✓: పరిశీలించి వీధి దీపం వెలిగేలా మరమ్మతులు చేయిస్తాం.
–వెంకటేశ్వర్లు, వీధి దీపాల పర్యవేక్షకుడు

–న్యూస్‌టుడే, అంజయ్యరోడ్డు, మద్దిపాడు

పంట నమోదును పరిశీలిస్తున్న డీఏవో శ్రీనివాసరావు

20 లోపు పంట నమోదు పూర్తి

చీమకుర్తి, న్యూస్‌టుడే: పంట నమోదు ప్రక్రియను ఫిబ్రవరి 20 లోపు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు సూచించారు. చీమకుర్తి మండలం మంచికలపాడులో గురువారం క్షేత్ర స్థాయిలో పంట నమోదును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ. . పంట నమోదు ప్రక్రియ మూడు దశల్లో పూర్తవుతుందన్నారు. ఇందు కోసం ఎస్ఎంఎస్ విధానాన్ని అమల్లోకి తెచ్చినట్లు చెప్పారు. వ్యవసాయ సహాయకులు పంటను ముందుగానే యాప్‌లో షెడ్యూల్ చేసి ఫలానా రోజున మీ పంట నమోదుకు వస్తున్నట్లు రైతులకు సంక్షిప్త సమాచారం పంపనున్నట్లు తెలిపారు. ఆ మేరకు రైతు సమక్షంలోనే పంట నమోదు ప్రక్రియను పూర్తిచేస్తారన్నారు. మండల వ్యవసాయాధికారి డి.భాస్కర్, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

నాగులుప్పలపాడు: పొగాకు బ్యారన్‌లో క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి బ్యారన్ దగ్ధమైన సంఘటన నిడమానూరులో గురువారం చోటుచేసుకొంది. బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన డాకా శైలజ లక్ష్మీకు చెందిన పొగాకు బ్యారన్‌లో ప్రమాదవశాత్తు కర్రలు గొట్టాలపై జారి పడి ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. అది గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో బ్యారన్ గోడ కూలిపోయింది. అప్పటికే అందులోని పొగాకు మొత్తం కాలిపోయింది.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో తెదేపా నాయకులు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఒంగోలులోని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి 46 మంది బాధితులకు రూ.24,22,913 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మన్నం ప్రసాద్, మండవ జయంత్‌బాబు, గొల్లపూడి సుబ్బారావు, పోతినేని శ్రీనివాసరావు, మద్దినేని హరిబాబు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ అంచనా రూ.200 కోట్లు

● నేడు నగరపాలక సంస్థ బడ్జెట్ సమావేశం

నగరపాలక సంస్థ కార్యాలయం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఒంగోలు నగరపాలక సంస్థ 2026-27 బడ్జెట్టుకు రూపకల్పన చేశారు. మొత్తం రూ.14.21 కోట్ల మిగులు నిధులతో కౌన్సిల్ ఆమోదం కోసం ప్రవేశ పెట్టనున్నారు. శుక్రవారం మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన ఉదయం 11 గంటలకు పాలకవర్గ సమావేశం జరగనుంది. కార్పొరేషన్‌కు వచ్చే ఆదాయ వనరులు, అభివృద్ధి నిర్వహణకు అయ్యే ఖర్చును బడ్జెట్‌లో పొందుపరిచారు. దీనికి అనుగుణంగా రానున్న ఆర్థిక సంవత్సరంలో నిధులు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సంస్థ నూతన ఆర్థిక సంవత్సరంలో ఆదాయం పరంగా గణనీయమైన పురోగతి సాధిస్తుందని అధికారులు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులకు బిల్లులు సక్రమంగా చెల్లించ పోవడంతో కూటమి ప్రభుత్వం వచ్చే నాటికి గుత్తేదార్లకు సుమారు రూ.40 కోట్లు బకాయిలున్నాయి. వాటిలో కొంతమేరకు చెల్లించి కొత్త పనులు చేపట్టారు. ప్రస్తుతం గుత్తేదారులకు రూ.60 కోట్లు పైగా చెల్లించాల్సి ఉంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి ఆదాయ వనరులు పెంపుపై దృష్టి పెట్టారు. నూతన బడ్జెట్‌లో దానికోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. కూడలి ప్రాంతాల్లో ఉన్న నాలుగు మున్సిపల్ స్థలాల్లో దుకాణ సముదాయాలు నిర్మించాలని నిర్ణయించారు.

కాలువలు, రోడ్డుకు ప్రాధాన్యం..

నూతన బడ్జెట్ ఏప్రిల్ ఒకటి నుంచి వచ్చే ఏడాది మార్చి ఆఖరి వరకు అమలులో ఉంటుంది. అందుబాటులోకి వచ్చే నిధులతో కాలువలు, రోడ్లు, పైపులైన్ల నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఓపెనింగ్ బ్యాలెన్స్ రూ.46.44 కోట్లు ఉండగా.. పన్నులు, స్టాంపు డ్యూటీ, బిల్డింగ్ ప్లాన్లు, అద్దెల రూపంలో రూ.200 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. ఇవి కాక గ్రాంట్లు రూపంలో కొన్ని నిధులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఐడీఎస్ఎంటీ ప్లాట్లు వేలం వేయడం ద్వారా రూ.15 కోట్లు, కేంద్ర ప్రభుత్వ నక్ష సర్వే పథకం ద్వారా తొలిదశలో రూ.15 కోట్లు, లేఅవుట్ రెగ్యులరైజేషన్, భవన నిర్మాణ క్రమబద్ధీకరణ ద్వారా రూ.20 కోట్లు, ఒడా నుంచి రూ.6.50 కోట్లు రానున్నాయి.

చెక్‌పోస్టుల తనిఖీ

అద్దంకి: వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నిర్దేశించిన రుసుము వసూలు లక్ష్యాలను సాధించాలని మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకురాలు ఎం.వరలక్ష్మి అన్నారు. గురువారం సాయంత్రం భవానీ కూడలి వద్ద ఏఎంసీ చెక్‌పోస్టును విజిలెన్స్ బృందం తనిఖీ చేశారు. ఎం.వరలక్ష్మి మాట్లాడుతూ.. జిల్లాలోని అద్దంకి, ఒంగోలు, మద్దిపాడు, కొండపి, దర్శి, కందుకూరు, సంతమాగులూరు వ్యవసాయమార్కెట్ కమిటీలన్నింటికీ కలిపి ఈ ఏడాది రుసుము వసూలు రూ.29 కోట్లు నిర్దేశించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.17 కోట్లు వసూలు చేసినట్లు చెప్పారు. మార్కెటింగ్ శాఖ లోని అధికారులే విజిలెన్స్ బృందంగా ఏర్పడి మూడు వారాల నుంచి జిల్లా వ్యాప్తంగా పర్యటనలు చేస్తున్నామన్నారు.

CHANGE OF SURNAME

I, DANDA MURALI KRISHNA (Old Surname) S/o. DANDA VENKATA SUBBAIAH, Resident of H.No. 7-838(A), RTC Colony, Mangamuru Road, Ongole, Prakasam District, Andhra Pradesh-523002, India., have changed my Surname as (New Surname) DANDAY MURALI KRISHNA, S/o. DANDAY VENKATA SUBBAIAH. Hereafter my Surname is known as (New Surname) DANDAY MURALI KRISHNA, S/o. DANDAY VENKATA SUBBAIAH.

అక్కినేనికి నివాళి

అక్కినేని నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అభిమానులు, కళాపరిషత్ సభ్యులు

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతిని అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక కొత్త కూరగాయాల మార్కెట్ వద్దనున్న అక్కినేని విగ్రహానికి పరిషత్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షుడు కల్లగుంట కృష్ణయ్య మాట్లాడుతూ.. ఈ నెల 29న సీవీఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో సినీ సంగీత విభావరి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్‌కి అక్కినేని అవార్డు 2026 ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, ఓరుగంటి ప్రసాద్, శ్రీనివాసరావు, ప్రకాష్, మురళీకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మధుర పద్య కవి మల్లవరపు జాన్

చీమకుర్తి, న్యూస్‌టుడే: మధుర పద్య కవి పెన్నిధిగా మల్లవరపు జాన్ చీమకుర్తి ఖ్యాతిని విస్తరింపజేశారని మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య పేర్కొన్నారు. మధుర కవి మల్లవరపు జాన్ శత జయంతి వేడుకలు గురువారం చీమకుర్తిలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక క్రిస్టియన్‌పాలెం బడికొష్టం వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. డాక్టర్ బి.జవహర్ అధ్యక్షతన జరిగి సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ.. జాన్ మధుర కవిత్వం గురించి వివరించారు. గ్రానైట్ యజమానుల సంఘం కోశాధికారి చలువాది బదరీనారాయణ, వైద్యులు సీహెచ్.మీనా, పి.వినోద్ కుమార్, టి.యానిమేరి, సీహెచ్.కార్తిక్, పి.మనోజ్ కుమార్, ఎన్.రవికుమార్, ఈ.కృష్ణారావు, కౌన్సిలర్లు టి.బాబూరావు, పి.గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

జాన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు

తెలుగు భాషాభివృద్ధికి గిడుగు విశేష కృషి

గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సాహిత్య సంస్థల నిర్వాహకులు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు భాష వికాసానికి గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశారని నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీ లోని నరసం కార్యాలయంలో గిడుగు వర్ధంతి సభను నిర్వహించారు. కళామిత్రమండలి, నరసం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు అధ్యక్షత వహించిన నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ వ్యవహారిక భాషలో పాఠ్య పుస్తకాల ప్రచురణతో ప్రతి ఒక్కరికి విద్య సులభతరమైందన్నారు. కళామిత్రమండలి అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ లిపిలేని సవర భాషకు కూడా రామమూర్తి లిపిని కనుగొన్నారని తెలిపారు. అనంతరం తెలుగు పండితులు గాదంశెట్టి శ్రీనివాసులు, సావిత్రి దంపతులకు గిడుగు రామమూర్తి పంతులు పేరిట తెలుగు భాష ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, కుర్రా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

The Institute of Chartered Accountants of India
(Set up by an Act of Parliament)

PUBLIC NOTICE

The Institute of Chartered Accountants of India (ICAI), a Statutory body set up by an Act of Parliament, is considering to purchase schedule immovable property consisting of **Land admeasuring 760 square yards (or 6840 square feet) situated at Sy.No.56/2 & 56/3, bearing Plot No.B/28, D.No.37-1-432[2], 1st Lane, Ramnagar, Ongole Municipal Corporation, Ongole, Prakasam District, Andhra Pradesh – 523 001** which originally stood in the name of Late Mrs.Pothula Vidyullatha W/o. Late Pothula Venkata Ramana Rao and has devolved upon her legal heirs, namely Mr. Pothula Bharath Babu and Mr. Pothula Sarath Babu, who have succeeded there to by intestate succession, are in peaceful possession and enjoyment thereof, and are proposing to convey the same in favour of ICAI. Any person claiming any right, title or interest of whatsoever nature in respect of the aforesaid property including by way of sale, exchange, gift, will, mortgage, charge, trust, inheritance, possession, lease, lien or having any dispute or any objection of whatsoever nature may submit/ raise their objections to the undersigned together with documents in support of such claim to THE SECRETARY, THE INSTITUTE OF CHARTERED ACCOUNTANTS OF INDIA at ICAI Bhawan, Indraprastha Marg, Post Box No. 7100, New Delhi - 110002 (e-mail ID: secretary@icai.in) within **15 days** from the date of the publication of this Notice, failing which the proposed transaction may be further proceeded without reference to such claims, objections, if any, and such claims/objections shall be deemed to have been waived and no claim in respect thereof shall be entertained.

THE SCHEDULE ABOVE REFERRED TO:

All that pieces and parcels of vacant land admeasuring **760 square yards (or 6840 square feet) situated at Sy.No. 56/2 & 56/3, bearing Plot No. B/28, 37-1-432[2], 1st Lane, Ramnagar, Ongole Municipal Corporation, Ongole, Prakasam District, Andhra Pradesh – 523 001** is bounded as follows.
ON OR TOWARDS THE EAST BY : **PlotNo.B/29**
ON OR TOWARDS THE WEST BY : **PlotNo.B/27**
ON OR TOWARDS THE NORTH BY : **40 Ft. Society Road**
ON OR TOWARDS THE SOUTH BY : **PlotNo.C/9 andC/10**

Date: 22.01.2026
Ongole

Secretary
The Institute of Chartered Accountants of India, New Delhi

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తం

మద్దిపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులు సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండేలా వసతి గృహ అధికారులు చర్యలు తీసుకోవాలని మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు అన్వేష్ సూచించారు. గురువారం మద్దిపాడులోని ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాలను సందర్శించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. 70 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు.

'ఉపాధి హామీ పథకానికి తూట్లు'

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీలో తీసుకొచ్చిన కొత్త జీవోతో పేదల కడుపులు కొడుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు విమర్శించారు. గురువారం సంతనూతలపాడులో పచ్చాకు కూలీలతో మాట్లాడారు. గ్రామీణ పేదల బాగు కోసం తీసుకువచ్చిన ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడించిందని వివరించారు. పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సుబ్బారావు, వి.వసంత్, ఎన్.మాలతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పశుపోషణకు ప్రభుత్వం తోడ్పాటు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పశుపోషణకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, పోషకులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు ఎన్.వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ఈదుమూడి పశువైద్యశాల ఆవరణలో వైద్యురాలు కె.జాస్మిన్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశు బీమా పథకాన్ని వినియోగించుకోవాలని పశువులన్నింటికీ బీమా తప్పని సరిగా చేయించాలన్నారు. గోకులం షెడ్లు పూర్తి చేసుకోవాలన్నారు. ఆరోగ్య శిబిరంలో 700 గొర్రెలకు నట్టల నివారణ మందులు తాగించారు. పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స, చూడి పరీక్షలు, దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ కార్యక్రమంలో నాగులుప్పలపాడు సహాయ సంచాలకుడు పి.శ్రీనివాసులు, పశువైద్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రహదారి భద్రత.. అందరి బాధ్యత

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఒంగోలు నేర విభాగం, న్యూస్‌టుడే: ప్రతి వాహనదారుడూ రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని మోటారు వాహన తనిఖీ అధికారి కె.రాచంద్రరరావు పేర్కొన్నారు. గురువారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా క్విస్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం ఇలా పలు కారణాలతో ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. తప్పనిసరిగా రహదారి నిబంధనలను పాటించాలన్నారు. శిరస్త్రాణం ధరించాలని, సీటు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి కె.జయప్రకాష్, ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని లాయర్‌పేట, 11 కేవీ వీఐపీ రోడ్డు, గాంధీ పార్కు, కొండయ్య బొంకు, సాయిబాబా గుడి, గాయత్రి మందిరం, విన్నకోట వారి వీధి, ఉమామహేశ్వరరావు కళాశాల ప్రాంతీయ పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నట్లు డీఈ పాండు రంగారావు తెలిపారు.

పథకాల పురోగతిపై సమీక్ష

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: అమ్మనబ్రోలు పంచాయతీ పరిధిలోని రెండు స్వర్ణ గ్రామ సచివాలయాను ఎంపీడీవో రవికుమార్ గురువారం సందర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిపై సిబ్బందితో సమీక్షించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

ఈనాడు, నెల్లూరు: తెలుగు వారి ప్రియ పత్రిక 'ఈనాడు' దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @ 50, ఈటీవీ @ 30 వసంతాల వేడుకలకు నెల్లూరు వేదిక కాబోతోంది. ఈనెల 24న నెల్లూరు ఎ.సి. సుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో ఈ వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి జరగనున్నాయి. సినీ గీతాలు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. ప్రముఖ సినీ నేపథ్య గాయని గాయకులు ఎస్పీ చరణ్, శ్వేత మోహన్, రమ్య బెహరా, మాలతి లక్ష్మణ్, దినకర్ శ్రీకృష్ణ సహా పలువురు పాటలతో హుషారెత్తించనున్నారు. బుల్లితెర నటీనటులు మానస్, యూనీ బృందం డాన్స్‌లతో అలరిస్తారు. బుల్లితెర ప్రయోక్త ప్రదీప్ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి.

నేడు పాస్‌ల పంపిణీ

★ ఈ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఏసీ సుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణం వద్ద పరిమిత సంఖ్యలో పాస్‌లు పంపిణీ చేస్తారు.

★ పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్ బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

జలమే గరళం.. దిన దిన గండం!

నా పేరు చెన్నయ్య. వయసు 26 ఏళ్లు. నాలుగేళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నా. యుక్త వయసులోనే ఏ పని చేయలేక పోతున్నా. నెలకు 8 సార్లు డయాలసిస్ చేయించుకుంటున్నా. ఆ బాధ భరించలేకనే ప్రాణం పోతోంది. మా నాన్నకూ కిడ్నీలు దెబ్బతిన్నాయి. మంచానికే పరిమితమయ్యాడు. మందులు, ఆసుపత్రి ఖర్చులకు పింఛను రూ. పది వేలు పోను.. మరో రూ. 7వేలు అదనంగా ఖర్చవుతోంది. మా నాన్నకు పింఛను సొమ్ము రూ. 4వేలు పోను.. మరో రూ. అయిదు వేలు మందులకు ఖర్చవుతోంది. ఫ్లోరైడ్ నీటిని తాగడం వల్లే ఈ సమస్య వచ్చింది.



కంపసముద్రం ఎస్సీ కాలనీ

మర్రిపాడు, న్యూస్‌టుడే: పాలకుల పాపం.. ఏళ్ల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపమైంది. చిన్నపిల్లల మొదలు పెద్దల వరకు ఫ్లోరైడ్ గుల్ల చేస్తోంది. రెండు దశాబ్దాల్లో తాగునీరు విష తుల్యమై సుమారు 20 మంది ఆ రక్కసికి బలయ్యారని గ్రామస్థులు కన్నీటిపర్యంతమవుతున్నారు. ఇప్పుడు కూడా కొందరు కిడ్నీ సమస్యలు, ఇతర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఇప్పటికీ ప్రత్యామ్నాయం లేక.. ఆ గరళాన్నే తాగుతున్నామని చెబుతున్నారు. ఇదీ మర్రిపాడు మండలం కంపసముద్రం ఎస్సీ కాలనీవాసుల కన్నీటి గాథ.

62 కుటుంబాలు.. 322 మంది

కాలనీలో సుమారు 69 కుటుంబాలు ఉండగా- 332 మంది నివాసం ఉంటున్నారు. 16 మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతుండగా- వీరిలో ముగ్గురు డయాలసిస్ చేయించుకుంటున్నారు. అందరూ పేదలే. కాలనీ ఏర్పడి 50 ఏళ్లకుపైగా అవుతున్నా.. సురక్షిత తాగునీరు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో అయిదుగురు మృతి చెందారని.. కిడ్నీ సమస్యతోనే బుధవారం రాత్రి సైతం ఓ మహిళ తనువు చాలించగా.. మరో బాలుడు తిరుపతిలోని ఆసుపత్రిలో చేరాడని తెలిపారు.

“మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో గురువారం జిల్లా వైద్య బృందం కాలనీలో పర్యటించింది. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారిని పరీక్షించింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ఆధ్వర్యంలో చేతి పంపులు, కుళాయిల వద్ద తాగునీటిని సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపింది. గ్రామంలో 16 మంది బాధితులు ఉన్నట్లు గుర్తించి.. వారి ఇళ్లకు వెళ్లి రక్త నమూనాలు సేకరించి.. నెల్లూరులోని ల్యాబ్‌కు పంపించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు సరైన చికిత్స, మందులు తీసుకోక కిడ్నీ సమస్యలు తెచ్చుకున్నట్లు గుర్తించాం. కాళ్లు, చేతులు, నడుము నొప్పులు వంటివి వచ్చినప్పుడు ఆర్ఎంపీల వద్దకు వెళ్లి అధిక మోతాదు మాత్రలు, ఇంజక్షన్లు వేయించుకోవడం మరో కారణంగా తెలుస్తోంది. ఆహార నియమాలు పాటిస్తూ.. సరైన మందులు వాడితే వ్యాధి అదుపులో ఉంటుంది. రక్త పరీక్షల ఫలితాలు వచ్చిన వెంటనే మందులు పంపిణీ చేస్తాం భయాందోళన చెందాల్సిన పని లేదని జిల్లా సర్వైలెన్స్ అధికారి భాస్కర్ తెలిపారు.”

బస్సుల్లో లొసుగు.. తొలగిద్దాం ముసుగు

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన అవసరమే

ఈనాడు, నెల్లూరు: నిబంధనల ఉల్లంఘన.. నిర్లక్ష్యం.. అతివేగం.. ఇలా కారణాలు ఏవైతేనేం. రెప్పపాటులో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం ఎక్కువగానే ఉంటోంది. బాధిత కుటుంబాలకు తీరని శోకం మిగులుతోంది. దీనికి కొందరు ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకుల లెక్కలేనితనమూ తోడవుతోంది. గత ఏడాది కర్నూలు బస్సు ప్రమాదం తర్వాత.. ప్రభుత్వం దృష్టి పెట్టినా.. రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నా.. ఇంకా అక్కడక్కడా లోపాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు బస్సు ప్రమాదాలను పూర్తి స్థాయిలో అరికట్టాలంటే, ప్రయాణికులకు భద్రతా నిబంధనలపై అవగాహనతో పాటు వాటిపై స్పందించే స్పృహ ఉండాలని అధికారులు చెబుతున్నారు.

“నిత్యం 80 బస్సులకు పైనే నెల్లూరు నుంచి పలు ప్రైవేటు ట్రావెల్స్ ఏజెన్సీలు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, తెలంగాణలోని ప్రధాన పట్టణాలకు తిప్పుతుండగా- వీటికి బయటి ప్రాంతాల నుంచి నెల్లూరుకు వచ్చేవాటిని కలిపితే నిత్యం 200కుపైనే తిరుగుతున్నాయి.”

ప్రైవేటు ట్రావెల్స్ బస్సును తనిఖీ చేస్తున్న రవాణాశాఖ అధికారులు

“పండగొస్తే చాలు.. ప్రైవేటు ట్రావెల్స్ దందా అంతా ఇంతా కాదు. ప్రయాణికులు సైతం గత్యంతరం లేక.. సకాలంలో గమ్యం చేరాలన్న ఆతృతతో దొరికిన బస్సులో ఎకేస్తున్నారు. వాటిలో కనీస భద్రతా ఏర్పాట్లను పట్టించుకోవడం లేదు. ఇటీవల రవాణాశాఖ అధికారులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో నాలుగైదు రోజుల్లోనే వందకు పైగా కేసులు నమోదవడం గమనార్హం.”

92816 07058కు ఫోన్ చేయండి!

ప్రయాణికుల భద్రత దృష్ట్యా నెల్లూరు రవాణాశాఖ అధికారులు 92816 07058 నంబరును అందుబాటులోకి తెచ్చారు. ప్రయాణంలో ఎదురైన సమస్యలతో పాటు ప్రైవేటు ట్రావెల్స్, రవాణాశాఖకు సంబంధించిన ఇతర సమస్యలను ఫోన్ చేసిగానీ.. వాట్సప్ లోగానీ ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. పైగా సదరు అధికారి బాధితుడితో నేరుగా మాట్లాడి.. సమస్య పరిష్కారమయ్యే వరకు అనుశీలన చేస్తారు. ఇప్పటి వరకు 50కిపైగా ఫిర్యాదులు రాగా.. అన్నింటినీ పరిష్కరించారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెరిగితే.. మరింత మందికి ప్రయోజనం చేకూరుతుంది.

● దీనిపై డీటీసీ చందర్ మాట్లాడుతూ... ప్రయాణికుల భద్రతే తమకు ముఖ్యమన్నారు. ప్రైవేటు ట్రావెల్స్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదన్నారు. టిక్కెట్లను అధిక ధరలకు విక్రయించినా ఫిర్యాదు చేయొచ్చన్నారు.

హమ్మయ్య.. అందరూ సురక్షితం

ఆ బస్సులో ఏడుగురు జిల్లా వాసులు

నెల్లూరు(రవాణా), న్యూస్‌టుడే: నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన బీసీఆర్ ట్రావెల్స్ బస్సు గురువారం వేకువజామున నంద్యాల జిల్లా శిరివెళ్లమెట్ట వద్ద ప్రమాదానికి గురైందన్న సమాచారంతో జిల్లా ఉలిక్కిపడింది. బుధవారం నెల్లూరు నుంచి బయలుదేరిన ఆ బస్సులో.. నెల్లూరుకు చెందిన జి.సాత్విక, జి.అపర్ణతో పాటు ఆత్మకూరు పట్టణానికి చెందిన వినీత, సాయి రితిక్, ఎం.సత్య హేమంత్, పి.వైభవ్, సంగం మండలం పెరమనకు చెందిన హరీష్‌లు ఉన్నారు. దీంతో తమ వారు ఎలా ఉన్నారో? ఎక్కడ ఉన్నారో? నని హడలిపోయారు. చివరకు స్వల్ప గాయాలయ్యాయని, అందరూ సురక్షితంగా ఉన్నట్లు తెలడంతో ఊపిరి పీల్చుకున్నారు.

చెక్కుల్లో చేతివాటం

ప్రభుత్వ వైద్య కళాశాలలో నిధుల గోల్‌మాల్

న్యూస్‌టుడే, నెల్లూరు(జీజీహెచ్): ప్రభుత్వ వైద్య కళాశాలలో ఓ జూనియర్ అసిస్టెంట్ ప్రతి చెక్కులో చేతివాటం ప్రదర్శించాడు. బ్యాంకు అధికారుల అప్రమత్తతతో ఈ గోల్‌మాల్ వ్యవహారం వెలుగులోకి రాగా- ఏకంగా రూ. 19 లక్షలు కాజేసినట్లు నిర్ధారణ అయింది. దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు అందింది.

అసలేం జరిగిందంటే...

ప్రభుత్వ వైద్య కళాశాల ఫైనాన్స్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా రాజ్ కుమార్ పనిచేస్తున్నాడు. చెక్కుల డ్రా, ఇతర నగదు లావాదేవీలకు ఈయనే దస్త్రం సిద్ధం చేయాలి. కొన్ని రోజుల కిందట బ్యాంకు అధికారులు కళాశాల ఖాతాకు అనుసంధానమైన ఫోన్ నంబరుకు సందేశం పంపారు. 'భారీ స్థాయిలో నగదు డ్రా చేస్తున్నారు. ఆ విషయం మీ దృష్టికి తీసుకువస్తునాం' అన్నది ఆ సారాంశం. దాంతో కళాశాల సిబ్బంది క్షేత్రస్థాయిలో ఆరా తీయగా.. జూనియర్ అసిస్టెంట్ రాజ్‌కుమార్ రూ. 19 లక్షలు మింగేసినట్లు తేలింది. చెక్కు రాసే క్రమంలో కొంచెం ఖాళీ వదిలి.. సంతకాలు అయిన తర్వాత.. అందులో కావాల్సినంత సంఖ్య జోడించి నగదు డ్రా చేసుకునేవాడని తెలిసింది.

ఉన్నతాధికారి హస్తం?

నెలల వ్యవధిలోనే రూ. 19 లక్షలు గోల్‌మాల్ చేసిన ఉద్యోగి వెనుక ఓ ఉన్నతాధికారి హస్తం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన సాయం లేకుండా. జూనియర్ అసిస్టెంట్ ఏ విధంగా చెక్కులు జారీ చేస్తాడనే ప్రశ్న తలెత్తుతోంది. పోలీసులు కూపీ లాగితే. సూత్రధారులెవరో తెలిసే అవకాశం ఉంది.

గోప్యంగా ఉంచి..

నిధుల గోల్‌మాల్ వ్యవహారాన్ని గుర్తించినా.. అధికారులు, అధ్యాపకులు గోప్యంగా ఉంచారు. చివరకు విషయం కలెక్టర్‌కు తెలియడం.. ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వెంటనే రికవరీ చేయాలని ఆదేశించారు. పోలీసులకు సైతం ఫిర్యాదు చేయాలని సూచించారు. దాంతో రూ. 11 లక్షలు రికవరీ చేయడంతో పాటు సదరు జూనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేశారు. దుర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

CENTRAL WORLD

ఇక్కడ ప్రాపంచిక అధునాతన జీవనశైలి ఆవిష్కృతం అవుతుంది

సెంట్రల్ వర్ల్డ్‌ను నెల్లూరు నడిబొడ్డున మీకు అందిస్తున్నాము. 50 ఎకరాల సువిశాలంలో ప్రపంచ పోకడలు, అధునాతన జీవనశైలి కలసి సాంస్కృతిక ఆవిష్కరణకి మీకిదే ఆహ్వానం.

ఇక్కడ మీరు కేవలం ఒక నగరానిలో జీవితం గడపటమే కాదు అధునాతన, చారిత్రికం ప్రతిక్షణం మిమ్మల్ని ఆనందాన్ని, మంచి జీవితాన్ని ఆస్వాదిస్తారు.

ప్లాట్లు, విల్లాలు మీకోసం అందిస్తున్నాము

GREEN HOME

16-10-92, 5వ అంతస్తు, శ్రీహరినగర్, మిని బైపాస్, టిడిపి ఆఫీస్ ఎదురుగా నెల్లూరు - 524004
greenhomegroup.com

AP RERA
ఏపి రెరా నం : P09250316286
నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్
ఎఫ్.ఎల్.పి.నెం. 1/2026/1031
ఎఫ్.ఎల్.పి.నెం. 2/2026/1031

మరిన్ని వివరాలకి సంప్రదించండి | 99000 18075, 99000 18060
08612359992, 08612359993

(c) eenadu

పెద్ద పులి వస్తుందేమో!

వీరు ఉదయగిరి అటవీ ప్రాంతంలోని కొండకింద పల్లెల వాసులు. పులి భయంతో వణికిపోతున్నారు. అడవుల్లో ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరా కంట పడింది. దీంతో కొండకింద పల్లెల ప్రజలు ఘాట్ రోడ్డులో ఉదయగిరికి రావాలన్నా, తిరిగి వెళ్లాలన్నా భయంతో సమూహంగా వెళుతున్నారు. అడవికి పశువులు, జీవాలను తోలుకెళ్లేందుకు వెనుకాడుతున్నారు. – న్యూస్‌టుడే, ఉదయగిరి

ఏదీ సుజలం తీరని దాహం

మండలంలోని నాగసముద్రం పంచాయతీ నాగిరెడ్డిపాలెంలో 80 కుటుంబాలున్నాయి. వారికి శుద్ధిజలం అందించేందుకు అప్పట్లో ట్యాంకులు ఏర్పాటు చేశారు. కానీ నీరు ఇవ్వడం లేదు. దీంతో ఎనిమిదేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని ఉపయోగంలోకి తీసుకొచ్చి నీరందిస్తే ప్రజలకు తాగునీటి బాధలు తీరుతాయి. – న్యూస్‌టుడే, కలిగిరి

భద్రతే లక్ష్యంగా తనిఖీ

దక్షిణ మధ్య రైల్వే ఏజీఎమ్ సత్యప్రకాష్ కావలి రైల్వేస్టేషన్‌లో భద్రతే లక్ష్యంగా తనిఖీ చేశారు. ఇటీవల రేణిగుంట వైపు వెళ్లే గూడ్సు రైలు మూడు పాల ట్యాంకర్లు కావలి రైల్వేస్టేషన్‌లో పట్టాలు తప్పాయి. ఈ క్రమంలో ఏజీఎమ్ సత్యప్రకాష్ ప్రమాద స్థలాన్ని గురువారం పరిశీలించారు. వివిధ విభాగాల అధికారులతో మాట్లాడారు. భద్రతే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఆయన వెంట విజయవాడ, ఒంగోలుకు చెందిన పలువురు అధికారులు ఉన్నారు. – న్యూస్‌టుడే, బిట్రగుంట

ప్రమాదాలకు దగ్గరి దారి

సైదాపురం మండలం కొమ్మిపాడు వద్ద ఆర్‌అండ్‌బి రోడ్డు ధ్వంసమై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో రాకపోకల సమయంలో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎదురెదురుగా ప్రయాణించే సమయాల్లో వాహనాలు అదుపు తప్పి గాయపడుతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, సైదాపురం, పొదలకూరు రూరల్

రైళ్లు పరుగులు తీసేలా..

ఆధునిక యంత్రంతో పనులు

బిట్రగుంట, న్యూస్‌టుడే : రైళ్లు 130 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తున్నాయి. ఈ క్రమంలో రైలు పట్టాల పటిష్ఠత కీలకం. రైల్వే శాఖ ఆ దిశగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా మనుబోలు- గూడూరు స్టేషన్ల మధ్య ఎగువ మార్గంలో 10 కిలోమీటర్ల పొడవున రైలు కట్టల పటిష్ఠతకు శ్రీకారం చుట్టింది. రెండు నెలల్లో ఆధునిక స్లీపర్లు ఏర్పాటుచేయనున్నారు. అందులో భాగంగా బిట్రగుంట రైల్వేస్టేషన్ ఉత్తర యార్డులో ఈ పనులు జరుగుతున్నాయి. ఆధునిక కాంక్రీట్ స్లీపర్లు ఓ క్రమంలో ఉంచి వాటిపై పట్టాలు అమరుస్తున్నారు. ఇది పూర్తయ్యాక 130 కిలోమీటర్లకు మించి పరుగులు తీసేలా రైల్వే శాఖ చర్యలు చేపడుతుంది.

ఎక్కడివారు.. ఎవరు వారు?

పోలీసుల అదుపులో ఉన్న ఎర్రచందనం దుంగలను తరలించిన వాహనం

ఆధారమున్నా ఎర్ర దొంగలను గుర్తించని పోలీసులు

న్యూస్‌టుడే, ఉదయగిరి

ఉదయగిరి అటవీ శాఖ రేంజ్ పరిధిలోని ఆర్లపడియ అటవీ ప్రాంతం నుంచి ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలించేందుకు యత్నించిన వారెవరన్నది ఇంతవరకు గుర్తించలేదు. పోలీసుల చేతిలో ఆధారాలున్నా పట్టుకోలేకపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈనెల 18వ తేదీ రాత్రి ఎర్రచందనం దుంగలను వాహనంలో తరలిస్తుండగా ఆర్లపడియ గ్రామస్థులు అడ్డగించారు. వాహనంలో ఉన్న ముగ్గురిని పట్టుకోబోగా తప్పించుకున్నారు. ఈ క్రమంలో ఒకరి సెల్‌ఫోన్ చిక్కింది. పోలీసులకు సమాచారమివ్వడంతో వారు వచ్చి దుంగలతో సహా వాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్థుల చేతికి ఫోన్ చిక్కిన సమయంలో దానికి చాలా ఫోన్‌కాల్స్ కూడా వచ్చాయి. పోలీసుల అదుపులో ఉన్న వాహనం, సెల్‌ఫోన్ ఆధారంగా రవాణాలో ఒకరి ప్రమేయమున్నట్లు పోలీసులు గుర్తించి పట్టుకొనేందుకు అతని ఇంటికి వెళ్లగా పరారైనట్లు సమాచారం. ఫోన్ ఆన్ కావడం లేదు. దీన్ని బాగుచేయించి వచ్చిన కాల్స్ ఆధారంగా విచారిస్తే నిందితులెవరన్నది తెలుస్తోంది. ఇందులో పెద్దలు ఉన్నారా.. వారి నుంచి వస్తున్న ఒత్తిళ్లతో విచారణలో జాప్యం చేస్తున్నారా? అన్న సందేహాలు కలుగుతున్నాయి.

పాతవారి సహకారం ఉందా?

ఐదేళ్ల క్రితం ఆర్లపడియ బీట్‌లో దుంగలను స్వాధీనం చేసుకొని.. పలువురిపై కేసులు నమోదు చేశారు. వారి ప్రమేయం ఉందా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. స్థానిక కూలీలతోనే నరికించి తరలించేందుకు యత్నించినట్లు సమాచారం.

పట్టనట్లుగా అటవీశాఖాధికారులు

సంఘటన జరిగి నాలుగు రోజులు గడిచినా అటవీశాఖాధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆర్లపడియ ప్రాంతంలోనే చెట్లను నరికి తరలిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. అయినా ఇంత వరకు అటవీశాఖాధికారులు ఈ ప్రాంతంలో దర్యాప్తు చేయకపోవడం గమనార్హం.

ప్రత్యేక బస్సులతో ఆర్టీసీకి ఆదాయం

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా నెల్లూరు రీజియన్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల ద్వారా ఆర్టీసీ రూ. 95.75లక్షల ఆదాయం సమకూరింది. ఈ నెల 8 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక బస్సుల్లో 50,739 మంది ప్రయాణించారు. రీజియన్ పరిధిలోని ఆత్మకూరు, గూడూరు, కావలి, రాపూరు, ఉదయగిరి, నెల్లూరు -1, 2 డిపోల నుంచి 358 ప్రత్యేక బస్సులు నడిపినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి షమీమ్ తెలిపారు. సంక్రాంతికి స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకున్నారు. దాదాపు 14.57లక్షల మంది ఆర్టీసీ ఉచిత బస్సుల్లో ప్రయాణించారు.

అయ్యో.. 13 ఏళ్ల పసిపాప

కలువాయి, న్యూస్‌టుడే: ఈ చిత్రంలో తల్లి ఒడిలో ఉన్నది చిన్నారి కాదు.. పదమూడేళ్ల బాలిక. . వంద శాతం దివ్యాంగత్వంతో బాధపడుతోంది. కొన్నేళ్లుగా పింఛన్ మంజూరు కాక ఎదురుచూపులే మిగిలాయి. కలువాయికి చెందిన వాసుదేవకుమార్, కృష్ణవేణి దంపతులకు నలుగురు సంతానం. రెండో కుమార్తె కీర్తన పుట్టినప్పటి నుంచి ఎదుగుదల లేక బాధపడుతోంది. పలు ఆసుపత్రుల్లో చూపించినా ఎలాంటి పురోగతి లేదు. తల్లిదండ్రులు పనికిపోతే తప్ప పూటగడవని పరిస్థితి. పింఛను మంజూరుకు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. గురువారం కలువాయికి వచ్చిన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వారు కలసి పింఛను మంజూరు చేయాలని తమ గోడు వినిపించారు.

కెనరా బ్యాంక్ Canara Bank	ప్రాంతీయ కార్యాలయం నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905330	బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన **కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో** బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరినసూ, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినసూ, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను మా బ్యాంకు ఆవరణలో **31-01-2026**వ తేదీన బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైనను బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

నెం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు
వరికుంటపాడు బ్రాంచ్ (13483), ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఫోన్: 9440905317, 9014646442			
1	180432088378	రవిచంద్రారెడ్డి జడపోలు, తండ్రి: జయరామిరెడ్డి, టి ఆర్ పల్లి, వరికుంటపాడు, నెల్లూరు, ఆంధ్ర ప్రదేశ్ 524227.	64.90 గ్రా
కందుకూరు బ్రాంచ్ (6162), ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఫోన్: 9742473324, 8106060135			
2	180398987347	మల్లెబోయిన సుమన్, తండ్రి: పున్నయ్య, 2 31, బొంతవారిపాలెం, కాకుటూరు ప్రకాశం, కందుకూరు, ఆంధ్రప్రదేశ్ 523113.	8.20 గ్రా
కోడూరు బ్రాంచ్ (13488), ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఫోన్: 9177480376, 7382002620			
3	180360281501	నెలవాయి మనీషా, భర్త: వినయ్ కుమార్, పథ కోడూరు 2, తోటపల్లి, గూడూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524002.	11.80 గ్రా
4	180423084157		24.00 గ్రా
ముత్తుకూరు బ్రాంచ్ (13507), నెల్లూరు జిల్లా, ఫోన్: 7382310735, 6300074421			
5	180129216018	ఎం కళైఅరసన్, టియస్‌కె లాజిస్టిక్స్, కృష్ణపట్నం పోర్ట్, ముత్తుకూరు మండలం, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 524344.	24.10 గ్రా
గుడ్లూరు బ్రాంచ్ (13683), ప్రకాశం జిల్లా, ఫోన్: 9493456008, 7670805376			
6	180132235778	సాదినేని శ్రావ్య, తండ్రి: వెంకటేశ్వర్లు, కమ్మపాలెం, గుడ్లూరు, ఆంధ్ర ప్రదేశ్ 523281	87.68 గ్రా
7	180132237027		109.12 గ్రా
8	180157427359		106.79 గ్రా

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు రిజర్వు ధరలోని 10% ధరావత్తు సొమ్మును సంబంధిత బ్రాంచ్‌లో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (2) పై నగలను వేలం తేదీనాటికి ఉన్నటువంటి బంగారం ధరను బట్టి రిజర్వు ధర నిర్ణయించబడును. వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (3) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (4) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు ఉన్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (5) బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. (6) జిఎస్‌టి మరియు ఇతర ట్యాక్స్‌లు పాటదారుడే భరించవలెను. (7) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (8) ఖాతాదారులు సదరు గడువులోగా రుణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల సంబంధిత బ్రాంచ్ ఆవరణలో **తేది.31-01-2026 శనివారం రోజున ఉ॥ 12.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల** వరకు వేలం వేయబడును. (9) ఇతర వివరములకు సంబంధిత బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించవలెను.

తేది: 22.01.2026, ప్రదేశం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

రబీకి సరిపడా యూరియా: జేడీ సత్యవాణి

విడవలూరు, కోవూరు, న్యూస్‌టుడే: రబీకి సరిపడా యూరియా అందుబాటులో ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి తెలిపారు. గురువారం కోవూరు మండలం పడుగుపాడులోని ర్యాక్ పాయింట్‌కు వచ్చిన రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 2025-26 రబీకి సంబంధించి అన్ని పంటలకు 94,383 మెట్రిక్ టన్నులు యూరియా అవసరమవుతుందని గుర్తించి ఆ మేరకు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఇప్పటి వరకు 82,503 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. మరో రెండు రోజుల్లో 11,000 మెట్రిక్ టన్నులు వస్తుందన్నారు. డీలర్లు యూరియాపై కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట కోవూరు ఏడీఏ అనిత, ఏవో రజని తదితరులు ఉన్నారు.

పడుగుపాడులో ర్యాక్ పాయింట్ వద్ద జేడీ సత్యవాణి తదితరులు

ఎస్సీ కార్పొరేషన్‌లో నిధుల దుర్వినియోగం

నాటి ఈడీ, ఈవోలపై కేసు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: అద్దె కారుల విషయంలో నిధుల దుర్వినియోగంపై పోలీసులు అప్పటి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఈవో పి.టి. సెల్విపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. 2022-23 సంవత్సరంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పి.సారయ్య, ఈవోగా పి.టి.సెల్వి పనిచేశారు. నాడు అనవసరంగా కారులను అద్దెకు తీసుకోవడం ద్వారా సంఘం నిధులు రూ. 11,53,625 దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఇటీవల జరిగిన ఆడిట్‌లో అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. అనంతరం జరిగిన శాఖాపరమైన విచారణలో నిర్ధారణ జరిగింది. కలెక్టరు ఆదేశాల మేరకు డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి కె. వెంకటేశ్వర్లు దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా. . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగం పేరుతో మోసం

నెల్లూరు(వేదాయపాలెం): ఉద్యోగం పేరుతో మోసగించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు.. నగరంలోని బీవీ నగర్ ప్రాంతానికి చెందిన సుభాషిణి చిన్న కుమారుడు భార్గవ్‌కు డీఆర్‌డీఏలో అటెండరు ఉద్యోగం ఇప్పిస్తానని నగరానికి చెందిన నరేంద్ర విడతల వారీగా రూ.5లక్షలు తీసుకుని మోసం చేశాడు. బాధితురాలు గురువారం వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోర్టులో ఇప్పిస్తానని..

నెల్లూరు(వేదాయపాలెం): నగరంలోని యడ్లవారి వీధిలో పద్మావతి కుటుంబం నివాసం ఉంటోంది. ఆమె కుమారుడు ఎంబీఏ పూర్తి చేశారు. కృష్ణపట్నం పోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని మల్లికార్జున అనే వ్యక్తి గతేడాది రూ. 2.07లక్షలు తీసుకుని మోసం చేశాడు. బాధితురాలు చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎయిడెడ్ పోస్టుల భర్తీకి 25,27 తేదీల్లో పరీక్షలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: *గూడూరులోని ఎస్‌పీఎస్‌యూపీ ఎయిడెడ్ పాఠశాలలో టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 25, 27 తేదీల్లో పరీక్ష జరుగుతుందని డీఈవో ఆర్.బాలాజీ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. గ్రేడ్-2 హిందీ పోస్టుకు 25వ తేదీ ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, గ్రేడ్-2 తెలుగు పోస్టుకు అదేరోజు మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం మూడు గంటల వరకు, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టుకు 27వ తేదీ మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం మూడు గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. తిరుపతి జిల్లా చెర్లోపల్లి విలేజ్ జూపార్కు రోడ్డులోని అయాన్ డిజిటల్ కేంద్రంలో జరిగే పరీక్షలకు అభ్యర్థులు హాజరు కావాలని కోరారు.*

ఎన్ఎస్ఎస్ సేవకులు వీక్షణకు అతిథులు

గణతంత్ర వేడుకలకు వీఎస్‌యూ విద్యార్థుల ఎంపిక

న్యూస్‌టుడే, వెంకటాచలం

జిల్లాలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. ఎన్ఎస్ఎస్ అధికారుల ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాల్లో పాల్గొని, రాష్ట్ర జాతీయ స్థాయిల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఏకంగా దిల్లీ ఎర్రకోటలో జరిగే గణతంత్ర వేడుకల్లో భాగస్వామ్యం ఉండేలా చూస్తున్నారు. గణతంత్ర కవాతుకు ఒక విద్యార్థిని ఎంపిక కాగా... వేడుకలను వీక్షించేందుకు ఇద్దరు విద్యార్థులు సిద్ధమవుతున్నారు.

వరుసగా మూడోసారి.. రాష్ట్రం నుంచి నలుగురు ఎంపిక కాగా వారిలో ఇద్దరు వీఎస్‌యూ వారే కావడం విశేషం. సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, గ్రామాల్లో వివిధ పథకాలపై అవగాహన కల్పించి ప్రతిభ చూపిన వాలంటీర్లు అర్హత సాధిస్తారు..! ఎంపికైన వారితో పాటు మరొకరు(తల్లిదండ్రుల్లో ఎవరైన ఒకరు) వెళ్లి వీక్షించొచ్చు. వీరికి రవాణా ఛార్జీలు ఇవ్వడంతో పాటు, త్రీస్టార్ హోటల్‌లో బస కల్పిస్తారు. వీరు గణతంత్ర కవాతును దగ్గరగా చూసే అవకాశంతో పాటు, కేంద్ర యువజన శాఖ మంత్రిని నేరుగా కలిసే అవకాశముంది. ఇప్పటికే వీఎస్‌యూ వాలంటీర్లు రెండు సార్లు ఎంపికకాగా... ప్రస్తుతం మూడోసారి హాజరుకానున్నారు.

ప్రత్యేక శిబిరాల్లో పాల్గొన్నా..

శ్రావణ కుమారి, ఎమ్మెస్సీ, మైపాడు

వీఎస్‌యూలో సోషల్ విభాగంలో పీజీ చదువుతున్నా. ఎన్ఎస్ఎస్ అధికారుల ప్రోత్సాహంతో 2024లో వాలంటీరుగా చేరా. సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడంతో పాటు రక్తదాన శిబిరాల్లో పాల్గొన్నా. రక్తదానం చేయడంతో పాటు, విరివిగా మొక్కలు నాటా. గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాలకు హాజరయ్యా. గణతంత్ర వేడుకలను నేరుగా వీక్షించే అవకాశం రావడం అదృష్టం. వీసీ, రిజిస్ట్రార్, ఎన్ఎస్ఎస్ అధికారుల ప్రోత్సాహం మరువలేను.

చాలా ఆనందంగా ఉంది

బొడ్డుపల్లి జ్వాలాదిత్య, డిగ్రీ, వరిగొండ

నెల్లూరులోని కృష్ణచైతన్య కళాశాలలో డిగ్రీ రెండో ఏడాది చదువుతున్నా. సమాజసేవ చేయాలన్న తపనతో ఏడాదిన్నర క్రితం ఎన్ఎస్ఎస్‌లో చేరా. అన్ని అంశాల్లో రాణించేందుకు, సమాజ తీరుతెన్నులు తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగపడింది. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలు, స్వచ్ఛత, చైతన్య కార్యక్రమాల్లో పాల్గొన్నా. ఎర్రకోటలో గణతంత్ర వేడుకలను నాతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి అవకాశం దక్కడం ఆనందంగా ఉంది.

EENADU e Classifieds

EDUCATION

DISTANCE EDUCATION

B.Tech, M.Tech, MBA, MCA, MSc, BSc, BCA, BBA, B.Com, BA, BLisc, MLisc, Ph.D, Para-medical, B.VOC, M.VOC - RIPS Nellore Ph : 8008010144

PERSONAL INTEREST COURSES

SPORTS AND GAMES

లైట్ హౌస్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్‌లో మీ పిల్లల భవిష్యత్తు కొరకు జిల్లా, రాష్ట్రస్థాయి అనుభవజ్ఞులచే క్యారం నేర్పబడును. రైల్వే ఫీడర్స్ రోడ్, నెల్లూరు. ✆8466967799

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Ware-house (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 9600597690.

Wanted Male Admin In-charges, Marketing Staff and Female Telecallers (Must be Married). Qual-ification any Degree. Age Limit: 25 to 45 Years, Salary: 10,000/- to 20,000/-. Working Location: Master Minds College, Nellore. Contact: 9248733309.

Wanted MBA, B.Com, B.Sc. Graduates for Mar-keting and Office work. Contact: 95027 38983

యూట్యూబ్ ఛానల్ కోసం న్యూస్ స్ట్రింగర్స్ కావలెను. నెల్లూరు జిల్లాలో అన్ని మండలాలలో పనిచేయుటకు స్థానికులు కావలెను. Contact: 88855 21222

నెల్లూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు క్రింది డిపార్ట్‌మెంట్‌లకు 40 సం॥లోపు జెంట్స్ స్టాఫ్ కావలెను. అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, డ్రైవర్లు, ఫోటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్. ✆8555993478

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

నెల్లూరు రైల్వేఫీడర్స్ రోడ్డులోని ప్రముఖ ఆక్వా కంపెనీలో పని చేయుటకు ఆఫీస్ హెల్పర్స్, డ్రైవర్స్ కావలెను. సెల్ : 97032 27878

నెల్లూరులోని ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పని చేయుటకు ఫీల్డ్‌ఆఫీసర్స్ (20,000/-ఆపైన) కావలెను. అనుభవాన్నిబట్టి జీతం. Min.Qln: 10th ఆపైన. Age: 25 to 55 years. Contact :76808 48899, 93469 48878

మా ఆఫీసు నందు లేడీ Telecaller, H.R.admin with Exp. Qlf: 10 to P.G., Time (9 AM to 5 PM) ✆ 74163 00179

నెల్లూరు Paytmలో సేల్స్ ఆఫీసర్స్ కావలెను. Q:10th, ఇంటర్, నెలకు 18,500/- to 30,000/-. Bike &స్మార్ట్‌ఫోన్ తప్పనిసరి. Age: 35లోపు. 9063058006, 8886880048

DRIVERS

గూడ్స్ ఆటోకి అనుభవం, లైసెన్స్, బ్యాడ్జి కలిగిన డ్రైవర్లు కావలెను. శ్రీ దుర్గా ఫుడ్స్, నెల్లూరు. ✆ 88854 23099

కరెంటు స్తంభాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు / క్లీనర్లు కావలెను. Ph: 9849047522

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మోసపోయాం..

పోలీసులను ఆశ్రయించిన విహాన్ గ్రామీణ హోం ఫుడ్స్ బాధితులు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: సంప్రదాయ పిండి వంటలు, మిఠాయిలు అందిస్తామని ఫ్రాంఛైజీలు ఇచ్చి బోర్డు తిప్పేసిన విహాన్ గ్రామీణ హోంఫుడ్స్ బాధితులు ఒక్కొక్కరు వెలుగులోకి వస్తున్నారు. తెలంగాణకు చెంది నెల్లూరు శ్రీహరి నగర్‌లో ఉంటున్న బి.విజయ్‌కుమార్, కర్నూలుకు చెంది నెల్లూరులో ఉంటున్న ఎ. మహేంద్ర కుమార్, తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన ఎస్.సునీల్ ఆరేడు నెలల క్రితం విహాన్ గ్రామీణ హోం ఫుడ్స్ పేరుతో సంస్థను ప్రారంభించిన విషయం తెలిసిందే. సంప్రదాయ పిండి వంటలు, మిఠాయిలు అందిస్తామని ప్రకటనలు గుప్పించి పలువురి దగ్గర డిపాజిట్లు తీసుకున్నారు. కొంతకాలంగా ఉత్పత్తులు పంపకపోవడం, నగదు ఇవ్వకపోవడంతో నగరానికి చెందిన బాధితులు దర్గామిట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీరిలో ఇద్దరిని ఈ నెల 6న పోలీసులు అరెస్టు చేశారు. బాధితులు ఒక్కొక్కరు బయటకు వస్తున్నారు. గురువారం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 20 మంది బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేసు దర్గామిట్ట పోలీసు స్టేషన్‌లో ఉండటంతో పోలీసు ఉన్నతాధికారులు వారిని స్టేషన్‌కు పంపించారు. తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఇన్‌స్పెక్టర్ కల్యాణ రాజుకు వినతి పత్రం అందించారు. బాధితుల్లో విజయనగరం, తూర్పు గోదావరి, శ్రీకాకుళం తదితరాల జిల్లాల వారు ఉన్నారు.

దర్గామిట్ట పోలీసు స్టేషన్ వద్ద బాధితులు

27న ఉద్యోగుల భవిష్యనిధి సమావేశం

నెల్లూరు(నబాబుపేట), న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ నెల్లూరు ఆధ్వర్యంలో నిధి ఆప్కే నికత్ 2.0 కార్యక్రమాన్ని ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ వి. సుబ్రహ్మణ్యం ప్రకటనలో తెలిపారు. కోవూరు మండలంలోని గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఉద్యోగులు వినియోగించుకోవాలని కోరారు.

ప్రతి ఆక్వారైతు అనుమతులు తీసుకోవాలి

నెల్లూరు(నవాబుపేట): అప్సడా, సీఏఏ చట్ట నిబంధనల మేరకు ఆక్వా సాగు చేసే ప్రతి రైతు కరెంటు రాయితీ పొందేందుకు తప్పనిసరిగా లైసెన్సును మత్స్య శాఖ ద్వారా పొందాలని.. లేదంటే చర్యలు తప్పవని జిల్లా మత్స్యశాఖాధికారిణి శాంతి ఓ ప్రకటనలో తెలిపారు. అనుమతి పొందని వారు ఈనెల 31వ తేదీ లోపు సమీపంలోని గ్రామ సచివాలయంలో ఉన్న గ్రామ మత్స్య సహాయకులను సంప్రదించాలన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమానికి గురువారం హైదరాబాద్‌కు చెందిన సత్యవోలు కౌశల్యమ్మ, కుటుంబ సభ్యులు రూ. 1,00,116 విరాళం ఇచ్చారు. ఆ మేరకు ఈవో వెంకట శ్రీనివాసులు రెడ్డికి చెక్కు అందజేశారు.

– న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

కువైట్‌లో గుండెపోటుతో నెల్లూరు మహిళ మృతి

మృతదేహాన్ని దేశానికి రప్పించేందుకు మంత్రి నారాయణ చొరవ

నెల్లూరు(టౌన్): కువైట్‌లో నెల్లూరుకి చెందిన మహిళ గుండెపోటుతో మృతిచెందగా.. మంత్రి నారాయణ చొరవ చూపి మృతదేహాన్ని రప్పించేందుకు కృషి చేస్తున్నారు. జనార్దన్‌రెడ్డి కాలనీకి చెందిన **షేక్ షెహనాజ్** (50) కుటుంబాన్ని పోషణకు కువైట్ వెళ్లారు. ఆమె గురువారం గుండెపోటుతో చనిపోయారు. అక్కడ తెలిసిన వారు ఎవరూ లేకపోవడంతో తల్లి భౌతికకాయాన్ని నెల్లూరుకు ఎలా తీసుకురావాలో తెలియక ఆ యువతి కన్నీరుమున్నీరైంది. కడసారి తల్లిని చూసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ రిజ్వానా మంత్రి నారాయణను వేడుకుంది. స్పందించిన ఆయన కువైట్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. దౌత్యపరమైన అడ్డంకులను తొలగించి మృతదేహాన్ని వీలైనంత త్వరగా నెల్లూరుకు పంపేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇండియన్ ఎంబసీ ఆసుపత్రిలో లాంఛనాలు పూర్తయ్యాక తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నెల్లూరుకు తీసుకొచ్చేందుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 14,740
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,17,920
వెండి గ్రాము :	రూ. 312.70

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	166
లేయర్	90
బ్రాయిలర్స్	290
బ్రాయిలర్‌స్కిన్‌లెస్	320
లేయర్ మాంసం	153

సర్వేశా.. నత్త నవ్వుతోంది!

9.03 శాతమే పూర్తయిన ఏకీకృత కుటుంబ గణన

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ (యూనిఫైడ్ ఫ్యామిలీ) సర్వే నత్తను తలపిస్తోంది. గత నెలలో ప్రారంభమవగా.. ఈనెలాఖరులోగా పూర్తి కావాల్సి ఉన్నా ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంతో ముందుకు సాగడం లేదు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది

న్యూస్‌టుడే, దుత్తలూరు

సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పక్కాగా అందించేందుకు కూటమి ప్రభుత్వం ఏకీకృత కుటుంబ సర్వే చేపట్టింది. సచివాలయాల సిబ్బందితో గత నెల ఒకటో తేదీ నుంచి చేయిస్తోంది. దీన్ని ఈనెలాఖరు లోపు పూర్తి చేయాలని గడువు విధించింది. నెలరోజులు దాటింది. సగానికిపైగా కావాల్సి ఉంది. ఇప్పటివరకు 9.03 శాతమే అయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గూడూరు మండలంలో 20,429 కుటుంబాలకు 4,864 మాత్రమే గణించారు. జిల్లాలో ఇదే అత్యధికం. అత్యల్పంగా సీతారామపురం మండలంలో 8,055 కుటుంబాలకు 246 చేశారు.

జిల్లా వివరాలు ఇలా

మొత్తం సచివాలయాలు	752
సచివాలయ ఉద్యోగులు	5,572
మొత్తం కుటుంబాలు	8,12,527
సర్వే చేసినవి	73,349
మిగిలిన కుటుంబాలు	7,39,178

సాంకేతికత సమస్యలతో..

యూఎఫ్ఎస్ యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో యాప్ వెర్షన్ 1.0 నుంచి 1.7 వరకు నవీకరించారు. అయినా నెమ్మదిగా సాగుతోంది. క్షేత్రస్థాయిలో పలు అవాంతరాలు ఎదురవుతున్నాయని సిబ్బంది వాపోతున్నారు. యాప్‌లో వివరాలను నమోదు చేశాక వేలిముద్ర, ఓటీపీ, ముఖ ఆధారిత గుర్తింపులో ఏదో ఒక దానితో ప్రతి ఒక్కరి సమాచారాన్ని ధ్రువీకరించాలి. చాలా మందికి ఓటీపీలు రావడం లేదని దీంతో సాగడం లేదని ఉద్యోగులు చెబుతున్నారు. ఈవిషయమై సచివాలయాల జిల్లా సమన్వయకర్త, జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్‌రావు మాట్లాడుతూ త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కావలి

• కావలి • ఉదయగిరి • ఆత్మకూరు

అందరి సహకారంతో ఓటరు జాబితా మ్యాపింగ్

ఉదయగిరి, న్యూస్‌టుడే : తప్పుల్లేని పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ సహాయ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రామ్మోహన్ పేర్కొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల తహసీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు 54.85 శాతం మాత్రమే మ్యాపింగ్ అయిందని, 75 శాతానికి పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల సీనియర్ సహాయకురాలు నీహా, డీఈవో అలీం, రాజకీయ పార్టీల నాయకులు బయ్యన్న, అక్కి భాస్కర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు రూరల్ మండలంలో మృతుల కుటుంబాలకు శ్రీ సాంబశివ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి గురువారం రూ. 40వేలు ఆర్థికసాయం అందజేశారు. అప్పారావుపాళెం, నల్లపురెడ్డిపల్లి, ఆరవీడు గ్రామాలకు చెందిన నాలుగు కుటుంబాలను పరామర్శించి రూ.10వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: లక్ష్మీపురం పంచాయతీ కందులవారిపాలెంలో కాలువలు లేకుండా రోడ్డు వేశారు. ఇంట్లోంచి వర్షపు నీరు బయటకు పోవడం లేదు. **- బాలఅంకిరెడ్డి, స్థానికుడు**
సమాధానం: సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. **-రవిచంద్ర, డిప్యూటీ ఎంపీడీవో**
- న్యూస్‌టుడే, కలిగిరి

? అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. రోడ్డుపైకి ముళ్ల చెట్లు విస్తరించాయి. **- భాస్కర్, గ్రామస్థుడు**
✓ ముళ్ల చెట్లను తొలగించేలా చర్యలు చేపడతాం. **- తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి**

? గ్రామంలో దోమల బెడద ఎక్కువైంది. రాత్రిళ్లు నిద్రపోలేకున్నాం. **-మాధవ, అల్లూరు**
✓ నివారణకు చర్యలు తీసుకుంటాం.
-ఉమామహేశ్వరరావు, నగర పంచాయతీ కమిషనర్ - అల్లూరు, న్యూస్‌టుడే

? ట్రంకురోడ్డులో పార్కింగ్ స్థలాల్లో వ్యాపారులుంటున్నారు. వాహనాలు నిలపాలంటేనే కష్టంగా ఉంది. **- ఈగా భాస్కర్‌రెడ్డి, ట్రంక్‌రోడ్డు**
✓ పార్కింగ్ స్థలాల్లో వ్యాపారులుంటే చర్యలు తీసుకుంటాం. **- సుమన్, ఎస్సై, ఒకటోపట్టణ స్టేషన్ - కావలి, న్యూస్‌టుడే**

? సంగం మండలం పడమటిపాళెం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన శంకరవీరరాఘవపురంలో వీధి దీపాలు పగటి పూట వెలుగుతున్నాయి. **- వెంకటేశ్వర్లు, స్థానికుడు**
✓ వెంటనే వాటికి నియంత్రణ ఏర్పాటు చేసి రాత్రి పూట మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- రాంజీ, పంచాయతీ కార్యదర్శి**

143వ లెవల్ క్రాసింగ్ గేటు మూత

బిట్రగుంట రైల్వేస్టేషన్ దక్షిణాన ఉన్న 143వ గేటు (కుమ్మరి వీధి) గురువారం నుంచి మూత పడింది. దిగువ మార్గం మరమ్మతుల కారణంగా మూసివేసినట్లు బిట్రగుంట సీనియర్ సెక్షన్ ఇంజినీర్ రాజ్‌కుమార్ అధికారులకు పంపిన లేఖలో ఉంది. మరో మూడు రోజులు గేటు మూసి ఉంటుందన్నారు. **- బిట్రగుంట, న్యూస్‌టుడే**

అధికారులూ.. కనిపించడం లేదా?

ఈ చిత్రం చూశారా! ఇది డంపింగ్ యార్డు కాదండీ. గ్రామంలోని బస్టాండ్ కూడలి సమీపంలో గ్రంథాలయానికి కొద్ది దూరంలో కొబ్బరి బొండాలను పడేస్తున్నారు. వర్షాలు పడితే వీటిలో నీరు చేరి దోమల లార్వాలు వృద్ధి చెందుతాయి. వీటిని తీయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- సీతారామపురం, న్యూస్‌టుడే**

గుంతలైనా పూడ్చండి

మండలంలోని కంపసముద్రం రహదారి గుంతలు పడి, రాళ్లు తేలి అధ్వానంగా మారింది. 10 ఏళ్లుగా ఇదే పరిస్థితి నెలకొన్నా కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదు. వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలైనా పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మర్రిపాడు**

వాల్వులపై మూతలేవీ ?

ఈ చిత్రం కావలి రెండో పట్టణ పోలీసు స్టేషన్ ముందున్న పురపాలక తాగునీటి వాల్వు. దానిపై మూత లేదు. చెత్తా చెదారం అందులో పడుతోంది. పట్టణంలోని చాలా వాల్వుల దగ్గర ఇదే పరిస్థితి. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. **- కావలి, న్యూస్‌టుడే**

లీకేజీతో అవస్థలు



సోమశిల గ్రామంలోని ప్రభుత్వ లేఅవుట్ వద్ద లీకేజీ నీటితో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఉత్తర కాలువ నీటి సామర్థ్యాన్ని పెంచిన ప్రతిసారీ లీకేజీ నీరు రావడంతో నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు నానా పాట్లు పడుతున్నారు. అంతేకాకుండా హిల్ కాలనీ నుంచి ఆ రహదారి గుండా విద్యార్థులు పాఠశాలలకు వెళుతున్న సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని సర్వత్రా కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అనంతసాగరం**

బ్యాంకు ఉద్యోగుల నిరసన ప్రదర్శన

ప్రదర్శన చేస్తున్న ఉద్యోగులు

కావలి, న్యూస్‌టుడే: బ్యాంకులకు వారానికి అయిదు రోజులు పనిదినాలు ఉండేలా చూస్తామన్న హామీ నెరవేర్చాలని యూఎఫ్‌బీయూ నాయకులు శ్రీనివాసులురెడ్డి, లక్ష్మీనారాయణ, దిలీప్ కోరారు. ఈమేరకు గురువారం పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. తమ డిమాండ్లను నెరవేర్చకుంటే ఆందోళన తీవ్రం చేస్తామని నినాదాలు చేశారు. బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కేవీఎన్ కుమార్, ఏఐబీఈఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు.. పట్టించుకోరే!

న్యూస్‌టుడే, దుత్తలూరు

వరికుంటపాడు మండలం విరువూరులో సిబ్బంది లేకుండా తెరిచిన కేంద్రం

చిన్నారులకు ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పే అంగన్‌వాడీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో వీటి నిర్వహణ గాడి తప్పింది. కేంద్రాలను వేళల ప్రకారం తీయడం లేదు. తీసినా వాటిలో సిబ్బంది ఉండడం లేదు. దీంతో బాలకు ఆటపాటలు.. బోధన కరవయ్యాయి. అందుకు నిదర్శనమే గురువారం వరికుంటపాడు మండలంలోని విరువూరు కేంద్రంలో సిబ్బంది ఎవరూ లేకపోవడం. దుత్తలూరు మండలంలోని ఎట్టిపాలెం, కమ్మవారిపాలెం, ఏసీ కాలనీలో మధ్యాహ్నానికే మూతపడుతున్నాయి.

ఉదయగిరి నియోజకవర్గంలో వింజమూరు ప్రాజెక్టు పరిధిలో 254 అంగన్‌వాడీ కేంద్రాలు, ఉదయగిరి ప్రాజెక్టు పరిధిలో 208 కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 6,129 మంది చిన్నారులు, 1,274 మంది గర్భిణులు, 1,183 మంది బాలింతలు ఉన్నారు. ప్రీస్కూల్ చిన్నారులకు నిత్యం ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించడంతోపాటు గర్భిణులు, బాలింతలకు ప్రతినెలా సరకులు అందించాలి. చాలా కేంద్రాల్లో మెనూ అమలువుతున్న దాఖలాల్లేవు. కార్యకర్తలు కేంద్రాలను ఆయాలకు అప్పగించి హాజరు వేసుకుని సొంత పనులు చూసుకుంటున్నారు. దుత్తలూరు మండలంలో కేంద్రాల పనితీరు చాలా అధ్వానంగా ఉంది. కొంత మంది కార్యకర్తలు గ్రూపుగా ఏర్పడి వారు చెప్పిందే వేదమన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. తక్కువ మంది పిల్లలు హాజరైనా ఎక్కువ మంది వచ్చినట్లు దస్త్రాల్లో నమోదు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారు.

మధ్యాహ్నానికే మూత

కేంద్రాలు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పనిచేయాల్సి ఉన్నా.. అత్యధికం మధ్యాహ్నానికే తాళాలు వేసి కనిపిస్తున్నాయి. చిన్నారులకు భోజనం పెట్టి మూసివేస్తుండడం విశేషం. ఆటపాటలు ఉండడం లేదు.

కార్యాలయాలకే పరిమితం

సీడీపీవోలు, సూపర్‌వైజర్లు నిత్యం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ ఉన్న లోటుపాట్లను సరిదిద్ది సక్రమంగా నడిపించాలి. చుట్టపుచూపుగా తనిఖీ చేపి చేతులు దులుపు కొంటున్నారు. ఉన్నతాధికారులు కూడా పట్టించుకోవడం లేదు.

అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

– హేనాసుజన్, పీడీ, ఐసీడీఎస్

కేంద్రాల నిర్వహణలో కార్యకర్తలు, ఆయాలు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనల మేరకు తెరవడంతో పాటు మెనూ ప్రకారం చిన్నారులకు భోజనం పెట్టాలి. నిత్యం సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తనిఖీ చేయాలి. లేదంటే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.

వాహనాల్లేకున్నా లైసెన్స్‌లుండాలి

కావలి, న్యూస్‌టుడే: సొంత వాహనాలు లేవని డ్రైవింగ్ లైసెన్స్‌లు తీసుకోకపోవడం తగదని కావలి ప్రాంత రవాణాధికారి మురళీధర్, ఎంవీఐ ఆర్.సుందరరావు అన్నారు. గురువారం రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విట్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులకు సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం ఆదినారాయణ, సహాయ మేనేజర్ కల్పనారెడ్డి, సహాయ మోటార్ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీబాయి, కరుణాకర్ రెడ్డి, విట్స్ ప్రోగ్రామ్ అధికారి మధుకర్, రామారావు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో సత్తా చాటాలి

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు సత్ఫలితాలు సాధించాలని దగదర్తి ఎంఈవో మందా భాస్కర్ కోరారు. జనవిజ్ఞాన వేదిక పట్టణాధ్యక్షులు వెంకటేశ్వర్లు తన తండ్రి జ్ఞాపకార్థం టీవీఎస్ మెమోరియల్ ట్రస్టు తరఫున విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్షల సామగ్రి అందజేశారు. జేవీవీ నాయకులు గాదిరెడ్డి, మీకోసం సంస్థ నిర్వాహకులు ఆర్.దిలీప్ పాల్గొన్నారు

విజేతలకు బహుమతుల పంపిణీ

గెలిచిన జట్టుకు కప్పు, నగదు అందిస్తున్న ఎస్సై, నాయకులు, నిర్వాహకులు

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట మండల కేంద్రంలో ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఫైనల్స్‌లో కేఎస్ఆర్ సీనియర్స్ జట్టు విజేతగా నిలవగా.. వీరికి ప్రథమ బహుమతిగా రూ.40,116 హుమాయున్, సాబ్జాన్‌లు అందజేశారు. రన్నర్స్‌గా నిలిచిన ఏఎస్ఎం లెవన్ జట్టుకు ద్వితీయ బహుమతిగా రూ.20,116 జమీర్, రహమత్‌నవాజ్, సమీర్, కాలేషా అందజేశారు. తృతీయ స్థానంలో నిలిచిన హెచ్‌కేఎస్ఆర్ జట్టుకు చదలవాడ హరీష్‌కుమార్, సయ్యద్ అక్బర్ రూ.10,116 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదులు, నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షల గోడపత్రాల ఆవిష్కరణ

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో, ఏపీటీఎఫ్ నాయకులు

కలిగిరి, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్-257 ఆధ్వర్యాన, దాత చేకూరి కొండపనాయుడు సహకారంతో మార్చి 8వ తేదీ నిర్వహించే ప్రతిభా పరీక్ష గోడపత్రాలను మండల విద్యావనరుల కేంద్రం ఎదుట ఆ సంఘం ఉపాధ్యాయుల ఆధ్వర్యాన ఎంఈవో జి.సురేష్ ఆవిష్కరించారు. తొలి ఏడు స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షులు ఎ.ఎల్.ప్రసాద్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎల్.శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులు రెండో తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జి.రమణయ్య, జి.వెంకటరవి, ఎ.సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

దగదర్తి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన దగదర్తిలోని శివశక్తి పీఠంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు తీర్థసంగ్రహణతో గురువారం ప్రారంభమయ్యాయి. దేశంలోని ఏ శైవక్షేత్రంలో లేని విధంగా నెల రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. వీటిని ఫిబ్రవరి 20 వరకు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు పేపల్ల కిశోర్ ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ ఉత్సవాలు, పూజలు జరుగుతాయని వివరించారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

కావలి, న్యూస్‌టుడే: పురపాలక ఉద్యోగుల ఆటల పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. గురువారం జడ్పీ క్రీడాప్రాంగణంలో క్రికెట్, జవహర్‌భారతి ఇండోర్ స్టేడియంలో షటిల్ పోటీలు చేపట్టారు. పురపాలక కమిషనర్ శ్రావణ్‌కుమార్, మేనేజర్ ఫణిభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

స్థానికులతో మాట్లాడుతున్న డీఎస్పీ వేణుగోపాల్

ఆత్మకూరు, న్యూస్‌టుడే: గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణం ఎరుకలసానినగర్ కాలనీలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన అనుమతి పత్రాలు లేని 30బైక్‌లు ఐదు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. సీఐ గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు

ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్లు అందజేత

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌కు 10 ట్రాఫిక్ బారికేడ్లను గురువారం క్రెడిట్ యాక్సెస్ ఇండియా ఫౌండేషన్, క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతలో భాగంగా అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ తిరుపతి డివిజన్ డీఎం జగదీష్, బ్రాంచి మేనేజర్ శివ.. సీఐ గంగాధర్‌రావు, ఎస్సై జిలానీలను సన్మానించారు.

బాలలు.. సిక్సర్ల వీరులు

కావలి, న్యూస్‌టుడే

వారు చిన్నప్పుడే క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్నారు. బ్యాట్ పట్టారు. మైదానంలో సాధన చేశారు. మెలకువలు సాధించారు. పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటుతున్నారు కావలి పట్టణానికి చెందిన పలువురు బాలలు. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్, వికెట్‌కీపింగ్‌లోనూ నైపుణ్యం సాధించారు. భారత జట్టు తరఫున ఆడాలని ధ్యేయంగా పెట్టుకున్నారు. కావలి క్రికెట్ క్లబ్ (కేసీసీ) ఆధ్వర్యంలో స్థానిక స్టేడియంలో సాధన చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, వెంకటగిరి తదితర ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో సత్తా చాటారు. విశాఖపట్నంలో 2024లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో నెల్లూరు జట్టును ద్వితీయస్థానంలో నిలపడంలో విశేష కృషి చేశారు.

జగదీష్.. పరుగుల వరదే

జనతా పేటలో నివాసం ఉంటున్న కరిపింగారి జగదీష్‌కుమార్ ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఒకటో తరగతి నుంచే మక్కువ చూపుతున్నాడు. అతని ఆసక్తిని గమనించిన కేసీసీ ప్రతినిధులు సిద్ధు, రాజశేఖర్ ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. గత ఏడాది జిల్లా జట్టు తరఫున కడపలో జరిగిన 14 సంవత్సరాల లోపు రాష్ట్ర టోర్నమెంట్‌లో పాల్గొన్నాడు. సెమీఫైనల్స్ వరకు జట్టు వెళ్లడంలో ప్రతిభ చాటాడు. ఇప్పటివరకు రెండు శతకాలతో పాటు 15 అర్ధ సెంచరీలు సాధించాడు. తండ్రి రాంబాబు ఉపాధ్యాయుడు, తల్లి జయలక్ష్మి గృహిణి.

సోయల్‌కు ప్రత్యేక శిక్షణ

పట్టణంలోని వైకుంఠపురానికి చెందిన షేక్ సోయల్ చిన్నవయసులో పాఠశాలకు గైర్హాజరై క్రికెట్ ఆటకు వెళుతుండడాన్ని కుటుంబ సభ్యులు గమనించారు. అతనిలో ఉన్న ఆసక్తిని నిరుత్సాహపరచకుండా కేసీసీ శిక్షణ కేంద్రంలో చేర్పించారు. రెండేళ్ల క్రితం పన్నెండేళ్ల లోపు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. ఈసారి 14 సంవత్సరాల లోపు పోటీలకు సన్నద్ధమవుతున్నాడు. ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న ఇతని తండ్రి రఫీ స్వర్ణకారుడు. తల్లి అయేషా గృహిణి. జాతీయ జట్టులో ఆడడమే లక్ష్యమని ఈ బాలుడు చెబుతున్నాడు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

దగదర్తి : కాలికి గాయమై చికిత్సకు వెళ్లిన యువకుడ్ని ఆర్ఎంపీ డాక్టరు కులం పేరుతో దూషించి దౌర్జన్యం చేశారనే కేసుపై డీఎస్పీ శ్రీధర్ గురువారం బాధితులను విచారించారు. వైద్యం చేసిన మరో ఆర్ఎంపీ వైద్యుడ్ని విచారించివివరాలు నమోదు చేసుకున్నారు. ఎస్సై జంపాని కుమార్ ఉన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

సీతారామపురం : మండలంలోని బోడసిద్ధాయపల్లిలో పొలం తగాదాలతో ఇరువర్గాల వారు ఫిర్యాదులు చేసుకోగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బీఎస్ఎఫ్ జవాన్‌గా పని చేస్తున్న జోడు వెంకటప్రసాద్ ఈనెల 16న గ్రామంలోని అంగడి వద్ద ఫోన్ మాట్లాడుతుండగా అదే గ్రామానికి చెందిన బంధుగుల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ప్రసాద్ దుర్భాషలాడుతూ కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడ్డారని.. అడ్డు వెళ్లిన తనపై దాడి చేశారని వెంకటప్రసాద్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేకలు వినిపిస్తుండడంతో వెళ్లానని, ఆసమయంలో తన అన్నలు బంధుగుల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులును జోడు వెంకటప్రసాద్ కొడుతున్నారని.. అడ్డు వెళ్లిన తనపై కూడా దాడి చేశారని బంధుగుల ప్రసాద్ ఫిర్యాదు చేశారు. వీటిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లారీని ఢీ కొన్న కారు - ఇద్దరికి గాయాలు

దగదర్తి : నెల్లూరు వైపు వెళుతున్న కారు ప్రమాదవశత్తు అదుపు తప్పి లారీని ఢీకొట్టడంతో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. నలుగురు ప్రయాణికులతో నెల్లూరు వైపు వెళుతున్న కారు గురువారం సున్నపుబట్టి సమీపంలో అదుపు తప్పి లారీని ఢీకొట్టింది. దీంతో అందులోని ఇద్దరికి గాయాలయ్యాయి. వారికి హైవే మొబైల్ సిబ్బంది ప్రాథమిక వైద్యం అందించి నెల్లూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. బాధితుల వివరాలు తెలియలేదు. సమాచారం లేదని పోలీసులు తెలిపారు.

ట్రక్కు ఆటో బోల్తా : సంగం : ముంబయి జాతీయరహదారిపై గురువారం ఉదయం పెరమన వద్ద ట్రక్కు ఆటో అదుపు తప్పింది. నెల్లూరు నుంచి వైఎస్సార్ కడప జిల్లాలోని బద్వేల్‌కు డిస్పోజబుల్ గ్లాసులు, ఇతర సామగ్రిని తరలించే క్రమంలో ఆటో పంట కాలువలో బోల్తాపడింది. సమీపంలోని గ్రామస్థులు గమనించి వాహనంలో ఇరుకున్న వారిని వెలుపలకు తీశారు. ఇద్దరికి గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటనపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

విద్యతోనే ఉన్నత స్థానం

బహుమతులు ఇస్తున్న ఏంఈవో, యూటీఎఫ్ నాయకులు

జలదంకి : ప్రతిఒక్కరూ విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి.వి.శేషులు అన్నారు. గురువారం జలదంకి ఉన్నత పాఠశాలలో మండలంలోని ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో తెదేపా మండల అధ్యక్షుడు ఎం.తిరుమలరెడ్డి సహకారంతో ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కె.తిరుపతిస్వామి ఆధ్యక్షతన గురువారం అభినందన సభ జరిగింది. విజతేలకు బహుమతులను ఏంఈవో పద్మనాభరావుతో కలసి, సోమశిల ప్రాజెక్టు వైస్‌ఛైర్మన్ పి.మధుమోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.చలపతిశర్మ,నాయకులు బి.మాధవరావు, చాంద్‌బాషా, రావి మాల్యాద్రి పాల్గొన్నారు.

తీరం.. ఉప్పు క్షేత్రం
మొదలైన తయారీ

పనులు చేస్తున్న కూలీలు

అల్లూరు, న్యూస్‌టుడే

అల్లూరు తీర ప్రాంతంలో ఉప్పు తయారీకి రైతులు మడులు సిద్ధం చేస్తున్నారు. మండలంలోని తీరంలో నాలుగు వేల ఎకరాల్లో ఉప్పు మడులు ఉన్నాయి. ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో తయారీకి సాగుదారులు మడులు సిద్ధం చేస్తున్నారు. ఈమేరకు కూలీలతో మడుల తయారీ పనులు చేయిస్తున్నారు. ఎకరాలో సిద్ధం చేసేందుకు సుమారు రూ.పది వేల వరకు ఖర్చులవుతాయి.

ఆశాజనకంగా ధరలు

ప్రస్తుతం ఉప్పు ధరలు రైతులకు అనుకూలంగా ఉన్నాయి. క్వింటాల్ ఉప్పు రూ.నాలుగు వందల వరకు పలుకుతుంది. దీంతో గత సీజనులో తయారుచేసి నిల్వ చేసిన వారికి లాభాలు వచ్చాయి. కొత్తగా మడులను తయారు చేసేందుకు సుమారు మరో నెల రోజులు సమయం పట్టే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఇస్కపల్లి, గోగులపల్లి ప్రాంతాల్లో తయారీ ఎక్కువగా జరుగుతోంది. ఆంగ్లేయుల పాలన నుంచి ఈప్రాంతంలో తయారుచేస్తున్నారు. వేలాది మంది ఉపాధి పొందుతున్నారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు • కోవూరు •సర్వేపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి :80085 73980

సమస్య : బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలోని మలిదేవిపై వంతెన దెబ్బతింది. – **శ్రీధర్**
సమాధానం : పనులు జరుగుతున్నాయి.
– **పెంచలయ్య, డీఈ, నీటిపారుదలశాఖ**

? కొడవలూరు మండలం యల్లాయపాళెం ఎస్టీ కాలనీలో వీధిదీపం వెలగడం లేదు.– **రమేష్**
✓ పరిశీలించి వీధి దీపం వేయిస్తాం.
– **ఏ వెంకటసుబ్బారావు, ఎంపీడీవో**

? కోట మండలం ఉత్తమ నెల్లూరు సమీపంలోని ర.భ రోడ్డు మలుపు ప్రమాదకరంగా ఉంది. ముందస్తు జాగ్రత్తగా రేడియం బోర్డు ఏర్పాటు చేయలేదు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.– **నాగేశ్వరరావు, స్థానికులు**
✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం.
– **మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ**

? పొదలకూరు పట్టణంలోని రాంనగర్, మనుబోలు రోడ్డు, బస్టాండు ప్రాంతాల్లో సైడు కాలువలు ఆక్రమించారు. మురుగు నీరు, బయటకు తీసే వీలులేక దుర్గంధం వెదజల్లుతోంది. – **మురళి, స్థానికుడు**
✓ ఆక్రమణలు తొలగించి సులువుగా పోయేలా చర్యలు తీసుకుంటాం.–**యశ్వంత్ సింగ్, కార్యదర్శి**

? తోటపల్లిగూడూరు మండలం వరకవిపూడి నుంచి అనంతపురం గ్రామానికి వెళ్లే రోడ్డు గతుకులమయంగా ఉంది. – **శివశంకర్**
✓ రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – **రమేష్, పీఆర్ ఏఈ**

? తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరు వద్ద చెరువుకట్ట రోడ్డు దిగే సమయంలో మలుపు ఉంది. అక్కడ కాలువపై ఇరువైపులా ఎలాంటి హద్దులు లేవు. దీంతో అదుపుతప్పి వాహనదారులుపడిపోతున్నారు.– **వెంకటేశ్వర్లు**
✓ పరిశీలించి గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – **ఆలీ, నీటిపారుదలశాఖ ఏఈ**

? పొదలకూరు రూరల్ పరిధిలోని చిట్టేపల్లిలో విద్యుత్తు దీపాలు పది రోజులుగా వెలగడం లేదు. – **రాజేశ్, స్థానికుడు**
✓ సరిచేయిస్తాం.–**యశ్వంత్ సింగ్, ఈవో**

? రాపూరులోని సిద్ధలయ్య దేవాలయం మీదుగా చెరువుకట్టపైకి వెళ్లే రహదారి దయనీయంగా ఉంది. బహిర్భూమిగా వినియోగిస్తుండడంతో రాకపోకలు సాగించలేక ప్రజలు నరకయాతన పడుతున్నారు.– **స్థానికులు**
✓ త్వరలో చెరువు కట్టపై ఉన్న సమస్య పరిష్కరిస్తాం – **లక్ష్మీనరసింహం, తహసీల్దారు**

అనుమానిత వ్యక్తుల కదలికలపై ఆరా

చిల్లకూరు, న్యూస్‌టుడే : చిల్లకూరు పరిధిలోని క్రిష్టాపురం గిరిజన కాలనీలో గూడూరు గ్రామీణ సీఐ కిషోర్‌బాబు, ఎస్సై సురేష్‌బాబు ఆధ్వర్యంలో గురువారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తుల కదలికలపై ఆరా తీశారు. ద్విచక్రవాహనాలు, ఆటోలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. గ్రామీణ ఎస్సై తిరుపతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.3.65 లక్షల రేషన్ బియ్యం స్వాధీనం

మనుబోలు, న్యూస్‌టుడే: అక్రమంగా తరలిస్తున్న రూ.3.65 లక్షల విలువైన రేషన్ బియ్యం బస్తాలను పౌరసరఫరాల శాఖ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని బద్దెవోలు అడ్డరోడ్డు సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రక్కు వాహనం ముందు వెళుతున్న లారీ ఢీకొన్న యువకుడు మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రమాదానికి గురైన ట్రక్కు వాహనాన్ని పోలీసులు స్థానిక పోలీసుస్టేషన్‌కు తరలించారు. వాహనంలో 96 బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. సీఎస్ డీటీ రవి, వీఆర్వో నాగార్జున్‌రెడ్డి వాహనంలోని రేషన్ బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని పొదలకూరు గోదాముకు తరలించారు.

ఈ - గవర్నెన్స్‌తో విధుల్లో పారదర్శకత

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ప్రభుత్వ కార్యాలయాల్లో కాగిత రహిత సేవలు కొనసాగించేందుకు గత తెదేపా అధికారంలో ఉన్నప్పుడు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇదే సమయంలో ప్రభుత్వం మారడంతో అధికారం చేపట్టిన వైకాపా ఈ విధానాన్ని విస్మరించింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మళ్లీ 'ఈ-గవర్నెన్స్'ను అమల్లోకి తెచ్చేందుకు కృషిచేస్తోంది. దీనిలో భాగంగా కోవూరు, గూడూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లో పంచాయతీ, మండల పరిషత్తు, గ్రామ సచివాలయాల్లో ఈ-గవర్నెన్స్ సేవలపై శిక్షణ, అవగాహన కల్పించారు. కార్యాలయాల్లో దస్త్రాలన్నీ కంప్యూటర్‌లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. అకౌంట్ నిర్వహణ, పరిపాలన సంబంధించిన దస్త్రాలన్నీ ప్రభుత్వం ఆన్‌లైన్ చేసేలా కృషి చేస్తోంది.

పొదలకూరులో శిక్షణ ఇస్తున్న మండల అధికారులు

జాప్యం లేకుండా వేగవంతం..

కాగిత రహిత పాలనను తీసుకొచ్చేందుకు, ఫైళ్ల కదలికలను వేగవంతం చేసేందుకు, పారదర్శకత పెంచేందుకు ఉపయోగించే విధానమే డిజిటల్ వ్యవస్థ. దీని ద్వారా ఈ-ఫైల్ (ఎలక్ట్రానిక్ ఫైలింగ్), ఈ-సైన్ (డిజిటల్ సంతకాలు) తదితర సేవలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ విధానం వల్ల ఉద్యోగులు ఎక్కడి నుంచైనా సురక్షితంగా ఫైళ్ల పరిశీలనతోపాటు పర్యవేక్షించేందుకు అవకాశం కలుగుతోంది. దీని వల్ల సమయం ఆదాతోపాటు పనుల్లో పారదర్శకతకు అవకాశం ఏర్పడుతుంది.

ప్రధాన ఉపయోగాలు..

కార్యాలయాల్లో కాగిత రహిత సేవలు తగ్గించి డిజిటల్ ఫైళ్లతో పనిచేయడం, క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి తయారు చేసిన ఫైళ్లను ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి అంతర్జాలంలోనే పంపే వీలుంది. సురక్షితంగా ఫైళ్లను డిజిటల్ సంతకాలతో ఆమోదించడానికి ఆస్కారం ఉంటుంది. దస్త్రాలు ఎవరి వద్ద ఉన్నాయి..? ఎప్పుడు పంపారు..? ప్రస్తుతం వాటి స్థితిగతులు సులభంగా తెలుసుకోవచ్చు. ఈ-గవర్నెన్స్ వల్ల అభివృద్ధి పనులు, నిర్ణయాలు వేగవంతంగా జరుగుతాయి. ఒకే సింగిల్ సైన్-ఆన్(ఎస్ఎస్‌వో) ప్లాట్ ఫాం ద్వారా యూజర్ ఐడీ, పాస్ వర్డ్, ఓటీపీ, ఉపయోగించి లాగిన్ అవ్వాలి. అధికారులు, ఉద్యోగులు పలు విభాగాల మధ్య సమన్వయం పెరిగి ఉపయోగంగా ఉంటుంది.

● పొదలకూరు ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ ఈ-గవర్నెన్స్‌పై జరిగిన శిక్షణ కార్యక్రమం వివిధ శాఖల అధికారులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై అధ్యయనం

కోట, న్యూస్‌టుడే: కోటలోని ఏవీకేఆర్ ఉన్నత పాఠశాలను కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మనోదర్పణ్ పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారని ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎన్‌సీఈఆర్‌టీ దిల్లీ నుంచి వచ్చిన సైకాలజిస్టులు గిరిజేష్‌కుమార్ యాదవ్, దీప, ప్రాంతీయ విద్యా సంస్థల సహాయ ఆచార్యులు లక్ష్మీనరసింహ 60 మంది విద్యార్థుల ఆరోగ్య , మానసిక పరిస్థితులపై అధ్యయనం చేశారు. కేస్‌స్టడీస్ రూపొందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అధ్యయన బృందంతో విద్యార్థులు

సమస్యలపై గళం విప్పిన సభ్యులు

కోట, న్యూస్‌టుడే: కోట మండల సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై ఎంపీటీసీ సభ్యులు పలువురు తీవ్ర స్థాయిలో గళమెత్తారు. ఈ క్రమంలోనే కొంత సమయం గందరగోళ పరిస్థితులు నెలకున్నాయి. కోట మండల సర్వసభ్య సమావేశం ఎమ్మార్సీ భవనంలో గురువారం ఇన్‌ఛార్జి ఎంపీపీ సౌజన్య రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ కోట పంచాయతీ కార్యాలయం సమీపం మీదుగా వెళ్లే రోడ్డు గుంతలమయమై అధ్వానంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించడం లేదని, దీంతో పలు ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు అవస్థలు పడుతున్నారన్నారు. విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే సమయాలకు అనుకూలంగా సర్వీసులు నడపాలన్నారు. అనంతరం అన్ని శాఖల ప్రగతిని అధికారులు వివరించారు. తహసీల్దారు జయజయరావు, ఎంపీడీవో దిలీప్‌కుమార్, జడ్పీటీసీ సభ్యులు కోటయ్య, పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

పొదలకూరు, న్యూస్‌టుడే : పొదలకూరు మండల పరిధిలోని విరువూరు ఆయుర్వేద ఆసుపత్రి శిథిలావస్థకు చేరింది. ప్రభుత్వం నూతన భవనానికి రూ.30 లక్షలు కేటాయించగా గురువారం శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో నరసింహారావు, డాక్టరు వినోద్‌బాబు, నాయకులు అజయ్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

వాహనదారులకు శిరస్త్రాణం తప్పనిసరి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: యువత రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ తెలిపారు. గూడూరులోని ప్రభుత్వ సిరామిక్ కళాశాలలో గురువారం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ. . ట్రిపుల్ రైడింగ్, మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని, ర్యాగింగ్ నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్

సుస్థిర ఆదాయం పెంచుకోండి

పొదలకూరు, న్యూస్‌టుడే: ప్రతి పొదుపు సంఘం సభ్యురాలు వ్యవసాయ, అనుబంధ జీవనోపాధులను సద్వినియోగం చేసుకొని నెలకు రూ.20,000 సుస్థిర ఆదాయం పెంచుకోవాలని డీఆర్‌డీఏ ఏపీఎం చిన్నయ్య అన్నారు. గురువారం పొదలకూరు మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఈ-నారీలు, ఎల్‌హెచ్ సీఆర్పీలతో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు, సీసీలు వీవోఏలు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రం తనిఖీ

కోట, న్యూస్‌టుడే: విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో జరుగుతున్న జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని డీఎస్పీ గీతాకుమార్, ఎస్సై పవన్‌కుమార్ గురువారం పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా చూశారు. ఆమె వెంట పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

నిర్లక్ష్యం... నిరుపయోగం

వెంకటాచలం కసుమూరు పంచాయతీ శ్రీరామపురంలో నిర్మించిన పాలశీతలీకరణ కేంద్రం, బస్ షెల్టర్లు నిరుపయోగంగా మారాయి. వాటిని నిర్లక్ష్యంగా వదిలేసి నిర్వహణ పట్టించుకోక పోవడంతో కొందరు స్థానికులు ఆప్రాంతంలో చెత్త వేస్తున్నారు. అధికారులు స్పందించి వాటిని వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, వెంకటాచలం**

రోడ్డు అధ్వానం.. ప్రమాదాలతో సతమతం

రాపూరు మండల పరిధిలో ఆర్అండ్‌బి రహదారులు అధ్వానంగా ఉన్నాయి. పలుమార్లు స్థానికులు పంచాయతీ అధికారులకు, మండలాధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. పెంచలకోన రోడ్డు కనిపించని విధంగా కంపచెట్లు పెరిగాయి. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే రోడ్డు బాగుకు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.– **న్యూస్‌టుడే, రాపూరు**

కోళ్ల వ్యర్థాల తరలింపు ఆపలేరా?

పొదలకూరులో చికెన్ వ్యర్థాలను దుకాణాల నుంచి సేకరించి ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నింపి తరలిస్తున్నారు. ప్రధాన రోడ్డు కావడంతో దుర్వాసనతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. కోళ్ల వ్యర్థాలు చేపల చెరువుల్లో వేస్తే కఠినచర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నా అవి కేవలం మాటలకే పరిమితమయ్యాయి. మత్స్యశాఖ, పంచాయతీ అధికారులు, పోలీసులు సమన్వయంతో వ్యర్థాల రవాణా అరికట్టాలని పలువురు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్**

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తోటపల్లిగూడూరు మండలం వరిగొండ సమీపంలో రావూరివారికండ్రిగ వద్ద విద్యుత్తు స్తంభానికి పిచ్చి మొక్కలు అల్లుకున్నాయి. సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రమాదం జరిగే అవకాశముంది. స్తంభాలపై సిబ్బంది పర్యవేక్షణ లేదు. ప్రమాదం జరగకముందే స్తంభానికి ఉన్న పిచ్చిమొక్కలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.– **న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు**

దుర్గంధమయం

కలువాయిలోని ముస్లింపాలెం చావడి వద్ద మురుగు నీరు రోడ్డుపై పారుతుండడంతో పాదచారులకు ఇబ్బందికరంగా మారింది. కాలువలో మురుగునీరు పొంగి రోడ్డుపైకి చేరడంతో ప్రజలు దానిపైనే నడుస్తున్నారు. దీంతో దుర్గంధం వెదజల్లుతోందని, దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు రోడ్డుపైకి రాకుండా చూడాలని కోరుతున్నారు.
– **న్యూస్‌టుడే, కలువాయి**

గూడూరు ప్రభుత్వ కళాశాలలో జాబ్‌మేళా

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరులోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేకేసీ, సీఐఐ, ఎంసీసీ ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుళ జాతీయ కంపెనీలు టాటా ఎలక్ట్రానిక్స్, టీవీఎస్, ఎంఆర్ఎఫ్, బ్లూస్టార్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొని 44 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, 26 మందిని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ సింహాద్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

28 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: ఏపీ టాస్క్‌ఫోర్స్ బలగాలు వెంకటాచలం చెక్‌పోస్టు వద్ద అక్రమంగా కారులో తరలిస్తున్న 28 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. కారుతోపాటు పైలట్ వాహనంగా వ్యవహరిస్తున్న ద్విచక్రవాహనాన్ని సీజ్‌చేసి నలుగురు స్మగ్లర్లను గురువారం అరెస్టు చేశారు. నిందితులు నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందినవారుగా గుర్తించారు. రైల్వే కోడూరు సబ్‌కంట్రోల్ ఆర్ఐ కృపానంద, స్థానిక ఎఫ్‌బీవో ఎన్. ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి చర్యలు

మనుబోలు, న్యూస్‌టుడే : గిరిజనులకు సేవ చేయడంలో తాము ముందుంటామని గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర సీనియర్ ప్రాజెక్టు అధికారి కిరణ్‌కుమార్ అన్నారు. కొండూరుసత్రం ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యానాదులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి ఆధార్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డులుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారన్నారు. జిల్లాలో 38 మండలాలకు 150 ఆధార్ నమోదు కిట్లను అందజేశామన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రేషన్ కార్డులను, ఆయుష్మాన్ భారత్ కార్డులను, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామన్నారు. తహసీల్దారు రమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో గరుడయ్య, డిజిటల్ సహాయకులు తిరుమలకుమార్, వసీమా, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

చిల్లకూరు, న్యూస్‌టుడే: సముద్రంలో చేపల వేటకు వెళ్లిన సమయంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని దుగరాజపట్నం మెరైన్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్సై శివసొమ్మ అన్నారు. గుమ్మళ్లదిబ్బలో గురువారం మత్స్యకారులకు అవగాహన కల్పించారు. కోస్ట్‌గార్డ్ అనిల్‌కుమార్, ఎఫ్ఎస్‌వో ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

45 రోజుల్లోగా సమస్య పరిష్కరించాలి

కలువాయి,పొదలకూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన వెంటనే 45 రోజుల గడువులోగా పరిష్కరించేలా అధికారులకు ఆదేశించామని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. కలువాయిలోని పలు ప్రాంతాలను గురువారం కలెక్టర్ సందర్శించారు. ఎంపీడీవో కార్యాలయంలో కలువాయి, చేజర్ల, అనంతసాగరం మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను, పిల్లలు తినే భోజనాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీని తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మూడు మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించి మండలాల పరిస్థితులను తెలుసుకున్నామన్నారు. భూసమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని వాటిని 45 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించామన్నారు. కరెంటాఫీసు వీధిలో తాగునీటిలో ఫ్లోరిన్ శాతం పరిశీలించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ● జిల్లాలోని సంక్షేమ వసతిగృహాలపై ప్రత్యేక శ్రద్ధపెడుతున్నట్లు కలెక్టరు హిమాన్షుశుక్లా అన్నారు. రాత్రి పొదలకూరు బీసీ సంక్షేమ వసతిగృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, నివాస గదులు, వంటగది పరిశీలించారు. బీసీ సంక్షేమ వసతిగృహం పక్కనే ఉన్న ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతం మండల పరిషత్తు పాత కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న కలెక్టరు నూతన భవనానికి నిధులు మంజూరు చేయిస్తామన్నారు.

పొదలకూరు: వసతిగృహ విద్యార్థినులతో భోజనం చేస్తున్న కలెక్టరు హిమాన్షు శుక్లా

కోటలో వాహనాల తనిఖీ

కోట, న్యూస్‌టుడే: కోట మండలంలోని పలు కూడలి ప్రాంతాల్లో నిబంధనలకు వ్యతిరేకంగా తిరుగుతున్న వాహనాలపై గురువారం ఉపరవాణాశాఖాధికారిణి శాంతి, విజిలెన్స్ అధికారి ప్రభాకర్ దాడులు చేశారు. కోట, అడ్డరోడ్డు, విద్యానగర్‌లో వాహనచోదకుల పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించారు. వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

గుర్తు తెలియని వృద్ధుడి ఆత్మహత్య

రాపూరు: మండల పరిధిలో తెగచర్ల జాతీయ రహదారిపై గుర్తుతెలియని ఓ వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారని ఎస్సై వెంకటరాజేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... మండలంలోని పెంచలకోన సమీపంలో జాతీయ రహదారిపై గుర్తుతెలియని(65) వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉండడంతో స్థానికులు గురువారం గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదని, విచారిస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

సాగులో యాజమాన్య పద్ధతులు పాటించండి

పొదలకూరు : సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే రసాయన మందుల ఖర్చును తగ్గించుకోవచ్చని వ్యవసాయాధికారి ప్రతాప్ అన్నారు. గురువారం పొదలకూరు మండలం బిరదవోలు పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

పశువైద్య శిబిరాలు రైతులకు ఉపయుక్తం

వెంకటాచలం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పశువైద్య ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీ గురవారెడ్డి సూచించారు. చవటపాళెంలో గురువారం నిర్వహించిన శిబిరాన్ని ప్రారంభించి వైద్యపరీక్షలు చేశారు. గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి.. చూడి పరీక్షలు నిర్వహించారు. పశువైద్యాధికారి మంజునాథ్ సింగ్, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మందు వేస్తున్న ఏడీ గురవారెడ్డి

పబ్లిక్ నోటీస్

మా క్లయింట్ అయిన **దువ్వూరు లలిత** W/o. డి. సేతురామిరెడ్డి గారు హౌస్ నెంబర్ 1-112, చాముండేశ్వరి హైట్స్, కొండాపూర్, హైదరాబాద్ వారి నుంచి సరైన ఉత్తర్వులు పొంది ఇచ్చుచున్న పబ్లిక్ నోటీసు. ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమేమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి మా క్లయింట్ అయిన **శ్రీమతి దువ్వూరు లలిత** గారి తండ్రి అయిన నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం విరువూరు గ్రామంలో ఉండిన లేట్ **శ్రీ పుట్టా పెంచల్‌రెడ్డి** గారిదిగా వుండి ఆయన ఎలాంటి డాక్యుమెంట్లు ఎవరి పేరుతో కూడా రాయకుండా తన యొక్క భార్య అయిన **శ్రీమతి పుట్టా సీతా లక్ష్మమ్మ** గారు మరియు ఆయన ఐదుగురు కుమార్తెలను వారసులుగా వుంచి గతించినారు. పై వారందరూ మా కక్షిదారురాలుతో సహా జాయింట్‌గా అనుభవిస్తూ ఉండినారు. అయితే ఈ మధ్యకాలంలో మాలో మాకు మనస్పర్ధలు ఏర్పడి భాగ పరిష్కారం చేసుకొనుటకు సమ్మతించనందున మా కక్షిదారురాలు గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ కోర్టులో **O.S. No. 146/2025** దావాను భాగ పరిష్కారము కోరుతూ దాఖలు చేసి ప్రిలిమినరీ డిక్రీ కోరి ఉన్నారు. అయితే సదరు దావాలోని నాలుగవ ప్రతివాది అయిన **శ్రీ పెనాక శ్రీనివాసులురెడ్డి గారి** భార్య అయిన **శ్రీమతి పెనాక మైథిలి గారు** భాగ పరిష్కారం కోరుతూ దావా పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసి కూడా షెడ్యూల్ దాఖల ఆస్తులను ఇతరులకు విక్రయించవలెనని ప్రయత్నం చేయుచున్నారు. దావా కోర్టులో పెండింగ్‌లో వుండగా విక్రయించే అధికారం ఆమెకు లేదు, అట్లు విక్రయించుకున్నవారికి ఎలాంటి హక్కు కలగదు. కావున షెడ్యూల్ దాఖల ఆస్తిని సదరు **శ్రీ పెనాక శ్రీనివాసులురెడ్డి గారి** భార్య అయిన **పెనాక మైథిలి గారు** కానీ వారు వేరే ఎవరైనా గాని విక్రయించుటకు హక్కు లేదు. అటుల విక్రయించుకొనిన యెడల వారిపైన చట్టపరమైన క్రిమినల్ మరియు సివిల్ చర్యలు తీసుకొనబడును అని ఈ పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూల్

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం, విరువూరు గ్రామంలో వుండే సర్వే నెంబర్ 267/బి, ఇల్లు మరియు పెద్ద విరువూరు గ్రామము, పొదలకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నందు కలదు.

Item No.	S.No.	Extent
1.	712-1	Ac. 00.52 cents
2.	711-3A	Ac. 01.00 cents
3.	703-1	Ac. 1.26 cents
4.	649	Ac. 0.29 cents
5.	646	Ac. 1.58 cents
6.	645-1	Ac. 1.23 cents
7.	642	Ac. 1.72 cents
8.	641	Ac. 00.96 cents
9.	634	Ac. 2.03 cents
10.	643	Ac. 1.75 cents

ఇట్లు : **D. Sethuramireddy,** Advocate
Maharshi Vidya Mandir Road,
Kondapur, Hyderabad - 500084.
Cell: 94405 63390

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: GUDUR
E.P. No. 34 of 2023 IN O.S.No. 354 Of 2022

Sirimavella Usharani ... Petitioner / D.Hr.
Vs.
Duggisetty Kodandaiah ... Respondent / J.Dr.

వేలం ప్రకటన

పై నెంబరులోని E.P.లో D.Hrకు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు గాను J.Dr యొక్క స్థిరాస్తిని **తేది: 10.03.2026** ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పై కోర్టులో ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని వేలము వేయబడును. కావున ఎవరైనా పాటదారులు వచ్చి వేలంపాటలో పాల్గొని పాడుకోవచ్చును. కావున యావన్మందికి తెలియజేయడమైనది.

E.P. SCHEDULE PROPERTY

SPSR Nellore District - Registration Nellore District - Podalakuru Sub - Registration - Podalakur Mandalam - Podalakuru Grama Panchayati - Podalakuru Village Block No. 7. Room Commercial area (Nellore to Somasila Main Road) D.No. 7/67 Room near Survey No. 392 an extent of 50 Ankanams or 400 square yards vacant site with, 50 ankanams of site or 400 Square yards including 46 ankanams of RCC Construction and ground floor 46 ankanams total 92 ankanams RCC construction building and shop rooms. Boundaries:- East: Main Road, South: Layout Road, West: Plot No. 25, North: Site of Bala Subrahmanyam.

Market Value : Rs. 50,00,000-00
Amina Value : Rs. 1,50,00,000-00

N.B. ఆదుమానం బాకీలకు లోబడి వేలం వేయబడును.

Konduru Hari Prasad, B.A., B.L.,
Advocate for the D.Hr., Gudur Town & Mandal, SPSR Nellore Districrt,
Cell No: 97050 54118.

వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డిప్యూటి రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ - నెల్లూరు వారి ఉత్తర్వులు మేరకు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు పట్టణము నందలి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, గూడూరు బ్రాంచి నందు ఈ క్రింద తెలుపబడిన బకాయిదారుడు తమ కుటుంబ అవసరముల నిమిత్తం అప్పు తీసుకొని ఇంతవరకు పూర్తిగా చెల్లించనందున వారిపై శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, గూడూరు బ్రాంచ్ వారు డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను ఈ క్రింద చూపబడిన స్థిరాస్తిని సేల్ ఆఫీసరు, డిఆర్ / ఓయస్‌డి వారి కార్యాలయము, నెల్లూరు వారిచే ఈ క్రింద తెలుపబడిన తేదీలో బహిరంగముగా ఆయా ప్రదేశములో వేలము వేయబడును. వేలము పాటకు సంబంధించిన ఇతర షరతులకు బ్రాంచి మేనేజరు, Cell No. 99515 30056, గూడూరు బ్రాంచ్ వారి వద్ద నుండి గాని లేక సేల్ ఆఫీసర్/ ఓ.ఎస్.డి. వారి కార్యాలయము, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, గాంధీబొమ్మ వద్ద, ట్రంక్‌రోడ్డు, నెల్లూరు వారి నుండి గాని పొందవచ్చును.

వరుస సంఖ్య	తీర్పు బకాయిదారుని పేరు, చిరునామా	జప్తు పిటీషను నెంబరు	రావలసిన బాకీ మొత్తము	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు: సర్వే నెంబరు	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు: విస్తీర్ణం ఎకరాలలో	వేలము వేయబడు తేది మరియు సమయము	వేలము వేయబడు స్థలము
01.	శ్రీ కనుమూరు మధుసూదన్‌రెడ్డి గారు S/o. లక్ష్మీనారాయణ రెడ్డి వెందోడు గ్రామం గూడూరు మండలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	58/20-21	రూ. 31,30,788 – 00 + వడ్డీ + ఇతర ఖర్చులు	775-3 766-1-2 వెరశి	6-68 1-32 8.00 AC	తేది 28-01-2026 ఉదయం 11.00 గంIIలకు	గ్రామ సచివాలయం వెందోడు గ్రామం, గూడూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా

సం/- **పి.శ్రీనివాస మూర్తి,**
సేల్ ఆఫీసర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు.
సెల్: 81219 68859

(c) eenadu

నెల్లూరు

• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలోని అనధికార లేఅవుట్లలో ప్లాట్ల యజమానులు చట్టబద్ధ హక్కులు కల్పించే ఎల్‌ఆర్‌ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వైవో నందన్ తెలిపారు. గురువారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా క్రమబద్ధీకరణకు ఇప్పటి వరకు 2145 దరఖాస్తులు చేసుకోగా వారిలో 498 ఆమోదించినట్లు వెల్లడించారు. మరో 1064 వివిధ దశల్లో అనుమతుల కోసం ఆన్‌లైన్‌లో ఉన్నాయని తెలిపారు. పథకం ద్వారా నగరపాలకసంస్థకు రూ.11కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

ప్రతి భవనానికి కొలతలు తప్పనిసరి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న నక్ష ప్రాజెక్టు సర్వే ద్వారా నగరవ్యాప్తంగా ప్రతి భవనానికి కొలతలు సేకరించాలని కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. గురువారం 15వ డివిజన్ బాలాజీనగర్‌లోని భారత అపార్టుమెంటు ప్రాంగణంలో జరుగుతున్న నక్ష ప్రాజెక్టు సర్వే నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ అన్ని డివిజన్లలో ప్రతి ఒక్క గృహానికి సర్వే నిర్వహించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: కొత్తూరు పోలీసు కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచిన దుర్వాసన వస్తోంది. ఇళ్లలో ఉండలేకపోతున్నాం. – **రాఘవరావు, స్థానికుడు**

సమాధానం: కాలువలను శుభ్రం చేయిస్తాం. – **డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి**

? నెల్లూరు నగరంలోని నవాబుపేట ప్రాంతంలో ప్రతి వీధిలో కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను కరుస్తున్నాయి. – **స్వాతి, స్థానికురాలు**

? దర్గామిట్ట పోలీస్ కాలనీ రెండు, మూడు, నాలుగో వీధుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రాత్రి వేళ వాహనదారుల వెంట పడుతున్నాయి. – **భారతి, స్థానికురాలు**

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – **డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి**

–న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకే లక్ష్యం

జ్యోతి వెలిగిస్తున్న కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించే దిశగా సచివాలయ కార్యదర్శులు శిక్షణ పొంది అన్ని అంశాల్లో అనుభవం తెచ్చుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. గురువారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నాలెడ్జ్ పార్టనర్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు ఆధ్వర్యంలో సామర్థ్యాల పెంపు అంశంపై సచివాలయ కార్యదర్శులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. కమిషనర్ నందన్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకు సాధన కోసం గతంలో చేపట్టిన విధి విధానాలు, నిర్దిష్ట ప్రమాణాలను పాటిస్తూ దేశవ్యాప్తంగా నెల్లూరు నగరపాలకసంస్థ ఉత్తమ స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఐఎల్‌ఎస్‌జీ అహ్మదాబాద్ రీజనల్ డైరెక్టర్ అనిరుధ్ షియాల్, ఏపీ, తెలంగాణ, తమిళనాడు రీజనల్ డైరెక్టర్ చలపతిరాజ్, ప్రాజెక్టు మేనేజర్ రాజేష్, నోడల్ అధికారి శివనారాయణ, రిసోర్సు పర్సన్లు వెంకటేశ్వరరావు, తిరుపతిరావు, జయమాధురిమ తదితరులు పాల్గొన్నారు.

సింహపురి.. హరిత సిరి

డివిజన్‌కు రెండు వేల మొక్కల పెంపకం

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

గత ప్రభుత్వ హయాంలో నెల్లూరు నగరంలో పచ్చదనం కరవైంది. జగనన్న హరిత నగరాలు కార్యక్రమం కింద మొక్కలు నాటినట్లు లెక్కలు చూపించినా.. క్షేత్రస్థాయిలో కానరాలేదు. ట్రీ గార్డులు, శిలాఫలకాల పేరిట నిధులు దుర్వినియోగం అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. పచ్చదనంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. వేడిని, కాలుష్యాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భారీగా మొక్కలు నాటుతూ రక్షణ చర్యలు చేపడుతున్నారు.

స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కింద..

నగరంలో దాదాపు రూ.2కోట్లతో డివైడర్లు, గోడలకు రంగులు వేస్తున్నారు. 46 పార్కులను ఆధునికీకరణ పనులు చేపట్టారు. ఫ్లైఓవర్ వంతెనలు, అండర్ బ్రిడ్జిలు సింహపురి సంప్రదాయాల బొమ్మలతో ఆకట్టుకుంటున్నాయి. నగరంలో 54 డివిజన్లు ఉండగా.. ప్రస్తుతం ప్రతి డివిజన్‌లో రెండు వేల మొక్కలు నాటేలా అధికారులు ప్రణాళిక చేపట్టారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర, హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమాల కింద నాటడంతో పాటు ట్రీగార్డులను ఏర్పాటు చేస్తున్నారు.

నగరంలో మొక్క నాటుతున్న మేయర్, అధికారులు

ఐదు ప్రాంతాల్లో ప్రారంభం

మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా 9, 10, 14, 39, 54 డివిజన్లలో ప్రారంభించారు. సత్ఫలితాలు ఇస్తుండటంతో రూ.20 లక్షలతో నగరవ్యాప్తంగా రోడ్లకు ఇరువైపులా నాటుతున్నారు. జూన్ 12వ తేదీకి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కానున్న నేపథ్యంలో సింహపురిని పచ్చదని తోరణంగా మార్చేందుకు కృషి చేస్తున్నారు. కార్యక్రమం పూర్తయి మొక్కలు పెరిగితే నగరమంతా పచ్చందాలు సమకూర్చుకుని ప్రజలకు ఆహ్లాద వాతావరణం కలుగుతుంది. అయితే మొక్కలు నాటి పనైపోయినట్లు భావించగా.. వాటికి నీరు పోసి సంరక్షించాలని నగరవాసులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి నేత్రదానం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు వెంగళరావునగర్ ప్రాంతానికి చెందిన సుకన్య అనే మహిళ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ప్రభుత్వ హాస్పిటల్‌లో మృతి చెందారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆమె నేత్రాలను కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించి ప్రభుత్వాసుపత్రికి అందజేశారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో పాల్గొన్న ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: ఆంధ్రా బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ బ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. నగరంలోని రోటరీక్లబ్‌లో గురువారం ఆ సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ బండారు శ్యాంప్రసాద్ మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వారణాసి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ, రిజర్వ్‌బ్యాంకు ఉద్యోగులతో సమానంగా పెన్షన్ ఇవ్వాలని, రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య బీమా ప్రీమియం నగదు మొత్తం బ్యాంకు యాజమాన్యం చెల్లించాలని కోరారు.

ప్రజల భాగస్వామ్యంతో పనులకు శంకుస్థాపన

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరురూరల్ నియోజకవర్గంలో ఈనెల 24వ తేదీన చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వామం కావాలని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కోరారు. గురువారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌ఛార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒకే రోజు రూ.27 కోట్లతో 240 పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.

కార్డన్ సెర్చ్‌లో ద్విచక్ర వాహనాల స్వాధీనం

ఉప్పరపాలెంలో నగర పోలీసులు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నగరంలోని సంతపేట పోలీసు స్టేషన్ పరిధి ఉప్పరపాలెంలో గురువారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నగర డీఎస్పీ దీక్ష ఆధ్వర్యంలో స్థానిక ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్యతో పాటు చిన్నబజారు, దర్గామిట్ట, వేదాయపాలెం ఇన్‌స్పెక్టర్లు కోటేశ్వర రావు, కల్యాణ రాజు, శ్రీనివాస రావు, ఎస్సైలు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి తిరిగి క్షుణ్నంగా పరిశీలించారు. ఈ క్రమంలో ఎలాంటి పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

న్యూరో విభాగంలో నూతన పోకడలపై సదస్సు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నరాల వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో వస్తున్న అత్యాధునిక మార్పులు, క్లినికల్ అప్‌డేట్స్‌పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఫిబ్రవరి 1న వైద్య సదస్సును నిర్వహిస్తున్నట్లు మెడికవర్ వైద్యులు తెలిపారు. నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో గురువారం వారు మాట్లాడుతూ.. విక్రమ సింహపురి న్యూరో క్లబ్ సహకారంతో న్యూరో స్పేర్ 2026 క్లినికల్ అప్‌డేట్స్, బెస్ట్ ప్రాక్టీస్ అనే అంశంపై సదస్సు జరుగుతుందని తెలిపారు. హోటల్ మినర్వాగ్రాండ్‌లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరుగుతుందన్నారు.

ఇక్కడ జర భద్రం!

నగరంలోని రామూర్తినగర్ ప్రధాన వీధిలో పైప్‌లైన్ కోసం తవ్విన గుంత పూడ్చకుండా వదిలేశారు. దీనివల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు తెలిపారు. రాత్రి పూట ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

ఛిద్రంగా సిమెంటు రోడ్డు

నగరంలోని 43వ డివిజన్ జెండావీధిలో సిమెంటు రోడ్డు చిద్రంగా మారింది. భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకం పనుల్లో భాగంగా రోడ్డును ధ్వంసం చేశారు. అనంతరం నాసిరకంగా మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు రాళ్లు తేలింది. ద్విచక్రవాహన చోదకులు జారిపడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

కాలువల్లో కదలని మురుగు

నెల్లూరు నగరం శ్రీనగర్ కాలనీ మూడో వీధిలో కాలువల్లో పూడిక సక్రమంగా తీయకపోవడంతో దుర్వాసనతో అల్లాడుతున్నామని అక్కడి స్థానికులు వాపోయారు. దీనికి తోడు దోమలు అధికమయ్యాయని, నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని తెలిపారు. నగరపాలక అధికారులు స్పందించి కాలువల్లో పూడిక తీయించాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతి నగర్)

గుంత తవ్వి వదిలేశారు

నెల్లూరు నగరం అరవింద్‌నగర్‌లో పైపులైన్ మరమ్మతు కోసం గుంత తవ్వి వదిలేశారు. ప్రధాన రహదారి మధ్యలో దాదాపు నెల రోజుల నుంచి భారీ గుంత ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం వాహనాల రాకపోకలతో ఈ మార్గంలో రద్దీగా ఉంటోంది. రాత్రి పూట గుంతను గుర్తించలేని వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.– న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

స్వర్ణాల ఘాట్ పట్టదా

భక్తులు రొట్టెలు మార్చుకునే స్వర్ణాల చెరువు ఘాట్ అధ్వానంగా తయారై గుర్రపు డెక్కతో నిండిపోయింది. మెట్లపై ఎండిన గుర్రపు డెక్క, చెత్తాచెదారంతో కళావిహీనంగా మారింది. వక్ఫ్‌బోర్డు రాష్ట్ర ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ గతంలో మేయర్‌గా పని చేసిన సమయంలో రూ.4కోట్లు వరకు వెచ్చించి ఘాట్‌ను నిర్మించారు. ప్రస్తుతం ఆయన కూడా ఘాట్ గురించి పట్టించుకోకపోవడం గమనార్హం. దర్గాకు వచ్చే భక్తులు ఘాట్‌లో స్నానాలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: గుర్తుతెలియని వ్యక్తి (38) మృతి చెందిన ఘటన గురువారం సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోసుబొమ్మ సెంటరులోని ఏబీఎం కాంపౌండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండడాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై బాలకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా వ్యక్తి మృతి చెంది ఉన్నారు. కారణాలు తెలియాల్సి ఉంది.

బీరువాలో బంగారం మాయం

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నగరంలోని సుజాతమ్మ కాలనీకి చెందిన కరిష్మా కొడవలూరులో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఆమెకు ఏడు నెలల క్రితం సాయినగర్‌కు చెందిన షేక్ ఖాదర్ నవాజ్‌తో పెద్దలు వివాహం చేశారు. వివాహ సమయంలో కరిష్మాకు తల్లిదండ్రులు ఇచ్చిన బంగారు లాంగ్ హారం, పాపటి బిళ్లలు, చెంప సరాలు, ఒక బంగారు చైన్‌ను తన భర్త ఇంట్లో బీరువాలో భద్రపరిచారు. ఆమె ప్రతిరోజు స్కూలుకు వెళ్లి వస్తుండేవారు. ఈ నెల 14న శుభకార్యానికి వెళ్లేందుకు కరిష్మా బీరువాను తెరిచి చూడగా ఆభరణాలు కనిపించలేదు. ఈ మేరకు బాధితురాలు గురువారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చంపుతామని బెదిరించి నగదు దోపిడీ

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: చంపుతామని బెదిరించి నగదు దోచుకెళ్లిన ఘటన నేపథ్యంలో ముగ్గురు వ్యక్తులపై వేదాయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు.. సుందరయ్య కాలనీ జాషువా నగర్‌లో మహమ్మద్ షాజహాన్ నివాసం ఉంటున్నారు. ఆయన సుందరయ్య కాలనీ జంక్షన్ వద్ద బిర్యానీ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ నెల 20వతేదీ సాయంత్రం అదే ప్రాంతానికి చెందిన మనోహర్, మంజునాధ, వెంకటేష్ అలియాస్ డిస్కో వెంకీలు బిర్యానీ దుకాణం వద్దకు వచ్చి బిర్యానీ, న్యూడిల్స్ తిన్నారు. షాజహాన్ వారిని డబ్బులు అడగ్గా.. తాము రౌడీలమని.. నీవే డబ్బులు ఇవ్వాలంటూ ఎదురుదాడికి దిగారు. అనంతరం వారు తమ వద్ద ఉన్న కత్తిని చూపించి డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని బెదిరించి రూ.1500 దోచుకున్నారు. పక్కనున్న దుకాణదారులు రావడాన్ని గమనించి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ మేరకు బాధితుడు గురువారం వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస రావు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా కార్మికులకు లైంగిక వేధింపులు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: జిల్లా ప్రభుత్వాస్పత్రిలో ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న పలువురు పారిశుద్ధ్య మహిళా కార్మికులపై ఓ శానిటరీ సూపర్‌వైజరు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు సూపరింటెండెంట్ మాధవికి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఆమె షోకాజు నోటీసు జారీ చేశారు. ఆయనపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

పార్వీ సినిమాస్ (ఎం.1) షెడ్యూల్: స్క్రీన్ 1..నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు), స్క్రీన్ 2.. మన శంకర వరప్రసాద్ (తెలుగు), స్క్రీన్ 3.నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు), **పార్వీ సినిమాస్ (స్పైస్):** స్క్రీన్. .1. నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు (తెలుగు) , స్క్రీన్ 2. నారి నారి నడుమ మురారి, అనగనగా ఒక రాజు, (తెలుగు) బార్డర్ (హిందీ), స్క్రీన్ 3. రాజాసాబ్ (తెలుగు), మెర్సి 3డి, ప్రైమేట్ (ఇంగ్లిష్), స్క్రీన్.4.. మన శంకర వరప్రసాద్ (తెలుగు), స్క్రీన్.5.. మన శంకర వరప్రసాద్ (తెలుగు), **రైన్ సినిమా షెడ్యూల్:** స్క్రీన్..1. నారి నారి నడుమ మురారి, (తెలుగు) మెర్సి 3డి (ఇంగ్లిష్), బార్డర్ (హిందీ), స్క్రీన్ 2. అనగనగా ఒక రాజు, నారి నారి నడుమ మురారి (తెలుగు), స్క్రీన్ 3. మనశంకర వరప్రసాద్ (తెలుగు), స్క్రీన్.4.. రాజాసాబ్ (తెలుగు), ప్రైమేట్ (ఇంగ్లిష్), భర్త మహాశయులకు విజ్ఞప్తి

విద్యుత్తు వెలుగులపై దృష్టి

దీపాలకు మరమ్మతులు

న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

నెల్లూరు నగరం.. రెండు నియోజకవర్గాలతో కలిసిన నగరపాలకసంస్థ. సుమారు 10 లక్షల మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. నగరంలో గత వైకాపా ప్రభుత్వం రోడ్లను నిర్లక్ష్యంగా వదిలేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. అధ్వానంగా ఉన్న పొదలకూరురోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించి విస్తరించింది. రూ.11 కోట్లతో తారు, సిమెంటు రోడ్డును నిర్మించి.. రోడ్డు మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసింది. బట్వాడిపాలెం సెంటరు నుంచి డైకస్‌రోడ్డు వరకు, గాంధీనగర్ రోడ్డును అందంగా తీర్చిదిద్దారు. ఇటీవల కురిసిన వర్షాలకు సెంట్రోల్ లైటింగ్‌లో నీరు చేరడంతో కొన్ని విద్యుద్దీపాలు వెలగడం లేదు. రెండు రోజులుగా మరమ్మతు పనులు చేపట్టారు.

మూడు రోజులుగా చర్యలు

నగరవ్యాప్తంగా 50,407 విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి. 2016-2023 మధ్య కాలంలో ఈఈఎస్ఎల్ సంస్థ 33,302 ఎల్ఈడీ విద్యుద్దీపాలను మర్చింది. నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో 16,548 స్తంభాలకు ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు. 557 స్తంభాలకు దీపాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. నగరపాలకసంస్థ విద్యుత్తు విభాగంలో ఉన్న 72 మంది సిబ్బంది మూడు రోజులుగా విద్యుద్దీపాలను పరిశీలిస్తున్నారు. వెలగని వీధిదీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు.

సెంట్రల్ లైటింగ్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ప్రజా దర్బార్‌లో 1216 వినతులు

వినతులను స్వీకరిస్తున్న నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

నెల్లూరు(పొదలకూరురోడ్డు), న్యూస్‌టుడే: మంత్రి నారాయణ ఆదేశాల మేరకు నగరంలోని 9, 45, 47, 54 డివిజన్లలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి 1216 అర్జీలను స్వీకరించారు. ప్రధానంగా పింఛన్లు, ఇంటి స్థలాలు, రేషన్‌కార్డులు, పన్నులు, వీధి కుక్కలు, దోమల సమస్యలపై ప్రజలు వినతులను అందించారు. కార్యక్రమంలో 1, 2 జోన్లలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగరపాలకసంస్థ అదనపు కమిషనర్ హిమబిందు, జోన్ మూడులో 47వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణ, బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, ప్రత్యేకాధికారి వాసుబాబు, జోన్ నాలుగులో 54వ డివిజన్ కార్పొరేటర్ సఫియా, ఏఈ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

45 రోజుల్లోగా సమస్య పరిష్కరించాలి

కలువాయి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు 45 రోజుల గడువు లోగా పరిష్కరించేలా ఆదేశించామని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. కలువాయిలోని పలు ప్రాంతాలను గురువారం ఆయన సందర్శించారు. ఎంపీడీవో కార్యాలయంలో కలువాయి, చేజర్ల, అనంతసాగరం మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను, భోజనాన్ని పరిశీలించారు. స్థానిక పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మూడు మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించి మండలాల పరిస్థితులను తెలుసుకున్నామన్నారు.

ఉత్సాహంగా హాకీ పోటీలు

బహుమతి అందుకుంటున్న ప్రథమ స్థానంలో నిలిచిన జట్టు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: జిల్లా మాజీ హాకీ క్రీడాకారుడు తిరుమల మల్లికార్జున స్మారక జిల్లాస్థాయి హాకీ పోటీలు గురువారం స్థానిక ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. పోటీలు హాకీ ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని ఎనిమిది క్లబ్ జట్లు పాల్గొన్నాయి. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగాయి. ఫైనల్స్‌లో నెల్లూరు స్టేడియం ఆల్ఫా ఎడ్జ్, గూడూరు హాకీ క్లబ్ 'బి' జట్లు పోటీ పడ్డాయి. విజేతగా నెల్లూరు స్టేడియం ఆల్ఫా ఎడ్జ్ జట్టు నిలిచింది. విజేత జట్టుకు తిరుమల మల్లికార్జున సతీమణి సరస్వతి బహుమతి అందించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారుడు, జిల్లా హాకీ సంఘం డైరెక్టర్ పి.థామస్ పీటర్, వ్యాయామ ఉపాధ్యాయులు జీడీ సురేష్, నాగేంద్ర రావు, సురేఖ, వెటరన్ క్రీడాకారులు అఖిల్, ఆది, భాను ప్రకాష్, మల్లికార్జున మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం స్పెషల్ డ్రైవ్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరునగరంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న పశువులు, శునకాలను నియంత్రించేందుకు ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నగరపాలకసంస్థ వెటర్నరీ అధికారి డాక్టర్ మదన్‌మోహన్ తెలిపారు. గురువారం వాకర్స్‌రోడ్డు, ఇరుగాళమ్మ గుడి, మినీబైపాస్ రోడ్డు ప్రాంతాల్లో రోడ్లపై సంచరిస్తున్న ఆరు పశువులను గోశాలకు తరలించారు. చిల్డ్రన్స్‌పార్కు రోడ్డు, రామ్మూర్తినగర్, డీకేడబ్ల్యూ కళాశాల ప్రాంతాల్లో తొమ్మిది వీధి కుక్కలను పట్టుకుని పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణంలోని ఏబీసీ సెంటరుకు తరలించినట్లు తెలిపారు.

దోమల నివారణకు చర్యలు

బాలాజీనగర్‌లో పర్యటిస్తున్న అదనపు కమిషనర్ హిమబిందు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఫాగింగ్, స్ప్రేయింగ్, ఆయిల్‌బాల్స్ వంటి నివారణ పద్ధతులను ఉపయోగించి దోమల వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.హిమబిందు సూచించారు. గురువారం 15వ డివిజన్ బాలాజీనగనర్ మెయిన్‌రోడ్డు, మసీదు సెంటరు, లక్ష్మీసెంటర్, లక్కీబోర్డు సెంటరు తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి నారాయణ సూచనల మేరకు పర్యావరణ సమతుల్యతను పెంపొందించేందుకు ప్రతి 15 అడుగులకు ఒక మొక్క ఉండే విధంగా విరివిగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, పొదలు లేకుండా వారంలోగా శుభ్రం చేయించేలా యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

భయం భయంగా రాకపోకలు

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

నగరంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం గుంతలు తీసి పూడ్చకుండా వదిలేస్తున్నారు. కొన్ని సెంటర్లలో మట్టి పోసి కనీసం ప్యాచ్ పనులు కూడా చేయడం లేదు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నెల్లూరు- సంగం నీటి పథకం పనులు ప్రారంభించారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పథకాన్ని పట్టించుకోలేదు. అప్పట్లో 70 శాతం పనులు చేసి ఆపివేయగా.. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం తిరిగి ప్రారంభించింది. లోపాల మయంగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

అభివృద్ధి పనులపేరుతో తవ్వి..

అప్పట్లో సంగం మంచినీటి పథకంలో మెయిన్ పైపులు కనెక్షన్ ఇవ్వని ప్రాంతాలకు తిరిగి ప్రస్తుతం పనులు మొదలు పెట్టారు. ట్రంకురోడ్డు, పత్తేఖాన్‌పేట, జీఎన్‌టీ రోడ్డు నుంచి రమేష్ రెడ్డి నగర్, మైపాడు రోడ్డు, నవాబుపేట రోడ్డు ఇలా.. పలు ప్రాంతాల్లో పనుల పేరుతో తీసిన గుంతలు తీసి రోజుల తరబడి పూడ్చడం లేదు. ఆయా ప్రాంతాల ప్రయాణికులు, స్థానికులు రాత్రివేళ బిక్కుబిక్కుమంటూ ప్రయాణిస్తున్నారు. పనులను పర్యవేక్షించాల్సిన ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

శాంతినగర్ వద్ద రాళ్ల నిల్వలు

వెంటనే చర్యలు తీసుకుంటాం

సమస్యను ఆ శాఖ ఎస్‌ఈ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా పనులు చేస్తున్న ప్రైవేట్ సంస్థ వారికి తగిన ఆదేశాలు ఇచ్చి గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మా శాఖ ఇంజినీర్లను అప్రమత్తం చేస్తామన్నారు.

స్పా పేరుతో అసాంఘిక కార్యకలాపాలు

● స్పా పేరుతో చీకటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో బాలాజీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని మూడు ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. పలువురు యువతులు, విటులను అదుపులోకి తీసుకున్నారు.

● నెల్లూరుగ్రామీణ మండలం పోలీసు స్టేషన్ పరిధిలోని ధనలక్ష్మీపురంలో ఓ ఇంట్లో చీకటి కార్యకలాపాలు నిర్వహిస్తుండగా పక్కా సమాచారంతో పోలీసులు దాడులు చేసి ముగ్గురు యువతులు, పలువురు విటులను అదుపులోకి తీసుకున్నారు.

● నగరంలో ఉన్న ఆరు పోలీసు స్టేషన్ల పరిధిలో ఒక్కోదాని పరిధిలో ఐదుకిపైగా స్పాలు ఉన్నట్లు సమాచారం.

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం)

నగరంలో పెరుగుతున్న కేంద్రాలు

ప్రశాంతమైన నెల్లూరు నగరం.. అసాంఘిక కార్యకలాపాలకు వేదికవుతోంది. స్పా, బాడీ మసాజ్ పేరుతో వ్యాపారం జరుగుతోంది.. ఈ తరహా వ్యవహారాలు ఇటీవల కాలంలో పెరిగాయి. ఇతర రాష్ట్రాల నుంచి యువతులను తీసుకువచ్చి వ్యాపారం చేస్తున్నారు. స్పా ముసుగులో జరుగుతున్నాయనేది పోలీసుల దాడులతో తేటతెల్లమైంది. నగరంలో ఉన్న కొన్ని బ్యూటీపార్లర్లు, సెలూన్లు, స్పాలపై తనిఖీలు చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ప్రతినెలా కొత్త వారు..

స్పా పేరుతో నిర్వహిస్తున్న ఇలాంటి కార్యకలాపాల్లో ఇతర రాష్ట్రాల నుంచి యువతులను తీసుకొస్తున్నారు. ఒక నెల తర్వాత మరో నెల వారిని పంపించి కొత్త వారిని తెస్తున్నారు. ఎక్కువగా పశ్చిమ బెంగాల్, దిల్లీ, హైదరాబాద్‌కి చెందిన యువతులు ఉంటున్నారు. వీరంతా 25 నుంచి 35 సంవత్సరాలలోపు ఉండటం విశేషం. వీరి వ్యాపారాన్ని విస్తరించేందుకు విటులు ఏర్పాటు చేసుకుంటారు. వీరంతా మార్కెట్లో తిరుగుతూ వినియోగదారులను స్పాలకు తెస్తుంటారు. వీరికి కమీషన్లు ఉంటాయి. అందమైన యువతుల చిత్రాలను చూపించడం, వారిని తమ ఊబిలోకి తెచ్చుకోవడమే ఇక్కడ జరిగే వ్యాపారం. ఇలాంటి స్పాలోకి ప్రవేశించాలంటే రూ.3,500 చెల్లించాల్సిందే. లోపల కావల్సిన సేవలకు అనుగుణంగా రూ.6వేలు, రూ.10 వేలు, రూ.20వేలు వసూలు చేస్తుంటారు. ఇలాంటి వాటిని నియంత్రించాలంటే పోలీసులు నిత్యం తనిఖీలు చేస్తేనే సాధ్యమవుతోంది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

జూనియర్స్ విభాగంలో శ్రీవిద్య జూనియర్ కళాశాల (ప్రొద్దుటూరు)

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి)

శతక్కొట్టారు.. విజేతలయ్యారు

ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ ఫైనల్ పోటీల జూనియర్ విభాగంలో కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన శ్రీవిద్య కళాశాల జట్టు... సీనియర్ విభాగంలో తిరుపతికి చెందిన సీకాం డిగ్రీ కళాశాల జట్టు విజేతలుగా నిలిచాయి. సాయిసాకేత్, శశాంక్ శ్రీవాత్సవ్ సెంచరీలు కొట్టడంతో ఇరుజట్లు గెలుపుబాట పట్టాయి. గురువారం అనంతపురంలో జరిగిన తుదిపోరులో జయకేతనం ఎగరవేసిన జట్లకు జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ఏజీఎం పాటిల్ సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్.. విన్నర్ ట్రోఫీలను అందజేశారు.

వివరాలు 6లో..

అనంత గమనం,, శిఖరాలే గమ్యం

ఈనాడు, పుట్టపర్తి: ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ప్రస్థానం ప్రారంభించి.. అత్యున్నత శిఖరాల ధిరోహించిన ప్రముఖులు 'అనంత ఆణిముత్యాలు' పురస్కారానికి ఎంపికయ్యారు. సాహితి గగన్‌మహల్ ట్రస్టు ఈనెల 24న పురస్కారాలను ప్రదానం చేయనుంది. ఎంపికైన ఆణిముత్యాల్లో కొందరి గురించి తెలుసుకుందాం..!

విశిష్ట పరిశోధకులు

ఆచార్య యాదాటి నరహరి కంప్యూటర్ సైన్స్- ఆటోమేషన్‌పై బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో పరిశోధన చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'మస్తిష్క పరిశోధన కేంద్రం' డైరెక్టరుగా ఏడాది పనిచేశారు. ప్రస్తుతం ప్రొఫెసర్ ఎమిరిటస్‌గా కొనసాగుతున్నారు. ఆచార్య నరహరి బృందం 2021 నుంచి గేమ్ థియరీ, రాండమ్, ప్రాసెస్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఫర్ అగ్రికల్చర్ (గ్రామ) ప్రాజెక్టు రూపకల్పనలో తలమునకలై ఉంది. దీని ద్వారా వ్యవసాయంలో తరచూ సంభవించే సమస్యలను ఏఐ, గేమ్ థియరీ టెక్నిక్స్‌తో పరిష్కరించవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో ఈయన పలు అవార్డులు అందుకున్నారు.

ఆచార్య యాదాటి నరహరి (హిందూపురం)
హోదా: ప్రొఫెసర్ ఎమిరిటస్

అంతర్జాతీయ స్థాయికి..

విశ్వనాథ్ ఎల్లూరి చార్టెడ్ అకౌంటెంట్. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తితో ఇంజినీరింగ్ ఉత్పత్తులను ఇక్కడే తయారు చేసి ప్రపంచ మార్కెట్‌కు నేరుగా అందించాలన్న సంకల్పం. 1988లో ఐఎంఐ సాఫ్ట్, అల్లూరి టెక్ కంపెనీలను స్థాపించారు. ట్రాన్స్‌మిషన్ లైన్, టెలికామ్ లైన్ టవర్ల డిజైన్లు అత్యుత్తమ శ్రేణిలో తయారు చేశారు. 1999లో ఐఎంఐ మొబైల్‌ను స్థాపించారు. 2014లో ఆయన ఐఎంఐ మొబైల్స్ కంపెనీ సీఈఓ బాధ్యతల నుంచి తప్పుకొని తాత్వికవేత్త జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్‌లో కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు.



విశ్వనాథ్ ఎల్లూరి (తరిమెల, శింగనమల)
హోదా: ఐఎంఐ మొబైల్స్ ఫౌండర్, సీఈఓ

అంతరిక్ష పరికరాల రూపకల్పన

బెంగళూరులో ఎలక్ట్రో ఆప్టిక్స్ సిస్టమ్స్ లాబొరేటరీలో శాస్త్రవేత్తగా అంతరిక్ష ఉపగ్రహాల కోసం సెన్సార్స్, పేలోడ్స్, ఆప్టికల్ సిస్టమ్‌లు రూపకల్పన చేసి అందిస్తున్నారు. లేజర్ పరికరాలను ఆమె రూపకల్పన చేస్తున్నారు. చంద్రయాన్-1 కోసం లూనార్ లేజర్ రేంజ్ పరికరం, అంగారకుడి కక్షలోకి ప్రవేశపెట్టే ఉపగ్రహానికి ఉపయోగపడే 'లేమ్యాన్ ఆల్ఫా ఫొటోమీటర్', చంద్రయాన్-2 కోసం లేజర్ డాప్లర్ వెలోసిమీటర్, వివిధ శాటిలైట్స్ నిమిత్తం 'ఎర్త్ సెన్సార్'లను ఆమె రూపొందించారు. ప్రస్తుతం అంతరిక్ష నౌకలను నడపడంలో ఉపయోగించే 3డీ లిడ్‌లను రూపకల్పన చేస్తున్నారు.

కుటగుల్ల కళ్యాణి (అనంతపురం)
హోదా: శాస్త్రవేత్త

విద్యా భాగస్వామ్యం కీలకం

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే

చర్చ, ఒప్పందం: అమెరికాలోని ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం, అనంతపురం జేఎన్‌టీయూల మధ్య విద్యా భాగస్వామ్యంపై గురువారం చర్చ నిర్వహించారు.

హాజరు : జేఎన్‌టీయూ వీసీ సుదర్శన రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ఆచార్య దేబాసిస్ దత్త, ఆచార్య శిఖాలకన్ పాల్ సమావేశానికి హాజరయ్యారు.

"మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల్లో విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం అవసరం. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు రూపకల్పనకు భాగస్వామ్యం తోడ్పడుతుంది.. సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం పెంపొందిస్తాం. ఈ భాగస్వామ్యం విద్యార్థులు, అధ్యాపకులకు మేలు జరుగుతుంది. సంవత్సరం నుంచి నూతన కోర్సులు ప్రారంభించాం."

- వీసీ, రిజిస్ట్రార్

ప్రమాణాలు : అంతర్జాతీయ విద్య ప్రమాణాలు జేఎన్‌టీయూలో ఉన్నాయి. స్నేహపూరిత పారిశ్రామిక కోర్సులు రూపకల్పన చేయడానికి సహకారం అందిస్తాం

- ఆచార్య దేబాసిస్ దత్తా

ప్రమాదాలు.. జీవితాలు తలకిందులు

ఈనాడు, పుట్టపర్తి: ఒక్క రోడ్డు ప్రమాదం జీవితాన్ని తలకిందులు చేస్తోంది. తప్పు ఎవరిదైనా శిక్ష మాత్రం ఇరువైపులా అనుభవించాల్సి వస్తోంది. ప్రమాదంలో కుటుంబ పెద్ద మరణిస్తే భార్య, పిల్లల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తీవ్రంగా గాయపడితే.. వారితోపాటు కుటుంబ సభ్యులనూ ఇబ్బందుల్లోకి నెడుతోంది. కలలు కల్లలై.. జీవితాలు తలకిందులై నిత్యం తల్లడిల్లాల్సి వస్తోంది.

బతుకు భారం

చెన్నేకొత్తపల్లి: నాపేరు ఓబులేశు. గత ఏడాది ఆగస్టు 9న కారు ఢీకొనడంతో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాను. బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాను. రూ.11 లక్షలు వైద్య ఖర్చులైనప్పటికీ కోలుకోలేకపోయాను. నేటికీ వాకర్ సాయంతో నడవగలుగుతున్నాను. నాలుగెకరాల్లో వ్యవసాయంతో జీవనం గడిపేవాళ్లం. నా భార్యకు సైతం ఆరోగ్య సమస్యలున్నాయి. వ్యవసాయానికి దూరం కావడంతో బతుకు భారమైంది.

వృద్ధురాలిపై ఆధారం

కదిరి: మండలంలోని ఎగువపల్లికి చెందిన మహేశ్ రెక్కల కష్టమే కుటుంబానికి ఆధారం. కుటుంబంలో భార్య రజిత, ఏడాదిన్నర కుమారుడు, వృద్ధులైన తల్లిదండ్రులు ఉండేవారు. బేల్దారు పనితో వచ్చే సంపాదనతోనే కుటుంబ జీవనం. 2024, జులై 8న మహేశ్ పని కోసం కదిరికి వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తుండగా ద్విచక్ర వాహనం గుంతలో పడటంతో ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. ఆ కుటుంబంలో చీకట్లు అలముకున్నాయి. భార్య రజిత చిన్న పిల్లాడిని వదిలి పనికి వెళ్లలేని స్థితి. తల్లి వయోభారంతో ఉన్నా పింఛనుకూ నోచుకోని పరిస్థితి. కళ్లు కనిపించని మామ. ఆ వృద్ధురాలు కూలికి వెళ్లి కుటుంబాన్ని పోషించాల్సిన దుస్థితి.

శ్రీసత్యసాయి జిల్లాలో వివిధ రోడ్లపై ప్రమాదాల తీరు..

సంవత్సరం	హైవేలు	రాష్ట్ర రోడ్లు	ఇతర	మొత్తం	మృతులు	క్షతగాత్రులు
2024	241	166	145	552	371	627
2025	245	155	155	555	336	620

కొత్త పింఛన్లు ఎప్పుడో?

అర్హుల ఎదురుచూపులు

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకమ్మవారిపల్లిలోని దొమ్మరికాలనీకి చెందిన గంగులప్ప మూడున్నరేళ్లుగా పక్షవాతంతో మంచానికే పరిమితం అయ్యారు. భార్య కమలమ్మ రోజూ ఆకుకూరలు అమ్మి కుటుంబాన్ని పోషిస్తోంది. పింఛను మంజూరు చేయాలని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పింఛను వస్తే ఆ సొమ్ముతో మందులు కొనుగోలు చేస్తామని వారు చెబుతున్నారు.

జిల్లాలో పింఛనుదారులు : **2,62,375**
అనర్హులుగా గుర్తించింది : **6,785** (దివ్యాంగులు)
కొత్తగా వచ్చిన దరఖాస్తులు : **10,600**

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రమాదాల్లో గాయపడి కాలు, చెయ్యి కోల్పోయినవారు.. పక్షవాతంతో మంచానికి పరిమితం అయిన వారు ఇలా.. చాలా మంది పింఛన్ల కోసం సచివాలయాలు, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు, కలెక్టరేట్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో వైద్యులతో నకిలీ ధ్రువీకరణ పత్రాలు పొంది పలువురు పింఛన్లు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నోటీసులిచ్చి వైద్యులతో పరీక్షలు చేయించారు. మరోసారి పరీక్షలు చేయించుకోవాలని అవకాశం ఇచ్చారు. పింఛన్లు తొలగిస్తున్నట్లు నోటీసులు ఇవ్వడంతో.. చాలా మంది పాలకుల ద్వారా మెప్మా, డీఆర్‌డీఏ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో నకిలీ పింఛన్లను యథావిధిగా కొనసాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయమై డీఆర్‌డీఏ పీడీ నరసయ్య వివరణ కోరగా కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే అర్హులకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అసంపూర్ణం.. కూలడానికి సిద్ధం!

ప్రజాధనానికి సార్థకత లేకుండా పోతుందనడానికి ఇదో ఉదాహరణ. అమరాపురం మండలంలో 2015లో ఉపాధిహామీ కింద లక్షలాది రూపాయలతో చేపట్టిన అంగన్‌వాడీ భవనాలు ఇప్పటికీ అసంపూర్తిగా మిగిలాయి. కనకనపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో పైకప్పు వరకు నిర్మించి వదిలేశారు. భవనం బీటలు వారి కూలడానికి సిద్ధంగా ఉంది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సన్నమ్మను వివరణ కోరగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, అమరాపురం

8,917 జనన, మరణ నకిలీ ధ్రువపత్రాల రద్దు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి 8,917 ధ్రువపత్రాలను రద్దు చేశారు. సంబంధిత కార్యదర్శులపై చర్యలకు సిఫార్సు చేశారు. కొమరేపల్లి, గొట్లూరు, రమణపల్లి పంచాయతీల్లో నకిలీ జనన ధ్రువపత్రాల జారీపై విచారణ చేసిన నివేదికను గురువారం డీఎంహెచ్‌వో ఫైరోజాబేగంకు వైద్యఆరోగ్యశాఖ గణాంక అధికారి కళాధర్ అందజేశారు. అగళి మండలం కొమరేపల్లి పంచాయతీలో వెయ్యి జనాభా ఉండగా 4,035 జనన ధ్రువపత్రాలు జారీ చేశారు. ఈ సంఖ్య చూసి నివ్వెరపోయిన అధికారులు విచారణ చేపట్టారు. వీటితోపాటు జిల్లాలో ఎక్కడెక్కడ అధికంగా జనన ధ్రువపత్రాలు జారీ చేశారో గోప్యంగా విచారణ చేపట్టారు. బత్తలపల్లి మండలం గొట్లూరు పంచాయతీలో 1,978, అగళి మండలం రమణపల్లిలో 2,904 నకిలీ జనన పత్రాలు నమోదు చేసి, జారీ చేసినట్లు తేల్చారు. నివేదికను కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, రాష్ట్ర ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖకు పంపారు.

మీ పేర్లు పంపింది నేను.. నాకు డబ్బులు కట్టాల్సిందే!

రైతు ప్రోత్సాహకాల్లో వైకాపా నాయకుడి దందా..

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దలలో 2022లో ఏపీ ఇంటిగ్రేటెడ్, ఇరిగేషన్, అండ్ అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టు (ఏపీఐఐఏటీపీ) ద్వారా పేద రైతులకు అరటి సాగులో ప్రోత్సాహకాలందించాలని నిర్ణయించారు. అప్పట్లో మొక్కల కొనుగోలు నుంచి సాగు వరకు నిధులపై ఉన్నతాధికారులకు నివేదించారు. గ్రామంలోని 60 మంది రైతుల పేర్లు నమోదు చేశారు. అందులో 40 మంది రైతులు అరటి సాగు చేసినట్లు దస్త్రాల్లో నమోదు చేశారు. ప్రోత్సాహక నిధులు మూడ్రోజుల క్రితం రైతుల ఖాతాల్లో పడ్డాయి. మా హయాంలో మీ పేర్లు నమోదు చేయించామని కాబట్టి మీకు డబ్బులు వచ్చాయి. ఇప్పుడు కమీషన్ ఇవ్వాలని వైకాపా నేత హుకుం జారీ చేశాడు. రైతుల పేర్ల జాబితా తన వద్ద ఉండటంతో సదరు రైతులకు ఫోన్ చేసి సొమ్ము చెల్లించి పోవాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నట్లు తెలిసింది. ప్రోత్సాహక నగదు (ఒక్కో రైతుకు రూ.40 వేల నుంచి 1.50 లక్షల వరకు) మంజూరును బట్టి రూ.రెండు వేల నుంచి 15 వేల వరకు నగదు డిమాండ్ చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కొంతమంది మీకెందుకు నగదు చెల్లించాలని ప్రశ్నించారు. అధికారులు ల్యాప్‌టాప్‌లు అడుగుతున్నారు.. వారికివ్వాలి.. కాబట్టి మీరు చెల్లించాల్సిందే అనడంతో సదరు నేత మాట కాదనలేక పలువురు నగదు ముట్టజెప్పినట్లు సమాచారం.

మాకు సంబంధం లేదు

- రత్నకుమార్, డివిజనల్ ఉద్యాన అధికారి

రైతుల ఖాతాలకు జమైన నగదు వసూళ్లతో మాకు సంబంధం లేదు. ల్యాప్‌టాప్‌లు కానీ మరే ఇతర వస్తువులు ఇవ్వాలని ఏ నాయకుడిని మేం కోరలేదు. రైతుల ఖాతాలకు జమైన నగదు ఎవరికీ ఇవ్వాల్సిన అవసరం లేదు.

కంది కొనుగోళ్లు లేవప్పా..

ముదిగుబ్బ, ధర్మవరం పట్టణం, తాడిమర్రి, న్యూస్‌టుడే: గిట్టుబాటు ధరతో రైతుల నుంచి నేరుగా కందులు కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో కేంద్రాలు అరకొరగానే ప్రారంభమయ్యాయి. ఫలితంగా కోతలు పూర్తయిన రైతులు పొలాల్లోనే కందులు ఆరబోసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కేంద్రాల ఏర్పాటులో నిర్లిప్తత కారణంగా దళారులు భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు మొత్తం 33 కొనుగోలు కేంద్రాలు మంజూరు కాగా ఇప్పటి వరకు పది మాత్రమే ప్రారంభమయ్యాయి.

నిల్వ సౌకర్యం లేక... రవాణా ఖర్చులు భారం

మంచు కురుస్తుండటంతో కంది గింజలు తేమగా మారిపోతున్నాయి. నిబంధనల ప్రకారం తేమ శాతం 12 ఉండాల్సి ఉండగా మంచుతో 17, 18 ఉంటోంది. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన తర్వాత తేమ శాతం పేరుతో తిరస్కరించడం, కేంద్రాల ఏర్పాటులో ఆలస్యం కారణంగా రైతులు బయట వ్యాపారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వస్తోంది. ఇదే సమయంలో దళారులు పరిస్థితిని ఆసరాగా చేసుకుని రైతులను దోచుకుంటున్నారు. క్వింటా రూ.8 వేలతో మార్క్‌ఫెడ్ అధికారులు రైతుల నుంచి ఇప్పటి వరకు 15వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు.

రాళ్లఅనంతపురం కేంద్రంలో నిల్వ చేసిన కందులు

ధర్మవరం నియోజకవర్గంలో 24,610 ఎకరాల్లో కంది సాగైంది. నాలుగు కొనుగోలు కేంద్రాలు మంజూరుకాగా గొట్లూరు, బత్తలపల్లిలో ప్రారంభమయ్యాయి. తాడిమర్రిలో ఇంకా ప్రారంభించలేదు. ముదిగుబ్బకి రెండు కేంద్రాలకుగాను రాళ్లఅనంతపురం దగ్గర ఒకటి మాత్రమే ప్రారంభించారు. ముదిగుబ్బ కేంద్రం ఏర్పాటు

చాలాచోట్ల ప్రారంభమేకాని కేంద్రాలు

చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. 20 నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న మల్లేపల్లి, మలకవేముల ప్రాంతాల నుంచి రాళ్లఅనంతపురం దగ్గర కొనుగోలు కేంద్రానికి కందులు తీసుకొచ్చేందుకు రవాణా ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

త్వరలోనే ప్రారంభిస్తాం

- గీతా, మార్క్‌ఫెడ్ జిల్లా అధికారిణి

జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే కొన్నిచోట్ల కంది కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. మిగిలిన కేంద్రాలను త్వరలోనే ప్రారంభిస్తాం. క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు, సిబ్బందికి సూచిస్తున్నాం.

ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

నేత్రపర్వం.. గోదారంగనాథస్వామి కల్యాణం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని ఆర్యవైశ్య కొత్తసత్రంలో గురువారం గోదా రంగనాథస్వామి కల్యాణం శ్రీరామ భజన మందిరం ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. గోదాదేవి, రంగనాథ స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆతర్వాత వేద పండితులు కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకుడు కోటి లక్ష్మీవెంకటేశ్వర్లు, దేవత కృష్ణమూర్తి, శ్రీనివాస్, సంజీవరాయుడు, గోవిందు పాల్గొన్నారు.

ఎర్రమట్టి తవ్వకాలపై విచారణ

పుట్టపర్తిపట్టణం, న్యూస్‌టుడే: నల్లమాడ మండలం అరవవాండ్లపల్లి(గట్లు) వద్ద జాతీయ రహదారి నిర్మాణ గుత్తేదారు సంస్థ పరిమితికి మించి ఎర్రమట్టి తవ్వకాలు చేపట్టారు. దీనిపై 'అనుమతి గోరంత.. దోపిడీ కొండంత', 'కొండల్ని కొల్లగొట్టి... కాసులు కూడబెట్టి' శీర్షికలతో 'ఈనాడు'లో కథనాలు ప్రచురితం అయ్యాయి. అక్రమంగా మట్టి తరలించిన ప్రాంతాన్ని గురువారం స్థానిక తహసీల్దార్ మనోజ్‌కుమార్‌రెడ్డితో కలిసి గనుల శాఖ సాంకేతిక సిబ్బంది తనిఖీ చేశారు. ఆ ప్రదేశంలో సిగ్నళ్లు లేకపోవడం, సర్వే రోవర్ల కొరత ఉండటంతో వారం తరువాత పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని గనులశాఖ జిల్లా సర్వేయర్ సునీతబాయి, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ ఖాజావలి తెలిపారు.

రాష్ట్రస్థాయి స్పెల్‌బీ పోటీలకు ఎంపిక

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కడపలో గురువారం జరిగిన స్పెల్ బీ జోనల్ స్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన నలుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు డీఈవో కృష్ణప్ప తెలిపారు. రాయలసీమలోని 8 జిల్లాల్లో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ ప్రతి తరగతికి 8 మంది చొప్పున పోటీల్లో పాల్గొన్నారు. నాగభవ్య (7వ తరగతి, బీఎస్ఆర్ఎం హెచ్ఎస్, ధర్మవరం), చైతన్యలక్ష్మీ (8వ తరగతి, బీఎస్ఆర్ఎం హెచ్ఎస్, ధర్మవరం), జశ్వంత్‌రెడ్డి (10వ తరగతి, బాలుర జడ్పీ హెచ్ఎస్, కొత్తచెరువు), సోనాల్‌కుమార్, మల్లిక్ (ద్వితీయ ఇంటర్, ప్రభుత్వ కళాశాల, కొత్తచెరువు) ఎంపికయ్యారు. ఈనెల 31న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని జిల్లా పరీక్షల మండలి కార్యదర్శి గోపాల్, జిల్లా సైన్సు అధికారి తనూజ్ కుమార్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఆంగ్ల భాష రిసోర్సుపర్సన్ డేవిడ్ బ్రెయినార్డ్, గైడ్ టీచర్ సురేష్‌ను జిల్లా విద్యాశాఖ అధికారులు అభినందించారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న కడప విద్యాశాఖ ఏడీ రామకృష్ణ

రైలులో అరటి ఎగుమతులకు సిద్ధం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే

జేఎన్‌పీటీ పోర్టు దాకా

జిల్లాలో సాగు చేస్తున్న అరటి పంటను నిర్దేశిత ప్రాంతాలకు రైలు రవాణా ద్వారా ఎగుమతి చేసే ప్రక్రియ త్వరలోనే శ్రీకారం చుడుతున్నాం. తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి జేఎన్‌పీటీ పోర్టు దాకా రవాణా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సత్వరమే తగిన చర్యలకు ఉపక్రమించాలి. రీఫర్ కంటైనర్లకు రూ.10 వేలు ప్రోత్సాహకాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

.- ఉద్యాన, గుంతకల్లు రైల్వే అధికారులు, కాన్‌కార్, ఎగుమతిదారులతో అనంత ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణుచరణ్

ప్రోత్సాహకాలివ్వండి..

ఇరాన్, ఇరాక్, యూఏఈ.. వంటి దేశాలకు ఎగుమతి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయి. కోల్డ్ స్టోరేజ్‌లకు విద్యుత్తు ఛార్జీలపై ప్రోత్సాహకాలు అవసరం. రీఫర్ కంటైనర్లను ఛార్జ్ చేయడానికి తాడిపత్రి స్టేషన్‌లో విద్యుత్తు వసతి కల్పించాలి, రవాణా ఛార్జీల్లో 50 శాతం తగ్గింపు అందించాలి

- ఎగుమతిదారులు

దివ్యాంగుల రుణాలకు ప్రత్యేక బ్యాంకు

బత్తలపల్లి: శ్రీసత్యసాయి దివ్యాంగుల పరస్పర సహాయక సహకార బ్యాంకులో దివ్యాంగులు రుణాలు పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆర్డీటీ మహిళా సాధికారత డైరెక్టర్ విశాలఫెర్రర్ అన్నారు. గురువారం బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రి సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన బ్యాంకును విశాలఫెర్రర్ దివ్యాంగులతో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీటీ దివ్యాంగుల శాఖ డైరెక్టర్ రఫిక్, రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప, దివ్యాంగుల కోఆర్డినేటర్ అంకాల్‌కుమార్, జనార్దన్‌నాయుడు, శివయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విశాలఫెర్రర్

(c) eenadu

రహదారి భద్రత అందరి బాధ్యత

అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణుచరణ్

లక్ష్మీనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రోడ్డు భద్రత బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడిపై ఉందని ఇన్‌ఛార్జి కలెక్టర్ విష్ణుచరణ్, శిక్షణ ఐపీఎస్ అశ్విన్‌మణిదీప్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం నగరపాలక కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ప్రదర్శనను ఇన్‌ఛార్జి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. వాహనచోదకులు కచ్చితంగా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు. 21 రోజుల్లో జిల్లావ్యాప్తంగా 96 అవగాహన సదస్సులు జరిపి విద్యార్థులు, వాహనచోదకులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులు వివరించారని గుర్తుచేశారు. జిల్లాలో 37 బ్లాక్‌స్పాట్లను గుర్తించి మరమ్మతులు చేశామన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్న వారిలో 18-25 ఏళ్లలోపు వారు అధికంగా ఉండటం బాధాకరమని డీటీసీ వీర్రాజు, ఆర్టీవో సురేష్‌నాయుడు తెలిపారు. జిల్లాలో ఒక్కరూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోకూడదన్న లక్ష్యంతో పోలీసు, ఇంజినీరింగ్, వైద్య శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో కేశవనాయుడు, డీఎస్పీ మహబూబ్‌బాషా, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్‌నాయక్, ఎంవీఐలు, అధికారులు, ఉద్యోగులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో ప్రతిభ

పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి, అధ్యాపకులతో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

జేఎన్‌టీయూ: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ప్రాంగణ నియామకాలు జరిగాయి. అనంతపురం, నంద్యాల, కళ్యాణదుర్గం, హిందూపురం, గుంతకల్లు, రాయదుర్గం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 104 మంది విద్యార్థులు హాజరయ్యారు. 38 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిలో సివిల్ డిప్లొమా నుంచి 31 మంది, మెకానికల్ నలుగురు, ఎలక్ట్రికల్ నుంచి ముగ్గురు ఉన్నారు. కల్పతరు ప్రాజెక్ట్ అంతర్జాతీయ సంస్థ ఉద్యోగాలు కల్పించింది. ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి, సివిల్ విభాగాధిపతి ధీరేంద్రబాబు, ప్రాంగణ నియామకాల అధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఎంపికైన వారిని అభినందించారు.

ఇంజినీరింగ్ కళాశాలలో 11 మంది..: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల యాక్సెంచర్ ప్రైవేట్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 11 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఆరుగురు రూ.6.50 లక్షలు, ఐదుగురు రూ.4.50లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల వర్గాలు తెలిపాయి.

ఏపీపీగా అనంత గోపాలకృష్ణ

అనంతపురం లీగల్, న్యూస్‌టుడే: హిందూపురం కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా (ఏపీపీ) అనంత గోపాలకృష్ణ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీవో 64ను జారీ చేసింది. ఈయన రెండు దశాబ్దాలుగా హిందూపురం కోర్టులో న్యాయవాదిగా సేవలు అందిస్తున్నారు. గోపాలకృష్ణ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఏపీపీగా అవకాశం కల్పించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్లపాటు కొనసాగుతారు. ఏపీపీగా నియమితులైన గోపాలకృష్ణను అనంత జిల్లా చేనేత కులాల ఐక్య వేదిక నాయకులు బండి శ్రీనివాసులు, నాగరాజు, మహదేవ ప్రసాద్, తదితరులు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

భూమి కబ్జా చేశారయ్యా!

పట్టా చూపుతున్న బాధితుడు సాకే మారెన్న

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : దండువారిపల్లి గ్రామ రెవెన్యూ అధికారి, సర్వేయరు భూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ బాధితులకు అన్యాయం చేస్తున్నారని దుర్గం గ్రామానికి చెందిన సాకే మారెన్న ఆవేదన వ్యక్తం చేశారు. దండువారిపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వేనంబరు 132-14లో 2009లో ప్రభుత్వం భూ పంపిణీలో 1.5 ఎకరాల వ్యవసాయ భూమిని తన భార్య మారెక్కకు పట్టా ఇచ్చిందన్నారు. దుర్గం గ్రామానికి చెందిన మారెప్ప తమ భూమిని ఆక్రమించి దానిమ్మ మొక్కలు నాటాడన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తమను చంపుతానని బెదిరింపులకు దిగుతున్నాడని వాపోయారు. భూమికి సంబంధించి అన్ని రికార్డులు ఉన్నాయని, తమకు న్యాయం చేయాలని దండువారిపల్లి వీఆర్వో రవి, సర్వేయర్ నవీన్‌లను కోరినా ఆక్రమించిన వ్యక్తికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఈ భూమి వదులుకోవాలని సలహా ఇస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు. దీనిపై గ్రామ రెవెన్యూ అధికారి రవిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా భూమి మారెక్క పేరుతో డీ పట్టా ఉందని, తహసీల్దారుతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ విజేతలు సీకాం, శ్రీవిద్య జట్లు

జూనియర్స్ విభాగంలో సీకాం జూనియర్ కళాశాల (తిరుపతి) జట్టుకు రన్నర్ ట్రోఫీని అందిస్తూ..

EENADU SPORTS LEAGUE 2025

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టుకు రన్నర్ ట్రోఫీని ప్రదానం చేస్తూ..

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంగా మారడంతో పరుగుల వరద పారింది. సీనియర్ విభాగంలో శశాంక్ శ్రీవాత్సవ్ (138), జూనియర్ విభాగంలో సాయిసాకేత్ (135) శతకాల మోత మోగించారు. సీనియర్ విభాగంలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల ఈఎస్ఎల్-2025 ఛాంపియన్లుగా అవతరించాయి. ధనిక్ భారత్ విద్యాసంస్థల సమర్పణలో గురువారం రాయలసీమ క్రికెట్ మైదానంలో జరిగిన ఈఎస్ఎల్ క్రికెట్ ఫైనల్ పోటీలు ఏకపక్షంగా ముగిశాయి. ఉదయం జూనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు 140 పరుగుల భారీ తేడాతో తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టుపై సునాయసంగా గెలిచింది. టాస్ గెలిచిన సీకాం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు సాయి సాకేత్ (135; 62 బంతుల్లో 12×4, 8×6) శతకంతో కదం తొక్కడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 249 పరుగుల భారీ స్కోరు సాధించింది. మరో బ్యాటరు నాగకుల్లాయప్ప (34) చివర్లో చెలరేగాడు. భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టు 15.5 ఓవర్లలోనే 109 పరుగులకే కుప్పకూలింది. కిశోర్ మూడు వికెట్లు, ఎ.నాగకుల్లాయప్ప, కె.అనాస్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి జట్టు పతనాన్ని శాసించారు.

151 పరుగుల తేడాతో సీకాం (తిరుపతి) గెలుపు

మధ్యాహ్నం సీనియర్ విభాగంలో జరిగిన పోటీలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల జట్టు కలికిరి సీకాం డిగ్రీ కళాశాల జట్టును 151 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన తిరుపతి జట్టు శశాంక్ శ్రీవాత్సవ్ (138; 13×4, 10×6) శివమెత్తడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 247 పరుగుల భారీస్కోరు చేసింది. తొలి ఓవర్ నుంచే స్కోరుబోర్డు పరుగులెత్తించారు. అనంతరం భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కలికిరి జట్టు 16.3 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. అనూష్‌రెడ్డి అద్భుతమైన బౌలింగ్‌తో 4 వికెట్లు పడగొట్టాడు. మూడు రోజులుగా జరిగిన ప్రాంతీయ పోటీలు గురువారంతో ముగిశాయి. విజేతలు, రన్నర్స్‌గా నిలిచిన వారికి జేఎన్‌టీయూ ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, 'ఈనాడు' యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి), సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్లు కెప్టెన్ల మధ్యలో టాస్ వేస్తున్న హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్ జి.రాము

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

సాయిసాకేత్ (135 పరుగులు)

శశాంక్ శ్రీవాత్సవ్ (138 పరుగులు)

విద్యార్థులు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ (అనంతపురం) ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలంటే పరీక్షల్లో సాధించే మార్కులు కొలమానం కాదని అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు, యోగాకు జేఎన్‌టీయూ పరిధిలో సముచిత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రతిభ చూపిన వారికి కొన్ని మార్కులు కూడా కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభ పాటవాలు వెలికితీయడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 పర్యాయాలు క్రికెట్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ కోవిడ్‌కు ముందు ఈఎస్ఎల్ క్రికెట్ పోటీల్లో 1600 జట్లు పాల్గొనడంతో గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు చేసుకున్నాయని వెల్లడించారు. ప్రతి జట్టు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్ జి.రాము, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సీకాం కళాశాల కరస్పాండెంట్ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హర్షిత "మంచి ఆరోగ్యం కోసం అనువైన ప్రదేశం" మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ 1వ క్రాస్, మారుతి నగర్, అనంతపురం.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం ©: 7382114647.

REAL ESTATE

HOUSE FOR SALE

New House for sale @ KVR Layout, HDP 30x50 సైజు, నార్త్ ఫేసింగ్, 40ft రోడ్, ఆర్కిటెక్ట్ డిజైన్, 3Yrs వారంటీ, టెర్రస్ గార్డెన్. ©: 7674041416

PLOT FOR SALE

అనంతపురంటౌన్‌కి ఆనుకొని కార్బన్ సిటీ పక్కన నల్లప్పరెడ్డి గార్డెన్స్‌లో 4.01 సెంట్ల ప్లాటు అమ్మకమునకు కలదు. పూర్తి వివరాలకు సం.ప్ర: 9014241439.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room+Food. ©: 9600597690.

Wanted Telecallers Aditya birla Money, Saptagiri Circle, Anantapur. Vacancy Boys-2, Girls-1 Wanted. Contact: 9705710401.

మయూరిటైల్స్ & శానిటరీ షోరూంలో పనిచేయుటకు అనుభవం కల సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ (మేల్) కావలెను. జీతం: 16,000/- + ఇన్సెంటివ్స్. బళ్లారిరోడ్, సాయిబాబా గుడి దగ్గర, ATP. 9848189744.

ఎస్.ఆర్ డిఫెన్స్ అకాడమీ, బళ్లారి రోడ్, రాచానపల్లి, అనంతపురం రూరల్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. సెల్: 9780029999

M.G. Brothers Kia, అనంతపురం, కర్నూలు మరియు నంద్యాల యందు సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేయుటకు డిగ్రీ పాసైన యువకులు కావలెను. ఆటోమొబైల్ సేల్స్ రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర: 83339 29186

Wanted: డిప్లొమా/B.Tech అర్హత కలిగిన అభ్యర్థులు I.T.I. కాలేజ్ కదిరిలో పనిచేయడానికి అర్హత మరియు ఆసక్తిగలవారు సంప్రదించగలరు. సెల్: 94405 66143, 9440968212.

MGB Mobiles (మహీంద్రా కార్ షోరూమ్) నందు Sales Executivesగా పనిచేయుటకు డిగ్రీ పాసైనవారు, టెక్నీషియన్స్‌గా పనిచేయుటకు ITI (డీజిల్ మెకానిక్/ మోటర్ మెకానిక్) పాసైనవారు, ఎవాల్యుయేటర్‌గా పనిచేయుటకు ITI/ డిప్లొమా పాస్‌తోపాటు 4 వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగినవారు, సర్వీస్ అడ్వయిజర్లుగా పనిచేయుటకు డిప్లొమా/ డిగ్రీ పాసైనవారు మరియు PDI సెక్షన్‌లో మెకానిక్‌గా పనిచేయుటకు ITI Electrician పాసైనవారు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర: 8333929186

స్కూల్ నందు పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను. ఆడవారికి మాత్రమే. Cell: 9966444383. Address: విద్యుత్‌నగర్ సర్కిల్, నియర్ సిమెంట్ గోడౌన్, అనంతపురం.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ©: 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

నరసింహ హీరో రాంనగర్ టూ వీలర్ షోరూం నందు జాబ్ చేయుటకు ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్, టెలికాలర్లు కావలెను. సంప్రదించండి: 9951300882.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి.... వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

లక్ష్యం వైపు సాగుతూ.. లక్షణంగా సంపాదిస్తూ..

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: ఆ యువకులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించారు.. మంచి జీతం.. హాయిగా సాగిపోతున్న జీవితం.. అయినా ఏదో సాధించాలనే తపన.. ఒకరేమో ఉద్యోగం చేస్తూనే.. రైతులు సేంద్రియ వ్యవసాయం చేసేలా ప్రోత్సహిస్తున్నారు. మరొకరు కొలువు వదిలి వ్యాపారం వైపు మళ్లారు. సొంతూళ్లో పందుల పెంపకంతో లాభాలు ఆర్జిస్తూ ముందుకు సాగుతున్న యువత గురించి స్ఫూర్తిదాయక కథనం.

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని..

కొత్తచెరువు మండలం నారేపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ బీఎస్సీ అగ్రికల్చర్ చదివి ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. వీరిది వ్యవసాయ కుటుంబం. రసాయన ఎరువుల వల్ల భూమి సారం కోల్పోయి పంటలు పండక రైతులు పడుతున్న ఇబ్బందులు గమనించారు. ఒకవైపు పంటలు పండిస్తూనే.. అన్నదాతలను సేంద్రియ వ్యవసాయం వైపు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నారు. అంతేకాకుండా పొలాల వద్దకు వెళ్లి, ఫోన్‌లో రైతులకు పంటల సాగుపై సలహాలిస్తున్నారు. ముఖ్యంగా బత్తాయి, దానిమ్మ, అరటి, వేరుసెనగ, టమాటా, వరి సాగులో రైతులకు సలహాలు ఇవ్వడంతో అధిక దిగుబడి సాధించి అద్భుత లాభాలు గడించారు. అగ్రికల్చర్ స్టూడెంట్ టెక్నిక్ యూట్యూబ్ ఛానల్‌లోనూ రైతులకు సలహాలు ఇస్తున్నట్లు గంగాధర్ తెలిపారు.

పందుల పెంపకంతో లాభాలు

నల్లమాడ మండలం నల్లసింగయ్యగారిపల్లికి చెందిన అనిల్‌కుమార్‌రెడ్డి దంపతులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసేవారు. ఐదంకెల జీతం వస్తున్నా.. పని ఒత్తిడితో సతమతం అయ్యేవారు. ఉద్యోగాలు వదిలేసి, యూట్యూబ్ ఛానల్‌లో పందుల పెంపకం గురించి తెలుసుకున్నారు. రాజస్థాన్‌లోని నార్నూర్‌లో మూడు నెలల పాటు పందుల పెంపకంపై శిక్షణ పొందారు. ఆరు నెలల కిందట సొంతూరులో షెడ్డు నిర్మించి, 25 పందులను తెచ్చి పెంపకాన్ని ప్రారంభించారు. ఇందుకుగాను సుమారు రూ.16 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. ఒక్కో పంది సంవత్సరానికి రెండు ఈతలకు 24 పిల్లలను ఈనుతోంది. నాలుగు నెలల తరువాత ఒక్కోపిల్ల రూ.5 వేల నుంచి 6 వేలకు అమ్ముతున్నారు. నాలుగు నెలల్లో 84 పిల్లలు అమ్మడం ద్వారా రూ.4 లక్షల ఆదాయం ఆర్జించారు. ప్రస్తుతం షెడ్డులో దాదాపు వంద పిల్లలు, 30 తల్లులు ఉన్నాయి. ఒక్కో పంది 150 కిలోల బరువు తూగుతుంది. కిలో రూ.250 ప్రకారం లైవ్‌గా అమ్ముతున్నారు. ఒక్కో పందిపై ఆరు నెలలకు రూ.25 వేలు లాభం వస్తుందని, రోజుకు రెండు గంటలు మాత్రమే పని ఉంటుందని అనిల్‌కుమార్‌రెడ్డి చెప్పారు.

ఓటర్ల చైతన్య సామగ్రి పంపిణీ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా చైతన్య ప్రచార సామగ్రి అనంత చేరింది. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి వచ్చిన ఈ సామగ్రిని జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు పంపిణీ చేశారు. కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దారు కనకరాజు, సీనియర్ సహాయకుడు శామ్యూల్, శివ, శ్రీనాథ్ తదితరులు ఆయా నియోజకవర్గాల ఈడీటీలకు అందజేశారు. ఇందులో ప్రత్యేకంగా తయారుచేసిన టీ-షర్టులు, టోపీలు, చేతి బ్యాండ్లు తదితరాలు ఉన్నాయి. 25న అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లో అవగాహన ర్యాలీ, సభలు నిర్వహిస్తారు. జిల్లాస్థాయి కార్యక్రమం అనంత కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో జరుగుతుంది.

రాష్ట్ర అవార్డుకు ఇద్దరు బీఎల్‌ఓల ఎంపిక: కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపు ప్రక్రియలో మెరుగైన పనితీరు కనబరిచిన ఇద్దరు బూత్‌స్థాయి అధికారులు(బీఎల్‌ఓ) రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. అనంత జిల్లా గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండల కేంద్రానికి చెందిన బీఎల్‌ఓ(227) ధనలక్ష్మి, సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణ బీఎల్‌ఓ(186) కళావతి ఈ పురస్కారాలను అందుకోనున్నారు. 25న విజయవాడలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో వీటిని స్వీకరిస్తారు. గతేడాది ఒక్క అనంత జిల్లాకే ఐదు పురస్కారాలు లభించిన విషయం తెలిసిందే.

భార్యను కడతేర్చిన కేసులో నిందితుడి అరెస్టు

రాయదుర్గం పట్టణం: భార్యను కడతేర్చిన భర్తను 24 గంటల్లోనే అరెస్టు చేసినట్లు రాయదుర్గం యూపీఎస్ సీఐ జయనాయక్ గురువారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ముత్రాసి కాలనీకు చెందిన కుళ్లాయమ్మ (45)కు అనంతపురానికి చెందిన అలువ మారెన్నతో వివాహం అయింది. మారెన్న ఇటీవల భార్యపై అనుమానం పెంచుకుని తరచూ వేధిస్తుండటంతో ఇటీవల భార్య పుట్టింటికి వచ్చింది. ఈనెల 20వ తేదీన పెద్దల సమక్షంలో పంచాయతీ చేసి సర్దుబాటు చేశారు. రాత్రికి పక్కనే ఉన్న రేకుల షెడ్డులో నిద్రించారు. అప్పటికే భార్యపై అనుమానంతో వాగ్వాదం జరిగింది. నిందితుడు ఆగ్రహానికి గురై కొడవలితో మొహం, మెడపై బలంగా నరికాడు. స్థానికుల సమాచారంతో స్థానిక ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి అనంతపురంలో మెరుగైన చికిత్స పొందుతూ ఈనెల 21న మృతి చెందింది. కేసు నమోదు చేసి నిందితుడి కోసం రెండు బృందాలుగా ఏర్పడి గాలిస్తుండగా మద్దానేశ్వరస్వామి దేవాలయం సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని వివరించారు.

ఆంగ్ల చేతిరాత పోటీలకు ఎంపిక

జైష్ణవిని అభినందిస్తున్న కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డి

ఓబుళదేవరచెరువు: బుక్కపట్నం డైట్ కళాశాలలో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహించిన రంగోత్సవ్ 2025-26 ఆంగ్లం చేతిరాత పోటీల్లో స్థానిక వశిష్ఠ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జైష్ణవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థిని త్వరలో విజయవాడలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు చెప్పారు. జైష్ణవితోపాటు పాఠశాలలో పనిచేస్తున్న చేతిరాత, చిత్రలేఖన నిపుణులు చిన్నగంగప్పను కరస్పాండెంట్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

చీటింగ్ కేసులో ఇద్దరికి జైలు

యల్లనూరు : గోడ్డుమర్రికి చెందిన జి.నాగరాజు ఇచ్చినా ఫిర్యాదుతో తిమ్మంపల్లికి చెందిన సోమనపల్లి సోమిరెడ్డి, గౌతమ్ రెడ్డిలకు చీటింగ్ కేసులో నేరం రుజువు కావడంతో కోర్టు జైలు శిక్ష విధించింది. వీరిద్దరూ విప్రో కంపెనీలో 40 శాతం తగ్గింపుతో టాటా సుమోలను కొనుగోలు చేయిస్తామని నమ్మబలికి నాగరాజు నుంచి డబ్బులు తీసుకున్నారు. తర్వాత వాహనాలు ఇప్పించి.. వాటిని ఫైనాన్స్ కంపెనీవాళ్లు తీసుకెళ్లేలా చేశారు. తనకు జరిగిన మోసంపై బాధితుడు 2015 ఆగస్టు 25న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసును సీఐ సత్యబాబు, ఎస్‌ఐ రామాంజనేయ రెడ్డి విచారించి సాక్షులతో వివరాలు సేకరించారు. ఈక్రమంలో గురువారం తాడిపత్రి కోర్టులో నేరం రుజువు కావడంతో ఇద్దరికీ ఆరు నెలలు జైలు, ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది.

అటవీ అధికారుల అదుపులో వేటగాళ్లు

తలుపుల, న్యూస్‌టుడే: బత్రేపల్లి అభయారణ్యంలో నాటుతుపాకులతో వచ్చిన వేటగాళ్లు అటవీ అధికారులకు పట్టుబడినట్లు తెలుస్తోంది. కడప జిల్లా పులివెందుల, కడప ప్రాంతాలకు చెందిన వ్యక్తులతోపాటు బత్రేపల్లికి చెందిన ఒకరు ఉన్నట్లు సమాచారం. బుధవారం రాత్రి వేటకొచ్చి పట్టుబడినట్లు తెలిసింది. ఈ విషయంపై స్థానిక అటవీశాఖ అధికారులు స్పందించలేదు. డీఎఫ్‌వో చక్రపాణిని సంప్రదించగా పట్టుబడిన వారిని అటవీశాఖ అధికారులు విచారిస్తున్నట్లు చెప్పారు. నివేదిక వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

రైల్వే ఉద్యోగి దుర్మరణం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిపట్టణం కుటాగుళ్ల వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రైల్వే ఉద్యోగి ప్రతాప్ (37) దుర్మరణం చెందాడు. మండలంలోని నడింపల్లికి చెందిన ప్రతాప్ రైల్వేలో ట్రాక్‌మెన్‌గా పని చేసేవాడు. స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తూ కుటాగుళ్ల సమీపంలోని ఫ్లైఓవర్ వద్ద వేగాన్ని నియంత్రించుకోలేక ద్విచక్రవాహనంపై నుంచి కిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. పట్టణ సీఐ నారాయణరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో నిరుద్యోగి

రూ.1.25 లక్షలు కోల్పోయిన బాధితుడు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి సోమందేపల్లికి చెందిన నిరుద్యోగి నిలువునా మోసపోయాడు. వివరాల మేరకు స్థానిక స్నేహలతా నగర్‌కు చెందిన కృష్టప్ప దంపతుల కుమారుడు తేజస్‌కుమార్ ఇటీవల బీటెక్ పూర్తిచేశాడు. ఈ నేపథ్యంలో ఉద్యోగం కోసం చరవాణిలో సాఫ్ట్‌వేర్ కంపెనీల గురించి శోధించేవాడు. దీన్ని సైబర్ నేరగాళ్లు గుర్తించి గతేడాది డిసెంబరు 24-26 తేదీల మధ్య తేజస్ చరవాణికి తరచూ ఫోన్ చేసి మంచి జీతంతో కూడిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కల్పిస్తామని నమ్మబలికారు. ఇందుకు ముందుగా రూ.లక్ష వరకు సొమ్ము ఇవ్వాలని కోరారు. వారిని నమ్మిన తేజస్‌కుమార్ తన ఫోన్‌పే నుంచి పలు దఫాలుగా మొత్తం రూ.1.25 లక్షల సొమ్మును పంపించారు. అనంతరం సైబర్ నేరగాళ్లు ముఖం చాటేయడంతో మోసపోయామని తెలుసుకొన్న బాధితుడి కుటుంబ సభ్యులు గురువారం ఎస్సై రమేశ్‌బాబుకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

యువకుడి ఆత్మహత్య

జగదీష్

పుట్టపర్తి పట్టణం: పుట్టపర్తి మండల అమగొండపాళ్యం అటవీప్రాంతంలో యువకుడు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పుట్టపర్తి గ్రామీణ పోలీస్‌స్టేషన్ ఎస్సై క్రాంతికుమార్ తెలిపిన వివరాల మేరకు.. బుక్కపట్నం మండలం నార్సింపల్లికి చెందిన రత్నమ్మ, నరసింహులు కుమారుడు జగదీష్ (23) ఇంటర్ చదివాడు. వెంగళమ్మచెరువులోని బంధువుల ఇంట్లో ఉంటూ కొత్తచెరువులోని ఒక ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 19 నుంచి జగదీష్ కనిపించకపోవడంతో తల్లి పుట్టపర్తి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం అమగొండపాళ్యం అటవీ ప్రాంతంలో ద్విచక్ర వాహనాన్ని కొందరు గమనించారు. పరిసర ప్రాంతాల్లో గాలించగా చెట్టుకు యువకుడు ఉరి వేసుకొని ఉండటాన్ని గుర్తించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి వద్ద నున్న ఆధారాలతో జగదీష్‌గా గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లి రత్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆలయంలో చోరీ

చోరీ అనంతరం అమ్మవారి విగ్రహం

రొద్దం, న్యూస్‌టుడే: మండలంలోని కలిపి గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారిని నిత్యం వెండి ఆభరణాలతో అలంకరిస్తారు. బుధవారం రాత్రి దొంగలు ఆలయంలోకి చొరబడి తాళం తీసి 8 కిలోల వెండితో పాటు 3 నుంచి 4 తులాల బంగారాన్ని చోరీ చేశారు. స్థానికులు గురువారం ఉదయం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పెనుకొండ సీఐ రాఘవన్ దొంగతనం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆలయ పూజారిని అదుపులోకి తీసుకొని విచారించారు. చోరీకి గురైన ఆభరణాల విలువ దాదాపు రూ.30 లక్షలు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

రెండిళ్లలో బంగారు నగల అపహరణ

చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లులోని హౌసింగ్‌బోర్డు కాలనీ సమీపంలోని ఆదర్శనగర్‌లో భారీ చోరీ జరిగింది. దొంగలు రూ.31 లక్షలు విలువ చేసే 21 తులాల బంగారు నగలు, పది తులాల వెండిని ఎత్తుకెళ్లారని బాధితుడు, రైల్వే విశ్రాంత ఉద్యోగి అబ్దుల్ ఖాదర్ జిలానీ గురువారం పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. చోరీ విషయం తెలిసిన వెంటనే డీఎస్పీ శ్రీనివాస్, ఒకటో పట్టణ సీఐ మనోహర్, రెండో పట్టణ ఎస్‌ఐ కొండయ్య చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. యజమాని ఇంటికి తాళంవేసి రెండు రోజుల కిందట కుటుంబ సభ్యులతో కలిసి బెంగళూరు వెళ్లారు. ఈవిషయం తెలుసుకున్న దొంగలు ఇంటి తాళాన్ని విరగ్గొట్టి లోపలికి ప్రవేశించారు. ఇంట్లోని మూడు బీరువాలను ధ్వంసం చేసి వాటిలోని దుస్తులను మంచంపై పడేశారు. బీరువాల్లో ఉన్న బంగారు నగలు, వెండిని దోచుకెళ్లారు. ఈవిషయాన్ని గుర్తించిన ఇరుగుపొరుగు వారు ఇంటి యజమానికి విషయం చెప్పారు. తర్వాత వారొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం నుంచి పోలీసు అధికారులు డాగ్‌స్క్వాడ్‌ను, వేలిముద్రల నిపుణులను రప్పించి క్షుణంగా పరిశీలించారు.

● గుంతకల్లులో దోనిముక్కల రోడ్డు ప్రాంతంలో ఉంటున్న అంజనాదేవి ఇంట్లో దొంగలు నాలుగు తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఈమె కుటుంబ సభ్యులు కలిసి మూడురోజుల క్రితం ఇంటికి తాళం వేసి అరుణాచలం వెళ్లారు. తిరిగి గురువారం గుంతకల్లుకు వచ్చారు. ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో నాలుగు తులాలు బంగారు ఆభరణాలు చోరీ జరిగినట్లు గుర్తించి గ్రామీణ పోలీసులకు సమాచారమిచ్చారు. గ్రామీణ ఎస్సై బాలముని చోరీ జరిగిన తీరును పరిశీలిస్తున్నామన్నారు.

(c) eenadu

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవం ప్రారంభం

రత్నగిరి(రొళ్ల), న్యూస్‌టుడే: రత్నగిరి శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం గణపతి పూజ, కలశస్థాపన, పంచామృతాభిషేకం చేసి సాయంత్రం దీక్షా హోమం, ధ్వజారోహణ, అంకురార్పణ చేశారు. శుక్రవారం రుద్రాభిషేకం, కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

24న కల్లుమర్రి వీరకేతమ్మ బ్రహ్మోత్సవం

హిందూపురం సాంస్కృతికం: వీరకేతమ్మ ఆలయంలో వీరకేతమ్మ అమ్మవారికి 24 నుంచి 25 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు హరికుమార్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. 24న కలశస్థాపన, జ్యోతుల ఉత్సవం, కల్యాణోత్సవం, 25న నాగదేవత, చండీ హోమాలు, తోమాలసేవ, పుష్పాలంకరణ, బ్రహ్మరథోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

ఇళ్ల పట్టాల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

మడకశిర, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో 10 వేల మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఇళ్లు లేని వారిని గుర్తించి ఇళ్ల పట్టాలు, ఇళ్లు మంజూరు చేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందించారు. మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పండగ వాతావరణంలో పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం అయింది. పట్టాలను అందుకోవడానికి 5 మండలాల నుంచి లబ్ధిదారులు మడకశిరకు తరలివస్తున్నారు. పేదోడి కష్టం ఆ స్థాయి నుంచి వచ్చిన వారికే తెలుస్తుందని వారి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. గురువారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిప్పేస్వామితో కలిసి ఆయన పరిశీలించారు.

సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

ఎక్కడో మరుగుదొడ్లు.. పనిచేయని గాలిమిషన్లు

పెట్రోల్ బంకుల్లో నిబంధనలకు పాతర

పరిగి బంకులో అలంకారప్రాయంగా గాలిమిషన్

పరిగి, సోమందేపల్లి, పెనుకొండ, రొద్దం, న్యూస్‌టుడే: పెనుకొండ నియోజకవర్గంలోని పరిగి, సోమందేపల్లి, పెనుకొండ, గోరంట్ల మండలాల్లో పెట్రోల్ బంకుల నిర్వహణ అధ్వానంగా ఉంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు.

పర్యవేక్షణ కొరవడి

పెట్రోల్ బంకుల్లో వినియోగదారులు, వారి కుటుంబసభ్యులకు తాగునీటితో పాటు, మరుగుదొడ్లు, గాలిమిషన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కంపెనీ యాజమాన్యాలకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. క్షేత్రస్థాయిలో ఇది పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు. పెట్రోల్ బంకుల్లో ఎక్కడ చూసినా అరకొర సౌకర్యాలు దర్శనమిస్తున్నాయి. బంకుల్లో మరుగుదొడ్లను ఎక్కడో మూలకు ఏర్పాటు చేయడంతో వినియోగదారులు ఉపయోగించుకోలేక పోతున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో సౌకర్యాలను అటకెక్కిస్తున్నారు. చాలా బంకుల్లో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయలేదు. ముఖ్యంగా గాలిమిషన్లు పనిచేయడం లేదు. దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్నాయి.

వివరాలిలా..

మండలం	బంకులు
పరిగి	03
పెనుకొండ	08
గోరంట్ల	06.
సోమందేపలి	03
రొద్దం	01

సిబ్బంది మోసాలు

నియోజకవర్గంలోని పలు పెట్రోల్ బంకుల్లో సిబ్బంది మోసాలకు పాల్పడుతున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. గోరంట్లలో ఓ బంకులో రూ.500 చెల్లించి పెట్రోల్ కొట్టించగా కేవలం రూ.50లకే వేశారు. దీనిపై చోదకుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు స్పందించి బంకును తనిఖీ చేసి హెచ్చరించి చేతులు దులుపుకొన్నారు. ప్రతి బంకులోనూ సేల్స్ మేనేజర్ నంబర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

పెట్రోల్, డీజిల్ బంకుల్లో తనిఖీలు చేపడతాం. వినియోగదారులకు అన్ని వసతులు కల్పించాలని యజమానులకు ఆదేశాలు జారీ చేస్తాం. మరుగుదొడ్ల సూచిక బోర్డులు వినియోగదారులకు కనిపించేలా చర్యలు తీసుకుంటాం.
- హనుమంతు, శ్రీధర్, మోహన్‌నాయక్, పరిగి, గోరంట్ల, సోమందేపల్లి, సీఎస్‌డీటీలు

పిల్లల ఆరోగ్యానికి తల్లులదే బాధ్యత

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లులే ప్రముఖ పాత్ర వహించాలని విశ్రాంత ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డా.కేశవులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని నానెప్పనగర్‌లోని సౌత్ వెస్ట్రన్ రైల్వే ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ పాఠశాలలో పిల్లల జాతీయ ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డా.రామచంద్రారావు వచ్చారు. ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, రైల్వే హెల్త్ యూనిట్ సీనియర్ నర్సింగ్ అధికారిణి సునీత పాల్గొన్నారు.

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించాల్సిన సమావేశం కేవలం వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడి తూతూ మంత్రంగా ముగించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం ఎంపీపీ వెంకటరత్నమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్, జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, ఎంఈవో నాగరాజునాయక్, ఏఈలు వెంకటేశులు, నరేష్, దివ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: కదిరేపల్లి బీసీ కాలనీలో మురుగు కారణంగా దోమలు బెడద అధికంగా ఉంది. - రంగనాథ్
సమాధానం: మురుగును తొలగించి బ్లీచింగ్ చల్లిస్తాం. **- నరేంద్ర, పంచాయతీ కార్యదర్శి**
సమస్య: వైబీహళ్లి ఎస్సీ కాలనీలో తాగునీటి ట్యాంకు కుళాయిలు విరగడంతో నీరు వృథా అవుతోంది **- నరసింహప్ప**
సమాధానం: కుళాయిలు ఏర్పాటు చేసి నీటి వృథా అరికడతాం. **- విష్ణువర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి**
–న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

సమస్య: కాచికుంట దళిత వీధిలో కాలువలో చెత్తచెదారం చేరి మురుగు కదలడం లేదు. **- కదురప్ప**
సమాధానం: రెండు రోజుల్లో కాలువలు శుభ్రం చేస్తాం. **- హనుమక్క, సర్పంచి**
సమస్య: కె.శివరం ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **- కృష్ణమూర్తి**
సమాధానం: దీపాలు ఏర్పాటు చేయిస్తాం. **- నాగమణి, పంచాయతీ కార్యదర్శి**
–న్యూస్‌టుడే, అమరాపురం

సమస్య: కరికెర బీసీ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారం నెలకొంది. **- గిరీశ్**
సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. **- గౌరమ్మ, సర్పంచి**
సమస్య: ఎస్.రాయాపురం ఎస్సీ కాలనీలో రోడ్డుపైనే మురుగు ప్రవహిస్తోంది. **- భాగ్యమ్మ**
సమాధానం: హరితరాయబారుల ద్వారా మురుగు తొలగిస్తాం. **- రాధమ్మ, సర్పంచి**
–న్యూస్‌టుడే, గుడిబండ

సమస్య: పట్టణంలోని పరిగి రోడ్డు నుంచి ప్రభుత్వాసుపత్రికి వెళ్లే రహదారిలో చెత్తాచెదారం పేరుకుంటోంది. **- సంతోష్**
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేస్తాం. **- శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
–న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

గ్రామంలో అవగాహన కార్యక్రమం

రొళ్ల, న్యూస్‌టుడే: అడవులకు అగ్నిపరీక్ష అనే కథనం గురువారం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. హొట్టేబెట్ట గ్రామంలో అటవీ అధికారి చాంప్లానాయక్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని సూచించారు.

ఈనాడు కథనానికి స్పందన

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈనెల17న గుంతను తవ్వారు.. పూడ్చడం మరిచారు అన్న శీర్షికన 'ఈనాడు'లో చిత్రకథనం ప్రచురితం కావడంతో సంబంధిత అధికారి స్పందించారు. కమిషనర్ మల్లికార్జున స్పందించి సిబ్బందిని పంపి గుంతను పూడ్చారు. పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూశారు.

వడిగేపల్లి పంచాయతీకి ట్రాక్టర్ అందజేత

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని వడిగేపల్లి పంచాయతీకి ప్రభుత్వం నూతన ట్రాక్టర్ ఇవ్వడంతో సర్పంచి నరసింహమూర్తి ఆధ్వర్యంలో గురువారం పూజలు చేసి ప్రారంభించారు. వెంటనే హరిత రాయబారుల ద్వారా గ్రామంలోని పలువీధుల్లో ఉన్న చెత్తసేకరణ కొనసాగించారు. పంచాయతీ పనులకు వినియోగించి ప్రజలకు మరిన్ని సేవలందిస్తామని సర్పంచి వివరించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

పెనుకొండ,న్యూస్‌టుడే: ఆర్టీసీ చోదకులు, కండక్టర్లు, మెకానిక్‌ల పదోన్నతికి సంబంధించి న్యాయప్రక్రియ ద్వారా అడ్డంకులు తొలగించి వెంటనే పదోన్నతులు కల్పించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్ష నిర్వహించారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఒకరోజు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. మల్లికార్జున, లతీఫ్, విశాల, అమ్మాజాన్ పాల్గొన్నారు. **హిందూపురం, న్యూస్‌టుడే:** కడప, తిరుపతి రీజన్‌లో రీజినల్ మేనేజర్లు అక్రమంగా ఆర్టీసీ ఉద్యోగులను సస్పెండ్ చేశారని వెంటనే ఎత్తివేయాలని నిరసిస్తూ స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ఎన్ఎంయూ యూనిటీ అసోషియేషన్, గ్యారేజీ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. డిపో అధ్యక్షులు రంగనాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, నాయకులు బాబాఫక్రుద్దీన్, విజయలక్ష్మి, బాషా, గ్యారేజీ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

పెనుకొండలో దీక్ష చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

ఏఐపై 30 గంటల కోర్సు

పెనుకొండ, న్యూస్‌టుడే: స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేటి నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్ అనే అంశంపై 30 గంటల ఉచిత సర్టిఫికెట్ కోర్సు ప్రారంభమవుతుందని ప్రిన్సిపల్ జయప్ప తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గుంతకల్లులోని ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కోర్సును ఎక్సెల్‌ఆర్ అనే మల్టీనేషనల్ కంపెనీకి చెందిన నిపుణులు శిక్షణ ఇస్తారని వెల్లడించారు. కేవలం డిగ్రీ చదువుతున్న, పూర్తిచేసిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల మహిళలు శుక్రవారం కళాశాలలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కోర్సు ప్రతిరోజూ 3 గంటల పాటు, 10 రోజులు ఉంటుందని వివరించారు.

వధశాలకు తరలిస్తున్న గోవుల స్వాధీనం

హిందూపురం, న్యూస్‌టుడే: హైదరాబాద్ నుంచి హిందూపురానికి కంటైనర్‌లో అక్రమంగా పశువధశాలలకు తరలిస్తున్న 23 పశువులను గురువారం వేకువజామున స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ రెండో పోలీస్ స్టేషన్ సీఐ అబ్దుల్‌కరీం తెలిపారు. స్థానిక స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన ఏపీ06 యూపీ 2625 కంటైనర్‌లో పశువులు తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు పట్టణంలోని రహమత్‌పూర్ కూడలిలో కంటైనర్‌ను తనిఖీ చేయగా పశువులను స్వాధీనం చేసుకొని స్థానిక గోశాలకు తరలించామన్నారు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

కంటైనర్‌లో తరలిస్తున్న ఆవులు

అయోధ్య బాలరాముడి వార్షిక వేడుకలు

రొద్దం, న్యూస్‌టుడే: అయోధ్యలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ద్వితీయ వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆర్ లోచెర్ల గ్రామంలో శ్రీరామ భక్త మండలి సభ్యుల ఆధ్వర్యంలో శోభాయాత్ర చేపట్టారు. **గోరంట్ల:** గోరంట్లకు చెందిన ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం బాలరాముడి ఊరేగింపు పెద్దఎత్తున నిర్వహించారు. మరవ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి అక్కడి నుంచి శ్రీరాముడు చిత్రపటాన్ని ప్రత్యేక రథంలో ప్రధానవీధిలో శోభాయాత్ర చేపట్టారు.

గోరంట్ల: ఊరేగింపులో భాజపా శ్రేణులు

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

అగళి: మండలంలోని హనుమనపల్లి గ్రామానికి చెందిన నరసింహమూర్తి ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రమేశ్ ఎన్నికయ్యారు. జిల్లా గౌరవాధ్యక్షులు నరసింహమూర్తి, తాలుకా అధ్యక్షులు గంగాధర్, సీనియర్ నాయకులు శివకుమార్, భీమరాజు పాల్గొన్నారు.

అడవిని పరిరక్షించుకోవాలి

గుడిబండ: ప్రజలు అడవిని పరిరక్షించుకోవాలని మండలపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహదేవప్ప, వైల్డ్ లైఫ్‌వాచర్ ఎ.షౌకత్‌అలీ పేర్కొన్నారు. కొంకల్లు, మండలపల్లి గ్రామాలలో వారు ప్రజలకు అవగాహన కల్పించారు. అడవికి నిప్పు పెడితే వన్యప్రాణులు మృత్యువాతపడతాయన్నారు.

పురుగుమందు తాగి యువతి బలవన్మరణం

అగళి, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి(19) గురువారం సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె రెండు సంవత్సరాల నుంచి టీబీతో బాధపడుతూ కర్ణాటకలోని తుమకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎన్ని రోజులైనా వ్యాధి నయం కాకపోవడంతో బుధవారం రాత్రి ఇంటిలో పురుగు మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే తుమకూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. గురువారం సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఏఎస్సై శ్రీరాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీటికి రోడ్డెక్కిన మహిళలు

మడకశిర, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని వడ్రపాళ్యంలో వారం రోజుల నుంచి తీవ్రమైన తాగునీటి సమస్య ఉందని మహిళలు హిందూపురం ప్రధాన రహదారిపై గురువారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. రహదారిపై బైఠాయించడంతో సుమారు గంటసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమస్య పరిష్కరిస్తామని అధికారులు తెలపడంతో ధర్నా విరమించారు. అనంతరం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు దృష్టికి తీసుకెళ్లగా అధికారులతో మాట్లాడి బోరుకు మరమ్మతులు చేయించి కాలనీకి నీరు సరఫరా చేయించారు. **రొళ్ల, న్యూస్‌టుడే:** మండలంలోని కొడగార్లగుట్ట గ్రామంలో నీటి కోసం గ్రామస్థులు రోడ్డుపై నిరసన చేపట్టారు. గ్రామంలో 90 గృహాలకు రెండు బోరు బావులుండగా ఒక దానిలో నీరు రావడం లేదు. వారం రోజులైనా సమస్య పరిష్కారం కాకపోవడంతో గురువారం రోడ్డుపై నిరసనలు తెలియజేశారు. ఎస్సై గౌతమి అక్కడకు చేరుకొని ఎమ్మెల్యే ఎమ్.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు వారంలోపు కొత్త బోరుబావిని తవ్వించి నీరు అందేలా చూస్తామని తెలపడంతో వారు శాంతించారు.

రోడ్డుపై నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

కళాశాల అభివృద్ధికి కృషి చేయండి

పెనుకొండ, న్యూస్‌టుడే: అధ్యాపకులందరూ విద్యార్థులను కళాశాలలో చేర్పించడం ద్వారా స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆర్జేడీ జ్ఞానేశ్వర్ ఆదేశించారు. గురువారం స్థానిక కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ జయప్ప, కళాశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

సోమందేపల్లి: స్థానిక వినాయక నగర్ కాలనీలో నివాసం ఉన్న 75 ఏళ్ల అనాథ వృద్ధురాలికి గురువారం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్షుడు పరందామ నెలకు సరిపడా నిత్యావసర వస్తువులతో పాటు వైద్య ఖర్చులు, ఇతర అవసరాలకు కొంత నగదును అందజేశారు.

సోమందేపల్లి, న్యూస్‌టుడే: వృద్ధులు, అనాథలకు గురువారం సత్యసాయి సేవా సమితి సభ్యులు స్వెటర్లు పంపిణీ చేశారు. ఇప్పటికే పలువురికి దుప్పట్లు పంపిణీ చేసిన సభ్యులు కాలనీల్లోని వృద్ధులకు స్వెటర్లను అందజేశారు.

భాజపా దళిత మోర్చా కార్యదర్శి నియామకం

గుడిబండ, న్యూస్‌టుడే: భాజపా దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలపల్లి కె.బసవరాజును ఎంపిక చేశారు. రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర మహా సంఘటన మంత్రి ఎన్.మధుకర్జి, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పణతల సురేశ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

మండలపల్లి, బసవరాజు

చిత్రావతి పరిసరాల్లో అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: చిత్రావతినది పరిసరాల అపరిశుభ్రతపై కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ మండిపడ్డారు. నదీతీర ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నదీ పరివాహక ప్రాంతం ఎప్పుడూ శుభ్రతతో ఆహ్లాదకర వాతావరణం కలిగి ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చెత్త పేరుకుపోకుండా రోజూ తొలగించాలన్నారు. మురుగు నదిలో చేరకుండా సాంకేతిక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

నదిని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

కంకర తేలి.. దుస్థితికి చేరి

పరిగి నుంచి శ్రీరంగరాజుపల్లి, ముళ్లమోతుకపల్లి గ్రామాలకు వెళ్లే రహదారిపై కంకర తేలింది. దశాబ్ద కాలంగా రహదారి బాగోగులు పట్టించుకోక పోవడంతో దుస్థితికి చేరుకుంది. వాహన చోదకులు, ఆటోలలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారిని పునర్నిర్మించేందుకు తగు చర్యలు తీసుకోవాలని చోదకులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కొడిగెనహళ్లి (పరిగి)

గుంతను తవ్వారు... పూడ్చడం మరిచారు

పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నిత్యం రద్దీగా ఉంటుంది. సర్కిల్‌కు కుడివైపున చివర్లో కొన్ని రోజుల క్రితం పైపులైన్ మరమ్మతులకు మున్సిపల్ సిబ్బంది గుంతను తవ్వారు. అయితే పని పూర్తయినా మట్టిని పూడ్చడం మరిచారు. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం**

గర్భిణులకు అన్నదానం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లీ బిడ్డ ఆరోగ్యంగా జీవించవచ్చని వైద్యాధికారులు ఓంకార్, ఆయేషా తెలిపారు. గురువారం మండలంలోని గర్భిణులకు గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యవేక్షకులు పార్వతమ్మ, రవీంద్ర, ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో కలసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మైనార్టీ నాయకులు మహమ్మద్, అన్సార్ బాషా, షాషావలి, చాంద్‌బాషా, అక్రమ్ గర్భిణులకు భోజనం అందించారు.

మత్తుపదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు

హిందూపురం, న్యూస్‌టుడే: స్థానిక కంచికామాక్షి కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మాదక ద్రవ్యాల అనర్థాలపై సదస్సు, పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ ఉంటుందని డీఎస్పీ మహేశ్ తెలిపారు. కార్యక్రమానికి ఎస్పీ సతీశ్‌కుమార్ హాజరవుతారని చెప్పారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని మోడల్ కాలనీలో నూతన రహదారులు, కాలువల నిర్మాణానికి గురువారం ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలు భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ రూ.9 లక్షలతో రోడ్లు, కాలువల నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు వివరించారు. కౌన్సిలర్లు అంజలి, రహమత్‌బీ, తెదేపా పట్టణాధ్యక్షుడు వెంకటేశ్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఛైర్మన్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు

తెదేపా అనుబంధ కమిటీల నియామకం

లేపాక్షి, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో తెదేపా అనుబంధ కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు మండల కన్వీనర్ అభిలాష్ తెలిపారు. తెలుగు యువత అధ్యక్షులుగా నరసింహమూర్తి(ఎన్బీకే మూర్తి), మహిళా అధ్యక్షురాలిగా నాగేపల్లికి చెందిన నాగమణి, బీసీ సెల్ అధ్యక్షులుగా బయన్నపల్లికి చెందిన మంజునాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా లేపాక్షి నరసింహమూర్తి, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా గౌరిగానిపల్లికి చెందిన హనుమంతప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నిజాముద్దీన్‌లను ఎంపిక చేశారు.

ప్రణాళికాబద్ధంగా చదవాలి

లేపాక్షి, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు ప్రభుత్వం అమలు చేస్తున్న వంద రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని యూటీఎఫ్ ప్రతినిధులు పేర్కొన్నారు. మండలంలోని పులమతి ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం మాదిరి ప్రశ్నాపత్రాలు పంపిణీ చేశారు. మండల ప్రతినిధులు నరేష్, కేశవప్రసాద్, క్షీరలింగేశ్వర్, రమణకుమార్, సురేష్‌బాబు, ఆంజనేయులు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ పాల్గొన్నారు.

మొక్క ఎదగక.. దిగుబడి రాక

చామంతి రైతుల ఆశలు ఆవిరి

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మాఘమాసంలో చామంతికి మంచి గిరాకీ ఉంటుంది. 10 రోజుల క్రితం వరకు కేజీ పూల ధర రూ.30 ధర ఉండేది. దీంతో రైతుకు సాగు, కూలీ ఖర్చులు గిట్టక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. మాఘమాసం మొదలవడంతో ధర పుంజుకుంది. ప్రస్తుతం కిలో రూ.70 పలుకుతోంది.

అడుగుకే పరిమితం

చామంతి చలి కారణంగా ఎదగడం లేదు. పైరు నాటి మూడు నెలలకు పూల దిగుబడి వస్తుంది. నాటినప్పటి నుంచి ఒక అడుగు కూడా పెరగక రైతుకు తీవ్రనష్టం కలిగిస్తోంది. 3 అడుగులకు పైన మొక్క పెరిగి రెమ్మలు వస్తేనే మంచి దిగుబడి వస్తుంది. చలి కారణంగా మొక్క పెరగలేదు. మూడు నెలలైనా మొక్కకు రెండు నుంచి మూడు పూలు మాత్రమే వస్తున్నాయి. ఎకరా తోటలో పూలు కోసినా 50 కేజీల దిగుబడి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 300 ఎకరాల్లో పూర్ణిమ రకం పూలతోట సాగులో ఉంది. మాఘ మాసానికి దిగుబడి వచ్చేలా పైర్లు నాటారు. దిగుబడి లేక నష్టపోతున్నామని అన్నదాతలు వాపోతున్నారు.

పత్తికుంట వద్ద ఎదగకనే పూసిన పూలు

తోటలోనే వదిలేశా

ఎకరాలో చామంతి సాగు చేశా. పెట్టుబడి రూ.20 వేలు పైనే అయింది. మొక్కకు నాలుగైదు పూలు మాత్రమే వస్తున్నాయి. దీంతో 60 కేజీల దిగుబడి కూడా రావడం లేదు. వచ్చిన అరకొర పూలకు ఊజీ సోకింది. పూలు కోసినా పనికి రావని తోటలోనే వదిలేశా. **- నారాయణప్ప, రైతు, పత్తికుంట**

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

మండల జట్టుకు పది మంది క్రీడాకారుల ఎంపిక

ఎంపికైన క్రీడాకారులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : మండల స్థాయి అండర్‌-12 క్రికెట్ జట్టుకు పట్టణంలోని ఆర్డీటీ క్రీడామైదానంలో శిక్షణ పొందుతున్న 10 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు మండల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డే బాలాజీ గురువారం తెలిపారు. ఇటీవల జరిగిన శ్రీనివాస్ మెమోరియల్ క్రికెట్ ట్రోఫీ విజేతగా ధర్మవరం ఆర్డీటీ జట్టు నిలిచిందన్నారు. బద్రీనాథ్, వేదవ్యాసు, గోవర్ధన్, మణికంఠ, సిద్దార్థ, రాజా, లోహితాక్ష, ప్రజ్వల్, విక్రమాదిత్య, ఆంజనేయులకు జట్టులో స్థానం దక్కిందని తెలిపారు. క్రీడాకారులను కోచ్ రాజశేఖర్ అభినందించారు.

యువకుల బైక్ రేసింగ్.. తల్లిదండ్రులకు జరిమానా

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: బైక్ రేసింగ్ చేస్తున్న యువకులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి తల్లి దండ్రులకు జరిమానా విధించినట్లు రూరల్ సీఐ సురేష్ తెలిపారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు పుట్టపర్తి డీఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు గురువారం రహదారి నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమయంలో మంగళకర కళాశాల వద్ద బైక్ రేసింగ్ చేస్తున్న యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వారి తల్లిదండ్రులను పిలిపించి జరిమానా విధించారు. మరోసారి రేసింగ్ చేస్తూ దొరికితే బైక్‌లు సీజ్ చేయడంతోపాటు లైసెన్స్‌లు రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏఎస్సై ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: ధర్మవరం పట్టణంలోని కదిరి గేట్ రైల్వే వంతెన సమీపంలో తాగునీరు వృథాగా పోతోంది. పైప్‌లైన్ పాతది కావడంతో తరచూ లీకేజీ ఏర్పడుతుంది. మరమ్మతులు చేయాలి.

సమాధానం: వారం కిందటే పైపులకు మరమ్మతులు చేయించాం. అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపుతాం. **- వీరేష్, మున్సిపాలిటీ డీఈ**

- న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

ట్యూటర్ల కొరత.. విద్యాబోధనపై నిర్లక్ష్యం

నల్లమాడ బీసీ బాలుర వసతిగృహంలో చదువుకుంటున్న విద్యార్థులు

ముదిగుబ్బ, పుట్టపర్తిపట్టణం, ఓడీసీ, న్యూస్‌టుడే: వసతిగృహాల్లో ట్యూటర్ల కొరత విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తోంది. ప్రధానంగా పదోతరగతి విద్యార్థుల ఉత్తీర్ణతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పరీక్షలు సమీపిస్తున్నా తగిన మార్గదర్శనం లేకపోవడంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. గ్రూప్ సబ్జెక్టులకైనా ప్రత్యేక ట్యూటర్లను నియమించి వసతిగృహాల్లో నాణ్యమైన విద్యనందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జీతాలు సక్రమంగా అందకపోవడంతో..

విద్యార్థులు పాఠశాల నుంచి వసతి గృహానికి వచ్చిన తర్వాత సందేహాలను నివృత్తి చేసుకునేందుకు ప్రత్యేక ట్యూటర్లు లేకపోవడంతో సమయాన్ని వృథా చేస్తున్నారు. రివిజన్‌కు సరైన సహాయం లేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి రెండు సబ్జెక్టులు బోధించేందుకు ఒక ట్యూటర్‌ను నియమించాలి. ఒక్కొక్కరికి నెలకు రూ. 1,500 జీతం ఉంటుంది. జీతాలు సక్రమంగా విడుదల కాకపోవడంతో గత రెండేళ్లుగా ట్యూటర్లు బోధించేందుకు ముందుకు రావడం లేదు.

జిల్లా	శ్రీసత్యసాయి
మొత్తం వసతి గృహాలు	58
పది విద్యార్థుల సంఖ్య	607
ట్యూటర్ల అవసరం	148
పనిచేస్తున్నవారు	134
ఖాళీలు	14

● వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఎక్కువమంది గ్రామీణ, పేద కుటుంబాలవారు. ప్రైవేట్ ట్యూషన్లు తీసుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ట్యూటర్ల కొరత వారికి మరింత నష్టం కలిగిస్తోంది. ఒకరు లేదా ఇద్దరు ట్యూటర్లు అన్ని సబ్జెక్టులకు చెప్పాల్సి రావడంతో గణితం, భౌతిక, రసాయన, జీవశాస్త్రం సబ్జెక్టుల్లో లోతైన బోధన సాధ్యం కావడం లేదు.

పది విద్యార్థుల ఉత్తీర్ణతపై ప్రభావం

● ముదిగుబ్బలోని బాలికల వసతి గృహంలో 19 మంది పదోతరగతి విద్యార్థులున్నారు. ఇక్కడ ట్యూటర్ రెండున్నర నెలల నుంచి రావడంలేదు.

● నల్లమాడ బీసీ బాలుర వసతి గృహంలో 18 మంది పదోతరగతి విద్యార్థులుండగా ట్యూటర్లు ఎవరూ లేరు.

● ఓడీసీ మండలంలోని బాలుర సమీకృత వసతి గృహంలో 13 మంది పదోతరగతి విద్యార్థులకు ఒకరే ట్యూటర్ ఉన్నారు. అతనే మిట్టపల్లి బీసీ బాలుర వసతి గృహంలో కూడా ఇన్‌ఛార్జిగా పని చేస్తున్నారు.

నియమించేలా చర్యలు

పదిమంది కంటే తక్కువ విద్యార్థులున్న వసతి గృహాల్లో ట్యూటర్లు ఉండరు. ఆపైన విద్యార్థులున్నచోట నలుగురు ట్యూటర్లు ఉండాలి. ఖాళీలున్న చోట ట్యూటర్లను నియమించేలా చర్యలు తీసుకుంటాం. **- రాజేంద్రకుమార్‌రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమాధికారి**

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ధర్మవరంలో దీక్ష చేస్తున్న ఎన్ఎంయూ నాయకులు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ఆర్టీసీ డిపో వద్ద గురువారం ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. అసోసియేషన్ జోనల్ ఉపాధ్యక్షుడు నాగశేఖర్, రీజినల్ ఛైర్మన్ ముత్యాలప్ప, ఏఎస్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా కడప డీపీటీవో సిబ్బందిపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిపో అధ్యక్షుడు గోపాల్, ఛైర్మన్ హనుమాన్, కార్యదర్శి మధుసూదన్, గ్యారేజీ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి హరికృష్ణ, కోశాధికారి వైవీఎన్ రెడ్డి, పీఎస్ ఖాన్, జేఎస్ రాయుడు పాల్గొన్నారు.

కదిరి: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెనుకాడమని ఎన్ఎంయూఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీ రమణ తెలిపారు. కడప జోన్‌లోని ఉద్యోగుల సమస్యలు తీర్చాలని చేస్తున్న దీక్షకు మద్దతుగా కదిరిలో అజీజ్, లక్ష్మీనారాయణ, అల్లాబకష్, ఆచారి, రామయ్య, గంగిరెడ్డి, ఉదయ్, భాస్కర్, నరసింహులు, చలమయ్య దీక్షబూనారు. అధికారులు స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు.

చెత్త సేకరణకు విద్యుత్తు వాహనం

గాండ్లపెంట, న్యూస్‌టుడే: గాండ్లపెంట పంచాయతీలో చెత్త సేకరించడానికి ఎలక్ట్రికల్ వాహనాన్ని రూ. 3.5 లక్షలతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ తీసుకొచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి శివమూర్తి తెలిపారు. పంచాయతీలోని అన్ని గ్రామాలకు ట్రైసైకిల్‌ను తీసుకెళ్లి చెత్త సేకరణకు పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బందులు పడుతుండంతో ఎలక్ట్రికల్ వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. విద్యుత్తు ఛార్జింగ్‌తో 100 కిలోమీటర్ల మేర ప్రయాణించవచ్చునని ఆయన తెలిపారు.

రాయల విగ్రహం ఏర్పాటుకు వినతి

ధర్మవరం, న్యూస్‌టుడే: గొట్లూరు గ్రామంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు కొందరు అడ్డుపడుతున్నారని గురువారం గ్రామస్థులు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. గ్రామ పెద్దలతో చర్చించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

రైతులకు సకాలంలో సేవలందించాలి

నంబులపూలకుంట: రెవెన్యూ అధికారులు రైతులకు సకాలంలో సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని ఆర్డీఓ వీవీఎస్ శర్మ పేర్కొన్నారు. రెవెన్యూ కార్యాలయాన్ని స్వర్ణ గ్రామసచివాలయం-2 లోకి మార్చిన సందర్భంగా ఆయన కార్యాలయాన్ని పరిశీలించారు. రైతన్నల భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. సర్పంచ్ అంజనమ్మ, తహసీల్దార్ దేవేంద్రనాయక్, వీఆర్ఓ పాల్గొన్నారు.

మార్చిలోగా పాసుపుస్తకాలు

తలుపుల, న్యూస్‌టుడే: రీసర్వే పూర్తయిన గ్రామాల్లో మార్చిలోగా పట్టాదారుల పాసు పుస్తకాలను పంపిణీ చేస్తామని కదిరి ఆర్డీఓ వీవీఎస్ శర్మ తెలిపారు. పులిగుండ్లపల్లి పంచాయతీలో ఇటీవల రీసర్వే పూర్తి కావడంతో పాసుపుస్తకాల వెరిఫికేషన్ ఈకేవైసీని ఆయన పరిశీలించారు. తహసీల్దార్ రెడ్డిశేఖర్, ఆర్ఐ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు లోకేశ్ జన్మదిన వేడుకలు

ధర్మవరం, న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ధర్మవరంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కమతం కాటమయ్య, నియోజకవర్గ తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేష్‌చౌదరి గురువారం తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

24న గూటిబైలులో ప్రజాదర్బారు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండలంలోని గూటిబైలు గ్రామంలో 24న ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దేవేంద్రనాయక్ తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు.

కబడ్డీ పోటీల్లో బత్తలపల్లి జట్లు విజయం

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న గ్రామపెద్దలు

బత్తలపల్లి న్యూస్‌టుడే: ఇమామ్ ఖాశీం గంధం ఉత్సవాల్లో భాగంగా కులమతాలకు అతీతంగా వారం రోజులపాటు కబడ్డీ పోటీలను హాజరత్ ఏ ఇమామ్ ఖాశీం ట్రస్ట్ ఛైర్మన్ ముక్తుం ఖాశీంవలి నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 17 జట్లు పాల్గొన్నాయి. బత్తలపల్లిలోని ఆర్డీటీ క్రీడ మైదానంలో ఈ పోటీలు నిర్వహించారు. గురువారం జరిగిన తుది పోరులో సీనియర్, జూనియర్స్ విభాగంలో బత్తలపల్లి జట్లు విజేతలుగా, రన్నర్స్‌గా సీనియర్స్‌లో విభాగంలో గంగులకుంట, జూనియర్స్‌లో కొకుంట్ల జట్లు నిలిచాయి. గ్రామపెద్దల ఆధ్వర్యంలో వారికి ట్రోఫీలను అందజేశారు. కోచ్ రామయ్య, జక్కంపూటి సత్యనారాయణ, నాగభూషణ, పురుషోత్తం చౌదరి, వెంకటచౌదరి, తిరుపాలు, ముక్తుం ఇస్మాయిల్, ముక్తుంసాబ్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 15లోగా ఉపాధి హామీ పనులు పూర్తి

సీసీ రోడ్డును పరిశీలిస్తున్న పరిటాల సునీత

రామగిరి, న్యూస్‌టుడే : వచ్చే నెల ఫిబ్రవరి 15లోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరుపై సమీక్షించారు. గురువారం రామగిరి మండలం వెంకటాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, మండల పరిషత్, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మంజూరైన బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తిచేశారని ఆరా తీశారు. ఫిబ్రవరిలోగా అన్నీ పనులు పూర్తిచేయాలని, రికార్డులలో ఎక్కడా తప్పిదాలు కనిపించకూడదన్నారు. గాదికుంట, పి. ఆర్. కొట్టాల రహదారి పనులను పరిశీలించారు. తెదేపా నాయకులు రామ్మూర్తినాయుడు, డీసీఎంఎస్ అధ్యక్షుడు నెట్టెం వెంకటేష్, మార్కెట్‌యార్డు అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు పాల్గొన్నారు.

ఈవో బాధ్యతల స్వీకరణ

నరసింహరాజు

నల్లచెరువు, కదిరి పట్టణం, న్యూస్‌టుడే: నల్లచెరువు మండలంలో ప్రసిద్ధి చెందిన పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయం, కదిరి మండలం ఎర్రదొడ్డిగంగమ్మ ఆలయ ఈఓగా నరసింహరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఆలయ అర్చకులు కొమ్మినేని ఆంజనేయదాసు, నాగరాజు సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు.

కూటమి ప్రభుత్వంతోనే ప్రగతి సాధ్యం

కనగానపల్లి, న్యూస్‌టుడే: కూటమి సర్కారుతోనే రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేశు అన్నారు. ఆయన గురువారం తిరుమల దేవర ఆలయ ప్రాంగణంలో సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ జరిపి మాట్లాడారు. భవన నిర్మాణానికి ఎంపీ నిధులు రూ. 25 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి జయచంద్ర, మాజీ సర్పంచులు బాలయ్య, చల్లా సోము, బాలకృష్ణ, నాగభూషణ, వీరా తదితరులున్నారు.

'గంజాయి నుంచి భావిపౌరులను కాపాడుకుందాం'

కదిరి, న్యూస్‌టుడే: భావిపౌరులను గంజాయి బారిన పడకుండా కాపాడుకుందామని డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. కదిరిలోని వేమన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కరపత్రాలను విడుదల చేశారు. గంజాయి యువకుల జీవితాలను అంధకారం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుళరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు లియాఖత్ అలీ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సునీల్‌కుమార్, అబ్దుల్‌మాలిక్, మదన్మోహన్‌రెడ్డి, ఇర్ఫాన్‌కౌసర్, ఆదినారాయణ పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న డీఎస్పీ, ఎంఈఓలు

చిత్రావతి పరిసరాల్లో అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం

నదిని పరిశీలిస్తున్న కలెక్టరు శ్యామ్‌ప్రసాద్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: చిత్రావతినది పరిసరాల అపరిశ్రభతపై కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ మండిపడ్డారు. నదీతీర ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నదీ పరివాహక ప్రాంతం ఎప్పుడూ శుభ్రతతో ఆహ్లాదకర వాతావరణం కలిగి ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చెత్త పేరుకుపోకుండా రోజూ తొలగించాలన్నారు. మురుగు నదిలో చేరకుండా సాంకేతిక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

అనుమానిత ప్రాంతాలపై డ్రోన్‌తో నిఘా

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా భద్రతా చర్యలు మరింత బలోపేతం చేసి, నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ శాఖ అనుమానిత ప్రాంతాలపై డ్రోన్లతో పరిశీలిస్తున్నారు. గురువారం మండల పరిధిలోని బడేనాయక్ తండా పరిసర ప్రాంతాలపై డ్రోన్లతో పరిశీలించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

ఓరువాయిలో ఉచిత వైద్య శిబిరం

నల్లచెరువు, న్యూస్‌టుడే : ఓరువాయి పంచాయతీలోని సచివాలయం వద్ద తిరుపతి రమాదేవి సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి వైద్యులతో తెదేపా నాయకుడు సతీష్ చౌదరి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. 13 గ్రామాల ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. తీవ్ర అనారోగ్యంగా ఉన్న 50 మంది రోగులకు రవాణా సౌకర్యం కల్పించి తిరుపతి రమాదేవి సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. దేవేంద్రగౌడ్, రామాలింగారెడ్డి, నాగిరెడ్డి, వెంకటప్ప, ప్రభాకర్‌నాయుడు, ఆంజనేయులునాయుడు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

బహుమతులతో విద్యార్థినులు, సంఘం సభ్యులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : డిజిటల్ పాలన ద్వారా వినియోగదారులకు సత్వరమే న్యాయం జరుగుతుందని వినియోగదారుల సంఘం జిల్లా సమాచార సమైక్య వైస్ ఛైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. గురువారం పట్టణంలోని కొత్తపేట మున్సిపాలిటీ బాలికల ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించగా మొదటి విజేతగా తరుణి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నాగప్రణీత, మధుశ్రీ నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, సంఘం మండల అధ్యక్షుడు గోవింద్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

చర్చిపై దాడి కేసులో నిందితులకు రిమాండ్

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం మండలం పోతుకుంట బీసీ కాలనీ సమీపంలో ఈనెల 18న బీర్షెబా చర్చిపై జరిగిన దాడి కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ ప్రభాకర్, గ్రామీణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. చర్చి పాస్టర్ జాన్ డానియల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పట్టణానికి చెందిన ఏడుగురు నిందితులు, ఒక బాలుడిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిని ధర్మవరం కోర్టులో హాజరుపరచగా ఏడుగురికి రిమాండు విధించిందన్నారు. బాలుడిని జువైనల్ హోంకు తరలిస్తామన్నారు.

కోళ్లు ఎత్తుకెళ్లిన ఇద్దరి అరెస్టు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బత్తలపల్లిలోని వేల్పుమడుగు దారిలో ఉన్న రాజేష్ కోళ్ల ఫారంలో ఈ నెల 12న దొంగలు 60 నాటు కోళ్లను ఎత్తుకెళ్లారు. ఘటనపై బత్తలపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఆరుగురు ముఠా సభ్యుల్లో ఇద్దరిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అనంతపురంలోని సుశీల్‌రెడ్డి కాలనీకి చెందిన సాకే రాజేష్, రాప్తాడు మండలం మైనార్టీ కాలనీకి చెందిన దొమ్మర మురారిగంగప్పను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిపై గతంలో ధర్మవరం టూటౌన్, బత్తలపల్లి, కనగానపల్లిలో కేసులు ఉన్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

అదనపు కట్నం వేధింపులపై..

ధర్మవరం, న్యూస్‌టుడే: అదనపు కట్నం తీసుకురావాలని భర్త ప్రసాద్ వేధింపులకు గురి చేస్తున్నాడని గురువారం ధర్మవరం పట్టణంలోని బోయవీధికి చెందిన హరిత వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఐదు తులాల బంగారు నగలు పుట్టింటికి వెళ్లి తీసుకురావాలని భర్త వేదిస్తున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈమేరకు కేసు నమోదు చేశామని సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

ఇద్దరు హిజ్రాలపై కేసు

ధర్మవరం: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం ప్రధాన రహదారిపై గురువారం వాహనదారులను అడ్డగించి ఇబ్బందులు పెడుతున్న ప్రతిభ, హరిణి అనే ఇద్దరు హిజ్రాలపై కేసు నమోదు చేశామని సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

భర్త వేధింపులు తాళలేక వివాహిత బలవన్మరణం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: భర్త వేధింపులు తాళలేక వివాహిత మున్నీ(33) గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి సోదరుడు పోలీసులకు తెలిపిన మేరకు వివరాలు.. నంబులపూలకుంటకు చెందిన నాయబ్‌రసూల్‌తో మున్నీకి 23 ఏళ్ల కిందట పెళ్లయ్యింది. వీరికి ఇద్దరు సంతానం. ప్రస్తుతం కదిరి షమీరియా వీధిలో నివాసం ఉంటున్నారు. హమాలీ పనిచేసే రసూల్ తరచూ భార్యను వేధిస్తుండటంతో గురువారం ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త స్థానికుల సాయంతో తలుపులు తెరిచి మున్నిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఆమె సోదరుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వృద్ధురాలి ఆత్మహత్య

తనకల్లు, న్యూస్‌టుడే: తనకల్లులోని రైల్వేస్టేషన్ రోడ్డులో నివాసం ఉంటున్న ఫరియాద్ (60) గురువారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు ఇద్దరు కుమారులు. కాగా రెండో కుమారుడు నూరుల్లా ఉపాధి కోసం ఖతర్ దేశానికి వెళ్లాడు. నాలుగు నెలల కిందట అతడు అక్కడ ప్రమాదవశాత్తు మృతిచెందాడు. ఫరియాద్ కోడలు, మనవళ్లతో కలిసి ఉంటుంది. కుమారుడి మృతితో కుంగిపోయిన ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు తనకల్లు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

భర్త కాపురానికి రాలేదని భార్య ఆత్మహత్యాయత్నం

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: భర్త కాపురానికి రాలేదని మనస్తాపానికి గురై భార్య పోలీస్‌స్టేషన్ ఎదుటే ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం చోటుచేసుకుంది. మండలంలోని వీరఓబునపల్లికి చెందిన మహేంద్రరెడ్డి, మానస నాలుగు నెలల కిందట వివాహం చేసుకున్నారు. బెంగళూరులో కాపురం ఉన్నారు. భర్త ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి పోలేదు. భార్య పోలీసులను ఆశ్రయించి, తన భర్తను కాపురానికి పంపాలని కోరింది. గురువారం ఇద్దరిని మందలించి బయట చర్చించుకుని రావాలని పోలీసులు పేర్కొన్నారు. భర్త కాపురానికి రావడానికి నిరాకరించడంతో మానస పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బంధువులు వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ఆతర్వాత 108 వాహనంలో కదిరికి అక్కడి నుంచి అనంతపురం తరలించారు.

కానిస్టేబుల్‌కు గాయాలు

నల్లమాడ, న్యూస్‌టుడే: కదిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ శ్రీకాంత్‌రెడ్డి ద్విచక్ర వాహనంపై నుంచి అదుపు తప్పి కిందపడటంతో గాయాలయ్యాయి. నల్లమాడ బస్టాండు కూడలి సమీపంలో వృద్ధురాలిని తప్పించబోయి ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తనకల్లు, న్యూస్‌టుడే: తలుపుల మండలం గుండువారిపల్లికి చెందిన నరసింహులు (47) ద్విచక్రవాహనంలో వెళ్తుండగా బుధవారం బొలెరో ఢీకొంది. ఘటనలో తీవ్రంగా గాయపడిన అతన్ని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఇతడు కొర్తికోటలో గోపాలమిత్రగా పనిచేసేవాడు. భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గోపాలమిత్ర అసోసియేషన్ సత్యసాయి జిల్లా సభ్యులు, వైద్యులు హరినాథ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

అతివేగం వద్దు.. ప్రాణాలు కోల్పోవద్దు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలను అతిక్రమించి అతివేగంగా వెళ్లి.. ప్రాణాలు కోల్పోవద్దని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఆర్టీఓ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాటించాల్సిన రోడ్డు నియమాలను ఎమ్మెల్యే వివరించారు. జిల్లా రవాణాశాఖ అధికారి కరుణసాగర్‌రెడ్డి, కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి, ఆర్టీఓ శ్రీనివాసులు, ఎంవీఐ వరప్రసాద్, ప్రైవేట్ పాఠశాలల అధినేతలు, వాహన చోదకులు పాల్గొన్నారు. అనంతరం డ్రైవర్లకు ఉచితంగా శిరస్త్రాణం పంపిణీ చేశారు.

కదిరి పట్టణం: పట్టణంలోని వీవీఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేయనున్న మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. కదిరి ఆర్అండ్‌బీ అతిథి భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు ఇర్ఫాన్, మోపూరిశెట్టి చంద్రశేఖర్, రాజశేఖర్‌బాబు పాల్గొన్నారు.

మెరుగుపడిన చిన్నారి ఆరోగ్యం

వైష్ణవితో సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్ఎంవో హేమలత, వైద్యుల బృందం

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: అపస్మారకస్థితిలో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరిన చిన్నారి వైష్ణవి(9)కి 34 రోజుల పాటు వైద్యులు, స్టాఫ్ నర్సులు చికిత్సలు అందించి బాగుచేశారు. ఆ వివరాలను గురువారం సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్ఎంవో డాక్టర్ హేమలత వెల్లడించారు. కనగానిపల్లి మండలం మద్దెలచెరువుకు చెందిన వైష్ణవికి శరీరంపై దద్దుర్లు, మూర్ఛతో అపస్మారక స్థితికి వెళ్లింది. తల్లిదండ్రులు గతేడాది డిసెంబరు 20న ఆసుపత్రికి తెచ్చారు. వైద్యులు చిన్నపిల్లల వార్డులో చేర్చుకుని పరీక్షలు చేయగా స్క్రబ్‌టైఫస్, మెదడువాపు, నిమోనియాతో బాధపడుతున్నట్లు తేల్చారు. పాపను నాలుగు రోజులు వెంటిలేటర్‌పై ఉంచి వైద్య సేవలందించడంతో కోలుకుంది. అనంతరం సాధారణ వార్డులోకి మార్చి మెరుగైన చికిత్సలు అందించడంతో బాగైందని, డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు. చిన్నారికి మెరుగైన చికిత్స అందజేసిన చిన్నపిల్లల విభాగం హెచ్‌వోడీ డాక్టర్ రవికుమార్, వైద్యుల బృందం సంజీవప్ప, ప్రవీణ్ దీన్‌కుమార్, భాస్కర్‌నాయక్, శ్రీనివాస్, మమత, రాధిక, పీజీలు, స్టాఫ్‌నర్సులను వారు అభినందించారు. పాప తల్లిదండ్రులు నారాయణమ్మ, నాగేంద్ర వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం

రామగిరి, న్యూస్‌టుడే: రీసర్వేతో భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం ఆర్డీఓ మహేష్ తెలిపారు. ఆయన గురువారం రామగిరి తహసీల్దార్ కార్యాలయం, రామగిరి, కుంటిమద్ది ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. తహసీల్దారు కార్యాలయంలో సిబ్బంది హాజరు పట్టికలు, వివిధ రికార్డులు పరిశీలించారు. రీసర్వేపై సమీక్షించారు. అక్కడి నుంచి రామగిరి, కుంటిమద్ది ఉన్నత పాఠశాలలకు వెళ్లారు. పరిశుభ్రత పాటించాలని, గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. కుంటిమద్ది పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

బుక్కపట్నం: మండల పరిధి కృష్ణాపురం సచివాలయంలో గురువారం భూ రీసర్వేలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ నరసింహులు మాట్లాడుతూ రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి చక్కటి అవకాశమన్నారు. కార్యక్రమంలో వీఆర్వో పెద్దన్న, మహేంద్ర, వీఎస్ నారాయణస్వామి వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఎల్‌టీసీ కేంద్రంగా తలుపుల

చెత్తసంపద కేంద్రానికి నవ్యశోభ

తొట్టెలను పరిశీలిస్తున్న ఎంపీడీవో, సిబ్బంది

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల మేజర్ పంచాయతీని లోకల్ ట్రైనింగ్ సెంటర్ (ఎల్‌టీసీ)గా ఎంపిక చేశారు. దీంతో చెత్తసంపద కేంద్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జిల్లాలో తలుపుల రెండో సెంటర్‌గా ఎంపికైనట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇక్కడ వివిధ మండలాలకు చెందిన పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎంపీడీవోలు, డీఎల్‌డీవోలు తదితర అధికారులు మొత్తం 50 మందికి ఈనెల 22 నుంచి 24 వరకు చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో నసీమా చెప్పారు.

ఆకుకూరల సాగు

● సంపద కేంద్రానికి చుట్టూ ముళ్లకంచె వేసి గేటు అమర్చారు. పంచాయతీలో సేకరించిన చెత్తను నిల్వ చేయడానికి అదనంగా పెద్ద పెద్ద తొట్టెలు నిర్మించారు. వాటిలో కుళ్లిన చెత్తను వర్మీకంపోస్టులో నిల్వ చేసి సేంద్రియ ఎరువుగా మార్చాలన్నదే లక్ష్యం. చుట్టూ మొక్కలు, అందమైన డిజైన్లతో సంపద కేంద్రాన్ని పార్కులా రూపొందిస్తున్నారు. ఇందుకుగాను సుమారు రూ. 6లక్షలు ఖర్చు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

● ఈ కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులు ఆకుకూరలు సాగుచేసి ఆదర్శంగా నిలిచారు. ఎరువు, నీరు అందుబాటులో ఉండటంతో మెంతికూర, కొత్తిమీర వంటి రకాల ఆకుకూరలు సాగు చేస్తున్నారు.

ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతాం

- నసీమా, ఎంపీడీవో, తలుపుల

తలుపుల ఎల్‌టీసీ సెంటర్‌గా ఎంపిక కావడం సంతోషంగా ఉంది. పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. చెత్తతో సంపద సృష్టించి పంచాయతీ ఆదాయం పెంచాలన్నదే లక్ష్యం. ఆ దిశగా పని చేస్తాం.

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం

శుక్రవారం జనవరి 23, 2026

ఉత్సవం.. ఉరిమే ఉత్సాహం..!

గోరటి వెంకన్న గీతాలాపన

నాలుగో రోజు సందడిగా 'రథసప్తమి సప్తాహ్' వేడుకలు

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, సాంస్కృతికం

శ్రీకాకుళం నగరం ఉత్సవ శోభతో వెలిగిపోతోంది. రథసప్తమి సప్తాహ్ వేడుకలు నాలుగో రోజు సందడిగా సాగాయి. గురువారం ఓ వైపు ఫుడ్ ఎగ్జిబిషన్.. మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాలతో కోడిరామ్మూర్తి మైదానం కిటకిటలాడింది. కూచిపూడి నృత్యాలు, శాస్త్రీయ, సినీ సంగీత గీతాలాపనలు, ఉత్తరాంధ్ర జానపద గీతాలు, ఉర్రూతలూగించే నృత్యాలు ఆద్యంతం కనువిందు చేశాయి. ప్రముఖ గాయకుడు గోరటి వెంకన్న గీతాలు, జబర్దస్త్ బృందం హాస్యవల్లరి, పవన్ సాయి మ్యూజిక్ బ్యాండ్ హెలికాప్టర్ రైడ్, ఎయిర్ బెలూన్ విహారాలు కొనసాగాయి.

జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ బృందం ప్రదర్శన

నేటి కార్యక్రమాలు..

- నగరంలోని 80 అడుగుల రహదారిలో సూర్య నమస్కారాలు
- ఏడు రోడ్ల కూడలి వద్ద గల ఎన్టీఆర్ నగరపాలకోన్నత మైదానంలో గ్రామీణ క్రీడలు ప్రారంభం
- సాయంత్రం 4 గంటలకు కేఆర్ మైదానం నుంచి అరసవల్లి వరకు శోభాయాత్ర
- కోడిరామ్మూర్తి మైదానంలో సాయంత్రం 5 నుంచి 11 గంటల వరకు జబర్దస్త్ రాంప్రసాద్ బృందం, చిన్నారుల గీతాలాపనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, లేజర్ షో.

మూడు రోజులు అన్నదానం నిలిపివేత

రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా ప్రసాదాల తయారీ నిమిత్తం ఆదిత్యాలయంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు అన్నదానం నిలిపివేస్తున్నట్లు ఈవో కె.ఎన్.వి.డి.ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

దాతలూ గమనించండి: దాతల పాసులను శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే జారీ చేస్తామని,. పాసులు పొందనివారు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించాలని ఈవో కోరారు. తర్వాత వచ్చినా పాసులు జారీ చేయలేమని, దాతలు గమనించాలని స్పష్టం చేశారు.

కోడిరామ్మూర్తి మైదానంలో ప్రేక్షకుల సందడి

రథసప్తమికి ప్రత్యేక బస్సులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రథసప్తమి సందర్భంగా ఈ నెల 25న ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సీహెచ్ అప్పలనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం, విజయనగరం, రాజాం, పాలకొండ, బత్తిలి, శ్రీముఖలింగం, పాతపట్నం, టెక్కలి, పలాస తదితర ప్రాంతాల నుంచి శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ప్రత్యేక సర్వీసులు సాధారణ ఛార్జీలతో నడుస్తాయన్నారు. కాంప్లెక్స్ నుంచి మిల్లు జంక్షన్ వరకు ప్రతి 10 నిమిషాలకో బస్సు తిప్పుతామని వివరించారు.

కొరత తీరదు.. కలత వీడదు..!

జిల్లాలో రైతులకు ఎరువు కష్టాలు తప్పడం లేదనేందుకు ఈ చిత్రమే నిదర్శనం. జి.సిగడాం మండలం సీతంపేట రైతు సేవా కేంద్రం పరిధిలో పంపిణీకి 450 ఎరువుల బస్తాలు వచ్చాయి. విషయం తెలిసి సీతంపేట, గేదెలపేట, నక్కపేట గ్రామాల నుంచి అన్నదాతలు ఆర్ఎస్‌కేకు పోటెత్తారు. కేంద్రం కిక్కిరిసిపోవడంతో సరఫరా చేయలేక సిబ్బంది చేతులెత్తేశారు. కాసేపు వాగ్వాదం జరిగింది. చేసేదేమీ లేక 200 బస్తాలు మాత్రమే పంపిణీ చేసి శుక్రవారం మిగిలినవారికి ఇస్తామని వెళ్లిపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేశారు.–న్యూస్‌టుడే, జి.సిగడాం

30న నిరుద్యోగ రణభేరి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: హలో యువత.. చలో విజయవాడ పేరిట ఈ నెల 30న నిరుద్యోగ రణభేరి నిర్వహించనున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.యుగంధర్ తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని క్రాంతి భవన్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని ఆక్షేపించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేయాలని డిమాండు చేశారు. సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సంతోష్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీకి పండగే పండగ..!

సంక్రాంతి ప్రయాణాలతో గణనీయమైన ఆదాయం

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

సంక్రాంతి ప్రయాణాలు ఆర్టీసీకి దండిగా ఆదాయం తెచ్చిపెట్టాయి. ఈ నెల 10 నుంచి 21 నడిపిన బస్సు సర్వీసుల ద్వారా రూ.8.45 కోట్లు రాబడి వచ్చింది. సెలవులకు ముందు, తర్వాత కూడా వారాంతాలు రావడం కూడా కలిసొచ్చిందని అధికారులు చెబుతున్నారు.

◆ పండగ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ నెల 10 నుంచి సగటున రోజుకు 46 సర్వీసులు చొప్పున 508 సర్వీసులు అదనంగా నడిపారు. సంక్రాంతికి ముందు 218 బస్సులను 94,319 కిలోమీటర్లు తిప్పి 88 శాతం ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్)తో రూ.46.99 లక్షల ఆదాయం వచ్చింది. ఆ తర్వాత 290 సర్వీసులు 1,14,901 కిలోమీటర్లు నడిపి 103 ఓఆర్‌తో రూ.66.69 లక్షలు వసూలు చేశారు.

◆ ఈ నెల 18న అమావాస్య కావడంతో చాలా మంది సోమవారం తిరుగు ప్రయాణమయ్యారు. ఆరోజున రికార్డు స్థాయిలో 117 ఓఆర్‌తో రూ.95.15 లక్షల ఆదాయం సమకూరింది. 20న రూ.86.60 లక్షలు, 21న రూ.88.04 లక్షలు రాబడి వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. ◆ గతేడాది జనవరి 1 నుంచి 20 వరకు రూ.10.24 కోట్లు రాగా.. ఈ ఏడాది అదే కాలంలో రూ.13.77 కోట్లు ఆదాయం సమకూరింది.

కలిసొచ్చిన స్త్రీ శక్తి..

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం ప్రజారవాణాశాఖకు ఊహించని లాభాలను తెచ్చిపెట్టింది. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో పండగ వేళ కుటుంబమంతా ఆర్టీసీనే ఆశ్రయించడంతో ఓఆర్ గణనీయంగా పెరిగింది. కేవలం స్త్రీ శక్తి పథకం ద్వారా సుమారు 6 లక్షల మంది రూ.4.99 కోట్ల మేర లబ్ధి పొందారు.

ఉపాధికని వస్తారు.. ఉన్నదంతా ఊడ్చేస్తారు..!

● గత నెల 12న జిల్లా కేంద్రంలో ఓ విశ్రాంత ఉద్యోగి ఆటోలో ప్రయాణిస్తుండగా.. ఆయన బ్యాగ్‌ను కత్తిరించి బ్యాంకు నుంచి తీసుకెళ్తున్న రూ.4 లక్షల నగదును దుండగులు దోచేశారు. అంతర్రాష్ట్ర ముఠా పక్కాగా రెక్కీ చేసి ఇలా చేసినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.

● కొన్ని నెలల కిందట వజ్రపుకొత్తూరు మండలం పూండిలోని ఓ బంగారం దుకాణంలో 18 తులాల ఆభరణాలను మధ్యప్రదేశ్‌కు చెందిన ముఠా ఎత్తుకెళ్లిపోయింది. స్థానికంగా వ్యాపారుల ముసుగులో కొన్ని రోజులు తిరిగి.. ప్రణాళిక ప్రకారం దోచుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే నేరవార్తావిభాగం

ఉపాధి పేరుతో ఎక్కడెక్కడి నుంచో జిల్లాకు వస్తారు. పగటి పూట చిరు వ్యాపారుల ముసుగులో వీధుల్లో తిరుగుతారు. ఆ సమయంలో రెక్కీ చేసి.. చీకటి పడిన తర్వాత నేరాలకు పాల్పడుతున్నారు. తాళాలు వేసిన ఇళ్లు, బంగారు దుకాణాలు, బ్యాంకులే లక్ష్యంగా చోరీలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనుమానిత వ్యక్తులు, అపరిచితుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా గతేడాది నమోదైన వాటిల్లో 281 కేసులు పరిష్కరించారు. పట్టుబడిన నిందితుల్లో 50 శాతంపైగా అంతరాష్ట్ర దొంగలే ఉన్నారు. మహిళలు, పురుషులు వేర్వేరుగా ప్లాస్టిక్ సామగ్రి, దుస్తులు, దుప్పట్లు, విద్యుద్దీకరణ పరికరాలు అమ్మే పేరుతో వీధుల్లో తిరుగుతున్నారు. కొన్ని చోట్ల ఇళ్లల్లోకి వచ్చి పాడైపోయిన టీవీలు, ఫ్రిడ్జ్‌లు, ఇతర పనికిరాని వస్తువులు కొంటామని చెబుతామని మాటల్లోకి దించి రెక్కీ నిర్వహించి.. రాత్రి వేళ దొంగతనాలకు పాల్పడుతున్నారు.

వివరాల సేకరణ..

ఈ ముఠాలపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి జిల్లాలో వ్యాపారాలు చేస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటి వరకు 360 మంది నుంచి వేలిముద్రలు, ఫొటోలు, ఆధార్ వంటి వివరాలు తీసుకున్నారు. శ్రీకాకుళం డివిజన్ నుంచి 180, పలాస 120, టెక్కలిలో 60 మందికిపైగా అంతర్రాష్ట్ర వ్యక్తులను గుర్తించారు.

చెలరేగుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాలు

జిల్లాలో వివరాలిలా...

- గతేడాది నమోదైన చోరీ కేసులు: 396
- అపహరించిన సొత్తు విలువ: రూ.3.79 కోట్లు
- రికవరీ చేసింది: రూ.2.90 కోట్లు
- పట్టుబడిన నిందితులు: 260

అప్రమత్తంగా ఉండాలి..: జిల్లాలో అంతర్రాష్ట్ర దొంగల ముఠాలపై దృష్టి సారించాం. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలి. నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలి. రాత్రి పూట బందోబస్తును పటిష్ఠం చేశాం. ఇంటి తాళాలు వేసి దూరప్రాంతాలకు వెళ్లేవారు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్ఎంఎస్)ను సద్వినియోగం చేసుకోవాలి. - కె.వి.మహేశ్వరరెడ్డి, ఎస్పీ

8 వేల మందితో సూర్య నమస్కారాలు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: రథసప్తమి వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అరసవల్లిలో గురువారం రథసప్తమి ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రథసప్తమి ఆదివారం కావడంతో 2 లక్షల మంది సూర్యనారాయణస్వామి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని, ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా.. సామాన్య భక్తులకు ప్రాధాన్యమిచ్చేలా క్యూలైన్లు, ఇతర ఏర్పాట్లు చేశామన్నారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు 8 వేల మందితో శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రహదారిలో సూర్య నమస్కారాలు, సాయంత్రం శోభాయాత్ర జరుగుతాయన్నారు. ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆదిత్యాలయ ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై చర్చిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి

గాయమైందని వెళ్తే.. కుక్కకాటు టీకా వేశారు..!

జీజీహెచ్‌లో సిబ్బంది నిర్లక్ష్యం

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనా సుపత్రికి(జీజీహెచ్) సిబ్బంది నిర్లక్ష్యం వివాదానికి దారి తీసింది. గాయమైందని వెళ్లిన బాలుడికి కుక్క కాటు టీకా వేయడం చర్చనీయాంశంగా మారింది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం నగరం బలగ ప్రాంతానికి చెందిన బలగ శ్యామ్ గురువారం సాయంత్రం ఆడుకుంటూ పడిపోయాడు. గాయం కావడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అత్యవసర విభాగంలో వైద్యులు పరీక్షించి చికిత్స చేసి ఇంటికి వెళ్లిపోవాలని సూచించారు. అదే సమయంలో అక్కడ డ్యూటీలో ఉన్న ఓ స్టాఫ్ నర్స్ మరొకరికి వేయాల్సిన కుక్క కాటు టీకాను పార్కింగ్ స్థలంలో వేచి ఉన్న బాలుడిని లోపలికి తీసుకెళ్లి వేశారు. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై అతనికి చేసిన చికిత్స వివరాలు రాతపూర్వకంగా ఇవ్వాలని కోరగా నిరాకరించారు. వారి ఫిర్యాదు మేరకు రెండో పట్టణ ఎస్సై మధుసూదనరావు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేశారు. రాతపూర్వకంగా వివరణ తీసుకున్నారు. ఈ విషయమై ఆర్ఎంవో డా.బాలసుబాషిణి మాట్లాడుతూ ఏఆర్‌వీ సాధారణంగా వేసుకున్నా ఎలాంటి అపాయం లేదని స్పష్టం చేశారు. సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆందోళన చేస్తున్న బాధితుడి కుటుంబసభ్యులు

సంస్థ అభివృద్ధిలో ఉద్యోగులే కీలకం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఉద్యోగులు ఆదాయాన్ని పెంచే దిశగా కృషి చేయాలని.. అనవసర ఖర్చులు తగ్గించాలని ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు సూచించారు. శ్రీకాకుళం రెండో డిపో గ్యారేజీలో గురువారం నిర్వహించిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఆదర్శ ఉద్యోగులను సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంస్థ అభివృద్ధిలో ఉద్యోగులే కీలకమని వ్యాఖ్యానించారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి ఆర్టీసీ డిస్పెన్సరీల్లో ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. ఈడీలు అందవరపు అప్పలరాజు, విజయగీత, జిల్లా ప్రజా రవాణాధికారి సీహెచ్ అప్పలనారాయణ, డీసీటీఎం జి.సత్యనారాయణ, డీసీఎంఈ కె.శ్రీనివాసరావు, డిపో మేనేజర్లు అమరసింహుడు, శాస్త్రి, ఏఎస్ఎం (సీఐ) సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

అనుమతులు కొంత.. తవ్వకాలు కొండంత..!

ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా మట్టి, కంకర దోపిడీ

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

జిల్లాలో మట్టి, కంకర తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. భూగర్భ గనులు, రెవెన్యూశాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో దందా 'మూడు పువ్వులు.. ఆరు కాయలు' మాదిరిగా సాగుతోంది. కొండలు, గుట్టలు కళ్లెదుటే కరిగిపోతున్నా పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అనుమతులకు మించి తవ్వకాలు చేపడుతున్నా అధికారులు కన్నెత్తి చూడట్లేదు. సామాన్యులు అడ్డుకుంటున్నా అక్రమార్కులు లెక్క చేయట్లేదు.

కంకర తవ్వకాలతో కరిగిపోతున్న బెండికొండ

వజ్రపుకొత్తూరు, నందిగాం మండలాల పరిధి బెండిగేటు-నారాయణపురం మధ్య ప్రభుత్వ భూముల్లో కంకర, మట్టి తవ్వేస్తున్నారు. పూడిలంక రహదారి పనులకు బెండికొండపై కంకర తవ్వకాలకు కొంత అనుమతి ఉంది. దాన్ని ఆసరాగా తీసుకుని అక్రమార్కులు సిండికేటుగా మారి ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతున్నారు. రహదారి పనులు పూర్తయినా కంకర తరలించుకుపోతున్నారు. బెండికొండను ఆనుకుని అటవీ భూములున్నాయి. సర్వే నంబరు 1లోని ఈ కొండ చుట్టూ పొక్లెయిన్లతో తవ్వేసి.. రాత్రి వేళ తరలిస్తున్నారు. పీఎంపురం, కొండవూరు, ఉండ్రుకుడియ, తాడివాడ ప్రాంతాల్లోని కొండల్ని సైతం పిండి చేస్తున్నారు.

వాటినీ వదలట్లేదు..

కవిటి అగ్రహారం వద్ద ప్రైవేట్ వ్యక్తులు సుమారు 40 ఎకరాల భూమి కొనుగోలు చేసి 10 ఏళ్ల కిందట లేఅవుట్ వేసి.. స్థలాలు అమ్మేశారు. ఇందులో అక్రమాలు జరగడంతో అప్పటి నుంచి ఆ భూమి కోర్టు పరిధిలో ఉంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో పొక్లెయిన్లతో భారీ ఎత్తున మట్టి తవ్వేస్తున్నారు. ఫలితంగా భారీ గుంతలు ఏర్పడటంతో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తహసీల్దార్ సీతారామయ్యను 'న్యూస్‌టుడే' సంప్రదించగా బెండికొండ పరిధిలో తవ్వకాలపై దృష్టిసారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ట్రిపుల్ ఐడీ..!

- ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో కుమ్ములాటలు
- డైరెక్టర్ నియామకంలో జాప్యంతో గాడితప్పిన పాలన

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) శ్రీకాకుళం క్యాంపస్(ట్రిపుల్ ఐటీ)లో పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది. డైరెక్టర్ నియామకంలో తీవ్ర జాప్యం కారణంగా పాలన గాడి తప్పింది. ఫలితంగా అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది మధ్య అంతర్గత కుమ్ములాటలు పెరిగిపోతున్నాయి. నిర్ణయాలు తీసుకునేవారు లేక నాణ్యమైన విద్య, సౌకర్యాలకు విద్యార్థులు నోచుకోలేకపోతున్నారు.

ఏడాదిన్నర కిందట ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ రాజీనామా చేశారు. కొత్తవారిని నియమించకపోవడంతో ఆయనే ఇంకా కొనసాగుతున్నారు. ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోకపోవడంతో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. దీనికి తోడు అంతర్గత కుమ్ములాటలు, ఆధిపత్య పోరు పెద్దఎత్తున నడుస్తున్నాయి. ఇటీవల క్యాంపస్‌లో క్వాంటమ్ కంప్యూటింగ్‌పై జరిగిన అంతర్జాతీయ సదస్సుకు ఉన్నతాధికారులు హాజరుకాకపోవడమే అందుకు నిదర్శనమనే వాదనలు వినిపిస్తున్నాయి.

వేధింపుల ఫిర్యాదులపై విద్యార్థినులను ఇటీవల విచారించిన రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

విద్యార్థినుల ఫిర్యాదు ఏమైందో..?

క్యాంపస్‌లో విద్యార్థినులపై జరుగుతున్న వేధింపులపై వర్సిటీ ఉన్నతాధికారులకే నేరుగా ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై రాష్ట్ర మహిళా కమిషన్‌తో పాటు వర్సిటీ నియమించిన కమిటీ సైతం విచారించి వాస్తవమని నిర్ధారించినా బాధ్యులపై ఇంత వరకు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ట్రిపుల్ ఐటీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ డాక్టర్ సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు.

ఏళ్ల తరబడి పాతుకుపోయారు..

చాలా మంది ఏళ్ల తరబడి క్యాంపస్‌లోనే పాతుకుపోవడంతో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు రెగ్యులర్ ఆచార్యులు అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటూ ఆర్థిక అక్రమాలకు తెర లేపుతున్నారని ప్రచారం జరుగుతోంది. వారితో పాటు అత్యంత కీలకమైన పరీక్షలు, కొనుగోళ్లు, ఫైనాన్స్, ఇతర విభాగాల్లో కొందరు క్యాంపస్ ప్రారంభం నుంచి అవే బాధ్యతల్లో కొనసాగుతూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు.

శ్రీకాకుళం క్యాంపస్‌లో 5 వేల మందికిపైగా చదువుకుంటున్నారు. వారికి వారానికి మూడు, నాలుగు సార్లు గుడ్డు, ఒకసారి చికెన్‌తో భోజనం పెట్టాలి. అందుకు ఎలాంటి టెండర్ విధానం లేకుండానే కొనుగోళ్లు జరిపి దోచుకుంటున్నారనే విమర్శలున్నాయి. అడిగేవారు లేకపోవడంతో కొందరు సిబ్బంది బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించట్లేదు.

నేడు ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ పర్యటన

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో ఉదయం 10.30 గంటలకు బీఆర్ఏయూ, ఆర్జీయూకేటీ, జేఎన్‌టీయూ(విజయనగరం), మధ్యాహ్నం 2.30 గంటలకు శ్రీకాకుళం, బొబ్బిలి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, శ్రీకాకుళం స్మార్ట్ సిటీ కార్పొరేషన్లకు సంబంధించి సమీక్షలు ఉంటాయన్నారు.

వినిపించుకోం.. వరే వేస్తాం..!

నష్టపోతారని చెబుతున్నా పట్టించుకోని రైతులు

భగీరథపురం సమీపంలో వరి నాట్లు వేసేందుకు సిద్ధం చేసిన పొలాలు

– న్యూస్‌టుడే, హిరమండలం

ఓ వైపు వంశధార నదీ పరివాహక ప్రాంతాల్లో కరకట్టలు నిర్మించేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. మరోవైపు అన్నదాతలు వరి నాట్లు వేయడంలో తలమునకలై ఉన్నారు. ఎడమ ప్రధాన కాలువ పరిధిలో ఈ ఏడాది రబీలో వరి సాగు చేయొద్దని అధికారులు, ప్రజా ప్రతినిధులు పదేపదే చెప్పినా రైతులు వినిపించుకోకుండా ముందుకు సాగుతున్నారు.

వంశధార ఎడమ కాలువ పరిధిలోని 13 మండలాల్లో 50 వేల ఎకరాల్లో వరి సాగుకు రైతులు సిద్ధమయ్యారు. మరో 20 వేల ఎకరాల్లో మొక్కజొన్న, వేరుశనగ సాగు చేస్తున్నారు. ప్రస్తుతం గొట్టబ్యారేజీ వద్ద 36 మీటర్ల నీరు నిల్వ ఉంది. కరకట్టలు ప్రమాదకరంగా ఉన్న తుంగతంపర, కొండరాగోలు, గులుమూరు తదితర గ్రామాల వద్ద పనులు చేయాలంటే కచ్చితంగా ఆ నీటిని దిగువకు విడిచిపెట్టి బ్యారేజీని ఖాళీ చేయాలి. ఇదేమీ పట్టించుకోకుండా చాలా మంది ఆయకట్టు రైతులు నాట్లు వేస్తున్నారు. ప్రస్తుతం వరికి ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడి పెడుతున్నారు. బ్యారేజీ నుంచి నీరు విడిచిపెడితే పంటలకు నీటి తడి అందక ఎండిపోయే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

విషయాన్ని గుర్తించాలి..

ప్రభుత్వం ఈ ఏడాది ఎలాగైనా కరకట్టల పనులు చేయాలనే కృత నిశ్చయంతో ఉంది. ఇప్పటికే గొట్టబ్యారేజీ నుంచి తుంగతంపర వైపు పొదల తొలగింపు పనులు మొదలయ్యాయి. కరకట్టల పనులు పూర్తిస్థాయిలో జరగాలంటే బ్యారేజీ వద్ద నీరు దిగువకు విడిచిపెట్టాలి. రైతులు రబీలో వరి వేయొద్దని చెప్పిన విషయాన్ని గుర్తించాలి. పట్టించుకోకపోతే పెట్టుబడులు నష్టపోయే అవకాశం ఉంది. - సుధాకరరావు, ఎస్ఈ, వంశధార సర్కిల్, శ్రీకాకుళం

(c) eenadu

నగరం.. సుందరం..!

రథసప్తమి వేడుకలకు శరవేగంగా ఏర్పాట్లు

కొత్త వంతెన మార్గంలో ఏర్పాటు చేసిన రోప్ లైట్లు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: రథసప్తమి సప్తాహ్ వేడుకల సందర్భంగా శ్రీకాకుళం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అరసవల్లి మిల్లు కూడలి వద్ద ఉన్న సూర్య నమస్కారాల భంగిమల విగ్రహాలకు రంగులు వేస్తున్నారు. అక్కడ గతేడాది మాదిరిగా కోణార్క్ రథ చక్రాన్ని మస్తాబు చేసి పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదే ప్రాంతంలో తాత్కాలిక ముఖద్వారం వద్ద విద్యుద్దీపాలతో కూడిన దేవతల చిత్రాలను ఏర్పాటు చేశారు. నగరంలోని అన్ని వంతెనలు, రహదారుల మధ్య కాలిబాటలకు రంగులు వేస్తున్నారు. వంతెన రక్షణ గోడలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.20.15 లక్షలు వ్యయం చేసి ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ ఐలాండ్లను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఏడు రోడ్ల కూడలి నుంచి రామలక్ష్మణ కూడలి వరకు, జీటీ రహదారి మధ్య నూతన దీపాలు ఏర్పాటు చేశారు. రూ.12 లక్షలతో పాలకొండ రోడ్డు, సూర్య మహల్-అరసవల్లి రహదారి, జీటీ రోడ్డు, పెద్దపాడు మార్గంలో విభాగినిల మధ్య వివిధ రకాల మొక్కలు నాటారు. పెద్దపాడు-రామలక్ష్మణ కూడలి రహదారి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రధాన రహదారుల్లో వీధి దీపాల స్తంభాలకు రోప్ లైట్లు, వివిధ ఆకృతులతో దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆదిత్యాలయ పరిసరాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయాన్ని వివిధ రకాల పూలతో శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు.

పటిష్ఠ బందోబస్తు అవసరం

సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: రథసప్తమి సప్తాహ్‌లో భాగంగా కోడిరామ్మూర్తి స్టేడియంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు. కోడిరామ్మూర్తి స్టేడియాన్ని గురువారం ఆయన సందర్శించారు. బారికేడ్ల ఏర్పాటు, పార్కింగ్ స్థలం, అత్యవసర ద్వారాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. 24న సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, డీఎస్పీ సీహెచ్ వివేకానంద, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అందుబాటులో ఆదిత్యుని దర్శన టికెట్లు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 25న రథసప్తమి సందర్భంగా అరసవల్లిలో సూర్యనారాయణస్వామిని భక్తులు దర్శించుకోవడానికి టికెట్లను దేవాదాయ శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెల 24 వరకు www.temples.gov.in లో లేదా మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్‌లో క్షీరాభిషేకం (రూ.500) విశిష్ట దర్శనం (రూ.300), రూ.100 టికెట్లు పొందొచ్చు. ఆన్‌లైన్‌లో తీసుకున్న టికెట్ ప్రింట్ తీసుకొస్తే దర్శనానికి అనుమతిస్తారు. క్షీరాభిషేకం టికెట్లు రోజుకు 450 చొప్పున ఉదయం 6 గంటలకు అందుబాటులో ఉంచుతారు. ఆ కోటా పూర్తయిన తర్వాత మరుసటి రోజు అదే సమయానికి విడుదల చేస్తారు. అరసవల్లిలోని డీసీఎంఎస్ కార్యాలయం వద్ద పెద్దతోట సమీపంలో ఆదిత్యాలయ సిబ్బంది టికెట్లు విక్రయిస్తున్నారు. ఈ నెల 24న రాత్రి ఒంటిగంట నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు క్యూలైన్‌లో వచ్చే వారికి క్షీరాభిషేకం, ఉదయం 6 నుంచి రాత్రి దర్శన సమయం వరకు విశిష్ట సేవ, రూ.100 టికెట్లు విక్రయించనున్నారు. ఆర్డీవో సిఫార్సు మేరకు వీఐపీ టికెట్లు (రూ.300) అరసవల్లిలోని హెచ్‌డీఎఫ్‌సీ, యూనియన్ బ్యాంకుల్లో విక్రయించనున్నారు. క్షీరాభిషేకం టికెట్‌పై ఇద్దరికి, రూ.300, వీఐపీ, రూ.100 టికెట్లపై ఒకరికి దర్శనం కల్పించనున్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాద్ కోరారు.

బ్యాటర్ల జోరు.. బౌలర్ల హోరు

● ఈఎస్ఎల్ 'నార్త్ ఆంధ్రా' స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జీయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు

శ్యామలాసెంటర్, రాజానగరం (రాజమహేంద్రవరం) న్యూస్‌టుడే: ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రాస్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఆర్‌జీయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్లు విజయభేరి మోగించాయి. మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో జరుగుతున్న ప్రాంతీయ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి (జూనియర్స్, సీనియర్స్ విభాగాలు) 8 జట్లు తలపడ్డాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జూనియర్స్ విభాగంలో ఆర్‌జీయూకేటీ జట్టు క్రీడాకారుల ఇన్నింగ్స్ ప్రతి ఒక్కరిని ఉత్సాహపరిచింది. లోకేష్ 49, దుర్గాప్రసాద్ 42 పరుగులు చేశారు. బౌండరీలు, సిక్సర్లతో మోత మోగించారు.

జూనియర్స్ విభాగంలో విజేత ఆర్‌జీయూకేటీ(శ్రీకాకుళం) జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘా స్వరూప్, జీజీయూ కులపతి సత్యనారాయణ రాజు, ప్రొ.వీసీ.రాజు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తదితరులు

సిక్కోలు జయకేతనం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే దుర్గాప్రసాద్ (42 పరుగులు, 3 వికెట్లు)

జూనియర్స్ విభాగం

ఆర్‌జీయూకేటీ(శ్రీకాకుళం), విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌జీయూకేటీ జట్టు 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత విశాఖ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌జీయూకేటీ జట్టు 6 వికెట్ల నష్టానికి 177 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో లోకేష్ 33 బంతుల్లో 49 చేసి, ఒక్క పరుగు దూరంలో అర్ధసెంచరీ కోల్పోయాడు. దుర్గాప్రసాద్ 22 బంతుల్లో 42 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విజయం సాధించడానికి దోహదపడ్డాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టును శ్రీకాకుళం బౌలర్లు 98 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ జట్టులో హేమసుందర్ 20, బాలభద్ర 19, నరేష్ 17 పరుగులు చేశారు. ఆర్‌జీయూకేటీ క్రీడాకారుడు దుర్గాప్రసాద్ బౌలింగ్‌లోనూ రాణించి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

ట్రోఫీ అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (విశాఖపట్నం) క్రీడాకారులు

గీతం అదరహో

సీనియర్స్ విభాగం

ఎంవీజీఆర్ (విజయనగరం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గీతం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతం జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంవీజీఆర్ జట్టు 42 పరుగులకే ఆలౌటై పరాజయం పాలయ్యింది. గీతం వర్సిటీ బౌలర్లు మణికంఠ 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ప్రద్నేష్ సాయి 3 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అతను బ్యాటింగ్‌లోనూ 12 పరుగులు చేశాడు.

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో విజేతలు గీతం డీమ్డ్ యూనివర్సిటీ(విశాఖ) జట్టు క్రీడాకారులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే ప్రద్నేష్‌సాయి (3 వికెట్లు, 12 పరుగులు)

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఎంవీజీఆర్ (విజయనగరం) జట్టు క్రీడాకారులు

సామాజిక సేవలో 'ఈనాడు'ది చెరగని ముద్ర

అటు సామాజిక సేవ.. ఇటు క్రీడాపోటీల నిర్వహణలో 'ఈనాడు' చెరగని ముద్ర వేసుకుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ పేర్కొన్నారు. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి జీజీయూ కులపతి కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడారన్నారు.. ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ద్విచక్రవాహనం బహుమతిగా అందజేస్తారన్నారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొ.వీసీ.కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ
(Non-Govt. Public Charitable Trust)
"Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL
The joy of life
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
GGU
GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner
ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner
ఈనాడు.నెట్
ETV BHARAT
FM Partner
Mee FM
Organised by
ఈనాడు క్రీడారంగం క్లబ్

ఆలయాల్లో చోరీకి పాల్పడుతున్న ముఠా అరెస్టు

● ఆరుగురు నిందితుల్లో ఇద్దరు మైనర్లు
● మరో నలుగురు 25 ఏళ్ల లోపు వారే

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: గార మండలం శాలిహుండం కొండపై కొలువైన వీరవసంతేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 11న చోటుచేసుకున్న చోరీ కేసులో నిందితులను అరెస్టు చేశామని శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ సీఐ పైడపునాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో పేర్కొన్న వివరాల మేరకు 'నిందితులు మూడు హుండీలను ఆలయం పక్కన బహిరంగ ప్రదేశానికి తీసుకెళ్లి నగదు కాజేశారు. చోరీకి పాల్పడిన మొత్తంలో రూ.5 వేలు రికవరీ చేశాం. వారు ఇదే ఆలయంలో రెండు సార్లు చోరీ చేసినట్లు గుర్తించాం. వారిపై జిల్లాలో మరో 11 కేసులు నమోదయ్యాయి. దీనికి సంబంధించి రూ.36 వేలు స్వాధీనం చేసుకున్నాం. శ్రీకాకుళం మండలం వప్పంగిలో ఓ మద్యం దుకాణంలో చోరీకి పాల్పడ్డారు. ముఠాలోని ఆరుగురు నిందితుల్లో విజయనగరం జిల్లాకు చెందిన ఇద్దరు మైనర్లు ఉన్నారు. వారిని విశాఖలోని జువైనల్ హోంకు తరలించాం. డెంకాడ యాతపేటకు చెందిన పట్నాల రంజిత్, కొలుసు దుర్గాప్రసాద్, పట్నాల డిల్లీశ్వరరావు, చెల్లుబోయిన కామేశ్వరరావును అరెస్టు చేశాం. వీరంతా పాత నేరస్థులు కాగా 25 ఏళ్ల లోపు వారే. వారిపై విజయనగరం జిల్లా డెంకాడ, ఎస్.కోట పోలీసుస్టేషన్ల పరిధిలోని ఆలయాల్లో చోరీ కేసులు నమోదయ్యాయి. ఇక్కడ కొత్తగా మరో 11 కేసులు నమోదు చేశాం' అని ప్రకటనలో పేర్కొన్నారు.

ఆద్యంతం ఆనందం..!

ఆకట్టుకున్న చెంచులు

కూచిపూడి నృత్య ప్రదర్శన

అదిరేటి స్టెప్పులు వేస్తున్న కన్నా బృందం

శాక్సోఫోన్ వాయిస్తున్న సుందరంపల్లి శ్రీనివాస్

వయోలిన్ వాయిస్తున్న కామాక్షి

అంబేడ్కర్ ఆడిటోరియంలో ప్రదర్శించిన శ్రీనివాస కల్యాణం పౌరాణిక నాటకంలో ఓ ఘట్టం

రథసప్తమి సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు గురువారం ప్రారంభమయ్యాయి. కూచిపూడి, జానపద నృత్యాలు అలరించాయి. హాస్య కళాకారులు కడుపుబ్బ నవ్వించారు. పలువురు సినీ గీతాలు ఆలపించి ఉర్రూతలూగించారు. ఆవల జగన్నాథం ఆధ్వర్యంలో చెంచులు ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకుంది. గాయకుడు గోరేటి వెంకన్న బృందం ఉత్తరాంధ్ర జానపద గీతాలను కమనీయంగా ఆలపించింది. ప్రేక్షకులు భారీగా పాల్గొన్నారు. కళాకారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్‌కుమార్, ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, సాంస్కృతికం

అప్పలసూర్యనారాయణ విగ్రహావిష్కరణ

తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ విగ్రహాన్ని అరసవల్లిలో ఏర్పాటు చేశారు. ఆయన కుమారులు శివగంగాధర్, విశ్వనాథ్, కుటుంబ సభ్యులు గురువారం ఆవిష్కరించారు. అజాత శత్రువుగా రాజకీయాల్లో గుర్తింపు పొందారని పలువురు కొనియాడారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని స్థానిక పెద్దలు గుర్తు చేసుకున్నారు. అప్పలసూర్యనారాయణ మృతి తీరని లోటన్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

5 రోజుల పని దినాలు అమలు చేయాల్సిందే

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: బ్యాంకులకు 5 రోజుల పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల ప్రతినిధులు ఆందోళ చేపట్టారు. శ్రీకాకుళం నగరంలో గురువారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం సింహద్వారం మీదుగా జాతీయ రహదారి వరకు ప్రదర్శనగా వెళ్లారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని బ్యాంకు యూనియన్లతో ప్రభుత్వం చర్చలు జరిపినప్పటికీ స్పందించలేదని. . నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. సంఘ అధ్యక్షుడు గిరిధర్ నాయక్, నాయకులు రమేష్, శ్రీనివాస్, శ్రీహరి, మదన్, కరుణ, శ్రావణి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనగా వెళ్తున్న బ్యాంక్ ఉద్యోగులు

ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : టెక్కలి పాత జాతీయ రహదారిపై జగతిమెట్ట కూడలి వద్ద ఉన్న స్థలంలో ఆక్రమణల తొలగింపులో గురువారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. సర్వే నంబరు 251/10బీలో ఉన్న 60 సెంట్ల స్థలం జాతీయ రహదారి విస్తరణలో ప్రభుత్వం సేకరించి, పరిహారం సైతం భూ యజమానులకు అందించినట్లు రెవెన్యూ అధికారులు చెబుతూ ఆక్రమణల తొలగింపు చేపట్టారు. షెడ్లను తొలగించి దుకాణాలు ఖాళీ చేయించారు. ఆ ప్రాంతానికి వెళ్లకుండా కందకాన్ని తవ్వారు. దీంతో స్థలం యజమానులు అక్కడకు చేరుకుని తమకు కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని, తొలగింపు నిలుపుదల చేయాలని అధికారులను నిలదీశారు. అన్ని దస్త్రాలు పక్కాగా ఉన్నప్పటికీ సర్వే నంబర్లను మార్పు చేసి రెవెన్యూ అధికారులు పక్కదారి పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. కోర్టు ఉత్తర్వుల్ని ధిక్కరించిన అధికారులపై ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. సమస్యపై తహసీల్దార్ మాట్లాడుతూ 1977, 2003 లలో రైతులకు పరిహారం చెల్లించి సేకరించినట్లు తమ వద్ద ఆధారాలున్నాయని స్పష్టం చేశారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్‌లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	180	315	335

EENADU Classifieds

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room+Food. ✆: 9600597690.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476

FACULTY/ TEACHERS

Wanted Teachers to Teach Maths, Telugu & Oral For Lower Classes (Lkg to 2nd) Meher VidyaVihar, PN Colony SKLM. ✆ 8143147514

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ 90 మంది కావలెను Q: 10th ఏజ్ 18-30 3 నెలల ఫ్రీ ట్రైనింగ్, ట్రైనింగ్ తర్వాత జీతం 15000/- ఫ్రీఫుడ్+వసతి కలదు. కంపెనీలకు అవసరమైన ప్రాంతాల్లో పనిచేయాలి. ఆసక్తి గలవారు సంప్ర SISPL, విక్టరీ కాలేజ్ కొత్తపేట కోటబొమ్మాళి ✆ 9502206220-7995678063

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆటోలో మర్చిపోయిన బ్యాగ్ అప్పగింత

ఆటోలో మర్చిపోయిన బ్యాగ్‌ను బాధితురాలి ఫిర్యాదు మేరకు విశాఖ కంచరపాలెం పోలీసులు సకాలంలో స్పందించిన ఆమెకు అప్పగించారు. ఎచ్చెర్లకు చెందిన కంబపు లక్ష్మీప్రసన్న గురువారం పలాస-విశాఖపట్నం బస్సు ఎక్కింది. విశాఖ కాంప్లెక్స్ నుంచి కంచరపాలెం వరకు ఆటోలో వచ్చింది. ఆటో దిగి కొంత దూరం వెళ్లిన తర్వాత బ్యాగు ఆటోలో మర్చిపోయినట్లు గుర్తించింది. వెంటనే ఆమె 112కు ఫోన్ చేయడంతో తక్షణమే కంచరపాలెం క్రైం పోలీసులు స్పందించి సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. ఆమె చెప్పిన వివరాల ప్రకారం కంచరపాలెం ఎస్సై మారూఫ్ సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఆటోను పట్టుకొని బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్‌లో ఆరు గ్రాముల బంగారం, రూ.10 వేలు నగదు, ముఖ్యమైన డాక్యుమెంట్లు, విద్యార్హత సంబంధించిన ధ్రువపత్రాలు ఉండటంతో వాటిని బాధితురాలికి అప్పగించారు.

– న్యూస్‌టుడే,విశాఖపట్నం(మాధవధార)

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

బారువ నారుమడికి జవసత్వాలు..!

రూ.40 లక్షలతో అభివృద్ధికి కార్యాచరణ

తిత్లీ తుపాను సమయంలో ధ్వంసమైన బారువ నారుమడి ప్రహరీ

న్యూస్‌టుడే, సోంపేట

మూడు దశాబ్దాల కిందట ఉత్తరాంధ్ర కొబ్బరి సాగు విస్తరణలో ప్రధాన పాత్ర పోషించిన బారువ నారుమడి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. తిత్లీ తుపాను సమయంలో ప్రహరీ, ఇతర నిర్మాణాలు దెబ్బతిన్నప్పటికీ మరమ్మతులు చేపట్టలేదు. వాటిని పునరుద్ధరించడానికి కూటమి ప్రభుత్వం రూ.40 లక్షలు మంజూరు చేయడంతో కొత్తరూపు సంతరించుకోనుంది.

ఇదీ పరిస్థితి

● సోంపేట మండలం బారువలో కొబ్బరి నారుమడి సుమారు 7 ఎకరాల్లో ఉంది. ఇక్కడ కొబ్బరి మొక్కలు పెంచడానికి అనువైన పరిస్థితులున్నాయి. ఏటా 1.5 లక్షలకు పైగా ఉత్పత్తి చేస్తున్నారు. వాటిని నిర్ణీత మొత్తానికి రైతులకు విక్రయిస్తున్నారు.

● తిత్లీ తుపాను సమయంలో నారుమడికి భారీగా నష్టం వాటిల్లింది. వైకాపా పాలనలో దీని అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందులు నెలకొన్నాయి. అరకొర వసతులతో ఇక్కడ ఉత్పత్తి చేసిన కొబ్బరి మొక్కల్ని రైతులు సద్వినియోగం చేసుకుని తోటల పునరుద్ధరణకు ముందుకొచ్చారు.

● ఉద్యానాధికారి, విస్తరణాధికారి పోస్టులు భర్తీ చేశారు. ఇక్కడి మొక్కలకు మంచి గిరాకీ ఉంది. విస్తీర్ణం మేరకు దశల వారీగా ఉత్పత్తి పెంచుతున్నారు. ఆరేళ్ల కిందట లక్ష మొక్కలు పెంచగా ఈ ఏడాది 2.5 లక్షలు ఉత్పత్తి చేశారు. సముద్ర తీరానికి అర కి.మీ. దూరంలో ఉండటంతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

● కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రెండు బోర్లు అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్తు సౌకర్యం పునరుద్ధరించింది. ఇతర వసతులు సమకూర్చడంతో మొక్కలు పెంచడానికి ఇబ్బందులు తప్పాయి.

● తిత్లీ తుపాను సమయంలో ప్రహరీ దెబ్బతినడంతో పశువులు తోటలోకి ప్రవేశిస్తున్నాయి. నారు పెంచడానికి నీటి గుంతలు అభివృద్ధి చేయాలి. అంతర్గత రహదారులు, ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. శిథిలమైన మూడు వసతిగృహాలు, దెబ్బతిన్న ఇతర నిర్మాణాలు తొలగించి నారుమడిని సుందరంగా తీర్చిదిద్దాలి.

● ఇప్పటి వరకు మొక్కలు పెంచడం, వాటిని రైతులకు అమ్మడం వరకే ఇక్కడ కార్యకలాపాలు సాగుతున్నాయి. గతంలో మాదిరిగా అధికారులు ఇక్కడ ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వన భోజనాలు నిర్వహించుకోవడానికి వసతులు కల్పిస్తే బీచ్‌కు వచ్చే సందర్శకులు పిక్నిక్ స్పాట్‌గా వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది.

సుందరీకరణకు చర్యలు తీసుకుంటాం

బారువ నారుమడి సుందరీకరణ, అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం రూ.40 లక్షలు మంజూరు చేసింది. త్వరలో పనులు చేపట్టేలా కార్యాచరణ రూపొందిస్తాం. ప్రహరీ నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి, ఇతర పనులు త్వరలో ప్రారంభమవుతాయి. తిత్లీ తర్వాత ఇప్పటి వరకు మొక్కలు విక్రయించడం ద్వారా ప్రభుత్వానికి రూ.5 కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఏటా 2.5 లక్షల మొక్కలు రైతులకు అందజేసేలా ప్రణాళిక సిద్ధం చేశాం.

– రత్నాల వరప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖాధికారి, శ్రీకాకుళం

పలాస

● పలాస ● ఇచ్ఛాపురం

వెలుగుల రేడుకు ప్రణామం

రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానిక మైదానంలో గురువారం సామూహిక సూర్యనమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఇందులో పీడీ పి.మధు, ఐక్యూఏసీ సమన్వయకర్త పి.వెంకటరమణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. రథసప్తమి రోజున కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్, స్టాటిస్టిక్స్ విభాగాల ఆధ్వర్యంలో రూపొందించిన గూగుల్ షీట్‌లో విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసి, సూర్యనమస్కారాలు చేస్తున్న వీడియోను అప్లోడ్ చేయడం ద్వారా వారికి సర్టిఫికెట్లు అందుతాయని ప్రిన్సిపల్ చెప్పారు. – న్యూస్‌టుడే, పలాస పట్టణం

పనులు త్వరగా పూర్తి చేయండి

డీఆర్ఎం త్రిపాఠికి సమస్యలు వివరిస్తున్న జెడ్ఆర్‌యూసీసీ సభ్యులు శ్రీనివాసరావో, శంకరరెడ్డి

ఇచ్ఛాపురం, పలాస, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం రైలు నిలయానికి ఇరువైపులా మంజూరైన రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణాలను త్వరగా చేపట్టాలని, ప్రజల ఇబ్బందులు తొలగించాలని జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాసరావో, రైల్వే సాధన సమితి అధ్యక్షుడు కొండ శంకరరెడ్డి కోరారు. ఇచ్ఛాపురం, పలాస రైలునిలయాల్లో అమృత్ భారత్ పథకంలో జరుగుతున్న పనులను ఖుర్దా రైల్వే డివిజన్ మేనేజర్ (డీఆర్ఎం) అలోక్ కుమార్ త్రిపాఠి, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనీల్‌కుమార్, సీనియర్ డీఈఎన్ కోఆర్డినేషన్ అధికారి పంకజ్‌కుమార్ నగ్వాని, సీనియర్ డివిజనల్ ఇంజినీర్ అభిషేక్ కుమార్ పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని, పై నుంచి వచ్చే ఆదేశాలను పాటించాలని డీఆర్ఎం ఆదేశించారు. ఈ సందర్భంగా డీఆర్ఎంను వేర్వేరుగా కలిసిన శ్రీనివాసరావో, డీఆర్‌యూసీసీ సభ్యుడు కె.సూర్యప్రకాశరావు పలు సమస్యలు వివరించారు. అనంతరం డీఆర్ఎంను సత్కరించారు. మందస రైలు నిలయంలో అభివృద్ధి పనులతోపాటు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ సౌకర్యం కల్పించాలని అభివృద్ధి కమిటీ సభ్యులు వినతిపత్రం అందించారు. స్టేషన్ సమన్వయ సభ్యులు బి.తిరుమల, వీకే ప్రసాద్, ఢిల్లీ, ఏడీఎంఈ పీకే పట్నాయక్, స్టేషన్ మేనేజర్ ఎస్‌కే దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇది చెరువే..!

డోకులపాడు మంచినీటి చెరువు అధ్వానంగా దర్శనమిస్తోంది. కొన్నేళ్లుగా కనీస పనులు చేపట్టకపోవడంతో చెరువులో పనికిరాని మొక్కలు, రెల్లగడ్డి దట్టంగా పెరిగి రూపు కోల్పోయింది. సముద్ర తీరం నుంచి వచ్చే మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడే ఈ చెరువును వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. పనులు చేపట్టి చెరువును అభివృద్ధి చేస్తామని ఏపీవో అరుణకుమార్ తెలిపారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

సదుపాయాలు కరవు.. సమస్యలు నెలవు..

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని వజ్రపుకొత్తూరు, మందస, సోంపేట, కవిటి, ఇచ్ఛాపురం మండలాల పరిధిలో అక్కుపల్లి శివసాగర తీరం, రట్టి, బారువ, డొంకూరు తదితర తీరాలు పర్యాటకంగా పేరుగాంచాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని పలు పట్టణ, గ్రామీణ ప్రాంతాలతోపాటు ఒడిశా నుంచి సందర్శకులు అధికంగా తరలొస్తారు. పర్వదినాల్లో వేల సంఖ్యలో పుణ్య స్నానాలు ఆచరిస్తారు. ఇంత ప్రాముఖ్యత పొందిన తీరాల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. కనీసం మరుగుదొడ్లు, మంచి నీరు కానరాక భక్తులు, పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈనెల 25న రథసప్తమి పురస్కరించుకొని భక్తులు పోటెత్తనున్న తరుణంలో పర్యాటక ప్రాంతాల శుభ్రత, సౌకర్యాల కల్పనకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్లాస్టిక్, గాజు వ్యర్థాలతో అధ్వానంగా పరిసరాలు

❖ అక్కుపల్లి శివసాగరం ఇటీవల సామూహిక వన భోజనాలు, సంక్రాంతి వేడుకల్లో భాగంగా తిని పారేసిన విస్తరాకులు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్త నిల్వలు పేరుకుపోయి అధ్వానంగా తయారైంది. మందుబాబులు వదిలేసిన ఖాళీ మద్యం, నీటి సీసాలు, గాజు పెంకులతో తీరం నిండిపోయింది. ఇసుక దిబ్బలపై అడుగు మోపలేని ప్రమాదకర పరిస్థితి నెలకొంది. పర్యాటక విశ్రాంతి శాలలు పాడవ్వడంతో మహిళలు దుస్తులు మార్చుకోవాలంటే ఇబ్బంది పడుతున్నారు.

అక్కుపల్లి శివసాగర తీర పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త నిల్వలు

భక్తజన సంద్రంగా శివసాగరం

వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి శివసాగర తీరానికి కార్తిక వన భోజనాల సందడి ముగియగానే రథసప్తమికి వేల సంఖ్యలో తరలివస్తారు. జిల్లాలో అరసవల్లి సూర్యనారాయణ దేవాలయం తర్వాత ఇక్కడే భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. తీరం ఆనుకొని నీలకంఠేశ్వరస్వామి కొలువై ఉండటంతో అర్ధరాత్రి నుంచే యువత, మహిళలు కుటుంబ సమేతంగా సందర్శిస్తారు. దీంతో రహదారులన్నీ వాహనాలతో రద్దీగా మారిపోతాయి.

స్వచ్ఛతకు చొరవ తీసుకుంటున్నాం

అక్కుపల్లి శివసాగరం, తోటూరు, నువ్వలరేవు, వజ్రపుకొత్తూరు, కంబాలరాయుడుపేట తీరాల్లో రథసప్తమికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. ఇక్కడ స్వచ్ఛతకు చొరవ తీసుకుంటున్నాం. ఆ ప్రాంతాల యువతకు అవగాహన కల్పిస్తున్నాం. ముందుస్తుగానే పరిసరాలు శుభ్రపరిచి ఇబ్బందుల కలగకుండా కృషి చేస్తున్నాం.

– ఎన్.రమేష్‌నాయుడు, ఎంపీడీవో, వజ్రపుకొత్తూరు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: నాయీబ్రాహ్మణకాలనీ ఎగువ రోడ్డు ఇబ్బందికరంగా ఉంది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. **- పి.పాపారావు, ఇచ్ఛాపురం**

సమాధానం: నిధుల కేటాయించాం. త్వరలోనే పనులు జరిపిస్తాం. **- ఎన్.రమేష, కమిషనర్, ఇచ్ఛాపురం** – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కాలువలు శుభ్రం చేశారు

స్పందనకు వందనం

పలాస మండలం శాసనాం చిన్న వీధిలోని కాలువలో మురుగు నీరు నిల్వ ఉండిపోతుండటంపై 'మురుగు తిష్ఠ...దోమలతో అవస్థ' శీర్షికన మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి డిప్యూటీ ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు స్పందించారు. రెండు రోజుల్లోనే కాలువలు శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

పైపు పాడైంది.. ఇబ్బంది అవుతోంది

మండపల్లి పంచాయతీలో నెల రోజులుగా పైపులైన్లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో స్థానికులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని సేకరించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతు చేపట్టాలని కోరుతున్నారు. గ్రామీణ నీటిపారుదల శాఖ జేఈ విష్ణుమూర్తిని వివరణ కోరగా సమస్య పరిష్కరించి నీటిని అందిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

గుంతలతో చింత

మకరాంపురం ప్రధాన వీధి వద్ద ఆర్అండ్‌బీ రహదారిపై పెద్ద గుంతలు ఏర్పడటంతో గతంలో స్థానికులు మరమ్మతులు చేశారు. ఈ దారి భారీ వాహనాలతో నిత్యం రద్దీగా ఉండటంతో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. గుంతలు తప్పించే క్రమంలో ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్అండ్‌బీ శాఖ ఏఈ విక్రమ్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

మురుగు పారేదెలా.. ప్రజలు దాటేదెలా?

ఇచ్ఛాపురం పుర పరిధి కేపీ కాలనీలో రోడ్డు మధ్యలో మురుగుతో కూడిన మట్టి ఇబ్బందికరంగా మారింది. కొంత వరకు సిమెంటు రోడ్డు నిర్మించి కాలువలు విస్మరించడంతో రోడ్డు కూడా దెబ్బతింటోంది. ఇళ్లలోని వాడుక నీటిని బయటకు వదలడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయాన్ని కమిషనర్ నల్లి రమేష్ వద్ద ప్రస్తావించగా కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించి, కౌన్సిల్ ఆమోదంతో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మరమ్మతులకు గురైంది.. శుద్ధ జలం ఆగింది

గుణుపల్లి సచివాలయం ప్రాంగణంలోని ఎన్టీఆర్ శుద్ధజల ట్యాంకు నిరుపయోగం ఉంది. మరమ్మతులకు గురికావడంతో కొద్ది రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదు. కిడ్నీ రోగులు ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేటుగా నీటి డబ్బాలు కొనుక్కోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. పరిశీలించి తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం జేఈ సతీష్ తెలిపారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

పరిష్కారమెప్పుడో.?

కాశీబుగ్గ పాత జాతీయ రహదారి నుంచి మండల పరిషత్తు కార్యాలయం వరకు ఉన్న నీటి పైపులైను తరచూ మరమ్మతులకు గురవుతోంది. దీంతో దారి పొడవునా గోతులు తీసి వదిలేస్తున్నారు. ఇప్పటికే 100 మీటర్ల దూరంలో మూడు నెలలుగా రెండు చోట్ల గోతులు తీసి వదిలేశారు. తాజాగా మసీదు ప్రాంతంలో పైపులైను మరమ్మతులకు గొయ్యి తీశారు. దీనిపై పుర కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. – న్యూస్‌టుడే, కాశీబుగ్గ

ఇచ్ఛాపురం పంజావీధిలోని పుర ఆదర్శ పాఠశాలలో...

వ్యవహారిక తెలుగు భాషాపితామహుడు 'గిడుగు'

కవిటిలో గిడుగు రామ్మూర్తికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ఇచ్ఛాపురం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవహారిక తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులని ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు అన్నారు. గిడుగు వర్ధంతిని పురస్కరించుకుని ఇచ్ఛాపురం పంజావీధిలోని పుర ఆదర్శ, కవిటి కల్యాణి పాఠశాలల్లో గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి పంతులు తెలుగుభాషకు, తెలుగువారికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ప్రిన్సిపల్ బిందు మాధవి, ఉపాధ్యాయులు ఆదినారాయణ, రాణి, దుర్గమ్మ, శైలజ, సౌజన్య, సుశీల, నాగమణి, శ్రీదేవి, శ్రావణి, పవిత్ర, అంజన, శ్రావ్య, సంధ్య, కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష

మందస, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందసలో రూ.50 లక్షలతో నిర్మించనున్న పీఏసీఎస్ భవన నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు భిన్నలమదనాపురంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. తహసీల్దారు శ్రీకాంత్, ఎంపీడీవో వెంకటరమణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా బాబాకు పూజలు

ఆధ్యాత్మిక భావన తోటివారికి సహాయపడేలా ప్రేరణ కలిగిస్తుందని ఆధ్యాత్మిక ప్రవచనకర్తలు పేర్కొన్నారు. పురుషోత్తపురం శిర్డీసాయి మందిరంలో మాఘ మాసం తొలి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు, ప్రవచనాలు చేశారు. మందిర ధర్మకర్త ఉప్పాడ కృష్ణసాయి భక్తులకు పలు విషయాలు వెల్లడించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం సాయినామ సంకీర్తనలు, రాత్రి హారతి కార్యక్రమాలు జరిపారు. బలరాంపేట కూడలిలోని సాయిమందిరంలోనూ పూజలు చేశారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మత్స్యకారులు జాగ్రత్తలు తీసుకోవాలి

అవగాహన కల్పిస్తున్న తీర రక్షణ దళ సభ్యులు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: సముద్రంలో చేపల వేట సాగించే మత్స్యకారులు జాగ్రత్తలు తీసుకోవాలని విశాఖపట్నం తీర రక్షణ దళ సభ్యులు కిశోర్, తిరుపతి, షేక్ సూచించారు. నువ్వలరేవు, హుకుంపేటలో గురువారం మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. సముద్రం లోపల జరిగే ప్రమాదాల నివారణ, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్‌ల వినియోగం, చొరబాటుదారులు, తీర భద్రత చర్యలపై అవగాహన కల్పించారు. వేట సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అత్యవసర సమయంలో టోల్‌ఫ్రీ నంబరు 1554కి ఫోన్ చేయొచ్చన్నారు. క్షేత్ర సహాయకుడు నాగరాజు పాల్గొన్నారు.

మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విద్యుత్తు సంస్థను నమ్ముకుని గత 15 ఏళ్లుగా పని చేస్తున్న విద్యుత్తు మీటర్ రీడర్లకు సంస్థలో ఉద్యోగ భద్రత కల్పించి, నెలవారీ వేతనాలు అందించాలని మీటర్ రీడర్ల రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, జిల్లా అధ్యక్షుడు ఎం.మన్మథరావు అన్నారు. గురువారం కవిటిలో నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు తమకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న రీడర్లకు కంప్యూటర్ ఆపరేటర్లుగా, నిరంతరం విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా ఎంఆర్‌టీలో స్కిల్ అండ్ అన్ స్కిల్ వర్కర్లుగా నియమించాలని కోరారు. జీవీఎంసీ వర్కర్స్ యూనియన్ నాయకుడు సూర్యనారాయణ, మీటర్ రీడర్స్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, నాలుగు మండలాల మీటర్ రీడర్లు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

సంక్షేమ ఫలాలు చేరువ చేయడమే లక్ష్యం

శిక్షణ ఇస్తున్న ఏపీఎం ప్రసాదరావు

వజ్రపుకొత్తూరు, కంచిలి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు డ్వాక్రా మహిళలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఏపీఎం ప్రసాదరావు చెప్పారు. వజ్రపుకొత్తూరు, కంచిలి మండలాల్లో వెలుగు కార్యాలయంలో గురువారం ఈ-నారీ, సీఆర్పీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. మహిళా సాధికారిత సాధనకు కృషి చేయాలన్నారు. ★ మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు వెలుగు సిబ్బంది కృషి చేయాలని కంచిలి ఏపీఎం అప్పలనరసమ్మ అన్నారు. మహిళా సభ్యులకు చరవాణుల్లో యాప్ నిక్షిప్తం చేసేలా కృషిచేయాలన్నారు. ఎంఎంఎస్ ప్రతినిధులు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒడిశా అమ్మకు.. ఉద్దానం కొబ్బరి

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం ప్రాంత కొబ్బరికి ఉత్తరాది రాష్ట్రాల్లో మంచి ఆదరణ ఉంది. పూజాది కార్యక్రమాలతోపాటు నిత్య వినియోగానికి కూడా తీసుకెళ్తుంటారు. ఇక్కడ కొబ్బరికాయలు ఒడిశా అమ్మవారికి నిత్యం వెళ్తుంటాయి. ఇచ్ఛాపురం పట్టణానికి 350 కిలోమీటర్ల దూరంలో కొలువుదీరివున్న గొట్టగో తరణి అమ్మవారికి మొక్కుకున్న వారు, అమ్మవారి ఆశీర్వాదం లభించిన వెంటనే ప్రత్యేక అలంకార రూపంతో కొబ్బరిని ఆలయానికి పంపిస్తారు.

అమ్మవారి కోసం సిద్ధమైన కొబ్బరి కాయలు

❋ ఒడిశా కెందుజర్ జిల్లా గొట్టగో గ్రామంలో వెలసిన అమ్మవారికి కొబ్బరికాయ అంటే ప్రీతికరం. కోరిన కోర్కెలు తీర్చే దైవంగా భక్తులు విశ్వసిస్తారు. సంక్రమణం, మంగళవారాల్లో వేల సంఖ్యలో భక్తులు తరలి వెళ్లి, అమ్మవారికి మొక్కులు చెల్లించడం అక్కడ ఆనవాయితీ. పుత్ర సంతానం, వివాహం, వ్యాపారనష్టాలు, ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకునేందుకు 11 మంగళవారాలు, 21 వారాలపాటు కొబ్బరిని నివేదిస్తారు.

❋ ఇది వ్యయప్రయాసలతో కూడింది కాబట్టి ప్రతి వారం అమ్మవారి గుడికి వెళ్లలేని వారి కోసం ఇచ్ఛాపురం బస్టాండులోని కొబ్బరి వ్యాపారి కైలాస్ గౌడో ఓ సదుపాయం కల్పించారు. అతనికి సొమ్ము చెల్లిస్తే చాలు.. ఎర్రటి వస్త్రాన్ని చుట్టి, దానిలో దక్షిణ వేసి, కొబ్బరికాయను ఆలయానికి చేరుస్తారు. ఇందుకు కొద్దిపాటి పీచుతో ఉన్న కాయలనే ఎంపిక చేసి అమ్మవారికి సమర్పిస్తారు.

❋ 'ఇచ్ఛాపురం నుంచి బ్రహ్మపురకు వెళ్లే ఏ బస్సుకు కాయలు ఇచ్చినా, వారు ఉచితంగా బ్రహ్మపుర కాంప్లెక్స్‌కు చేరుస్తారు. ఆలయానికి చెందిన వాహనంలో అవన్నీ అమ్మవారి సన్నిధికి చేరిపోతాయి. అదే రోజున అమ్మవారికి నివేదిస్తారు. ఈ విధానం గత పదేళ్లుగా సాగుతోంది. తాము చేసేది కొబ్బరి వ్యాపారమే అయినా, ఫలాపేక్ష లేకుండా వాస్తవ ధరలకే భక్తులకు కొబ్బరిని అందిస్తాం. పూర్తిగా ముదిరిన కాయలు, లోపాలు లేని వాటినే అమ్మవారికి చేర్చాలని ప్రత్యేకంగా నిల్వ చేసి, భక్తులు కోరిన వెంటనే అమ్మసన్నిధికి పంపిస్తుంటాం. ఇదో భక్తికార్యమ'ని కొబ్బరి వ్యాపారి కైలాస్ గౌడో అన్నారు.

గొట్టగో తరణి అమ్మవారు

పశు పోషణతో ఆర్థిక ప్రగతి

ఒంకులూరులో గోడప్రతులు ఆవిష్కరిస్తున్న వైద్య సిబ్బంది, కూటమి నాయకులు

వజ్రపుకొత్తూరు, ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పశు పోషణతో పల్లెలు ఆర్థిక ప్రగతిని సాధించగలవని పశు వైద్యాధికారిణి శిరీష అన్నారు. ఈదుపురం, ఒంకులూరులో గురువారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశువులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. గోడప్రతులు ఆవిష్కరించారు. పాడి సమృద్ధికి శ్రద్ధ తీసుకోవాలన్నారు. పశువుల్లో వచ్చే వ్యాధులను సకాలంలో గుర్తించి వైద్యుల సూచనల మేరకు మందులు అందజేస్తే వ్యాధుల నుంచి బయట పడవచ్చని తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు సురేఖ, పశు వైద్యుడు దేవేంద్ర పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జలయాత్ర

ఉదాస్ గురుభక్తి బృందం ఆధ్వర్యంలో ఈనెల 24న పూర్ణాహుతి యజ్ఞం నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం ఈదుపురం బెహరా వీధికి చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో జలయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు కాషాయ వస్త్రాలు ధరించి బాహుదా నదిలో పూజలు చేసి, అక్కడ నుంచి జలాలు సేకరించి యాగశాల వద్దకు తీసుకొచ్చారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు చేపట్టనున్నట్లు కమిటీ తెలిపింది. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

పది విద్యార్థులకు పుస్తకాల వితరణ

మందస మండలం సిరిపురం ఉన్నత పాఠశాల పది విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో పరీక్షల నమూనా పత్రాల పుస్తకాలను గురువారం విదార్థులకు అందజేశారు. కోదండరావు, తారకేశ్వరరావు, సోమనాథ్ శిష్టు తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, మందస

నారా లోకేశ్ ముందస్తు జన్మదిన వేడుకలు

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ముందస్తు జన్మదిన వేడుకలు పార్టీ మండలాధ్యక్షుడు పి.కృష్ణారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బెజ్జిపుట్టుగలో చక్రపెరుమాళ్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. నాయకులు రమేష్, రమణ, మనోజ్, బాసుదేవ్ రౌళో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక.. నరసన్నపేట/గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి స్పెల్‌బీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ఎంఈవోలు శాంతారావు, దాలినాయుడు తెలిపారు. బొరిగివలస, బసివలస పాఠశాలలకు చెందిన విద్యార్థులు విశాఖపట్నంలో జరిగిన పోటీల్లో గురువారం ఆర్‌జేడీ విజయభాస్కర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు పేర్కొన్నారు.

సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠ

కుంబరినౌగాం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో గురువారం సరస్వతీదేవి విగ్రహం ప్రతిష్ఠించారు. గ్రామానికి చెందిన నారాయణ బెహరా ఈ విగ్రహాన్ని విరాళంగా అందించారు. మండల విద్యాధికారులు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ పాఢి, జడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడికి సత్కారం

పలాస, న్యూస్‌టుడే: తెదేపా పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షుడు గాలి కృష్ణారావును నవజ్యోతి సేవాసమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. గురువారం ఉపాధ్యక్షుడికి శాలువకప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. నవజ్యోతి సేవాసమితి అధ్యక్షుడు కుమార్ నాయక్, సామాజిక కార్యకర్త హెచ్. మురళీమోహన్, విశ్రాంత పశువైద్యాధికారి వెంకటరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కంచిలి/గ్రామీణం, న్యూస్‌టుడే: కంచిలి మండలం పద్మతుల గ్రామానికి చెందిన ఇబ్రహీంకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోగా.. కుటుంబసభ్యులు శస్త్రచికిత్స చేయించారు. క్షతగాత్రుడు ప్రస్తుతం మంచానికే పరిమితమవ్వడంతో విషయం తెలుసుకున్న అబ్దుల్‌కలాం ఫౌండేషన్ సభ్యులు గ్రామస్థుల ఆధ్వర్యంలో గురువారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.16,000 నగదు అందజేశారు.

వాడబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

వాడబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తీరప్రాంత పంచాయతీలకు సంబంధించిన సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఉత్తరాంధ్రతోపాటు ఇతర జిజిల్లాల్లో లక్షల్లో ఉన్న వాడబలిజ సామాజిక వర్గీయులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడంతో అన్ని విధాలుగా నష్టపోతున్నామని మత్స్యకార ఐక్యవేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకార సామాజిక వర్గాలకు సంబంధించి మిగిలిన కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి తమకు అన్యాయం చేయడం తగదని, అన్ని రంగాల్లో వెనకబడిన తమను గుర్తించాలని కోరారు.

– న్యూస్‌టుడే, సోంపేట

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు M/s శ్రీరామ్ ఫైనాన్స్ Ltd., కె.టి.రోడ్, కాశీబుగ్గ-పలాస బ్రాంచ్ వారి భోగట్టాపై ఇస్తున్న పబ్లిక్ నోటీసు. శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, తాళ్లభద్ర గ్రామం, కొత్తూరు వీధి కాపురస్థురైన అందాల పుణ్యావతి W/o అందాల ప్రకాశరావు నా క్లయింటు సంస్థ నుండి తీసుకొనబోవు రుణమునకు హామీగా అతని భర్త అందాల ప్రకాశరావు S/o అందాల లచ్చయ్య స్వాధీన, హక్కు అనుభవములోనున్న ఈ దిగువ షెడ్యూలులో వివరించిన ఆస్తిని తాకట్టుగా పెట్టుటకు ప్రతిపాదించియున్నారు. కావున సదరాస్తిపై వేరెవ్వరికయినా ఎట్టి హక్కులుగాని, ఆసక్తిగాని ఉన్న యెడల అట్టివారు ఈ నోటీసు ప్రచురింపబడిన ఏడు దినములలోగా వారి యొక్క అభ్యంతరములను నాకు గాని నా క్లయింటుకు గాని తెలియపరచవలెను. లేని యెడల సదరాస్తిపై గాని, దానిపై జరుపబోవు తాకట్టుపై గాని ఎవరికీ ఎట్టి అభ్యంతరములు లేవని భావింపబడునని యిందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, లోహరిబంద గ్రామ పంచాయతీ పరిధిలో గల కొత్తూరు గ్రామ వీధిలో గల వార్డు నెం. డోర్ నెం. 1-18రు, సర్వే నెం. 116-10 గల అసెస్‌మెంట్ నెం. 241 గల తూ.ప.లకు 19.6 అడుగులు, ఉ. దు.లకు 53 అడుగులు, మొత్తం 115.42 చ.గ.లు గల ఇల్లు స్థలంకు హద్దులు.

తూర్పునకు: అందాల నాగేశ్వరరావు తా॥ రేకిల్లు, **దక్షిణానికి:** అందాల గణపతి తా॥ తోట, **పశ్చిమానికి:** అందాల అప్పారావు తా॥ రేకిల్లు, **ఉత్తరానికి:** వీధి రాజ మార్గం రోడ్డు.

YAVVARI HEMAKUMAR
Advocate, Palasa, Cell: 94405 92204

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

చిన్నారులకేదీ రక్షణ..?

సంతబొమ్మాళి మండలం పోతునాయుడుపేట మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. మొత్తం 28 మంది విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. ఆ పక్కనే పోతునాయుడుపేట-ఆకాశలఖవరం ప్రధాన రహదారి ఉండటంతో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యను ఎంఈవో చిన్నవాడు వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. - న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

స్వచ్ఛ విద్యాలయంగా హిరమండలం కేజీబీవీ

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం కేజీబీవీ పాఠశాల రాష్ట్ర స్థాయి స్వచ్ఛ విద్యాలయంగా ఎంపికైనట్లు ఎంఈవో కె.రాంబాబు తెలిపారు. ఎస్‌వో ఎస్.కృష్ణవేణి, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కారం అందుకోనున్నట్లు పేర్కొన్నారు.

సరస్వతీ మాతగా నీలమణిదేవి



సారవకోట మండలం అవలింగి గ్రామ దేవత నీలమణిదేవి గురువారం భక్తులకు జ్ఞాన సరస్వతి అవతారంలో దర్శనమిచ్చారు. విద్యార్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, సారవకోట

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. ఎల్ఎన్‌పేట మండలం పెద్దకోట, ఎంబరాం గ్రామాలకు చెందిన నాలుగు కుటుంబాలకు రూ.2.68 లక్షల సీఎం సహాయ నిధిని చెక్కులను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే గురువారం అందజేశారు.

బాధిత కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

నిమ్మాడలో సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి అచ్చెన్నాయుడు

మంత్రికి వినతుల వెల్లువ

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: నిమ్మాడ మంత్రి అచ్చెన్నాయుడి క్యాంపు కార్యాలయం వినతులు సమర్పించేందుకు వచ్చిన వారితో గురువారం కిటకిటలాడింది. టెక్కలి నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లాలో పలు ప్రాంతాలకు చెందిన వారు వచ్చి సమస్యలను మంత్రికి తెలియజేయడంతో వెంటనే పరిష్కారానికి ఆయా శాఖల అధికారులతో అచ్చెన్న చరవాణిలో మాట్లాడారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ తదితరులు మంత్రిని కలిశారు. పలు శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వాడ బలిజ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: వాడ బలిజ సామాజిక సంక్షేమం, అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నిమ్మాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి వినతి పత్రం అందజేశారు. నాయకులు సూరాడ ధనరాజ్, దాసురాజ్, లోకేశ్, నూకయ్య, సూరాడ కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి జనసేన కార్యకర్తపై ఉందని సుడా ఛైర్మన్, జనసేన నాయకుడు కొరికాన రవికుమార్ అన్నారు. మెళియాపుట్టి మండలంలో గురువారం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. రానున్న సంస్థాగత ఎన్నికల్లో చురుగ్గా వ్యవహరించాలన్నారు. భాజపా రాష్ట్ర నాయకులు సలాన రాఘవరావు, నక్క వెంకట్రావులతోపాటు జనసేన బాధ్యురాలు కొరికాన భవానీ, దుక్క బాలరాజు పాల్గొన్నారు.

పేటలో తాగునీటికి కటకట

★ ఐదు రోజులుగా సరఫరా బంద్ ★ ఇబ్బంది పడుతున్న పంచాయతీ ప్రజలు

- న్యూస్‌టుడే, నరసన్నపేట

నరసన్నపేట మేజర్ పంచాయతీలో తరచూ తాగునీటికి అవస్థలు తప్పడం లేదు. పంచాయతీ బడ్జెట్‌లో ఎక్కువ నిధులు తాగునీటి వనరులకే ఖర్చు చేస్తున్నా సమస్య ఉత్పన్నం అవుతూనే ఉంది. వివిధ కారణాలతో తాగునీటి సరఫరా రోజుల తరబడి నిలిచిపోవడంతో ఇతర ప్రాంతాలకు పరుగులు తీయాల్సి వస్తోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడంతో మేజర్ వాసులకు శాపంగా మారింది. ముఖ్యంగా వంశధార నదీ పరివాహక ప్రాంతమైన దేవాది నుంచి తాగునీటి వనరులు తరలింపు పంచాయతీకి వ్యయప్రయాసగా మారింది. ఇతర సాంకేతిక కారణాలు ఎదురైతే సమస్య పరిష్కరించేంతవరకు అవస్థలు ఎదుర్కోవాల్సి ఉంది.

● ఐదు రోజులుగా వంశధార క్వార్టర్స్ ప్రాంతంలోని ఓవర్ హెడ్ నుంచి 2.5 లక్షల లీటర్ల తాగునీరు సరఫరా నిలిచిపోయింది. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని సంప్ నుంచి ఓవర్ హెడ్ ట్యాంకు తరలించే మోటార్లు మొరాయించాయి. ఈ మేరకు గురువారం నాటికి పునరుద్ధరణ చర్యలు చేపట్టినా.. మళ్లీ అదే మోటార్లు పాడవడంతో సమస్య మొదటికొచ్చింది.

ఇతర ప్రాంతం నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్న ఆదివరపుపేట మహిళ

● పంచాయతీలోని పల్లిపేట కూడలి, ఇందిరానగర్, హడ్కో కాలనీ, ప్రశాంతినగర్, దేశవానిపేట, పసారు వీధి, వజ్రమ్మపేట, కళాశీ కాలనీ, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో దాదాపు 10 వేల మంది తాగునీటి అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల దేవాది వద్ద మోటార్లు మొరాయించడంతో పది రోజుల పాటు నీటి సరఫరా నిలిచిపోయిన విషయం తెలిసిందే.

★ జనాభా: **38** వేలు ★ గృహాలు: **7,988** ★ వార్డులు: **20**
★ గ్రామ సచివాలయాలు: **04** ★ రెవెన్యూ గ్రామాలు: **04**
★ రోజువారి తాగునీటి సరఫరా: **8.6** లక్షల లీటర్లు
★ రక్షిత తాగునీటి పథకాలు: **05**

నిర్లక్ష్యంతో సమస్య..

గ్రామ పంచాయతీ నిర్లక్ష్యం వల్లే తరచూ తాగునీటి సమస్య ఏర్పడుతోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారు.
-షేక్ మదీనా, మాజీ కోఆప్షన్ సభ్యుడు, తెదేపా నాయకుడు

పునరుద్ధరణ చర్యలు చేపట్టాం..

సంప్ వద్ద మోటార్లలో సాంకేతిక కారణాల వల్ల తాగునీటి సరఫరా నిలిచిపోయింది. వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాం. వీలైనంత త్వరగా నీటి సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.
- దాక్షాయిని, ఈవో, నరసన్నపేట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

సమస్య: నందిగాం మండలం కర్లపూడి కూడలి నుంచి పద్మాపురం, భైరిబొడ్డపాడు గ్రామాల మీదుగా బెల్లుకోల వరకు వెళ్లే సుమారు 2.5 కి.మీ రహదారి మొత్తం గోతుల మయంగా మారింది. - **జినగ గంగయ్య, కర్లపూడి**

సమాధానం: మరమ్మతులు చేపడతాం.
- **మోహన్, ఏఈ, పీఐయూ శాఖ, నందిగాం** - న్యూస్‌టుడే, నందిగాం

? కోటబొమ్మాళి- కొత్తపేట ప్రధాన మార్గంలో ద్విచక్రవాహనాలను ఇష్టారాజ్యంగా నిలుపుతున్నారు. - **స్థానికులు**

★ ట్రాఫిక్ నియంత్రించే చర్యలు చేపడతాం. ప్రత్యేకంగా సిబ్బందిని పెడతాం.
- వంగపండు సత్యనారాయణ, ఎస్సై
-న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

సారవకోట, న్యూస్‌టుడే: విద్యుత్తు మరమ్మతు పనులు నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు సంబంధితశాఖ ఈఈ నరసింహకుమార్ తెలిపారు. కోటబొమ్మాళి, సారవకోట మండలాల పరిధిలో పలు గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

పూర్తయినా..తలుపులు తెరుచుకోలే

పోలాకి మండలం అంపలాంలో రెండేళ్ల కింద నిర్మించిన రైతు భరోసా(సేవా) కేంద్రం తలుపులు తెరుచుకోలేదు. ఈ భవన నిర్మాణానికి రూ.21.80 లక్షలు ఖర్చు చేశారు. పనులు పూర్తయినా అధికారులు పట్టించుకోకపోవడంతో విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయాధికారి పి.చిరంజీవి వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, పోలాకి

పనికిరాని మొక్కలు తొలగించరూ..

కోటబొమ్మాళి మేజర్ పంచాయతీలో పలు వీధుల్లో రహదారుల పైకి ముళ్లపొదలు, పనికిరాని మొక్కలు పెద్ద ఎత్తున పెరుగుతుండటంతో అంతా ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్తునగర్, స్టేట్‌బ్యాంకు వెనకవీధి, బ్లూమింగ్‌బర్డ్ ఉన్నతపాఠశాలకు వెళ్లే మార్గంలో పొదలు ఏపుగా పెరుగుతున్నాయని, వీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. సమస్య పరిష్కారించాలని మేజర్ పంచాయతీ యంత్రాంగానికి ఆదేశించనున్నట్లు ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్ స్పష్టం చేశారు.
-న్యూస్‌టుడే, ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి)

మురుగు తిష్ఠ..

నందిగాం మండలం శివరాంపురం ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న రక్షిత మంచినీటి పథకం ట్యాంకు కింది భాగంలో మురుగు పేరుకుపోయింది. దీంతో ఆ నీటిని తాగేందుకు ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి శుభ్రం చేయించాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి జానకమ్మ పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, నందిగాం

జాతీయ రహదారిపై నిలిపేస్తున్నారు..

జాతీయ రహదారిపై నిబంధనలు మీరి వాహనాలు నిలుపుతున్న నేపథ్యంలో ప్రమాదాలు అధికమవుతున్నా వాటిపై గస్తీ యంత్రాంగం చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు కోటబొమ్మాళి సర్వీసు రహదారి ముందు వాహనాలు నిలుపుతుండంతో ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఎక్కాల్సిన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. దీనిపై చర్యలకు ఆదేశించనున్నట్లు సీఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు.
-న్యూస్‌టుడే,ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి)

నిత్యం వెలుగుతూనే..

కొత్తూరు మండలంలోని మాతల-నివగాం వంతెనపైన ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. దీంతో పంచాయతీపై విద్యుత్తు బిల్లుల భారం పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. దీపాలు సైతం తరచూ మరమ్మతులకు గురవుతున్నాయంటున్నారు. దీనిపై విద్యుత్తు అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ గురునాథ్ మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కొత్తూరు

బకాయిలు చెల్లించండి బాబూ..

● నీటి సంఘాల ప్రతినిధుల ఆవేదన

నరసన్నపేట, హిరమండలం,న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాం నుంచి నీటి సంఘాల ద్వారా చేపట్టిన పనులకు చెందిన బకాయిలను వెంటనే చెల్లించాలని పలువురు నీటి సంఘాల ప్రతినిధులు కోరారు. నరసన్నపేటలోని ర.భ శాఖ అతిథి గృహంలో గురువారం నీటి సంఘాల ప్రతినిధుల సమావేశంలో నీటి సంఘాల అధ్యక్షులు మాట్లాడారు. ఈ నెలాఖరున విజయవాడలో జరగనున్న సీఎం సమావేశంపై చర్చించారు. ఎస్ఈ రామచంద్రరావు, డీఈఈలు క్రాంతి కుమార్, సరస్వతి, శిమ్మ శ్రీనివాసరావు, ఏఈలు పాల్గొన్నారు. ★ హిరమండలం డివిజన్ కార్యాలయంలో వంశధార కన్‌స్ట్రక్షన్ డివిజన్ ఈఈ బి.రవీంద్ర సాగునీటి సంఘాల అధ్యక్షుడితో సమావేశం నిర్వహించారు. డీఈఈ, ఏఈఈలు పాల్గొన్నారు.

నరసన్నపేట: నీటి సంఘాల ప్రతినిధులతో వంశధార ఎస్ఈ రామచంద్రరావు

పాఠశాలకు మెగామైక్ వితరణ

ఎల్ఎన్‌పేట: ఎల్ఎన్‌పేట జడ్పీఉన్నత పాఠశాలకు 1999-2000, 2000-21 పూర్వ విద్యార్థులు మెగామైక్ వితరణ చేశారు. గురువారం ప్రధానోపాధ్యాయుడు సింహాచలానికి అందజేశారు.

విద్యార్థులకు అభినందన

నరసన్నపేట: దేశవానిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు నెల్లూరులో గత నెల 28న అమీర్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించారు. ఈ మేరకు విజేతలను గురువారం పాఠశాల ఉపాధ్యాయులు సత్కరించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నరసన్నపేట, నరసన్నపేట గ్రామీణం: జిల్లా స్థాయి స్పెల్‌బీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ఎంఈవోలు శాంతారావు, దాలినాయుడు తెలిపారు. బొరిగివలస, బసివలస పాఠశాలలకు చెందిన విద్యార్థులు విశాఖపట్నంలో జరిగిన పోటీల్లో గురువారం ఆర్‌జేడీ విజయ భాస్కర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు పేర్కొన్నారు.

అరటి గెలల నివేదన

సారవకోట మండలంలోని కిన్నెరవాడలో కొలువైన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఎటుచూసినా అరటి గెలలే దర్శనమిస్తున్నాయి. ఆలయ వార్షికోత్సవ యాత్ర మహోత్సవం సందర్భంగా భక్తులు ఇప్పటి వరకు 1,500 అరటి గెలలు సమర్పించారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. - న్యూస్‌టుడే, సారవకోట

బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటుకు స్థల పరిశీలన

సారవకోట: మండలంలోని ఏడు గిరిజన గ్రామాలకు బీఎస్ఎన్ఎల్ టవర్లు మంజూరు కావడంతో వాటి ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అర్లి, అన్నుపురం, కోనవానిపేట, పురుషోత్తకర్ర, పనసలోవ, కాలనీమాలువ తదితర గ్రామాల్లో టవర్లు నిర్మిస్తున్నట్లు తహసీల్దార్ విజయలక్ష్మి, మండల సర్వేయర్ శివరామ్మూర్తి, బీఎస్ఎన్ఎల్ ఏఈ (పాతపట్నం) పేర్కొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం సుభలయకాలనీ ఆర్ఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో చీమకుర్తి కళాపీఠం నిర్వహించిన రాష్ట్రస్థాయి పౌరాణిక, పద్యనాటక పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసినట్లు అధ్యక్షుడు ఎ.లింగమూర్తి, కళాపీఠం సభ్యులు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన బాపనపల్లి వెంకటస్వామి వేసిన రావణబ్రహ్మ పాత్రకు ప్రత్యేక ప్రదర్శన బహుమతి అందజేశామన్నారు.

అశ్రునివాళి



మంచికి మారుపేరుగా నిలిచి మా అందరి హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించి పరలోక ప్రాప్తి చెందినందుకు మిక్కిలి చింతిస్తూ, దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ....

కీ॥శే॥ శ్రీ ధర్మాన చిన్నబాబు గారు
కొత్తపేట (గ్రామం), కోటబొమ్మాళి (మండలం)

శ్రీనివాస మెడికల్ & జనరల్ స్టోర్స్ ప్రొ॥ వైశ్యరాజు మురళి కృష్ణరాజు కొత్తపేట (జంక్షన్)
శ్రీసాయి మెడికల్ & జనరల్ స్టోర్స్ ప్రొ॥ R. రాజ్‌కుమార్, కొత్తపేట
జామి సురేష్, జామి సంతోష్ ఆదిత్య సెల్‌కేర్, కొత్తపేట
Touch Mobiles Prop: Kothakota Sravankumar, 9908256256
బెంగుళూర్ అయ్యంగార్ బేకరీ ప్రొ॥ హితేంద్ర & ధరణి, కొత్తపేట
కె. వేణు మెడికల్ పట్టుపురం
శ్రీనివాస స్వీట్స్, శ్రీసాయిదుర్గ స్వీట్స్ బేకరీ కోటబొమ్మాళి
శ్రీ శివక్రిష్ణ లారీ ట్రాన్స్‌పోర్ట్ ప్రొ॥ డి. వెంకటేష్, కన్నెవలస
శ్రీ అయ్యప్ప స్వీట్స్, కొత్తపేట ప్రొ॥ శ్రీధర్‌యాదవ్, బన్నా

మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యుడు

సమస్యలు పరిష్కరించేదెప్పుడు..?

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మండలంలో ప్రధాన సమస్యలు పరిష్కరించేదెప్పుడని పలువురు ఎంపీటీసీ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ అధ్యక్షతన, ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే, గిరిజనుల రేషన్ కష్టాలు, జల్‌జీవన్ పనుల సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. పలు సమస్యల పరిష్కారానికి అధికారులు హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సొంత నిధులతో రహదారి నిర్మాణం

మండల కేంద్రం మెళియాపుట్టిలో స్వర్గధామానికి పక్కా రహదారిని స్వచ్ఛందంగా నిర్మించారు. యేరుసు అమ్మయ్య, అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు యేరుసు శ్రీనివాస్‌రెడ్డి రూ.2.50 లక్షల వ్యయంతో గురువారం పనులు ప్రారంభించారు.
- న్యూస్‌టుడే, మెళియాపుట్టి

ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు

నందిగాం, న్యూస్‌టుడే: అదనపు తరగతులకు ఆలస్యంగా రావడంతో మందలించారని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు వరప్రసాద్‌రావుపై పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయురాలు హేమలతకు ఫిర్యాదు చేశారు. దీనిపై డిప్యూటీ డీఈవోకు నివేదిస్తానని ఆమె చెప్పారు.

ఇరు వర్గాల ఘర్షణ

టెక్కలి పట్టణం: చాకిపల్లిలో తెదేపా, వైకాపా వర్గాల మధ్య బుధవారం ఘర్షణ జరిగింది. పొందర పున్నమ్మ, శ్యామసుందరరావుపై అదే గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు చాకిపల్లి ఆనంద్, రమేష్ దాడి చేశారంటూ బాధితులు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. మరోవైపు తెదేపా వర్గీయులు తమను అవమానించారంటూ వైకాపా వర్గీయులు ఆరోపిస్తున్నారు.

మూడు వాహనాల ఢీ

టెక్కలి పట్టణం: జాతీయ రహదారిపై నర్సిపురం కూడలి సమీపంలో గురువారం వేకువ జామున మూడు వాహనాలు ప్రమాదవశాత్తూ ఢీకొన్నాయి. ఒడిశా నుంచి టెక్కలి వైపు వస్తున్న బొలెరో వాహనాన్ని వెనక నుంచి వస్తున్న వ్యాను ఢీకొంది. ప్రమాద దాటికి బొలెరో వాహనం ముందువెళ్తున్న మరో వ్యానును ఢీకొంది. ప్రమాదానికి కారణమైన ఎయిచర్‌వ్యాను వంతెన అంచున రక్షణ గోడ దాటి వేలాడటంతో హైవే సిబ్బంది క్రేన్ సాయంతో పక్కకు తొలగించారు. డ్రైవరు అజాగ్రత్తతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని పేర్కొన్నారు.

రాగి తీగల చోరీ: టెక్కలి: పోలవరం ఎత్తిపోతల పథకం విద్యుత్తు నియంత్రికలోని రాగి తీగలు మరోసారి చోరీకి గురయ్యాయి. గతంలో పలు ఎత్తిపోతల పథకాల నుంచి తీగలు దొంగిలించారు. అన్నింటికీ మరమ్మతులు చేయించగా, తాజాగా బుధవారం రాత్రి మరోసారి చోరీకి గురైనట్లు సర్పంచి గురుబెల్లి బాలకృష్ణ తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక కుమ్మరివీధి సమీపంలో జాతీయ రహదారిపై ఓ ద్విచక్రవాహనం అగ్ని ప్రమాదానికి గురైంది. పాతబస్టాండ్‌కు చెందిన పొట్నూరు కేదార కామేశ్వరరావు తన ద్విచక్రవాహనంపై వస్తుండగా, హఠాత్తుగా మంటలు చెలరేగాయి. స్థానికులు హుటాహుటిన అదుపు చేసేందుకు ప్రయత్నించినా, పూర్తిగా దగ్ధమైంది.

అల్పాహారం అందజేత

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బిస్కెట్లు, నువ్వుల ఉండలు అందించారు. గతేడాది డిసెంబర్ 19న 'సత్తువ లేకుండా సత్తాచాటేదెలా' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనానికి సాయి చలం విద్యా ట్రస్టు (గూనభద్ర) అధ్యక్షుడు సాయిగణేష్ స్పందించి వితరణ చేశారు.

స్పందనకు వందనం

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD

జోనల్ కార్యాలయం: బెర్హంపూర్
ప్లాటు నెం: 704/7172 & 704/7174, 1వ అంతస్తు, శ్రీ కృష్ణా విహార్ చౌక్, మెయిన్ రోడ్, అంజావు, బెర్హంపూర్ - 760011, ఫోన్: 0680-2404016
ఇ-మెయిల్: zoberhampur@indianbank.co.in

ఇ - వేలం అమ్మకం ప్రకటన
నిబంధన 6(2), 8(6) అంశాలు చూడండి 2002 సర్ఫేసి చట్టం క్రింద ఆస్తులు అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 6(2) & 9(1) లోని అంశాలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద బ్యాంకులకు తనఖా చేసిన స్థిరాస్తులు అమ్మకం

ఇండియన్ బ్యాంకు అధీకృత అధికారి వారు దిగువ రుణ ఖాతాలో వారికి 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టంలోని సెక్షను 13(2) క్రింద ఇచ్చిన నోటీసు ప్రకారం దిగువ ఆస్తులను స్వాధీనం చేసికొనిరి. సదరు స్వాధీనం చేసుకున్న ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "యథాస్థితి" ప్రాతిపదికపై దిగువ వివరించిన బ్యాంకు బకాయిలతోపాటు వడ్డీ మొత్తంను వారి నుంచి వసూలు చేయుటకు ప్రకటించడమైనది. మరియు వారు బకాయి మొత్తాలను తిరిగి చెల్లించనందున క్రింది సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షను 13(4) క్రింద తనకు లభించిన అధికారాలు వినియోగించుకొని సదరు ఆస్తులు అమ్మకం చేసి బ్యాంకు బకాయిలను వసూలు చేయుటకు నిర్ణయించారు. క్రింద సంతకందారునిచే వెబ్‌సైట్ https://baanknet.com లో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా అమ్మకం నిర్వహించబడును.

క్ర. సం	శాఖ / రుణగ్రస్తులు / సహ రుణగ్రస్తులు/గ్యారంటీదారు/ మార్ట్‌గేజీదారు పేరు & చిరునామా	స్థిరాస్తి వివరం / ఆస్తి ఐడి	డిమాండ్ తేది స్వాధీన ప్రకటన తేది / బకాయి మొత్తం	రిజర్వు ధర / ఇఎండి బిడ్ పెంపుదల మొత్తం
1	పర్లాకిమిడి శాఖ మొబైల్: 93812 16739 రుణగ్రస్తుడు: శ్రీమతి ఎర్రా సత్యవతి, భర్త శ్రీ సామినేని రమేష్‌బాబు / సహ రుణగ్రస్తుడు: శ్రీ సామినేని రమేష్‌బాబు, తండ్రి సామినేని సుబ్బారావు, వీరిరువురూ ఉన్న చోటు: గణపతినగర్-1, పాతపట్నం రోడ్, పర్లాకిమిడి జిల్లా, గజపతి పిన్-761200	నివాస భూమి మరియు భవనం మొత్తం ఉన్న చోటు: సర్వే నెం: 1/8, పట్టా నెం.6, ఏరియా: 276.15 చ.మీలు (2936 చ.అ.) మౌజా: పాతపట్నం తాలూకా పాతపట్నం జిల్లా: శ్రీకాకుళం, శ్రీమతి ఎర్రా సత్యవతి గారి పేరిట యున్నది. ఆస్తికి గల హద్దులు: తూర్పు: రోడ్, పడమర: కొండల అప్పలమ్మ ఆస్తి, ఉత్తరం: శ్రీ రాధ సత్యనారాయణ ఆస్తి, దక్షిణం: శ్రీ కొండల లక్ష్మీనారాయణ ఆస్తి/ ఆస్తి ఐడి: IDIB7068385572	18-01-2024 / 13-06-2024 / రూ 20,04,167/- తేది 15-01-2026 నాటికి + అదనపు వడ్డీ, ఖర్చులు ఇతర ఖర్చులు మరియు దానిపై అయిన వ్యయాలు	రూ. 34,30,000/- / రూ. 3,43,000/- / రూ. 10,000/-

ఇ వేలం జరిగే తేది మరియు సమయం: తేది 10-02-2026 (మంగళవారం) ఉదయం 11-00 గం॥ల నుంచి సా॥ 5-00 గం॥ల వరకు 10 నిమిషాల పరిమితి లేని పొడిగింపుతో
ఇఎండి మరియు పత్రాల సమర్పణకు గల ఆఖరి తేది మరియు సమయం: తేది 09-02-2026 (ఆన్‌లైన్ ద్వారా) నాటి ఉదయం 11-00 గం॥లు
ఆస్తులు తనిఖీకి గల తేది మరియు సమయం: తేది 20-01-2026 నుంచి 07-02-2026 వరకు, ఉదయం 10-00 గం॥ల నుంచి సా॥ 4-00 గం॥ల మధ్యన (బ్యాంకు నుంచి ముందుగా అనుమతి పొంది) తమ స్వంత ఖర్చులతో
రిజిస్ట్రేషన్ & లాగిన్ మరియు బిడ్డింగ్ నిబంధనలకు https://baanknet.com లోనూ చూడండి, అమ్మకం విపులీకరించిన నియమ నిబంధనలకు, https://baanknet.com లో ఏర్పాటైన లింకు చూడండి, ఇతర వివరాలకై సంప్రదించండి: మొబైల్: 8372016313 వెబ్‌సైటు https://baanknet.com లో ఆస్తి వివరాలు వెతికేటప్పుడు పైన వివరించిన ఆస్తి ఐడి నెంబరును పాటదారులు వినియోగించవలెను.
2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 9(1) / 8(6) క్రింద ఇచ్చిన చట్టపర 15/30 రోజుల అమ్మకం ప్రకటన
రుణగ్రస్తులు/గ్యారంటీదారులకు ఇందుమూలంగా ప్రకటించడమేమనగా ఇ-వేలం జరిగే తేదికి ముందుగా అప్పటి వరకు అయిన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతోపాటు మొత్తం బకాయిలను చెల్లించవలెను. అటుల చెల్లించనిచో ఆస్తి వేలం వేయబడును / అమ్మబడును. మరియు ఇంకా ఏమైనా బకాయి యున్నచో వడ్డీ మరియు ఖర్చులతో సహా వసూలు చేయబడును.

స్థలం: బరంపురం
తేది: 20-01-2026
సం/- అధీకృత అధికారి ఇండియన్ బ్యాంకు

ఆదర్శమూర్తికి అశ్రునివాళి



మీ రూపం మా కళ్లు ఎదుటనే ఉంది...
మీ మాటలు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి..
మీ చిరునవ్వు మాకు కనిపిస్తూనే ఉంది..
మీరు లేరనే మాట మా శ్వాసకు అడ్డుపడుతూనే ఉంది..
మీరు భౌతికంగా మా మధ్య లేకున్నా.. మా హృదయాలలో
మీ స్థానం పదిలం... శోకతప్త హృదయాలతో..

భార్య: శ్రీమతి ధర్మాన సరోజినమ్మ

కుమారులు - కోడళ్లు - మనుమలు - మనుమరాండ్రు
ధర్మాన శ్రీనివాసరావు - లత - జాహ్నవి, జశ్వంత్
ధర్మాన నాగరాజు - పద్మ - సాయిమణికంఠప్రణీత్
అన్నదమ్ముల కుమారులు మరియు మేనల్లుళ్ల కుమారులు

తోటల్లుడు - మరదలు (మేనకోడలు)
చల్ల భగవాన్ - సావిత్రి
వారి పిల్లలు - మనుమలు, మనుమరాండ్రు
చల్ల సుప్రజ - సాదు మోహనరావు - మనోజ్ఞ, పూర్వి ప్రజ్ఞ
పంచాయితీ సెక్రటరీ జూనియర్ లెక్చరర్
చల్ల వనిత - బోయిన శివరాం - దేవాన్షిక
(సాఫ్ట్‌వేర్) (సాఫ్ట్‌వేర్)
చల్ల మనీషా - ఉంగటి చంద్రశేఖర్ - మయాంక్ కిషోర్
B.Tech లోకోపైలట్

కీ॥శే॥ దోకి బుచ్చి క్రిష్ణమూర్తి గారు
కీ॥శే॥ దోకి మోహనరావు గారు
దోకి వెంకటరమణ గారు
మరియు వారి కుటుంబసభ్యులు

కీ॥శే॥ శ్రీ ధర్మాన చిన్నబాబు గారు
జననం: 01-04-1946 కొత్తపేట గ్రామం, కోటబొమ్మాళి (మండలం) మరణం: 12-01-2026

పెద్దకర్మ: తేది 23-01-2026 శుక్రవారం కొత్తపేట జంక్షన్‌లో మా స్వగృహము నందు జరుగును.

శ్రీసాయి శ్రీనివాస మెడికల్ & జనరల్ స్టోర్స్ కొత్తపేట (జంక్షన్), 9849918655, 7702388111

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

వీరవసంతేశ్వరస్వామి సేవలో ఎమ్మెల్యే

గార మండలం శాలిహుండం కొండపై కొలువైన వీరవసంతేశ్వరస్వామిని గురువారం ఎమ్మెల్యే గొండు శంకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సముదాయంలో నిర్వహిస్తున్న క్రతువుల్లో పాల్గొన్నారు. కళింగపట్నంలో రెడ్డీస్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ఆధునికీకరించిన ఆసుపత్రిని ఎమ్మెల్యే ప్రారంభించారు. - న్యూస్‌టుడే, గార(శాలిహుండం)

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ(రామలక్ష్మణ), కీర్తిక, సన్‌మ్యాక్స్ : **మన శంకరవరప్రసాద్‌గారు** ★ కిన్నెర : **భర్త మహాశయులకు విజ్ఞప్తి** ★ మారుతి, సూర్య : **అనగనగా ఒక రాజు** ★ సరస్వతి : **రాజాసాబ్** ★ కీర్తన : **నారీ నారీ నడుమ మురారీ** - న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: మెట్టక్కివలస పుట్టవీధిలో పాడుబడిన చక్కెర కర్మాగారం ఉంది. దీంతో స్థానిక నివాస గృహాల్లోకి విషసర్పాలు వస్తున్నాయి. **- శ్రీను, స్థానికుడు** ★ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం. **- టి.రవి, కమిషనర్, ఆమదాలవలస**

?: కుద్దిరాం గ్రామం శివారు కాలనీలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది. **- ఎర్రయ్య, స్థానికుడు** ★ పరిశీలించి, తీగలు సరిచేస్తాం.

- శ్రీనివాసరావు, విద్యుత్తు శాఖ ఏఈ, ఆమదాలవలస

- న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆదిత్యుడిని దర్శించుకున్న ఆర్టీసీ ఎండీ

అరసవల్లిలో కొలువైన సూర్యనారాయణస్వామిని గురువారం ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అనివెట్టి మండపంలో ప్రధానార్చకుడు ఇప్పిలి శంకరశర్మ, అర్చకులు వేదాశీర్వచనం పలికి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. ● ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని అతిథి గృహంలో ఆయనతో భేటీ అయ్యారు. జిల్లాలో ప్రజారవాణా వ్యవస్థ బలోపేతం, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం తదితర అంశాలపై చర్చించారు.

- న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, నేరవార్తా విభాగం

ఆ కూడళ్లు.. ప్రమాదాలకు నిలయాలు

హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రికలు లేకపోవడంతో అవస్థలు

- న్యూస్‌టుడే, పొందూరు

ఆమదాలవలస నియోజకవర్గంలోని పలు కూడళ్ల వద్ద మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. ఆయా ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, సూచికలు, వేగ నియంత్రికలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఆర్ అండ్‌బీ శాఖాధికారులు పట్టించుకోకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మలుపులు వద్ద, నిత్యం వాహనాలు తిరిగే ప్రాంతాల్లో అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో పలు కూడళ్ల పరిస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం.

రాపాక గ్రామ సమీపంలో ప్రమాదకరంగా మలుపు

మండలాల్లో ఇలా..

● పొందూరు మండలం రాపాక మీదుగా దళ్లవలస, కింతలి, కనిమెట్ట, గోకర్ణపల్లి, బాణాం, రెడ్డిపేట తదితర గ్రామాల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ● ఆమదాలవలస మండలం బొబ్బిలిపేట, తిమ్మపురం, మండాది, శ్రీరామవలస, కృష్ణాపురం, రామచంద్రపురం, పొన్నాంపేట, కొర్లకోట, జొన్నవలస, మునగవలస, లక్ష్ముండుపేట తదితర గ్రామాల్లో మలుపుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేవు. ● సరుబుజ్జిలి మండలం రొట్టవలస, పురుషోత్తపురం, పాలవలస, యరగాం, శాస్త్రులపేట, మతలాబుపేట తదితర గ్రామాల్లో మలుపుల వద్ద వేగ నియంత్రికలు, సూచికలు ఏర్పాటు చేయలేదు. ● బూర్జ మండలం వైకుంఠపురం, ఉప్పినివలస, బూర్జ, నీలదేవిపురం, గుత్తావిల్లి, నారాయణపురం తదితర గ్రామాల్లో మలుపులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి.

ఇదీ పరిస్థితి..

మలుపుల వద్ద పనికిరాని మొక్కలు ఏపుగా పెరగడంతో పాటు ఎలాంటి సూచికలు లేకపోవడంతో ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. అధికారులు కనీసం వాటిని తొలగించే చర్యలు చేపట్టడం లేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో మలుపుల వద్ద ప్రయాణం ప్రాణసంకటంగా మారుతోందని, అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం

మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రికల ఏర్పాటుపై ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి పనికిరాని మొక్కలు తొలగించి, సూచిక బోర్డులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - గణపతి, డీఈ, ఆర్‌అండ్‌బీ శాఖ, ఆమదాలవలస

శిరస్త్రాణ ధారణతో కుటుంబానికి భరోసా

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం ధరిస్తే వారితోపాటు కుటుంబానికి భరోసా లభిస్తుందని.. 18 ఏళ్ల లోపు పిల్లలు డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమని ఆర్టీవో అనీల్ అన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం గూడెంలో నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించడానికి సిద్ధం చేసిన సంచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఎంఈవో శిరీష, సొసైటీ కార్యదర్శి రెడ్డి దినేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న ఆర్టీవో అనీల్

పాడి పరిశ్రమతోనే రైతులకు ఆదాయం

పాడిపశువును పూజిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పాడి పరిశ్రమతోనే రైతులకు ఆదాయం వస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం పశు వైద్యశాల ఆవరణలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ), పశుసంవర్థక శాఖ సంయుక్తంగా నిర్వహించిన పాడి రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పశువుల కొనుగోలు, పశుగ్రాసం, గోశాలల ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ ఇస్తోందన్నారు. ఆత్మ ఏడీ, పశు సంవర్థక శాఖ జేడీ నారాయణరావు, మున్సిపల్ మాజీ అధ్యక్షురాలు తమ్మినేని గీతాసాగర్, తెదేపా జిల్లా అధ్యక్షుడు రమేష్, నాయకులు పాల్గొన్నారు.

మురుగు వెళ్లేదెలా..?

బాణాం గ్రామ ప్రధాన వీధిలో మురుగు కాలువలు లేక వాడుకనీరు రహదారిపై నిల్వ ఉండటంతో దుర్వాసనతోపాటు దోమల బెడద ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మురుగు కాలువలను నిర్మించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, పొందూరు

సమస్యల వలయంలో కాలనీ

గత ప్రభుత్వ హయాంలో రావివలస, సుభద్రాపురం, బొడ్డపాడు, తాళ్లవలస గ్రామాలకు సంబంధించి 46 మందికి ఇళ్ల స్థలాలతోపాటు ఇళ్లు మంజూరు చేశారు. ఆ కాలనీలో రోడ్లు, కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గృహనిర్మాణశాఖ ఏఈ రమేష్‌ను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

- న్యూస్‌టుడే, లావేరు

స్పందించండి.. తీగలు తొలగించండి

వంజంగి గ్రామంలో ఇళ్లపై నుంచి విద్యుత్తు తీగలు వేలాడుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. ఇళ్లపై నుంచి విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయని, భారీ వాహనాలు వచ్చినప్పుడు విద్యుత్తు తీగలు తగలడంతో తెగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లపై, గ్రామ మధ్యలో ఉన్న తీగలు తొలగించాలని కోరుతున్నారు. పరిశీలించి, చర్యలు చేపడతామని విద్యుత్తు శాఖ ఏఈ రవికుమార్ తెలిపారు.

- న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

కంపు కొడుతోంది..!

కింతలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ప్రధాన రహదారి పక్కన చెత్త నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోందని వాహనదారులు పేర్కొంటున్నారు. దీంతో అవస్థలు పడుతున్నామని స్థానికులు అంటున్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చెత్తను తొలగించేలా చర్యలు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, పొందూరు

మలుపులో భయం భయం

గార మండలం కొమరవానిపేట-బచ్చువానిపేట గ్రామాల మధ్య రహదారిలో మలుపు ప్రమాదకరంగా ఉంది. ఎదురుగా వచ్చే వాహనాలను చోదకులు గుర్తించలేకపోతున్నారు. ఆ ప్రాంతంలో ప్రమాద హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని.. రెండు వైపులా పనికిరాని మొక్కల్ని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ శాఖ ఏఈ గోవిందరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా రహదారి అభివృద్ధికి ప్రతిపాదించామని.. ఉన్నతాధికారుల నుంచి అనుమతి రాగానే పనులు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, గార (కొమరవానిపేట)

గిడుగు రామ్మూర్తి విగ్రహావిష్కరణ

గిడుగు రామ్మూర్తి పంతులు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

లావేరు, న్యూస్‌టుడే: లావేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం గిడుగు రామ్మూర్తి పంతులు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాళ్లవలస గ్రామానికి చెందిన పిసిని చంద్రశేఖరరావు జ్ఞాపకార్థం కుమారుడు పిసిని వసంతరావు దంపతులు బహూకరించిన రామ్మూర్తి విగ్రహాన్ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జగన్నాథరావు ఆవిష్కరించారు. ❖ విజయనగరంలో ఏర్పాటు చేస్తున్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయానికి గిడుగు రామ్మూర్తి పేరు పెట్టాలని గిడుగు దర్శనం పుస్తక రచయిత డాక్టర్ అల్లంశెట్టి చంద్రశేఖరరావు అన్నారు. పొందూరు రెండో నంబరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం గిడుగు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కొండలరావు, వడగా సూర్యారావు, జనార్దనరావు పాల్గొన్నారు.

నిస్వార్థ నేత అప్పలసూర్యనారాయణ

అప్పలసూర్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, నాయకులు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: రాజకీయాల్లో నిస్వార్థంగా పని చేసి ప్రజల మెప్పు పొందిన నాయకుడు గుండ అప్పలసూర్యనారాయణ అని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అరసవల్లిలో గురువారం అప్పలసూర్యనారాయణ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, కుమారుడు గంగాధర్‌ను పరామర్శించారు. ముక్కుసూటి మనస్తత్వం, నిజాయతీ గల రాజకీయవేత్త అని కొనియాడారు. మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, వైకాపా పట్టణ నాయకులు సాధు వైకుంఠరావు, జల్లు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఇప్పిలి విద్యార్థులు

గైడ్ టీచర్ ఉమామహేశ్వరితో విద్యార్థులు ఇప్పిలి సంజన, పిల్ల అలేఖ్య తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: 2022 నుంచి వరుసగా అటల్ మారథాన్, స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో శ్రీకాకుళం గ్రామీణ మండలం ఇప్పిలి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికవుతున్నారు. ఈ సందర్భంగా ఇక్కడ చదువుతున్న విద్యార్థులు ఇప్పిలి సంజన, పిల్ల అలేఖ్య, గైడ్ టీచర్ ఎస్.ఉమామహేశ్వరిలకు గణతంత్ర వేడుకలకు ఆహ్వానం లభించింది. విద్యార్థులు తయారు చేసిన అవర్ స్కూల్ ఎలక్ట్రిసిటీ బిల్ ఈస్ నిల్ విత్ మై డివైస్ జాతీయ స్థాయిలో టాప్ 1,000లో స్థానం దక్కించుకోగా, అటల్ షీ ప్రినూర్ ప్రోగ్రాంలో 30వ స్థానంలో నిలిచింది. ఏఐఎం విభాగం తరఫున సంజనతోపాటు ఆరుగురు విద్యార్థులకు రాష్ట్రపతి భవన్‌లో ఎట్‌హోంలో పాల్గొనడానికి ప్రత్యేక ఆహ్వానం అందింది. వీరు శుక్రవారం దేశ రాజధానికి బయలుదేరుతున్నారు.

జాతీయ స్థాయి పెన్‌కాక్ సెలాట్ పోటీలకు ఎంపిక

క్రీడాకారులతో కోచ్, కార్యవర్గ ప్రతినిధులు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ఉత్తరాఖండ్‌లో జరగనున్న మూడో అఖిల భారత పెన్‌కాక్ సెలాట్ పోటీలకు జిల్లా నుంచి 15 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన అంతర్ పాఠశాలల రెండో రాష్ట్రస్థాయి పోటీల్లో వీరంతా ఉత్తమ ప్రతిభ చూపారు. ఈ నెల 28 నుంచి జరిగే పోటీల్లో పాల్గొనడానికి 25న జిల్లా నుంచి బయలుదేరనున్నారు. ఈ సందర్భంగా వారిని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు రేగిడి దయామయ, ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణ్ నాయుడు, కోచ్, రిఫరీ హెడ్ ఎం.వెంకటరావు, కోచ్‌లు ఎం.గౌతమి, వై.హేమంత్‌కుమార్ అభినందించారు.

అక్రమ మద్యం స్వాధీనం

లావేరు, న్యూస్‌టుడే: గుమ్మడాం గ్రామంలో మద్యం అక్రమంగా విక్రయిస్తుండటంతో లావేరు పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గంధవరపు రమణ వద్ద మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఎం.రాజారావు తెలిపారు.

చురుగ్గా ఈ-నమోదు ప్రక్రియ

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కుటుంబ పింఛనుదార్లకు స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం జీవిత ధ్రువపత్రాలు అందజేశారు. ఈ నెల 2న ప్రారంభమైన ఈ-నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని, ఇప్పటి వరకు 401 మందికి అందించామని విశ్రాంత ఉద్యోగుల కార్యదర్శి అంకం ధర్మారావు తెలిపారు.

ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం చెన్నైకు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ఆటోమొబైల్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 150 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. శ్రీకాకుళం, ఆమదాలవలస, సీతంపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన వారు పాల్గొన్నారు. వీరికి ఉచితంగా వసతి, భోజన సౌకర్యాలు కల్పించి నెలకు రూ.20 వేల వేతనం ఇస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కళాశాల ప్రధానాచార్యుడు కె.నారాయణరావు, విభాగాధిపతి జి.దామోదరరావు, టీపీవో బి.తులసీరావు, పరిశ్రమ హెచ్‌ఆర్ ప్రతినిధులు బెన్నీ, అరవింద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ కండక్టర్‌గా పురుషోత్తపురం వాసి

ఆర్టీసీ ఎండీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శ్రీనివాసరావు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన పురుషోత్తపురం వాసి ఆర్టీసీ కండక్టర్ సనపల శ్రీనివాసరావును అధికారులు అవార్డుతో సత్కరించారు. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో గురువారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో ఆర్టీసీ ఎండీ డి.తిరుమలరావు మాట్లాడుతూ ప్రయాణికులతో స్నేహపూర్వకంగా వ్యవహరించినందుకు అవార్డుతోపాటు ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. డిపో మేనేజరు అమరసింహుడు పాల్గొన్నారు.

రీసర్వేలోనే సమస్యలు పరిష్కారమవ్వాలి

ఎచ్చెర్ల, రణస్థలం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న రీసర్వేలో రైతుల భూ సమస్యలు పరిష్కారమయ్యేలా సిబ్బంది చొరవ తీసుకోవాలని రీసర్వే జిల్లా పరిశీలకుడు బి.దుర్గాప్రసాద్ సూచించారు. తోటపాలెంలో రీసర్వే ప్రక్రియను గురువారం పరిశీలించారు. ❖ రబీ కాలంలో రైతులు సాగు చేస్తున్న అన్ని పంటల వివరాలు ఈ-పంటలో ఫిబ్రవరి 20 లోగా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాథస్వామి అన్నారు. అర్జునవలసలో జరుగుతున్న నమోదు ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు.

విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), జి.సిగడాం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో ఎ.రవిబాబు అన్నారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. సామాజిక బాధ్యతతో వ్యవహరించేలా తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శి వాగ్దేవి, శిక్షకులు పాల్గొన్నారు. జి.సిగడాం మండలం బాతువ, ఎందువ, గెడ్డకంచరాం ఉన్నత పాఠశాలలను డిప్యూటీ డీఈవో విజయకుమారి సందర్శించారు.

మాట్లాడుతున్న డీఈవో రవిబాబు

అల్పాహారం ఇచ్చి... ఆకలి తీర్చి

స్పందనకు వందనం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: అక్కులపేట జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గురువారం సాయంత్రం అక్కులపేట-వేణమ్మపేట సత్యసాయి సేవా సమితి సభ్యులు అల్పాహారం అందించారు. గతనెల 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి సత్యసాయి విద్యాజ్యోతి జిల్లా అధ్యక్షుడు ఎం.జనార్దనరావు, సమితి సభ్యులు స్పందించారు. ఈ మేరకు విద్యార్థులకు సమోసా, శీతల పానీయాలు పంపిణీ చేశారు.

వ్యర్థాల తొలగింపు

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మేజరు పంచాయతీలోని ప్రధాన రహదారి కొత్తవీధి నుంచి నాయుడు వీధికి వెళ్లే మార్గంలోని కాలువలో మురుగు నిలిచింది. దీంతో దోమల బెడద ఎక్కువైందని స్థానికులు తెలపడంతో ఈనెల 22న 'మురుగు.. ముందుకెళ్లదు..' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనానికి పంచాయతీ సిబ్బంది స్పందించి కాలువలు శుభ్రం చేశారు.

విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

లావేరు, న్యూస్‌టుడే: కొత్తరౌతుపేటలో వ్యవసాయానికి త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా నియంత్రిక షార్ట్‌సర్క్యూట్ వల్ల దగ్ధమైంది. ఈనెల 22న 'ట్రాన్స్‌ఫార్మర్ దగ్ధం' శీర్షిక 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రణస్థలం డివిజన్ ఏడీఈ అప్పలరాజు, జేఈ శ్యామ్‌సుందర్ గురువారం పరిశీలించి నియంత్రికకు మరమ్మతులు చేపట్టడంతోపాటు కొత్త కేబుల్ ఏర్పాటు చేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

ఆదిత్యాలయంలో నిత్యాన్నదానానికి గురువారం శ్రీకాకుళం నగరానికి చెందిన గెంబలి అప్పారావు రూ.1,01,116 విరాళమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం అనివెట్టి మండపంలో ఆయనకు అర్చకులు వేదాశీర్వచనం పలికి చిత్రపటం అందజేశారు.

- న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

కొండచిలువ హతం

గార మండలం శ్రీకూర్మం పంచాయతీ పరిధి వత్సవలస వెళ్లే దారిలో బాణాపురం వద్ద కొండచిలువను చూసి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. గమనించిన స్థానికులు దాన్ని హతమార్చారు. సుమారు 15 అడుగుల పొడవు ఉంటుందని తెలిపారు. - న్యూస్‌టుడే, గార (శ్రీకూర్మం)

భూగర్భ జలాలు తోడేసే పరిశ్రమలు మాకొద్దు

రణస్థలం: నగరప్పాలెంలో శీతల పానీయాల పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గ్రామస్థులు గురువారం ఆందోళనకు దిగారు. దీనివల్ల భూగర్భజలాలు అడుగంటిపోతాయని, వ్యవసాయం కూడా చేసుకోలేక జీవనాధారం కోల్పోతామని నిరసన వ్యక్తం చేశారు. ఉదయం ప్లాంట్ పనులు ప్రారంభించగా భూగర్భ జలాలు తోడేసే పరిశ్రమలు మాకొద్దు అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఎస్సై చిరంజీవి అక్కడికి చేరుకొని అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పి ఆందోళనను విరమింపజేశారు.

ఆందోళన చేస్తున్న నగరప్పాలెం గ్రామస్థులు

అడ్డగోలుగా అమ్మేస్తున్నారు.. అడ్డంగా దోచేస్తున్నారు..!

అధిక ధరకు ఎరువులు విక్రయిస్తున్న వ్యాపారులు

- న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం (రాగోలు)

రబీ సాగు ప్రారంభమవడంతో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. ప్రభుత్వం నుంచి తగినంత సరఫరా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది దుకాణదారులు ఎరువులను ప్రభుత్వ నిర్దేశిత ధరల కంటే ఎక్కువ ధర విక్రయిస్తుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. మంచి దిగుబడులు రావాలన్నా, చీడపీడలు నివారించాలన్నా పురుగు మందుల వినియోగం తప్పనిసరి కాబట్టి వేరే దారి లేక ధరలు పెంచినా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమపై అదనపు భారం పడుతోందని వాపోతున్నారు.

ఇదీ పరిస్థితి..

ఎక్కడికక్కడ అధికారులు దాడులు చేస్తున్నా వ్యాపారుల్లో మార్పు రావడం లేదు. కొన్ని దుకాణాల్లో యూరియా కొంటే దానితో పాటు వేరే ఏదో ఒక పురుగు మందు కొనాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఎరువులు లేవని చెప్పడంతో రైతులు దిక్కుతోచక వ్యాపారులు చెప్పినట్లే చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

అమ్మకాల తీరు ఇలా..

ఎరువులు	ప్రభుత్వ ధర (రూ.) (50 కిలోల బస్తా)	వ్యాపారులు అమ్ముతుంది
యూరియా	280	410
డీఏపీ	1,360	1,500
పొటాష్	1,780	1,900
డీఎంఎస్	700	1,100

ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నారు. రూ.750 సీఎంఎస్ బస్తాను రూ.1,100కు కొనుగోలు చేశాను. మా అవసరాన్ని వ్యాపారం చేస్తున్నారు. ఎవరికి చెప్పాలో తెలియని దుస్థితి. కనీసం షాపు ఎదుట రేట్ల పట్టికను ఏర్పాటు చేసినా కొంతమేర వీటిని అరికట్టొచ్చు.

- రైతు, ఇప్పిలి గణేశ్వరరావు, ఇప్పిలి గ్రామం, శ్రీకాకుళం మండలం

చర్యలు తీసుకుంటాం..

ఎరువుల దుకాణాలను ఎప్పటికప్పుడు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాం. రైతుల ఫిర్యాదుల మేరకు దుకాణదారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నాం. అన్నదాతలు న్యాయం జరగలేదని భావిస్తే... 83310 56228 నంబరుకు సంప్రదించండి.

- పి.నవీన్, మండల వ్యవసాయ అధికారి

సిమ్యులేషన్ అనువర్తనాలతో మెరుగైన ఫలితాలు

మాట్లాడుతున్న ఐఐటీ మద్రాస్ ఆచార్యులు ప్రసాద్ పట్నాయక్

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఫ్లూయిడ్ డైనమిక్స్‌లో సిమ్యులేషన్ అనువర్తనాలతో మెరుగైన ఫలితాలు పొందొచ్చని, ఈ నైపుణ్యాలు విద్యార్థులు పెంపొందించుకోవాలని మద్రాసు ఐఐటీ ఆచార్యులు బి.ఎస్.వి.ప్రసాద్ పట్నాయక్ సూచించారు. శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్లూయిడ్ డైనమిక్స్ పరిశోధన, అనువర్తనాలు అనే అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రధానాచార్యుడు ఎస్.సి.వి.రమణమూర్తినాయుడు పాల్గొన్నారు.

స్వదేశీ ఉత్పత్తులే వినియోగించాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: స్వదేశీ ఉత్పత్తుల వినియోగంతో దేశ ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.పోలినాయుడు అన్నారు. స్వదేశీ జాగరణ్ మంచ్ ఉత్తరాంధ్ర విభాగం ఆధ్వర్యంలో కన్వీనర్ హెచ్.శేషగిరి అధ్యక్షతన గురువారం నగరంలో రన్ ఫర్ స్వదేశీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పౌరులందరూ స్వదేశీ ఉత్పత్తులే వినియోగించాలని కోరారు. అధ్యాపకుడు ఎస్.శశిభూషణ్, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుడికి నివాళి

రణస్థలం, న్యూస్‌టుడే: మండలం కోష్ట గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నేత పి.లక్ష్మణరావు అనారోగ్యంతో మృతిచెందటంతో జరిగిన అంతిమసంస్కారంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. తెదేపా నేతలు జగన్నాథం, అప్పడుదొర, ఆసిరినాయుడు, చిన్నారావు, ప్రజలు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు తిరుపతి

శుక్రవారం జనవరి 23, 2026 5

ఫిబ్రవరి 10 నుంచి భవుని బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే నెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని శాఖల సమన్వయం అవసరమని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు సంయుక్తంగా పేర్కొన్నారు. ముక్కంటి ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి ఆవరణలో గురువారం జిల్లా ఉన్నత స్థాయి అధికారులతో బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచనలు చేశారు. ఆలయానికి సమీపంలో ఎలాంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టకుండా చూడాలని ఆదేశించారు. స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సం రోజున ఏ ఒక్క బాల్య వివాహం జరగడానికి అవకాశం ఇవ్వొద్దని.. వీఐపీలను టైంస్లాట్ ద్వారా దర్శనాలకు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని నిర్దయించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణకు సంబంధించిన గోడప్రతులు ఆవిష్కరించారు.

వాయులింగేశ్వరుని దర్శించుకుని బయటకు వస్తున్న కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు తదితరులు

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 74,056 మంది భక్తులు దర్శించుకున్నారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద 10 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శుక్రవారం మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండు వేల టోకెన్లు జారీ చేశారు.

ఒక్కరోజులో చుట్టేద్దాం..

తిరుపతిలో పర్యాటకశాఖ ప్రత్యేక ప్యాకేజీలు

వివిధ ప్రాంతాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులు చుట్టు పక్కల ప్రాంతాలను ఒక్క రోజులో చుట్టిరావడానికి ఎక్కువగా ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తుంటారు. కొందరికి ఏయే ప్రదేశాలు చుట్టిరావాలో అవగాహన ఉండదు. అందుకే ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ, తితిదే సంయుక్తంగా పలు స్థానికాలయాలను సందర్శనకు ప్రత్యేక పర్యాటకశాఖ ప్యాకేజీ టూర్‌లు అమలు చేస్తోంది. తిరుపతి పరిసర ప్రాంతాల్లోని ప్రముఖ ఆలయాలను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తోంది.
– న్యూస్‌టుడే, తిరుపతి(నగరపాలిక).

ప్రయోజనాలు..

- ఆలయాల దర్శన వేళల్లో స్పష్టత. వేచిచూడాల్సిన అవసరం లేకుండా నేరుగా దర్శనం.
- ఆలయాల చరిత్రను తెలిపేందుకు బస్సుల్లో గైడ్ ఉంటారు.
- తక్కువ ఖర్చుతో అన్ని ప్రముఖ ఆలయాల సందర్శన.
- ఎక్కువ మంది వెళ్లాలనుకుంటే ప్రత్యేక వాహనాలు, కోరుకున్న ప్రాంతం నుంచి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటారు.

స్థానికేతర కోవెలలు..

కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, నాగలాపురం శ్రీ వేదనారాయణస్వామి ఆలయం, నారాయణవనంలోని శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, నగరిలోని శ్రీ కరియ మాణిక్య స్వామి ఆలయం, బుగ్గలోని అన్నపూర్ణసమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, సురుటుపల్లెలోని శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయం సందర్శించి తిరుపతికి చేరుకోవచ్చు.

టూరిజం బస్సులో బయలుదేరుతున్న యాత్రికులు

సమయం: ఉదయం **8.30** నుంచి **9.30** గంటల వరకు బస్సులు ఉంటాయి. **టికెట్ ధర:** రూ. **550**

స్థానిక ఆలయాలు

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, తొండవాడ ఆగస్త్యేశ్వర స్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం, తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయం, వకుళా మాత ఆలయం, గోవిందరాజస్వామి ఆలయం వద్ద బస్సు నుంచి దింపుతారు.

సమయం: ఉదయం **6** నుంచి మధ్యాహ్నం **2** వరకు బస్సులు ఉంటాయి. **టికెట్ ధర:** రూ. **250**.

- స్థానికాలయాల ప్యాకేజీతో పాటు శ్రీకాళహస్తికి రూ. **450**, కాణిపాకం సందర్శనకు రూ. **550** వసూలు చేస్తారు.
- తిరువణ్ణామలై, వేలూరు గోల్డెన్ టెంపుల్, కాణిపాకం ఆలయాల సందర్శనకు ఏసీ బస్సుకు రూ. **1200** వసూలు చేస్తారు.

శ్రీకాళహస్తి టూర్

తిరుపతిలో ఉదయం 9 గంటలకు బయలుదేరి తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, వికృతమాలలోని సంతాన సంపద వేంకటేశ్వర స్వామి ఆలయం, గుడిమల్లంలోని శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయం, తొండమనాడులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుపతిలోని కపిలేశ్వర స్వామి ఆలయం సందర్శించవచ్చు.

టికెట్ ధర: నాన్ ఏసీ బస్‌లో ఒకరికి రూ. **450**.

బస్సులు ఎక్కడుంటాయి..?

బస్సులు తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం యాత్రికుల వసతి సముదాయాలలో అందుబాటులో ఉంటాయి. అక్కడి పర్యాటకశాఖ సమాచార, రిజర్వేషన్ కార్యాలయాల్లో ప్యాకేజీల సమాచారం పొందవచ్చు.

వివరాలకు: 9848007033, 0877- 2289123

నీటి కష్టాలే ఐఏఎస్‌ని చేశాయి..!

- తిరుపతి కమిషనర్ మౌర్య విజయ ప్రస్థానం

ఆమె ఐఏఎస్ కావడానికి నాలుగుసార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. అయినా తన లక్ష్యాన్ని మాత్రం వదులుకోలేదు. ఐదేళ్ల నిరీక్షణను ఆత్మవిశ్వాసంగా మార్చుకున్నారు. ఆ పట్టుదలే ఐదో ప్రయత్నంలో ఆలిండియా 100వ ర్యాంకుతో ఆమెను విజయతీరానికి చేర్చింది. ఆ మొక్కవోని ధైర్యమే. నేటి తిరుపతి నగర పాలక కమిషనర్ మౌర్య (ఐఏఎస్).
ఈనాడు డిజిటల్, తిరుపతి:

ఆ రోజే బలమైన ముద్ర

నా బాల్యం వైఎస్సార్ కడప జిల్లా నాగులుపల్లెలో గడిచింది. అది 1990ల నాటి మాట. బిందెడు నీళ్ల కోసం మైళ్ల దూరం నడిచి చెరువుకు వెళ్లడం నేను చూశా. ఆ కష్టాన్ని తీర్చడానికి ఒకరోజు కలెక్టర్ వచ్చారు. ఆయన పెన్నుతో చేసిన ఒక్క సంతకం.. మా ఊరికి నీటి ట్యాంకును తెచ్చింది. ఆ రోజే నా మనసులో ఒక బలమైన ముద్ర పడింది. నేనూ కలెక్టర్ అవ్వాలి అని ఆనాటి ఆ కోరికే నన్ను నేడు ఈ స్థాయికి తెచ్చింది.

అమ్మ నమ్మకమే నా బలం..

దిల్లీలో ఐదేళ్ల పాటు సివిల్స్ పోరాటం అంటే మాటలు కాదు. అమ్మాయికి ఇంకా పెళ్లెందుకు చేయట్లేదు? ఎన్నాళ్లు చదివిస్తారు? అనే ప్రశ్నలు మా తల్లిదండ్రులకు ఎదురయ్యేవి. ఫెయిల్యూర్ వచ్చిన ప్రతిసారి నేను కుమిలిపోతుంటే మా అమ్మే నాకు కొండంత అండగా నిలిచింది. నాన్న ఆర్థికంగా భరోసా ఇచ్చారు. నా విజయంలో సగం వాటా మా అమ్మదే.

సాఫ్ట్‌వేర్ భర్త.. సపోర్టివ్ ఫ్రెండ్..

నా భర్త సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. వర్క్ ఫ్రమ్ హోమ్ వెసులుబాటు ఉండటంతో ఇంటి బాధ్యతలను, మా బాబు ఆలనాపాలనను ఆయన పంచుకుంటారు. ఒక మహిళ విజయం వెనుక అర్థం చేసుకునే భర్త ఉంటే, ఆమె ఎంత దూరమైనా ప్రయాణించగలదు అనడానికి ఆయనే నిదర్శనం.

మనసులో మాట..

- **కూచిపూడి నర్తకి:** చదువుతో పాటే కళనూ ప్రేమించా. బీటెక్ వరకు కూచిపూడి నేర్చుకుని, రాష్ట్ర స్థాయి వేదికలపై ప్రదర్శనలూ ఇచ్చా.
- **వంటల ప్రయోగాలు:** సివిల్స్ కోసం దిల్లీలో కష్టపడుతున్న రోజుల్లో.. దొరికిన కాస్త విరామంలో యూట్యూబ్ చూసి రకరకాల చైనీస్ వంటకాలు చేస్తూ ఒత్తిడిని జయించా.

ఇసుక దందా.. వారికి మామూలే

పెళ్లకూరు మండలంలోని స్వర్ణముఖి నదీ తీరంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. నియంత్రించాల్సిన పోలీసులు, రెవెన్యూ అధికారులు 'మామూలు'గా వ్యవహరిస్తున్నారు. పెళ్లకూరు రెవెన్యూ పరిధిలో రాణిగారితోట, పెళ్లకూరు మిట్ట, పెన్నేపల్లి, తాళ్వాయిపాడు, రావూలపాడు, చింతపూడి, పుల్లూరు, ముమ్మరెడ్డిగుంట, కప్పగుంటకండ్రిగ ప్రాంతాల్లో కొందరు నాయకులు ఒక్కో రీచ్‌లో 10-20 ట్రాక్టర్ల ద్వారా రాత్రీపగలు ఇసుక తవ్వుతున్నారు. మేనకూరు పారిశ్రామికవాడ ప్రైవేటు మిక్సర్ ప్లాంట్లకు సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. కలవకూరు సమీపంలో డిసిల్టింగ్ పేరుతో అడ్డగోలుగా యంత్రాలతో తవ్వుతున్నారు. తవ్వకాలతో ఫిల్టరు పాయింట్లు దెబ్బతింటున్నట్లు రైతులు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదు.

-న్యూస్‌టుడే, పెళ్లకూరు

జాతీయ రహదారులు 12.. ట్రామా కేర్ కేంద్రాలు 0

ఈనాడు– చిత్తూరు, తిరుపతి: ఉమ్మడి జిల్లాలో 12 జాతీయ రహదారులున్నాయి. నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. అయినా ఒక్క ట్రామా కేర్ కేంద్రం లేకపోవడం గమనార్హం. ప్రమాదం జరిగిన వెంటనే ఈ కేంద్రానికి తీసుకెళ్తే ప్రాణాలు కాపాడొచ్చు. అయినా వీటి ఏర్పాటుపై చొరవ చూపకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ప్రమాదం జరిగితే ప్రాణాలు వదులుకోవాల్సిందే

గతంలో బంగారుపాళ్యం మండలం మొగిలిఘాట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు

దైవ దర్శనానికి వచ్చి దివ్యాంగులుగా

దైవ దర్శనానికి వస్తూ ప్రమాదాల బారిన పడుతున్న వారిలో కర్ణాటక, తమిళనాడుకు చెందిన వారూ ఉంటున్నారు. నిద్ర మత్తులో వాహనం డివైడర్ దాటడం, ఓవర్‌టేక్‌లో అధిక వేగంతో మరో వాహనాన్ని ఢీ కొడుతోన్న సందర్భంలో ఐదు గురు ఉంటే కనీసం ముగ్గురు గాయాలపాలవుతున్నారు. వీరికి నామమాత్రంగా చికిత్స అందించి కుటుంబసభ్యులు వచ్చిన తర్వాత మెరుగైన చికిత్సకు సొంత రాష్ట్రాలకు తీసుకెళుతున్నారు. ట్రామా కేర్ కేంద్రాల్లోని నిపుణులైన వైద్యులకు వీటిపై సంపూర్ణ అవగాహన ఉంటుంది. ఫలితంగా

ఏటా 1,560 మంది మరణిస్తున్నా

- తిరుపతి జిల్లాలో ఏడు, చిత్తూరు జిల్లాలో ఐదు జాతీయ రహదారులున్నాయి.
- నెలలో పాదచారులు, వాహనదారులు కలిపి సరాసరిన 55 మంది వరకు మరణిస్తున్నారు. ఈ లెక్కన ఏడాదిలో సుమారు 660 మంది ప్రాణాలు విడుస్తున్నారు.
- క్షతగాత్రుల సంఖ్య 1,480 వరకు ఉంటోంది. ఇందులో శాశ్వత వైకల్యం బారిన పడే వారి శాతం 8- 10 శాతం.

ఉంటే ఉపయోగమేంటంటే?

జాతీయ రహదారుల పక్కన ఉన్న ఆసుపత్రుల్లో లేదా సమీపంలో ట్రామా కేర్ కేంద్రాలు ఉండాలని గతంలోనే కేంద్రం స్పష్టం చేసింది. భవన నిర్మాణం, వైద్య పరికరాల కొనుగోలుకు అవసరమైన నిధులను కేంద్రం కొంతవరకు ఇస్తుంది. ఇవి అందుబాటులోకి వస్తే ఆర్థో, ఎనస్తీషియా, జనరల్ సర్జన్, న్యూరో సర్జన్, ప్లాస్టిక్ సర్జన్, రేడియాలజిస్ట్ వంటి వైద్య నిపుణులు ఉంటారు. సీటీ స్కాన్, అల్ట్రా సౌండ్ స్కాన్, బ్లడ్ బ్యాంకు తదితర సదుపాయాలు ఉంటాయి.

ప్రతిపాదనలతో సరి

గతంలో చిత్తూరు జిల్లా వైద్యశాలకు ట్రామా కేర్ కేంద్రం మంజూరైనా నెల్లూరులోని ప్రజాప్రతినిధులు అక్కడికి మళ్లించుకున్నారు. నగరి, పలమనేరు, కుప్పం ప్రాంతీయ ఆసుపత్రుల్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినా ఆమోదం లభించలేదు. కొంతకాలం క్రితం బంగారుపాళ్యంలో పరిశీలించినా దానికీ మోక్షం కలగలేదు. తిరుపతి జిల్లాలో అసలు ప్రతిపాదనలే చేయకపోవడం గమనార్హం. రెండు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు చొరవ తీసుకుంటేనే ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటు సాధ్యమవుతుంది.

చరిత.. ఘనత.. చెదరకుండా

మోల్డింగ్ పనులకు సిద్ధం చేసిన కరక్కాయ, బెల్లం మిశ్రమం

ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలిసిన శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయం అత్యంత పురాతనమైనది. క్రీ.పూ. మూడో శతాబ్దం నాటిదిగా చెబుతుంటారు. ఏకశిలపై త్రిమూర్తులు బ్రహ్మ యక్షరూపం, విష్ణువు పరశురామావతారం, శివుడు పురుషలింగాకారంలో స్వర్ణముఖినది తీరంలో వెలిసిన అద్భుతం ఈ శివలింగం. త్వరలో ఈ పురాతన ఆలయానికి మహాకుంభాభిషేకం జరగనున్న నేపథ్యంలో అభివృద్ధి పనులు చేస్తున్నారు. సిమెంటు వాడకుండా నాటి ఆనవాళ్లు దెబ్బతినకుండా పాత విధానంలోనే పనులు పనులు చేపట్టారు. బెల్లం.. కరక్కాయ.. సున్నం..ఇటుకరాయిపొడి.. ఇసుక మిశ్రమాన్ని తగు మోతాదులో కలిపి మోల్డింగ్ పనులకు వినియోగిస్తున్నారు. – ఈనాడు, తిరుపతి

జేఈఈ మెయిన్స్‌కు 2,068 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్ సెషన్ వన్ పరీక్షలు గురువారం రెండో రోజు కొనసాగాయి. జూపార్కు రోడ్డులోని అయాన్ డిజిటల్ కేంద్రం, రేణిగుంట రోడ్డులోని చదలవాడ ఇంజినీరింగ్ కళాశాలలోని కేంద్రాల్లో 2,108 మంది విద్యార్థులకుగాను 2,068 మంది విద్యార్థులు హాజరైనట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తిరుపతి సమన్వయకర్త టి.కైలాసనాథ్ తెలిపారు.

సెమిస్టర్ ఫలితాల విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో డిసెంబరులో నిర్వహించిన బీపీఈడీ, ఎంపీఈడీ మూడో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల కార్యాలయ అధికారులు గురువారం తెలిపారు. విద్యార్థినులు ఫలితాలకోసం వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

104FM Tirupati Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

విద్యాశాఖలో డెప్యుటేషన్లు

నిబంధనలకు విరుద్ధంగా నియామకం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: మార్గదర్శకాలను పక్కనపెట్టి, పాలనాపరంగా ఉన్న వెసులుబాటును ఉపయోగించుకుని ఉమ్మడి జిల్లాలో విద్యాశాఖ, సమగ్ర శిక్షా కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎనిమిది మందిని డెప్యుటేషన్‌పై గురువారం రాత్రి నియమించారు. జిల్లా కార్యాలయాలకు పనిభారం అధికంగా ఉన్న సమయంలో ఇతర ప్రాంతాల నుంచి డెప్యుటేషన్‌పై ఒకరిద్దరిని నియమించేవారు. ఈసారి ఏకంగా జిల్లా కార్యాలయాల్లో పనిచేసే వారికి.. వారు కోరుకున్న ప్రాంతాల్లో నియమించడం సర్వత్రా విమర్శలకు దారితీసింది.

ఉమ్మడి జిల్లాలో ఎనిమిది మంది ఉద్యోగుల్లో ఎగువశ్రేణి సహాయకుల్లో నలుగురు, రికార్డు సహాయకులు ఇద్దరు, ముద్ర లేఖికులు, కార్యాలయ సహాయకుల్లో ఒకరికి డెప్యుటేషన్ ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం. వీరందరూ దీర్ఘకాలం ఒకేచోట పనిచేస్తున్నారని పూర్వ డీఈవో వరలక్ష్మి గతేడాది జులైలో బదిలీ చేశారు. వీరు అక్కడ విధులు చేపట్టి ఏడు నెలలు పూర్తికాకుండానే వారు కోరుకున్న ప్రాంతాలకు వెళ్లేందుకు భారీ మొత్తంలో నగదు ముట్టజెప్పారనే ప్రచారం జోరుగా సాగుతోంది. సమగ్ర శిక్షా, కార్వేటినగరం డైట్ కళాశాల, సత్యవేడు తదితర ప్రాంతాల నుంచి ఒకరు చొప్పున డెప్యుటేషన్‌పై తిరుపతి, చిత్తూరు తదితర ప్రాంతాలకు బదిలీ కావడం చర్చనీయాంశమైంది.

పనిభారంతో తీసుకున్నాం..

కార్యాలయాల్లో పని భారం అధికంగా ఉండటం వల్ల డెప్యుటేషన్‌పై సిబ్బందిని తీసుకున్నాం. ఇదంతా అంతర్గత సర్దుబాటు. ఇది తాత్కాలికం. –రాజేంద్రప్రసాద్, డీఈవో

గురుకులం పిలుస్తోంది

- 5వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాలు పేద విద్యార్థుల పాలిట ఆశా కిరణాలు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకోవడానికి ఆర్థిక స్తోమత, సౌకర్యాలు లేని నిరుపేదలు గురుకులాల వైపు మొగ్గు చూపుతారు. ఇక్కడ సీటు సాధిస్తే భవిష్యత్తు బంగారంగా మారుతుందని వారి అభిప్రాయం. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నత ప్రమాణాలతో ఇక్కడ విద్యాబోధన అందిస్తుంటారు. విద్యార్థులకు బోధనతో పాటు ఉచితంగా పుస్తకాలు, ఏకరూప దుస్తులు, వసతి, పౌష్టికాహారంతో పాటు అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. మెరుగైన విద్య, పూర్తిస్థాయి వసతులు ఉండటంతో ఏటా వీటిల్లో ప్రవేశాలకు పోటీ ఉంటుంది.

- న్యూస్‌టుడే, తిరుపతి (నగరం), కంభంవారిపల్లి

- అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, విద్యా ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నంబరుతో వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు సంబంధిత గురుకుల పాఠశాలల అధ్యాపకులను సంప్రదించాలి.

సీట్ల భర్తీ ఇలా..

- ఈ ఏడాది (2026-27) విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో నూతన ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఫిబ్రవరి 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెపుతున్నారు. కొన్నింటిలో 6, 7, 8, 9 తరగతుల్లో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయి. అర్హులైన విద్యార్థులు ఆ సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఎంపీసీ 40, బైపీసీలో 40 సీట్లు ఉన్నాయి. 5వ తరగతిలో ఒక్కో పాఠశాలలో 80 సీట్లు ఉన్నాయి. జిల్లాలో చిల్లకూరు, దక్కిలి, కోట, నాయుడపేటలో రెండు, పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వాకాడులో గురుకులాలు ఉన్నాయి.

వయసు

5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు పదకొండు సంవత్సరాల లోపుండాలి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం నాటికి 17 సంవత్సరాలు మించకూడదు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షకు మించరాదు.

విద్యార్హతలు

5వ తరగతిలో ప్రవేశాలకు ప్రభుత్వ, ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో 4వ తరగతి పూర్తి చేసి ఉండాలి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

అశ్రునివాళి

జననం: 04.01.1943

కీ॥ శే॥ రాయ శాంతమ్మ గారు

(W/o.రాయ వాసుదేవనాయుడు, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈ.ఓ (టిటిడి))

మరణం: 22.01.2026

మంచి మనసుకు ప్రతిరూపం... మమతానురాగాల మణిదీపం... మరువలేము నీ రూపం...
ఆత్మీయతను పంచిన అమృతమూర్తి... మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటిదీపం
శ్రీమతి రాయ శాంతమ్మ గారు 22.01.2026 గురువారం స్వర్గస్తులైనారు.

అంత్యక్రియలు: 23.01.2026వ తేది శుక్రవారం మ.2.00గం॥లకు తిరుపతి జిల్లా, పాకాల మండలంలోని మా స్వగ్రామం స్వర్ణ చినగోర్పాడు నందు జరుగును.

శోకతప్త హృదయాలతో...
కుమారుడు: డా॥ రాయ చంద్రశేఖర్‌నాయుడు
కుమార్తె: బొబ్బా వనజ మరియు కుటుంబసభ్యులు

(c) eenadu

నేడు శ్రీవారి ఆలయంలో వార్షిక విశేష పూజ

తిరుమల, న్యూస్‌టుడే: వసంత పంచమి సందర్భంగా శ్రీవారి ఆలయంలో శుక్రవారం వార్షిక విశేష పూజ నిర్వహించను న్నారు. గతంలో ప్రతి సోమవారం వారపు సేవగా పూజ నిర్వహించే వారు. శ్రీవారి ఉత్సవమూర్తుల అరుగుదలను అరికట్టి భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఏడాది కోసారి మాత్రమే నిర్వహించాలని జీయంగార్లు, అర్చకులు, ఆగమ పండితుల సూచించారు. ఈ మేరకు వసంతోత్సవం, సహస్రకల శాభిషేకం, విశేషపూజను ఏడాదికో సారి మాత్రమే నిర్వహించాలని తితిదే గతంలో నిర్ణయించింది.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : టి.కె.స్ట్రీట్, తిరుపతి-2

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు సమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: టి.కె.స్ట్రీట్, తిరుపతి-2**

ఈక్రింద పేర్కొన్న ఋణగ్రహీత /సహఋణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) వారి వద్ద ఋణ సౌకర్యము పొంది ఉన్నారు. ఋణ సౌకర్యము పొందిన తర్వాత సదరు ఋణగ్రహీతలు/ గ్యారంటీదారులు ఋణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్), **టి.కె.స్ట్రీట్, తిరుపతి శాఖ-2** యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి ఉన్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా ఋణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) **జి.బాపిరాజు,** తండ్రి లేట్ జి.ఎస్.జె.వి.బాబు, డి.నెం.18-86, జ్యోతినగర్, రేణిగుంట, పిల్లపాళెం, చిత్తూరు జిల్లా - 517520
2) **కె.అర్పుదం** భర్త ఆర్.కన్నాయిరాం, డి.నెం.2-62-1, కోట వీధి, సత్యవేడు, చిత్తూరు జిల్లా - 517588
3) **జి.సతిదాస్ అనే జి.సతిదాస్ రవీంద్ర,** తండ్రి లేట్ జి.విక్టర్ బాబు, డి.నెం.6-62 ప్రభుత్వ కొట్రేష్ హాస్పిటల్, నాగలాపురం, చిత్తూరు జిల్లా - 517589

ఎన్‌పిఏ తేది: 31.07.2019 డిమాండ్ నోటీసు తేది: 24.09.2025
ఋణ మొత్తం రూ.14,00,000 (పద్నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)
ఋణఅగ్రిమెంట్ నెం. TRPT2TF1711010001;
బకాయి అమౌంట్: రూ.31,93,414/- (ముప్పై ఒక్క లక్షల తొంభై మూడు వేల నాలుగు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

చిత్తూరు జిల్లా శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, రేణిగుంట సబ్ జిల్లా, రేణిగుంట మండలం, నెం.7, కరకంబాడి గ్రామలెక్కదాఖలా, రేణిగుంట గ్రామ పంచాయతీ, వార్డునెం.17, పాత చెక్‌పోస్ట్ రెసిడెన్షియల్ ఏరియా, పతినికులం గ్రామ కంఠం, సర్వేనెం.451/2లోని డి.నెం.17-623 గల ఎసిసి షీటు రూఫ్ గల ఇల్లు హద్దులు: తూర్పు: జేమ్స్ మరియు మిత్ర యొక్క స్థలం మరియు భూమి, పడమర: ఎ.మేరి విజయ స్థలం, ఉత్తరం: మునిరత్నమాచారి & విజయాచారి స్థలం, దక్షిణం: లేట్ జాని బాషా స్థలం, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 22అ. లేదా 6.710మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 42అ. లేదా 12.810మీ. వెరశి 924 చ.అ. లేదా 102.66 చ.గ. స్థలం మరియు ఇందున నిర్మించిన ఎసిసి షీట్ రూఫ్ గల ఇంటికి కొలతలు: తూర్పు నుండి పడమర: 17అ. లేదా 5.185మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 41అ. లేదా 12.505మీ. వెరశి 697 చ.అ., వాటికి అమర్చియుండు ఫిక్చర్లు & అనుబంధ స్థలంతో సహా.

ఈ పరిస్థితులలో ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేమనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి ఋణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీన పరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13)కు అనుసరించి ఋణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి,
తేది: 22.01.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ విజేతలు సీకాం, శ్రీవిద్య జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత శ్రీవిద్య జూనియర్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ఏజీఎం పాటిల్ సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంగా మారడంతో పరుగుల వరద పారింది. సీనియర్ విభాగంలో శశాంక్ శ్రీవాత్సవ్ (138), జూనియర్ విభాగంలో సాయిసాకేత్ (135) శతకాల మోత మోగించారు. సీనియర్ విభాగంలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల ఈఎస్ఎల్-2025 ఛాంపియన్లుగా అవతరించాయి. ధనిక్ భారత్ విద్యాసంస్థల సమర్పణలో గురువారం రాయలసీమ క్రికెట్ మైదానంలో జరిగిన ఈఎస్ఎల్ క్రికెట్ ఫైనల్ పోటీలు ఏకపక్షంగా ముగిశాయి. ఉదయం జూనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు 140 పరుగుల భారీ తేడాతో తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టుపై సునాయసంగా గెలిచింది. టాస్ గెలిచిన సీకాం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు సాయిసాకేత్ (135; 62 బంతుల్లో 12×4, 8×6) శతకంతో కదంతొక్కడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 249 పరుగుల భారీస్కోరు సాధించింది. మరో బ్యాటరు నాగకుల్లాయప్ప (34) చివర్లో చెలరేగాడు. భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టు 15.5 ఓవర్లలోనే 109 పరుగులకే కుప్పకూలింది. కిశోర్ మూడు వికెట్లు, ఎ.నాగకుల్లాయప్ప, కె.అనాస్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి జట్టు పతనాన్ని శాసించారు.

151 పరుగుల తేడాతో సీకాం (తిరుపతి) గెలుపు

మధ్యాహ్నం సీనియర్ విభాగంలో జరిగిన పోటీలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల జట్టు కలికిరి సీకాం డిగ్రీ కళాశాల జట్టును 151 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన తిరుపతి జట్టు శశాంక్ శ్రీవాత్సవ్ (138; 13×4, 10×6) శివమెత్తడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 247 పరుగుల భారీ స్కోరు చేసింది. తొలి ఓవర్ నుంచే స్కోరుబోర్డు పరుగులెత్తించారు. అనంతరం భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కలికిరి జట్టు 16.3 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. అనూష్‌రెడ్డి అద్భుతమైన బౌలింగ్‌తో 4 వికెట్లు పడగొట్టాడు. మూడు రోజులుగా జరిగిన ప్రాంతీయ పోటీలు గురువారంతో ముగిశాయి. విజేతలు, రన్నర్స్‌గా నిలిచిన వారికి జేఎన్‌టీయూ ఉపకులపతి హెచ్.సుదర్శన్ రావు, ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, 'ఈనాడు' యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

విద్యార్థులు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ (అనంతపురం) ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలంటే పరీక్షల్లో సాధించే మార్కులు కొలమానం కాదని అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు, యోగాకు జేఎన్‌టీయూ పరిధిలో సముచిత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రతిభ చూపిన వారికి కొన్ని మార్కులు కూడా కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభ పాటవాలు వెలికితీయడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 పర్యాయాలు క్రికెట్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ కోవిడ్‌కు ముందు ఈఎస్ఎల్ క్రికెట్ పోటీల్లో 1600 జట్లు పాల్గొనడంతో గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు చేసుకున్నాయని వెల్లడించారు. ప్రతి జట్టు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్ జి.రాము, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సీకాం కళాశాల కరస్పాండెంట్ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్స్ విభాగంలో విజేత సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి) జట్టుకు ట్రోఫీని బహూకరిస్తూ..

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE www.mits.ac.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జూనియర్స్ విభాగంలో సీకాం జూనియర్ కళాశాల (తిరుపతి) జట్టుకు రన్నర్ ట్రోఫీని అందిస్తూ..

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

సాయిసాకేత్ (135 పరుగులు)

శశాంక్ శ్రీవాత్సవ్ (138 పరుగులు)

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టుకు రన్నర్ ట్రోఫీని ప్రదానం చేస్తూ..

రేణిగుంట యువకుడికి బంగారు పతకం

గవర్నర్ ఆర్.ఎన్.రవి నుంచి పతకం అందుకుంటున్న ధనుష్

రేణిగుంట, చెన్నై(అన్నానగర్), న్యూస్‌టుడే: చెన్నైలోని మద్రాస్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో తెలుగు విద్యార్థికి గౌరవం దక్కింది. తిరుపతి జిల్లా రేణిగుంటకు చెందిన పి.ధనుష్‌కు తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి గురువారం బంగారు పతకం అందించారు. చెన్నై సమీపంలోని డీఆర్‌బీసీసీ హిందూ కళాశాలలో బీఏ తెలుగు (2022-25) చదివిన ధనుష్ యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించడంతో ఈ ఘనత సాధించారు. పతకం అందుకున్న తర్వాత 'న్యూస్‌టుడే'తో ధనుష్ మాట్లాడారు. చదువు కోసం చిన్నప్పుడే చెన్నైకి వచ్చానని, ఏడో తరగతి నుంచే వసతిగృహంలో ఉంటూ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో చదువుకున్నట్లు చెప్పారు. తండ్రి నాగేశ్వరరావు తితిదేలో ప్రైవేట్ గైడ్‌గా పనిచేయగా తల్లి వెంకటలక్ష్మి గృహిణి అన్నారు. తనను బాగా చదివించాలనేది వారి కల అని, గవర్నర్ చేతుల మీదుగా పతకం అందుకోవడం గర్వంగా ఉందని, ప్రస్తుతం బెంగళూరులోని ఓ ప్రైవేటు సంస్థలో ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్ స్టాఫ్‌గా శిక్షణ పొందుతున్నట్లు వెల్లడించారు.

రైల్వే కోర్టు న్యాయమూర్తి బాధ్యతల స్వీకరణ



చంద్రశేఖర్

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: రేణిగుంట రైల్వేస్టేషన్‌లోని రైల్వే కోర్టు రెండో తరగతి ప్రత్యేక న్యాయమూర్తిగా మజ్జిగ చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం నుంచి కేసుల విచారణ యథావిధిగా కొనసాగనుంది. నూతన న్యాయమూర్తి గతంలో తిరుపతి కోర్టులో సూపరింటెండెంట్‌గా పనిచేసి పదవీవిరమణ పొందారు.

తితిదేకు రూ.10 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదినికి చిత్తూరుకు చెందిన చింతల దివ్యాంత్‌రెడ్డి రూ.10 లక్షలను విరాళంగా అందించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరిని కలిసి డీడీని సమర్పించారు.

కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: ఏపీ సచివాలయం నుంచి సీఎస్ విజయానంద్ పలు జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో సీసీ కెమెరాల నిర్వహణ, అన్న క్యాంటీన్లలో నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. యువత గంజాయి, మాదక ద్రవ్యాలపై ఎక్కువగా మొగ్గుచూపుతున్నారని, వీటిని అరికట్టడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వసతి గృహాల్లో మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా అధికారులు పనిచేయాలన్నారు. కలెక్టర్ వెంకటేశ్వర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

రుయాలో కాగితరహిత వైద్యసేవలు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రోగి ఆస్పత్రికి వచ్చినప్పటి నుంచి డిశ్చార్జ్ అయ్యేవరకు ఏఐ ఆధారిత సాంకేతిక సహకారంతో కాగిత రహిత వైద్య సేవలు అందించనున్నట్లు ఎన్ఐసీ ఐటీ విభాగం డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం ఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియంలో ఏవో జయకృష్ణ, డేటా అనలిస్టు శేషుబాబుతో కలసి నెక్స్‌జెన్ గురించి అవగాహన కల్పించారు. సూపరింటెండెంట్ డా.మధుసూదన్, సీఎస్ ఆర్ఎంవో డా.సుబ్బలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సత్రానికిచ్చిన భూముల లీజు అధికారం రద్దు

ఈనాడు-అమరావతి, తిరుపతి బైరాగిపట్టెడ, న్యూస్‌టుడే: తిరుపతిలోని పంగులూరు సీతమ్మగారి ఆర్యవైశ్య ధర్మ సత్రానికి సంబంధించి ప్రభుత్వం గతంలో ఇచ్చిన మినహాయింపుల్లో.. వ్యవసాయ భూములు లీజులకు ఇచ్చే అధికారాన్ని రద్దుచేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వు జారీచేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వాసవి కన్యకాపరమేశ్వరీ చౌల్ట్రీలు, అన్న సత్రాలకు దేవాదాయశాఖ పరిధిలోని వివిధ సెక్షన్ల నుంచి మినహాయింపు ఇచ్చి, ఆర్యవైశ్య కమ్యూనిటీ కమిటీలు నిర్వహించుకునేందుకు గతంలో అవకాశం కల్పించారు. వేటిలో అయినా అక్రమాలు జరిగితే, ఆయా సత్రాలు, చౌల్ట్రీలకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేస్తామని గతంలో ఇచ్చిన ఉత్తర్వులోనే స్పష్టంగా పేర్కొన్నారు. తాజాగా తిరుపతిలోని పంగులూరు సీతమ్మగారి ఆర్యవైశ్య ధర్మసత్రానికి చెందిన భూములను.. నిర్వహణ కమిటీలో కొందరు నిబంధనలు ఉల్లంఘించి లీజులకు ఇచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ ధర్మసత్రానికి గతంలో ఇచ్చిన మినహాయింపుల్లోని వ్యవసాయ భూముల లీజు (సెక్షన్ 82) అధికారం రద్దుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. ఆ భూముల లీజులపై దేవాదాయశాఖ అధికారులు విచారణ చేపట్టనున్నారు.

SBI **భారతీయ స్టేట్ బ్యాంక్**
RASMECCC & SARC, తిరుపతి, రేణిగుంట రోడ్, తిరుపతి, ఫోన్ నెం.: 99899 24214

స్వాధీనం చేసుకున్న వాహనాల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

మా ఋణగ్రహీతల క్రింద పేర్కొన్న వాహనాలు "అవి ఉన్న చోటనే ఉన్నట్లుగా" ఇ-వేలం పద్ధతిలో అమ్మకం కోసం ఇ-కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి ఈ వాహనాలకు బ్యాంకు నిధులు సమకూర్చింది మరియు ఋణగ్రహీతలు వాయిదాలు (EMI) లు చెల్లించడంలో విఫలం అయినందున బ్యాంకు ఆ వాహనాలను స్వాధీనం చేసుకుంది మరియు వాటిని తేది.31-01-2026 న ఇ-వేలం పద్ధతిలో వేలం వేస్తున్నారు.

వ. నెం.	ఋణగ్రహీత పేరు / చిరునామా & ఖాతా నెం.	వాహనం నెం./ రిజిస్ట్రేషన్ నెం./ మోడల్ వివరాలు	రిజర్వు ధర / ధరావతు / బిడ్ పెంపుదల మొత్తం
1)	దేవి శ్రీ ట్రావెల్స్ (కమర్షియల్ వాహనం) ప్రొప్రయిటర్ : పి.సునీత, భర్త : జి.తిరిపిదాసు డి.నెం.15-64 -1, పద్మావతినగర్, రామాలయం దగ్గర, తిరుపతి-517501 కారు లోన్ ఖాతా నెం. : 43157086242	TOYOTA GLANZA V PETROL (MT) BS VI-REG CAR WITH REGISTRATION No: AP39 UX 0196 DATE OF REGISTRATION : 23-08-2024 Mfg : TOYOTA KIRLOSKAR MOTOR INDIA PVT LTD FUEL TYPE : PETROL, MFG. YEAR : 06/2024 TYPE OF BODY : PASSENGER CAR COLOUR : ENTICING SILVER CHASSIS NO : MBHJWC13SRF779676 ENGINE NO : K12NP4490696	రిజర్వు ధర : రూ.6,55,000.00 ధరావతు : రూ.65,500.00 బిడ్ పెంపుదల మొత్తం రూ.5,000.00
2)	మోతుకూరి మల్లిఖార్జున్ నాయుడు, తండ్రి : ఎమ్.శ్రీనివాసులు నాయుడు డి.నెం.23-8-80/201, ఆనంద నిలయం, రాయల్‌నగర్, తిరుపతి-517501 లోన్ ఖాతా నెం. : 37620778878	MARUTHI SUZUKI VITARA BREEZA REG NO: PY 01 CS 4399 MFG : MARUTHI SUZUKI PVT LTD MFG.YEAR : 03/2018 TYPE OF BODY : SALOON (COLOUR : BLAZING RED CHASSIS NO : MA3NYFB1SJC359323 ENGINE NO : D13A5611799	రిజర్వు ధర : రూ.3,69,000.00 ధరావతు : రూ.36,900.00 బిడ్ పెంపుదల మొత్తం రూ.5,000.00
3)	శ్రీ కగ్గోల వెంకటరమణ నాయుడు తండ్రి : కె.సిద్దయ్య 20-1-271, మారుతీనగర్, కొర్లగుంట, తిరుపతి-517501 లోన్ ఖాతా నెం. : 39149694274	TRIBER RXZ PETROL MT 1.ECE REGISTRATION NO: AP 39 EC 0562 MFG YEAR: 2020 TYPE OF BODY: STATION WAGON COLOUR: MOON LIGHT SILVER CHASSIS NO: MEERBC008L1031742 ENGINE NO: B4DA417E004599	రిజర్వు ధర : రూ.2,55,000.00 ధరావతు : రూ.25,500.00 బిడ్ పెంపుదల మొత్తం రూ.5,000.00

ఈ-వేలం తేది & సమయం : తేది.31.01.2026, మ. 03.00 గంటల నుండి సా.4.00 గంటల వరకు

నియమ నిబంధనలు : 1) వాహనము రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు.
2) గెలుపొందిన బిడ్డరు అమ్మకం మొత్తంలో 15% శాతాన్ని వెంటనే డిపాజిట్ చేయవలెను మరియు మిగిలిన 75% మొత్తాన్ని విక్రయ తేదీ నుండి 7 రోజులలోగా చెల్లించవలెను.
3) వేలంను రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకుకు హక్కు కలదు.
4) గెలుపొందిన బిడ్డరు వాహనం రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. వాహనాన్ని గెలుపొందిన బిడ్డరుకు మాత్రమే అప్పగించబడును మరియు గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే పేరు మార్చబడును.
5) ఆసక్తి గల బిడ్డర్లు వేలం తేదికి మూడు రోజుల ముందుగా పైన తెలిపిన బ్రౌజర్‌లో https: //ebkray.in/ baankenet.com/eauction-psb/x-login నందు లేదా యూఆర్ఎల్ https://baanknet.com నందు ఎవరికి వారే రిజిస్ట్రేషన్ లేదా నమోదు చేసుకొనవలెను.
6) ఆసక్తి గల బిడ్డర్లు పైన తెలిపిన వెబ్‌సైట్‌లోని "Buyer / Guide for Login & Registration" విభాగంలో అందించిన వీడియోలు/ఫోటోలను డౌన్‌లోడ్ చేసుకొని చూడవలసినదిగా సూచించడమైనది.
7) అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన URL https://ekray.in లేదా baanknet.com నందు వేలం తేదిని పరిశీలించి, యస్‌బిఐ బ్యాంకు ఎంచుకుని, నియమ నిబంధనలు అనుమతించి పాల్గొనవలెను.
8) తదుపరి వివరముల కొరకు (1) జి.వంశీ, మొబైల్ నెం. : 99493 49497,
(2) బి.బాలశ్రీనివాస నాయక్, మొబైల్ నెం.99899 24214.

తేది: 22.01.2026, ప్రదేశం : తిరుపతి సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

స్వాధీనం చేసుకున్న దుంగలు, అదుపులోకి తీసుకున్న స్మగ్లర్లతో అధికారులు

28 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: ఏపీ టాస్క్‌ఫోర్స్ బలగాలు నెల్లూరు జిల్లా వెంకటాచలం చెక్‌పోస్టు వద్ద అక్రమంగా కారులో తరలిస్తున్న 28 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. కారుతోపాటు పైలట్ వాహనంగా వ్యవహరిస్తున్న ద్విచక్ర వాహనాన్ని సీజ్‌చేసి నలుగురు స్మగ్లర్లను గురువారం అరెస్టు చేశారు. నిందితులు నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందినవారుగా గుర్తించారు. రైల్వే కోడూరు సబ్‌కంట్రోల్ ఆర్ఐ కృపానంద, స్థానిక ఎఫ్‌బీవో ఎన్.ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న డా.సరిత, డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు

55 మంది టోల్‌ప్లాజా సిబ్బంది రక్తదానం

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: గాదంకి టోల్ ప్లాజా వద్ద గురువారం 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడి అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయపడేలా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం 55 మంది సిబ్బంది రక్తదానం చేశారు. రుయా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా.హరిత, టోల్ ప్లాజా మేనేజర్ సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : శ్రీకాళహస్తి,

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు సమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము:టి.కె.స్ట్రీట్, శ్రీకాళహస్తి**

ఈక్రింద పేర్కొన్న ఋణగ్రహీత /సహఋణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) వారి వద్ద ఋణ సౌకర్యము పొంది ఉన్నారు. ఋణ సౌకర్యము పొందిన తర్వాత సదరు ఋణగ్రహీతలు/ గ్యారంటీదారులు ఋణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌ఎఫ్‌ఎల్) **శ్రీకాళహస్తి** యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి ఉన్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా ఋణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) ఎం.వర్మ రేబాల తండ్రి పాపరాజు, డి.నెం.2-30, ఎగువ పూడి (గ్రామం & పోస్ట్, కె.వి.బి.పురం మండలం, చిత్తూరుజిల్లా- 517643
2) కె.మురళి తండ్రి కె.సుబ్రమణ్యంరాజు, డి.నెం.7-120-1, శ్రీరాంనగర్ కాలనీ, అవిలాల, తిరుపతి, చిత్తూరు జిల్లా - 517502
3) కె.నవీన భర్త వర్మ రేబాల డి.నెం.2-30, ఎగువ పూడి(గ్రామం & పోస్ట్, కె.వి.బి.పురం మండలం, చిత్తూరుజిల్లా- 517643

ఎన్‌పిఏ తేది: 31.01.2019 డిమాండ్ నోటీసు తేది: 13.10.2025
ఋణ మొత్తం రూ.10,00,000 (పదహైదు లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: SKLT1TF1708310004
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ.31,72,463/- (ముప్పై ఒక్క లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

చిత్తూరు జిల్లా శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, తొట్టంబేడు సబ్ జిల్లా, తొట్టంబేడుమండలం, తొట్టంబేడు సర్వే గ్రూపు మరియు గ్రామలెక్కదాఖలా మాగాణి సర్వేనెం.65/4లో ఎ.2.26 సెంట్ల భూమిని మార్పు చేసి వేసిన ఇంటి ప్లాట్లలో ప్లాటు నెం.43కు హద్దులు: తూర్పు:20అ. వెడల్పు గల కాలనీ రోడ్డు, పడమర: ప్లాటు నెం.44, ఉత్తరం: ప్లాటు నెం.42, దక్షిణం 20అ. వెడల్పు గల కాలనీ రోడ్డు. ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 60అ. లేదా 18.28మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 40అ. లేదా 12.19 మీ. వెరశి 2400 చ.అ. లేదా 266.66 చ.గ. లేదా 222.96 చ.మీ. ఖాళీ స్థలం మాత్రమే

ఈ పరిస్థితులలో ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించ వలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)కు అనుసరించి ఋణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియ జేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి ఋణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

స్థలం: శ్రీకాళహస్తి సం/- అధీకృత అధికారి,
తేది: 22.01.2026 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU e Classifieds

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+ Room+ Food. ✆: 9600597690.

WANTED PRO's for a Reputed Schools in Mangalam & Tirupati. Contact: 81794 67247.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

ప్రముఖ బ్యాంక్ నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత గల CSO క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంట్‌గా కావలెను (M/F). ✆ 63095 36439

తిరుపతి, చిత్తూరు, కుప్పం, మదనపల్లిలో ఆయుర్వేద ప్రాడక్ట్ డెలివరీ చేయుటకు డెలివరి బాయ్స్ కావలెను. జీతం: 12 వేలు + ఇన్‌సెంటివ్స్ సం. ✆ 9281447727

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

PRIMARY TEACHERS all Subjects, ఆయాలు, వాచ్‌మెన్ కావలెను. శ్రీ మాతృశ్రీ హైస్కూల్, రైల్వేకాలనీ, తిరుపతి. ✆ 9440729853.

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసా కల్గిన ఆడ కేర్ టేకర్ కావలెను. జీతం+ భోజనం+ ఉచిత వసతి ✆ 9246998571, 9246999571

తిరుపతిలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. Q: DMLT, B.Sc, MLT+ పారా మెడికల్ బోర్డ్ రిజిస్ట్రేషన్. 9030967624, 9492693382.

DRIVERS

కరెంటు స్తంభాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు/క్లీనర్లు కావలెను. Ph: 9849047522

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

ప్రిన్సిపల్ నారాయణమ్మతో విద్యార్థినులు

క్రీడా పోటీల్లో ప్రతిభ

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఏపీ బీచ్ గ్రాప్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు విశాఖపట్నంలోని రామకృష్ణ బీచ్‌లో జరిగిన పోటీల్లో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. గురువారం విద్యార్థినులను ప్రిన్సిపల్ నారాయణమ్మ అభినందించారు. రిజ్వానా, శైలజ మార్చి నెలలో థాయిలాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు తెలిపారు.

వినతులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

సమస్యలకు పరిష్కారం

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: చంద్రగిరిని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. గురువారం రఘునాథ రిసార్ట్స్‌లోని కార్యాలయంలో ప్రజా సమస్యల ప్రజావేదిక నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజా సమస్యలను వదిలి ధనార్జనే ధ్యేయంగా పాలన సాగించారన్నారు. అధికారులు త్వరితగతిన ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనంతరం పాకాల మండలంలోని అభివృద్ధి పనులు, సమస్యలపై నాయకులతో సమీక్షించారు.

నెమలి పింఛాల అలంకరణలో శ్రీరాజశ్యామలాదేవి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తి పీఠంలో జరుగుతున్న శ్రీరాజశ్యామలాదేవి నవరాత్రుల ఉత్సవాల్లో గురువారం అమ్మవారు నెమలి పింఛాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీజ్ఞాన మాతంగి మూలమంత్ర హోమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

సంఘాల్లో జవాబుదారీతనం అవసరం

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: మహిళా సంఘాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని డీపీఎం వెంకటేష్ అన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లులోని స్త్రీశక్తి భవనంలో ఈ-నారి, సీఆర్పీలకు శిక్షణ నిర్వహించారు. ఆర్థిక లావాదేవీలు 'మన డబ్బు మన లెక్కలు' మొబైల్ యాప్ ద్వారా చూసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్మి, శివశంకర్‌రెడ్డి, నారాయణమూర్తి, నాగభూషణం పాల్గొన్నారు.

అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: దివంగత అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో తిరుపతిలో గురువారం అన్నదానం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. జనసేన నేత ఆర్కాట్ కష్ట ప్రసాద్ మాట్లాడారు. ప్రకాశం మున్సిపల్ పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపీనాథ్ నాయుడు, వెంకటముని, జగన్నాథం, బాలరాజు, వేణు, చంద్ర, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

అణువణువూ ఆక్రమిస్తున్నా అదే నిర్లక్ష్యం

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: నగరంలో ప్లాస్టిక్ నిషేధం మొక్కుబడిగా మారింది. నిత్యం 5 టన్నుల నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారు. అందులో నగరపాలిక సిబ్బంది నిత్యం రెండు టన్నుల వరకు ప్లాస్టిక్ వ్యర్థాల్ని కాలువలు, బహిరంగ ప్రదేశాలు, ఇంటింటి చెత్త, వాణిజ్య ప్రాంతాల నుంచి సేకరిస్తోంది. మిగిలిన మూడు టన్నుల వ్యర్థాలు పరిసరాల్లో కలుస్తున్నాయి. దీంతో బహిరంగ ప్రదేశాల్లో కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. నిత్యం మూడు టన్నుల వ్యర్థాలను మిళితం చేసుకుంటున్న నగరంలో పర్యావరణం పరిస్థితిని ఊహించుకోవడమే భయానకం అని చెప్పొచ్చు.

నగరంలో అమలుకాని ప్లాస్టిక్ నిషేధం

దుకాణంలోని ప్లాస్టిక్‌ను పరిశీలిస్తున్న సిబ్బంది

అప్పట్లో సఫలం.. ఇప్పుడు విఫలం

2018 జులై 10న తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ పిలుపుతో ఉమ్మడి జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, నగరపాలిక కమిషనర్ విజయరామరాజు ప్లాస్టిక్ నిషేధానికి సంకల్పించారు. 2018 జులై 11 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు ప్లాస్టిక్ నిషేధం, ప్రత్యామ్నాయాల గురించి ఉద్యమరీతితో అవగాహన కల్పించి, మహాత్ముని జయంతి నాడు సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధాన్ని విజయవంతంగా అమలు చేశారు. ప్లాస్టిక్ కవర్లు, లీటరు కంటే తక్కువ పరిమాణంలో ఉన్న సీసాలు సహా నిషేధించి వాటికి ప్రత్యామ్నాయం చూపారు. దీంతో గుడ్డ సంచులు, ప్లాస్టిక్ కంటైనర్లకు బదులుగా స్టీల్ బాక్సులు వినియోగించడం అలవాటైంది. ప్లాస్టిక్ కనిపిస్తే అక్కడికక్కడే జరిమానాలు విధించేవారు. శివారు ప్రాంతాల్లోనూ ప్లాస్టిక్ తయారీ అడ్డుకున్నారు. ప్రస్తుత పరిస్థితులు పూర్తి భిన్నంగా మారాయి. బహిరంగంగానే విక్రయిస్తున్నారు, వినియోగిస్తున్నారు.

వైకాపా అధికారంలోకి రాగానే...

2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం కొండెక్కింది. అప్పటివరకు తిరుపతిలో కనుమరుగైన ప్లాస్టిక్ ఉత్పత్తులన్నీ వెల్లువలా వచ్చిపడ్డాయి. అమ్మకాలతో ఆదాయం భారీగా కోల్పోయిన వ్యాపారులు వైకాపా నేతల్ని సంప్రదించి తిరిగి ప్లాస్టిక్‌ను ఆహ్వానించారు. తొలినాళ్లలో గుట్టుగా సాగినా తదనంతరం బహిరంగ విక్రయాలు కొనసాగాయి.

జరిమానాలు లెక్క చేయక..

ప్రజారోగ్య విభాగం, వార్డు సచివాలయ కార్యదర్శులు నగరవ్యాప్తంగా ఉన్న 21 వేలకు పైగా దుకాణాల్లో నిత్యం తనిఖీలు చేస్తున్నారు. ప్రతి నెలా రూ.లక్షకు పైగా జరిమానాలు విధిస్తున్నారు. అయినా వ్యాపారులు, దుకాణదారులు వాటికి జంకడం లేదు. విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం కొండంత ఉండటంతో అధికారులు విధించే జరిమానాలను వ్యాపారులు ఖాతరు చేయడం లేదు. రోడ్ల మీద చిరువ్యాపారులు మొదలు బహుళజాతి సంస్థలు నిర్వహిస్తున్న దుకాణాల్లో సైతం అక్రమంగా, అనధికారికంగా ప్లాస్టిక్‌ను విక్రయిస్తున్నా అధికార యంత్రాంగం మొక్కుబడి తంతుతో తీవ్ర నష్టం జరుగుతోంది.

నేడు మహిళలకు పసుపు దారాల వితరణ

తిరుపతి (బైరాగిపట్టెడ) న్యూస్‌టుడే: స్థానిక తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మాఘమాసం (తైనెల) సందర్భంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, పసుపు దారాలతో ప్రత్యేక అలంకరణ చేయనున్నారు. ఈ సందర్భంగా భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని పసుపు దారాలు అందుకోవాలని ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, ఈవో జయకుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. నాలుగు వారాల పాటు ప్రతి శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పసుపు దారాల వితరణ ఉంటుందన్నారు.

6న మహిళా వర్సిటీలో 'వికాస్-2026' సదస్సు

తిరుపతి (మహిళావర్సిటీ), న్యూస్‌టుడే: ఉద్యోగ నైపుణ్యాలు, ఇంటర్న్‌షిప్, ఉద్యోగ సంసిద్ధత కోసం విద్యార్థులను పరిశ్రమలకు దగ్గర చేసే లక్ష్యంతో యూజీసీ దక్షిణమండలి ఆధ్వర్యంలో 'వికాస్-2026' పేరుతో నిర్వహించనున్న సదస్సుకు శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వేదిక కానుంది. ఫిబ్రవరి 6న వర్సిటీలో ఈ సదస్సు జరగనుంది. ఇండస్ట్రీ-అకాడమియా అనుసంధానం, అప్రెంటీస్‌షిప్ అమలు విధానం, ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్స్, స్వయం ప్లస్ మాడ్యూల్స్, పాఠ్యప్రణాళిక రూపకల్పన, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై నిపుణులు ప్రసంగించనున్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు

భాకరాపేట : దేవరకొండ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్ పథకం కింద రూ.32 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో నూతన భవనం నిర్మించనున్నారు. నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

బడిపిల్లలకు దారి గండం

బడిపిల్లల నిత్యం ప్రమాద పరిస్థితుల్లో ప్రయాణిస్తున్నారు. తిరుపతి-పచ్చకాపల్లం మార్గంలోని ప్రభుత్వ కార్యాలయం సమీపంలో కమ్మకండ్రిగ చేకూరు నాగమనాయుడు జడ్పీ ఉన్నత పాఠశాల ఉంది. ఈ రహదారిలో నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పాఠశాల సమీపంలోని రహదారిపై ఎటువంటి వేగనిరోధకాలు, బారికేడ్లు లేకపోవడంతో విద్యార్థులు బడికి రావాలన్నా, సాయంత్రం ఇళ్లకు వెళ్లాలన్నా భయం.. భయంగా రోడ్డును దాటాల్సిన పరిస్థితి. సంబంధిత అధికారులు స్పందించి వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రామచంద్రాపురం

ప్రాణం గతుక్కుమంటోంది

చంద్రగిరి-శ్రీనివాసమంగాపురం మార్గంలో రోడ్డు గుంతలమయమైంది. ప్రధానంగా మిట్టపాలెం ఫ్లైఓవర్ వంతెన వద్ద నడిరోడ్డుపై ప్రయాణికులు ప్రమాదం అంచున ప్రయాణం చేస్తున్నారు. శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం పుష్కరిణి నుంచి మిగులు నీరు కాల్వల ద్వారా రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. అలాగే కంకర, గ్రావెల్, ఇసుక టిప్పర్లు వెళ్తుండటంతో రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో ఏమాత్రం ఆదమరచినా ప్రమాదం బారిన పడాల్సిందే. అధికారులు స్పందించి గుంతలమయమైన రోడ్డును బాగు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చంద్రగిరి**

అదును చూసి చదును

అనుపల్లి పంచాయతీ రేఖలచేను సమీపంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు అడ్డుకట్ట పడింది. సమాచారం అందుకున్న తహసీల్దార్ మధుసూదనరావు గురువారం సిబ్బందితో వెళ్లి అడ్డుకున్నారు. మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేఖలచేను సమీపంలో భూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండల సర్వేయర్ తరుణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, రామచంద్రాపురం**

వృథా.. పరుగు

తాగునీటి పైపులైను పగిలి గత 15 రోజులుగా రోడ్డుపై నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపానపోవడం లేదు. భాకరాపేట - తలకోన రోడ్డు మార్గంలోని స్థానిక యర్రావారిపాలెం క్రాస్ వద్ద పైపులైన్‌కు పగుళ్లు ఏర్పడి రోడ్డుపై నీరు ప్రవహిస్తోంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, యర్రావారిపాలెం**

నేడు జేఈవో బాధ్యతల స్వీకరణ

తిరుపతి (తితిదే): తితిదే వైద్య, విద్య విభాగాల జేఈఓగా నియమితులైన విశ్రాంత ఐఏఎస్ డా.ఎ.శరత్ శుక్రవారం స్థానిక తితిదే పరిపాలనా భవనంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. తనకు శ్రీవారి పాదాల చెంత సేవచేసే భాగ్యం కలగడం అదృష్టమని, తనపై ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని, విద్య, వైద్య రంగాలను దేశంలోనే ఉన్నతంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్

తలకోన సిద్ధేశ్వరస్వామి ఉత్సవాలపై సమీక్ష

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: తలకోన సిద్ధేశ్వర స్వామి దేవస్థానం శివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈవో రవీంద్రరాజు కోరారు. స్థానిక అన్నదాన భవనంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 12 నుంచి 16వ తేదీ వరకు ఐదురోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటామన్నారు. పార్కింగ్ ఏర్పాటుపై పోలీసులకు సూచనలు చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు రఘునాథ, ఆలయ ఛైర్మన్ సోమనాథ్‌రెడ్డి, సీఐ ఇమ్రాన్‌బాషా, ఎంపీడీఓ దివాకర్, తహసీల్దారు వాసుదేవ కుమార్, ఎస్సై విశ్వనాథ పాల్గొన్నారు.

'రాష్ట్ర భవిష్యత్తుకు దివిటీగా లోకేశ్'

తిరుపతి (జీవకోన,భవానీనగర్) : రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు అహర్నిశలూ కష్టపడుతూ, చీకటిలో ఉన్న రాష్ట్రంలో వెలుగులు పంచేందుకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ దివిటీలా మారి ముందుకు నడుస్తున్నాడని శాప్ ఛైర్మన్ రవి నాయుడు అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం మంగళం పరిధిలోని మిట్టగాంధీపురంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో లోకేశ్ ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధికి యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేశ్ దావోస్ పర్యటన చేసి పెట్టుబడులను తీసుకొస్తుంటే ఓర్వలేని వైకాపా శ్రేణులు సామాజిక మాధ్యమాల వేదికగా బూటకపు ప్రచారాలు చేయడం దారుణమని రవి నాయుడు మండిపడ్డారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

శుభాకాంక్షలు తెలియజేస్తున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు, మహేష్ యాదవ్ తదితరులు

శాసనసభ కమిటీకి సత్కారం

తిరుపతి (తితిదే): గతంలో ఎన్నడూలేని రీతిలో ప్రస్తుత ప్రభుత్వంలో తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, తితిదే ఉద్యోగినులతో రాష్ట్ర శాసనసభ ఛైర్‌పర్సన్ గౌరు చరితారెడ్డి, కమిటీ సభ్యులతో సమావేశపరచి సమస్యలు, సలహాలపై సమావేశం ఏర్పాటు చేయడం ఆనందదాయకమని, తితిదే శ్రీపద్మావతి మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఆ కమిటీ అధ్యక్షురాలు హేమలత ఆనందం వ్యక్తం చేశారు. శ్రీపద్మావతి అతిథి గృహానికి విచ్చేసిన గౌరు చరితారెడ్డిని కలిసి ఈ సందర్భంగా సన్మానించారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శి అనురాధ, కోశాధికారి రజిని పాల్గొన్నారు.

బర్డ్ సేవలు స్ఫూర్తిదాయకం

దివ్యాంగ చిన్నారికి అందుతున్న సేవల గురించి వివరిస్తున్న డాక్టర్ జగదీష్

తిరుపతి, (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: బర్డ్ ఆసుపత్రి సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర శాసనసభ మహిళా, శిశు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ కమిటీ కొనియాడింది. గురువారం కమిటీ సభ్యులు ఓపీ, ఐసీయూ, వార్డులను పరిశీలించారు. రోగులు, వారి సహాయకులతో మాట్లాడి వసతులు. వైద్యుల పనితీరును ఆరాతీశారు. కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు సంచాలకుడు డా. గుడారు జగదీష్ వెల్లడించారు. కమిటీ ఛైర్‌పర్సన్ గౌరు చరితారెడ్డి, సభ్యులు గల్లా మాధవి, డా.దాసరి సుధ, నెలవల విజయశ్రీ, పల్లె సింధూరరెడ్డి, లోకం నాగమాధవి, సత్యప్రభ, కల్పలత, గ్రీష్మ, డా.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

తుడాను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

తిరుపతి(నగరపాలిక) : తుడా అధికారులతో ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, వీసీ ఆర్.గోవిందరావు గురువారం సమీక్ష నిర్వహించారు. ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పనిచేసి తుడాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ సంస్థగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. ఆపరేషన్ స్వర్ణ, అవిలాల చెరువు సప్లయ్ ఛానళ్ల పునరుద్ధరణ, శెట్టిపల్లె భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర అంశాలపై చర్చించారు.

సమీక్ష నిర్వహిస్తున్న ఛైర్మన్, వీసీ

వీధి కుక్కలకు టీకా

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: కందులవారిపల్లి పంచాయతీ పరిధిలో వీధికుక్కల సంచారంతో ఇబ్బంది పడుతుతున్నాయని ప్రజలు గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి భానుతేజకు ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్యదర్శి తిరుపతి మున్సిపాలిటీ అనిమల్ కేర్ వారికి సమాచారం అందించి 31 కుక్కలను పట్టుకుని అప్పగించారు. వాటికి తిరుపతి పశువైద్య కళాశాలలో టీకా, కు.ని. శస్త్రచికిత్సలు నిర్వహించి గురువారం కందులవారిపల్లి పంచాయతీలో వదిలిపెట్టారు.

పోలీసులకు వృద్ధుడి అప్పగింత

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: పెరుమాళ్లపల్లిలో మతిస్థిమితం లేని వృద్ధుడిని గురువారం రాత్రి స్థానికులు పోలీసులకు అప్పగించారు. బ్రాహ్మణ వృద్ధుడు మతిస్థిమితం లేకుండా గ్రామంలో సంచరిస్తుండగా ఉపసర్పంచి వెంకటనారాయణ పోలీసులకు సమాచారం అందించారు. ముత్యాలరెడ్డిపల్లి పోలీసులు అతన్ని తీసుకెళ్లారు.

ప్రయాణికులకు స్వల్పగాయాలు

పాకాల, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై గాదంకి ఉన్నత పాఠశాల సమీపంలోని పుట్‌ఓవర్ బ్రిడ్జి వద్ద గురువారం ఉదయం ఫోర్స్ వాహనం బోల్తా పడింది. బెంగళూరు నుంచి ప్రయాణికులతో తిరుపతి వెళ్తున్న వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీ కొట్టి సర్వీసు రోడ్డుపై సుమారు 80 మీటర్లు దూసుకెళ్లింది. ప్రయాణికులు ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

వృద్ధురాలి మృతి

చంద్రగిరి, న్యూస్‌టుడే: కొత్తశానంబట్ల గ్రామంలో అగ్ని ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు జంగంరెడ్డి సుబ్బమ్మ(79) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈనెల 17న సాయంత్రం ఇంటి వద్ద కట్టెల పొయ్యి వద్ద ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకుని ఆమె గాయపడిన విషయం తెలిసిందే. రుయాకు తరలించగా మృతి చెందారు.

గణతంత్ర వేడుకలకు ఎంపిక

బి. ఆనంద్, టి.త్రివేణి, యుగంధర్, శ్రీనివాసులు

ఫణికుమార్, జి.భావన, టి.దిష్మిత, ఎం.పవన్

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతిలో తితిదే నిర్వహణలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల డిగ్రీ విద్యార్థులు ఈనెల 26వ తేదీన న్యూఢిల్లీ, అమరావతిలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పెరేడ్‌కు ఎన్‌సీసీ విభాగం నుంచి ఐదుగురు డిగ్రీ విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎన్‌సీసీ విభాగం అధికారులు రమేష్, డాక్టర్ పురుషోత్తం నాయుడు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. దిల్లీకి-ఆనంద్, త్రివేణి, అమరావతికి -యుగంధర్, శ్రీనివాసులు, ఫణికుమార్‌లు తాము మొదటిసారిగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనడం ఆనందంగా ఉందంటూ తెలిపారు.

● ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ముగ్గురు అమరావతిలో జరిగే గణతంత్ర వేడుకలకు ఎంపికయ్యారు. వారికి కళాశాల ప్రిన్సిపల్ డా.బి.సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు పి.ఉదయ్ హరీష్‌రెడ్డి అభినందనలు తెలిపారు. తొలిసారిగా కళాశాల విద్యార్థులు జి.భావన, టి.దిష్మిత, ఎం.పవన్ పరేడ్లో పాల్గొంటారని తెలిపారు.

గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం: సీఐ

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి పోలీసు సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు, గంజాయి, నిషేధిత మాదకద్రవ్యాలకు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని సీఐ సురేష్‌కుమార్ హెచ్చరించారు. గురువారం ఎగువరెడ్డివారిపల్లి సమీపంలోని గంటామండపం, స్వర్ణముఖి నది వాగు, నాగయ్యగారిపల్లి సమీపంలోని మర్రిమాను ప్రాంతాలు, చంద్రగిరి బ్రహ్మంగారి గుడి పరిసర ప్రాంతాలను సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఆయా ప్రాంతాలను యువత మద్యం, మాదకద్రవ్యాలకు అడ్డాగా చేసుకున్నారన్న సమాచారంతో పరిశీలించామని, ఇకపై నిత్యం నిఘా ఉంచుతామన్నారు. అవసరమైతే రౌడీషీట్, పీడీ యాక్ట్ వంటి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.

చట్టాలపై అవగాహన అవసరం

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన వివిధ చట్టాలపై వారు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ కో-ఆర్డినేటర్ ఆచార్య లలితకుమారి పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్-7, 11 యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వర్సిటీలో 'లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కార చట్టం-2013'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయ విభాగం ఆచార్యులు సునీత, ప్రోగ్రాం అధికారిణులు మాధవి, పద్మావతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: కడప జోన్ వ్యాప్తంగా ఉద్యోగ భద్రత సర్క్యులర్ 1/2019ను వెంటనే అమలు చేయాలని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయూఏ) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి.ఎస్.బాబు డిమాండ్ చేశారు. కడప జోన్ కమిటీ పిలుపు మేరకు ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలంటూ స్థానిక తిరుపతి డిపో వద్ద గురువారం నిరాహార దీక్ష చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు డీవీఆర్ కుమార్, తిరుమల డిపో అధ్యక్షుడు వివేకనాయుడు, కార్యదర్శి ఎస్ఆర్ బాబు, తిరుపతి డిపో అధ్యక్షుడు రమణయ్య, కార్యదర్శి ఎన్ఆర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆసరా

తిరుపతి (గాంధీరోడ్డు) : తిరుపతి టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానిక ఎల్ఐసీ రోడ్డుకు చెందిన మెకానిక్ కుప్పారెడ్డి గురువారం మృతిచెందగా దహనక్రియలకు రూ.10వేలు ఖర్చుచేశారు. కుటుంబ సభ్యులకు రూ.48,500 అందించారు. ఆవుల మునిరెడ్డి, జలంధర్, ప్రభు, గురునాథ ఆచారి, లక్ష్మణరావు, తేజరెడ్డి, కేశవ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

స్టార్ 3.0 స్ప్రింట్ 1 సాంకేతికతను ప్రారంభిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

తమిళనాడులో కాగితరహిత రిజిస్ట్రేషన్ సేవలు

ప్రారంభించిన ముఖ్యమంత్రి స్టాలిన్

ఈనాడు–చెన్నై: రిజిస్ట్రేషన్ శాఖలోని ప్రజాసేవలను పూర్తిస్థాయి కాగితరహితంగా మార్చేందుకు తమిళనాడు ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది. సీఎం స్టాలిన్ 'స్టార్ 3.0 స్ప్రింట్ 1' సాంకేతిక వ్యవస్థను గురువారం ప్రారంభించారు. ఆధార్ కార్డు ఓటీపీ, బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా తొలివిడతగా 18 రకాల సేవలను పొందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమను తగ్గించడం, సమయాన్ని ఆదా చేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని తెచ్చినట్లు రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులు వెల్లడించారు. ● భూముల రిజిస్ట్రేషన్లను ఆధార్ వెరిఫికేషన్ పూర్తయ్యాక సబ్‌రిజిస్ట్రార్ డిజిటల్ సంతకంతో రిజిస్టర్ అయ్యేలా, ఆన్‌లైన్ ద్వారా ఎలక్ట్రానిక్ పత్రాన్ని పొందేలా చేస్తున్నారు. ● అనుమతి పొందిన లేఅవుట్లలో ప్లాట్ల అమ్మకందారులు, కొనుగోలుదారులు కార్యాలయాలకు రాకుండానే ఆన్‌లైన్‌లోనే పత్రాలు సమర్పించడం, ఆన్‌లైన్ పేమెంట్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ పొందే విధానాన్ని కూడా అందుబాటులోకి తెస్తున్నారు.

జులై 11, 12 తేదీల్లో తెలుగు రచయిత్రుల మహాసభలు

ఈనాడు డిజిటల్, అమరావతి: తెలుగు రచయిత్రుల మహాసభలకు విజయవాడ వేదిక కానుంది. జులై 11, 12 తేదీల్లో వీటిని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం గురువారం ప్రకటించాయి. పాతికేళ్ల సాహిత్య ప్రగతిపై సమీక్ష, రాబోయే పాతికేళ్లకు తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతుల అభ్యున్నతికి రచయిత్రులు ఎలాంటి పాత్ర పోషించాలనే దానిపై ఈ మహాసభలు జరగనున్నాయని ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కార్యదర్శి జి.వి.పూర్ణచందు వెల్లడించారు. సాహిత్య రంగంలో విశేషంగా కృషి చేస్తున్న మహిళలకు గౌరవ సత్కారాలు, ప్రతిభా పురస్కారాలను ఈ మహాసభల్లో అందిస్తామని తెలిపారు.

చిలగడ దుంపతో ప్రయోజనాలు

- ✦ రోగనిరోధక శక్తిని పెంచుతుంది.
- ✦ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.
- ✦ కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది.
- ✦ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

– క్రిస్టైన్ జకోబిట్జ్, న్యూట్రిషన్ కోచ్

అంతరిక్ష రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలి

- హైదరాబాద్ ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ ఆకాంక్ష
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏపీ స్పేస్ టెక్ సమిట్–2026
- 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్–2026' పోటీలు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ ★ ఏపీ స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్‌ను ఆవిష్కరిస్తున్న ప్రకాశ్ చౌహాన్, ఎంటీ కృష్ణబాబు, లావు రత్తయ్య, పావులూరి సుబ్బారావు తదితరులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పొన్నూరు: దేశంలో అంతరిక్ష సాంకేతిక రంగం వేగంగా పురోగమిస్తోందని, ప్రభుత్వం త్వరితగతిన అనుమతులు ఇస్తున్నందున సుమారు 300 స్టార్టప్‌లు రూపుదిద్దుకున్నాయని హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ తెలిపారు. ఈ రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలని ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026' ప్రారంభమైంది. మరో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును 'లివరేజింగ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్-2047' ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఏపీ స్పేస్ టెక్ అకాడమీ ముద్రించిన తొలి 'స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్'ను అతిథులు ఆవిష్కరించారు. అనంతరం 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలను ప్రారంభించారు. కాలేజీ స్థాయి విద్యార్థులు కెమికల్ రాకెట్రీ, స్కూల్ పిల్లలు హైడ్రో రాకెట్రీ విభాగాల్లో పోటీపడ్డారు. రాకెట్ డిజైన్, ఉపగ్రహ భాగాల తయారీపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు, స్టార్టప్‌ల ప్రదర్శన ఆకట్టుకుంది.

పల్లెల్లోకి అంతరిక్ష పరిశోధనల సేవలు

ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ మాట్లాడుతూ 'మూడేళ్ల క్రితం దేశవ్యాప్తంగా మూణ్నాలుగు స్పేస్ స్టార్టప్‌లు ఉంటే, ఇప్పుడు వాటిసంఖ్య 300కు చేరింది. ఈ స్టార్టప్‌లు ఉపగ్రహాల తయారీ, డేటా విశ్లేషణ, కమ్యూనికేషన్, నావిగేషన్ సాంకేతికతల్లో వినూత్న ఆవిష్కరణలు తీసుకొస్తున్నాయి. భవిష్యత్తులో భూ పరిశీలన, సమాచార, నావిగేషన్ ఉపగ్రహాలు దేశ అభివృద్ధిలో కీలకంగా మారనున్నాయి. దేశ అంతరిక్ష కార్యకలాపాలకు తెలుగు రాష్ట్రాల్లోని మూడు ప్రముఖ సంస్థలు వెన్నుముకలా పనిచేస్తున్నాయి. ప్రపంచ స్థాయి ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి పంపిస్తున్న సమాచార ఉపగ్రహాల ద్వారా గ్రామీణ ప్రాంతాలకూ ఇంటర్‌నెట్, టెలికాం సేవల్లో వేగం, నాణ్యత పెరిగాయి' అని వివరించారు. అంతరిక్ష రంగంలోనూ ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నందున 2040 నాటికి ప్రపంచ అంతరిక్ష ఉత్పత్తుల్లో భారత్ వాటా 10 శాతానికి చేరనుందని చౌహాన్ వివరించారు

రాకెట్ ప్రయోగాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

పరిశోధకులకు అంతర్జాతీయ అవకాశాలు

అంతరిక్ష సంబంధిత కోర్సుల్లో చేరే యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలున్నాయని రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు అన్నారు. దేశ సాంకేతిక రంగంలో ఏపీ వాటా 20% ఉండటం మన రాష్ట్ర యువత ప్రతిభకు నిదర్శనమన్నారు. విద్యార్థులు ప్రయోగాత్మక ఆవిష్కరణలపై దృష్టి పెడితే, రాష్ట్రంలో స్టార్టప్‌లకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. అంతరిక్ష పరిశోధనలు జరిగే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్న నానుడికి భారత్ మంచి ఉదాహరణ అని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. వ్యవసాయం, పర్యావరణం, జల వనరుల నిర్వహణలో అంతరిక్ష పరిజ్ఞానాన్ని వాడుతున్న తీరును ఉదహరించారు. దీనికి కృత్రిమ మేధ, క్వాంటమ్ టెక్నాలజీ తోడైతే.. శక్తిమంతమైన సమ్మేళనమవుతుందని, ఈ మూడు రంగాలకూ ఏపీలో మంచి ప్రోత్సాహం ఉందని గుర్తుచేశారు. సదస్సులో ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు, డాక్టర్ మేఘన కూరపాటి, యూనివర్సిటీ ఛాన్సలర్ పావులూరి సుబ్బారావు, ఇన్‌ఛార్జి వైస్‌చాన్స్‌లర్ కేవీ కృష్ణకిశోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.


తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి విరాళం డీడీ అందిస్తున్న భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ తదితరులు

తితిదేకు రూ.44 లక్షల విరాళం

లోకేశ్ పుట్టినరోజున అన్నదానానికి భాష్యం అధినేత అందజేత

తిరుమల, న్యూస్‌టుడే: తితిదేకు భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ రూ.44 లక్షల విరాళాన్ని గురువారం అందజేశారు. మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజైన శుక్రవారం (ఈ నెల 23) ఒక్కరోజు అన్నప్రసాద వితరణకు ఈ విరాళాన్ని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిసి విరాళం డీడీ అందజేశారు.

ప్రగతి శకటాలతో శుభాకాంక్షలు!

మంత్రి లోకేశ్ విద్యా రంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొస్తున్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. మంత్రి ముందస్తు జన్మదిన వేడుకలను గుంటూరులో గురువారం వినూత్నంగా నిర్వహించారు. ఆయన చేపట్టిన సంస్కరణలు వివరిస్తూ శకటాలు రూపొందించి నగరంలో భారీ ప్రదర్శన చేపట్టారు. ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, మహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, గుంటూరు (పట్టాభిపురం)

ప్రపంచ రెండో రద్దీ నగరంగా బెంగళూరు

టామ్‌టామ్ ట్రాఫిక్ సూచీలో వెల్లడి

ఈనాడు, బెంగళూరు: బెంగళూరు నగరం ప్రపంచ అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటిగా వార్తల్లోకెక్కింది. ఏటా ప్రపంచ మెట్రో నగరాల్లో ట్రాఫిక్‌ను సమీక్షించే నెదర్లాండ్స్‌కు చెందిన లొకేషన్ టెక్నాలజీ సంస్థ 'టామ్ టామ్ ఇండెక్స్- 2025' ఈ ఏడాది వివరాలను వెల్లడించింది. ఈ సూచీలో ప్రపంచంలోనే అత్యంత ట్రాఫిక్ రద్దీ ఉండే నగరాల్లో మెక్సికో తొలి స్థానంలో ఉండగా, బెంగళూరు రెండో స్థానంలో నిలిచింది. పుణె 5వ స్థానంలో, ముంబయి 18, దిల్లీ 23, కోల్‌కతా 29, జైపుర్ 30, చెన్నై 32, హైదరాబాద్ 47వ స్థానంలో నిలిచాయి. 2024లో మూడో స్థానంలో ఉన్న బెంగళూరు.. ఏడాదిలోనే రెండో స్థానానికి వచ్చేయడం ఇక్కడ పెరుగుతున్న ట్రాఫిక్ తీవ్రతకు నిదర్శనం. టామ్‌టామ్ సూచీ ప్రకారం బెంగళూరు అత్యంత నెమ్మదిగా రాకపోకలు సాగే ఆసియా నగరాల్లో ఒకటి. ఇక్కడ రద్దీ సమయంలో గంటకు ప్రయాణించే దూరం 16.6 కి.మీ.లకు మించడం లేదు. ఉదయం ఈ దూరం గంటకు 14.6 కి.మీ. పడిపోగా సాయంత్రానికి కేవలం 13.2 కి.మీ. మాత్రమే ప్రయాణించే వీలుంది. భారత మెట్రో నగరాల సగటు ప్రయాణ వేగం గంటకు 21.9 కి.మీ. కావడం గమనార్హం.

ప్రైవేటు వాహనాలే కారణం

పెరుగుతున్న నగర జనసంఖ్యకు అనుగుణంగా రోడ్లు విస్తరించలేదు. కోటిన్నరకు చేరిన నగర జనసంఖ్యకు దాదాపు సమానంగా ప్రైవేటు వాహనాలు రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ నియంత్రణ ప్రభుత్వానికి సవాలుగా మారింది. బస్సులు, మెట్రో వ్యవస్థల ద్వారానే నగర ట్రాఫిక్ నియంత్రణ సాధ్యం.

–ఆశిష్ వర్మ, కన్వీనర్, ఐఐఎస్‌సీ సస్టైనబుల్ ట్రాన్స్‌పోర్ట్ ల్యాబ్

బెంగళూరులో వాహనాల రద్దీ

ఒడిశాలో మత మార్పిడి పేరిట వ్యక్తిపై దాడి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: మత మార్పిడికి పాల్పడుతున్నారన్న ఆరోపణలతో ఓ వ్యక్తిపై కొంతమంది అమానుషంగా దాడి చేశారు. ఈ కేసులో పోలీసులు గురువారం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాలోని ఢెంకనాల్ ఎస్పీ అభినవ్ సొంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బిపిన్ నాయక్ అనే పాస్టర్ మత మార్పిడికి పాల్పడుతున్నారని ఓ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేశారు. మెడలో చెప్పుల దండతో ఊరేగిస్తూ కర్రలతో కొట్టారు. జనవరి 4న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై నాయక్ భార్య పరజంగ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు 20 మంది వరకు దాడిలో పాల్గొన్నట్లు ఆమె పేర్కొన్నారు. మురుగు కాలువలో నీటిని బాధితుడి చేత బలవంతంగా తాగించేందుకు నిందితులు ప్రయత్నించినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఎస్పీ వెల్లడించారు.

మాడవీధుల్లో 17 ముఖ గుర్తింపు కెమెరాలు

మాడవీధిలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో, అదనపు ఈవో, సీవీఎస్‌వో

తిరుమల, న్యూస్‌టుడే: రథసప్తమి వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని, భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు గుర్తించేలా నాలుగు మాడవీధుల్లో 17 ముఖ ఆధారిత గుర్తింపు కెమెరాలు ఏర్పాటు చేశామని, దీంతో ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి తెలిపారు. గురువారం 'ఈనాడు-ఈటీవీ'తో మాట్లాడారు. మాడవీధుల్లో 1.50 లక్షల మంది భక్తులు వీక్షించే అవకాశం ఉందని, దాదాపు 2.50 లక్షల మంది భక్తులు వేడుకలకు వస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. మాడవీధుల వెలుపల ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అంతకుముందు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు జ్యోతులనెహ్రూ, పనబాక లక్ష్మి తదితరులు కలిసి మాడవీధుల్లో ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. ఛైర్మన్ మాట్లాడుతూ వేడుకలకు 3,700 మంది శ్రీవారి సేవకులను వినియోగించుకోనున్నామని, 1300 మంది పోలీసులు, 1200 మంది తితిదే విజిలెన్స్ సిబ్బందితో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు. భక్తుల కోసం ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు గత ఏడాది 1900 ట్రిప్పులు నడపగా ఈ సంవత్సరం 2300 ట్రిప్పులు నడిపేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. శ్రీవారి వాహనసేవల ముందు భక్తులను ఆకట్టుకునేలా 56 కళారూపాలు, వెయ్యిమంది కళాకారులతో ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు చెప్పారు. తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణ, సీఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర, భాస్కర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

రథసప్తమికి చక్కటి ఏర్పాట్లు



తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో ఈనెల 25న జరిగే రథసప్తమి వేడుకలకు తితిదే పాలకమండలి, అధికారులు చక్కటి ఏర్పాట్లు చేపట్టారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.

ఆలయం ఎదుట మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

శ్రీవారి సేవలో శాసనసభ కమిటీ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు గురువారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని ఏపీ మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ గౌరు చరితారెడ్డి, ఎమ్మెల్యేలు సింధూర రెడ్డి, లోకం నాగమాధవి, వరపుల సత్యప్రభ, నెలవల విజయశ్రీ, గల్లా మాధవి, ఎమ్మెల్సీలు గ్రీష్మరెడ్డి, మధుసూదన్ దర్శించుకున్నారు. ఘట్టమనేని జయకృష్ణ, సినీనటి సన తదితరులు శ్రీవారి సేవలో పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి శ్రీసిటీ-ఐమాస్ సహకారం

తడ, శ్రీసిటీ(వరదయ్యపాలెం), న్యూస్‌టుడే: తడ మండలం రామాపురం జడ్పీ ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేసేందుకు శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో ఐమాస్(ఇండియా మెటల్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్) పరిశ్రమ ముందుకొచ్చింది. అసంపూర్తిగా ఉన్న తరగతి గదులు పూర్తి చేయడంతోపాటు మరుగుదొడ్లు, ప్రహరీ, వంట గదులకు మరమ్మతులు చేపట్టింది. విద్యార్థులకు అవసరమైన బల్లలతోపాటు ఒక గదిని నూతనంగా ఏర్పాటు చేసింది. ఐమాస్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద దాదాపు రూ.27 లక్షలు కేటాయించినట్లు పేర్కొంది. పనులు పూర్తవడంతో ఆ సంస్థ గురువారం ప్రారంభోత్సవం చేపట్టి అధికారులకు అప్పగించింది. శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి, ఐమాస్ ఎండీ టయిజో ఇనామి, ఎంఈవోలు వేములు, మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో శ్రీసిటీ, ఐమాస్ సంస్థ ప్రతినిధులు

కల్తీ నెయ్యి కేసులో నేడో రేపో తుది ఛార్జ్‌షీట్!

● 15 నెలలపాటు 12 రాష్ట్రాల్లో సాగిన సిట్ విచారణ ● ఇప్పటికే 36 మందిని నిందితులుగా పేర్కొన్న వైనం

ఈనాడు- తిరుపతి, న్యూస్‌టుడే, తిరుపతి (నేరవిభాగం): తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణ ముగిసింది. నెల్లూరు అనిశా కోర్టులో నేడే రేపో తుది ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నారు. ఈ కేసులో తొలుత రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను నియమించగా అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించారు. ఇందులో కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) నుంచి జేడీ వీరేశ్ ప్రభు, విశాఖపట్నం డీఐజీ మురళీ రాంబా, రాష్ట్రం నుంచి గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, విశాఖ రేంజి డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి డాక్టర్ సత్యేన్‌కుమార్ పాండా సభ్యులుగా ఉన్నారు. తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావును సీబీఐ డైరెక్టర్.. విచారణాధికారిగా నియమించడంతో దర్యాప్తులో ఆయన కీలకంగా వ్యవహరించారు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రశ్నావళి రూపొందించడం, నిందితులను విచారించారు. కేసు మూలాలు తొలుత తమిళనాడులో ఉన్నాయని భావించగా ఆ తర్వాత తీగ లాగితే ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన భోలేబాబా ఓర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు పొమిల్ జైన్, విపిన్ జైన్ సూత్రధారులని తేలింది. అక్కడకు వెళ్లి విచారించగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు దిల్లీ, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, హరియాణా.. ఇలా 12 రాష్ట్రాలకు చెందిన సంస్థలు, వ్యక్తులకు హస్తముందని వెల్లడైంది. దాంతో సీబీఐలోని డీఎస్పీలు, సీఐలతో పాటు రాష్ట్రానికి చెందిన 30 మంది అధికారులను.. సహాయకారులుగా నియమించుకున్నారు. వీరంతా కల్తీ నెయ్యి తయారీకి రసాయనాలు ఎక్కడెక్కడ కొనుగోలు చేశారు? తితిదే నుంచి వచ్చిన నగదు ఎవరెవరికి చెల్లించారు? కల్తీ నెయ్యి అని తెలిసిన తర్వాత తిరుమలకు అనుమతించడంలో ఎవరెవరు కీలక పాత్ర పోషించారు? ఎంత మొత్తం లంచంగా తీసుకున్నారని కూపీ లాగారు. దాదాపు 15 నెలలపాటు ఈ బృందాలు విచారించాయి. గతేడాది మే నెలలో దాఖలు చేసిన తొలి ఛార్జ్‌షీట్‌లో 24 మందిని నిందితులుగా పేర్కొన్నారు. నవంబరు 23న అనిశా కోర్టులో సమర్పించిన మెమోలో మరో 12 మందికీ ఇందులో హస్తం ఉందని తెలిపారు. ఇందులో కొనుగోళ్ల విభాగం జనరల్ మేనేజర్(జీఎం)లు ముగ్గురు ఉన్నారు. ఫిర్యాదుదారుడిగా ఉన్న ప్రళయ కావేరి మురళీకృష్ణ(ఏ30) సైతం నిందితుల జాబితాలో ఉన్నారు. దాంతో మొత్తం నిందితుల సంఖ్య 36కు చేరింది.

ఇప్పుడు ఎంతమందో?

ప్రస్తుతం దాఖలు చేసే ఛార్జ్‌షీట్‌లో ఇంకెంతమందిని నిందితులుగా పేర్కొంటారన్నది తెలియాలి. 36 మందికే పాత్ర ఉందని పేర్కొంటారా? లేదంటే నాటి తితిదే పెద్దలు, అధికారులు, పాలక మండలి సభ్యుల్లో ఎవరినైనా నిందితులుగా చేరుస్తారా? అన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది.

తిరుపతి జిల్లా వార్తలు

గణతంత్ర వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం


భానుప్రసాద్

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: న్యూదిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా సైన్స్ అధికారి భానుప్రసాద్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందింది. ఈనెల 26న ఎర్రకోటలో జరగనున్న వేడుకల్లో ఆయన పాల్గొననున్నారు. గత సంవత్సరం ఆగస్టులో దిల్లీలో ప్రదర్శించిన సోలార్ మినీఫాస్ట్ కంపోస్టర్, ఇతర ప్రాజెక్టులు ఎంతో ఉపయుక్తమైనవని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో వినూత్న విజ్ఞాన ఆలోచనలు, ఆసక్తిని పెంపొందిస్తూ స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తున్నందుకు ఈ అవకాశం వరించిందని ప్రకటనలో పేర్కొంది. జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉచిత వైద్యసేవలో భాగస్వాములు కండి

డా.పద్మకుమార్‌ను సత్కరిస్తున్న స్విమ్స్ సంచాలకులు, వైద్యులు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: క్లిష్టమైన సర్జరీలు.. అధునాతన వైద్య సేవలు రోగులకు అందించేందుకు స్విమ్స్‌లో ప్రవేశపెట్టిన శ్రీవారి ఉచిత వైద్యసేవలో విదేశీ వైద్యులు భాగస్వాములు కావాలని స్విమ్స్ సంచాలకులు డా.ఆర్‌వీ కుమార్ పేర్కొన్నారు. స్విమ్స్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో గురువారం శ్రీపద్మావతి ఓపీ 'డీ' బ్లాక్‌లో అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఆస్ట్రేలియా దేశం న్యూసౌత్‌వేల్స్‌కు చెందిన హంటర్ పార్కిన్సన్స్ సొసైటీ ఛైర్మన్ ప్రొఫెసర్ డా.పద్మకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్కిన్సన్స్ వ్యాధి, సమగ్ర నిర్వహణ గురించి ఉపన్యసించారు. ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3-4 గంటల మధ్య జెరియాట్రిక్ మెడిసిన్ క్లినిక్.. ప్రతి శనివారం వయోజన క్లినిక్ సేవలను ప్రారంభించారు. డీన్ అలోక్ సచన్, రిజిస్ట్రార్ అపర్ణ బిట్లా, మెడిసిన్ విభాగాధిపతి అల్లాడి మోహన్, వైద్యులు హరికృష్ణ, రమ్య, రమ, భార్గవ్, మనోలాస్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీ స్టాల్‌ను సందర్శిస్తున్న జపాన్ సంస్థల ప్రతినిధులు

'ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పో'లో మెరిసిన శ్రీసిటీ

శ్రీసిటీ (వరదయ్యపాలెం), న్యూస్‌టుడే: టోక్యోలో మూడురోజుల పాటు జరిగిన 'ఆటోమోటివ్ వరల్డ్ ఎక్స్‌పో-2026'లో పాల్గొన్న శ్రీసిటీ ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా తన ప్రత్యేకతను చాటుకుంది. ఆసియాలోనే అతిపెద్ద ఆటోమోటివ్ టెక్నాలజీ ఎక్స్‌పోగా జరిగిన ఈ ప్రదర్శనలో 1850 వివిధ కంపెనీలు పాల్గొన్నాయి. 92 వేలమందికి పైగా పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొన్నారు. ఇసుజు, ఆల్‌స్టోమ్ వంటి ప్రముఖ ఆటోమోటివ్ రంగ సంస్థలు, వాటి అనుబంధ అనేక విడిభాగాల తయారీ సంస్థలతో 245 పరిశ్రమలకు గ్లోబల్ హబ్‌గా శ్రీసిటీ తన స్థానాన్ని చాటింది. ప్రముఖ కంపెనీల పారిశ్రామికవేత్తలు శ్రీసిటీ స్టాల్‌ను సందర్శించి పలు అంశాలపై ఆరా తీశారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్(మార్కెటింగ్) ఆర్.శివశంకర్ ప్రతినిధులకు వివరించారు. ఈ ప్రదర్శనలో శ్రీసిటీ ఏర్పాటు చేసిన స్టాల్‌కు అంతర్జాతీయ పారిశ్రామిక ప్రతినిధుల నుంచి విశేష స్పందన రావడంతో శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి


మాట్లాడుతున్న కరుణాకరరెడ్డి, చిత్రంలో నేతలు

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: వైకాపా అధికారంలోకి వస్తే కార్యకర్తలకు అగ్రస్థానం కల్పిస్తామని, ఇప్పటి నుంచే సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి సూచించారు. నగరంలోని వైకాపా కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని పార్టీ నియోజకవర్గాల సమన్వయకర్తల సమావేశం నిర్వహించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో అన్ని కమిటీల నియామకాలు తక్షణం పూర్తిచేయాలని ఆయన సూచించారు. అనంతరం మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మాజీ మంత్రి ఆర్.కె.రోజా మాట్లాడారు. మేయర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, భూమన అభినయ్‌రెడ్డి, బియ్యపు మధుసూదన్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వెంకటేగౌడ తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు

- నేడు లాంఛనంగా ప్రారంభం
- పీఎం స్వనిధి రుణాలు రూ.13.70 కోట్ల పంపిణీ

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: నెలకు రూ.25వేలు ఆపై జీతం పొందుతున్న ఉద్యోగులు, పన్ను చెల్లింపుదారులకే పరిమితమైన క్రెడిట్ కార్డులు పొందేందుకు వీధి వ్యాపారులను సైతం అర్హులను చేసింది ప్రభుత్వం. వ్యాపారాభివృద్ధి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే రూ.30 వేల వరకు రుణ పరిమితి కలిగిన క్రెడిట్ కార్డులను సమకూర్చుతోంది. జిల్లాలో 7,020 మంది వాటిని అందుకునేందుకు అర్హత సాధించగా.. పురపాలిక, నగరపాలిక కమిషనర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయనున్నారు. అంతేగాక చిరువ్యాపారులకు రూ.13.70 కోట్ల బ్యాంకు రుణాలు పంపిణీ చేయనున్నట్లు మెప్మా పీడీ డా.ఎఫ్రాయిమ్ తెలిపారు.

పీఎం స్వనిధి 1.0లో...

వీధివ్యాపారుల ఆర్థిక సాధికారత కోసం వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకం (పీఎం స్వనిధి), ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) సంయుక్తంగా పలు ప్రయోజనాలు కల్పిస్తున్నాయి. ఎటువంటి పూచీకత్తు లేకుండా మొదటి విడతతో రూ.10 వేల రుణం, సక్రమంగా చెల్లిస్తే రెండోవిడతలో రూ.20 వేలు, మూడో విడతలో రూ.50 వేల వరకు రుణం అందిస్తారు. సకాలంలో చెల్లించిన చిరువ్యాపారులకు 7 శాతం మాత్రమే వడ్డీ ఉంటుంది. డిజిటల్ లావాదేవీలు చేసిన వారికి నెలకు రూ.120 క్యాష్‌బ్యాక్ లభిస్తుంది.

2.0లో ఇలా..

మొదటి విడతలో రూ.15వేలు, రెండో విడతలో రూ.25వేలు, మూడో విడతలో రూ.50 వేల రుణం పొందవచ్చు. సక్రమంగా చెల్లించిన వారికి 7 శాతంవడ్డీ రాయితీతో పాటు అదనంగా క్రెడిట్ కార్డు సదుపాయం కల్పిస్తున్నారు. క్రెడిట్ కార్డును పొందిన చిరువ్యాపారులు తొలుత రూ.10 వేలు నుంచి రూ.30 వేల వరకు రుణపరిమితి ఉంటుంది. ఐదు సంవత్సరాలు చెల్లుబాటయ్యే కార్డు ద్వారా 20 నుంచి 50 రోజుల వడ్డీ లేని కాలపరిమితి ఉంటుంది.

2.0లో నమోదైన వీధి వ్యాపారులు, అర్హత, రుణం (రూ.కోట్లలో) ఇలా..

నగర/పురపాలిక	నమోదు	అర్హులు	రుణం
తిరుపతి	2,524	1,106	5.36
నాయుడుపేట	550	70	0.92
పుత్తూరు	1,947	1,186	3.75
శ్రీకాళహస్తి	829	502	1.58
సూళ్లూరుపేట	325	209	0.58
వెంకటగిరి	267	221	0.51
గూడూరు	578	188	0.98

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీ దక్షిణామూర్తికి విశేష పూజలు చేశారు. గురువారం స్వామి వారి సన్నిధి వద్ద సంకల్ప పూజలు నిర్వహించారు. అనంతరం గోక్షీరంతో పాటు వివిధ పూజా ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. ప్రత్యేక అలంకరణ చేసి ధూప, దీప, నివేదనలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లం శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ గురుదక్షిణామూర్తికి గురువారం ప్రత్యేక పూజలు చేపట్టారు. వేదపండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా క్షీరం, నారికేళం, చందనం, వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు.

రేపు రాస్ కేవీకేలో కిసాన్ మేళా

రేణిగుంట, న్యూస్‌టుడే: ఆత్మ వారితో కలిసి శుక్రవారం సంయుక్తంగా కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు గురువారం తెలిపారు. వ్యవసాయ, అనుబంధ శాఖల శాస్త్రవేత్తలు, జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. రబీ సీజన్‌లో సాగులో మంచి దిగుబడులు పొందటానికి చేపట్టవలిసిన యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడినిచ్చే నూతన వంగడాలు, వ్యవసాయ యాంత్రీకరణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు.

విమానాశ్రయం సమీపంలో తనిఖీలు

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట విమానాశ్రయం, సమీప ప్రాంతాల్లో సీఐఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి రేణిగుంట గ్రామీణ సీఐ మంనాథ్‌రెడ్డి వాహనాలు తనిఖీ చేశారు. వాహనదారులు, ప్రయాణికులు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

ముక్కంటి సేవలో జిల్లా అధికారులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, పలువురు ఉన్నతాధికారులు వాయులింగేశ్వరుణ్ని దర్శించుకున్నారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సమీక్ష నేపథ్యంలో గురువారం ఇక్కడకు వచ్చారు. వీరికి ఆలయ ఈవో బాపిరెడ్డి, ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈవో ఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, డీఎస్పీ నరసింహమూర్తి, పుర కమిషనర్ భవానీప్రసాద్ తదితరులు ఉన్నారు.

పరశురామేశ్వరస్వామి సన్నిధిలో ప్రముఖులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: గుడిమల్లంలోని పరశురామేశ్వరస్వామిని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఎమ్మెల్సీ గ్రీష్మ దర్శించుకున్నారు. గురువారం ఆలయానికి చేరుకున్న వారికి ఛైర్మన్ గిరినాయుడు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు, ప్రసాదాలు అందజేశారు.

‘రాష్ట్ర భవిష్యత్తుకు దివిటీగా లోకేశ్’

తిరుపతి (జీవకోన): రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు అహర్నిశలూ కష్టపడుతూ, చీకటిలో ఉన్న రాష్ట్రంలో వెలుగులు పంచేందుకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ దివిటీలా మారి ముందుకు నడుస్తున్నాడని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం మంగళం పరిధిలోని మిట్టగాంధీపురంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో లోకేశ్ ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా నేలపై ‘నారా లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు’ అని రాసిన అక్షరాలకు అగ్నిజ్వాలలు వెలిగించి శుభాకాంక్షలు తెలియజేశారు. యువజన విభాగం నాయకులు కేక్ కోశారు. తెదేపా నాయకులు మహేష్‌యాదవ్, శ్రీధర్, తోటవాసుదేవ్, రంజిత్‌నాయుడు, ధోని, మధుబాబు, దిలీప్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ఈ-నారీ

నాగలాపురం: ప్రతి ఇంటిలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయటమే ఈ-నారీ ఉద్దేశమని ఏపీఎం మమత పేర్కొన్నారు. నాగలాపురం వెలుగు సమాఖ్య ఆవరణలో ఈ-నారీ, సీఆర్పీలుగా ఎంపికైన 192 మందికి రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వెలుగులో అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని కుటీర పరిశ్రమలు, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డెయిరీ ఏపీఎం సుదర్శనరాజు, మహిళా సమాఖ్య మండలాధ్యక్షురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న ఆలయ ఛైర్మన్ సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి తదితరులు

ప్రణాళికతో బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వాయులింగేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి సంయుక్తంగా తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల సమీక్ష పూర్తయ్యాక పనుల పురోగతిపై ధర్మకర్తల మండలి సమావేశమైంది. పనులు ఎప్పటిలోపు పూర్తి చేయాలన్న విషయమై ఆలయ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఫిబ్రవరి నెల 5 లోపు అన్ని పనులు పూర్తి కావాలన్నారు. ఫిబ్రవరి 10 నుంచి 23 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, ఇన్‌ఛార్జి ఈఈ శ్రీనివాసులరెడ్డి, అనువంశిక ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాథన్, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

రాయితీతో మామిడి రైతుకు కవర్లు

పెనగలూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: మామిడి రైతులకు 50 శాతం రాయితీతో ఫ్రూట్ కవర్లు అందిస్తామని ఉద్యానశాఖాధికారి సునీల్ అన్నారు. గురువారం పెనగలూరు మండల పరిధిలోని ఈటమాపురంలో మామిడి రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. మామిడిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై సూచనలిచ్చారు.

ఇళ్లు.. ఆశల లోగిళ్లు

రాజీవ్‌నగర్ వద్ద నూతనంగా వేసిన రంగులతో కళకళలాడుతున్న టిడ్కో ఇళ్లు

టిడ్కో గృహాల్లో శరవేగంగా పనులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదల కోసం నిర్మిస్తున్న టిడ్కో ఇళ్ల సముదాయంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. ప్రస్తుతం హడ్కో ద్వారా రుణాలు అందుబాటులోకి తీసుకురావడం, ఉగాది నాటికి వీలైనంత మంది లబ్ధిదారులకు ఇళ్లు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో పనులు జోరందుకున్నాయి.

పేదల సంక్షేమం లక్ష్యం

పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 2019 తెదేపా పాలన చివరి దశలో పురపాలక సంఘ పరిధిలో 6,015 టిడ్కో ఇళ్లు మంజూరు చేశారు. వాటిల్లో 1,632 ఇళ్లు అప్పుడే రద్దు చేశారు. వివిధ కారణాల రీత్యా 319 ఇళ్లు హోల్డ్‌లో ఉంచారు. ఇక మిగిలిన 4,064 గృహాల్లో.. కేటగిరీ 1కి సంబంధించి (300 ఎస్ఎఫ్‌టీ) 3,216 (దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వాళ్లు), కేటగిరీ 2కు (365 ఎస్ఎఫ్‌టీ) 304, కేటగిరీ 3 (430 ఎస్ఎఫ్‌టీ)కి సంబంధించి 544 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. 2019లో ఇళ్లు ఇస్తారని భావించినా ఇవ్వలేకపోయారు. ఇంతలో వైకాపా అధికారంలోకి వచ్చింది. వారు ఇళ్లకు రంగులు వేసేందుకు భారీగా పురపాలక సంఘ నిధులు వ్యయం చేశారు. తీరా ఐదేళ్లలో ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయకపోవడం గమనార్హం. నేడు పేదలకు సొంతింటి కల నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

ఊపందుకున్న అభివృద్ధి..

టిడ్కో గృహ సముదాయాల్లో అంతర్గతంగా చేపట్టాల్సిన అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రధానంగా విద్యుద్దీకరణ, అంతర్గత రోడ్లు, మురుగునీటి కాల్వలు, తాగునీటి వసతి తదితర వాటిని పూర్తి చేసే విధంగా పనులు జరుగుతున్నాయి. పూర్తయిన ఇళ్లకు రంగులు వేయడం జోరుగా సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో పలు గృహాల్లో చోరీలకు గురైన గృహోపకరణాలను తిరిగి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉగాది నాటికి సొంతింటి కల నెరవేరుతుందని పేదలు ఆశతో నిరీక్షిస్తున్నారు.

మంజూరైన ఇళ్లు: 6,015 | వివిధ కారణాలతో రద్దయినవి: 1,951 | కేటగిరి-1: 3,216 | కేటగిరి-2: 304 | కేటగిరి-3: 544

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
నాగలాపురం : 98854 43308
ఓబులవారిపల్లె : 99664 67525
రైల్వేకోడూరు : 97035 72572

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని బృందమ్మకాలనీలో మురుగునీరు ఉండటంతో దుర్గంధం వస్తోంది. **- సరోజమ్మ, స్థానికురాలు**

సమాధానం: చర్యలు తీసుకుంటాం. **- దామోదరం, పారిశుద్ధ్య విభాగ అధికారి**

సత్యవేడు: సమస్య: మండల కేంద్రంలోని ఫారెస్ట్ బంగ్లా వద్ద రోడ్డుపై చెత్త పడేస్తున్నారు. **- రాకేష్, స్థానికుడు**

సమాధానం: కార్మికులతో తొలగించడానికి చర్యలు చేపడతాం. **- మునిరవికుమార్, పంచాయతీ కార్యదర్శి**

రేణిగుంట, న్యూస్‌టుడే: సమస్య: రేణిగుంట పంచాయతీలో వంతెన పక్కనే ఉన్న సర్వీసు రోడ్డులో కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయి. **- కుమార్, స్థానికుడు**

సమాధానం: శుక్రవారం శుభ్రం చేయిస్తాం. **- రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

కుళాయిలకు మరమ్మతులు

స్పందనకు వందనం

సత్యవేడు: మదనంబేడులో తాగునీటి కుళాయిలకు మరమ్మతులు చేసి కొత్త ట్యాప్‌లను బిగించారు. ఈ సమస్యపై గురువారం ‘ఈనాడు’లో ‘లీకేజీతో ప్రజలకు బేజారు’ అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి శివరంజని సమస్య పరిష్కరించారు.

రహదారి అభివృద్ధికి శ్రీకారం

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని చెల్లూరు రోడ్డు అభివృద్ధి చేసేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. రహదారి గుంతలుగా మారడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈనాడులో వార్త ప్రచురితమయ్యింది. స్పందించిన ఆర్‌అండ్‌బీ అధికారులు రూ.1.30కోట్ల నిధులతో రహదారి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు.

ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పెనగలూరు(పుల్లంపేట), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రంగోత్సవ్ పోటీలకు పెనగలూరు మండలం నల్లపురెడ్డిపల్లె విద్యార్థినిలు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు క్రిష్ణమూర్తి తెలిపారు. గురువారం ఎంపికైన హిమజ, యూన్సీ, తులసిలకు ప్రశంసాపత్రం అందజేశారు. విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి కడప జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగులకు భద్రత కల్పించాలి

సత్యవేడు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులకు భద్రత కల్పించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెరుమాళ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో ఎన్ఎంయూఏ నాయకులు, ఉద్యోగులు రిలే నిరహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ పార్థసారథిరెడ్డి, సెక్రటరీ బాబు, కుప్పయ్య, శేఖర్, రాజు, వెంకటరత్నం ఉన్నారు.

దీక్ష చేపడుతున్న ఎన్ఎంయూఏ నాయకులు, ఉద్యోగులు

ఆవిష్కరిస్తున్న ఎంఈవో కోదండనాయుడు, పీఆర్టీయూ నాయకులు

కాలమానిని ఆవిష్కరణ

నారాయణవనం, న్యూస్‌టుడే: పీఆర్టీయూ క్యాలెండర్‌ను నారాయణవనం మండల విద్యాశాఖ అధికారి కోదండ నాయుడు గురువారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి టి.సదాశివన్ నాయకులు జానకి రామన్, భారతి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

బీఎన్‌కండ్రిగ: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎంవీఐ దామోదరనాయుడు హెచ్చరించారు. గురువారం ఆయన స్థానిక రక్షణ నిలయం వద్ద 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ఎస్సై హరిప్రసాద్ పాల్గొన్నారు.

నీటి శుద్ధి యంత్రం వితరణ

పుల్లంపేట: మండల పరిధిలోని ప్రాథమిక ఆదర్శ పాఠశాలకు విద్యార్థిని మదీహ తల్లిదండ్రులు మస్తాన్, అమీనా నీటి శుద్ధి యంత్రం వితరణగా అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున తెలిపారు. ఆ కుటుంబాన్ని పాఠశాల సిబ్బంది సత్కరించారు. ఉపాధ్యాయులు వెంకటరమణ, మాధవమూర్తి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

దేశానికి రైతే వెన్నెముక

పుల్లంపేట, న్యూస్‌టుడే: దేశానికి రైతే వెన్నుముక అని ఏవో ప్రవీణ్, ఏపీఎం సుబ్బలక్షుమ్మ అన్నారు. గురువారం స్థానిక వెలుగు సభా భవనంలో సమావేశం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేయడంతో భూమి సారవంతం అవుతుందన్నారు. పుల్లంపేటలో బీఆర్సీ కేంద్రాన్ని ప్రారంభించామని అందులో కషాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. సాగులో ప్రతిభ చూపిన రైతులను సత్కరించారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: అటవీ భూములపై నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై కేసు నమోదు చేసి, స్వాధీనం చేసుకోవాలని జాతీయ హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య విన్నవించారు. గురువారం మంగళగిరిలోని ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జయలక్ష్మికి వినతిపత్రం అందించారు. అంజూరు రిజర్వ్ ఫారెస్టు బీఎన్‌కండ్రిగ మండలం కల్లివెట్టు రెవెన్యూ సర్వే నెం.295లో 21 ఎకరాల అటవీ భూములను కొనుగోలు చేసినట్లు పత్రాలను సృష్టించి కొందరు స్వాధీనం చేసుకున్నారని ఆయన ఆరోపించారు.

భక్తితో మార్కండేయ జయంతి

పుల్లంపేట: భక్త మార్కండేయని పూజించి ఆదర్శంగా నిలుస్తామని పద్మశాలీలు అన్నారు. గురువారం పుల్లంపేట భద్రావతి సమేత భావనారుషి ఆలయంలో భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజించారు.

గ్రామ పంచాయతీల్లో ప్రకృతి వ్యవసాయం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మాధవరం పోడు, మైసూరువారిపల్లె, ఓబనపల్లె, ఎస్. కొత్తపల్లె పంచాయతీలలో ప్రకృతి వ్యవసాయం చేయించాలని నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ ఉప సంచాలకుడు మణి, ఏవో సందీప్ తెలిపారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో గురువారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్) పథకం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.

బలమైన శక్తిగా భాజపా

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: దేశంలో భాజపా బలమైన శక్తిగా ఎదిగిందని జిల్లా భాజపా మాజీ అధ్యక్షుడు చంద్రప్ప అన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్‌ను నియమించడం సంతోషమన్నారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే విధంగా పార్టీ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు.

అవగాహనతో సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణ

ఏర్పేడు, న్యూస్‌టుడే: అవగాహనతో సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణ పొందాలని ఏర్పేడు ఎస్సై రవిప్రకాష్ తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే నేరాలు, లైగింక వేధింపులు, బాల్యవివాహాలకు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవానికి రూ.15 వేల వితరణ

పెనగలూరు (పుల్లంపేట), న్యూస్‌టుడే: పెనగలూరు మండలం చక్రంపేట ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవానికి హిందీ ఉపాధ్యాయిని కృష్ణకుమారి రూ.15 వేలు అందిచారు.

ఓటు హక్కుపై వ్యాస రచన పోటీలు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నెలవాయి, పల్లమాల, బీఎన్‌కండ్రిగ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎంఈవోలు రవీంద్రనాథ్, మునిసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ నెల 25న బహుమతులు అందజేస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు రమణయ్య పాల్గొన్నారు.

పుల్లంపేట, న్యూస్‌టుడే: అయోధ్యలో రామాలయం నిర్మించి మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఇతిహాసాలపై అవగాహన కల్పించేందుకు వీటిని నిర్వహించామన్నారు.

అభ్యర్థికి నియామక పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, అధికారులు

ఉద్యోగమే గౌరవానికి పునాది

నాగలాపురం, న్యూస్‌టుడే: సంపాదన సాధించడానికి ఎన్నో మార్గాలు ఉన్నా ఉద్యోగం గౌరవాన్ని ఇస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. నాగలాపురం మండల కార్యాలయ ఆవరణలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 12 బహుళ జాతి పరిశ్రమలతో గురువారం జాబ్‌మేళా నిర్వహించారు. శిబిరానికి 247 అభ్యర్థులు హాజరుకాగా.. 104 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ఎమ్మెల్యే నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుణశేఖర్ రాజు, తహసీల్దారు హనుమాన్‌నాయక్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

పజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని కుడా ఛైర్మన్, నియోజకవర్గ తెదేపా బాధ్యుడు ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాఘవరాజపురం వద్ద ఉన్న తెదేపా కార్యాలయంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. పింఛన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు తదితర సమస్యలపై వినతులు అందజేశారు. **పుల్లంపేటే:** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసుతల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని కుడా ఛైర్మన్ రూపానందరెడ్డి అన్నారు. గురువారం పుల్లంపేట పట్టణ పరిధిలోని నాగులపూరిగట్టులో రూ.16 లక్షలతో సీసీ రోడ్లకు ఆయన భూమి పూజ చేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల సమీపంలో చెత్తను తొలగించండి

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పుల్లంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో వేస్తున్న చెత్త వేస్తున్నారని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎంపీడీవో జయశ్రీకి తెలిపారు. గురువారం ఎంపీడీవోను సత్కరించి చెత్త సమస్యపై వినతిపత్రం అందించారు. స్పందించిన ఆమె పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

‘న్యాయం చేసే వరకు సమ్మె చేస్తాం’

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ఆసియా ఖండంలోనే మేలిమి ముగ్గురాయిని వెలికి తీస్తున్న మంగంపేట గనుల్లో స్థానిక కొనుగోలుదారులకు నష్టం కలుగుతోందని సమ్మె చేశారు. ఉన్నతాధికారుల నిర్ణయ లోపం వల్ల చిన్న పరిశ్రమలు మూతపడే దిశలో ఉన్నాయని వారు వాపోయారు. ఖనిజం కొనుగోలు, ఎగుమతిదారులకు ఒక రేటు, స్థానిక మిల్లులకు మరో రేటు ఇవ్వడం వల్ల స్థానికంగా ఉన్న చిన్న పరిశ్రమదారులు నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మైనింగ్ నుంచి ఎవరు ముగ్గురాయిని తీసుకోకుండా వాహనాలను నిలిపారు. స్థానిక మిల్లులకూ అందరికీ ఇచ్చిన ధరకే ఇవ్వాలని వారు కోరుతున్నారు. న్యాయం చేసే వరకు సమ్మె నిర్వహిస్తామన్నారు.

నిలిచిన ముగ్గురాయి వాహనాలు

మట్టి పడుతోంది..!

మట్టితో పాటు భవన వ్యర్థాలను తీసుకెళ్లే ట్రక్కులపై వలలు కప్పని కారణంగా వెనుక వెళ్లే ద్విచక్ర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మట్టి కళ్లల్లో పడటంతో అవస్థలు పడుతున్నారు. రద్దీ సమయాల్లో ఇలా ట్రక్కుల్లో మట్టి, వ్యర్థాలపై వలలు కప్పి తీసుకెళ్లే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

యథేచ్ఛగా కాలువల కబ్జా

చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ

రేణిగుంట, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖ నిర్లక్ష్యంతో కోట్లు విలువ చేసే భూములపై కొందరు వాలిపోతున్నారు.. భూములను రక్షించాల్సిన రెవెన్యూ అధికారులు వీటిని పట్టించుకోడంలేదు.

అధికారుల సహకారంతోనే!

రేణిగుంట మండలంలో గత ప్రభుత్వ హయంలో జరిగిన భూకబ్జాలపై ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇక్కడ పనిచేసిన ఒక రెవెన్యూ అధికారి భూకబ్జాలకు సహకరించడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరిగింది. వాగు, వంక, గుంత ఇలా ఖాళీ భూమి కనిపిస్తే చాలు ఇష్టానుసారంగా ఈ కబ్జాలు చేసేవారు. ఆ భూములను పేదలకు విక్రయించి చేతులు దులపుకున్నారు. వీటిని అడ్డుకోవడంలో రెవెన్యూ పూర్తిగా విఫలమైంది. నేటికీ వారి తీరు అలానే ఉంది.

చదును చేసిన ప్రాంతం

రోడ్డుపక్కనే ఇలా..

ప్రస్తుతం రేణిగుంట-పాత పుత్తూరు మార్గంలో ఎల్లమ్మ ఆలయ సమీపంలో కాలువ ఉంది. దాని పక్కన ఉన్న భూమిని కొందరు చదును చేశారు. ఇది రోడ్డు పక్కన ఉన్న భూమి కావడంతో అధిక ధర పలుకుతుంది. ఇది తూకివాకం లెక్కదాఖల్లోని సర్వే నెంబర్ 7కిందకు వస్తుంది. ఇక్కడ కొద్దికొద్దిగా చదును చేస్తూ గురువారం నాటికి కాలువను కూడా మార్చే ప్రయత్నం చేశారు. దీనిపై స్థానికంగా కొందరూ ప్రశ్నిస్తే తమ వద్ద రికార్డులు ఉన్నాయని అంటున్నారు. వాటిని చూపమంటే మాత్రం మాట్లాడటంలేదు.

అధికారి ఏమన్నారంటే

కూటమి ప్రభుత్వంలో కూడా ఇలా జరుగుతుండటంతో స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ అంశంపై పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించలేదని వాపోతున్నారు. విషయం తెలుసుకున్న తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి ఇక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈ అంశంపై ఆయనను వివరణ కోరగా ఇక్కడ ప్రభుత్వ భూమి అని బోర్డు నాటి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

రేణిగుంట, న్యూస్‌టుడే: మండలంలోని వడ్డిమిట్టకు చెందిన గంగాధరం అనే వ్యక్తి అదే ప్రాంతానికి చెందిన ప్రేమ్ బుధవారం రాత్రి గొడవ పడ్డారు. ఈ ఘర్షణలో గాయపడిన గంగాధరం గురువారం రేణిగుంట పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. ప్రేమ్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై ధర్మారెడ్డి తెలిపారు.

హుండీ దొంగ అరెస్టు

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: ఆలయాల్లో హుండీలను చోరీ చేస్తున్న దొంగను అరెస్టు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. తడ మండలం చేనిగుంటకు చెందిన వేణు గురువారం వేకువజామున బీఎన్‌కండ్రిగ మండలంలోని కారణిమిట్ట సాయిబాబా ఆలయంలో హుండీ చోరీ చేసి పొలాల వద్ద పగలగొడుతుండగా గ్రామస్థులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. విచారణలో గతంలో నీర్పాకోట గ్రామంలో చెంగాళమ్మ ఆలయం, తలారివెట్టు గ్రామంలోని ఆలయాల్లో చోరీ చేసినట్లు తేలడంతో కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

వాహనం ఢీకొని ఇద్దరి పరిస్థితి విషమం

సత్యవేడు, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం మదనంబేడు వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని దాసుకుప్పం ఇంద్రా నగర్‌కు చెందిన మునియాండి, గణేష్ ద్విచక్రవాహనంపై సత్యవేడు వెళ్లారు. బుధవారం రాత్రి ఇంటికి వస్తుండగా మదనంబేడు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరి తలకు గాయాలయ్యాయి. వారిని వైద్యం కోసం చెన్నై తరలించారు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై సాయినాథ్ చౌదరి తెలిపారు.

డ్రైవర్‌కి గాయాలు

పుల్లంపేట, న్యూస్‌టుడే: కంటైనర్, ఆటో ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం.. గురువారం పుల్లంపేటకు చెందిన షేక్ యాసిన్ రాజంపేట నుంచి పుల్లంపేటకు ఆటో నడుపుతూ వెళ్లాడు. కోడూరు వైపు నుంచి వస్తున్న కంటైనర్ ఢీకొనడంతో యాసిన్ తీవ్రంగా గాయపడ్డాడు. అతణ్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బహిరంగ ప్రకటన

[illegible] నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీకాళహస్తి బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి తిరుపతి రూరల్ మండలం, పేరూరు గ్రామంలో ఇం. నెం. 2-165లో యుండు యాళ్ళ కొల్లాపురయ్య గారి కుమారుడు యాళ్ళ శరత్‌కుమార్ గారికి చెందినదనియు సదరు ఆస్తిని రిజిస్టరు తనఖా చేయించుకొని సదరు యాళ్ళశరత్‌కుమార్ గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఏటువంటి అమ్మలు, ఛార్జీలు, క్లైయుములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోగా ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

షెడ్యూలు

తిరుపతి రూరల్ సబ్ డి., తిరుపతి రూరల్ మండలం, పేరూరు గ్రామ పంచాయతీ వార్డు నెం.1, పేరూరు రెసిడెన్షియల్ ఏరియా నెం.58, పేరూరు లెక్క దాఖలా గ్రామ కంఠం సర్వే నెం. 308/1, 307/1, ఇంటి నెం. 2-165లో యుండు రేకుల ఇంటికి హద్దులు, కొలతల వివరం.. **తూర్పు :** యాళ్ళ కొల్లాపురయ్య, **పడమర :** ఇతరుల జాగా, **ఉత్తరం :** యాళ్ళ చెంచయ్య గారి ఇల్లు, **దక్షిణం :** రోడ్డు, ఈ మధ్యగల 1054.316 చ॥అ॥ గల జాగాయున్నూ అందులో కట్టి యుండు రేకుల షెడ్డున్నూ, అందుకు అమర్చియుండు యావత్ పరికరములతో సహా.

జి.వి.సుబ్బయ్య, బి.ఎ., బి.ఎల్., అడ్వకేట్
డి.నెం. 8/114/2, రాయల్‌నగర్, ఆర్.సి.రోడ్డు,
తిరుపతి. సెల్: 9440202564.

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

మందుబాబులకు షెల్టర్

పెళ్లకూరు గ్రామంలో 2009లో అప్పటి ఎంపీ పనబాక లక్ష్మి నిధులతో బస్సు షెల్టరు నిర్మించారు. క్రమంగా గ్రామంలోకి బస్సులు రాకపోవడంతో మందుబాబులకు నిలయంగా మారింది. నిత్యం మందుబాబుల తాకిడి ఎక్కువగా ఉందని పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, చిట్టమూరు**

వంతెన నిర్మాణం కలేనా?

చిట్టమూరు, న్యూస్‌టుడే: నాయుడుపేట- దుగరాజపట్నం రహదారిలో కొత్తగుంట కూడలి దాటాక తాగేటమ్మ ఆలయం వద్ద రొయ్యల వాగుపై ఉన్న చిన్నపాటి వంతెన ఏటా రాకపోకలకు అంతరాయం కలిగిస్తోంది. అయినప్పటికీ పాలకులు, అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని మండల ప్రజలతో పాటుగా వాకాడు మండల ప్రజలు విమర్శిస్తున్నారు. వరదల సమయంలో ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా వాగు పొంగి వంతెనపై ప్రవహిస్తూ రాకపోకలు నిలిచిపోతున్నాయి. దాంతో 30 గ్రామాల ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పలుమార్లు వంతెన దాటుతూ ప్రమాదాలకు గురైన సంఘటనలు లేకపోలేదు.

ఏటా రాకపోకలకు ఆటంకం

తాగేటమ్మ ఆలయం వద్ద వంతెనపై వరద ప్రవహించడంతో ఏటా నాలుగు రోజులు పాటు రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తారు. ఆ సమయంలో పోలీసులు పహారా కాస్తూ ఎవరినీ అటుగా పోనివ్వకుండా

రొయ్యల వాగుపై చిన్న వంతెన

భద్రతా చర్యలు చేపట్టడం మినహా వంతెన సమయంలో మరో హైలెవల్ వంతెన నిర్మిస్తామన్న ఆలోచన కూడా లేకపోవడం విడ్డూరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

✤ చిట్టమూరు మండలంలోని మల్లాం, కొక్కుపాలెం, పల్లంపర్తి, జక్కలవానికండ్రిగతో పాటుగా వాకాడు మండలంలోని రావిగుంటపాలెం, నిడిగుర్తి, మూలపడవ, పూడిరాయదొరువు పంచాయతీ పరిధిలోని మరో 26 గ్రామాల ప్రజలకు ఏటా రాకపోకల ఆటంకం తప్పదు. ఇకనైనా ర.భ.శాఖ ఇంజినీర్లు, పాలకులు అంచనాలు తయారు చేసి హైలెవల్ వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వాకాడు, చిట్టమూరు మండలాల ప్రజలు కోరుతున్నారు.

ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించండి

వెంకటగిరి, న్యూస్‌టుడే: సంచార జాతుల వారికి ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించాలని అఖిల భారత సంచారజాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు కోరారు. గురువారం డిస్కం కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించారు. నేతలు కోటేశ్వరరావు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

చిట్టమూరు, న్యూస్‌టుడే: చిట్టమూరు మండలం గునపాటిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్విమ్స్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మొబైల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలను వైద్యులు ప్రజలకు వివరించారు. స్విమ్స్ విభాగాధిపతి నాగరాజు, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రామాంజనేయులు, నోడల్ అధికారులు ప్రత్యూష, లలిత్, పద్మావతి, సర్పంచి పోలయ్య, నేతలు మధురెడ్డి, అంకబాబు, సూపర్‌వైజర్ గీతావాణి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వాళ్లు చెబుతుంటారు.. మేం వింటుంటాం

✶ ఎల్‌ఆర్‌ఎస్‌ను పట్టించుకోని లేఔట్ల యజమానులు ✶ నేటితో గడువు పూర్తి

నాయుడుపేట పట్టణం, సూళ్లూరుపేట పట్టణం, వెంకటగిరి, న్యూస్‌టుడే: లేఔట్ క్రమబద్ధీకరణ పథకా(ఎల్‌ఆర్‌ఎస్)నికి గడువు పొడిగించినా పురపాలికల్లో ఆశించిన మేర స్పందన రాలేదు. అనుమతులు లేని లేఔట్ల క్రమబద్ధీకరణకు అడుగులు ముందుకు పడటం లేదు. రాజకీయ నాయకులు, పాలకులు, అధికారుల అండదండలతో అక్రమ లేఅవుట్లు వెలవడంతో వీటిని క్రమబద్ధీకరించుకునేందుకు ముందుక్కు రావడం లేదు. ✤ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈనెల 23వ తేదీ వరకు గడువు విధించింది. 2025 సంవత్సరం జులై ముందు వరకు రిజిస్ట్రేషన్ చేసిన ప్లాట్లకు అవకాశం కల్పించారు. ఎల్‌ఆర్‌ఎస్ పథకం ద్వారా 90 రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం పేర్కొంది.

క్రమబద్ధీకరణతో ప్రయోజనాలు

అక్రమ లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకుంటే భవన నిర్మాణాలకు ఎటువంటి అపరాధ రుసుము ఉండదు. మౌలిక వసతులైన సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు, దీపాలు, నీటి వసతి కల్పిస్తారు. బ్యాంకు రుణాలు పొందవచ్చు.

✶ పురపాలికల్లో లేఔట్లు, దరఖాస్తులు, అనుమతులు పొందిన వాటి వివరాలిలా..



నాయుడుపేట అగ్రహారపేటలో అనుమతుల్లేని లేఔట్

ఎలాగైనా అనుమతులు పొందచ్చని

పాలకులు, అధికారుల్ని మచ్చిక చేసుకుని ఎటువంటి అనుమతులైనా పొందవచ్చనే ధీమాతోనే అక్రమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. 'వాళ్లు చెబుతుంటారు.. మేం వింటుంటాం' అనే ధోరణిలో ప్లాట్ల యజమానులు పట్టించుకోవడం లేదు. ✤ నాయుడుపేట కమిషనర్ ఎస్‌కే ఫజులుల్లాను వివరణ కోరగా.. నిబంధనల మేరకు అక్రమ లేఅవుట్లపై చర్యలు ఉంటాయన్నారు.

కళాశాల అభివృద్ధికి చేయూత

కంపెనీ డీఎం అండ్ డైరెక్టర్ మకోటో సాడో, బృందం

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు తరగతి గదులను శ్రీసిటీలోని టీహెచ్‌కే కంపెనీ సీఎస్‌ఆర్ నిధులు రూ.4.23 లక్షలతో శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో పునర్నిర్మాణం చేపట్టింది. ఈ మేరకు గదులను గురువారం కంపెనీ డీఎం అండ్ డైరెక్టర్ మకోటో సాడో, జనరల్ మేనేజర్ ఎస్.పురుషోత్తమన్ తమ బృందంతో కలిసి ప్రారంభించారు. కళాశాల పూర్వ విద్యార్థి, గుత్తేదారు జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ తాను చదివిన కళాశాల అభివృద్ధిలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

దుప్పట్లు అందజేస్తున్న కళాశాల అధ్యాపకులు

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని షార్‌కు వెళ్లే రహదారి పక్కన ఉన్న సాయిబాబా మందిరం వద్ద ఎస్వీఎస్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు సునీత ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.ఎస్ఎల్‌బీ శంకర్ శర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా

మావిళ్లపాడు పశువైద్యశాల మందుబాబులకు అడ్డాగా మారింది. ఇక్కడ సిబ్బంది విధులు ముగించుకుని వెళ్లిన తరువాత మందుబాబులు గేటు దూకి ఆసుపత్రి ఆవరణలోకి ప్రవేశించి మద్యం సేవిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలోనే మద్యం సీసాలు గుట్టలుగా పడి ఉన్నాయి. ఆసుపత్రి కిటికీల అద్దాలు ధ్వంసం చేశారు. ఆసుపత్రి ఆవరణ పిచ్చి మొక్కలతో నిండి ఉంది. **-న్యూస్‌టుడే, దొరవారిసత్రం**

ఆదమరిస్తే గుంతలోకే

అత్తివరం- కారూరు మధ్యలో రోడ్డు వరద ప్రవాహానికి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఈ మార్గం గుండా అత్తివరం, కారూరు, తిరుమలపూడి, కుందాం, హర్మేనుపాడు గ్రామాలకు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు రోడ్డు పక్కకు వెళ్తే గుంతలోకి పడిపోతున్నామని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పూడ్చాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ఓజిలి**

దారంతా కంకర తేలి

మండలంలోని సుగ్గుపల్లి గ్రామం నుంచి సూళ్లూరుపేటకు వెళ్లే మార్గంలో రోడ్డు గుంతలమయంగా మారింది. వర్షాలకు కంకర తేలి.. గుంతలు ఏర్పడటంతో రాకపోకలకు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు చేయాలని వారు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, సూళ్లూరుపేట పట్టణం**

రాకపోకలు ఎలా?

కడగుంట రోడ్డు నుంచి గిరిజన కాలనీకు వెళ్లే కూడలిలో సిమెంటు రోడ్డుకు ఓ వైపు గతంలో విద్యుత్ లైన్ ఉండేది. త్రిఫేజ్ సరఫరా లైన్లను అదనంగా ఏర్పాటు చేయడంలో భాగంగా మరో లైన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఉండే లైన్‌కు ఎదురువైపు రోడ్డు మార్జిన్లోనే నాటడం సమస్యగా మారింది. లారీలు, ఇతర పెద్ద వాహనాలు మళ్లించుకోవడానికి ఇరకాటంగా ఉందని గ్రామస్థులు వాపోతున్నారు.

-న్యూస్‌టుడే, బాలాయపల్లి

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే రూ.లక్ష జరిమానా

వెంకటగిరి, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే రూ.లక్ష అపరాధ రుసుం విధిస్తామని ఇన్‌ఛార్జి పుర కమిషనర్ సాంబశివయ్య హెచ్చరించారు. గురువారం పట్టణంలోని మార్కెట్‌వీధి, బొమ్మిడికాలువ, బజారు వీధిలో పర్యటించారు. పలువురు వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించడాన్ని పరిశీలించారు. వచ్చే నెల 1 నుంచి ప్లాస్టిక్ కవర్ల నిషేధం పక్కాగా అమలు చేస్తామన్నారు. ఎవరైనా వినియోగిస్తే తొలుత జరిమానా, రెండోసారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని కమిషనర్ అన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపారులకు సూచనలు చేస్తున్న కమిషనర్ సాంబశివయ్య

20 పాఠశాలలకు పుస్తకాల వితరణ

ప్రధానోపాధ్యాయులకు పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో శంకరయ్య, ఉపాధ్యాయులు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: చెంబేడు గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ ప్రస్తుతం యూఎస్‌ఏలో ఉన్న పుట్టు గురునాథం మండలంలోని 20 ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాల కిట్లను విరాళంగా ఇచ్చారు. వీటిని ఎంఈవోలు శంకరయ్య, కస్తూరయ్యలు గురువారం ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. రెండో విడతగా మరికొన్ని పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. తనకు విద్య నేర్పిన చెంబేడు ఉన్నత పాఠశాల్లో క్రీడావేదిక నిర్మాణం, సైన్సు ల్యాబ్ పరికరాలు, ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్‌ను కూడా విరాళంగా అందజేశారు. చెంబేడు ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మార్కండేయులు నాయుడు వర్ధంతి

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

చిట్టమూరు, న్యూస్‌టుడే: చిట్టమూరు తెదేపా నేత, మాజీ ఎంపీపీ గణపర్తి మార్కండేయులు నాయుడు వర్ధంతిని గురువారం చిట్టమూరులో నిర్వహించారు. కుటుంబ సభ్యులతో పాటు మండలంలోని తెదేపా నేతలు, ఆయన అభిమానులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పంచాయతీ పార్కు ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. మండల అధ్యక్ష కార్యదర్శులు గణపర్తి కిషోర్‌నాయుడు, గుంపర్ల చిన్నారావు, నేతలు శివకోటారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, గోపాల్‌నాయుడు, చెంచు రామయ్య ఆచారి, సుధాకర్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

దీక్షలో ఎన్ఎంయూ కార్మికులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ ఎన్ఎంయూ కార్మికులు నిరాహార దీక్ష చేపట్టారు. గురువారం డిపో ఎదుట జోనల్ కమిటీ పిలుపు మేరకు ఎన్ఎంయూ సహాయక కార్యదర్శి సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. డిపో కార్యదర్శి కేవీరత్నం మాట్లాడుతూ ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. నాయకులు రియాజ్, చలపతి, సుబ్రహ్మణ్యం, నరసయ్య, పెంచలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

సూళ్లూరుపేట: 88979 08890
నాయుడుపేట: 80085 73970
వెంకటగిరి: 80085 73966

దొరవారి సత్రం, న్యూస్‌టుడే: ? మండలంలోని మావిళ్లపాడు ఆదర్శ పాఠశాల ఎదురుగా రహదారి పక్కనే ఉన్న తాగునీటి పథకం పైపులైను దెబ్బతింది. నీరంతా పాఠశాల ఆవరణలో వృథాగా పోతోంది. విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. **-భాస్కర్, స్థానికుడు**

✤ దెబ్బతిన్న పైపులైను పరిశీలించాం. త్వరగా మరమ్మతు చేయిస్తాం. **-గోవర్ధన్, ఎంపీడీవో**

? తనయాలి గ్రామంలో రహదారి అధ్వానంగా మారింది. రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. **-చంద్రశేఖర్‌రెడ్డి, స్థానికుడు**

✤ తనయాలి వద్ద రహదారిని బాగు చేసేందుకు ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేసింది. తొందరలో పనులు ప్రారంభిస్తాం. **-చెన్నారాయుడు, ర.భ.శాఖ ఏఈ**

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ? కొమ్మినేనిపల్లి గ్రామంలో విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో రాత్రిళ్లు ఇబ్బందిగా ఉంది. **- రవి, స్థానికుడు**

✤ పరిశీలించి బాగు చేయిస్తాం. **-మునిరాజ, పంచాయతీ కార్యదర్శి**

ముక్కంటి సేవలో జిల్లా అధికారులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, పలువురు ఉన్నతాధికారులు వాయులింగేశ్వరుణ్ని దర్శించుకున్నారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సమీక్ష నేపథ్యంలో గురువారం ఇక్కడకు వచ్చారు. వీరికి ఆలయ ఈవో బాపిరెడ్డి, ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి, డీఎస్పీ నరసింహమూర్తి, పుర కమిషనర్ భవానీప్రసాద్ తదితరులు ఉన్నారు.

సాకారం కానున్న సొంతింటి కల

గూడూరు నియోజకవర్గంలో 9422 మంది అర్హులు

వాకాడు, న్యూస్‌టుడే: పేదలు సొంతింటి కల సాకారం కానుంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తున్నారు. అందులో భాగంగా గతేడాది డిసెంబరు 14వ తేదీ వరకు గ్రామ సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇంటింటా సర్వే నిర్వహించారు. అర్హులను గుర్తించి యాప్‌లో నమోదు చేశారు. వీరిలో సొంత స్థలాలున్న వారిని పరిగణలోకి తీసుకుని జాబితా సిద్ధం చేశారు. దాంతో గూడూరు నియోజకవర్గంలోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో మొత్తం 9422 మంది అర్హులుగా తేలినట్లు గృహ నిర్మాణ శాఖ అధికారులు జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నారు. త్వరలో వీరందరికీ గృహాలు మంజూరు కానున్నాయి. పీఎం ఆవాస్ యోజనతోపాటు వీరికి కూటమి ప్రభుత్వం మరికొంత సాయం అందించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు నివేశన స్థలాలు కావాలంటూ కొందరు పేదలు దరఖాస్తులు పెట్టుకున్నారు.

కల్లూరు వద్ద అసంపూర్తిగా ఇళ్లు

2245 మందిపై రీసర్వే

మొత్తం 9428లో ఆరు మంది మాత్రమే అనర్హులుగా అధికారులు గుర్తించారు. దాంతో 9422 మంది మాత్రమే అర్హులుగా మిగిలారు. వీరిలో 2245 మందికి సంబంధించిన దస్త్రాలు, ఇతర లోపాలను గుర్తిస్తూ మళ్లీ డిప్యూటీ ఎంపీడీవో అధికారి హోదా ఉన్న అధికారి ద్వారా రీసర్వే నిర్వహిస్తున్నారు. మొత్తంగా 9422 మందికి గృహాలు వస్తాయని గృహ నిర్మాణ శాఖ అధికారులు చెబుతున్నారు.

వైకాపా హయాంలో ఆగిన నిర్మాణాలు

వైకాపా ప్రభుత్వ పాలనలో పేదలకు ఇంటి నిర్మాణానికి జగనన్న లేఅవుట్లలో సెంటు, సెంటున్నర స్థలం మాత్రమే ఇస్తూ అందులో రూ.1.80 లక్షలతో ఇల్లు నిర్మించారు. దాంతో చాలా మంది ఇంటి నిర్మాణానికి స్థలం, నగదు చాలక నిలిపివేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జగనన్న లేవుట్లలో ఇళ్ల నిర్మాణాలు జరగక స్థలాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ, బీసీలకు మరో రూ.50 వేలు అదనంగా సాయం అందించడంతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను లబ్ధిదారులు పూర్తి చేసుకున్నారు. ✶ నియోజకవర్గంలో 9422 మందికి ఇళ్ల మంజూరుకు జాబితాను సిద్ధం చేసినట్లు గృహనిర్మాణ శాఖ డీఈ షబ్బీర్ తెలిపారు.

రక్తదాన శిబిరం నేడు

వెంకటగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో తొలుత గ్రామశక్తి పోలేరమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రక్తదానం శిబిరం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు, నేతలు, అభిమానులు పాల్గొనాల్సిందిగా కోరారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

చిట్టమూరు, న్యూస్‌టుడే: చిట్టమూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సన్నారెడ్డి విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు గురువారం ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

25న రోసనూరులో రెజ్లింగ్ పోటీలు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: రోసనూరు గ్రామంలో ఈనెల 25న పూర్ణ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అనుదీప్ తెలిపారు. అండర్-15, 20 బాలబాలికల విభాగంలో జరిగే ఈ పోటీల్లో విజేతలైన వారికి నగదు ప్రోత్సాహకాలతోపాటు పతకాలు పంపిణీ చేస్తామన్నారు. ఆసక్తి కలిగిన బాలబాలికలు వివరాలకు 90000 24387 నంబరులో సంప్రదించాలన్నారు.

రైల్లో వృద్ధుడి మృతి

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బెంగుళూరు నుంచి గువాహటి వెళ్తున్న గువాహటి ఎక్స్‌ప్రెస్‌లో గురువారం వృద్ధుడు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. అసోంకు చెందిన జాఫర్‌ఖాన్(68) ఈ రైలులో ప్రయాణిస్తుండగా రైలు సూళ్లూరుపేట సమీపంలోకి రాగానే స్పృహ కోల్పోయాడు. గమనించిన తోటి ప్రయాణికులు టీసీకి సమాచారం అందజేశారు. సూళ్లూరుపేట రైల్వే పోలీసులు స్టేషన్‌లో అతని కిందికి దించారు. రైల్వే వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మృతదేహం గుర్తింపు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గోకులకృష్ణ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో జాతీయ రహదారి వద్ద ఉన్న కల్వర్టులో మహిళ మృతదేహం తేలియాడుతుండగా గురువారం విద్యార్థులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మృతదేహాన్ని వెలికితీశారు. మహిళ వయసు 30 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు చెప్పారు. మతిస్థిమితం లేని మహిళగా భావిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న ఆలయ ఛైర్మన్ సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి తదితరులు

ప్రణాళికతో బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వాయులింగేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి సంయుక్తంగా తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల సమీక్ష పూర్తయ్యాక పనుల పురోగతిపై ధర్మకర్తల మండలి సమావేశమైంది. పనులు ఎప్పటిలోపు పూర్తి చేయాలన్న విషయమై ఆలయ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఫిబ్రవరి నెల 5 లోపు అన్ని పనులు పూర్తి కావాలన్నారు. ఫిబ్రవరి 10 నుంచి 23 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, ఇన్‌ఛార్జి ఈఈ శ్రీనివాసులరెడ్డి, అనువంశిక ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాథన్, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు.

దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీ దక్షిణామూర్తికి విశేష పూజలు చేశారు. గురువారం స్వామి వారి సన్నిధి వద్ద సంకల్ప పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణ చేసి ధూప, దీప, నివేదనలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

టిడ్కో గృహ రిజిస్ట్రేషన్ ప్రారంభం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పుదూరు పంచాయతీ పరిధిలోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ నగర్ పథకం కింద నిర్మించిన 2064 టిడ్కో ఇళ్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది. బహుళ అంతస్తు సముదాయంలో సీ1, సీ2, సీ4 బ్లాకులకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు ఉగాదిలోపు సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇళ్లు పొందిన లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కమిషనర్ ఎస్‌కే ఫజులుల్లా పేర్కొన్నారు.

అస్తవ్యస్తంగా స్వర్ణముఖి ఆనకట్ట నిర్వహణ

పెళ్లకూరు, న్యూస్‌టుడే: మండలంలో స్వర్ణముఖి ప్రాజెక్టు పరిధి చెరువుల్లో నీటి నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. పెళ్లకూరు, తొట్టంబేడు, బీఎన్‌కండ్రిగ మండలాల్లో 46 చెరువులకు శ్రీకాళహస్తి సమీపంలో ఉన్న స్వర్ణముఖి ఆనకట్ట నుంచి నీటి సరఫరా జరుగుతుంది. ఆనకట్ట పరిధిలో ఉన్న చెరువులన్నీ జలవనరుల శాఖ ప్రాజెక్టుగా గుర్తించి నీటి నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. పది నెలల క్రితం కొత్త ప్రాజెక్టు కమిటీ ఏర్పాటు చేశారు. నీటిపారుదల సమయంలో కమిటీ రైతులతో సమావేశం నిర్వహించి చెరువు కట్టలు, లాక్‌లు, సప్లయ్ ఛానళ్ల మరమ్మతులను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. ఇవికాకుండా ఆనకట్ట పరిధిలో చెరువుల కింద ఎంత పంట సాగవుతుంది? నీటి వినియోగం లభ్యతపై రైతులతో చర్చించి ప్రణాళిక ప్రకారం నీటి సరఫరా చేయడంలో స్వర్ణముఖి ప్రాజెక్టు కమిటీ కీలకంగా వ్యవహరించాలి. సాగునీటి నియంత్రణ చర్యలు చేపట్టడం ద్వారా అన్ని చెరువులకు తేడాలు లేకుండా నీటి సరఫరా జరుగుతుంది.

ఇటీవల మరమ్మతు చేసిన చెంబేడు చెరువు

పత్తాలేని ప్రాజెక్టు ఛైర్మన్

రబీ సీజన్ ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా స్వర్ణముఖి ప్రాజెక్టు ఛైర్మన్ ప్రసాద్‌నాయుడు రైతులకు అందుబాటులో లేరు. ఆయన కార్యాలయం ఎక్కడున్నదీ తెలియని పరిస్థితి. ఇప్పటి వరకు రైతుల సమావేశం కూడా నిర్వహించలేదు. దీంతో చెరువులు, ఆనకట్ట నుంచి ఎంత నీరు వస్తోంది? ఎక్కడికి వెళ్తోంది? అన్నది తెలియని పరిస్థితి. తుపాను అత్యవసర నిధులు కూడా ప్రాధాన్యం కలిగిన చెరువులు, కాలువల మరమ్మతులకు వినియోగించడం లేదన్న విమర్శలున్నాయి. జలాశయాల నుంచి భారీ చెరువులకు నీరు చేరినా సద్వినియోగం కావడం లేదు. స్వర్ణముఖి ప్రాజెక్టు జలవనరుల అభివృద్ధిపై దృష్టి సారించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మోసపోయాం.. న్యాయం చేయండి



పోలీసు స్టేషన్ వద్ద బాధితులు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: సంప్రదాయ పిండి వంటలు, మిఠాయిలు అందిస్తామని ఫ్రాంఛైజీలు ఇచ్చి బోర్డు తిప్పేసిన విహాన్ గ్రామీణ హోంఫుడ్స్ బాధితులు ఒక్కొక్కరు వెలుగులోకి వస్తున్నారు. తెలంగాణకు చెంది నెల్లూరు శ్రీహరి నగర్‌లో ఉంటున్న బి.విజయ్‌కుమార్, కర్నూలుకు చెంది నెల్లూరులో ఉంటున్న ఎ.మహేంద్ర కుమార్, తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన ఎన్.సునీల్ ఆరేడు నెలల క్రితం విహాన్ గ్రామీణ హోం ఫుడ్స్ పేరుతో సంస్థను ప్రారంభించిన విషయం తెలిసిందే. సంప్రదాయ పిండి వంటలు, మిఠాయిలు అందిస్తామని ప్రకటనలు గుప్పించి పలువురి దగ్గర డిపాజిట్లు తీసుకున్నారు. కొంతకాలంగా ఉత్పత్తులు పంపకపోవడం, నగదు ఇవ్వకపోవడంతో నగరానికి చెందిన బాధితులు దర్గామిట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీరిలో ఇద్దరిని ఈ నెల 6న పోలీసులు అరెస్టు చేశారు. బాధితులు ఒక్కొక్కరు బయటకు వస్తున్నారు. గురువారం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 20 మంది బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఇన్‌స్పెక్టర్ కల్యాణ రాజుకు వినతి పత్రం అందించారు.

(c) eenadu

ఈనాడు విశాఖపట్నం

శుక్రవారం 23 జనవరి 2026 సిటీ 5

కళ్లకు కనిపించలేదా.. చీమైనా కుట్టినట్టు లేదా..

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖ పాతనగరం, గాజువాకలోని చెత్త నిల్వ కేంద్రాల నుంచి కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు వ్యర్థాలను తరలించే టెండర్లు దక్కించుకున్న ‘రాశా’ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఆ సంస్థకు అనుకూలంగా కొందరు ప్రజాప్రతినిధులు, పలువురు జీవీఎంసీ అధికారులు వ్యవహరించడం వల్లే తగిన చర్యలు తీసుకోలేకపోతున్నారని, ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

‘ఒత్తిడి’ అంశం ప్రస్తావన..

గురువారం గాజువాక జోనల్ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో.. చెత్త తరలింపు అంశంపై తమపై వస్తున్న ‘ఒత్తిడి’ అంశాన్ని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజినీర్ గోవిందరావు ప్రస్తావించారు. ఆ సమయంలోనే ఆయన ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తీసుకువెళ్లిన తరువాత చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

చెత్తను తరలించని గుత్తేదారు సంస్థ

ప్రజల ఆరోగ్యంతో ఉన్నతాధికారుల ఆటలు

పాత నగరంలోని చెత్త నిల్వ కేంద్రంలో పేరుకుపోయిన వ్యర్థాలు

ఇదీ పరిస్థితి...: ఆయా కేంద్రాల నుంచి వ్యర్థాలను తరలించే ఒప్పందంలో భాగంగా జీవీఎంసీ ఏటా ఒక్కో కేంద్రానికి రూ.1.80 కోట్ల చొప్పున ‘రాశా’ సంస్థకు చెల్లిస్తుంది. ఆ నిధులతో క్లోజ్డ్ కాంపాక్షన్ వ్యవస్థ (సీసీఎస్) నిర్వహణ, సిబ్బందిని ఏర్పాటు చేసుకోవడం, జీవీఎంసీ సమకూర్చే వాహనాల నిర్వహణ కొనసాగిస్తూ, వాటి ద్వారానే చెత్తను కాపులుప్పాడకు తరలించాల్సి ఉంటుంది. వాహనాలకు అవసరమైన డీజిల్‌ను జీవీఎంసీ సమకూర్చుతుంది.

★ ఈ ఏడాది ఇప్పటి వరకు ఒక్క టన్ను చెత్తను కూడా రాశా సంస్థ తరలించలేదు. అయినా ఎలాంటి చర్యలు లేవు. గతంలో సీసీఎస్ నిర్వహణ సరిగ్గా చేయకపోవడం, రెండు లారీలు ప్రమాదానికి గురైనా మళ్లీ వాటిని తిరిగి తీసుకురాకపోవడం... వంటి కారణాలతో రాశా సంస్థకు చెల్లించాల్సిన నిధుల్లో రూ.1.20 కోట్లు కోత విధించారు. అలాంటి సంస్థకు మళ్లీ టెండర్‌లో పాల్గొనే అవకాశం ఇవ్వడం వెనుక ఎవరి ప్రమేయం ఉందనే చర్చ సాగుతోంది.

మళ్లీ ప్రయత్నాలు: గాజువాకలో సీసీఎస్ ప్రాజెక్టు పునరుద్ధరణ, చెత్త డంపింగ్ యార్డు గోడల ఎత్తు పెంచే పనులను రూ.10 కోట్లతో చేపట్టడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆయా పనులు మళ్లీ ‘రాశా’కే అప్పగించేలా ప్రయత్నాలు జరుగుతున్నాయనేది సమాచారం.

25 నుంచి ట్రాఫిక్ మళ్లింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఈనెల 25 నుంచి 31 వరకు బీచ్‌రోడ్డులో నిర్వహించే పలు కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు సీపీ శంఖబ్రత బాగ్చీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆటోల రాకపోకలపై నిషేధం ఉంటుందన్నారు. విశాఖ ఉత్సవ్ జరిగే రోజుల్లో భీమిలి బీచ్‌రోడ్డు మీదుగా భారీ వాహనాలకు అనుమతి ఉండదన్నారు. 25న ఉదయం 9 గంటలకు ఏయూలో నిర్వహించే ముగ్గుల పోటీలకు హాజరయ్యే మహిళల వాహనాలను ఏయూ బి-గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. 29 నుంచి 31 వరకు వీఎంఆర్‌డీఏ సెంట్రల్ పార్క్‌లో నిర్వహించే ఫ్లవర్ షోకు హాజరయ్యే వారంతా వాహనాలను ఫుడ్‌కోర్ట్ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు.

ఈ ఆహ్వానం.. సేవకు బహుమానం

రిపబ్లిక్‌డే పరేడ్ వీక్షణకు పిలుపు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ విద్యార్థులకు అరుదైన అవకాశం లభించింది. 26న దిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ కవాతు(పరేడ్)ను ప్రత్యక్షంగా వీక్షించాలనే వారి కల నెరవేరే సమయం ఆసన్నమైంది. భారత ప్రభుత్వం వీరిని పరేడ్‌కు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచింది. రాష్ట్రం నుంచి నలుగురు ఎంపిక కాగా, వారిలో ఏయూ ఇంటర్నేషనల్ బిజినెస్ స్కూల్‌లో బీబీఏ చదువుతున్న కె.విజయ అంజనీ వర్మ, ఏయూ అనుబంధ కళాశాల ఏక్యూజే సెంటర్ ఫర్ పీజీ స్టడీస్ నుంచి యేషువ అవర్తం కొరేష్ ఉన్నారు.

సేవలను గుర్తించి...: 2023 డిసెంబరులో ఎన్ఎస్ఎస్‌లో చేరా. ప్రభుత్వ కార్యక్రమాలైన స్వచ్ఛతా హీ సేవ, వికసిత్ భారత్, హర్‌ఘర్ తిరంగా, యువ కనెక్ట్, వికసిత్ భారత్, సీపీఆర్‌పై కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించా. యాంటీ ర్యాగింగ్, రంగోలి పోటీలలో చురుగ్గా పాల్గొన్నా. నాతో పాటు నాన్న సాయిబలరాం కిశోర్‌ను కూడా కవాతుకు ఆహ్వానించారు. **– విజయ అంజనీ వర్మ**

ప్రత్యేక శిబిరాల్లో చురుగ్గా: ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నా. ఎక్కడ ప్రత్యేక శిబిరాలు జరిగినా వెళ్లేవాడ్ని, యూనిటీ డే, స్వచ్ఛతా హీ సేవ, యోగాంధ్ర తదితర కార్యక్రమాల్లో సేవలందించా. నాన్న జాషువా బెన్‌ను కూడా ప్రభుత్వం ఆహ్వానించింది. **– యేషువ అవర్తం కొరేష్**

నాకు చుట్టూ కళ్లే!!

నేను.. రోబోను! నన్నెవరూ తప్పించుకోలేరు!

ఈనాడు, విశాఖపట్నం: ‘హలో.. ఎక్స్‌క్యూజ్‌మీ.. సైడ్ ప్లీజ్!’ ‘మీరు ఎక్కాల్సిన రైలు ఇప్పటికే చేరుకుంది, జాగ్రత్తగా వెళ్లండి!’ ‘హలో రైల్వే పోలీస్.. స్టేషన్‌లోని ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై ఇద్దరు గొడవ పడుతున్నారు.. అత్యవసరంగా రండి’.. అంటూ విశాఖ రైల్వే స్టేషన్‌లో ‘హ్యూమనాయిడ్ రోబో’ సందడి చేస్తోంది. స్టేషన్ భద్రత, ఇతర రక్షణపరమైన అంశాలను పర్యవేక్షిస్తుంది. గురువారం అధికారులు దీన్ని ప్రారంభించగా స్టేషన్‌లోని రైల్వే పోలీసులకు సహాయకారిగా పలు సేవలందిస్తుంది. అది ఎలానో ‘రోబో’ మాటల్లో తెలుసుకుందామా!

నా పేరు: రైల్వే పోలీసులు నాకు ఏఎస్‌సీ అర్జున్ అని నామకరణం చేశారు. కొవిడ్ సమయంలో శరీర ఉష్ణోగ్రతను గుర్తించే థర్మల్ పరికరాన్ని కనుగొన్న అర్జున్ పేరు నాకు పెట్టారు. అది నాకు ఎంతో సంతోషమనిపించింది. ఏడాది పాటు శ్రమించి అనేక రకాలుగా మార్పులు, చేర్పులు చేసి నన్ను తయారు చేశారు. ఇందుకు రూ.20 లక్షల వరకు ఖర్చయింది. భవిష్యత్తులో నన్ను మరింతగా ఆధునికీకరించనున్నారు.

★ ప్రతిరైల్వే స్టేషన్‌లో ఉపయోగించుకునేలా రైల్వే పోలీసులు ప్రణాళిక చేస్తున్నారు. అత్యాధునిక ఏఐ, ఐవోటీ సాంకేతికత, రియల్ టైం పర్యవేక్షణ సామర్థ్యాలతో పని చేయడం నా ప్రత్యేకత. దీంతో అనేక రకాల పనులు సులభంగా చేసేస్తా.

పుట్టింది ఇక్కడే..: నా జన్మస్థలం విశాఖే. రోబోకాప్లర్ అనే సంస్థ నన్ను తయారు చేసింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించారు. ‘మేడిన్ ఆంధ్ర’ అన్నమాట. ముఖ్యంగా ఆర్పీఎఫ్ పోలీసులకు, ప్రయాణికులకు స్మార్ట్‌గా సహాయపడతాను. ముఖ గుర్తింపు పరిజ్ఞానంతో.. చొరబాటుదారులను గుర్తించి వెంటనే అప్రమత్తం చేస్తా. నాకు నలు వైపులా నిఘా కళ్లు ఉన్నాయి.

అనేక రకాలుగా..

★ స్టేషన్‌లోకి వచ్చే ప్రయాణికుల సంఖ్య ఏఐ ద్వారా అంచనా వేసి రద్దీని నియంత్రించడంలో సహకరిస్తా. భద్రతా సిబ్బంది అవసరం ఎక్కడైనా ఉంటే వెంటనే ఆయా ప్రాంతాలకు పంపుతా.

★ నేను హిందీ, తెలుగు, ఆంగ్ల భాషల్లో మాట్లాడుతా. ప్రజలకు అవసరమైన సమాచారం చేరవేస్తా. ప్రకటనలకు ఉపయోగపడతాను.

★ స్టేషన్‌లో అగ్నిప్రమాదాలు, పొగ రావడం వంటివి గుర్తించి తక్షణం అందరినీ అప్రమత్తం చేస్తా.

★ నిత్యం స్టేషన్‌లోనే ఉండి ఇక్కడికి వచ్చే వారి ఫొటోలు తీస్తుంటా. వీరిలో అనుమానితులు, తరచూ రైల్వే స్టేషన్‌కు వచ్చే వారి చిత్రాలు గుర్తిస్తా. వారి సమాచారం అధికారులకు పంపిస్తా.

★ ప్రస్తుతానికి ఇవీ నా ప్రత్యేకతలు. మరింతగా ముస్తాబై మరిన్ని సేవలందిస్తా.

విహంగ వీక్షణం.. విశాఖ సుందరం

విశాఖ నగరంలో రద్దీగా ఉండే ప్రాంతమిది.. సెంట్రల్ పార్కు, ఆర్టీసీ కాంప్లెక్స్, జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, తెలుగుతల్లి పైవంతెన, ఇతర అందమైన భవనాలు కొలువుదీరి ఇక్కడున్నాయి. దూరంగా పచ్చని కొండలు కనువిందు చేస్తున్నాయి. విమానంలో నుంచి చూస్తే ఆ సుందర దృశ్యం ఇలా కనిపించింది. – ఈనాడు, విశాఖపట్నం

రుసుము కట్టించుకున్నా.. స్మార్ట్ కార్డుల్లేవ్!

మాధవధార, న్యూస్‌టుడే: డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, రీ-రిజిస్ట్రేషన్, రెన్యువల్ ఇతర రవాణా సేవలకు సంబంధించి రుసుం కట్టించుకున్నా కార్డులు మాత్రం ఇవ్వడం లేదు. గతంలో రవాణా సేవలు పొందిన వారందరికీ స్మార్ట్ కార్డుల పేరిట రూ.200, పోస్టల్ ఛార్జి కింద రూ.35 చొప్పున వసూలు చేస్తూ పోస్టల్ ద్వారా నేరుగా ఇంటికి పంపించేవారు. గత వైకాపా ప్రభుత్వంలో కార్డులు పంపిణీ చేసే గుత్తేదారులకు రూ.కోట్లలో బకాయిలు చెల్లించకపోవడంతో 2022 ఏప్రిల్ నుంచి కార్డుల పంపిణీ నిలిచిపోయింది. 2023 జులై నుంచి ఆన్‌లైన్‌లో ఉన్న వాటినే డౌన్‌లోడ్ చేసుకొని కార్డుగా వాడుకోవాలని వైకాపా ప్రభుత్వం సూచించింది. అప్పటి నుంచి కార్డు, పోస్టల్ ఛార్జీల కోసం వసూలు చేస్తున్న రుసుములను తొలగించారు.

కూటమి ప్రభుత్వంలో: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా శాఖకు సంబంధించి వివిధ సేవలకు స్మార్ట్ కార్డులను అందజేస్తామని వీటికి సంబంధించి టెండర్లు పిలుస్తున్నారని ప్రక్రియ పూర్తయిన వెంటనే వాహనదారులకు మళ్లీ కార్డుల పంపిణీ జరుగుతుందని అధికారులు చెప్పారు. దీంతో స్మార్ట్ కార్డుల కోసం మళ్లీ రూ.200, పోస్టల్ ఛార్జి కోసం రూ.35 చొప్పున వసూలు చేయడం ప్రారంభించారు.

★ ఇప్పటివరకు స్మార్ట్ కార్డులు మాత్రం పంపిణీ జరగడం లేదు. దీంతో ఆన్‌లైన్‌లోనే కాగిత రూపంలో కార్డు నమూనాలను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు.

★ కేవలం లైసెన్స్ పొందే వారికి మాత్రమే కార్డు కావాలా వద్దా అనే ఆప్షన్ పెట్టి అవసరమైన వారి నుంచి మాత్రమే రుసుం వసూలు చేస్తున్నారు. మిగతా సేవలన్నింటికీ కార్డు, పోస్టల్ ఛార్జి కింద రూ.235 వసూలు చేస్తున్నారు.

★ జిల్లాలో ఈ తరహా సేవల కోసం రవాణా శాఖ కార్యాలయానికి రోజుకు సుమారు 200 నుంచి 250 మంది వరకు వస్తున్నారు. స్మార్ట్ కార్డులు వచ్చే వరకు వసూలు చేస్తున్న రుసుములను తొలగించాలని వీరంతా కోరుతున్నారు.

★ దీనిపై రవాణా శాఖ అధికారుల వివరణ కోరగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానం కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెబుతున్నారు.

ఆహా! భలే చిక్కాయ్

రుషికొండ బీచ్‌లో గురువారం మత్స్యకారుల వలకు అధికసంఖ్యలో ఆల్‌రొయ్యలు (లాబ్‌స్టర్స్) చిక్కాయి. సముద్రం లోపల రాళ్లలో మనుగడ సాగించే ఈ రొయ్యలు ఆహార అన్వేషణలో బయటకు వచ్చే సందర్భాల్లో వలకు లభ్యమవుతాయని మత్స్యకారులు తెలిపారు. కిలో ధర సైజు మేరకు రూ.1200 నుంచి రూ.1800 వరకు ఉంటుందన్నారు. వీటిని తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లోని స్టార్ హోటళ్లకు తరలిస్తారు. –ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, సాగర్‌నగర్

బ్యాటర్ల జోరు.. బౌలర్ల హోరు

ఈఎస్ఎల్ ‘నార్త్ ఆంధ్రా’ స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు 6లో

జీసీసీ ఎండీగా శోబిక బాధ్యతల స్వీకరణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఎండీగా ఎస్.ఎస్.శోబిక గురువారం బాధ్యతలు చేపట్టారు. గత ఎండీ కల్పనా కుమారి ఇటీవల ప్రకాశం జిల్లా జేసీగా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ విభాగ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న శోబిక నియమితులయ్యారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజనులకు ఉపాధి కల్పించడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఉద్యోగులను కోరారు. అరకు కాఫీ మార్కెటింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం జీసీసీ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు.

విలువ ఎక్కువ.. ఇచ్చేది తక్కువ!

భూసమీకరణ పరిహార స్థలాలపై కన్ను!

చక్రం తిప్పుతున్న మధ్యవర్తులు

ఈనాడు, విశాఖపట్నం: రోడ్లు, కాలువలు ఇతర వసతులతో అభివృద్ధి చేసిన భూసమీకరణ పరిహార స్థలాలపై కొందరి కళ్లు పడ్డాయి. మధ్యవర్తులు తమదైన శైలిలో మాటలు చెప్పి... అప్పటికప్పుడు డబ్బు ఆశ చూపి పత్రాలు రాయించేస్తున్నారు. దీంతో తక్కువ ధరకే రైతులు అమ్మేసుకుంటున్నారు. గత ప్రభుత్వంలో వైకాపా నేతలు కొందరు భూసమీకరణ పథకాన్ని పావుగా వాడుకొని వ్యూహాత్మకంగా కొన్ని స్థలాలు హస్తగతం చేసుకోవడం చర్చనీయాంశమయింది. ఇప్పుడు మిగిలిన భూములనూ లాగేస్తున్నారు. ఆనందపురం, పద్మనాభం, సబ్బవరం, పరవాడ, పెందుర్తి మండలాల్లోని ఈ పరిస్థితి ఉంది. రైతులకిచ్చిన స్థలాలన్నీ ఒకే చోట ఉండడంతో కొందరు ‘రియల్’ వ్యాపారులు వాటి మీద కన్నేసి భారీ లేఅవుట్లుగా అభివృద్ధి చేయాలని వ్యూహాత్మకంగా ప్రణాళిక చేస్తున్నారు.

■ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మొత్తంగా 6 వేల ఎకరాలు గత ప్రభుత్వం సమీకరించింది. అందులో రైతులకు పరిహారంగా 1200 ఎకరాలు గుర్తించి అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నారు. పనులు ఇప్పుడిప్పుడే పూర్తి చేస్తున్నారు. దీంతో విలువ పెరిగిన ఆ స్థలాలను దక్కించుకునేందుకు అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారు. గతంలోనే చాలా ప్లాట్లు పేద రైతుల నుంచి కొందరు వైకాపా పెద్దలు చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఇప్పుడు మిగిలినవి రియల్ ఎస్టేట్‌తో సంబంధమున్న వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయి. చేతులు మారని స్థలాలున్న గ్రామాల్లోకి కొందరు మధ్యవర్తులను పంపి రైతులతో చర్చలు సాగిస్తున్నారు. డబ్బుల అవసరం, కుటుంబ వివాదాలున్న వారిని స్థానికుల సహకారంతో గుర్తించి వారికి డబ్బు ఎర చూపి నగరంలోని రియల్ ఎస్టేట్ కార్యాలయాలకు రప్పిస్తున్నారు. తమకు అప్పగిస్తే అప్పటికప్పుడు డబ్బులిచ్చేస్తామని, అలా చేయకుంటే ఉపయోగం ఏమీ ఉండదని హెచ్చరిస్తున్నారు.

■ ఆనందపురం మండలం తంగుడుబిల్లిలో రూ.20 లక్షలు విలువ చేసే పరిహార స్థలాన్ని రూ.7 లక్షలకు కొట్టేసేలా ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిసింది. తంగుడుబిల్లిలో రైతులకు పరిహారంగా ఇచ్చిన ప్లాట్లలో చాలా వాటిని రియల్ ఎస్టేట్‌తో సంబంధమున్న ఓ వైకాపా నేత చేజిక్కించుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. పాలవలస, కణమాం, గిడిజాలలో కొందరి రైతులతో ఒప్పందాలు చేసుకోగా వాటి రిజిస్ట్రేషన్‌కు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

■ కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి భీమిలి మండలంలో 320, ఆనందపురంలో 800, పెందుర్తి మండలంలో 150 మంది వరకు తమ ప్లాట్లు విక్రయించారు. వీటిల్లో కొన్ని రెండు, మూడుసార్లు చేతులు మారాయి.

సరికొత్తగా... సమస్య ఉండదిక!

విశాఖపట్నం రైల్వేస్టేషన్ వద్ద కొత్తగా అందుబాటులోకి రానున్న వాహనాల పార్కింగ్ ప్రదేశం ఇది. ఒకటో నెంబర్ అవుట్‌గేట్ సమీపంలో విశాలంగా నిర్మించారు. త్వరలో అందుబాటులోకి రానుంది. వాహనాలు ఎండకు ఎండి, వానకు తడిచే ఇబ్బందులు ఇక ఉండవని చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. –ఈనాడు,విశాఖపట్నం

WALK-IN-INTERVIEW

A Fast growing Org. 2 Decades successfully completed starts New Projects in VSP Branches. Required the below positions.

❖ADMINISTRATIVE OFFICERS: ONLY MALE

❖PRO's: ONLY MALE

❖FRONT OFFICE EXECUTIVES: ONLY FEMALE

☛QUALIFICATION: Working / Retd., Govt. & Private organisations

☛MONTHLY PACKAGE: 50,000/-, 80,000/-, 1,10,000/- Negotiable.

The above positions decided at the time of Interview

Interviews on 23rd & 24th Jan 26.

Con: N. SRINIVASA RAO DOCTORS COLONY, VSP 9290441547, 9971116164

వీఎంఆర్‌డీఏ అధికారులపై విచారణకు ఆదేశాలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖలో కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా పచ్చదనం పెంపొందించడానికి వీలుగా ఎన్టీపీసీ, ఏపీఐఐసీ సంయుక్తంగా వీఎంఆర్‌డీఏకు ఇచ్చిన నిధుల వినియోగంలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై విచారణ జరిపించాలని మున్సిపల్‌శాఖ ఆదేశాలు జారీ చేసింది. విచారణ అధికారిగా ఏపీయూఎఫ్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ప్రధాన ఇంజినీర్ ఎ.సుధాకర్, ప్రజెంటింగ్ అధికారిగా విశాఖపట్నం పబ్లిక్‌హెల్త్ పర్యవేక్షక ఇంజినీర్‌ను నియమిస్తూ మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో వీఎంఆర్‌డీఏ ఫారెస్ట్ రేంజ్ అధికారి జె.గణేష్, మరో ఆరుగురు ఉన్నారు.

ఈ చిత్రాన్ని చూసి పుట్ట అనుకుంటే పొరబడినట్లే. విశాఖలోని జూపార్కు బీచ్ రోడ్డు సమీప గుడ్లవానిపాలెం అమ్మవార్ల ఆలయాల ప్రాంత తీరంలో గురువారం కెరటాలు వెనక్కి వెళ్లిన సమయంలో సాగరంలో ఇది బయటపడింది. ఈ శిల పుట్ట ఆకృతిలో కనిపించింది. సందర్శకులు దీనిని ఆసక్తిగా వీక్షించారు. – న్యూస్‌టుడే, సాగర్‌నగర్

సబ్బులు, కొబ్బరినూనెకు.. రూ. 1.52 కోట్లు

30న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 2024-25 సంవత్సరానికి సంబంధించి కొబ్బరినూనె, సబ్బులు కొనుగోలు చేయడానికి రూ.1.52 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి పాలకవర్గం అనుమతి కోరారు. ఈనెల 30న జరిగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో చర్చించడానికి 15 అంశాలతో కూడిన అజెండా కాపీలను జీవీఎంసీ కార్యదర్శి బీవీ.రమణ నగర కార్పొరేటర్లకు అందజేశారు. జీవీఎంసీ ఉద్యోగుల సర్వీసు అంశం, కాపులుప్పాడలోని వైజాగ్ బయో ఎనర్జీ ఫ్యూయల్ కంపెనీ గ్యాస్‌ప్లాంట్ కాల వ్యవధి పొడిగింపు అంశం, గీతం వర్సిటీకి 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని బదలాయించే అంశాన్ని అజెండాలో చేర్చారు. అలాగే సంగివలస జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంతంలో వంతెన నిర్మాణానికి రూ.1.43 కోట్లతో ప్రతిపాదించారు. వీటితో పాటు పలు కీలక అంశాలను అజెండాలో చేర్చారు.

దూసుకొచ్చిన మృత్యువు

★ లారీ ఢీకొని యువకుడి దుర్మరణం

★ బీటెక్ విద్యార్థికి తీవ్ర గాయాలు


సంజీవ్ (పాతచిత్రం)

దాకమర్రి(తగరపువలస), న్యూస్‌టుడే: శుభకార్యానికి హాజరై, తిరిగి ఇంటికి వెళ్తున్న ఓ యువకుడిని మృత్యువు వెంటాడింది. ఈ ఘటనపై భీమిలి సీఐ తిరుమలరావు, ఎస్ఐ సురేష్ కుమార్ తెలిపిన వివరాలివి. విజయనగరంలోని నాగవంశం వీధిలో నివాసం ఉంటున్న కె.సంజీవ్(24) శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం పైడిభీమవరంలోని ఓ సంస్థలో పని చేస్తున్నాడు. బుధవారం భీమిలి మండలం లక్ష్మీపురంలోని బంధువుల ఇంట్లో శుభ కార్యానికి హాజరయ్యాడు. గురువారం ఉదయం ద్విచక్ర వాహనంపై విజయనగరం బయలుదేరగా, బీటెక్ విద్యార్థి ఎం.విజయరామ్ (20) రాజపులోవ వద్ద లిఫ్ట్ అడిగి, బైక్ వెనుక సీట్లో కూర్చొన్నాడు. దాకమర్రి వద్ద ముందు వెళ్తున్న కారును బైక్ అధిగమించే క్రమంలో, వెనుక నుంచి యూరియా లోడ్‌తో వేగంగా వచ్చిన లారీ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. సంజీవ్ తల మీద నుంచి లారీ చక్రాలు వెళ్లడంతో అతడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బీటెక్ విద్యార్థికి కాలు విరిగిపోవడంతో పాటు తలకు, ఇతర శరీర భాగాలకు గాయాలయ్యాయి. అతడిని విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆ విద్యార్థి స్వస్థలం భోగాపురం మండలం ముంజేరు గ్రామం.

■ చేతికందిన కొడుకు అనంతలోకాలకు వెళ్లిపోవడంతో సంజీవ్ తల్లిదండ్రులు శ్రీను, శ్రీదేవి గుండెలవిసేలా రోదించారు. మృతదేహాన్ని భీమునిపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చేపలతిమ్మాపురం ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ రాంబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

(c) eenadu

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

ర్యాలీలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : బ్యాంకుల్లో ప్రతి వారం అయిదు పని రోజుల విధానాన్ని అమలు చేయాలని యూఎఫ్‌బీయూ సమన్వయకర్త ఆర్.వసంతరావు కోరారు. బ్యాంకు ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం బ్యాంకు ఉద్యోగులు జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ఎల్ఐసీ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో బ్యాంకు యూనియన్లతో చేసుకున్న ఒప్పందం మేరకు పని రోజులు తగ్గించాలని కోరారు. బ్యాంకు ఉద్యోగుల పోరాటానికి ఏఐటీయూసీ మద్దతు ఉంటుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ అన్నారు. బ్యాంకు సంఘం నాయకులు త్రినాథ్, మహేంద్ర, రమేష్, శ్రీను, ప్రసాద్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రావెల్స్ బస్సులోంచి మంటలు

బస్సు నుంచి వెలువడుతున్న పొగలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: విజయనగరం నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు విశాఖ నగరంలో పెనుముప్పు తప్పింది. కంచరపాలెం పోలీసుల కథనం.. శ్రీతులసి ట్రావెల్స్‌కు చెందిన బస్సు గురువారం సాయంత్రం విజయనగరం నుంచి 17 మంది ప్రయాణికులతో బెంగళూరుకు బయల్దేరింది. విశాఖలోని తాటిచెట్లపాలెం హైవే సిగ్నల్ పాయింట్ వద్దకు వచ్చేసరికి బస్సులోని విద్యుత్ తీగలకు షార్ట్‌సర్క్యూట్ జరిగింది. తీగలు కాలుతున్న వాసన రావడాన్ని గుర్తించిన డ్రైవర్ చైతన్య.. బస్సును పక్కకు ఆపి పరిశీలించారు. అంతలోనే ముందుభాగం నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయి. డ్రైవర్ కేకలు వేయడంతో కొందరు ప్రయాణికులు ముందు ద్వారం నుంచి దిగిపోయారు. మరికొందరు అత్యవసర ద్వారాలు తెరిచి కిందకు దూకేశారు. ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ కలిసి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. కాసేపటికి అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రయాణికులను మరో బస్సులో బెంగళూరుకు పంపించారు.

ఉత్తమ ప్రతిభకు పురస్కారం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉత్తమ పనితీరు ప్రదర్శించిన వారికి గురువారం సీపీ శంఖబ్రతబాగ్చీ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. పీఎంపాలెం స్టేషన్ సీఐ బాలకృష్ణ ప్రథమ స్థానంలో నిలిచారని, పెందుర్తి సీఐ కె.సతీష్, ఎస్ఐ సూరిబాబు, గాజువాక క్రైం సీఐ కె.శ్రీనివాసరావుతో సహా 203 మందికి పురస్కారాలు అందజేసినట్టు సీపీ పేర్కొన్నారు. అలాగే పదోన్నతి పొందిన 19 మంది సిబ్బందికి సీపీ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీపీ పాల్గొని, వివిధ స్టేషన్ల పరిధిలోని కేసుల వివరాలు, పురోగతిపై ఆరా తీశారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు మణికంఠ, మేరీ ప్రశాంతి, లతామాధురి, తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాలు అందుకున్న వారితో సీపీ శంఖబ్రతబాగ్చీ

పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో వార్డు కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ గురువారం సాయంత్రం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఇటీవల మృతి చెందిన 13వ వార్డు ప్రణాళిక కార్యదర్శి ఫొటో బ్యానర్లు ప్రదర్శించి, అధికారుల ఒత్తిళ్లతో కార్యదర్శులు ప్రాణాలు కోల్పోతున్నారంటూ నినాదాలు చేశారు. అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం గేటు వద్ద నిరసన తెలిపారు. కార్యదర్శులు ఎక్కువ మంది రావడంతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు మోహరించారు.

ఆందోళనలో పాల్గొన్న వార్డు కార్యదర్శులు

ఓటరు దినోత్సవానికి నిధులు విడుదల

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ జిల్లాలో నిర్వహించే వేడుకలకు సంబంధించి రూ.18.09 లక్షలు కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) వివేక్‌యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా స్థాయితో పాటు, అసెంబ్లీ నియోజకవర్గంలో, పోలింగ్ కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాలకు ఆయా నిధులు వినియోగించాలని సీఈఓ సూచించారు.

బ్యాటర్ల జోరు.. బౌలర్ల హోరు

● ఈఎస్ఎల్ 'నార్త్ ఆంధ్రా' స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం) జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘా స్వరూప్, జీజీయూ కులపతి సత్యనారాయణ రాజు, ప్రొ.వీసీ.రాజు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తదితరులు

శ్యామలాసెంటర్, రాజానగరం (రాజమహేంద్రవరం) న్యూస్‌టుడే: ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రాస్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్లు విజయభేరి మోగించాయి. మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో జరుగుతున్న ప్రాంతీయ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి (జూనియర్స్, సీనియర్స్ విభాగాలు) 8 జట్లు తలపడ్డాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జూనియర్స్ విభాగంలో ఆర్‌జేయూకేటీ జట్టు క్రీడాకారుల ఇన్నింగ్స్ ప్రతి ఒక్కరిని ఉత్సాహపరిచింది. లోకేష్ 49, దుర్గాప్రసాద్ 42 పరుగులు చేశారు. బౌండరీలు, సిక్సర్లతో మోత మోగించారు.

సిక్కోలు జయకేతనం

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే దుర్గాప్రసాద్ (42 పరుగులు, 3 వికెట్లు)

జూనియర్స్ విభాగం ఆర్‌జేయూకేటీ(శ్రీకాకుళం), విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌జేయూకేటీ జట్టు 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత విశాఖ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌జేయూకేటీ జట్టు 6 వికెట్ల నష్టానికి 177 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో లోకేష్ 33 బంతుల్లో 49 చేసి, ఒక్క పరుగు దూరంలో అర్ధసెంచరీ కోల్పోయాడు. దుర్గాప్రసాద్ 22 బంతుల్లో 42 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విజయం సాధించడానికి దోహదపడ్డాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టును శ్రీకాకుళం బౌలర్లు 98 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ జట్టులో హేమసుందర్ 20, బాలభద్ర 19, నరేష్ 17 పరుగులు చేశారు. ఆర్‌జేయూకేటీ క్రీడాకారుడు దుర్గాప్రసాద్ బౌలింగ్‌లోనూ రాణించి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

ట్రోఫీ అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (విశాఖపట్నం) క్రీడాకారులు

గీతం అదరహో

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో విజేతలు గీతం డీమ్డ్ యూనివర్సిటీ(విశాఖ) జట్టు క్రీడాకారులు

సీనియర్స్ విభాగం ఎంవీజీఆర్ (విజయనగరం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గీతం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతం జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంవీజీఆర్ జట్టు 42 పరుగులకే ఆలౌటై పరాజయం పాలయ్యారు. గీతం వర్సిటీ బౌలర్లు మణికంఠ 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ప్రద్న్యేష్ సాయి 3 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అతను బ్యాటింగ్‌లోనూ 12 పరుగులు చేశాడు.

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే ప్రద్న్యేష్‌సాయి (3 వికెట్లు, 12 పరుగులు)

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఎంవీజీఆర్ (విజయనగరం) జట్టు క్రీడాకారులు

సామాజిక సేవలో 'ఈనాడు'ది చెరగని ముద్ర

అటు సామాజిక సేవ.. ఇటు క్రీడాపోటీల నిర్వహణలో 'ఈనాడు' చెరగని ముద్ర వేసుకుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ పేర్కొన్నారు. ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి జీజీయూ కులపతి కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడారన్నారు.. ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ద్విచక్రవాహనం బహుమతిగా అందజేస్తారన్నారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొ.వీసీ.కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
FM Partner: ఈ FM Mee FM
Organised by: ఈనాడు

రైల్వే ప్రయాణికులకు మరో 'అమృత్‌భారత్'

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : దువ్వాడ మీదుగా మరో అమృత్‌భారత్ వారాంతపు రైలు అందుబాటులోకి రానుందని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ ఎస్ఎంవీటీ బెంగళూర్-అలీపుర్‌ద్వార్ జంక్షన్ (16597/98) : ఈనెల 24 నుంచి ప్రతి శనివారం ఉదయం 8.50 గంటలకు ఎస్ఎంవీటీ బెంగళూర్‌లో బయలుదేరే రైలు, మర్నాడు తెల్లవారుజామున 3.35 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ 3.57 గంటలకు బయలుదేరి సోమవారం ఉదయం 10.25 గంటలకు అలీపుర్‌ద్వార్ జంక్షన్‌కు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈనెల 26 నుంచి ప్రతి సోమవారం రాత్రి 10.25 గంటలకు అలీపుర్‌ద్వార్ జంక్షన్ నుంచి బయలుదేరే రైలు, బుధవారం ఉదయం 6.30 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 6.32 గంటలకు బయలుదేరి, మర్నాడు తెల్లవారుజామున 3 గంటలకు ఎస్ఎంవీటీ బెంగళూర్‌కు చేరుతుంది. 11 సాధారణ, 8 స్లీపర్, 2 సెకండ్ క్లాస్ కమ్ లగేజీ బోగీలు, ఓ ప్యాంట్రీ బోగీతో ప్రయాణించే రైలుకు దువ్వాడతో పాటు పెందుర్తి, కొత్తవలస, విజయనగరం స్టేషన్లలో హాల్ట్ ఉంది.

నేడు ఇంటర్ ప్రథమ విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ ఏడాది విద్యార్థులకు శుక్రవారం పర్యావరణ విద్య పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు (ఆర్.ఐ.ఒ.) పి.మురళీధర్ తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందన్నారు. మొత్తం 40,159 మంది విద్యార్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUILDING CONSTRUCTION

Your Dream Home built with quality from Planning to Finishing. Areas: Atchuthapuram, Yellamanchili& Parawada. 9885824528.

REAL ESTATE

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

N-E Corner House for Sale (Cellar+G+1) 121 Sq.yrds. Good Residential area at Veduravada Atchuthapuram. ✆ 9885824528.

NAD

E/F 120 Sq.yds. Individual Houses for Sale in Yellapuvanipalem, Near Vimannagar, NH-5, Opp. to Airport. ✆ 7398312345.

VZM ROAD

విజయనగరం కార్పొరేషన్ పరిధిలో 150 SQYDS VMRDA అప్రూవ్డ్ స్థలంలో ఇండివిడ్యువల్ ఇల్లు సైట్+2BHK హౌస్ 38లక్షలు మాత్రమే 90% బ్యాంకులోన్‌తో అమ్మబడును. ✆ 8247755114.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 8 KM దూరంలో కోనాడ బీచ్‌రోడ్‌కు అనుకొని కోస్టల్ కారిడార్‌కు సమీపంలో గజం రూ॥ 12,000/- VMRDA అప్రూవ్డ్. బ్యాంక్‌లోన్. ✆ 8883375999.

LEASE/ RENT

GENERAL

Chinamushidiwada VUDA Layout (BRTS 500 Meters) 1900 Sft. G-Floor Lease/ Rent. Off./ Education/ Godowns etc. 9948521798.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room +Food. ✆: 9600597690.

Wanted Branch Manager & Vice President & Sr. Vice President for a reputed Real Estate & Construction Company. Salary + Comm. Contact: 8374373299.

Req Admin & Wealth Managers only for Rtd Govt & Pvt & VRS, LIC, Navy & Army Part/Full sal: 30k. Ph: 9704923618, 7207713145.

Wanted Courier Pickup & Delivery Boys for International & Domestic Couriers in Parawada & Vizag Areas. Ph: 9966052040

Wanted Male Admin Incharges, Marketing Staff and Female Telecallers (Must be Married). Qualification Any Degree, Age Limit: 25 to 45 Years. Salary: 12000/- to 22000/-. Working Location: Master Minds College, Vizag. Contact: 8008557071, 9248722267.

Hiring Manager Automotive experience, Team Management with Customer Skills & Sales. ✆ 8790593333.

WALK IN INTERVIEW
ORA MOTORS PVT. LTD. 2-Wheeler
Balaji Nagar, Siripuram, Visakhapatnam
Branch Manager (M),
Team Ledear (M),
Inventory Incharge (M),
Front Ofc (F)
Job Locations:
✦ Vizag City, Madhurawada, Gajuwaka,
✦ Qly: Inter Above
✦ Exp: Minimum 1 Year
Age Limit: 18 to 45 Years
Contact: 92810 43702

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పురు॥ కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు / హౌస్‌వైఫ్స్‌కి ప్రాధాన్యత. ఫిక్స్‌డ్ శాలరీ + కమీషన్. Ct: 8885866999.

ఇంటర్ Age 18-40 మా NGO ద్వారా నిరుద్యోగులు వైజాగ్‌లో ఫ్రీగా ప్రభుత్వ సర్టిఫికేట్ & స్టైఫండ్‌తో &15k-18k జీతంతో మెడికల్ జాబ్స్ ✆7036571263.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ వైజాగ్ బ్రాంచి కొరకు. ఫోన్: 9989997766.

M/F విశాఖ పరిసర ప్రాంతాలలో ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు కావలెను. జీతం: 10,000 to 25K స్త్రీలకు ప్రాధాన్యత. Ph: 8500864347.

ప్రముఖ కార్పొరేటు సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది తక్షణమే కావలెను. రిటైర్డ్/ VRS / ప్రైవేట్/ గృహిణులు /నిరుద్యోగులకు సదావకాశం. ✆ 9676595920.

USAలో 2Y బాబును చూసుకోవడానికి వీసా కల్గిన ఆడ కేర్ టేకర్ కావలెను. జీతం+ భోజనం+ ఉచిత వసతి ✆ 9246998571, 9246999571

పంక్షన్ హాళ్లలో సెక్యూరిటీ గార్డులు, హౌస్‌కీపింగ్ & డ్రైవర్లు పర్మినెంట్‌గా కావలెను. ఇంటర్వ్యూలు జనవరి - 23 & 24 తేదీలలో. Cont: 9281091866/ 9281091861.

SECURITY GUARDS

వైజాగ్ సిటీలో పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్. జీతం: 25,000/-, 32,000/-. PF, ESI. ✆ 6300071128.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

డంపింగ్ యార్డులో చెత్త నిల్వలు ఉంచొద్దు

సమీక్షలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్

మాట్లాడుతున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, చిత్రంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, డైరెక్టర్ నాగలక్ష్మి

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక స్వతంత్రనగర్‌లోని డంపింగ్‌యార్డులో చెత్త నిల్వలు పేరుకుపోవడంపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అసహనం వ్యక్తం చేశారు. గాజువాక జోనల్ కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. యార్డు నిర్వహణ చూస్తున్న రాశా ప్రాజెక్టు గుత్తేదారు సమావేశానికి రాకపోవడం, కొత్త గుత్తేదారునికి పూర్తి బాధ్యతలు ఇవ్వకపోవడంపై ప్రజారోగ్య విభాగ ఇంజినీరింగ్ అధికారులపై మండిపడ్డారు. స్థానికులు యార్డు గేటుకు తాళాలు వేసే పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారంటూ ఆగ్రహం వ్యకం చేశారు. వచ్చేనెల 5వ తేదీనాటికల్లా కొత్త గుత్తేదారునికి యార్డును అప్పగించాలని, చెత్త వాహనాలన్నీ తిరగాలని ఆదేశించారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధికారులకు పలు సూచనలిచ్చారు. సాంకేతిక సమస్యలుంటే వెంటనే పరిష్కరించుకోవాలని, యార్డుతో ప్రజలు ఇబ్బందులు పడరాదని సూచించారు. ఏడీసీ పి.నల్లనయ్య, జెడ్సీ బీఆర్ఎస్ శేషాద్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ డంపింగ్ యార్డు నిర్వహణ అధ్వానంగా ఉందని ఫిర్యాదు చేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, కార్పొరేటర్లు పల్లా శ్రీను, బొండా జగన్, సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, ఏపీగ్రీనరీ, బ్యూటిఫికేషన్ కార్పొరేటర్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, తెదేపా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పులి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు మీటర్ రీడర్ల ధర్నా

నిరసన తెలుపుతున్న విద్యుత్తు మీటర్ రీడర్లు, ఏఐటీయూసీ ప్రతినిధులు

గురుద్వారా, న్యూస్‌టుడే: విద్యుత్తు మీటర్ రీడర్లను ఈపీడీసీఎల్‌లో విలీనం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రతినిధి పడాల రమణ డిమాండ్ చేశారు. మీటర్ రీడర్ల సంఘం, ఏఐటీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు ముగించుకొని గురువారం గురుద్వారా కూడలి మీదుగా భారీ ప్రదర్శనగా బయలుదేరి ఈపీడీసీఎల్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కొన్నేళ్లుగా సంస్థను నమ్ముకుని పని చేస్తున్నటువంటి మీటర్ రీడర్లకు సంస్థలో ఉపాధి కల్పించాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీఎస్‌జే అచ్యుతరావు మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో జనవరి 29 నుంచి విజయవాడలో పెద్దఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. అనంతరం సంస్థ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం.మన్మథరావు, జి.వామనమూర్తి, మీటర్ రీడర్ల సంఘం ప్రతినిధులు శివారెడ్డి, రామకృష్ణ, క్రాంతి, ఓంకార్, సుభాష్, సురేశ్‌బాబు, ఎస్.శ్రీనివాస్, భాస్కర్, ఎన్.శ్రీనివాస్, అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిలో డ్రగ్స్ కలకలం.. నలుగురి అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రగ్స్ రవాణా చేస్తున్న నిందితులు పట్టుపడటం కలకలం రేపింది. ఇందుకు సంబంధించి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా.. సుజాతనగర్ 80అడుగుల రహదారి శివారు ప్రాంతంలోని శ్మశానం వద్ద కొందరు వ్యక్తులు డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్ఐ భాస్కరరావు, సిబ్బంది దాడి చేశారు. ఎండీఎంఏ సింథటిక్ డ్రగ్ కలిగి ఉన్న ఆర్ఆర్‌వీ పురం ప్రాంతానికి చెందిన షేక్ మహమ్మద్ తాహిర్ (24), పాత గోపాలపట్నానికి చెందిన ఉల్లి రవి తేజ (25), పెందుర్తికి చెందిన రేగువలస సునీల్‌కుమార్ (25), సుజాతనగర్‌కు చెందిన సబ్బవరం సుజేష్ జార్జ్ (26)లను గురువారం అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు గ్రాముల డ్రగ్ పొట్లాలు, చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. ★ షేక్ మహమ్మద్ తాహిర్‌పై గతంలో గంజాయి, కొట్లాట కేసులున్నాయి. ఉల్లి రవితేజపై గంజాయి కేసు ఉందని సీఐ తెలిపారు. తాహిర్ బెంగళూరులో డ్రగ్స్ కొనుగోలు చేసి విశాఖలో అధిక ధరకు విక్రయిస్తుంటాడని పేర్కొన్నారు. డ్రగ్స్ రవాణాతో పాటు స్నేహితులతో కలిసి వినియోగించడం అతడికి అలవాటు. ఈ క్రమంలోనే వీరంతా గురువారం పోలీసులకు చిక్కారు.

నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఎగ్జిబిషన్ నిర్వాహకుల నుంచి రూ.25లక్షల డిమాండ్

◆ డీజీపీకి ఆన్‌లైన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు ◆ సీవీఆర్ ఛానల్ సిబ్బంది 9మందిపై కేసు

ఈనాడు-విశాఖపట్నం, పెదవాల్తేరు-న్యూస్‌టుడే: ఎగ్జిబిషన్ నిర్వాహకులను బెదిరించి పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసిన సీవీఆర్ న్యూస్ ఛానల్ ప్రతినిధులపై కేసు నమోదైంది. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఈనెల 20వ తేదీన డీజీపీకి ఆన్‌లైన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీని కలిసి బెదిరింపులకు సంబంధించిన వీడియోలను చూపించారు. సీపీ ఆదేశాలతో మూడో పట్టణ స్టేషన్‌లో ఈనెల 21న కేసు నమోదైంది. సీఐ పైడయ్య తెలిపిన వివరాలు, ఎగ్జిబిషన్ నిర్వాహకుడు రాజశేఖర్‌రెడ్డి ఫిర్యాదు ప్రకారం... 'హ్యాండ్‌లూమ్స్ హ్యాండీ క్రాఫ్ట్ షన్ ఫెయిర్' అనే పేరుతో బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ సమీపంలోని మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈనెల 16న సీవీఆర్ ఛానల్ రీజనల్ కోఆర్డినేటర్ అంటూ గోగుల శ్రీనివాసరావు, తన బృందంతో ఎగ్జిబిషన్ నిర్వాహకుడిని కలిశారు. రూ.5లక్షలు ఇవ్వాలని, లేదంటే అనుమల్లేకుండా వ్యాపారం చేస్తున్నారని వ్యతిరేక వార్తలు ప్రసారం చేస్తామని బెదిరించారు. 18న మళ్లీ కలుస్తామని, డబ్బులు ఆరోజు ఇవ్వాలంటూ వెళ్లిపోయారు. డబ్బులు ఎందుకు ఇవ్వాలని ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఛానెల్ ప్రతినిధికి ఫోన్ చేసి నిలదీయడంతోపాటు ఎంవీపీ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసుల వద్దకు వెళ్లి జరిగిన విషయాన్ని తెలిపారు. వెంటనే సదరు ఛానెల్ ఇన్‌పుట్ ఎడిటర్ దృష్టికి లంచం డిమాండ్ చేసిన విషయం రాజశేఖర్‌రెడ్డి తీసుకెళ్లారు. అయితే విమానంలో హైదరాబాద్ వచ్చి రూ.25లక్షలు ఇచ్చి సెటిల్ చేసుకోకపోతే ప్రసారాలు ఆగవని ఇన్‌పుట్ ఎడిటర్ బెదిరించినట్లు బాధితుడు తెలిపారు. దీనికి నిరాకరించడంతో తొమ్మిది మంది ప్రతినిధులను పంపించి ఎగ్జిబిషన్‌కు వ్యతిరేకంగా సందర్శకులతో చెప్పించే ప్రయత్నం చేశారన్నారు. దీంతో ఎగ్జిబిషన్ నిర్వాహకుడు 'వేధింపులు తట్టుకోలేక పోతున్నాను. నాకు ఏయూ నుంచి అన్ని అనుమతులున్నాయి. అధికారులపై ఒత్తిడిపెట్టి నన్ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు' అంటూ ఓ వీడియో రికార్డు చేసి డీజీపీకి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. ★ రాజశేఖర్‌రెడ్డి ఫిర్యాదుతో ఛానల్ రీజనల్ కోఆర్డినేటర్ గోగుల శ్రీనివాసరావు, ఇన్‌పుట్ ఎడిటర్ సంజీవయ్య, స్టాఫ్ రిపోర్టర్లు దేవి, మీనా, సురేష్(స్టాఫ్ కెమెరామెన్), వరద శ్రీనివాసరావు (చోడవరం రిపోర్టర్), ఎం.వెంకటేశ్వర్లు (నర్సీపట్నం రిపోర్టర్), గణేష్ (అనకాపల్లి రిపోర్టర్), మనోజ్ (గాజువాక రిపోర్టర్)లపై మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్రాయిలర్
ఫారం గేటు	140	135
లైవ్	167	155
డ్రెస్డ్	242	280
స్కిన్‌లెస్	276	290

(c) eenadu

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **అనగనగా ఒకరాజు**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

శాకంబరిగా శ్యామా అమ్మవారు

సబ్బవరం, న్యూస్‌టుడే: దేవీపురంలో జరుగుతున్న శ్యామా అమ్మవారి నవరాత్రులను పురస్కరించుకుని గురువారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు నిర్వాహకులు ఉచిత భోజన సదుపాయం కల్పించారు.

పెందుర్తి

శ్రీనివాసుడి హుండీ ఆదాయం రూ.12.45 లక్షలు

వేంకటాద్రిపై ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడి ఆలయంలో హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం గురువారం ఈవో నీలిమ ఆధ్వర్యంలో జరిగింది. భక్తులు కానుకల రూపంలో సమర్పించిన నగదు రూ.12,45,603 సమకూరినట్లు దేవాదాయశాఖ పర్యవేక్షకుడు శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మొత్తం ఆదాయం 101 రోజులకు సంబంధించినదిగా తెలియజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం పంచాయతీ కళాకారుల కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెంటాడుతోంది. –దుర్గాచారి, కళాకారుల కాలనీ, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే సమస్య పరిష్కరిస్తాం. –పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: సబ్బవరం శివారు గొల్లలపాలెం దారిలో పంచాయతీ కార్యాలయం వెనుక కొద్ది రోజులుగా చెత్త పేరుకుపోయింది. –కె.శ్రీను, గొల్లలపాలెం ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: పద్మావతినగర్ ప్రధాన మార్గంలో వీధిదీపాలకు వెలుగులకు చెట్లకొమ్మలు అడ్డుగా ఉంటున్నాయి. –నాగేశ్వరరావు ✓: చెట్లకొమ్మల తొలగింపునకు చర్యలు చేపడతాం. –పద్మనాభం, ఏపీఈపీడీసీఎల్ ఏఈ

ఎట్టకేలకు మరమ్మతులు

స్పందనకు వందనం

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్‌లో నర్సింగబిల్లమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారిలో పైపులైనుకు మంచినీటి విభాగం సిబ్బంది ఎట్టకేలకు గురువారం మరమ్మతులు చేపట్టారు. ఈ సమస్యపై ఇటీవల ‘ఈనాడు’లో వెలువడిన వార్తాంశానికి మంచినీటి విభాగం ఏఈ రాజశేఖర్ స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేపట్టారు.

ఆటల్లో అబ్బాయిలు అదుర్స్..

ఎన్టీపీసీ క్రీడా పోటీల్లో పతకాల సాధన

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే

పరవాడ మండలం పెదముషిడివాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. వీరంతా పేదింటి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కావడంతో కార్పొరేట్ పాఠశాలల్లో చదివే ఆర్థిక స్థోమత లేని కారణంగా సర్కారు పాఠశాలల్లో చదువుకుంటున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇస్తున్న ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడలకు సమయం కేటాయిస్తూ నైపుణ్యాలు పెంచుకుంటున్నారు. హెచ్‌ఎం కృష్ణ, పీడీ సాలాపు శ్రీను ప్రోత్సాహంతో క్రీడల్లో తర్ఫీదు పొందుతూ నైపుణ్యాలు పెంచుకుని పతకాలు సాధిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారుల మనోగతం వారి మాటల్లోనే..

★ అమ్మ ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకున్నా. క్రీడల్లో ఆల్‌రౌండర్ కావడమే ధ్యేయంగా కోచ్ పర్యవేక్షణలో నాలుగేళ్లుగా సాధన చేస్తున్నా. స్వగ్రామం విజయరాంపురం. గత నెలలో లంకెలపాలెం జడ్పీ హైస్కూల్లో ఎన్టీపీసీ నిర్వహించిన క్రీడల్లో వాలీబాల్ పోటీల్లో రజతం, కబడ్డీ పోటీల్లో బంగారు పతకం, షాట్‌పుట్ పోటీల్లో రజతం, రిలే పరుగు పోటీల్లో కాంస్యం సాధించా. గతంలో కబడ్డీలో రజతం సాధించా. వాలీబాల్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. తల్లి కనకమహాలక్ష్మి ఫార్మా కంపెనీలో కార్మికురాలు. ముందుందు జాతీయస్థాయి క్రీడాకారుడిగా గుర్తింపు తెచ్చుకుంటా. – కోరుకొండ చరణ్, పదోతరగతి

★ చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఎంతో ఇష్టం. స్వగ్రామం పెదముషిడివాడ. క్రీడల వల్ల మంచి ఉపయోగాలు ఉన్నాయని అమ్మానాన్నలు చెప్పడంతో మూడేళ్లుగా సాధన చేస్తున్నా. పీడీ మంచి మెలకువలు నేర్పుతున్నారు. నాన్న వెంకటరమణ ఆటోడ్రైవర్. తల్లి కనకమహాలక్ష్మి గృహిణి. గత నెలలో ఎన్టీపీసీ నిర్వహించిన కబడ్డీ పోటీల్లో బంగారు పతకం సాధించడంతో పాటు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. వాలీబాల్ పోటీల్లో కాంస్యం సాధించా. గతంలో మండల స్థాయిలో వాలీబాల్, కబడ్డీ పోటీల్లో 2 కాంస్యం సాధించా. క్రీడల్లో మరింత రాణించి క్రీడాకోటాలో పీడీ అవుతా. –సేనాపతి దినేష్‌కుమార్, పదో తరగతి

★ చదువుతో పాటు క్రీడలు అవసరమని ఉపాధ్యాయులు చెప్పడంతో ఆసక్తి పెంచుకున్నా. ఏడో తరగతి నుంచి క్రమం తప్పకుండా క్రీడాసాధన చేస్తున్నా. స్వగ్రామం పెదముషిడివాడ. తండ్రి అప్పలరాజు ఆటోడ్రైవర్. తల్లి లక్ష్మణమ్మ ఫార్మా కంపెనీలో హౌస్ కీపింగ్ పనులు చేస్తారు. స్వగ్రామం పెదముషిడివాడ. గత నెలలో జరిగిన ఎన్టీపీసీ కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం సాధించా. గతంలో మండల స్థాయి కబడ్డీ పోటీలో బంగారు, రజత పతకాలు సాధించా. క్రీడల వల్ల చురుగ్గా ఉండడంతో పాటు ఏకాగ్రత పెరిగింది. క్రీడల్లో దేశం తరఫున ఆడాలన్నదే లక్ష్యంగా సాధన చేస్తున్నా. –బోయిన కిషోర్, పదో తరగతి

వార్డుల సమగ్రాభివృద్ధికి అధికారులు సహకరించాలి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలోని పెందుర్తి, అగనంపూడి జోన్ల పరిధిలో ఉన్న అన్ని వార్డుల సమగ్రాభివృద్ధికి అధికారులు సహకరించాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు కోరారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలిసి గురువారం సుజాతనగర్‌లోని ప్రయివేటు కల్యాణ మండపంలో జీవీఎంసీతో పాటు పలు శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు.

★ పెందుర్తి, అగనంపూడి జోన్ల పరిధిలోని వార్డుల్లో ఇప్పటికే నిధులు మంజూరై, కొనసాగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ★ జీవీఎంసీ ప్రణాళిక విభాగ పనితీరులో ఇబ్బందులున్నాయని ఎమ్మెల్యే కమిషనర్ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ భూములను కాపాడటం, అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో విఫలమవుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ★ గోపాలపట్నం నుంచి పెందుర్తి వరకు ఉన్న బీఆర్టీఎస్ రహదారిని రెండు వరుసల రోడ్డుగా మార్పు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మూడు వరుసల రోడ్డు వల్ల తరచూ ప్రమాదాలు జరగడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కష్టమవుతోందన్నారు. ★ పెందుర్తి మండల పరిధిలో మూడు మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణంలో తలెత్తిన సమస్యలను వేగంగా పరిష్కరించి పనుల్లో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ★ పంచగ్రామాల భూసమస్య కారణంగా సింహాచలం దేవస్థానం పరిధిలోని భూముల్లో కొత్త నిర్మాణాలకు అనుమతి లేకపోయినా ఇళ్ల మరమ్మతులకు అవకాశం కల్పించాలని దేవస్థానం భూ పరిరక్షణ విభాగం ఎస్‌డీసీ గీతాంజలిని కోరారు. ★ కొన్ని వార్డుల పరిధిలోని ప్రధాన సమస్యల పరిష్కారంపై మేయర్‌తో కలిసి చర్చించడానికి కమిషనర్ సమయం కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. ★ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శానాపతి వసంత, ముమ్మన దేముడు, వీవీ.నరసింహం, బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, మొల్లి ముత్యాలనాయుడు, ఇళ్లపు వరలక్ష్మి, రౌతు శ్రీనివాసరావు, బట్టు సూర్యకుమారి, జెడ్సీలు శంకర్రావు, మనీష త్రిపాఠి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

పశువులకు ఉచిత వైద్యసాయం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం భరణికం గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. పరవాడ డివిజన్ పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు కీర్తి రామకృష్ణ ప్రారంభించి ప్రసంగించారు. పశు వైద్య శిబిరాలను పాడిరైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 145 పశువులకు చికిత్స చేసి సంబంధిత రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాలదిగుబడికి ఉపయోగపడే మినరల్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొండా తాతారావు, దాట్ల గణేష్‌రాజు, సత్యారావు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం బంగారమ్మపాలెం, వంగలి గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు జరిగాయి. బంగారమ్మపాలెంలో దాడి కన్నమనాయుడు, వంగలిలో సర్పంచి ఆకుల శ్రీహేమ సంబంధిత శిబిరాలను ప్రారంభించారు. పశువులకు అవసరమైన చికిత్సలు చేసి, నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఆరిపాక, అంతకాపల్లి పశువైద్యాధికారులు డా.స్వర్ణలత, జి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనులు అడ్డగింత

గవరజగ్గయ్యపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: గవరజగ్గయ్యపాలెంలో జాతీయ రహదారి పనుల కోసం వచ్చిన సిబ్బందిని స్థానిక రైతులు గురువారం అడ్డుకున్నారు. తమ భూములకు నష్టపరిహారం అందించకుండా పనులు చేపట్టడం తగదని నిరసన వ్యక్తం చేశారు. తమకు పరిహారం అందించడంలో అధికారులు కొన్నేళ్లుగా తాత్సారం చేస్తున్నారన్నారు. ఈ సమస్యపై పలుమార్లు వినతులిచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థిని చేయూత

ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడుకు విరాళం అందిస్తున్న మాధవీసత్య

వి.జుత్తాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం వి.జుత్తాడ జెడ్పీ ఉన్నత పాఠశాల 2005-06 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, ఏపీ హైకోర్టు న్యాయవాది టి.మాధవీసత్య పాఠశాల అభివృద్ధికి రూ.50వేలు విరాళంగా సమర్పించారు. ఈ మేరకు పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గేదెల అప్పలనాయుడుకు విరాళం నగదు అందజేశారు. పాఠశాల అవసరాలకు ఈ మొత్తాన్ని వినియోగించాలని దాత కోరారు. ఈ కార్యక్రమంలో 2005-06 బ్యాచ్ ప్రధానోపాధ్యాయుడు కేవీ రామ్మోహనరావు, పాఠశాల కమిటీ ఛైర్మన్ చిన్నారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యార్థుల వీడ్కోలు వేడుక

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: చినముషిడివాడలోని ఎన్‌ఆర్‌ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక గురువారం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయిని చైతన్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు సీఈవో జ్యోతి, డీన్ రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదో తరగతి పరీక్షలను బాగా రాయడమే కాక భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని అతిథులు ఆకాంక్షించారు. అనంతరం బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రమాదకర మలుపులు...తరచూ ప్రమాదాలు

ముత్యాలమ్మపాలెం మార్గంలో ఇలా..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఎన్టీపీసీ దీపాంజలినగర్ నుంచి ముత్యాలమ్మపాలెం వెళ్లే మార్గంలో మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఈమార్గంలో సుమారు ఏడు ప్రమాదకర మలుపులు ఉండడంతో అటుగా రాకపోకలు సాగించేవారు భయాందోళన చెందుతున్నారు. వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కానరాక మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ వాహనాల వేగ నియంత్రణకు సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

దువ్వపాలెంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

వి.జుత్తాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం వి.జుత్తాడ పంచాయతీ దువ్వపాలెం పరిసర ఏడు గ్రామాల ఆరాధ్య దేవత మర్లమాంబ అమ్మవారి పండగ సందర్భంగా మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గొల్లవిల్లి పైడితల్లినాయుడు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ చేపట్టారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ గురువారం దువ్వపాలెం మైదానంలో ఈ టోర్నీని ప్రారంభించారు. పెందుర్తి పీఏసీఎస్ ఛైర్మన్ సింహాచలంనాయుడు, స్థానిక నాయకులు రెడ్డి నారాయణరావు, అవగడ్డ అప్పలనాయుడు, ముదునూరి కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

క్రీడాకారులతో గండి బాబ్జీ, తదితర నాయకులు

వృద్ధాశ్రమంలో అనాథలకు అన్న సమారాధన

నిరాశ్రయులకు భోజనం వడ్డిస్తున్న నాయకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక లయోలా వృద్ధాశ్రమంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మేయర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి, ఏపీ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ అతిథులుగా పాల్గొన్నారు. తొలుత నిరాశ్రయులు, వృద్ధులతో కేకు కోయించారు. అనంతరం ఆశ్రమంలో అందరికీ అన్నదానం నిర్వహించారు. నారా లోకేశ్ పిలుపు మేరకు ఈ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు పరమేశ్వరరావు పేర్కొన్నారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ సూచనల మేరకు సబ్బవరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శుక్రవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సబ్బవరం మండల తెదేపా అధ్యక్షుడు గండి ముత్యాలునాయుడు పేర్కొన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా రజియా

మధురవాడ, న్యూస్‌టుడే: భాజపా మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా మధురవాడకు చెందిన ఎం.డి.రజియా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూర్‌బాషా తదితరుల చేతుల మీదుగా గురువారం నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి తాతపూడి ప్రదీప్‌కుమార్, మధురవాడ ప్రాంత నాయకులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి కొండడాబాలు వ్యాకులమాత యాత్రోత్సవం

కొత్తవలస, న్యూస్‌టుడే: రోమన్ కేథలిక్‌ల ఆరాధ్య దైవం కొత్తవలస మండలం గొల్లలపాలెం కొండడాబాలు వద్దగల వ్యాకులమాత పుణ్యక్షేత్ర యాత్రా మహోత్సవం శుక్రవారం ప్రారంభించనున్నట్లు పుణ్యక్షేత్ర విచారణకర్త గురుశ్రీ గొంగాడ రాజు గురువారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నవదిన పూజా ప్రార్థనలు చేపడతామన్నారు. విశాఖపట్నం ప్రొవిన్షియల్ సుపీరియర్ గురుశ్రీ సురేష్‌బాబు సాయంత్రం 5 గంటలకు పతాకావిష్కరణ చేస్తారన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రార్థనలు జరుగుతాయని, అదేరోజు విశాఖలోని జ్ఞానాపురం నుంచి వ్యాకులమాత క్షేత్రానికి పాప పశ్చాత్తాప మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 1న వ్యాకులమాత క్షేత్ర యాత్రా మహోత్సవం, దివ్యబలి పూజ నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

వేపగుంట-పినగాడి రహదారి విస్తరణకు శ్రీకారం

కట్టడాలను తొలగిస్తున్న దృశ్యం

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి రహదారి విస్తరణ పనులు ఎట్టకేలకు గురువారం ప్రారంభమయ్యాయి. ముందుగా విస్తరణకు అవసరమైన మేర దుకాణాలు ఇతర కట్టడాల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. ఏసీపీ రామలింగారెడ్డి, టీపీవో గోపన్న సంబంధిత పనులను పర్యవేక్షించారు.

25న గ్రంథం ఆవిష్కరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రచయిత్రి, గాయని రూపాకుల నాగేశ్వరి రచించిన ‘ఒకే రాగం- దశ సినీగీతాలు (30 రాగాలు- 300 పాటలు)’ స్వరరాగ గ్రంథాన్ని 25వ తేదీన ఆవిష్కరించనున్నారు. ఆ రోజు సాయంత్రం 5.30 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయ ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తారని విశాఖ రసజ్ఞవేదిక అధ్యక్షులు డాక్టర్ జి.రఘురామారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

స్వీయ క్రమశిక్షణతోనే రహదారి భద్రత

పరవాడ, న్యూస్‌టుడే: రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణ పాటించడం ద్వారా రహదారి భద్రత సాకారమవుతుందని పరవాడ సీఐ మల్లికార్జునరావు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని గురువారం పరవాడ ఫార్మాసిటీలో సంస్థ ఉద్యోగులకు అవగాహన సదస్సు జరిగింది. ఫార్మాసిటీ డీజీఎం (హెచ్‌ఆర్ అండ్ అడ్మిన్) గిరిధరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు రహదారి భద్రత నిబంధనలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.

పరవాడ ఫార్మాసిటీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు

పెందుర్తి నేర విభాగం పోలీసులకు సీపీ ప్రశంస

ఎస్ఐ సూరిబాబును, సిబ్బందిని అభినందిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

పెందుర్తి, న్యూస్‌టుడే: 2025వ సంవత్సరంలో ప్రతిభ చాటిన పెందుర్తి నేర విభాగం పోలీసులకు సీపీ శంఖబ్రత బాగ్చీ నుంచి ప్రశంసలు లభించాయి. ఈ మేరకు గురువారం సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నేర విభాగం ఎస్ఐ డి.సూరిబాబు, ఏఎస్ఐ శ్రీనివాసరావు, హెచ్‌సీలు నాగరాజు, పేరయ్యనాయుడు, మహిళా హెచ్‌సీ పద్మజ, కానిస్టేబుళ్లు దేముడునాయుడు, వెంకటేశ్, తాతారావులు సీపీ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

సీపీ చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న ఎస్ఐ లక్ష్మి

పెందుర్తి, న్యూస్‌టుడే: విశాఖ నగర పరిధిలో పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు శాంతి భద్రతల విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు లభించిందని సీఐ కె.వి.సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నగరంలోని కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో స్టేషన్ తరపున సీపీ శంఖబ్రత బాగ్చీ నుంచి ఎస్ఐ పి.లక్ష్మి అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. 2025 సంవత్సరంలో స్టేషన్ పరిధిలో సిబ్బంది అంకితభావంతో పని చేసినందున ఇంతటి ఘనత లభించినట్లు సీఐ పేర్కొన్నారు.

పీఠం అభివృద్ధికి కృషి

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. నాయుడుతోట సమీప రవినగర్‌లోని శ్రీబాలా త్రిపురేశ్వరీ పీఠాన్ని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పీఠం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. వార్డు జనసేన అధ్యక్షురాలు పిన్నింటి పార్వతి, పీఠం సేవకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జాతీయ స్థాయి పారా కబడ్డీ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: విశాఖ మెడ్‌టెక్ జోన్‌లో ఈనెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఇండియన్ పారా కబడ్డీ అసోసియేషన్, ఏఎంటీజెడ్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పారా కబడ్డీ టోర్నమెంటు జరగనుంది. ఈ మేరకు నిర్వాహకులు కబడ్డీ కోర్టులను సిద్ధం చేసి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పోటీల్లో 20 రాష్ట్రాలకు చెందిన 20 జట్లు 280 మంది క్రీడాకారులు, 60మంది కోచ్‌లు పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ నెల 26న విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని వారు వివరించారు.

పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు అందజేత

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 174 మంది విద్యార్థులకు డీఈవో ఎన్. ప్రేమకుమార్ గురువారం స్టడీమెటీరియల్ అందజేశారు. సంబంధిత పుస్తకాలను వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాలను సందర్శించి పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయిని కమలకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వ్యర్థాల సమస్యపై యంత్రాంగంలో కదలిక

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఈ.భోనంగి కొండ ప్రాంతంలో పారిశ్రామిక వ్యర్థాల సమస్యపై అధికారులు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. గత కొంతకాలంగా గుర్తు తెలియని వ్యక్తులు లారీలు, వ్యాన్‌లపై పారిశ్రామిక, రసాయన వ్యర్థాలతో పాటు బొగ్గుయాష్‌ను తీసుకొచ్చి ఇక్కడ పెద్దఎత్తున డంప్ చేస్తున్నారు. తర్వాత వాటికి నిప్పు పెట్టి వెళ్లిపోవడంతో ఈప్రాంతం కాలుష్యమయంగా మారి స్థానికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై ఇటీవల ‘ఈనాడు’లో వెలువడిన కథనానికి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించారు. రాంకీ, జేఎన్‌పీసీఎం అసోసియేషన్, ఏపీఐఐసీ ప్రతినిధులతో మాట్లాడి నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కొండప్రాంతంలోకి లారీలు, వాహనాలు వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా ట్రెంచి తవ్వించారు. త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వ్యర్థాలు డంప్ చేసేవారిపై కేసులు పెట్టడంతో పాటు అపరాధ రుసుం విధిస్తామని పీసీబీ అధికారులు పేర్కొన్నారు.

ఈ.భోనంగి కొండ ప్రాంత రోడ్డుకు అడ్డంగా అధికారులు తవ్వించారిలా..

పరవాడలో ఘనంగా గుండాలమ్మ తీర్థం

అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, నాయకులు

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ సంతబయలు వద్ద రెడ్డివారి గుండాలమ్మ తీర్థ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే గుండాలమ్మను దర్శించుకుని పూజలు చేశారు. ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి, నాయకులు సిరిపురపు అప్పలనాయుడు, పైలా శ్రీనివాసరావు తదితరులతో పాటు కమిటీ ప్రతినిధులు గుండాలమ్మను దర్శించుకున్నారు. మధ్యాహ్నం సుమారు 3వేల మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం తీర్థంలో భజనలు, కోలాటం తదితర ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

వెదుళ్ల నరవలో..

ముత్యమాంబ అమ్మవారు

సబ్బవరం, న్యూస్‌టుడే: నగర పరిధిలోని వెదుళ్ల నరవ గ్రామ దేవత ముత్యమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి పూజలు చేశారు. సాయంత్రం నిర్వహించిన కోలాటం తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు, స్థానిక నాయకులు చొప్ప నాగరాజు, జోగినాయుడు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. కమిటీ ప్రతినిధులు ఉత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నేడు అక్కులమ్మ తల్లి..

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ సినిమాహాల్ కూడలిలో శుక్రవారం బాలపేరంటాలు శ్రీఅక్కులమ్మతల్లి తీర్థమహోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నసమారాధన, సాయంత్రం తీర్థంలో కోలాటం, సాముగరిడీలు, భజనలు ఉంటాయన్నారు. రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. భక్తులు విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

వైభవంగా గాదాలమ్మ పండగ

తానాం (పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాం గ్రామ రజకుల ఇలవేల్పు గాదాలమ్మ అమ్మవారి పండగ గురువారం ఘనంగా జరిగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. నూతన వస్త్రాలు, పసుపు కుంకుమలు సమర్పించారు. తానాం ఎంపీటీసీ సభ్యురాలు రొంగలి సునీత, అనకాపల్లి జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు రొంగలి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు వర్రి మంగలక్ష్మి, వార్డు సభ్యులు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

పరీక్ష కేంద్రం వద్ద ట్రాఫిక్ తిప్పలు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: చినముషిడివాడలోని ఐయాన్ డిజిటల్ పరీక్ష కేంద్రంలో జేఈఈ మెయిన్ రెండవ రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రెండు సెషన్లలో జరుగుతున్న పరీక్షలకు వేలాది మంది విద్యార్థులతో పాటు వారి బంధువులు పరీక్ష కేంద్రానికి తరలివస్తున్నారు. ఇక్కడ వాహనాల పార్కింగ్‌కు సదుపాయం లేకపోవడంతో బీఆర్టీఎస్ సేవా మార్గంలో నిలిపివేస్తున్నారు. దీంతో పలు మార్లు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. పరీక్షల ప్రారంభం, ముగింపు సమయంలో రద్దీ నెలకొంది. ట్రాఫిక్ ఎస్ఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది రద్దీ నియంత్రణకు ఎంతో శ్రమించాల్సి వచ్చింది. తప్పనిసరి పరిస్థితిలో పరీక్ష కేంద్రం వైపు ఉన్న సేవామార్గాన్ని కొంత సేపు మూసివేశారు. ఇతర మార్గాల్లో వాహనాలను అనుమతించారు.

పరీక్ష అనంతరం బీఆర్టీఎస్ రహదారిపైకి వచ్చిన విద్యార్థులు

(c) eenadu

భీమిలి

సెల్‌ఫోన్ దొంగల అరెస్టు

బాధితుడికి సెల్‌ఫోన్ అందిస్తున్న ఎస్సై సూర్యప్రకాశ్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడలో సెల్‌ఫోన్ చోరీకి పాల్పడిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు పీఎంపాలెం నేర విభాగం ఎస్సై సూర్యప్రకాశ్ గురువారం తెలిపారు. ఈనెల 12న మారికవలసకు చెందిన మైలపల్లి సాగర్ మధురవాడ కూడలి వద్ద నడుస్తూ ఫోన్ మాట్లాడుతున్నాడు. ఈ సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి సాగర్ నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులకు ఉప్పు ఆదర్శ(మారికవలస), తెడ్లాపు శ్యామ్(తగరపువలస)కు చెందిన ఇద్దరు ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించి వారిని అరెస్టు చేశారు. వారి నుంచి సెల్‌ఫోన్ రికవరీ చేసిన పోలీసులు గురువారం బాధితుడికి అప్పగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

న్యూస్‌టుడే, ఎండాడ: **?:** మిథిలాపురి వుడా కాలనీ(మధురవాడ)లోని శివాలయం పరిసరాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. – **కాలనీవాసులు** ✓: వ్యర్థాలు తరలించే ఏర్పాటు చేస్తాం. – **రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్**

?: ధర్మపురికాలనీ(మధురవాడ)లో పందుల బెడద తీవ్రంగా ఉంది. – **రాము** ✓: పందుల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. – **రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి**

?: బక్కన్నపాలెం(మధురవాడ)లో కాలువలు లేక మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. – **స్థానికులు** ✓: కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. – **అయ్యప్పనాయుడు, జోన్–2 కమిషనర్**

?: జాతీయ రహదారి(ఎండాడ) కూడలిలోని మద్యం దుకాణం ఎదురుగా ఉన్న రోడ్డులో మందుబాబుల బెడద అధికంగా ఉంది. – **ఆచారి** ✓: సంబంధిత ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తాం. – **పీఎంపాలెం గస్తీ పోలీసులు**

?: వైఎల్పీలేఅవుట్(ఎండాడ)లోని ప్రధాన దారి పక్కనున్న కాలువలు అధ్వానంగా ఉన్నాయి. – **అనిల్** ✓: కాలువల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. – **రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్**

సినిమాలు: గణేశ్ - **మన శంకర వరప్రసాద్ గారు** రాములమ్మ - **భర్త మహాశయులకు విజ్ఞప్తి** తాతా - **అనగనగా ఒకరాజు** సప్తగిరి - **రాజాసాబ్** చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

వివాహిత అదృశ్యం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే : తగరపువలస బంగ్లామెట్ట ప్రాంతానికి చెందిన వివాహిత (22) అదృశ్యమైంది. ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తిరుమలరావు గురువారం చెప్పారు. వివాహిత ఈనెల 19న ఇంట్లోంచి వెళ్లిపోయి, తిరిగి రాలేదు.

మత సామరస్యానికి ప్రతీక.. 'తాజుద్దీన్ బాబా ఉత్సవం'

దాకమర్రిలోని బాబా ఆశ్రమం

దాకమర్రి(తగరపువలస), న్యూస్‌టుడే : హిందువులు, ముస్లింలు కలిసి నిర్వహించుకునే హజరత్ తాజుద్దీన్ బాబా 165వ జయంతి ఉత్సవాలకు దాకమర్రి నీలయ్యమ్మ సత్రం కూడలిలోని ఆశ్రమాన్ని ముస్తాబు చేస్తున్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఉత్సవాలను ఈనెల 26, 27, 28 తేదీల్లో నిర్వహించనున్నారు. ★ 26న పతాక ఆవిష్కరణ, 27న ప్రధాన ఉత్సవం, సందళ్ల ఊరేగింపు, సామూహిక భజనలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలు, 28న ముగింపు కార్యక్రమాలు ఉంటాయి. ★ మూడు రోజులూ బాబా దర్శనానికి తరలివచ్చే భక్తులకు ఉచితంగా అన్నదానం చేయనున్నట్లు నిర్వాహకులు ఆశ్రమ నిర్వాహకులు రెడ్డిబాబా, రాజుబాబా తెలిపారు. ★ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి దాదాపు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా.

అంగన్‌వాడీ కేంద్రం ఆధునికీకరణ

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు, స్థానికులు

చిప్పాడ (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే : భీమిలి మండలం కొత్త మూలకుద్దు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని రూ. 8.70 లక్షలతో ఆధునికీకరించారు. చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ అందించిన సాయంతో నూతన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడ శ్రీదేవి, సర్పంచి రామకృష్ణారెడ్డి, దివీస్ సీఎస్ఆర్ మేనేజర్ సురేశ్‌కుమార్ హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు అప్పలచిట్టి, శ్రీను, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా రజియా

జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు నుంచి నియామకపత్రం అందుకుంటున్న ఎం.డి.రజియా

మధురవాడ, న్యూస్‌టుడే: భాజపా మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా మధురవాడకు చెందిన ఎం.డి.రజియా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూర్‌బాషా తదితరుల చేతుల మీదుగా గురువారం నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి తాతపూడి ప్రదీప్‌కుమార్, మధురవాడ ప్రాంత నాయకులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

అభ్యసన సామర్థ్యాల పరిశీలన

విద్యార్థులతో మాట్లాడుతున్న బృంద సభ్యులు

తగరపువలస, న్యూస్‌టుడే : జాతీయ విద్యా శిక్షణ పరిశోధన సంస్థ (ఎన్‌సీఈఆర్‌టీ) బృంద సభ్యులు గురువారం తగరపువలస సమీప ఒక్రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాలను సందర్శించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) సాధన ప్రక్రియపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాలు తెలుసుకున్నారు. బృందంలో డాక్టర్ ఎస్.కుమార్ మహాపాత్ర, డాక్టర్ సరితాచౌదరి, ఇతర సభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శివరాణి, ఎంఈవో-2 జయప్రద, డైట్ లెక్చరర్ అల్లావుద్దీన్, ఒక్రిడ్జ్ ప్రిన్సిపల్ శైలా, సీఆర్పీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

పాడి రైతులకు ప్రభుత్వ రాయితీలు

తాటితూరు(గ్రామీణ భీమిలి), న్యూస్‌టుడే : పాడి రైతులకు ప్రభుత్వం అనేక రాయితీ పథకాలు అమలు చేస్తోందని విశాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్, భీమిలి జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు అన్నారు. భీమిలి మండలం మజ్జివలసలో గురువారం ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ క్రాంతికిరణ్, పీఏసీఎస్ ఛైర్మన్ జి.ఎల్లయ్య, సర్పంచి టి.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వ్యాన్ బోల్తా... ముగ్గురికి గాయాలు

ఘటనాస్థలిలో క్షతగాత్రులు

ఆనందపురం, న్యూస్‌టుడే : ఆనందపురం మండలం గంభీరం ఐఐఎంవీ రోడ్డులో మినీవ్యాన్ బోల్తాపడిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఓ ఫర్నీచర్ సంస్థకు చెందిన వ్యాన్, సిబ్బందితో సహా ప్రయాణిస్తూ... మలుపు వద్ద బోల్తా పడింది. గాయపడిన వారిలో ఎం.రామునాయుడు పరిస్థితి విషమంగా ఉంది. అతడి కుమారుడు కృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ ఉప విద్యుత్తు కేంద్రం పరిధిలోని శివశక్తినగర్ ఫీడర్‌లో మరమ్మతులు చేపట్టనున్నందున శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు జోన్-3 ఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. ఈ మేరకు శివశక్తినగర్, సద్గురుసాయినాథ్ కాలనీ, గణేష్‌నగర్, శ్రీలక్ష్మీనగర్, అయ్యప్పనగర్, వికలాంగులకాలనీ, కార్పెంటర్స్ కాలనీ, స్వతంత్రనగర్ తదితర చోట్ల సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

అడివివరం(సింహాచలం), న్యూస్‌టుడే: ధారపాలెం 11కేవీ ఫీడర్‌లో నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-3 ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. ఫీడర్ పరిధిలోని కుమ్మరిదిబ్బ, పాత అడివివరం కూడలి పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని తెలియజేశారు.

ఆనందపురం, న్యూస్‌టుడే : గిడిజాల విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గిడిజాల, వేమగొట్టిపాలెం, శొంఠ్యాం, దిబ్బడిపాలెం, గుమ్మడివానిపాలెం, దిబ్బమీదపాలెం, నీళ్లకుండీల కూడలి, మిందివానిపాలెం, ముచ్చర్ల, చిన్న గిడిజాల తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆనందపురం విద్యుత్తు శాఖ ఏఈ ఎం.అప్పలనాయుడు తెలిపారు.

రేపు భీమిలి సబ్‌స్టేషన్ పరిధిలో...

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలి సబ్‌స్టేషన్ పరిధి భీమిలి టౌన్, పాలిటెక్నిక్ కళాశాల ఫీడర్ల ప్రాంతాల్లో నిర్వహణ పనుల దృష్ట్యా 24న విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుంది. ఆరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల భీమిలి, బ్యాంక్ కాలనీ, రాజలింగంపేట, కుమ్మరిపాలెం, రాయిపాలెం, నేరెళ్లవలస, ఎస్.ఒ.ఎస్, ఎల్లమ్మపేట, మూలకుద్దు, రేఖవానిపాలెం ప్రాంతాలకు సరఫరా ఉండదని ఈఈ బి.సింహాచలం నాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి సాధు పరిషత్ మహాసభలు

పద్మనాభం, న్యూస్‌టుడే : మద్ది పంచాయతీ పరిధి ఎంవీవీ బిల్డర్స్ లేఅవుట్‌లో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు సాధు పరిషత్ మహా సభలు జరగనున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 300 మంది పీఠాధిపతులు హాజరుకానున్నారు. అఖిలాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు ఆచార్య పరమాత్మానంద గిరి ఆధ్వర్యంలో మహాసభలు జరగనున్నాయి.

PUBLIC NOTICE

NOTICE is hereby given to whomsoever it may concern that our clients intend to purchase 400 Sq.Yds. in Plot Nos.2 & 3, 200 Sq.Yds. in Plot No.14 and 200 Sq. Yds. in Plot No.15 of TERRACON RESIDENCY approved by VUDA vide L.P. No.33/2007 covered by S. Nos 149/4 Part. 150/2 Part & 150/4 Part of Sangivalasa Village from Garimella Sesha Vijaya Lakshmi W/o. G. G. Shankaram, R/o. D.No.30-15-58, Dabagardens, Visakhapatnam and Garimella Gouri Shankaram, S/o. G.L. Narasimha Murthy, R/o. D.No.49-36-43, NGGO's Colony, Akkayyapalem, Visakhapatnam.

Boundaries:-Plot Nos 2 and 3 under Doc.No.6969/2007:- (400 Sq.Yds.) EAST : Plot No.4, SOUTH: Plot Nos.14 & 15, WEST: 40 Ft. wide Layout Road, NORTH : 40 Ft. wide Layout Road. Plot No. 14 under Doc.No.6970/2007 : (200 Sq.yds.) EAST : Plot No.15, SOUTH: 40 Ft. wide Layout Road, WEST : 40 Ft. wide Layout Road, NORTH : Plot No.2, Plot No.15 under Doc. No.7427/2007: (200 sq.yds.) EAST: Plot No.16, SOUTH : 40 Ft.t wide Layout Road, WEST : Plot No.14, NORTH : Plot No.3.

Any person having any right, title or interest in the afore said property or having any objection for the Sale of the same to our client, may contact the undersigned with relevant documents within **7 days** from the date of publication of this notice, failing which it will be treated that there are no objections and our client would proceed with the sale transaction

Date 26-10-2022

PVSN.GUPTA & P.LAKSHMI GUPTA
Advocates, Sai Manasa Apts.
D. No.29-8-9/7, Lalitha Colony
Dabagardens, VISAKHAPATNAM-20
Ph.919440192193 / 919866237777

(c) eenadu

స్టార్ 3.0 స్ప్రింట్ 1 సాంకేతికతను ప్రారంభిస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

తమిళనాడులో కాగితరహిత రిజిస్ట్రేషన్ సేవలు

ప్రారంభించిన ముఖ్యమంత్రి స్టాలిన్

ఈనాడు-చెన్నై: రిజిస్ట్రేషన్ శాఖలోని ప్రజాసేవలను పూర్తిస్థాయి కాగితరహితంగా మార్చేందుకు తమిళనాడు ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది. సీఎం స్టాలిన్ 'స్టార్ 3.0 స్ప్రింట్ 1' సాంకేతిక వ్యవస్థను గురువారం ప్రారంభించారు. ఆధార్ కార్డు ఓటీపీ, బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా తొలివిడతగా 18 రకాల సేవలను పొందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమను తగ్గించడం, సమయాన్ని ఆదా చేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని తెచ్చినట్లు రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులు వెల్లడించారు. ● భూముల రిజిస్ట్రేషన్లను ఆధార్ వెరిఫికేషన్ పూర్తయ్యాక సబ్‌రిజిస్ట్రార్ డిజిటల్ సంతకంతో రిజిస్టర్ అయ్యేలా, ఆన్‌లైన్ ద్వారా ఎలక్ట్రానిక్ పత్రాన్ని పొందేలా చేస్తున్నారు. ● అనుమతి పొందిన లేఅవుట్లలో ప్లాట్ల అమ్మకందారులు, కొనుగోలుదారులు కార్యాలయాలకు రాకుండానే ఆన్‌లైన్‌లోనే పత్రాలు సమర్పించడం, ఆన్‌లైన్ పేమెంట్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ పొందే విధానాన్ని కూడా అందుబాటులోకి తెస్తున్నారు.

జులై 11, 12 తేదీల్లో తెలుగు రచయిత్రుల మహాసభలు

ఈనాడు డిజిటల్, అమరావతి: తెలుగు రచయిత్రుల మహాసభలకు విజయవాడ వేదిక కానుంది. జులై 11, 12 తేదీల్లో వీటిని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం గురువారం ప్రకటించాయి. పాతికేళ్ల సాహిత్య ప్రగతిపై సమీక్ష, రాబోయే పాతికేళ్లకు తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతుల అభ్యున్నతికి రచయిత్రులు ఎలాంటి పాత్ర పోషించాలనే దానిపై ఈ మహాసభలు జరగనున్నాయని ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కార్యదర్శి జి.వి.పూర్ణచందు వెల్లడించారు. సాహిత్య రంగంలో విశేషంగా కృషి చేస్తున్న మహిళలకు గౌరవ సత్కారాలు, ప్రతిభా పురస్కారాలను ఈ మహాసభల్లో అందిస్తామని తెలిపారు.

చిలగడ దుంపతో ప్రయోజనాలు

- ✦ రోగనిరోధక శక్తిని పెంచుతుంది.
- ✦ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.
- ✦ కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది.
- ✦ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

– క్రిస్టెన్ జకోబిట్జ్, న్యూట్రిషన్ కోచ్

అంతరిక్ష రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలి

- హైదరాబాద్ ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ ఆకాంక్ష
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏపీ స్పేస్ టెక్ సమిట్-2026
- 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలు

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ ★ ఏపీ స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్‌ను ఆవిష్కరిస్తున్న ప్రకాశ్ చౌహాన్, ఎంటీ కృష్ణబాబు, లావు రత్తయ్య, పావులూరి సుబ్బారావు తదితరులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, పొన్నూరు: దేశంలో అంతరిక్ష సాంకేతిక రంగం వేగంగా పురోగమిస్తోందని, ప్రభుత్వం త్వరితగతిన అనుమతులు ఇస్తున్నందున సుమారు 300 స్టార్టప్‌లు రూపుదిద్దుకున్నాయని హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ తెలిపారు. ఈ రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలని ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమిట్-2026' ప్రారంభమైంది. మరో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సును 'లివరేజింగ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్-2047' ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఏపీ స్పేస్ టెక్ అకాడమీ ముద్రించిన తొలి 'స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్'ను అతిథులు ఆవిష్కరించారు. అనంతరం 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్-2026' పోటీలను ప్రారంభించారు. కాలేజీ స్థాయి విద్యార్థులు కెమికల్ రాకెట్రీ, స్కూల్ పిల్లలు హైడ్రో రాకెట్రీ విభాగాల్లో పోటీపడ్డారు. రాకెట్ డిజైన్, ఉపగ్రహ భాగాల తయారీపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు, స్టార్టప్‌ల ప్రదర్శన ఆకట్టుకుంది.

పల్లెల్లోకి అంతరిక్ష పరిశోధనల సేవలు

ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ మాట్లాడుతూ 'మూడేళ్ల క్రితం దేశవ్యాప్తంగా మూణ్నాలుగు స్పేస్ స్టార్టప్‌లు ఉంటే, ఇప్పుడు వాటిసంఖ్య 300కు చేరింది. ఈ స్టార్టప్‌లు ఉపగ్రహాల తయారీ, డేటా విశ్లేషణ, కమ్యూనికేషన్, నావిగేషన్ సాంకేతికతల్లో వినూత్న ఆవిష్కరణలు తీసుకొస్తున్నాయి. భవిష్యత్తులో భూ పరిశీలన, సమాచార, నావిగేషన్ ఉపగ్రహాలు దేశ అభివృద్ధిలో కీలకంగా మారనున్నాయి. దేశ అంతరిక్ష కార్యకలాపాలకు తెలుగు రాష్ట్రాల్లోని మూడు ప్రముఖ సంస్థలు వెన్నుముకలా పనిచేస్తున్నాయి. ప్రపంచ స్థాయి ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి పంపిస్తున్న సమాచార ఉపగ్రహాల ద్వారా గ్రామీణ ప్రాంతాలకూ ఇంటర్‌నెట్, టెలికాం సేవల్లో వేగం, నాణ్యత పెరిగాయి' అని వివరించారు. అంతరిక్ష రంగంలోనూ ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నందున 2040 నాటికి ప్రపంచ అంతరిక్ష ఉత్పత్తుల్లో భారత్ వాటా 10 శాతానికి చేరనుందని చౌహాన్ వివరించారు

రాకెట్ ప్రయోగాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

పరిశోధకులకు అంతర్జాతీయ అవకాశాలు

అంతరిక్ష సంబంధిత కోర్సుల్లో చేరే యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలున్నాయని రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు అన్నారు. దేశ సాంకేతిక రంగంలో ఏపీ వాటా 20% ఉండటం మన రాష్ట్ర యువత ప్రతిభకు నిదర్శనమన్నారు. విద్యార్థులు ప్రయోగాత్మక ఆవిష్కరణలపై దృష్టి పెడితే, రాష్ట్రంలో స్టార్టప్‌లకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. అంతరిక్ష పరిశోధనలు జరిగే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్న నానుడికి భారత్ మంచి ఉదాహరణ అని విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. వ్యవసాయం, పర్యావరణం, జల వనరుల నిర్వహణలో అంతరిక్ష పరిజ్ఞానాన్ని వాడుతున్న తీరును ఉదహరించారు. దీనికి కృత్రిమ మేధ, క్వాంటమ్ టెక్నాలజీ తోడైతే.. శక్తిమంతమైన సమ్మేళనమవుతుందని, ఈ మూడు రంగాలకూ ఏపీలో మంచి ప్రోత్సాహం ఉందని గుర్తుచేశారు. సదస్సులో ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు, డాక్టర్ మేఘన కూరపాటి, యూనివర్సిటీ ఛాన్స్‌లర్ పావులూరి సుబ్బారావు, ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్స్‌లర్ కేవీ కృష్ణకిశోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ రెండో రద్దీ నగరంగా బెంగళూరు

టామ్‌టామ్ ట్రాఫిక్ సూచీలో వెల్లడి

ఈనాడు, బెంగళూరు: బెంగళూరు నగరం ప్రపంచ అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటిగా వార్తల్లోకెక్కింది. ఏటా ప్రపంచ మెట్రో నగరాల్లో ట్రాఫిక్‌ను సమీక్షించే నెదర్లాండ్స్‌కు చెందిన లొకేషన్ టెక్నాలజీ సంస్థ 'టామ్ టామ్ ఇండెక్స్- 2025' ఈ ఏడాది వివరాలను వెల్లడించింది. ఈ సూచీలో ప్రపంచంలోనే అత్యంత ట్రాఫిక్ రద్దీ ఉండే నగరాల్లో మెక్సికో తొలి స్థానంలో ఉండగా, బెంగళూరు రెండో స్థానంలో నిలిచింది. పుణె 5వ స్థానంలో, ముంబయి 18, దిల్లీ 23, కోల్‌కతా 29, జైపుర్ 30, చెన్నై 32, హైదరాబాద్ 47వ స్థానంలో నిలిచాయి. 2024లో మూడో స్థానంలో ఉన్న బెంగళూరు.. ఏడాదిలోనే రెండో స్థానానికి వచ్చేయడం ఇక్కడ పెరుగుతున్న ట్రాఫిక్ తీవ్రతకు నిదర్శనం. టామ్‌టామ్ సూచీ ప్రకారం బెంగళూరు అత్యంత నెమ్మదిగా రాకపోకలు సాగే ఆసియా నగరాల్లో ఒకటి. ఇక్కడ రద్దీ సమయంలో గంటకు ప్రయాణించే దూరం 16.6 కి.మీ.లకు మించడం లేదు. ఉదయం ఈ దూరం గంటకు 14.6 కి.మీ. పడిపోగా సాయంత్రానికి కేవలం 13.2 కి.మీ. మాత్రమే ప్రయాణించే వీలుంది. భారత మెట్రో నగరాల సగటు ప్రయాణ వేగం గంటకు 21.9 కి.మీ. కావడం గమనార్హం.

ప్రైవేటు వాహనాలే కారణం

పెరుగుతున్న నగర జనసంఖ్యకు అనుగుణంగా రోడ్లు విస్తరించలేదు. కోటిన్నరకు చేరిన నగర జనసంఖ్యకు దాదాపు సమానంగా ప్రైవేటు వాహనాలు రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ నియంత్రణ ప్రభుత్వానికి సవాలుగా మారింది. బస్సులు, మెట్రో వ్యవస్థల ద్వారానే నగర ట్రాఫిక్ నియంత్రణ సాధ్యం.

–ఆశిష్ వర్మ, కన్వీనర్, ఐఐఎస్‌సీ సస్టైనబుల్ ట్రాన్స్‌పోర్ట్ ల్యాబ్

బెంగళూరులో వాహనాల రద్దీ


తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి విరాళం డీడీ అందిస్తున్న భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ తదితరులు

తితిదేకు రూ.44 లక్షల విరాళం

లోకేశ్ పుట్టినరోజున అన్నదానానికి భాష్యం అధినేత అందజేత

తిరుమల, న్యూస్‌టుడే: తితిదేకు భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ రూ.44 లక్షల విరాళాన్ని గురువారం అందజేశారు. మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజైన శుక్రవారం (ఈ నెల 23) ఒక్క రోజు అన్నప్రసాద వితరణకు ఈ విరాళాన్ని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిసి విరాళం డీడీ అందజేశారు.

ప్రగతి శకటాలతో శుభాకాంక్షలు!

మంత్రి లోకేశ్ విద్యా రంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొస్తున్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. మంత్రి ముందస్తు జన్మదిన వేడుకలను గుంటూరులో గురువారం వినూత్నంగా నిర్వహించారు. ఆయన చేపట్టిన సంస్కరణలు వివరిస్తూ శకటాలు రూపొందించి నగరంలో భారీ ప్రదర్శన చేపట్టారు. ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, మహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, గుంటూరు (పట్టాభిపురం)

ఒడిశాలో మత మార్పిడి పేరిట వ్యక్తిపై దాడి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: మత మార్పిడికి పాల్పడుతున్నారన్న ఆరోపణలతో ఓ వ్యక్తిపై కొంతమంది అమానుషంగా దాడి చేశారు. ఈ కేసులో పోలీసులు గురువారం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాలోని ఢెంకనాల్ ఎస్పీ అభినవ్ సోంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బిపిన్ నాయక్ అనే పాస్టర్ మత మార్పిడికి పాల్పడుతున్నారని ఓ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేశారు. మెడలో చెప్పుల దండతో ఊరేగిస్తూ కర్రలతో కొట్టారు. జనవరి 4న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై నాయక్ భార్య పరజంగ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు 20 మంది వరకు దాడిలో పాల్గొన్నట్లు ఆమె పేర్కొన్నారు. మురుగు కాలువలో నీటిని బాధితుడి చేత బలవంతంగా తాగించేందుకు నిందితులు ప్రయత్నించినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఎస్పీ వెల్లడించారు.

సిరులస్వామికి వైభవంగా స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిపారు. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులు చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో దేవతామూర్తులకు అష్టోత్తర శతనామార్చన చేశారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని ఆరాధించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

త్వరితగతిన పంట నమోదు ప్రక్రియ

పద్మనాభం, న్యూస్‌టుడే : పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎంవీఎస్.చలం అన్నారు. కృష్ణాపురం గ్రామంలో జరుగుతున్న పంట నమోదు ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. వ్యవసాయ సహాయకుడు దిలీప్, రైతులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతంపై దృష్టి

పద్మనాభం, న్యూస్‌టుడే : గ్రామస్థాయిలో వైకాపాను బలోపేతం చేయడంపై నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలని పార్టీ భీమిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఎం.శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహం ఆవరణలో నిర్వహించిన పద్మనాభం మండల వైకాపా శ్రేణుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని.. పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నాయకులు టి.విజయ్‌కుమార్, రాజు, ఎం.సిరిసహస్ర, గిరిబాబు, రాంబాబు పాల్గొన్నారు.

నీటి వృథాకు అడ్డుకట్ట

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు శివశక్తినగర్ మాస్టర్‌ప్లాన్ రహదారిలో సద్గురు సాయినాథ్ కాలనీ వద్ద మంచినీటి పైపులైను ఎయిర్‌వాల్వుకు గురువారం మరమ్మతులు చేపట్టారు. ఈనాడులో ఇటీవల ప్రచురించిన 'ప్రాణధార నేలపాలు' కథనానికి జెడ్సీ అయ్యప్పనాయుడు స్పందించారు. మంచినీటి విభాగం ఏఈ సురేశ్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి తాగునీరు వృథా కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. సూపర్‌వైజర్ నాయుడు, సిబ్బందితో కలిసి ఎయిర్‌వాల్వుకు మరమ్మతులు చేపట్టి నీటి సంరక్షణ చర్యలు తీసుకున్నారు.

మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

జ్ఞాపకశక్తి అమోఘం.. రికార్డులు సొంతం..

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడలోని ఓ జూనియర్ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు కూరాడ స్రవంతి(36) రికార్డుల పంట పండిస్తున్నారు. లక్ష్య సాధనకు ఆత్మవిశ్వాసం తోడవడంతో రికార్డులు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. తనకు ఎంతో ఇష్టమైన కెమిస్ట్రీ విభాగంలో పీరియాడిక్ టేబుల్(మూలకాల పట్టిక)లోని 118 మూలకాలతో మాయ చేసి అవార్డులు, ప్రశంసలు సొంతం చేసుకుంటున్నారు. 118 మూలకాలను 47 సెకన్లలో, రివర్స్‌లో 44 సెకన్లలో చెప్పడం, కోడిగుడ్డుపై అవే మూలకాలను రాసి గత మూడేళ్లుగా జాతీయ, అంతర్జాతీయ రికార్డులు కైవసం చేసుకున్నారు.

■ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా..: అధ్యాపకురాలిగా ఉంటూ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా ఆమె విజయాలు సాధిస్తున్నారు. ఈ అసాధారణ జ్ఞాపకశక్తి వెనక ఎన్నో సంవత్సరాల కఠిన సాధన ఉందని ఆమె చెబుతున్నారు. ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా రికార్డులు దక్కించుకునేందుకు పోటీ పడతానని చెబుతున్నారు కూరాడ స్రవంతి.

■ సాధించిన రికార్డులు ఇలా..:

★ పీరియాడిక్ టేబుల్‌లోని 118 మూలకాలను 47 సెకన్లలో రివర్స్‌లో చెప్పడం ద్వారా 2025లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్' అవార్డును సొంతం చేసుకున్నారు. ★ కోడి గుడ్డుపై 118 మూలకాల సింబల్స్ కేవలం 3 నిమిషాల 16 సెకన్లలో రాయడంతో 2024లో 'ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, కలామ్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సంపాదించారు. ★ 118 మూలకాలను 44 సెకన్లలో చెప్పడంతో 2023లో 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు సాధించారు.
★ ఇవే కాకుండా ఓఎంజీ, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సైతం ఆమెను వరించాయి.

కేకేలైన్ సాధనే ధ్యేయం

మాట్లాడుతున్న సీపీఐ కార్యదర్శి రాంబాబు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే : కొత్తవలస, కిరండూల్ లైన్‌ను విశాఖ రైల్వే జోన్ పరిధిలోనే ఉంచాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తగరపువలస సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏరియా కార్యదర్శి కె.రాంబాబు మాట్లాడారు. కేకేలైన్ కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. అలాగే చిట్టివలస జ్యూట్‌మిల్లు కార్మికులకు పూర్తి బకాయిలు చెల్లించాలని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోవాలని, తగరపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మించాలని, చిట్టివలస పెద్ద చెరువును సుందరీకరించాలని కోరారు. పార్టీ నాయకులు కె.ఈశ్వరరావు, ఎం.అప్పలరాజు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపే లక్ష్యం

విద్యార్థుల కృత్యాలు పరిశీలిస్తున్న డీఈఓ ప్రేమకుమార్

సంగివలస (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: జాతీయ విద్యావిధానంలో భాగంగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(జీఎఫ్ఎల్ఎన్)లో సత్ఫలితాలు సాధించాలని డీఈఓ ప్రేమకుమార్ అన్నారు. గురువారం ఆయన భీమిలి మండలం సంగివలస కాలనీలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, జీఎఫ్ఎల్ఎన్ అమలును పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థుల కృత్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓలు శివరాణి, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలం పరిధి నీళ్ల కుండీల కూడలిలోని శ్రీసాయి స్వామి వివేకానంద విద్యాలయంలో గురువారం రహదారి భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రహదారి భద్రతా అధికారులు హాజరై పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై బస్ డ్రైవర్లకు వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎల్.సురేష్, కె.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు సూచనలు చేస్తున్న అధికారులు

తీరప్రాంతాల్లో అటవీ శాఖ ఆంక్షలు

సాగర్‌నగర్ తీరంలో హేచరీ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ బీచ్ పరిసరాల్లోని ఇసుకతిన్నెల్లో తాబేళ్ల గుడ్లు సంరక్షణ చేపట్టనున్న నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు జీవీఎంసీ పారిశుద్ధ్య విభాగానికి పలు ఆంక్షలు విధించారు. ప్రస్తుత సీజన్ నుంచి మే నెల ముగిసే వరకు సముద్రంలో నుంచి రాత్రివేళల్లో తాబేళ్లు ఇసుక తిన్నెల్లోకి వచ్చి గుడ్లు పెట్టి తిరిగి సాగరజలాల్లోకి వెళ్లిపోతుంటాయి. ఈ తరుణంలో ఏటా మాదిరిగానే ఆర్కేబీచ్, సాగర్‌నగర్, చేపలుప్పాడ, నాగమయ్యపాలెం తీరాల్లో హేచరీలను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా నియమించిన మత్స్యకారులు సేకరించిన గుడ్లను ఆయా హేచరీల్లో నిపుణుల పర్యవేక్షణలో భద్రపరుస్తున్నారు. అటవీశాఖ నిబంధనల మేరకు ఆయా బీచ్‌ల్లో నిర్దేశించిన సమయం మేరకు మాత్రమే బీచ్ క్లీనింగ్ వాహనాల ద్వారా శుభ్రత చర్యలు చేపట్టాలని అటవీ అధికారులు జీవీఎంసీ సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు.

'బౌద్ధారామాలకు ప్రాధాన్యం ఇవ్వాలి'

బావికొండ బౌద్ధారామం వద్ద సొసైటీ ప్రతినిధులు

తిమ్మాపురం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే : విశాఖ ఉత్సవాల్లో ప్రాచీన బౌద్ధారామాలకు ప్రాచుర్యం కల్పించేలా యంత్రాంగం చర్యలు చేపట్టాలని మహాబోధి సొసైటీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.బాబులు, బి.వేణుగోపాల్ గౌతం కోరారు. గురువారం బీచ్‌రోడ్డులోని తిమ్మాపురం బావికొండ బౌద్ధారామం వద్ద నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పెదమంగమారిపేట సమీప తొట్లకొండను, గొల్ల తిమ్మాపురం సమీప బావికొండను, అనకాపల్లి శంకరం వద్ద ఉన్న బొజ్జన్న కొండలను విశాఖ ఉత్సవాల్లో భాగం చేయాలన్నారు.

క్రీడా ప్రతిభకు అభినందనలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే : ఇటీవల ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన అంతర కళాశాలల 10 కిలోమీటర్ల క్రాస్ కంట్రీ పరుగు పోటీల్లో భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషుల జట్టు ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ పి.సురేఖ, పీడీ పి.గౌరీశంకర్ తెలిపారు. జట్టులో ఎన్.నితిన్, కె.సాయి, ఎ.పవన్‌కల్యాణ్, డి.డేవిడ్, కె.కిరణ్‌కుమార్, కె.లోకేశ్, సీహెచ్.దుర్గారావు ఉన్నారన్నారు. అలాగే మహిళల విభాగంలో పోటీ పడిన కళాశాల జట్టు ద్వితీయ స్థానాన్ని సొంతం చేసుకుందని, జట్టులో కె.వెంకటలక్ష్మి, పి.మణి, వై.రాజ్యలక్ష్మి ఉన్నారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను గురువారం కళాశాలలో అభినందించారు.

క్రీడాకారులతో ప్రిన్సిపల్ సురేఖ, తదితరులు

'గాంధీజీ పేరు తొలగించడం అన్యాయం'

కూలీలతో కలిసి నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

తగరపువలస, న్యూస్‌టుడే : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీజీ పేరును పునరుద్ధరించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తి డిమాండ్ చేశారు. గురువారం భీమిలి మండలం బోడమెట్టపాలెం గ్రామ పంచాయతీలో కూలీలు, సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేయడం సరికాదన్నారు. వెంటనే జాతిపిత పేరును పునరుద్ధరించాలని కోరారు. నాయకులు రాము, అప్పలనాయుడు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కొరవడిన సమన్వయం.. ప్రజలకు ఇక్కట్లు..

పీఎంపాలెం ప్రధాన రహదారిలో కుప్పలుగా ఉన్న నిర్మాణ వ్యర్థాలు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం ప్రధాన రహదారిలో ఎక్కడికక్కడ కుప్పలుగా వేసిన నిర్మాణ వ్యర్థాల వల్ల వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఆపరేషన్ లంగ్స్ 2.0లో భాగంగా నెల రోజుల క్రితం కారుషెడ్డు కూడలి నుంచి పీఎంపాలెం ఆఖరి బస్టాప్ మధ్య ప్రధాన రహదారికి ఇరువైపులా బడ్డీలతో పాటు కాలువలపై ఆక్రమణలను జీవీఎంసీ ప్రణాళిక విభాగం తొలగించింది. బడ్డీలను వాహనాలు, క్రేన్లతో తరలించిన యంత్రాంగం భవన నిర్మాణ వ్యర్థాలను మాత్రం దుకాణాలు, నివాసాల ముందు కుప్పలుగా వేసి వదిలేశారు. వీటి తరలింపులో జీవీఎంసీ పారిశుద్ధ్య విభాగం, ప్రణాళిక విభాగాల మధ్య సమన్వయం కుదరడం లేదు. ఎవరికి సంబంధం లేనట్టు వ్యర్థాలను రోడ్లపై విడిచిపెట్టి చోద్యం చూస్తున్నారు. చీకటి పడితే పలువురు వాహనదారులు వీటిని ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. దుకాణాలకు వచ్చే వినియోగదారులు రహదారులపై తమ వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చోరీ కేసులో నిందితుడికి జైలుశిక్ష

నిందితుడు టేకుపూడి కనకరాజు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడ ప్రాంతాల్లో గతంలో జరిగిన వివిధ చోరీ కేసుల్లో పట్టుబడిన నిందితుడికి గురువారం న్యాయస్థానం జైలుశిక్ష విధించిందని పీఎంపాలెం నేర విభాగం ఎస్సై సూర్యప్రకాశ్ తెలిపారు. ఏడాదిన్నర క్రితం మధురవాడ మెట్ట, కొమ్మాది కూడలి వద్ద రెండు ఆటోలు, మిథిలాపురి వుడా కాలనీలోని శివాలయంలో హుండీ చోరీ ఘటనలు చోటు చేసుకున్నాయి. వీటిపై అందిన ఫిర్యాదుల మేరకు అప్పట్లో పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయగా పాత మధురవాడ మెట్టకు చెందిన టేకుపూడి కనకరాజు(20)ను నిందితుడిగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం ఆయా కేసుల్లో ముద్దాయిగా ఉన్న కనకరాజుకు గురువారం న్యాయస్థానం రెండేళ్ల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. ఈ సందర్భంగా కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన పీఎంపాలెం నేర విభాగం పోలీసులను క్రైం డీసీపీ, ఏసీపీ అభినందించారు.

(c) eenadu

విశాఖ తూర్పు

జీవీఎంసీ ఉద్యోగి మృతిపై విచారణకు డిమాండ్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ అబద్ధాలతో రాజకీయ జీవితం సాగిస్తున్నారని వైకాపా ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ఆరోపించారు. గురువారం మద్దిలపాలెంలోని వైకాపా కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ ఒత్తిడితోనే జీవీఎంసీ ఉద్యోగి మరణించాడని ఆరోపించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.కె.రాజు, ముజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను), వాసుపల్లి గణేష్‌కుమార్, మళ్ల విజయప్రసాద్, కరణం ధర్మశ్రీ, మొల్లి అప్పారావు, ఎమ్మెల్సీలు కుంభా రవిబాబు, వరుదు కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: లాసన్స్‌బేకాలనీ టేక్‌పార్కు పరిసరాల్లో చెత్త పేరుకుపోయింది. దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. – రాములమ్మ, స్థానికులు ✓: వెంటనే సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. – శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: విశాలాక్షినగర్ పరిధి శ్రీరామ్‌నగర్, రామాలయం వీధుల్లో వారం రోజులుగా కుళాయిల నుంచి సన్నటి ధారతో నీరు వస్తోంది. – హిమబిందు, స్థానికులు ✓: కుళాయిలను పరిశీలించి సమస్య లేకుండా చూస్తాం. – చంద్రశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదోవార్డు ఇందిరానగర్, నేతాజీనగర్‌లలో దోమల వృద్ధి ఎక్కువగా ఉంది. – నారాయణ పండా, విశ్రాంత ఉద్యోగి. ✓: త్వరలో ఫాగింగ్ చేయిస్తాం. – శ్రీనివాస్, మలేరియా అధికారి.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 17వ వార్డు ఆదర్శనగర్‌లో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వెదజల్లుతోంది. – నవీన్‌కుమార్, ఆదర్శనగర్. ✓: తక్షణమే సిబ్బందితో వ్యర్థాలను తొలగిస్తాం. – ప్రసాద్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్.

స్పందనకు వందనం

వెలిగిన హైమాస్ట్ దీపం: విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు వివేకానందనగర్ జీవీఎంసీ వాణిజ్య సముదాయం వద్ద హైమాస్ట్ దీపం వారం రోజులుగా వెలగటం లేదని సోమవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి వీధి దీపాల విభాగ ఏఈ స్పందించారు. గుత్తేదారును ఆదేశించి గురువారం దీపాలను సరిచేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

యూజీడీకి మరమ్మతులు: విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: జోడుగుళ్లపాలెంలో తరచూ యూజీడీ పొంగుతోందని, బాత్రూంల్లోకి వ్యర్థాలు తిరిగి వచ్చేస్తున్నాయని గురువారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి ఏఈ శ్రీనివాస్ స్పందించారు. సిబ్బందితో మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

చెత్త తొలగింపు: మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 18వ వార్డు ఎంవీపీకాలనీ సెక్టార్-9 గొల్లల వీధి ప్రాంతంలో రహదారిపై చెత్త పోగులు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందని గురువారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ

సీఎస్ఆర్‌లో 41 కేంద్రాల ఆధునికీకరణ

స్త్రీ,శిశు సంక్షేమశాఖ అధికారిణి కె.వి.రామలక్ష్మి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికీకరిస్తున్నామని జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారిణి కె.వి.రామలక్ష్మి తెలిపారు. సుమారు 41 కేంద్రాలను వేదాంత ఫౌండేషన్ సీఎస్ఆర్ పథకం ద్వారా రూ.కోటి వ్యయంతో తీర్చిదిద్దుతున్నామన్నారు. గురువారం ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. 'విశాఖ పరిధిలో 273 అంగన్‌డీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో సొంత భవనాల్లో 24, సామాజిక భవనాల్లో 171, అద్దె భవనాల్లో 78 కొనసాగుతున్నాయి.

మద్దిలపాలెం సెక్టార్ ప్రాంతంలో పరిశీలిస్తే 24 కేంద్రాలున్నాయి. వాటిలో 15 అద్దె భవనాలు, 9 సామాజిక భవనాల్లో నడుస్తున్నాయి. ఆయా కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తాం. శాశ్వత భవనాలు 12వరకు వచ్చే అవకాశం ఉంది. వీటిని ఎంపీ నిధులతో నిర్మించే అవకాశం ఉంది.

పెదవాల్తేరులోని అంగన్‌వాడీ కేంద్రం

★ వేదాంత ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే 41 అంగన్‌వాడీ కేంద్రాలను సుందరంగా తీర్చిదిద్దాం. ఆదర్శనగర్ 1, 3, చినగదిలి సింహగిరికాలనీ, గోపాలపట్నం ఆర్పీపేట, కప్పరాడ, మర్రిపాలెం, సీతంపేట కనకవారివీధి, ఎంవీపీ-1, ఎంవీపీ-2, పెదవాల్తేరు-2, ఆరిలోవ, వెల్లంపేట, ధోబీకాలనీ-1, రవీంద్రనగర్, ఇందిరాప్రియదర్శినికాలనీ, రాజేంద్రనగర్, గంభీరం, ఆశీలుమెట్ట, కొబ్బరితోట, ప్రసాద్‌గార్డెన్స్, కోటవీధి, నెహ్రూబజార్, కుమ్మరి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికీకరించాం. ప్రతి కేంద్రం గోడలపై జంతువుల బొమ్మలు వేసి చిన్నారులను ఆకట్టుకునేలా అలంకరించాం. ప్రతి కేంద్రంలో టీవీలు, బెంచీలు, బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేశారు. గత ఏడాది 273 అంగన్‌వాడీ కేంద్రాల్లో సుమారు 4వేల మంది ప్రీస్కూల్ పిల్లలు ఉంటే ఈఏడాది జులై నుంచి ఇప్పటి వరకు 5వేలకుపైగా ప్రీస్కూల్ పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారు.

★ అంగన్‌వాడీ కేంద్రాలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు పనిచేసేలా స్త్రీ,శిశుసంక్షేమ శాఖ చూస్తోంది. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆయా సమయాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాల్సిందే' అని కె.వి.రామలక్ష్మి పేర్కొన్నారు.

ఉత్సాహంగా స్పెల్‌బీ పోటీలు

మాట్లాడుతున్న ఆర్జేడీ విజయభాస్కర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పోటీలతో విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయవచ్చని జోన్-1 పాఠశాల విద్య ప్రాంతీయ సంచాలకులు (ఆర్జేడీ) విజయభాస్కర్ అన్నారు. తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్షా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి స్పెల్‌బీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెంది రెండో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 112 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. న్యాయనిర్ణేతలు ఆంగ్లభాషలో వాక్య నిర్మాణం, అర్థాలు తదితర అంశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. 19 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆర్జేడీ తెలిపారు. ఉపవిద్యాశాఖాధికారి ఎ.సోమేశ్వరరావు, ఎంఈఓలు సీహెచ్ రవీంద్రబాబు, అనురాధ, డీసీసీబీ కార్యదర్శి కృష్ణకుమార్, సమగ్ర శిక్షా ఏఏఎంఓ జి.లక్ష్మి, సీనియర్ ప్రధానోపాధ్యాయులు జీకే దుర్గాభవాని, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

'పీఎం అజయ్' రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పీఎం అజయ్ (ప్రధానమంత్రి అనుసూచిత అభ్యుదయ యోజన) పథకం ద్వారా రుణాలు పొందేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకు ముందు రుణాలు పొందనివారు, రుణాలు పొంది తిరిగి చెల్లించనివారు, ప్రభుత్వ గౌరవ వేతనం పొందుతున్నవారు అనర్హులన్నారు. 20 నుంచి 35 ఏళ్ల ఉండాలని, సుమారు రూ.లక్ష నుంచి 2.05 లక్షల వరకు వడ్డీలేని రుణం అందిస్తారన్నారు. అందులో రూ.50 వేల వరకు రాయితీ ఇస్తారన్నారు. సేంద్రియ ఉత్పత్తులు, బిస్కట్లు, పేపరు కప్పులు, అగరబత్తుల తయారీ, చేపల వ్యాపారం, తదితర 60రకాల వ్యాపారాలకు రుణాలు ఇస్తారన్నారు. దగ్గరలోని వెలుగు కేంద్రంలో వివరాలు పొందవచ్చన్నారు. ఈనెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నేటి నుంచి ఉచిత వైద్యశిబిరం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కేరళ వైద్యులు కె.ఉన్నికృష్ణన్ ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి 26 వరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైద్యరాజ్ ఔషధాలయ నిర్వాహకులు తెలిపారు. వెన్నెముక, ఎముక, చెవి, ముక్కు, గొంతు, చర్మం, మైగ్రేన్, ఒత్తిడి, రక్తపోటు, పిల్లలు లేమి సమస్యలకు పరీక్షలు చేసి వైద్య సేలందిందిస్తారన్నారు. 23, 24 తేదీల్లో రామ్‌నగర్ జీవీఎంసీ ఔట్‌గేట్ ఎదురుగా, 25, 26 తేదీల్లో మురళీనగర్ శ్రీదేవిపార్కు వద్ద గల ఔషధాలయంలో శిబిరాలు జరుగుతాయని పేర్కొన్నారు.

పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి, తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 18వ వార్డు ఎంవీపీకాలనీ సెక్టార్-2 హరిత పార్కులో అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. స్థానికుల వినతి మేరకు సుమారు రూ.32 లక్షల వ్యయంతో పార్కును ఆధునికీకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గొలగాని మంగవేణి, నాయకులు పోలారావు, సుధాకర్, శ్రీనివాస్, కె.రామారావు, అమల, సింహాద్రి, రవి, తూర్పుజోన్ కమిషనర్ కె.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సెట్‌ల కన్వీనర్లుగా ఆచార్య శశి, ఆచార్య మల్లికార్జునరావు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ ఐసెట్-2026, ఇంజినీరింగ్, ఫార్మసీ పీజీ కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించే ఏపీపీజీఈసెట్-2026 కన్వీనర్లుగా ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగ ఆచార్యులు ఎం.శశి, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగ ఆచార్యులు పి.మల్లికార్జునరావు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం వారిని వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ తన ఛాంబర్‌లో అభినందించారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. త్వరలో పరీక్షల షెడ్యూల్ సిద్ధం చేసి విడుదల చేయాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు పాల్గొన్నారు.

ఆచార్య శశి, ఆచార్య మల్లికార్జునరావులతో వీసీ ఆచార్య రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య రాంబాబు

మెట్రో రైలుకు నిధుల సమీకరణపై సమీక్ష

సిరిపురం (పెదవాల్తేరు), న్యూస్‌టుడే: విశాఖ మెట్రోరైలుకు సంబంధించి అవసరమైన రూ.2618 కోట్ల నిధుల సమీకరణపై వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ గురువారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, కాలపరిమితి, ఎదురవుతున్న సవాళ్లు, వివిధ సంస్థల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. తక్కువ వడ్డీరేటుకు నిధులు ఇచ్చే జాతీయ బ్యాంకులను గుర్తించి కనీసం 5ఏళ్ల కాలపరిమితి ఉండేలా ఒప్పందం చేసుకోవడం లాభదాయకమన్నారు. జాయింట్ కమిషనర్ కె.రమేష్, మెట్రో రైలు సీజీఎం (ఫైనాన్స్) యూజీఎం రావు, సీజీఎం (ప్రాజెక్టు) బ్రహ్మానందం, విశాఖ ఆర్డీవో సుధాసాగర్ పాల్గొన్నారు.

ఇంట్లో అగ్నిప్రమాదం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ అప్పూఘర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. గత మూడు రోజులుగా ఇంటికి విద్యుత్తు సరఫరా లేకపోవడంతో బాలుడు మహిత సింగ్ కొవ్వొత్తి వెలిగించాడు. కాలుతున్న మైనం చుక్కలు కిందపడి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. అగ్నిమాపక శకటం సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పారు. ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు.

వైభవంగా శోభాయాత్ర

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పంచాయతన యాగ మహోత్సవాల్లో భాగంగా గురువారం శారదాంబ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎస్.ఎస్.వి.క్లాసెస్, ఎస్.ఎస్.వి. గురుకులం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఎంవీపీకాలనీలో శోభాయాత్ర నిర్వహించారు. విద్యార్థులు ఎంవీపీకాలనీలో పలు కూడళ్లలో ఈ యాత్ర చేపట్టారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు ఎంవీపీకాలనీ తి.తి.దే. కల్యాణమండపంలో సరస్వతీ సహిత పంచయాత యాగ మహోత్సవాలు నిర్వహిస్తామని నిర్వాహకులు వి.సాయికాంత్ తెలిపారు.

కోలాటం ప్రదర్శిస్తున్న బాలికలు

24న ఎన్ఆర్ఐపీఏ రజతోత్సవాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: నాన్ రెసిడెంట్ ఇండియన్ పేరెంట్స్ అసోసియేషన్(ఎన్ఆర్ఐపీఏ) రజతోత్సవం ఈ నెల 24న మద్దిలపాలెం కాకతీయ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.శ్రీనివాసరావు, ఎం.సోమేశ్వరరావు తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం హిందీ భవన్‌లో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. సంఘాన్ని 1999లో స్థాపించి 2001లో రిజిస్ట్రేషన్ చేశామన్నారు. పది మంది సభ్యులతో ప్రారంభమైన సంఘంలో నేడు 200మంది ఉన్నారన్నారు. తమ సంఘం ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శనివారం ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిలుగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పాల్గొంటారని పేర్కొన్నారు. సంఘం కోశాధికారి జి.రామచంద్రరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు

ఏయూ ఉద్యోగులకు క్రీడా పోటీలు

బ్యాడ్మింటన్ పోటీలో తలపడుతున్న ఉద్యోగులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఏయూ వ్యాయామ విద్య విభాగం ఆధ్వర్యంలో గురువారం ఉద్యోగులకు క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి పోటీలను ప్రారంభించారు. బోధన, బోధనేతర ఉద్యోగులకు బ్యాడ్మింటన్ సింగిల్, డబుల్స్ పోటీలు జరిగాయి. 23న అథ్లెటిక్స్ మీట్, పురుషులకు వాలీబాల్, 24న మహిళలకు టెన్నికాయిట్, 25న మహిళలకు త్రోబాల్ పోటీలు జరుగుతాయని ఆచార్య పల్లవి తెలిపారు. విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజున వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ బహుమతులు ప్రదానం చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఏయూ జీపీ ఎగ్జామినేషన్ డీన్ ఆచార్య బి.మునిస్వామి, ఆంగ్ల విభాగాధిపతి, మీడియా అసోసియేట్ డీన్ ఆచార్య ఎన్.సాల్మన్ బెన్నీ, అంతర్జాతీయ విద్యార్థి వసతిగృహాల డీన్ ఆచార్య ఎస్.ఎం.యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

ఏయూ సమాచారం

9 నుంచి ఓరియంటేషన్ కార్యక్రమం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భారతీయ జ్ఞాన వ్యవస్థ(ఐకేఎస్)లను పాఠ్యప్రణాళికలో విలీనం చేయడంపై ఫిబ్రవరి 9నుంచి 14వరకు ఏయూలోని ఐఐఎం భవనంలో ఆరు రోజులపాటు 'కెపాసిటీ బిల్డింగ్' ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. శిక్షణ కరపత్రాన్ని వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ గురువారం తన కార్యాలయంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా సుమారు 100మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ఏయూకి చెందిన మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్(ఎంఎంటీటీసీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఎంఎంటీటీసీ గౌరవ డైరెక్టర్ ఆచార్య కె.ఈశ్వర కుమార్, కార్యక్రమ సమన్వయకర్త ఆచార్య పి.శ్యామల, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ తదితరులు

పదోన్నతుల కోసం ఎదురుచూపులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రెండేళ్లుగా ఉద్యోగులు పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో జూనియర్ సహాయకులు మొదలు సూపరింటెండెంట్ల వరకు సుమారు 70మంది వరకు ఉన్నట్లు ఏయూ వర్గాలు చెబుతున్నాయి. 20మంది ఉద్యోగులు ఈ ఏడాది మార్చిలో పదవీ విరమణ చేయనున్నట్లు చెప్పారు. పదోన్నతులు పొందకుండానే పదవీ విరమణ చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదోన్నతులు కల్పించాలని 2022లో అప్పటి ఈసీ(పాలక మండలి) తీర్మానం చేసిందని, అయినా ఏయూ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారులను కలిసి వినతిపత్రాలు అందించినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఏయూ అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

గణతంత్ర వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ ఆదేశించారు. అకడమిక్ సెనేట్ సమావేశ మందిరంలో గురువారం అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వేదిక, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించారు. ఎన్‌సీసీ అధికారి ఆచార్య ఎన్.ఎం.యుగంధర్, క్రీడా విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, సెక్యూరిటీ విభాగం డీన్ ఆచార్య సీహెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు కార్యక్రమం నిర్వహణకు చేపట్టిన ప్రణాళిక తదితర అంశాలను వివరించారు. ప్రతి విభాగం నుంచి విశ్రాంత ఆచార్యులు, నగరంలో ఉన్న పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలని వీసీ సూచించారు. గణతంత్ర దినోత్సవం రోజున మెస్‌లలో ప్రత్యేక మెనూ అందించాలని చీఫ్ వార్డెన్‌ను ఆదేశించారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ప్రిన్సిపాళ్లు, డీన్‌లు పాల్గొన్నారు.

28రోజుల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వినతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో పనిచేస్తున్న 28రోజుల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సంఘం ప్రతినిధులు కోరారు. తాము గత ప్రభుత్వంలో నిరాదరణకు గురయ్యామని, కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఆశించినా ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. ఎమ్మెల్యేలు వెలగపూడి, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజుతో పాటు ఎంపీ శ్రీభరత్‌ను పలుమార్లు కలిసి న్యాయం చేయాలని విన్నవించామన్నారు. వీసీ, రిజిస్ట్రార్‌లకు పలుమార్లు వినతిపత్రాలు అందించామన్నారు. న్యాయం జరగకపోతే ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

అ వీ ఇ వీ

నేడు మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను శుక్రవారం 22వ వార్డులో నిర్వహించనున్నట్లు తెదేపా విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ తెలిపారు. పేద వృద్ధులు, పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తామన్నారు. ఉదయం 9.30గంటలకు మంగాపురంకాలనీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విమ్స్ 33/11 కేవీ ఫీడర్‌లో మరమ్మతులు, విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శుక్రవారం కైలాసగిరి రోడ్, విశాలాక్షినగర్, రెవెన్యూకాలనీ, శిర్డీసాయి వెటర్నరీకాలనీ, చలపతినగర్, శ్రీరాంనగర్ పరిసర ప్రాంతాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-3 ఈఈ (ఆపరేషన్స్) బి. సింహాచలం నాయుడు తెలిపారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: మద్దిలపాలెం 11కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు మద్దిలపాలెం ప్రధాన రహదారి, భానునగర్, కృష్ణాకళాశాల రహదారి, వీరబాబు ఆలయం, ఎస్‌బీఐ ఏరియా ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-1 ఇ.ఇ. పి.శ్రీనివాసరావు తెలిపారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ సబ్‌స్టేషనులో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దారపాలెం, పైనాపిల్‌కాలనీ, శ్రీకృష్ణాపురం, కేంద్ర కారాగారం, రామకృష్ణాపురం, ఎస్ఎస్ఎన్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-3 ఈఈ (ఆపరేషన్స్) బి.సింహాచలం నాయుడు తెలిపారు.

ఆర్టీసీకి కలిసొచ్చిన సంక్రాంతి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఆర్టీసీకి సంక్రాంతి కలిసొచ్చింది. ఈనెల 9 నుంచి 21వ తేదీ వరకు మద్దిలపాలెం సిటీడిపో నుంచి వివిధ ప్రాంతాలకు 254 సర్వీసులు నడపగా సుమారు రూ.38లక్షల అదనపు ఆదాయం వచ్చిందని డిపో మేనేజర్ టి.ఉమామహేశ్వర రెడ్డి తెలిపారు. విశాఖపట్నం డిపో నుంచి 136 సర్వీసులు నడపడం ద్వారా రూ.44 లక్షల అదనపు ఆదాయం సమకూరిందని డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ ఎ.మణిమాధురి తెలిపారు.

తీరప్రాంతాల్లో అటవీ శాఖ ఆంక్షలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ బీచ్ పరిసరాల్లోని ఇసుకతిన్నెల్లో తాబేళ్ల గుడ్ల సంరక్షణ చేపట్టనున్న నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు జీవీఎంసీ పారిశుద్ధ్య విభాగానికి పలు ఆంక్షలు విధించారు. ప్రస్తుత సీజన్ నుంచి మే నెల ముగిసే వరకు సముద్రంలో నుంచి రాత్రివేళల్లో తాబేళ్లు ఇసుక తిన్నెల్లోకి వచ్చి గుడ్లు పెట్టి తిరిగి సాగరజలాల్లోకి వెళ్లిపోతుంటాయి. ఈ తరుణంలో ఏటా మాదిరిగానే ఆర్కేబీచ్, సాగర్‌నగర్, చేపలుప్పాడ, నాగమయ్యపాలెం తీరాల్లో హేచరీలను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా నియమించిన మత్స్యకారులు సేకరించిన గుడ్లను ఆయా హేచరీల్లో నిపుణుల పర్యవేక్షణలో భద్రపరుస్తున్నారు. అటవీశాఖ నిబంధనల మేరకు ఆయా బీచ్‌ల్లో నిర్దేశించిన సమయం మేరకు మాత్రమే బీచ్ క్లీనింగ్ వాహనాల ద్వారా శుభ్రత చర్యలు చేపట్టాలని అటవీ అధికారులు జీవీఎంసీ సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు.

సాగర్‌నగర్ తీరంలో హేచరీ

బస్సు చోరీ చేసి.. డీజిల్ విక్రయించి..!

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన ఓ డ్రైవర్ ఏకంగా బస్సునే చోరీ చేశాడు. ఎంవీపీ స్టేషన్ నేరవిభాగ సీఐ చక్రధరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్దిలపాలేనికి చెందిన టి.ఎ.నాయుడు ఆర్టీసీ అద్దె బస్సు నిర్వహిస్తున్నారు. ఈనెల 17న బస్సులో 192 లీటర్ల డీజిల్ నింపి మద్దిలపాలెం వద్ద పార్కింగ్ చేశారు. అనకాపల్లి జిల్లా మారేడిపూడి గ్రామానికి చెందిన ఈగల పైడిరాజు (50) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసైన అతను డబ్బు కోసం చోరీలు చేస్తుంటాడు. ఈ క్రమంలో నిలిపి ఉంచిన బస్సును చోరీ చేసి లంకెలపాలెం తీసుకెళ్లాడు. అక్కడ బస్సులో నుంచి డీజిల్ తీసి విక్రయించాడు. ఆ డబ్బుతో మద్యం తాగాడు. బాధితుని ఫిర్యాదు మేరకు సీఐ చక్రధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనెల 19న లంకెలపాలెం వద్ద చోరీకి గురైన బస్సును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పైడిరాజును అదుపులోకి తీసుకొని విచారించగా బస్సును చోరీ చేసిన విషయాన్ని వెల్లడించారు. దీంతో గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

సైబర్ భద్రతపై జైలు అధికారులకు అవగాహన



మాట్లాడుతున్న సాయిరూపక్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జైలు అధికారులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు సైబర్ సెక్యూరిటీ, సైబర్ హైజిన్ అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గెస్ట్ అధ్యాపకుడు సాయి రూపక్ పాల్గొని జైలు పరిపాలనలో సైబర్ ముప్పులు, డేటా భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 15వ వార్డు పాతవెంకోజీపాలెంలోని దత్తాత్రేయ, సరస్వతి, సాయినాథుని ఆలయ వార్షికోత్సవం శ్రీసీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆర్.రామ్మోహన్‌శర్మ, మురళి స్వామి వారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం చేశారు.

అలంకరణలో సాయినాథుని విగ్రహం

నేటి నుంచి అంతరాష్ట్ర యువ సమ్మేళనం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: అంతర రాష్ట్ర యువ సమ్మేళనానికి మేరా యువ భారత్ (మై భారత్) సంస్థ సన్నద్ధమైంది. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని యూత్ హాస్టల్ ఆవరణలో వారం రోజులపాటు వేడుకలు జరగనున్నాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన 35 మంది సభ్యులతో కూడిన బృందం పాల్గొననున్నది. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, భాష, జీవన శైలి, అతిథ్యం, వంటకాలు, ఆటలు, పాటలు వంటి అంశాలను ఛత్తీస్‌గఢ్ యువతకు తెలియజేయనున్నామని మైభారత్ డిప్యూటీ డైరెక్టర్, ఉమ్మడి విశాఖ జిల్లా యువ అధికారి గొర్లె మహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం సమ్మేళనం ప్రారంభమవుతుందని, వచ్చే గురువారం ముగియనున్నదన్నారు. సమ్మేళనం ముగింపు కార్యక్రమంలో విశాఖ ఎంపీ పాల్గొని ధ్రువపత్రాలు అందజేస్తారని చెప్పారు.

ఐక్యతతో వనరుల సద్వినియోగం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రపంచ దేశాలు ఐక్యంగా ఉండి ఆయా దేశాల్లోని వనరులను సద్వినియోగం చేసుకోవాలని ఆదికవి నన్నయ వర్సిటీ మాజీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు అన్నారు. ఎంవీపీకాలనీ ఐఐఎం బిజినెస్ స్కూల్‌లో గురువారం ప్రపంచ దృక్కోణాలపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు స్నేహపూర్వకంగా మెలగాలని కోరారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవని, వాటిని ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్నారు. శ్రీకాకుళం అంబేడ్కర్ విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఎస్.వి.సుధాకర్, సింబయాసిస్ సీఈఓ ఒ.నరేష్‌కుమార్, ఐఐఎం డీన్, కార్యదర్శి ఎస్.పి.రవీంద్ర, డైరక్టర్ జనరల్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య ఎం.జగన్నాథరావు, ఆచార్య ఎస్.వి.సుధాకర్ తదితరులు

'ఫుడ్ సేఫ్టీ ఆన్‌వీల్స్'ను వినియోగంలోకి తేవాలి..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆహార భద్రత కార్యాలయం ఆవరణలో రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఫుడ్ సేఫ్టీ ఆన్‌వీల్స్ వాహనాన్ని వినియోగంలోకి తేవాలని భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర కోరారు. ఈ మేరకు గురువారం వాహనాన్ని పరిశీలించారు. మారుమూల ప్రాంతాల్లో ఆహార కల్తీలు జరిగితే అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.45 లక్షల నిధులతో ఆ వ్యానును మంజూరు చేసిందన్నారు. ఒక్క సారి కూడా దాన్ని వినియోగించకపోవడం దారుణమన్నారు.. నిర్వహణ కోసం నిధులు కూడా విడుదల చేస్తున్నారని ఆరోపించారు. వాహనాన్ని రిజిస్ట్రేషన్ కూడా చేయలేదని తెలిపారు. దీనిపై అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ వాహనం వినియోగంలోకి రావాలంటే డ్రైవర్, ఎనలిస్టు, ఇతర నిపుణులు అవసరమన్నారు. 15 రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

ప్రాణాపాయ స్థితిలోని తల్లి, కవలలకు చికిత్స

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన జి.ఎన్.ఎస్.దేవి 7నెలల గర్భిణిగా ఉన్న సమయంలో తక్కువ బరువు ఉన్న కవలలకు జన్మనిచ్చారు. ఆ సమయంలో దేవి పన్ను మధ్యలో నుంచి రక్తం కారడంతో భర్త దిలీప్ మధురవాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి క్లిష్టంగా మారడంతో విశాఖలోని లోటస్ ఆసుపత్రికి గతనెల 24న తీసుకొచ్చారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను వైద్యులు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. నవజాత శిశువులను నియోనేటల్ కేర్‌కు తరలించి కాపాడారు. దంపతులు పేదవారు కావడంతో దాతల నుంచి విరాళాలు సేకరించి ఆర్థికంగా సాయం అందించారు. ఇటీవల కోలుకోవడంతో తల్లీ, శిశువులను ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. నియోటాలజిస్టు డాక్టర్ కె.శేషగిరి ఇతర వైద్యుల బృందానికి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

(c) eenadu

ఉక్కు యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేత

ఉక్కునగరం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు గురువారం జీఎం(ఐఆర్)బినయ్ ప్రసాద్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం 6గంటల నుంచి 13వ తేదీ ఉదయం 6గంటల వరకూ సమ్మె నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్రం ప్రకటించిన 100శాతం వ్యూహాత్మక అమ్మకాన్ని తక్షణమే ఉపసంహరించుకొని సెయిల్‌లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని, కార్మికులకు పూర్తి జీతం చెల్లించాలని, ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించే విధానాన్ని రద్దు చేయాలని, బకాయిలను తక్షణం చెల్లించాలని, హెచ్‌ఆర్‌ఏ పునరుద్ధరించాలనే డిమాండ్లతో సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కె.ఎస్.ఎన్.రావు, రమణమూర్తి, జె.అయోధ్యరామ్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

24న ఎన్ఆర్ఐపీఏ రజతోత్సవాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: నాన్ రెసిడెంట్ ఇండియన్ పేరెంట్స్ అసోసియేషన్(ఎన్ఆర్ఐపీఏ) రజతోత్సవం ఈ నెల 24న మద్దిలపాలెం కాకతీయ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.శ్రీనివాసరావు, ఎం.సోమేశ్వరరావు తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం హిందీ భవన్‌లో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. సంఘాన్ని 1999లో స్థాపించి 2001లో రిజిస్ట్రేషన్ చేశామన్నారు. పది మంది సభ్యులతో ప్రారంభమైన సంఘంలో నేడు 200మంది ఉన్నారన్నారు. తమ సంఘం ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శనివారం ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిలుగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పాల్గొంటారని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

న్యూస్‌టుడే, జగదాంబకూడలి: ?: జీవీఎంసీ 36వ వార్డు ఆశిపాపవీధి నుంచి విశాఖ చేపలరేవుకు వెళ్లే రహదారిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. –బాబూరావు, స్థానికుడు ✓: పరిశీలించి, దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – అన్నంనాయుడు, దీపాల నిర్వహణ అధికారి.

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: గురుద్వారా నుంచి టీపీటీకాలనీకి వెళ్లే మార్గ మధ్యలో యూజీడీ మ్యాన్‌హోల్ లీకై మురుగు బయటకు ప్రవహిస్తోంది. – రాజేశ్ ✓: సిబ్బందితో మరమ్మతులు జరిపిస్తాం. – రహీం, యూజీడీ విభాగం ఏఈ

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోటలోని 43ఏ/9 స్తంభం నుంచి వరుసగా ఉన్న వీధి దీపాలు వెలగక అవస్థలు పడుతున్నాం. – రామచంద్రరాజు ✓: సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. – అర్చన, వీధి దీపాల ఏఈ

న్యూస్‌టుడే, మాధవధార: ?: జీవీఎంసీ 51వ వార్డు మాధవధార వుడాకాలనీలోని శాంతి ల్యాండ్‌మార్క్ అపార్ట్‌మెంట్‌కు ఆనుకొని ఉన్న గెడ్డ వ్యర్థాలతో నిండి మురుగు ముందుకు కదలడం లేదు. – ఆర్.కె.లక్ష్మి ✓: సిబ్బందిని పంపించి గెడ్డ శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

వ్యర్థాలు తొలగించారు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 41వ వార్డు పరిధిలో ఎక్కడికక్కడ పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు తమ సిబ్బందితో శుభ్రత పనులు చేయించారు. కాలువల్లో పూడికలు తీయించారు.

కానరాని వైద్యుడు.. అందని ఆరోగ్య సేవలు..

గురుద్వారా, న్యూస్‌టుడే: పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కూటమి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి వైద్య సదుపాయాలు కల్పిస్తుంటే క్షేత్రస్థాయిలో ఆరోగ్య శాఖ అధికారుల తీరుతో ఆ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. వారి పర్యవేక్షణ లోపంతో పేద ప్రజలకు వైద్య సేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. జీవీఎంసీ 24వ వార్డు బుల్లయ్య కళాశాల సమీపంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో పరిస్థితే ఇందుకు నిదర్శనం. సుమారు నెల రోజులుగా ఈ కేంద్రానికి శాశ్వత వైద్యుడు కరవయ్యారు. ఫలితంగా అక్కడికి వస్తున్న రోగులకు ప్రాథమిక వైద్య సేవలు అందక వెనుదిరగాల్సి వస్తోంది. తాత్కాలిక వైద్యుడు ఎప్పుడు ఉంటారో తెలియకపోవడంతో వచ్చిన వారు సమస్య చెబితే అక్కడున్న సిబ్బందే మాత్రలు ఇస్తున్నారు. సుమారు నెల రోజులుగా ఇదే దుస్థితి కొనసాగుతోందని రోగులు చెబుతున్నారు.

★ 17 వేల మందికి ఆధారం: నక్కవానిపాలెం, రేసపువానిపాలెం, క్రాంతినగర్, టీపీటీ కాలనీల్లోని సుమారు 17 వేలకు పైగా ఉన్న జనాభాకు ఇక్కడి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రమే దిక్కు. ఈ ప్రాంతాల్లో అధిక శాతం సామాన్య, మధ్య తరగతి ప్రజలు కావడంతో ఇక్కడికే వస్తుంటారు. ఇందులో ఒక వైద్యుడు, ఇద్దరు ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్, ఒక కంప్యూటర్ ఆపరేటర్, స్టాఫ్‌నర్సు, ఆసుపత్రి సహాయకులు ఉన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు కేంద్రం పని చేస్తుంది. గతంలో వైద్యుడు ఆయా సమయాల్లో అందుబాటులో ఉండేవారు.

సిబ్బందే పరీక్షలు చేసి మందులు రాస్తున్న దృశ్యం

వెనుదిరుగుతున్న రోగులు

రోగి వివరాల్ని ముందుగా కంప్యూటర్‌లో రిజిస్ట్రేషన్ చేసి ఆపై వైద్యుడి వద్దకు సిబ్బంది పంపించడం జరిగేది. ఇదివరకు ఉన్న వైద్యుడు పలు కారణాల రీత్యా రాకపోవడంతో వేరొక కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న మరొక వైద్యుడికి అదనపు బాధ్యతలు అప్పగించారు. కొత్తగా నియమించిన వైద్యుడు ఎప్పుడు వచ్చి వెళ్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. వైద్యుడికి తమ సమస్య చెప్పుకొనేందుకు వచ్చిన వారంతా నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది. తమకు వచ్చిన అనారోగ్యాన్ని నయం చేసుకునేందుకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టి ప్రైవేటు క్లినిక్‌లను ఆశ్రయించాల్సి వస్తోందని, మరికొందరు ఆ డబ్బులు చెల్లించలేక ఇక్కడి సిబ్బందితో వైద్యం చేయించుకుంటున్నారు. వైద్య శాఖ అధికారులు స్పందించి పూర్తి స్థాయి వైద్యుడిని నియమించాలని కోరుతున్నారు.

మానవ తప్పిదాల వల్లే ప్రమాదాలు

మాధవధార, న్యూస్‌టుడే: మానవ తప్పిదాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు భద్రత నిబంధనలు తెలుసుకొని వాహనాలు నడపాలని రవాణా శాఖ అధికారులు సూచించారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఎన్ఏడీ వద్ద ఉన్న ఎసెంట్‌తో పాటు పలు కళాశాలల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపే చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని, పరిమితికి మించి వేగంతో వాహనాలను నడపరాదని, జాతీయ రహదారిలో సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, హెచ్చరిక బోర్డులను గమనిస్తూ వాహనాలు నడపాలన్నారు. పలు కూడళ్లలో ప్లకార్డులతో చోదకులకు అవగాహన కల్పించారు. రవాణా శాఖ ఇన్‌స్పెక్టర్లు బుచ్చిరాజు, గణేష్‌రెడ్డి, గోవింద్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖ అధికారి

ఓం వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 వాకర్స్ క్లబ్ సభా వేదికపై గురువారం సాయంత్రం ఓం వాకర్స్ క్లబ్ బిర్లా కూడలి కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. జిల్లా 101 గవర్నర్ ఆర్.ఆర్.ఎస్.మహేశ్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షురాలిగా వి.ప్రమీల, కార్యదర్శిగా నిర్మల, కోశాధికారిగా బి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా నాగేశ్వరరావు, నారిండి అప్పారావు, యోగమూర్తి, జాయింట్ సెక్రటరీగా పి.సతీష్‌కుమార్, జాలీ వాకర్‌గా ధనలక్ష్మి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా రెడ్డి, సత్య, మాలతి, కృష్ణవేణి, ఉమాకుమారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ప్రమీలను సత్కరించారు. కార్యక్రమంలో రీజనల్ కౌన్సిలర్ రంగారావు, ఎలక్ట్ గవర్నర్ జ్యోతికమల, పూర్వ అధ్యక్షులు ఎన్.బుచ్చయ్య, యు.శుభ, జిల్లా 101 క్యాబినెట్ కమిటీ డిప్యూటీ గవర్నర్ ఎస్.భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వి.ప్రమీలను సత్కరిస్తున్న క్లబ్‌ల మహిళలు

మాధవస్వామికి వెండి నామం, గొడుగు బహూకరణ

మాధవధార, న్యూస్‌టుడే: మాఘ మాసంలో ప్రత్యేక పూజలు అందుకుంటున్న మాధవధారలోని లీలా మాధవ స్వామికి పలువురు దాతలు భక్తితో విరాళాలు అందజేస్తున్నారు. కాకినాడకు జిల్లా పిఠాపురానికి చెందిన సూర్యనారాయణ, నాగలక్ష్మి దంపతులు స్వామివారికి రూ.32 వేలు విలువ చేసే 190 గ్రాముల వెండి నామాన్ని, నగరంలోని పైనాపిల్ కాలనీలో చెందిన గిడుతూరి వరలక్ష్మి కుటుంబ సభ్యులు రూ.8 వేలు విలువ చేసే గొడుగు, పట్టువస్త్రాలు విరాళంగా అందజేశారు.

మాధవస్వామికి అలంకరించిన వెండి నామం

ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

మాధవధార, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నిర్వహిస్తున్న ఆధార్ శిబిరాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఉత్తరం నియోజకవర్గంలోని పలు పాఠశాలలు, కళాశాలలో బుధవారం నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో 1876 మంది విద్యార్థుల ఆధార్ పెండింగ్ ఉన్నట్లు గుర్తించిన అధికారులు 104 ఏరియా ప్రియదర్శిని జూనియర్ కళాశాల, నరసింహనగర్ వాత్సల్య జూనియర్ కళాశాల, సీతంపేట బుల్లయ్య కళాశాల, ద్వారకానగర్ చైతన్య, విశ్వ జూనియర్ కళాశాలలో పాటు సీతమ్మధారలోని ఎస్ఎఫ్ఎస్, ప్రెసిడెన్షియల్ ప్రాథమిక పాఠశాలలో శిబిరాలను నిర్వహిస్తున్నారు.

ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల వివరాలను నమోదు చేస్తున్న సిబ్బంది

దుకాణాల్లో అధికారుల తనిఖీలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తులను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు తూనికలు కొలతలు శాఖ డిప్యూటీ కంట్రోలర్ రవికుమార్ ఆదేశాల మేరకు ఆ శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ అప్పలరాజు, ఇన్‌స్పెక్టర్ ఎం.దామోదరనాయుడు బృందాలుగా ఏర్పడి నగరంలోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ముద్రించిన ధరలు కంటే అధికంగా విక్రయిస్తున్న వ్యాపారులపై ఎనిమిది కేసులు నమోదు చేశారు. ప్యాకేజీలపై ముద్రించిన ధరలు కంటే అధికంగా విక్రయించినట్లు గుర్తిస్తే వినియోగదారులు తమ శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు.

25న గ్రంథం ఆవిష్కరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రచయిత్రి, గాయని రూపాకుల నాగేశ్వరి రచించిన 'ఒకే రాగం- దశ సినీ గీతాలు (30 రాగాలు- 300 పాటలు)' స్వరరాగ గ్రంథాన్ని 25వ తేదీన ఆవిష్కరించనున్నారు. ఆ రోజు సాయంత్రం 5.30 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయ ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తారని విశాఖ రసజ్ఞవేదిక అధ్యక్షులు డాక్టర్ జి.రఘురామారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

యూజీడీ గొట్టాలకు మరమ్మతులు

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే : దక్షిణం పరిధిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ (యూజీడీ) మెరుగునకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం పూర్ణమార్కెట్ సమీప ప్రసాద్‌గార్డెన్స్‌లో యూజీడీ గొట్టాల మరమ్మతు పనులను ఆయన ప్రారంభించారు. రూ.16.75 లక్షలతో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామన్నారు. అనంతరం ఆయన స్థానిక యూపీహెచ్‌ను సందర్శించి, వైద్యసేవలపై ఆరా తీశారు. సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో మందుల కొరతపై డీఎంహెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ ఎం.మల్లయ్యనాయుడు, వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, నాయకులు బి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన ఘటనపై గురువారం రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలివి. ఈనెల 19న ఎల్ఐసీ బిల్డింగ్ బస్‌స్టాప్ వద్ద అపస్మారక స్థితిలో ఉన్న 72 ఏళ్ల వృద్ధుడిని 108 సిబ్బంది కేజీహెచ్‌లో చేర్పించారు. చికిత్స సమయంలో తన పేరు అప్పారావు అని చెప్పాడు. ఇతర వివరాలు తెలియలేదని, బంధువులు ఎవరైనా ఉంటే స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

అప్పారావు

దుకాణంలో చెలరేగిన మంటలు

మంటల్ని అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : డాబాగార్డెన్స్ అంబేడ్కర్ కూడలి నుంచి డైమండ్ పార్కు వైపు వెళ్లే రహదారిలోని నడక మార్గంపై ఉన్న గిఫ్ట్ ఆర్టికల్స్ విక్రయ దుకాణంలో గురువారం రాత్రి 10 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. ఆ వివరాలు... వ్యాపారులు రాత్రి 9 గంటల సమయంలో దుకాణాలు మూసేసి ఇళ్లకు వెళ్లిపోయారు. సుమారు 20 దుకాణాలు ఉండగా, వాటిల్లో ఓ దుకాణంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. అప్పటికే దుకాణంలో వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. దీంతో బాధిత వ్యాపారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. రూ.3 లక్షల వరకు ఆస్తినష్టం జరిగి ఉంటుందని పోలీసులు తెలిపారు. మంటలు చెలరేగడానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. మిగిలిన దుకాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకపోవడంతో వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మాధవధార, న్యూస్‌టుడే: ఎన్ఎస్‌టీఎల్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్తు మరమ్మతులు నిర్వహిస్తుండటంతో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-2 ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. దీనిలో భాగంగా మాధవధార, కళింగనగర్, వుడాకాలనీ, వాంబేకాలనీ, ల్యాన్‌సమ్ గ్రీన్స్ అపార్ట్‌మెంట్స్, జర్నలిస్టు కాలనీ, ఎన్ఏడీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు నిలిచిపోనున్నట్లు తెలిపారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: నగరంలోని ఆశీల్‌మెట్ట సెక్షన్ పరిధిలో బీఎస్ లేఅవుట్ 11 కేవీ విద్యుత్తు మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-1 ఈఈ పోలాకి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్ లేఅవుట్, మోర్ దుకాణం ఎదురుగా ఉన్న వీధుల్లో విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

'పరీక్షా పే చర్చా' క్విజ్ పోటీలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పరాక్రమ్ దివస్ సందర్భంగా ఈనెల 23న శుక్రవారం తాటిచెట్లపాలెంలోని వాల్తేరు కేంద్రీయ విద్యాలయంలో 'పరీక్షా పే చర్చా' క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కమల్‌జీత్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల్లో విద్యార్థులపై ఉండే ఒత్తిడిని అధిగమించేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఆధ్వర్యంలో అంతర పాఠశాలల క్విజ్ పోటీల్లో విశాఖ పరిసర ప్రాంతాల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

బస్సు నుంచి జారిపడి విద్యార్థికి గాయాలు

గురుద్వారా, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఎక్కే క్రమంలో జారిపడి ఓ విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తు వెనుక వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సీతంపేట ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థి మధురవాడలోని ఓ కళాశాలకు వెళ్లేందుకు గురువారం ఉదయం గురుద్వారా నుంచి సత్యం కూడలికి వెళ్లే జాతీయరహదారి మధ్యలో ఉన్నాడు. ఈ లోపు బస్సు రావడాన్ని గమనించి వెళ్తున్న దాంట్లో ఎక్కేందుకు ప్రయత్నించి పట్టుతప్పి పడిపోయాడు. ఆ సమయంలో అటుగా వాహనాలు రాకపోవడంతో చిన్నపాటి గాయాలతో తప్పించుకున్నాడు. స్థానికులు సపర్యలు చేయడంతో కాసేపటి తర్వాత విద్యార్థి ఇంటికి చేరుకున్నాడు.

నేడు వసంత పంచమి పూజలు

గురుద్వారా, న్యూస్‌టుడే: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ సాయిబాబా మందిరంలో శుక్రవారం సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం ఆలయంలో అర్చనలు, సామూహిక అక్షరాభ్యాసాలు జరపనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

యాచకులకు దుస్తుల పంపిణీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ పాతనగరం స్వామి వివేకానంద సేవా సంస్థ ప్రతినిధులు గురువారం కాశీలో యాచకులకు దుస్తులు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ పనితీరుకు ప్రశంసలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విధుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ఒకటో పట్టణ పోలీస్ బృందాన్ని సీపీ శంఖబ్రతబాగ్చీ అభినందించి, నగదు బహుమతి అందజేశారు. స్టేషన్ పరిధిలో ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న 6 కేసులను పోలీసులు పరిష్కరించారు. దీంతో గురువారం కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీ చేతుల మీదుగా సీఐ పూడి వరప్రసాద్ ధ్రువీకరణ పత్రం, బహుమతి అందించారు. సిబ్బంది ఎన్.లక్ష్మణ, సంతోష్, రఘు, రాము, శ్రీను, మంగబాబు, కిరణ్, విజయ్ పాల్గొన్నారు.

సీఐ వరప్రసాద్ బృందానికి ధ్రువీకరణపత్రం అందిస్తున్న సీపీ

దారుల్లో గుంతలు.. జనం బెంబేలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ చేపలరేవు సమీప ప్రధాన రహదారి గోతులతో అధ్వానంగా మారింది. దీంతో నిత్యం రాకపోకలు సాగించే వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో పలువురు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేసినా.. ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. రహదారి మరమ్మతులపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

'అప్పలరాజును విడుదల చేయాలి'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : రైతు సంఘం నాయకుడు అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్ట్ కేసును వెంటనే తొలగించి, విడుదల చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) నాయకులు వై.రాజు డిమాండ్ చేశారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నక్కపల్లి మండలం రాజయ్యపేటలో బల్క్‌డ్రగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయొద్దని పోరాటం చేస్తున్న అప్పలరాజును అక్రమంగా అరెస్టు చేశారన్నారు. సంఘం నాయకులు సుబ్బన్న, చంద్రశేఖర్, అప్పారావు, రమణ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

అంకితభావం, స్థిరమైన ప్రయత్నం విజయంలో కీలకం

సీతంపేట, న్యూస్‌టుడే: కష్టపడి పని చేసే తత్వం, అంకిత భావం, స్థిరమైన ప్రయత్నం విజయంలో కీలకమని వాల్తేర్ రైల్వే డీఆర్ఎం లలిత్ బోహ్రా అన్నారు. విశాఖ పౌర గ్రంథాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. గ్రంథాలయంలో వివిధ భాగాలను గ్రంథాలయ కార్యదర్శి డి.ఎస్.వర్మ ఆయనకు చూపించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు. యువత సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంయుక్త కార్యదర్శి డీవీ సూర్యారావు, గ్రంథాలయ పాలకురాలు దుర్గారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా

ఆటోలో మర్చిపోయిన బ్యాగ్ అప్పగింత

బాధితురాలికి బ్యాగ్ అందజేస్తున్న కంచరపాలెం క్రైం పోలీసులు

మాధవధార, న్యూస్‌టుడే: ఆటోలో మర్చిపోయిన బ్యాగ్‌ను బాధితురాలి ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు సకాలంలో స్పందించిన ఆమెకు అప్పగించారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లకు చెందిన కంబపు లక్ష్మీప్రసన్న గురువారం పలాస-విశాఖపట్నం బస్సు ఎక్కింది. విశాఖ కాంప్లెక్స్ నుంచి కంచరపాలెం వరకు ఆటోలో వచ్చింది. ఆటో దిగి కొంత దూరం వెళ్లిన తర్వాత బ్యాగు ఆటోలో మర్చిపోయినట్లు గుర్తించింది. వెంటనే ఆమె 112కు ఫోన్ చేయడంతో తక్షణమే కంచరపాలెం క్రైం పోలీసులు స్పందించి సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. ఆమె చెప్పిన వివరాల ప్రకారం కంచరపాలెం ఎస్సై మారూఫ్ సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఆటోను పట్టుకొని బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్‌లో ఆరు గ్రాములు బంగారం, రూ.10 వేలు నగదు, ముఖ్యమైన డాక్యుమెంట్లు, విద్యార్హత సంబంధించిన ధ్రువపత్రాలు ఉండటంతో వాటిని బాధితురాలికి అప్పగించారు.

లలితా పీఠంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డు పరిధి లలితానగర్‌లోని లలితా పీఠంలో బ్రహ్మోత్సవాలు, పీఠాధిపతి జగద్గురు సిద్ధేశ్వరానంద భారతి 90వ అవతరణోత్సవం కార్యక్రమాలు ఉత్తరాధికారి దత్తేశ్వరానంద భారతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకు పీఠం అర్చకుల మంత్రోచ్చారణ నడుమ కాళీ, కాలభైరవలకు అఘోర మృత్యుంజయ పాశుపత అభిషేకాలు, హోమం నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు డాక్టర్ డి.వి.సూర్యారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం ఆహూతుల్ని ఆకట్టుకుంది. ముఖ్యఅతిథిగా కోలవెన్ను మలయవాసిని పాల్గొన్నారు. 25 మంది కవులు తమ పద్యగేయ కవితలతో సభను అలరించారు. పూజల్లో రమ్యానంద భారతి, పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ సారథ్యం వహించి కవుల్ని ఘనంగా సత్కరించారు.

హోమ పూజలో పాల్గొన్న సిద్ధేశ్వరానంద భారతి, దత్తేశ్వరానంద భారతి, రమ్యానంద స్వామి తదితరులు

జాబ్ క్యాలెండర్ విడుదలకు డిమాండ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించేలా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అచ్యుతరావు కోరారు. గురువారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం నిరుద్యోగులకు రూ.3 వేల భృతి ఇవ్వాలని, ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే ప్రకటన విడుదల చేయాలని కోరారు. ఆందోళనలో సంఘం జిల్లా అధ్యక్షుడు వై.రాంబాబు, సభ్యులు కె.సందీప్, మధురెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారపత్రికలు ప్రదర్శిస్తున్న ఏఐవైఎఫ్ సభ్యులు

'కేకే లైన్ కోసం ఉద్యమించాలి'

అల్లిపురం, న్యూస్‌టుడే : విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోనే కొత్తవలస, కిరండూల్ లైన్ ఉండేలా ప్రజాప్రతినిధులు ఉద్యమించాలని రైల్వేజోన్ సాధన సమితి సభ్యుడు ఎం.పైడిరాజు కోరారు. గురువారం ఉదయం రైల్వేస్టేషన్ ప్రధానద్వారం ఎదుట సీపీఐ నాయకులు, స్థానికులు నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రయోజనాల సాధనలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రెహమాన్, నాయకులు ఎండీ.బేగం, వనజాక్షి, కాసుల రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

24 నుంచి టెన్నిస్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : ఆల్ఇండియా సీనియర్ నేషనల్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు ఈనెల 24 నుంచి నగరంలోని ఆఫీసర్స్‌క్లబ్ టెన్నిస్ కోర్టుల వద్ద జరగనున్నాయి. పోటీల్లో 20, 35, 45, 55, 65, 70, 75ప్లస్ విభాగాల్లో క్రీడాకారులు తలపడనున్నారు. ఆంధ్ర, తెలంగాణ, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమబంగా, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు హాజరుకానున్నారు. ఆయా విభాగాలతో పాటు చిల్డ్రన్స్, మహిళల విభాగాల్లోనూ పోటీలు జరగనున్నాయి. టోర్నీలో పాల్గొనే క్రీడాకారులంతా శుక్రవారం పేర్లు నమోదు చేసుకోవాలని టోర్నీ డైరెక్టర్ జి.సతీష్ తెలిపారు.

గోతులు.. ప్రమాదాలకు నిలయాలు..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే రహదారుల్లో గోతులు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు పుట్టబంగారమ్మ ఆలయం పక్కరోడ్డులో గొయ్యి ఏర్పడి నాలుగు నెలలు అవుతున్నా ఎటువంటి మరమ్మతులు నిర్వహించకుండా అలాగే వదిలేశారు. రామచంద్రనగర్, ముస్లిం తాటిచెట్లపాలెం, అబిద్‌నగర్‌కు వెళ్లేందుకు దగ్గర దారి కావడంతో ఎక్కువమంది ఈ దారిలోనే ప్రయాణాలు సాగిస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు కొమ్మలు గుబురుగా పెరిగి రహదారంతా చీకటిగా ఉండటంతో రాత్రుళ్లు గోతులు సరిగా కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని నివాసితులు చెబుతున్నారు.

★ అక్కయ్యపాలెం 80 అడుగుల రహదారిలోనూ ఇదే పరిస్థితి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాటిచెట్లపాలెం నుంచి మహారాణి పార్లర్‌కు వచ్చే దారిలో సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ఎదురుగా గెడ్డ వద్ద భారీ గోతులు ఏర్పడ్డాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ గోతులు పూడ్చాలని ఏడాది కాలంగా అధికారులకు మొరపెట్టుకుంటున్నా ఫలితం ఉండటం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ దారిలో గంటకు వందలాది వాహనదారులు ప్రయాణాలు సాగిస్తుంటారని, అంతటి ప్రాముఖ్యత ఉన్న రహదారిలో గోతులను సైతం పూడ్చటం లేదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అక్కయ్యపాలెం సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద..

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గోపాలపట్నం, న్యూస్‌టుడే: **సమస్య:** జీవీఎంసీ 90వ వార్డు గవరవీధిలోని కాలువకు మరమ్మతులు చేపట్టాలి. -అర్జునరావు, గవరవీధి, **సమాధానం:** వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపడతాం. -ఎస్.వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ, ?: జీవీఎంసీ 52వ వార్డు శాంతినగర్‌లో వ్యర్థాలు పేరుకుపోయాయి. -కుమార్, శాంతినగర్, ✔: వెంటనే సిబ్బందిని పంపించి శుభ్రత పనులు చేపడతాం. -మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ: ?: చినగంట్యాడ కణితిరోడ్డు, గంగవరం మత్స్యకార గ్రామాల్లో అక్కడక్కడ వీధి దీపాలు వెలగడంతో చీకట్లో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -సోమరాజు, 65వవార్డు ✔: సిబ్బందిని పంపించి దీపాలను పునరుద్ధరిస్తాం. -శివ, వీధిదీపాల నిర్వాహకుడు, ?: పాతగాజువాక మెహర్‌నగర్, పంతులగారి మేడవద్ద కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. -నాయుడు, శివ కుమార్, గాజువాక, ✔: సిబ్బందితో కాలువల్లో పూడిక తొలగిస్తాం. -కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

24 నుంచి టెన్నిస్ పోటీలు

విశాఖక్రీడలు: ఆల్‌ఇండియా సీనియర్ నేషనల్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు ఈనెల 24 నుంచి నగరంలోని ఆఫీసర్స్‌క్లబ్ టెన్నిస్ కోర్టుల వద్ద జరగనున్నాయి. పోటీల్లో 20, 35, 45, 55, 65, 70, 75ప్లస్ విభాగాల్లో క్రీడాకారులు తలపడనున్నారు. ఆంధ్ర, తెలంగాణ, దిల్లీ, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు హాజరుకానున్నారు. ఆయా విభాగాలతో పాటు పిల్లలు, మహిళల విభాగాల్లోనూ పోటీలు జరగనున్నాయి.

సేవలకు గుర్తింపు

సీపీ శంఖబ్రతబాగ్చీ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న ట్రాఫిక్ సీఐ సురేశ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో అందించిన సేవలకు పశ్చిమ ట్రాఫిక్ సర్కిల్‌లోని గోపాలపట్నం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు పురస్కారం లభించింది. ఈ మేరకు గురువారం నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో సీపీ శంఖబ్రతబాగ్చీ చేతుల మీదుగా సీఐ కె.సురేశ్ సంబంధిత బహుమతిని అందుకున్నారు.

రైతుబజారు మార్గంలో ట్రాఫిక్ ఇక్కట్లు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఉక్కు నిర్వాసితకాలనీల నుంచి పెదగంట్యాడ రైతుబజారుకు వెళ్లే మార్గం నిత్యం రద్దీగా ఉంటోంది. ఉదయం వేళ వాహనాల పార్కింగ్‌తో పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు చిరు వ్యాపారులు దుకాణాలను రోడ్డుకు ఇరువైపులా ఉంచడంతో మరిన్ని చిక్కు సమస్యలు వస్తున్నాయి. పార్కింగ్‌కు తగిన వసతులు కల్పించి ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: మింది శ్మశానవాటిక, రైల్వే వంతెన సమీపంలో కొంతకాలంగా మురుగు నిలిచి చెరువును తలపించేది. అటుగా రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడేవారు.. దీనిపై గ్రామ ప్రతినిధులు గెయిల్, నేషనల్ హైవే, జీవీఎంసీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. జాతీయ రహదారిని విస్తరించే వరకు గ్రామంలో కాలువను నిర్మిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అధికారులు సూచించడంతో హైవే అధికారులు అంగీకరించారు. ఆలోపు తరచూ జీవీఎంసీ అధికారులు మురుగు నీరు నిలువకుండా శుభ్రం చేయాలని ఏఎంవోహెచ్ కిరణ్ సిబ్బందికి సూచించారు. గెయిల్ అధికారి రమేశ్, నేషనల్ హైవే అధికారి రిచర్డ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా చేతి పంపు

అయ్యన్నపాలెం (గాజువాక), న్యూస్‌టుడే: అయ్యన్నపాలెం-పెదకొరాడ దారిలో చేతిపంపు నిరుపయోగంగా మారింది. రెండేళ్లక్రితం రోడ్డు పక్కన దీన్ని ఏర్పాటు చేయగా, జీవీఎంసీ సిబ్బంది దాని ముందు పబ్లిక్ వేదిక(స్టేజి)ని నిర్మించారు. దీంతో వేదిక ముందు మెట్టుపై ఉన్న బోరు వినియోగానికి వీలు లేకుండా పోయింది. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని దీన్ని పక్కకు మార్చి ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

నడుపూరు చిన్నారుల ప్రతిభ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: జాతీయ ఓటరు దినం పురస్కరించుకుని గాజువాక నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో నడుపూరు హైస్కూలు విద్యార్థులు పతకాల పంట పండించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో భాగ్యలక్ష్మి, రిషి, ఫిరదౌసి, ఎ.తోషి ప్రతిభ చూపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వీరు ఈనెల 25న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకుంటారని హెచ్ఎం రాచకొండ శ్రీనివాస్, ఉపాధ్యాయుడు రాజ్‌కుమార్ తెలిపారు.

ట్రాఫిక్ సీఐకి సీపీ ప్రశంసలు

గాజువాక, న్యూస్‌టుడే: గత ఏడాది విధి నిర్వహణలో మెరుగైన ప్రతిభ కనబరచిన గాజువాక ట్రాఫిక్ సీఐ షేక్ హుస్సేన్‌ను నగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చీ అభినందించారు. గురువారం నగరంలో జరిగిన నేరసమీక్ష సమావేశంలో సీఐకి ఉత్తమ దర్యాప్తు అధికారి, ఉత్తమ ట్రాఫిక్ నిర్వహణ అవార్డు, గాజువాక ఉత్తమ పోలీసు స్టేషన్ అవార్డులను సీపీ చేతుల మీదుగా అందజేశారు. గత ఏడాది కంచరపాలెం, ఎంఆర్‌పేట పీఎస్‌లో రెండు హత్య కేసులను ఛేదించిన ఆయనకు బెస్ట్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా బంగారు పతకం, ట్రోఫీని బహూకరించారు.

గ్రామీణ వైద్యుల క్యాలెండర్ ఆవిష్కరణ

గాజువాక, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం వార్షిక క్యాలెండర్‌ను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. గురువారం గాజువాక తెదేపా కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్రలో చేపడుతున్న గ్రామీణ వైద్య సేవలను వివరించారు. సంఘం ప్రతినిధులు మమ్ములు తిరుపతిరావు, కోన ప్రకాశ్, పచ్చిపులుసు కనకారావు, పీఎస్ పతి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కులో 'జాబ్ రొటేషన్' అమలుకు సన్నాహాలు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: విశాఖ ఉక్కులో జాబ్ రొటేషన్ విధానం అమలు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఉక్కు ఉద్యోగుల్లో నైపుణ్యాభివృద్ధి, బహుముఖ అనుభవాన్ని పెంచేందుకు జాబ్ రొటేషన్ విధానాన్ని అమలు చేయాలని గత ఏడాది నవంబరు 25న జరిగిన 379వ బోర్డు సమావేశంలో నిర్ణయించారు. ఈ ఏడాది జులై1 నుంచి ఈ విధానం అమలు కానుంది. రెగ్యులర్ ఉద్యోగులకు ఇది వర్తించనుండగా వైద్యులు, న్యాయ విభాగం, అధికార భాష, కంపెనీ సెక్రటరీ వంటి ప్రత్యేక విభాగాల ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చారు. ఉద్యోగులను భవిష్యత్తు నాయకత్వ బాధ్యతలకు సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ విధానాన్ని రూపొందించనట్టు ఉక్కు యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఎట్టకేలకు మరమ్మతులు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 91వ వార్డు పాతగోపాలపట్నం రైల్వే అండర్‌పాస్ వంతెన వద్ద రహదారి శిథిలావస్థకు చేరింది. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి ఉన్నతాధికారులు స్పందించారు. సుమారు రూ.2లక్షల జీవీఎంసీ నిధులతో తగిన మరమ్మతులు చేపట్టారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: మేహాద్రిగెడ్డ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2026-27 సంవత్సరానికి 5 నుంచి ఇంటర్ వరకు కొత్తగా ప్రవేశాలతో పాటు 6, 10 తరగతుల్లోని ఖాళీ సీట్లకు అర్హులైన బాలికల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎ.మృదుల ప్రియదర్శిని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇతర వివరాలకు 95159 99495, 98499 37085 నంబర్లకు ఫోనులో సంప్రదించాలని కోరారు.

బాలబాలికలకు పుస్తకాలు అందజేత

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే: ఎల్లపువానిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో డీటీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు గురువారం స్టడీమెటీరియల్ అందించారు. 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్ బాల బాలికలకు వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: 86వ వార్డులో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు గురువారం దుప్పట్లు పంపిణీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించి వార్డుకు మంచి పేరు తేవాలని సూచించారు. వార్డు నాయకులు కర్రి ఈశ్వరరావు, రాజాన నాయుడు, ఆయూబ్, రాము, ములికి శ్రీను, రమణ, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, సీతానగరం ప్రతినిధులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక 75వవార్డు సీతానగరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. మాజీ కౌన్సిలర్, లైఫ్ వేస్కూలు వ్యవస్థాపకులు నక్క వెంకటరమణ ఆర్థిక సాయంతో దీన్ని ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, తెదేపా ఉపాధ్యక్షుడు పులి రమణారెడ్డి, వార్డు తెదేపా అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నంబారు సింహాద్రి మాట్లాడారు. ఎంఈఓలు రమణాజీ, శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం రత్నం, వార్డు తెదేపా నాయకులు మొల్లి పెంటిరాజు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అగనంపూడి, న్యూస్‌టుడే: పెదముషిడివాడ ఉప కేంద్రం పరిధిలో చెట్ల తొలగింపు పనుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఏడుమెట్ల మఠ్రిపాలెం, గొన్నవానిపాలెం, ఫార్మాసిటీ పునరావాస కాలనీ, కన్నూరు, మంత్రిపాలెం, వినాయకనగర్, శ్రీరామనగర్ కాలనీల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ మురళీకృష్ణ తెలిపారు.

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: బీహెచ్‌పీవీ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు హరిజన జగ్గయ్యపాలెం, టోల్‌గేటు, పోర్టు రోడ్డు ఏరియా, అయ్యప్పనగర్, రామ్‌నగర్, మింది, గిరి ప్రసాద్ కాలనీ పరిసర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-2 ఈఈ బీకే నాయుడు తెలిపారు.

సింధియా, న్యూస్‌టుడే: విద్యుత్తు నిర్వహణ పనుల కారణంగా ఈనెల 24వ తేదీన శ్రీహరిపురం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఆపరేషన్ జోన్-2 ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. దీనివల్ల శ్రీరామనగర్, ఉప్పర కాలనీ, గొందేశివానిపాలెం, పిలకవానిపాలెం, అన్నపూర్ణనగర్, కోడి పందేలదిబ్బ, గుల్లలపాలెం, శ్రీనివాసనగర్, రామనగర్, కుంచమ్మ కాలనీల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

ఉక్కు యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేత

సమ్మె నోటీసు అందజేస్తున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు గురువారం జీఎం(ఐఆర్)బినయ్ ప్రసాద్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం 6గంటల నుంచి 13వ తేదీ ఉదయం 6గంటల వరకూ సమ్మె నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్రం ప్రకటించిన 100శాతం వ్యూహాత్మక అమ్మకాన్ని తక్షణమే ఉపసంహరించుకొని సెయిల్‌లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని, కార్మికులకు పూర్తి జీతం చెల్లించాలని, ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించే విధానాన్ని రద్దు చేయాలని, బకాయి ఉన్న 355శాతం జీతాన్ని తక్షణం చెల్లించాలని, హెచ్ఆర్‌ఏ పునరుద్ధరించాలనే డిమాండ్లతో సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కె.ఎస్.ఎన్.రావు, రమణమూర్తి, జె.అయోధ్యరామ్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పురస్కార గ్రహీతకు అభినందన

బాలసౌజన్యకుమారిని అభినందిస్తున్న కళాశాల ఛైర్మన్ బలరామకృష్ణ

శ్రీనగర్(గాజువాక), న్యూస్‌టుడే: ఈనెల 21న విజయవాడలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాచీన కవుల వారసుల జాతీయ పురస్కార వేడుకలో అక్షర ప్రవీణ అవార్డును అందుకున్న టీఎస్సార్, టీబీకే కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఎ.బాల సౌజన్య కుమారిని గురువారం కళాశాల ఛైర్మన్ టి.బలరామకృష్ణ, ప్రిన్సిపల్ ఎస్. విష్ణువర్ధన్ ప్రత్యేకంగా అభినందించారు. ఆధ్యాత్మిక ప్రవచన కర్తగా ఆమె గుర్తింపు తెచ్చుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు.

ఆంధ్రా పెట్రో కెమికల్స్‌కు పురస్కారం

ట్రోఫీ అందుకుంటున్న సంస్థ డైరెక్టర్ రెడ్డి, ప్రెసిడెంట్ నర్సప్ప

సింధియా: విశాఖలోని ఆంధ్రా పెట్రో కెమికల్స్‌కు భద్రత విభాగంలో పురస్కారం లభించినట్లు సంబంధిత యాజమాన్యం పేర్కొంది. ఈమేరకు న్యూదిల్లీ ఫెడరేషన్ హౌస్‌లో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్, తదితర అతిథుల చేతులమీదుగా ఫిక్కీ జాతీయ భద్రతా పురస్కారాన్ని సంస్థ డైరెక్టర్ ఎం.ఎస్.ఆర్.వి.కె.రెడ్డి, ప్రెసిడెంట్ కె.నర్సప్ప అందుకున్నట్టు యాజమాన్య ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎండీ నరేంద్రనాథ్ చౌదరి సంస్థ ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 63వ వార్డు పరిధి క్రాంతి నగర్‌లో రూ.12లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు కార్పొరేటర్ గల్లా చిన్నా గురువారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ సంబంధిత పనులు సకాలంలో పూర్తయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వార్డు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రాములవారి పరస

ఆకట్టుకున్న కోలాటం ప్రదర్శన

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి పరిధి డొంకాడ కాలనీలో శ్రీరాముల వారి పరస గురువారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పరసలో ఏర్పాటు చేసిన మహిళల కోలాటం, గారడీ, భజన బృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్సవ కమిటీ ప్రతినిధులు దాసరి త్రినాథరావు, అట్టా అప్పారావు, దాసరి నాయుడు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతంలో మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం (పరస) గురువారం ఘనంగా జరిగింది. కాకి పోలిరెడ్డి తొలిపూజ నిర్వహించారు. అనంతరం భక్తులందరూ దర్శించుకున్నారు. నాయకులు పెతకంశెట్టి మౌర్యసింహ తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: ఉక్కు నిర్వాసితి దుగ్గపువానిపాలెంలో దానప్ప అమ్మవారి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం పరస జరిగింది. ఆలయ పరిసరాల్లో రహదారులకు ఇరువైపులా వివిధ రకాల దుకాణాలతో కోలాహలంగా మారింది.

10న శ్రీ పైడిమాంబ తీర్థం

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెంలోని శ్రీపైడిమాంబ దేవస్థానం తీర్థ మహోత్సవం ఫిబ్రవరి 10న నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పి.సత్యనారాయణ మూర్తి, ధర్మకర్తమండలి ఛైర్మన్ పి.ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈమేరకు గురువారం విలేకర్లకు సంబంధిత వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర స్తంభం తొలగింపు

స్తంభాన్ని తొలగిస్తున్న దృశ్యం

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి దరి శివాజీనగర్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభాన్ని తొలగించారు. గతంలో హైమాస్ట్ దీపాల ఏర్పాటుకు జీవీఎంసీ అధికారులు ఈ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీపాలు మరమ్మతుకు గురవడంతోపాటు స్తంభం తుప్పుపట్టి ప్రమాదకరంగా తయారైంది. స్పందించిన దువ్వాడ ట్రాఫిక్ పోలీసులు జేసీబీ సాయంతో స్తంభాన్ని తొలగించారు.

విద్యార్థినులకు అవగాహన

మల్కాపురం, న్యూస్‌టుడే: జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో సృజన వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై అప్పలనాయుడు పోక్సో చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్య, వన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధి మాలతి కూడా మాట్లాడారు. ఈ సందర్భంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయిని లంక అరుణకుమారి, సృజన వెల్ఫేర్ అసోసియేషన్ కో-ఆర్డినేటర్ జ్యోతిశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై అప్పలరాజు

మంటల్లోనే ముగిసిన జీవితం

అయ్యన్నపేటలో వివాహిత దుర్మరణం


జయ కృష్ణవేణి (పాతచిత్రం)

అయ్యన్నపేట (విజయనగరం) న్యూస్‌టుడే: ఊరుకాని ఊరొచ్చిన ఆ వివాహిత కలలన్నీ కల్లలయ్యాయి.. ఆశలన్నీ అగ్ని కీలల్లో కలిసిపోయాయి.. నిండు కుటుంబంతో ఎంతో సంతోషంగా జీవిస్తున్న ఆమె జీవితంలో బడబాగ్నిలా ప్రమాదం ముంచుకొచ్చింది.. ఏం జరిగిందో తెలియదు గానీ.. క్షణాల్లో మంటల్లో చిక్కుకుని కాలిపోయింది.. ఈ విషాదకర ఘటన విజయనగరం నగరపాలిక పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. పార్వతీపురం ప్రాంతానికి చెందిన డొంకాడ చేతన్ ఆదిత్య సుమారు పదిహేనేళ్ల క్రితం నగరానికి వచ్చేశారు. స్థానికంగా బెంచ్ క్లర్క్‌గా పనిచేస్తున్నారు. ఆరున్నరేళ్ల క్రితం విశాఖ జిల్లా శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన జయ కృష్ణవేణి(30)తో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. స్థానిక అయ్యన్నపేటలో నివాసం ఉంటున్నారు. గురువారం ఉదయం జయ కృష్ణవేణి తల్లిదండ్రులతో చరవాణిలో మాట్లాడారు. కాసేపు పనిమనిషితో ముచ్చటించారు. ఇంతలోనే మృత్యువు వెంటాడింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంట్లో నుంచి పొగలు వచ్చాయి. చుట్టుపక్కల వారు వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. సిబ్బంది చేరుకునేలోపే ఆమె కాలిపోయారు. తల్లిదండ్రులు చేరుకుని బోరున విలపించారు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకున్నాయా..? ఎవరైనా నిప్పు పెట్టారా అన్నది తెలియాల్సి ఉంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలావతి తెలిపారు.



(c) eenadu

ఈనాడు విజయనగరం

శుక్రవారం జనవరి 23, 2026 5

గడప లేక.. గడపలేక

టిడ్కో లబ్ధిదారుల ఆవేదన

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ఉమ్మడి జిల్లాలో టిడ్కో లబ్ధిదారుల సొంతింటి కల నిజం కావడం లేదు. ఏళ్లుగా ఎదురు చూస్తున్నా.. తాళం చేతికి వస్తున్నా గృహాల్లోకి వెళ్లలేని పరిస్థితి. ఇదిగో అదిగో అంటున్నారే తప్ప.. అధికారులు సైతం చర్యలకు వెనకాడుతున్నారు. గతేడాది అయిదారుసార్లు వాయిదా వేశారు. మొన్నటికి మొన్న సంక్రాంతి నాటికి అందిస్తామని చెప్పినా.. మాట తప్పారు. తాజాగా మార్చినాటికని ప్రకటించారు.



సోనియానగర్‌లో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు

ఎనిమిదేళ్లుగా సాగదీత..

పుర, నగరపాలక, నగర పంచాయతీల్లో పేద, మధ్య తరగతి కుటుంబాల సొంతింటి కల నెరవేర్చేందుకు 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం టిడ్కో గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. మూడు కేటగిరీల్లో లబ్ధిదారులను ఎంపిక చేశారు. పనులు పూర్తవుతున్న సమయంలో వైకాపా అధికారంలోకి వచ్చింది. 2022 నాటికి అందిస్తామని జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. కొన్నిచోట్ల రివర్స్ టెండరింగ్‌కు వెళ్లారు. గుత్తేదారులకు బిల్లులు ఇవ్వలేదు. ఈక్రమంలో పనులన్నీ ఆగిపోయాయి. విజయనగరం సమీపంలోని సారిపల్లి, సోనియానగర్‌లో కొందరికి ఇళ్లు అప్పగించినా, మౌలిక సదుపాయాలు కల్పించలేదు.

త్వరలోనే పూర్తి.. గృహ నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఇటీవల కొంతమేర నిధులిచ్చింది. మరో రూ.2 కోట్లు మాత్రమే రావాలి. అదనంగా రూ.90 కోట్లు అవసరం. సాలూరు, సోనియానగర్‌లో మార్చి నాటికి పనులు పూర్తవుతాయి. త్వరలోనే మిగిలిన ప్రాంతాల్లో అందుబాటులోకి తెస్తాం. – పి.శ్రీరామ్మూర్తి, టిడ్కో ఈఈ

తాగునీరు గగనం..

● సోనియానగర్‌లో 250 కిలోలీటర్ల నీళ్ల ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభించారు. ● సారిపల్లిలో చంపావతి నది నుంచి 1800 మీటర్ల పైపులైను ఏర్పాటు పనులు చేయాలి ● నెల్లిమర్లలో 200 కిలో లీటర్ల సంప్‌ను ఏర్పాటు చేశారు ● బొబ్బిలి, పార్వతీపురం, సాలూరులో ప్రారంభ దశలోనే ఉన్నాయి. రాజాంలో ఇంకా మొదలు పెట్టలేదు.

రూ.90 కోట్లు అవసరం..

వివిధ దశల్లో నిలిచిపోయిన 1536 ఇళ్ల నిర్మాణాలు, పలుచోట్ల మౌలిక సదుపాయాల కల్పనకు రూ.90 కోట్లు అవసరమని భావిస్తున్నారు. ఇందులో వసతి కోసమే రూ.20 కోట్లు కావాలి. సాలూరులో 192, బొబ్బిలిలో 432, రాజాంలో 336, నెల్లిమర్లలో 576 గృహాలను పూర్తి చేసేందుకు మరో రూ.70 కోట్లు అవసరం.

పట్టణాల వారీగా ప్రస్తుత ప్రగతి ఇదీ..

ప్రాంతం	ఇళ్లు	పూర్తి	వసతులు
సారిపల్లి	2880	2656	60 శాతం
సోనియానగర్	1280	1120	75
నెల్లిమర్ల	2252	576(స్లాబ్)	25
రాజాం	1125	336(స్లాబ్)	–
బొబ్బిలి	2481	1248	15
పార్వతీపురం	1504	768	30
సాలూరు	1440	1056	75

వోక్స్ వ్యాగన్‌ను ఎందుకు ఆపలేదు?

బొత్సను ప్రశ్నించిన కొండపల్లి, కళా

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వల్లే రాష్ట్రంలో ఏర్పాటు కావాల్సిన వోక్స్ వ్యాగన్ కంపెనీ పక్క రాష్ట్రానికి వెళ్లిపోయిందని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, చీపురుపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు ధ్వజమెత్తారు. అప్పుడు ఆయన పరిశ్రమలశాఖ మంత్రిగా ఉన్నా ఎందుకు ఆపలేకపోయారని ప్రశ్నించారు. విజయనగరంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా అక్రమంగా వేలిముద్రలు వేసి నగదు తీసుకుంటున్నట్లు బొత్స చేసిన వ్యాఖ్యలను ఖండించారు. వేలిముద్ర విధానాలు ఆయన హయాంలోనే జరిగాయని, ఇప్పుడు బ్యాంకు ఖాతాలకే నగదు జమ అవుతోందనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. జిల్లా గురించి మాట్లాడే హక్కు బొత్సకు లేదన్నారు. 15 ఏళ్లు మంత్రిగా ఉన్నా.. తోటపల్లి ప్రాజెక్టు తొమ్మిదేళ్లు ఎందుకు ఆగిపోయిందని? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత కూడా జిల్లా అట్టడుగునే ఎందుకుందని? ప్రశ్నించారు. తోటపల్లి కాలువల్లో గత అయిదేళ్లలో పూడిక తీసి ఉంటే సమస్య వచ్చేదికాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్, బొత్సది బొంకుల దిబ్బ వ్యవహారమని ఎద్దేవా చేశారు.



ఎండిన మర్రిపై పచ్చని ఆశ

విజయనగరం మండలం జొన్నవలస నుంచి సారిక గ్రామానికి వెళ్లే అడ్డురోడ్డులో ఓ చెట్టు ఆకట్టుకుంటోంది. గతంలో ఆ ప్రాంతంలో ఉండే భారీ మర్రి వృక్షం ఈదురు గాలుల కారణంగా నేలకొరిగింది. మాను మాత్రం అలాగే ఉండిపోయింది. ఈలోపు పైభాగం నుంచి ఓ తొగరు చెట్టు ఇలా పెరిగింది. అటుగా వెళ్లే వారు ఆసక్తిగా చూస్తున్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, చిత్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రాజెక్టుల పూర్తికి రూ.1,300 కోట్లు

– మంత్రి కొండపల్లి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పూర్వోదయ పథకం ద్వారా ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం రూ.2 వేల కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లాలో తోటపల్లి, తారకరామ తీర్థసాగర్, గజపతినగరం బ్రాంచి కెనాల్, గడిగెడ్డ- చంపావతి అనుసంధానానికి రూ.1,300 కోట్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాచరణ రూపొందించారని వెల్లడించారు. నగరంలోని కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సాగునీటి ప్రాజెక్టుల సమీక్షలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టుల అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో పాటు ఇప్పటికే ఉన్న జలాశయాలు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు మరమ్మతులు చేసేదిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సుజల స్రవంతి ప్రాజెక్టు అలైన్‌మెంట్ మార్పు విషయంలో త్వరలోనే సంబంధిత రైతులతో సమావేశం నిర్వహిస్తామన్నారు.

సీనియర్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు మాట్లాడుతూ సాగు, తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని తారకరామా ప్రాజెక్టును ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. తోటపల్లి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ సురేష్ బాబు, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ తారకరామాకు సంబంధించి 64 మంది అన్నదాతలకు నేటికీ పరిహారం చెల్లించలేదన్నారు. సారిపల్లి గ్రామంలో జీవనోపాధి లేకపోవడంతో సుమారు 1,600 కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, సారిపల్లి- నెల్లిమర్ల రహదారికి ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. జిల్లాలో నీటిపారుదల, రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ఈ రెండు శాఖల్లో ఉన్నతస్థాయిలో పనిచేసిన అనుభవం ఉన్నందున పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డిని మంత్రి కోరారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, కోళ్ల లలితకుమారి, డీఆర్వో ఇ.మురళీ, ఆర్డీవోలు, నీటిపారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు.

తారకరామాకు ప్రాధాన్యం

అడవులపై ఆక్రమణల నీడ

– న్యూస్‌టుడే, అయ్యన్నపేట, బాడంగి, గజపతినగరం

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 214.10 హెక్టార్ల భూమి ఆక్రమణకు గురైంది. అదేదో ప్రైవేటుది కాదు.. అటవీశాఖ పరిధిలో ఉన్నా.. కొందరు యథేచ్ఛగా పాగా వేశారు.. వేల మొక్కలు నాటారు.. హద్దులు చెరిపేశారు.. కొన్నేళ్లుగా జరుగుతున్న ఈ తంతుకు ఎట్టకేలకు అధికారులు అడ్డుకట్ట వేశారు. డీఎఫ్‌వో ఆర్.కొండలరావు ఆధ్వర్యంలో గురువారం క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు.

కోడూరులో అటవీ భూములను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో కొండలరావు తదితరులు

45 వేల చెట్లు..

భూముల ఆక్రమణతో పాటు విస్తారంగా వ్యవసాయం చేసి ఫలసాయం పొందారని అధికారులు పేర్కొన్నారు. సుమారు 45,700 చెట్లు గుర్తించామన్నారు. మామిడి, జీడిమామిడి, జామ, వేప, ఎర్రచందనం, ఆకేషియా తదితర రకాలున్నట్లు చెప్పారు. వీటిని త్వరలోనే వేలం వేయనున్నారు.

అక్కడే ఎక్కువ..

బాడంగి మండల పరిధిలో వేల ఎకరాల్లో అటవీ భూములు విస్తరించాయి. కొన్నేళ్లుగా సమీప గ్రామాల వారు, కొందరు బయట వ్యక్తులు, భూస్వాములు అక్కడ తిష్ట వేశారు. ఎకరా.. ఎకరా కలుపుకొంటూ ఏకంగా 212.06 హెక్టార్ల మేర ఆక్రమించేశారు. ఇదంతా కంపార్టుమెంటు నంబరు 165 పరిధిలోనే ఉండడం గమనార్హం. ఆకులకట్టకు చెందిన 9 మంది, రామచంద్రాపురంలో ఆరుగులు, బ్రాహ్మణవలసలో నలుగురు, కోడూరులో 12 మందికి నోటీసులు ఇచ్చారు. గతంలోనూ రెండు సార్లు హెచ్చరించారు. అయినా స్పందన లేకపోవడంతో బీట్ అధికారి ఆధ్వర్యంలో ఆక్రమణలను గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు.

ఆ రెండు ప్రాంతాల్లోనూ..

పూసపాటిరేగ మండలం కుమిలి, కోనాడ రిజర్వు ప్రాంతాల్లో సుమారు 2.4 హెక్టార్ల ఆక్రమణలను గుర్తించారు. కుమిలి రిజర్వ్‌లోని పెదబత్తివలస గ్రామానికి చెందిన వ్యక్తి కొబ్బరి, మామిడి చెట్లు వేశారు. కోనాడ రిజర్వ్‌లో 36 మంది తోటలు పెంచుతున్నారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్లు డీఎఫ్‌వో వెల్లడించారు.

కఠిన చర్యలు తప్పవు..

అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని **డీఎఫ్‌వో కొండలరావు, జిల్లా రేంజ్ అధికారి రామ్‌నరేష్** హెచ్చరించారు. మొక్కల పెంపకం, భవనాల నిర్మాణం, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొన్నా.. పర్యావరణానికి విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే కేసులు పెడతామన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయాలనుకుంటే 94408 10038, 94408 10201 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

కొండదాబాలు వ్యాకులమాత క్షేత్రం డ్రోన్ చిత్రం

నేటి నుంచి కొండదాబాలు వ్యాకులమాత యాత్రోత్సవం

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మండలం గొల్లలపాలెం కొండదాబాలు వద్దగల రోమన్ కేథలిక్‌ల ఆరాధ్య దైవం వ్యాకులమాత పుణ్యక్షేత్ర యాత్రా మహోత్సవం శుక్రవారం ప్రారంభం కానున్నట్లు పుణ్యక్షేత్ర విచారణకర్త గురుశ్రీ గొంగాడ రాజు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా నవదిన పూజా ప్రార్థనలు చేపడతామన్నారు. విశాఖపట్నం ప్రావిన్షియల్ సుపీరియర్ గురుశ్రీ సురేష్‌బాబు ఆధ్వర్యంలో సాయంత్రం 5 గంటలకు పతాకావిష్కరణ ఉంటుందన్నారు. ఈ నెలాఖరు వరకు ప్రార్థనలు జరుగుతాయని, చివరిరోజు విశాఖలోని జ్ఞానాపురం నుంచి వ్యాకులమాత క్షేత్రానికి పాప పశ్చాత్తాప మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 1న వ్యాకులమాత క్షేత్ర యాత్రా మహోత్సవం, దివ్యబలి పూజ నిర్వహిస్తామన్నారు. రోజూ ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని, సాయంత్రం 4.40 గంటలకు శిలువ వద్ద వ్యాకులమాత నామం స్మరిస్తూ కొండపైకి ప్రదక్షిణగా వెళ్తామన్నారు. ఈమేరకు ఏర్పాట్లు చేశామన్నారు.

చిట్టి చేతులు.. చక్కని వంటలు

ఉదయం లేవగానే పిల్లలంతా గరిటెలు, హస్తాలు, గిన్నెలు పట్టారు.. చెంచాలతో అటూఇటూ తిరుగుతూ కనిపించారు.. తల్లుల సాయంతో వివిధ రకాల పదార్థాలను సిద్ధం చేశారు.. కొందరు సలాడ్‌లు, మరికొందరు పిండి వంటలు, జ్యూస్‌లతో పాఠశాలకు బయలుదేరారు.. అక్కడ స్టాల్స్ ఏర్పాటు చేసి ఇదిగో మా వంట అంటూ సందడి చేశారు ఎస్.కోట పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు. ఈ ఛాంప్స్ విభాగంలో గురువారం జరిగిన మాస్టర్ చెఫ్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తాము చేసిన వంటలను ప్రదర్శనలో ఉంచి అతిథులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు చూపించి, మురిసిపోయారు. – న్యూస్‌టుడే, ఎస్.కోట

పొలం మురిసేలా.. గొంతు తడిసేలా

పైపులైన్ల ద్వారా పెద్దగెడ్డ నీరు

వేల మందికి ఉపయోగం

– న్యూస్‌టుడే, పాచిపెంట, పార్వతీపురం, సాలూరు

ఉమ్మడి జిల్లాలోని కీలకమైన ప్రాజెక్టుల్లో ఒకటైన తోటపల్లి నుంచి పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదు. దీనికి ప్రత్యామ్నాయంగా పెద్దగెడ్డను తీర్చిదిద్దనున్నారు. ఏళ్ల నాటి ఈ జలాశయం నుంచి సాలూరు, పాచిపెంట, రామభద్రపురం మండలాల్లోని వేల ఎకరాలకు సాగు, వందలాది ఇళ్లకు తాగునీరు అందించేందుకు ప్రణాళిక వేశారు. అందులో భాగంగా భారీ పైపులైన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎం.క్యాడ్(ఆయకట్టు ప్రాంత అభివృద్ధి ఆధునికీకరణ పథకం) కింద రూ.78.20 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

ప్రతిపాదనలు ఇలా..

★ మోడర్నైజేషన్ ఆఫ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ కింద జలాశయాన్ని ఆధునికీకరించనున్నారు. ★ పథకం పరిధిలో ప్రస్తుతమున్న కాలువల స్థానంలో పైపులు ఏర్పాటు చేస్తారు. వాటి ద్వారా సాగునీరు అందిస్తారు. ★ ఈ వ్యవస్థతో నీటి వృథాకు అడ్డుకట్ట పడమే కాకుండా శివారుకు సైతం చేరుతుంది. గండ్లు పడేందుకు అవకాశం ఉండదు. తుపాన్ల సమయంలో కోతలను నివారించవచ్చు. ★ నీటి నిల్వలపై అవగాహన కలుగుతంది ★ ఆయా అంశాలపై సర్వే చేసేందుకు ఓ గుత్తేదారు సంస్థకు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు రూ.18 లక్షలు వెచ్చించనున్నారు.

నిపుణుల తనిఖీ..

★ ఇటీవల కేంద్ర జల సంఘం నిపుణులు ప్రాజెక్టును సందర్శించారు. ★ నీటి లభ్యతను పరిశీలించారు. ★ ఆ స్థాయిలో నీరు ఉందా? లేదా? అనే అంశాలను తెలుసుకున్నారు. ★ ఖరీఫ్‌లో నీటి లభ్యత? తర్వాత ప్రవాహ స్థితిని అంచనా వేశారు. అన్నీ సంతృప్తికరంగా ఉన్నట్లు తేల్చారు ★ అనుమతులు లభిస్తే పనులు ప్రారంభం కానున్నాయి.



పైపులైన్ల ఏర్పాటుకు సంబంధించిన ఊహాచిత్రం(పైన ప్రాజెక్టు)

సాలూరుకు తాగునీరు..: పెద్దగెడ్డ నుంచి సాలూరు పట్టణ ప్రజలకు తాగునీరు అందించనున్నారు. అమృత్ పథకం కింద రూ.100 కోట్లు మంజూరు చేశారు. 24 కిలోమీటర్ల మేర పైపులైన్, మరో 60 కి.మీ పొడవున సబ్‌లైన్(అనుసంధానం) వేసి కుళాయిలకు కనెక్షన్లు ఇవ్వనున్నారు.

ప్రస్తుతం ఇలా.. ఆయకట్టు: 7500 ఎకరాలు నిల్వ సామర్థ్యం: 1 టీఎంసీ కాలువల పొడవు: 18 కి.మీలు

సాధనలో పైడి రాము

అతడి ప్రతిభపై డిస్కస్ చేయనక్కర్లే

ప్రపంచ పారా అథ్లెటిక్స్‌కు మనోడు

ప్రపంచ పారా అథ్లెటిక్స్- 2026 పోటీల్లో దేశం తరఫున 51 కిలోల విభాగంలో పాల్గొనేందుకు జిల్లాకు చెందిన పైడి రాము సిద్ధమయ్యారు. దుబాయ్ వేదికగా ఫిబ్రవరి 5 నుంచి 14 వరకు జరిగే ఈ ఛాంపియన్‌షిప్‌లో విజయనగరానికి చెందిన ఈయన సత్తా చాటేందుకు బయలుదేరనున్నారు. ప్రస్తుతం బెంగళూరులో శిక్షణ పొందుతున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు డిస్కస్ త్రో విభాగంలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో పతకాలు సాధించారు. ప్రపంచ వేదికపై ప్రతిభ చూపాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి, జేసీ సేదుమాధవన్, డీఎస్‌డీవో వెంకటేశ్వరరావు, పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దయానంద్ ఆకాంక్షించారు. – న్యూస్‌టుడే, బాబామెట్ట

నారీమణి.. వెలుగుల గని

– న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. అయితే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో చాలావరకు నిధులు పక్కదారి పడుతున్నాయి. అధికారులు, సిబ్బంది సైతం చేతివాటం ప్రదర్శిస్తున్నారు. డీఆర్డీఏ, వెలుగులో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ- నారీ వ్యవస్థను తీసుకొచ్చారు. ఎంపికైన వారికి ఇప్పటికే శిక్షణ తరగతులు పూర్తి కాగా.. ఈనెల 25 నుంచి సేవలు అందనున్నాయి.

పూర్తిస్థాయి సాంకేతికతతో..

సంఘాల్లో పది, ఆపై తరగతులు చదివిన వారు, చరవాణిపై అవగాహన ఉన్నవారిని సర్వే ద్వారా ఎంపిక చేశారు. జిల్లాలో 40,180 సంఘాలుండగా.. 1135 మంది వీవోలు కొనసాగుతున్నారు. వీవోల పరిధిలో 25 సంఘాల కంటే ఎక్కువ ఉంటే ఇద్దరు చొప్పున నారీలను, అదనంగా మరో ఇద్దరు సీఆర్పీలను గుర్తించారు. ఇలా 3,935 మంది ఈనారీలు, 1,572 మంది సీఆర్పీలను నియమించారు. స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీ, పొదుపు, సీఐఎఫ్ పథకాలపై దృష్టి, రుణాలు ఇవ్వడం, అవగాహన, జీవనోపాధుల కల్పన, యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం.. తదితర పనుల్లో వీరు భాగస్వాములు కానున్నారు. నెలలో 9 రోజులు పని కల్పిస్తారు. రోజుకు రూ.300 చొప్పున పారితోషికం ఇస్తారు.



ఇటీవల నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న ఈ- నారీలు

సభ్యురాలి ఐడీతో.. సంఘాలకు చెందిన సభ్యులు చేసిన అప్పు ఎంత?, ప్రతినెలా చెల్లింపులు.. తదితర అంశాలను మన డబ్బులు- మన లెక్కలు యాప్‌లో నమోదు చేస్తారు. ఈమేరకు సభ్యులు లేదా సంబంధిత కుటుంబ సభ్యుల చరవాణుల్లో యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తారు. 20 అంకెలతో కూడిన ఐడీతో పాటు పాస్‌వర్డ్ ఇస్తారు. వాటి ద్వారా సమగ్ర వివరాలు తెలుసుకోవచ్చని **డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్** తెలిపారు. ఏవైనా ఇబ్బందులుంటే జిల్లా అధికారులకు తెలియజేయొచ్చన్నారు.

మంటల్లోనే ముగిసిన జీవితం

● అయ్యన్నపేటలో వివాహిత దుర్మరణం

● ఘటనపై అన్నీ అనుమానాలే

ఊరుకాని ఊరొచ్చిన ఆ వివాహిత కలలన్నీ కల్లలయ్యాయి.. ఆశలన్నీ అగ్ని కీలల్లో కలిసిపోయాయి.. నిండు కుటుంబంతో ఎంతో సంతోషంగా జీవిస్తున్న ఆమె జీవితంలోకి బడబాగ్నిలా ప్రమాదం ముంచుకొచ్చింది.. ఏం జరిగిందో తెలియదు గానీ.. క్షణాల్లో మంటల్లో చిక్కుకుని కాలిపోయింది.. ఈ విషాదకర ఘటన విజయనగరం నగరపాలిక పరిధిలో చోటుచేసుకుంది.

పోలీసులు, బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. పార్వతీపురం ప్రాంతానికి చెందిన డొంకాడ చేతన్ ఆదిత్య సుమారు పదిహేనేళ్ల క్రితం నగరానికి వచ్చేశారు. స్థానికంగా బెంచ్ క్లర్క్‌గా పనిచేస్తున్నారు. ఆరున్నరేళ్ల క్రితం విశాఖ జిల్లా శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన జయ కృష్ణవేణి(30)తో వివాహమైంది. ఇద్దరు పిల్లలున్నారు. స్థానిక అయ్యన్నపేటలో నివాసం ఉంటున్నారు. గురువారం ఉదయం జయ కృష్ణవేణి తన తల్లిదండ్రులతో చరవాణిలో మాట్లాడారు. కాసేపు పనిమనిషితో ముచ్చటించారు. ఇంతలోనే మృత్యువు వెంటాడింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంట్లో నుంచి పొగలు వచ్చాయి. చుట్టుపక్కల వారు వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. సిబ్బంది చేరుకునేలోపే ఆమె కాలిపోయారు. తల్లిదండ్రులు చేరుకుని బోరున విలపించారు. ప్రమాదవశాత్తూ మంటలు అంటుకున్నాయా..? ఎవరైనా నిప్పు పెట్టారా అన్నది తెలియాల్సి ఉంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలావతి తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

జయ కృష్ణవేణి(పాతచిత్రం)

(c) eenadu

దేశాభివృద్ధిలో రిజర్వ్ బ్యాంకు పాత్ర కీలకం

దువ్వూరి సుబ్బారావు

రాజాం, బొబ్బిలి, రామభద్రపురం, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో రిజర్వ్ బ్యాంకు పాత్ర అత్యంత కీలకమని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. బొబ్బిలి కస్తూర్బా బాలికల విద్యాలయం, రామభద్రపురం మేజర్ పంచాయతీలో ప్రాథమిక పాఠశాల, రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించిన ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. కరెన్సీ ముద్రణ-పంపిణీ, ధరల నియంత్రణ, బ్యాంకులు దివాలా తీయకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవడంలో ఆర్‌బీఐది ప్రధాన భూమిక అన్నారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా క్రమశిక్షణతో చదివి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్బోధించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. బొబ్బిలిలో పదో తరగతి విద్యార్థుల కోసం యూటీఎఫ్ రూపొందించిన ప్రశ్నాపత్రాల పుస్తకాలను ఆవిష్కరించారు. డీఈవో మాణిక్యంనాయుడు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు విజయగౌరి, పీవో జ్యోతి, రామభద్రపురంలో డీసీసీబీ ఛైర్మన్ సన్యాసిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల విజన్ తెలుసుకునేందుకు..

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో రెండు రోజుల పర్యటనలో పిల్లలను మోటివేట్ చేయడానికే దువ్వూరి సుబ్బారావు ఎక్కువ ప్రయత్నించారు. మీ విజన్ ఏమిటి? పెద్దయితే ఏమవ్వాలను కుంటున్నారు? విద్యార్థులను ప్రధానంగా అడిగి తెలుసుకున్నారు. మీలో ఎవరు ఐఏఎస్, ఐపీఎస్‌లు అవుతారు అని అడిగారు. ఈ క్రమంలో వారిలో మంచి విజన్ ఉండడాన్ని అభినందించారు. తనను జడ్పీ అతిథిగృహంలో కలిసేందుకు గురువారం వెళ్లిన కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డితో ఈ విషయాలు పంచుకున్నారు.

సేవ చేసే ఉద్యోగం సాధించినందుకు గర్వపడాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రజలకు నేరుగా సేవ చేసే ఉద్యోగం సాధించినందుకు శిక్షణా కానిస్టేబుళ్లు గర్వంగా భావించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. సారిపల్లి జిల్లా పోలీసు కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిక్షణలో ప్రతిఒక్కరూ శారీరక పటుత్వంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. వసతి, తరగతి గదులను పరిశీలించి, శిక్షణార్థులతో కలసి భోజనం చేశారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డీపీటీసీ డీఎస్పీ పి.నారాయణరావు, ఎస్బీ సీఐ ఏవీ లీలారావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్పీ

తప్పుల్లేకుండా కుటుంబ సర్వే చేయాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: తప్పులు లేని విధంగా యూనిఫైడ్ కుటుంబ సర్వేను పూర్తి చేయాలని జడ్పీ సీఈవో బి.సత్యనారాయణ సచివాలయ సిబ్బందికి సూచించారు. నిర్దేశించిన గడువు ప్రకారం ఫిబ్రవరి 10 నాటికి ఈ సర్వే పూర్తి చేయాలని చెప్పారు. వియ్యంపేటలో సర్వే తీరును ఎంపీడీవో ఎస్.రమణయ్యతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు.

సర్వేను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో సత్యనారాయణ

బ్యాటర్ల జోరు.. బౌలర్ల హోరు

● ఈఎస్ఎల్ 'నార్త్ ఆంధ్రా' స్థాయి క్రికెట్ విజేతలుగా ఆర్‌జీయూకేటీ (శ్రీకాకుళం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖ) జట్లు

శ్యామలాసెంటర్, రాజానగరం (రాజమహేంద్రవరం) న్యూస్‌టుడే: ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రాస్థాయి క్రికెట్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఆర్‌జీయూకేటీ (శ్రీకాకుళం), సీనియర్స్ విభాగంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్లు విజయభేరి మోగించాయి. మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)లో జరుగుతున్న ప్రాంతీయ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతోపాటు విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి (జూనియర్స్, సీనియర్స్ విభాగాలు) 8 జట్లు తలపడ్డాయి. గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. జూనియర్స్ విభాగంలో ఆర్‌జీయూకేటీ జట్టు క్రీడాకారుల ఇన్నింగ్స్ ప్రతి ఒక్కరిని ఉత్సాహపరిచింది. లోకేష్ 49, దుర్గాప్రసాద్ 42 పరుగులు చేశారు. బౌండరీలు, సిక్సర్లతో మోత మోగించారు.

జూనియర్స్ విభాగంలో విజేత ఆర్‌జీయూకేటీ(శ్రీకాకుళం) జట్టు క్రీడాకారులకు ట్రోఫీ అందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘా స్వరూప్, జీజీయూ కులపతి సత్యనారాయణ రాజు, ప్రొ.వీసీ.రాజు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, తదితరులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే దుర్గాప్రసాద్ (42 పరుగులు, 3 వికెట్లు)

సిక్కోలు జయకేతనం

జూనియర్స్ విభాగం ఆర్‌జీయూకేటీ(శ్రీకాకుళం), విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆర్‌జీయూకేటీ జట్టు 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత విశాఖ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌జీయూకేటీ జట్టు 6 వికెట్ల నష్టానికి 177 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ జట్టులో లోకేష్ 33 బంతుల్లో 49 చేసి, ఒక్క పరుగు దూరంలో అర్ధసెంచరీ కోల్పోయాడు. దుర్గాప్రసాద్ 22 బంతుల్లో 42 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విజయం సాధించడానికి దోహదపడ్డాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టును శ్రీకాకుళం బౌలర్లు 98 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ జట్టులో హేమసుందర్ 20, బాలభద్ర 19, నరేష్ 17 పరుగులు చేశారు. ఆర్‌జీయూకేటీ క్రీడాకారుడు దుర్గాప్రసాద్ బౌలింగ్‌లోనూ రాణించి 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

ట్రోఫీ అందుకుంటున్న జూనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ (విశాఖపట్నం) క్రీడాకారులు

గీతం అదరహో

సీనియర్స్ విభాగం ఎంవీజీఆర్ (విజయనగరం), గీతం డీమ్డ్ యూనివర్సిటీ (విశాఖపట్నం) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గీతం యూనివర్సిటీ జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గీతం జట్టు 20 ఓవర్లలో 126 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంవీజీఆర్ జట్టు 42 పరుగులకే ఆలౌటై పరాజయం పాలయ్యారు. గీతం వర్సిటీ బౌలర్లు మణికంఠ 2 ఓవర్లలో 2 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. కెప్టెన్ ప్రద్నేష్ సాయి 3 ఓవర్లలో 12 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అతను బ్యాటింగ్‌లోనూ 12 పరుగులు చేశాడు.

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో విజేతలు గీతం డీమ్డ్ యూనివర్సిటీ(విశాఖ) జట్టు క్రీడాకారులు

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ది డే ప్రద్నేష్‌సాయి (3 వికెట్లు, 12 పరుగులు)

ట్రోఫీతో సీనియర్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన ఎంవీజీఆర్ (విజయనగరం) జట్టు క్రీడాకారులు

సామాజిక సేవలో 'ఈనాడు'ది చెరగని ముద్ర

అటు సామాజిక సేవ.. ఇటు క్రీడాపోటీల నిర్వహణలో 'ఈనాడు' చెరగని ముద్ర వేసుకుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ మేఘాస్వరూప్ పేర్కొన్నారు. ఈనాడు స్పోర్ట్సు లీగ్ (ఈఎస్ఎల్) నార్త్ ఆంధ్రా ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మరో ముఖ్యఅతిథి జీజీయూ కులపతి కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలన్నారు.. ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50 వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు ద్విచక్రవాహనం బహుమతిగా అందజేస్తారన్నారు. అనంతరం సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొ.వీసీ.కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in
TV Partner
ఈటీవీ ఆంధ్రప్రదేశ్
Digital Partner
ఈనాడు.నెట్
ETV BHARAT
FM Partner
ఈ FM Mee FM
Organised by
ఈనాడు ఉత్సాహం క్రీడ

మేమూ మోసపోయాం..

విహాన్ గ్రామీణ హోం ఫుడ్స్ బాధితుల వేదన

నెల్లూరు: సంప్రదాయ పిండి వంటలు, మిఠాయిలు అందిస్తామని ఫ్రాంఛైజీలు ఇచ్చి బోర్డు తిప్పేసిన విహాన్ గ్రామీణ హోంఫుడ్స్ బాధితులు ఒక్కొక్కరుగా వెలుగులోకి వస్తున్నారు. నిర్వాహకులు పలువురి దగ్గర డిపాజిట్లు తీసుకున్నారు. కొంతకాలంగా ఉత్పత్తులు పంపకపోవడం, నగదు ఇవ్వకపోవడంతో బాధితులు నెల్లూరులోని దర్గామిట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుల్లో ఇద్దరిని ఈ నెల 6న పోలీసులు అరెస్టు చేశారు. గురువారం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 20 మంది బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల్లో విజయనగరం, తూర్పు గోదావరి, శ్రీకాకుళం తదితరాల జిల్లాల వారు ఉన్నారు.

శ్రీశ్రీశ్రీ అప్పయ్యమ్మ పేరంటాలు దివ్య ఆశీస్సులతో..
13వ వర్ధంతి

మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, కుటుంబ శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమించిన మీరు మాకు దూరమై 13 సం॥ కాలం గడిచినానూ మీ మధురస్మృతులు మా మదిలో కదలాడుతూనే ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ పట్నాన సూర్యనారాయణ గారు
Rtd. Telecom Dept. సీనియర్ సెక్షన్ సూపర్‌వైజర్
నరవ (గ్రామం) గంట్యాడ (మండలం)
జననం : 01-07-1948 మరణం : 23-01-2013
భార్య : శ్రీమతి పట్నాన సత్యవతి
కుమారులు - కోడళ్లు
పట్నాన రవికుమార్ (Police Dept.) - ఉమాదేవి
పట్నాన ప్రభాకర్‌రావు - గౌరి
Technical Asst., VZM మహిళా సంరక్షణ కార్యదర్శి
కుమార్తె - అల్లుడు
పాతర్లపల్లి అరుణ - ఆదినారాయణ
(అంగన్‌వాడి టీచర్)
మనుమలు/మనుమరాండ్రు
అక్షయకుమార్, అజయకుమార్, అభిషేక్, యశశ్విని, సంధ్యాకుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్, అపర్ణ మరియు బంధుమిత్రులు

మృత్యువుతో పోరాడి.. ఓడి!

కానిస్టేబుల్ తిరుపతిరావు మృతి

తిరుపతిరావు (పాతచిత్రం)

గజపతినగరం, న్యూస్‌టుడే: విధులు ముగించుకుని ఇంటికి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ తిరుపతిరావు(45) తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. చికిత్స పొందుతూ గురువారం వేకువజామున ఆయన మృతిచెందారు. ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 14న ముచ్చర్ల గ్రామంలో విధులు నిర్వర్తించి తిరిగి వస్తుండగా.. ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో తిరుపతిరావు గాయపడ్డారు. విశాఖలోని అపోలో ఆసుపత్రి.. అక్కడ్నుంచి చికిత్స నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రిలో చేర్పించారు. వారం రోజులుగా మృత్యువుతో పోరాడిన ఆయన గురువారం కన్నుమూశారు. దీంతో స్వగ్రామం బొబ్బిలి మండలం కింతలవానిపేటలో విషాదఛాయలు అలముకున్నాయి. తిరుపతిరావుకు భార్య దమయంతి, కుమారులు శ్రీదర్శన్, బివేష్ ఉన్నారు. గజపతినగరంలో నాలుగేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన అందరి మన్ననలు పొందారు. మృతదేహానికి పోలీసు సిబ్బంది, స్థానికులు నివాళులర్పించారు.

అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తిరుపతిరావు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. కింతలవానిపేటలో పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రి పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐ నారాయణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం వేస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అయిదు రోజుల పనిదినాల అమలుకు డిమాండ్

విజయనగరం విద్యావిభాగం,న్యూస్‌టుడే: వారంలో అయిదు రోజుల పని దినాలు అమలు చేయాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్(యూఎఫ్‌బీయు)ఆధ్వర్యంలో గురువారం ఎస్‌బీఐ ప్రధానశాఖ వద్ద ఉద్యోగులు నిరసన తెలిపారు. ముందుగా గంటస్తంభం నుంచి ర్యాలీగా తరలివచ్చారు. నినాదాలు చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.ప్రసాద్, మురళీ శ్రీనివాస్, ఎస్‌బీఐ ఉద్యోగుల సంఘం నాయకులు ఐ.రమేష్, రాజశేఖర గుప్తా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

జోడెడ్ల జోరు

వేపాడ మండలం రాయుడుపేటలో బంగారమ్మ జాతర సందర్భంగా గురువారం నిర్వహించిన ఎడ్ల పరుగు పోటీల్లో వల్లంపూడికి చెందిన యేడువాక సత్తిబాబు ఎడ్లు విజేతగా నిలిచాయి. విజేతకు రూ.12 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. వావిలపాడు నుంచి వచ్చిన పరదేశమ్మ ఎడ్లు ద్వితీయ, మరిడిమాంబ జోడీ తృతీయ స్థానంలో నిలిచాయి. వీటి యజమానులకు వరుసగా రూ.8 వేలు, రూ.6 వేలు అందజేశారు. సర్పంచి లీల, అప్పారావు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, వేపాడ

ఆలయాల్లో చోరీకి పాల్పడుతున్న ముఠా అరెస్టు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం: గార మండలం శాలిహుండం కొండపై కొలువైన వసంతేశ్వరాలయంలో ఈ నెల 11న చోటుచేసుకున్న చోరీ కేసులో నిందితులను అరెస్టు చేశామని శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీసుస్టేషన్ సీఐ పైడపునాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో పేర్కొన్న వివరాల మేరకు.. 'చోరీకి పాల్పడిన ముఠాలోని ఆరుగురు నిందితుల్లో విజయనగరం జిల్లాకు చెందిన ఇద్దరు మైనర్లు ఉన్నారు. వారిని విశాఖలోని జువైనల్ హోంకు తరలించాం. డెంకాడ యాతపేటకు చెందిన పట్నాల రంజిత్, కొలుసు దుర్గాప్రసాద్, పట్నాల ఢిల్లీశ్వరరావు, చెల్లుబోయిన కామేశ్వరరావును అరెస్టు చేశాం. వీరంతా పాత నేరస్థులు కాగా 25 ఏళ్లలోపు వారే. వారిపై విజయనగరం జిల్లా డెంకాడ, ఎస్.కోట పోలీసుస్టేషన్ల పరిధిలోని ఆలయాల్లో చోరీ కేసులు నమోదయ్యాయి.' అని ప్రకటనలో పేర్కొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	155	280	290

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు విశాఖపట్నం-530020. ఫోన్ : 96409 33383, 98312 00669

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 9(1) తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

బ్రాంచ్ పేరు : LIC బిల్డింగ్ విశాఖపట్నం (046200)

ఇ-వేలం తేది & సమయం: 25.02.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 25.02.2026, మ॥ 3.00 గం.ల వరకు

ఋణగ్రహీత పేరు & చిరునామా : M/s శ్రీ కాత్యాయని ఎంటర్‌ప్రైజెస్ (ప్రొప్రయిట్రిక్స్ : శ్రీమతి స్వప్న పైడా), అకౌంట్ నెంబరు. 0462009300028640 & 046200IL00000087. M/s శ్రీ కాత్యాయని ఎంటర్‌ప్రైజెస్ (ప్రొప్రయిట్రిక్స్ : శ్రీమతి స్వప్న పైడా), డి.నెం. 47-11-3, ఫ్లాట్ నెం.2, 5వ అంతస్తు, ఈశ్వర హోమ్స్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016. హామీదారు: శ్రీమతి స్వప్న పైడా, W/o. శ్రీ పైడా వెంకట రామ లలిత్ రంజిత్, ఫ్లాట్ నెం. 512, డి.నెం.10-28-2/59, MVV & MKS రాయల్ గార్డెన్స్, రామ్‌నగర్, వాల్తేర్ వార్డ్, మహారాణిపేట, విశాఖపట్నం-530002. డిమాండ్ నోటీసు తేది : 08.07.2021, మొత్తం బకాయి : తేది.29.06.2021 నాటికి బకాయి రూ.10,13,43,283.98 (అక్షరాల పది కోట్ల పదమూడు లక్షల నలభై మూడు వేల రెండు వందల ఎనభై మూడు రూపాయలు మరియు తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.29.06.2021 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.
స్వాధీనత నోటీసు తేది : 01.04.2022, స్వాధీనత యొక్క స్వభావం : భౌతికంగా స్వాధీనం.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు

డాక్యుమెంట్ నెం. 4357/2019, తేది 31-08-2019 ప్రకారం ఆస్తి శ్రీమతి స్వప్న పైడా, (భర్త: శ్రీ పైడా వెంకట రామ లలిత్ రంజిత్) గారికి చెందినది. విజయనగరం జిల్లా, విజయనగరం వెస్ట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, బొండపల్లి మండలం, గొట్లాం గ్రామ పంచాయతీ, గొట్లాం గ్రామం, సర్వే నెం. 54/1, 54/2, 54/3 నందు ఎ. 4.45-1/2 సెంట్లు లేదా 21562.2 చ॥గ॥ లేదా 18028.58 చ॥మీ॥ల విస్తీర్ణంలోని 100450 చ॥అ॥లతో ఎ.సి. షీట్ షెడ్లు యావత్తు ఆస్తి మరియు హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: బొత్స అప్పలనరసయ్య & ఇతరుల భూమి, ఉత్తరం: పెనపాటి సురేష్ & డి.రాజ్‌కుమార్ భూములు, దక్షిణం: పచ్చిమట్ల ఉప్పలరాజు (తాతబాబు భూములు).

రిజర్వు ధర : రూ. 1220.00 లక్షలు ధరావత్తు : రూ. 122.00 లక్షలు బిడ్ పెంపుదల మొత్తం : రూ. 0.50 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

ఇ-వేలం నియమ నిబంధనలు : (1). సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. (2). ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి. (3). అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. (4). అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది. 25.02.2026 న ఉదయం 11.00 గం॥ల నుండి సా 4.00 గం॥ల వరకు నిర్వహించబడును. 5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
తేది: 20.01.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

శ్రీముఖాల జారీకి ఆదేశం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సేవలపై ప్రజా సానుకూల స్పందన తక్కువగా ఉంటే సంబంధిత వసతి గృహాల అధికారులకు శ్రీముఖాలు జారీచేయాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఐవీఆర్ఎస్ ద్వారా అందిన ప్రజాభిప్రాయ సేకరణపై గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దూర, దృశ్య సమావేశం అనంతరం ఆదేశాలు జారీచేశారు.

జగన్‌ది భూముల స్వాహా యజ్ఞం: ఎంపీ

విజయనగరం అర్బన్: రాష్ట్రంలో నెలకున్న భూ సమస్యలకు ఆజ్యం పోసింది మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఒక ప్రకటనలో విమర్శించారు. సమగ్ర సర్వే పేరుతో తాత, ముత్తాతల కాలం నాటి హక్కులను కాలరాశారన్నారు. ఆయన చేపట్టిన భూయజ్ఞం.. రైతుల భూములు స్వాహా చేసే యజ్ఞమని ఎద్దేవా చేశారు. రీ సర్వేతో కొత్త సమస్యలు సృష్టించారన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

దూసుకొచ్చిన మృత్యువు

● లారీ ఢీకొని యువకుడి దుర్మరణం
● బీటెక్ విద్యార్థికి తీవ్ర గాయాలు



సంజీవ్ (పాత చిత్రం)

చికిత్స పొందుతున్న విజయరామ్

తగరపువలస: శుభకార్యానికి హాజరై, తిరిగి ఇంటికి వెళ్తున్న ఓ యువకుడిని మృత్యువు వెంటాడింది. ఈ ఘటనపై భీమిలి పోలీసులు తెలిపిన వివరాలివి. విజయనగరంలోని నాగవంశం వీధిలో నివాసం ఉంటున్న కె.సంజీవ్(24) బుధవారం భీమిలి మండలం లక్ష్మీపురంలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి హాజరయ్యాడు. గురువారం ద్విచక్ర వాహనంపై విజయనగరం బయలుదేరగా, ఓ కళాశాల బీటెక్ విద్యార్థి ఎం.విజయరామ్(20) రాజపులోవ వద్ద లిఫ్ట్ అడిగి, బైక్ వెనుక సీట్లో కూర్చొన్నాడు. దాకమర్రి సమీపంలో ముందు వెళ్తున్న కారును అధిగమించే క్రమంలో, వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ పడిపోయారు. సంజీవ్ తల మీద నుంచి లారీ చక్రాలు వెళ్లడంతో అతడు దుర్మరణం చెందాడు. బీటెక్ విద్యార్థికి కాలు విరిగిపోవడంతో పాటు తలకు, ఇతర శరీర భాగాలకు గాయాలయ్యాయి. విద్యార్థి స్వస్థలం భోగాపురం మండలం ముంజేరు.

చరవాణుల చోరుల అరెస్టు

విజయనగరం అయ్యన్నపేట: రైల్వేస్టేషన్, కదులుతున్న రైళ్లలో చరవాణులు దొంగతనం చేస్తున్న ఇద్దరు నిందితులను జీఆర్పీ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ వి.బాలాజీరావు గురువారం తెలిపిన వివరాల ప్రకారం... గజపతినగరం రైల్వే స్టేషన్‌లో జీఆర్పీ సిబ్బంది, ఆర్పీఎఫ్ ఏఎస్ఐ వి.మురళీకృష్ణ తనిఖీ చేపట్టారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన రాజేష్(34), ఒక బాలిక(16) పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నారు. వీరి నుంచి రూ.లక్ష విలువ మూడు చరవాణులను స్వాధీనం చేసుకున్నారు.

EENADU Classifieds
JOBS
Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room+Food. ✆: 9600597690.
ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663
మా టైలరింగ్ షాపులో పనిచేయడానికి కట్టింగ్ మాస్టారు, టైలర్స్ కావలెను. (VZM) ✆ 9603534643.
విజయనగరంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నూతన బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం ఉన్న మార్కెటింగ్ లీడర్లు యువతీ, యువకులు, టెలీకాలర్లు & అకౌంటెంట్, కారు డ్రైవర్, వంట మనిషి కావలెను. ✆8688796746
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి కొండపల్లి, తదితరులు

పెదమజ్జిపాలెం(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రావివలస గ్రామంలో రూ.1.50కోట్లతో చేపడుతున్న బీటీరోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను ఇస్తున్నామన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేశామన్నారు. ఎంపీపీ హైమావతి, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, తెదేపా మండలాధ్యక్షుడు కొండపల్లి భాస్కరరావు, సర్పంచి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

బాగా చదివి గుర్తింపు తేవాలి

తెర్లాం, న్యూస్‌టుడే: విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. గురువారం సాయంత్రం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. నైపుణ్యాలు పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులకు సంబంధించిన పలు వివరాలను ప్రధానోపాధ్యాయుడు రమేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎంఈవోలు జె.త్రినాథరావు, ఆర్.పాపారావు, బొండపల్లి ఎంఈవో-2 అల్లు వెంకటరమణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

స్పందనకు వందనం

పైపులకు మరమ్మతులు

గంట్యాడ గ్రామీణం: బుడతనాపల్లి, చినమానాపురం, కొండతామరాపల్లి మీదుగా కొర్లాం, పెణసాం వెళ్లే పైపులైనుకు లీకులు ఏర్పడ్డాయి. ఈనాడు వార్త ప్రచురించడంతో స్పందించిన అధికారులు మరమ్మతులు చేయించారు.

గుంత పూడ్చివేత

బొండపల్లి: దేవుపల్లి నుంచి గొల్లుపాలెం వెళ్లే మార్గంలో కల్వర్టుపై ఏర్పడిన గుంతను పూడ్చారు. దీనిపై ఈనాడులో వార్త రావడంతో పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు.

మురుగు తొలగింపు

మెంటాడ: జక్కువ గ్రామంలో కాలువల్లో మురుగు పేరుకుని దోమల బెడద అధికంగా ఉందని ఈనాడులో మేమున్నాం మీకుతోడుగా స్థానికులు చెప్పారు. వార్తకు ప్రచురించడంతో స్పందించిన అధికారులు శుభ్రం చేయించారు.

తెరపై ఈనాడు

ఎస్‌వీసీ సీతారామా: **అనగనగా ఒక రాజు, భర్త మహాశయుకులకు విజ్ఞప్తి** ★ ఎస్‌వీసీ సీతారామా మినీ: **నారీ నారీ నడుమ మురారి** ★ ఎస్‌వీసీ అప్సర: **మన శంకర వరప్రసాద్‌గారు** – న్యూస్‌టుడే, రాజాం
★ లక్ష్మీ థియేటర్: **అనగనగా ఒక రాజు** ★ వాసవి: **మన శంకర వరప్రసాద్‌గారు, అనగనగా ఒక రాజు** ★ టీబీఆర్ స్క్రీన్-1: **మన శంకర వరప్రసాద్ గారు** ★ టీబీఆర్ స్క్రీన్-2: **నారీ నారీ నడుమ మురారి** – న్యూస్‌టుడే, బొబ్బిలి

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో గురువారం **కూరగాయల ధరలు** (కి.లో రూ.లలో) ★ టమాటా: 30 ★ వంకాయలు: 30 ★ దొండ: 40 ★ బీర: 60 ★ బెండ: 50 ★ కాకర: 40 ★ చిక్కుడు: 30 ★ ఆనపకాయ (ఒకటి): 25 ★ అరటి (జత): 20 ★ మునగ: 80 ★ ఉల్లి: 30 ★ బంగాళదుంపలు: 25 ★ అల్లం: 80
– న్యూస్‌టుడే, రాజాం

ఎండలో నిరీక్షణ.. పట్టని ఆవేదన

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆయా ప్రాంతాల్లో బస్సులు, ఇతర వాహనాల కోసం ప్రయాణికులు వేచి ఉండేందుకు సదుపాయాల్లేక అవస్థలు పడుతున్నారు. పలు గ్రామాల్లో నిర్మించిన బస్సు షెల్టర్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొన్నిచోట్ల అవి కూడా లేవు. దీంతో ఎండ, వానలకు ప్రజలు ఆరుబయటే వేచి ఉండాల్సిన పరిస్థితి. చిన్నారులు, వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కానరాని మరమ్మతులు..

గ్రామీణ ప్రాంతాల్లో పలు చోట్ల గతంలో నిర్మాణాలు చేపట్టిన బస్సు షెల్టర్లు శిథిలమై అధ్వానంగా మారాయి. ఏళ్లుగా అలానే ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని, కనీసం మరమ్మతులు చేయడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రధాన కూడళ్లలో అసలు లేకపోవడంతో ప్రయాణికులకు పాట్లు తప్పడం లేదు. చెట్టు, దుకాణాల వద్ద ఉంటున్నారు.

మజ్జిరాయుడుపేటలో శిథిలావస్థకు చేరుకున్న బస్సు షెల్టర్

▶ రాజాం మండలంలో పోగిరి, కంచరాం, బొద్దాం, పెనుబాక తదితర గ్రామాల్లో బస్సు షెల్టర్లు పాడయ్యాయి. అంతకాపల్లి, వి.వి.ఆర్.పేట కూడలి, కొత్తవలస, రాజయ్యపేట కూడలి వద్ద లేవు.

▶ వంగర మండలంలో వంగర, మగ్గూరు, కొప్పరవలస కూడళ్లలో అధ్వానంగా ఉన్నాయి. మద్దివలస రుషింగి, తలగాం-శివ్వాం కూడలి, నీలయ్యవలస-జగన్నాథవలస కూడలిలో బస్సు షెల్టర్లు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

▶ సంతకవిటి మండలంలో సంతకవిటి, గరికిపాడు, మిర్తివలస, పోడలి, వాసుదేవపట్నం తదితర గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్నాయి. గుళ్ల సీతారాపురం, మందరాడ, సిరిపురం, హోంజరాం, చిత్తారపురంలో లేవు.

▶ రేగిడి మండలం మజ్జిరాయుడుపేట, సంకిలి, శిర్లాం, తోకలవలస కూడలి తదితర ప్రాంతాల్లో భవనాలు పాడయ్యాయి. ఉంగరాడమెట్ట, చిన్నయ్యపేట, గురవాం, ఖండ్యాంలో పూర్తిగా లేవు.

చర్యలు చేపడతాం

గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్న బస్సు షెల్టర్లను పరిశీలించి మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపడతాం. అవసరమైన చోట నిర్మించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి నివేదికలు పంపిస్తాం. – కొత్తకోట హేమసుందరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి, చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? ఎం.రావివలస జంక్షన్‌లో బోరుబావి పాడైంది. - **స్థానికులు** ★ మరమ్మతులు చేస్తాం. – న్యూస్‌టుడే, మెరకముడిదాం

? అలకనారాయణపురం-పెదనడిపల్లి రహదారిలో మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు లేవు. - **స్థానికులు** ★ చర్యలు తీసుకుంటాం. - **కె.మురళీబాబు, ర.భ.శాఖ జేఈఈ** – న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

? రామభద్రపురంలో రహదారిపై భారీ వాహనాల వెళ్తుండడంతో ట్రాఫిక్ సమస్య వస్తోంది. - **స్థానికులు** ★ చర్యలు తీసుకుంటాం. - **నారాయణరావు, సీఐ** – రామభద్రపురం

? శ్రీకాకుళం రోడ్డులో మురుగు నిలిచిపోతుంది. - **స్థానికులు** ★ మురుగు తొలగిస్తాం. - **రామచంద్రరావు, కమిషనర్** – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

? పెంటశ్రీరాంపురంలో మరుగుదొడ్ల చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయాయి. - **స్థానికులు** ★ శుభ్రం చేయిస్తాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

ఉన్నాయంతే.. వెలగవు

బొబ్బిలి పారిశ్రామికవాడలో విద్యుత్తు దీపాలు వెలగక చీకట్లు అలుముకుంటున్నాయి. విద్యుత్తు తీగలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. స్తంభాలకు అమర్చిన ప్యానెల్ బోర్డులు పనిచేయడంలేదు. వీటి మరమ్మతులు చేపట్టేందుకు రూ.10లక్షలు నిధుల కేటాయించినప్పటికీ పనులు మాత్రం జరగడంలేదు. రాత్రి వేళల్లో ఇటువైపుగా రాకపోకలు సాగించాలంటే భయంగా ఉంటుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఏపీఐఐసీ జోనల్ ప్రబంధకుడు మురళీ మోహనరావు వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, బొబ్బిలి

పట్టుతప్పితే ప్రమాదమే.!

గుర్ల మండలంలోని ఎస్‌ఎస్‌ఆర్ పేట రహదారిలో కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఇరువైపులా రక్షణగోడలు లేవు. దీంతో ఇటువైపు నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులు ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏమాత్రం ఆదమరిచినా గెడ్డలో పడిపోయే అవకాశం ఉందన్నారు. రక్షణగోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. విషయం ర.భ డీఈఈ ప్రభు వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులకు ప్రతిపాదిస్తామన్నారు. – న్యూస్‌టుడే, గుర్ల

నిరుపయోగం.. తీరని దాహం

రామభద్రపురం మండల పశువైద్య కార్యాలయం ఆవరణలో నీటితొట్టె నిరుపయోగంగా మారింది. పల్లెపండగలో భాగంగా రూ.33వేలతో దీన్ని నిర్మించారు. నీటి సదుపాయం లేకపోవడంతో వినియోగానికి దూరమైంది. పశువులకు నీరు దొరక్క ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువైద్యాధికారి అప్పలనాయుడు మాట్లాడుతూ నీటి సదుపాయం కల్పించేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని అన్నారు.
– న్యూస్‌టుడే, రామభద్రపురం

వినియోగంలోకి వచ్చేదెన్నడో?

సంతకవిటి మండలం మోదుగులపేటలో నాలుగేళ్ల కిందట రూ.23 లక్షలతో నిర్మించ తలపెట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం చివరి దశలో ఆగిపోయింది. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన నిధులు సరిపోకపోవడంతో పనులు నిలిపేశారు. వైద్య సిబ్బంది సచివాలయంలోని ఓ గదిలో విధులు నిర్వర్తిస్తున్నారు. నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ ఏఈ రియాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

మెట్లెక్కలేం.. శుభ్రం చేయలేం

దత్తిరాజేరు మండలంలోని పెదమానాపురం రక్షిత మంచి నీటి ట్యాంకు మెట్ల మార్గం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని దుస్థితి. దీంతో ట్యాంకు శుభ్రం చేసేందుకు సిబ్బంది పైకి వెళ్లేందుకు హడలిపోతున్నారు. ట్యాంకు శుభ్రం చేయకపోవడంతో కలుషిత నీరు సరఫరా అవుతోందని, రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. మరమ్మతులు చేయించి అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విషయం గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద ప్రస్తావించగా త్వరలో మరమ్మతులు చేయిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, దత్తిరాజేరు

తప్పుల్లేకుండా పాసు పుస్తకాల పంపిణీ

మాట్లాడుతున్న ఆర్డీవో

బొబ్బిలి, న్యూస్‌టుడే: రైతులకు తప్పులు లేని పాసుపుస్తకాలు ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆర్డీవో రామ్మోహనరావు గురువారం తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈనెలలో పంపిణీ చేసిన పాసుపుస్తకాల్లో తప్పులు ఉండటంతో పంపిణీ నిలిపివేశామని, కొత్త పుస్తకాలను వచ్చేనెల 2 నుంచి 9 వరకు అందజేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మండలంలోని పిడిశిల గ్రామాన్ని మోడల్‌గా ఎంపిక చేసి అక్కడ శతశాతం తప్పులు లేకుండా పాసుపుస్తకాలు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నామన్నారు. తహసీల్దారు ఎం.శ్రీను పాల్గొన్నారు.

ఈ-గవర్నెన్స్‌పై అవగాహన కల్పించాలి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు, పాచిపెంట మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్తు సిబ్బందికి ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో ఈ-గవర్నెన్స్‌పై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కాగిత రహిత పాలన సాగించేందుకు ప్రభుత్వం దీన్ని అమల్లోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని, సేవలన్నీ ఈ విధానం లోనే ప్రజలు అందించాలన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల నిమిత్తం బొబ్బిలి డివిజన్ పరిధిలో శుక్రవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ రఘు గురువారం తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్ కూడలి, సాయినగర్, స్వామివారివీధి, టీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

బొబ్బిలి, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో ఈనెల 25 నుంచి 28 వరకు జరగనున్న ఐద్వా 14వ అఖిల భారత మహా సభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షురాలు పుణ్యవతి కోరారు. గురువారం మల్లంపేటలో నాయకులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు.

ఉద్యోగినికి పదోన్నతి

రాజాం గ్రామీణం: పోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవస్థానం ఉద్యోగిని వై.ప్రసన్నభారతికి గ్రేడ్-2 ఈవోగా పదోన్నతి పొందారు. పన్నెండేళ్లుగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆమెకు ఆలయ ఈవో మాధవరావు, ధర్మకర్త వి.దుర్గాప్రసాద్ తదితరులు అభినందించారు.

చిన్నారి ప్రతిభ

గజపతినగరం: యూనిఫైడ్ కౌన్సిల్ నిర్వహించిన జాతీయస్థాయి ఒలింపియాడ్ పరీక్షలో సాయిగౌతమి పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆర్లి యూన్సీ 23వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ నాయుడు గురువారం తెలిపారు. ఒకటి, రెండో తరగతి విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు.

నిబంధనలు పాటించాలి

గరివిడి, తెర్లాం: వాహన చోదకులు రహదారి భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై లోకేశ్వరరావు అన్నారు. గురువారం గరివిడిలో ఆటో చోదకులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ❖ ఎస్సై బి.సాగర్ బాబు తెర్లాం అడ్డురోడ్డు కూడలిలో తనిఖీలు చేశారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దన్నారు. హెచ్‌సీ నాగేశ్వరరావు ఉన్నారు.

ఉద్యోగాలకు 41 మంది ఎంపిక

బొబ్బిలి గ్రామీణం: మండలంలోని పిరిడి గోకుల్ ఫార్మసీ కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 41 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రఘు, డైరెక్టర్ సుమలత తెలిపారు. అపోలో ఫార్మసీ, ఆసుపత్రి హెచ్‌ఆర్ మేనేజర్ రాంకుమార్ నియామక పత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ శ్రీకాంత్ ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

బొబ్బిలి గ్రామీణం: వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ ఏడీ విష్ణు అన్నారు. దిబ్బగుడివలసలో గురువారం శిబిరాన్ని సందర్శించారు. పిరిడి పశువైద్యాధికారి అనిత, సిబ్బంది ఉన్నారు. గోడప్రతిక విడుదల చేశారు. ❖ రేగిడి: తోకలవలసలో పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. పశువులకు పరీక్షలు చేసి, నట్టల నివారణ మందులు అందజేశారు.

ఫిజియోథెరపీతో మేలు

తెర్లాం: దివ్యాంగులకు ఫిజియోథెరపీతో మేలు చేకూరుతుందని ఎంఈవో జె.త్రినాథరావు అన్నారు. గురువారం భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపిస్టు సూర్యనారాయణ సపర్యలు చేశారు. రోజూ వ్యాయామం చేయించాలని, మానసికోల్లాసం కలిగేలా ఆటలాడించాలని సూచించారు. ఐఈఆర్‌టీ సూర్యారావు తదితరులు ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

వంగర, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని మండల ప్రత్యేకాధికారిణి చంద్రకుమారి అన్నారు. కొప్పరవలస, తలగాం, వంగర సచివాలయాలను గురువారం సందర్శించి, రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించాలన్నారు. ❖ బాడంగి: గజరాయునివలస, గొల్లాది సచివాలయాలను ఎంపీడీవో రామకృష్ణ తనిఖీ చేశారు. ❖ సంతకవిటి: వాసుదేవపట్నం సచివాలయాన్ని ఎంపీడీవో కె.సురేష్‌కుమార్ సందర్శించి దస్త్రాలు పరిశీలించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.

కొప్పరవలసలో రికార్డులు పరిశీలిస్తున్న చంద్రకుమారి

పని ప్రదేశంలో బోర్డులు ఏవీ?

సిబ్బందిని ప్రశ్నిస్తున్న డ్వామా పీడీ శారదా దేవి

మెంటాడ, న్యూస్‌టుడే: ఉపాధి పని ప్రాంతంలో బోర్డులు లేకపోవడం, మస్తర్లలో తప్పులు, దిద్దుబాట్లు ఉండడంతో డ్వామా పీడీ ఎస్.శారదాదేవి సిబ్బందిపై మండి పడ్డారు. 2024 ఏప్రిల్ -2025 మార్చి వరకు మండలంలో జరిగిన పనులకు సంబంధించి ఎంపీడీవో సుదర్శనం అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజావేదిక గురువారం నిర్వహించారు. ఉద్యాన శాఖ ద్వారా నాటిన మొక్కల్లో చాలా వరకు చనిపోయాయని, పనులు చేసిన ప్రాంతాల్లో బోర్డులు లేవని డీఆర్‌పీలు చదివి వినిపించారు. పీడీ మాట్లాడుతూ వంద శాతం పనులు కల్పించడంలో మండలం వెనుకబడి ఉందని, అపరాధ రుసుము విధిస్తామన్నారు. అంబుడ్స్ పర్సన్ యాకూబ్ బాషా, జిల్లా నిఘా అధికారి పి.వెంకటరమణ, ఏపీవో చినఅప్పయ్య పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ జరిగిన 18 సామాజిక తనిఖీల్లో రూ.3.76 కోట్లు రికవరీ రాశామని, ఇందులో రూ.1.67కోట్లు రికవరీ చేశామని డీవీవో పి.వెంకటరమణ తెలిపారు. రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా రూ.66 లక్షలు వసూలు చేయనున్నట్లు తెలిపారు.

మైనర్లను వేధిస్తే కేసుల నమోదు

సంతకవిటి జడ్పీ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న సీఐ

రేగిడి, సంతకవిటి, న్యూస్‌టుడే: బాలికలను వేధిస్తే కేసులు నమోదు చేస్తామని రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్ర అన్నారు. ప్రధానోపాధ్యాయులకు అంబేడ్కర్ గురుకుల కళాశాలలో గురువారం పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై బాలకృష్ణ, ఎంఈవో ప్రసాదరావు, ప్రిన్సిపల్ పి.రఘురాంనాయుడు పాల్గొన్నారు. అనంతరం సంతకవిటి జడ్పీ పరిషత్తు ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. ఎంఈవోలు బి.శాంతికుమారి, హెచ్.భాస్కరరావు, సంతకవిటి ఎస్సై ఆర్.గోపాలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ❖ గరివిడి: శివ సత్య సాయి, శివసాయి పాఠశాలల్లో సీడీపీవో ఎన్.ఆరుద్ర అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శోభారాణి, పుష్పరత్నం ఉన్నారు. ❖ గంట్యాడ గ్రామీణం: రేగుబిల్లి, నరవలో బాల్యవివాహాల నిర్మూలనపై సీడీపీవో ఉమాభారతి అవగాహన కల్పించారు.

బాలికలకు సైకిళ్ల అందజేత

విద్యార్థినులకు అందజేసిన సైకిళ్లతో రోహిత్‌కుమార్, ఉపాధ్యాయులు

మెంటాడ, న్యూస్‌టుడే: జాతీయ రహదారి అథారిటీ సౌజన్యంతో మండలంలోని 8 జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బాలికలకు 178 సైకిళ్లను పంపిణీ చేశారు. ఎస్‌కేజీ ప్రాజెక్టు సీఎస్‌ఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్‌హెచ్‌ఏఐ పీడీ రోహిత్ కుమార్, డిప్యూటీ డీఈవో మోహనరావు వీటిని అందజేశారు. పీడీ రోహిత్ మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహించేందుకు వీటిని అందజేసినట్లు తెలిపారు. ఆంధ్ర ఎస్సై కె.సీతారాం పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళల అభివృద్ధికే ఈ-నారీ

మెరకముడిదాం, సంతకవిటి, గరివిడి, గజపతినగరం, బొండపల్లి, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలన, మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఈ-నారీ దోహదపడుతుందని ఏపీఎంలు రాజశేఖర్, దదికుమార్ అన్నారు. గురువారం ఆయా మండలాల వెలుగు కార్యాలయాల్లో సీసీలకు, సీఆర్పీలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. సీసీలు వెంకటరమణ, శాంతారావు తదితరులు పాల్గొన్నారు. గరివిడిలో వెలుగు ఏపీఎం ధనలక్ష్మి మహిళలకు శిక్షణ ఇచ్చారు. ❖ రామభద్రపురం: ఎంపీడీవో రత్నం, ఏపీఎం పి.శేష గిరిరావు ఈ-నారీ, సీఆర్‌పీలకు శిక్షణ ఇచ్చారు.

రామభద్రపురంలో పాల్గొన్న మహిళలు

పనుల్లో నాణ్యత తప్పనిసరి

తెర్లాం, న్యూస్‌టుడే: గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరని పీఆర్ డీఈఈ అప్పారావు ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. మండలంలోని కూనాయవలస, మాదంభట్లవలస, ఉద్దవోలు నుంచి గడిముడిదాం వరకు జరుగుతున్న రహదారి పనులను గురువారం పరిశీలించారు. నిబంధనల మేరకు కాలువలు, రహదారులు నిర్మించాలన్నారు. సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ఇంజినీరింగ్ అధికారి వి.సత్యంనాయుడు, ఇంజినీరింగ్ సహాయకులు తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా రీసర్వే

సంతకవిటి, న్యూస్‌టుడే: తప్పుల్లేకుండా భూముల రీసర్వే చేపట్టాలని తహసీల్దార్ బి.సుదర్శనరావు సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని చిన్నయ్యపేటలో నిర్వహించిన భూసర్వేను పరిశీలించారు. గతంలో వచ్చిన తప్పులు దొర్లకుండా రీసర్వేను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. జాయింట్ ఎల్‌పీఎం ఎవరికీ ఇవ్వకూడదన్నారు. సిబ్బంది ఉన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

తెర్లాం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు తెలియజేయాలని ఎంఈవో జె.త్రినాథరావు, ఎస్సై బి.సాగర్ బాబు అన్నారు. గురువారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఉన్నత పాఠశాలలు, కేజీబీవీల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణాకు నేరగాళ్లు విద్యార్థులను ఉపయోగించుకుంటున్నారని, వీటిపై అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. ఎంఈవో-2 ఆర్.పాపారావు పాల్గొన్నారు. ❖ గజపతినగరం: విద్యార్థులు మత్తుకు దూరంగా ఉండాలని మరుపల్లి పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నాగమణి పేర్కొన్నారు. విద్యార్థులు గురువారం దీనిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో త్రినాథరావు

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

పీజీఆర్ఎస్ సమస్యలు పరిష్కరించండి

ఆన్‌లైన్‌లో పీజీఆర్ఎస్ సమస్యలు పరిశీలిస్తున్న జేసీ సేధుమాధవన్

భోగాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తున్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ సేధుమాధవన్ అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పట్టాదారు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్లు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు రమణమ్మ, డీటీ హరి, సర్వేయర్ శివాజీ పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ పుట్టినరోజు వేడుకలకు సన్నద్ధం

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

విజయనగరం అర్బన్: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకలకు పార్టీ శ్రేణులు సిద్ధమయ్యాయి. నియోజకవర్గంలో శుక్రవారం రక్తదాన శిబిరంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అశోక్ బంగ్లాలో ఉదయం 9 గంటలకు మెగా రక్తదాన శిబిరం జరగనుంది. అనంతరం నగరంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఏర్పాట్లను ఎమ్మెల్యే అదితి గజపతిరాజు గురువారం పరిశీలించారు.

నేడు సామూహిక అక్షరాభ్యాసాలు

కంటోన్మెంట్: విజయనగరం రింగురోడ్డు ఎస్వీయన్ నగర్ శ్రీజ్ఞానసరస్వతి ఆలయంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు జరగనున్నాయని శారదా సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శి శివకుమార్, చెరుకూరి శ్రీధర్ తెలిపారు. వేకువజామున 5 గంటల నుంచి సాయంత్రం వరకు 8 చిన్నారులకు అక్షరాభ్యాసాలు జరుగుతాయన్నారు.

శ్రీ దారగంగమ్మ & శివాలయం

పుణ్యగిరి గ్రామం, ఎస్.కోట మండలం, విజయనగరం జిల్లా

ఆర్.సి.నెం. నిల్/2026, తేది: 22.01.2026

సీల్డు టెండరు నోటీసు

శ్రీ దారగంగమ్మ మరియు శివాలయం, పుణ్యగిరి 2026 సం. మహా శివరాత్రి మహోత్సవములు సందర్భంగా ఈ క్రింది తెలిపిన వివిధ పనులకు గాను తే: 03.02.2026 ది ఉదయం గం.10.00 లలోపుగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అదే రోజు ఉదయం గం. 11.00 లకు టెండర్లు తెరవబడును.

శ్రీ దారగంగమ్మ మరియు శివాలయం పుణ్యగిరి 2026 సం॥ మహాశివరాత్రి మహోత్సవములు సందర్భముగా షెడ్యూల్లలో తెలిపిన ప్రకారం 1) కొండ దిగువ నుండి శివాలయం వరకు ఎలక్ట్రికల్ డెకరేషన్ చేయుటకు (2) క్యూలైన్లు ఏర్పాటు చేయుటకు (3) కొండ దిగువనుండి శివాలయం వరకు వున్న సైడ్‌వాల్స్‌కు వైట్ వాషింగ్ వేయుటకు (4) టెంట్లు, సప్లయర్ సామాగ్రి సరఫరా మరియు తాత్కాలిక గదులు ఏర్పాటు చేయుటకు (5) భోజనములు, టిఫిన్, టీ సరఫరా చేయుటకు (6) మహాశివరాత్రి ఉత్సవములలో పోలీసు వారి సూచనలు మేరకు సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయుటకు (7) ప్రసాదం మరియు భోజనము రసవర్గములు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కావున ఐటం నెం.1 నుండి 7 వరకు ఒక్కొక్క దానికి రూ.1000/- చొప్పున ఇ.ఎమ్.డి.ని ఏదైనా జాతీయ బ్యాంకు నుండి ది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ దారగంగమ్మ & శివాలయం, పుణ్యగిరి వారి పేరున డి.డి. తీసి టెండరుకు జతపరిచి టెండరు బాక్సు నందు వేయవలెను. డి.డి.లు జతపరచని టెండర్లు పరిగణనలోనికి తీసుకొనబడవు. జట్టు

సం/- xxx కార్యనిర్వహణాధికారి

శ్రీ దారగంగమ్మ మరియు శివాలయం, పుణ్యగిరి. సెల్: 90528 63590

అడుగుకో అగాధం.. గజానికో గొయ్యి

కొత్తకోట సమీపంలో కల్వర్టు విరిగి ఏర్పడిన గొయ్యి

కొట్టాం రోడ్డులో మలుపు పక్కనే ప్రమాదకరంగా గుంత

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలో టీఎస్ రహదారి నుంచి కొట్టాం వెళ్లే మార్గంలో రోడ్డును ఆనుకొని గోతులు ప్రమాదకరంగా మారాయి. ఈ దారిలో మొదటి మలుపు వద్ద పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. ఇక్కడి కల్వర్టు ద్వారా నీరు ప్రవహించడానికి ఏర్పాటు చేసిన పైపులైను మరమ్మతుకు గురైంది. దీంతో గుంత ఏర్పడి వాహన చోదకులకు ప్రమాదకరంగా మారింది. కొత్తకోట ప్రాంతంలోని చెరువు వద్ద కల్వర్టుదీ అదే పరిస్థితి. రోడ్డు పక్కనే గుంత ఏర్పడింది. దీనికి తోడు తుప్పలు కూడా పెరిగి, కనిపించని పరిస్థితి. ఇక్కడ ఏమాత్రం రోడ్డు పక్కకు దిగినా ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. ఈ మార్గంలోనే ఉత్తరాంధ్రలోనే ప్రసిద్ధి చెందిన కోటమ్మ అమ్మవారి ఆలయం ఉంది. ఈ ఆలయానికి ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తల్లిని దర్శించుకుంటారు. మొక్కులు చెల్లించుకుంటారు. వీరు ఆదమరిస్తే ఇక్కడ ప్రమాదమే. గోతులను పూడ్చాలని చోదకులు కోరుతున్నారు. దీనిపై భీమసింగి సెక్షను ఆర్‌అండ్‌బీ జేఈ ఉదయకుమార్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

శిశుగృహం తనిఖీ

చిన్నారులను ఆడిస్తున్న పీడీ విమలారాణి

అయ్యన్నపేట: అనాథ పిల్లలకు అండగా నిలుస్తున్న నగరంలోని శిశుగృహాన్ని ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి గురువారం తనిఖీ చేశారు. హోమ్‌లో పిల్లల ఆరోగ్యం, ఆహార వివరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిశుగృహ ప్రబంధకురాలు త్రివేణి, సామాజిక కార్యకర్త సత్యవేణి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వేపాడ: జిల్లాలోని అంబేడ్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల సమన్వయాధికారిణి ఎం. మాణిక్యం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అయిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఫిబ్రవరి 19 వరకు ఆన్‌లైనులో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మార్చి ఒకటి నుంచి ప్రవేశ పరీక్షలు ఉంటాయన్నారు.

మందుబాబుల వీరంగం

మద్యం మత్తులో పలువురిపై దాడి

ఎస్.కోట, న్యూస్‌టుడే: పట్టణంలోని విశాఖ-అరకు రోడ్డుపై గురువారం రాత్రి నలుగురు ఆకతాయిలు మద్యం మత్తులో వీరంగం సృష్టించారు. స్థానికులు, సీఐ నారాయణమూర్తి వివరాల ప్రకారం.. ఓ కళాశాల ఎదురుగా రాత్రి మూడు బైకులపై వచ్చిన నలుగురు యువకులు రోడ్డుపై నడుచుకుని వెళ్తున్న అమ్మాయి చేయి పట్టుకొని వేధిస్తుండగా, అటుగా వెళ్తున్న వెంకటరమణపేటకు చెందిన వ్యక్తులు అడ్డుకుని ప్రశ్నించారు. దీంతో గట్టిగా అరుస్తూ వెళ్లివచ్చే వారందరిపై కర్రలు, కత్తులతో దాడి చేశారు. దాదాపు అరగంట పాటు బీభత్సం సృష్టించారు. అక్కడికి చేరుకున్న పోలీసులను సైతం వీరు ప్రతిఘటించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, మిగిలిన వారు పరారయ్యారు. ఈ ఘటనలో గాయపడిన ఒక విద్యార్థి, వృద్ధుడిని ఆసుపత్రికి తరలించారు. ● ఇదే సమయంలో ధర్మవరంలోనూ మద్యం మత్తులో ముగ్గురు ఇదే విధంగా ప్రవర్తించారు. నిందితుల్లో ముగ్గురిది ఎస్.కోట కాగా, మరో వ్యక్తిది దేవరాపల్లి. ఇతనికి గతంలో నేర చరిత్ర ఉన్నట్లు సీఐ తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విజయనగరం బజారు బ్రాంచి, ఫోన్: 9912111486

బంగారు నగల వేలం ప్రకటన

క్రింది ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖాపెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపినను చెల్లించని కారణముగా బ్యాంకు నిబంధనలు ప్రకారం తేది 30-01-2026 శుక్రవారం సా॥ 5 గం॥లకు బ్యాంకు ఆవరణలో బంగారు ఆభరణములు వేలం వేయబడును.

ఖాతా నెంబరు	ఋణగ్రహీత పేరు/ చిరునామా	Gross బరువు	నికర బరువు	తీసుకున్న ఋణం	బకాయి మొత్తం
43965104527	నడిపిల్లి రామారావు S/o నడిపిల్లి అప్పలనాయుడు, చినబూరాడపేట, నెల్లిమర్ల (మ), విజయనగరం జిల్లా, పిన్- 535 280	4.43 గ్రాములు	4 గ్రాములు	22,000/-	15,442/-

షరతులు: (1) వేలములో పాల్గొనువారు 5,000/- రూ॥ (ఐదువేల రూపాయిలు) సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలెను. (2) వేలంలో ఆభరణములు పొందని వారికి సెక్యూరిటీ డిపాజిట్ వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) వేలంలో ఆభరణములు పొందినవారు సెక్యూరిటీ డిపాజిట్ మినహా మిగిలిన సొమ్ము చెల్లించి ఆభరణములను పొందవలెను. (4) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుట గాని, వాయిదా వేయుటకు గాని, నియమనిబంధనలను మార్చుటకు గాను, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (5) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. (6) బంగారం వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని బంగారం రుణానికి సర్దుబాటు చేయగా మిగిలిన మొత్తాన్ని వారికి గల ఇతర ఋణములకు జమ చేయబడును.

సం/- బ్రాంచ్ మేనేజర్, బజారు శాఖ, విజయనగరం

ట్రావెల్ బస్సులోంచి మంటలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విజయనగరం నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు విశాఖలో ముప్పు తప్పింది. కంచరపాలెం పోలీసుల కథనం ప్రకారం.. శ్రీతులసి ట్రావెల్స్‌కు చెందిన బస్సు గురువారం సాయంత్రం విజయనగరం నుంచి 17 మంది ప్రయాణికులతో బెంగళూరుకు బయల్దేరింది. విశాఖలోని తాటిచెట్లపాలెం హైవే సిగ్నల్ పాయింట్ వద్దకు వచ్చేసరికి బస్సులోని విద్యుత్తు తీగలకు షార్ట్ సర్క్యూట్ జరిగింది. కాలిన వాసన రావడాన్ని గుర్తించిన డ్రైవర్ చైతన్య.. బస్సును పక్కకు ఆపి పరిశీలించారు. అంతలోనే ముందుభాగం నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయి. డ్రైవర్ సూచనతో కొందరు ముందు ద్వారం ద్వారా, మరికొందరు అత్యవసర ద్వారాలు తెరిచి కిందకు దూకేశారు. కాసేపటికి అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రయాణికులను మరో బస్సులో బెంగళూరుకు పంపించారు.

చెత్త వేయొద్దని ఆందోళన

చెత్త వాహనాలను అడ్డుకున్న వెలమల కళ్లాల వాసులు

ఎస్.కోట: డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న పొగ కారణంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, ఇక్కడ చెత్త వేయొద్దంటూ పట్టణానికి చెందిన వెలమల కళ్లాల వాసులు గురువారం చెత్త తరలించే వాహనాలను అడ్డుకున్నారు. చెత్త తీసుకొస్తున్న రెండు వ్యాన్లు, రెండు ట్రాక్టర్లను అడ్డుకుని, ఆందోళన చేశారు. ఈవో చంద్రశేఖర్, శానిటరీ మేస్త్రీ కృష్ణ నచ్చజెప్పినా అంగీకరించలేదు. దీంతో డీఎల్‌పీవో శిరీష, ఎంపీడీవో సతీష్ వారితో మాట్లాడి చెత్త వేయకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

నిరాశ్రయుల వసతి గృహం తనిఖీ

విజయనగరం పట్టణం: పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. హోంలో బాధితులతో మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు. పడక గదులను పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం మహారాజా ప్రభుత్వ సాంస్కృత ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న లీగల్ లిటరసీ క్లబ్‌ను సందర్శించారు. విద్యార్థులకు న్యాయ అవగాహన కల్పించారు. హెచ్ఎం లలితకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి కృష్ణప్రసాద్

చట్టాలపై అవగాహన అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణరాజు

నెల్లిమర్ల, ఎల్.కోట, జామి: పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని ఎంపీడీవో రామకృష్ణరాజు, ఎస్సై గణేష్ సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల చిన్నారులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి విషయాలను ప్రధానోపాధ్యాయులు వివరించాలన్నారు. ● ఎల్.కోటలో ఎస్సై నవీన్, ఎంఈవోలు కూర్మారావు, శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులతో సమావేశమయ్యారు. ● ఎస్.కోట రూరల్ సీఐ అప్పలనాయుడు జామి పోలీసుస్టేషన్‌లో ప్రిన్సిపాళ్లతో సమావేశం అయ్యారు. ఎస్సై వీరజనార్దన్, ఎంఈవో జయశ్రీ పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank — ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్

డి.నెం: 47-10-15, మొదటి అంతస్తు, ఎ.జి.ఎవెన్యూ, పొలాక్స్ స్కూల్ ఎదురుగా, రెండవ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం-16

1) మెస్సర్స్ శ్రీ మద్ది ఆంజనేయ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, ప్రొప్రయిట్రిక్స్ శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ, షాప్ నెం.117 & 217, మెడ్‌ప్లస్ ఎదురుగా, కంటోన్మెంట్, విజయనగరం 535003.

2) శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ, భర్త : లేటు రుక్మయ్య, కొత్త డి.నెం. 11-2-189, పాత డి.నెం.8-3-84, ఏలూరు వారి వీధి, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447. ...ఋణగ్రహీత/లు

3) శ్రీ మహంకాళి రూపేష్ గుప్తా, తండ్రి : లేటు రుక్మయ్య, కొత్త డి.నెం.11-2-189, పాత డి.నెం.8-3-84, ఏలూరు వారి వీధి, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447.

4) శ్రీ ప్రగడ సోంప్రకాష్, తండ్రి: పి.ఆంజనేయులు, డి.నెం.4-80, దేవులపల్లె గ్రామం, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా-534447 ...హామీదారు/లు

అయ్యా / అమ్మా,

విషయం: మెస్సర్స్ శ్రీ మద్ది ఆంజనేయ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, ప్రొప్రయిట్రిక్స్ శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ (ఖాతా నెం. 1436280000000706 + ఖాతా నెం.1436809000000290) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) క్రింద బ్యాంకు వద్ద ఉన్న స్థిరాస్తుల అమ్మకం కొరకు నోటీసు - సర్ఫేసి చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల రిడంప్షన్ హక్కుగురించి ముందస్తు అమ్మకం ప్రకటన

క్రింది సంతకందారుడు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, విజయనగరం బ్రాంచ్, విజయనగరం అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) లోని సెక్షన్ 13 (12) క్రింద లభించిన అధికారాలు వినియోగించుకొని తేది.18.09.2025న పై ఋణగ్రస్తులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. సదరు ఋణగ్రహీతలు తీసుకున్న ఋణ బకాయిలు నిమిత్తం నోటీసులో వివరించిన బకాయి రూ.1,66,44,536.25 పై (అక్షరాల ఒక కోటి అరవై ఆరు లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల ముప్పై ఆరు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) (ఖాతా నెం.1436280000000706 రూ.1,57,79,134.87 పై. + ఖాతా నెం.1436809000000290 రూ.8,65,401.38 పై.) తో పాటు జరిగే వడ్డీ మరియు దానిపై అయిన సంబంధిత ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్ మొత్తాన్ని మీరు సదరు నోటీసు చేరిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా, సెక్షన్ 13 (2) (నిబంధనలు) క్రింద కోరడమైనది. పైన వివరించిన బకాయి మొత్తాలను మీరు చెల్లించనందున క్రింది సంతకందారుడు సర్ఫేసి చట్టం 2002 నందు సెక్షన్ 13(4) లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్ 6/8 నిబంధనల క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని షెడ్యూలులో వివరించిన ఆస్తిని తేది.29.12.2025న దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకొని మరియు తేది.31.12.2025న ఈనాడు మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించడం జరిగింది.

సెక్యూర్డ్ స్థిరాస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత దిగువ సంతకందారుడు వాటిని విక్రయించుటకు నిర్ణయించారు. తదనుగుణంగా 2002 సర్ఫేసి చట్టంలోని నిబంధనలు 6(1) మరియు 8(5) ప్రకారం దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని, దిగువ వివరించిన ఏ ఒక్క పద్ధతినైనా పాటిస్తూ విక్రయించుటకు నిర్ణయించడమైనది.

(ఎ) సెక్యూర్డ్ ఆస్తులు లావాదేవీలు చేయు పార్టీలు లేదా ఆస్తులు కొనుగోలులో ఆసక్తి గల వారి నుంచి కొటేషన్లు కోరడం లేదా
(బి) ప్రజల నుంచి టెండర్లు కోరడం లేదా
(సి) బహిరంగ వేలం / ఇ-వేలం నిర్వహించడం లేదా
(డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా

స్థిరాస్తిని తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టం 2002 లోని సెక్షన్ 13 నందు సెక్షన్ (8) నిబంధనల ప్రకారం దిగువ సంతకందారుడు మీకు రూల్ 6(2) మరియు 8(6) క్రింద 30 రోజుల నోటీసును పంపబడుతుంది. ఈ సెక్షన్ యొక్క నిబంధన మీ తక్షణ సూచన కొరకు క్రింద జతచేయబడినది.

సెక్షన్ 13 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్

8) సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క మొత్తం బకాయితో పాటు కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులు, బహిరంగ వేలం నోటీసును ప్రచురించే తేదీకి ముందు, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయడానికి లేదా పబ్లిక్ లేదా ప్రైవేట్ ఒప్పందం నుండి కొటేషన్లు ఆహ్వానించడానికి ముందు చెల్లించినచో.

(i) సెక్యూర్డ్ ఆస్తులను సెక్యూర్డ్ ఋణదాత లీజు కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయకూడదు ; మరియు

(ii) ఈ సబ్ సెక్షన్ క్రింద అటువంటి మొత్తాన్ని టెండర్ చేయడానికి ముందు, లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా చర్య తీసుకున్నట్లయితే, అటువంటి సెక్యూర్డ్ ఆస్తులను లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా తదుపరి చర్య తీసుకోరాదు.

పైన పేర్కొన్న వాటి దృష్ట్యా, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు భవిష్యత్ వడ్డీ, అన్ని ఖర్చులు మరియు ఛార్జీలతో పాటు క్రింద పేర్కొన్న మొత్తం బకాయిలను చెల్లించవలెను. అటుల చెల్లించుటలో విఫలమైనచో దిగువ సంతకందారు సదరు చరాస్తులు/స్థిరాస్తులను పైన తెలిపిన ఏదైనా పద్ధతి ద్వారా విక్రయించుటకు చర్యలు తీసుకొనగలరు. అన్ని సంబంధిత పక్షాల ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన పద్ధతులను అనుసరించవచ్చు.

చెల్లించాల్సిన బకాయిల వివరాలు :

క్ర.సం.	ఋణ సౌకర్యం	అకౌంట్ నెంబర్	తేది.31.12.2025 నాటికి బకాయి మొత్తం
1	SOD - Real Estate	1436280000000706	రూ.1,59,38,724.87 పై
2	Working Capital Term Loan - GECL	1436809000000290	రూ.8,96,463.38 పై
		మొత్తం	రూ.1,68,35,188.25 పై

షెడ్యూల్ ఆస్తి వివరములు

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం (గ్రామం మరియు మండలం, సుబ్బారెడ్డి కాలనీ, ఏలూరివారి వీధి, కొత్త డి.నెం.11-2-189, పాత డి.నెం.8-3-84, అసెస్‌మెంట్ నెం.1142003519, ఆర్.ఎస్.నం. 298/2 మరియు 3 రెవెన్యూ వార్డ్ నెం.11 వద్ద ఉన్న 496.37 చ.గ.లలో (342.19 చ.గ.లలో ఐటమ్-1, 135.62 చ.గ.లలో ఐటమ్-2 మరియు 18.56 చ.గ.లలో ఐటమ్-3) స్థలము అందుగల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ మరియు మొదటి అంతస్తు నివాస భవనం శ్రీమతి మహంకాళి సాయి సత్య అన్నపూర్ణ పద్మజ, భర్త : లేటు రొక్కయ్య గారి పేరున రిజిష్టర్డు పార్టేషన్ డీడ్ నెం.7998/2010, తేది.18.11.2010 & రెక్టిఫికేషన్ డీడ్ నెం.624/2018, తేది.03.03.2018 ప్రకారం కలదు. మరియు మా బ్యాంకు వారికి ఎమ్‌టిడి నెం.5663/2018, తేది.07.09.2018 ప్రకారం తనఖా చేయబడినది దీనికి హద్దులు :

ఐటమ్ నెం.1 : 342.19 చ.గ.లు విస్తీర్ణం ఆస్తినకు హద్దులు : ఉత్తరం : 68 అడుగులు కొండురి కృష్ణారావు గారి స్థలము మరియు భవనము, తూర్పు : 44.6 అడుగులు దిగువ ఐటమ్ నెం.2 లో తెలిపిన స్థలము, పడమర : 45.9 అడుగులు పంచాయితీ రోడ్డు, దక్షిణం : 68.6 అడుగులు మహంకాళి రామం గారి స్థలము.

ఐటమ్ నెం.2 : 135.62 చ.గ.లు విస్తీర్ణం ఆస్తినకు హద్దులు : ఉత్తరం : 31.9 అడుగులు కొండురి కృష్ణారావు గారి స్థలము మరియు భవనము మరియు దిగువ తెలిపిన ఐటమ్ నెం.3 స్థలము, తూర్పు : 45.6 అడుగులు మహంకాళి గంగరాజు గారి ప్రహరీగోడ, పడమర : 44.6 అడుగులు పైన ఐటమ్ నెం.1 లో తెలిపిన స్థలము, దక్షిణం : 22.6 అడుగులు మహంకాళి రామం గారి స్థలము మరియు భవనము.

ఐటమ్ నెం.3 : 18.56 చ.గ.లు విస్తీర్ణం ఆస్తినకు హద్దులు : ఉత్తరం : 18.9 అడుగులు చిత్తపూడి రామకృష్ణ గారి స్థలము, తూర్పు : 6 అడుగులు మహంకాళి గంగరాజు గారి ప్రహరీగోడ, పడమర : 17.3 అడుగులు కొండురి కృష్ణారావు గారి స్థలము మరియు ఇల్లు, దక్షిణం : 10 అడుగులు ఐటమ్ నెం.2 లో తెలిపిన స్థలము.

ఈ పై హద్దుల మధ్య 496.37 చ.గ.లు (ఐటమ్-1-342.19 చ.గ.లు, ఐటమ్-2- 135.62 చ.గ.లు మరియు ఐటమ్-3-18.56 చ.గ.లు) అన్ని ఉపయోగ యాజమెంట్ హక్కులు మొదలగు వాటితో కలదు.

దయచేసి ఈ నోటీసును సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2) మరియు 8(6) ప్రకారం నోటీసుగా పరిగణించగలరు.

గమనిక : ఒకవేళ మీరు ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు మొత్తం బకాయిలను అన్ని ఖర్చులు మరియు ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి భవిష్యత్ వడ్డీని చెల్లించుటలో విఫలమైనచో, ఆస్తి రిజర్వు ధర, వేలం తేది మొ॥ పూర్తి వివరాలతో కూడిన ప్రత్యేకమైన వేలం/అమ్మకం ప్రకటింపబడును.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 19.01.2026

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
విజయనగరం బ్రాంచ్, విజయనగరం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఎస్.కోట: మండలంలో 33/11కేవీ తెన్నుబొడ్డవర సబ్ స్టేషను పరిధిలోని భర్తాపురం ఎస్టీ కాలనీ, రాయవానిపాలెం, అడ్డతీగ, రాజీపేట, పెదఖండేపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని ఈఈ జి.సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

విజయనగరం గ్రామీణం: మహిళలు ఆర్థికంగా బలోపేతమై. . కుటుంబాలతో ఆనందంగా జీవితం గడపాలనేది ప్రభుత్వ లక్ష్యమని వెలుగు ఏపీఎం స్వామి చెప్పారు. మండల సమాఖ్య కార్యాలయంలో ఈనారీ, సీఆర్‌పీలకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మహిళా సంఘానికి అవసరం మేర రుణాలందిస్తామని వివరించారు. వెలుగు ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలందరికీ వివరించాలన్నారు.

కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు చేస్తూ అతని బంధువులు, గ్రామస్థులు కొప్పెర్లలో గురువారం ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రంలోని పపడాహండి సమితిలోని భామినిలో ఉన్న విజయనగర్ బయోటెక్ సంస్థలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న మండలంలోని కొప్పెర్ల గ్రామానికి చెందిన రామలింగాచారి(45) ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో అతన్ని జిల్లా కేంద్రాసుపత్రికి తీసుకురాగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పరిశ్రమలో కాలుష్యం కారణంగానే మృతి చెందారని, యాజమాన్యమే కారణమని బంధువులు ఆరోపించారు. కొప్పెర్లలోని ఆ పరిశ్రమ అనుబంధ యూనిట్ వద్ద వారు మృతదేహంతో ఆందోళనకు దిగారు. స్థానిక నాయకులు, యూనియన్ నాయకులు యాజమాన్యంతో చర్చించారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారంతో పాటు అతని భార్య శారదకు ఉద్యోగం, పిల్లల చదువులు పూర్తయ్యే వరకు ఖర్చులు భరించేందుకు యాజమాన్యం అంగీకరించింది. దీంతో ఆందోళన విరమించగా, కుటుంబ సభ్యులు మృతదేహానికి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

రామలింగాచారి (పాతచిత్రం)

డ్రైవింగ్‌లో అప్రమత్తంగా ఉండాలి

అయ్యన్నపేట: ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే ఆర్టీసీ చోదకులు డ్రైవింగ్‌లో అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ గోవిందరావు సూచించారు. రహదారి ప్రమాదాల నివారణపై విజయనగరం ఆర్టీసీ డిపో వద్ద చోదకులకు గురువారం అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సీఐ సూరినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

ఎస్.కోట: తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, విశాఖ పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు పట్టాభిరామ్‌లను రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టరు సుబ్బలక్ష్మి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గాజువాకలో పార్టీ కార్యాలయంలో పల్లాను కలిసి సాలువాతో సత్కరించారు. నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు వివరించారు. మధ్యాహ్నం ఎంవీపీ కాలనీలోని కార్యాలయంలో పట్టాభిరామ్‌ను కలిశారు. ఈమె వెంట ఎంపీపీ సోమేశ్వరరావు, సర్పంచులు సంతోషి కుమారి, రమణ ఉన్నారు.

నేడు స్టాండింగ్ కమిటీ సమావేశం

విజయనగరం పట్టణం: నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మేయరు వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన జరగనుంది. ఇందుకోసం 40 అంశాలతో కూడిన అజెండాను రూపొందించామని కమిషనరు అప్పలరాజు తెలిపారు.

క్రీడాభివృద్ధికి కృషి

కొత్తవలస: విశాఖ పోర్టు ట్రస్ట్‌లో వాలీబాల్ శిక్షకుడుగా ఉద్యోగ విరమణ పొందిన కొత్తవలసకు చెందిన జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు సూరిబాబును కొత్తవలసలో గురువారం సత్కరించారు. జిల్లా వాలీబాల్ అసోసియేషన్ మాజీ గౌరవాధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ, క్లబ్ ఛైర్మన్ అప్పారావు, న్యాయవాది మహేంద్ర సత్కరించి జ్ఞాపిక అందజేశారు. వాలీబాల్ క్రీడాభివృద్ధికి సూరిబాబు కృషి మరువలేమన్నారు. ఈ సందర్భంగా విశాఖ సాయి హాస్టల్, కొత్తవలస ఎస్‌కే వాలీబాల్ అకాడమీ జట్ల మధ్య వాలీబాల్ పోటీ నిర్వహించారు.

సత్కరిస్తున్న సభ్యులు

మెగా జాబ్ మేళా నేడు

భోగాపురం, న్యూస్‌టుడే: పూసపాటిరేగలోని ఎస్వీఎస్ఆర్ కళాశాలలో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా గురువారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు తెలిపారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ మేళాలో 17 బహుళజాతి సంస్థలకు చెందిన పరిశ్రమలు పాల్గొంటాయన్నారు.

ఎస్.కోట డిగ్రీ కళాశాలలో...

ఎస్.కోట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 24న (శనివారం) మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ కేశవరావులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించే ఈ మేళాలో ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, ఏదైనా పీజీల్లో ఉత్తీర్ణత సాధించిన 35ఏళ్ల లోపు వారు పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్ https://naipunyam.ap.gov.inలో నమోదు నమోదు చేసుకోవాలన్నారు.

ఓటు నమోదుపై అవగాహన

ఎస్.కోట: పట్టణంలోని ఏజీఎల్ డిగ్రీ కళాశాలలో ఓటు నమోదు, హక్కులు, బాధ్యతలపై వేదిక వ్యవస్థాపకులు దొడ్డి సూర్యారావు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ భవానీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్నికల విభాగం సిబ్బంది మురళీ చేర్పులు, మార్పులు, సవరణలను వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

ఎస్.కోట: మండలంలోని అమ్మపాలెం సమీప మామిడితోటలో గురువారం సాయంత్రం జూదం ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 27,500 నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని సీఐ నారాయణమూర్తి తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామన్నారు.

శునకాలకు శస్త్రచికిత్సలు

విజయనగరం పట్టణం: నగరంలో వీధి కుక్కలను పట్టుకుని శస్త్రచికిత్స కేంద్రాలకు తరలిస్తున్నట్లు కమిషనరు కె.అప్పలరాజు తెలిపారు. ప్రజారోగ్య అధికారి కె.సాంబమూర్తితో కలిసి నియంత్రణ చర్యలను గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నగరంలో సంచరిస్తున్న కుక్కలకు చాలావరకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్‌తో పాటు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేపడుతున్నామన్నారు. పెంపుడు శునకాలకు కూడా వ్యాక్సినేషన్ తప్పనిసరి అన్నారు. నగరంలో విచ్చలవిడి పశుసంచారాన్ని ఉపేక్షించబోమన్నారు.

పైడిరాజుకు నివాళి

విజయనగరం కంటోన్మెంట్: దళిత ఉద్యమానికి రామవరపు పైడిరాజు సేవలు మరువలేనివని నేతలు గంటాన అప్పారావు, ఆతవ ఉదయభాస్కర్ అన్నారు. సాకేటి వీధిలో పైడిరాజు వర్ధంతి నాయకుడు భానుమూర్తి అధ్యక్షతన గురువారం జరిగింది. చిత్రపటానికి నివాళి అర్పించి, మాట్లాడారు.

పంచాయతీలు పరిశుభ్రతతో మెరవాలి

విజయనగరం గ్రామీణం, కొత్తవలస: పంచాయతీల అభివృద్ధిలో కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని జిల్లా పంచాయతీ అధికారి డి.వి. మల్లికార్జునరావు కోరారు. ద్వారపూడి చెత్త సంపద తయారీ కేంద్రంలో గ్రామస్థాయి పారిశుధ్యం మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై సహాయ ఎంపీడీవోలు, కార్యదర్శులకు జిల్లా స్థాయిలో గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పంచాయతీలు పరిశుభ్రంగా కనిపించాలన్నారు. చెత్త సంపద కేంద్రాల ద్వారా పంచాయతీలు ఆదాయం సముపార్జించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఏడీపీవో శిరీషారాణి, సమన్వయకర్త రమణ, సర్పంచి ఆదిలక్ష్మి, ఎంపీడీవో వెంకటరావు పాల్గొన్నారు.

కార్మికులతో డీపీవో మల్లికార్జునరావు

జోనల్ స్పెల్‌బీలో విద్యార్థి

వేపాడ: బక్కునాయుడుపేట పాఠశాల మూడో తరగతి విద్యార్థి కె.శశికాంత్ విశాఖపట్నంలోని తోటగురువు పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్పెల్‌బీ పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచాడు. ఉపాధ్యాయులు అభినందించారు.

పూర్వ విద్యార్థుల వితరణ

జామి: జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు సిమెంటు బెంచీలు కొనుగోలు చేసేందుకు రూ.22వేలు హెచ్ఎం శేఖర్‌కుమార్‌కు అందించారు. పాఠశాల పూర్వ విద్యార్థి విశ్రాంతి డీటీ చంద్రశేఖర్, అప్పలసూర్యనారాయణ, ప్రసాద్, లింగమూర్తి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందించారు.

సందడిగా సీతారాముల తీర్థం

కొత్తవలస: కుమ్మరవీధి దగ్గరున్న సీతారాముల ఆలయం తీర్థం గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి ఆలయానికి విశేషంగా తరలివచ్చి సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామిలకు పూజలు చేశారు.

సహాయనిధి చెక్కుల అందజేత

ఎల్.కోట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు గాను రూ.3.10 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అందించామని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ రత్నాజీ తదితరులున్నారు.

నేడు రక్తదాన శిబిరం

కొత్తవలస: మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా కొత్తవలసలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే లలితకుమారి ఒక ప్రకటనలతో తెలిపారు.

బాధితురాలికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

(c) eenadu

వైభవంగా ఆదిలక్ష్మి జాతర

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: గునుపూడి గ్రామదేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గురువారం రాత్రి రజక యూత్ ఆధ్వర్యంలో వార్షిక మహా జాతరను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభించి మాట్లాడారు. ప్రాచీన సంప్రదాయాలను గుర్తు చేస్తూ అమ్మవారి జాతరను యూత్ సభ్యులు, సంఘ పెద్దలు భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆలయం ఎదుట, గునుపూడి సోమేశ్వరాలయం ఎదుట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై శక్తి వేషధారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారి పవళింపు సేవ నిర్వహించారు.

← వరి కంకుల అలంకరణలో అమ్మవారి దర్శనం

సోమేశ్వరాలయం ఎదుట శక్తివేషధారుల నృత్యాలు

18 నుంచి పెద్దింట్లమ్మ ఉత్సవాలు

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేటికోట పెద్దింట్లమ్మ వార్షిక జాతర ఫిబ్రవరి 18 నుంచి మార్చి 3 వరకు జరగనున్న తరుణంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం పెద్దింట్లమ్మ దేవస్థాన ప్రాంగణంలో ఈవో కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. తాగునీరు, విద్యుత్తు, వైద్యం, పారిశుద్ధ్య నిర్వహణలో లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. ఫిబ్రవరి 28న జల దుర్గా సమేత గోకర్ణేశ్వరస్వామి కల్యాణ మహోత్సవానికి మంత్రి కందుల దుర్గేశ్ హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారన్నారు.

హెలికాప్టర్ రైడ్ ఏర్పాటు?.. జాతరకు వచ్చే భక్తులకు కొల్లేరు గురించి తెలిసేలా హెలికాప్టర్ రైడ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నిర్దేశిత రుసుము చెల్లించి కొన్ని నిమిషాల పాటు సరస్సును చుట్టి రావచ్చన్నారు. సామాన్యులు ఇందులో విహరించేలా ఎయిర్‌పోర్ట్ అథారిటీతో చర్చిస్తామని పేర్కొన్నారు.

రూ.500 కోట్లతో గేట్ల నిర్మాణం

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై కొట్టుకుపోవడానికి సిద్ధంగా ఉన్న రాష్ట్రంలోని పలు ఆనకట్ల గేట్ల నిర్మాణానికి సుమారు రూ.500 కోట్లు వెచ్చిస్తున్నామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. యలమంచిలి మండలం వై.వి.లంకలో కాజ డ్రెయిన్‌పై పునర్నిర్మించనున్న అవుట్‌ఫాల్ స్లూయిజ్‌కు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం ఆనకట్ట గేట్లకు రూ.250 కోట్లు, శ్రీశైలం గేట్లకు రూ.150 కోట్లు కేటాయించగా.. కర్ణాటకలోని తుంగభద్ర గేట్లకు సైతం మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోతే వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 42 మంది చనిపోతే పట్టించుకున్న నాథుడు లేకపోయాడని వైకాపా విధ్వంసాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం జల వనరులను గాడిలో పెడుతూ.. రైతు పక్షపాతిగా పనిచేస్తోందని తెలిపారు.

అధికార కాంక్షతోనే పాదయాత్ర ప్రకటనలు.. అధికారం మాటున దోపిడీలు, లూఠీలకు పాల్పడేందుకే జగన్ పాదయాత్ర చేస్తానని ప్రకటించారని, అంతేకాని ప్రజలపై ప్రేమతో కాదని నిమ్మల ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నంతసేపు తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమైన జగన్‌కు అధికారం కోల్పోయాక ప్రజలు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నారని అన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి రారనే గ్యారంటీ ఇస్తారా అని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారంటే జగన్ చేసిన విధ్వంసం గురించి అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర చరిత్రలో వైకాపా అంకం ఇక ముగిసినట్టేనని నిమ్మల జోస్యం చెప్పారు.

ఇక మురుగు.. భూగర్భంలో పరుగు

- తాడేపల్లిగూడెంలో తీరనున్న దీర్ఘకాలిక సమస్య
- అమృత్ 2.0లో రూ.88.18 కోట్ల కేటాయింపు

ఈనాడు డిజిటల్, భీమవరం, తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలకు డ్రెయినేజీ, మురుగునీటి ఇబ్బందులు తొలగనున్నాయి. ఏళ్లుగా నిలిచిపోయిన భూగర్భ మురుగు కాలువ వ్యవస్థ (యూజీడీ), మురుగు నీటి నీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ)లకు కూటమి ప్రభుత్వం అమృత్ 2.0లో భాగంగా నిధులు మంజూరు చేయడంతో ఫిబ్రవరి నెలాఖరులో పనులు మొదలు కానున్నాయి.

ఇదీ విషయం: తాడేపల్లిగూడెం ఒకటో పట్టణ పరిధిలో 2009లో రూ.61.50 కోట్ల అంచనాతో యూజీడీ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇందుకోసం రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్లను ఎక్కడికక్కడ ధ్వంసం చేసి మురుగు నీరు పారేందుకు భూమిలో తూరలు ఏర్పాటు చేశారు. రూ.28 కోట్ల విలువైన పనులు పూర్తిచేశారు. పైపులైన్ల అనుసంధాన ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఎన్నికలు వచ్చాయి. తీరా ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి.

అసంపూర్తిగా యానాదులకాలనీలోని శుద్ధి కేంద్ర నిర్మాణం

తర్వాత వచ్చిన నేతలెవరూ అటు వైపు కన్నెత్తి చూడలేదు. యూజీడీ గాడిన పడాలంటే మురుగు నీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. దీని కోసం గతంలో కడకట్ల శివారు యానాదుల కాలనీలో 3.98 ఎకరాల భూమిని కేటాయించారు. రూ.32.14 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయి.

ఇదీ ఉపయోగం: 2019లో వైకాపా హామీల్లో భాగంగా భూగర్భ కాలువ పూర్తి చేస్తుందనుకున్నా అడుగు ముందుకు పడలేదు. పైగా ఎస్టీపీ లేకపోవడంతో మురుగునీటిని శుద్ధి చేయకుండా ఏలూరు కాలువలో కలిపేస్తున్నారు. దాంతో అటు రైతులు, ఇటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగు పారక ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. కాలువలు, రోడ్లపైకి చేరడంతో దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. జిల్లాలో టైఫాయిడ్, డెంగీ బారిన పడుతున్న బాధితులు గూడెంలోనే అధికంగా ఉంటున్నారు. ఈ పనులు పూర్తయితే ప్రజలకు మురుగునీటి సమస్య తీరుతుంది.

✪ పట్టణ పరిధిలో వార్డులు - 18 ✪ నివాసితులు - సుమారు 60 వేల మంది ✪ కేటాయించిన నిధులు - రూ.88.18 కోట్లు

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, నరసాపురం, న్యూస్‌టుడే : అక్రమ లేఅవుట్లు, అనధికారిక ప్లాట్ల క్రమబద్ధీకరణకు చేపట్టిన ఎల్‌ఆర్‌ఎస్ గడువు నేటితో ముగియనుంది. గతేడాది జులైలో మొదలుపెట్టిన ఈ ప్రక్రియకు అనుకున్న స్థాయిలో స్పందన రాకపోవడంతో రెండు సార్లు పొడిగించారు. అయినా అందిన దరఖాస్తుల్లో అరకొర సమాచారం ఉండటంతో ఎంత మేరకు ఆమోదిస్తారో చూడాలి.

అలాగే అంటారు.. అయిపోయిందంటారు

నేటితో ముగియనున్న ఎల్‌ఆర్‌ఎస్ గడువు

జిల్లాలోని మున్సిపాలిటీల్లో 778.059 ఎకరాల్లో అనుమతులు తీసుకోకుండా 296 లేఅవుట్లు వేశారు. నరసాపురంలో సుమారు 93 నాన్ లేఅవుట్లు గుర్తించగా కేవలం 80 దరఖాస్తులే వచ్చాయి. ఒక్కో లేఅవుట్‌లో తక్కువలో తక్కువ అయిదు ప్లాట్లు వేసుకున్నా 450 అవుతాయి. కానీ ఆ స్థాయిలో దరఖాస్తులు రాలేదు. కొన్నిచోట్ల అధికారులకు ముడుపులు ముట్టజెప్పామని, మళ్లీ ఎలా చెల్లిస్తామని, వారే చూసుకుంటారని చాలామంది వెనకడుగు వేశారు.

మున్సిపాలిటీ దరఖాస్తులు (ఈ నెల 22 నాటికి)	
తణుకు	207
తాడేపల్లిగూడెం	450
నరసాపురం	80
భీమవరం	594
పాలకొల్లు	135

చిరునామా కష్టం.. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోయామని ఎంతో మంది ఫిర్యాదు చేశారు. అప్పట్లో వాటిని బుట్టదాఖలు చేయడంతో కూటమి ప్రభుత్వం వచ్చాక క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది. అనుమతులు తీసుకోని లేఅవుట్లలో ప్లాట్ల యజమానుల చిరునామా తెలుసుకోవడం కష్టంగా మారింది. వచ్చిన దరఖాస్తుల్లో అరకొర సమాచారం ఉంటుందని, పూర్తి దస్త్రాలు సమర్పించడం లేదని అధికారులు చెబుతున్నారు.

ఆరోగ్య కిట్లు వచ్చేశాయ్!

మార్టేరు, అత్తిలి గ్రామీణ, కాళ్ల, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వైద్య భరోసా కల్పించేలా కూటమి ప్రభుత్వం ఆరోగ్య రక్ష కిట్లు సరఫరా చేసింది. చిన్నారులకు గాయాలైనప్పుడు, జ్వరం, దురదలు వంటి సమస్యలు వచ్చినప్పుడు ప్రాథమిక చికిత్స చేసేందుకు ఈ కిట్లు ఉపయోగపడనున్నాయి.

గత ప్రభుత్వ హయాంలో ఈ కిట్ల సరఫరాను నిలిపివేయడంతో పిల్లలకు చిన్నపాటి గాయాలైనా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు పెట్టాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని గుర్తించిన కూటమి ప్రభుత్వం ప్రాథమిక చికిత్స కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది.

అంగన్‌వాడీలకు సరఫరా చేసిన మందులు

మందులు ఇవే.. పిల్లలకు జ్వరం, విరేచనాలు తగ్గడానికి సిరప్, కళ్లు ఎర్రబడటం, చెవిపోటు వంటి సమస్యలకు చుక్కల మందు, దురదల నివారణకు ద్రావణం, గాయాలైనప్పుడు చికిత్సకు అయోడిన్, దూది, గాజు వస్త్రం, బ్యాండేజీలు ఈ కిట్‌లో ఉన్నాయి. దీనిలో ఉండే మందులు, ఇతర వస్తువుల వివరాలతో పాటు వాటిని ఏ వయసు వారి కి ఎంత మోతాదులో వాడాలో తెలిపే పత్రాలను ఉంచారు. చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు సైతం వీటిని ఉపయోగించుకునే అవకాశం ఉంది. కిట్లు ఆయా ప్రాజెక్టుల కార్యాలయాలకు చేరాయని.. వీటిని త్వరలోనే కేంద్రాలకు అందిస్తామని ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి తెలిపారు.

జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు	7
అంగన్‌వాడీ కేంద్రాలు	1,626
చిన్నారుల సంఖ్య	22,189

శాంతి భద్రతల్లో రాజీ లేదు: ఎస్పీ



మాట్లాడుతున్న అద్నాన్ నయీం అస్మి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: శాంతి భద్రత పరిరక్షణలో రాజీపడే ప్రసక్తి లేదని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ అపరిష్కృత కేసులను పరిష్కరించాలని పోలీసులను ఆదేశించారు. జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో దూరదృశ్య మాధ్యమ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. డిసెంబరు నెలకు సంబంధించిన నేరాలపై సమీక్షించారు. డయల్ 112కు స్పందన విషయంలో పోలీసులు చురుగ్గా వ్యవహరించాలన్నారు. నేరస్థులకు న్యాయస్థానాల్లో శిక్షలు పడేలా చూడటంలో కోర్టు కానిస్టేబుళ్లు కీలకమన్నారు. ప్రార్థనా మందిరాలు, దేవాలయాల దగ్గర సీసీ కెమెరాల పనితీరు పరిశీలించాలని ఆదేశించారు. అదనపు ఎస్పీ వి.భీమారావు, డీఎస్పీలు రఘువీర్ విష్ణు, జి.శ్రీవేద, డి.విశ్వనాథ్, సీఐలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రాంబాబు, అహ్మదున్నీషా పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు గురువారం కొనసాగాయి. శశి ఇంజినీరింగ్ కళాశాలలో 239 మందికి నలుగురు, వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో 298 మందికి నలుగురు, భీమవరంలోని డీఎన్నార్ కళాశాల కేంద్రంలో 200 మందికి ముగ్గురు, విష్ణులో 100 మందికి ఒకరు గైర్హాజరయ్యారు.

తప్పుల తడక.. మార్చడం కుదరక

☆ యలమంచిలి మండలం కట్టుకాలువ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు కుమార్తె జనన ధ్రువీకరణ వివరాలు నరసాపురం పురపాలికలో నమోదయ్యాయి. ఇంటి పేరు వల్లబడికి బదులుగా వల్లపాటిగా నమోదు చేశారు. ఇంటి పేరు సరిచేయాలని మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోగా ఎటువంటి కారణం చూపకుండానే దరఖాస్తును తిరస్కరించారు.

☆ ఆచంటకు చెందిన కాండ్రేకుల సత్యనారాయణ కుమారుడి జనన ధ్రువీకరణ వివరాలు తణుకు పురపాలికలో నమోదయ్యాయి. అప్పట్లో ముద్దుగా పిలుచుకునే పేరు బాబు అని ధ్రువపత్రంలో నమోదు చేశారు. ప్రస్తుతం ఆధార్ ప్రకారం పేరు మార్పునకు మీసేవ కేంద్రం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా తిరస్కరణకు గురైంది.

జనన వివరాల నమోదులో నిర్లక్ష్యం

గొల్లలకోడేరు (పాలకోడేరు), భీమవరం టూటౌన్, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల వివరాలు ఆధార్, జనన ధ్రువపత్రంలో ఒకే విధంగా ఉండాలి. కానీ చాలా మంది జనన ధ్రువపత్రాల్లో వివరాలు తప్పుల తడకలుగా నమోదయ్యాయి. దీంతో సరిచేసుకునేందుకు మీసేవ, గ్రామ సచివాలయాలకు పరుగులు తీస్తున్నారు. నోటరీతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాల నకళ్లను జత చేస్తున్నా తిరస్కరణకు గురికావడంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు నేరుగా మున్సిపాలిటీ కార్యాలయాలకు వెళ్లి ఆరా తీస్తున్నా అధికారుల నుంచి సరైన సమాధానం రావడం లేదు.

నమోదు సమయంలో... ప్రస్తుతం ఆధార్‌కార్డుల్లో తప్పుగా నమోదైన విద్యార్థుల పేరు, చిరునామా, తల్లిదండ్రుల పేర్లను సరిచేయడానికి జనన ధ్రువపత్రం తప్పనిసరి. అయితే జనన ధ్రువీకరణ సమయంలో పూర్తి వివరాలు సేకరించకుండానే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. పలువురి జనన ధ్రువపత్రాల్లో తల్లిదండ్రుల పేర్లతో పాటు చిరునామా వివరాలు కూడా ఉండటం లేదు. పిల్లల పేరుకు బదులుగా బాబు, పాప, బుజ్జి తదితర పేర్లు నమోదు చేస్తున్నారు. వీటిని సరిచేయించుకోవడానికి తల్లిదండ్రులు నానాయాతన పడుతున్నారు. జనన ధ్రువపత్రాల్లో తప్పుల సవరణకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

జిల్లాలో మున్సిపాలిటీలు - 5 పంచాయతీలు - 409
గత ఏడాది జనన నమోదు సంఖ్య
పురుషులు - 12,890 మహిళలు - 12,352

ప్రతిభ వెంట.. పతకాల పంట 12లో అక్కను పెంచుకొని.. చనిపోయేలా చేసి

సహకారానికా.. స్వాహాకార్యానికా..

వైకాపా హయాంలో లాడ్జి నిర్మాణంలో అవినీతి బాగోతం!

ఈనాడు-ఏలూరు: వైకాపా హయాంలో ఆ పార్టీ నేతలు సహకార సంఘాలు, బ్యాంకులను ఆర్థికంగా దెబ్బతీసిన సంగతి తెలిసిందే. చివరకు జిల్లా మార్కెటింగ్ సొసైటీనీ (డీసీఎంఎస్) వదల్లేదు. ఎరువులు, సూపర్‌బజార్, షాపింగ్ కాంప్లెక్సుల ఆదాయాన్ని పప్పుబెల్లాల్లా ఖర్చు పెట్టేసి అందినకాడికి దండుకున్నారు.

ఉమ్మడి జిల్లాకు ఏలూరులో ప్రధాన కార్యాలయం ఉంది. ఆ ప్రాంగణంలో ఉన్న ఓ పాత భవనంలో 15 గదులతో మూడేళ్ల క్రితం లాడ్జి నిర్మాణానికి తెరదీశారు. రూ.25 లక్షలకు పైగా ఖర్చు చేశారని చెబుతున్నా పనులు ఆ స్థాయిలో లేవు. పైగా అవి అసంపూర్తిగా వెక్కిరిస్తున్నాయి. నిర్మాణ సామగ్రి ముందుగానే కొనుగోలు చేసి వదిలేయడంతో దుమ్ము, ధూళి పేరుకుపోయి పాడైపోతోంది.

కారిడార్‌లో టైల్స్, మార్బుల్స్

ఎలా అనుమతించారు?.. అక్కడ పని చేసే ఉద్యోగులకే లాడ్జి నిర్మిస్తున్నారనే విషయం తెలియని పరిస్థితి. ఒకవైపు ఆ ప్రాంగణంలో సూపర్‌బజార్, ఎరువుల గోదాము, జనరిక్ ఫార్మసీ ఇలా అనేకం ఉండటంతో నిత్యం జనం, రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఏరికోరి అక్కడే లాడ్జి ప్రతిపాదించడం ఏమిటి? అసలు డీసీఎంఎస్ చేయాల్సిన పని ఇది కాదని రైతులకు ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ సామగ్రి వంటివి అందజేసి వారికి సహాయపడాలని ఉద్యోగులే అంటున్నారు. మరి లాడ్జి ఎందుకోసం నిర్మిస్తున్నారో అర్థం కాలేదు. దీనిపై విజిలెన్స్ విచారణ కోరతామని నాయకులు తెలిపారు

చేయాల్సిన పనులు బోలెడు.. మూడేళ్ల క్రితం ప్రారంభించినా ఇప్పటికీ పూర్తి కాలేదు. గదుల్లో మార్బుల్స్, టైల్స్ వంటివి అతికించాలి. విద్యుత్తు సౌకర్యం, ఇంటీరియర్ పనులు చేయాలి. గదులకు తలుపులు బిగించలేదు. కొంతమేర సున్నాలు వేశారు. నిర్మాణ పనులు కాకుండా సీలింగ్ చేయడం, వైరింగ్ కనెక్షన్ ఇవ్వడం గమనార్హం. ఇదిలా ఉంటే టైల్స్, విద్యుత్తు సామగ్రి, సిమెంట్, ఇటుకలు తదితర సామగ్రి మూలనపడి ఉన్నాయి. దీనిపై విజిలెన్స్ విచారణ చేస్తేనే ప్రభుత్వ ఆదాయానికి ఎంత నష్టం వాటిల్లిందో వెలుగులోకి వస్తుంది. డీసీఎంఎస్ ఇన్‌ఛార్జి బిజినెస్ మేనేజర్ కృష్ణమోహన్‌ను వివరణ కోరగా మూడేళ్ల క్రితం రూ.40 లక్షలతో చేపట్టామని, ఇప్పటికే రూ.25 లక్షలు ఖర్చు పెట్టామన్నారు. మరో ఆర్నెల్లలో పూర్తి చేస్తామని చెప్పారు.

పడేటప్పుడు చెప్పమ్మా.. పక్కకు పోతాం..

వాసవీ పెనుగొండ మండలం వెంకట్రామపురం పంచాయతీ కార్యాలయ(అందులోనే గ్రామ సచివాలయం కూడా నిర్వహిస్తున్నారు.) భవనం సుమారు నాలుగు దశాబ్దాల కిందట నిర్మించారు. ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరింది. శ్లాబ్ పెచ్చులూడి పడుతుండటంతో విధులు నిర్వహించేందుకు సిబ్బంది భయపడుతున్నారు. నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని పంచాయతీరాజ్ డీఈ ఎన్.కృష్ణమూర్తి తెలిపారు. - **న్యూస్‌టుడే, వాసవీ పెనుగొండ**

సాగులో.. డ్రోనోదయం

రైతులకు క్యాబ్ తరహాలో సేవలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతన్నలకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి సాగుకు సాయం అందిస్తోంది. అలాగే రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సాగుకు సాయపడేలా రైతులు, మహిళలకు 80 శాతం రాయితీపై డ్రోన్లు అందజేసింది. వీటి సేవలు రైతులకు మరింత చేరువ చేసేలా చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రజా రవాణాలో క్యాబ్ మాదిరి ఉబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి అవసరమైన వారు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తోంది. దాని ద్వారా కేవలం 15 నిమిషాల్లో ఎకరా విస్తీర్ణంలో రైతులు ఎరువులు పిచికారీ చేసుకోవచ్చు.

సమయం, ఖర్చు ఆదా.. డ్రోన్ సేవలను ఆన్‌లైన్ చేయడంతో రైతులకు సమయం, ఖర్చు చాలా ఆదా అవుతాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు అన్నారు.

పురుగు మందుల పిచికారీకి పంపుతున్న ఆపరేటర్

జిల్లాలో రాయితీపై అందించిన డ్రోన్లు: 43
సాగు విస్తీర్ణం : 2.30 లక్షల ఎకరాలు

ఎలా పొందవచ్చు

● గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి 'ఉబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రైతు చరవాణి సంఖ్య, వివరాలు నింపాలి. మన లొకేషన్ ఆధారంగా సమీపంలో ఉన్న డ్రోన్లను చూపిస్తుంది. దాని ఆధారంగా బుక్ చేసుకోవచ్చు.

● గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన డ్రోన్ దీదీ, సేవల గోడ పత్రికలోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, డ్రోన్ సేవలను ఉపయోగించుకోవచ్చు.

మన్యంలో పులి

అయిదు ఆవుల హతం

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం పందిరిమామిడిగూడెం, కామవరం, గుబ్బల మంగమ్మ గుడికి వెళ్లే మార్గం, అంతర్వేదిగూడెం, నాగులగూడెం గ్రామాల పరిసరాల్లో పెద్దపులి సంచరిస్తోంది. దీంతో రెండు రోజులుగా మన్యంలో భయాందోళనలు నెలకొన్నాయి. అంతర్వేదిగూడెం, నాగులగూడెం గ్రామాల సమీప పొలాల్లోని పశువుల కొట్టాల్లో కట్టేసి ఉన్న పశువులపై బుధవారం రాత్రి పెద్దపులి దాడి చేసి కొవ్వాసి దూలయ్య, మల్లం కాంతమ్మలకు చెందిన మూడు ఆవులను హతమార్చింది. గురువారం రాత్రి కాంతమ్మకు చెందిన మరో రెండు ఆవులను చంపేసింది. కొట్టాల వద్దకు మళ్లీ పెద్దపులి వచ్చే అవకాశం ఉండటంతో అటవీ శాఖ ములగలంపల్లి సెక్షన్ అధికారి కె.రాంబాబు ఆధ్వర్యంలో సిబ్బంది ట్రాప్ కెమెరాలను అమర్చారు.

మహమ్మారికి టీకా

క్యాన్సర్ నిరోధకానికి హెచ్‌పీవీ వ్యాక్సిన్

భీమవరం పట్టణం, ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: క్యాన్సర్.. ఇప్పుడు ఎక్కడ విన్నా ఇదే మాట. వయసుతో సంబంధం లేకుండా అందరిలో వెలుగుచూస్తుంది. ఈ మహమ్మారిని ఆదిలోనే అదుపు చేసేందుకు ప్రభుత్వాలు చర్యలు ముమ్మరం చేశాయి. అందులో భాగంగానే 9 నుంచి 16 ఏళ్ల లోపు బాలికలకు వేయనున్న 'హెచ్‌పీవీ' టీకాపై అవగాహన కల్పించనున్నారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉందని వైద్యాధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఎన్‌సీడీతో పాటు క్యాన్సర్ గుర్తింపు సర్వేల్లో రొమ్ము (బ్రెస్ట్), గర్భాశయ (సర్వైకల్) వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే 16 ఏళ్ల లోపు వయసు గల బాలికలు వివరాలు సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

క్యాన్సర్ నిరోధకానికి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకాలు వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. 16 ఏళ్ల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ మహమ్మారి బారిన పడే అవకాశాలు తక్కువ. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అసాంక్రమిక వ్యాధుల (ఎన్‌సీడీ) విభాగ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో 18 ఏళ్ల పైబడిన వారి నుంచి వివరాలు సేకరిస్తోంది. మరో వైపు తాజాగా ఎన్‌సీడీ 4.0 సర్వేలో మహిళల్లో క్యాన్సర్ అనుమానితులను గుర్తిస్తున్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల విభాగం ద్వారా బాధితులకు చికిత్సలు అందిస్తున్నారు.

బాలికల సంఖ్య ఇలా..
ఏలూరు- 40,485
పశ్చిమ - 62,328

ఎన్‌సీడీ 4.0లో ఇలా..

18 ఏళ్ల పైబడిన వారు	15,12,082
ఇప్పటి వరకు స్క్రీనింగ్	4,85,202
రొమ్ము క్యాన్సర్ అనుమానితులు	3857
సర్వైకల్ అనుమానితులు	4814

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి... వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు... తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.

80080 12494

(c) eenadu

కవితా రచనల పోటీ విజేతలు వీరే

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో 'సర్వోదయమే గాంధేయం'పై నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కవితా రచనల పోటీల్లో విజేతల వివరాలను సంస్థ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు వెల్లడించారు. నిడమర్రు మండలం పెదనిండ్రకొలనులోని గాంధీ భవనంలో ఈ నెల 30న విజేతలకు కవితా పురస్కారాలు, బహుమతులు అందజేయనున్నట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వివరాలిలా.. వీఎస్‌వీ ప్రసాద్(తణుకు), పి.నాగరాజు(జీలకర్రగూడెం), టి.లక్ష్మీనరసింహమూర్తి(పాలకోడేరు), ఎం.సూర్యనారాయణ(పెనుమదం), వై.పాండురంగాచార్యులు(గణపవరం), కె.గోపాలశర్మ(భీమవరం), బి.జ్ఞానప్రసాద్(తాడేపల్లిగూడెం), జీఆర్‌కే రాజువంశీ(భీమవరం), కె.రాంప్రసాద్(పాలంగి), డీవీ బాలసుబ్రహ్మణ్యం(ఉండి), కె.సుబ్రహ్మణ్యశర్మ(గునుపూడి), ఎల్ఎన్ శశికళ(అజ్జమూరు), కె.కుషాలి వెంకట్(బొర్రంపాలెం), సీహెచ్ లక్ష్మీనారాయణ(భీమవరం), జి.శేషేంద్రరావు(అత్తిలి), డి.శ్రీరామకృష్ణంరాజు(తాడేపల్లిగూడెం), వి.శ్రీనివాస్(పెదతాడేపల్లి).

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా-534426, ఫోన్: 08829 - 271427
Website: www.dwarakatirumala.org, e-mail: endow-eodtiru@gov.in
సీల్డు మరియు ఈ-టెండరు ప్రకటన
E-103664-REV65-PRSD0MISC/1/2025-G1 తేది: 21-01-2026
శ్రీ స్వామి వారి దేవస్థాన 'ప్రసాదముల తయారీ విభాగము' నందు అవసరమగు రసవర్గములు దేవస్థానము వారి నుండి తీసుకొని కమీషన్ పద్ధతిపై 'పెద్ద లడ్డు, చిన్న లడ్డు, పులిహోర, చక్కర పొంగలి, వడ' మొదలగు ప్రసాదము శుచిగా, శుభ్రముగా తయారుచేసి కౌంటర్లకు అప్పగించుటకు గాను తేది.01-04-2026 నుండి 31-03-2028 వరకు అనగా రెండు సం॥ల కాల పరిధికి (దేవాదాయ శాఖ పరిధిలో గల సంయుక్త/డిప్యూటీ కమీషనరు క్యాడర్ ఆలయాలలో ప్రసాదముల తయారీ పని కాంట్రాక్టు నందు 2 సం॥ల అనుభవము కలిగియున్న కాంట్రాక్టుదారుల నుండి) ఈ-ప్రొక్యూర్‌మెంట్/సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళలో 'ప్రసాదముల విభాగము' వారిని సంప్రదించవచ్చును. www.apeprocurement.gov.in అను వెబ్‌సైట్‌లో తెలుసుకోగలరు. ఫోన్: 99593 86888, 08829 271427. ❖ బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది:23-01-2026 ఉ॥ గం॥ 10.30 ని॥ల నుండి ❖ బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది:05-02-2026 మ॥ 1.00 గం॥ వరకు ❖ టెండరుదారు బిడ్ దాఖలు చేయుటకు ముగింపు తేది:05-02-2026 సా॥ 5.00 గం॥ల లోపు.
శ్రీ యస్.వి. సుధాకరరావు, అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త
సం/- యర్రంశెట్టి భద్రాజీ, కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఎ.సి)

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ కార్యాలయం/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం. 22/1223/ఎ-I, 1వ అంతస్తు, జిటి రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003.
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-I, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708. నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.
స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ ఛార్జ్‌వేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువనీయబడిన స్థిరాస్తి రుణ నెం.916030023654535 మరియు 916030023654548లో శ్రీ కొరిపల్లి సురేష్ మరియు శ్రీమతి కొరిపల్లి అనంతలక్ష్మి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు 18.10.2022 నాటికి రావల్సిన బకాయిలు రూ. 18,51,299/- (పద్దెనిమిది లక్షల యాభై ఒక్క వేల రెండు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) (18.10.2022 వరకు వర్తించిన వడ్డీ ఈ మొత్తంలో కలిసి ఉంటుంది)లతో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టు కొనుటకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదిక" 26.02.2026న విక్రయించబడుతుంది. అవసరమైన వివరాలను జతపరిచిన వేలం షెడ్యూలులో చూడండి.

తెల్సిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవేని ఉంటే)	లేవు.
రిజర్వు ధర (రూ.లలో)	రూ. 11,13,750/- (పదకొండు లక్షల పదమూడు వేల ఏడు వందల యాభై రూపాయలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	రూ. 1,11,375/- (ఒక లక్ష పదకొండు వేల మూడు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) నెల్లూరు వద్ద చెల్లింపయ్యేలా 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరిట డిడి/ పిఒ ద్వారా.
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో బిడ్/ టెండరు దాఖలుకు చివరి తేది, సమయం మరియు ప్రదేశం	25.02.2026 సా.5.00 గం.లోగా. శ్రీ పాలూరు రెడ్డిని ఉద్దేశించి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.22/1223/ఎ-1, 1వ అంతస్తు, జిటి రోడ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524003 వద్ద.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	26.02.2026 ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం.మధ్య ప్రతీసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com వద్ద. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ వగైరా గల ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన విధంగా సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్‌లో లభించును.

తనఖా పెట్టిన ఆస్తుల వివరాలు
(స్థిరాస్తి షెడ్యూలు)
ఎస్ఆర్ఓ జంగారెడ్డి గూడెం, డాక్యుమెంట్ నెం.694/2014, తేది: 20.02.2014 ప్రకారం శ్రీమతి కె.అనంతలక్ష్మి పేరున ఉన్న, పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామంలో ఆర్.ఎస్ నెం.455, డి.నెం.10-04-78/1 మరియు అసెస్మెంట్ నెం.11220తో 74.25 చ.గజాల విస్తీర్ణపు నివాస ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** దొడ్డి రమణ 40.6 చ.అడుగుల స్థలం, **దక్షిణం:** పిచేటి గాంధీరాజు యొక్క 16.6 చ.అడుగుల స్థలం, **పడమర:** పెన్మత్స రామచంద్రరాజుకు చెందిన 40.6 చ.అడుగుల గోడ, **ఉత్తరం:** 2 గజాల వెడల్పులో 16.6 చ.అడుగుల మార్గం. అన్ని అనుభోగ హక్కులతో మొత్తం ప్లాట్ విస్తీర్ణం 253 మరియు మొత్తం నిర్మిత విస్తీర్ణం 253 చ.అడుగులతో ఆర్‌సిసి నిర్మాణాలతో 74.25 చ.గజాల విస్తీర్ణం పై సరిహద్దులలో ఉంది.
అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retail నందు ఇవ్వబడిన లింకును మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.comను చూడండి.
వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో జరుగును.
ఏదేని ఇతర సహాయం కొరకు, ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ పాలూరు రెడ్డి, మొబైల్ నెం.9491923422 మరియు శ్రీ కార్తిక్ 9080589635 వారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం.నుండి సా. 4.00 గం.మధ్య సంప్రదించవచ్చును.
ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) క్రింద రుణగ్రహీతలకు 30 రోజుల నోటీసుగా పరిగణించవలెను.
తేది: 23.01.2026, ప్రదేశం: పశ్చిమ గోదావరి
సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
పాలకొల్లు బ్రాంచ్, డి.నెం.14-4-20/1, కామురి షాపింగ్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, పాలకొల్లు
ఫోన్ : 08814-222112, ఇ-మెయిల్ : iob2602@iob.in
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన (ఇ-వేలం బహిరంగ ప్రకటన)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్కరూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54 యొక్క 2002) క్రింద బ్యాంకుకు తనఖాగా ఉంచిన స్థిరాస్తి/లు విక్రయం కొరకు. కావున ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, "బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఎలా వున్నది అలానే "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్మును మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తులను అమ్మకం చేయుటకు నిర్ణయించారు. దిగువ సంతకందారు వెబ్ పోర్టల్ : https://baanknet.com/ నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకం నిర్వహించబడును.
ఋణగ్రహీత & హామీదారు & తనఖాదారుని పేరు & చిరునామా : 1. శ్రీమతి గవర శ్రీ లక్ష్మి, భర్త : గవర శంకర్ రావు, డి.నెం. 26-5-4, 3వ వీధి, ఏయస్‌యన్‌యమ్ డిగ్రీ కాలేజ్ దగ్గర, 12వ వార్డులు, సూర్యతేజస్ నగర్, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్ కోడ్: 534260, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీ గవర శంకర్ రావు, తండ్రి : రెడ్డియ్య, డి.నెం. 26-5-4, 3వ వీధి, ఏయస్‌యన్‌యమ్ డిగ్రీ కాలేజ్ దగ్గర, 12వ వార్డులు, సూర్యతేజస్ నగర్, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా, పిన్ కోడ్: 534260, ఆంధ్రప్రదేశ్.
NPA తేది : 29.12.2023 | డిమాండ్ నోటీసు తేది : 18.01.2024 | స్వాధీనం తేదీ నోటీసు : 02-05-2024
డిమాండ్ నోటీసులో క్లెయిమ్ చేసిన బకాయి : తేది.18-01-2024 నాటికి రూ.7,64,087/- తదుపరి వడ్డీ & ఖర్చులు
స్వాధీనం తేదీ నోటీసు క్లెయిమ్ చేసిన బకాయి : తేది.02-05-2024 నాటికి రూ.7,97,741/- తదుపరి వడ్డీ & ఖర్చులు
స్థిరాస్తి వివరములు
పాలకొల్లు యస్ఆర్ఓ సందలి డాక్యుమెంట్ నెంబర్లు : 3738/1999, తేది.16-10-1999 ప్రకారం
శ్రీమతి గవర శ్రీలక్ష్మి గారి పేరున గల ఆస్తి
ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ఎస్.ఆర్.ఓ, పాలకొల్లు రెవెన్యూ మండలంలో, ఆర్.ఎస్.నెం.: 369, ఆర్.ఎస్.నెం.: 376-6, ఆర్.ఎస్.నెం.: 367-1, 376-2బి సర్వే నంబర్లలోని 9-05 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న భూమిలో, పాలకొల్లు రూరల్ పంచాయితీ ద్వారా పి.ఆర్.నెం.61, తేది: 30-07-1985న ఆమోదించబడిన లేఅవుట్ లోని ప్లాట్ నెం.19లో ఉన్న 225.5 చదరపు గజాల ఖాళీ స్థలం, అన్ని యాజిమెంట్ హక్కులతో సహా, ఈ క్రింది సరిహద్దులను కలిగి ఉంది. హద్దులు : తూర్పు: 24 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు---51'-0", దక్షిణం: 24 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు-40'-0", పడమర : ప్లాట్ నెం. 18 లోని స్థలం-50'-6", ఉత్తరం: 3'-0" వంట బోదె మరియు 31/2'0" వెడల్పు గల విక్రయదారుల లేఅవుట్ స్థలం-40'-0". అన్ని యాజిమెంట్ హక్కులతో సహా.
రిజర్వు ధర : రూ.34,50,000/- | ధరావతు : రూ.3,45,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000/-
వేలం తేది & సమయం : 09-02-2026 & ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 12:00 గం వరకు
ధరావతు జమచేయు విధానము : పైన పేర్కొన్న ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎమ్‌డి) మొత్తాన్ని, బిడ్డర్ల గ్లోబల్ EMD వాలెట్ ఖాతాలో https://baanknet.com/ నుండి చలాన్ రూపొందించిన తర్వాత (ఇది ఖాతా వివరాలను అందిస్తుంది) NEFT/RTGS ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించాలి.
వేలం సమయం ఆటో పొడిగింపు : అమ్మకం పూర్తయ్యే వరకు ప్రతి సారి 10 నిమిషాలు పొడిగింపు
ఆస్తుల తనిఖీ తేది : 21-01-2026 నుండి బ్యాంకు పని దినములలో (ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు)
ఆన్‌లైన్ ద్వారా ధరావతుతో కలిపి బిడ్స్ దాఖలు చేయుటకు చివరి తేది : 08-02-2026, ఉదయం 10:00 గంటల వరకు
బ్యాంకుకు తెలిసి ఉన్నంతవరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేవు
* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంకు బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.
* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం BAANKNET పోర్టల్ (ఇ-వేలం వారి సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్ పోర్టల్) (https://baanknet.com) ను సందర్శించగలరు.
తేది : 20.01.2026, ప్రదేశం : పాలకొల్లు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌ఫోర్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction
కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002 & బ్రాంచ్ ఆఫీస్ : పాలకొల్లు
అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.27-02-2026న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజీదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు (అందే సూర్యనారాయణ బాబు గారికి చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. అందే సూర్యనారాయణ బాబు, తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 39-1-39, ఎస్ఎస్ టవర్స్, ఎస్ఎస్‌ఆర్ రైల్వే గేట్, పొల్లపల్లి రోడ్డు, పాలకొల్లు, పశ్చిమగోదావరి. 2. అందే జైపాల్ నాయుడు, తండ్రి : సూర్యనారాయణ బాబు, డి.నెం. 39-1-39, ఎస్ఎస్ టవర్స్, ఎమ్‌జి రోడ్డు, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా. 3. అందే వెంకటలక్ష్మి, భర్త : సూర్యనారాయణ బాబు, డి.నెం. 39-1-39, ఎస్ఎస్ టవర్స్, ఎమ్‌జి రోడ్డు, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా. 4. నాగికొండ అధికారి, తండ్రి : ఏసు, డి.నెం.9-101/11, కాపుల వీధి, రామాలయం దగ్గర, యలమంచిలి, పశ్చిమగోదావరి జిల్లా - 534260.	చెల్లించాల్సిన మొత్తం రూ.1,37,46,945/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఏడు లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే) (16.09.2022 వరకు వడ్డీ చార్జీ చేయబడింది) తో పాటు రుణ ఒప్పందం నెం. PALKLTF1903190002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు	16-09-2022 / ఏవైనా ఎన్‌కంబరెన్సులు : లేవు	పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు సబ్ డిస్ట్రిక్ట్, పాలకొల్లు మండలం, పాలకొల్లు గ్రామం & మున్సిపల్ ఏరియా, వార్డు నెం.3, టి.ఎస్.నెం.134/1ఎ లోని 468.472 చ॥గ॥లు లేదా 390 చ॥మీ॥లు విస్తీర్ణంలో డి.నెం.51-6-22తో గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు : సూర్యనారాయణ బాబు గారి స్థలం, దక్షిణం : బోదె, పడమర : రైల్వే భూమి, ఉత్తరం : టి. అన్నపూర్ణ గారికి అమ్మిన స్థలం. రిజర్వు ధర మొత్తం : రూ.1,79,89,600/- ఇఎండి మొత్తం : రూ.17,98,960/- బిడ్ పెంపుదల : రూ. 50,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 25-02-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి	27 ఫిబ్రవరి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	కె. సత్యనారాయణ రెడ్డి, సంప్రదించు నెం. 9177722514 కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 23-02-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.27-02-2026లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.
ఆసక్తి గల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, కె. సత్యనారాయణ రెడ్డి, మొబైల్ నెం.9177722514 నందు సంప్రదించగలరు.
బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై 'శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
ప్రదేశం : ఏలూరు, తేది : 22-01-2026 — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రతిభ వెంట.. పతకాల పంట

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే : పెదవేగిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాలల్లో చదువుతున్న బాలురు ఆటల్లో చిచ్చర పిడుగుల్లా దూసుకెళ్తున్నారు. ఆట ఏదైనా గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగి పతకాల పంట పండిస్తున్నారు. ఈ ఏడాది జాతీయ, రాష్ట్రస్థాయిలో జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో రాణించి సత్తా చాటారు. ఈ పాఠశాలలో అయిదో తరగతి నుంచి ఇంటర్మీడియేట్ వరకు చదువుకుంటున్న పలువురు విద్యార్థులు ఎస్‌జీఎఫ్ అండర్-14, 17, 19 విభాగాల్లో పాల్గొని రాణించారు.

వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

ఖోఖోలో దిట్ట.. పాఠశాలలో బైపీసీ గ్రూప్‌లో ఇంటర్ చదువుతున్న మాధవ్ ఈ ఏడాది కర్నూలు జరిగిన జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో దూకుడు ప్రదర్శించి రాణించి పతకం సాధించాడు. అంతకు ముందు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. తల్లిదండ్రులు ప్రోత్సాహంతో మరింతగా రాణించేందుకు కృషి చేస్తున్నాడు. డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని చెబుతున్నాడు.

అన్నింటిలో రాణిస్తూ.. పాఠశాలలో బైపీసీ గ్రూప్‌లో ఇంటర్ చదువుతున్న అఖిలేశ్ ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని దూకుడు కొనసాగిస్తున్నాడు. ఈ ఏడాది పెదవేగిలో జరిగిన జాతీయ స్థాయి రిలే పరుగు పందెం అండర్-19 విభాగంలో విజేతగా నిలిచాడు. చదువుతోపాటు క్రీడల్లో మరింత రాణించి డాక్టర్ కావాలనే తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకుంటానన్నాడు.

వాలీబాల్‌లో సత్తా.. పాఠశాలలో బైపీసీ గ్రూప్‌లో ఇంటర్ చదువుతున్న యశ్వంత్ రామ్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో జట్టు విజయం సాధించడంలో కీలకంగా నిలిచాడు. అంతేకాకుండా బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీల్లో రాణిస్తూ పథకాలు సాధించి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. క్రీడాకోటాలో ఐపీఎస్ కావాలనే లక్ష్యంతో ఉన్నానని చెబుతున్నాడు.

పారిశ్రామిక ప్రగతికి యువత ముందుకు రావాలి : కలెక్టర్

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న నాగరాణి, రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ భూముల కొరత కారణంగా ప్రైవేటు భూములు కలిగిన యజమానులు ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ముందుకు రావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం అందిస్తోందన్నారు. ఏపీ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీలో భాగంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ ప్రాంగణంలో కలెక్టర్ అధ్యక్షతన ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ అభివృద్ధి సమావేశాన్ని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతికి యువత ముందుకు రావాలన్నారు. ప్రైవేటు భూములతో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే వారికి మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 40 శాతం రాయితీ అందిస్తున్నామన్నారు. భూమార్పిడి రుసుము, లేఅవుట్ అనుమతులు, స్టాంపు డ్యూటీ వంద శాతం మినహాయింపు ఉంటుందని ప్రకటించారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంచేందుకు కలెక్టర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. తొలుత పారిశుద్ధ్య కార్మికులకు నాగరాణి, రాధాకృష్ణ దుస్తులు పంపిణీ చేశారు. రైతులు, రియల్ ఎస్టేట్ యజమానులు, పారిశ్రామిక వేత్తలతోపాటు ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బానో, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మంగపతి రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజరల్ కె.బాబ్జి, మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, తహసీల్దార్ అశోక్ వర్మ తదితరులు పాల్గొన్నారు.


గుండుగొలనుకుంటలో 9 సూత్రాలపై తెలుసుకుంటున్న బృంద సభ్యులు

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన కేంద్ర బృందం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ ప్రణాళిక విభాగం, వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖకు చెందిన పది మందితో కూడిన కేంద్ర కమిటీ ప్రతినిధుల బృందం రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం అమలు తీరుపై అధ్యయనం చేపట్టింది. ఇందులో భాగంగా ద్వారకాతిరుమల మండలంలోని సూర్యచంద్రరావుపేటలో రైతు భాస్కర్ రాజుకు చెందిన 11 ఎకరాల కోకో, కొబ్బరి ఉద్యాన పంటల్లో గత 7సంవత్సరాలుగా ద్రవ జీవామృతం, సహజ వృద్ధి ప్రోత్సాహకాలతో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం గుండుగొలనుకుంటలో ఒబిలిశెట్టి గోపాలకృష్ణమూర్తి నిర్వహిస్తున్న బయో రిసోర్స్ సెంటర్‌ను సందర్శించారు. ప్రకృతి వ్యవసాయంలోని 9సూత్రాలపై లైవ్ డెమో మోడల్ గురించి తెలుసుకున్నారు. అదనంగా ఏటీఎం మోడల్ ద్వారా 28కు పైగా రకాల పండ్లు, కూరగాయల సాగు విధానాన్ని పరిశీలించారు. కషాయాలు, ద్రావణాల తయారీని తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి.వెంకటేశ్, సీనియర్ కన్సల్టెంట్ కె.వర ప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.కె.హబీబ్ బాషా, డీహెచ్‌వో సజానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా మెలగాలి: మంత్రి

యలమంచిలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరయ్యే అధికారులు అతిథుల్లా రాకుండా బాధ్యతగా మెలగాలని మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు. మండలంలోని వై.వి.లంకలో రూ.9.04 కోట్లతో చేపట్టనున్న కాజ ఔట్‌ఫాల్ స్లూయిజ్ పనులకు, బాడవ నుంచి యలమంచిలి వరకు రూ.1.80 కోట్లతో ఏటిగట్టుపై నిర్మించనున్న గ్రావెల్ రహదారి నిర్మాణానికి ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తుండగా.. మైకు మొరాయించింది. దీనికి ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి అక్కడ ఉన్న అధికారులను వేదిక దగ్గరకు పిలిచి.. మంత్రి హాజరవుతున్న అధికారిక కార్యక్రమానికి ఏర్పాట్లు చేసేది ఇలాగేనా అని ప్రశ్నించారు. కలెక్టర్, జేసీలకు దీనిపై ఫిర్యాదు చేస్తానని.. పనితీరు మార్చుకోవాలని సున్నితంగా మందలించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సైతం విశ్రాంతిగా కనిపిస్తున్నారని, అధికారంలో ఉన్నా ఏమాత్రం ఏమరుపాటు తగదని హెచ్చరించారు. ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. తెదేపా నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఎంపీపీ వినుకొండ ధనలక్ష్మి, మామిడిశెట్టి పెద్దిరాజు, ముచ్చర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు నగర డిప్యూటీ మేయర్‌గా కర్రి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు నగర ఉప మేయర్‌గా కర్రి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో గురువారం ఆయన్ను ఉప మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రక్రియను త్వరలోనే అధికారికంగా పూర్తి చేయాలని కమిషనర్ భానుప్రతాప్‌కు ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్ సూచించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ. . ముందస్తు ఒప్పందం మేరకు ఉప మేయర్ పదవికి పప్పు ఉమామహేశ్వరావు రాజీనామా చేశారని, ఆ స్థానాన్ని శ్రీనివాసరావుతో భర్తీ చేస్తున్నారని వివరించారు. కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావును అభినందిస్తున్న ఎమ్మెల్యే చంటి, మేయర్ నూర్జహాన్

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
22న రాత్రి 10గంటల సమయానికి	23న	24న
ధర్మప్పారాయ నిలయం	108	110
తితిదే సత్రం	12	16
రాణి చిన్నమ్మారావు సత్రం	27	29
కాటేజీలు	28	26
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు:
90375 69891, 90375 67892
ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

25న ఏపీటీఎఫ్ జిల్లా సమావేశం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పశ్చిమగోదావరి జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈ నెల 25న నిర్వహిస్తున్నారు. సమావేశానికి అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు హాజరు కావాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం, ప్రధాన కార్యదర్శి బి.వి నారాయణ రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

మత్స్యపురిలో రెండు ఇళ్లు దగ్ధం

మత్స్యపురి (వీరవాసరం), న్యూస్‌టుడే: మత్స్యపురిలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో బుధవారం రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ప్రమాదం జరగడంతో ఎటువంటి ప్రాణహాని జరగలేదు. తహసీల్దార్ రామాంజనేయులు పరిశీలించి బాధితులైన దండి రత్నరాజు, తోకల కృష్ణకుమారి కుటుంబాలకు తక్షణ సాయం కింద 20 కేజీల చొప్పున బియ్యం అందజేశారు. బాధితులను మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదుకుంటామని పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాది బాలాజీ తెలిపారు.

అక్కసు పెంచుకొని.. చనిపోయేలా చేసి

డయాలసిస్ టెక్నీషియన్ మృతికి కారకులైన వారిలో ఇద్దరి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవిచంద్ర

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అక్రమ సంబంధాన్ని మందలించాడనే అక్కసుతో లేనిపోని ఫిర్యాదులు చేసి యువకుడి మృతికి కారకులైన ఇద్దరిని జంగారెడ్డిగూడెం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. జంగారెడ్డిగూడెం సర్కిల్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి డీఎస్పీ యు.రవిచంద్ర గురువారం మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరాలు వెల్లడించారు. జంగారెడ్డిగూడెంలో నివాసముంటున్న ముప్పిడి సుధాకర్ స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో సీనియర్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే 2023లో డయాలసిస్ చికిత్సకు వచ్చిన రోగి కుమారుడు కొమ్ము అజయ్‌బాబుకు..డయాలసిస్ కేంద్రంలో ఆయాగా పనిచేస్తోన్న యరమాల కరుణకుమారితో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సుధాకర్.. అజయ్‌బాబు, కరుణకుమారీలను రోగుల ఎదుట మందలించాడు. దీంతో నిందితులు ఇద్దరూ కక్షపెంచుకుని సుధాకర్‌పై 2023లో కేసు పెట్టి, సాక్ష్యాలు చెప్పారు. దీంతో అధికారులు సుధాకర్‌ను అవనిగడ్డకు బదిలీ చేశారు. తిరిగి గతేడాది సెప్టెంబర్‌లో సుధాకర్ జంగారెడ్డిగూడెం డయాలసిస్ కేంద్రానికి బదిలీపై వచ్చాడు. అప్పటి నుంచి అజయ్‌బాబు, కరుణకుమారీలు పట్టణానికి చెందిన అలుగు ఆనందశేఖర్, మరో డయాలసిస్ రోగి ములకాల వీరరాఘవులు సహకారంతో సుధాకర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ పీజీఆర్ఎస్‌లో తరచూ ఫిర్యాదులు చేయడం ప్రారంభించారు. అదే క్రమంలో 2023లో పెట్టిన కేసు రాజీ పేరుతో డబ్బులు డిమాండ్ చేయడంతోపాటు, పలుమార్లు తప్పుడు ఫిర్యాదులు పెడుతూనే ఉంటామని వారు సుధాకర్‌ను బెదిరించారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన సుధాకర్ ఈ నెల 18న అతడు పనిచేసే ఆసుపత్రి ప్రాంగణంలోని వాటర్ ప్లాంట్ షెడ్డులో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని డీఎస్పీ తెలిపారు. ఘటనా ప్రదేశంలో 'తన చావుకు కొమ్ము అజయ్‌బాబు, ములకాల వీరరాఘవులు, అలుగు ఆనందశేఖర్, యరమాల కరుణకుమారి కారణమంటూ' రాసిన లేఖ బయట పడిందని..దీనిపై సుధాకర్ భార్య మణిబాల సరస్వతి ఫిర్యాదు మేరకు నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని చెప్పారు. గురువారం అజయ్‌బాబు, కరుణకుమారీలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, మిగిలిన వీరరాఘవులు, ఆనందశేఖర్‌లు పరారీలో ఉన్నట్లు చెప్పారు. వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ వివరించారు. కార్యక్రమంలో సీఐ సుభాశ్, ఎస్సై వీరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

తాబేళ్ల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని తీర ప్రాంత గ్రామాల్లో సముద్ర పర్యావరణ పరిరక్షణకు దోహదపడే తాబేళ్లను సంరక్షించేందుకు, వాటి సంతతిని పెంచేందుకు అటవీ శాఖా పరంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా అటవీశాఖ అధికారి డీఏ కిరణ్, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎం.కరుణాకర్ తెలిపారు. పెదమైనవానిలంక, కేపీపాలెం సముద్ర తీరంలో తాబేళ్ల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని సముద్ర తీరంలో తాబేళ్లు గుడ్లు పెట్టేందుకు.. వాటిని సంరక్షించేందుకు రక్షణ వలయాలను ఏర్పాటు చేశామన్నారు. వాటిని రేయింబవళ్లు కనిపెట్టి సంరక్షించేందుకు స్థానికంగా ఉండే మత్స్యకారులకు ప్రత్యేక రక్షణ సిబ్బందిగా వినియోగిస్తున్నామన్నారు. వారికి నిర్దేశించిన వేతనం చెల్లిస్తామన్నారు. సముద్రంలో వాతావరణ సమతుల్యాన్ని పెంచేందుకు దోహదపడే తాబేళ్లను సంరక్షించేందుకు అటవీశాఖ తీరంలో ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

తేనె ఉత్పత్తులతో అదనపు ఆదాయం

అవగాహన కల్పిస్తున్న మల్లికార్జునరావు

ఉండి, న్యూస్‌టుడే: శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంతో నాణ్యమైన ఉత్పత్తుల సాధనతో అదనపు ఆదాయాన్ని సంపాదించుకోవచ్చని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు తెలిపారు. ఉండి కేవీకేలో ఏర్పాటుచేసిన బీ కీపింగ్ యూనిట్ వద్ద గురువారం ఆయన అవగాహన కల్పించారు. తేనెటీగల రకాలు, వాటి జీవిత చక్రం తదితర అంశాలను వివరించారు. తేనెటీగలను పెంచడంతో పాటు వాటికి సరైన వాతావరణాన్ని కల్పించాలని, వ్యాధులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. పర్యావరణ సమతుల్యత, వ్యవసాయ ఉత్పత్తుల్లో నాణ్యత, పరిమాణాన్ని వీటి పెంపకం ద్వారా పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బిందుప్రవీణ, వినయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 172, 181, 192 చికెన్ విత్ స్కిన్ - 334 చికెన్ స్కిన్‌లెస్ - 344.

అభ్యంతరాలుంటే చెప్పండి: డీఎంహెచ్‌వో

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా వైద్యారోగ్య శాఖలో ఫార్మాసిస్ట్ పోస్టుకు రూపొందించిన మెరిట్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలుంటే చెప్పాలని డీఎంహెచ్‌వో అమృతం కోరారు. http:///eluru.ap.gov.in, http:///westgodavari.ap.gov.in వెబ్‌సైట్‌లో జాబితాను అందుబాటులో ఉంచామన్నారు. ఏవైనా అభ్యంతరాలుంటే 24 లోపు డీఎంహెచ్‌వో కార్యాలయంలో రాతపూర్వకంగా అందజేయాలని ఆమె గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

REAL ESTATE
PLOT FOR SALE
తణుకు పట్టణానికి అతిసమీపంలో తేతలి (గ్రాం)లో 270 చ॥గ॥ సుమారుగా దక్షిణం ఫేసింగ్‌గల స్థలం అమ్మకంనకు కలదు. (నోబ్రోకర్స్) ✆ 93979 12589.

JOBS
Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary + Room + Food. ✆: 9600597690.
ఏలూరు జ్యోపిక TVS షోరూమ్ పాతబస్టాండ్, సత్రంపాడులో వర్క్‌చేయుటకు కావలెను. సేల్స్‌మేనేజర్స్ 12-18 వేలు, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ 10-14 వేలు డేటా ఆపరేటర్స్ 9-14 వేలు, టెలీకాలర్స్ 9- 14 వేలు, సేల్స్ ఆపరేటర్స్ 9-14 వేలు, వర్క్‌షాప్ మేనేజర్స్ 14-25 వేలు, ట్రైనీ టెక్నీషియన్స్ 12-25 వేలు, హెల్పర్స్ 9-12 వేలు, ✆ 94922 25959, 70957 05959.
ఎలైట్ సెక్యూరిటీ సంస్థలో పాలకొల్లు, నరసాపురం ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, PF & ESI కలవు. ✆ 9493785599, 7416712755, 8309650572
ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663
కావలెను: నిడదవోలు మం. శంకరాపురంలో హృదయాలయం మానసిక దివ్యంగుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు జీతం18,000, వార్డెన్లు స్త్రీ/పు జీతం14,000, కేర్‌టేకర్ స్త్రీ/పు జీతం16,000, వంట చేయువారు జీతం 14,000. ✆ 94933 08199, 94920 07476
ఏలూరులో ప్రముఖ విద్యా సంస్థకు PRO's కావలెను. అర్హత: డిగ్రీతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి. సంప్ర: 88977 30230, 96422 24490.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.75 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

భీమవరం

•భీమవరం •ఉండి

ప్రోత్సహించినా.. సహకరించినా నేరమే

ప్రదర్శనలో పాల్గొన్న అధికారులు తదితరులు

ఆకివీడు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను ప్రోత్సహించినా.. సహకరించినా చట్టపరమైన చర్యలు తప్పవని సీడీపీవో వాణీ విజయరత్నం హెచ్చరించారు. గురువారం ఆకివీడు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలోని సమావేశ మందిరంలో బాల్య వివాహాలు నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పూజారులు, చర్చి పాస్టర్లు, మసీదు పెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	భీమవరం గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? 31వ వార్డు సాయితేజ అపార్టుమెంటు, సుబ్బరాజు భవనం హాస్టల్ రోడ్డులో డ్రెయిను పూడిక తీయడం లేదు. - **కె.వి.ఎస్.ఎస్ సంజీవరాజు**

✔ మురుగు నిలిచిపోకుండా పనులు చేయిస్తాను- **శ్రీనివాసరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? రెస్ట్‌హౌస్ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం పక్కన డ్రెయిన్ పూడిక తీయడం లేదు. రోడ్డు పొడవునా చెత్త గుట్టలుగా వేస్తున్నారు. - **స్థానికులు**

✔ పరిశీలించి శుభ్రం చేయిస్తాను.

- ఎ.రాంబాబు, భీమవరం సహాయ కమిషనర్

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే:

? గునుపూడి 11వ వార్డు, ఎస్ వంతెన వద్ద కింద రహదారిలో పైపులైను లీకేజీతో తాగు నీరు వృథా అవుతోంది.- **కె.విజయకుమార్,**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం

- రెడ్డియ్య, నీటి సరఫరా విభాగం ఇన్‌స్పెక్టర్

ఉండి, న్యూస్‌టుడే: ?మహదేవపట్నంలో కొన్ని వీధిదీపాలు వెలగక రాత్రిళ్లు ఇబ్బంది పడుతున్నాం. - **నాగేశ్వరరావు, స్థానికుడు**

✔అన్నీ వెలిగేలా చర్యలు తీసుకుంటున్నాం.

-నాయుడు, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి

వీరవాసరం, న్యూస్‌టుడే: ? పంజావేమవరం పంట కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో తోకలపూడి గ్రామానికి సాగునీరు అందడం లేదు. - **వెంకటేశ్వరరావు**

✔ పరిశీలించి చెత్త తొలగింపు పనులు చేయిస్తాను. - **జి. సత్యనారాయణ, జలవనరుల శాఖ ఏఈ**

? కొణితివాడ వారపు సంతలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - **గోపాలకృష్ణ**

✔ శుభ్రం చేయిస్తాను. - **అలివేలు మంగ తాయారు, పంచాయతీ కార్యదర్శి, కొణితివాడ**

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? పంతొట్టి ప్రాంతంలో రోడ్డు పక్కన ఉన్న వీధి దీపాలు వెలగడం లేదు. - **ఎం.రామారావు, పాలకోడేరు.**

✔మరమ్మతులు చేయిస్తాం.- **బి.గోపి, కార్యదర్శి**

లక్ష్యం లక్షల్లో.. పూర్తయింది వేలల్లో

నత్తనడకన ఏకీకృత కుటుంబ సర్వే

భీమవరం వన్‌టౌన్, వీరవాసరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలనే సదాశయంతో రాష్ట్ర ప్రభుత్వం ఏకీకృత కుటుంబ సర్వే(యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే)పేరుతో వివరాలు సేకరిస్తోంది. సాంకేతిక ఇబ్బందులు, మానవ వనరుల కొరత కారణంగా క్షేత్ర స్థాయిలో సర్వే నత్తనడకన సాగుతోంది.

సర్వే చేస్తున్న స్వర్ణ గ్రామ సిబ్బంది

7.78 శాతమే పూర్తి.. భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని భీమవరం పట్టణం, ఆకివీడు సహా మిగిలిన ఆరు మండలాల్లో సర్వే నెమ్మదిగా సాగుతోంది. ఈ రెండు నియోజకవర్గాల్లో మొత్తం 1,94,420 కుటుంబాలకు ఇప్పటి వరకూ 15,142 మాత్రమే పూర్తి చేశారు. ఇంకా 1,79,278 వివరాలు సేకరించాల్సి ఉంది. ఈ రెండు నియోజకవర్గాల్లో మొత్తంగా 7.78 శాతం మాత్రమే సర్వే చేశారు.

మండలాల్లో ఇలా.. రెండు నియోజకవర్గాల్లో పాలకోడేరు, వీరవాసరం, ఉండి మినహా మిగిలిన మండలాల్లో సర్వే 10 శాతానికి మించలేదు. పాలకోడేరులో 11.42, వీరవాసరం, ఉండి మండలాల్లో 10.83 శాతం పూర్తయింది. ఆకివీడులో 1.49 శాతమే పూర్తి చేశారు.

భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో ఇలా..

స్వర్ణ గ్రామ, వార్డులు	140
పూర్తిచేసినవి	15,142
ఇంకా చేయాల్సినవి 1,79,278	పాల్గొన్న సిబ్బంది 323 మంది

ఇవీ సమస్యలు.. భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో మొత్తం 140 స్వర్ణ గ్రామ, వార్డులు ఉన్నాయి. వీటిలో పని చేసే ఏఎన్‌ఎంలకు సర్వే పనులకు మినహాయింపు కల్పించారు. మిగిలిన వారిలో కొందరు స్వామిత్వ, రీసర్వే, ఈ-పంట నమోదు పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో 323 మంది సిబ్బంది మాత్రమే ఏకీకృత కుటుంబ సర్వేలో పాల్గొంటున్నారు. దీనికి తోడు సాంకేతిక సమస్యలు ఆలస్యానికి కారణమవుతున్నాయి. గడువు లోగా సర్వే పూర్తి చేయాలని సిబ్బందికి సూచిస్తున్నామని వీరవాసరం ఎంపీడీవో కేఎం.వైభవతి తెలిపారు. సాంకేతిక సమస్యలు, సిబ్బంది కొరతతో నెమ్మదిగా జరుగుతుందన్నారు.

పనుల్లో డొల్ల.. ఆరోగ్యం గుల్ల

గుమ్ములూరు- అప్పారావుపేట రహదారి దుస్థితి

ఆకివీడు, న్యూస్‌టుడే: నిధులు మంజూరు కాక జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో రహదారులు అభివృద్ధికి నోచుకోవడం లేదు. నిధులు మంజూరైనా మరికొన్ని రహదారులు సకాలంలో పూర్తికాక ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఆకివీడు మండలం గుమ్ములూరు నుంచి అప్పారావుపేట వెళ్లే రహదారి దుస్థితి దీనికి నిదర్శనంగా నిలుస్తోంది.

కొన్నేళ్లుగా సమస్యాత్మకంగా.. గుమ్ములూరు నుంచి అప్పారావుపేట వెళ్లే సుమారు 3 కి.మీ. రహదారి కొన్నేళ్ల కిందటే పూర్తిగా పాడైంది. భారీ గుంతలతో కనీసం ద్విచక్రవాహనాలు, ఆటోలు కూడా రాకపోకలు సాగించలేని విధంగా తయారైంది. రెండు గ్రామాల ప్రజలు, రైతులు పడుతున్న ఈ ఇబ్బందులపై గతంలో 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు నాబార్డు నిధులు రూ.1.52 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో కొంత మేర సీసీ, మిగిలింది బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాల్సి ఉంది. గత ఏడాది అక్టోబర్ 17న ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. నాణ్యతతో త్వరితగతిన నిర్మాణం పూర్తిచేయించాలని ఆయన అధికారులను ఆదేశించడంతో పనులు ప్రారంభించారు. తొలుత గుమ్ములూరు, అప్పారావుపేట గ్రామాల పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తిచేశారు. మిగిలిన రహదారిని తిరగేసి వదిలేశారు.

ఎగసిపడుతున్న రాళ్లు, దుమ్ము నిర్మించిన సీసీ రోడ్డును పూర్తిస్థాయిలో తడపలేదు. కొన్ని చోట్ల రాళ్లు పైకి కనిపిస్తున్నాయి. ఎత్తు పల్లాలున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు ఇరుపక్కల అంచుల్లో కంకర వేయకపోవడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మిగిలిన రహదారిలో రాళ్లు పైకిలేచిపోయి దుమ్ము..ధూళి ఎగసిపడుతుండటంతో ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనచోదకులు, స్థానికులు, రైతులు వాపోతున్నారు. నాణ్యత లోపాలు లేకుండా త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయించాలని వారు కోరుతున్నారు.

నాణ్యత పరిశీలిస్తాం.. నాణ్యత పరిశీలిస్తాం. వెంటనే పనులు ప్రారంభించి పూర్తిచేయించేందుకు చర్యలు తీసుకుంటాం. దుమ్ము, ధూళి ఎగసిపడకుండా నీళ్లు చల్లిస్తాం. - **రాంబాబు, డీఈ, పీఆర్, ప్రాజెక్టు**

పాస్‌పుస్తకాల పునఃపరిశీలన వేగంగా చేయాలి: జేసీ

యనమదుర్రులో రెవెన్యూ అధికారులకు సూచనలిస్తున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీకి పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం భీమవరం మండలం యనమదుర్రు సచివాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. పాస్‌పుస్తకాల పున:పరిశీలన వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. వాటిలో తప్పులు లేకుండా చూసి త్వరగా రైతులతో ఈకేవైసీ చేయించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి.. **భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే:** గణతంత్ర దినోత్సవాన్ని కలెక్టరేట్ వద్ద ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సంబంధిత అధికారులతో ఆయన గురువారం గూగుల్ ద్వారా సమావేశం నిర్వహించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వేదిక, స్టాళ్ల ఏర్పాటు, శకటాల రూకల్పనలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అయిదురోజుల పనిదినాలు కోరుతూ ప్రదర్శన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: బ్యాంకు పనిదినాలు వారంలో అయిదురోజులు మాత్రమే ఉండాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్లు డిమాండు చేశాయి. ఈ మేరకు గురువారం భీమవరంలో ప్రదర్శన నిర్వహించారు. గతేడాది మార్చిలో ఆందోళన చేయగా అయిదురోజుల పనిదినాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వానికి, రిజర్వ్ బ్యాంకుకు దృష్టికి తీసుకెళ్తామని బ్యాంకులు హామీ ఇచ్చాయన్నారు. అయితే ఇప్పటి వరకు అమలు చేయకపోవడంతో ఈ నెల 27న సమ్మె చేస్తామన్నారు. సంఘం నాయకులు బాలదుర్గాప్రసాద్, రామకృష్ణ, వంశీ పాల్గొన్నారు.

26న ప్రారంభోత్సవాలు

తుది దశకు చేరుకున్న అన్న క్యాంటీన్ పనులు

ఉండి, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన ఉండిలో అన్నక్యాంటీన్‌ను గణతంత్ర దినోత్సవం నాడు ప్రారంభించేందుకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ పనులను ప్రజారోగ్య డీఈఈ ఆర్.విజయ్, ఏఈ ఎన్.సురేశ్, తెదేపా మండలాధ్యక్షుడు కరిమెరక నాగరాజు తదితరులు గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. రూ.60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన భవనం లోపల రంగులేస్తున్నారు. గణపవరం రాష్ట్రీయ రహదారి నుంచి భవనం వరకూ సీసీ రహదారి నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. అన్న క్యాంటీన్‌ను రాష్ట్ర ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు 26న ప్రారంభిస్తారు.

వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు

ఆకివీడు, న్యూస్‌టుడే: శ్రీరామ నామ కోటి లిఖిత పుస్తకాలను ఆకివీడులోని వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలో ఉన్న రామ స్తూపంలో భక్తులు గురువారం నిక్షిప్తం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్య రామ జన్మభూమి ప్రాణ ప్రతిష్ఠ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సభ్యత్వ నమోదులో ఎస్టీయూ నాయకులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

చినఅమిరం(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని...సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సాయివర్మ కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం చినఅమిరం, కొవ్వాడ, అనాకోడేరు ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. దావీదు, పీవీడీ ప్రసాద్, కృష్ణంరాజు, పంపన శ్రీనివాసరావు, సూర్యనారాయణ, లెనిన్ బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికత అందిపుచ్చుకొని లాభాలు గడించాలి

మొక్కలు పరిశీలిస్తున్న నాగరాణి తదితరులు

తణుకు, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల్లో సాంకేతికతను అందిపుచ్చుకొని రైతులు లాభాలు గడించాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. తణుకు మండలం యర్రాయిచెరువులో రెండు ఎకరాల్లో యువరైతు చిట్టూరి వెంకట్ రూ.1.40 కోట్లతో కూరగాయలు పండిస్తున్న హైడ్రోపోనిక్ యూనిట్‌ను నాగరాణి, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సందర్శించారు. ఈ యూనిట్‌లో ప్రస్తుతం ఒక ఎకరాలో ఇంగ్లిష్ కుకుంబర్, మరో ఎకరాలో క్యాప్సికం సాగుచేస్తున్నారన్నారు. తక్కువ సమయంలో అధిక దిగుబడితో పాటు, నీటి ఆదా, పురుగు మందులు వాడకుండా అధిక లాభాలు పొందొచ్చన్నారు. ఈ పంటలకు పట్టణాల్లో మంచి గిరాకీ ఉందన్నారు. మట్టి వినియోగించకుండా న్యూట్రియెంట్ మీడియం, కోకోపిట్ వినియోగించి సాగు చేయడం ఈ హైడ్రోపోనిక్ యూనిట్ ప్రత్యేకత అన్నారు. జిల్లా ఉద్యాన పంటల రైతులను ప్రోత్సహించేందుకు తణుకులో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌ను ఉద్యాన రైతులకు చూపించాలని జిల్లా ఉద్యాన అధికారికి సూచించారు.

అవగాహనతో చేస్తే లాభదాయకం

చినకాపవరం (ఆకివీడు), న్యూస్‌టుడే: అవగాహనతో పశువుల పెంపకం చేపడితే లాభదాయకంగా ఉంటుందని మండల పశువైద్యాధికారి కె.భార్గవీసత్య తెలిపారు. గురువారం చినకాపవరం, అప్పారావు పేట గ్రామాల్లో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాల్లో పాల్గొని మాట్లాడారు. పశువులను పరీక్షించి, మందులు అందజేశారు. పశుబీమా గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు అజయ్, మోహన్, రైతులు పాల్గొన్నారు.

ఆలోచన నవీనం.. కళాకృతులు వినూత్నం

చెరువులో తీగల వంతెన

చెట్టు మొదళ్ల ముక్కలతో సెట్టింగ్

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లు గోస్తనీ తీర్థం ఆవరణలో పచ్చటి మొక్కలతో కూడుకున్న మహావనంలో పలు కళాకృతులు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. ఖాళీ ఆయిల్ డబ్బాలు, చెట్టు కొమ్మలతో తయారు చేసిన కుర్చీలు, సోఫాలు సేద తీరేందుకు అనువుగా ఏర్పాటు చేశారు. ఆలయ ముఖద్వారం వద్ద చెట్టు మొదళ్ల ముక్కలతో గోడ మాదిరిగా ఏర్పాటు చేసిన సెట్టింగ్, చెరువులో తీగల వంతెన, చిన్నపాటి ఎండ్ల బండి, కారు తదితర వస్తువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

ఇది ప్లాస్టిక్ వ్యర్థాల కాలువ!

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన భీమవరంలో ప్లాస్టిక్, పాలిథిన్ సంచులు నిషేధం పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో మురుగు కాలువల దుస్థితి ఇలా మారింది. పట్టణంలో పలు వార్డులకు అనుసంధానంగా ఉన్న పాత యనమదుర్రు మురుగు కాలువలో ప్లాస్టిక్, పాలిథిన్ సంచులు, సీసాలు, చెత్త పేరుకుపోయాయి. దీంతో మురుగు పారక తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. దీనిపై పురపాలక పారిశుద్ధ్య అధికారి చంటి మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులు, చెత్త తొలగింపు చర్యలు చేపడతామన్నారు.

మలుపులు .. ప్రమాదాలకు పిలుపులు

ఉండి, న్యూస్‌టుడే: ప్రధాన రహదారులపై వివిధ ప్రాంతాల్లోని మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. గణపవరం-చేబ్రోలు రాష్ట్రీయ మార్గంలో ఎదురొచ్చే వాహనాలను ముందుగానే గుర్తించలేని పరిస్థితి. పిప్పర-భీమవరం రహదారిలోనూ ఇదే రకమైన పరిస్థితులు ఉన్నాయి. భీమవరం-ఆకివీడు జాతీయ మార్గంలో ఎన్నార్పీ అగ్రహారం, ఉండి, గోరింటోట, కలిసిపూడి, చెరుకువాడ్ల మలుపుల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

ఆదమరిస్తే అగాధంలోకే

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు దుంపగడప రైల్వే గేటు సమీపంలో మలుపు ప్రాంతంలో సీసీ రోడ్డుకు అంచు లేదు. రహదారి కింద నుంచి ప్రధాన మురుగు బోదె ఉంది. ఈ బోదెకు అనుసంధానమైన అంతర్గత డ్రెయినేజీల్లోని మురుగుకు అడ్డుగా ఉన్న సిమెంట్ గోడను తొలగించలేదు. ఆ ప్రాంతంలో ఆదమరిస్తే అగాధంలో పడి ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గుంతలతో చింతలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నుంచి పెదకాపవరం వెళ్లే ప్రధాన రహదారిలో పెదకాపవరం-చినకాపవరం గ్రామాల మధ్యలోని రహదారి కుంగిపోయింది. ఈ ప్రాంతంలో సుమారు 200 మీటర్ల పొడవునా ఈ పరిస్థితి నెలకొంది. దీంతో ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో దగ్గరకు వచ్చే వరకు రహదారి కనిపించక అవస్థలు పడుతున్నారు. వెంటనే మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఆర్అండ్‌బీ జేఈ శ్రీహరిరాజు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా పరిశీలించి మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ నారా లోకేష్ గారు

రాష్ట్ర IT మరియు విద్యాశాఖ మంత్రివర్యులు

TDP జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గార్కి జన్మదిన శుభాకాంక్షలు.

మెంటే పార్థసారథి, రాష్ట్ర TDP కోశాధికారి

మెరగాని నారాయణమ్మ అప్పారావు మున్సిపల్ మాజీ చైర్మన్, భీమవరం	గంటా త్రిమూర్తులు చైర్మన్: రాష్ట్ర కృష్ణబలిజ పూసల కార్పొరేషన్
చెరుకుపల్లి సంతోష్‌కుమార్ డైరెక్టర్: AP బ్రాహ్మణ కార్పొరేషన్	ఉప్పలూరి చంద్రశేఖర్ డైరెక్టర్: రాష్ట్ర రజక వెల్ఫేర్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్
మాదాసు కనకదుర్గ రాష్ట్ర తెలుగు మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి	వేలూరి శ్రీధర్-శర్మ చైర్మన్: శ్రీ సీతారామలింగేశ్వరస్వామి దేవస్థానం
గునుపూటి తిరుపాల్ మాజీ చైర్మన్: శ్రీశ్రీశ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం	గొలగాని రమేష్ భీమవరం పట్టణ తెలుగు యువత అధ్యక్షులు

పాస్‌పోర్ట్ పోయినది

తాడిపర్తి సుధీర్ S/o. తాడిపర్తి జయరాజు, డోర్‌నెం.6-91, చినపేట, చర్చిదగ్గర, శృంగవృక్షం, పాలకోడేరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా., నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.S5307575 ను ఒక కవరులో పెట్టుకుని జిరాక్స్ తీయునిమిత్తం మా ఇంటి వద్ద నుండి ఉండి వస్తుండగా మార్గమధ్యంలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పెట్టిన కవరు జారిపడి పోయినది.ఎంత వెదికననూ దొరకలేదు.కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు

తాడిపర్తి సుధీర్ S/o. జయరాజు
Cell: 81795 84701

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., **Innispeta Branch, Rajamahendravaram** E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **Sri Gudimetla Sarath, S/o Sri Bala Gangadhara Reddy** on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

A vacant site of **121 Sq. yards** covered by in R.S. No. 77/5C, Near the house of D. No. 3-100, situated at Mallipudi Village, Mallipudi Gram Panchayat, Penumantra Mandal, Attili Sub-Registrar, Bhimavaram District Registrar, West Godavari District., within the following boundaries:
EAST: Waste Water Canal / Murugu Kaluva; **SOUTH:** Main Road / Raja Veedhi; **WEST:** Vacant site of Gudimetla Peda Bapireddy; **NORTH:** Main Road / Raja Veedhi together with all easement rights in the vacant site of 121 sq. Yds my 1/2 part joint right 60.5 sq. yds or 50.58 sq. mts (As per Regd. Sale Deed dated 16.06.2022 (Vide Doc. No. 3467/2022))

PURAMSETTI SATYA RAMESH
K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-6, Sri Lakshmi APt.,-1 Law College Road Rajahmundry, 99666 18871
Dt.22-1-2026, RAJAMAHENDRAVARAM.

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., **Innispeta Branch, Rajamahendravaram** E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **Sri Gudimetla Sarath, S/o Sri Bala Gangadhara Reddy** on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

A vacant site of **121 Sq. yards** covered by in R.S. No. 77/5C, Near the house of D. No. 3-100, situated at Mallipudi Village, Mallipudi Gram Panchayat, Penumantra Mandal, Attili Sub-Registrar, Bhimavaram District Registrar, West Godavari District., within the following boundaries:
EAST: Waste Water Canal / Murugu Kaluva; **SOUTH:** Main Road / Raja Veedhi; **WEST:** Vacant site of Gudimetla Peda Bapireddy; **NORTH:** Main Road / Raja Veedhi together with all easement rights in the vacant site of 121 sq. Yds my 1/2 part joint right 60.5 sq. yds or 50.58 sq. mts (As per Regd. Sale Deed dated 16.06.2022 (Vide Doc. No. 841/2023))

PURAMSETTI SATYA RAMESH
K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-6, Sri Lakshmi APt.,-1 Law College Road Rajahmundry, 99666 18871
Dt.22-1-2026, RAJAMAHENDRAVARAM.

నాడు వెలవెల.. నేడు కళకళ!

నాడు..

నేడు..

వైకాపా ఏలుబడిలో ఆకివీడు మండలం దుంపగడప సమీపంలోని ఉప్పుటేరు పక్కన పర్యాటక శాఖ భవనాలు, పార్కు నిరుపయోగంగా ఉండేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వీటికి కళొచ్చింది. దీంతో పర్యాటకులకు ఉపశమనం, ఆహ్లాదంతో పాటు ప్రభుత్వానికి ఆదాయమూ సమకూరింది. 5 ఏళ్లపాటు వీటిని లీజుకిచ్చామని సహాయ పర్యాటక అధికారి వెంకటప్పయ్య తెలిపారు. కళావిహీనంగా ఉన్న వాటిని ముస్తాబుచేసి ఫంక్షన్ హాలు, హోటలు, ఆటపరికరాలు ఏర్పాటుచేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. ఆట పరికరాల నాడు-నేడు చిత్రాలివి. **- ఈనాడు, ఆకివీడు**

వీఆర్వోల సంఘ అధ్యక్షుడిగా శ్రీను

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం గ్రామ రెవిన్యూ అధికారులు (వీఆర్వోలు) గురువారం తహసీల్దార్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సమావేశం నిర్వహించారు. నూతన సభ్యులను ఎన్నుకున్నారు. వీఆర్వోల సంఘ అధ్యక్షుడిగా మన్నె శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా తోట జయరాజు, కార్యదర్శి కె.సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని తహసీల్దార్ షేక్ ఫరూక్, ఆర్ఐ ఆంజనేయులు అభినందించి, సత్కరించారు.

నిత్యకృషీవలుడికి నివాళులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వైద్యరంగంలో ఎన్నో మైలురాళ్లను దాటిన నిత్య కృషీవలుడు పద్మశ్రీ సుంకర ఆది నారాయణరావు అని ఎల్‌హెచ్ టౌన్‌హాల్ గౌరవాధ్యక్షుడు మెంటే పార్థసారథి, అధ్యక్షుడు కోళ్ల రామచంద్రరావు అన్నారు. ఆదినారాయణరావు సంతాప సభను టౌన్‌హాలు ఆవరణలో గురువారం నిర్వహించారు. లక్షలాది పోలియో బాధితులకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేసి నడకను ప్రసాదించి, మరెందరికో ఉపాధి మార్గం చూపారన్నారు. బేతు కృష్ణారావు, మేళం శ్రీధర్ ప్రభాకర్, అడబాల రామకృష్ణ, గ్రంధి సురేశ్, జి. ఫిరోజ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

చేపల చెరువు నందు చేపల పెంకము చేసుకొను లైసెన్సు హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలం పాట ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, కాళ్ల మండలం, బొండాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీరాముల వారి దేవ స్థానము హక్కు భుక్తములో గల దిగువ నుదహరించిన చేపల చెరువు నందు ఈ దిగువ తెలిపిన కాల పరిమితితో చేపల పెంపకము చేసుకొను లైసెన్సు హక్కు పొందుటకు ది.04.02.2025 తేది బుధవారం ఉదయం గం.10-00లకు, దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున సదరు దేవస్థానము కార్యనిర్వహణాధికారి వారిచే టెండర్- కమ్-బహిరంగ వేలం పాట నిర్వహించబడును. ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

భూమి ఉన్న గ్రామం	ఆ.సర్వే నెం.	విస్తీర్ణం య.సెం.	ధరావత్తు రూ.లు	వేలం జరుగు ప్రదేశం	లైసెన్సు కాల పరిమితి
బొండాడ గ్రామం, కాళ్ల మండలం	333/2 348/2	1-05 0.39 1.44	15,000/-	శ్రీ భోగేశ్వర స్వామి వారి దేవస్థానం, బొండాడ	చేపల చెరువు స్వాధీనము చేసిన తేది నుండి 3 సం॥ల కాలము, ప్రతి సం॥ 10% పెంపుదలతో

ముఖ్య షరతులు : 1) హెచ్చు పాటదారుడు పాట పూర్తి అయిన వెంటనే 1 సం॥రం॥ శిస్తు మొత్తము దేవస్థానం వారికి చెల్లించు నిర్ణయం. 2) పాటలో పాల్గొనదలచిన వారు పాటకు ముందు ఆధార్ కార్డ్ ఐడి సమర్పించవలెను. ప్రతి పాటదారుడు తనకు గల స్థితి గతులు వగైరాలు తెలుపుతూ స్థిరాస్తికి సంబంధిత అధికారుల నుండి సాల్వెన్సీ సర్టిఫికేట్ తీసుకొని ఒరిజినల్ దస్తావేజులు, పట్టాదారు పాస్ బుక్‌లతో సహా దాఖలు చేసి పాటలో పాల్గొను నిర్ణయం. 3) మిగిలిన పాట షరతులు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవలెను.

గ్రామము : బొండాడ, తేది : 22.01.2026 కార్యనిర్వాహణాధికారి, సెల్ : 99514 77588

ఈ వార్డులో సమస్యలే ప్రత్యేకం

14 వార్డు నివేదన

ఆకివీడు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలోని 14వ వార్డు పరిధిలోని ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. ముంపు, మురుగునీటి సమస్యతో పాటు రహదారులు, డ్రెయినేజీలు, అల్ప విద్యుత్తు, దోమలు, వీధి కుక్కలు తదితర సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. వార్డులోని సమస్యలను దశలవారీగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ కృష్ణమోహన్ తెలిపారు.

జనాభా: 3,000
ప్రధాన ప్రాంతాలు: జవహర్‌పేట, శివాలయం వీధి, వేమన వారి వీధి, మల్లెలవారి వీధి, మిద్దేవారి వీధి, మద్దిరమ్మవారి వీధి, దుంపగడప రైల్వే గేటు ప్రాంతం

సీసీ రోడ్డు నిర్మించాల్సిన మట్టి రోడ్డు

➤ దుంపగడప వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఉన్న డ్రెయినేజీని ఎత్తు పెంచి నిర్మించాలి.

➤ ఈ వార్డు పరిధిలో మురుగు ప్రవహించే ప్రధాన మురుగు బోదెను అభివృద్ధి చేయాలి.

➤ డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేక మద్దిరమ్మ వీధి, మిద్దేవారి వీధి తదితర నివాసిత ప్రాంతాల్లో వర్షం కురిసినప్పుడు ఉత్పన్నమవుతున్న ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

➤ కొట్టాడ కరణంగారి వీధి తదితర నివాసిత ప్రాంతాల్లో అల్ప విద్యుత్తు సమస్య పరిష్కారానికి కొత్తగా పరివర్తకాలు ఏర్పాటు చేయాలి.

➤ జవహర్‌పేటలో శివారు ప్రాంతాలకు కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా కావడం లేదు. ట్రాక్టర్ ట్యాంకర్‌తో సరఫరా చేస్తున్నారు. పైప్‌లైన్ అభివృద్ధి చేయాలి.

➤ జవహర్‌పేటలో నాలుగు మట్టి దారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయాలి. మూడు సీసీ డ్రెయినేజీలు నిర్మించాలి.

జవాను కుటుంబానికి భరోసా

బొండాడపేట(కాళ్ల), న్యూస్‌టుడే: ఇటీవల దిల్లీలో మృతి చెందిన అమర జవాను బొర్రా సత్యనారాయణ కుటుంబానికి పారా మిలటరీ జిల్లా అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. గురువారం మృతుడి కుటుంబానికి రూ.30 వేల ఆర్థికసాయం అందించారు. కాళ్ల మండలం బొండాడపేటకు చెందిన నాగరాజు, జయ కుమారుడు కొన్ని రోజుల క్రితం ప్రమాదంలో మృతి చెందారు. మిలిటరీ అసోసియేషన్, టీం మణికర్ణిక సభ్యులు కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జవాన్లు సూర్యనారాయణ, వెంకన్నబాబు, సాగర్‌శివప్రసాద్, పీవీ సత్యనారాయణ, టీం మణికర్ణిక సభ్యులు అనూష, నాని ఉన్నారు.

ఓటు వజ్రాయుధం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఆర్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఎన్.మురళీగంగాధర్ హాజరయ్యారు. ఓటు వజ్రాయుధమన్నారు. ఓటు విలువను ప్రజలకు తెలియజేసి అర్హులంతా ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ప్రిన్సిపల్ వి.కె.జె.ప్రసూన, అధ్యాపకులు పాల్గొన్నారు. * ఓటర్ల దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా రెవెన్యూశాఖ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లోని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే రాయితీ పథకాలను ఎస్సీ, ఎస్టీ యువత సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ఎస్. వేణుగోపాల్ అన్నారు. డీఆర్‌డీఏ కార్యాలయంలో బుధవారం కేవీపీఎస్ నూతన డైరీని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తుల విజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి క్రాంతిబాబు, జిల్లా సహాయ కార్యదర్శి చిన్నం చినగేశ్వరరావు, కానేటి బాలరాజు, గోపి, కింతాడ రమేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ వైద్య నిపుణులచే ఇప్పుడు తణుకు & భీమవరం లో

Apollo HOSPITALS HYDERABAD

ఆర్థోపెడిక్ క్లినిక్

25 జనవరి 2026

భాగ్యశ్రీ ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా వీధి, తణుకు 10:30 am - 1:30 pm

కృష్ణ హాస్పిటల్, ఉండి రోడ్, భీమవరం. 2:30 pm - 5 pm

ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.

డా కిరణ్ వర్మ ఉద్దరాజు
కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ & జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్
MBBS, MS (Orthopaedics)

• తుంటి, మోకాలు, భుజం మొదలైన కీళ్ల మార్పిడి
• మోకాళ్ళ సమస్యలు • మోకాలు, భుజం యొక్క ఆర్థోస్కోపీ ఆపరేషన్లు అవసరమైనవారు
• అత్యాధునిక రోబోటిక్ సర్జరీ ద్వారా మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స చేయబడును.

అపాయింట్మెంట్ కొరకు: +91 8074 936 811

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

బాల్య వివాహాలు సమాజానికి చేటు

మాట్లాడుతున్న ప్రకాశ్

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఆధునిక సమాజంలో నేటికి బాల్య వివాహాలు జరగడం దురదృష్టకరమని, బాల్య వివాహాలు సమాజానికి చేటని నరసాపురం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెన్నా సూర్య ప్రకాశ్ అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో తూర్పుతాళ్లు సచివాలయం వద్ద గురువారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. పెళ్లి వయసు రాకుండా వివాహాలు చేస్తే శారీరక, మానసిక సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. బాల్య వివాహాల రహిత గ్రామంగా ఉండాలంటే గ్రామస్థులందరూ బాల్య వివాహాలను వ్యతిరేకించాలన్నారు. ప్యానల్ న్యాయవాది చాముండేశ్వరి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు విస్సా దుర్గాభవాని, ప్యానల్ సభ్యుడు వై.సతీశ్, ఉప సర్పంచి పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం రామాలయంలో అయోధ్య రామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గురువారం ఉదయం స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో హోమాలు చేసి అనంతరం లక్ష తమలపాకులతో పూజ నిర్వహించారు.

సాయిబాబాకు అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పార్కు వీధి, స్వరాజ్య రామం వీధిలోని శిర్డీ సాయిబాబా ఆలయాలతో పాటు పలు ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు, విభూతి అభిషేకాలు, సహస్ర నామార్చనలు చేసి పంచ హారతులు ఇచ్చారు.

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: స్థానిక శిర్డీ సాయి బాబా ఆలయంలో ఆలయ అర్చకుడు కొండ వీటి సత్యనారాయణ మూర్తి గురువారం బాబాకు పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకున్నారు.

నేటి నుంచి కొండాలమ్మ ఆలయ వార్షికోత్సవాలు

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: దొంగరావిపాలెం టోకు కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న కొండాలమ్మ ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు శ్రీవెంకటేశ్వర కూరగాయల వర్తక సంఘం సభ్యులు గురువారం తెలిపారు. 23న ఆలయం వద్ద అమ్మవారికి విశేష అభిషేకాలు, కుంకుమ, చామంతి పుష్ప పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 30న పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, భారీ అన్న సమారాధన నిర్వహించనున్నట్లు చెప్పారు.

సీతారాముల కల్యాణోత్సవాలు.. **పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** పాలకొల్లు యడ్లబజార్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి సీతారామ కల్యాణ మహోత్సవాలు ప్రారంభమవుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఈ నెల 23 నుంచి 27 వరకు కల్యాణోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ★ పాలకొల్లు సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఆంధ్రధార్మిక సామాజిక పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 25న సవిత్ర సూర్యనారాయణ స్వామి కల్యాణ మహోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

ముగిసిన గరగాలమ్మ జాతర

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం గరగాలమ్మ దిబ్బలోని గరగాలమ్మ అమ్మవారి జాతర గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన నిర్వహించారు. శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

హక్కులు, విధులకు ఆటంకం కలిగిస్తున్నారని నిరసన

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట నియోజకవర్గంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హక్కులు, విధులకు ఆటంకం కలిగిస్తున్నారని వైకాపా ఎస్సీ, బీసీ సెల్ నియోజకవర్గ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఒక ప్రజాప్రతినిధి కుమారుడు అధికార కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారన్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన తెలియజేశారు. ఆచంట, పెనుగొండ మండలాల్లో ఎస్సీ బీసీ ప్రజాప్రతినిధులను వేధిస్తున్నారని వైకాపా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లి రుద్రప్రసాద్ తదితరులు ఆరోపించారు.

కంపోస్టు యార్డుకు స్థల పరిశీలన

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో కంపోస్టు యార్డు ఏర్పాటుకు స్థలం ఎంపిక నిమిత్తం గురువారం అధికారులు పరిశీలించారు. పట్టణంలో సేకరించిన చెత్త వేసేందుకు స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సమస్య పరిష్కారం నిమిత్తం కంపోస్టు యార్డుకు అనువుగా ఉన్న స్థలాన్ని ఎంపిక చేసేందుకు ఆర్డీవో దాసి రాజు ఆధ్వర్యంలో పలుచోట్ల ఉన్న భూములను పరిశీలించారు. కార్యక్రమంలో పురపాలక ఛైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, తహసీల్దారు ఐవీవీ సత్యనారాయణ, పురపాలక కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమలపురం

రాత్రుళ్లు నరకం అనుభవిస్తున్న పట్టణ వాసులు

పాలకొల్లు మార్కెట్, నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: చీకటి పడితే పట్టణాల్లో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. సాయంత్రం సమయంలో బయట నిల్చోవడానికి కూడా వీలు లేకుండా, రాత్రులు కంటి మీద కునుకు పడనీయకుండా దాడులు చేస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దోమల నివారణకు ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రయోజనం ఉండటం లేదని అధికారులు చెబుతున్నారు. పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లో అయితే డ్రెయిన్లు, ఖాళీ స్థలాలు, చెరువులు దోమలకు నివాసాలుగా మారుతున్నాయి.

పాలకొల్లు పట్టణంలో వారానికి ఒకసారి ఆయిల్ పిచికారీ, రోజుకు 4 వార్డుల చొప్పున, వారానికి 31 వార్డులు ఫాగింగ్ జరుగుతుంది. అయినా దోమల బెడదతో పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా.. దోమల నివారణ కష్టతరంగా మారిందని అధికారులు చెబుతున్నారు.

పాలకొల్లు ముచ్చర్లవారితోటలో అధ్వానంగా డ్రెయిన్

నరసాపురం పట్టణంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం లేదు. డ్రెయిన్లు, నీరు నిల్వ ప్రాంతాల్లో కనీసం ఆయిల్ పిచికారీ కూడా చేయడం లేదు. పూడిక తీయకపోవడం, డ్రెయిన్లు లేకపోవడం, చెత్త, వ్యర్థాలు రహదారుల వెంబడి వేయడంతో ఉన్నవి పూడిపోయి మురుగు సక్రమంగా పారడం లేదు. దీంతో మురుగు నిల్వ ఉండి దోమ ఉత్పత్తికి ఆవాసంగా మారుతోంది. అరుంధతీపేట, కొత్త కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, పీచ్చుపాలెం, రాయిపేట పలు ప్రాంతాల్లో సమస్య మరీ విపరీతంగా ఉంటుంది.

చర్యలు చేపడతాం..

'పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లో ఇటీవలే మురుగు తొలగింపు చర్యలు తీసుకున్నాం. సిబ్బంది ఫాగింగ్, ఆయిల్ స్ప్రేయింగ్ వంటివి కూడా యథావిధిగా జరుగుతుంది. ఇంక పూర్తిగా పరిశీలించి తదుపరి చర్యలకు ఏర్పాట్లు చేస్తాం.' అని పాలకొల్లు, నరసాపురం పురపాలక కమిషనర్లు బి.విజయ సారథి, ఆర్.వెంకట రామిరెడ్డి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట:	90631 44737
పాలకొల్లు	: 80085 74510	వాసవీ పెనుగొండ:	80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర:	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని రైతు బజార్ రోడ్డులో చెత్త సక్రమంగా తొలగించడం లేదు. పశువులు చెత్తను చెల్లాచెదురు చేస్తున్నాయి. **- శ్రీనివాసరావు**

✔ చర్యలు తీసుకుంటాం. **- పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

నరసాపురం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని ఏటిగట్టుపై వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- ప్రభాకరరావు, నరసాపురం**

✔ వీధి దీపాలు మరమ్మతులు చేయించేందుకు చర్యలు చేపడతా. **- ఆర్.గంగావరప్రసాద్, పురపాలక డీఈఈ**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? గ్రామంలో ఉప్పుటేరు వంతెన సమీపంలో చెత్త వేస్తున్నారు. దుర్వాసన వెదజల్లి ఇబ్బంది పడుతున్నాం. **- సత్యనారాయణ, ముత్యాలపల్లి**

✔ పరిశీలించి చెత్త వేయకుండా చర్యలు చేపట్టేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తా. **- నవీన్‌కిరణ్, ఉప ఎంపీడీవో**

విద్యుత్తు సరఫరా నిలిపివేత

యలమంచిలి, న్యూస్‌టుడే: కాజ ఉప కేంద్రంలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.మధుకుమార్ శనివారం తెలిపారు. ఉప కేంద్రం పరిధిలోని యలమంచిలి, మేడపాడు, చించినాడ, కాజ, అడవిపాలెం, కొంతేరు, బాడవ గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

నేడు

ఆచంటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. నెలలో మొదటి శుక్రవారం పెనుగొండ, రెండు పోడూరు, మూడు ఆచంట, నాల్గో శుక్రవారం పెనుగొండలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శుక్రవారం ఆచంటలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మంత్రి లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం ఆచంట రామేశ్వరస్వామి సత్రంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

స్వయం ఉపాధి పథకాలు సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందిస్తున్న అధికారులు

పోడూరు, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. కొమ్ముచిక్కాలలో గురువారం వెలుగు సమాఖ్య ఏపీఎంలు, సీసీలు, గ్రామ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబ పోషణకు ఆర్థిక ఉన్నతికి ఉపయోగపడేలా యూనిట్లు నెలకొల్పుకునేలా డ్వాక్రా మహిళలను ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో రుద్రరాజు రమేష్‌రాజు, శీలం శ్రీనివాసు, సుభాషిణి, పద్మ, కడలి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న జనార్దనగుప్తా

విస్తృతంగా సేవా కార్యక్రమాలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గాదె జనార్దన గుప్తా సూచించారు. ఆర్యవైశ్య వనితా క్లబ్ మొగల్తూరు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. క్లబ్ అధ్యక్షురాలిగా అనంతపల్లి వాసవీ లక్ష్మి, కార్యదర్శిగా గుండు లక్ష్మీకుమారి, కోశాధికారిగా సీమకుర్తి అరుణ పలువురు సభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కేదారశెట్టి రవి కుమార్, పలువురు సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే అవగాహన అవసరం

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పాలకొల్లు ఛాంబర్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై గురువారం ఏఎంవీఐ అజ్మీర బద్దు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన అవసరమన్నారు.

గోడపత్రాలు ప్రదర్శిస్తున్న వైద్యుడు, సిబ్బంది

పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

మొగల్తూరు, న్యూస్‌టుడే: పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ ఇన్‌ఛార్జి వైద్యుడు ఇంజేటి సురేంద్ర రైతులకు సూచించారు. రామన్నపాలెంలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు అవసరమైన ఔషధాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశు పోషణలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను సురేంద్ర రైతులకు వివరించారు.

పాడి రైతులకు మేలు.. **వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే:** పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇలపర్రు సొసైటీ ఛైర్మన్ కేతా సత్తిబాబు అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం ఇలపర్రులో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి పశువులకు గర్భకోశ పరీక్షలు, ఉచిత నట్టల నివారణ మందులు, వ్యాధి నిరోధక టీకాలు, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స అందిస్తున్నామన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: స్థానిక నగరేశ్వర, మహిషాసురమర్దని, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం హుండీ ఆదాయం లెక్కించినట్లు ఈవో గుబ్బల రామ పెద్దింట్లరావు తెలిపారు. తణుకు డివిజన్ దేవాదాయశాఖ అధికారి జి.ప్రసాద్ పర్యవేక్షణలో లెక్కింపు చేశామని, 104 రోజులకు రూ.10,87,461 ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు.

నెగ్గిపూడి పరిధిలోని మల్లిడి శుభనగర్ ప్రాంతంలోని సీసీ రహదారి నిలువునా బీటలు తీసి ప్రమాదకరంగా మారింది. కొన్ని ప్రదేశాల్లో దిగబడి గుంతలు పడ్డాయి. వాహనాల రాకపోకల సందర్భంలో చక్రం నెర్రల్లో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయమై ఈవోపీఆర్డీ రాంబాబు మాట్లాడుతూ.. మరమ్మతులకు ఆదేశిస్తానన్నారు. **- న్యూస్‌టుడే, మార్టేరు**

చెత్తాచెదారం.. తొలగదు ఏ వారం

మార్టేరు-నత్తారామేశ్వరం మధ్య రాష్ట్ర రహదారి చెత్తాచెదారంతో అధ్వానంగా మారింది. గ్రామాల్లో సేకరించిన చెత్తను శివారు ప్రాంతాల్లో దిగుమతి చేసి తగలబెడుతున్నారు. ఈ మార్గంలో భగేశ్వరం వంతెన వద్ద చెత్త పేరుకుని తీవ్ర దుర్వాసన వస్తోంది. ఈ విషయమై ఈవోపీఆర్డీ రాంబాబు మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, పెనుమంట్ర**

పుంత.. రైతుకు చింత

వద్దిపర్రు శివారు చింతలగరువు నుంచి నక్కల డ్రెయిన్ పుంత దారి అధ్వానంగా మారింది. 40 ఏళ్ల నుంచి ఇది అభివృద్ధికి నోచుకోలేదు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ మార్గంలో 150 ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయ భూములున్నాయి. ఉత్పత్తులు తరలించేందుకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ నవీన్ మాట్లాడుతూ.. అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, పోడూరు**

రేపో మాపో ఎవరో ఒకరిపై పడతాం

శిథిల స్థితిలో ప్రభుత్వ భవనాలు

వాసవీ పెనుగొండ, నరసాపురం గ్రామీణ, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పలు ప్రభుత్వ కార్యాలయ భవనాలు రేపో మాపో కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియక సిబ్బంది, వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే ప్రజలు నిత్యం భయం భయంగా గడుపుతున్నారు. గత వైకాపా హయాంలో వీటి నిర్వహణను పూర్తిగా గాలికొదిలేయడం, శిథిలావస్థకు చేరిన వాటి నిర్మాణానికి చర్యలు చేపట్టకపోవడంతో ప్రస్తుతం పరిస్థితి మరింత దారుణంగా తయారైంది.

నరసాపురం మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొప్పర్రులో సుమారు పదేళ్ల కిందట నిర్మించిన మినీ సామాజిక లేసు అల్లికల భవనం పాడైంది. బియ్యపుతిప్పలో అంగన్‌వాడీ కేంద్రం, మల్లవరం పెదలంకలో 2000 సంవత్సరంలో నిర్మించిన సామాజిక భవనం నిర్వహణ లోపంతో కూలేందుకు సిద్ధంగా ఉంది. ఆయా భవనాలకు మరమ్మతులు చేపట్టి ఆధునికీకరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పాలకొల్లు మండలం దగ్గులూరులో పశు వైద్యశాల భవనం శిథిల స్థితికి చేరింది. శ్లాబ్ పెచ్చులు ఊడిపడుతున్నాయి. కనీసం దస్త్రాలు పెట్టేందుకూ వీలులేకుండా ఉంది. చిన్నపాటి వర్షం వచ్చినా.. తడిసిపోతున్నాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు మండలం పాలగుమ్మి బైపాస్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. దీనికి సంబంధించి వివరాలను ఎస్సై బి.రాజేష్‌కుమార్ వెల్లడించారు. పాలకొల్లుకు చెందిన షేక్ మస్తాన్(45) గ్రామాల్లో తిరుగుతూ గ్యాస్ పొయ్యిలు బాగు చేయడంతో పాటు అమ్మవారి తీర్థాల్లో బుడగలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటాడు. బుధవారం రాత్రి సైకిల్‌పై పాలగుమ్మి బైపాస్ రోడ్‌లో నగరం వైపు వెళుతుండగా ఓ ద్విచక్రవాహనం ఢీకొట్టింది. తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు. పాలగుమ్మి బైపాస్‌పై గత రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందడం గమనార్హం.

చికిత్స పొందుతూ.. **పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే:** తలకు గాయమైన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన యలమంచిలి మండలం బూరుగుపల్లిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎ.శ్రీను(45) కూలి పని చేసుకుని జీవనం సాగిస్తుంటారు. రోజూలానే బుధవారం పని ముగించుకుని మద్యం తాగి గ్రామంలోని బస్టాండ్ వద్ద ఉన్న బల్లపై నిద్రించారు. నిద్ర మత్తులో బల్లపై నుంచి కిందపడి తలకు గాయమైంది. దీంతో స్థానికులు గమనించి పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. దీనిపై శ్రీను భార్య గంగావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె.గురయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీనుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బాలుడి అదృశ్యం

నరసాపురం, న్యూస్‌టుడే: బాలుడు అదృశ్యమైన సంఘటనపై గురువారం కేసు నమోదు చేశామని పట్టణ ఏఎస్సై చింతపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఏలూరు జిల్లా పెదవేగి మండలం న్యాయంపల్లి పంచాయతీ కూచింపూడి గ్రామానికి చెందిన దేవరపల్లి అఖిల్‌సాత్విక్ ఎల్‌బీచర్లలోని బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి ఏడాది చదువుతున్నారు. ఈ నెల 9న సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లి.. తిరిగి 20న విద్యాలయానికి వచ్చారు. నరసాపురం బస్టాండులో బ్యాగు మరిచిపోయానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీనిపై ఆ విద్యార్థి తండ్రి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

పంచాయతీలో అవకతవకలపై విచారణ

యలమంచిలి, న్యూస్‌టుడే: కాజతూర్పు పంచాయతీలో అవకతవకలు జరిగాయని గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌ఛార్జి ఎంపీడీవో జేడీవీ ప్రసాద్ గురువారం విచారణ చేపట్టారు. దీనిలో పాల్గొన్న స్థానిక సొసైటీ ఛైర్మన్ పంజా నరసింహారావు మాట్లాడుతూ.. ఇటీవల గ్రామపంచాయతీ పరిధిలోని 216వ జాతీయ రహదారికి ఆనుకుని నిర్మించిన బంకులు, కట్టడాలకు పంచాయతీ నుంచి అనాధికారికంగానే అనుమతులిచ్చేశారని ఆరోపించారు. దీనిపై రికార్డులు పరిశీలించిన ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి రమణని ప్రశ్నించగా.. రికార్డుల్లో అనుమతులిచ్చినట్లు లేదని తేల్చి చెప్పారు. 14వ ఆర్థికసంఘం నిధులతో నిర్మించిన సీసీ రహదారికి బిల్లులు వచ్చినా.. తనకు ఇంతవరకు ఇవ్వలేదని గుత్తేదారుడు వాపోయారు. చెరువులు, కొబ్బరి చెట్ల వేలం పాటలు సైతం అక్రమంగా నిర్వహించారని తెదేపా నాయకుడు పాలంకి నాయుడు, మాజీ సర్పంచి సత్తినీడి రాజా విచారణాధికారి దృష్టికి తీసుకొచ్చారు. పంచాయతీ నిధులు సైతం దుర్వినియోగమయ్యాయని, స్వచ్ఛత పనులకు వినియోగించే వాహనానికి చెల్లించాల్సిన బ్యాంకు వాయిదాలు కూడా చెల్లించడం లేదని చెప్పారు. వీటన్నిటిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని జేడీవీ ప్రసాద్ తెలిపారు.

గ్రామస్థులు, నాయకులతో మాట్లాడుతున్న ప్రసాద్

దళితవాడల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: దళితవాడల అభివృద్ధి కోసం నిధులను కేటాయించి మంజూరు చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేశ్ అన్నారు. పాలకొల్లు మండలం పెద్దగరువులో డి.శ్రీను ఆధ్వర్యంలో మాలమహానాడు సమావేశం గురువారం జరిగింది. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ భవనాలకు మరమ్మతులు చేయించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కర్రి జోగయ్య, జిల్లా అధ్యక్షుడు జి.నగేశ్, ఉపాధ్యక్షుడు సరేళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న సభ్యులు

రోజువారీ ప్రగతి నివేదికలివ్వాలి

ఆచంట, న్యూస్‌టుడే: అన్ని గ్రామాల్లో నిర్ణయించిన ప్రకారం సర్వేలు, మన మిత్ర, పింఛన్ల పంపిణీ, స్వచ్ఛ రథం వంటి అంశాలపై రోజువారీ నివేదికలు ఇవ్వాలని ఎంపీడీవో కృష్ణమోహన్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం అన్ని గ్రామాల్లో వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రచారం చేయడంతో పాటు శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉప ఎంపీడీవో కె.బులిసూరన్న తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో సమావేశమైన కృష్ణమోహన్

తేనెపట్టులో రాణి ఈగ కీలకం

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో శాస్త్రీయ పద్ధతుల్లో తేనెటీగల పెంపకంపై ఇస్తున్న శిక్షణ గురువారం మూడో రోజుకు చేరుకుంది. నూజివీడు మామిడి పరిశోధన స్థానం శాస్త్రవేత్త శాలిరాజు మాట్లాడుతూ ఒక తేనె పట్టులో ఒక రాణి ఈగ మాత్రమే ఉంటుందని, తేనె పట్టుని ఈగలతో నింపే బాధ్యత రాణి ఈగదేనని తెలిపారు.

'గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దెబ్బ'

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం వీబీజీరామ్‌జీగా పేరుమార్చి పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం వాసవీ పెనుగొండ శివారు జిలంచెర్వులో సీపీఎం నాయకులు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ చట్టం పేదలకు వ్యతిరేకంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని, వ్యవసాయ కార్మికులందరూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీపీఎం మండల కార్యదర్శి షేక్ పాదుషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు జీవీఎస్‌వీ ఆర్ఎం ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా గురువారం విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఆర్.భవానీప్రసాద్ మాట్లాడుతూ... వ్యక్తిగత, పరిసరాల శుభ్రతను తప్పక పాటించాలన్నారు. ఉపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఎల్బీచర్లలోని బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లిష్ మీడియంలో చేరేందుకు బాలుర నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఐదో తరగతిలో 80 సీట్లు, ఇంటర్ ఎంపీసీ విభాగంలో 40, బైపీసీలో 40 సీట్లు ఉన్నాయన్నారు. ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 19 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

జంతువులను ప్రేమించాలి

కరపత్రాలు ప్రదర్శిస్తున్న సభ్యులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మనుషులతో సమానంగా జంతువులను ప్రేమించాలని పాలకొల్లు ప్రాంతీయ పశు వైద్యాధికారి జి.సత్యనారాయణ అన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక బీఆర్ఎంవీఎం ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం జంతు సంక్షేమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పక్షోత్సవాలపై కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో చిత్రకారుడు ఎం.ఉదయ్‌కుమార్, హెచ్ఎం ఎస్.ఝాన్సీలక్ష్మీబాయి, నెస్ట్ ఎన్జీవో ప్రతినిధి ఎం.మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: రబీ సాగులో రైతులు ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏడీఏ పీవీవీఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. నాట్లు వేసిన పది రోజుల వ్యవధిలో కాంప్లెక్సు ఎరువులను వేసుకోవాలన్నారు. పొలం దమ్ము చేసినప్పుడు, నాట్లు వేసిన తర్వాత, పొలానికి దమ్ములో ఎంవోపీ ఎకరానికి 20 కిలోలు, నాట్లు సమయంలో 45 కేజీలు, పిలకల దశలో 50 కేజీలు వేయాలన్నారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

జూన్ నాటికి టిడ్కో ఇళ్ల పంపిణీకి చర్యలు

తణుకు, న్యూస్‌టుడే: రాబోయే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. 17, 25 వార్డుల్లో గురువారం రాధాకృష్ణ గ్రామదర్శిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థకు చేరిన టిడ్కో నిర్మాణాలు పూర్తి చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. ఆయా వార్డుల్లో ముఖ్యంగా డ్రెయినేజీ, రోడ్ల సమస్యలను స్థానికులు ఎదుర్కొంటున్నారని.. త్వరలోనే నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు రానివారికి దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి త్వరలో అందించే ప్రక్రియ చేయనున్నట్లు చెప్పారు. రాబోయే వేసవిలో తణుకు పట్టణంలోని ప్రధాన డ్రెయినేజీ పూడిక తొలగించి స్థానికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోతే సెల్: 949 342 2222 వాట్సాప్ నంబర్ ద్వారా తనకు తెలియజేయవచ్చన్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి

గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని.. లేని పక్షంలో నిధులు వెనక్కి వెళ్లిపోతాయని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. తాడేపల్లిగూడెం మండల ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని గురువారం మండల అధ్యక్షురాలు పొనుకు మాటి శేషులత అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు సభకు ఆలస్యంగా వస్తే సమస్యలపై ఎలా చర్చిస్తారని, అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. ఎర్రకాలువ ముంపు నివారణకు రూ.2.88 కోట్లు మంజూరయ్యాయని.. టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అప్పారావుపేట, మాధవరం, వీరంపాలెం రోడ్లు, గోకులం షెడ్డులను మార్చి లోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

ఇళ్ల స్థలాలను త్వరలోనే ఇస్తామన్నారు. జగ్గన్నపేట తదితర ప్రాంతాల్లో తాడిపూడి కాలువ మట్టి దోపిడీని అరికడతామని, ఎవర్నీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం ఆరుగొలను గ్రామ దేవత కోట్లమ్మ జాతర ముగింపులో పాల్గొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన జీవోలతో విధులకు ఇబ్బంది కలుగుతోందని పేర్కొంటూ విడిది కార్యాలయంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి జీవీకే మల్లికార్జునరావు, ఎంపీడీవో వి.చంద్రశేఖర్, తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బలుసులమ్మవారి గాజులు, పసుపు, కుంకుమ పంపిణీ

భాగ్యలక్ష్మిపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పట్టణంలోని భాగ్యలక్ష్మిపేటలో బలుసులు అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీరంగం అంజిబాబు అధ్యక్షతన గురువారం బలుసులమ్మవారి గాజులు, పసుపు, కుంకుమ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ చేతుల మీదుగా అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ టైలర్స్ అభివృద్ధి సహకార సంఘ ఛైర్మన్ ఆకాశపుస్వామి, పురపాలక సంఘ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల శ్రీధర్, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళి, 5వ వార్డు కౌన్సిలర్ గురుజు సూరిబాబు, నాయకులు ఎరుబండి సతీష్, దాసరి కృష్ణవేణి, శ్రీరాముల విజయలక్ష్మి, దాట్ల జగన్నాథరాజు, ముప్పిడి రమేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న బాబ్జీ

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పెంటపాడు(తాడేపల్లిగూడెం టూటౌన్), న్యూస్‌టుడే : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని పెంటపాడు మండల ముదునూరి సెక్టార్ పర్యవేక్షణాధికారిణి దుర్గా భవానీ పేర్కొన్నారు. ప్రత్తిపాడు గ్రామ సచివాలయంలో బాల్యవివాహ ముక్తభారత్ కార్యక్రమంలో గురువారం అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేశారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. పెంటపాడు సెక్టార్ పర్యవేక్షణాధికారిణి సుజాత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పల్లె దారులు.. నరకానికి నకళ్లు

బోడపాడు, బిళ్లగుంట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం బోడపాడు, బిళ్లగుంట, చింతపల్లి నుంచి మీనవల్లూరుకు వెళ్లే రహదారి, బోడపాడు నుంచి రావిపాడు, దువ్వ వంతెన నుంచి బి.కొండేపాడు గ్రామాల మధ్య రహదారులు అత్యంత దారుణంగా తయారయ్యాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. రహదారులపై రాళ్లు తేలి, గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. దీంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహన చోదకులు వాపోతున్నారు. కి.మీ. మేర రహదారులు పుంత రోడ్లను తలపిస్తూ వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని.. ఏడేళ్లుగా ఇదే దుస్థితి కొనసాగుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అధ్వానంగా బోడపాడు రావిపాడు రహదారి

గత వైకాపా పాలకులు రహదారుల నిర్వహణ గాలికి వదిలేయడంతో గ్రామీణులకు అవస్థలు తప్పడం లేదు. అధికారులు, పాలకులు దృష్టి సారించి రహదారులు అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

గతంలో ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా ఇంతవరకూ ఎలాంటి ఫలితం లేదు. ప్రస్తుతం రహదారులు అభివృద్ధి కొనసాగుతున్నందున అధికారులు త్వరలో వేస్తామంటున్నారు. **- విజయ్, బిళ్లగుంట**

చాలా ఇబ్బందిగా ఉంది

బిళ్లగుంట నుంచి బోడపాడు 3 కి.మీ. మేర రహదారి ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. కొత్తగా వచ్చేవారు, రాత్రి సమయాల్లో ప్రయాణించే వారి పరిస్థితి అయోమయంగా మారింది. నిత్యం అవస్థలు తప్పడం లేదు.

- రాజేష్, బోడపాడు

రూ.1.6 కోట్ల నాబార్డు నిధులతో పనులు

మీనావల్లూరు, చింతపల్లి, కోరిమిల్లి గ్రామాల మధ్య రహదారులను రూ.1.6 కోట్ల నాబార్డు నిధులతో పనులు ప్రారంభించారు. పరిశీలించి మిగిలిన రహదారులపై దృష్టి సారిస్తాం. **- సూర్యచంద్రరావు, పంచాయతీరాజ్ ఏఈ, పెంటపాడు**

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తణుకు, న్యూస్‌టుడే: తణుకు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో లైన్ల మరమ్మతులు, నిర్వహణలో భాగంగా శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని డివిజినల్ ఇంజినీర్ కె.నరసింహమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వారణాసి వారి వీధి, సిద్ధార్థ స్కానింగ్ రోడ్, నిషా ఆసుపత్రి రోడ్, జిల్లా ఆసుపత్రి, రాష్ట్రపతి రోడ్ ప్రాంతాలకు సరఫరా ఉండదని తెలిపారు.

కత్తవపాడు, ఏలేటిపాడులో పశు ఆరోగ్య శిబిరాలు

ఇరగవరం, న్యూస్‌టుడే: ఈ నెల 23న కత్తవపాడు, ఏలేటిపాడు గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల పశువైద్యాధికారి శ్రీనివాసరావు గురువారం చెప్పారు. ఈ శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాల్ బ్యాడ్మింటన్ సౌత్‌జోన్‌కు విద్యార్థినుల ఎంపిక

తణుకు, న్యూస్‌టుడే: ఈ నెల 20న అనపర్తిలో జరిగిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ (ఉమెన్) ఇంటర్ కాలేజియెట్ కమ్ యూనివర్సిటీ పోటీల్లో స్థానిక మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల జట్టు తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ యు.ఎల్.సుందరీబాయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎనిమిది మంది విద్యార్థినులతో కూడిన జట్టు పాల్గొనగా ఇందులో ఎన్.నవ్యశ్రీలక్ష్మి, ఎ.జె.కనకదుర్గ సౌత్‌జోన్‌కు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 11 నుంచి 15 వరకు తమిళనాడులో నిర్వహించే సౌత్‌జోన్ బాల్‌బ్యాడ్మింటన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ తరపున పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి ఉషారాణి, సుందరీబాయ్, ఫిజికల్ డైరెక్టర్ ఎం.రత్నకుమారి అభినందించారు.

మాట్లాడుతున్న రాధాకృష్ణ

ఘనంగా మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను గురువారం రాత్రి తణుకులో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక నరేంద్ర కూడలి వద్ద నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకు కోసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఐటీ రంగంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న మంత్రి లోకేశ్ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారని చెప్పారు. అంతకుముందు నరేంద్ర కూడలి వద్ద 30 అడుగుల లోకేశ్ కటౌట్‌ను రాధాకృష్ణ ఆవిష్కరించారు. పెద్ద సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సహకార సంఘాలతో రైతులకు మేలు

తణుకు, న్యూస్‌టుడే: సహకార సంఘాల ద్వారా ఎరువుల అమ్మకాలు, పాల సేకరణ, గోల్డ్ లాకర్స్, పంట రుణాలు వంటి సేవలను రైతులకు అందించడం సంతోషించదగిన విషయమని కలెక్టర్ నాగరాణి అన్నారు. గురువారం వేల్పూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులకు డివిడెంట్, వడ్డీ రాయితీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంఘంలోని సభ్యులకు అందరికీ డివిడెంట్ రూపంలో 668 మంది రైతులకు మూడు సార్లు వడ్డీ రాయితీ రూ.18.51లక్షలు అందించే కార్యక్రమానికి హాజరవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరో ముఖ్యఅతిథి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ 2014-19 వరకు తెదేపా ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు ప్రతి రైతు కూడా సబ్సిడీ మీద తార్పాలిన్లను అందిస్తామన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి కమీషన్స్ సొసైటీకి రావాల్సి ఉందని కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం సొసైటీ సభ్యులకు డివిడెంట్ కింద రూ.13.83 లక్షలు, మూడు శాతం వడ్డీ రాయితీ కింద రూ.18.51లక్షల నమూనా చెక్కులను నాగరాణి, రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. జిల్లా సహకారం శాఖ అధికారి సంకు మురళీ కృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు పెనుమర్తి మోహన్, ఏఎంసీ ఛైర్మన్ కొండేటి శివ, గ్రామ సర్పంచి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

తేనెపట్టులో రాణి ఈగ కీలకం

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో శాస్త్రీయ పద్ధతుల్లో తేనెటీగల పెంపకంపై ఇస్తున్న శిక్షణ గురువారం మూడో రోజుకు చేరుకుంది. నూజివీడు మామిడి పరిశోధన స్థానం శాస్త్రవేత్త శాలిరాజు మాట్లాడుతూ ఒక తేనె పట్టులో ఒక రాణి ఈగ మాత్రమే ఉంటుందని, తేనె పట్టుని ఈగలతో నింపే బాధ్యత రాణి ఈగదేనని తెలిపారు. తేనెటీగల పెంపకంలో తెగుళ్లు-నివారణ, వేసవిలో నీడ, కరవు కాలంలో ప్రత్యామ్నాయ ఆహారాలపై ఆయన శిక్షణ ఇచ్చారు. జీవిత చక్రం, పుప్పొడి, తేనె ఏ విధంగా సేకరిస్తాయి? సేకరణ, ప్రాసెసింగ్ విధానం, రాయల్ జెల్లీ తయారీపై కేవీకే ప్రధాన శాస్త్రవేత్త పి.విజయలక్ష్మి అవగాహన కల్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం మామిడితోట నుంచి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లే రహదారిలోని కుళాయి నీరు చాలక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. **- ఆంజనేయులు, స్థానికుడు**

✔ కుళాయి నీరు సమృద్ధిగా అందేలా చర్యలు చేపడతాం. **- ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

ఆర్థిక క్రమశిక్షణ అవసరం

తణుకు, న్యూస్‌టుడే: ప్రతి ఉద్యోగికి ఆర్థిక క్రమ శిక్షణ అవసరమని, అది లేకపోతే జీవితం చిన్నాభిన్నమై మానసి ఒత్తిడికిలోనై వాహనం నిడిపే సమయంలో ఏకగ్రాత తప్పి ప్రమాదాలకు దారితీస్తాయని నరసాపురం వైఎన్ కళాశాలకు చెందిన హెచ్ఆర్‌డీ సెంటర్ ప్రొఫెసర్ చినమిల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసం పురస్కరించుకొని స్థానిక ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ సప్పా గిరిధర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రైనింగ్‌డేలో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసిస్టెంట్ మేనేజర్ గొల్లపల్లి మురళి, సూపర్‌వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

మహారాజశ్రీ XI వ అదనపు జిల్లా జడ్జి తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా
GWOP No: 1/2026

బిట్వీన్
ఈతకోట శ్రీరంగ శ్రీనివాస్ - పిటిషనర్
మరియు
లేరు - రెస్పాండెంట్స్

పిటిషనర్ దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల GWOP లో పిటిషనర్ తన మైనరు కుమారుడైన ఈతకోట సాయి సకేత్ యొక్క ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో అనిర్దిష్టపు 1/2 హక్కును విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించమని కోరియున్నారు. సదరు పిటిషనర్‌కు పర్మిషన్ ఇచ్చుటకు ఎవ్వరికైన అభ్యంతరములు ఉన్న యెడల ది. 5-2-2026వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తెలియపర్చుకొనవచ్చును.

షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రీ, పెదతాడేపల్లి గ్రామ పంచాయతీ, తాడేపల్లి రెవెన్యూ విలేజ్ లోని R.S.No. 717/2A లో య. 0.41 సెం॥ భూమికి హద్దులు: **తూర్పు:** రామ్‌కార్ ఐచర్ షోరూమ్ (ట్రాక్టర్స్ అండ్ బస్), **దక్షిణం:** NH-5 రోడ్డు, **పడమర:** ఈతకోట రామకృష్ణ గారి భూమి, **ఉత్తరం:** గన్నమని మోహనచౌదరి గారి భూమి, ఇతరుల భూమి, కాలువ

Sd/- **K.Jagadeesh Naga Kumar**
Advocate, Sri Ram Nivas
Ashok Nagar, Eluru, Cell: 91829 62784

ప్రకటన

In the Court of the Principal Civil Judge (Junior Division), Tadepalligudem
O.S.No. 460/2025

Between:
Kolanavada Radha Krishnam Raju and ... Plaintiff
Putta Kondala Rao ... Defendant
To
Defendent: Sri Putta Kondala Rao, S/o Venkata Rao @ Venkata ramana, R/o Allampuram, Pentapadu Mandal, W.G.District.

పై నెంబరు గల దావా గ్రంథంలో ప్రతివాదికి కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినప్పటికిని తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టువారు ది. 27-01-2026 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు లగాయితు పైన తెలిపిన కోర్టులో హాజరు నిమిత్తం By way of substituted service పేపరు ప్రకటన ద్వారా ప్రతివాదికి సమన్లు అమలు నిమిత్తం హాజరు కావలెను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడం అయినది.

శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం
సం/- **తోట రాంబాబు**
తాడేపల్లిగూడెం అడ్వకేట్, తాడేపల్లిగూడెం
12-01-2026 సెల్: 98483 77437

గ్రహణం మొర్రి విద్యార్థినికి శస్త్రచికిత్స

ఇరగవరం, న్యూస్‌టుడే: కాకిలేరు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని(భవిత పాఠశాల విద్యార్థిని) దొంగ పద్మశ్రీకి గ్రహణం మొర్రి(అంగలి చీలిక) కారణంగా మాటలు స్పష్టంగా పలకలేకపోవడంతో సమగ్ర శిక్షా జిల్లా సమన్వయకర్త పి.శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో శస్త్రచికిత్స చేయించినట్లు ఇరగవరం ఎంఈవో ఎస్.శ్రీనివాసరావు గురువారం తెలిపారు. గతేడాది హైదరాబాద్‌కు చెందిన బసవ తారకం స్మైల్ ట్రైన్ సెంటర్ ఆధ్వర్యంలో భీమవరంలో వైద్య శిబిరం నిర్వహించారు. పద్మశ్రీని పరీక్ష చేసిన వైద్యులు శస్త్రచికిత్స చేస్తే మాటలొస్తాయని చెప్పడంతో జిల్లా ఐఈ కోఆర్డినేటర్ శ్రీనివాసు పర్యవేక్షణలో ప్రత్యేక ఉపాధ్యాయుడు దుర్గాప్రసాద్, పద్మశ్రీ తల్లిదండ్రులు కలిసి ఇటీవల హైదరాబాద్ తీసుకువెళ్లారన్నారు. అక్కడ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ముకుందారెడ్డి శస్త్రచికిత్స చేసినట్లు ఎంఈవో తెలిపారు. ఇప్పుడు స్పష్టంగా మాట్లాడుతోందన్నారు. ఇరగవరం భవిత కేంద్రం ఐఈఆర్‌టీలు గాలేశ్వరరావు, జగదీష్ సహకరించారన్నారు.

'నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించబోం'

తణుకు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణపై మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు నోటికి వచ్చినట్టు మాట్లాడితే సహించబోమని జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు చుక్కా సాయిబాబు హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఇరగవరం మండలం అయితంపూడిలో మాజీ మంత్రి కారుమూరి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇవన్నీ సర్పంచి చేసే కక్ష సాధింపులేనని ఆరోపించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ఫెడరేషన్ యువజన రాష్ట్ర కార్యదర్శిగా మల్లి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్: నీలాద్రిపురానికి చెందిన గమిడి మల్లికార్జునరావు(మల్లి)ను ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఏపీ రాష్ట్ర విభాగంలో యువజన రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు, యువజన విభాగపు అధ్యక్షుడు గాజులపల్లి అభినయ్ నియామక పత్రాన్ని గురువారం అందించారు.

కె.ఇల్లిందలపర్రులో సూపర్ శానిటేషన్

ఇరగవరం, న్యూస్‌టుడే: కె.ఇల్లిందలపర్రులో గురువారం సూపర్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను శుభ్రపరిచేందుకు వీలుగా ఇతర పంచాయతీల్లోని కొంత మంది పారిశుద్ధ్య సిబ్బంది, కార్యదర్శుల సహకారంతో శుభ్రం చేసేలా కార్యాచరణ చేశామని ఎంపీడీవో ఎ.శ్రీనివాసు తెలిపారు. వీధుల వెంబడి చెత్త, మురుగు కాల్వల శుభ్రత, పిచ్చి మొక్కలు తొలగించే పనులు పరిశీలించారు.

స్వదేశీ వస్తువులపై అవగాహన ప్రదర్శన

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా డీఆర్ గోయంకా ఉమెన్స్ కళాశాల విద్యార్థినులు గురువారం పట్టణంలో స్వదేశీ సంకల్ప్ రన్ నిర్వహించారు. పలు వీధుల్లో విద్యార్థినులు సంకల్ప రన్ నిర్వహించి స్వదేశీ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పించారని కళాశాల కరస్పాండెంట్ ముత్తా రామారావు తెలిపారు. ముఖ్య అతిథిగా వంకాయల రత్న కిరణ్ విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపల్ గణపతిరామ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

స్వదేశీ సంకల్ప్ రన్‌లో విద్యార్థినులు

ఉచితంగా రక్త పరీక్షలు

తణుకు, న్యూస్‌టుడే: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కార్యాలయంలో సాయిశ్వేత డయగ్నోస్టిక్ ల్యాబ్ సహకారంతో రక్త పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డా బి.రమేష్‌కుమార్ నివేదికల ఆధారంగా వైద్య సలహాలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

సాంకేతికత అందిపుచ్చుకొని లాభాలు గడించాలి

తణుకు, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల్లో సాంకేతికతను అందిపుచ్చుకొని రైతులు లాభాలు గడించాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. తణుకు మండలం యర్రాయి చెరువులో రెండు ఎకరాల్లో యువరైతు చిట్టూరి వెంకట్ రూ.1.40 కోట్లతో కూరగాయలు పండిస్తున్న హైడ్రోపోనిక్ యూనిట్‌ను నాగరాణి, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సందర్శించారు. ఈ యూనిట్‌లో ప్రస్తుతం ఒక ఎకరాలో ఇంగ్లిష్ కుకుంబర్, మరో ఎకరాలో క్యాప్సికం సాగుచేస్తున్నారన్నారు. తక్కువ సమయంలో అధిక దిగుబడితో పాటు, నీటి ఆదా, పురుగు మందులు వాడకుండా అధిక లాభాలు పొందొచ్చన్నారు. ఈ పంటలకు పట్టణాల్లో మంచి గిరాకీ ఉందన్నారు. మట్టి వినియోగించకుండా న్యూట్రియెంట్ మీడియం, కోకోపిట్ వినియోగించి సాగు చేయడం ఈ హైడ్రోపోనిక్ యూనిట్ ప్రత్యేకత అన్నారు. జిల్లా ఉద్యాన పంటల రైతులను ప్రోత్సహించేందుకు తణుకులో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌ను ఉద్యాన రైతులకు చూపించాలని జిల్లా ఉద్యాన అధికారికి ఆమె సూచించారు. తద్వారా ఉద్యాన రైతులు ముందుకు వస్తారని.. వరదలు, తుపాన్లకు రైతులు పంటలు నష్టపోకుండా ఈ విధానంలో సాగు ఉపయోగంగా ఉంటుందని ఆమె సూచించారు. ఆమె వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.హరిప్రసాద్, మరో అధికారి ప్రియదర్శిని, జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వీహెచ్‌పీ సోనియా తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పరిశీలిస్తున్న నాగరాణి, తదితరులు

ట్రాఫిక్ నిర్వహణలో విఫలం

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పట్టణంలోని పోలీస్ ఐలాండ్ కూడలిలో ట్రాఫిక్ కంట్రోల్ విఫలమైందని సీపీఎం నాయకులు ఆరోపించారు. పెంటపాడులోని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల కన్వీనర్ సిరపరపు రంగారావు, నాయకులు చిర్ల పుల్లారెడ్డి, బంకురు నాగేశ్వరరావు మాట్లాడారు. పాఠశాలల బస్సులు, కార్మికులు, మోటర్ సైకిళ్లు ఒకే టైమ్‌లో నాలుగు వైపులా రహదారి మీదకు వస్తున్నాయన్నారు. దీంతో పోలీస్ ఐలాండ్, కూడలిలో ట్రాఫిక్ జామ్ అవడం ప్రమాదాల బారిన పడుతున్నాయన్నారు.

ఉపాధి చట్టాన్ని కాపాడుకోవాలి

తణుకు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టం స్ఫూర్తికి సమాధి కడుతున్న మోదీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడానికి కూలీలు సిద్ధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బళ్ళ చిన వీరభద్రరావు, మండల కన్వీనర్ బండారు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని తేతలిలో వీరభద్రరావు కూలీలను కలిసి సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని జరిగే పోరాటంలో కూలీలంతా ఐక్యంగా పాల్గొని చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు.

ఈ నారీ, సీఆర్‌పీలకు శిక్షణ తరగతులు

తాలూకాఫీసుకూడలి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మండల సమాఖ్య భవనంలో గురువారం ఈ నారీ, సీఆర్‌పీలకు శిక్షణా కార్యక్రమాన్ని సమాఖ్య ఏపీఎం(సహాయ ప్రాజెక్టు మేనేజర్) లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నారీ, సీఆర్‌పీలు చేయాల్సిన విధులను వివరించారు. కార్యక్రమంలో ఈ నారీలు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

కవి ప్రసాద్‌కు అక్షర ప్రవీణ జాతీయ పురస్కారం

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ కవి వి.ఎస్.వి.ప్రసాద్ అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్నట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం విజయవాడలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్, శ్రీశ్రీ కళావేదిక సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రీశ్రీకళావేదిక అంతర్జాతీయ సీఈవో డా కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. టి.పార్థసారథి ఈ పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. తెలుగు భాష రక్షణకు విశేషంగా కృషి చేసినందుకు ఈ పురస్కారం అందించారని ఆయన వివరించారు.

సత్కరిస్తున్న నిర్వాహకులు

గణతంత్ర వేడుకలకు ఎంపిక

దేవీచౌక్, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థి ఐ.వినయ్‌కుమార్‌కి దక్కింది. ఇరగవరం మండలం సుబ్బయనాయుడుపేటకు చెందిన వినయ్‌కుమార్ ఎన్‌సీసీలో కాకినాడ, అనంతపురం, సికింద్రాబాద్‌లో జరిగిన ఎనిమిది కఠినతరమైన శిబిరాల్లో ప్రతిభ కనబరచడం ద్వారా ఆర్డీసీలో పాల్గొనే అవకాశం దక్కించుకున్నాడు. చదువులోనూ చురుగ్గా ఉండే అతనికి వాలీబాల్, కబడ్డీ, బాక్సింగ్, రెజ్లింగ్‌లో కూడా ప్రావీణ్యం ఉందని కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఈసూబ్ బాషా షేక్ తెలిపారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి దిల్లీలో శిక్షణ పొందుతున్న వినయ్‌కుమార్ 26న జరిగే పీఎం ర్యాలీలో స్వార్డ్ ఆఫ్ గార్డ్‌కు ఎంపికయ్యాడని వెల్లడించారు.



వినయ్‌కుమార్

చిన్నతనం నుంచే దైవ, దేశ భక్తి పెంపొందించుకోవాలి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : భావిభారత చిన్నారుల్లో చిన్నతనం నుంచే దైవ భక్తి, దేశభక్తి నిండేలా తల్లిదండ్రులు ప్రేరణ కలిగించాలని అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానంద స్వామీజీ తెలిపారు. గురువారం అత్తిలిలోని తితిదే కల్యాణ మండపంలో శ్రీరామ జప యజ్ఞ పూర్ణాహుతి మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హిందుత్వమే దేశానికి శ్రీరామ రక్ష అని, హైందవ చైతన్యం ద్వారానే భారత సంక్షేమం సాధ్యమన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం అలరించాయి. ముఖ్య అతిథులుగా నంబూరి భాగ్యలక్ష్మి, చెన్నాప్రగడ వెంకట సదాశివ తదితరులు ప్రసంగించారు. అధిక సంఖ్యలో హిందువులు పాల్గొన్నారు.

భక్తురాలికి జ్ఞాపిక అందజేస్తున్న స్వామీజీ

స్వర్ణకార సంఘానికి విశేష కృషి

తణుకు, న్యూస్‌టుడే: జిల్లా స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు చిప్పాడ వెంకటేశ్వరరావు, పట్టణ స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు అప్పలబత్తుల అప్పారావు, సీనియర్ నాయకుడు చిప్పాడ శ్రీనివాస్ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలో పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సుమారు 20 ఏళ్లు స్వర్ణకార సంఘానికి సేవలందించి, జిల్లా పదవులు చేపట్టి సంఘ అభివృద్ధి విశేష కృషి చేశారని కొనియాడారు. సంఘం గౌరవ అధ్యక్షుడు శివప్రసాద్, పట్టణ అధ్యక్షుడు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా శ్రేణుల సమావేశం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి వడ్డి రఘురామ్ అధ్యక్షతన సవిత్రుపేటలోని ఆయన స్వగృహంలో గూడెం రూరల్, పెంటపాడు వైకాపా శ్రేణులతో సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ నెలలో తాడేపల్లిగూడెంలో నిర్వహించే జిల్లాస్థాయి సమావేశంపై చర్చించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణం శివారు చినతాడేపల్లి అడ్డరోడ్డులోని అభయాంజనేయస్వామి ఆలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా గురువారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్ఠ రోజునే ఈ ఆలయంలో స్వామిని ప్రతిష్ఠించామని ఆలయ కమిటీ తెలిపింది. ఈ ఆలయాన్ని ఈతకోట తాతాజీ సోదరులు నిర్మించారని, ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీనివాస ప్రైవేటు గోదాము కార్మికులు శ్రమదానం చేశారని చెప్పారు. గురువారం మూడువేల మందికి అన్నసమారాధన నిర్వహించినట్లు ఆలయ కమిటీవారు తెలిపారు.

విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మాఘ శుద్ధ చవితి పురస్కరించుకొని రామచంద్రరావుపేటలో శ్రీకృష్ణ యోగ, ధ్యాన మందిరంలోని అభయ గణపతికి గురువారం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరం కార్యదర్శి ఇందుకూరి మోహనరాజు పర్యవేక్షించారు. ఆలయ గౌరవాధ్యక్షుడు పైబోయిన రఘు, అధ్యక్షుడు పిడుగు నాగమోహనరావు పూజాద్రవ్యాలు, ప్రసాదాలు సమకూర్చారు.

(c) eenadu

130 ఏళ్ల వైద్య సేవల నిలయం

1920 నాటి ఆసుపత్రి చిత్రం

జమ్మలమడుగులోని క్యాంప్‌బెల్ వైద్యశాలను 1896లో లండన్ మిషన్ నిర్మించింది. నేటికి 130 ఏళ్లు అవుతోంది. ప్రస్తుతం ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ అగస్టీన్ రాజ్ పనిచేస్తున్నారు. 1920 నాటి ఆసుపత్రి ముఖచిత్రాన్ని ఆయన గురువారం సామాజిక మాధ్యమాల్లో ఉంచారు. ఈ చిత్రం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. **- న్యూస్‌టుడే, జమ్మలమడుగు**

టక్కోలులో పురాతన శాసనం

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం మండలం టక్కోలు గ్రామంలోని పురాతన శివాలయంలో కొన్ని శతాబ్దాల కాలం నాటి తెలుగు శాసనాన్ని గుర్తించినట్లు దక్షిణ భారత పర్యాటక సంస్థ జిల్లా అధ్యక్షుడు జ్యోతి జార్జి, కార్యదర్శి మురికినాటి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల టక్కోలులోని శివాలయాన్ని సందర్శించగా ప్రాచీన తెలుగు శాసనాన్ని గుర్తించామన్నారు.

రుతురాగం.. వర్ణ శోభితం

వసంత రుతువు రాకుండానే ఓ చెట్టు కొత్త చిగుర్లు తొడిగేందుకు రంగులు మార్చింది. చాపాడు మండలం చియ్యపాడు రోడ్డు పక్కన ఓ చెట్టు ఆకులు పచ్చని రంగు నుంచి పసుపు వర్ణంలోకి మారుతున్నాయి. అప్పుడే ఆకులు రాలే కాలం వచ్చిందా అన్నట్లు కనిపిస్తోంది. పొలాల మధ్య ఆకుపచ్చ, పసుపు పచ్చ రంగులతో అటుగా వెళ్తున్న వారిని ఆకర్షిస్తోంది. **- న్యూస్‌టుడే, మైదుకూరు**

తొలి గడప.. బ్రహ్మోత్సవంతో పులకింత

హనుమంత వాహనంపై లక్ష్మీ వేంకటేశ్వర స్వామి

మారుతీనగర్(కడప), న్యూస్‌టుడే: తిరుమల తొలి గడప దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. గురువారం ఉదయం స్వామి వారు కల్ప వృక్ష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం స్నపన తిరుమంజన సేవ, సాయంత్రం ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి స్వామి వారు హనుమంత వాహనంపై విహరించారు. ఈ సందర్భంగా భక్తులు, కళాకారులు కోలాటం, చెక్క భజనలు చేస్తూ.. గోవింద నామ స్మరణ చేస్తూ స్వామి వారికి నీరాజనాలు పలికారు.

స్వామి వారి ఉత్సవాలను తిలకిస్తున్న భక్తులు

మిలటరీ పట్టాల్లో దొంగలు పడ్డారు

◆ ఫోర్జరీ పత్రాలతో భూములు
◆ వైకాపా హయాంలో లీలలు

ఈనాడు, కడప: వైకాపా హయాంలో కాదేదీ అవినీతికి అనర్హం అన్నట్లు సాగింది. అన్ని రంగాల్లోనూ అక్రమాలకు పెద్దపీట వేశారు. చివరికి దేశ రక్షణ కోసం కృషి చేసిన మిలిటరీ సిబ్బంది, ఆ విభాగం విశ్రాంత ఉద్యోగుల ముసుగులోనూ ప్రభుత్వ భూముల్ని కాజేశారు. అర్హులకు మొండిచెయ్యి చూపుతూ నకిలీలకు అప్పటి అధికారులు కట్టబెట్టారు. సీకేదిన్నె మండలం మామిళ్లపల్లె రెవెన్యూ గ్రామంలో దాదాపు 50 ఎకరాల వరకు ఒక్కొక్కరికి 4 నుంచి 5 ఎకరాల వరకు రాసిచ్చారు. ఆ ప్రాంతంలో ప్రస్తుతం ఎకరా విలువ రూ. 4 నుంచి రూ. 5 కోట్ల వరకు పలుకుతోంది.

నిర్ధారించిన అధికారులు

గత వైకాపా ప్రభుత్వంలో సాగిన భూదందాపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై గత జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ విచారణ చేపట్టారు. మామిళ్లపల్లె రెవెన్యూ గ్రామంలో పట్టాలు పొందిన వ్యక్తులపై ఆరా తీయగా వారంతా రక్షణ శాఖలో పని చేయనట్లుగా తేలింది. ఫోర్జరీ పత్రాలు సృష్టించి భూములు పొందినట్లుగా గుర్తించారు. పలువురు అనర్హులకు దాదాపు 50 ఎకరాలకు సంబంధించి 12 పట్టాలిచ్చినట్లు తేల్చారు.

కడప చేరిన పూర్వ తహసీల్దార్

బోగస్ వ్యవహారం వెలుగు చూడడంతో గతంలో సీకేదిన్నె మండలంలో తహసీల్దార్‌గా పనిచేసిన ఓ అధికారిలో వణుకు మొదలైంది. ఆ తహసీల్దార్ ఇప్పుడు రాయలసీమలోని ఇతర జిల్లాలో ఆర్డీవోగా పని చేస్తున్నారు. పట్టాల వ్యవహారం వెలుగులోకి రావడంతో తన మెడకు చుట్టుకుంటుందనే ఆందోళనతో హుటాహుటిన కడపకు చేరుకున్నారు. గత నాలుగు రోజులుగా ఇక్కడి ఓ హోటల్‌లో మకాం వేసి పైరవీలు సాగిస్తున్నారు. తన వరకు రాకుండా చూడాలంటూ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. మిలిటరీ పట్టాలపై సంతకాలున్నందున అధికారులు అందుకు ససేమిరా అన్నట్లు తెలిసింది.

కొప్పర్తి వద్ద పారిశ్రామిక స్థలంలో సమావేశానికి చేసిన ఏర్పాట్లు

కొప్పర్తి.. ఇస్తేమాతో మురవనుంది

◆ నిర్వహణకు భారీగా ఏర్పాట్లు ◆ తరలి వస్తున్న ముస్లిం సోదరులు

లారీలో కడప చేరుకున్న ముస్లిం సోదరులు

ఈనాడు, కడప- కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప నగర శివారు కొప్పర్తిలో శుక్ర, శని, ఆదివారం మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఇస్తేమాకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, కర్ణాటకల రాష్ట్రాల నుంచి ముస్లిం సోదరులు భారీగా తరలిరానున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే 350 మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించారు. రేయింబవళ్లు ముస్లిం సోదరులు అక్కడే బస చేయనున్నందున సరఫరాకు అంతరాయం లేకుండా 15 విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. నాలుగు చోట్ల తాత్కాలిక వైద్య శిబిరాలు, 108, 104 వాహనాలు అందుబాటులో ఉంచారు. గురువారం నుంచే ముస్లిం సోదరులు కడపకు తరలి వస్తున్నారు.

● **పటిష్ఠ బందోబస్తు:** కడప శివారులోని కొప్పర్తిలో నిర్వహించే ఇస్తేమా సభలకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నారు. భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ గురువారం సమీక్షించారు. ఇస్తేమా నిర్వహించే పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పార్కింగ్ స్థలాలు, ప్రవేశ మార్గాలు, బందోబస్తు పక్కాగా ఉండాలన్నారు. కమాండ్ కంట్రోల్ గది నుంచి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సమీక్షలో ఏఎస్పీలు, డీఎస్పీలు తదితరులున్నారు.

జిల్లాలోకి ఆ రెండు పోలీస్ స్టేషన్లు

ఈనాడు, కడప- న్యూస్‌టుడే, సుండుపల్లి: ఇప్పటి వరకు అన్నమయ్య జిల్లా పరిధిలో ఉన్న సుండుపల్లి, వీరబల్లి పోలీస్ స్టేషన్లను వైఎస్సార్ కడపలోకి మార్పు చేస్తూ రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి గుడి విజయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన జిల్లాల పునర్ విభజనలో భాగంగా రాయచోటి సర్కిల్ కింద ఉన్న ఈ రెండు పోలీస్ స్టేషన్లను రాజంపేట రూరల్ కింద చేర్చింది. ఇది వరకు రాజంపేట రూరల్ సర్కిల్ పరిధిలో పుల్లంపేట, పెనగలూరు, నందలూరు ఉండేవి. తాజాగా నందలూరు మినహా మిగిలిన రెండు తిరుపతి జిల్లాలో చేరాయి. తాజా ఉత్తర్వుల మేరకు నందలూరు, సుండుపల్లి, వీరబల్లి స్టేషన్లు రాజంపేట రూరల్ సర్కిల్‌లో ఉండనున్నాయి.

పులివెందులకు సమృద్ధిగా తాగునీరు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి పులివెందుల నియోజకవర్గంలోని గ్రామాలకు సమృద్ధిగా తాగునీరు అందిస్తామని కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. పులివెందుల వాటర్ గ్రిడ్ పనుల పురోగతిపై, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, సంబంధిత ఇంజినీరింగ్, ఆర్‌అండ్‌బీ అధికారులతో కడపలో కలెక్టర్ గురువారం సమీక్షించారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి నీటి కొరత లేకుండా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి వాటర్ గ్రిడ్ పథకానికి అందిస్తామన్నారు. అక్కడి నుంచి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించి పనులు పూర్తి చేయాలని సూచించారు.

అందరి బంధువయా.. అయోధ్య రామయ్య



ప్రత్యేక అలంకరణలో 18 అడుగుల శ్రీరాముని దివ్య విగ్రహం

శోభాయాత్రలో పాల్గొన్న భక్త జన సందోహం

మారుతీనగర్(కడప), న్యూస్‌టుడే: అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీరామ మహా శోభాయాత్రను కడప నగరంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 18 అడుగుల శ్రీరాముని దివ్య విగ్రహంతో చిన్నచౌక్ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన యాత్ర.. నగరంలోని అన్ని ముఖ్య కూడళ్ల మీదుగా సాగింది. వేల సంఖ్యలో భక్తులు వెంట రాగా.. యాత్ర ఆద్యంతం భక్తిభావంతో కొనసాగింది. ప్రతి కూడలిలో భక్తులు పెద్ద సంఖ్యలో దివ్య స్వరూపాన్ని చూసేందుకు తరలివచ్చారు. శ్రీరామ నామాన్ని జపిస్తూ వెంట నడిచారు. శోభాయాత్ర ప్రారంభం నుంచి చివరి వరకూ ప్రత్యేక కార్యక్రమాలు అలరించాయి.

గంగ ఒడిలో జ్ఞాన సరస్వతి

జ్ఞానం, విద్యను ప్రసాదించే చదువుల తల్లి జ్ఞాన సరస్వతీ దేవి కొలువైన ఆలయం కొండాపురంలోని చిత్రావతి నది ఒడ్డున ఉంది. ఇది కడప బాసరగా పేరొందింది. ఇక్కడికి జిల్లా వాసులతోపాటు ఇతర ప్రాంతాల నుంచీ భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి తరలివస్తుంటారు. పెన్నా, చిత్రావతి, కృష్ణా నదుల కలయికతో త్రివేణి సంగమ క్షేత్రంగా పేరొందిన ఈ ఆలయం.. మాఘ మాసంలో వసంత పంచమి వేడుకలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అక్షరాభ్యాసాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాజీ ఉప సర్పంచి, ఆలయ నిర్వాహకుడు విశ్వనాథరెడ్డి తెలిపారు. **- న్యూస్‌టుడే, కొండాపురం**

దొరకని ఏటీఎం చోరులు

కడప ద్వారకానగర్‌లో హరియాణా గ్యాంగ్ కొల్లగొట్టిన ఏటీఎం(పాత చిత్రం)

● 2024 సెప్టెంబరు 22: కడప ద్వారకానగర్‌లోని ఏటీఎం మిషన్‌ను గ్యాస్ కట్టర్‌తో కోసి రూ. 6.19 లక్షలు దొంగిలించారు. తిరిగి వారే ఒంటిమిట్ట ఏటీఎం మిషన్‌ను కూడా పగులగొట్టి రూ. 36 లక్షలు ఎత్తుకెళ్లారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో చోటుచేసుకుంటే.. పోలీసులు 5 గంటలకు గుర్తించారు. అప్పటికే దొంగలు జిల్లా సరిహద్దులు దాటేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. హరియాణాకు చెందిన ఓ ముఠా ఈ దోపిడీలకు పాల్పడినట్లు అప్పట్లో గుర్తించారు. కానీ ఇప్పటి వరకు నగదు రికవరీ చేయలేదు.

● **ఇప్పటికీ 16 నెలలు:** కడపలో ద్వారకానగర్, ఒంటిమిట్టలో ఏటీఎం చోరీలు చోటుచేసుకుని ఇప్పటికి పదహారు నెలలవుతోంది. ఇప్పటి వరకు ముఠా దొరకలేదు. హరియాణాకు చెందిన మెవాత్ గ్యాంగ్ ఈ చోరీలకు పాల్పడినట్లు ప్రాథమికంగా గుర్తించినా దర్యాప్తు అంతకుమించి ముందుకు సాగలేదు.. ఇప్పటి వరకు ఒక్కపైసా రికవరీ చేయలేదు. దాదాపు రూ. 42.19 లక్షల నగదు కొల్లగొట్టినా అరెస్టు చేయకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

● **ప్రశ్నార్థకంగా భద్రత:** గతంలో ఏటీఎం కేంద్రాల వద్ద బందోబస్తు ఉండేది. ఇప్పుడు చాలాచోట్ల వారిని తొలగించారు. కేవలం బ్యాంకుల వద్ద ఉన్న ఏటీఎంలకు మాత్రమే భద్రత కల్పిస్తున్నారు. దీంతో దుండగులు యథేచ్ఛగా చోరీలకు పాల్పడేందుకు ఆస్కారం ఇచ్చినట్లవుతోంది. **- న్యూస్‌టుడే, కడప, నేరవార్తలు**

కోట దారిలో దోపిడీ ఎంత!

◆ టోల్‌గేట్ నిర్వహణ తీరుపై కలెక్టర్ ఆగ్రహం
◆ సిబ్బంది ఖాతాల పరిశీలనకు ఆదేశం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: పర్యాటక ప్రాంతమైన గండికోటలో కొందరు అక్రమార్కులు అడుగు పెట్టారు. కోటకు సుమారు రెండు కిలో మీటర్ల దూరంలో టోల్‌గేట్ ఏర్పాటు చేసి అవినీతి దందాకు తెర లేపారు. పర్యాటకులు, విహార యాత్రలకు వచ్చే బడి పిల్లల నుంచి ప్రవేశ రుసుము పేరుతో నగదు తీసుకుంటున్నారు. గతేడాది నుంచి ముక్కు పిండి వసూళ్లు సాగిస్తున్నారు. ఇందులోనూ కొందరు సిబ్బంది అడ్డదారులు తొక్కారు. రుసుమును సందర్శకుల నుంచి నేరుగా వ్యక్తిగత ఖాతాల్లోకి బదిలీ చేసుకుంటూ జేబులు నింపుకొన్నారు. ఈ వ్యవహారాన్ని 'ఈనాడు' బహిర్గతం చేసింది. దీంతో కలెక్టర్ శ్రీధర్ స్పందించారు. అక్కడ పనిచేసే సిబ్బంది, సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. దీంతో అక్కడ పనిచేసే సిబ్బందికి సంబంధించిన వ్యక్తిగత ఖాతాల లావాదేవీలను పరిశీలించాలని సూచించారు.

గండికోటకు రెండు కిలో మీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన టోల్‌గేట్

● **ఆడిందే ఆట.. పాడిందే పాట:** 2024లో అధికారులు టోల్‌గేట్ ఏర్పాటు చేశారు. పర్యాటకుల నుంచి ప్రవేశ రుసుము వసూలు, పారిశుద్ధ్య పనులకు సుమారు 12 మంది సిబ్బందిని నియమించారు. ఆ సమయంలోనే విమర్శలు వెల్లువెత్తాయి. తమకు నచ్చిన వారిని నియమించుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. పర్యాటకులతో ఎలా ప్రవర్తించాలో కూడా వీరికి అవగాహన కల్పించలేదు. దీంతో సందర్శకులను ఇబ్బంది పెట్టేలా కొన్నిసార్లు దురుసుగా ప్రవర్తించిన ఉదంతాలున్నాయి. గండికోటను చూసేందుకు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విదేశాల నుంచి వచ్చే సందర్శకుల నుంచి టోల్‌గేట్ పేరిట వసూలు చేసిన డబ్బుతో ప్రతి నెల వీరికి రూ. లక్షల్లో వేతనాలు చెల్లించారు. అదే సమయంలో సందర్శకులకు వసతుల కల్పనపై కనీసం దృష్టి పెట్టలేదు. ఈ విషయమై విమర్శలు వచ్చినా అధికార యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఓ కీలక అధికారి పాత్ర ఉండటమే కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

దిగుబడులు బోలెడు.. దాచేందుకు దిగులు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: కడప.. వ్యవసాయాధారిత గడప. ఇక్కడి నుంచి పొరుగు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలకూ దిగుబడులు ఎగుమతి చేసే అన్నదాతలకు కొదువలేదు. పంట చేతికొచ్చే సరికి ధర లుంటే గిట్టుబాటవుతుంది. లేదంటే పెట్టుబడి కోల్పోవాల్సిన దుస్థితి. ఈ దయనీయ పరిస్థితి నుంచి బయట పడాలంటే గిట్టుబాటు ధరలు వచ్చే వరకు దిగుబడులను నిల్వ చేసుకునేందుకు గోదాములు అవసరం. జిల్లా రైతులకు అలాంటి అవకాశం లేకపోయింది. ఉత్పత్తుల నిల్వకు అవసరమైన గోదాములు అందుబాటులో లేకపోవడమే ఇందుకు కారణం.



కడప మార్కెట్ యార్డులోని గోదాము

● జిల్లాలో అన్ని రకాల పంటలు(ఖరీఫ్, రబీ సీజన్లు) దాదాపు నాలుగు లక్షల హెక్టార్లకు మించి సాగు చేస్తుంటారు.

● ఏటా పంట దిగుబడులు లక్షల టన్నుల్లో వస్తుంటుంది.

● ఒక వేళ ధరలు లేకపోతే నిల్వ చేసుకుని విక్రయించుకునే సదుపాయం కొందరికే అందుబాటులో ఉంటోంది.

● సిద్దవటం, సింహాద్రిపురం మినహా కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, సింహాద్రిపురం, పులివెందుల, కమలాపురం, ఎర్రగుంట్ల, బద్వేలు, సిద్దవటం, కమలాపురం, మైదుకూరుల్లో మార్కెట్ యార్డులున్నాయి.

● పంట దిగుబడుల సామర్థ్యానికి గోదాముల సామర్థ్యానికి చాలా వ్యత్యాసం ఉంది.

● ఈ విషయమై జిల్లా మార్కెటింగ్ శాఖ ఇన్‌ఛార్జి సహాయ సంచాలకుడు ఆజాద్‌వలీ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న గోదాములు, వచ్చే దిగుబడులు ప్రకారం సాధ్యం కాదన్నారు. నిల్వ చేసుకునేవారెందరు అనేది పరిశీలించి ప్రభుత్వం గతంలో గోదాముల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. మరోసారి పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.

● మొత్తం మార్కెట్ కమిటీలు: 11
● జిల్లాలోని గోదాముల సంఖ్య: 21
● సరకు నిల్వ సామర్థ్యం: 30,315 మెట్రిక్ టన్నులు

బుగ్గైన బతుకులు

● ప్రమాదంతో కడప కంట నీరు
● మృతులు ముగ్గురూ జిల్లా వాసులు

మంటల్లో కాలిపోతున్న బస్సు, కంటెయినర్

నంద్యాల నేరవిభాగం, శిరివెళ్ల, న్యూస్‌టుడే: కర్నూలు- కడప జాతీయ రహదారిపై బుధవారం అర్ధ రాత్రి దాటిన తర్వాత చోటుచేసుకున్న ఘోర ప్రమాదం కడపలోని మూడు కుటుంబాలకు కన్నీరు మిగిల్చింది. నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఏఆర్ బీసీవీఆర్ ట్రావెల్స్ బస్సు టైరు నంద్యాల జిల్లా శిరివెళ్ల సమీపంలో పేలిపోయింది. దీంతో డివైడర్ దాటి పక్కన వైపు వెళ్లే దారిలో ఉన్న కంటెయినర్‌ను ఢీకొట్టింది. పెద్దఎత్తున మంటలు చెలరేగి పొగ అలముకోవడంతో పలువురు ప్రయాణికులు బస్సు అద్దాలను పగులగొట్టారు. కిటికీ అద్దాల నుంచి బయటకు దూకి ప్రాణాలు రక్షించుకున్నారు.

● **విలపిస్తున్న బాధిత కుటుంబాలు:** ప్రమాదంలో బస్సు డ్రైవర్ భాస్కర్ అలియాస్ ఓబులేసు(37), కంటెయినర్ డ్రైవర్ అభిషేక్(25), ప్రత్యామ్నాయ డ్రైవర్ నవీన్ కుమార్(25) దుర్మరణం చెందారు. కంటెయినర్ ప్రత్యామ్నాయ డ్రైవర్ నవీన్‌కుమార్ మృతదేహాన్ని బయటకు తీసినప్పటికే ఇరు వాహనాల డ్రైవర్లు సజీవ దహనమయ్యారు. స్లీపర్ బస్సు డ్రైవర్ భాస్కర్ అలియాస్ ఓబులేసు, కంటెయినర్ డ్రైవర్ అభిషేక్, ప్రత్యామ్నాయ డ్రైవర్ నవీన్ కుమార్ ముగ్గురూ కడప వాసులే. కంటెయినర్ యజమాని కడప వాసి కావడంతో అక్కడికి చెందిన వారినే నియమించుకున్నారు. బస్సు యజమానిది ప్రొద్దుటూరు. దీంతో ఆయన కూడా కడపకు చెందిన వ్యక్తినే డ్రైవర్‌గా నియమించుకున్నారు. దుర్ఘటనతో బాధిత కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి.

అన్న క్యాంటీన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో అన్న క్యాంటీన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్ శ్రీధర్ సూచించారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ, ఆహార నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలపై జిల్లా అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ దృశ్యమాధ్యమంలో గురువారం మాట్లాడారు. కడప కలెక్టరేట్ నుంచి అధికారులు హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో భోజన, వసతి సదుపాయాలు, పారిశుద్ధ్యంపై విధిగా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. సచివాలయాల్లో సేవలు, మాదక ద్రవ్యాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్షలో మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్చ్.. పట్టాలెక్కని స్నాతకోత్సవం

◆ 10,537 మంది విద్యార్థుల ఎదురు చూపులు

వైవీయూ(కడప), న్యూస్‌టుడే: అది 2024 ఏప్రిల్.. కడప సమీపంలోని యోగి వేమన విశ్వవిద్యాలయానికి సంబంధించి 11, 12, 13వ స్నాతకోత్సవాల నిర్వహణకు ప్రకటన జారీ అయ్యింది. అందుకుగాను అప్పటి రాష్ట్ర గవర్నర్‌ను నాటి వైస్ ఛాన్స్‌లర్ చింతా సుధాకర్ కలిసి అనుమతి తీసుకున్నారు. ఆ తర్వాత అనతి కాలంలోనే సుధాకర్ బదిలీ అయ్యారు. దీంతో కాన్వకేషన్ కథ అంతటితో ఆగిపోయింది. ఆ తర్వాత వైవీయూకు చాలాకాలంపాటు రెగ్యులర్ ఉప కులపతి లేకపోయారు. దీంతో ఏళ్లుగా స్నాతకోత్సవం ఊసే లేకపోయింది.

ఈ విషయమై విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ.. 11, 12, 13, 14వ స్నాతకోత్సవాలను ఫిబ్రవరి చివరి వారంలో లేదా మార్చి మొదటి వారంలో నిర్వహించేందుకు గవర్నర్ నుంచి అనుమతి లభించినట్లు చెప్పారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు.

● **చదువులు, ఉద్యోగ ప్రయత్నాలకు ఇబ్బందులు:** స్నాతకోత్సవం కోసం పలువురు విద్యార్థులు ఫీజులు చెల్లించి సంవత్సరాలు గడుస్తోంది. అయినా ఇప్పటికీ పట్టాలు వారి చేతికి అందలేదు. కట్టిన డబ్బులూ తిరిగి రాలేదు. ఇప్పటి వరకు నాలుగు విద్యా సంవత్సరాలకు సంబంధించిన స్నాతకోత్సవాలు నిర్వహించాల్సి ఉంది. ఇందుకుగాను దాదాపు 10,537 మంది విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసుకుని వేడుక కోసం ఎదురు చూస్తున్నారు. సంవత్సరాల తరబడి నిర్వహించకపోవడంతో విసిగి వేసారిపోతున్నారు. పట్టాలు చేతికి అందకపోవడంతో ఇతర చదువులకు వెళ్లేందుకు, ఉద్యోగ ప్రయత్నాలకు ఇబ్బందులు పడుతున్నారు.



(c) eenadu

ఇసుక తవ్వకాలపై ఆరా

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని యుర్రమనేనిపాలెం గ్రామ పరిధి బాహుదానదిలోని ఇసుకరీచ్‌ను రాజంపేట సబ్‌కలెక్టర్ హెచ్‌ఎస్ భావన గురువారం తనిఖీ చేశారు. ఇసుక రీచ్‌కు ఎప్పుడు అనుమతించారు, ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో తరలించారు, ఆన్‌లైన్ నమోదు వంటి వాటిపై ఆరా తీశారు. డంప్‌వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయా, లేదా అన్నది పరిశీలించారు. ఆమె వెంట గనులశాఖ ఏడీ, తహసీల్దార్ మహబూబ్ చాంద్, ఆర్ఐ జ్యోతిర్మయి, వీఆర్వో రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ అధికారులు ఇచ్చిన సమాచారాన్ని పరిశీలించి ఆరాతీస్తున్న సబ్‌కలెక్టరు

వంద రోజుల ప్రణాళిక అమలు పరిశీలన

సుండుపల్లి : సుండుపల్లి కేజీబీవీని ఎస్ఎస్ఏ జీసీడీవో డి.ఆర్.ఆరోగ్యమేరీ తనిఖీ చేసి స్టడీ అవర్ అమలు తీరును పరిశీలించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధనకు వందరోజుల ప్రణాళిక కార్యాచరణను పరిశీలించారు. పాఠశాల ఆవరణ, స్నానపు గదులు, మరుగుదొడ్లు, డార్మెటరీ, హాల్, తదితర చోట్ల పరిశుభ్రతను పరిశీలించారు. ఆమె వెంట పాఠశాల ఎస్‌వో శివశృతి ఉన్నారు.

వీరబల్లి : ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికా బద్ధంగా చదివించాలని ఎస్ఎస్ఏ జీసీడీవో డి.ఆర్.ఆరోగ్యమేరీ అన్నారు. గురువారం వీరబల్లి కేజీబీవీని ఆమె తనిఖీ చేసి విద్యార్థినులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. భోజనాన్ని పరిశీలించారు. మెనూ పాటిస్తున్నారా..? లేదా..? అని ప్రిన్సిపల్ అరుణమ్మను ఆరా తీశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సుండుపల్లి : విద్యార్థులు, ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న జీసీడీఓ

నిబంధనలు పాటించకపోతే ఇబ్బందే

రాజంపేట, న్యూస్‌టుడే : రహదారి నిబంధనలు పాటించకపోతే ఇబ్బంది పడాల్సి వస్తుందని డివిజన్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రహదారి భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, రహదారి నిబంధనలు పాటిస్తూ వాహనాన్ని నడిపితే సురక్షితంగా ఇంటికి చేరుతారన్నారు. కొందరు తప్పతాగి వాహనాల్ని నడపడం కారణంగా అదుపు తప్పి ప్రమాదానికి గురికావడంతోపాటు ఎలాంటి సంబంధంలేని ఎదుటి వారు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.వెంకటనరసయ్య, అధ్యాపకులు ఎన్.చంద్రమోహన్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంవీఐ వినోద్‌కుమార్

ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ విజేతలు సీకాం, శ్రీవిద్య జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత శ్రీవిద్య జూనియర్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ఏజీఎం పాటిల్ సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంగా మారడంతో పరుగుల వరద పారింది. సీనియర్ విభాగంలో శశాంక్ శ్రీవాత్సవ్ (138), జూనియర్ విభాగంలో సాయిసాకేత్ (135) శతకాల మోత మోగించారు. సీనియర్ విభాగంలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల ఈఎస్ఎల్-2025 ఛాంపియన్లుగా అవతరించాయి. ధనిక్ భారత్ విద్యాసంస్థల సమర్పణలో గురువారం రాయలసీమ క్రికెట్ మైదానంలో జరిగిన ఈఎస్ఎల్ క్రికెట్ ఫైనల్ పోటీలు ఏకపక్షంగా ముగిశాయి. ఉదయం జూనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు 140 పరుగుల భారీ తేడాతో తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టుపై సునాయసంగా గెలిచింది. టాస్ గెలిచిన సీకాం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు సాయిసాకేత్ (135; 62 బంతుల్లో 12×4, 8×6) శతకంతో కదం తొక్కడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 249 పరుగుల భారీస్కోరు సాధించింది. మరో బ్యాటరు నాగకుళ్లాయప్ప (34) చివర్లో చెలరేగాడు. భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టు 15.5 ఓవర్లలోనే 109 పరుగులకే కుప్పకూలింది. కిశోర్ మూడు వికెట్లు, ఎ.నాగకుళ్లాయప్ప, కె.అనాస్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి జట్టు పతనాన్ని శాసించారు.

151 పరుగుల తేడాతో సీకాం (తిరుపతి) గెలుపు

మధ్యాహ్నం సీనియర్ విభాగంలో జరిగిన పోటీలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల జట్టు కలికిరి సీకాం డిగ్రీ కళాశాల జట్టును 151 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన తిరుపతి జట్టు శశాంక్ శ్రీవాత్సవ్ (138; 13×4, 10×6) శివమెత్తడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 247 పరుగుల భారీస్కోరు చేసింది. తొలి ఓవర్ నుంచే స్కోరుబోర్డు పరుగులెత్తించారు. అనంతరం భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కలికిరి జట్టు 16.3 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. అనూష్‌రెడ్డి అద్భుతమైన బౌలింగ్‌తో 4 వికెట్లు పడగొట్టాడు. మూడు రోజులుగా జరిగిన ప్రాంతీయ పోటీలు గురువారంతో ముగిశాయి. విజేతలు, రన్నర్స్‌గా నిలిచిన వారికి జేఎన్‌టీయూ ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, 'ఈనాడు' యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

విద్యార్థులు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ (అనంతపురం) ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలంటే పరీక్షల్లో సాధించే మార్కులు కొలమానం కాదని అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు, యోగాకు జేఎన్‌టీయూ పరిధిలో సముచిత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రతిభ చూపిన వారికి కొన్ని మార్కులు కూడా కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభ పాటవాలు వెలికితీయడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 పర్యాయాలు క్రికెట్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ కోవిడ్‌కు ముందు ఈఎస్ఎల్ క్రికెట్ పోటీల్లో 1600 జట్లు పాల్గొనడంతో గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు చేసుకున్నాయని వెల్లడించారు. ప్రతి జట్టు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్ జి.రాము, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సీకాం కళాశాల కరస్పాండెంట్ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్స్ విభాగంలో విజేత సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి) జట్టుకు ట్రోఫీని బహూకరిస్తూ..

Title Sponsor: ధనిక్ భారత్ విద్యా సంస్థలు IIT-JEE | NEET
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జూనియర్స్ విభాగంలో సీకాం జూనియర్ కళాశాల (తిరుపతి) జట్టుకు రన్నర్ ట్రోఫీని అందిస్తూ..

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

సాయిసాకేత్ (135 పరుగులు)

శశాంక్ శ్రీవాత్సవ్ (138 పరుగులు)

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టుకు రన్నర్ ట్రోఫీని ప్రదానం చేస్తూ..

మార్మోగిన శ్రీరామ నామస్మరణ

భక్తుల ద్విచక్రవాహన ర్యాలీ

రాజంపేట, న్యూస్‌టుడే : అయోధ్యలో బాలరాముని విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేసి మూడేళ్లు అయిన సందర్భంగా రాజంపేటలో గురువారం హిందూ ధార్మిక సంఘాలు, రామ భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రాజంపేట పట్టణ మన్నూరు శివారులోని ఉదయగిరి ఎల్లమ్మ ఆలయం నుంచి ఆర్టీసీ బస్టాండు, మార్కెట్ మీదుగా పాతబస్టాండు వరకు వెండి రథంపై బాలరాముని ప్రతిమ ఊరేగింపు కమనీయంగా సాగింది. రథం ముందు కదలగా వెనుక భారీ సంఖ్యలో హిందూ ధార్మిక సంఘాలు, రామ భక్తులు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. జైశ్రీరామ్ నామస్మరణ రాజంపేట మార్మోగింది.

ఘనంగా వాసుదాసు జయంతి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్టలో ఆంధ్ర వాల్మీకి వావిలికొలను సుబ్బారావు (వాసుదాసు) జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఏకశిలానగిరి శృంగిశైలం ధాన్యమందిరంలో కొలువైన సుబ్బారావు సన్నిధిలో అభిషేకం క్రతువు నిర్వహణకు కోదండ రామాలయం తనిఖీ అధికారి నవీన్‌కుమార్ వస్త్రాలు తీసుకొచ్చి సమర్పించారు. విగ్రహానికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం చేశారు. పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, సుగంధ ద్రవ్యాలు, చందన లేపనంతో అర్చకులు వీణా మనోజ్‌కుమార్, ఎ.శ్రావణ్‌కుమార్, వీణా రాఘవాచార్యులు అభిషేకించారు. మూలవిరాట్టును పట్టువస్త్రాలు, పుష్పమాలికలతో సుందరంగా అలంకరించారు. భక్తులు తరలివచ్చి దర్శించారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కోదండరాముడి కోవెల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. దాత రాజు లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వావిలికొలను సుబ్బారావు సేవలో అర్చకులు, తితిదే అధికారులు, భక్తులు

బ్యాంకు ఉద్యోగులపై పని భారం తగదు

రాజంపేట, న్యూస్‌టుడే : బ్యాంకుల్లో పని చేసే ఉద్యోగులపై పని భారం తగ్గించాలని, వారంలో ఐదు రోజుల మాత్రమే పని దినాలు అమలు చేయాలని యూఎఫ్‌బీయూ రాజంపేట రీజనల్ కార్యదర్శి నంద జగదీశ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రధాన ఎస్‌బీఐ కార్యాలయం వద్ద ఆ యూనియన్ ఆధ్వర్యంలో వివిధ బ్యాంకు ఉద్యోగులు నిరసన చేపట్టారు. అక్కడి నుంచి ఎస్‌బీఐ, యూనియన్, ఇండియన్, కెనరా బ్యాంకు ఉద్యోగులు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు బలంగా ఉంటేనే దేశ ఆర్థిక పరిస్థితి బలంగా ఉంటుందన్నారు. బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే దాని ప్రభావం బ్యాంకింగ్ సేవలపై పడుతుందన్నారు. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు కష్టమవుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

భూసేకరణకు పొలాల పరిశీలన

అట్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని సోమశిల ముంపు గ్రామం వరికుంటలో గురువారం రెండో రోజు భూసేకరణలో భాగంగా పంట పొలాల పరిశీలన కొనసాగింది. పొలాల్లో పైరు, చెట్లు, మొక్కలు ఉన్న వాటి వివరాలు నమోదు చేసుకున్నట్లు సోమశిల ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి తెలిపారు. సోమశిల వెనుక జలాల్లో ముంపునకు గురవుతున్న వరికుంట గ్రామానికి, కొంత పొలానికి పన్నెండేళ్ల క్రితమే పరిహారం చెల్లించారు. ప్రస్తుతం ముంపునకు సమీపంలోని పొలాలకు పరిహార ప్రక్రియ కొనసాగుతోంది. భూసేకరణలోని 55.57 ఎకరాల పరిశీలన పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే అధికారుల బృందం, ఉద్యాన అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, సోమశిల ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

భూములను పరిశీలిస్తున్న ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి

ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ

దెబ్బతిన్న ఆర్టీసీ బస్సు

చాపాడు, న్యూస్‌టుడే: ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి వేగంగా వస్తున్న లారీ మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారిలో ఉన్న భద్రిపల్లె బస్టాపు వద్ద ఢీకొట్టిన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. ప్రొద్దుటూరు నుంచి మైదుకూరుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రయాణికులను దించేందుకు భద్రిపల్లె బస్టాపు వద్ద ఆగింది. అదే సమయంలోనే వేగంగా వస్తున్న లారీ బస్సును ఢీకొట్టింది. ఈ లారీ డ్రైవరు కుర్చీ, స్టీరింగ్ మధ్యలో ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడగా.. ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.

టెంకాయల విక్రయ టెండరు ఖరారు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట కోదండ రామాలయం పరిపాలన భవనంలో గురువారం టెంకాయ విక్రయ హక్కులకు టెండర్లు నిర్వహించారు. మొత్తం ముగ్గురు గుత్తేదారులు పాల్గొనగా.. ఇద్దరు తక్కువ మొత్తానికి టెండరు దాఖలు చేశారు. వారికంటే ఎక్కువ మొత్తానికి గుత్తేదారు ఎన్.నరసింహారెడ్డి దాఖలు చేశారు. కొబ్బరికాయల అమ్మకం రుసుం నెలకు రూ.77,116.. ఏడాదికి రూ.9,25,392 చెల్లిస్తానని ఆయన టెండరు వేయడంతో ఖరారు చేశారు. తితిదే రెవెన్యూ విభాగం ఏఈవో పద్మజ, సివిల్ డీఈ నాగరాజు, ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

మొలకెత్తని మొక్కజొన్న.. ఏవో పరిశీలన

సిద్దవటం, న్యూస్‌టుడే : మండలంలోని వెంకటాయపల్లెలో మొక్కజొన్న పంట సాగు చేసిన పొలాలను గురువారం వ్యవసాయ అధికారి రమేశ్‌రెడ్డి పరిశీలించారు. ఈ గ్రామంలోని రైతులు దువ్వూరు నుంచి మొక్కజొన్న విత్తనాలు తెచ్చుకుని సాగు చేయగా.. మొలకెత్తకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేసిన విషయం విదితమే. ఈ మేరకు వ్యవసాయ అధికారి వచ్చి భూమిని పరిశీలించగా బాధిత రైతులు పంట సాగు తీరుతెన్నులపై ఆయనకు వివరించారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ త్వరలో శాస్త్రవేత్తల పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తారన్నారు.

పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి రమేశ్‌రెడ్డి

ఇంట్లోకి దూసుకెళ్లిన కారు.. తప్పిన ప్రమాదం

బద్వేలు, గోపవరం, న్యూస్‌టుడే : బద్వేలులోని సిద్దవటం రోడ్డు సీఎస్సై చర్చి వద్ద గురువారం ఓ కారు ఇంటి ఆవరణంలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పద్మావతి ఆసుపత్రి వద్ద నుంచి వచ్చిన కారు ఆర్టీసీ బస్టాండు వైపు వెళ్లాల్సి ఉండగా అదుపు తప్పి ఎదురుగా ఉన్న ఇంట్లోకి దూసుకెళ్లి ఆగింది. ఇంటి గేటు ఢీకొని లోపలకు వెళ్లడంతో కారు ముందు భాగం దెబ్బతింది. కారు ఎక్సెలెటర్ లోపం వల్ల ఇలా జరిగిందని కారు డ్రైవర్ చెప్పారు. కారు దూసుకెళ్లడంతో ఏమి జరిగిందోనని చుట్టుపక్కల వాసులందరూ వచ్చి ఆసక్తిగా చూశారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో అధికారులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే : అన్నమాచార్య విశ్వవిద్యాలయంలోని విద్యార్థినులకు ఎన్‌సీసీపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్‌సీసీ విద్యార్థులకు బి సర్టిఫికెట్లు అందజేశారు. రాజంపేట అన్నమాచార్య విద్యార్థునులకు మాత్రమే ఎన్‌సీసీ శిక్షణ పొందే అవకాశం కల్పించారు. తిరుపతి ఎన్‌సీసీ 5వ ఆంధ్ర బెటాలియన్ ప్రత్యేక అధికారులు నాయబ్ సుబేదార్, హవిల్దార్ కె.హరికృష్ణ డ్రిల్, మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, లీడర్ షిప్, వంటి అంశాలపై విద్యార్థునులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య విశ్వవిద్యాలయం అధికారి లెఫ్టినెంట్ ఎన్.దీప్తి, కళాశాల పీడీ నాగముని, ప్రిన్సిపల్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసు కోరుతూ నిరసన

పింఛ జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతున్న విద్యార్థులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: రాయచోటి-పింఛ మార్గంలో నిర్ణీత సమయంలో బస్సులు నడపాలని పింఛలోని వైవైఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం ప్రధాన రహదారిపై బస్సుకు అడ్డంగా నిలిచి నిరసన వ్యక్తం చేశారు. తరచూ..బస్సులు ఆలస్యంగా రావడంతో పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. దీని వల్ల మా చదువులపై దుష్ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు సకాలంలో రాకపోవడంతో బూడిదేటివాండ్లపల్లి, సత్రం, చెరుకువాండ్లపల్లి, కురవపల్లి, ముడుంపాడు క్రాస్ తదితర ప్రాంతాల నుంచి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. రాయచోటి డిపో అధికారులు బస్సును ఉదయం 8.40కి పింఛకు చేరేలా, సాయంత్రం 4 గంటలకు పింఛ నుంచి బయలుదేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ ఆఫీసు/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ గ్రౌండ్ ఫ్లోర్/16-6-238/2వ వీధి, శ్రీనివాస అగ్రహారం నెల్లూరు-524001.
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పీసీ-I, టీటీసీ ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఏరోలి, నవీ ముంబాయి- 400708.
నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ ఛార్జిచేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువనీయబడిన స్థిరాస్తి మెసర్స్ సూర్య పాల శీతల కేంద్రం మరియు శ్రీ నామాల రమేష్ బాబు నుంచి 25.05.2025 నాటికి గల, లోన్ నం.923030066618354 మరియు 923060054310263లోని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు గల బకాయి సొమ్ము రూ.79,91,537/- (రూపాయలు డెబ్బై తొమ్మిది లక్షల తొంబై ఒక్క వేల ఐదు వందల ముప్పై ఏడు మాత్రమే) (ఈ మొత్తంలో 25.05.2025 వరకు వర్తించిన వడ్డీ కలిసి ఉంది)లను పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో పాటుగా రాబట్టు కొనుటకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదిక"పై 26.02.2026న విక్రయించబడుతుంది. అవసరమైన వివరాలను జతపరచిన వేలం షెడ్యూలులో చూడండి.

తెల్సిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవేని ఉంటే)	లేవు.
రిజర్వు ధర (రూ.లలో)	రూ.74,99,500/- (రూపాయలు డెబ్బై నాలుగు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందలు మాత్రమే)
ధరావతు (రూ.లలో)	రూ.7,49,950/- (రూపాయలు ఏడు లక్షల నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై మాత్రమే) నెల్లూరు వద్ద చెల్లింపయ్యేలా 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరిట డిడి/ పే ఆర్డరు ద్వారా.
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో బిడ్/ టెండరు దాఖలుకు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం	25.02.2026 సా.5.00గం.లోగా. యాక్సిస్ బ్యాంక్ వద్ద, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్, 16-6-238, 2వ వీధి, శ్రీనివాస అగ్రహారం నెల్లూరు-524001, శ్రీ కొప్పు రాజేష్‌ను ఉద్దేశించి పంపాలి.
బహిరంగ ఇ-వేలం తేదీ, సమయం మరియు ప్రదేశం	26.02.2026 న ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం.మధ్య ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com వద్ద. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ వగైరా గల ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన విధంగా సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్‌లో లభించును.

తాకట్టుపెట్టబడిన ఆస్తి వివరాలు:
(స్థిరాస్తి వివరణ)

కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కమలాపురం సబ్-జిల్లా, కమలాపురం మండలం, టి.చడిపిరాళ్ల గ్రామం, టి.చడిపిరాళ్ల గ్రామ పంచాయతీ, సర్వే నం.621, డి.నం.6/149లో విస్తీర్ణం ఎ.0.10 సెంట్లు లేదా 484 చ.గజాలులోని నివాస భవనం ఆస్తి. శ్రీ నామాల రమేష్ బాబు పేరిట, ఎస్‌ఆర్‌ఓ కమలాపురం యొక్క డాక్యుమెంట్ నం.1823/2015 తేదీ 17.08.2015 ద్వారా గలది. **హద్దులు: కొలతలు: తూర్పు నుంచి పడమరకు:** 100 లింకులు లేదా 66 అడుగులు లేదా 20.11 మీటర్లు. **ఉత్తరం నుంచి దక్షిణానికి:** 100 లింకులు లేదా 66 అడుగులు లేదా 20.11 మీటర్లు. **హద్దులు: తూర్పు:** నిర్మించిన వారు అయిన కె.ఉదయ భాస్కర్ రెడ్డికి చెందిన మిగిలిన భూమి. **పడమర:** అంజంటి నారాయణ ప్లాటు. **ఉత్తరం:** కడప నుంచి ఎర్రగుంట్ల రోడ్డు. **దక్షిణం:** నిర్మించిన వారు అయిన కె.ఉదయ భాస్కర్ రెడ్డికి చెందిన మిగిలిన భూమి.

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనలు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retail నందు ఇవ్వబడిన లింకు మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.comలో అందుబాటులో గలవు. వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో జరుగును. ఏదేని ఇతర సహాయం కొరకు, ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ కొప్పురాజేష్ మొబైల్ నం.9014055599 మరియు శ్రీ కార్తీక్ 9080589635 అధీకృత అధికారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం.నుండి సా. 4.00 గం.మధ్య సంప్రదించవచ్చును.
ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 8 (6) క్రింద రుణగ్రహీతలకు ఇస్తున్న 30 రోజుల నోటీసుగా విధిగా పరిగణించవలెను.

తేది: 23.01.2026
ప్రదేశం: కడప
సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం. ✆ 7382114647.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME
I, Bhumireddy Nallamadaiah Gari Varalakshmi, W/o. Bhumireddy Nallamadaiah Gari Venkata Subbaiah, R/at D.No.1-45, Peddammatalli Street, Mydukur-516172, YSR Dist, AP. Have changed my name from Bhumireddy Nallamadaiah Gari Varalakshmi (old name) to Kamcham Varalakshmi (new name). Henceforth, I will be known as Kamcham Varalakshmi for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room +Food. ✆ 9600597690.

Mr. Korra's English & English PDTR Branch Wanted Tele Callers, Office Incharge, English Teachers. ✆ 7995492034, 9014078404.

ప్రముఖ బ్యాంక్ నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత గల CSO క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంట్‌గా కావలెను (M/F). ✆ 90325 90579

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

DRIVERS
కరెంటు స్తంభాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు/ క్లీనర్లు కావలెను. Ph: 9849047522

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 330/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

నమూనాను చూపుతున్న రాజంపేట విద్యార్థులు

విద్యార్థులకు అభినందనలు

రాజంపేట, న్యూస్‌టుడే : రాష్ట్ర సమగ్రశిక్ష అభియాన్, సైన్స్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం గుంటూరులోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో సౌత్‌జోన్ రాకెట్రీ ఛాలెంజ్ ఫైనల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో రాజంపేట పట్టణంలోని ఫ్యూచర్‌మైండ్ పాఠశాల విద్యార్థులు భరత్, లీలామాధవ్, నితీష్ పాల్గొన్నారు. వారు తాము తయారు చేసిన అగ్ని క్షిపణి ప్రాజెక్టును ప్రదర్శించారు. ప్రాజెక్టు పని తీరును ప్రదర్శించి అధికారుల నుంచి ప్రశంసించి.. అభినందించారు. ఈ పోటీల తుది ఫలితాలు ఈ నెల 24న ప్రకటించనున్నారు.

కోదండ రాముని గ్రామోత్సవం

రాజంపేట, న్యూస్‌టుడే : అయోధ్యలో బాల రాముని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేసి మూడేళ్లు అయిన సందర్భంగా రాజంపేట పట్టణం కొలిమివీధిలో వెలిసిన కోదండరామస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. రామనామ స్మరణ, భక్తి పాటలతో స్వామి వారి గ్రామోత్సవం కమనీయంగా సాగింది.

రెవెన్యూ సమస్యలు తీర్చాలని వినతి

సుండుపల్లి, న్యూస్‌టుడే : ప్రభుత్వం జిల్లాల పరిధి మార్చడంతో ఆన్‌లైన్‌లో రెవెన్యూ సమస్యలు ఏర్పడ్డాయని వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఆర్పీఎస్ నాయకులు గురువారం తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జి.నాగరాజు, జి.నాగలేశు, నాగేష్, వీరనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ముళ్లపొదల తొలగింపు

స్పందనకు వందనం

కలసపాడు, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఉన్న విద్యుత్తు స్తంభం చుట్టూ అల్లుకున్న ముళ్లపొదలు విద్యుత్తు సిబ్బంది తొలగించారు. ఈ నెల 20న 'ఎన్నాళ్లీ నిర్లక్ష్యం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్తు శాఖ ఏఈ మహేశ్ స్పందించారు. లైన్‌మెన్‌లు జనార్దన్, రవి మరికొంత మంది సిబ్బందితో స్తంభం చుట్టూ అల్లుకుని ప్రమాదభరితంగా ఉన్న కంప చెట్లు, ముళ్లపొదలను తొలగించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

ఒంటిమిట్ట: మండలంలోని పెన్నపేరూరులో ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు గురువారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. సర్వే నం: 296లో 132.32 ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులు యంత్రాలతో చదును చేశారు. దీనిపై గత నెల 26న 'ఖాళీ జాగా.. కనిపిస్తే పాగా' శీర్షికన ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. దాన్ని కూడా ఇటీవల తొలగించిన వైనం 'ఈనాడు'లో ఈనెల 21న 'హెచ్చరిక బోర్డు మాయం' శీర్షికన వార్త ప్రచురితమైంది. ప్రభుత్వ భూమిలోకి ఎవరైనా అక్రమంగా ప్రవేశించి చదును చేస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు చేస్తే అధికారులు సూచిక బోర్డు ఏర్పాటు చేయించారు.

నిధులు రాక.. సొంత గూడు లేక

శిథిలావస్థలో కొన్ని.. అసంపూర్తిగా మరికొన్ని

ఒంటిమిట్ట, సుండుపల్లి, న్యూస్‌టుడే: రాజంపేట నియోజకవర్గంలో కొన్ని గ్రామ పంచాయతీలకు సొంత గూడు కరవైంది. నిలవడానికి నీడ, కూర్చోవడానికి కుర్చీలు లేక అటు పంచాయతీ పాలకులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలో ఆరు మండలాల్లో 92 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత వైకాపా హయాంలో గ్రామీణ వ్యవస్థ నిర్వీర్యమైంది. నిధులు ఇవ్వకపోవడంతో పంచాయతీల అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది. ఈ క్రమంలో పంచాయతీ భవనాలు కొన్ని శిథిలావస్థకు చేరగా, కొన్నింటికి మరమ్మతులు చేయలేదు.



ఒంటిమిట్ట మండలం కొనరాజుపల్లెలో నిలిచిన పంచాయతీ భవనం పనులు

భవనం భాగ్యం దక్కేనా?

ఒంటిమిట్ట మండలం కొనరాజుపల్లె పంచాయతీ భవనం పనులు నిధుల్లేక అయిదేళ్ల కిందట మధ్యలోనే ఆపేశారు. గతంలో రూ.3లక్షలకు పైగా ఖర్చు చేసి పైకప్పు వరకు నిర్మించి వదిలేశారు. గ్రామసభలు, ఇతర సమావేశాలను స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ● నడింపల్లిలో భవనం శిథిలావస్థకు చేరింది. ప్రస్తుతం పశువుల పాకగా మారింది. ● నందలూరు మండలం టీవీ పురంలో భవన పనులు చేపట్టి డబ్బు లేక మధ్యలో ఆగిపోయాయి. ● టంగుటూరు నుంచి విభజన జరిగిన మదనమోహనపురంలో ఎలాంటి వసతుల్లేవు. ● సిద్దవటం మండలం కడపాయపల్లిలోనూ.. భవన భాగ్యం లేదు.

అసౌకర్యాల వెక్కిరింత

సుండుపల్లి మండలంలో జి.రెడ్డివారిపల్లె, మాచిరెడ్డిగారిపల్లె, తిమ్మసముద్రం, సొంతంవారిపల్లె, భాగంపల్లి పంచాయతీల్లో కనీసం మౌలిక సదుపాయలు కూడా లేవు. వివిధ సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆర్థిక సంఘం నిధులు ఏమవుతున్నట్లు?

పల్లెల్లో అభివృద్ధి పనులు, ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కొన్నేళ్లుగా వస్తున్న 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఇంటి, తాగునీటి పన్నులు, రాయల్టీ, ఇతర ఆర్థిక వనరులు సమకూరుతున్నాయి. వస్తున్న ఆ నిధులు ఏమవుతున్నాయనే ప్రశ్న ప్రజల నోట వినిపిస్తోంది.

అనుమతులు రాగానే పనులు చేపడతాం

గ్రామ పంచాయతీలకు కొన్నిచోట్ల సొంత భవనాలు లేవు. మరికొన్ని చోట్ల వసతులు లేవు. సొంత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే పనులు చేపడతాం. **- విజయభాస్కర్, డివిజన్ పంచాయతీ అధికారి, కడప**

రాజుపాళెంలో స్వచ్ఛత ఛాంపియన్

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : బద్వేలు మండలంలోని రాజుపాళెం పంచాయతీలో గురువారం స్వచ్ఛత ఛాంపియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మల్లేశ్వరి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు గ్రామంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. చీపుర్లు పట్టి వీధులను శుభ్రం చేశారు. విద్యార్థులతో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లేశ్వరి మాట్లాడుతూ 'మన ఇల్లు - మన బాధ్యత', 'మన ఊరు- మన బాధ్యత' అనే నినాదంతో గ్రామ స్థాయి స్వచ్ఛతకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో స్వచ్ఛత ఛాంపియన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దీన్ని ప్రజలందరూ కలిసి విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు.

ర్యాలీలో ఎంపీడీవో మల్లేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు

24 నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు

నందలూరు: ఈ నెల 24, 25వ తేదీల్లో కడప సీపీ బ్రౌన్ సమావేశ మందిరం వేదికగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలుగు కళావేదిక అధ్యక్షులు డాక్టర్ కోడూరు సుమన పేర్కొన్నారు. 24న సంగీతం, శాస్త్రీయ, జానపద నృత్యాలు, స్థానిక కవి సమ్మేళం, 25న శతాధిక కవి సమ్మేళనం, అనంతరం గౌరవ సత్కార పురస్కారాలు అందజేస్తారన్నారు.

షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

నందలూరు: ఈనెల 24 నుంచి మూడు రోజులపాటు ఓపన్ టు ఆల్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను స్మాషర్స్ షటిల్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మూర్తి తెలిపారు. అరవపల్లె రైల్వే ఎంప్లాయి సంఘ్ కార్యాలయం వద్ద ఔట్ డోర్ మైదానంలో ఈ పోటీలు ఉంటాయన్నారు. క్రీడాకారులు శుక్రవారం తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

నేడు లోకేశ్ జన్మదిన వేడుకలు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను గురువారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ బద్వేలు పట్టణ అధ్యక్షుడు జి.వెంగల్‌రెడ్డి, బద్వేలు, అట్లూరు, బి.కోడూరు గోపవరం మండలాల అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి తెలిపారు. రక్తదాన శిబిరాలు, అన్నదానం, పేదలకు దుస్తులు పంపిణీ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఎన్టీఏ సభ్యత్వ నమోదు

బద్వేలు గ్రామీణ: బద్వేలు పురపాలికలోని వల్లెలవారిపల్లె, బీవీఆర్ నగర్, మహమ్మద్ కాలనీ, కోటిరెడ్డినగర్, మడకలవారిపల్లె ప్రభుత్వ పాఠశాలల్లో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్టీఏ) సభ్యత్వ నమోదును గురువారం రాష్ట్ర నాయకులు ప్రారంభించారు. ఎన్టీఏ రాష్ట్ర నాయకుడు రవిశంకర్, మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు.

ముంపు గ్రామాల్లోకి విషసర్పాలు

ఈశ్వరబొట్లపల్లెలో ప్రమాదకరమైన సర్పం

అట్లూరు, న్యూస్‌టుడే : సోమశిల జలాశయం ముంపు గ్రామాల్లో విషసర్పాలు ఇళ్లల్లోకి వస్తుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని చింతువాండ్లపల్లె, ఆకుతోటపల్లె, చెలంగారిపల్లె, ఈశ్వరబొట్లపల్లె, దుత్తపాపాయపల్లె, బోడిశెట్టిపల్లె గ్రామాలు వెనుక జలాలకు సమీపంలో ఉన్నాయి. జలాశయంలో జలాలు పెరగడంతో పలు రకాల విష సర్పాలు ఇళ్లల్లోకి వచ్చేస్తున్నాయని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడిందంటే వీధుల్లో తిరగలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. సోమశిల జలాశయం సామర్థ్యం 77 టీఎంసీలు. ప్రస్తుతం అందులో 71.5 టీఎంసీల నీరుంది. చింతువాండ్లపల్లె, ఆకుతోటపల్లె గ్రామాల చుట్టూ వెనుక జలాలు సుమారు నాలుగు నెలలుగా నిలిచి ఉన్నాయి. ఈ గ్రామాల ప్రజలకు పరిహారం ఇవ్వకపోవడంతో వారికి ఇబ్బందులు తప్పడంలేదు. సమస్యను ఎంపీడీవో వెంగమునిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపడతామన్నారు.

పశు పోషణపై అవగాహన

వీరబల్లి, న్యూస్‌టుడే : మండలంలోని సానిపాయిలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులు - తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పశువైద్యాధికారి గణేశ్ రైతులకు అవగాహన కల్పించారు. పశువులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి నేతి ఆంజనేయులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ● **రాజంపేట గ్రామీణ :** రాజంపేట మండలం మందపల్లి, పులపుత్తూరు, గ్రామ పంచాయతీల్లో ఉచిత పశు వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. జీవాలకు, పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు భాగ్యవతి, సిబ్బంది గంగరాజు, ప్రియాంక, పవన్, రాజేంద్రలు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ

కలసపాడు: మండలంలోని తెల్లపాడులో కూలిన స్తంభం, నియంత్రిక స్థానంలో గురువారం విద్యుత్తు శాఖ అధికారులు కొత్త వాటిని ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరించారు. బుధవారం తెల్లపాడులో పొక్లెయిన్ యంత్రాన్ని తీసుకెళ్తున్న లారీ తీగలకు తగిలి స్తంభం, నియంత్రిక నేలకొరిగిన విషయం విదితమే. విద్యుత్తు శాఖ ఏఈ వెంకటమహేశ్ యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని లైన్‌మెన్ రవికుమార్‌చే స్తంభం, నియంత్రిక ఏర్పాటు చేయించారు.

హమ్మయ్యా.. ఎట్టకేలకు గుంతలు పూడ్చారు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలోని గ్రామీణ రహదారుల్లో పడిన గుంతలకు మరమ్మతులు చేస్తున్నారు. కడప - రేణిగుంట జాతీయ రహదారి చెరువు కట్ట మలుపు నుంచి బందారుపల్లె రోడ్డు వరకు 10 కి.మీ. గోతులు ఉన్నాయి. ఈ మార్గంలో దెబ్బతిన్న ప్రదేశాల్లో తారు, కంకర మిశ్రమాన్ని వేశారు. రాచగుడిపల్లె - ఇబ్రహీంపేట - పెన్నపేరూరు, గంగపేరూరు - కొత్తమాధవరం, మంటపంపల్లె - కోనరాజుపల్లె, మంటపంపల్లె - చింతరాజుపల్లె, సిద్దవటం మండలం సాయినగర్ - మోదీన్‌సాహెబ్‌పల్లి దారుల్లో మరమ్మతు పనులు రూ.6.80 లక్షలతో ర.భ. శాఖ అధికారులు చేపట్టారు.

రాచపల్లె వద్ద గుంతల్లో తారు వేస్తున్న కార్మికులు

క్రీడలతో మానసికోల్లాసం

నందలూరు, న్యూస్‌టుడే: క్రీడలు మానసికోల్లాసాన్ని కల్గిస్తాయని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, సింగిల్ విండో అధ్యక్షుడు పసుపులేటి ప్రవీణ్‌లు అన్నారు. టంగుటూరు గ్రామంలో నిర్వహించిన వినాయక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు గురువారం వీరు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్‌లో విజేతగా నిలిచిన టంగుటూరు జట్టుకు రేవూరి వేణుగోపాల్ రూ.20 వేల నగదు, ట్రోఫీ, రన్నర్స్ సాతుపల్లె జట్టుకు రూ.15 వేలను తెదేపా మండల కోక్లస్టర్ ఇంఛార్జి చక్కా యానాది అందజేశారు.

విన్నర్స్ ట్రోఫీని అందుకుంటున్న టంగుటూరు జట్టు

కిసాన్ సెల్ కార్యదర్శి నియామకం

పోరుమామిళ్ల: భాజపా కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా పోరుమామిళ్లకు చెందిన పల్లెంశెట్టి పండరిని రాష్ట్ర కార్యవర్గం నియమించింది. గ్రామస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి తన వంతు సేవలందిస్తానని ఆయన తెలిపారు. జిల్లాలో రైతుల సమస్యలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

పిచ్చి కుక్క స్వైర విహారం

వీరబల్లి, న్యూస్‌టుడే : వీరబల్లిలో పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తోంది. అది ముగ్గురిపై దాడి చేయడంతో ఆసుపత్రుల పాలయ్యారు. ఇద్దరు చిన్న పిల్లలను సైతం కరచడానికి ప్రయత్నించగా చుట్టుపక్కల వారు చూసి తరమడంతో బయట పడ్డారు.

(c) eenadu

ఆసుపత్రిలోకి వెళ్లడమూ.. ఓ పరీక్షే !

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వృద్ధురాలు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జమ్మలమడుగులోని ప్రాంతీయ వైద్యశాలకు రోగులు, క్షతగాత్రులు రావాలంటే కత్తిమీద సాములా మారింది. ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద అడ్డదిడ్డంగా వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో తీవ్ర గాయాలై నడవలేని స్థితిలో ఉన్న రోగులను వైద్య పరీక్షలకు తీసుకెళ్లాలంటే సాహసం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. తలకు తీవ్రగాయమైన ఓ వృద్ధురాలిని కుటుంబ సభ్యులు ఆటోలో గురువారం ప్రాంతీయ వైద్యశాలకు తీసుకొచ్చారు. లోపలికి వెళ్లేందుకు వాహనాలు అడ్డుగా ఉండటంతో వాటిని తొలగించి లోపలికి తీసుకెళ్లాలంటే సుమారు అర గంట పాటు సమయం పట్టింది. ఈ సమయంలో వృద్ధురాలి ప్రాణం పోయే పరిస్థితి కనిపించింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారికి అడ్డంగా పార్క్ చేసిన వాహనాలు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఉద్యోగులు, సిబ్బంది సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు చొరవ చూపుతానని పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి శ్రీనివాసులు అన్నారు. తన కార్యాలయంలో గురువారం సదరు శాఖలోని పలు విభాగాల సంఘాలు రూపొందించిన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశువులకు మంచి సేవలందించి శాఖకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. అంతకు ముందు వీపీసీ సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించుకున్నారు. సంఘ నాయకులు చాంద్‌బాషా, వెంకటసుబ్బయ్య, గంగయ్య, సదాశివయ్య, విద్యాసాగర్, బాబునాయక్ పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసులు

దీక్షా శిబిరాన్ని సందర్శించిన జమ్మలమడుగు ఎమ్మెల్యే

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారానికి 66 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి మాట్లాడుతూ.. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని దీక్షలు చేస్తుంటే అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. దీక్షల్లో రాజు, బాషా, ప్రభాకర్, శ్రీనివాసులు, సారథి, కేవీఎస్ రెడ్డి, జీఎస్ కుమార్‌లు తదితరులున్నారు.

ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ విజేతలు సీకాం, శ్రీవిద్య జట్లు

జూనియర్స్ విభాగంలో విజేత శ్రీవిద్య జూనియర్ కళాశాల (ప్రొద్దుటూరు) జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ విద్యాసంస్థల ఏజీఎం పాటిల్ సాయినాథ్‌రెడ్డి, 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పిచ్ బ్యాటర్లకు స్వర్గధామంగా మారడంతో పరుగుల వరద పారింది. సీనియర్ విభాగంలో శశాంక్ శ్రీవాత్సవ్ (138), జూనియర్ విభాగంలో సాయిసాకేత్ (135) శతకాల మోత మోగించారు. సీనియర్ విభాగంలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల ఈఎస్ఎల్-2025 ఛాంపియన్లుగా అవతరించాయి. ధనిక్ భారత్ విద్యాసంస్థల సమర్పణలో గురువారం రాయలసీమ క్రికెట్ మైదానంలో జరిగిన ఈఎస్ఎల్ క్రికెట్ ఫైనల్ పోటీలు ఏకపక్షంగా ముగిశాయి. ఉదయం జూనియర్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు 140 పరుగుల భారీ తేడాతో తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టుపై సునాయసంగా గెలిచింది. టాస్ గెలిచిన సీకాం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీవిద్య జూనియర్ కళాశాల జట్టు సాయిసాకేత్ (135; 62 బంతుల్లో 12×4, 8×6) శతకంతో కదం తొక్కడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 249 పరుగుల భారీస్కోరు సాధించింది. మరో బ్యాటరు నాగకుళ్లాయప్ప (34) చివర్లో చెలరేగాడు. భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన తిరుపతి సీకాం జూనియర్ కళాశాల జట్టు 15.5 ఓవర్లలోనే 109 పరుగులకే కుప్పకూలింది. కిశోర్ మూడు వికెట్లు, ఎ.నాగకుళ్లాయప్ప, కె.అనాస్‌లు చెరో రెండు వికెట్లు కూల్చి జట్టు పతనాన్ని శాసించారు.

151 పరుగుల తేడాతో సీకాం (తిరుపతి) గెలుపు

మధ్యాహ్నం సీనియర్ విభాగంలో జరిగిన పోటీలో తిరుపతి సీకాం డిగ్రీ కళాశాల జట్టు కలికిరి సీకాం డిగ్రీ కళాశాల జట్టును 151 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన తిరుపతి జట్టు శశాంక్ శ్రీవాత్సవ్ (138; 13×4, 10×6) శివమెత్తడంతో 20 ఓవర్లలో 4 వికెట్లకు 247 పరుగుల భారీస్కోరు చేసింది. తొలి ఓవర్ నుంచే స్కోరుబోర్డు పరుగులెత్తించారు. అనంతరం భారీ విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కలికిరి జట్టు 16.3 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. అనూష్‌రెడ్డి అద్భుతమైన బౌలింగ్‌తో 4 వికెట్లు పడగొట్టాడు. మూడు రోజులుగా జరిగిన ప్రాంతీయ పోటీలు గురువారంతో ముగిశాయి. విజేతలు, రన్నర్స్‌గా నిలిచిన వారికి జేఎన్‌టీయూ ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు, ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, 'ఈనాడు' యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

విద్యార్థులు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని జేఎన్‌టీయూ (అనంతపురం) ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలంటే పరీక్షల్లో సాధించే మార్కులు కొలమానం కాదని అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఈఎస్ఎల్-2025 ప్రాంతీయ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు, యోగాకు జేఎన్‌టీయూ పరిధిలో సముచిత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ప్రతిభ చూపిన వారికి కొన్ని మార్కులు కూడా కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థుల ప్రతిభ పాటవాలు వెలికితీయడానికి 'ఈనాడు' యాజమాన్యం 15 పర్యాయాలు క్రికెట్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర ప్రసాద్ మాట్లాడుతూ కోవిడ్‌కు ముందు ఈఎస్ఎల్ క్రికెట్ పోటీల్లో 1600 జట్లు పాల్గొనడంతో గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు చేసుకున్నాయని వెల్లడించారు. ప్రతి జట్టు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ ఏజీఎం సాయినాథరెడ్డి, హర్షిత ఆసుపత్రి ఎండీ డాక్టర్ జి.రాము, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎ.యుగంధర్‌రెడ్డి, సీకాం కళాశాల కరస్పాండెంట్ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్స్ విభాగంలో విజేత సీకాం డిగ్రీ కళాశాల (తిరుపతి) జట్టుకు ట్రోఫీని బహూకరిస్తూ..

Title Sponsor
ధనిక్ భారత్ విద్యా సంస్థలు
IIT-JEE | NEET
Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor
MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner
KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జూనియర్స్ విభాగంలో సీకాం జూనియర్ కళాశాల (తిరుపతి) జట్టుకు రన్నర్ ట్రోఫీని అందిస్తూ..

ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ స్టార్ క్రికెటర్ ఆఫ్ ద మ్యాచ్ వీరే..

సాయిసాకేత్ (135 పరుగులు)

శశాంక్ శ్రీవాత్సవ్ (138 పరుగులు)

సీనియర్స్ విభాగంలో సీకాం డిగ్రీ కళాశాల (కలికిరి) జట్టుకు రన్నర్ ట్రోఫీని ప్రదానం చేస్తూ..

బ్యాంకు ఉద్యోగులపై పని భారం తగదు

ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

రాజంపేట, న్యూస్‌టుడే : బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని, వారంలో ఐదు రోజుల మాత్రమే పని దినాలు అమలు చేయాలని యూఎఫ్‌బీయూ రాజంపేట రీజనల్ కార్యదర్శి నంద జగదీశ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రధాన ఎస్‌బీఐ కార్యాలయం వద్ద ఆ యూనియన్ ఆధ్వర్యంలో వివిధ బ్యాంకు ఉద్యోగులు నిరసన చేపట్టారు. అక్కడి నుంచి ఎస్‌బీఐ, యూనియన్, ఇండియన్, కెనరా బ్యాంకు ఉద్యోగులు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు బలంగా ఉంటేనే దేశ ఆర్థిక పరిస్థితి బలంగా ఉంటుందన్నారు. బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే దాని ప్రభావం బ్యాంకింగ్ సేవలపై పడుతుందన్నారు. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు కష్టమవుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఉత్సాహంగా స్పెల్ బీ పోటీలు

కడప విద్య, న్యూస్‌టుడే : కడప నగరంలోని జయనగర్‌కాలనీ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జోన్ పరిధి 8 జిల్లాల నుంచి జిల్లా స్థాయి విజేతలకు జోనల్ స్పెల్ బీ పోటీలు ఆర్జేడీ శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2 నుంచి 12వ తరగతి వరకూ ఆంగ్ల భాషా పరిజ్ఞానం, పదజాలం, ఉచ్చారణ, స్పెల్లింగ్ అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, డీసీఈబీ కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్జేడీ కార్యాలయ ఏడీ విజయకుమార్, కడప డీఈవో కార్యాలయ ఏడీ రామకృష్ణ, జిల్లా సమగ్రశిక్షా సీఎంవో విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి తదితరులు

బాలికపై లైంగిక వేధింపులు

● చెన్నూరు వీఆర్వోపై పోక్సో కేసు, సస్పెన్షన్

ఈనాడు, కడప, న్యూస్‌టుడే, చెన్నూరు: చెన్నూరు మండలంలో పదో తరగతి చదువుతున్న బాలికపై వీఆర్వో లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో రామనపల్లి గ్రామ పంచాయతీ వీఆర్వో వేణుగోపాల్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఇటీవల పెద్ద మనుషుల సమక్షంలో ఈ విషయమై పంచాయితీ చేసిన విషయం మండలంలో చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితురాలి ఫిర్యాదుతో చెన్నూరు పోలీసులు గురువారం పోక్సో కేసు నమోదు చేశారు. దీంతో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అతన్ని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. రామనపల్లిలో వీఆర్వో బాధ్యతలను తాత్కాలికంగా నిర్వహించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని చెన్నూరు తహసీల్దార్‌ను ఆయన ఆదేశించారు.

కుప్పకూలి ప్రాణాలొదిలిన కూలీ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: కూలి పనులు చేసేందుకు వచ్చిన వ్యక్తి కుప్పకూలిపోయి మృత్యువాత పడిన ఘటన మదనపల్లె మండలంలో గురువారం రాత్రి జరిగింది. పులివెందుల మండలం భూమయ్యగారిపల్లెకు చెందిన రామచంద్ర (50) రోజు కూలీ. పులివెందుల నుంచి మదనపల్లెకు అరటి పండ్ల లోడు దించేందుకు వచ్చారు. పని పూర్తయిన తర్వాత టమాట లోడు కోసం పుంగనూరు మండలం ఈడిగపల్లె వెళ్లారు. లారీ శుభ్రం చేస్తూ ఒక్కసారిగా పడిపోయారు. ఆయనను మదనపల్లె ప్రభుత్వా సుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

శోభాయాత్రలో అపశ్రుతి

● తారాజువ్వ దూసుకెళ్లడంతో ఒకరికి గాయాలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడపలో గురువారం నిర్వహించిన శోభాయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. నగరంలో ఊరేగింపులో భాగంగా తారాజువ్వలు పేల్చారు. ఈ క్రమంలో రాత్రి 7 గంటల ప్రాంతంలో ఏడు రోడ్ల కూడలి వద్దకు చేరుకుంది. ఆ సమయంలో ఓ హోటల్ వద్ద భద్రతా సిబ్బందిగా ఉన్న కడపకు చెందిన చెందిన హరి కడుపులోకి ఓ రాకెట్ (తారాజువ్వ) దూసుకెళ్లింది. ఈ ఘటనలో అతని పొట్ట భాగంలో తీవ్రగాయమైంది. వెంటనే నిర్వాహకులు 108లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఒకటో పట్టణ పోలీసులు వెళ్లి విచారించారు.

ప్రశాంతంగా జేఈఈ మెయిన్ పరీక్షలు

వైవీయూ, న్యూస్‌టుడే: కేఎస్ఆర్ఎం, కేవోఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలల్లో జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు రెండో రోజు గురువారం ప్రశాంతంగా కొనసాగాయని కేవోఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సిద్దేశ్వర రావు అన్నారు. జాతీయ స్థాయిలో జరిగే ఈ పరీక్షలు ఆన్‌లైన్ ద్వారా కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు.

విద్యార్థుల హాల్‌టికెట్లను పరిశీలిస్తున్న అధ్యాపకుడు

ఉపన్యాస పోటీల కరపత్రాలు విడుదల

వైవీయూ: విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చేలా జవివే నిర్వహించే వక్త కార్యక్రమం ఉండాలని వైవీయూ వీసీ ఆచార్య రాజశేఖర్ అన్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన గురువారం జవివే ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ

దెబ్బతిన్న ఆర్టీసీ బస్సు

చాపాడు, న్యూస్‌టుడే: ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి వేగంగా వస్తున్న లారీ మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారిలో ఉన్న భద్రిపల్లె బస్టాపు వద్ద ఢీకొట్టిన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. ప్రొద్దుటూరు నుంచి మైదుకూరుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రయాణికులను దించేందుకు భద్రిపల్లె బస్టాపు వద్ద ఆగింది. అదే సమయంలోనే వేగంగా వస్తున్న లారీ బస్సును ఢీకొట్టింది. ఈ లారీ డ్రైవరు కుర్చీ, స్టీరింగ్ మధ్యలో ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడగా.. ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.

ముగ్గురికి ఉత్తమ పురస్కారం

వేంపల్లె, న్యూస్‌టుడే: జిల్లాలో ఓటర్ల నమోదులో చక్కని పనితీరు, ఉత్తమ విధానాలు అమలు చేసిన రెవెన్యూశాఖలో పనిచేస్తున్న ముగ్గురికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ అవార్డులు ప్రకటించింది. జిల్లాలోని రాజుపాలెం తహసీల్దార్, ఏఈఆర్వో జంపన మనోహర్‌రెడ్డి, కడప కలెక్టరేట్‌లో పనిచేసే రాష్ట్రస్థాయి ఏజెన్సీ జట్టు డీవో కొంగరు శివబాలచంద్ర, వేంపల్లె మండలం కత్తులూరు వీఆర్వో చవ్వా విష్ణువర్ధన్‌రెడ్డిలను 2025కు గానూ ఎంపిక చేస్తూ రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్‌యాదవ్ ఉత్తర్వులు జారీచేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 25న విజయవాడలో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర అధికారులచే అవార్డులు అందుకోనున్నారని పేర్కొన్నారు.

మనోహర్‌రెడ్డి

శివబాలచంద్ర

విష్ణువర్ధన్‌రెడ్డి

టెంకాయల విక్రయ టెండరు ఖరారు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట కోదండ రామాలయం పరిపాలన భవనంలో గురువారం టెంకాయ విక్రయ హక్కులకు టెండర్లు నిర్వహించారు. మొత్తం ముగ్గురు గుత్తేదారులు పాల్గొనగా.. ఇద్దరు తక్కువ మొత్తానికి టెండరు దాఖలు చేశారు. వారికంటే ఎక్కువ మొత్తానికి గుత్తేదారు ఎన్.నరసింహారెడ్డి దాఖలు చేశారు. కొబ్బరికాయల అమ్మకం రుసుం నెలకు రూ. 77,116.. ఏడాదికి రూ. 9,25,392 చెల్లిస్తానని ఆయన టెండరు వేయడంతో ఖరారు చేశారు. తితిదే రెవెన్యూ విభాగం ఏఈవో పద్మజ, సివిల్ డీఈ నాగరాజు, ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

జాతీయ రాష్ట్ర ఉద్యోగుల సంఘం సభకు జిల్లా ఎన్జీవోలు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జాతీయ మహాసభలకు జిల్లా ఏపీ ఎన్జీవోలు తరలి వెళ్లారు. మహారాష్ట్రలోని శిర్డీలో ఈ నెల 23 నుంచి జాతీయ స్థాయి సభలు నిర్వహిస్తున్నారు. ఈ సభలకు వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల అధ్యక్షులు బి.శ్రీనివాసులు, వేణుగోపాల్‌రెడ్డిలతో పాటు నాయకులు నిత్యపూజయ్య, శ్రీనివాసులు, సిద్దయ్య, పద్మనాభయ్య, సాయి, తదితరులు ప్రత్యేక వాహనాల్లో గురువారం బయల్దేరి వెళ్లారు.

శిర్డీలో జిల్లా ఎన్జీవో సంఘ నాయకులు

మొలకెత్తని మొక్కజొన్న.. ఏవో పరిశీలన

సిద్దవటం, న్యూస్‌టుడే : మండలంలోని వెంకటాయపల్లెలో మొక్కజొన్న పంట సాగు చేసిన పొలాలను గురువారం వ్యవసాయ అధికారి రమేశ్‌రెడ్డి పరిశీలించారు. ఈ గ్రామంలోని రైతులు దువ్వూరు నుంచి మొక్కజొన్న విత్తనాలు తెచ్చుకుని సాగు చేయగా.. మొలకెత్తకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేసిన విషయం విదితమే. ఈ మేరకు వ్యవసాయ అధికారి వచ్చి భూమిని పరిశీలించగా బాధిత రైతులు పంట సాగు తీరుతెన్నులపై ఆయనకు వివరించారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ త్వరలో శాస్త్రవేత్తలు పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తారన్నారు.

పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి రమేశ్‌రెడ్డి

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కడప విద్య, న్యూస్‌టుడే: ఐటీఐ పరీక్ష రాసేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 28వ తేదీలోగా కడప నగరం రిమ్స్ సమీపంలోని ప్రభుత్వ ఐటీఐ మైనారిటీస్ కన్వీనర్ కార్యాలయంలో అందజేయాలని కన్వీనర్ జ్ఞానకుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు 21 ఏళ్ల వయసు కలిగి కనీస విద్యార్హత పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అభ్యర్థులు ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ సంస్థలలో కనీసం మూడు సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. అభ్యర్థులు ఏ ట్రేడ్‌కి పరీక్ష రాయాలనుకుంటున్నారో ఆ ట్రేడ్‌కి సంబంధించిన పని అనుభవం ఉండాలన్నారు. అభ్యర్థులు వారు పని చేస్తున్న అధిపతి ద్వారా దరఖాస్తు, పని అనుభవం, క్యారెక్టర్ సర్టిఫికెట్‌ను సమర్పించాలన్నారు. వివరాలకు ప్రభుత్వ ఐటీఐని సంప్రదించాలన్నారు. దరఖాస్తుతో పాటు రూ. 500 చెల్లించాలని తెలిపారు.

AXIS BANK LIMITED రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ ఆఫీసు/ శాఖ): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ గ్రౌండ్ ఫ్లోర్/16-6-238/2వ వీధి, శ్రీనివాస అగ్రహారం నెల్లూరు-524001.
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, ఎన్‌పిసి-I, టీటీసి ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఐరోలి, నవీ ముంబాయి- 400708.
నమోదిత కార్యాలయం: 'త్రిషూల్', 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ చార్జిచేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువపేర్కొనబడిన స్థిరాస్తి మెసర్స్ సూర్య పాల శీతల కేంద్రం మరియు శ్రీ నామాల రమేష్ బాబు నుంచి 25.05.2025 నాటికి గల, లోన్ నెం.923030066618354 మరియు 923060054310263లోని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు గల బకాయి సొమ్ము రూ.79,91,537/- (రూపాయలు డెబ్బై తొమ్మిది లక్షల తొంబై ఒక్క వేల ఐదు వందల ముప్పై ఏడు మాత్రమే) (ఈ మొత్తంలో 25.05.2025 వరకు వర్తించిన వడ్డీ కలిసి ఉంది)లను పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో పాటుగా రాబట్టు కొనుటకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే ప్రాతిపదిక" 26.02.2026న విక్రయించబడుతుంది. అవసరమైన వివరాలను జతపరిచిన వేలం షెడ్యూలులో చూడండి.

తెల్సిన ఎన్‌కంబ్రెన్సులు (ఏవేని ఉంటే)	లేవు.
రిజర్వు ధర (రూ.లలో)	రూ. 74,99,500/- (రూపాయలు డెబ్బై నాలుగు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల మాత్రమే)
ధరావతు (రూ.లలో)	రూ. 7,49,950/- (రూపాయలు ఏడు లక్షల నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై మాత్రమే) నెల్లూరు వద్ద చెల్లింపయ్యేలా 'యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్' పేరిట డిడి/ పిఒ ద్వారా.
బిడ్ పెంపుదల సొమ్ము	రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
ధరావతుతో బిడ్/ టెండరు దాఖలుకు చివరి తేదీ, సమయం మరియు ప్రదేశం	25.02.2026 సా.5.00గం.లోగా. యాక్సిస్ బ్యాంక్ వద్ద, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్, 16-6-238, 2వ వీధి, శ్రీనివాస అగ్రహారం నెల్లూరు-524001, శ్రీ కొప్పు రాజేష్‌ను ఉద్దేశించి పంపాలి.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	26.02.2026 న ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం.మధ్య ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com వద్ద. ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ వగైరా గల ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన విధంగా సర్వీసు ప్రొవైడరు వెబ్‌సైట్‌లో లభించును.

తాకట్టుపెట్టబడిన ఆస్తి వివరాలు: (స్థిరాస్తి వివరణ)

కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కమలాపురం సబ్-జిల్లా, కమలాపురం మండలం, టి.చడిపిరాళ్ల గ్రామం, టి.చడిపిరాళ్ల గ్రామ పంచాయతీ, సర్వే నం.621, డి.నం.6/149లో విస్తీర్ణం ఎ.0.10 సెంట్లు లేదా 484 చ.గజాలులోని నివాస భవనం ఆస్తి. శ్రీ నామాల రమేష్ బాబు పేరిట, ఎస్ఆర్ఓ, కమలాపురం యొక్క డాక్యుమెంట్ నం.1823/2015 తేది 17.08.2015 ద్వారా గలది. హద్దులు: కొలతలు: తూర్పు నుంచి పడమరకు: 100 లింకులు లేదా 66 అడుగులు లేదా 20.11 మీటర్లు. ఉత్తరం నుంచి దక్షిణానికి: 100 లింకులు లేదా 66 అడుగులు లేదా 20.11 మీటర్లు. హద్దులు: తూర్పు: నిర్వహించిన వారు అయిన కె.ఉదయ భాస్కర్ రెడ్డికి చెందిన మిగిలిన భూమి. పడమర: అంబంటి నారాయణ ప్లాటు. ఉత్తరం: కడప నుంచి ఎర్రగుంట్ల రోడ్డు. దక్షిణం: నిర్వహించిన వారు అయిన కె.ఉదయ భాస్కర్ రెడ్డికి చెందిన మిగిలిన భూమి.

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనలు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retail నందు ఇవ్వబడిన లింకు మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.comలో అందుబాటులో గలవు. వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో జరుగును. ఏదేని ఇతర సహాయం కొరకు, ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ కొప్పురాజేష్ మొబైల్ నం.9014055599 మరియు శ్రీ కార్తిక్ 9080589635 అధీకృత అధికారిని కార్యాలయ వేళల్లో ఉ. 9.30 గం.నుండి సా. 4.00 గం.మధ్య సంప్రదించవచ్చును.

ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 8 (6) క్రింద రుణగ్రహీతలకు ఇవ్వన్ను 30 రోజుల నోటీసుగా విధిగా పరిగణించవలెను.

తేది: 23.01.2026 ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Bhumireddy Nallamadaiah Gari Varalakshmi, W/o. Bhumireddy Nallamadaiah Gari Venkata Subbaiah, R/at D.No.1-45, Peddamma talli Street, Mydukur-516172, YSR Dist, AP. Have changed my name from Bhumireddy Nallamadaiah Gari Varalakshmi (old name) to Kamcham Varalakshmi (new name). Henceforth, I will be known as Kamcham Varalakshmi for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

Wanted Shift Supervisor and Field Executive for Warehouse (Bangalore) 10th Pass. 21,000/- Salary+Room +Food. ✆ 9600597690.

Mr. Korra's English & English PDTR Branch Wanted Tele Callers, Office Incharge, English Teachers. ✆ 7995492034, 9014078404.

ప్రముఖ బ్యాంక్ నందు పనిచేయుటకు డిగ్రీ అర్హత గల CSO క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంట్‌గా కావలెను (M/F). ✆ 90325 90579

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. ✆ 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇన్సెంటివ్‌లు మరియు ప్రయాణ భత్యాలు. 79970 18666.

DRIVERS

కరెంటు స్తంభాల లారీలు నడుపుటకు చిత్తూరు, నెల్లూరు, కడప ప్రాంతాలలో అనుభవం కలిగిన డ్రైవర్లు/ క్లీనర్లు కావలెను. Ph: 9849047522

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 330/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

ప్లాస్టిక్‌తో భూగర్భ జలాలు కలుషితం

శిక్షణలో మాట్లాడుతున్న కమిషనర్ శేషఫణి, అధికారులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘాలలో నెలకొన్న వ్యర్థాలను తొలగించడం సవాలుగా మారిందని ఎర్రగుంట్ల పురపాలక కమిషనర్ పి.శేషఫణి అన్నారు. ప్రొద్దుటూరు పురపాలక సంఘ కార్యాలయంలో ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు పురపాలక సంఘాలలో పని చేస్తున్న వార్డు సచివాలయ పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఒక రోజు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్, చెత్త భూగర్భ జలాల్లో కలిసి కలుషితం అవుతున్నాయన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

బీమా పరిహారం చెల్లించాలని ధర్నా

ధర్నా చేస్తున్న పురపాలక పారిశుద్ధ్య కార్మికులు

ప్రొద్దుటూరు, పట్టణం: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని స్థానిక పురపాలక ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవాధ్యక్షుడు సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మోను, అధ్యక్షులు చంటి మాట్లాడారు. మృతి చెందిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. అలాగే రూ.2 లక్షలు బీమా పరిహారం చెల్లించాలన్నారు. అధికారులు సమస్యలను పరిష్కరించకపోతే సోమవారం నుంచి సమ్మె చేపట్టి ఆందోళన చేస్తామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సమస్యను వింటున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం తగదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి అన్నారు. తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన 'ప్రజాదర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇది ప్రజా ప్రభుత్వమని వారి కష్టాలు తీర్చడంలో తాము నిరంతరం పని చేస్తామన్నారు.

కామనూరు పాఠశాల నూతన భవనం ప్రారంభం: ప్రొద్దుటూరు: మండలంలోని కామనూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని గురువారం ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి సమక్షంలో గ్రామ పెద్ద పి.రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన భవనంలో సమకూరిన వసతులతో చక్కగా విద్యనభ్యసించాలని విద్యార్థులను ఆయన ఆశీర్వదించారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రచారం

మైదుకూరు, న్యూస్‌టుడే: బార్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్‌కు పోటీ చేస్తున్న విజయవాడకు చెందిన ఉప్పలపాటి శ్రీనివాసరాజు గురువారం మైదుకూరులో ప్రచారం చేశారు. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయానికి చేరుకున్న శ్రీనివాసరాజు ఓటును అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ న్యాయవాది కోటయ్యగారి మల్లికార్జునతో పాటు స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు నిలిపేందుకు లేదు వాయువు

జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరుపయోగంగా ఉన్న ఆక్సిజన్ ప్లాంట్

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగులోని ప్రాంతీయ వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ మూడు నెలలుగా పనిచేయడంలేదు. ప్లాంట్ మూతపడడంతో అత్యవసర సమయాల్లో పరిస్థితి ఏమిటని రోగుల్లో ప్రశ్న తలెత్తుతోంది. ఇటీవల కాలంలో ప్రభుత్వాసుపత్రిలో ఓపీ సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇన్‌పేషెంట్ల సంఖ్య సైతం పెరగడంతో ఆసుపత్రి కిటకిటలాడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కీలకమైన ప్రాణవాయువు కేంద్రం మూతపడడం ఆందోళన కలిగిస్తోంది.

రూ.1.12 కోట్లతో నిర్మాణం

జమ్మలమడుగు ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో 2022లో 500 ఎల్‌పీఎం సామర్థ్యం కలిగిన ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. కరోనా కారణంగా జిల్లాలో ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ఆసుపత్రుల్లో ఈ ప్లాంట్ నిర్మాణాలు చేపట్టారు. జమ్మలమడుగులో ప్లాంట్ కోసం రూ.67 లక్షలు, ఆసుపత్రిలో పైపులైను కోసం రూ.45 లక్షలు మొత్తం రూ.1.12 కోట్లు వెచ్చించారు. కరోనా కాలంలో మరణాలు తగ్గించేందుకు వీటిని ఏర్పాటు చేశారు. సిలిండర్లపై ఆధారపడకుండా శస్త్రచికిత్సలు, అత్యవసర చికిత్సల సమయంలో నిరంతరాయంగా ఆక్సిజన్ సరఫరా కోసం ఇవి ఉపయోగపడతాయి. ఈ ప్రాణవాయువు కేంద్రంలో రెండు పీఎస్‌ఏలు ఉన్నాయి. అకస్మాత్తుగా అవసరమైనపుడు ఇవి ఉపయోగపడతాయి. వైద్య అవసరాలకు అనుగుణంగా శుద్ధి చేసిన ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ప్లాంట్ నుంచి నేరుగా ఆసుపత్రి పైపులైను ద్వారా రోగులకు అందిస్తుంది. ప్రస్తుతం ఓపీ సంఖ్య 700 వరకూ ఉంటోంది. నిత్యం శస్త్రచికిత్సలు జరుగుతుంటాయి. జమ్మలమడుగు ఆసుపత్రికి చుట్టు పక్కల ప్రాంతాల నుంచే కాకుండా నంద్యాల, అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి రోగులు వైద్యం కోసం వస్తున్నారు. వంద పడకల సామర్థ్యం ఉన్న ఈ ఆసుపత్రిలో 19 మందికి గాను 16 మంది వైద్యులు పనిచేస్తున్నారు. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలోనూ ఆక్సిజన్ ప్లాంట్ పనిచేయడంలేదు. ఇంతటి కీలకమైన ప్రాంతాల్లో ఆక్సిజన్ ప్లాంట్ మూలకు చేరడం బాధాకరం. జమ్మలమడుగు ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రఫీక్‌పాషా మాట్లాడుతూ ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఏజెన్సీ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో దేశం, రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో సుమారు రూ.2 కోట్ల విలువగల సీసీ రోడ్లు, అయుష్మాన్ భవనం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో చిలమకూరు గ్రామంలోని సానా నగర్ వీధుల్లో మురుగు పారుతున్నప్పటికీ వైకాపా ప్రభుత్వంలో పట్టించుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో మండల కూటమి ఇన్‌ఛార్జి మధుసూదన్‌రెడ్డి, జమ్మలమడుగు మార్కెట్‌యార్డు ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీఈ విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఏఈ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయ విధానాలతో మేలు

మాట్లాడుతున్న ఉద్యాన శాస్త్రవేత్త మానస, పక్కన ఏడీఏ రామ్మోహన్‌రెడ్డి, తదితరులు

కొండాపురం, న్యూస్‌టుడే: సమీకృత వ్యవసాయ విధానాలు పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని కృషి విజ్ఞానకేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త మానస అన్నారు. గురువారం స్థానిక రైతుసేవా కేంద్రంలో ఏడీఏ రామ్మోహన్ ఆధ్వర్యంలో రైతులకు సమీకృత వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అరటి సాగు విధానం, తెగుళ్ల నివారణ, ఎరువుల యాజమాన్యం సూక్ష్మపోషకాల గురించి వివరించారు. వెటర్నరీ శాస్త్రవేత్త సురేష్‌కుమార్‌రెడ్డి కోళ్లు, పశువుల పెంపకం, దాణా, ఉత్పత్తి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పశువుల్లో వచ్చే వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ రామ్మోహన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి, వ్యవసాయ అధికారులు రామాంజులురెడ్డి, రవికుమార్, సుబ్బారాయుడు, రమేష్, పశువైద్యాధికారి రాజశేఖర్‌రాజు, రైతులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలో దయాంఖాన్‌పల్లె విద్యార్థిని సత్తా

మైదుకూరు: తప్పులు లేకుండా అక్షరాలు రాయడం, చెప్పడంలో మండలంలోని దయాంఖాన్‌పల్లె పాఠశాల అయిదో తరగతి విద్యార్థిని **ఎస్.సహస్ర** జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలో ప్రతిభ చూపారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన ఈ పోటీల్లో మండల స్థాయిలో రెండో స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలో ప్రథమ స్థానం పొందినట్లు ఆ పాఠశాల అధ్యాపకురాలు ఏవీ సుజాత, సుధా పరిమళ గురువారం తెలిపారు.

కేతవరం వద్ద వంతెన నిర్మించాలని వినతి



పీడీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చాపాడు, న్యూస్‌టుడే: విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో కేతవరం పొలాలపెద్ద వంతెన నిర్మించాలని స్థానిక నేతలు నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టరుకు వినతిపత్రం ఇచ్చారు. గురువారం గ్రామ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నారపురెడ్డి, ఓంమహేశ్వర్‌రెడ్డి పీడీని కలిసి వంతెన నిర్మాణంతో పొలాల్లో వ్యవసాయ పనులకు మేలు జరుగుతుందన్నారు. దీనిపై పీడీ సానుకూలంగా స్పందించినట్లు వారు చెప్పారు.

CHANGE OF NAME

I,CHEDURLA RAJESWARI W/o CHEDURLA RAJESH, Residing at Door No.5/1283-7, Mahendra Nagar, Proddatur Town and Mandal, YSR 'Kadapa Dist.AP hereby declare that we have changed our son name from CHEDURLA RAHUL SAI (Old Name) to CHEDURLA RANGA CHETHAN SAI (New Name) for all future purposes.

ఆర్మీ సర్వీస్ కార్డులు పోయినవి

బి.యంగయ్య, తండ్రి వెంకటయ్య, మాజీ హవల్దార్, Service No. 13970691-L, బురగమానిపల్లి గ్రామం, సంచార్ల గ్రామ పంచాయతీ, పోరుమామిళ్ళ మండలం, వై.యస్.ఆర్. కడప జిల్లా - 516193, A.P. అను నాకు సంబంధించిన ఆర్మీ పెన్షన్ బుక్, ఆర్మీ ఐడి కార్డులు (Serial No. AP.01.6000896) ఆర్మీ డిశ్చార్జ్ సర్టిఫికేట్ (No. 1877)లు అన్నీ ఉన్న బ్యాగు సంక్రాంతి పండుగకు మా సొంత గ్రామానికి పోవుచుండగా పోయినది. దయవుంచి ఎవ్వరికైనా దొరికిన యెడల క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

బి.యంగయ్య : 9010040488

నూతన కార్యవర్గం ఎన్నిక

సుబ్బారెడ్డి సయ్యద్‌బాషా

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ ప్రొద్దుటూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని స్థానిక కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుదర్‌రెడ్డి గురువారం తెలిపారు. అధ్యక్షుడిగా సుబ్బారెడ్డి, ప్రధానకార్యదర్శిగా సయ్యద్‌బాషా, ఉపాధ్యక్షులుగా వరప్రసాద్‌రెడ్డి, ఖాజాపీరా, గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శులుగా రమణారెడ్డి, అబ్దుల్‌ఖాదర్, సత్యనారాయణ, మరికొందరిని జిల్లా కౌన్సిలర్లుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

అక్రమ వసూళ్లు ఆపాలి: భాజపా

మాట్లాడుతున్న భాజపా నాయకులు

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద అక్రమ వసూళ్లను అరికట్టాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు-2 పాళెం కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కెట్ వద్ద వాహనాలు నిలిపేందుకు స్థలం లేకపోయినా అక్రమంగా రుసుములు వసూలు చేస్తున్నారన్నారు. అధికారులు జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్య ప్రజలకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో భాజపా అసెంబ్లీ కోకన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్, నాయకులు గురుప్రసాద్, మురళీధర్‌రెడ్డి, విక్రమ్, గురురాజేష్ పాల్గొన్నారు.

దంతాల శుభ్రత అవసరం

ఖాజీపేట, న్యూస్‌టుడే: మండలంలోని రావులపల్లెలో ప్రోస్టోడోంటిక్స్ డే సందర్భంగా గురువారం డాక్టర్ మాదురి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానికులు హాజరై దంత పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ. . దంతాల శుభ్రత అవసరం అన్నారు. కార్యక్రమంలో రిమ్స్ డెంటల్ కళాశాల వైద్యులు, గ్రామస్థులు పెద్దెత్తున పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ముద్దనూరు, న్యూస్‌టుడే: బొలేరో వాహనంలో నుంచి ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన సంఘటన మండల పరిధి కోసినపెల్లెలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కొర్రపాడుకు చెందిన సంజీవ్ కోసినపల్లెలో గొర్రెలు కొనుగోలు చేసి బొలేరోలో స్వగ్రామానికి వస్తున్నారు. మార్గం మధ్యలో ప్రమాదవశాత్తు కింద పడటంతో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి.

ఉద్యోగ భద్రత కోరుతూ రిలే దీక్షలు

జమ్మలమడుగులో ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన తెలియజేస్తున్న కార్మికులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ఆర్టీసీ అధికారులు నిరంకుశ వైఖరి విడనాడాలని ఎన్ఎంయూఏ జమ్మలమడుగు డిపో కార్యదర్శి ఎంజీసీవో రెడ్డి హితవుపలికారు. కడప ఈడీ వైఖరి నిరసిస్తూ గురువారం స్థానిక డిపో ఎదుట కడప జోనల్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శిబిరం ఏర్పాటు చేసి కార్మికులు ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లకు సంబంధించి అడ్డంకులను తొలగించి ఉద్యోగోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మైదుకూరు: ఉద్యోగ భద్రత కోరుతూ మైదుకూరు ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో గురువారం ఎన్ఎంయూఏ ఉద్యోగులు ఎంవీ రావు, పోలయ్యులు రిలేదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ డిపో కార్యదర్శి వీఎస్‌రాయుడు మాట్లాడుతూ కండక్టర్లు, మెకానిక్‌ల ఉద్యోగోన్నతులకు సంబంధించి అడ్డంకులను తొలగించాలని డిమాండు చేశారు. జోన్‌లో అన్ని కేటగిరిలో ఉన్న ఖాళీలను ఉద్యోగోన్నతి ద్వారా భర్తీ చేయాలన్నారు. గ్యారేజీలో వసతులతో కూడిన డైనింగ్ హాలు ఏర్పాటు చేయాలన్నారు.

నిరసన తెలుపుతున్న యూనియన్ సభ్యులు

ప్రొద్దుటూరు వైద్యం: ఆర్టీసీ అధికారుల నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్షుడు టీ.ఆర్.జీ.రెడ్డి మాట్లాడుతూ.. అక్రమ సస్పెన్షన్‌లను వెంటనే ఎత్తివేయాలని డిమాండు చేశారు. స్త్రీ శక్తి పథకంలో ఎన్నో ఇబ్బందులున్నా సమర్థవంతంగా అమలు చేస్తున్న సిబ్బంది పట్ల అధికారులు దురుసు ప్రవర్తన సరికాదన్నారు.

ఆక్రమణల తొలగింపుపై అధికారుల నిర్లక్ష్యం

ఎమ్మెల్యే ఫోన్‌తో పుర అధికారుల్లో చలనం

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: మురుగు కాలువలపై ఉన్న ఆక్రమణల తొలగింపుపై అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. అధికారులు వారి విధులు సక్రమంగా చేపట్టడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టారు. రెండో రోజు గురువారం అధికారులు పనులు చేపట్టకపోవడంతో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కమిషనర్ రవిచంద్రారెడ్డికి ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కమిషనర్ తానే స్వయంగా వెళ్లి పరిశీలిస్తానని ఎమ్మెల్యేకు సమాధానం ఇచ్చి సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేసి ఎలాంటి చర్యలు చేపట్టలేదు. స్వయంసేవక్ రోడ్డులో కాలువపై ఉన్న ఆక్రమణలకు గుర్తులు వేసినా పనులు చేపట్టలేదు. ప్రొద్దుటూరు-1వ కాలువ నుంచి మురుగు పారేందుకు రెండు తూలు ఉండగా ఒకదానిని మూసివేశారు. కల్వర్టు కింద తాగునీటి పైపులైనులు ఉండడంతో మురుగు ప్రవహించడం కష్టంగా ఉందని ఆ ప్రాంతవాసులు తెలిపారు. కాలువను వెడల్పు చేసేందుకు ఒక చోట గుర్తు వేయగా ఆపనులు చేపట్టలేదు. రెండో వైపు రెండు అడుగులు ఉండడంతో పెద్దగా ప్రయోజనం ఉండదని పట్టణ ప్రణాళిక విభాగ సహాయక కమిషనర్ నాగరాజు చెబుతున్నారు.

పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయింపు

తహసీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి కేటాయించిన స్థలం, హద్దులు చూపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్డీ.విజయజ్యోతి బుధవారం తహసీల్దారు గంగయ్య, కమిషనరు రవిచంద్రారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణానికి పట్టణంలో 22 సెంట్లు స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. పట్టణ అధ్యక్షుడు గోసంగి వెంకట సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు అన్వర్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా రైతు సేవా కేంద్రం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మోరగుడిలో రూ.20.80 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్ర భవనం ఏడాది నుంచి నిరుపయోగంగా ఉంది. నిర్మాణ పనులు పూర్తైన అనంతరం ఇక్కడ సాగు విస్తీర్ణం లేదని రైతు సేవా కేంద్రాన్ని గూడెంచెరువుకు తరలించడం గమనార్హం. అన్ని సౌకర్యాలతో కట్టించిన భవనాన్ని ఇలా నిరుపయోగంగా వదిలేయడంతో స్థానిక రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వ్యవసాయశాఖాధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతు సేవా కేంద్రం పరిధిలో కనీసం 1,500 ఎకరాల విస్తీర్ణం ఉండాలన్నారు. ఆ మేర లేక పోవడంతో గూడెంచెరువు గ్రామంలోకి తరలించినట్లు చెప్పారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

గణతంత్ర వేడుకలు విజయవంతం చేయాలని విన్నపం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: స్థానిక పురపాలక మైదానంలో మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26న గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు నెట్ల బాలవీరారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, యర్రగుంట్ల పరిసర ప్రాంత సైనికులు, మాజీ సైనికులు, వీరనారీమణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వేడుకల అనంతరం జనరల్ బాడీ సమావేశం ఉంటుందన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

దారి పొడవునా ప్రమాదాలే!

గుంతలుమయం పొట్టిపాడురోడ్డు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని రహదారుల గుంతలతో ప్రమాదకరంగా మారాయి. దీంతో వాహనదారుల ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆ రహదారుల్లో ప్రయాణించలేక పోతున్నామని వాహన చోదకులు వాపోతున్నారు.

ఇదీ పరిస్థితి: పొట్టిపాడు రోడ్డు గుంతలతో నిండింది. ఒకటిన్నర కిలో మీటర్ల దూరంలో 70 గుంతలు పడ్డాయి. బుడ్డాయపల్లె వీధి కూడలి నుంచి సెయింట్ జోసెఫ్ పాఠశాల మీదుగా మైలవరం కాలువ వరకు రోడ్డు సగభాగం దెబ్బతింది. ఉప్పాగు వద్ద 200మీటర్ల మేర కంకర బయటపడింది. ఐదేళ్లకు పైగా ఈ దారి గుంతలతో ఉంది. ఈ రోడ్డు నుంచి ఉప్పాగుకు వెళ్లే వారంతా ద్విచక్రవాహనాల్లో పట్టణానికి వివిధ రకాల పనులు చేసేందుకు నిత్యం అధిక సంఖ్యలో వస్తుంటారు. రాత్రి వేళ ఇంటికి వెళ్లే సమయంలో వాహనాల చక్రాలు దెబ్బతిని పంక్చర్ అవడంతో గ్రామీణ ప్రాంతాలకు బండిని తోసుకుంటూ వెళ్లిన సంఘటనలు ఉన్నట్లు ఆయా ప్రాంతవాసులు చెప్పారు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న పొట్టిపాడు రహదారిలో ఓ మహిళ గుంతలను దాటే క్రమంలో ప్రమాదానికి లోనై తీవ్రగాయాలయ్యాయి. కొద్ది రోజుల కిందట రోడ్ల నిర్మాణానికి రూ.3.7 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రహదారి నిర్మాణం త్వరగా చేపట్టాలని ఆప్రాంతవాసులు కోరుతున్నారు.

పనులు ప్రారంభిస్తాం

పొట్టిపాడు రోడ్డు నిర్మాణానికి టెండర్ పనులు పూర్తి చేశాం. త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తాం. సెయింట్‌జోసెఫ్ పాఠశాల వద్ద 800 మీటర్లు, ఉప్పాగు కాలనీ వద్ద 200మీటర్ల మేర సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నాం.

- వెంకటరమణ, ఆర్‌అండ్ ఏఈ

పశు పోషణపై ప్రత్యేక దృష్టి

ముద్దనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో డాక్టర్ శ్రీనివాస ఆధ్వర్యంలో గురువారం పశు వైద్యశాల శిబిరాన్ని నిర్వహించారు. అక్కడ 1,560 గొర్రెలకు, 176 మేకలకు, 26 ఆవులుకు నట్టల నివారణ మందులు తాపించారు. అలాగే పశువులకు గర్భకోశ వ్యాధులు, ఎదకు రాని వాటికి టీకాలు వేసినట్లు వెటర్నరీ డాక్టర్ వివరించారు. పశు పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని పోషకులకు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది సూర్యబాబు, ధరణి, సుధీర్‌కుమార్, శివ లింగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

దువ్వూరు: పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలనీ ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, పశు వైద్యాధికారి రవీంద్రారెడ్డి సూచించారు. దువ్వూరు మండలం పెద్దజొన్నవరంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించి పశువులకు, గొర్రెలకు వ్యాధుల నివారణ మందులను వేశారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.19/228 & 229, 2వ అంతస్తు, బివిఆర్ టవర్స్, గోకుల్ టవర్స్ ఎదురుగా, కడప

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం : కడప-1 (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడుతుంది) నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.22.01.2026** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) బి.నాగేశ్వర్‌రెడ్డి, తండ్రి ఐరగంరెడ్డి చిన్న కొండారెడ్డి, డి.నెం.7/336, శివాలయం వీధి, ప్రొద్దుటూరు,కడప జిల్లా
2) బి.నాగసుధ, భర్త బి.నాగేశ్వర్‌రెడ్డి, డి.నెం.7/336, శివాలయం వీధి, ప్రొద్దుటూరు,కడప జిల్లా
3) పి.రాజగోపాల్, తండ్రి పి.పుల్లయ్య, డి.నెం.14/51, సాయినాథపురం, మైదుకూరు, కడప జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.1,02,30,154/- (ఒక కోటి రెండు లక్షల ముప్పై వేల ఒక వంద యాభై నాలుగు రూపాయలు మాత్రమే)

ఋణ ఖాతా నెంబరు : CUDP2TF1305300006

డిమాండ్ నోటీసు తేది: 06.11.2025

స్థిరాస్తుల వివరములు

కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు టౌన్ మరియు మున్సిపాలిటీ ప్రొద్దుటూరు మండలం, కొర్రపాడురోడ్డుకు తూర్పువైపు, ఇంటీరియర్, గోకుల్ నగర్, వార్డునెం.7, ప్రొద్దుటూరు గ్రామ లెక్కదాఖలా, సర్వేనెం.637/2 మరియు 638/1,2 &3లోని ప్లాటు నెం.25 స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 60 లింకులు లేదా 12.060మీ. ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపు 101 లింకులు లేదా 20.301మీ. పడమర వైపు: 100 లింకులు లేదా 20.100 మీ.ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపు 101 లింకులు లేదా 20.301మీ. పడమర వైపు: 100 లింకులు లేదా 20.100 మీ. వెరశి ఎ.0.06 సెంట్ల 30 చ.లింకులు లేదా 291.9 చ.గ, దక్షిణం వైపు రోడ్డులో 1/2 భాగం, హద్దులు: తూరు&ప్పు: ప్లాటు నెం.25 స్థలం, పడమర: ప్లాటు నెం.27, ఉత్తరం: టైలర్ బాషా యొక్క డి.నెం. 7/1253 గల ఇల్లు, దక్షిణం: 30 లింకుల వెడల్పు గల జాయింట్ రోడ్డు

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంచనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప /జోనల్ కార్యాలయం
తేది: 22.01.2026

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

గిరిజనులపై దాడులు తగవు

మాట్లాడుతున్న ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: గిరిజనులపై దాడులు చేయడమే కాకుండా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని విచారణ చేపట్టి న్యాయం చేయాలని ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి కోరారు. గురువారం ఆమె పలువురు గిరిజనులతో కలిసి కొండాపురంలో జరిగిన దాడులపై ఎస్పీ విశ్వనాథ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గిరిజనులను పలువురు భయపెడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

వీబీజీ రాంజీతో ప్రజలకు అన్యాయం

ఆర్డీవో చిన్నయ్యకు వినతిపత్రం అందజేస్తున్న ధ్రువకుమార్‌రెడ్డి, తదితరులు

పులివెందుల, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా అమలు చేయాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యుడు ధ్రువకుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. పులివెందులలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపి, ఆర్డీవో చిన్నయ్యకు వినతిపత్రం సమర్పించారు. భాజపా ప్రభుత్వం వీబీజీ రాంజీ తో ప్రజలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపే విధానం తగదని విమర్శించారు. కూలీలు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
కడప: 8008573428, 8074174832
పులివెందుల : 8008573466
కమలాపురం : 8008573475

? : కమలాపురం పట్టణంలోని మూడు రోడ్ల కూడలి నుంచి పెన్నానది బస్సు వంతెన వరకు తారు రోడ్డు అంచులు ప్రమాదకరంగా ఉన్నాయి. గ్రావెల్‌తో సరిచేయాలి. **- శేఖర్, స్థానికుడు**

☑ : రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం. **- కల్యాణి, ఆర్‌అండ్‌బీ డీఈ**

? : పట్టణంలోని కుమ్మరి వీధిలోని చెత్తతొట్టిల్లో వ్యర్థాలు తొలగించక దుర్వాసన వెదజల్లుతున్నాయి. **- రఫి, స్థానికుడు**

? : స్థానిక రైల్వే గేట్ వద్ద ఉన్న ఆక్సానగర్‌లో చెత్త తొట్టి నిండింది. పందులు చెల్లాచెదురు చేస్తున్నాయి. **- రవూఫ్**

? : బ్రాహ్మణ వీధిలోని మురుగు కాలువల్లో చెత్తాచెదారం పేరుకుని మురుగు ముందుకు కదలడం లేదు. **- విజయ్, స్థానికుడు**

☑ : పూడికతీత పాటు వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, కమలాపురం**

? : వేంపల్లెలోని గాండ్లవీధిలో మురుగు కాలువలు పూడికతో నిండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- సాంబశివుడు, స్థానికుడు**

? : వేంపల్లెలోని తిరుమలహాల్ మాంసం దుకాణం పక్కన చెత్తాచెదారం పేరుకుపోయింది. **-సాధక్‌వల్లీ, స్థానికుడు**

☑ : పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పరిష్కరిస్తాం. **- నాగభూషణ్‌రెడ్డి, పంచాయతీ ఈవో - న్యూస్‌టుడే, వేంపల్లె**

? : కడప-రాయచోటి రహదారిలో ఊటుకూరు సమీపంలో రోడ్డు పక్కనే విద్యుత్తు స్తంభాలు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **- సుబ్బరాయుడు, ఊటుకూరు**

☑ : స్తంభాలను దూరంగా ఏర్పాటు చేయించే చర్యలు తీసుకుంటాం. **- వేణుగోపాల్, విద్యుత్తు ఏఈ, - న్యూస్‌టుడే, చింతకొమ్మదిన్నె**

? : పులివెందులలోని డాక్టర్ నాయక్ ఆసుపత్రి పక్క వీధిలో మ్యాన్ హోల్ నిండి మురుగు రోడ్డుపై పారుతోంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- రమేష్, స్థానికుడు**

☑ : పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. **- సురేష్ బాబు, కమిషనర్, పురపాలక సంఘం - న్యూస్‌టుడే, పులివెందుల**

శోభాయాత్రలో ఎమ్మెల్యేలు మాధవి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, ఆదినారాయణరెడ్డి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, నగర మేయర్ సురేష్ తదితరులు

అంతా రామమయం

కనుల పండువగా శోభాయాత్ర

శివ పార్వతులుగా నాట్యమాడుతున్న కళాకారులు

మారుతీనగర్, చిన్నచౌక్, న్యూస్‌టుడే: కడప నగరంలో గురువారం జరిగిన శ్రీరాముడి శోభాయాత్రలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాముడి పాటలతో కోలాటం, చెక్కభజనలు, కేరళ డప్పు వాంద్యాలు అలరించారు. మహిళలతో ప్రత్యేకంగా నాదస్వర వాయిద్యాలు, కోలాటాలు ఆకట్టుకున్నాయి. దాతలు యాత్ర జరుగుతున్న దారి పొడవునా భక్తులకు నీళ్లు, మజ్జిగ, పానకం, అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మొదలైన శోభాయాత్ర హౌసింగ్‌బోర్డు కాలనీలోని కోదండరామాలయం వద్ద ముగిసింది. శుక్రవారం సాయంత్రం పాలకొండపై శ్రీరామ అఖండ దివ్యజ్యోతిని వెలిగిస్తారని భక్తులందరూ జ్యోతిని దర్శించుకోవాలని శ్రీరామ ఐక్య వేదిక సభ్యులు కోరారు. శోభాయాత్రలో ప్రభుత్వ విప్‌లు, కడప, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు మాధవి, ఆదినారాయణరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మేయర్ పాకా సురేష్‌లు పాల్గొన్నారు.

ప్రత్యేక వేషధారణలో కళాకారులు

ప్రత్యేక ఆకర్షణగా గంగిరెద్దులు

ఆకట్టుకున్న విద్యార్థినుల కోలాట ప్రదర్శన

శోభాయాత్రలో తెదేపా నేత మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు

28లోపు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

కమలాపురం, న్యూస్‌టుడే: కమలాపురం ఉప ఖజాన కార్యాలయ పరిధిలోని పెన్షనర్లు ఫిబ్రవరి 28వ తేదీ లోపు ఆన్యువల్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ (లైఫ్ సర్టిఫికెట్) సమర్పించాలని ఉప ఖజాన అధికారి సుధీర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే తప్పకుండా వెరిఫికేషన్ సర్టిఫికెట్ సమర్పించాలని కోరారు.

పంచమి వేడుకల జయప్రదానికి పిలుపు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలో శుక్రవారం జరిగే వసంత పంచమి వేడుకలను విజయవంతం చేయాలని తిరుపతి ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు రాఘవ గోస్వామి దాస్, శ్రీకృష్ణ కాంత దాస్‌లు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను గురువారం వారు విడుదల చేశారు. మధ్యాహ్నం బైక్ ర్యాలీ ఉంటుందని, అనంతరం వాసవీ కల్యాణ మండపంలో సరస్వతీదేవి పూజ, పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. నాగరాజు, గోవర్ధన్ విహారి దాస్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ నీటి వాడకంతో తెగుళ్ల నివారణ

సింహాద్రిపురం: ఉద్యాన పంటల సాగులో ఎక్కువగా నీరు ఇవ్వడంతో మొక్కలు చనిపోతున్నాయని కేవీకే శాస్త్రవేత్త మానస అన్నారు. సింహాద్రిపురం ఆర్ఎస్‌కేలో గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రిప్ ద్వారా పంటలకు అవసరం మేరకే నీటిని అందివ్వాలని సూచించారు. దాంతో తెగుళ్ల నివారించవచ్చన్నారు. అధిక ఎరువుల వినియోగం ఆపేయాలని ఏడీఏ రామమోహన్‌రెడ్డి తెలిపారు. సేంద్రియ పద్ధతుల ఆచరణతో పెట్టుబడి ఖర్చులు తగ్గించవచ్చని వివరించారు. వ్యవసాయాధికారి రామాంజులరెడ్డి, నాగ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హిందీ పరీక్షల్లో సత్తా

కమలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని గంగవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి దశమందం హిందీ ప్రతిభా పరీక్షల్లో మొదటి స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు శివారెడ్డి తెలిపారు. ఈ నెల 12న దశమందం విద్యా సేవాసదన్ ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో కడపలో నిర్వహించిన పోటీల్లో ఆరో తరగతి విద్యార్థి ఫిరోజ్, ఏడో తరగతి విద్యార్థి ఎస్ సలీమ్ ప్రతిభ చూపినట్లు తెలిపారు. వారిని హిందీ ఉపాధ్యాయురాలు మంజులకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థుల ప్రతిభ

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రాంగణ ఎంపికల్లో పులివెందుల జేఎన్‌టీయూ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గత ఏడాది డిసెంబరు నెలలో ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్వహించిన ఎంపికల్లో మెకానికల్ విభాగం నుంచి రంజిత్‌కుమార్, సాదిక్‌బాషా, అనిల్‌కుమార్, శ్రీనాథ్, రుచితలు.. సివిల్, ట్రిపుల్‌ఈ విభాగాల నుంచి రోషిణి, శ్రీనాథరెడ్డిలు ఉద్యోగాలు సాధించినట్లు వివరించారు. వారిని వైస్ ప్రిన్సిపల్ శేష మహేశ్వరమ్మ, ప్లేస్‌మెంట్ అధికారి రాధాకృష్ణ, అధ్యాపకుడు పవన్, తదితరులు అభినందించారు.

రహదారుల విస్తరణకు చర్యలు

బిల్టప్, కడప న్యూస్‌టుడే: నగరంలోని రెండు కీలక రహదారుల విస్తరణకు అధికారులు గురువారం నోటిఫికేషన్ జారీ చేశారు. మద్రాస్ రోడ్డులోని కొండాయపల్లి రహదారి నుంచి అప్సరా కూడలి వరకు 100 అడుగుల మేర విస్తరణ పనులు చేపట్టనున్నారు. అశోక్ హోటల్ నుంచి బీకేయం వీధి వరకు 50 అడుగుల మేర విస్తరించాలని నిర్ణయించారు.

ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ డ్రైవర్లు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి అన్నారు. ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో గురువారం డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆర్టీసీ డ్రైవర్లు విధులకు వచ్చే ముందు ప్రశాంతమైన మనసుతో రావాలన్నారు. సెలవు రోజుల్లో యోగా చేయాలని సూచించారు. జిల్లాలో సుమారు 66 బ్లాక్‌స్పాట్లు ఉన్నాయని, అక్కడ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

నిర్వహణ లోపం.. వాహనం నిరుపయోగం

తుప్పు పడుతున్న ట్రాక్టర్

పట్టణానికి చెందిన సంపద సృష్టి కేంద్రం ఆవరణలో చెత్త సేకరణ ట్రాక్టర్ మూలకు చేరింది. కొన్ని నెలల కిందట కమలాపురం నగర పంచాయతీకి చెందిన ట్రాక్టర్ మరమ్మతులకు గురికావడంతో అక్కడికి చేర్చారు. పట్టించుకోక పోవడంతో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పిచ్చిమొక్కల మధ్య దర్శనమిస్తోంది. రూ.లక్షలు వెచ్చించి నిరుపయోగంగా మార్చారని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కమలాపురం**

నిలువునా అల్లుకున్న నిర్లక్ష్యం!



స్తంభానికి తీగలు

కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో చివరి వీధిలో విద్యుత్తు స్తంభం పిచ్చిమొక్కల తీగలతో ప్రమాదకరంగా ఉంది. గాలి వీచినపుడు, వర్షాల సమయంలో విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కమలాపురం**

రూ.లక్షలు వెచ్చించారు... వదిలేశారు

గత వైకాపా హయాంలో రూ.80 లక్షల వ్యయంతో స్థానిక గ్రామ సచివాలయం, ఆర్ఎస్‌కే, విలేజ్ క్లినిక్ భవన సముదాయ నిర్మాణం చేపట్టారు. గుత్తేదారు పనులు మధ్యలోనే ఆపేయడంతో నిరుపయోగంగా మారింది. అధికారులు పట్టించుకోక కంపచెట్లకు, మందుబాబులకు అడ్డాగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో అరకొర వసతుల మధ్య అధికారులు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. మండల పీఆర్ ఏఈ రహంతుల్లా మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపామని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, వెల్లటూరు(పెండ్లిమర్రి)**

రక్తదానం అభినందనీయం

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న వైవీయూ వీసీ రాజశేఖర్

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని యోగివేమన విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. సంగమేశ్వర విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఒంటిగారి రామసుబ్బన్న వర్ధంతి సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం సుబ్బానాయుడు మాట్లాడారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కడప రిమ్స్ బ్లడ్‌బ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 152 మంది రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయ అధికారులు, పలు కళాశాలల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీడని వీధి పశువుల బెడద

• పట్టించుకోని అధికార యంత్రాంగం

వేంపల్లెలో ప్లాస్టిక్ కవర్లు తింటున్న ఆవులు

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లె మేజర్ పంచాయతీలో వీధి పశువుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఓ వైపు వాటి సంచారంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మరో వైపు ప్లాస్టిక్ కవర్లు తిని అవే పశువులు మృత్యువాత పడుతున్నాయి. అధికారులు, యజమానులు పట్టించుకోక పోవడంతో ఈ సమస్య అపరిష్కృతంగానే ఉంది.

ఇదీ పరిస్థితి: పంచాయతీ పరిధిలో దాదాపు వందకు పైగా ఆవులు, గేదెలు ఉన్నాయి. వాటి యజమానులు సంరక్షణను పూర్తిగా విస్మరించడంతో రాత్రి, పగలు తేడా లేకుండా రహదారులపైనే సంచరిస్తున్నాయి. కడప-పులివెందుల రోడ్డు, గండి రోడ్డు, ఆర్ఎంఎస్ వీధి, మెయిన్‌బజార్ తదితర ప్రాంతాలలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. సరైన ఆహారం లేకపోవడంతో వీధుల్లో చెత్త, ప్లాస్టిక్ తిని మృత్యువాత పడుతున్నాయి. ★ ఇటీవల అపస్మారక స్థితిలో ఉన్న ఓ ఆవును గోసంరక్షణ ప్రతినిధులు శస్త్ర చికిత్స చేయించి పరిశీలించగా కడుపులో సుమారు పది కిలోల ప్లాస్టిక్ కవర్లు కనిపించాయి. ఈ విషయమై ఇటీవల గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశంలో చర్చకు వచ్చింది. యజమానులకు నోటీసులివ్వాలని, లేని పక్షంలో వాటిని గోశాలకు తరలించేలా తీర్మానం చేశారు. కానీ.. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టక పోవడంతో సమస్య నిత్యకృత్యంగా మారింది.

రాములోరికి ప్రత్యేక పూజలు

పులివెందుల, న్యూస్‌టుడే: అయోధ్యలో బాలరాముడు ప్రతిష్ఠ జరిగి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రాహ్మణపల్లె రోడ్డులో ఉన్న రావి చెట్టు వద్ద, కదిరిరోడ్డులోని అభయాంజనేయస్వామి ఆలయాల్లో అర్చకులు స్వామి వారిని విశేషంగా అలంకరించి పలు కార్యక్రమాలు చేశారు.

రామాయణంపై పరీక్షా పోటీలు

కమలాపురం: స్థానిక వెన్నెల ప్లే స్కూల్‌లో విద్యా వికాస్ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రామాయణం పరీక్షా పోటీలు నిర్వహించారు. అయోధ్యలో రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ జరిగి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పరీక్షలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యా వికాస్ సేవా సమితి మండల ప్రముఖ్‌రెడ్డి సురేష్, సహ ప్రముఖ్ శ్రీకాంత్‌రెడ్డి., వల్లూరు శంకర్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ్ అప్పాజీ పాల్గొన్నారు.

నేడు కోడె దూడలు, విత్తనాల పంపిణీ

కమలాపురం: మండలంలోని దేవరాజుపల్లెలో ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి చేతుల మీదుగా రైతులకు కోడెదూడలు, వేరుసెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఏవో సరస్వతి, పశువైద్యాధికారి మల్లికార్జునరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాలువలో వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: నగరంలోని జిల్లా కోర్టు ఎదుట ఉన్న మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను నగరపాలక సిబ్బంది తొలగించారు. 'కాలువల్లో వ్యర్థాలు.. పట్టని అధికారులు' అనే శీర్షికతో 'ఈనాడు'లో సోమవారం చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన నగరపాలక వైద్యాధికారి రమేష్ తమ సిబ్బందితో మురుగు కాలువలోని వ్యర్థాలను తొలగింపజేశారు.

ఫిబ్రవరిలో ఉపన్యాస పోటీలు

కడప విద్య, న్యూస్‌టుడే: జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో విద్యార్థులకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో 'వక్త' పోటీలు నిర్వహించనున్నామని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ అన్నారు. స్థానిక ఎస్టీయూ భవన్‌లో గురువారం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సమాజ రుగ్మతలను పారదోలడానికి ఉపన్యాసకుల అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే వక్త పోటీలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-30, క్యాబేజి-30, క్యారెట్-ఊటి రకం-60, సాధారణం-40, బీన్స్-40, బీట్‌రూట్-35, కీర-30, దోస-40, దొండకాయలు-50, ముల్లంగి-30, అల్లం-80, కాలీఫ్లవర్-25, క్యాప్సికం-60, టమాట-15, మిరపకాయలు 30, వంకాయలు-20, బెండకాయలు-35, బీర-30, కాకర-40, మటిక్కాయ-40, చిక్కుడు-30, అలసందకాయలు-30, అనపకాయలు-40, ఉల్లిపాయలు-25.

అక్రమాలపై విచారణ చేపట్టాలని వినతి

ఆర్ఐవో వెంకటేశ్వర్లకి వినతిపత్రం సమర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

కడప విద్య, న్యూస్‌టుడే: ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న జూనియర్ కళాశాలలపై విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండు చేశారు. ఈ మేరకు గురువారం ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కార్యాలయంలో ఆర్ఐవో వెంకటేశ్వర్లకి వినతిపత్రం సమర్పించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న మాట్లాడుతూ పలు కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు మనోజ్, ఉషమా, అహ్మద్ తదితరులున్నారు.

రాయితీల మంజూరుకు డిమాండ్

మారుతీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని దళిత గిరిజన పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.1200 కోట్ల పారిశ్రామిక రాయితీలను తక్షణం విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండు చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. ఏపీలో అనేక మంది దళిత, గిరిజన యువతీ యువకులు మొదటి తరం పరిశ్రమలు పెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రాయితీలు సకాలంలో చెల్లించే వారిని ఆదుకోవాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, మునెయ్య పాల్గొన్నారు.

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

ఇప్పట్ల సమీపంలో ప్రమాదకరంగా..

లింగాల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలతో ఎంతో మంది మృత్యువాత పడుతున్నా.. నివారణ దిశగా మాత్రం అధికారుల అడుగులు పడటం లేదు. మండలంలోని పలు రహదారుల్లో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. మరి కొన్ని చోట్ల వేగ నియంత్రికలు లేవు. దాంతో వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. వెల్లిదండ్ల కొండమోటూ మలుపులో తరచూ ఎవరో ఒకరు అదుపు తప్పి గాయాలపాలవుతున్నారు. అధికారులు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

● స్థానిక వరదరాజస్వామి ఆలయ ఆర్చి వద్ద భక్తుల వాహనాలు ఒక్కసారిగా వస్తుండటంతో రహదారిపై వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇప్పట్ల వద్ద పులివెందుల నుంచి లింగాల వైపు వెళ్లే దారిలో లింగాల సమీపంలో ఏర్పాటు వేగ నిరోధక డ్రమ్ములు ఇటీవల తొలగించారు. దాంతో వేగాన్ని అదుపు చేయలేక చోదకులు అదుపు తప్పి పడిపోతున్నారు.

● చిన్నకుడాల విద్యుత్తు ఉపకేంద్రం రెండు వరసల రహదారిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పెద్దకుడాల ఆర్చి, లోపట్నూతల కాశినాయన ఆశ్రమం, బోనాల ఐటీఐ సమస్యగా ఉంటోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వాటర్‌గ్రిడ్ పనుల్లో భాగంగా పైప్‌లైన్ తవ్వడంతో సూచిక బోర్డులు నేలకూలాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ డీఈ జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

లింగాల, న్యూస్‌టుడే: ఇప్పట్ల ప్రతిభా బాలికల జూనియర్ కళాశాలలో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శివకేశమ్మ తెలిపారు. అయిదో తరగతిలో 80, ఇంటర్మీడియట్ 80 సీట్లు అందుబాటులో ఉన్నాయని.. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

(c) eenadu